Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 247
6 పేజీలు: వెల పది నయాపైసలు
మద్రాసు: శనివారం
1-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 208208

వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి

స్టాక్‌హోం, అక్టోబర్ 30— జీవశాస్త్ర శాస్త్రంలో పరిశోధనలు జరిపి చేస్తున్న కృషికి బహుమానానికి ఈ సంవత్సరం ముగ్గురు అమెరికన్ శాస్త్రజ్ఞులు వైద్యశాస్త్రంలో ఈ యేటి నోబెల్ బహుమానం పొందారు. వారి పేర్లు: డాక్టర్ జార్జి విల్స్ బీడిల్, డాక్టర్ ఎడ్వర్డ్ ఎల్. టాటం, డాక్టర్ జాషువా లెడర్‌బర్గ్.

కాశ్మీర్ విషయమై జనరల్ అయూబ్‌ఖాన్ బెదరింపులు

తాము తీవ్రమైన చర్యలు తీసికోవలసివస్తే, దాని బాధ్యత ఇండియాదేనట

సింధు నది జలాలను 15 ఏళ్ల దాకా ఇండియా వదలి తీరాలని కూడా ప్రకటన

మీర్జాకూడా ప్రస్తుత పరిస్థితులకు బాధ్యుడని, అందుచేతనే ఆయనను తాను తొలగించినానని వివరణ

కరాచీ, అక్టోబర్ 30— పాకిస్తాన్ మాజీ ప్రెసిడెంట్ మేజర్ జనరల్ ఇస్కందర్ మీర్జా దేశాన్ని అధోగతిపాలు చేసి, ఈ స్థితికి తెచ్చిన రాజకీయ వేత్తలతో ఎక్కువగా సాన్నిహిత్యం కలిగివున్నాడని గత సోమవారం రాత్రి ప్రెసిడెంట్ పదవిని మీర్జానుంచి స్వీకరించిన జనరల్ మహమ్మద్ అయూబ్‌ఖాన్ నేడు అన్నాడు.

తన పదవినుంచి తప్పుకోవలసిందని మీర్జాకు చెప్పడం తన విధిగా భావించినానని, గత సోమవారం రాత్రి 10 గంటలకు ముగ్గురు సేనానులు తన తరపున మీర్జా వద్దకు వెళ్లి ఈ సంగతి చెప్పినారని, ఆయన మర్యాదగా వ్యవహరించి, దేశ క్షేమం దృష్ట్యా తను రాజీనామా ఇవ్వడం అవసరమైతే రాజీనామా ఇవ్వడానికి తను (మీర్జా) సిద్ధమేనని చెప్పినారని కూడా అయూబ్‌ఖాన్ అన్నాడు.

ప్రెసిడెంట్ మీర్జాను తను ఏ విధంగా తొలగించింది జనరల్ అయూబ్‌ఖాన్ నేడు మాజీ ప్రధాన మంత్రి భవనంలోని తోటలో విదేశీ పత్రికా విలేకరులకు చెప్పాడు. ప్రస్తుతం ఈ భవనంలోనే జనరల్ అయూబ్‌ఖాన్ వుంటున్నాడు.

పని, అయితే పాలన పూర్తిగా స్తంభించిపోయిన, కొత్తగా అన్నీ ప్రారంభించడం మంచిదని భావించడమైందని, దేశాన్ని రక్షించడానికి ఇదే తుది అవకాశమని సైనిక దళాల నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారని, ఒక్క వ్యక్తి పాలన నిర్వహించడం బాధ్యత వహించాలని, ప్రజల పూర్తి విశ్వాసాన్ని పొందినవాడై వుండాలని తాను అభిప్రాయపడుతున్నానని జనరల్ అయూబ్‌ఖాన్ అన్నాడు.

దేశం రాజకీయంగా పతనం కావడానికి ఇతర రాజకీయవేత్తలతోపాటుగా జనరల్ మీర్జా కూడా సమంగా బాధ్యుడే నన్న సంగతి లోకవిదితమని, కాగా తన చిరకాల మిత్రుడైనప్పటికీ, ఆయన గుణగణాలను అనేకాన్ని తను ప్రశంసిస్తున్నప్పటికీ, క్షమించ లేకపోయినా ఈ సంగతిని ఆయనకు చెప్పడం తన విధిగా భావించి ఆలా చేసినానని జనరల్ అయూబ్‌ఖాన్ అన్నాడు.

సోమవారం రాత్రి 10 గంటలకు తన సహచరులైన ముగ్గురు సేనానులు లెఫ్టినెంట్ జనరల్ అజంఖాన్, బుర్కీ, కె. యం. షేక్‌లు (మంత్రివర్గ సభ్యులు) మీర్జా వద్దకు వెళ్లి ఈ సంగతి చెప్పినారని, ఆయన వెంటనే దేశ క్షేమం దృష్ట్యా రాజీనామా చేయడానికి సమ్మతించినాడని అయూబ్‌ఖాన్ అన్నాడు.

దేశాన్ని ప్రస్తుతం వున్న అధోగతికి తెచ్చిన రాజకీయవేత్తలతో జనరల్ మీర్జా అత్యంత సన్నిహిత్యం కలిగి వుండడం తొలగింపు కారణం...

ఇంగ్లండ్ వెళ్లాలని మీర్జా ఆలోచన

జనరల్ మీర్జా భవిష్యత్తును గురించి ప్రశ్నించగా, ప్రస్తుతం తాత్కాలికంగా ఆయన క్వెట్టాలో మకాం చేసినాడని, సివిల్ ఉద్యోగిగాను, ప్రెసిడెంట్‌గాను ఆయనకు రావలసిన పింఛన్ లెక్కలను తయారు చేస్తున్నామని, అవి పూర్తి కాగానే విదేశ ద్రవ్య మారకం సౌలభ్యానికి తగు ఏర్పాట్లు చేయగలమని చెబుతూ, అవి అన్నీ పూర్తి అయినాక మీర్జా ఇంగ్లండ్ వెళ్ల దలుచుకున్నాడని జనరల్ అయూబ్‌ఖాన్ అన్నాడు.

మరి కొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెబుతూ, జనరల్ మీర్జా శాశ్వతంగానే ఇంగ్లండ్‌లోనే వుండిపోదలచిందీ లేనిదీ తనకు తెలియదని, పాకిస్తాన్‌లో జనరల్ మీర్జాకు ఇల్లు కలదని, ఆయన కుటుంబం కూడా పాకిస్తాన్‌లోనే వుండగలదని అన్నాడు.

జనరల్ మీర్జాను దేశంనుంచి బహిష్కరిస్తున్నారా అని ఒక విలేకరి ప్రశ్నించగా, తను అలా అనుకోవడం లేదని, ప్రస్తుతానికి పాకిస్తాన్‌లో వుండడం ఆయనకు కొంత ఇబ్బందిగా వుండవచ్చు అని అయూబ్‌ఖాన్ అన్నాడు.

జనరల్ మీర్జాను రాజీనామా చేయవలసిందిగా హెచ్చరించినప్పుడు తను ఆయనకు ... తెలిపినట్లు, ... ఆయనకు ... కలిగించవచ్చునని తను ఆయనను ... మీర్జా క్వెట్టాకు వెళ్లాలనుకున్నారని పాకిస్తాన్ ప్రెసిడెంట్ అన్నాడు.

పాకిస్తాన్ ప్రస్తుత శోచనీయ స్థితికి జనరల్ మీర్జాయే కారకుడుగా ఉన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి అయూబ్‌ఖాన్ నిరాకరిస్తూ, అలాంటి అభిప్రాయం ప్రజల్లో వున్న మాట నిజమేనని, అలాంటి అభిప్రాయం వున్నంత వరకు ఆయనతో కలిసి పని చేయడం ఇబ్బందిగా వుండగలదని, ప్రభుత్వ నిర్వహణ బాధ్యతను వహించవలసిన వ్యక్తిపట్ల ప్రజలకు విశ్వాసం కలిగించడం అవసరమని జనరల్ అయూబ్‌ఖాన్ అన్నాడు.

జనరల్ మీర్జా ... సోమవారం ... ఆయన ... కొందరికి ... కొంత ... అని ప్రశ్నించగా, కొన్ని విషయాలు అప్పుడు అందరికి తెలిసినవని, వాటిని చెప్పడం తన కిష్టం లేదని ఆయన అన్నాడు.

జనరల్ అయూబ్‌ఖాన్ పొడుగుగా, దృఢంగా అందంగా పఠాన్ వలెను వున్నాడు. ఏ క్షణంలో ... కుర్చీలో కూర్చొనివున్నాడు. సైనిక అధికారులకు సహాయంగా ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణకు సైనికేతర అధికారులకు కూడా ... వుంటుందనని. ఐయితే దాని ఉద్దృతం కొంత

(మిగతా 8 వ పేజీలో)

అమెరికాచే భూగర్భంలో పెద్ద అణ్వస్త్ర ప్రయోగం

జెనీవా, అక్టోబర్ 30—ద్వితీయ ప్రపంచ యుద్ధంలో హిరోషిమాపై ప్రయోగించిన అణుబాంబుకు ఎనిమిదింతలు విధ్వంసక శక్తి గల అణ్వస్త్రాన్ని ఒకదానిని నేడు అమెరికా భూగర్భంలో ప్రేల్చింది.

భూగర్భంలో ఇంత బ్రహ్మాండమైన ప్రేలుడును ఇంతకు ముందు ఏ దేశం జరిపి వుండలేదు. ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేటితో ప్రయోగ ... పూర్తి చేయబడవలసి వున్నది. భూగర్భంలో ... ప్రయోగం మరొకటి ...

ఒక కొండ పార్శ్వ భాగంలో 2,000 అడుగుల సొరంగం త్రవ్వి దానిలో ... అణ్వస్త్రాన్ని ప్రేల్చారు. ... సొరంగం నుంచి పైకి లేచిన ధూమం, ధూమస్తంభం 500 అడుగుల ఎత్తువరకు వున్నది.

సర్వేపల్లి రాధాకృష్ణన్ ఢిల్లీనుంచి పయనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 30—ఇండియా వైస్‌ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్‌గారు ... పారిస్‌లో జరుగనున్న ప్రపంచ విజ్ఞాన ... సమావేశానికి ... ప్యారిస్‌కు బయలుదేరి వెళ్లారు.

ఆయన ఆ సమావేశంలో ... ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తారు.

కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్
1/4, అమరావతి రోడ్డు, గుంటూరు (ఆంధ్రప్రదేశ్)
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలచే B.E., or B.Sc., (Eng) డిగ్రీలతో సమానమని గుర్తింపబడిన **A.M.I.E** పరీక్షకు ... శిక్షణ ... విద్యార్థులు, ప్రొఫెసర్లు, లెక్చరర్లచే Inter, B.A., B.Sc., ... సంవత్సరముల కోర్సు. (Intermediate part III M.P.C. తో ప్యాసై వుండాలి) ప్రవేశానికి ... కాలేజీ ప్రాస్పెక్టసు, అడ్మిషను ఫారములకు రూ. 1/- మని ఆర్డరు పంపవలెను. November Session తే 6-11-58 ది నుంచి ప్రారంభము.
కాశినేని సూర్యనారాయణరావు, (C.E., A.M.I.E. (Ind.) ప్రిన్సిపాల్.



ఎగుమతులను వృద్ధి చెయ్యడానికి కృషి

వర్తకులకు, పారిశ్రామికులకు శ్రీ బి. గోపాలరెడ్డిగారి సలహా

విజయవాడ, అక్టోబర్ 31— ఇండియా ప్రభుత్వ రెవిన్యూ సివిల్ ఖర్చుల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు 28 వ తేదీ సాయంకాలం ఇక్కడ స్థానిక వాణిజ్య మండలి సమావేశంలో ప్రసంగిస్తూ జపాన్, జర్మనీ వంటి చిన్న దేశాల నుంచి పారిశ్రామికులు ఎన్నో విషయాలు నేర్చుకొనవలసిందిగా సలహా నిచ్చారు. ఈ సందర్భంలో ఆయన యిలా చెప్పారు:—

"జపాన్, జర్మనీ వంటి చిన్న దేశాలు సాధించిన ఘన విజయాలను గ్రహించి, మనం కూడా అధికంగా అభివృద్ధి పొందడానికి కృషి చెయ్యాలి. ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం స్వల్పకాలంలో ఆ చిన్న దేశాలు సాధించిన విజయాలు అద్భుతమైనవి. అవి మనకు యంత్రాలు వగైరా సహాయం చేస్తున్నవి. ఇంతటి విశాలమైన దేశం గత పదేళ్లుగా వాటివలె ఎందుకు పురోగమించరాదు? ఇందుకు మన పారిశ్రామికులు ముందుకు రావడం మంచిది. దేశం స్వతంత్రమై 12 సంవత్సరాలు కావచ్చినా మనమింకా ఇతర దేశాలను ప్రేక్షకులవలె తిలకిస్తున్నామేగాని వాటివలె అభివృద్ధి పొందడానికి సాహసించి కృషి చెయ్యడంలేదు.

"ఎగుమతులను ఎక్కువ చెయ్యడానికి మన పారిశ్రామికులు యంత్రపరంగా తగినంత కృషి చెయ్యలేము. కనీసం మనం చేసుకునే దిగుమతులతో సమానంగా నయినా ఎగుమతులను వృద్ధి చేసుకోవాలి. ఇందుకు పారిశ్రామికులు పెట్టుబడులు పెట్టాలి. చిన్నచిన్న పరిశ్రమలు అనేకం స్థాపించాలి. ఇందువల్ల నిరుద్యోగ సమస్య కొంతవరకు పరిష్కారం కాగలదు.

"నేను లూథియానా (పంజాబు) వెళ్లినప్పుడు అక్కడ నిరుద్యోగ సమస్య లేదని వాణిజ్య, పరిశ్రమల మండలివారు నాకు చెప్పారు. లూథియానా ఇండియాలో మాంచెస్టర్ వంటిది. అక్కడివారు నిరుద్యోగ సమస్యను ఎలా పరిష్కరించింది మీరు పరిశీలించ వలసిందిగా కోరుతున్నాను. ఈ విషయమే పరిశ్రమల మంత్రి శ్రీ పీలం సంజీవరెడ్డిగారితో కూడా అన్నాను.

"ఇరకంటాక్స్ అధికారులు, అప్పుడప్పుడు అధికారులు పన్నుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తారు. కాని పన్నులు ఎగవేయడం వల్లనే అసలు సమస్య బయలుదేరుతున్నది. అందుచేత ఆ మండలివారు తమ సమస్యలను ఈ విషయంలో గట్టిగా వ్యవహరించవలసిందిగా కోరుతున్నాను. అధికారులు అనుమానించడానికి అవకాశ మివ్వవద్దు."

ఇండియా యుద్ధతంత్ర కార్యాంగమాధ్యక్షుడు జనరల్ కె. ఎస్. తిమ్మయ్య రష్యాలో పర్యటించిన తర్వాత అమెరికా, కెనడా, యూరప్‌లలో తాను జరిపిన పర్యటన ఇండియా సైన్యాన్ని పునర్నిర్మించడానికి అవసరమైన ప్రణాళికలను తయారుచేయడానికి తగు సమాచారం లభించిందని చెప్పారు.

'ప్రజల సమైక్య కృషితోనే అభ్యుదయం సాధ్యం'

ఆంధ్ర ప్రదేశ్ వార్షికోత్సవ సందర్భంలో గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ సందేశం

హైదరాబాద్, అక్టోబర్ 31— ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ రాష్ట్ర ప్రజలకు సందేశమిస్తూ ఇలా తెలియజేశారు:

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ ద్వితీయ వార్షికోత్సవం మనం జరుపుకుంటున్నాం. రాష్ట్రం ఏర్పడుతూనే కోలాహలంగా మేము కలసి జరుపుకునే రోజు. మన ప్రజలందరూ ఆనందంతో ఆంగీకరిస్తున్నారు.

"ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ... గారంగా ప్రసిద్ధి కెక్కింది. ... అధునాతన విధానాల అనుసరణ, ... అభ్యుదయకరమైన భూసంస్కరణల కొరకు చర్యలు ... మన రాష్ట్రంలో ... అధికం చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. పారిశ్రామిక రంగంలో ... సాధించిన అభివృద్ధి కూడా ... రాష్ట్రంలోని పారిశ్రామిక శక్తి ... పూర్తిగా అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో మన ప్రభుత్వం పని చేస్తున్నది. ... విషయంలో ... వెనుకబడి వుండేవాళ్లం. కాని, సుమారు ... వ్యవస్థతో మన రాష్ట్రం ... స్థానాన్ని ఆక్రమించింది. 1958 ... 1 వ తేదీ నుంచి 20 జిల్లాలలో ... పంచాయతీ సమితుల స్థాపించుకున్నాం. ... వికేంద్రీకరణకు అంకురార్పణ ... ప్రభుత్వం ... ప్రజా వ్యవహారాలతో ప్రజానీకానికి ... సంబంధాన్ని కల్పించడానికి ... ఉద్దేశింపబడినది.

"రాష్ట్రం సాధించిన అభివృద్ధి ... ఇంకా చేయవలసినది చాలా వున్నదనే విషయాన్ని విస్మరించరాదు. దార్యిద్ర్యం, ... ఉద్యోగ ... వరణ, ... సాంఘిక ... లక్షణాలు ... రాష్ట్రాభివృద్ధికి ... ప్రభుత్వం కృషి చేస్తూనే వుంటుంది. కాని, అభివృద్ధి ప్రభుత్వం, ప్రజల సమిష్టి కృషితోనే సాధ్యమవుతుంది. నిజానికి అది ప్రధానంగా ప్రజల కృషి మీదనే ఆధారపడివుంది.

"అందువల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షేమానికి, సౌఖ్య సంపదల సాధనకు మనమంతా శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా అన్నివిధాలా కృషి చేయగలమని ఈ శుభదినోత్సవ సమయంలో ప్రతిజ్ఞ పూనుదాం."

ఘన సంస్కారాలు: మద్రాసు వైఖరి

మద్రాసు, అక్టోబర్ 30— ... ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు ... ఘన సంస్కారాల విషయంలో మద్రాసు ప్రభుత్వ వైఖరిని వివరించారు. ...

డిగోల్ సూచనకు అల్జీరియా తిరస్కృతి

బౌర్గిబా వ్యాఖ్య

ట్యునిస్, అక్టోబర్ 30— జనరల్ డిగోల్ ... అల్జీరియన్ ... ప్రభుత్వం ... తిరస్కరించడం ... ట్యునీషియా ప్రెసిడెంట్ బౌర్గిబా నేడు అన్నాడు.

"జనరల్ డిగోల్ ... అల్జీరియాలోని ప్రస్తుత స్థితిని ... ఆయన ... కొనసాగించాలని ... శ్రీ బౌర్గిబా అన్నారు.

న్యూఢిల్లీలో ... ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ... ప్రెసిడెంట్ ... సమావేశానికి ...

అణ్వస్త్ర పరీక్షల సమస్యపై ఇండియా తీర్మానానికి సోవియట్ రష్యా తిరస్కృతి

ఐక్యరాజ్యసమితి కార్యాలయం, న్యూయార్క్, అక్టోబర్ 30— అణ్వస్త్ర పరీక్షల నిషేధం సమస్యపై ఇండియా, యుగోస్లేవియాలు ప్రతిపాదించిన రాజీ తీర్మానాన్ని సోవియట్ యూనియన్ నేటి రాత్రి తిరస్కరించింది.

ఐక్యరాజ్య సమితిలో ప్రధాన ప్రతినిధి "అణ్వస్త్ర పరీక్షలను ... నిషేధించేయ ... " ... అణ్వస్త్ర ... కంట్రోల్ ... కోరాలి. ... ఇండియా, యుగోస్లేవియాల ...

ఆగ్నేయ ఆసియా రక్షణ వ్యవస్థ

ఇండియాను చేర్చుకోవాలని డాక్టర్ ఇనాం సూచన

... అక్టోబర్ 30— ఇండియాను ... ఆగ్నేయ ఆసియా ... సభ్యుడు ... అని ...

శ్రీ ఎం. సి. చాగ్లా

... అక్టోబర్ 30— అమెరికాలో ఇండియా రాయబారిగా ... శ్రీ ఎం. సి. చాగ్లా ... నేడు చేరారు.

జోర్డాన్ నది పశ్చిమ తీరంలో ఇజ్రాయిల్ సైన్య సమీకరణ

దాడి నెదుర్కొనడానికి యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ బలాల సర్వ సమాయత్తత

కైరో, అక్టోబర్ 30—

గత 48 గంటలలోను ఇజ్రాయిలీ సాయుధ బలాల సమీకరణ జరిగినట్లు కయిరోకు అందినవిగా వార్తలు రావడంతో యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ సైన్యాలు నేడు పోరుకు సమాయత్తమై వుండవలసిదిగా ఉత్తరువు చెయ్యబడినవని తెలియవస్తున్నది.

జోర్డాన్ పశ్చిమ తీరాన్ని ఆనుకొనివున్న నీరైబా ప్రాంతంలో ఇజ్రాయిలీ బలాల కదలిక ఎక్కువ జరుగుతూ వుందనే ఈ వార్తలు తెలుపుతున్నాయి.

జోర్డాన్‌పై ముట్టడికే ఇజ్రాయిలీ బలాల సమీకరణ జరుగుతున్నదో, లేక, జోర్డాన్ రాజు హుస్సేన్‌కు వ్యతిరేకంగా అక్కడి నాజర్ అభిమానులైన శక్తులు తిరుగుబాటు చేస్తే, ఎదుర్కొనడానికే జరుగుతున్నదో స్పష్టం కావడం లేదని యిక్కడి పరిశీలకులు తెలుపుతున్నారు. అయితే, బ్రిటన్, ఫ్రాన్సుల నుంచి కొత్తగా సేకరించుకొన్న ఆయుధాలతోను, విమానాలతోను ఇజ్రాయిలీ సాయుధ బలాలు బలపడినవని పరిశీలకులు అన్నారు.

నీరైబా రంగంలో ఇజ్రాయిలీ సైన్యాల కదలిక కేవలం దృష్టి మళ్లించడానికే వేసిన ఎత్తు అయివుంటుందని, ఉత్తర సిరియా ప్రాంతంపైనే ముట్టడి జరపవచ్చునని యిక్కడి సైనిక నిపుణులు విశ్వసిస్తున్నారు.

నీరైబా, జెరూసలెం ప్రాంతాలలోను, ... ప్రాంతంలోను ఇజ్రాయిలీ సైన్యాల కదలిక ... 'అల్ అహ్రామ్' అనే ఈజిప్షియన్ పత్రిక ప్రచురించింది.

ఇజ్రాయిలీ చర్యలను బ్రిటన్ ప్రోత్సహిస్తున్నదని ఈ పత్రిక ఆరోపించింది.

జోర్డాన్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవాలని ఇజ్రాయిలీ ప్రధాని శ్రీ డేవిడ్ బెన్ గురియన్ ... 'అల్ గొంహూరియా' పత్రిక ...

"ఇజ్రాయిల్‌లో ఏమి జరుగుతున్నదీ మేము గమనిస్తూనే వున్నాము. ... విజయం ..." అని కూడా ఈ పత్రిక పేర్కొన్నది.

ఆంధ్రప్రదేశ్ స్థాపన వార్షికోత్సవ సందర్భమున ఆంధ్ర ప్రజానీకానికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు!

పి. వి. రాజన్ & కో,

శ్రేష్ఠమైన సూపీరియర్ మద్రాసు స్నఫ్ & ఏ. ఏ. బిజ్. మూలం ముక్కుపొడి తయారుచేయువారు.

P. V. RAJAN'S SUPERIOR MADRAS SNUFF

ఆరక్కోణం (N. A. dt.), మద్రాసు-1

SWASTIK.

పోలితేనె సంచులు

ట్యూబింగులు అండ్ సీట్లు

మీ స్యాకింగు సమస్యలను తీర్చును. అన్ని సైజులలోను, గేజిలలోను సరసమైన రేట్లలో లభించును.

తయారు చేసేవారు:

ఎస్. జి. ఇండస్ట్రీస్

60, చిన్నతంబి వీధి, మద్రాసు-1.

పాదముల గజ్జి

3 రోజుల్లో నయమగును

మీకు వైరియై తీరంచేంతగా మీ పాదములకు గజ్జి, జిల, మంట అధికంగా వున్నదా? చర్మము పగిలి, బొట్టులేచి, నెత్తురు కారుతుంటుందా! ఈ చర్మవ్యాధులకు నిజమైన కారణము సామాన్యంగా పిలవబడే అల్లెట్ పాదాలు, సింగపూరుగజ్జి, డోబీగజ్జి మున్నగువాటిని ప్రపంచమంతటా వ్యాపింపజేయు ఒక విధమైన క్రిమిజాతి. ఆ క్రిములను సంహరించినగాని యీ బాధలు తొలగవు. కొత్తగా కనిపెట్టబడిన నిక్సోడెర్మ్ (NIXODERM) అనే మందు 7 నిమిషములలో గజ్జిని ఆపును. 24 గంటలలో క్రిములను చంపును. 3 రోజులలో తిరిగి చర్మమును మామూలుగా బాగుపరచును. నిక్సోడెర్మ్ (NIXODERM) అమోఘంగా పనిచేయును. పాదములమీద గజ్జితోపాటు అది శరీరంమీది మొండిరకం ఎగ్జిమా, మొటిమలు, ఆక్నే, బొబ్బలు, తామర మున్నగువాటినికూడా కుదుర్చును. లేనిచో, ఖాళీ అట్టపెట్టె పంపిన యెడల డబ్బు వాపసుచేయబడును. నేడు (NIXODERM) తెచ్చుకొని చర్మవ్యాధుల మూలకారణము నిర్మూలించండి.

Nixoderm

నిక్సోడెర్మ్

చర్మవ్యాధులకు.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

ప్రకటన చేయడంలో ఉత్తేజకరమైన నూతన భావము. రోజా ఒకగంటసేపుకష్టపడితే అదనంగా నెలకు రు. 250/— సంపాదించవచ్చును. వివరములకు: బాక్స్ నం. 366, కేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు—2.

ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజీ, మచిలీపట్టణం. ప్రభుత్వమువారిచే B.E., డిగ్రీకు సమానముగా రికగ్నయిజుకాబడిన A.M.I.E. పరీక్షలన్నింటికిని అనగా STUDENTSHIP, A.M.I.E. SEC. A See B., (సివిల్, మెకానికల్) పరీక్షలకు అనుభవశాలులును, ఉన్నత విద్యార్హతలుగల ఇంజనీర్లు ప్రొఫెసర్లచేమంచి శిక్షణ, ఎప్రెంటిస్ షిప్, ప్రాక్టికల్ ట్రెయినింగ్ ఇవ్వబడుచున్న కాలేజి ఆంధ్రప్రదేశ్‌లో ఇది ఒక్కటియే. పి. యు. సి., ఇంటర్, బి. ఏ., బి. ఎస్‌సి. లు చదివినవారు 4, 3, 2 సం.లలో కోర్సు ముగించగలరు. సెప్టెంబరు పరీక్షలలో పాస్ అయినవారి కొరకు ప్రత్యేక కోర్సు 12—11—58 నుండి ప్రారంభము. మా ఉపాధ్యాయవర్గమే మీయొక్క విజయమునకు గ్యారంటీ. ప్రిన్సిపాల్‌కు వ్రాసిన వివరములు ఉచితముగా పంపబడును.

ఎస్. టి. జ్ఞానప్రకాశం, M.E., A.M.I.E., ప్రిన్సిపాల్,

రి. సూపరింటెండింగ్ ఇంజనీయరు.

టెండరు నోటీసు

ఉయ్యూరు పంచాయతీ

ఉయ్యూరు పంచాయతీ ఏరియాలో ఈ దిగువ సుదహరించిన రోడ్ల పనులు వగైరా చేయుటకు గాను సీలువేసిన దరఖాస్తులో టెండర్లు 6—11—58 తేదీ సా. 3 గం. వరకు ఉయ్యూరు పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే యీయబడును. సదరు టెండర్లు అదే తేదీ సా. 3—30 గం. లకు టెండరుదార్ల యెదుట తెరువబడును. ఎస్టిమేటు విలువపై నూటికి రు. 5 —లు ధరావతు చెల్లించవలెను. టెండరు షరతులు, ఇతర వివరములు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

1. సాంబ చెరువు రోడ్డు మెటలు వేయుట. ఎస్టిమేటు రు. 1750/— డిపాజిట్టు రు. 90/—
2. బోరింగు బావికి ప్లాటుఫారం కట్టుట. ఎస్టిమేటు రు. 560/— డిపాజిట్టు రు. 30/—
3. గూడెం రోడ్డు రిపేరు చేయుట. ఎస్టిమేటు రు. 650/— డిపాజిట్టు రు. 35/—
4. పాకీవాళ్ల చీపుళ్లు వగైరా సప్లయి చేయుట. డిపాజిట్టు రు. 10/—

(సం) వి. సత్యన్నారాయణ చౌదరి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆంధ్రప్రభ

ఎడిటర్ నార్ల వెంకటేశ్వరరావు

1958 నవంబర్ 1, శనివారం

ఆంధ్రాభ్యుదయం

ముక్కోటి ఆంధ్రులను ఒకే సూత్రం తో బంధించి, ఆంధ్రాభ్యుదయానికి ప్రధానావలంబనమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నేటితో రెండేళ్ళు నిండి మూడవ సంవత్సరం ప్రారంభమౌతున్నందుకు మనసార ఆనందించని ఆంధ్రుడుండడు.

కొన్ని శతాబ్దాలుగా వేరైయున్న ఆంధ్రజాతి సమైక్యతను గురించీ, సమగ్రాంధ్ర రాష్ట్రం ఆర్థికాభ్యుదయాన్ని గురించీ రాష్ట్రావతరణకు ముందు ఎవరికెట్టి అనుమానాలున్నా, గత రెండు సంవత్సరాలనుండి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన బహుముఖాభివృద్ధి ఆంధ్రులకే కాక, యావద్భారతీయులకు గర్వకారణమనడం అతిశయోక్తి కాదు.

ఏమాత్రం పొగడ్తలకు అలవాటు పడని కేంద్ర ప్రభుత్వం హోంశాఖామంత్రి శ్రీ గోవింద వల్లభపంత్ ఇటీవల హైదరాబాద్‌లోని సనత్‌నగర్ పారిశ్రామిక కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ దేశంలోని ఇతర ప్రాంతాలకు ఆహార ధాన్యాలను అందజేసి అమూల్యమైన సహాయం చేస్తున్నందుకు ఆంధ్ర ప్రజలను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభినందించారు.

అదే సందర్భంలో మంత్రి పండిట్ పంత్ నుడివిన ఈ క్రింది పల్కులు గమనించ దగినవి: "ఆంధ్రప్రదేశ్ నిర్మాణం వల్ల రాష్ట్ర సాధన సంపత్తి అధికతరమై మరింత వేగంగా అభ్యుదయాన్ని సాధించడానికి వీలౌతున్నది. ఆంధ్ర, తెలంగాణాలు వేరైన పక్షంలో ఇటి అభివృద్ధి సాధ్యమయ్యేది కాదు."

"పుత్రోత్సాహము తండ్రికి పుత్రుడు జన్మించినపుడు పుట్టదు, జనులా పుత్రుని గని పొగడగ పుత్రోత్సాహంబు నాడు పొందును సుమతీ" అని సుమతీ శతకకారుడు చెప్పిన మాటలను ఈ సందర్భంలో స్ఫురణకు తెచ్చుకొంటున్నందుకు మనం స్తోత్రప్రియుల మనుకోనక్కరలేదు.

గోదావరి, కృష్ణ, తుంగభద్ర, పెన్నా, వంశధారాది నదుల తరుగని జలసంపదచేనేమి, రేలవల్ల చెమటలోడ్చి పాటుబడగల తెనుగు కృషీవలుని చాకచక్యంవల్లనైతేనేమి ఆహార విషయంలో ఆంధ్రప్రదేశ్ కనీసం దక్షిణ భారతానికి అన్నపూర్ణగా పేరుపొందింది. కృష్ణా, గోదావరులకు సంబంధించిన నాగార్జున సాగర్, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణంతో, అభ్యుదయకరమైన భూసంస్కరణల అమలుతో అచిర కాలంలోనే ఆంధ్రప్రదేశ్ అశేష భారతావనికి ఆహార స్వయంసమృద్ధిని చేకూర్చిపెట్టడం ఊహాగానం కాజాలదు.

కమ్యూనిటీ ప్రాజెక్టులు, జాతీయ విస్తరణ కార్యక్రమాల విషయంలోకూడా ఆంధ్రప్రదేశ్ మొదట కొంత వెనకబడినా గడచిన రెండు మూడేళ్లలో మొత్తం దేశంలోనే అది అగ్రస్థానం వహించినట్లు పై శాఖలకు చెందిన కేంద్ర మంత్రులే అంగీకరించారు.

రాష్ట్రావతరణ మహోత్సవ సందర్భంగా ప్రజలకు సందేశమంపుతూ గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ పేర్కొన్నట్లు రాష్ట్రంలోని 20 జిల్లాలలో జిల్లా పంచాయతీ సమితులను నెలకొల్పి పరిపాలనా వికేంద్రీకరణకు సయితం యావద్భారతానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే మార్గదర్శకమైంది.

ఇటీవల జరిగిన లెజిస్లేటివ్ కౌన్సిల్ నిర్మాణంతో ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ సర్వాంగీణమని చెప్పవచ్చు. ఆంధ్ర సాహిత్య అకాడమీ, ఆంధ్ర నాటక అకాడమీలు సారస్వత, కళావీథులలో ఆంధ్ర సంస్కృతికి మెరుగులు దిద్దగలవని ఆశిస్తున్నాము.

వీటన్నిటిని మించి, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతీయులకు గల పరస్పర అవిశ్వాసాలను సమయజేసుకుని, స్వల్పకాలంలోనే యావదాంధ్రజాతి సమైక్యతకు చక్కని పునాదులు నిర్మించుకోగల్గడం ప్రశంసనీయం. ఆంధ్రకాంగ్రెసువాదులలోమురాలు అంతరించాయని ఈ మధ్య రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు చేసిన ప్రకటనకు హర్షించని వారుండరు.

ఇన్నివిధాల ఆంధ్రప్రదేశ్ పురోగమనం సౌష్ఠవంగా కొనసాగుతున్నా, పారిశ్రామికాభ్యుదయంపట్ల, విశేషించి భారీ పరిశ్రమల విషయంలో ఆంధ్రప్రదేశ్ వెనుకపడి వుండడం శోచనీయమే. దేశంలో వివిధ ప్రాంతాల మధ్యగల వ్యత్యాసాలను తొలగించి, వెనుకబడిన ప్రదేశాలకు ప్రాధాన్య మివ్వాలని, వ్యవసాయానికి పరిశ్రమలకు సమన్వయం సాధించాలని పండిట్ గోవింద వల్లభపంత్ మొదలైన కేంద్ర మంత్రులే అంగీకరించడంచేత పరిశ్రమల విషయంలో ఆంధ్రుల వాంఛలను సఫలపరచడం వారి కర్తవ్యం.

భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణ సూత్రానికి అంకురార్పణ చేసినవారు ఆంధ్రులు. భాషాధారక రాష్ట్ర నిర్మాణం జాతి సమైక్యతకు భంగకరం కాదనీ, ప్రజాస్వామ్య విధానానికీ, దేశాభ్యుదయానికీ సహాయకరమనీ ఆంధ్రులే నిరూపించగల్గడం ముదావహం.

ఈ శుభతరుణంలో ఆంధ్రరాష్ట్ర సంసిద్ధికి తోడుపడిన మహనీయుల నందరను సంస్మరించుకొనడం మన విధాయకం.

'ప్రజాస్వామ్య రక్షణకు సమైక్య భావాన్ని దృఢ పరచుకొనాలి'

విజయవాడ సన్మాన సభలో శ్రీ రఘురామయ్యగారి ప్రసంగం

విజయవాడ, అక్టోబర్ 23— "దేశంలోని యువకులు ప్రజాస్వామ్య వాతావరణంలో పెరుగుతున్నారు. భారతదేశం అపారమైన ప్రతిష్ఠ, గౌరవాలను అనతికాలంలోనే సంపాదించుకున్నది. వీటిని నిలబెట్టుకోవాలంటే జాతి, కుల, మత భేద భావాలను విస్మరించాలి. ఈ భేదాలున్నంతవరకూ మనకు భవిష్యత్తులేదు. ఈ భేదాలు అంతరించినగాని దేశం ముందుకు పోజాలదు. ఇక మనకు ప్రజాస్వామిక పద్ధతిలో పరిపూర్ణమైన విశ్వాసం ఉంది. మన దేశంలో ప్రజాస్వామ్యానికి పునాది బాగానే పడ్డది అనే నమ్మకం కూడా ఉంది. ప్రధాని నెహ్రూగారి పూర్తి విశ్వాసం ఉండటంవల్ల, ప్రజాస్వామ్య జీవిత విధానం మనలో జీర్ణించిపోవటంవల్ల, దాని సాధక బాధకాలు తెలియటంవల్ల ఈ పద్ధతి ద్వారానే మనం పురోగమనాన్ని సాధించగలమనే ఆత్మ విశ్వాసం మనలో బలంగా ఉన్నది. అందువల్ల కొన్ని ఇరుగు పొరుగు దేశాలలో సంభవించిన విపరీత రాజకీయ పరిణామాలు అంతగా మనలను కలత పెట్టటానికి కించిత్తూ ఆస్కారంలేదు" అని భారత ప్రభుత్వ రక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు నిన్న రాత్రి యిక్కడ వక్కాణించారు.

విజయవాడ పట్టణ యువజన కాంగ్రెసు శ్రీ రఘురామయ్య గౌరవార్థం నిన్న రాత్రి స్థానిక ఎస్. కె. పి. వి. వి. హిందూ హైస్కూలు ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటైన వేదికమీద, సన్మాన సభను ఏర్పాటుచేసింది. లోకసభ సభ్యురాలు డాక్టర్ కొమర్రాజు అచ్చమాంబగారు అధ్యక్షత వహించారు.

పట్టణ యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వాండ్రాశి పోతన్న, శ్రీ రఘురామయ్యగారికి పూలమాలతో స్వాగత మిచ్చారు. శ్రీ పి. వి. రత్నంగారు యువజన కాంగ్రెసు తరఫున నూతన వస్త్రాలతో అతిథిని సత్కరించారు. అనంతరం యువజన కాంగ్రెసు తరఫున శ్రీ పిల్లా వెంకటరత్నం కవి సన్మాన పత్రాన్ని సమర్పించారు.

తరువాత దాసాంజనేయ బాలభక్త సమాజం, సర్వోదయ ఆర్ట్సు థియేటర్, వేణుగోపాల నాట్యమండలి, విజయవాడ వర్తక గుమాస్తాల సంఘం, సిటీ కన్వెయిన్స్ లేబర్ యూనియన్, ఇత్తడి—అల్యూమినియమ్ వర్తకుల సంఘం, బెజవాడ కమర్షియల్ సంఘం, ప్రింటర్ సంఘం, విజయవాడ బండ్ల సంఘం, గౌరీ శంకర నాట్యమండలి, బెల్లం వర్తకుల సంఘం, గిరిజన యువజన కాంగ్రెసు, బ్రాస్ వర్తకాల సంఘం, టెక్స్టయిల్ ఏజెంట్సు అండ్ ఇండెక్స్ట్ సంఘం, వస్త్రాల టోకు వ్యాపారుల సంఘం, నగల వర్తకుల సంఘం, వక్కిరాజుల సంఘం, సౌభాగ్య కళామందిర్, నెహ్రూ యువజన గ్రంథాలయం, కృష్ణాజిల్లా మోటార్ వర్కర్సు, శ్రీ రామబాల భక్త సమాజం, పట్టణంలోని వివిధ యువజన కాంగ్రెసు సేవాదళాలు, అనేక మంది వ్యక్తులు, ప్రజా సంస్థలవారు పూలమాలలతో సన్మానించారు.

"నవభారతి" ప్రధాన సంపాదకులు శ్రీ చదలవాడ పిచ్చయ్యగారు సన్మాన సభను ప్రారంభించారు.

శ్రీ కొత్త రఘురామయ్యగారు సన్మానానికి తమ సమాధానంలో యిలా చెప్పారు:

"దేశంలో పెద్దవాళ్లపని అయిపోయింది. వాళ్లను కలపటం మనలాటివారికి సాధ్యమయ్యే పనికాదు. ముఖ్యంగా యువకులు పదవీ వ్యామోహాన్ని, కుల, మత తత్వాలను వదలి, దేశాభివృద్ధికి హృదయపూర్వకంగా కృషి చేస్తే మనజాతికీ, నాగరికతకూ, సంస్కృతికీ సేవచేసినవారవుతారు. లేదా ద్రోహంచేసిన వారవుతారు. ఇదే యువజన కాంగ్రెసుకు నా సందేశం, నా సలహా.

"పాకిస్తాన్, బర్మా, థాయ్‌లాండ్ వంటి దేశాలలో సంభవించిన ప్రజాస్వామిక విరుద్ధ సంఘటనలను గురించి ప్రస్తావిస్తూ ఇలా చెప్పారు: "ఆయా దేశాల పూర్వ చరిత్రను పరిశీలిస్తే, వారిలో ప్రజాస్వామిక పద్ధతి జీర్ణించలేదనేది స్పష్టమవుతుంది. మనదేశ పరిస్థితే వేరు. నాకు తోచినంతవరకూ మన చరిత్రగానీ, సంప్రదాయంగానీ, మన నాయకుల ధోరణిగానీ, మన సైనిక శిక్షణ గానీ అటువంటి విపరీత స్థితికి దారితీసేది కాదని ఖచ్చితంగా చెబుతున్నాను. ప్రజాస్వామిక ప్రభుత్వ పద్ధతిని మనం రాజ్యాంగాన్ని నిర్ణయించుకొని అప్పుడే రెండు జాతీయ ఎన్నికలు జరుపుకున్నాము. మన దేశంలో ప్రజలదే సర్వాధికారం. ఈ మాట సోష్యంగా ఉండవచ్చు. ఆశ్చర్యంగా తోచవచ్చు. మనకు ప్రజాస్వామ్యంలో ఉన్న అనుభవం ప్రపంచంలో ఎవరికీలేదు. ప్రపంచంలోని ఏ దేశమూ నేటికోని రోజులలో పరోపజీవి పోటు పద్ధతిని గుర్తించని కాలంలో బౌద్ధ సంఘాలు ప్రజాస్వామిక రీతిని ఆచరణలో పెట్టినవనే విషయం మనకు అమరావతి స్తూపాల ద్వారా వ్యక్తమవుతున్నది."

పట్టణ యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బుద్ధా రాములు వందన సమర్పణతో సభ ముగిసింది.

విశాఖ, శ్రీకాకుళం వరదపీడిత ప్రాంతాలు

మంత్రుల పర్యటన

హైదరాబాద్, అక్టోబర్ 31— ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు, ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ జి. వి. నరసింగరావుగారు నేటి మధ్యాహ్నం ఇక్కడి నుంచి విమానంలో బయలుదేరి విశాఖపట్నం వెళ్లారు.

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలోని వరద పీడిత ప్రాంతాలను వీరు సందర్శిస్తారు. శ్రీ నరసింగరావుగారు నవంబర్ 2వ తేదీన, శ్రీ వెంకటరావుగారు నవంబర్ 6 వ తేదీన హైదరాబాద్‌కు తిరిగి వస్తారు.

అక్రాయ్ పన్నులు

హైదరాబాద్, సికిందరాబాద్ మేయర్లకు విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 30— ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్య మండలుల ఫెడరేషన్ వారు హైదరాబాద్, సికిందరాబాద్ మేయర్లకు, సికిందరాబాద్ కంటోన్మెంట్ బోర్డు ప్రెసిడెంట్‌కు సమర్పించిన ఒక మెమోరాండంలో అక్రాయ్ పన్నులను నిత్య జీవితావసర వస్తువు లన్నిటిపై విధించిన పక్షంలో పాత వ్యాపారాలు మారిపోగలవని పేర్కొన్నారు.

జంట నగరాలలో ప్రస్తుతం కొన్ని వస్తువులపై అక్రాయ్ పన్నులు వసూలు చేయబడుతున్నందువల్లనే కొత్త వ్యాపారాలు ప్రారంభించబడని వచ్చిందని, తెలియజేయబడింది.

పరిశ్రమలకు రావలసిన ముడి వస్తువులపై అక్రాయ్ పన్నులు విధించబడిన పక్షంలో జంట నగరాలలో అభివృద్ధి దెబ్బతిని కుంటుపడగలదని కూడా పేర్కొనబడింది.

సుంకములున్న పద్ధతిలో న్యాయమైన రేట్ల ప్రకారం అక్రాయ్ పన్నులు విధించిన పక్షంలో తమకు అభ్యంతరం లేదని, వస్త్రాలు, నూనెలు, పట్టు, బెల్లం, పాల పొడి, ఆహార ధాన్యాలు, విత్తనాలు, లోహాలు మున్నగు వస్తువులపై అక్రాయ్ పన్నులను విధించిన పక్షంలో కొత్త వార్తాలలోకి వ్యాపారాలు మళ్లించబడగలవని తెలియజేయబడింది.

1,20,000 గ్యాలన్‌ల కిరసనాయిల్ టాంక్‌లో దొంగతనం చేసినందుకు ముగ్గురు ఉద్యోగులు అరెస్టు చేయబడగా, వారిని తలకొక 2 వేల రూపాయల బెయిలుమీద బొంబాయి మేజిస్ట్రేట్ విడుదల చేశాడు.

శ్రీ కృత్తివెంటి వెంకటసుబ్బారావుగారికి జోహార్లు

ఏలూరు, అక్టోబరు 26— ఈ నెల 12 వ తేదీన మృతిచెందిన నటశేఖరులు శ్రీ కృత్తివెంటి వెంకటసుబ్బారావుగారికి జోహార్లర్పిస్తూ శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లుగారు యిలా ప్రకటిస్తున్నారు:

"శ్రీ కృత్తివెంటి వెంకటసుబ్బారావుగారు ఆంధ్రదేశమునకు చిరపరిచితులు. ఈయనకు 80 సంవత్సరాలు దాటినవి. బందరు డి. వి. సుబ్బారావుగారి కంపెనీలో, సురభి బందావారి సమాజంలో చాలా సంవత్సరాలు వున్నారు. సినిమాలలో గూడ నటించారు. ఈయన బహు శాంతమూర్తి. మంచి హెరాల్డ్‌సిన్సు. "ఫాల్ ఆఫ్ విజయనగర్" "చింతామణిలో" మరికొన్ని నాటకాలలో కూడా వేషధారణచేసి కీర్తి గడించారు. ఈయన బందరులో ఈ నెల 12 వ తేదీన పరలోకగతులైనారు. ఈయనకు ఇటీవల ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమీవారు గౌరవ వేతనం కూడా పంపుతున్నారు. ఈయన ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థించుచున్నాము".

జాతీయ రేవుల అభివృద్ధి సంఘ సమావేశం

శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రారంభోపన్యాసం

మద్రాసు, అక్టోబర్ 30 — నిన్న ఇక్కడ జాతీయ రేవుల అభివృద్ధి సంఘం 7వ సమావేశంలో కేంద్ర రవాణా, సమాచార సరఫరా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఇలా ప్రారంభోపన్యాసం చేశారు:

"జాతీయ రేవుల అభివృద్ధి సంఘం రాండ్లో 1957 ఆగస్టులో 6 వ సమావేశం జరిగిన తర్వాత ఈ సంఘం పునర్నిర్మించబడ్డది. కొత్త అధికార సభ్యులైన శ్రీ గోకుల్‌దాస్, శ్రీ మాస్టర్, శ్రీ నారాసింగ్ తో సహా సభ్యులందరికి స్వాగతం. ఈ సంఘంలో పూర్వం సభ్యులుగా ఉన్న శ్రీమతి మైత్రేయి బోసు, శ్రీ చెనాయ్, శ్రీ హాజి, శ్రీ సుర్వేలు చేసిన సేవ ప్రశంసనీయం.

"క్రిందటి సమావేశం జరిగిన అనంతరం విదేశాల నుండి రెండు నిపుణుల బృందాలు ఇండియాకు వచ్చి, మన రేవుల నిర్వహణ అభివృద్ధి కార్యకలాపాలను గురించి పరిశీలన జరిపాయి. కొలంబో ప్రణాళిక కింద బ్రిటిష్ ప్రభుత్వం 1957 అక్టోబరులో ఒక ప్రతినిధివర్గాన్ని పంపించింది. కలకత్తా, బొంబాయి, విశాఖపట్టణం, మద్రాసు రేవులను సందర్శించి, సరుకులను నౌకల కెత్తడం మొదలైన రేవు నిర్వహణ సమస్యలను గురించి సలహా యివ్వడం ఈ ప్రతినిధివర్గం కర్తవ్యం. తగినన్ని అనువైన రైల్వే వాగన్లను సమకూర్చి సరుకు రవాణా త్వరితంగా సాగేటట్లు చూడాలనీ, కస్టమ్సు నిబంధనలను సులువు చేయాలనీ, డిమరేజి పెంచాలనీ, ఇతోధికంగా యంత్ర సాధనాలు ఏర్పాటు చేయాలనీ, బెర్తులు మొదలైనవి అవసరానికి తగినట్లు ఏర్పాటు చేయాలనీ ఈ ప్రతినిధివర్గం తమనివేదికలో సూచించింది. కార్మికుల సహకారం సాధించకుండా తొందరపడి పెద్దఎత్తున యంత్రాలను ప్రవేశపెట్టవద్దని కూడా ప్రతినిధివర్గం హెచ్చరిక చేసింది. ప్రతినిధివర్గం కొనవలసిందిగా సిఫార్సు చేసిన పరికరాలను కొనడానికి రవాణా కార్యదర్శి నాయకత్వాన ఒక ప్రత్యేక కొనుగోలు సంఘాన్ని నియమించడం అయింది. ఈ సంఘం చాలా సామగ్రికి ఆర్డర్లు యిచ్చింది.

"ఆయా డిపార్టుమెంటుల అధిపతుల కార్యకలాపాలను సమన్వయపరచే నిమిత్తం రేవు సంస్థలలో జనరల్ మేనేజర్లను నియమించవలసిందనీ, ఇలా చేసినట్లయితే ట్రస్టుల అధ్యక్షులకు తీరిక చిక్కి, ప్రధాన విధానాల విషయంలో ఎక్కువ శ్రద్ధ వహించడానికి అవకాశం ఏర్పడగలదనీ బ్రిటన్‌నుంచి వచ్చిన ప్రతినిధివర్గం ఒక ముఖ్యమైన సిఫార్సు చేసింది. ఈ సిఫార్సు ప్రకారం మొదట కలకత్తాలో డైరెక్టర్ అన్న పేరుతో ఆట్టి అధికారి నౌకర్ని నియమించడం జరిగింది. ఈ ప్రయోగం జయప్రదం అయినందున రెండు నెలల క్రిందట బొంబాయి రేవులోకూడా జనరల్ మేనేజరును నియమించడం జరిగింది. అవసరమైనప్పుడు ఇతర రేవులలో కూడా అట్టి అధికారులను నియమించడం అవుతుంది.

"ఇక రెండవ ప్రతినిధివర్గం సంగతికి వద్దాం. ఈ నిపుణుల బృందాన్ని ప్రపంచ బ్యాంకు పంపించింది. దీనికి రోటర్‌డామ్ రేవు సంస్థ చీఫ్ ఇంజినీర్ సాస్యూమా నాయకుడు. కలకత్తా, మద్రాసు, విశాఖపట్నం, బొంబాయి రేవుల అభివృద్ధి పథకాలకుగాను మొత్తం 40 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందనీ, ఇందు కవసరమైన విదేశద్రవ్యాన్ని ఋణంగా యివ్వవలసిందనీ, బ్యాంకుకు దరఖాస్తు పెట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంలో రేవుల అభివృద్ధి ప్రాజెక్టులను స్వయంగా పరిశీలించడానికి ఆ ప్రతినిధివర్గం ఇండియా వచ్చింది. ఈ ప్రతి నిధివర్గం ఇండియాకు వచ్చి బాంకుకు తమ నివేదిక సమర్పించిన అనంతరం బ్యాంకుతో ఋణం విషయమై రాయబారాలు జరపడానికి ఒక ఉద్యోగి బృందాన్ని అమెరికాకు పంపించడం జరిగింది. ఈ రాయబారాలు సఫలమయాయనీ, 1958 జూన్ 25వ తేదీన బ్యాంకు, కలకత్తా, మద్రాసు రేవు అధికారుల మధ్య ఒడంబడికలు కుదిరాయనీ సభ్యులకు విదితమే. అయా విదేశీ ద్రవ్యాలలో కలకత్తా రేవు అధికారులకు 290 లక్షల డాలర్లు, మద్రాసు రేవు అధికారులకు 140 లక్షల డాలర్లు ఋణం మంజూరు చేశారు. ఈ రెండు రేవుల అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన విదేశీ ద్రవ్యం అంతా ఈ విధంగా లభించింది.

జాతీయ మంచినీటి సరఫరా పారిశుధ్య పథకం

న్యూఢిల్లీ, అక్టోబర్ 28— జాతీయ మంచినీటి సరఫరా పారిశుధ్య సౌకర్యాల కల్పన పథకం నిర్వహణకు ద్వితీయ ప్రణాళికలో కేటాయించిన ధనం పూర్తిగా వినియోగమయ్యేటట్లు చేయడానికి ప్రణాళికా రచనా సంఘంలో చర్చలు జరిపే నిమిత్తం స్థానిక స్వపరిపాలన వ్యవహారాల మండలి ఒక ఉపసంఘాన్ని నెలకొల్పింది.

ఈ ఉపసంఘంలో ఈ క్రింది రాష్ట్ర ప్రభుత్వాల స్థానిక స్వపరిపాలనా మంత్రులు సభ్యులు: శ్రీ ఐ. డి. జలాన్ (పశ్చిమ బెంగాల్), శ్రీ మనెక్‌లాల్ సి. షా (బొంబాయి), శ్రీ మోహన్‌లాల్ (పంజాబ్), శ్రీ విచిటర్ నారాయణ్ శర్మ (ఉత్తరప్రదేశ్), శ్రీ బి. ఎ. మాండ్లాయ్ (మధ్యప్రదేశ్), శ్రీమతి లూర్దమ్మాళ్ సైమన్ (మద్రాసు). వీరు ఈ వారం ప్రణాళికా రచనా సంఘంవారిని కలుసుకున్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ అధ్యక్షతను యిక్కడ ప్రారంభమైన కేంద్ర మండలి సమావేశం పై ఉపసంఘాన్ని నెలకొల్పాలని ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సమావేశం నిన్నటితో ముగిసింది.

మంచినీటి సరఫరా పారిశుధ్య కార్యక్రమానికి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మొదట కేటాయించిన మొత్తం పూర్తిగా ఖర్చుమయ్యేటట్లు చేయాలనీ, నగరాల నీటి సరఫరా, మురుగు నీటి సౌకర్యాల పథకాలకు సబ్సిడీ రూపంలో ధన సహాయం చేయాలనీ, ప్రణాళికా రచనా సంఘానికి నచ్చచెప్పాలని కోరడం జరిగింది. ప్రణాళిక రచయితల సంస్థ తయారుచేసిన నమూనా నగరాల ప్లానింగ్ శాసనంపై సభ్యులు వెల్లడించిన అభిప్రాయాలను ఈ సమావేశం పరిశీలించింది. కేంద్ర, ప్రాంతీయ నగరాల ప్లానింగ్ సంస్థలు రాష్ట్రాల నగరాల ప్లానింగ్ సంస్థలను, పరిగణన పొందిన ఉత్తర సంస్థలను త్వరలో సమావేశపరచి, ఈ సమస్యకు సంబంధించిన అన్ని

హత్యచేసిన నేరానికి మరణశిక్ష

సెషన్స్ జడ్జి తీర్పు ఆమోదిస్తూ హైకోర్టు నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 30— [illegible] హైకోర్టు [illegible] ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి తీర్పు చెప్పింది.

ఈ డివిజన్ బెంచిలో న్యాయమూర్తులు శ్రీ ఉమామహేశ్వరం, శ్రీ సుంబశివరావు నాయుడు గార్లు వున్నారు.

ప్రతి సమ్మందంలోను ఈ కేసు త్వరితంగా పరిష్కరింపబడినందుకు న్యాయమూర్తులు తమ సంతృప్తి ప్రకటించారు.

యలమంచిలి, అక్టోబర్ 26— శారద నది వరద బాధితుల సహాయార్థం శ్రీ సి. వి. సూర్యనారాయణరాజు (ఎం. ఎల్. ఏ.) గారి అధ్యక్షతను ఏర్పడిన సంఘంవారు స్థానికంగా బియ్యం సేకరిస్తున్నారు. సదరు అధ్యక్షుడు వరజద బాధితులకు సహాయం చెయ్యవలసిందిగా కోరుతూ విరాళములు వరద నివారణ సంఘాధ్యక్షునిపేర పంపవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇంతవరకు విరాళము లిచ్చిన దాతల పేర్లు: శ్రీ సి. వి. సూర్యనారాయణరాజు రు. 116 —లు శ్రీ ఒరుగంటి సోమసుందరం రు. 116 —లు యిచ్చారు. ఇంతవరకు చేరిన రు. 632 —లు వసూలైనవి.

అంశాలను పరిశీలించి సిఫారసులను చేయించాలని ఈ సంస్థ నిర్ణయించింది.

పెద్ద నగరాలను ఆధునిక పద్ధతులలో అభివృద్ధి చేయవలసిన తరుణం వచ్చినదనీ, స్థానిక సంస్థలను ప్రణాళికలు రూపొందించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలు కోరాలనీ, ఇందు నిమిత్తం తృతీయ ప్రణాళికలో చాలినన్ని ఋణాలు, సబ్సిడీలు మంజూరు చేయాలని ప్రణాళికా రచనా సంఘాన్ని కోరాలనీ ఈ సమావేశం అభిప్రాయ పడుతున్నది.

స్థానిక సంస్థల క్రింద పథకాల నిర్వహణ, విధానాల నిర్ణయాలకు ప్రత్యేక శాఖలను నెలకొల్పుతూ 1916 వ సంవత్సరపు మునిసిపాలిటీల చట్టాన్ని సవరించాలని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన ప్రతిపాదనను హర్షించి, దీని విషయమై రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలేయాలని నిర్ణయించారు.

స్థానిక సంస్థలలో అల్మాయుషీ ఉద్యోగాలను నిర్వహించేవారికి ఒక శిక్షణ సంస్థను నెలకొల్పాలని సిఫారసు చేశారు. స్థానిక స్వపరిపాలనా విషయాలలో విదేశాలలో శిక్షణ పొందడానికి ఫెలోషిప్పులను ఇవ్వాలన్న సూచనను పరిశీలించి ప్రస్తుతం ఏర్పాట్లే కొనసాగాలని నిర్ణయించారు. 20 వేలకు పైన జనాభా గల పట్టణాల లోని గత 5 సంవత్సరాల సమాచారం సేకరించాలని కూడా సూచించారు.

భారతదేశ స్థానిక స్వపరిపాలనా దర్శినిని తయారుచేసి ప్రచురించడానికి ఏ అంశాలను గురించిన సమాచారం కావాలో నిర్ణయిస్తే, వాటిని సమకూర్చే విషయం పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరవచ్చుననీ, కేంద్ర, ఆరోగ్యమంత్రిత్వశాఖ 1956 లో ప్రచురించిన "భారతదేశ రాష్ట్రాలలో స్థానిక స్వపరిపాలనా నిర్వహణ" అన్న గ్రంథానికి తాజా సమాచారం చేర్చి ప్రచురించాలనీ, స్థానిక సంస్థలు మాస పత్రికలు ప్రచురించే విషయాన్ని పరిశీలించాలని ఈ సమావేశం సిఫారసు చేసింది.

అధికార వికేంద్రీకరణ జరగాలని శ్రీ దే అభ్యర్థన

న్యూఢిల్లీ, అక్టోబర్ 29— "ప్రజాస్వామిక సంస్థలను క్రింది స్థాయిలో నెలకొల్పేటట్లయితే వ్యయంతో నిమిత్తం లేకుండా వాటిని పటిష్ఠం చేయాలి. ఈ వ్యవస్థలో పంచాయతీలకు ప్రత్యేక స్థానం వుంది. ప్రస్తుతం స్థానిక స్వపరిపాలన సంస్థలుగా వున్న పంచాయతీలు భవిష్యత్తులో స్థానిక స్వయం అభివృద్ధి సంస్థలుగా వ్యవహరించాలి. ఇందు నిమిత్తం అభివృద్ధికి సంబంధించిన అన్ని పనులను వాటికి అప్పగించాలి" అని కేంద్ర సమాజ వికాస మంత్రి శ్రీ యస్. కె. డే స్థానిక స్వపరిపాలనా కేంద్ర మండలి చతుర్థ సమావేశంలో నేడు మాట్లాడుతూ పై విధంగా అన్నారు.

దేశంలోని ప్రజాస్వామిక సంస్థలను గురించి ప్రస్తావిస్తూ, పార్లమెంటు, రాష్ట్ర శాసన సభలు పార్టీ ధోరణిలో వ్యవహరిస్తున్నాయనీ, శాసన సభల దిగువ స్థాయిలో ప్రజల సంస్థలనేవి లేవనీ, జిల్లాబోర్డులు సక్రమంగా పని చేయనందున వాటిని రద్దు చేస్తున్నారనీ, అనేక కారణాలవల్ల పంచాయతీలకు అధికారాలు, బాధ్యతలు అప్పగించడానికి గట్టి ప్రయత్నం జరగలేదనీ శ్రీ డే చెప్పారు.

సమాజ వికాస కార్యక్రమ నిర్వహణ సంస్థ బ్లాకుల స్థాయిలో జాతీయాభివృద్ధి నిర్వహణ శాఖ అన్నింటి కన్నా సమన్వయపరుస్తూ, సమర్థవంతంగా పని చేస్తున్నందున జిల్లా బోర్డులకు, పంచాయతీలకు జరిగే రద్దంత సహాయం కూడా ఉపసంహరించే అవకాశం ఏర్పడిందనీ, ఈ కార్యక్రమం తొలి దశలో త్వరగా పనులు జరగాలన్న ఉత్సాహంకొద్దీ ఈ అధికారులకు ఎక్కువ అధికారాలు ఇవ్వడం జరిగిందనీ, తత్ఫలితంగా అధికార సంస్థలు బలహీనమైపోయాయనీ శ్రీ డే అన్నారు. స్థానిక సంస్థలకు ఎక్కువ అధికారాలను ఇచ్చి ఈ పరిస్థితిని తొలగించాలనీ. పంచాయతీలు, సమితులు, బ్లాకు సలహా సంఘాలలో దేశాంతర సభ్యులను మెహతా పరిశీలక బృందం సిఫార్సు చేసిందనీ, పంచాయతీ సమితులను నెలకొల్పడానికి పెక్కు రాష్ట్రాలు చర్యలు తీసుకున్నాయనీ కూడా ఆయన చెప్పారు.

ప్రభుత్వ వ్యవస్థ సాధ్యమైనంత వరకు ఈ సంస్థల నిర్వహణలో జోక్యం కల్పించుకోరాదనీ, నిర్ణయాలు పంచాయతీ స్థాయిలో జరగాలి గాని ప్రభుత్వ సంస్థలు చేయరాదనీ, సరాయి జోక్యం లేకుండా ఇవి వ్యవహరించేట్లు చూడాలనీ సమాజ వికాస మంత్రి సూచించారు. పంచాయతీలు భారతదేశంలోని వివిధ రిపబ్లిక్కులుగా వ్యవహరించేట్లుగా తృతీయ ప్రణాళికను రూపొందించాలని, మనకు సుమారు 5,00,000 పంచాయతీ రిపబ్లిక్కులు ఏర్పడగలవని అన్నారు.

"పంచాయతీల కొత్త పాత్ర జాతీయ విధానం కావాలి"

స్థానిక స్వపరిపాలనా కేంద్ర మండలి సిఫారసు

న్యూఢిల్లీ, అక్టోబర్ 30— పంచాయతీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వోద్యోగి ఆయి పంచాయతీలో ఒక సభ్యుడై ఆ గ్రామానికి చెందిన గౌరవ కార్యదర్శిని నియమించాలా? అన్న విషయంపై స్థానిక స్వపరిపాలనా కేంద్రమండలి సమావేశం ఆఖరు రోజున తర్జనభర్జనలు జరిగాయి. ప్రణాళికా రచనా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ వి. టి. కృష్ణమాచారి, ప్రణాళికా రచనా సంఘం సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ ఈ చర్చలలో పాల్గొన్నారు. కేంద్ర సమాజ వికాస మంత్రి శ్రీ యస్. కె. డే. అధ్యక్షత వహించారు.

పంచాయతీ కార్యకర్తల నియామక సమస్యను రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి వదిలేయాలని అయితే ఒక నిర్వహణ బృందం ఈ సమస్యను పరిశీలిస్తే బాగుంటుందని ఈ సమావేశం సిఫార్సు చేసింది.

శ్రీ వి. టి. కృష్ణమాచారి తమ ప్రసంగంలో సమాజ వికాస కార్యక్రమానికి సంబంధించిన కొన్ని అంశాలను వివరించారు. దేశంలో దారిద్ర్యాన్ని, వ్యాధులను నిర్మూలించడానికి గ్రామ పురోభివృద్ధి కృషిని సమన్వయ పరచడానికి ఈ కార్యక్రమాన్ని తలపెట్టారనీ, సాంఘిక సమైక్యాన్ని సాధించి, ప్రజలను సమష్టి కృషికి ఉత్తేజపరచడానికి యిది ముఖ్య సాధనమని అన్నారు.

శ్రీ బల్వంత్‌రాయ్ మెహతా గ్రామ సంస్థల ప్రాముఖ్యాన్ని వివరించారు. స్వాతంత్ర్యాన్ని ప్రజలు పూర్తిగా అనుభవించాలంటేను, ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠం చేయాలంటేను అధికార వికేంద్రీకరణ అవసరమని చెప్పారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలం ముగిసేలోపుగా దేశంలోని గ్రామాలన్నింటికి పంచాయతీ పాలనా సౌకర్యాలు వుండాలని ఈ మండలి పునరుద్ఘాటించింది. పంచాయతీల నూతన పాత్రను జాతీయ విధానంగా పరిగణించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దానికి కట్టుబడి వుండాలని ఈ మండలి అంగీకరించింది. ప్రస్తుతం పంచాయతీల పట్ల వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది తగిన శ్రద్ధ కనపరచడం లేదనీ, ప్రభుత్వ దృష్టికోసు, ప్రజలు తదితరుల దృష్టిలోనూ పంచాయతీల ప్రతిష్ఠను పెంపొందించడం అత్యావసరమనీ, ఆర్థిక సహాయం చేసినంతమాత్రాన సరిపోదనీ, పంచాయతీలకు అధికారాలు యివ్వాలనీ, సమన్వయ కలాపాలను నిర్వహించే వివిధ స్థాయిల ఉద్యోగులు ముఖ్యంగా జిల్లా కలెక్టర్లు, బ్లాకు అభివృద్ధి ఉద్యోగులు పంచాయతీల విషయంలో ప్రత్యేక ఆసక్తి కనపరచాలనీ ఈ మండలి అభిప్రాయపడింది.

నిర్వహణ ఉపసంఘాల ఏర్పాటును పూర్తిగా అంగీకరించి అవి పంచాయతీలను పటిష్ఠం చేసుకోడానికి, సాంఘిక సమైక్యాన్ని సాధించడానికి విశేషంగా తోడ్పడగలవన్నది. పెద్ద పంచాయతీలున్నచోట్ల వాటిని చిన్నవిగా విడగొట్టి కొత్త పంచాయతీలను నెలకొల్పడానికి సజాతీయ జనాభా సాంద్రత సూత్రాన్ని పాటించాలన్న విషయాన్ని ఈ సమావేశం అంగీకరించింది.

పాంచీలు, సర్‌పాంచీల శిక్షణ కార్యక్రమాన్ని గురించి ఈ సమావేశం చర్చించింది. జిల్లా పంచాయతీ ఆఫీసర్లకు శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పాలని సమాజ వికాస మంత్రి చేసిన సూచనకు ఈ సమావేశం హర్షాన్ని ప్రకటించింది.

అయితే, బొంబాయి విశాఖపట్టణం రేవుల విషయం బాంకు పరిశీలించలేదు. విశాఖపట్టణం రేవును స్వతంత్ర చట్టబద్ధమైన రేవు సంస్థగాక కేంద్ర ప్రభుత్వమే నిర్వహిస్తోంది గనుక ఈ రేవు విషయం ప్రపంచ బ్యాంకు పరిశీలించలేదు. అయితే అమెరికా అధ్యక్షుని ఆసియా అభివృద్ధి నిధి నుంచి లభించే రెండు కోట్ల రూపాయల సహాయంతో విశాఖ పట్టణం రేవు కొంతవరకు అభివృద్ధిపరచి, ఆ రేవు గుండా ఖనిజాల ఎగుమతులను పెంపొందించడానికి వీలవుతుంది. మనకున్న సాధన సంపత్తితోనే విశాఖపట్టణం రేవును ఇతర విధాల కూడా అభివృద్ధి పరచడానికి వీలు కాగలదని ఆశిస్తున్నాను.

బొంబాయిలో ప్రధాన రేవు కాల్వలో పూడిక తీయించడం, ప్రిన్సెస్, విక్టోరియా రేవులను ఆధునీకరించడం ఈ రెండు పథకాల నిమిత్తం ఋణం యివ్వవలసిందిగా ప్రపంచ బ్యాంకును కోరగా, ఈపథకాలను యింకా సమగ్రంగారూపొందించలేదనే కారణంతో బ్యాంకు ఋణం యివ్వ డానికి నిరాకరించింది. పథకాలను బ్యాంకుకు సమర్పించడానికి వీలుగా త్వరలో తుది మెరుగులు దిద్ది వాటిని ఖాయపరచవలసిందని ట్రస్టీలను నేను కోరాను. బొంబాయి రేవుకు ఒక సెక్షన్ డ్రెడ్జర్లు కాండ్లాతోపాటు మరికొన్ని చిన్న రేవులలో వినియోగార్థం మరో మూడు డ్రెడ్జర్లను కొనుగోలు చేయడానికి వీలుగా 50 లక్షల డాలర్ల విదేశ ద్రవ్య సహాయాన్ని మనం పొందుతున్నాము.

కాండ్లా, కొచ్చిన్ రేవుల అభివృద్ధి విషయమై కూడా ప్రభుత్వం శ్రద్ధ వహిస్తోంది. కాండ్లా రేవు అభివృద్ధి కార్యక్రమంలో ప్రథమ ఘట్టం కింద నాలుగు బెర్తుల నిర్మాణం, యితర సౌకర్యాల ఏర్పాటు యించుమించు పూర్తి అయింది. అదనంగా మరో రెండు బెర్తుల నిర్మాణం ప్రారంభించాము. ప్రణాళికలోని కొచ్చిన్ రేవుకు సంబంధించిన పథకాలు 1960 వ సంవత్సరం మధ్యలోగా పూర్తి కాగలవని ఆశించవచ్చును.

కలకత్తా పరిసర ప్రాంతం సారీ శాసికంగా చాలా అభివృద్ధి నెందింది. గనుక ఆ ప్రాంతంలో మరొక పెద్ద రేవును నిర్మించడం అవసరమని ప్రపంచ బ్యాంకు ప్రతినిధివర్గం సూచించింది. ఈ సిఫార్సును ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించి కొత్త రేవును ఎక్కడ ఏర్పాటు చేయాలి అనే విషయమై పరిశీలన ప్రారంభించింది. సమితి సాంకేతిక సహాయ సంస్థకు చెందిన ఇద్దరు, ముగ్గురు ప్రవీణుల సహాయంతో ఈ పరిశీలన సాగించాలని ఉద్దేశించాము.

ఇక చిన్న రేవుల అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఋణాలు ఇచ్చి తగు సాంకేతిక సహాయం చేస్తోంది.

చిన్న రేవులలో పూడికను తీయించే నిమిత్తం రెండు కోట్ల రూపాయలు ఖర్చుతో మూడు డ్రెడ్జర్లను, కొన్ని సర్వే లాంచీలను, ఇతర సామగ్రిని కొనదలచాము. ఇందుకు అవసరమైన విదేశ ద్రవ్యాన్ని అమెరికా ఎగుమతి దిగుమతి బ్యాంకు సమకూర్చగలదని ఆశిస్తున్నాను.

ఖనిజాల ఎగుమతులను పెంపొందించి, విదేశ ద్రవ్యాన్ని యితోధికంగా సంపాదించేందుకు వీలుగా కొన్ని చిన్న రేవులను అభివృద్ధి పరచడం అవుతుంది. చిన్న రేవులలో వేటిని తృతీయ ప్రణాళికా కాలంలో అభివృద్ధిపరచాలో నిర్ణయించడానికి ఒక కమిటీ ఏర్పాటు చేయబడింది. ద్వితీయ ప్రణాళికా కాలంలోకూడా కొన్ని రేవులను అభివృద్ధిపరచే విషయం కమిటీ పరిశీలిస్తుంది. ఇప్పుడు తలపెట్టిన రేవుల అభివృద్ధి కార్యక్రమాలన్నీపూర్తి అయితే, రేవుల సరుకు రవాణా శక్తి 4 కోట్ల టన్నులకు పెరగగలదని చెప్పవచ్చును."

రేవు కార్మికుల విషయం ప్రస్తావిస్తూ, కార్మికుల సహకారం లేనిదే రవాణాలను పెంపడం సాధ్యం కాదనీ, దేశంలో ఇటీవల రేవు కార్మికులు జరిపిన సమ్మె పరిష్కారం అయిన తర్వాత, ఇండియా ప్రభుత్వం కార్మికుల కోర్కెలను విశాలదృష్టితో అంగీకరిస్తూ జూలై 20 వ ఒక తీర్మానం చేసిందనీ, మన రేవులను సమర్థంగా నిర్వహించడంలో కార్మికులు సంపూర్ణంగా సహకరించగలరని ఆశిస్తున్నామనీ అన్నారు.

ప్రతిపట్టణంలో నాటకశాల

నిర్మింపచెయ్యడానికి ప్రయత్నిస్తున్నామని శ్రీ రామకృష్ణరాజుగారి వివరణ

ఏలూరు, అక్టోబర్ 24— ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ అధ్యక్షులు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు నిన్న మధ్యాహ్నం కళాక్షేత్ర భవనంలో స్థానిక శ్రీ త్యాగరాజ గానసభ 11 వ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ గురుకుల పద్ధతిమీద ఆరితేరిన విద్వాంసుల సంగీత శిక్షణ విద్యాలయాలు స్థాపించి నడిపే సంస్థలకు ఆర్థిక సహాయం చెయ్యడానికి ప్రభుత్వం వెనకంజ వేయడంటూ వక్కాణించారు.

స్థానిక జిల్లా జడ్జి శ్రీ పి. మోహనరావుగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ రామకృష్ణరాజుగారు కళాక్షేత్ర భవనానికి రాగానే శ్రీ త్యాగరాజ గానసభ అధ్యక్షులు శ్రీ వల్లూరి జగన్నాథరావుగారు, సభ్యులు స్వాగత మిచ్చి పూలహారంవేసి సత్కరించారు.

శ్రీ శీర్ల బ్రహ్మయ్యగారు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారి బహుముఖ సేవను, అందులో ముఖ్యంగా కళాకారులుగ, లలితకళలకు చేస్తున్న అపార సేవను గురించి చెప్పి సభ్యులకు పరిచయం చేశారు.

శ్రీ త్యాగరాజ గానసభ కార్యదర్శి శ్రీ కంభంమెట్టు వెంకటసుబ్బారావుగారు అధ్యక్షులు శ్రీ పి. మోహనరావు, శ్రీ రామకృష్ణరాజుగార్లను పుష్పహారాలంకృతులను చేసి స్వాగత మిచ్చారు. ప్రత్యేకంగా శ్రీ రాజుగారికి గానసభ తరఫున సన్మాన పత్రమును చదివి సమర్పించారు.

సన్మాన పత్రంలో అకాడెమీ సభ్యత్వంలో గాన సభల ప్రాముఖ్యం ఒకవంత గుర్తిస్తూ, ఆ సభలకు అకాడెమీలో ప్రాతినిధ్యం, ప్రభుత్వ మివ్వకపోవడం శోచనీయమని, గాన, నృత్య నాటకాల అభివృద్ధికై స్థాపింపబడి యథోచితంగా సేవజేయుచున్న మా గాన సభకు ప్రత్యేక మందిరం లేకపోవడంచేత అనేక వ్యయ ప్రయాసలకులోనై బాధపడుచున్నామని, మా గాన సభను అనుబంధ శాఖగా చేర్చుకొని, మా మందిర నిర్మాణానికి ఆర్థికంగా సహాయం చేయవలసిందిగా కేంద్ర సంగీత నాటక అకాడెమీవారికి దరఖాస్తు పెట్టుకొన్నామని, తమ దరఖాస్తు మంజూరు చెయ్యడానికి సహాయం చెయ్యవలసిందని కోరారు.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు తమ కిచ్చిన స్వాగతానికి, సన్మాన పత్రానికి సమాధానమిస్తూ యిలా అన్నారు:—

"లలితకళల అభివృద్ధికి ప్రోత్సాహమిచ్చి కృషి చేయడానికి ఆంధ్ర సంగీత నాటకఅకాడెమీ ఏర్పాటు చేయబడింది. ఆ ఉద్దేశాలను ఎట్లా అమలుపరచాలనేది ఒక పెద్ద ప్రశ్నగా ఉంది. నాటకాలు ఆడడానికి ప్రదర్శన శాలలు లేకపోవడంచేత సమాజాలు నానాటికి సన్నగిల్లి పోతున్నాయి. నాట్య, నాటిక, కళ క్షీణించు పోతున్నది. ప్రతి పట్టణంలోను ఒక నాటకశాల నిర్మాణం చాలా అవసరంగా కనబడుతోంది. అకాడెమీ ఈ నాటకశాలల నిర్మాణంకోసం పురపాలక సంఘాల ద్వారా చేయించడానికి కృషి చేస్తోంది. మీ ఏలూరు కళలకు, కళాకారులకు నాటకాలకు చాలా ప్రసిద్ధి. అలాంటి ఈ పట్టణంలో నాటక ప్రదర్శనాలకు ప్రత్యేకంగా నాటకశాల లేకపోవడం చాలా విచారకరం. మీ పురపాలక సంఘం యీ నిర్మాణానికి పూనుకొంటుందని నేను ఆశిస్తున్నాను.

"గాన సభకు ఆంధ్ర సంగీత నాటక అకాడెమీలో ప్రాతినిధ్య మివ్వలేదు. అందులో నాకు బాధ్యత ఉందని సన్మాన పత్రంలో ఉదహరించారు. సభ్యులను నియమించడంలో నాకు ఏమాత్రం జోక్యంలేదని మనవి చేస్తున్నాను. అధ్యక్షుడుగా చివరిదశలో నన్ను నియమించడం జరిగింది. ఆ బాధ్యత అంతా ప్రభుత్వమే వహించింది. అయినప్పటికి తాత్కాలికంగా ఏర్పాటు చేయబడిందని, సంగీత సభలు, నాటక సంఘాలు యీ అకాడెమీకి అనుబంధ సంఘాలుగా చేరి తగిన సభ్యత్వం సంఖ్య పెరిగినప్పుడు ఎన్నికలను జరిపి అకాడెమీనే నడపాలని నిబంధనలలో తెలుపబడిఉన్నదని మనవి చేయదలచాను. కాబట్టి సంఘాలు, కళాకారులు యిది గుర్తుంచుకొని మంచు కొని లలిత కళల అభివృద్ధికోసం పాటుపడాలని నేను కోరుతున్నాను.

"మీ గానసభ మందిర నిర్మాణం గురించి కేంద్ర సంగీత నాటక అకాడెమీలో నావే దగినంత సహాయం తప్పకుండా చేస్తానని విన్నవింపు కొంటున్నాను. సంగీత విద్యను నేర్పడానికి పాఠశాలలను, గురుకుల పద్ధతిని, మంచి విద్వాంసులను బోధకులుగా నియమించి పనిచేసే సంస్థలకు ప్రభుత్వం ఆర్థికంగా సహాయం తప్పకుండా చేయగలదని మీకు మనవి చేస్తున్నాను."

ఆకివీడు, అక్టోబర్ 26— ఆకివీడు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ కె. సింహాచలం శ్రీ మున్షి సాహెబ్, చెరుకువాడ పంచాయతీ అధ్యక్షులు శ్రీ సుబ్బరాజు, శ్రీ పాపోలు అరవాలు రావుగార్లు కొల్లేరు వరద ప్రాంతాలను ఆకివీడు పరిసర ప్రాంతాలను చూచి వచ్చారు. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ కె. సింహాచలంగారు వరద నష్టాలను గురించి శ్రీ జిల్లా కలెక్టర్‌కు సబ్ కలెక్టర్‌కు తెలియజేశారు.

RKC బనియన్లు
RATHNA KNITTING Co.,
TIRUPUR.

మద్రాస్ ఇండస్ట్రియల్ ఇన్‌వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్.,
38, వైట్స్ రోడ్డు, రాయపేట, మద్రాసు-14.
ఫిక్సెడ్ డిపాజిట్లు [illegible]
ఫిక్సెడ్ డిపాజిట్లకు మా వడ్డీ రేట్లు ఈ క్రింది విధంగా వుంటాయి:
1 సం. లు వడ్డీ 4¼%
2 ,, ,, 4½%
3 ,, ,, 4¾%
4 నుంచి 20 సం. లు ,, [illegible]
1-11-58 నుండి [illegible]
3 నుంచి 12 సం. లు వడ్డీ 6%
ఈ ఫిక్సెడ్ డిపాజిట్లకు, క్యాష్ [illegible] ఈ క్రింది బ్యాంకు బ్రాంచీలలో [illegible] ట్రాన్స్‌ఫరు చేయబడును.
1. ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.
2. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు లిమిటెడ్.
3. బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్.
4. యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్.
5. కెనరా బ్యాంక్ లిమిటెడ్.
6. కెనరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్ సిండికేట్ లిమిటెడ్.
7. దేవకరన్ నాంజీ బ్యాంకింగ్ కంపెనీ లిమిటెడ్.
8. ఇండో కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్.
9. బ్యాంక్ ఆఫ్ [illegible] లిమిటెడ్.
మీరు వాడుకొనేందుకు సర్టిఫికెట్ ఫారాలు సప్లయి చేయబడును. దరఖాస్తులకు రూల్సు ఫారములకు వ్రాయండి.
శ్రీ ఎస్. రాజరత్నం, సెక్రటరీ.


ధాతుపుష్టికి...... నరముల పటుత్వమునకు
పండిత నోరి రామశాస్త్రులవారి
జీవనవటి
ఆయుర్వేద నిలయము, విజయవాడ-1.

With Lustrous Hues that do not fade
By dexterous Hands so strongly made
The 'Jaga' Buttons, the favourite of all,
Are Sought and Bought by one and all.
Jaga
BUTTONS
REGD TRADE MARK Nº 162408
"జగా" నట్ & ప్లాస్టిక్ గుండీలు
అందము ★ ఆకర్షణ ★ మన్నిక
[illegible]
ఆంధ్రప్రదేశ్‌కు ఏజంట్లు:
[illegible] పో. బా. నం 109, [illegible]
JBI
AP
ది జగా బటన్ ఇండస్ట్రీస్, లిమిటెడ్
మేట్టుపాళయం రోడ్డు-కోయంబత్తూరు
ఫోన్ 2321 పోస్టు బాక్సు నం. 519

ఆంధ్రప్రదేశ్ అవతరణ వార్షిక శుభసమయమున ఆంధ్రప్రదేశ్ నందలి మా అభిమానులకు, ఖాతాదారులకు [illegible] మా హృదయపూర్వకాభి వందనలు.


గంగా బ్రాండు
చేనేత గుడ్డలు
మా ప్రత్యేకతలు:
* లుంగీలు
* మల్ నం: G. 51 & G 71
* ధోవతులు నం: 6000
* చీరలు: 'వసంతమాల', 'రత్నమాల' & లాని
★
[illegible]
వ్యాపారస్తులు సంప్రదించవలసినది:
N. ANNAMALAI MUDALIAR,
HANDWOVEN CLOTH MERCHANT, ERODE.
AP

బిట్ టెండరు నోటీసు

[illegible] 15-11-58 వ తేదీ ఉ. 4 గం. [illegible]

1. [illegible]

ధరావతు సొమ్ము రు. 2260/-
టెండర్లు ఫారము రు. 5-10
[illegible] 5-11-58 [illegible]

2. [illegible]

ధరావతు సొమ్ము రు. 1500/-
టెండర్లు ఫారము రు. 5-10
[illegible] 5-11-58 [illegible]

(సం) సూపరింటెండింగ్ ఇంజనీర్,
ధవళేశ్వరం సర్కిల్.
ధవళేశ్వరం, 10-10-58.

స్త్రీలు మూత్రాశయముల నిస్సత్తువచే బాధపడుదురు
సిస్టిస్, పైలిటిస్ వంటి సాధారణ మూత్ర పిండముల రుగ్మతచే 35 సం॥ వయస్సు దాటిన స్త్రీ పురుషులు శక్తిని, ధాతుపుష్టిని కోల్పోవుదురు. ఇట్టి మూత్ర పిండముల వ్యాధి అపాదించినపుడు వెన్నుపోటు, కీళ్ల, కండరములలోని నొప్పి, చురుకు నొప్పి, మంట, దురదతో మూత్రము వెడలుట, రాత్రిగాని పగలుగాని తరచు మూత్ర విసర్జన, కాళ్లు నొప్పివుండి తుదకు నిద్రలేమిని, శక్తి హీనతను కలిగించును. తరచు చలి, జ్వర లక్షణములు కనుపించును. ఇట్టి మూత్ర పిండ వ్యాధులను ఎదుర్కొనుటకు మరియు మూత్ర పిండములను ఉత్తేజపరచుటకు 30 సం॥ నుండి లక్షలాది జనులు దీనిని ఉపయోగించుచున్నారు. యీ రోజే మందుల షాపునుండి సిస్టెక్సు (CYSTEX) తెప్పించుకొనండి. అది ఎంత త్వరగా గుణమిచ్చునో మీకే తెలియును.

మీర్జాకు ఉద్వాసన

(1వ పేజీ తరువాయి)

[illegible] జనరల్ అయూబ్ ఖాన్ అన్నారు.

[illegible] ఇటువంటి అధికారులు అవసరం కావలెనని అయూబ్ ఖాన్ అన్నారు.

నేషనల్ కన్వెన్షన్ సిద్ధం చేసి, కొత్త రాజ్యాంగ పత్రాన్ని తయారు చేయడానికి ఒక బోర్డును నెలకొల్పడానికి ప్రతిపాదనలను వివరిస్తూ జనరల్ మీర్జా చేసిన ప్రకటన సంగతి ప్రశ్నించగా, మీర్జాకు స్థిరమైన అభిప్రాయాలు లేనే లేవని, తనకు స్థిరమైన అభిప్రాయాలు కలవని జనరల్ అయూబ్ ఖాన్ అన్నారు.

తాము ప్రస్తుతం అనుసరిస్తున్నది కూడా ప్రజాస్వామ్యమే నని, ప్రజలు ఈ విధానాన్ని పూర్తిగా హర్షిస్తున్నారని, ప్రజల క్షేమాన్ని కోరియే ఈ విధానం అనుసరించబడుతున్నదని, వెనుకటి తప్పుల తక్కెడ విధానాన్ని సవరిస్తున్నామని అన్నారు.

సైన్యం అధికారంలో వున్నంత కాలం అది అనుసరిస్తున్న విధానాలు తమకు నచ్చకపోయినా, ఆ సంగతి వెల్లడించడానికి ప్రజలు భయపడవచ్చును కదా అని విలేకరి సూచించగా, "వారెందుకు చెప్పలేరు. వారిని మేము కాల్చివేయబోవడం లేదుగా" అని అయూబ్ ఖాన్ అన్నాడు.

జన బాహుళ్యం చాలా భయపడిపోయిందని తను అనుకొంటున్నానని ఆ విలేకరి తిరిగి అనగా, "జనా బాహుళ్యం పిచ్చి నెధవలు" అని అయూబ్ ఖాన్ అన్నాడు.

పాకిస్తాన్‌కు ప్రెసిడెంట్ పరిపాలన నిర్వహించే వంటి పద్ధతి ప్రభుత్వమే అవసరమని తను అనుకొంటున్నానని, ఇప్పటి వరకు అమలులో వున్నట్టి పద్ధతి ప్రభుత్వం (ప్రెసిడెంట్‌కు, ప్రధానికి మధ్య అధికారాన్ని పంపిణీ చేయడం ద్వారా లోకభూయిష్ఠంగా తయారైందని అన్నారు.

ఒక్కరే సర్వాధికారిగా వుండడం మంచిదని, అమెరికాలో వున్నట్టి పద్ధతి ప్రభుత్వం వంటిదే కూడా పాకిస్తాన్‌లో ప్రస్తుతం అమలులోనికి వచ్చినట్టిది మరింత కట్టుదిట్టంగా వుండగలదని ఆయన అన్నాడు.

ఒక్కసారి ఒకరిని ఎన్నుకున్న తర్వాత ఏదేవదే అతనికి అవరోధాలు కల్గించకుండా, అతనిని పదవి తొలగించడానికి ప్రయత్నించకుండా, ఆయన ఇష్టం వచ్చినట్టు పరిపాలన సాగించడానికి స్వేచ్ఛ ఇవ్వాలని కూడా అయూబ్ ఖాన్ అన్నాడు.

పాకిస్తాన్‌లో ప్రస్తుతం అమలులోనికి వచ్చినట్టి ప్రభుత్వం ఫ్రెంచి ప్రభుత్వ పద్ధతిని పోలి వుండగలదని అయితే పాకిస్తాన్‌లో ప్రెసిడెంట్ ఇంకా సర్వాధికారాలు కలిగి వుండగలదని కూడా ఆయన అన్నాడు.

విస్తృతమై, పూర్తిగా న్యాయం జరగడమే ఉపకరించగల బ్రిటిష్ పద్ధతి న్యాయవిధానాన్ని సవరించవలెనని ప్రారంభంలో తను చేసిన ప్రకటనను వివరిస్తూ, చిన్న చిన్న కేసులన్నీ త్వరితంగా పరిష్కరించబడేటట్టు చూడాలని, పాకిస్తాన్‌లో ఆదినుంచి అమలులో వున్న జిర్గా పద్ధతిని గ్రామాలలోని వివాదాలను పరిష్కరించవచ్చునని అయూబ్ ఖాన్ అన్నాడు. బ్రిటన్, అమెరికా, ఇతర యూరోపియన్ దేశాలలో వున్న న్యాయ విధానాలను న్యాయశాస్త్ర నిపుణులు పరిశీలించగలరని కూడా ఆయన వెల్లడించాడు.

ఒకటి రెండేళ్లలోనే పాకిస్తాన్ ఆహారం విషయంలో స్వయంపోషకం కాగలదని వివరిస్తూ, అదనంగా వున్న భూమిని ఎలా వినియోగించాలన్న సమస్య గురించి, ఇంకా ఎక్కువగా భూమిని ఎలా సేద్యం చెంతకు తీసుకొని రావాలన్న సంగతి గురించి కమిషన్ విచారణ జరుపుతున్న దన్నాడు.

భూస్వామ్య సంస్కరణలను గురించి ప్రస్తావిస్తూ, ఇవి అందరికీ న్యాయంగా వుండాలన్నదే తన అభిప్రాయ మన్నాడు.

సింధునదీ జలాలు

పశ్చిమ పాకిస్తాన్‌లో సేద్యం పూర్తిగా నదీ జలాల మీదనే ఆధారపడివున్న సంగతి వివరిస్తూ పాకిస్తాన్‌కు రావలసిన నదీ జలాలను ఇండియా తరలించడంవల్ల పాకిస్తాన్‌కు అమిత ప్రమాద స్థితి కలిగిందని, ఈ సంగతి ప్రస్తుతం ప్రపంచ బ్యాంకి పరిశీలిస్తున్నదని చెబుతూ ఈ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావలెననియే తాము కోరుతున్నామని, అయితే పాకిస్తాన్‌కు [illegible] వస్తున్న నీరు ఇక ముందు కూడా రాకపోతే పాకిస్తాన్‌లో విశేషమైన ప్రాంతం ఎడారిగా మారిపోగలదని, అప్పుడు తమకు తోచిన చర్య తీసుకొనడం తప్ప, ఇంకే మార్గం వుండదని అయూబ్ ఖాన్ అన్నాడు.

ప్రస్తుతం ఇండియా నుంచి వచ్చే నదీ జలంతో సాగు అవుతున్న భూములకు ఇతరత్రా నీటి సరఫరా చేయడానికి ఉద్దేశించబడిన ప్రాజెక్టులు పూర్తి కావడానికి ఇంకా ఐదు, పదిహేను సంవత్సరాలు పట్టగలదని, అంతవరకు పాకిస్తాన్‌కు ఇండియా నదీ జలాలను సరఫరా చేసి తీరాలని, కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన డబ్బును ఇండియా చెల్లించి తీరాలని కూడా అయూబ్ ఖాన్ అన్నారు.

కాశ్మీర్ సమస్య

కాశ్మీర్ సమస్యను గురించి ప్రస్తావిస్తూ, ఇది సంతృప్తికరంగా పరిష్కారం కావలెనని వివరిస్తూ, కాశ్మీర్ సమస్య పరిష్కార మయ్యే పూర్వంమైనే పాకిస్తాన్ భద్రత, దాని మనుగడ పూర్తిగా ఆధారపడి వున్నవని అన్నారు. కాశ్మీర్ విషయమై పాకిస్తాన్ అతి తీవ్ర చర్యలు తీసుకొనవలసిన పరిస్థితి ఏర్పడితే దానికి బాధ్యత పూర్తిగా ఇండియాదే కాగలదని కూడా అయూబ్ ఖాన్ అన్నారు.

"తీవ్రతరమైన చర్యలు" అంటే "యుద్ధమే" నని మీ అభిప్రాయమా అని ఒక విలేకరి ప్రశ్నించగా "అవును" అని జనరల్ అయూబ్ ఖాన్ వివరించాడు.

యుద్ధమే సంభవిస్తే ఇండియా, పాకిస్తాన్‌లు రెండింటికీ వినాశకరం కాగలదని, [illegible] "మీరు ఇలా మీ [illegible] వుంటే, మీ దేశ [illegible] బాగుంటారా?" అని అయూబ్ ఖాన్ విలేకరి ప్రశ్నించారు. కశ్మీర్ ప్రజలు [illegible] ఆయుధాలు వున్నవని, ప్రస్తుతం వారు [illegible] పూర్తిగా [illegible] వుండగా [illegible] కూడా జనరల్ అయూబ్ ఖాన్ అన్నారు.

నెహ్రూతో చర్చలు

ఇండియా ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూతో మీరు మాట్లాడుతున్నారా అని ప్రశ్నించగా, అనేకమంది లోగడ ఆయనతో ముఖాముఖీ మాట్లాడి వున్నారని, తను గౌరవప్రదమైన ఒడంబడికకు రావడానికి ఆయన (నెహ్రూ) సిద్ధపడితే ఆయనను కలుసుకొనడానికి తాను సంతోషించగలనని అయూబ్ ఖాన్ అన్నారు. శాంతియుతమైన పరిష్కార మార్గాన్ని మాత్రమే కోరుతున్నామని తాము స్పష్టపరిచి వున్నామని, ఆయన కావాలనుకుంటే ఆ సంగతి తమకు తెలియజేయవచ్చునని కూడా అన్నాడు.

మీరు ఏర్పాటుచేసిన మంత్రివర్గంలో దేశంలో కెల్లా సమర్థులైన వారు వున్నారని మీరు అనుకుంటున్నారా అని ప్రశ్నించగా, తను అలాగే అనుకొంటున్నానని, దేశం సొంత కాళ్ళపై నిలబడగల స్థితిని చేకూర్చడంలో తనకు సహాయం చేయడమే తమ కర్తవ్యమని, తన మంత్రివర్గ సభ్యులకు తెలుసునని, వారు సమర్థులే గాక దేశభక్తులని జనరల్ అయూబ్ ఖాన్ అన్నాడు.

సైన్యం కూడా అవినీతికి పాల్పడవచ్చునని అనుకొంటున్నారా అని ప్రశ్నించగా, ఇంత త్వరితంగా అది జరగదని, ఇంతవరకు సైనిక దళాల నుంచి వచ్చివేసిందల్లా నలుగురు అధికారులు మాత్రమే నని, అదైనా తను, తన మంత్రివర్గ సభ్యులు మాత్రమే నని, మిగతా సైన్యం తన వ్యవహారాలను చక్కబెట్టుకొంటున్నదని, దాని విషయంలో సివిల్ ప్రభుత్వం జోక్యం కలిగించుకొనడం లేదని అన్నాడు.

ఎన్నాళ్ళు అధికారాన్ని మీరు నిర్వహించవలసి వస్తుందని అనుకొంటున్నారని ప్రశ్నించగా, సాధ్యమైనంత వరకు తక్కువ కాలమే అధికారాన్ని నిర్వహించాలని తను అనుకొంటున్నానని, యువకులు పైకి రావాలని తను అనుకొంటున్నానని అన్నాడు.

మీరు అంత ముసలివారు కాదుగా అని ఒక విలేకరి అనగా అయూబ్ ఖాన్ నవ్వాడు. (ఆయన వయస్సు 51 సంవత్సరాలు.)

ప్రెసిడెంట్‌గా మీరు ఎన్నుకోనబడ వలెనని అనుకొంటున్నారా అని ప్రశ్నించగా, వారికి తాను కావలెనంటే తనను ఎన్నుకోవచ్చునని, తను అందుకు సిద్ధంగా వున్నానని అన్నాడు.

రాజకీయ నాయకులను పీడించేందుకై వారిపై నేరాలు మోపి విచారణలు జరిపించే ఉద్దేశ్యం తనకు లేదని, చెబుతూ, అయితే వారు తప్పిదాలు చేసినట్టుగా తను సాక్ష్యం దొరికితే సామాన్యులు [illegible] మాదిరే వారు విచారించబడగలరని అయూబ్ ఖాన్ అన్నాడు.

ప్రస్తుతం నిరుద్యోగులైవున్న రాజకీయ నాయకు లందరూ ఏమిచేయాలని అనుకొంటున్నారని ప్రశ్నించగా, వారు కొంతకాలం జపతపాలు చేసుకొంటూ, లోగడ తాము చేసిన పాపాలను పరిహరించాలని భగవంతుని ప్రార్థించడం మంచిదని జనరల్ అయూబ్ ఖాన్ అన్నాడు.

అగ్రనాయక సమావేశం

కరాచీ, అక్టోబర్ 30—పాకిస్తాన్‌లో సైనిక శాసనం అమలులోనికి తేబడినప్పటి నుంచి ఏర్పడిన పరిస్థితులను సమీక్షించడానికి నేడు అగ్రనాయకుల స్థాయిలో సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి అయూబ్ ఖాన్ అధ్యక్షత వహించాడు. తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌ల గవర్నర్లు, ఆ ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు, విదేశాంగ మంత్రి మంజర్ ఖాదర్, దేశీయ శాఖ మంత్రి లెఫ్టినెంట్ జనరల్ కె. ఎం. షేక్‌లు హాజరైనారు. రెండు గంటలసేపు జరిగిన ఈ సమావేశంలో సైనిక శాసనం అమలులోనికి తేబడిన తర్వాత గైకొనబడిన చర్యలను గురించి, ప్రభుత్వ నిర్వహణలో అవినీతిని తొలగించడానికి అవి ఎంతవరకు ఉపకరించింది ముఖ్యంగా చర్చించబడినట్టు అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఆహార సమస్య కూడా ఈ సమావేశంలో చర్చించబడింది.

ఖుహ్రోపై అభియోగాలు

పాకిస్తాన్ ప్రభుత్వం మాజీ రక్షణ శాఖ మంత్రి మహమ్మద్ ఖుహ్రోపై ఫోర్జరీ, మోసం, బ్లాక్ మార్కెటింగ్ నేరాలు ఆరోపించబడినవి.

ప్రస్తుతం ఆయన నిర్బంధంలో వున్న సంగతి పాఠకులకు విదితమే.

కొత్తగా ఆయనపై ఆరోపించబడిన అభియోగాలలో గత మూడేళ్లుగా దొంగ పర్మిట్లతో ఆయన నాలుగు కార్లు కొన్నట్టు వివరించబడింది.

ఖుహ్రోను బెయిలుమీద విడుదల చేయాలని కోరుతూ కోర్టులో దాఖలు చేయబడిన అయిదవ దరఖాస్తు రేపు విచారణకు వస్తుంది.

కెనడా ప్రధాని ఢిల్లీ సందర్శన

నవంబర్ మూడవ వారంలో

(మన విలేకరి)

న్యూఢిల్లీ, అక్టోబర్ 30— ఇండియా, కెనడాల ప్రధానులు నవంబర్ మూడవ వారంలో న్యూఢిల్లీలో కలుసుకొని ప్రపంచ పరిస్థితిని గురించి పరస్పరంగా తమతమ అభిప్రాయాలను తెలుసుకుంటారని తెలుస్తున్నది.

ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలపై ఇండియా, కెనడా ప్రభుత్వాల అభిప్రాయాలు తరుచు ఒకే విధంగా వుండడం వల్ల ఈ చర్చలకు ఎక్కువ ప్రాధాన్య మీయబడుతూ వుంది.

కెనడా ప్రధాని శ్రీ జాన్ డీఫెన్ బేకర్ యూరప్, ఆసియా, ఆస్ట్రేలియా, న్యూజీలెండ్‌లలో 40,000 మైళ్ళ దూరం పర్యటన సాగిస్తున్న సందర్భంలోనే ఇండియాను దర్శిస్తారని ఒక వారం రోజులపాటు ఆయన న్యూఢిల్లీలో వుండవచ్చునని తెలుస్తున్నది.

ఎంపైర్ ప్రెస్ పెన్నీ రేటు రద్దు కావచ్చు

టెలిగ్రాఫ్ రేటుల చర్చలో స్వల్ప మెజారిటీతో నిర్ణయం

జెనీవా, అక్టోబర్ 30— [illegible]

[illegible] 98 [illegible] 27 [illegible]

[illegible]

కామన్వెల్త్‌లో పత్రికలకు తంతి ద్వారా పంపే వార్తలకు మాటకు ఒక పెన్నీ వంతున చార్జీలు వేసే రేటుకే ఎంపైర్ ప్రెస్ పెన్నీ రేటు అనిపేరు.

అంతర్జాతీయ టెలి కమ్యూనికేషన్స్ సమావేశం యిక్కడ సెప్టెంబర్ మాసాంతం నుంచి జరుపుతూ టెలిగ్రాఫ్, టెలిఫోన్ రేట్లను గురించి, నిబంధనలను గురించి చర్చిస్తూ వుంది. డిసెంబర్ మాసాంతానికి ఈ చర్చలు పూర్తి కాగల వనుకొంటున్నారు.

నికోసియా, అక్టోబర్ 30— సైప్రస్‌లో బ్రిటిష్ విధించిన నిర్బంధాలను, దౌర్జన్య వ్యతిరేక చర్యలను బ్రిటిష్ ఎత్తివేసేవరకు తాము దౌర్జన్యాలను సాగిస్తామని సూచిస్తూ గ్రీక్ సైప్రియెట్ దౌర్జన్యోద్యమం (ఇయోకా) నేడు కరపత్రాలు పంచి పెట్టించింది.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

[illegible] 25-11-58 వ తేదీ ఉ. 4 గం. [illegible] టెండర్లు [illegible]

టెండరు దాఖలుచేయు ఆఖరు తేది 15-11-58.

టెండరు ఫారమ్ వెల రు. 10-20
టెండరు ధరావతు సొమ్ము రు. 4000/-
[illegible] రు. 4000/-

(సం) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
[illegible]

రేపు సుఖపడాలంటే ఈ వేళ పొదుపు చేయండి
జీతాల రోజునే పొదుపు చేయండి.
చిన్న మొత్తాలు సెక్యూరిటీల రూపంలో దాచుకోండి
DA- 8 46

ఇంక్ అనకండి-క్వింక్ అని అడగండి

క్వింక్ ఒక్కటే, మీరు వ్రాయుచుండగా మీ పెన్‌ను శుభ్రపరచు సాల్వ్-X ను కలిగియున్న సిరా. [illegible]
2 ఔన్సులు, 20 ఔన్సులు సీసాలలో దొరకును.
పార్ అండ్ కంపెనీ లిమిటెడ్
[illegible] మద్రాసు-1.
K 2

పొడుగాటి నిగనిగలాడు వెంట్రుకలకు
రామతీర్థ బ్రాహ్మి ఆయిల్
స్పెషల్ నం. 1 (రిజిస్టర్డు) (ఆయుర్వేదౌషధము) వాడండి.
వెంట్రుకలకు, మెదడుకు అమూల్యమైన టానిక్కు.
వెంట్రుకలు రాలడం ఆపి కొత్తగా ఆరోగ్యవంతమైన వెంట్రుకలను పెంచి సహజమైన నలుపు రంగుకు మార్చును.

బట్టతలను పోగొట్టును. జ్ఞాపకశక్తిని పెంపొందించును. హాయిగా నిద్ర పట్టించును. అన్నిరుతువు లలోను ప్రతివారికి ప్రయోజనకరమైనది.
రు. 4/- పెద్దసీసా; రు. 2/- చిన్న సీసా. పోస్టేజి అదనం. వి.పి.పి.గా పంపబడదు. ఆరోగ్యంగాను, దృఢంగాను వుండడానికి ఆకర్షణీయమైన మా ఆసన చార్టు పటము కు వ్రాయండి. ఇందులో యోగాసనములు చూపబడినవి. పోస్టేజి కలుపుకొని రు. 2.50 మనీఆర్డరుద్వారా చెల్లించిన వారికి పంపబడును. ఈ ఆసనములను ఇంటివద్ద సులభంగా చేసుకొనవచ్చును.
శ్రీ రామతీర్థ యోగాశ్రమం
దాదర్ (సెంట్రల్ రైల్వే), బొంబాయి—14.
Phone: 62898. Grams: 'PRANAYAM' Dadar, Bombay.

చల్లని హాయిగొల్పు స్నానానికి!
ప్రీతి
(చంపక్)
బాత్ సోప్

BANGALUXMI PRODUCT
బంగ లక్ష్మి సోప్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్
7 నారంగి రోడ్, కలకత్తా-13

గోద్రెజ్
లంగరు ⚓ గుర్తు
కానుక
నవ్-తాళ్
కొత్త ఇత్తడి కప్ప తాళము
అన్నిరకముల శ్రేష్ఠమైన తాళములను నిర్మించుటలో 60 ఏళ్లకు మించిన అనుభవ సిద్ధమైన ఫలితంగా నిర్మించబడినట్టి కచ్చితమైన మరలు కూర్పుతోనున్న, బలిష్ఠమైన సొగసగు గోద్రెజ్ నవ్-తాళ్ కప్ప తాళమును దాని స్వంత చెవి మాత్రమే తెరచును.

★ ఇత్తడి లివర్‌లు మరియు కప్ప
★ ద్విగుణంగా బలపర్చబడిన నిర్మాణము
★ తాపడము కాని-అచ్చంగా యంత్రముతో నొక్కబడిన వొంపు కీలు
★ క్రోమియమ్ ప్లేటెడ్ తుప్పుపట్టని కొంకి
7 లివర్‌లు
సైజు: 2⅛"
రు. 8. 50 నయా పైసలు మాత్రమే
రికమ ఇంజనీరింగులో మార్గ దర్శకులు
గోద్రెజ్ షోరూములందున్ను స్టాకిస్టులు, హార్డ్‌వేర్ స్టోర్సులయందున్ను దొరుకును...

30 సంవత్సరాలుగా ఇనుప పెట్టెలు, ఉక్కు బీరువాలు, క్యాష్ బాక్సులు మొదలైన వాని తయారీలో ప్రసిద్ధి పొందిన సంస్థ. అనేక యోగ్యతా పత్రికలు పొందినవి

నాణ్యమైన సరుకు, మన్నికైన వస్తువులు, సరసమైన ధరలు
పేరు ప్రతిష్ఠలు లేని కంపెనీల సరుకు కొని నష్టపోకండి!
స్కీములు, లాటరీల పేరుతో మోసపోకండి!
బల్లూరాం అండ్ కంపెనీ,
(స్థాపితం: 1928)
హెడ్డాఫీసు: వెంగళరావుపేట [illegible] విజయవాడ-1
బ్రాంచి: 2-156 [illegible] మద్రాసు-1

ఆంధ్ర ట్యుటోరియల్ కాలెజి

రైలుపేట, గుంటూరు.

గ్రామ్సు: Tutorial :: ఫోను: 317

తరగతులు: బి. ఏ.; ఇ. కాం; ఇంటర్మీడియట్; ప్రీ యూనివర్సిటీ; మెట్రిక్యులేషన్: ఎస్. ఎస్. ఎల్. సి. 30 అక్టోబరు 1958 నుండి తరగతులు ప్రారంభము. ఫిజిక్సు, కెమిస్ట్రీ, జూ-ఆలజీ, బాటనీ లాబరేటరీలు, హాస్టలు వసతులు గలవు.

వివరములకు 25 నయాపైసల బిళ్ళలు పంపవలెను.

చతుర్వేదుల మల్లికార్జునరావు, ప్రిన్సిపాల్.

జయంతి ట్యుటోరియల్ కాలేజీ

నెం. 48, హారిస్‌రోడ్డు, పుదుపేట, మద్రాసు - 2.

'Phone: 84773.

జయంతి కాలేజీలో జయం నిశ్చయం

గత సెషన్ అతులిత ఫలితం.

అనేకమంది డిస్టింక్షనులతో ఉత్తీర్ణులు

మద్రాసు, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల

ఉన్నత విద్యలో ఉత్తమ శిక్షణ

ఈ కాలేజీ ప్రొఫెసర్లు-

అనేక సంవత్సరాల అనుభవంతో

ఆంతేరిన అధ్యాపకులు. మాటలు వేయునేల?—

ఈ విద్యాపీఠము

విద్యార్థుల కల్పకంబు - వినరా ఆంధ్రా!

ఈ క్రింది పరీక్షలకు చదివేవారికి సలక్షణమైన శిక్షణ

(I) Pre-University: (II) I.A: (III) I.A.Sc. (IV) B.A: (V) B.Sc:

సకల యంత్రసాధన రసాయన సంపత్తిగల లేబొరేటరీ

స్వగృహాలతో సాటిగా సర్వ సౌకర్యాలు గల హాస్టలు

1959 సం॥ మార్చి పరీక్షలకు

3-11-58 తేదీని క్లాసులు ప్రారంభం

"తామసించి వేయదగ దెట్టి కార్యంబు"

వెంటనే దరఖాస్తు పంపండి.

25 న. పై. స్టాంపు బిళ్ల పంపినవారికి కాలేజీని గూర్చిన సమగ్ర వివరములు గల ప్రాస్పెక్టస్ పంపబడును.

జయంతి లక్ష్మీనారాయణ, ఎం. ఏ., ప్రిన్సిపాల్

విజయ ట్యుటోరియల్ కాలేజి, విజయవాడ-2

తరగతులు :

B.A., Inter, P.U.C. Matric.)

వెంటనే మార్చి పరీక్షలకు తరగతులు ప్రారంభింపబడును.

మంచి లేబరేటరీ కలదు; సమర్థులైన ఉపాధ్యాయులు.

చక్కని శిక్షణ: మంచి ఫలితములు.

జేరగోరువారు ఆలస్యము చేయరాదు.

యల్ చిరంజీవిరావు (ఎం. ఏ.).

ప్రిన్సిపాల్.

USHA KNITTING COMPANY USHA BANIANS TIRUPUR

ఆంధ్రప్రదేశ్ నందలి మా ఖాతాదార్లకు అభిమానులకు హృదయపూర్వకాభినందనములు

బనియన్ రకములలో నాణ్యతకు, మన్నికకూ చిహ్నము.

ఉషా నిట్టింగ్ కంపెనీ,

కె. యస్. యస్. సి. హైస్కూలు రోడ్డు, తిరుప్పూరు. (దక్షి. ఐ.)

అనేక రంగులలో, అందమైన బొమ్మలతో, అచ్చువేసిన ఆఫ్‌సెట్ క్యాలెండర్లు సిద్ధముగా యున్నవి. వ్యాపారస్థులు, మాన్యుఫాక్చరర్లుమావద్దనుంచి మీకు నచ్చినవాటిని తీసుకొనండి.

ఏజంటు కావలెను।

ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయండి

THE CALENDAR PRESS

2-4-18, PALLIVASAL ST, SIVAKASI.

స్ట్రోజెక్స్‌పోర్టు, ప్రాహ, జెకోస్లొవేకియా

సిగ్మా పంపులు

- లిఫ్ట్ ఇరిగేషన్
- వాటర్‌వర్క్స్
- డ్రెయినేజి స్కీములు
- సుగర్ ఫ్యాక్టరీలు
- [illegible]
- సిమెంట్ ప్లాంట్స్
- పేపర్ మిల్స్
- కెమికల్ వర్క్స్
- గనులు,
- కొల్లిరీస్ వగైరా.

ఆర్డర్లకు ఇండియాలో వీరి ఏజంట్లను సంప్రదించండి:

నేషనల్ ఇంజనీరింగ్ కంపెనీ

(మద్రాసు) ప్రైవేట్ లిమిటెడ్

379 నేతాజీరోడ్డు ::: మద్రాసు - 1.

బ్రాంచీలు:

సికింద్రాబాద్—విజయవాడ—కాకినాడ—[illegible].

ప్రీ-యూనివర్సిటీ పరీక్షా ఫలితాలు

ఆంధ్రా యూనివర్సిటీ

వాల్తేరు, అక్టోబరు 29 — ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన 1958 సెప్టెంబరు నెలలో జరిగిన ప్రీ-యూనివర్సిటీ పరీక్షలలో క్రింది నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రకటించారు:

PRE-UNIVERSITY

FIRST CLASS 156 359 1428

SECOND CLASS 8 150 55 66 561 1058 69 1265 1900 74 2259 2403

THIRD CLASS 9 10 13 17 145 52 53 61 63 71 221 24 29 36 49 369 71 73 74 431 33 38 39 40 43 56 63 565 609 10 29 746 48 94 96 97 801 13 14 19 30 33 38 45 57 65 78 80

1050 51 54 59 71 74 81 90 95 1101 1284 1432 95 1510 22 25 28 33 35 1605 31 34 35 38 39 41 44 46 48 66 68 1864 72 1991

2009 10 11 13 81 82 99 2256 60 69 71 88 94 2384 89 90 92 95 96 99 2401 02 05 09 12 15 17

PART I

5 11 20 21 25 34 37 38 42 45 47 49 53 54 56 57 58 60 63 66 67 70 71 73 77 82 85 88 93 95 100 05 47 58 62 74 76 77 81 83 84 93 95 216 48 50 to 53 58 to 61 65 66 70 74 75 76 78 79 80 84 86 90 91 356 57 68 70 76 79 80 84 92 97 432 36 42 49 54 55 60 61 65 to 68 70 72 73 77 78 79 81 84 86 87 93 95 96 98 500 01 02 04 06 08 10 to 13 73 75 77 to 80 83 84 86 87 92 613 27 28 33 34 35 37 44 to 47 53 to 56 58 59 62 67 71 72 74 77 78 81 82 83 85 86 95 98 747 51 53 54 55 58 to 65 95 806 15 28 55 82 84 to 87 90 92 93 94 901 02 06 14 17 24 29 32 to 40 52 54 59 to 63 66 68 72 75.

1057 60 64 to 67 70 73 89 1104 06 07 09 14 18 19 20 23 24 26 to 29 31 32 33 35 37 38 39 44 53 61 64 66 69 70 74 75 78 80 81 83 86 87 96 to 1200 02 05 06 13 63 67 71 73 86 90 1306 08 11 13 to 17 20 21 22 26 28 29 31 34 35 37 40 42 44 45 48 50 53 57 58 62 66 68 70 71 75 76 80 81 84 95 1426 33 45 47 48 50 52 56 57 58 61 63 64 65 68 70 71 73 74 76 79 80 94 1501 09 12 17 18 24 32 37 40 46 47 48 50 61 to 65 69 74 75 80 82 83 84 1609 10 13 15 18 28 33 49 50 53 62 64 73 78 81 84 86 87 90 93 97 1703 05 06 09 10 11 14 15 19 28 29 34 35 40 41 42 50 55 60 62 68 72 74 77 79 81 82 91 92 96 97 99 1803 to 06 67 69 76 83 to 89 1906 09 10 11 16 18 19 25 26 29 30 34 37 40 44 45 47 48 49 53.

2023 to 30 32 33 35 36 38 39 44 45 46 48 49 53 55 56 57 88 2103 05 13 15 16 21 23 26 27 28 30 32 34 35 37 39 43 49 51 53 55 61 62 73 79 80 86 to 89 91 94 97 2251 53 55 58 73 74 76 77 80 82 84 85 87 97 to 2302 05 06 07 09 10 11 16 17 18 22 24 25 28 30 32 to 36 38 40 42 43 44 46 87 88 2413 16 20 21 26 28 30 32 34 35 36 38 to 41 44 46 to 54 58 to 61 64 67 70.

PART II

6 18 110 11 14 15 17 to 22 24 25 27 to 30 32 35 to 39 41 42 97 201 03 06 11 28 98 303 06 15 17 20 21 24 26 28 to 31 36 39 41 to 46 49 to 53 55 409 11 12 14 15 17 18 19 22 23 26 28 46 52 518 19 24 to 27 29 30 36 37 40 42 44 52 56 66 97 98 603 07 08 11 17 49 704 to 07 10 16 18 22 24 to 27 29 30 36 42 43 52 68 to 72 76 79 80 82 83 85 87 91 99 816 18 34 40 56 58 64 72 976 79 81 82 83 85 88 89 91 94 95 98.

1000 03 04 06 07 11 12 17 18 19 26 27 28 30 35 37 38 42 47 99 1217 19 23 24 25 28 31 32 36 37 38 42 44 45 47 49 50 53 54 56 57 58 60 61 79 88 97 1303 96 to 1401 07 10 14 15 16 18 19 20 24 25 35 82 85 90 92 93 98 99 1506 86 87 95 to 99 1604 19 20 22 24 to 27 36 40 1810 11 13 15 18 20 23 24 26 31 32 33 35 38 39 40 47 57 to 60 75 90 91 92 95 98 1959 60 62 66 67 71 86.

2005 08 14 21 58 59 60 62 64 67 69 74 75 2199 to 2204 06 07 08 15 16 18 19 20 24 26 27 29 31 34 36 to 41 43 46 48 50 75 90 91 2347 51 to 54 56 59 60 61 64 65 67 73 76 77 80 82 2472 74 to 77 79 81 82 85 88 89 91 92 94 95 97 to 2500.

The results of the candidates with Reg. Nos. 407 416 509 546 553 591 711 732 744 831 850 860 1298 1367 1383 1390 1433 1491 1606 1672 1683 1751 1822 1938 1981 2001 2108 2160 2378 2407 2442 2465 2466 and 2473 are withheld.

The results of the candidates with Register No. 855 866 and 1040 will be announced later.

The marks statements of all the candidates will be despatched by 8th November to the addresses furnished in their application forms.

MATRICULATION

FIRST CLASS: 1434 1994.

SECOND CLASS: 107 16 41 58 79 89 211 95 300 40 47 83 415 67 88 509 672 729 808 73 956 88-A 1047 1130 40 52 1327 32 35 43 60 75 1510 30 31 62 1678 1712 82 1823 82 1909 36 37 43 52 73 2093 2102.

THIRD CLASS: 15 25 52 58 59 61 80 91 94 109 18 32 33 43 44 48 52 73 74 80 87 96 204 08-A 19 23 34 56 65 66 69 74 79 88 89 91 94 301 02 03 05 06 09 22 25 27 28 29 30 31 32 34 50 56 78 409 10 13 16 17 23 25 30 33 34 41 68 72 73 75 78 79 83 85 87 89 91 95 99 506 08 10 16 20 22 24 36 44 52 61 63 68 75 653 59 81 86 90 92 700 06 07 10 13 20 25 36 41 42 44 56 61 64 69 70 71 83 85 86 92 98 803 04 11 12 14 26 27 29 30 31 32 33 35 50 51 58 63 64 68 78 79 98 903 04 05 07 08 11 19 20 20-A 25 32 34 38 44 46 69 82 86 87 88 94 97 98 99

1008-A 13 14 17 18-A 25 26-A 28 31 39 42 44 45 50 51 52 53 56 58 59 61 to 64 69 71 72 73 78 87 89 91 93 96 97 99 99-A 1101 05 07 09 11 14 16 18 19 20 25 26 27-A 28 33 36 38 41 43 to 46 48 54 62 64 67 73 75 80 83 87 89 92 99 1207 09 14 22 25 26 31 38 41 42 47 54 57 59 60 62 65 67 69 85 86 92 94 1307 13 20 29 40 58 62 64 67 70 72 78 80 81 85 88 92 94 1402 04 09 10 12 14 18 21 22 31 48 51 53 58 60 62 68 72 96 98 1500 01 02 04 07 18 29 58 1574-A 77 96 1620 26 33 34 39 44 62 63 64 67 68 69 79 80 85 86 95 96 97 1702 14 17 22 25 37 1738-A 45 59 70 96 1813 24 27 1827-A 34 35 38 47 48 50 62 64 64-A 65 65-A 73 74-A 75-A 76 80 97 1900 06 07 10 15 18 20 27 41 42 45 46 66 69 86 88 97

2001 03 07 18 20 35 37 48 49 56 57 59 60 63 66 85 90 91 96 99 2113 15 16 20 21 25 26 31 37 57 62 64 69 87.

The results of the candidates with Register numbers 35 139 156 175 661 939 971 1432 1457 1743 1928 and 1947 will be announced later.

The results of the candidates with Register numbers 49-A 246 1102 1113 1233 1523 1548 1606 1684 1716 1767 1771 1807 1828-A and 2188 are withheld.

The marks statements of all the candidates will be despatched by Nov. 8 to their addresses furnished in their application for the examination.

తిరుపతి, అక్టోబర్ 28—విద్యా శాఖ మాత్యులు శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావుగారు ఈ రోజు తిరుపతిలో దేవస్థానంవారు నిర్వహిస్తున్న అనాథ శరణాలయానికి వచ్చారు. దేవస్థానం నిర్వాహకోద్యోగి శ్రీ [illegible], శరణాలయం సూపరింటెండెంట్ శ్రీ [illegible] గార్లు మంత్రికి స్వాగతం చెప్పారు.

బాల బాలికలు నృత్య, ప్రదర్శనలు చేశారు. కృతజ్ఞత చెప్పారు.

"సంగీత నృత్యాది కళలకు మన విద్యా విధానంలో ప్రధాన స్థానం ఇవ్వాలి"

—డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్బోధ

బొంబాయి, అక్టోబరు 30—

సంగీతం, నృత్యం మున్నగు కళలను విద్యావిధానంలో ముఖ్యమైన భాగాలుగా పరిగణించాలని ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు నేడు ఉత్తర బొంబాయిలో భారతీయ మ్యూజిక్ అండ్ ఆర్ట్స్ సొసైటీ అయిదవ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ అభిభాషించారు.

ఆయన ఇంకా క్రిందివిధంగా వివరించారు:

"కళలు విద్యా విధానంలో అతి ముఖ్యమైన భాగాలని దురదృష్టవశాత్తు మనం భావించడం లేదు. విద్య అంటే కేవలం పాఠాలను నేర్చుకొని అప్పగించడం మాత్రమే కాదు. అది, మనం ఆత్మ నిగ్రహాన్ని అలవరచుకొని, సంకుచితములైన స్వార్థపాక్షిక చిత్తవృత్తులకు అతీతులమై, మనల నందరను సన్నిహితంగా చేర్చివుంచే ఏకాత్మత అనే ఒక అనుబంధం కలదనే విషయాన్ని గుర్తించగల్గడానికి ఉపకరించే ఒక ప్రక్రియ.

"కళలు ఒక అత్యావశ్యకమైన క్రియను నిర్వర్తిస్తాయి. అవి మానసికతకు మెరుగులు తీర్చి దిద్దుతాయి. గ్రంథాలను అధ్యయనం చేసి నేర్చుకొనే సమాచారం విజ్ఞానాన్ని ప్రసాదించగా, శిక్షణ ప్రావీణ్యాన్ని సంతరించగా, కళలు మన తత్వానికే మెరుగులు దిద్దుకొని, మన ఆవేశాలను, మనో వికారాలను నాగరికంగా మలచుకోడానికి తోడ్పడగలవు. అందుచేత కళలను విద్యావిధానంలో అతి ముఖ్యమైన భాగాలుగా పరిగణించవలసివున్నది.

"భారత దేశంలో మహత్తర సంప్రదాయసిద్ధమైన సంగీతం అనాదిగా వస్తున్నది. కాని, బుద్ధి వికాసం, భూతదయ, భావావేశం, ఆధ్యాత్మిక చింతనం—ఈ నాలుగు ముఖ్య విషయాలకు సమానమైన స్థానం వుండేలాగ మన పూర్వీకులు మన విద్యావిధానాన్ని రూపొందించారు. ఆధ్యాత్మిక జీవనముంటే లౌకిక వ్యవహారాలను పూర్తిగా ఉపేక్షించాలని తాత్పర్యం కాదు. ఆత్మ, మనస్సు, శరీరాల మూడింటి క్రమవికాసాన్ని పరస్పర సమన్వయపూర్వకంగా సమానంగా సాధించాలని దాని అర్థం."

ఇంతకుముందు పై భారతీయ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎస్. ఆర్. రామచంద్రన్ డాక్టర్ రాధాకృష్ణన్‌గారికి స్వాగతం చెప్పారు.

పారిస్‌కు రాధాకృష్ణన్ పయనం

ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్‌గారు నేటిరాత్రి ఇక్కడనుంచి విమానంలో పారిస్ బయలుదేరి వెళ్లారు.

అక్కడ ప్రపంచ విజ్ఞాన సమితి సమావేశాలలో పాల్గొనే ఇండియా ప్రతినిధివర్గానికి ఆయన నాయకత్వం వహిస్తారు.

ఈ ప్రతినిధివర్గంలోనే సభ్యుడైన పాటియాలా మహారాజా కూడా ఈ విమానంలోనే పారిస్‌కు వెళ్లారు.

ఎన్. జి. ఓ. ల స్థితిగతుల అభివృద్ధి

మద్రాసు ప్రభుత్వం ప్రతిపాదనలు

మద్రాసు, అక్టోబర్ 30—మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు అసెంబ్లీలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సహాయం చేసే నిమిత్తం మూడు అంశాలతో కూడిన పథకం పరిశీలించ బడుతున్నదని వెల్లడించారు.

ఈ పథకాన్ని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు మూడు విధాలుగా సహాయం చేయబడగలదు. ప్రభుత్వోద్యోగులు తమకు గల అప్పులను చెల్లించుకోడానికి సహాయం చేయడం మొదటిది. పెళ్లిళ్ళు, శ్రాద్ధ కర్మలు మున్నగు వాటి విషయంలో అనుకోకుండా చెయ్యవలసివచ్చే పెద్ద ఖర్చులను భరించడానికి ఆర్థిక సహాయం చేయడం రెండవది. జీతాలను పెంచవలసి వచ్చినప్పుడు వాటిని ఒక్కసారే హెచ్చించి రాష్ట్ర ప్రభుత్వం ఆదాయంలో అధిక భాగాన్ని జీతాలను చెల్లించడానికి వినియోగించవలసిన పరిస్థితి ఏర్పడకుండా నివారించే నిమిత్తం జీతాలను క్రమంగా ఏటేటా హెచ్చించడానికి పథకాన్ని రూపొందించడం మూడవది.

రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన అన్ని తరగతుల ఉద్యోగుల జీతాల గురించి, సర్వీస్ నిబంధనల గురించి విచారణ జరపడానికి ఒక కమిటీని నియమించవలసిందిగా కోరుతూ శ్రీ ఎం. కళ్యాణసుందరం ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై జరిగిన చర్చకు సమాధాన మిస్తూ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ అంశాలను వివరించారు.

కమిటీని నియమించడంవల్ల ప్రయోజనం కలుగబోదని, కేంద్ర ప్రభుత్వం నియమించిన పే కమిషన్‌వారు తమ నివేదికను సమర్పించిన తర్వాత కమిటీని నియమించడం సముచితం కాగలదని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సహాయం చేయడానికి ఎట్టి చర్యను తీసుకున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయాన్ని కోరవలసి వుండగలదన్న విషయాన్ని ప్రధానంగా గుర్తించాలని మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీతాలను హెచ్చించడం జాతీయ సమస్యగా పరిగణించవలెనని, ఒక రాష్ట్రంలో ఏవైనా చర్యలు తీసుకుంటే ఇతర రాష్ట్రాలలో వాటి ప్రభావం కనిపించగలదని, పూర్వంకంటె ఇప్పుడు హెచ్చు జీతాలను పొందుతున్నప్పటికీ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని, ధరలు విపరీతంగా పెరిగిపోవడం అందుకు కారణమని ఆయన పేర్కొన్నారు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 28— ఇండియా ప్రభుత్వం వచ్చే అర్ధ సంవత్సరానికి కొత్త దిగుమతుల విధానాన్ని అక్టోబర్ 31వ తేదీ శుక్రవారంనాడు ప్రకటించగలదని తెలియుచున్నది.

చక్కెర ఫ్యాక్టరీలకు చెరకు సప్లయి

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువు

హైదరాబాద్, అక్టోబర్ 30—రాష్ట్రంలోని వివిధ సహకార ఫ్యాక్టరీలకు చెరకును సప్లయిచేసే నిమిత్తం కొన్ని ప్రత్యేక ప్రాంతాలను నిర్ణయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది.

చెరకు కంట్రోల్ ఆర్డర్ ప్రకారం ఈ నోటిఫికేషన్ జారీ చేయబడింది. ఇది 1958 నవంబర్ 1 వ తేదీ నుంచి 1959 జూన్ 30 వ తేదీ వరకు అమలులో వుండగలదు.

హిందీ "ప్రాథమ" పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, అక్టోబర్ 30—హిందీ ప్రచారసభ యాజమాన్యాన 1958 వ సంవత్సరం సెప్టెంబర్ 14 వ తేదీని జరిగిన హిందీ ప్రాథమ పరీక్షలలో దిగువ పేర్కొన్న నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రకటించబడింది:-

MERIT LIST

1. 1035, B. Hari Mohan, s/o B. Narsing Rao, Hyderabad. 81—I.
2. 584, Mohammed Sirajul Hasan, s/o Shamsuddin Hasan, Siddiqui, Aurangabad. 80—II.
3. 716, Manick Pannaji s/o Degloor. 76—III.

First Class: 30 86 88 156 243 96 367 84 417 37 57 65 80 87 96 508 10 14 32 39 40 57 61 71 79 83 84 85 90 648 49 58 59 62 79 80 81 82 84 87 88 708 16 19 23 32 33 43 904 14 20 52 70 1004 16 32 35 58 81 1177 94 99 1262 91 1339 83 1565 77 78 79 1588 90 1640 45 80 84 96 1711 54 64 1892 1994 2021 27 62 65 68 79.

Second Class: 7 8 9 14 19 22 23 24 25 26 27 28 37 47 50 51 73 76 81 83 91 92 93 94 97 98 100 18 19 20 37 53 60 73 85 91 221 36 37 45 58 76 78 80 81 82 85 91 308 28 48 53 55 56 58 60 61 68 69 70 81 82 83 89 404 25 27 34 35 36 38 40 62 63 64 76 78 82 86 88 90 97 98 99 501 05 12 15 20 22 23 24 34 37 41 44 47 51 81 602 07 08 12 20 27 37 42 45 46 47 51 52 57 60 72 73 75 76 89 90 93 709 14 15 17 18 20 21 22 24 26 27 29 40 44 45 59 65 69 75 79 88 89 94 95 97 807 06 19 21 25 33 34 42 43 45 51 52 54 55 59 62 63 80 81 85 86 95 97 99 900 01 02 03 05 07 08 09 15 16 18 22 24 26 28 30 31 38 46 49 54 58 64 74 76 79 81 84 87 90 91 92 93 97 99 1000 01 05 10 12 19 22 23 24 27 28 33 38 40 44 52 63 68 71 72 74 86 94 1117 97 1234 38 51 85 89 1303 23 34 42 44 57 64 88 95 1442 57 62 63 1513 14 15 17 25 27 53 54 62 64 92 93 99 1603 06 07 12 17 24 26 29 31 33 36 38 41 42 44 49 62 63 74 76 79 89 90

1713 18 19 33 41 51 85 97

1801 14 29 31 42 47 48 54 56 57 58 59 76 80 84 86 90 98 1904 11 12 14 15 17 28 30 46 56 67 74 79 82 83.

2003 05 23 25 30 57 60 61 63 64 66 72 81 83 88 2116 17 21 24 25 28 29 32 34 41 43 50 55 75 80 90 96 99 2209 10 11 16 26 31 45 46 71 73 80

THIRD CLASS: 1 2 5 6 11 13 16 17 20 29 31 33 34 35 38 40 55 56 65 68 71 72 77 80 84 87 89 90 95 96 99 101 02 03 04 14 15 17 27 38 39 41 42 46 48 49 57 58 59 66 76 77 78 79 80 81 82 86 87 88 89 92 209 10 12 13 14 15 16 17 22 23 24 25 41 44 54 55 57 61 64 66 67 68 71 74 75 77 79 83 86 87 89 90 92 97 99 300 01 03 04 06 07 13 14 15 17 19 20 21 24 25 26 38 41 43 47 49 54 57 62 64 65 66 73 76 77 80 94 95 96 98 99 403 06 07 08 10 15 21 22 26 33 39 42 46 47 49 50 51 52 53 59 60 69 70 71 72 73 74 75 77 79 81 83 84 85 89 92 93 94 500 02 03 04 06 07 11 13 16 17 25 28 29 30 31 33 35 36 42 45 49 50 56 59 62 63 65 66 67 68 70 72 73 74 75 76 80 88 92 94 95 96 600 01 04 10 11 16 17 18 19 24 25 26 28 32 39 41 43 44 53 56 63 70 71 74 78 83 91 93 99 702 07 13 25 28 30 31 34 36 38 41 46 48 50 57 58 60 63 64 66 67 68 76 77 78 81 84 85 86 98 816 17 20 23 26 31 37 41 47 48 49 53 56 57 61 64 65 70 71 73 74 79 83 84 87 88 91 93 94 96 98 906 10 19 21 25 27 29 32 35 36 41 42 43 45 47 48 50 51 53 57 59 60 63 68 69 75 77 78 80 82 83 85 86 88 89 94 95 96 98 1003 07 08 09 11 17 18 20 21 25 26 31 34 36 37 41 45 46 47 48 49 50 51 53 55 60 61 67 70 73 77 84 93 1107 08 11 12 13 16 18 25 36 41 45 59 67 68 69 71 76 78 79 80 82 83 85 91 93 201 05 14 23 24 26 27 32 35 36 37 39 40 42 43 45 49 55 58 59 64 80 82 83 84 86 88 302 05 06 13 18 21 24 32 35 41 43 45 49 58 59 73 80 85 86 87 89 90 91 94 96 97

1400 22 23 25 41 44 45 46 47 48 59 61 71 80 82 83 84 86 87

1503 04 05 09 12 16 22 24 26 29 34 38 45 50 57 59 61 63 66 67 71 73 75 76 82 91 94 96 97

1601 02 09 10 13 14 20 23 30 32 34 35 46 47 48 50 53 54 57 59 66 67 68 71 73 75 77 82 83 91 93 95

1701 03 05 07 08 09 10 12 14 [illegible] 16 23 24 35 36 43 44 47 48 49 50 57 59 63 70 77 78 81 82 86 87 88 89 90 91 92 93 95 96

1800 02 10 12 16 19 21 30 39 41 43 44 51 55 62 65 67 68 70 71 73 75 77 78 79 81 82 85 87 91 93 97 99

1906 07 08 09 10 13 16 19 21 22 23 29 32 33 34 35 40 42 44 45 48 55 64 66 68 75 84 86 90 92 93 98 99

2000 02 04 12 13 15 17 22 24 29 38 39 46 48 56 78 82 90 94 97 2109 10 20 22 23 26 30 31 33 37 38 39 47 49 51 52 53 54 57 58 59 60 61 62 65 66 67 76 81 87 88 89 91 92 93 97 98.

2200 02 03 04 05 06 07 08 17 18 25 29 32 35 38 40 41 43 49 50 52 54 58 61 66 67 72 74 81 83.

నూర్జహాన్ సెంట్సు

5 రోజులు పరిమళముండును

అన్నిచోట్ల దొరకును

దేవరపల్లి సత్యనారాయణరావు & కో.,



తయారీ:

జెరాడ్ ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీస్

మద్రాసు-3

దొరకుచోటు: జె. ఓ. ఫాన్ కంపెనీ,

13, మింట్ స్ట్రీట్, మద్రాసు-3.



తామర?

కెంప్ కంపెనీవారి

రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంట్

వాడండి

కఠినమైన గుణమునిచ్చుచూ ఆదినుండి వాడుకలో నున్న తామరమందు.

తామర, నరుముగజ్జి, దద్దుర్లు తదితర చర్మవ్యాధులకు నివారణకరమగు ఆయింట్‌మెంట్—అతి సులభముగా వదలుచేయును.

తయారుచేయువారు:

కెంప్ & కం. లిమిటెడ్

బొంబాయి – కలకత్తా

ఢిల్లీ – మదరాసు.



KC-R/4 Te

మీ వ్రాత పనులు మెరయునట్లుండుటకు సరియైన ఇంకు ✓

సాల్వెక్స్-T-కలిపిన

కృష్ణవేణి ఇంకు

డిస్ట్రిబ్యూటర్లు:

నేషనల్ ప్రొడక్ట్స్ సిండికేట్

292, తిరువత్తియూర్ హైరోడ్డు-మదరాసు-21.

ప్రకటన

జమ్మివారి "లివర్‌క్యూర్"

తయారీకి వలసిన కొన్ని మందు దినుసులు సేకరించడం కష్టంగా ఉండడమే కాకుండ, మందు దినుసుల ధరలు, ఉత్పత్తి ఖర్చులు అధికంగా పెరిగినందున ఇంతవరకు ఖాతాదారుల నిమిత్తం అతి ప్రయాసతో కొనసాగిస్తున్న యుద్ధం పూర్వపు ధరలను మార్చక తప్పినది కాదు.

అందువల్ల 1—11—58 నుండి దిగువ తెలిపిన ప్రకారం ధరలు కొద్దిగా పెంచుచున్నాము.

జమ్మి 'లివర్‌క్యూర్' సింపిల్ బిళ్లలు (15 రోజుల మోతాదు) రు. 4/—

జమ్మి 'లివర్‌క్యూర్' కాంప్లెక్స్ బిళ్లలు (15 రోజుల మోతాదు) రు. 8/—

జమ్మి వెంకటరమణయ్య & సన్స్, పోస్టుబాక్సు—మద్రాసు-4.

ఢిల్లీ, కలకత్తా, పాట్నా, బొంబాయి—4, అన్నో, నాగపూర్, బెంగుళూరు సిటీ, తిరుచిరాపల్లి, కుంభకోణం, విజయవాడ—2, విజయనగరం సిటీ.

ఆంధ్రప్రదేశ్ అవతరణ వార్షిక దిన శుభ సమయాన మా అభిమానులకు, ఖాతాదార్లకు ఎల్లరకును మా అభినందనలు.

నాణ్యతను గమనించి

రాయల్

బనియన్లను

ఎంచుకొనండి



ROYAL KNITTING CO.,

TIRUPUR

నెల్లూరు, గుంటూరు జిల్లాలకు స్టాకిస్టులు:—

శ్రీ వెంకటేశ్వర టెక్స్టయిల్ కంపెనీ, కావలి.



మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షతను షెనాయ్‌నగర్ సాయి నిలయంలో ఈ నెల 23 న సాయిబాబా మహా సమాధి సభ జరిగింది. పై చిత్రంలో స్వామి కేశవయ్యగారు తదితరులు ఉన్నారు

ఉభయశాసన సభలకుఎన్నుకోబడిన సభ్యులు

ఏదో ఒకదానికి రాజీనామా చేయడానికి వీలుగా బిల్లు

హైదరాబాద్, అక్టోబర్ 30—రాష్ట్ర ఉభయ శాసనసభలకు ఒకే వ్యక్తి ఎన్నికైనప్పుడు ఆ రెండింటిలో ఏదో ఒక సభకు రాజీనామా చేయడానికి అవకాశాన్ని కల్పించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక బిల్లును ప్రకటించింది.

రాష్ట్ర ఉభయ శాసనసభలలో దేనికో ఒక దానికి చట్టసమ్మతంగా రాజీనామా చేయడానికి అవకాశం కల్పించాలని రాజ్యాంగంలోని 190 వ సూత్రం 1 వ నిబంధన కోరుతున్నది.

రాష్ట్రానికి లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పాటు చేయబడిన ఫలితంగా రాజ్యాంగం నిబంధన ననుసరించి చర్య తీసుకోవడం అవసరమైనది. కావున ఈ బిల్లు ప్రకటించబడింది.

రిజర్వు అడవులలో పుల్లరి రేట్లు

ప్రభుత్వం ఉత్తరువు

హైదరాబాద్, అక్టోబర్ 30—మొత్తం రాష్ట్రంలో గల రిజర్వు అడవుల విషయంలో ఒకేవిధమైన పుల్లరి రేట్లను నిర్ణయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది. ఈ ఉత్తరువు 1959—60 వ సంవత్సరం నుంచి అమలులోకి వస్తుంది. ఈ పుల్లరి రేట్ల వివరాలు ఇవి : గేదెలు—1 రూపాయి, ఆవులు, ఎద్దులు—50 నయాపైసలు, గొర్రెలు—25 నయాపైసలు, ఏనుగులు—5 రూపాయలు 15 నయాపైసలు, ఒంటెలు—2 రూపాయల 60 నయాపైసలు, గుర్రాలు, ఇతర జంతువులు—65 నయాపైసలు.

1959—60 వ సంవత్సరం నుంచి ఆంధ్ర ప్రాంతంలోని ఏజెన్సీ తాలూకాలలో నివసిస్తున్న 'కొండజాతులవారు,' తెలంగాణా ప్రాంతంలోని వరంగల్లు, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలలో నివసిస్తున్న కోయలు, కొండ రెడ్లు రిజర్వు అడవులలో తమ పశువులను, గొర్రెలను మేపుకున్నప్పుడు పుల్లరి రేట్లు మినహాయింపబడగలవు.

ఆయా ప్రాంతాలలో మహబూబ్‌నగర్ జిల్లాలో చెంచులు నివసించే ప్రాంతాలు మినహా ఇతర అడవులలో మేకలను కాచకూడదన్న నిషేధం కొనసాగింపబడగలదు.

గుంటూరు, అక్టోబర్ 30—నవంబర్ 7, 8, 9 వ తేదీలలో గుంటూరు యూత్ లీగ్ ఆధ్వర్యాన టేబుల్ టెన్నిస్ ఆటల పోటీలు జరుగుతవి. స్త్రీలకు ప్రత్యేకంగా సింగిల్సు, డబుల్సు పోటీలు జరుపబడుతవి. వివరాలకు టోర్నమెంటు సెక్రటరీ, యూత్ లీగ్, బ్రాడీపేట 1 వ లైను, గుంటూరు—2 అని వ్రాయవచ్చును.

లఘు పారిశ్రామిక కేంద్రాలకు సాంకేతిక సలహాలు

పారిశ్రామిక శాలలచే ప్రదర్శనలు

న్యూఢిల్లీ, అక్టోబరు 30— పారిశ్రామిక విస్తరణ శాఖ క్రింద యీ ఆర్థిక సంవత్సరంలో తొలి ఆరునెలలలోనూ దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన దాదాపు వెయ్యి మంది లఘు పారిశ్రామికవేత్తలకు సాంకేతిక విషయాలకు సంబంధించిన సలహా లిచ్చారు.

ఇంతేకాక, మరో దాదాపు 3,500 మందికి కొత్త పరిశ్రమలను ప్రారంభించేందుకు అవసరమైన సమాచారం అందించారు. ఎనిమిదివేల మందికి పైగా చిన్న పారిశ్రామికవేత్తలకు మార్కెటింగ్ సర్వే నివేదికలను సరఫరా చేయడం, ప్రభుత్వ కొనుగోలు కార్యక్రమంలో వారి పేర్లు చేర్చడం,అద్దె- కొనుగోలు పద్ధతిపై యంత్రాలు అందజేసేందుకు సిఫార్సు చేయడం—యీ మొదలైన విధాలుగా సహాయం చేశారు.

నవంబర్ 4, 5 తేదీలలో ఢిల్లీలో జరిగే లఘు పారిశ్రామిక బోర్డు సమావేశంలో పారిశ్రామిక విస్తరణ శాఖ పురోగతిని సమీక్షిస్తారు.

ఈ శాఖ క్రింద న్యూఢిల్లీ, మద్రాసు, బొంబాయి, కలకత్తాలలో నాలుగు ప్రాంతీయ లఘు పారిశ్రామిక సర్వీసు సంస్థలు ఉన్నాయి. వీటికి తోడు యింకా చాలా చిన్న సంస్థలు, అనుబంధ సంస్థలు, విస్తరణ కేంద్రాలు కూడా వున్నాయి. ఇవన్నీ కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖ నిర్వహిస్తుంది.

సాంకేతిక నైపుణ్యం గలవారు యీ సంస్థలలో ఉద్యోగులుగా పని చేస్తున్నారు. వారు ఆర్థిక సర్వేలు జరుపుతారు. అభివృద్ధి కార్యక్రమాలను సిఫార్సు చేస్తారు. మేలిరకం సాంకేతిక పద్ధతులను గురించి, ఆధునిక యంత్ర సామగ్రుల వినియోగాన్ని గురించి, సలహాలిస్తారు. ప్రదర్శనలు కూడా యిస్తారు. వ్యాపార నిర్వహణ పద్ధతులను గురించి, మార్కెటింగ్ పద్ధతులను గురించి వారికి బోధిస్తారు.

మేలిరకం పనిముట్లను, యంత్రాలను, సాంకేతిక పద్ధతులను వాడుకచేసే విషయాన్ని గురించి, స్థానికంగా లభించే ముడి పదార్థాల వాడుకను గురించి, ఉత్పత్తి ఖర్చులను తగ్గించి, నాణ్యాన్ని పెంపొందించే విషయాన్ని గురించి చిన్న పారిశ్రామికవేత్తలకు సలహా లిస్తున్నారు.

ఆధునిక యంత్ర పరికరాలతోను, సాధన సామగ్రితోనూ అమర్చిన 47 సంచార ప్రదర్శనశాలలు దేశంలో నాలుగు ప్రాంతాలలోను వున్నవి. కమ్మరి, వడ్రంగం పని, కాలిజోళ్ళు, తోలు సామగ్రి తయారీ, లోహపు రేకు సరుకుల తయారీ, గాజు పరిశ్రమ, ఎనామిలింగు, కుమ్మరి పని, ఎలక్ట్రో ప్లేటింగు—మొదలైన శాలలో అవి ప్రదర్శన లిస్తాయి.

ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలలలో ఈ సంచార శాలలు 466 కేంద్రాలను సందర్శించాయి. యంత్రాలను, పనిముట్లను వాడుకొనడంలో దాదాపు 1,750 మంది వృత్తి పనివారికి తర్ఫీదు నిచ్చారు.

విదేశ నిపుణులు

ఫోర్డ్ ఫౌండేషన్ ఫండ్ సహాయంతో 13 మంది విదేశ సాంకేతిక నిపుణుల సేవ లఘు పారిశ్రామిక వ్యవస్థకు లభించింది. వాలుగు ప్రాంతీయ సంస్థలలోనూ వీరు పని చేస్తున్నారు. ఇటీవల కాలంలో వారు దేశంలోని వివిధ లఘు పారిశ్రామిక కేంద్రాలను సందర్శించి, వారికి సలహాలు అనేకం యిచ్చారు. సాంకేతిక సహాయాలను కూడా అందించారు.

బెంగుళూరులో భూకంపం తాకిడి

బెంగుళూరు, అక్టోబరు 30— బెంగుళూరులో నేటి మధ్యాహ్నం రెండు క్షణాలపాటు భూకంపం తాకిడి సంభవించింది.

ఇక్కడకు 60 మైళ్ళ దూరంలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్‌లో సి కొండ అయినా ప్రేలిపోవడం ఫలితంగా ఈ అదురుపాటు సంభవించిందేమోనని ఇక్కడ మొదట అనుకున్నారు. కాని ఆ తర్వాత ఇక్కడి వాతావరణ పరిశోధనశాఖ సైస్మిక్ కార్యాలయానికి చేరిన వార్తలను బట్టి నగరం అంతటా ఈ తాకిడి సోకిందని తెలుస్తోంది. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ [illegible] [illegible]

సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టుకు ప్రభుత్వం అప్పులు

[illegible] 30 [illegible] 1,10,000 [illegible] 1,60,000 [illegible] చేసింది.

రేడియో

(నవంబర్ 2, ఆదివారం)

విజయవాడ: 327.1 మీటర్లలో ఉ: 6-30 [illegible]; 6-35 ప్రార్థనా గీతి; 6-40 [illegible] 7-00 [illegible] 7-15 [illegible] 7-45 [illegible] 8-0 [illegible] 9-30 [illegible] 10-30 [illegible] (రైతుల కార్యక్రమం) [illegible] మధ్యాహ్నం: 1-0 [illegible]; 1-30 (ఠ); 1-40 (హిం. తె.వా); 3-0 (ఠ); 3-10 [illegible] (మద్రాసు నుండి రిలే); 5-0 వాతావరణ [illegible] సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం – [illegible] ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 [illegible] కార్యక్రమం— [illegible]; 7-30 [illegible] (మద్రాసు నుండి రిలే): 9-0 (ఆం. వా); 9-15 (స్థా. ఠ); 9-30 [illegible] (తిరుచ్చి నుండి రిలే); 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ: 7-30 ముత్తుస్వామిదీక్షితర్: సినావళి కీర్తనలు; 9-30 ద్వారం వెంకటస్వామినాయుడు: వయొలిన్, ద్వారం నరసింగారావు: వయొలిన్, [illegible] ఎస్. గణేశ్: మృదంగం, ఆర్. ఎస్. కృష్ణమూర్తిరావు: ఘటం; మధ్యాహ్నం: 12-30 'సౌర్యకాంతి' విసోద కార్యక్రమం (తిరుచ్చి నుండి రిలే); 1-0 ఆట విడుపు – పిల్లల కార్యక్రమం; 1-40 (హిం. వా); 1-50 (ఠ); 3-30 టి. కె. రంగాచారి: గాత్రం, వాయూరం వి. ఆర్. [illegible]: వయొలిన్, పాలఘాట్ రఘు: మృదంగం; 5-0 వాతావరణ సూచన, సాయంత్రం: 5-30 టి. సుందరం: గాత్రం; 7-30 రాధ, జయలక్ష్మి: గాత్రం, ఎమ్. ఎస్. [illegible]: వయొలిన్, పాలఘాట్ కె. కృష్ణమణి: మృదంగం, కె. ఎస్. వైద్యనాథన్: ఘటం; 9-0 (స్థా. ఠ); 9-30 (ఠ); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ: 7-0 (తె. వా): 7-15 (స్థా. ఠ); 8-0 (ఆం వా); 8-30 [illegible] కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే); మధ్యాహ్నం: 1-0 (స్థా. ఠ); 1-30 (ఆం. వా); 1-40 (ఠ); 1-50 (తె. వా); 2-0 [illegible]; 2-10 [illegible]: గాత్రం, ఎస్. [illegible]: వయొలిన్, టి. కె. మూర్తి: (మృ); సాయంత్రం: 5-30 (ఠ); 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 7-0 (తె. వా); 7-15 (ఠ); 9-0 (ఆం. వా); 9-15 (స్థా. ఠ, ఆం); 9-30

(మిగతా 3 వ కాలంలో)

(5 వ కాలం తరువాయి)

ఎ. కె. సి. నటరాజన్: క్లారినెట్, తిరువొత్తియూర్ కె. [illegible]: డోలు (తిరుచ్చి నుండి రిలే); 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఏ): 405.4 మీ॥ ఉ॥ 6-30 (ఠ); 6-35 కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే); 7-15 హిందూస్థానీ సంగీతం; 7-45 కర్ణాటక సంగీతపాఠం (జానియర్లకు); 8-15 (హిం. వా); 8-45 పిల్లలకు కొత్త పాటలు (ఉ); 9-0 పిల్లల కార్యక్రమం (ఉ); 11-0 రేడియో సంగీత సమ్మేళన్ (ఢిల్లీ నుండి రిలే); మధ్యాహ్నం: 2-0 శాస్త్రీయ సంగీతం; 2-10 (ఉ. వా); 3-0 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 [illegible]; 7-15 (ఠ); 8-30 [illegible] రిలే, 8-50 (స్థా. ఠ); 9-15 (ఉ. వా); 9-30 రేడియో సంగీత సమ్మేళన్ (ఢిల్లీ నుండి రిలే); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ॥ ఉ॥ 7-0 (తె. వా); 8-0 (ఆం. వా); 8-30 [illegible] 9-0 [illegible] 9-30 [illegible] మధ్యాహ్నం: 1-0 [illegible]; 1-30 [illegible]; 1-50 (తె. వా); 2-0 [illegible] 3-30 [illegible] (ఢిల్లీ నుండి రిలే); 6-0 ప్రాంతీయ వార్తలు, 6-15 [illegible]; 7-0 (తె. వా); 7-15 [illegible]; 7-30 [illegible] (ఢిల్లీ నుండి రిలే); 9-0 [illegible]; 9-15 [illegible]; 9-30 [illegible] (ఢిల్లీ నుండి రిలే); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.


ఉషా
శ్రీ-లక్ష్మి పంకాలు
ఇబ్బంది లేకుండా పనిచేయును. [illegible] సౌందర్యం
ఏ.సి. 36", 48", 56", 60" స్వీప్ సీలింగ్ & 16" స్వీప్ టేబిల్ సైజులు [illegible]
ఉత్పత్తిదారులు: జే ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్, కలకత్తా.
సోల్ సెల్లింగ్ ఏజంట్లు:
ఏజంట్సు & డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్,
కలకత్తా.
మద్రాసు ఆఫీసు: 120, ఆర్మీనియన్ వీధి, మద్రాసు - 1.
Grams: "USHAKO." ఫోన్: 2278

మా ఖాతాదారులకు, డీలర్లకు శుభాకాంక్షలు

మా [logo] నూలు
చేనేత పనివారికి,
అల్లిక పనివారికి
సంజీవి
(బనియన్ ఫ్యాక్టరీలు)
ఎందువల్ల ననగా మా నూలు
అంతటా ఒకే విధంగాను
గట్టిగాను ఉండును.
THE COIMBATORE COTTON MILLS LTD.
SINGANALLUR P.O. / COIMBATORE
Managing Agents: R. BHEEMA NAIDU & CO.

మా మల్లు తానులు
A. 31, A. 301 & A. 3001

గ్యారంటీ
★ మేలి రకానికి
★ సరసమైన ధరలకు
★ సరైన కొలతలకు
పేరొందినవి
★
ఆంధ్రప్రదేశ్ అంతటా
ప్రచారము పొందినవి.
వ్యాపార విచారణలకు వ్రాయండి:
Aiyappan Swadeshi Cloth Stores,
K.M.R.S. Muthuswamy Chettiar & Co.,
HAND-LOOM CLOTH MERCHANTS,
ESWARAN KOVIL STREET, ERODE.

కంట్రాక్టర్లకు రైతులకు
మంచి అవకాశము

సరికొత్త బుల్‌డోజర్లు అద్దెకు ఇవ్వబడును.
బుల్‌డోజరు ద్వారా బంజరుభూములనుబాగుచేసి మెరకపల్లములను లెవిలుచేసిముళ్లగాకట్టుట. అడవి చెట్లు మోళ్లు తీయుట. చెరువులు. కాలువలుత్రవ్వుట, గట్లు, మట్టిరోడ్లు పోయుటకు రోజుకు వందమంది చేయుపని యీబుల్‌డోజరుద్వారా ఒక్క గంటలో చేయబడును
[illegible]
రాజమండ్రి

INDUSCO CRUDE OIL ENGINE

ఇన్‌డస్కో
స్లో స్పీడ్ హారిజంటల్
క్రూడాయిల్ ఇంజన్లు
6/7, 8/9, 10/11, 11/12 H. P.
[illegible]
సోల్ ఏజంట్లు:
Telegram: ROBUST Phone: 2507
నేషనల్ అగ్రికల్చరల్ & డీసెల్ ఇండస్ట్రీస్,
1/11, ఎర్రబాలుచెట్టి వీధి, P. B 1939, మద్రాసు—1.

చెడ్డ ఉబ్బసం
రొమ్ముపడిశెం, కఫం
మీరు నిద్రపోతూ ఉండగా కరిగిస్తుంది
ఉబ్బసము రొమ్ము పడిశెము, జలుబులతో బాధపడే వేలాది మెండకొ (Mendaco) సేవించడంవల్ల వెంటనే శ్వాసావరోధం, దగ్గు, శ్వాసకోశ చిక్కబట్టడం, బిగుసుకొని ఉండటం మున్నగువాటి నుంచి విముక్తి పొందుతున్నారు. ఈ క్రొత్త శాస్త్రీయ అమెరికన్ ఔషధం రక్తంద్వారా పనిచేస్తుంలోనికి. అక్కడి నుంచి శ్వాసకోశం ద్వారా ముక్కులోనికిపోయి కఫాన్ని పలచబరిచి, తర్వాత క్రమేపి కరిగించివేస్తుంది. అప్పుడు హాయిగా ఊపిరి ఆడుతుంది. పసిపిల్లవానివలె నిద్రపోతారు. మందుల దుకాణం నుంచి మెండకొ (Mendaco) తెప్పుకోండి. తృప్తి లేకపోతే డబ్బు వాపసు ఇవ్వబడగలదన్న హామీ వుంది.

35 పండ్లకు పైబడిన స్త్రీపురుషులకు శక్తినిచ్చును
వయోవృద్ధులుగా, అలసటగా విసుగ్గావుగా మరియు నిరుత్సాహముగా వుండి మీ యవ్వనములో వలె శరీర కష్టముతోకూడిన పనులు చేయలేక పోవుచున్నారా? అటులైన యిప్పుడే, యీ రోజే మీ మందుల షాపునకు వెళ్లి వై-టాబ్స్ (Vi-Tabs)ను అడగండి. ఈ ఆధునిక ఔషధము మీ శరీర అవయవములను త్వరగా చలనము గలిగించి, మిమ్ములను యవ్వనులుగాను, శక్తివంతులుగాను మరియు శరీర కష్టముతోకూడిన పనులన్నియు ఉత్సాహముతో చేయునట్లుగా చేయును. దీనిని విసర్జించి, అకాల వృద్ధాప్యముపాల్పడకండి. యీ రోజే మీ మందుల షాపునుంచి వై-టాబ్స్ (Vi-Tabs) తెచ్చుకొని సేవించి త్వరగా యౌవ్వనులుకండి. సంపూర్ణ తృప్తికి హామీ యిచ్చుచున్నాము.

మా కంపెనీ పేరును ఖాతాదారులు దయచేసి గమనించండి
శ్రీ దేవి - డ్రై క్లీనర్స్
(పూర్వపు "శ్రీ దేవి లాండ్రి")
3/36, అన్నాపిళ్లై వీధి, మద్రాసు - 1. ఫోన్: 55926.
మా బ్రాంచి: 137, బ్రాడ్వే మద్రాసు - 1.
ప్రొప్రయిటర్లలో గాని, మేనేజిమెంటులో గాని మార్పు లేదు.
L.R.Swami

సిలోను యాత్ర
దక్షిణ యాత్రలతో సహా 45 రోజులు మాత్రం
రాక్షసరాజగు రావణునిచే పాలింపబడిన లంకకు స్పెషల్ యాత్ర
కాకినాడనుండి 9-2-1959 తేదీని బయలుదేరును
25 సంవత్సరములనుంచి యాత్రలు నడిపి అనుభవము గడించిన [illegible] కొండయ్య, కాకినాడ వారిచే నడుపబడుచున్నది.
[illegible]
వివరములకు:
ఆంధ్రా ట్రావెల్ ఏజెన్సీ (రిజిష్టర్డు)
మెయిన్ రోడ్డు, జగన్నాథపురం, కాకినాడ.

[illegible]
ఈ శుభసమయమున
ఆంధ్ర మహాజనులందరికీ మా శుభాకాంక్షలు
రాజా మోటారు స్టోర్సు,
జీప్ & లాండ్ రోవరు స్పేరు పార్టుల స్పెషలిస్టులు.
ప్రభుత్వ శాఖల సప్లయిదారులు
ప్రకాశం రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ—2.

ఆంధ్రప్రదేశ్ అంతటను ఉన్న మా ఖాతాదార కలరకును మా హృదయపూర్వకాభినందనలు.


కాయ కష్టం చేసే పాటక జనం మొదలు భోగ భాగ్యాలతో తులతూగే భూస్వాముల వరకు ఎల్లరును మా
ఇంటర్‌లాక్, ఈజిప్షన్
& 2/80s మెర్సిరైజ్ బనియన్లు
మాత్రమే ధరించ గోరుచున్నారు
చాంపియన్ నిట్టింగ్ కంపెనీ,
తిరుప్పూర్.
స్టాకిస్టులు: మెసర్స్ అమ్మిన గురుమూర్తి అండ్ సన్స్, విజయవాడ-1; మోహన్‌లాల్ గోకుల్‌దాస్ అండ్ కో., సికిందరాబాద్, దక్కన్; వాటకాల కృష్ణయ్య చెట్టి అండ్ సన్స్, చిత్తూరు; శ్రీ యం. చంపాలాల్ మెహతా, బళ్లారి; నాగర్స్ రాజా స్టోర్స్, కాకినాడ; పుట్టా వెంకటపతి శ్రేష్ఠి అండ్ సన్స్, కడప.


సుబ్బయ్య SF పంపులు
అధికంగా తొండిగింజల ఉత్పత్తి ఉన్నమంలో ప్రధానంగా పనిచేస్తున్నవి.
BELT-DRIVEN PUMP SET
MONOBLOCK SET
సుబ్బయ్య SF పంపులు
ఇండ్లకు, పొలాలకు, ఫ్యాక్టరీలకు, తోటలకు
* ఎక్కువ కాలం మనును
* తక్కువ నిర్వహణ ఖర్చులు
* ఇబ్బంది లేకుండా పనిచేయును.
గ్యారంటీ ఇవ్వబడిన 5 హా.ప. 'SF' మోటార్లు మన్నికైన భాగాలతో రు.500/—లకు కలవు
PHONE: 535 SUBBIAH FOUNDRY PAPPANAICKENPALAYAM-COIMBATORE GRAMS: FOUNDRY



ఈ శుభసమయమున మా ఆంధ్ర మహాజనులందరికీ శుభాకాంక్షలు
ఎం. సి. సుందరరాజన్ అండ్ కో.
290, లింగిచెట్టి వీధి, మద్రాసు-1
Grams: "VISHNU" P.B. No. 182. Phone: 4562
బ్రాంచి: హైదర్ సాహెబ్‌వీధి, విజయవాడ-1
[illegible]
గాల్వనైజుడు తళింగ ట్యూబులకు
జికీ జి. ఎం. వాల్వులు, కాక్స్, ఫిటింగులకు
"ఈస్టరన్" వైయిర్ & కాటన్ బెల్టింగులకు
జి. కే. [illegible] నట్లు వగైరాలకు అధికారం పొందిన స్టాకిస్టులు



కోయంబుత్తూరు
'విజయ' యంత్రాలు
విజయ పంపులు అన్ని సైజులలో దొరకును
(RES. PHONE: 1332.)
PHONE: 382 GRAMS 'VIJAYAPUMPS'
విజయ ఫౌండరీ
పాపనాయకన్‌పాళెం..... కోయంబుత్తూరు
బ్రాంచీలు: 31, తంబుచెట్టి వీధి, జి. టి. మద్రాసు.
66, పాండి రోడ్డు, విల్లుపురం.
59, సిల్వర్ జూబిలీ పార్కు రోడ్డు, బెంగళూరు-2.

ఆంధ్రప్రదేశ్‌లోని మా ఖాతాదార్లందరికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు

ఏజంట్లు:- గొల్లపూడి బ్రదర్స్,
సత్యనారాయణపురం, విజయవాడ.

రాష్ట్ర వ్యవహారాలలో గవర్నర్లకు ప్రముఖమైన పాత్ర

—న్యూఢిల్లీ సభ అభిప్రాయం

[illegible]

అమెరికా వాణిజ్య ప్రతినిధి వర్గం

హైదరాబాద్‌లో పర్యటన

హైదరాబాద్, అక్టోబర్ 30— [illegible]

[illegible]

థాయ్‌లెండ్‌కు వంతెన వార్తలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 30—సాధారణ భాషలో ఇంగ్లీషు, [illegible] థాయ్‌లెండ్‌కు [illegible] థాయ్‌లెండ్ ప్రభుత్వం తెలియపరచినట్లు సముద్రాంతర కమ్యూనికేషన్ల శాఖ డైరెక్టర్-జనరల్ ప్రకటించారు. బ్యాంకులు సాంకేతిక భాషలో కూడా తంతి వార్తలను పంపుకోవచ్చు.

మార్కెట్ వీధి

నవరసు రేటు

[illegible]	75-8-0
[illegible]	112-6-0
[illegible]	110-14-0
[illegible] 100 [illegible]	191-0-0
[illegible] 1-4	1-15-0

వేరుసెనగ గింజలు

[illegible]	191
[illegible]	25/-
3% [illegible]	553.00
[illegible]	550.00
నవంబరు 3¼ [illegible]	
[illegible]	40.60
[illegible]	39.25
(2 కర్)	
[illegible]	106.25
[illegible]	106.00

న్యూయార్క్ ప్రత్తి (డిసెంబర్)

[illegible]	36.22
[illegible]	36.24

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబర్ 31—

	రూ. అ. పై.
వెండి 100 తులాల కడ్డీ	187-13-0
వెండి 100 తులాల [illegible]	188-14-0
బంగారు కడ్డీ	110-7-0
" సావరిన్	110-7-8
[illegible]	71-8-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, అక్టోబర్ 30—

	రూ. నయా పై.
వెండి 100 తులాల కడ్డీ	186-25
" " " [illegible]	186-65
[illegible] బంగారు కడ్డీ	112-00
[illegible]	73-75

1954 నవంబర్ 1, శనివారం
[illegible] సంవత్సర ఆశ్వయుజ బహుళ పంచమి
[illegible] 1-03 [illegible]
[illegible] 10-31 [illegible] 12-14

రాష్ట్రాల మధ్య జరిగే అమ్మకంపై పన్ను వసూలు

ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 30—1954 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి 1955 సెప్టెంబర్ 6 వ తేదీ వరకు రాష్ట్రాల మధ్య జరిగిన అమ్మకాలపై మాత్రమే పన్నులను వసూలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి ఈ నిర్ణయం తీసుకోబడింది. 1955 సెప్టెంబర్ 6 వ తేదీకి పూర్వం రాష్ట్రాల మధ్య జరిగిన అమ్మకాలపై మాత్రమే పన్నులను విధించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాలు కలవని సుప్రీంకోర్టు తన తీర్పులో నిర్ణయించింది.

కాంగ్రెసు పార్టీకి, ప్రజా—సోషలిస్టు పార్టీకి ఐక్యత సాధించే సమస్య ఉదయించదని ప్రజా సోషలిస్టు పార్టీ కార్యదర్శి యన్. జి. గోరే కలకత్తాలో గురువారంనాడు ప్రకటించారు.

త్వరలో విడుదల
రామచంద్రా ప్రొడక్షన్సు సమర్పించు
మరకతా పిక్చర్సువారి
ఇల్లాలి అదృష్టమే ఇంటికి భాగ్యము

మాటలు, పాటలు: K.V.R. ఆచార్య, గబ్బిట వెంకట్రావు
సంగీతం: S. రాజేశ్వరరావు.
S. V. వెంకట్రామన్
ఛాయాగ్రహణం: కమాల్ ఘోష్
దర్శకత్వం: T. S. దొరైరాజ్
నిర్మాణ: [illegible]
రామచంద్రా ప్రొడక్షన్సు, 23, గోకుల్ బృందావన్, మద్రాసు - 24.

విశాలాంధ్ర అంతటా
నవంబర్
7 వ తేదీ
విడుదల.

సంగీతా వారి.........
ఇంటి గుట్టు
ఆంధ్ర గౌతమా రిలీజ్.
సీడెడ్ · నైజాం · మైసూర్ చమ్రియా రిలీజ్
దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య..... నిర్మాత: శాస్త్రి ఆకెళ్ళ B.Sc (Hons) B.L.... సంగీతం: M.S. ప్రకాష్.

Printed and Published by A Ramaswami Iyer, B.A., B.L., at the Indian Express Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

ఆదివారం
THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 4475.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 20 — సంచిక: 44
8 పేజీలు: వెల 13 నయాపైసలు
మద్రాసు: ఆదివారం
2-11-1958

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 808209

గూడూరు సబిన్‌స్పెక్టర్‌కు ప్రధాని మెడల్

నెల్లూరు, అక్టోబర్ 31—అగ్ని ప్రమాదంలో చిక్కుకొనివున్న ఒక గ్రామస్థుని మంటలలో నుంచి తప్పించిన గూడూరు పోలీస్ సబిన్‌స్పెక్టర్ శ్రీ పి. సుబ్రహ్మణ్యం గారికి ప్రధాని మెడల్ బహూకరింపబడింది. ఈ సంఘటన గూడూరు తాలూకా ఎట్టాపల్లిలో జూన్ నెలలో జరిగింది.

ఈ సంవత్సరం ఏర్పాటు చేయబడిన బహుమతి ప్రదానం కొత్త పథకం కింద ఈ మెడల్ ప్రప్రథమంగా పొందినది సబిన్‌స్పెక్టర్ సుబ్రహ్మణ్యంగారే.

అఖిల భారత పోలీస్ స్పోర్ట్స్ సందర్భంలో నవంబర్ 6 వ తేదీన జయపూర్‌లో ప్రధాని నెహ్రూ ఈ మెడల్ బహూకరిస్తారు.

పాకిస్తాన్ తాజా పరిణామాలపట్ల ఇండియా ఆందోళన

గవర్నర్ల సమావేశంలో ప్రధాని పండిట్ నెహ్రూ వివరణ

అయూబ్‌ఖాన్ బూకరింపులను ఇండియా ఖాతరు చేయబోదు

న్యూఢిల్లీ, అక్టోబర్ 31—

పాకిస్తాన్‌లోని తాజా పరిణామాలు ఇండియాకు ఆందోళన కలిగించేవిగా వున్నవని ఇక్కడ జరుగుతున్న గవర్నర్ల సమావేశంలో ప్రధాని పండిట్ నెహ్రూ చెప్పినట్టు తెలుస్తున్నది.

మేజర్ జనరల్ ఇస్కందర్ మీర్జా కృషి ఫలితంగా ఇండో—పాకిస్తాన్ సంబంధ బాంధవ్యాలు కొంచెం మెరుగు కాగలవన్న ఆశాభావం ఏదైనా కలిగివుంటే, పాకిస్తాన్ కొత్త ప్రెసిడెంట్ జనరల్ అయూబ్ ఖాన్ నిన్న కరాచీలో పత్రికా విలేకరుల సమావేశంలో ముచ్చటిస్తూ చేసిన బెదరింపులు ఆ ఆశాభావాన్ని అడుగంట చేసినవి. పత్రికా విలేకరుల సమావేశంలో జనరల్ అయూబ్ ఖాన్ మాట్లాడుతూ, కాశ్మీర్ సమస్యపైన, ఇండో — పాక్ కాల్వల వివాదంపైన, యుద్ధం ప్రారంభించబడగలదని బెదరించిన సంగతి పాఠకులకు విదితమే.

పాకిస్తాన్‌లో ప్రజలను ఇండియాపైకి రెచ్చగొట్టడమే ఒక విధానంగా ఇంతవరకు రాజకీయ నాయకులు అనుసరిస్తూ వచ్చారు. తన అధికారాన్ని దృఢతరం చేసుకోడానికై అట్టి ప్రజల విద్వేషాన్ని వినియోగించుకొనడానికి జనరల్ అయూబ్‌ఖాన్ ప్రయత్నిస్తున్నారు. ఈ విధంగా సైనిక పరిపాలన ఫలితంగా ప్రజలు పడవలసి వచ్చిన పాట్లను వారు విస్మరించడానికి తగిన వాతావరణాన్ని అయూబ్‌ఖాన్ కలిగిస్తున్నాడు.

ఇండియాపై యుద్ధం బెదరింపులను చేయడానికి జనరల్ అయూబ్‌ఖాన్‌కు తగిన కారణాలు ఏమీ లేదని, అందులోనూ ముఖ్యంగా కాశ్మీర్ సమస్య మిత్రరాజ్యసమితి లోను వుండి కాల్వల సమస్యను పరిష్కరించడానికి ప్రపంచ [illegible] చర్యలు జరుపుతున్న ఈ సమయంలో, [illegible] చేయడానికి తగిన అగత్యం లేనేలేదని ఇక్కడి అభిజ్ఞ వర్గాలవారు అంటున్నారు.

ఈ రెండు సమస్యలపైన సాధ్యమైనంత త్వరితంగా పరిష్కారాన్ని చేసుకొనవలెనని, ఇండియా ఆశిస్తున్నది. కాని, పాకిస్తాన్ పెట్టుతున్న షరతులపైన ఒడంబడిక చేసుకొనడానికి మాత్రం ఇండియా ఎంతమాత్రం అంగీకరించదు.

తన ప్రభుత్వం కనుక కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి అతి తీవ్రతరమైన చర్యలు తీసికొనవలసివస్తే దానికి బాధ్యత పూర్తిగా ఇండియాదే కాగలదని జనరల్ అయూబ్ ఖాన్ ఈ గోష్ఠిలో అన్నాడు. ఇది సరి కాదని, అలాంటి చర్యకై పాకిస్తాన్ ఒడిగట్టితే, దూరదృష్టి లేకుండా, వ్యవహరిస్తున్న పాకిస్తాన్ మిలిటరీ ప్రెసిడెంట్ బాధ్యత వహించవలసి వుంటుందని ఈ అభిజ్ఞ వర్గాలవారు అంటున్నారు. పాకిస్తాన్‌తో ఇండియా యుద్ధాన్ని కోరడం లేదు. ఇండో — పాక్ యుద్ధం రెండు దేశాలకు వినాశకరమైన నష్టాన్ని కలిగించడమే కాక, ఇండియా కేవలం స్నేహసౌహార్ద్రాలే ప్రాతిపదికగా విధానాన్ని అనుసరిస్తూ వుండడమే దీనికి కారణం.

అయినప్పటికీ పాకిస్తాన్ నాయకులు అధికారాన్ని తమ చేయి దాటిపోకుండా చేసుకోడానికి గాను సైనిక చర్యలకే దిగితే, ఆ సవాలును ఎదుర్కొనడానికి ఇండియా సర్వసంసిద్ధమేనని కూడా వీరు అంటున్నారు.

పాకిస్తాన్‌లో క్షణం క్షణం పరిస్థితులు మారిపోతూ వుండడంచేత, పాకిస్తాన్‌లో పరిస్థితులు స్థిరపడేవరకు దానితో సంబంధించిన విషయాలను గురించి, పాకిస్తాన్ నాయకులతో ఏ దేశ నాయకులైనా చర్చలు జరపడం అసంభవమని ఇక్కడి రాజకీయవేత్తలు అంటున్నారు.

పాకిస్తాన్ రాజ్యాంగాన్ని ప్రెసిడెంట్ మీర్జా రద్దు చేయడం ద్వారా శక్తివిహీనుడైపోయినాడని, అందుచేత ఒక్క రాత్రికి రాత్రే మీర్జాను ప్రెసిడెంట్ పదవి నుంచి పాకిస్తాన్ సేనానులు తొలగించగలిగినారని కూడా వీరు సూచిస్తున్నారు. కరాచీలో ప్రారంభమైన విప్లవం ఇంకా ముమ్ముందు ఎట్టి పరిణామాలను పొందగలిగేది ఇప్పుడే చెప్పడం కష్టం. కరాచీలో జరుగుతున్న పరిణామాలన్నీ కామన్‌వెల్త్‌లో సభ్యత్వం కలిగివున్న ఏ దేశంలోనైనా జరగడం అపూర్వమేనని కూడా వీరు సూచిస్తున్నారు.

కేరళలో భద్రతాలేమి

ఆ రాష్ట్ర గవర్నర్ అభిప్రాయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 31— నేడు ఇక్కడ జరిగిన గవర్నర్ల సమావేశంలో కేరళలో శాంతి, భద్రతల సమస్యపై చర్చ జరిగినపుడు కేరళలోని కొన్ని వర్గాల ప్రజలలో భయాందోళనలు వ్యాపించి, భద్రత లేదని వారు భయపడుతున్న మాట నిజమే అయినా, ఇది తరుము గోరంతలు కొండంతలుగా చిత్రించబడుతున్నదని కేరళ గవర్నర్ అన్నట్లు తెలుస్తున్నది.

కేరళలో కార్మికుల సమ్మెలు ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టుతున్న మాట నిజమే అయినా, ఇతర రాష్ట్రాలకంటే భిన్నంగా అక్కడేమీ జరగడం లేదని కూడా కేరళ గవర్నర్ శ్రీ రామకృష్ణ రావు గారు అన్నారట.

అయితే కేరళలో కమ్యూనిస్టు పార్టీ వైఖరి, అది అనుసరిస్తున్న విధానాలు ప్రభుత్వానికి స్వేచ్ఛ నివ్వడం లేదని, ఇతర రాష్ట్రాలలో అధికారంలో వున్న కాంగ్రెసు మంత్రివర్గానికి, కాంగ్రెసు సంఘాలకు తరుచు విభేదాలు కలుగుతున్నట్టే కేరళలో కూడా కమ్యూనిస్టు ప్రభుత్వానికి, కమ్యూనిస్టు పార్టీకి అభిప్రాయ భేదాలు కలుగుతువున్నవని ఆయన అన్నాడు.

కేరళలో శాంతిభద్రతల పరిస్థితి మామూలుగానే వున్నదని ఇండియా ప్రభుత్వం హోంశాఖ మంత్రి అన్నారట.

మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ హెచ్. వి. పటాస్కర్ చేసిన సూచనలపై కొంచెంసేపు చర్చలు జరిగిన తర్వాత గవర్నర్‌ల అధికారాలు విస్పష్టంగా వుండడానికై హోంశాఖ నియమావళి సర్క్యులేట్ చేయాలని నిర్ణయించబడింది.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల మధ్య ఎలాంటి వైమనస్యాలు లేవని కూడా ఈ సమావేశంలో నిర్ణయించబడింది. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ తెలంగాణా వారి కష్టాల పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని హర్షించినారని కూడా తెలుస్తున్నది.

పంజాబ్‌లో నేరాల సంఖ్య తగ్గినట్లు పంజాబ్ గవర్నర్ శ్రీ గాడ్గిల్ నివేదించారు.

బొంబాయి ద్విభాషారాష్ట్ర విభజన సమస్య

న్యూఢిల్లీ, అక్టోబర్ 31— బొంబాయి ద్విభాషా రాష్ట్ర విభజన సమస్య పరిశీలనను తిరిగి ప్రారంభించి, దానిని సంతృప్తికరంగా పరిష్కరించవలెనని నేడు గవర్నర్ల సమావేశంలో ఒక సూచన జరిగినట్లు తెలుస్తున్నది.

తను వ్యక్తిగతంగా బొంబాయి ద్విభాషా రాష్ట్రానికే సుముఖంగా వున్నానని, ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ సమావేశంలో చేసిన ప్రకటననే తిరిగి నేడు ప్రధాని నెహ్రూ వక్కాణించినాడని, అయితే బొంబాయి రాష్ట్రం ద్విభాషా రాష్ట్రంగా వుండాలా లేదా అన్న విషయం ఆ రాష్ట్ర ప్రజల అభిప్రాయంపైనే ఆధారపడి వుండగలదని కూడా ఆయన వివరించినాడని తెలుస్తున్నది. పార్లమెంటు చేసిననిర్ణయం ప్రకారం ద్విభాషా రాష్ట్రం ఒక ప్రయోగంగా సాగించబడుతున్నదని కూడా ప్రధాని నెహ్రూ అన్నారట.

నేటితో గవర్నర్ల సమావేశం పూర్తి అయింది.

అహమ్మదాబాద్ పోలీసు కాల్పులు

విచారణకై న్యాయమూర్తి నియామకం

బొంబాయి, అక్టోబర్ 31—ఇటీవల అహమ్మదాబాద్‌లో జరిగిన పోలీసు కాల్పులను గురించి న్యాయ విచారణ జరిపించడానికి బొంబాయి ప్రభుత్వం నిశ్చయించిందని బొంబాయి పబ్లి[illegible]

[మిగతా 7 వ కాలంలో]

అణ్వస్త్ర పాటవ పరీక్షలపై విభిన్న ప్రణాళికలు

జెనీవాలో ప్రారంభమైన సభలో రష్యాచే, పాశ్చాత్యరాజ్యాలచే ప్రతిపాదన

జెనీవా, అక్టోబర్ 31—

అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణపై అంతర్జాతీయంగా జరగవలసిన ఒడంబడికకు ప్రాతిపదికలుగా నేడు అమెరికా, రష్యాలు పరస్పర విభిన్నములైన ప్రతిపాదనలను చేశాయి.

నేడిక్కడ అణ్వస్త్ర పరీక్షా విరమణ సాధనపై ప్రారంభమైన త్రైరాజ్య సమావేశంలో ప్రసంగిస్తూ, క్రిందటి జూలై, ఆగస్టులలో ఇక్కడ జరిగిన ప్రాక్పశ్చిమ రాజ్యాల శాస్త్రజ్ఞుల సమావేశం సూచించిన కంట్రోల్ విధానం ఏర్పాటుతో అణ్వస్త్ర పాటవ పరీక్షల శాశ్వత విరమణపై ఒడంబడిక చేసుకొనడానికి రష్యా సిద్ధంగా వున్నదని సోవియెట్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ట్సారాప్కిన్ ప్రకటించాడు.

తమ ప్రతినిధివర్గం అట్టి ఒడంబడిక పత్రాన్నొకదానిని రూపొందించిందని, ఈ సమావేశంలో దానిని చర్చకు ప్రతిపాదించ దలచిందని ఆయన వివరం చేశాడు కూడా.

పిమ్మట, అమెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ జేమ్స్ వాడ్స్‌వర్త్ మాట్లాడుతూ, ఇప్పుడు చర్చ జరగవలసివున్న ఒడంబడికలో భాగంగా, ఏట్టదలలకు పోకుండా ఇచ్చి పుచ్చుకోవాలనే సమరస భావం ప్రాతిపదికగా, అణ్వస్త్ర పాటవ పరీక్షలను ఒక్కసారి శాశ్వతంగా కాక ఏటా పరిస్థితిని చర్చించుకొని నిర్ణయం చేసుకొంటూ ఏ సంవత్సరానికా సంవత్సరం విరమించడానికి అమెరికా సిద్ధంగా వున్నదని తెలియచేశాడు.

ప్రతి సంవత్సరం అణ్వస్త్ర పరీక్షల విరమణకు నిర్ణయించుకోడానికి ముందు అమెరికా ఈ క్రింది విషయాలను గురించి చర్చించుకొని సంతృప్తిని పొందవలసి వుంటుందని ఆయన అన్నాడు. అవి (1) ఉభయ పక్షాల ఆమోదంపైన ఏర్పాటు చేయబడిన తనిఖీ విధానం సమర్థంగా పని చేస్తున్నదా, లేదా ? (2) ఆయుధాలపై కంట్రోల్‌కు అమెరికా చాలాకాలంగా సూచిస్తున్న విధానంపై ఒడంబడిక కుదరడానికి, ఆ ఒడంబడిక సక్రమంగా అమలు జరగడానికి తగు చర్యలను తీసుకోవడంలో సంతృప్తికరమైన అభివృద్ధి కానవస్తున్నదా, లేదా ?

అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణపై జరిగే ఒడంబడికలో అణ్వాయుధ పరీక్షలకు, శాంతికాల ప్రయోజనాలకై చేయబడే అణుశక్తి ప్రయోగాలకు మధ్య గల వ్యత్యాసం స్పష్టంగా పేర్కొనబడాలని కూడా శ్రీ వాడ్స్‌వర్త్ అన్నాడు.

ఈ సమావేశం యింతవరకు అణ్వస్త్ర పరీక్షలను జరుపుతున్న అమెరికా, బ్రిటన్, రష్యాలకు మాత్రమే సంబంధించినట్టిది కాదని, కేవలం తమ దేశాలలో మాత్రమే కాక, ప్రపంచంలోని తక్కిన దేశాలలో కూడా అణ్వస్త్ర పరీక్షా విరమణ కంట్రోల్ విధానానికి సంబంధించిన తనిఖీ కేంద్రాల స్థాపనను గురించి తాము చర్చించబోతున్నామని బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ డేవిడ్ ఆరమ్స్‌బీ—గోర్ పేర్కొన్నాడు. ఈ సమావేశం ఫలప్రదం కాగలదని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నాడు.

పిమ్మట మిత్రరాజ్యసమితి సెక్రటరీ-జనరల్ తన తరఫున పంపిన ప్రతినిధి శ్రీ టి. జి. నారాయణన్ మాట్లాడుతూ, ఈ సమావేశం సాధించగల ఫలితాలకు అమిత ప్రాముఖ్యం వుండగలదనీ, సమగ్ర ఆయుధ విసర్జన సాధనకు సమితి తీసుకొనగల చర్యలు వీటిపై చాలవరకు ఆధారపడి వుండగలవనీ పేర్కొన్నాడు. మూడు అగ్రరాజ్యాల ప్రతినిధులకు శ్రీ హామర్‌షెల్డ్ తరఫున శ్రీ నారాయణన్ స్వాగతం చెప్పాడు.

కార్వార్‌లో రెండు జట్లు సత్యాగ్రహుల అరెస్టు

కార్వార్, నవంబర్ 1— 'సరిహద్దు సత్యాగ్రహ' వలంటీర్ల రెండు జట్లు నేటి ఉదయం యిక్కడి కలెక్టర్ ఆఫీసు దగ్గర సత్యాగ్రహం చెయ్యగానే, ఆ జట్టులలోని 12 మంది వలంటీర్లు, అక్రమంగా సమావేశమైనందుకు, హద్దుమీరి లోనికి వచ్చినందుకు పోలీసులచే నిర్బంధించబడి సబ్ జైలుకు గొనిపోబడినారు.

వీరిలో సంయుక్త మహారాష్ట్ర సమితి జట్టుకు శ్రీ నానా పాటిల్, మహారాష్ట్ర ఏకీకరణ సమితి జట్టుకు శ్రీ కాశీనాథ్ పి. నడ్‌కర్ణి నాయకత్వం వహించారు.

పాకిస్తాన్ నుంచి ఇండియాకు ప్రయాణీకులు

స్వంతవస్తువులు కూడా తీసుకొని పోరాదని నిర్బంధం

కలకత్తా, అక్టోబర్ 31—తూర్పు పాకిస్తాన్‌లోని సైనికశాసన నిర్వహణాధికారులు తనకు తామై ప్రయాణీకులు తమతో గొనిపోదగు వస్తువుల విషయంలో జరిగిన నెహ్రూ, లియాకత్ ఆలీ ఒడంబడిక నిబంధనలను రద్దుచేసి, ఇండియాకు వెళ్ళే ప్రయాణీకులు తమ స్వంత వస్తువులను కూడా గొనిపోకుండా నిరోధిస్తున్నారని సరిహద్దు తనిఖీ స్థానాలలోని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాల యాజమాన్యాన ఉద్యోగులకు చేరుతున్న వార్తలుతెలుపుతున్నాయి.

తూర్పు పాకిస్తాన్‌లోని సైనిక శాసన నిర్వహణాధికారులు ఈ చర్యను గురించి ముందుగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి తెలియజేయడంగాని, సంప్రతించడం గాని ఏదీ జరగనే లేదని ఒక పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రతినిధి అన్నాడు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య లోగడ జరిగిన ఒడంబడిక ప్రకారంగా ఒక దేశం ప్రయాణీకులు మరొక దేశానికి వెళ్ళినపుడు రిస్టువాచీ, ఫౌన్‌టెన్‌పెన్, కట్టు గుడ్డలు మొదలైనవి తీసుకు వెళ్ళవచ్చుననీ—ఉభయ దేశాల మధ్య సరిహద్దు వాణిజ్యం యిప్పుడు పూర్తిగా నిలిచిపోయిందనీ ఈ విషయమై పాకిస్తాన్ ప్రభుత్వంతో రాయబారాలు జరపవలసినదిగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇండియా ప్రభుత్వాన్ని కోరిందనీ కూడా ఈ ప్రతినిధి అన్నాడు.

ఇండొనేసియా ప్రస్తుతం అవలంబిస్తున్న ప్రజాస్వామ్యం ఒక్కటే ప్రస్తుత పరిస్థితులలో దానికి అత్యుత్తమమైనదని ఇండొనీసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాండ్రియో శుక్రవారంనాడు బొంబాయిలోఅన్నారు.

"నాగావళి, శారద ఏటి కట్టలను బలం చేయాలి"—రెవిన్యూబోర్డు సభ్యుని సూచన

హైదరాబాద్, అక్టోబర్ 31—

రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ యం. టి. రాజుగారు శ్రీకాకుళం, విశాఖపట్టణం వరదపీడిత ప్రాంతాలలో పర్యటించిన పిమ్మట ప్రభుత్వానికి అందజేసిన నివేదికలో నాగావళి, శారద నదుల ఏటికటలను శ్రీకాకుళం, అనకాపల్లి పట్టణాలకు సమీపంలో బలపరచాలని సూచించినట్టు తెలుస్తున్నది.

వరదలవల్ల మొత్తం 30 వేల ఎకరాలుమునిగిపోయినవని, శ్రీకాకుళం, అనకాపల్లి పట్టణాలలో ఆస్తినష్టం హెచ్చుగా సంభవించిందని సూచించారట. వరదలవల్ల పూరికొంపలు కొట్టుకొని పోయిన కుటుంబాలకు ఒక్కొక్కదానికి 30 రూపాయల చొప్పున గ్రాంటు ఇవ్వాలని కూడా సిఫారసు చేశారట.

భయంకరమైన ప్రమాదం సంభవించినప్పటికీ ప్రజలు చూపిన ధైర్య సాహసాలను శ్రీ రాజుగారు తమ నివేదికలో ప్రశంసించారట. కొన్ని ప్రాంతాలలోని వారు 24 గంటలసేపు జల ప్రవాహం మధ్య, బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా వుండిపోయినప్పటికీ, ధైర్యాన్ని కోల్పోలేదని కూడా ఉదాహరించారట.

వరద పీడిత ప్రాంతాలలో పర్యటనకుగాను రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు, ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు గారు నేడు ఇక్కడినుంచి విమానంలో బయలుదేరి వెళ్లారు.

పర్షియాకు రష్యా హెచ్చరిక

వాషింగ్టన్, అక్టోబర్ 31—అమెరికాతో క్రొత్తగా మరొక సైనిక సంధిని చేసుకున్నందున సంభవించగల [illegible] గురించి రష్యా నేడు పర్షియాను అధికారరీత్యా హెచ్చరించింది.

ఈ క్రొత్త సంధి ఫలితంగా ఏర్పడిన పరిస్థితులలో ప్రెసిడెంట్ హొనోష్ [illegible] ముందు నిర్ణయమైనట్టు పర్యటనకై వస్తారా రావడం సాంప్రదాయం కాదని కూడా రష్యా హెచ్చరికలో పేర్కొన్నది.

ఈ సంధివల్ల సోవియెట్ యూనియన్ దక్షిణపు సరిహద్దులకు [illegible] రష్యా స్పష్టంగా [illegible]

కార్మికుల న్యాయమైన కోర్కెలు

యజమానులు ఆమోదించాలని కేరళ ముఖ్యమంత్రి హెచ్చరిక

పాలఘాట్, నవంబర్ 1—తోటల కార్మికుల ఆందోళన విషయమై ఎస్టేటుల మంత్రి శ్రీ టి. వి. థామస్ వైఖరిని తాను, ఆ మంత్రి పర్యం పూర్తిగా సమర్థిస్తున్నానని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు ఇక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు :—

"తప్పుడు కేసును కేరళ ప్రభుత్వం సమర్థిస్తున్నదని అనుకోవడం తప్పు. [illegible]

[illegible]

అల్జీరియాలో యుద్ధం పరిణామాలు

ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించ వచ్చునట

మిత్రరాజ్యసమితి కార్యాలయం, అక్టోబర్ 31— తాత్కాలిక అల్జీరియన్ ప్రభుత్వ సమాచార శాఖామంత్రి శ్రీ మహమ్మద్ యాజీద్ నేడు ఒక ప్రకటన చేస్తూ అల్జీరియాలో యుద్ధం సాగించబడే పక్షంలో దాని తీవ్ర పరిణామ ప్రభావాలు అల్జీరియా సరిహద్దులు దాటి ప్రసరించగలదనే ఫ్రాన్సు, పాశ్చాత్య రాజ్యాలు గుర్తించాలని హెచ్చరించాడు.

అల్జీరియన్ విప్లవ చతుర్థ వార్షికోత్సవం సందర్భంగా ఒక సందేశాన్నిస్తూ, అటువంటి పరిస్థితి ఏర్పడినప్పుడు యుద్ధనిర్వహణకు అవసరమైన సాధన సంపత్తిని సమకూర్చవలసిన బాధ్యత అల్జీరియన్ రిపబ్లిక్ తాత్కాలిక ప్రభుత్వానిదే కాగలదని, అప్పుడు భౌగోళిక, సిద్ధాంత భేదాలు లేకుండా ఎక్కడ సహాయం సమకూరితే అక్కడ నుంచి దానిని స్వీకరించవలసి వుంటుందని కూడా ఆయన అన్నాడు.

అప్పటి సైనిక పరిస్థితిని పరిష్కరించడమే ఫ్రాన్సుకు అసంభవం కావచ్చునని ఆయన పేర్కొన్నాడు.

"ఆఫ్రికా, ఫ్రాన్సు భావిని గురించి జనరల్ డిగోల్ పెక్కుసార్లు ప్రసంగించివున్నాడు. ఆఫ్రికాలో ఫ్రాన్సు భావి అల్జీరియా పైనే ఆధారపడి వుంది. ఫ్రాన్సు కోరుకుంటే తన భావిని అభ్యుదయవంతం చేసుకోవచ్చు. తన రాజకీయాంధకారంతో ఈ భావిని నాశనం చేసుకొనవచ్చు. తాత్కాలిక అల్జీరియన్ ప్రభుత్వంతో ఏ తటస్థ రాజ్యంలోనైనా ప్రత్యక్ష రాయబారాలు జరిపి శాంతిని స్థాపించుకోవచ్చు. అల్జీరియా సమస్యను పూర్తిగా పరిష్కరించుకొనవచ్చు. లేదా అట్టి రాయబారాలకు నిరాకరించి యుద్ధాన్ని ఎన్నుకోవచ్చు." అని కూడా శ్రీ యాజీద్ అన్నాడు.

1000 మంది నిర్బంధితుల విడుదల

అల్జీర్స్, అక్టోబర్ 31— అల్జీరియా విప్లవం చతుర్థ వార్షికోత్సవం రేపు జరగనుండగా ఫ్రెంచి ప్రధాని డిగోల్ అల్జీరియాలో నిర్బంధంలో వున్నవారిని 1,000 మందిని విడుదల చేయవలసిందిగా ఉత్తర్వు చేశారు.

1954 అక్టోబర్ 31వ తేదీ [illegible] యూలో విప్లవం జరుగుతున్నది.

[illegible]

(2 వ కాలం తరువాయి)

[illegible]

జాతి విచక్షణ విధానాల మార్పుకు దక్షిణాఫ్రికా నిరాకృతి: మిత్రరాజ్యసమితి విచారాందోళనలు

మిత్రరాజ్యసమితి కార్యాలయం, అక్టోబర్ 30—

తన జాతి విచక్షణ విధానాలను మార్చుకోవలసినదిగా కోరుతూ యింతకుముందు చేసిన విజ్ఞాపనలను దక్షిణాఫ్రికా ప్రభుత్వం మన్నించనందుకు విచారాందోళనలను తెలుపుతూ మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నేడు ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

దక్షిణాఫ్రికాలోని జాతి సంఘర్షణలకు, నైఋతి ఆఫ్రికా భావికి సంబంధించి వేర్వేరు ఉపసంఘాలు అందజేసిన తీర్మానాలను కూడా జనరల్ అసెంబ్లీ ఆమోదించింది.

ప్రాథమిక స్వాతంత్ర్యాలు, మానవస్వత్వాలు ప్రజలనుభవించడానికి వీలుగా, సమితి ప్రణాళికల దృష్ట్యానే తమ విధానాలను రూపొందించుకోవలసిందని జనరల్ అసెంబ్లీ అన్ని రాజ్యాలను కోరింది.

అనేక జాతుల ప్రజలతో కూడిన సమాజ వ్యవస్థలో మానవస్వత్వాలు, స్వాతంత్ర్యాలు, జాతి మత వర్ణ విచక్షణ లేకుండా ప్రజలకు లభ్యం చెయ్యడం అవసరమని జనరల్ అసెంబ్లీ తన తీర్మానంలో పునరుద్ఘాటించింది.

తీర్మానానికి అనుకూలంగా 70 రాజ్యాలు, వ్యతిరేకంగా ఐదు రాజ్యాలు వోటు వేశాయి. నాలుగు రాజ్యాలు తటస్థంగా వుండిపోయాయి.

వోటు తీసుకొనే సమయంలో దక్షిణాఫ్రికా హాజరు కాలేదు. ఇంతకు ముందు మిత్రరాజ్యసమితి ప్రత్యేక రాజకీయ సంఘం జాతి సంఘర్షణలకు, నైఋతి ఆఫ్రికాకు సంబంధించిన చర్చలు జరిపినప్పుడు ఆ సమావేశాలను బహిష్కరించింది.

నైఋతి ఆఫ్రికా విషయంలో ఏర్పడిన విభేదాల పరిష్కారానికి వీలుగా దక్షిణాఫ్రికా ప్రభుత్వంతో రాయబారాలు కొనసాగించవలసిందని జనరల్ అసెంబ్లీ మధ్యవర్తి సంఘాన్ని కోరింది.

నైఋతి ఆఫ్రికా విషయంలో తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించనందుకు దక్షిణాఫ్రికాపై న్యాయరీత్యా చర్య తీసుకోవడం సమస్యపై చర్చను జనరల్ అసెంబ్లీ మరో ఏడాదికి వాయిదా వేసింది.

అగ్రరాజ్యత్రయానికి ప్రపంచ ప్రముఖుల విజ్ఞప్తి

న్యూయార్క్, అక్టోబర్ 30— శ్రీ సి. రాజగోపాలాచారి, మిసెస్ ఎలియనార్ రూజ్వెల్ట్, డాక్టర్ ఆల్బర్ట్ స్కివిట్జర్, శ్రీ ట్రెగ్వీలీ, లార్డ్ బెర్‌ట్రండ్ రస్సెల్, డాక్టర్ మార్టిన్ నీమోలర్ ఇంకా మరికొందరు ప్రపంచ ప్రముఖులు కలిసి రేపు జెనీవాలో సమావేశమౌతున్న మూడు అణుశక్తి రాజ్యాల (బ్రిటన్, అమెరికా, రష్యాల) ప్రతినిధులకు ఒక విజ్ఞప్తిని పంపించారు.

ఈ విజ్ఞప్తిలో క్రింది విధంగా పేర్కొనబడి వున్నది :

"మానవమాత్రులు యుగయుగాల నాటితో అత్యంత అమూల్యమైన వాటిని మేము మీకు [illegible]

[illegible]

"బర్మా విదేశాంగ విధానంలో మార్పు లేదు"

పార్లమెంటులో కొత్త ప్రధాని జనరల్ నేవిన్ ప్రకటన

రంగూన్, అక్టోబర్ 31— తన ప్రభుత్వం ఉను ప్రభుత్వం వలెనే తటస్థ విధానాన్నే అనుసరించగలదనీ, అది సమస్త దేశాలతోను సఖ్యాన్నే కాంక్షిస్తున్నదనీ బర్మా క్రొత్త ప్రధాని జనరల్ నేవిన్ నేడు పార్లమెంటులో ప్రకటించాడు.

ప్రధాని పదవిని స్వీకరించిన పిమ్మట తొలిసారిగా పార్లమెంటులో ఉపన్యసిస్తూ తన ప్రభుత్వం ఇంతకుముందు అధికారంలో వున్న ఉను ప్రభుత్వం అనుసరించిన విదేశాంగ విధానాన్ని ఎట్టి మార్పు లేకుండా అనుసరించగలదని ప్రకటించినప్పుడు సభ్యులందరు మిన్నుముట్టేలాగ హర్షధ్వానాలు చేశారు.

నేటి పార్లమెంటు సమావేశానికి మాజీ ప్రధాని ఉను, ఆయన మంత్రివర్గంలో సభ్యులుగా పని చేసినవారు కూడా హాజరైనారు.

చైనా నడిగడ్డపై కోమిన్‌టాంగ్ దాడి

ఆత్మరక్షణకై జరగవచ్చునని వాషింగ్టన్ వివరణ

వాషింగ్టన్, అక్టోబర్ 31— చైనీస్ కమ్యూనిస్టులు కోస్తా దీవులపై ముట్టడి జరిపితే, నేషనలిస్టులు చైనా నడిగడ్డపై ముట్టడి జరపకుండా నారించేది ఏమీ లేదంటూ కోమిన్‌టాంగ్ చైనా ప్రెసిడెంట్, ప్రధాని అయిన చెన్ చెంగ్ చేసిన ప్రకటనపై అమెరికన్ విదేశాంగ శాఖ వ్యాఖ్యానిస్తూ చైనా నడిగడ్డ నుంచి పెద్ద ఎత్తున దాడి జరిగితే ఆత్మరక్షణకై కోమిన్‌టాంగ్ చైనా బలప్రయోగానికి పూనుకోవచ్చునని అన్నది. చైనీస్ నేషనలిస్టులు చైనా నడిగడ్డపై తమ అధికార పునరుద్ధరణకు తమకుతామై యుద్ధం ప్రారంభించరాదనే దీని తాత్పర్యం అని కూడా అమెరికన్ విదేశాంగశాఖ అన్నది.

చైనా నడిగడ్డ పునరాక్రమణ

నేషనలిస్టుల కర్తవ్యమని చెన్‌చెంగ్ ఉద్బోధ

తైపే, అక్టోబర్ 31— కోమిన్‌టాంగ్ చైనీస్ ప్రధాని జనరల్ చెన్ చెంగ్ నేడు నేషనలిస్టు యూత్‌కోర్ ఆరవ వార్షిక దినోత్సవం సందర్భాన ప్రసంగిస్తూ ఫార్మోజా జలసంధిలో ఉద్రిక్తత హెచ్చుతున్నదనీ, కమ్యూనిస్టులు ఏ క్షణంలోనైనా తమ దురాక్రమణపర చర్యలను విస్తరించవచ్చుననీ అన్నాడు.

"చైనా నడిగడ్డను తిరిగి వశపరచుకొనడం మా కర్తవ్యం. దీర్ఘ సమరానికి మీరు ఆయత్తపడి వుండాలి" అని కూడా ఆయన వారి నుద్దేశించి అన్నాడు.

భోపాల్‌లో ప్రధాని నెహ్రూ

ముసుసలి శ్రీ స్వాగతం

భోపాల్, [illegible]

[illegible]

తెలుగు లిపి సంస్కరణ

శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారి అధ్యక్షతను రాష్ట్ర ప్రభుత్వంచే కమిటీ నియామకం

హైదరాబాద్, అక్టోబర్ 31—

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఇప్పటి తెలుగు లిపి సంస్కరణకు గల అవకాశాలను పరిశీలించడానికిగాను ఆరుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించింది.

ఆంధ్రా యూనివర్సిటీలోని ఇపిగ్రఫీ లెక్చరర్ శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మ గారు ఈ కమిటీకి చైర్మన్‌గా వుంటారు. ఇతర సభ్యుల పేర్లు, 'కార్యదర్శి నియామకం త్వరలోనే జరుగుతుందట.

ఈ కమిటీ ఆరు నెలలలో తన నివేదికను అందజేయవలసి వుంటుంది.

ఇప్పటి తెలుగు లిపి త్వరగా, సమర్థంగా, చౌకగా అచ్చుకు, లైనో ప్రింటింగుకు, టైపు ప్రింటింగుకు అనువుగా వుందా, వుంటే, ఇప్పటి అక్షరాల రూపం, కూర్పు వగైరాలు యథా తథంగా వుంచుకొని దానిని సాధింపడం ఎలా సాధ్యపడగల దనేది ఈ కమిటీ పరిశీలించవలసి వుంటుంది. సంస్కరించబడిన అక్షరాలు, లిపి ప్రజలకు, ప్రభుత్వానికి ఆమోదయోగ్యం కావాలంటే అందజేవారిగా దానిని ప్రవేశపెట్టడానికి అనువైన కార్యక్రమాన్ని కూడా వీరు సూచించవలసి వుంటుంది. కొత్త లిపిని సాధ్యమైనంత తక్కువ వ్యవధిలో ప్రజలలో ప్రచారం చేయడానికి తీసుకొనవలసిన చర్యలను గురించి కూడా తగిన సూచనలు చేయమని ఈ కమిటీ కోరారు.

సిద్ధమకరధ్వజము
నరములకు పటుత్వము కండపుష్టి బలమునిచ్చును
స్వర్ణక్రవ్యాదరసము
చిరకాలాజీర్ణములను పోగొట్టును
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా
మద్రాసు బ్రాంచి: [illegible]
ఆంధ్రదేశము నందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు

ది ఈస్టరన్ షిప్పింగ్ కార్పొరేషన్ లి.,
మద్రాసు/పోర్టు బ్లేయర్
ఎం. వి. "నికోబార్"
పై స్టీమరు పోర్టుబ్లేయరుకు 4-11-58 తేదీ చేరును.
మద్రాసులో ప్రయాణపు టిక్కెట్లు సౌత్ క్వే వద్ద సా. 3 గంటలకు ప్రారంభమగును.
పై స్టీమరు సా. 4 గం.లకు బయలుదేరును.
మిగతా వివరములకు:
ఏజంట్లు:
కె. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కో.,
41, లింగిచెట్టివీధి, మద్రాసు-1.
టెలిఫోన్ నం. 4972.
Telegrams: "EASTSHIPCO"

చిట్ టెండరు నోటీసు

పనిపేరు :—పాలేరు — ట్యాంకు స్కీమ్, కందుకూరు తాలూకా, నెల్లూరు జిల్లా.

1. హెడ్‌వర్క్సు కట్టుట—అనికట్టు, హెడ్ స్లూయిస్‌లో మొదలగునవి కట్టుట.

2. 0/0 నుండి 8/4 మైలు ట్యాంకు చెరువు వరకు సప్లయి చానల్ త్రవ్వుట, అన్ని కట్టడములు మొదలగు కట్టుట.

నెల్లూరు సూపరింటెండింగ్ ఇంజనీరు ఆఫీసులో 20—11—58 సా. 4 గంటల వరకు పై పనికి సీల్డు టెండర్లు కె—2 ఫారములో తీసికొనబడును.

టెండరు డాక్యుమెంట్లకు అర్జీ పెట్టుటకు ఆఖరు తేదీ 5—11—58.

టెండరు డాక్యుమెంట్లు యిచ్చు తేదీ 8—11—58.

టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు. 10.20
ప్రథమ ధరావత్తు మొత్తం రు. 22,500.
అదనపు ధరావతు మొత్తం రు. 22,500.

(సం) మీర్‌బషీరుద్దీన్ అహమద్ ఖాన్.
సూపరింటెండింగ్ ఇంజనీరు, నెల్లూరు సర్కిల్.

రాజమండ్రి మునిసిపల్ కాలనీ నిర్మాణంలో లోపాలు

పౌర సభ విమర్శ

రాజమహేంద్రవరం, అక్టోబర్ 28—రాజమండ్రిలోని మునిసిపల్ కాలనీ నిర్మాణంలో జరిగిన అక్రమాలను గురించి చర్చించే నిమిత్తం 25 వ తేదిన శ్రీ చామకూర శ్రీనివాసరావుగారి అధ్యక్షతను కోటగుమ్మం ప్రాంతంలో జైహింద్ కేఫ్‌వద్ద బహిరంగసభ జరిగింది.

ఈ కాలనీకి వెచ్చింపబడిన 8 లక్షల రూపాయలు గంగపాలైనవని శ్రీ యామన వెంకటస్వామిగారు విమర్శించారు. మున్సిపల్ ఇంజనీర్‌ను వెంటనే సస్పెండ్ చెయ్యాలనీ, ప్రస్తుతం మునిసిపల్ కౌన్సిల్‌ను కూడా రద్దు చేయాలనీ అన్నారు.

శ్రీ పెరుమాళ్ళ రమణగారు మాట్లాడుతూ, ఈ కాలనీ ఏమీ నివాసయోగ్యంగా లేదన్నారు. శ్రీ కాజులూరి వీరయ్యగారు ప్రసంగిస్తూ, ప్రజల సొమ్ము దుర్వినియోగమైనదన్నారు.

కౌన్సిల్ ప్రతిపక్షానికి చెందిన శ్రీ జి. యస్. బాలాజీదాస్‌గారు ప్రసంగిస్తూ, మునిసిపల్ పరిపాలనలో కౌన్సిలర్లు, అధికారులు గాక పరోక్షంగా మరొక వర్గం కూడా వున్నదనీ, అదే కంట్రాక్టర్ల వర్గమనీ, ఎన్నికలలో సహితం ఆ వర్గంవారు డబ్బు ఖర్చుపెట్టి తమ కిష్టమైన వారిని గెలిపించడానికి యత్నిస్తుంటారని చెప్పారు. ఈ కాలనీ ఇళ్ళ నిర్మాణంలో అవకతవకలకు కారకులైనవారికి వచ్చే ఎన్నికలలో ప్రజలు పాఠం నేర్పాలన్నారు. మొదట్లోనే ఈ సమస్యపై తాము స్థలాన్ని మాత్రం కొని లైటింగ్, సీటి సదుపాయాలతో ప్రజలకు స్థలాలే కేటాయించాలన్నామనీ, కాని అప్పటి చెయిర్మన్ తమసూచనను లక్ష్యపెట్టలేదనీ చెప్పారు.

ఈ విషయంలో పూర్తి విచారణ జరగాలని శ్రీ పోలాటి అప్పారావుగారు కూడా సూచించిన తర్వాత క్రింది తీర్మానాలు ఆమోదించబడ్డాయి:

"మునిసిపాలిటీలోని చిన్న తరగతి ఉద్యోగుల కోసమూ, వరద బాధితుల కోసమూ నిర్మించబడిన మునిసిపల్ కాలనీ ఇళ్ళ నిర్మాణంలో సుమారు 8 లక్షల రూపాయలు ప్రజా ద్రవ్యం ఖర్చు అయింది. ఈ నిర్మాణానికి బాధ్యులైన మునిసిపల్ ఇంజనీర్ శ్రీ డి. రామారావుగారు ఈ పదవికి అనర్హుడని ఈ సభవారు భావిస్తూ, ఆయనపై బహిరంగ విచారణ జరిపించి తగినట్లు శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు."

"ఈ సందర్భంలోనే కంట్రాక్టర్లకు తోడ్పడిన ఇంజనీరింగ్ సిబ్బందినీ, పరోక్షంగా దీనిని సమర్థించిన కౌన్సిలర్లనూ బహిరంగంగా విచారించాలని కోరడమైనది."

"ఈ ఇళ్ళు నివాసయోగ్యంగా వుండేటట్లు కంట్రాక్టర్ల డబ్బుతోనే పునర్నిర్మించాలనీ, కంట్రాక్టర్లపై తగు చర్య తీసుకోవాలనీ ఈ సభవారు కోరుతున్నారు."

"24 వ తేదీన గోదావరి లాంచి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారిపట్ల సానుభూతిని వెల్లడిస్తూ, ప్రమాదానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలనీ, ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు నష్ట పరిహార మివ్వాలనీ కూడా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది."

ఇండియాలో వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ ముఖ్యమైనదని, అందుచేత ఆ పరిశ్రమకు రక్షణ చేకూర్చడం ప్రభుత్వం విధి అని కోయంబత్తూరులో శనివారంనాడు మద్రాసు ముఖ్యమంత్రి అన్నారు.

బెంగుళూరులోని శ్రీమన్ మధ్వ సిద్ధాంత అభివృద్ధికారిణి బ్యాంకుకు లైసెన్సును రద్దు చేస్తూ రిజర్వు బ్యాంకి నోటీసు జారీచేసింది.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అతుల్య ఘోష్ [illegible] రాజీనామా ఇచ్చినాడని కలకత్తా వార్త.

ఆంధ్రప్రభ
1958 నవంబర్ 2 ఆదివారం

రెండు దృశ్యాలు

ఇండియాకు ఇరుగు పొరుగున గల బర్మా, పాకిస్తాన్‌లలో ప్రస్తుతం సేనాధిపతులే రాజ్యాధికారం చలాయిస్తున్నమాట వాస్తవం. అయితే, ఆ ఒక్క విషయంలో తప్పితే మరెందులోనూ రెండు దేశాలకు పోలిక లేదు.

రక్తపాతం జరగకున్నా పాకిస్తాన్‌లో సంభవించిన పరిణామాలను విప్లవమనే చెప్పాలి. ఉన్నట్టుండి హఠాత్తుగా దేశమంతట మార్షల్ లా అమలు జరపబడింది. శాసన సభలకు, మంత్రి వర్గాలకు స్వస్తి చెప్పబడింది. రాజ్యాంగం భూస్థాపిత మైంది. రాజకీయ పక్షాలు రద్దు కాబడినవి.

పై చర్యల నన్నిటిని పుచ్చుకున్నది పేరుకు ప్రెసిడెంట్ మీర్జా అయినా, వాస్తవంలో విప్లవానికి బాధ్యత వహించింది సైన్యమేనని మాజీ పాక్ సేనాని జనరల్ అయూబ్ స్వయంగా అంగీకరించాడు. అంతే కాదు: పై కర్మకాండ నంతా ప్రెసిడెంట్ మీర్జాచే పూర్తి చేయించి జనరల్ అయూబ్ కొసకు ప్రెసిడెంట్ పీఠాన్ని తానే అధిష్ఠించాడు.

పాకిస్తాన్ ప్రముఖ రాజకీయ నాయకులు, కొందరు మాజీ మంత్రులు నిర్బంధంలోవున్నారు. పాకిస్తాన్ పత్రికలపై గల విధి నిషేధాలు పూర్తిగా తొలగలేదు. జనరల్ అయూబ్‌ఖాన్‌చే నియమితులైన మంత్రులలో ఎక్కువ పాలు సైనికోద్యోగులే. ఇటీవల అమలు జరపబడిన కొత్త ఉత్తరువు ద్వారా పాక్ నౌకా, వైమానిక దళాలకు కూడా సైనిక శాసనం వర్తింపజేయబడింది.

పై విధంగా, పాకిస్తాన్‌లో నేడు జరుగుతున్నది నగ్న సైనిక పరిపాలనమే; ప్రజాస్వామ్యం కాదు. అధికారం యావత్తు వ్యక్తిపరంగా ప్రెసిడెంట్ అయూబ్ హస్తగతం; ప్రజా ప్రతినిధుల ప్రమేయం లేదు. నూతన రాజ్యాంగం ఏ రూపు దాల్చగలదో, ప్రజా పాలనకు అందులో అవకాశమెంతవరకో, ఎన్నికలు ఎప్పుడు జరగవచ్చునో ప్రెసిడెంట్ అయూబ్ ప్రకటనలను బట్టి ఊహించడానికైనా వీలులేదు.

పోతే, బర్మా ప్రధానిగా నేడు అధికారం వహించిన జనరల్ నేవిన్ బర్మాకు సర్వసేనాని అయినా, ఆయన అధికారానికి వచ్చిన విధానం మాత్రం నిరాక్షేపణీయం. మాజీ బర్మీస్ ప్రధాని ఉను పదవీ విరమణానంతరం ఆయన కోరికపై, బర్మీస్ డిప్యూటీల ఛేంబర్ ఆమోదంతోనే జనరల్ నేవిన్ ప్రధాని పదవిని స్వీకరించడం జరిగింది. జనరల్ నేవిన్‌ను ప్రధానిగా ఎన్నుకొనవలెనని శ్రీ ఉను చేసిన ప్రతిపాదనను డిప్యూటీల ఛేంబర్‌లో ప్రధాన ప్రతిపక్షం బలపరిచింది. బర్మా వామపక్షీయుల నేషనల్ యునైటెడ్ ఫ్రంట్ మొదట ప్రధాని ఎన్నికలో పోటీ చెయ్యడానికి సంకల్పించినా, చివరకు పోటీ విరమించుకొనడంచేత జనరల్ నేవిన్ ప్రత్యర్థి లేకుండానే బర్మీస్ ప్రధానిగా ఎన్నికైనాడు.

అంతే కాదు; బర్మాలో రాజ్యాంగం రద్దు కాలేదు. శాసన సభలు చెక్కు చెదరలేదు. రాజకీయ పక్షాలు స్వేచ్ఛగా వ్యవహరిస్తున్నాయి. పరిపాలన చేతులు మారినా ప్రభుత్వ విధానాలు మాత్రం మారలేదు.

వీటన్నిటిని మించి, నూతన ప్రధాని జనరల్ నేవిన్ తన విధానాలను, అసందిగ్ధంగా ప్రకటించాడు. రాజకీయ పక్షాల సహకారంతో 6 నెలల లోపల దేశంలో ఎన్నికలను నిర్వహించడమే, శాంతి భద్రతలను చేకూర్చడమే తన లక్ష్యాలుగా విదితం చేశాడు. రాజకీయ విషయాలలో సైన్యం జోక్యం కలగచేసుకోదని హామీఇచ్చాడు. ఇతర దేశాల విషయంలో బర్మా ఇదివరకు అనుసరిస్తూ వచ్చిన తటస్థ విధానాన్ని తాను సవరించనని కూడా వాగ్దానం చేశాడు.

బర్మా, పాకిస్తాన్‌లు రెంటిలో అధికారం చేపట్టినవారు సేనానులే అయినా, బర్మాలో రాజ్యానికీ, ప్రజాస్వామిక విధానాలకు చరమశ్లోకం పాడబడలేదు. పాకిస్తాన్‌లో సైనిక శాసనానికి స్వస్తి చెప్పబడలేదు. రెంటికీ గల అంతరం సువిదితమే అయినా, సాధ్యమైనంత త్వరలో రెండు దేశాలలో కూడా సంపూర్ణ ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడాలని ఆశిస్తున్నాము.

చేతివృత్తుల అభివృద్ధి

రాష్ట్రంలో నాలుగు కొత్త పథకాల అమలు

హైదరాబాద్, అక్టోబర్ 31—ఆంధ్రప్రదేశ్‌లో చేతి వృత్తుల అభివృద్ధికిగాను ఈ సంవత్సరంలో మొత్తం నాలుగు పథకాలను 155 వేల రూపాయల ఖర్చుతో అమలు జరపనున్నారు.

పరిశ్రమలు, వాణిజ్య శాఖ జాయింటు డైరెక్టరు డాక్టర్ డి. వి. రావుగారు నేడు చేతి వృత్తుల బోర్డు సమావేశంలో యీ విషయం చెప్పారు. ఈ బోర్డుకు ఆయనే కార్యదర్శి కూడా. పరిశ్రమల శాఖ డైరెక్టరు శ్రీ అనిల్ జే అధ్యక్షత వహించారు.

డాక్టర్ రావుగారు మాట్లాడుతూ, హైదరాబాదులోని కుటీర పరిశ్రమల డిపోను విస్తరింపజేయడానికి 122 వేల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని కూడా వెల్లడించారు. చేతితో తయారైన వస్తువులకు స్థానికంగా మాత్రమే కాక, విదేశములకు గల అవకాశాలను కూడా పరిశీలించవలసి వుంటుందని చెప్పారు. ఈ సెప్టెంబరు ఆఖరుకు 217 వేల రూపాయల కిమ్మత్తు చేసే వస్తువులను అమ్మకం జరిపినట్లు వివరించారు.

చేతి వృత్తుల పునరుద్ధరణకు ఉద్దేశించిన పథకాలను ఆయన సమీక్షిస్తూ, పూర్వకాలపు జంపకానాల నేతను పునరుద్ధరించి, ఈ నేతవారిని సహకార పద్ధతులపై సమీకరించే పథకం ఈ ఏడాదిలో కూడా అమలు జరిగిందని వివరించారు. కొత్త రకాల డిజైనులు [illegible] అనుకొన్నారని చెప్పారు. మహబూబ్‌నగర్‌లోని నేత పరిశ్రమ, కరీంనగర్‌లోని వెండి పూత పరిశ్రమ, సికింద్రాబాదులోని ఉంటం, కొమ్ము పరిశ్రమ, జనగాంలోని పూసల పరిశ్రమల పథకాలు కూడా అమలు జరిగినవని చెప్పారు.

ఈ ఏడాదికి ఉద్దేశించిన నాలుగు కొత్త పథకాలలోను విశాఖపట్టణం, వరంగల్లులలో 130 వేల రూపాయల ఖర్చుతో రెండు డిపోలను నెలకొల్పడం, మచిలీపట్టణంలో కలంకారీ అద్దకం ట్రెయినింగు కేంద్రాన్ని 7020 రూపాయలతో ప్రారంభించడం, విశాఖపట్టణంలో పదివేల ఖర్చుతో సీణ తయ్యారీ కేంద్రాన్ని అభివృద్ధి చేయడం, చిత్తూరు జిల్లాలోని కుప్పంలో పదివేల ఖర్చుతో కుట్టు లేని పరువుల తయ్యారీ పథకాలు వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వెంటనే ఈ పథకాలను అమలు జరపగలరట.

గజ్వేల్ ఉపఎన్నిక

కమ్యూనిస్టుల విధానంపై రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుని విమర్శ

హైదరాబాద్, అక్టోబర్ 31—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డిగారు గజ్వేల్ బై—ఎలక్షన్‌లో కమ్యూనిస్టులు అనుసరిస్తున్న ప్రచార పద్ధతులను ఖండించారు. కాంగ్రెసు కార్యకర్తలమీదను, వోటర్లమీదను కూడా కమ్యూనిస్టులు రౌడీతనాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు.

ఆ నియోజక వర్గంలో మూడు రోజులు పర్యటించిన పిమ్మట శ్రీ రంగా రెడ్డిగారు గత రాత్రి ఇక్కడికి తిరిగి వచ్చిన వెంటనే మాట్లాడుతూ, ఇక్కడ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఆర్. నరసింహా రెడ్డిగారి విజయం తథ్యమని అన్నారు.

శ్రీ రంగారెడ్డిగారు తన పర్యటనలో పెక్కు బహిరంగ సభలలో ప్రసంగించి, కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల మూల సిద్ధాంతాలను వివరించారు. తూప్రాన్, నరసింగి, రామాయంపేట, గజ్వేల్, [illegible], ములుగు ప్రాంతాలను ఆయన సందర్శించారు. శ్రీ రంగారెడ్డిగారు నేటి ఉదయం ఇక్కడనుండి బయలుదేరి తిరిగి గజ్వేల్ వెళ్ళారు.

చిక్కగిరిలో ఆహారంలో విషం కలియడం వల్ల గత బుధవారంనాడు ఒక వ్యక్తి మరణించినట్లుగా అనుమానించబడుతున్నదని షిమోగా వార్త.

వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులతో నవంబర్ 6 వ తేదీన ఇండియా ప్రభుత్వం రైల్వే శాఖామంత్రి సమాలోచనలు జరుపగలరు.

నాగపూర్ పత్రికలలో కార్మికుల సమ్మె

నాలుగింటిలో విరమణ

నాగపూర్, అక్టోబరు 31—నగరంలోని ఆయిదు దినపత్రికల ముద్రణాలయాల కార్మికులు ఒకరోజు నిరసన సమ్మె జరిపిన కారణంగా, ఆయా యజమానులు బర్తరఫ్ నోటీసులు జారీచేసిన తర్వాత, మూడు ముద్రణాలయాలలోని కార్మికులు నేడు తిరిగి పనిలో చేరారు. గత 24 రోజులుగా నాగపూర్‌లో ముద్రణాలయ పరిశ్రమలో ప్రతిష్టంభన ఏర్పడింది.

[illegible] కోరుతూ ఆయిదు ముద్రణాలయాల ఉద్యోగులు ఒకరోజు బైఠాయింపు సమ్మె జరిపిన ఫలితంగా, సమ్మె ప్రారంభమై 24 రోజులుగా దినపత్రికలు కొన్ని నిలిపివేయబడినవి. నేడు మూడు ముద్రణాలయాలలో కార్మికులు చేరిన ఫలితంగా తరుణ్ భారత్, యుగధర్మ, మహారాష్ట్ర దినపత్రికల ప్రచురణ తిరిగి ప్రారంభమైంది.

హిందీ దినపత్రిక నవభారత్ ఉద్యోగులు గత 27 వ తేదీన పనిలో ప్రవేశించారు.

అక్టోబరు 8 వ తేదీ ఒక్కరోజున ఈ ముద్రణాలయ కార్మికులు జరిపిన బైఠాయింపు సమ్మె చట్ట విరుద్ధమైనదని యజమానులు అన్నారు.

నవభారత్ ఉద్యోగులు క్షమాపణ తెలిపి, 27 వ తేదీన పనిలో చేరినారని ఆ పత్రిక యజమానులు ప్రకటించారు. మిగతా మూడు ముద్రణాలయాల ఉద్యోగులు నేడు బేషరతుగానే పనిలో చేరారు. అయితే సి.పి.బిరార్ బైఠాయింపు సమ్మెను నిర్వహించిన నాగపూర్ ప్రెస్ కామ్‌గార్ సంఘం నుంచి రాజీనామాలు చేస్తున్నామని తమకు వ్రాసి యిచ్చినారని ఈ పత్రికల యజమానులు చెప్పారు.

ముద్రణాలయ పరిశ్రమలో ప్రతిష్టంభన ఏర్పడిన ఫలితంగా ఇంకా ప్రచురణ నిలిచిపోయిన పత్రిక ఇప్పుడు "నాగపూర్ టైమ్సు" ఒక్కటే.

జాతీయ ఆధునిక కళామందిరానికి ప్రచారం

దేశవ్యాప్తంగా పోస్టర్ల పోటీ

న్యూఢిల్లీ, నవంబరు 1—జాతీయ ఆధునిక కళామందిరానికి ప్రచారం చేసే నిమిత్తం దేశ వ్యాప్తంగా పోస్టర్ల పోటీని నిర్వహించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

పోటీకి వచ్చిన పోస్టర్లలో అత్యుత్తమమైన రెండింటికి 250,150 రూపాయల ప్రథమ ద్వితీయ బహుమతుల నిస్తారు. దేశంలోని చిత్రకారులు, చిత్రకళ నభ్యసిస్తున్న విద్యార్థులూ యీ పోటీలో పాల్గొనవచ్చును.

ఈ పోటీకి పోస్టర్లు పంపుకునేందుకు గడువు తేదీ 1958 డిసెంబరు 15. వాటిలో నుంచి యెంపికజేసిన పోస్టర్ల ప్రదర్శనం న్యూఢిల్లీలో జాతీయ ఆధునిక కళామందిరంలో ఏర్పాటు చేస్తారు.

ఈ పోటీకి సంబంధించిన పూర్తి సమాచారాన్ని క్రింది చిరునామాకు వ్రాసి తెప్పించుకోవచ్చును:—

క్యూరేటర్, నేషనల్ గేలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్, జయపూర్ భవనం, న్యూఢిల్లీ.

ఏడెన్‌లో కల్లోలాలలో నలుగురి మృతి

ఏడెన్, అక్టోబరు 31—నేడిక్కడ ఇద్దరు అరబ్ జర్నలిస్టులకు కోర్టు ధిక్కారణ నేరం కింద శిక్ష విధింపబడిన ఫలితంగా చెలరేగిన కల్లోలాలలో నలుగురు మరణించారనీ, మరొక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడనీ తెలుస్తున్నది.

రోడ్లపై పోయే కారులపై రాళ్ళు వేసి, బజారులోని దుకాణాలను దోచుకొని, వాటికి నిప్పు పెట్టిన జనం గుంపులను చెదరగొట్టడానికి పోలీసులు మొదట బాష్పవాయువును ప్రయోగించి ఫలితం లేకపోగా కాల్పులు జరిపారు.

ఈ సందర్భంలో ఇంతవరకు 17 మంది అరెస్టు చేయబడ్డారు. ఏడెన్ నగరంలో ఈ కల్లోలాలు చెలరేగిన వ్యాపార కేంద్రమైన క్రేటర్‌పేటలో రాత్రి అంతా కర్ఫ్యూ విధించారు.

పరిస్థితి కుదుట అదుపులోనికి వచ్చినట్టు పోలీసుల తాజా వార్తలు తెలుపుతున్నవి.

ఈ జర్నలిస్టు లిద్దరు కార్యవర్గ సభ్యులుగా వున్న ఏడెన్ యూనియన్ కాంగ్రెస్ ఇంత కాలం వరకు [illegible] లేకుండా నగరంలో జనరల్ సమ్మె జరపాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

భాక్రానంగల్ ప్రాంతంలో సేద్యపు నీటిపారుదల అభివృద్ధికి చర్యలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 31—పంజాబులో ఆడిట్ పని అభివృద్ధి పనినుండి విడదీయడానికి, అధికారులను వికేంద్రీకరించడానికి తీసుకోవలసిన చర్యలను సూచించే నిమిత్తం భాక్రా కంట్రోలు బోర్డు ఒక కమిటీని నెలకొల్పింది.

రాష్ట్ర ప్రభుత్వపు ఆఫీసర్లు ఆడిట్ పనిలో మునిగిపోయి, భాక్రానంగల్ ప్రాజెక్టు ప్రాంతాలలో ఇరిగేషను అభివృద్ధి విషయమై తగినంత శ్రద్ధ చూపించలేకపోతున్నారు. అధికారులను వికేంద్రీకరించినందువల్ల ఈ సమస్య పరిష్కారం అవుతుంది.

కాల్వలు తవ్వడం లేకపోవడం, సహకార సంఘాల నిర్మాణంలో చిక్కులు మొదలైన కారణాలవల్ల కూడా ఇరిగేషను అభివృద్ధి చేయడానికి వీలు లేకపోతోంది.

పంజాబు ప్రభుత్వం ఈ వివిధ సమస్యలను పరిశీలించి పరిష్కరించడానికి పూనుకుంటోంది.

ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్ జిల్లా సోషలిస్టు పార్టీకి చెందిన సర్దార్ సాధుసింగ్‌ను [illegible] అలహాబాద్ హైకోర్టు శుక్రవారంనాడు తీర్పు చెప్పింది.

ప్రొద్దుటూరులో నాటకపోటీ ప్రదర్శనాలు

బహుమతి ప్రదానం

ప్రొద్దుటూరు, అక్టోబర్ 25—శ్రీ రాయల నాటక కళాపరిషత్ ఆధ్వర్యాన రాయల నాటక—నాటిక పోటీలు జరుపబడిన సందర్భంలో బహుమతి ప్రదానం జరిగింది.

పరిషత్ రాయలసీమ నాటక కళా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కొప్పరపు సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు.

14 వ తేది జరుగవలసిన ప్రారంభోత్సవం 15 వ తేదీన స్థానిక శాసన సభ్యులు శ్రీ ఆర్. చంద్ర ఓబుళరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. స్థానిక జిల్లా మునసబు శ్రీ నరసింహాచార్యులుగారు ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమం 17,18,19 తేదీలలో జరిగింది.

పరిషత్తు కార్యదర్శి శ్రీ బి. సుబ్బారాయుడుగారు ఆంధ్రప్రభుత్వ సాహిత్య సంగీత పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఆర్. బి. రామకృష్ణ రాజుగారు, వాహినీ పిక్చర్స్ డైరెక్టర్ శ్రీ బి.యన్.రెడ్డిగారు, సినిమా నటుడు శ్రీ వి. నాగయ్యగారు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌అధ్యక్షులు శ్రీపిడతల రంగారెడ్డిగారు, తదితరులు పంపించిన సందేశాలు చదివి వినిపించారు. శ్రీ బి. సుబ్బారాయుడుగారు కార్యదర్శి నివేదిక చదివారు.

పరిషత్తు అధ్యక్షులు శ్రీ కొప్పరపు సుబ్బరావుగారు అధ్యక్ష నివేదికను ప్రవేశపెట్టారు.

పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ జె. వేమయ్యగారు పరిషత్తు కార్యక్రమం తెలియజేశారు.

సినీతార పి. శాంతకుమారిని పరిషత్తు తరఫున సన్మానించారు.

శ్రీ కె. నాగభూషణంగారు శ్రీమతి శాంతకుమారిపైన రాయలసీమ సాహిత్య పరిషత్తు కార్యదర్శి శ్రీ కె. సుబ్బయ్యగారు వ్రాసిన పద్యాలు చదివారు.

శ్రీ వి. యస్. శాస్త్రిగారు పరిషత్తుపైన శ్రీ గిడియారం శేషశాస్త్రిగారు వ్రాసిన పద్యాలు చదివారు.

అనంతరం శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులవారు రాయలసీమ నాటక కళా పరిషత్తు దినదిన వర్ధమానమై అభివృద్ధి పొందుగాక యని ఆశీర్వదించారు.

శ్రీ యం. కృష్ణారెడ్డిగారు యిలా చెప్పారు:

"ఇది ప్రజాస్వామ్య యుగం, నాటకాలలో రాజు లేడు. ప్రజల దైనందిన జీవితానికవసరమైన [illegible] నాటకములు వ్రాసి ప్రదర్శిస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రం సిద్ధించిన తరువాత రాష్ట్రంలో పలుచోట్ల పరిషత్తుల నెలకొల్పి నాట్య కళను అభివృద్ధి పరుస్తున్నారు. ఆంధ్రదేశంలో లలిత కళలు అభివృద్ధి చెందుతున్నవి. ఈ పది సంవత్సరాలలో ప్రజలలో ఎంతో ఉత్సాహం ప్రబలింది."

బహుమతులు

నాటక—నాటిక పోటీల న్యాయమూర్తుల తరఫున శ్రీ గిడియారం వేంకటశాస్త్రిగారు ప్రసంగిస్తూ, క్రింది ఫలితాలు తెలిపారు:

ఉత్తమ నాటకం:—భారతమాత నాట్యమండలి, ప్రొద్దుటూరువారు ప్రదర్శించిన "చెంచులక్ష్మి."

ఉత్తమ నాటిక:—కళాసమితి రైల్వే ఇన్‌స్టిట్యూట్, గుంతకల్లువారు ప్రదర్శించిన "మానవుడు."

ఏక పాత్రాభినయం:—శ్రీ సత్యనారాయణ నాట్యమండలి, ఆళ్ళగడ్డ "మయసభ"లో దుర్యోధన పాత్రధారి శ్రీ ఎల్లారెడ్డిగారు.

ఉత్తమ నటుడు:— సంగీత నాటక సభ—మదనపల్లె— "పల్లెపడుచు" నాటకంలో "గంగులు" పాత్రధారి.

ఉత్తమ నటి:—పై నాటకంలో "రమ" పాత్రధారిణి శ్రీమతి రాజ్యం.

నాటికలలో:

ఉత్తమ నటుడు:—లలిత కళాసమితి బద్వేలువారు ప్రదర్శించిన "వెంకన్న కాపురంలో" వెంకన్న పాత్రధారి శ్రీ ఎ. శివరామశాస్త్రిగారు.

ఉత్తమనటి:—నటరాజ నాటక మండలి తిమ్మంచెర్ల వారు ప్రదర్శించిన "ప్రగతి"లో "శాంతి" పాత్రధారిణి శ్రీమతి శాంతాబాయి.

ఉత్తమ రచన:—"చెంచులక్ష్మి" రచయిత శ్రీ సి. వి. సుబ్బన్నగారు.

రోలింగుషీల్డు భారతమాత నాట్యమండలి—ప్రొద్దుటూరుకే బహూకరించిరి.

శ్రీమతి పి. శాంతకుమారి బహుమతులు పంపిణీచేశారు.

రంగస్థలం ఏర్పాటు చక్కగా చేసినందుకు శ్రీ తుత్తూరు సుబ్బయ్యగారికి బద్వేలు లలిత కళాసమితి ప్రత్యేక బహుమతి నిచ్చారు.

పరిషత్తు కార్యక్రమాలలో విరాళాల సేకరణ దగ్గరనుంచి రంగస్థల నిర్మాణం, కార్యక్రమం సక్రమంగా నిర్వహించడానికి సర్వవిధాల కృషి చేసినందులకు పరిషత్తు కార్యదర్శి శ్రీ బి. వి. సుబ్బరాయుడుగారిని సన్మానించి న్యాయమూర్తులు సర్టిఫికేటు నిచ్చారు.

పరిషత్తు నాటక పోటీల నిర్వహణలో అహర్నిశలు పాటుపడిన పరిషత్తు కార్యదర్శి శ్రీ బి. సుబ్బారాయుడుగార్ని సన్మానిస్తూ కార్యక్రమ నిర్వహణకు వీరే కారకులని పరిషత్తు ఉపాధ్యక్షులు తెలియజేశారు.

ఈ పరిషత్తుకు గోపురం బీడీ యజమానులు 500/-రూపాయలు విరాళ మిచ్చారు.

శ్రీ కొప్పరపు మునెయ్యగారి సుబ్బయ్యగారు రోలింగుషీల్డు పరిషత్తుకు యిచ్చారు. (నాటకములు—రు. 220—విలువగలది.)

పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ టి. నరసింహారెడ్డిగారు నాటికలకు రోలింగుషీల్డు బహూకరించారు.

మద్రాసు, అక్టోబర్ 31—మధ్య సముద్రాలలో బాంకాక్, మేరబుంగా, మురకోబో, ఉత్తర సముద్రాలలో బటుంగ్స్, మెర్సీ, సెంగిస్ సుకాన్ వెరెలాలలోని కార్యాలయాలతో కమ్యూనికేషన్లు నిలుపు చేయబడ్డాయని ఇండొనేసియా ప్రభుత్వం ప్రకటించినట్లు సముద్రాంతర కమ్యూనికేషన్ల శాఖ డైరెక్టరు—జనరల్ వెల్లడించారు.

మెనాడోలోని కార్యాలయం తిరిగి తెరవారు. ఇక్కడ గరిష్ఠం 30 పదాలతో కూడిన సందేశాలను స్వీకరిస్తారు. అంతర్దేశీయ టెలిగ్రాము లైతేనే జరూరు సందేశాలు స్వీకరిస్తారు. సుమత్రా పశ్చిమ కోస్తాన ఉన్న పాంపిటాంగ్, బుకిటింగిలలో కమ్యూనికేషన్లు యథాప్రకారం సాగుతున్నాయి.

పరిశ్రమలకు వలసిన ముడి పదార్థాలు

విశేషంగా దిగుమతికి అనువుగా ప్రభుత్వం దిగుమతి విధానం ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 31—ఇండియా ప్రభుత్వం వచ్చే ఆయిదు మాసాలకు దిగుమతి విధానాన్ని ఈ విధంగా ప్రకటించింది:—

రెండో పంచవర్ష ప్రణాళిక కాలంలో ప్రస్తుతం మూడో సంవత్సరం గడుస్తోంది. పారిశ్రామికీకరణకై కృషి ముమ్మరంగా సాగుతూ వుండడంచేత ముడి పదార్థాలకేమి స్పేర్‌పార్టులకేమి అవసరాలు ఎక్కువ అవుతున్నవి. కాని విదేశ మారకపు వనరులు కాపాడుకోవలసిన అవసరం ఇంకా అలానే వుంది. జరుగుతున్న ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో, దేశ ఆర్థిక విధానాన్ని కాపాడుకోడానికి లభ్యమవుతున్న విదేశ మారక ద్రవ్యం చెప్పుకోదగినంతగా ఎక్కువ కాలేదు. అయితే అభివృద్ధి ఋణ నిధి నుంచిన్నీ, ఎగుమతి దిగుమతి బ్యాంకు ఋణం ద్వారానున్నూ, వచ్చేటటువంటి సొమ్ము రీత్యానూ రూపాయి చెల్లింపుల ద్వారా జరిగే దిగుమతుల రీత్యానూ కొంత వెసులుబాటు చిక్కవచ్చు.

ఈ దిగుమతి విధానం అత్యవసరమైన పారిశ్రామిక ముడి పదార్థాలు, స్పేర్ పార్టుల నిమిత్తం ఎక్కువ కేటాయింపుల్ని చేస్తోంది. ఈ సంవత్సరం సెప్టెంబర్ 30 వ తేదీన నెం. 80 ఐటిసి పి: ఎన్/58 పబ్లిక్‌నోటీసురీత్యా వచ్చిన వేయి దరఖాస్తులు సాధ్యమైనంత త్వరలో డిస్పోసు చేయడానికి అధికారులు శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తారు. ముడి పదార్థాల సరఫరా సాఫీగా జరిగేట్టు చేయడమే ఇందులో ఉద్దేశ్యం.

గత లైసెన్సింగు కాలంలో వలెనే ఎగుమతుల పరిశ్రమ ప్రత్యేక సౌకర్యాలు ఉంటాయి. ఎగుమతులు చేసే జనుపు మిల్లులు, చేనేత సహకార సంస్థలు వారికి కావలసిన రంగులు, రసాయనాలు, యంత్రాలు దిగుమతి చేసుకునే విషయంలో సాయపడే ఒక లైసెన్సింగు స్కీము వేరుగా ప్రభుత్వం ప్రకటిస్తున్నారు. ఈ స్కీము ప్రకారం రంగులు, రసాయనాలు దిగుమతికి ఎగుమతి మిల్లులు ఎగుమతుల ద్వారాచేసే సంపాదనలో కొంత శాతం వరకూ ప్రత్యేక లైసెన్సులు ఇస్తారు.

మిల్లులు తమ యంత్రాలను ఆధునికం చేసుకోడానికి కూడా కొంత మొత్తం లభింపచేస్తున్నారు. అయితే ఇటువంటి యంత్రాలను ఐదు సంవత్సరాల కాలంపాటు వాయిదా చెల్లింపు పద్ధతిన వారు తెప్పించుకోగల్గితేనే ఈ సౌకర్యం లభిస్తుంది. ముడి పత్తి విషయంలో లైసెన్సులు ఇంతవరకూ వున్నట్లే వుంటుంది. కాని అందులో కొంతభాగం [illegible] మిల్లులు [illegible] దిగుమతి చేసుకోవచ్చు. ఈ విషయంలో జనుపు కమీషనర్ కొన్ని షరతులు విధిస్తారు.

దేశంలోనే చాలావరకు కొన్ని వస్తువులు లభ్యమౌతూ ఉండటం వల్ల వాటి దిగుమతి కోటాలు తగ్గించారు. ఇలాటివి బాల్ బేరింగులు, ఎలక్ట్రిక్ మోటారు స్టార్టర్లు, కొన్ని రసాయనాలు, కొన్ని ఇంజనీరింగ్ వస్తువులు. వస్త్రాలకువేసే రంగులు, రసాయనాల కోటాలు కూడా తగ్గించారు. ఇందుకు కారణం పైజెప్పిన విధంగా మిల్లులకు ఎకాఎకి లైసెన్సుకు అదనపు సౌకర్యం కలిగించేయడం. కర్పూరపు కోటా తీసివేశారు. పోక చెక్కలు, లవంగాల కోటాలు తగ్గించారు.

కొన్ని ముఖ్యమైన యంత్రాల స్పేరుపార్టుల దిగుమతి కోటాలు హెచ్చాయి. ఉదాహరణకు మట్టి కదిపే యంత్రాలు, చలవ యంత్రాలు, వాతావరణ శీతల పరికరాలకు సంబంధించిన యంత్రాలు. కొన్ని రకాల పనిముట్ల కోటాలు, కొన్ని రసాయన కోటాలు కూడా హెచ్చినవి. గత అర్థ సంవత్సరంలో కొన్ని వస్తువుల కసలు దిగుమతి కోటాలే లేవు. ఇప్పుడు వీటికి కొద్దిగా కోటాలు ఏర్పరచారు. పాకింగ్ పేపర్లు, రాపరింగ్ పేపర్లు, పకిలీ పెట్టు సీసాలు, స్లేటు గ్లాసు, ఇలాటివి. ఫోటోగ్రాఫిక్ పరికరాల దిగుమతి, ఎక్స్‌రే సాధనాలకు సంబంధించిన ఫిల్ముల దిగుమతి విషయంలో కొంతగా ధారాళమైన సౌకర్యం ఏర్పరచారు.

రాగి, తుత్తునాగము, సీసము వంటి ఇనుముతో సంబంధం లేని ముడి లోహాల విషయంలో కోటాలు రద్దు అయ్యాయి. కాని అయితే వీటిని నిజంగా ఉపయోగించేవారి నిమిత్తం దిగుమతి సౌకర్యం ఉంది. అందుచేత ఈ వస్తువుల విషయంలో కొరత ఏర్పడుతుందనే భయం అక్కర లేదు. రాగి, తుక్కురాగి, తుక్కు ఇత్తడి, తుక్కు జర్మన్ సిల్వర్, ఇటువంటి లోహాల తుక్కు విషయంలో ఇవి దిగుమతి చేసుకుంటూ ఉన్నవారికి కోటాలున్నాయి.

రెడ్ బుక్కులో ప్రత్యేకంగా పేర్కొనకపోయినా ఎక్స్పోజ్ చేసిన సినిమా ఫిల్ము కొంతవరకు దిగుమతి చేసుకోడానికి వీలు వుంది. అయితే ఇండియాలో రూపాయి చెల్లింపుల పద్ధతి విషయమై ప్రత్యేకమైన ఏర్పాటు గల దేశాల నుంచే ఇది అనుమతిస్తారు.

జాగు లేకుండా చూసేందుకుగాను చిన్న తరహా పరిశ్రమల వారికి దరఖాస్తుల విషయంలో దరఖాస్తు పెట్టుకునే పద్ధతి మార్చారు. ఇక నుంచి ఈ పరిశ్రమదారులు తమ దరఖాస్తులను చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి కమిషనర్ సంస్థ ద్వారా పంపవలసిన అవసరం లేదు. దరఖాస్తులు పరిశ్రమల డైరెక్టర్ల అత్యవసర సర్టిఫికేట్లతో జతపరచి లైసెన్సింగుఅధికారులకు నరాసరి పంపుకోవచ్చు.

ఈ దిగుమతుల విధానం దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడడానికి తోడ్పడమే గాక, దేశ ఆర్థికాభివృద్ధిలో ప్రముఖ పాత్ర నిర్వహించవలసిన ఎగుమతిదార్లకు ఎక్కువ సౌకర్యాలు కలిగించేయడం ద్వారా దేశం నుంచి ఎగుమతులను వృద్ధి చేయగలుగుతుందని ప్రభుత్వం ఆశిస్తున్నారు.

హైదరాబాద్, అక్టోబర్ 31— ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు టీచర్ల యూనియన్‌కు కొత్తగా ఎన్నికైన కార్యవర్గం తొలి సమావేశం అధ్యక్షులు శ్రీ వి. పి. రాఘవాచారిగారి అధ్యక్షతను ఇక్కడ సమావేశమై తమ కోర్కెలపై ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను పరిశీలించింది. మొత్తం అర లక్షం నిధిని సేకరించాలని నిర్ణయించింది కూడా.

ఏలూరులో వైభవంగా సాహిత్యోత్సవాలు

చిత్రకళా ప్రదర్శనం కూడా

ఏలూరు, అక్టోబరు 21—స్థానిక సాహితీ మండలి శరన్నవరాత్ర సాహిత్యోత్సవాలు [illegible] భవనంలో మూడు రోజులు వైభవంగా జరుపబడ్డాయి.

ఉత్సవాలకు కవులు, సాహిత్య ప్రియులు, పుర ప్రముఖులు, సభ్యులు, రసజ్ఞులు చాలా మంది వచ్చి పాల్గొన్నారు.

మండలి కార్యదర్శి శ్రీ పి. రామమూర్తిగారు భారతి పూజ చేశారు. ఈ సందర్భంలో ఏర్పడిన సభకు ఆంధ్ర అసెంబ్లీ సభ్యులు శ్రీ [illegible] యం. రంగయ్యగారు అధ్యక్షత వహించారు.

మండలి అధ్యక్షులు శ్రీ పి. రామ బ్రహ్మంగారు సమావేశానికి వచ్చిన పెద్దలకు స్వాగతం చెప్పారు.

స్థానిక పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ దాసు రాజ వెంకట రావుగారు వార్షికోత్సవాలను ప్రారంభిస్తూ సాహిత్య అకాడమీవారు చేయగల పనులను గురించి చెప్పారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచెయ్యబడిన సుప్రసిద్ధ చిత్రకారులు శ్రీ ముక్కపాటి కృష్ణమూర్తిగారల చిత్రకళా ప్రదర్శనానికి శ్రీ వెంకట్రావుగారు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీయుతులు ముక్కపాటి కృష్ణమూర్తిగారు "చిత్రకళ"ను గూర్చి ఉపన్యసించారు. శ్రీ వంగల పార్థసారథిగారు "యుగంధర" "వీరపువ్వులు" నుంచి కావ్యగానం చేశారు.

శ్రీ భోగరాజు జనార్దనయ్యగారి వందన సమర్పణతో ఉదయ కార్యక్రమం ముగిసింది.

సాయంకాలం సాహిత్య సభ డాక్టర్ రంగయ్యగారి అధ్యక్షత క్రింద జరిగింది.

"శబ్దార్థములు" అను విషయముపై శ్రీ శిష్ట్లా వీరయ్యశాస్త్రిగారు, [illegible] పై శ్రీ బి. వి. నరసింహారావుగారు 'ధ్వనులు, పరిధ్వనులు' అను విషయాలను గురించి, శ్రీ శ్రీవత్సవగారు 'కాళిదాసు కవిత'ను గూర్చి, శ్రీ [illegible] పురుషోత్తంగారు ఉపన్యసించారు.

శ్రీ బి. సత్యనారాయణశర్మ శ్రీ కె. వేంకట రత్నంగార్లు తమ కావ్యములనుండి రసవత్తర ఘట్టములను గానం చేశారు.

రాత్రి కొండపల్లి కీలుబొమ్మలాట, [illegible] నాటకములు ప్రదర్శించబడినవి.

రెండవనాటి కార్యక్రమం స్వామి శివశంకరులగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ సంపత్ పెనుమత్స సత్యనారాయణరాజుగారు తమ శ్రీ వేమన కవి కావ్యము నుండి రసవత్తర ఘట్టములు చదివి వినిపించారు.

సాయంకాలం శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రిగారి "అభిషేకము" అనే కావ్యావిష్కరణ మహోత్సవం జరిగింది. శ్రీ పైడిపాటివారు కావ్యమునుండి కొన్ని పద్యాలను చదివారు.

అధ్యక్షులు స్వామి శివశంకరులు కావ్యాన్ని ఆవిష్కరించారు. శ్రీ గిరికపాటి మల్లావధానిగారు కావ్యాన్ని ప్రశంసించారు.

డాక్టర్ శంకర శ్రీ రామారావుగారు ఇటీవల తాము రచించిన 'కబీరు' ప్రవచనములను, తమ ఇతర విరచితములనుండి పద్యాలను గానంచేశారు.

తదుపరి సుప్రసిద్ధ నటులు శ్రీ మద్దూరి శేషగిరి రావుగారికి సాహిత్య మండలి వారు సన్మానం చేశారు. నటశేఖరులు శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లు గారు శ్రీ శేషగిరి రావు గారి నటనా కౌశలాన్ని గురించి ముచ్చటించారు. శ్రీ శేషగిరి రావుగారు మండలికి కృతజ్ఞత తెలియచేశారు.

శ్రీమిథునా పంతులు సత్యనారాయణగారు తమ "ప్రౌఢ దేవరాయలు" కావ్య పఠనం చేశారు.

తదుపరి సుప్రసిద్ధ నటులు శ్రీ [illegible] వెంకట సుబ్బారావుగారు [illegible] దుర్యోధనుడు ఏకపాత్రాభినయం చేశారు. [illegible] కుమారి బి. జయశ్రీ, కుమారి వి. సీతామహాలక్ష్మీగార్ల సుగమ సంగీతం జరిగింది.

రాత్రి శ్రీయుతులు బందా కనకలింగేశ్వరరావు, పులిపాటి, పెద్దూరి, [illegible], మద్దాలి నటుల కలయికతో పాండవోద్యోగ విజయ నాటకం ప్రదర్శించబడింది.

మూడవనాటి సభకు కూడా స్వామి శివశంకరులవారు అధ్యక్షత వహించారు.

శ్రీ అక్కిరాజు సత్యనారాయణగారు [illegible] శ్రీ [illegible] సత్యనారాయణమూర్తిగారు [illegible] అను గురించి ఉపన్యసించారు. శ్రీ పైడిపాటి వారు గేయరూపకం చేశారు.

సాయంకాలం శ్రీ [illegible] శాస్త్రిగారు [illegible] శ్రీ జమ్ములమడక మాధవరామశర్మగారు [illegible] గూర్చి ఉపన్యసించారు.

శ్రీ చెరుకుపల్లి జమదగ్ని శర్మగారి [illegible] శ్రీమతి [illegible] 'నటిరమణుల' అను [illegible].

కుమారి శ్రీరంగం గోపాలరత్నంగారి సుగమ సంగీతం జరిగింది.

రాత్రి పూర్ణిమా [illegible] "[illegible]" నాటకము ప్రదర్శింపబడింది.

మూడు దినముల కార్యక్రమములను [illegible] మండలి కార్యదర్శి శ్రీ [illegible] కృష్ణమూర్తిగారి [illegible] కోర్తూరలు ముగించబడినవి.

రోడ్ ట్రాన్స్‌పోర్టు [illegible] శ్రీ [illegible] సభ్యులు 12 మంది [illegible] చారు.

అగ్నిప్రమాదాల నివారణ

అగ్నిమాపకదళాల వారోత్సవం

హైదరాబాద్, నవంబర్ 1— తృతీయ అగ్నిమాపక వారోత్సవం అగ్నిమాపక దళం శాఖ [illegible] ప్రారంభమైంది.

[illegible] ఆబిడ్స్ రోడ్ గేటు నుంచి [illegible] ఏతే మైదాన్, పబ్లిక్ గార్డెన్స్, [illegible], కింగ్స్ వే, [illegible] వెళ్ళి ఆగిపోయింది. అగ్నిమాపకదళంవారి [illegible] ఈ సందర్భంలో [illegible] హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో [illegible], సైనిక, [illegible] అధికారుల శక [illegible] కూడా ఈ [illegible] పాల్గొన్నాయి. [illegible] బాలభటులు, గర్ల్ గైడ్స్ కూడా [illegible].

అగ్ని ప్రమాదాల నివారణ మార్గాలను సూచి [illegible] ఈ శకటాలను [illegible].

ఈ వారోత్సవం సందర్భంలో ప్రసంగాలు, సినిమా స్లైడ్ ప్రదర్శనాలు, పోస్టర్లు, న్యూస్ [illegible] ఫోటోలు ప్రదర్శించడానికి ఏర్పాట్లు జరిగాయి.

చేనేత వస్త్రాలు

హైదరాబాదులో అమెరికా ప్రతినిధివర్గం సూచనలు

హైదరాబాద్, అక్టోబర్ 31—అమెరికా [illegible] ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఈ.జిల్ [illegible] నేడిక్కడ చేనేత, చేతి వృత్తుల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఇండియాలోని ఉత్పత్తి వస్తువులను తెలుసుకొని, వాట్లు చెందుతున్న అమెరికన్ [illegible], ఫ్యాషనుకు అనువుగా ఈ వస్తువులను ఎలా రూపాంతరం పొందించవచ్చునేది తెలుసుకొనడానికి మాత్రమే తన ప్రతినిధివర్గం ఇక్కడికి వచ్చిందని అన్నారు. [illegible] అమెరికాలో వీటికి మార్కెట్టు సంపాదించడం అసంభవం కాబోదని చెప్పారు.

[illegible] తాము చూచిన వస్తువులను [illegible] అమెరికనులకు నచ్చకపోవచ్చునని అభిప్రాయాన్ని ప్రకటించారు. అయితే ప్రతినిధివర్గం నమూనాలు కొనడానికి మాత్రం వెనుకాడలేదని చెప్పారు.

అమెరికాకు ఎగుమతులు పెరగడానికి ఈ విధంగా చేయవలసిన ఏర్పాట్లను వివరిస్తూ తన ప్రతినిధివర్గం నివేదిక ఇండియా ప్రభుత్వానికి సమర్పించడానికిగాను నవంబరు 15 వ తేదీకి న్యూఢిల్లీలో వుండగలదని కూడా సూచించారు.

ఈ ప్రతినిధివర్గంవారు నేడిచ్చట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సమాలోచనలు జరిపారు. చేనేత ప్రతినిధులు చేతివృత్తులవారి ప్రతినిధులు కూడా వీరిని జూబ్లీ హాలులో కలుసుకున్నారు.

ఆంధ్ర చేనేత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ [illegible] మాట్లాడుతూ [illegible] అమెరికనుల అభిరుచులకు తగినట్లు ఉత్పత్తిని కొనసాగించడానికిగాను ఒక అమెరికన్ డిజైనుల సెక్షన్‌ను ప్రారంభించడం లేదా అమెరికనులే నమూనాగా కొన్ని డిజైనులను [illegible] ఆఫీసుకు పంపించవలసి ఉన్నదని అన్నారు.

పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు మాట్లాడుతూ చేనేతవారు, చేతివృత్తులవారు అధికోత్పత్తిని కొనసాగించడానికి పెట్టుబడి కొరత పెద్ద అవరోధంగా వుందని చెప్పారు. అందువల్ల చేనేత, చేతివృత్తుల అభివృద్ధికి తగిన పరపతి సౌకర్యాలు వుండాలని ఇండియా ప్రభుత్వానికి సూచించాలని కోరారు.

ప్రతినిధివర్గం సభ్యుడు మిస్టర్ బిక్సర్ మాట్లాడుతూ అమెరికా ప్రజలకు ఇక్కడి రంగు ప్రశస్తమైన డిజైనులు వచ్చునని కనక వానిని మార్పు చేయనక్కర వుంటుందని అన్నారు. మరొక సభ్యుడు ధరలు హెచ్చుగా వున్నాయన్నారు. ధరలకు తగినట్టు మేలురకం వస్తువు లను వారు కోరగలరని అన్నారు.

పరిశ్రమల శాఖ డైరెక్టరు డాక్టర్ ఆర్. వి. రావుగారు చేతితో తయారైన వస్తువులు, చేనేత వస్త్రముల విశిష్టతను వివరించారు. పరిశ్రమల శాఖ డైరెక్టరు శ్రీ అనిల్ జే అభివందనాలు చెప్పారు.

ప్రెసిడెంట్ మలయా పర్యటన

డిసెంబరు 6 నుంచి 8 వరకూ

న్యూఢిల్లీ, అక్టోబరు 31—రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ 1958 డిసెంబర్ 6 నుంచి 8 వరకూ మలయా ఫెడరేషనులో అధికార పర్యటన జరుపుతారు.

[illegible] ఆగాంగ్ ఆహ్వా[illegible] జరుపుతున్నారు.

నల్లగొండ జిల్లాలో మంత్రి శ్రీసంజీవయ్యపాదయాత్ర

హైదరాబాద్, అక్టోబర్ 31—స్థానిక [illegible] శాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు [illegible] మాట్లాడుతూ, అన్ని [illegible] సౌకర్యాలు కలిగించడం [illegible] ముఖ్యంగా వుందని అన్నారు.

[illegible] ప్రకారం తాను [illegible] పాదయాత్ర అనుభవాలను శ్రీ సంజీవయ్యగారు వివరిస్తూ, జిల్లాబోర్డులు, [illegible] శాఖ, జాతీయ వికాస, [illegible] వికాస కేంద్రాలు, [illegible] సౌకర్యాలను [illegible] చెప్పాలని [illegible].

[illegible] జిల్లాలోని [illegible] తాలూకాలలో [illegible] 45 గ్రామాలలో మొత్తం 120 [illegible] పర్యటించి [illegible] మొత్తం లక్షమంది ప్రజ[illegible].

వివిధవ్యాసానుబంధం

భారతం వైశిష్ట్యం ★

శ్రీ
యామిజాల పద్మనాభస్వామి

భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేవాటిలో ప్రాచీన వాఙ్మయంలో భారతం ఒకటి. [illegible]

నవీన లోకానికి 'ద్యౌశ్శాంతిః అంతరిక్షం శాంతిః, ఆపశ్శాంతిః, పృథివీ శాంతిః [illegible] వనస్పతయశ్శాంతిః, శాంతిరేవ శాంతిః' అని శాంతిపాఠం ఆదివారంలోనే చెప్పిన ఘనత మన జాతికే దక్కింది. ఇటువంటి భారతంలో [illegible] వున్న విషయం.

భారతీయులకు శాంతి, అహింస, సత్యము, స్వార్థత్యాగము, ప్రజారంజకము - అనేవి విధులు. అన్నీ అనుమానమునకే. [illegible] సత్యానికి, గురుభక్తి [illegible] ఇచ్చింది. [illegible] స్థానం ఒక్కటికం వహించింది.

భారతం చెప్పిన శకుంతలోపాఖ్యానం ఆధారంగా చేసుకొని [illegible] కాళిదాసు మహాకవి 'అభిజ్ఞాన శాకుంతలము' అనే పేరుతో నాటకం రచించాడు.

భారత కథనూ, కాళిదాసు నాటకమునూ సమన్వయం చేసుకొని [illegible]

[illegible]

ప్రతి భారత కథలో 'శకుంతల' లో ప్రత్యక్షమౌతూ ఉంటుంది. [illegible] బ్రహ్మానందభరితుల్ని చేస్తుంది. కనుకనే భారత వాఙ్మయంలో 'శకుంతల' ఒక ప్రత్యేక స్థానాన్ని [illegible] భారత జాతి కీర్తిని అత్యున్నత స్థాయికి తీసుకుపోయింది. [illegible] 'శకుంతల' పేరు వినివిని [illegible] 'శకుంతల'ను చదివి, తనివి తీరని [illegible] ఉన్నారు. [illegible]

'గచ్ఛతి పురః శరీరం,
ధావతి పశ్చా దసంస్తుతం చేతః
చీనాంశుక మివ కేతోః
ప్రతివాతం నీయ మానస్య'—

'శరీరం ముందుకి పోతూంది. అస్వస్థమైన హృదయం మనస్సు వెనుకకు పరుగెత్తుతూంది.

ఇది పై శ్లోకంలో మొదటి రెండు పాదాలకు గల భావం. ఇంక శ్లోకం పూర్తి చేయడం ఎట్లా? [illegible] వాడికే వచ్చాలా?

[illegible]

'నేనున్నాను, తాపం' — అనే క్రియాపదాల ప్రయోగంలో కూడా ఇంత రసోదాత్తంగా ఉన్నది. [illegible]

[illegible]

'కిము హి మధురాణాం
మండనం నాకృతీనామ్—'

మధురములు (సహజమైన అందచందాలు గలవి) అయిన ఆకృతులకు ఏది అలంకారం వలె శోభనీయదు? ఆకారానికి సౌందర్యం, లావణ్యం స్వాభావికములైన అలంకారాలు. [illegible]

[illegible]

కులపతి చాటున ఉన్నంతవరకూ శకుంతల నారచీర కట్టుకుని ఉండేనే సౌందర్యవతి. అందుచేతనే అందచందాలు స్వాభావికము లైనపుడు [illegible]

[illegible]


గత గురువారంనాడు న్యూఢిల్లీలో గవర్నర్ల సమావేశం ప్రెసిడెంట్ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది

రాష్ట్రంలోని కమతాల లెక్కలు

శ్రీ [illegible]రావు

భూకమతాలకు గరిష్ట పరిమితి విధించాలని పంచవర్ష ప్రణాళికలో నేషనల్ ప్లానింగ్ కమిషన్ కొన్ని సూచనలు చేసింది. 'సాంఘిక న్యాయం దృష్ట్యా [illegible] భూమి [illegible] ఎంతైనా అవసరం. [illegible] ప్లానింగ్ కమిషన్‌వారు ఒక వ్యక్తికి వుండవలసిన భూమి విషయంలో పరిమితి వుండాలని సిఫార్సు చేశారు. భవిష్యత్తులో సంపాదించే భూములకే కాక, ప్రస్తుత కమతాలకు గూడా సీలింగ్ విధించా లన్నారు. ఒక కుటుంబానికి సాలీనా 1,600 రూపాయల మొత్తం ఆదాయంగాని లేక 1,200 రూపాయల నికరాదాయం గాని 'కుటుంబ కమతం'గా [illegible] దీనికి 3 రెట్లు సీలింగ్ వుండాలన్నారు. అనగా 3,600 రూపాయల నికరాదాయం వచ్చేది గాని, లేక 4,800 రూపాయల సాలీనా మొత్తం ఆదాయ మొచ్చేది గాని, ఒక గరిష్ట ప్రమాణంగా సూచించారు. [illegible] 10 రాష్ట్రాల [illegible] 60 ఎకరాలు మించినది [illegible] 14 నుండి 20% [illegible] 46 లక్షల ఎకరాల [illegible]

[illegible] 1954 [illegible]

[illegible] 21—36 ఎకరాలు, 2 కార్లు పండే మాగాణి అయితే 6—9 ఎకరాలు, తెలంగాణాలో మెట్ట భూములైతే 42 నుండి 60 ఎకరాలు ఒక గరిష్ట ప్రమాణం [illegible]

[illegible] 10-0-0 [illegible] 1-8-0 [illegible] 6/16 [illegible] 1954 [illegible] 800 — [illegible] 50% [illegible] 1953-54 [illegible] 25 ఎకరాలు [illegible]

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా [illegible] దీని ప్రకారం సాలీనా 5,400 రూపాయల నికరాదాయం వచ్చే భూమి గరిష్ట ప్రమాణం [illegible] 1,200 [illegible] 1/3 వ [illegible]

ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లోని భూ [illegible]

[illegible] 15 [illegible] 10 [illegible] 33 [illegible] 12.32 [illegible] 20.68 [illegible] 92 [illegible] 312 [illegible] 740 [illegible] 50 [illegible] 77 [illegible] 31 [illegible] 800

ఆంధ్రప్రదేశ్ జనాభాలో వ్యవసాయంమీద 67.4%, ఇతర వుత్పత్తిపైన 12.7%, వాణిజ్యంపైన 5.4%, రవాణాపైన 1.4%, ఇతరాలపైన 13.1% ఆధారపడివున్నారు. అంటే వ్యవసాయంలో ఎంత [illegible] జనాభా [illegible] మన రాష్ట్రంలోని మొత్తం జనాభా 3 కోట్ల 12 లక్షల 60 వేల 138 మంది. ఇందులో వ్యవసాయ జనాభా 2,10,40,324 మంది.

ఆంధ్రప్రాంతంలో 26,45,020 భూకమతాలున్నాయి. వీటికింద 1,80,32,679 ఎకరాలున్నవి. మొత్తం కమతాల్లో 17 లక్షల 67 వేల ఎకరాల వరకు అంటే నూటికి 67 వంతులు 0—5 ఎకరాలు [illegible] చిన్న భూకమతాలు. నూటికి 67 వంతులుగా వున్న యీ చిన్న కమతాల కింద వున్న భూమిలో నూటికి 18% మాత్రమే భూమి వున్నది. 50 ఎకరాల పైబడిన ఎకరాల పెద్ద కమతాలు 37,370 మాత్రమే అంటే నూటికి 1.3% మాత్రమే. అయినా యీ పెద్ద కమతాల కింద 36 లక్షల 75 వేల ఎకరాలున్నవి. అంటే మొత్తం భూమిలో నూటికి 21 వంతులు స్వల్ప సంఖ్యాకుల కింద కేంద్రీకరింపబడివున్నది. దీనినిబట్టి భూమిపై యాజమాన్యపు హక్కు ఏ విధంగా కొంతమంది చేతుల్లో కేంద్రీకృతమై వుందో స్పష్టమవుతుంది. వీరు స్వయంగా యింత భూమి చేయటం అసంభవం. అందుచేతనే కౌళ్లకు, పాళ్లకి యిస్తున్నారు. వ్యవసాయ కూలీలచే [illegible] వ్యవసాయం చేయిస్తున్నారు [illegible]. పంచలకొలది ఎకరాలు తమకిందనున్నా తాము తమ కుటుంబ వ్యవసాయేతరులుగానే వున్నారు.

ఎవరికి-ఎంత భూమి

ఆర్థికంగా యీ భూసంబంధాల [illegible] అనుమానత్వాన్ని తొలగింపకపోతే, భూకేంద్రీకరణను తగ్గించకపోతే వుత్పత్తి ఎక్కువగాదు. కూలీ, కౌలుదార్ల, పాలిదార్ల జీవన పరిస్థితులు బాగుపడవు. సాంఘిక న్యాయం గూడా చేకూరదు. ప్రస్తుత గవర్నమెంటు గరిష్ట ప్రమాణ నిర్ణయం ఏమీ ప్రయోజనకారికాదని బహుజనాభిప్రాయంగా వుంది.

ఆంధ్రప్రదేశ్ ఆర్థికసెన్సు ప్రకారం "20 ఎకరాలపైబడినవి 1,90,755 కుటుంబాలున్నవి. వీరు 88,01,894 ఎకరాలు కలిగివున్నారు. అందులో 14,25,193 ఎకరాలు మాగాణి, 73,79,298 ఎకరాలు మెట్ట భూమి.

2,935 దేవాదాయ, ధర్మాదాయ సంస్థలున్నవి. వీటికింద 3,67,852 ఎకరాలున్నవి.

60 వాణిజ్య సంస్థలకింద 21,846 ఎకరాల భూమివుంది.

నేడున్న భూకమతాలను సూర్చి లెక్కలు తయారుచేసి ప్రభుత్వ ప్రచురించింది. దానిని బట్టి ఆంధ్రలో మొత్తం భూకమతాలు 26,45,022 ఎకరాలున్నవి. ఇందులో స్వంత సాగు 1,58,01,313, కౌలు కిచ్చినవి 16,47,526 ఎకరాలు.

తెలంగాణా ప్రాంతంలో మొత్తం భూకమతాలు 15,08,000 ఎకరాలున్నవి. ఇందులో స్వంత సాగు కింద 1,19,59,000 ఎకరాలున్నవి. కౌలు కిచ్చిన భూమి 16,55,000 ఎకరాలున్నవి. ఇవన్నీ సామాన్య వివరాలు.

ఈ సామాన్య వివరాలు "స్టాండర్డు" ఎకరాలుగా లెక్క తేల్చారు. ఆంధ్రలో స్టాండర్డు ఎకరం అంటే 1 ఎకరం పన్ను 7—8—0

[illegible]

(1) 50 మాముళ్లు ఎకరాల పైబడిన భూకమతముల సంఖ్య 37,370 మంది. (2) [illegible] మొత్తం భూమి 36,75,610 ఎకరాలు. (3) [illegible] 50 ఎకరాల [illegible] భూమి 50× 37,370 = 18,68,500 ఎకరాలు. (4) [illegible] భూమి 36,75,610—18,68,500 18,07,110 ఎకరాలు.

ఆంధ్ర ప్రాంతంలో [illegible] అయితే 8,58,240 ఎకరాలున్నా, మాగాణి ఎకరాలతో అయితే 18,07,110 ఎకరాలున్నా [illegible]

పై లెక్కలను పరిశీలించితే భూమి పంపిణీకి [illegible] "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి [illegible] 33 లక్షల [illegible]" అంటూ ఆంధ్రలో 12.32 లక్షలు తెలంగాణాలో 20.68 లక్షలు ఎకరాల మొత్తం 33 లక్షల ఎకరాలున్నవని ప్రకటించారు. [illegible]

[illegible] కనుక ప్రస్తుత కమతాల [illegible]

సుదర్శన్ కంపెనీ
సుదర్శన్ నగర్, విజయవాడ-2



[illegible]

బొల్లి మహపాడ
చర్మవ్యాధులకు
చికిత్స గ్యారంటీ
కేటలాగు సలహాఉచితం
జి.వి.రెడ్డి & కో
గోపాలపురం [illegible] జిల్లా రిజిష్టర్డ్

ఆంధ్రప్రదేశ్
పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

[illegible]

[illegible] 25—11—58 [illegible]

[illegible] 15—11—58.

[illegible] రు. 10—20
[illegible] రు. 4000/—
[illegible] రు. 4000/—

(సం) బషీరుద్దీన్ అహమ్మద్‌ఖాన్,
సూ. ఇం. నెల్లూరు సర్కిల్.

ADCCO'S COMPOUND
అడ్కోవారి కాంపౌండు
అన్ని ఋతువులలోను,
అన్ని వయసులవారికిని
ఆరోగ్య ప్రదమైన టానిక్కు.
ADCCO LTD. CALCUTTA-27
Gauhati, Vijayawada-2



సన్‌షైన్
టీ సెట్

బహు అందంగా అతి నాజూకుగా, "సన్‌షైన్" ఆకారంతో "ఫర్‌గెట్-మి-నాట్ అనదగు సుందరమైనవి. అంచులకు చక్కని బంగారు పూత. అతి చౌకగా వుండి, ఎప్పుడుపడితే అప్పుడు కొత్తవాటిని కొనటానికి అందుబాటులో వుండగల అనేక అందమైన టీ సెట్‌లలో "ఫర్‌గెట్-మి-నాట్ సెట్ ఒక రకం. బెంగాల్ పాటరీస్ వారి అందమైన రకరకాల సెట్‌లలోవి.

అందమైన
పింగాణి సామగ్రి

బెంగాల్ పాటరీస్ లిమిటెడ్
సోల్ సెల్లింగ్ ఏజెంట్సు:
అక్లైత్ డిస్ట్రిబ్యూటర్స్ & కంపెనీ, 33 బ్రాబోర్న్ రోడ్, కలకత్తా 1.
సబ్-ఏజంట్లు: [illegible]
[illegible]
[illegible], సిద్ధియంబర్ బజార్, హైదరాబాద్.



రీటా కురుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెండ్రుకలను పెంచుటకు అమృతమైన హెయిర్ టానిక్. తల వెండ్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేను కొరుకుట, ఇంకను తల వెండ్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరు కూడా నేటినుండియే రీటా వాడుడు.

రీటా హిందూదేశమంతటా దొరకును

కేశ సంపదకు
రీటా

తారాబలం-చంద్రబలం

1958 నవంబర్ 2 వ తేదీ ఆదివారంనుంచి నవంబర్ 8 వ తేదీ శనివారంవరకు

గ్రహస్థితి:

గ్రహస్థితి: వృశ్చికంలో ... రాహువు, తులలో రవి, గురు, శుక్ర... ఇంలో బుధుడు. శని 7 వ తేదీ ఏపుం వృశ్చికంలో తర్వాత ధనుస్సులో. ... మిథున, కటక, సింహ, కన్యలలో—

* * * *

బంగారు ధర 3 వ తేదీనుంచి, 6 వ తేదీ వరకు తేజీగా వుంటుంది.

* * * *

వేరుశనగ ... ధరలు ఈ వారమంతా తేజీగా వుంటవి.

మేషం: [అశ్వని, భరణి, కృత్తిక 1 వ పా.]

ఈ వారం ఎక్కువ వృద్ధి కరంగా వుంటుంది గడచిన కొన్ని నెలలో వుంటూవచ్చిన పెద్ద చిక్కులు తగ్గుతూ వస్తవి. పట్టిన పెద్ద ప్రయత్నాలకు, మొదట కొన్ని ఎదురైనా తరువాత విజయవంతంగా పూర్తి అవుతవి. మీ హోదీ శుభ కార్యాల విషయంలో కొంత ఆలస్యం ఏర్పడుతుంది కుటుంబంలోని అశాంతి తగ్గుతుంది. విలువగల స్థిరాస్తిని పెంపు చేసుకొనేందుకు, యీ సమయం అనుకూలంగా వుంది. ఉద్యోగ,వ్యాపారాలలో లోగడకన్నా మంచిమార్పులు వస్తవి. వ్యవహారాలు అనుకూలమౌతవి. 4, 5, 6 తేదీలలో విజయం, గౌరవ మర్యాదలు

వృషభం: [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

వ్యవహారాలలో గెలుపు కనబడుతుంది. ఇందువల్ల పెద్దగా ధనలాభం. స్థిరాస్తి అభివృద్ధి వుంటవి. లౌకిక కార్యకలాపాల విషయంలో మీ ఆలోచనా బలం బాగా పని చేస్తుంది. దీనివల్ల మిమ్ములను ఆశ్రయించుకొని వున్నవారు, మీరు కూడా లాభం పొందగలుగుతారు. దేహారోగ్యం విషయంలో ఎక్కువ జాగ్రత్త అవసరం. లేకపోతే మీ దేహ దార్ఢ్యం విషయంలో పెద్ద చిక్కులు ఏర్పడే సూచన ఉన్నవి. ఈ సమయంలో అతి ముఖ్యమైన దూరపు ప్రయాణాలు చేయటం జరుగుతుంది. వృత్తిలో కొద్ది అభివృద్ధి కనబడుతుంది. 7, 8 తేదీలలో పిల్లలను గురించి అశాంతి పెద్ద ఖర్చులు.

మిథునం: [మృగశిర 3, 4 పా. ఆరుద్ర పునర్వసు 1, 2, 3 పా.]

అతి అశాంతి, అసౌఖ్యవంతమైన కాలంగా కనబడుతుంది. చుట్టూ వున్న వాతావరణం అంతా బంధు మిత్రులు—ప్రతికూలంగా వున్నట్లు కనబడుతుంది. మీరు యితరులకోసం శారీరక, మానసిక, బాధలు భరించినా, శక్తికి మించిన ఖర్చులు భరించినా, అవి రక్షకీ, రాణింపుకీ ... మీరు ఎవరికి సహాయం చేయటానికి పూనుకొంటారో వారే మీకు విరోధులు అవుతారు. దేహారోగ్యం బాగుండదు. స్థిరాస్తి సంబంధమైన వ్యవహారాలలో జయిస్తారు. ఈ సమయంలో మీరు, ఆరోగ్యపాటు చేస్తే, నిత్య శాంతి లభిస్తుంది. వృత్తిలో ... ఏర్పడదు. 3, 4 తేదీలలో ఎందుకు వ్యవహారం ఏర్పడ్తాం.

కర్కాటకం: [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష.]

పని ప్రోత్సాహకరమైన కాలం. మనస్సుకు ధైర్యం బాగా వస్తుంది. ఎంతటి శ్రమనైనా భరించటానికి పట్టుదల వస్తుంది. వ్యవహార సందర్భాలలో యీ వారం బాగా అనుకూలంగా వుంటుంది. ఈ సంబంధంలో అప్పులు అవసరమయిన సహాయం చేస్తారు. ఖర్చులు మాత్రం మీరు అనుకొన్న అంచనాను మించిపోతవి. వారాంతంలో విలువగల నగలు, వాహనాలు, స్థిరాస్తి సంపాదించుకొనేందుకు గ్రహబలం అనుకూలంగావుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. 2, 3 తేదీలలో చెవిలో బాధలు; అధికారుల ప్రతికూలత.

సింహం: [మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

స్థిరాస్తికి సంబంధించిన అన్ని వ్యవహారాలలోను యీ సమయంలో ఎక్కువ జాగ్రత్తగా వుండటం అవసరం. యీ వారం స్థిరాస్తిమీద ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టటం జరుగుతుంది. కుటుంబంలో కూడా అనుకోని ఖర్చులు ఎన్నో వచ్చిపడుతవి. ముఖ్య అప్తుల ఆరోగ్యంలో చిక్కులు ఏర్పడే సూచన ఉన్నవి. కోర్టు కచేరీలలో ముందుకు అడుగు సాగదు. ఆరోగ్యం తృప్తికరంగా వుండదు. మొత్తంమీద యీ వారం డబ్బుకు గిండాలు ఎక్కువగా కనబడుతవి. వంచకులు దగ్గర చేరుతారు. దూరపు ప్రయాణాలకు అభ్యంతరాలువస్తవి. 4, 5 తేదీలలో అనారోగ్యం, బంధు మిత్రులు తాకిడి.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.]

శుభ, సంతోష కార్యాల ఆలోచనలకు ఈ వారం విఘ్నాలు కనబడుతవి. ఈ సంబంధంలో సహాయం చేస్తామన్నవారు చెప్పిన ప్రకారం సహాయం చేయరు. అంతే గాకుండా, కొందరు లేనిపోని కొత్త చిక్కులను లేవదీస్తారు. డబ్బు విషయంలో యీ వారం యిబ్బంది వుండదు. స్థిరాస్తిని, విలువగల వస్తువులు మొదలయిన వాటిని అభివృద్ధి చేసుకొనేటందుకు యీ వారం వీలు కలుగుతుంది. కోర్టు కచేరీలలో డబ్బు ఎక్కువగా ఖర్చు అవుతుందే కాని, ఒక నిర్ణయం ఏదీ జరగదు. 2, 3 తేదీలలో ప్రయాణాలు; వృత్తి, వ్యాపారాలలో లాభం.

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈ వారం పైకి చూడటానికి బాగా యోగదాయకంగానే వుంటుంది. బంధు మిత్రుల రాకపోకలు ఎక్కువ. ధనాదాయంకూడా యీ వారం ఎక్కువగా వున్నట్లే కనబడుతుంది. కాని, యీ వారం అయ్యే ఖర్చులకు ఆ ఆదాయం ఏ విధంగానూ చాలక యిబ్బంది పడవలసి వస్తుంది. ఈ వారం శరీర శ్రమ ఎక్కువ. ప్రిష్టట జాస్తి. ఇతరులకోసం ఎంత శ్రమపడినా, ప్రతిఫలం అసంతృప్తే. ఆరోగ్యం సరిగా వుండదు. అప్పులు తెచ్చిన యిచ్చినచోట్ల విరోధాలు వస్తవి. కోర్టు వ్యవహారాలలో అనుకూల సూచనలు కనబడుతవి. 2, 3 తేదీలలో శుభ వార్తలు, విందులు.

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

ఈ వారం డబ్బు ఖర్చులు ఎక్కువ అవుతవి. తగినంత రాబడి వుండక యిబ్బంది పడతారు. అధికారులు మొదలయినవారు అవసరమయిన సందర్భాలలో తగినంత సహాయం చేస్తారు. స్థిరాస్తి సంబంధమైన చిక్కులను తొలగించుకొన గలుగుతారు. లౌకిక వ్యవహారాలు లాభకరంగా పరిష్కారం అయ్యే సూచన ఉన్నవి. వారం ప్రారంభంలో సాహస కార్యాలలో దేహ అసౌఖ్య లక్షణాలు కనబడుతవి. పిల్లల శుభ, సంతోష కార్యాల నిమిత్తంగా పై మనుష్యుల తాకిడి ఎక్కువ. 7, 8 తేదీలలో ప్రయాణాలు, పుణ్య ప్రసంగాలు.

ధనుస్సు: [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఈ వారం అంతగా సుఖవంతంగా కనబడదు. అట్లాగని పైన వచ్చిపడే పెద్ద బెడదలు ఏమీ వుండవు. కాని, చిత్తశాంతి వుండదు. చిరాకు ఎక్కువ అవుతుంది. స్వజనం కూడా అనుకూలంగా లేనట్లు తోస్తుంది. ఈ వారం డబ్బు రాబడి బాగానే వుంటుంది. కుటుంబంలో పుణ్య, ధర్మ కార్యాలు నెరవేరుతవి. అధికారులవల్ల వ్యవహార సందర్భాలలో అనుకూల వార్తలు వింటారు. స్థిరాస్తి అభివృద్ధి ఆలోచనలు కార్యరూపం పొందటానికి యీ వారం వీలువుంది. వృత్తిలో గౌరవం, హోదా పెరుగుతవి. 2, 3, 4 తేదీలలో అస్వాస్థ్యం, పెద్ద ఖర్చులు.

మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

ఈ వారం కూడా బాగా జయప్రదంగానే వుంటుంది. మీరు చేసిన ప్రతి ప్రయత్నమూ మంచి ఫలితాన్ని యిస్తుంది. మీకు,మీ బంధువులు, స్నేహితులు తగిన సహాయం చేస్తారు. మీ జీవన మార్గంలో అతి ముఖ్యమైన, స్థిరమైన, మంచి మార్పులు రాగల కాలమిది. పదిమందిలో మీ గౌరవ ప్రతిష్ఠలు ఎక్కువ అవుతవి. మీ బుద్ధి బలంతో పదిమందికి సహాయం చెయ్యగలుగుతారు. రాజకీయాలలో, వ్యవహారాలలో శ్రమ లేకుండా జయం, లాభం కనబడుతవి. పిల్లల విషయంలో వుంటూవచ్చిన చికాకులు తొలగిపోతవి. వృత్తిలో లోగడకన్నా మరికొంత స్థిరత్వం ఏర్పడుతుంది. 6, 7 తేదీలలో విలువగల వస్తు, వాహనాలు కొనటం, ప్రయాణాలు, శుభ కార్యాలు.

కుంభం: [ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

గ్రహబలం యీ వారం యింకా ఎక్కువ అనుకూలంగా మారుతున్నది. జీవితంలో చాలా ప్రాముఖ్యం వహించగల మార్పులు వస్తవి. ఈ వారం మీద్వారా మీకు గౌరవ హోదాలు, ధనం సంపాదించగలిగే లోగడకన్నా ఉన్నత స్థాయికి వస్తవి. జీవితంలో నిలకడగానం, సంపద్వృద్ధి ఏర్పడే కాలమిది. ఇందుకు ప్రవీణ, పునాదులు ఏర్పడుతవి. స్థిరాస్తిని పెంపు చేసుకొనే వీలుకు తారు. ఒక్క విషయంలో మాత్రం కొంత జాగ్రత్త అవసరం. మీకు లోగడవలెనే ఎండే ముఖ్య ఆప్త వ్యక్తి ఆరోగ్య క్షేమాల విషయంలో అటువంటి శ్రద్ధ తీసుకోవటం అవసరం. వ్యవహార రంగంలో అనుకూలత కనబడుతుంది. 6, 7 తేదీలలో వృత్తిలో వృద్ధి, లాభాలు, ప్రశంసలు, సంఘ గౌరవం.

మీనం: [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి.]

బ్రతుకు దారిలో తిరుచూ అడ్డువస్తూ వున్న చిక్కులు క్రమంగా తగ్గుతవి. ముఖ్య ముఖం లేకుండా యధాతథంగా వుంటున్న విషయాలకు క్రమంగా ఒక రూపం ఏర్పడుతుంది. అమరవలసిన హంగులు అమరుతవి. వృత్తి, వ్యాపారాలలో లోగడకన్నా స్థిమితం, పెంపుదల వస్తవి. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకొనండి. డబ్బు ఖర్చు విషయంలో ఒక నిర్ణయం, కట్టుబాటు అవసరం. కోర్టు వ్యవహారాలలో అధికారులవల్ల అనుకూలత కనబడుతుంది. వారం రెండవ భాగంలో పిల్లల మూలంగా కొంత అశాంతి తలఎత్తుతుంది. 2, 3, 4 తేదీలలో సుఖ, వృష్టిస్నానం; పుణ్య కార్యాలు, అధికార ఆధిపత్యాలు.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి.
147/11 డి, బాలాజీ నగర్, మద్రాసు—14.



శాశ్వతంగా వుండే బహుమానాలు
గ్యారంటీగల వజ్రాలు
బంగారపు నగలు
వాచీలు, గడియారాలు
వెండి సామానులు
కొత్త ప్రతి వారం ...
Surajmal's
313, ఎస్ప్లనేడ్, మద్రాసు
బ్రాంచి: సికింద్రాబాదు
ఫోన్: 2250.

అన్ని రకముల ఆహ్వానపు కార్డులు, శుభలేఖలు—దీపావళి, ఉగాది, సంక్రాంతి వగైరా అందమైన కవర్లతో అందజేయగలము.
వివరములకు:
M. N. Sawmy & Co, 57 & 6, Anderson Street, Madras-1.

ఏళ్లతరబడి బాధపడుతూ ఇతర వైద్యములతో నయముగాని ఉబ్బసము దగ్గులు దడ, అలసట, ఆయాసము కడుపునొప్పులలో (PEPTIC) పుండ్లతో సహా సమస్త శూలలు 4 వారములలో ఉత్తమ సిద్ధౌషధ చికిత్సచే తప్పక నయమొనర్పబడును.
జవాబులకు పోస్టు కవరు పంపండి
డా. పి. భీమారావు,
ఉబ్బసం, కడుపునొప్పుల ఆస్పత్రి, 4-5-55 హిమ్మత్‌గంజి వెనక—కోఠి—హైదరాబాద్.

బొల్లి
మేహమచ్చలు
... గ్యారంటీ చికిత్స
వివరములకు కేటలాగు ఉచితము
జయరామ్ & కో (రిజిష్టర్డు)
పసలపూడి (వయా) రామచంద్రపురం తూ.గో. జిల్లా.

జాతీయ పరిశోధనా వేతనాల మంజూరు

నలుగురు ఉస్మానియా, ఆంధ్ర విశ్వవిద్యాలయాల అభ్యర్థులకు కూడా

న్యూఢిల్లీ, అక్టోబర్ 31—రసాయన శాస్త్రం, పదార్థ విజ్ఞాన శాస్త్రం, జంతు శాస్త్రం, వృక్ష శాస్త్రం, ఇంజనీరింగులలో 27 మంది అభ్యర్థులకు జాతీయ పరిశోధనా వేతనాలు మంజూరు చేయబడ్డాయని వైజ్ఞానిక పరిశోధనా సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది. రసాయన శాస్త్రంలో పరిశోధన నిమిత్తం వేతనాలు పొందిన అభ్యర్థులలో ఈ క్రింది వారు వున్నారు :—

డాక్టర్ సి. వి. రత్నం—ఉస్మానియా విశ్వవిద్యాలయం, డాక్టర్ కె. భాస్కరరావు—ఆంధ్ర విశ్వవిద్యాలయం, డాక్టర్ వి. నారాయణ రావు—ఆంధ్ర విశ్వవిద్యాలయం, డాక్టర్ సి.ఎ. శాస్త్రి—భారతీయ వైజ్ఞానిక సంస్థ, బెంగుళూరు, డాక్టర్ టి. రామశర్మ. పదార్థ విజ్ఞానంలో పరిశోధన నిమిత్తం వేతనాలు పొందిన అభ్యర్థులలో డాక్టర్ జె. ఎస్. మూర్తి—ఆంధ్ర విశ్వవిద్యాలయం వున్నారు.

ఆంధ్ర విశ్వ విద్యాలయం వ్యవసాయ శాఖాధ్యక్షుని ఎన్నిక

వాల్తేర్ అక్టోబర్ 28—ఆంధ్ర విశ్వ విద్యాలయంలో వ్యవసాయ శాఖాధ్యక్షుడుగా శ్రీ రాయ్ పృథ్వీరాజ్ ఎన్నుకోబడ్డట్లు ప్రకటించబడింది. ఆయన 1958 వ సంవత్సరం అక్టోబర్ 24 వ తేదీ నుంచి మూడు సంవత్సరాలు ఈ పదవిలో వుంటారు.

రూపవాణి

పాక్ ఫిలిం పరిశ్రమ

కేవలం చలనచిత్రాల సంఖ్యను మాత్రమే లెక్కకు తీసుకోవలసివస్తే గత అయిదేళ్లలోను ఫిలిం నిర్మాణాన్ని అయిదింతలుగా హెచ్చించుకొన్న దేశం ఒక పాకిస్తానే కనిపిస్తున్నది. సంవత్సరానికి డజన్ చిత్రాలు తయారుచేసే పరిస్థితినించి సంవత్సరానికి 50 ఫీచర్ చిత్రాలు నిర్మించే పరిస్థితికి గొనిరావడం గర్వించదగ్గ విషయమేనని ఇటీవల అక్కడనుంచి వచ్చిన ప్రముఖ చలనచిత్ర నిర్మాత శ్రీ షౌకత్ హుస్సేన్‌రజ్వీ సూచించాడు.

ఆయన అన్నమాట నిజమే. పాకిస్తాన్‌లో ఫిలిం పరిశ్రమకు ప్రభుత్వం నుంచి ప్రత్యక్ష సహాయం ఏదీ లభించలేదు. అయితే అక్కడి నిర్మాతలలో కొందరు "ఇండియా నుంచి చలనచిత్రాలను దిగుమతి చేసుకొనే సందర్భంలో పాకిస్తాన్ ప్రభుత్వం నిర్బంధాలు విధించివుండకపోతే ఈ అభివృద్ధి సాధ్యపడి వుండేది కాదని భావిస్తున్నారు. భారతీయ చిత్రాల దిగుమతి మూలంగా అక్కడి ఫిలిం పరిశ్రమ మనుగడకే ప్రమాదం వాటిల్లిందని వీరి వాదం.

దీనికి కారణ మేమైనప్పటికీ నిజానికి పాకిస్తాన్‌లో ఫిలిం పరిశ్రమ అక్కడివారు చెప్పుకొంటున్నంత అభివృద్ధి పరిస్థితిలో వుందా అనేదే ముఖ్యంగా తెలుసుకోవలసి వుంది.

సాలుకు 50 చిత్రాలు స్వదేశంలోనే తయారు కావడంతో ఇండియా నుంచి చిత్రాలు రాకుండా అమలు జరుగుతున్న నిషేధాజ్ఞల దృష్ట్యా యిబ్బంది నెదుర్కొంటున్న పాకిస్తానీ సినిమా థియేటర్ల చిక్కు కొంతవరకు తీరినట్లే. స్టుడియోలలో చిత్రనిర్మాణ కార్యకలాపాలు హెచ్చుదల ఫలితంగా అక్కడి ఉద్యోగ పరిస్థితి కూడా కొంతవరకు చక్కబడింది. డబ్బు సులభంగా రకం తిరుగుతూ వుంది. నిర్మాణ వ్యయం తక్కువగా వున్నదని రాబడి హెచ్చుగా వుంటున్నదనీ కూడా షౌకత్‌హుస్సేన్ రజ్వీ పేర్కొంటున్నాడు. ఈ పరిస్థితులన్నీ పాకిస్తాన్‌లో ఫిలిం పరిశ్రమ అభ్యున్నత స్థితిలో వున్నట్లు భావించడానికి దోహద మిచ్చినప్పటికి యిది శాశ్వతమైన స్థిరమైన అభివృద్ధి అని రూఢిగా చెప్పే అవకాశం లేదు. ఈ అభ్యుదయం కొన్ని కృత్రిమ కారణాల నుంచి మాత్రమే ఉత్పన్నమైంది. విదేశాల నుంచి దిగుమతులపై నిర్బంధాలు, స్వదేశంలో ఫిలిం నిర్మాణానికి కొంతవరకు అనుకూల పరిస్థితులు దీనికి కారణాలు. ఇంతకుమించి అక్కడ ఉత్తమ కళాఖండా లనదగ్గ చిత్రాలను నిర్మించే ఆసక్తి, పోటీ ఏవీ లేవు.

నాసిరకం చిత్రాలు తక్కువ తరగతి టిక్కెట్ల జనాభాను మాత్రమే ఆకర్షిస్తాయి. ఈ ఆకర్షణ ఆట్టేకాలం వుండదు. ఆర్థిక పరిస్థితులు చక్కబడడంతో ప్రజల దృష్టి యితర వినోద మార్గాలపై ఎక్కువగా ప్రసరించి చలన చిత్రాలపై తగ్గవచ్చు. పెక్కు దేశాలలో ప్రజలు చిత్రాలను విమర్శ దృష్టితో చూస్తున్నారు. మంచి చిత్రాలని రూఢిగా తెలిస్తేనే వెళ్లి చూస్తున్నారు. ఈ పరిస్థితిలో అక్కడి ఈ తాత్కాలిక పురోభివృద్ధి సూచనలు, శాశ్వత పురోభివృద్ధికి దారి తీయాలంటే, పాకిస్తానీ నిర్మాతలు ఉత్తమ చిత్రాలనే నిర్మించాలి. పాకిస్తాన్ ప్రభుత్వం యిందుకు అనుగుణంగా అక్కడి నిర్మాతలను ప్రోత్సహించడం కూడా యుక్తం కాగలదు.

('స్క్రీన్' లో వ్యాసం ఆధారంగా)

సినీతార నర్గిస్

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ హాలు సందర్శన

న్యూఢిల్లీ,అక్టోబర్ 30—పద్మశ్రీ బిరుదు పొందిన సినీతార నర్గిస్‌దత్తు నేడు ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ హాలును దర్శించినపుడు అక్కడి కౌన్సిలర్లు, మేయర్ శ్రీమతి అరుణ అసఫాలీ సన్మానించారు.

"నాకు రాజకీయాలంటే ఆసక్తి వుంది. ఆ ఆసక్తి ఏ రూపం ధరిస్తుందో చెప్పలేను" అంది నర్గిస్.

అన్ని పార్టీల సభ్యులు ఆమెను ప్రశంసించారు. ఇండియాకు అంతర్జాతీయ ప్రసిద్ధి తెచ్చిపెట్టిన చిత్రాలలో ఆమె అపూర్వ నటన వైదగ్ధ్యాన్ని ప్రదర్శించినందుకు ప్రశంసించారు.

"నేను మంచి వక్తను కాను. మీ ఆదరణ నాకు అమిత సంతోషం కలిగించినది. మీ ఆదరణ, ప్రోత్సాహాలు లేకుంటే నేనీనా డింతగా మీ ప్రశంసల నందుకోగలిగి వుండేదాన్ని కాను. ఈ ఆదరణ యింకా నాకు లభించాలి, దానికి నేను పాత్రురాలిని కావాలని దేవుని కోరుతున్నాను" అని నర్గిస్ వారి స్వాగతానికి జవాబిచ్చింది.

కామెరామన్ ఆమె ఫోటోలు తీసుకున్నారు. మేయర్ అరుణ అసఫాలీ ఆమెకు తేనీటి విందు చేసింది.

ఈలోపుగా బయట జనం విపరీతంగా గుమిగూడడంతో—ఆమె తన కారు దగ్గరకు వెళ్లడం కష్టమని భావించారు కాని 'వారు నన్ను చూడ్డం కోసమే వచ్చివుంటే చూడనివ్వండి' అంటూ నర్గిస్, ఆమె సోదరుడు కారు దగ్గరకు వెళ్లారు.

ఆమెను చూడవచ్చిన ప్రజలు హర్షధ్వానాలు చేశారు. కాని వెంటనే వారంతా ఆమె కారును చుట్టుముట్టడంతో పోలీసులను రప్పించి, వారి సహాయంతో ఆమెను పంపవలసి వచ్చింది.

రెండు మాసాలలో ఢిల్లీ వచ్చి, మేయర్స్ సహాయ నిధికి ఒక ప్రదర్శన యివ్వడానికి ఆమె అంగీకరించింది.

ఢిల్లీలోని హైదరాబాదు భవనం

హైదరాబాద్ అక్టోబర్ 31—న్యూఢిల్లీలోని "హైదరాబాద్ భవనం" ను పెద్ద భవంతితో సహా మాజీ—హైదరాబాద్ ప్రభుత్వము ఇండియా ప్రభుత్వానికి అద్దెకు ఇచ్చింది. పోతే అక్కడ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అతిథి భవనాన్ని కూడా నడపడం కొంత తికమక కలగజేస్తున్నది. అందువల్ల ప్రధానమైన భవంతిని ఇకనుంచి "హైదరాబాద్ భవనం—న్యూఢిల్లీ" అని అతిథి భవనాన్ని "ఆంధ్రప్రదేశ్ అతిథి భవనం—న్యూఢిల్లీ" అని పిలవ దలచారు.

మంత్రి శ్రీ మెహిదీనవాజ్ జంగ్

హైదరాబాద్ అక్టోబర్ 31—సహకార శాఖా మంత్రి శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ నవంబర్ 4 వ తేదీన ఇక్కడినుంచి బయలుదేరి న్యూఢిల్లీ వెడతారు. 12 వ తేదీకి హైదరాబాద్ తిరిగి వస్తారు.

చిత్రజగతి

రామచంద్ర ప్రొడక్షన్సువారు సమర్పించే మరకతా పిక్చర్సువారి తొలి తెలుగు చిత్రం "ఇల్లాలి అదృష్టమే ఇంటికి భాగ్యం" అన్నది నవంబర్ మాసాంతానికి విడుదల కాగలదని తెలుస్తున్నది.

శ్రీమతి సావిత్రి, శ్రీ ఆర్. నాగేశ్వరరావు, సీత, బాలాజీ, పేరప్ప మున్నగువారు నటించిన ఈ చిత్రానికి మాటలు, పాటలు శ్రీ కె. వి. ఆర్. ఆచార్య, శ్రీ గబ్బిట వెంకటరావుగార్లు వ్రాస్తున్నారు. సంగీతం శ్రీ ఎస్. రాజేశ్వరరావు, ఎస్. పి. వెంకటరామన్‌లు సమకూర్చారు. శ్రీ కమల్‌ఘోష్ ఛాయాగ్రహణం, శ్రీ దొరై రాజ్ దర్శకత్వం నిర్వహిస్తున్నారు.

* * * *

శారదావారి 'జయభేరి' చిత్రం చాలా వరకు పూర్తి అయింది.

* * * *

రాజ్యం పిక్చర్స్‌వారి 'కృష్ణలీలలు' చిత్రం నిర్మాణం పూర్తి అయి విడుదలకు పరీక్షిస్తూ వుంది.

సాగుతున్న యాత్ర-19

ఈపువు దండ గుత్తుసేసి యిప్పు డొసంగితినో,
లతి ప్రయత్నాపచితమ్ములా సుమము
లన్నియు విస్మృత యత్నంబంత ధాత్రి
ఎరవుగాను కోటం విరిసియులె
వాడువూసిపోయెనో, నే డె నేటికే సుమము
నెకొని చేతు బుద్ధి ప్రయత్నములన్.

పింగళి లక్ష్మీకాంతం
కాటూరి వెంకటేశ్వరరావు

అవలాపురం మకాములో ఎర్రవంతెన ప్రక్కన రహదారి బంగళా వసారాలో కూర్చొని ఉదయిని లోని ఈ పద్యము చదువుకుంటున్నాను నేను. చిన్నప్పటినుంచీ నాకు పువ్వులు గుచ్చటమంటే మహా సరదా. నా అక్కయ్య స్నేహితురాలు నేర్పింది నాకు మల్లెపువ్వులు చక్కటి చెండ్లుగా కట్టడము. మొగ్గలు వికసించాక, కిక్కిరిసిన పువ్వులు ఉక్కిరి బిక్కిరి చేస్తాయి మత్తుకలిగించే సువాసనతో.

బెంగుళూరులోనూ పువ్వులు కొనడానికి వెళ్ళినప్పుడు పూల అమ్మి అందిచ్చిన సరాలను చేత్తో పుచ్చుకోకుండా, ప్రక్కనే కూర్చున్న వాళ్ళ అమ్మాయి మూడు పేటల అరటి నారదారాల మధ్య అతి సుతారంగా అల్లుతూన్న "సంపెంగ పట్టె"ను చూస్తూ, మెరుపులులా కదలిపోతూన్న ఆ అమ్మాయి సన్నని వ్రేళ్ల చాకచక్యానికి విస్తుబోయి చూస్తూ అలాగే ఉండిపోయేవాడను, ఎంతోసేపు. పూలవాళ్ళు నన్ను చూచి నవ్వేవారు. ఆ తర్వాత శ్రీరంగంలోనూ అల్లాగే. తెల్ల సంపెంగలు, ఎర్ర గన్నేరు పువ్వులు, కస్తూరి పచ్చ, కురువేరు. వట్టివేళ్ళు కలిసి "కదంబం" కడతారు—చూస్తూంటే కళ్ళు భ్రమిసిపోతాయి ఆ అందానికి.

చాలాసార్లు అంటూ వచ్చాను, నేను స్నేహితులతో: "ఈ ఉద్యోగంలోంచి విరమించుకున్నాక, నేన పూలద డలు గుచ్చుతూనే కాలము పుచ్చుతాను" అని. రక రకాల పూల దండలను ఎంతో అందంగా అల్లగలను అనే ధైర్యం ఉంది. కాని ఒక్కటే బాధ. ఈ చేత్తో సంపెంగ పువ్వుల దండను అందిస్తూ ఆ చేత్తో ఆమెవద్దనుంచి డబ్బు తీసుకోవడము ఎలా? పూలతో వ్యాపారమెలా?

ఉదయినిలో ఇంకా ఇలా ఉంది:

ఒక్కొక సుమమ్మె ఏర్చి నీకు పదసేయ
గుణము కొన నిట్టు లల్లన గుచ్చుచుండ
బూర్వ పూర్వ గ్రథితమ్మైన పూలు రాలె;
మొదలు కన్పించ దీ సూత్రమునకు నాథ!

ఎంత చక్కగా వ్రాశారు వులు! ఎంత సహజంగాను, ఎంత అనుభవనీయంగానూ ఉన్నది, ఈ భావము. కాని, ఇందు ఏదో గంభీరమైన అంతరార్థమున్నూ ఉన్నది."మొదలుకన్పించ దీ సూత్రమునకు!"—ఆలోచించిన కొలదీ ఏవో ఏవో అపూర్వ భావాలు, ఆత్మను హత్తుకుపోయేవి గోచరిస్తాయి.

ఇంకా మరీ అందంగా అంటున్నారు, కవులు:

పూలు రాలుగాక, పాలుపోక తుది మొదల్
విలుచు సూత్రమైన నే గ్రహించి
రాలినట్టి పూలమాలిక దెత్తునా?
సాక్షిగాగ నా ప్రయత్నములకు.

అందంగానూ ఉన్నది, ఎంతో బాధాకరంగానూ ఉన్నది. చక్కగా అమరిన పూలమాల ఎంతటి అపరిమితమైన ఆనందాన్నిస్తుందో అంతకు పదివేల రెట్లు ఎక్కువ బాధ కలిగిస్తుంది రాలినట్టి పూలమాలిక. కాని కొందరి జీవితాలు అటువంటివే. రాలినట్టి పూలమాలికలే అవి. కాని, ప్రయత్నములకు సాక్షిగా అదే పదివేలు! మనఃపూర్వకమైన ప్రయత్నాలకు సాక్షిగా ఉంటే, రాలిన పూలమాలా అంగీకారమే జీవుల బాగోగులను విలువ కట్టే ఆ దివ్య వ్యక్తికి.

ఆ రోజులలో గ్రామఫోన్ రికార్డులు అంటే నాకు వెర్రి సరదా. బెంగుళూర్ నాగరత్నం పాటలు, ఒకటో రెండో కోయంబత్తూరు తాయి పాటలు, నారాయణ అయ్యంగార్ గోటువాద్యము, మహబూబ్ ఖాన్ పాట, హీరాబాయి బరోడేకర్ పాట,—ఇటువంటివన్నీ సేకరిస్తూ ఉండేవాడను. ఒక్కొక్కప్పుడు ఇంట్లో బియ్యం నిండుకున్నా ఆనాడువచ్చిన అబ్దుల్‌కరీమ్‌ఖాన్‌రికార్డ్ కొనుక్కు వచ్చి, ఆ ఒక్క పాట మరీ మరీ వింటూ ఉండిపోయేవాడను—ఇంటి గొడవ ఏమీ పట్టించుకోకుండా. వీణ ధనం వాద్యం వింటూ ఉంటే అన్న పానీయాలు అక్కరలేదు, నిజంగా.

అమలాపురంలో గ్రామఫోన్ షాప్ పెట్టుకున్న మాచిరాజు "పాప" నాకు స్నేహమయ్యాడు. "పాపగార్ని" ఎరుగనివారు లేరు కోనసీమలో. "పాప",నారదేవు జగ్గరాజు—వీరిద్దరూ అందరికీ పరిచితులే. అందరూ వీరి నిద్దరినీ ఆప్యాయతతో పలుకరించేవారే. ఏటొప్పి జగ్గరాజు మంచితనము, ఆంధ్రదేశం యావత్తూ ప్రసరించింది. ఎవరి విషయమో కాశిలో మదనమోహన మాలవ్యాతో మాట్లాడడానికో, ఢిల్లీలో అన్సారీతో చెప్పడానికో, వాల్తేరులో రాధాకృష్ణను ఒప్పించడానికో ఎప్పుడూ ఏదో అర్జంట్ పనిమీద ఉంటాడు జగ్గరాజు. తన విషయం ఏమీ పట్టించుకోడు. అటువంటి లోక సేవకులు చాలా అరుదు—ఒకరో ఇద్దరో ఉంటారు, ఈ తరంవారిలో. కోరా ఖద్దరు దుస్తులూ, చేతిలో ఒక జోలి, ముఖాన పెద్ద ఇంత కుంకుమ బొట్టు, పేటెంట్ ఐన చిరునవ్వుతో "డరోతీ" స్టీమర్‌లోనో, చామర్లకోట స్టేషన్‌లోనో, మద్రాస్‌లో పార్థసారథి గుడిలోనో, బెంగుళూర్ లాల్‌బాగ్ తోటలోనో చూడవచ్చు జగ్గరాజును. ఎప్పుడూ అతని జేబులో ఆరు సంపెంగ పువ్వు లుంటాయి. ఎక్కడ సేకరించి ఉంచుతాడో వాటిని. అల్లంత దూరానినే నన్ను చూచి ఆనవాలు గట్టి గబ గబా నాకేసి వస్తాడు. "సాంబమూర్తిగారు రమ్మన్నారు, అర్జంటుగా వెళ్ళిపోతున్నాను, మళ్ళా కనిపిస్తాను" అంటూ నా చేతిలో ఒక సంపెంగ పువ్వు ఉంచి, తుర్రు మంటాడు జగ్గరాజు. ఆ మళ్ళా కనిపించడము ఎప్పటికో: ఏ హౌరా ప్లాట్‌ఫారమ్ మీదనో, ఏ కనకదుర్గ గుడిలోనో!

"పాప" కూడా అటువంటివాడే. ఏటొప్పి ఇతని వ్యాపకం ఎక్కువగా కోనసీమలోనే. సంపన్నులూ, సాధారణులూ కూడా అతనివల్ల ఏదో మేలును పొందినవాళ్ళే. బళ్ళవాళ్ళూ, బస్ డ్రైవర్లూ ఎంతో ప్రేమతోనూ, భక్తితోనూ చెప్పుకుంటారు. "పాప" తమకు చేసిన సహాయం గురించి. "పాప"కు తెలియని సర్కార్ ఉద్యోగస్థుడు లేడు. అతని మాట ఎంతో పాటిస్తారు ఏటువంటి పెద్ద ఉద్యోగి, చిన్న ఉద్యోగి కూడా.

పాప ఇంట్లో కూర్చుని ఆ వేళనే వచ్చిన క్రొత్త రికార్డులు చూస్తున్నాను. నాకు చాలా ఇష్టమైన సైగల్ పాడిన ఏకతంత్రము పడియుండ వుంటున్నాడు. "పాప" ఏదో పని చూసుకుంటున్నాడు. గుమ్మంలో అందమైన జట్కాబండి ఆగి ఒక యువకుడు లోనికి వచ్చాడు. పాప లేచి వెళ్ళి అయనకు స్వాగతము చెప్పి లోనికి తీసుకు వచ్చి సోఫాలో పెట్టాడు. అదేదో ఊరు మునసబుదారు, వీరికి మా లాగనే గ్రామఫోన్ రికార్డులు అంటే వెర్రి ప్రీతి. క్రొత్త రికార్డులు చూడడానికి వచ్చారు అని నాతో చెప్పి, నేను ఫలానా అని వారితో చెప్పాడు. ఆయన ఎదుట కుర్చీలో కూర్చొని, ఏదో ఆలోచిస్తూ ఉండిపోయారు. నా కిష్టమైన క్రొత్త రికార్డులను వింటూనే, నేను ముఖాసాదారు కోసమని మంచి మంచి రికార్డులు తీసి ఉంచసాగాను, ఆయన నన్ను అలా సెలెక్ట్ చెయ్యమని చెప్పకపోయినా. పల్లడం సంజీవరావు ఫ్లూట్, సీతాధనం భైరవి రాగాలాపన,

శ్రీ
ఆచంట జానకిరామ్

అబ్దుల్‌కరీమ్ "పియాబినా", ద్వారం వెంకటస్వామి నాయుడు కల్యాణి రాగాలాపన, కస్తూరి రంగ రంగ పాట, మహ్మద్ రఫీ ఘజల్, ఇటువంటివి అతి ప్రశస్తమైనవి ఒక ఇరవై రికార్డులు వీరి ముఖాసాదారు ముందు ఉంచాను; "ఇవి చాలా మంచివి. తమవంటి వారివద్ద తప్పక ఉండదగినవి" అంటూ. ఆ అబ్బాయి ఏవేవో కలలు గంటున్నారు కాబోలు, నా మాటలకు ఉలిక్కిపడి లేచారు. నా సెలెక్షన్ చూశారు. నాతో ఏమీ అనకుండా, కుర్చీమంచి లేచి నుంచుని "వెళ్తానండి, పాపగారూ! వేరే అర్జంట్ పని ఉంది. ఆనక మనిషిని పంపుతాను. క్రొత్తగా వచ్చిన డ్రామా సెట్లు,కామిక్ పాటలు పంపండి ఒక డజను" అంటూ వెళ్ళిపోయారు ఆయన.

నా ఆశా భంగమును చూచిన పాప నవ్వుతూ అన్నాడు: నాకు తెలుసు, మీరు వృథాగా శ్రమ పడుతున్నారని. "మీరు కోరిన సంగీతము ఎందరికి నచ్చుతుంది అనుకున్నారు? నూటికి ఏ ఇద్దరికో! ఆ ఇద్దరిలో ఒకరు మీరు, రెండవవానిని నేను. అంతే!"

నిజమే! పుదీనా పువ్వు పరిమళానికి అలవాటు పడి, పూటకు పన్నెండు కిళ్లీలు నమిలివేసే వారెందరికి తెలుసు, అచ్చపు పచ్చ కప్పురపు తావి ఇయ్యగల ఆనందము!

స్నేహితుడు కొంపెల్ల జనార్దనరావు స్వగ్రామము అమలాపురానికి సమీపాననే ఉన్న గంగలకుర్రు. గంగలకుర్రు ఊరు చాలా బాగుంటుంది—ముఖ్యంగా, జనార్దనరావు ఇల్లు ఉన్న ప్రదేశం ఒక ఋషివాటికలా ఉంటుంది. చుట్టూ కొబ్బరి తోటలు, పనస తోటలు, మధ్య మధ్య ఆకు పచ్చని వరిచేలు. ఆ తోటలమధ్య ఒక వెయ్యి వంకరలు తిరిగి ప్రవహిస్తూంది గోదావరి చిన్నపాయ ఏదో. ఆ అందమైన పర్ణశాలలో ఉన్నారు జనార్దనరావు తల్లి,అతని సోదరుడు సూర్యారావు, అక్కగారు, కవయిత్రి చావలి బంగారమ్మా.

ఒక సంవత్సరాది పండుగకు ఈ పర్ణశాలకు వెళ్ళాను నేను. జనార్దనరావు పట్నంలో ఉన్నారు. ఆ మాయదారి జబ్బు ఇంకా అంటలేదు అతనిని. అతనికి ప్రతిగా పండుగకు ఇంటికి వచ్చిన తమ్ముని గా ఆదరించారు బంగారమ్మ నన్ను. కవయిత్రి తాను క్రొత్తగా రచించిన ఒక అందమైన పద్యం చదివి వినిపించారు నాకు.

అందాలు తానె చూసింది,
నీటిలో చందాలు తానె చెప్పింది
నాతోటి,
పొద్దున్న మందార పొంగి బొట్టెట్టుకుని
అందాలు తానె చూసింది!
సొగసెల్ల చూసేను పొమ్మసిరి పోయేను,
చెట్లంటి పాములె చెరువెల్ల పాకేయి
అందాలు తానె చూసింది!
ఆ వింతల్ని చూసింది,
అప్పుడే ఆకాశ మడలిపోయింది
గజ గజా వొణికి తాగట్ల పై కొరిగింది
సూర్యుడే చెట్టెక్కి చూడ భయపడ్డాడు!
అందాలు తానె చూసింది!
జుట్టెల్ల విరియబోసింది
మందార బొట్టెట్టె చెదిరి రాలింది
గట్ల గుండెలు కలగ, మెట్ల కన్నులు చెదర—
పొంగున్న మందార పొంగియే ఉండి ఆ
అందాలు తానె చూసింది
నాతోటి
మందార మాటలాడింది.

ఈ జీవితంలో నేను చూచిన ఏబదికి పైగా సంవత్సరాది పండుగలలోకి అల్లా మరీ మరీ విలువ కలదిగా భావిస్తాను, నేను, గంగలకుర్రు పర్ణశాలలో నేను గడిపిన ఆ పండుగ రోజును. వారి ఆప్యాయపు స్మృతి అలా ఉండిపోతుంది విడువని పరిమళంగా.

నా అమలాపురపు పర్యటనము నాకు మరొ కందుకున్నూ మరీ మరీ జ్ఞాపకం ఉంటుంది. ఆ రోజులలోనే ఒక పర్యాయం ఒక అపూర్వమైన అనురాగపు జల్లు కురిసింది నాపైన. సంఘ మర్యాదల రీత్యా, ఆచారాల రీత్యా, నా అలవాట్ల రీత్యా నా జీవితంలోకి ఈ వింత ఆనందము వచ్చి ఉండకూడదు. కాని, ఎలా వచ్చిందో, వచ్చింది అతి విచిత్రమైన అనుభవము.

సాధారణంగా, ఇద్దరు వ్యక్తులు ఒకరి నొకరు గాఢంగా ప్రేమించుకున్నప్పుడు వారి ఆప్యాయత పరస్పరము సరిసమానంగా ఉంటుంది అనుకుంటాము. కాని, ఈ బాంధవ్యంలో మాత్రము ఆ వేపే ఎక్కువగా మొగ్గింది మా అనురాగపు త్రాసు.ఇది నన్ను ఆమె దెస మరింత బాధ్యుణ్ణి చేసింది. ఇలా అవతలవారికి మరింత విలువ కలవారము మనము అని తెలిసినపుడు హృదయం అనిర్వచనీయమైన కృతజ్ఞతాభావంతో నిండిపోతుంది. ఏ పూర్వ జన్మ సుకృత ఫలమో అనిపిస్తుంది, ఈ అపూర్వపు ప్రేమ సంపద.

ఇన్స్యూరెన్స్ పనిమీద ఎక్కడెక్కడికో తిరిగి,ఏ రాత్రివేళనో అక్కడకు జేరిన నా కొరకు సిద్ధంగా అమర్చబడి ఉండేవి వెండి గిన్నెలో, ఏలకుల పొడి చల్లిన వేడి వేడి అవుపాలు,పళ్ళెంలో చక్కెరకేళీ అరటిపండ్లు. నేను పాలు త్రాగుతూ, పండ్లు తింటూన్నంతసేపూ, నా ప్రక్కనే నిలుచుని విసనకర్రతో విసరుతూ ఉండేది, ఆ ప్రేమంపురాశి. ఇలా సేవ చెయ్యడములో ఎంత ఆనందమున్నదో వారికే! దీపపువత్తి సన్నగించివచ్చి, పడక కుర్చీలో కూర్చుని ఉన్న నా పాదములను తాకుతూ నా ఒడిలో తల దించుకుని, నన్ను కబుర్లు చెప్పుమని వింటూ ఉండేది, తములపాకులు చీల్చి ఇస్తో... ఎవరికి నా ముఖం జెప్పాలని ... ఏమో అడిగేది కాదు!

ఒక్క అమాయకురాలు. కోనసీమలో పుట్టి కోనసీమలోనే పెరిగి ఆ బాల ... గోదావరి దాటి ఎరుగదు! మా పక్క తెలుసు ప్రపంచం ... కాస్త పరిచయమైనా ఏమీ గాని, ఒక్క ఇంగ్లీష్ మాట రాదు. ... ఉంటూ ఉండిపోయే నాళ్లము. ఒకటి లోకము ను గురించి తెలుసుకోవాలని ఉండేది, ఎంతో ఆ పెం మనుష్యులో. ఎట్లావున్నవారు ఏయే దుస్తులు ధరిస్తారు, ఎలా మాట్లాడు తుంటారు, ఏ ఏ విషయాలను గురించి మాట్లాడుకుంటూ ఉంటారు, ఏ ఏ వ్యాపకాలలో ఎక్కువ ఆసక్తి వారికి అని, ఊరికే ప్రశ్నిస్తూ ఉండేది నన్ను. ఒకసారి అన్నాను నేను: "పోనీ, నాతో రారాదూ! కార్‌లో తీసుకువెళ్ళి కాకినాడ, రాజమహేంద్రవరము, విశాఖపట్నము, మద్రాసూ చూపిస్తాను. నీవు అడుగుతున్న వారినందరినీ నీవే స్వయంగా చూడ్వచ్చుగాని" అని. "బాబోయ్! నేను రాను! నాకు భయం" అన్నది వెంటనే. ఒక్కక్షణం ఆగి, మళ్ళా అన్నది: "ఇలాగే ఉండనియ్యండి నన్ను! మీకు మనస్సు వచ్చినపుడు చూచి వెళుతూ ఉండండి నన్ను, అంతే చాలు!" అని. "ఎక్కడనుంచి వస్తుంది ఈ అప్యాయత? ఏ దేవతలు కురిపిస్తారు ఈ తేనెవాన" అనుకునేవాణ్ణి నేను.

ఒకసారి, సొదాయపాలెం వెళుతూండగా, ఒక అమ్మాయి పొలంనుంచి వస్తూ పచ్చగడ్డిమోపు పైన ఒక మొగలి పువ్వును ఉంచి, నెత్తిన పెట్టుకుని నా కెదురుగా కనిపించింది. కార్ ఆపి, "అమ్మాయీ! మొగలిపువ్వు ఎంత కిస్తావు?" అన్నాను నేను. చిరుగవ్వలు గలగలా కదలించిన సుస్వనంతో అన్నది, ఆ అమ్మాయి: "అమ్మడానికి కాదు, బాబూ! నా సొంతానికి తెస్తున్నానండి,' మా పొలంనుంచి" అని. నేను ఒక అర్థరూపాయ కాసు ఆమె చేతిలో ఉంచబోతూ అన్నాను.'పువ్వు నాక్కావాలి'. "డబ్బు లెందుకండి బాబూ! సంబర పడుతున్నారు, పట్టుకెళ్ళండి, ఇదుగోనండి పువ్వు!" అంటూ మొగలి పువ్వు నా చేతికిచ్చింది. డబ్బు తీసుకోలేదు. డ్రైవర్ వెంకటేశ్వర్లు "తప్పు! అయ్యగారు సంతోషంతో ఇచ్చిన డబ్బులు ఒద్దనకూడదు, తప్పు!!" అని మందలిస్తే గాని పుచ్చుకోలేదు ఆమె, పైకము. ఆ సొమ్ము తీసుకుని నవ్వుతూ వెళ్ళిపోయింది, పచ్చగడ్డిమోపు నెత్తి నెత్తుకొని.

ఆ మొగలిపువ్వు తీసుకువచ్చి ఇక్కడ ఇయ్యగా, ఈ అమాయకురాలు అపార్థం చేసుకుంటూ అన్నది: "పల్లెటూరివారము, మోటువారము అనేనా మొగలి పువ్వు తెచ్చారు. ఆ మొగలి రేకులు తలలో పెట్టుకున్న నన్ను చూచి నవ్వాలనేనా మీ ఉద్దేశ్యము!" అన్నది కాస్త రోషంతో.

నేను నిర్ఘాంతపోయాను. నా కేమి తెలుసు, అమలాపురం ప్రాంతంలో మొగలి పువ్వులు మోటుగా భావిస్తారు మనవారనీ పాటకపు జాతివారే పెట్టుకు మురిసిపోతారు అనీ! "అబ్బే! అలా కాదు!! నాకు మొగలిపువ్వు చాలా ఇష్టము. సెలవలకు ఇంటికి వెళ్ళినప్పుడల్లా విజయనగరం నుంచి మొగలిపువ్వులు తీసుకువెళ్ళేవాడను నేను. మా చెల్లెలు మొగలి రేకులతో జడ అల్లించుకుని మురిసిపోవడం చూచి ఎంతో ఆనందించేవాడను, నేను!" అన్నాను.

"నిజంగా! నిజంగానా!! మీ కంత ఇష్టమా, మొగలి పువ్వులు! అయితే, ఇదుగో ఇప్పుడే పెట్టుకుంటా నా తలలో!" అంటూ, మధ్య రేకులతీసి, వేణిలో ఒడిసి పడిచి తన జడలో తురుము కొని, నా వైపుకు తిప్పి, "బాగున్నాయా, నా అందం!" అన్నది. ఇంతటి అమాయకత్వ మింటుందా—లోకంలో!

వెన్నెల రాత్రులందు ఒక్కొకపు వసారాలో మల్లె పందిరు ప్రక్కనే ఒక్క అన్నమైన గోడకు జేర్లబడి అలాగే ఉండిపోయేవాళ్ళము చంద్రుణ్ణి చూస్తూ. ఆ వెన్నెలలో ఒత్తుగా వికసించిన మల్లెపువ్వులు నిండైనమైన పిండారబోసినట్లు ఉండేది. పువ్వులను అలాగే చూస్తూనే ఉండాలి. ఒక్క పువ్వునైనా కొయ్యకూడదు—ఏమిటొక్క ఒక పువ్వు అయినా అనే ఒక నిబంధన ఏర్పరచుకునే వారము. కాని, రాత్రి పెరిగిన, పెరిగినా ఆ మల్లెల పరిమళాన్ని ఒకటే అఘ్రాణిస్తూ ఉండలేక పోయిన లేచివెళ్ళి, ఒక్క దోసెడు పువ్వులు, ఒక్కదానికి వ్వలే కోసి చెండునా గుచ్చి నా ఒళ్ళో వడేస్తా ... ఆమెకు లోపేది కాదు. ఆమెను నా ఒడిలోకి తీసుకుని, ఆ చెండు ఆమె జడలో తురిమేవాడను. "మా కిచ్చిన పువ్వులు నా తలలో తురుముడ మేమిటి! బాగుంది వరస!!" అంటూ లేని కోపం అభినయిస్తూ, మళ్ళా వెళ్ళేది మల్లె పందిరవైపు మరికొన్ని పువ్వులు కోసి ఇంకో చెండు కట్టే ఉద్దేశ్యంతో. ఆమెను చెయి పట్టుకు లాగి పువ్వులు కోయకూడదు అనే నిబంధనను జ్ఞాపకం చేసేవాడను! ఆమె వింతగా నవ్వేది.

ఇటువంటి ఒకానొక వెన్నెల రాత్రిని చంద్రునికి ఎంతో దగ్గరగా కనిపించింది వెన్నముద్దలా పెద్ద నక్షత్ర మొకటి, ధగ ధగ లాడుతూ—శుక్రుడనుకుంటా. ఎంతో కాంతివంతంగా ఉంది చంద్రునికి అంత దగ్గరగా ఉన్నా.ఆ నక్షత్రము. ఆ నక్షత్రాన్ని చూపిస్తూ అన్నది ఆమె. చూడండి! చూడండి!! ఎంత పొత్తుగా ఉన్నాయో ఆ నక్షత్రమూ, చంద్రుడూను. చంద్రుడు మీరూ నక్షత్రాన్ని నేనూ! అని, కిలకిలా నవ్వింది. కాని,ఉత్త క్షణమే వర్షింప నలవికాని బెంగ ఆవహించింది ఆమె ముఖమంతా. నన్ను అంటిబెట్టుకున్న ఆమె లేత శరీరము కంపించి పోయింది. కొలకుల నిండిన కన్నీటిని అట్టే అపుకుంటూ ఆమె అన్నది: "రేపటికి ఎంత దూరమైపోతామో నక్షత్రమూ, చంద్రుడూను, మనలాగే—" అంటూ ముఖము అటు త్రిప్పుకుంది.

ఎలా గ్రహించిందో ఆమె, రేపు నేను వెళ్ళిపోతున్నాననీ,ఇకమళ్ళా మేము కలుసుకోమేమోననీ! నేనే చెప్పుదామనుకున్నాను—ఏ తెల్లవారు జాముననో.కాని, నేను చెప్పకుండానే ఆమె తెలుసుకుంది. ఆమె ముఖమును నా వైపు త్రిప్పుకుంటూ, బుజ్జగిస్తూ, నాలో లేని ధైర్యం తెచ్చుకుంటూ అన్నాను: "అబ్బే! అబ్బే!! అలా అధైర్య పడకూడదు. తప్పకుండా మళ్ళా కలుసుకుంటాము గా" అని.

కాని, ఆమెకు అటువంటి ఆశ లేదు.

ముప్పది ఏండ్ల క్రిందటి మాట. శేష జీవితంలో ఎప్పుడో ఒక పర్యాయం మళ్ళీ వెళుతాను నేను, ఆమెవద్దకు. దీపావళికు వారి ఇల్లు జేర్తాను నేను. ముందుగా తెలియజెయ్యను నా రాకను గురించి. కాని, వీధి గుమ్మ మెక్కి గడప దాటి ఇంటిలో అడుగుపెట్టేసరికి ఆమెకు తెలిసిపోయింది—ఎక్కడో మూతి దగ్గర ఏటో పనిలో ఉన్న ఆమెకు తెలిసిపోతుంది. తులసి కోటవద్ద ప్రమిదలో వత్తి వెలిగిస్తున్న ఆమె జ్యోతిని వణికే చేతులతో దీపపు గూటిలో అమర్చి, గబ గబ వస్తుంది వడవాలోకి, నావద్దకు. అడుగులు తడబడుతూ వస్తుంది గబ గబ!

ఆమె మట్టెల చప్పుడు వినిపిస్తూంది నాకు. అప్యాయంతో నేసందిస్తున్న మొగలి రేకులను రెండు చేతులతోనూ పుచ్చుకొని కళ్ళ కద్దుకుంటుంది; రెండు మూడు పర్యాయాలు, ఈ కంటికీ, ఆ కంటికీ; ముహూర్త కాలము నిశ్శబ్దము—జంట హృదయాల దడదడ తప్ప. మాటలు రావు; భాష ఉపకరించదు, ఆ నిమిషము.

పండుగ తరుణాలకు
రాం దుస్తులు కొనండి
★ సొగసైనవి ★ చౌక
★ నదురుగా ఉంటవి ★ చక్కగా అమరునవి
సేల్స్ అండ్ షోరూమ్
సుల్తాన్ బజార్ (క్రాస్), హైదరాబాద్
తయారుచేయువారు: ఎస్. బి. రామ్ అండ్ సన్స్,
పొగాకుబజారు, సికింద్రాబాద్ (ఫోన్: 6951) జిల్లాలలో ఏజంట్లు కావలెను. (ఎ. ఎ.)

కండరముల అన్ని నొప్పులకు వాడండి
హక్స్లీవారి వింటోజెనో
నడుము నొప్పి, కీళ్లపోటు, తుంటి నొప్పి, వాతం, నాడీ జబ్బులు, గుండె జలుబులు వగైరాలకు రామబాణము



కెమిస్టు లందరివద్ద దొరకును.
దక్షిణ ఇండియాకు డిస్ట్రిబ్యూటర్లు
దాదా అండ్ కో.,
నైనియప్పనాయక్ వీధి, మద్రాసు.
బిడిల్ స్వాయర్ అండ్ కో.,
(ఇండియా) ప్రైవేట్ లి.,
నం. 20, అంగప్పనాయక్ వీధి, మద్రాసు.
హక్స్లీ & కో
(ఇండియా)
బొంబాయి—1.

మద్రాసు సిటీ మధ్యలో
హోటల్ ఎయిర్‌లైన్స్
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా
• మద్రాసునగరం మధ్యలో స్థాపింపబడి, అన్ని వ్యాపార సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయములకు, థియేటర్లకు, రైల్వే టర్మినల్సుకు మిక్కిలి దగ్గరగా వున్నది. వాకిలి వద్దనే రవాణా వసతులు కలవు.
• హాయిగా సుఖప్రదమైన వసతి ఏర్పాట్లు—అనేక ఎయిర్ కండిషన్డ్ రూములు—ప్రత్యేకమైన శోభన వసతులు కలవు.
టెలిఫోన్: 84170

చిన్నకథ

రజ్జు సర్పాలు

రమణశ్రీ

రాత్రంతా శకుంతల కంటికి కునుకు లేక పోయినా ప్రొద్దున్నే లేవడం తప్పలేదు. అంట్లు గిన్నెలూ, పాచి పనీ పూర్తి చేసుకోవడానికి బారెడు పొద్దెక్కింది.

బొమ్మరిల్లులాంటి ఇల్లు, అందులో తోలు బొమ్మల్లా గడిచిపోతున్న తమ సంసారం— యాంత్రికంగా మరలు తిరిగిపోతున్న పగలూ, సంధ్యా, రాత్రీ—మళ్ళీ తెల్లవారి పొద్దుపొడవడం, అంతా శకుంతలకి చిత్రంగా 'బాబి' గాడితో ముగ్గురైన తమ రెండు జీవితాలు చరిపించాలి(?) జీతంలో ఎగుడు దిగుడూ సాగుతున్నాయి.

రాత్రి ఆయన చేసిన గోల....ఇంకా చెవుల్లో గొగ్లు పెడుతూనే వుంది. సన్యాసిరావు కోపంలో ఛగఛగ మండిపోతున్న పొయ్యి దగ్గరికి 'బాబి' గాడు జరిగి పోతాం'టే కెవ్వున కేకవేసింది 'బాబి' కాస్తా హడలి శకుంతలని చూసి ఇకిలించాడు.

'ఇకిలింపావులేరా ! ఇకిలింపు...మీ నాన్న వస్తారో ? నీ పిల్ల తాపాష్టూ(?) లన్నీను' అంటూ ఒక్కా చంకలో ఇరికించుకొని ఏపిపి(?) బుగ్గల్ని ముద్దాడింది.

తెల్లారగట్లునగా చెరువు కెళ్లారు స్నానానికని. ఇంకా రాలేదు.

'అమ్మా ! అమ్మా!' అంటూ బాబి తలుపు వెంపు చూసింవాడు.

'అయ్యో! నా మరుపు కాలా ! ఎవరో పిలుస్తున్నారేం నా 'పేరునే' అనుకొంటూ తలుపు తీసింది.

పోస్టుమేన్ ! 'మీపేర మనియార్డరుందండి అమ్మాయిగారూ !' అన్నాడు.

ఫారంమీద సంతకంచేసి, సొమ్ము లెక్క పెట్టుకొంటూంటే సన్యాసిరావు గుమ్మం ఎక్కాడు విసురుగా. ఈ మనియార్డరు లెక్కన్నుంచి(?) వచ్చిందో అతని కంఠు చిక్కుక అర్థిస్తుపూటూ(?) విసవిసలాడుతూ శకుంతలని ఉరిమిచూసి లోపలికి దూసుకున్నాడు.

ఒక్కసారి కలుక్కుమని పోయి శకుంతల తమాయించుకొంది. బాబి అల్లరి నరికట్టుతూ, పోస్టుమేన్ చేతిలో రేడ ఏదేసి చిమ్మిడిక్కుమని(?) పోయి లోపలికి దారి తీసింది.

అంతా చిన్న మెత్తని సంసారం—అందీ అందని తాడుతో (బతుకు—దూలంలో నీళ్ళ తోడలేకుండా వుండి, తండ్రికి వ్రాసే మని యార్డరు తెప్పించుకొంది. ఇంతా చేస్తే పది రూపాయల భాగ్యం.

ఆయన చేతిలో పడితే ఏమౌనో ? అదీ తనకుతంక. ఎంత డబ్బున్నా సిగరెట్టుకీ, కాఫీలకీ, సినిమాలకీ హారతి కర్పూరంలా అర్పేసే ప్రజ్ఞ సన్యాసిరావులో బాహాటంగా వుంది.

శకుంతల వేసిన యుక్తికి అది తెప్పించుకొన్న మనియార్డరుని చూసి పళ్ళు పటపట లాడించుకొంటూ, 'మేరు(?) మొహాని కష్టం పెట్టుకోవి వంటపెట్టుకొన్నాడు హృదయంలో!

'లేవండి ! ఆఫీసు కై మప్పుతోంది. స్నానం చేసి, భోజనం చేదురుగాని....' అంది శకుంతల నోట్లు ట్రంకుపెట్టెలో చీరల మడతలో భద్రంగా దాచేసి.

'శకుంతల అందాల్లో ఆనందం పంచుకొనే సమయం కాదిది.....కంఠంలో మాధుర్యాన్ని పెడుపులో(?) చప్పరించే వేళ కాదిది....ఎంత గాటుకమాడుతోంది?

శకుంతల రాత్రి చేసిన అల్లరి ఏ మొగాడైనా భరించగలడా ? మగాణె వాజమ్మకింద ప్రోసి పారేసి 'మీకు చేతగాకపోతే ఎందుకు ఈ సంసారం చెయ్యడం..? మీ 'సన్యాసిరావు' పేరు సార్థకం చేసుకోండి!' అంటుందా ? ఎంత ఆవిడైతే మాత్రం !

'సన్యాసి ముండవార్త త్రైండి. రేపు పిల్లల్ని(?) ఎవ్వరుంది. ఇలాగే బరి తెగించిపోయి సింతకన్నా సాహసిస్తుంది. ఏమాత్రం క్షమించకూడదు శకుంతలని....'

అనుకొని 'ఎవ్వారు సొంత యోగ్యతని(?) మనియార్డర్లు తెప్పించుకోడం ఎప్పట్నుంచి మొదలుపెట్టడం? ఈ రోజు ఈ సాహసిస్తావా? కళ్ళ పడిపోయి రహస్యం కాస్తా బట్టబయలై పోయింది' అన్నాడు వెటకారంగా శకుంతల ముఖ కవళికల్ని పరికిస్తూ.

శకుంతల కి మాటలతో ధైర్యం తొపిరి(?) పోసుకొంది. హృదయాన్నితో పుపొంగిపోసి కళ్ళలో ఎర్రదనానికి చీకటి తెగిల ఎల్లి వాడిన ముంగురులు ప్రవేశంతో కదిలాయి.

రాత్రి ఎంత మొగాడైతే మాత్రం అంత హీనంగా చూస్తాడా ? అవమానమైన సహనంలో తను గడక విలవిలలాడింది భారత స్త్రీగా ఆయన మాటలకి !

'నీలాంటి నీచురాలితో సంబంధం పెట్టి ఆత్మద్రోహం' అని గర్జించిన ఆయనకి తగిన సమాధానమే ముట్టచెప్పింది తను క్రిందటి రాత్రి.

అప్పటి పొగ లింకా వేడెక్కి ఇద్దరి మధ్యా మునురుతూనే వున్నాయి. ఇదివర కెన్ని కలహాలొచ్చినా అవి ప్రణయకలహాలుగా, 'ఉష్' అని ఊదేసరికి గాలిలో తేలిపోయి, ఇరువుర్నీ ప్రేమ రజ్జువుతో బిగించి ముడేసి పారిపోయేవి.

కానీ, ఈ రోజలా కాదేం? ఒకళ్ల నంతా లొకళ్ళు వెళ్ళగొట్టుకోవడానికి దిట్టమైన పట్టుదలలో ఉన్నారు.

'నే నీ క్షణంనుంచీ సత్యాగ్రహం ప్రకటిస్తున్నాను'—అన్నట్టుంది ఆయన మొహం.

'ఇక దారీ తెన్నూ కనిపించకపోతే యేమిటి చేయమంటారూ ? బొత్తిగా గుడ్డ ముక్కల్లేవు. అన్నీ చిరుగుపట్టి ఎందుకూ పనికి రాకుండాపోతే ఏవేనా పాత్ర సామాన్లు కొంటున్నారు. ఆ పాను జాడి, కప్పు, దబరా గిన్నీ ఎలా వచ్చేయనుకొన్నారు ? ఇంతకీ మా నాన్న దగ్గర్నుంచి కాస్త ఆసరాగా వుంటుందని మని యార్డరు తెప్పించుకోటం తప్పా ? ఏం చేసినా మీలో మచ్చే!' అని ఆగింది.

'హరి భడవా! ఆ మంచినీళ్ళన్నీ పారబోస్తే ఎవరు తోడితెస్తారని!' అని శకుంతల బాబిగాణ్ణి రెండు వాయించింది. 'బాబి' బిక్క మొహం వేసుకొని తండ్రివైపు దీనంగా చూశాడు బిక్కు బిక్కుమని.

'చెంటైతే మీరూ మీ నాన్నగారి దగ్గర్నుంచి మనియార్డర్లు తెప్పించుకు సంసారం సాగించండి ! నేను వద్దన్నానా?' అన్నట్టు శకుంతల తీక్షణంగా చూసింది.

'సిగ్గూ ఎగ్గులూ లేకుండా మీరలా కూచోవడం నాకేం నచ్చలేదు. మొహానికి పేపరడ్డం పెట్టుకొని, ఏదో దాచుకుంటుంటే ఎవరికీ ముందుకొచ్చింది లేదు. చెరువుమీద అలిగితే ఎవరికి నష్టం ?'

శకుంతల మాటల్ని నమిలి మ్రింగి తాటాకు మంటలా చర్రున లేచి 'నీ చేత మంచినీళ్లన్నా తాగనుపో! నీ అంతుతేలేదాకా ! ఇవ్వాళ మీనాన్న దగ్గర్నుంచి సొమ్ము తెప్పించుకొన్నావ్ ? రేపు మరొకాడు.....నేను చెరువుమీద అలిగితే.... నువ్వు చెరువులో పడరాదూ పోయి' అని తీవ్రంగా నిరసించాడు శకుంతల్ని.

బాబిగాణ్ణి ఒళ్లోం పెట్టుకొని కంఠంలో మళ్ళీ తిరుగుతోన్న ఉబికొస్తున్న కళ్ళలో జల పాతాలు దూకించడానికి సన్నద్ధమవుతూ శకుంతల హోరుమని పోయింది.

'చెరువులో పడరాదూ పోయి....చెరువులో పడరాదూ!' జోరీగల్లా చెవుల్ని కొరుకుతున్న సన్యాసిరావు సందేశం!

'నీ యుద్ధం ఏమిటిప్పుడూ ! నీవలా అయితే అలా చేసుకో ! నీ మూలాన కుర్రాడు కూడా చెడిపోతున్నాడు. నీ బుద్ధులే అబ్బాయికి అంటితే ఇక వుంటుంది వంశాకా !

ఇలా రారా! బాబీ! అమ్మ దగ్గరుండక నా దగ్గరుండిపో ! మీనాన్నను పదా!

రోషంతో అబ్బురుకి పోటూ బాబిగాణ్ణి ఆప్యాయంగా పిలవడం శకుంతల చలించింది.

కట్టుకొన్న భార్యలో లేని ప్రేమ, కన్న కొడుకు మీద కడివెడు ఏర్పింది ఏమిటి లాభం!

ఇదంతా పిగవాళ్ళుచేసే మోసం....ఇదంతా నమ్మకు అంటోంది మనసు.

'వెళ్లరా ! వాయనా ! వెళ్ళు. ఆయన ఒళ్లో కూచుని ఒరగబెట్టు' అంటూ బాబిని ముందుకు తోసింది.

'అమ్మా' అంటూ బాబి తల్లినంటుకు పోయాడు బల్లిలా.

'బల్లిలా వన్నంటు కేడుస్తావేం? మీనాన్న దగ్గరకు పో ! బండెడు చాకిరీ వుంది.'

అంటూ శకుంతల లేచి 'ఈ సంసారం నే నెలాగూ చెయ్యలేను ! బండెడు చాకిరీ, అతకని బతుకులు, అంటని మనసులూ. ఏ చెరువో గరువో చూసుకొంటాను. అందులో ఒక్కసారి మునిగిపోతే పీడా విరగడైపోతుంది. మీరూ, మీ బాబీ సుఖంగా వుండురుగాని' అని భర్త నెదిరించి వంటింట్లోకి పోయి ముసుగు తన్నిపెట్టుకు పడుకొంది.

శకుంతల వ్యవహారం అంతు చిక్కటంలేదు సన్యాసిరావుకి. తను సన్యాసం పుచ్చుకొంటేనే బావుండేలా వుంది. అదీ భార్యోపదేశమే! ఎంత మంది సంసారం చేయలేక సన్యాసుల్లో కలవ లేదు ? అందులో తనూ ఒకడు. బాబిని చూచే సరికి తనలో ఆశలెందుకో చిగురించిపోతాయ్ ! కోపంతో జేవురించిన శకుంతల కళ్లలో నర్తించే సాయం సంధ్యలు, వెన్నెల విరియగానే ఎందుకో తన మనస్సు విరియజేసి కవ్విస్తుంటయ్ ! ప్రణయ కలహాల పర్యవసానం ఎన్నిసార్లు తనని వాతావరణంలో ముంచుపారలు కప్పి లీనం చేసుకో లేదూ ? రక్తంలో ప్రవహించే తీయని సంగీతం లాంటి బాధ. అదే తన అనుభూతికి దోహదమై సంసార క్లేశాన్ని నివారిస్తోంది!

వీధి గుమ్మంలో నించుని ఎవరో సాధు భిక్షకోసం 'మాతా! అన్నపూర్ణేశ్వరీ!' అని కేకే స్తున్నాడు. వెంటనే కుర్చీలోంచి సాధు ముఖంలో సాగిలబడే వేదాంతం రుచి చూడాలనే తహ తహతో తలుపులు తెరిచాడు.

తలుపులు తెరిచేసరికి యమభటుడిలా సిద్ధంగా ఉన్నాడు సైకిలుకి బ్రేక్‌వేసి నిలబెట్టుకుంటూ బోర్డు 'ప్యూన్' సూర్యారావు.

'హూ బయల్దేరండి ! బొంబాయినుంచి స్పెషలాఫీసరు వచ్చారట. స్టాకుపుట్టూ(?) అవీ లెక్క చెప్పాలట ! మిమ్మల్ని వున్న పళంగా తీసుకు రమ్మన్నారు' అని పాఠం అప్పగించాడు.

సన్యాసిరావుకి అగ్నిమీద గుగ్గిలంలా అంటు కుంది. అవతల శకుంతల...ఇవతల లెవడో ఆఫీసరు.

ఎదురుగుండా ఆడుక్కుంటోన్న సన్యాసి. ముగ్గురూ మూడు కోణాల్లోంచి శూలాలతో పొడుస్తున్నారు.

'వదు వస్తా!' అని కోపంగా సమాధానం చెప్పి, ఈ రోజెలాగూ సత్యాగ్రహం ప్రకటించే శాడు గనక ఇంట్లో పచ్చి మంచినీళ్లైనా ముట్ట కుండా 'సన్యాసులతో కలిసిపోతే నయం. ఈ వెధవ బతుకు బతికేకన్న' అని తీవ్రంగా శపించుకొన్నాడు.

'తలుపేసుకోండి! నేను పోతున్నా' అని గోడలకీ, కుర్చీలకీ, వంటింటికి చెప్పేసి బయిటికి దూసుకొన్నాడు.

శకుంతల ముసుగు తొలగించి గుమ్మంవైపు తొంగి చూచింది. బార్లా తీసిన తలుపుల్లో వాయుదేవుడు రివ్వున వీస్తున్నాడు. వెంటనే లేచి వీధి గుమ్మంలోకి వచ్చి కనుచూపానేంత వరకూ చూసింది ఎంత దూరంలో వున్నదిన్నీ. ముందు సన్యాసి, వెనక సన్యాసిరావూ.

'బావుంది వరస! అడుక్కోడాని కొచ్చినవాడు అడుక్కోనకుండానే సన్యాసి వెధవలా పోతాడేం? మరో సన్యాసిలా ఈయనెందుకు వాడివెంట!' అనుకొని 'ఆయన ప్రవర్తనే రోజంతా అనుమానంగానూ, అవమానకరంగా వుంది. ఏవి టంత అసహ్యంగా మారిపోయారు? దీనింతకీ ఆ మణియార్డరే మూలకందమా!' అని వేడిగా నిట్టూర్చింది.

బాబి ఉన్నట్టుండి అలసి సొలసి నిద్ర పోతున్నాడు. వాణ్ణిచూసే భర్త ఏమన్నా వూపిరి విడువగల్గుతోంది. ఇక ఏమిటి కర్తవ్యం ?

క్షణక్షణం ఎదురు చూసింది. గంటలకొలదీ నిరీక్షించింది. కళ్లు కాయలు కాసి, పువ్వులు పూసి రాలిపోతున్నాయి. మధ్యాహ్నం కూడా భోజనానికి రాలేదు. రోజూ పదిగంటలకు భోజనం చేసి 'హోర్సు' కెళ్లిపోయే ఆయన మధ్యాహ్నం వంటి గంటయినా రాలేదు.

వీధి వీధంతా తన్ని గురించే లడుగుతోన్నట్టుంది. 'ఎందుకు రాలేదు? మీ ఆయన ! మీ ఆయన్నేం చేశావూ?' అని.

'అంతరాత్మ సాక్షిగా చెప్పు ! ఎవరు మూలంగా ఇవ్వాళ భోజనం మానేసి తప్పుకు తిరుగుతున్నారు ?' అని ఇంట్లో వాతావరణం ప్రశ్నగా ఘోషిస్తోంది.

'అమ్మాయ్! శకుంతలా!' అంటూ వీధి చివరి వర్ధనమ్మగారు ఏదో బదులుకో, చేబదులుకో వచ్చింది. ఆవిణ్ణి చూసి బావురుమంది శకుంతల.

'అదేమిటలా దిగాలుపడ్డావూ! వంట్లో ఒస్తిగా వుందా? ఆ చెదిరిపోయిన కలేశ్శేమిటి? జుత్తేమిటి? నాకంతా అయోమయంగా వుంది. ఏమిటో ఈకాలం పిల్లలు.'

అని సణుక్కుంది. 'అసలేం జరిగిందేమిటి?' అని కళ్లలోకి సూటిగా ప్రశ్నిస్తూ.

'ఆయ నేదో కోపగించి వెళ్ళిపోయారు. భోజనాల్లేవు బొట్టులేవు. నా పేరు సార్థకం చేసు కొంటాను. నేను సంసారం చేయలేను. నీ దారి నువ్వు చూసుకో! ఏ సయ్యో గొయ్యో చూసుకో! ఏ చెరువులోనో పడి—అని ఒకటే శాపనార్థాలు పెడుతున్నాండే(?).'

లాలు కీలకం లాగాలని వర్ధనమ్మ ప్వర్ణ ప్రయత్నం చెయకుండా 'శకుంతలా! నువ్వేస్త చెప్పు! ఆ సన్యాసివేధ ఏమిటో వేయడం, ఏమా ఆయన వెనకా పరుగెడుతోంది అప్పుడె అనుకొన్నాను ఏదో కొంప మునిగిందని. అసలు జరిగిందేమిటి? చెప్పుదూ? విషయం తెలియక ఒక్క క్షణం వుండబట్ట లేక పరుగెత్తుకొన్నా నంటే నమ్ము!'

శకుంతల ఆశ దిగజారి కన్నీళ్ళు [illegible] 'పాపిష్టి పదిరూపాయల మని యార్డ్ రెండుకు తెప్పించాను, నా అంత ఏమౌతోంది. బట్టల కిట్టుందిగా వుండని వాళ్ళ దగ్గర్నుంచి తెప్పించా...'

'ఇంకేం? చూరంటుకొంటున్నావా! ఇక ఇళ్ళు కాండి మెంతలి...? మీవా పొమ్మ... తెప్పించుకోగానే మీ ఆయన ఆహంకారం దెబ్బ తిందన్నమాట! హాఁ...నన్ను కాదనితెప్పిస్తుందా? అని పంతం నెగ్గించుకుంటున్నాడన్నమాట. ఆ పది రూపాయలూ ఆయన మొహాన్న కొడితే చెప్పుకింది తేలల్లే పడుణ్ణు'

అంది వర్ధనమ్మ. వర్ధనమ్మ వచ్చిన పని సార్థకమయేలా వుంది. వాడిన పెదవులమీద ఉత్సాహం, కళ్లలో ఆ పదిరూపాయల మాట విని చేబదు లడగడానికి సాహసం, శరీరమంతా ముప్పిరిగొన్నయ్!

'ఈ పాపిష్టి నోటితో ఎలా అడగను? ఎంత అవసరంలో వచ్చానో నిన్ను చూసేసరికి కరిగి నీరైపోయాను. సాయంకాలం లోపులో మీ ఆయన రాకపోతే చెవి తెగ్గోయించుకొంటాను. చూడు శకుంతలా ! ఇంత కష్టంలో వున్న నిన్నడగ డానికి నోరాడ్డంలేదు. అయినా తప్పదు మరి! సాయంకాలం మావారు రాగానే ఇప్పించేస్తాను. ఓ పదిరూపాయ లిప్పిద్దూ!' అని అడగలేక అడిగి నట్టు నటించింది. శకుంతలమీద బోలెడంత సానుభూతి కురిపించేసింది. శకుంతల అడిగింది లేదనకుండా 'ఆమాత్రం దానికేం భాగ్యం! పట్టు కెళ్లండి ! ఈ దిక్కుమాలిన మనియార్డరువల్ల ఎంత రాద్ధాంతమైందో(?) చూశారా? అది యీ కాస్తసేపూ మీదగ్గరే వుంటే శాంతి చిక్కుతుంది' అని పది రూపాయలు ఇచ్చేసింది.

వర్ధనమ్మ దొరికిందే చాలని ఉప్పొంగిపోతూ బయటపడింది.

వర్ధనమ్మకి చేసిన సహాయానికి దేవతలంతా కరుణించి సన్యాసిరావుని సన్యాసంనించి విముక్తుణ్ణిచేసి పంపించేస్తారేమోనని గుమ్మందగ్గర నిలబడి ఎదురుచూసింది. ఉహు ఆయన నీడన్నా పడందే !

ఎవరేనా చూస్తే నవ్వుతారు కూడాను. ఎవర్నో చూడ్డం, ఆయనే ఆయనే అనుకొని కళ్లముందునుంచి వెళ్లిపోయేదాకాచూసి ఉసూరు మనుకోవడం....వాళ్ళూ తనవేపు ముసిరి ముసిరి చూడ్డం—'బావుందిలే వరస ! ఇక లోపలికి నడు!' అంటోంది అంతరాత్మ.

పాలకోసం బాబి ఏడుపుతో గోల పెడుతున్నాడు. తిండి తిప్పల్లేక ప్రొద్దున్నుంచీ నీరసించి పోయిన తను పాలు ఎక్కణ్ణుంచి తెచ్చి వ్వగలదు? వాడి ఆగడం వంటి మీద చుర చుర చురకలేస్తోంది. నరాలంటుకొని మండుతున్నయి. ఇక ఇదికాదు మందనుకొంది. వెంటనే బాబిని చంకనేసుకొని ఇంటి తలుపులికి తాళంవేసి బయ ల్దేరింది మండుటెండలో అరికాలు చర్రున అంటుకొని తిట తిరుస్తున్నా(?)సరే.

'ఇంకెలాగూ బతికి బయటపడే దాలేదు.... ఆయ నెలాగు ఇంటికిరారు. నువ్వుండి మాత్రం ఏంచేస్తావు ? పంచ భూతాల్లోకి దూసుకుపో' అంటోంది అంతరాత్మ.

* * * *

వీధి చివరినుంచి ఇంటివేపు చూస్తే మతి పోతోంది సన్యాసిరావుకి. వెళ్లడమా ? మాన డమా ? సత్యాగ్రహం ఇంకా కొనసాగించడమా? అని.

ఇలాంటి సమయాల్లో అంతరాత్మ ఆటు పోటులతో విధి విరామంలేకుండా బాదుకొంటుంది. ఏ సన్యాసినైనాసరే ఏదో నిర్ణయానికి రానివ్వదు; తాను రాదు.

సన్యాసిరావుకి వర్ధనమ్మ కళ్లపడింది. ఆవిడే వళ్ళు పులకరించేలా పలకరించింది. ఏవోయ్ మీ ఆవిడ కళ్ళు కాయలు కాచుక్కూచుంది. నువ్వేదో చురకంటించావుట ! చెరువులో పడమన్నావుట! మనియార్డరు వస్తే మాత్రం అంత రాద్ధాంతం చేస్తారుటయ్యా! పిదప కాలం, పిదప బుద్ధులూనూ. ఆ శకుంతల ఏడుపు చూడలేక నిజంగా నేనూ ఏడ్చానంటే నమ్ము!

వర్ధనమ్మగారిని చూస్తూ సన్యాసిరావు ఇంటికి ఒక్క పరుగున దూకాడు. తలుపు తాళం వేసివుంది. అర్థంగాకుండా, వూపిరి సలపకుండా తచ్చాడాడు.

గిరుక్కున తిరిగి వర్ధనమ్మగారి దగ్గర కొచ్చి 'ఏవండీ! మీతో ఏమన్నా చెప్పిందా?' తలుపు తాళం వేసివుంది' అంటూ నీళ్లు నమిలాడు.

'అయ్యో! అయ్యో! ఇంకేవుందిరా నాయనా! నేను చెబుతూనే వున్నాను. సాయంకాలంలోపులో మీ ఆయన రాకపోతే చెవి కోయించేసుకొంటానని. పొద్దుట్నించీ చెరువో, నుయ్యో, గొయ్యో అంటోందే గాని—నా నోరు పడ ! ఎంతెంత మాట లనేస్తున్నాను. మీకు చుట్టం పక్కం ఈ చుట్టుపక్కలెవరూ లేరుగా! సైకిల్ లేసుకు వెళ్లి చూడు!'

వర్ధనమ్మ వర్ధమానోపన్యాసం! సన్యాసిరావు మీద విన్యసించి 'అంతపని చేస్తుందంటారా? గుండె జల్లుమంటోంది. ఏక్కడెక్కడి కెళ్ల మంటారు? చెప్పండి! నాకంతా అయో మయంగా వుంది' అన్నాడు వెలవెలబోయి.

'పరుగెత్తరా తండ్రీ! పార్కు, చెరువు, పిండాల చెరువూ, దిగుమర్తి రేవు బహుశేమిటి నా మొహం? సైకిలేసుకు తిరుగు...మొన్న రాఘవమ్మగా రమ్మాయి ఆ చివరికెళ్లి ఉప్పుటేట్లో పడిందట? ఏంచెప్పం నాయనా! మన రోజులు బావుండకపోతే....'

వర్ధనమ్మ కేకలకి చుట్టుపక్కల వాళ్లంతా పోగయ్యారు 'ఎంత కష్టం వచ్చింది?' అని ఉస్సురుమంటూ.

'పాపం! ఆ శకుంతల ఎంత అమాయికురాలు! అడిగితే లేదనదుగదా! అంత కష్టంలో వుండీ సాయంచేయమని చెయ్యిజాపితే తోసెయ్యకుండా పది రూపాయలు ఇచ్చి పంపించింది. ఏం రాజా బుద్ధి! అలాంటి వాళ్లకే వస్తాయి కష్టాలు....'

వర్ధనమ్మని ఆసరాగా చుట్టుపక్కల వాళ్ళు కావల్సినన్నీ కల్పించుకొన్నారు.

సన్యాసిరావు వెంటనే సైకి లెక్కి టద్దే కిడ్డు(?) కొని చూసినచోటే చూస్తూ, తిరిగిన చోటే తిరుగుతూ, చెరువు లన్నింటికీ ప్రదక్షిణాలు చేస్తూ అన్వేషణ సాగించాడు.

దిగుమర్తివారి రేవులో దిగి అక్కడి వాళ్లని 'ఏమండీ ఈ వైపు ఎవరేనా కుర్రాణ్ణెత్తుకొని ఓ ఇరవయ్యేళ్లమ్మా యొచ్చిందా?' అని సిగ్గు విడిచి అడిగాడు.

'ఇరవయ్యేళ్లే....ఏం పిచ్చిం దేమిటి?'

అన్నారిద్ద రాడవాళ్ళు. ఇలాంటి వా ళ్లందరికీ ఏమని సమాధానం చెప్పడం?

ఎలా పోయిందేమిటి? ఎందు కింట్లోంచి వచ్చేసింది? కొట్టుకొన్నారా? తలబడుకొన్నారా? తిట్టుకొన్నారా? ఎంత అడదైతేమాత్రం వీధిన పడుతుందా ?

ఇలాంటి ప్రశ్నలతో మెదడు చెదరగొడతాడు. దారిలో శర్మగారు కనిపించి నిలేసి అడిగాడు: 'అలా పిచ్చెక్కినట్టు తిరుగుతున్నావ్? ఏం జరిగిందేమిటి?'

చెప్పాడు.

'హా దాని కేమిటి? ఏ స్నేహితురింటికో, చుట్టాలింటికో వెళ్లివుంటుంది. సాయంకాలానికి, చీకటిపడేసరి కింటి కొచ్చేస్తుంది. అంత మాత్రానికే అలా బేజారెత్తి పోతావుటోయ్!' అని ధైర్యం చెప్పారు.

'మీకు తెలీదండి ! శర్మగారూ! అని ఇది పరకటి శకుంతల కాదండీ!' అని సమర్థించుకోబోయాడు. శర్మగారు పకపక నవ్వుతూ వెళ్లిపోయాడు.

ఆయనకేం? నవ్వుతాడు. ఆయన పెళ్లాం కాదుగా అఘాయిత్యం తలపెడతా?

తండ్రికీ, తల్లికీ, మావగారికీ, ఏమిటి సమాధానం? సైకిల్ మంచివేగంలో తొక్కుతున్నాడు. పొద్దుణ్ణించీ భోజనంలేక కళ్లు తిరుగుతున్నయ్! వళ్లు తూలుతోంది. అలాగే సైకిల్నెలాగో గెంటుకుంటూ వీధి చివరవర్ధనమ్మ ఇంటిదరికి వచ్చాడు.

తలుపులుదగ్గరగా వేసివున్నయ్! లని డింట్లో లేదల్లేవుంది. ఉంటే ఏదో వాగుతూనే వుంటుంది.

తన ఇంటిదగ్గిర గుమ్మంముందు నీడలుగా గోచరించే మనుజుల జాడలు ఎలుగెత్తి పిలుస్తున్నట్టున్నయ్!

ఇంటిముందు సైకిల్ దిగాడు.

'ఎంతపని చేశావే? చిట్టితల్లీ! మీ ఆయన నీకోసం వూరంతా కాలుగాలిన పిల్లిలా తిరుగుతున్నాడు. మొత్తానికి భలే నాటకం కట్టావే ! చెట్టంత మగాణ్ణి వూరంతా గానుగ తిప్పినట్టు తిప్పేశావే!' అని వర్ధనమ్మ గొంతు పెగుల్చుకొంటోంది.

'అయ్యో! నవ్వంటా రేమండీ! ప్రేజరు పేటలో మా స్నేహితురాలు సీతగారింటి కెళ్లాను. వెళ్ళినదగ్గర్నుంచీ ఇప్పటిదాకా కదల నివ్వందే! నేనేం చేయమనండీ!'

శకుంతల సన్నివేశంలో సారం గ్రహించనివ్వడానికి ప్రయత్నిస్తోంది.

సన్యాసిరావు లోపల కడుగు పెట్టగానే శకుంతల ముడుచుకుపోయింది చలికాలపు మంచు తెరలా.

బాబి తల్లి వడిలో కేరింతలు కొడుతున్నాడు.

'నే చెప్పలేదూ? సాయంకాలానికి మీ ఆయన రాకపోతే చెవి కోయించుకొంటానని. ఇంతకీ ఆ మనియార్డరు' అని టక్కున ఆగి సన్యాసిరావు శోషిల్లిన కళ్లలోకి చూసింది వర్ధనమ్మ.

సన్యాసిరావు శకుంతల కళ్లలోకి చూపుల్ని విసాడు(?). శకుంతల వర్ధనమ్మ వైపు 'ఏవీ నా పది రూపాయల మనియార్డరు ఇలా ఇవ్వండి' అన్నట్టు చూసింది.

'దీపం వెలిగించి మీ ఆయనకి భోజనం పెట్టు! వస్తా....వస్తా'అంటూ వర్ధనమ్మ వెళ్లిపోయింది!

దీపకాంతులు చీకట్లు చీల్చి, ఇద్దర్నీ ఒక దరికి చేర్చి పెదవులమీద చిక్కని చిరునవ్వు పూత పెట్టించాయి.

వ్యాసపీఠం

గరిష్ఠ కమతాలు: సహకార వ్యవసాయం

దేశంలో పెద్ద ఒక రకమైన భూసంస్కరణలు జరగాలని అందరూ కోరుతున్నారు. జమీందారీల రద్దు, కౌలుదార్ల హక్కుల రక్షణ, న్యాయమైన కౌలురేట్ల నిర్ణయం, వ్యవసాయ కూలీలకు బంజర్ల పంపిణీ వంటి సంస్కరణలకు శాసనాలు కూడా జరిగాయి. పోతే భూవసతులకు గరిష్ఠ ప్రమాణాలనిర్ణయాన్నిగురించి మాత్రమే ఇంకా వాదోపవాదాలు జరుగుతున్నాయి.

భూవసతులకు గరిష్ఠ ప్రమాణాల నిర్ణయం తగదని కొందరు, ముఖ్యంగా భూస్వాములు వాదిస్తున్నారు. గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించవచ్చును కాని, (1) అది సాధ్యమైనంత హెచ్చుగా వుండాలని(2)ఇప్పటికే హెచ్చుగా వున్న చిన్న రైతులకు, అవసరమైన విత్తనాలు ఎరువులు, వ్యవసాయపు పనిముట్లు, పరపతి సౌకర్యాలు వగైరాలను సమకూర్చిన పిమ్మటనే గరిష్ఠ కమతాలను నిర్ణయించి, మిగులు భూములను పంచిపెట్టి ఇంకా కొందరు చిన్న రైతులను సృష్టించాలని కోరుతున్నారు.

ఇందులో మొదటివర్గంవారి ప్రతినిధులు ఈ ఏడాది ఫిబ్రవరిలో బెంగుళూరులో దక్షిణ భారత రాష్ట్రాల వ్యవసాయదారుల సమ్మేళనం జరిపి, భూవసతులకు గరిష్ఠ ప్రమాణాలను ఎందువల్ల నిర్ణయించరాదో కొన్ని కారణాలను వివరించారు. ఈకారణాలను సహేతుకంగానూ, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సూత్రాల ప్రకారం చక్కగాను విమర్శిస్తూ శ్రీ చలసాని వాసుదేవరావు గారు "భూ కమతాలపై గరిష్ఠ పరిమితి—భూస్వాముల వాదనలు" అనే కరపత్రాన్ని ప్రచురించారు. (104 పేజీలు: వెల 75 నయా పైసలు. విశాలాంధ్ర ప్రచురణాలయం—విజయవాడ) శ్రీ వాసుదేవరావుగారు తమ వాదనలను ఆంధ్రలోని పరిస్థితులకు అన్వయింపజేస్తూ, పరిశీలనాంశాన్ని పాఠకునికి మరింత దగ్గరగా తెచ్చి, భూసంస్కరణల మూల సూత్రాలను సంగ్రహంగానే అయినప్పటికి సమగ్రంగా అవగాహనం చేసుకొనేటట్లు చేయడమనేది ఈ కరపత్రంలోని చెప్పుకోదగిన విశేషంగా వుంది.

భూవసతులకు గరిష్ఠ ప్రమాణాన్ని వసరు కాని, ముందుగా రైతులకు విత్తనాలలో, ఎరువులలో, పరపతి సౌకర్యాలలో, వ్యవసాయపు పనిముట్లలో వున్న అవసరాలను తీర్చడానికి సర్వీసు కో—ఆపరేటివ్ సొసైటీలు వెంటనే కావాలని, ఆ తరువాతనే కమతాలకు గరిష్ఠ పరిమితి "కాస్త హెచ్చుగా" పెట్టటాల లోని పారిశ్రామికులతో సమానమైన ఆదాయం పల్లెలలోని రైతులకుకూడా వుండేటట్లు చేయాలని గట్టిగా ప్రచారం చేస్తున్నవారు ఇండియన్ పెజెంట్స్ ఇన్‌స్టిట్యూట్‌వారు. (న్యూఢిల్లీ—నిడుబ్రోలు—హైదరాబాద్) రైతు నాయకులు ఆచార్య ఎన్. జి. రంగాగారి ఆధ్వర్యాన ఇది చిరకాలంగా నడుస్తున్నది.

ఈ సంస్థవారు ఇంగ్లీషులో రెండు పుస్తకాలు ప్రచురించారు. (1) పంచాయతీ లాండ్ లార్డిజం—పెజెంట్ ఎకానమీ (రచన: ప్రొఫెసర్ ఎన్. జి. రంగా. వెల అర్ధరూపాయి) (2) ది పెజెంట్ అండ్ కో—ఆపరేటివ్ ఫార్మింగ్ (రచన ప్రొఫెసర్ ఎన్. జి. రంగా, శ్రీ పి. ఆర్. పరుచూరి. వెల మూడు రూపాయలు) ప్రతులు పైన చెప్పిన ఇన్‌స్టిట్యూట్ పేర 96, వార్డ్ అవెన్యూ, న్యూఢిల్లీ—1, లేదా నిడుబ్రోలులో ఇవి లభ్యం కాగలవు.

భూసంస్కరణల అనంతరం వ్యవసాయ రంగంలో రైతాంగ వ్యవస్థ ఎలా వుండాలనే విషయంలో రెండు రకాల భావాలు ఇప్పుడు ప్రచారంలో వున్నాయి. ఒకవైపున ఆచార్య వినోబా భావే భూదానం, గ్రామదానం ఉద్యమాల ద్వారా, భూములపై అందరికీ సమానమైన హక్కులు కలవు కనుక ప్రస్తుతం ఆ హక్కులను కలిగివున్న "కొందరు" వానిని "అందరి" శ్రేయస్సుకోసం సమానంగా అనుభవించాలని ప్రచారం చేస్తున్నారు. అంటే ఇప్పటి రైతాంగ వ్యవస్థను కాదని, పంచాయతీ భూస్వామిక పెత్తనం కొనసాగాలన్నది ఈ ఉద్యమం ప్రధాన లక్ష్యంగా వుందని వ్యాఖ్యానిస్తున్నారు ఆచార్య రంగాగారు. చిన్న చిన్న కమతాలతో చాలీచాలని వ్యవసాయం చేసుకుంటూ వున్న వారంతా ఐచ్ఛికంగా సహకార వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేసుకోవాలని ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ద్వారా మరొక వైపున ప్రభుత్వం కోరుతున్నది. ఇది కూడా సహేతుకం కాదని, రైతుస్వామ్యంతో కూడిన, కుటుంబ వ్యవసాయం ప్రాతిపదికగా వున్న ఇప్పటి వ్యవస్థను యథాతథంగా వుంచి, దానిని సర్వీసు—కో—ఆపరేటివ్ సొసైటీల ద్వారా బలపరచాలని సహేతుకంగా వాదిస్తారు ఆచార్య రంగాగారు. పైన వివరించిన రెండు పుస్తకాలలోని సారాంశమిదే.

ఇలా ఆచార్య రంగాగారు చేస్తున్న ప్రచారాన్ని కూడా శ్రీ వాసుదేవరావుగారు తమ కరపత్రంలో విమర్శించారు. ఈ విధంగా భూసంస్కరణలకు సంబంధించిన ఈ మూడు పుస్తకాలు, ఈ సమస్యలను విభిన్న దృక్పథాలతో పరిశీలిస్తున్నవి. శ్రీ వాసుదేవరావుగారి దృక్పథంలో సాంఘిక న్యాయం పాలు హెచ్చు. ఆచార్య రంగాగారి వాదనలో రైతాంగ సంబంధమైన వర్గదృక్పథం అధికం. సాంఘిక న్యాయం కోసం భూముల మీద హక్కులను "కుదింప"జేయాలని ఒకరు వాదించగా "భూమి మీద హక్కుపోతే రైతాంగం నిలువదు" అని [illegible] వాదిస్తున్నారు. మొత్తం మీద ఉభయులూ దేశ(శ్రేయస్సు) కోసం [illegible] పైన [illegible] చేయడం [illegible] మాత్రం అంగీకరిస్తున్నారు.

సహకార వ్యవసాయాన్ని గురించి ఆచార్య రంగాగారు, శ్రీ పి. ఆర్. పరుచూరిగారు చేసిన "ఆర్థిక, సాంఘిక పరిశీలన" సమగ్రమైనదిగా వుంది. [illegible] గ్రంథాలు ఏవీ [illegible] 150 [illegible] సహకార వ్యవసాయం కంటె సొంత సేద్యం, కుటుంబ కమతంలో కూడిన వ్యవసాయక స్వేచ్ఛ ఉత్పాదనకే [illegible] కూడా పెంపొందుతుంది.

కాని, చిన్న కమతం— పెద్ద కమతం పోలికలో చిన్న కమతాల ఉత్పాదన శక్తిని నిరూపించడంలో ఇందులో జరిగిన ప్రయత్నాలు చూచిన పిమ్మట పాఠకునికి కొన్ని అనుమానాలు సహజంగా కలుగుతాయి. పెద్ద కమతాలలో కంటె, చిన్న కమతాలలో అధికోత్పత్తి ఎలా సాధ్యమైంది? పెద్ద రైతు— చిన్న రైతు కుటుంబాల జీవనస్థాయి ఎలా వుంటున్నది? పెద్ద రైతులు— చిన్న రైతులు పశుపోషణ ఎలా చేస్తున్నారు? ఇలా కుటుంబ శ్రేయస్సు— కుటుంబ వ్యవసాయం దృష్ట్యా చూస్తే, పెద్ద రైతులు "శారీరకంగా" తక్కువ శ్రమపడుతూ, "ఆర్థికంగా" హెచ్చు పెట్టుబడి ఎరువులు, భూముల మరమ్మత్తులు పాలేర్లు వగైరాల ద్వారా పెట్టి అధికోత్పత్తిని సాగిస్తున్నారు. చిన్న రైతులు "శారీరకంగా" హెచ్చుగా శ్రమపడుతూ "ఆర్థికంగా" తక్కువ పెట్టుబడి పెట్టి, హెచ్చు పంటలు చూపుతున్నారు. ఇలా చిన్న రైతు తన జీవనస్థాయిని తగ్గించుకొని, తన పశువుల పోషణను తగ్గించుకొని, భార్య — పిల్లలతో సహా పనులు చేస్తూ "శ్రమను", అలాంటిది లేకుండా పెద్ద రైతులు 'ఆజ్మాయిషీ'ని సమాన ఫాయిదా 'సొంత సేద్యంగా' పరిగణిస్తున్నారు. చెమటోడ్చిన అధికోత్పత్తిని, పెట్టుబడి మీద వచ్చిన అధికోత్పత్తిని, ఒకే కేవలం ఉత్పత్తికి సంబంధించిన అంకెలను చూపి, చిన్న కమతాలదే పైచేయిగా వుండడం ఉత్పత్తిదృష్ట్యా చెల్లిన గలదేమో కాని, సాంఘిక న్యాయం దృష్ట్యా ఆమోదయోగ్యం కాదు.

చిన్న రైతులు ఇలా చెమటోడ్చి, కడుపు కట్టుకొని, గత్యంతరం లేక ఉత్పత్తిని కొనసాగించవలసిన పరిస్థితి సహకార వ్యవసాయంలో తొలగిపోతుంది. పెట్టుబడి ద్వారా, పెద్ద రైతుల వలె చిన్న రైతులు కూడా ఉమ్మడిగా "పెట్టుబడి" ద్వారా అధికోత్పత్తిని కొనసాగించడానికి వీలు కలుగుతుంది. చిన్న రైతుల జీవన స్థాయి సొంత సేద్యంలో కంటె హెచ్చుగా వుంటుంది. పనిపాటులకు గ్యారెంటీ వుంటుంది దీనికే మరొక పేరు సాంఘిక న్యాయం.

సాంఘిక న్యాయంకోసం, సాంఘిక సంస్కరణలో అంతర్భాగంగా వున్న భూస్వామ్య సంస్కరణలను కొనసాగించేటప్పుడు, కేవలం ఆర్థిక దృక్పథం, కేవలం రాజకీయ దృష్టి మాత్రమే కాక, ఆర్థిక, సాంఘిక, రాజకీయ ధోరణులను సమన్వయపరచగల సమ్యక్ దృక్పథం కావాలి. అది లోపించినందునే భూసంస్కరణలను గురించి దేశంలో సాగుతున్న రకరకాల ప్రచారాలు అందరినీ కలవరపరుస్తున్నవి.

— వి. వి. నరసింహారావు

హైదరాబాద్, అక్టోబరు 30—ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఈ దిగువ నియామకాలు జరుపబడినవి :

శ్రీ డి. సూర్యారావుగారు (అడ్వకేట్) తాత్కాలికంగా సబ్—అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా నియమితులైనారు.

హైకోర్టు అడ్మినిస్ట్రేషన్ శాఖలో సూపరింటెండెంట్ శ్రీ జి. బి. తివారిగారు తాత్కాలికంగా సబ్—అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా నియమితులైనారు.

'మణిభావమణులు'

కృతి సమర్పణోత్సవం

(మన విలేకరి)

గూడూరు, అక్టోబరు 24—శ్రీమతి సుంకర మణి రామచంద్రరావుగారు రచించిన "మణిభావమణులు" అనే గ్రంథావిష్కరణం గూడూరు మహిళా మండలివారిచే నిన్న సాయంత్రం జరుపబడింది

స్థానిక మహిళామండలి భవనంలో గూడూరు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ ఎనుపులేటి సిద్ధయ్య నాయుడుగారి అధ్యక్షతన వైభవోపేతంగా జరిగింది.

అధ్యక్షులు శ్రీ సిద్ధయ్య నాయుడుగారు మాట్లాడుతూ, "నేను కావ్యాన్ని సమగ్రంగా పఠించాను. చెప్పడానికి ఎంతో విషయం వున్నది" అన్నారు.

గ్రంథావిష్కర్త శ్రీ మనుబోలు రంగారెడ్డిగారు గ్రంథాన్ని ఆవిష్కరిస్తూ, "ఈమె సంప్రదాయబద్ధమైన కవితచెప్ప నేర్చినవారగుటచే భారతీయ మర్యాదలను మన్నించిన దన్నారు. కవిత్వం సరళ సుందరంగా వుంది. [illegible] ముద్దు పళని, తరిగొండవెంకమ్మ, రంగాజమ్మలవంటి ఆంధ్రకవయిత్రులు వెళ్లిపోయిన తరువాత ఈమె ఆ యీకోవలో చేరదగిన వారని నా విశ్వాసం. ఈ కావ్యాన్ని మా గురువర్యులు వేదాంత విద్యా విశారదులు, విద్వత్కవులు శ్రీ రాందూరు కృష్ణమాచార్యులవారికి అంకితం కావడం ముదావహం. కవయిత్రి భర్త డాక్టరు సుంకర రామచంద్రరావుగారు రాత్రింబవళ్ళు రోగుల వ్యాధులు నివారిస్తూ నెల్లూరు మండలానికి అపార సేవ చేస్తూ వున్నారు. ఈ పేరో(?) అధి నివారకమైన కావ్యాన్ని రచించి సాహితీ సేవచేస్తున్నారు. ఈ పుణ్య దంపతులకు భగవంతుడు ఇతోధిక ఆయురారోగ్యములు ప్రసాదించవలెనని ఆశిస్తున్నాను" అన్నారు.

శ్రీ ముదివర్తి కొండమాచార్యులుగారు లక్ష్మీ సరస్వతుల సంవాదమనే ఆమె పద్యఖండాన్ని చక్కగా గానంచేసి, మణి అమ్మగారి కవిత నిర్దుష్ట రమణీయమైన దన్నారు.

శ్రీ చెరుకూరు జయచంద్ర తమ ప్రసంగంలో "ఈ [illegible] [illegible] కలది. ఉత్తర కావ్యములు వ్రాయగలరు. [illegible] ఓపిక ప్రసాదించుగాక"

గ్రంథకర్త సుంకర మణి తమ కవితా గురువులు శ్రీ కాండూరు మాచార్యులు కృతిసమర్పణ చేశారు తోపాటు వెండి పూలబుట్ట, వస్త్ర కర్పూర తాంబూల పరిమళ ద్రవ్యముల [illegible] శ్రీ రంగారెడ్డిగారిచేత శ్రీ ఆచార్యులు గారికి సమర్పించారు.

ఆచార్యులుగారు సన్మానమందుకొంటూ ఉచిత రీతిని సమాధాన మిచ్చారు.

ఈ సందర్భంలో మహిళామండలి కార్యదర్శిని శ్రీమతి ఎస్. శారదాంబగారు "కృష్ణార్జున సంవాదరూపమైన గీతా కథాఘట్టమును చిరంజీవులు టి. ఎస్. విజయకుమార్, వి. మధుసూదనరావు, ఇ. సాయి వరప్రసాదరావు జి. మధుసూదనరావులచే ప్రదర్శింపజేశారు.

చెయిర్మన్ శ్రీ సిద్ధయ్య నాయుడుగారు మణిఅమ్మ గారు లిఖించిన దేవతా పటాలను పాత్రధారులకు బహూకరించారు.

కార్యదర్శిని శ్రీమతి యస్. శారదాంబగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి చేగొట్ల కృష్ణమాంబగారి కృషి ఫలితంగా ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది.

వెన్ననపూడి పంచాయతీ

హైదరాబాద్, అక్టోబర్ 31—కృష్ణా జిల్లా గుడివాడ తాలూకాలోని వెన్ననపూడి పంచాయతీ ప్రెసిడెంటును స్థానిక స్వపరిపాలన శాఖ ఇన్‌స్పెక్టర్—జనరల్ తొలగించారు.







బారాములాపై పాకిస్తానీ దుండగుల ముట్టడి

11 ఏళ్ల క్రితం జరిగిన ఈ దాడిని స్వయంగా గమనించిన నలుగురు విదేశీయుల వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 26—కాశ్మీరులోని బారాములాపై జరిగిన భీభత్సమైన దండయాత్రను గురించి, సెయింట్ జోసెఫ్ ఫ్రాన్సిస్కన్ కాన్వెంటులో పనిచేసిన నలుగురు విదేశీయుల కథనం నేటి రాత్రి ఆకాశవాణి వివిధ కేంద్రాల ద్వారా ప్రసారం చేయబడింది.

పాకిస్తాన్ దుండగీళ్ళ మూకలు పాకిస్తాన్ ప్రభుత్వం పెత్తానుతో బారాములాపై దాడి జరిపి ఈనాటికి సరిగా 11 ఏళ్ళు అయింది. ఈ సందర్భంలో ఈ విశేషవార్త ప్రసారం చేయబడింది. బారాములాలో నివసించే ప్రజలలో అధిక సంఖ్యాకులు ముస్లింలే. ఈ నగరాన్ని పాకిస్తాన్ దుండగీళ్ళ మూకలు కొల్లగొట్టి దహనాలూ, హత్యలూ సాగించి సర్వ నాశనం చేశారు. బారాములలోని కాన్వెంటులో హతులు కాగా శేషించిన వారిలో నలుగురు ఆనాడు పాకిస్తాన్ దుండగీళ్ళు సాగించిన అమానుషకృత్యాలను వర్ణించారు. ఆ నలుగురు పేర్లు :—ఫాదర్ షాంక్సు (నీటన్), సిస్టర్ తెరిసియా ప్రిసిల్లా (ఇటలీ), సిస్టర్ మైఖేలా (జర్మనీ), సిస్టర్ ఆసియా [illegible] (స్పెయిన్). వీరిలో చివరి ముగ్గురు బారాములాలోని కాన్వెంటులో తమ తమ ఉద్యోగాలలో తిరిగి ప్రవేశించారు. ఆకాశవాణి వార్తాశాఖకు చెందిన ఇద్దరు సభ్యులు ఇటీవల కాశ్మీరు వెళ్లి వారి కథనాన్ని రికార్డు చేసుకుని వచ్చారు. 'బారాములా—స్వయరాజ్యానికి ప్రతీకం' అనే ఈ రేడియో కార్యక్రమాన్ని శ్రీ మెల్విల్ డిమెల్లో రచించి సమర్పించారు.

జమ్మూ కాశ్మీరుపై 1947 అక్టోబరు 22 న దాడి ప్రారంభమైంది. పాకిస్తాన్ దుండగీళ్ళు త్వరితంగా పురోగమించి, అక్టోబరు 26న అనగా దాడి ఆరంభమైన నాలుగో రోజున బారాములాలో ప్రవేశించారు. శ్రీనగర్‌కు పోయే రహదారిలో ఉన్న పెద్ద పట్టణం యిదే. దుండగీళ్ళ మూకలు నగరాన్ని యథేచ్ఛగా కొల్లగొట్టడం, గృహదహనాలు సాగించడం మనుష్యుల్ని ఎత్తుకుపోవడం సాగించారు. భారతీయ సైన్యం రంగంలో ప్రవేశించి, వారిని తరిమివేసిన తర్వాతగాని యిక్కడ జరిగిన ఘాతుకాలు ప్రపంచానికి వెల్లడికాలేదు.

ఈ నగరంలో నివసించే 14,000 మంది లోను హతులు కాగా మిగిలింది ఒక్క వెయ్యిమంది మాత్రమేనని తెలుస్తున్నది. చనిపోయిన వారిలో నలుగురు యూరోపియన్లు, కర్నల్ డైక్స్ అనే ఒక రిటైర్డు బ్రిటిష్ సైనికాధికారి, గర్భిణి అయిన ఆయన భార్య ఉన్నారు.

పట్టణంమీద దాడి ప్రారంభమైన తర్వాత ఒక కొండజాతి దుండగుల ముఠా కాన్వెంటు చర్చి గోడలను ఎగబ్రాకి లోనికి ప్రవేశించారు. ఫిలోమెనా అనే 20 ఏళ్ల భారతీయ నర్సు ఒక ముస్లిం స్త్రీని కాపాడడానికి ప్రయత్నించింది. ఆ ముస్లిం స్త్రీ అప్పుడే ప్రసవించింది. ఫిలోమెనాను ముందు కాల్చివేశారు. ఆ తర్వాత ముస్లిం స్త్రీని కూడా చంపారు. మదర్ సుపీరియర్ ఆల్బెర్టూడ్ వార్డులో ఫిలోమెనా పడి ఉన్నచోటికి పరుగెత్తుకుని వచ్చి ఆమెపై వాలింది. దుండగులు ఆమెను కూడా దాడి చేసి, చేతిక్కిన సొమ్మును అపహరించారు. ఒక కొండజాతివాడు మదర్ ఆల్బెర్టూడ్‌పై తుపాకి గురిపెడుతూంటే చూసి అసిస్టెంటు మదర్ కేకలేసినా అర్థం వచ్చింది. తుపాకి గుండు పేలినా గుండె గుండా దూసుకుపోయింది.

ఆదే సమయంలో కర్నల్ డైక్స్, దుండగుల మీద కేకలు వేసుతూ మదర్ సుపీరియర్ను రక్షించడానికి తన గది నుండి బైటికి పరుగెత్తుకుని వచ్చాడు. ఇంతలో మదర్ సుపీరియరు కూడా దుండగుల తుపాకి గుళ్లకు ఆహుతి అయింది. కర్నల్‌డైక్స్ పొట్టలోకి ఒక గుండు దూసుకు పోయి, ఆయన ఆమె పక్కనే కుప్పగా కూలిపోయాడు. వెంటనే శ్రీమతి డైక్స్ తన భర్త గది నుండి ఆయనను రక్షించడానికి పరుగెత్తుకుని వచ్చింది. దుండగులు ఆమెను కూడా కాల్చివేశారు. ఆ తర్వాత కొండజాతివారు హాస్పిటలులో పని చేసే లేడీ డాక్టరు భర్త బారెటోను కూడా కాల్చి వేశారు.

కాన్వెంటులో జరిగిన ఈ ఘోరం గురించి సిస్టర్ ప్రిస్కిల్లా (ఇటలీ) ఇలా చెప్పింది. "నేనప్పుడు డిస్పెన్సరీలో ఉన్నాను. సిస్టరు వార్డులో రోగులను కనిపెట్టుకుని ఉంది. అంతలో అక్కడ అంతటా తుపాకి కాల్పులు ప్రతిధ్వనించాయి. నేనప్పుడు డిస్పెన్సరీని మూసివేసి హాస్పిటలు వరండాలోకి వెళ్లాను. వెళ్లగానే తుపాకులతో మందుగుండుతో సైన్యం ప్రత్యక్షమైంది. కర్నల్‌డైక్స్ కడా వరండాలో ఉన్నాడు. ఒక మనిషి వచ్చి నాపైకి తుపాకి కాల్చాడు. హాస్పిటలులో ఒక స్తంభం వెనుక నేను దాక్కున్నాను. కర్నల్ నాతో అన్నాడు. వెంటనే లోపలికి వెళ్లి యిక్కడ వుండకు. వాళ్ళు నిన్ను చంపేస్తారు. అప్పుడు నేను గదిలోకి వెళ్లిపోయాను. కర్నల్ ఆ పక్కనున్న మనిషిని ఆగమని గద్దించాడు. ఇది ఆసుపత్రి అన్నాడు. అప్పుడు వాళ్లంతా కలిసి కర్నల్‌ను పట్టుకుని ఎక్కడికో ఎత్తుకుపోయారు. నేను వెళ్లిన గదిలో శ్రీమతి [illegible] ఉంది. లేడీ డాక్టర్ భర్త బారెటో కూడా ఉన్నాడు." ఆయన చాలా ఆందోళనపడుతున్నట్లు కన్పించాడు. "నాభార్య కాన్వెంటులో ఉంది. నేను ఆవిడ దగ్గరకు వెళ్తాను. సిస్టర్ కూడా ఒంటరిగా ఉంది అన్నాడు. అని బయలుదేరి వెళ్లాడు. అంతలో ఒక మనిషి వచ్చి నన్ను పట్టుకుని చంపడానికి ప్రయత్నించాడు. నాకు నీ దగ్గర ఉన్న సొమ్మంతా యివ్వు అన్నాడు. నాకు డబ్బు కావాలి. బంగారం కావాలి అన్నాడు. దానికి నేను "నాదగ్గర ఏమీ లేదని" జవాబిచ్చాను. అయితే చంపుతానన్నాడు మళ్లీ నా దగ్గర ఏమీ లేదన్నాను. కొద్ది నిముషాలలో ఆసుపత్రి అంతా తల్లక్రిందులైంది. మందులు, పరికరాలు అన్నీ నేలమీద విరజిమ్మేశారు. తలుపులు, కిటికీలు పగలకొట్టారు. కన్ను మూసి కన్ను తెరిచేంతలో సర్వనాశనం చేశారు. ఒకవేపు కాల్పులు ఒకవేపు లూటీ, అంతులేకుండా సాగిపోయింది. ఆ తర్వాత మదర్ అసిస్టెంటు కలిసి మదర్ సుపీరియరు వచ్చింది. వాళ్ళు వాళ్ళని [illegible] ఆజ్ఞాపించారు. "ఇది ఆసుపత్రి. ఇక్కడ మీరు ఏమి చేస్తున్నదేమిటి?" అన్నారు. నా చేతిలో ఒక పసిపిల్ల ఉంది. "అది నా బిడ్డ" అన్నాను. "మేం నిన్ను చంపుతాం" అన్నారు వాళ్లు. నన్ను, ఆ పసిబిడ్డను చంపేస్తా అన్నారు.

ఇంతలో అతడు [illegible] వెళ్లిపోయాడు. మదర్ సుపీరియర్ వరండాకి వెళ్లబోతే మదర్ అసిస్టెంటు ఆమెను అనుసరించింది. "మదర్ వెళ్ళొద్దు. వాళ్ళు నిన్ను చంపుతారు" అన్నాను. నేను పిల్లదగ్గరే ఉండిపోయాను. ఆమె వరండాలోకి వెళ్లింది. నాకు ఏకధాటిగా తుపాకి కాల్పులు విన్పించసాగాయి. తర్వాత నేను వరండాలోకి వెళ్లాను. అక్కడ ఏడుగురు చనిపోయి ముగ్గురు పడి ఉన్నారు. ఒక నర్సు చచ్చిపడి ఉంది. మదర్ సుపీరియరుకు తీవ్రంగా గాయాలు తగిలాయి. ఆమె అసిస్టెంటుకు కూడా బాగా గాయాలైనై. దూరంగా శ్రీమతి [illegible] పడి ఉంది. ఆమె వళ్ళంతా తుపాకి గుండ్లతో తూట్లుపడిపోయింది. ఇంకా కొంచెం అవతల కర్నల్ భార్య శ్రీమతి డైక్స్ పడివుంది. నాకు కర్నల్ అక్కడ కన్పించలేదు. ఆ తర్వాత ఆయన గదిలోకి వెళ్లేసరికి ఆయన అక్కడ పక్కమీద కొనవూపిరితో పడివుండడం కన్పించింది. ఆయన పార్శ్వంనుంచి రక్తం ధారలుగా పడుతోంది. అంతకుముందు డాక్టరు బారెట్టోను చంపేశారు. సిస్టర్ని కాపాడడానికి ప్రయత్నించినందుకు ఆయనపై మూడుసార్లు తుపాకి కాల్చారు. "సిస్టర్ జోలికి నా జోలికి రాకండి. తుమ్ ఉధర్ ఇధర్ హో" అన్నాడు ఆయన. తుపాకులతో కాల్చేందుకు అప్పడు ఉన్న 9 మంది సిస్టర్లను బారుగానుంచో పెట్టారు. ఇంతలో దుండగుల నాయకుడు ఆగండి ఆగండి అంటూ పరుగెత్తుకొచ్చాడు. అప్పుడు వాళ్లంతా తుపాకులు కిందికి దించారు. ఆయనకు కృతజ్ఞత తెల్పాలని అనుకున్నాను. ఆయన నాతోరండి అన్నాడు. సిస్టర్లనందర్నీ హాస్పిటలులో ఒక గదిలోకి తీసుకువెళ్లాడు. "మీరంతా ఒక్కచోట ఉండండి. మిమ్మల్ని కాపాడతాను" అని అన్నాడు. వాళ్లంతా అదుపులో లేరు. వాళ్లని ఆపలేకపోతున్నాను అన్నాడు. మీరంతా యిక్కడ వుండండి అన్నాడు. ఆవైపున ఇద్దరు ఫాదరీలు ఉన్నారన్నారు. నాతోవస్తే చూపిస్తానన్నాడు. చూపించాడు. అప్పుడక్కడ ఫాదర్ షాంక్సు, ఫాదర్ [illegible] ఒక భారతీయ [illegible] క్రైస్తవుడు కూడా ఉన్నాడు. నేనక్కడికి వెళ్లేసరికి దుండగులు నా ఒంటిమీద ఏమైనా సొమ్ము ఉందేమోనని వెదకడం మొదలెట్టారు. చివరికి నేలపైని పడేశారు. "నే చెప్పున లే. వాళ్లు చంపుతారు. వాళ్లు నా అదుపు తప్పిపోయారు" అన్నాడు. పాపం ఆ అధికారి. నేను ఫాదర్ని చూడగానే వచ్చెయ్యండి వెంటనే అన్నాను. "ఏం జరిగింది?" అని ఫాదరు అడిగాడు. ఫలానా వాళ్లని చంపారని, ఫలానా వాళ్లని గాయపరిచారని చెప్పాను. ఇంతలో ఆ అధికారి నాతో వచ్చెయ్యండి అన్నాడు. ఆ తర్వాత మేమంతా కలిసి యిటుపైపోవచ్చాం. గాయాలు తగిలినవాళ్ళని, చచ్చిపోతున్న వాళ్లని ఈ గదిలోకి చేర్చాం. మీరు ఇక్కణ్ణుంచి కదలవద్దు. కదిలితే చంపుతాం అన్నారు వాళ్ళు. ఫాదర్ షాంక్సు రాత్రంత వాళ్ళ కళ్లల్లో [illegible] పెట్టుకుని కూర్చున్నాడు. రోజూ రాత్రి ఏదో కొండజాతి ముఠా వస్తూనే ఉంది. ఎడతెగకుండా లూటీలు అవి సాగుతూనే ఉన్నాయి.

'బారాములా యింకా తగలడుతూనే వుంది'

"బారాములా యింకా తగలడుతూనే ఉంది. వేలాది కొండజాతి దుండగీళ్ళు నగరంలో యింకా మూగిఉన్నారు. "ఫాదర్ షాంక్సు ఆ నగరంనుంచి బైటపడేటప్పటికి అక్కడి పరిస్థితి అది. వాయువ్య సరిహద్దు రాష్ట్రం గవర్నరు సర్ జార్జి కన్నింఘామ్ పాకిస్తాన్ సైన్యానికి చెందిన ఒక దళాన్ని పంపించి ఆయన్ను కాన్వెంటులోని మరికొందర్ని సురక్షితంగా బైటికి చేరవేయించారు. పసిపిల్లల వార్డులో జరిగిన ఘాతుకాలను వర్ణిస్తూ షాంక్సు ఇలా అన్నారు: శిశువుల వార్డులో నాకు కన్పించిన తొలి దృశ్యం ఎంతో హృదయవిదారకమైంది. కొండజాతి వాళ్ళు కాందిశీకుల సంపదన్నీ ఆ వార్డులో పెట్టి వార్డుకు కాపలా ఉంచారు. దురదృష్టవశాత్తు కొండజాతి వాళ్ళు వచ్చేసరికి మేమంతా ఒకచోట లేము. మేము భయంలేనట్టు మామూలుగానే ఉన్నట్టు నటించాలని ప్రయత్నించాము. ఫాదరీలు మగ కాందిశీకులు రాజేజీ కాంపౌండులో ఉన్నారు. సిస్టర్లు ఆసుపత్రిలో ఉన్నారు. మొదట్లో ఉన్న మహిళాసన్లు, పఠేర్లు మమ్మల్ని ఏకకాలంలో చుట్టుముట్టారు. దాంతో కాన్వెంటు కాంపౌండులో ఏం జరుగుతున్నదో తెలుసుకోడానికి వీల్లేకపోయింది. మొదట మాకు భయంవేసినా, కుటు, ఆటు తొర్యుట్లం, తుపాకులు గురిపెట్టడం తప్పించి, మామీద వాళ్లేమీ చెయ్యలేదు. వాళ్లకు దోచుకోడానికి కావలసినంత డబ్బు దస్కం దొరికింది. ఆ పనిలో మునిగి వాళ్ళు మా జోలికి రాలేదు. హాస్పిటలు కాంపౌండులో పన్యాసినులమీద మాత్రం తీవ్రమైన దాడి జరిగింది. వాళ్ళ దగ్గర ఉన్న చిల్లర మల్లర వస్తువులన్నీ లాక్కొని వాళ్లమీద పైశాచికంగా కాల్పులు సాగించారు. దోచుకున్న సొమ్ము సామగ్రితో మామీదికి వచ్చిన దుండగీళ్ళు వెళ్లిపోగానే మేము డిస్పెన్సరీనుంచి బైటికి కాన్వెంటులో ఏం జరిగిందో చూడాలని అక్కడికి వెళ్లాము. ఇంతలో మరొక దుండగీళ్ల ముఠా ఎదురైంది. అదృష్టంవల్ల సిస్టర్ ప్రిస్కిల్లా జోక్యంవల్ల మా ప్రాణాలు రక్షింపబడ్డాయి. సజ్జనుడైన ఒక కొండజాతివాడు సమయానికి వచ్చి ఆదుకోకపోతే సిస్టర్లను మూకుమ్మడిగా హతమార్చి ఉండేవారే. ఆసుపత్రి శిశువుల వార్డులో అందర్ని పెట్టి ఆ వార్డుకు కాపలా ఉంచేరు. మమ్మల్ని మళ్ళీ తీసుకువెళ్ళాం. మా సిస్టర్ ప్రిస్కిలా నా చెయ్యి పట్టుకుని మదర్‌ను, అసిస్టెంటును, కర్నల్‌ను శ్రీమతి కొల్లగొట్టిన ఈ వికారాలను మేము ఎప్పటికీ మరువలేము.

ఫాదర్ షాంక్సు యింకా ఇలా చెప్పారు: "ఆ తర్వాత ప్రతిరోజూ కొండజాతివాళ్లు వచ్చి వాయించుకుపోయేవాళ్లు. ఆ వ్యాకులతలో వంటవాళ్ళు గాని ఎవ్వరూ లేరు. ప్రతిరోజూ దోచుకుపోయేవాళ్లు. పట్టణాన్ని అంతా దోచుకుపోవడంతోపాటు కొండజాతి వాళ్ళు ఎంతోమందిని చంపారు. శత్రువుల కుట్రలనే భయపెట్టి ఫాదర్లనీ, సిస్టర్లనీ బెదిరించేవారు. కాని మేము ఏవిధంగా బతికామో వారే ఆశ్చర్యపోయారు. అప్పుడప్పుడు మా పనివాళ్ళలో ఒకడు వచ్చి మాకు కొద్దిగా బియ్యం ఇచ్చిపోయేవాడు. కాని భోజనం చెయ్యడానికి కొండజాతివాళ్లు ఇవ్వలేదు. పైన మాత్రం [illegible] ఆ రాత్రి గడిపాము."

"ఆ పరిస్థితుల్లో ఆ రాత్రి గడిపాము. అప్పటినుంచి [illegible] ప్రతిరోజూ వచ్చేవారు. మేము ఏదో ఒక విధంగా బయటపడాలని ఎదురుచూస్తూ ఉన్నాం. ఆ తర్వాత పాకిస్తాన్ సైన్యం వచ్చి మమ్మల్ని కాపాడింది. స్థానిక కాశ్మీరీ గ్రామీణులు తమకు లేకపోయినా మాకు బంగాళాదుంపలు, బియ్యం పంపేవారు. నాడు వారు చేసిన సహాయాన్ని మా జీవితంలో మేమెప్పుడూ మరువలేము.

కొండజాతివారి రాక్షసత్వం ఏమాత్రం ఆగలేదు. కాందిశీకులు తలదాచుకున్న మా ఆసుపత్రి కిటికీలగుండా విమానాలపై కాల్పులు జరపడం క్షేమకరమని కొండజాతివారు గుర్తించారు. బయటకు వెళ్లి వారితో అలా చేయవద్దని వారికి బోధించాను. బాంబులు కూడా పడతాయని చెప్పాను. కాని వారు వింటేనా? మా వార్డుకు ప్రక్కనున్న వార్డుపై బాంబు పడింది. కప్పు కూలిపోయింది. ఇక, కందకాలు త్రవ్వుకుని తలదాచుకోవడం మంచిదని నిర్ణయించుకున్నాం. సిస్టర్ ఉద్యానంలోకి వెళ్లి మా దగ్గర ఉన్న కొద్దిపాటి పనిముట్లతో లోతుగా కందకం త్రవ్వాము. బాంబులు పడతాయని విమానాల నుంచి మాకు హెచ్చరికలు రాగానే మేము కందకాలలో తలదాచుకున్నాం. అలా మేము రెండుసార్లు చేశాము. కాల్పులు కాల్పులకు అది సురక్షితమైన స్థానమని కొండజాతులవారు గ్రహించి దానిని వారే ఉపయోగించుకోవడం మొదలెట్టారు. మేము వార్డులోనే భగవంతుణ్ణి స్మరిస్తూ కూర్చున్నాము.

మాకు మరీ బాధాకరమైంది ఏమంటే, మేము రోజూ ప్రార్థనలు చేసుకునేందుకు వీలులేకపోయింది. ప్రార్థన సామగ్రినన్నిటినీ కొల్లగొట్టేశారు. ఆఖరి రోజున ఎలాగో మేము ప్రార్థనలు చేసుకుంటున్నాము. ప్రార్థన పూర్తి అయిందో లేదో మా వార్డు తలుపును ఎవరో గట్టిగా కొట్టారు. ఇంకేముంది అంతా చచ్చాం అనుకున్నాం. కాని, నిజానికి వాళ్ళు మమ్మల్ని రక్షించడానికి వచ్చినవాళ్లే. సర్ జార్జి కనింగ్‌హామ్ వారిని పంపారు. ఇక ఆ రోజంతా సామానన్ను సర్దుకోవడంతోనే సరిపోయింది. ఒక మహమూద్ మూస్—ఆఫీసరూ, సైన్యం తాలూకు కొందరు నాన్ కమిషన్ ఉద్యోగులూ, 12 మంది పర్డాన్ రైఫిల్ దళ సభ్యులూ మమ్మల్ని అబ్బొత్తాబాద్ తీసుకువెళ్ళారు. బారాములా కాన్వెంటును విడిచి బయటకిపోతుంటే మేమంతా తిరిగి యిక్కడకు తప్పకుండా వస్తాం అన్నాం. సిస్టర్ ప్రిసిల్లా మాటలు మేమంతా విన్నాం.

అలాగే మేం తిరిగి వచ్చాం. అయితే, ఎన్నో ఏళ్ళు కష్టపడి వృథా చేసిన బారాములా కాన్వెంటును తిరిగి మొదటినుండీ నిర్మించుకోవలసి వచ్చింది. భగవంతుని దయవల్లా, మా మిత్రబృందం సహాయంవల్లా మేం తిరిగి దీనిని వృద్ధి చేసుకోగలుగుతున్నాం. గత పదేళ్లలోనూ ప్రశాంతంగా మేం పని చేయగలిగాం. ఈ విధంగా కాంతి భద్రతలు నెలకొల్పడంలోనూ, ఆర్థిక పునరుద్ధరణ రంగంలోనూ భారతదేశపు యీ ప్రాంతంలో జమ్మూ—కాశ్మీరు ప్రభుత్వం సాగించిన అమోఘకృషిని షాంక్సు, ఆయనతో వున్న ముగ్గురు సిస్టర్లూ యిచ్చిన యీ వాఙ్మూలాలే ప్రజల నిదర్శనాలు.

అద్భుతమైన అభివృద్ధి

బారాములాలోని కాన్వెంటు యిప్పుడు సాధించిన అభివృద్ధిని గురించి వర్ణిస్తూ ఆసుపత్రి మేట్రన్, ఐర్లండ్ దేశపు సిస్టర్ హ్యోసింగ్ యిలా అన్నారు :

"1956 ఫిబ్రవరిలో నేను యిక్కడకు వచ్చాను. నేను యిక్కడవున్న యీ రెండేళ్లలోనే యీ ఆసుపత్రి ఎంతో మారిపోయింది. ఇక్కడి సిస్టర్లు దీనిని వదిలి వెళ్లినవాటి దుస్థితిని గురించి వింటూంటే దానికీ దీనికీ పోలికే లేదేమో అనిపిస్తుంది. చాలా యిబ్బందులను యెదుర్కొనవలసి వచ్చినా, ఎంతో అద్భుతమైన అభివృద్ధిని సాధించగలిగాం. ముఖ్యమైన యిబ్బంది యేమిటంటే సొమ్ముకు, సిబ్బందికి కొరతగా వుండడం. ప్రభుత్వం ఉదారంగా యిచ్చిన గ్రాంటువల్ల సొమ్ము కొరత కొంతవరకు తీరింది. అయితే గత రెండు, మూడేండ్లలోనూ యీ ఆసుపత్రి అద్భుతమైన అభివృద్ధిని సాధించింది. ఎంతోమంది రోగులు వస్తున్నారు. ఆపరేషన్ల సంఖ్య, కాన్పుల సంఖ్య యెంతో ఎక్కువైందంటే ప్రభుత్వపు గ్రాంటు ఆసుపత్రి ఖర్చులో మూడోవంతుకు మించి లేదు. అయినా మా శక్తిలోపములేకుండా కృషి చేస్తున్నాం" అన్నారు సిస్టర్ హ్యోసింగ్.

మిత్రరాజ్యసమితిలో ముఖ్య పదవులు

అన్ని రాజ్యాలకు న్యాయంగా లభించాలని కమిటీ సూచన

న్యూయార్కు, అక్టోబరు 30— ఐక్యరాజ్య సమితి సెక్రెటేరియట్‌లో ఉన్నత పదవులు సమితి సభ్యత్వం గల రాజ్యాలకు చెందినవారికి [illegible] [illegible] సమితి [illegible] కమిటీ సూచించింది.

సమితి [illegible] సెక్రెటేరియట్ ఉద్యోగుల నియామకం విషయంలో సిఫారసులు చేసింది.

[illegible] [illegible] శ్రీ కె. పి. [illegible] అన్నారు.

[illegible] అమెరికా సమితి బడ్జెట్‌లో నూటికి 32 వంతులు భరించగా, సిబ్బందిలో నూటికి 27 వంతులు అమెరికను లున్నారని అమెరికన్ ప్రతినిధి శ్రీ [illegible] అన్నారు.

[illegible] రష్యా [illegible] రూపంలో నూటికి 14 వంతులు చెల్లించగా సిబ్బందిలో రష్యనులు నూటికి 2.5 మంది మాత్రమే వున్నారన్నారు.

సంగీత విద్వాంసునికి సన్మానం

ఏలూరు, అక్టోబర్ 18—శనివారప్పేట వాస్తవ్యులు ఫిడేల్, వీణ, మురళి వాద్య విద్వాన్ శ్రీ శృంగారం వెంకటశేషాచార్యులు గారికి స్థానిక శిష్యప్రశిష్యులు ఏలూరు దివ్యజ్ఞాన సమాజ మందిరంలో డాక్టర్ శంకర శ్రీ రామారావుగారి అధ్యక్షతన ఘనసన్మానము జరిగింది.

అధ్యక్షులు తమ ఉపన్యాసంలో ప్రభుత్వం వారు [illegible] ప్రతి నెల గౌరవ [illegible] [illegible]. [illegible] ప్రతినిధు [illegible] శ్రీ ఎస్. కె. వి. [illegible], శ్రీ [illegible] వెంకట [illegible] గార్లు, మరికొందరు ప్రసంగించారు. ఈ సన్మాన సందర్భంలో వారి శిష్యులు సాతరి ఏర్పాటు, రూపాయి 116 రూపాయలు సమర్పించారు. ఏలూరు సాహిత్య మండలి వారు శాలువ, శ్రీ [illegible] నూతన వస్త్రాలు బహూకరించి వారిని సత్కరించారు. తరువాత వారి శిష్యులచే సంగీత కార్యక్రమం జరుపబడింది. స్థానిక ప్రముఖ సంగీత విద్వాంసులు శ్రీ శృంగారం శేషాచార్యులుగారు వీణ, శ్రీ [illegible] రాఘవయ్యగారు [illegible] పాల్గొన్నారు.

600 కొళ్లు

[illegible]

టుగాన్‌తో మీ గృహమును కాపాడుకోండి.

BAYER

పొడుగుగా పెరగండి

మా సరికొత్త కోర్సుద్వారా ఓ ఎత్తు పెంచుకోండి. ఆశ్చర్యకరమైన ఫలం. ఉచితం.

Activities, Kingsway, DELHI-9.

చిట్ టెండరు నోటీసు

ఈ క్రిందు వివరించిన పనులకు సీలు వేసిన టెండర్లు శ్రీ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు, విశాఖపట్నం డివిజన్, మహారాణీపేట, విశాఖపట్నం వారిచే వారి కార్యాలయమందు 15—11—58 తేదీ సా. 4 గం. వరకు తీసుకోనబడును. టెండర్లు ఖరీదు సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

1. అరకు లోయలో నాన్ గెజెటెడ్ ఉద్యోగుల రెండు బ్లాకులు —సి— టైపు జంట గృహములు నిర్మించుట

ధరావతు సొమ్ము రు. 2260/—

టెండర్లు ఖరీదు రు. 5—10

టెండర్లు ఎక్జిక్యూటివ్ ఇంజనీరు విశాఖపట్నం డివిజన్ మహారాణీపేట, విశాఖపట్నంలో దొరుకు తేది 5—11—58

ఫారము కె—2

2. అరకు లోయలో అల్పవ తరగతి ఉద్యోగులకు మూడు బ్లాకులు ఏ టైపు జంట గృహములు నిర్మించుట

ధరావతు సొమ్ము రు. 1500/—

టెండర్లు ఖరీదు రు. 5—10

టెండర్లు ఎక్జిక్యూటివ్ ఇంజనీరు విశాఖపట్నం డివిజన్ మహారాణీపేట, విశాఖపట్నంలో దొరుకు తేది 5—11—58

ఫారము కె—2

(సం) సూపరింటెండింగ్ ఇంజనీర్,

ధవళేశ్వరం సర్కిల్.

ధవళేశ్వరం, 10—10—58.

రెడ్డి అండ్ కో. (స్థాపితము 1920) రిజిస్టర్డు

శ్రీకృష్ణాశ్రమము గోపాలపురం P.O. నూడ్పు గోదావరిజిల్లా

బొల్లి, మేహపొడ, చర్మ,సుఖ,వ్యాధులకు, గ్యారంటీ చికిత్స

కేటలాగునకు ఉచితం

రేడియో

(నవంబర్ 3, సోమవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో: ఉదయం: 6—30 బహుకరం: 6—35 ప్రాంతీయం; 6—40 భక్తిరంజని: వి. [illegible], బృందం; 7—0 (తె. వా); 7—15 (ఇం. వా); 7—45 సంగీత శిక్షణ (హైదరాబాద్ నుండి రిలే); 8—0 (ఆం. సిం. వా); 7—30 సంగీత సమ్మేళన్ (తిరుచ్చి నుండి రిలే); 9—30 సంగీత సమ్మేళన్ (తిరుచ్చి నుండి రిలే); మధ్యాహ్నం: 1—0 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే); 1—30 (ఇ); 1—40 (హిం. తె. వా); 2—0 వాతావరణ సూచన; సాయంత్రం: 3—0 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు: ప్రసంగ [illegible]: ప్రసంగం: బృందగానం; 3—30 (ఇం. వా); 3—45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే), 6—0 స్థానిక ప్రకటనలు; 6—05 ప్రాంతీయ వార్తలు; 6—15 గ్రామస్థుల కార్యక్రమం—విశేషమేమిటి? అభ్యుదయగేయం; [illegible] [illegible]; అర్ధ్రప్రదేశ్ రైతు: [illegible] [illegible]; 7—0 (తె. వా); 7—15 గ్రామస్థుల కార్యక్రమం [illegible]; 7—30 సంగీత సమ్మేళన్ — [illegible] గాత్రం, [illegible] వయొలిన్, ఎ. [illegible]: మృదంగం; 9—0 (ఆం. వా); 9—15 ప్రసంగం ఆం; 9—30 సంగీత సమ్మేళన్ (మద్రాసునుండిరిలే); 11—0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో. ఉ: 7—30 తిరువారూర్ వి. సుబ్రహ్మణ్యం: (గా), టి. దక్షిణామూర్తి: వయొలిన్, తంజావూర్ రామదాసరావు: మృదంగం (తిరుచ్చినుండిరిలే); మధ్యాహ్నం: 1—30 (ఇ); 1—40 (హిం వా), 1—50 (ఇ); 2—10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (తం); 2—40 వాతావరణ సూచన, సాయంత్రం: 5—30 (ఇ); 7—30 ఆకాశవాణి రికార్డులు; 9—0 ఆకాశవాణి రికార్డులు; 9—15 తిరుచ్చి నుండి రిలే; 9—30 [illegible] వైద్యనాథ భాగవతర్: గాత్రం, టి. కె. రామమూర్తి: వయొలిన్, [illegible] రామభద్రన్: మృదంగం; 11—0 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ: 7—0 (తె. వా); 7—15 వాద్య సంగీతం [illegible]; 8—0 (ఆం. వా); మధ్యాహ్నం: 1—0 (ఇ); 1—30 (ఆం. వా); 1—40 (ఇ); 1—50 (త. వా); 2—0 (ఇ); సాయంత్రం: 5—30 (ఇ); 5—50 స్థానిక ప్రకటనలు, [illegible]; 6—0 (ఆం. వా); 6—15 ఎస్. [illegible]: వీణ; 7—0 (తె. వా); 7—15 ఆకాశవాణి వాద్యగోష్ఠి: కోటేశ్వర అయ్యర్ కృతులు; 7—30 [illegible]: గాత్రం, [illegible]: వయొలిన్, ఎ. [illegible]: మృదంగం; 9—0 (ఆం. వా); 9—15 సందేశం: సంగీత నాటిక [illegible]: [illegible]; 11—0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఏ): 403.4 మీ. ఉ: 6—30 (ఇ); 6—35 కార్యక్రమ వివరణ; 6—40 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే); 7—15 ప్రకటనలు; 8—15 (హిం. వా); 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ; మధ్యాహ్నం: 1—30 గులామ్ మహమ్మద్ ఖాన్: సారంగి; 2—0 (ఇ); 2—10 (ఉ. వా); 2—20 పాఠశాలలకు (ఉ); 2—50 (ఇ); 4—15 వాతావరణ సూచన; సాయంత్రం: 6—0 స్థానిక ప్రకటనలు; 6—15 వినోద కార్యక్రమం; (హిం); 7—15 రాగ-నాటిక (ఉ); 9—15 (ఉ. వా); 9—30 రేడియో సంగీత సమ్మేళన్ (ఢిల్లీ నుండి రిలే); 11—0 [illegible] సంగీతం; 11—15 రేడియో సంగీత సమ్మేళన్ (ఢిల్లీ నుండి రిలే); 11—30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ. ఉ: 7—0 (తె. వా); 7—15 కర్నాటక సంగీత శిక్షణ (జానియర్లకు); 7—30 రేడియో సంగీత సమ్మేళన్ (తిరుచ్చి నుండి రిలే); 8—0 (ఆం. వా); మధ్యాహ్నం: 12—30 ఎస్.ఎల్.ఎన్. శాస్త్రి: వయొలిన్; 1—0 మహిళా సమాజం—మాటామంతీ; మనపురాని మహిళలు: చక్రవర్తి ఆహల్యాబాయి — ప్రసంగం; ఈ పాట వినండి; అమ్మసిలుసుకాంది; మంగళం; 1—50 (తె. వా); 2—10 (ఇం. వా); 2—20 విజయ విద్యాలయం: వయొలిన్; 3—0 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడ నుండి రిలే); 3—30 (ఇం. వా) (విజయవాడ నుండి రిలే); 3—45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (ఆం); 4—15 వాతావరణ సూచన, సాయంత్రం: 6—0 ప్రాంతీయ వార్తలు; 6—15 విజయవాడ వలె; 7—0 (తె. వా); 7—15 విజయవాడ వలె; 7—30 రేడియో సంగీత సమ్మేళన్ (విజయవాడ నుండి రిలే); 9—0 (ఆం. వా); 9—15 (ఇం. వా); 9—30 రేడియో సంగీత సమ్మేళన్ (మద్రాసు నుండి రిలే); 10—30 ప్రసార సమాప్తి.

నెల్లూరులో ధాన్యం ధరలు

నెల్లూరు, అక్టోబరు 31— గత రెండు వారాలలో నెల్లూరులో ధాన్యం ధరలు కొంచెం తగ్గుముఖం పట్టినవి. ఈ వారం మరల పెరిగినవి. ఈ రోజు ధాన్యం ధరలు గత సంవత్సరం ఈ రోజులలో ధరలకంటె పుట్టి 25 రూపాయల చొప్పున పెరిగినవి. మేలు రకం బియ్యం ధర కూడా బస్తా ఒకటిన్నర రూపాయల చొప్పున పెరిగినవి. మొలకలు బియ్యంకూడా బస్తాకు ఒకటిన్నర రూపాయి చొప్పున పెరిగింది. చిల్లరగా బియ్యం సేరు 10 అణాల చొప్పున అమ్ముతున్నారు.

ధాన్యం మొలగొలకులు పుట్టి రు 350 —. కేసరి రు. 310 —రు. జి. బి. 24 రకం రు 370 —రు.

మొలగొలకుల బియ్యం బస్తా (160 సేరులు) రు. 46 —. కేసరి రు. 38—8—0. నూకలు రు. 30 —, రు. 41 — వరకు అమ్ముతున్నారు.

హైదరాబాద్ అక్టోబర్ 31—ఆంధ్ర ప్రదేశ్‌లో వేసినప్పుడు వేరుశెనగ పంట కొన్ని ప్రాంతాలలో మినహా మొత్తంమీద సంతృప్తికరంగా వున్నట్టు 1958 సెప్టెంబరు ఆఖరు వరకు వచ్చిన రిపోర్టులను బట్టి తెలుస్తున్నది. సవాళానికి పర్వాలు పడనందువల్ల తూర్పు గోదావరి, నెల్లూరు జిల్లాలలో పంట సంతృప్తికరంగా లేదు.

అమ్మకము

అనంతపురం జిల్లా గుంతకల్లు మునిసిపాలిటీలో బ్యాంకుకు చెందిన మునిసిపల్ డోర్ నెం. 6413 సుమారు 72 × 40½ అ. కొలతగల గొడౌను అమ్మబడును. కొన దలచిన వారు దినపు అర్జీలను వ్రాయవలెను.

ఇట్లు,

రాయలసీమ బ్యాంక్ లిమిటెడ్., బళ్లారి.



హైదరాబాద్ బ్రాంచి: సుల్తాన్ బజార్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఏజంటు (దక్కన్)

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

దిగువ పనులకు ఐదివిడిగా సీలువేసిన టెండర్లు 5—12—58 మ. 1 గం. వరకు మద్రాసు—8, ఎగ్మూరు, దక్షిణ రైల్వే, డిప్యూటీ చీఫ్ ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్) వారిచే కోరబడుతున్నవి.

	పనిపేరు	సుమారు ఖర్చు మొత్తం రు.	ధరావతు సొమ్ము రు.	పని ముగింప వలసిన కాలము	టెండరు ఫారం ఖరీదు
1.	వాల్తేరు—కిరండూల్ రైల్వే మీద పెన్‌ప్లెన్, పెందుర్తి మధ్య జంట మార్గముల నిర్మాణం.				
	1. 14000-టన్ బ్లాకులో ఒకటి నుంచి వేసవంతు స్టేషన్ సెంటర్ లైను వరకు, అప్ లైనులో 20601 నుంచి పేసవంతు స్టేషన్ సెంటర్ లైను వరకు) ఫార్మేషన్ త్రవ్వకంరోడ్డు ఎగ్జిరాలు మట్టిపని.	16,06,000	49,080	ఒక సం.రం	10
	2. అప్ అండ్ డౌన్ లైనులో పెందుర్తి, పుల్లారు మధ్య ఫార్మేషన్ ఒక్కొక్క త్రవ్వకంరోడ్డు ఎగ్జిరాలు మట్టిపని.	2,44,000	7,320	తొమ్మిది నెలలు	10
2.	వాల్తేరు-కిరండూల్ రైలు రేగుపాలెం, కొత్తవలస మధ్య రైలుమార్గం తలపెట్టిన రీగ్రేడింగు, రీ అలైన్మెంటు. 445/24 మరియు 447/24 మైళ్ళ మధ్య ఫార్మేషను త్రవ్వకం రోడ్డు ఎగ్జిరాలకు మట్టిపని.	3,48,000	10,440	ఆరు నెలలు	10

మద్రాసు—3, పార్కుటౌన్, దక్షిణ రైల్వే, చీఫ్ కాషియర్‌వద్ద ధరావతు సొమ్ము డిపాజిట్టుకు కడపటి తేదీ 2—12—58 మ. 12 గం.లు.

టెండరు ఫారములు జారీచేయుటకు కడపటి తేదీ 2—12—58 మ. 12 గం.లు.

టెండర్లు తెరచుటకు తేదీ 5—12—58 మ. 3 గం.లు.

మిగతా వివరములు, టెండరు ఫారములు పై మూడు పనులలో ఒక్కొక్క పనికి సంబంధించిన టెండరు ఫారముల ఖరీదు క్రింద రు. 10/— మద్రాసు—3, పార్కుటౌన్, దక్షిణ రైల్వే, చీఫ్ కాషియరుకుగాని, దక్షిణ రైల్వేమీద ఏ స్టేషన్‌మాస్టరుకు గాని 2—12—58 మ. 12 గం. లోగా చెల్లించి సదరు రశీదు చూపించిన మీదట ఎగ్మూరు, డిప్యూటీ చీఫ్ ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్) ఆఫీసునుంచి పొందవచ్చును.

ఆంధ్రప్రభ 5-11-58

సచిత్ర వార పత్రిక

కథలతో

"తీరిపోది అయ్యోరా మాకు! కిష్టోయ్ అని ఆడ సెమిరి కూతిరింటంటే యింకా యింటా మనసుంటది. అంతే కోడిసూస్తుంది. సూర్లో దీపంపెట్టేదా కా చేతోనే పటి. సంగపెల కెవరో యింతకడి చేసినాడికే తెస్తే మింగి పీకతో తలకింద పెడితే కసిదీరిందే మళ్లా చేస. మన్సులో వుంచే రాతం గీసం మతితో క్యాడా రాసూత తయ్యోరా!"

వుంగనూరు ప్రాంతీయ పదాలతో రచించిన రసవత్తరమైన కథ.

సింగిల్ టీచర్

మరో ఆరు మంచి కథానికలు :

మంజుల, అంటోతు చంపింది. యాతన, తీరని కోరిక, ఒక ప్రేమ గాథ, హాస్పిటల్లో ఒక రాత్రి

వరపు ప్రతిష్ఠ—సీరియల్

అలనాటి ఆడుగుల జాడలు—విచిత్ర ప్రపంచం

ప్రసిద్ధవార్త :

సంపీ గౌను, పశ్చిమ యూరప్—వ్యాసము

కాలక్షేప :

వింత తీర్పు—గేయము, గత చిత, ఎవరు ఎవరికి బాకీ, ముందూ—వెనకా, బంత అబ్బాయి—కథలు

రాజఖడ్గం—బొమ్మల కథ

చిత్రప్రభ:

భారత నటుడు ఐ. యస్. జోహార్—వ్యాసము

....మామూలు శీర్షికలన్నీ

వచ్చేదే దీపావళి సంచిక

64 పేజీలు • వెల: 25 నయాపైసలు

సంగ్రహ ప్రకటనలు

ఉంకర్ బెడ్షీట్లు

[illegible] లోను వలువిత స్పైజులలోను [illegible] ఆర్. ఎస్. రామయ్యర్, బెడ్షీట్లు [illegible] నెం. 7, మ్మైనా తిప్పకుళం, [illegible] మదురు.

కావలెను

[illegible] నెలకు రు. 50/— మొదలు [illegible] 100 — వరకు సంపాదించుకొనుటకు [illegible] ప్రతినిధులు కావలెను.
[illegible] Knitting Works, Ludhiana.

జ్యోతిష్యం

[illegible] వ్రాసి కవరులో వేసి మీ సీలు వేసి [illegible] విప్పకవే సరియైన ఫలితములు [illegible] తోనహా చేర్చి వి. పి. చేయుటకు [illegible] 2/- [illegible] ప్రసన్న, బెంగుళూరు—2.

ఉంగరాల జుట్టు

[illegible] ఉంగరాలవలె వంకీలుగా చేయును. [illegible] పేను కొరుకు పోగొట్టును. [illegible] రాయిలు సీసా రు. 5/—లు. [illegible] భీమవరం, ప. గో. జిల్లా.

ఏజంట్లు కావలెను

[illegible] సీతారామరం ఒరిజనల్ ఫొటోలు [illegible] జాంతో, ఏ రకములైన 6 ఒకటికి [illegible] రు 1 కి రు. 5. పోస్టేజి అదనం. [illegible] ఫొటో డిస్ట్రిబ్యూటర్సు, తణుకు.

ప్రకటన

[illegible] హా, పెట్టర్, రన్నస్, క్లెనర్ [illegible] ట్రక్, తింగ్సుకు మున్ముందు అడిగండి. [illegible] సర్విస్, 8—9, ఎర్రబాలుచెట్టీ [illegible] —1.

[illegible] కుర్తి (గురు) మంత్రము [illegible] తత్పసిద్ధుర్వేద్యాం భర్గోదేవ [illegible] యోయోనః ప్రచోదయాత్. [illegible] 62.10 యజ 36.3. సామ [illegible] —ప్రేమ—

[illegible] కా, కోలంక (గొప్ప రేపువద్ద) లో [illegible] వభాకర రైస్ మిల్లు 3 సం. లు [illegible] 7—11—58 తేదీ [illegible] 10 గంటలకు వేలం వేయబడును. [illegible] బొంబాయికోను, ఉప్పుడు [illegible] గోడౌన్లు మున్నగు సౌకర్య [illegible] ప్రెసిడెంట్.

[illegible] ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా. [illegible] మూర్తి జీవితముపై హిందూ [illegible] ఆపరేటివు ఇన్స్యూరెన్సు సొసైటీవారి [illegible] నం. 261544 పాలిసీ పోయిన [illegible] ఈ తేదీ లగాయితు ఒక [illegible] ఆక్షేపణలు మావద్ద దాఖలు [illegible] డూప్లికేట్ పాలిసీ జారీచేయబడును.
[illegible] పి. రాయ్, అసిస్టెంట్ డివిజనల్ [illegible] మచిలీపట్టణం, 25—10—58.

[illegible] ప్రతివారికి తెలియజేయున [illegible] దాసు—3, దేవరాజ మొదలి వీధి, [illegible] లో జరుగుచుండిన ఆర్. వి. [illegible] షాపు 1—4—58 నుండి [illegible] ఆ విషయములు విభాగ [illegible] 1—5—58 లో రిజిస్టరు చేయ [illegible] ఆస్తులు, అప్పులు, గుడ్విల్, [illegible] నాకు చెందియున్నవి. [illegible] ఎవరికి యేలాటి ఆక్షేపణ [illegible] ఢిల్లీలో వుండు చీఫ్ కంట్రోలర్ [illegible] ఎక్స్పోర్టు వారికి ఈ ప్రక [illegible] నుండి మూడు వారములలో తెలియ [illegible] ఈ క్రింది సంతకము చేసిన [illegible] కాపీ పంపవలయును.
ఇట్లు,
ఆర్. వి. కృష్ణయ్య శెట్టి,
పోల్ ప్రొప్రయిటర్.

నోటీసు

[illegible] పురం డిస్ట్రిక్టు జడ్జిగారి కోర్టులో
ఓ. పి. 53/58
[illegible] —పిటీషనరు.
In the matter of appointment of Guardian of the minors)
1. [illegible] అక్తేర్ అహమద్
2. [illegible] అమీరు అహమద్ } మైనర్లు
3. [illegible] నూర్జహాన్ బేగమ్
4. [illegible] షమ్షద్ బేగమ్

[illegible] రులో శేటు షేక్ హుసేన్కు చెందిన [illegible] ర్లకు రావలసిన మొత్తములు రాబట్టు [illegible] గాను పిటీషనర్పై మైనర్ల తరఫున [illegible] గా వుండుటకు అర్జీ దాఖలు చేసి [illegible] గాని ఎవరికైన ఆక్షేపణలున్నవారు [illegible] వారి యెదుట 19—11—58.న [illegible] తెలుపుకొనవచ్చునని యిందుమూలక [illegible] తెలియడమైనది.
[illegible] బ్రహ్మణ్యం, పిటీషనర్ తరఫు అడ్వకేటు.

టెండరు

[illegible] ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు [illegible] —61 ప్రీ—యూనివర్సిటీ పరీక్షకు [illegible] ఇంగ్లీషు పద్యాల సెలెక్షనులు, ఇంగ్లీషు [illegible] సెలెక్షనులు, తెలుగు గద్యాల, పద్యాల [illegible] లు ముద్రించేందుకు సీల్డు టెండర్లు [illegible] కోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు [illegible] 20—11—58 గురువారము సా. 4 [illegible] తీసుకొనబడును. మిగతా వివరములు నుండి పొందవచ్చును.
ఎం. హెచ్. దిరావు, డిప్యూటీ రిజిస్ట్రారు, యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

కావలెను

నెల్లూరు మునిసిపాలిటీ
[illegible] హెల్త్ ఆఫీసర్ గ్రేడ్ [illegible] ఉద్యోగమునకు 10—11—58 [illegible] దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తుదారులు తెలుగు [illegible]
(సం) జి. నరసింహాస్వామి, కమీషనరు.

తగిన అర్హతలు గల సభ్యులు, ఏటను రు. 500 సంపాదించు విశ్వ [illegible] అతని చెల్లెలికి. వివరాలు : బాక్సు నం. 349, కేరాఫ్ 'ఆంధ్రప్రభ', మద్రాసు.

భవాని జంపకానాలకు మన్నిటుకు ధరాలపైన షరతులమీద కమీషన్ ఏజంట్లు కావలెను.
N. M. P. TEXTILES,
Bhavani, Via Erode.

రిక్రూట్మెంట్

రేడియో ఇంజనీర్సుగాను, పోస్టల్ అండ్ టెలిగ్రాఫ్స్ [illegible] టెలిగ్రాఫిస్టులుగను, సిగ్నలర్సుగను, స్టైనోగ్రాఫర్లుగను, ఆపరేటర్సుగను టెలిఫోను ఆపరేటర్సుగను పని చేయు నిమిత్తం సెలెక్షను కమిటీచే స్త్రీ, పురుషులకు ఎస్. ఎస్. ఎల్. సి. లేక హెచ్. ఎస్. సి. మరియు పి. యు. సి. ప్యాసయిన ఫైల్ అయినను సెలెక్షను జరుపబడును. వివరములకు దరఖాస్తు ఫారముకు క్రింది అడ్రసుకు 16 న. పై. స్టాంపులు పంపవలయును.
SELECTION COMMITTEE,
National Technical College,
P. B. No. 43, Sedemvari Street,
Guntur-1.

టెండరు నోటీసు

విశాఖ జిల్లాబోర్డు న్యాక్లకు ఫర్నిచరు లారీల ద్వారా సరఫరాచేయునిమిత్తము తే17—11—58 సా. 4 గం.ల వరకు సీల్డు టెండర్లను కోరడమైనది. ఆ రోజునే 4—30 గంటలకు టెండర్లు జిల్లాబోర్డు ఆఫీసులో తెరువబడును. టెండరు షరతులు [illegible] మొదలగు పూర్తి విషయములు [illegible] గాని రు. 1 — చెల్లించి [illegible] జిల్లాబోర్డు ఆఫీసు నుండి పొందవచ్చును.
స్పెషల్ ఆఫీసరు
జిల్లాబోర్డు కార్యాలయం, విశాఖపట్నం.

నోటీసు

మద్రాసు హైకోర్టు ఆఫ్ జ్యుడికేచరు
ఆర్డినరీ ఒరిజినల్ సివిల్ జ్యూరిస్ డిక్షన్
ఓ. పి. 195 ఆఫ్ 1954
అప్లికేషన్ నెం. 1896 ఆఫ్ 1958
1913 ఇండియన్ కంపెనీస్ ఆక్టు విషయము లోను, లిక్విడేషనులో వున్న శుభోదయ పబ్లికేషన్స్ లిమిటెడ్ విషయములోను
పిటీషనరు పి. సచ్చిదానందరావు.
రెస్పాండెంట్లు: శుభోదయ పబ్లికేషన్స్ లిమిటెడ్ (వాలంటరీ లిక్విడేషనులో వున్నది)
అప్లికెంట్లు: శుభోదయ పబ్లికేషన్స్ లిమిటెడ్ (లిక్విడేషనులో వున్నది) తరఫున అఫిషియల్ లిక్విడేటర్లు పి. వాసుదేవన్. పి. ఎస్. రఘురామ శాస్త్రి.
ఇందు మూలమున తెలియపరచున దేమనగా, డివిడెంటు బాకీల విషయంలో [illegible] హక్కును గురించి డైరెక్షన్స్ నిమిత్తం దాఖలు చేయబడిన పిటీషన్ చేంబర్ కోర్టులో 12—11—58 బుధవారము ఉ. 10—45 గం.కు గాని తరువాత సాధ్యమైనంత త్వరలోగాని విచారణకు వాయిదా వేయబడింది. సదరు అప్లికేషను బలపరచ దలచిన లేదా ప్రతిఘటించదలచిన ఎవరైనను విచారణ సమయమున స్వయముగా గాని అడ్వకేటు ద్వారాగాని హాజరు కావలెను. పి. వాసుదేవన్,
పి. ఎస్. రఘురామ శాస్త్రి,
56, లా ఛేంబర్సు, హైకోర్టు బిల్డింగ్సు,
మద్రాసు—1.

మద్రాసు హైకోర్టు
సి ఎం పి 6853 ఆఫ్ 57
సి. ఆర్. పి. 1414/57 లో
పిటీషనరు కే. సి. జార్జ్ అండ్ ఎస్. కే. ఎల్. రత్నం
రెస్పాండెంట్లు
1. మద్రాసు కార్పొరేషన్
2. ఎల్. ఆర్. కోదండరామ పిళ్ళె
[illegible] గ్రామం, ఒంగోలు తాలూకా, గుంటూరుజిల్లా. ఎల్.ఆర్. కోదండరామపిళ్ళెకి:
ఇందు మూలమున తెలియపరచున దేమనగా, మద్రాసు సిటీ సివిల్ కోర్టు [illegible] 391 ఆఫ్ 41 లో ఇ. పి. 217/55 లో [illegible] ఈ సందర్భంలో [illegible] ఉత్తరువులు జారీ చేయబడిందిగాన [illegible] పిటీషనరు ఒక పిటీషను కోర్టులో దాఖలు చేయగా సదరు పిటీషను 7—11—58 తేదీ కోర్టు వారిచే విచారింపబడును. 28—10—58 తేదీ ఆర్డరు ప్రకారం నోటీసు, [illegible] ఆర్డరు ఉత్తరువు చేయడమైనది. కే. శ్రీనివాసన్చే ఆఫిడవిట్ ఈ అప్లికేషను బలపరిచేందుకు దాఖలు చేయబడింది.
జె. సత్యనారాయణ,
పిటీషనరు తరఫు కౌన్సెల్.

కావలెను

వరంగల్లు జిల్లా మహబూబాబాద్లో ఇండియన్ ఎక్స్ప్రెస్, సండే స్టాండర్డు, స్క్రీన్, దినమణి, దినమణి కదిర్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వార పత్రికలను అమ్మేందుకు ఒక ఏజంటు కావలెను.
సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రప్రభ, మద్రాసు.

శ్రీకాకుళం జిల్లాలో వరదల బీభత్సం

బాధితులకు సహాయం చెయ్యాలని శాసనసభ్యుని సూచన

[illegible], అక్టోబర్ 29.—శాసన సభ్యులు శ్రీ [illegible] శ్రీకాకుళంజిల్లాలో జరిగిన వరద బీభత్సం గురించి యిలా తెలియచేస్తున్నారు:

"శ్రీకాకుళం జిల్లాలో పాలకొండ, [illegible] [illegible] పూరించుకున్నా, [illegible] రైతుల [illegible] ఈ వరద బీభత్సమును చూచిన వారి గుండెలు నెరికి [illegible] ఇది నెమ్మదిగానైన శ్రీకాకుళం జిల్లాకు తీరని నష్టమును తెచ్చింది.

"[illegible] కొంత నష్టం (పాంతము కొన్నిగా [illegible] [illegible] వరదలు [illegible] జిల్లా ప్రజలందరికి ప్రత్యేకించి విషాద పరిస్థితి కలిగించింది.

"నాగావళి నదీ తీర గ్రామములకింత [illegible] యొక్క [illegible] సంబంధించు లేదు. [illegible]

"శ్రీకాకుళం తాలూకా, చీపురుపల్లి తాలూకా, పాలకొండ తాలూకాలలోని సుమారు 50,000 ఎకరముల పల్లపు భూములు నాగావళి వరదలలో మునిగిపోయి [illegible] పాతపట్నం, టెక్కలి, సోంపేట, ఇచ్ఛాపురం తాలూకాలలోని పల్లపు ప్రాంతం [illegible] జిల్లాలో గల పెద్ద పెద్ద చెరువులు, చెరువులు కట్టలు తెగి [illegible] కలిగించినవి.

"పాలకొండ మొదలు మొదలగు [illegible] సుమారు 50 గ్రామాల వరకు [illegible] నాగావళి [illegible] పూర్తి [illegible]

"ఈ నాగావళి వరదకు జొన్నుగా చీపురుపల్లి తాలూకాలోని రెల్లిగడ్డ, పాలకొండ తాలూకాలోని [illegible] ఆ ప్రాంతీయ గ్రామములందరి [illegible] నాగావళి నది ప్రవాహంతో కలిసి జిల్లా కేంద్రమగు శ్రీకాకుళం పట్టణంలో ప్రవేశించి, [illegible] మిగులకుండా చేసింది. కలెక్టరేట్ [illegible] [illegible] కృష్ణా, [illegible] కొత్తపల్లి [illegible]

"[illegible] [illegible] శ్రీకాకుళం జిల్లా [illegible] రైతులు [illegible] కొనలేని [illegible]

"[illegible] ప్రభుత్వము వారు [illegible] ఉత్తరువు [illegible]

"[illegible] [illegible] రూపాయిల [illegible]

"ఈ [illegible] ప్రజలకు [illegible] [illegible] యుందు మూలముగా [illegible]."

జాతీయ సంపద అభివృద్ధికి శక్తివంచన లేకుండా సహాయం

—శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి ప్రబోధం

(మన విలేకరి)

[illegible], అక్టోబరు 31.—[illegible] ప్రతిహాల [illegible] సుమారు రు. 4800 కోట్లు [illegible] 4800 [illegible]

[illegible] కాంగ్రెసు సంఘ ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడిన సభకు శ్రీ గోపాలరెడ్డిగారు రాగానే శ్రీ పొట్లపాలు కోటారెడ్డిగారు మంత్రిగారిని పూలమాలాలంకృతులను చేశారు.

మునిసిపల్ చైర్మన్, జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ [illegible] ప్రారంభమైన [illegible] నెల్లూరుజిల్లా (కడప [illegible] డాక్టరు గోపాలరెడ్డిగారు గత 20 సంవత్సరాలుగా వివిధ రంగాలలో [illegible] [illegible] ప్రజా సేవకు సంబంధించిన కార్యాలయం [illegible]

శ్రీ గోపాలరెడ్డిగారు తమ ఉపన్యాసంలో [illegible] అభివృద్ధి [illegible] "అన్ని రాష్ట్రాల ప్రజలను [illegible] అందరినీ కలుపుకుని, ప్రభుత్వ నిర్మాణాలలో [illegible] [illegible] ప్రభుత్వం [illegible] ఇంకా ఇలా చెప్పారు:

"ఇటీవల ఢిల్లీలో ప్రపంచ బ్యాంకి సమావేశం జరిగింది. అందులో 60 రాజ్యాల ఆర్థిక ప్రముఖులు పాల్గొన్నారు. ఆ సంస్థకు అధ్యక్షుడు మిస్టర్ బ్లాక్, అధునిక పశ్చిమ జర్మనీ ఆర్థికవేత్త డాక్టర్ ఎర్హార్డ్ (ప్రభుత్వ [illegible] మన దేశంలోని వివిధ రంగాలలో జరుగుతున్న అభివృద్ధిని బహుముఖంగా ప్రశంసించి ఆసక్తిగా సహాయం చెయ్యడానికి అంగీకరించారు. మన రెండవ ప్రణాళిక [illegible] వ్యవసాయ రంగంలోను, పారిశ్రామిక రంగంలోను, వాణిజ్య రంగంలోను, ప్రతి ఒక్కరు భారత జాతీయ సంపద అభివృద్ధికి దీక్షలో కృషి చేసినప్పుడే మన భవిష్యత్తు [illegible] సంభవించలేదు. జాతి సంపద పెరగాలంటే ప్రతివాళ్ళూ [illegible] ఉత్పత్తిని పెంచడం అవసరం.

"ఇటీవల పంజాబురాష్ట్రానికి వెళ్ళినప్పుడు లూధియానా అను పట్టణంలో రకరకాల చిన్న పరిశ్రమల, కుటీర పరిశ్రమల అభివృద్ధిని గురించి అక్కడి కాంగ్రెసు వారు సగర్వంతో ప్రస్తావించారు. ఆ పట్టణం ఇండియాలోని "మాంచెస్టరు" అని చెప్పుకొంటారు. అలాగే బొంబాయి [illegible] [illegible] [illegible] 80 మంది రైతులుగా [illegible] [illegible] 1100 కోట్లు [illegible] 600 కోట్లు [illegible] రు. 500 కోట్ల విలువగల [illegible] రు. 20 కోట్ల విలువ [illegible] 100 కోట్లకు మించినా [illegible]

"[illegible]"

ఆహారోత్పత్తి లెక్కల వివరాలు

పునఃపరిశీలించదగునని శ్రీ రఘురామయ్యగారి అభిభాషణ

మంగళగిరి, అక్టోబర్ 30—భారత రక్షణ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కె. రఘురామయ్య గారు శ్రీ కాకాని వెంకటరత్నం (ఎం. ఎల్. ఏ.) శ్రీ ప్రగడకోటయ్య (ఎం. ఎల్. ఏ.) కృష్ణాజిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి అధ్యక్షులు శ్రీ [illegible] అత్యంత కోటయ్యగార్లతో కలిసి వచ్చారు.

శ్రీ దామర్ల రమాకాంతరావు (ఎం.ఎల్.ఏ.) కాంగ్రెసు పక్షాన శ్రీ వేమూరి నరసింహ స్వామి శ్రీ రఘురామయ్యగారికి పుష్పమాలలు వేశారు. [illegible] బాలభటు [illegible] పుష్పమాలలు సమర్పించారు. శ్రీ రఘురామయ్యగారు శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించి పూజలు చేసి, తీర్థ ప్రసాదములు స్వీకరించారు. గాంధీ పార్కులో శ్రీ దామర్ల రమాకాంత రావు గారి అధ్యక్షతన సభ జరిగింది.

శ్రీ డి. దశరథరామయ్య, శ్రీ వి. ఎస్. స్వామి, కాళంగి వెంకటరత్నం గార్లు శ్రీ రఘురామయ్యగారికి పుష్పమాలలు వేసి కాంగ్రెసు పరిస్థితులను గురించి చెప్పారు. కాంగ్రెసు తరఫున శ్రీ గోలి వీరాంజనేయులుగారు స్వాగతమిచ్చారు. మంగళగిరి లక్ష్మీనృసింహక్షేత్రమును అఖిల భారత యాత్రిక స్థలముగా ఏర్పాటుచేయవలసిందని రక్షణశాఖ మిలిటరీ సిబ్బందికి నేనేత వస్త్రములు ఏర్పాటు చేసి నేనేత పరిశ్రమాభివృద్ధికి అవకాశము కల్పించవలసింది. ఆహారపదార్థములు ధాన్యంమీద ఉత్పత్తిదారులు నుంచి కొనుగోలుచేయు వారివద్దనే సేల్సుటాక్సు వసూలు చేయు ఏర్పాటు చేసి మిగతా వారివద్ద సేల్సు టాక్సు వసూలు చేయుట ఆపివేయించవలసిందని, మంగళగిరిలో స్టేటు బ్యాంకి పెట్టి ఏర్పాటు చేయించవలసిందని కోరారు. శ్రీ అక్కల కోటయ్యగారు యీ ప్రాంతములో హెచ్చు పంటలు పండించుటకు ఎరువులు బాగానవసరమవుటకు ఈ ప్రాంతములలో ఎరువులఫ్యాక్టరీ నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు పూనుకొన వలెనని కోరారు.

శ్రీ కె. రఘురామయ్యగారు మాట్లాడుతూ, "మన దేశంలో ఉత్పత్తి అగు ఆహార పదార్థములు ధాన్యం లెక్కలు ప్రభుత్వమునకు సరిగా రావటం లేదు. ప్రభుత్వం అనుకున్నంత తరుగులేదని చాలా మంది చెప్పుకొను చున్నారు. ఆ విషయం విచారించ తగినదిగా కనపడుచున్నది, మనకంటె ఆహారసమస్యలో పాకిస్తాన్ పరిస్థితులు చాలా విషమముగా వున్నవి" అన్నారు.

ఆయన యింకా యిలా చెప్పారు:

"ప్రజాస్వామ్య సిద్ధాంతములకు వ్యతిరేక సిద్ధాంతములు కలిగిన పార్టీల వల్ల మన దేశ గౌరవ ప్రతిష్ఠలు పోకుండా ప్రజలు పూనుకొనవలయునని, ప్రజాస్వామ్య సిద్ధాంతములు బాగా అనుసరించుచున్న మన దేశమునకే ఇతరదేశములు కూడా అనుసరించుచునని విశ్వసించుచున్నాను. ప్రజలు దేశాభివృద్ధి పనులకు ప్రజాస్వామ్య ప్రభుత్వమునకు తోడ్పడాలి."

శ్రీ ప్రగడ కోటయ్యగారు, రైతులు రాజకీయములలో పాల్గొనుచుండేరే కాని ఆర్థికాభివృద్ధికి వ్యవసాయాభివృద్ధికి పాటుబడుట లేదు. రైతు సుఖజీవనముచేస్తేగాని చేతి వృత్తుల వారు సుఖ జీవనము చేయలేరు. రైతులకు సహకార సంఘాల ద్వారా ఋణాలు యిచ్చుటకు కోట్ల రూపాయిలు కేటాయించు వారు ప్రభుత్వం వారు. కాని పేద రైతులకు ఋణములు లభించుట లేదు. క్రమంగా పేద, మధ్య రకం రైతులకు ఋణాలు అందునట్లు ఏర్పాటుచేసి రైతుల అభివృద్ధి, అధికోత్పత్తి జరుగునట్లు ప్రభుత్వం వారు చూడాలి. రైతులు చేతివృత్తుల వారు తయారుచేయు వస్తువులు కొనవలయునని చేతి పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడాలి" అని కోరారు.

శ్రీ కాళంగి వెంకటరత్నం (మాజీ పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు) గారి అభినందనములతో సభ ముగిసింది.

డాక్టర్ ఏ. గోపాలకృష్ణమూర్తిగారి ఇంటిలో జరిగిన విందులో పాల్గొని శ్రీ రఘురామయ్యగారు విజయవాడ వెళ్లారు.

నెల్లూరు పట్టణ మధ్యభాగంలో శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు (ఎం. పి.) ఇచ్చిన 14,000 రూపాయల విరాళంతో నూతనంగా నిర్మించబడిన శ్రీ సాయిబాబా మందిరంలో గత 22 వ తేదీన సం ప్రోక్షణ, శ్రీ బాబా చిత్రపట స్థాపన జరిగినవి. ముందు చిత్రపటం వూరేగింపుతో మందిరం వద్దకు తీసుకొనిపోబడింది. ఈ సందర్భమున దాదాపు 2,000 మంది బీదలకు అన్నదానం చేయబడినది.

శ్రీ లక్కావఝుల వెంకటేశ్వర్లుగారికి సత్కారం

విజయవాడ, అక్టోబరు 20.—శ్రీ గోపాల కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ యజమానులు రాజవైద్య శ్రీ లక్కావఝుల వెంకటేశ్వర్లు (విజయవాడ) గారికి, ఆంధ్రప్రదేశ్ అడ్వొకేట్ జనరల్ శ్రీ దువ్వూరి నరసరాజుగారు స్వర్ణపతకం బహూకరించారు.

ఈ సందర్భంలో యిటీవల హైదరాబాద్ నగరంలో జరిగిన సన్మాన సభకు పోలీసు కమీషనరు, శ్రీ ఎస్. విజయరంగంగారు, ప్రముఖ న్యాయవాదులు, నగర ప్రముఖులు వచ్చారు.

శ్రీ నరసరాజుగారు శ్రీ వెంకటేశ్వర్లుగారిని సభాసదులకు పరిచయం చేస్తూ శ్రీ వెంకటేశ్వర్లుగారు ఆయుర్వేదౌషధాల తయారీ పట్ల [illegible] శ్రద్ధాసక్తులను సభవారికి తెలియపరిచారు. శ్రీ వెంకటేశ్వర్లుగారు శాస్త్రీయ పద్ధతులతో ఆయుర్వేదౌషధాలు తయారుచేస్తూ ఆయుర్వేదము నందు ప్రజాదరణం పెంపొందుటకు, వాటి ప్రాశస్త్యం కాపాడుటకు ఎక్కువ కృషి చేశారన్నారు. ఈ విధంగానే ఆయుర్వేదౌషధాల తయారీలో ఇతోధిక శ్రద్ధాసక్తులను ఫార్మసీల యజమానులందరు చూపినచో పాశ్చాత్య ఔషధముల వ్యామోహం ప్రబలిన రోజులలో కూడా ప్రజా దృష్టి ఆయుర్వేదౌషధముల వైపు మరలగలదని, ఆ విధంగా శాస్త్రీయ బోధాలు తయారుచేసి, శాస్త్రీయ చికిత్సలు చేసి, ఆయుర్వేద ఔన్నత్యమును నిలబెట్టవలెను, ప్రజాహ్లాదయమును చూరగొనవలసిన బాధ్యత ఫార్మసీలవారి యందును, ఆయుర్వేద వైద్యుల యందును వుందని సూచించారు. మరికొందరు ప్రముఖులు కూడా శ్రీ వెంకటేశ్వర్లుగారికి ఔషధాలతయారు చెయ్యడంలో గల నైపుణ్యాన్ని ప్రశంసించారు.

అనంతరం శ్రీ నరసరాజుగారు శ్రీ వెంకటేశ్వర్లుగారికి స్వర్ణపతకం బహూకరించి సన్మానించారు.

తమకు జరిగిన సన్మానానికి శ్రీ వెంకటేశ్వర్లు గారు ఉచిత రీతిని జవాబు చెప్పిన తరువాత సభ ముగిసింది.

నెల్లూరులో భారత, భాగవత మహోత్సవాలు

నెల్లూరు, అక్టోబర్ 24—శ్రీ మదన మోహన వాలమయ సాహిత్య మండలి (మహాలక్ష్మి పేట) ఆధ్వర్యాన ఈ నెల 19, 20, 21 తేదీలలో విజయదశమి మహోత్సవాలు జరుపబడినవి.

తొలి రోజు 'ఆంధ్ర మహాభారత మహోత్సవం' సందర్భంలో శ్రీ పోలూరు హనుమజ్జానకిరామశర్మగారు అధ్యక్షత వహించగా, శ్రీ జి. సి. వి. రమణరావు, శ్రీ ఆకెళ్ల అచ్యుతశాస్త్రిగారలు ప్రసంగించారు.

ఉదయం సంస్కృతంలో పోటీలు జరుపబడినవి. రెండవ రోజు శ్రీ ఉడాలి సుబ్బరావు శాస్త్రిగారి అధ్యక్షత క్రింద 'ఆంధ్ర మహాభాగవత మహోత్సవం' జరిగినప్పుడు శ్రీ కె. ఎస్. రామానుజాచార్యులుగారు పోతన కవితా ప్రాశస్త్యం గూర్చి ప్రసంగించారు. అంతకు ముందు ఆంధ్రమున పోటీలు నిర్వహించబడినవి.

చివరి రోజు విజయదశమి మహోత్సవ సందర్భమున కాళిదాస జయంతి, మండలి తృతీయ వార్షికోత్సవం శ్రీ ధరణికోట వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షత క్రింద జరిగినది. ఈ సందర్భంలో కవితాగోష్ఠి, చిత్రలేఖనం, ఆటల పోటీలు ఏర్పాటు చేయబడినవి. అడిషనల్ జిల్లా జడ్జి సతీమణి శ్రీమతి రాజేశ్వరమ్మగారు బహుమతులు పంపిణీ చేశారు.

బస్సు ప్రమాదంలో ఇద్దరి మరణం; 28 మందికి గాయాలు

రాయచోటి సమీపంలో దుర్ఘటన

కడప, అక్టోబర్ 30—[illegible] 28 [illegible] రాయచోటి [illegible]

ఈ ప్రమాదంలో [illegible] 28 మందికి గాయాలు [illegible]

గాయపడిన [illegible] రాయచోటి ఆస్పత్రిలో చేర్పించారు. [illegible] (ప్రభ)

స్త్రీపై పోలీసుల అత్యాచారం

తక్కోలి గ్రామంలో

కడప, అక్టోబర్ 30—[illegible] తక్కోలి గ్రామస్థురాలిని ఆ [illegible] నుండి వేరు చేసి ఇద్దరు కానిస్టేబుల్సు స్త్రీపై అత్యాచారం జరిపినట్లు సమాచారం అందింది. ఆ స్త్రీ కడప ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చబడింది. జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఇంక్వయిరీ చేస్తున్నారని [illegible] వర్తమానం అందింది. విచారించబడుతున్నదని తెలిపారు.

* * * *

కడపలో ఒక హెడ్ కానిస్టేబిల్ ఇటీవల ఒక బాలికను బలవంతంగా చెరిపి, ఆ పిల్ల ఆస్పత్రిలో మరణించిందని వర్తమానం చేరింది. హెడ్కానిస్టేబిల్ అరెస్టు చెయ్యబడినాడు. కేసు దర్యాప్తు జరుగుతున్నది.

సర్ మేహ రామేశంగారికి హైకోర్టు న్యాయవాదుల జోహార్లు

హైదరాబాద్, అక్టోబర్ 30—ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం వారు నిన్న ఇక్కడ జరిగిన అత్యవసర సర్వ సభ్య సమావేశంలో మద్రాసు హైకోర్టు మాజీ న్యాయమూర్తి సర్ మేహ రామేశం గారి మృతికి సంతాపం ప్రకటించి, ఆయన కుటుంబానికి తమ సానుభూతి తెలియజేస్తూ తీర్మానించారు. అడ్వకేట్ — జనరల్ శ్రీ డి. నరసరాజు గారు మాట్లాడుతూ శ్రీ రామేశం గారి గుణగణాలను ప్రశంసించారు.

కడపకుందూరు—పేటపాలెం మధ్య జంట రైలు మార్గం

నిర్మాణం పూర్తి అయిందట

[illegible], అక్టోబర్ 28—[illegible] రైల్వే స్టేషను మధ్య (సుమారు [illegible]) జంట రైలుమార్గం నిర్మాణంపూర్తి అయింది.

[illegible] రాకపోకలు [illegible] సుమారు 13 మైళ్ళు [illegible] ప్రారంభించబడి [illegible]

[illegible] ఎస్. కె. రెడ్డి, సి. యం. [illegible] డివిజనల్ [illegible] ఎ. యస్. టండన్ [illegible] నిర్మాణం జరిగింది.

[illegible] రైల్వే స్టేషను వద్ద 1950 లో జంటరైలు నిర్మాణం ప్రారంభించబడినది.

* * * *

[illegible] మునిసిపల్ హైస్కూలులో ఇటీవల అంతర్జాతీయ దినోత్సవం జరుపబడింది. శ్రీ [illegible] గారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ సి. ఎ. యస్. శాస్త్రిగారు నాటి ప్రాముఖ్యమును గురించి ఉపన్యసించారు.

* * * *

[illegible] బ్లాక్ డెవలప్మెంట్ ఆఫీసర్సు, ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు ప్రధాన పంటల ప్రాముఖ్యం గురించి ప్రచారం చేస్తున్నారు. నవీన పద్ధతులతో తయారు చెయ్యబడుచున్న ఎరువులను, ఉపయోగించవలసిన రైతాంగమునకు కలుగగల లాభములు, అధికాహారోత్పత్తిని గురించి చెబుతున్నారు.



ప్రీమియర్ మోటార్



ప్రీమియర్ ఎలక్ట్రిక్ మోటార్లు
1 నుంచి 20 హా. ప. సైజులలో దొరకును.
ప్రీమియర్ స్టార్టర్లు & స్విచ్చిలు కూడ ఇప్పుడు లభించును.
ప్రతిచోట ఏజంట్లు కావలెను.

ఫోన్ 230
త.పె.210
తంతి: ప్రీమియర్

కోయంబత్తూరు ప్రీమియర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్
34, శివనాశి రోడ్ --- కోయంబత్తూరు.
ఫ్యాక్టరీ: పటేల్ రోడ్-కోయంబత్తూరు

(బ్రాంచిలు:
32-B టవున్ హాల్ రోడ్, మధుర — 169 పాండీ రోడ్-విలుప్పురం
ఫోను: 757 ఫోను: 63

శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి

51, మం...పేట) అనాలోపి, నెల్లూరు. స్థాపితం-1950.

నవంబరు 1 వ తేదీనుండి తెలుగా క్లాసులు ప్రారంభం

ఆంధ్ర మెట్రిక్, ఎస్. ఎస్. ఎల్. సి. (అన్ని సబ్జక్టులు), పి. యు. సి. (ఇంగ్లీషు)

ఈ శిక్షణ ట్యుటోరియల్ ఆధ్వర్యములో కూడిన మంచి శిక్షణ ఇవ్వబడును హిందీ కూడ నేర్పబడును. హాస్టలు వసతి కలదు. బాలికలకు ప్రత్యేక తరగతులు.

ప్రిన్సిపాల్:— డి. శ్రీనివాసరావు (ప్రిన్సిపాల్)



పండుగకు తగిన కాలక్షేపం

పండుగ రోజులలో కులాసాగా కాలక్షేపం చేయటానికి అనేక రకాల చక్కని ఫిలిప్స్ రేడియోలున్నవి. రంగు రంగుల కాంతులిచ్చే ల్యాంపులు మీ ఇంటికి శోభను చేకూర్చగలవు.



బిఐ 67E/యూ 4 వాల్వులు ప్యాకెట్ తో పనిచేస్తుంది 5 వాల్వులు ఎసి/డిసి, 2 వేవ్ బ్యాండ్లు, రు. 195/- నికరం.



బిఐ 66A/యూ 5 వాల్వులు ఎసి కేవలం ఎసి/డిసి, 4 వేవ్ బ్యాండ్లు, రు. 575/- నికరం.



బిఐ 656యు 7 వాల్వులు ఎసి/డిసి 6 వేవ్ బ్యాండ్లు, రు. 725/- నికరం.

ఇన్‌ఫ్రాఫిల్ రు. 45/-, రు. 55/- నికరం.

ధరలన్నీ ... అదనం

ఫిలిప్స్
కాంతికి, సంగీతానికి

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్ PH 86

హైదరాబాద్ హిందీ ప్రచార సభ

మధ్యమ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, అక్టోబర్ 31— హైదరాబాద్ హిందీ ప్రచార సభ గత సెప్టెంబర్‌లో నిర్వహించిన మధ్యమ పరీక్షా ఫలితాలు క్రింద ప్రకటిస్తున్నాము.

(ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనవారు క్రింది వారు:— శ్రీకాంత దత్తాత్రేయ దేశపాండే, [illegible](560). [illegible] ఆలీ— [illegible] —ఖానా, గుల్బర్గా (1634), ఎయ్యిద్ ముబారక్ అలీ షా, [illegible] బాద్‌షాహీర్(1354). ప్రాణే శాచార్య ఏల్లూర్ కుస్తగి(72).

ఫస్టు క్లాసు: 65 72 233 306 323 26 35 44 489 522 60 64 67 86 99 759 77 805 22 1034 42 50 73 1241 1354 80 14 19 45 98 1532 35 1624 30 34 1766 68 89 1837 50.

సెకండ్ క్లాసు: 2 5 9 13 16 19 23 37 41 42 45 50 51 52 53 55 56 57 58 64 66 69 70 76 77 101 05 07 09 11 12 13 14 15 16 25 30 31 37 40 41 45 46 50 51 52 53 73 83 91 95 200 07 30 32 34 35 36 37 44 46 47 48 50 70 75 83 84 87 93 97 99 304 15 28 33 38 46 47 49 51 52 53 56 57 65 67 76 86 89 94 95 97 403 23 43 45 49 60 66 70 71 72 74 75 80 81 82 88 90 94 97 500 10 12 13 14 16 17 18 19 25 29 31 34 39 40 41 45 46 48 55 56 57 61 65 69 71 87 88 89 93 96 97 98 605 06 14 17 22 23 24 28 45 706 08 52 53 55 56 71 72 74 75 79 81 97 808 16 21 27 40 905 07 08 09 30 43 64 65 93 97 1000 21 24 26 27 29 30 32 40 41 72 73 87 91 1129 38 49 51 71 74 80 81 86 95 1215 46 50 69 72 73 80 87 1324 36 42 49 50 55 59 60 62 77 79 93 1406 17 24 25 28 46 47 48 54 57 61 63 71 72 75 82 86 1501 03 05 07 18 20 21 24 25 27 28 31 36 39 40 41 46 49 56 59 63 72 80 82 88 90 1601 09 19 26 27 32 38 43 53 54 56 59 60 63 73 85 90 94 1701 02 05 12 24 28 32 37 39 50 65 67 74 75 78 81 85 89 94 1814 35 38 70 75 77.

థర్డ్ క్లాసు: 1 4 8 11 14 15 20 21 25 28 29 31 32 34 36 38 39 42 44 47 49 54 59 60 61 62 71 73 79 80 83 84 85 86 96 104 06 17 20 21 22 23 24 26 33 34 36 38 43 44 47 48 49 58 59 61 62 63 64 66 67 70 74 77 82 85 86 89 92 93 98 209 10 13 21 27 28 29 31 38 40 42 43 51 52 53 54 57 58 60 63 64 65 68 69 74 76 77 79 81 86 88 89 90 95 96 300 02 03 05 07 08 10 13 17 18 19 25 27 30 32 39 41 42 43 55 58 59 61 62 63 66 70 78 79 80 81 82 84 85 90 92 96 98 401 08 10 11 12 15 17 18 20 24 26 27 32 35 36 44 47 48 50 51 52 61 63 64 65 67 69 73 76 77 84 91 95 96 515 23 24 26 27 30 32 33 36 37 38 42 43 47 51 52 53 54 66 68 70 91 92 94 95 602 03 04 07 08 09 10 11 12 13 15 16 20 21 26 27 29 36 41 44 46 50 61 62 63 65 82 84 85 90 96 700 01 02 04 05 07 09 13 16 19 22 26 28 29 31 33 38 40 42 45 49 51 58 62 63 64 65 67 69 70 78 82 87 91 92 93 94 99.

803 09 13 14 18 23 25 26 29 31 33 34 37 41 50 54 57 64 68 72 73 75 80 81 83 85 86 87 88 89 90 94 97 98.

901 10 11 12 13 14 17 18 22 26 26 [illegible] 27 29 33 34 37 38 39 41 45 50 51 54 55 56 57 59 61 63 67 74 75 79 80 83 84 86 90 95 98 99.

1001 02 04 06 10 11 12 16 17 20 23 25 28 35 37 39 43 44 48 49 51 53 54 55 56 57 64 65 67 75 76 80 81 84 89 93 94 95 97 98.

1101 04 06 11 13 24 28 35 36 37 40 42 43 48 50 52 53 54 59 62 63 65 67 68 72 75 76 77 78 84 85 88 93 96 98.

1202 10 18 26 33 34 35 36 37 48 52 54 55 56 57 63 64 65 68 71 74 78 81 84 88 89 90 92 98 99.

1303 05 06 07 08 12 14 15 33 34 35 39 41 52 53 56 58 65 67 71 75 78 83 84 96.

1400 07 18 21 22 23 26 27 30 33 35 38 42 49 53 55 58 59 60 62 64 65 68 69 70 74 76 79 83 85 89 93 97 99.

1500 04 06 07 [illegible] 09 10 12 13 14 16 17 23 26 29 30 33 35 38 43 47 48 51 52 53 57 58 60 61 65 66 73 78 79 84 85 86 87 89 91 94 96 97.

1602 04 06 08 17 18 20 21 22 23 31 33 37 40 41 44 45 47 49 50 51 52 55 61 62 64 66 71 72 81 82 87 98.

1703 06 09 14 15 26 27 33 35 42 43 47 55 56 57 61 73 86 91 95 97 98.

1801 02 06 07 10 29 30 40 41 48 49 54 58 59 60 61 66 71 76.

బొంబాయి, మైసూర్ సరిహద్దు వివాదంలో తీవ్ర పరిణామం

మైసూర్‌లో ఐదుచోట్ల సత్యాగ్రహం ప్రారంభానికి మహారాష్ట్ర సమితుల ఏర్పాటు

కొల్హాపూర్, అక్టోబర్ 30— బొంబాయి, మైసూర్ రాష్ట్రాలమధ్య సరిహద్దు వివాదాల ఫలితంగా సంయుక్త మహారాష్ట్ర సమితి, మహారాష్ట్ర ఏకీకరణ సమితుల వలంటీర్లచే మైసూర్ రాష్ట్రంలో అయిదుచోట్ల రేపటినుంచి సత్యాగ్రహం జరిపించడానికి సరిహద్దు వివాద కార్యాచరణ సంఘం తుది ఏర్పాట్లు చేసింది.

బొంబాయి సరిహద్దుకు చేరువగా మైసూరు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలను తిరిగి బొంబాయి రాష్ట్రానికిచ్చివేయాలన్న ఆందోళన ఏరంగానే ఈ సత్యాగ్రహం ప్రారంభించబడుతూ ఉంది. ఈ ప్రాంతాలలోని ప్రజలలో అధిక సంఖ్యాకులు మరాఠీ భాషనే మాట్లాడుతారట.

సరిహద్దు వివాద కార్యాచరణ సంఘం నేటి సమావేశంలో నవంబర్ మాసంలో సత్యాగ్రహోద్యమ నిర్వహణ పథకాన్ని నిర్ణయించింది. ఆరుగురు వలంటీర్ల వంతున, యిక్కడ నుంచి అయిదు చోట్లు— బెల్గాం, ఖానాపూర్, నిపాణి, కార్వార్, షలాపేలకు పంపబడుతూ వుంటారు. ఈ అయిదు చోట్లు మైసూరు రాష్ట్రంలోనే వున్నాయి.

ఈ ఉద్యమం శాంతియుతంగా కొనసాగించబడగలదని, అందులో పాల్గొనేవారు అహింసకు సత్యానికి కట్టుబడి వుండగలరని సమితి నాయకులు అన్నారు.

సమితిలోని ప్రముఖ నాయకులు శ్రీ ఎస్. ఎం. జోషి, శ్రీ దత్తా దేశముఖ్, డాక్టర్ సర్వానే ఎంటివారు సత్యాగ్రహం ప్రారంభ సమయంలో శాంతికి భంగపాటు కలగకుండా చూసే నిమిత్తం రేపు బెల్గాం కు రాగలరని కార్యాచరణ సంఘం ఏర్పాటుగా అన్నారు. రేపే బెల్గాంలోని కస్బాపేటలు కూడా ఒక పూరేగింపు ఏర్పాటు చేసివుండడమే దీనికి కారణం.

భూదానోద్యమ నాయకుడు శ్రీ గోవిందరావు దేశ్‌పాండే సూచించిన విధంగా మహారాష్ట్రులు, కన్నడిగులు చేసే సమిష్టి ప్రకటనలో సంతకం చెయ్యడానికి కూడా సరిహద్దు వివాద కార్యాచరణ సంఘం అంగీకరించింది.

రేపు సత్యాగ్రహం తలపెట్టిన అయిదు కేంద్రాల లోను హర్తాళ్ జరపాలని, ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే బస్సులను బహిష్కరించాలని కూడా సమితులు ఆదేశించాయి.

ముఖ్యమంత్రి నిరసన

బొంబాయి, మైసూరుల మధ్య సరిహద్దు వివాదాలు శాంతి సామరస్యపూర్వకంగా పరిష్కారం కాగల అవకాశాలు యిటీవల హైదరాబాద్‌లో జరిగిన అఖిలిండియా కాంగ్రెసు కమిటీ సమావేశానికి విమ్మట వెచ్చిన సమయంలో చేస్తున్న ఈ ఆందోళన ప్రయత్నాలను తాను హర్షించజాలనని బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు.

బెల్గాం, మరికొన్ని ప్రాంతాలు బొంబాయికి తిరిగి అప్పగించబడాలన్న మహారాష్ట్ర ఏకీకరణ సమితి వాదాన్ని వ్యతిరేకిస్తున్న బెంగుళూరులోని కర్ణాటక సరిహద్దు ప్రాంతాల కార్యాచరణ సంఘం నేడు ఈ సత్యాగ్రహ సమయంలో కన్నడిగుల ప్రయోజనాల రక్షణకై బెల్గాం దగ్గరనే వున్న హైలహూంగళ్‌లో ఒక శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నదని ఆ సంఘం ప్రతినిధి నేడు బెంగుళూరులో పేర్కొన్నాడు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జెట్టి సరిహద్దు పొడుగునా శాంతిభద్రతల రక్షణకు ప్రభుత్వం అప్పుడే చర్యలు తీసుకొన్నట్లు సంఘం రాయబార వర్గానికి హామీ యిచ్చాడని కూడా వివరించాడు.

ఇదే సమయంలో బెల్గాం మునిసిపల్, కంటోన్మెంట్ సరిహద్దులలో సభలు, వూరేగింపులు నేటి నుంచి 15 రోజులపాటు జరపరాదని ఒక ఉత్తరువు చేశారు.

ఈ ఉత్తరువు దృష్ట్యా మహారాష్ట్ర ఏకీకరణ సమితి బెల్గాంలో రేపు ఉదయం ఏర్పాటు చేసిన సమావేశం రద్దు చేసి, మునిసిపల్ హద్దులు వెలుపలనే సత్యాగ్రహం చేసే రెండు వలంటీర్ల బట్టలను గౌరవించడానికి నిర్ణయించుకొన్నట్లు నేడు యిక్కడ ప్రకటించబడింది.

శ్రీ మాధవరావు బగళ్, శ్రీ గజాననరావు ఘట్కాండేల నాయకత్వంలో ఆరేసిమంది వంతున రెండు బటు రేపు సత్యాగ్రహం జరుపుతాయి.

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబర్ 1—

	రు. నయా పైసలు
వెండి 100 తులాలు రెడీ	185-62
" " " ఫార్వర్డ్	186 12
మైసూరు బంగారం రెడీ	112-00
సవరను	74-00

న్యూయార్క్ ప్రత్తి (డిసెంబర్)

న్యూయార్క్, అక్టోబర్ 31—

నేటి క్లోజింగ్	...	36.26
నేటి ఓపెనింగ్	...	36.27

ఆంధ్రప్రదేశ్, మైసూర్ రాష్ట్రాల మధ్య రోడ్డు రవాణాలు

అభివృద్ధి చెందాలని సూచన

మద్రాసు, అక్టోబర్ 31— ఆంధ్రప్రదేశ్ [illegible] శ్రీ వై. [illegible] శ్రీ ఎస్. ఆర్. [illegible] అధ్యక్షత [illegible] బుల్ పల కో—ఆపరేటివ్ [illegible] సవరించాలని [illegible] సంబంధించిన ఆర్థిక వ్యవహారాలలో [illegible] వారినే ప్రాంతీయ [illegible] వేయాలని కూడా అన్నారు.

[illegible] చెందిన శ్రీ ఎస్. [illegible] సంబంధించిన [illegible] రవాణా వ్యాపారం [illegible] వ్యాఖ్యానం చేయడం జరుగుతోంది. [illegible] గ్రామీణ ప్రాంతాలలో మోటారు రవాణాలు ప్రోత్సహించాలని, ట్రాక్టర్లు, ట్రైలర్లను పన్ను నుండి మినహాయించాలని కూడా ఆయన సిఫార్సు చేశారు.

ఆంధ్ర, మైసూరు రాష్ట్రాల మధ్య రవాణా అభివృద్ధి చేయడం అవసరమని, ఆంధ్ర ప్రభుత్వం ప్రతినిధులు శ్రీయుతులు సయ్యద్ దాలీ, రామేశం ఈవేళ సభ్యావ్యాం సంఘం ఎదుట మాట్లాడుతూ చెప్పారు. అంతర్రాష్ట్రీయ సర్వీసులపై ఒక్కచోట మాత్రమే పన్ను వేయాలనే మైసూరు ప్రభుత్వం ప్రతిపాదన ఆంధ్ర ప్రదేశ్ అంగీకరించిందని వారు తెలియజేశారు. రాష్ట్ర రవాణా సంస్థలో తమకు కూడా ప్రాతినిధ్యం కావాలని రైల్వేలు కోరాయని, అట్టి ప్రాతినిధ్యం కల్పించినట్లయితే రోడ్డు రవాణా అభివృద్ధికి ఆటంకం కలుగవచ్చును కాబట్టి అందుకు తాము విముఖులమని తెలియజేశారు. నాలు గైదు జిల్లాలను కలిపి ఒక ప్రాంతంగా పరిగణించి ప్రాంతీయ రవాణా అధికారుల్ని జిల్లా రవాణా అధికారులుగా ఉంచినట్లయితే జిల్లాల మధ్య రవాణా విషయాలలో వస్తున్న కొన్ని చిక్కులు తొలగిపోవచ్చు అని వారన్నారు.

మద్రాసు ప్రభుత్వ రవాణా కమీషనరు, శ్రీ ఆర్. ఎం. సుందరం (ఐ. ఏ. ఎస్.), అంతరంగిక శాఖా కార్యదర్శి, శ్రీ యస్. కె. చెట్యూర్ (ఐ. సి. ఎస్.), అంతరంగిక శాఖా అసిస్టెంటు సెక్రటరీ శ్రీ తణికాచలం సంఘాన్ని ఉదయం కలుసుకున్నారు.

ఈవేళ ఈ సంఘాన్ని ఈ క్రింది వారు కూడా కలుసుకున్నారు :—శ్రీ రఘుపతి రావు, (రోడ్డు రవాణా సంస్థ, మద్రాసు), శ్రీ కె. సి. కె. మీనన్ (కేరళ రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షులు), శ్రీ జె. బాబ్జిరరావు (రవాణా సమాచారమ్ సంపాదకుడు, విజయవాడ.)

850 తులాల గంజా స్వాధీనం

పొన్నూరు సమీప గ్రామంలో ఏడుగురి అరెస్టు

నెల్లూరు, నవంబర్ 1—పొన్నూరుకు మూడు మైళ్ల దూరంలో వున్న పీరవనంలో సుమారు 850 తులాల గంజా పోలీసువారు స్వాధీనం చేసుకున్నారు.

ఆ గ్రామంలో గంజా విస్తారంగా విల్వచేసి, ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నట్టు అనుమానించబడుతున్నది. పోలీసు సబిన్‌స్పెక్టర్ శ్రీ ముక్కామల వెంకటరావుగారు ఈ విషయంలో పట్టుదలతో, వేర్పుగా పనిచేసి, గంజా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంలో ఏడుగురు అరెస్టు చెయ్యబడ్డారు. వారిలో ఒక స్త్రీ కూడా కలదు.

ఇండియాలో కార్మిక్యాల్ రీసికరణ చతుర్థ వార్షికోత్సవం శనివారంనాడు జరుపబడిందని కార్మిక్యాల్ వార్త.

1958 నవంబర్ 2, ఆదివారం
విలంబినామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ పంచమి
పంచమి ఉ॥ 7-15 గంటలవరకు
ఆరుద్ర ప॥ 3-11 గంటలవరకు
వర్జ్యం రా॥ 3-44 నుంచి 5-24 గం. వరకు

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 1—

	రు. అ. పై.
వెండి 100 తులాలు రెడీ	187-12-0
వెండి100తులాలు ఫార్వర్డ్	188-12-0
బంగారు రెడీ	110-10-0
,, ఫార్వర్డ్	110-10-0
సవరను	71-8-0

ఆదోని మార్కెట్

ఆదోని, నవంబర్ 1—

వేరుశెనగ:—గింజలుపుట్టి	177-0-0
పీనట్ (గుత్తి)—	6-13-3
కోరమాండల్	6-12-3

వేరుసెనగనూనె: రెడీ 16 83, నవంబర్ 15-32, డిసెంబర్ 14-37, జనవరి 14-31.

వేరుసెనగ పిండి: టన్ను రు. 290-0-0.

వివణి వీథి

నవరసు రేటు

మద్రాసు, నవంబర్ 31—

	రు. అ. పై.
నవరసు చిల్లరధర	73- 8-0
పాట్నా బంగారం	112 4-0
మూసా బంగారం	110-12-0
వెండి 100 తులాలు	191-0-0
వెండి తులం 1-కి	1-15-0

వేరుసెనగ గింజలు

(531 పౌండ్లు) కొత్త పంట 190
మొత్తం వెల రెడీ ధరం 1½
ఎక్సైయిజు డ్యూటీ రు 25/-
వేరుసెనగనూనె బజారు ధర:—
3% ఎస్. ఎఫ్. ఎ. రెడీ (పన్నులతోసహా) 354.00
ఆముదం 500 తిరుపత్తూరు 330 [illegible] గోతులతో
కొబ్బరినూనె 37½ పౌండ్
ఏం. ఏ. బ్లెండ్	40.50
ఆరోస్ బ్లెండ్	39.50

పంచదార
(సేల్స్‌టాక్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా (2 కస్సు))
సామర్లకోట	రు. 106.25
ఉయ్యూర్	రు. 106.00



డిస్ట్రిబ్యూటర్లు :— మోడరన్ ట్రేడ్ ప్రమోటర్స్,
42, లింగిచెట్టి వీధి, మద్రాసు. గాంధినగర్, విజయవాడ.

వీధి దీపాల ఫిట్టింగులు

80/125 మరియు 250/400 వాట్
ఎం. వి. లాంపులకు అనువైనవి

ట్రేడ్ B మార్కు BALIGA

తయారు చేసినవారు:
బలిగ అండ్ కంపెనీ
పో. బా. నం. 279
మద్రాసు—1
Phone: 4340 Grams: WAFAX

పండుగకు కొనుగోలు



ఊపిరాడని తిరుగుడు అయితే అది
అనివార్యమైన హేండ్‌లూం హౌసును దర్శించడంతో అరంభమై అంత మవుతుంది!
మీ హృదయములకు సంతుష్టినిచ్చే మీ ఫాషనులకు సొయగములకు అనువైన
వివిధరంగులలోను డిజైనులలోను చేనేత వస్త్రములు అచ్చట దొరుకును!

ప్రత్యేక పండుగ ఆఫరు!
అన్ని నూలు గుడ్డలమీద రూపాయకు 12 న. పై. కుదరా యివ్వబడును.
అనేక రకాల చేనేత గుడ్డలకు ధరలు బాగా తగ్గించబడ్డవి.

హేండ్‌లూం హౌస్
221, డాక్టర్ దాదాభాయ్ నౌరోజీ రోడ్, బొంబాయి.
9, రత్తన్‌బజార్, మద్రాసు-3.

ఆల్ ఇండియా హేండ్‌లూం ఫాబ్రిక్సు మార్కెటింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
జన్మభూమి చేంబర్సు, ఫోర్టుస్ట్రీట్, బొంబాయి.

మా శాఖలన్నీ పైకొట్టి హేండ్‌లూం హౌస్ ఉ. 9-30 గం. నుంచి రా. 8-30 గం. వరకున్నూ ఆదివారాలలోను తెరచివుంటుంది.

[illegible] పారిశ్రామిక [illegible] [illegible] సమావేశానికి [illegible] ప్రాధ్యం, [illegible] వద్యబాను

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 248
4 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: సోమవారం
3-11-1958

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 308210

కార్మికుల పట్ల యజమానుల వైఖరికి ప్రధాని నెహ్రూ ఆగ్రహం

భోపాల్, నవంబరు 1—ఇక్కడికి సమీపంలో వున్న భారీ ఎలెక్ట్రికల్ యంత్ర సామగ్రిని ఉత్పత్తి చేసే ప్రాజెక్టును సందర్శించిన సందర్భంలో ప్రధాని నెహ్రూ అక్కడ కార్మికుల గృహాలు నిర్మింపబడినవా అని అడుగగా లేదని యజమానులు చెప్పగా, ఆయనకు వెంటనే కోపం వచ్చింది. 61 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మింపబడుతున్న ప్రాజెక్టుకు కంట్రాక్టర్లు కంట్రాక్ట్ మొత్తంలో నూటికి పదిహేనును కార్మికుల సౌకర్యం కోసం కేటాయించుకొని, కార్మికులకు గృహాలు ఎందుకు నిర్మించలేదని గట్టిగా ఆయన కేకలు వేశారు.

పాకిస్తాన్‌లో అనేకరకాల వస్తువుల ధరల కంట్రోల్

ఉత్తరువును ధిక్కరించినవారికి 14 ఏళ్లదాకా శిక్షలు విధించే అవకాశం

కరాచీ, నవంబర్ 1—

పాకిస్తాన్ ప్రెసిడెంట్ జనరల్ అయూబ్‌ఖాన్ దిగుమతి చేయబడిన వస్తువులు, దేశంలో ఉత్పత్తి అయిన కొన్ని రకాల వస్తువులు, కొన్ని ఆహార పదార్థాల ధరలను కంట్రోల్ చేస్తున్నట్టు నేడు ప్రకటించాడు.

ఆరు రోజుల క్రితం ప్రెసిడెంట్ పదవిని స్వీకరించిన జనరల్ అయూబ్ ఖాన్ నేడు తొలిసారిగా రేడియోలో ప్రసంగిస్తూ ధరల కంట్రోలును అమలులోనికి తెస్తున్నట్లు ప్రకటించాడు.

పాకిస్తాన్ ప్రెసిడెంట్ బ్రాడ్‌కాస్టు పూర్తి కాగానే, ఏయే వస్తువులకు ఎంతెంత ధరలను కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందీ వివరిస్తూ సైనిక శాసనం కింద ఉత్తరువులు జారీ చేయబడినవి. నూలు, ఉన్ని, ఆర్ట్‌సిల్క్ వస్త్రాలు, గోధుమ, అపరాలు, దుంప నెయ్యి, వంట కుపయోగించే నూనెలు, పంచదార, ఇనుము, ఉక్కు, ఇనుప రేకులు, స్నోప్రింట్, షైన్సిల్క్స్, సిగరెట్లు, తేయాకు, షేవింగ్ బ్లేడ్లు, పెర్ఫ్యూమ్‌గంధాలు మున్నగునవి ఈ జాబితాలో కలవు.

నవంబర్ 17 వ తేదీ నుంచి ధరల కంట్రోలు అమలులోనికి వస్తుంది.

వాణిజ్య, పారిశ్రామిక వర్గాలకు ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ హెచ్చరిక చేస్తూ సైనిక శాసనం నిబంధనలు వెనుకటినుంచి అమలు జరపబడవని అన్నాడు.

ఇంతవరకు అక్రమంగా వ్యవహరిస్తున్నవారు తమ వైఖరిని మార్చుకోవడానికి ప్రభుత్వం అవకాశం ఇవ్వదలచినట్లు కూడా ఆయన అన్నాడు.

వస్తువులు, విదేశ ద్రవ్యమారకం, వాటికి సంబంధించిన వ్యవహారాలను గురించి త్వరలోనే ముఖ్యమైన నిబంధనలను పాకిస్తాన్ ఆర్థికశాఖ జారీ చేయనున్నది.

అక్రమంగా దాచుకొని ఉంచిన్న వస్తువులు అత్యధిక మొత్తాలుగా బయటపడినవి. అన్యాయంగా తాము దాచుకొన్న వర్తకులు తమ వద్ద గల నిల్వలను కూడా ప్రభుత్వానికి తెలియజేశారు. కాగా, నేడు ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంట్రోల్‌ను సక్రమంగా అమలు జరపడానికి బాగా అవకాశం వుంది.

అయితే, పాకిస్తాన్‌లో వ్యాపారం చేస్తున్న విదేశ వాణిజ్య సంస్థలపై ఈ కంట్రోల్స్ ఫలితం ఎలా వుంటుందో అప్పుడే చెప్పడం కష్టం.

వెనుకటి ఇంపీరియల్ టొబాకో కంపెనీ ప్రస్తుతం పాకిస్తాన్ టొబాకో కంపెనీ అన్న పేరుతో వ్యవహరిస్తూ దేశంలో సిగరెట్లను ఉత్పత్తి చేస్తూ వున్నది. ఇలాంటి అనేక విదేశపు వాణిజ్య సంస్థలు వున్నవి. ఇవి అత్యధిక లాభాలను ఆర్జిస్తూ తమ భాగస్తులకు విశేషంగా లాభాలను పంచిపెట్టుతున్నవి. ఇవి ఉత్పత్తి చేస్తున్న సరుకు అన్నింటికీ ధరలు నిర్ణయించడంతో దాని ఫలితం ఆ విదేశ కంపెనీలపై ఎలా వుండగలదో వేచి చూసి చెప్పవలసివుంది.

వాణిజ్య సంస్థలు, పారిశ్రామిక సంస్థలు లోగడ చేసిన అభిప్రాయం ఇప్పుడు సైనిక శాసనం ద్వారా చర్యలు తీసుకొనబడవని వివరిస్తూ సైనిక శాసనం అమలులోకి వచ్చినప్పటి నుంచి వాణిజ్య సంస్థలకు ఎలాంటి చిక్కులు కలిగించబడలేదని కూడా ప్రెసిడెంట్ బ్రాడ్‌కాస్ట్‌లో వివరించాడు.

కరాచీలో ప్రస్తుతం నెయ్యి, బంగాళాదుంపల ధరలు మిక్కుటంగా పెరుగుతూ వున్నవి. కాగా ధరలు కంట్రోల్ చేయబడి, అన్ని వస్తువులు ధారాళంగా దొరికితే, ప్రజలు సంతోషించగలరు. వాణిజ్య వర్గాలవారు లోగడ సంపాదిస్తున్న అత్యధిక లాభాలను తగ్గించవలసివున్నారు.

ఇప్పుడు నూటికి అయిదు వందల వంతుల దాకా వీరు లాభాలు సంపాదించుచున్నారు. కాని, సైనిక శాసనం ప్రకారం కొత్త పరిస్థితులలో ఉన్నప్పుడు వాణిజ్య వర్గాలు వ్యవహరించవలసి వుంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కొన్ని వస్తువులకు కంట్రోల్ ధరల ప్రకారం నూటికి అర్ధ రూపాయికి మించి లాభం సంపాదించడానికి వారికి అవకాశం వుండదు.

మరి కొన్నింటి మీద నూటికి 15 రూపాయల దాకా వర్తకులకు లాభం వుంటుంది. ధరలలో మొదటి రకం జాబితా కిందకు వచ్చే వస్తువులలో యంత్రాలు వున్నవి. వీటిమీద నూటికి అర్ధ రూపాయికి మించి లాభం తీయడానికి వీలు వుండదు. రెండవ రకం వస్తువుల జాబితాలో నిత్యజీవితావసర వస్తువులు వున్నవి.

వీటిమీద నూటికి 15 రూపాయలకు మించి లాభం తీయడానికి అవకాశం వుండదు. దుకాణదారు లందరు తమవద్ద గల వస్తువుల జాబితాలను, ఎంతెంత సరుకు వున్నదీ, వాటి ధరల వివరాలతో సహా అందరికి కనుపించేటట్టు బోర్డులు కట్టాల్సి. సరుకు ఎక్కువ వుంటే అక్రమ నిల్వల కింద బ్లాక్‌మార్కెట్ నేరం కింద వారు శిక్షకు లవగలరు. ఈ నేరాలు రుజువైనప్పుడు 14ఏళ్ల దాకా శిక్షలు విధింపబడవచ్చు.

తూర్పు పాకిస్తాన్‌లో వస్తువుల ధరలు

సైనిక శాసనం నిర్వహణాధికారి దర్యాప్తు

ఢాకా, నవంబరు 1—తూర్పు పాకిస్తాన్ సైనిక శాసనం నిర్వహణాధికారి మేజర్ జనరల్ ఉమ్రావ్‌ఖాన్ నేడు ఢాకా, జెస్సోర్, కోమిల్లా సేనానులను పిలిపించి, వారితో చర్చలు జరిపారు. కొత్త ప్రభుత్వం అమలు జరుపుతున్న చర్యలను గురించి వీరు సమీక్షించారు.

జనరల్ ఉమ్రావ్‌ఖాన్ నేడు ఢాకా నగరంలోని ప్రధానమైన దుకాణాలు గల పేటకు వెళ్లి, అక్కడ కొన్ని వస్తువులు ఖరీదు వేసుకొని, వస్తువుల ధరలు ఎలా ఉన్నది పరిశీలించాడు.

నేడు కార్మికుల, యజమానుల, ప్రభుత్వ ప్రతినిధులు గల సమావేశంలో కార్మిక విధానం గురించి చర్చలు జరుపబడినవి.

హైదరాబాద్, నవంబరు 2—అసెంబ్లీ స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు నవంబరు 7 వ తేదీన విజయవాడ వెళ్లి, అక్కడ నుంచి రేపల్లె, వినయాశ్రమం, సందిగాము, మచిలీపట్నం, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, బెంగుళూరులకు వెళ్లి నవంబరు 19 వ తేదీకి తిరిగి వస్తారు.

పాకిస్తాన్ తాజా పరిణామాల కారణం

భోపాల్ సభలో ప్రధాని నెహ్రూ విశదీకరణ

భోపాల్, నవంబర్ 1—

పాకిస్తాన్ అవతరించి పది సంవత్సరాలు అయినా ఇంతవరకు లవలేశంగానైనా ఆది అభివృద్ధిని సాధించజాలక పోయిందని, ఆ దేశ పరిపాలనా నిర్వహణ బాధ్యతను వహించినవారు నిర్మాణ కార్యక్రమానికి ప్రజలను సమాయత్తం చేయడానికి మారుగా, ఇండియాపై ప్రజలను రెచ్చగొట్టుతూ రావడమే దీనికి కారణమని నేడు ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రధాని నెహ్రూ అన్నారు.

పాకిస్తాన్‌లో ఇటీవల సంభవించిన పరిణామాల సంగతి ప్రస్తావిస్తూ, కొద్ది రోజులలో త్వరితంగా అనేక పరిణామాలు సంభవించినవని, మామూలువారి క్రితమే పాకిస్తాన్ రాజ్యాంగ చట్టం రద్దు చేయబడి, సైనిక శాసనం అమలులోనికి తేబడిందని, తిరిగి మళ్లీ సైనిక పరిపాలనను మరింత దృఢతరం చేయడానికి దోహదమివ్వగల పరిణామాలు గత రెండు మూడు రోజులుగా జరిగినవని ప్రధాని నెహ్రూ అన్నారు.

మరొక దేశంపై ప్రజలలో విద్వేషాన్ని రెచ్చగొట్టుతూ, ప్రపంచంలో ఏ దేశం అభివృద్ధిని సాధించజాలదని వివరిస్తూ, పాకిస్తాన్ ఏమి చేయాలో చెప్పవలెనన్న కోర్కె ఇండియాకు లేదని, అయితే, పాకిస్తాన్‌లో సంభవిస్తున్న పరిణామాల నుంచి ఇండియా గుణపాఠం నేర్చుకొనక తప్పదని అన్నాడు.

ఇతర దేశాల నుంచి ఏదో ఒకటి నేర్చుకోడానికి ఇండియా ప్రయత్నిస్తున్నదే వున్నదని, అయినా, తన పరిస్థితులకు అనుగుణమైనవాటిని మాత్రమే అది అనుసరిస్తూ వున్నదని ప్రధాని నెహ్రూ వివరించారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్యగల తారతమ్య భేదాలను వివరిస్తూ రెండు దేశాలలోని ప్రజలు ఒకరే అయినప్పటికీ, ఇండియా అభివృద్ధి పథంలో చాలావరకు పురోగమించ గలిగిందని, కాని, పాకిస్తాన్ గత పది సంవత్సరాలు ఆవరించినా ముందుకు పోలేకపోయిందని అన్నారు.

గాంధి మహాత్ముడు చూపించిన మార్గాన్ని అనుసరించుతూ వుండడం ద్వారానే ఇండియా ఇంత అభివృద్ధిని సాధించగలిగిందని, అక్కడ కూడా గాంధీజీ చూపించిన మార్గాన్ని వీడివుండ ఎప్పునని, మొత్తంమీద గాంధీజీ నాయకత్వం కింద కాంగ్రెసుసంస్థ రూపొందించిన సూత్రాలను ఇండియా అనుసరిస్తున్నదని పండిట్ నెహ్రూ అన్నారు. పాకిస్తాన్ పరిస్థితి వేరని, పాకిస్తాన్ పునాదియే విద్వేషం, శత్రుత్వమని, పాకిస్తాన్ ఏర్పడిన తర్వాత కూడా దాని పరిపాలనా బాధ్యత వహించినవారు ఇండియాపై ప్రజలను రెచ్చగొట్టడం తప్ప, దేశాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకై ప్రజలను సమాయత్తం చేయడానికి ప్రయత్నించలేదని అన్నారు. ఇందువల్ల పాకిస్తాన్ ప్రజలు తప్పనిసరిగా తెలుసు, పాకిస్తాన్ అన్యాయ్యి రూపొందించిన పాత ముస్లింలీగ్‌విద్వేషం, శత్రుత్వంతో ప్రతిపక్షంగానే స్వీకరించి, ఆ లక్ష్య సాధనకు కృషి చేసిందని, ఆ పాత ముస్లింలీగ్ నాయకులలో దాదాపు అందరూ భాగీరులు వారులు, అవకాశం దారులు మాత్రమే కావడంచేత, వారే పాకిస్తాన్‌లో కూడా అధికారానికి వచ్చి, ఆర్థిక పునర్నిర్మాణం లేకుండా అడ్డు పడినారని ప్రధాని అన్నారు.

పాకిస్తాన్ నాయకులపై మాజీ ప్రెసిడెంట్ మీర్జా చేసిన విమర్శల కంటె వేరే చెప్పవలసింది లేదేమీ వుండదని అన్నారు.

పాకిస్తాన్ ప్రజలు అనుసరించడానికి రెండు మార్గాలున్నవని, పాకిస్తాన్ అనుసరిస్తున్న ఒక మార్గం, ఇండియాలో అనుసరిస్తున్నది వేరొక మార్గమని, పాకిస్తాన్ ప్రజలు వారిష్టమైన మార్గాన్ని అనుసరించవచ్చునని అన్నారు.

హిందీ భాషావాదులకు హెచ్చరిక

ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ హిందీసాహిత్య సమ్మేళనానికి ప్రారంభోత్సవం జరుపుతూ, నవ భారత రాజ్యాంగ చట్టంలోనే కనుక హిందీకి ప్రధాన స్థానమిచ్చి వుండకపోయినట్లయితే, అది ఇంకా తేలికగా అభివృద్ధి చెంది, ప్రజాభిమానాన్ని తేలికగా పొందగలిగి వుండేదని అన్నారు.

అయితే, ఇప్పుడు హిందీ మాతృభాష కాని ప్రాంతాలకు అది ఒక సమస్యగా పరిణమించి వుండేది కాదని కూడా ఆయన అన్నారు.

ఒక సమస్య అంటూ ఉదయించినప్పుడు దానిని పరిష్కరించడానికి అప్పుడే ప్రయత్నించాలని అన్నారు.

హిందీ తదితర భాషలపైన ఎక్కి కూర్చున్నదన్న భావం కలగడం హిందీ భాషాభివృద్ధికే నష్టదాయక మన్నారు.

తదితర భాషలు మరాఠీ, గుజరాతీ, బెంగాలీ, కన్నడం, తెలుగు, మలయాళం, తమిళం మున్నగు భాషలన్నీ కూడా ప్రాచీనమైనవనని ఒక భాషకు మరొక భాషకు మధ్య వైరుధ్యం చూపరాదని అన్నారు.

హిందీ భాషా ఉద్యమం హిందీయేతరుల కంటే తాము అధికులమనే భావంతో వ్యవహరించరాదని, ఇలాంటి వైఖరి హిందీకే నష్టదాయకం కాగలదని అన్నారు.

దేశంలోని అత్యధిక సంఖ్యాకులు హిందీ మాట్లాడుతూ వుండడంచేతనే దానికి "అధికార భాష (రాష్ట్రభాష)" ఇవ్వబడినది, ఇతర భాషలపై హిందీ పెత్తనం చేసే శక్తి కాదని అన్నారు.

శాస్త్రీయ, సాంకేతిక పరిభాషకు సంబంధించి ప్రస్తావిస్తూ, ఉపయోగించే అంతర్జాతీయ శాస్త్రీయ, సాంకేతిక పరిభాషను అనువాదం చేయడానికి ప్రయత్నించరాదని, ఇది అన్ని భాషలకు వర్తింపచేయాలని ప్రధాని అన్నారు.

సమ్మేళన అధ్యక్షుడు శ్రీ రామగోపాల మహేశ్వరి మాట్లాడుతూ, హిందీ ప్రచారానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా అధికంగా సహాయం చేయాలన్నారు.

కేరళ కార్మికుల బోనస్ సమస్య

కంపెనీల లాభాలు ఆరాతీయడానికి నిర్ణయం

ఎర్నాకుళం, నవంబర్ 1—కేరళలో తోటల కార్మికుల సమ్మె పరిష్కారానికై రాజీకుదర్చడానికి ప్రయత్నిస్తున్న కన్సిలియేషన్ కాన్ఫరెన్స్ రాష్ట్రంలోని 10 తోటల కంపెనీలను మచ్చుకు తీసుకొని, వాటికి 1957 వ సంవత్సరంలో వచ్చిన లాభాలను ఆరాతీయడానికి ముగ్గురు సభ్యులతో ఒక కమిటీని నియమించింది. ఈ పది కంపెనీలలోను అయిదింటిని కార్మిక ప్రతినిధులు, అయిదింటిని యజమానుల ప్రతినిధులు పేర్కొంటారు.

ఈ సంఘంలో కార్మిక మంత్రి శ్రీ టి. వి. థామస్, కార్మికశాఖ కార్యదర్శి డి. సి. వాత్స్యా, సమష్టి కార్యాచరణ సంఘం కన్వీనర్, తోటల యజమానుల సంఘం కార్యదర్శి నియమింపబడినారు.

నవంబరు 4 వ తేదీన ఎర్నాకులంలో జరుపబడిన కంపెనీల లాభాలు ఆరాకట్టడానికి కమిటీ ప్రారంభిస్తుంది.

మిగతా వివాదాలు ఈసారి జరిగే కన్సిలియేషన్ కాన్ఫరెన్సులో చర్చకు రాగలవని కార్మిక మంత్రి చెప్పారు.

ఉదయం జరిగిన సమావేశంలో దాదాపు ప్రతిష్టంభన ఏర్పడినట్లు భావించబడింది కాని, తుదకు ప్రతిష్ఠంభన ఏర్పడకుండా పై సూచనను కార్మిక మంత్రి చేశారని తెలుస్తున్నది.

జోర్డాన్ సరిహద్దు దగ్గర ఇజ్రాయలీ సైన్యాలు

సమష్టి చర్యలపై అరబ్ రాజ్యాల చర్చ

కైరో, నవంబర్ 1—

ఇజ్రాయల్‌నుంచి ఏర్పడుతున్న ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి తీసుకోవలసిన సమష్టి చర్యలను గురించి అరబ్ రాజ్యాలు తమలో తాము సంప్రతించుకొంటున్నవని కైరో పత్రిక 'అల్ అహ్రాం' నేడు వ్రాసింది.

అరబ్ రాజ్యాలకు ఇజ్రాయలీ ప్రమాదం దృష్ట్యా కొత్తగా క్లిష్టపరిస్థితి ఏర్పడ్డదని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ నేడు అమెరికాను హెచ్చరించిందని కూడా ఈ పత్రిక పేర్కొన్నది.

ఇజ్రాయలీ బలాలు జోర్డాన్‌తో ఇజ్రాయల్‌కు గల సరిహద్దు ప్రాంతంలో కేంద్రీకరింపబడినట్లు, యిక్కడి పత్రికలు అన్నవి. జోర్డాన్ నుంచి బ్రిటిష్ బలాలు ఉపసంహరింపబడడంతోనే ఇజ్రాయలీ బలాల కేంద్రీకరణ జరిగినదని ఈ పత్రికలు సూచించినవి.

ఈ సందర్భంలో యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ హెచ్చరిక ఈ వారారంభంలోనే కయిరోలోని అమెరికన్ రాయబారి శ్రీ రేమాండ్ హేర్‌కు అందజేయబడినదని 'అల్ అహ్రాం' అన్నది.

అయితే, టెల్‌అవీవ్‌లో ఇజ్రాయల్ తన సాయుధ బలాల సమీకరణకు ఉత్తరువు చేసిన మాట నిజం కాదని, అటువంటి ఉత్తరువులే ఏవీ జరిగివుంటే టెల్‌అవీవ్‌లో వున్న సాయుధ బలాల దళాలు, సైన్యాలు కేంద్రీకరింపబడి వున్న చోటుకే వెళ్లి వుండేవని ఇజ్రాయలీ అధికార వర్గాలవారు అన్నారు.

జోర్డాన్ విమానాలపై నిషేధాజ్ఞ రద్దు

అమ్మాన్, అక్టోబర్ 31— యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ తన భూభాగంపై జోర్డాన్ విమానాలు నేటినుంచి ప్రయాణం చెయ్యడానికి అనుమతించగలదని నేడు యిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

గత జూలైలోనే యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ జోర్డాన్ విమానాలు తమ భూభాగంపై ప్రయాణం చెయ్యరాదని ఉత్తరువు చేసింది. జోర్డాన్ ప్రభుత్వం కూడా యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ విమానాలు తమ భూభాగంపై ఎగిరి వెళ్లరాదని ఉత్తరువు చేసింది.

కయిరో, డమాస్కస్‌లతో తమ రాజకీయ సంబంధాలను త్రెంచివేసుకొనడానికి జోర్డాన్ నిర్ణయించడంతోనే, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ఈ ప్రతీకార చర్య తీసుకొన్నట్లు భావించబడింది.

బొంబాయి, నవంబరు 1—బొంబాయి పోర్టు ట్రస్ట్ రైల్వేలోని లోకో సెక్షన్‌లోని 300 మంది టెక్నీషియనులు, రేవు అధికారుల వెక్కిలి వైఖరికి నిరసనగా నేటి అర్ధరాత్రి నుంచి సమ్మె చేస్తున్నారు. దీనివల్ల రేవులోని రైల్వే ఏర్పాట్లకు కొంత భంగం కలిగింది.

ఢాకానుంచి ప్రయాణీకులు

సొంత సామానులు, నగలు తెచ్చుకొనడానికి అభ్యంతరం

కలకత్తా, నవంబరు 1—ఢాకా, చిట్టగాంగ్‌ల నుంచి కలకత్తాకు చేరిన ప్రయాణీకుల విమానంమీద ఇక్కడకు చేరిన ప్రయాణీకులు, తాము విమానంలో ఎక్కడానికి ముందు తమ సొంత సామానుల నన్నింటిని వదలివేయవలసి వచ్చిందని చెప్పారు. అధికారుల ఆదేశం మీద మహిళలు నగలను కూడా అక్కడ వదిలివేయ వలసి వచ్చిందని, ఇలా చేయాలనే అధికార ప్రకటన కూడా జరుగలేదని వివరించారు.

ఢాకా సమీపంలో పడవ ప్రమాదం

24 మంది మరణం

ఢాకా, నవంబరు 1—బరిసాల్ జిల్లాకు చెందిన కొన్మాలో గల్ఫ్‌నాకు సమీపంలో ఇండియన్ నావిగేషన్ కంపెనీకి చెందిన లాంచీ ఒకటి మునిగిపోయినందున 24 మంది మరణించారని తెలుస్తున్నది. కొన్మాలో హఠాత్తుగా సంభవించిన తుఫానులో చిక్కుకొని మునిగిపోయిన ఈ లాంచిలో మొత్తం 38 మంది ప్రయాణీకులు వున్నారని తెలుస్తున్నది.

బొంబాయి-మైసూరు సరిహద్దు సత్యాగ్రహం

బెల్గాంలో పూర్తిహర్తాళ్; అరెస్టులు

బొంబాయి, నవంబరు 1—

సంయుక్త మహారాష్ట్ర సమితి, మహారాష్ట్ర ఏకీకరణ సమితులు నేడు సంయుక్తంగా ప్రారంభించిన సరిహద్దు సత్యాగ్రహం సందర్భంలో బెల్గామ్, కార్వార్ పట్టణాలలో 24 మంది వలంటీర్లు అరెస్టు చేయబడినారు.

రెండు సంవత్సరాలనాడు రాష్ట్రాల పునర్నిర్మాణం జరిగినప్పుడు మైసూరు రాష్ట్రంలో కలిపివేయబడిన కొన్ని మరాఠీ ప్రాంతాలను తిరిగి బొంబాయి రాష్ట్రంలో చేర్చవలెనని కోరుతున్న వాదనను బలపరచడానికి ఉభయ సమితులు ఈ సత్యాగ్రహాన్ని ప్రారంభించినవి.

అరెస్టు చేయబడిన వలంటీర్లలో పన్నెండు మంది కార్వార్‌లో, తక్కిన పన్నెండుమంది బెల్గామ్‌లో అరెస్టు చేయబడ్డారు.

సమితి పిలుపు ననుసరించి బెల్గాంలో నేడు పూర్తి హర్తాళ్ జరుపబడింది.

బెల్గాం జనాభాలో నూటికి 57 వంతుల వరకు మరాఠీ మాట్లాడే ప్రజలు కలరని సమితి వాదం. బెల్గాంలో మామూలుగా శనివారం రోజున ప్రతి వారం సంత జరుగుతుంది. సమితి విజ్ఞప్తి ననుసరించి నిన్నటి సంత జరుపబడలేదు.

బెల్గాం పట్టణంలో పూర్తి హర్తాళ్ జరిగింది. పన్నెండుమంది వలంటీర్లు జట్టుగా బయలుదేరి జిల్లా కార్యాలయానికి చేరుకున్నారు. వారు కలెక్టర్ ఆఫీసు గదిలో తిష్ఠ వేయడం ద్వారా శాంతియుతంగా సత్యాగ్రహం జరిపారు.

ప్రభుత్వోద్యోగి — అంటే కలెక్టర్ చట్టవిహితమైన విధులను నిర్వర్తించడంలో ప్రతిబంధకం కలిగించిన నేరంపై వలంటీర్లు అరెస్టు చేయబడ్డారు.

సంకేశ్వర్, పంగార్లలో కూడా హర్తాళ్ జరిగినట్లు వార్తలు వచ్చినవి.

కార్వార్‌లో పన్నెండుమంది వలంటీర్లు ఆరుగురు చొప్పున రెండు జట్లుగా బయలుదేరి కలెక్టర్ ఆఫీసు వద్దకు వెళ్లారు. చట్ట విరుద్ధంగా సమావేశమైనందుకు, అక్రమంగా కలెక్టర్ ఆఫీసులో ప్రవేశించినందుకు వలంటీర్లు అరెస్టు చేయబడ్డారు.

వారు నవంబర్ 4 వ తేదీ వరకు కస్టడీలో రిమాండు చేయబడినారు. ఒక జట్టుకు శ్రీ నానా పాటిల్ (ఎం. పి.) నాయకత్వం వహించారు.

బెల్గాంలో సమితి యాజమాన్యాన మునిసిపల్ ఆవరణకు వెలుపల బహిరంగ సభ జరిగింది. ఒక్కొక్క జట్టులో నలుగురు వలంటీర్లు చొప్పున మూడు జట్లుగా నిర్ణయింపబడిన పన్నెండుమంది వలంటీర్లకు వీడ్కోలు చెప్పడానికి ఈ సభ ఏర్పాటు చేయబడింది. అక్టోబర్ 31 వ తేదీ నుంచి అమలులో వున్న నిషేధపు ఉత్తరువును సమితివారు ఉల్లంఘించ వలచుకొన్నందున ఈ సభ మునిసిపల్ ఆవరణకు వెలుపల ఏర్పాటు చేయబడింది.

తమ లక్ష్యం సిద్ధించేంతవరకు ఎన్నికష్టాలు వచ్చినా ఎదుర్కొనగలమని వలంటీర్లు కలెక్టర్‌కు తెలియజేశారట.

ఈ సమస్య ప్రభుత్వ విధానానికి సంబంధించినదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పరిష్కరించుకోవలసి వున్నదని, ఈ కోరికను ఆమోదించగల స్థితిలో తను లేనని, మైసూరు ప్రభుత్వానికి మెమొరాండం అందజేయ బడుతుందని కలెక్టర్ తెలియజేశాడు.

ఈ సత్యాగ్రహోద్యమం కొనసాగింపబడుతుందని, ప్రతి రోజు కలెక్టర్ ఆఫీసు వద్ద లేక ఇతర ప్రభుత్వ కార్యాలయం వద్ద వలంటీర్లు చిన్న చిన్న జట్లులుగా సత్యాగ్రహం జరపగలరని ఉభయ సమితుల కార్యాచరణ సంఘం ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

బెల్గాం జిల్లా కాంగ్రెసు కమిటీ నేడు ఇక్కడ సమావేశమై, బెల్గాం భవితవ్య సమస్యను రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘం సమగ్రంగా పరిశీలించిందని, ఆ సంఘం వారు చేసిన సిఫారసును పార్లమెంటు ఆమోదించిందని పేర్కొంటూ తీర్మానించింది.

సంయుక్త మహారాష్ట్ర సమితి నాయకుడు శ్రీ ఎస్. ఎం. జోషి ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, సరిహద్దు వివాదాలపై సమితి వైఖరిని వివరిస్తూ మైసూరు ముఖ్య మంత్రికి లేఖ వ్రాసినట్లు వెల్లడించారు.

కొల్హాపూర్‌లో సత్యాగ్రహోద్యమం జరపడానికి సరిహద్దు వివాద కార్యాచరణ సంఘం కార్యక్రమాన్ని నిర్ణయించింది. కార్వార్ నుంచి ఒక్కొక్క జట్టులో ఆరుగురు వలంటీర్ల చొప్పున జట్లు జట్లుగా వలంటీర్లను అయిదు కేంద్రాలకు — బెల్గాం, ఖానాపూర్, నిపాణి, కార్వార్, హలాకోలకు పంపడానికి నిర్ణయింపబడింది.

ప్రతి పట్టణంలో హర్తాళ్ జరపడానికి నిర్ణయింపబడింది. అయిదు కేంద్రాలలో ప్రభుత్వ రవాణా సర్వీసులు బహిష్కరింపబడగలవట.

మహారాష్ట్ర సమితి వాదాన్ని ప్రతిఘటిస్తున్న సంఘాలలో ఒకటైన కర్నాటక సరిహద్దు కార్యాచరణ సంఘం బెల్గాం సమీపాన గల హైలహోంగల్‌లో ఒక శిబిరాన్ని ఏర్పాటు చేసింది. కన్నడిగుల యోగక్షేమాలను సరిరక్షించడానికి ఈ శిబిరం ఉద్దేశింపబడిందని బెంగుళూరులో ఆ సంఘం ప్రతినిధి ఒకరు అన్నారు.

సరిహద్దు సత్యాగ్రహంలో పాల్గొనరాదని ప్రజా సోషలిస్టు పార్టీ మైసూరు రాష్ట్ర శాఖ నిర్ణయించింది.

సంయుక్త మహారాష్ట్ర సమితి నాయకుడు శ్రీ ఎస్. ఎం. జోషి నిన్న కాన్పూరులో మాట్లాడుతూ, సరిహద్దు వివాదాలను మధ్యవర్తి ద్వారా పరిష్కరింపజేయడంలో తమకు విశ్వాసం లేదని, పటాస్కర్ ప్రణాళిక ప్రాతిపదికగా సరిహద్దుల సర్దుబాట్లు జరపాలని పేర్కొన్నారు.

పాస్టర్‌నాక్ నోబెల్ బహుమాన స్వీకార సమస్య

సోవియట్ ప్రభుత్వం అభ్యంతరం పెట్టబోదట

మాస్కో, నవంబర్ 1— ఈయేటికి సాహిత్యంలో నోబెల్ బహుమానం పొందిన రష్యన్ రచయిత శ్రీ బోరిస్ పాస్టర్‌నాక్ ఆ బహుమానాన్ని స్వీకరించే నిమిత్తం స్వీడన్‌కు వెళ్లదల్చుకుంటే సోవియట్ ప్రభుత్వం అందుకు ఎట్టి ప్రతిబంధకాలను కల్పించబోదని నేడు "టాస్" వార్తా సంస్థ ప్రకటించింది.

శ్రీ పాస్టర్‌నాక్ సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌కు వ్రాసిన లేఖపై వ్యాఖ్యానిస్తూ చేసిన ఈ ప్రకటనలో "టాస్" ఇంకా క్రిందివిధంగా వివరించింది:

"విదేశాలకు వెళ్లడానికి పాస్టర్‌నాక్‌కు గల హక్కును సోవియట్ ప్రభుత్వం నిరాకరించిందని ఆరోపిస్తూ బూర్జ్వా పత్రికలు చేసిన ప్రచారం కేవలం అభూత కల్పనలతో కూడివున్నది."

శ్రీ క్రుశ్చేవ్‌కు వ్రాసిన లేఖలో శ్రీ పాస్టర్‌నాక్ ఇలా పేర్కొన్నాడట:

"నోబెల్ బహుమానాన్ని స్వీకరించడానికి నా అంతట నేనే నిరాకరిస్తున్నట్లు స్వీడిష్ అకాడెమీకి తెలియపరచాను. నేను రష్యాలో జన్మించాను. నా జీవితాన్ని రష్యాలో గడుపుతున్నాను. నా భవితవ్యం రష్యాతో నిమిత్తం లేకుండా దానికి వెలుపల వుండగలదని నేను వూహించలేకుండా వున్నాను. నేను చేసిన తప్పులు, పొరపాట్లు ఎట్టివైనప్పటికీ, ఇప్పుడు పాశ్చాత్య దేశాలలో నా పేరును ఆధారంగా చేసుకొని చెలరేగింపబడుతున్న రాజకీయ ప్రచారం మధ్య నన్ను ఇంతగా ఇరికిస్తారని వూహించజాలను."

నిన్న మాస్కో రచయితల సమావేశం జరిపి పాస్టర్‌నాక్‌కు సోవియట్ పౌరసత్వాన్ని రద్దు చేయవలసిందిగా సోవియట్ ప్రభుత్వాన్ని కోరినట్లు మాస్కో రేడియో ప్రకటించింది. సోవియట్ రచయితల సంఘం నుంచి పాస్టర్‌నాక్ ఇంతకుముందే బహిష్కరించబడ్డాడు.

భోపాల్‌నుంచి బరోడాకు ప్రధాని నెహ్రూ ఆగమనం

విమానాశ్రయంలో ఘన స్వాగతం

బరోడా, నవంబర్ 2— భారత ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ భోపాల్ నుంచి నేడు సోవియట్ ఇల్యూషిన్ విమానం "మేఘదూత"లో ఇక్కడికి వచ్చారు. విమానాశ్రయంలో ఆయనకు బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్, గుజరాతు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. పటేల్, బొంబాయి ఆర్థికశాఖామంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా, పార్లమెంట్ సభ్యుడు, బరోడా మాజీ రాజా శ్రీ ప్రతాప్‌సింగ్ రావ్‌ఫతే సింగ్ రావ్ గయక్వాడ్, మూతి కాంగ్రెస్ సభ్యులు, తదితరులు స్వాగతమిచ్చారు.

తర్వాత ప్రధాని నెహ్రూ టాపులేని కారులో బరోడా ప్రధాన వీధుల గుండా ఆయనకు ఏర్పాటు చేసిన 'లక్ష్మీ విలాస్' రాజప్రాసాదానికి వెళ్లారు. అక్కడ ఆయన ఈరోజు మాత్రమే బస చేస్తారు.

ప్రధానిని ఎక్కించడానికి విమానాశ్రయం వెలుపలేవచ్చిన్న వందలకొలది జనం ఆయన కారులో వెళ్ళుతుండగా జయజయ నినాదాలు చేశారు. తర్వాత జనం కాపలా పోలీసులను తోసుకొని నెహ్రూ ప్రయాణం చేసిన ఇల్యూషిన్ విమానాన్ని చూడడానికి విమానాశ్రయంలోకి దూరారు.

మహాగుజరాత్ పరిషత్ ప్రదర్శనాలు

ప్రధాని నెహ్రూ టాపులేని కారులో లక్ష్మీ విలాస్ మహల్‌కు వెళ్ళుతుండగా మహా గుజరాత్ రాష్ట్రవాదులు సుమారు వేయిమంది మండ్వీ గేట్ వెలుపల గుమిగూడి ప్రదర్శనాలు జరిపారు.

ఈ ప్రదర్శనాలలో మహా గుజరాత్ జనతా పరిషద్, జనసంఘం, బరోడా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రదర్శకులు తమతమ సంఘాల నినాదాలు శాంతియుతంగాను, క్రమబద్ధంగాను చేశారు. మహా గుజరాత్ జనతా పరిషద్‌వారు "మాకు మహా గుజరాత్ కావాలి." అని నినాదం చేయగా, జనసంఘంవారు "నెహ్రూ—నూన్ ఒడంబడికను రద్దు చేయాలి." అని, ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌వారు "హాప్‌కోర్‌ఓటేదో" "హెచ్చుతున్న ఆహార ధాన్యాల ధరలను అరికట్టండి." అని నినాదాలు చేశారు.

టాపులేని కారులో బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ చవాన్‌తోపాటు నిలుచున్న ప్రధాని నెహ్రూ ప్రదర్శకులు పట్టుకున్న అట్టలపై వున్న నినాదాలను ఉద్వేగపూర్వకంగా చూచారు.

విమానాశ్రయం నుంచి 'లక్ష్మీ విలాస్' మహల్ వరకు మూడు మైళ్ల పొడవునా దారి పొడవునా, అక్కడక్కడ "నెహ్రూ జిందాబాద్" అనే నినాదాలతో ఆర్చీలు కట్టబడ్డాయి. ఈ నినాదాలు ఇంగ్లీషు, గుజరాతీ, ఉరుదు, భాషలలో వ్రాయబడ్డాయి. ద్విభాషా బొంబాయి రాష్ట్రానికి నిరసనగా, మహాగుజరాత్ జనతా పరిషద్‌వారిచే మండిర్ బజార్‌రోడ్డుపై ఒకే ఒక నల్ల జెండా ఎగురవేయబడింది. జనతా పరిషద్ ప్రధాన స్థావరమైన మండిర్ బజార్ ప్రాంతంలో ఉదయం ఎర్ర గుడ్డల మాలలు వేలవేసి వాటితో అలంకరించారు.

అయినా ప్రధాని నెహ్రూ తన కారును బరోడా ప్రధాన వీధులలో నడిపించమన్నారు.

అంతరికిన్నా వెనుక వెళ్లుతున్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు ఎన్ ధేబర్‌ను మాత్రం మహాగుజరాత్ పరిషద్ అభిమానులు 'ఎగతాళి' చేశారు. ఆయన కారు కిటికీలలో చేతులు చాపి "నీవు మా కోసం ఏమి చేశావు?" "మాకు మహాగుజరాత్ కావాలి." అని అడిగారు. కాంగ్రెస్ వలంటీర్లు, పోలీసులు గుంపును తొలగించి, శ్రీ ధేబర్ కారును వెళ్ళనిచ్చారు.

తర్వాత మహాగుజరాత్ జనతా పరిషద్ అభిమానులు చిన్న జట్లుగా నల్ల జెండాలతో, కాంగ్రెస్ ప్రతికూల నినాదాలు చేస్తూ ప్రధాన వీధులలో ప్రదర్శనాలు జరిపారు.

నిన్నరాత్రి, నేడు ఉదయం అహమదాబాద్, నడియాద్ నగరాల నుంచి వచ్చిన కొన్ని వేలమంది మహాగుజరాత్ జనతా పరిషత్తు అభిమానులు నేడు మధ్యాహ్నం బరోడా వీధులలో పూరేగింపు జరిపారు.

సాయంకాలం ప్రధాని నెహ్రూ ప్రసంగించే బహిరంగ సభకు అరమైలు దూరంలో జరిగే పోటీ బహిరంగ సభలో సీకందర్షా పాల్గొన్నారు. జనతా పరిషద్ అధ్యక్షుడు శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్, శ్రీ ఎస్. ఎం. జోషి, ఆచార్య పి. కె. ఆత్రే ప్రసంగిస్తారు. బొంబాయి రాష్ట్రాన్ని మహాగుజరాత్, సంయుక్త మహారాష్ట్రగా విభజించాలని కోరడానికి ఈ బహిరంగసభ ఏర్పాటు చేయబడింది.

నానాటికీ హెచ్చుతున్న ఆహార ధాన్యాల ధరలను అరికట్టాలని, బరోడాలోని రౌకధాన్యం డిపోలు, నాసిరకధాన్యం డిపోలు సరఫరాచేస్తున్నాయని ప్రధానికి మెమోరాండం అందజేసినట్లు బరోడా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రతినిధి తెలిపాడు.

భోపాల్‌లో ఘనంగా వీడ్కోలు

భోపాల్, నవంబర్ 2— ప్రధాని నెహ్రూ నేడు ఉదయం విమానంలో బరోడాకు బయలుదేరినప్పుడు, భోపాల్‌లోని బెరాగఢ్ విమానాశ్రయంలో ఆయనకు ఘనస్వాగత మివ్వబడింది.

అల్జీరియాపై డీగోల్ సూచనలు

తాత్కాలిక ప్రభుత్వ మంత్రులతో శ్రీ ఆర్. కె. నెహ్రూ చర్చ

కయిరో, నవంబరు 1—కయిరోలో ఇండియా రాయబారి శ్రీ ఆర్ కె. నెహ్రూ నేడు అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని ఫర్హాట్ అబ్బాస్‌తోను, ఇతర మంత్రులతోను జనరల్ డిగాల్ సూచనల ఎడ వారు అనుసరించగల వైఖరిని గురించి చర్చించారు.

రాయబారాలకు జనరల్ డిగాల్ పెట్టిన షరతుతో ఏకీభవించక పోయినప్పటికీ రాయబారాల ద్వారా పరిష్కారానికి తాము మనఃపూర్వకంగా సిద్ధంగా వున్నామని అల్జీరియన్ మంత్రులు వివరించారు.

అల్జీరియా పట్ల ప్రధాని పండిట్ నెహ్రూకు గల సానుభూతిని తెలియజేస్తూ, శాంతియుత రాయబారాల ద్వారా పరిష్కారావశ్యకతను గురించి శ్రీ ఆర్. కె. నెహ్రూ నొక్కి చెప్పారు.

జెనీవా చర్చలు ముగిసేవరకు అణ్వస్త్ర పరీక్షల విరమణ

పాశ్చాత్యరాజ్యాల తీర్మానానికి మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ఆమోదం

మిత్రరాజ్యసమితి కార్యాలయం, న్యూయార్క్, నవంబర్ 1—

జెనీవాలో చర్చలు కొనసాగుతూ వుండగా అణ్వస్త్ర సంపద కల మూడు రాజ్యాలు ఎట్టి యాటం, హైడ్రోజన్ బాంబు పరీక్షలను జరుపరావని కోరుతూ పాశ్చాత్య రాజ్యాల మద్దతుతో పతిపాదింపబడిన తీర్మానాన్ని మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ రాజకీయ సంఘం నేడు ఆమోదించింది.

విశ్వసనీయమైన అంతర్జాతీయ కంట్రోల్ క్రింద అణ్వస్త్ర పరీక్షల విరమణపై త్వరలో ఒడంబడిక కుదుర్చుకొనడానికి సర్వ ప్రయత్నాలు చెయ్యవలసినదిగా జెనీవా సమావేశంలో పాల్గొంటున్న రాజ్యాలను ఈ తీర్మానం కోరింది కూడా.

మూడు వారాలపాటు తీవ్రమైన తర్జన భర్జనలు సాగిన పిమ్మటనే తీర్మానం వోటుకు పెట్టబడింది. ఇతర ముసాయిదాల కంటె దీనికి ప్రాధాన్య మీయబడింది. దీనికి 49 రాజ్యాలు అనుకూలంగాను, 9 రాజ్యాలు వ్యతిరేకంగాను వోటు చేశాయి. 23 రాజ్యాలు వోటు చెయ్యలేదు. వ్యతిరేకంగా వోటువేసినవి సోవియట్ కూటం రాజ్యాలు మాత్రమే.

అమెరికన్ ప్రతినిధులు చేసిన ఎత్తులు, పెట్టిన ఒత్తిడుల ఫలితంగానే ఏర్పడిన విపరీతమైన పరిస్థితులలోనే ఆయుధ విసర్జన చర్చ జరిగిందని, దీనివల్ల ప్రపంచ శాంతి భద్రతలకు అనుగుణమైన నిర్ణయాలు జరగడానికి అవరోధ మేర్పడ్డదని సోవియట్ ప్రతినిధి అన్నాడు.

నేపాలీ కాంగ్రెసు పార్టీ

ఖట్మండూ, నవంబరు 1—నేపాలీకాంగ్రెస్ కేంద్ర కార్యవర్గం నేడిక్కడ సమావేశమై వచ్చే ఫిబ్రవరిలో జరగనున్న జనరల్ ఎన్నికలను గురించి పరిశీలనలు జరిపారు.

శ్రీ బి. పి. కొయిరాలా ఈ సమావేశాన్ని ప్రారంభోత్సవం చేస్తూ మధ్య ప్రాచ్యం యూరపు, అమెరికాలలో తన పర్యటనానుభవాలను వివరించారు.

నేపాలీ కాంగ్రెసువారు మొత్తం 109 నియోజక వర్గాలలోను 60 సీట్లకు పోటీ చేయాలని నిర్ణయించారు.

గజ్జి
(ECZEMA)
మొదలైన చర్మ వ్యాధులకు
లిచ్చెన్సా
వాడండి
అన్ని చోట్లా దొరకును.
జెర్మనీలో తయారుచేయబడినది.

కావలెను

ప్రజారోగ్య శాఖ, ఆంధ్రప్రదేశ్

హైదరాబాద్‌లోని "నీలోఫర్ ఆరోగ్య పాఠశాల" లోనూ, విశాఖపట్టణం "హవామహల్" లోగల "హెల్త్ విజిటర్స్ శిక్షణ పాఠశాల" లోనూ 1958 డిసెంబరు నెలనుండి ప్రారంభింపబడు హెల్త్ విజిటర్స్—ఇంటిగ్రేటెడ్ ట్రెయినింగ్ కోర్సులో శిక్షణ పొందుటకై మహిళలనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

దిగువ పేర్కొనబడిన చిరునామాదారులవద్ద దరఖాస్తు ఫారములు లభించగలవు. దరఖాస్తులను 1958 నవంబరు 15 వ తేదీలోగా చిరునామాదార్లకు చేరునట్లు పంపించవలెను. ఇంటర్వ్యూలు నవంబరు ఆఖరువారములో జరుగును సరియగు తేదీ వారికి తెలియచేయబడును.

1. సూపరింటెండెంట్, నీలోఫర్ ఆరోగ్య పాఠశాల, సైఫాబాద్, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్.

2. సూపరింటెండెంట్, హెల్త్ విజిటర్ల శిక్షణ పాఠశాల, హవామహల్, మహారాణి పేట, విశాఖపట్టణం, ఆంధ్రప్రదేశ్.

అప్లికేషన్ ఫారములకొరకు 15 నయా పైసల స్టాంపుగల 9 అంగుళముల పొడవుగు కవరుపై ఎడ్రస్ వ్రాసి పంపవలెను.

శిక్షణ వివరములు:—

1. అవసరమైన కనీస యోగ్యతలు—మెట్రిక్యులేషన్ లేక తత్సమానమగు పరీక్షలో ఉత్తీర్ణత.
2. వయఃపరిమితి: 18 సంవత్సరములకు తక్కువ, 27 సంవత్సరములకు ఎక్కువకాకుండా.
3. శిక్షణ కాలపరిమితి: రెండున్నర సంవత్సరాలు.
4. శిక్షణ కాలములో వేతనము—నీలోఫర్ ఆరోగ్య పాఠశాల, హైదరాబాదులో నెలకు రు. 40 లు, హెల్త్ విజిటర్ల శిక్షణ పాఠశాల, విశాఖపట్టణంలో నెలకు రూ. 50 లు స్టయిపెండు ఇవ్వబడును.

ఉచిత హాస్టల్ సౌకర్యం కల్పించబడును.

హాస్టల్‌లో తప్పనిసరిగా నివసించవలెను.

5. శిక్షణ తరగతులు ఆంగ్లములో నిర్వహించబడును.
6. శిక్షణలో చేరినవారు శిక్షణకొరకై నిర్దేశింపబడిన అన్ని రూల్స్‌కు బద్ధులుగా నుండవలెను.
7. సెలక్టు కాబడిన అభ్యర్థిని లేక భర్త, లేక తండ్రి లేక తల్లి లేక గార్డియన్ వద్దనుండి గాని, శిక్షణకొరకును, శిక్షణానంతరం నాల్గు సంవత్సరములు ప్రభుత్వపు సర్వీసు చేయునట్లును అంగీకార పత్రములను ఋజువుచేయవలెను.

ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థినులు వారి స్వంత ఖర్చుపై ఆయా పాఠశాలలకు రావలసి యుండును. ఆంధ్రప్రదేశ్‌నుండి వచ్చే అభ్యర్థినులకు ప్రాధాన్య మీయబడును. ఒక నెల బోర్డింగ్ ఎలవెన్సుకొరకు రు. 30 లు అడ్వాన్సుగా చెల్లించవలసి యుండును.

(సం) ఇ. మక్‌బూల్ ఆలీ,
ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్యశాఖ డైరెక్టరు తరపున
హైదరాబాదు.

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసు

దోనేపూడి పంచాయితీ

గుంటూరు జిల్లా, తెనాలి తాలూకా, దోనేపూడి గ్రామ పంచాయితీ బోర్డు ఏరియాలో సుమారు రు. 7680 లు విలువగల ఆరు మెటల్, రబ్బీషు రోడ్లు వేయుటకు నిర్ణీత ఫారములో యివ్వబడిన సీల్డు టెండర్లను యీ క్రింది సంతకమును చేసినవారిచే ది. 7—11—58 సాయంత్రం 2 గంటలకు స్వీకరింపబడును. టెండరు రు. [illegible] చొప్పున డిపాజిట్టు కట్టవలయును. వివరములు ఆఫీసు పని చేయుకాలములో తెలుసుకొనవచ్చును.

(సం) టి. శ్రీరామమూర్తి,
ప్రెసిడెంటు.

1958 నవంబర్ 3, సోమవారం

విలంబనామ సంవత్సర

ఆశ్వయుజ బహుళ షష్ఠి

షష్ఠి ఉ॥ 7-58 గంటలవరకు
పునర్వసు సా॥ 4-17 గంటలవరకు
వర్జ్యం రా॥ 12 26 నుంచి 2-4 గం. వరకు

ఆరోగ్యమంత్రిత్వశాఖ అంచనాల పరిశీలన

న్యూఢిల్లీ, నవంబర్ 1— పంచవార్షిక సంఘం నిన్న నిక్కడ సమావేశమై కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బడ్జెట్టు అంచనాలను పరిశీలించింది. ఈ సమావేశానికి శ్రీ బల్వంతరాయ్ గోపాల్జీ మెహతా అధ్యక్షత వహించారు.

బోధనా సంస్థలలో పరిశోధన, శిక్షణ, వైద్య ప్రమాణాలు మొదలైన విషయాలను గురించి సభ్యులు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులతో చర్చించారు.

సర్దార్ పటేల్‌కు పాటిల్ జోహార్లు

రేడియో ప్రసంగం

న్యూఢిల్లీ, అక్టోబర్ 31—

నేటికి అనగా అక్టోబరు 31 వ తేదీ నాటికి సరిగా 83 ఏండ్ల క్రిందట, గుజరాత్‌లో కైరా జిల్లాలో పేడా తాలూకాలోని ఒక కుగ్రామంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మించారు. ఆయన మరణించి యిప్పటి కింకా ఎనిమిదేళ్ళు కాలేదు. ఈ ఎనిమిదేళ్ల కాలంలో ఎన్నో మహత్తర సంఘటనలు జరిగాయి. భారత జాతికి ఈ మహా పురుషుడు చేసిన సేవను సవిమర్శగా సంపూర్ణంగా తెలుసుకొనడానికి, ఆయన భారత కాల ప్రవాహానికి ఎంత సన్నిహితుడు కానిగాని, ఆయనలోని విశిష్టమైన లక్షణాలను తేటపరిచే అవకాశాలను ఈ ప్రస్తుత వ్యవస్థలో చాలా అవకాశాలు లభించాయి. స్వతంత్ర భారత చరిత్రను ఎవరైనా పక్షపాత రహితంగా, వాస్తవిక దృష్టిలో రచించినట్లయితే ఆ చరిత్రలో స్వర్గీయ వల్లభాయ్ పటేల్‌కు ఉచితం సాధ్యమైన ఉన్నత స్థానం లభించగల దనడంలో సందేహం లేదు. ఎన్నో ఒడుదుడుకులతోకూడిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సుదీర్ఘ జీవిత చరిత్రను అసాంతం మననం చేసుకోవడం ఇప్పుడు అప్రస్తుతం. ఆయన ఏ తరానికి చెందినవాడో ఆ తరంవారికి, ఆ చరిత్రను వివరించడం అవసరం కూడా. సర్వశక్తిమంతుడైన ఈ మహనీయుని ఆటల స్వభావంలోని కొన్ని ముఖ్య లక్షణాలను మాత్రమే నా శ్రోతలకు వివరించడానికి ప్రయత్నిస్తాను.

సర్దార్ వల్లభాయ్ పటేల్ వంశం కాకలు తీరిన లోకజ్ఞానానికి వ్యవహార నేతృత్వానికీ పేరు పొందింది. పటేళ్లు ప్రధానంగా కర్షకులు. భూమాత ఒడిలో పుట్టి పెరిగిన వారు. పూనిక, పౌరవ వారికి పుట్టుకతో వచ్చిన లక్షణాలు. అవి వారి నెత్తురులో జీర్ణించిపోయాయి. వారు ఏ ప్రాంతానికి వెళ్ళినా, అది స్వదేశమేగానీయండి, పరదేశమేగానీయండి, వారి ఈ సహజ లక్షణాలు అందర్నీ ఆకట్టేవి. వారు వ్యాపారస్థులుగానూ, పారిశ్రామికులుగానూ కూడా రాణకెక్కారు. పటేళ్ల వంశంలోని ఈ నిసర్గ లక్షణాలన్నీ శ్రీ శ్రీ సర్దార్ పటేల్‌లో మూర్తీభవించి కరుడు గట్టాయి. గడచిన నాలుగుదశాబ్దాలలో నేను ఎరిగిన రాజకీయవేత్తల అందరిలోకీ, ఊహా జగత్తులో కొట్టుకుపోకుండా వాస్తవాలపై కాలూని నిల్చిన కార్యవాది సర్దార్ ఒక్కడే. ఏదైనా ఒక కార్యం సాధించవలసి వచ్చినప్పుడు ఏ మార్గం సవ్యమైనదో, ఏ మార్గం అవలంబిస్తే తప్పక జయం కల్గుతుందో, ఇట్టే పసిగట్టగల ఇంద్రియాతీతమైన ఇంగితజ్ఞానం ఏదో ఆయనలోఉండేది. ఏ రాజకీయ వాదాన్నిగానీ, ఆర్థికవాదాన్నిగానీ ఆయన అవలంబించలేదు. ఆయా రాజకీయ, ఆర్థిక వాదాల అపుగామలను గురించి నిరర్థకమైన వాద వివాదంలో తగుల్కొని తలలు బద్దలు కొట్టుకునే, మేధకులైన రాజకీయవేత్తలకు, ఈయనకు తూర్పు పడమరలకున్నంతవ్యత్యాసం ఉంది. ఇష్టాగోష్ఠి ప్రసంగాలలో సర్దార్ ఇట్టి సిద్ధాంతవాదులను గూర్చి గమ్మత్తుగా అపహాస్యం చేస్తూ ఉండేవారు. తనను పట్టి మొరటు రైతు అని ఎవరైనా అన్నా, ఆయన ఏమాత్రం నొచ్చుకునేవాడు కాదు.

ఒకసారి సర్దార్ పటేల్ జయంతి సందర్భంలో సరోజినీనాయుడు ప్రసంగిస్తూ, సర్దారును ఒకే ఒక "కల్చర్" తెలుసునని, అది "అగ్రికల్చర్" అని, చలోక్తి విసిరింది. ఈ హాస్యం విని సర్దార్ పడుపడ్డు నవ్వాడు. ఆయన తన ప్రపంచ జ్ఞానంతో ఇతరులకు కొరకరాని కొయ్యలుగా పరిణమించిన చిక్కు సమస్యలను కూడా ఇట్టే తేల్చివేసేవాడు. ఇందుకు 1928 లో జరిగిన బార్డోలీ సత్యాగ్రహమే నిదర్శనము. ఆ రోజుల్లో ఈ దేశంలో బ్రిటిష్ ప్రభుత్వం చాలా బలీయంగా ఉండేది. ప్రజ్ఞావంతులనుకునే రాజకీయవేత్త లనేకమంది సర్దారును, ఆయన ఉద్యమాన్నీ ఎగతాళిచేసి అది తప్పక విఫలం అవుతుందని గంభీరంగా జోస్యంచెప్పారు. అయితే, సర్దార్ తన చేతులో వున్న తురుపు ముక్కను తరుణం కనిపెట్టి అదునులో ప్రయోగించడంతో ఆయన విజయం సాధించగల్గారు. ఫలితంగా ఆయన కీర్తి అజరామరమైంది.

బార్డోలీలో సర్దారుగా వ్యవహరించి, జయం సాధించినందువల్లనే ఆయనకు సర్దార్ అని సార్థక నామధేయం కల్గింది. సామాన్య రైతు తన పొలంఅంటె అమితమైన ప్రేమ. ఏమైనా సరే తన భూమికి అంటిపెట్టుకుని ఉండడమే అతని లక్ష్యం. రైతులు పొలాన్ని వదులుకోడం అంటే ప్రాణాలను వదులుకోవడంతో సమానం. ఈ కీలకాన్ని కనిపెట్టడంవల్లనే సర్దార్ ఈ ఉద్యమంలో జయం సాధించగల్గారు. రైతుల చేతులలో కానవసిగల బలం ఉందని ఆయనకు తెలుసు. ఈ బలమే ఈ ఉద్యమ నిర్వహణకు తోడ్పడింది. మహాత్మాగాంధి సత్యాగ్రహోద్యమాలలోకెల్లా బార్డోలీ సత్యాగ్రహమే ఎక్కువ జయప్రదం అయింది. ఈ ఉద్యమం తర్వాత జరిగిన ఉద్యమాల ఎన్నిటికీ నాంది ప్రాయమై, భారతదేశానికి అంతిమంగా స్వాతంత్ర్యాన్ని సంపాదించిపెట్టింది. బార్డోలీ సత్యాగ్రహ సందర్భంలో తెలుసుకున్న కొన్ని కిటుకులు తర్వాతి ఉద్యమాలకు ఎంతో ఉపకరించాయి. ఉద్యమాలు జయప్రదం కావాలంటే నాయకులు పెద్దకాల మీద నుండి గ్రామాలవరకు దృష్టి ప్రసరించాలని తెలిసివచ్చింది. తర్వాత జరిగిన రాజకీయోద్యమాలకు ఇది పునాది వేసింది. 1931 లో కరాచీ సమావేశంలో సర్దార్ భారత జాతీయ కాంగ్రెసుకు అధ్యక్షుడుగా ఎన్నిక అయారు. ఆ తర్వాత రెండు దశాబ్దాలపాటు ఆయన అగ్రశ్రేణి రాజకీయవేత్తలలో ఒకరుగా లెక్కకెక్కారు. భారత స్వాతంత్ర్య నిర్మాతలని చెప్పదగిన కొద్ది మందిలో ఆయన ఒకరు.

సర్దార్ పటేల్‌లోఉన్న మరో లక్షణ మేమిటంటే, ఆయన ముక్కుసూటిగా తూచినట్లు, కుండ బద్దలు కొట్టినట్లు మాట్లాడుతారు. ఆయన ప్రసంగాలలో పొల్లుమాటలు ఒక్కటి వుండవు. అంతేగాదు. ఆయన క్రియలు ఆయన వాగ్దానాలను దాటిపోతాయి. వక్త అనే పదానికి మామూలుగా చెప్పుకునే అర్థంలో ఆయన వక్త కాదు. కాని ఆయన చెప్పదలుచుకుం దేదో మూడు ముక్కల్లో ముక్కుకు సూటిగా చెప్పడం వల్ల, శ్రోతలపై ఆయన ప్రసంగం నూటయని ముద్ర వేసేది. ఆయన ఏం మాటలు ఉపయోగించాడు అని ఎవరూ చూచేవారుకారు. పదాడంబరపు ఇంద్రజాలం లేకుండా చెప్పదలుచుకుంది మనస్సుకు నాటేట్టు నాగరికమైనవి కాకపోయి ఎప్పటికి సందర్భానికి అతికేటట్టు ఉండేవి.

సర్దార్ పటేల్‌ను 'ఉక్కు మనిషి' అని పిలకడం ఎంతైనా తగివుంది. ఆయన సన్నిధానమే ఆయన అనుయాయులకు ఒక అనిర్వచనీయమైన ఉత్సాహాన్ని, ఆత్మ విశ్వాసాన్ని,స్థైర్యాన్ని కల్గించేది. సర్దార్ చేపట్టిన పని తప్పక నెరవేరుతుందన్న నమ్మకం ఆయన అనుచరులలో అందరికీ గాఢంగా హత్తుకుపోయి ఉండేది. రాజకీయ సమావేశాలల్లోనూ అక్కడా ఆయన పని చేస్తూంటే దగ్గరవుండి చూస్తూ వుండేవాళ్ళ. ఈ సమావేశాలలో ఎంతో జటిలమైన సమస్యలను పరిష్కరించవలసి వచ్చేది. తన సునిశిత మేధతో ఆయన అవలీలగా ఈ సమస్యలను తీర్చివేసేవారు.

తన రాజకీయ గురువు, దేశ నాయకుడు అయిన మహాత్మ గాంధికి, సర్దార్ పటేల్‌కు సామాన్యమైన లక్షణం ఒకటి వుంది. అది వారి హాస్యం, చమత్కారశక్తి. అయితే, జీవితంపట్ల వారి దృక్పథాలలో గల తేడాలను బట్టి, వారి చమత్కార శక్తిలో కూడా కొంత తారతమ్యం వుంది. తన సన్నిహిత అనుచరులలో సర్దార్ చేసే పరిహాసాలు, ఆయన వాడే ఛలోక్తులు, చాలా "గ్రామ్యమైనవి"గా వుండేవనడంలో సందేహం లేదు. ఆయనతో కాలక్షేపం ఎంతో ఆహ్లాదకరంగా వుండేది. సామాన్యంగా మనుష్యుల్లో వుండే దౌర్బల్యాలు, లోపాలు ఎట్టివో ఆయనకు తెలుసు. కాని ఆయన సానుభూతితో, సహృదయతతో వాటిని అర్థంచేసుకునే వారు. ఏ పనికి ఎవరిని నియమించాలో దానికి వారిని నియమించి, బాధ్యత అంతా వారికి పూర్తిగా వదలిపెట్టేసేవారు. మనుష్యుల్ని ఎన్నుకోవడం ఆయనకు చేతనైనట్టుగా మరెవరికీ చేతగాదు. వారి ప్రేమను, ఆదరాభిమానాలను ఆయన పూర్తిగా చూరగొనగలిగే వారు. నెత్తిమీద అనేక బాధ్యతలు వున్నా, ఆయన ఎప్పుడూ తీరికగానే ఉన్నట్టు కన్పించేవారు. ఎవరికిపడితే వారికి దర్శనమిచ్చేవారు. ఎప్పటి సంగతులు అప్పుడు తెలుసుకుంటుండేవారు.

సర్దార్ తన అనుచరులకు అంత ప్రేమాస్పదుడు కాగలిగాడంటే, అందుకు వీటన్నింటికి మించిన ముఖ్య కారణం ఒకటి ఉంది. చూపులకు ఆయన ఎంత కురుగ్గా కనిపిస్తాడో, లోపల అంత మెత్తని హృదయం ఉంది. నా స్వానుభవాన్ని బట్టి ఇందుకు అనేక ఉదాహరణలను పేర్కొనగలను. తనను అనుసరించే వేలాది మందికి ఆయన పిల్పస్తానీయుడు. వారి చీకులూ, చింతలూ ఆయన తనవిగానే భావించేవారు. ఆయన పనికట్టుకుని ఇతరులకు ఎంతోసహాయం చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. తన అనుచరుల ఆర్థిక పరిస్థితి, కుటుంబ యోగక్షేమాలు అన్నీ ఆయన కనుక్కుంటూ వుండేవారు.

వృద్ధాప్యంలో కూడా ఆయన తన వ్యాధిగ్రస్తులైన అనుచరుల నిరుపేద నివాసాలకు స్వయంగా వెళ్లివస్తూ ఉండేవారు. ఒక్కొక్కప్పుడు ఈ అనుచరుల యిళ్లకు వెళ్లడానికి మేడమెట్లు కూడా ఎక్కవలసి వచ్చేది. ఒంట్లో శక్తి లేకపోయినా, మమకారం చంపుకోలేక ఆయన శ్రమపడేవారు. సర్దార్‌లో ఉన్న సర్వశక్తులకు ఈ సౌహార్దమే మూలకందం.

ఆయన అనుయాయులు ఆయన్ను ఎప్పుడూ విడిచిపెట్టినవారు కారు. వారికి ఆయన మీద అంత గౌరవం, మమకారం. ఒకసారి ఆయనకు ఎవరితోనైనా స్నేహం అంటూ ఏర్పడితే, ఆ బంధం ఆజన్మాంతం నిలిచి వుండవలసిందే.

వివిధ రంగాల్లో ఆయనకు ఒక్కొక్కప్పుడు ఛలోక్తులు వినడానికి సమయస్ఫూర్తిగల సహచరులు లభించేవారు కారు. పరిహాసం లేనిదే ఆయన ఆహారం కూడా జీర్ణించుకోగలిగేవారు కాదట.

బొంబాయి, అహమ్మదాబాద్‌లకు వెళ్లిన నప్పుడు అక్కడ ఆయన తన పాత స్నేహితులను వెదికిపట్టుకుని వారితో సరససల్లాపాలాడేవారు. శరీరంలో అనేక రుగ్మతలు ప్రవేశించినా, హసన్ముఖంతో చివరివరకు గడిపారు. ఆయనకు సాటియైన వ్యక్తి మరొకడు దొరకడం దుర్లభం.

ఎం. ఎల్. ఏ. ల భవనాలు

ఇతరులకు అద్దెకు ఇవ్వరాదని స్పీకర్ హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబర్ 31—ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఎం. ఎల్. ఏ. ల క్వార్టర్లలో కేటాయించబడిన గదులను వారుగాని, సభ్యులుగాని ఇతరులకు అద్దెకు ఇవ్వరాదని ఎం. ఎల్. ఏ. లను హెచ్చరించారు.

ఇలా చేయడం ఎక్కడా జరుగుతున్నట్లు దుర్వినియోగం చేయడం కాగలదని ఎం. ఎల్. ఏ. లకు పంపిన నోటీసులో స్పీకర్ ఉద్ఘాటిస్తూ తమకు కేటాయించిన భవనాలలో ఉండే అధికారం లేని వ్యక్తులను వెంటనే ఖాళీచేయించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ భవనాలను శాశ్వతమైన ప్రాతిపదికపై అసెంబ్లీ సభ్యులు, వారి కుటుంబాలు మాత్రమే వుండడానికి కేటాయించాలని వానిని ఇతరులకు అద్దెకు ఇవ్వడాన్ని విరమించాలనే ఉద్దేశాభావాన్ని శ్రీ కాళేశ్వర రావుగారు తమ నోటీసులో వివరించారు.

నావికుల శిక్షణ

మద్రాసు, నవంబర్ 1— విశాఖపట్టణం వద్ద గల శిక్షణ నౌక "మేఖల"లో శిక్షణ నిమిత్తం అభ్యర్థులను ఎన్నుకోవడం ఈనెల 6 వ తేదీన మద్రాసులో పాత హైకోర్టు భవనంలో వున్న మర్కంటైల్ మెరీన్ డిపార్టుమెంటు ప్రిన్సిపల్ ఆఫీసర్ కార్యాలయంలో జరుగుతుంది. ఎన్నికైన అభ్యర్థులకు ఓడ ఇంజన్ రూములో, ఓడ డాబా మీదా రేటింగులుగాను తర్ఫీదు ఇస్తారు. తర్ఫీదు కాలంలో ఆహారం, వసతి ఉచితం.

అభ్యర్థుల వయస్సు 18—25 సంవత్సరాల మధ్య ఉండాలి. శరీర దారుఢ్యం అవసరం. కనీస విద్యా యోగ్యత నాల్గవ ఫారం ప్యాసై ఉండాలి.

ఇంకా వివరాలకి ప్రిన్సిపల్ ఆఫీసర్, మర్కంటైల్ మెరీన్ డిపార్టుమెంటు, మద్రాసు అని వ్రాయాలి.

అండమాన్ దీవులలో వున్న పోర్టుబ్లయర్‌కి ఎస్. ఎస్. నికోబార్ అనే ఓడ ఈనెల 4వ తేదీన మద్రాసు రేవు నుంచి బయలుదేరుతుంది. నవంబర్ 3వ తేదీన మద్రాసు నగరం పోస్టాఫీసులలో ఉదయం 10 గంటలకు ముందుగాని లేదా నగరపు జనరల్ పోస్టాఫీసులో ఆరోజు మధ్యాహ్నం 3 గంటల లోపుగా గాని వేసిన టపా ఈ ఓడ ద్వారా అందుతుంది.

శ్రీకాకుళం జిల్లా వరద బాధితులకు ఇతోధిక సహాయం

రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 2—శ్రీకాకుళం జిల్లాలో వరదలకు గురియైన ప్రాంతాలకు మరి కొంత ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ శ్రీ బి. రాజయ్య (ఎం. ఎల్. ఏ.), బొబ్బిలి మునిసిపల్ కౌన్సిలర్, శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ సభ్యుడు అయిన శ్రీ ఎం. వి. అప్పారావు గార్లు సంయుక్తంగా చేసిన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొనబడింది :—

"శ్రీకాకుళం జిల్లాలో ఇటీవల కురిసిన అధిక వర్షాల మూలంగా విశేషంగా నష్టం కలిగింది. కావున వరద బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఒక లక్ష రూపాయల సొమ్ము ఏమీ చాలదు. బొబ్బిలి, సాలూరు తాలూకాలు పూర్తిగా నీట మునిగిపోయినవి. చెక్కు చెరువులకు గండ్లు పడినవి. అనేకమైన ఇళ్ళు కూలిపోయినవి. రోడ్లకు గండ్లు పడినందు వల్ల రాకపోకలు నిలిచిపోయినవి. చెక్కు నీటి వరద్లకు, పైరులకు నష్టం కలిగింది. బొబ్బిలి మునిసిపల్ ప్రాంతంలో గల గొల్లపల్లి, పాత బొబ్బిలి, మల్లమ్మపేట గ్రామాలకు అమితమైన నష్టాలు సంభవించినవి. బొబ్బిలి—వంతరం రోడ్డు బొబ్బిలి పట్టణం సమీపాన నష్టమైంది.

"గండ్లు పడిన చెరువులకు, వంతెనలకు రోడ్లకు మరమ్మతులు జరపవలసిందిగా స్థానికపు పి. డబ్ల్యు. డి. అధికారులకు ఉత్తరువు చేయాలని రహదార్ల శాఖా మంత్రి శ్రీ ఎం. నరసింగ రావుగారిని కోరుతున్నాము."

లోకసభ సభ్యుని విజ్ఞప్తి

శ్రీకాకుళం, అక్టోబర్ 30—లోకసభ సభ్యుడు శ్రీ బి. రాజగోపాల రావుగారు దిగువ ప్రకటన చేస్తున్నారు :—

"శ్రీకాకుళం జిల్లాలో అక్టోబర్ 16 వ తేదీ నుంచి ఒక వారం రోజులపాటు ఎన్నడూ కనీ వినీ ఎరుగనంతగా వర్షాలు కురిసినవి. నాగావళి నదికి ఉధృతంగా వరదలు వచ్చినవి. 1931లో ఈ నదికి హెచ్చుగా వరదలు వచ్చినవి. ఇప్పుడు అంతకంటె ఎక్కువగా వరద తగిలింది. శ్రీకాకుళం జిల్లాలో సంగం నుంచి నాగావళి నది సముద్రంలో కలిసే చోటు అయిన మాఫిజ్ బందర్ వరకు నది వెంబడి గల ప్రాంతాలలో నివసిస్తున్న లక్షలాది ప్రజలకు అమితమైన నష్టాలు కలిగినవి. దాదాపు 500 మంది వ్యక్తులు వరదలో మరణించారు. నదికి ఇరు వైపుల గల సారవంతమైన వేలాది ఎకరాల పంటచేలలో ఇసుక మేటలు వేసినవి. పది వేల ఇళ్ళు పూర్తిగా విధ్వంసమైనవి. దాదాపు ఒక లక్షమంది ప్రజలు నిరాశ్రయులైనారు. నదికి దగ్గరలో వున్న కొన్ని గ్రామాలు పూర్తిగా తుడిచిపెట్టుకొనిపోయినవి. ఒక వారం రోజుల వరకు రాకపోకలు అన్నీ పూర్తిగా నిలిచిపోయినవి.

"వరద బాధితులకు తక్షణ సహాయం చేయడానికి రొక్కం, వస్తు రూపాలలో ఉదారంగా విరాళాలు ఇచ్చి తోడ్పడవలసిందిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ తరఫున నేను ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లా కాంగ్రెసు కోశాధికారికి విరాళాలను పంపవచ్చు."

యలమంచిలి తాలూకాలో అధికార అనధికార ప్రముఖుల కృషి

యలమంచిలి, అక్టోబర్ 28—శ్రీ అజిత్ సింగ్ సబ్ కలెక్టర్, శ్రీ పి. ఎస్. ప్రకాశరావు తహసీల్దార్, శ్రీ సి. వి. సూర్యనారాయణరాజ (ఎం. ఎల్. ఏ.) శ్రీ మిస్సుల సూర్యనారాయణ మూర్తి (ఎం. పి.), శ్రీ ఆకెళ్ల శ్రీహరి (మండలి కాంగ్రెస్ అధ్యక్షుడు) అనుదినం తాలూకాలో సంచారంచేసి దాతలవద్ద నుండి ద్రవ్యరూపేణ, ధాన్యం, వస్త్రగాస రూపేణ వసూలుచేసి వరదబాధితుల కొసంగుచున్నారు.

ఇంతవరకు 1,300 ఇళ్లు 10 గ్రామాలు మినహా వరదకు గురియై మిగిలిన గ్రామాలలో ఇళ్లు కూలిపోయినవి. 10 గ్రామాల భోగట్టా ఇంకను చేరలేదట. సదరు 1,300 ఇళ్లలోను 360 ఇళ్లకు 7,000 రూపాయలు వసూలుచేసిన 200 రూపాయలు కిమ్మత్తుగల నూతన వస్త్రాలు వరదబాధితులకు నిన్న సబ్ కలెక్టర్‌చే పంచిపెట్టబడింది.

ఇంతవరకు 50 బండ్ల వట్టిగడ్డి, 2 బండ్ల పచ్చగడ్డి వసూలు చెయ్యబడినవి. యలమంచిలి గ్రామంలోను, కలరా వ్యాపించిన గ్రామాలలోని పాఠశాలలు ఒక వారం రోజుల వరకు మూసివెయ్యబడినవి. వరద ప్రాంతంలో కలరా ఇంజక్షన్లు మురుకుగా ఇస్తున్నారు. వరదబాధితుల సహాయార్థం జరుగవలసిన పనులు నెట్టి విలంబనలేకుండా వరదబాధితుల నివారణ సంఘ సలహాను తీసికొని సబ్ కలెక్టర్ మరుకుగా గావిస్తున్నారు.

వరదబాధితుల సహాయార్థం 1,318 రూపాయలు వసూలు చెయ్యబడినవి.

పుల్లంపేట, పంచాయతీబోర్డుకు కొత్త సభ్యులు

పుల్లంపేట, అక్టోబర్ 27—పుల్లంపేట కోడూరు కమ్యూనిటీ బ్లాకులో అపర్ణగ్రామం గత 25 సంవత్సరాల చరిత్రలో ఈ యేడు పుల్లంపేట పంచాయతీ బోర్డుకు ఎన్నికలు ఏకగ్రీవంగా జరుపబడినవి.

ఎనిమిదిమంది సభ్యులు శ్రీ బి. వి. సుబ్బయ్య, శ్రీ టి. రామప్పనాయుడు, శ్రీ సాధు పిచ్చయ్య నాయుడు, శ్రీ యస్. వి. సుబ్బయ్య శ్రీ సి. శేషయ్య,శ్రీ సోమ. వెంకటసుబ్బయ్య,శ్రీ ఎం.ఎ. నరసింహము, శ్రీహరిజను చిన్నన్నగార్లు ఎన్నుకోబడారు.

శ్రీమతి ఎస్. తిరుపుల లక్ష్మమ్మగారిని ఏకగ్రీవంగా మహిళా సభ్యురాలుగా ఎన్నుకున్నారు. శ్రీ బి. వి. సుబ్బయ్య గారిని అధ్యక్షులుగ ఎన్నుకున్నారు.

సిద్ధాపురం చెరువుకు గండి

వేలకొలది ఎకరాల పైరు నష్టం

ఆత్మకూరు, అక్టోబర్ 22—రాయలసీమలోని ప్రథమస్థాయి చెరువులలో ఒకటైన సిద్ధాపురం చెరువుకు ఈనెల ఉదయం గండి పడింది. ఈ చెరువు కర్నూలు—గుంటూరు రోడ్డుపై ఆత్మకూరుకు మూడుమైళ్ళ దూరంలో ఉన్నది. దీని కట్ట పొడవు 3 మైళ్ళ 4 ఫర్లాంగులు. ఇందులో 21 అడుగులదాక నీరు ఆపుటకు వీలుపరచబడెను. ఈ సంవత్సరం అధిక వర్షాలవల్ల 24 అడుగులదాకా నీరు వచ్చి అలుగు పాల రోజులు పారుతున్నది. ప్రస్తుతం ఈ నీటివల్ల సుమారు వేల ఎకరాలలో వరిపంట (రెండు కంటలు) పండుతున్నది. ఈ చెరువు నిర్మాణమైనప్పటి నుంచి చాల తక్కువసార్లు ఎండి పోయినది.

ఈ చెరువు రెండవ తూము (ఉత్తరంవైపు) సమీపంలో కొద్దిరోజులుగ సన్నగ ఒక (బుగ్గ) బయలుదేరినదట. దానికి కొద్దిపాటి మరమ్మతులు కూడా చేశారట. కాని, ఈ విషాద సంఘటన ఆపుకోకుండా జరిగింది. అదృష్టంకొద్దీ వర్షం మాత్రం కురియుటలేదు. తొలుత గండి కొద్దిగా ఆరంభమై రాను రాను చాల పెద్దదిగ తయారైనది. ఈ చెరువుకు పశ్చిమంవైపు మూడు మైళ్లలో వుండే వెంకటాపురం గ్రామం పొలాలు ఇండ్లు, మేతకుప్పలు నీటిలో యున్నది. ఈ నీరు వెంకటాపురం దగ్గర రెండు పాయలుగ చీలి ఒకటి ఎర్రవాగుగుండ, మరొకటి భవనాశి గుండా ప్రవహించినవి. వెంకటాపురానికి దిగువలో గల శ్రీపతిరావుపేట గ్రామమంతయు నీటిలో యున్నది. కలలో కూడ తలచని ఈ ప్రమాదం వల్ల ప్రజలు ఏమి సర్దుకోలేని అయోమయావస్థలో పడ్డారు.

ఆత్మకూరులో హరిజనవాడలోకి నీరు వచ్చి ఎ.వి. భవనాశి నదివెంట యుండే ఆత్మకూరు, దుద్యాల, కరివెన, ఇస్కాల ఏగిరాల గ్రామాల పొలాలు, మాగాణి పైర్లు, తమలపాకు, మిరప తోటలు నీటి మునకలో ఉన్నవి. నీరు గట్టున ఎక్కి పారడంవల్ల కోతకు సిద్ధంగా వున్న 90 రోజులకు వచ్చే వరిపైరు నేలపాలైనది.

ప్రవాహంలో పశువులు, గొర్రెలు, మేకలు, మేత కుప్పలు, చెట్లు కొట్టుకుపోతున్నవి. జన నష్టం విషయం ఇంకా వివరంగా తెలియదు. కర్నూలునుంచి శ్రీశైలంవెళ్లవలసిన రహదారిపై వెంకటాపురంనుంచి దాదాపు 3 మైళ్ళ దూరం జలమయంగా ఉన్నది. రోడుకు చాలా నష్టం కలిగినట్లు తెలుస్తున్నది. శ్రీశైలం వెళ్లే బస్సు ఆగిపోయింది.

ఈ సంవత్సరం అధిక వర్షాలవల్ల సక్రమంగా వ్యవసాయపు పనులు జరగక ఈ చెరువు క్రింద మాగాణి సకాలంలో జరుగలేదు. అతిశ్రమకు, అధిక వ్యయానికి ఓర్చి యిటీవలనే నాట్లు వేశారు. ప్రస్తుతం పడిన గండివల్ల చెరువులో నీరు ఏమాత్రం నిలిచే అవకాశం కూడ ఉండదు. ఈ ప్రవాహంలో ఏమాత్రం పైరు కొట్టుకపోకుండా మిగిలినా, అది నీరు లేకుండా నిలుపునా మాడిపోవలసిందే, రైతులు దిక్కూ దివాణము లేని అవస్థలో ఉన్నారు.

ఆత్మకూరులోని పల్లపు ప్రదేశాలనుంచి వెంకటాపురంనుంచి ప్రజలను బస్సులలో ఎత్తు ప్రదేశాలకు తరలించారు. శ్రీపతిరావుపేట ఒక లంకవలె అగుపిస్తున్నది. ఆ గ్రామాన్ని చేరే మార్గాలన్నీ జలమయంగా ఉన్నవి. నీరు పూర్తిగా తగ్గినగాని అక్కడి నష్టాన్ని తెలుసుకోలేని స్థితిలో ఉన్నారు.

చెరువుకట్ట మొదలుకొని సంగమేశ్వరం దగ్గర కృష్ణలో ఈ నీరు చేరువరకు దారిలో గల 30 మైళ్ల విస్తీర్ణంలోగల వేలాది ఎకరాల మెట్ట పైర్లకు అపరిమితమైన నష్టం సంభవించింది.

గుంటూరులో నాటక ప్రదర్శన పోటీలు

గుంటూరు, అక్టోబర్ 24—శ్రీ హరి ప్రసాదరాయ స్మారక సంఘం (గుంటూరు) ఆధ్వర్యమున 16, 17, 18, 19, 20 తేదీలలో శ్రీ ఏకా దండయ్య పంతులు హాలులో స్వర్గీయ బలిజేపల్లి లక్ష్మీకాంత కవిగారి "సత్య హరిశ్చంద్ర" నాటకంలోని "కాటిసీను" ఘట్టం పోటీ ప్రదర్శనాలు శ్రీ హరిప్రసాదరావుగారి స్మారక చిహ్నంగా ఏర్పాటు చెయ్యబడింది.

ఆంధ్రదేశంలోని ఎనిమిది నాటక సంస్థలు అందు పాల్గొన్నవి. ఈ ప్రదర్శనకు సుప్రసిద్ధ నటులు శ్రీ [illegible] నరసింహారావుగారు ప్రారంభోత్సవం చేశారు.

సహాయ కార్యదర్శి శ్రీ పెంచుపాటి రామలింగేశ్వరరావు సంఘ ఉద్దేశాలను తెలియజేశారు.

[illegible] ప్రదర్శించిన వేమవరం తాలూకా [illegible] వారికి, చంద్రమతి పాత్ర వహించిన బాపట్ల వాస్తవ్యురాలు శ్రీమతి దాసరి కోమలిగారిని ప్రథములుగాను సంఘం నిర్ణయించారు.

పోటీలలో విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, బాపట్ల, జంపని, కర్నూలు, గోసవరం, పొన్నూరు, తెనాలి, మున్నవ సీమల వారు పాల్గొనెను. సెంపలి సంగాధరరావు, శ్రీమతి బి. రాజేశ్వరిగార్లకు శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహారావు ప్రత్యేక బహుమతులను వాగ్దానం చేశారు.

పోటీలలో ప్రథములుగా నెగ్గిన హరిశ్చంద్ర పాత్రధారికి బహుమతిగా యిచ్చుటకు శ్రీ రాజేశ్వరి నాట్యమండలి తరఫున శ్రీ పి. సూరిగారు 116—0—0 యిచ్చారు.

కోయంబత్తూరు మునిసిపల్ కౌన్సిల్ శృంగేరి పీఠాధిపతి శ్రీ శంకరాచార్యకు శనివారంనాడు పౌరసన్మానం చేసింది.

మనదేశంలో గృహనిర్మాణం

మధ్య తరగతి ప్రజల నివాసానికి అనువుగా వుండాలని నెహ్రూ సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 1— [illegible] ప్రజలకు [illegible] అభివృద్ధి పరచడానికి [illegible] విమర్శించారు.

[illegible] కొందరు మేకులను కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకొనేవరకు ఈ వ్యామోహం వ్యాపించిందని ఆయన విమర్శించారు.

"పాశ్చాత్య గృహ నిర్మాణ విధానాన్ని గుడ్డిగా అనుకరించరాదు. మంచి డిజైనులను స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్చుకోవాలి. నిరాడంబరతతో మిళితమైన వాస్తు సౌందర్యమే [illegible] గృహనిర్మాణం లక్ష్యం కావాలి. ప్రజలు నివసించే కాలనీలు సాంఘిక [illegible] అభివృద్ధి కావడానికి అనువుగా ఉండాలి. [illegible] సమాజం జీవి సాగేటట్లు చూడాలి." అని ఆయన వాదించారు.

పాత ఢిల్లీలోని ఇళ్ళు అందవిహీనంగా వున్నప్పటికీ, సాంఘిక జీవనం ఎంతో [illegible] విధంగా నిర్మించబడ్డాయనీ, ఆ సాంఘిక జీవనం న్యూఢిల్లీలో లేదనీ, న్యూఢిల్లీలో ఇరుగు పొరుగున వున్న ఇద్దరికి పరస్పరం పరిచయం వుండదని అన్నారు.

గోదావరిలో లాంచీ ప్రమాదం

వివరాలు

రాజమహేంద్రవరం, అక్టోబర్ 30—24 వ తేదీన గోదావరిలో మునిగిపోయిన వెంకటరమణ లాంచి నెం. 1 మొన్న 28 వ తేదీన బయటకు తీయబడింది.

బల్లీల సహాయంతో పైకెత్తబడిన ఈ లాంచికి ఇంజన్, గుల్లమాత్రమే వున్నాయి. టాపు పోయింది. ప్రయాణికుల సామానులుగాని, సామగ్రిగాని లాంచిలో లేవు. ఇంజనీరు మట్టుకొని ఒక వీల, కొంత చట్టు వున్నాయి. కవాలన్నీ [illegible] సమయంలో కొట్టుకుపోయి వుంటాయని భావించబడుతున్నది. మొత్తంమీద ప్రమాదంలో వెయ్యి రూపాయల ఆభరణాలు, అయిదు వేల రూపాయలు సరుకులు పోయి వుంటాయని అధికార్లు అంచనా వేస్తున్నారు.

అయితే అనధికార్లు మాత్రం పది వేల రూపాయలు నష్టం వుంటుందని తెలుపుతున్నారు. 27, 28 తేదీలలో జరిగిన లాంచి అన్వేషణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ బి. ప్రతాపరెడ్డి, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఎల్. జె. విక్టర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ జె. ఎస్. రాజు, తాలూకా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రేవతీరావు, డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావు (ఎం. ఎల్. ఎ.), శ్రీ కారుణ్యానందస్వామి, పి. ఎస్. బాలాజిదాస్ ప్రభృతులు పాల్గొన్నారు.

ప్రమాదం నుంచి బ్రతికిబయటపడ్డ వారికి స్థానిక గౌతమీ జీవకారుణ్య సంఘం వారు భోజనాదిసదుపాయాలు కలిగించడం ద్వారా ప్రశంసనీయమైన సేవ చేశారు. తర్వాత వారికి ప్రయాణపు ఖర్చులనిచ్చి స్వస్థలాలకు పంపే ఏర్పాటును జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌గారు చేశారు.

ప్రమాదంలో 19 మంది మరణించినట్లు అంచనావేయబడగా 8 శవాలు మాత్రమే దొరికాయి. ప్రమాదానికి గురైన లాంచి పరీక్ష నిమిత్తం ధవళేశ్వరం పి. డబ్ల్యు. డి. ఆఫీసుకు పంపబడింది. దొరికిన సామాన్లు అన్‌క్లెయిమ్డ్ ఆస్తి క్రింద వేలం వేయబడగలవని తెలుస్తోంది. లాంచిని బయటకు తీయడంలో విశేష కృషి జరిపిన విక్టోరియా లాంచి సరంగు శ్రీ సింహాచలంగారిని అంతా ప్రశంసించారు.

ఈ సంఘటనకు పౌరులంతా తమ విచారాన్ని వెలిబుచ్చుతూ ప్రమాదానికి కారకులైన వారిపై ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలనీ, మృతిచెందిన వారి కుటుంబాలకు నష్టపరిహార మివ్వాలనీ కోరుతున్నారు.

తిరువైయారులో త్యాగరాజ మంటపం నిర్మాణం: దాతలకు విజ్ఞప్తి

తిరువైయారు, అక్టోబర్ 28—బెంగుళూరు నాగరత్నం ట్రస్టుకు చెందిన మేనేజింగ్ ట్రస్టీ శ్రీ సి. వి. రాజగోపాలాచారియర్, ట్రస్టీలు శ్రీ వి. మీనాక్షి సుందరం అయ్యర్, శ్రీ టి. ఎ. రామచంద్రరావు, శ్రీ శ్రీరంగం సుందరం అయ్యర్ గార్లు ఇలా ప్రకటిస్తున్నారు :—

"త్యాగరాజ భక్తుల విశేష ఆదరణ వల్లనే తంజావూరు జిల్లాలోని తిరువైయారు త్యాగరాజ ఆలయం గోడలపై 350 కృతులు చెక్కిన 104 రాతి పలకలు అమర్చడం సాధ్యమైనది. అందుకు వారికి కృతజ్ఞులము. ఇంకా 450 కృతులు మిగిలి వున్నవి. వాటిని చెక్కడానికి కూడా అవసరమైన పలకలకు విరాళాలు ఇవ్వడానికి దాతలు సిద్ధంగా వున్నారు. అయితే, సమాధి స్థలం గోడలపై ఇక ఖాళీ లేదు కాబట్టి "వాల్మీకి మంటపం" పేరిట ఒక హాలు నిర్మించడానికి నిశ్చయించడమైనది. అందుకు 15,000 రూపాయలు సొమ్ము ఖర్చు కాగలదని అంచనా వెయ్యబడింది. ఈ పవిత్ర కార్యసాఫల్యానికి ప్రతి వ్యక్తి పాల్గొనడానికి వీలుగా ఒక రూపాయి నిధి ప్రారంభించబడింది. ఈ దిగువ అడ్రసుకు దాతలు విరాళాలు పంపవచ్చు. తిరువైయారు మేనేజింగ్ ట్రస్టీ లేక, శ్రీ శ్రీరంగం సుందరం అయ్యర్, నెం. 19, మోతీలాల్ స్ట్రీట్, త్యాగరాయనగర్, మద్రాసు 17. వచ్చే జనవరి 29 వ తేదీన — అంటే శ్రీ త్యాగరాజ ఆరాధన దినోత్సవంనాడు క్రొత్త మండపం నిర్మాణం ప్రారంభం కాగలదు."

సహకార మార్గంలో శ్రేయోరాజ్య స్థాపన

హైదరాబాద్ సభలో మంత్రి వివరణ

హైదరాబాద్, నవంబర్ 2—సహకార శాఖా మంత్రి శ్రీ మెహదీ నవాజ్ జంగ్ నిన్న [illegible] సహకారవాదుల [illegible] రాజకీయాలతో సహకారోద్యమానికి సంబంధం లేకుండా [illegible] సూచించారు.

సహకార శ్రేయోరాజ్య స్థాపనలో సహకారోద్యమం ప్రాధాన్యత ఆయన వివరించారు. [illegible] అభివృద్ధి సాధనకు సహకార సంఘాలు తోడ్పడుతున్నవి, బ్లాక్ మార్కెట్ చేయడం, అక్రమంగా అధిక లాభాలను ఆర్జించడం, అవసర ధాన్యాల ధరలను హెచ్చించడం వంటి అక్రమాలను నిర్మూలించడానికి సహకార సంఘాలు శక్తిమంతమైన సాధనాలని ఆయన పేర్కొన్నారు.

సహకారోద్యమ అభివృద్ధికి అన్ని తరగతుల ప్రజలు తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎస్. ఏ. అయ్యంగార్ ఈ ఉత్సవాలను ప్రారంభిస్తూ, పబ్లిక్, ప్రయివేట్ రంగాల విషయమై అభిప్రాయ భేదాలను తొలగించడానికి సహకారోద్యమం ఉత్తమ మార్గం కాగలదని అన్నారు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి (ఎం. ఎల్. ఏ.) [illegible] మాట్లాడుతూ, ప్రభుత్వం, రాజకీయ [illegible] కలిగించుకోవడం వల్ల సహకారోద్యమ అభివృద్ధి కుంటుపడుతున్న దన్నారు.

సహకారోద్యమం [illegible] ప్రజాదరణ పొందడానికి సహకార సూత్రాలను, సిద్ధాంతాలను సవరించాలని ఆయన సూచించారు.

ప్రారంభంలో హైదరాబాద్ కేంద్ర సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ మాధవరావు అన్వారీ సహకార పతాకోత్సవం జరిపారు.

కార్యదర్శి శ్రీ ఎ. కె. వెంకటేశ్వర రావు సందేశాలను చదివి వినిపించారు.

తూర్పు గోదావరిజిల్లాలో పొదుపు ఉద్యమాలు

కోటా ధనం వసూలు చెయ్యడానికి ప్లానింగ్ కమిటీ నిర్ణయం

కాకినాడ, అక్టోబర్ 31—జిల్లా ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ కమిటీ ఇటీవల కలెక్టర్ ఎపార్టుహాలులో జిల్లా కలెక్టర్ శ్రీ బి. ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగినది. గోదావరిలో పడవ మునకప్రమాదంవల్ల మరణించినవారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ సభ్యులు రెండు నిమిషాలపాటు మౌనం వహించారు.

జాతీయ పొదుపు ఉద్యమ నిధికి ఇంతవరకు 15 లక్షల రూపాయలుమాత్రమే వసూలు కావటంవల్ల జిల్లా కలెక్టర్ తమ అసంతృప్తిని వెల్లడించారు. అనధికార సభ్యులు ఎక్కువగా పూనుకొని ఈ జిల్లాకు నిర్ణయించిన కోటాను ఈ అయిదు నెలలలోగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని శాసన సభ్యులు తమ తమ నియోజకవర్గాలలో కనీసం ఒక్కొక్కరు 10 వేల రూపాయల మేరకైనా వసూలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

ఏలేరు ముంపుడు నిరోధక పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలుపరచాలని శ్రీ దురిశేటి గోపాలరావు(ఎం. ఎల్. ఎ.) ప్రతిపాదించగా అది ఏకగ్రీవంగా అంగీకరించబడింది. చదువుకున్నవారి నిరుద్యోగాన్ని కొంతవరకు తొలగించటానికి ఈ జిల్లాకు ప్రభుత్వం 20 ఏకోపాధ్యాయ పాఠశాలలు కేటాయించిందని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పి. ఆదినారాయణ చెబుతూ ఏయే ప్రాంతాల్లో ఆ పాఠశాలలు నియమించాలో సూచించవలసినదిగా సభ్యులను కోరారు. తర్వాత శ్రీ జి. వి. సుబ్బారావు (గోష్ఠి) డిసెంబర్ 20 నావికాదినంగా జిల్లాలోని సెకండరీ పాఠశాలలు జరపాలని కోరగా ఈ సూచన అంగీకరించబడింది. తృతీయ పంచవర్ష ప్రణాళికకు యోచన లివ్వవలసినదిగా సభ్యులను కోరారు. వందన సమర్పణతో సభ ముగిసింది.

కోయినా ప్రాజెక్టుపై డాక్యుమెంటరీ

బొంబాయి, అక్టోబర్ 30—'కోయినా ప్రాజెక్టు' అనే పేరుతో తీసిన ఒక డాక్యుమెంటరీ అక్టోబర్ 31 న విడుదల చేయబడుతుంది. కోయినా నదీ జలాలతో విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి ఏ విధంగా సన్నాహాలు జరుగుతున్నదీ ఇందులో చిత్రీకరించారు.

విదేశీయ ఇంజనీర్ల సహకారంతో భారతీయ ఇంజనీర్లు ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని 1954 లో ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ కృషి నిరంతరాయంగా సాగుతోంది. ఈ ప్రాజెక్టు క్రింద కట్టే రిజర్వాయర్ విస్తీర్ణం 21 చదరపు మైళ్ళు ఉంటుంది.

ప్రాజెక్టు ప్రథమ ఘట్టంలో 2,40,000 కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. రెండవ ఘట్టంలో 4,80,000 కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ఈ ప్రాజెక్టువల్ల దక్షిణ మహారాష్ట్రంలో ఒక నూతన శకం ఉదయిస్తుంది. అంతేకాక, బొంబాయి నగరానికి కావలసిన విద్యుత్తు అంతా సరఫరా అవుతుంది.

స్మాల్ సేవింగ్స్ ఉద్యమానికి పాటలు, పద్యాల పోటీలు

హైదరాబాద్, నవంబరు 2—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్మాల్ సేవింగ్స్ స్కీముకు సంబంధించిన పాటలు, పద్యాల పోటీలకు దేశ భాషలలో వచ్చిన పాటలను పద్యాలను పరిశీలించడానికి చిన్న కమిటీని ఏర్పాటు చేయదలచింది. ఈ కమిటీవారు బహుమతి పొందదగిన పద్యాలను, పాటలను నిర్ణయిస్తారు.

హిందీ, తెలుగు, ఉర్దూ భాషలలో వచ్చిన పద్యాలు, పాటలలో ఒక్కొక్కదానితో రెండు బహుమతులను నూరు రూపాయలకు ఒకటి, ఏభై రూపాయలకు మరొకటి చొప్పున బహుమతులు యిస్తారు.

గ్రామ పాలనకు నాయకులు

మంత్రి శ్రీ ఎస్. కె. డే సూచన

ముస్సోరీ, నవంబరు 1—ఉత్తమ నియంతృత్వ ప్రజాస్వామ్యానికీ, పక్షరహిత ప్రజాస్వామ్యానికీ మధ్యే మార్గంగా, ఆచరణ ప్రజాస్వామ్యాన్ని అవలంబించవలసినని కేంద్ర సమాజ వికాస మంత్రి శ్రీ ఎస్. కె. డే నిన్నను ఇక్కడ సూచించారు.

సమాజాభివృద్ధి కార్యక్రమ పరిశోధన కేంద్ర సంస్థ శిక్షణ తరగతికి హాజరవుతున్న సీనియర్ సివిల్ ఉద్యోగులు, శాసన సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఆయన ఇంకా ఇలా అన్నారు :—

"ప్రజలలో సమాజ వికాస కార్యక్రమం ఫలితంగా జీవన ప్రమాణాన్ని అభివృద్ధి పరచుకోవాలన్న కోరిక బయలుదేరింది. కాని ఆర్థికంగాను, సాంకేతికంగాను ప్రభుత్వానికి గల వనరులు పరిమితమైనవి. గ్రామాలలో కర్తృత్వ నాయకులును తర్ఫీదుచేసి, ప్రభుత్వోద్యోగుల నుండి వారు నాయకత్వం స్వీకరించేట్లు చేసినట్లయితే, ప్రజల కోరికలు కొంతవరకు నెరవేరగలవు. పంచాయతీల ద్వారా సాధించదగిందెంతైనా వుంది. ఈనాడు అవి కుంపార్టీ కక్షలతో నిండిపోయి వున్నా, వాటిలో కావలసినంత నిర్మాణాత్మకమైన శక్తి వుందనడానికి సందేహం లేదు. గ్రామాలలోని కర్తృత్వ నాయకులకు, పంచాయతీలకు గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలలో తగు శక్తిని కల్పించ గలిగినట్లయితే, ప్రజాసేవం శ్రేయస్సు సాధించడానికి మార్గం ఏర్పడుతుంది.

ప్రజల శక్తి సామర్థ్యాలను నిర్మాణాత్మకమైన మార్గాలలోకి మళ్లించ గలిగినట్లయితే, వారిలో ఈనాడు కనిపిస్తున్న నిస్పృహ తొలగిపోతుంది. గ్రామాలలో ఎదురవుతున్న సమస్యలు, పార్టీ పద్ధతి ప్రజాస్వామ్యం వల్ల కలుగుతున్న ఆటంకాలు కొంతవరకు తీరిపోగలవు. ఆచరణ ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడంవల్ల దేశంలో సమర్థమైన పరిపాలనా వ్యవస్థ ఏర్పడుతుంది. ఇట్టి వ్యవస్థను నెలకొల్పలేక పోయినట్లయితే, ప్రజలు తప్పు దార్లు పట్టి, ప్రజాస్వామ్య లక్ష్యాలకే భంగం వాటిల్లవచ్చును. గ్రామ పంచాయతీలు, సహకార సంఘాలు, గ్రామీణ పాఠశాలల ప్రాతిపదికగా, సమాజ వికాస కార్యక్రమాన్ని ఒక నూతన దృక్పథంతో నిర్వహించా"లని మంత్రి అన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ బాధ్యతను గ్రామ పంచాయతీలకు అప్పగించాలని స్థానిక స్వపరిపాలన కేంద్ర మండలి చతుర్థ సమావేశం చేసిన సిఫారసును గూర్చి ప్రస్తావిస్తూ, పంచాయతీలకు వాటి కార్యక్రమ నిర్వహణలో కర్తృత్వ సంఘాలు తోడ్పడతాయని, ఈ సంఘాలు కిసాన్ మండలులు, యువజన మండలులు మొదలైన వాటితో అనుబంధాలు ఏర్పాటు చేసుకుంటాయనీ అన్నారు.

ఈ తరగతిలో పాల్గొంటున్న సభ్యుల వివిధ సమస్యలను గురించి చర్చించి నిష్కర్షలు తేల్చాలని ఆయన సూచించారు.

రేడియో సంగీత్ సమ్మేళనం

న్యూఢిల్లీ, నవంబర్ 1—నేడు ఆల్ ఇండియా రేడియో అయిదవ సంగీత సమ్మేళన్‌కు ప్రెసిడెంట్ ప్రసాద్ ప్రారంభోత్సవం జరుపుతూ, సంగీతంలో విశేషంగా శాస్త్రానికి ప్రాధాన్యమివ్వకుండా, సంగీతాన్ని లాలిత్యంగా చేసి, ప్రజలకు సన్నిహితంగా చేసినందుకు ఆల్ ఇండియా రేడియోను అభినందించారు.

ప్రెసిడెంట్‌కు బ్రాడ్‌కాస్టింగ్ శాఖా మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ స్వాగత మిస్తూ, శాస్త్రీయ సంగీతానికి, లలిత సంగీతానికి వైరుధ్య మేమీ లేదని, శాస్త్రీయ సంగీతాన్ని అభివృద్ధి పరచడానికి ఆల్ ఇండియా రేడియో కృషి చేస్తున్నదని అన్నారు.

సంగీతపు పోటీలలో గెలుపొందిన వారికి ప్రెసిడెంట్ బహుమానాలను పంచిపెట్టారు.

శ్రీ మండా బలరామ శర్మ (విజయవాడ) [illegible] బహుమానంవచ్చింది.

ఢిల్లీ ఆంధ్రుల దసరా ఉత్సవాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 26—ఢిల్లీ ఆంధ్ర సంఘం, వనితామండలి (కరోల్‌బాగ్ శాఖలు) ఆధ్వర్యాన ఈ నెల 21 వ తేదీన దసరా ఉత్సవాలు చాలా వైభవంగా జరుపబడినవి. ఢిల్లీలో వివిధ ప్రాంతాలలో వున్న ఆంధ్రు లనేకమంది ఇందు పాల్గొన్నారు.

డాక్టర్ ఆచంట లక్ష్మీపతిగారు అధ్యక్షత వహించారు. కార్యక్రమం తెలుగు పిల్లల దసరా పాటలతో ఆరంభమైంది. తెలుగు పిల్లలు విల్లంబులుబట్టి దసరా పాటలు పాడుతూ మళ్లీ తెలుగు దేశానికి వెళ్లామా అన్న ఆనందం కలిగించారు. తర్వాత ఆంధ్ర వనితా మండలి [illegible] కళా కేంద్రం శ్రీమతి లలితాశాస్త్రి శిష్యురాండ్రు భరతనాట్యప్రదర్శనం చేశారు. కుమారి రాజరత్నం ప్రభృతులు 'అలరిప్పు', కుమారి జయ, కుమారి సురేష్ 'తిల్లానా' చక్కగా ప్రదర్శించారు.

చివరకు 'పెళ్లి కూతురు' అనే ఏకాంకిక నాటిక ఉత్సాహంగా కళాపూర్ణంగా ప్రదర్శింపబడింది. శ్రీయుతులు సుబ్రహ్మణ్య శాస్త్రి, సత్యనారాయణరెడ్డి, ఆదినారాయణ శాస్త్రి, రామమూర్తి మరియు ఆసియా నాటక కళా విద్యాలయంలో శిక్షణ పొందుతున్న శ్రీయుతులు వెంకటేశ్వరరావు, ప్రసాదరావుగార్లు ఇందు నటించారు.

ఆంధ్ర సంఘం (కరోల్‌బాగ్ శాఖ) కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. ఆర్. కృష్ణశాస్త్రి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

వేదికపై పాల్గొన్నవారిలో శ్రీ [illegible], డాక్టర్ కె. ఎల్. రావు, శ్రీ తెన్నేటి విశ్వనాథం, డాక్టర్ ఆచంట లక్ష్మీపతి, డాక్టర్ బి. వి. నాథ్ మొదలైన ఆంధ్ర ప్రముఖులు కూడా వున్నారు.

కోయంబత్తూరు సమీపంలోని పోతాచిలో ఒక ప్రయివేట్ ట్రాన్స్‌పోర్ట్ సంస్థ రజతోత్సవాలకు శనివారంనాడు అధ్యక్షత వహించిన మద్రాసు మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు ప్రజలు కష్టించి పనిచేసినప్పుడు గాని దేశం పురోగమించజాల దన్నారు.

కాఫీ బోర్డు
బెంగుళూరు
టెండరు నోటీసు

1959 క్యాలెండరు సంవత్సరంలో [illegible]

1959 క్యాలెండరు సంవత్సరంలో [illegible] కాఫీ [illegible] 19—11—58 [illegible]

రైల్వే స్టేషన్	
బళ్లారి	[illegible]
గుంటూరు	[illegible]
పాల్ఘాట్	[illegible]
మధురై	[illegible]
తిరునల్వేలి జంక్షన్	[illegible]
తిరుచిరాపల్లి	[illegible]
తంజావూరు	[illegible]

[illegible]

ఆర్. ఎస్. [illegible]

చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు.

టెండరు నోటీసు

[illegible] డాం డివిజన్ నం. II [illegible] ఆంధ్రప్రదేశ్ [illegible] —11—58 సా. 3 గం. [illegible] ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్, [illegible] సా. 4 గం.కు [illegible]

టెండరు షెడ్యూళ్లు [illegible] రూ. 20 చెల్లించి, 26—11—58 [illegible]

1. సిహెచ్. 116.80 నుంచి 118.00 కు డాం పునాది త్రవ్వకం. ధరావతు సొమ్ము డిపాజిట్టు రు. 3,500/— పని ముగింపవలసిన కాలం 1 నెల
2. సిహెచ్. 118.00 నుంచి 119.00 కు డాం పునాది త్రవ్వకం. ధరావతు సొమ్ము డిపాజిట్టు రు. 5,000/— పని ముగింపవలసిన కాలం 1½ నెలలు
3. సిహెచ్. 119.00 నుంచి 120.00 కు డాం పునాది త్రవ్వకం. ధరావతు సొమ్ము డిపాజిట్టు రు. 6,000/— పని ముగింపవలసిన కాలం 1½ నెలలు

కంట్రాక్టు ఫారం—[illegible]

ఎగ్జిక్యూటివు యింజనీరు,

డాం డివిజన్ నం. II [illegible]

కేరళ మంత్రికి హఠాత్తుగా సుస్తీ

డాక్టర్ ఎ. ఆర్. మీనన్

[illegible]

రైల్వేమంత్రితో ముఖ్యమంత్రుల సమావేశం

[illegible]

అణ్వస్త్ర పరీక్షలపై జెనీవా చర్చలు:

తలవని తలంపుగా అగ్రరాజ్య ప్రతినిధుల ప్రత్యేక సమావేశం

[illegible] 1— అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధ సాధనకై ఇక్కడ సంప్రదింపులు జరుపుతున్న బ్రిటిష్, అమెరికన్, సోవియట్ ప్రతినిధులు నేడు తలవని తలంపుగా ఇక్కడి అమెరికన్ ప్రతినిధివర్గ కార్యాలయంలో సమావేశమై చర్చలు జరిపారు.

[illegible]

సర్కస్ కోతి దుస్తుల చోరీ

కోర్టులో యుగోస్లావ్ రైతు విచారణ

[illegible] (యుగోస్లావియా), అక్టోబర్ 31—[illegible]

[illegible]

ఏడెన్‌లో అల్లరులు

మొత్తం 350 మంది అరెస్టు: రెండు రోజుల సంఘర్షణలలోను ఐదుగురి మృతి

ఏడెన్, నవంబర్ 1— [illegible] 350 మంది [illegible]

[illegible] 1,39,000 [illegible]

[illegible]

మస్కాట్‌కు కొత్త బ్రిటిష్ దళాలు

[illegible]

కొత్త దిగుమతుల విధానం

కేంద్ర ప్రతినిధి వివరణ

[illegible], అక్టోబరు 31—[illegible]

[illegible] 45 కోట్ల రూపాయల [illegible] 50 కోట్ల రూపాయల [illegible]

[illegible] 285 కోట్ల రూపాయలుగా [illegible] అక్టోబరు 24 వ తేదీ 181 కోట్లుగా ఉన్నాయని చెప్పారు. 1957 జనవరి—జూన్‌లో [illegible] 167 కోట్ల రూపాయలు [illegible] 1958 జనవరి—జూన్‌లో 127 కోట్ల రూపాయలు [illegible]

[illegible] 1957 లో కంటె 1958 లో ఉత్పత్తి, 1956 లో కంటె 1957 లో [illegible]

[illegible]

స్త్రీ వైద్యులకు సైన్యంలో శాశ్వత కమిషన్లు

న్యూఢిల్లీ, అక్టోబరు 31— [illegible]

[illegible]

ఉక్కు, తుక్కు, ఇనుము నిలువు ధరల పెరుగుదల

న్యూఢిల్లీ, నవంబర్ 1—[illegible] 20 [illegible] 5 [illegible] 1955 ఏప్రిల్ 1 నుంచి 1959 మార్చి 31 [illegible] 1957 [illegible] 16 [illegible] 42.85 రూపాయలు [illegible]

బెంగాల్ కాంగ్రెసు కమిటీ

కలకత్తా, నవంబర్ 1— [illegible]

[illegible]

మద్రాసు, నవంబర్ 1— [illegible] 1958 నవంబర్ 1 నుంచి [illegible] ప్రదేశాలలో పని ప్రారంభించింది.

కంటినెంటల్ పయనం [illegible] నౌకా వాణిజ్య కార్యాలయం ఏర్పాటు

[illegible]

[illegible] 2½ [illegible]

ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి సౌకర్యాల అభివృద్ధికి

నదుల అభివృద్ధి సంస్థల స్థాపనకు నిబంధనలు

న్యూఢిల్లీ, నవంబర్ 1— 1956 వ సంవత్సరపు నదుల అభివృద్ధి [illegible]

[illegible]

గిరిజన సంక్షేమం

122 వేల రూపాయల వ్యయంతో పథకాల అమలుకు ఏర్పాట్లు

హైదరాబాద్, అక్టోబర్ 29— ఆంధ్ర [illegible] 1.22 [illegible]

[illegible]

హరిజన ఆదివాసి సంక్షేమ మండలులు

[illegible]

[illegible] 30 [illegible] 20 [illegible]

[illegible] 1956 [illegible]

గౌరి కాఫీ బిళ్లలు

అవి ఇవిగో! శ్రేష్ఠమైన రకం కాఫీ తక్కువ ఖరీదు ప్రతిచోట దొరకును

నార్తరన్ టీ సప్లయింగ్ కంపెనీ, ట్యుటికోరిన్.

పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతం

ఆరోగ్యానికి బలానికి

Diamond 1898 1958 Jubilee

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్, మదరాసు—17.



నీమ్

వాడకాన్ని అలవరచుకోండి

ప్రతి రోజూ

నీమ్

టూత్ పేస్ట్

రెండుసార్లు వాడండి

[illegible]

ది కలకత్తా కెమికల్ కం., లి., కలకత్తా-29

NT 180 TEL

దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

అపాయము లేనట్టివి—శ్రేష్ఠమైనవి

- స్టాండర్డు, తెమిలి, దీగం-కంబి మత్తాబులు!
- రెడ్‌ఫోర్టు, తాజ్ పటాసు రకాలు!!
- నెమలిమార్కు కలర్ ఫ్లవర్ మత్తాపులు!!!
- నెమలి, స్టార్ మార్కు రేప్ బిళ్లలు!!!!
- నెమలిమార్కు అనేక నూతన రకాలు!!!!!

వీటినే కోరి కొని ఉపయోగించండి.

ది స్టాండర్డు ఫయర్ వర్క్సు ఇండస్ట్రీస్.

టెలిఫోన్ నెం. 57	శివకాశి	తపాలుపెట్టె నెం. 32:

డిపోలు

1. 11-బి, ఆంఠర్సన్ వీధి, జి. టి. మద్రాసు. (ఫోన్: 55776)
2. కేరాఫ్ వి. ఆస్బెస్టాస్ అండ్ సన్స్, పాలక్కరై, తిరుచ్చి. (ఫోన్: 786)

మేము తయారుచేయు అన్నిటికిని విక్రయము చేయుటానికి ఆక్షేపణ లేదు.

'అనాసిన్'

మీ తలనొప్పులు, జలుబులు, జ్వరము వొళ్ళునొప్పులకు

బాలామంచిది ఎందుచేతనగా దానిలో నాలుగు మందులున్నవి

'అనాసిన్' ఒక్క మందుమాత్రము కాదు, [illegible]



GEOFFREY MANNERS & CO. PRIVATE LTD. REGISTERED USER

K. 66(R) TEL.

NATIONAL HOMOEO LABORATORY

110, LOWER CIRCULAR ROAD, CALCUTTA-14

ఆధునికమైన లేబరేటరీలో ఉత్తమ రకపు హోమియోపతీ మందులు, టించర్లు వగైరా తయారు చేయువారు.

వివిధ మునిసిపాలిటీలకు, గవర్నమెంటు, డిస్ట్రిక్టు బోర్డు, [illegible] ఆస్పత్రులకు, ఇతర ప్రముఖ సంస్థలకు సప్లయిదారులు

కోరువారికి ధరల జాబితా ఉచితము.

ATTRACTIVE DISCOUNT ALLOWED TO WHOLESALERS.

మీ అబ్బాయి చదువు

మీ అబ్బాయి చదువును ఎ. ఎస్. మూర్తి, ఎం. ఏ. వ్రాసిన విద్యాదర్శిని అనే పుస్తకం చూచి నిర్ణయించండి. అందులో 32 రకాల యింజనీరింగు చదువులను గురించి, 84 రకాల చదువులను గురించి, 20 రకాల డాక్టరు చదువులను గురించి, వీటికి [illegible] చదువు అవసరం లేకుండా [illegible] సంపాదనకు పనికివచ్చే ఎన్నో యితర చదువులు, మన దేశంలోని రకరకాల కాలేజీలు, [illegible] పిల్లలు తప్పనివారికి మంచి భవిష్యత్తునిచ్చే చదువులు, యీ రకమైనవి, పిల్లల చదువులకు సంబంధించిన అన్ని విషయాలు విద్యాదర్శినిలో ఉన్నాయి. చదువుకొనే పిల్లలున్న ప్రతివారికి 'విద్యాదర్శిని' అనే పుస్తకం చాలా అవసరం. 320 పేజీలు. వెల వి. పి. పోస్టు ఖర్చుతో 5. మూర్తి అండ్ వినాయకం, 83, పీటర్సు రోడ్డు, మద్రాసు—14 అనే అడ్రసుకు కూడా ఒక పుస్తకం వెంటనే పంపించమని ఒక ఉత్తరం వ్రాయండి.

ప్రతివారికి ఇష్టమైనది

చాకొలెట్లు తయారుచేసిన నాటినుండి సాఠేవారి చాకొలెట్లు ... అవి ప్రతివారికి అత్యంత ఇష్టమైనవి.

సాఠేవారి ఛాకొలెట్లు మేలైనవాటి అంతమంచివి!

సాఠే బిస్కట్ & ఛాకొలెట్ కం లి, పూనా-2.

మాధవ ఆయుర్వేదిక్ స్టోర్స్

మా తండ్రి స్వర్గీయ ఆయుర్వేదాచార్య డాక్టర్ ఎస్. మాధవమీనన్ గారు నిర్దేశించిన సూత్రముల ప్రకారం తయారు చేయబడిన అన్ని ఆయుర్వేదౌషధములును నం. 11, మంగేష్ వీధి, త్యాగరాయనగర్, మద్రాసునందు లభించగలవు.

డాక్టర్ ఎ. వాసుదేవన్

ప్రఖ్యాతిగాంచిన ఫిలెట్టా



ఫిలెట్టాను తయారుచేయగలిగినందుకు ఫిలిప్స్ వారు గర్విస్తున్నారు. ఆరువాల్వులు, మూడు వేవ్ బ్యాండ్‌లు, 13.6 మీ-580 మీటర్ల వరకు వర్తించేందుకు వరకు ... వాతావరణం ఎగుడుదిగుడులను తట్టుకోడానికి ఏర్పాటులు.

బి3 సిఎ 66 యు/02
ధర: రు. 315/-లు
(అన్ని పన్నులు అదనం)

ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియో

అనుమతి పొందిన ఫిలిప్స్ డీలర్—

సిటీ ఎంపోరియం

తెనాలి మరియు ఏలూరు

రేడియో

(నవంబర్ 4, మంగళవారం)

విజయవాడ: 337.1 మీటర్లలో ఉదయం 6-30 ... [illegible] 7-0 (తె. వా); 7-15 సంగీత ... 7-30 సంగీత సమ్మేళన్ ... 8-0 (అం. హిం. వా); 8-30 సంగీత సమ్మేళన్ ... మధ్యాహ్నం: 1-0 (ప్రా. రి); 1-30 (రి); 1-40 (హిం. తె. వా); 2-0 వాతావరణ సూచన; సాయంత్రం: 3-0 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు ... 3-30 (హ్యా. ...); 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే); 6-0 ... 6-05 ప్రాంతీయ వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం ... 7-0 (తె.వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం ... 7-30 సంగీత సమ్మేళన్ (మద్రాసు నుండి రిలే); 9-0 (అం. వా); 9-15 సాహిత్యసంచిక (...) కార్యక్రమం; 9-30 సంగీత సమ్మేళన్ (బెంగుళూరు నుండి రిలే); 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఏ): 319.1 మీటర్లలో ఉ. 7-30 ... మధ్యాహ్నం: 1-0 (ప్రా. రి); 1-30 (రి); 1-40 హిం. వా); 1-50 (రి); 2-40 వాతావరణ సూచన, సాయంత్రం: 5-30 ... 9-0 (రి); 9-15 హి. ...; 9-30 ఏ. ఆర్. మహాలింగం: వేణువు, ... నారాయణన్: మృదంగం (బెంగుళూరు నుండి రిలే); 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ. 7-0 (తె. వా); 7-15 ... 8-0 (అం. వా); మధ్యాహ్నం: 1-30 (అం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); సాయంత్రం: 5-30 (రి); 5-50 ... 6-0 (అం. వా); 6-15 ... 7-0 (తె. వా); 7-15 (రి); 9-0 (అం. వా); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఏ): 400.4 మీ. ఉ. 6-30 (రి); 6-35 కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే); 8-15 (హిం. వా); మధ్యాహ్నం: 1-0 (ప్రా., రి); 2-10 (ఉ. వా); 2-20 పాఠశాలలకు (ఉ); 2-50 (ప్రా. రి); 4-15 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 ... 7-15 (రి); 9-15 (ఉ. వా); 9-30 రేడియో సంగీత సమ్మేళన్ (ఢిల్లీ నుండి రిలే); 11-0 ...

ఇండియాలో స్కౌట్ ఉద్యమం

వైమానిక, నౌకాదళాల విస్తరణకు నిర్ణయం

హైదరాబాద్, నవంబర్ 1—భారత స్కౌట్స్, గైడ్స్ జాతీయ సంఘం వారు వైమానిక, నౌకా దళాలను విస్తరింపజేయడానికి నిశ్చయించారు.

ఈ జాతీయ సంఘం రెండు రోజుల సమావేశాలు ... ప్రారంభమైనవి. భారత స్కౌట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ మంగళదాస్ పక్వాసా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ద్వితీయ ప్రణాళిక కాలంలో స్కౌట్స్, గైడ్స్ ఉద్యమాన్ని ... విధానాలు కూడా ఆమోదించబడినవి.

భారత్ సేవక్ సమాజ్, ఇతర సాంఘిక సేవా సంఘాల సహకారంతోనే స్కౌట్స్, గైడ్స్ కూడా ... కార్యక్రమాలు ... జాతీయ సంఘం ప్రతినిధి ఒకరు వివరించారు.

దేశంలో ప్రస్తుత వైమానిక, నౌకా దళాలు నామమాత్రంగానే ఉన్నవని, ఈ దళాలను వీలైనంత త్వరలో విస్తరింపజేయగలమని ఆయన పేర్కొన్నారు.

మధ్యప్రదేశ్‌లోని పచ్‌మరిలో శిక్షణ ... అవసరాలకు జాతీయ కేంద్రాన్ని అభివృద్ధి పరచడానికి ... సూచించబడింది. ఈ కేంద్రానికి ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఇంగ్లాండులోని గిల్‌వెల్ పార్క్ పద్ధతులలో ఈ కేంద్రాన్ని అభివృద్ధి పరచడానికి నిశ్చయించబడింది.

ఈ కేంద్రానికి ప్రతి రాష్ట్ర సంఘం ... రూపాయలను విరాళంగా ఇవ్వవలసిందిగా రాష్ట్ర సంఘాలు కోరబడినవి. రెండు లక్షల రూపాయల సప్లిమెంటరీ బడ్జెట్టును జాతీయ సంఘం ఆమోదించింది.

ఈ జాతీయ సంఘం సమావేశానికి హైకోర్టు ... శ్రీ వివియన్ బోస్, (భారత స్కౌట్స్ నేషనల్ కమిషనర్), గైడ్స్ నేషనల్ కమిషనర్ ... ఆంధ్రప్రదేశ్ స్కౌట్స్ చీఫ్ కమిషనర్ శ్రీ ఎం. ఎ. పాయ్ ప్రభృతులు ఉన్నారు.

రాష్ట్ర సంఘం ... స్కౌట్స్, గైడ్స్ సమావేశం జరిగింది.

11-15 రేడియో సంగీత సమ్మేళన్ (ఢిల్లీ నుండి రిలే); 11-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ. ఉ. 7-0 (తె. వా); 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే); 7-30 రేడియో సంగీత సమ్మేళన్ (విజయవాడ నుండి రిలే); 8-0 (అం. వా); 8-15 రేడియో సంగీత సమ్మేళన్ (విజయవాడ నుండి రిలే); మధ్యాహ్నం: 12-30 ... 1-0 వార్తాసమీక్ష; 1-50 (తె. వా); 2-0 (రి); 2-20 ... 3-0 మాధ్యమిక పాఠశాల (విజయవాడ నుండి రిలే); 3-30 (ప్రా. రి) (విజయవాడ నుండి రిలే); 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 4-15 వాతావరణ సూచన; సాయంత్రం: 6-00 ప్రాంతీయ వార్తలు; 6-15 విజయవాడ రిలే; 7-0 (తె. వా); 7-15 విజయవాడ రిలే; 7-30 రేడియో సంగీత సమ్మేళన్ (మద్రాసు నుండి రిలే); 9-0 (అం. వా); 9-15 సాహిత్యసంచిక; 9-30 రేడియో సంగీత సమ్మేళన్ (బెంగుళూరు నుండి రిలే); 10-30 ప్రసార సమాప్తి.

మూతపడిన జవుళి మిల్లుల నిర్వహణకు కార్పొరేషన్‌ను విడిగా ఏర్పాటు చేయరట

—కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

(మా విలేకరి) న్యూఢిల్లీ, నవంబర్ 1—

ఇండియా ప్రభుత్వంవారు సరిగా నిర్వహించని జవుళి మిల్లులను ప్రభుత్వం స్వాధీనపరచుకొని నిర్వహించడానికి అనువుగా చట్టరీత్యా ఒక కార్పొరేషన్‌ను నెలకొల్పాలని జవుళి పరిశ్రమ దర్యాప్తు సంఘం చేసిన సిఫారసును నిరాకరించారు.

ఎగుమతులు విపరీతంగా తగ్గినప్పుడు దేశంలో వస్త్రాలు, నూలు ఉత్పత్తిని ఒక క్రమంలో పెట్టడానికిగాను ప్రత్యేకమైన చర్యలు, పని గంటలను నిర్ణీత ప్రకారం తగ్గించడం, షిఫ్టులు, మరకమగ్గాలలో కొన్నింటిని మూసివేయడం, జీతంపీద పదిహేను రోజులు సెలవులు ఇవ్వడం వంటి చర్యలు తీసుకోవాలని ఈ సంఘం చేసిన సూచనలకు కూడా ప్రభుత్వం విముఖత్వం ప్రకటించింది.

ఆయాకాలాలలో వస్త్రాల ఉత్పత్తి, పోటీని గమనిస్తూ, వాటికి వున్న గిరాకీని బట్టి, రకాల వారిగా ఉత్పత్తిలో వున్న వ్యత్యాసాలను కంట్రోలు చేయడానికి అవసరమైన అధికారాలను టెక్స్టయిల్ కమీషనరుకు ఇవ్వాలనే నిర్ణయం జరిగినది కూడా.

ఇలా జవుళి పరిశ్రమ దర్యాప్తు సంఘం నివేదిక మీద ప్రభుత్వం చేసిన నిర్ణయాల వివరాలు నేడు ప్రకటించారు. గత జులై నెలలో ఈ నివేదిక ప్రభుత్వానికి సమర్పించబడింది.

అయితే, కొత్త మరమగ్గాల ఏర్పాటును, అందులోను ఇదివరకే లైసెన్సులు ఇచ్చినవానిని, వాని పరిస్థితిని తగు రీతిని దర్యాప్తు చేసిన పిమ్మట నిలుపు చేయాలని కూడా ఈ సంఘం చేసిన సిఫారసుమీద ప్రభుత్వం ఎలాంటి నిర్ణయానికి రాలేదు.

ఈ సంఘం సిఫారసులలో పెక్కింటిని ప్రభుత్వం ఆమోదించింది. ఇందులో టెక్స్టయిల్ కమీషనరుకు సలహా చెప్పడానికి జవుళి పరిశ్రమకు సంబంధించిన ప్రతినిధులతో సలహా సంఘ నియామకం, మిల్లులలో కొత్త యంత్రాలను అమర్చడానికి కేంద్ర ఉపసంఘం, ప్రాంతీయ ఉపసంఘాల నియామకం వగైరాలు వున్నాయి.

జవుళి పరిశ్రమలో ఆటోమేటిక్ మగ్గాలను నిర్ణీతమైన వ్యవధిలో అందజేయడానికి ప్రవేశపెట్టడానికి కార్యక్రమాన్ని ఆటలు జరపడానికి వీలుగా మానసికమైన వాతావరణాన్ని ముందుగా కల్పించాలనే అభిప్రాయంలో ప్రభుత్వం కూడా పూర్తిగా ఏకీభవిస్తున్నది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక చివరకు దేశంలో వస్త్రాల వాడకం తలసరికి $17\frac{1}{2}$ గజాలుగా వుండగలదని దర్యాప్తు సంఘం చేసిన అంచనా వాస్తవికమైనదేనని అంగీకరించారు. దేశంలో ఉత్పత్తి జరిగిన మిగులు నూలును విదేశాలకు ఎగుమతి చేయాలనే దీర్ఘకాలపు విధానాన్ని ముందునా మూడు సంవత్సరాల పాటు అమలు జరపాలనే అభిప్రాయాన్ని పునరుద్ఘాటించారు. వస్త్రాల నిల్వలను గతంలో ఏర్పడినట్లు జవుళి మిల్లులు కలిగి వుండడానికి వీలుగా బ్యాంకులు పూర్వానికి ఏకేనే ధారాళంగా ఋణవసతి సౌకర్యాలను కలిగించాలని కోరారు.

మూత పడిన మిల్లులను తిరిగి ప్రారంభించడానికిగాను కావలసిన సహాయాలు ఇరుగలవని, వాటిని వినియోగించుకొని ప్రభుత్వం జోక్యం అవసరం లేకుండా చూడాలని సంఘం వారు చేసిన సిఫారసులను కూడా ప్రభుత్వం ఆమోదించింది. చిన్న మిల్లులు, ఆటూ ఇటూగా వున్న మిల్లుల వ్యవహారాలన్నీ తగు రీతిని దర్యాప్తు చేస్తూ వుండాలని, ఇందుకుగాను టెక్స్టయిల్ కమిషనర్ ఆఫీసులోని ఏర్పాట్లను పటిష్ఠపరచాలని కూడా సూచించారు.

హార్మోనిక్ నీకర్యాలు, పరిశోధనలు ... జవుళి పరిశ్రమవారే చూసుకోవాలని, ఇందుకు విడిగా జవుళి పరిశ్రమ నిధి అనేది కలదని, హాగా ... నిర్వ హణకు వివరాలు, ధరల వివరాలు ... టెక్స్టయిల్ కమీషనర్ తన పనులలో భాగంగా సేకరిస్తూ వుండాలని కోరారు.

యంత్రాల దిగుమతికి ... ఏర్పాటు చేయవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావించింది. ... రాష్ట్ర ప్రభుత్వాలకు గల అధికారాలను ... కేంద్రం ... వుందని చెప్పారు.

ఈ సంఘం చేసిన సిఫారసులలో ... మరికొన్నింటిని టెక్స్టయిల్ కమిషనర్ పరిశీలించగలరని, విదేశీ కరెన్సీ ... వీనికి సంబంధించిన తుది నిర్ణయాలు ... తెలియవస్తున్నది.

ఆఖిల భారత సహకార సప్తాహం

రైల్వేబోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 31—రైల్వే సిబ్బందికి సహకారోద్యమాన్ని ప్రచారం చేయడానికిగాను 1958 నవంబరు 1 వ తేదీ నుండి రైల్వే ఆఖిల భారత సహకార వారోత్సవం జరపాలని రైల్వే బోర్డు నిర్ణయించింది.

సిబ్బంది లాభంకోసం సహకార సంఘాలను స్థాపించిన తొలి సంస్థలలో భారత రైల్వేశాఖ ఒకటి. 1907లో మద్రాసులో స్థాపించబడింది. ఇప్పుడు 30 సహకార పరపతిసంఘాలు ఉన్నాయి. వాటి సభ్యత్వం అయిదు లక్షలు ఉంటే మొత్తం రైల్వే సిబ్బందిలో సగభాగం ఉన్నారు.

రైల్వేల తొలి వినియోగదార్ల సహకార సంఘం కాంచ్రపారాలో 1918 లో స్థాపించబడింది. ఈ ఏడాది జూన్ నెలాఖరు నాటికి భారత రైల్వేలలో 121 వాడకందార్ల సహకార సంఘాలున్నాయి. వాటి మొత్తం సభ్యత్వం 50 వేలు.

(ప్రపంచ ఆరోగ్య వ్యవస్థ ఏర్పాటు చేసిన సహాయ సభ్యుల సమావేశంలో పాల్గొనే భారత ప్రతినిధివర్గం సభ్యుల పేర్లు నేడు ప్రకటించబడ్డాయి. ఈనెల 3 వ తేదీన న్యూఢిల్లీలో ఈ సమావేశం జరుగుతుంది.

దేశానికి పెద్ద రేవుల ఆవశ్యకత

మంత్రి శ్రీ పాటిల్ వివరణ

[illegible] ... 16 ... అని ప్రకటించారు.

శ్రీ ... [illegible]

... సుమారు 120 ... [illegible]

అయిదుగురు కమ్యూనిస్టు ఖైదీల విడుదల

హైదరాబాద్, నవంబర్ 1—... [illegible] ... 1948—51 ... [illegible]

విడుదల చేయబడిన కమ్యూనిస్టుల పేర్లు ఇవి : (శ్రీయుతులు డి. ... కె. ..., జి. ఎ. ..., జె. లింగయ్య, కె. రంగయ్య గార్లు.

తెలంగాణా ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నల్లా నరసింహులు గారు, మరి కొందరు కమ్యూనిస్టులు మాత్రమే . యావజ్జీవ కారాగార శిక్ష ననుభవిస్తున్న రాజకీయ ఖైదీలలో కలరు.

Iris INKS
Contact M/s RESEARCH CHEMICAL LABORATORIES MADRAS-4 BANGALORE-3

వైటెక్స జుత్తును పెంచును

PEARLINE PARIS PRIVATE LTD. P.O. Box 493, BOMBAY-1.

ఈయన ఎవరు! చూడండి

[illegible]

	[illegible]	

NOOR AHMED SHERIFF
Astrologer & Spiritualist,
Pothurivari Thotta, GUNTUR.

"ఆరెంజి పెకో అంటే సువాసన కాదు"

Brooke Bond India Private Limited
Brooke House
P. O. Box 187
Calcutta

Telephone Nos. 23—3291-94
Cables: "Blenders"

10 వ అక్టోబరు 1958

Please quote Our Reference GVK : CGB
Your Reference

ఆప్త మహాశయునికి,

మీరు అక్టోబరు 6 వ తారీకున వ్రాసిన ఉత్తరానికి ధన్యవాదాలు. దానిలో మీరు ఆరెంజి పెకో అంటే నాణ్యతకు గ్యారంటీయా అని అడిగారు. కాదు, మహాశయా, అది కాదు.

దగ్గర దగ్గర అన్ని తోటల్లోనూ తొమ్మిదికి పైగా తయారయ్యే తేయాకు "తరగతుల్లో", ఆరెంజి పెకో ఒకటి. వల్ల తేయాకును, ఆకుల ప్రమాణము ననుసరించి విభజించితే తరగతులేర్పడుతవి. చిన్న ఆకు "ముక్కల" తరగతులు కాకుండా, "పూర్తి" లేక నిండు ఆకులను గట్టిగా మెలిపెట్టితే, ఆరెంజి పెకో తరగతి ఏర్పడుతుంది. "ఆట్టు"వరు పైనా దేశీయుల వాడు పదమునుండి "పెకో" అన్న మాట వచ్చినదని ప్రతీతి. అప్పుడప్పుడు దళముల అంచున, మొగ్గలమీద అగుపడు రంగును సూచింపటానికిగాను, 'ఆరెంజి' అంటే నారింజ పండు రంగు అని వాడ్తారు.

ఆరెంజి పెకో గాని, ఆ మాటకొస్తే, యింకే తరగతిగాని నాణ్యతను, సువాసనను సూచించదు. తక్కిన తేయాకు తరగతుల మాదిరే ఆరెంజి పెకో నాణ్యతగూడ తోట తోటకూ మారుతుంది. శీతోష్ణ స్థితి, సముద్ర మట్టానికి పైనున్న ఎత్తు, తదితర కారణాలను బట్టి వెల వెంటా గూడా ఈ భేదము ఉంటూంటుంది. క్రిందటి పంట కాలంలో కలకత్తా వేలం పాటయందు రెండు వేర్వేరు తోటల్లోని ఆరెంజి పెకోలు ఒక్కొక్క పౌండు రూ. 32.50 కి, రూ. 1.35 కి అమ్మబడెను.

తేయాకు యొక్క సువాసన గ్యారంటీ చేయటానికి ఒక్కటే మార్గముంది. కొన్ని వేల సరియైన దినుసుల నమూనాలనుండి, ఏవేవి కలిపితే కావలసిన బ్లెండు (మిశ్రమము) తయారవుతుందో నాటివి ఎంచాలి. ఏళ్ల తరబడి అనుభవమువల్ల నిపుణునకు ఇది తెలుస్తుంది.

మహాశయా, ఇది అంతా మీరు స్వయంగా చేసుకోలేరు, కాని మీరు ఇతరులచేత చేయించుకోటానికి వీలుంది. సీలుచేసి, గాలిపోని ప్యాకెట్లలోని బ్రూక్ బాండ్ వారి బ్లెండు చేసిన తేయాకు కొనటములో ఆ లాభాన్ని పొందుతారు—బ్లెండు చేయువారి అనుభవము, దాకవక్షము నొక్క లాభము. అందుతో మీరు ప్రతిసారి ఒకేరకపు నాణ్యత గల తాజా టీని అనుభవించి ఆనందించ యొచ్చును.

మీ విధేయుడు,
(సం.)
(జి. వి. కృష్ణమూర్తి)
చైర్మన్
బ్రూక్ బాండ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

ఇండియన్ టీని గురించి కొన్ని తెలుసుకోవలసిన విషయములు :

కలకత్తా వేలం పాటల్లో ఒక వారంలో అమ్మకానికి పెట్టబడిన పూర్తిగా వేర్వేరు తేయాకు "లాట్ల" సంఖ్య సగటున	2,820
ఒక సంవత్సరంలో మా నిపుణులు రుచి చూచేందుకు తోటలనుండి వచ్చు నమూనాల సంఖ్య సుమారు	179,000
బ్రూక్ బాండ్ వారి అత్యంత చిన్న ప్యాకెట్టులో గూడా మిశ్రమింపు చేయడానికి టీలు ఎన్ని తోటల్లోంచి వచ్చినవో వాటి సంఖ్య సగటున	45

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 249
6 పేజీలు: వెల పేడు నయాపైసలు
మద్రాసు: మంగళవారం
4-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY
ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
808211

పార్లమెంటరీ కార్యదర్శికి జరిమానా

గౌహతి, నవంబర్ 2— అస్సాం ప్రభుత్వం పార్లమెంటరీ కార్యదర్శి లాల్ మాలియా, ఆయన భార్య స్థానిక సినిమా హాలులో ...

వెంటనే సేద్యం సాగించే పేదలకే బంజరు భూములు పంపిణీ

ఒక్కొక్కరికి ఎకరా మాగాణి లేదా ఐదు ఎకరాల మెట్టకు మించకుండా కేటాయింపులు

న్యూయార్క్ వార్తా పత్రికలలో సమ్మె విరమణ

వేతనాల హెచ్చింపుపై ఉభయ పక్షాల మధ్య ఒడంబడిక

న్యూయార్క్, నవంబర్ 1— ... "డెయిలీ న్యూస్", ... "హెరాల్డ్ ట్రిబ్యూన్" ...

గ్రామ కంఠాలకు, మంద బయళ్లకూ మినహాయింపులు

హరిజనులకు, సహకార సంఘాలకు, మాజీ సైనికులకు, వెనుకబడిన తరగతులకు, చేనేతవారికి సౌకర్యం

హైదరాబాదు, నవంబర్ 3— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న భూములను భూమి లేని పేదలకు, ... హరిజనులకు ... వెనుకబడిన తరగతులకు, చేనేతవారికి ... సేద్యం చేయువాళ్ళు ...

శ్రీకాకుళం పట్టణంలో నాగావళి వరద దృశ్యం

శ్రీకాకుళంలో నాగావళి వరద తగ్గిన తర్వాత దృశ్యం

"పాకిస్తాన్ సంఘటనలు ఇండియాకు గుణపాఠం"

బరోడా బహిరంగసభలో నెహ్రూ హెచ్చరిక

"అన్ని విషయాలు బహుళ ప్రయోజనాలకై కావాలి"

బరోడా, నవంబర్ 2— భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడు సాయంకాలం ఇక్కడ ఏర్పాటైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, సైనిక నియంత "మార్షల్" గా ఏర్పడిన పాకిస్తాన్‌లో ఇటీవల జరిగిన సంఘటనలు ఎవరికి ఇష్టమున్నా లేకపోయినా ... ఈ నూతన పరిణామాలను పాకిస్తాన్‌లోని వారు ఇష్టపడవచ్చు గాని, భారతదేశం ఆ పరిణామాలనుంచి కలిగిన అనుభవంతో అలాటి పరిణామాలలో చిక్కుకోకుండా చూడాలని హెచ్చరించారు.

... "పాకిస్తాన్‌తో పోల్చి చూస్తే భారతదేశం ... అభివృద్ధి సాగించింది. భారత దేశం రెండుసార్లు జనరల్ ఎన్నికలు జరిపింది. ...

పాత మురా

"పాకిస్తాన్‌లో ఏది జరుగుతున్నదీ మన దేశంలో పోల్చి చూడండి. ...

"భాషా ప్రయుక్త రాష్ట్రాలను గురించి పార్లమెంటు చేసిన ... నిర్ణయాన్ని మార్చాలని కోరడానికి ఏ రాజకీయ పక్షానికైనా హక్కుంది. ... పార్లమెంటు నిర్ణయాలను మార్చడానికి దౌర్జన్యంతో ప్రయత్నిస్తున్నవారి పట్ల దయతో చూడడం నేను ఇష్టపడను. ... హింసా పద్ధతులు ఎప్పుడూ పరిస్థితిని కలుషితం చేసి, చెడ్డ ఫలితాలకు దారి తీస్తాయి. ...

బొంబాయి సమస్యపై ఆందోళనకు నిరసన

"గుడ్డి బెదిరింపులకు ఇండియా భయపడదు"

—కాశ్మీర్ ప్రధాని బక్షీ ఉద్ఘాటన

శ్రీనగర్, నవంబర్ 2— కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నేడు ఇక్కడ ప్రసంగిస్తూ ఎవరు ఎంత బెదిరింపులు చేసినా ఇండియా ఎంత మాత్రం భయపడదని, వాటిని ఎంత అలక్ష్యం చేయవలెనో అంతగానూ అలక్ష్యం చేయగలదని అన్నారు.

... కాశ్మీర్ ప్రధాని ... ఇండియా అభివృద్ధి కార్యక్రమాలలో నిమగ్నమై ఉన్నదని, 37 కోట్ల మంది ప్రజల స్థితి గతులను ప్రజాస్వామ్య పద్ధతులలో అభివృద్ధి పరచడమే దాని లక్ష్యమని అన్నారు.

ఇండియా ఈ ప్రశస్త కార్యక్రమంలో నిమగ్నమై ఉండగా ఇండియాను ఇతరులు బెదిరిస్తున్నారని, ఇలాంటి బెదిరింపులు ... భయపడదని, దేశ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని తదేకధ్యానంతో నిర్వహించగలరని ఆయన అన్నారు.

భారత ప్రజలు ... గాంధీమహాత్ముడు బోధించి ఉన్నాడని, ఇతరదేశ ప్రజలు ... భారత ప్రజలు ... ఇదియే ఆర్థికాభివృద్ధి ... బక్షీ గులాం మహమ్మద్ అన్నారు.

... ఇండియా భావి భాగ్యోదయం ... అన్ని మతాలవారు ... తమ ప్రజలు ... బక్షీ గులాం మహమ్మద్ అన్నారు.

మీర్జా అఫ్జల్ బేగ్ ప్రయాణం

కరాచి, నవంబర్ 2— పాకిస్తాన్ ప్రెసిడెంట్ జనరల్ అయూబ్‌ఖాన్ ... విదేశ యాత్రకు బయలుదేరి వెళ్ళారు.

1,25,000 దొంగ రేషన్ కార్డులు

కరాచి, నవంబర్ 2— కరాచీలో ... 1,25,000 దొంగ రేషన్ కార్డులు ... నవంబరు 10 వ తేదీ లోగా దొంగ రేషన్‌కార్డులు అప్పగించే వారికి ...

సరిహద్దులలో సైన్య సమీకరణ

జోర్డాన్‌నుంచి బ్రిటిష్ సేనల నిష్క్రమణ పూర్తి

క్విమోయ్‌పై తిరిగి పెకింగ్ తుపాకుల కాల్పులు

తైపే, నవంబర్ 3— ... 12.20 గంటలకు ...

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి

లాల్ బహదూర్ శాస్త్రి తిరస్కరణ

అలహాబాదు, నవంబర్ 2— ...

సైప్రస్‌లో బ్రిటిష్ వస్తు బహిష్కరణోద్యమం

—వర్తకులకు ఇయోకా ఆదేశం

నికోసియా, నవంబర్ 2— ...

బ్రిటిష్ వైట్ పేపర్

క్యూబాలో విమాన ప్రమాదం

విప్లవకారులు స్వాధీనపరచుకొనడానికి ప్రయత్నించగా

హవానా (క్యూబా) నవంబర్ 2— ... 20 మందిలోను 17 మంది మరణించారు. ...

సమ్మెలు, లాకౌట్‌లు లేకుండా పారిశ్రామిక వివాదాల పరిష్కారం

—ప్రధాని నెహ్రూ సలహా

బొంబాయి, నవంబర్ 3— ... "మనదేశం గత 100 సంవత్సరాలుగా ..."

(మిగతా 2 వ పేజీలో)

మీరు మలబార్ గ్లోరీ టాయిలెట్ సబ్బును ఎన్నుకొన్నట్లు ...

ది వెజిటెబుల్ సోప్ వర్క్సు,
కోజికోడ్-1.

సంగ్రహ ప్రకటనలు

పిలుపు

చిరంజీవి డి. బుచ్చిరెడ్డికి :

నాయనా ! నీవు కోపం పెట్టుకొని యెవరికి చెప్పకుండా ఇల్లు విడిచిపోయి చాలా కాలమైనది. ఖండితముగా నీ కోరిక నెరవేర్చుటకు తల్లి ప్రయత్నము చేయుచున్నాము. నీ అమ్మ, నీ అక్క, చెల్లెలు, తమ్ముడు నిద్రాహారములు లేక రాత్రి పగలు నీ రాకకై యెదురు చూస్తున్నారు. మనోవ్యథతో క్రుంగిపోవుచున్నారు. కనుక నీవు యెచ్చటనుండినను తక్షణం ఇంటికి మరలి వచ్చేది. తొందరపాటుతో ప్రవర్తించినందుకు గురియై నీపై కొండంత ఆశలు పెట్టుకున్న మమ్ముల నందరిని దుఃఖసాగరములో ముంచుట శ్రీమంతుని లక్షణముకాదు. నాయనా ! త్వరగ రమ్ము. దొంతిరెడ్డి వెంకటరెడ్డి, గోపవరం.

కావలెను

అసిస్టెంటు రేడియో మెకానిక్కులు కావలెను. జీతం స్కేలు రు. 90—5—150. డయల్ (డయిపుకార్డులు, వాల్వులు, కన్‌డెన్సర్లు, రెసిస్టర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, బ్యాండ్‌స్విచ్‌లు వగైరా పరీక్ష చేయడానికి, తిసిపెట్టడానికి ప్రాక్టికల్ అనుభవంగల వనివారు దరఖాస్తులు పంపుకోవలెను. వివరములకు : LIBERTY SERVICES, CHANDA, (C.RLY.)

నోటీసు

అనంతపురం డిస్ట్రిక్టు జడ్జిగారి కోర్టులో
ఓ. పి. 48/58.
సి. అబ్దుల్ జలీల్ సాబు—పిటీషనరు.
పి. ఫాతిమాబీ (పో. పెనుకొండ)
—రెస్పాండెంటు

In the matter of appointment of a guardian of the minors.

1. పి. చాంద్‌బాషా, 2. పి. జానీ బాషా, 3. పి. రహీమ్‌తుల్లా.

లేటు పి. యూసిమయ్యా సాబుకు చెందిన పై మైనర్లకు రావలసిన మొత్తములు రాబట్టు కొనుటకు, వారితరపున గార్డియనుగా వుండుటకు పిటీషనరు గార్డియన్ అండ్ వార్డ్సు యాక్టు క్రింద అర్జీ దాఖలు చేసుకొన్నాడు. ఆక్షేపణ యున్నవారు పై కోర్టువారి యెదుట 13—11—58 తేది హాజరై తెలుపుకొన వచ్చును. తప్పియెడల ఏకపక్షముగ తీర్మానించబడును. కె. హనుమంతరావు,
పిటిషనరు తరపు అడ్వకేటు,
రామనగర్, అనంతపురం.

గౌతమీ వ్యాయామ కళాశాల బాల బాలికల ప్రదర్శనలు

రాజమహేంద్రవరం, నవంబర్ 1—స్థానిక గౌతమీ వ్యాయామ కళాశాల బాల బాలికలచే వివిధ దేశాల వ్యాయామ ప్రదర్శనలు జరుపబడ్డాయి.

శ్రీ కె. విశ్వేశ్వరరావుగారు స్వాగత వాక్యాలు పలుకుతూ స్వర్గీయ చిలుకూరి వెంకట్రావుగారికి జోహార్లర్పించారు. సూర్య నమస్కారాలు, యోగాసనాలు, ఇండియన్ జిమ్నాస్టిక్స్, మల్లకంభం, పిరమిడ ప్రదర్శనం, ఫైర్ డ్రిల్, లాటీ డ్రిల్—మొదలైన ప్రదర్శన తీయబడ్డాయి.

వెయిట్ లిఫ్టింగ్‌లో శ్రీ అడ్డూరి నారాయణ రావుగారు 630 పౌనుల బరువు ఎత్తారు. శ్రీ విశ్వేశ్వరరావుగారు మాట్లాడుతూ, పురపాలక సంఘంవారు స్థలం ఇస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయంచేస్తాయి కనుక ఎలక్ట్రిక్ కార్పొరేషన్ వద్దనున్న పార్కులో, మహిళా గాన సభ భవనానికీ మధ్యనున్న ఖాళీ స్థలాన్ని కళాశాలకు ఇప్పించాలని కోరారు.

దీనికి చెయిర్మన్ జవాబిస్తూ, సిటింగ్ తప్పక ఈ సహాయం చేస్తామన్నారు. ఈ కళాశాల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న శ్రీయుతులు గంధి గోపాలస్వామి, వెంకట్రావుగార్లు ఈ కార్యక్రమం జయప్రద నిర్వహణకు కృషి చేశారు.

* * * *

రాజమండ్రిలోని నేషనల్ స్కూల్ పెద్ద విద్యార్థి సంఘ వార్షికోత్సవం ఇటీవల శ్రీ మామిడి అప్పారావు (పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు) గారి అధ్యక్షతను జరిగింది.

శ్రీయుతులు టి. భానోజీరావు, జి. సత్యనారాయణ, పి. వీరవెంకట్రావుగార్లు మాట్లాడుతూ, ఈ స్కూల్‌లో విద్యాస్థాయి ఎక్కువగా యుండనీ, ముఖ్యంగా ఇంగ్లీషులో స్థాయి పెరిగినా లేనందున సమర్థులైన ఇంగ్లీషు అధ్యాపకులను నియమించాలనీ, ప్రధానోపాధ్యాయునకు— ప్రధానోపాధ్యాయునకు మధ్య సహకారం నెలకొనాలనీ, ఇందుకు స్కూల్ కమిటీకృషిచేయాలని అన్నారు.

ఈ విషయాలను కమిటీ పరిశీలించగలదని దాని అధ్యక్షులు శ్రీ బి. ఎస్. ఆనందంగారు హామీ ఇచ్చారు. కార్యదర్శి శ్రీ నల్ల సూర్యనారాయణగారి వందనాలతో సభ ముగిసింది.

ఆంధ్రప్రభ
స్థాపకులు: శ్రీ నార్ల వెంకటేశ్వర రావు
1958 నవంబర్ 4 మంగళవారం

ప్రధాని హితవు

సౌహార్ద్రయుత, సాత్విక విధానాలలో ప్రబల సామ్రాజ్యాధికారాన్ని ప్రతిఘటించి భారత జాతి స్వాతంత్ర్యాన్ని గడించడం ప్రపంచ చరిత్రలోనే అపూర్వ ఘట్టం. దేశ విమోచనకై భారతీయులు అనుసరించిన విధానాలెంత విశిష్టమైనవో, స్వాతంత్ర్య సంపాదనానంతరం దేశ పురోగమనంలో భారత ప్రజలు నడిచిన మార్గం కూడా అంతటి విశుద్ధమైనదే.

స్వదేశ సంస్థానాలను రద్దుపరచి అశేష భారతజాతిని సుసంఘటితం చెయ్యడంలో, రక్తపాత రహితంగా విప్లవాత్మకమైన పెక్కు సంస్కరణలను ప్రవేశ పెట్టడంలో, సమష్టి నియోజక వర్గాలు, ప్రత్యేక మతాధిమానం లేని రాజ్యాంగం ద్వారా మత సామరస్యాన్ని సాధించడంలో గత పది పదకొండు సంవత్సరాలుగా భారతదేశం సాధించిన విజయాలేమి, నెలకొల్పిన సంప్రదాయాలేమి ప్రపంచ గణన కెక్కినవి.

విశేషించి, ప్రజాస్వామ్య పరిపాలనా విధానంతో, పార్లమెంటరీ సంప్రదాయానుగుణ్యమైన శాసనసభల నిర్వహణతో, సార్వజనీన వోటింగ్ హక్కులతో రెండు మారులు జయప్రదంగా ఎన్నికలను కొనసాగించి భారతదేశం విజ్ఞ ప్రపంచం ప్రస్తుతులకు పాత్రమైంది.

అంతవరకు ఎందుకు? ఆసియా ఖండంలో, ఇండియా దరిదాపులలో పాకిస్తాన్, బర్మా, సయాం వంటి క్షుద్రలైన పెక్కు దేశాలలో ప్రజా ప్రభుత్వాలు అంతరించి సైనిక పరిపాలనలు, నియంతృత్వాలు తలయెత్తుతున్న నేటి పరిస్థితులలో ప్రజాస్వామిక విధానాల ద్వారా బహుముఖంగా దేశం పురోగమించడం కంటె స్వతంత్ర భారతదేశ సౌష్ఠవానికి వేరే నిదర్శనాన్ని పేర్కొనవలసిన పని లేదు.

సర్వతోముఖ దేశ పురోగతికి, ఖండ ఖండాంతరాలలో భారతజాతి కీర్తి ప్రతిష్ఠలకు ఇంతగా కారణమైనభారత శాంత్యాశయాలకు, ప్రజాస్వామిక విధానాలకు ఏమాత్రం భంగం కలిగించినా, అట్టివారు భారత జాతికి అత్యంత హాని చేసినవారు కాగలరు.

ఇతర భాషలపై ద్వేషం లేనంతవరకు స్వభాషాభిమానం, ఇతర ప్రాంతాలకు అవిరోధమైనంతవరకు స్థానికాభిమానం గుణాలే కాని దోషాలుకావు. అదే విధంగా, భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణ వాంఛ నిరాక్షేపణీయమే. అయితే, లక్ష్యమెంత విశుద్ధమో దానిని సాధించడానికి అవలంబించదగిన మార్గాలు కూడా అంత అనింద్యంగా, ఆదరణీయంగా వుండడం అవసరం.

గుజరాత్, మహారాష్ట్ర ప్రాంతాలు రెండూ చేరి ఒకే బొంబాయి రాష్ట్రంగా నిర్మాణం కావాలని ప్రజా ప్రతినిధులచే ఎన్నుకొనబడిన భారత పార్లమెంటు తీర్మానించింది. పార్లమెంటులో గుజరాత్, మరాటా ప్రాంతాలకు చెందిన సభ్యుల లోనే అత్యధిక సంఖ్యాకులు పై నిర్ణయాన్ని ఐచ్ఛికంగా ఆమోదించారు.

కాగా, ఉమ్మడి బొంబాయి రాష్ట్రాన్ని చీలదీసి భాషా ప్రాతిపదికపై మహారాష్ట్రులకు, గుజరాతీ వారికి వేర్వేరు రాష్ట్రాలను నిర్మించమని కోరడం సహేతుకమే. కాని, పార్లమెంటుద్వారా ప్రజాస్వామిక సూత్రానుకూలంగా దానిని సాధించవలసిందే తప్ప, హర్తాళ్లను, పికెటింగులను, భవనాలను తగలబెట్టడంవంటి విధ్వంసక చర్యలచేత, హింసా విధానాలవల్ల కార్యసిద్ధిని బడయ గోరడం ఘోర ప్రమాదాలకు దారి తీయగలదు.

నిన్న బరోడాలో రెండు లక్షల మంది ప్రజలు సమావేశమైన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ ప్రధాని నెహ్రూ గుజరాత్, మహారాష్ట్ర ప్రాంతాలు కలిసి ఒకే రాష్ట్రంగా వుండాలని లోగడ పార్లమెంటు చేసిన నిర్ణయం తిరుగులేనిదంటూ తాను భావించడం లేదనీ, సమాదరణీయమైన ప్రజాస్వామిక సూత్రాలచే ఆ నిర్ణయాన్ని మార్చడానికి కోరవలెనే కాని నింద్యమైన హింసావిధానాలను అవలంబించరాదనీ ప్రజలను హెచ్చరించాడు.

పై సభలో భారత ప్రధాని కావించిన హెచ్చరికను నెహ్రూ రాక సందర్భంలో ప్రతికూల ప్రదర్శనలు చేసినవారే కాదు, వేర్వేరు రాష్ట్రాలను కాంక్షిస్తున్న మరాటీ, గుజరాతీ సోదరులే కాదు, యావద్భారతంలో ఏ ఆశయం నిమిత్తం కృషిచేసే వారైనా, ఏ రాజకీయ పక్షానికి చెందినవారైనా పాటించ దగిందిగా భావిస్తున్నాము.

"దేశారాధనలో ఇంకా నాకు కొలది సంవత్సరాలు మాత్రమే మిగిలివున్నాయి. అనతి కాలంలో నేటి యువజనులే దేశ పరిపాలనా భారాన్ని మోయవలసి వున్నారు. దౌర్జన్యమార్గా వలంబనంవల్ల దేశం అంతఃకలహాల పాలై, సమైక్యత సన్నగిలి, మహానర్థాలు చేకూరగలవు." అంటూ హృదయావేదనతో మన ప్రధాని నెహ్రూ చేసిన విజ్ఞప్తిని దేశంలోని యువతీయువకులు ప్రత్యేకించి గమనించుతారని ఆశిస్తున్నాము.

బొంబాయి విభజనకు ప్రజల దృఢసంకల్పం

బరోడా బహిరంగసభలో శ్రీ యాజ్ఞిక్ ప్రకటన

బరోడా, నవంబర్ 2—మహాగుజరాత్ జనతా పరిషద్‌వారు నేడు ప్రధాని నెహ్రూ బహిరంగ సభకు పోటీగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బొంబాయిని వెంటనే భాషా ప్రయుక్తంగా విడదీసి మహాగుజరాత్, సంయుక్త మహారాష్ట్రలు నెలకొల్పాలని కోరుతూ తీర్మానించబడింది.

ఈ మహాసభ ప్రధాని నెహ్రూ ప్రసంగించిన సభకు అరమైలు దూరంలో ఏర్పాటు చేయబడింది. దాదాపు 40 వేలమంది పాల్గొన్నారు. శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్ అధ్యక్షత వహించాడు.

సంయుక్త మహారాష్ట్ర సమితి నాయకుడు శ్రీ ఎస్. ఎం. జోషి ప్రసంగిస్తూ, బొంబాయి విభజనను ప్రజాస్వామ్య రక్షణ నిమిత్తం, ప్రజల వాంఛల పూర్తికి కోరుతున్నామని, గుజరాతీలు, మరాఠీలు సోదరభావంతోనే ఈ విభజనను కోరుతున్నారని అన్నారు.

ఇప్పటి ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం ఏ విధంగానైనా బలవంతంగా కొనసాగించడానికే నిర్ణయిస్తే ప్రజలు ప్రతిఘటిస్తారని శ్రీ జోషి హెచ్చరించారు. ఏకభాషా రాష్ట్ర ఉద్యమం, గుజరాత్ పరిషద్ ప్రారంభించిన సత్యాగ్రహం, బొంబాయి విభజనకు ప్రజాభిప్రాయాన్ని సూచిస్తున్నాయని వేయడానికి తోడ్పడగలదని ఆయన అన్నారు.

శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్ ప్రసంగిస్తూ, ప్రజలు కోరే మహాగుజరాత్ నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం నిరాకరించడంతో కారణం కనిపించడం లేదని, ప్రజలు తమ వాంఛితం పూర్తయ్యేవరకు పోరాడుతారని అన్నాడు.

పంజాబులో సత్యాగ్రహం

సమితి నిర్ణయం

అంబాలా, నవంబర్ 2—పంజాబులో హిందీ భాషకు తగిన ప్రతిపత్తిని సంపాదించడానికి గాను గత ఏడాది ఏడు నెలలు సత్యాగ్రహాన్ని నడిపిన పంజాబు హిందీ రక్షా సమితి వారు నిన్న సమావేశమై ఈనుండి రెండు నెలలలో సెంబరులో తిరిగి సత్యాగ్రహాన్ని ప్రారంభించాలని ఇంకా పంజాబు హిందీ ప్రత్యేక భాషా స్వాతంత్ర్య సమితికి సిఫారసు చేశారు.

ఈ సమావేశానికి స్వామీ రామేశ్వరానంద సరస్వతి అధ్యక్షత వహించారు. వివిధ జిల్లాలనుంచి వచ్చిన 500 మంది ప్రతినిధులు ఈ సభలో పాల్గొన్నారు. పంజాబు ప్రభుత్వం హిందువులపట్లను, హిందీ భాషావాదులపట్లను చూపుతున్న అనుచిత వ్యవహారాన్ని ఇక సహించడానికి వీలులేదని కూడా వీరు అభిప్రాయపడ్డారు.



"పురోగతి: తిరోగతి"

ఇండియాకు ఇరుగు పొరుగునగల కొన్ని దేశాలు తిరోగమనం సాగిస్తున్నాయని ప్రధాని నెహ్రూ అన్నారు

సంఘ సంస్కరణల అమలులో యువకుల ప్రధాన బాధ్యత

అఖిల భారత యువజన కాంగ్రెస్ తృతీయ మహాసభలో శ్రీమతి ఇందిర గాంధి వివరణ

బరోడా, నవంబర్ 2—నేడిక్కడ ప్రారంభమైన అఖిలభారత తృతీయ యువజన కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీమతి ఇందిరాగాంధి యువకులు దేశంలో సంఘ సంస్కరణలు అమలుకావడానికి, నూతన దృక్పథం కలిగించడానికి, మార్పుల గతిని త్వరితం చేయడానికి నిర్మాణాత్మకమైన శక్తిగా రూపొందాలని కోరింది.

ప్రధాని నెహ్రూ మహాసభను ప్రారంభిస్తూ యువకులు, యువతులు గ్రామాలలో కమ్యూనిటీ అభివృద్ధి ప్రాజెక్టులలో ఏదో ఒకవిధమైన కాయకష్టం చేయాలని కోరారు.

కులతత్వం, ప్రాంతీయాభిమానం భారతీయులను విడదీసి, దేశ సమైక్యాన్ని భంగం కలిగించే కృత్రిమమైన అవరోధాలని శ్రీమతి ఇందిర గాంధి అన్నది. ఆమె ఇంకా యిలా అన్నది :

"మన యువకులు ఈ సవాలును ఎదుర్కొనడానికి కృతనిశ్చయులై, ఈ అవరోధాలను తొలగించాలి. ఈ అవరోధాలు తుక్కుపట్టిన కాలి ఇనుపగొలుసులలాగా మనలను కిందికి లాగివేస్తున్నాయి. వీటిలో ఇరుక్కున్న మన నాయకులు కొందరు వీటికి ప్రతికూలంగా మాట్లాడలేక పోతున్నారు, మరికొందరు మాట్లాడ్డానికి ఇష్టపడడం లేదు.

"ఏ నాగరికతైనా సవాళ్ళను ఎదుర్కొనగలిగినప్పుడే నిలవద్రొక్కుకుంటుందని సుప్రసిద్ధ చరిత్రకారుడు ఆర్నాల్డ్ టాయిన్‌బీ అన్నాడు. కనుక యువకులు సంఘ సంస్కరణలను అమలుపరచడంలో ధైర్యంగా కృషిచేయాలి.

"మన సంఘంలో లోపా లున్నవనే విమర్శ చాల జరుగుతూనే వుంటుంది. కాని, యువకులుగాని, యువతులు గాని ధైర్యంగా వాటిని ప్రతిఘటించడానికి పూనుకుంటున్నట్టుగా వినడం వినడంలేదు. మనం మానవజాతిని మార్చడానికి ప్రయత్నించే ముందు మన హృదయాలు ఏ రాయనే విషయం నమ్మకంగా తెలుసుకోవాలి. సంస్కరణ ఇతరులనుంచి కాక మన యింటినుంచే ఆరంభమవుతుంది. తన కుటుంబంలోనే దౌర్జన్య చర్యలు జరుపుతున్నవాడు, దౌర్జన్య చర్యలు తగదని ఉపదేశిస్తే వినేవా రెవరు ?

"కులతత్వం, ప్రాంతీయాభిమానం భారతీయులను వేరుచేసి, జాతి సమైక్యాన్ని ధ్వంసం చేయగల కృత్రిమ అవరోధాలు, కట్నాలు వంటివాన్ని చాల కుంగదీస్తున్నాయి. దుబారా ఖర్చులకు, నిందలకు పాలవుతున్న ఇంకా ఎన్నో దురాచారాలున్నాయి. మన సంఘం అభ్యుదయం పొందాలంటే మనం వీటిని తొలగించడానికి శాయశక్తులా పోరాడాలి.

"ఒకతరం ఆలోచనలకు, మరొక తరం ఆలోచనలకు మధ్య, ముఖ్యంగా సంధియుగంలో చాలా తేడా వుంటున్న విషయం మనం గుర్తించాలి. నేటి పరిస్థితులు వేరు. జీవితం మారిపోతున్నది. పాతతరంవారికి కొత్తగాను, ఆశ్చర్యకరంగాను వున్న సంగతులు ఇప్పటితరం వారికి సర్వసాధారణమైపోయాయి."

కొన్ని ఆసియా దేశాలలో ఇటీవల జరిగిన సంఘటనలను ఆమె ప్రస్తావించి యిలా అన్నది:

"స్వాతంత్ర్య, ప్రజాస్వామ్యాలకు విదేశాలనుంచి మాత్రమే కాక, దేశంలోని శక్తులవల్ల కూడా ప్రమాదం సిద్ధించవచ్చుననే విషయం ఈ సంఘటనలవల్ల స్పష్టమౌతున్నది. తగిన శక్తి లేకపోవడంవల్ల దేశమే విచ్ఛిన్నం కావచ్చు కూడా. కనుక మన యువకులు ప్రజాస్వామ్య రక్షణకు పెట్టని కోటలై వుండడం అవసరం. యువకులు దేశంలో సమైక్య ప్రజాస్వామ్యాలను బలపరిచే కార్యక్రమాలను శక్తులను ప్రోత్సహించాలి. ఈ పని చిచ్చువంటి, సంఘ ప్రతికూల, జాతి ప్రతికూల శక్తులను ప్రతిఘటించడం ద్వారానే సాధ్యం.

విద్యావిధానంలో మార్పు

"ఎందరో వ్యక్తిత్వాభివృద్ధికి విద్యా విధానం మార్చడం అత్యవసరం.

"ద్వితీయ పంచవర్ష ప్రణాళికను అమలు జరపడం అత్యవసరం. అది అమలుకాకపోతే మన పోరాటం ఏదైనాయేమో, నాయకులు ఎవరైనాయేమో గాని, దేశ యువకులు, వాళ్ళైనా, పిల్లలైనా, చూపాలనుకునేది ఏదీ నెరవేరదు కాగలదు."

ప్రధాని నెహ్రూ అభ్యర్థన

ప్రధాని నెహ్రూ మహాసభను ప్రారంభిస్తూ యువతులు, యువకులు గ్రామాలలో కమ్యూనిటీ అభివృద్ధి ప్రాజెక్టులలో ఏదో ఒక విధమైన కాయకష్టం చేయడం అవసరమని హితవు చెప్పారు.

యువకులు స్వాతంత్ర్య సంపాదనకంటే చాల కష్టతరమైన బాధ్యతను నిర్వహించవలసి వుందని ఆయన అన్నారు.

ఈ మహాసభకు దేశం నాలుగించులనుంచి నాలుగువేలమంది ప్రతినిధులు హాజరయ్యారు.

"మీరు ఇతోధికంగా క్లిష్టతరమైన బాధ్యతలు నిర్వహించవలసివుంది. అలాగే ఉజ్జ్వలమైన సాహస కార్యాలుకూడా చేయవలసి వుంటుంది. ఇప్పుడు వయస్సులో మహాకార్యాలు, గొప్ప మార్పులను చేయనున్న నేటి యువకులను చూచి అసూయ పడుతున్నాను. మీ సాహస పూర్వక కృషికి నా శుభాశంసనలు. నవ్యాతి నవ్య మహోత్సాహంతో తలఎత్తుకొని ఉషఃకాలపు చూపుతో ముందుకు సాగిపొండి. మేము అపరాహ్ణంలోను, సాయం సంధ్యలోను వున్నాము. మీరు ఉషఃకాలంలో వున్నారు" అని ప్రధాని అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. డేబర్ సంగ్రహంగా ప్రసంగిస్తూ, యువకులు నూతన బాధ్యతలను నిర్వహించడంకోసం ఆత్మవిశ్వాసాన్ని, క్రమశిక్షణను అలవరచుకోవాలని ఉద్బోధించారు.

పండిట్ నెహ్రూ నేడు మరి రెండు సభలలో ప్రసంగించారు.

కొంతసేపు సుప్రసిద్ధమైన బరోడా మ్యూజియం చిత్రశాలలో గడిపారు.

సాయంకాలం యువజన కాంగ్రెస్ ప్రతినిధులు జరిపిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

వరదల నివారణ

కేంద్రంలో విడిగా బోర్డు ఏర్పాటు

(మన విలేకరి)

న్యూఢిల్లీ, నవంబర్ 2—దేశంలో వరదల నివారణ సమస్యలు పరిశీలనకు నియమించిన నిపుణుల సంఘం సిఫారసుల ప్రకారం ఇండియా ప్రభుత్వం వారు కేంద్ర వరదల నివారణ బోర్డును నెలకొల్పారు.

ఈ బోర్డు వారు ఎప్పటికప్పుడు వరదల నివారణ సూత్రాలను, విధానాలను, పథకాలను గురించి తగిన సూచనలు చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వాలు, నదుల కమిషన్ నుంచి వచ్చే పథకాలను పరిశీలించి ఆమోదిస్తారు. వరదల నివారణకు సంబంధించిన పర్యాప్తులకు, పథకాల తయ్యారీకి, వాటిని అమలు జరుపడానికి కావలసిన సహాయాన్ని కూడా చేస్తారు.

ఈ సందర్భంలోనే నదుల కమిషన్ విధులను కూడా ప్రభుత్వం పునర్నిర్ణయం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధపరచిన నదీ లోయల అభివృద్ధి పథకాలను ఇది పరిశీలించి, వరదల కంట్రోల్‌బోర్డుకు సిఫారసు చేస్తుంది. సాంకేతిక సమస్యలపై సలహాలు చెబుతారు. రెండు రాష్ట్రాల మధ్య విభిన్నాభిప్రాయాలు సంభవించినప్పుడు వాటిని పరిష్కరిస్తారు కూడా.

అంచనాల సంఘం

న్యూఢిల్లీ, నవంబర్ 1—అంచనాల సంఘం నవంబర్ 1 న శ్రీ బల్వంతరాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన సమావేశమై ఆరోగ్య మంత్రిత్వ శాఖకు సంబంధించిన ప్రతినిధులతో బోధనా సిబ్బందిలో వైద్య, పర్య, పరిశోధనలకు సంబంధించిన విషయాలను గురించి, న్యూఢిల్లీలో ప్రభుత్వోద్యోగుల విషయాల ఎక్కువ ఆరోగ్య పథకం, హాస్పిటల్ సర్వీసులను గురించి చర్చలు జరిపింది.

విశ్వవిద్యాలయాల యువజనోత్సవం

కళలు, చేతివృత్తుల పోటీ ఫలితాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 29—ఐదవ అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవంలో కళలు, చేతివృత్తుల పోటీకి దాఖలైన ఈ క్రింది కళాఖండాలు బహుమతి నిర్ణేతల ప్రశంసలు నందుకున్నాయి.

వర్ణ చిత్రాలు, డ్రాయింగు

'ప్రేక్షక మందిరంలో' బి. ఎస్. ఖాండ్వూర్, బొంబాయి విశ్వవిద్యాలయం, 'సాయంత్రం' బి. ఎస్. ఖాండ్వూర్, బొంబాయి విశ్వవిద్యాలయం, 'వృద్ధుడు' కె. పి. మావిన్ కుర్వే, బొంబాయి విశ్వవిద్యాలయం, 'నిశ్చల జీవితం' అశోక్ కేర్కార్, బొంబాయి విశ్వవిద్యాలయం, 'స్వీయ చిత్రం' శిమతి అంజొలి ఏలాదేవి, ఢిల్లీ విశ్వవిద్యాలయం, రమణీయ దృశ్యం ఎం. ఎ. మరి జెబ్, ఉస్మానియా, 'ప్రతిభ' రంజన్ సేన్, ఢిల్లీ విశ్వవిద్యాలయం, 'జీవనోద్వేగం' హరినారాయణ్ గౌతమ్, రాజస్థాన్ విశ్వవిద్యాలయం.

శిల్పం

'విగ్రహం' సుజిత్ బోసు, కలకత్తా విశ్వవిద్యాలయం. ఛాయా చిత్రం 'సిటీ క్రింద' ఎస్. డి. ఉమామహేశ్వరరావు, ఆంధ్ర విశ్వవిద్యాలయం, 'చెలులు' కె. వి. ఆర్. కృష్ణాజీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం, 'సరోవర కన్య, ఆర్. ఉదయభాస్కరరావు, ఆంధ్ర విశ్వవిద్యాలయం, 'విశ్రాంతి' అరిల్‌దత్త, కలకత్తా విశ్వవిద్యాలయం. 'సందేశం' ఎస్. ఎస్. కె. జనేజా, ఢిల్లీ విశ్వవిద్యాలయం, 'ప్రాతఃకాల సమావేశం' ఆర్. ఎస్. చౌదరి, నాగపూర్ విశ్వవిద్యాలయం, 'ప్రశాంతత' ఎమ్. హస్సన్, ఉస్మానియా విశ్వవిద్యాలయం.

చేతివృత్తులు

'బటిక్ పేటులు గుడ్డ' సీరా సక్సేనా, ఢిల్లీ విశ్వవిద్యాలయం, 'మణిపురి మగ్గపు పని' సుభాషిణీ వర్మ, జబల్పూర్ విశ్వవిద్యాలయం, 'రాతిపై చెక్కిన గుర్తు' ఎస్. ఎన్. రడ్డి, పూనా విశ్వవిద్యాలయం. 'కమ్మి పని' సుభాష్ చంద్ర మహారాజా, ఉత్కళ్ విశ్వవిద్యాలయం, 'చిత్రరువు' సరళ మొహితే, విక్రమ్ విశ్వవిద్యాలయం.

గోష్ఠికి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావుచే ప్రారంభోత్సవం

విద్యార్థులు సేవా తత్పరతా, క్రమశిక్షణ భావాన్ని, జాతీయతా దృక్పథాన్ని తనలో పెంపొందించుకోవాలని ఢిల్లీ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు ఉద్బోధించారు. ఐదవ అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవ సందర్భంలో ఏర్పాటు చేసిన గోష్ఠికి డాక్టర్ రావు అధ్యక్షత వహించారు. "జాతీయ పునర్నిర్మాణ కృషిలో విద్యార్థుల పాత్ర" అన్నది. చర్చనీయాంశం.

హెచ్చుగా విశ్వవిద్యాలయాల నుంచి — (అన్నామలై, అలహాబాద్, గౌహతి, జైపూర్, కర్నాటక, కేరళ, బరోడా, ఉస్మానియా, బొంబాయి విశ్వవిద్యాలయాలు) — వచ్చిన విద్యార్థి ప్రతినిధులు ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

దేశ పునర్నిర్మాణ కృషిలో విద్యార్థులు నిర్వహించవలసిన పాత్రను గురించి గోష్ఠిలో పాల్గొన్నవారు అనేక సూచనలు చేశారు. వాటిలో కొన్ని ఇవి :—

సెలవు రోజులలో గ్రామసీమలలో అక్షరాస్యతను పెంపొందించే ఉద్యమంలో పాల్గొనాలి. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి దేశంలో పర్యటన కార్యక్రమాలు ఏర్పరచుకోవాలి. దక్షిణ భారత దేశంలో హిందీ భాషా ప్రచారం చేయాలి. కాయకష్టం కూడా గౌరవ ప్రదమైనదనే భావ ప్రచారం చేయాలి. ప్రజలకు ప్రభుత్వ పథకాలను గురించి ఉద్బోధించాలి. ప్రాంతీయవాదాన్ని, కులతత్వాన్ని నిర్మూలించాలి. ఒక ప్రాంతపు విద్యార్థులు మరొక ప్రాంతపు విద్యార్థులను కలుసుకుంటూ, పరస్పరం సన్నిహిత సంబంధాలు నేర్పరచుకోవాలని డాక్టర్ రావు సూచించారు.

హైదరాబాద్, నవంబర్ 3—ఖమ్మం తాలూకాలో జగ్గారావు పేటనుంచి పాఠశాలకు 65 మంది విద్యార్థులు కలిసి ఇంతవరకు మూడు ఫర్లాంగుల రోడ్డు వేశారు. భారత్ సేవక్ సమాజ్‌వారు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామీణులు పూర్తిగా సహకరిస్తున్నారు.

అంతర్విశ్వవిద్యాలయ రేడియోనాటికల పోటీ

డాక్టర్ కేస్కార్ చే బహుమతి ప్రదానం

న్యూఢిల్లీ, నవంబర్ 2—అంతర్విశ్వ విద్యాలయ రేడియో నాటికల పోటీలో గెలుపొందిన బృందాలకు సమాచార ప్రసార శాఖ మంత్రి డాక్టర్ బి. వి. కేస్కార్ నవంబర్ 3 న బ్రాడ్ కాస్టింగ్ భవనంలో బహుమతులు పంచిపెడతారు.

ఆకాశవాణి వివిధ కేంద్రాలలో ఆయా ప్రాంతీయ భాషలలో యీ పోటీ జరిపారు. అన్ని భాషలలోను కలిపి మొత్తం 75 నాటికలు వచ్చాయి.

ప్రతి భాషలోను ఉత్తమ నాటిక వ్రాసిన వారికి బహుమతి యిస్తారు. ఈ ఏటి పోటీలో ప్రత్యేక విశేష మేమిటంటే, విద్యార్థులు నాటికలను ప్రసారయోగ్యముగా వారిని తామే సమర్పించారు.

ఇక్కడ అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవంలో పాల్గొంటున్న ఆయా విశ్వవిద్యాలయాల బృందాల నాయకులు రచయితల తరపున బహుమతులు స్వీకరిస్తారు. బహుమతులను పంచిపెట్టిన అనంతరం, హిందీ, ఉర్దూ భాషలలో బహుమతులను సంపాదించిన నాటకాల ప్రత్యేక రిహార్సలు సమక్షంలో చదివి వినిపించడం జరుగుతుంది.

నెహ్రూ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

అట్టిలను పట్టుకున్నారు. ఈ సమస్య అధికోత్పత్తిచే పరిష్కరించబడుతుంది. దురదృష్టవశాత్తు గడచిన మూడు సంవత్సరాలుగా పంటలు చెడిపోయాయి. ప్రభుత్వం ఈ సమస్యాపరిష్కారానికి తగు శ్రద్ధ తీసుకొంటూనే వుంది. ఈ పరిస్థితిలో వ్యాపారస్తులు అధిక లాభాలకోసం ప్రాకులాడడం మహా తప్పు.

"ఇక మహా గుజరాత్ పరిషద్‌వారి నినాదాల సంగతి. ఆ నినాదాల అర్థాలు ఏమిటోకూడా నాకేమీ అర్థంకావడం లేదు. వారు సభలు జరిపి తమ అభిప్రాయాలు ప్రకటించవచ్చు. సభలో ఆ విషయమై చర్చించి ఒప్పుకుంటే ఒప్పించవచ్చు. కాని పార్లమెంటు చేసిన నిర్ణయాన్ని పార్లమెంటే మార్చాలి. మరెవరూ దానిని మార్చడానికి అవకాశం లేదు.

"నేను మునిదేశంలో చేయదలచిన పెద్ద పని భాషా సమస్యలను, కలహాలను అణచివేయడమేనని నా అభిప్రాయం. లేకపోతే ఇండియా అభివృద్ధి చెందదు.

"నేనిక కొన్ని సంవత్సరాలు పని చేయవలసి వుంది. పార్లమెంటు చేసిన పెద్ద నిర్ణయాలను ఈ దౌర్జన్య చర్యల ఒత్తిడితో మార్చడానికి అవకాశమిస్తే, ప్రధాని పదవికి నేను అర్హుణ్ణి కాను. ఈ భాషా వివాదాలలో పాల్గొన్న యువకులు హింసా మార్గాన్ని అవలంబించవద్దని కోరుతున్నాను. నేను వారి అభిప్రాయాలు మార్చడానికి ప్రయత్నించవచ్చు. వారు నా అభిప్రాయాలు మార్చడానికి ప్రయత్నించవచ్చు.

"నేను ప్రభుత్వానికి ప్రతికూలంగా జనసంఘ్, మహా గుజరాత్ పరిషద్, కార్మిక యూనియన్‌లు ప్రదర్శనలు జరుపుతుండడం ఇక్కడి వానవానికి కారణమైన సంఘటన అని నా ఉద్దేశ్యం ... ఈ పార్టీలన్నీ ఏకం కావడం, రాజకీయం, ఇది కార్యాలయానికి కూడా విఘ్నం.

"బొంబాయి రాష్ట్రం గడచిన రెండు సంవత్సరాలలో ప్రశంసనీయమైన అభివృద్ధిని సాధించిందని ఇదివరకే చెప్పాను. ముఖ్యమంత్రి శ్రీ చవాన్ నాయకత్వాన ఉజ్జ్వలాభివృద్ధిని సాధించిందని మరొకమారు తెలుపుతున్నాను."

తర్వాత ప్రధాని కాంపేలో స్కౌటుల సంఖ్య పెరగడం గురించి ప్రస్తావించి అహోత చరిత్రాత్మకమైన సంఘటన అని, ఇది యువకులు తమ శక్తియుక్తులను వినియోగించడానికి చాలా తోడ్పడగలదని అన్నారు.

ప్రధాని నెహ్రూ ఈ 90 నిమిషాల ప్రసంగంలో మొదట చాలాసేపు దేశ అంతరంగ సమస్యలను గురించి విపులంగా చెప్పి, గాంధీజీ అహింసా విధానం అనుసరించడం అవసరం అన్నారు.

ప్రధాని భారతదేశ బాల విల్లల విషయాలను మనముతో చెప్పుకోవాలని భారతదేశ భవిష్యత్తు పిల్లల భవిష్యత్తులో నిక్షిప్తమైయున్నదని తామేమీ యువకులు వ్యాపకం కలిగి వుండాలని కోరుతూ తన ప్రసంగాన్ని ముగించగానే దిక్కులు పిక్కటిల్లేట్టు "నెహ్రూ జిందాబాద్" అనే కేకలు చాలాసేపు వినిపించాయి.

నెల్లూరు విద్యార్థుల సమ్మె సందర్భంలో సంఘటనలు

విచారణకు కమిటీని నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

నెల్లూరు, నవంబర్ 2—నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం నిన్న యిక్కడ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ యం. హనుమంతరావుగారి అధ్యక్షతను సమావేశమై అక్టోబర్ 25 వ తేదీని కాలేజీ విద్యార్థుల సమ్మె సందర్భంలో నెల్లూరు పట్టణంలో హర్తాళ్ జరిగినప్పుడు సంభవించిన సంఘటనలను పరిశీలించడానికి ఒక కమిటీని నియమించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

విద్యార్థిత ఈ తీర్మానంతో అట్టి కమిటీని నియమించి, సంఘటనలకు బాధ్యులెవరో తెలుసుకొనడం, ఆస్తి నష్టం గురించి అంచనా వేయించడం ప్రభుత్వం విధి అని పేర్కొనబడింది. సంఘటనల స్వరూపాన్ని, వాటిని ప్రోత్సహించిన శక్తులను, అట్టి సంఘటనల పరిణామాలను పరిశీలించడం చాలా ముఖ్యమని వివరించబడింది. విద్యార్థుల ఉద్రేకాన్ని కమ్యూనిస్టు తదితర పార్టీలవారు రెచ్చగొట్టి దుర్వినియోగం చేసినట్టు ఈ కార్యవర్గానికి కావలసినన్ని ఆధారాలు దొరికినట్టు స్పష్టీకరించబడింది. విద్యార్థుల కార్యాచరణ సమితి, సిటిజన్స్ కమిటీ ముందుగానే తాము చెయ్యదలచుకున్న చర్యలను గురించి ప్లానులు వేసుకున్నవి. ఆ విషయం ప్రభుత్వం ముందుగా గ్రహించలేకపోయినదని కూడా పేర్కొనబడింది.

విద్యార్థుల కోర్కెలను సానుభూతితో పరిశీలించవలసిందిగా కాలేజి కమిటీని కోరుతూ మరొక తీర్మానం చేసింది. విద్యార్థులు తామే పెడదారిని నడుపబడ్డామన్న సంగతి గ్రహించారని కూడా తీర్మానంలో పేర్కొనబడింది.

బస్సు ప్రమాదంలో 12 మందికి గాయాలు

తిరుపతి ఘాట్‌రోడ్డు మీద

తిరుపతి, నవంబర్ 1—తిరుమల తిరుపతి బస్సు ట్రాన్స్‌పోర్ట్ శాఖకు చెందిన బస్సుకు ప్రమాదం సంభవించగా 12 మందికి గాయాలు తగిలినవి. ఈ దుర్ఘటన నేడు ఘాట్‌రోడ్డు వద్దర జరిగింది.

తిరుమలనుంచి బస్సు వస్తున్నదట. రోడ్డు గోడను ఢీకొన్నదట. ఆ సందర్భంలో బస్సు 15 అడుగుల ఎత్తునుంచి జారిపోయిందట. బస్సుకు బాగా నష్టం కలిగింది. జరిగిన ప్రమాదం తీవ్రతతో పోలిస్తే, ప్రయాణీకులకు కలిగిన గాయాలు స్వల్పమైనవనే చెప్పాలి. ఘాట్‌రోడ్డువద్ద జరిగిన ప్రమాదాలలో యిది చాలా పెద్దది.

గాయపడ్డవారిలో చిత్తూరు జిల్లా శాఖాధికారి శ్రీ ఆర్. మోహన్‌రామరెడ్డిగారు చంద్రగిరి సమితి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ పోలిరెడ్డిగారు కూడా కలరు.

బాలభటుల ఉద్యమం

నేషనల్ కౌన్సిల్ తీర్మానాలు

హైదరాబాదు, నవంబర్ 3—భారత్ స్కౌట్స్ గైడ్స్ జాతీయ కౌన్సిల్ రెండ రోజుల సమావేశం, 1959 ఆగస్టులో న్యూఢిల్లీలో జరగనున్న అంతర్జాతీయ సమావేశానికి చేయవలసిన ఏర్పాట్లను పరిశీలించిన కిపిమ్మట నేటితో సమాప్తమైంది. ఈ అంతర్జాతీయ సభకు 400 మంది ప్రతినిధులు హాజరు కాగలరట.

న్యూఢిల్లీలో జాతీయ కార్యాలయం నిర్మాణానికి గాను ఇండియా ప్రభుత్వంనుంచి లక్షన్నర రూపాయలు అప్పు తీసుకోవాలని వీరు నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతాలలో బాలభటుల ఉద్యమవ్యాప్తికి కేంద్ర ప్రభుత్వం నాలుగు లక్షల గ్రాంటు మంజూరు చేసింది.

నేషనల్ కౌన్సిల్ సభ్యులకు నిన్న సాయంకాలం మునిసిపల్ కౌన్సిల్‌వారు విందుచేశారు. ప్రముఖులు మేయరు శ్రీ ఎ. నారాయణస్వామిగారు స్వాగతం చెప్పారు.

నేషనల్ కౌన్సిల్ చెయిర్మన్ శ్రీ మంగళదాస్ పక్వాసా ఈ సమావేశంలో మాట్లాడుతూ బాలభటుల ఉద్యమం నైతికబలం కలిగిన ఆయుధమని చెప్పారు. ఇండియాలో అయిదు లక్షల మంది స్కౌట్స్, లక్షమంది గైడ్స్ వున్నారని, ఇది ఇంకా అభివృద్ధి చెందవలసి ప్రోత్సాహం కావాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉద్యమం చీఫ్ కమిషనర్ శ్రీ యం. పి. పాయ్‌గారు మాట్లాడుతూ యువకులను ఉత్తమ పౌరులుగా తయారు చేయడంలో బాలభటోద్యమం నిర్వహించగల పాత్రను వివరించారు.

ఆ తరువాత స్కౌట్స్, గైడ్స్, నృత్య, నాటక, సంగీతాలతో కూడిన ప్రదర్శనలు యిచ్చారు. సభకు శ్రీ ... అభినందించారు.

వెలనాడు అర్చక ప్రవేశ పరీక్షా ఫలితాలు

తెనాలి, నవంబర్ 3—ఆంధ్రప్రదేశ్ వెలనాటి అర్చకులకు సీతానగరంలో శ్రీ ఆగమ పీఠాధిపతి ఆచార్య రఘువయ్యగారు (ప్రధాన పరీక్షాధికారి) యిటీవల జరిపిన వెలనాటి అర్చకుల ప్రవేశ పరీక్షలో దిగువ పేర్కొన్న నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు ప్రకటించబడినది :

ఫస్ట్‌క్లాస్ : 30 34 39 44 50 55 65 69 74 85 87 91 93 95 97 99 101 102 103.

సెకండ్‌క్లాస్ : 31 32 33 35 36 37 38 40 41 42 43 47 48 49 51 53 54 57 58 59 61 62 63 64 66 67 68 70 71 72 75 76 78 79 80 81 82 83 84 88 89 92 94 96 98 104 మరియు 90.

52,100 నెంబర్లుగల విద్యార్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడగలవు.

నూర్జహాన్ సెంట్సు
వేపరపల్లి సత్యనారాయణరావు, కొత్తపేట



ట్రాక్షన్ హై - మైలర్

గుడ్‌ఇయర్
ట్రక్కు, బస్సు టైరులను మీరు నమ్మవచ్చు.
GOOD YEAR

ఎక్స్‌ట్రా గ్రిప్



GOODYEAR
THE GREATEST NAME IN RUBBER

పరిశ్రమలలో కార్మికులకు భాగస్వామ్యం

మంత్రి శ్రీ నందా వివరణ

ఇండోర్, నవంబర్ 2—కేంద్ర కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిక్కడ మాట్లాడుతూ సమ్మెలు లాకౌట్‌లు నివారించడానికి ... ఉత్పత్తిని, జాతీయ ... పెంపొందించడానికీ పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం ఇవ్వడం అత్యవసరం కాగలదని చెప్పారు.

స్థానిక రాజకుమార్ జనుళి మిల్లులో కార్మికుల భాగస్వామ్యం పథకానికి మంత్రి శ్రీ నందా నేడు ప్రారంభోత్సవం చేస్తూ, ఇప్పుడు అమలు జరుగుతున్న ఈ ప్రయోగ పథకాల ఫలితాలమీదనే భవిష్యత్తులో ఈ పథకం ఇతర పరిశ్రమలకు విస్తరింపజేయడం ఆధారపడి వుంటుందని కూడా అన్నారు. కార్మికులు, పరిశ్రమల సమస్యల పరిష్కారానికి ఈ పథకమే ఉత్తమమైనది కాగలదని చెప్పారు. అనేక ఈ పథకం జయప్రద మయ్యేటట్లు చూడవలసిన బాధ్యత కార్మికుల మీద కూడా కలదని వివరించారు. ఇదే శాశ్వతమైన ఏర్పాటుగా భావించరాదని, అనుభవాన్నిబట్టి క్రమక్రమంగా ఈ ఏర్పాటును మెరుగుపరచుకొనవచ్చునని కూడా చెప్పారు.

ధనికుల—కార్మికుల మధ్య విపరీతంగా వున్న వ్యత్యాసాలను తొలగించడానికి ఈ పథకం ప్రధానంగా ఉద్దేశించబడిందని కూడా మంత్రి శ్రీ నందా అన్నారు. ఇంతవరకు రకరకాలుగా దోపిడీకి గురి అవుతున్నవారిని అణచివేయడమనేది ఇక ఏవిధంగానూ సాధ్యపడదని కూడా కార్మిక మంత్రి చెప్పారు.

కార్మికుల భాగస్వామ్యంతో పరిశ్రమల నిర్వహణకుగాను శాసనం చేయాలనే వాదనను శ్రీ నందా అంగీకరించలేదు. చట్టంచేయడం వల్ల ఒత్తిడి తీసుకుని రావడంలో సహాయం కాగలదని కార్మికులు—యజమానులకు మధ్య భాగస్వామ్యమనేది స్వచ్ఛందంగానే ఏర్పడాలనేది కూడా ఆయన పునరుద్ఘాటన చేశారు. ఇలా భాగస్వామ్యాన్ని పొందడంలో పరిశ్రమల నిర్వహణ పద్ధతులను కార్మికులు అనుభవంమీద తెలుసుకొనగలరని కూడా అన్నారు. పరిశ్రమలు సరైన స్థితిలో వున్నప్పుడు కార్మికులకు హెచ్చు సౌకర్యాలు కలిగించడానికి పారిశ్రామికులు సిద్ధంగా వుండాలని, అలాగే పరిశ్రమలు దెబ్బతినే పరిస్థితిలో వున్నప్పుడు అవసరమైన త్యాగం చేయడానికి కూడా కార్మికులు సిద్ధపడాలని అంటూ, ఇలా ఒకరి సమస్యలను ఒకరు పరస్పరం అర్థం చేసుకొని, వివాదాలను మధ్యవరులు ద్వారా పరిష్కరించుకొని, ప్రభుత్వం జోక్యం కలిగించుకొనే అవసరాన్ని తగ్గించాలని కూడా శ్రీ నందా అన్నారు.

పూరిఇల్లు కూలి ఇద్దరి మరణం

బోదినాయకనూర్ ప్రాంతంలో

మధురై, నవంబర్ 3—గత వారాంతంలో బోదినాయకనూర్ ప్రాంతంలో భారీగా వర్షాలు కురవడంచేత ఒక పూరిగుడిసె కూలిపోయి ఒక బాలుడు, ఒక యువతి మరణించారని జిల్లా కలెక్టర్‌కు వార్త చేరింది. మరికొందరికి కూడా గాయాలు తగలగా వారు బోదినాయకనూర్ ఆసుపత్రిలో చేర్పబడినారు.

బోదినాయకనూర్ పరిసర ప్రాంతాలలో గత మూడురోజులుగా 16 దుక్కుల వర్షంకురిసింది.

హైదరాబాద్, నవంబరు 2—కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన బెజవాడ అభిమన్యుడు అనే వానిని విశాఖపట్టణం సెంట్రల్ జైలులో ఉరితీశారు. 1956 జులైలో కాకినాడలో ఒక పోలీస్ కానిస్టేబిల్‌ను హత్య చేసినందుకు రాజమండ్రి సెషన్సు జడ్జి ఈతనికి యావజ్జీవ కారాగారవాస శిక్ష విధించాడు. దానిమీద హైదీ హైకోర్టుకు అప్పీలు చేయగా వారు దీనిని ఉరి శిక్షగా మార్పు చేశారు.

రాష్ట్రాలలో వ్యవసాయ శాఖల పునర్నిర్మాణం

వానిని రైతులకు సన్నిహితం చేయడానికి కేంద్ర నిపుణుల సంఘం సిఫారసులు

(మా ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, నవంబర్ 2 —

రాష్ట్ర ప్రభుత్వాలు తమ వ్యవసాయ శాఖలను అతి తక్కువ ప్రతిపత్తితో వుంచడాన్ని తీవ్రంగా విమర్శిస్తూ నంగిరి రాజా రాజా సురేంద్రసింగ్ అధ్యక్షతను నియమించబడిన నిపుణుల సంఘంవారు తమ నివేదికను ఈమధ్యనే ఇండియా ప్రభుత్వం ఆహార, వ్యవసాయ శాఖకు సమర్పించారు.

రాష్ట్రాల స్థాయిలో ఇరిగేషన్, వ్యవసాయ శాఖలు ఒక మంత్రి ఆధ్వర్యాన వుండాలి. ఇండియా అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐ ఎ ఎస్) కు వలెనే ఆల్ ఇండియా అగ్రికల్చరల్ సర్వీసును కూడా విడిగా ఏర్పాటు చేయాలనే రెండు ముఖ్యమైన సూచనలను కూడా ఈ నిపుణుల సంఘంవారు చేశారు.

ఒక పథకాన్ని అమలు జరపడంతో వివిధ దశలలో "ప్రతిదానికి ఆర్థిక శాఖ పరిశీలనకు పంపడం" అనే దానిని ఈ సంఘం వారు వ్యతిరేకిస్తూ, ఈ వ్యవహారాన్ని ఆయా శాఖలలోని ఆర్థిక సలహాదారులు చూస్తే సరిపోతుందనే భావాన్ని ప్రకటించారు.

వ్యవసాయ శాఖ డైరెక్టరునుంచి కింది స్థాయివరకు అధికారాలను తగు రీతిని దత్తం చేయాలని కూడా వీరు సిఫారసు చేశారు.

కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖచే నియమించబడిన ఈ నిపుణుల సంఘం రాష్ట్రాలలో వ్యవసాయ శాఖ ఎలా వుండాలో నమూనాగా సూచించాలని, అభివృద్ధి ప్రణాళికలు చురుకుగా అమలుజర దానికి వీలుగా పరిపాలనా సంబంధమైన, ఆర్థిక సంబంధమైన నిబంధనలను ఎలా ఎక్కడ సవరించాలో సూచించడానికి ఉద్దేశించబడింది.

అధ్యక్షుడు కాక మూడో నిటీ ప్రణాళిక శాఖలోని వ్యవసాయ సలహాదారు డాక్టర్ జె. ఎస్. పటేల్, డిప్యూటీ ఆర్థిక సలహాదారు శ్రీ కె. సచ్చిదానందం ఆహారం, వ్యవసాయం పథకాల కమీషనర్ శ్రీ జె. వి. ఎ. నెహెమయ్యగారు ఈ సంఘంలో వున్నారు. డిప్యూటీ కమీషనర్ డాక్టర్ ఎ. ఎస్. మధుర్ కార్యదర్శిగా పనిచేశారు.

వీరు దాదాపు ఏడు నెలలపాటు జరిపిన దర్యాప్తు సందర్భంలో ఆంధ్రప్రదేశ్, అస్సాం, బొంబాయి, బీహారు, మద్రాసు, పంజాబు, హిమాచల్ ప్రదేశ్‌లలో పర్యటించారు కూడా.

రాష్ట్రాలలో ఇరిగేషన్‌కు, వ్యవసాయానికి సంబంధించిన మంత్రివర్గ శాఖ బాధ్యతల విషయంలో ఈ సంఘంవారు ఈ శాఖలో ఇద్దరు కార్యదర్శులు వుండాలని సూచించారు. ఒకరు వ్యవసాయం, బంజర్ల సాగు, భూసార పరిరక్షణ, పశుపోషణ, పశువైద్యం వగైరాలకు బాధ్యత వహించాలని, రెండవవారు ఇరిగేషన్, అడవులు, సహకారం, వ్యవసాయపు పంటలకు మార్కెటింగ్ సౌకర్యాలకు బాధ్యత వహించాలని అన్నారు. ఇందులో తరుచుగా మంత్రులు, కార్యదర్శులు మార్పు చెందడాన్ని కూడా విరసించారు.

మైనర్ ఇరిగేషనులు

మైనర్ ఇరిగేషన్ పథకాలలో పదివేల రూపాయలకు తక్కువ ఖర్చు జరిగే వానిని సమాజ వికాస శాఖ ద్వారాను, పదివేలకు మించి ఎనభై వేలకు లోపు ఖర్చు జరిగే వానిని వ్యవసాయశాఖ వారు నిర్వహించాలని వీరు సూచించారు.

ఇందుకు తగిన చర్యలు తీసుకొనేలోగా ఇరిగేషన్ శాఖలో విడిగా స్పెషల్ ఆఫీసర్లను అటు వ్యవసాయదారులకు, ఇటు వ్యవసాయ శాఖలకు మధ్యవుండి "నీటివనరులను పూర్తిగా వినియోగించుకొనేటట్లు చూడడానికి" నియమించాలని కోరారు.

ఆల్ ఇండియా అగ్రికల్చరల్ సర్వీసుగా వ్యవసాయశాఖలకు విడిగా ఉద్యోగుల బృందాన్ని ఏర్పాటు చేయడానికి కొంత వ్యవధి పడుతుంది కనక, ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులలోనే ఇందుకు ఇప్పుడే విడిగా నిపుణుల బృందాన్ని విడిగా ఏర్పాటు చేయాలని కోరారు. పెద్ద ఆఫీసర్లు "సబార్డినేటులకు" (కింది ఉద్యోగులకు) శిక్షణ ఇవ్వడమనే అలవాటు నానాటికీ తగ్గిపోతున్నదని, ఇప్పుడు దీనిని పునరుద్ధరించి ఇలా చేయడవ నేది ఆఫీసర్ల డ్యూటీలో అంతర్భాగంగా పరిగణించాలని సూచించారు. పోతే రాష్ట్రాలలోని వ్యవసాయశాఖల ఆఫీసర్లు తాముగా చొరవ తీసుకొని వ్యవహరించవలసిన విషయాలలో కూడా కేంద్రంనుంచి ప్రోత్సాహం వచ్చేవరకు వేచివుండే ధోరణిని విరసించారు.

వ్యవసాయశాఖలు రైతులకు ... సహాయపడడానికి వీలుగా అంతరంగికంగా ఆ శాఖల పునర్నిర్మాణానికి కూడా వీరు పెక్కు సిఫారసులు చేశారు. వ్యవసాయ ప్రచారక యంత్రాంగం వారు కేవలం "సప్లయి చేయడానికి, ప్రణాళికలు అమలు జరపడానికి వినియోగపడే ఆఫీసుగా" కాక, రైతులలో వ్యవసాయక విజ్ఞానాన్ని ప్రచారం చేసి, అధికోత్పత్తికి అనువుగా వారిని సమీకరించడానికి హెచ్చు శ్రద్ధ చూపాలని ఈ నిపుణుల సంఘం భావించింది. కొత్తరకం వ్యవసాయ పద్ధతులను రైతులకు పరిచయం చేయడంలో ఈ విభాగం చేస్తున్న కృషి నానాటికీ తగ్గిపోతున్నందుకు విచారాన్ని ప్రకటించారు. ఇకపంచి ఈ విభాగంవారు రైతుల సమస్యలను తెలుసుకొని, పరిశోధనల శాఖవారికి వానిని పంపించి వారిద్వారా తెలియవచ్చిన పరిష్కార మార్గాలను రైతులకు అందజేయడానికి హెచ్చుగా కృషి చేయాలని కోరారు.

పోతే ఎరువులు, విత్తనాలు, వ్యవసాయపు పనిముట్లు, పంటల తెగుళ్ల నివారణకు వినియోగించే రకరకాల మందుల సప్లయి బాధ్యతను వ్యవసాయ శాఖనుంచి సహకార సంఘాలకు అప్పగింత పెట్టాలని కూడా వీరు గట్టిగా అభిప్రాయపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఎరువులను నిల్వచేయడానికి ముఖ్యమైన కేంద్రాలలో గిడ్డంగులను నిర్మించాలని సూచించారు. కేంద్రంనుంచి రాష్ట్రాలకు సప్లయి చేయబడిన ఎరువులమీద పడ్డీని కూడా భూములలో ఎరువులను వినియోగించిన పిమ్మటనే వసూలు చేయాలని కోరారు.

వ్యవసాయానికి ఋణాల సరపతి సౌకర్యాలు ...

ట్యూబు బావుల పథకం

ఆంధ్రప్రదేశ్‌లో కూడా

(మా ఢిల్లీ ఆఫీసు)

న్యూఢిల్లీ, నవంబర్ 2—ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో ... పవర్ మొత్తం మీద దేశం మొత్తం మీద రెండువేల ట్యూబు బావులు ఏర్పాటు చేయదలుచుకున్నారు. ఇంతవరకు 6,000 ట్యూబు బావులను ఏర్పాటు చేశారు.

అందుబాటులో వున్న లెక్కల ప్రకారం ట్యూబు బావుల కింద సాగు 1955—56 లో 366,777 ఎకరాలు, 1956—57 లో 519,076 ఎకరాలు కాగా 1957—58 లో సాగు 10,67,886 ఎకరాలుగా వున్నట్లు తెలుస్తున్నది.

ట్యూబు బావుల ఏర్పాటు ఇంతవరకు గంగా మైదానంలోను, ఉత్తర గుజరాత్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం చేశారు. ఇందులో యు.పి., పంజాబు, బీహార్, బొంబాయి రాష్ట్రాలు వున్నాయి.

దేశం మొత్తంమీద ట్యూబ్ బావుల పథకాలను అమలు జరపడానికిగాను దేశం మొత్తం మీద 15 ప్రాంతాలలో భూగర్భ జలప్రవాహాలను గురించి పరిశీలనలు జరిపించారు. ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో ట్యూబు బావులకు అనువైన ప్రవాహాలు వున్నట్లు దీనివల్ల తెలియవచ్చిందట. అందువల్ల ఇప్పుడీ రాష్ట్రాలు కూడా ట్యూబు బావుల పథకాలను రూపొందిస్తున్నవి. ఇలాగే సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలలో కూడా ఈ ఏర్పాట్లు చేస్తున్నారు.

జల్పాయ్‌గురిలో విమాన ప్రమాదం

వైమానికునికి తీవ్రమైనగాయాలు

కలకత్తా, నవంబర్ 2—పశ్చిమ బెంగాల్‌లోని జల్పాయ్‌గురి జిల్లాలో పంటలకు పట్టిన తెగుళ్లను నివారించడానికై పైనుంచి మందు చల్లుతున్న విమానం జల్పాయ్‌గురి విమానాశ్రయానికి రెండు మైళ్లదూరంలో నేటి మధ్యాహ్నం కూలిపోయింది. ఈ విమానంలోని వైమానికుడు కెప్టెన్ పార్మర్, దానిలో వున్న యంత్రం. మోహన్‌కు వళ్లంతా కాలిపోయింది వారిని జల్పాయ్‌గురి ఆసుపత్రిలో చేర్పారు. విమానం పూర్తిగా విధ్వంసమైపోయింది. జననష్టం సంభవించలేదు.

ఈ విమానం ఇండియా ప్రభుత్వం ఆహార, వ్యవసాయ శాఖలోని పంటల రక్షణశాఖకు చెందినదని, మందు చల్లడానికిగాను కెప్టెన్ పార్మర్‌ను పంపించవలసిందిగా ఆ శాఖ కోరగా ఆయనను తాము పంపించామని ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ ప్రతినిధి అన్నాడు.

చైనీస్ రిపబ్లిక్ చే క్వెమోయ్‌పై ఫిరంగి కాల్పుల నిలిపివేత

తైపే, నవంబర్ 2—గత 24 గంటలుగా చైనా వడిగడ్డనుంచి చైనీస్ కమ్యూనిస్టులు క్వెమోయ్ దీవులపై ఫిరంగి కాల్పులను జరపలేదని చైనీస్ నేషనలిస్టు రక్షణశాఖ నేడిక్కడ ప్రకటించింది.

రెండువారాల క్రిందట చైనీస్ కమ్యూనిస్టులు తమ యుద్ధ విరమణ ప్రకటనకు తామే విఘాతం కలిగించుకొని తిరిగి కాల్పులను ప్రారంభించిన పిమ్మట వారి శతఘ్నులు 24 గంటల సేపు పూర్తిగా నిశ్శబ్దంగా వుండడం ఇదే ప్రథమం. ఎన్నో కొద్దిరోజుల వరకు కూడా వారు ఈ కాల్పుల విరమణను కొనసాగించవచ్చునని ఇక్కడ వూహాగానాలు చెలరేగుతున్నవి.

క్రిందటివారంలో కమ్యూనిస్టులు ఫిరంగి కాల్పులను మరింత ఉధృతంగా జరిపారనీ, నిన్న ఒక్కరోజే వారు 297 ఫిరంగి గుండ్లను ప్రయోగించారనీ, అంతటితో కాల్పులు విరమించారనీ కోమింటాంగ్ రక్షణ శాఖ వివరించింది.

కాగా, అమెరికా చైనా ... కార్యక్రమం ఏ విధంగా కొనసాగుతున్నదీ మూడు ... అమెరికన్ రక్షణ శాఖోద్యోగులు నవంబర్ 9 వ తేదీనాటికి ఫార్మోజాకు వస్తున్నారు. ఈ ఉద్యోగుల రాకలో విశేషమేమీ లేదనీ, ... అమెరికా ఈ విధంగా ఉద్యోగులను పంపుతూ వుండడం ఎరిపాటేననీ ఇక్కడి అమెరికన్ రాయబారి కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి తెలియజేశాడు.

ఈలోగా అమెరికా అభివృద్ధి సహాయనిధి నుంచి నేషనలిస్టు చైనాకు రెండుకోట్ల 80 లక్షల డాలర్ల సహాయం లభించవచ్చునని అమెరికా సహాయ కార్యక్రమానికి సంబంధించిన కోమింటాంగ్ చైనా సంఘం నేడు విశదం చేసింది.

రాష్ట్ర ఇంజనీర్ల సంఘం

హైదరాబాద్, నవంబర్ 2—ఆంధ్రప్రదేశ్ పి. డబ్ల్యు. డి ఇంజనీర్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం శుక్రవారంనాడు ఇక్కడ జరిగినప్పుడు ఆంధ్ర, తెలంగాణా సర్వీసుల లీనీకరణ వల్ల ఏర్పడిన సమస్యలను పరిశీలించారు. ప్రావిన్షల్ సర్వీసు ప్రారంభం, సమావేశంలో జరుగుతున్న ఆలస్యానికి అసంతృప్తిని, ఆందోళనను ప్రకటించారు.

విజయవాడ సర్కిల్‌కు చెందిన సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ కృష్ణారెడ్డిగారు ఈ సంఘానికి అధ్యక్షుడుగాను, నాగార్జునసాగర్ కాల్వల డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎన్. వి. చలపతిరావుగారు, ఉపాధ్యక్షులుగాను, శ్రీ ఎస్. ఎస్. హుడా, శ్రీ ఎస్. జయపారెడ్డిగారు కార్యదర్శి, సహాయ కార్యదర్శిగాను, శ్రీ జి ఎస్. నాయుడుగారు కోశాధిపతిగాను ఎన్నికైనారు.

స్థానిక అభివృద్ధి పథకాల బాధ్యత

ప్రజలకు పూర్తిగా అప్పగింత పెట్టడానికి సుముఖత్వం

న్యూఢిల్లీ, నవంబర్ 2 ... కేంద్ర పరిశోధక ... రెండువారాలపాటు జరిగిన ... సమాజ వికాస కార్యక్రమాలకు సంబంధించిన పరిశోధనలు, పరిశీలనల ఫలితంగా సమాజ వికాస కార్యక్రమాలను పెంపొందించుకుని ప్రారంభించి వానిని అమలుజరిపే బాధ్యతలను ప్రజలకు క్రమక్రమంగా అప్పగింతపెట్టాలనే నిర్ణయానికి రావడం జరిగిందని తెలుస్తున్నది.

ఈ పరిశోధనలో నలుగురు అనధికారులు, అందులో ఒకరు కమ్యూనిటీ ప్రాజెక్టుల శాఖలో పార్లమెంటరీ కార్యదర్శి, కేరళ, మైసూరు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీల సభ్యులు ముగ్గురు వివిధ రాష్ట్రాలకు చెందిన అధికారులు 28 మంది పాల్గొన్నారు. దాదాపు నెల రోజులు ఈ పరిశీలనలు జరిగాయి.

దామోదరలోయ కార్పొరేషన్ మాజీ చెయిర్మన్ శ్రీ ఎస్. ఎన్. ముజుందార్ ప్రిన్సిపాల్‌గా ఇక్కడ మూడవజట్టు పరిశోధనలు నవంబరు 14 వ తేదీ నుంచి ప్రారంభం కానున్నవి.

కమ్యూనిటీ ప్రాజెక్టుల మంత్రి శ్రీ ఎస్. కె. డే నేడిక్కడ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలవల్ల ఎలాంటి నష్టాలు, చిక్కులు వుండవనే నమ్మకంతో అన్ని వ్యవహారాలు వాని ద్వారా జరగాలనే అభిప్రాయంవల్లనే, ప్రజలకు నిజమైన బాధ్యతలను అప్పగింత పెట్టడానికి తటపటాయింపు జరుగుతున్నదని అన్నారు.

"అయితే, సమాజ వికాసమనేది ప్రజలు ప్రభుత్వ సహాయంతో తమ వ్యవహారాలను తామే నిర్వహించుకునేటట్టు చేయడానికి ఉద్దేశించబడింది. ఇందుకుగాను వీరు కొంతకాలం కిందామీదా పడాలి. అనుభవం పొందాలి. విజ్ఞత, నిజాయితీ అనేది కేవలం ఏవో కొందరి, లేదా ప్రభుత్వోద్యోగులకు గుత్తగా వుందని భావించరాదు" అని కూడా మంత్రి శ్రీ డే అన్నారు.

శరణార్థులకు పునరావాసాలు

కేంద్ర కౌన్సిల్ హెచ్చరిక

కలకత్తా, నవంబర్ 2—తూర్పు పాకిస్తాన్ శరణార్థుల కేంద్ర కౌన్సిల్ ఆధ్వర్యాన నేడు ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ కేంద్ర కౌన్సిల్ శరణార్థుల పునరావాస సౌకర్యాలకు చేసిన సూచనలను వెంటనే అమలు జరపవలెనని లేనిపక్షంలో నవంబరు 14 వ తేదీనుంచి ప్రత్యక్ష చర్యను ప్రారంభించగలమని తీర్మానించింది.

ఈ కౌన్సిల్ కేవలం వామపక్షాల ప్రతినిధులతో ఏర్పాటు చేయబడింది. ఈ వారం ఆఖరుకు జరుగనున్న మరొక బహిరంగ సభలో భావి కార్యక్రమం నిర్ణయించబడగలదని కూడా సూచించబడింది.

శరణార్థుల పునరావాస సౌకర్యాలకై కేటాయించబడిన ధనంలో పెద్ద మొత్తాలను దండకారణ్య ప్రాంతంలో వహా ఇతర రాష్ట్రాలలో ఖర్చు పెట్టవలసిన అవసరం ఎంతమాత్రం లేదనీ, ఆ ధన మంతటినీ పశ్చిమ బెంగాల్‌లోనే ఖర్చు పెట్టడం ప్రజలకు చాలా లాభదాయకం కాగలదని కూడా ఈ సభలో తీర్మానించబడింది.

హిందీలో సంస్కృత పదాలు

కాకా కలేల్కర్ నిశిత విమర్శ

భోపాల్, నవంబర్ 2 — హిందీలో సంస్కృత పదాలను ఎక్కువగా కలిపివేయడంచేత అది మామూలు ప్రజలకు అర్థం కాకుండా పోతున్నదని, అందుచేత హిందీలో సంస్కృత పదాలను ఎక్కువగా కలపడం మంచిది కాదని కాకా సాహెబ్ కలేల్కర్ నేడు అన్నారు.

హిందీ భాష చాలా తేలికగాను, దేశంలోని ఇతర భాషలలోని పదాలు తేలికగా చేరిపోవడానికి వీలుగాను వుండాలని, అప్పుడుగాని ప్రజా సమానాయం భాష కాజాలదని కూడా కాకా సాహెబ్ అన్నారు.

మధ్యప్రదేశ్ హిందీ సాహిత్య సమ్మేళనం ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడిన హిందీ సాహిత్య సమావేశానికి శ్రీ కలేల్కర్ ప్రారంభోత్సవం జరుపుతూ పై విధంగా అన్నారు.

సంస్కృత భాషపై తనకు వైమనస్యం లేదని, దానియెడ్ల గురుతర భావం కలిగి వున్న వారిలో తాను ఒకడనని కూడా కలేల్కర్ అన్నారు.

ఉర్దూ కూడా మంచి భాషయేనని, అయితే, దానిలో అనేకంగా అరబ్బీ, పారసీక పదాలు చేరడం వల్ల అది ప్రజాసామాన్యానికి అర్థం కాకుండా పోతున్నదని అన్నారు.

ఇంగ్లీషు భాషాభ్యాసాన్ని విసనాడరాదని శ్రీ సి. రాజగోపాలాచారిగారు సాగిస్తున్నప్రచారం గురించి ముచ్చటిస్తూ, ఇంగ్లీషు భాషాభ్యసనానికి వ్యతిరేకంగా ఎవ్వరూ మాట్లాడనేలేదని, ఇంగ్లీషు ప్రపంచ భాష అని, దానిని పూర్తిగా దేశంనుంచి తొలగించాలని అనుకోవడం గుడ్డితనమే కాగలదని కూడా ఆయన అన్నారు.

హైదరాబాద్, నవంబరు 2—ఆంధ్ర ... కేంద్రాలమీద జిల్లా స్థాయిలో నిర్వ... హైదరాబాద్ జిల్లాలోని తాండూరులో నవంబరు 12, 13 తేదీలలో జరుగుతుంది.

తిరుమూర్‌లోని వివేకోదయ హైస్కూలులో క్రొత్తగా నిర్మించబడిన లాబొరేటరీ భవనానికి కేరళ ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ శనివారం నాడు ప్రారంభోత్సవం జరిపారు.

దక్షిణ రైల్వే-టెండరు నోటీసు

దిగువ పనులకు విడివిడిగా సీలువేయబడిన టెండర్లు 11—12—58 గురువారం మ. 1 గం వరకు మద్రాసు-8, ఎగ్మూరు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) వారిచే కోరబడుచున్నవి

పని పేరు	పని సుమారు నగదు విలువ	ధరావతు సొమ్ము	పూర్తి చేయ వలసిన కాలం	టెండరు ఫారం కరీదు
1. నార్తు ఈస్టు లైన్ ... మధ్య ... మార్గముల నిర్మాణం ... సర్వీస్ రోడ్లు ... వని.	రు. 7,92,000	రు. 23,760	12 నెల	రు. 10
2 నార్తు ఈస్టు లైన్ ... మధ్య ... మార్గముల నిర్మాణం ఫార్మేషన్ ... మట్టిపని	8,50,000	25,500	12 నెల	10
3. ... పేట మధ్య ... మార్గముల నిర్మాణం బొమ్మిడి, రోహర్ (...) మధ్య ఫార్మేషన్, ... మట్టిపని	11,70,000	35,100	18 నెల	10
4 ... తిరుపత్తూర్ మధ్య ... మార్గముల నిర్మాణం తాలార్‌పేట వద్ద 1 ... 2 ...	39,000	1,170	6 నెల	10

పైన తెలిపిన వాటికి ధరావతు సొమ్ము ముందుగా మద్రాసు-3, పార్కుటౌన్, చీఫ్ కాషియరుకు 8-12-58 ... మ. 12 లోగా చెల్లించి సదరు రశీదును అప్పుకుండా ... జతపరచవలెను.

టెండర్లు 11—12—58 గురువారము మ. 3 గం కు తెరవబడును.

మిగతా వివరములు, టెండరు ఫారములు, ఒక్కొక్క టెండరు ఫారం ఖరీదు క్రింద రు. 10/— మద్రాసు—3, పెర్కుటౌన్, దక్షిణ రైల్వే చీఫ్ కాషియరుకు గాని, దక్షిణ రైల్వే పీఠ ఏ స్టేషన్‌ల్లోనయిను గాని 8—12—58 సోమవారము మ. 12 గం లోగా చెల్లించి సదరు రశీదు చూపించి ... మద్రాసు—8, ఎగ్మూరు (కన్‌స్ట్రక్షన్) డిప్యూటీ చీఫ్ ఇంజనీరు వద్ద పొందవచ్చును





వెంటనే బర్నాల్ వాడండి

పగుళ్లు, గాయములు,
చిన్న చిన్న
పురుగులు కుట్టుట,
శగగడ్డలు, చర్మ వ్యాధులు,
కాలుట మొదలగు వాటికి ఆదర్శ
ప్రాయమైన బర్నాల్ వాడండి.
ముందుగానే జాగ్రత్తపడండి!
ఎక్కడైనా, ఎప్పుడైనా ప్రమాదము
సంభవించినపుడు చికిత్స
చేయుటకు బర్నాల్ ఎల్లప్పుడూ
దగ్గర ఉంచుకోండి! తక్కువ
వెలలో లభించు పసుపు పచ్చని
ట్యూబ్ సిద్ధముగా ఉంచుకోండి.
ఈ రోజే ఒక ట్యూబ్ కొనండి!

బర్నాల్ ఆదర్శ
ప్రాయమైన అంటిసెప్టిక్ పూతమందు



ఈ సంతోష దినాలలో మర్ఫీ మీ ఇంటికి ఆనందం కలుగజేయనియ్యండి!

ఈ శుభదినాల పుష్పాలు, దీపాలు అందంగా అలంకరింపబడ్డ స్థిపాలు మన గొప్ప ... వైభవానికి, భక్తి ప్రపత్తులకు స్వాగతం చెపుతాయి. అటువంటి రోజు ... ఆహ్లాదిమందికి ... ఉత్సవాలు ... ఏండ్లపర్యంతం మీ ... అలంకారంగా ఉండడానికి ... శోభాయమానంగా చేయడానికి మీ ... ఒక మర్ఫీ రేడియోను ...

ఉచితము! మీ క్రొత్త మర్ఫీ రేడియోతోపాటు మీ పేరు ప్రత్యేకంగా ఎంతో అందమైన చిత్రాలలో ఒకటిగా చిత్రించబడి మీ అభిమాన పాత్రమైన మర్ఫీ బేబీ పూర్తి రంగుల చిత్రాన్ని 12½"×14½" సైజులో మీకు ఇస్తారు.

అనేక రకాలున్నవి!
12 మోడళ్ళు ...
ఏసి, ఏసి/డిసి డ్రై బ్యాటరి
రు. 215 నుండి రు. 575—
ఎక్సైజు అదనం

murphy radio

MR/48

అధికారం పొందిన సిటీ డీలర్లు:
హాప్వాట్ జమాల్ అండ్ సన్స్, 182, బ్రాడ్వే, మద్రాసు-1

విజయ ట్యుటోరియల్ కాలేజి విజయవాడ-2

తరగతులు:

B.A., Inter, P.U.C. Matric.)

వెంటనే మార్చి పరీక్షలకు తరగతులు ప్రారంభింపబడును.

మంచి లేబరేటరీ కలదు: అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు.

ఎక్కువ శిక్షణ మంచి ఫలితములు.

వేసేగోరువారు ఆలస్యము చేయరాదు.

యల్. చిరంజీవిరావు (ఎం. ఏ.) ప్రిన్సిపాల్

ఆంధ్ర ట్యుటోరియల్ కాలేజి

రైలుపేట, గుంటూరు.

(గాన్సు) Tutorial ఫో: 317

తరగతులు: బి. ఏ; బి. యస్‌సి, బి. కాం, ఇంటర్ మీడియట్; ప్రీ యూనివర్సిటీ, మెట్రిక్యులేషన్; ఎస్. ఎస్. ఎల్. సి 30 అక్టోబరు 1958 నుండి తరగతులు ప్రారంభము ఫిజిక్సు, కెమిస్ట్రీ, జూలజీ, బాటనీ లాబరేటరీలు, హాస్టలు వసతులు గలవు.

పేర్లు ఇటు 25 నయాపైసల బిళ్ళలు పంపవలెను.

చతుర్వేదుల మల్లికార్జునరావు, ప్రిన్సిపాల్

ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజి, మచిలీపట్నం

ప్రభుత్వముచె BE, డిగ్రీకు సమానముగా గుర్తింపబడిన A M I E పరీక్ష అన్నింటికి అనగా STUDENTSHIP, AMIE, Sec A, Sec B, పరీక్షలకు అనుభవశాలురును, ఉన్నత విద్యార్హతలుగల ఇంజనీయర్లు ప్రొఫెసర్లచే మంచి శిక్షణ, ఎప్రెంటిస్‌షిప్, ప్రాక్టికల్ ట్రెయినింగ్ ఇవ్వబడుచున్న కాలేజి ఆంధ్రప్రదేశ్‌లో ఇది ఒక్కటియే. పి. యు. సి., ఇంటర్., బి ఏ, బి. ఎస్. సి లు చదివినవారు 4, 3, 2 సంవత్సరములలో కోర్సు ముగించగలరు. సెప్టెంబరు పరీక్షలో పాస్ అయినవారి కొరకు ప్రత్యేక కోర్సు 12—11—58 నుండి ప్రారంభము. ఉపాధ్యాయ వర్గమే మీయొక్క విజయమునకు గ్యారెంటి. ప్రిన్సిపాల్‌కు వ్రాసి వివరములు ఉచితముగా పంపబడును.

బి. సత్యనారాయణ పంతులు, BA, BE CE, MIE,

కె. ఆచార్యులు, CE., MIE,

టి. ఎస్. వెంకటేశ్వర్లు, BA, B.E CE,

ఎస్. టి. జ్ఞానప్రకాశం, ME, AMIE,

ప్రొఫెసర్. డి. ఆర్. చౌదాల్, BA (Hons), BSc, BE AMIE,

M. I. Street, E (London)

ప్రొఫెసర్. ఎ. నరసింగరావు, BE, AMIE,

ప్రొఫెసర్. ఐ. పార్థసారథి, B.Sc, (Eng)

ప్రొఫెసర్. ఐ. ఎ. టి. స్వామి, BA, M.Sc Assoc I S E, Diploma Town Planning

టి. ఎస్. కృష్ణమూర్తి, B Sc, D M I T, (Madras)

కె. రఘువరావు, B Sc,

ఎం. ఆంజనేయశాస్త్రి M A, B Sc,

ఎస్. ఆర్. రాజరత్నం, M A, L T,

ఇ. వి. ఎం. కృష్ణమాచార్యులు, MA,

హెచ్. కృష్ణస్వామి, B Sc,

ఎస్. టి. జ్ఞానప్రకాశం, ME AMIE ప్రిన్సిపాల్.

(రిజిస్టర్డు ఎస్టాబ్లిష్‌మెంట్ ఇంజనీరు.)

జయంతి ట్యుటోరియల్ కాలేజీ

నెం. 48, హారిస్‌రోడ్డు, పుదుపేట, మద్రాసు - 2.

'Phone: 84773.

జయంతి కాలేజీలో జయం నిశ్చయం

గత సెషన్ల అతులిత ఫలితం.

అనేకమంది డిస్టింక్షనులతో ఉత్తీర్ణులు

మద్రాసు, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల

ఉన్నత విద్యలో ఉత్తమ శిక్షణ

ఈ కాలేజీ ప్రాఫెసర్లు.

అనేక సంవత్సరాల అనుభవంతో

ఆరితేరిన అధ్యాపకులు. మాటలు వేయునేల?—

ఈ విద్యాపీఠము

విద్యార్థుల కల్పకంబు - వినరా ఆంధ్రా!

ఈ క్రింది పరీక్షలకు చదివేవారికి సలక్షణమైన శిక్షణ

(I) Pre-University: (II) I.A; (III) I.A.Sc. (IV) B.A: (V) B Sc:

సకల యంత్రసాధన రసాయన సంపత్తిగల లేబొరేటరి

స్వగృహాలతో పాటిగా సర్వ సౌకర్యాలు గల హాస్టలు

1959 సం॥ మార్చి పరీక్షలకు

6-11-58 తేదీని ఆంధ్ర ఇంటరు క్లాసులు ప్రారంభం

ఆంధ్ర ప్రీ యూనివర్సిటీ, బి. ఏ., బి. ఎస్‌సి., తరగతులు జరుగుతున్నవి.

"ఆలస్యము చేయదగదు దెబ్బ కార్యంబు"

వెంటనే దరఖాస్తు పంపండి.

25 న. పై. పోస్టు బిళ్ళ పంపినవారికి కాలేజీని గూర్చిన సమగ్ర వివరములు గల ప్రాస్పెక్టస్ పంపబడును.

జయంతి లక్ష్మీనారాయణ, ఎం. ఏ., ప్రిన్సిపాల్

1958 నవంబరులో స్టోరుల అమ్మకం

అన్యథా తెలియజేసిన తప్ప వేలం అమ్మకం ఉ 10—30 గం.కు ప్రారంభమగును.

షరా:—సామానులు ఉన్నవి ఉన్నట్లుగా తీసుకొనే షరతుమీద అన్ని అమ్మకములు జరుగును. వేలం కేటలాగులు, అమ్మకం షరతుల పూర్తి వివరములు వగైరా వేలందారులనుండి పొందవచ్చును.

మద్రాసు:	1	గవర్నమెంటు మెడికల్ స్టోర్సు డిపో, పెరియమెట్టు, మద్రాసు, 24—11—58. ఎక్స్‌కార్స్ (సుమారు1272 (గోనులు) 1 లా. 2 లా స్టైజలు.
తిరుచిరాపల్లి	2	సివిల్ ఏరోడ్రోం, తిరుచిరాపల్లి, 25—11—58. కోరుగేటెడ్ షీటింగ్ ప్లేటులు, రిబ్బ 3 స్పేర్, ఫిట్టింగులు పెట్టెలు, ట్రాలీ—సెల్ఫ్ రోడ్‌లెస్.
అరుపెరున్‌కున్రం (మధురై వద్ద)	3.	అసిస్టెంటు కలెక్టరు ఆఫీసు, సెంట్రల్ ఎక్సైజు, మధురై డివిజన్, తిరుపరంకున్రం, 26—11—58. విల్లీస్ జీప్ ఒకటి 1949 మోడల్.
కారైక్కుడి	4	సెంట్రల్ ఎలెక్ట్రో కెమికల్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్, కారైక్కుడి, 27—11—58. ఒక డాడ్జి ట్రక్కు—5 టన్నర్ 1944 మోడల్.
వేలందారులు:		1 నుండి 4 అయిటములకు మ్యూర్ అండ్ కో, నం. 5, అంబుజెట్టి వీధి మద్రాసు—1.

నోటు. 1. పై అమ్మకములు కారణములు తెలుపకుండనే రద్దు చేయబడవచ్చును.

2. స్టోరులను వేలందేదీకి రెండు రోజులు ముందుగా అయినా పొట్ల తనిఖీ చూచుకోవచ్చును.

జారీ చేసినది:

డైరెక్టర్ ఆఫ్‌సప్లయిస్ అండ్ డిస్పోజల్స్, మద్రాసు. DSDM(11)58

ఆంధ్రా యూనివర్సిటీ ఇంటర్ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, నవంబరు ... ఆంధ్రా యూనివర్సిటీ ... నిర్వహించిన ఇంటర్మీడియట్ ... లైన అభ్యర్థుల ... క్రింద ఇవ్వబడినవి. స్థానము —

FIRST CLASS 448 1207 3616 3629 3634 4199 4596 5533 5636 5537 5704 and 6517

SECOND CLASS 3 18 442 43 47 49 863 64 1802 05 23 24 26 2327 30 32 34 45 53 2808 14 17 21 36 3374 88 89 3615 25 30 31 43 4202 05 4611 5026 30 5677 78 80 91 95 99 5701 6113 22 25 6514 23

PASSED IN PART I

6 7 9 12 19 20 25 27 29 30 37 to 40 50 52 55 56 66 69 to 72 74 80 93 98 99 103 08 09 14 15 22 27 35 44 46 47 50 55 288 91 302 03 05 09 18 25 26 32 43 47 55 to 58 70 71 75 78 79 438 72 76 77 81 82 87 89 93 94 97 504 06 07 09 15 25 26 36 38 40 44 47 57 87 88 93 616 47 46 51 57 59 60 64 66 67 70 72 73 75 78 79 84 865 66 67 68 69 73 76 79 80 82 83 91 92 93 919 20 21 22 23 28 33 39 48 49 51 80 83 85 90 95 96

1021 29 32 33 35 38 39 44 47 48 50 53 60 64 65 66 67 72 73 74 201 04 11 12 13 16 24 29 32 33 43 44 53 64 66 71 73 75 83 86 88 98 304 14 30 32 33 40 47 51 54 63 72 86 401 04 05 09 to 13 15 573 81 87 91 604 15 26 36 40 42 47 48 55 60 65 67 70 77 78 79 87 84 85 88 94 700 01 02 09 10 804 03-A 08 09 10 21 25 27 33 34 36 37 40 42 45 47 48 50 52 53 54 56 57 61 62 64 65 66 71 72 79 80 82 85 86 87 88 90 91 92 93 95 97 99 901 to 07 10 12 43 44 45 47 to 51 53 55 to 58 61 63 65 70 72 77 78 82 93 96

2000 03 06 22 27 28 30 269 71 72 73 74 91 92 328 31 37 44-A 46 49 50 58 59 60 61 62 63 64 66 67 68 69 72 73 74 75 76 77 79 81 82 85 86 93 94 96 97 98 402 09 17 18 20 22 23 26 27 33 34 35 37 38 39 40 41 42 43 45 47 50 51 55 58 59 60 63 65 68 69 70 72 73 74 75 77 78 79 81 82 83 84 97 98 99 501 02 04 05 06 08 10 11 12 14 15 16 18 19 20 21 23 24 26 29 30 32 33 37 39 41 to 44 46 47 50 51 53 55 56 66 67 74 80 82 86 88 90 92 600 03 13 15 18 798-A 800 02 05 09 10 18 20 23 29 30 37 38 39 40 43 45 46 47 50 51 52 54 64 67 68 69 70 71 75 81 88 90 94 95 96 900 01 02 06 08 10 11 13 15 19 22 23 26 27 28 29 34 36 37 39 41 44 47 48 53 54 55 57 58 80 81 82 84 86 89 90 98 99

3000 05 06 12 18 20 22 25 27 29 33 37 39 40 41 42 50 51 52 61 67 71 76 77 79 87 92 93 94 09 14 15 17 25 32 34 35 36 38 39 41 43 51 52 53 56 57 58 60 61 62 66 71 72 73 371 76 78 82 90 91 405 06 15 18 20 24 26 28 32 36 39 40 42 44 45 47 48 51 52 53 54 57 68 75 76 83 86 88 89 98 500 01 03 06 16 17 18 20 25 29 34 37 43 44 48 618 20 223 28 35 46 47 56 59 60 63 64 71 74 78 83 85 86 87 88 89 90 91 93 94 95 701 03 15 16 17 18 19 20 21 22 23 26 28 29 32 35 36 39 44 45 46 51 52 60 63 64 67 69 70 74 76 81 83 84 88 90 93 94 800 03 07 11 962 81 82 83 85 93 96 97

4000 01 02 03 29 31 46 47 61 65 71 73 74 80 82 83 84 85 89 90 91 93 95 99 106 10 203 04 06 17 18 21 25 27 36 39 52 63 69 76 77 96 98 300 04 07 09 10 24 25 29 31 35 36 39 41 42 45 48 49 458 59 63 64 66 67 68 69 79 80 82 83 84 88 98 99 500 01 02 03 04 07 08 12 16 17 18 20 21 23 24 25 27 28 29 89 94 95 602 04 05 07 08 13 16 17 18 19 21 22 24 25 28 29 31 34 35 37 41 48 65 66 67 68 69 70 71 74 74 81 82 84 85 87 91 93 96 98 99 701 08 31 34 39 40 42 43 46 48 50 55 56 57 64 70 72 74 77 78 84 97 808 10 12 15 16 18 19 22 24

5020 23 24 27 31 35 40 41 43 46 47 48 50 58 66 68 70 72 75 82 83 84 85 153 56 57 76 83 84 88 91 202 11 18 22 24 39 43 44 45 46 48 55 58 59 61 62 65 68 73 80 82 86 95 96 99 408 10 18 21 22 27 28 35 37 504 06 07 10 21 32 40 43 45 46 47 49 55 56 61 64 67 79 90 91 92 94 98 99 602 03 07 09 12 13 15 16 72 73 84 85 86 89 700 02 05 06 12 19 21 22 23 24 25 27 28 31 34 42 46 46 50 54 56 59 61 71 73 74 77 83 84 86 87 89 90 810 11 13 14 18 19 23 25 28 29 30 34 36 39 43 45 46 47 50 51 52 56 61 62 66 73 74 75 76 84 85 86 87 88 89 91 93 94 95 96 99 901 03 05 06 10 12 14 20 22 25

6115 19 20 28 30 34 37 38 40 42 43 56 60 63 68 71 80 92 93 94 96 98 99 202 03 06 08 09 10 16 50 55 57 63 65 66 67 68 71 77 83 84 86 87 88 89 99 300 01 03 10 11 12 13 507 12 13 16 19 25 35 38 40 48 49 52 56 80 83 88 90 93 95 96 97 98 99 600 02 04 05 07 13 29 44 45 46 47 48 49 50 51 52 54 55 61 62 63 68 75 79 81 88 92 94 96 99 700 02 04 05 19 20 and 21

PASSED IN PART II

1 2 4 5 6 7 9 10 11 15 16 17 19 20 21 23 to27 29 30 32 to 41 43 44 46 to 49 52 54 75 to 80 82 to 85 87 88 158 59 60 62 to 72 75 78 79 80 83 284 86 to 91 94 96 97 300 02 03 04 06 to 09 11 12 13 15 16 17 19 20 24 33 35 to 40 81 to 88 90 92 437 38 39 45 46 51 54 55 56 58 60 to 63 66 67 68 71 74 75 76 78 to 82 84 85 87 to 90 92 93 94 97 99 500 01 04 to 07 09 to 14 16 19 to 22 68 to 82 686 to 98 700 01 858 60 61 65 66 67 69 70 72 to 78 82 to 87 90 93 95 96 97 99 901 06 08 13 14 16 19 to 23 26 27 28 31 59 60 to 63 65 to 69 73 74 75

1075 to 81 83 85 87 88 90 91 95 98 201 05 06 09 11 12 17 22 25 26 29 32 33 35 36 39 40 42 to 46 48 to 53 56 58 60 62 66 67 318 20 22 24 to 29 420 21 22 24 25 28 29 32 33 555 to 62 64 to 67 69 71 72 73 75 76 77 79 to 88 91 to 94 627 to 32 34 711 to 17 19 20 800 04 06 06-A 08 to 13 15 16 17 19 to 22 25 27 to 30 33 35 36 37 40 to 62 64 65 66 68 72 to 80 915 to 27 29 31 32 33 36 to 40 42

2031 to 52 269 to 75 79 83 to 89 97 98 300 to 03 28 29 31 33 35 to 39 41 44 44-A 46 49 50 51 52 54 55 57 59 to 62 66 69 to 79 81 82 84 87 89 to 93 97 98 401 03 06 08 09 10 12 13 14 16 17 to 20 22 23 27 28 33 36 37 39 87 88 89 92 95 96 623 to 28 29 30 31 33 34 37 to 44 96 97 98 98-A 99 800 06 09 10 11 13 15 16 18 20 23 to 28 32 33 37 to 46 48 50 51 52 54 56 57 58 60 to 75 77 to 81 83 to 93 97 900 to 03 06 08 09 59 to 65 67 69 70 72 to 78

3176 to 81 83 to 86 89 93 94 95 97 99 200 371 72 75 to 85 90 91 92 94 96 to 99 401 02 03 05 07 to 09 11 to 13 15 18 to 21 24 to 27 31 33 to 39 62 to 66 550 to 53 55 56 618 20 21 23 24 28 33 37 to 39 41 42 44 45 47 to 50 52 to 54 56 to 66 68 to 72 704 to 14 812 to 21 23 to 25 963 to 66 68 71 to 77 80 81 83 to 85 87 88 90 92 93 96 to 99

4000 to 04 06 to 11 13 15 to 17 20 to 23 48 to 51 53 to 57 59 to 61 115 to 19 21 to 23 25 to 28 30 to 34 200 01 04 06 to 08 13 15 17 to 21 24 25 27 to 29 31 32 34 35 37 38 39 42 to 45 47 50 51 52 54 55 58 59 79 to 82 86 to 91 93 350 to 55 57 59 63 to 69 458 59 61 62 64 to 67 69 73 78 91 92 93 96 533 35 26 37 93 94 601 to 04 06 07 12 13 14 16 to 19 21 23 24 27 28 29 31 32 34 to 38 41 43 45 to 48 50 to 54 58 64 65 709 to 15 17 19 21 to 30 834 to 40 43 to 48 52 53 55 to 58

5012 to 25 28 29 31 to 37 39 40 41 60 61 62 64 90 to 94 96 152 to 55 56-A 57 to 65 67 68 69 71 73 75-A 74 75 76 78 to 89 91 93 94 96 to 99 200 to 08 26 to 38 300-A 01 to 15 17 to 20 408 09 15 500 to 14 16 to 25 27 29 30 31 32 35 38 39 42 43 45 to 50 53 68 69 70 72 to 75 77 618 67 68 69 72 73 75 81 82 84 85 86 87 89 90 92 93 94 705 06 07 09 12 16 19 to 25 27 28 29 34 38 40 to 43 45 47 to 51 93 96 97 99 803 to 06 31 32 33 35 36 39 42 44 45 46 49 51 53 54

6106 07 08 10 11 12 14 to 20 23 24 26 to 31 33 34 36 to 39 41 to 45 47 50 51 52 55 56 57 59 60 63 67 68 70 71 72 75 to 78 80 81 84 85 86 88 89 220 21 23 to 34 36 to 39 41 314 15 16 18 19 20 21 22 to 26 28 30 32 to 35 506 to 13 15 18 19 25 to 28 30 31 34 35 36 40 41 43 44 46 47 48 50 51 54 56 58 to 62 64 to 67 69 72 73 75 to 78 80 83 87 to 90 93 94 632 to 35 39 42 43 723 to 34 37 40 44 45 47 48

PASSED IN PART III

65 69 71 74 to 77 79 81 82 to 85 186 89 94 95 97 98 99 200 02 05 06 10 to 14 16 18 to 23 28 32 35 38 40 41 42 45 55 62 63 64 66 67 72 75 77 82 83 85 325 36 38 95 403 04 08 09 13 22 23 27 29 30 31 33 35 36 37 46 525 31 33 36 40 42 45 46 to 49 53 56 64 68 70 74 76 78 to 82 703 08 10 11 16 17 22 24 25 26 30 32 33 39 44 45 47 52 63 66 68 72 74 77 78 81 to 84 86 88 91 92 94 97 99 803 03 04 07 08 16 20 22 23 25 27 34 35 37 38 42 49 50 52 58 939 43 49 51 59 60 61 65 66 67 70 74

1101 03 to 06 08 10 11 12 16 19 20 21 23 27 31 to 37 40 42 45 46 47 49 55 56 57 59 67 73 74 75 79 84 85 88 89 94 210 22 24 75 78 82 83 88 314 15 19 22 24 26 27 28 436 38 43 46 47 49 56 59 61 63 to 67 70 74 75 77 79 80 82 92 94 96 97 99 501 02 03 08 11 12 14 16 21 25 26 26-A 28 30 32 34 35 40 44 45 47 48 50 52 53 56 601 05 08 12 17 20 22 23 26 27 29 33 721 22 24 26 27 30 31 32 40 42 45 46 47 53 56 57 59 60 61 63 68 71 73 75 79 80 82 83 86 88 89 93 94 97 800 11 81 82 85 87 91 902 03 to 07 12 13 18 22 25 26 27 29 31 39 40 42

2072 73 74 76 77 78 83 88 94 95 96 98 99 105 06 09 14 15 19 21 26 27 31 32 33 35 37 38 47 49 52 57 59 67 70 73 75 76 78 80 to 83 86 88 to 95 98 99 203 07 11 to 15 17 18 19 21 28 30 33 34 36 37 38 41 42 44 47 49 50 54 55 56 59 60 63 64 67 68 81 83 85 86 88 305 07 08 10 11 12 15 16 25 26 33 38 44 52 449 50 51 55 63 66 67 68 69 78 84 87 88 646 48-A 49 51 52 55 56 57 60 61 63 66 67 69 70 73 74 77 to 80 83 88 93 to 97 99 702 03 04 07 08 09 19 22 23 24 27 31 32 33 36 42 44 47 49 50 54 55 58 59 61 63 65 67 73 76 78 80 81 83 84 86 88 93 97 802 26 915 20 21 22 24 27 28 29 34 36 43 48 54 57 58 61 62 to 65 67 69 72 75 76 78

3205 07 14 15 16 18 19 20 22 23 24 26 27 29 30 33 36 37 38 40 to 43 46 48 49 51 52 53 58 60 61 64 68 69 71 77 78 84 85 87 88 91 300 02 12 13 14 17 19 20 22 23 to 26 28 29 31 32 33 37 41 to 45 50 57 61 62 64 67 69 70 84 92 94 403 44 52 53 58 59 60 64 65 67 560 62 63 69 73 77 79 82 to 85 87 89 91 94 97 98 99 600 02 04 06 08 14 24 32 73 74 78 83 90 91 94 700 01 04 08 09 10 829 32 34 37 38 40 44 46 48 49 52 58 60 63 66 68 69 71 73 78 79 82 83 89 90 93 96 900 02 04 06 07 09 to 14 16 to 19 22 27 33 36 38 to 41 44 to 47 49 50 51 54 56 57 60 64 71 75

4025 33 44 45 47 49 50 51 58 59 137 39 43 44 48 52 54 60 62 69 70 71 73 76 78 80 81 83 85 87 88 91 93 95 96 98 208 10 11 63 69 77 81 85 90 91 371 72 81 83 84 86 88 90 95 97 98 400 01 03 04 12 to 15 17 18 19 21 23 25 27 30 31 33 40 42 45 48 68 88 89 91 92 to 96 530 40 41 45 46 47 51 56 58 62 63 65 66 68 69-A 79 80 83 84 85 87 93 683 87 88 90 91 93 98 701 02 03 05 08 13 17 21 22 24 to 29 860 61 66 67 70 73 76 80 84 85 86 89 90 91 94 95 97 905 07 08 10 11 12 13 15 23 24 26 28 32 36 38 47 to 50 53 56 to 59 65 68 71 73 74 77 78 80 81 84 88 89 92 to 95

5000 03 04 06 48 61 62 64 98 101 02 04 07 10 11 13 17 to 21 23 25 to 29 31 33 37 38 41 42 45 46 49 50 56 211 16 18 19 20 24 32 35 36 322 25 26 28 36 38 39 41 43 45 51 52 54 59 61 64 67 68 73 78 79 80 84 91 92 93 96 97 98 401 02 03 05 07 44 45 48 52 56 57 60 64 68 90 512 31 55 56 59 60 61 64 66 67 70 73 74 76 77 621 23 25 27 28 29 31 32 34 35 37 38 41 46 47 49 51 52 54 55 56 58 59 61 62 65 66 93 771 74 80 83 84 87 89 93 96 98 802 03 04 05 957 62 65 66 81 82 85 88 89 92 97

6000 01 04 06 08 15 16 17 22 25 27 29 30 32 36 37 38 44 46 47 49 50 53 54 55 57 58 59 61 64 65 67 68 72 73 74 76 77 81 84 86 91 92 95 97 6098 101 03 04 07 10 14 23 31 92 93 95 202 03 10 15 21 23 26 31 32 38 39 337 38 39 40 41 43 51 56 63 to 70 72 75 86 87 89 91 98 99 401 03 06 07 08 15 16 17 20 21 22 26 28 29 33 34 35 38 39 44 45 50 51 54 55 57 59 60 61 62 63 65 70 74 79 80 84 87 to 91 95 97 503 10 15 27 95 97 99 600 02 08 09 10 13 14 15 17 18 20 22 29 34 37 38 750 51 52 53 56 60 61 66 69 70 72 73 74 76 83 84 87 90 91 92 97 99 801 02 04 to 07 09 11 12 14 16 17 19 20 21 25 26 29 31 33 36 38 39

Results of candidates with Reg Nos 1723 1831 1979 2174 2232 5757 5917 6005 6640 and 6641 will be announced later

Results of candidates with Reg Nos 22 28 45 161 478 433 464 680 683 857 904 907 942 1034 1057 1199 1223 1259 1280 1472 1478 1505-A 1568 1589 1606 1799 1976 2079 2146 2225 2227 2306 2347 2395 2421 2429 2686 2807 2899 3206 3211 3221 3265 3627 3636 3640 3655 3667 3679 3749 3753 3782 3926 3952 3994 3995 4283 4407 4588 4591 4620 4680 4798 4865 4877 4933 4970 4997 5166 5177 5192 5269 5306 5400 5404 5417 5425 5426 5466 5619 5624 5648 5670 5698 5715 5767 5871 5928 6132 6342 6346 and 6713 are withheld

Marks Statements of all candidates will be despatched by Nov 12 to the addresses furnished in their applications for the Examination

ఆంధ్ర యూనివర్సిటీ 32 వ స్నాతకోత్సవం

హైదరాబాద్, నవంబర్ 2— ఆంధ్ర యూనివర్సిటీ 32 వ స్నాతకోత్సవం డిసెంబర్ 6 వ తేదీ సాయంత్రం ... వాల్తేర్‌లోని యూనివర్సిటీ ఆవరణలో జరుగుతుంది.

హైదరాబాద్ హిందీ ప్రచార సభ

ఉత్తమ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, నవంబర్ 3—గత సెప్టెంబర్‌లో హైదరాబాద్ హిందీ ప్రచార సభ నిర్వహించిన ఉత్తమ పరీక్షలో ఈ క్రింది నెంబరుగల వారు ఉత్తీర్ణులైనారు.

... (290), ... (314), ... (589), ... (404) ... లైనారు.

ఫస్టు క్లాసు 162 290 296 303 304 314 317 330 404 405 508 576 588 589 617 633 892 894 1090 1419

సెకండ్ క్లాసు 5 14 15 28 47 48 106 108 127 129 161 163 186 221 230 233 259 260 261 262 265 271 272 274 279 287 293 294 295 299 301 302 305 308 309 313 315 316 319 321 326 327 340 345 348 362 364 366 367 371 382 383 387 389 403 408 409 410 413 414 415 416 417 431 432 441 443 444 451 454 461 467 468 471 480 486 487 488 502 519 529 532 534 542 543 559 562 570 571 572 583 584 586 590 593 595 596 599 600 604 612 622 670 690 691 765 766 792 794 801 821 824 830 831 833 846 863 875 877 879 885 886 897 899 900 911 920 926 950 951 975 990 996 1002 04 09 10 11 13 20 41 51 53 63 65 66 67 69 76 83 87 92 94 95 99 1101 03 05 06 22 24 31 43 81 91 92 93 1202 09 12 15 20 23 24 29 34 35 39 64 67 69 80 88 89 90 91 95 96 1302 06 17 20 22 24 25 28 30 31 37 42 46 48 53 73 79 81 84 88 95 1402 03 07 09 10 1560 1612 31 52 57 61.

థర్డ్ క్లాస్ 9 12 13 18 21 27 29 32 37 38 39 41 46 53 55 57 58 59 72 85 87 90 93 95 107 109 110 111 113 114 116 118 119 120 121 122 123 124 125 128 131 132 135 140 143 144 148 151 155 158 159 160 164 165 167 168 172 173 178 182 187 188 191 193 195 198 199 200 202 203 204 205 206 207 208 209 211 212 213 215 216 218 219 228 229 235 236 237 238 239 240 241 242 243 244 246 247 252 254 255 256 257 263 264 266 269 273 275 276 277 282 286 291 300 306 310 312 318 320 333 342 347 350 351 354 357 358 360 361 365 372 378 381 386 393 399 400 402 407 412 420 422 427 436 437 439 442 445 446 447 448 449 459 463 469 470 474 476 477 478 483 484 485 489 490 492 494 498 500 501 503 504 505 506 507 509 510 517 518 520 521 522 523 527 528 531 533 535 536 537 541 545 547 552 557 558 563 564 565 568 569 573 575 578 585 587 591 594 597 598 601 605 618 624 627 628 629 631 637 639 647 651 659 660 662 667 668 679 680 681 684 685 687 688 689 697 702 707 717 719 751 752 755 756 757 760 764 767 769 776 777 780 781 782 783 784 786 789 791 795 797 798 799 800 802 804 806 817 819 820 822 823 825 826 828 834 835 836 837 838 839 840 842 847 849 851 854 855 856 857 858 860 861 862 866 870 871 872 878 880 881 883 884 890 891 896 898 905 910 912 914 915 918 921 924 931 932 933 935 937 939 942 943 945 946 947 949 952 953 954 955 957 960 965 968 969 971 972 973 974 977 978 979 980 981 982 983 985 986 987 989 992 993 997 1012 16 19 21 27 28 29 30 32 34 40 42 43 47 48 49 52 54 55 57 58 59 61 62 68 70 71 72 77 79 80 81 82 84 85 86 88 89 91 93 1100 04 07 08 11 12 13 15 16 17 18 19 25 26 27 29 32 34 35 36 37 39 41 42 44 46 49 52 53 54 59 61 62 66 68 69 70 71 74 77 78 79 84 88 94 97 1201 03 04 11 13 14 16 17 18 19 21 22 26 27 28 32 37 38 41 42 45 46 49 50 51 52 53 58 60 62 65 66 70 72 74 78 79 81 82 87 93 94 97 1300 01 03 05 08 09 10 12 13 15 16 18 19 23 26 27 29 32 33 35 36 39 40 43 45 49 50 52 55 56 57 63 71 72 74 77 80 83 86 90 91 92 93 97 1406 16 18 27 32 51 57 58 60 66 68 73 74 78 79 82 85 87 97 1509 11 13 19 21 23 29 30 32 34 36 40 43 45 46 48 49 51 52 53 57 62 64 66 72 79 81 82 84 85 86 90 94 95 96 98 99 1600 02 08 10 11 14 15 16 19 22 23 24 25 26 27 28 29 30 32 34 35 36 38 39 40 41 42 43 46 49 50 51 53 55 56 59 64 66 67.

శ్రీ స్వామి వెంకటాచలంశెట్టి కాలధర్మం

మద్రాసు, నవంబరు 3—చెన్నపురి ఆంధ్ర ప్రముఖులలో నొకరైన శ్రీ స్వామి వెంకటాచలం శెట్టిగారు నిన్న సాయంత్రం త్యాగరాయ నగర్‌లోని స్వగృహంలో పరమపదించారు. కొంత కాలంగా వీరు అస్వస్థులై వున్నారు. వీరివయస్సు 72 సంవత్సరాలు. భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె, అశేష బంధుమిత్రులు దుఃఖ సముద్రంలో మునిగివున్నారు.

శ్రీ కన్యకాపరమేశ్వరి ధర్మనిధి మేనేజిమెంట్ బోర్డు వైస్-ప్రెసిడెంట్‌గా చాలాకాలం శ్రీ వెంకటాచలంశెట్టిగారు పని చేశారు. మద్రాసు కార్పొరేషన్ కౌన్సిల్ సభ్యులుగా దాదాపు 20 సంవత్సరాలు పనిచేశారు. కార్పొరేషన్ అధ్యక్షులుగా ఎన్నుకొబడినారు. జస్టిస్ పార్టీ ... హయాంలో మద్రాసు శాసనసభలో ప్రతినిధులుగా నియమింపబడినారు. సెంట్రల్ ... సొసైటీ నిర్వహణ కూడా కొంతకాలం నిర్వహించారు.

నేటి ఉదయం వారి అంత్యక్రియలు జరిగినవి.

ఆదిలాబాద్ మునిసిపాలిటీ

20 వేలు అప్పుకై ప్రభుత్వానికి దరఖాస్తు

హైదరాబాద్, నవంబర్ 2—ఒక్కడ ... కంపోస్టు ఎరువు తయారీ కార్యక్రమం కింద కావలసిన యంత్ర సామగ్రిని ఖరీదు చేయడానికై 20 వేల రూపాయల అప్పు ఇప్పించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆదిలాబాద్ మునిసిపాలిటీ దరఖాస్తు పెట్టుకున్నది.

రేడియో

(నవంబర్ 5, బుధవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం 6-30 ... ; 6-35 ప్రసారం ... , 6-40 ... ; శ్రీమంగుడి ఆర్. శ్రీనివాసయ్యర్ బృందం, 7-0 (తె వా); 7-10 సంగీతశిక్షణ; 7-30 సంగీత సమ్మేళన్- (మద్రాసు నుండి రిలే), 8-0 (ఆం హిం వా), 8-30 సంగీత సమ్మేళన్ (మద్రాస్ నుండి రిలే), మధ్యాహ్నం: 1-0 ఫిల్ము సంగీతం, 1-30 (ర), 1-40 (హిం వా), 2-0 వాతావరణ సూచన; సాయంత్రం: 3 0 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు - ఇంగ్లీషు పాఠము. బ్యాంకులు, ఆర్థిక వ్యవహారాలు- వ్యాపారము, వినిమయము: ప్రసంగం పాఠశాల ... 3-30 (స్పా. ర), 3 - 4 5 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే), 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం- ధ్రువచరిత్ర హరికథ; గ్రామ కచ్చేరి: ఆంధ్ర ప్రదేశ్‌లో పశు పోషణాభివృద్ధి పథకాలు- ప్రసంగం; ప్రకటనలు, వరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం - దేశబంధు చిత్తరంజన్ - ... కొడాలి ఆంజనేయులు, 7-30 సంగీత సమ్మేళన్ లలిత సంగీతం (మద్రాసు నుండి రిలే); 8 30 ఢిల్లీ నుండి రిలే, 8 50 న్యూస్‌రీల్ (ర), 9-0 (ఆం. వా), 9-15 ఎ ఐ ఆర్ వాద్యబృందము; 9-30 సంగీత సమ్మేళన్ (హైదరాబాద్ నుండి రిలే), 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319 1 మీటర్లలో ఉ 7-30 తంజావూర్ కె. పి. శివానందం పిళ్ళై వీణ, పి ఆర్ శారద వీణ, కారైక్కుడి ముత్తయ్యర్ బృందం, మధ్యాహ్నం: 1-30 (ర), 1-40 (హిం వా), 1-50 (ర), 2-4 వాతావరణ సూచన, సాయంత్రం. 5-30 ఎ. వేణుగోపాలరెడ్డి ఘటం, 7 30 గుహ అడుమట ఏలేరా - సంగీతం ఎస్. ఎస్ రామకుమార్, 8-30 ఆర్ వేదవల్లి గాత్రం, 9-0 ఎ. జె. ఎర్మ వేణువు, 9-30 (ర), 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ 7-0 (తె. వా); 7-15 వాద్య సంగీతం నిలయ విద్వాంసులు; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 1-0 (ర), 1-30 (ఆం వా), 1-40 (ర), 1-50 (తె వా), 2-0 (ర), సాయంత్రం: 5-30 (ర), 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా), 6-15 (న్యూ. ర), 6-30 (ర); 7-0 (తె వా); 7-15 సంగీత శిక్షణ, 7-30 'లలిత సంగీతం' టి ఆర్ మహాలింగం టి. నారాయణమూర్తి, పి. సుశీల, ఘంటసాల వెంకటేశ్వరావు, 8-30 ఢిల్లీ నుండి రిలే; 8 50 హరికథ సంగీతము 9-0 (ఆం వా); 9-15 మద్రాసులో ఈ వారం, 6-25 (ర); 9-30 సితార్ ఎ. జి. సుబ్రహ్మణ్యం, (గా) ఎస్. ఎస్ గోపాలకృష్ణన్ వయోలిన్, ఉమయాళ్‌పురం శివరామన్ మృదంగం, ఆలంగుడి రామచంద్రన్ ఘటం; 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ). 403 4 మీ. ఉ 6-30 (ర); 6-35 కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే); 8-15 (హిం. వా); మధ్యాహ్నం: 12-30 (మా, ర), దేశబంధు చిత్తరంజన్ ప్రసంగము, 1-45 (ర); 2 0 (ర), 2-10 (ఉ. వా); 2-20 పాఠశాలలకు (ఉ); సాయంత్రం: 4-15 వాతావరణ సూచన; 6-0 స్థానిక ప్రకటనలు; 6 15 నాటిక (ఉర్దూ),

[మిగతా 8 వ కాలంలో]

(7 వ కాలం తరువాయి)

7-15 అదాన్ (ప్రదావ్ భజన్, ఆంధ్ర ప్రదేశ్ కా మందిర్ వైభవ్ సింహాచల్ కా మందిర్ (ప్రసంగం(హిందీ), 8-30 (ఢిల్లీ నుండి రిలే), 8 50 (మా ర), 9-15 (ఉ.వా); 11-0 రాము సంగీతం; 11-15 రేడియో సంగీత సమ్మేళన్ (ఢిల్లీనుండి రిలే); 11-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42 02 మీ ఉ 7-0 (తె. వా); 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే); 7-30 రేడియో సంగీత సమ్మేళన్ (మద్రాసు నుండి రిలే); 8-0 (ఆం. వా); 8-15 రేడియో సంగీత సమ్మేళన్ (మద్రాసు నుండి రిలే); మధ్యాహ్నం 1-0 తంజావూరు: స్త్రీల కార్యక్రమం—విష్ణుగోష్ఠి దేశబంధు చిత్తరంజన్ - ప్రసంగం; ఎస్ విజయలక్ష్మి, కుటుంబ భారం. నాటిక— రచన పి సాంబశివరావు; మంగళం; 1-30 ఆయు ... న్యాసం నిలయ విద్వాంసుడు; 1-50 (తె. వా); 2 10 వేణువు (ర); 2-20 నిలయ విద్వాంసుడు వీణ, 3-0 (విజయవాడ వలె); 3-30 (విజయవాడ వలె); 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు- నిత్య జీవితము- విజ్ఞానశాస్త్రము (శ్రోతృల కార్యక్రమం; హిందీ పాఠము; 4-15 వాతావరణ సూచన; సాయంత్రం 6-0 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 విజయవాడ వలె, 7-30 (మద్రాసు బి వలె); 9-0 (ఆం. వా); 9-15 అప్పు ప్రమాదాల నివారణ—ప్రసంగము, 9-25 నిలయ సంగీతం; 9 30 రేడియో సంగీత సమ్మేళన్: సితార్ ఎ జి సుబ్రహ్మణ్యం; 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

'అందరూ'

మీ బిడ్డను ప్రేమిస్తారు

ఆరోగ్యంగా కొవ్వు కలిగిన బిడ్డ గాలకు, పెరటాలు, అందరూ ఆ బిడ్డను ప్రేమిస్తారు.

పెరిగా ఆత గ్రైపెండ్ బిడ్డల ఆరోగ్యాన్ని క్రమపరచును. బిడ్డలు దంతాలు వచ్చేటప్పుడు దీవ్యాధులతో ఆరోగ్యకరంగా పెరుగుటకు గ్రైపెండ్ గొప్ప సహాయకారి.

Gripend

గ్రైపెండ్

బిడ్డల ఆరోగ్యాన్ని క్రమపరచును.



భారత దేశమంతటా స్టాకిష్టులు గలరు. WPZ-3 96

ప్రజల గిరాకీ తీర్చడానికి ఇప్పుడు ప్రవేశపెట్టుచున్నాము



లక్ష్మీ బ్రాండ్

జామా ఆయిల్

4 ఔన్సుల సీసాలలో

లాభకరమైన ధర

తలనొప్పి, దగ్గు, జలుబు మున్నగువాటికి

1910 నుంచి ప్రఖ్యాతిగాంచిన సిద్ధౌషధము

అన్ని చోట్ల దొరుకుతుంది

తయారుదారులు

అమర్‌చంద్ శోభాచంద్

95, నైనియప్పనాయకన్ వీధి, పోస్టు బాక్సు 618, మద్రాసు-1.



మీ కారుమీద దయతలచండి

ఇంకొకటి కొన్ని నెలలవరకు మీకు లభించకపోవచ్చు

జ్ఞాపకం ఉంచుకోనండి. మీ కారు ఒకసారి ప్రమాదంలో చిక్కుకున్నదంటే, అది మీకు తిరిగి పనికి వచ్చేందుకు కొన్ని వారాలు పట్టుతుంది. మీకు ఇబ్బంది కలుగుతుంది. మీ మామూలు పని తారుమారవుతుంది. దుర్లభంగా ఉన్న ఈ రోజుల్లో మీ కారుమీద దయతలచి అది పనిచేస్తుండేటట్టు చూడండి. భద్రంగా డ్రైవింగ్ చేయడంవల్లనూ, జాగ్రత్తగా కాపాడుతుండడంవల్లనూ, కొత్త కార్లు మరల ధారాళంగా లభించేవరకు, మీ కారుచేత పనిచేయిస్తుంటవచ్చును.

ప్రకటించినది.

మద్రాస్ మోటార్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.,

(టి.వి.ఎస్. యూనిట్) మద్రాసు

TVS/MMI/388

వెనుకబడిన జాతుల వృత్తులకు ప్రోత్సాహం

సహకార సంఘాలద్వారా కల్పించాలని బందరు సభలో సూచన

బందరు, నవంబరు 1— కృష్ణాజిల్లా వెనుకబడిన జాతుల ద్వితీయ మహాసభ యిటీవల స్థానిక సరస్వతి టాకీస్ హాలులో జరిగింది అధ్యక్షులు శ్రీ గౌతు లచ్చన్నగారు, సభా ప్రారంభకులుగా ఆహ్వానింపబడిన యూనియన్ ప్రభుత్వ రక్షణశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు, పెక్కు మంది ప్రతినిధులు ఉత్సాహంగా వచ్చారు.

మధ్యాహ్నం ప్రతినిధుల సభ జరిగింది పెక్కు తీర్మానాలు ఆమోదింపబడినవి. సాయంత్రం 3 గంటలకు మహాసభ జరిగింది శ్రీ కదలి వీరప్రసాదుగారు స్వాగత పద్యాలు చదివారు

స్వాగత సంఘ అధ్యక్షులు డాక్టర్ నూకాల వేంకటరావుగారు డెలిగేట్లకు స్వాగతం చెప్పారు

(సభా ప్రారంభకులుగా వచ్చిన శ్రీ కొత్త రఘురామయ్యగారు అకస్మాత్తుగా ఢిల్లీకి మధ్యాహ్నమే బయలుదేరి వెళ్లారు)

అధ్యక్షులు శ్రీ గౌతు లచ్చన్నగారు వెనుకబడిన జాతుల సముద్ధరణ కార్యక్రమం విషయమై గత పదేళ్ళుగా నడచిన కార్యక్రమాన్ని సమీక్షించారు ఆయన తన ఉపన్యాసంలో ఇలా చెప్పారు

"ఈ ఉద్యమ మీనాటిది కాదు. భారతజాతి సమగ్ర అభివృద్ధికి హరిజనోద్ధరణ ఎట్లో అట్లే వెనుకబడిన జాతుల, ఆటవిక జాతుల సముద్ధరణ అవసరమని గాంధీ మహాత్ముడు, తదితర కాంగ్రెస్ అగ్రనాయకులు గుర్తించి, భారత రాజ్యాంగంలోనే ఈ విషయమై రక్షణలు కొన్ని కల్పించి వున్నారు ఆ కారణంగా ఇన్ని సంవత్సరాలనుండి మన ఋషులకు లెందరో ఉన్నత విద్యల నేర్చి, బాధ్యత గల ప్రభుత్వోద్యోగాలలో కుదురుకొని, తదితర ఉద్యోగులకు ఏ విధముగానూ తీసిపోరని ఋజువు చేసుకున్నారు. రాను రాను రాష్ట్ర ప్రభుత్వంలో సంకుచిత మనస్తత్వం గలవారు అధికారపదవులం దుండుటచే వెనుకబడిన జాతుల ఉద్యమమన్నా, వారి నాయకులన్నా ఒకరకంగా "ఘూర్ఖి"గా భావించడం జరుగుతున్నది. వారి పనులకు కార్యక్రమాలు ఎన్నికలకొరకనే నినాదం లేవదీసి అనవసరంగా అనుమానాలు కల్పించి, వారిలో వారికి గల ఐక్యతను చెడగొట్టాలని ప్రయత్నిస్తున్నారు.

"ఆంధ్రరాష్ట్రంలో గుర్తింపబడిన వెనుకబడిన జాతుల సంఖ్య 84 తెలంగాణాలో పెరిగిన సంఖ్యను కలిపితే యిదిన్నే గలవు. వానిలో చాలవరకు వృత్తి భేదాలవల్ల ఏర్పడిన జాతులు, కాలక్రమంలో చేతి వృత్తులకు ఆదరణ తగ్గుతూ రావడంవల్ల, వారి స్థితులు రాను రాను దిగజారుతున్నవి. దేశ జనాభాలో 65% హరిజన, గిరిజన, వెనుకబడిన జాతులవారుంటున్నారు. వారిని నిర్లక్ష్యంచేసి సంఘం ముందుకు పోజాలదు వారిలో యువకు లందరకూ చదువులు రావాలి కాని, చదువుకున్నవా రందరకు ఉద్యోగాలు వస్తాయనుకోవడం వట్టి భ్రమ వారంతా తిరిగి తమ తావుల వెళ్లి కో–ఆపరేటివ్ సంఘాల ద్వారా నేసుపేటలు పెడుతూ, పిల్లలు వృత్తి శ్రమలకు పూనుకోవడం ఉత్తమం

"చదువుల విషయంలో యిప్పుడు క్రొత్త వివాదం లేవదీస్తున్నారు. పేదవారు ఒక్క వెనుకబడిన జాతులలోనే కాక అన్ని వర్గాలలోనూ కలరనీ, అర్హులైనవా రందరికీ చదువుల ఇవితంగా చెప్పించాలనీ ఆందుకు మా కభ్యంతరం లేదు ఎక్కడ పేదరికమున్నా వారి సాదుకోండి. కాని ఆ కులంతో మాకు యిస్తూవచ్చిన సదుపాయాలు ఎగవేయడం సబబు కాదని మాత్రం హెచ్చరిస్తాను

విద్యల పెంపుదలకై కో–ఆపరేటివ్ పెట్టుకుందామని ముందుకు వస్తే, సద్య ఎకు పెట్టుబడి లేదనే సాకుతో స్టేట్ బ్యాంకు, రిజర్వు బ్యాంకు అభ్యంతరాలు చెప్తున్నాయి మత్స్య పరిశ్రమ శాఖ కార్యక్రమాలు యిందుకు తార్కాణం. యిలాటి అడ్డంకులు తీర్చి వెనుకబడిన జాతులవారు స్థాపించే కో–ఆపరేటివ్‌ల ద్వారా వారికి వృత్తులు పెంపొందించుకున్నేటటుకంగా పథకాలు సాగించడం ప్రభుత్వ పెద్దల కనీస ధర్మం.

"ఈనాటికీ ఒక్కరూ స్థిర నివాసంలేక దేశ ద్రిమ్మరులుగా తిరిగే లంబాడీ (సుగాలీ), ఎరుకల ఆశువ్వగు జాతులు ఏ నాగరిక దేశానికైనా మాయని మచ్చ. వారిని అనువుగాచోట్ల స్థిరపర్చి, వారి సత్వరాభివృద్ధికి పాటు పడవలసింది. చట్టుదల, విశ్వాసంతో నాయకులు, యీ ప్రజా లిక కాలములోనే సత్వర పథకాల ద్వారా వారందరినీ ఉద్ధరించాలి ఈ వెనుకబడిన జాతుల చరిత్ర, చరిత్ర పుట్టుక ముందునుండే వుంటున్నది ఈనాడు వీరి సముద్ధరణకు పూనుకున్నవారికి సంకుచిత తత్వాలు అంట కట్టడమూ, ఇవి కుల తత్వపూరిత సంఘాలనీ, అభివృద్ధి నిరోధకాలనీ విరసించడం జరుగుతున్నది.

"ఈనాడు రాజ్యాధినేతలుగా చెట్టుపేరు చెప్పుకుని కాయ అమ్మే రకాలవారు ఉంటున్నారు. వారి మాటలలో అంతా గాంధీ తత్వం ఉట్టిపడుతూ వుంటుంది. చేతలలో శుద్ధ కుల తత్వ ప్రేరణ–ఈర్ష్యా ద్వేష భావాలు ఉట్టిపడుతూ వుంటవి. వారు పెరిగిన వాతావరణ మట్టిది. వారు తమ చుట్టుప్రక్కల పరిస్థితులు, దేశ పరిస్థితులు, అంతర్జాతీయ పరిస్థితులు గుర్తించి– 'సర్వే జనాః సుఖినో భవంతు' తత్వమును అలవర్చుకొన్ననాడు ఎర్పులు కేవలం దేశాభ్యుదయం సాగగలదని ఆశిస్తున్నాను."

అనంతరం మధ్యాహ్నం విషయ నిర్ణయసభలో పెక్కు తీర్మానాలు ఆమోదింపబడినవి. అందు మొదటిది: శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు గారి మరణాన్ని గూర్చిన సానుభూతి తీర్మానం రెండవది: ఆహార ధాన్యాల ధరలు తగ్గాలనీ, చౌక డిపోలు పెట్టించాలనీ కోరుతూ చేయబడిన తీర్మానం మూడవది భూసంస్కరణలను గూర్చి–దీనిలో ప్రస్తుతం ప్రతిపాదనలో వున్న భూసంస్కరణలు తీవ్రంగా విరసింపబడ్డవి.

ఈ తీర్మానాల సందర్భంలో శ్రీయుతులు భట్ట కుమారస్వామి, లంకెం వెంకటపతి, ముసాల లక్ష్మీపతి, మెట్ల వీరయ్య, నారగని సూర్యచంద్రరావు ప్రభృతులు ప్రసంగించారు. తీర్మానాల్ని ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి.

వచ్చే సంవత్సరానికి జిల్లా వెనుకబడిన జాతుల మహాసభకు కార్యవర్గాన్ని ఏర్పుకునే పనిలో ఉన్నవాళ్లలో సామరస్యం గుదిరేవిధంగా శ్రీ గౌతు లచ్చన్నగారు ఆ కార్యవర్గాన్ని నిర్ణయించ

హోమియోపతి వైద్య శాలలు

వివిధ ప్రాంతాలలో నెలకొల్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

కాకినాడ, నవంబరు 1— తూర్పు గోదావరి జిల్లా హోమియో వైద్యుల సంఘ సర్వసభ్య కార్యవర్గ సమావేశం ఇటీవల రామచంద్రపురం శ్రీ గొర్తి సాయిబాబు యిచ్చిన ఉపాధ్యాయుగారి సెలరింటిలో జరిగినది. సభకు డాక్టర్ సి. హెచ్. సాంబయ్యగారు (జిల్లా హోమియో సంఘాధ్యక్షులు) అధ్యక్షత వహించారు పెక్కుమంది హోమియో వైద్యులు సమావేశంలో పాల్గొన్నారు.

డాక్టర్ తల్లాప్రగడ సూర్యారావుగారు (జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి) తమ ప్రసంగంలో ఆంధ్ర గవర్నమెంట్ వారు గుడివాడలో గల హోమియో కాలేజిని గుర్తించినందుకు కృతజ్ఞత ప్రకటించారు. పెద్ద హోమియో వైద్యులు రిజిస్టరు చేసుకొనుటకు కావలసిన తర్ఫీదు పొందుటకు జిల్లాలోగల కొన్ని ముఖ్య కేంద్రాలలో శిక్షణ తరగతులను వెంటనే ప్రారంభించవలసిందిగా కోరారు వెంటనే వైద్యులను రిజిస్టర్ చేయవలసిందిగా అభ్యర్థించారు. ఎం బోర్డులలో వెంటనే ఉచిత హోమియో వైద్య శాలలను నెలకొల్పవలసినదిగా అభ్యర్థించారు మునిసిపాలిటీలు కూడా వుచిత హోమియో వైద్యశాలలను నెలకొల్పవలసిందిగా కోరారు.

డాక్టర్ పెద్దిభొట్ల చిరుసుబ్రహ్మణ్యంగారు ప్రసంగిస్తూ హోమియో వైద్యుల సంఘం రిజిస్టర్ చేయించుకొనుటకు కావలసిన ఏర్పాట్లు చేయవలసిన బాధ్యత తమ సంఘంపై నున్నదని జిల్లాలోగల ప్రతి హోమియో వైద్యుడు సంఘాన్ని బలపరచవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ సాంబయ్యగారు (జిల్లా సంఘ అధ్యక్షుడు) తమ ప్రసంగంలో కాకినాడ, రాజమండ్రి మునిసిపాలిటీలలో వెంటనే వుచిత హోమియో వైద్యశాలలను నెలకొల్పవలసిందిగా ప్రభుత్వానికి సూచించారు హోమియో వైద్యుల శిక్షణ తరగతులను ప్రారంభించుటకు వెంటనే జిల్లా సంఘం పని ప్రారంభింపగలదని అన్నారు.

ఎలక్షనుమెర్ల రోగం గురించి సభలో పెక్కుమంది డాక్టర్లు ప్రసంగించారు తేనీటివిందు జరిగిన తర్వాత సభ జయప్రదంగా ముగిసింది.

'శ్రీనివాస్', 'కస్తూరి' ప్రదర్శనం

మద్రాసు, అక్టోబరు 31—ఆంధ్ర యువ చిత్రకారులు శ్రీ ఎస్. శ్రీనివాసశర్మ, కస్తూరి భాస్కరరావుగార్ల చిత్రకళా ప్రదర్శనానికి మద్రాసు మ్యూజియం సెంటినరీ హాలులో ఈ నెల 27 సాయంత్రం ప్రారంభోత్సవం చేస్తూ ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ పాకాల వెంకట రాజమన్నారు "కళాపోషణ కరువవుతున్న ఈ రోజుల్లో ఆ బాధ్యతను ప్రభుత్వమే వహించవలసి వుంటుంది" అని చెప్పారు. సభకు పలువురు కళారాధకులు, కళాభిమానులు, కవయిత్రులు హాజరైనారు. మద్రాసు ప్రభుత్వం చిత్ర కళాశాల ప్రధానాచార్యులు శ్రీ కె. సి. యస్. పణిక్కర్ అధ్యక్షత వహించారు చిత్రకారులను పరిచయం చేస్తూ శ్రీ పణిక్కర్ "ప్రజల సహాయ సానుభూతులు, కళాపోషణాభిలాష పొందుతూ ఎన్నో మైన ఈ కాలంలో తోటి కళారాధకుల సహకారం లభించకపోవటం శోచనీయమైన విషయమని అన్నారు డాక్టర్ రాజమన్నారు గారు "శిల్పోద్యానాభిలాషమైన కళాపిపాసతో అన్ని రంగాలలోని కళా ప్రక్రియలు చేయూతనిస్తూ ప్రోత్సహించటం యువ కళాకారులందరకూ శుభసూచక మన్నారు.

శ్రీనివాసశర్మ రేఖాచిత్రాల నైపుణ్యం ప్రశస్తమైన దన్నీ, "కస్తూరి" చిత్రాలలో ప్రతిబింబిస్తున్న ఆధునిక దృక్పథం ప్రశంసనీయమైన ఫలితాలను తేగలదని చెప్పారు వీరి రువురూ తమ అంతరంగిక కల్లోలాన్ని, ప్రకృతిని ప్రస్తుతం లనుసరిస్తున్న బాటిలోనే కృషిచేస్తే ప్రథమశ్రేణి చిత్రకారులు కాగలరని కూడా అన్నారు. వర్తమాన కాలాన్నీ, దాని ప్రభావాన్ని తెలుసుకోకుండా అజంతా, ఎల్లోరాలనుమాత్రమే పునశ్చరణ చేసే చిత్రకారులు అభ్యుదయ పంథాలకు రాజాల రన్నారు. భారతీయ సంప్రదాయాలకు అనుగుణమైన చిత్రకళాలినుండి, పుణ్యులైన ఆధునిక సాంప్రదాయాలను అలవరచుకోగల్గటం గొప్ప విషయమన్నారు.

శ్రీ రాజమన్నారు చిత్రకారులనుఆశీర్వదిస్తూ విశ్వమానవ కల్యాణానికి కృషిచేసేది కళాకారులే నని అన్నారు.

శ్రీనివాసశర్మ గారి చిత్రాలలో "శోకార్తులు", "పీడకం"–అనే పైలవర్ణ చిత్రాలు భావ ప్రదర్శనాత్మకమై, రంగుల కలయికలోను ప్రశంసలందుకున్నాయి వీరి మధుచిత్రాలు వ్యక్తిలోని సహజ గుణాలను స్ఫుటింపజేస్తూ వున్నాయి శ్రీ భాస్కరరావు చిత్రాలలో "వరుణదేవునికి పిలిచి ప్రార్థనలు" అనే స్కెచ్చి, ఒకేరంగులో చిత్రించిన "సగ్నస్త్రీ" వర్ణచిత్రం "సంపన్న మనిషి"–పలువురి ప్రశంసలు పొందాయి. వీరి క్రెయాన్ స్కెచ్‌లు ప్రత్యేక ఆకర్షణ. ప్రదర్శన నవంబరు 4 వ తేదీ వరకు రోజూ ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 7 గంటలవరకు వుంటుంది.

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు

హైదరాబాద్, నవంబరు 2—ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు నవంబరు 8 వ తేదీన ఇక్కడ నుంచి బయలుదేరి కర్నూలు వెళతారు అక్కడ నుంచి తుంగభద్ర, హంపి, ఆదోని, శ్రీశైలం వెళ్లి 13 వ తేదీకి హైదరాబాద్ తిరిగి వస్తారు.

మేనేజర్ పదవులను నిర్వహిస్తున్నవారు కూడా తమకు రక్షణ చేకూర్చాలని కోరడంతో సంఘం ఇప్పుడు కొత్త సమస్యను ఎదుర్కోవలసి వస్తున్నదని ఎధురైలో శనివారంనాడు పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఎం. ఆర్. మసానీ అన్నారు

అని కోరుతూ తీర్మానించారు. ఈ తీర్మానాన్ని యింతవరకు అధ్యక్షులుగా వుంటున్న శ్రీ అంకెం వెంకటపతిగారు ప్రతిపాదించారు అనంతరం ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ కానవల్లి గణపతిగారు వందనా ర్పించారు.

తెలుగునాడు

నెల్లూరు

ఈ నెల ఇక్కడ వారిజం వారిరవ ఎర్కల్‌లో జరిగిన సంఘ సేవకుల సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ద్వితీయ పంచవర్ష నిర్మాణ ప్రణాళిక రాబోవు ఇతర మొదలైన కార్యంలో నెల్లూరుజిల్లా ఐక్యతకు నిర్ణయించబడింది. ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక సంఘం కార్యదర్శి శ్రీ ప్రాటూరు నరసింహారావుగారు సమావేశానికి అధ్యక్షత వహించారు. మహాంధ్ర విద్యాలయ శ్రీనివాస పట్నాభి రామిరెడ్డిగారు అధ్యక్షులుగా, ప్రతి అల్లాడి అన్నపూర్ణమ్మ, శ్రీ ఎస్. వాలక్ష్మారెడ్డిగారులు కార్యదర్శులుగా ఆహ్వాన సంఘం నెలకొల్పబడింది.

* * * *

శ్రీ పూటుకూరు నరసింహారావుగారు ఇటీవల కోవూరు తాలూకా ఆల్లూరు వద్ద కొత్తగా నిర్మింపబడిన హరిజన—ఏనాది—ఎరుకల—ముస్లిం జాతుల సమష్టి కాలనీని సందర్శించి, హరిజన సేవక సంఘం వారు మంజూరుచేసిన 250 రూపాయల విలువగల గృహ నిర్మాణ సామగ్రిని 14 హరిజన కుటుంబాలకు పంచిపెట్టారు. తమ కాలనీలో అందరికీ ఒక మంచినీటి బావి త్రవ్వింపవలసినదిగా వారు కోరినమీదట శ్రీ నరసింహారావుగారు అంగీకరించారు. శ్రీ రావుగారి వెంట శ్రీ వెన్నెలగంటి రాఘవయ్యగారు కూడా వున్నారు.

భద్రాచలం

భద్రాచలంలో దివ్యజీవన సంఘం నెలకొల్పబడింది. దీని మూలపురుషులు శ్రీ స్వామి శివానందసరస్వతి. దీనికి శ్రీ కొండపల్లి రామచంద్రరావుగారు (శ్రీరామాలయ నిర్వాహాధికారి) అధ్యక్షులుగాను, శ్రీ అయ్యల సోమయాజుల గోపాలకృష్ణమూర్తిగారు (స్థానిక విద్యుచ్ఛక్తి సంస్థా శాఖాధికారి) ప్రధాన కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు. శ్రీ శివానందసరస్వతి పంపిన లేఖలను చదివారు. శ్రీ కొండపల్లి రామచంద్రరావు, మరో గోపాలాచారిగార్లు మాట్లాడారు శ్రీ గోపాలకృష్ణమూర్తిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

నర్సాపురం

నర్సాపురంలో నూతనంగా నగర పెద్దలతో మోహిరి వ్యాపారులు, కళాకారులు శ్రీ ముప్పర్తి ఎద్దనారాయణగారిచే స్థాపింపబడిన "నాహరీ ఫోటో స్టుడియో"కు వి. బలరాం, అంబల్లపురంగారు ప్రారంభోత్సవం చేశారు. వందలాది ప్రజలకు శ్రీ పద్మనాభంగారు అల్పాహార విందు చేశారు.

* * * *

నర్సాపురం పురపాలక సంఘం ప్రథమాధ్యక్షులుగా ఎన్నుకోబడిన శ్రీ ఎర్రమిల్లి నారాయణ మూర్తి గారి గౌరవార్థం, పురపాలక సంఘ సభ్యుల గౌరవార్థం శ్రీ సింగారి నరసింహారావుగారు కమలకుటీర్ ఎకర్ ప్రెస్‌లో అల్పాహార విందు చేశారు.

మంగళగిరి

గుంటూరు అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు, పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ సిబ్బందితో రాత్రి మంగళగిరి సారాకొట్ల మీద దాడిచేసి 6 గ్యాలన్ల కాపుసారా పట్టుకొని ఐదుగురిని అరెస్టు చేసినట్లు చెప్పారు. పోలీసువారు కొన్నివారి వద్ద నుంచి వారి లెక్కల పుస్తకాలు పట్టుకొనిన్నట్లు తెలుస్తున్నది.

ప్రొద్దుటూరు

స్థానిక మునిసిపల్ కౌన్సిల్ చెయిర్మన్ శ్రీ పెళ్యం ఎర్రమునిరెడ్డిగారి అధ్యక్షతను సమావేశమైంది. ప్రతిపక్ష సభ్యులు సమావేశానికి హాజరు కాలేదు. ఆఫీసునందు ఒక లోయర్ డివిజన్ గుమాస్తా పదవిని భాయపరచవలెనని కమిషనర్ చేసిన సూచనను కౌన్సిల్ ఆమోదించింది. వసంతపేటలో 26 స్థాలు ఒను వ్రిక్రయించడానికి నిర యించింది.

* * * *

స్థానిక కళాభిమానులు, కళా పోషకులు, కళాకారులు, కవులు, పండితులు సినీతార శ్రీమతి పి. శాంతకుమారి అధ్యక్షతన సమావేశమైనారు లలిత కళలను ప్రోత్సహించవలసిన అవసరం గురించి శ్రీయుతులు గౌరీశంకరం, గడియారం వేంకటశేష శాస్త్రి, సి. సుందరరామయ్య, కాండూరు నరసింహాచార్యులు, వి. యస్. నారాయణ, జె. వేమయ్య, ఎం వెంకట కృష్ణారెడ్డి, సి. నాగరాజరావు, పి. వి సుబ్బరాయుడు, బి. ఎస్. రాజుగార్లు ముచ్చటించారు. లలితకళలను పోషించేనిమిత్తం ప్రతి శాఖకు ఒక సమితి నెలకొల్పడం, వాటిని బలిష్ఠం చేసి వాటి ద్వారా కార్యక్రమాలను జరపడం సముచితంగా వుండని వక్తలు సూచించారు.

రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లా భారత సేవక్ సమాజం ఆధ్వర్యాన యిటీవల కర్నల్ డి ఎస్ రాజు (ఎం. పి.) గారిచే ప్రారంభోత్సవం చెయ్యబడిన జిల్లా విద్యార్థి శిబిరం 28 వ తేదీతో సమాప్తమైంది. ఈ సందర్భంలో శ్రీ పి దుర్గాప్రసాదరావుగారి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీమతి ఓ.విజయా బోసుగారిచే యోగ్యతాపత్రాలు పంచిపెట్టబడ్డాయి. శిబిరానికి ప్రధానాధికారిగా శ్రీ గంటి విశ్వనాథరావు, పరిపాలనాధికారిగా శ్రీ వి. కృష్ణమూర్తి, ప్రచార శాఖాధికారిగా శ్రీ వై. ఎస్. నరసింహారావు, శ్రమదానాధికారిగా శ్రీ బి ఆదినారాయణరావుగార్లు పని చేశారు. శ్రీయుతులు దామెర్ల వెంకట్రావు, జి. సీతారామాంజనేయులు, పి భాస్కరరావు, వి. ఎస్ కోటేశ్వరరావు, ఆర్ సూర్యనారాయణమూర్తి, టి ఎల్. ఎన్. రెడ్డి, (ఎం. ఎల్. ఏ.), గౌతు లచ్చన్న(ఎం ఎల్. ఏ.), బి. ప్రతాపరెడ్డి (కలెక్టర్) గార్లు ఈ శిబిరంలో పుపన్యసించారు.

తిరువూరు

తిరువూరు బోర్డు హైస్కూల్ ఆవరణలో శ్రీ వెంపటి పురుషోత్తంగారు విద్య, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక, పుపాధ్యాయుల కర్తవ్యం మొదలగు విషయాలను గురించి ప్రసంగించారు. సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ చోడవరపు వెంకటేశ్వరరావు (బి ఏ బి. ఇడి.) గారు అధ్యక్షత వహించారు సభ జయప్రదంగా వందన సమర్పణతో ముగిసింది.

కాకినాడ

కాకినాడ మునిసిపల్ కౌన్సిల్ హాలులో యిటీవల కర్నల్ రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యాన 'స్వరాజ్యసభ' దినం జరిపారు సభకు డాక్టర్ కస్తూరి వెంకటలింగరాజు అధ్యక్షత వహించారు. ఈ సభలో డాక్టర్ ఐ. గోపాలం, శ్రీయుతులు ఎల్లి శ్రీరామమూర్తి, రోట్ల సీతారామయ్య నాయుడు, ఇలా శ్యామలరావుగార్లు ప్రసంగించారు. డాక్టర్ చంద్రరావుగారి వందనసమర్పణతో సమావేశం ముగిసింది పి ఆర్ గవర్నమెంట్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీ నాగో అధ్యక్షతను కళాశాల చరిత్ర శాఖ ఐక్యరాజ్య దినోత్సవం జరిపింది ఈ సభలో కళాశాల లధ్యాపకులు శ్రీ వై. వి. రమణ ప్రసంగించారు.

నెల్లూరు కాలేజీ కమిటీ

ఇప్పటి దానిని రద్దుచేసి కొత్త దానిని ఎన్నుకోవాలని సూచన

నెల్లూరు, అక్టోబరు 27—నిన్నసాయంత్రం యిచ్చట పురమందిరంలో జరిగిన బహిరంగ సభలో గత శనివారం ఉదయం నెల్లూరు రైల్వే స్టేషనులో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితిని తగు సమయంలో జోక్యం కలిగించుకొని, అచ్చట చేరిన విద్యార్థులకు సానుభూతి పూర్వకమైన హామీ యివ్వడంద్వారా సర్దుబాటుచేసి శాంతి నెలకొల్పినందుకు జిల్లాకలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారిగారికి కృతజ్ఞత ప్రకటిస్తూ తీర్మానంచేశారు

25 రోజులుగా సాగుతుండిన వి. ఆర్. కాలేజీ విద్యార్థుల సమ్మె విరమణను పురస్కరించుకొని విద్యార్థి కార్యాచరణ సంఘం పౌర సమితి వరిని ఏర్పాటుచేసిన ఈ సభకు శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

మరొక తీర్మానంలో కలేజి కమిటీ సభ్యులు వెంటనే రాజీనామాచేసి, క్రొత్త ఎన్నికలద్వారా కమిటీని పునర్నిర్మించవలెనని సభవారు కోరారు. హెచ్చించబడిన కాలేజీ ఫీజు తగ్గింపు కొరకు అపూర్వమైన సమైక్యంతో 25 రోజులు సమ్మె చేసి, ఆ సమయంలో ప్రశాంతంగా వ్యవహరించినందుకు విద్యార్థులను అభినందించారు కాలేజీ హాస్టలు మూసివేయడంవల్ల అప్పటి విద్యార్థులకు ప్రత్యామ్నాయ భోజన సదుపాయాలు కలుగజేసిన శ్రీ రామచంద్రారెడ్డిగారికి ధన్యవాదములు సమర్పిస్తూ తీర్మానించారు.

సభా ప్రారంభంలో శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డిగారు విద్యార్థులను అభినందిస్తూ రచించిన గేయమును చదివి వినిపించారు. సమ్మెలు విరామం దీక్ష బూనిన విద్యార్థులు శ్రీ బి వెంకటేశ్వర్లు, శ్రీ వి. దేవరాజుగారులు మరి కొందరు మాట్లాడారు.

* * * *

ఆంధ్రప్రదేశ్ ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం నవంబరు మాసం 8, 9, తేదీలలో ఖమ్మంమెట్టుజిల్లా మధిరలో జరుగుతుందని ఈ సందర్భంలో రాష్ట్రంలో సోషలిస్టు శక్తుల సమైక్యతకు జరుగుతున్న ప్రయత్నములు, భూసంస్కరణల సమస్య, పార్టీ నిర్మాణం మొదలగు విషయములు చర్చకు రాగలవని, ఆత్మకూరు బై–ఎలెక్షన్‌లో పార్టీ అభ్యర్థి నిర్ణయంకూడా జరుగుతుందని కాబట్టి సభ్యులందరూ హాజరు కావలెనని కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్యగారు ప్రకటిస్తున్నారు.

పెనుగంచి ప్రోలు హైస్కూలు భవన ప్రారంభోత్సవం

పెనుగంచిప్రోలు, అక్టోబరు 28—భారత ప్రభుత్వ రక్షణ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు భవన ప్రారంభోత్సవం జరిపారు,

ఉదయం శ్రీ రఘురామయ్యగారు డాక్టర్ కొమర్రాజు అచ్చమాంబ (ఎం పి.) గారు, శ్రీ ఈడ్పుగంటి బాల వీరరాఘవయ్యగారు (విజయవాడ కో–ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ప్రెసిడెంటు) గారు, శ్రీ కాకాని వెంకటరత్నం (యం ఎల్. ఏ.) గారు, శ్రీ బుచ్చిరామశ్రేష్ఠి గారు నందిగామలో తమ కార్యక్రమం ముగించుకొనివచ్చారు

75 జతల ఎడ్లను పూన్చిన బండిపై నాయకులను ఊరేగించారు తర్వాత పాఠశాల భవన ప్రాంగణంలో సమావేశం జరిగింది. ఈడ్పుగంటి బాల వీరరాఘవయ్యగారు జెండా ఎగురవేశారు. మంత్రికి గ్రామస్థుల తరఫున స్వాగత పత్రం సమర్పించారు. పాఠశాల తరఫున శ్రీ ఎస్ వి వెంకటాచార్యులుగారు స్వాగతపద్యాలు చదివారు తర్వాత హైస్కూలు కమిటీరిపోర్టు, ప్రధానోపాధ్యాయుల రిపోర్టు చదువబడినవి పెనుగంచిప్రోలు గ్రామస్థులు మంత్రికి వినతి పత్రం సమర్పించారు.

అధ్యక్షులు మాట్లాడుతూ సమీపంలోవున్న 10,12 గ్రామాలకు ఉపయోగంగావున్న యిచటి హైస్కూలు ప్రాముఖ్యమునుగూర్చి ఎక్కువ సమయ పాఠశాల వుండవలసిన చదువులు గూర్చి అందు కొంతరాఘవయ్యగారి ఆర్థిక, సాంఘిక బాధ్యతలను గూర్చి ఆడపిల్లల చదువులకు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని చెప్పారు.

తర్వాత శ్రీ ఈడ్పుగంటి బాల వీరరాఘవయ్యగారు ఆర్థిక సాంఘిక మరియొకప్పుడు గాని ముందు భావ విప్లవము రావలెనని, అందుకు లకు ధైర్యము, స్థైర్యము కావలెనని చెప్పారు. జెండా అర్థమును విశదీకరించుచూ జాతి శాంతి, సౌదార్యము సామ్రాజ్యమును చిహ్నమన్నారు లోకకల్యాణమే ఎప్పుడు శ్రీరామరక్ష యని చెప్పారు

శ్రీ కొత్త రఘురామయ్య గారు క్లుప్తంగా తెల్పుతూ గ్రామ పురోభివృద్ధిని ప్రశంసించారు అమెరికా, రష్యా, చైనా దేశాలలో పర్యటించి స్వాతంత్ర్యము వచ్చిన తర్వాత మనము సాధించిన విజయములను గూర్చి ముచ్చటించారు. ప్రజలకు ఓర్పు లవసరమని, క్రమక్రమముగానే దేశ పురోభివృద్ధి జరుగునని, అది ఒక్కసారి ఎప్పుడు రాదని చెప్పారు ప్రపంచం ఎంటే దేశానాయకుల పట్ల ఎనలేని గౌరవ మర్యాదలు అమెరికా యుతర దేశములకు లున్నారు.

'ప్రామాణికమైన తెలుగుసాహిత్య చరిత్ర రచన అవసరం'

గుంటూరులో జరిగిన పండిత గోష్ఠిలో సూచన

గుంటూరు, అక్టోబరు 24—క్వాత్రిసభ ఆధ్వర్యాన విజయదశమినాడు దసరా ట్యూటోరియల్ కాలేజిలో ఎప్పటివలె గోష్ఠి జరిగింది. ఉదయం సభకు శ్రీ కురుగంటి సీతారామయ్య ఆచార్యులుగారు, సాయంకాలం కవి గోష్ఠికి శ్రీ 'కరుణశ్రీ' అధ్యక్షత వహించారు.

ఉదయం సభలో అధ్యక్షులు నేటి ఆంధ్ర సాహిత్యస్థితిగతులను మీమాంసాత్మకంగా ఇలా విశదీకరించారు

"రాజకీయాలు నేడు సాహిత్యంలో ప్రవేశించిన సాహిత్య అకాడమీ స్థాపన తరువాత ఈ విధానం యింకా పెరిగింది. రాజకీయాలలో ఉండే ముఠాతత్వం సాహిత్య రంగంలో గూడ ప్రవేశిస్తున్నది నేటి కవిత్వంలో ప్రధానంగా రెండుమార్గాలు ఏర్పడుతున్నవి పూర్వమార్గం, నవీనమార్గం అని. పూర్వ మార్గానికి శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు, నవీన మార్గానికి "శ్రీశ్రీ" ప్రతినిధి కవులు. కాని, రాను రాను యీ రెండు మార్గాలు వైరితలలు వేస్తున్నవి ఒకదానిలో ప్రజాస్వామ్యం, రెండవదానిలో నియంతృత్వం గోచరిస్తున్నవి. నేడు జాతీయ జీవనాన్ని వికసింపజేసే సాహిత్యం ఎంతైనా అవసరం. సాహిత్య జిజ్ఞాసగలవారు "ఆర్నాల్డ్ బెనిట్" వ్రాసిన "లిటరరీ టేస్ట్" అనే గ్రంథాన్ని చదివితీరాలి. మనకు నేడు సాధికార సాహిత్య చరిత్ర కావాలి. ఉత్తమకోశం కావాలి ఆంధ్రులు సహృదయత్వంతోను, చిత్తశుద్ధితోను ప్రయత్నించినపుడే ఇవన్నీ సిద్ధించగలవు."

శ్రీ విష్ణుభొట్ల సత్యనారాయణ మాక్స్ ముల్లర్, మెకంజి మొదలైన విమర్శకాగ్రేసరులను ప్రశంసిస్తూ చారిత్రక దృష్టితో శ్రాము రచించిన "గుంటూరు చరిత్ర"లోని అనేక అమూల్య పరిశోధనా ఫలితాలను విశదీకరించారు

శ్రీ పిల్లలమర్రి వేంకట హనుమంతరావుగారు ఇలా ప్రబోధించారు

"నేటి సాహిత్యరంగంలో అవకాశాలు పెరిగి ఆదర్శాలు సన్నగిల్లినవి. ప్రాచీన సాహిత్య ప్రాభవం గుర్తించి మనం ముందుకు సాగాలి. భారతీయ సంప్రదాయాలను పోషించడం మన సాహిత్యానికి ముఖ్య కర్తవ్యం సాహిత్య రంగంలో ఆత్మోత్కర్ష పెచ్చుపెరిగింది. ఏదో ఒకరకంగా పెద్దలకు 'కాక' పట్టటం ఎక్కువ అయిపోయింది శాశ్వత స్పందం కలిగించే రచనలు చాల అవసరం. విమర్శ తెలుగులో వెనుకబడింది కవులకు లెక్కించడంలో వివరించకు ఎన్నారు గాని మిగిలిన రంగాల వారి మైలు కన్నెత్తిగూడ చూడరు తోచిన రచనలు చేసి తొందరపడి ప్రకటించగూడదు. భాషాధికారం, భావగాంభీర్యం సాహిత్యంలో ఎంతైనా అవసరం"

శ్రీ కూచిభొట్ల చంద్రశేఖరశర్మ యిలా పలికారు :—

"ఈ విజయదశమినాడు మహాకవి కాళిదాసుని స్మరించడం ముఖ్యం. ఆయన తన కవితా జ్యోత్స్నమూలాన లోకానికి అమృతాన్ని ప్రసాదించాడు. కవి ఎప్పుడూ ఉదయుడు కావాలి. లలితభావ్యమైన శబ్దార్థముల సొంపు తెలిసికోగలగాలి పాణిని గూడ తూలనాడే పండితమ్మన్యులు నేడు కనబడుతున్నారు. వర్ణ దృష్టి సాహిత్య రంగంలో పెచ్చుపెరిగిపోయింది. దానినిలాలగించాలి."

సాయంకాలం కవిగోష్ఠి జరిగింది. గోష్ఠిలో సంస్కృతాంధ్ర హిందీ ఉర్దూ కవులు పాల్గొన్నారు. దేవీ ప్రార్థన తరువాత గోష్ఠిని ప్రారంభిస్తూ శ్రీ "కరుణశ్రీ" ఇలా అభిభాషించారు.

"భారత జనని బహిరంత స్సురద్యాప్తికి శీతనగంనుంచి సేతుపుదాక ఆమె బాహ్య సౌందర్యం దర్శకుల నేత్రాలను మిరుమిట్లు గొలుపుతుంది ఆమె అంత సౌందర్యం అనంతం వేదకాలంనుంచి నేటివరకు లలిత కళలు ఆమెకు నివాళిస్తూనాయి వేదాలేమి, ఉపనిషత్తులేమి, పురాణాలేమి, కావ్యాలేమి, సత్యశివసుందరాత్మకమైన ఉదాత్త సాహితీ సంపత్తి ఆమెను సవరత్న ఖచిత కిరీటమై నవనవోన్మేష శోభలను వెలార్చుతూ ఉంది. సాహిత్యంలో కవితకు అగ్రాసనాధిపత్యం లభించింది కవితా కల్పవల్లిని స్మరించగానే ఆదికవి వాల్మీకి, బహుముఖ ప్రజ్ఞగల బాసుడు, కవికుల గురువు కాళిదాసు ప్రత్యక్ష మవుతారు. ప్రపంచ సాహిత్యంలో ఆదికావ్యం రామాయణం. అందులో క్రౌంచ ద్వంద్వ వియోగ జన్యమైన కరుణ కవితా ప్రవంతి కట్టలు తెగి ప్రవహించింది రామాయణం ఒక జాలి పాట. అద్వాన భావితం కవిది ఆ కరుణనే "ఏ కోరసః కరుణ ఏవ" అని ఎక్కి వక్కాణించాడు మహాకవి భవభూతి. ఆర్ద్రతి ఏ సానుభూతికిమూలకందం. ఆర్ద్రతాపూర్ణమైన భావశుద్ధి కవికి శిరోధార్యం. కవిలో తన్మయత ఉండాలి. కవిత్వంలో రమణీయత ఉండాలి. శబ్దం మధురం మధురాక్షరం అయి ఉండాలి. శబ్దం మెరిసేట్లు ఉండాలి కవీంద్ర రవీంద్రుడు వీటన్నిటినీ పుణికి పుచ్చుకున్నాడు కనుకనే జగద్విఖ్యాతుడయ్యాడు"

"తులసిదాసును కదలిస్తే మాకు కమనీయమైన కంబ రామాయణం ఉంది అంటారు. కన్నడిగులను కదలిస్తే పంపని భారతంలో సొగసులు ఉంది అంటారు. హిందీవారిని కదలిస్తే మా తులసీ రామాయణంతో తులతూగే రచనే లేదంటారు. కాని, ఆంధ్రుణ్ణి కదలిస్తే మా ఆంధ్ర సాహిత్యం అంతా లక్ష్యతమయం అంటాడు. మా మహాభారతం చూడండి, మా రఘువీయ రామాయణ వర్ణనలను పరికించండి, మా భాగవతంను ఖండాన్ని రుచిచూడండి ఆంధ్రము అంటే ఏమిటో అప్పుడు అర్థమవుతుంది అంటాడు. ఈ విధంగా మహాకావ్య త్రివేణి ఆంధ్రక్షేత్రంలోనే పొంగిపొరలి ప్రవహించింది నేటి గోష్ఠిలో చాలమంది ఎన్నదగిన యువకులు వినబడుతున్నారు. "సర్వ్యాత్మ్యాత్మతాం కవి స్వాధయాఖ్యం ఏకయితే" అనే లభినవ దిలో లభినవ శివపాదం శాశ్వతమై సంది

శ్రీ కుర్నిగంటి గిరునాథ శర్మ తమ ఖండకావ్యంలోని కొన్ని పద్యాలు చదివి వినిపించారు శ్రీ భుజంగరాయ వేంకటాచార్యులు తమ రామాయణంనుంచి కొన్ని పద్యాలు చదివారు. శ్రీ కబ్బాన్ స్నాద్ 'ఆజాద్' తమ ఉర్దూ కవితను గానం చేశారు శ్రీ 'ఉమరేంద్ర' తమ గేయాన్ని సారంగి వినిపించారు శ్రీ 'భాను' స్వీయ హిందీ కవితను శ్రీ 'ఉమరేంద్ర' తమ హిందీ అనువాదాన్ని గానం చేశారు శ్రీ లక్ష్మీరాజా వెంకటేశం తమ సంస్కృతాంధ్ర కవితను వినిపించారు నాట్యకళావేత్త శ్రీ ఓ వి నరసింహారావు తమ బాలగేయ సాహిత్యన్ని

పెన్నా-కుముద్వతి ప్రాజెక్టు

పరిగికాల్వ పరమత్తు విషయమై ఇంజనీర్ చే పరిశీలన

హిందూపురం అక్టోబర్ 31—పెన్నా–కుముద్వతి ప్రాజెక్టు నుండి పరిగి చెరువుకు వచ్చే కాల్వ ప్రతి సంవత్సరం తెగిపోవడానికి గల కారణాలు పరిశీలించడానికి ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఏ. ఆర్. వెంకటాచారిగారు నిన్న హిందూపురం వచ్చారు

1953 లో ఈ ప్రాజెక్టు పూర్తి అయింది కాని, అనాటి నుంచి పరిగిచెరువుకు నీరు సరఫరా చేసే ప్రతి సంవత్సరం ఈ కాల్వ తెగిపోతున్నది చెరువుకు నీటిసరఫరాలేకపోవ అధిక సొటిరిలను శిస్తు విధింపబడినట్లు ఈ చెరువు రైతులు ముఖ్య మంత్రికి, రెవిన్యూ మంత్రికి అనేక ఫిర్యాదులు పెన్నవించారు.

చీఫ్ ఇంజనీర్ శ్రీ ఏ ఆర్. వెంకటాచారిగారు నిన్న ప్రాజెక్టును పరిశీలించి, పరిగి చెరువుకు వెళ్లు కాల్వ వెంబడి ఐయుదు మైళ్లు నడచివెళ్లి, కాల్వ ప్రతిసారి తెగిపోవుటకు గల కారణాలను, అందలి లోపాలను పరిశీలించారు.

హిందూపురం తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జి. ఎస్. సూర్యనారాయణగారి ఆధ్వర్యాన పరిగి చెరువు రైతులు ఆయకట్టుదారులు ఇంజనీర్‌ను కలుసుకొని తమ కష్టాలు తెలుపుకొని వెంటనే కాల్వ మరమ్మత్తు చేయించవలసిందిగా కోరారు. ఇంజనీర్ రైతుల మనవి విని చాల త్వరగా ఈ కాల్వ మరమ్మత్తు జరిపించాలని, భైరవానితిప్ప ప్రాజెక్టు నుంచి యంత్రాలను తెప్పించి కాల్వ తెగిపోయే ప్రాంతంలో కొత్త కట్టడాలు నిర్మించడానికి ప్రయత్నిస్తున్నారు

శ్రీయుతులు జి. ఎస్. సూర్యనారాయణ తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి కె. సీతాపతిరావు, రామసుబ్బయ్య, రామిరెడ్డి, నంజిరెడ్డిగార్లు మున్నగు రైతులు ఇంజనీర్‌తో కాల్వ మరమ్మత్తుల విషయమై ముచ్చటించారు.

ప్రొద్దుటూరులో నాటకాల పోటీలు

ప్రొద్దుటూరు, నవంబరు 1—" ఈనాడు సినిమాలు రావడంతోటి నాటకకళ వెనుకబడినది. ఆంధ్రదేశంలో అభిమానులు, కళాకారులు, పరిషత్తులను నెలకొల్పి నాటక కళను పునరుద్ధరించ పూనుకోవడం ప్రోత్సహించ తగినది" అని యిటీవల శ్రీ రాయల నాటక కళాపరిషత్తు ఆధ్వర్యాన నిర్వహింపబడిన నాటక నాటిక పోటీలకు జిల్లా మునసబు శ్రీ యం. నరసింహాచార్యులుగారు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు

స్థానిక శాసన సభ్యులు శ్రీ ఆర్ చంద్రఓబులరెడ్డిగారుసభకుఅధ్యక్షతవహించారు

పరిషత్తు అధ్యక్షులు శ్రీ కొప్పరపుసుబ్బారావుగారు ప్రేక్షకులకు సదస్యులకు స్వాగతం పలికారు.

అధ్యక్షులు శ్రీ ఆర్. చంద్ర ఓబులరెడ్డిగారు ప్రసంగిస్తూ ప్రొద్దుటూరులో నాటక కళాభిమానులు, నటులు, సారస్వతవేత్తలు ఎందరో వున్నప్పటికి ధనికుల ప్రోత్సాహం లేక బంగారు ప్రొద్దుటూరనే వ్యవహరింప బడుచున్నది గాని, కళలనామము ఉచ్చరింపబడుటలేదని, ఆర్థికంగానేకాక, కళలలోకూడా అభివృద్ధి చెందిననాడే దేశం అభివృద్ధి చెందగలదని చెప్పారు. రాయల నాటక కళాపరిషత్తులో వున్న యువకులు యిట్టి మహత్తర కార్యభారము నిర్వహించుటలో ప్రజలంతా ప్రోత్సహించవలసిందని కోరారు.

శ్రీ గడియారం వెంకటశేష శాస్త్రిగారు జడ్జీల తరఫున బహుమతు లేవిధంగా పంచబడేదీ తెలియజేశారు.

స్థానిక పురపాలక సంఘ సభ్యులు శ్రీ సోమిసెట్టి కృష్ణమూర్తి శ్రేష్ఠిగారు శ్రీ రాయల నాటక కళాపరిషత్తు దినదిన ప్రవర్ధమానం కావలెనని ఆశీర్వదించారు.

రాయల నాటక కళాపరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ జూటూరు వేమయ్యగారి వందనాలతో సభ ముగిసింది.

శ్రీయుతులు గౌరీశంకర్ (స్టేట్ బ్యాంకి ఏజెంటు), గడియారం వేంకటశేష శాస్త్రి (శివ భారతం గ్రంథకర్త), సి. సుందరరామయ్య (మునిసిపల్ హైస్కూలు అసిస్టెంటు హెడ్మాస్టర్) గార్లు జడ్జీలుగా నియమింపబడ్డారు.

విశాఖపట్టణంలో వరదబాధితులకు ప్రేమ సమాజం సహాయం

విశాఖపట్నం, అక్టోబరు 29—గత వారంలో కురిసిన వర్షాలకు విశాఖపట్టణం ఎగం జలమయమై పోయింది. వెలంపేట, పాతపోస్టాఫీసు, చౌదరా రోడ్డు, లేబర్‌కాలనీ, జ్ఞానాపురం పూర్తిగా మునిగిపోయినవి. కొన్ని వేలమంది నిరాశ్రయులై స్కూలు భవనాలలోను, కలెక్టరు ఆఫీసు మున్నగుచోట్లను తలదాచుకుంటున్నారు.

ప్రేమ సమాజం వారు నిన్న ఉదయంనుంచి నేటి ఉదయం వరకు సుమారు 6,000 మందికి భోజనం అందజేసి తగు పరిచర్య చేశారు. ఈ సేవలో రెవిన్యూ, పోలీస్, మునిసిపల్ అధికారులు, రెడ్‌క్రాస్ సంఘం వారు, కొందరు దాతలు ప్రేమ సమాజంతో సహకరిస్తున్నారు వరద బాధితులు తమతమ నివాసాలకు తిరిగి చేరుకోవడం ఇంతలో సాధ్యపడదు

హైదరాబాద్, నవంబరు 2—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భీమా పథకం కింద 1358 సెప్టెంబరు నెలలో 441 మంది కార్మికులను రిజిస్టరు చేశారు వైద్య సౌకర్యాలు పొందగల లక్షణంతో ఈ సెలాఖరుకు ఇన్సూర్ చేయబడిన వారి సంఖ్య 587. ప్రమాద సంఘటనల రిపోర్టులు 155 వచ్చాయి. బాధితులకు తగినపరిహారం చెల్లించారు హైదరాబాదు, విజయవాడ,ఏలూరు, గుంటూరు మంగళగిరి, విశాఖపట్నం, నెల్లిమర్ల, చిట్టివలసలలో ఈ పథకం అమలు జరుగుతున్నది

సాధికయింగా గానం చేశారు. శ్రీ చిప్పుల సీతారామశర్మ తమ ఖస్తీరు రచనలు వినిపించారు. శ్రీ లింగిరాల వెంకటనారాయణశాస్త్రిగారు విచిత్ర ఎదవిన్యాసంతో సాదిన తమ కవితను వినిపించారు.

అటువాక సభికి కార్యదర్శి శ్రీ పిశిపాటి సూర్యనారాయణ పెద్దలైనాలకు సం స్పావయి లైన సాహితీకులకు కృతజ్ఞతా పూర్వకంగా భక్త్యంజలి సమర్పించారు.

మీ సౌందర్యమును పెంపొందించుటే గాక.. అన్ని ఋతువులలోను కాపాడును

ప్రత్యేకమైన సువాసనతో కూడినది

చార్మిస్ స్నో

C S G/4

సిలోను యాత్ర

దక్షిణ యాత్రలతో సహా 45 రోజులు మాత్రం

రాక్షసరాజగు రావణునిచే పాలింపబడిన లంకకు స్పెషల్ యాత్ర

కాకినాడనుండి 9-2-1959 తేదీని బయలుదేరును

25 సంవత్సరములనుండి యాత్రలు నడిపి అనుభవము గడించిన చిప్పా కొండయ్య, కాకినాడ వారిచే నడపబడుచున్నది.

ఆపేక్షించిన గవర్నమెంటు వారివలన పొందవలసిన పాసుపోర్టు వగయిరా పరిమిట్లకు వ్యవధి చాలక ఆశాభంగము కలుగవచ్చును కనుక రాదలచినవారు పూర్తి వివరము లకు వెంటనే వ్రాయుడు.

వివరములకు:

ఆంధ్రా ట్రావెల్ ఏజెన్సీ (రిజిష్టర్డు)

మెయిన్ రోడ్డు, జగన్నాథపురం, కాకినాడ.



మీరు స్టేన్స్ ఎరుపు లేబిలు కాఫీ వాడితే అది తాజా రుచి, వాసన ఇస్తుంది. ఎందువల్లననగా, అది గాలి చొరని డబ్బాలో మీకు లభిస్తుంది.

Stanes

స్టేన్స్ ఎరుపు లేబిలు శుద్ధమైన కాఫీకి చిహ్నం

½ పౌ, 1 పౌ, 3 పౌ డబ్బాలలో లభించును

ది యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ లిమిటెడ్, కోయంబత్తూరు, దక్షిణ ఇండియా.

THE PICK OF THE SOUTH

మహబూబ్‌నగర్ ఏజంట్లు, ఎస్. ముత్యాలు అండ్ సన్స్, జెనరల్ మర్చంట్స్, మహబూబ్‌నగర్ వెస్ట్‌గోదావరి డిస్ట్రిబ్యూటర్స్: శ్రీపాద నరసింహం బ్రదర్సు, జెనరల్ మర్చంట్స్, పాలకొల్లు అండ్ నెల్లూరు.

1958-59 లో మీ అదృష్టము

మీ పేరు, అడ్రెసు, ఒక పుష్పం పేరు పోస్టుకార్డుమీద వ్రాసి పంపండి రు 1—4—0 లకు (పోస్టేజి అదనం) రాబోవు 12 నెలలకు మీ జీవిత ఫలితములు, వ్యాపారంలో లాభనష్టములు, ప్రమోషను, ట్రాన్సఫర్, పుట్టుక, పెండ్లి వగైరాలు వ్రాసి పంపెదము. దుష్ట గ్రహముల బాధ తొలగించడానికి తగిన విధానంకూడా తెలుపుతాము. ఒకసారి తెప్పించుకొని చూడండి. పండిట్ దేవదత్ శాస్త్రి, రాజ్ జ్యోతిషి, (ఎం–13) జలంధర్‌సిటీ.

Pt. DEV DUTT SHASTRI,
RAJ JYOTISHI, (M-13), Jullundur City.

ఆంధ్రప్రభ 5-11-58

సచిత్ర వార పత్రిక

ఇందులో

"పిరికివేని ఉద్యోగా మాను! పిన్నా అని ఆశ నెమ్మి కూతిరిందంటే యింకా యింటూ సమయం ఉంటే కోడ సాగు ంది హమ్మో దీంపెట్టేదా కా తేలోనే నరి గంగేశ కై రో యిలాపడి చేసిరావికే చెప్పి, మింగి నీరులో తలకింద పెడితే కమలేంచించే మళ్లా చేప. మన్నాలో పుంచే తాను గీసం మతిలో క్యాడా రాకూడ దయ్యోరా!'

బంగిరాయి ప్రాంతీయ వాదంలో పెంచిన రంపుత్తరిస్మైన కథ.

సింగిల్ టీచర్

మరో అయిదు చిన్న కథానికలు·

మంజుల, ఆంబోతు చంపింది. యాతన, తీరని కోరిక, ఒక ప్రేమ గాథ. హాస్పటల్లో ఒక రాత్రి

పరువు ప్రతిష్ఠ—సీరియల్

అలనాటి అడుగుల జాడలు—విచిత్ర ప్రపంచం

ప్రత్యేకం:

సంపీ గౌను, పశ్చిమ యూరప్—వ్యాసము

బాలప్రభ:

వింత తీర్పు—గేయము. గడ బిడ. ఎవరు ఎవరికి బాకీ. ముందూ—వెనకా. బంధ అద్యాయి—కథలు

రాజభక్తం—బొమ్మల కథ

చిత్రప్రభ

భారత నటుడు ఐ. యస్. జోహార్—వ్యాసము

....మామూలు శీర్షికలన్నీ

వచ్చేదే దీపావళి సంచిక

64 పేజీలు వెల: 25 నయాపైసలు

చేతికి అమిరివుండే

"డూలక్స్" అర పింట్

మార్కు రంగులలో ఇంకొకటి

తేలికపుగా వుండి, చేతిలో అమరికగా వుండే అర పింట్ డబ్బాలలో ఇప్పుడు "డూలక్స్" రంగులు దొరకగలవు. శాశ్వతంగా రంగు నిలిచివుండి, అటి వన్నె రంగులలో ఉత్తమమైనదిగా ప్రపంచ ప్రసిద్ధి గాంచిన "డూలక్స్" రంగులు రవాణా వాహనాలకు, పెంకులు, గాలి తగిలే ఇతరమైనవాటికి పూత పూయడానికి శ్రేష్ఠమైనవి.

ఉత్పత్తిదారులు: ది అల్కలీ & కెమికల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

హోల్ సెల్లింగ్ ఏజెంట్లు: ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్. కలకత్తా, బొంబాయి, మద్రాసు, న్యూఢిల్లీ.

ICI

ICC-469 TE

శ్రీనాథుని కవిత్వతత్త్వ విమర్శ

జయంత్యుత్సవ సభలో శ్రీ కేశవశాస్త్రిగారి ఉపన్యాసం

తిరుపతి, అక్టోబర్ 29—తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఆర్ట్సు కాలేజీలో ఆంధ్ర సారస్వత సమితి ఆధ్వర్యాన శ్రీనాథుని జయంత్యుత్సవం ఈ నాడు సాయంత్రం జరిగింది.

సభకు శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ వైస్—ఛాన్సలర్ శ్రీ యస్. గోవిందరాజులు నాయుడుగారు అధ్యక్షత వహించారు. సభకు అనేకమంది పండితులు, ఉపాధ్యాయులు వచ్చారు. [illegible]

[illegible]

కవిత్వంలో కళావృష్టి

"కళావృష్టితో శ్రీనాథుని సాహిత్యాన్ని సమన్వయం చేయవచ్చును. [illegible]

[illegible]

శ్రీకాకుళం పట్టణంలో ప్రవేశించిన నాగావళి వరద యిళ్లను కూల్చింది

[illegible] తోసి, చెట్లను కూల్చి, ఉరకలెత్తుతూ వచ్చిన నాగావళి వరద దృశ్యం

విశాఖజిల్లాలో వరదలకు 2 కోట్ల రూపాయల నష్టం

మంత్రి శ్రీ కళా వెంకటరావుగారి అంచనా

విశాఖపట్నం, నవంబర్ 2—[illegible] కురిసిన వర్షాల వల్ల, వరదల వల్ల రెండు కోట్ల రూపాయల నష్టం [illegible] ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు అంచనా వేశారు. మంత్రి యిప్పుడు ఈ జిల్లాలో పర్యటిస్తున్నారు.

201 పెద్ద ఇరిగేషన్ ధార్స్, 1,200 చిన్న ఇరిగేషన్ వర్క్సుకు [illegible] రావుగారు చెప్పారు.

42 వేల యకరాలలో [illegible] 5,000 [illegible] రాలలో [illegible]

[illegible] 32 [illegible] 33 [illegible]

[illegible] 30 లక్షల రూపాయలు మంజూరు [illegible] కలెక్టర్ ప్రభుత్వాన్ని కోరారు.

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 3—

	రు. అ. పై.
వెండి 100 తులాలు రెడీ	187-14-0
వెండి 100 తులాలు ఫార్వర్డ్	188-14-0
అంగారు రెడీ	110-4-0
,, ఫార్వర్డ్	110-6 0
[illegible]	73,75

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబర్ 3—

	రు. పై.
వెండి 100 తులాలు రెడీ	185 75
,, ,, ,, ఫార్వర్డ్	186 37
[illegible] రెడీ	112 00
[illegible]	73-75

[illegible]

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

విపణివీథి

నవరసు రేటు

[illegible]

	రు. అ. పై.
[illegible]	73 8 0
[illegible]	112 0 0
[illegible]	110 8 0
వెండి 100 తులాలు	130 8 0
వెండి [illegible]	1-13-0

వేరుసెనగ గింజలు

[illegible] 187

[illegible] రు. 25/-

[illegible] 343 00

ఆముదం 500 [illegible] 300.00

కొబ్బరిమాల 37½ [illegible]

[illegible]	40 50
[illegible]	39.50

పంచదార

(2 కన్.)

[illegible]	రు. 106.25
[illegible]	రు. 106 00

ఆదోని మార్కెట్

ఆదోని, నవంబర్ 3

వేరుసెనగ:—[illegible] 171 0-0

[illegible]	6-12 0
[illegible]	6-11-0

[illegible] 16 43, [illegible] 15-31, డిసెంబర్ 14-34, [illegible] 14-34.

[illegible] రు. 278-0-0.

1958 నవంబర్ 4 మంగళవారం

విలంబనామ సంవత్సర

ఆశ్వయుజ బహుళ నవమి

[illegible] 8 2 [illegible]

[illegible] 4-43 [illegible]

[illegible] 5 24 [illegible]

షెరిఫ్ పబ్లిక్ మీటింగు

[illegible] డాక్టర్ ఎం. ఆర్. గురుస్వామి మొదలియార్, బి.ఏ., [illegible] 5-11-58 [illegible] మద్రాసు, విక్టోరియా, ప్లింతియస్ రోడ్ [illegible]

ఎం. సి. ఎం. ముత్తయ్య చెట్టియార్, కుమారరాజా ఆఫ్ చెట్టినాడ్, మద్రాసు షెరిఫ్, షెరిఫ్ ఆఫీసు, హైకోర్టు, హౌస్, మద్రాసు, 31—10—58.

దగ్గు తక్షణం ఆగిపోయింది

[illegible] 24 గంటలలో [illegible]

పెప్స్

గొంతు మరియు గుండె [illegible]

సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ [illegible]

[illegible] 86, [illegible]

రాయ్‌పూర్ బట్టల అందచందాలు

పాప్లీనులు

షర్టింగులు

మెర్సెరైజ్డ్ ధోవతులు

ప్రింటెడ్ వాయిల్స్ అండ్ లాన్స్

RAIPUR MILLS LTD., AHMEDABAD

రాయ్‌పూర్ మిల్స్ లిమిటెడ్., అహమ్మదాబాద్.

[illegible] 5, [illegible] మద్రాసు.

[illegible] విజయవాడ.

ఈ మిల్లువారి "లివర్‌క్యూర్"

బిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు

క్రమం తప్పకుండ నెలసరి పర్యటన

[illegible]

స్థలము	తేదీ	అడ్రసు
ఏలూరు	6	ఉ. 9 గం. నుండి 11 గం. [illegible]
సికింద్రాబాద్	ఉ. 8	,, [illegible]
హైదరాబాద్	ఉ. 9	,, [illegible]
తెనాలి	12	,, [illegible]
గుంటూరు	14	,, [illegible]
మచిలీపట్నం	16	,, [illegible]
రాజమండ్రి	19	,, [illegible] 3/101, [illegible]
భీమవరం	20	,, [illegible]
[illegible]	15	ఉ. 9 గం. నుండి 11 గం. [illegible] 4 [illegible] 6 [illegible]
బెంగుళూరు	4 [illegible]	[illegible]

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్,

[illegible] 17/320. [illegible]

[illegible] విజయవాడ.

[illegible] 13/1, [illegible] రోడ్డు, కలకత్తా.

ప్రత్యేక ఫలహారాలకు,

భోజనాలకు ప్రశస్తమైన చోటు

మద్రాసు సిటీ మధ్యలో

హోటల్ ఎయిర్‌లైన్సు

మద్రాస్, మౌంట్‌రోడ్డు.

ఇండియన్ ఎయిర్‌లైన్సు బుకింగ్ ఆఫీసు ఎదురుగా

[illegible]

ఫోన్: 84170 & 84173



విటమినులకు రంగులకు గల సంబంధం అతనికి తెలియును!

ఈ నిపుణుడు [illegible] ఎలెక్ట్రిక్ యంత్ర మూలంగా రంగుల ఛాయా గుణములను బాగుగా పరిశీలించి [illegible] విటమినుల సరియైన శక్తిని తెలుసుకోగలడు

ఈ కచ్చితమంతా ఎందుకు? ఎందుచేతననగా, మీరు హిందుస్థాన్ లీవర్ వారిచే తయారుచేయబడే వస్తువులను కొనునప్పుడు అవి ఎల్లప్పుడూ అత్యంత శ్రేష్ఠమైనవిగా నుండవలెనని కోరుదురు అని మాకు తెలియును.

ఈ శ్రేష్ఠతను నిలిపియుంచే నిమిత్తం, మేము ఆయా వస్తువులను ప్రతీ అంశయందునూ పరిశీలింతుము. ముడిపదార్థములను కొనుట మొదలు, తయారుచేసే విధానము వరకున్నూ, తయారైన వస్తువు ఏ విధముగా పనిచేయునో ఆ గుణమును తెలుసుకొనేవరకున్నూ... నిపుణులు, సాంకేతిక నిపుణులు, శాస్త్రజ్ఞులు, వాటిని మరల మరల శోధింతురు. ఈ శ్రేష్ఠతా పరిశీలన, అమూల్యమైన స్వదేశీయ సంపదను, ముఖ్యమైన ఉత్పత్తి కాలమును వృథాగానీయకుండా కాపాడే నిమిత్తం కూడా మాకు తోడ్పడుచున్నది.

ఈ విధంగా మీరు నమ్మగలుగునట్టి శ్రేష్ఠమైన వస్తువులను మీకు న్యాయమైన ధరలలో సమకూర్చుచున్నాము.

హిందుస్థాన్ లీవర్ గృహ సేవ చేయుచున్నది

HLL. 17-X76 TL

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No M 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 250
4 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: బుధవారం
5-11-1958

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

808212

ప్రాథమికోపాధ్యాయుల పరిస్థితి - ప్రధాని విచారం

ఇండోర్, నవంబర్ 3—భారత ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ, దేశంలోని విద్యా సమస్యలను ప్రస్తావించి, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల జీతం చాల తక్కువగా వున్నందుకు తాను చాలా సిగ్గు పడుతున్నానన్నారు. కాని, తాను ఈ పరిస్థితిని ... సాధ్యం కాని పని అని అన్నారు. దేశంలో ప్రాథమికోపాధ్యాయుల సంఖ్య పెద్దదని, వారి జీతాలను కొద్దిగా హెచ్చించినా ప్రభుత్వానికి పెద్దగా ఖర్చు అవుతున్నదన్నారు. ఇప్పటి ఆర్థిక దుస్థితిలో ప్రభుత్వం ఆ భారం వహించజాలదని అన్నారు.

వరదలవల్ల విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు రెండేసి కోట్లు నష్టం

10,000 ఎకరాల ఆయకట్టుకు పెద్దనష్టం కలిగినట్లు మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ప్రకటన

ఆత్మకూరు బై-ఎలెక్షన్

డిశెంబరు 28 వ తేదీన

హైదరాబాద్, నవంబర్ 4—నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో డిసెంబరు 28 వ తేదీన బై—ఎలెక్షన్ జరుగుతుందని నేడు తెలిసింది.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు కేంద్ర ప్రభుత్వంలో రెవిన్యూ మంత్రిగా నియమించబడినందున ఆయన అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చినందున ఈ బై—ఎలెక్షన్ జరుగుతున్నది.

నామినేషన్‌లకు తుది గడువు నవంబరు 25; స్క్రూటినీ నవంబరు 28; ఉపసంహరణలకు తుది గడువు డిసెంబరు 1; పోలింగ్ డిసెంబరు 28.

చేనేత వస్త్రాల అమ్మకంపై రిబేట్

కేంద్రానికి మద్రాసు ప్రభుత్వం సూచన

మద్రాసు, నవంబర్ 4—ప్రతి పండుగల సందర్భంలోను చేనేత వస్త్రాల అమ్మకంపై రూపాయికి 12 నయాపైసలు చొప్పున రిబేట్ ఇవ్వవలసిందిగా ఇండియా ప్రభుత్వాన్ని మద్రాసు ప్రభుత్వం కోరిందని నేడు మద్రాసు అసెంబ్లీలో విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ వి. రామయ్యగారు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

మద్రాసు రాష్ట్రంలోని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ఏడాది మొత్తంమీద అన్ని పండుగల సందర్భంలోను మొత్తంమీద నాలుగు నెలల పాటు ప్రత్యేకమైన రిబేట్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని మద్రాసు ప్రభుత్వం కోరిందని కూడా ఆయన వివరించారు.

ఇండో - పాక్ సరిహద్దులు

పి. ఎస్. పి చెయిర్మన్ హెచ్చరిక

గౌహతి, నవంబర్ 3—ప్రజా-సోషలిస్టు పార్టీ చెయిర్మన్ శ్రీ గంగాశరణ్ సిన్హా, ఇండో—పాకిస్తాన్ సరిహద్దులలో ప్రభుత్వం జాగ్రత్తగా వుండాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇండియా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఆయన నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రజలతో సన్నిహితమైన సంబంధాలను కలిగివుండాలని ప్రజా-సోషలిస్టు పార్టీ కోరుతున్నప్పటికీ పాకిస్తానీలు ఇండియా సరిహద్దులను అతిక్రమించడం, దాని భూభాగాలలోకి చొరబడడాన్ని ఎంతమాత్రం సహించదని స్పష్టం చేశారు. ఈ మధ్యను జరిగిన నెహ్రూ—నూన్ ఒడంబడికలోని బెరుబారి గ్రామ్ అనే గ్రామాన్ని గురించి ప్రస్తావిస్తూ ... లను తొలగించడానికి కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు.

మొత్తం 21 మంది మరణం మరణించివుంటారని వార్త

పంట కాల్వల మరమ్మతులకు ఏర్పాట్లు

హైదరాబాద్, నవంబర్ 3—విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో ఈమధ్యను సంభవించిన వరదలవల్ల 81,000 ఎకరాలు నీట మునిగిపోయాయని, 47 లక్షల రూపాయల మేరకు పంట కాల్వలకు, పబ్లిక్ వర్క్సుకు నష్టం సంభవించిందని, 24 మంది మరణించారని ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు ప్రకటించారు.

వరద పీడిత ప్రాంతాలలో పర్యటించి నేడే ఇక్కడికి వచ్చిన మంత్రి శ్రీ నరసింగరావుగారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, పంటకాల్వలకు వెంటనే మరమ్మత్తులు చేయడానికిగాను రెండు స్పెషల్ డివిజనులను, అనకాపల్లిలో (విశాఖపట్నం) ఒకటి, శ్రీకాకుళంలో ఒకటి వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లుగా కూడా వెల్లడించారు. ఈ డివిజనులు ఎనిమిది నెలలు పనిచేయగలవని, వచ్చే వర్షాకాలానికి అన్ని మరమ్మత్తులు పూర్తి చేయగలవని కూడా వివరించారు.

ఈ రెండు జిల్లాలలోను వరదల వల్ల ప్రస్తుతం సంభవించిన దారుణమైన నష్టం దృష్ట్యా, ఈ రెండు జిల్లాలకు దాదాపు 20 లక్షల రూపాయలు ఖర్చు కాగల వరదల నివారణ పథకాలను గురించి దర్యాప్తును వెంటనే ప్రారంభించవలసిన అవసరం ఏర్పడినదని కూడా ఆయన అన్నారు. రాష్ట్ర వరదల కంట్రోల్ బోర్డు నవంబరు 24 వ తేదీన సమావేశమైనప్పుడు, ఇందుకు జరుగవలసిన ఏర్పాట్లకు తుదిరూపు మివ్వగలదని వివరించారు.

వరదలవల్ల విశాఖపట్టణం జిల్లాలో 12 లక్షల రూపాయల కిమ్మత్తు చేసే 8,899 గృహాలు, శ్రీకాకుళంజిల్లాలో ఏడు లక్షల కిమ్మతు చేసే 7,470 గృహాలు పడిపోయినవని కూడా మంత్రి చెప్పారు.

పైన వివరించిన నష్టాలలో ఈ రెండు జిల్లాలలోని రహదార్లకు జరిగిన 8 లక్షల రూపాయల నష్టం చేరలేదని కూడా అన్నారు.

ఒక్క విశాఖపట్టణం జిల్లాలోనే మొత్తం కోటిన్నర రూపాయల నష్టం సంభవించి వుంటుందని తాను భావిస్తున్నట్లుగా ఇరిగేషన్‌మంత్రి చెప్పారు. ఇందులో పబ్లిక్ వర్క్సుకు జరిగిన నష్టం అంచనావేసిన 27 లక్షల రూపాయల నష్టం చేరలేదని అన్నారు.

శ్రీకాకుళం జిల్లాలోని నష్టాల వివరాలు ఇంకా అందుబాటు కాలేదని చెప్పారు.

విశాఖపట్టణంలో నీటి సప్లయి ఏర్పాట్లు కూడా దెబ్బతిన్న వని, వానిని మరమ్మత్తు చేయడానికి అరలక్ష రూపాయలు ఖర్చు కావచ్చునని అన్నారు.

విశాఖ జిల్లాలో నీట మునిగిపోయిన 41,000 ఎకరాలలోను నాలుగువేల ఎకరాలకు పూర్తి దెబ్బ తగిలిందని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో నీట మునిగిన 40,000 ఎకరాలలోను 5,500 ఎకరాలకు తీవ్రమైన నష్టం సంభవించిందని తెలియజేశారు.

ఇంతగా ఆస్తుల నష్టం సంభవించినప్పటికీ, ప్రాణనష్టం హెచ్చుగా లేదని, 24 మంది మాత్రమే, అందులోను 14 మంది విశాఖ జిల్లాలోను, 10 మంది శ్రీకాకుళం జిల్లాలోను మరణించినట్లు వార్తలు వచ్చినవని కూడా మంత్రి శ్రీ నరసింగరావుగారు వెల్లడించారు.

భువనేశ్వరం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్‌ను, ఇతర సర్కిల్స్ నుంచి సిబ్బందిని రప్పించి వెంటనే మరమ్మత్తులు ప్రారంభించడానికి తగిన అధికారాలు యిచ్చారు కూడా.

శ్రీకాకుళం జిల్లాలోని వంశధార, బహుదా, నాగావళినదులకు, విశాఖపట్నం జిల్లాలోని శారద, పెద్దగడ్డ నదులకు వరదలు ఇదివరకు కనివిని ఎరుగనంతగా వచ్చినవని కూడా మంత్రి శ్రీ నరసింగరావుగారు చెప్పినట్లు పి.టి.ఐ. విలేకరి వ్రాస్తున్నాడు.

విశాఖపట్టణం జిల్లాలోని 23 ఆనకట్టలు, 87 నదుల కాల్వలు, 70 మేజరు చెరువులు, 1,200 మైనర్ ఇరిగేషనులు, శారద నదికి అయిదు మైళ్ల పొడవున ఏటికట్ట దెబ్బతిని పోయిందట.

శ్రీకాకుళంజిల్లాలో 89 కాల్వలు, 81 మేజర్ చెరువులు, 3,000 మైనర్ ఇరిగేషనులు, తొంబది మైళ్ల ఏటికట్ట దెబ్బతినిపోయింది.

ఈ రెండు జిల్లాలలోను ఇరిగేషన్ సౌకర్యాలు, ఏటికట్టను మరమ్మత్తు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 70 లక్షల రూపాయలు ఖర్చుచేయవలసి వస్తుందని అంచనా వేస్తున్నారు.

మొత్తంమీద ప్రతి జిల్లాలోను, ఒక్కొక్క దానిలో రెండు కోట్ల రూపాయల మేరకు వరదల వల్ల నష్టం సంభవించ వచ్చునని మంత్రి శ్రీ నరసింగరావుగారు అన్నారు.

చీపురుపల్లిలో ఉప్పు ఫ్యాక్టరీ అయిదు లక్షల కిమ్మత్తు చేసే 240 వేల బస్తాల ఉప్పు, చక్కెర ఫ్యాక్టరీలో పది లక్షల రూపాయల కిమ్మతుచేసే పదివేల బస్తాల పంచదార కూడా నష్టమైనదట.

శ్రీ లచ్చన్నగారి ప్రకటన

శ్రీకాకుళం, నవంబర్ 3—శ్రీకాకుళంజిల్లాలోని వరదపీడిత ప్రాంతాలలో పర్యటించిన శ్రీ గౌతు లచ్చన్నగారు (ఎం.ఎల్.ఏ.) నేడొక ప్రకటనచేస్తూ, శిస్తులు, అప్పుల వసూలును ప్రభుత్వం వాయిదావేసి, చౌక డిపోలను ప్రారంభింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వరదదెబ్బ తిన్న పొలాలను మరమ్మత్తు చేయడానికిగాను రైతులకు అప్పులు, సబ్సిడీలు, విత్తనాల సప్లయి చేయాలని కూడా కోరారు.

అనకాపల్లి, ఎలమంచిలితాలూకాల పర్యటనలో మంత్రి శ్రీ వెంకటరావుగారి వాగ్దానం

యలమంచిలి, నవంబర్ 3—అనకాపల్లి, ఎలమంచిలి తాలూకాలలో వరదలవల్ల కలిగిన నష్టపరిస్థితులను స్వయంగా పరిశీలించే నిమిత్తం రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు 1 వ తేదీన యిక్కడికి వచ్చారు. ఆయన యిక్కడ నుంచి నాగులపల్లి, మునగపాక, హరిపాలెం, కొండకర్ల ప్రాంతాలకు వెళ్ళి చూచారు.

మంత్రివెంట కలెక్టర్, సబ్-కలెక్టర్ శ్రీయుతులు ఎ. వి. నాయుడు, ఆటసింగ్ గార్లు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ... సూర్యనారాయణరాజు (ఎం. ఎల్. ఏ.) శ్రీ యం. సూర్యనారాయణమూర్తి (ఎం.పి.) గార్లు మరి కొందరు కూడా ... ఎగ్జిక్యూటివ్, అసిస్టెంట్ ఇంజనీర్లతో సహా మంత్రి కొండకర్ల గ్రామానికి మధ్యాహ్నం 12 గంటలకు వచ్చారు. భోజనానంతరం మంత్రి ప్రభృతులు కొత్తూరు వరద కట్ట చూచారు. వారు పడవలో గోకివాడగడ్డ చూచారు. వరదపీడిత ప్రాంతం, గోకివాడ గడ్డకు వెళ్ళి గండ్లు చూచారు. రైతులు తమ కష్టాలను తెలియజేస్తూ మంత్రికి మహజర్లు సమర్పించారు. గండ్లు పూడ్పించవలసిందని, అప్పులు తీర్చడానికి గడువు పొడిగించవలసిందని, వ్యవసాయ ఋణాలివ్వవలసిందని, తమకు కలిగిన నష్టానికి సహాయం చెయ్యవలసిందని రైతులు మంత్రిని కోరారు.

రైతులకు సాధ్యమైన ... సహాయం ప్రభుత్వం తప్పక చెయ్యగలదని, అందు కనుగుణంగా కలెక్టరుకు ఉత్తరువు లివ్వబడగలవని మంత్రి రైతులకు చెప్పారు.

సాయంకాలం మంత్రి ఎలమంచిలికి వచ్చారు. శ్రీ ... అప్పారావు (ఎం. ఎల్. ఏ.). శ్రీ పి. వి. సూర్యనారాయణరాజు, శ్రీ ఎ. శ్రీహరి ...

(మిగతా 2 వ పేజీలో)

ఇండియా ప్రభుత్వం రెవిన్యూ సివిల్ ఖర్చుల శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికి అక్టోబర్ 28 వ తేదీన విజయవాడ వాణిజ్య, పారిశ్రామిక మండలి మెమొరాండం సమర్పించినప్పటి ఫోటో

తిండి గింజల ధరల నిర్ణయం

మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారి వాదన

హైదరాబాద్, నవంబర్ 4—వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు, అఖిల భారత సహకార వారోత్సవంలో భాగంగా జరిగిన "ఉత్పత్తిదారుల దినోత్సవానికి" నిన్న సాయంకాలం ప్రారంభోత్సవం చేస్తూ, కొందరు ప్రచారం చేసున్నట్లుగా తిండిగింజలకు ధరలు విపరీతంగా పెరిగిపోలేదనే తన భావాన్ని పునరుద్ఘాటన చేశారు.

రైతులు కేవలం ధర్మ చింతనతో ఆహారధాన్యాలను పండించడం లేదని తనను, తన కుటుంబాన్ని పోషించుకొని, తన పిల్లలకు చదువు చెప్పించుకొనడానికి మాత్రమే పంటలు పండిస్తున్నారని అన్నారు. దురదృష్టవశాత్తు దేశ నాయకులు ఈ విషయాన్ని గుర్తించలేక పోతున్నారని చెప్పారు.

మిల్లర్లను "అక్రమ నిల్వదారులు" అని ఆరోపించి, విమర్శించడాన్ని కూడా శ్రీ తిమ్మారెడ్డిగారు నిరసించారు. మిల్లర్లు తమ ధాన్యాలను కొనినప్పుడు రైతులు దుస్థితి చెప్పలేరని కాదని అన్నారు.

(పెట్రోలియం?), ... పప్పులపప్పును, వ్యవసాయపు పనిముట్లు, యంత్రాల ధరలు పెరిగినందున వ్యవసాయపు ఖర్చులు పెరిగిపోతున్నాయని కూడా వ్యవసాయ మంత్రి అన్నారు.

"కేరళ మిత్రులు ఆంధ్రలోని ధాన్యాలను చౌక ధరలకు కోరుతూ, తాము పండించిన కొబ్బరికి, తేయాకుకు, పోకకు, రబ్బరుకు హెచ్చు ధరలను కోరుతున్నారు" అని కూడా అన్నారు.

ఎరువుల ... దేశంలో ఉత్పత్తి తగ్గిందని, అప్పులు తీసుకొన్న వారివద్దనుంచి సొమ్ము తిరిగి రాకపోవడంతో సహకార సంఘాలు నిధులు లేని స్థితిలో పడినవి కూడా చెప్పారు.

ఉత్పత్తి వ్యయాన్ని కూడా పరిశీలించి ఆహార ధాన్యాలకు ధరలను నిర్ణయించడానికి ముందు శాస్త్రీయమైన పరిశోధనలు కొన్ని జరిపించవలసి కూడా శ్రీ తిమ్మారెడ్డిగారు వాదించారు. ... వ్యవసాయపు పంటల ధరలు ... లేదని అన్నారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షులు శ్రీ కె. అచ్యుతరెడ్డిగారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సహకార వ్యవసాయం ప్రవేశపెట్టడంలో జాగ్రత్తగా పరిశీలన జరపడం అవసరమని కూడా శ్రీ తిమ్మారెడ్డిగారు హెచ్చరించారు. ఎంతో ఉన్నత స్థాయిని కృషి జరిగితేనే సరైన రంగంలో సహకారోద్యమం ఫలించలేదని అంటూ బలవంతంగా రైతులచేత సహకార వ్యవసాయం చేయించాలని కోరడం పూర్తిగా తప్పు కాగలదని చెప్పారు.

చైనాలో వున్నది సహకార వ్యవసాయమా లేక సమష్టి వ్యవసాయమా అనే అనుమానాన్ని కూడా ఆయన వ్యక్తంచేశారు. ... రాజకీయమైన కారణాలవల్ల బహిరంగంగా మాట్లాడలేక పోతున్నారని కూడా అన్నారు. తమకు పూర్తి లాభం వుంటుందనే నమ్మకం కుదిరినప్పుడే రైతులు సహకార వ్యవసాయంలో చేరగలరని కూడా శ్రీ తిమ్మారెడ్డిగారు నొక్కి వక్కాణించారు.

... సంవత్సరానికి ... 60 మైళ్ళ దూరంలో రెండు యంత్రాలుగల ... ఒకటి ... కూలిపోయింది.

గ్రామ స్వరాజ్య స్థాపనలో పంచాయతీల బాధ్యత

చిన్న అభివృద్ధి పనులకు ప్రభుత్వంపై ఆధారపడరాదని ముఖ్యమంత్రి ప్రబోధం

తిరుపతి, నవంబర్ 3—చిత్తూరు జిల్లా పంచాయతీ అధ్యక్షుల ద్వితీయ మహాసభ అక్టోబర్ 30, 31 తేదీలలో తిరుపతి శ్రీ మహావీర టాకీసు హాలులో జరిగింది.

సభకు స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య గారు అధ్యక్షత వహించారు.

ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు సభకు ప్రారంభోత్సవం చేశారు. లోక్ సభ స్పీకర్ శ్రీ యం. అనంతశయనం అయ్యంగార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

మహాసభకు జిల్లా నలుమూలల నుంచి ప్రతినిధులు వచ్చారు. జిల్లా ప్రముఖులు, శాసనసభ్యులు కూడా వచ్చారు. వచ్చిన వారిలో శ్రీయుతులు ఎ. బలరామి రెడ్డి (యం. పి.), యన్. పి. చెంగల్రాయ నాయుడు (ఎం. ఎల్. ఏ.), పి. రాజగోపాల్ (ఎం. ఎల్. ఏ.), ఆర్. బి. రామకృష్ణరాజు (ఎం. ఎల్. ఏ.), శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ రిజిస్ట్రారు శ్రీ యం. రామానుజరావు నాయుడు, తిరుపతి పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పి. యస్. ... రెడ్డి గార్లు కూడా వున్నారు.

స్వాగతోపన్యాసం

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ ఎల్. ... రెడ్డి గారు అతిథులకు స్వాగతం పలుకుతూ ఇలా అన్నారు :—

"శ్రీ ... వారు ప్రతిపాదించిన వికేంద్రీకరణ సిద్ధాంతమును ... ప్రభుత్వ ... [illegible]

"[illegible]

"నేటి పంచాయతీల పరిస్థితులు ఎల్లరికిని తెలిసినవే. గ్రామములలోని ఆర్థిక సాంఘిక పరిస్థితులు అంత ప్రాప్తికరముగా లేవనుట నిశ్చయము. ఆ పరిస్థితులను సంస్కరించి, అభివృద్ధి ఉద్దేశముతో మన ప్రభుత్వము గ్రామ పంచాయతీల నేర్పరచినది. ... అనివార్యములైన క్లిష్ట సమస్యలు సర్వత్ర పొడసూపుచునే యున్నవి. ఆర్థిక మాంద్యమే ఇందుకు కారణము. ప్రభుత్వము ఈ సమస్యను పరిష్కరించినచో గ్రామాభివృద్ధి నిస్సంశయముగ జరుగ గల దనుట నిర్వివాదాంశము.

"గ్రామములందు ఆరోగ్య విద్యా సదుపాయములు, గ్రంథాలయములు, ప్రసూతి నిలయములు, రహదారి సౌకర్యములు, మంచినీటి వసతులు ముఖ్యావసరములు. అందుకు తగిన ఆర్థిక ప్రతిపత్తి అవసరము. ఆ విషయమున ప్రభుత్వము పంచాయతీ ప్రతినిధుల సలహాలను, కోరికలను మన్నింపవలసి యున్నది. గ్రామములలో నియమించిన గ్రామ సేవకులు ఆయా గ్రామ పంచాయతీల రికార్డులను చక్కబెట్టుచుండిన బాగుండును. పంచాయతీల వసూళ్ల విషయమున గ్రామాధికారి మున్నగు రెవిన్యూ సిబ్బంది బాధ్యత వహించుట అవసరము. ... [illegible]

"[illegible]

శ్రీ ... శ్రీరాములు రెడ్డి గారు ముఖ్యమంత్రికి మెమోరాండం సమర్పించారు.

సంయుక్త కార్యదర్శి శ్రీ పి. యం. రామమూర్తి గారు లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ గారికి సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీ ... నాయుడుగారు ఆంధ్ర ప్రదేశ్ స్థానిక స్వపరిపాలనా శాఖా మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారికి స్వాగత పత్రం సమర్పించారు.

... కార్యదర్శి శ్రీ ... నాయుడు ... సమర్పించి, మంత్రి శ్రీ కళా ..., శ్రీ ఎ. భగవంతరావుగార్ల వద్ద నుంచి వచ్చిన సందేశాలను చదివారు.

ప్రారంభోపన్యాసం

ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు సభకు ప్రారంభోత్సవం చేస్తూ ఇలా చెప్పారు: "హైదరాబాద్‌లో అఖిల భారత కాంగ్రెస్ ... ఎంతో విజయవంతంగా జరిగింది. శ్రీ ... గార్లు ...

(మిగతా 2 వ పేజీలో)

'గాంధేయ మార్గానుసరణమే ప్రపంచానికి శ్రీరామ రక్ష'

ఇండోర్ బహిరంగసభలో నెహ్రూ ఉద్ఘాటన

ఇండోర్, నవంబర్ 3—భారత ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, యుద్ధభయంతో కల్లోల భరితమైన ఈ పరమాణు ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం గాంధీజీ ఉపదేశించిన ప్రేమమార్గం అనుసరించడంలోనే వున్నదని నొక్కి వక్కాణించారు.

"ఈ మార్గం క్లిష్టమైనదనడంలో సందేహంలేదు. కాని నేడు కాకపోతే రేపైనా ప్రపంచం—అంతలోగా అది హైడ్రోజన్ బాంబులతో ధ్వంసంకాకపోతే—ఈ మార్గాన్ని అనుసరించక తప్పదు" అని ఆయన అన్నారు.

ప్రధాని నెహ్రూ ఇక్కడున్న నేడు, ఒక్క రోజు పెక్కు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రధాని నెహ్రూ బహిరంగసభతోపాటు ఇతర విభిన్న సమావేశాలలో ప్రసంగించారు. బహిరంగ సభకు రెండు లక్షలకు పైగా జనం వచ్చారు.

ఆయన కనీసం రెండు ప్రసంగాలలో ప్రజలు వ్యవసాయ, పారిశ్రామికోత్పత్తులను అధికం చేయాలని కోరారు. మొత్తంమీద అన్ని ప్రసంగాలలోను ప్రజలు తమ సంకుచిత మనస్తత్వాన్ని తొలగించుకొని, సమైక్య కృషితో దేశాభ్యుదయానికి పాటుపడాలని ఆయన అభ్యర్థించారు.

భారతదేశం వెనుకబడి వున్నదన్నదానికి ఆయన ఒక సభలో ఉదాహరణ ఇస్తూ, ఇండియా ఒక శతాబ్దం క్రితమే యూరోపును ముంచెత్తిన పారిశ్రామిక విప్లవాన్ని పూర్తిచేసి, తర్వాత పరమాణు విప్లవానికి వెళ్ళాలన్నారు.

భారతదేశంలో పరిశ్రమల విస్తరణ అవసరమని పరిశ్రమ విస్తరించినప్పుడే భారతదేశం ముందుకు వెళ్ళుతున్న ప్రపంచంతోపాటు వెళ్ళడానికి అవకాశం వుండగలదని, దానికి సాంకేతిక నిపుణులు అత్యవసరమని ఆయన పెక్కు సభావేశాలలో అన్నారు.

ప్రధాని కార్యక్రమంలో హోల్కార్ కాలేజీ భవనాలకు శంకుస్థాపన, మురికిపేటల అభివృద్ధి ప్రణాళిక కింద నిర్మించిన రెండు నమూనా ఇండ్లకు ప్రారంభోత్సవం, హిందుస్తాన్ మజ్దూర్ సేవక్ సంఘ్ ఆధ్వర్యాన నెలకొల్పబడిన లేబర్ వర్కర్స్ ట్రెయినింగ్ కాలేజీ ప్రారంభోత్సవం, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలోను, బహిరంగ సభలోను ప్రసంగం ఉన్నాయి.

ప్రధాని నెహ్రూ తన ప్రసంగాలన్నింటిలోను భారతదేశ అంతరంగ వ్యవహారాలకు సంబంధించిన సమస్యలను గురించి మాత్రమే ప్రసంగించారు. బహిరంగ సభలో మాత్రం అంతర్జాతీయ పరిస్థితిని రేఖా మాత్రంగా ప్రస్తావించారు. ప్రచ్ఛన్న యుద్ధ సంక్షోభితమైన ఈ ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి గాంధేయ మార్గం వినా గత్యంతరం లేదని ఆయన నొక్కి చెప్పారు.

ఉదయం విమానాశ్రయం నుంచి రెసిడెన్సీ వరకు దారి పొడుగునా, జనం తండోపతండాలుగా నిలబడి ఆయనను చూచి జయ జయ నినాదాలు చేసింది. ఒకచోట మాత్రం దాదాపు 200 మంది సంయుక్త కార్యకర్తలు నెహ్రూ—నూన్ ఒడంబడికను రద్దు చేయాలని కోరుతూ ప్రదర్శన చేశారు.

గాంధేయమార్గం

పండిట్ నెహ్రూ బహిరంగ సభలో ... నిమిషాలపాటు చేసిన ప్రసంగంలోను అంతర్జాతీయ పరిస్థితిని గురించి ఒకసారి మాత్రమే యథాలాపంగా ప్రస్తావించారు. ... భారత దేశ ... వినియోగించారు.

పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు: "ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో అగ్రరాజ్యాలన్నీ పరస్పరం అనుమానంతో భయపడుతున్నాయి. వాతావరణం విద్వేషంతో కలుషితమై వుంది. వాటి మనస్సులో కత్తులు కటారులు గుప్తంగా వున్నాయి. ఈ పరిస్థితిలో మిత్రరాజ్య సమితిలో పూరికే తీర్మానాలు చేయడంవల్ల సమస్యలు పరిష్కారం కావు.

"అగ్రరాజ్యాలు కూటాలుగా ఏర్పడి ఆయుధాల పోటీ సలపడం కూడా పరిష్కారానికి తోడ్పడదు. అణ్వాస్త్రాలకు తయారుచేయడం, ప్రయోగించడం వాటి వినాశానికి దారితీస్తుంది. అణ్వాస్త్రాలు ప్రపంచాన్ని కాపాడలేవు. ఇంకా వినాశానికే దారితీస్తాయి. ఈ పరిస్థితి దృష్ట్యా గాంధీజీ మార్గాన్ని అనుసరించి సంప్రదింపులు, పరస్పరం చర్చలు, శత్రువును ప్రేమతో జయించడం ద్వారా అన్ని వివాదాలను పరిష్కరించుకొనడం వినా గత్యంతరం లేదు.

"భారతదేశం శాంతి మార్గాన్ని అనుసరిస్తున్నది గనుక, స్వాతంత్ర్యాన్ని పరస్పరం ఒప్పందం ద్వారా సంపాదించింది గనుక దానికి ప్రపంచ దేశాలలో పేరు ప్రతిష్ఠ వున్నాయి. భారతదేశం నేడు తన ప్రజల కృషితో తన మార్గంలో అభ్యుదయం సాధిస్తున్నది. అది ప్రజలకే కాక, యావన్మానవజాతికి సేవ చేయడం కోసమే అది అభివృద్ధిని సాధిస్తున్నది.

"పాశ్చాత్య దేశాలలో ఆర్థిక విప్లవం తర్వాత రాజకీయ విప్లవం ఏర్పడింది. భారతదేశం పరిస్థితి భిన్నం. ఇక్కడ రాజకీయ విప్లవం పూర్తయింది. ఇక ఆర్థిక విప్లవ మింకా రాలేదు. దీని వల్ల కొన్ని చిక్కులు ఏర్పడ్డాయి. రాజకీయ విప్లవం సఫలం కావటంతో అన్ని వైపులనుంచి పెక్కు వాంఛలు బయలుదేరాయి. ప్రజలు ఆ వాంఛలను కోరడం కూడా సబబే. కాని, ఆర్థిక విప్లవం పూర్తయేవరకు ఈ వాంఛ లన్నిటిని పూరించలేము. ప్రజల వాంఛితాలు నానాటికి పెరుగుతున్న వాటిని పూరించడానికి తగిన నిధులు లేని భారతదేశం వంటి బీద దేశంలో లభించిన సాధన సంపత్తిని అనుసరించి ప్రణాళిక సిద్ధపరచవలసి వుంది. కొన్ని రంగాలలో దేశ శ్రేయస్సుకోసం వెంటనే ప్రతిఫలం లేని పెట్టుబడులు కూడా పెట్టవలసి వున్నది.

"ఉక్కు కార్ఖానాల కోసం పెట్టుబడి పెట్టిన ధనం ప్రజల సత్వర ప్రయోజనాల కోసం వినియోగించి వుండవచ్చు. కాని, దీనివల్ల దేశం అభివృద్ధి కుంటుపడుతుంది. దేశం ఉక్కును ఉత్పత్తి చేయకపోతే, దాని ప్రధాన సమస్యలు ఎన్నటికీ పరిష్కారం కావు.

దేశ అవసరాల పౌర్వాపర్య నిర్ణయం కోసమే పంచవర్ష ప్రణాళికలు సిద్ధపరచబడ్డాయి. ఈ ప్రణాళికలలోని పథకాలు అమలుకోసం సాంకేతిక నిపుణులు చాలామంది అవసరం. సాంకేతిక శిక్షణ యివ్వడానికి చాలా ఖర్చు అవుతుంది.

72 వేల మంది ఇంజనీర్లు

"మన దేశంలో మొత్తం 72 వేలమంది అన్ని రకాల ఇంజనీర్లు వున్నారు. దేశంలో సాంకేతిక శిక్షణ పొందినవారి అవసరాలు తీరడం కోసం ఈ సంఖ్య ఇక రెండు సంవత్సరాలలో రెండింతలు పెరగాలి.

"ఈ విధంగా దేశంలోని ప్రజలందరికీ చదువు చెప్పించడం కూడ ఒక సమస్య. నా అంచనా ప్రకారం మన దేశంలో 6 మొదలు 14 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలు దాదాపు 10 కోట్ల మంది వున్నారు. ఇంతమందికి నిర్బంధంగా చదువు చెప్పడానికి కొన్ని లక్షలమంది ఉపాధ్యాయులు కావాలి. దీనికి ఎంతో ధనం వ్యయం కావలసివస్తుంది.

"మన దేశాన్ని ఎదుర్కొంటున్న క్లిష్ట సమస్యలు కొన్ని వున్నాయి. వాటి పరిష్కారానికి కొంత సమయం పడుతుందనడంలో సందేహం లేదు. ఈ సమస్య లన్నింటిని ... పరిష్కరించవలెనంటే ప్రజలు సమిష్టిగా కృషి చేయాలి.

"[illegible] ... ఆహార ధాన్యాలు అధికంగా ఉత్పత్తి చేయాలి.

"ఇతర దేశాల ఆర్థిక సహాయంతో ఏ దేశమూ అభివృద్ధి చెందదు. ... ఇది జరిగేనాడు దేశం అభివృద్ధి చెందదు."

టెల్‌అవీవ్, నవంబర్ 3—ఇజ్రాయెల్ ప్రధాని డేవిడ్ బెన్‌గురియన్ నేడు ఇజ్రాయెల్, జోర్డాన్ సరిహద్దులలో ఇజ్రాయెల్ సైనిక సన్నాహాలు చేస్తున్నదంటు ప్రచురించబడిన ఈజిప్షియన్, రష్యన్ వార్తలను ఖండించారు. సోవియట్ యూనియన్ ఇజ్రాయెల్ పట్ల విరోధ వైఖరిని వహించగలదని ఊహించడమే కష్టంగా వున్నదని పార్లమెంట్‌లో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఇజ్రాయెల్ ప్రధాని అన్నారు. ఇజ్రాయెల్‌పైన ఇలాంటి నిందారోపణలు తరచుగా రష్యన్ పత్రికలలో ప్రచురించబడుతూనే వున్నవని కూడా ఆయన అన్నారు.

యువకుల నూతన బాధ్యతలు

అఖిల భారత యువజన కాంగ్రెస్ సమావేశంలో శ్రీ ఢేబర్ వివరణ

పాట్నా, నవంబర్ 3—కాంగ్రెసు అధ్యక్షుడు యు. ఎన్. ఢేబర్ నేడిక్కడ అఖిల భారత యువజన కాంగ్రెస్ తృతీయ మహాసభలో ప్రసంగిస్తూ, యువజన కాంగ్రెస్ సభ్యులు కాంగ్రెస్ సిద్ధాంతాలను కమ్యూనిస్టులు తమ సిద్ధాంతాలను పట్టుదలతోను, ఉత్సాహంతోను అధ్యయనం చేసినంత శ్రద్ధాసక్తులతో అధ్యయనం చేయాలని సలహా యిచ్చారు.

"ఇంతవరకు రాజకీయ రంగంలో కాంగ్రెస్ ఒక్కటే పైచేయిగా వుండేది. ఇప్పుడు కొత్త రాజకీయ పక్షాలు తలయెత్తుతున్నాయి. కనుక మనం కమ్యూనిస్టులతోను, మతతత్వపక్షాలతోను సిద్ధాంతరీత్యా పోరాడవలసి వుండాలి. దేనికైనా సిద్ధాంతరీత్యా పోరాటమే కాని, వ్యక్తిగతమైన పోరాటం కాదు" అని ఆయన అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు :

"యువజన కాంగ్రెస్ ... ఏర్పాటు చేయాలి. ... ఉన్నాయి. ... అవకాశ మివ్వవచ్చు.

"కమ్యూనిస్టు పార్టీలో పూర్తి సభ్యుడు కావడానికి ముందు "కార్మిక స్కూల్" ... అభ్యర్థి కొన్ని గ్రంథాలను చదువవలసి వుంటుంది. ... చేయబడలేదు.

"[illegible] ... యువజన కాంగ్రెస్ ... చేసుకోవాలి."

తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు యువజన కాంగ్రెస్ ప్రతినిధులతో ... గంటల కాలం గడిపారు.

శ్రీపులిపాక వెంకటరామకృష్ణమూర్తి, B.E. (Mech) ...

విజయవాడ వాస్తవ్యులు శ్రీ పులిపాక ... గారి ద్వితీయ కుమారుడు ఇంజనీరింగు శిక్షయందు పున్నత విద్య నభ్యసించుటకై భారత దేశపు స్కాలర్‌షిప్పుపై నవంబర్ 3 వ తేదీన ఆస్ట్రేలియా వెళ్లినారు.

అంబీస్

ఊరగాయలు, అప్పడములు, వప్పడములు వాడండి.

తయారు చేసినవారు :

అంబీస్ కఫే

6, బ్రాడ్వే, మద్రాసు-1

మద్రాసులో అన్ని పెద్ద, స్టోర్లలోను, మరియు వేలూరు, బొంబాయి, న్యూఢిల్లీ, హైదరాబాద్‌లలోను దొరకును.

ఆగ్నేయ రైల్వే
అమ్మకం నోటీసు

ఇందు మూలమున తెలియపరచున దేమనగా, కె. ఎస్. రాజన్ అనే ప్రయివేట్ మార్కుతో రెండు బస్తాల బియ్యం గలిగిన ఒక కన్‌సైన్‌మెంటు 20—2—58 తేదీన పి. ఆర్. 14829 నంబరు వాగన్‌తో చేరి సంబంధం లేకుండ వాల్తేరు గుడ్స్‌లో పడి వున్నది. సదరు కన్‌సైన్‌మెంటు 22-11-58 శనివారం ఉ. 10 గం. లకు వాల్తేరు గుడ్స్ షెడ్ ఆవరణలో బహిరంగ వేలమున అమ్మబడును. పాట పెట్ట దలచిన వారు వేలంకు సకాలంలో హాజరు కావలసిందిగా కోరబడుతున్నారు. వేలం షరతులు, నిబంధనలు దరఖాస్తుమీద వాల్తేరు స్టేషన్ మాస్టర్ నుంచి పొందవచ్చును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్.

ఆగ్నేయ రైల్వే
అమ్మకం నోటీసు

ఇందు మూలమున తెలియపరచున దేమనగా, 12 శేర్ల తూకం కలిగిన ఒక డబ్బా ఫినైలు మూతి తెరచుకొని ఎన్‌ఇ. 17715 నంబరు వాగన్‌లో 28—4—58 తేదీన చేరి సంబంధం లేకుండమున్న క్లెయిము లేకుండ నున్న అప్పటినుంచి శ్రీకాకుళం రోడ్డు స్టేషనులో పడివున్నది. సదరు కన్‌సైన్‌మెంటు బహిరంగ వేలములో 21—11—58 శుక్రవారము ఉ. 9 గం. లకు శ్రీకాకుళం రోడ్డు స్టేషన్ గుడ్స్ షెడ్ ఆవరణలో బహిరంగ వేలములో అమ్మబడును. పాట పెట్ట దలచినవారు వేలంకు సకాలంలో సదరు స్టేషన్‌వద్ద హాజరు కావలసిందిగా కోరబడుతున్నారు. వేలం షరతులు, నిబంధనలు దరఖాస్తు మీద శ్రీకాకుళం రోడ్డు రైల్వే స్టేషన్ మాస్టర్ నుంచి పొందవచ్చును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్.

నోటీసు
పబ్లిక్ వర్క్సు శాఖ, ఆంధ్రప్రదేశ్

1. ఈ దిగువ ఉదహరించిన పనికిగాను సీలు వేసిన టెండర్లు నాగార్జున సాగర్ కుడి కాల్వ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు గారిచే — హిల్ కాలనీ — విజయపురి సౌత్ — వారి ఆఫీసు నందు 29—11—58 సా. 4 గం. వరకు తీసుకొనబడును.
2. టెండరు ఫారముల ఖరీదు అమ్మకం పన్నుతో సహా రు. 8.16 — ఎనిమిది రూపాయల, పదహారు నయాపైసలు.
3. టెండరు ఫారముం కొరకు దరఖాస్తులు 18—11—58 లోపుగా పంపవలెను.
4. టెండరు ఫారములు 19—11—58 తరువాత ఇవ్వబడును.
5. కంట్రాక్టు ఫారము — ...
6. టెండరు ఫారముల ఖరీదు ... అండ్ అకౌంట్స్ ఆఫీసరు, నెం. 3, విజయపురి నార్త్ వారి పేర స్టేట్ బ్యాంకిలో చెల్లించి సదరు డ్రాఫ్టు, టెండరు ఫారముల దరఖాస్తులతో జతపరిచి పంపవలెను.

1. బుగ్గ వాగు ... 1/2+330 నుంచి 1/4+330 వరకు దిగువ ... ఫిల్లర్ జెట్స్ ... పనులు

బయానా ధనము డిపాజిట్ రు. 6,700

సెక్యూరిటీ డిపాజిట్ రు. 6,700

కంట్రాక్టు కాల పరిమితి 4 నెలలు.

(సం) ఎం. ఎ. ...,

సూపరింటెండింగు ఇంజనీరు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, నవంబరు 3—శ్రీ శాంతిలాల్ సి. పరీఖ్ (సికిందరాబాదు) శ్రీ పరేఖ్ ... నేడు గవర్నరును కలుసుకున్నారు.

సికిందరాబాదు రెడ్‌క్రాస్‌కు చెందిన ముగ్గురు మహిళా కార్యకర్తలను, కేంద్ర సేవా సమాజ గౌరవ కార్యదర్శి శ్రీమతి ఎస్. సి. ... జాధవ్‌గార్లు గవర్నరును, గవర్నరు సతీమణిని కలుసుకున్నారు.

గవర్నరు సతీమణి శ్రీమతి ... నగర్ హైదరాబాదు వుమెన్స్ కాలేజీని సందర్శించరు.

ఆంధ్రప్రభ

ఎడిటర్. నార్ల వెంకటేశ్వర రావు

1958 నవంబర్ 5 బుధవారం

అగ్గితో చెరలాటం

అణుశస్త్రాలుగల అమెరికా, రష్యా, బ్రిటన్‌లు మూడు రాజ్యాలూ కలిసి కంట్రోల్ విధానాన్ని రూపొందించుకునే వరకు అణ్వస్త్రపాటవ పరీక్షలను విరమించాలని మిత్ర రాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఇండియా, యూగోస్లావియాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని సోవియెట్ రష్యాకూడా ఆమోదించిన పక్షంలో పై మూడు రాజ్యాల మధ్య జెనీవాలో ప్రారంభమైన సంప్రతింపులు సులభంగా ఫలించేవి.

మిత్రసమితిలో అట్టి సమాధానం పొసగకపోవడంచేత జెనీవా సంభాషణలలో రష్యా, అమెరికాలు "ఎవరికి వారే యమునా తీరే" చందంగా వాదనలు ప్రారంభించడం జరుగుతున్నది.

లోగడ జులై, ఆగస్ట్ నెలలలో ప్రాక్పశ్చిమ రాజ్యాల వైజ్ఞానికుల సమావేశం సూచించిన కంట్రోల్ విధానం ప్రాతిపదికగా అణ్వస్త్ర పాటవ పరీక్షల శాశ్వత నిషేధంపై ఒడంబడిక కుదుర్చుకోడానికి రష్యా సిద్ధంగా వున్నదని సోవియెట్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ట్సరాస్కిన్ వెల్లడించాడు.

పోతే, ఒకేసారిగా అణ్వస్త్ర పాటవ పరీక్షల శాశ్వత విషేధంపై సమాధానం తమకు సమ్మతం కాదనీ, ఏటేటా పరిస్థితిని చర్చించుకుని, ఉభయ పక్షాల ఆమోదంపై ఏర్పాటు చేయబడిన తనిఖీ పద్ధతులు సమర్థంగా అమలు జరుగుతున్నవో లేవో తెలుసుకుని ఏ సంవత్సరాని కాసంవత్సరం పరీక్షలను విరమించడానికి తమకు అభ్యంతరంలేదనీ అమెరికన్ ప్రతినిధివర్గం తరపున శ్రీ జేమ్సు వాడ్స్‌వర్త్ వాదించాడు.

నిజానికి, అమెరికా, రష్యా ప్రతినిధులు ప్రకటించిన అభిప్రాయాలమధ్య వ్యత్యాసం ఏమంత ప్రధానం కాదు. మానవ సంక్షేమానికి, ముందు తరాలవారికికూడా అత్యంత హానికరమని విజ్ఞప్రపంచం ఎలుగెత్తి చాటుతున్న అణ్వస్త్ర పరీక్షల నిషేధం అవసరమని ఉభయులూ అంగీకరిస్తూనే వున్నారు. కాగా, పరీక్షల శాశ్వత నిషేధంపై వెంటనే ఒడంబడిక జరగాలని ఒకరు పట్టుపట్టగా, రెండవవారు ఏయేటి కాయేడు ఒడంబడికపై పునర్విచారణ జరగవలెనంటారు.

లోగడ రష్యా తనంత తానుగా అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణను అమలుజరిపినా అమెరికా కలిసిరాకపోవడం జరిగింది. అమెరికా వైఖరిని బట్టి రష్యాకూడా తన విధానాన్ని మార్చుకుని పరీక్షల విరమణను ఉపసంహరించుకొనడం సంభవించింది. అందుచేత, ఉభయ పక్షాల పట్టుదలలను, వాని పరస్పర అవిశ్వాసాలను ఊహించుకొనడం సులభమే.

అయితే, మానవజాతి మనుగడకు, భావితరాల యోగక్షేమాలకు సంబంధించిన ముఖ్య సమస్యల విషయంలో అగ్రరాజ్యాలు పట్టుదలలే ప్రధానం చేసుకుని ఎత్తుకు పైఎత్తులతో అణ్వస్త్ర పరీక్షల విరమణను వాయిదా వెయ్యడం అగ్గితో చెరలాడడం వంటిదే కాగలదు.

కాని, ఆయుధ విసర్జన సమస్యల పరిశీలనకుగాను మిత్రరాజ్య సమితిలో సభ్యత్వంగల మొత్తం 81 రాజ్యాలతో ప్రత్యేక సంఘాన్ని నియమించవలెనని సమితి రాజకీయ సంఘంలో ఇండియా, యూగోస్లావియాలు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అమెరికా, రష్యా, బ్రిటన్ పగైరా అగ్రరాజ్యాలు ఆమోదించడం శుభసూచన.

ఈ తీర్మానం సందర్భంలో అమెరికా, రష్యాలు ప్రదర్శించిన సమాధాన వైఖరిని ఆలంబనంగా చేసుకుని ఇండియా, యూగోస్లావియాలు అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపైకూడా అగ్రరాజ్యాల ఒడంబడికకు మరొక తీవ్ర ప్రయత్నం చెయ్యగలవని మిత్రసమితి కార్యాలయంనుంచి రాయిటర్ విలేఖరి పంపిన వార్త ఇప్పుడే చేరింది.

ఆయుధ విసర్జన సమస్యపై ఇండియా ప్రతిపాదించిన తీర్మానాన్ని మిత్రసమితి ఆమోదించడంచేతనే ప్రపంచాభిప్రాయం సువ్యక్తమైంది. అణ్వస్త్ర పాటవ పరీక్షల నిర్వహణకు ప్రపంచం సర్వథా విముఖమని వేరే చెప్పవలసిన పనిలేదు. అందుచేత అమెరికా, రష్యా, బ్రిటన్‌లు ప్రపంచాభిప్రాయాన్ని గుర్తించి వాని కర్తవ్యాన్ని పాలించాలని కోరుతున్నాము.

యువకులకు ఇతోధికంగా కాంగ్రెస్‌లో స్థానం
ప్రధాని నెహ్రూ అభ్యర్థన

ఇండోర్, నవంబర్ 3—ప్రధాని నెహ్రూ నేడు యిక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, కాంగ్రెస్‌లో యువకులకు ఎక్కువగా అవకాశమివ్వాలని సూచించారు.

ఈ సమావేశంలో మధ్యప్రదేశ్‌లోని నాలుగు మూలలనుంచి 500 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

యువకులు కాంగ్రెస్‌లో చేరి పనిచేయడానికి అవరోధాలు కల్పించడాన్ని ఆయన నిరసించారు. అలాటి మనస్తత్వం కాంగ్రెస్‌పార్టీకి ఆత్మహత్యా సదృశమని అన్నారు.

దేశంలో విప్లవాత్మకమైన మార్పులు గలుగుతున్నవనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తించాలని, ఈ మార్పులవల్ల నూతన సమస్యలు ఏర్పడ్తాయని, వాటిని నూతన పద్ధతని పరిష్కరించాలని, ఆయన సలహా యిచ్చారు. ఈ పరిష్కారం కోసం ఈ తరంలోని మేధావులను కాంగ్రెస్ ఆకర్షించి, వారు పనిచేయడానికి పూర్తిగా అవకాశాలు కల్పించాలని అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"యువకులకు కాంగ్రెస్‌లో అవకాశ మివ్వడమంటే, వారికి కాంగ్రెస్ సంస్థలో పదవులను యివ్వాలని కాదు. వారు పూర్తిగా స్వేచ్ఛగా శ్రద్ధాసక్తులతో పనిచేయడానికి అవకాశం కల్పించి, పార్టీకి తద్వారా దేశానికి లాభం కలిగేటట్లు చూడాలి.

"పాత కాంగ్రెస్‌వారికి, కొత్త కాంగ్రెస్‌వారికి మధ్య పరస్పర సామరస్యం అవసరం. దేశంలో విప్లవం జరిగినప్పుడు, పాతవారి కొత్తవారికి దృక్పథంలో విభేదాలు వుండక తప్పదు. ఈ రెండు వర్గాలకు మధ్య తగిన ఇంగితజ్ఞానం వుండేటట్లు చూడాలి. దానివల్ల వారు దేశాభ్యుదయానికి తమ శక్తిని వినియోగించడానికి అవకాశం వుండగలదు.

"స్వాతంత్ర్య సంసిద్ధి తర్వాత కాంగ్రెస్‌వల్ల ప్రయోజనం లేదనే వారితో నేను ఏకీభవించను. దేశం చాల క్లిష్టదశలో వున్న ఈ సమయంలో కాంగ్రెస్ ఒక్కటే దేశాన్ని అభ్యుదయమార్గంపై నడిపించగలది. నేటి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితిలో కుల మత, భాషాప్రాంతాల దురభిమానంతో కలిగే చిక్కులలో దేశంలో సమైక్యాన్ని రక్షించగలది కాంగ్రెస్ ఒక్కటే.

"ఇప్పుడు జరుగవలసింది కాంగ్రెసును బలపరచడం. కాంగ్రెసు వెలుపలి కారణాలవల్లకాక, తన అంతరంగలోపాలవల్లనే దుర్బలమవుతోంది. కాంగ్రెస్ ఉజ్వల గత చరిత్రగల సజీవ సంస్థ. ఇది ప్రపంచంలోనే పేరు ప్రతిష్ఠలు సంపాదించింది. ఆ ప్రతిష్ఠను నిలబెట్టుకొనడానికి శాయశక్తులా కృషి చేయాలి. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన ఏ.ఐ.సి.సి. తీర్మానాల వివరణలను గురించి మీకు తెలిసేవుంటుంది. ఒక వ్యక్తి వరుసగా ఒకదఫాకు మొచ్చుగా పదవిలో వుండకూడదనే నిబంధన సంస్థకు లాభదాయకంగా వుంటుంది. కొందరు వ్యక్తులే పార్టీలో పదవులను గుత్తకు తీసుకోవడం నేను సమర్థించను. ప్రతిసంవత్సరం పార్టీ కొత్తవారిని పదవులకు ఎన్నుకుంటే, బాధ్యతను నిర్వహించే అనుభవం కలవారు చాలామంది అవుతారు."

ఇన్సూరెన్సు కంపెనీ కేసులో మాజీ-ఎం. పి. కి కఠినశిక్ష

బొంబాయి, నవంబర్ 3—శ్రీ దామోదర స్వరూప్ (మాజీ—పార్లమెంటు సభ్యుడు, ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు కమిటీ మాజీ—అధ్యక్షుడు, ఏంపైర్ ఆఫ్ ఇండియా ఇన్సూరెన్సు కంపెనీ మాజీ—డైరెక్టరు) ఈ ఇన్సూరెన్సు కంపెనీని మోసంచేయడానికి కుట్రచేశాడని ఆరోపణ విచారించబడినందున, బొంబాయి హైకోర్టువారు ఆయనకు ఐదు సంవత్సరాల కఠిన శిక్ష విధించారు.

మరిద్దరు డైరెక్టర్లు వాసుదేవ సుబేదార్, నారాయణ్ విరల్ సయన్నాగార్లకు ఏడాది మూడేసి సంవత్సరాల కఠిన శిక్షల విధించబడ. కింది కోర్టు విధించిన శిక్షల మీద వరి ముగ్గురు దాఖలు చేసిన అప్పీళ్లను కూడా త్రోసివేశారు.



"ఎడ, పెడ ముఖాలు"

పరస్పర అవిశ్వాసాలతో, విభిన్న ప్రణాళికలతో అమెరికా, రష్యా, బ్రిటన్‌ల మధ్య జెనీవా సంప్రదింపులు ప్రారంభమైనాయి

గ్రామ స్వరాజ్య స్థాపన
(1 వ పేజీ తరువాయి)

క్రమశిక్షణను చూచి ఆశ్చర్యపడ్డారు. ఇంత చక్కగా కాంగ్రెసు సమావేశానికి ఏర్పాటుచేసి, జరిపినందులకు ఆంధ్ర దేశం గర్వించ తగినది. అటుపిమ్మట నేను తిరువనంతపురంలో జరిగిన దక్షిణ ప్రాంతీయ సంఘ సమావేశానికి హాజరైనాను. దీనిలో కేరళ, ఆంధ్రప్రదేశ్, మదరాసు, మైసూరు రాష్ట్రాలు పాల్గొన్నవి. దక్షిణ ప్రాంతీయ రాష్ట్రాల మధ్య వున్న సమస్యలను తామే పరిదిద్దుకోవాలని ఒక సంఘం ఏర్పాటు చేశారు. కాని, ఇందులో మైసూరును చేర్చలేదు. ఆ రాష్ట్రాన్ని బొంబాయిలో కలిపారు. ప్రక్క నున్న మైసూరును మనతో శాశ్వత సభ్యులుగా చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగాము. కాని, మైసూరును ప్రతి సమావేశానికి ఆహ్వానిస్తూ వున్నాము కదా అన్నారు.

"మీరంతా బిల్లాలోని గ్రామాల ప్రతినిధులు. పంచాయతీల ఆర్థిక పరిస్థితులు బాగలేవు.

"భారత దేశానికి చుట్టుపట్ల వున్న దేశాలలో ప్రజాస్వామ్యం కుంగిపోయినది. పాకిస్తాన్‌లో నశించిపోయినది. ఒకే నిమిషంలో ప్రజాస్వామ్యాన్ని రద్దుచేశారు.

"హైదరాబాదులోని ప్రభుత్వానికి ఏమి తెలుసు? ఢిల్లీ వాళ్లకి ఇంకేమి తెలుస్తుంది? ప్రభుత్వం గ్రామాలు ఏమైనా సేవచెయ్యవలసి వుంటే ఆలస్యం కాక తప్పదు. చిన్న చిన్న పనులకు కూడ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువులు ఎందుకు? పాఠశాలలను నిర్మించుకోవడం, రోడ్లు వేయించుకోవడం, నీటి బావులు త్రవ్వుకోవడం— నీటికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువు లక్కరలేదని నా అభిప్రాయం. చిన్న చిన్న పనులకు కూడ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువులు ఎందుకు? ప్రస్తుతం చిన్న చిన్న పనులకు ప్రభుత్వానికి, మంత్రులకు వేలకొలది అర్జీలు వస్తున్నాయి. మాకు భయం వేస్తున్నది. ఈ చిన్న పనులు మనం చేస్తామూ అని. అందుకే ఈ పనులను చేయుటకు రాష్ట్ర ప్రభుత్వ అధికారాన్ని గ్రామ కమిటీ స్థాయికి అందజేయాలని అనుకొంటున్నాము. మా అభిప్రాయాలకు అనుగుణంగా బల్వంతరాయ్ కమిటీ నివేదిక వచ్చింది.

"గ్రామ పంచాయతీ, గ్రామ పాఠశాలలు, గ్రామ సహకార సంఘాలు సరిగ్గా పని చేస్తే గ్రామ స్వరాజ్యం ఏర్పడుతుంది. బ్లాకులో పంచాయతీ సమితి ఏర్పాటు చేయబడి, వాటికి పూర్తి అధికారాలు ఇవ్వబడుతవి. అప్పుడే జిల్లా కొక సమితి పరిషత్తు ఏర్పాటు చేశాము. ఇతర రాష్ట్రాలలో ఈ విషయాన్ని గురించి అనుకోనే లేదు. మన గ్రామస్తులు అధికారాన్ని చక్కగా ఉపయోగించుకొంటారనే ధైర్యం నా కున్నది. ఇందువల్ల ప్రజాసేవకు అవకాశం వున్నదా లేదా అని ఆలోచించండి. కొన్ని పరి పూర్ణాధికారాలు ఈ సమితులకు ఇవ్వబడుతవి. రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద పెద్ద ప్రాజెక్టులు, యూనివర్శిటీలు, పెద్ద పెద్ద కళాశాలలను నిర్వహించే అధికారాలు మాత్రం వుంటవి. చిన్న చిన్న విషయాలకుగాను రాష్ట్ర ప్రభుత్వానికి అర్జీలు అక్కర లేదు. జాతీయ విస్తరణ కేంద్రాలలో పని చేస్తున్న ఉద్యోగులు గ్రామ అభివృద్ధికి అన్నివిధాల తోడ్పడగలరు. మన సోషల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు అక్కడక్కడ బాగా పని చేస్తున్నారు.

"సమగ్రమైన పథకం వేస్తున్నాము. బహుశా నవంబర్ నెలలో శ్రీ సంజీవయ్యగారు పంచాయతీ విషయమై బిల్లు ప్రవేశపెట్టబోతారు. శాసన సభ సభ్యులలో అనేకులు గ్రామస్తులే. అందువల్ల చిన్న చిన్న అగాధాలను పరిదిద్దుకొని పంచాయతులను అభివృద్ధి చేయండి. మొట్టమొదట కొంత ఇబ్బంది వున్నా మన రాష్ట్రం ఇప్పుడు గొప్పగానే వుంది. ఆదాయం కూడ పెరిగింది. ప్లానులో లేని పనులను కూడ చేస్తున్నాము. పన్నులు వేసే అనేక కార్యక్రమాలకు ఉపయోగించుకుంటున్నాము.

"పన్నులు వెయ్యకున్నా అభివృద్ధి కార్యక్రమాలు జరుగవు. పన్నులు వేయాలని మాకు సరదా లేదు. అధికంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలులో పెట్టాలనే మా ఆశయం. ప్రస్తుతం మన ఖర్చులు ఉదారంగా వున్నవని ఎన్నుకున్నారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి చెయిర్మన్‌గా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సుందరయ్య గారిని వేశాము."

సిమ్మట శ్రీ అనంతశయనం అయ్యంగార్ తమ ఉపన్యాసంలో ఇలా అన్నారు :—

"మనం రాజకీయ స్వరాజ్యంతెచ్చుకొని ఆర్థిక స్వరాజ్యానికి కృషి చేస్తున్నాము. గ్రామాలకు అధికారం వస్తేనే మన ఆర్థిక పరిస్థితి బాగుపడుతుంది. గ్రామాలలో వ్యవసాయ పంచాయతీలు ఏర్పాటు చేసుకొని, గ్రామ స్థాయిలో ఆహారం సంపూర్ణత్వమును పొందవలసినది. లక్ష్మీ తాలూకావారీగా, జిల్లావారీగా ఏర్పాటు చేయవలసినది. ఆహార సమస్యను గ్రామ స్థాయి నుండి తీర్చదం మంచిది."

వెంకటేశ్వర యూనివర్శిటీ వైస్—ఛాన్సలర్ శ్రీ యస్. గోవిందరాజులు నాయుడు (యం. యల్. సి.)గారు మాట్లాడుతూ, శ్రీ సంజీవరెడ్డి గారు చెప్పిన అభిప్రాయాలను బలపరచారు.

స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్—జనరల్ శ్రీ జి. సింహాద్రి గారు ఇలా చెప్పారు :—

"పంచాయతీ విషయమై కొన్నికొన్ని అధికారాలు జిల్లా కలెక్టరుకే వున్నవి. బ్లాకు విషయము అంతా పంచాయతీ విషయాలే. దానికి రెవిన్యూ నుండి కొంత ద్రవ్యం కేటాయించవలసిన దంటారు. అట్లు కేటాయిస్తే ప్రతి పంచాయతీకి రు. 3001—లకు మించి రాదు. ఈ ద్రవ్యం పంచాయతీ పనులకు చాలదు. వీటికి చాలకుండ పోవడమే గాక ప్రభుత్వమునకు ఈ ద్రవ్యం లోటుకూడా కావచ్చు. పంచాయతీ అర్థికాభివృద్ధికి 'కొలిచే పన్ను' వెయ్యవలసిందిగా ప్రభుత్వం ఆలోచిస్తున్నది. దీనివల్ల మొత్తంపై 90 లక్షల టన్నుల ధాన్యంపై వేసే పన్నుల ఆదాయం రావచ్చును. మొత్తంపై రెండు కోట్ల రూపాయలకు పైనేరావచ్చునని అంచనా వేయబడి యున్నది."

అధ్యక్షోపన్యాసం

మహాసభకు అధ్యక్షత వహించిన స్థానిక స్వపరిపాలన మంత్రి శ్రీ డి. సంజీవయ్య గారు ఇలా సూచించారు :—

"ప్రభుత్వాల కున్న అధికారాధికారాలను గ్రామస్థాయిలోని వారికి కొంత కొంతగా పంచిపెట్టాలని ప్రయత్నిస్తున్నాము. ఈ వికేంద్రీకరణ సిద్ధాంతములో నూతన బాధ్యత గ్రామప్రజలపై వేయబడుతున్నది. పంచాయతీల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. మనం తెచ్చే మార్పులు అదర్శంగా కూడ వుండబోతున్నవి."

కుమారి సి. ఇందిర, కుమారి శోభ, కుమారి వాణి, కుమారి సిర్మల, భరతనాట్య ప్రదర్శనము చేసిరి. ఈ బాలికలకు శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ బహుమతులు పంచిపెట్టారు.

31 వ తేదీ ఉదయం తిరిగి సభ జరిగినప్పుడు తీర్మానాలు ఆమోదింపబడినవి. పంచాయతీ పరిపాలనలోని లోపాలను గూర్చి శ్రీ జి. శ్రీరాములు రెడ్డి, శ్రీ పి. రామకృష్ణారెడ్డి, శ్రీ బి. గురునాథం, శ్రీ దొరస్వామి మొదలి, శ్రీ జి. రామన్న, శ్రీ సి. కృష్ణారెడ్డి, శ్రీ రామకృష్ణారెడ్డి, శ్రీ యస్. సి. రామిరెడ్డి, శ్రీ ఎ. జి. సుబ్రహ్మణ్యం, శ్రీ యం. వెంకటసుబ్బయ్య, శ్రీ పి. నారాయణ రెడ్డి, శ్రీ టి. చిరంజీవులు, శ్రీ సుబ్బనాయుడు గర్జు ఉపన్యసించారు. పిమ్మట క్రింది తీర్మానాలు ఆమోదింపబడినవి.

తీర్మానాలు

పట్టణ సహాసంఘాలు పంచాయతీనిగా మార్చాలి. దీనిపై రెవెన్యూ డిపార్టుమెంటు వారు పెత్తనం చేస్తున్నారు. అందువల్ల ఇందులోని సరియైన ఆదాయం దక్కడం లేదు. గాన దీన్ని పంచాయతీలే అభివృద్ధి చేయుటకును, పోషించుటకును, వినియోగించుటకు వీలుగా కొత్త చట్టములో ఏర్పాటు చేయవలసినదని ప్రభుత్వమువారిని కోరుచున్నాము.

పోరంబోకులోని చెట్లు : అన్ని పోరంబోకులలోని చెట్ల ఫలసాయమువల్ల పంచాయతీలకు ఆదాయం. దీనిని రెవిన్యూ వారు నిర్వహించుచున్నారు. అందువల్ల సరియైన ఆదాయము రావటం లేదు. గాన వెంటనే నిర్వహణ అధికారం పంచాయతీలకు అప్పచెప్పవలసినదని ప్రభుత్వము వారిని కోరుచున్నాము.

ఊర చెరువులలో చేపల పెంపకము వలన రాబోయే ఆదాయము పంచాయతీలకు వుండునట్లు వీలుగా కొత్త చట్టములో చేర్చవలసినదిగా తీర్మానించడమైనది.

పంచాయతీ కేసులను పరిష్కరించుటకు ... పోరంబోకులలో గ్రామ సర్కారు పెట్టి ఉండలేదు. నిధులలో ఆక్రమణలను తొలగించుటకును, పంచాయతీకి కావలసిన స్థలం వగైరాలను ఉపయోగించుకొనుటకును, వీలుగా వుండుటకుగాను గ్రామ కంఠపోరంబోకులను పంచాయతీ స్వాధీనములో వుండుటకు వీలుగా చేయవలెనని తీర్మానించడమైనది.

ఆదాయములను పంచాయతీ అకౌంటులో ప్రెసిడెంటు అడ్జస్టుమెంటు చేసిన ప్రాసి పంపవలెనని అడ్జస్టు మెంటు వేయవలెనసిదిగా తీర్మానించడమైనది.

షరా : ఈ విధానము, పుంగనూరు తాలూకాలో మాత్రము ఇప్పుడు కూడ జరుగుతున్నది. అన్ని తాలూకాలలో కూడ జరపవలెను.

వి సెంట్రలైజేషన్ ప్రభుత్వము చేయదలచిన విధానమును బట్టి పంచాయతీ పరిధిలో వున్న సంతలు, బస్ స్టాండులో రాగల ఆదాయములను ఏమీ నేయించుకొని పంచాయతీ ఆదాయము క్రింద సరిగణించవలసిందిగా తీర్మానించడమైనది.

విద్యుచ్ఛక్తితో వచ్చేగల పంచాయతీ రేడియో సెట్లకు ... సంవత్సరమునకు రు. 120 —ల నుంచి, బ్యాటరీ సెట్లకు రు. 70 —లను లోసి రు. 50 —లను తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

పంచాయతీ పరిధియందు విద్యుచ్ఛక్తి ... ఫిట్టింగ్స్‌కు 50 నయాపైసల ... విధించవలెనని తీర్మానించడమైనది.

రెండవ తరగతి పంచాయతీ అధ్యక్షులు ఓటర్లకు ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ లోకల్ అథారిటీ నియోజకవర్గాలో ఓటర్లుగా ఏర్పాటు చేయవలయునని తీర్మానించడమైనది.

ల్యాండు రెవిన్యూ నుంచి 12½% పంచాయతీలకు ఇచ్చి ఆ ప్రవ్యమును స్టేటు ఫండులో ఉంచుట ఫండుగా వుంచి, వీద పంచాయతీలకు గ్రాంటు — ఇన్ — ఎయిడ్‌గా ఇచ్చునట్లు తీర్మానించడమైనది.

నెల్లూరు ప్రెసిడెంట్సు అసోసియేషన్ వారు పంచాయతీలకు సకాలంలో ఫిర్యాదులు పన్నులు వేయుటకు లేదు. దానివల్ల పన్నులను సకాలంలో వసూలు చేయుటకు వీలు లేకుండ పోవుచున్నది. గాన, ట్రైంలో సకాలంలో ఫిర్యాదులు పన్నులు చేయుంటకు తగు ఏర్పాట్లు చేయవలెనదిగా తీర్మానించడమైనది.

పంచాయతీలు జీవితము 3 సంవత్సరములనుండి 5 సంవత్సరములకు పెంచవలెనని

సర్పార్టి — ల్యాండు సెస్సు వస్తైర్నానదిగా తీర్మానించడమైనది.

రాష్ట్రంలో పంటల పోటీలు
వరి, చోళ్ల పంటలకు

హైదరాబాద్, నవంబర్ 3—అన్ని రకాల వరి పంటలకు, అవి పండించే అన్ని రకాలలోను రాష్ట్రం మొత్తంమీద పంటల పోటీలు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు పంపించింది. 1958—59 ఫసలీ సంవత్సరంలో గ్రామం స్థాయినుంచి ఈ పోటీలకు బహుమతులు ఇస్తారు.

అనంతపురం, కడప, కర్నూలు, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, ఆదిలాబాదు, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్ మెదక్, నల్లగొండ నిజామాబాద్, వరంగల్లు జిల్లాలలో కూడా చోళ్ల పంటకు ఇదే విధంగాపంటల పోటీ వుంటుంది.

వీనికి బహుమతులు వగైరాలకుగాను ప్రభుత్వం 74,340 రూపాయల ఖర్చును మంజూరు చేసింది కూడా.

భద్రరాజా సాహెబ్‌కు రొక్కం బహుమతి
ఇవ్వడానికి నెహ్రూ నిరాకరణ

ఇండోర్, నవంబర్ 3—ఇక్కడ జరిగిన అఖిల భారత తృతీయ విమానయాన స్పర్ధలో గెలిచి హిమాచల్‌ప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నర్ భద్రీరాజాసాహెబ్ సంపాదించిన రొక్కపు బహుమతిని ప్రధాని నెహ్రూ నేడు ఆయనకు యివ్వకుండా చేశారు.

ఈ పోటీలో గెలుపొందిన పలువురికి ఆయన బహుమతులను పంచిపెడుతూ, రాజాసాహెబ్‌కు ట్రోఫీమాత్రమే యిచ్చి, వందరూపాయల చెక్కును యివ్వకుండా దానిని తన జేబులో పెట్టుకున్నారు.

తర్వాత కొన్ని నిమిషాలకు ఆ చెక్కున్న కవరును తన జేబునుంచి పైకితీసి, మధ్యభారత ఫ్లయింగ్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ భవర్‌సింగ్ భండారీకి దానిని అందచేసి, "బాలలనిధిలో దీనిని వేయండి" అన్నారు.

పారిశ్రామిక వివాదాల పరిష్కార మార్గం
శ్రీ వి. వి. గిరి కొత్త సూచనలు

ఆలీఘర్, నవంబర్ 2—ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ వి. వి. గిరిగారు, పారిశ్రామిక వివాదాల పరిష్కారానికి తగినన్ని చర్చలంతో, ఉభయ పక్షాలలోను ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి, స్వపరిపాలనా కాంక్షను వారికి కలిగించే విధంగా ఇప్పటి విధానాల ప్రాతిపదికను మార్పు చేయాలని సూచించారు.

ఆలీఘర్ యూనివర్శిటీ ఆర్థికశాఖ సభ్యుల సమావేశంలో గవర్నర్ శ్రీ గిరిగారు ప్రసంగిస్తూ ప్రతి పరిశ్రమలోను, దానికి చెందిన ప్రతి విభాగంలోను ఉభయ పక్షాల, లేదా త్రైపాక్షిక సమాలోచనలకు స్థాయీ సంఘాలను ఏర్పాటుచేయాలని, అవి నిర్ణీత సమయాలలో సమావేశమై కార్మికుల చిక్కులు, వారి సంక్షేమం, ఆధునికీకరణకు ఏర్పాట్లు వగైరాలు అటు కార్మికులకు, ఇటు యజమానులకు సంబంధించిన వానిని పరిశీలిస్తూ వుండాలని కూడా ఆయన అన్నారు.

ఇలా సంయుక్తంగాను, సన్నిహితంగాను సమాలోచనలు జరుపుకున్నప్పుడు ఉభయ పక్షాలకు మధ్య వున్న అపోహలు, సంఘర్షణలు చాలవరకు తొలగిపోగలవని, అప్పుడు ఉభయులు ఒక భావాలను మరొకరు సులభంగా గ్రహించుకోవగలరని కూడా చెప్పారు. ఇలా స్థాయీ సంఘాలద్వారా ఒడంబడిక కుదరనప్పుడు, వివాద పరిష్కారాలకు గాను మధ్యవర్తుల బోర్డులు ఏర్పడాలని సూచించారు.

అన్ని పరిశ్రమలకు మధ్యవర్తుల పెద్ద జాబితాను స్థిరపరచడంలో ప్రభుత్వం సహాయపడాలని, విభిన్నాభిప్రాయాల పరిష్కారానికి కార్మికులు, యజమానులు కూడా ఈజాబితాలో నుంచి తమకు నచ్చిన వారిని ఒకరిని లేదా కొందరిని ఎన్నుకొని వివాదాలను పరిష్కరించుకోవాలని కూడా అన్నారు.

పెట్టుబడులకు, సాంకేతిక సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాల సేకరణకు కేంద్రంలోను, రాష్ట్రాలలోను కూడా శాశ్వతమైన ఏర్పాట్లు జరగాలని కూడా శ్రీ గిరిగారు నొక్కి వక్కాణించారు. వీనికింద ప్రధానమైన పరిశ్రమలకు సంబంధించిన జనసంఘాలు యజమానుల, కార్మికుల, నిపుణుల ప్రతినిధులతో ఏర్పడాలని, మధ్యవర్తుల బోర్డుల ద్వారా పరిష్కారం కాని వివాదాల పరిశీలనకు ఇవి సిద్ధపడాలని కూడా ఆయన చెప్పారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని ప్రత్యేక శాఖలు సేకరించిన వివరాలను పమ్మెలు, లాకౌట్లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో నిపుణులకు సహాయంగా అందజేస్తూ వుంటారు. ఈ ఏర్పాట్ల ద్వారా పరిష్కారం కాని అంశాలు ఏవైనా వున్నప్పుడు, న్యాయబద్ధమైన రాజీకి అంగీకరించాలని ఆ వివాదానికి సంబంధించిన వారికి నచ్చచెప్పడానికి ప్రభుత్వం, యజమానుల సంఘాలు, ట్రేడ్ యూనియనులు చురుకుగా కృషి చేయాలని కూడా అన్నారు.

యజమానులు—కార్మికుల సమ్మతితో నిరసించిన మధ్యవర్తులు తగిన తీర్పులను ఇవ్వాలని, వారు ఆలా నిర్ణాభిప్రాయానికి రాలేనప్పుడు, నిష్పక్షపాతంగా తెలిసిన "అంపైర్లను" నియమించుకునే సంప్రదాయం నెలకొనాలని, వారు ఉభయుల "ఆసహకార" సహాయంతో వివాదాలను పరిష్కరించాలని కోరారు.

తాను చేసిన ఈ సూచనలను ప్రచారం చేసినప్పుడు క్రమక్రమంగా కొత్త సంప్రదాయాలు, ప్రమాణాలను ఏర్పాటు చేసుకోవచ్చునని చెప్పారు. ఇలా ఒకటి రెండు దశాబ్దాలలో నిపుణులైన మధ్యవర్తులు, ఆర్బిట్రేటర్లు, దక్షతకు నిష్పక్షపాతానికి పేరు పొందిన వారు దేశంలో తయారు కాగలరని కూడా అన్నారు.

వివాదం వచ్చినప్పుడు, లేదా వివాదం రానున్న పరిస్థితులలో పరస్పర సహాలోచనలకు, సమ్మెల కొరకు ... పూర్తి అవకాశాలను ఇవ్వడం అవసరమనే ఒడంబడికకు రావాలని కూడా శ్రీ గిరిగారు అన్నారు. తాను సూచించిన ఏర్పాట్లను త్వరితగతిని, ... జరిగినప్పుడు, దేశంలో పారిశ్రామిక ప్రజాస్వామ్యం ప్రవర్ధమానం కాగలదని చెప్పారు కూడా.

సంయుక్త మహారాష్ట్ర సమితి సహిహాధ్యక్ష్యాన్ని ప్రారంభించడం చేత మైసూరు, బొంబాయి సరిహద్దు వివాదం పరిష్కారం మరింత ఎక్కువగా పరిశీలించవలెనదే గాని ఏమి అలంలంల వివాద పరిష్కారానికి దోహదమివ్వదని అందుచేత ఉద్యమాన్ని విరమించవలెనదని సమితికి మైసూరు మాజీ ముఖ్య మంత్రి శ్రీ నిజలింగప్ప వినతి చేశారు.

వరద బాధితులకు ప్రభుత్వ సహాయం
(1 వ పేజీ తరువాయి)

గార్లు, మంత్రి ప్రభృతులకు స్వాగత మిచ్చారు. తాలూకా ఆఫీసులో బహిరంగ సభ ఏర్పాటు చేయబడింది. సభలో వరద నష్టం వివరాలు ఎమ్.ఎల్.ఏలు వివరించారు. ... మరమ్మత్తు చేయించవలసిందని, సత్వరమే సహాయం చెయ్యవలసిందని కోరుతూ రైతులు మంత్రికి వాజర్లు యిచ్చారు.

మంత్రి శ్రీ పశా వెంకటరావుగారు తన సమాధానంలో గండ్లుపడ్డ మేర మొత్తం ఆరు మైళ్ళు, అని తెలియజేశారు. వరిపంట, చెరకు పంట బాగా పాడయిపోయిన వన్నారు. పత్రికల ద్వారా రైతులు ఆందోళన చెయ్యడం మంచిదన్నారు. ప్రభుత్వం రిజర్వాయర్ల నిర్మాణం కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నదని, అయినప్పటికీ వరద బాధిత రైతులకు సాధ్యమైన సహాయం చెయ్యడానికి ప్రభుత్వం ప్రయత్నించగలదని మంత్రి శ్రీ వెంకటరావుగారు చెప్పారు.

కూలిపోయిన 2,087 ఇళ్లకుగాను 1,780 ఇళ్లకు 33,608 రూపాయలు పంచిపెట్టబడినవి. అటవీశాఖవారు రెండువేల వెదుళ్ళు పంచిపెట్టారు. ఇళ్లు కట్టుకొనడానికి సామగ్రి సప్లయి చెయ్యబడగలదు. గండ్లు పూడ్చబడగలవు. 123 ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తులు గ్రామస్థులు తమకు తామే చేసుకొనవలసిందిగా మంత్రి సూచించారు. టెండర్లపై కంట్రాక్టర్ల చేత చెరువుల మరమ్మత్తు పనులు చేయించవలదని సలహా యిచ్చారు. ఇసుక మేటలు తొలగించడానికి వ్యవసాయశాఖ సలహా లివ్వగలదని, అవసరమైతే బుల్‌డోజర్లు సప్లయి చెయ్యగలదని అన్నారు. పంటలు పోయినవారికి శిస్తు రెమిషన్ యివ్వబడగలదని చెప్పారు. రైతులకు ఋణసహాయం చెయ్యబడగలదని కూడా మంత్రి తెలియజేశారు. రైతులకు ప్రభుత్వం చెయ్యగల సర్వసహాయం గురించి కలెక్టర్లకు ఉత్తరువు లివ్వబడగలవని మంత్రి శ్రీ వెంకటరావుగారు చెప్పారు. ప్రజలు ధనరూపంలోను, శ్రమరూపంలోను ప్రభుత్వంతో సహకరించడం చాలా ముఖ్యమన్నారు.

మంత్రి వరద బాధితుల సహాయార్థం విరాళాలిచ్చిన దాతలను అభినందించారు. ప్రజలు వరద బాధితులకు యితోధికంగా సహాయం చెయ్యవలసిందిగా కోరారు. తరువాత మంత్రి ప్రభృతులు విశాఖపట్నం వెళ్లారు.

నాగావళి వరదలలో 400 మంది మృతి
శవాలు కుళ్ళి నీటిమీద తేలుతున్న వట

శ్రీకాకుళం, అక్టోబర్ 31— 400 వ్యక్తులకు పైగా నాగావళి వరదలలో కొట్టుకుపోయి మరణించినట్లు తెలుస్తున్నది

బూర్జ, కళ్లేపల్లి, కణుగులవలస, బొంతలకోడూరు, అరసవెల్లితోట, భాకర్ సాహెబ్ పేట, పిగతా గ్రామాలలో మునిగిపోయిన గ్రామాలనుంచి వచ్చిన శవాలు కుళ్లి తేలుతున్నవి.

ఆరోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వి. సోమసుందరం (హైదరాబాద్) జిల్లా మెడికల్ ఆఫీసర్ శ్రీ శేషగిరిరావు, జిల్లా హెల్త్ ఆఫీసర్ శ్రీ నరసింహులుగార్లతో వరదదెబ్బతిన్న ప్రాంతాలు సందర్శించారు. బొంతలకోడూరు, కళింగపట్టణం, కళ్లేపల్లి గ్రామాలు కూడా చూచారు. అచ్చట 8 కలరా కేసు లున్నవి. శ్రీకాకుళంలో పారిశుద్ధ్యం సరిగా లేదని వెంటనే అదనంగా మనుష్యులను వేసుకొని వీధులు, మరికి పేటల బాగుచేయించవలసిందిగా కమిషనర్‌కు ఉత్తరువు జారీచేశారు. స్పెషల్ స్టాఫ్ ఇంజక్షనులు, మందులు యిస్తూ శ్రీకాకుళం పరిసర గ్రామాలలో పని చేస్తున్నారని అసిస్టెంట్ డైరెక్టర్ చెప్పారు.

కలెక్టర్ ఉత్తర్వు ప్రకారం ఆర్. డి. ఓ. ప్లానింగ్ ఆఫీసర్లు వరదలలో యిళ్లు పడిపోయిన కుటుంబాలకు ధనం పంచిపెడుతున్నారు

శ్రీకాకుళం మండల కాంగ్రెసు సంఘంవారు కలెక్టర్‌కు నివేదించిన అభిప్రాయం ప్రకారం కలెక్టర్ వరద బాధితుల ఒక్కొక్క కుటుంబానికి 5 శేర్ల బియ్యం యివ్వమని ఉత్తరువు చేశారు. తహశీల్‌దారు శ్రీ రాజగోపాలరావుగారు బియ్యం సరపరా చేస్తున్నారు.

వరద బాధితులకు సహాయం

యలమంచిలి, అక్టోబర్ 31— ఆంధ్రప్రదేశ్ సహకార శాఖామంత్రి జనాబ్ మెహదీ నవాజ్ జంగ్ సాహెబ్ 30 వ తేదీ సాయంత్రం అనకాపల్లి వరదప్రాంతాలనుచూచి మోటారుపై యిచ్చటికి వచ్చారు. శ్రీ సి. వి. సూర్యనారాయణరాజు (ఎం. ఎల్. ఏ.), శ్రీ మిస్సుల సూర్యనారాయణమూర్తి (యం. పి.), మండలి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆకెళ్ల శ్రీహరిగార్లు మంత్రికి స్వాగత మిచ్చారు.

వరద దెబ్బకు గురి అయిన 10 గ్రామాల పల్లపునాటి గ్రామస్తులు తాలూకా కచ్చేరి వద్ద వేచివుండి, మంత్రికి తమ కష్టాలు నివేదించుకున్నారు. విత్తనాలు, ఎరువులు కొనుక్కోడానికి తిరిగి కొత్త ఋణాలు యివ్వవలసిందని విజ్ఞప్తి చేశారు.

ఇందుకు సమాధానంగా మంత్రి తాను అనకాపల్లి తాలూకాలో వరద ప్రాంతాలను కూడా చూచానని, ఋణాలకు వాయిదా లివ్వడానికి, నూతన ఋణాలివ్వడానికి తానేమీ చేయగలనని, అయినా ప్రభుత్వానికి వారి కష్టాన్ని తెలియజేసి చేతనైన సహాయం తప్పక చేయగలనని వ్రాసుకున్నారు.

మంత్రి గౌరవార్థం శ్రీ రాజాగారు అల్పాహార విందు చేశారు. తిరిగి మంత్రి మోటారుపై విశాఖపట్నం పయనమై వెళ్లారు.

వరద బాధితుల సహాయార్థం ఈ తాలూకాలో యింతవరకు లారీలు పట్టిగడ్డి, కోటఉరట్ల బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వలన సుమారు రు. 400 ల విలువగల వస్త్రాలు సబ్‌కలెక్టర్ శ్రీ ... వలన వరద బాధితులకు పంచిపెట్టబడుతున్నవి.

1,855 రూపాయలు దాతలనుంచి విరాళాలు సేకరించబడినవి.

జెనీవా చర్చలలో ప్రతిష్టంభన

అణ్వాస్త్ర పాటవ పరీక్షల విరమణపై

జెనీవా, నవంబర్ 3—అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధం సమస్యపై ఇక్కడ జరుగుతున్న అమెరికా, బ్రిటన్, రష్యాల ప్రతినిధుల సమావేశంలో తూర్పు, పశ్చిమ రాజ్యాల ప్రతినిధులు తయారుచేసిన ఎజెండాలపై ... జరిగిన తర్వాత ఒడంబడికకు కుదరకుండానే సమావేశం వాయిదా పడింది.

రెండుసార్లు గంటలసేపు ఈ సమావేశం జరిగిన అనంతరం జారీ చేయబడిన ఈ ప్రకటనలో రష్యా ప్రతిపాదించిన ఒడంబడిక ముసాయిదాపై చర్చ జరిగినట్లు వివరించబడింది.

పబ్లిక్ అక్కౌంట్ల కమిటీ

న్యూఢిల్లీ, నవంబర్ 1—పబ్లిక్ అక్కౌంట్ల కమిటీ పార్లమెంటు భవనంలో ఈ వారం సమావేశమై 1955—56 వ సంవత్సరపు అప్రాప్రియేషన్ అక్కౌంట్లు (డిఫెన్సు సర్వీసులు) 1957 వ సంవత్సరపు ఆడిట్ రిపోర్టుకు సంబంధించిన అంశాలను పరిశీలించింది.

తాను ఇంతవరకు తూర్పు ఆసియా రాజ్యాలలో పర్యటించినందున పొందిన అనుభవాన్నిబట్టి ఈ దేశాలు అన్నింటికోసం ... రాజకీయంగా అమితంగా ఆందోళన కలుగుతున్నదని ఫెడరల్ జర్మనీ రిపబ్లిక్ ఆర్థిక వ్యవహారాల శాఖ మంత్రి ప్రొఫెసర్ లడ్విగ్ ఎర్హార్డ్ కొలంబోలో అన్నాడు.

ఆయుధ విసర్జన సమస్యల పరిశీలన

ఇండియా కృషి ఫలితంగా రాజకీయ సంఘంలో రాజీ తీర్మానం ఆమోదం

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 3—... 81 రాజ్యాలతో ... ఆయుధ విసర్జన ... [illegible]

ఆ నిర్ణయానుసారం ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వం కలిగివున్న 81 రాజ్యాలతో కమిషను ఏర్పాటు చేస్తారు. ఆ కమిషన్ అనేక ఉప సంఘాలుగా ఏర్పడి ఆయుధ విసర్జన సమస్యలను పరిశీలించడంలో ... బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు ... జరిగిన అనంతరం, రాజకీయ సంఘంలో ఓటింగ్‌కు రాగా, ... రాయబారాలు ... ఆ రెండు దేశాలు ... ఓటింగ్‌లో పాల్గొనలేదు.

ఇండియా ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్, యుగోస్లావియా ప్రతినిధి ... పాశ్చాత్య రాజ్యాలకు మధ్య సమాధానం కుదిర్చడానికి రాయబారాలు జరిపిన అనంతరం ఈ తీర్మానం చిత్తుప్రతి తయారు చేశారు. హిందూస్థాన్ కృషి ఫలితంగానే ఈ రాజీ ఒడంబడిక జరిగింది.

... కమిషను ... 1959 ప్రారంభంలో కమిషన్ తొలి సమావేశం జరుగుతుంది.

50 లక్షలు ఖరీదుచేసే బంగారపు కడ్డీలు

కరాచీలో దొరికిన వైనం

కరాచీ, నవంబర్ 3—50 లక్షల ... బంగారపు కడ్డీలు ... [illegible]

... 900 ... 50 లక్షల ఖరీదు చేసే బంగారపు కడ్డీలు దొరికాయి. ... అధికారులు ...

గత వారాంతంలో కరాచీ నుండి ... 700 తులాల బంగారాన్ని ... ఒక బ్రోకర్ ఈ కేసులో అరెస్టు చేయబడినారు.

జోర్డాన్‌నుంచి బ్రిటిష్ సేనల నిష్క్రమణ

కడపటి జట్టు పయనం

అమ్మాన్, నవంబర్ 2— జోర్డాన్ నుంచి వైదొలగిపోతున్న బ్రిటిష్ సేనలలో కట్టకడపటి జట్టు నేటి మధ్యాహ్నం ఎర్ర సముద్రపు రేవు అకాబా నుంచి నౌకలో బయలుదేరి వెళ్లినట్లు నేడిచటి బ్రిటిష్ రాయబారి కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి విశదం చేశాడు.

ఈ కడపటి జట్టు నిష్క్రమిస్తూ వుండగా హుస్సేన్ రాజువారికి స్వయంగా వీడ్కోలిచ్చారు. ఈ సైనికులలో కొంత తరుంది మూడు బ్రిటిష్ నౌకాదళ నౌకలలో ఏడెన్, మొంబాసాలకు బయలుదేరి వెళ్లారు. తక్కినవారు మరి మూడు నౌకలలో సైప్రస్‌కు బయలుదేరారు.

నేపాల్‌లో ఎన్నికల పోటీలు

ఖట్మండూ, నవంబర్ 2—నేపాల్ యునైటెడ్ డెమొక్రాటిక్ పార్టీ చెయిర్మన్, మాజీ ప్రధాని డాక్టర్ కె. ఐ. సింగ్ నేడిక్కడ విలేఖర్లతో మాట్లాడుతూ ఫిబ్రవరిలో నేపాల్‌లో ప్రప్రథమంగా జరుగనున్న ఎన్నికలలో మొత్తం 109 సీట్లలోను 75 సీట్లకు పోటీ చేయగలమని ప్రకటించారు. పూర్తిగా ... సంబంధించినప్పటికి తాము కమ్యూనిస్టులతో చేతులు కలుపుతామనేది జరగదని నొక్కి వక్కాణించారు.

నేపాల్ ఎన్నికలలో మొత్తం 11 పార్టీలు పోటీ చేస్తున్నాయి. కమ్యూనిస్టులు 60 సీట్లకు, నేపాలీ కాంగ్రెసు 90 సీట్లకు, గూర్ఖా పరిషత్తు 100 సీట్లకు పోటీ చేస్తున్నవి.

తప్పుడు ఆదాయం పన్ను లెక్కలు

ఏడేళ్లవరకు శిక్షకు పాకిస్తాన్‌లో ఉత్తరువు

కరాచీ, నవంబర్ 4—పాకిస్తాన్ ప్రభుత్వం గత రాత్రి కొత్త శాసనాన్ని ప్రకటించింది. ఆదాయం పన్నుకు సంబంధించిన రిటరన్సులలో తప్పుడు లెక్కలు వ్రాసేవారికి ఏడేళ్ళవరకు కఠిన శిక్ష విధించడానికి, దీనికి తోడు జరిమానా విధించడానికి కూడా ప్రభుత్వానికి అధికారం ఇవ్వబడింది.

పాకిస్తాన్‌లో సైనికశాసనం అమలులోనికి వచ్చిన తర్వాత జారీచేయబడిన శాసనాలలో ఇది 44 వది.

సెంట్రల్ రెవిన్యూ బోర్డు, గాని, దాని అనుమతి పొందిన మరొక అధికారిగాని పిర్యాదు చేస్తేనే గాని ఈ శాసనసంబంధ ఏ నేరాన్ని అయినా విచారించేందుకు న్యాయస్థానానికి అధికారం వుండదు.

ఇప్పటికే ఆదాయం పన్ను రిటరన్సు పంపిన వారికి ఈ శాసనం వర్తించదు.

ఇండోరునుంచి ... నెహ్రూ, కార్మికశాఖా మంత్రి శ్రీ గుల్జారిలాల్ నందాగారులు విమానంలో బయలుదేరి ... వెళ్లారు.

రష్యా అణ్వస్త్ర శక్తి

తిరిగి పాటవ పరీక్షల అనంతరం ఇనుమడించిందని ఖృశ్చెవ్ సూచన

మాస్కో, నవంబర్ 3— నెలరోజుల క్రితం తిరిగి అణ్వస్త్రపాటవ పరీక్షలను ప్రారంభించిన తర్వాత అణ్వస్త్రపాటవం అత్యంత అభివృద్ధి గాంచినదని రష్యా ప్రధాని నికిటా ఖృశ్చెవ్ నేడు ఇక్కడ అన్నాడు.

రష్యాలో ప్రస్తుతం పర్యటిస్తున్న పోలిష్ ప్రతినిధి వర్గానికి స్వాగత మివ్వడానికై లెనిన్‌గ్రాడ్ వెళ్ళిన రష్యా ప్రధాని ఖృశ్చెవ్ అక్కడ నేడు జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ పై విధంగా అన్నాడని సోవియట్ వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను శాశ్వతంగా నిలిపివేస్తూ పాశ్చాత్య రాజ్యాలతో ఒడంబడిక చేసుకొనవలెనని రష్యా చిత్తశుద్ధితో కోరుతున్నదని, ఈ సమస్యపై చిత్తశుద్ధితో ఒడంబడిక జరగాలని రష్యా వాంఛిస్తున్నదని కూడా రష్యా ప్రధాని అన్నాడు.

అయితే, బ్రిటన్, అమెరికాలు అణ్వస్త్ర పాటవ పరీక్షలను ఒక ఏడాదిపాటు మాత్రమే నిషేధించడానికి ఒప్పుకుంటున్నారని, ఇటీవల బ్రిటన్, అమెరికాలు ముమ్మరంగా ప్రారంభించిన అణ్వస్త్ర పాటవ పరీక్షల ఫలితాలను క్రోడీకరించుకొనడానికి బహుశా వాటికి ఏడాది వ్యవధి కావలసి వుంటుందని కూడా ఖృశ్చెవ్ అన్నాడు. బహుశా ఒక ఏడాది తర్వాత అణ్వస్త్ర పాటవ పరీక్షలను తిరిగి ప్రారంభించాలని బ్రిటన్, అమెరికాలు అభిప్రాయపడుతూ వుండవచ్చునని కూడా ఆయన అన్నాడు.

రష్యా ఈ సంవత్సరం ఆరంభంలో యాటం, హైడ్రోజన్ బాంబుల పరీక్షలను తనకై తానుగా విరమించి, ఆ సంగతి బహిరంగంగా ప్రకటించినప్పటికీ, అమెరికా, బ్రిటన్‌లు అణ్వస్త్ర పాటవ పరీక్షలను విరమించనందున, ఆ రెండింటి కంటె తను వెనకబడిపోకుండా జాగ్రత్తపడే నిమిత్తమే తిరిగి రష్యా అణ్వస్త్ర పాటవ పరీక్షలను ప్రారంభించక తప్పిందికాదని అన్నారు.

పోలెండ్ సంగతి ప్రస్తావించి, పోలెండ్, రష్యాల ప్రాథమిక లక్ష్యాలు ఒకటేనని, అవి శాంతియుతంగా మనగల్గడమేగాక, దృఢమైన స్నేహ సంబంధం కూడా వాటి మధ్య వృద్ధి గాంచడం అవసరమని వివరిస్తూ శ్రీ ఖృశ్చెవ్ ఇంకా ఇలా అన్నాడు:

"పోలెండ్, రష్యాలను విభజించే సమస్యలేవీ లేనేలేవు. పోలిష్ కామ్రేడ్ల అభిప్రాయాలకు విరుద్ధమైన అభిప్రాయాలను మనం కలిగి వుండగల సమస్యలేవీ కూడా లేనేలేవు.

"ఇకముందు కూడా పోలెండ్, రష్యాల మధ్య కంటకావృతమైన మార్గం ఏర్పడదని నేను విశ్వసిస్తున్నాను."

హైదరాబాద్, నవంబర్ 3— నవంబర్ 14 వ తేదీన ప్రధాని నెహ్రూ జన్మ దినోత్సవం సందర్భంలో విద్యాశాఖవారి ఆధ్వర్యాన ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో పిల్లల సమావేశం జరుగుతుంది. ఉదయం పది గంటలనుంచి సాంస్కృతిక ప్రదర్శనలు వుంటాయి. మధ్యాహ్నం 12 గంటలనుంచి ఐదు గంటలవరకు సేవా సమితివారి కార్యక్రమాలు వుంటాయి.

తాంబరం వైమానిక బల కేంద్రంలో స్నాతకోత్సవవిన్యాసం

మేజర్ జనరల్ కోచార్ చే వందన స్వీకారం

మద్రాసు, నవంబర్ 3—తాంబరం వైమానిక బల కేంద్రంలో వైమానికుల స్నాతకోత్సవ విన్యాసం యీ ఉదయం ఘనంగా జరిగింది. మద్రాసు, మైసూరు, కేరళ ప్రాంతీయ సైనిక దళవాయి, మేజర్ జనరల్ ఆర్. కె. కోచార్ సైనిక వందనం స్వీకరించారు.

వివిధ సాంకేతిక రంగాలలో ఉత్తమంగా శిక్షణ పొందినవారికి బహుమతులు పంచిపెట్టిన తర్వాత వారికి తన అభినందనలు తెలుపుతూ, మేజర్ జనరల్ కోచార్ యిలా అన్నారు: "వైమానికులు ప్రప్రథమంగా క్రమశిక్షణను అలవరచుకోవాలి. విన్యాసాలు చేసేటప్పుడే కాదు, తాము పనిలో వున్నంతకాలం క్రమశిక్షణను పాటించవలసిందే. అది మీ కెంతో లాభిస్తుంది. నేను మీకు చెప్ప దలచుకున్న రెండో సలహా కష్టించి పని చేయాలని. కష్టించి పనిచేయడంవల్ల ఎవరూ చచ్చిపోరని మావాళ్ళు ఎప్పుడూ చెబుతూ వుండేవారు. మీ రెక్కడున్నారనేదే, ఏం చేస్తున్నారనేదే ... శుద్ధిగా చేయాలని మాత్రం మరిచిపోకండి.

రక్షణ బలాలు నిర్వహించిన పాత్ర రోజరోజుకూ క్లిష్టమవుతోందని అంటూ, "మీరు స్వయంగా విమానాలను నడపకపోయినా, బాంబులు పడేయ్యకపోయినా, మీరులేనిదే విమానాలు ఎగరవు, బాంబులు పడవు. మీ సహాయ సహకారాలు లేని పైలట్ సాధ్యం జయప్రదం కాదు. ఆయన ఏకా, ఆయన ద్వారా విమాన బలానికీ, దేశానికీ బాధ్యతా పూర్వకంగా మీరు సేవ చేయాలి" అన్నారు మేజర్ జనరల్. అంతకుముందు శిక్షణ తరగతుల నివేదికను చదువుతూ, కొత్తగా చేరిన శిక్షణార్థులను వివిధ రంగాలలో అర్హులైన సాంకేతికులుగా తర్ఫీదు చేసేందుకు 18 మాసాలు పట్టిందని, ఆ తరువాత వారికి ఉన్నత శిక్షణ కూడా గడుపుతున్నారనీ, వైమానిక బలం స్టేషన్ కమాండర్ తెలియజేశారు.

వైమానికుల ప్రతిభా ప్రదర్శనంతో విన్యాసం పూర్తి అయింది. ఈ విన్యాసానికి యునైటెడ్ కింగ్‌డమ్ డిప్యూటీ హైకమీషనర్, డెన్మార్క్, బర్మా, ఫ్రెంచి దేశాల దౌత్య ప్రతినిధులు, ఉన్నత పౌర, సైనికోద్యోగులు హాజరయ్యారు.

మధురై—రామనాథపురం ... కొత్త రైలు మార్గాలను ... రైల్వే పరిపాలన శాఖను కోరింది.

ఇండో-పాక్ మంత్రుల సమావేశం జరగదట

—వార్తను ఖండిస్తూ కరాచీ ప్రకటన

కరాచీ, నవంబర్ 3—... ఇండో-పాకిస్తాన్ మంత్రుల సమావేశం ... పాకిస్తాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ... [illegible]

... ప్రధాని నూన్ ... నెహ్రూ—నూన్ సమావేశంలో ... ఈ వార్తలో ... వ్యవహారించబడింది.

ఇండో, పాక్ మంత్రుల సమావేశం ... పాకిస్తాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి నేడు అన్నారు.

విదేశ బ్యాంకులలోవున్న నిధులు

కరాచీ, నవంబర్ 3—విదేశాలకు చెందిన బ్యాంకులలో అక్రమంగా విదేశ ద్రవ్యమారకాన్ని నిల్వచేసుకొని వున్నవారందరూ, తామెంతెంత ఏయే బ్యాంకులలో దాచుకొని వున్నదీ డిసెంబర్ ఒకటవ తేదీలోగా ప్రభుత్వానికి తెలియబరిచి, ఆ నిధులను ప్రభుత్వానికి అప్పగించి తీరాలని పాకిస్తాన్ ప్రభుత్వం నేడు ఉత్తరువు చేసింది.

ఈ విధంగా తాము విదేశాల బ్యాంకులలో దాచుకున్న విదేశ ద్రవ్యమారకం వివరాలను ప్రభుత్వానికి తెలియజేయని వారి ఆస్తులన్నీ స్వాధీనపరుచుకొనడమేగాక, ఏడేళ్లవరకు శిక్షకు గురికాగలరని కూడా ఈ ఉత్తరువులో పాకిస్తాన్ ప్రభుత్వం హెచ్చరించింది.

లండన్‌లో మీర్జా

లండన్, నవంబర్ 3— పాకిస్తాన్ మాజీ ప్రెసిడెంట్ ఇస్కాందర్ మీర్జా నేడు కరాచీ నుండి అమ్స్టర్‌డామ్ మీదుగా విమానంలో ఇక్కడికి వచ్చారు. ఆయనతోపాటు ఆయన సతి కూడా ఇక్కడికి వచ్చింది.

విమానాశ్రయంవద్ద పత్రికా విలేకరులతో మాట్లాడ్డానికి మీర్జా నిరాకరించారు.

ఎయిర్‌పోర్ట్ కమాండెంట్ హాల్‌లో మీర్జా దంపతులు పది నిమిషాలసేపు వుండి, తర్వాత వెళ్లిపోయారు. విమానాశ్రయం వద్ద అదనంగా పోలీసు సిబ్బంది కాపలా వుంచబడింది.

భారతీయుల తరిమివేత

పాకిస్తాన్ సాకులు

కరాచీ, నవంబర్ 3—తూర్పు పాకిస్తాన్‌లోని ఖుల్నా పట్టణంలో వున్న ఒక జనుమునార మిల్లు నుండి దాదాపు 200 మంది భారతీయ కార్మికులు అక్టోబర్ 26 వ తేదీన తరిమివేయబడినారన్న వార్తలను పాకిస్తాన్ ప్రభుత్వం నేడు ఖండించింది.

భారతీయ కార్మికులు కోరినందునే వారు స్వదేశానికి పంపించబడినారని నేడు ప్రభుత్వం జారీచేసిన ప్రకటనలో పేర్కొనబడింది.

ఇలా పంపించబడిన భారతీయ కార్మికులను వారి సామానులను తీసికొని వెళ్ళనివ్వలేదనడం కూడా అసత్యమేనని ఈ ప్రకటనలో కలదు.

సక్రమమైన పాస్‌పోర్టులు గాని, వీసాలు గాని లేకుండా అనేకమంది భారతీయులు తూర్పు పాకిస్తాన్‌లో ప్రవేశించి, అక్కడ వుండిపోతున్నట్లు కనుగొనబడిందని, నానావిధాల అక్రమంగా పాకిస్తాన్‌లో ప్రవేశించినారన్న నేరంకింద ప్రాసిక్యూట్ చేసినారని, ఈ విధంగా 203 మంది కోర్టులో హాజరుపరచబడినారని, వారు నేరం చేసినట్లు ఒప్పుకొని ఇంటికి పంపించివేయవలసిందిగా కోరినారని, ఒక రోజు వారిని డిటెన్షన్‌లో వుంచి, వారి కోర్కె ప్రకారం వారి స్వగ్రామాలకు పంపించివేయడం జరిగిందని ఈ ప్రకటనలో కలదు.

వీరందరి వద్ద సక్రమమైన పాస్‌పోర్టులు కలవని, అయితే కాలపరిమితి దాటిపోయిందని, కాలపరిమితిని పెంచడానికి వారు దరఖాస్తులు పెట్టుకున్నారు నెల్లగొట్టబడినారని అక్టోబర్ 26 వ తేదీన వచ్చిన వార్తలలో కలదు.

బొంబాయి సరిహద్దు సత్యాగ్రహం

2 వ తేదీన మరి 24 మంది అరెస్

బెంగుళూరు, నవంబర్ 2—బొంబాయి సరిహద్దు సత్యాగ్రహం సందర్భంగా నేడు బెల్గాం, నిప్పాణి, ఖానాపూర్‌లలో మరి 24 మంది వలంటీర్లు అరెస్టయారు.

ప్రతిచోట పరిస్థితి ప్రశాంతంగా వున్నదని నేడు రాత్రి మైసూరు ప్రభుత్వ ప్రతినిధి "ఆంధ్రప్రభ" విలేకరికి తెలిపాడు.

ఖానాపూర్‌లో ఎవరూ అరెస్టు చేయబడలేదు.

నిన్న అన్ని కేంద్రాలలో అరెస్టయినవారు 48 మంది.

బెల్గాంలో ... వలంటీర్లు ముగ్గురుగా నినాదాలు చేసుకుంటూ షహీద్ పార్క్ ... మునిసిపల్ ప్రాంతంలోని ... లొంగిపోయారు.

ఖాల్కిలో నిరశన దీక్ష

కొల్హాపూర్, నవంబర్ 3—ఖాల్కిలో 24 మంది సమితి వలంటీర్లు మామల్తదార్ కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు. తర్వాత వారు మామల్తదార్ కార్యాలయం ముందు ... చేశారు. కాని పోలీసులు ఎవరినీ అరెస్టు చేయలేదని తెలుస్తున్నది.

నిన్న వలంటీర్లకు నాయకత్వం వహించిన శ్రీ కేశవరావ్ జాదవ్ (ఎం. ఎల్. ఎ.) నిరశన దీక్ష ప్రారంభించాడని వార్తలు వస్తున్నాయి.

సహకార శాస్త్రంలో ఆచార్య పీఠం

ఆంధ్ర యూనివర్శిటీలో ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 3—ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సహకార శాస్త్రంలో ఒక ఆచార్య పీఠాన్ని ఏర్పాటుచేసి, ... సహకార సంఘాల ... శ్రీ కె. ... ఆ పదవికి ఆహ్వానించాలని నిర్ణయించారు.

సహకార సంఘాల జాయింటు రిజిస్ట్రారు శ్రీ జి. చంద్రశేఖరం గారు ... సహకార వారోత్సవం సభలో ప్రసంగిస్తూ ఈ సంగతిని వెల్లడించారు. యువకులు, విద్యార్థులు సహకార భావాలను కలిగివుండడం అవసరమని, అందుకు అవసరంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు ఈ ఏర్పాటు చేయడం సముచితంగా వుందని చెప్పారు కూడా. పాఠశాలలు, కాలేజీలు కూడా సహకార భావాల వ్యాప్తికి తోడ్పడాలని కోరారు. ఈ సందర్భంలోనే అనంతపురం స్కూళ్ళు, కాలేజీలతో సహకార బ్యాంకిని చేయవచ్చు కూడా అని ప్రసంగించారు. కార్మికుల రాష్ట్రాలకు, సహకార సంఘాల నిబంధనలను కూడా పెంచి, అవి సమర్థతతో పనిచేయడానికి వీలు కలిగించాలని కూడా సూచించారు.

బద్రూకా కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ కె. అనంతరామన్‌గారు, శ్రీ జి. వెంకటస్వామి(ఎం.ఎల్.ఏ.) గారు కూడా ప్రసంగించారు.

సభకు అధ్యక్షత వహించిన లా కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ జి. సి. వి. సుబ్బారావుగారు, సోషలిస్టు సమాజ స్థాపన లక్ష్యానికి అనువుగా రాష్ట్రాలన్నీ ముమ్మరంగా ... వివరించారు. హైదరాబాద్ సెంట్రల్—కోఆపరేటివ్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ మాధవరావు అన్వారీ అభినందనాలు తెలియజేశారు.

కులాల నిర్మూలనకు భావ విప్లవం

మంత్రి శ్రీ జగ్‌జీవనరాం సూచనలు

కాన్పూర్, నవంబర్ 2—రైల్వే మంత్రి శ్రీ జగ్‌జీవనరాం నేడిచట హరిజన సభలో ప్రసంగిస్తూ, కుల వ్యవస్థ, దానితో అంతర్భాగంగా వున్న అస్పృశ్యత పూర్తిగా నిర్మూలించడం దేశం పునాదులనుంచి బలపడడానికి అవసరమని, కనుక ప్రతిఒక్కరూ ఇందులో తమ బాధ్యత కూడా కలదని భావించి కృషిచేయాలని కోరారు.

అస్పృశ్యత అనేది కేవలం అస్పృశ్యులుగా పరిగణించబడుతున్న వారి సమస్య మాత్రమే కాదని, అది జాతీయ సమస్య అని, ఇంకా మాట్లాడితే మానవజాతి మొత్తం సమస్య అని అన్నారు. ఇలా విశాలమైన దృక్పథం వున్నప్పుడే సమస్య నిజస్వరూపం పూర్తిగా అవగాహనం కాగలదని, సముచిత పరిష్కారం మార్గం కూడా కానరాగలదని చెప్పారు.

సమానమైన ప్రతిపత్తికోసం నిరంతరం పోరాటం కొనసాగించాలని, అయితే హరిజనులు ఇలా చేయడంలో పగ తీర్చుకోవడం, దుర్బుద్ధిని కలిగివుండడం, ఇతరులను తమ స్థాయికి కుంగదీయాలనే ధోరణి తగదని కూడా శ్రీ జగ్‌జీవనరాం చెప్పారు. హరిజనులు స్వశక్తిమీద ఆధారపడి, తమ ప్రతిపత్తిని పెంచుకోవడానికి, తమ వాదన సహేతుకమైనదని నమ్ముతూ పోరాటంలో ముందుభాగాన నిలబడినప్పుడు, అంతిమ విజయం తమదే కాగలదని వివరించారు.

అస్పృశ్యతను పూర్తిగా నిర్మూలించడానికిగాను హరిజనులు, తదితరులు కూడా సమాజంలో మానసికమైన విప్లవం తీసుకురావాలని, భావ ధోరణిలోనే మార్పులు కలిగించాలని, తద్వారా జాతిలోనే మార్పులు కలిగించాలని, తద్వారా జాతిలో మానవత్వాన్ని, సహభావాన్ని పెంపొందించాలని కోరారు.

కులాలు, అస్పృశ్యత అనేవి అధికారంతోను, ... అంతస్తులతోను ... కొందరి స్వార్థంవల్ల ఏర్పడినవని, ... గతించిపోయినా ఇప్పుడు కూడా తమ ఆధిక్యతను నిలుపుకొనడానికి ఆచారాలను, సంప్రదాయాలను అడ్డుపెట్టుకోవాలని చూస్తున్నారని వివరించారు. ఈవిధంగా శాసనాల నిర్మాణంలో కూడా తమ ప్రయోజనాలను నిలబెట్టుకొనడానికి అనువుగా తమ పలుకుబడిని వినియోగించే స్వప్రయోజనపరులు కలిగిన వర్గాలు అనేకం కలవని అన్నారు. ఇంతవరకు ఏలికలు తీసుకురావడానికి ఉపయోగపడిన శాసనాలస్థానే ఆ ఏలికలను తొలగించడానికి ఉపయోగపడగల శాసనాలను తప్పక చేయాలని చెప్పారు. ఇందుకు ఉదాహరణగా ఆస్తి హక్కుకు సంబంధించిన సిద్ధాంతాన్ని ఉదాహరిస్తూ, ఒకే కులానికి చెందిన వారసులకే ఆస్తి వారి సంతానానికి సంక్రమించవలెననేది ... కులవ్యవస్థ బలపడుతున్నదని చెప్పారు. ... వారి పిల్లలకు ఆస్తి సంక్రమించగలవనే శాసనం చేసినప్పుడు కుల వ్యవస్థ ... నిర్మూలనం కాగలదని వివరించారు. ఇది తీవ్రమైన చర్య అయినా సహేతుకమైనదే అని అన్నారు. అయితే, ఇందుకు జరిగే శాసనం క్రమక్రమంగా జరగాలని కోరారు కూడా.

హైదరాబాద్, నవంబర్ 3—1958 సెప్టెంబరు నెలలో 1092 మంది మగపిల్లలు, 1104 మంది ఆడపిల్లలు జన్మించారని 441 మంది మగవాళ్లు 407 మంది ఆడవాళ్లు మరణించారని హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనువారు లెక్కలు వేశారు. జననాల ... నూటికి 88.50 గాను, ... నూటికి 34.80 గాను, శిశు మరణాలు నూటికి 35.07 గాను వున్నాయి.

మధ్య తరహా రేవుల అభివృద్ధికి కమిటీ నియామకం

... మధ్యతరహా రేవుల ... కమిటీని నియమించింది. ... [illegible]

... కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖలో ... వ్యవహార సలహాదారు, ... కార్యదర్శి అయిన శ్రీ ... కమిటీకి అధ్యక్షులు. ఇతర సభ్యుల పేర్లు:

శ్రీ కె. పి. రంగనాథన్ (కేంద్ర రవాణా శాఖలో ఉప కార్యదర్శి).

శ్రీ డి. కౌండిన్య (కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖలో సంయుక్త కార్యదర్శి).

రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు.

శ్రీ కె. ఎస్. శ్రీనివాసన్ (మద్రాసు పోర్ట్ ట్రస్టు చీఫ్ ఇంజనీరు).

శ్రీ ఎం. ఎస్. వెంకటరామన్ (కొచ్చిన్ రేవు ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు).

శ్రీ హెచ్. పి. ఓజా (బొంబాయి రాష్ట్ర ప్రిన్సిపల్ పోర్ట్ ఆఫీసరు, ఇంజనీరు).

కెప్టెన్ ఎం. ఎస్. అద్వానీ (మైసూరు రాష్ట్ర ఆఫీసరు).

శ్రీ పి. శంకున్ని (... పోర్ట్ ఆఫీసరు).

శ్రీ ఎల్. వి. పట్టి (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోర్ట్ ఆఫీసరు).

శ్రీ జె. మాధవన్ ఐ. ఏ. ఎస్. (కేరళ ప్రభుత్వానికి కార్యదర్శి),

డాక్టర్ హెచ్. బి. మొహంతి (పరదీప్ రేవు కమిషనరు, ... ఒరిస్సా ప్రభుత్వానికి అదనపు కార్యదర్శి).

శ్రీ ఎస్. ఎల్. షాజీ (నౌకా వ్యాపారుల బొంబాయి ప్రతినిధి).

శ్రీ బి. బి. చాకో (కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖలో స్పెషల్ డ్యూటీ ఆఫీసరు—(చిన్న రేవులు).

శ్రీ చాకోయే యీ కమిటీకి కార్యదర్శిగా వుంటారు.

1959 జూలై లోగా యీ కమిటీ తన సిఫార్సులను సమర్పించవలసి ఉంది.

పారిశ్రామిక వివాదాల చట్టానికి మూడు సవరణలను త్వరలోనే పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించనున్నదని, సోమవారంనాడు మద్రాసు అసెంబ్లీలో కార్మిక శాఖా మంత్రి శ్రీ భక్తవత్సలంగారు ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు.

ఆగ్నేయ రైల్వే

అమ్మకం నోటీసు

... KURI ... 27—6—57 ... [illegible]

... 27—11—58 ... 8 గం. ... [illegible]

సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు

1950 మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు ఆక్టు 51 (3) సెక్షన్ క్రింద నోటీసు. ... 27—9—58 తేదీ జరిగిన సమావేశంలో మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంటు కొరకు ట్రస్టు బోర్డు వారిచే ... ఆమోదింపబడిన ... 1950 మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు ఆక్టు 51 (1) సెక్షన్ ననుసరించి ప్రభుత్వమునకు పంపబడినది.

షెడ్యూలు

హామిల్టన్ బ్రిడ్జి ఏరియా స్కీమ్ ఇంప్రూవ్‌మెంటు స్కీము.

సరిహద్దులు:

ఉత్తరం :	ముత్తయ్య మొదలి వీధి, ఆర్. ఎస్. నం. 787, ఆర్.ఎస్. నం.745/2, 5, 6, 10, 14, 20, 25 మరియు 758
తూర్పు :	ఆర్. ఎస్. నం. 825/1, 829, 832
దక్షిణం :	బాయర్స్ రోడ్డు
పడమర :	ముత్తయ్య మొదలి వీధి, ఆర్. ఎస్. నం. 790 మరియు వెంకటాచల మొదలి వీధి.

మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు బోర్డు తరపున నాచే ప్రకటింపబడినది.

(Capt.) D. Gnanaolivu, I.A.S., CHAIRMAN.

రెడ్డి అండ్ కో. స్థాపితము 1920 రిజిష్టర్డు
శ్రీకృష్ణాశ్రమము గోపాలపురం P.O. తూర్పుగోదావరిజిల్లా
బొల్లి, మేహపొడ, చర్మ,సుఖ,వ్యాధులకు,గ్యారంటీ చికిత్స
కేటలాగు సలహా ఉచితం



స్టాకులో ఉన్నవి ఉత్తమ తరగతి మాంగనీస్ ఉక్కువి

బిగించినటి మరియు ఊగునటి జాలు. పార్కర్, పెగసస్, గుడ్విన్, హెడ్‌ఫీల్డు, బాక్సర్, థామస్ ఫాస్టర్, ఫియరెంటిని, యూనివర్సల్, గ్రుయెండ్లర్, మార్స్డెన్, వింగెట్, గ్రెటేరీ స్టోన్‌క్రషర్లకు మరియు గ్రాన్యులేటర్లకు, ఏ ఇతర మెషినులకు గాని శాంపిల్సు పంపిన జాలుచేసి ఇవ్వబడును. వివరములకు:

GENERAL MACHINERY & ELECTRICAL STORES PRIVATE LTD.,
138, Canning Street, CALCUTTA.



మీ డబ్బుకు ఉత్తమమైన ప్రతిఫలం

... CB 95 ... [illegible]

సిల్వర్ ఎక్సైడ్ IS 395

ఇతర ... ఇది ఇంకా ... పని చేస్తుంది.

... మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు స్టేట్లకు డిస్ట్రిబ్యూటర్లు: జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు-2.

బ్రాంచీలు: ... సికింద్రాబాద్.

EBIC-9

సంగ్రహ ప్రకటనలు

శంకర్ బెడ్షీట్లు

వివిధ డిజైనులలో పలువిధ సైజులలోను ... కోరుకుము. ఆర్. ఎస్. రామయ్యర్, షెట్టి ..., నెం. 7, మైనా తెప్పకుళం, ... గేట్, మధుర.

ఉబ్బసము

శ్రీకరీల ఉబ్బసనివారణ విభూతి, 26-11-58 ... సేవించుటవలన ఉబ్బసము, రొమ్ము పడిసెము, దగ్గు, శ్వాసదిబ్బెడు ... పూర్తిగా ఆయాసపోవుటను నివారించును. ... వ్రాయండి Manager, Shri Mahatma Naga Baba Ayurvedashram P.O., CHITRAKOT, U.P.

టెండరు నోటీసు

వణుదుర్రు పంచాయితీ

కృష్ణా జిల్లా కైకలూరు తాలూకా వణుదుర్రు పంచాయితీలో ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకుగాను సీలు వేసిన టెండర్లు 26—11—58 వ తేదీ సా. 4 గం. వరకు పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడును. టెండర్లు అదే దినము సా. 4—15 గం. లకు తెరవబడును. నూటికి రు. 5/—లు డిపాజిట్టు కట్టి టెండర్లు పంపుకోవలెను. పూర్తి వివరములు పంచాయితీ ఆఫీసులో తెలుసుకొనవలెను.

1. రోడ్ సైడ్ ఛానల్ 0/0—1 లో పెంతెన కట్టుటకు
   ఎస్టిమేటు మొత్తం రు. 5,000/—
2. బి. ఎస్. డి కాల్వలో 214 రు పుంతకు ఎదురుగా మెట్లు కట్టుటకు
   ఎస్టిమేటు మొత్తం రు. 250/—
3. బి. ఎస్. డి. కాల్వలో బ్రిడ్జి ప్రక్కను మెట్లు కట్టుటకు
   ఎస్టిమేటు మొత్తం రు. 250/—
4. బి. ఎస్. డి. కాల్వలో శివాలయం దగ్గర మెట్లు కట్టుటకు
   ఎస్టిమేటు మొత్తం రు. 250/—
5. కలాలీల బజారులో సిమెంటువరల నుయ్యి కట్టుటకు
   ఎస్టిమేటు మొత్తం రు. 275/—
6. 219/12 లో సిమెంటు వరల నుయ్యి కట్టుటకు
   ఎస్టిమేటు మొత్తం రు. 275/—
7. బాదవ బోదెకు ఘంటేశ్వరం రోడ్డు వద్ద 4 అ. సిమెంటు తూములు పెట్టుటకు
   ఎస్టిమేటు మొత్తం రు. 500/—
8. బాదవ బోదెకు ఘంటేశ్వరం రోడ్డు వద్ద వెంకమ్మగారి చెర్వు దగ్గర 4 అ. సిమెంటు తూములు పెట్టుటకు
   ఎస్టిమేటు మొత్తం రు. 500/—
9. నాగయ్యగారి చెర్వు నుంచి పంది కాల్వ వరకు రోడ్డు మరమ్మతుకు
   ఎస్టిమేటు మొత్తం రు. 500/—
10. బి. ఎస్. డి. ఛానల్ నుండి తిరుగు తూము వరకు రోడ్డు మరమ్మతుకు
    ఎస్టిమేటు మొత్తం రు. 275/—
11. ఆది ఆంధ్ర చెర్వు నుండి పెద్ద కాల్వ వరకు పుంతలో రోడ్డు పోయుటకు
    ఎస్టిమేటు మొత్తం రు. 350/—
12. పంచాయతి ఆఫీసు స్థలం బరంతు చేయుటకు
    ఎస్టిమేటు మొత్తం రు. 475/—
13. బ్రిడ్జి నుండి ఘంటేశ్వరం వెళ్లే రోడ్డు మరమ్మతుకు
    ఎస్టిమేటు మొత్తం రు. 130/—
14. రామాలయం నుండి పెద్ద కాల్వ వరకు రోడ్డు మరమ్మతు
    ఎస్టిమేటు మొత్తం రు. 500/—
15. 214 రు కలాలీల వీధిలో రోడ్డు మరమ్మతు
    ఎస్టిమేటు మొత్తం రు. 400/—
16. ఆది ఆంధ్ర చెరువు నుంచి కోరుకొల్లు రోడ్డు వరకు రోడ్డు మరమ్మతు
    ఎస్టిమేటు మొత్తం రు. 400/—

(సం) వాడపల్లి లక్ష్మణరావు, ప్రెసిడెంటు

సీమపందుల అమ్మకం

మా ఫారంలో లభించిన యార్క్‌షైర్ జాతి సీమపందులు అన్ని సైజులలో కలవు. ... గాని, పిల్లలుగాని ... ధరలకు ఇవ్వబడును. యం. వెంకయ్య, బిట్రగుంట.

ప్రకటన

ఉద్యోగం లేని వారు 100 జపానీస్ స్మాల్ స్కేల్ కాటేజి ఇండస్ట్రీస్ బుక్కు చదవండి. రు. 8/—(జాబులు ఇంగ్లీషులో వ్రాయండి)
K. MANUBHAI & CO., Anand (KD)

ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజీ, మచిలీపట్నం. ప్రభుత్వమువారిచే B.E, డిగ్రీకు సమానముగా రికగ్నయిజుకాబడిన A.M.I.E. పరీక్షలన్నింటికి అనగా STUDENTSHIP, A.M.I.E. SEC. A & Sec B., (సివిల్, మెకానికల్) పరీక్షలకు అనుభవశాలురను, ఉన్నత విద్యార్హతలునుగల ఇంజనీర్లు ప్రొఫెసర్లచేనుంచి శిక్షణ, ఎప్రెంటిస్‌షిప్, ప్రాక్టికల్ ట్రెయినింగ్ ఇవ్వబడుచున్న కాలేజి ఆంధ్రప్రదేశ్‌లో ఇది ఒక్కటియే. పి. యు. సి., ఇంటర్, బి. ఏ., బి. ఎస్‌సి. లు చదివినవారు 4, 3, 2 సం.లలో కోర్సు ముగించగలరు. సెప్టెంబరు పరీక్షలలో పాస్ ఐనవారి కొరకు ప్రత్యేక కోర్సు 12—11—58 నుండి ప్రారంభము. మా ఉపాధ్యాయవర్గమే మీయొక్క విజయమునకు గ్యారంటీ. ప్రిన్సిపాల్‌కు వ్రాసిన వివరములు ఉచితముగా పంపబడును.

ఎస్. టి. జ్ఞానప్రకాశం, M.E., A.M.I.E., ప్రిన్సిపాల్,
... టెండింగ్ ఇంజనీయరు.

కావలెను

వ్యాపార అనుభవము కలిగి, సిగరెట్లు, మందులు మొదలగు వాటి సేల్సు ఆర్గనైజ్ చేయ సమర్థులైన వారు విజయవాడలో నివసించుచూ మా ప్రతినిధిగా పని చేయుటకు వెంటనే కావలెను. రు. 150/—లు జీతము మీద కావలెను. రు. 500 —లు ధరావతూ, రు. 3,000/—లకు ఫెడలిటీ బాండు ఇవ్వ గల్గిన వారు మాత్రమే దరఖాస్తులు పంపవలెను. ఇంటర్వ్యూకి వారి స్వంత ఖర్చుపై హైదరాబాద్ రావలెను. అనుభవం, యోగ్యతలు, వయస్సు రెఫరెన్సులు తెల్పుచూ ఈ నెల 8 వ తారీఖు లోపుగా చేరునట్లు దరఖాస్తులు పంపవలెను.

జనతా ఏజెన్సీస్, గన్ ఫౌండ్రి, హైదరాబాద్—1.

టెండరు నోటీసు

ది గుంటూరు మార్కెట్ కమిటీ, గుంటూరు. వేరుశనగ ... చేసే నార సంచులు, వివిధ మిల్లులలో తయారైనవి, డి. డబ్ల్యు. 40"×28" సైజులు, ఇతర సైజులలో 10,000 నారసంచులు సప్లయి చేయుటకు 12—11—1958 వ తేదీ మ. 3 గం. వరకు ఈ ఆఫీసులో సీల్డు టెండర్లు తీసుకొనబడును. సకాలములో అందిన టెండర్లు అదే రోజు సా. 4 గం. లు, 5 గం. లు మధ్య తెరువబడును. ప్రతి టెండరుదారుడు రు. 200/—లు డిపాజిట్టుగా గుంటూరులోని స్టేటు బ్యాంకిలోగాని, జిల్లాలోని ఏ గవర్నమెంటు ట్రెజరీలోగాని "డిపాజిట్ ఆఫ్ లోకల్ ఫండ్స్ — అదర్ ఫండ్స్ — అదర్ మిసలేనియస్ ఫండ్స్ — మార్కెట్ కమిటీ ఫండ్స్" అనే క్రెడిట్ హెడ్‌లో కట్టించి, సదరు చలానా టెండరుతో జతపరిచి పంపవలెను. టెండర్లతో పాటు ఆయా రకాలకు సంబంధించిన శాంపిల్ సంచులు కూడ పంపవలెను. టెండరుకు సంబంధించిన అన్ని వివరాలు మార్కెట్ కమిటీ ఆఫీసు పనిచేయు రోజులలో ఉదయం 10—30 గం. ల లగాయితు సా. 5 గం. వరకు ఉచితముగా పొందవచ్చును. లేదా పోస్టు ద్వారా తెప్పించుకోవచ్చును.

... సీరారెడ్డి, ఛైర్మన్,
గుంటూరు మార్కెట్ కమిటి, గుంటూరు.
గుంటూరు, 31—10—1958.

ప్రమాదము

[illegible]

టుగాన్‌తో మీ గృహమును కాపాడుకోండి.

ప్రకటన

సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు

1950 సంవత్సరపు మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు ఆక్టుయొక్క 47 సెక్షన్ క్రింద ప్రకటన.

స్టేట్ గవర్నమెంట్ యొక్క స్థలంలో [illegible] వారి నివాస గృహముల వసతి స్కీము.

ఇందు మూలమున తెలియపరచునది [illegible] సిగువ షెడ్యూలు దాఖలా [illegible] మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టుల బోర్డు వారు ఒక నివాస గృహముల వసతి స్కీమును తయారుచేసి యున్నారు.

2. దిగువ డాక్యుమెంట్లతో సహా స్కీమును గురించిన అన్ని వివరములు మద్రాసు—15, నెం. 33, మౌంట్‌రోడ్డు, నందలి బోర్డు ఆఫీసులో పని దినములలో, ఏ దినమున నైనను ఆఫీసు వేళలలో (ఉ. 11 గం. ల నుండి సా. 5 గం. ల వరకు) ఉచితముగా చూచుకొనవచ్చును.

1. స్కీముయొక్క డ్రాఫ్ట్ క్లాజులు.
2. స్కీములో చేరిన ఏరియా పటము. (సందవనం ఎక్స్‌టెన్షన్ కంబైండ్ స్టేట్ మరియు నివాస గృహముల వసతి స్కీము పటము, ఇది ఒకటే) ప్లాన్ నెం. 1.
3. బిల్డింగుల ఉపక్షేత్రాలు (5 సెం.లు) —ప్లాన్ నెం. 111.
3. పై (1) నుండి (3) ఐటములలో తెలిపిన డాక్యుమెంట్ల కాపీలు నగదుగా రు. 9/- చెల్లించి బోర్డ్ చైర్మన్ వద్ద నుండి పొందవచ్చును. నెం. 2 ప్లాన్ కాపీలు కూడా (సందవనం ఎక్స్‌టెన్షన్ స్టేట్ మరియు నివాస గృహముల వసతి స్కీము. లే-ఔట్ ప్లాన్, ఇదీ ఒక్కటే) నగదుగా రు. 2/- చెల్లించి చైర్మన్‌గారి వద్ద నుండి పొందవచ్చును.
4. స్కీములో తెల్పబడిన ప్రతిపాదనకు ఏమైనా ఆక్షేపణలు వున్నయెడల, అవి 1958 డిసెంబరు 12 వ తేదీసాని లేదా అంతకు ముందుగా గాని చైర్మన్ గారికి [illegible] బడును.

షెడ్యూలు :

ఏరియా సరిహద్దులు :

ఉత్తరం : లామియర్స్ రోడ్డు.

తూర్పు : ఆర్. యస్. నెం. 3884 భాగము, మరియు మైలాపూర్ ఆర్. యస్. నెం. 3886.

దక్షిణం : ఆర్. యస్. నం. 3886, మరియు అడయార్ నది.

పడమర : ఆర్. యస్. నెం. 3888 కాలవ.

మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టుల బోర్డు తరఫున నాచే ప్రకటించబడినది.

(Capt.) D. Gnanaolivu, I.A.S.,
CHAIRMAN.

నం. 33, మౌంట్‌రోడ్డు, సైదాపేట,
మద్రాసు—15. 4—10—1958.

రేడియో

(నవంబరు 6, గురువారం)

విజయవాడ : 307.1 మీటర్లలో [illegible] 6-30 [illegible]; 6-35 [illegible] 6-40 [illegible] 7-0 [illegible]; 7-15 [illegible] 7-31 [illegible] 8-0 [illegible]; 8-30 [illegible] (తిరుచ్చి నుండి రిలే); మధ్యాహ్నం : 1-0 మహిళా మండలి (మద్రాసు నుండి రిలే); 1-30 (తె); 1-40 (హిం. వా); 2-0 వాతావరణసూచన; సాయంత్రం : 3-0 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు : [illegible]; 3-30 (న్యూ. తె); 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే); 6-0 స్వాగతం [illegible]; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్తుల కార్యక్రమం—విశేషాలేమిటి? [illegible]; వ్యవసాయదారులకు — వ్యవసాయ [illegible] — [illegible]; ఆరోగ్య విషయము [illegible] రోతల ఉత్తరాలకు జవాబులు; ప్రకటనలు, వాతావరణం; 7-0 (ఆ. వా); 7-15 (గ్రామస్తుల కార్యక్రమం - (న్యూ. తె); 7-30 సంగీత సమ్మేళన్ - తంజావూర్ ఎస్. త్యాగరాజన్ (తిరుచ్చి నుండి రిలే); 8-30 రేడియో న్యూస్ రీల్; 8 40 సంగీత సమ్మేళన్ - తంజావూర్ ఎస్. త్యాగరాజన్ (తిరుచ్చి నుండి రిలే); 9-0 (ఆం. వా); 9-15 (న్యూ. తె); 9-30 భద్రాచల-డాక్యుమెంటరీ చిత్రము; 10-0 సంగీత సమ్మేళన్ - వి. దొరైస్వామి అయ్యంగార్ : వీణ (బెంగుళూర్ నుండి రిలే); 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 7-30 మాయూరం ఎస్. రాజం : గాత్రం, మాయూరం వి. ఆర్. గోవిందరాజపిళ్ళై : [illegible] మైలాట్టూర్ ఎస్. రామచంద్రన్ : మృదంగం; మధ్యాహ్నం : 1-0 మహిళా మండలి—జోలపాటలు; వెనుకబడిన జాతుల వినోదాలు : (ప్రకాశం, జొమ్మలకొలువులు — ప్రసంగం : జి. లక్ష్మీకాంతమ్మ; ఆరోగ్యసూత్రాలు : స్త్రీల జబ్బులు - ప్రసంగం : కె. ఏ. దేవ; 'అమ్మతోకలిసే బుజ్జపాప'; మంగళం; 1-30 (తె); 1-40 (హిం. వా); 1-50 (తె); 2-40 వాతావరణసూచన; సాయంత్రం : 5-30 పి.ఎస్. గోవిందస్వామి పిళ్ళై : నాదస్వరం; 7-30 తంజావూర్ ఎస్ త్యాగరాజన్ : (గా), లాల్‌గుడి జి. జయరామన్ : వయొలిన్, పళని సుబ్రహ్మణ్యపిళ్ళై : మృదంగం; 9-0 (న్యూ. తె); 10-0 వి. దొరైస్వామి అయ్యంగార్ : వీణ, మైసూర్ టి. చౌడయ్య : వయొలిన్; అయ్యామణి అయ్యర్ : మృదంగం (బెంగుళూర్ నుండి రిలే); 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 వాద్య సంగీతం నిలయ విద్వాంసులు; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం : 1-0 (తె); 1-30 (ఆం. వా); 1-40 (తె); 1-50 (తె. వా); 2-0 (తె); సాయంత్రం : 5-30 (తె); 5-50 స్వానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-25 వి. వంజాళం; 7-0 (తె. వా); 7-15 (తె); 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుండి రిలే); 9-0 (ఆం. వా); 9-15 స్పోర్ట్స్ రివ్యూ; 9-30 భద్రాచల డాక్యుమెంటరీ చిత్రము (విజయవాడ నుండి రిలే); 11-0 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఏ): 405.4 మీ॥ ఉ॥ [illegible] 7-30 (తె); 6-35 [illegible] 6-40 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే); 8-15 (హిం. వా); 8-30 హిందుస్థానీ [illegible]; మధ్యాహ్నం : 12-30 (తె); 1-0 [illegible] (ఉ); 1-30 (తె); 2-0 (తె); 2-10 (ఇం. వా); 2-20 [illegible]; [illegible]; 4-15 [illegible]; సాయంత్రం : 5-0 [illegible]; 7-15 [illegible] (ఉ); 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుండి రిలే); 8-45 (న్యూ. తె); 9-15 (ఉ. వా); 9-30 రేడియో సంగీత సమ్మేళన్ (ఢిల్లీ నుండి రిలే); 11-0 [illegible]; 11-15 రేడియో సంగీత సమ్మేళన్ (ఢిల్లీ నుండి రిలే); 11-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ॥ ఉ॥ 7-0 (తె. వా); 7-15 సంగీత [illegible] (విజయవాడ నుండి రిలే); 7-30 రేడియో సంగీత సమ్మేళన్ (తిరుచ్చి నుండి రిలే); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం : 1-0 [illegible]; [illegible] 1-50 [illegible] 2-10 (తె); 2-20 [illegible]; [illegible] 3-0 (విజయవాడ రిలే); 3-30 [illegible]; 3-45 [illegible]; [illegible]; 4-15 వాతావరణ సూచన; సాయంత్రం : 6-00 ప్రాంతీయ వార్తలు; 6-15 [illegible], 7-0 (తె. వా); 7-15 [illegible] 7-30 (తిరుచ్చి నుండి రిలే), 9-0 (ఆం. వా), 9-15 (న్యూ. తె); 9-30 బెంగుళూరు నుండి రిలే 11-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సోషలిస్టుపార్టీలో చీలికలు

శ్రీ పి. వి. జి. రాజుపై క్రమ శిక్షణా చర్యకు విశాఖపట్నం జిల్లా సోషలిస్టుల సూచన

హైదరాబాద్, నవంబర్ 3—ఆంధ్ర ప్రదేశ్ సోషలిస్టు పార్టీ నాయకుడైన [illegible] శ్రీ [illegible] "[illegible] పోతున్నారు" [illegible] క్రమశిక్షణ చర్య తీసుకోవాలని [illegible] పార్టీ కార్యవర్గానికి [illegible] కోరారు.

ఆయన నేడిక్కడ [illegible] పార్టీలో కొందరు [illegible] ప్రకటన ఏమియు [illegible] "[illegible] పార్టీ నుండి కూడా ఇలాగే [illegible] పోయినట్లయితే [illegible] సోషలిస్టు పార్టీకి ప్రమాదం వుంది" అని హెచ్చరించారు.

క్రమశిక్షణ [illegible] పార్టీ [illegible] ఆయన అన్నారు. పార్టీ నాయకులలో కొందరు [illegible] అధికారాన్ని [illegible] ఉన్నాయని అన్నారు.

ఇదివరలో అర్థంలేకుండా తీసుకున్న శిక్షణ [illegible] పార్టీతో యున్నాను పార్లమెంటులోని సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ పి. వి. జి. రాజుగారిమీద కూడా చర్యతీసుకొనే ప్రయత్నాలు జరిగిన ఉదాహరణ సూచి "ఇలాంటి వ్యవహారం జరిగితే" అందుకు తగిన ఫలితాలను, అందులో ఆంధ్రప్రదేశ్ పార్టీకి సంబంధించిన [illegible] కేంద్ర నాయకత్వాన్ని శ్రీ [illegible] హెచ్చరించారు.

డాక్టర్ రామమనోహర లోహియాను శ్రీ జయప్రకాశ్ నారాయణకు [illegible] సమావేశంలో [illegible] పార్టీలో అనైక్యతకు పునాదులు ఏర్పడినవని, సోషలిస్టు [illegible] కొందరు హృదయపూర్వకంగా డాక్టర్ లోహియాతోను, ఆయన సిద్ధాంతాలతోను సోషలిస్టు పార్టీ నియమాలను, కార్యక్రమాలను, విధానాలను ప్రజాసోషలిస్టు పార్టీ ఆమోదించేవరకు [illegible] ఏకీభవించలేకపోతున్నారని కూడా వెల్లడించారు. ప్రజా-సోషలిస్టు పార్టీ [illegible] "ఇంకా సమావేశానికి [illegible] లేదని" కూడా శ్రీ [illegible] ఈ సందర్భంలో ప్రకటిస్తూ ఏలాంటి సమష్టి సమావేశానికైనా [illegible] "ప్రజా స్వామ్య విరుద్ధం మాత్రమే కాక [illegible]" అని వ్యాఖ్యానించారు.

అనాదినుంచి నేటివరకు పార్టీలో [illegible] నానాటికి పెరిగిపోతున్నవని, అందువల్ల ఒక పక్షం "దెబ్బతిన్న తమ ఆత్మవిశ్వాసాన్ని పునరుద్ధరించుకొనటానికినూ" మరొకపక్షం [illegible] ప్రయోగించటంతో [illegible] విమర్శించారు. [illegible] పార్టీ కార్యకర్తలు, కొందరు నాయకులు [illegible] ప్రయత్నించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బర్తరఫ్ చేయబడిన ఉద్యోగి

లేబర్ కోర్టు తీర్పుపై సుప్రీం కోర్టు స్టే ఆర్డర్

న్యూఢిల్లీ, నవంబర్ 3—ఇంపీరియల్ టొబాకో కంపెనీ (పాట్నా బ్రాంచి) యజమానులు లోగడ ఉద్యోగంనుంచి తీసివేసిన శ్రీ అఖిలేశ్వర ప్రసాద్‌ను తిరిగి ఉద్యోగంలో చేర్చుకొనవలసిందిగా పాట్నా లేబర్ కోర్టు గత అక్టోబర్ 4 వ తేదీన ఇచ్చిన తీర్పుపై అపీలు చేసుకొనడానికి అనుమతిని కోరుతూ కంపెనీ యజమానులు సుప్రీంకోర్టుతో ఒక దరఖాస్తును దాఖలు చేసుకొనగా, నేడు సుప్రీంకోర్టు కాన్‌స్టిట్యూషన్ బెంచి అనుమతినిస్తూ, లేబర్‌కోర్టు తీర్పు అమలు నిలిపివేస్తూ స్టే ఆర్డర్‌ను జారీ చేసింది.

శ్రీ అఖిలేశ్వర ప్రసాద్ ఇంపీరియల్ టొబాకో కంపెనీ పాట్నా బ్రాంచి ఉద్యోగి. ఆయన తనకు [illegible] ఏడుగురు కార్మికుల [illegible] తప్పుడు లెఖ్ఖలు వ్రాసినాడని, అందువల్ల కంపెనీకి నష్టం చేకూర్చిందని ఆరోపించి ఆయనను ఉద్యోగంనుండి కంపెనీ మేనేజర్ బర్తరఫ్ చేశారు.

శ్రీ అఖిలేశ్వర ప్రసాద్ వావాలని కార్మికులు [illegible] నమోదు చేయడం మాని వేయలేదని, ఉభయపక్షాల వాదనలు విన్నతర్వాత లేబర్ కోర్టు అభిప్రాయపడి ఆయన [illegible] జీతం మాత్రమే ఇవ్వాలని సూచిస్తూ, ఆయనను తిరిగి ఉద్యోగంలో చేర్చుకొనవలెనని లేబర్ కోర్టు ఉత్తర్వు చేసింది.

బోనస్ అవార్డు

సుప్రీంకోర్టు స్టే ఆర్డర్

న్యూఢిల్లీ, నవంబర్ 3—"ఆంధ్రప్రభ", "ఇండియన్ ఎక్స్‌ప్రెస్", "దినమణి" మున్నగు పత్రికల యజమానులైన ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్స్ (ప్రైవేట్) లిమిటెడ్ కంపెనీవారు తమ కార్యాలయంలోని ఉద్యోగులకు 1956—57 సంవత్సరానికి కరువుభత్యంతో సహా 15 రోజుల జీతాన్ని బోనస్‌గా నిర్ణయిస్తూ మద్రాసులోని ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో పెట్టుకొన్న పిటిషన్‌పై సుప్రీంకోర్టువారు ట్రిబ్యునల్ అవార్డు అమలును నిలిపివేస్తూ స్టే ఆర్డర్‌ను జారీచేశారు.

కంపెనీ యజమానులకు కార్మికులకు 1956—57 సంవత్సరం బోనస్ విషయమై పొడచూపిన పారిశ్రామిక వివాదాన్ని 1957 ఆగస్టు 7 వ తేదీన మద్రాసు ప్రభుత్వం పరిష్కారానికై ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌కు పంపించింది.

ఈ వివాదంలోనే మరొక అంశమైన పండగ శెలవుల విషయమై ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును కంపెనీ యజమానులు ఆమోదించారు. పత్రికా ఉద్యోగులు 1954—55 సంవత్సరానికి కూడా బోనస్‌ను కోరగా, ఇది చాలా ఆలస్యంగా కోరబడిందన్న కారణంపై ఆ కోర్కెను ట్రిబ్యునల్ త్రోసిపుచ్చింది.

కంపెనీ యజమానులు ఆ సంవత్సరానికి లాభం వచ్చినప్పటికీ, మొత్తంమీద కంపెనీ 41,34,829 రూపాయలదాకా నష్టంలో వున్నదని వాదించారు. కార్మికులు కంపెనీ బ్యాలెన్స్ షీట్లను సవాలు చేశారు.

కార్మికుల వాదాన్ని ట్రిబ్యునల్ ఆమోదించి, కరువుభత్యంతో సహా 15 రోజుల జీతాన్ని ఆ సంవత్సరానికి కార్మికులకు బోనస్‌గా ఇవ్వాలని తీర్పు చెప్పింది.

ఈ తీర్పుపై అప్పీలు చేసుకోడానికి అనుమతిని కోరుతూ కంపెనీ యజమానులు దరఖాస్తు పెట్టుకోగా సుప్రీంకోర్టు లోగడ అనుమతి నిచ్చింది. బోనస్‌ను నిర్ణయించడానికి ఎంత [illegible] తెలియనో నిర్ణయించడంలో ట్రిబ్యునల్ అనుసరించిన పద్ధతి సరియైనది కాదని, అది అనుసరించిన సూత్రాలు [illegible] కంపెనీ యజమానుల తరఫున వాదించబడింది. బోనస్‌ను నిర్ణయించడానికి అనుసరించవలసిన సూత్రాలనే [illegible] అనుసరిస్తే, బోనస్‌ను ప్రకటించడానికి వీలుండదని కూడా యజమానులు వాదించారు. విస్పష్టంగా వున్న సూత్రాలను [illegible], [illegible] యజమానులు, కార్మికులకు [illegible] ట్రిబ్యునల్ తప్పు చేసిందని కూడా వారు వాదిస్తున్నారు.

నేడు ట్రిబ్యునల్ తీర్పు అమలును నిలిపి [illegible] జారీ చేయాలని యజమానులు దాఖలు చేసుకున్న పిటిషన్ సుప్రీంకోర్టులో విచారణకు రాగా, ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్స్ [illegible] జీతాలు, [illegible] కార్మికులకు ఇవ్వబడుతున్న జీతాలకంటే చాలా తక్కువని కార్మికుల తరఫున వాదించబడింది.

ఉభయపక్షాల వాదాలను విన్నపిమ్మట కంపెనీ యజమానుల దరఖాస్తును తుదకు సుప్రీంకోర్టు కనుక త్రోసిపుచ్చడం జరిగితే కార్మికులకు చెల్లించవలసిన బోనస్‌కు నాటికి నాలుగు రూపాయల వడ్డీని యజమానులు చెల్లించే షరతుపై స్టే ఆర్డర్‌ను సుప్రీంకోర్టు జారీ చేసింది.

హైదరాబాద్, నవంబర్ 3—ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ట్రెయినింగ్ హెయిల్ 70 మంది బి. ఇ. డి. విద్యార్థులు [illegible] చేశారు. [illegible] శ్రీ సి. ఎస్. సుబ్బారావు [illegible] నాయకత్వాన [illegible] సంస్థలను సందర్శించి 11వ తేదీకి [illegible] తిరిగి వస్తారు.

మంత్రసానుల శిక్షణ

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ గ్రాంటులు

న్యూఢిల్లీ, నవంబర్ 3—సమాజాభివృద్ధి కార్యక్రమం క్రింద సహాయ నర్సు, మంత్రసానులకు శిక్షణనిచ్చేందుకు నాగపూర్‌లోని సీతాబుల్డి [illegible] కేంద్రానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ 32,760 రూపాయలనివ్వడం గ్రాంటుగా మంజూరు చేసింది.

ఇదే విధంగా, గాంధీగ్రామ్‌లోని [illegible] వైద్యశాల (కస్తూరిబా గాంధీ [illegible] కేంద్రం)కు [illegible] ప్రభుత్వ [illegible] ఆ మంత్రిత్వ శాఖ 1958—59 వ సంవత్సరానికి 10 వేల రూపాయల సొమ్ము లభిస్తుంది.

తెలంగాణాలో పరిశ్రమల సర్వే

[illegible]

హైదరాబాద్, నవంబర్ 3—[illegible] తెలంగాణా [illegible] (సర్వే) [illegible] ఉంటున్నారు.

ఈ [illegible] తెలంగాణాలో [illegible] వారికి, థర్మల్ [illegible] పరిశ్రమలు ఏర్పడనిప్పుడు వారికి, థర్మల్ పవర్ స్టేషనుల నుంచి విద్యుత్ సప్లయి పొందేవారికి వర్తించగలదు. 1955 నాటి ఆంధ్ర పవర్ సప్లయి టారిఫ్ 1958 అక్టోబర్ 15 నుంచి తెలంగాణాలోని పైన వివరించిన వాడకందార్లకు వర్తించనున్నాయి. ఈ ఏర్పాటును [illegible] క్రమంగా ఇతరరకాల వాడకందారులకు కూడా వర్తింపచేయనున్నారు.

మత్స్య పరిశ్రమ అభివృద్ధి

రాష్ట్ర ప్రభుత్వం పథకాలు

హైదరాబాద్, నవంబర్ 3— హైదరాబాద్‌లో చేపలను భద్రపరచడానికి లభనీకమైన ఏర్పాట్లు, ఒక సెంట్రలాటికల్ సెక్షన్, షార్క్ లివర్ ఆయిల్ ఫ్యాక్టరీని ద్వితీయ పంచవర్ష ప్రణాళికకింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

సముద్రంలోను, కాల్వలు, చెరువులలోను చేపలను పెంపొందించడానికి, రవాణాలో అరి వచ్చే ఏవన్ని నివారించడానికి సంబంధించిన సమస్యం పరిశీలనకు రెండు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు కూడా.

ఈ సందర్భంలోనే రాష్ట్ర ప్రభుత్వం మత్స్య పరిశ్రమలో ఉన్నతమైన శిక్షణకుగాను కొందరు ఆఫీసర్లను అమెరికా, బ్రిటన్, జెపాన్లకు పంపించగలదని తెలుస్తున్నది.

రాష్ట్రంలో ఇంజనీరింగ్ సీట్ల సంఖ్య హెచ్చింపు

హైదరాబాద్, నవంబర్ 3—ఆంధ్ర ప్రదేశ్‌లో తృతీయ పంచవర్ష ప్రణాళిక వివరకు ఇంజనీరింగ్ కోర్సులలో 1955—56 లో వున్న 400 సీట్ల సంఖ్యనుంచి 575 వరకును, ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులలో సీట్ల సంఖ్యను 600 నుంచి 1,250 వరకు పెంచడానికి తగిన చర్యలు తీసుకొనడానికి అఖిల భారత సాంకేతిక విద్యా సంఘంవారు అనుమతించారు.

ఆంధ్రప్రదేశ్‌లో పొలినా సాంకేతిక నిపుణుల కొరత, డిగ్రీలు కలవారు 400 వరకును, సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమాలలో 400 వరకును కలదని పరిశీలనవల్ల తెలియవచ్చింది.

డిగ్రీ, డిప్లొమాల సీట్ల సంఖ్యను నాలుగింతలుకు పెంచడానికి ఈ సంఘంవారు ఆమోదించారట కూడా.

వివిధ వార్తలు

[illegible]

[illegible]		71-8-0
[illegible]		1-2-6
[illegible]		110-6-0
వెండి 100 తులాలు		191-0-6
[illegible]		1-15-0

నేటి సెనగ గింజలు

(531 పౌ. [illegible]) 184

[illegible]

అక్టోబరు-డిసెంబరు రు. 25/-

[illegible]

3% ఎస్. ఎస్. ఏ. రకం (ఫ్యూచర్స్) 340.00

ఆముదం 500 తులాలు రు. 330.00

కొబ్బరినూనె 37½ పౌండ్లు

ఎ. ఎ. బెండ్	40.50
[illegible] బెండ్	39.50

పంచదార

(పెర్క్ టాక్ అంటే [illegible]) (2 వన్)

పొచుర్ కోటు	రు. 105.25
ఉయ్యూర్	రు. 106.00

ఆదోని మార్కెట్

ఆదోని, నవంబర్ 4

వేరుశెనగ :— [illegible] 167-0-0

పిశల్ (గుత్త)-	6-9-0
కోరమాండల్	6-8-0

[illegible] రకం 15.70. నవంబర్ 15-28, డిసెంబర్ 14-38, జనవరి 14-34.

[illegible] రు. 285-0-0.

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబర్ 4—

	రు. పై
వెండి 100 తులాలు రకం	185.00
" " " [illegible]	185.50
[illegible] బంగారం రకం	111.75
[illegible]	73.75

న్యూయార్క్ ప్రత్తి (డిసెంబర్)

న్యూయార్క్, నవంబర్ 3

[illegible] క్లోజింగ్	....	36.29
[illegible] ఓపెనింగ్	....	36.32

1958 నవంబర్ 5, బుధవారం

విలంబినామ సంవత్సర

ఆశ్వయుజ బహుళ అష్టమి

[illegible] ఉ॥ 7-2 గంటలవరకు

[illegible] సా॥ 4-31 గంటలవరకు

[illegible] ఉ॥ 6-59 గంటలవరకు

తె॥ 4-5 నుంచి 5-38 గంటలవరకు

SUR

యూనియన్

బైసికిల్

ఉపకరణములు

SEN-RALEIGH Products

యూనియన్ బైసికిల్ పిడి భాగాలు ప్రతిది విడివిడిగా పరీక్షించబడుతుంది. చిరకాలం మనగలదు.

ఇండియాలో ఉత్పత్తిదారులు

సెన్-రాలై

SRUC-6 TE

కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్

1/4, అమరావతి రోడ్, గుంటూరు (ఆంధ్ర ప్రదేశ్)

కేంద్ర [illegible] B.E., or B.Sc. (Eng) [illegible] రికగ్నైజు కాబడిన A.M.I.E [illegible] కలిగిన ఇంజనీర్లు, [illegible] Inter. B.A. B.Sc. [illegible] మూడు సంవత్సరముల కోర్సు. (Intermediate part III M.P.C. తో ప్యాసై వుండాలి) ప్రి-యూనివర్సిటీ [illegible] ఫిజికల్ సైన్సులో ప్యాసైన వారికి నాలుగు సంవత్సరముల కోర్సు. ఆ [illegible] షిప్, ప్రాక్టికల్ ట్రెయినింగ్ ఇవ్వబడుచున్న కాలేజీ ప్రాస్పెక్టస్ [illegible] రూ. 1/- మని ఆర్డరు [illegible]. November Session తే 6-11-58 వ నుండి ప్రారంభము.

కాకినేని సూర్యనారాయణరావు, (C.E., A.M.I.E. (Ind.)) ప్రిన్సిపాల్.

ఎల్లప్పుడు సూపర్ పవర్ బ్యాటరీలనే కొరి కొనండి



వేలకొలది మోటారు కార్లకు, ట్రాక్టర్లకు మా సూపర్ పవర్ బ్యాటరీలు ఉపయోగింపబడుచున్నవి. సాధారణంగా వానినే అందరూ కోరుచున్నారు.

మీరుకూడా వానిని ఉపయోగించుకోవచ్చు

త్వరలో స్టార్టు చేయుటకు, ప్రకాశమైన దీపములకు ఉత్తరవాదముగా పనిచేయును. ఇప్పుడు నవీనముగా ప్రావికములచేత చెడనటువంటి "సెపర్ గ్లాస్" ప్రత్యేకముగా అమర్చబడి యున్నది.

తయారుచేయువారు :

SUPER POWER BATTERIES INDIA, PRIVATE LTD.,
Krishna Nivas, Charni Road Corner,
New Queen's Road, BOMBAY-4.

హెడ్డాఫీసు : బొంబాయి

డిస్ట్రిబ్యూటరు :

రహీం & బ్రదర్స్, [illegible] నం. 21, కాశేశ్వరరావు మార్కెట్, విజయవాడ.

పబ్లిక్ వర్క్సు శాఖ

అనంతపురం సర్కిల్ పి డబ్ల్యు డి సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయం, అనంతపురం.

[illegible] టెండరు నోటీసు

[illegible] టెండర్లు అనంతపురంలో అనంతపురం సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే వారి కార్యాలయంలో 25—11—58 తేదీ సా. 3 గంటల వరకు స్వీకరించబడును. టెండర్లు అదే రోజు సా. 4 గంటలకు తెరువబడును.

2. [illegible] ఫారములో టెండరు [illegible] 1 కి [illegible] రు. 5.10 [illegible] అనంతపురం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరుగారి కార్యాలయం నందు 15—11—58 తేదీనుండి 21—11—58 వరకు [illegible] ఆఫీసు పనివేళలలో [illegible].

3. [illegible] 19 [illegible]

4. [illegible] ఫారం కె—2.

నెం.	[illegible]	[illegible] నుండి	వరకు	[illegible]
1. [illegible]	[illegible]	[illegible]	[illegible]	రు.
	1—0—0	1—4—0	1,900	
2.	"	1—4—0	2—0—0	1,700
3.	"	2—0—0	2—4—0	1,500
4.	"	2—4—0	3—0—0	4,000
5.	"	3—0—0	3—4—0	2,500
6.	"	3—4—0	4—0—0	2,500
7.	"	4—0—0	5—0—0	14,000 [illegible]
8.	"	5—0—0	5—4—0	10,000 [illegible]
9.	"	6—0—0	6—4—0	3,000
10.	"	6—4—0	7—0—0	2,200
11.	"	7—4—0	8—0—0	1,800
12.	"	8—4—0	9—0—0	3,000
13.	"	9—4—0	10—0—0	3,050
14.	"	10—0—0	10—4—0	2,700
15.	"	11—0—0	11—4—0	3,000
16.	"	11—4—0	12—0—0	9,400 [illegible]
17.	"	12—0—0	12—4—0	4,800
18.	"	13—0—0	13—4—0	2,800
19.	"	13—4—0	14—0—0	3,600

(సం.) సూపరింటెండింగ్ ఇంజనీరు తరఫున,
అనంతపురం సర్కిల్, అనంతపురం

కొద్ది సన్‌లైట్ చాలా బట్టలను ఉతికింది
-అట్లు చేసినట్టిది దాని అధిక నురగ

సన్‌లైట్ సబ్బు బట్టలను తెల్లగాను కాంతిగాను ఉతుకును.

S. 263-X75 TL

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి తయారీ.

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor : Narla Venkateswara Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 251
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: గురువారం
6-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 808213

అర్థం తెలియని నినాదం

ఖరోడా, నవంబర్ 4—ఇక్కడ జరుగుతున్న [illegible] కాంగ్రెసు మహాసభలో కాశ్మీర్ ప్రధాని బక్షి [illegible] నినాదాలు [illegible] "షేర్-ఇ-కాశ్మీర్ జిందాబాద్" అని [illegible]. (షేర్-ఇ-కాశ్మీర్ అను కాశ్మీర్ మాజీ ప్రధాని షేక్ అబ్దుల్లాను అని వారు) ఆ నినాదం [illegible] ఆ నినాదం అర్థం తనకు తెలియదని [illegible] కాశ్మీర్ ప్రధాని కోరాడు.

ఇండియాలో మొదటిసారిగా జయప్రదంగా రాకెట్ ప్రయోగం

మైసూరులోని ఇండియన్ యాస్ట్రోనాటికల్ సొసైటీ ఆధ్వర్యాన జరిగిన కృషి ఫలితం

35 వేల అడుగుల ఎత్తువరకు అది వెళ్లినట్టు అధికార ప్రకటన

మైసూరు, నవంబర్ 5—

మైసూరులోని ఇండియన్ యాస్ట్రోనాటికల్ సొసైటీకి చెందిన సభ్యులిద్దరు రూపొందించి నిర్మించిన రెండు అంచెలపై పయనించే రాకెట్ ఒకటి నవంబర్ మూడవతేదీ సాయంత్రం 7-15 గంటలకు రోదసిలోనికి జయప్రదంగా ప్రయోగించబడినట్టు ఆ సొసైటీ నేడు పత్రికా ముఖాన ప్రకటించింది.

ఈ సొసైటీ రోదసిలోనికి పంపిన ఇట్టి రాకెట్లలో ఇది అప్పుడే మూడవది.

తాను సిద్ధపరచిన ఘన రూపంలో వుండే ఒక క్రొత్త ఇంధన ద్రవ్యం శక్తి, స్వభావాలను పరీక్షించే నిమిత్తం తాను ఈ రాకెట్ ప్రయోగాలు జరుపుతున్నట్లు ఈ సొసైటీ చెప్పింది. ఈ క్రొత్త ఇంధన ద్రవ్యం ఇప్పుడు వినియోగించబడుతున్న చాలా రకాల ఇంధన ద్రవ్యాలకంటె ఎక్కువ శక్తివంతమైనదట.

ఇండియన్ యాస్ట్రోనాటికల్ సొసైటీ ప్రకటనలో ఇంకా క్రింది వివరాలు వున్నవి:

"మొన్న ప్రయోగించబడిన రాకెట్ రెండు అంచెలలో పయనించింది. రాకెట్ [illegible] 1/8 అంగుళం [illegible] తయారు చేయబడింది. [illegible] రాకెట్‌ను [illegible] ప్రయోగించారు.

రాకెట్ [illegible] (28 సెకండ్ల) అంతా నేరుగా అది ఆకాశంలో మొత్తం 60 వేల అడుగులకు పైగా [illegible]. ఈ రాకెట్ ఆకాశంలో 35 వేల అడుగులకు పైగా ఎత్తు [illegible] చెప్పవచ్చు. రాకెట్ ఆకాశంలో వెళ్ళగలిగినంత ఎత్తువరకు [illegible].

విజ్ఞాన శాస్త్ర పరిశోధనలకే ఉద్దేశించిన యంత్రాలను, పరికరాలను పూర్తిగా అమర్చిన మరి రెండు రాకెట్లను ఆకాశంలోనికి పంపడానికి ఈ సొసైటీ సన్నాహాలను పూర్తి చేసింది. క్రొత్త రకం ఇంధన ద్రవ్యం సాయంతో ఒకే అంచెలో పోయే ఈ రాకెట్లు ఆకాశంలో [illegible] వేల అడుగుల ఎత్తువరకు పోగలవు. [illegible] ప్రయోగించడానికి సంకల్పించింది. [illegible] కూడా.

ఇప్పుడు ప్రయోగించబడిన రాకెట్ నిర్మాణంలో ఈ సొసైటీ సభ్యులైన శాస్త్రజ్ఞులు శ్రీ ఎస్. కె. కుమార్, శ్రీ ఎస్. రమేశ్‌రావు ప్రధాన పాత్ర నిర్వహించారు."

ఎక్స్‌ప్రెస్ గ్రూప్ పత్రికల వివాదం

త్వరలోనే పరిష్కారం కాగలదని మంత్రి ఆశాభావం

మద్రాసు, నవంబర్ 4—ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్స్ లిమిటెడ్ యాజమాన్యం, కార్మికుల [illegible] వివాదం త్వరలో పరిష్కారం [illegible] మంత్రి [illegible] శాసనసభలో చెప్పారు.

[illegible]

శ్రీ పక్కీరిస్వామి పిళ్ళై: [illegible]

మంత్రి: [illegible]

[illegible]

జెనీవా చర్చలలో తిరిగి ప్రతిష్టంభన

జెనీవా, నవంబర్ 4—అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణ సాధనపై ప్రస్తుతం [illegible] రాజ్యాల ప్రతినిధులు [illegible] రెండుగంటలు చర్చలు జరిపారు. [illegible]

బ్రిటన్, అమెరికా, రష్యాల ప్రతినిధులు [illegible]

[illegible]

గజ్వేల్ బై-ఎలెక్షన్‌లో కాంగ్రెసు ఘన విజయం

18 వేలకు పైగా మెజారిటీతో అసెంబ్లీకి శ్రీ నరసింహారెడ్డిగారి తిరిగి ఎన్నిక

హైదరాబాద్, నవంబర్ 4—

గజ్వేల్ ద్విసభ్య నియోజకవర్గంలో జనరల్ సీటునుంచి అసెంబ్లీకి జరిగిన బై-ఎలెక్షన్‌లో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఆర్. నరసింహారెడ్డిగారు తిరిగి ఎన్నికైనారు.

ఈ బై-ఎలెక్షన్‌లో [illegible] స్వతంత్ర అభ్యర్థులు [illegible] ఓడిపోయారు [illegible]

క్రిందటి జనరల్ ఎన్నికలలో [illegible] శ్రీ నరసింహారెడ్డిగారి ఎన్నిక [illegible] ట్రిబ్యునల్ నిర్ణయించిన ఫలితంగా ఈ బై-ఎలెక్షన్ జరుపబడింది.

కమ్యూనిస్టులు [illegible] 18,307 వోట్ల [illegible] స్వతంత్ర అభ్యర్థి శ్రీ [illegible] గారు తమ ధరావతును కోల్పోయారు.

వోటింగ్ వివరాలు ఇవి:

మొత్తం వోట్లు 1,06,900.

శ్రీ ఆర్. నరసింహారెడ్డి (కాంగ్రెసు) 30,040.

శ్రీ [illegible] (స్వతంత్ర) 11,733.

శ్రీ [illegible] (స్వతంత్ర) 2,081.

1957 లో జరిగిన జనరల్ ఎన్నికలలో శ్రీ నరసింహారెడ్డిగారు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ [illegible], స్వతంత్ర అభ్యర్థి శ్రీ [illegible] లను ఓడించారు.

కృష్ణమీనన్‌కు అస్వస్థత

న్యూఢిల్లీ, నవంబర్ 4—ఇండియా రక్షణశాఖా మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌కు జ్వరం వచ్చింది.

[illegible] ఆయనకు [illegible] ఉన్నారు.

—జయలక్ష్మి యాత్రా స్పెషల్, రాజమండ్రి.

(స్థాపితం: 1937)

సంపూర్ణ దక్షిణదేశ యాత్ర

ది 6-12-1958 ని బయలుదేరును.

[illegible]

3 వ తరగతి టిక్కెట్టు [illegible] రు. 175/-

టూరిస్టు కోచి [illegible] రు. 225/-

[illegible]

తంతి: Yatraparty [illegible] శాస్త్రి, [illegible], రాజమండ్రి.

SWASTIK.

కాల్గేట్‌కు నిదర్శనమున్నది!

కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో

ఒకే ఒకసారి తోముకుంటే

దంతక్షయానికి కారణమైన క్రిములను నూటికి 85 వంతులు అది తొలగిస్తుంది — భుజించినవెంటనే కాల్గేట్‌తో దంతములను తోముకోవడంవల్ల దంత క్షయాన్ని ఎక్కువగా చాలా మందికి అరికట్టును. దంత శాస్త్ర చరిత్రలో మరి ఏవీ ఇట్టి గుణము యిచ్చినట్లు ప్రచురింప బడలేదు.

దుర్గంధాన్ని ఆపుతుంది తక్షణమే — 10 మంది మీద జరిపిన శాస్త్ర పరిశోధనలవలన అందులో 7 గురికి నోటి దుర్గంధాన్ని కాల్గేట్ తక్షణమే పోగొట్టినట్లు రుజువైంది.



ప్రజలందరికి హితమైనది — దేశమందంతటా విరివిగా వాడ బడుచున్న ముఖ్యమైన టూత్ పేస్టులలో కాల్గేట్ మార్కు గలవే ఎక్కువ హితపుగానుండి ప్రజాదరణ పొందుచున్నట్లు తెలుస్తున్నది.

కాల్గేట్ ఒక్కటే ఈ మూడింటిని చేస్తుంది! దంతములను పరిశుభ్రము చేస్తూనే దుర్గంధాన్ని నివారించి, దంత క్షయాన్ని నిరోధిస్తుంది!

ఇండియాలో విశేషంగా అమ్మకమౌతున్న టూత్ పేస్టు!



ఎకానమీ సైజు కొనండి— అదా చేసుకోండి.

సత్ఫలితాలకు కాల్గేట్ టూత్ బ్రష్‌నే ఎల్లప్పుడూ వాడండి

అణ్వస్త్రం కల బాంబర్‌కు ప్రమాదం

పైలట్ మాత్రం మృతి

బరిస్‌డేల్ (?), నవంబర్ 4—అణ్వస్త్రం [illegible] బాంబర్ [illegible] కూలిపోయింది. [illegible]

[illegible]

బ్రస్సెల్స్ ఎయిర్ పోర్ట్‌లో ప్రేలుడు

విద్రోహ ఫలితమా?

బ్రస్సెల్స్, నవంబర్ 4—బ్రస్సెల్స్ [illegible] ప్రేలుడు [illegible]

[illegible]

లెబనెన్ ప్రభుత్వపు ఖియ

[illegible], నవంబర్ 4—[illegible] 40 రోజులుగా [illegible]

జెనీవా సంభాషణలు జరుగుతున్నంతకాలం అణ్వస్త్ర పరీక్షల విరమణ

—బ్రిటన్, అమెరికా, రష్యాలకు సమితి విజ్ఞప్తి

మిత్రరాజ్యసమితి కార్యాలయం, నవంబర్ 4—

అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణ సక్రమంగా అమలు జరిగేటటు ఒక కంట్రోల్ విధానాన్ని రూపొందించే నిమిత్తం ప్రస్తుతం జెనీవాలో ప్రారంభమైన సంప్రతింపులు పూర్తి అయేవరకు అణ్వస్త్ర పరీక్షలను జరపవలదని మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నేటి రాత్రి బ్రిటన్, అమెరికా, రష్యాలకు విజ్ఞప్తి చేసింది.

అణ్వస్త్ర పరీక్షా విరమణను [illegible] కంట్రోల్ [illegible] సభ్యత్వంగా [illegible] 81 దేశాలు [illegible]

[illegible] 49 వోట్లు, వ్యతిరేకంగా తొమ్మిది వోట్లు వచ్చాయి. [illegible] 22 దేశాలు [illegible]

ఈ తీర్మానానికి అనుకూలంగా 75 వోట్లు వచ్చాయి. [illegible]

కాగా, అణ్వస్త్ర పాటవ పరీక్షల [illegible] జనరల్ అసెంబ్లీ [illegible] 13 దేశాలు కలిసి ప్రతిపాదించిన తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీ [illegible] ఈ తీర్మానం [illegible] 13 దేశాలు [illegible] జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదించాయి.

[illegible]

ఈ తీర్మానానికి అనుకూలంగా 55 వోట్లు, వ్యతిరేకంగా తొమ్మిది వోట్లు వచ్చాయి. 12 దేశాలు తటస్థ్యం వహించాయి. [illegible]

ఇండియా, యూగోస్లేవియాలు [illegible]

[illegible] 81 [illegible] జనరల్ అసెంబ్లీ [illegible].

వరదలవల్ల శ్రీకాకుళం జిల్లాకు హెచ్చు నష్టం

మంత్రి శ్రీ కళా వెంకటరావుగారి వివరణ

(మా విలేకరి) శ్రీకాకుళం, నవంబర్ 4—

రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నాగావళి, వంశధార నదుల వరదలకు గురైన ప్రాంతాలలో పర్యటించిన పిమ్మట మాట్లాడుతూ ఈ వరదలవల్ల రెండు కోట్ల రూపాయలకు మించిన నష్టం సంభవించి వుంటుందనే భావాన్ని వ్యక్తం చేశారు.

[illegible]

"[illegible] 150 [illegible] 5000 [illegible] మొత్తం 6,000 [illegible] 5000 [illegible]"

[illegible]

"మొత్తంమీద చూడగా శ్రీకాకుళం జిల్లాలో రెండుకోట్ల రూపాయలకు మించిన నష్టం సంభవించిందని భావిస్తున్నారు. [illegible]"

రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు [illegible] జిల్లా కలెక్టరు శ్రీ హాసిం అలీఖాన్, స్పెషల్ ఆఫీసరు శ్రీ పి. ఎ. [illegible], శ్రీ [illegible] (ఎం.ఎల్.ఏ.), జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. సీతారామస్వామి, [illegible] ప్రాంతాలు సందర్శించారు. [illegible] 324 [illegible]

ఉదయం శ్రీ కళా వెంకటరావుగారు [illegible] 20 గ్రామాలలోని [illegible] తప్పించాలని కోరారు. [illegible]

అంతకుముందు ఇరిగేషన్ మంత్రి శ్రీ జె.వి. నరసింగరావుగారు, ఇరిగేషన్ ఇంజనీర్ శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్ గారితో కలిసి [illegible]

(మిగతా 2 వ పేజీలో)

(మిగతా 2 వ పేజీలో)



విమానంలో విహార షికార్లు

(ప్రతిరోజు ఉ. 9, 10 గం. [illegible] రు. 6, రు. 10/- [illegible] ఫోన్: 80709

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

టెలిగ్రాఫిస్టులు, టెలిఫోన్ ఆపరేటర్లు, పర్సనల్ రేడియో సర్వీసింగ్ కోర్సులు ప్రారంభం [illegible] 30 [illegible]. Royal Telegraph Institute (Recognised by Govt.) Sunkuvar Agraharam St., Madras-2.

ఆంధ్రప్రదేశ్ గ్రామవైద్య సంఘం (రిజిష్టర్డు) [illegible] రు. 2.25 [illegible]

ఇందుమూలముగ [illegible] గోపయ్య తండ్రి రామయ్య నివాసము కంచికచర్ల గ్రామము, నందిగామ తాలూకా, కృష్ణాజిల్లా గారికి తెలియ చేయునది ఏమనగా నా క్లయింటు అయిన పోలా వెంకయ్య తండ్రి సీరయ్య నివాసము దేవరకొండ, నల్లగొండ జిల్లా గారితో మీరు 1—8—57 తేదీన హెచ్. టి. ఎల్. 322 నెంబరుగల లారీ విషయములో చేసుకొనిన ఎగ్రిమెంటు యొక్క గడువు 31—7—58 తేదీకి పూర్తి అయినది. మీకు బెజవాడ, కంచికచర్ల అడ్రసులపై పంపబడిన రిజిష్టరు నోటీసులు చిరునామా దారుడులేడని వాపసు వచ్చినవి. కాబట్టి సదరు ఎగ్రిమెంటును ఇందుమూలముగా రద్దుచేయనైనది. సదరు ఎగ్రిమెంటులోని రెండవ ఆర్టికిలు ప్రకారము [illegible] ఎగ్రిమెంటును అతిక్రమించినందువలనను మరియు సదరు ఎగ్రిమెంటు ప్రకారము లారీ నడుపగా మీబాధ్యతకు వచ్చినటువంటి liabilities విషయములో మీరు ఇరువది రోజులలోపుగా వచ్చి పరిష్కారము చేసుకొనవలసి [illegible] నా క్లయింటు అమ్మివేసి తనకు మీనుండిరావలసిన డబ్బు క్రింద చెల్లు వేసుకోగలరు. సదరు అమ్మకము వలన నా క్లయింటుకు మీరు ఉన్న liabilities పూర్తిగా తీరని ఎడల మిగిలిన దానికై మీమీద దావావేసి ఖర్చుల యుక్తముగా రాబట్టుకోగలడని తెలుసుకొనేది.

కంగా సీతారామయ్య, బి.ఎ., బి.ఎల్., ప్లీడరు, నల్లగొండ.

సాంఘిక వ్యవస్థ సమూలంగా మార్పు

శ్రీ దేబర్ వివరణ

ఇండోర్, నవంబర్ 4—కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. దేబర్ నేడిచ్చట మాట్లాడుతూ దేశంలో నేటి సాంఘిక వ్యవస్థ యథాతథంగా వుంచినంతవరకు ఏ రాజకీయ పక్షమైనా, ప్రభుత్వమైనా తనకు ఎదురైన సమస్యలను పరిష్కరించలేదని నొక్కి వక్కాణించారు.

కాంగ్రెసు జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో శ్రీ దేబర్ మాట్లాడుతూ ఏదో ఒక సమస్యను మాత్రమే పరిష్కరించడానికి ప్రయత్నించడమనేది పెక్కు వ్యాధులతో బాధపడుతున్న రోగికి, ఏదో ఒక వ్యాధికి మాత్రమే మందు వేయడానికి ఉద్యోగుల ప్రయత్నించడవంటిది కాగలదని అన్నారు. కనుక అన్ని సమస్యలకు మూలంగా వున్న వాటిని ముందుగా పరిష్కరించివేయాలని చెప్పారు. అందువల్లనే ఫ్యాక్టరీలలోను, పొలాలలోను అధికోత్పత్తి దేశానికి నేటి ప్రధాన సమస్యగా వుండినది చెప్పారు.

సాంఘిక వ్యవస్థను మార్పు చేయడంలో కాంగ్రెసు నిర్వహిస్తున్న పాత్రను శ్రీ దేబర్ వివరిస్తూ, దేశంయొక్కలోని లాభకాంక్షను, కమ్యూనిస్టుల బెదిరింపు పోకడలను నివారించడానికి కాంగ్రెసు ప్రయత్నిస్తున్నదని అన్నారు. ధనికులకు, కార్మికులకు మధ్య వున్న వ్యత్యాసాన్ని తగ్గించడానికి, శాంతియుతంగా సోషలిస్టు పద్ధతి సమాజ స్థాపనకు కాంగ్రెసు ప్రయత్నిస్తున్నదని కూడా శ్రీ దేబర్ వివరించారు.

ఇండో-పాక్ వాణిజ్యం తగ్గుదల

సరిహద్దులలో

కలకత్తా, నవంబర్ 4—తూర్పు బెంగాల్, అస్సాం, త్రిపురలనుంచి తూర్పు పాకిస్తాన్‌తో వున్న ప్రాంతాలకు [illegible] వాణిజ్య వ్యాపారాలు కూడా పాకిస్తాన్‌లో సైనిక శాసనం అమలులోకి వచ్చిన తర్వాత బాగా తగ్గిపోయినవి.

పాకిస్తాన్‌లో [illegible] సరిహద్దు నిబంధనలు [illegible] అమలులోనికి తెబడినందున [illegible] నిషేధాలు [illegible] పాకిస్తాన్‌నుంచి ఇండియాకు తిరిగివచ్చే [illegible] [illegible] పాకిస్తాన్‌కు వెళ్ళే [illegible] నిబంధనలు [illegible]

ఇందువల్ల సరిహద్దులలో వ్యాపారం పూర్తిగా స్తంభించిపోయింది.

కాగా, కలకత్తానుంచి తూర్పు పాకిస్తాన్‌లోని ఢాకా, చిటగాంగ్‌లకు [illegible] గేటుల సంఖ్య కూడా [illegible] 70 [illegible] తగ్గిపోయింది.

ఆంధ్రప్రభ

1958 నవంబర్ 6. గురువారం

కళోద్ధరణ

"లలిత కళలు మానవతకు మెరుగులు దిద్దుతాయి. గ్రంథాధ్యయనం విజ్ఞానాన్ని ప్రసాదించగా, శిక్షణ ప్రావీణ్యాన్ని సంతరించగా, కళలు మానవతత్వానికే మెరుగులు దిద్ది, మన ఆవేశాలను, మనోవికారాలను నాగరకంగా మలచుకోడానికి తోడ్పడగలవు. కాబట్టి, లలితకళలకు మన విద్యా విధానంలో ప్రధానస్థానం ఇవ్వడం అవసరం...."

బొంబాయిలో ఇటీవల భారతీయ సంగీత, కళాసంఘం వార్షికోత్సవాలకు ప్రారంభోపన్యాసం చేస్తూ ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ పండితుని ముఖతా వెలువడిన పై మాటలు భారత దేశంలోని విద్యావేత్తలను, విశ్వవిద్యాలయాధికారులను లలితకళల పట్ల కర్తవ్య నిర్వహణకు ప్రేరేపించగలవని నమ్ముతున్నాము.

యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ విరాళం ఆధారంగా ఢిల్లీ విశ్వవిద్యాలయంలో హిందూస్థానీ, కర్ణాటక సంగీత సంప్రదాయాల బోధన ప్రవేశపెట్టబడగలదని ఢిల్లీ విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు చేసిన ప్రకటన ఈ సందర్భంలో మెచ్చదగింది.

అంతేకాదు: ఢిల్లీ విశ్వవిద్యాలయం సంగీత శాఖకు రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ దాదాపు 5 లక్షల రూపాయల విరాళాన్ని మంజూరు చేసింది. అందులో కొంతభాగం సంగీత వాద్యాలు మొదలైన ఉపకరణాల సేకరణకు, పాశ్చాత్య సంగీత బోధనకు వినియోగించబడగలదు.

మరొక విశేషం. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ఇతర శాఖల ప్రొఫెసర్లకు, లెక్చరర్లకు ఇవ్వబడుతున్న వేతనాలనే సంగీత శాఖకు సంబంధించిన అధ్యాపకులకు ఇవ్వగలమనీ, తక్కిన శాఖ లన్నిటితో పాటు గానకళకు కూడా సమధిక ప్రాధాన్యం ఉండగలదని కూడా విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ రావు ప్రకటించడం ముదావహం.

దక్షిణ రాష్ట్ర విశ్వవిద్యాలయాలు కొన్నింటిలో ఇదివరకే సంగీత బోధనకు ఏర్పాట్లు జరిగివున్నాయి. ఇండియాలోని ఇతర ప్రాంతాలలోకూడా విశ్వవిద్యాలయాలు కళలపట్ల శ్రద్ధ వహించిన పక్షంలో డాక్టర్ రాధాకృష్ణన్ ఆశించినట్లు భారతీయ విద్యా విధానంలో సంగీతకళకు అచిరకాలంలోనే సముచితస్థానం ఏర్పడగలదు.

విద్యావిధానంలో సంగీతాది కళలకు స్థానమిచ్చి విద్యావంతులలో చిత్త సంస్కారం కలిగించడం ఎంత ముఖ్యమో, లలిత కళలపట్ల జన బాహుళ్యం అభిరుచిని తీర్చిదిద్ది, ఉత్తమ కళారాధన ద్వారా పొందదగిన మానవత, చిత్తశాంతి, ఆత్మ వికాసాది ఉదాత్త గుణాలను జనసామాన్యంలో పెంపొందించడం సహా అభిలషణీయమే.

ప్రజలలో సంగీతాభిరుచిని వ్యాపింప చెయ్యడానికి ప్రస్తుత కాలంలో రేడియో ప్రబల సాధనం కాగలదు. బ్రిటిష్‌వారి అనుభవాన్ని ఇందుకు ఉదాహరణగా గ్రహించవచ్చు. గడచిన 20 సంవత్సరాలలోపల బ్రిటిష్ ప్రజలలో సంగీతాభిరుచి క్రమంగా సన్నగిలింది. నేడది పునరుద్ధరించడానికి శాస్త్రీయ సంగీతకళకు బి. బి. సి. కార్యక్రమాలలో ఇవ్వబడిన ప్రాముఖ్యం ఒక కారణమని చెప్పవచ్చు. శాస్త్రీయ సంగీతాన్ని ప్రధానంగా పెట్టుకొనక, నీచ జనాభిరంజనకు పాల్పడక, ఉన్నత ప్రమాణాలుగల శాస్త్రీయ సంగీత కళను ప్రజలలో ప్రచారం చెయ్యడంద్వారా బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ ఇట్టి సంస్కారాన్ని సాధించగల్గింది.

ఇండియాలో కూడా శాస్త్రీయ సంగీతానికి రేడియో కార్యక్రమాలలో తగుమైన స్థానాన్ని సమకూర్చి, ప్రజాభిరుచిని సంస్కరించడం సాధ్యం కాకపోదు. భారత ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు అక్షరాస్యులు కాకపోయినా, సంప్రదాయ సిద్ధమైన కళాసంస్కారం నివురు కప్పిన నిప్పువలె ప్రజానీకంలో అణగి వుండడంచేత తిరిగి దానిని వికసింపచెయ్యడం, ఇతర దేశాలలో కంటె ఒకవిధంగా ఇండియాలోనే సులభం.

అనుదిన కార్యక్రమాలు కాక, వార్షికంగా జరిపే సంగీత సమ్మేళనం మొదలైనవాని మూలంగా ఆల్ ఇండియా రేడియోచే సంగీత సముద్ధరణకు జరుగుతున్న కృషిని ఇటీవల ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ ప్రశంసించారు. సంప్రదాయబద్ధమైన శాస్త్ర సంగీతానికి, బహుళ జనరంజకమైన ఆధునిక సంగీత పద్ధతులకు సమన్వయాన్ని సాధించడానికై ఆల్ ఇండియా రేడియో సల్పుతున్న ప్రయత్నాలను కూడా ఆయన ప్రస్తుతించారు.

వాస్తవంలో, పురాతనమైనంత మాత్రాన పూర్వ సంగీతమంతా ఉత్తమమని కానీ, ఆధునికమైనందుచేత అధమమని కాని భావించడం పొరపాటు. సంప్రదాయసిద్ధమైన శాస్త్ర సంగీతం కూడా దేశ కాల పాత్రాను సరణంగా కొంతవరకు మార్పు చెందకపోలేదు.

ఆధునిక కాలంలో ప్రయాణ సౌకర్యాల అభివృద్ధిని బట్టి, ఇండియాలోని వివిధ రాష్ట్రాల మధ్యనే కాక, ప్రాక్పశ్చిమ ఖండాలకు చెందిన వివిధ దేశాల మధ్య ఏర్పడిన సాన్నిహిత్యాన్ని, భిన్న సంస్కృతుల పరస్పర సంబంధాలను బట్టి భారతీయ సంగీతకళ తన భారతీయతను, తన వ్యక్తిత్వాన్ని కోల్పోకుండా నూతన రాంతులను సమకూర్చుకొనడంలో వైపరీత్యం ఏమాత్రం లేదు.

అయితే, అట్టి పూర్వాపర సమన్వయాన్ని సాధించడానికి కళలవిషయంలో ప్రామాణిక జ్ఞానం కలవారు, కళకోసం తమ జీవితాలను ధారపొయ్యగలవారు, ఉన్నత ప్రమాణాలను పోషించి ప్రజాభిరుచులకు పదునుపెట్టగల ప్రవీణులు తయారు కావాలి.

ఇండియాలోని విశ్వవిద్యాలయాలు, ఆల్ ఇండియా రేడియో శాఖలు చేయగల కృషి ద్వారా అట్టి శాస్త్రప్రవీణులు, వ్యుత్పన్నమతులు ఉత్పన్నం కాగలరని ఆశిస్తున్నాము.

13 లక్షలతో రైల్వే ఉద్యోగులకు భవనాలు

విజయవాడలో శంకుస్థాపనోత్సవం

విజయవాడ, నవంబర్ 6—దక్షిణ రైల్వే [illegible] విజయవాడ డివిజన్ ఉద్యోగుల భవనాలు [illegible] డివిజనల్ సూపరింటెండెంటు [illegible] ఎం. ఎస్. [illegible] శంకుస్థాపన చేశారు. ఈ భవనాల నిర్మాణానికి 13 లక్షల రూపాయలు ఖర్చు కాగలవు.

సదరన్ రైల్వేల అకౌంట్సు [illegible] అక్కౌంట్సు ఆఫీసర్ శ్రీ యం. [illegible] సభకు అధ్యక్షత వహించారు.

ఈ భవనానికి మూడు అంతస్తులు [illegible] ఉన్నాయి. ఆధునిక సౌకర్యాలు [illegible] భవనాలలో ఏర్పాటు చెయ్యబడగలవు.

బియ్యం సేకరణ విధానం సవరణ

జాతీయ అభివృద్ధి సంఘ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదన

రసాయనపు ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన విషయమై కూడా చర్చలకు నిర్ణయం

హైదరాబాద్, నవంబర్ 4—

జాతీయ అభివృద్ధి సంఘం వచ్చే సమావేశంలో రాష్ట్రంలోని డెల్టా జిల్లాలలో రైస్ మిల్లర్లనుంచి బియ్యం సేకరణ విషయమై ఇండియా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని సవరించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గట్టిగా కోరగలదని నేడిక్కడ తెలియ వచ్చింది.

రాష్ట్రంలో రసాయనపు ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన విషయమై ఎంతకాలంనుంచో ఉన్న సమస్య గురించి కూడా తీవ్రంగా చర్చలు జరగగలవని భావించబడుతున్నది.

విదేశ ద్రవ్య మారకం పరిస్థితి కొంచెం మెరుగు పడినందున రసాయనపు ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన గురించి ఒత్తిడి చేయడానికి ఇదే తగిన సమయమని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

ఈ ఫ్యాక్టరీ పబ్లిక్ రంగంలో, లేక ప్రయివేట్ రంగంలో స్థాపించబడినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఒకటిగానే భావించగలదని తెలుస్తున్నది.

మామూళ్ళు జరిగినప్పుడు జులై, ఆగస్టు మాసాలకు ముందుగానే మిల్లర్లనుంచి బియ్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. సప్లయిలు తక్కువగా వుండే కాలంలో బియ్యం సేకరణ జరపరాదని రాష్ట్ర ప్రభుత్వం వాదం. స్థిరకం బియ్యం ధరలపై, లేక రవాణాపై కంట్రోల్ వుండరాదని కూడా జాతీయ అభివృద్ధి సంఘ సమావేశంలో కోరబడగలదని తెలుస్తున్నది.

పారిశ్రామిక రంగంలో రాష్ట్రంపట్ల కేంద్ర ప్రభుత్వం తగు శ్రద్ధ చూపడం లేదని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. అయితే, ఇటీవలి కొన్ని వారాలలో జరిగిన పరిణామాలు ప్రోత్సాహకరంగా వున్నవి. ఆంధ్రప్రదేశ్‌లో రసాయనపు ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన విషయమై రాష్ట్ర ప్రభుత్వం వాదనపట్ల యూనియన్ హోం శాఖామంత్రి పండిట్ పంత్ సానుభూతి ప్రకటించినట్లు తెలుస్తున్నది. గత వారంలో తిరువేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి వర్గం వారు పండిట్ పంత్‌ను కలుసుకొని మిగులు రాష్ట్రంలో రసాయనపు ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించిన పక్షంలో అధికాహారోత్పత్తికి తోడ్పడగలదని వివరించారు.

రసాయనపు ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించిన పక్షంలో ఆహారోత్పత్తి పెరగగలదని, విదేశ ద్రవ్య మారకం పరిస్థితి మెరుగుపడడానికి దోహదమవ్వగలదని పండిట్ పంత్‌కు తిరువేంద్రంలో జరిగిన చర్చలలో వివరించబడినట్లు తెలుస్తున్నది.

మొత్తం 25 కోట్ల రూపాయల పెట్టుబడితో రసాయనపు ఎరువుల ఫ్యాక్టరీలో మూడు సంవత్సరాలలోనే ఉత్పత్తిలో గరిష్ఠ పరిమితిని అందుకోవచ్చునని, రసాయనపు ఎరువులను దిగుమతి చేసుకోవడంపై 8 కోట్ల రూపాయలు, ఆహార ధాన్యాల దిగుమతులపై 40 కోట్ల రూపాయల మేరకు విదేశ ద్రవ్య మారకం కలిసి రాగలదని స్పష్టీకరించబడింది.

ఈ సంవత్సరంలో ఆహార ధాన్యాల దిగుమతులు 120 కోట్ల రూపాయల సొమ్మును ఇండియా ప్రభుత్వం కేటాయించింది. ఇందులో సగం సొమ్ములోనే రెండు రసాయనపు ఎరువుల ఫ్యాక్టరీలను స్థాపించవచ్చునని భావించబడుచున్నది.

రసాయనపు ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన విషయమై రాష్ట్ర ప్రభుత్వం వాదనపట్ల పండిట్ పంత్ తన సానుభూతిని ప్రకటించినట్లు తెలుస్తున్నది. ప్రస్తుత ప్రణాళిక కార్యక్రమాల విషయంలో ఆహార ధాన్యాల అధికోత్పత్తికి, రసాయనపు ఎరువుల ఫ్యాక్టరీల స్థాపనకు తగు స్థానం ఇవ్వడం జరగనేలేదని అభిప్రాయాన్ని కూడా ఆయన వ్యక్తపరచినట్లు తెలుస్తున్నది.

గత రెండు సంవత్సరాలలోనూ రసాయనపు ఎరువుల దిగుమతులపై 12 కోట్ల రూపాయల సొమ్మును కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయడాన్ని [illegible] రాష్ట్ర ప్రభుత్వం వెలియజేసింది.

[illegible] ఫ్యాక్టరీకి [illegible] నెల్లూరు [illegible] ఫ్యాక్టరీ స్థాపించాలని కూడా రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా కోరగలదని తెలుస్తున్నది.

[illegible] పేపర్ మిల్లు [illegible] గురించి [illegible] రాష్ట్ర ప్రభుత్వం [illegible] ఈ సంవత్సరం [illegible] 2 కోట్ల రూపాయల సొమ్ము [illegible] విదేశ ద్రవ్య మారకం [illegible] [illegible]

వరదలు

(1 వ పేజీ తరువాయి)

[illegible]

విశాఖ, శ్రీకాకుళం వరదల నష్టాలు

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని సంతాప ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 4—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి గారు శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో వరదలవల్ల నాలుగుకోట్ల రూపాయల మేరకు సంభవించిన దారుణమైన నష్టం పట్ల విచారాన్ని వ్యక్తం చేశారు.

వరద బాధితులకు సహాయ కార్యక్రమాలకుగాను రెండు జిల్లా కాంగ్రెసు కమిటీలకు అయిదేసి వందల రూపాయలు చొప్పున శ్రీ రంగారెడ్డిగారు నేడు చెక్కులు పంపించారు.

వరదల నష్టాన్ని గురించి విశాఖ, శ్రీకాకుళం జిల్లాల కాంగ్రెసు కమిటీలు పంపిన ప్రాథమిక నివేదికలలో రెండేసి కోట్ల రూపాయల నష్టం సంభవించినట్లు తెలియవచ్చింది. సమగ్రమైన తుది నివేదికలవల్ల ఈ నష్టం ఇంకా హెచ్చుగా వుండగలదనే ఆందోళనను ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు వ్యక్తం చేశారు.

శ్రీ రంగారెడ్డిగారు వరద బాధితులకు తమ సానుభూతిని వ్యక్తంచేస్తూ, దురదృష్టవశాత్తు సంభవించిన ప్రమాదాన్ని ధైర్యంగా, ఓర్పుతో ఎదుర్కోవాలని విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు త్వరలో ఈ ప్రాంతాలను సందర్శించగలరని, ఆయన స్వయంగా పరిస్థితులను తెలుసుకున్నప్పుడు, ఇకముందు ఇలాంటి ప్రమాదాలు సంభవించకుండా శాశ్వతమైన ఏర్పాట్లు చేయడానికి వీలు కలుగుతుందనే ఆశాభావాన్ని కూడా శ్రీ రంగారెడ్డిగారు వ్యక్తం చేశారు. కాల్వలకు, రహదార్లు వగైరాలను వెంటనే మరమ్మతు చేయగలరనే నమ్మకాన్ని ప్రకటించారు.

లక్ష ఎకరాలలో నేలమీద పంట దెబ్బతిని పోవడం, పదివేల ఎకరాలు సారవంతమైన భూములు వ్యవసాయానికి నిరుపయోగమైనవని, ఈ విషయం ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి, అవసరమైన అప్పులు, రివిషనులు, సబ్సిడీలు వగైరాలు మంజూరు చేయవలసినంతటి అవసరమున్నదనికూడా శ్రీ రంగారెడ్డిగారు అన్నారు.

వరదలవల్ల సదేపదే కోట్లకొలది రూపాయల నష్టం సంభవించకుండా నివారించడానికి శాశ్వతమైన వరదల కంట్రోలు పథకాలు అమలు జరపాలని కూడా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలను కేంద్రానికి కూడా నచ్చచెప్పి తగిన ఆర్థిక సహాయం పొందాలని కూడా అన్నారు.

"బొంబాయి రాష్ట్ర సమస్యపై పునః నిర్ణయం ఇకలేదు"

ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ ప్రకటన

అహమ్మదాబాదు, నవంబర్ 4—

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ నేడిచ్చట మాట్లాడుతూ, పార్లమెంటుకు తన నిర్ణయాన్ని మార్పు చేసుకొనే హక్కు వున్నప్పటికీ, విజ్ఞత కలవారెవ్వరూ బృహత్తర బొంబాయి రాష్ట్రాన్ని విభజించాలనే యోచన చేస్తారనే భావం తనకు లేదని చెప్పారు.

పార్లమెంటు చేసిన నిర్ణయం సముచితమైనదని, న్యాయమైనదని [illegible] అయిన చెబుతూ, దానిని మార్పు చేయించవలెనని [illegible] సమ్మతం [illegible] అన్నారు. అయితే, బొంబాయి రాష్ట్ర విభజనను కోరుతున్నవారు పార్లమెంటును [illegible] "మహాగుజరాత్" "సంయుక్త మహారాష్ట్ర" [illegible]

[illegible] శ్రీ దేశాయ్ ప్రభుత్వ [illegible] అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం [illegible]

[illegible]

[illegible] కాంగ్రెసు విచ్ఛిన్నంచేసి అధికారాన్ని చేపట్టడానికిగాను కమ్యూనిస్టులు ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని కూడా ఆర్థిక మంత్రి ఆరోపించారు.

బృహత్తర బొంబాయి రాష్ట్ర నిర్మాణం [illegible] శ్రీ దేశాయ్ [illegible] గత జనరల్ ఎన్నికల ఫలితాలద్వారా బృహత్తర రాష్ట్ర నిర్మాణానికి ప్రజలు సుముఖంగా వున్నారనేది రుజువైందన్నారు. గుజరాత్‌లో మొత్తం 75 సీట్లు, మహారాష్ట్రలో కాంగ్రెసు మెజారిటీ [illegible] సీట్లు లభించినవని [illegible] సంయుక్త మహారాష్ట్ర సమితివారు [illegible] మెజారిటీ నిర్ణయాన్ని మార్పు చేయించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి శక్తులను ఎదుర్కొనడంలో, ప్రాణత్యాగానికైనా తెగించి [illegible] కాంగ్రెసు కార్యకర్తలంతా సిద్ధపడి వుండాలని చెప్పారు.

[illegible]

తిరిగి ఆర్మెల్ ఫాబస్ ఎన్నిక

ఆర్కాన్సాస్ గవర్నర్‌గా

వాషింగ్టన్, నవంబర్ 4—అమెరికాలో 76 [illegible] ఎన్నికల సందర్భంగా ఆర్కాన్సాస్ రాష్ట్రానికి శ్రీ ఆర్వాల్ ఫాబస్ తిరిగి మూడవ సారిగా గవర్నర్‌గా ఎన్నుకోబడినాడు.

లిటిల్‌రాక్ పాఠశాలలలో నీగ్రో, శ్వేతజాతి విద్యార్థులు కలిసి చదువుకోవడానికి వ్యతిరేకించి, ఫెడరల్ కోర్టు ఉత్తరువుకు వ్యతిరేకంగా పాఠశాల మూసివేతకు ఉత్తరువుచేసి, వాదోపవాదాలు రేపిన దీయనే.

ఎక్స్‌ప్రెస్ వివాదం

(1 వ పేజీ తరువాయి)

మంత్రి: ఈ వివాదం మద్రాసు బ్రాంచిలోని ఉద్యోగులకు మాత్రమే పరిమితమైనది. మద్రాసు బ్రాంచిలోని ఉద్యోగులకు మాత్రమే నోటీసులు జారీ చేయబడినవి.

శ్రీ యస్. కె. పటేల్‌స్వామి (కమ్యూనిస్టు): ఉభయ పక్షాలను మధ్యవర్తి పరిష్కారానికి అమోదించాలని ప్రభుత్వం ఎందుకు ఒత్తిడి చేయరాదు? యజమానులు కనీస వేతనాన్ని, ఏడు రోజుల జీతం బోనస్‌ను కూడా ఇవ్వడానికి నిరాకరిస్తున్న ట్లున్నారు?

మంత్రి: కార్మికులకు కష్టాలను తెచ్చిపెట్టగల ప్రశ్నలను సభ్యులు అడుగరాదు. మధ్యవర్తి తీర్పును యజమానులు అంగీకరించారు. కార్మికులు కూడా అమోదిస్తే వారి కోర్కెలన్నీ మధ్యవర్తి తీర్పుకు ప్రతిపాదించబడేవి.

శ్రీ యం. కళ్యాణసుందరం (కమ్యూనిస్టు): కార్మికుల కోర్కె లేమిటో చెబుతారా?

మంత్రి: కార్మికులు కోరుతున్న కోర్కెలలో కొన్ని ప్రస్తుతం కోర్టులలో వున్నవి. లోగడ పనినుంచి తొలగించిన 69 మంది కార్మికులను తిరిగి పనిలో చేర్చుకోవాలని, జీతాల స్కేల్స్‌ను నిర్ణయించాలని వారు ముఖ్యంగా కోరుతున్నారు.

శ్రీ టి.టి. డేనియల్ (కాం): ఇందులో ఏ ఒక కోర్కెనైనా యజమానులు అంగీకరించారా? మద్రాసు కార్యాలయాన్ని మూసివేస్తే ఎంతమంది నష్టం పొందగలరు?

మంత్రి: నా వద్ద అంకెలు లేవు.

శ్రీ కె. వినాయగం (కాం): ఈ పత్రికలు చిరకాలంగా జాతీయోద్యమానికి సేవ చేస్తున్నందున యజమానులకు, కార్మికులకు రాజీ కుదర్చగలమని ప్రభుత్వం హామీ నివ్వగలదా? అది సాధ్యం కానినాడు దేశ క్షేమం దృష్ట్యా ఈ పత్రికలను స్వాధీనపరుచుకొని నడపగలదా?

మంత్రి: ప్రభుత్వం వశపరుచుకొని నిర్వహించగల పరిశ్రమ ఇది మాత్రం కాదని ఇప్పుడే చెబుతున్నాను. దేశానికి అపారంగా సేవ చేస్తున్న జాతీయ పరిశ్రమ అయినా, మరొక రకమైన పరిశ్రమ అయినా కార్మికులకు, యజమానులకు మధ్య న్యాయమైన ఒడంబడికను కుదర్చడానికి ప్రభుత్వం సర్వదా ప్రయత్నించగలదు.

శ్రీ యం. కళ్యాణసుందరం: యజమానులు పెట్టిన అవమానకరమైన షరతులను కార్మికులచేత అమోదింపజేయడానికే పత్రికలను మూసివేయగలమని యజమానులు బెదరిస్తున్నారని ప్రభుత్వం గుర్తించిందా?

మంత్రి: కార్మికుల యూనియన్ ప్రతినిధి చేసిన ప్రకటననుంచి సభ్యుడు ఉదహరిస్తున్నట్లున్నాడు. అది నిజమని అనుకోను. యజమానులు నిజంగానే పత్రికలను మూసివేయాలని అనుకుంటున్నారని నేను అభిప్రాయపడను.

శ్రీ టి. సంపత్: యజమానులు తమకు ఏమి కష్టాలు వచ్చినవని చెబుతున్నారు?

స్పీకర్: ఈ విషయాలు చర్చించడం ఒడంబడికకు అవరోధం కావచ్చునని మంత్రి అప్పుడే చెప్పారు.

మంత్రి: తమ ఉద్యోగులలో క్రమశిక్షణ లోపిస్తున్నందున తమ మద్రాసు కార్యాలయాన్ని మూసివేయాలని యజమానులు నిర్ణయించుకున్నారని ఇందాకనే చెప్పాను.

అయూబ్‌ఖాన్ చేస్తున్న యుద్ధపు బెదరింపులు

కాశ్మీర్ ప్రజలు ఎంతమాత్రం ఖాతరు చెయ్యబోరని బక్షీ ఘులాం హెచ్చరిక

జమ్మూ, నవంబర్ 4—

కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ నేడు ఒక ప్రకటన చేస్తూ కాశ్మీర్ సమస్యపైన, కాల్వనీటి తగాదాపైన పాకిస్తాన్‌లోని సైనికశాసన నిర్వహణాధికారి జనరల్ అయూబ్‌ఖాన్ చేస్తున్న ఆర్భాటాలను కాశ్మీర్ ప్రజలు కొంచెం కూడా ఖాతర్ చెయ్యడం లేదని నేడు పేర్కొన్నారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన నేడు జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ, "పాకిస్తాన్ సైనిక శాసన నిర్వహణాధికారి ఆర్భటాలంకంటె వృక్షశాఖలపైనుండి పక్షులు చేసే కిలకిలారావాల ప్రభావమైనా పైన ఎక్కువగా ప్రసరిస్తుంది" అని కాశ్మీర్ ప్రధాని అన్నాడు.

పాకిస్తానీ రాజకీయ నాయకులు సైనిక నియంతలు చేసే ఆర్భాటాలకు, అట్టహాసాలకు కాశ్మీర్ ప్రజలు బాగా అలవాటుపడిపోయారని, వీరుచేసే యుద్ధ నినాదాలను వారు ఖాతర్ చెయ్యడమే లేదని శ్రీ బక్షీ ఘులాం మహమ్మద్ అన్నాడు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నాడు: "పాకిస్తాన్‌లో ఇప్పటికి అనేక ప్రభుత్వాలు అధికారానికి వచ్చి వెళ్ళాయి. వరసగా ఒక్కొక్కరే ప్రధాని కావడం, తప్పుకోవడం కూడా జరిగాయి. ఇప్పు డక్కడ ప్రెసిడెంట్ ఇస్కందర్ మీర్జాను కూడా పదవినుంచి తొలగించివేసిన ఒక సైనిక నియంత అధికారంలో వున్నాడు. రేపు ఏమి జరుగనున్నదో మనకు తెలియదు. జనరల్ అయూబ్‌ను అధికారంనుంచి తప్పించడానికి మరొకరు రావచ్చు. అయితే, ఒక విషయంమట్టుకు స్పష్టం. ఎవరు అధికారానికి వచ్చినప్పటికీ పాకిస్తాన్‌కు ఆర్థికంగా గల చిక్కులు తీరడానికేమి, యితర చిక్కుల పరిష్కారానికేమి కాశ్మీర్, కాల్వనీటి వివాదాలే కారణమని చెబుతూ వుంటారు.

"తమ ఆర్థిక పరిస్థితులను గురించి కాశ్మీర్ ప్రజలు ఎప్పుడు ఆందోళన చేసినప్పటికీ 'కాశ్మీర్‌ను మీకు యిస్తాము' అని పాకిస్తాన్‌లోని ప్రతి నాయకుడూ చెబుతూనే వచ్చాడు. ఇది 11 సంవత్సరాలుగా కొనసాగుతూవుంది.

"ఏది ఏమైనప్పటికీ నేను మీకు ఒక్క విషయం చెబుతున్నాను. కాశ్మీర్ ఇండియాలో భాగమై వుండగలదు. కాశ్మీర్ సమస్య వాషింగ్టన్‌లో చర్చించబడినా, లండన్‌లో చర్చించబడినా, మిత్రరాజ్యసమితిలో చర్చించబడినా కాశ్మీర్ శాశ్వత (బహుకాలంగా) ఇండియాలో అంతర్భాగంగా వుండగలదు. విదేశాలలో ఈ సమస్యపై జరుగుతున్న చర్చల విషయంలోగాని, మిత్రరాజ్యసమితిలో ఆమోదించబడుతున్న తీర్మానాల విషయంలో గాని మేము ఆసక్తి చెందడం లేదు. మా బలంపట్ల ఇండియా, బలంపట్ల మాకు విశ్వాసం వున్నది.

"కాశ్మీర్ సమస్య నా సమస్య కాదు. కాశ్మీర్ ప్రజల సమస్య కూడా కాదు. అది మొత్తం మీద ఇండియాకు సంబంధించిన సమస్య. నేను ఒక అముఖ్యుడైన ఒక భారతీయయోధునివలెనే నా కర్తవ్యాన్ని నెరవేరుస్తున్నాను. పాకిస్తాన్‌లో రాజకీయ నాయకులు నాటక రంగస్థలంలోని నటులవలె రంగంమీదకు వచ్చి వెళ్ళడాన్ని నేను ఎంతమాత్రం పట్టించుకోను. దురదృష్టవశాత్తు ఇండియాలో ఏదైనా సంభవించినప్పుడే నా శక్తికి, నా బలానికి లోపం వాటిల్లగలదు. ఇండియా సమైక్యతను కాపాడుకొనడానికి మీరు పూనుకోవాలి. మీరు భారతీయులమనే ఎల్లప్పుడు భావించాలని నేను కోరుతున్నాను. ఏ సమయంలోనైనా ఇండియా దుర్బలం కావడం జరిగితే, ఇండియాలోని అన్ని ప్రాంతాలు కూడా దుర్బలమైపోగలవు.

"భారత ప్రజలవలెనే కాశ్మీర్ ప్రజలు కూడా గాంధీజీ చరణ పద్మాలకడ శాంతి, సుహృద్భావం, అహింస, ధైర్యం అంటే ఏమో నేర్చుకొన్నారు. గాంధీజీ ప్రజలముందుంచిన మహత్తర ఆశయాలు, ఆదర్శాలు ఒక గొప్ప ఇంపీరియలిస్టు రాజ్యాన్ని క్రిందకు దింపిన దేశానికి ఒక నూతన శక్తిని ప్రసాదించినవి. గత 11 సంవత్సరాలలోను పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో ఇండియాను ప్రపంచంలో దేదీప్యమానంగా వెలుగొందగల ఒక ఉజ్జ్వలంతారగా రూపొందించాము. మన పంచశీలను, మన శాంతి సందేశాన్ని యాటం, హైడ్రోజన్ బాంబులు కల మహాశక్తివంతమైన రాజ్యాలు కూడా ప్రస్తుతించాయి. మనం ఈ ఆంతస్తును చేరుకొన్నాం. ప్రపంచంలో మన మాటకు గౌరవం హెచ్చినా సరే మన జాతి సమైక్యతకు భంగం కలిగించగల ఏ శక్తి మన బలాన్ని తగ్గించకుండా చూసుకోవాలి.

"జాతి మత విభేదాల లేకుండా రాజ్యాంగ రీత్యా అందరికీ సమాన హక్కు లిచ్చిన దేశం ఒక్క ఇండియామాత్రమే. ప్రపంచంలో ఎచటను లేని పరమతసహనం ఇండియాలో వున్నది. ఇది అన్ని ఉన్నత సంప్రదాయాలు. వీటిని మనం పదిలంగా కాపాడుకోవాలి.

జాతి సమైక్యతకే దీక్ష వహించాలి

అఖండభారత యువజన మహాసభ త్రైతీయ సమావేశాన్ని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ ఘులాం మహమ్మద్ ప్రారంభిస్తూ జాతీయ సమైక్యతను పెంపొందించే కార్యభారానికే తమ జీవితాలను అంకితం చెయ్యవలసిందని కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ నేడు భారతీయ యువజనులకు విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో కాశ్మీర్ ప్రధాని ఇంకా ఈ విధంగా అన్నారు:

"బహువిధంగా మన కృషి మొగియబోతున్నది. మేము ఏమి చేసినది, ఇక చెయ్యవలసినది ఎంతేదో, వారికి ఆదులనివ్వో, చేయగలమో తెల్పి పెట్టవలసినదే నిర్ణయించుకోవలసినది మీరు. ఈ బాధ్యత అన్నీ మీ పైనే వున్నది. మన ప్రజలు ఒక జిల్లాకో, ఒక ప్రాంతానికో చెందినవారు గాని మొత్తంమీద ఒక దేశానికి—ఇండియాకు—మహాభారతానికి చెందినవారనే అభిప్రాయం దేశం అంతటా పెంపొందవలసి అవసరమని కాశ్మీర్ ప్రధాని పేర్కొన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"దేశం స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్ననాటి సమస్యలకు నేటి సమస్యలకు తేడావుంది. ప్రజలు ఈనాడు తమ పరిస్థితులను చక్కబరుచుకోడానికి తమ జీవన ప్రమాణాలను హెచ్చించుకొనడానికి ఆరాటపడుతున్నారు. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు కేవలం విమర్శవల్ల తెలపోవు. బాధ్యత, క్రమశిక్షణ అవసరం, కష్టపడి పనిచెయ్యడం కూడా చాలా అవసరం."

పాకిస్తాన్‌ను గురించి పేర్కొని ఆగస్టు 14 వ తేదీనే—ఇండియాకంటె ఒకరోజు ముందుగానే స్వతంత్ర రాజ్యంగా అవతరించిన పాకిస్తాన్‌లో 11 సంవత్సరాలు గడిచిన తర్వాత కూడా ఒక సైనిక నియంత మాత్రమే వున్నాడు పాకిస్తాన్ యిట్టిస్థితి నెదుర్కొనడం దురదృష్టం. ఇండియా పాకిస్తాన్ శ్రేయస్సునే ఎప్పుడు కోరుతూ వుంది.

"కాశ్మీర్ ఇండియా, పాకిస్తాన్‌ల సైన్యాలు పరస్పరాభిముఖంగా వున్నది. పాకిస్తాన్ నుంచి అనేకమైన బెదిరింపులు జరుగుతున్నా కాశ్మీర్‌లో ఆనేక విధ్వంసక చర్యలు జరిగినవి.

కాశ్మీర్ ప్రజలు వీటికి అలవాటు పడిపోయారు. అయూబ్‌ఖాన్, సైనిక శాసనాలు, సాయుధ బలాలు పాకిస్తాన్‌లో ఎన్నివున్నా కాశ్మీర్ ఎప్పటికీ ఇండియా అంతర్భాగంగానే వుండగలదు.

"ఇండియా కేంద్ర ప్రభుత్వం, ప్రధాని పండిట్ నెహ్రూ అనుసరించే విధానమే మన విధానం. మనం ఎవరిమీదనైనా దాడి జరపబోము. మనకు ఎవరి భూభాగంపైన ఆశలేదు. మన దేశంపై ఎవరైనా దండయాత్ర జరిపితే మన రక్షణ భారమంతా అయినా కాపాడుకోవే ఎట్లో మనకు తెలుసు.

"కాశ్మీర్ ఒక్క కాశ్మీర్ ప్రజలకు సంబంధించిన సమస్యకాదు. అది మొత్తం ఇండియా అంతటికి సంబంధించినది కనుక పాకిస్తాన్ సైనిక నియంత ఇండియా విషయంలో ఏ పొరపాటునా అనడానికి ముందు బాగా యోచించుకొని వుండాలి. వారి (పాకిస్తాన్) వ్యవహారాలలో మనం జోక్యం చెయ్యకోటోము. అతడు (జనరల్ అయూబ్‌ఖాన్) మన వ్యవహారాలలో ఎట్టి జోక్యం పెట్టుకోరాదు. నేను యువజన మహాసభ 1960 జరిపే సమావేశాన్ని కాశ్మీర్‌లో జరపవలసిదిగా నేను ఆహ్వానిస్తున్నాను."

షేక్ అబ్దుల్లా విచారణ

మిత్రరాజ్యసమితికి పాకిస్తాన్ ఫిర్యాదు

కరాచీ, నవంబర్ 4—షేక్ అబ్దుల్లా విచారణ దృష్ట్యా ఇండియా ఆక్రమణలోని కాశ్మీర్‌లో ఏర్పడివున్న పరిస్థితులను భద్రతా సంఘానికి గుర్తుకు తేవలసినదిగా పాకిస్తాన్ మిత్రరాజ్య సమితిలోని తన ప్రతినిధిని కోరింది.

షేక్ అబ్దుల్లా అరెస్టును 'నాడుపురాని' వ్యవహారంగా పాకిస్తాన్ భావిస్తున్నది. ఈ విచారణ ఇండియా, పాకిస్తాన్‌ల సంబంధాలు ఇంకా క్లిష్టం కావడానికి దారితీయవచ్చునని కూడా భావిస్తున్నది.

జనరల్ అయూబ్‌ఖాన్ ఇండియాతో తమకు గల వివాదాలను పేర్కొంటూ ఇతర పద్ధతులు అనుసరించినపుడు అనడం ద్వారా యుద్ధాన్ని గురించి సూచన చేసినందుకు న్యూఢిల్లీలో తీవ్ర వ్యాఖ్యానాలు రేగాయి. అయితే ఇండియా ప్రభుత్వం ఈ విషయంలో ఎటువంటి వ్యాఖ్యను చెయ్యలేదు.

ఇదే సమయంలో భారతీయ సైనికులు సకారియా ప్రాంతంలో కాల్పులు జరిపినట్లు వచ్చిన వార్తలను నిరసించవలసినదిగా ఇండియా ప్రభుత్వానికి పాకిస్తాన్ లేఖ వ్రాసినది.

ఈ లేఖవచ్చే యింతకుముందు పాకిస్తాన్‌తో అధికారాల ప్రతి వ్యవహారాలంకంటె ఈ ప్రభుత్వం కాశ్మీర్ సమస్యను పరిష్కరించాలని చాలా త్వరితగా అభిప్రాయపడుతున్నట్లు విశ్వసనీయమైన వర్గాలు వ్రాస్తున్నారు.

జింక పిల్లకు నెహ్రూ పూలదండ

కాట్మండ్, నవంబర్ 3— నేపాళ్ళు ఒక జింక పిల్ల ప్రధాని నెహ్రూకు పూలదండ వేయబోయింది. అయితే వేయలేక ఫోటో తీయించుకొనే గౌరవం లభించింది.

ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ "టేంకర్ ఫైర్" (టూరిస్టింగ్ హోటల్)కి ప్రారంభోత్సవం జరుపుతున్న సమయంలో ఒక జింక పిల్లను [illegible] నెహ్రూ [illegible] [illegible]

[illegible] జింకకు [illegible] ఫోటో తీయించుకున్నారు.

[illegible] ఇక్కడి జనాల్ [illegible] ప్రధాన [illegible] మైనర్ డైరెక్టర్ డాక్టర్ యునే, ఉప్పరిజెట్ [illegible] బయలుదేరి వెళ్ళుతున్నారు.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

10 ఎకరాలు, 25 ... 40, ... ప్రీట్, బెంగుళూరు–1.

సీమపంటల అమ్మకం

కావలెను

వ్యాపార ... ఫు. 150/—లు ... రు. 500 —లు ... రు. 2,000/— ... రావలెను ... తెలుపవలెను.

గన్ ఫౌండ్రీ, హైదరాబాద్–1.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ లోని ... ప్రకటన

ఆంధ్రప్రదేశ్ లోకలు అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు ... నెం. 2174 26—9—58 తేదీ ... పంచాయితీలకు ... నెం. 31 నుండి 309; ... నెం. 11 నుండి 56 ... 1-10-58 ... పంచాయితీబోర్డు ... రిజిష్ట్రర్లు ...

వెంకటాపురం ... (ప. గో. జిల్లా)

ఈ ప్రకటనకు సంబంధించిన ... కొణతాల నూకయ్యగారి ... నేను యిందుమూలముగా తెలియజేయున దేమనగా అనకాపల్లి గ్రామంలో "కొణతాల నూకయ్యగారి వెంకటస్వామి" అనే పేరుగల ఫరమలో 5 గురు భాగస్వాములు ... 1. కొణతాల నూకయ్యగారి వెంకటస్వామి, 2. ... నూకయ్యగారి పోతురాజు, 3. కొణతాల ... రాజుగారి కుమారుడు నూకరాజు, 4. కొణతాల నూకయ్యగారి కన్నయ్యనాయుడు, 5. కొణతాల నూకయ్యగారి ... 5 గురము 21—8—56 ... వ్యాపారం చేసితిమి. 21—8—56 తేదీ ... ఫరము డిజాల్వు చేసికొన్నాము ... ఆఫీసులో రిజిష్టరు చేసికొన్నాము ...

కొణతాల కన్నయ్యనాయుడు, అనకాపల్లి
17—10—58.

...

కొణతాల ... అనకాపల్లి
17—10—58.

కొత్త పన్నుల విధింపుకు రాష్ట్రాల తటపటాయింపు

ద్వితీయ ప్రణాళికకు పెట్టుబడి తగ్గింపు

తృతీయ ప్రణాళికకు అనువుగా హెచ్చు పంటలు

(మా ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, నవంబర్ 4—

ప్లానింగ్ కమిషన్‌వారు అందుబాటులో వున్న నిధులనుబట్టి ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు లక్ష్యిస్తున్న పెట్టుబడి 4,220 కోట్ల రూపాయలకు మించరాదనే నిర్ణయానికి వచ్చారు.

... 280 కోట్ల ... 4,500 కోట్ల ... 4,220 ...

రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ... సంఘం వారు నవంబర్ 8 న ... మార్గాలను గురించి, ... కాలంలో ... సంవత్సరాలలో ... సూచించాలని కోరడం ...

... సంఘం సమావేశంలో ... తిరిగి రాష్ట్ర ప్రభుత్వ ... డిసెంబర్ నెలలో 1959—60 సంవత్సర ... గురించి సమాలోచనలు ...

తృతీయ ప్రణాళిక

... సంఘం సమావేశంలో ... రాష్ట్రం ప్రతినిధులకు తృతీయ పంచవర్ష ప్రణాళికను రూపొందించడానికి ...

... ప్లానింగ్ కమిషన్ వారు వ్యవసాయం, ... పరిశ్రమలు, ... నాలుగు పరిశీలక సంఘాలను ...

ద్రవ్యనిధి నిపుణులు

... నవంబరు ... తేదీన ...

సహకార సప్తాహం

న్యూఢిల్లీ, అక్టోబర్ 30—నవంబర్ 7 వరకు దేశ వ్యాప్తంగా సహకార ... నవంబర్ 6 వ తేదీన ... నవంబర్ 7 న ... ప్లానింగ్ ...

హైదరాబాదు, నవంబర్ 3—...

సుంద్రా అరెస్టుకు కొత్త వారంటు

లక్నో అడిషనల్ జిల్లా మేజస్ట్రేట్ చే

లక్నో, నవంబర్ 4—... సుంద్రాను ... వారంటును ... జారీచేశారు.

... హరిదాస్ ముంద్రా ... 50 ... సంస్థకు ...

ఏడెన్ ప్రజలపై సైనికుల ప్రయోగం

ఆఫ్రో-ఏషియా సమైక్యతా సాధన సంఘం విమర్శ

... నవంబర్ 3—... ఆఫ్రో ఏషియన్ సమైక్యతా సాధన సంఘం ...

టునిస్ మాజీ ప్రధానికి శిక్ష

టునిస్, నవంబర్ 3—టునిసియా మాజీ ప్రధాని ... అధికారులతో కలసి ... నేరానికి 10 ఏళ్ళ నిర్బంధ శిబిరాలలో శిక్ష విధిస్తూ టునిస్ హైకోర్టు తీర్పు చెప్పింది.

1952 లో టునిసియా ఇంకా ఫ్రెంచి ధర్మకర్తృత్వంలో వున్నప్పుడు ... మరొక ఏడుగురు మాజీ మంత్రులకు ... నిర్బంధ ...

గాజాలో సమితి సైనిక దళాలు

న్యూయార్క్, నవంబర్ 3—ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ రాజకీయ సంఘం గాజాలో సమితి దళాలు ఇంకా కొంతకాలం వుండాలని సూచిస్తున్న ఐక్యరాజ్య తీర్మానాన్ని ఆమోదించింది. తీర్మానానికి అనుకూలంగా 49 మంది, ప్రతికూలంగా 9 మంది వోటు చేయగా, 13 మంది వోటింగులో పాల్గొనలేదు.

చైనీస్ దళాలపై కోమింటాంగ్ వారిచే విషపు గుళ్ళ ప్రయోగం

—అమెరికాపై కూడా పెకింగ్ ఆరోపణ

హాంగ్‌కాంగ్, నవంబర్ 4—

క్వెమోయ్ దీవులలోని కోమింటాంగ్ దళాలు నిన్న చైనా నడిగడ్డపై ప్రజల రిపబ్లిక్ శతఘ్ని దళాలపై విషపు గుళ్ళను ప్రయోగించినట్లు న్యూ చైనా న్యూస్ ఏజెన్సీ నేడు ప్రకటించింది.

విషపు గుళ్ళవల్ల 14 మంది చైనీస్ రిపబ్లిక్ సైనికులకు హాని కలిగినట్లు కూడా న్యూ చైనా న్యూస్ ఏజెన్సీ తెలియపరచింది. ఇది యింకా యిలా పేర్కొన్నది:

"... కోమింటాంగ్ దళాలకు అమెరికానుంచి పెద్ద పెట్టున మందుగుండు సామగ్రి చేరినప్పుడు ... విషపు గుళ్లను ప్రయోగించి ... అందుచేత యిది ఒక తీవ్ర సంఘటనగా పేర్కొనవలసినట్లైంది.

"చైనా రక్షణశాఖ ప్రతినిధి ... చెప్పాడు:

"అమెరికా, కోమింటాంగ్ దళాలు చేసిన ఘోర నేరంవల్ల చైనా విముక్త దళాలు మహా గ్రహం చెంది వున్నవి. కోమింటాంగ్ దళాలే ఇకముందు కూడా విషపు గుళ్ళ ప్రయోగాన్ని కొనసాగించడానికే సాహసిస్తే మా దళాలు తీవ్ర చర్యలతో సమాధాన మివ్వవలసి వుంటుంది."

కోమింటాంగ్ నిరాకృతి

తైపే, నవంబర్ 4—క్వెమోయ్ దీవులలోని కోమింటాంగ్ దళాలు నిన్న విషపు గుళ్ళను ప్రయోగించినట్లు చైనీస్ రిపబ్లిక్ చేసిన ఆరోపణ ... అబద్ధమని కోమింటాంగ్ ప్రతినిధి ఒకరు నేడు అన్నారు.

కమ్యూనిస్టులు ... కోమింటాంగ్ రక్షణ శాఖ ప్రతినిధి రియర్ అడ్మిరల్ ... అన్నారు.

"కోమింటాంగ్ దళాలు ... అని ఆయన పేర్కొన్నారు.

గత అర్ధరాత్రి చైనీస్ రిపబ్లిక్ దళాలు ఎట్టి కాల్పులు జరుపలేదు.

... 71 ... 150 ...

ప్రణాళికకు ప్రజల సహకారం

జాతీయ సలహాసంఘం చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 5—ప్రణాళికా రచనా సంఘం తాలూకు ప్రజా సహకార జాతీయ సలహా సంఘం నేడిక్కడ సమావేశమైనది. ద్వితీయ ప్రణాళిక నిర్వహణతో ప్రజా సహకారాన్ని మరింతగా సాధించడానికి తీసుకోదగిన చర్యలను గురించి అది చర్చిస్తుంది.

ప్రణాళిక లక్ష్యాలను ... విశ్వవిద్యాలయాలలోను, ...

స్వచ్ఛంద సంస్థలు తమ కార్యకలాపాల ద్వారా ...

నగర ప్రాంతాలలో ...

... 4 కోట్ల రూపాయలు ...

ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, నవంబర్ 4—ప్రధాని నెహ్రూ ...

యు. పి. మంత్రివర్గంలో తిరిగి విపత్పరిస్థితి

కార్మిక మంత్రి రాజీనామా ఆమోదం

మరొక 8 మంది రాజీనామా చేయగలరట

(మా విలేకరి) లక్నో, నవంబర్ 4—

ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గంలోని కార్మిక, సాంఘిక సంక్షేమ శాఖల మంత్రి ఆచార్య జుగల్ కిశోర్ రాజీనామాను గవర్నర్ శ్రీ వి. వి. గిరిగారు నేడు ఆమోదించడంతో దాదాపు పది రోజుల క్రిందం రాజధానీ నగరంలో ప్రారంభమైన రాజకీయ సంక్షోభం పరమస్థాయిని అందుకున్నది.

గవర్నర్ శ్రీ గిరిగారితో యు.పి. ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ నేడు ... జుగల్ కిశోర్ రాజీనామా ఆమోదించబడినట్లు ...

ఆచార్య జుగల్ కిశోర్ మంత్రివర్గంలో ... జుగల్ కిశోర్ రాజీనామాను ఆమోదించమని ... మార్పులేవాలని ... ప్రయత్నాలు జరపడం జరిగినది.

ఆచార్య జుగల్ కిశోర్‌తోపాటుగా తాము కూడా రాజీనామాలు చేయగలమని చెప్పిన 8 మంది జూనియర్ మంత్రులు నేటి సాయంత్రం సుదీర్ఘంగా సమాలోచనలు జరిపిన అనంతరం నిర్ణయాన్ని వాయిదా వేశారు. ముఖ్యమంత్రితో తమకుగల విభేదాలను కాంగ్రెసు హైకమాండ్‌కు తెలియజేయడానికి వారు నిర్ణయించారు.

ఈ సమస్యపై డాక్టర్ సంపూర్ణానంద్‌ను హైకమాండ్ సమర్థిస్తున్నట్లు తెలుస్తున్నది.

జూనియర్ మంత్రులు ... జుగల్ కిశోర్ రాజీనామా ఆమోదించిన ఫలితంగా, తాము కూడా రాజీనామాలు చేయాలని నిర్ణయించినారని, అయితే ఈ ఎనిమిదిమందిలోను ప్రస్తుతం ముగ్గురు మంత్రులు పర్యటనలో వున్నందున వారు తిరిగి వచ్చేవరకు నిర్ణయాన్ని వాయిదా వేసినారని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు. వీరందరు కలిసి ఒక్కసారిగానే రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారని ప్రస్తుతం ... గాని లక్నోకు తిరిగి రాగలరని, ఆ తర్వాత ... రాజీనామాలు చేయగలరని కూడా ఈ విలేకరి వ్రాస్తున్నాడు.

జుగల్ కిశోర్ ప్రకటన

మంత్రివర్గానికి సంబంధించిన విషయాలలో గాకపోయినా, మంత్రివర్గానికి చెందిన పార్టీ అయిన కాంగ్రెసు సంస్థకు సంబంధించిన మంత్రివర్గ సభ్యులు సమష్టి బాధ్యతతో వ్యవహరించవలసిన విషయమై మంత్రివర్గంలో తీవ్రతరమైన విభేదాలు పొడసూపినందున, తన రాజీనామాను ముఖ్యమంత్రి సలహాపై గవర్నర్ ఆమోదించడం సహజమని వివరిస్తూ ఆచార్య జుగల్ కిశోర్ నేడొక ప్రకటన చేశాడు.

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశంలో చర్చకు రానున్న ఒక తీర్మానం ప్రభుత్వం విధానాలకు సంబంధించినదై నప్పటికీ, ఆ తీర్మానం విషయమై మంత్రులతో సంప్రదించవలసిన అవసరం తనకు లేనే లేదని ముఖ్యమంత్రి చెప్పడం కేవలం నియంతృత్వ వైఖరియేనని, అదీ గాక ఇది మంత్రి స్వేచ్ఛను అరికట్టగలదని కూడా తను భావిస్తున్నానని ఈ ప్రకటనలో ఆయన పేర్కొన్నాడు.

ఈ సమస్యను కాంగ్రెసు హైకమాండ్ పరిశీలించాలని తను అభిప్రాయపడుతున్నానని, హైకమాండ్ దీనిని గురించి నిర్ణయించేవరకు ముఖ్యమంత్రి సమస్యలను పరిష్కరింపజేయకుండా వుండడం మంచిదని కూడా ఆయన అన్నాడు.

ఇలాంటి సమస్య పొడసూపడం ఇదే మొదలని, ఇంతకుముందెన్నడూ ఇలాంటిది రానే లేదని, ఇట్టి సమస్యలపై నిర్ణయాలు చేయుడంలో తనకు విశేషాధికారాలు కలవని ముఖ్యమంత్రి భావిస్తున్నాడని ఆయనతో తానేకీభవించలేనందున తను రాజీనామాను చేయక తప్పలేదని ఆయన అన్నారు.

మంత్రివర్గ సభ్యులు సమష్టి బాధ్యతతో వ్యవహరించవలసిన ఒక నిర్ణయం ఇంతకు ముందుగా జరిగివుండని సందర్భంలో ప్రదేశ్ కాంగ్రెసు సంఘ సమావేశంలో తమ వ్యక్తిగతాభిప్రాయాలను వెల్లడించడానికి వారికి స్వాతంత్ర్యం వుండని తను భావిస్తున్నానని కూడా ఆయన అన్నాడు.

అక్టోబర్ 23 వ తేదీన ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశం పూర్తి కాగానే శ్రీ జుగల్ కిశోర్ తన రాజీనామా లేఖను ముఖ్యమంత్రికి పంపగా నేడది ఆమోదించబడింది.

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు అయిన శ్రీ అల్గురాయ్ శాస్త్రి నేడొక ప్రకటన చేస్తూ హైకమాండ్ వెంటనే జోక్యం కలిగించుకొని, ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు పరిస్థితులను చక్కబరచాలని విజ్ఞప్తి చేశాడు.

కొత్త పోప్ జాన్ పట్టాభిషేకం

వాటికన్ సిటీ, నవంబర్ 4—కొత్త పోప్ ... 23 వ జాన్ ... పట్టాభిషేక మహోత్సవం జరిగింది.

... రోమ్ నగరంలో ...

ఆత్మకూరు బై-ఎలక్షన్

కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ ఎ. సంజీవరెడ్డిగారు

హైదరాబాద్, నవంబరు 4—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎలెక్షన్ కమిటీ వారు, ఆత్మకూరు బై-ఎలెక్షన్‌లో కాంగ్రెసు అభ్యర్థిగా నెల్లూరు జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ ఎ. సంజీవరెడ్డిగారి పేరును సిఫారసు చేశారు.

ప్రతిపక్షాల అభ్యర్థి పేరు అధికారరీత్యా యింకా తెలియకుండలేదు ... బహుశా కమ్యూనిస్టులు, సోషలిస్టులుకూడా వీరినిబలపరచవచ్చునట.

తూర్పు పాకిస్తాన్ కార్మిక విధానం

ఢాకా, నవంబర్ 4—తూర్పు పాకిస్తాన్ ... తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం కార్మిక విధానాన్ని ... అన్నారు.

సెవిల్ ...
T. S. 1000
Triumph Superb
Triumph Superb 1000
Triumph Superb 2000
18% టంగ్‌స్టన్ ... 5% కోబాల్ట్ ... సింగిల్ ... 10% కోబాల్ట్ ... సూపర్ ...
... లిమిటెడ్
బొంబాయి - కలకత్తా - మద్రాసు - ... - కోయంబత్తూరు - ... - నాగపూరు - ...

ది ఇండియన్ బ్యాంక్ లి.,

"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్స్"
నార్తు బీచ్ రోడ్డు, మద్రాసు–1.

23 లోకల్ ఆఫీసులు

దక్షిణ ఇండియా అంతటా బ్రాంచీలు కలవు; బొంబాయి, న్యూఢిల్లీ, కలకత్తా – కొలంబో – పెనాంగ్ – కౌలా లంపూర్, మలాకా, సింగపూర్‌లలో కూడా బ్రాంచీలు కలవు.

అనుమతి పొందిన మూల ధనం	... రు.	1,00,00,000
జారీచేయబడి చందాదేయబడిన మూలధనం	... రు.	72,00,000
చెల్లించబడిన మూల ధనం	... రు.	66,19,625
30-6-1958 నాటికి డిపాజిట్లు	... రు.	38,00,96,415
మొత్తం వ్యాపార నిధులు	... రు.	46,05,11,811

విదేశ మారకం సహా అన్ని రకముల బ్యాంకింగ్ వ్యాపారములను చేయబడును.

లండన్ ఏజంట్లు: వెస్టు మినిస్టర్ బ్యాంక్ లిమిటెడ్.,
న్యూయార్క్ ఏజంట్లు: ఫస్టు నేషనల్ సిటీ బ్యాంక్ ఆఫ్ న్యూయార్క్.
డి. పి. పార్థసారథి, సెక్రటరీ.

న్యూట్రిన్ మిఠాయిలు

మంచి ... రకరకాలు దొరకును. గ్లూకోస్ ... కలిపినవి.
మీ మధురాస్వాదనకు కొఱకు
ది న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ లి,
చిత్తూరు — ఆంధ్రప్రదేశ్.

నేషనల్-ఎక్కో కంపెనీవారి

వినుటకు ఇంపైన రెండు చక్కని రేడియోలు!



మోడలు 722: గోధుమ రంగులో చక్కని మహాగని క్యాబినెట్: 6 వాల్వులు, 3 బ్యాండులు. మోడలు ఎ-722 ఏసి సెట్. మోడలు యు-722 ఏసి/డిసి సెట్. మోడలు బి-722: 5 వాల్వులు, 3 బ్యాండులు డ్రై బ్యాటరీ సెట్. రు. 535/-





మోడలు 187: 6 వాల్వులు, 8 బ్యాండులు. మోడలు ఎ-187 ఏసి సెట్; మోడలు యు.187 ఏసి/డిసి సెట్. అందమైన కట్టె క్యాబినెట్. రు. 475/-

మీరు రేడియోను వినుటలోని నిజమైన ఆనందమును అనుభవించుటకు యీ శ్రేష్ఠమైన నేషనల్-ఎక్కో రేడియోలలో ఒక దానిని కొనుక్కోండి! సొగసైన యీ మోడలులు మీ యింటికి ఎంతో శోభను చేకూర్చును మరియు ... ఏళ్లతరబడి చక్కగా పనిచేస్తాయి.

... సెట్. ... అదనము.

నేషనల్-ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి — అను ...

జెనరల్ రేడియో & అప్లయెన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్
ఒపేరా హౌస్, బొంబాయి 4 • 3 మ్యాడన్ స్ట్రీట్, కలకత్తా 13 • 1/18 మౌంట్ రోడ్, మద్రాసు • 36/79 ...
GRA. 6401

బౌద్ధయుగ భారత చరిత్ర

పరిశోధన జరగాలని శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారి సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 3—"బౌద్ధయుగంనాటి భారతీయ చరిత్రను గురించి తీవ్రమైన పరిశోధన జరగాలి. టిబెట్టు, చైనా, జపాన్ దేశాలలో ప్రక్షిప్త పరచబడిన ప్రఖ్యాత బౌద్ధ గ్రంథాలను తిరిగి మనం మన భాషలలోనికి వ్రాసుకోవాలి. పరిశోధకులు ఇందు నిమిత్తమై తీవ్ర కృషి చేయాలి" అని కేరళ రాష్ట్ర గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు నిన్న సాయంకాలం న్యూఢిల్లీలో న్యాయమూర్తి శ్రీ బచ్చు జగన్నాథదాసుగారింట జరిగిన సభలో అన్నారు.

నాగార్జునుల మాధ్యమిక వాదాన్ని ప్రస్ఫుటపరచే ప్రజ్ఞా పారమిత సూత్రాలలో కెల్ల తలమానికమైన "వజ్రచ్ఛేదికా" సూత్రాన్ని విఖ్యాత బౌద్ధ వాఙ్మయవేత్త శ్రీ వాడ్రేవు పతంజలిగారు ప్రప్రథమంగా తెలుగులో వ్రాశారు.

భారత ఉపాధ్యక్షులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారి పీఠికతో వెలువడిన ఈ గ్రంథాన్ని, సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావుగారి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ పతంజలిగారు డాక్టర్ రామకృష్ణరావుగారికి అంకితమిచ్చారు.

సభా ప్రారంభంలో శ్రీ కపిల కాశీపతి గారు కృతికర్తను పరిచయం చేస్తూ, బౌద్ధవిజ్ఞానాన్ని కూలంకషంగా అవగాహన చేసికొన్న శ్రీ పతంజలి విశ్వవిఖ్యాతమైన ఈ గ్రంథాన్ని తెలుగువారికి అందీయడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. శ్రీ పతంజలిగారు వ్రాసిన బౌద్ధ విషయకమైన వ్యాసాలు పైనాదేశపుబౌద్ధులకుకొత్త కాదనీ, నాగార్జునుల విశిష్టతను గూర్చి వారు తెలుగులో కూడా వ్రాసి ఆ మహా విజ్ఞానాన్ని మన వారికి అందజేయవలసిన అవసరం ఎంతైనా వున్నదని అన్నారు ఉత్కృష్టమైన ఈ గ్రంథాన్ని బూర్గులవారికి అంకిత మీయడంలో గల ఔచిత్యాన్ని శ్రీ కాశీపతిగారు ప్రశంసించారు.

తరువాత శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు గ్రంథ ప్రాశస్త్యాన్ని గూర్చి ప్రసంగిస్తూ, వేద విజ్ఞానావ్యంతమూ జీర్ణింప చేసికొనిన పిదపనే నాగార్జునుని మాత్రం ఉల్లేఖించినట్లు తాను భావిస్తాననీ, తరువాత వారైన శంకర భగవత్పాదులు నాగార్జునుల శూన్య వాదాన్ని ఆధారం చేసికొని తమ మాయా వాదం ప్రచారం చేశారనీ అన్నారు. అమవాదం మృదు మధురంగా, సరళమైన శైలితో వ్రాయబడినదని సోదాహరణంగా నిరూపించి, శ్రీ పతంజలి చేసినది అపూర్వ కృషి అని అన్నారు.

శ్రీ పతంజలిగారు తమ గ్రంథం బూర్గుల వారికిసమర్పిస్తూ, అవినాశ్యమై, భగవన్నాయపూనగా నవరత్నములలోనూ వజ్రమెట్లు భాసించిమించునో అలాగునే ఈ వజ్రచ్ఛేదికా సూత్రం కూడా తత్త్వజ్ఞాన భాండారమున మిన్నగా వెలుగొందుతున్నదనీ, దానిని తెలుగువారికి అందించే భాగ్యం తనకు కలిగినదనీ, తమకు ఎంతో సహాయం చేసిన పండితులు శ్రీ కోపల్లె శివ కామేశ్వరరావుగారికి (కాకినాడ) కృతజ్ఞత తెలిపారు.

డాక్టర్ రామకృష్ణ రావుగారు తరువాత మాట్లాడుతూ తనపైగల అభిమానంతో మాత్రమే శ్రీ పతంజలిగారు తమకీ గ్రంథం అంకితమిచ్చారనిఅన్నారు. చిన్న వయసులోనే బౌద్ధ జ్ఞానంలో ఇంతటి ప్రతిభ సాధించినందుకు ఆయన కృతికర్తను అభినందించారు.

సభాధ్యక్షులు శ్రీ కోకా సుబ్బారావుగారు తమ తుది పలుకులలో అత్యుత్తమమైన ఈ సూత్రం ఇంతవరకు ఒకే ఒక భారతీయ భాషలో లభ్యమవుతున్నదనీ, ఇప్పుడు శ్రీ పతంజలి కృషి వలన తెలుగువారికి కూడా లభ్యం కావడం ముదావహమనీ అన్నారు.

ఆంధ్ర ప్రభుత్వం ఆస్థానకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి వంటి పెద్దలు, స్థానిక ఆంధ్ర, ఆంధ్రేతర ప్రముఖులు హాజరయిన ఈ ఉత్సవము శ్రీ మండ బలరామశర్మ జనగణమన గానంతో సమాప్తమయింది.

రాష్ట్రాలకు కేంద్రం సలహా

వ్యవసాయ సమస్యలపై నిపుణుల సంఘం సిఫారసులను అమలు జరపాలని

న్యూఢిల్లీ, నవంబర్ 4—ఇటీవల దేశంలో వ్యవసాయోత్పత్తి సమస్యలను పరిశీలించిన నిపుణుల సంఘం సిఫారసులపై వెంటనే తగు చర్యలను తీసికొనవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను ఇండియా ప్రభుత్వం కోరుతున్నది.

రాజా సురేందర్ సింగ్ అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన నిపుణుల సంఘం పరిశీలనలు జరిపిన అనంతరం ఆహారోత్పత్తికి వెంటనే రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ వహించాలని సిఫారసు చేసిన సంగతి పాఠకులకు విదితమే.

శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు

శ్రీనగర్, నవంబర్ 5—ప్రస్తుతం ఇక్కడ విశ్రాంతి తీసుకుంటున్న అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు రేపు ఇక్కడనుంచి రైలులో బయలుదేరి ఒక వారానికి న్యూఢిల్లీ చేరుతున్నారు. ఆయన ఇక ఎ.ఐ.సి.సి. కార్యదర్శి బాధ్యతలను స్వీకరించగలరని తెలుస్తున్నది.

అక్టోబరు 22 వ తేదీన ఇండియా ప్రభుత్వ రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు కృష్ణాజిల్లా పెనుగంచిప్రోలులో శ్రీ కాకాని వెంకటరత్నం బోర్డు హైస్కూలు నూతన భవనాలకు ప్రారంభోత్సవం జరిపారు



అక్టోబరు 21 వ తేదీన భారత ప్రభుత్వ రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు నందిగామలో భారత సేవక్ సమాజ్ మహిళా శిబిరంలో స్నాతకోపన్యాసం ఇచ్చారు

న్యూస్‌ప్రింట్ దిగుమతి విధానం

1958 అక్టోబర్ నుంచి 1959 మార్చి కాలానికి

న్యూఢిల్లీ, నవంబరు 1—1958 అక్టోబరు నుంచి 1959 మార్చివరకూ గల కాలానికి న్యూస్ ప్రింటు దిగుమతి విధానం దిగుమతి కంట్రోలు విధానాన్ని వివరించే రెడ్ బుక్‌లోని 5 వ భాగంలో పొందుపరచబడింది. దీనిని నిన్న ప్రచురించారు. ఈ విధానంమేరకు వార్తా పత్రికలు, తదితర పత్రికల ప్రచురణదార్లకూ, ప్రకటన కర్తలకూ యివ్వవలసిన న్యూస్ ప్రింటులో కొంత భాగానికి మాత్రం వారికి వాడకందార్ల లైసెన్సులు యివ్వబడతాయి. మిగిలిన మొత్తం దిగుమతి చేసుకున్న మొత్తంలోనుంచి వారికి ఇవ్వబడుతుంది.

పత్రికలవారికి ఇవ్వవలసిన న్యూస్ ప్రింటు మొత్తం కేంద్ర ఆకాశవాణి సమాచార మంత్రిత్వ శాఖకు చెందిన పత్రికల రిజిస్ట్రారును సంప్రతించి నిర్ణయిస్తారు. పుటల సైజు, పుటల సగటు సంఖ్య 1957 వ సంవత్సరంలోని పత్రిక సర్క్యులేషను ప్రాతిపదికగా తీసుకొని న్యూస్ ప్రింట్ మొత్తాన్ని నిర్ణయించి, దానిపై నూటికి 15 వంతుల కోతను విధిస్తారు. ఈ కోత మొత్తాన్ని దేశంలోని నేపా న్యూస్‌ప్రింటు ఫ్యాక్టరీనుంచి తెప్పించుకొని, ఆ కోతను భర్తీ చేయుడానికి పత్రికలవారికి యివ్వబడింది. నేపా న్యూస్ ప్రింటు కేటాయింపులకు ప్రత్యేక దరఖాస్తులను న్యూఢిల్లీలోని భారత పత్రికల రిజిస్ట్రారు కార్యాలయానికి పంపాలి.

ప్రస్తుత లైసెన్సింగు గడువులో 10 టన్నుల లోపు న్యూస్ ప్రింటుకు మాత్రం హక్కుగల చిన్న పత్రికలకు యీ కోత వర్తించదు. వీరికి దిగుమతి అయిన న్యూస్‌ప్రింటునుంచే ఆ మొత్తం సరఫరా చేయబడుతుంది.

వార్తా పత్రికలు, తదితర పత్రికల ప్రచురణదార్లు ప్రకటన కర్తలూ న్యూఢిల్లీలోని ఎగుమతుల, దిగుమతుల చీఫ్ కంట్రోలరు కార్యాలయానికి తమ దరఖాస్తులను పంపాలి. దరఖాస్తులతోపాటు యీ క్రింద పేర్కొన్న అదనపు సమాచారం, పత్రాలు కూడా పంపాలి.

1. పత్రిక యొక్క పేరు. అది విడవకుండా ప్రచురణ ప్రారంభమైన తేదీ.

2. న్యూస్‌ప్రింటు కోసం దరఖాస్తు చేసిన పత్రిక యొక్క పుట విస్తీర్ణం (చదరపు అంగుళాలలో)

3. మామూలు సంచిక పుటల సగటు సంఖ్య, 1957 లోని అనుబంధ సంచికల పుటల సంఖ్యతోసహా.

4. పత్రిక దిన పత్రికా లేక ఎన్ని రోజులకొకసారి వెలువడుతుంది, పత్రిక ఏ భాషలో ప్రచురించబడేది, 1958 వ తేదీ 1 వ తేదీనుంచి 1958 సెప్టెంబర్ 30 వరకూ పత్రిక క్రమం తప్పకుండా వెలువడినదీ, పత్రిక వెలువడిన రోజుల సంఖ్య.

5. 1957 లో సగటు ప్రచురణ దినం సగటు సర్క్యులేషను, ప్రింటుచేసిన ప్రతుల సంఖ్య, ఉచితంగా [illegible] యిచ్చిన ప్రతులు సర్క్యులేషను [illegible].

6. 1958 జనవరి 1 వ తేదీనుంచి 1958 జూన్ 30 వ తేదీవరకూ [illegible] సర్క్యులేషనూ, [illegible] చార్టర్డు అక్కౌంటెంటు సర్టిఫికేటు.

7. 1957 అక్టోబరునుంచి 1958 సెప్టెంబరువరకూ వినియోగించుకున్న న్యూస్ ప్రింటు దిగుమతి చేసుకున్నదీ, దేశీయ న్యూస్ ప్రింటు మొత్తాలు, [illegible] మొత్తం, దానిని ధ్రువపరుస్తూ చార్టర్డు అక్కౌంటెంటు సర్టిఫికేటు.

8. 1958 అక్టోబరు 1 వ తేదీగల పత్రిక నమూనా ప్రతి, లేకపోతే ఆ తేదీకి అది దగ్గర తేదీగల పత్రిక యొక్క నమూనా ప్రతి.

9. పత్రికను కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖకు చెందిన పత్రికల రిజిస్ట్రారు కార్యాలయంలో రిజిస్టరు చేసిందీ లేనిదీ తెలపాలి. రిజిస్టరు చేసినట్లయితే పత్రికలరిజిస్ట్రారు కార్యాలయం కేటాయించిన రిజిస్ట్రేషను సంఖ్యను వుదహరించాలి.

10. 1958 జనవరి 1 వ తేదీ తర్వాత ప్రచురణ ప్రారంభించిన పత్రికలయితే, తాము పేర్కొన్న సర్క్యులేషను సంఖ్యను ధ్రువపరుస్తూ చార్టర్డు ఎక్కౌంటెంటునుంచి సర్టిఫికేటును పంపాలి.

11. 1958 అక్టోబరు ఒకటవ తేదీనాటికి తమవద్దనున్న దిగుమతి న్యూస్ ప్రింటు నిలవలు. తమ వద్దవున్న లైసెన్సుల మేరకు రాగల న్యూస్ ప్రింటు మొత్తం.

12. పత్రిక కుపయోగించే కాగితం వివరాలు: 1. రీల్సు వుపయోగిస్తున్నారా లేక షీట్సు వుపయోగిస్తున్నారా? 2. గ్లేజు కాగితమా లేక గ్లేజు లేనిదా? 3. గ్రామాలలో న్యూస్‌ప్రింటు బరువు. 4. రీలు లేక షీటుయొక్క సైజు.

చవుక రకం ముద్రణ కాగితం కొంత మొత్తం భారతదేశంలో వుత్పత్తి అవుతున్నది. గ్రంథాలకు కూడా యిప్పుడు తరుచుగా న్యూస్ ప్రింటు వుపయోగిస్తున్నారు. త్వరలోనే ఈ చవుక రకం ముద్రణ కాగితం పెద్దమొత్తాలలో లభించగలదు.

గ్రంథాల ప్రచురణ కర్తలనుంచి వచ్చే న్యూస్ ప్రింటు వినియోగపు దరఖాస్తులు విషయంలో ఆ సందర్భంలోని ప్రత్యేక గ్రంథాల ప్రచురణకు దేశీయకాగితం పనికిరాదనడానికి సంతృప్తికరమైన సాక్ష్యాన్ని వారు యివ్వగలిగితేనే ఆ దరఖాస్తులు పరిశీలించబడతాయి. ఆ దరఖాస్తులను న్యూఢిల్లీలోని దిగుమతుల చీఫ్ కంట్రోలరు పరిశీలిస్తారు. దరఖాస్తుదార్లు తమ అవసరాలు సహేతుకమైనవని నిరూపిస్తే తమ గ్రంథాల ప్రచురణకు అవసరమైన సరుకు మొత్తం తెలుపుతూ, 1955, 1956, 1957 వ సంవత్సరాలలో దిగుమతి న్యూస్‌ప్రింటును వినియోగించుకున్న సందర్భంలో ఆ మొత్తాలను కూడా దరఖాస్తులలో వుదహరించాలి.

వార్తా పత్రికల ప్రత్యేక అవసరాలు అరగా స్టీరియో ఫ్లాంగ్సు, రబ్బరు బ్లాంకెట్సు, దేశంలో దొరకని నాణ్యమైన ముద్రణ సిరా మొదలైన వాటికి సంబంధించిన వినియోగపు దరఖాస్తులను కూడా న్యూఢిల్లీలోని దిగుమతుల చీఫ్ కంట్రోలరు ప్రత్యేక ప్రాతిపదికపై పరిశీలిస్తారు. 1957 లో తాము వినియోగించిన వాటి మొత్తాలను తెలియజేయాలి.

రంగంలోని వ్యాపారులు న్యూస్ ప్రింటు వాడకందార్ల లైసెన్సులను సేకరించి, లైసెన్సు దారుల పరంగా, న్యూస్‌ప్రింటును లైసెన్సింగు అధికారులనుంచి అధికార పత్రాన్ని పొందిన విధాన దిగుమతి చేయవచ్చును.

దిగుమతి చేసుకున్న న్యూస్‌ప్రింటు నిలవలనుంచి [illegible] పొందే వార్తాపత్రికలను, ఆ విధంగా దిగుమతి అయిన న్యూస్ ప్రింటును ఆ వార్తాపత్రిక ప్రచురణకే వినియోగిస్తామని స్టాంపు కాగితంమీద ఒక హామీ వ్రాసియివ్వాలి.

చిన్న పత్రికలు

పది టన్నులకంటే తక్కువ న్యూస్ ప్రింటుకు హక్కుగల చిన్న పత్రికలకు [illegible] 1957 అక్టోబరునుంచి 1958 సెప్టెంబరు వరకు దేశీయ న్యూస్ ప్రింటు, దిగుమతి న్యూస్ ప్రింటు వినియోగాలకు సంబంధించిన సాక్ష్యం, 1958 అక్టోబరు 1 వ తేదీని తమ వద్ద వున్న దిగుమతి, దేశీయ న్యూస్ ప్రింటు నిలవలు [illegible] వివరించి [illegible] యివ్వాలి.

సాంకేతిక నిపుణుల ఆవశ్యకత

ఇండోర్ కళాశాల నూతన భవనానికి శంకుస్థాపన చేస్తూ నెహ్రూ సూచన

ఇండోర్, నవంబర్ 3—ప్రధాని నెహ్రూ నేడిక్కడ హోల్కార్ కాలేజీ అదనపు కొత్త భవనానికి శంకుస్థాపనచేస్తూ, "సాంకేతిక స్వామ్యం" (టెక్నాక్రసీ) ప్రబలమైన ఈ కాలంలో దేశం అభ్యుదయ మార్గంలో సత్వరంగా పురోగమించడానికి సాంకేతిక నిపుణుల అవసరం విశేషంగా వుందన్నారు.

త్వరితగతిని ముందుకు పోతున్న ప్రపంచంలో జరిగే మార్పులతో సమానంగా అభివృద్ధి చెందాలంటే భారతదేశం ఇతోధికంగా సాంకేతిక నిపుణులను సిద్ధపరచుకోవాలని, న్యాయవాదులు, ఇతరులు మున్నగువారికంటె సాంకేతిక నిపుణులు ముఖ్యమని అన్నారు. సాంకేతిక నిపుణులు కావాలంటే విజ్ఞానశాస్త్రం చదవడం అవసరమని, అంతమాత్రాన శాస్త్రేతర విషయాలపట్ల అశ్రద్ధ వహించాలని కాదని, విజ్ఞానశాస్త్ర విద్యార్థికి శాస్త్రేతర విషయాలనులోను, శాస్త్రేతర విషయాల విద్యార్థికి శాస్త్ర విషయాలలోను కొంత జ్ఞానం వుండాలని అన్నారు.

ఈ నూతన భవనం నిర్మాణానికి 3,75,000 రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. భవనాల విస్తరణకు 140 యకరాల భూమి కేటాయించబడింది. మొత్తం 20 లక్షల రూపాయల వ్యయంతో భవనాల విస్తరణ జరుగుతుంది. ఆ విస్తరణలో ఇదొకభాగం. ప్రధాని నెహ్రూ ఇంకా యిలా అన్నారు:

"ఇప్పటితరం విద్యార్థులు ప్రపంచ సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కార మార్గం ఆలోచించాలి. ఆ సమస్యలను నూతన దృష్టితో పరిష్కరించడానికి అవసరమైన విషయాలను సేకరించుకోవాలి. విద్యార్థులకు జ్ఞాన విజ్ఞాన తృష్ణ వుండాలి. ఆ తృష్ణ సక్రమమార్గాలలో నడవాలి. దేశం స్వతంత్ర్యం కావడంబట్టి విద్యార్థులకు అవకాశం బహుముఖంగా ఏర్పడింది. వారు నూతన బాధ్యతలను ధైర్యంతోను, దృఢ సంకల్పంతోను నిర్వహించడానికి అప్పుడు సిద్ధంగా వుండగలరు.

"నాతరం వారు దేశచరిత్రలో భాగమై పోయింది. నాతరం ప్రజలు స్వాతంత్ర్య జ్యోతి జ్వలిస్తూ వుండేట్టుగా చూశారు. వారు వృద్ధులౌతున్నారు. వారిచేతులు వారు యువకులుగా వున్నప్పుడు వుండినంత శక్తిమంతంగా లేవు. యువకులు వారి బాధ్యతలను, విధులను స్వీకరించడానికి ముందుకు రావాలి.

"భారతదేశం రాజకీయ స్వాతంత్ర్య విజయం సంతంగా పూర్తి చేసింది. సాంఘికార్థిక విప్లవాలు ఇంకా పూర్తి కావాలి. ఈ మహాకార్యంకోసం యువకులు పాత అలవాట్లను విడిచి, నవ స్ఫూర్తి [illegible]. యువకులు, ధీమంతులు, ఆరోగ్యవంతులు, శీలవంతులుగా వుండటం అవసరం. నిజానికి అలాటి వారు చాలామంది వున్నారు. వారు తమ శక్తి సామర్థ్యాలను చూపడానికి పూర్తి అవకాశాలు లభించాలి."

మధ్యప్రదేశ్ విద్యాశాఖామంత్రి డాక్టర్ ఎస్.డి. శర్మ ప్రసంగిస్తూ ఇండోర్‌లో [illegible] విశ్వవిద్యాలయం స్థాపించే [illegible] ఏర్పడిందన్నారు.

ముఖ్యమంత్రి డాక్టర్ కట్జూ ప్రధాని నెహ్రూకు [illegible] అన్నారు.

ప్రపంచ శాంతి సాధన

సమితి వైజ్ఞానిక సంస్థ నూతన కార్యాలయానికి ప్రారంభోత్సవంచేస్తూ రాధాకృష్ణన్ ఉద్బోధ

పారిస్, నవంబర్ 3—పారిస్‌లో యీ అంతర్జాతీయ విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భాన భారత ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"ఈ శుభ సందర్భాన సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత్వం వహించడం నాకెంతో గర్వకారణం. సర్వసభ్య సమావేశం తరఫున, యీ సంస్థలోని సభ్య రాజ్యాల తరఫున [illegible] ఈ ప్రాజెక్టుతో సంబంధమున్న వారందరికీ ఇది పర్వదినం. మనకు ఉదారంగా అనేక విధాల తోడ్పడిన ఫ్రెంచి ప్రభుత్వానికి ప్రజలకు పారిస్ మునిసిపల్ కౌన్సిలుకు కృతజ్ఞత చెల్లించ కోరుతున్నారు.

వివిధ జాతుల ప్రతినిధులు యీ నూతన భవనంలో సమావేశమై ఒకరి అనుభవాలను ఒకరు తెలుసుకొని మానవ సౌభ్రాత్రాన్ని స్థాపించడానికి మరింత ధైర్య స్థైర్యాలతో కృషి చేయగలరు. ఈనాడు మనం వింటూ వున్న మాట నిజమే. కాని యీ విభజనమనుండే సమైక్యత ఉత్పన్నం కాగలదు. అయితే యీ తరానికి చెందిన మేము ఆ సమైక్యత నెలకొనే వరకు జీవించి ఉండకపోవచ్చును. ఫ్రెంచి విప్లవానంతరం హేతువాది అయిన మిగా జోసెఫ్ డిమెస్ట్రే ఇలా వ్రాశారు:

"విధి తన నిర్ణీత కార్యక్రమాన్ని అనుకున్న ప్రకారం సాగించుకుపోతుంది. ప్రపంచంలో సంచలనం సంక్షోభాలూ వూరికే బయలుదేరవు. ప్రపంచంలో ఒక మహత్తరమైన సమైక్యత నెలకొనబోతోం దనడానికి అనేక నిదర్శనాలు కన్పిస్తున్నాయి. ప్రపంచం యీనాడు చిన్నాభిన్నమై ఉన్నా మనకు తుట్టతుదకు ఏకీకరించడమే విధి యొక్క లక్ష్యం అనడానికి సందేహం లేదు." ప్రపంచంలోని నేటి రాజకీయ పరిణామాలను, ఆలోచనా సైఖరులను తరచి చూచినట్లయితే సంఘంలో ఒక అపూర్వ చైతన్యం వెల్లుబుకుతున్నట్లు మానవుల మధ్య అన్యోన్య సహాయ సహకారాలు రూపుదాలుస్తున్నట్లు గోచరించక తప్పదు.

ఈనాడు మత రాజకీయ దురభిమానాలచే ప్రపంచం శతథా విభక్తమైపోయి ఉంది. అవిధానం పూర్వమైన వూహ కందని విధ్వంసనశక్తిగల మారణాస్త్రాలు ఉద్భవించాయి. మనం జీవించి ఉంటామా లేక సర్వనాశనమైపోతామా అనేది శాంతిపై ఆధారపడి ఉంది. శాశ్వత సత్యాలను, ప్రేమను, రుజుత్వాన్నీ అవగాహన చేసుకుంటేనే శాంతి లభిస్తుంది. ఆధునిక జీవితం మనల్ని పెడదారులకు లాగుతున్నప్పటికీ యీ సత్యాలను విలువలను మనం మరచి పోరాదు. ఇతరులను అర్థం చేసుకొని వారితో సామరస్యంగా జీవించాలని విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ ప్రబోధిస్తోంది. కేవలం ఒకరి నొకరు అవగాహన చేసుకున్నంత మాత్రాన పరస్పర భయానుమానాలు సమసిపోవు. ద్వేషం అనేది కేవలం అజ్ఞానంవల్లనే ఉదయించదు. మనుష్యుల మనసులలో పాత బుద్ధి సహజ సిద్ధంగా ఉంది. ఈ ఉద్వేగాలను ఉద్రేకాలను మనం అణచివేసుకుని విజ్ఞానాన్ని సుగుణాలను అలవరుచుకోవాలి. కేవలం జ్ఞానాన్ని ఆర్జించడంవల్లనే పాప ప్రకృతి తొలగిపోదు. సోదర మానవులపట్ల దయా ధర్మ బుద్ధిని అలవరుచుకున్నప్పుడే పాపబుద్ధి నశిస్తుంది. లేమికి, భయానికి, తావులేని ప్రపంచాన్ని నిర్మించుకోవాలంటే, అల్ప మానవులమైన మనం గొప్పవాళ్ళం కావాలి. మన హృదయాలను మనస్సులను మార్పు చేసుకోలేకపోయినట్లయితే దేనిని మార్పు చేయలేము.

ప్రపంచం ముమ్ముందు వినాశమైపోయే అవకాశం లేకపోలేదు. [illegible] సందేహం లేదు. మనం ధైర్య స్థైర్యాలతో పని చేసినట్లైతే ప్రపంచాన్ని ఆవహించిన యీ ఉన్మాదం పటాపంచలైపోతుంది. విద్యావేత్తలు, క్రీడాకారులు, పండితులు, వైజ్ఞానికులు, కళాకారులు సృజనాత్మక రచయితలు [illegible]. సత్య స్వాతంత్ర్యాల కోసం, మానవ ఐక్యతకోసం పోరాడే ధైర్యవంతులు నేటికీ ఉన్నారనీ, సర్వనాశనం అనివార్యం కాదని యీ సమావేశం చూపించవారికి [illegible] మానవాతీతమైన శక్తి ఏదో ఉందని సోఫోక్లిస్ "ఆంటిగోని" అనే తన నాటకంలో స్ఫురింప చేశారు. ప్రేమ సత్య ధర్మాలను మనం పాటించాలి. దుష్ట శక్తులు విజృంభిస్తున్న యీ రోజుల్లో మన వ్యవస్థ చేస్తున్న కృషి నిరుపమానమైనది. అంతర్జాతీయ సహకారం ద్వారా, అంతర్జాతీయ సామరస్యం ఏర్పడి, శాశ్వత శాంతికి దారి తీయగలదు. ప్రపంచ సమాజం ఏర్పడాలంటే, మనుషుల హృదయాలు ఏకం అవడం అవసరం. మనం యీ భవనాలలో ప్రవేశించి పనికి ఉపక్రమించే ముందు, విలియం లాయిడ్ గారిజన్ చెప్పిన యీ మాటలను మననం చేసుకోవాలి. "ప్రపంచమే మనదేశం, మానవజాతి అంతా మన దేశీయులే" సంస్కృతంలో ఇటువంటి సూక్తి ఒకటి ఉంది:

మాతతో మనుజా సర్వే,
స్వదేశో భువన త్రయం

ప్రపంచంలో పనిచేసేవారంతా మానవ జాతికి సేవకులు, నూతన ప్రపంచానికి మార్గదర్శకులు. ఈ క్రింది ప్రార్థనలో నా ప్రసంగాన్ని ముగిస్తాను.

సర్వే భవంతు సుఖినః,
సర్వే సంతు నిరామయా,
సర్వే భద్రాణి పశ్యంతు,
మా కశ్చిత్ దుఃఖభాగ్ భవేత్
శాంతిః శాంతిః శాంతిః

త్యాగి కమిటీ ప్రశ్నావళి

గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, నవంబర్ 1—వాణిజ్య మండలులు, వ్యాపార సంస్థలు, తదితరులు పంపుకొన్న విజ్ఞప్తులను పురస్కరించుకొని ప్రత్యక్షపన్నుల విచారణ సంఘం వారు తాము జారీచేసిన ప్రశ్నావళికి ప్రత్యుత్తరాలు పంపవలసిన గడువును ఒక నెలవరకు—అనగా నవంబరు 30 వరకు పొడిగించారు.

న్యూఢిల్లీ, నవంబర్ 2—శాశ్వతంగావుండే ఫౌంటెన్ సిరా తయారీకి భారత ప్రమాణీకరణ సంస్థ ప్రమాణాలను ప్రకటించింది. ఎరుపు, ఆకుపచ్చ, ఊదా, నీలిరంగు, ఫౌంటెన్‌పెన్‌సిరాలు యిప్పుడు విశేషంగా వాడుకలోకి వస్తున్నాయి. ఇవన్నీ రంగుల నుపయోగించి చేసినందున, మంచి వెల్తురులో ఎక్కువసేపువున్నా, నీళ్లతో కూడినా వీటి రంగులు వెలిసిపోతున్నాయి. మామూలు వ్రాతపనికి, ఆ రికార్డులు శాశ్వతంగా వుండనవసరంలేదు కాబట్టి ఈరకం సిరాలు బాగా పనికివస్తాయి; చవుకగా లభిస్తాయి.

శ్రీ ప్రకాశంగారి చిత్రపటావిష్కరణ

తిరుపతి మునిసిపల్ కౌన్సిల్ హాలులో

తిరుపతి, నవంబర్ 2— ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు తిరుపతి పురపాలక సంఘ కార్యాలయంలో ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి ఛాయా పటాన్ని ఆవిష్కరించారు.

లోకసభ స్పీకర్ శ్రీ యం. అనంత శయనం అయ్యంగార్ శ్రీ పద్మావతి అమ్మవారి ఛాయా పటాన్ని, స్థానిక స్వపరిపాలనశాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారి ఛాయా పటాన్ని ఆవిష్కరించారు.

ఈ ముగ్గురు పెద్దలు పురపాలక సంఘం ఆఫీసుకు రాగానే వారికి పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పి. యస్. సుబ్బా రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ వి. వెంకటయ్యని సెట్టిగార్లు తదితర సభ్యులు స్వాగతమిచ్చారు.

శ్రీ పద్మావతి అమ్మవారి ఛాయా పటాన్ని ఆవిష్కరిస్తూ శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఇలా చెప్పారు: తిరుపతి ఒక గొప్ప సాంస్కృతిక కేంద్రంగా వృద్ధి చెందుతున్నది. ప్రభుత్వం ఈ మునిసిపాలిటీని ఇతర పురపాలకసంఘాలవలె చూడక దీనిని, ఒక ప్రత్యేక స్థాయిలో చూచి ఈ సంస్థకు అన్ని విధాల సహాయం చెయ్యాలన్నారు. ఈ పురపాలక సంఘాన్ని ఎందుకు రద్దు చెయ్యకూడదని ప్రభుత్వం నోటీసు యిచ్చినదని, ప్రాచీనమైన ఈ పురపాలక సంఘాన్ని రద్దు చేసే విషయం ప్రభుత్వం ఆలోచించి నిర్ణయించాలని అన్నారు. నోటీసును ఉపసంహరణ చేసుకొంటే బాగుంటుందన్నారు.

శ్రీ సంజీవరెడ్డిగారు తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు:

"నా దౌర్భాగ్యాన్ని గ్రహించి, పురపాలక సంఘంవారు నన్ను యిప్పటికి ఎన్నో పిలిపించారు. నిజంగా పురపాలక సంఘాన్ని రద్దుచేసే విషయం ప్రభుత్వం ఆలోచనలో వున్నది. నేను గాని, శ్రీ సంజీవయ్యగారు గాని రావడం మంచిది కాదు. శ్రీ ప్రకాశంగారి ఛాయాపటాన్ని ఆవిష్కరించ వలసిందని కోరితే కాదనలేకపోయాను. ఇదే నాదౌర్భాగ్యం. శ్రీ ప్రకాశంగారి పేరు చెబితే ఒప్పుకొంటానని చెప్పే అందరికీ తెలుసు. నాకు శ్రీ ప్రకాశంగారికి వున్న సంబంధం చిక్కిలి సన్నిహితమైనది. శ్రీ ప్రకాశంగారిని గూర్చి ఆంధ్రులకు కొత్తగా చెప్పడం అవసరం లేదు.

"ఈ పురపాలక సంఘం ఎంత అధ్వాన్నంగా వుండకపోతే ప్రభుత్వం నోటీసు యిస్తుందో ఆలోచించుకోండి. ఈసారే కాదు. ప్రతిసారి మూడు నెలలకు ఒక చెయిర్మన్ మారిపోతున్నాడు. శ్రీ ప్రకాశంగారి పటం పెట్టితే సరిపోతుందని నేననుకోను. ఈ పూలమాలలు వేయడం వల్ల ప్రభుత్వ నిర్ణయం మారదు. కాని, ఒక హామీ మాత్రం నేనివ్వగలను. ప్రభుత్వం వారు నిష్పాక్షికంగా ఈ విషయం పరిశీలిస్తుంది. న్యాయమైన దాన్నే ప్రభుత్వం చేస్తుంది."

వ్యవసాయ శాఖామంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారి ఛాయా పటాన్ని ఆవిష్కరిస్తూ, స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు ఇలా అన్నారు.

"శ్రీ తిమ్మారెడ్డిగారు రైతుల విషయంలో శ్రద్ధ, ఆసక్తిగల వారు. వారి కష్టనివారణను కృషి చేస్తున్నారు. ఆయన తాను చెప్పే విషయం సంపూర్ణ విశ్వాసంతో చెబుతారు."

ఇండియా ప్రభుత్వం రక్షణ శాఖకు సరఫరా చేసిన గోధుమపిండిలో కల్తీ కలిపినందుకు ఉత్తర ప్రదేశ్‌లోని ఒక పిండిమర యజమానులు ఇద్దరికి, మరొక ఇద్దరికి ఆరు మాసాలనుంచి రెండేళ్ల వరకు శిక్షలు, 200 నుంచి 2,000 రూపాయల వరకు జరిమానాలు విధించబడినవి

ప్రత్యేక ఫలహారాలకు, భోజనాలకు ప్రశస్తమైన చోటు
మద్రాసు సిటీ మధ్యలో
హోటల్ ఎయిర్‌లైన్సు
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా
• ఎయిర్ కండిషన్ గదులు • రుచ్యమైన పాకములు • సరసమైన చార్జీలు
ఫోన్: 84170 & 84173

ఆంధ్రప్రభ 12-11-58
సచిత్ర వార పత్రిక
దీపావళి ప్రత్యేక సంచిక
ఇందులో
అదృష్టం కొద్దీ ఒక్కరోజు సెలవు దొరికింది కేశవరావుకు. అత్తగారింటికి ప్రయాణమయ్యాడు. అడుగడుగునా అవరోధాలే. అందుకోబోయిన బస్సులో చోటులేదు. ఆ వెనుక కేశవరావు పడేపాట్లు....
దీపావళి కథ—కొత్త పెళ్లికొడుకు
ఇంకా ఐదు రసవత్తరమైన కథానికలు:
గీత బొమ్మలు; విధికృతం; సుడి గుండంలో; అబద్ధం నిజమయ్యింది; రోజుకు రోజు.
సింగిల్ టీచరు—పెద్ద కథ
పరువు ప్రతిష్ఠ—సీరియల్
జీవద్దేవత—విచిత్ర ప్రపంచం
చిట్టిగాడి చదువు—నాటిక
ప్రమదావనం:
చాక్‌లెట్—వెజిటబుల్ ఆమ్లెట్; కచ్ వర్క్‌లో నెమలి; సిమ్లా లేఖ
బాలప్రభ:
దివ్య దీపావళి; అందాల దీపావళి; దీపావళి—గేయాలు; సిరికొండ; స్వాతంత్ర్య గీతం—కథలు
రాజఖడ్గం—బొమ్మల కథ
విజయప్రభ - కొత్త సీరియల్ ఈ వారమే ఆరంభం
ప్రత్యేక చిత్రాలు — ఫొటోలు:
"దీపం జ్యోతి....; పండుగ ఆనందం; ఆలోచనేమో; పండుగ సంగీతం; కళాప్రదర్శనం; దీపావళి దివ్యోత్సవం; వెలుగుల పువ్వులు; వెలుగుల రవ్వలు; దీపాలంకరణము; దీపావళినాడు, పులివేషం.
చిత్రప్రభ
బర్మాలో రాజ్‌కపూరుకు సన్మానం—వ్యాసం
మామూలు శీర్షికలతో పాటు మరెన్నో ప్రత్యేక ఆకర్షణలు
80 పేజీలు వెల: 40 నయాపైసలు

గ్రామరాజ్య స్థాపనకు తీవ్ర కృషి

విజయవాడ సభలో కార్యక్రమం నిర్ణయం

[illegible]

గ్రామకమిటీలు ఏర్పాటు చెయ్యగానే గ్రామ రాజ్యసత్యాగ్రహ ప్రారంభించబడును. [illegible]

అనంతరం గ్రామరాజ్య ప్రచార సంఘం 12 మంది సభ్యులతో ఏర్పాటు చెయ్యబడింది. [illegible]

మోరిలో డాక్టర్ లేని పశువుల ఆసుపత్రి

[illegible]

కర్నూలు డి. ఇ. పి. క్రికెషన్ క్లబ్ వార్షికోత్సవం

కర్నూలు, నవంబర్ 2— [illegible]

పాకిస్తాన్ పట్ల ఇండియా విధానం

పార్టీ భేదాలతో నిమిత్తం లేకుండా అందరు బలపరచాలి

శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రసంగం

[illegible]

"ప్రజాశక్తి పత్రిక" [illegible] "పాకిస్తాన్ పట్ల [illegible]" [illegible]

"మన, దేశ రాజకీయాలను గురించి కాంగ్రెస్ [illegible]" [illegible]

ఇండియా ప్రభుత్వ రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు కృష్ణాజిల్లా పెరంకిలాకువద్ద అక్టోబరు 20 వ తేదీన పటుపైర్య శాలా భవనమునకు శంకుస్థాపన చేశారు

నందిగామ తాలూకాలో వేరుసెనగ పైరు నష్టం

సత్వర రెమిషన్‌కు అభ్యర్థన

[illegible]

ఉరవకొండ సబ్-తాలూకాలో కఱవు పరిస్థితులు

సహాయానికి అభ్యర్థన

ఉరవకొండ, నవంబర్ 1— [illegible]

[illegible]

బస్సు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

నర్సాపురం సమీపంలో

[illegible]

శ్రీ పోడపాటి సత్యనారాయణగారి స్మృతి

బరంపురం, అక్టోబర్ 30— [illegible]

1920 [illegible]

[illegible]

గుంటూరుజిల్లా మెట్ట ప్రాంతాలలో పంటల నష్టం

రైతులకు సహాయం చేయవలసిందిగా కాంగ్రెస్ సభ్యుని విజ్ఞప్తి

గుంటూరు, నవంబర్ 1— [illegible]

"గుంటూరు జిల్లా, మెట్ట ప్రాంతాలు [illegible]"

"పునాసలో వేయు అహార పంటలతోపాటు వాణిజ్య పంటలో అత్యంత ముఖ్యమైన వేరు సెనగ కూడా [illegible]"

"ఇక పైరు పంటలపై [illegible]"

"అలాగే వాణిజ్య పంటల విషయం. వాణిజ్య పంటలలో ప్రధానమైనవి మిర్చి, ధనియం, పొగాకు. [illegible]"

"పొగాకు నాట్లు [illegible] ఇలానే "ధనియం" ఇది కేవలం గాలిపాటులో పండే పైర పంట.

"గుంటూరు, సత్తెనపల్లి, పల్నాడు, [illegible] గాంధి జయంతి [illegible]"

"వ్యవసాయదారులకు [illegible]"

కె. సి. కాల్వ క్రింద రెండవ పంటకు నీరు

చాలినంతగా సరఫరా చెయ్యాలని విజ్ఞప్తి

కర్నూలు, అక్టోబర్ 31— కర్నూలు జిల్లా [illegible]

"ఈ సంవత్సరం కె. సి. కెనాల్‌కు [illegible] మార్చి 1950 [illegible]"

శ్రీకాకుళంలో వరదల నష్టం

సహాయానికి విజ్ఞప్తి

శ్రీకాకుళం, నవంబర్ 2— [illegible]

"[illegible]"

"కాబట్టి ఈ జిల్లాకు [illegible] కేంద్ర ప్రభుత్వంవారు [illegible] చేయుదురని ఆశిస్తున్నాను."

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, నవంబరు 3— [illegible] 12 వ తేదీకి తిరిగి వస్తారు.

[illegible] 7 వ తేదీన [illegible] 8 వ తేదీన [illegible] 9 వ తేదీకి హైదరాబాద్ [illegible]

[illegible]

[illegible] (8 వ కాలం [illegible])

హైదరాబాద్ [illegible]:
6-30 [illegible]; 6-40 [illegible]; 8-15 [illegible]; మధ్యాహ్నం: 1-0 [illegible]; 1-30 [illegible]; 2-20 [illegible]; 6-15 [illegible]; 7-15 [illegible]; 9-30 [illegible]; 11-[illegible]

హైదరాబాద్ [illegible]:
7-0 [illegible]; 8-0 [illegible]; 1-50 [illegible]; 3-30 [illegible]; 4-15 [illegible]; 6-00 [illegible]; 7-0 [illegible]; 7-30 [illegible]; 9-15 [illegible]; 11-3[illegible]



[illegible]

SRM [illegible]

శ్రీ రామ [illegible]

క్రీడాలోకం

ఉస్మానియాపై ఆంధ్ర విజయం

విశ్వవిద్యాలయ వాలీబాల్ పోటీలలో

తిరువేంద్రం, నవంబర్ 4—నిన్న ఇక్కడ దక్షిణ మండలం విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పోటీలలో ఆంధ్ర ఉస్మానియాను 2—1 సెట్లలో 9—15, 15—11, 15—12 పాయింట్లతో ఓడించింది. నిన్ననే జరిగిన ఇంకొక పోటీలో కేరళ గుజరాత్‌పై 15—9, 15—3, పాయింట్లతో విజయమొంది ఫైనలుకు చేరుకున్నది.

నేడు జరిగిన రెండు పోటీలలో మద్రాసు కర్నాటక్‌ను 15—1, 15—5 పాయింట్లతోను, మైసూర్ బరోడాను 13—15, 15—12, 15—1 పాయింట్లతోను ఓడించి సెమి ఫైనల్సు చేరుకున్నవి.

ఆంధ్రకబడి రిఫరీల పరీక్ష

విజయవాడ, నవంబర్ 3—ఆంధ్రరాష్ట్ర కబడి అసోసియేషన్ గౌరవ కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణగారు క్రింది విధంగా ప్రకటిస్తున్నారు:

భారత కబడి ఫెడరేషన్ వారు దేశంలో అన్ని రాష్ట్రాలలోను 'రిఫరీ'ల పరీక్షలను నవంబరు 9వ. తేదీన జరుపుతున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో లోగడ ప్రకటించునట్లు విజయవాడలోకాక, రాష్ట్ర పోటీలు జరుగుచున్న భీమడోలు గ్రామంలో పరీక్ష 9వ తేదీ ఉదయం 8 గంటలనుండి 11 గంటల వరకు జరుగును. పరీక్ష తెలుగులోను, ఇంగ్లీషులోను వ్రాయవచ్చును. ప్రవేశ రుసుం అయిదు రూపాయలు. ఉత్తీర్ణులైన వారికి భారత కబడి ఫెడరేషన్ 'రిఫరీ'లుగా నిరయించును. ఈ పరీక్షలో కూర్చుండు వారు నాకు ఏడవ తేదీ లోపల తెలియజేయవలెను. 8 వ తేదీ రాత్రికల్లా భీమడోలు చేరుకొనవలెను. ఈ పరీక్షలో ఆటగాండ్రు, వ్యాయామోపాధ్యాయులు, తదితరులు ఎవ్వరైనా పాల్గొన వచ్చును.

ఎమ్. ఎమ్. కుమార్ ప్రతిభ

మద్రాసు, నవంబర్ 4—మూడు రోజులు యిక్కడ సిటీ ఎలెవెన్, డిస్ట్రిక్ట్స్ ఎలెవెన్ టీములకు జరిగిన క్రికెట్ పోటీలలో నగర జట్టు ఇన్నింగ్స్ 84 పరుగులు తేడాతో గెలుపొందింది. మొదటి ఇన్నింగ్స్‌లో సిటీ టీమువారి ఆంధ్ర ఆటగాడు శ్రీ ఎమ్. ఎమ్. కుమార్ 55 పరుగులు గానించి రన్‌అవుట్‌కావడం ఈ పోటీలో ఒక విశేషం. ఈయన రెండు ఇన్నింగ్స్‌లోను నేర్పుగా "బౌల్" చేశాడు.

కెనరా బ్యాంక్ లిమిటెడ్.,

(స్థాపితము 1906)

మా తెల్లిచేరి బ్రాంచి

మా 67 వ బ్రాంచి

కేరళ స్టేటులో మా 9 వ బ్రాంచి

నేడు

6-11-1958 గురువారము ప్రారంభింపబడును.

"కున్‌హాలీ బిల్డింగ్స్, మెయిన్ రోడ్డు.



ఆంధ్రప్రభ

దీపావళి సంచిక

దీపావళి సందర్భంగా "ఆంధ్రప్రభ" నవంబరు 10 వ తేదీన 12 పేజీలతో ప్రత్యేక సంచికను ప్రచురిస్తున్నది. దీని వెల 13 నయాపైసలు. —మేనేజర్

ప్రణాళిక సాఫల్యానికి మహిళల తోడ్పాటు

హైదరాబాద్‌లో జరిగిన గోష్ఠిలో యూనియన్ డిప్యూటీ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ ఉద్బోధ

హైదరాబాద్, నవంబర్ 3—

"దేశంలో పంచవర్ష ప్రణాళికలను విజయవంతంగా అమలు పరచడం సాధనసంపత్తిపై మాత్రమే కాక ప్రజల దృక్పథంపైన, ప్రజల శ్రద్ధాసక్తులపైన కూడా ఆధారపడి వున్నద"ని యూనియన్ విదేశ వ్యవహారాల శాఖ డిప్యూటీ మంత్రి, అఖిలభారత మహిళా సభ అధ్యక్షురాలు అయిన శ్రీమతి లక్ష్మీ మీనన్ నేడిక్కడ మాట్లాడుతూ పేర్కొన్నారు.

భారత సాంఘిక సేవాసంఘం హైదరాబాద్ శాఖవారు ఇక్కడ "స్త్రీలు—ప్రణాళిక" అను అంశంపై ఏర్పాటుచేసిన గోష్ఠికి అధ్యక్షత వహిస్తూ శ్రీమతి మీనన్ దేశ పునర్నిర్మాణంలో ప్రభుత్వంతో బుద్ధిపూర్వకంగా సహకరించే నైతికదీని పెంపొందించుకోవాలని ఉద్బోధించారు.

శ్రీమతి మీనన్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"దేశ పునర్నిర్మాణంలో మనము పురోగమిస్తున్నకొలదీ క్లిష్టతరమైన పరిస్థితులను ఎదుర్కొన వలసి వస్తున్నది. జనాభా పెరగడం అందులో ఒకటి. ఇట్టి పరిస్థితులు కారణంగా జాతిపై అదనపుభారం పడుతున్నది. కుల దురభిమానాలు కొనసాగుటంవల్ల ప్రజలు, కొన్నిరకాల వృత్తులను అవలంబించడానికి సిద్ధంకావడంలేదు. డ్రాఫ్ట్స్‌మెన్, టెక్నీషియనులు తక్కువగా వున్నారు. వృత్తుల విషయంలో గల దురభిప్రాయాలను విడనాడేట్లు చూడాలని స్త్రీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. సాంఘికంగా ప్రయోజనకరమైన వృత్తి ఏదైనా అవలంబించడానికి ప్రజలను ప్రోత్సహించాలి.

"ప్రజల స్వయంకృషిపైన ఆధారపడకుండా కేవలం విదేశ సహాయంపై ఆధారపడేదృష్టితో మనము ఇతర దేశాలనుంచి సహాయాన్ని కోరితే భారతదేశాన్ని అని హీనంగా చూడవచ్చు. కావున ప్రజలు ఉన్నతమైన నైతిక ధర్మాలను అలవరచుకొనడం అత్యవసరం. దేశ గౌరవప్రతిష్ఠలను పునరుద్ధరించడానికి ప్రజలు తోడ్పడాలి.

"ఆహారరంగంలో దేశానికి స్త్రీలు ప్రశంసాపాత్రమైన సేవ చేయడానికి వీలున్నది. ఆహార పద్ధతులలో మార్పులు తీసుకు రావడానికి స్త్రీలు ప్రయత్నించాలి. అది మనము ఇప్పుడు బియ్యాన్ని దిగుమతి చేసుకొనడానికి వినియోగిస్తున్న అమూల్యమైన విదేశ ద్రవ్యమారకాన్ని చాలవరకు పొదుపుచేయడానికి తోడ్పడగలదు. రష్యాలో తిండిగింజల విషయంలో రేషనింగు కలదు. అంతేకాకుండా ప్రభుత్వ విధానానికి అనుగుణంగా పనిచేయని ఏ వ్యక్తికి కూడా ఆ దేశంలో రేషన్ ఇవ్వరు. చైనాలో కాలిబాటల మీద కూడా కూరగాయలు పండిస్తున్నారు. పంట అంతా జాతికి చెందినదేఅని ప్రతివ్యక్తి గుర్తించడమే అందుకు కారణం. ఇండియాలో జాతిపట్ల ప్రతివ్యక్తి తనకు గల బాధ్యతలను గుర్తించకపోవడం శోచనీయం. రైల్వేలను, జాతికి సంబంధించిన ఇతర ఆస్తులను విధ్వంసం చేసే సంఘటనలు అందుకు నిదర్శనాలు. ప్రణాళికలు విజయవంతం కావడానికి ప్రజలు నైతికంగా తమ ధర్మాలను గుర్తించడం అత్యవసరం.

"ఆహారధాన్యాలను కల్తీచేయడం అతి సాధారణ విషయంగా పరిణమించింది. భారతదేశం నుంచి ఎగుమతులు కూడా తగ్గిపోయినవి. నాణ్యంలో మచ్చుకు చూపించే వస్తువు ఒకటి, ఎగుమతి చేసే వస్తువు మరొకటి కావడమే అందుకు కారణం."

అఖిల భారత మహిళా సభ హైదరాబాద్ శాఖ అధ్యక్షురాలు శ్రీమతి మసూమా బేగం సభికులకు స్వాగతం చెప్పారు.

సంఘ సేవకులు పట్టణాలనుంచి గ్రామ ప్రాంతాలకు వెళ్లి సేవ చేయడానికి ప్రోత్సాహమిచ్చే నిమిత్తం అనుసరించ వలసిన మార్గాల గురించి చర్చ జరిగింది.

గ్రామాలలో తగు సౌకర్యాలు లేకపోవడమే సంఘ సేవకులు గ్రామాలకు వెళ్లకపోవడానికి కారణమని శ్రీమతి మీనన్ అన్నారు.

ప్లానింగ్ శాఖా మంత్రి శ్రీ వి. బి. రాజుగారు మాట్లాడుతూ విద్యార్థులకు డిగ్రీలు బహూకరించబోయే ముందు ఒక సంవత్సరంపాటు గ్రామాలలో ప్రతి విద్యార్థి పని చేయవలెనన్న నిబంధనను విధించవలసిందిగా విశ్వవిద్యాలయాలకు సూచించినట్లు వెల్లడించారు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఎం.ఎల్.ఏ.) గారు మాట్లాడుతూ స్త్రీలకు ఉద్యోగాలు కల్పించడాని అనువైన వృత్తుల గురించి తెలియజేయాలని కోరారు.

శ్రీ రాజుగారు బదులు చెబుతూ, విద్య, వైద్య, సాంస్కృతిక, సాంఘికసేవా రంగాలలో స్త్రీలు సేవ చేయడానికి అవకాశాలు వున్నవని, ప్రాథమిక పాఠశాలలలో ఉపాధ్యాయినులుగా స్త్రీలను నియమించడానికి విశేషమైన అవకాశాలు కలవని వెల్లడించారు.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారు మాట్లాడుతూ గ్రామ ప్రాంతాలలో స్త్రీలు చైతన్యాన్ని పొందుతున్నారని, వారు ప్రభుత్వ సహాయాన్ని కోరుతున్నారని, అయితే, కార్యనిర్వహణ విధానంలో గల చిక్కుల మూలంగా ప్రభుత్వం నుంచి సహాయం అందడం లేదని పేర్కొన్నారు.

నిజాం కాలేజీలో లెక్చరర్ శ్రీమతి జస్వాలా ప్రణాళిక ఆర్థిక సంపత్తి గురించి మాట్లాడుతూ, పన్నుల రూపంలో ఆదాయం పెరగని స్థితి ఏర్పడిందని, విదేశ ద్రవ్య మారకం పరిస్థితిని చక్కబరుచుకోవడానికి తగు మార్గాలను అనుసరించడం అత్యవసరమని పేర్కొన్నారు.

మంత్రి శ్రీ రాజుగారి వివరణ

ప్లానింగ్‌శాఖా మంత్రి శ్రీ వి. బి. రాజుగారు గోష్ఠి ప్రారంభిస్తూ, గ్రామాభ్యుదయ సాధనకు ప్రాధాన్యమివ్వడం అత్యవసరమని, దేశం అభివృద్ధి చెందవలెనంటే గ్రామాభ్యుదయానికి ప్రాధాన్యమిచ్చే దృక్పథాన్ని అలవరచుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు.

గ్రామ, పట్టణ ప్రాంతాలను అభివృద్ధి పరచడంలో రెండింటిపట్ల ఒకే వైఖరిని అనుసరించడం కూడదని, పట్టణ ప్రాంతాలలో పొదుపు ఉద్యమం ద్వారా తగినంత సొమ్మును సేకరించడానికి సంఘ సేవకులు కృషి చేయాలని, గ్రామ ప్రాంతాలలోని ప్రజలనుంచి పొదుపు ఉద్యమానికి అంత సొమ్మును వసూలు చేయడం సాధ్యం కాదని ఆయన తెలిపారు.

సోషలిస్టు సమాజాన్ని స్థాపించడం ప్రజాస్వామ్య దేశమైన ఇండియా లక్ష్యమని, దానిని సాధించడానికి ప్రణాళికాబద్ధంగా కృషి జరుపుతున్నామని, ప్రజాస్వామ్యం, సోషలిజం అవిభాజ్యమైనవని ఆయన పేర్కొన్నారు.

ప్రణాళికాబద్ధంగా జరిగే కృషి నిరంతరమైనదని, ఆర్థికంగా దేశాభ్యుదయంలో పంచవర్ష ప్రణాళికలు మైలురాళ్ల వంటివని, ప్రతి ప్రణాళిక ముందు రాగల ప్రణాళికకు పునాది వంటిదని, ఈ విషయాన్ని అందరు గుర్తించడం అత్యవసరమని శ్రీ రాజుగారు వివరించారు.

పట్టణాల అభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధి కేంద్రీకరణకు దోహద మివ్వగలవని, అయితే, భారతదేశంలో ఒకవైపున శీఘ్రగతిని పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి కృషిచేస్తూ, రెండవ వైపున అధికార వికేంద్రీకరణకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, దేశంలో సాంఘిక వ్యవస్థపై ప్రణాళికల ప్రభావాన్ని పరిశీలించడానికి సంఘ సేవకులు కృషి చేయాలని ఆయన సూచించారు.

న్యూఢిల్లీ, నవంబర్ 4—ఇద్దరు సభ్యులతో కూడిన డేనిష్ ప్రతినిధి వర్గానికీ, కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఉద్యోగులకూ గత కొద్ది రోజులుగా యిక్కడ జరిగిన చర్చల ఫలితంగా ఒక ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఆదాయంపై రెండుసార్లు పన్ను విధించే పద్ధతిని నివారించేందుకు భారత, డెన్మార్కు ప్రభుత్వాల మధ్య ఏర్పడిన ఒక ముసాదా సాంప్రదాయం ఆధారంగా యీ ఒప్పందం తయారు చేశారు.

ఈ ఒప్పందాన్ని ధృవపరిచిన అనంతరం, ఉభయ దేశాలలోనూ 1959 ఏప్రిల్ ఒకటవ తేదీతో ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరంనుంచి అమలులోకి వస్తుంది. ఈ ఒప్పందం అమలులోకి రావడంతో, ఉభయ దేశాలమధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలపడడానికి అది దోహదం చేస్తుందని ఆశిస్తున్నారు.

వచ్చే పార్లమెంటు సమావేశాలు

ప్రధాన చర్చనీయాంశాలు

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబర్ 3—వచ్చే ఇండియా పార్లమెంటు సమావేశాలలో భీమా కార్పొరేషన్ ఉద్యోగుల వ్యవహారాలను పరిశీలించిన వివియన్ బోస్ కమిషన్ నివేదిక, ఇండియా—పాకిస్తాన్‌ల మధ్య ఇప్పటి సంబంధాలతో సహా అంతర్జాతీయ పరిస్థితులు, శాసన నిర్మాణానికి సంబంధించిన ప్రధాన చర్చనీయాంశాలు కాగలవని తెలియు వస్తున్నది.

ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ విదేశ పర్యటన, ఢిల్లీలో అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, ప్రపంచ బ్యాంకి సమావేశాల దృష్ట్యా దేశంలోని ఆర్థిక పరిస్థితులమీద కూడా పార్లమెంటు దృష్టి పడవచ్చునని, అప్పటికి సిద్ధమైవుంటే అధికార భాషా సంఘం నివేదిక కూడా చర్చకు రావచ్చునట.

పార్లమెంటులో చర్చకు రాగల బిల్లులు ఇంకా నిర్ణయం కాలేదట. కాగా ప్రజా ప్రాతినిధ్య చట్టం సవరణ బిల్లు మాత్రం చర్చకు రాగలదట. దీని ప్రకారం అయిదు లక్షలకు మించిన జనాభా నివసిస్తున్న పట్టణాలలోని వోటర్లకు గుర్తు కార్డులు ఇచ్చే ఏర్పాటును ఉద్దేశిస్తున్నారు.

సెలెక్ట్ కమిటీ పరిశీలనలో వున్న ఢిల్లీ అద్దెల కంట్రోలు బిల్లు, పార్లమెంటు సభ్యుల అనర్హతల తొలగింపు బిల్లు మీద కూడా సభలో తీవ్రమైన చర్చలు జరగవచ్చునని భావిస్తున్నారు.

భీమా కార్పొరేషన్ ఉద్యోగులను గురించి దర్యాప్తు జరిపిన వివియన్ బోస్ కమిటీ నివేదికపై చర్చను ప్రతిపక్షాలు రాజకీయమైన వ్యూహాలతో కొనసాగింపజేసే అవకాశాలు కలవట. ముంద్రా కంపెనీలతో జూన్ 21 వ తేదీన జరిగిన వ్యవహారానికి బాధ్యులైనవారిమీద తగిన శిక్షణచర్యలు తీసుకోవాలని కోరడంతోపాటు ఇండియా ప్రభుత్వాన్ని మొత్తంగా బోనులో పెట్టి విమర్శించగలరని కూడా భావిస్తున్నారు. ఇతర కంపెనీలకు వలెనే ముంద్రా కంపెనీలు కూడా కాంగ్రెసు పార్టీకి ఎప్పుడైనా విరాళాలు యిచ్చివుంటే వానికి, ఈ కంపెనీలలో భీమా కార్పొరేషన్ పెట్టుబడి పెట్టడానికి కూడా సంబంధం వున్నట్లుగా వీరు చూపగలరని అనుకుంటున్నారు.

ఇప్పటి సూచనలనుబట్టి ఇతర పార్టీలన్నీ బోస్ కమిటీ నివేదికపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు తెలిసేవరకు, వానిని పార్లమెంటుకు సమర్పించేవరకు తమ వ్యూహాన్ని నిర్ణయించుకొనకుండా వేచివుండగలవని తెలుస్తున్నది.

అధికార భాషా సంఘం తన నివేదిక చిత్తును సిద్ధపరచడానికిగాను నవంబర్ 13 వ తేదీన ఇక్కడ సమావేశమౌతున్నది. ఈ సంఘం వారి ధోరణి ఎలా వున్నదీ తెలియడంలేదు కాని ఇక్కడ వున్న కాంగ్రెసు నాయకులలోను, కాంగ్రెసు కార్యకర్తలలోను వున్న ధోరణినిబట్టి చూడగా హిందీ భాషను ప్రవేశపెట్టడానికి పెట్టుకున్న గడువు (1956) కు కచ్చితంగా కట్టుబడి వుండరాదని గౌహతిలో చేసిన తీర్మానానికి ఇంకా వారు అనువుగా వున్న సూచనలు కానవస్తున్నవి.

ఈలోగా ప్రధాని నెహ్రూ భోపాల్‌లో ప్రసంగిస్తూ, అధికార భాష కాకుండా వుంటేనే హిందీ భాష ఇతర ప్రాంతాలలో హెచ్చుగా విస్తరించగలదని చేసిన ప్రకటన ఈ విషయంలో ప్రభుత్వం వెగులుబాటు వైఖరిని స్పష్టం చేస్తున్నదని కూడా ఇక్కడివారు వ్యాఖ్యానిస్తున్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ గత సమావేశంలో చేసిన అధికార ప్రకటన ఆధారంగా భీమా కార్పొరేషన్ అనుసరించగల పెట్టుబడుల విధానంమీద కూడా పార్లమెంటు సమావేశంలో చర్చలు జరగవచ్చునని తెలుస్తున్నది. ఈ చర్చ కూడా ఆర్థిక మంత్రి చేసిన ప్రకటనలోని రెండు ప్రధానాంశాలమీద, (1) మార్కెట్‌లోని వడుదుడుకులను సర్దుబాటు చేయడానికి కార్పొరేషన్ షేర్లలో క్రయ విక్రయాలు జరపవచ్చు. (2) భీమా సంస్థల చట్టంలోని పెట్టుబడుల వినియోగపు నిబంధనలు కార్పొరేషన్‌కు కూడా వర్తించగలవనే విషయాలమీద కేంద్రీకరించబడగలవని తెలుస్తున్నది.

ఈలోగా ప్రస్తుతం మార్పు చెందిన మార్పుల దృష్ట్యా భీమా కార్పొరేషన్ నిధుల వినియోగ సలహా సంఘం ఏర్పాటుకు మాజీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ప్రతిపాదించిన బిల్లును ఇప్పుడు ఉపసంహరించుకొనడం సంభవం కావచ్చునట కూడా.

ఘోషాపై నెహ్రూ ఆగ్రహం!

ఇండోర్, నవంబర్ 3— ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సందర్భంలో ఘోషాలోవున్న మహిళను చూచి, తనకు చాల కోపం వచ్చిందన్నారు.

"నేడు దేశంలో సాంఘిక పరిస్థితులు మారుతున్నాయి. ఈ పర్దా (ఘోషా) ఒక పంజరమంటాను. ఈ పంజరంలో నా సోదరీమణులు వుండడం చూచినప్పుడెల్లా నాకు ఆగ్రహం కలుగుతుంది. ఘోషాలో ఎవరైనా ఎలాజీవిస్తారో నాకు అర్థం కావడం లేదు. "అని ఆయన అన్నారు.

"ఘోషాను పాటించడం అవివేకం. కాని దేశంలో పెక్కు ప్రాంతాల నుంచి ఈ దురాచారం పోతున్నందుకు చాలా సంతోషంగా వుంది. ఇది రాజస్థాన్‌లో మాత్రమే ఇంకావుంది. ఇక్కడ తమ ముఖం గొంతుల వరకు కప్పుకుని వున్న స్త్రీలు కొందరు కనిపిస్తుంటారు. స్త్రీలు పునర్నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొననిదే దేశం తగినంత అభివృద్ధి సాధించదు." అని ఆయన నొక్కి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ చేనేత పనివారల సదస్సు గుంటూరుజిల్లా మంగళగిరిలో నవంబర్ 15, 16 తేదీలలో జరుగుతుంది. ఆహ్వాన సంఘంవారు ఉచిత భోజన వసతుల నేర్పాటు చేస్తున్నారు. ఇందులో ఆంధ్రచేనేత సంఘ కార్యవర్గాన్ని ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘ కార్యవర్గంగా విస్తృతపరచడం, సర్కారు, తెలంగాణా, రాయలసీమలకు అర్గనైజర్ల నియామకం, ఆంధ్రప్రదేశ్ చేనేత మహాసభకు స్థల కాల నిర్ణయం, ప్రదేశ్ సంఘ ఆఫీసు, ఆర్థికం, ప్రదేశ్ ప్రభుత్వాని కిచ్చే మెమొరాండంపై చర్చ,రాయబారవర్గ నియామకం, జిల్లాలలో చేనేత కార్యకర్తల సమావేశాల కార్యక్రమం నిర్ణయించుట మున్నగు ముఖ్యాంశాలు చర్చించబడగలవు.

ఆంధ్రప్రదేశ్ కంతకూ ఒకేభూమి సర్వే శాసనం

న్యూఢిల్లీ, నవంబర్ 4—మద్రాసు సర్వే, సరిహద్దుల—(ఆంధ్రప్రదేశ్‌విస్తరణ, సవరణ) బిల్లు (1958)ను రాష్ట్రపతి ఆమోదించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్ర ప్రాంతంలో భూముల సర్వే 1923 వ సంవత్సరపు మద్రాసు సర్వే, సరిహద్దుల చట్టాన్నిబట్టీ, తెలంగాణా ప్రాంతంలో హైదరాబాదు భూమి రెవిన్యూ చట్టం (1317 ఫసలీ) హైదరాబాదు భూమి హక్కుల రికార్డు (1358 ఫసలీ)నుబట్టీ జరుగుతోంది.

1923 వ సంవత్సరపు మద్రాసు చట్టాన్ని యీ బిల్లు తెలంగాణా ప్రాంతానికి గూడా వర్తింపజేయడంతో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ఒకే శాసనం అమలులోకి వస్తుంది. తెలంగాణా ప్రాంతంలో యింతవరకూ అమలులోవున్న యిందుకు సంబంధించిన హైదరాబాదు చట్టములలోని నిబంధనలు గూడా యీ బిల్లువల్ల రద్దు అవుతాయి.

శ్రీకాకుళం జిల్లా వరద బాధితుల సభ

హైదరాబాద్, నవంబర్ 4—శ్రీకాకుళం జిల్లా వరదబాధితుల సభ నవంబర్ 7 వ తేదీన శ్రీకాకుళంలో జిల్లా కిసాన్ సమ్మేళన్ ఆధ్వర్యాన జరుగుతుంది. శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం దొరగారు (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షత వహిస్తారు. శ్రీ ప్రగడ కోటయ్య (ఎం. ఎల్. ఏ.) శ్రీ పి. సూర్యనారాయణగార్లు ప్రసంగిస్తారు.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ధర్మకర్త అని హిందీలో శ్రీ కుందిద్‌రాయ్‌ఆర్యా రచించిన, ఆగ్రాలో అచ్చువేయుబడిన పుస్తకాన్ని జప్తు చేస్తూ జారీచేసిన నోటిఫికేషను ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రకటించారు.

సామానులకు రవాణాచార్జీలు

గవర్నమెంటు బస్సులలో త్వరలో కొత్తరేట్లు

హైదరాబాద్, నవంబర్ 4—ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషను, తమ బస్సులలో సామాను చేరవేసేటందుకు వేస్తున్న రేట్లను పెద్దగా తగ్గించాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది. కొత్త రేట్లు ఏ తేదీ నుంచి అమలులోకి వచ్చేది త్వరలోనే ప్రకటించగలరట.

కొత్తరేట్లు ఏడు—అంచెల పద్ధతిలో క్రమక్రమంగా హెచ్చుతూ 96 మైళ్లకు మించిన దూరానికి ప్రతి మణుగుకు రూపాయి చివరి రేటుగా వుండేట్లు వుండగలవట. అంటే ఈ కొత్త గరిష్ఠపు రేటు ఇప్పటి రేటులో 68 నయాపైసలు తగ్గిపోగలదట.

అంచెలవారీగా వున్న కొత్త రేట్ల వివరాలు ఇవి : 16 మైళ్లవరకు 25 నయాపైసలు. 16 నుంచి 32 మైళ్లవరకు 32 నయాపైసలు. 32 నుంచి 48 మైళ్లవరకు 40 నయాపైసలు 48 నుంచి 64 మైళ్లవరకు 55 నయాపైసలు. 64 నుంచి 80 మైళ్లవరకు 70 నయాపైసలు. 80 నుంచి 96 మైళ్లవరకు 85 నయాపైసలు. 96 మైళ్లకు మించి నప్పుడు 100 నయాపైసలు.

ఇప్పటి రేట్లు ఇలా వున్నాయి:—50 మైళ్లవరకు 42 నయాపైసలు. 50 నుంచి 100 మైళ్లకు 84 నయాపైసలు. నూరుమైళ్లకు మించినప్పుడు 168 నయాపైసలు.

మద్రాసు రాష్ట్రంలో 159 పెద్ద దేవస్థానాలు కలవని, వీటిలోకెల్ల పళని దేవస్థానానికి అధికంగా ఆదాయం వస్తున్నదని మద్రాసు అసెంబ్లీలో మంత్రి భక్తవత్సలం ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు.

1958 నవంబర్ 6, గురువారం

విలంబనామ సంవత్సర

ఆశ్వయుజ బహుళ నవమి

నవమి ఉ॥ 6-9 గంటలవరకు

దశమి తె॥ 4-14 గంటలవరకు

మఖ సా॥ 3-40 గంటలవరకు

వర్జ్యం రా॥11-10నుంచి 12-40వరకు

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబర్ 5—

	రు. న.పై
వెండి 100 తులాలు రెడీ	185-25
" " " ఫార్వర్డ్	185-92
మైసూరు బంగారం రెడీ	112-62
సవరను	73-75

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 5—

	రు. అ. పై
వెండి 100 తులాలు రెడీ	188-14-0
వెండి100తులాలు ఫార్వర్డ్	188-14-0
బంగారు రెడీ	111-3-0
" ఫార్వర్డ్	111-4-0
సవరను	72-4-0

కలరా టీకా సర్టిఫికేట్లు

విశాఖపట్నంనుంచి ఇరాన్‌కు

న్యూఢిల్లీ, నవంబర్ 4—విశాఖపట్టణం నుంచి 1958 సెప్టెంబర్ 24 వ తేదీ తరువాత వచ్చే ప్రయాణీకులందరూ కలరా టీకాలు వేయించుకున్నట్లు తమతో సర్టిఫికేట్లు తీసుక రావాలని ఇరాను ఆరోగ్య శాఖాధికారులు కేంద్ర ఆరోగ్యశాఖ డైరెక్టరు—జనరలుకు సమాచారం పంపినట్లు ఆ కార్యాలయం నే టొక పత్రికా ప్రకటన చేసింది.

వ్యాపార వీథి

సవరను రేటు

మద్రాసు, నవంబర్ 5—

	రు. అ. పై.
సవరం చిల్లరధర	73-8-0
పాట్నా బంగారం	112 2-0
మహాసు బంగారం	110 4-0
వెండి 100 తులాలు	191-0-0
వెండి తులం 1-కి	1-15-0

వేరుసెనగ గింజలు

(531 పౌ॥లు) కొత్త పంట 17?

మొత్తం వెల రెడీ తేరం 1కి

ఎక్సయిజు డ్యూటీ రు 25/-

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎఫ్. ఎఫ్. ఎ. రెడీ (పన్నుతోసహా) 330 00

ఆముదం 500 తిరువత్తూరు 330.00

కొబ్బరినూనె 37½ పౌండ్

ఎం. ఎ. బ్రేండ్	40.50
ఆరోవ్ బ్రేండ్	39.50

పంచదార

(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా) (2 కన్స్)

ఉయ్యూర్ రు. 107 00

ఆదోని మార్కెట్

ఆదోని, నవంబర్ 5—

వేరుసెనగ:—గింజలు:పుట్టి	165-0-0
పీనట్ (గుటి)—	6-7-0
కోరమాండల్	6-6-0

వేరుసెనగనూనె: రెడీ 15-60, నవంబర్ 15-25, డిసెంబర్ 14-37, జనవరి 14-36.

వేరుసెనగ పిండి: టన్ను రు. 275-0-0.

మీ చర్మ సౌందర్యము సినీమాతార కున్నంత సొగసుగా నుండగలదు!

ఇది నిజం: మీరు కూడా చర్మమును రాగిణి యున్నంత మృదువుగాను, పరిశుభ్రంగాను వుంచుకో వచ్చును—మీరు దానిపట్ల అట్టి సౌమ్యమైన శ్రద్ధను వహించితే చాలు!

సొగసైన దక్షిణాది నర్తకతారయగు, రాగిణి, సౌందర్యము గానుండుటకు సులువైన సూత్రమును తెలుసుకొని యున్నది. ఆమె ఇలా చెప్పుచున్నది: "నా చర్మమును మృదువుగానుంచుకొనుటకు నేను ప్రతిరోజూ లక్స్ టాయిలెట్ సబ్బును వాడుచున్నాను." రాగిణియున్నూ మీ అభిమాన తారలందరున్నూ ఈ శుద్ధమైన, తెల్లని, సబ్బును ఎన్నుకొనుటలో ఆశ్చర్యమేమీలేదు. లక్స్ టాయిలెట్ సబ్బు వాడుటకు ఎంతో సౌమ్యమైనది. ఎంతో పరిమళమైనది. ఎంతో మనోల్లాసకరమైనది. మీ చర్మ సౌందర్యము కోసం లక్స్‌ను వాడుటకు నేడే ఎందుకు ప్రారంభించరాదు?

శుద్ధమైన, తెల్లని

లక్స్ టాయిలెట్ సబ్బు

సినీమా తారలకు సౌందర్యమునిచ్చు సబ్బు

రాగిణి, వీనస్ పిక్చర్స్ వారి 'ఉత్తమ పుత్రిరవ్' చిత్రములో సొగసైన తార

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి ఉత్పత్తి.

హెర్క్యులిస్ నిజానికి సైకిల్‌కంటె ఎక్కువైనది...

అది జీవిత భాగస్వామి

హెర్క్యులిస్ సైకిల్ ఉన్న ప్రతి ఇంట్లో కులాసా సంతోషం కాపురం చేస్తుంటాయి. నాన్న పెందలకడనే ఉత్సాహంతో ఇంటికి చేరుకుంటారు. అమ్మ, తాను కావలెనన్న వస్తువులన్నీ తెప్పించుకుంటుంది. పిల్లవాడు కులాసాగా స్వారీ చేస్తుంటాడు. జీవితంలో మనిషికి హెర్క్యులిస్ ఉపయోగపడినంతకాలం పనికివచ్చే ఇతర వస్తువులు బహు కొద్దిగా ఉంటవి.

శ్రేష్ఠమైన సైకిళ్ళను తయారుచేయటంలో దాదాపు 50 సంవత్సరాలు గడించిన అనుభవంతో టి. ఐ. సైకిల్స్ వారి ఆధునిక కర్మాగారంలో హెర్క్యులిస్ దృఢంగాను, నిర్దుష్టంగాను తయారుచేయబడింది. అది అందంగా ఉంటుంది. ఏ మాత్రం శ్రమ లేకుండా సాఫీగా నడుస్తుంది. అందువల్ల ఈ రోజుల్లో మీరు కొనగల సైకిళ్ళలో హెర్క్యులిస్ ప్రశస్తమైనది.

మీ సైకిల్ మీకు పెట్టుబడి

హెర్క్యులిస్

మీ డబ్బుకు ఉత్తమమైన ప్రతిఫలం



తయారీ:

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు



Prnted and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras
Editor: Narla Venkateswara Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 252
6 పేజీలు: [illegible]
మద్రాసు: శుక్రవారం
7-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

808211

చాచా నెహ్రూ తైలబింబం

[illegible]

కాశ్మీర్ సరిహద్దులో పెద్ద ఎత్తున పాకిస్తాన్ బలాల సమీకరణ

విదేశ నిపుణుల సహాయంతో గిల్గిత్ విమానాశ్రయం అభివృద్ధి

యుద్ధ విరమణ శ్రేణివద్దకు ఆయుధ సామగ్రి తరలింపు

పాకిస్తాన్ కాశ్మీర్‌పై [illegible] శ్రేణికి అవల [illegible] చేరిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

పాకిస్తాన్ ఆక్రమణలో [illegible] ఎత్తున సైనిక [illegible] తున్నాయి.

లంక ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

కొలంబో, నవంబర్ 6— [illegible]

[illegible]

లండన్‌లో స్థిర నివాసానికి మార్గా నిర్ణయం?

[illegible]

అణ్వస్త్ర పరీక్షల విరమణపై జెనీవాలో త్రైరాజ్య చర్చలు

—ఎజెండాపై ప్రతిష్టంభన

[illegible]

కొలంబో, నవంబర్ 6— [illegible]

సింధు జలాలపై పాకిస్తాన్ పథకం

ఇండియా నిర్మాణాత్మక దృష్టిని అవలంబించుటకు

[illegible]

మైసూరు సరిహద్దు సత్యాగ్రహం

షుమారు 327 మంది అరెస్టు

[illegible]

బీహార్‌లో ప్రేలుడు పదార్థాల ఫ్యాక్టరీకి ప్రసాద్ ప్రారంభోత్సవం

[illegible]

(మిగతా 2 వ పేజీలో)

డా. కుర్రా వీరరాఘవయ్య, ఎం. ఎ. పిహెచ్. డి. (తెనాలి) గారు శ్రప్త రిటర్న్‌లో ఒక సంవత్సరం అమెరికా, ఇంగ్లాండు దేశములలో పర్యటన పొంది 22—9—58 తేదీన తిరిగి వచ్చారు.

ఆంధ్రప్రదేశ్ హైవేస్ డిపార్టుమెంటు

టెండరు నోటీసు

సీలువేసిన లమ్ సమ్ కంట్రాక్టు టెండరులను (క్రింద కనబరచిన పనులకు) కడప హైవేసు సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే 26—11—58 తేది సా. 4 గం॥ల వరకు తీసుకోబడును. టెండర్లు అదే రోజు సా. 4—30 గంటలకు తెరువబడును.

టెండరు ఫారములు ... చేయు కాలములో 10—11—58 తేదీనుండి 24—11—58 తేది సా. 5 గంటల వరకు అమ్మకపు పన్నులో సహా టెండరు ఫారం ఖరీదు చిత్తూరు హైవేసు డివిజను ఇంజనీరు గారి పద్దు "III ఇతర చెల్లింపులు" (రెండు వలనాకట్టు), సదరు ... సూపరింటెండింగ్ ఇంజనీరు వారివద్దనుండి పొందవచ్చును. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు. టెండర్ల డిపాజిట్లు చిత్తూరు హైవేసు డివిజను ఇంజనీరు వారి పద్దుక్రింద "రెవిన్యూ డిపాజిట్లు"కు జమ కట్టి, టెండరు ఫారమునకు జతపరచవలెను.

1. హార్సిలీ కొండలకు వెళ్ళు రోడ్డునకు అభివృద్ధి పనులు చేయుట—చిత్తూరు జిల్లా.

టెండరు ఫారం ఖరీదు రు. 25.50
ప్రథమ ధరావత్తు సొమ్ము రు. 7,500
కంట్రాక్టు కాలపరిమితి : పది నెలలు.

సూపరింటెండింగ్ ఇంజనీరు, హైవేసు, రెండవ సర్కిలు, కడప.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

ఒక టగ్, రెండు పడవలు. కొత్తవి, వాడనికి కావడానికి మంచి ఆఫర్లు కోరబడుచున్నవి. విజయవాడలో చూచుకోడానికి ఏర్పాటు చేయబడును. వివరములకు : బాక్సు నం. 367, కేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు—2.

కావలెను

పెద్దాడ పంచాయతి

తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ తాలూకా, పెద్దాడ పంచాయతీలో క్లర్కు—కం—బిల్లు కలెక్టరుగా పనిచేయుటకుగాను ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసు అయినవారి వద్దనుంచి గాని అందుకు సమానమయిన మెట్రిక్యులేషను ప్యాసు అయినవారి వద్దనుంచి గాని దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు 20—11—58 తేదీలోగా ప్రెసిడెంటుగారికి చేరవలెను. సదరు ఉద్యోగమునకు జీతం స్కేలు రు. 35—2—55 లున్నూ మామూలు అలవెన్సులున్నూ యివ్వబడును. అభ్యర్థి పంచాయతీలో పూర్వానుభవం గలిగినవారుగా వుండవలెను. దరఖాస్తుతో పూర్వానుభవం ఉన్న యెడల సర్టిఫికేటు నకలు జతపరచవలెను. స్కూలు సర్టిఫికేటు నకలు కూడ జతపరచవలెను. సదరు ఉద్యోగం ప్రస్తుతం టెంపరరీ మాత్రం.

పాలచెర్ల అమ్మన్న, ప్రెసిడెంటు.

నోటీసు

హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, హైకోర్టు ఆఫ్ జుడికేచరు

ఎ. ఏ. నం. 99/1 ఆఫ్ 1953—54
అప్పిలెంటు : పి. సీతాచలపతి రాయునింగార్.
రెస్పాండెంట్లు : 1. రాజా విజయ అప్పారావు,
2. రాజా వెంకట నరసింహ అప్పారావు,
3. రాజా ప్రతాప్ అప్పారావు.
రాజా వెంకట నరసింహ అప్పారావుకు, జమీందార్, నం. 7, రావున్ వీధి, త్యాగరాయనగర్, మద్రాసు.

పై అప్పీలులో నీవు కనబడనందున సివిల్ జారీచేయబడిన నోటీసులు సర్వ్యాగాక రిటరన్ అయినందువల్ల పై అప్పీలు నోటీసు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసుగా జారీ చేయబడుటకు 17—9—58 తేదీన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు ఉత్తరువు చేయడంవల్ల పై కేసులో ఈ నోటీసు తేదీ లగాయితు 30 రోజులలోపల స్వయంగాగాని ప్లీడరు ద్వారా గాని నీవు పై కోర్టులో హాజరు కావలెనని, లేనియెడల పై అప్పీలు విచారణ నీ పరోక్షములో జరుపబడునని యిందుమూలముగా తెలియపరచడమైనది.

బి. వి. సుబ్బారాయుడు,
అప్పిలెంటు తరపు అడ్వకేటు.

నిజాం నవాబు

ప్రజాజీవితంనుంచి నిష్క్రమణ

హైదరాబాదు, నవంబర్ 6—హైదరాబాద్ మాజీ—రాజప్రముఖ్, నిజాం నవాబు, తాను ప్రజాజీవితంనుంచి పూర్తిగా వైదొలగుతున్నట్టు నేడు ప్రకటిస్తూ "ఈనాడు మామూలు పౌరుని ప్రతిపత్తిలో నేను వున్నాను" అన్నారు. తనకు వయస్సు మీరినందున, ఆరోగ్య కారణంవల్లను ఎవ్వరికీ ఇంటర్వ్యూలు ఇవ్వడం వెలుపటి బహిరంగ కార్యక్రమాలలోను కూడా పాల్గొనడం, సాధ్యపడదని కూడా వివరించారు. విశ్రాంతి తీసుకొనడం, కుటుంబ వ్యవహారాలు చూచుకొనడంలో తనకు మిగిలిన జీవిత కాలాన్ని గడుపుతూ వుండగలనని కూడా అన్నారు.

ఆంధ్రప్రభ

1958 నవంబర్ 7, శుక్రవారం

జరగవలసిన న్యాయం

"ప్రతిచోటను మనవాడైతే కడపంక్తిలో కూచున్నా తంటాలేదు" అన్న సూత్రం వ్యక్తులకు వర్తించినప్పుడే హానికరమైనప్పుడు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంబంధాలలో అట్టి భావం ఉదయించడం ఎంతటి ప్రమాదాలకు దారితీయగలదో సులభంగా ఊహించుకొనవచ్చు.

నూతన పరిశ్రమల స్థాపన విషయంలో దేశంలో అన్ని రాష్ట్రాలకు న్యాయం జరగడం లేదనీ, పారిశ్రామిక రంగంలో కేంద్రం రూపొందించే ప్రణాళికల వల్ల కొన్ని రాష్ట్రాలే ఎక్కువ ప్రయోజనాన్ని పొందుతున్నాయన్న అభిప్రాయం అధికంగా వెనుకబడిన రాష్ట్రాలలో వ్యాపించింది.

పై సందర్భంలో కేంద్ర ప్రభుత్వానికి పక్షపాతాన్ని అంటకట్టడం సహేతుకం కాకపోవచ్చు. అయినా, అది అవలంబించే విధానాల ఫలితంగా కొన్ని రాష్ట్రాలకు న్యాయం జరగడం లేదని రూఢి అయినప్పుడు కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొనడం విధాయకం.

కేంద్ర ప్రభుత్వంపై ఉత్తర భారతీయ ప్రతినిధులకు గల పలుకుబడి కారణంగా ప్రధాన పరిశ్రమల సంస్థాపన విషయంలో తమకు న్యాయం జరగడంలేదని దక్షిణ రాష్ట్రాలవారు పదే పదే ఫిర్యాదులు చెయ్యడం కొత్త విషయం కాదు. దక్షిణ రాష్ట్రాలలో కూడా పారిశ్రామికంగా మరింత వెనక జిక్కిన ఆంధ్ర ప్రదేశ్‌ను ఢిల్లీ పూర్తిగా చిన్నచూపు చూస్తున్నదన్న అనుమానం సయితం లేకపోలేదు.

ఇండియా స్వాతంత్ర్యాన్ని పొందిన గత పది, పన్నెండు సంవత్సరాలలో మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో ఎక్కడ గానీ ఒక్క కీలక పరిశ్రమ అయినా నెలకొల్పబడక పోవడమే ఇట్టి అభిప్రాయం జనించడానికి ముఖ్య కారణం. అంతకుముందు మాటేమైనా, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తరవాత ఆంధ్రులు ప్రధాన పరిశ్రమల స్థాపనకు చెవినిల్లు కట్టుకుని కేంద్రాన్ని కోరుతున్నారు. కాని, ఇంతవరకు వారి కోరిక ఫలించకపోవడం నిజంగా శోచనీయం.

ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసి విశేషంగా ఇతర రాష్ట్రాలకు సరఫరా చేయగలిగినందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను పండిట్ గోవింద వల్లభపంత్ మొదలైన కేంద్ర మంత్రులు ప్రశంసిస్తున్న మాట నిజమే. కృష్ణా, గోదావరీ నదీజలాల సంపూర్ణ వినియోగంతో రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తి ఇంకా అధికం కావడం కూడా వాస్తవమే. అయితే, కేవలం వ్యవసాయోత్పత్తివల్లనే ప్రజల ఆర్థిక ప్రమాణాలు పెరగబోవు. సత్వర ఆర్థికాభ్యుదయానికి, నిరుద్యోగ నివారణకు వ్యవసాయంతో పాటు పారిశ్రామికాభ్యుదయం కూడా అవసరం.

ప్రధాన పరిశ్రమల స్థాపన విషయంలో సాంకేతిక నిపుణుల అభిప్రాయాలను పాటించడం అవసరమైనా, ఆంధ్రప్రదేశ్‌లో కనీసం ఒక్క రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పడానికి ఏ విధమైన ఆక్షేపణ ఉండరాదు. ఆంధ్రదేశంలోని రైతులు రసాయనిక ఎరువులను విశేషంగా వాడుతారు. రసాయనిక ఎరువుల విస్తృత వినియోగం ద్వారా—ఇటీవల హైదరాబాద్ ఏ. ఐ. సి. సి. తీర్మానం కోరినవిధంగా—ఆంధ్రప్రదేశ్‌లోని వ్యవసాయోత్పత్తిని తృతీయ పంచవర్ష ప్రణాళిక లోపల రెట్టింపు చెయ్యడానికి సాధ్యం కాగలదు. విదేశ మారక పరిస్థితి ఇదివరకుకంటె కొంచెం మెరుగుగా వున్నందున ఆంధ్రలో ఇట్టి పరిశ్రమ స్థాపనకు ప్రస్తుతం పెద్ద ఆటంకం కూడా లేదని చెప్పవచ్చు.

గతవారం తిరువేంద్రంలో దక్షిణ రాష్ట్రమండలి సమావేశం జరిగినప్పుడు ఆంధ్ర ప్రదేశ్ ప్రతినిధివర్గం ఇండియా హోం మంత్రి పండిట్ పంత్‌ను కలుసుకుని అధికాహారోత్పత్తికి దోహదంగా ఆంధ్రలో రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనను కోరినారనీ, హోం శాఖామంత్రి వారి కోరిక పట్ల సానుభూతిని ప్రకటించారనీ తెలుస్తున్నది.

గడచిన రెండు సంవత్సరాల లోపల రసాయనపు ఎరువుల దిగుమతులపై 12 కోట్ల రూపాయలకు పైగా కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేసిందట. మొత్తం 25 కోట్ల రూపాయల పెట్టుబడితో ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీలో మూడు సంవత్సరాలలోనే ఉత్పత్తిలో గరిష్ఠ పరిమితిని అందుకోవచ్చు. వీటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకుని ఆంధ్రలో ఫెర్టిలైజర్ స్థాపనకు కేంద్రం అనుమతించగలదని ఆశిస్తున్నాము.

భూ సంస్కరణలు

ఢిల్లీలో ఎ. ఐ. సి. సి. ఉప సంఘం చర్చలు

న్యూఢిల్లీ, నవంబర్ 6—ఎ. ఐ. సి. సి. వారు హైదరాబాద్ సమావేశంలో నియమించిన భూసంస్కరణల దర్యాప్తు సంఘం నేటి ఉదయం ఇక్కడ మూడు గంటలసేపు సమావేశమైంది.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేబర్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ప్రధాని నెహ్రూ కూడా పాల్గొన్నారు. ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, శ్రీ నిజలింగప్ప, ఒరిస్సా ముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్, మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, పంజాబు ముఖ్యమంత్రి ప్రతాప్ సింగ్ కైరాన్ గార్లు కూడా చర్చలలో పాల్గొన్నారు.

(1 వ పేజీ తరువాయి)

ప్రేలుడు పదార్థాలు నిర్వహించే ప్రముఖ పాత్రను గురించి అందరు తెలుసుకోవడం అవసరం. నేలబొగ్గు, సిమెంటు, ఉక్కు మొదలైన మూల పరిశ్రమల నిర్వహణలోను, రోడ్డులు, రైలుమార్గాలు, వంతెనలు, నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, సొరంగాలు మున్నగు వాటి నిర్మాణంలోను మందు గుండు పదార్థాలు కొండలను ప్రేల్చివేయడం మున్నగు పనులకు వినియోగపడతాయి. ఈ సంగతిని తెలుసుకుంటే నేడిక్కడ పని ప్రారంభిస్తున్న ఈ ఫ్యాక్టరీ ప్రాముఖ్యం చక్కగా బోధపడుతుంది.

"ఈ ఫ్యాక్టరీ ఇండియాలో పరిశ్రమలు విస్తారంగా గల ప్రాంతంలో, ఇండియాలో లభించే ఖనిజ సంపద వినియోగంతో స్థాపించబడినందున, ఇది ముఖ్యంగా మన గనుల త్రవ్వకం పరిశ్రమకు, ఉక్కు ఉత్పత్తి పరిశ్రమకు, ఇతర పరిశ్రమలకు, తద్వారా దేశాభివృద్ధికిపూర్తిగా తోడ్పడగలదని నేను ఆశిస్తున్నాను."

ఉపన్యాసం పూర్తిచేసిన పిదప ప్రెసిడెంట్ ప్రసాద్ ఈ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం జరిగిన వివరాలు చెక్కబడిన ఒక ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ ఉత్సవానికి హాజరైన ప్రముఖులలో బీహార్ గవర్నర్ డాక్టర్ జకీర్ హుస్సేన్, ముఖ్యమంత్రి శ్రీ కృష్ణ సిన్హా ప్రభృతులు కలరు.

పిమ్మట స్థానిక ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, తమకు ఎట్టి పని అప్పగించబడినా దానిని శక్తివంచన లేకుండా జయప్రదంగా నిర్వహిస్తూ దేశాభ్యుదయ సాధన కృషిలో సమైక్య భావంతో సహకరించవలసిందిగా డాక్టర్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు ఇండియన్ ఎక్స్‌ప్లోజివ్స్ లిమిటెడ్ చైర్మన్ శ్రీ జె. ఎమ్. లాల్ ప్రెసిడెంట్ ప్రసాద్‌కు స్వాగతం చెప్పారు.

ఒక పెద్ద విదేశ పారిశ్రామిక సంస్థ ఇండియా ప్రభుత్వంతో కలిసి ఇండియాలో ఇట్టి ఫ్యాక్టరీని నిర్మించడం బహుశా యిదే ప్రథమమనీ, ఈ ఫ్యాక్టరీ తొలి సంవత్సరం పూర్తిగా పనిచేసి అనుకున్న ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తే ఇండియాకు సుమారు ఒకటిన్నరకోట్ల రూపాయల విలువగల విదేశ మారకపు ద్రవ్యం ఆదా కాగలదనీ శ్రీ లాల్ విశదంచేశాడు.

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇంగ్లండ్) డైరెక్టర్ డాక్టర్ జేమ్స్ టెయిలర్ కూడా మాట్లాడాడు.

ఈ ఫ్యాక్టరీ నాలుగుకోట్ల రూపాయల అంచనా పెట్టుబడితో ప్రారంభించబడింది. ఇది సాలీనా 5,000 టన్నుల ప్రేలుడు పదార్థాలను ఉత్పత్తి చేయగలదు. కాని, ఈ ఉత్పత్తి సమీప భవిష్యత్తులో అనతికాలంలోనే ప్రేలుడు పదార్థాలకు గిరాకీ చాలా ఎక్కువగా వుండునని 7,500 టన్నులకు పెంచబడగలదట.

గోమియా అనే గ్రామం బీహార్ రాష్ట్రంలో నేలబొగ్గు ఉత్పత్తి కేంద్రమైన బెర్మో అనే పట్టణానికి పశ్చిమంగా కోనార్ ఆనకట్టకు సమీపంలో వున్నది. దీనికి పది మైళ్ల దూరంలో దామోదరవ్యాలీ కార్పొరేషన్‌కు చెందిన బొకారో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రం వున్నది.

జీవనోపాధికి తగిన వేతనం

అలహాబాద్ హైకోర్టు తీర్పు

అలహాబాద్, నవంబర్ 5—అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జేమ్సు నేడొక తీర్పు చెబుతూ పరిశ్రమలలో సుహృద్భావాన్ని కాపాడడానికి, దోపిడీని నివారించడానికి కార్మికశాసనాలు ఉద్దేశించబడినవి అంటూ "ఒక యజమానికి కార్మికులకు కేవలం బ్రతకడానికి కూడా చాలని వేతనం చెల్లించడం దోపిడీ కాగలదు. అలా అయితే పారిశ్రామిక శాంతిని కాపాడడం కష్టం" అని అన్నారు. యజమానులు ఇలా చేయడానికి అనుమతించడం ప్రజా శ్రేయస్సుకు విరుద్ధం కాగలదని, ఒక పరిశ్రమ బ్రతకడానికి కావలసిన కనీసపు వేతనం కూడా తాను చెల్లించలేనని భావించినప్పుడు, సుప్రీం కోర్టు వారి మాటల్లో చెప్పాలంటే "అలాంటి పరిశ్రమ కొనసాగడానికి హక్కులేదు" అని కూడా అన్నారు.

ఆక్సిర్ ఇండియన్ కెమికల్ వర్క్సు కంపెనీవారు తమ కంపెనీలో నిపుణులు కాని పనివారికి వేతనం 37½ రూపాయలకు తగ్గకుండా అవార్డులు చేయాలన్న మధ్యవర్తి అవార్డును రద్దు చేయాలని, ఆ అవార్డును అమలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు చెల్లకుండా చూడాలని కోరుతూ పెట్టుకున్న అర్జీని కొట్టివేస్తూ న్యాయమూర్తి శ్రీ జేమ్సు ఈ తీర్పును చెప్పారు.

కార్మికుల వేతనాలకు సంబంధించిన ఒడంబడికను మార్పు చేయడానికి, సవరించడానికి మధ్యవర్తికి లేదా రాష్ట్ర ప్రభుత్వానికి హక్కు లేదనేది అర్జీదారుల వాదన సారాంశంగా వుంది.

అభివృద్ధి ప్రణాళికలకు ప్రజల సహకార సాధన

—జాతీయ సలహా సంఘం సూచనలు

న్యూఢిల్లీ, నవంబర్ 5—

జాతీయ ప్రణాళికకు ప్రజాసహకార సలహాసంఘపు నేటి సమావేశంలో అభివృద్ధి ప్రణాళికలను అమలు జరపడంలో ప్రజల చొరవను ప్రోత్సహించాలని, స్థానికాభివృద్ధి పథకాలను చురుకుగా అమలు జరపాలని, గ్రామాల మధ్య పోటీలు పెట్టి కార్యక్రమాలను కొనసాగింపజేయాలనే సూచనలు జరిగాయి.

ప్రధాని నెహ్రూ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో జరిగిన చర్చలలో ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ చైర్మన్ శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్, ఢిల్లీ యూనివర్సిటీ వైస్—ఛాన్సలర్ డాక్టర్ వి. ఆర్. కె. రావుగార్లు వున్నారు.

ప్రధాని నెహ్రూ ఈ సమావేశంలో మాట్లాడుతూ, విభిన్న సమస్యలను అధికార రీత్యా పరిష్కరించడం సముచితమే అయినప్పటికీ, దానికి కొంత ప్రత్యేకత వున్నప్పటికీ, ప్రజా సహకారాన్ని పొందడానికి సంబంధించినప్పటికీ అధికార ధోరణి నిష్ప్రయోజనం కాగలదని అన్నారు.

ప్రజా సహకారాన్ని సమీకరించడానికి ఇంతవరకు తీసుకున్న చర్యలను ప్లానింగ్ మంత్రి శ్రీ నందా సమీక్షిస్తూ, ఇంతవరకు పొందిన సహకారం ఏ విధంగా చూచినప్పటికీ ఉత్తమమైనది కాదని, భవిష్యత్తులో జయప్రదంగా చేయవలసిన కృషి ఇంకా ఎంతో కలదని కూడా చెప్పారు.

సమాజ వికాస కార్యక్రమాలను అమలు జరపడంలో అధికారులలో అపూర్వమైన సమార్పులు వచ్చే విధంగా చేయడం తనకు సంతోషాన్ని కలిగిస్తున్నదని అంటూ, ప్రజా సహకారాన్ని పొందదగిన లక్షణాలను వారు అభివృద్ధి చేసుకొనవలసి వుంటుందని ప్రధాని నెహ్రూ వివరించారట. చర్చలలో జరిగిన సూచనలను పరిశీలించడానికి ఉపసంఘాల నియామకం అవసరమని కూడా అన్నారట.

ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా సమావేశాన్ని ప్రారంభిస్తూ, తొలి పంచవర్ష ప్రణాళికను తయారు చేస్తూ వున్నప్పుడే గమనించారని, రెండు ప్రణాళికలలోను ప్రజా సహకారానికి పెక్కు సూచనలు కలవని చెప్పారు. ఇందులో కమ్యూనిటీ ప్రాజెక్టులు, జాతీయ విస్తరణసర్వీసులు, స్థానికాభివృద్ధి కార్యక్రమాలు, విద్యార్థుల, యువజనుల శిబిరాలు, విద్యాదానములు, రాజకీయేతర సంస్థగా భారత సేవక్ సమాజ్ స్థాపన, నిర్మాణ కార్యక్రమానికి అనధికార సంస్థల ఏర్పాటు ప్రధానమైనవిగా వున్నాయన్నారు.

రోడ్లు వేయడంవంటి అక్కడా ఇక్కడా జరిగే చిన్న చిన్న స్థానిక పథకాలకు కాక, జాతీయాదాయం పెంపుదల, పెట్టుబడులు రూపొందడం వంటి జాతీయ ప్రాధాన్యం కలిగిన కార్యక్రమాలకు ప్రజల సహకారాన్ని సేకరించదగిన మార్గాలను ఈ సలహా సంఘంవారు కనుగొనాలని కోరారు.

డాక్టర్ వి. కె. ఆర్. వి. రావుగారు ప్రణాళికను బలపరచే విషయంలో అన్ని రాజకీయ పక్షాల మధ్య ఒడంబడిక కుదరడం అవసరమని గట్టిగా విజ్ఞప్తి చేశారు. అధికారుల పెత్తందారీతనం పెరిగిపోవడాన్ని గురించి ఆయన హెచ్చరిస్తూ, సోషలిస్టు పద్ధతి సమాజమనేది జాతీయ లక్ష్యంగా ప్రజల సహకారాన్ని హెచ్చుగా పొందడానికి వున్న ప్రాధాన్యాన్ని నిరంతరం గుర్తు చేయడం అవసరమని సూచించారు.

శ్రీమతి రేణుకా చక్రవర్తి, పర్యవక్ష సహకార సాధనకు జరిగిన సూచనను బలపరచారు. అభివృద్ధి ప్రణాళికలలో పాల్గొనడానికిగాను ఆయా ప్రాంతాల కార్మికులను, రైతులను, మహిళలను, యువజనులను కూడా ఆహ్వానించాలన్నారు. గ్రామాల స్థాయిలో పెక్కు సంస్థలు పనిచేస్తున్నవని, వాని మధ్య సమన్వయం అవసరం కాగలదని అంటూ తాము చేసిన సూచనలమీద తగినచర్యలను అధికారరీత్యా తీసుకోవాలని కోరారు.

శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్, స్థానికాభివృద్ధి కార్యక్రమాలకే ప్రజా సహకారాన్ని పూర్తిగా పొందవచ్చునని, అందుకు కారణం ఆయా కార్యక్రమాలవల్ల స్థానికులకు హెచ్చు ప్రయోజనం వుండడమే కారణమని చెప్పారు. గ్రామాలలో మహిళలు చురుకుగా ముందుకు వస్తున్నారని ఉదాహరిస్తూ, ఆరు—పదకొండు సంవత్సరాల మధ్య వయస్సు వున్న పిల్లలకు, ముఖ్యంగా బాలికలకు విధిగా ప్రాథమిక విద్యను బోధించడానికి ప్రయత్నించాలని అన్నారు.

ప్రొఫెసర్ ఎన్. ఆర్. మల్కానీ ప్రజా సహకారంవల్ల అమలు జరిగిన కార్యక్రమాలు కొన్ని, ఆ తరువాత చేయవలసిన ఏర్పాట్ల కొరతవల్ల నిరుపయోగమైనాయని, ఇలా ప్రజలు తీసుకున్న రోడ్లు నిరుపయోగ మౌతున్నాయని, పాఠశాలలకు నిధులు సేకరించినచోట ఉపాధ్యాయులు కొరతగా వున్నారని కూడా చెప్పారు.

జనరల్ కె. యం. కరియప్పగారు వ్యక్తుల మధ్యకాక, జట్ల మధ్య, గ్రామాల మధ్య పోటీలు పెట్టడం మంచిదని చెప్పారు. కూర్గు గ్రామాలలో ఈ పోటీలవల్ల సత్ఫలితాలు కలిగినవని చెప్పారు. 1958-ఇండియావంటి ప్రదర్శనలను దేశమంతటా చూపాలన్నారు.

ఇతర సభ్యులు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనడానికి తీరిక వున్న వారిపేర్ల జాబితా సిద్ధం చేయాలని, ధర్మ సంస్థల నిధులను సాంఘిక సంక్షేమ పథకాలకు వినియోగించాలని, సహకార సంఘాల నిబంధనలు మార్పు చేయాలని కూడా కోరారు.

బస్సు మార్గాల జాతీయకరణ పథకం

చెల్లనేరదని కృష్ణాజిల్లా బస్సు యజమానుల వివాదంలో సుప్రీం కోర్టు నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 5—

బస్సు మార్గాలను జాతీయం చేయడంకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలుపరచిన పథకం చెల్లనేరదని నిర్ణయించి, దానిని రద్దు చేయడానికి ఉత్తరువు జారీచేస్తూ సుప్రీంకోర్టు కాన్‌స్టిట్యూషన్ బెంచి నేడు మెజారిటీ తీర్పుగా ప్రకటించింది.

ఈ పథకం చెల్లనేరదని పేర్కొంటూ శ్రీ గుళ్లపల్లి నాగేశ్వరరావుగారు, కృష్ణాజిల్లాలోని పరికొండరు ప్రయివేట్ బస్సు యజమానులు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను కోర్టు ఆమోదించింది.

ఈ కేసులో పిటిషనర్లు బస్సులను నడుపుతున్న రూట్లలో దేనినీ కూడా స్వాధీనం చేసుకోరాదని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్‌కు ఆదేశించబడింది కూడా.

ఈ పథకాన్ని ఆమోదించడానికి పూర్వం సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా సరియైన విచారణను రాష్ట్ర ప్రభుత్వం జరపలేదని కోర్టు నిర్ణయించింది.

ఈ కేసులో పిటిషనర్లు తెలియజేసిన అభ్యంతరాల గురించి చట్టం ప్రకారం అవసరమైన విచారణ జరపడానికి రాష్ట్ర ప్రభుత్వానికి గల అధికారాలను ఈ తీర్పు కాదనడం లేదని కూడా కోర్టు స్పష్టీకరించింది.

ఈ కేసులో పిటిషనర్ల వాదం ఇది:—

రాజ్యాంగంలోని 31 వ సూత్రం ప్రకారం ప్రభుత్వానికిగాని, లేక, ఒక కార్పొరేషన్‌కుగాని నష్టపరిహారం మొత్తాన్ని నిర్ణయించకుండా యాజమాన్యపు హక్కునుగాని, ఎట్టి ఆస్తినైనా కలిగివుండే హక్కునుగాని బదిలీచేయడంకోసం శాసనాన్ని నిర్మించడానికి వీలులేదు. అయితే, ఈ పథకం ప్రకారం పౌరులకు చెందిన వ్యాపార సంస్థలను మొత్తం సంస్థకు నష్టపరిహారం చెల్లించే అవకాశ మివ్వకుండా స్వాధీనం చేసుకొనడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాలు కల్పించబడినవి. కావున ఈ పథకం రాజ్యాంగానికి విరుద్ధం.

"ఈ పథకాన్ని ఆమోదించబోయే ముందు రాష్ట్ర ప్రభుత్వం సక్రమ విచారణ జరిపి, ప్రయివేట్ బస్సు యజమానుల అభ్యంతరాల గురించి పరిశీలించ లేదు."

కాన్‌స్టిట్యూషన్ బెంచిలోని అయిదుగురు న్యాయమూర్తులలో ముగ్గురి తీర్పును—అంటే మెజారిటీ తీర్పును న్యాయమూర్తి శ్రీ సుబ్బారావుగారు ప్రకటిస్తూ ఇలా అన్నారు:

"బస్సు మార్గాలను జాతీయం చేయడంకోసం ఈ పథకాన్ని అమలుపరచినప్పుడు పిటిషనర్లు తమ ఆస్తులను, ఇతర బస్సు మార్గాలను సద్వినియోగ పరచుకోలేక పోవచ్చు. వారు తమ ఆస్తులను అంత లాభదాయకంగా పరిష్కరించుకోలేక పోవచ్చు. కాని, పర్మిట్లను రద్దుచేయడం ద్వారా పిటిషనర్లను ఏమైతే విడిచిపెట్టబడిందో అది కేవలం నామమాత్రమైనదని మాత్రమే భావించడం కూడదు. వాస్తవానికి వ్యాపార సంస్థకు సంబంధించిన మొత్తం ఆస్తులు పిటిషనర్లకేవిడిచిపెట్టబడినవి. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన రవాణా సంస్థ వాటిని స్వాధీనం చేసుకోలేదు కూడా.

"మోటార్‌బండ్ల చట్టంలోని 4—ఏ అధ్యాయం ప్రకారం ప్రభుత్వానికిగాని, ప్రభుత యాజమాన్యంగల కార్పొరేషన్‌కుగాని యాజమాన్యపు హక్కునో, ఎట్టి ఆస్తినైనా కలిగివుండే హక్కునో బదిలీచేయడానికి అవకాశ మివ్వబడలేదు. రాజ్యాంగంలోని 31 వ సూత్రం ప్రకారం అట్టి బదిలీ జరిగితేతప్ప నిర్బంధంగా ఆస్తిని స్వాధీనం చేసుకొనడానికి అధికార మివ్వబడలేదని చట్టానికి అర్థం చెప్పబడాలి. కావున రాజ్యాంగంలోని 31 (2) సూత్రం ప్రకారం నష్టపరిహారాన్ని అట్టి కేసులలో చెల్లించవలసిన అవసరం లేదు.

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన రోడ్డు రవాణాశాఖ కేంద్ర ప్రభుత్వం చట్టం కింద ఏర్పాటుచేయబడిన ప్రభుత్వ రవాణాసంస్థ. కావున పథకాలను ప్రారంభించడానికి చట్టరీత్యా ఆ సంస్థకు అధికారాలు కలవు.

"నిష్పాక్షికంగా ఒక కేసునుగురించి విచారణ జరిపేధర్మాన్ని నిర్వర్తించవలసిన వ్యక్తిగాని, వ్యక్తులుగాని, అట్టి విషయంలో పాక్షిక దృష్టిలేని వ్యక్తులుగా వుండడం న్యాయ నిర్వహణ విధానానికి సంబంధించిన ప్రధాన సూత్రాలలో ఒకటి. ఒక పార్టీలోనో, లేక మరొకదానిలోనో ఆసక్తిగల వ్యక్తి కేసును అంతిమంగా పరిష్కరించే వ్యక్తిపై వాస్తవానికి ప్రభావాన్ని కలిగించకపోయినప్పటికీ లాంఛనప్రాయంగానైనా విచారణలో పాల్గొనరాదనడం కూడా ప్రధానమైన విషయం. న్యాయాన్ని నిర్వహించడమే కాక న్యాయ నిర్వహణకు దోహద మివ్వాలన్న సూత్రానికి ఇది అనుగుణం. కావున ప్రయివేట్ బస్సు యజమానుల అభ్యంతరాలను రవాణాశాఖ కార్యదర్శి విచారణ జరపడం ఈ సహజ న్యాయ సూత్రానికి విరుద్ధం. అందుచేత ఈ న్యాయ సూత్ర విరుద్ధంగా జరపబడిన విచారణ అక్రమం.

"ఈ చట్టం ప్రకారం, దాని ననుసరించి రూపొందింపబడిన నిబంధనల ప్రకారం స్వయంగా విచారణ జరిపేబాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి గలదు. ఆ నిబంధనల ప్రకారం నిర్ణయించబడిన విధానాన్నిబట్టి విచారణ జరిపే బాధ్యత కార్యదర్శికి అప్పగించబడింది. నిర్ణయం చేసే బాధ్యత ముఖ్య మంత్రికి అప్పగించబడింది. ఈ విధంగా బాధ్యతలను ఇద్దరికి అప్పగించడం నిష్పాక్షికంగా విచారణ జరిపే సూత్రానికివిరుద్ధం దాని మూలంగా స్వయంగా విచారణ జరిపే లక్ష్యానికి భంగం కలిగింది."

న్యాయమూర్తి శ్రీ సిన్హా, న్యాయమూర్తి శ్రీ వాంఛూ మెజారిటీ అభిప్రాయానికిభిన్నంగా తమ తీర్పులను విడిగా ప్రకటించారు.

ప్రకటించబడిన పథకాన్ని ఆమోదించడంలో రాష్ట్ర ప్రభుత్వం కోర్టుగా యెట్టి ధర్మాలను నిర్వర్తించడం లేదని వారు నిర్ణయించారు. ఈ పథకాన్ని ఆమోదించడంలో రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సంబంధమైన మామూలు బాధ్యతలను మాత్రమే నిర్వహిస్తున్నదని వారు నిర్ణయించారు కూడా.

న్యాయమూర్తి శ్రీ సిన్హా తన తీర్పులో ఇలా అన్నారు:—

"రవాణాసంస్థకు, ప్రయివేట్ బస్సు యజమానులకు మధ్య గల వివాదాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వం కోర్టుగా వ్యవహరించే ప్రశ్నలేదు. రోడ్డు రవాణా శాఖ కార్యదర్శి ప్రయివేట్ బస్సు యజమానుల అభ్యంతరాలను స్వయంగా విచారణ జరిపినప్పుడు న్యాయమూర్తిగా వ్యవహరించడంగాని, అట్టి అభ్యంతరాలను విచారణ జరపడానికి పాక్షిక దృష్టిని కలిగి వుండడం వల్ల అర్హతలు లేవనడంగాని ప్రశ్న కాదు. ఒకవేళ అట్టి హేతువాదాన్ని కొనసాగించిన పక్షంలో ఒక శాఖను నిర్వహిస్తున్న మంత్రి కూడా సమానంగా ఆసక్తి కలిగివున్న వ్యక్తిగానే భావింపబడవచ్చు. కావున పాక్షిక దృష్టి గల వ్యక్తిగా భావింపబడవచ్చు. అందుచేత అభ్యంతరాలను విచారణజరిపి నిర్ణయం ప్రకటించడానికి అర్హతలు లేవనవచ్చు."

బ్రిటిష్ గయానాకు కొత్త రాజ్యాంగం

జార్జిటౌన్, నవంబర్ 6—బ్రిటిష్ గయానాకు కొత్త రాజ్యాంగం రచించేనిమిత్తం గవర్నర్ సర్ పాట్రిక్ రెనిసన్ 23 మంది సభ్యులతో ఒక కమిటీని నియమించాడు.

ఘనాప్రధాని లంక సందర్శనం

కొలంబో, నవంబర్ 6—ఘనా ప్రధాని డాక్టర్ క్వామ్ న్క్రుమా ఈ డిసెంబర్‌లోగాని, వచ్చే జనవరి మాసారంభంలో గాని లంకను దర్శించగలడని, అదే సమయంలో ఇండియాను కూడా దర్శించవచ్చునని తెలుస్తున్నది.

కేరళ తోట కార్మికులు

త్రైపాక్షిక సమాలోచనల వైఫల్యం

ఎర్నాకులం, నవంబర్ 6—కేరళ తోటలలో యజమానులకు కార్మికులకు మధ్యవున్న వివాదాంశాలను రాజీగా పరిష్కారం చేయడానికి కేరళ ప్రభుత్వం ఏర్పాటుచేసిన త్రైపాక్షిక సమాలోచనలు "విఫలమైనట్టు" కార్మికమంత్రి శ్రీ టి. వి. థామస్ నేడు ప్రకటించారు.

మూడు సంవత్సరాల ఒడంబడిక కుదరనున్న సమయంలో, ఒక వైపున జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసువారు, మరొక వైపున తోటల యజమానులు "కచ్చితమైన" వైఖరిని అవలంబించడంతో సమాలోచనలు విఫలమైనట్టు కార్మికమంత్రి వివరించారు.

ఇప్పుడు జరిగే ఒడంబడిక దేవీకుళం ప్రాంతంలోని తోట కార్మికులకు వర్తించరాదని జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రతినిధులు కోరగా, రాష్ట్ర వ్యాపితంగా, పరిశ్రమ ప్రాతిపదికగా ఒడంబడికకు సిద్ధపడనప్పుడు ఇలాంటి ఉమ్మడి సమాలోచనలకు తాము అంగీకరించమని యజమానుల ప్రతినిధులు వాదించారట.

మొత్తం పరిశ్రమ వారీగా ఒడంబడిక అనేది ఇంతవరకు ఒక సంప్రదాయంగా వున్నట్టు మంత్రి శ్రీ థామస్ వివరించారు.

ఇంజనీరింగ్ పరీక్షా ఫలితాలు

ఆంధ్రా యూనివర్శిటీ

వాల్తేరు, నవంబర్ 4—ఆంధ్ర విశ్వవిద్యాలయం యాజమాన్యాన 1958 వ సంవత్సరం సెప్టెంబరు—అక్టోబరు నెలలో జరిగిన ఇంజనీరింగ్ పరీక్షలలో దిగువ పేర్కొన్న రిజిస్టర్ నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు ప్రకటించబడింది :—

F. E. PART-I

Passed in whole examination: 82 only.
Passed in Mathematics—I: 1 3 4 24 29 35 40 43 49 50 51 52 56 58 59 64 73 86 90 91 95 97 101 04 08 09 11 14 to 17 22 and 23.
Passed in Mathematics-II: 1 3 4 6 38 42 51 55 56 67 78 80 91 104 and 21.
Passed in Physics: 2 6 9 10 13 20 22 24 31 32 42 43 44 48 49 64 69 84 88 91 92 100 04 05 06 08 10 to 13 17 to 23 and 25.
Passed in Chemistry: 3 4 5 6 8 9 10 13 14 15 20 21 22 24 25 27 28 31 32 33 36 40 41 42 44 46 49 50 51 53 57 60 62 64 65 66 68 69 70 71 76 77 78 80 84 89 90 110 and 21.
Passed in Applied Mechanics-I: 1 2 3 4 6 8 10 14 21 24 37 39 49 51 67 73 78 80 81 83 88 102 04 and 23.
Passed in Civil Engineering-I: 2 3 4 5 6 8 9 10 11 13 14 43 70 104 21 and 22.
Passed in Mechanical Engineering-I & Electrical Engineering-I 1 2 3 4 5 6 9 10 11 14 16 17 18 20 21 23 30 32 49 51 53 69 72 73 74 80 87 122 and 23.
Passed in Practical Geometry: 1 2 3 4 6 8 11 14 35 43 83 and 110.
Passed in Building Drawing: 3 4 5 6 8 9 11 13 14 25 26 34 35 36 42 43 47 51 54 61 66 69 72 73 77 83 87 88 and 123.
Passed in Machine Drawing: 1 2 4 5 6 8 9 10 11 13 14 26 35 63 81 83 and 99.
Passed in Surveying: 1 2 3 4 5 6 8 9 10 11 13 14 35 83 88 93 94 and 96.
Passed in Workshop: 1 2 3 4 5 6 8 9 11 13 14 59 69 72 83 85 87 98 and 103.

F. E. PART-II

First Class: Nil.
Second Class: 128 30 and 84.
Passed in Mathematics-III: 131 37 39 44 46 47 51 to 55 57 65 69 to 74 88 91 95 96 201 08 10 12 13 15 16 21 25 and 27.
Passed in Applied Mechanics-II: 131 36 40 43 45 49 56 59 60 61 65 68 75 77 79 81 88 90 91 93 213 17 26 and 28.
Passed in Civil Engineering-II: 129 31 32 33 and 35.
Passed in Mechanical Engineering-II: 126 29 31 35 43 52 and 223.
Passed in Electrical Engineering-II: 126 35 36 40 47 55 58 70 80 87 88 91 98 202 04 10 19 22 23 25 and 28.
Passed in Surveying: 126 29 31 32 35 46 77-A 98 200 11 13 and 23.
Passed in Civil Engineering Drawing: 126 29 31 32 50 58 63 64 65 86 98 205 06 11 13 14 18 and 20.
Passed in Machine Drawing: 126 29 31 32 33 35 42 48 53 60 66 67 71 75 76 81 211 14 16 and 23.
Passed in Estimating: 126 29 31 32 33 38 41 46 48 52 75 80 86 87 89 91 94 95 203 04 07 11 13 16 17 and 28.
Passed in Workshop: 126 29 31 32 33 35 60 82 and 206.

B.E. Degree — PART-I
CIVIL ENGINEERING
OLD AND NEW REGULATIONS

Passed in whole examination: 230 and 49.
Passed in Mathematics: 236 41 46 54 55 57 59 60 and 61.
Passed in Strength of Materials and Theory of Structures-I: 229 31 32 33 34 35 36 and 57.
Passed in Hydraulics: 229 31 32 33 34 35 36 and 46.
Passed in Geology: 229 35 37 38 40 42 43 and 53.
Passed in Civil Engineering-I: 229 31 32 33 35 36 41 46 50 54 and 57.
Passed in Civil Engineering-II: 229 31 32 33 34 35 36 and 46.
Passed in Surveying-I: 229 31 32 33 34 35 36 39 45 46 51 52 and 56.
Passed in Structural Engineering Design and Drawing-I: 229 31 33 34 36 and 37.
Passed in Estimating, Quantity Surveying and Specifications: 229 31 32 33 34 35 36 and 46.

Mechanical Engineering

Passed in whole examination: 266 67 and 69.
Passed in Mathematics: 264 and 71.
Passed in Strength of Materials and Theory of Structures-I: 263 64 65 70 and 71.
Passed in Hydraulics: 263 65 70 and 71.
Passed in Heat Engines-I: 263 64 65 70 71 76 78 and 79.
Passed in Theory of Machines—I: 263 64 65 70 and 71.
Passed in Fuels, Gas Plants and Boilers: 263 64 65 70 and 71.
Passed in Electrical Technology—I. 263 64 and 71.
Passed in Metallurgy: 263 64 65 75 and 77.
Passed in Machine Drawing and Design—I: 264 65 70 and 71.
Passed in Workshop—I: 263 64 65 70 and 71.

Electrical Engineering
NEW REGULATIONS

Passed in whole Examination: 282 83 and 84.
Passed in Mathematics: 286 94 302 and 03.
Passed in Strength of Materials and Theory of Structures—I: 299 302 and 03.
Passed in Hydraulics: 302 add 03.
Passed in Mechanical Technology—I 291 95 98 304 and 05.
Passed in Engineering Electronics—I: 288 95 96 98 300 02 and 03.
Passed in Electrical Machinery—I: 287 93 302 and 03.
Passed in Metallurgy: 289 90 91 93 99 300 02 03 and 06.
Passed in Industrial Economics and Administration: 290 91 95 99 302 and 03.
Passed in Electrical Design and Drawing-I: 302 and 03.
Passed in Workshop-I: 302 and 03.

OLD REGULATIONS

The only candidate with Reg. No. 301 has passed in all the subjects of the examination except in (i) Mathematics; (ii) Mechanical Technology-I and (iii) Engineering Electronics.

B. E. DEGREE—PART II
Civil Engineering

First Class with (honours): Nil.
First Class: Nil.
Second Class: 307 only.
Passed in Strength of Materials and Theory of Structures-II: 310 and 17.
Passed in Hydraulics and Hydraulic Machinery: 310 13 14 18 21 and 22.
Passed in Surveying-II: 316 only.
Passed in Irrigation: 310 and 12.
Passed in Sanitary Engineering: 310 and 14.
Passed in Structural Engineering: 310 14 18 20 21 and 23.
Passed in Structural Engineering Design and Drawing-II: Nil.
Passed in Design and Drawing (Irrigation and Sanitary Engineering): 310 13 15 16 19 and 24.
Passed in Project including Drawing Estimating and Vivo-voce: 310 only.

Mechanical Engineering

First class with (honours): Nil.
First class: Nil.
Second Class: 326 327 and 328.
Passed in Heat Engines-II: 325 29 33 and 36.
Passed in Heat Engines-II: 325 29 33 and 36.
Passed in Automobile Engineering: 325 and 29.
Passed in Electrical Technology-II: 325 29 and 36.
Passed in Workshop Practice and Machinetools: 325 29 34.
Passed in Theory of Machines-II: 325 35 36 and 37.
Passed in Engineering Economics: 325 and 29.
Passed in Applied Electronics: 333 35 37 and 39.
Passed in Design and Drawing-II: 325 only.
Passed in Workshop-II: 323 and 329.

Electrical Engineering
NEW REGULATIONS

First class with (honours): Nil.
First Class: Nil.
Second class: 341 and 342.
Passed in Mechanical Technology-II: Nil.
Passed in Hydraulic Machinery: 348 only.
Passed in Electrical Machinery-II: 345 47 and 50.
Passed in Electrical Power-I: Nil.
Passed in Electrical Power:II: 344 only.
Passed in Water-power Engineering: Nil.
Passed in Electrical Measurements: 347 and 48.
Passed in Engineering Electronics-II: Nil.
Passed in Electrical Design and Drawing-II: Nil.
Passed in Workshop-II: 346 only.

OLD REGULATIONS

The only candidate with Reg. No. 351 was absent.

జనరల్ అసెంబ్లీ తీర్మానం

జెనీవా చర్చలు జరుగుతుండగా పరీక్షలు జరగరాదని

మిత్రరాజ్య సమితి కార్యాలయం, నవంబర్ 4—మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ నేడు సోవియట్ ప్రతికూల్యాన్ని త్రోసిరాజని జెనీవాలో చర్చలు కొనసాగుతున్నంతకాలం అణ్వస్త్ర పరీక్షలు నిలిపివేయవలసినదిగా మూడు రాజ్యాలను కోరుతూ నేడిరాత్రి తీర్మానించింది.

సోవియట్ ఉప విదేశాంగ మంత్రి శ్రీ వెలెరియన్ జోరిన్ వెంటనే ఈ తీర్మానానికి అనుకూలంగా వోటు వెయ్యవలసినదిగా బ్రిటన్, అమెరికాలు యితర రాజ్యాలను ఒత్తిడి పెట్టినవని నిందించాడు.

తీర్మానానికి అనుకూలంగా 49 రాజ్యాలు, వ్యతిరేకంగా తొమ్మిది రాజ్యాలు వోటు వెయ్యడం, 22 రాజ్యాలు తటస్థంగా వుండడం జరిగినందున యిది కేవలం "కాగితం మీది తీర్మానం మాత్రమే"నని శ్రీ జోరిన్ అన్నాడు.

అయితే 81 రాజ్యాల జనరల్ అసెంబ్లీ, విజ్ఞప్తిని సోవియట్ యూనియన్ త్రోసి వేయగలదనే సూచనను శ్రీ జోరిన్ చెయ్యలేదు.

అమెరికన్ ప్రతినిధి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జి ప్రసంగిస్తూ ఈ సందర్భంలో మెజారిటీ ప్రపంచ శాంతికి సోవియట్ యూనియన్‌నుంచి ఏర్పడివున్న ప్రమాదం దృష్ట్యా వెలువరించిన అభిప్రాయమే గాని తాము పెట్టిన ఒత్తిడి వేదీ లేదన్నారు.

81 రాజ్యాల జనరల్ అసెంబ్లీనే ఆయుధ విసర్జన సాధక సంఘంగా మార్చాలని సమస్యలైన కూడా జనరల్ అసెంబ్లీ వోటు వేసింది. అలా మారిన సంఘం భద్రతా సంఘానికి, జనరల్ అసెంబ్లీకి నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలు, శిఫారసులు చేస్తూవుండాలన్నది.

ఆయుధ విసర్జన సాధక సంఘంలో 81 రాజ్యాలు వుండాలన్న తీర్మానానికి అనుకూలంగా 75 రాజ్యాలు వోటు వేశాయి. మూడు రాజ్యాలు వోటు వెయ్యలేదు. రెండు రాజ్యాలు హాజరు కాలేదు.

కంట్రోల్స్‌పై ఒడంబడిక కుదిరేవరకు అణ్వస్త్ర పరీక్షలు నిలిపివేయాలంటూ ఇండియా మరి 13 రాజ్యాలు చేసిన ప్రతిపాదనను అసెంబ్లీ తిరస్కరించింది.

ఆకస్మిక ముట్టడులపై జెనీవాలో చర్చ

జెనీవా, నవంబర్ 5—జెనీవాలో ఆకస్మిక ముట్టడి ప్రమాద నివారణపై ప్రాక్పశ్చిమ రాజ్యాలమధ్య చర్చ జరిగినపుడు సమితి సెక్రటరీ జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ ప్రతినిధిగా శ్రీ టి. జి. నారాయణన్ (ఆయుధవిసర్జన వ్యవహారాలపై ప్రత్యేక సలహాదారు) పాల్గొంటాడని తెలుస్తున్నది.

టోగోల్యాండ్ భవిష్యత్తు

ధర్మకర్తృత్వపు ఒడంబడికను రద్దు చెయ్యరాదని ఇండియా సూచన

మిత్రరాజ్యసమితి కార్యాలయం, న్యూయార్క్, నవంబర్ 5—టోగోల్యాండ్‌కు స్వాతంత్ర్యం సిద్ధించేవరకు ధర్మకర్తృత్వపు ఒడంబడికను రద్దుచేసే ప్రసక్తి రాకూడదని సమితిలో ఇండియా శాశ్వత ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్ ప్రకటించాడు.

టోగోల్యాండ్‌పై ధర్మకర్తృత్వ సంఘం చర్చలో ఆయన పాల్గొంటూ నిరుడు ఈ సమస్య చర్చకు వచ్చినప్పుడు ఒడంబడికను రద్దు చెయ్యడం టోగోల్యాండ్‌ను ఫ్రాన్సుకు అప్పగించడమే అవుతుందని హెచ్చరించబడిన విషయాన్ని జ్ఞాపకపరిచాడు.

ధర్మకర్తృత్వ సంఘంలో క్రితం వారమే టోగోల్యాండ్‌పై చర్చ ప్రారంభమైంది. టోగోల్యాండ్‌ను పరిపాలిస్తున్న ఫ్రాన్సు 1960 లో టోగోల్యాండ్‌కు స్వాతంత్ర్య మివ్వబడుతుందని ప్రకటించింది. ధర్మకర్తృత్వపు ఒడంబడికను రద్దు చెయ్యవలసిందని కోరింది కాని అందుకు తేదీ ఏమీ సూచించి వుండలేదు.

తైపే, ఫార్మోజా, నవంబర్ 6—సరి రోజు రానున్న సందర్భంలో గత రాత్రి చైనా నడిగడ్డ నుంచి క్వెమోయ్‌పై కాల్పులు నిలిపివేయడం గత రాత్రి ప్రారంభమైంది. సూర్యాస్తమయం పిమ్మట అర్ధరాత్రి మధ్య 54 ఫిరంగుల గుళ్ళు మాత్రమే ప్రయోగించబడినట్లు కోమింటాంగ్ రక్షణశాఖ ప్రకటించింది. పగలు 5749 గుళ్ళు ప్రయోగించబడినవట.

సంగ్రహ ప్రకటనలు

పిలుపు

చిరంజీవి డి. దుర్గిరెడ్డికి :

నాయనా! నీవు బెంగపెట్టుకొని యెవరికి చెప్పకుండా ఇల్లు విడిచి పోయి జాబు వ్రాసినావు. ఖండితముగా నీ కోరిక నెరవేర్చుటకు తగు ప్రయత్నము చేయుచున్నాము. నీ అబ్బ, నీ తల్లి, చెల్లెలు, తమ్ముడు నిద్రాహారములు వదలి రాత్రి, పగలు నీ రాకకై యెదురు చూస్తున్నారు మనోవ్యధతో క్రుంగిపోవుచున్నారు. కనుక నీవు యెచ్చటనుండినను తక్షణం ఇంటికి మరలి వచ్చేది. తొందరపాటుతో ప్రమాదమునకు గురియై నీపై కొండంత ఆశలు పెట్టుకున్న మమ్ములనందరిని దుఃఖసాగరములో ముంచుట ధీమంతుని లక్షణము కాదు. నాయనా! త్వరగా రమ్ము. దొంతిరెడ్డి వెంకటరెడ్డి, గోపవరం.

టెండరు నోటీసు

విడివోలు పంచాయతీ

18—11—58 వ తేదీ మంగళవారం సా. 4 గంటల వరకు యీ దిగువ సంతకము చేసిన వారిచే యీ దిగువ సామానులకు సీలువేసిన టెండర్లు కోరడమైనది. టెండరు డిపాజిట్టు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవలెను.

1. క్రోటన్సు మొక్కలకు మట్టి కుండీలు. టెండరు డిపాజిటు రు. 15/—
2. టేబులు ఫాను (క. డి. క. 12") టెండరు డిపాజిటు రు. 15/—
3. పైతు బకెట్లు. టెండరు డిపాజిటు రు. 15/—
4. రాతి రోలర్లు (4 టన్నులు, 2 టన్నుల బరువు) టెండరు డిపాజిటు రు.50/—
5. పిక్ అక్సులు, ఇనుప బిందెలు. టెండరు డిపాజిటు రు. 5/—
6. మీనియల్సుకు కావలసిన పక్కా రంగు చీరెలు (40 లేక 60 కౌంటుని) రవికెలు, వెస్టు కాకీ డ్రిల్లు నిక్కర్లు, చొక్కాలు (స్కౌటు డ్రెస్సు) టెండర డిపాజిటు రు. 50/—

(సం) క. సూర్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కొత్తవలస పంచాయతీ

ఈ దిగువ మరమ్మతుపరచబడిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు యీ దిగువ చిరునామా దారుని వద్ద 15—11—58 తేదీ ఉ. 10 గంటల వరకు తీసుకొనబడును. వివరములు కొత్తవలస పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1 రాజపాత్రునిపాలెం నుండి దాబాలు రోడ్డులో మొదటి ఫర్లాంగు సిమ్మెంటు రోడ్డు వేయుటకు.
ఎస్టిమేటు మొత్తం రు. 8,700/—
డిపాజిటు మొత్తం రు. 435/—

2. కొత్తవలస మెయినురోడ్డు 1, 2 భాగములు ఫ్లాష్ లెక్ రోడ్డు వేయుటకు.
ఎస్టిమేటు మొత్తం రు. 8,400/—
డిపాజిటు మొత్తం రు. 420/—

3 దాబాల గ్రామంలోని కుమ్మరి వీధి కాలువపై 3'-6"×1-6"×0-6" పై జాగం ఆర్. సి. స్లాబులు వెన్నయిచేయుట
ఎస్టిమేటు మొత్తం రు. 3,000/—
డిపాజిటు మొత్తం రు. 150/—

తీగెల వెంకటరమణయ్య, ప్రెసిడెంట్ అండ్ ఇన్‌చార్జి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఉబ్బసము

చిత్రకోట ఉబ్బసనివారణ విభూతి, 28 11 58 పౌర్ణమి నాడు పాలలోవేసి సేవించుటవలన ఉబ్బసము, రొమ్ము పడిశము, దగ్గు, క్షయ, శ్వాస, పూపిరి ఆడకపోవుటను నివారించును. వెంటనేఇంగ్లీషులో వ్రాయుం Manager, Shri Mahatma Naga Baba Ayurvedashram P.O., CHITRAKOT, U.P.

టెండరు నోటీసు

పోలవరం పంచాయతీ

పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం తాలూకా పోలవరం గ్రామ పంచాయతీ ఏరియాలోని యీ దిగువ వీధులకు ఆర్. సి. సి. పైపులు పెట్టి మట్టి తోలి గ్రావెలు వేయుటకున్నూ, ఒక రోడ్డుకు మాత్రము ఆర్. సి. సి. పైపులు పెట్టి గ్రావెలువేసి, మెటలు వేయుటకున్నూ యీ దిగువ సంతకము చేసిన వారిచే 21—11—58 వ తేదీన సా. 3 గంటల వరకు సీలువేసిన టెండర్లు మొత్తముగా గాని, విడివిడిగా గాని తీసుకొనబడును. ప్రతి టెండరుదారుడు ఎస్టిమేటు మొత్తమునకు 5% చొప్పున డిపాజిట్టు చెల్లించి రశీదులను జతపరిచి పంపుకొన్న టెండర్లనే అంగీకరించబడును. టెండర్లు అదే తేదీన 3 గంటల తరువాత తెరువబడును. మిగతా వివరము లాఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

1. పాత పోలవరం స్లూయిసునుండి కమ్మరగూడెం మాలపల్లి స్లూయిసు వరకుగల వీధికి ఆర్.సి.సి. పైపులు పెట్టి మట్టి తోలి గ్రావెలు వేయుటకు. ఎస్టిమేటు మొత్తం రు. 9,500/—
2. నూతనగూడెంలోని బండివారి వీధికి ఆర్. సి. సి. పైపులు పెట్టి మట్టి తోలి గ్రావెలు వేయుటకు. ఎస్టిమేటు మొత్తం రు. 1,700
3. నూతనగూడెంలోని మేడ వీధికి ఆర్.సి.సి. పైపులు పెట్టి మట్టి తోలి గ్రావెలు వేయుటకు. ఎస్టిమేటు మొత్తం రు. 1,500/—
4. కృష్ణారావుపేటలోని పాశాల అప్పలస్వామి వీధికి ఆర్. సి. సి. పైపులు పెట్టి మట్టి తోలి గ్రావెలు వేయుటకు. ఎస్టిమేటు మొత్తం రు. 700/—
5. కృష్ణారావుపేటలోని రెడ్డి అచ్చన్న వీధికి ఆర్ సి. సి. పైపులు పెట్టి మట్టి తోలి గ్రావెలు వేయుటకు. ఎస్టిమేటు మొత్తం రు. 500/—
6. జగన్నాథ పేటలోని తూర్పు పడమరలుగా వున్న వీధికి ఆర్. సి. సి. పైపులు పెట్టి మట్టి తోలి గ్రావెలు వేయుటకు. ఎస్టిమేటు మొత్తం రు. 600/—
7. జగన్నాధరావుపేటలో ఇస్మాయిల్ ఇంటి వద్దనుండి బెజవాడ వెంకట్రావు ఇంటి వరకు గల వీధిని ఆర్. సి. సి. పైపులు పెట్టి మట్టి తోలి గ్రావెలు వేయుటకు. ఎస్టిమేటు మొత్తం రు. 650/—
8. మసీదు వీధికి మెయిన్ రోడ్డునుండి ఎంబ్యాంకుమెంటు వరకు ఆర్. సి. సి. పైపులు పెట్టి గ్రావెలు తోలి, మెటలు వేయుటకు. ఎస్టిమేటు మొత్తం రు. 750/—

(సం) బి.హెచ్. వి. సుబ్బరాజు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఇరాక్ ఉప ప్రధాని అరెస్టు

ప్రభుత్వంపై కుట్ర చేసినట్లు ఆరోపణ

కైరో, నవంబర్ 4—ఇరాక్ ఉప ప్రధాని, ఇటీవల వరకు బాన్‌లో రాయబారి అయిన కర్నల్ సలాం అరిఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్ర చేశాడనే ఆరోపణపై అరెస్టు చెయ్యబడినాడని, త్వరలోనే విచారణకు గొనిరాబడగలడనీ నేడు యిక్కడ వినిపించిన బాగ్దాద్ రేడియో ప్రకటన తెలుపుతూవుంది.

అనుమతి లేకుండా కర్నల్ అరిఫ్ బానునుండి తిరిగివచ్చి, దేశ భద్రతకు వ్యతిరేకంగా కుట్రకు యత్నించాడని బాగ్దాద్ రేడియో అన్నది.

బాన్‌నుండి తిరిగి రాగానే కర్నల్ అరిఫ్ ప్రధాని బ్రిగేడియర్ అబ్దుల్ కరీమ్ అల్ ఖాసింను కలుసుకున్నాడని మిడిల్ ఈస్ట్ న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది.

కర్నల్ అరిఫ్ నిర్బంధం ఆయన బాత్ సోషలిస్టు పార్టీ అభిమానుల పరాజయంగా భావించబడుతూ వుంది

దీనివల్ల ఇరాక్, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ మధ్య యూనియన్ ఏర్పాటు అవకాశాలు సన్నగిల్లినవని పరిశీలకులు అన్నారు.

యూనియన్ ఏర్పాటును అర్థిస్తున్నది బాత్ పార్టీయే. ఇరాక్ విప్లవం తొలి రోజులలో కర్నల్ అరిఫ్‌ను "ఇరాక్ నాజర్"గా పేర్కొనేవారు.

అమెరికన్ కాంగ్రెస్ ఎన్నికలలో డెమోక్రట్ పార్టీకి ఘన విజయం

న్యూయార్క్, నవంబర్ 5—

1930 ప్రాంతంలో అమెరికా ఎదుర్కొన్న మాంద్యం ఫలితంగా ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ "న్యూడీల్" ప్రవేశ పెటిన రోజులకు పిమ్మట నేడు తిరిగి కాంగ్రెస్ ఎన్నికలలో డెమోక్రాటిక్ పార్టీకి పెద్దపెట్టున విజయం లభించింది.

ఈ విజయం ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌ను మూడు కాంగ్రెస్‌లను ప్రతిపక్షం కంట్రోల్ చేస్తున్న పరిస్థితిని ఎదుర్కొనే మొదటి అమెరికన్ ప్రెసిడెంట్‌గా కూడా చేసింది.

రిపబ్లికనులకు న్యూయార్క్ గవర్నర్ పదవి 'కోటీశ్వరుల మధ్య జరిగిన పోటీ'లో రిపబ్లికన్ అభ్యర్థి శ్రీ నెల్సన్ రాక్‌ఫెల్లర్ గెలుచుకొనడమే సమాశ్వాసంగా మిగిలింది.

శ్రీ నెల్సన్ రాక్‌ఫెల్లర్ మరొక కోటీశ్వరుడైన శ్రీ ఆవెరిల్ హారిమన్‌ను ఓడించివేయడమే గాక 1960 లో ప్రెసిడెంట్ పదవికి అభ్యర్థి కానున్న శ్రీ రిచర్డ్ నిక్సన్ వరసను నిలబడే అవకాశం పొందాడు. శ్రీ నెల్సన్ రాక్‌ఫెల్లర్ విజయం పొందడంతో ప్రెసిడెంట్ పదవికి డెమోక్రాటిక్ అభ్యర్థిగా నిలిచే అవకాశాన్ని శ్రీ ఆవెరిల్ హారిమన్ కోల్పోయాడు.

ఇదేవిధంగా రిపబ్లికన్ పార్టీలోని మరొక ప్రముఖుడు సెనెటర్ విలియం నోలెండ్ డెమోక్రాటిక్ అభ్యర్థి ఎడ్మండ్ బ్రౌన్‌చే ఓడించబడి, కాలిఫోర్నియా గవర్నర్ పదవికి అవకాశాన్ని కోల్పోయాడు.

నేటి ఉదయం కూడా వోటింగ్ జరిగింది. ఉదయం పది గంటల వరకు తెలిసిన ఫలితాలను బట్టి కాంగ్రెస్ కొత్త స్వరూపం ఈ విధంగా వుండగలదు:

సెనెట్ డెమోక్రాట్‌లకు 61 లేక 62 సీట్లు. రిపబ్లికనులకు 35 లేక 34 సీట్లు.

ఇద్దరు సెనెటర్లు నవంబర్ 25న అలాస్కా నుంచి తిరిగి ఎన్నుకొనబడవలసి వున్నారు.

ప్రతినిధుల సభలో ఇప్పటికి డెమోక్రాట్లకు 284 సీట్లు, రిపబ్లికనులకు 151 సీట్లు లభించాయి. ఇంకా 34 స్థానాలనుంచి ఫలితాలు తేలవలసి వున్నాయి. ఒక ప్రతినిధుల సభ సభ్యుడు అలాస్కా ప్రతినిధిగా పేర్కొనబడతాడు.

1940 కి పిమ్మట సెనెట్‌లో డెమోక్రాట్ పార్టీకి ప్రాబల్యం లభించింది యిప్పుడే. అప్పట్లో ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ మూడవ టెరమ్‌కు ప్రెసిడెంట్‌గా ఎన్నుకొనబడ్డాడు.

జనవరిలో కాంగ్రెస్ సమావేశమైనప్పుడు సెనెట్‌లో 49 మంది డెమోక్రాట్లు, ప్రతినిధుల సభలో 235 మంది డెమోక్రాట్లు, 200 మంది రిపబ్లికనులు వుంటారు.

ఆర్కన్సాస్ గవర్నర్‌గా శ్రీ ఆర్వెల్ ఫాబస్ తిరిగి ఎన్నుకొనబడ్డాడు.

104 సంవత్సరాలుగా రిపబ్లికనుల క్రిందనే వుంటున్న వెర్మాంట్ (న్యూ ఇంగ్లండు) లో డెమోక్రాట్లే గెలుచుకున్నారు.

డెమోక్రాట్లు ఆరుచోట్ల రిపబ్లికన్ గవర్నర్లను ఓడించివేశారు. నాలుగు చోట్ల తాము వోటమి చెందారు. అంటే, రెండు రాష్ట్రాలలో ఎక్కువ గెలుపుతో వున్నారన్నమాట.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ తన ప్రెసిడెంట్ పదవీకాలంలోని తుది రెండు సంవత్సరాలలోను కాంగ్రెస్‌తో తనకు ప్రతికూలమైన పరిస్థితులను ఎదుర్కొనవలసి వుంటాడు.

శ్రీ రాక్‌ఫెల్లర్ విజయం కారణంగా రాజకీయంగా తన భావి అనిశ్చిత పరిస్థితిలో పడిన శ్రీ రిచర్డ్ నిక్సన్ యిప్పుడు రిపబ్లికన్ పార్టీని తిరిగి ప్రాబల్యం సంఘటించుకొనడానికి ప్రయత్నిస్తున్నాడు.

డెమోక్రాట్ పార్టీ అభ్యర్థులుగా ప్రెసిడెంట్ పదవికి నిలబడదగ్గవారు యిరువురు కనిపిస్తున్నారు. వారిలో ఒకరు సెనెటర్ జాన్ కెన్నెడీ; మరొకరు సెనెటర్ స్టువార్ట్ సిమింగ్టన్.

'ప్రభుత్వ విధానం మారబోదు'

ఐసెన్‌హోవర్ ప్రకటన

వాషింగ్టన్, నవంబర్ 6—నిన్నటి కాంగ్రెస్ ఎన్నికలలో రిపబ్లికనులు ఓడిపోయినప్పటికీ అమెరికా విదేశాంగ విధానంలో మార్పేదీ వుండబోదని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో అన్నాడు.

తీవ్రమైన చిక్కులకు లోబడకుండా వుండాలంటే అమెరికా విపరీతమైన తన ఖర్చును నిలిపివేసుకొనవలసి వుంటుందని అన్నాడు.

1960 లో ప్రెసిడెంట్ పదవికి అభ్యర్థిగా నిక్సన్, రాక్‌ఫెల్లర్‌లలో ఎవరు గెలుపొందగలరన్న ప్రశ్నకు జవాబివ్వడానికి ఆయన నిరాకరించాడు.

న్యూయార్క్ గవర్నర్‌గా శ్రీ రాక్‌ఫెల్లర్ గెలుపొందడం తనకు హర్షం కలిగించిందన్నాడు.

ఉభయ సభలలోను డెమోక్రాట్‌లకు మెజారిటీ లభించినప్పటికీ అంత పెద్ద చిక్కేది ఎదురు కాబోదనే తాను భావిస్తున్నానని, డెమోక్రాట్లకు కాంగ్రెస్‌లో ప్రాబల్యం వున్నప్పుడు కూడా దేశం శ్రేయస్సుకు అనుగుణమైన విధంగానే తాను వ్యవహరిస్తూ వచ్చానని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అన్నాడు.

ఐసెన్‌హోవర్‌కు ఘోర పరాజయం

మాస్కో, నవంబర్ 5—అమెరికన్ కాంగ్రెస్ ఎన్నికలలో డెమోక్రాట్లకు కలిగిన విజయం ఐసెన్‌హోవర్ ప్రభుత్వానికి ఘోర పరాజయమని, దురాక్రమణపరమైన వైదేశిక నీతికి, అభివృద్ధి నిరోధకమైన అంతరంగిక విధానాలకు వోటర్లు ఎంచిన అసంతృప్తి కిది ఫలితమని 'టాస్' వార్తాసంస్థ నేటి రాత్రి ప్రకటించింది.

కొరియా భవిష్యత్తు

మిత్రరాజ్యసమితికార్యాలయం, న్యూయార్క్, నవంబర్ 4—ప్రజా ప్రతినిధుల ప్రభుత్వం క్రింద సమైక్య, ప్రజాస్వామిక, స్వతంత్ర కొరియాను అవతరింప జేయడం మిత్రరాజ్యసమితి లక్ష్యమై వున్నదని ప్రకటిస్తూ బ్రిటన్ అమెరికా, మరి పది రాజ్యాలు వేరొక తీర్మానాన్ని సమితిలో ప్రవేశపెట్టినవి.

మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ రాజకీయ సంఘం చర్చించవలసిన ఈ తీర్మానం కొరియాలో స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు త్వరలో జరపడానికి అంగీకరించవలసిందని కమ్యూనిస్టు అధికారులను కోరింది.

చైనాపట్ల అమెరికా వైఖరి మారబోదట

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ వివరణ

వాషింగ్టన్, నవంబర్ 5—

అమెరికాకు రుచించని చర్యలను చైనీస్ రిపబ్లిక్ చేస్తున్నంత కాలమూ దానిపట్ల అమెరికా వైఖరి మారబోదని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడు వెల్లడి చేశారు.

రెండు చైనాలను—చైనీస్ రిపబ్లిక్‌ను, కోమింటాంగ్‌ను—అమెరికా గుర్తించ దలచిందా అని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌ను విలేకరులు నేడు ప్రశ్నించారు.

అంతట ఆయన యిలా సమాధాన మిచ్చాడు: "ఒక్కొక్కప్పుడు అభిప్రాయాలు, పరిస్థితులు మారుతూ వుండడంవల్ల నేను హెచ్చరించి వున్నాను. జనరల్ చాంగ్ కై—షేక్, విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ ఇటీవలనే ఒక ప్రకటన చేసివున్నారు. బలప్రయోగం ద్వారా కాక రాజకీయ మార్గాలలో చైనాను తిరిగి సాధించడమే కోమింటాంగ్ ఉద్దేశమై వున్నదని వారా ప్రకటనలో పేర్కొన్నారు. అందువల్ల ఈ సమస్యలో ఎప్పుడూ మారుతున్న అంశం ఒకటి కలదని గ్రహించవచ్చు.

"నాకు సంబంధించినంతవరకు ఒకటి చెప్పగలను. అమెరికాకు రుచించని పనులను చైనీస్ రిపబ్లిక్ చేస్తున్నంత కాలమూ దానిపట్ల అమెరికా వైఖరిలో మార్పు వుండబోదు.

'అమెరికన్ పౌరులను చైనా అక్రమంగా నిర్బంధంలో వుంచింది. వారిని విడుదల చేస్తామని రెండు సంవత్సరాల క్రితం హామీ యిచ్చి కూడా పాటించడం లేదు. అమెరికాకు నచ్చని ఇటువంటి పను లనేకం చైనా చేస్తున్నది."

క్వెమోయ్‌పై తిరిగి కాల్పులు

తైపే, నవంబర్ 5—కోమింటాంగ్ అధీనంలో వున్న క్వెమోయ్ దీవిపై చైనా పడిగడ్డనుంచి నేడు తిరిగి శతఘ్ని కాల్పులు జరుపబడినవి. నేటి తెల్లవారుజామున 3—05 నుంచి 4—15 వరకు క్వెమోయ్‌పై 201 గుళ్ళు పడినవని, తిరిగి 8 గంటలకు కాల్పులు ప్రారంభమైనవని కోమింటాంగ్ రక్షణశాఖ ఒక ప్రకటన చేసింది.

చైనీస్ రిపబ్లిక్ అభ్యుదయ గతి

భారత ప్రవీణులు పరిశీలిస్తారట

న్యూఢిల్లీ, నవంబర్ 4—చైనాలో వ్యవసాయక, పారిశ్రామిక రంగాలలో ముఖ్యంగా ఆహార ధాన్యాలు, పత్తి, జొన్న, ఉక్కు ఉత్పత్తులలో పంచవర్ష ప్రణాళికలోని ఈ సంవత్సరంలో అద్భుతమైన అభ్యుదయం సాధించబడింది. ఇండియాలో, ప్రజాస్వామిక పద్ధతుల ననుసరించే ఈ దేశం కృషిపై చైనా ప్రభావం ఫలితాలను గురించి భారత ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తూ వున్నది.

భారత ప్రధాని పూనికపై భారత ప్రవీణులు కొందరు చైనాకు వెళ్ళి ఏ పద్ధతులవల్ల చైనా అట్టి అభ్యుదయ విజయాలను సాధించగలిగినదీ, అవి ఎంతవరకు మనకు పనికి వస్తవో అన్న విషయాలను పరిశీలించగలరని తెలుస్తున్నది.

వివిధ శాఖలతో సంప్రతించి చైనాకు వెళ్ళే ప్రతినిధులను నిర్ణయించవలసిందిగా ప్లానింగ్ కమిషన్‌ను అప్పుడే కోరినారట.

ఆహారోత్పత్తిని ఎలా అత్యధికం చెయ్యకలిగింది, చిన్న చిన్న బ్లాస్ట్ ఫర్నేసులను అనేకం నెలకొల్పి ఉక్కు పరిశ్రమను ఎలా అభివృద్ధిపరచ గలిగింది ప్రత్యేకంగా పరిశీలించవలసిందని భారత ప్రతినిధి వర్గాన్ని కోరనున్నారని తెలుస్తున్నది.

"1957 లో మ్యాస్టిక్ వలె 1958లో చైనా పంట ఘన చరిత్రను సృష్టించింది" అని పాశ్చాత్య ఆర్థిక శాస్త్రవేత్త వ్యాఖ్యానించాడు.

ఇండియా మున్నగు ఆసియా దేశాలను సందర్శించిన ప్రొఫెసర్ చార్లెస్ బెటిల్‌హామ్ చైనాలో ఇతర రంగాలలో సాధించబడిన అభ్యుదయం పట్ల కూడా సంతృప్తి ప్రకటించాడు.

చైనాలో 1957లో కంటె నాటికి 60 మొదలు 90 పంటులవరకు ఆహారోత్పత్తి అధికమైనదట. అమెరికాలో వ్యవసాయోత్పత్తి విశేషంగా సాగిన కాలంలో కూడా ఇంతటి అభివృద్ధి కావరాలేదని అంటున్నారు.

ప్రపంచ విజ్ఞాన సమితి

చైనాను చేర్చే ప్రయత్నం వైఫల్యం

పారిస్, నవంబర్ 4—81 రాజ్యాలకు ప్రాతినిధ్యం వహించే ప్రపంచ విజ్ఞాన సమితి మహాసభ ప్రారంభ సమయం ప్రాచ్యపశ్చిమ రాజ్యాలకు వాగ్వాద రంగంగా పరిణమిల్లింది. అక్రమ ప్రభుత్వమైన కోమింటాంగ్‌ను మహాసభనుంచి వెళ్ళగొట్టి దాని స్థానంలో చైనీస్ రిపబ్లిక్‌ను తీసుకోవలెనని సోవియెట్ యూనియన్ కోరింది.

సభ్యత్వ రాజ్యాల యోగ్యా యోగ్యతలను పరిశీలించే కమిటీ సమావేశంలో రష్యా చేసిన పై ప్రతిపాదనను బ్రిటన్, అమెరికాలు వ్యతిరేకించినవి. రష్యా ప్రతిపాదనను వోటుకు పెట్టగా అది వీగిపోయింది. సోవియెట్ ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఐదుగురు అనుకూలంగా ముగ్గురు వోటు చేశారు.

ప్రపంచ విజ్ఞాన సమితి సర్వసభ్య సభ రేపు జరుగుతుంది. అప్పుడు కమిటీ నిర్ణయంపై తుది నిర్ణయం జరుగుతుంది.

వాషింగ్టన్, నవంబర్ 4—చైనా పడిగడ్డపై ప్రయోగించడానికి కోమింటాంగ్ చైనాకు అమెరికా విషవాయువుతో నింపబడిన ఫిరంగి గుండ్లను సప్లయి చేసిందంటూ కమ్యూనిస్టు చైనా చేసిన ఆరోపణ నిరాధారమైనదని నేడిక్కడ అమెరికన్ విదేశాంగ కార్యాలయం ఖండించింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఎం. బి. బి. ఎస్. పరీక్ష ఫలితాలు

హైదరాబాద్, నవంబర్ 5—1958 అక్టోబర్‌లో జరిగిన ఉస్మానియా యూనివర్శిటీ ఎం. బి. బి. ఎస్. పరీక్షలలో దిగువ నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:—

ప్రథమ పరీక్ష

ఉత్తీర్ణులైనవారు : 7 10 11 13 17 35 52 54 56 58 61 64 నుంచి 66 వరకు 71 121 22 23 32 34 35.

పూర్తి చేసినవారు : 20 నుంచి 31 వరకు 33 38 నుంచి 47 వరకు 75 76 77 79 80 81 83 నుంచి 87 వరకు 89 90 నుంచి 94 వరకు 96 నుంచి 112 వరకు 15 16 18 20 24 27 నుంచి 31 వరకు 36 నుంచి 38 వరకు.

అకాడెమిలో ప్యాసైనవారు : 1 5 12 19 34 36 37 49 50 53 55 60 62 63 67 68 69 72 73 104 నుంచి 109 వరకు.

ఫిజియాలజీలో : 8 9.

రెండవ పరీక్ష

ఉత్తీర్ణులైనవారు : 140 41 43 నుంచి 46 వరకు 50 నుంచి 54 వరకు 57 58 60 నుంచి 62 వరకు 64 నుంచి 67 వరకు 69 70 80 నుంచి 83 వరకు 87 88 నుంచి 90 వరకు.

పూర్తిచేసినవారు : 172 73 75 76 నుంచి 78 వరకు.

పెథాలజీ, ఫోరెన్‌సిక్ మెడిసిన్, హైజీన్‌లలో : 142 49 55 59 63.

పెథాలజీ, ఫోరెన్‌సిక్ మెడిసిన్, ఫార్మకాలజీలలో : 148 84 91.

ఫోరెన్‌సిక్ మెడిసిన్, హైజీన్‌లలో : 147 56 71.

పెథాలజీ, ఫార్మకాలజీలలో : 168.

మూడవ పరీక్ష

పూర్తిచేసినవారు : 194 97 98 నుంచి 200 వరకు.

ఫైనల్ పరీక్ష

ఉత్తీర్ణులైనవారు : 202 నుంచి 04 వరకు 06 08 11 12 14 17 18 20 21 23 నుంచి 25 వరకు 39 నుంచి 44 వరకు 47.

పూర్తిచేసినవారు : 228 30 నుంచి 38 వరకు 48 49.

మెడిసిన్, మిడ్‌వైఫరీ, అప్తాల్మాలజీలలో: 210.

సర్జరీ, మిడ్‌వైఫరీ, అప్తాల్మాలజీలలో : 207 09 13 16 22.

మెడిసిన్, సర్జరీ, అప్తాల్మాలజీలలో : 246

మెడిసిన్, మిడ్‌వైఫరీలలో : 226.

సర్జరీ, అప్తాల్మాలజీలలో : 219 245.

మిడ్‌వైఫరీలో : 215.

అప్తాల్మాలజీలో : 227.

డి. ఓ. పార్టు 2

1 వ నెంబరుగల అభ్యర్థి పరీక్షలో ఉత్తీర్ణుడైనాడు.

ఆంధ్ర ప్రదేశ్ బంగళాలో "అజాంజాహి గెస్ట్ హౌస్" అని పిలువబడే "స్టార్ హౌస్" బంగళా
అమ్మకం నోటీసు

[illegible] ఆఫీసర్ల కాలనీకి ఆనుకొని ఎదురుగా, గిర్మాజిపేటలో ఉన్నది. ... సుమారు 40,000 చ. అ. ... రెండు అంతస్తుల ... సౌకర్యవంతంగా పూర్తిగా ... అది బహిరంగ వేలములో 6—12—58 ఉ. 11 గం లకు అమ్మబడును.
అమ్మకం నియమ నిబంధనలు, ప్లాను, ఫర్నిచరు జాబితా నిమిత్తం వ్రాయండి. మేనేజింగ్ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, చాపెల్ రోడ్డు, గన్ ఫౌండ్రి, హైదరాబాద్—ఏ. పి.

వివిధ రంగుల 1959 క్యాలెండరు కొంతకాలము వరకు ప్రతి బర్నాల్ ట్యూబ్‌తోను
ఉచితము

ఈయన ఎవరు! చూడండి.
ఈయన అమాన శక్తిగల మహనీయుడు, తమకు దైవదత్తమైన ఆకర్షణ దృష్టిగల కళ్ళతో భవిష్యత్తులో జరగబోయే మీ ఆరోగ్యం, ఐశ్వర్యం, వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, లాభనష్టములు, లాటరీ, అదృష్టములు, ప్రమాదములు మొదలగు వాటిని గురించి చూచి తగిన సలహాలతో పత్రజాతక ప్రకారము వివరంగా వ్రాసిపంపుటకు రు. 5/—; పేరు,వయస్సు,కార్యము వ్రాసి పంపండి.
NOOR AHMED SHERIFF,
Astrologer & Spiritualist,
Pethurivari Thotta, GUNTUR.

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for tender No PC GM.740|WSP|1057B.C of 58 for supply of 2054 Nos. Punches knock out straight shank for 5/8" dia Rivets as per SER Pneumatic Tool Diagram Cat: Page 29 Group A to IRS Specn No M-13-49 temper E Carbon tool steel Carbon content ·75 to ·85%

టెండరు ఫారములు స్టోర్స్ కంట్రోలర్ (పి పి సెక్షన్) గార్డెన్ రీచ్, ఆగ్నేయ రైల్వే కలకత్తా—23 నుండి పొందవచ్చును. ఇందుకు గాను కాపీకి రు 5/— (వాపసు చేయబడదు) బయటివూళ్ళ ఫరములకైనచో ఆయనకు సరాసరి మనీఆర్డరు ద్వారా పంపిగాని, లోకల్ ఫరము కైనచో కలకత్తా,—23,గార్డెన్‌రీచ్ ఎస్. ఇ. రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి సదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును. ధరావతు సొమ్ము రు 1,000/— టెండరు ముగింపు తేదీ 28-11-58 మ. 3 గంటలు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు టెండర్లతో సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేట్ ధరావతు సొమ్ము డిపాజిట్ రశీదుతో జతపరచి పంపవలెను.

జనరల్ మేనేజరు.

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for tender No. CON|GM|28|D|58-59 for supply of "Bolts for combination Plates, Hook bolts for Bridge Sleepers etc., other different types of Bolts and Packing Pieces. Total value about 1-1|2 lakh of rupees. Details to be obtained from tender schedule." Tenders will be opened on 21-11-58 at 3 p.m.

టెండరు ఫారములు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ (కన్‌స్ట్రక్షన్ సెక్షన్) గార్డెన్‌రీచ్, కలకత్తా—23 నుండి పొందవచ్చును. ఇందుకు గాను కాపీకి రు. 5/— (వాపసు చేయబడదు) బయటివూళ్ళ ఫరము కైనచో ఆయనకు సరాసరి మనీయార్డరు ద్వారా పంపిగాని, లోకల్ ఫరము కైనచో కలకత్తా, గార్డెన్‌రీచ్, ఎస్. ఇ. రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి సదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు రు. 500/— ధరావతు సొమ్ము డిపాజిటుచేసి, సదరు రశీదు టెండరుతో జతపరచవలెను. లేనిచో టెండర్లు నిరాకరింపబడును. స్టోర్సు కంట్రోలరు వద్ద ఇదివరకే రు. 1,000/— పర్మనెంట్ డిపాజిట్ కట్టిన అప్రూవ్డ్ కంట్రాక్టర్లు ధరావతు సొమ్ము చెల్లించ నవసరం లేదు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు టెండర్లతో ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ పంపవలయును.

జనరల్ మేనేజరు.

విరిగిపోకుండా ఉండే పాళీగలిగి పూర్తిగా గ్యారంటీచేయబడిన విల్సన్ "అమర్" పెన్ను అత్యుత్తమమైనది

ఇదిగో ధర రు. 7.75 మాత్రమే అయినా ఎక్కువ కాలమైన విల్సన్ "అమర్" పెన్ను అందముగా ఉంటుంది, మెత్తగా వ్రాస్తుంది మరియు నమ్మకముగా పనిచేస్తుంది. దాని ఓస్మి-ఇరిడియమ్-టిప్పుడు గోల్డ్ ప్లేటెడ్ పాళీతో వ్రాయుటము ఎంతో హాయిగా ఉంటుంది మరియు పాళీలో 6 సంవత్సరముల గ్యారంటీ కలదు.

ఎందుకొందుకు పిలుగా అనేక సుందరమైన రంగులు, డిజైనులలో మంచి పుస్తకముల వ్యాపారులందరి వద్ద లభిస్తున్నాయి.

కిరణ్ అండ్ కంపెనీ
బొంబాయి • మద్రాసు • ఢిల్లీ



పొడవుటకు వీలులేని పాళీ—



విల్సన పెన్నును కొనండి-
సంతృప్తి పొందండి

మిక్కిలి శ్రేష్ఠమైన వెన్న

అమూల్ వెన్న, ప్రపంచ మంతట్లో అత్యుత్తమమైన దానికి సమానమైనదిగా విదేశ నిపుణులు పరిగణించుటలో ఆశ్చర్యం లేదు.

వెన్న కొనునప్పుడు
అమూల్
పేరుతో అడగండి

ఆనంద్ (వెస్టర్న్ రైల్వే).

స్పెన్సర్ అండ్ కొ. లిమిటెడ్, మౌంటు రోడ్డు, మద్రాసు.

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for tender No. PC/GM/741 WSP 1058B C of 58 for supply of 2408 Nos. Chisel Cutting straight shank as per S&R Pneumatic Tool Diagram [illegible] page 171 Group F to IRS Specn. No. M 2a Silico Manganese Steel or [illegible] specn.

టెండరు ఫారములు [illegible] (పి. సి. సెక్షన్), గార్డెన్‌రీచ్, [illegible] కలకత్తా—23 నుండి [illegible] ఒకటికి రు. 5/- [illegible] పూర్తి వరముల్ని [illegible] ఆర్డరు ద్వారా పంపినచో [illegible] ఈ రైల్వే, [illegible] పొందవచ్చును. టెండరు [illegible] రు. 1,000/- [illegible] 28—11—58 మ. 3 [illegible].

ఈ రైల్వే [illegible] లలో లేక వారము [illegible] ఇన్‌కంటాక్స్ [illegible] ధరావతు సొమ్ము [illegible] పంపవలెను.

జనరల్ మేనేజరు

వచ్చే ఏడాదిలో 30 కోట్ల అదనపు పన్నుల విధింపు

రాష్ట్రాలకు ప్లానింగ్ కమిషన్ సూచన

పక్షిణాది ఆహార సమస్యలు

ఢిల్లీలో చర్చలు నేడే

న్యూఢిల్లీ, నవంబర్ 6—కేంద్ర ఆహార [illegible] శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ [illegible] ఆంధ్ర, మద్రాసు, మైసూరు, కేరళ [illegible] రాష్ట్రాల [illegible] సమావేశంలో [illegible] పరిస్థితిని [illegible] బియ్యం [illegible] సమస్యలు [illegible] కావలసి నట్లు తెలుస్తున్నది.

కేరళ ప్రభుత్వం ఆంధ్రలో బియ్యం ధరలు [illegible] ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులు [illegible] సంబంధం పెంచడానికి ప్రోత్సాహంగా ఇంకా [illegible] కోరుతున్నది.

ఆంధ్రలో లభ్యం కాగల మిగులు బియ్యాన్ని గురించి కేంద్రప్రభుత్వం అంచనాలు రాష్ట్ర ప్రభుత్వం కాదంటూ భవిష్యత్తులో ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య [illegible] సంబంధాలు ఏర్పడ [illegible] కోరుతున్నది.

[illegible] ప్రభుత్వం, ఆ రాష్ట్రంలోని [illegible] జిల్లాలకు సప్లయిచేసే తంజావూరు జిల్లాలో కేరళ ప్రభుత్వం బియ్యం సేకరించడానికి వీలులేదని [illegible].

కేంద్రప్రభుత్వం భవిష్యత్తులో [illegible] ధాన్య సేకరణ విధానం, ధరల నిర్ణయం [illegible] గురించి ఇదివరకే [illegible] జరుగుతున్నది. ఇప్పుడు జరుగనున్న చర్చలలో [illegible] దక్షిణాది రాష్ట్రాల విషయంలో [illegible] పరిష్కరింపబడుతున్నది.

కేంద్ర ఆహార మంత్రి శ్రీ జైన్ [illegible] లేదీరోగా అన్ని రాష్ట్రాల ఆహార మంత్రులను కలుసుకొని సమాలోచనలు జరుపుతారు.

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబర్ 6— [illegible] రెండవ పంచవర్ష ప్రణాళికా కాలం [illegible] రాష్ట్ర ప్రభుత్వాలు 1959—60 లో అదనపు పన్నుల ద్వారా 25 నుండి 30 కోట్ల రూపాయల వరకు అదనపు పన్నుల విధించడం ద్వారా సేకరించవలెనని ప్లానింగ్ కమిషన్ వారు సూచించినట్లు తెలియవస్తున్నది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు, ప్రభుత్వ రంగంలో [illegible] 4220 కోట్లు [illegible] లక్ష్యాలను [illegible] రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు [illegible] కొత్త పన్నుల ద్వారా అదనపు మొత్తాలను రాబట్టవలెనని ప్లానింగ్ కమిషన్ భావిస్తున్నది.

జాతీయాభివృద్ధి మండలి వారు త్వరలో పంచవర్ష ప్రణాళిక [illegible] కాల నిధులను గురించి జరిగిన ప్రాథమిక పరిశీలనలను కూడా పరిశీలించగలరని తెలుస్తున్నది. రెండు రోజులు జరిగే మండలి సమావేశాల చర్చనీయాంశాలలో, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో, మిగిలిన కాలంలో అమలుజరుగవలసిన అభివృద్ధి పథకాలు, సమకూర్చవలసిన నిధులు, 1959—60 ప్రణాళికలు, ఇరిగేషన్ సౌకర్యాల వినియోగం, మెరుగైన విత్తనాల సప్లయి ఏర్పాటు వగైరాలు చేరివున్నాయి.

ద్వితీయ ప్రణాళికలో మిగిలిన కాలంలో అమలు జరగవలసిన పథకాలను ఏ వరుసక్రమంలో నిర్వహించాలో కూడా రాష్ట్రాల ప్రతినిధులకు [illegible] వివరించగలరట.

ఇదివరకు ప్రారంభించిన ఫలితాలు వెంటనే ఇవ్వగలిగిన అన్ని పథకాలను పూర్తిచేయాలని రాష్ట్రాలను కోరగలరు. ఆహార ధాన్యాల అధికోత్పత్తి దృష్ట్యా చెరువులు, మధ్యరకం ఇరిగేషన్ ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరితంగా పూర్తి చేయాలని కోరగలరు. విదేశ కరెన్సీ ఖర్చులు కాగల ఏ కొత్త పథకాన్ని ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు మిగిలిన వ్యవధిలో ప్రారంభించరాదనేది ప్లానింగ్ కమిషన్ అభిప్రాయంగా వుండట కూడా.

పాత ప్రణాళికలో చేరకుండా వుండి, పెద్ద మొత్తాలలో పెట్టుబడి అవసరంలేని, వెంటనే ఫలితాలను ఇవ్వగలిగిన పథకాలను కూడా రాష్ట్రాలు అమలు జరపవచ్చు. ఇదికాక మిగిలిన అదనపు ఖర్చులన్నింటిని తగ్గించాలని, కట్టడాల నిర్మాణంలో కూడా పొదుపరితనం అవసరమని చెప్పారు.

మీరు అజీర్తికి గురియై యున్నారా?

అజీర్ణ బాధ తరుచు అత్యధిక వాయువు వల్ల కలుగును, ఈ యత్యధిక వాయువు జీర్ణశక్తిని అటంకపర్చి గుండెమంటను, కడుపు ఉబ్బరము అను మరియు భోజనానంతరముకొను బరువైన ఆయాసమును గలిగించును. ఈ యవకి కవలకలను గూర్చిన చింతయే వాటిని మరీ దుస్థితికి తెచ్చును.

విముక్తి సులభం

మరకితమగు రూచియైన నిరోధకము 'బిస్‌మాగ్' (Bismag) భోజనానంతరము సేవించిన మెంతల 'బిస్‌మాగ్' (Bismag) కడుపులోని ఆమ్లము తీర్చకొని పొరలను శమనపర్చి అత్యధిక వాయువును బహిరింపజేయును. శమనము నొంది బాధా విముక్తినందిన మీ కడుపు అప్పుడు మరం తగిన పక్రమ చర్యకు ప్రారంభించును అందు వల్ల మరోమారు మీరు సంతుష్టిగా భుజింతురు.

'బిస్‌మాగ్' (Bismag) అజీర్తినుండి శీఘ్ర విముక్తికి, మార్గము లేక పూర్తలు.

రిజిస్టర్డు ఉపయోగకులు

జాఫ్రి మేనర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.

న్యూయార్కు ప్రత్తి (డిసెంబర్)

న్యూయార్కు, నవంబర్ 5—

నేటి క్లోజింగ్	....	36.31
నేటి ఓపెనింగ్	....	36.29

పారిస్‌లో జరగనున్న ప్రపంచ విజ్ఞాన పరిషత్తు 10 వ సమావేశానికి భారత ప్రతినిధివర్గ నాయకుడుగా వెడుతున్న డాక్టర్ శ్రీ ఎస్. రాధాకృష్ణన్‌గారిని కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖామంత్రి శ్రీ హుమయూన్ కబీర్ వీడ్కోలుపుతున్నప్పటి చిత్రం

ఆదర్శగ్రామంగా పోచంపల్లి అభివృద్ధి

—పంచాయతీ సమితి కృషి

హైదరాబాద్, నవంబర్ 5—

ఆచార్య వినోబాభావే నడుపుతున్న భూదానోద్యమానికి జన్మస్థానమైన పోచంపల్లి గ్రామంలో ఇప్పుడు భూమిలేని కూలీ కుటుంబం ఒక్కటి కూడా లేదని ప్రకటింపబడింది.

నల్లగొండ జిల్లాలోని భువనగిరి పంచాయతీ సమితి బ్లాకులో పోచంపల్లి గ్రామం కలదు.

ఈ గ్రామంలో భూదానోద్యమానికి దానంగా 1,000 ఎకరాల భూమి ఓదారంగా యివ్వబడింది. అది ఆ గ్రామానికి చెందిన మొత్తం భూమిలో అరింట ఒక వంతువరకు ఉంది. భూదానంగా లభించిన 1,000 ఎకరాల భూమి ఆ గ్రామంలో భూమిలేని [illegible] పంచిపెట్టబడింది.

ఈ గ్రామానికి చెందిన 80 హరిజన కుటుంబాలకు 100 ఎకరాల భూమి పంచిపెట్టబడింది. ఈ హరిజన కుటుంబాలు [illegible] సహకార వ్యవసాయం చేస్తున్నవి.

కుటీర పరిశ్రమల రంగంలో కూడా గణనీయమైన అభివృద్ధి సాధింపబడింది. కుటీర పరిశ్రమలు సంప్రదాయ పద్ధతులలో [illegible] గ్రామస్థులకు [illegible] కల్పించడానికి ఖాదీ [illegible] కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రంలో 150 మగ్గాలు పనిచేస్తున్నవి. 500 ల స్పిన్నింగ్ చర్కాలు [illegible] సంపాదించడానికి [illegible] ఈ కేంద్రం [illegible] గుండు. అంబర్ పరిషా [illegible] రాబడింది. ఈ గ్రామంలో చేనేత పారిశ్రామికు [illegible] సహకార సంఘం [illegible] బడింది. ఈ కేంద్రంలో ఉత్పత్తి చేసే చీరలు, రుమాళ్ళు ప్రసిద్ధి చెక్కినవి. అని [illegible] కూడా ఎగుమతి చేయబడుతున్నవి.

చేనేత పారిశ్రామికులకు ఒక వాడ నిర్మింపబడుతున్నది. మొత్తం 100 ఇళ్ళు నిర్మింపబడగలవు.

భూదానోద్యమం ప్రారంభింపబడిన తర్వాత ఈ గ్రామంలో మద్యనిషేధం ప్రవేశపెట్టబడింది. కల్లుగీత పనివారలకు ప్రత్యామ్నాయమైన [illegible] కల్పించడానికి [illegible] పరిశ్రమ సహకార సంఘం స్థాపింపబడింది. ఈ సంఘం పంచదార, బెల్లం, [illegible] తయారు చేస్తున్నది.

ఈ గ్రామంనుండి [illegible] హైదరాబాద్—[illegible] దారి వరకు ఒక రోడ్డు నిర్మింపబడింది. ఈ రోడ్డుకు "[illegible] రోడ్డు" గా నామకరణం చేయబడింది.

[illegible] మొత్తం 50 మంది [illegible] గ్రామంలో [illegible] గ్రామ సభా [illegible] కార్యక్రమాలు [illegible] నిర్వహిస్తున్నది. [illegible] ద్వారా "[illegible] మందిరం" నిర్మించారు. ఈ గ్రామంలో [illegible] బడింది.

భూదాన గ్రామ [illegible] ప్రాధాన్యం దృష్ట్యా భువనగిరి పంచాయతీ సమితి [illegible] కృషి చేస్తున్నారు.

భారతి వాణిజ్య ప్రతినిధివర్గం

[illegible], నవంబర్ 4— [illegible] ప్రతినిధివర్గ [illegible] బయలుదేరి [illegible] ప్రభుత్వ [illegible] వాణిజ్య [illegible] అధికారులతో చర్చలు జరిపేరు.

[illegible] ఆ ప్రతినిధివర్గం [illegible].

కేంద్ర ప్రభుత్వ సిబ్బంది సంక్షేమం

కలకత్తా, బొంబాయి, మద్రాసులలో ఉద్యోగుల నియామకం

న్యూఢిల్లీ, నవంబర్ 5—కలకత్తా, బొంబాయి, మద్రాసులలో పని చేస్తున్న కేంద్ర ప్రభుత్వోద్యోగుల గృహ సమస్యలనూ, వ్యక్తిగత సమస్యలనూ చూసేందుకు గాను కలకత్తాలో ఒక్కరూ, బొంబాయి, మద్రాసులలో చెరి ఒకరూ [illegible] సంక్షేమోద్యోగులను నియమించారు.

ఇదివరకే ఢిల్లీలో ప్రతి మంత్రిత్వ శాఖలోనూ ఒక సంక్షేమోద్యోగి పని చేస్తున్నారు. వారు రెండవ తరగతి, మూడవ తరగతి, నాల్గవ తరగతి సిబ్బంది తాలూకు సెలవు, వసతి, విద్య, ఆరోగ్యం—యీ [illegible] సమస్యలను పరిశీలిస్తారు.

సిబ్బంది ప్రశాంతంగా పనిచేయడానికి వీలుగా వారికి అశాంతి కల్పించే మానసిక సమస్యలను [illegible] పరిశీలిస్తూ వుండడానికి సంక్షేమోద్యోగులను నియమించడం ప్రశస్తం.

ప్రభుత్వోద్యోగులకు సిబ్బంది సంఘాలు కూడా వున్నాయి. వాటిలో వారు ఎన్నుకున్న ప్రతినిధులూ, ప్రభుత్వ ప్రతినిధులూ సభ్యులుగా వున్నారు. సాధారణంగా ప్రభుత్వోద్యోగులు ప్రతి 80 మందికి ఒక ప్రతినిధిని ఎన్నుకోవచ్చును. ఎంపెన్నులను గురించి, ప్రయాణపు అలవెన్సులను గురించి, జీతాలివ్వడంలో ఆలస్యాన్ని గురించీ—యీ మొదలైన విషయాలను ఆ సంఘాలు పరిశీలిస్తాయి. బ్రిటిష్ విట్లీ కౌన్సిలు పద్ధతిలో యీ సంఘాలను ఏర్పాటు చేశారు. యజమానినీ, ఉద్యోగులనూ సమావేశపరుస్తూ, వారు పరస్పరం అర్థం చేసుకుంటూ, వివాదాలకు తావులేకుండా [illegible] పరిష్కారానికి [illegible] కల్పిస్తాయి.

యు. పి. కాంగ్రెసు రాజకీయాలు

ఢిల్లీలో చర్చలు

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబర్ 5—కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ రాజధానికి వచ్చిన వెంటనే హోంమంత్రి పండిట్ పంత్‌ను కలుసుకున్నారు. ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు కమిటీలోని గ్రూపు తగాదాలను గురించి వీరు చర్చలు జరుపుకున్నారని తెలుస్తున్నది.

యు. పి. ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ శుక్రవారంనాడు న్యూఢిల్లీకి వస్తున్నారు. ఆయన కూడా కాంగ్రెసు హైకమాండ్ నాయకులను కలుసుకొని, ఆచార్య జుగల్ కిశోర్ రాజీనామాను ఆమోదించడానికి గల కారణాలను వివరించగలరని తెలుస్తున్నది.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశంలో వివాదాస్పదమైన తీర్మానం ఉపసంహరణ జరిగిన పిమ్మట, ఆచార్య జుగల్ కిశోర్ రాజీనామాను ముఖ్యమంత్రి ఆమోదించడంతో రాష్ట్ర రాజకీయాల పరిణామాలు విషమ స్థితికి వచ్చినట్లుగా అక్కడ రాజకీయ వర్గాలు భావిస్తున్నవి.

మరి ఏడుగురు జూనియర్ మంత్రులు కూడా రాజీనామా

లక్నో, నవంబర్ 5—యు. పి. మంత్రివర్గంలోని ఆరుగురు జూనియర్ మంత్రులు, ఒక పార్లమెంటరీ కార్యదర్శి కూడా నేడు తమ రాజీనామా పత్రాలను ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్‌కు నేడు సమర్పించారు.

కార్మిక మంత్రి ఆచార్య జుగల్ కిశోర్ రాజీనామాను గవర్నరు నిన్న ఆమోదించిన పిమ్మట, వీరు కూడా తమ రాజీనామా పత్రాలను సమర్పించారు.

రాజీనామాలు సమర్పించినవారి పేర్లు ఇవి: [illegible] ముజఫర్ హుస్సేన్, శ్రీ రామమూర్తి, శ్రీ కైలాష్ ప్రకాశ్, శ్రీ [illegible], శ్రీమతి ప్రకాశవతీసూద్, డాక్టర్ జవహర్‌లాల్ రోహతాగి (జూనియర్ మంత్రులు), శ్రీ [illegible] (పార్లమెంటరీ కార్యదర్శి)

పొదుపుగా పెట్రోలియం వాడకం

సలహా సమితి సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 4—ఇండియాకు అవసరం కాగల పెట్రోలియమ్ ఉత్పత్తుల గురించి దీర్ఘకాలపు పెట్టుబడులు, అంచనాలు తయారు చేయవలసిన పెట్రోలియమ్ [illegible] సలహా సమితి నేడు ఇక్కడ [illegible] ఏర్పాటుచేసింది.

ఇండియా [illegible] కేంద్ర గనుల శాఖ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ఈ దీక్షాల ప్రారంభోపన్యాసం చేశారు.

విదేశ [illegible] ఇండియాకు పెట్రోలియం ఉత్పత్తుల [illegible] సాధ్యమైనంత [illegible] యున్నది.

సమితి సమావేశసందర్భం లభిరం [illegible] చేయబడింది. మోటార్ స్పిరిట్, హైస్పీడ్ డీజెల్ ఆయిల్ వాడకం లభ్యం కాగల [illegible] ఎంతో ఎక్కువగా వుంటున్నదని, [illegible]

రేడియో

(నవంబర్ 8, శనివారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రార్థనలు; 6-40 భక్తిరంజని — [illegible] పంచరత్నములు, బృందము; 7-0 (తె. వా); 7-15 సంగీత శిక్షణ (హైదరాబాద్‌నుండి రిలే); 7-30 సంగీత సమ్మేళన్ (ఢిల్లీనుండి రిలే); 8-0 (ఆం. హిం. వా); 8-30 సంగీత సమ్మేళన్ (ఢిల్లీ నుండి రిలే); మధ్యాహ్నం: 1-0 [illegible] విద్వాంసులు: [illegible] బాల సుబ్రహ్మణ్యం, డాక్టర్ కె. రామయ్య, జె. పరబ్రహ్మ; 1-30 (ర); 1-40 (హిం. తె. వా); 2-0 [illegible] రండి, తపాలుండి; [illegible] సాయంత్రం: 4-30 సంగీత సమ్మేళన్ — టి. కె. [illegible] వేణువు (మద్రాసు నుండి రిలే); 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం-[illegible]; పొంగిపొరు నదీజలాలు: [illegible] గేయం; [illegible] పాటలు: యువజనసమితి ప్రసంగం: [illegible] ఫిల్మ్ గీతం; జానపదగేయ శిక్షణ; మార్కెట్ సమీక్ష; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం [illegible]; 7-30 సంగీత సమ్మేళన్ - [illegible] మణి అయ్యర్ (మద్రాసునుండి రిలే); 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుండి రిలే, ఆం); 8-40 సంగీత సమ్మేళన్ మధుర మణి అయ్యర్ (మద్రాసు నుండి రిలే); 9-0 (ఆం. వా); 9-30 సంగీత సమ్మేళన్-ఎమ్. ఎమ్. దండపాణిదేశిగర్ (మద్రాసు నుండి రిలే); 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 7-30 సంగీత సమ్మేళన్-కె. ఎస్. నారాయణస్వామి: వీణ, కె. ఎస్. చెల్లప్ప: మృదంగం; (తిరుచ్చి నుండి రిలే); మధ్యాహ్నం: 1-0 (ర); 1-30 (ర); 1-40 (హిం వా); 1-50 (ర); 2-10 [illegible]: గోటు వాద్యం; 3-0 వాతావరణ సూచన; సాయంత్రం: 4-30 టి. కె. రాధాకృష్ణన్: వేణువు, టి. ఎన్. మురుగేశ అయ్యర్: వయొలిన్, పాలఘాట్ రఘు: మృదంగం; 6-0 [illegible] సంగీతం; 7-30 మధుర మణి అయ్యర్: [illegible], పాలఘాట్ టి. ఎస్. మణి అయ్యర్: మృదంగం; ఉమయాళ్‌పురం ఎన్. కోదండరామ అయ్యర్: ఘటం; 9-0 లయవిన్యాసం: నిలయ విద్వాంసులు; 9-30 (ర); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 వాద్య సంగీతం నిలయ విద్వాంసులు; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-0 పిల్లల కార్యక్రమం (ఆం); 1-30 (ఆం. వా); 1-40 (ర); 1-50 (తె. వా); 2-0 క్లారినెట్: నిలయ విద్వాంసులు; సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం. వా); 6-15 వి. మీనాక్షి: (గా); 7-0 (తె. వా); 7-15 (ర); 8-30 రేడియో న్యూస్ రీల్; 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-30 ఎమ్. ఎమ్. దండపాణిదేశిగర్: గాత్రం, కుంభకోణం రాజమాణిక్యంపిళ్లై: వయొలిన్, సి. ఎస్. మురుగభూపతి: మృదంగం, టి. ఆర్. హరిహరశర్మ: మోర్సింగ్; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ): 405.4 మీ॥ ఉ॥ 6-30 (ర); 6 35 కార్యక్రమ వివరణ;

[మిగతా 6 వ కాలంలో]

(6 వ కాలం తరువాయి)

6-40 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే); 8-15 (హిం. వా); మధ్యాహ్నం: 1-30 పాండురంగ్ పరాటే: సితార్; 2-0 సాంగీత నిలయ విద్వాంసులు; 2-10 (ఉ. వా); 2-20 పాండురంగ్ పరాటే: సితార్; 3-0 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గిరవాణి; 7-15 ప్రస్థానత్రయీ: ఉపనిషద్దే ప్రసంగం (హిం); 8-30 రేడియో న్యూస్ రీల్; 9-15 (ఉ. వా); 11-0 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ॥ ఉ॥ 7-0 (తె. వా); 7-15 (ర); 7-30 [illegible] సంగీత సమ్మేళన్ — కె. ఎస్. నారాయణస్వామి: వీణ (తిరుచ్చి నుండి రిలే); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-30 [illegible] మూర్తి; 1-0 సినీవాణి (విజయవాడ నుండి రిలే); 1-50 (తె. వా); 2-0 [illegible]-పిల్లల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే); 3-0 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 ప్రాంతీయ వార్తలు; 6-15 విజయవాడ ఏ; 7-0 (తె. వా); 7-15 విజయవాడ ఏ; 7-30 రేడియో సంగీత సమ్మేళన్ — మధుర మణి అయ్యర్ (మద్రాసు నుండి రిలే); 9-0 (ఆం. వా); 9-15 విజయవాడ ఏ; 9-30 రేడియో సంగీత సమ్మేళన్ — ఎమ్. ఎమ్. దండపాణి దేశిగర్ (మద్రాసు నుండి రిలే); 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మీ బ్యాంక్ వల్ల ఎక్కువ సౌకర్యములను పొందుట ఎట్లు

మీ బ్యాంక్ సొమ్మును దాచుకొనుటకే ఉపయోగించుకుంటున్నారా? ఈ సౌకర్యమునే కాక ఇతర సౌకర్యములు కూడ మీకు లభించుచున్నవి.

స్టేట్ బ్యాంక్‌లో మీకు కరెంట్ ఎకౌంటును కలిగియున్నప్పుడు, మీరు వ్యాపార బిల్లులను, జీతము లేక పెన్షన్ బిల్లులను వసూలుచేసి మీ ఎకౌంటుకు జమ కట్టమని అడుగవచ్చును; మీ తరపున గడువు ప్రకారం, ఇంటి అద్దె, [illegible], ఇన్సూరెన్స్ ప్రీమియములు మొదలైనవి చెల్లించమని కూడా మీరు బ్యాంక్‌ను ఆజ్ఞాపించవచ్చును అదిగాక మీ అధిక శ్రమను తగ్గించుకొనవచ్చును.

సేవింగ్స్ బ్యాంక్ ఎకౌంటు మీకు పొదుపు గురించి నేర్పును. అది వారమునకు రెండుమార్లు సొమ్మును తీసుకొనుచుండే సదుపాయమును కలిగించును; కొన్ని ఆఫీసులలో చెక్కుమూలకంగా సొమ్మును తీసుకొనే పద్ధతి ఇప్పటికే అమలులో వున్నది. వీటిని గురించిన్ని, స్టేట్ బ్యాంక్ కలిగించునట్టి అనేక యితర సదుపాయముల గురించిన్ని పూర్తి వివరములకొరకు, దయచేసి మీ సమీప ఆఫీసులో సంప్రదించండి లేదా వ్రాయండి.

సంవత్సరాల తరబడిగా క్రమమైన బ్యాంకింగ్ సేవ జేయు సాంప్రదాయముతో ప్రసిద్ధియున్న స్టేట్ బ్యాంక్ మీ సమస్యలను పరిష్కరించుటకు సంసిద్ధమైయున్నది. వాటిని మీ కొరకు ఎందుకు పరిష్కరింప నియోగించరాదు?

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భారత దేశములో ప్రఖ్యాతి గడించిన బ్యాంక్

TEL SISTA'S-SB-16

పండు జుత్తుకు స్వస్తి చెప్పుము

పండు జుత్తుకు రోగిష్టి [illegible] హెనాల్ [illegible]

PEARLINE PARIS PRIVATE LTD., P.O. Box 493, BOMBAY-1.

హెనాల్

పండుజుత్తును పూర్తిగాపోగొట్టును

శక్తికోసం వారికి షాలిమార్ బిస్కట్లు ఇవ్వండి



చంద్రుని చేరడానికి ఎగురవేసే "స్పుట్‌నిక్" రాకెట్లు



తయారుచేసేవారు:

సుందరం ఫైర్ వర్క్సు ఫ్యాక్టరీ, కుంభకోణం.

(కొత్త రాకెట్లు తయారుచేయడానికి ఇండియాలో ప్రప్రథములు)

మద్రాసులో దొరకును.

నెం. 12, ఉత్తండి వీధి, కొత్వాల్‌చావడి వద్ద, మద్రాసు — 1.

క్లియర్‌టోన్ వారోత్సవము 3 నుండి 9 వ. నవంబరు వరకు

Kleertone క్లియర్‌టోన్ సింక్రోనస్ ఎలెక్ట్రిక్ గోడ గడియారములు త్వరగా అమ్ముడైపోతాయి, మంచి లాభముల నిస్తాయి!



6 సైజులలో, ఆకర్షణీయమైన రంగులలో దొరకుతున్న 'క్లియర్‌టోన్' సింక్రోనస్ ఎలెక్ట్రిక్ గోడ గడియారములకు గిరాకీ చాల ఎక్కువగా ఉంది! ఎంతో నమ్మకమైన యీ గడియారములు చిల్లరగా రు. 57/50 నుండి రు. 195/- ధరలలో అమ్మబడుతున్నాయి. మీరూ 'క్లియర్‌టోన్' సింక్రోనస్ ఎలెక్ట్రిక్ గోడ గడియారములను స్టాకు చేయండి. అమ్మండి. డీలర్లకు మా ఒడంబడికలు చాల సరసముగా ఉంటాయి!

6", 8", 12", 16", 18" మరియు 24" సైజులలో దొరకే 'క్లియర్‌టోన్' సింక్రోనస్ ఎలెక్ట్రిక్ గోడ గడియారములు సరియైన టైము చూపుతాయని, నమ్మకముగా పనిచేస్తాయని మంచి పేరు పొందేయి. వాటిని అమ్మి ఎక్కువ లాభములను పొందండి!

'క్లియర్‌టోన్' తయారులలో కొన్ని:

ఇండ్లలో వాడుకొనే విద్యుత్ ఉపకరణములు, వంటకు వాడే సాధనములు, వంటిల్లు మరియు కేంటీను పరికరములు, ల్యాంపులు, ఫ్లోరెసెంటు ట్యూబులు మరియు ఉపకరణములు, ఫ్లడ్ లైట్లు మరియు ఉపకరణములు, లౌడ్‌స్పీకరు సిస్టములు, రేడియో భాగములు మరియు ఉపకరణములు, స్టీలు మడత కుర్చీలు మరియు మేజా బల్లలు మరియు విద్యుత్ గడియారములు.

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్

ఒపేరా హౌస్, బొంబాయి 4 • 3 మదన్ స్ట్రీట్, కలకత్తా 13 • ఫ్రేజర్ రోడ్, పాట్నా • 1/18 మౌంట్ రోడ్ మద్రాసు • 36/79 సిల్వర్ జూబ్లీ పార్క్ రోడ్, బెంగుళూరు • బ్యోర్టియాన్ కాలనీ, చాందినీ చౌక్, ఢిల్లీ

పూర్తి వివరములకు మీ దగ్గరలోనున్న క్లియర్‌టోన్ లేక నేషనల్-ఎకో వ్యాపారినుండి పొందగలరు.



సపట్ లోషన్ ★ మలాము

తామర, గజ్జి మరియు దురదలకు

Manufacturers, SAPAT & CO. Bombay 2

మద్రాసు స్టేటులో పంపిణీ చేయువారు: [illegible]

మద్రాసు స్టాకిస్టులు: [illegible] 113, [illegible] వీధి, మద్రాసు.



లక్షలాది ప్రజలు వాడునది గుణమునకు, సరసతకు

అమర్‌కోస్ అసలు గ్లూకోస్ పౌడర్ ఉత్సాహమునకు, బలమునకు

జామా రబ్ జలుబుకు, దగ్గుకు, తలనొప్పులకు

జామా ఆయిల్ జలుబుకు, దగ్గుకు, తలనొప్పులకు

జామా ఇన్హేలర్ జలుబుకు

అమర్‌చంద్ శోభాచంద్ కెమిస్ట్స్ P.B. 518. మద్రాసు, 3

టానిక్ దేనికి?

అది

* నరములను బలపరచును
* ఆకలి పెంపొందించును
* జీర్ణకోశమును శుభ్రపరచును
* వాతవ్యాధులను తొలగించును
* రక్త ప్రసారమును ప్రసరింపజేయును
* గ్రంధుల రోగములను పోగొట్టును
* శరీరమును, మెదడును బలపరచును
* మంచి ఆరోగ్యము నిచ్చును

నవరత్న-కల్ప

చేసేపని అదే

అది నవరత్నముల మిశ్రమము

మీ వ్యాధులకు దిగువ చోట్ల కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ వైద్య వాచస్పతిని సంప్రదించండి.

NAVRATNA KALPA PHARMACY, Jullundur City, (India). N-62

For Iris INKS

CONTACT M&RESEARCH CHEMICAL LABORATORIES, MADRAS-4 BANGALORE-3



మరియు ఆమెకు వివాహ బహుమతిగా ఒక

ఉషా

కుట్టు మెషీనును

ఇచ్చి దీర్ఘ కాల సంతృప్తిని సమర్పించండి



మడత రకం సి-బి యుటిలిటి



టెయిలర్స్ చేతిపని రకం



ట్రెడిల్ కమర్షియల్ రకం సి-బి

ప్రస్తుతం లభించు ఏడు రకములలో మీకు నచ్చిన దానిని మీ కందుబాటులోనున్న ధరలలో కొని మీరు సమర్పించగల ఉషా, సంతోషపూర్వకముగా ఇవ్వబడి పూర్ణ సంతృప్తితో పుచ్చుకొనదగు బహుమతి

సోల్ ఏజంట్లు:
పి. ఎల్. మల్ హోత్రా
3/127, మౌంట్ రోడ్, థౌసండ్ లైట్స్, మద్రాసు-6
టెలిఫోన్: 85959

KEYMERS PLMZ-4 TG

నెల్లూరు జిల్లా భారత సేవక్ సమాజ్ ఆధ్వర్యాన ముత్తుకూరులో 15 రోజులపాటు జరిపిన బాలికల శిక్షణ శిబిరం ముగింపు సందర్భంలో తీసిన ఫొటో

ప్రజాస్వామ్య పద్ధతిని అభివృద్ధికి కృషి

ప్రజలందరు సహకరించాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి ప్రసంగం

(మన విలేకరి)

తిరుపతి, నవంబర్ 1— ఉంద్రగిరి తాలూకా పూరెచెర్ల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు నిన్న ప్రారంభోత్సవం చేస్తూ చేసిన ప్రసంగంలో మన రాష్ట్రంలో ధాన్యం ధరలు పెరిగినవని లా [illegible] చేసినారు.

పూరెచెర్ల గ్రామంలోని శ్రీ వి. ఎస్. రెడ్డిగారు రు. 10,000 —, రెండు ఎకరముల భూమి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికిచ్చారు.

సభకు అనేక అధికారు, అనధికారులు వచ్చారు. వచ్చిన పెద్దలలో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖాధికారి శ్రీ సి. ఎస్. నాయుడు, ప్రాంతీయ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రఘునందనరావు, ప్రభుత్వ అభివృద్ధి సీఫ్మంట్ కమీషనర్ శ్రీ పి. వి. రత్నం, జిల్లా కలెక్టర్ శ్రీ మహమ్మద్ ఖాసిమ్, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. గోపాలరెడ్డి, ఉంద్రగిరి సబ్ కలెక్టర్ శ్రీ రంగస్వామి, శ్రీ ఎ. బలరామిరెడ్డి (ఎం. పి.), శ్రీ ఆర్. నాథముని రెడ్డి (ఎం. ఎల్. ఏ.), శ్రీ డి. రామబ్రహ్మం (ఎం. ఎల్. ఏ.), చిత్తూరు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎం. ఎన్. ఆర్. ఖాదర్, చిత్తూరు జిల్లా పంచాయితీ అధ్యక్షుల సంఘాధ్యక్షులు శ్రీ బి. శ్రీరాములు రెడ్డి, కరకంబాడి బ్యాంక్ సమితి అధ్యక్షులు శ్రీ యస్. సి. రామిరెడ్డి, చిత్తూరు రైతు ప్రముఖులు శ్రీ యన్. వెంకటకృష్ణమ్మ నాయుడుగారు ఉన్నారు.

పూరెచెర్ల గ్రామాభివృద్ధి సంఘాధ్యక్షులు శ్రీ వి. ఎస్. రెడ్డిగారు, ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి. ఇ. శేషాచారిగారు శ్రీ సంజీవరెడ్డిగారికి కేంద్రం కృషిని గురించి చెప్పారు.

సభకు శ్రీ యస్. పి. చెంగల్రాయ నాయుడు గారు అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి ఇలా చెప్పారు:

"ఆయా గ్రామాల పెద్దల సహాయం వున్నవేయిటువంటి పనులు పూర్తి కాగలవు. మన దేశంలోను, మన రాష్ట్రంలోను ఆర్థిక మార్పులు జరుగుతున్నవి. పెద్ద మార్పు వస్తున్నది. దానినెవరూ ఆపలేరు. ప్రాంతీయంగా ఏమైనా మార్పులు గల మన దేశంలో యిప్పటికైనా మార్పులు రాక తప్పదు. కాని, ఆ మార్పులు ప్రజాస్వామ్య సిద్ధాంతంపై చేసుకుంటున్నాము. మొదట పెద్ద పెద్ద సంస్థానాలు రద్దు చేశాము. పిమ్మట జమీందార్ల, ఇనాందార్ల పెద్ద ఎస్టేటులను రద్దు చేయబోతున్నాము. భూసంస్కరణలు రాక తప్పదు. ఇది ఏదో పైన కోపంతో చెయ్యడం లేదు. ఇటువంటి పనులకు ప్రజల ఉత్సాహం అవసరం. ఆ ఉత్సాహం ఆంధ్రప్రదేశ్‌లో కనబడుతున్నది. ఏ గ్రామానికి పోయినా అక్కడ ఏదో ఒక మంచి పని జరుగుతున్నది.

"నేను గాని ఇతర మంత్రులు కాని, జిల్లాలో పర్యటన చేస్తున్నప్పుడు ఎన్నో అర్జీలు ఇస్తున్నారు. అన్ని కోరికలు వెంటనే తీర్చాలంటే ప్రతి తాలూకాకు కొన్ని కోట్లు కావలసివున్నది. ప్రస్తుత పరిస్థితి వేరు. ఆసుపత్రులు కట్టవచ్చు. కాని, డాక్టర్లను ఎక్కడికి పోగలం? అందుకే మెడికల్ కళాశాలలు ప్రారంభిస్తున్నాము. ముందు ఏర్పాటు చేసిన కళాశాలల నుండి ఇప్పుడిప్పుడే డాక్టర్లు తయారై వస్తున్నారు. నాకు డాక్టర్లు లేకుండా ఆసుపత్రులు పెట్టడం ఇష్టం లేదు. ఏ జిల్లాకు పోయినా ఆయా జిల్లాలో డాక్టర్లు లేని ఆసుపత్రులు వుంటున్నవి. చిత్తూరు జిల్లాలో కూడా 14 మంది డాక్టర్లు తక్కువగా వున్నారట. అందుచే ప్రభుత్వం మంచి డాక్టర్లను రిక్రూట్ చేయాలని ఆలోచిస్తున్నాము. ఏ రాష్ట్రంనుంచి డాక్టర్లు వచ్చినా ఉద్యోగాలిస్తాము.

"డాక్టర్లు జీతాలు చాల దంటున్నారు. శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారి కమిటీవారు ఈ విషయమై పరిశీలిస్తున్నారు. బహుశా రెండు మూడు రోజులలో కమిటీ నివేదిక ప్రభుత్వానికి అందగలదు. డాక్టర్ల జీతం పెంచబడుతుంది. అందులో గ్రామాలలో పని చేసే డాక్టర్ల జీతం తప్పక పెంచవలసి వుంది. ఈ ప్రాథమిక కేంద్రానికి స్త్రీ డాక్టర్ కావాలని శ్రీ వి. ఎస్. రెడ్డిగారు కోరుతున్నారు. డాక్టర్లను తెచ్చుకొంటే తప్పక అనుమతి ఇస్తాము.

"ఇటీవల మన దేశం ఎంతో వేగంగా ముందుకుపోయింది. ఇంకా చెయ్యవలసినవి ఎన్నో వున్నవి. అందువల్ల చేసిన గొప్ప కృషి మనకు కనపడడం లేదు. మన రాష్ట్రం ఆహారోత్పత్తిలో ఎంతో ముందున్నది. ఇంకా ఏం చేస్తాము. కాని, మేము కోరేది రెండు. డబ్బులు అధికం అని అంటున్నారు. కాని ధాన్యం కొనే తాహతు ప్రజలకు కలిగించవలసి వుంది. పేదవానికి కావలసిన కనీసపు కోరికలు తీర్చడమే సామ్యవాదం, సోషలిజం. ధాన్యం ధరలు హెచ్చినవంటే తగ్గించవచ్చును. నా, మన రాష్ట్రంలో ధాన్యం ధర పెరిగిందని నేను అనుకోవడం లేదు. అధిక ధర రిమ్మటకు కేంద్ర ఆహారశాఖామంత్రి శ్రీ జైన్‌గారు ప్రయత్నిస్తున్నారు. 6 లక్షల టన్నులు అదనంగా మన రాష్ట్రంలో ధాన్యం నిల్వ వుందంటున్నారు. కేంద్ర ప్రభుత్వం వారు 10 లక్షల టన్నులు అంటున్నారు.

"రాయలసీమకన్న తెలంగాణా చాలా వెనుకబడి

ప్రభుత్వ విధానాలపై కమ్యూనిస్టుల విమర్శ

మంత్రి శ్రీ సంజీవయ్యగారి ఖండన

రాజమండ్రి, నవంబర్ 4— "మనకు స్వాతంత్ర్యం వచ్చి పది సంవత్సరాలు అయింది. మన దేశంలో పెద్ద పెద్ద ప్రాజెక్టులు నిర్మించి ప్రజల ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి ప్రభుత్వం కొరకు ఎన్నో కృషిచేస్తూంటే కమ్యూనిస్టులు విమర్శించి, ప్రజలను [illegible], ప్రభుత్వాన్ని విమర్శించడం ఒక పనిగా పెట్టుకున్నారు. కమ్యూనిస్టులు విమర్శలు మాని మానవసేవలో పాల్గొనవలసింది." అని నిన్న రాత్రి కాంగ్రెసు సంఘాల యూనియన్ ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో స్థానిక స్వపరిపాలన, కార్మిక శాఖామాత్యులు శ్రీ డి. సంజీవయ్యగారు విజ్ఞప్తి చేశారు.

ఈ సభకు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి గారు అధ్యక్షత వహించారు. [illegible] సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. సంక్రాంతి [illegible] సభ్యులు శ్రీ [illegible] సభ్యులు శ్రీ వెంకటేశ్వర్లు [illegible] కౌన్సిల్ సభ్యులు శ్రీ జె. సి. నాగిరెడ్డిగారు, మునిసిపల్ చైర్మన్, పుర ప్రముఖులు పుష్పమాలాలంకృతులని నగరంలో బహిరంగసభ వేదిక వద్దకు తీసుకువచ్చారు.'

మంత్రి ఇలా ఉపన్యసించారు:

"ఈ పురపాలక సంఘంవారు వినతిపత్రంలో సమర్పించిన కోరికలను అంగీకరించవలసిందిగా నన్ను కోరారు. అందుకు నేను సమ్మతించలేదు. నేను ఈ సభ్య వనరుల ప్రకటనలు తీసుకుపోతాను. అందువల్ల మీ పురపాలక సంఘ సభ్యులకు బాధ కలిగి వుండవచ్చు. లోకల్ బోర్డ్సు ఇన్‌స్పెక్టర్ జనరల్ వారి ప్రతి మాసము రిపోర్టు మేము చూస్తున్నాము. మీ పురపాలక సంఘము పై ఏమీ రిమార్కులు లేవనుకుంటాను.

"కర్నూలు పట్టణంలో ఒక హరిజన హాస్టల్ నడుపుతుంటిమి. కమ్యూనిస్టులు హరిజన హాస్టల్‌ను మేనేజిమెంటువారు నడపుతున్నారని ఆరోపణలు చేసేవారు. అప్పటిలో నేను సంక్షేమ శాఖ మంత్రిగా వున్నాను. నేను కూడా ఒక హాస్టలును స్వయంగా దర్శించిలో నడిపి ఆదర్శప్రాయంగా చూపితే, మేము అలా నడుపుతామని చెప్పేవాడను. కాని, కమ్యూనిస్టులు అలా చేయరు. ఎప్పుడూ ప్రభుత్వాన్ని విమర్శించడమే వారి పని. కమ్యూనిస్టులు విమర్శలు మాని మానవ సేవలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

తర్వాత పార్లమెంటు సభ్యులు శ్రీ కొండేటి వెంకటసుబ్బయ్య శెట్టి గారు మాట్లాడుతూ "మనకు స్వాతంత్ర్యం వచ్చి 10 సంవత్సరాలు అయినది. మనకు రెండుతూర్లు ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతులలో జరిగినవి. మన పొరుగున వున్న పాకిస్థాన్‌లో నెలకొక మంత్రివర్గం మారుచున్నది. దీనికి కారణం అక్కడి రాజ్యాంగానికి పునాదులు సరిగా లేకపోవడం వల్ల, ఈనాడు అక్కడ మిలిటరీ పరిపాలన సాగుచున్నది. అటువంటిదీ మన దేశానికి రాకుండా ప్రజలు ప్రజాస్వామ్య సిద్ధాంతాలను అందరను కాపాడుకోవలసింది." అన్నారు.

ప్రజలందరూ కాంగ్రెసు సంస్థను బలపరచవలసిందిగా కోరారు.

తదుపరి పున్నారు శాసన సభ్యులు శ్రీ టి. రామచంద్రారెడ్డిగారు మాట్లాడుతూ, పల్లెసీమలు బాగుపడుటకు ప్రభుత్వంవారు జాతీయ విస్తరణ కేంద్రములు ప్రారంభించినది, మీ గ్రామమునకు కావలసిన సదుపాయములు అక్కడి అధికారులతో సంప్రదించి, పొందవలెనని అన్నారు. కొందరు కమ్యూనిస్టులు పేరూరు ప్రాజెక్టు నీరు అనంతపురం చెరువుకు రాని దుష్ప్రచారం చేయుచు చాలా శోషిస్తున్నారు. తాను ఇంజనీర్లతో సంప్రదించగా సీరు అనంతపురం చెరువుకు ఇప్పుడు కొరత పేరూరు ప్రాజెక్టును నిర్మించారని ఇంజనీర్లు చెప్పినారని తుంగభద్ర ఎగువకాలువ పని జరుగుతున్నదని ప్రజలు మోసపు మాటలు నమ్మరాదనియు చెప్పారు.

పెనంపల్లి, తదితర గ్రామాల రైతుల విజ్ఞాపన

ఖమ్మం, నవంబర్ 4—ఖమ్మం తాలూకాలోని 'పాలేరు' ప్రాజెక్టు జలాశయంలో నీరు పొర్లిపోతున్నప్పటికీ, దీని క్రింద సాగు అయ్యే కొన్ని గ్రామాల భూమికి సక్రమంగా నీటిసరఫరా జరగడం లేదు. ఇందువల్ల పైరులు ఎండిపోవడానికి సిద్ధంగా వున్నవి. ఈ విషయం యిక్కడి వాలాపంటికి ఆశ్చర్యం కలిగిస్తోంది. అక్కడ అధికారులే విషయాన్ని దర్యాప్తు చేయించాలని కోరుతూ, పైనంపల్లి వగైరా గ్రామాల రైతులు ప్రభుత్వానికి సామూహిక విజ్ఞప్తులు సమర్పించారు.

వున్నది. అందువల్లనే మన ప్రభుత్వ దృష్టి ఎంతో ఆ ప్రాంతంపై వున్నది." ఉపసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగారు కూడ ఉపన్యసించారు.

నాగావళి వరద బీభత్సం

దాతలు సహాయం చెయ్యాలని అభ్యర్థన

రాజాం, నవంబర్ 1—శాసన సభ్యులు శ్రీ పాలవలస సంగమనాయుడుగారు ప్రకటించిన దిగువ విధంగా తెలియచేస్తున్నారు:

"ఇటీవలం లెకిపి లేకుండా ధారాపాతంగా వర్షించిన వర్షముల వలన పొంగిన నాగావళి నది వరద గ్రామములకు-అందు ముఖ్యముగా నాగావళి నది ఒడ్డున వున్న రేగిడి, చిలకానివలస, ఆమదాలవలస, సంకిలి, బొడ్డవలస, పుర్లి, దేవుడు, కొమిరె, ఖండ్యాం, పెంకటాపురం, ఉణుకూరు, మంగళాపేట, కొత్తూరు, రామచంద్రపురం, వాసుదేవపట్నం, బూరాడ, రంగరాయపురం, అంకాం, కొరసాం, అప్పనవలస, గోపాలపురం, అంపిలి, లక్ష్మీపురం, హొంజరాం, కొత్తపేట, బూరాడపేట, తమరాం, శిరిపినపేట, పొన్నలి, సంగడాం, పలివరం, గుర్రాపల్లి, రాజాం, యిటికిపల్లి, ఉంగరాడ, ఉద్దవోలు, కింతలి, బూర్జ, కాఖండ్యాం, పుల్లపాడు, నారాం, గోపినపేట, వండిలాం, తునివాడ గ్రామాలకు—విపరీతంగా నష్టం కలిగినది. నాగావళి నది పొంగి పై గ్రామాలలోని చాలా భూములు మెట్టు వ్యవసాయ పని పంటకు పూర్తిగా పాడుచేసినది.

"కొన్ని భూములు పైన ఇసుక మేటలు పడి సేద్యానికి అనుకూలము కాకుండా చెడినవి. ఇళ్లు చాలా కూలిపోయినవి. రేగిడి కొన్ని ఇళ్ళు కూలిపోయినవి. చెరిగిన వర్షాలవల్ల మునిగిపోయిన ఇటుక కాలువలు యిసుక మేటలు వేసినవి. అనేక స్థలాలలో గండ్లు పడినవి పూర్తిగా ఉపయోగం లేకుండా పోయినవి. రోడ్లు గ్రామాలలోని ప్రజలు నిర్వాసితులై ప్రదేశాలకు వెళ్ళి ప్రాణాలు మాత్రం రక్షించుకోగలిగారు. పంట నష్టము కూడా కలిగినట్లు తెలుస్తున్నది. పశు నష్టము అధికముగానే కలిగినది.

"ఈ ప్రమాద పరిస్థితులనుగురించి ఎం. ఎల్. ఏ. గారు తెలుపు వెంటనే అనేక పరడలు ఇటుకలు వుండగా పార్వతీపురం రెవెన్యూ డివిజన్ ఆఫీసులో వున్న రాజాం మైనర్ డిప్యూటీ కలెక్టర్ శ్రీ మైలం విరం వెంకట సుబ్బారావు గారు వరద ప్రాంతాలకు వెళ్ళి ప్రమాదంలో వుంటున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి కొన్ని తాత్కాలిక చర్యలు తీసుకున్నారు. తత్ఫలితంగా కొంతమంది రక్షింపబడినారు.

"తాత్కాలిక సహాయం కొరకు ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు మాత్రం మంజూరు చేసినట్లు తెలుస్తున్నది. ప్రజల దుస్థితి నివారణకు తాత్కాలిక చర్యల కొరకైనా కొన్ని లక్షల రూపాయలు అవసరమున్నట్లు కన్పిస్తున్నది. రాష్ట్ర మంత్రులలో ఎవరు ఇంతవరకు ఈ ప్రాంతానికి రాలేదు. మంత్రుల్ని ప్రజలలో ఆందోళన కలిగిస్తున్నది.

ఏటి కాలువలు వెంటనే మరమత్తులు జరిగింది ప్రస్తుతం చెడిపోకుండా వున్న పైరులకు వెంటనే వేయవలసిన ఎరువు, మిరుమిట్లకు నీరు సరఫరా చెయ్యాలి.

"విత్తనములు రైతులకు సరఫరా చెయ్యాలి.

"కూలిపోయిన యిండ్లకు పేదవారికి తగు ద్రవ్య సహాయం చెయ్యాలి.

"నష్టపడినవారికి నష్టము మేరకు శిస్తులు రెమిషన్ యివ్వాలి.

"ఏటాములు వగైరా మరమత్తులు నిమిత్తం ఇప్పటి కుటుంబాలకు ద్రవ్య సహాయం చెయ్యాలి.

"మేటలు పడిన భూములు వ్యవసాయాను కూలముగా చేయుటకు బుల్‌డోజర్లు వగైరా ప్రభుత్వం సప్లయి చెయ్యాలి.

"ఇక పైని నాగావళి వరద ఈ గ్రామములకు ఎట్టి ఉపద్రవం కలుగకుండా చేయుటకు ఏర్పాట్లు చెయ్యాలి."

కవివరం గ్రామంలో వరదనష్టం

కవివరం, నవంబర్ 2— కవివరం గ్రామ పంచాయితీ బోర్డు ఉపాధ్యక్షులు శ్రీ బాపు ప్రకాశంగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"శ్రీకాకుళంజిల్లాలో కురిసిన అఖండ వృష్టి వల్ల, నాగావళి నది విపరీతంగా పొంగి ప్రవహించింది. వరదప్రవాహంవల్ల, ఆగూరు, కవివరం, సంఘానగరాంగ, గ్రామాలలో ఏరిన ఇళ్లలో జొరబడి, కొంపములు కొట్టుకుపోయినా ప్రవహించింది. పెంకుటిళ్లు తప్పితే, మిగిలిన యిళ్లన్నీ కూలిపోయాయి. [illegible] ఉళ్లు, పంచాయితి నిధులు, ప్రాణాలు కాపాడుకోవడానికై ఎత్తయిన ప్రదేశాలకు చేరుకున్నారు.

"కవివరం గ్రామంలో హరిజనవాడకు ప్రమాదం ఎక్కువ [illegible] [illegible] తోటలు కొట్టుకుపోయినవి. ధర్మకర్త శ్రీ బాబు యుగంధరయ్య శ్రేష్ఠిగారు [illegible] హరిజనుల [illegible] [illegible] వసూలు చేయించి, పంపించారు. [illegible]."

"పేదల పరిస్థితులను చక్కబరచడమే ప్రజాస్వామ్య లక్ష్యం"

అందుకు అందరు తోడ్పడాలని ముఖ్యమంత్రి ఉద్బోధ

సూళ్ళూరుపేట, నవంబర్ 4— ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నిన్న మధ్యాహ్నం 3 గంటలకు పుత్తూరు గ్రామానికి వచ్చారు. ఆయన వెంట చిత్తూరు జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ ఎస్. పి. చెంగల్వరాయ నాయుడు గారు, శ్రీ ఆర్. నాథముని రెడ్డిగారు, శ్రీ ఎ. బలరామిరెడ్డిగారు, శ్రీ కె. ఆదికేశవులు నాయుడు గారు, శ్రీ టి. రామమూర్తిగారు వున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి పుత్తూరు రహదారి బంగాళా వద్ద మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ కె. సి.ఆర్. విశ్వనాథ శెట్టిగారు పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ సి. వై. దొరస్వామి మొదలిగారు, శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు, శ్రీ సుదర్శనవర్మగారు, శ్రీ రామారావుగారు, శ్రీ టి. సుబ్రహ్మణ్యంగారు, శ్రీ డి. మురుగప్ప మొదలిగారు తదితర అధికార అనధికారులు ముఖ్యమంత్రికి ఘనస్వాగతమిచ్చి పుష్పమాలాలంకృతులను చేశారు.

శ్రీ నీలం సంజీవరెడ్డిగారు శ్రీ వెంకటేశ్వర స్వామికి అర్చకులు ఇవ్వడం వల్ల వేద పండితులు ఘనస్వాగతమిచ్చి పూర్ణకుంభం ధరించియున్నారు. ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకొని ప్రజా సమూహానికి ధన్యవాదాలు అర్పిస్తూ ప్రతి సంవత్సరం గంటల సేపు తాలూకాలోని సంగతి పెద్దలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంలో పుత్తూరు తాలూకాలో జరిగిన పాయింట్ల గురించిన నివేదికను మండల కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కాసుల కృష్ణయ్య నాయుడుగారు ముఖ్యమంత్రికి సమర్పించారు.

ఇక్కడనుండి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు వడమాలపేట గ్రామం వెళ్లారు. అక్కడ ముఖ్యమంత్రికి వడమాలపేట పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ ఎ. సి. రత్నంగారు పుష్పహారం వేసి స్వాగతమిచ్చారు.

వడమాలపేట గ్రామంలోని విద్యుచ్ఛక్తి దీపాలకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు. ఆయన తన ప్రసంగంలో గృహాలకు దీపాలు వేసుకొనడంకన్నా వ్యవసాయ బావులకు విద్యుచ్ఛక్తి పంపులను పెట్టి ఎక్కువ పంటలను పండించాలన్నారు. సామాన్య పౌరుని జీవితం చక్కబడినప్పుడే మన ప్రజాస్వామ్యానికి సార్థక్యం కలిగినట్లు భావించాలన్నారు. అందుకు ప్రతి పౌరుడు బాధ్యతవహించి నడుము కట్టి కృషి చేయాలన్నారు. దేశంలో మనం ప్రశాంతమైన వాతావరణంలో ఉన్నామన్నారు.

విద్యుచ్ఛక్తిశాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ ఇ. తిమ్మయ్యగారు ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేశారు. విద్యుచ్ఛక్తి విని యోగంలో ప్రజలు సహకరించాలన్నారు.

ఈ సందర్భంలో ఏర్పాటు చెయ్యబడిన బహిరంగ సభకు శ్రీ ఆర్. బి. రామకృష్ణ రాజుగారు అధ్యక్షత వహించారు.

వడమాలపేట గ్రామంనుంచి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు తిరుపతి వెళ్లారు.

భద్రాచలం సమీప గ్రామాలకు విద్యుచ్ఛక్తి

ఏడులక్షల ఖర్చుతో సరఫరా చెయ్యబడగలదట

భద్రాచలం, నవంబర్ 2— భద్రాచలం నుంచి వ్యవసాయాభివృద్ధికి గాను విద్యుచ్ఛక్తి సరఫరాకు గోదావరి ప్రక్క గ్రామాలకు 32 మైళ్ల దూరం వరకు లైనులు వేయడం విషయమై పరిశీలించడానికి గాను ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎస్. కె. హైదర్ యిక్కడికి వచ్చారు.

సుమారు 7 లక్షల ఖర్చుతో ప్లానులు రూపొందించబడినట్లు తెలుస్తున్నది. ఇంకా కొన్ని వివరాలు పంపవలసిందిగా స్థానిక విద్యుచ్ఛక్తి శాఖాధికారి శ్రీ అయ్యల సోమయాజుల గోపాలకృష్ణమూర్తిగారిని కోరినట్లు తెలుస్తున్నది.

రానున్న సంవత్సరంలో ఈ స్కీములు, మంజూరు చెయ్యబడగలవని, యివి అమలులోనికి వచ్చితే మన్య ప్రాంతంలో పంటలు ఎక్కువ కాగలవని భావించబడుతున్నది.

వివాహమహోత్సవం

నెల్లూరు, నవంబర్ 3— స్థానిక వారపత్రిక 'జమీన్‌రైతు' సంపాదకుడు శ్రీ నెల్లూరు వెంకట్రామా నాయుడు గారి దత్తపుత్రిక కొమాత్మం విద్యావతి సౌభాగ్యవతి ఆశాలతను శ్రీ రాజశేఖర రెడ్డి (బి. యస్. సి.) కి యిచ్చి వైభవంగా వివాహం జరిపించారు. నూతన దంపతులను ఆశీర్వదిస్తూ, పలువురు సందేశాలు పంపారు.

కృష్ణాజిల్లాలో కొత్త ఇనుపగనుల దర్యాప్తు

లైసెన్సుల మంజూరు వివాదంలో హైకోర్టు తీర్పు

హైదరాబాద్, నవంబర్ 4—కృష్ణాజిల్లాలో కొన్ని ప్రాంతాలలో ముడి ఇనుము గనుల గురించి దర్యాప్తు జరపడానికి లైసెన్సులకు కోరుతూ శ్రీ ఏ. కోటయ్యనాయుడుగారు దాఖలు చేసిన దరఖాస్తులను పరిష్కరించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశించే నిమిత్తం మాండమస్ రిట్‌ను జారీ చేయాలని కోరుతూ సమర్పించబడిన అయిదు పిటిషన్‌లను ఆమోదిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ పి. బసిరెడ్డిగారు తీర్పుచెప్పారు.

కృష్ణాజిల్లాలో గుండ్రాయి, తక్కళ్లపాడు, రామచంద్రునిపేటలవద్ద కొన్ని ప్రాంతాలలో ముడి ఇనుము గనుల గురించి దర్యాప్తు జరపడానికి లైసెన్సులనుమంజూరు చేయాలనికోరుతూ 1952 ఏప్రిల్‌లో నాలుగు దరఖాస్తులు దాఖలు చేయబడినవి. ఖమ్మంమెట్టు జిల్లా, అప్పనర సింహాపురంవద్ద ముడి ఇనుము గనుల గురించి దర్యాప్తు జరపడానికి లైసెన్సు మంజూరు చేయాలని కోరుతూ 1953 సెప్టెంబర్‌లో అయిదవ దరఖాస్తు దాఖలు చేయబడింది. ఈ అయిదు దరఖాస్తులపై ప్రభుత్వం తన ఉత్తరువులను జారీ చేయలేదు.

న్యాయమూర్తి శ్రీ బసిరెడ్డిగారు తమతీర్పులో ఇలా పేర్కొన్నారు :

"ఖనిజాల నియమావళిలోని 17 వ నిబంధన ప్రకారం ఖనిజాల గనుల గురించి దర్యాప్తు జరపడానికి లైసెన్సులు కోరుతూ దాఖలు చేయబడిన దరఖాస్తులను క్రమపద్ధతిలో పరిష్కరించడం రాష్ట్ర ప్రభుత్వం ధర్మం. రాష్ట్ర ప్రభుత్వం లైసెన్సును మంజూరు చేయవచ్చు. తిరస్కరించవచ్చు. దరఖాస్తులు చేరిన తర్వాత తొమ్మిది మాసాలలో రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించవలసి వున్నది. దరఖాస్తును తిరస్కరించిన పక్షంలో లిఖితపూర్వకంగా కారణాలు తెలియజేసి, రుసుంను తిరిగి చెల్లించాలి.

"ఈ దరఖాస్తులపై ఇంతవరకు ఉత్తరువులు జారీ చేయబడలేదని గవర్నమెంట్ ప్లీడర్ తెలియజేశారు. ఇట్టి దరఖాస్తులపై గడువులోపల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేయని పక్షంలో దరఖాస్తులను నిరాకరించినట్లు భావించాలని గవర్నమెంట్ ప్లీడర్ వాదం. దరఖాస్తుదారు సౌకర్యార్థం మాత్రమే ఆ నిబంధన ఉద్దేశింపబడిందని నా అభిప్రాయం. చట్ట నిహితంగా గల విధులను రాష్ట్ర ప్రభుత్వం నిర్వర్తించకుండా వుండజాలదు. కావున పిటీషన్‌లను అంగీకరిస్తున్నాను."

పిటిషనర్ తరఫున శ్రీ టి. ధనుర్బాణుడుగారు వాదించారు. ప్రభుత్వం తరఫున గవర్నమెంట్ ప్లీడర్ హాజరైనారు.

పాతపట్నం తాలూకాలో కలరా

టెక్కలి, నవంబర్ 4— పాతపట్నం తాలూకా పెద్దగుజ్జువాడ గ్రామంలో కలరా వ్యాపిస్తున్నది. ఆరుగురికి వ్యాధి సోకగా గత వారం యిద్దరు మరణించినట్లు తెలుస్తున్నది.

పార్లేవారి గ్లూకో బిస్కట్లు

విటమినులు చేర్చబడినవి

పార్లే ప్రొడక్ట్స్ మాన్యుఫాక్చరింగ్ కం. ప్రైవేట్ లి., బొంబాయి.

PG. 58-1 TL. EVEREST

ప్రతి పెన్సు పృథా పోదు

Kirloskar ESTD. 1888



గరిష్ఠ ప్రమాణం దిగుబడికి కిర్లోస్కర్ చెరుకు గానుగలు

కిర్లోస్కర్ షుగర్ కేన్ క్రషర్లు సవ్వంగా పొదిమిగాను పనిచేయడానికి పేరొందినవి. ఉత్తమమైన సామగ్రి, నిర్దుష్టమైన పనితనం. అందువల్ల ఈ క్రషర్లు మీ ధనమునకు శ్రేష్ఠమైన కొనుగోలు. ఆయా అవసరములకు తగినట్లు రెండు విధాలుగా తయారు చేయబడినవి. 7 సైజులలో దొ. సం. 4 ఎవరుతో నడపబడు. 3 బంతి పులతో : దడే మోడళ్ళు.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, కిర్లోస్కర్ వాడి, డిస్ట్రిక్టు దక్షిణ సతారా.

ఆంధ్ర రాజధాని నగరంలో డిపో సేల్సు ఆఫీసు :
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.
రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్.
ప్యారీ అండ్ కో లిమిటెడ్.
మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు.



మిక్కిలి మనోహరం కలిగించే రేడియో ఇదిగో
welwyn RADIO
వెల్విన్ రేడియో
Rs. 230/- ONLY

ఏ. వి. ట్రేడింగ్ కంపెనీ,
136, ... మద్రాసు-1.

హైద్రాబాద్ పాలిటెక్నిక్ సహాయార్థం
టిక్కెట్టు 1 కి రు. 1/- మొదటి రాఫిల్ టిక్కెట్టు కొనండి.
శ్రీ ఏ. ... | శ్రీ కే. వి. రంగారెడ్డి,
రాఫిల్ కమిటీ,
... (ఇండియా)

జయంతి ట్యుటోరియల్ కాలేజీ
నెం. 18, హారిస్‌రోడ్డు, పుదుపేట, మద్రాసు - 2.
Phone: 84773.
జయంతి కాలేజిలో జయం నిశ్చయం
గత విజయ అతులిత ఫలితం.
అనేకమంది డిస్టింక్షనులతో ఉత్తీర్ణులు
విద్యార్థుల కల్పకంబు - విసరా ఆంధ్రా!
(I) Pre-University: (II) I.A: (III) I.A.Sc (IV) B.A: (V) B.Sc:
1959 సంII మార్చి పరీక్షలకు
8-11-58 వెంకటేశ్వర యూ. పి. యు. సి., క్లాసులు ప్రారంభం
"తాము నిర్ణయించిన ... కార్యంబు ..."
25 న. పై. స్టాంపు ... సమగ్ర వివరములు గల ప్రాస్పెక్టస్ పంపబడును.
జయంతి లక్ష్మీనారాయణ, ఎం. ఏ., ప్రిన్సిపాల్

క్రీడాలోకం

ఆంధ్రపై మద్రాసు గెలుపు

విశ్వవిద్యాలయ వాలీబాల్ పోటీలలో

బొంబాయి మ్యాచిలను 16 ... 18-16 ... ఆంధ్రపై ... తేలికపడి ... 8-15 ... 15-11, 15-... గెలిచింది.

ఇండియాలో వెస్ట్ ఇండీస్ క్రికెట్ జట్టు పర్యటన

170 పరుగులకు సర్వీసెస్ చే మొదటి ఇన్నింగ్సు ముగింపు

పూనా, నవంబర్ 6—ఇండియాలో వెస్ట్ ఇండీస్ క్రికెట్ జట్టు పాటి ... ప్రారంభమైంది.

మొదటి రోజు ... మొదటి ఇన్నింగ్సు 170 పరుగులకు పూర్తి చేసింది. శ్రీ సేన్ గుప్త 35 పరుగులు చేసి ఔట్ అయినారు. శ్రీ సి. ... 31 పరుగులు చేసి ఔట్ అయినారు. ...

శ్రీ గిల్ క్రిస్ట్ 23 పరుగులకు ... వికెట్లు పడగొట్టినారు.

వెస్ట్ ఇండీస్ ... మొదటి ఇన్నింగ్సు ప్రారంభించి ... ఒక వికెట్ నష్టానికి నాలుగు పరుగులు చేసింది. గురువారం లంచ్ వేళకు వెస్ట్ ఇండీస్ నాలుగు వికెట్లకు 124 పరుగులు చేసింది.

వెయిట్ లిఫ్టింగ్‌లో కొత్త ప్రమాణం

రష్యను ప్రజ్ఞ

మాస్కో, నవంబర్ 4—యుక్రేన్‌లోని క్రామాటోర్స్కులో ఒకటవ తేదీన జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో లైట్ హెవీవెయిట్ తరగతికి చెందిన సోవియెట్ ప్రముఖుడు శ్రీ అనటోలి ... పెన్‌కేలో 326 పౌనుల బరువు ఎత్తి మొత్తం ప్రపంచానికి కొత్త ప్రమాణం సాధించినట్లు టాస్ ప్రకటించింది. ఇంతవరకు ప్రపంచ ప్రమాణం 325 పౌనులు.

కడం ప్రాజెక్టుకు ప్రమాదం

కారణాల పర్యాప్త సంఘం

—ముగ్గురు నిపుణులతో

హైదరాబాద్, నవంబర్ 6—

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత సెప్టెంబరు నెలలో ఆదిలాబాద్ జిల్లాలోని కడం ప్రాజెక్టుకు విపరీతంగా గండ్లు పడడానికి గల కారణాలను పర్యాప్తి చేయడానికిగాను ముగ్గురు నిపుణులతో ఒక కమిటీని నేడు నియమించింది.

ఈ కమిటీలో ... సభ్యులు ... శ్రీ ... (ఇరిగేషన్) శ్రీ ఎస్. వెంకటకృష్ణయ్యర్, ... శ్రీ ఎం. ఎస్. ... అయ్యంగార్ సభ్యులుగా వున్నారు.

ఈ సభ్యులు ... విచారించి ... ప్రభుత్వానికి ... .

న్యాయశాఖ కార్యదర్శి

హైదరాబాద్, నవంబర్ 6—శ్రీ ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యాయశాఖలో ... కార్యదర్శి శ్రీ హెచ్. అనంతనారాయణ అయ్యర్ (ఐ. సి. ఎస్.) స్థానే కార్యదర్శిగా నియమించారు. ... కొత్తగా ... శ్రీ యం. ఎ. నారాయణస్వామి అయ్యర్ గారిని నియమించారు.

ఢిల్లీ, నవంబర్ 5—పశ్చిమ రైల్వేలో ... 117 మైళ్ల ... 1959 ఆఖరుకు పూర్తి కాగలదని తెలుస్తున్నది. దీనికి రాగల ఖర్చు తొమ్మిది కోట్లు. దీనివల్ల బొంబాయి, పంజాబు, యు. పి., ఉత్తర గుజరాత్, సౌరాష్ట్ర ప్రాంతాలకు లాభిస్తుంది.

ఈటెరువ్వడంలో కొత్త ప్రమాణం

సోవియెట్ యువతిచే స్థాపన

మాస్కో, నవంబర్ 4—మధ్యానియాకు చెందిన శ్రీమతి బిరుటే జలెనైటే అక్టోబర్ 30 వ తేదీన తిబిలిసిలో 188 అడుగుల 7¾ అంగుళాల దూరానికి ఈటె రువ్వి ప్రపంచం మొత్తానికి స్త్రీలకు కొత్త ప్రమాణం సాధించింది.

ఇంతవరకు ప్రపంచ ప్రమాణం 188 అడుగుల నాలుగు అంగుళాలు.

ఎ. ఏ., బి. కాం డిగ్రీ పరీక్షా ఫలితాలు

శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ

తిరుపతి, నవంబర్ 5—శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం యాజమాన్యాన 1958 వ సంవత్సరం సెప్టెంబర్ నెలలో జరిగిన బి. ఏ., బి(ఆం) డిగ్రీ పరీక్షలలో దిగువ రిజిష్టరు నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రకటించబడింది :—

B.A. DEGREE

Part I—English Language & Literature.

Third Class:— 2 5 10 to 12 14 15 31 23 24 27 to 30 33 35 to 38 52 55 63 65 68 70 78 84 87 91 93 94 97 137 38 40 50 52 to 58 64 to 68 72 to 74 83 to 86 89 91 92 99 200 03 to 08 14 16 to 18 20 21 24 51 to 53 57 58 62 66 69 74 76 81 82 87 89 95 97 301 04 06 09 11 15 to 17 19 21 25 27 29 33 to35 43 46 to 48 51 52 54 56 59 70 71 83 87 90 400 02 03 06 07 10 50 52 56 58 60 62 to 64 66 69 71 72 76 79 89 90 92 99 501 to 03 05 to 08 12 14 15 21 23 24 46 57 to 60 63 65 66 71 72 74 80 83 84 88 90 92 605 07 08 15 16 25 28 29 31 46 48 49 53 65 70 to 73 75 to 77 87 91 to 95 97 98 707 10 54 55 61 to 64 68 80 815 16.

Part II—A Second Language.

Second Class:— 580.

Third Class:— 1 3 5 to 7 10 to 13 15 to 17 20 21 24 26 28 29 44 to 47 102 to 11 13 to 21 37 to 39 41 42 45 47 51 53 to 55 57 to 60 64 to 66 78 to 81 225 to 29 31 to 34 36 to40 52 53 58 to 63 64 66 67 75 98 99 301 02 04 06 07 to 09 11 13 15 17 19 22 24 to 27 29 to 36 39 45 47 48 50 52 54 75 to 79 81 411 13 14 16 18 to 20 50 57 to 62 64 63 67 69 70 72 78 93 96 532 to 36 46 49 50 52 54 57 to 59 61 65 68 71 74 75 78 79 81 83 86 88 to 92 94 97 99 601 04 05 18 19 21 to 23 716 19 to 27 29 31 33 34 53 54 56 57 59 to 63 65 to 69 74 75 83 to 88 90 to 808.

Part III—Optional Groups.

Group (i) Mathematics.

First Class:— 127 243 618.

Second Class:— 32 44 128 29 546.

Third Class:— 33 36 45 124 25 79 241 620 774.

Group (ii) Mathematics (Main) With Physics (Subsidiary).

Second Class:— 375 and 422.

Third Class:— 301 and 427.

Group (ii) Zoology (Main) with Chemistry (Subsidiary).

Third Class:— 430 only.

Group (ii-D) Zoology (Main) With Botany (Subsidiary).

Second Class:— 180.

Third Class:— 37.

Group (iv) History & Economics (History Main).

Third Class:— 230 69 79 438 79 538 49 737 39.

Group (v) History & Economics (Economics Main)

Third Class:— 1 2 3 6 8 38 40 41 46 47 49 50 182 to 84 86 38 39 41 42 71 to 77 81 244 to 47 49 72 to 75 312 19 21 22 63 65 to 68 70 71 73 74 80 436 37 39 41 43 to 45 57 58 82 84 86 87 89 to 93 95 639 to 42 44 45 57 to 99 602 12 18 19 21 23 741 46 48 50 52 54 73 811 13 14.

B.COM. DEGREE

Part I—English.

Third Class:— 1 2 4 6 10 11 13 to 15 17.

Part II—Hindi.

First Class:— 21.

Second Class:— 2 4 19 22.

Third Class:— 1 6 20 23 to 25.

Part III—Optional Subjects.

Third Class:— 9 27 28.

Passed in Group "A" Only.

30 only.

PASSED IN GROUP "B" ONLY.

31 to 33.

B.Sc. DEGREE

Part 1—English.

3 to 5 7 11 39 to 42 48 to 52 54 to 56 59 to 61 86 to 91 93 97 99 102 03.

Part II-A—Main Subjects

First Class:— 13 and 18.

Second Class:— 20 70 71 185.

Third Class:— 14 17 24 66 72 74 76 77 106 07 08.

Part II-B—Subsidiary Subjects.

Second Class:— 13 18 70.

Third Class:— 14 17 20 26 28 to 31 34 63 69 71 74 76 78 79 82 84 85 105 08 11 12 14 to 16 20 to 24 26.

B.A. (HONS.) DEGREE

Part 1—English.

1 to 8 only.

B.Sc. (HONS.) DEGREE

Part I—English

Nil

Part II—Subsidiary Subjects Chemistry

Third Class:— 1 only.

జపాన్‌లో పోలీసు అధికారాలను హెచ్చించడానికి ప్రభుత్వం ఒక బిల్లును తయారుచేసినందుకు నిరసనగా నేషనల్ ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యాన బుధవారంనాడు జరుగుతున్న ప్రదర్శనం సందర్భంలో 40 లక్షల మంది కార్మికులు టోకియోలో సమ్మె చేశారు.

విపణివీథి

సవరను రేటు

మద్రాసు, నవంబర్ 6—

	రు. అ. పై.
సవరం ...	73 8-0
... బంగారం	112 14-0
... బంగారం	110 14-0
వెండి 100 తులాలు	301 8 0
వెండి తులం 1-3	1-15-0

వేరుసెనగ గింజలు

(531 ...) ... 174 170

... వెల రెడీ ...

... రు. 25/-

...

3% ఎస్. ఎస్. ఎ. రెడీ (...) 330.00

ఆముదం 500 ... 330.00

కొబ్బరిమానె 37½ ...

డిం. ఎ. ... కండీ	40.00
ఆరోని కండీ	39.50

పంచదార

(పేరీ టాక్ అండ్ ... (2 ...)

...	రు. 167.00

ఆదోని మార్కెట్

ఆదోని, నవంబర్ 6

వేరుసెనగ:—... 164 0-0

... (...)-	6 7 0
కొరమాండల్	6-6 0

... రు. 15 60 ... 15-02, డిసెంబర్ 14 26. ... 14 26.

... రు. 274 0. 0.

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 6—

	రు. అ. పై.
వెండి 100 తులాల రెడీ	187-14-0
వెండి 100 తులాల ఫార్వర్డ్	187-14-0
బంగారు రెడీ	111-1-0
... ఫార్వర్డ్	111-2 0
సవరను	72-4-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబర్ 6—

	రు. న. పై.
వెండి 100 తులాల రెడీ	184 25
" " " ఫార్వర్డ్	184 75
... బంగారం రెడీ	112 75
సవరను	73-75

1958 నవంబర్ 7, శుక్రవారం
విలంబినామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ ఏకాదశి
... రా 1-4... గంటలవరకు
పుబ్బ ... 2-11 గంటలవరకు
... రా 8-46 ... 10-14 ...

Printed and Published by A. Ramaswami Iyer B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.


"రెసిస్ట్-ప్రింట్" దుస్తులు ధరించి
మీ బిడ్డ గర్వ పడుతుంది

అవి కొనుగోలు చేసిన ఆడంబరముగా ముస్తాబు అయినట్లు భావిస్తుంది. ఆకర్షణీయమగు రంగులలోను, మనోహరమగు డిజైనులలోను లభించు యీ గుడ్డల ఖరీదుగూడ బహు తక్కువ. పట్టువలె మృదువుగానుండు యీ గుడ్డలు అనేక ఉతుకులకు మన్నును. ఈ రెసిస్ట్ ప్రింటుల్ రవికలకు, పిల్లల దుస్తులు మొదలగువాటికి ఆదర్శమైనవి.
... "రెసిస్ట్ ప్రింటు"...
శ్రేష్ఠమైన "సాన్ఫరైజ్డ్" ఈ గుర్తు ఉన్నదా అని గమనించండి
జహాంగీర్ వకీల్ మిల్
అహమ్మదాబాద్
JVM 58 3 TEL. EVEREST

పుష్పమువలె పరిశుభ్రంగాను సొగసుగాను వుండండి.
ఎంతో బాగుగా ...

జాస్మిన్ టాయిలెట్ సబ్బు
అప్పట్లో ... కొచ్చిన్ ... సోప్ ఫ్యాక్టరీ, ...

ఆంధ్రప్రదేశ్ అంతటా 5 వ వారం ప్రదర్శించబడుతోంది
పత్రికలు ప్రజలు మెచ్చిన అనుపమ చిత్రం

వినోదంతోపాటు విజ్ఞానాన్ని సమకూర్చే సాంఘిక చిత్రాన్ని నిర్మించి, సృజనాత్మక ప్రతిభను చూపి తెలుగు చలన చిత్ర రంగంలో ... నైరాశ్యాన్ని పోగొట్టిన దర్శకుడు తిలక్‌ను అభినందిస్తున్నాం.
—"విశాలాంధ్ర"

శ్రీ తిలక్ దర్శకత్వం కొత్త తెన్నులు తొక్కి ... ప్రతిభను ప్రదర్శించి ... ప్రేక్షకులకు సంతోషం, నవ్వు కలిగించి, ... హాస్య సంభరితమైన చిత్రాన్ని అందించి ... తిలక్ అభినందనీయుడు.
—"ఆంధ్రప్రభ" దినపత్రిక

ప్రేక్షకులకు సంతోషం, సంతృప్తి కూడా కలిగే విధంగా జగ్గయ్య, రమణారెడ్డి, లక్ష్మీకాంతమ్మ, దర్శకుడు తిలక్ హాస్యరసభరితంగా అత్తా కోడళ్ల సమస్యను పరిష్కరించారు. ... ప్రతిభ, స్వతంత్ర కథనా శిల్పం ... ఈ చిత్రం ...
—"ఆంధ్రపత్రిక"

శ్రీ పినిశెట్టి కథ, సంభాషణలు, శ్రీ ఆరుద్ర పాటలు, పద్యాలు రసవంతంగా వున్నాయి. శ్రీ పెండ్యాల సంగీతం ఇంపుగా వుంది. చక్కని హాస్య వినోదాలతో కూడిన యీ చిత్రాన్ని శ్రీ కె. బి. తిలక్ అతి ప్రతిభావంతంగా డైరెక్టు చేశారు. ఈ చిత్రం ప్రజల నాకర్షించగలదు.
—ఆంధ్రప్రభ వారపత్రిక

పినిశెట్టి సంభాషణల్లో సహజత్వ ముట్టిపడుతోంది. పాటలు, పద్యాలు వ్రాయడంలో ఆరుద్ర, సంగీతం సమకూర్చడంలో పెండ్యాల వివిధ తరగతుల ప్రేక్షకులను దృష్టిలో వుంచుకొన్నారు. జగ్గయ్య తాగుడు పాట పాడుతూ ప్రదర్శించిన నటన గణనీయమైనది.
—"రూపవాణి"

సాంఘిక విషయాలు, హాస్యరసం మిళితమైన ఈ చిత్రం పురాణ చిత్రాలతో విసుగెత్తిన ప్రేక్షకులకు వినోదంతోపాటు సందేశాన్ని కూడా అందించింది.
—"చిత్రసీమ"

జీవితంలో అడ్డు తగిలే గడ్డు సమస్యలను ... చిత్రీకరించిన ఈ చిత్రం ప్రతివారూ ... చూచి ఆనందించతగినది.
—"సినిమా రంగం"

అత్తా ఒకింటి కోడలే!
నిర్మాత-దర్శకుడు-తిలక్
కథ, మాటలు పినిశెట్టి * పాటలు, పద్యాలు ఆరుద్ర * సంగీతం పెండ్యాల
పూర్ణా రిలీజ్

FLOODLIGHT

13 వ వారం

శ్రీ ప్రొడక్షన్సు వారి
మంచిమనసుకు మంచిరోజులు
రాజశ్రీ విడుదల
BAKTHA

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి : 21 — సంచిక : 253
4 పేజీలు: ఒక అణా
మద్రాసు: శనివారం
8-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

శుక్రమండలాన్ని చేరగల రాకెట్ లు

వాషింగ్టన్, నవంబరు 6—అంగారక గ్రహానికి, శుక్రగ్రహానికి కూడా చేరగల అమితం శక్తివంతమైన రాకెట్ లు ఇప్పుడే అమెరికా వద్ద సిద్ధంగా ఉలవని విశ్వాంతరాళ విషయ శాస్త్రజ్ఞులు నేడిక్కడ వెల్లడించారు. అయితే, ఈ రాకెట్ల ప్రయోగానికి ప్రస్తుతానికి ఎట్టి ఏర్పాటులు జరిగి వుండలేదని వారు వివరించారు కూడా.

"ప్రస్తుత పాకిస్తాన్ ప్రభుత్వం నగ్న సైనిక నియంతృత్వం"

అలాటిది ప్రపంచంలో మరెక్కడా కానరాదని ప్రధాని నెహ్రూ వ్యాఖ్యానం

భూవసతి గరిష్ఠ ప్రమాణ నిర్ణయం

కమిటీ నియామకంపై నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 7—

దేశంలో వ్యవసాయోత్పత్తి భూస్వామ్య సంస్కరణల సమస్యలను పరిశీలించడానికి ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ ఒక ఉపసంఘాన్ని నియమించడంచేత భూవసతి గరిష్ఠ ప్రమాణ నిర్ణయాన్ని పునః పరిశీలించడానికి తను భావించడం లేదని నేడు విలేకరుల గోష్ఠిలో ప్రధాని నెహ్రూ అన్నారు.

భూవసతికి గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించాలని ... ప్రధాని ఇలా అన్నారు: ఇప్పటి మాత్రప్రాయంగా నిర్ణయించబడిందన్ని అన్నారు:

ఆ సూత్రాన్ని అమలు జరపడ మన్నదే ప్రస్తుతం సమస్యయని, ఇది దాదాపుపూర్తిగా పెద్ద పనులన్నీ సహకార వ్యవసాయ కేంద్రాల సమస్యలతో ముడిపడి వున్నదని ప్రధాని అన్నారు.

భూస్వామ్య సంస్కరణలు, భూవసతి గరిష్ఠ ప్రమాణ నిర్ణయం, ఆహారోత్పత్తి సమస్యలను గురించిన సమస్యలను గురించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని నెహ్రూ సమాధానమిస్తూ ఇలా అన్నారు:

"ఆహారోత్పత్తికి రెండే రెండు మార్గాలున్నాయి. అందులో ఒకటి పెద్ద పెద్ద భూస్వాముల ఆధునాతన పద్ధతుల ద్వారా సేద్యం సాగించడం. మరొకటి రైతుల సహకార వ్యవసాయాన్ని నిర్వహించడం. ఇందులో మొదటి సత్ఫలితాలను కలిగించవచ్చు కాని, అది రైతులకు బాధాకరమైనది. అందుచేత రెండు పద్ధతులనూ మనం అనుసరించవలసి వుంది. ఆహారోత్పత్తి సంగతి మాత్రమే గాక ప్రజల అభివృద్ధి సంగతి కూడా మనం ఆలోచించవలసి వుంది. ఆహారోత్పత్తి కుంటుపడుతున్నదని మానవ విలువలను మనం విస్మరించలేము. మానవ విలువలను విస్మరించిన నాడు ఆహారోత్పత్తి పూర్తిగా దెబ్బ తినడం తప్పదు."

ఇండియాకు కావలసింది పెద్ద పెద్ద ట్రాక్టర్లు కావని, ఉత్పత్తి కొంత కృషి చేయ... రైతులు ఇప్పటిపనులు ... అందుచేతనే పంచాయితీలు గురించి, సహకార సంస్థలను గురించి మనం ఇంతగా ఆలోచించడం జరుగుతున్నది. రైతులకు అధికారం ఇవ్వడం జరిగితే, వారు తప్పులు చేయడం సంభవించవచ్చు. దీనివల్ల కొంత ప్రమాదం వుండవచ్చు. అయినా గ్రామీణుల చిత్తశుద్ధిపట్ల నాకు అమిత విశ్వాసం వుంది.

"కమ్యూనిస్టు దేశాలలో కూడా భూస్వాములు దాదాపు తుడిచివేయబడినారు. జపాన్ భూస్వామ్య విధానం అంతరించినదానికి అమెరికా ప్రభుత్వం జపాన్‌వారిని ప్రోత్సహించింది. అమెరికా ప్రభుత్వాన్ని పొగిడినట్లు ప్రభుత్వమని వ్యాఖ్యలు అనలేదు. అయినా ఆ ప్రభుత్వం అనుసరించిన విధానం ... అత్యాధునిక మైన దృక్పథం. పాశ్చాత్య దేశాలలో ఉత్సాహవంతులు, చాలా మంచివారు కొందరు వున్నప్పటికీ, వారు మానసికంగా దృక్పథాన్ని ఇంకా అవగాహన చేసుకోనట్లు ఈ విషయాన్ని కూడా కొందరు గ్రహించి వుండకపోవచ్చు."

భూవసతికి గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించాలన్నది కాంగ్రెసు విధానంలో ఒక భాగమని, కాని

(మిగతా 2 వ పేజీలో)

ఇండియాతో యుద్ధానికి అయూబ్ బెదరింపు అవివేకమని నిశిత విమర్శ

కరాచీకి అమెరికా మిలిటరీ సహాయం ఈ పరిస్థితిలో అతి ప్రమాదకరమని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 7—

భారత ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు తన నెలసరి పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ముచ్చటిస్తూ, పాకిస్తాన్‌లో వున్న నగ్న సైనిక నియంతృత్వం ఈ విశాల ప్రపంచంలో మరెక్కడా లేదని నొక్కి వక్కాణించారు.

"కాశ్మీర్ సమస్యపైన, సింధు నదీ జలాల సమస్యపైన పాకిస్తాన్‌కు ఇండియాతో యుద్ధం ఏర్పడే అవకాశం వున్నదని జనరల్ అయూబ్‌ఖాన్ వ్యాఖ్య చేయడం మన నేమీ బాధించదు. నేడు పాకిస్తాన్‌లో వున్నట్టు ఒకే వ్యక్తి చేతుల్లో అంత అధికారం కేంద్రీకృతమై వున్నప్పుడు మనం ఎంతో జాగ్రత్తతో వుండాలి" అని ఆయన అన్నారు.

ప్రధాని నెహ్రూ పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం గురించి వ్యాఖ్యచేస్తూ, పాకిస్తాన్‌కు పెద్ద ఎత్తున మిలిటరీ సహాయం చేయడం భారతదేశానికి ప్రమాదకరమని తొలగ మనం భావించిన్నుటే, అలాటి ప్రమాదం సైనిక నియంతృత్వం ఏర్పడినప్పుడు హెచ్చుయిందనే భావిస్తున్నదని, మన అభిప్రాయాలు అందరికీ తెలుసుననీ, కాని, ఈలాటి అభిప్రాయాలను అధికారరీత్యా పదేపదే ప్రకటించడం కొన్ని సందర్భాలలో అనుచితంగా వుంటుందని ఆయన అన్నారు. ప్రధాని ఇంకా యిలా అన్నారు:

"అవసరమైతే భారతదేశంతో యుద్ధానికి తలపడతామని ఒక దేశనాయకుడు ఎప్పుడైనా అనడం—అందులోను అప్పుడే అధికారానికి వచ్చిన సైన్యాధికారి అనడం వివేకవంతంకాదు. నేను సగౌరవంగా జనరల్ అయూబ్‌ఖాన్‌కు తెలిపేదేమిటంటే అలాటి మాటలకు భారతదేశం మేమీ బాధపడదనే."

"నూతన పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కొత్తగా గుర్తించడమనే ప్రశ్న వుదయించిందా?" అని ప్రశ్నించగా, "సరియైన పరిస్థితేమో తనకు తెలియదు. నాకు సంబంధించినంతవరకు మేము ముందులాగే ప్రవర్తిస్తున్నాము. న్యాయశాస్త్ర సంబంధమైన సమస్యపై నేనేమీ సమాధానం చెప్పను" అని ఆయన సమాధానం చెబుతూ ఇంకా యిలా అన్నారు:

"పాకిస్తాన్‌లో జరిగే సంఘటనలను గురించి చర్చించడం బహుశా కష్టం, అనుచితమూ అనుకుంటాను. కొన్ని సంఘటనలేమో మనకు ఆశ్చర్యం కలిగించేవి, మరి కొన్ని మనకు ఇష్టం లేనివి. ఇంకా కొన్నేమో సహజంగా మనకు, అందరికీ ఆందోళన కలిగించేవి. అయూబ్‌ఖాన్ కాశ్మీర్ సమస్యను తన ప్రసంగంలో ప్రస్తావించినట్టు తెలుస్తున్నది. మీరు ఇండియాపై యుద్ధానికి వెళ్తారా—అంటే ఆ! అవసరమైతే తప్పకుండా—అని ఆయన అన్నాడట. ఒక దేశ నాయకుడు ఎప్పుడు గాని, అందులోను అప్పుడే అధికారానికి వచ్చిన మిలిటరీ నాయకుడు ఇలా ప్రకటన చేయడం వివేకంకాదు. అలా ప్రకటన చేయడంవల్ల మనకేమీ ఇబ్బందిలేదని నేను అయూబ్‌ఖాన్‌తో గౌరవంతో చెబుతున్నాను. ఒక వ్యక్తిలో అధికారం కేంద్రీకరించబడినప్పుడు, అందులోను ఆ వ్యక్తి మిలిటరీ నాయకుడు అయినప్పుడు ప్రభుత్వంలోను, సంఘంలోను సహజంగా వున్న సంయమనం వుండదనడం అనివార్యం. ఇప్పటి పాకిస్తాన్ ప్రభుత్వం మంచిదో చెడ్డదో చెప్పడం నా పనికాదు. దాని బాగోగులు చెప్పవలసినవారు పాకిస్తాన్ ప్రజలు. కాని, పాకిస్తాన్‌లో వున్నట్టు నగ్న సైనిక నియంతృత్వం ఈ విశాల ప్రపంచంలో మరెక్కడా లేదని విషయంమాత్రం నిజం. ఈ విషయంలో రహస్యమేమీలేదు. అది ఏ వర్గంతో గాని, పక్షంతో గాని రహస్యంగానో, బహిరంగంగానో సంబంధమనేదిలేదు. అది నాభుత్వైన సైనిక నియంతృత్వం. ఈ నియంతృత్వావస్థలో వ్యక్తులు తమ ఇష్టానిష్టాల ప్రకారం ప్రవర్తించే ప్రమాదాలున్నాయి. కనుక మనం బాగా మేలుకోవాలి."

ప్రధాని నెహ్రూ అమెరికా, బ్రిటన్‌లలోని కొన్ని పత్రికలు ఇటీవల వ్రాసిన కొన్ని వ్యాసాలను ప్రస్తావించి, పాకిస్తాన్‌లో జరుగుతున్నదల్లా స్వాతంత్ర్య మార్గమని ఆ పత్రికలు వ్రాయడం కుతూహల జనకంగా వున్నదని అన్నారు. "ఒకరి వాంఛలు యథార్థ విషయాలను ఎలా మార్చుతాయో అసాధారణ విషయమే. అది మంచిదైనా చెడ్డదైనా, అది స్వతంత్ర సంఘానికి, స్వతంత్ర ప్రభుత్వానికీ సంబంధం లేదన్న విషయం మాత్రం ఖాయం. అయినా పాకిస్తాన్ స్వతంత్ర జాతులలో ఒకటే. అది స్వతంత్రజాతి అయితే ఆ మాటలకే అర్థం లేదని నా అభిప్రాయం" అని ఆయన అన్నారు. ఆయన ఇంకా యిలా అన్నారు:

"నేను పాకిస్తాన్‌లోని పరిణామాలను గురించి చేసిన కొద్దిపాటి వ్యాఖ్యలను కూడా ఒకే పార్టీ ప్రభుత్వంతో పెక్కు సంవత్సరాలుగా అధికారానికి అంటిపెట్టుకొనివున్న నెహ్రూకు పాకిస్తాన్ వ్యవహారాలను గురించి విమర్శించడానికి అధికారంఏముందని ఆ పత్రికలు ఆక్షేపించాయి. ఒక పార్టీ ప్రభుత్వమనే విషయం నాకు బిజంగా అర్థంకాలేదు. వాళ్ళు కోరేదేమిటి? ఎన్నికలు జరిగినప్పటికీ ప్రత్యామ్నాయ రాజకీయ పక్షాల పరిపాలన వుండాలనేనా? లేక ప్రజలు మనకు ప్రతికూలంగా పనిచేయడానికి అంచ మివ్వాలనా? వారి అభిప్రాయమేమిటో నాకు అర్థంకావడం లేదు. ఆ విమర్శలో హేతువాదం లేదు. కడుపులో భావాలు బయటికి వస్తున్నాయి."

ప్రశ్న: జనరల్ అయూబ్‌ఖాన్ బెదిరింపుల దృష్ట్యా, పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరా ఆపాలని అమెరికాను కోరుతారా?

పండిట్ నెహ్రూ: అమెరికాను ఆ విధంగా కోరడం అవసరం లేదనుకుంటాము. మనం ఇంతకుముందే పెక్కుసార్లు, పాకిస్తాన్‌లో ఇలాటి ఆకస్మిక పరిణామాలు ఏర్పడకముందే—ఈ విషయమై అమెరికాకు తెలియజేశాము. ఈ విషయాన్ని ఇంకా పదేపదే అధికార రీత్యా తెలుపుతూ వుండడం ఉచితం కాదనుకుంటాము. యథాలాపంగా చెప్పవలసివస్తే, పాకిస్తాన్‌కు పెద్ద ఎత్తున మిలిటరీ సహాయం చేయడం ఇండియాకు లోగడ ప్రమాదకరమైనది. సైనిక నియంతృత్వంతో మరింత ప్రమాదకరమవుతుందనడం నిస్సంశయం. ఈ విషయాన్ని ప్రతివారు ఎరుగుదురు. మన అభిప్రాయాలు కూడా ప్రతివారికీ తెలుసు. కాని, ఒకే విషయాన్ని అధికారరీత్యా పదే పదే చెప్పడం తగదనుకుంటాము.

ప్రశ్న: అయూబ్‌ఖాన్ ప్రెసిడెంట్ అయిన తర్వాత, మునుపటి ప్రెసిడెంట్ తొలగిన తర్వాత పాకిస్తాన్‌ను కొత్తగా పరిగణించే ప్రశ్నేమైనా వుందా?

ప్రధాని నెహ్రూ:— ఇది న్యాయశాస్త్ర సంబంధమైన విషయం. దీనిపై నేనేమీ అభిప్రాయం ప్రకటించను. మొదటి సైనిక విప్లవం తర్వాత, విప్లవం సక్రమమైందేనని పాకిస్తాన్ సుప్రీం కోర్టు నిర్ణయించింది. సైనిక విప్లవం జరిగింది. అది ద్రోహమా? కాదా? అన్నది వేరే విషయం. అది సఫలమైతే ద్రోహం కాదు.

(మిగతా 2 వ పేజీలో)

కేరళ పట్ల కేంద్రం పక్షపాతం

విమర్శ నిరాధారమని నెహ్రూ సమాధానం

న్యూఢిల్లీ, నవంబర్ 7—నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రధాని నెహ్రూ మాట్లాడుతూ నెల రోజుల క్రితం తను పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగించినప్పుడు వున్నట్లుగానే ప్రస్తుతం కూడా కేరళలో పరిస్థితి కలదన్నారు.

కేరళ గవర్నరుతో ఇటీవల తను జరిపిన చర్చలదృష్ట్యా కేరళ పరిస్థితిపై వ్యాఖ్యానించగలరా అని ప్రశ్నించగా, ప్రధాని నెహ్రూ ఇలా అన్నారు: "నేను కొత్తగా చెప్పేదేమీ లేదు. ఇటీవల కేరళలోని తోటలలో కార్మికులు సమ్మెచేస్తున్నారు. కొన్ని సంఘటనలేమో జరిగినవి. కొత్తదేమీ లేదు. అందుచేత అందుపై వ్యాఖ్యానించవలసిం దేమీ లేదు. మొత్తంమీద పరిస్థితి అలావుంది."

ఇటీవల బొంబాయిలో కేరళరాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి ప్రసంగిస్తూ, ఆర్థిక సహాయం మున్నగు విషయాలలో కేంద్ర ప్రభుత్వం కేరళపట్ల పక్షపాతం చూపుతున్నదని చేసిన విమర్శ సంగతి ఒక విలేకరి ప్రశ్నించగా, కేరళరాష్ట్రమే ఎక్కువ విదేశ ద్రవ్యమారకాన్ని సంపాదిస్తున్నందున దానిపట్ల ఇలాంటి పక్షపాతం ప్రదర్శించబడుతున్నందున విదేశ ద్రవ్యమారకం ఆదాయం తగ్గించడానికి కేరళ ప్రభుత్వం తోటలలో సమ్మెను ప్రోత్సహిస్తూ వుండవచ్చునని సూచింపగా ప్రధాని నెహ్రూ ఇలా అన్నారు:

తోటలలో కార్మిక వివాదం ఫలితంగా తేయాకు ఎగుమతులు తగ్గి విదేశ ద్రవ్యమారకం ఆదాయం తగ్గవచ్చునేమోకాని, కేరళ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి ప్రసంగాన్ని తను చూడలేదని ప్రధాని అన్నారు. విలేకరి చెబుతున్నదానిని బట్టి కేరళకు తగినంత సహాయాన్ని కేంద్రం చేయడంలేదని ఆయన విమర్శించినట్టు తెలుస్తున్నదని, అయితే కేరళపట్ల విధి పాతం చూపబడుతున్నదన్న విమర్శమాత్రం యదార్థం కాదని ప్రధాని అన్నారు.

వాషింగ్టన్, నవంబర్ 5—రాకెట్ శక్తితో ప్రయాణించే ఒక శకటం వేగాన్ని ఇటీవల న్యూమెక్సికోలో పరీక్షించగా, అది గంటకు 2,853 మైళ్ళ వేగాన్ని—అంటే ధ్వనివేగంకంటే దాదాపు అయిదురెట్లు వేగాన్ని అందుకొన్నట్టు, అమెరికన్ వైమానిక శాఖ నిన్న ఇక్కడ ప్రకటించింది.

లోహంతో 35,000 అడుగుల పొడుగున నిర్మించిన బాటపై ఈ ప్రయోగం జరిగిందట.

అమెరికా ప్రతినిధుల సభకు భారతీయ ప్రముఖుని ఎన్నిక

న్యూయార్క్, నవంబర్ 5—

అమెరికా ప్రతినిధుల సభకు మొన్న జరిగిన ఎన్నికలలో భారతీయ ప్రముఖుడు శ్రీ దలీప్‌సింగ్ సౌంద్ పెద్ద మెజారిటీ వోట్లతో గెలుపొందాడు. ఈయన కాలిఫోర్నియా నుంచి డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశాడు.

భారతదేశంలో జన్మించిన శ్రీ సౌంద్ (వయస్సు 58 ఏళ్ళు) అమెరికాలో 1956 లో జరిగిన ఎన్నికలలో ప్రఖ్యాత అమెరికన్ వైమానికురాలు మిసెస్ జాక్వెలైన్ కొక్రాన్ ఆడ్లంను అమిత ఆశ్చర్యకరంగా ఓడించి తొలిసారిగా అమెరికా కాంగ్రెస్‌లో సభ్యుడైనాడు. ఈయన వృత్తి వ్యవసాయం.

ఈయేడు శ్రీ సౌంద్‌తో శ్రీ జాన్ బాబేజ్ అనే లాయరు పోటీచేసి ఓడిపోయాడు.

శ్రీ సౌంద్ ఇండియాలో అమృతసర్‌లోను, పంజాబ్ విశ్వవిద్యాలయంలోను విద్యాభ్యాసం చేసి, మొదటి ప్రపంచ మహాయుద్ధం ముగిసిన వెంటనే అమెరికాకు వచ్చాడు. ఈయన కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో గణితశాస్త్రంలో డాక్టరేట్ పట్టం పొందాడు.

ఇంతవరకు తెలిసిన ఫలితాలనుబట్టి అమెరికా ప్రతినిధుల సభలో డెమొక్రాట్‌లు 283 సీటులను, రిపబ్లికన్‌లు 151 సీటులను గెల్చుకున్నారు. ఇంకా తేలని స్థానాలకు (న్యూహాంపెయిన్, అలాస్కాలతో) నవంబర్ 25 న ఎన్నికలు జరగవలసి వున్నది.

ఇలాగే సెనేట్‌లో డెమొక్రాట్‌లు 62 స్థానాలను, రిపబ్లికన్‌లు 34 స్థానాలను గెల్చుకున్నారు.

ఇక రాష్ట్రాల గవర్నరు పదవులకు 24 మంది డెమొక్రాట్‌లు, 8 మంది రిపబ్లికన్‌లు ఎన్నికైనారు. ఇంకా ఒక రాష్ట్రం గవర్నరు పదవికి ఎన్నిక ఫలితం తెలియవలసి వున్నది.

ఢిల్లీ వర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, నవంబర్ 6—మొన్న అమెరికాలో కాంగ్రెసుకు జరిగిన ఎన్నికలలో ఐసెన్‌హోవర్‌కు వ్యతిరేకంగా పెద్దపెట్టున డెమొక్రాట్‌లు అఖండ విజయాన్ని చూరగొనడానికి అమెరికన్ విదేశాంగ విధానంపట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తంచేసిన సమస్యలకు సంబంధించి ... ప్రధాన కారణమని ... వ్యాఖ్యానిస్తున్నారు.

దక్షిణాపథంలో బియ్యం ప్రొక్యూర్‌మెంట్ ధరలు

త్వరలోనే కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 7—యూనియన్ ఆహార, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎ. పి. జైన్, ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ ప్రభుత్వాలను మధ్య నేడుమంచి జరుగబోవు చర్చలదృష్ట్యా త్వరలోనే దక్షిణ భారతంలో ఈ ఏడు బియ్యం ప్రొక్యూర్‌మెంటు ధరలు నిర్ణయించబడుతాయని తెలుస్తున్నది.

అదనపుబియ్యం పండించే రాష్ట్ర ప్రభుత్వాలు ధాన్య సేకరణను ప్రోత్సహించడంకోసం ప్రొక్యూర్‌మెంటు ధరలను హెచ్చించాలని అంటోంది ... ప్రస్తుతం ప్రొక్యూర్‌మెంట్ ధర మణుగుకు 15 రూపాయలు.

కాని, ఈ క్విన్ ... ప్రొక్యూర్‌మెంట్ ధరలు హెచ్చించడానికి ప్లానింగ్ కమిషన్ ప్రతికూలంగా వుంది. ఆలాచెప్పితే, ... జీవనవ్యయ ప్రమాణం పెరిగి ... తోడ్పడుతుందని ప్లానింగ్ కమిషన్ అభిప్రాయపడుతుంది.

ఇజ్రాయల్-అరబ్ రిపబ్లిక్ సరిహద్దులో సంఘర్షణ

ఇజ్రాయలీ సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటన

టెల్‌అవీవ్, నవంబర్ 6—

గలిలీ సముద్రానికి ఉత్తరంగా యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, ఇజ్రాయలీ దళాల మధ్య నేటి మధ్యాహ్నం సంఘర్షణ జరిగినట్లు ఇజ్రాయలీ సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

లేక్ హూలా ప్రాంతంలో పొలాలు దున్నుకొంటున్న ఇజ్రాయలీ రైతులపై యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ నౌకలనుంచి కాల్పులు జరిగినట్లు తొలి వార్తలు తెల్పుతున్నవి.

రెండు గంటల ప్రాంతంలో ఒక ట్రాక్టర్‌పై రైఫిల్లుతోను, మరతుపాకులతోను కాల్పులు జరుపబడినవట. ఇజ్రాయలీలకు రక్షణగా వున్న బృందం ఎదురు కాల్పులు జరిపినవట.

నేటి ఉదయం కూడా అదే ప్రాంతంలో కాల్పులు వినవచ్చినట్లు చెబుతున్నారు.

మధ్యాహ్నం మూడు గంటలనుంచి కాల్పులు విరమించవలసిందని సిరియన్, ఇజ్రాయిలీ దళాలకు ఐక్యరాజ్య సమితి పరిశీలకులు విజ్ఞప్తి చేశారు.

సిరియనులు కూడా కాల్పులు జరిపినట్టు పక్షంలో పోరు విరమించవలసి వుండని ఇజ్రాయిలీ మిలిటరీ ఆఫీసర్లు సమితి పరిశీలక బృందానికి చెప్పినారని ఇజ్రాయిలీ సైనిక ప్రతినిధి ఒక డన్నాడు.

ఇజ్రాయిల్ సైనిక సన్నాహాలు చేస్తున్నట్టు ఈజిప్ట్, సోవియట్ యూనియన్‌లు చేసిన ఆరోపణలు నిరాధారమైనవని ఇజ్రాయిల్ ప్రధాని శ్రీ డేవిడ్ బెన్ గురియన్ క్రిందటి సోమవారం నాడు ప్రకటించారు.

హరిదాస్ ముంద్రా పరారీ

కలకత్తాలోని తన బసలో కనిపించడం లేదని లక్నో మేజిస్ట్రేటుకోర్టులో పోలీసుల ఫిర్యాదు

లక్నో, నవంబర్ 6—కాన్పూర్‌లోని బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ మాజీ చెయిర్మన్ హరిదాస్ ముంద్రా తప్పించుకొని పారిపోయాడని, అతని జాడలు కనిపించడంలేదని లక్నో అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు కోర్టులో పోలీసు అధికారులు చదివిన రిపోర్టువల్ల తెలుస్తున్నది.

బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్‌కు ఐదు లక్షల రూపాయలు మోసం చేశాడని ముంద్రాపై మోపబడిన నేరం విచారణ చేస్తున్న లక్నో అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు శ్రీ మహరాజ్ సింగ్ ఈ నెల 3 వ తేదీన జామీను లేని అరెస్టు వారంటు జారీ చేశాడు.

హరిదాస్ ముంద్రా కలకత్తాలోని తన బసలో కనిపించడంలేదు. అతని జాడలుకూడ కనిపించడం లేదని, కనుక వారంటు జారీచేయడం సాధ్యం కాలేదని నేడు కోర్టులో చదువబడిన రిపోర్టులో తెలుపబడింది. అతనికోసం వెదికారు కాని, వ్యర్థమైంది.

నిందితుని నవంబర్ 15 వ తేదీన కోర్టులో హాజరు చేయాలని నేడు కొత్త వారంటు జారీ చేయబడింది.

పోలీసుల ప్రకటన తర్వాత ప్రభుత్వ న్యాయవాది శ్రీ రావ్ అజయ్ మిశ్ర కోర్టు వారికి పెట్టుకున్న దరఖాస్తులో ఫలానా వ్యక్తి పరారయ్యాడని ప్రకటించి, అతని ఆస్తిపాస్తులను జప్తు చేయడానికి అధికార మిచ్చే క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ 87, 88 సెక్షన్‌ల ప్రకారం నిందితునిపై చర్య తీసుకోవాలని కోరాడు.

జామీను లేని అరెస్టు వారంటు ఇదివరకు జారీచేయబడిందని, కాని ఇంతవరకు అతని జాడలు కనిపించలేదు గనుక, ప్రభుత్వ ధనం దుర్వ్యయం కాకుండాను, కోర్టు విచారణలో విలంబన కాకుండాను 87, 88 సెక్షన్‌ల ప్రకారం చర్యలు తీసుకోడం అవసరమని అన్నాడు.

అడిషనల్ మేజిస్ట్రేటు ఆ దరఖాస్తును తోసివేశాడు. ఈ దశలో నిందితునిపై 87, 88 సెక్షన్‌ల ప్రకారం చర్య తీసుకోడం సమర్థనీయం కాదన్నాడు. కొత్త జామీను లేని అరెస్టు వారంటు జారీ చేయవచ్చునని, నవంబర్ 15 వ తేదీ నిందితుని కోర్టులో హాజరు చేయడానికి నిర్ణయించవచ్చునని అన్నాడు.

ముంద్రా ఆస్తిపై జప్తు వారంటు

కలకత్తా, నవంబర్ 5—పశ్చిమ బెంగాల్ వర్క్‌మెన్స్ కాంపెన్సేషన్ కమిషనర్, బొగ్గు గనుల వేతనాల చట్టం కింద ప్రభుత్వమూ వ్రాసిన ఉత్తరాల మేరకు కలకత్తా చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కలకత్తాలోని బర్మ్యాన్ కొల్లియారీస్ లిమిటెడ్ డైరెక్టర్ హరిదాస్ ముంద్రా నుంచి 22 వేల రూపాయలు డబ్బు వసూలు చేయడానికి జప్తు వారంటు జారీచేశాడు.





మార్గహన్ సెంట్సు
5 రకాలుగా ప్రసిద్ధములు
అన్నిచోట్ల దొరుకును
దేవరపల్లి సత్యనారాయణరావు & కో.

బుహారీ వారి
అన్నోటికంటా రుచికరమైన
దీపావళి మిఠాయిలు
ఈ దీపావళి పండుగకు మీ ఆసంగానికి ఇవ్వబడును
ప్రత్యేక బహుమతి, అబిందుపోటు
బుహారీస్
మౌంట్ రోడ్డు, పైనాబజార్,
సెంట్రల్, మెరీనా, ఎగ్మూరు.
ఇప్పుడే మీ ఆర్డర్లను ఇవ్వండి.
BUHARI HOTELS

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

పనిపేరు :—ట్రెయినింగ్ సెంటర్‌ను విస్తరణ చేయుటకు గాను బిల్డింగ్స్ కట్టుటకు కాళహస్తి—చిత్తూరు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీరుగారి ఆఫీసులో 27-11-58 సా. 4 గంటల వరకు పై పనికి లంప్‌సం కంట్రాక్టు ఫారములో సీల్డు టెండర్లు తీసుకొనబడును.

టెండరు డాక్యుమెంట్ల దరఖాస్తుకు ఆఖరు తేదీ 19—11—58.

టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు. 10.20

టెండరు ధరావతు రుసుము రు. 4,200.

ఆదనపు పోమీ రుసుము రు. 4,200.

(సం) యం. బషీరుద్దీన్ అహమద్‌ఖాన్. సూపరింటెండింగ్ ఇంజనీరు, నెల్లూరు సర్కిల్.

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు

ఓపెన్ మార్కెట్లుగా నిర్వహింపబడుతున్న శాకాహార ఫలహార శాలలకు 1—1—59 లగాయితు 6 నెలలపాటు కందిపప్పు (సుమారు నెలకు బస్తా 1 కి 2½ ఇంపీరియల్ మణుగులు గల 150 బస్తాలు) ను, (2) పాత యస్. ఐ. రైల్వే మీటర్‌గేజ్ లైనులో శాకాహార ఫలహార శాలలకు 1—1—59 లగాయితు ఒక సంవత్సరంపాటు అరటి ఆకులను సప్లయి చేయుటకును నిర్ణీత ఫారములలో పేరుచేసిన టెండర్లు మద్రాసు—3, పార్కుటౌన్, దక్షిణ రైల్వే, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ (కాటరింగు బ్రాంచి) గారిచే కోరబడుతున్నవి.

ఒక్కొక్క అరుటముకు టెండరు కు రు 5/—ల వంతున స్వయంగాగాని, మణిఆర్డరు ద్వారాగాని పనికాలంలో మద్రాసు—3, దక్షిణ రైల్వే, చీఫ్ కాషియరుకు చెల్లించి దిగువసంతకం దారు ఆఫీసుమండి టెండరు ఫారములు పొంద వచ్చును. ఏ పరిస్థితులలోను సదరు సొమ్ము సరాసరి చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు (కాటరింగు బ్రాంచి) కి పంపరాదు. ఇప్పుడు వున్న కంట్రాక్టుల తాలూకు సెక్యూరిటీ డిపాజిట్లు మొత్తములోనుంచి బయానా సొమ్ము క్రింద సర్దుబాటు చేసుకోబడదు.

టెండరు ఫారములు ఒకరిని మరియొకరికి బదిలీ చేసుకొనరాదు. వాటి ఖరీదు వాపసు చేయబడదు ఫారములు 19—11—58 తేదీ మ 3 గం తరువాత అమ్మబడవు.

బయానాసొమ్ముకందిపప్పుకు రు.1000లు అరటిఆకులకు రు. 250 లు 27—11—58 మ 3 గంటలలోగా చెల్లించవలెను. టెండర్లు 2—12—58 మ. 3 గం. లోగా పంపవలెను. బయానా సొమ్ము చీఫ్ కాషియర్, దక్షిణరైల్వే, మద్రాసు—3 కు స్వయంగాగాని, మణిఆర్డరు ద్వారాగాని చెల్లించవలెను. ఈ ఆఫీసుకు పంపకూడదు. టెండర్లు 5—12—58 మ. 3 గంటలకు తెరవబడును. నిర్ణీత ఫారములో ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేటును టెండర్లతో జతపరచి పంపవలెను. మిగతా వివరములకు టెండరు ఫారములలో తెల్పబడిన షరతులు నిబంధనలను సూచికొనవచ్చును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,
మద్రాసు—3. 5—11—58.

రాష్ట్రపతి భవనంలో బిరుద ప్రదానోత్సవం

బొంబాయి, నవంబర్ 6—న్యూఢిల్లీ రాష్ట్రపతి భవనంలో జరిగిన బిరుద ప్రదానోత్సవ దృశ్యాలు యీ వారాంతంలో దేశవ్యాప్తంగా విడుదలయ్యే భారత ప్రభుత్వ ఫిల్మ్సు డివిజను వార్తా చిత్రంలో వున్నాయి.

సుప్రసిద్ధ విద్యావేత్త, సంఘ సంస్కర్త, శతవృద్ధు డాక్టర్ డి. కే. కార్వే బిరుదాలు పుచ్చుకున్నవారిలో ఒకరు.

యునైటెడ్ నేషన్స్ స్థాపన దినోత్సవం, మధ్యప్రదేశ్‌లో ఆదివాసులు జరుపుకున్న దశరా పుత్సవం, సరోజినీనాయుడు స్మారక నిధికి విరాళా లివ్వవలసిందని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విజ్ఞప్తి చేయడం, ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ విమానయాన మహాసభ, అంతర్ విశ్వవిద్యాలయ యువజనోత్సవం—వీటికి సంబంధించిన దృశ్యాలు కూడా యిందులో వున్నాయి.

"పారిశ్రామిక సంస్థలలో పారిశుధ్యం"

బొంబాయి, నవంబర్ 6—"పరిశ్రమలలో పారిశుధ్యం" అనే పేరిట ఫిల్ము డివిజను తయారు చేసిన డాక్యుమెంటరీ చిత్రాన్ని ఈ నెల 7 వ తేదీన దేశవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.

కార్మికుల పని పరిస్థితులను మెరుగు పరచడానికీ, వాటి ఆరోగ్యాన్ని కాపాడుతూ, వృత్తి సంబంధమైన ప్రమాదాలను నివారించడానికీ యే పద్ధతులు ప్రవేశపెట్టారో యిందులో చూపారు.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1958 నవంబర్ 8, శనివారం

అమెరికన్ ఎన్నికలు

నిన్న ప్రకటించబడిన అమెరికన్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల ననుసరించి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నాయకత్వాన ప్రస్తుతం అధికారంలో వున్న రిపబ్లికన్ పార్టీ పూర్తి పరాజయం పాలైంది. నిన్నటి ఎన్నికల ఫలితంగా అమెరికన్ ప్రతినిధుల సభ, సెనెట్ రెండింటిలో డెమొక్రాటిక్ పార్టీకి పేర్కొనదగిన మెజారిటీలు చేకూరడమే కాకుండా, పెక్కు రాష్ట్రాలలో గవర్నర్ పదవులు కూడా వారి పరమైనాయి.

కాంగ్రెస్ ఎన్నికలలో రిపబ్లికన్‌లు అపజయం కాంచినంత మాత్రంచేత అమెరికాలో ప్రభుత్వం ఇప్పుడే చేతులు మారబోదు. అమెరికా రాజ్యాంగం ప్రకారం 4 సంవత్సరాలకు ఒకసారి ప్రెసిడెంట్ ఎన్నిక జరుగుతుంది. రెండేళ్ళ కొకమాటు అమెరికన్ ప్రతినిధుల సభకు ఎన్నికలు జరుగుతాయి. ప్రతి రెండేళ్ళకు సెనెట్‌లో మూడవవంతు సభ్యులు ఎన్నుకొనబడతారు.

1956 లో దాదాపు కోటి వోట్ల మెజారిటీతో అమెరికన్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన శ్రీ ఐసెన్‌హోవర్ 1960 వరకు అదే పదవిలో చెక్కు చెదరకుండా వుండగలరు. అయితే, కాంగ్రెస్‌సభలలో అధిక సంఖ్యాకులైన డెమొక్రాట్ సభ్యుల ప్రాతికూల్యాన్ని ఆయన వెనకటికంటె విశేషంగా ఇటుపై ఎదుర్కొనవలసి వుంటుంది.

ఇటీవల అమెరికాలో ఏర్పడిన ఆర్థిక మాంద్యం మొదలైన ఆంతరంగిక సమస్యలు తప్ప, అంతర్జాతీయ రంగంలో అమెరికన్ ప్రభుత్వం అవలంబించిన విధానాలు మొన్నటి ఎన్నికలలో ప్రధాన సమస్యలుగా రచ్చకెక్కని మాట వాస్తవమే. అంతేకాదు; రిపబ్లికన్, డెమొక్రాటిక్ పార్టీలు రెంటిలోనూ అమెరికా పైదేశిక విధానాలపై మితవాదులు, అతివాదులు—తరతమ భేదాలతో— ఇరు తెగలవారు వుండడం కూడా నిజమే.

అయినా, రాగల రెండు సంవత్సరాలలో అమెరికా అనుసరించగల పైదేశిక విధానాలపై నేటి డెమొక్రాటిక్ పార్టీ విజయ ప్రభావాన్ని కాదనడానికి వీలులేదు. డెమొక్రాట్ల విజయం వల్లనే కాక, విశేషించి సెనెటర్ నోలెండ్ వంటి తీవ్రవాదులైన రిపబ్లికన్ పార్టీ సభ్యుల పరాజయం ద్వారా కూడా అంతర్జాతీయ వ్యవహారాల పట్ల అమెరికన్ ప్రజాభిప్రాయాన్ని గ్రహించవచ్చు.

పదభ్రష్టుడైన చాంగ్ కై-షేక్‌ను పెద్ద చేసి, పెకింగ్ ప్రభుత్వాన్ని పరిగణించరాదనే వాదానికి, తూర్పు ఆసియా వ్యవహారాలలో అమెరికా రూపొందించే అపకతవక విధానాలకూ అమెరికన్ విదేశాంగ మంత్రి జాన్ ఫాస్టర్ డల్లెస్ కంటె కూడా శ్రీ నోలెండ్‌నే ప్రధాన బాధ్యుడుగా పరిగణించవచ్చు. అంతటి తీవ్రవాది నోలెండేమి, ఆయన కోవకే చెందిన మరికొందరు రిపబ్లికన్ సభ్యులేమి చిత్తుగా ఓడిపోవడం తూర్పు ఆసియా వ్యవహారాలలో అమెరికా అవలంబించిన విధానాల ఖండనమే.

అంతేకాదు; విజయం కాంచిన డెమొక్రాటిక్ పార్టీ సభ్యుల పూర్వాపరాలను పరిశీలించిన పక్షంలో కాంగ్రెస్ ఎన్నికల ద్వారా సూచితమైన అమెరికన్ ప్రజాభిప్రాయం ఆగ్నేయ ఆసియా, బాగ్దాద్ వగైరా సైనిక సంధులకు, ఐసెన్‌హోవర్—డల్లెస్ నాయకత్వానికి విరుద్ధమని భావించడానికి అవకాశం లేకపోలేదు.

డెమొక్రాటిక్ పార్టీ విజయం ఫలితంగా అంతర్జాతీయ రంగంలో అమెరికా విధానాలు అమాంతం తలకిందులు కాగలవని వాస్తవిక పరిజ్ఞానం కలవారెవ్వరూ ఊహించరు. కాని, అమెరికన్ ప్రభుత్వ పైఖరులలో ఇదివరలోకంటె క్రమంగా అభ్యుదయకరమైన మార్పు కన్పించవచ్చు.

భారతీయుడుగా జన్మించి, అమెరికన్ పౌరుడుగా ఆ దేశంలో స్థిరపడిన శ్రీ దలీప్‌సింగ్ సౌంద్ మొన్నటి ఎన్నికలలో తిరిగి విజయం కాంచడమేమి, ఇదివరకు ఇండియాలో అమెరికన్ రాయబారిగా పనిచేసి, ఇండియా పక్షాన అమెరికాలో నిరంతరం ప్రచారం కొనసాగిస్తున్న శ్రీ చెస్టర్ బౌల్స్ అమెరికన్ ప్రతినిధుల సభకు ఎన్నుకొనబడడమేమి ఇండియాకు ప్రత్యేకించి సంతోష కారణాలు.

పాకిస్తాన్‌లో నియంతృత్వం

(1 వ పేజీ తరువాయి)

"మరొక సందర్భంలో జనరల్ అయూబ్ ఖాన్ సైనిక సహజమైన కర్కశతతో "నేను ప్రెసిడెంట్ పదవిని స్వీకరించాను" అని అన్నాడు. పాకిస్తాన్ సుప్రీంకోర్టు రూలింగ్ ప్రకారం అక్కడి సైనిక విప్లవం విజయం చట్ట సమ్మతమైనదనే దాఖలా వుంది. వారికి సంబంధించినంత వరకు అది మనకు సంబంధించినంతవరకు మనం ముందులాగే ప్రవర్తిస్తున్నాము. ఈ న్యాయశాస్త్ర సంబంధమైన విషయంపై కచ్చితమైన సమాధానం చెప్పలేను. సరైన పరిస్థితి గురించి నాకు తెలియదు."

వలసల అదుపు

ప్రశ్న : పాకిస్తాన్‌లో మిలిటరీ ప్రభుత్వం తర్వాత ఇండియాకు పాకిస్తాన్‌ల వలస అదుపులోకి వచ్చిందా ?

ప్రధాని నెహ్రూ : ఉభయ ప్రభుత్వాలు తీసుకొన్న చర్యలనుబట్టి తూర్పు పాకిస్తాన్ నుంచి ఇండియాకు వలసలు కొన్ని నెలల క్రితమే చాలవరకు అదుపులోకి వచ్చాయి. అప్పటినుంచి హెచ్చుగా వలసలు జరగడమేలేదు. స్థూలంగా చెప్పవలసి వస్తే, వందల సంఖ్యలో వలసలు వున్నాయి గాని మునుపటి లాగా వేల సంఖ్యలో గాదు.

ప్రశ్న : మీర్జాను తొలగించడంవల్ల పాకిస్తాన్ పరిస్థితిలో గొప్ప మార్పు జరిగిందా ?

ప్రధాని : ఆ! తప్పకుండా. మాటికి నూరుపాళ్ళ మార్పు. ఇద్దరూ ఒక్కరయ్యారు.

అయూబ్‌ఖాన్ బెదరింపులు

కాశ్మీర్ ప్రధాని నిశితవిమర్శ

బొంబాయి, నవంబర్ 5—కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ నేడు రాత్రి ఇక్కడ తనకు అభ్యుదయ వర్గం జరిపిన సన్మానంలో ప్రసంగిస్తూ, కాశ్మీర్ సమస్యపైన, కాలువ నీటి సమస్యపైన పాకిస్తాన్ యుద్ధానికి సిద్ధంగా వున్నదని దాని ప్రెసిడెంట్ జనరల్ అయూబ్ ఖాన్ చేసే బెదరింపులు కాశ్మీర్ భావి ప్రతిపత్తిని మార్చబోవని నొక్కి వక్కాణించాడు.

పాకిస్తాన్‌లో అధికారానికి వచ్చిన ప్రతివారూ ఇలా బెదిరించడం కొన్ని సంవత్సరాలుగా కాశ్మీరీలు వింటున్నారని, ఇంతవరకు ఇలాటి బెదరింపులు రాజనీతిజ్ఞులనుంచే వచ్చేవని, ఇప్పుడు అవి ఇంకా సైన్యాధ్యక్షునినుంచి బయలుదేరుతున్నాయని, కాని అంతమాత్రాన తమకు భేద మేమీ కనిపించడం లేదని అన్నాడు. ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"గాంధీజీ పాద సన్నిధానంలో శాంతి సందేశం గ్రహించిన భారతీయులు యుద్ధాలు తలపెట్టరు. కాని, ఏ దురాక్రమణపరుడైనా భారతదేశంలో ఏ ప్రాంతంపైనైనా బలప్రయోగం చేస్తే, 40 కోట్ల భారతీయులు తమ పవిత్ర భూమిని యావచ్ఛక్తితోను రక్షించుకొని, దురాక్రమణపరులను తరిమివేస్తారు.

"తాను భారతదేశంలో భాగంగా వుండడానికి కాశ్మీర్ ఎన్నో సంవత్సరాల క్రితమే నిర్ణయించుకొంది. అలాగే శాశ్వతంగా భారతదేశంలోనే వుంటుంది. కాశ్మీర్ బొంబాయి, అహమదాబాద్, బరోడా, కన్యాకుమారి లాగే భారతదేశంలో అభిన్న భాగం.

"పాకిస్తాన్‌పై నాకు ఎలాంటి ద్వేషమూ లేదు. గడచినపదికొండు సంవత్సరాలలో పెక్కు ప్రభుత్వాలు విఫలం కావడమే ప్రజాస్వామ్య విధానం అక్కడ కూలిపోతున్న దనడానికి సాక్షి. గడచిన పెక్కు సంవత్సరాల పరిణామాల పరాకాష్ఠ ఇటీవల జరిగిన సంఘటనలు.

"నాకు వెలుపలనుంచి ప్రమాదం ఏర్పడుతుందనే భయ మేమీ లేదు. అంతరంగంనుంచి ఏర్పడే ప్రమాదం గురించే నాకు ఎక్కువ భయం. అంతరంగ విభేదాలు హెచ్చిననాడు కాళరాత్రి ఏర్పడగలదు. భగవంతునివల్ల అలాంటిది జరుగకుండునాక!"

50 లక్షల సొమ్ము ఖరీదుచేసే ఆరు అంతస్థుల (బ్రస్సెల్స్) అంతర్జాతీయ విమానాశ్రయం భవనంలోని ఆరవ అంతస్తులో గత మంగళవారంనాడు పెద్ద అగ్ని ప్రమాదం సంభవించింది.

"సమర సన్నాహం"

"తమ ఆర్థిక దుస్థితిని గురించి పాకిస్తాన్ ప్రజలు ఆందోళన చేసినప్పుడంతా "కాశ్మీర్‌ను జయించబోతున్నాము" అని పాకిస్తాన్‌లోని ప్రతి నాయకుడూ ఎలుగెత్తి చాటుతాడు"—కాశ్మీర్ ప్రధాని ఘులాం మహమ్మద్

టునీసియా గ్రామాలపై ఫ్రెంచిసేనల దురాక్రమణ

కాల్పులు, సోదాలు జరుపుతున్నవట

ట్యూనిస్, నవంబర్ 6—ఫ్రెంచి దళాలు టునీసియా ప్రాంతంలో దురాక్రమణ జరిపి మోర్టార్‌లు ప్రయోగించిన ఫలితంగా ఒక టునీసియన్ మరణించినాడని, మరొకడు క్షతగాత్రుడైనాడని టునీసియా గత రాత్రి ప్రకటించింది. ఈ దుస్సంఘటనపై ఫ్రాన్సుకు టునీసియా నిరసన తెల్పింది కూడా.

అల్జీరియా సరిహద్దున గల సకియట్ సిడి యూసఫ్ గ్రామ పరిసరాలలో నాల్గవ తేదీ రాత్రి, నిన్న ఫ్రెంచి దళాలు దురాక్రమణ జరిపినవని, వాటికి ట్యాంకుల మద్దత్తు కూడా కలదని చెబుతున్నారు. గత ఫిబ్రవరిలో ఈ గ్రామం పైనే ఫ్రెంచి విమానాలు దాడి చెయ్యగా ఫ్రాన్సుకు, టునీసియా కు సంబంధాలు బెడిసినవి.

సకియట్ సిడి యూసఫ్‌ను నాల్గవ తేదీ రాత్రి ఫ్రెంచి మోర్టార్‌లచే విధ్వంసం చేసినట్లు టునీసియా సమాచారశాఖ ప్రకటించింది.

అదే ప్రాంతంలో వున్న బౌ—జాబెర్‌లో రెండు రెజిమెంట్ల ఫ్రెంచి సైనికులు, 42 ట్యాంకులు అక్రమంగా ప్రవేశించినట్లు టునీసియనులు చెప్పారు.

ఫ్రెంచి సైనికులు యిప్పటికీ టునీసియా సరిహద్దులో రెండు మైళ్ళలోపు ప్రాంతంలో వున్నారని, అనేక గ్రామాలలో వారు సోదాలు జరుపుతున్నారని వార్తలు చేరినవి.

రాక్‌ఫెల్లర్‌కు ఎన్నిక ఖర్చు

ఐదు లక్షల పౌనులట

న్యూయార్క్, నవంబర్ 5—న్యూయార్క్ గవర్నర్ పదవికి గత రాత్రి జరిగిన పోటీలో శ్రీ అవెరెల్ హారిమాన్‌ను ఓడించిన శ్రీ నెల్సన్ రాక్‌ఫెల్లర్ ఎన్నిక ప్రచారంలో తన చేతినుంచి ఐదు లక్షల స్టెర్లింగ్ పౌనులకు మించి ఖర్చు చేసినట్లు తెలుస్తున్నది. బ్రిటిష్ ఎన్నికలలో కొన్ని పార్టీలు పెట్టేటంత ఖర్చు ఈయన ఒక్కడూ చేశాడు.

శ్రీ రాక్‌ఫెల్లర్ దాదాపు నెలగా రోజూ టెలివిజన్ కార్యక్రమాలలో పాల్గొంటూ వున్నాడు. అందుకు తడవకు 20 వేల స్టెర్లింగ్ పౌనుల ఖర్చు అయ్యేది. న్యూయార్క్ వార్తా పత్రికలలో పూర్తి పేజీ అడ్వర్టయిజుమెంట్లు అనేకం ఆయన చేసివున్నాడు.

వివిధ జాతుల రుచులు తమకెంత ప్రీతియో చూపడం నిమిత్తం హారిమన్, రాక్‌ఫెల్లరులు భోజనాలలో పోటీలు పడ్డారు కూడా.

హుస్సేన్ యూరప్‌లో వుండదలచాడట

కయిరో పత్రిక కథనం

కయిరో, నవంబర్ 5—దాడి జరపడానికి ఇజ్రాయల్ సర్వ సన్నద్ధమౌతున్నదని, ఏ క్షణంలోనైనా యుద్ధంలో దిగడానికి అరబ్ సైన్యాలు సిద్ధంగా వున్నవని కయిరో నుంచి వెలువడే "అల్ అక్బార్" పత్రిక ప్రకటించింది.

"జోర్డాన్ రాజు హుస్సేన్ తన దేశం వదలి వెళ్లడానికి సన్నాహాలు చేశాడు. యూరప్‌లో ఆయన శాశ్వతంగా వుండిపోవచ్చు" అని కూడా "అల్ అక్బార్" పేర్కొన్నది.

ఇజ్రాయల్ సైనిక సన్నాహాలు జరుపుతున్నదని ఈజిప్టు, సోవియట్ యూనియన్‌లు చేసిన ఆరోపణలు నిరాధారమైన నిందలని క్రిందటి సోమవారంనాడు ఇజ్రాయల్ ప్రధాని శ్రీ డేవిడ్ బెన్‌గురియన్ ప్రకటించాడు.

హైదరాబాద్, నవంబర్ 7—అఖిల భారత (స్టేట్స్) కమిషనర్ల మూడు రోజుల సమావేశం సికిందరాబాద్‌లో నిన్న సమాప్తమైంది. ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాలనుంచి 73 మంది కమిషనర్లు వచ్చారు. ఈ సమావేశంలో శిక్షణ కార్యక్రమాల గురించి పరిశీలింపబడింది.

భూ వసతికి గరిష్ఠ ప్రమాణం

(1 వ పేజీ తరువాయి)

వివిధ రాష్ట్రాలలోను పరిస్థితులు భిన్న భిన్నంగా వున్నందున భూవసతి గరిష్ఠ ప్రమాణాన్ని కాంగ్రెసు నిర్ణయించ లేదని, భూవసతి గరిష్ఠ ప్రమాణానికి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించడానికి ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ ఒక కమిటీని నిర్ణయించిందని అన్నారు.

ప్రశ్న: కమిటీని నియమించడంచేత భూవసతి గరిష్ఠ ప్రమాణ నిర్ణయ సమస్య తిరిగి మొదటికి వచ్చినట్లేనా?

నెహ్రూ: నాకు తెలిసినంతవరకు సూత్రం కాదు. భూవసతికి గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించా లన్నది సూత్రప్రాయంగా ఆమోదించబడింది. ఆ సూత్రాన్ని ఎలా అమలు జరపాలన్నదే ప్రశ్న. భూవసతి గరిష్ఠ ప్రమాణ నిర్ణయం గురించి ఒక సూత్రాన్ని రూపొందించిన అనంతరం ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తన పరిస్థితులకు అనువుగా ఈ సూత్రాన్ని అమలుపరచగలదని అనుకున్నారు. కాని దీని ఫలితంగా వివిధ రాష్ట్రాలు వివిధ దృక్పథాలను అనుసరిస్తున్నవి. అందుచేత దీనిని సమంగా సర్దింపజేయాలని అనుకున్నాము.

"భూవసతికి గరిష్ఠ ప్రమాణం నిర్ణయించడం జరిగినప్పుడు పెద్ద భూఖండాలను విభజించడం జరగగలదు. ఇదే మేము అనుకున్నది కూడా. పోతే ఇండియా ప్రధానంగావున్న సమస్య ఒకటి, రెండెకరాలకొండలువున్నసన్నకారురైతులసమస్య. ఇలాంటి చిన్న చిన్న కొండలు విశేషంగావున్నవి. వారందరూ కలిసి సహకార సంస్థల ద్వారా అధునాతన పద్ధతులపై సేద్యం సాగిస్తే వారందరూ లాభం పొందగలరు. కేవలం ఋణ సౌకర్యాల నిమిత్తమే గాక సేద్య చేయడానికి కూడా సహకార సంస్థలను ఏర్పాటు చేయాలని నా అభిప్రాయం. సందర్భో మొదటి మెట్టు సహకార సంస్థల ద్వారా విత్తులను అమ్మడం, రైతులకు ఎరువు సరఫరా చేయడం మున్నగునవి కావచ్చు. అప్పుడు రైతుకు, ప్రభుత్వానికి మధ్య దళారులను తొలగించవచ్చు. ఆ తర్వాతి ఘట్టం సమష్టి వ్యవసాయం. అన్ని హక్కులు విడిగానే వుండగలవు. ఇలాంటి సహకార సంస్థలలో ఒక గ్రామంలో వున్న రైతులు అందరూ చేస్తే గ్రామంలోని భూమినంతా సేద్యం చేయాలి. మొత్తంమీద ఇదీ అభిప్రాయం.

కాగా, భూవసతి గరిష్ఠ ప్రమాణం కొంతవరకు సహకార వ్యవసాయంతో ముడిపడి వుంది. లేనిపక్షంలో ఉత్పత్తి తగ్గిపోయే ప్రమాదం వుంది"

ఉర్దూ భాష అభివృద్ధి

స్పీకర్ శ్రీ కాశేశ్వరరావుగారి విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 7—అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఏ. కాశేశ్వరరావుగారు గత బుధవారం నాడు జనగామ తాలూకాలోని చిర్యాలలో జరిగిన సభలో ప్రసంగిస్తూ, ఉర్దూ భాషను అభివృద్ధి పరచడంలో ఆంధ్రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

స్థానిక యువజన సంక్షేమ సంఘంవారు ఏర్పాటుచేసిన ప్రథమ చికిత్సా శిక్షణ కేంద్రానికి శ్రీ కాశేశ్వరరావుగారు ప్రారంభోత్సవం చేస్తూ, ప్రజాస్వామ్యంలో చిత్తశుద్ధితో సమర్థంగా పని చేసే సిబ్బంది అత్యవసరమని పేర్కొన్నారు.

మాస్కోకు భారత న్యాయవాదుల ప్రతినిధివర్గం పయనం

న్యూఢిల్లీ, నవంబర్ 5—కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్ నాయకత్వాన తొమ్మండుగురు న్యాయవాదుల ప్రతినిధివర్గం యీ వుదయం మాస్కోకు బయలుదేరారు.

సోవియట్ రష్యా సుప్రీంకోర్టు ఆహ్వానంపై ప్రయాణమైన యీ ప్రతినిధివర్గం సోవియట్ యూనియన్‌లో పదిహేను రోజులపాటు పర్యటన జరుపుతారు.

ఈ ప్రతినిధివర్గం ఆ దేశంలో పర్యటించి, అక్కడి చట్టాల సరళినీ, వాటి నిర్వహణ పద్ధతులనూ పరిశీలిస్తారు. పోలెండు ప్రభుత్వం ఆహ్వానంపై శ్రీ ఎ. కె. సేన్ వార్సా కూడా చూసి వస్తారు.

ఈ ప్రతినిధి వర్గంలో సభ్యులు వీరు :— శ్రీ ఎ. కె. సేన్ నాయకుడు, శ్రీ ఎన్. సి. చటర్జీ, శ్రీ జ్ఞానచంద్ మాథుర్, శ్రీ డి. దాస్, శ్రీ ఎస్. ఎమ్. ఖురేషీఖాన్, శ్రీ ఎస్. కె. ఆచార్య, శ్రీ ఎ. కె. ముఖర్జీ, శ్రీ సి. ఆర్. పట్టాభి రామన్, శ్రీ వై. కుమార్.

వ్యక్తుల అధీనంలో వున్న చారిత్రక పత్రాలు

సేకరణకు జాతీయ ప్రాచీన పత్రశాఖ కృషి

న్యూఢిల్లీ, నవంబర్ 5—భారతచరిత్రలో ఆధునిక యుగానికి సంబంధించిన అపురూప పత్రాలను, వ్రాతప్రతులను బహుమతిగాగాని, సొమ్ముచెల్లించిగాని, సేకరించేందుకు భారత జాతీయ ప్రాచీన పత్రశాఖ కృషి ప్రారంభించింది. అనేక అపురూపమైన ప్రాచీన పత్రాలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో దేశంలో వివిధ ప్రాంతాలలో ప్రస్తుతం చెల్లాచెదరుగా వున్నాయి. ఈ పత్రాలు భారతదేశపు సాంస్కృతిక సంపదలో ఒక ప్రధానభాగం. వాటిని భద్రపరిచేందుకు తక్షణం తగు చర్యలు తీసుకోకపోతే, అవి కంటికి కనుపించకుండా పోయే ప్రమాదంవుంది.

ఈ పత్రాలను భద్రపరిచేందుకు భారత జాతీయ ప్రాచీన పత్రశాఖ ఒక పథకాన్ని రూపొందించింది. యజమానులు కోరిన పక్షంలో, వారు దానంగా యిచ్చిన పత్రాలకు వారిపేరు పెడతారు. యజమానులు అలాంటి పత్రాలను పుచితంగా యివ్వలేకపోతే యీ శాఖ సొమ్ము యిచ్చి కొంటుంది.

భారత జాతీయ ప్రాచీన పత్రశాఖ యీ విధంగా సేకరించిన పత్రాలను అధునిక శాస్త్ర పద్ధతులలో భద్రపరచడమే కాక, వివిధ విషయాలను గురించి పరిశోధనలు జరిపే పండితులకు కూడా వాటిని అందిస్తుంది.

ఏకారణంచేతనైనా యజమానులు తమ వద్ద వున్న పత్రాలను యివ్వడానికి యిష్టపడకపోతే, యీ శాఖ వాటి మైక్రో ఫిల్ములు తీసుకుంటుంది. ఒకవేళ మౌలిక పత్రాలు చెడిపోయినా, వాటిలో పొందుపరచిన విషయాలను మైక్రో ఫిల్ము తీసి భద్రపరచ వచ్చును. ఇవి కూడా మౌలిక పత్రాలంత ఉపయోగకరంగానూ వుంటాయి.

రవాణా చేసేటప్పుడు పోతాయనే భయంతో యజమానులు తమవద్దవున్న మౌలిక పత్రాలను పంపడానికి యిష్టపడకపోతే, వాటిని వారి యింటి వద్దనే మైక్రోఫిల్ము తీయడానికి ఈ శాఖ ఏర్పాటు చేస్తుంది. పైన పేర్కొన్న షరతులలో యేదైనా వారికి ఆమోదకరంగా వుంటే, వారు తమ వద్దవున్న పత్రాల జాబితాను ప్రాచీన పత్రాల డైరెక్టరు, భారత జాతీయ ప్రాచీన పత్రశాఖ, జనపథ్, న్యూఢిల్లీ, అనే చిరునామాకు పంపాలని కోరడమవుతోంది.

స్వదేశ సాంస్కృతిక సంపదను నిరూపించే పత్రాలను సేకరించి ఒక చోట భద్రపరచేందుకు జాతీయ ప్రాచీన పత్రశాఖ సాగిస్తున్న కృషికి ఆ పత్రాలు గల యజమానులందరూ సహకరిస్తారని ఆశ.

హైదరాబాద్, నవంబర్ 6—కరీంనగర్‌లో ఒక ఎంప్లాయిమెంట్ ఎక్చేంజీ కార్యాలయానికి స్థానిక స్వపరిపాలన వ్యవహారాల మంత్రి శ్రీ పి. సంజీవయ్యగారు రేపు ప్రారంభోత్సవం చేస్తారు.

గాంధీజీ బోధనలను అనుసరించాలని ఆయన యువకులను ఉద్బోధించారు.

నోబెల్ బహుమతిని తిరస్కరించడానికి కారణం

రష్యన్ రచయిత పాస్టర్ నాక్ వివరణ

మాస్కో, నవంబర్ 6—సాహిత్యంలో 1958 సంవత్సరపు నోబెల్ బహుమానం "రాజకీయ కారణాల వల్ల" తనకు యివ్వబడినట్లు గ్రహించడంతోనే తాను ఆ బహుమానాన్ని తిరస్కరించాననీ, ఆ బహుమానం ప్రకటించడంతోనే తాను ఆనందాన్ని ప్రకటించడం తప్పేననీ సోవియట్ రచయిత శ్రీ బోరిస్ పాస్టర్‌నాక్ నేడు ప్రకటించాడు.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "ప్రావ్దా"కు తాను వ్రాసిన లేఖలో తనకు బహుమానం లభించినట్లు తెలియడంతోనే సంతోషం ప్రకటించడానికి కారణం లేకపోలేదని తెల్పుతూ ఆయన ఇలా వివరించాడు:

"ఇప్పుడు విమర్శలకు పాలైన 'డాక్టర్ జివాగో' అనే నవలను నేను ఇంకా రచించక ముందే, అయిదేళ్ళక్రిందటే నోబెల్ బహుమానం పొందడానికి అర్హుడుగా నన్ను పరిగణించడం జరిగింది. కాని, ఈ నవలను సాకుగా తీసుకొని చెలరేగిన ప్రచారాన్ని చూసిన మీదట నాకు ఈ బహుమానం రాజకీయకారణాలవల్ల యివ్వబడిందని గ్రహించి, దానిని నా అంతట నేనే తిరస్కరించాను."

సోవియట్ సోదర రచయితలు తనను నిరసించిన పిమ్మట ప్రధాని క్రుశ్చేవ్‌ను కలుసుకొని, తనను రష్యాలోనే వుండనీయవలసిందిగా విజ్ఞప్తి చేసిన శ్రీ పాస్టర్ నాక్ ఈ లేఖను "ప్రావ్దా" సంపాదకీయవర్గానికి వ్రాశాడు. "ప్రావ్దా" నేడు ప్రచురించిన ఈ లేఖను సోవియట్ వార్తాసంస్థ "టాస్" కూడా ప్రకటించింది.

తనకు, తన దేశానికి మధ్య ఇప్పుడొక పెద్ద "గోడ" ఏర్పడడానికి తప్పు అంతా తనదేనని శ్రీ పాస్టర్ నాక్ ఆత్మనింద గావించుకున్నట్లు "టాస్" ఉల్లేఖించింది.

తన దేశానికిగాని, ప్రజలకుగాని అపకారం చేయాలనే తలంపు తనకు ఎన్నడూ లేదనీ, అక్టోబర్ విప్లవాన్ని, సోవియట్ పరిపాలన పునాదులను విమర్శించడమే "డాక్టర్ జివాగో" ఉద్దేశమని చదువరులు అపోహపడవచ్చుననే సంగతి తన కిప్పుడు తెలిసివచ్చి పశ్చాత్తాపపడుతున్నాననీ, ఆ నవలపై బయలుదేరిన వ్యాఖ్యానాల ఫలితంగా తాను నోబెల్ బహుమానాన్ని నిరాకరించవలసి వచ్చిందనీ, ఇంకా రష్యాలో ప్రచురణ జరగకుండానే తన నవల ఇతర దేశాలలో ముందుగా తన అనుమతి లేకుండానే ప్రచురించబడిందనీ, ఈ వారంలో తనను హింసించడానికి గాని ప్రాణాయం కరిగించడానికి గాని ఎవరూ ప్రయత్నింపలేదనీ, తన స్వేచ్ఛకు ఏవిధంగానూ భంగం కలిగించబడలేదనీ, ఈ ప్రకటన చేయడంతో సహా తాను తీసుకున్న చర్యలన్నీ కూడా ఎవరి ఒత్తిడి లేకుండా బుద్ధిపూర్వకంగా తీసుకున్నట్లేననీ, తన సోదర దేశస్థుల విశ్వాసాన్ని తిరిగి చూరగొనడానికి తగు శక్తి తనకు కలుగగలదనే తాను గట్టిగా నమ్ముతున్నాననీ శ్రీ పాస్టర్ నాక్ పేర్కొన్నాడు.

ప్రధాని నెహ్రూ అభిప్రాయం

న్యూఢిల్లీ, నవంబర్ 7—సోవియట్ రచయిత బోరిస్ పాస్టర్ నాక్ నోబెల్ బహుమానం పొందినందుకు రష్యన్ పత్రికలలో చెలరేగిన విమర్శలు మాకు కొంచెం సంక్షోభం కలిగించినవి" అని ప్రధాని నెహ్రూ నేడిక్కడ పేర్కొన్నారు.

ఇట్టి విషయాలమీద తమ దృక్పథంపూర్తిగా భిన్నంగావుండడమే ఇందుకు కారణమని తెల్పుతూ పండిట్ నెహ్రూ ఇంకా యిలా వివరించారు:

"ప్రసిద్ధుడైన రచయిత, మెజారిటీ అభిప్రాయానికి వ్యతిరేకమైన దానిని ప్రకటించినప్పటికీ దానిని అందరు గౌరవించాలనీ, అతడు దానిని యథేచ్ఛగా ప్రకటించుకోవడానికి ఎవరూ ఆటంకాలు కల్పించరాదనీ మా అభిప్రాయం.

"శ్రీ పాస్టర్ నాక్ రచించిన గ్రంథాలలో ఒక్కదానిని కూడా నేను చదవలేదని చెప్పడానికి చింతిస్తున్నాను. అయితే, ఆయన క్రొత్త గ్రంథం అనువాదం ఒకటి నా వద్ద వున్నది. (ఇదే సోవియట్ యూనియన్‌లో తీవ్ర విమర్శలకు గురి అయిన 'డాక్టర్ జివాగో' అనే నవల అయివుండాలి.) నాకు తీరిక లభించినప్పుడు ఆ నవలను నేను తప్పక చదువుతాను. కాగా, ఆయన చాలాకాలంగా కవిగా ప్రసిద్ధికెక్కివున్న సంగతి నాకు తెలుసు. గొప్ప రచయితగా ఆయనను మేము గౌరవించాము. గౌరవిస్తున్నాము."

ప్రజా సహకార సాధనకు జాతీయ సంఘం

అధికాహారోత్పత్తి ఉద్యమాన్ని గురించి ప్రచారం

న్యూఢిల్లీ, నవంబర్ 6—దేశంలో అన్ని స్థాయిలలోనూ ప్రజా సహకారం సాధించేందుకు వచ్చే ఏడాది ఇతోధిక చర్యలు తీసుకోవాలనీ, మంచినీటి సౌకర్యాల కల్పనలో సహా అధికాహారోత్పత్తిని సాధించడమే వాటి యొక్కైక లక్ష్యం కావాలనీ ప్రజా సహకారం జాతీయ సలహా సంఘం యిక్కడ ఈ నెల 5 వ తేదీన విజ్ఞాన భవన్‌లో సమావేశమై ఏకగ్రీవంగా నిర్ణయించారు.

ఈ నిర్ణయాన్ని అమలు జరిపేందుకు సమగ్రమైన ప్రతిపాదనలు రూపొందించడానికి గాను యీ సంఘం మూడు ఉపసంఘాలను నియమించారు.

ప్రణాళికా సమితిలో వ్యవసాయ వ్యవహారాలు చూస్తున్న సభ్యులు, శ్రీ శ్రీమన్నారాయణ్ మొదటి ఉప సంఘానికి అధ్యక్షులు. ఆహారోత్పత్తిని పెంపొందించేందుకూ, విక్రయ, పంపిణీ పద్ధతులను సక్రమపరిచేందుకూ వీలైనంత యెక్కువగా ప్రజా సహకారం సాధించడానికి వారు నిర్దుష్ట ప్రతిపాదనలు చేస్తారు. స్థానిక సంస్థలగా, అనధికారసంఘాలగా స్వచ్ఛంద సంస్థల ద్వారా ఆ ప్రతిపాదనలను ప్రచారం చేస్తారు.

రెండవ ఉప సంఘానికి శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ అధ్యక్షురాలు. స్థానిక సంస్థలను—ముఖ్యంగా పంచాయతీలనూ, సహకార సంఘాలనూ, వివిధ స్థాయిలలో అనధికార సంఘాలనూ, స్వచ్ఛంద సంస్థలనూ పటిష్ఠం చేసేందుకు యీ సంఘం సమగ్రంగా ప్రతిపాదనలు చేస్తుంది. ఆహారోత్పత్తి పెంపుదల, మంచినీటి సౌకర్యాల కల్పనకు ప్రజా సహకారం సాధించా లన్న వచ్చే యేటి లక్ష్యాన్ని ప్రచారం చేసేందుకు పిలుగా పటిష్ఠం చేస్తుంది. ఒకేపని రెండుసార్లు జరుగకుండా చూసేందుకుగాను వివిధ సంఘాలు చేస్తున్నకృషిని తగు విధంగా సమన్వయపరిచేందుకు కూడా ఈ సంఘం కొన్ని చర్యలు ఆలోచిస్తుంది.

మూడవ ఉప సంఘానికి డాక్టర్ వి. రావు అధ్యక్షులు. దేశాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయడంలో ప్రజా సహకారోద్యమాన్ని నిర్వహించేందుకు తగు విధానాన్ని యీ సంఘం నిర్దేశిస్తుంది.

జాతీయ సలహా సంఘం తిరిగి డిసెంబర్‌లో సమావేశమవుతారు. అప్పటికి యీ మూడు సంఘాల నివేదికలూ సిద్ధం కాగలవని ఆశిస్తున్నారు.

విదేశ యాత్రికుల ఆకర్షణకై చారిత్రక ఆధారాల అభివృద్ధి

న్యూఢిల్లీ, నవంబర్ 5—భారతదేశంలోని చారిత్రకాధారాలు విదేశ యాత్రికులను ఆకర్షించడానికి తగుకొత్త ఏర్పాట్లు చేయడం విషయమై సుప్రసిద్ధ బ్రిటిష్ నాటక, చలన చిత్ర నిర్మాత, దర్శకుడు శ్రీ హెర్బర్ట్ మార్షల్ భారత ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నాడు. ఈ విషయమై తను యూనియన్ రవాణాశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌తో సంభాషించానని శ్రీ మార్షల్ అన్నాడు. ఈ సంభాషణల ప్రకారం అక్కడి ప్రాచీన చారిత్రకాధారాలపై మనోహరంగా దీపకాంతులు ప్రసరింపజేయబడుతాయి సంగీత ప్రదర్శనం ఏర్పాటు చేయబడుతుంది ప్రాచీన చరిత్రకు సంబంధించిన రూపకాలు ప్రదర్శించబడుతాయి. వచ్చే సంవత్సరం ఢిల్లీలో వరల్డ్ థియేటర్ ఆర్కిటెక్చర్ (ప్రపంచ రంగస్థల వాస్తు) ప్రదర్శనం ఏర్పాటు చేయడం విషయమై భారతీయ నాట్యసంఘంతోను, సంగీత నాటక ఎకాడెమీతోను చర్చిస్తున్నాడు

తెలంగాణాలో మునిసిపాలిటీలకు ఎన్నికలు

త్వరలో జరపాలని ప్రాంతీయ సంఘం సూచన

హైదరాబాద్, నవంబరు 6—ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం మూడు రోజుల సమావేశం నిన్న సమాప్తమైంది.

తెలంగాణా ప్రాంతంలో టౌన్, సిటీ మునిసిపాలిటీలకు త్వరలో ఎన్నికలు జరపవలసిందిగా ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ ఆ కమిటీ తీర్మానించింది.

తెలంగాణా ప్రాంతంనుంచి ఎన్నుకోబడిన శాసన సభ్యులు ఈ కమిటీలో సభ్యులుగా వున్నారు. రాష్ట్రాల పునర్నిర్మాణం చట్టం ప్రకారం ఈ కమిటీ తెలంగాణాకు సంబంధించిన విషయాలలో శాసనసంబంధమైనవి మినహా ఇతర విషయాలను గురించి పరిశీలించి ప్రభుత్వానికి సిఫారసులు చెయ్యగలదు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పూర్తి అయ్యేలోపల తెలంగాణా ప్రాంతంలోని జిల్లా బోర్డులకు ఎన్నికలు జరపాలని సూచించే తీర్మానాన్ని కమిటీ నిరాకరించింది.

ప్రణాళికపై ఉపసంఘం వారు సిద్ధం చేసిన నివేదికలను ప్రాంతీయ సంఘం ఆమోదించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తెలంగాణాకు సంబంధించిన ప్రణాళిక కార్యక్రమాలకు అదనంగా 3 కోట్ల రూపాయల సొమ్మును కేటాయించాలని ఆ నివేదికలలో సూచించబడింది.

విద్య, సహకార సమస్యలపై, విద్యా సంస్థలలో ప్రవేశాలకు సంబంధించిన నిబంధనలపై తయారు చేయబడిన నివేదికలపై చర్చ వాయిదా వేయబడింది.

మూడు ఉపసంఘాలు ఎన్నుకొనబడినవి. ఈ సంఘాలు స్థానిక స్వపరిపాలన, విద్య, ప్రాంతీయ అభివృద్ధి సమస్యల గురించి పరిశీలించగలవు.

మద్రాసు, నవంబర్ 6— సత్యవేడు పంచాయతీ ఎన్నికలలో శ్రీ ఎస్. ముత్తుస్వామి మొదలిగారు అధ్యక్షులుగను శ్రీ డాక్టర్ ఈశ్వరయ్యగారు ఉపాధ్యక్షులుగను ఎన్నుకొనబడ్డారు.

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for tender No. CON/GM/28 D/58-59 for supply of "Bolts for combination Plates, Hook bolts for Bridge Sleepers etc., other different types of Bolts and Packing Pieces. Total value about 1-1/2 lakh of rupees. Details to be obtained from tender schedule." Tenders will be opened on 21-11-58 at 3 p.m.

టెండరు ఫారములు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ (కన్‌స్ట్రక్షన్ సెక్షన్) గార్డెన్‌రీచ్, కలకత్తా—23 నుండి పొందవచ్చును. ఇందుకుగాను కాపీకి రు. 5/— (వాపసు చేయబడదు) బయటివూళ్ల వారు ఫారము రైల్వే ఆయినవారి మనియార్డరు ద్వారా పంపిగాని, లోకల్ వరము రైల్వే కలకత్తా, గార్డెన్‌రీచ్, ఎస్. ఇ. రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి వారు రసీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు రు. 500/— ధరావతు సొమ్ము డిపాజిటు చేసి, రసీదు టెండరుతో జతపరచవలెను. లేనిచో టెండర్లు నిరాకరించబడును. స్టోర్సు కంట్రోలరు వద్ద రు. 1,000/— ధరావతు కట్టిన అప్రూవ్డ్ కంట్రాక్టర్లు ధరావతు సొమ్ము చెల్లించ నవసరం లేదు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని వరములు టెండర్లతో వర్తక ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ జతపరచవలయును.

జనరల్ మేనేజరు.

గజ్జి క్రిములను 7 నిమిషాల్లో చంపును

నిక్సోడెరం (NIXODERM) వాడిన మొదటి మోతాదుకే మొటిమలు అద్భుతముగా మాయమగుచుండును. ఈ రాత్రి నిక్సోడెరం (NIXODERM) వాడండి త్వరలోనే మీ చర్మము శుభ్రముగను, మృదువుగను మారుట కనిపెట్టగలరు. నిక్సోడెరం (NIXODERM) నూతన పరిశోధన మొటిమలు, కురుపులు, తెల్ల మచ్చలు, ఎగ్జిమా, తామర, పుండ్లు మున్నగు వాటికి కారణమైన క్రిములను చంపును, మీ చర్మ పురోమ కూపములలో దాగియున్న క్రిములను సంహరించినగాని మీరు చర్మ వ్యాధులనుండి విముక్తి కాందరు. నిక్సోడెరం (NIXODERM) మీ మొటిమలను మార్చి చర్మమును శుభ్రపరచునదే గ్యారంటీ మీదనే నేడు మీ కెమిస్టునుండి నిక్సోడెరం (NIXODERM) కొనండి అది పనిచేయనిచో ఖాళీ ప్యాకేజి సంపిన మీ సొమ్ము వాపసు చేయబడును.

Nixoderm
నిక్సోడెర్మ్
చర్మవ్యాధులకు

నవయౌవ్వనులుగావుండండి నూతనముగా వుండండి ఆహ్లాదముగా వుండండి

వయోవృద్ధులుగా, అలసటగా విసుగ్గావున్నారా? శరీరము నిరుత్సాహముగా వుండి మీ యవ్వనములో వలె శరీర కష్టముతో కూడిన పనులు చేయలేక పోవుచున్నారా? అటులైనచో ఇప్పుడే. యీ రోజే మీ మందుల షాపు నుంచి వై-టాబ్స్ (Vi-Tabs)ను అడగండి. ఈ అదునిక ఔషధము మీ శరీర అవయవములను త్వరగా చలనము గలిగించి, మిమ్మల్ని యువ్వనులుగాను, శక్తివంతులుగాను మరియు శరీర కష్టముతో కూడిన పనుల్ని యు ఉత్సాహముతో చేయునట్లుగా చేయును. దీనిని విసర్జించి, అకాల వృద్ధాప్యము పొల్పరకండి. యీ రోజే మీ మందుల షాపునుంచి వై-టాబ్స్ (Vi-Tabs) తెప్పించి సేవించి త్వరగా యౌవ్వనులుకండి. సంపూర్ణ తృప్తికి హామీ యిచ్చుచున్నాము.

ఉబ్బసం కఫం మొదటి రోజే కరుగుతుంది

ఉబ్బసము, రొమ్ము పడిశెము, జలుబులో బాధపడే వేలాది మెండకో (Mendaco) సేవించడంవల్ల వెంటనే శ్వాసావరోధం, దగ్గు, శ్వాసకోశ విక్కట్టడం, ఓగురు నుండి విముక్తి పొందుతున్నారు. ఈ క్రొత్త శాస్త్రీయ అమెరికన్ ఔషధం రక్తంద్వారా ఊపిరితిత్తులలోనికి, అక్కడి నుంచి శ్వాసకోశం ద్వారా ముక్కులోనికిపోయి కఫాన్ని పలచబరిచి, క్రమేపీ కరిగింపచేస్తుంది. అప్పుడు హాయిగా ఊపిరి ఆడుతుంది. దీనివలన నిద్రపోతారు. మందుల దుకాణం నుంచి మెండకో (Mendaco) తెప్పించండి. తృప్తి లేకపోతే డబ్బు వాపసు ఇవ్వబడుతుందని హామీ వుంది.

నిద్రలో మూత్ర విసర్జన మరియు మూత్రపుబాధ

సిస్టెక్స్, సైలటిస్ వంటి సాధారణ మూత్ర పిండముల రుగ్మతలే 35 సం॥ వయస్సు దాటిన స్త్రీ, పురుషుల శక్తిని, ఆరోగ్యాన్ని కోల్పోతుంది. ఇట్టి మూత్ర పిండముల వ్యాధి ఆపాదించినప్పుడు వెన్నుపోటు, కీళ్లు, కండరములలోని నొప్పి, తరుచు నొప్పి, మంట, దురదతో మూత్రము వెడలుట, రాత్రిగాని పగలుగాని తరచు మూత్ర విసర్జన, కాళ్లు నొప్పివుండి తుదకు నిద్రలేమిని, శక్తి హీనతను కలిగించును. తరచు చలి, జ్వర లక్షణములు కనుపించును. ఇట్టి మూత్ర పిండ వ్యాధులను ఎదుర్కొనుటకు మరియు మూత్ర పిండములను ఉత్తేజపరచుటకు 30 సం॥ నుండి లక్షలాది జనులు దీనిని ఉపయోగించుచున్నారు. యీ రోజే మందుల షాపునుండి సిస్టెక్స్ (CYSTEX) తెప్పించండి. అది ఎంత త్వరగా గుణమిచ్చునో మీకే తెలియును.

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖ

స్పెసిఫికేషన్/ఎస్/టి/69/58

"..... ట్రాన్స్‌ఫార్మర్లు సప్లై చేయుటకు టెండర్లు" అనే [illegible] టెండర్లు దినము సంతకం చేసిన అధికారికి 1—12—58 సా. 4 గం. వరకు స్వీకరించబడును. హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు 2—12—58 తేదీ సా. 3 గంటలకు తెరువబడును.

అవసరమైన వివరాలు గల ఎస్/టి/69/58 స్పెసిఫికేషన్ కాపీలు అమ్మకం పన్నుతో సహా రు. 10.20 న.పై. చెల్లించిన నలవా పిదప దినము సంతకం చేసిన అధికారివద్దనుండి పొందవచ్చును. ఈ స్పెసిఫికేషన్ XLVI [illegible] స్పెసిఫికేషన్ నెం. ఎ. పి. ఎస్/69/58 ..... — ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖ" అనే పేర్న క్రింద హైదరాబాద్ స్టేట్ బ్యాంకుతో గాని, ఇండియా రిజర్వు బ్యాంకు శాఖలతో గాని, ఆంధ్రప్రదేశ్‌లోని ట్రెజరీలతో గాని, జరుగవలెను. స్పెసిఫికేషన్లు తపాలా క్రింద పోష్టేజి చెల్లించి [illegible] సంపించబడును. సున్నితమైనట్టి, పోస్టల్ ఆర్డర్లు, రొక్కం, చెక్కులు ఇందు నిమిత్తం స్వీకరించబడవు.

సూపరింటెండింగ్ ఇంజనీర్,
టెక్నికల్—ఎలెక్ట్రికల్—
10—2—3 ఇంతెజామీ మంజిల్,
ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్—దక్కన్.
ఫోన్ నెం. 2604. టెలి గ్రాములు : "[illegible]"

సంగ్రహ ప్రకటనలు

పిలుపు

చిరంజీవి డి. దుర్గిరెడ్డికి :

నాయనా ! నీవు బెంగపెట్టుకొని యెవరికి చెప్పకుండా ఇల్లు విడిచి పోయి జాబు వ్రాసినావు. ఖండితముగా నీ కోరిక నెరవేర్చుటకు తల్లి ప్రయత్నము చేయుచున్నారు. నీ అన్న, నీ తల్లి, చెల్లెలు, తమ్ముడు నిద్రాహారములు వదలి రాత్రి, పగలు నీ రాకకై యెదురు చూస్తున్నారు. మనోవ్యధతో క్రుంగిపోవుచున్నారు. కనుక నీవు యీ ప్రకటన చూచినంతనే ఇంటికి మరలి వచ్చేది. తొందరపాటులో ప్రమాదమునకు గురియై నీపై కొండంత ఆశలు పెట్టుకున్న మమ్ముల నందరిని దుఃఖసాగరములో ముంచుట ధీమంతుని లక్షణము కాదు. నాయనా! త్వరగా రమ్ము. డొంతిరెడ్డి వెంకటరెడ్డి, గోపవరం.

కావలెను

మా జంపకానాలకు, దుప్పట్లకు కమిషన్ మీద ఏజంట్లు కావలెను. వివరములకు :
Sree MADHAYYA CARPET WORKS,
Dhalavaipet P.O. (via) Bhavani.

రేపల్లె మునిసిపల్ ఆఫీసులో అప్పర్ డివిజన్ గుమాస్తా ఉద్యోగమునకు అర్హతలు గల అభ్యర్థులవద్దనుంచి దరఖాస్తులు 15—11—58 వరకు కోరబడుచున్నవి. రు. 70—3—85—5—100 స్కేలులో నెలకు రు. 70/— యివ్వబడును, సామానులు అలవెన్సులు యివ్వబడును.
(సం) బి. జయరాం, కమీషనర్.

మంచి ప్రతిఫలము మీద చేనేత వస్త్రములకు ఆర్డర్లు కాన్వాస్ చేయుటకు, స్త్రీలు గాని, పురుషులు గాని కావలెను. ధరావతు అవసరం. ఇంగ్లీషులో వ్రాయండి.
NEELAVENI & CO.,
Triplicane, MADRAS-5.

ఏజంట్లు కావలెను

ప్రసిద్ధమైన మా తివాసీలు మరియు బెడ్‌షీట్లు అమ్మకమునకు ఆర్డర్లు సేకరించుట కొరకు కమీషన్ పద్ధతిపై ఏజంట్లు కావలెను. ఈ క్రిందివారికి వ్రాయండి.
KUMARESAN TEXTILES,
P.B. 61, Bhavani P.O.

అమ్మకము

ఒక జి. ఇ. సి. స్లిప్‌రింగ్ 25 హె. పి. 960 ఆర్.పి.ఎం. ఎలెక్ట్రిక్ మోటార్. వివరములకు:
INDO-UNIVERSAL CORPORATION,
Commerce House,
3rd Floor, 140, Medows Street,
BOMBAY - 1.

ప్రకటన

యేడిద గ్రామ పంచాయితీ

తూర్పు గోదావరి జిల్లా యేడిద గ్రామ పంచాయితీలో రు. 5,449/— ల విలువగల ఎస్టిమేట్లు తాలూకు 25 రోడ్లు గ్రావెలింగ్ చేయుటకు గాను సీలువేయబడిన టెండర్లు 15—11—58 తేదీ సా. 4 గంటలు వరకు యీ దిగువ సంతకము చేసినవారిచే తీసుకొనబడును. ఆ తేదినే 4—30 గంటలకు తెరువబడును. టెండరు పనులకు చెల్లించవలసిన ధరావతు మొత్తం రు. 270/— ఎస్టిమేట్లు వివరములు, షరతులు ఆఫీసు పనివేళలు కాలములో తెలుసుకొనవచ్చును.
కె. వి. రామదాసు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండర్లు

హిందూపూరు పంచాయితీ బోర్డు జిల్లా

హిందూపూరు పంచాయితీ [illegible] టెండర్లు [illegible] 17—11—58 తేది సా. 5 గంటల వరకు తీసుకొనబడును. ఇతర వివరములు హిందూపూరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిని విచారించి తెలుసుకొనవచ్చును.

ఎస్టిమేటు మొత్తం రు. 5,480/—
డిపాజిటు మొత్తం రు. 275/—
ఎం. మహమ్మద్ షాజహాన్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఎకరా రాలుబడిని హెచ్చించడం ద్వారా రెట్టింపు ఉత్పత్తి

—కాంగ్రెసు కమిటీ పరిశీలన

న్యూఢిల్లీ, నవంబర్ 6—

హైదరాబాద్ సమావేశంలో అఖిల భారత కాంగ్రెసు కమిటీ ఆమోదించిన తీర్మానాన్ని అనుసరించి తృతీయ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి వ్యవసాయోత్పత్తులను రెట్టింపు చేయడానికి తీసుకొనదగు చర్యల గురించి నేడు ఇక్కడ కాంగ్రెసు భూసంస్కరణల కమిటీ పరిశీలించింది.

భూసంస్కరణల కమిటీ సమావేశం నేడు రెండురోజులపాటు జరిగింది.

ప్రధానంగా ఎకరా రాలుబడిని హెచ్చించడం ద్వారా వ్యవసాయోత్పత్తులను రెట్టింపు చేసే లక్ష్యాన్ని సాధించాలని భావించబడుతున్నది.

ఈ లక్ష్యాన్ని సాధించడానికి రెండు మార్గాలు సూచించబడుతున్నాయి. వ్యవసాయదారులకు మేలిరకం విత్తనాలను, రసాయనపు ఎరువులను, ఆధునిక పరికరాలను సప్లయి చేసే కార్యక్రమాలను తీవ్రతరం చేయడం ఒకటి. కో—ఆపరేటివ్ సర్వీస్ సొసైటీలను అభివృద్ధిపరచడం రెండవది.

వ్యవసాయోత్పత్తులను రెట్టింపుచేసే లక్ష్యాన్ని సాధించడానికి సహకార వ్యవసాయాన్ని ప్రవేశపెట్టడం అనివార్యమని కొందరు సభ్యులు తెలియజేశారు. కాని, సహకార వ్యవసాయాన్ని ఆదర్శంగా ఎంచుకొనవలసి వున్నప్పటికీ తక్షణమే దానిని ప్రవేశపెట్టవలసిన అవసరం లేదన్న అభిప్రాయం మొత్తంమీద వ్యక్తపరచబడింది.

పంటలకు తగినంత ముందుగానే ధరల విషయమై హామీ ఇవ్వడం గురించి గాని, భూసంస్కరణల గురించి గాని నేడు చర్చలు జరుగలేదు. ఈ సమస్యలు రేపటి సమావేశంలో గాని, తర్వాత సమావేశాలలో గాని చర్చకు రావచ్చు.

నేడు జరిగిన భూసంస్కరణల కమిటీ సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. డేబర్ అధ్యక్షత వహించారు. ప్రధాని నెహ్రూ ఈ సమావేశానికి హాజరై దాదాపు ఒక గంటసేపు [illegible] పున్నారు. శ్రీ గుల్జారీలాల్ నందా, శ్రీ శ్రీమన్నారాయణ్, శ్రీ ఎ. పి. జైన్, శ్రీ ఎస్. ఎన్. మిశ్రా, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ ఎస్. నిజలింగప్ప, శ్రీ ప్రతాప్‌సింగ్ ప్రభృతులు చర్చలలో పాల్గొన్నారు.

ఆహార మంత్రిత్వ శాఖవారు, ప్లానింగ్ కమిషన్‌వారు విడిగా సిద్ధంచేసిన రెండు నివేదికలపై నేడు ఈ కమిటీవారు ప్రధానంగా చర్చలు జరిపారు.

ఎకరా రాలుబడిని హెచ్చించడానికి రసాయనపు ఎరువులను అవసరమైనంతగా సప్లయి చేయడానికి తగు చర్యలను తీసుకొనడం అత్యవసరమని సూచించబడింది. రసాయనపు ఎరువులను ఉత్పత్తి చేయడానికి పెద్దసంఖ్యలో ఫ్యాక్టరీలను స్థాపించే నిమిత్తం తగు చర్యలను తీసుకొనవలెనన్న అభిప్రాయం వ్యక్తపరచబడింది. ఈ కార్యక్రమాలకు ప్రణాళికలో మరింత ప్రాధాన్యం ఇవ్వాలని కూడా సూచించబడింది.

వ్యవసాయదారులకు మేలిరకం విత్తనాలు, రసాయనపు ఎరువులు మున్నగువాటిని సహకార సంఘాల ద్వారా సప్లయి చేయడం వాంఛనీయమని చెప్పబడింది. అట్టి సహకార సంఘాలను పూర్తిగా అభివృద్ధిపరచకుండా కమతాలకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించి, మిగులు భూమిని పంచిపెట్టడం ప్రమాదకరమని హెచ్చరించబడింది.

ప్రధాని నెహ్రూ మాట్లాడుతూ, సహకార వ్యవసాయ సమస్య పట్ల నిర్దేతుకమైన విధానాన్ని అనుసరించరాదని సలహా యిచ్చినట్లు విశ్వసించబడుతున్నది. సర్వీస్ సహకార సంఘాలపై శక్తియుక్తులను కేంద్రీకరించజేయడం తక్షణ అవసరమని, మిగిలిన కార్యక్రమాలు సహజంగా క్రమపద్ధతిలో అమలుపరచబడగలవని ఆయన పేర్కొన్నారు.

పార్లమెంటుకు 18 కొత్త బిల్లులు

విదేశ కరెన్సీ నిబంధనల చట్టం కూడా సవరణ

(మన విలేకరి)

న్యూఢిల్లీ, నవంబర్ 5—నవంబర్ 17 నుంచి అయిదు వారాలు జరుగనున్న పార్లమెంటు సమావేశాలలో చర్చకు రానున్న గవర్నమెంటు బిల్లులలో ఇండియాకు విదేశ పెట్టుబడులు హెచ్చుగా వచ్చేటట్టు చేయడానికి అనువుగా విదేశ కరెన్సీ నిబంధనల చట్టం సవరణ బిల్లు ప్రధానమైనదిగా వుంది.

విదేశీయులు తమవద్ద వున్న సెక్యూరిటీలను వినియోగించుకొనడంలో వున్న చిక్కులు కొన్ని ఈమధ్యను ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ బ్యాంకి—నిధి సమావేశాలకు హాజరైన ప్రముఖ పారిశ్రామిక ప్రతినిధి వర్గాలు వివరించినమీదట ఈ బిల్లును సిద్ధపరిచారు.

ఇదివరకే సిద్ధం చేయబడిన సభా కార్యక్రమం ప్రకారం పార్లమెంటు ఈ సమావేశాలలో మొత్తం 18 కొత్త బిల్లులను, తొమ్మిది చర్చలలోవున్న బిల్లులను ఆమోదించవలసి వుంది. చర్చలలోవున్న వానిలో ఆరు లోకసభలోను, మూడు రాజ్యసభలోను వున్నాయి.

కొత్త బిల్లులలో మూడు లా కమిషన్ సిఫారసులను అమలు జరపడానికి ఉద్దేశించారు.

నాలుగు బిల్లులు కార్మికుల వ్యవహారాలకు చెందినవిగా వున్నాయి. అందులో ఒకటి వర్కింగ్ జర్నలిస్టుల సర్వీసు నిబంధనల చట్టాన్ని సవరించి, అధికారులు హెచ్చు వేజిల్ అధికారాలను పొందేదిగా వున్నది. ఈ బిల్లును ఈ సమావేశాలలో ప్రతిపాదించి వచ్చే సమావేశాలలో మాత్రమే శాసనంగా ఆమోదించగలరట. ట్రేడ్ యూనియన్‌ల పుస్తకాలను పరిశీలించే అధికారం రిజిస్ట్రార్లకు ఇస్తున్న బిల్లు కూడా దీనిలో వుంది.

రైళ్ళలో దొంగతనాలు చేస్తున్నవారిని, టిక్కెట్లు లేకుండా ప్రయాణాలు చేసేవారిని కఠినంగా శిక్షించడానికి ఉద్దేశించిన బిల్లు కూడా కొత్తవానిలో వుంది.

ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గం

8 మంది రాజీనామాలు

లక్నో, నవంబర్ 6—ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంలోని ఒక మంత్రి, అయిదుమంది ఉపమంత్రులు, ఒక పార్లమెంటరీ కార్యదర్శి కూడా రాజీనామా చేసినప్పటికీ, ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ పదవిపోయే అవకాశాలు కనిపించటం లేదు.

నేను "ఆంధ్రప్రభ" ప్రతినిధి అయినపుడు ..... [illegible]

అంతగా ఆత్మవిశ్వాసంలేని వ్యక్తి అయితే ఇంత మంది రాజీనామా చేసినందుకు విచలిత పుండేవాడేమో. మంత్రివర్గంలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయడానికి ఆయన పెద్దగా కృషి చేస్తున్నారు. తన పరిస్థితిని కుదుటపరుచుకొనడానికి ఇది అవకాశంగా ఆయన భావిస్తున్నారు.

అంతవరకు వెనుకబడివున్న డాక్టర్ సంపూర్ణానంద్‌ను ముఖ్యమంత్రి పండిట్ పంత్ కేంద్ర మంత్రివర్గంలో నియమించబడిన ఫలితంగా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిని స్వీకరించడానికి తిరిగి రాజకీయ రంగంలోనికి తీసికొని వచ్చినప్పుడు ఆయనకు అంతగా ప్రాబల్యంలేదు. ఇప్పుడు తన ప్రాబల్యాన్ని స్థిరపరుచుకోడానికి ఆయన ఈ అవకాశాన్ని ఉపయోగ తీసికొంటున్నారు. "మీరు ఢిల్లీకి వెళ్తున్నారుగదా, కాంగ్రెసు హైకమాండ్‌తో రాజీనామాలను గురించి చర్చింపరా?" అని ప్రశ్నించగా తనకై తాను ఆ సంగతి చర్చించబోనని హైకమాండ్ కోరితే ఆ సంగతి తనతో మాట్లాడవచ్చునని డాక్టర్ సంపూర్ణానంద్ అన్నాడు.

మరొక రాజీనామా

ఉత్తరప్రదేశ్ హరిజన సంక్షేమ శాఖ మంత్రి సింగల ప్రసాద్ తన రాజీనామా లేఖను నేడు ముఖ్యమంత్రికి పంపించారు. దీనితో రాజీనామా చేసినవారి సంఖ్య తొమ్మిదింటికి పెరిగింది.

ఆచార్య జుగల్‌కిశోర్ రాజీనామా చేసిన వెంటనే వీరందరూ కూడా రాజీనామాలు చేసిన సంగతి పాఠకులకు విదితమే.

తూర్పు గోదావరి జిల్లాలో మూడు మార్కెటింగ్ సొసైటీలు

హైదరాబాద్, నవంబర్ 6—తూర్పు గోదావరి జిల్లాలోని రాజోలు, అమలాపురం, కొత్తపేటలలో మూడు కో—ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలను ఏర్పాటు చేసే ప్రతిపాదనలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించింది. ఈ కొత్త సహకార సంఘాలకు షేర్లు, పెట్టుబడి వ్యయంగా అప్పు రూపంలో 15,000 రూపాయలను, సబ్సిడీగా 63,000 రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది. అప్పుగా యివ్వబడిన మొత్తంపై నూటికి 5¼ వంతుల చొప్పున వడ్డీ వసూలు చేయబడుతుంది. అత్యవసరపు ఖర్చుల నిమిత్తం మూడు సంఘాలకు ఒక్కొక్కదానికి 12,000 రూపాయల సొమ్ము మంజూరు చేయబడింది.

క్రీడాలోకం

బుచర్‌చే 95 పరుగులు

వెస్ట్‌ఇండీస్-నార్త్‌జోన్ క్రికెట్ పోటీలో

[illegible] నవంబర్ 7—[illegible] వెస్ట్ ఇండీస్ [illegible] క్రికెట్ పోటీలో [illegible] ఇన్నింగ్సులో [illegible] 308 పరుగులు చేసింది. [illegible] 95 పరుగులు చేసి ఔట్ కాలేదు.

గురువారం సాయంకాలం ఆట ముగిసేటప్పటికి స్కోర్లు : నార్త్‌జోన్ మొదటి ఇన్నింగ్స్—170.

వెస్ట్ ఇండీస్ : మొదటి ఇన్నింగ్స్—[illegible] వికెట్లు నష్టానికి 308 పరుగులు. (సి. హంటె 53 పరుగులు, జి. సోబర్స్ 49 పరుగులు, సి. స్మిత్ 45 పరుగులు చేశారు. బుచర్ 95 పరుగులు గాసంది నాటౌట్‌గా వీరు; గులాం మహమ్మద్ 83 పరుగులకు [illegible] వికెట్లు పడగొట్టారు.)

శ్రీ ఘులాం అహమ్మద్

నవంబర్ 14 వ తేదీనుంచి 16 వ తేదీవరకు అహమ్మదాబాద్‌లో జరిగే క్రికెట్ కంట్రోల్ బోర్డు ఎలెవెన్ టీముకు, వెస్ట్ ఇండీస్‌కు జరుగనున్న పోటీలో ప్రెసిడెంట్ టీమ్ నాయకునిగా శ్రీ ఘులాం అహమ్మద్ ఎన్నుకోబడినారు.

విశాఖ పోలార్ టీము గెలుపు

మద్రాసు ఫుట్‌బాల్ పోటీలో

మద్రాసు, నవంబర్ 7—నిన్న ఎగ్మోర్‌లో సెంట్రల్ స్పోర్ట్స్ సొసైటీ ఫుట్‌బాల్ టోర్నమెంటులో విశాఖపట్నం టీము పోలార్ స్పోర్ట్స్ స్థానిక యంగ్ ఫుట్‌బాల్ క్లబ్బును ఒక్క గోలు తేడాతో ఓడించింది.

విశాఖ సెంటర్ ఫార్వర్డ్ శ్రీ అప్పలరాజు ఆ ఒక్క గోలును కొట్టారు.

నాలుక చీల్చుకొన్న యోగి రామానంద

ఢిల్లీలో ప్రదర్శనం

న్యూఢిల్లీ, నవంబర్ 3—పశ్చిమ గోదావరిజిల్లా అలంపూరు గ్రామస్థులు ఇప్పుడు నాలుగు సంవత్సరముల వయస్సుగల శ్రీ రామానందయోగి ఇక్కడ ప్రదర్శనములందు గుండెనాపి ప్రేక్షకుల నాశ్చర్యచకితులను చేయుచుండిరి. వీరు ప్రధాని నెహ్రూ, తదితర ప్రముఖుల సమక్షంలో ప్రదర్శనములిచ్చారు. వీరు నాలుక పైనుండి క్రిందికి రెండుగా చీల్చుకొని. చావునుమట్టి నటుల నాలుక చీలికలను వెనుకకుమడ్చి గొంతుకలోనికి త్రోసి మాట్లాడుచున్నారు. గుండె ఆగినప్పుడు, దానికి ముందు వెనుక ఆ శబ్దములను టేపురికార్డింగ్ చేశారు. దీనిని ఢిల్లీలో వివిధ ప్రదర్శనములందు వినిపించుచున్నారు. 'భారత దేశము 1958' ఎగ్జిబిషను నందుకూడా ప్రదర్శనలిచ్చారు. రష్యన్ రాయబార కార్యాలయమునందును, భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ ఉద్యోగబృందపు క్లబ్‌నందును వీరు ప్రదర్శనలిచ్చి ప్రేక్షకులకు యోగవ్యాయామములను గురించి తెలుపుచున్నారు.

బొంబాయి, నవంబర్ 5—సౌత్‌జార్జియాలోని జోర్డాన్ రాయబారి శ్రీ అజ్మీ ఎస్.నుసైబీహీ నేడు విమానంలో ఆస్ట్రేలియానుంచి ఇక్కడకు వచ్చారు. ఆయన రేపు హాంగ్‌కాంగ్‌కు బయలుదేరి వెడుతారు.

యువజన కాంగ్రెస్ మహాసభలో గగ్గోలు

స్వతంత్ర సంస్థగా ఉండాలన్న ప్రతిపాదనపై చర్చల సందర్భంలో అల్లరి

బరోడా, నవంబర్ 6—అఖిల భారత యువజన కాంగ్రెస్ తృతీయ మహాసభ ముగింపు సమావేశంలో యువజన కాంగ్రెస్ అఖిల భారత కాంగ్రెస్‌కు శాఖగా ఇక వుండగూడదని, స్వతంత్ర సంస్థగా వుండాలని చేసిన ప్రతిపాదనపై చర్చ జరిగిన సందర్భంలో పెద్ద అల్లరి బయలుదేరింది.

యువజన కాంగ్రెస్ స్వతంత్ర సంస్థగా వుండాలనే ప్రతిపాదనను ఒక బీహార్ ప్రతినిధి సమర్థిస్తూ ప్రసంగిస్తుండగా ఒక వర్గంవారు అల్లరిచేసి ఆయన ప్రసంగం ఆపివేయడానికి ప్రయత్నించగా ఈ గోల బయలుదేరింది. బీహార్ ప్రతినిధి ఆ అల్లరిని లక్ష్యపెట్టక తన అభిప్రాయాన్ని వివరించడానికి తనకు హక్కు కలదని నొక్కి చెప్పగా, ఆయనను కొందరు కొట్టడానికి ప్రయత్నించారు. దీనితో గగ్గోలు, ముష్టి యుద్ధం ప్రారంభమైంది. పెద్ద గందరగోళం జరిగింది. కేకలు, అరుపుల మధ్య కొందరు ప్రతినిధులు సభామండపం నెదురుగడలను లాకి కొట్టడానికి సిద్ధమయ్యారు. ముష్టి యుద్ధం కొంచెంసేపు జరిగిన పిదప ప్రశాంతి ఏర్పడింది.

ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ ఆలీ యువజన కాంగ్రెస్‌కు నూతన నియమావళి వుండాలనే ప్రతిపాదనపై చర్చ ముగిసింది అని ప్రకటించడంలో వివాదం చెల్లారింది.

ఈ ప్రతిపాదనపై వోటింగు కూడా జరుగలేదు. యువజన కాంగ్రెస్ భావి నియమావళిని గురించిన విభిన్నాభిప్రాయాలు ఏ. ఐ. సి. సి. కి, కాంగ్రెస్ అధ్యక్షునికి పరిశీలనార్థం పంపవచ్చునని శ్రీ సాదిక్ ఆలీ అన్నారు.

ఈ మహాసభ లోగడ నియమించిన ఐదు కమిషన్లలో ఒకటి యువజన కాంగ్రెస్ స్వతంత్రంగా వుండాలనే ప్రతిపాదన చేసింది.

యువజన కాంగ్రెస్ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ యువజన శాఖగా కాక యువజన కాంగ్రెస్‌గా వ్యవహరించాలని కూడా ఈ కమిషన్ సూచించింది. యువజన కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి సరాసరిగా సభ్యులలో ఎన్నుకోవాలని కూడా సూచించింది. ప్రస్తుతం ఏ. ఐ. సి. సి. యువజన శాఖ ప్రధాన కార్యనిర్వాహకుణ్ణి, కాంగ్రెస్ ప్రెసిడెంట్ నియమిస్తున్నారు.

యువజన కాంగ్రెస్ కమిటీలు రాష్ట్రాని కొక్కొక్కటి వుండాలి గాని, ప్రస్తుతం కొన్ని రాష్ట్రాలలో వున్నట్లు ఒకటికి మించి వుండరాదని సూచించింది. ఒకే వ్యక్తికి యువజన కాంగ్రెస్ లోను, కాంగ్రెస్ సేవాదళ్ కాంగ్రెస్‌లో పదవి వుండరాదని సూచించింది.

ఈ ప్రతిపాదన చర్చకు వచ్చినప్పుడు నూతన నియమావళి వుండాలనే ప్రతిపాదన కమిషన్ నివేదికనుంచి తొలగించాలని ఒక సవరణ ప్రతిపాదించబడింది.

ఈ సవరణను ప్రతిపాదించినవారు, యువజన కాంగ్రెస్‌కు కాంగ్రెస్ నాయకులపై సంపూర్ణ విశ్వాసం వుండాలని, స్వతంత్ర సంస్థ నెలకొల్పాలని ఆలోచించరాదని అన్నారు.

యువజన కాంగ్రెస్ స్వతంత్ర సంస్థగా వుండాలనే ప్రతిపాదనపై ఒక రాజస్థాన్ ప్రతినిధి ప్రసంగించగా అల్లరి జరిగింది. కనుక ఆయన తన ప్రసంగం ముగిసియుండగానే కూర్చోవలసి వచ్చింది.

తర్వాత బీహార్ ప్రతినిధి ప్రసంగిస్తూ, ప్రధాని మంత్రి నెహ్రూ, ఈ మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీమతి ఇందిర గాంధి యువజన కాంగ్రెస్‌లో అందరు యువకులు చేరడానికి అవకాశ ముండాలన్నారు. కాని, ఈ యువజన కాంగ్రెస్‌లో యువకులు బాధ్యత గల పదవులను ఎన్నికలద్వారా పొందడానికి ఎన్నటికీ అవకాశంలేదు. ఇది హేతుబద్ధం కాదు గనుక యువజన కాంగ్రెస్‌కు ప్రత్యేక నియమావళి వుండాలని, కార్యవర్గాన్ని సాకు అందరూ ఎన్నుకోబడాలని అన్నారు. దనపై అల్లరి జరిగింది.

అధ్యక్షుడు శ్రీ సాదిక్ ఆలీ అల్లర్లు జరిగినందుకు విచారం ప్రకటిస్తూ ప్రతి సభ్యునికి తన అభిప్రాయాలు ప్రకటించే హక్కువున్నదని, ఇతరుల అభిప్రాయాలతో తాము ఏకీభవించకపోయినా, వినడం సభ్యు లందరి ప్రాథమిక ధర్మమని అన్నారు.

హైదరాబాద్‌లో ఎల్. ఎల్. బి. నవంబర్-సెప్టెంబర్ తరగతులు

హైదరాబాద్, నవంబర్ 6—ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు ఎల్. ఎల్. బి. (ప్రీవియస్). ఎల్. ఎల్. బి. (ఫైనల్) నవంబర్—సెప్టెంబర్ తరగతులు 1958—59 వ సంవత్సరంలో ప్రారంభించగలరని ప్రకటించారు. ఈ కోర్సులకు హాజరు కావడానికి [illegible] అర్హతలు గల అభ్యర్థులు ఆ [illegible] హాజరు కావలెను. నవంబర్ 20 వ తేదీలోగా హైదరాబాద్‌లోని లా కాలేజ్ ప్రిన్సిపాలు [illegible] గ్రీన్, [illegible] ..... పంపవలెను.

వండలూరు ఫ్యాక్టరీలో లాఠీ చార్జి

సమ్మె : వేతనాల సమ్మె ఫలితంగా

చెంగల్పట్టు, నవంబర్ 6—పోలీసుల లాఠీ చార్జిలో దెబ్బలు తిన్నట్టు చెప్పబడుతున్న ముగ్గురు స్టాండర్డ్ మోటార్స్ కంపెనీ కార్మికులు నేటి సాయంకాలం స్థానిక హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రికి తీసుకు రాబడ్డారు. పెరుమాళ్ అనే 40 సంవత్సరాల కార్మికుడు ఇన్‌పేషెంటుగా ఆస్పత్రిలో చేర్చుకోబడ్డాడు. సుబ్రహ్మణ్యం, కన్నయన్ అనే ఇద్దరు కార్మికులు ఔట్ పేషెంట్లుగా చేర్చుకోబడ్డారు.

బర్తరఫ్ చేయబడిన కార్మికులను తిరిగి చేర్చుకోవడం, బోనసు, సీనియారిటీ ప్రకారం ప్రమోషన్ మున్నగు వాంఛితాలు పూర్తికోసం కార్మికులు వైఠాయింపు సమ్మె చేశారని, వారు నిన్న రాత్రల్లా ఫ్యాక్టరీలోనే వున్నారని ఇక్కడికి చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

నేడు పుదయం ఫ్యాక్టరీ నిర్వాహకులు కార్మికులను ఫ్యాక్టరీనుంచి బయటికి వెళ్ళిపోవలసిందిగా కోరారు. కార్మికులు వినలేదు. నేడు సాయంకాలం పోలీసులు వచ్చి శాంతియుతంగా వెళ్ళిపోవలసిందని కార్మికులను కోరారు. పరిస్థితి విషమించడంవల్ల పోలీసులు లాఠీ చార్జి చేశారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్‌కు డాక్టర్ విజయగణపతి క్షతగాత్రులకు చికిత్స చేశారు. డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎ. డేనియల్ ఫ్యాక్టరీలో మకాంచేసి వున్నారు.

ఉదకమండలంలో ముడి ఫిల్ము ఫ్యాక్టరీ

మద్రాసు, నవంబర్ 5—7.5 కోట్ల రూపాయల ఖర్చుపై ముడి ఫోటోగ్రాఫిక్ ఫిల్ము తయారుచేసే ఫ్యాక్టరీని ఉదకమండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం విషయంలో తుది నిర్ణయం త్వరలోనే జరుగగలదని మద్రాసు ప్రభుత్వం హోంమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం నేడు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో పేర్కొన్నారు.

ఎస్.ఎఫ్. పంపులను అమర్చుకొని మీ ఫలసాయమును అధికపరచుకోండి.



S. F. మోనో బ్లాక్ పంపుసెట్లు

సుబ్బయ్య ఫౌండ్రి
పోస్ట్ 535. కోయంబత్తూరు. గ్రామ్స్: ఫౌండ్రి

రిప్రజెంటేటివ్ : ఎస్. జె. దాస్,
చంద్రగిరి, చిత్తూరు జిల్లా.

కండరముల అన్ని నొప్పులకు వాడండి
హక్స్‌లీవారి వింటోజెనో
నడుము నొప్పి, కీళ్లపోటు, తుంటి నొప్పి, వాతం, నాడీ జబ్బులు, గుండె జలుబులు వగైరాలకు రామబాణము

కెమిస్టు లందరివద్ద దొరకును.
దక్షిణ ఇండియాకు డిస్ట్రిబ్యూటర్లు:
దావా అండ్ కో.,
నైనియప్పనాయక్ వీధి, మద్రాసు.
హక్స్‌లీ & కో (ఇండియా) బొంబాయి—1.
బిడిల్ స్వాయర్ అండ్ కో., (ఇండియా) ప్రైవేట్ లి.,
నం. 20, అంగప్పనాయక్ వీధి, మద్రాసు.

"నీ పరీక్ష మార్కులు ఎన్నదగినంత ఎక్కువగా లేవు, కాంతా, కాని నీ బడి దుస్తులు, టినోపాల్ వల్ల ఎల్లప్పుడూ మెరిసే తెల్లగా వుంటున్నవి గనుక, నీవు ప్యాస్ చేయ బడ్డావు."



"టినోపాల్" జె.ఆర్. గెయిగీ, ఎస్.ఎ., బాసిల్, స్విట్జర్లాండ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.

నిర్మించిన వారు : సుహృద్ గెయిగీ ప్రైవేట్ లిమిటెడ్, వాడి వాడి, బరోడా.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు : సుహృద్ గెయిగీ ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్, పి.బి. బాక్స్ నం 965 బొంబాయి.
కొద్దిగా టినోపాల్ తెల్లబట్టలను అన్నిటినీ తెల్లగా చేయును.
SISTA'S-SG-44-TEL

ఈగలు

[illegible]

బేయర్ [illegible]

FLICK THE LEVER —and up goes the shutter so says Mr. WISEMAN about

STANDARD ELECTRICALLY OPERATED ROLLING SHUTTERS

THE STANDARD ROLLING SHUTTERS & ENGINEERING WORKS
OPP JAI HIND CINEMA NEXT TO BYCULLA GOODS YARD, BOMBAY 12
Tel 41624 Grams ROLSHUTTER

[illegible]
252/8, [illegible]

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for tender No. PC GM 740 WSP.1057B C of 58 for supply of 2054 Nos. Punches knock out straight shank for 1/8" dia Rivets as per SER Pneumatic Tool Diagram Cat. Page 29 Group A to IRS Specn No. M-13-49 temper E Carbon tool steel Carbon content .75 to .85%

[illegible] 28-11-58 [illegible] 1,000/- [illegible]

జనరల్ మేనేజరు.

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for tender No. PC GM 741 WSP.1058B C of 58 for supply of 2408 Nos. Chisel Cutting straight shank as per SER Pneumatic Tool Diagram cata. page 171 Group F to IRS Specn. No. M-23 Silico Manganese Steel or Makers specn.

[illegible] 1,000/—. [illegible] 28—11—58 [illegible] 3 [illegible]

జనరల్ మేనేజరు

రేడియో

(నవంబర్ 9, ఆదివారం)

విజయవాడ: 357.1 మీటర్లలో [illegible] 6-30 [illegible], 6-35 ప్రారంభం; 6-40 [illegible]; 7-0 (తె. వా); 7-15 [illegible]; 7-40 [illegible] (హైదరాబాదు నుండి రిలే); 8-0 [illegible]; 8-30 [illegible] (మద్రాసు నుండి రిలే); [illegible] 1-0 ఆకాశవాణి వాద్యగోష్ఠి [illegible]; 1-30 (ఠ); 1-40 [illegible]; 2-0 బాలవినోదం—పిల్లల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే); [illegible]; 6-0 ప్రాంతీయ వార్తలు; 6-05 [illegible]; 6-15 గ్రామస్థుల కార్యక్రమం—[illegible]; 7-0 [illegible]; 7-15 [illegible] (అనువాదం); 7-30 [illegible]; 7-40 (ఇంగ్లీ. వా); 8-30 ఢిల్లీ నుండి రిలే; 8-40 (ఠ); 9-0 (ఆం. వా); 9-15 [illegible]; 9-30 [illegible]; 10-0 [illegible] (మద్రాసు నుండి రిలే); 10-0 (ఇంగ్లీ. ఠ); 10-30 వాతావరణ సూచన, [illegible].

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో [illegible] 7-30 ఎస్. బాలచందర్: వీణ, [illegible] ఎస్. రామస్వామి మృదంగం, తిరువిల్వా మల ఎస్. [illegible] అయ్యర్: ఘటం; మధ్యాహ్నం: 1-0 ఆటవిడుపు - పిల్లల కార్యక్రమం; 1-40 (హిం. వా); 1-30 (ఠ); 2-10 ఆకాశవాణి [illegible]; 2-30 [illegible]; 3-0 [illegible]; 3-30 సంగీత సమ్మేళనం — 'లలిత సంగీతం'; సాయంత్రం: [illegible] 8-30 [illegible]; 9-15 [illegible]; 9-30 [illegible]; 10-5 (ఠ); 10-30 వాతావరణ సూచన; [illegible].

మద్రాసు (బి): 211.[illegible] మీటర్లలో [illegible] 7-0 (తె. వా); 7-15 [illegible]; 8-0 (ఆం. వా); 8-30 [illegible]; మధ్యాహ్నం: 1-0 ఆకాశవాణి వాద్యగోష్ఠి; 1-30 (ఆం. వా): 1-40 (ఠ); 1-50 (తె. వా); 2-0 [illegible]; సాయంత్రం: 5-30 (ఠ); 5-50 [illegible]; [illegible] 6-0 (ఆం. వా); 6-15 (ఠ); 7-0 (తె. వా); 7-15 [illegible] 7-45 [illegible]: 8-30 ఢిల్లీ నుండి రిలే (ఆం); 8-45 క్లారినెట్: [illegible]; 9-0 [illegible]; 9-15 (సూ. ఠ, ఆం); 9-25 (ఠ); 9-30 [illegible]; 10-0 [illegible]; 10-15 (ఠ); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ): 405.4 మీ. [illegible] 6-30 (ఠ); 6-35 కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే); 7-15 [illegible]; 7-40 [illegible] (జానియర్లకు); 8-15 (హిం. వా); 8-45 పిల్లలకు [illegible]; 9-0 పిల్లల కార్యక్రమం (ఉ); మధ్యాహ్నం: 12-30 (ఠ); 2-0 (ఠ); 2-10 (ఉ. వా); 3-0 వాతావరణ [illegible]; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 [illegible]; 7-15 (ఠ); 8-30 (ఢిల్లీ నుండి రిలే); 8-45 [illegible]; 9-15 (ఉ. వా); 9-30 (ఇంగ్లీ. ఠ, ఆం); 1[illegible]-0 శంకర్, రాయన్న: పిటార్, క్లారినెట్; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ. [illegible] 7-0 (తె. వా), 8-0 (ఆం. వా); 8-30 [illegible]-సంస్కృత కార్యక్రమం (మద్రాసు నుండి రిలే); 9-0 (ఇంగ్లీ. ఠ); మధ్యాహ్నం: 1-0 ఆకాశవాణి వాద్యబృందం; 1-30 (ఠ); 1-50 (తె. వా); 2-0 బాలవినోదం కార్యక్రమం; 3-0 [illegible] సూచన; 3-30 లలిత సంగీతం (మద్రాసు నుండి రిలే), సాయంత్రం: 6-00 ప్రాంతీయ వార్తలు; 6-15 విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 విజయవాడ వలె; 7-30 (ఠ); 8-0 (ఇంగ్లీ. ఠ); 9-0 (ఆం. వా); 9-15 (ఇంగ్లీ. ఠ); 9-30 లలిత సంగీతం (మద్రాసు నుండి రిలే); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రణాళిక కార్యక్రమాలలో చిన్న నీటి వసతులకు అత్యధిక ప్రాధాన్యం

—ప్రధాని నెహ్రూ ఉద్బోధ

[illegible], [illegible] 6—

పంచవర్ష ప్రణాళిక కార్యక్రమాలలో ప్రాధాన్యాన్ని పెద్ద ప్రాజెక్టుల నుంచి చిన్న ప్రాజెక్టులకు ఇవ్వడం అవసరమని, ఎరువు **లాలుబడిని వృద్ధి చేయడంతోపాటు, సాగుఅయ్యే ప్రాంతం విస్తీర్ణాన్ని కూడా వృద్ధి చేయవలెనని** ప్రధాని నెహ్రూ హెచ్చరించారు.

"ఇండియా—1958" ప్రదర్శనంలోని కేరళ ప్రభుత్వం పెవిలియన్‌లో జరిగిన ఉత్సవం సందర్భంలో ప్రధాని నెహ్రూ [illegible] విధంగా అన్నారు.

కేరళ ప్రభుత్వం ఇరిగేషన్ శాఖామంత్రి [illegible] కేరళలోని నీటి వనరులను గురించి ఒక మాస్టర్ ప్లాన్ నివేదికను ప్రధాని మంత్రికి సమర్పించారు.

కేరళ మంత్రి వి. ఆర్. కృష్ణయ్యర్ స్వాగతోపన్యాసానికి ప్రధాని నెహ్రూ సమాధానం చెబుతూ, పెద్ద పెద్ద స్కీములపై కొంతకాలంగా ఎక్కువ కేంద్రీకరణ జరుగుతున్నదని, బహుశా భాక్రా నంగల్ ప్రాజెక్టులో ఇది ప్రారంభమైనదని తాను భావిస్తున్నానని అన్నారు. అప్పుడు విశేషంగా లాభించే పెద్ద ప్రాజెక్టులను మాత్రమే నిర్మించాలని భావించబడిందని అన్నారు.

ఇప్పుడు ఈ దృష్టిని మార్చుకొనవలెనని చెబుతూ, వేలాది చిన్న రకం ప్రాజెక్టులను దేశం మొత్తంలో అమలు జరపడం అత్యవసరమని, ఈ విధానాన్ని అనుసరించాలని ప్రధాని నెహ్రూ అన్నారు.

"ఇండియా — 1958" ప్రదర్శనంలోని దేశ రక్షణశాఖ పెవిలియన్‌లో చిన్న గ్రామాలకు నీటి సరఫరా కార్యక్రమాలను సంబంధించిన చిత్రాన్ని గురించి విన్నప్పటికీ, ఇలాంటి చిన్న చిన్న నీటి వనరులు ఉండేటట్లు ప్రతి గ్రామంలోను ఏర్పాటు చేయవలెనని అన్నారు.

దేశం మొత్తంలో ఆహారోత్పత్తిని వృద్ధి చేయడానికి అవకాశం కలిగిన్చి, [illegible] దేశం సందర్భం లేదని, ఫలసాయాన్ని అభివృద్ధి చేయాలన్న అభిప్రాయమే [illegible] అందుకు రాబోయే సాగుచేయడం ఎక్కువ భూమిని పరిణామం పెరగాలని [illegible] అయన అన్నారు.

ఇండియాలో ప్రతి ఎకరానికి [illegible] ఫలసాయం చాలా తక్కువని, ఫలసాయాన్ని వృద్ధి చేయడానికి అవకాశం కలదన్న భావం చాలా ఆశను కలిగిస్తున్నదని కూడా ఆయన అన్నారు. ప్రతి ఎకరానికి ఫలసాయాన్ని కనీసం సుమారు 5 రెంతులు హెచ్చించగలిగినా విశేషంగా అధికోత్పత్తికి అవకాశం కలదని కూడా ఆయన అన్నారు.

కేరళలో విశేషంగా భూమి, అంతకుమించి నీటి వనరులకు అవకాశం ఉన్నదని, అభివృద్ధి గాంచడానికి అవసరమైన అన్ని హంగులు దానికి కలవని, అది తప్పక వృద్ధిగాంచగలదని తాను విశ్వసిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

దేశంలో ఆహార పదార్థాల కొరతను గురించి కేరళ మంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ ప్రసావిస్తూ, ధైర్యోత్సాహాలతో సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తే, దానిని పరిష్కరించవచ్చునని కూడా ఆయన అన్నారు. ఈ దృష్టితోనే మాస్టర్ ప్లాన్‌ను తయారు చేయవలసిందిగా ఇంజనీరులను కేరళ ప్రభుత్వం కోరిందని, దానికై ఖర్చు పెట్టిన మొత్తం మంచి పనికై ఖర్చు చేసిందే కాగలదని అన్నారు.

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం

మహబూబ్‌నగర్ జిల్లా ముందంజ

హైదరాబాద్, నవంబర్ 5—ఆంధ్రప్రదేశ్‌లో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమంలో మహబూబ్‌నగర్ జిల్లా అగ్రస్థానం వహిస్తున్నది. ఆ జిల్లాలో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం ద్వారా ప్రతి నెల సగటున 12,000 రూపాయల సొమ్ము వసూలు చేయబడుతున్నది. పెద్ద ఎత్తున ఈ ఉద్యమం కొనసాగించడానికి ఏర్పాట్లు చేయబడుతున్నవి. ఈ జిల్లాలో 250కుపైగా సేవింగ్స్ దళాలు పనిచేస్తున్నవి. 1958 అక్టోబర్ వరకు 8 లక్షల రూపాయల సొమ్ము వసూలు చేయబడింది.

ఈ జిల్లాలో పోలీసులు స్వయంగా ప్రతినెల 2,600 రూపాయల మేరకు విరాళాలు ఇస్తున్నారు. పోలీస్ సూపరింటెండెంటు శ్రీ జి. ఇరపి ఈ ఉద్యమంలో శ్రద్ధవహించి సేవింగ్స్ దళాలను ఏర్పాటుచేయడంలో తోడ్పడినారు.

ఉస్మానియా యూనివర్సిటీ

హైదరాబాద్, నవంబర్ 5—ఉస్మానియా యూనివర్సిటీ ఎకడమిక్ కౌన్సిల్ నవంబరు [illegible] తేదీన ఇక్కడ సమావేశమైనప్పుడు అనేక ఇతర విషయాలతోపాటు కాలేజీలకు ఆదివారాలు సెలవు రోజులు, పరీక్ష రోజులుకాక, 180 పని రోజులు నిర్ణయిస్తూ యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ చేసిన ప్రతిపాదనను గురించి కూడా చర్చలు జరుపుతారు.

కౌన్సిల్‌వారు గత ఏడాది ఫిబ్రవరిలో, సమావేశమై పరీక్ష రోజులలో సహా 180 పని రోజులను నిర్ణయించారు. కాని యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్‌వారు [illegible] నిర్ణయం చేశారు.

ఉస్మానియా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ [illegible]

గుంటూరు జిల్లాలో అభివృద్ధి బ్లాకులు

హైదరాబాద్, నవంబర్ 5—గుంటూరు జిల్లాను 35 అభివృద్ధి బ్లాకులుగా విభజించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించింది. ఉన్నటి మద్దిపాడు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బ్లాకు అమ్మనబ్రోలు 2 వ దశ బ్లాకు—యూ రెంటినీ కలిపి 4 బ్లాకులుగా చేశారు. యూ మార్చి 1—4—1958 తేదీని అమలులోకి వస్తుంది. అప్పటికి మద్దిపాడు బ్లాకు రెండవ దశలో ప్రవేశిస్తుంది.

పారిశ్రామిక వివాదాలు

హైదరాబాద్, నవంబర్ 5—హైదరాబాద్ [illegible]

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ

ప్రస్తుతానికి లేదని

శ్రీ సంజీవరెడ్డిగారి స్పష్టీకరణ

హైదరాబాద్, నవంబర్ 6—[illegible] ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు తన నివాసంలో [illegible] హరిజనశాసన సభ్యులతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ ప్రస్తుతం లేదని తెలిపారు.

పి. ఐ. సి. సి. సమావేశం హైదరాబాదులో జరిగిన సందర్భంలో కాంగ్రెస్ అధిష్ఠానవర్గం వారు శ్రీ సంజీవరెడ్డిగారితో జరిపిన చర్చల ఫలితంగా ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం విస్తరణ విస్తరింపబడుతుందనే వదంతులు దీనితో అంతం పొందినవని భావించబడుతున్నది.

తెలంగాణా హరిజన శాసన సభ్యులు [illegible] శాఖా మంత్రి పండిట్ గోవిందవల్లభ పంత్, రైల్వేశాఖా మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్, వాణిజ్య పరిశ్రమ శాఖల మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేబర్ గార్లను కలుసుకుని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో తమకు తగు ప్రాతినిధ్యం [illegible] కోరారు.

అంతటితో ఈ విషయాన్ని [illegible] కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సభ్యులకు, [illegible] అంతులు పంపారు.

నేడు శ్రీ సంజీవరెడ్డిగారిని కలుసుకున్నప్పుడు తమ వర్గానికి తగినంత ప్రాతినిధ్యం లేదని తెలియజేశారు. రెండు సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు శ్రీ రెడ్డిగారు హామీని వారు జ్ఞప్తిచేశారు. ఆంధ్ర ప్రాంతం నుంచి ఒక్క హరిజన మంత్రి [illegible] తెలంగాణా హరిజనులనుండి [illegible] డిప్యూటీ మంత్రిగా [illegible]

శ్రీ రెడ్డిగారు వారి మాటలను [illegible] సానుభూతితో విని, మంత్రివర్గం విస్తరించ బడేటప్పుడు ఈ విషయం గురించి ఆలోచించగలనని అన్నారు. కాని, ఇప్పుడు అలాంటి ప్రతిపాదనే లేదన్నారు.

17 మంది సభ్యులు గల రాయబారం [illegible] శ్రీ జ. వి. ముత్యాలరావ్ నాయకత్వం వహించారు.

ఎక్స్‌ప్రెస్ గ్రూపు పత్రికల వివాదం పరిష్కారం

మద్రాసు, నవంబర్ 7—ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్స్ (ప్రైవేట్) లిమిటెడ్ యాజమాన్యమును, ఆ పత్రికల కార్యాలయంలో పని చేస్తున్న కార్మికుల, వర్కింగ్ జర్నలిస్టుల [illegible] ఒడంబడిక జరిగింది.

ఈ వివాదాన్ని పరిష్కరించడానికై ప్రస్తుతం కార్మికశాఖను నిర్వహిస్తున్న మద్రాసు హోంశాఖామంత్రి శ్రీ యం. భక్తవత్సలంగారు కృషి చేస్తున్న సంగతి పాఠకులకు విదితమే. ఈ ఒడంబడిక ఫలితంగా మద్రాసులోని తమ పత్రికలను ఈ నెలాఖరునుంచి నిలిపివేయగలమని [illegible] యజమానులు జారీ చేసిన నోటీసు [illegible] రించుకున్నారు.

పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఇన్‌స్టిట్యూట్

హైదరాబాద్, నవంబర్ 5—న్యూఢిల్లీలో భగవాన్ దాస్‌రోడ్డులో గల ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అనే సంస్థవారు విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు, ప్రభుత్వోద్యోగులు, విదేశాలలో ఉన్నత విద్యాభ్యాసం, ప్రత్యేక శిక్షణ పొందడానికి [illegible] కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ సంస్థ స్వపరిపాలనాధికారం గలసంస్థ. ఈ [illegible] పరిపాలనా నిర్వహణలో వివిధ విషయాలను గురించి పరిశోధనను ప్రోత్సహించడం. [illegible] సభ్యులకు, సంస్థ తరఫున ప్రకటించే పత్రిక, వార్తాలేఖ, గ్రంథాలయ సౌకర్యము, ఇతర సమాచారము, సలహాలు ఉచితంగా ఏర్పాటు చేస్తుంది. ఈ సంస్థ తరఫున పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పాఠశాల కూడా వుంది. [illegible] డిప్లొమా యిస్తారు.

గుంటూరు జిల్లాలో మార్కెట్ల చట్టం అమలు

హైదరాబాద్, నవంబర్ 6—మద్రాసు వాణిజ్యపు పంటల మార్కెట్ల చట్టం నేటి గుంటూరు మార్కెట్ కమిటీ వారు [illegible] [illegible] 1958 నవంబర్ 1 వ తేదీనుంచి [illegible] ప్రభుత్వం [illegible]

మార్కెట్ ధరలు

[illegible] రేటు

[illegible] నవంబర్ 7—

	రు. అ. పై.
[illegible]	75 8-0
[illegible]	112 10-0
[illegible]	110- 8-0
[illegible] 100 [illegible]	100- 8-0
[illegible]	1-10-0

వేరుసెనగ గింజలు

(531 [illegible]) [illegible] 170

[illegible] 25/-

[illegible]

3% [illegible] (ఇన్నతోపాటు) 330.00

[illegible] 330.00

కొబ్బరినూనె 37½ [illegible]

[illegible]	40.50
[illegible]	39.50

పంచదార

(పెర్రీ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా) (2 క్విం)

[illegible] రు. 107.00

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబర్ 7—

	రు. న.పై.
వెండి 100 తులాలు రెడీ	183 75
" " " ఫార్వర్డ్	184 25
[illegible] బంగారం రెడీ	112 50
[illegible]	73 75

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 7—

	రు. అ. పై.
వెండి 100 తులాలు రెడీ	186-12-0
[illegible] 100 [illegible] ఫార్వర్డ్	187-12-0
[illegible] రెడీ	110-15-0
[illegible] ఫార్వర్డ్	110-15 6
[illegible]	72-8-0

న్యూయార్క్ పత్తి (డిసెంబర్)

న్యూయార్క్, నవంబర్ 6—

[illegible]	36.30
[illegible]	36 29

1958 నవంబర్ 8, శనివారం

విలంబినామ సంవత్సర ఆశ్వయుజ బహుళ ద్వాదశి

[illegible] 10-48 [illegible]

[illegible] 12-9 [illegible]

[illegible] 41 నుండి 9-7 [illegible]

[illegible]

రాజమండ్రిలో గోష్ఠి ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 3—రాజమండ్రిలో [illegible] గోష్ఠిలో ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల చట్టం గురించి [illegible]

ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల ప్రచార సమితి కన్వీనర్ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, (ఎం. ఎల్. ఏ.) గారు ఒక ప్రకటన చేస్తూ, భూసంస్కరణలపై భిన్నాభిప్రాయాలుకలవారు గోష్ఠిలో పాల్గొనవచ్చునని తెలియజేశారు.

తెలంగాణా ప్రాంతంలో ప్రస్తుతం అమలులో ఉన్న హైదరాబాద్ భూసంస్కరణల చట్టాన్ని అవసరమైన మార్పులతో ఆంధ్ర ప్రాంతానికి విస్తరింపజేయడానికి ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి సమితి ఏర్పాటు అయిందని ఆయన తెలిపారు.



HEWLETT'S MIXTURE

[illegible]



[illegible] హాయిని కలిగిస్తుంది. అది అతి మృదువుగా, అత్యంత పరిమళ భరితంగా, [illegible] ఉంటుంది.

క్యూటికూరా టాల్కం పౌడర్

CUTICURA TALCUM POWDER

[illegible] క్యూటికూరా టాల్కమ్ పౌడర్‌ను వాడండి. ఇది వేసవికాలంలో ఎంతో మేలుచేస్తుంది. [illegible] ఉష్ణం బయలుదేరదు.

558

ఆలపు వినికిడి



[illegible]

నోవక్ H.I.F.I.

[illegible]

MODEL 684T Hi-Fi
Rs. 550/-

NOVAK

[illegible] రేడియో

[illegible] 13.4 నుండి 572 మీటర్ల 4 [illegible] 9¼" [illegible] 80 [illegible] 22" × 14" × 9¼" [illegible]

[illegible] ప్రైవేట్ లిమిటెడ్, [illegible], బొంబాయి-10.

[illegible]

ఓరియంటల్ రేడియో (మద్రాసు) ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు.

31, [illegible] రోడ్డు, మద్రాసు—2.

[illegible]

ఏ యితర షేవింగ్ క్రీమ్ కంటె పామొలివ్‌నే చాలామంది ఉన్నతి పొందేవారు వాడతారు



లేదర్ లేక బ్రష్‌లెస్ — ఏక దానిని ఎన్నుకోండి
పామొలివ్ శ్రేష్ఠతకు గుర్తు!

PLBS/8/2

ఇంక్ అనకండి-క్వింక్ అని అడగండి

[illegible]

పారీ అండ్ కంపెనీ లిమిటెడ్ [illegible] మద్రాసు-1.

సరసమైన ధరలకు శ్రేష్ఠమైన సరుకులు
వివిధమైన వస్తువులు మీరు కొనుక్కొనుటకు
అనువుగ ఉన్నది

[illegible]

Lilliput

82 [illegible] హైరోడ్డు, మద్రాసు.

FOR SHELTER & SAFETY
DUCK TARPAULINS
100% WATER PROOF

Phone: 30932 Grams: "VELTHAKKER"
DWARKADAS VELJI TALPATRIWALA
P. B. No. 3099. 36, ESSAJI STREET, BOMBAY-3.

దక్షిణ స్టేట్లకు రిప్రజెంటేటివ్: సి. ఎం. ఆర్. నాయుడు,
21, [illegible] నాయక్ వీధి, మద్రాసు-3.

అది చాలా విశదంగా కనిపిస్తుంది... రిన్సో బట్టలను అతి తెల్లగా ఉతుకును

అద్భుతమైన సబ్బు పొడి ఉతుకుటలో మీ శ్రమను తగ్గించునట్టిది!

రిన్సోతో ఉతుకబడిన బట్టలు స్వచ్ఛమైన తెల్లగా నుండును .. రిన్సో యొక్క గుణవంతమైన నురగ [illegible] మురికిని సహితము తొలగించివేయును. బాదక్కర్లేదు గట్టిగా రుద్దక్కర్లేదు! తెల్ల బట్టలు అతి తెల్లగా నుండును. రంగు బట్టలు అతి కాంతిగా నుండును.... కుటుంబమందరి బట్టలన్నిటిపీ, దుప్పట్లు, చీరెలనుంచి చేతిరుమాలిదా వరకూ, ఉతుకుటకు రిన్సో దివ్యమైనది!

R. 21-X32 TL

[illegible]

Printed and Published by A Ramaswami Iyer B.A. B.L. at the "Indian Express Press" [illegible] Mount Road, Madras
Editor: Narla Venkateswara Rao.

Regd. No. M. 4475.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 20 — సంచిక: 45
8 పేజీలు: వెల 13 నయాపైసలు
మద్రాసు: ఆదివారం
9-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

808216

ప్రధాని నెహ్రూ శ్రేణి

క్రొత్తఢిల్లీ, నవంబరు 7—ప్రధాని నెహ్రూ నేడు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఒక విలేకరి ప్రశ్నకు సమాధానమిస్తూ ... తను అగ్రశ్రేణికి చెందినవాణ్ణి కాను ... శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో ఇటీవల జరిపిన చర్చలపై నెహ్రూ వ్యాఖ్య ... "అలాంటి మహా మేధావులు ప్రభుత్వానికి వెలుపల వుండి ..." ... అలాంటి మహా మేధావి కానివ నెహ్రూ ... నావంటి ...

వరద పీడిత ప్రాంతాలకుగాను కేంద్రంనుంచి ఆర్థిక సహాయం

రాష్ట్ర ప్రభుత్వం కోరనున్నట్టు రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారి ప్రకటన

విశాఖ, శ్రీకాకుళం జిల్లాల వరద బాధితులకు ప్రభుత్వ సహాయక కార్యక్రమాల వివరాలు

హైదరాబాద్, నవంబర్ 8—

రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నేడిక్కడ మాట్లాడుతూ రాష్ట్రంలోని వరదపీడిత ప్రాంతాలకు సౌకర్యాలు కలిగించడానికి, ఇరిగేషన్ వనరులకు మరమ్మతులు చేయడానికిగాను కేంద్రంనుంచి ఆర్థికసహాయాన్ని కోరడానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నించగలదని సూచించారు.

కేంద్రంనుంచి ఎంత మొత్తాన్ని సహాయంగా కోరాలనేది నవంబరు 15 వ తేదీన జరగనున్న మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించబడునని, అప్పటికి వరదలవల్ల రాష్ట్రంలో ఎంతగా నష్టం సంభవించిందీ పూర్తి వివరాలు తెలియగలవని కూడా శ్రీ వెంకటరావుగారు అన్నారు.

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో మైనర్ ఇరిగేషన్‌లకు పడిన గండ్లు మరమ్మతు చేయడానికి కనీసం 150 లక్షల రూపాయలు కావాలని అంచనా వేస్తున్నారని చెప్పారు. పాతే, జాతీయ రహదార్లు, రాష్ట్ర రహదార్లు, జిల్లా బోర్డు రోడ్లకు ఏర్పడిన నష్టం ... లక్షల రూపాయలు ... నాగావళి, వంశధార, ... నదులకు గండ్లు పడిన వన్నారు.

వరద పీడిత ప్రాంతాల్లోని ... ఇస్తున్నామని, అప్పు బకాయిలు ... వాయిదా వేయాలనే ఉద్దేశ్యం కలదని కూడా రెవిన్యూ మంత్రి అన్నారు. పాత అప్పులు, బకాయిలు సంగతి ఎలా వున్నప్పటికీ రైతులకు కొత్తగా అప్పులు ఇవ్వగలరని కూడా ఆయన చెప్పారు.

వరదబాధితులకు సహాయం

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలోని వరద పీడిత ప్రాంతాలలో పర్యటించి వచ్చిన శ్రీ వెంకటరావుగారు వరద బాధితుల సహాయార్థం ప్రభుత్వం, సాంఘిక సంస్థలు చేసిన పెక్కు ఏర్పాట్లను వివరించారు.

వరద బాధితుల సహాయానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు విశాఖపట్నం జిల్లాకు రెండు లక్షలు, శ్రీకాకుళం జిల్లాకు లక్ష రూపాయలు మంజూరు చేసింది. అవసరమైతే ఇంతకు మించిన మొత్తాలను ఖర్చు చేయడానికి కూడా ఆ జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. గృహాలు కొంతవరకు లేదా కొంతవరకు దెబ్బ తిన్నవారికి ఒక్కొక్కరికి 30 రూపాయలు మించకుండా దుస్తులు, వాసాలు, వస్తుగాలు వగైరాలు ఉచితంగాను ఇవ్వాలని ఉత్తరు వేసింది. ... కేంద్రాలకు తెచ్చి, బాధితులకు సహాయంగా పంచుతారు. పనిముట్లు కోల్పోయినవారికి ఉచి తంగా పనిముట్లు ఇస్తారు. పశుగ్రాసం కొను డానికి అప్పులు కూడా మంజూరు చేస్తారు.

వరదలవల్ల 400 మేజరు, 4,400 మైనర్ ఇరిగేషను వనరులు దెబ్బతినిపోయినవని, మేజర్ ఇరిగేషనులకు మరమ్మతులకు గాను అనకాపల్లిలో ఒకటి, శ్రీకాకుళంలో మరొకటి మొత్తం రెండు స్పెషల్ డివిజనులు పని చేస్తున్నవని కూడా శ్రీ వెంకటరావుగారు అన్నారు. ఈ మరమ్మతులకు అంచనాలు ప్రస్తుతం సిద్ధ మౌతున్నవని చెప్పారు.

మైనర్ ఇరిగేషనులకు సంబంధించినంతవరకు ప్రస్తుతం ఏర్పాటాలం తోనే గండ్లు ... పూర్తిగా కట్టి వేయాలనే నిర్ణయం జరిగింది. ప్రత్యేక సిబ్బం దినికూడా మంజూరు చేశారు. గండ్లు పడిన చెరువులలో ఇంకావున్న నీటిని పొలాలకు వినియోగించుకొనడానికి వీలుగా అడ్డు కట్టలు వెంటనే వేయించాలని కూడా జిల్లా కలెక్టర్లకు ప్రత్యేకంగా ఆదేశించారు. ఆయకట్టుదారులు, స్థానిక పంచాయతీలలోని తమ ప్రాంతాలలోని మరమ్మతులు చేయించుకొనడానికి సిద్ధపడితే, వారికి ముందుగా అవకాశాలు ఇస్తారు.

రెండవ పంటకు హెచ్చుగా నీటి వసతి ... ప్రతిపాదనను కూడా ప్రభుత్వం పరిశీలించగలదని రెవిన్యూ మంత్రి చెప్పారు.

వరదలవల్ల కొంతవరకు లేదా పూర్తిగాను దెబ్బ తినిపోయిన ఇండ్లు 18,279 కలవని అంచనా వేస్తున్నారు.

భూకమీటాలు ... భూముల సమస్య తీవ్రమైనదిగా వుందని కూడా రెవిన్యూ మంత్రి చెప్పారు. మొత్తం అయిదువేల ఎకరాలలో ఇసుక మేటలు వేసినట్లు తెలుస్తున్నదని, దీనివల్ల నష్టపడినవారికి ఎంత త్వరితంగా, ఎలా సహాయపడాలనేది అధికారులు ఆలోచిస్తున్నారని కూడా రెవిన్యూ మంత్రి వివరించారు.

విశాఖపట్నం, అనకాపల్లిలో ప్రేమ సమాజం వారు, శ్రీకాకుళంలో సాంఘిక సేవా సమితివారు వరద బాధితులకు చేసిన సహాయాన్ని రెవిన్యూ మంత్రి ప్రశంసించారు. ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థులు, ఉపాధ్యాయులు వగైరాలు విరాళాల ద్వారా వరద బాధితులకు సహాయపడినట్లు చెప్పినారు. ఇలాంటి విరాళాలవల్ల లభించిన సొమ్ముతో బాధితులకు భోజన వసతులు, విస్తారంగా వస్త్రాలు పంపిణీ జరిగింది.

చౌకడిపోల ఏర్పాటు

విశాఖపట్నం జిల్లాలోని యలమంచిలి, అనకాపల్లి తాలూకాలలో బియ్యం ధరలు పెరిగి

(మిగతా 2 వ పేజీలో)

యు. పి. ప్రభుత్వం వ్యవహారాల

లోలోపలి విభేదాలే కారణమని ప్రధాని నెహ్రూ వ్యాఖ్య

క్రొత్తఢిల్లీ, నవంబర్ 7—ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలపై వ్యాఖ్య చేయుమని కోరగా, ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలను గురించి ప్రత్యేకంగా తన కేమీ ఆందోళన లేదు. అక్కడి చిక్కులు పూర్తిగా కాంగ్రెస్ కు సంబంధించినవికావని తను భావిస్తున్నానని, అవి లోపల కుతకుతలాడే అభిప్రాయభేదాలని, అవి ఇటీవలి సమావేశాలలో బయటపడ్డాయని అనుకుంటున్నానని అన్నారు.

"గడచిన ఒకటి రెండు రోజుల పత్రికలలో చదివినది తప్ప నాకేమీ ఎగా తెలియదు. లోలోపల అభిప్రాయ భేదాలున్నా నాకు తెలుసు అవే ఇవి. వాటిని గురించి నాకేమీ ఆందోళన లేదు" అని ఆయన అన్నారు.

ప్రశ్న: ప్రభుత్వ దృష్టిలో కనిపిస్తున్న పరిణామమా ? గర్వించవడగం.

ప్రధాని: ఈ రెండింటి ... పెక్కు ఆంతరంగికాలున్నా యనుకుంటాను. కాంగ్రెస్ సంస్థకు సంబంధించిన ... మంత్రి స్వాతంత్ర్యాన్ని గురించి ఒక ముఖ్యమంత్రికి, శ్రీ జుగల్ కిశోరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను నేను చూసాను. అలాంటి విషయాలలో కచ్చితమైన నిబంధనలను ఏర్పాటు చేయలేము. పైగా సంస్థకు సంబంధించిన వ్యవహారాలలో కాంగ్రెస్‌లో సంపూర్ణ స్వాతంత్ర్యంవుంది. కాని, సంస్థకు సంబంధించిన వ్యవహారాలలో మంత్రులు ముఖ్యమంత్రికి ప్రతికూల మార్గంలో ప్రవర్తించడం హాస్యాస్పదమవుతుంది. కలిసికట్టుతనం వుండడం పార్లమెంటరీ పద్ధతి ప్రభుత్వానికి పునాది ప్రాయంగల మంత్రివర్గం ఏర్పడడం, మూలస్తంభం ముఖ్యమంత్రితో లేక ఏ ఒక మంత్రి ముఖ్యమంత్రితో సహకరించలేనప్పుడు ముఖ్యమంత్రి కార్యం వదిలి వెళ్ళడం కష్టం. ముఖ్యమంత్రి నైనా పైనో ఆ మంత్రైనా వైదొలగాలి"

ప్రభుత్వ నిర్వహణకు అగ్ర నాయకుల అవసరం

జయప్రకాశ్ విమర్శకు నెహ్రూ సమాధానం

క్రొత్తఢిల్లీ, నవంబర్ 7—

ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సలహా మేరకు తను పదవిని పరిత్యజించడానికి గాని, పరిపాలన నిర్వహణకు ద్వితీయ ప్రాధాన్య నివ్వాలనే ఈ సోషలిస్ట్ నాయకుని దృక్పథంతో ఏకీభవించడానికిగాని సిద్ధంగా లేనని స్పష్టంగా అన్నారు. స్వాతంత్ర్యసంసిద్ధికి ముందు రోజులలో అయితే అలాటి దృక్పథానికి కొంత అర్థం వుండేదేమో కాని. ఇప్పటి భారతదేశ అంతరంగ, బహిరంగ బాధ్యతల దృష్ట్యా ఆ దృక్పథం సంగతమైందేమీ కాదని అన్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అమలులోను, ఆహార సమస్య పరిష్కారంలోను ఇతర రాజకీయ పక్షాల సహకారం అభిలషణీయమేయినా, ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్టీ లేని ప్రభుత్వం వుండడం సాధ్యం కాదని ప్రధాని నెహ్రూ అన్నారు.

అగ్ర నాయకులు పదవులను పరిత్యజించి జాతీయ పునర్నిర్మాణానికి ప్రజాభిప్రాయాన్ని సహకారాన్ని సమీకరించాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చేసిన సూచనను ప్రధాని తోసివేస్తూ పరిహాసంగా ఇలా అన్నారు: "నా మట్టుకు నేను ఈ సమయంలో ఈ సలహాను పాటించవలసినది లేదు. రెండవ తరగతి నాయకులకు పరిపాలన బాధ్యత అప్పగించడం దేశ ప్రయోజనాలకు హానికరం గనుక, అలాటి వారికి ఆ బాధ్యత అప్పగించవలసిన పరిస్థితి ఏర్పడని పరిస్థితిలో ద్వితీయ ప్రణాళిక అమలుకు సంబంధించినంత వరకు ప్రజల సహకారం పొందడానికి సిద్ధంగా వున్నాను.

"ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వాధికారం ప్రధానమైన విషయం. ఈ విషయాన్ని మనం గుర్తించాలి. శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేను, నా సహచరులు అధికారానికి వచ్చిన తర్వాత ప్రజలను మరచిపోయామని నిర్ధయుగా ఆరోపణ చేశారు. ప్రభుత్వంలో అధికారం ప్రజలకు సేవ చేయడానికి కొక సాధనం మాత్రమే నన్న మూలసూత్రం ప్రతివారూ గుర్తించేదే. సర్వోదయ నాయకులైన శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అధికారం లేనిదానివల్ల ఆయన చేస్తున్న సేవ ఎక్కువ ప్రయోజనకారిగా లేదు.

"ఆహార సమస్య పరిష్కారం, ప్లానింగ్ వంటి సమస్యలపై ఇతర పార్టీల సహకారానికి కృషికి సంయుతం నేను సిద్ధంగా వున్నాను. కాని, ప్రజాస్వామ్యంలో పార్టీలేని ప్రభుత్వానికి మాత్రం నేను అంగీకరించను. సిద్ధాంతం విషయంలో నా మనస్సు పని చేయదు. గ్రామ పంచాయతీలు, ఇతర స్థానికసంస్థల ఎన్నికలుమాత్రం నిష్పక్షపాత దృష్టితో జరగాలి.

"ప్రజాసోషలిస్టులు గాని, దేశంలోని ఇతర సోషలిస్ట్ పార్టీవారు గాని కాంగ్రెస్‌తో కాయ లిమిట్ ప్రభుత్వ స్థాపనకోసం నిర్దిష్టమైన ప్రతిపాదన నేదీ చేయలేదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు సకల పక్ష ప్రభుత్వాలనేవి, లేక జాతీయ ప్రభుత్వాలనేవి ఎక్కడా చూడలేము."

ప్రశ్న: వద సంబంధి ఏర్పడినప్పుడు మీరే అనుకున్నారు కదా!

ప్రధాని: ఔను. అప్పుడు తాత్కాలికంగా ఆరు నెలలపాటు అలా చేశాను గూడా. కాని, మిత్రులు ఒత్తిడి మూలంగా ఆ అభిప్రాయమే మాను కున్నాను. అప్పుడు కూడా వెళ్ళిపోయి, ఆరు నెలల తర్వాత తిరిగి రావడం కేవలం బాల్యావస్థ్యం."

గవర్నర్ల పాత్ర

"రాష్ట్రాల గవర్నర్లు ప్రధాన పాత్ర నిర్వహిస్తున్నారు. కొన్ని సందర్భాలలో వారి పాత్ర అతి ప్రధానం కూడా కావచ్చు. గవర్నర్ వివిధ పక్షాలను, వర్గాలను ఒక కొలికికి తీసుకొని వచ్చే వాడు. కనుక ప్రజల దృష్టిలోను ముఖ్యమైన వ్యక్తి. ఉద్రిక్త పరిస్థితిని తగ్గించడానికి గవర్నర్ చాలా కృషి చేయగలడు. ఆయన ప్రభుత్వాన్ని తోసిరాజనలేడు గాని, ఆయన సలహా ఎప్పుడూ తీసుకోబడుతుంది. రాజ్యాంగానికి భంగం ఆటు నట్టు తోస్తే గవర్నర్ ఆ విషయాన్ని ప్రెసిడెంట్ దృష్టికి తేవచ్చు. సాధారణంగా నిర్ణయాలు చేసేది ప్రభుత్వమే అయినా, గవర్నర్‌తో సన్నిహిత సంబంధం పెట్టుకొని అధికారరీత్యాను, అనధికారంగాను సంప్రతించవచ్చు. ముఖ్యమంత్రులకు, గవర్నర్లకు సన్నిహిత సంబంధాలు వున్న సందర్భాలు వున్నాయి. సంబంధం ఏమాత్రమూ లేని సందర్భాలు ఉన్నాయి.

"ఇటీవల తాత్కాలికంగా గవర్నర్ పదవిని నిర్వహించిన ఒక ప్రముఖుడు గవర్నర్ గిరిని విమర్శించాడు. ఆయన తన తాత్కాలికానుభవంతో గవర్నర్ పదవి ఎంత ముఖ్యమైందీ గ్రహించాడు. ఈ పదవి రాజ్యాంగరీత్యా కొంతవరకు,సంప్రదాయరీత్యా చాలవరకుముఖ్యమైంది. ఈ ప్రాధాన్యం గవర్నర్ వ్యక్తిత్వాన్ని బట్టి వుంటుంది."

పంజాబు మంత్రి ఎన్నిక రద్దు

ఎలక్షన్ ట్రిబ్యునల్ తీర్పు

చండీఘర్, నవంబర్ 7—పంజాబు ఆరోగ్య మంత్రి శ్రీ గురుబంత్ సింగ్ ఎన్నిక చెల్లదని ఎలక్షన్ ట్రిబ్యునల్‌వారు నేడు తీర్పు చెప్పారు.

జలందర్ జిల్లా కర్తాపూర్ ద్విసభ్య నియోజకవర్గంనుంచి శ్రీ గురుబంత్ సింగ్, శ్రీ కరంసింగ్ కీర్తి (కాంగ్రెసు అభ్యర్థులు) పై పిటీ— కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. శ్రీ ... సింగ్ శ్రీ ... తెచ్చిన ఎన్నికల అర్జీని ఎలక్షన్ ట్రిబ్యునల్ ఆమోదించింది. అర్జీలో జరిగిన అవినీతి ఆరోపణలు శ్రీ కీర్తిపైన ప్రత్యక్షంగాను, శ్రీ గురుబంత్ సింగ్‌పైన పరోక్షంగాను రుజువు అయినట్లు ఎలక్షన్ ట్రిబ్యునల్ ఆమోదించింది. శ్రీ కీర్తి తరఫున శ్రీ గురుబంత్ సింగ్ తరఫున పనిచేసినట్లుగా కూడా ట్రిబ్యునల్ అంగీకరించింది.

400 మంది ప్రజలుకల "రాజ్యం"

ఇటలీ నుంచి విముక్తి పొందిన వైనం

ఉర్బినో, (ఇటలీ) నవంబర్ 6—400 మంది ప్రజలు కల సిగానో సబ్బియోనేటలో నేడు ఇటలీనుంచి విముక్తి పొంది ఇటలీతో సంబంధాలు త్రెంచుకొన్నది.

పెనిన్ సింధుశాఖ పద్దకల ఈ చిన్న విశ్రాంతి విహార కేంద్రం యిప్పుడు స్వతంత్ర రాజ్యమని సిగానో సబ్బియోనేటో ప్రజలు ప్రకటించారు. తమ స్వాతంత్ర్యానికి నిదర్శనంగా ఇటలీని కలిపే వంతెనను వారు మూసివేశారు.

ఐక్ చే అణ్వస్త్ర పరీక్షల విరమణ వాగ్దానం ఉపసంహరణ

... నవంబర్ 7—

నవంబర్ ఒకటి, రెండు తేదీలలో సోవియట్ యూనియన్‌లో రెండు సార్లు అణ్వస్త్ర పేలుడు పరీక్షలు జరిగినట్లు కనుగొనబడినందున అక్టోబర్ 31 వ తేదీనుంచి అణు అణ్వస్త్ర పరీక్షలను ఒక సంవత్సరంపాటు విరమించగలనని అమెరికా చేసిన వాగ్దానాన్ని ఇక చెల్లించుకొనవలసిన బాధ్యత ఏమీ లేదని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడిక్కడ ప్రకటించారు.

అణ్వస్త్ర పేలుడు పరీక్షలను విరమణ సాధనకై ... జెనీవాలో ప్రారంభించిన ... ప్రారంభమైన తరువాత కూడా సోవియట్ యూనియన్ అణ్వస్త్ర పేలుడు పరీక్షలను జరిపిందని నేడు అమెరికా జెనీవాలో జరుగుతున్న అగ్రరాజ్యాత్రయ సమావేశంలో అధికార రీత్యా ప్రకటించింది.

అమెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ జేమ్స్ వాడ్స్‌వర్త్ నేటి ఈ సమావేశంలో అధ్యక్షత వహిస్తూ, మిత్రరాజ్యసమితి ఆమోదించిన తీర్మానానికి విరుద్ధంగా సోవియట్ యూనియన్ అణ్వస్త్ర పరీక్షలను ... కొనసాగిస్తున్నదంటూ నేడు వాషింగ్టన్‌లో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ చేసిన ప్రకటన పాఠాన్ని సమావేశంలో హాజరైయున్న ప్రతినిధులందరికీ అందజేశారు.

జెనీవాలో నేడు బ్రిటన్, అమెరికా, రష్యాల ప్రతినిధులు అణ్వస్త్ర పరీక్షా విరమణ సాధనకై ... ఈ విషయంపై ... చర్చలు ... ప్రారంభించారు. కాని, ఈ విషయంపై ... ప్రతినిధుల మధ్య ... లేదు.

... ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ... జెనీవాలో అణ్వస్త్ర పరీక్షా విరమణ సాధనకై పాశ్చాత్య అగ్రరాజ్యాల ప్రతినిధుల మధ్య ఆరవనాటి సమావేశం ... నేడు ఒకేసారి జరిగాయి.

... అమెరికా ప్రెసిడెంట్ ... సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ త్సారాప్కిన్ ... ప్రొఫెసర్ ఫ్యోడరోవ్ ...

[మిగతా 2 వ పేజీలో]

కౌలుదులకు చట్టరీత్యా యాజమాన్యపు హక్కులు

1959 చివరికి శాసనాలు జరగాలని కాంగ్రెసు సంస్కరణలసంఘం సిఫారసు

(మన ప్రత్యేక విలేకరి) క్రొత్తఢిల్లీ, నవంబర్ 7—

కాంగ్రెసు సంస్కరణల కమిటీవారు, కౌలుదారులకు, ఉప కౌలుదా యాజమాన్యపు హక్కులను కలిగిస్తున్న శాసనాలను 1959 నాటికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలని నేడు తీర్మానం చేశారు.

కొన్ని రాష్ట్రాలు భూసంస్కరణల శాసనాలు, సాగుదారులకు ప్రభుత్వానికి మధ్యవుండే మధ్య దళారులను, జాగీర్దార్లు, జమీందార్లు, ముఖాసాదార్లు వగైరాలను తగ్గిస్తున్నప్పటికీ, చాలా సందర్భాలలో కౌలు హక్కులు నిర్దిష్టమైన కాలపరిమితం చేయడం, పంటల పంపిణీ మొత్తము జరిగాయి. కనుకనే అన్ని రాష్ట్రాలు రీతిగా వ్యవహరించడానికి ఈ తేదీని ఇప్పుడు నిర్ణయించారు.

అయితే విశాలమైన సన్యా, ఏటాలంగు కైన మిలిటరీ భూముల విషయంలో కొన్ని మినహాయింపులున్నాయి.

కాంగ్రెసు భూమి కమిటీ చేసిన మరొక ముఖ్యమైనం, వచ్చే మఖ్రీడు సంవత్సరాలలోమొత్తంమీద సర్వత్ర సాధక కో-ఆపరేటివ్ సొసైటీలను అభివృద్ధి చేయాలి. ఇలాంటి సొసైటీలు అయిదు ... కావాలని ఉద్దేశిస్తున్నారు. ఈ ద్వారా రైతులకు పరపతి సౌకర్యాలు కాక, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు సప్లయి, పంటల క్రయ సౌకర్యాలు, గిడ్డంగుల నిర్మాణమునకూడా ఉద్దేశిస్తున్నారు.

వ్యవసాయపు పంటలకు కనీసపు ధరలను గ్యారెంటీ ఇవ్వాలనేది ఈ కమిటీవారి ఏకాభిప్రాయంగా వున్నట్లు తెలుస్తున్నది. అయితే వీనిని నిర్ణయించే పద్ధతి, అమలు జరిపే వ్యవస్థ ప్రాంతీయ సమస్యలను బట్టిగా, జాగ్రత్తగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలనే భావాన్ని కూడా వీరు వ్యక్తం చేశారట.

వ్యక్తిగతమైన భూవసతులకు గరిష్ట ప్రమాణాన్ని నిర్ణయించడంలో, ఇందుకు సంబంధించిన సూత్రానికి అందరూ అంగీకరించినప్పటికీ,గరిష్ట భూవసతిగా ఎంత వుండాలనే విషయంలో విభిన్నాభిప్రాయాలు ఈ కమిటీలో వ్యక్తమైనాయట. కుటుంబానికి సాలుకు 4,200 లేదా 4,500 రూపాయలు నికరాదాయం వచ్చే భూప్రమాణంగా నిర్ణయించాలన్న సూచన రాత్రి పొద్దుపోయే వరకు జరిగిన ఈ కమిటీ చర్చలలో ప్రధానాంశమైనదట.

ఈ సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డెబర్ అధ్యక్షత వహించాడు. ప్రత్యేకమైన ఆహ్వానంమీద ప్రధాని నెహ్రూ, ప్లానింగ్‌మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులలో బొంబాయి, పంజాబు, ఒరిస్సా ముఖ్యమంత్రులు కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

బడుగు దేశాలకు మరింత ఉదారంగా ఆర్థిక సహాయం

ఐక్ ప్రభుత్వ విధానంలో రాగల మార్పుపై ఊహ

మిత్రరాజ్యసమితి కార్యాలయం, న్యూయార్క్, నవంబర్ 6—

అమెరికా కాంగ్రెస్ ఎన్నికలలో డెమొక్రాట్‌లకు ఘన విజయం సిద్ధించడం, మితవాదులైన రిపబ్లికనులు హెచ్చు సంఖ్యలో ఎన్నిక కావడం బడుగు దేశాలకు అమెరికా కాంగ్రెస్ మరింత ఉదారంగా ఆర్థిక సహాయం చెయ్యగలదని సూచిస్తున్నట్లు అభిజ్ఞులైన రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

మితిమీరిన వ్యయాన్ని అరికట్టగలమని, అయితే విదేశ సహాయంలో కోతకు అవకాశంలేదని అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ విశదం చేశారు.

నోలెండ్, బ్రికర్ వంటి రిపబ్లికనులు ఓడిపోవడం మరింత ఉదారంగా సహాయం చెయ్యడానికిగల అవరోధాలను తొలగించినట్లు సమర్థులైన వ్యాఖ్యాత లంటున్నారు. నోలెండ్ ప్రభృతులు విదేశాలకు సహాయాన్ని వ్యతిరేకిస్తున్నారు.

నవంబర్ 10 వ తేదీనుంచి సియాటిల్‌లో ప్రారంభంకానున్న కొలంబో పథక సహాయ మహాసభకు ఐసెన్‌హోవర్ ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్య మిస్తున్నదట.

పెట్టుబడుల విషయంలో ఇండియా, టర్కీ, పాకిస్థాన్ దేశాలకు ప్రాధాన్య మివ్వవలెనని ప్రయివేటు పెట్టుబడుదారులకు సలహా ఇవ్వబడినట్లు కూడా తెలుస్తున్నది.

కొత్త కాంగ్రెస్, ఐసెన్‌హోవర్ ప్రభుత్వపు విదేశ విధానాన్ని, ముఖ్యంగా చైనా, పశ్చిమ ఆసియాల పట్ల అమెరికా విధానాన్ని సమగ్రంగా పరిశీలించగలదని అంటున్నారు.

అక్టోబర్ 11 వ తేదీన విదేశాంగ విధానంపై డెమొక్రాటిక్ పార్టీ చేసిన ప్రకటన నేడు బహిరంగంచెయ్యబడింది. దీని కిప్పుడు అధిక ప్రాధాన్య మివ్వబడుతున్నది. ఐసెన్‌హోవర్ ప్రభుత్వం ఆరు సంవత్సరాలుగా ఎట్టి నాయకత్వం లేక తారట్లాడుతున్నదని, హిరోషిమా ప్రాంతంలో శాంతికి ముప్పు వాటిల్లడంపై మిత్రరాజ్య సమితికి ఫిర్యాదు చెయ్యవలెనని డెమొక్రాటిక్ పార్టీ తన ప్రకటనలో పేర్కొన్నది.

అమెరికా ఎన్నికల ఫలితాలు

వ్యాఖ్య చెయ్యడానికి నెహ్రూ నిరాకరణ

క్రొత్తఢిల్లీ, నవంబర్ 7—అమెరికా కాంగ్రెస్ ఎన్నికలపై వ్యాఖ్య చెయ్యడానికి ప్రధాని నెహ్రూ నేడు నిరాకరించారు. "ఈ ఎన్నికలపై వ్యాఖ్య చెయ్యవలసింది మేముకాము" అని కూడా ఆయన పేర్కొన్నారు.

వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్

లండన్ ప్రయాణం

పారిస్, నవంబర్ 7—ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడు ఇక్కడినుంచి బయలుదేరి లండన్ వెళ్ళారు. ఆయన సోమవారంనాడు ఇక్కడికి తిరిగివస్తారు.

ప్రపంచ విజ్ఞాన సమితి ప్రధాన కార్యాలయం స్థాపనకై పారిస్‌లో నిర్మించబడిన భవనానికి ప్రారంభోత్సవం సందర్భంలో ఇండియా ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించడానికి డాక్టర్ రాధాకృష్ణన్‌గారు ఈ వారారంభంలో ఇక్కడికి వచ్చారు.

డాక్టర్ రాధాకృష్ణన్‌గారు నేటి ఉదయం ఫ్రెంచి ప్రధాని డీగోల్‌ను చూడవలసివున్నదని, అయితే ఆయన వెళ్ళినందున వచ్చే 12 వ తేదీన ఫ్రెంచి ప్రధాని ఆయన కలుసుకొనగలరని ఇక్కడి ఇండియా రాయబారి కార్యాలయం ప్రతినిధి అన్నారు.

డాక్టర్ రాధాకృష్ణన్ నవంబరు 16 వ తేదీన ఇక్కడినుంచి బయలుదేరి పశ్చిమ జర్మనీ వెళ్ళి, అక్కడినుంచి స్వదేశానికి తిరిగి వెళ్ళగలరు.

వాషింగ్టన్, నవంబర్ 7—చంద్రమండలానికి నేడు మూడవసారి రాకెట్‌ను పంపడానికి అమెరికా సన్నాహాలను పూర్తిచేసికూడా ఆ ప్రయోగాన్ని నేటి ఉదయం వాయిదా వేసుకున్నది.

ఈ వాయిదాకు సాంకేతిక సంబంధమైన లోపాలు కారణమని శాస్త్రజ్ఞులు తెలియజేశారు.

ఈ ప్రయోగం రేపు ఉదయంగాని, ఆదివారం ఉదయంగాని జరగవచ్చునని వీరు సూచించారు.



మీ పండుగను దివ్యంగా ప్రారంభించండి!

మీ పండుగ రోజులు దగ్గరకొచ్చాయి. పేరుల్ని వింత శోభతో, జనసమర్థంతో నిండి ఉంటాయి. మీ ఇల్లూ కమ్మని సంగీతం వినపడుతుంది. ప్రతి గృహం, ఆనందం ఉత్సాహం, నవ్వులాట, శుభాకాంక్షలతో నిండి ఉంటుంది.

అంతా రంగులమయం, అంగడి అంతా రంగు రంగుల వస్తువులతో, అలంకరణలతో అందంగా ఉంటుంది. వాతావరణం, విసిలాకాశాన్ని వింత వింత రంగులను ప్రతిబింబింపచేస్తుంది

మీ గృహానికి ఒక నూత్న శోభ కలిగించి పండుగ సంతోషం వెల్లివిరిసేలా చేయటానికి ఇది మంచి సమయం, అవకాశం.

మీ గది గోడలకు, ఇంటి కప్పు లోపలి భాగములకు, రాబ్బియలాక్ కలరైజరు ప్లాస్టిక్ ఎమల్షన్ పెయింట్స్ యొక్క నూట ఇరువది అందమైన ఛాయలనుండి, మీ రంగులను ఎంచుకోండి, ఇతర పనులకు రాబ్బియలాక్ సూపర్ ఎనామిల్...

మీ గృహానికి కావలసిన రంగుల నిర్ణయానికి జెన్సన్ అండ్ నికల్సన్ రంగుల సలహాదారునకు వ్రాసిగాని, టెలిఫోన్ చేసిగాని, మా సహాయాన్ని పొంది, మీ రంగుల ప్రణాళికను విజయం గావించండి.

రాబ్బియలాక్ యొక్క

కలరైజరు స్టైలింగ్

ప్లాస్టిక్ ఎమల్షన్ పెయింటున్నూ, సూపర్ గ్లాస్ ఎనామెల్

జెన్సన్ & నికల్సన్

కనబడుటలేదు

శింగరాజు శ్యామసుందర్, వయస్సు 20 సం. ఎత్తు 5' 4". చాయ తెలుపు. వాల్టేరు యూనివర్సిటీ కాలేజీ నుంచి 27—10—58 నుండి జాడ లేదు. ఇతని జాడ తెలిసిన వారు దయచేసి క్రింది చిరునామాకు టెలిగ్రాము ద్వారా తెలుప ప్రార్థన. ఖర్చులు కృతజ్ఞతతో చెల్లించగలము.

శ్యామూ, నీ కొరకు మేమందరము నిద్రాహారములు లేక పరితపించుచున్నాము. నీవు పరీక్ష యందు ఉత్తీర్ణుడవైనావు. ఇదిచూచిన తక్షణమే ఇంటికి రావలయును.

శింగరాజు శ్రీనివాసరావు, చీరాల.

కనబడుటలేదు

...3—58 నుండి నా సోదరుడు చిన వెంకట్రావు కనుపించుటలేదు. వయస్సు 16 సం.లు. ఛామనచాయగా, [illegible] వుండును. ఇతనిని నా వద్దకు చేర్చినవారికి రు. 116/— బహుమానం ఇవ్వగలను.

[illegible] గుంటూరు వెంకట్రావు, [illegible] (గుంటూరుజిల్లా)

స్టేషనరీ మరియు ప్రింటింగ్ కంట్రోలరు ఆఫీసు, మద్రాసు-1

వేలం నోటీసు

బహిరంగ వేలము

[illegible] వేస్టుపేపర్లు, [illegible] తదితర స్టేషనరీ సామానులు బహిరంగ వేలం [illegible] స్టేషనరీ స్టోర్సువద్ద 24—11—58 ను. 12 గం లకు అమ్మబడును.

మరిన్ని వివరములకు: ఎస్. కృష్ణస్వామి, స్టేషనరీ అండ్ ప్రింటింగ్ కంట్రోలరు, మద్రాసు—1.

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసు

అబ్బూరు పంచాయితీబోర్డు 17—10—58 వ తేదీ పంచాయితీ రాజ్యము అను పత్రిక 8 వ పేజీలో ప్రచురించబడిన టెండరుయొక్క తుది గడువును 20-11-58 వరకు పొడిగించడ మైనది.

మామకొండ నరసింహారావు, ప్రెసిడెంటు.

PUJA CONCESSION

ఒక వాచీ ఉచితం

ఈ వాచీలన్నీ [illegible] ఫ్యాక్టరీలలో తయారు చేయబడినవి. 5 సం. గ్యారంటి. ఉచితం: ఏ వాచీలైనా ఒక్కసారి 3 తీసుకుంటే 1 [illegible] వాచి, 2 తీసుకుంటే 1 సాదా [illegible] వాచి, ఒక వాచి తీసుకుంటే 1 ఫౌంటెన్ పెన్ ఉచితం.



6 NO — SIZE 10½

21 జా. వాటర్‌ప్రూఫ్ క్రోం 125/- 60/-
21 జా. రో. గో. 140/- 65/-
15 జా. వాటర్ ప్రూఫ్ 120/- 55/-



10 NO — SIZE 8¾

21 జా. వాటర్ ప్రూఫ్ క్రోం 130/- 62/-
21 జా. రో. గో. 140/- 68/-
17 జా. వాటర్ ప్రూఫ్ 125/- 60/-

11 NO — SIZE 5½

స్క్వేరు
17 జా. రో. గో. 120/- 55/-
21 జా. 20 మైక్రోన్స్ 125/- 60/-



12 NO — SIZE 10½

5 జా. క్రోంకేసు 66/- 32/-
5 జా. రో. గో. 70/- 34/-
రేడియం పాకెట్ వాచి 32/- 15/-
సాదా పాకెట్ వాచి 28/- 13/-

PIONEER WATCH CO.
P.O. BOX NO. 11428, CALCUTTA 6

1958 నవంబర్ 9 ఆదివారం

జయప్రకాశ్ సూచన

అగ్రశ్రేణికి చెందిన దేశ నాయకులు ప్రభుత్వ పదవుల నుంచి తప్పుకుని ప్రజోద్యమాలలో కృషి చెయ్యాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చేసిన సూచనను అంగీకరించలేనని నిన్న పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రధాని నెహ్రూ వెలిబుచ్చిన అభిప్రాయం ఏమంత ఆశ్చర్యకరంగా తోచనక్కరలేదు.

పై సూచనను చెయ్యడంలో సర్వోదయ నాయకుని అభిమతం ఎల్లప్పుడు కాంగ్రెసు పక్షమే అధికారం వహించరాదని, పండిట్ నెహ్రూయే దీర్ఘకాలం ప్రధాని పదవి నాక్రమించరాదనీ కాకపోవచ్చు. ప్రస్తుత పరిస్థితులలో నెహ్రూ వంటి నేతలు ప్రజోద్యమాలలో నిమగ్నులు కావడమే దేశానికి ఎక్కువ ప్రయోజనకరమన్న నుద్దేశంతోనే ఆయన పై అభిప్రాయాన్ని వెలిబుచ్చి ఉండవచ్చు.

ప్రజాస్వామ్య విధానాన్ని అంగీకరించిన పిమ్మట వివిధ రాజకీయ పక్షాలు దానికి బద్ధులు కాక తప్పదు. ప్రజాస్వామిక సూత్రానుగుణ్యంగా సార్వజనిక వోటింగ్ పద్ధతిపై స్వేచ్ఛగా ఎన్నికలు జరిగినంత వరకు ఏ రాజకీయ పక్షమైనా, ఎన్ని పర్యాయాలైనా అధికారం చేపటడం ఆక్షేపణీయం కాజాలదు. అధిక సంఖ్యాక ప్రజల అభిమతమే దేశహితకరమన్నది ప్రజాస్వామ్య విధానంలో ప్రధాన సూత్రం. దానిని త్రోసిపుచ్చడం ప్రజాస్వామ్యానికే విరుద్ధం.

నెహ్రూ వంటి వ్యక్తులు ప్రత్యేకం ఏ ఒక రాజకీయ పక్షానికి చెందినవారు కారనీ, జాతికంతటికీ నాయకులనీ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అభిప్రాయం కావచ్చు. అయితే, పార్టీ పద్ధతిపై ప్రభుత్వాల నిర్మాణం జరిగినంతకాలం నెహ్రూవంటి వ్యక్తుల నాయకత్వాన్ని అధిక సంఖ్యాకమైన పార్టీలు కోల్పోవలెననడం సహేతుకం కాదు.

నిన్న విలేకరుల గోష్ఠిలో శ్రీ నెహ్రూ నుడివినట్టు ప్రజాస్వామ్య విధానంలో ప్రభుత్వ నిర్వహణకు శ్రీ జయప్రకాశ్ తగినంత ప్రాముఖ్యం ఇవ్వక పోవడం చేతనే ఆయన ఇట్టి భావాలను ప్రకటించడం సంభవించింది. ఇండియాకు స్వపరిపాలన సిద్ధించిన తరవాత, ప్రజాస్వామిక సూత్రాధారమైన రాజ్యాంగం ఏర్పడిన పిదప ప్రభుత్వం వేరు, ప్రజలు వేరన్న దృక్పథమే అసంగతం.

ప్రజాస్వామ్య విధానం పూర్తిగా లోపరహితం కాదు, నిజమే. ప్రజానుమతిపై అధికారం వహించిన ప్రజాప్రతినిధులకు, ప్రజలకు మధ్య గల సంబంధం మరింత సన్నిహితం కావడానికి మార్గాలను అన్వేషించడం అవసరమే. అయితే, ప్రస్తుతం ప్రపంచంలోని వివిధ దేశాలలో అమలులో గల ప్రభుత్వ విధానాలన్నిటిలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వీలైనంత ఎక్కువ సాన్నిహిత్యాన్ని సాధించగలిగిన పరిపాలనా విధానం ప్రజాస్వామికం ఒక్కటే ననడం సుప్రసిద్ధం.

అనేక శతాబ్దాలు పారతంత్ర్యాన్ని అనుభవించి ఇప్పుడిప్పుడే భారత ప్రజలు స్వపరిపాలనలో, ప్రజాస్వామ్య విధానాలలో అనుభవం గడిస్తున్నారు. ఈ తరుణంలో, జాతి విశ్వాసాన్ని చూరగొన్న నెహ్రూ వంటి ఉత్తమ వ్యక్తులు ప్రభుత్వ స్థానాలను త్యజించిన పక్షంలో ప్రభుత్వం చుక్కాని లేని నావ కాగలదు. పై సందర్భంలో యుగ పురుషుడుగా పేర్కొనదగిన గాంధీజీ సాదృశ్యాన్ని చూపడం సమంజసం కాదు.

మీదుమిక్కిలి, పండిట్ నెహ్రూను బోలిన దేశభక్తులు, ప్రభుత్వ కీలక స్థానాలలో వుండడంచేత నీతికి, న్యాయానికి, సేవకు, త్యాగానికి, నిరాడంబరతకు, నియమవర్తన మొదలైన విశిష్ట గుణాలకు పాలకవర్గంలో ఆధిక్యాన్ని నెలకొల్పిన వారు కాగలరు. ఇది భారత సంప్రదాయానికి విరుద్ధం కూడా కాదు.

ప్రజాస్వామిక విధానాల ద్వారా ఆర్థికాభ్యుదయాన్ని, సమతా సిద్ధాంతంపై ఆధారపడిన నవసమాజ నిర్మాణాన్ని భారతదేశం లక్షిస్తున్నది. ఇటి స్థితిలో ప్రజాసేవకు ఉత్తమ సాధనంగా ప్రభుత్వాన్ని రూపొందించడమే దేశక్షేమాన్ని కాంక్షించే వారందరి పరమ లక్ష్యం కావాలి. కాంగ్రెస్ సంస్థలో నుంచి చీలిపోయినా, ఇప్పటికీ ప్రధానాంశాలలో కాంగ్రెస్‌తో భేదం లేని ప్రజా సోషలిస్టులు మొదలైన వారంతా తిరిగి కాంగ్రెస్‌లోచేరి కాంగ్రెస్‌లోని అభ్యుదయకర శక్తులను బలపరచడమే ప్రస్తుతం దేశానికి ప్రయోజనకరం.

సోషలిస్ట్ పక్షంపై పలుకుబడిగల శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అట్టి శుభపరిణామానికి తోడ్పడడంవల్ల దేశానికి ఎక్కువ మేలుచేకూరగలదు.



"భిన్న దృక్పథాలు"

అగ్రనాయకులు ప్రభుత్వ పదవులను త్యజించాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చేసిన సూచనను తాను అంగీకరించజాలనని ప్రధాని నెహ్రూ నిన్న విలేకరుల గోష్ఠిలో స్పష్టపరిచారు

చంద్ర మండలానికి అమెరికా పంపిన మరొకరాకెట్ వైఫల్యం

కేప్‌కెనెవెరల్ (ఫ్లోరిడా), నవంబర్ 8—చంద్రమండలం చుట్టూ ప్రదక్షిణాలు చేయడానికి పంపదలచిన మూడవ రాకెట్‌ను అమెరికా నేటి తెల్లవారుజామున ఇక్కడి రాకెట్ పరీక్షా స్థావరంనుంచి ప్రయోగించింది. కాని, దీనిలోని మూడవ అంచె రాకెట్ అనుకొన్న ప్రకారం పేలనందున ఈ ప్రయోగం విఫలమైనట్లు ప్రకటించబడింది.

రోదసి కుహరంలోని రహస్యాలను, విశేషాలను పరిశోధించి ఆ వివరాలను ఎప్పటి కప్పుడు భూగోళానికి ప్రసారం చేయగల ఈ రాకెట్‌లో కూడా క్రిందటి నెలలో రోదసిలో 79,000 మైళ్ళ ఎత్తువరకు వెళ్ళిన మొదటి పయనీర్ రాకెట్‌లో అనుకరించిన వాటిని పోలిన పరికరాలనే, యంత్రాలనే అమర్చివుంచారు.

అమెరికన్ వైమానిక శాఖవారు నిర్మించిన 88 అడుగుల పొడవుగల ఈ రాకెట్ నేటి తెల్లవారుజామున ప్రయోగించడంతోనే అగ్నిజ్వాలలను, వేడి ఆవిరులను క్రక్కుకుంటూ నక్షత్రాలు మినుకు మినుకు మంటున్న నిర్మలాకాశపు లోతులలోనికి ఒక్క ఉదుటున లేచింది.

ప్రయోగానికి నిర్ణయించిన ముహూర్తం ఇంక 90 సెకండ్‌లు వున్నదనగా, కనవెరల్ అగ్రంపై ఒక విమానం ఎగురుతున్నందున, రాకెట్‌లోని పరికరాలు నిర్దుష్టంగా వున్నదీ, లేనిదీ తుదిసారి నిర్ధారణ చేయడానికి శాస్త్రజ్ఞులు జరుపుతున్న తనిఖీని తలవని తలంపుగా రెండు నిమిషాలసేపు వాయిదా వేయవలసి వచ్చింది.

నేటి రాకెట్‌లోని మొదటి రెండు అంచెలు కూడా నిర్ణీత ప్రకారం నిర్దుష్టంగా పేలినవి. అంతవరకు ఈ రాకెట్ పంపిన రేడియో సంకేత ధ్వనులు న్యూయార్క్‌లో రేడియో [illegible] కేంద్రాలలో రికార్డు చేయబడ్డాయి కూడా.

ప్రయోగం జరిగిన వెంటనే వేయబడిన ప్రకటనలో రాకెట్‌లోని మూడవ అంచెలు కూడా అనుకొన్న ప్రకారం పేలి రాకెట్ అగ్రభాగం [illegible] చంద్రమండలంవైపు ప్రయాణిస్తున్నట్టు వున్నది. కాని, మరొక అరగంట గడచిన పిమ్మట, మూడవ అంచె పేలినట్లు లేదని మరొక ప్రకటన ద్వారా విశదం చేయబడింది.

అమెరికా చంద్రమండలానికి ప్రథమంగా ఆగస్టు 17 వ తేదీన పంపిన రాకెట్ ప్రయోగించబడిన 77 సెకండ్‌లకు పేలిపోయి ధ్వంసమైపోయింది. రెండవసారి ప్రయోగించిన పయనీర్ రాకెట్ రోదసిలో 79,212 మైళ్ళ ఎత్తు వరకు వెళ్లిన పిమ్మట ప్రయోగించిన కోణంలో ఏదో తప్పు జరిగిన ఫలితంగా పైకి వెళ్లడం మాని తిరిగి భూగోళంపై పడిపోయింది.

నేడు అమెరికా చేసినది మూడవ ప్రయోగం. నేడు చంద్రుడు ఆకాశంలో ఈ రాకెట్ చేరడానికి సమీపంగా మిక్కిలి అనుకూలమైన స్థితిలో వున్నాడు.

నేడు ప్రయోగించినది కూడా 'థార్—ఏబుల్' అనబడే రాకెట్ అయినప్పటికీ, క్రిందటి నెల 11 వ తేదీన ప్రయోగించిన 'థార్—ఏబుల్' రాకెట్‌కు దీనికీ కొంత వ్యత్యాసం వున్నది. క్రిందటి నెలలో ప్రయోగించిన కోణంలో కొంత తప్పు వున్నందువల్ల రాకెట్ నిర్ణీత మార్గానికి క్రమంగా దూరంగా పోయి కడకు భూగోళంపై పడిపోయింది. నేటి రాకెట్‌లో ఆ తప్పును సవరించుకున్నారు.

ఈ రాకెట్ రెండవ అంచె ప్రయోగం జరిగిన 270 సెకండ్‌లకు పేలినది. రాకెట్ [illegible] రేడియో సంకేత ధ్వనులు [illegible] వినిపించాయి.

అణ్వస్త్ర పరీక్షలు

(1 వ పేజీ తరువాయి)

జెనీవా సమావేశంలో ఎజెండాపై ఉభయ పక్షాల ప్రతినిధుల మధ్య నేడు కూడా సమాధానం కుదరలేదు. వీరు తిరిగి సోమవారం నాడు సమావేశమై ఈ విషయాన్ని గురించి చర్చించవలసి వున్నది.

బ్రిటన్ వైఖరి

లండన్, నవంబర్ 7—సోవియట్ యూనియన్ తిరిగి అణ్వస్త్ర పాటవ పరీక్షలను ప్రారంభించడం మిక్కిలి శోచనీయమని బ్రిటిష్ ప్రభుత్వం నేడిక్కడ ప్రకటించింది.

కాగా, జెనీవా సమావేశంలో ఒక అంతర్జాతీయ కంట్రోల్ విధానం క్రింద అణ్వస్త్ర పాటవ పరీక్షలను విరమించాలనే విషయమై రష్యన్‌లతో ఒక ఒడంబడిక జరగగలదనే ఆశాభావంతో తాను మాత్రం ప్రస్తుతానికి అణ్వస్త్ర పరీక్షలను జరపబోవని బ్రిటన్ ఈ ప్రకటనలో స్పష్టం చేసింది.

శ్రీ డల్లెస్ వివరణ

వాషింగ్టన్, నవంబర్ 7—అమెరికా [illegible] పాటవ పరీక్షలను తిరిగి ప్రారంభించడం అనేక విషయాలపై ఆధారపడి వుండగలదని అమెరికన్ విదేశాంగ మంత్రి శ్రీ డల్లెస్ నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

అణ్వస్త్ర పరీక్షల పున: ప్రారంభం ప్రాముఖ్యంపై అమెరికన్ పరమాణుశక్తి వ్యవహారాల సంఘం, రక్షణశాఖ వెలిబుచ్చగల అభిప్రాయాలు, జెనీవాలో జరుగుతున్న అగ్రరాజ్యాల త్రయ సంభాషణల ఫలితం, సోవియట్ యూనియన్ అణ్వస్త్ర పరీక్షలను పూర్తిగా విరమించడం మున్నగునవి అట్టి విషయాలలో కొన్ని అని ఆయన వివరించారు.

రష్యా తిరిగి అణ్వస్త్ర పరీక్షలను ప్రారంభించిన సంగతి అమెరికాకు సోమవారం నాడు తెలియవచ్చిందనీ, ఆ విషయాన్ని ముందు సోవియట్ ప్రభుత్వానికి తెలియపరచి సంజాయిషీ చెప్పడానికి వారికి అవకాశమివ్వడం మంచిదని అమెరికా భావించిందనీ, కాని రష్యా [illegible] ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ అణ్వస్త్ర పరీక్షల విరమణపై తాను లోగడచేసిన వాగ్దానాన్ని ఉపసంహరించుకోబోయున్నట్లు ప్రకటించవలసి వచ్చిందనీ శ్రీ డల్లెస్ విపులీకరించారు.

అణ్వస్త్ర పరీక్షలను నిలిపివేయవలసిన బాధ్యత సోవియట్ రష్యాకు న్యాయశాస్త్రరీత్యా ఏమీ లేదని ఒక విలేకరి ప్రశ్నకు జవాబుచెబుతూ శ్రీ డల్లెస్ అంగీకరించారు.

డెమొక్రాట్‌ల విజయంపై వ్యాఖ్య

మొన్నటి ఎన్నికలలో అమెరికన్ కాంగ్రెస్‌లో డెమొక్రాట్‌లు అత్యధిక సంఖ్యాకమైన స్థానాలు గెల్చుకున్నంతమాత్రంచేత అమెరికా విదేశాంగ విధానాన్ని నిర్ణయించి అమలు జరపడంలో పెద్ద చిక్కులను ఎదుర్కోవలసి రాగలదని తాను అణుమాత్రం కూడా ఆందోళన చెందడంలేదని శ్రీ డల్లెస్ నేడిక్కడ విలేకరుల గోష్ఠిలో పేర్కొన్నారు.

విదేశాంగ విధానాన్ని రెండు రాజకీయపక్షాలు కలిసి పరస్పర ఆమోదంతో రూపొందించాలని బాధ్యత కల డెమొక్రాటిక్ నాయకులెవరూ సూచించబోరని తాను నమ్ముతున్నానని ఆయన అన్నారు.

లెబనాన్‌లో జోక్యానికి సమర్థన

లెబనాన్, జోర్డాన్‌లలో [illegible] అమెరికా, బ్రిటన్‌లు జోక్యం కలిగించుకోవడం, [illegible] చిన్న దేశాలకు [illegible] సహాయం లభించగలదనే విషయాన్ని [illegible] శ్రీ డల్లెస్ [illegible].

అమెరికా, [illegible] [illegible] లెబనాన్, జోర్డాన్‌లు చేసిన విజ్ఞప్తిని అమెరికా, [illegible] [illegible] దేశాలకు [illegible] పరిస్థితి [illegible] అని ఆయన వివరించారు.

హైదరాబాద్, నవంబర్ 7—[illegible] జిల్లా అధికారులు [illegible] [illegible] జారీ చేశారు.

అణ్వస్త్ర పరీక్షలపై జెనీవా సభ

ఎజెండాపై ఇంకా సమాధానం కుదరలేదట

జెనీవా, నవంబర్ 6—అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణపై జరగగల ఒడంబడిక సక్రమంగా అమలు జరిగేటట్లు చూడడానికి ఒక అంతర్జాతీయ కంట్రోల్ విధానాన్ని ఏర్పాటుచేసే విషయమై [illegible] అగ్రరాజ్యాల సమావేశంలో ప్రతిష్టంభన ఏర్పడింది.

అయితే, అణ్వస్త్ర పరీక్షల నిషేధాన్ని గురించి బ్రిటన్, అమెరికా, రష్యాల మధ్య ఇక్కడ జరుగుతున్న ఈ సమావేశంలో ఎజెండాపై నేటికూడా సమాధానం కుదరలేదు.

ఎజెండాపై సమాధానానికై ఈ మూడు రాజ్యాల ప్రతినిధులు రేపు సమావేశమై తిరిగి [illegible].

"అమెరికా పోలీసు రాజ్యం"

మికోయన్ వ్యాఖ్య

మాస్కో, నవంబర్ 6—"అమెరికా పోలీసు రాజ్యం. అక్కడ జాన్ ఫాస్టర్ డల్లెస్ కుక్క అనిపించే అతి [illegible] కాంగ్రెస్‌వారే ఏలుతున్నారు" అని సోవియట్ మొదటి డిప్యూటీ ప్రధాని శ్రీ అనస్టాస్ మికోయన్ నేడిక్కడ విమర్శించారు.

అక్టోబర్ విప్లవం 41 వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ఒక పెద్ద సభలో ఆయన ప్రసంగిస్తూ ఆంగ్లో సోవియట్ సాంస్కృతిక సంబంధాలను విద్రోహకర చర్యలు చెప్పుకోవడానికి బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ వినియోగించ పని ఆరోపించారు కూడా.

రష్యా విప్లవ వార్షికోత్సవం

మాస్కోలో పెద్ద విన్యాసం

మాస్కో, నవంబర్ 7—సోవియట్ విప్లవ 41వ వార్షికోత్సవసందర్భంగా నేడు మాస్కోలో జరిగిన సైనిక విన్యాసాన్ని 10 లక్షలమంది ప్రేక్షకులు తిలకించారు.

[illegible] ఈసారి విన్యాసం [illegible] తక్కువ ఆడంబరంలో జరిగినది.

సోవియట్ ప్రధాని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ క్రుశ్చేవ్, సోవియట్ ప్రెసిడెంట్ మార్షల్ వొరోషిలోవ్ మున్నగు అగ్రనాయకులు వందనం స్వీకరించారు.

రెడ్, స్క్వేర్‌లో జరిగిన [illegible] వేదిక పైనుంచి, [illegible] సైనిక విన్యాసం తిలకించారు. [illegible] [illegible].

సోవియట్ రక్షణమంత్రి మార్షల్ [illegible] [illegible] విధానాలు [illegible].

"[illegible] [illegible], బ్రిటిష్ పాలకులు, [illegible] [illegible] [illegible]."

"[illegible] [illegible]."

హైదరాబాద్, నవంబర్ 7—శ్రీ [illegible] [illegible] [illegible] 250 [illegible] [illegible].

పదకొండుగురు బాలలకు అవార్డులు

అపూర్వ సేవకు, ధైర్య సాహసాలకు

న్యూఢిల్లీ, నవంబర్ 7—ఈ సంవత్సరం విశిష్టమైన సేవచేసిన ధైర్య సాహసాలను ప్రదర్శించిన ఏడు రాష్ట్రాల పదకొండుమంది పిల్లలకు భారత శిశు సంక్షేమ సంఘం నేడు అవార్డులు ప్రకటించింది.

శ్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షతన వున్న ఈ సంఘం బొమ్మిడి రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు సిఫార్సు చేసిన 25 మంది అభ్యర్థులనుంచి ఈ పదకొండుమందిని ఎన్నుకుంది.

అవార్డులు పొందిన బాలలు వీరు:—లాల్ బిహారీ సిన్హా (అపూర్వసేవ—బీహార్), రన్‌మల్ ఎడ్డ (అపూర్వసేవ—బొంబాయి), నారాయణ దిష్ణ (అపూర్వసేవ—బొంబాయి), ఎకేర్ ఎండ్ గుప్త (అపూర్వసేవ—ఢిల్లీ), మురుగయ్యాన్ (అపూర్వసేవ—మద్రాసు), సత్యనారాయణన్ (అపూర్వసాహసం—మద్రాసు), గురుమయూమ్ శర్మ (అపూర్వసేవ—మణిపూర్), నాహెన్‌గ్ బామ్ కిరోమాల్‌దేవి (అపూర్వసాహసం—మణిపూర్), ఉపేంద్రనాథ్ (అపూర్వసేవ—ఒరిస్సా), ఆరీటిబీజీ (అపూర్వధైర్యసాహసాలు—ఒరిస్సా), ఉపేంద్రకుమార్ (అపూర్వ ధైర్యసాహసాలు—మధ్యప్రదేశ్).

ఈ అవార్డులు పొందినవారికి ఈ నెల 14 వ తేదీన బాలల దినోత్సవంనాడు ఆయా ప్రాంతాలలో రజత పతకాలు ఇవ్వబడుతాయని, వారు ఢిల్లీలో జరిగే విద్యార్థుల విన్యాసాలలో పాల్గొంటారని భారత శిశు సంక్షేమ సంఘం ప్రకటించింది.

ఈ సంఘం ఇరువురు ఈ అవార్డులను ఏర్పాటు చేసింది. ఇద్దరు ఢిల్లీ బాలలకు రాష్ట్రపతి అవార్డులు ఇవ్వబడ్డాయి. అప్పుడు ఢిల్లీవారికే ఈ అవార్డులు పరిమితం చేయబడ్డాయి.

ఈ సారి బాలల దినోత్సవ కార్యక్రమం కూడా నేడు ప్రకటించబడింది. ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నవంబర్ 13 వ తేదీన బాలలకు రేడియో ద్వారా సందేశమిస్తారు. యూనియన్ రవాణా, రహదారి శాఖ బాలల దినోత్సవం ప్రత్యేకపు తపాలా బిళ్లలు జారీచేస్తాయి. ఆల్ ఇండియా రేడియో ప్రత్యేక కార్యక్రమం ప్రసారం చేస్తుంది.

వరద నష్టం

(1 వ పేజీ తరువాయి)

నందున వెంటనే 25 పాక డిపోలను ప్రారంభించడానికి ప్రభుత్వం ఉత్తరువు చేసింది. ఇలా నాలుగు సేర్లు 3—5—0 లుగా వున్న ధర 2—3—0 లుగా నిలబడేటట్లు చేశారన్నారు. శ్రీకాకుళంలో 1—11—0 ధర వున్నందున అక్కడ పరిస్థితులు సంతృప్తికరంగా వున్నాయనీ, అయితే అల్పపరిస్థితి ఏర్పడితే తట్టుకొనడానికి ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేసిందని కూడా చెప్పారు.

అనేక ప్రాంతాలలో పర్యటించిన అనుభవం తోను, అధికారులిచ్చిన రిపోర్టులలోని వివరాలంతోను, ఆయా జిల్లాలలోను పరిస్థితి ప్రభుత్వానికి పై విధంగా వుందని, ఇక్ [illegible] స్పష్టంగా వివరాలు తెలియవలసివుందని చెప్పారు. అయితే అందువలు ప్రభుత్వం చేసి వుండవలసినది లేదని, ఇప్పటికి చేసిన సహాయాలం సరిపోయేది [illegible] కార్యక్రమాలు [illegible] అన్నారు.

విశాఖపట్నం, శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలోనే కాక, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలలోని భాగాలు కూడా వరదలవల్ల నష్టపడినవని, ఆ జిల్లా కలెక్టర్లు పంపిన నివేదికలను కూడా ప్రభుత్వం అందజేస్తున్నదని, బాధితులకు సహాయంగా అవసరమైన ఏర్పాటన్నీ చేసుకొనగలదని అన్నారు. నవంబరు 15 వ తేదీన రాష్ట్రమంత్రివర్గం సమావేశమైనప్పుడు వరదల నష్టాల నివేదికను తాను సమర్పించగలనని చెప్పారు.

న్యూఢిల్లీ, నవంబర్ 8—యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు [illegible] ఆఫ్ ఇండియా వార్షికోత్సవంలోని [illegible] [illegible] [illegible] అందరికీ [illegible] [illegible] [illegible] కాలపరిమితి పూర్తి కాగలదు.

ఈ వార్షికోత్సవ అక్టోబర్ ప్రకటన తేదీనుంచి పని చేయుటం లేదన్న సంగతి పాఠకులకు విదితమే.

కర్నూలు జిల్లాలో హత్యల ఆరోపణలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 7—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడొక పత్రికా ప్రకటన ద్వారా, కర్నూలు జిల్లాలో ఈమధ్యను రాజకీయ హత్యలు హెచ్చుగా జరుగుతున్నవని కమ్యూనిస్టు పార్టీ చేసిన ఆరోపణలను గట్టిగా ఖండించింది.

ఈ జిల్లాలో శాంతిభద్రతలు గత ఏడాదితో పోలిస్తే చాలా మెరుగుగా వున్నాయనీ, హత్యలతోసహా అన్ని నేరాలను గురించి పోలీసులు దర్యాప్తులు చేశారని, తగినంతగా సాక్ష్యం వున్న సందర్భాలలో కొన్నింటిలో కేసులు కూడా నడుపుతున్నారని వివరించారు.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ ఆగస్టు సమావేశంలో, ఇండియా కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం అక్టోబరు సమావేశంలోను, కర్నూలు జిల్లా కమ్యూనిస్టు కమిటీ సమావేశాలలోను జరిగిన ఆరోపణల దృష్ట్యాను, "ప్రజలలో పునర్విశ్వాసం, నమ్మకం కలిగేటట్టు ఏవేవైతే పునరుద్ధాటనలు చేయుడంవల్లను, వాస్తవిక పరిస్థితులను వివరించడం అవసరమని ప్రభుత్వం భావిస్తున్నదని కూడా ఈ ప్రకటనలో వుంది.

ఈ జిల్లాలో జరిగే ఖూనీలలో హెచ్చు భాగం పార్టీకక్షలవల్ల కాక కక్షలవల్ల సంభవిస్తున్నాయని, కొన్ని తరాలుగా ఈ జిల్లాలో ఈ పరిణామాలు కలవని ప్రభుత్వం ఈ ప్రకటనలో ఉదాహరించింది. ఈ ఖూనీల లక్షణాలు పొరుగున వున్న రాయలసీమ జిల్లాలలో కూడా కానరాగలవని అన్నారు. కొన్ని అంకెలను ఉదాహరిస్తూ 1954 లో 120, 1955 లో 106, 1956 లో 93, 1957 లో 117 ఖూనీలు సంభవించగా 1958 సెప్టెంబరు నాటికి 64 ఖూనీలు మాత్రమే జరిగినవని అన్నారు.

ఈ ఖూనీలను పర్యాప్తు చేయించగా, ఆయా పార్టీలు దాఖలు చేసిన అర్జీలను బట్టి కూడా ఇందులో రాజకీయమైన పోరణులు ఎక్కడా కానరాలేదని చెప్పారు.

కర్నూలు జిల్లా కమ్యూనిస్టు పార్టీవారు పత్తికొండ తాలూకా హొసూరులోను, డోన్ ప్యాపిలిలో, నందికొట్కూరుకు సమీపంలోను జరిగిన సంఘటనలలో, అందులో ఇద్దరి మరణాన్ని గురించి ఆరోపించారని అంటూ ఇందులో మొదటిది, మూడవది విచారణలో వున్నందున, వానిపైన ఎలాంటి వ్యాఖ్యానాలు ప్రభుత్వం చేయుడం సముచితం కాదని అన్నారు. రెండవ కేసు దర్యాప్తులో వుండని కనుక దీనిని గురించి కూడా వ్యాఖ్యానించడం మంచిది కాదన్నారు. కాగా ఇతర కేసులన్నింటిని పరిశీలింపగా రాజకీయ మైన పోరణి ఎక్కడా కానరాలేదని అన్నారు. కాగా శాంతి భద్రతల పరిస్థితులు జిల్లా మొత్తం మీద మెరుగు పడినవని ప్రభుత్వ ప్రకటనలో వివరించారు కూడా.

మైసూరు సత్యాగ్రహం

ఎనిమిది మంది ప్రముఖ మహిళల అరెస్టు

బెల్గాం, నవంబర్ 7—మహారాష్ట్ర సమితి సత్యాగ్రహం సందర్భంగా నేడు సాయంకాలం జవహార్ పార్కులో ప్రదర్శనాలు జరిపిన ఎనిమిది మంది స్వయం సేవికలు అరెస్టు చేయబడి, జుడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీ ఎ. ఎన్. నాడగౌడ ముందు హాజరు చేయబడ్డారు.

తాము నిషేధాజ్ఞను ధిక్కరించామని వారందరూ నేరం అంగీకరించారు. కాని, పోలీసు అధికారుల ఆజ్ఞలను పాలించలేదనే ఆరోపణను వారు నిరాకరించారు.

మేజిస్ట్రేటు వారిని రిమాండులో వుంచడానికి ఉత్తరువు చేశారు. ఆ ఆజ్ఞ మేరకు వారు హిండలగేయులోని సెంట్రల్ జైలుకు తీసుకువెళ్ళారు.

నేడు అరెస్టు చేయబడిన సత్యాగ్రహులలో బొంబాయినుంచి వెలువడే 'లోకసత్తా' మరాఠీ దినపత్రిక సంపాదకుని భార్య శ్రీమతి [illegible], [illegible] సంపాదకుని భార్య శ్రీమతి [illegible], మహారాష్ట్ర [illegible] భార్య శ్రీమతి కుముద్ [illegible], స్థానిక మరాఠీ దినపత్రిక 'తరుణ్ భారత్' సంపాదకుని భార్య శ్రీమతి [illegible] వున్నారు.

యు. పి. మంత్రివర్గంలో సమష్టి బాధ్యత

ముఖ్య మంత్రికి, ఇతర మంత్రులకు జరిగిన ఉత్తరప్రత్యుత్తరాల విడుదల

లక్నో, నవంబర్ 6—ఉత్తరప్రదేశ్ మంత్రి వర్గంనుంచి రాజీనామా యిచ్చిన ఆచార్య జుగల్ కిశోర్ సమష్టి బాధ్యత అనే సమస్యపై తనకూ, ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్‌కు కలిగిన అభిప్రాయభేదంపై జరిగిన, ఉత్తర ప్రత్యుత్తరాలను నేడు విడుదల చేశారు. ఆచార్య జుగల్ కిశోర్ రాజీనామా గడచిన మంగళవారం ఆమోదించబడింది.

విడుదలైన ఉత్తర ప్రత్యుత్తరాలలో మొత్తం [illegible] తిరుగుబాటుదార్లు తొమ్మండుగురు సమష్టిగా [illegible] ఉత్తరంతోసహా ఏడు ఉత్తరాలున్నాయి. [illegible] ఉత్తరం ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి ఒకరోజు ముందు అక్టోబర్ [illegible] వ తేదీన ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్‌కు పంపబడింది.

ఆచార్య జుగల్ కిశోర్ తన ఆఖరు ఉత్తరంలో తన రాజీనామా ఆఖరా తీర్మా ప్రకటించడానికి ముందే బహిరంగ పరచవలసి వచ్చిన కారణాలు వివరించాడు.

డాక్టర్ సంపూర్ణానంద్ వ్రాసిన లేఖలో మంత్రివర్గ సభ్యులకు స్వతంత్రాభిప్రాయాలు వుండరాదని ఏ పరిస్థితిలోనూ సూచించ లేదని, వారి శాఖలకు సంబంధించిన వ్యవహారాలలో స్వతంత్రాభిప్రాయాలు ప్రకటించరాదని కూడా అనలేదని, కాని, ప్రభుత్వంపై ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పరిణామాలు కలిగించే విషయాలలో ప్రభుత్వ సభ్యులు సమష్టిగా చర్య తీసుకోవలసి వుంటుందని తెలిపాడు.

తిరుగుబాటుదార్లు అక్టోబర్ 16 వ తేదీన ముఖ్యమంత్రికి వ్రాసిన సమష్టి లేఖలో ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గాన్ని గాని, ప్రదేశ్ కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డును గాని మార్చడం తమ పట్ల విశ్వాస రాహిత్యంగా ముఖ్యమంత్రి పరిగణిస్తున్నారనే వార్తను ముఖ్యమంత్రి దృష్టికి తెస్తూ, ఈ ఉత్తరంలో సంతకం చేసినవారు ముఖ్యమంత్రి ఈ అభిప్రాయంతో ఏకీభవించరని తెలిపారు.

ఈ ఉత్తరానికి డాక్టర్ సంపూర్ణానంద్ అక్టోబర్ 17 వ తేదీన ఇచ్చిన సమాధానంలో తను తన అభిప్రాయాలను ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ప్రకటించానని, ప్రభుత్వంతో సంబంధం వున్నవారు కాంగ్రెస్ కమిటీలో ముఖ్యమంత్రి అభిప్రాయానికి కట్టుబడి వుండనక్కరలేదని, కాని, ప్రభుత్వంతో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సంబంధం వున్న విషయాలలో ప్రభుత్వంలోవున్నవారు ముఖ్యమంత్రి విరుద్ధంగా ప్రవర్తించరాదే గాని, ముఖాలుగా విడిపోవడానికి అవకాశం లేదని, ప్రభుత్వ సభ్యులు ఇలా రెండు ముఖాలుగా విడిపోవడం ప్రభుత్వాన్ని, సంస్థను కూడ దుర్బలం చేస్తుందని స్పష్టపరిచాడు.

ఆచార్య జుగల్ కిశోర్ అక్టోబర్ 18 వ తేదీన వ్రాసిన మరొక లేఖలో ముఖ్యమంత్రి అభిప్రాయంతో ఏకీభవిస్తున్నట్లు తెలిపాడు. "కాని, సమష్టి బాధ్యత అనేదానికి పునాది సమష్టి సమాలోచన, సమష్టి నిర్ణయమూను. కనుక, ప్రభుత్వానికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సంబంధించిన సమస్య ఏర్పడినప్పుడు, ప్రభుత్వ సభ్యులు దానిని చర్చించి, ఏదైనా నిర్ణయం జరిగితే ముఖ్యమంత్రితో సంప్రతించి నమీదట ముఖ్యమంత్రి ప్రత్యేకానుమతి యిస్తే తప్ప అందరూ అనుసరించాలి" అని తెలిపాడు.

డాక్టర్ సంపూర్ణానంద్ ఈ ఉత్తరానికి అక్టోబర్ 19 వ తేదీన సమాధానమిస్తూ, "మన రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ విధానాలకు సంబంధించిన విషయాలంపై నిర్ణయాలు చేసుకొనే కర్తవ్యం కాని, బాధ్యత గాని ముఖ్యమంత్రిది లేక ప్రధానిది. ముఖ్యమంత్రి గాని, ప్రధాని గాని తప్పకుండా తనతోటి మంత్రులతో సంప్రదిస్తాడు. అలాటి సంప్రతింపులు జరగనప్పుడు అతని (ముఖ్యమంత్రి లేక ప్రధాని) నిర్ణయమే తుదిది." అని స్పష్టపరచాడు.

విశాఖపట్టణంలో గజదొంగ అరెస్టు

హైదరాబాద్, నవంబర్ 7—హరిప్రసాద్ తుల్జాపెర్షాద్ అనే హీరాలాల్ రేజన్‌ఖర్వాలా, అనే ప్రసిద్ధిచెందిన అంతర్రాష్ట్రీయ గజదొంగను అక్టోబర్ చివరి వారంలో విశాఖపట్టణంలో అరెస్టు చేశారు. బొంబాయి, బరోడా, మద్రాసు, ఆంధ్రప్రదేశ్‌లలోని పెక్కు మోసపు నేరాల సందర్భంలో ఈయన అవసరం వుండట.

ఈ ప్రాంతాలలోని వ్యక్తులను, బ్యాంకులను కూడా కొన్ని లక్షల రూపాయల మేరకు మోసం చేసినట్లుగా ఆరోపణలు జరుగుతున్నాయి.

ఈయన విశాఖపట్టణంలో ఒక షావుకారుకు కొని బోగస్ చెక్కు ఇవ్వాడట. దీని మీద నమ్మకం లేక ఈ [illegible] అమ్మకందారు, ఆ చెక్కును నగదుగా మార్చుకొనేవరకు వేచి వుండమని అడిగాడట. అనుకున్న విధంగానే బ్యాంకి వారు చెక్కును నిరాకరించగా, ఈ విషయంలో పోలీసులకి తెలియజేశారు. తక్షణ విశాఖపట్టణం డి. ఎస్. పి. దీనిని దర్యాప్తు చేసి, నేరస్థుని అక్టోబర్ 28 వ తేదీన అరెస్టు చేశారు.

ఇలా అరెస్టుచేయడం జర్వాలా 1957 లో హైదరాబాద్ వచ్చి, నికరంగా వున్న మూడు బ్యాంకులలో ఖాతాలను ప్రారంభించాడు. పెక్కు విధాల వినిని నమ్మించి, దాదు 70 వేల రూపాయల వరకు మోసం చేసినట్టు తెలుస్తున్నది. ఇప్పుడు అరెస్టు అయిన వ్యక్తికి మోహన్ లాల్ పాఠక్ (యం. ఏయస్సి) అనే మారు పేరులు వున్నట్టు చెప్పుబడుతున్నది. వివరాలు యింకా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హైదరాబాద్, నవంబర్ 7—సికిందరాబాద్ జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. నారాయణ (ఎం. ఎల్. ఏ.) నాయకత్వాన ఉపాధ్యాయుల ప్రతినిధివర్గం రాష్ట్రవిద్యాశాఖామంత్రిని, విద్యాశాఖ ఉపమంత్రిని, స్థానిక స్వపరిపాలన మంత్రిని కలుసుకొని బొలారం, తిరుమలగిరి లోని కంటోన్మెంట్ ప్రాంతంలో పని చేస్తున్న ఉపాధ్యాయుల కరువు భత్యాన్ని పది రూపాయలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు.

వివిధవ్యాసానుబంధం

వాస్తు శాస్త్ర ప్రాధాన్యత

శ్రీ మద్దుల కృష్ణమూర్తి శాస్త్రి

వాస్తు శాస్త్రమనగా నివసించు [illegible] గృహము యొక్క శుభాశుభములను తెలియ చేయునట్టిది. ఈ శాస్త్రము జ్యోతిశ్శాస్త్ర సంహితా భాగములో చెందియున్నది. ఈ శాస్త్ర మును [illegible] మహర్షులు [illegible] వివ రించిరి. స్థల, గృహ, గృహోపకరణముల యొక్క శుభాశుభములను [illegible] విధములుగ విపులీకరించినారో చెప్పియున్నారు.

జ్యోతిశ్శాస్త్రమందు [illegible] (గ్రహస్థితి [illegible]) శుభాశుభములను ఎట్లు చెప్పియున్నారో, వాస్తు శాస్త్ర మందున్న గృహములయొక్క స్థితిగతు లనుబట్టి, యజమానికి (తన నివసించువారికి) గలుగు శుభాశుభము [illegible] నిర్ణయించెదరు. మరియు మహారాష్ట్ర, [illegible] అంగ, వంగ, కళింగాది శాస్త్రములనుబట్టి [illegible] ప్రా కోటికి గలుగు శుభాశుభములను నిర్ణయించ బడినవి. కొందరి మతములో [illegible] గ్రహములవలన గలుగు శుభాశుభములకంటె గృహములవలన గలుగు శుభాశుభములే ముఖ్య ములై యున్నట్లు [illegible] గ్రహజాతకము కంటె గృహజాతకము గొప్పదనియు, గృహము సలక్షణముగ నున్నచో గ్రహముల వలన గలుగు దోషములు గూడ నివారింపబడగలవనియు, గృహము, దోషయుక్తమైన [illegible] గలుగు శుభములను [illegible] చేయుచున్నారు. [illegible] యున్నది.

ప్రతి జీవుడు [illegible] విషయములను [illegible] వివరించి [illegible] తెలియుటకు [illegible].

[illegible] విధములుగ వివరించి [illegible] యుండుటచేత [illegible] పరిశీలించి విషయ ములను తెలుసుకొనలేకపోయినచో దుఃఖమును పొందుచు [illegible] మాత్రమే గాక [illegible] స్థితి సంభవించుచున్నది.

ఇంక గ్రహ జాతకము గొప్పదా? గృహ శాస్త్రము గొప్పదా? అను విషయములో గృహ శాస్త్రమే గొప్పదని [illegible] కొందరభిప్రాయ పడుచున్నారు. గ్రహజాతకమును నిర్మించినచో గృహ శాస్త్రము [illegible] జీవితములో గలుగు [illegible] మాత్రమే [illegible] గ్రహించ గలుగుదుము. ఈ రెండు [illegible] శాస్త్రాదు లనేకము లున్నవి. వానియందు గూడ మానవ [illegible] శుభాశుభములను తెలుసుకొను [illegible] ఉన్నవి. వానిని గూర్చి [illegible] చెప్పబడినచో గృహ విషయములో [illegible] ఏది శుభమా? ఏది అశుభమా? కాల స్థల [illegible] గృహ [illegible] చెప్పబడియున్న [illegible] యున్నది. గృహము స్థలాధీనమై యున్నది. ఈ విషయములో వివరించిన "వరాహ మిహి రాచార్యులు", [illegible] 9 శ్లో||".

[illegible]

[illegible] అని యున్నది. [illegible] రాత్రి యందు [illegible] స్థల [illegible] ప్రాధాన్య [illegible] 21, 22 శ్లోకములలో వివరించి యున్నారు. గ్రహ జాతకములవలె (హోరాశాస్త్రమును బట్టి) లగ్నాది ద్వాదశభావములు వివరింప బడును. ఇందు 12 భావములలోను చతుర్థము [illegible] గృహ విషయములను, [illegible] వివరింపవచ్చును. ఏ విధమైన గృహమును పొందునో, ఏ కాలమందు పొందునో గ్రహబలమునుబట్టి నిర్ణయింపబడును. ఇంతే కాక జీవునియొక్క పూర్వోత్తర జన్మ వివరము, వర్తమాన జన్మయందు గలుగు సర్వభావముల యొక్క స్థితిగతులును నిర్ణయింపబడును. గృహమే ముఖ్యమని యెంచినవాడు దానివలన తెలియబడని విషయము లనేకములు గలవని గ్రహజాతక పరిశ్రమ జరుపువారికి విదితమగును. గ్రహజాతకమునుబట్టి యీ విషయ మీ విషయ [illegible] సర్వ విషయములను తెలుసుకొనవచ్చును. ప్రతి జీవునకు యేదో ఒక చింత లేకుండ యీ సృష్టి లేదు. అది సర్వసాధారణము. సుఖాను భవాపేక్ష సర్వసాధారణము కనుక మానవుడు తన కనుకూలమైన సుఖము ననుభవించుచు, దుఃఖనివారణోపాయముల నపేక్షించుచుండును. అట్టి నివారణోపాయములలో గృహ మొక సాధనము మాత్రమే గాని దానివలన మానవుని జీవితమంతయు సుఖవంతమగు (సర్వవిధముల) [illegible] అసాధ్యమై యున్నది. ఇట్లుకానిచో సంతతి లేనివారు, ధనము లేనివారు, రోగము లేనివారు, యిదియ అనేల ఏ విధములైన దుఃఖములు లేనివారిగా నుండవచ్చును. లోక ములో దుఃఖములను పొందువార లనేకులు గలరు. శాస్త్రజ్ఞులు గలరు. శాస్త్రము గలదు. కాని కొంతవరకు మాత్రమే సహాయకారియగుచున్నది గాని పూర్తిగా దుఃఖ నివారక మనుటలేము. గ్రహ జాతకములో గృహప్రాప్తి విషయములో

(1) [illegible] యందు [illegible] యోగము చెప్ప బడినది.

(2) [illegible] యందు [illegible] గృహయోగము సూచింపబడినది.

(3) [illegible] గృహము [illegible] చెప్పబడి యున్నది.

(4) [illegible] గృహాప్తిః [illegible] యోగము సూచించినది.

ఇట్టి వివిధములగు గ్రహస్థితులు గలవారు ఆయా విధములుగ గృహ యోగములను పొందు వారని చెప్పబడియున్నది. ఇంతమాత్రమే గాక జీవుడు ఆనాటి ఆమరణాంతము పొందు సుఖ దుఃఖములను విచారణ జరిపి [illegible] జీవునియొక్క సమస్త విషయములను, కూలంక షముగ చెప్పుట అత్యంత పరిశ్రమ చేసినవారికి విదితమేగదా? ఇట్లని మానవుని ఆశ, ప్రయ త్నము (పురుషకారము) నివారితమగుచున్నదా! లేదు. అందువలన పురుష ప్రయత్నములచే యీ దుఃఖములను పొందకుండుటకే వాస్తు, ప్రశ్న, ఇత్యాది శాస్త్రము లుత్పన్నమైనవి. ఇవియన్నియు అంగభూతములు అగుచున్నవి. వాస్తు శాస్త్రములోనే గ్రహబలము యొక్క అవశ్య కతను గూర్చి

"[illegible]"

అని గోచర, అష్టకవర్గ, దశాంతర్దశల విచారణ చేయవలెనని చెప్పబడి యున్నది. మరియు—

"యథాకాలం శుభం జ్ఞాత్వా [illegible] మారభేత్"

అని కాలము యొక్క విచారణ జరిపి శుభా శుభముల నెరింగి భవనారంభమును చేయవలెనని చెప్పబడి యున్నది. ఇట్లు గ్రహబలమును, కాల బలమును విచారించి గృహారంభము చేయవలెనని యంగీకరింపబడినది. ఇంతేకాక సౌర, చాంద్ర వర్షతులను విచారించి తత్ప్రకార మారంభ మాసాదుల యొక్క శుద్ధి నిర్ణయింపబడినది. కొన్ని దేశములలో చాంద్ర మానము, కొన్ని దేశములలో సౌరమానము వ్యవహరింపబడుటయే యిట్లు చెప్పుటకు కారణము. ఏ వాస్తు శాస్త్ర మందు స్థల గృహోపకరణ, గృహముల వలననే మానవుని సుఖ దుఃఖములు చెప్పబడియున్నవో ఆ శాస్త్రమందే, ఆ గ్రంథకర్తలచేతనే కాల బలము, గ్రహబలము, జాతక విమర్శ, దశాంతర్ద శల విచారణ చేసి శుభకాలమందు గృహారంభమును చేయవలెనని చెప్పబడియున్నది. సర్వజ్ఞులగు మహర్షు లిట్లు ద్వివిధములైన కాల, స్థల విశేషములచే విషయములను చెప్పియుండ, స్థల మొక్కదానినే గ్రహించి గ్రహ జాతకముకంటె గృహ జాతకము గొప్పదని ప్రజల కుద్బోధించుట న్యాయమైనది గాదు; గ్రహబలము దిన కాల బలములను గూర్చి "కాశ్యప శిల్పము" [illegible] పటలము 28 శ్లో. నుండి 30 పర్యంతము—

మర్త్యానామాయు[illegible] కృష్ణపక్షే సుచంద్రవత్

తస్మాద్[illegible] [illegible] కర్తవ్యో ధర్మ సంగ్రహః

అల్పదోషం గుణాధిక్యం దినం లగ్నంత సంగ్రహేత్

అనేక కోటి దోషఘ్నం దినం వాలగ్నమేవా

"దోషహీనతమం యాతిజీవవృష్ట్యై ద్విజో త్తమ" ఇట్లు కాలబలమును గ్రహబలమును గ్రహించి—"ఏవం పరీక్ష్య [illegible] కర్షణాది సమాచరేత్." యని కాలములో గల శుభా శుభములు పరీక్షించ వలెనని చెప్పబడియున్నది. అన్ని వాస్తు గ్రంథములలోను యీ విష యములు చెప్పబడియేయున్నవి. ఈ విధముగ జాతక, ముహూర్త, శకునాదుల ప్రస్తావనలను [illegible] జాతక ప్రకారము శుభకాలముగమున్న సమయమున గృహారంభమును చేయవలెనని నిర్ణయించిరి.

ముహూర్త శాస్త్రమందు గూడ సర్వ [illegible] చర్చ చేయబడినది. శుభ ముహూర్త ములో చేయబడినను ఆ గృహము నష్టమగు చున్నది. దోష కాలములో కట్టబడినను స్థిర మైన సుఖ భోగములను కలిగించుచున్నది. ముహూర్తము వారి వారి శాశ్వత సుఖ దుఃఖా దుల కెట్లు కారణము కాలేకపోవుచున్నదో, యట్లే గృహము గూడ శాశ్వత సుఖ దుఃఖము లకు కారణము కాలేకపోవుచున్నది.

స్థలములను విమర్శించునపుడు స్థల [illegible] మలు, గుణములు, గృహములను విమర్శించు నప్పుడు దానియందలి గుణదోషములు, ఉపకర ణముల గుణదోషములు, [illegible] విషయములు వాటియొక్క మానములున్ను యేయే గృహముల కేయే మానము లుపయో గింపవలెనో, ఏ ప్రాంతమందు ఎంతెంత ప్రమా ణముతో గృహ, భవన, సౌధాది నిర్మాణములు చేయవలెనో, ఏ ఏ జాతుల కేయే గృహములు నిర్మింపవలెనో మొదలయిన విషయము లనేక ములు విమర్శింపబడవలసి యున్నవి. ఏ ఏ గృహ ముల కాయాది నిర్ణయములు చేయవలెనో, ఏ ఏ గృహములకు స్థల పరీక్ష యవసరమై యుండునో, ఏ గృహముల కాయాదులవ సరము లేదో, ఏ గృహములకు వేధాదిదోషము లంటవో, మొదలయిన విషయములున్ను విమ ర్శింపబడవలసి యున్నది. మరియు గ్రామ మందొక విధమున, పట్టణ మందొక రీతిగ, నగరమందు (రాజధాని) మరొక రీతిగ శాస్త్ర విమర్శ చేయబడినది. యిందు విషయమై మహర్షులే ప్రమాణముల నిచ్చియున్నారు. ఏ విషయములను చూడవలెనని చెప్పిరో ఆ విష యములనే దేశ, గృహ, జాతి, సమయ, వస్తు భేదాదులనుబట్టి చూడవలసినది లేదని గూడా నిర్ణయించిరి. ఇట్లు గృహము లనంతములై యుండి బహురీతుల శాస్త్ర విస్తారమును చెప్పియుండగ, స్థలమును మాత్రమే పరీక్షించిన చాలునని, ద్వారమును మాత్రమే సరిదిద్దిన చాలునని యిట్లు [illegible] వ్యవహరింపచేయుట అయుక్తముగ నుండును. అంతమాత్రమున మానవునకు గృహము సర్వవిధ సుఖముల నీయ జాలదు. ఏ విధమున గృహ నిర్మాణము చేసుమో దాని ఫలమును పొందుట కెంతకాలమగునో గూడ నిర్ణయింపబడి యున్నది. శాస్త్రమందు సర్వ సాధారణ విషయములు కొన్ని చెప్పబడ వచ్చును. ఇట్లే ప్రత్యేక విషయములు చెప్ప బడును. ప్రతి మానవుడు (ప్రతి జీవుడు) సుఖ దుఃఖములను పొందుచుండును. దాని దుఃఖ మనుభవించుటసంగీకరించని కారణముచేత మానవ ప్రయత్నముచేత దుఃఖమును నివారింప చేసి కొనుట సర్వదా యత్నించును. అందువలన వాస్తు ప్రకారముగ నేయే దోషములైన వచ్చుచున్న [illegible] ఆ శాస్త్ర ప్రకారము దోషములను నివారించుకొనుట కీ శాస్త్రమును సాధనముగ గ్రహించుచున్నారు. దాని దీనివలననే జీవిత చరిత్రయంతయు సుఖవంతముగ నుండునని ఏ విధములైన దుఃఖములను పొందడని నిర్ణయింప వీలులేదు.

వాస్తు శాస్త్రమందు (1) స్థలములు (2) కాలము (3) మానములు (4) గృహోపకరణ ములు (5) నానావిధ గృహ నిర్మాణములు (6) వేధయు గృహములు (7) వేదములు (8) వాస్తు శాస్త్రము యొక్క అవశ్యకత అనావశ్యకతలు మొదలైనవి అనేకములు చెప్పబడినవి. దిక్కు, దేశము, కాలము, పాత్రత, ద్రవ్యము, యజమాని శక్తి) కారయిత, వీరలనుబట్టి నిర్ణయించుకో వలెనని చెప్పబడినది. ఇం దేఒక్కటియు వదలి [illegible]. ఇట్లే యీ శాస్త్రమును పరిశీ లించినను యెంత చిన్న విషయమును పరిశీ లించినను దిగ్దేశకాలాదులు ముఖ్యములై మానవ పునికే సర్వదా ఆశ్రయ మీయుచులై యున్నవి. ఉదాహరణకు ఒకడు గృహనిర్మాణమును చేసినా డనుకొందము. దిక్కునకు సరిగా లేనిచో దాని వలన, కాలము సరిగా లేనిచో దానివలన, మానము సరిగా లేనిచో దానివలన యిట్లే ఏది లోపించిన దానివలన దోషము (దుఃఖము) పొందు చునే యున్నాడు. వీటన్నింటికి ముఖ్యము కాలమై యున్నది. సంవత్సరంబు కాలము కార్యారంభ కాలము దోషదూషితమగుచో నా కార్యమందు దోషము తెలిసియే ప్రవేశించుచున్నది. కాని ఆ కాలమున దానిని గ్రహించక కాలాంతరమందు (దుఃఖానుభవానంతరము) దోషమును సరిదిద్దు కొనుచున్నారు. ఇట్లు దుఃఖము ననుభవింప చేయు కర్మను తెలియజేయుటయే జాతక శాస్త్ర విధియై, తన్నివారణోపాయ ధర్మకమై యున్నది. కనుక మానవుని సంకల్పమే కాలాశ్రి తమై గ్రహబలము నాధారము చేసుకొని శుభా శుభ నిర్ణయములను పొందుచున్నది. ఏదైన సత్ఫలము గలుగు గ్రహస్థితి [illegible] గృహ వాహక యోగము గాని, జలోపద్రవ, రాజోప ద్రవ, భూకంపాది దోషములు జనించినప్పుడు గృహము లొక్కసారిగ నాశ మొందుచున్నవి. అన్ని గృహములకు సమాన దోషమే పట్టియుండెనా ? ఆ యజమానుల కందరకు గృహము లిట్లు పోవుననియే ఒక్క గృహమువల్లనైన సూచింప గలుగు ప్రమాణము లేమైన యున్నవా ? ఇప్పట ఉత్పాతము పుట్టుటకు గ్రహములు కారణములై యున్నది. ఒక గృహమందు కవలలు జన్మించిరి. అందొకరు మృతిచెంది మరొకరు దీర్ఘాయుష్యుగలవారైరి. ఇట్టిగుట కా గృహ మా విషయమందేమి చెప్పగలుగుచున్నది. ఇట్లు జరుగు టకు వారి జన్మ సమయములో గల కాల వ్యత్యా సము తత్కాల గ్రహస్థితి హేతువుగ నున్నది. ఇట్లు సర్వ విషయములలోను కాలము ముఖ్య పాత్రను వహించుచున్నది. కాని స్థలము గాని, గృహము గాని మరేది కాని కారణము కాజాల దున్నది. కాలమునకు గ్రహములకు గల సంబం ధము అట్టిది. జీవుడు కాలాశ్రితుడగుచు తన కర్మ ననుభవించుచున్నాడు. ఈ విధముగ మహ ర్షులు [illegible] శాస్త్రముల విమర్శ చేసి మానవ కల్యాణము కొరకు అనేక విధముల మార్గములను చెప్పియున్నారు. జడపదార్థ సమ్మే ళన రూపమగు గృహమే జీవుని యొక్క సుఖ దుఃఖములకు మూలమని యున్నచో భూతాది సత్యము గలిగి దైవాంశ సంభూతములని చెప్ప బడుచు అనంత శక్తివంతములగు గ్రహములు జీవునియొక్క సుఖ దుఃఖముల విషయంలో నెట్లు పనిచేయుగలవో యూహించుటకు శక్యము కాదు. జడపదార్థ సమ్మేళనమునకు గల ఫలము సాధారమని ఒప్పుకొనక తప్పదుగదా ? అట్టి సమయమున గృహజాతక మెట్లు గొప్పదగును? (స్థల గృహాదుల జడము)

ఇది యిట్లుండగ వాస్తు శాస్త్రమందు స్థలముల విషయములో విమర్శించుచు తూర్పు ఉత్తరము, ఈశాన్యము పల్లముగ నుండుట సుఖప్రదమనియు మిగిలిన దిక్కులు ఎత్తుల నుండుట సుఖప్రదమని చెప్పబడియున్నది. ఇప్పటిది నిర్ణయము చేయవలసి యున్నది. స్థలజ, గృహజదోషములు, సర్వ వాస్తు దోషములు [illegible] కుండవని చెప్పబడినది.

గ్రహదోషము లెట్లుగాదుగదా ? సర్వ నిర్ణయ విషయములో 11 హస్తములకు లోపల 33 హస్తములకు పైనున్న గృహముల విష యములో వాస్తుపరము లేదని చెప్పబడినది. అవగా గృహా గత దోషము లా గృహమందుండు వారి కుండవనియా ? [illegible] దోషములు

(మిగతా 6 వ పేజీలో)

శ్రీ వాడ్రేవు పతంజలిగారు రచించిన "వజ్రచ్ఛేదిక" గ్రంథం ఇటీవల న్యూఢిల్లీలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావుగారి అధ్యక్షతన జరిగిన సభలో కేరళ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణారావుగారికి అంకిత మివ్వబడిన సందర్భంలో తీయబడిన ఫొటో

భావభరితమైన పదాల ప్రయోగంలో తిక్కన మహాకవి చాతుర్యం

శ్రీ మహమ్మద్ ఖాసిం

తిక్కన పదములు భావభరితములు. తాను ప్రకటించ దలచుకొన్న భావమును [illegible] ముగ చిత్రింపగల పదమునే తిక్కన ప్రయో గించును. ఏ పాత్ర ముఖమున ఎప్పుడు ఎట్టి పదములు ప్రయోగింపవలెనో చక్కగ గ్రహిం చిన వాడు తిక్కన. ఈ కవి పదముల పాత్రలకు ప్రాణ ప్రదములు.

నిర్వచనోత్తర రామాయణములోని సీతా పరి త్యాగ ఘట్టమందు తిక్కన గావించిన పద ప్రయోగ నైపుణ్యమును గూర్చి ప్రసంగించుట కుద్యమించితిని.

రావణు నింట నుండిన సీతను మరలింటి కెచ్చిన [illegible] సంభావించుచుండెను. రాముని పట్ల [illegible] కొందరు [illegible] మాటలాడుచుండిరి. "మహా దేవుడు బ్రహ్మాదియన్ మునులు పొగడగలుగుల మెచ్చగా" పావకుడు సీతను రామున కిచ్చెను. అట్టి సాధ్వీమతల్లిని పట్ల "పాపపు మాటలు" పుట్టినవి. రాముడు ధర్మ పరుడు. అతనికి ధర్మమే ప్రధానము. "[illegible] వెలితి యొడి పలుకు" నను బిరుదుకై వ్యవహరించిన వాడు. తన జీవితమును సోదరులకు విడువ గలడు గాని, "వర్ణనంబు గౌరవం బౌక యుండునట్టైన విడుచుట" అతనికి దుస్సహము. సీత శీలమును గురించి వచ్చిన నింద [illegible] నింద. అయినను అతని మదికి అది సంకటము కలిగించినది. అందుకే సీతను పరిత్యజించుటకై నిశ్చయించినాడు. లక్ష్మణాది సోదరులను పిల్చినాడు. సీతా పరిత్యాగ మనివార్యమని వారితో చెప్పినాడు. ఆ మాట వారి యెదలను గ్రుచ్చివేసినది. ఆ సందర్భమున కవి చిత్రించిన వారి భావములు, చేష్టలు అద్భుతములు.

"అనవుడు వార లొండొరుల యాననముల్ గలయంగ జూచి యజ్జనపతి తెంపు వాపెడు విచారము చిత్తములం దొకింత యై [illegible] మొలతేర కవ్విధమునం జను నిశ్చయమైన [illegible] యేమనియును బల్కరాక వెరగందగ వెండియు నాత డిట్లనున్."

సీతా పరిత్యాగ విషయము రాముని నోట విన్న లక్ష్మణాది సోదరులు "లొండొరుల యాన నములు గలయంగ చూచుకొని" రట. రాముని నిశ్చయము విని వారి హృదయములందు కొన్ని భావములు జనించినవి. అవి వారి యాననము లందు కనబడుచుండినవి. వారి కన్నులే కలిసి మాట్లాడుకొనినవి. ఆ మాటల వెనుక దేని విషయ మేమో కవి చెప్పుచున్నాడు. ఆ జనపతి తెంపు నివారించుటకు వారు పూనుకొనలేక పోయిరి. రాముని మాట కెదురు లేదు. దీనిని తెల్పుటకే కవి "తెంపు" అను పదమును ప్రయోగించెను. అందుకే ఆ తెంపు వాపుటకు వలసిన విచారము వారి చిత్తములం దొకింత యైనను మొలతేర లేదని చెప్పెను. అతని మాట నెదిరించలేకపోయిరి. అతని విధమును సమర్థించుటకును వారు నిశ్చయించ లేకుండిరి. ఏమనియును పల్కరాకుండిరి. వారు నిశ్చే ష్టులై యుండిరి. వార లొండొరుల యాన నములు గలయంగ చూచుకొనుట వలన కలిగిన ఫలితము : వారు "వెరగందుట" మాత్రమే! ఈ పద్యమందలి వారి భావములు, చేష్టలు వారిని మన యెదుట నిలుపగలవు.

సోదరుల భావములను రాముడు పరిశీలించెను. ఆ భావములు అతని నిశ్చయమును వారించు టకు ప్రయత్నము చేయుచుండెను. అందుకే లక్ష్మణుని విచారము నివారించుట రామునకు కర్తవ్య మాయెను. అతని ధర్మ భావములు లక్ష్మణుని వెంట ప్రవేశ పెట్టవలెను. అందు లకై అతడు వెంటనే "లక్ష్మణయు (ప్రాణ ముల్ సరియె లక్ష్మణు)? రిత్త విచార మేటికిన్ లక్ష్మణ" యని పల్కెను. లక్ష్మణుని విచా రము "రిత్త" విచారమట. ఎట్లు? రాముని మాట "తెంపు" మాట. అందుకు వ్యతిరేక ముగ పుట్టిన విచారము రిత్త విచారము గాక మరి యేమగును? "రిత్త విచార" మని చెప్పిన రాముడు లక్ష్మణుని సీతా పరిత్యాగ కార్యో న్ముఖునిగ మార్చుటకు ప్రయత్నించుచుండెను. "రిత్త విచార" మని ప్రయోగించిన కవి, రాముని నిశ్చయము జరిగి తీరునని పాఠకులకు చెప్పుచున్నాడు. ఈ ప్రయోజనము సాధిం చుటకే కవి, రాముని ముఖమున "రిత్త విచార" శబ్ద ప్రయోగము గావించెను. సందర్భోచిత ముగ గావించెను.

[illegible] వెంటనే [illegible] రాముడు [illegible] "[illegible]" [illegible] "[illegible]" [illegible] ఆ ప్రయోగము [illegible] తెలియగలరు.

"కాని ఇది వాల్మీకి [illegible] "త్రోసి వచ్చినది" ని రాముడు లక్ష్మణుని నాజ్ఞా పించెను. లక్ష్మణుడు సీతను "త్రోసి" రావలె నట! ఈ "త్రోసి" అను పదము అప్పటి రాముని హృదయావేదన తెలుపుచున్నది. జను లాడుచుండిన పాపపు మాటలు, [illegible] రాముడు చేయవలసి వచ్చిన దుష్కర పాపకార్యము అతని హృదయమును దహించివేయుచుండెను. అతని కిష్టము లేని పాపపు పని చేయవలసి వచ్చి నందుకు అతని హృదయ మెంత బాధ పడు చుండెనో. "త్రోసి" అను పదము చెప్పుచున్నది.

సీతను పిలుచుకొని పోవుటకై రథము సిద్ధము చేయుమని సుమంత్రునితో లక్ష్మణుడు [illegible]. "సుమంత్రు జూచి, 'దానవుల మర్దనుండు రఘునాయకుడు దెక్కు రథంబు బూన్పు' మని లక్ష్మణుడు [illegible]. లక్ష్మణుని మాటలందు అతని బాధ దాగియున్నది. ఏ దేవి కొరకు రాముడు దానవ కులమును సంహరించెనో, ఆ దేవినే, ఆ రాముడే కానల పాలు చేయు చుండెను. ఈ సంగతి లక్ష్మణుని మరింత బాధ పెట్టుచుండెను. ఈ బాధను ప్రక టించుటకే "దానవ కుల మర్దనుండు రఘు నాయకుడు దెక్కు రథంబు బూన్పు" మను ప్రయోగమును కవి చేసెను.

రథము సిద్ధముగ నుండెను. [illegible] సీతను పిల్చెను; రథమందు కూర్చొను మనెను. [illegible] తన భర్త తన కోర్కె తీర్చెనని సీత చాల మురిసిపోవుచుండెను. కాని రాముడు పరితపించుచుండెను. ఆ సందర్భమందలి సీతా రాముల మనస్థితులను కవి [illegible] చిత్రించినాడు.

"అక్కట నాదు పేర్మి నుచితానుచితంబులు చూడకే విభుం

డొక్కట దెంపు వాడెను సముత్సుకత న్నను దవ్వు పుచ్చుగా

నిక్కము [illegible] అరయ నెయ్యము తియ్యము గాదె యంచు నిం

పెక్కగ రాముడంద ముడుకెక్కు రథంబు లతాంగి యెక్కెనన్."

ఈ [illegible] ఉచితమా అనుచితమా ఆను సందేహము లేకయే భర్త పంపుచుండెనని సీత "యింపెక్కెన" దట. రాముని నిశ్చయము సీతకు తెలియదు. అందుకే తన భర్త ఎంత [illegible] నెయ్యము గలవాడో గదా- అని సంత సించినది. రాముని విషయమో! అతడు చేయుచుండినది అత్యంత పాపకార్యము. అది యును తన అర్ధాంగి యెదుట మనసు దాచి చేయుచుండెను. ఆ మోసము సీతకు తెలియదు. అందువల్లనే [illegible] మెరుగని సీత "యింపెక్కె" ననియు, [illegible] మెరిగిన రాముని "డెంద ముడుకెక్కె" ననియు, కవి చక్కగ చెప్పెను. "రథంబు లతాంగి యెక్కె" నదట! రథము కానలకు పోవుచుండెను. అట్టి రథము "లతాంగి" యెక్కెను. ఈ "లతాంగి", అను పదము, [illegible] సానుభూతి [illegible] ప్రతిబింబించు చున్నది.

"ఇవ్విధంబున [illegible]

[illegible] జానకి యెరుగని యట్లు [illegible]

[illegible] విపినంబు [illegible]

[illegible] రాఘవు [illegible]."

రాముని తలంపు జానకి ఎరుగదు. ఆమె కోర్కె రాముడు తీర్చెనని సంతసించి రథ మెక్కి పోయెను. [illegible] విషము కలిసి యున్నను తెలియనిచో అట్టి పాలు [illegible] త్రాగుదురు. [illegible] విషము కలిసి యున్నదని [illegible] వారు త్రాగ కెటు చేయుదురు? [illegible] సీత యొక్క కోర్కె తీర్చుచుండిన [illegible] రాముడున్నను, [illegible] విషమును [illegible] "[illegible]" [illegible].

[illegible] ప్రాంతమును సమీపించినపుడు [illegible] అత్యంత విషాద[illegible] రాముని ఆజ్ఞ ప్రకటించుటకు చాల చింతించుచుండెను. [illegible] కన్నీటి వరదలు [illegible] ఉన్న విషయము [illegible]. రాముని మాట విన్న మైథిలి [illegible] అక్షణమే "[illegible]" అని మూర్ఛిల్లెను. [illegible] తెలివొందిన [illegible]

"[illegible] కుం దృష్టి మరంది జూచు, గొండొక నవ్వును

[illegible] నం

గులమిడు, వెరగందు వగ్గలకుం గొలువిచ్చుచున్"

రాముని అంతటి [illegible] చేయుమని అమె ఎప్పుడును అనుకొని యుండ లేదు. అది నమ్మరాని ఆజ్ఞ. అతి దుర్భరము, [illegible] కాఠిన్యము నైన ఆజ్ఞ అది. అందుకే ఆమె చిత్తము పరిపరి విధములుగ భ్రమించినది. ఆమె మాటలాడలేక పోయినది. [illegible] చూచినది నవ్వినది. తల యూచినది. ముక్కుపై [illegible] గులిమినది. వగలకు గొలువిచ్చినది. ఈ వికారము లన్నియు సీతయందు [illegible] యెంతయు సహజముగ ఉన్నవి. [illegible] కఠినాజ్ఞ కోమలాంగియైన [illegible] యొక్క హృదయమును ప్రవేశించి [illegible] అమె పరిపరి విధముల చిత్త వికారములను లోనయినది. ఆ సందర్భమందలి ఆమె [illegible] అన్నియు, పై పద్యమందు [illegible] గట్టి [illegible] వర్ణింపబడినవి. పాత్రల మానసిక వికారములను అంత [illegible], అంత సహజముగ చిత్రించుటలో తిక్కన సిద్ధహస్తుడు. [illegible] పద్యములలో ఇది యొకటి.

సీత తన విధిని గూర్చి వాపోవుచు [illegible] తానే సమాధాన పరచుకొన్నది "[illegible] దిది కార్యమని [illegible]"ట తన అభాగ్యమే అనుకొన్నది రాముని తెగువను గూర్చి లక్ష్మణునితో మాట్లా డినది. తన్ను నిందించిన జనుల నిందను మాపుటకు మార్గము లేదని చాల చింతించి

"..........అట్లు జగంబు,

[illegible] లేక యీ [illegible]

నాపయి నాడ దుస్సహం [illegible]

సహాయము [illegible]"

జగంబు వార లాడినవి తులువ మాటలట. ఆ మాటలు లోకజ్ఞాన శూన్యములు [illegible] శీలమును సమ్యగ్గముగ పరిశీలించి చెప్పిన మాటలు కావు. పని లేని వారు చెప్పుకొన్న మాటలు అవి లెక్కింపరాని మాటలే. కాని వాని కెంత ప్రభావమున్నది! అవి సీతా పరిత్యాగమునకు దారి తీసినవి. అందుకే ఆ మాటలకు తులువ దనము అబ్బినది. ఆ మాటల[illegible] సీత అనుభవింపవలసి వచ్చెను. అందువల్లనే అమె ఆ మాటలను "తులువ మాటలు"ని పల్కినది. తనపై బడిన నిందను మోపు[illegible]

(మిగతా 5 వ పేజీలో)

కాల్గేట్ తో శుభ్రముగా తోమినచో మీ పండ్లు, చిగుళ్లు భద్రముగా నుండును!



శాస్త్రోక్తముగా తయారు చేయబడిన కాల్గేట్ టూత్ బ్రష్ [illegible] పండ్ల సందులలోకి పోవును....లోపలి భాగమును, వెలుపలి భాగమును [illegible] తోముకు....మెత్తగా తోమినచో చిగుళ్లను గట్టి పరచును: కాల్గేట్ టూత్ బ్రష్ వాడి మీ పండ్లను, చిగుళ్లను జాగ్రత్తగానుండండి.

6 సైజులు ★ పెద్దలకు ★ చిన్నవారికి ★ పిల్లలకు ★ పసిపిల్లలకు ★ గట్టివి ★ ఓమాదిరివి ★ మెత్తనివి.

లభించును: డీలక్స్ ఆరోగ్య దాయకమైన ప్లాస్టిక్ పెట్టెలోగాని లేదా మామూలుగాగాని.

సుందరమైన ప్లాస్టిక్ పిడిమీద శాశ్వతంగా వుండేటట్టు శుద్ధి చేయబడిన నైలాన్ కుచ్చులు బిగింపబడినవి.

భారత దేశములోకెల్ల అత్యుత్తమమైన టూత్‌పేస్టులు చేయువారిచే తయారు చేయబడినవి

లోపలి విషయాలు

వ్యక్తపరుస్తున్నవి



ఓరియంట్ ఇండస్ట్రియల్ మోటార్లు

పవర్ ఉత్పత్తికి నమ్మకమైన సాధనాలని

ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, [illegible]

[illegible], ఆంధ్రప్రదేశ్, [illegible] సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

మెస్సర్స్. ఎలెక్ట్రికల్ ఎంటర్ ప్రైజెస్,

3, కయిడ్ రో, కలకత్తా.

Tele: 22-5951 & 22-6069. Gram: "ELIENTOCORP".

ఇంటింటా

దీపావళి అలంకారాలు



పండుగ రోజులలో మీరు, మీ కుటుంబమూ ఎంతో సంతోషంతో ఉల్లాసంగా కాలం గడుపుతారు. ఆ సమయంలో మీ ఇల్లుకూడా ఎంతో అందంగా అలంకరించుకోవద్దా?

హస్తకళావస్తువులు సౌందర్య స్వరూపాలు- సంప్రదాయ చిహ్నాలు



హస్తకళావస్తువులు

అందానికీ, అలంకారానికీ అనుపమమైనవి

ఆల్ ఇండియా హాండీక్రాఫ్ట్స్ బోర్డు

తారాబలం-చంద్రబలం

1958 నవంబర్ 9 వ తేదీ ఆదివారంనుంచి నవంబర్ 15 వ తేదీ శనివారంవరకు

గ్రహస్థితి :

గ్రహస్థితి : మీనంలో శని; మకరంలో రాహువు; తులలో రవి, గురుడు, శుక్రుడు; వృశ్చికంలో బుధుడు; మిథునంలో కుజుడు; కర్కాటకంలో కేతువు; చంద్రుడు మేషం, వృషభం, మిథునం, కర్కాటకం లలో.

* * * *

బంగారం ధర, 10, 11, 12, 13 తేదీలలో కొద్దిగా తగ్గవచ్చును.

* * * *

వేరుశనగ నవ్వు నూనె ధరలు 12 వ తేదీ తరువాత పెరుగుతవి.

మేషం : [అశ్వని, భరణి, కృత్తిక 1 వ పా.]

ఈ వారం ప్రయత్నం లేకుండా కొన్ని మంచి మార్పులు వస్తవి. వృత్తి, ఉద్యోగాలలో గౌరవ హోదాలు, ఆదాయం కూడా పెరుగుతవి. ఈ వారం మొదటి సగంలో చాలా అనుకూల ఫలితమిచ్చే యాత్రలు ప్రయాణాలు చేస్తారు; యీ సందర్భంలో బుద్ధిబలం,ధన బలం, అధికారం కల వ్యక్తులు తగినంత సహాయం చేస్తారు. ఉపరకోశ సంబంధమైన బాధలు ఏర్పడుతవి కాని, కొద్ది జాగ్రత్తతో ఆ బాధలు నివారణ అవుతవి. కుటుంబంలో చిన్న చిన్న కలతలు రేగి పోతారు. సంఘంలో ఉన్నత స్థితి ఏర్పడుతుంది. శుభకార్యాలు కలిసివస్తవి. 9, 10, 11 తేదీలలో స్థిరాస్తి లాభం, వ్యవహార జయం.

వృషభం : [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

దేహ సౌఖ్యం తక్కువ. ఎంత జాగ్రత్తగా వుంటున్నా అనారోగ్యమో, ఉపద్రవాలో హఠాత్తుగా ఏర్పడగల అవకాశాలున్నవి. మిత్రులుగా వుంటున్న వారితో, విరోధాలు వస్తవి. సహాయం చేసేవారు తక్కువ. ఆదాయానికి ఆటంకాలు ఏర్పడుతవి. వృత్తి, ఉద్యోగాలలో గౌరవ మర్యాదలకు లోటులేకపోయినా, శ్రమ యెక్కువ అవుతుంది. తగినంత అవసరం కుబడకుండానే కోర్టు కచేరీలకు పోవలసి వుంటుంది. ఈ వారం చివరి రోజులలో పుణ్య కార్యాలు నిర్వహించుతారు; పుణ్య ప్రసంగాలు వింటారు; దూరపు ప్రయాణాలు సంభవిస్తవి. 13, 14 తేదీలలో పిల్లలను గురించిన అశాంతి, త్రిప్పట; వివాదాలు—

మిథునం : [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పా.]

ఈ వారం ఆడంబర గౌరవాలు యెక్కువ; సుఖం తక్కువ, వ్యవహార రంగంలో ఈ వారం బాగా జయప్రదంగా ఉంటుంది. అధికారులవల్ల తగినంత సహాయం లభిస్తుంది. వ్యవహారాల విషయంలో కూడా యీ వారం బాగా అనుకూలంగా ఉంటుంది. ఈ వారం రాబడిని మించిన ఖర్చులు వచ్చి పడుతవి. సంఘంలో పదవీ వృద్ధి కనబడుతుంది. స్థిరాస్తి మీద, యీ వారం డబ్బు యెక్కువగా ఖర్చు చేస్తారు. సత్సంగ వఠన, పుణ్యకార్య నిర్వహణ, మంత్రోపాసన—మొదలయిన పనులు తృప్తికరంగా నెరవేరుతవి. వృత్తి, ఉద్యోగాలలో పెంపుదల వస్తుంది. 11, 12 తేదీలలో మిత్రుల తాకిడి యెక్కువ; కొద్ది అనారోగ్యం.

కర్కాటకం : [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష.]

అనేక విధాల యిది విజయవంతమయిన వారం. ఈ సమయంలో వృత్తి, వ్యాపారాల విషయంలో చేసే పెద్ద ప్రయత్నాలు తృప్తికరంగా నెరవేరుతవి. పిల్లల మూలంగా మనశ్శాంతి ఏర్పడుతుంది. సాహస వ్యవహారాలు బహు సౌమ్యంగా మంచి ఫలితాన్ని యిస్తవి. స్థిరాస్తి విలువగల యంత్రాలు, వాహనాలు — మొదలయినవి కొంటారు. శిల్పం, గ్రంథ రచన మొదలయిన పనులు జయప్రదంగా కొనసాగుతవి. మాట నేర్పరితనంతో వృత్తిలో అభివృద్ధి కనబడుతుంది. 13, 14 తేదీలలో డబ్బు రాబడి; ఎంతో భాయి; నౌకర్ల వల్ల చిక్కులు.

సింహం : [మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

ఈ వారం డబ్బు రాబడి అంతగా తగ్గియినా ఖర్చులు బాగా పెరుగుతవి. ముందు ప్రయత్నం లేకుండా దూరపు ప్రయాణాలు చెయ్యవలసి వస్తుంది. కుటుంబంలో సంతోష సంఘటనలు పెద్ద ఆడంబర ఉత్సాహాలతో జరగడంవల్ల డబ్బు ఖర్చు అవుతుంది. అనేక మందికి సహాయం, ఉపకారం చేస్తారు. సాటి వారితో హోదా అధికారాలు పెరుగుతవి. స్థిరాస్తి పెంపు చేసుకొనగలుగుతారు. కోర్టు వ్యవహారాలలో అనుకూల వార్తలు వింటారు. వృత్తిలో పై అధ్యాపకం పెరగక పోయినా స్థిరత్వం, ఆదాయ వృద్ధి కనబడుతవి. 12, 13 తేదీలలో పిల్లలకు అనారోగ్యం; అల్లులతో తగాదాలు.

కన్య : [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

ధర్మంతో వ్యవహార విషయాలలో గొప్ప విజయం సాధించగలుగుతారు. ధన సహాయం, మనుష్య సహాయం—అన్నీ అమరుతవి. శ్రమ లేకుండా శుభ, సంతోష కార్య ప్రయత్నాలు అందుబాటులోకి వస్తవి. విద్యా, జ్ఞాన విశేషాలు గల సత్పురుషుల స్నేహం లభిస్తుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కారం అవుతవి; యిందువల్ల రకరకాల రూపాలలో విలువగల ఆస్తి—మొదలయిన ధనం వృద్ధి అవుతుంది. కుటుంబంలోని రక్త బంధువుల ఆరోగ్య విషయంలో యెక్కువ జాగ్రత్త అవసరం. 9, 10 తేదీలలో విందులు; పుణ్యకార్యాలు.

తుల : [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈ వారం గ్రహబలం అనుకూలంగానే ఉంది. ప్రారంభించిన ప్రయత్నాలు తృప్తికరంగా నెరవేరుతవి. మాట పలుకుబడి యెక్కువ అవుతుంది. వారం మొదటి రోజులలో, త్రిప్పట, ఖర్చులు యెక్కువగా కనబడుతవి. కాని, క్రమంగా, యీ యిబ్బందులు తగ్గిపోతవి. మాట నేర్పరి తనంతో, ఆశ్చర్యకరంగా కార్య సాధన చేసుకొనగలుగుతారు. పిల్లల క్షేమారోగ్యాల విషయమై యెక్కువ జాగ్రత్త తీసుకొనటం మంచిది. పెద్ద హోదాలలో వుండేవారి మైత్రి లభిస్తుంది. లౌకిక వ్యవహార విషయాలలో అధికారుల వంటివారు కొందరు మొదట, వ్యతిరేకంగా ఉన్నా, తరువాత క్రమంగా ఆ ధోరణి మారిపోతుంది. 11, 12, 13 తేదీలలో వృత్తిలో మంచి మార్పులు; వ్యవహారాను కూలత.

వృశ్చికం : [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

ఈ వారం శాంతి తక్కువ. ప్రారంభించిన ప్రతి ప్రయత్నానికి ఏవో కొన్ని ఆటంకాలు ఎదురౌతవి. డబ్బు రాబడి, తగ్గక పోయినా, అవసరమయినంత, డబ్బు చేతిలో కన బడదు. వృత్తి, ఉద్యోగాలలో కొన్ని కొత్త మార్పులు వస్తవి. ఈ సంబంధంలో, ముందుగా సాహస రీతితో ముందుకు పోవలసి వస్తుంది. స్థిరాస్తి పెరుగుతుంది. పిల్లల శుభ కార్యాలు కలిసివస్తవి. పుణ్యకార్య సంబంధమైన ప్రయాణాలు చేస్తారు. కోర్టు వ్యవహారాలలో, అనుకూలత తక్కువ. 13, 14, 15 తేదీలలో బంధుమిత్రులరాక; శ్రమ, పుణ్య ప్రసంగాలు.

ధనుస్సు : [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

గౌరవ, మర్యాదలు పెరుగుతవి. ధనాదాయంలో, కొద్ది అభివృద్ధి కనబడుతుంది. శరీర సౌఖ్యం తగ్గుతుంది. ఈ వారం రెండవ సగంలో అకస్మాత్తుగా, దూరపు ప్రయాణాలు చెయ్యవలసి వస్తుంది. ఈ సందర్భంలో ఆరోగ్యం విషయమై యెక్కువ జాగ్రత్తగా ఉండవలసిన అవసరం కనబడుతుంది. కోర్టు వ్యవహారాలలో అనుకూలంగా వుంటుంది. రోషం, పౌరుషం యెక్కువ అవుతవి. వారం ప్రారంభంలో దైవ కార్యాలు నిర్వహిస్తారు. శుభకార్యాల విషయంలో అనుకూల వార్తలు వింటారు. 10, 11 తేదీలలో అనారోగ్యం. పుణ్య వార్తలు. విచిత్ర వస్తు లాభం.

మకరం : [ఉత్తరాషాఢ 2, 3, 4 పా శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

గత రెండు మూడు వారాల కన్నా ఈ వారం యెక్కువ అనుకూలంగా కనబడుతుంది. కొన్ని ముఖ్య ప్రయత్నాల విషయంలో మీరు ఊహించుకున్న దారి ద్వారా చేసిన ప్రయత్నాలు సుఖంగా నెరవేరవు కాని, అప్రయత్నంగా మరొకరిద్వారా తగినంత సహాయం లభించి, ఫలితం అనుకూలం అవుతుంది. స్థిరాస్తిని వృద్ధి చేసుకొన గలుగుతారు. సాటి సంఘంలో మంచి పేరు వస్తుంది. కోర్టు వ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది. పిల్లల వల్ల, సంతోష, సౌఖ్యాలు లభిస్తవి. వృత్తిలో ధన, గౌరవాలు పెరుగుతవి. 12, 13, 14 తేదీలలో ప్రయాణాలు; పరోపకారం; స్థిరాస్తి అనుకూలత.

కుంభం : [ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈ వారం కూడా, బాగా యోగదాయకంగా వుంటుంది. గత రెండు వారాలతో ఉన్న అసౌఖ్యం, అశాంతి, ఈ వారం తగ్గుతవి. జీవితానందం కనబడుతుంది. సాటి సంఘంలో ఉన్నత స్థాన, గౌరవం లభిస్తుంది. డబ్బు రాబడిలో విశేషంగా పెరుగుదల వచ్చే అవకాశాలు తక్కువ. అయినా, ఆలోటు తెలియకుండా అన్ని హంగులూ, చక్కగా అమరుతుంది. యుక్తి చాతుర్యంతో వ్యవహారాలను సాధిస్తారు. వారం మొదటి సగంలో వస్త్ర, వాహన లాభం అమరుతుంది. 9, 10 తేదీలలో కుటుంబంలో అసౌఖ్యం; త్రిప్పట; సాహసపు పురుషులవల్ల అశాంతి.

మీనం : [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి.]

గ్రహబలం ఎక్కువ అనుకూలంగా వుంది. ఈ వారం ఇళ్ళు కట్టడం, భూములు కొనడం మొదలయిన ప్రయత్నాలకు, చాలా అనుకూలంగా వుంది. సాహసం ఫలిస్తుంది. ఆరోగ్యం విషయమై జాగ్రత్తగా వుండండి. నౌకర్లవంటి వ్యక్తులవల్ల అశాంతి ఏర్పడే సూచన లున్నవి. సన్నిహిత బంధువర్గంలోని వారివల్ల కావలసిన సహాయం లభిస్తుంది. చిన్న ప్రయాణాలు యెక్కువ. పిల్లల శుభకార్యాలు అందివస్తవి. శ్రమ అధికం, సుఖం స్వల్పం. 9, 10 తేదీలలో విలువగల ఆస్తి పెంపుదల. వివాదాల పరిష్కారం; డబ్బు రాబడి.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి.
147/11 డి, బాలాజీ నగర్, మద్రాసు—14.

అక్టోబర్ విప్లవ వార్షికోత్సవం

రష్యాకు రాష్ట్రపతి, ప్రధాన మంత్రుల శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, నవంబర్ 6—అక్టోబర్ విప్లవం వార్షికోత్సవం సందర్భంలో భారత రాష్ట్రపతి సోవియట్ రష్యా అధ్యక్షునికి, ప్రధాన మంత్రి సోవియట్ రష్యా ప్రధాన మంత్రికి క్రింది సందేశాలు పంపారు:

రాష్ట్రపతి సందేశ మిది:—

సోవియట్ రష్యా జాతీయ దినం, అక్టోబర్ విప్లవం 41 వ వార్షికోత్సవాల శుభ సమయంలో భారత ప్రభుత్వం తరఫునా, ప్రజల తరఫునా, నా తరఫునా, మీకూ, మీ ద్వారా మీ ప్రభుత్వానికీ, ప్రజలకూ, హృదయపూర్వకమైన శుభాకాంక్షలను పంపుతున్నాను. మీ దేశ ప్రజలు నిరంతర అభ్యుదయంలో సకల సౌభాగ్యాలతో వర్ధిల్లాలని కోరుతున్నాను.

ప్రధానమంత్రి సందేశ మిది:—

"మీ జాతీయ పర్వదిన శుభ సమయాన నా తరఫున, భారత ప్రభుత్వంలోని నా సహచరుల తరఫునా, మీకు హృదయపూర్వకమైన శుభాకాంక్షలను పంపుతూ సోవియెట్ రష్యా సకల సౌభాగ్యాలతో వర్ధిల్లాలని కోరుతున్నాను.

మన రెండు దేశాల స్నేహ సంబంధాలు రానున్న సంవత్సరాలలో మరింత పటిష్ఠం కాగలవని ఆశిస్తున్నాను. పరస్పర ప్రయోజనాలకోసం ఈ ఉభయ దేశాల ప్రభుత్వాల మధ్య, ప్రజల మధ్య సహకారం పెంపొందాలనీ, శాంతి సామరస్యాలు అన్ని ప్రపంచ దేశాలలోను సుస్థిరం కావాలనీ కూడా కోరుతున్నాను."

పై రెండుసందేశాలు హిందీలో పంపబడ్డాయి.

హైదరాబాద్, నవంబర్ 6—హైదరాబాద్ లోని ఆంధ్రప్రదేశ్ ఫ్లయింగ్ క్లబ్‌లో ఉచితంగా విమానయానంలో యువకులకు శిక్షణ నిచ్చే నిమిత్తం ప్రతి సంవత్సరం 20 స్కాలర్‌షిప్పులను బహూకరించే ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ స్కాలర్‌షిప్పులు ఎన్. సి. సి. క్యాడెట్లకు, ఇతరులకు 8:12 నిష్పత్తిలో ఇవ్వబడగలవు. ఈ పథకాన్ని విద్యాశాఖ డైరెక్టర్ నిర్వహిస్తారు.

రూపవాణి

డాక్యుమెంటరీ చిత్రాలు

ఇటీవల ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ వి. వి. గిరిగారు లక్నోలో ఇండియా ప్రభుత్వపు ఫిలిమ్స్ డివిజన్ వారు తయారు చేసిన డాక్యుమెంటరీ చిత్రాల ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ, భారత ప్రజా సామాన్యానికి వినోద, విజ్ఞానాలను కలిగించడానికి డాక్యుమెంటరీ చిత్రాలు అత్యుత్తమ సాధనమని పేర్కొన్నారు.

అనేక లక్షల మంది ప్రజలు నిరక్షరాస్యులైన మన దేశంలో, సోషలిస్టు సమాజ వ్యవస్థను రూపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్న సమయంలో ఈ విషయంలో భిన్నాభిప్రాయాలు వుండజాలవని ఆయన అన్నారు. డాక్యుమెంటరీ చిత్రాల ఆవశ్యకతను గురించి, ప్రాధాన్యాన్ని గురించి యీ వరలోనే తమ అభిప్రాయాలను వెలువరించి వున్నారు. ఇండియా ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించిందనడానికి ఫిలింస్ డివిజన్ ఉనికే తార్కాణం. అందుచేత ఈ సమస్యను మనం వాస్తవిక దృక్పథంతోనే పరిశీలించవలసి వున్నాము.

ఈ సందర్భంలో మనం రెండు అంశాలను గమనించవలసి వున్నాము. సినిమా ప్రేక్షకులలో అధిక సంఖ్యాకులకు డాక్యుమెంటరీ చిత్రాల పట్ల ఆసక్తి వున్నదా ? డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణం ఒక ఉద్యమంగా స్థిరపడగలదా అన్నవే ఈ రెండు అంశాలూను.

ఈ రెండు అంశాలు ఒకదానిపై ఒకటి ఆధారపడి వున్నవి. ఒకదాని విజయం మరొకదాని పురోగతిపై ఆధారపడి వున్నది కాగా, అధికారులేమి, నాయకులేమి ఈ రెండు అంశాలను దృష్టితో పెట్టుకొనే ఏ సూచనలనైనా చెయ్యడం సమంజసం కాగలదు.

ఇండియా ప్రభుత్వపు ఫిలింస్ డివిజన్ చేస్తున్న కృషిని ఎవరూ హర్షించకుండా వుండలేరు. అయితే దేశంలో డాక్యుమెంటరీ చిత్రాల ఉద్యమం ఎంతవరకు వేళ్ళు పాతుకొని పోయిందో చెప్పడం కష్టం. ఫిలింస్ డివిజన్ తయారు చేసే 'షార్ట్' చిత్రాలు విధివిహితంగా ప్రతిసినిమాలోను చూపాలు చిత్రాలతోపాటు ప్రదర్శింపబడుతున్నాయి. అలా అని వారానికింత మంది వీటిని చూస్తున్నారనిగాని, వీటి సంఖ్యను బట్టిగాని డాక్యుమెంటరీ చిత్రాలకు దేశంలో గల స్థానాన్ని నిర్ణయించడం అంత సమంజసం కానేరదు. ఈ ఉద్యమ పురోభివృద్ధిని నిర్ణయించడానికి ఇతర అంశాలను గమనించాలి.

డాక్యుమెంటరీ చిత్రాలను ప్రజలు ఎంత వరకు ఇష్టపూర్వకంగా హర్షించి, ఆమోదిస్తున్నారు ? ప్రభుత్వం చేస్తున్న కృషి మాట అలా వుండగా, ప్రయివేటుగా డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణం కూడా లాభసాటిగా వుందా ? ఈ రెండు అంశాలను నిర్ధరించి చెప్పే అవకాశాలు నేడు ఏమీ లేవు. ఏవో కొన్ని సంస్థల ఆదరణ, ప్రోత్సాహాలపైన ప్రయివేటు డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాతలు కొందరు నిర్మాణం సాగిస్తున్నారు. కాని, ఈ ఆదరణకు స్థిరత్వం లేదు; హామీ లేదు.

కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రి శ్రీ బి. వి. కేస్కార్ డాక్యుమెంటరీ చిత్రాలలో మెజారిటీ స్వతంత్ర నిర్మాతలు తయారు చెయ్యడమే ప్రభుత్వం విధానమని అన్నారు.

అయితే, ప్రైవేట్ నిర్మాతలు తయారు చేసిన చిత్రాలను ఫిలిమ్స్ డివిజన్ ఆమోదించినంత మాత్రాన స్వతంత్ర నిర్మాతలకు ప్రోత్సాహం లభించదు. డాక్యుమెంటరీ చిత్రాలను నిర్మించడంలో ఫిలింస్ డివిజన్ స్వతంత్ర నిర్మాతలకు సూచించే షరతులు ఏమంత ఆకర్షణీయంగా లేవు కూడా. ఆకర్షణీయమైన షరతుల మాట అలా వుండగా వారు ఇంకా ఇబ్బందులను కూడా ఎదుర్కొంటున్నారు. కాగా ఈ ఉద్యమం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం నిర్మాణాత్మకమైన దృక్పథం అనుసరించడం అవసరం. ప్రభుత్వం స్వతంత్ర నిర్మాతలు సన్నిహితంగా సహకరించుకొనడం వల్లనే ఆ దృక్పథాన్ని గురించి చర్చించి, కర్తవ్యం నిర్ణయించుకొనే అవకాశం లభించగలదు. ఈ మాటే డాక్టర్ కేస్కార్ అన్నారు కూడా.

చిత్రజగతి

శ్రీమతి అంజలీదేవి, శ్రీ ఏ. నాగేశ్వరరావు, శ్యామ, కుంకుం, సరోజాదేవి, బిపిన్‌గుప్త, ముక్రి, రణధీర్ మున్నగు వారు నటించిన శ్రీ అంజలి పిక్చర్స్ వారి హిందీ చిత్రం 'సువర్ణ సుందరి' బొంబాయిలో విడుదల చెయ్యబడింది.

* * * *

శ్రీ ఎఫ్. సి. మెహరా, మాలాసిన్హా, షమ్మీ కపూర్, రాజ్ కుమార్‌లతో 'ఉజల' అనే చిత్రం నిర్మిస్తున్నారు.

* * * *

బొంబాయి వాడియా బ్రదర్స్ తమ సంస్థ రజతోత్సవం సందర్భంగా 'దునియా ఝుక్‌తీ హై' అనే చిత్రం తయారు చేస్తున్నారు.

అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవం

హిందీలో వక్తృత్వపు పోటీ

న్యూఢిల్లీ, నవంబర్ 5—అయిదవ అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవం సందర్భంగా ఈ ఉదయం ఇక్కడ జరిగిన హిందీ వక్తృత్వపు పోటీలో 17 విశ్వ విద్యాలయాలకు చెందిన 34 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

హిందీ భాషేతర ప్రాంతాలలోని విశ్వ విద్యాలయాలకు చెందిన విద్యార్థులు మాత్రమే ఈ పోటీలో పాల్గొనవచ్చును. ఈ పోటీ ఆ యేటి కాయేడు విద్యార్థులలో ఆదరణ పాత్రం అవుతోంది.

ఈ పోటీలో హిందీలో చేసిన ఉపన్యాసాల ప్రమాణం ఉన్నత స్థాయిలో ఉంది. బహుమతి నిర్ణేతలు వీరు: శ్రీ ప్రభాకర్ మాచ్వే, డాక్టర్ వి. స్నాతక్, సావిత్రి సింహ, నాగపూర్ విశ్వ విద్యాలయానికి చెందిన శ్రీ జడ్. ఆర్. సిద్దిక్, అన్నామలైకు చెందిన శ్రీ పి. కె. సుందరరాజన్, జాదవపూర్‌కు చెందిన శ్రీ సీతమ్ సింగ్, ఎస్. ఎస్. డి. టి. కి. చెందిన కుమారి అనిలా కోటాల ఉపన్యాసాలను బహుమతి నిర్ణేతలు కొనియాడారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి మహిళల వయొలిన్ పోటీలో ప్రశంస

న్యూఢిల్లీ, నవంబర్ 5— కొత్త ఢిల్లీలో యూవాశతో ఆఖరయిన అయిదవ అంతర్ విశ్వవిద్యాలయ యువజనోత్సవంలో మహిళల వయొలిన్ వాద్యపు పోటీలో ఆంధ్ర విశ్వ విద్యాలయం మహిళ ప్రదర్శించిన నైపుణ్యాన్ని ప్రశంసించారు. హిందీ వక్తృత్వపు పోటీలో అన్నామలై విశ్వ విద్యాలయం విద్యార్థి శ్రీ పి. కె. సుందర్‌రాజన్‌ను ప్రశంసించారు.



హైదరాబాదులో జరిగిన అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గ సమావేశ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమీవారి ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ కల్చరల్ అసోసియేషన్‌వారు ప్రదర్శించిన "ధర్మపథం" అనే నాటికలో పాల్గొన్నవారు

సాగుతున్న యాత్ర-20

"సాగుతున్న యాత్ర" అనే శీర్షికను వెలువడుతూ వచ్చిన ఈ వ్యాసపరంపర పాఠకుల ఆదరణను జూరగొని, రచయితతో కూడా పాఠకులున్నూ ఆనాటి సాంఘిక, రాజకీయ, సాహిత్య వాతావరణలో యాత్ర సాగిస్తూ వచ్చారు. ప్రస్తుత వ్యాసముతో ఈ "యాత్ర"లో ఒక ఘట్టము పూర్తి అవుతుంది. తమపరి తమ జీవితంలో, కళారంగములో, సాహిత్య సీమలో, సన్నిహిత మానవ ప్రపంచకములో తమకు కలిగిన విశిష్టమైన అనుభవాలను విశద పరుస్తూ శ్రీ ఆచంట జానకిరామ్ వ్రాయు వ్యాసాలను, మరి కొన్నాళ్ళ తర్వాత, వారంవారం, పాఠకులకు అందజేయగలమని ఆశిస్తున్నాము. —ఎడిటర్

క్షీరము మున్ను సిటి కొసగెన్ స్వగుణంబులు దన్ను జేరుటన్
క్షీరము దప్తమౌటగని చిచ్చురికెన్ వెత చే జలంబు దు
ర్వార మహాద్విపత్తిగని వచ్చి జౌరంజనె దుగ్ధ మంతలో
నీరము గూడి శాంతమగు, నిల్చు మహాత్ముల మైత్రి ఈగతిన్
(భర్తృహరి సుభాషితము.)

శ్రీ ఆచంట జానకిరామ్

చిన్నప్పుడు మా పినతండ్రి కృష్ణమూర్తి గారు తరుచు ఉదాహరిస్తూ వుండేవారు భర్తృహరి శ్లోకాలను, సందర్భానుసారంగా. చాలా అందమైన భావము సుమా, అనుకునే వాడనేగాని, పెద్దయాకగాని తెలియలేదు ఇటువంటి సుభాషితము నందలి పూర్తి అందము. స్నేహ భావాన్ని ఎంత చక్కగా విశదపరచారు కవి:

క్షీరనీర న్యాయము సుప్రసిద్ధము. స్నేహమంటే అలా వుండాలి. తనతో కలిసినంతనే నీటికి తన స్వరూపాన్ని ఇచ్చివేసింది క్షీరము. పొయిమీద ఉంచగా, ఆ వేడికి పాలు కాలుతున్నాయి అనే బాధ భరింపలేక ముందుగానే నీళ్ళు నిప్పులోకి ఉరికాయట! స్నేహితుని అనుసరించి వెంటనే పాలున్నూ నిప్పు పాలు కావడానికి సిద్ధమగుతూండగా, నీళ్ళు చల్లగా, పాలు శాంతించినవట! మంచివారి మధ్య స్నేహం ఇంత అన్యోన్యంగా వుంటుంది.

అమలాపురం క్లబ్‌లో మా టెన్నిస్ బృందములో ఒకాయన కాస్త పెద్దవారు, కొంచెం పూర్వకాలపు మనిషి, వకీలు సోమేశ్వరరావు చాలా మంచివారు. అమాయకులు కూడాను. కుర్రకారు మెంబర్లు కొందరు ఆయనను ఎప్పుడూ ఏదో విలిపి విషయంగా హేళన చేస్తూ వుండేవారు. ఇది నాకు ఇష్టముండేది కాదు. ఏదో అవకాశం కల్పించుకుని ఆయనతో పూరికే సరదాగా మాట్లాడుతూ వుండిపోయే వాడను నేను — తతిమ్మావారు ఆయన జోలికి రాకుండా. ఒక రోజున టెన్నిస్ ఆట అయిపోయిన కాస్సేపటికి పేకాటలోకి వెళ్ళేవారు పేకాటలోకీ, ఇంటికి వెళ్ళిపోయేవారు ఇంటికీ వెళ్ళుతూండగా సోమేశ్వరరావుగారు తామున్నూ లేచి టెన్నిస్ రాకెట్ తీసుకుని తమ ఇంటి వైపు బయలుదేరారు కాలి నడకను. నేను కాసేపు క్లబ్‌లో వీరితోనూ, వారితోనూ కబుర్లు చెప్పి ఇవతలకు వచ్చి నా టూసీటర్ స్టాండర్డ్ కార్ ఎక్కి బయలుదేరాను, బంగళాకు వెళ్ళక ముందు అలా షికారుగా గోదావరి వైపు వెళ్ళి వద్దామని. ఒక ఫర్లాంగు వెళ్ళేసరికి నా యెదుట కాలి నడకను వెళుతూన్న సోమేశ్వర రావుగారు కనిపింపగా, కార్ ఆపి ఆయనను నా ప్రక్క కూర్చోపెట్టుకున్నాను. మొదట ఆయన అన్నారు : "ఎందుకు మీకు శ్రమ? ఇంటికి నే నెప్పుడూ కాలి నడకనే వెళ్ళుతాను. రోజంతా కోర్టులో నిలబడి వాదించే వారికి ఇదే కాస్త వ్యాయామం!" అని. "అల్లే! నా కేమి శ్రమ? ఇద్దరమూ కలిసి అలా గోదావరి వైపు షికార్‌గా వెళ్ళి వద్దాము, ఆ తర్వాత మిమ్మల్ని మీ ఇంటివద్ద దిగపెడతాను" అంటూ బెండమూరులంక వేపు కార్ పోనిచ్చాను.

సూర్యాస్తమయ సమయం. గోదావరి ఎంతో బాగుంది. వరద గోదావరి. ఏ వెయ్యి మైళ్ల అవతలనో బయలుదేరిన నది ఎన్నో పిల్ల నదులను తనలో కలుపుకొని సురగలు గక్కుకుంటూ వడి వడిగా సాగిపోతోంది సముద్రుని కలుసుకోవాలనే తహతహతో. ఆ దృశ్యాన్ని చూస్తూ అలాగే వుండిపోయాము చాలాసేపు వకీల్‌గారూ, నేనూ.

తిరిగి వస్తూ, ఆయనను వారి ఇంటి వద్ద దిగపెడుతూండగా, ఆయన అన్నారు : "ఒక్క క్షణం లోనికి వచ్చి వెళ్ళండి" అని.

వారితో కూడా వారి ఇంట్లోకి వెళ్ళాను. బంగాళా పంపినీ ఇల్లు, చుట్టూ కొబ్బరి తోట, ఎంతో ప్రశాంతంగా వుంది. దక్షిణపు వేపు వసారాలో పడక కుర్చీలు అమర్చి వున్నాయి. నన్ను కూర్చోమని చెప్పి ఆయన లోనికి వెళ్ళి, కాళ్ళూ చేతులూ కడుగుకొని వచ్చి కోర్టు దుస్తులు తీసివేసి, మల్లు పంచె, పైమీద తువ్వాలుతో వచ్చి నా ప్రక్కన కూర్చున్నారు.

"ఈ రాత్రి మా ఇంటనే భోంచేయాలి మీరు" అన్నారు సోమేశ్వరరావు. ఆయన ఆదరణకు సంతోషిస్తూ, "భోజనాని కేమి? ఎప్పుడైనా భోంచేయవచ్చును. నేను స్నానమూ, అదీ చెయ్యాలి, వ్రాసుకునే పని కూడా వున్నది. రేపు రాత్రి తప్పక వస్తాను" అన్నాను.

"సరే, అల్లాగే. మీ పిలు చొప్పునే కాని వ్యండి. రేపే రండి. రేపు బహుశా నేను క్లబ్‌కి రాను. మీరే తిన్నగా వచ్చివెయ్యండి" అన్నారు.

మరునాటి రాత్రి వారితో కలిసి భోంచేసి, తమలపాకులు వేసుకుంటూ వుండగా, ఆయన అన్నారు : "నేను మనస్సు విప్పి చెప్తుతున్నాను. మీవంటి మంచివారిని నేను ఇదివరకు చూడలేదు. నాకు చాలా అనుభవ మున్నది. తెల్లారితే, రకరకాల ప్రకృతుల వారిని చూస్తూ వుంటాము. కాని, మీలాగ అవ్యాజంగా ఒకరి పైన ఇలా సద్భావం చూపేవారు చాలా అరుదు. బినా, మీ సంప్రదాయము గొప్పది. మీ నాన్న గారిని నేను ఎరుగుదును. నేను మద్రాస్‌తో బి. ఎల్. చదువుతూండగా అప్పు డప్పుడు వారి దర్శన మగుతూండేది. అప్పుడు మీరు చాలా చిన్నవారు. మీ కుటుంబ విషయాలున్నూ నాకు కొన్ని తెలుసు. మీరు పడిన కష్టాల గురించిన్నీ విని వున్నాను. ఆ కష్టాల మూలాననే మీలో ఇతరులయెడ ఇంతటి ఆర్ద్రభావం కలిగినదేమో, ఒకనేళ. క్లబ్‌లో మీరు నాదెన మాపుతున్న సౌజన్య భావమూ, నిన్న సాయంత్రము కార్ ఆపి నన్ను కూడా తీసుకు వెళ్ళడము, త్రోవ పొడుగునా మీ మాట తీరూ—ఇటువంటివి నన్ను మీ దెస బంధించి వేశాను. నా దెస మీరు చూపిన మంచితనానికి ప్రతిగా నేను చేయకలిగినది ఏమీ లేదు. ఏదో దేవుడు ఇంత ఇచ్చాడు. దానితో సాగిపోతోంది సంసారం. మావాడు ఒకడు ఎఫ్. ఏ. చదువుతున్నాడు మద్రాస్‌లో. ఆ పరీక్ష పూర్తి అయ్యాక ఎమ్. బి. చదువుతాడు. ఉమామహేశ్వరరావు ప్రాక్టీస్ ప్రారంభించేసరికి అతనికి ఉపయోగపడేటట్టు ఒక పదివేలకు పాలసీ పుచ్చుకుంటున్నాను మీ కంపెనీలో. కాగితాలు మీ వద్ద వున్నాయా? సంతకం చేసి ఇప్పుడే సొమ్ము చెల్లిస్తాను" అన్నారు.

నేను ఆశ్చర్యపోయాము. నా ఇన్సూరెన్స్ వ్యాపకమూ ఇది ఒక అపూర్వమైన అనుభవం. అమధ్య ఎప్పుడో ఒకసారి, ఒక గుజరాతీ మిల్లు యజమాని తాడేపల్లిలో తమ ఇంటికి నన్ను భోజనానికి పిలిచి, నాకు క్రొత్త బట్టలు కట్టబెట్టి, ఒక పదిహేను వేలకు ఇన్సూర్ చేశారు—బందర్ నుంచి బెజవాడ వస్తూ, అతనినీ, అతని భార్యనూ, చంటి వానినీ నాతో కూడా కార్లో ఎక్కించుకు తీసుకువచ్చినది జ్ఞాపక ముంచుకుని. ఇక్కడ మళ్ళీ సోమేశ్వరరావు. ఎంత మంచివారు ఈయన! లోకము చెడ్డది, చెడ్డది, అంటారు గాని,ఇటువంటి వా రుండగా లోకము చెడ్డది ఎలా అవుతుంది?

"కాగితాలు కార్‌లోనే వున్నవి, వెళ్ళి తీసుకు వస్తాను సంతోషంతో. కాని, మీరు చూపుతున్న ఈ ఆప్యాయతకు నేను తగను. మీ విషయంలో నేను చేసినది ఏమీ లేదు. నన్ను అనవసరంగా శ్లాఘిస్తున్నారు. నాకు మీరు ఏవిధంగానూ బాధ్యపడి ఉండలేదు" — అని నేను ఇంకా ఏమో చెప్పబోతూండగా, ఆయన నా మాటలకు అడ్డము వచ్చి, ఎంతో ప్రేమతో అన్నారు : "నాయనా! హృదయపు విలువ హృదయానికి తెలుసును. వెళ్ళు, కాగితాలు పట్టుకురా. మీ పుస్తకం చూచి, చెక్కు ఎంతకు వ్రాయాలో చెప్పు!" అన్నారు.

నా అదృష్టాన్ని నేను నమ్మలేకపోయాను నేనే. కొన్ని నెలలు విపరీతంగా శ్రమపడినా లభింపని పాలసీ ఒక్క క్షణంలో, ఆయాచితంగా రాలింది నా చేతిలో, ఏమిటీ వింత!—అనుకున్నాను.

చెక్ బుక్ తీస్తూ, ఆయన ఆఫీస్ కాగితాలతో బాటు ఇలస్ట్రేటెడ్ వీక్లీ కూడా బయట వుంచారు సోమేశ్వరరావు. ఒకసారి చూస్తానని చెప్పి, వీక్లీ పేజీలు తిరగవేస్తూ వుండగా వారు పూర్తిచేసిన క్రాస్ వర్డ్ పజిల్ కనపించి, వారిని అడిగాను : "ఈ పజిల్స్‌లో ఆసక్తి ఉన్నదా మీకు; అంత తీరిక వున్నదా మీకు" అని.

"ఏదో, ఇదో వ్యాపకము!" అన్నారు ఆయన. తరువాత అమలాపురంలో కొన్నాళ్ళుండి, బెజవాడ చేరాక ఆయన పాలసీ ఆయనకు పంపించాను. ఆ తర్వాత ఒక నెల రోజులకు కాబోలు, మళ్ళా అమలాపురం వెళ్ళినప్పుడు వా రింటికి వెళ్ళాను. ఇంట్లో ఎవరూ కనిపించలేదు. ప్రక్క ఇంటిలో వాకబు చెయ్యగా, ఆ ఇంటివారు, కూచిమంచివా రనుకుంటాను, ఇలా అన్నారు :

"ఏమిటి! మీకు తెలియదా? సోమేశ్వర రావుగారు ఇప్పుడు మద్రాస్‌లో కాపురము. నెల పదిహేను రోజుల క్రితము వీక్లీ క్రాస్ వర్డ్ పజిల్‌లో వారికి పాతిక వేల రూపాయిలు బహుమతి వచ్చింది! మద్రాస్ హైకోర్టులో ఎడ్వకేట్‌గా వున్న ఆయన అన్నగారితో కలిసి అక్కడే ప్రాక్టీస్ చేస్తున్నారు సోమేశ్వరరావు గారు ఇప్పుడు" అన్నారు!

* * * *

అమలాపుర ప్రాంత పర్యటనలో నాతో కూడా నాన్యులు రాఘవరావూ, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామస్వామి, పోలీస్ శాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ విజయరంగం—ముగ్గురూ వుంటూవుండేవారు.విజయరంగమూ, నేనూ నా టూ సీటర్ స్టాండర్డ్ కార్ లోనూ, వారిద్దరూ వారి కార్‌లోనూ కోనసీమ అంతటా తిరిగాము. వారి పనులు వారు చూసుకుంటూ, సమయానుకూలంగా నన్ను ఆ ప్రాంతాలలో కలవారికీ, పలుకుబడి కలవారికీ పరిచయం చేస్తూ వుండేవారు ఆ ముగ్గురు ఆఫీసర్‌లూను. తరువాత నా అంతట నేను వెళ్ళి ఈ పరిచయాన్ని నా ఇన్సూరెన్స్ బిజినెస్‌కు ఉపయోగించుకోవాలని ఉద్దేశ్యంగాని, అది అంతగా నెరవేరలేదు. వారితో కలిసి కోనసీమలో అప్ని పూళ్ళు మాత్రం చక్కగా చూచాను, నేను.

రామస్వామి బలే సరదా మనిషి. ఆయన గొప్ప క్రికెటియర్, టెన్నిస్ ఆటగాడు కూడాను. కేంబ్రిడ్జిలో వుండగా ఈ ఆటలలో ఆయన "కేంబ్రిడ్జి బ్లూ" అనే బిరుదును సంపాదించుకున్నారు కూడాను. సౌజన్యశీలుడు. ఏవేవో విషయాలను గురించి పూరికే కబుర్లు చెప్పుకుంటూ వుండేవారము మే మిద్దరమూ. విజయరంగమూ, రాఘవరావుగారూ చాలా దోస్తీగా మాట్లాడుకుంటూ వుండేవారు.

విజయరంగము మిక్కిలి స్నేహశీలి. ఆయన ఒక పర్యాయం మా పినతల్లి తమ్మునితో కలిసి బెంగుళూర్‌లో మా ఇన్‌స్టిట్యూట్‌కు వచ్చి నాతో నాలుగు రోజులు వున్నారు ఒక పది ఏండ్ల క్రితము. ఆ రోజులు జ్ఞాపక మున్నాయి ఆయనకు. అమలాపురం బంగళాలో రాఘవరావు నన్ను ఆయనకు పరిచయం చేయబోగా, ఆయన అన్నారు : "ఇంకా నయం! వీరినే ఎరుగనా? బెంగుళూర్‌లో వీరి ఆతిథ్యం ఎలా మరిచిపోగలను నేను" అని.

అమలాపురం పర్యటన అయ్యాక రాజమహేంద్రవరంలో వుండగా ఒకసారి విజయరంగాన్ని చూడడానికి వెళ్ళాను నేను. ఆ వెళ్ళట చాలా తమాషాగానే జరిగింది. రాజమహేంద్రవరం మెయిన్ రోడ్‌లో ట్రాఫిక్ నిబంధనలు చీటికీ మాటికీ మారుతూ వుండేవి ఆ రోజులలో. ఈ మార్పులు నాకు సరిగా అవగాహన అయ్యేవి కావు. ఒకచోట నాకు ఎదురుగా నిలుచునివున్న హెడ్‌కాన్‌స్టేబుల్ చేయి పైకెత్తి నన్నాపి, నా దగ్గరకు వచ్చి "ఏదీ మీ లైసెన్స్!" అన్నాడు. నా లైసెన్స్ చూపాను. "ఈ వూళ్ళో ఎక్కడ మీ మకాము?" అన్నాడు.

"కేరాఫ్ విజయరంగం, డి. వై. ఎస్. పి. నేను అక్కడికే ఇప్పుడు వెళుతూంట!" అన్నాను.

డి. వై. ఎస్. పి. పేరు వినేసరికి హెడ్ కాన్‌స్టేబుల్ తెల్లపోయాడు. ప్రతిమలా నిలబడి నాకు మిలిటరీ సెల్యూట్ చేశాడు. తరువాత ఏమి చెయ్యాలో తెలియక బిత్తర చూపులు చూస్తున్నాడు.

చిరునవ్వు నవ్వుతూ నేను అన్నాను : "విజయరంగం బంగళా ఎక్కడున్నదో నాకు సరిగ్గా తెలియదు. నీకు వేరే అర్జెంట్ పని లేకపోతే వారివద్దకు తీసుకువెళ్ళావా నన్ను" అని. అని, కార్ తలుపు తీసి నా ప్రక్కన ఎక్కించుకున్నాను అతనిని. త్రోవలో పూల అంగడి వద్ద ఆగి, అప్పుడే కడియం నుంచి వచ్చిన ఇన్ని ఎడ్వర్డ్ గులాబీ పువ్వుల తీసుకుని, హెడ్ కాన్‌స్టేబుల్ త్రోవ చూపగా, తిన్నగా విజయరంగం వద్దకు వెళ్ళాను.

విజయరంగం తోటలో పవారు చేస్తున్నారు, కార్ ఆగగానే హెడ్‌కాన్‌స్టేబుల్ తొందరగా కార్ దిగి, ఈవైపు పరుగెత్తుకుని వచ్చి నావైపు తలుపు తీసి తలుపును పట్టుకు నుంచున్నాడు, స్టెడీగా, పువ్వులు పుచ్చుకుని నేను కార్ దిగేవరకూ. తరువాత కార్ తలుపు మూసి నా వెనుక నుంచున్నాడు, నాకు అంగ రక్షకునిలా!

పువ్వులను అందుకుంటూ, విజయరంగం చిరునవ్వు నవ్వుతూ అన్నారు : "పోలీస్ ఎస్కార్టుతో వచ్చారే మా వూరు!", అని హెడ్‌కాన్‌స్టేబుల్ డి. వై. ఎస్. పి. కి సెల్యూట్ చేసి వెళ్ళిపోయాడు.

టీ త్రాగుతూండగా, విజయరంగం అన్నారు : "అన్నట్లు, అమలాపురంలోనే చెబుదాము అనుకున్నాను. ఏ కారణంవల్లనో మరచిపోయాము. నేను ఇంతవరకూ ఇన్సూర్ చెయ్యలేదు—ఎందరో ఏజెంట్లు పీడించినా. ప్రప్రథమంగా మీ కంపెనీలో ఇన్సూర్ చెయ్యాలని వున్నది, ఒక పది వేలకు. అమలాపురంలోనే చెప్పాం అనుకున్నాను, మరిచిపోయాను. మీవద్ద కాగితా

(మిగతా 5 వ పేజీలో)

అన్ని నొప్పులకు బాధలకు
కొత్త రిజిస్టర్డు ట్రేడ్‌మార్కు నోపెన్ త్వరలో ప్రవేశపెట్టబడును

సుదర్శన్ కంపెనీ
సుదర్శన్ నగర్, విజయవాడ—2



మా వద్ద ఫయిర్‌ప్రూఫ్ అండ్ బాన్‌ఫయిర్ ప్రూఫ్ ఇనుప పెట్టెలు, క్యాషు బాక్సులు, ఉక్కు బీరువాలు, ఫర్నిచర్, హాస్పిటల్ అండ్ స్కూలు ఫర్నిచర్ సరి కొత్త డిజైనులలో చేయబడును. మాకంపెనీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియావార్ల సహాయముతో దినదినాభివృద్ధిని చెందుచున్నాము. గవర్నమెంటు ఆర్డర్లు కూడా చాలా సప్లయి చేయుచున్నాము.
ప్రొప్రయిటరు, వి. ఎల్. ఎస్. రెడ్డి.



మేహ మచ్చలు
వగైరా చర్మ వ్యాధులకు గ్యారంటీ చికిత్స
వివరములకు కేటలాగు ఉచితము
జయరామ్ & కో (రిజిస్టర్డు)
పసలపూడి (వయా) రామచంద్రపురం తూ. గో. జిల్లా.



హైదరాబాద్ బ్రాంచి: సుల్తాన్ బజార్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఎదురుగా (దక్కన్)

మద్రాసు సిటీ మధ్యలో
హోటల్ ఎయిర్‌లైన్స్
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా
• మద్రాసునగరం మధ్యలో స్థాపించబడి, అన్ని వ్యాపార సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, థియేటర్లకు, రైల్వే టర్మినస్సులకు మిక్కిలి దగ్గరగా వున్నది. వాటి వద్దనే రవాణా వసతులు కలవు.
• హాయిగా సుఖప్రదమైన వసతి ఏర్పాట్లు—అనేక ఎయిర్ కండిషన్ రూములు—ప్రశస్తమైన భోజన వదుపాయములు కలవు.
టెలిఫోన్ : 84170

చిన్నకథ

'రాఘవ'

కొండూరు దాటి, ఊండి కొచ్చేంతవరకూ, గాలివాన విసురూ—చిటపట చినుకుల జడివాన—వుంటే పుడిగీ వెంట వుంటూనే వుంది.

"ఈ ప్రయాణం యేవిటీ ! యిట్లా యీ రెండెడ్ల బండిలో యిల్లు చేరటం ?"—

అని ఆకాశం ఎంక కాసేపూ—బిక్కుబిక్కుమంటూ వున్న మనమడి ఎంక మరి కాసేపూ—దిక్కు తోచక—దిక్కూ దిక్కూ మంటూ చూస్తూ కూర్చొంది—నరసమ్మగారు.

కాటుక మేఘాలు కొన్ని నీటి బరువుతో తూలితూలిపడుతూ పోతున్నయి. మరికొన్ని తెలి మబ్బులు, రాజపుటానా జాకీన్ని పీలిపట్టు చీలుతూ నలువైపులకూ ప్రోసుకుపోతున్నయి. నరసమ్మగారు గాలివాన చేసిన భీభత్సానికి విస్తుపోతూ, బండి తోలుతున్న కోటయ్యను లోంచి రగా కొంపకి చేరేలాగు చూడుమని హెచ్చరిక చేస్తూ వుంది. ఇంతలో బండి, జమిని పుంటిలో వంక జరిగే— (ప్రాంతం దా పు ల కొచ్చింది. అంతవరకూ, మసక నాతావరణాన్ని చూస్తూవున్న మనవడు గోపీ, ఒక్కరుసా—బొట్నో కి జారుకొని—రాదారి వైపుకి చూస్తూ—ఆశ్చర్యతగా—

"ఇదేనా బామ్మా ! సంత జరిగేచోటు. ఇక్కడెక్కడో పెద్ద చెట్టు పడిందిట. అడుక్కుంటినే వాళ్లంతా చచ్చిపోయార్ట కూడానూ! పాపం ద్దమా! బామ్మా!"

ఆశ్చర్యంతోపాటు కుతూహలాన్ని కూడా చూపడంతో, నరసమ్మగారు పులిక్కిపడి—

"అది నరేగానీ, నీ కీ సంగతి ఎవరు చెప్పార్రా వాన్నా!—"గొముగా, అడుగుతూ—గారికి రేగిన పోదా జుట్టుని పైకి తోసింది.

"మన కోటి! బామ్మా !"

"ఎప్పుడ్రా!"—నరసమ్మగారు గుర్తుకి రాకే అంది.

"బండి కట్టేముందు, ప్రొద్దున నీతో అంటంలా! అప్పుడు విన్నాను బామ్మా!"

"మా నాయనే! నీ కెంత జ్ఞాపకంరా! ప్రతిదీనూ" గోపీ తెలివితేటలకి మురిసిపోయింది.

"అందుకని బామ్మా! మనమే ఆ సంతలోకి పోయి—ఆ పడిన చెట్టునీ—చచ్చిన ఆ బిచ్చగాళ్ళనీ, చూసొద్దాం—ఎట్లా వున్నారో ?"

"హా కొట్లా వుంటే నీ కెందుకుగానీ, ఛప్పు డటు వద్దులే!"

"ఎందుకని బామ్మా ?"

"ఎందు కేమిటిరా ? నువ్వు చూస్తే జడుసుకుంటావ్, చిన్నవాడివి గదూ! అందుకని చక్కగా మనం వెరువుగట్టు మీదుగా పోదాం. అవీ—యివీ చూసుకుంటూ . . . ఏం ?"

గోపీ ఉత్సాహాన్ని తగ్గించటం కోసం, అనునయించింది నరసమ్మగారు.

"అలా వీల్లేదు బామ్మా ! ఏమైనా సరే అక్కడికి వెళ్ళాల్సిందే! మన వూళ్లో—మోటబావిలో పడి—శకుంతలత్తయ్య చనిపోతే, మన ఎందరో వెళ్ళి చూసి వీడ్చారా! యింకా ఎంతో మంది జనం కూడా వచ్చి ఏడ్చారుగా! బామ్మా! అట్లాగే యిప్పుడు ఆ చచ్చిన బిచ్చగాళ్లని కూడా చూసి వీడ్చి రావద్దూ! యీపాటికి జనమంతా వచ్చే వుంటారు"— అంటూ చుట్టూ చూడసాగాడు.

"అయ్యోరామ! నీ కిదేం పిచ్చిరా ! అవైపుకి బండి వెళ్లదురా ! నిన్న గాలివాన మూలంగా రోడ్లన్నీ నీళ్లతో మునిగిపోయినయి. ఏటు వేసాలో తెలియకుండా వుంది. మా నాయనగా! —ఎట్టైనా చెరువుగట్టునే పోదాం. అందుకే ఎన్నో తామరపూలు పూచి వున్నాయి—దానితో కొత్తగా కట్టిన దేవాలయం వుంది. ఎన్నో రంగు రంగుల బొమ్మలు దానిమీద పెట్టారు. భలేగా వుప్పుయ్యిలే! చూపిస్తాగా! నా మాట విను. నా గోపీ—బంగారు కొండ కాదూరా! కోటీ!"—అంటూ కోటయ్యతో, నరసమ్మగారు, గోపి రేపిన విషయాన్ని—మరిపించ ప్రయత్నించింది.

"నా కవన్నీ యేం ఒద్దు. [illegible] ఆ చెట్టు—పడిన ఆ బిచ్చగాళ్ళనే చూడాల్సిందే! ఒరేయ్ కోటీ! ముందు బండి పోనివ్వండ్రా! మా బామ్మ వూరుకోక ఏం చెప్పినా వినకు!" అని మంకు పట్టుదలతో, కోటయ్యను పురిగొల్పి—రెచ్చగొట్టాడు.

ఎప్పుడైనా గోపీ వాడలాంటి వాడు. పట్టుగా—వాడిగా వుంటాడు. ప్రతిదీ ఎదుర్త చేస్తున్నట్టుంటాడు. అడాలా—అనాకీలా—కూపీలు—తీయటమంటే శ్రద్ధాశక్తులు కల్గినవాడిలాగా వుంటాడు. చూసి వూరుకోవటం, చేతకాకనో—ఏమో! ఆరిందాగా—వాగుతాడు. గట్టిగా యేమన్నా కూడా లేదు.

సహజంగా వయసు వచ్చిన వాళ్లకి—పని వాళ్లకి యేమైనా అభిప్రాయం బేవా లొచ్చినప్పుడు—"చిన్నతనం గదూ! పసిలే—" అని వాళ్ల మాటనే, నేరుగా—నెగ్గేలాగు చేయటం పెద్దవాళ్ల పెళ్ల ఎలా జరుగుతూ వుంటుందో—చూసి చూడకుండా—సరిగ్గా అలాగే యిప్పుడు కూడా, యీ గోపీ— ఆ ఏడై సంవత్సరాల పైబడుతున్న నాయనమ్మ పరాలు మాటల్ని త్రోసిరాజన్నాడు. గోపీని, నరసమ్మగారు యే పరిస్థితులలో పెంచుకొంటూ వస్తుందో—అవగాహన చేసుకొన్నవాళ్లంతా— తప్పకుండా బామ్మ, మనవడి ఉత్సాహవంతమైన కోర్కెను తీర్చే వుంటుందని వూహిస్తారు . . . . .

నరసమ్మగారు మంచి వయస్సులో వుండగా—కేసలేక—భగవంతుని దయవలన—యేనిమిదేళ్లకి సంసార సుఖానుభూతి ఫలితంగా—ఒక మగ శిశువుని కనింది. భర్త, ఉబ్బసపు వ్యాధితో తీసుకొని—తీసుకొని మూడు సంవత్సరాలకు మరణించాడు. అప్పుడు నరసమ్మగార్కి ఏడుపు తప్ప మరేదీ శరణ్యం కాకపోయింది. పిప—ఆ పసికందుని గుండెల్లో పెట్టుకొని—విధి ఏకొత్తు ప్రసాదించిన వైధవ్యాన్ని అనుభవిస్తూ ఎందకన్నెరగకుండా—ఎంతో గుండె నిబ్బరంతో —దిక్కుమాలిన జాలి జీవితాన్ని గడుపుతూ—కన్ను నలుసుకి—పట్టె దుస్సం పెట్టుకుంటూ—కటిక చీకటిలో — బాధాకులిత స్వాంతంతో — దేనిపైన ఆలోచనలతో — పెంచి పెద్ద చేసుకొంటూ — వచ్చింది. కొడుక్కి యుక్త వయస్సొచ్చేసరికి, చదువుపూర్తయింది. పెళ్లిచేసె — చక్కని కోడల్ని తెచ్చుకొంది. ఆస్తి అంతా యిహ కొడుక్కి — కోడలికే — ఒప్పగించి, తాను 'కృష్ణా — రామా' అంటూ కోటిలో ఒక కాలూ — యింట్లో ఒక కాలూ వుంచుదామనుకొంది. ఇంతలో ఆమె కోడలు పారిజాతం — సంవత్సరం తిరగకముందే — యీ గోపీని అతి కష్టంమీద కని — బలవంతంగా ఒప్పగించి — తన బాధ్యత — ఋణమూ తీరినట్లుగా — మరో లోకానికి వెళ్ళిపోయింది.

మళ్లా దుఃఖసాగరం నరసమ్మగారి హృదయంలో పొంగి పొరలింది. ఆమె కుమారుడు — భార్యా మరణంతో — పిచ్చెత్తినట్లయినాడు. నరసమ్మగారు, తిరిగి ఎలాగైనా సరే కొడుక్కి రెండో పెళ్లి చేయాలనుకుంది. అతడు పునర్వివాహం పట్ల తిరస్కార భావాన్ని వెలిబుచ్చాడు. నరసమ్మగారు పాపం ! ఎన్నో విధాలుగా చెప్పి చూసింది. ప్రయోజనం లేకపోయింది. పైగా కొడుకు, నరసమ్మగారితో — వైరాగ్యం — వేదాంతిలాగా మాట్లాడాడు. "పారిజాతం ప్రేమ వల్లరి తెగటంతోనే — నరసమ్మగారి కొడుకు కృష్ణానందం పిచ్చివాడైనాడని"— బంధువర్గ [illegible]

ఇండియన్ క్రికెట్‌కు చేసిన సేవకు ప్రశంసా చిహ్నంగా విజయనగరం మహారాజకుమార్ డాక్టర్ విజయానంద్‌ను (విజ్జీ) ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఇటీవల "పద్మభూషణ్"తో సత్కరించినప్పటి చిత్రం

ఊహాతీతం

మంతా, [illegible] . . . .

[illegible]

"తానే పోయి, తన కుమారుడే కురాలిని వుంటే ! ఎంత బాగుండేదో!" [illegible] రకాలైన భావాలు ఆమెలో [illegible] వంటివాడైన గోపీ కేం తెలుసు ?

నరసమ్మగారు ఏ [illegible] — గోపీని సాయిడూ [illegible]

[illegible]

ఇలాంటి సమయంలో — [illegible]

[illegible]

వాళ్లే మూసుకునే గదా! నరసమ్మగారికి [illegible]

[illegible]

— కాని, ఆ రోజు [illegible] గోపీని నిర్మల [illegible] నరసమ్మగారు వెంటబెట్టు [illegible]

[illegible] పాడి గేదెలు కంపించుచుండేవి. [illegible]

[illegible]

"ఏమైనా [illegible] అనుకొంటున్నాను నిర్మలా! [illegible]"

[illegible]

"[illegible] నిర్మలా! యిక అదీ నాది అన్నారే!" [illegible]

[illegible]



హైద్రాబాద్ పాలీటెక్నిక్ సహాయార్థం
టిక్కెట్టు 1 కి రు. 1/- వంతున రాఫిల్ టిక్కెట్లు కొనండి.
(ఆంధ్ర ప్రదేశ్‌లో మాత్రమే విక్రయింపబడును.)
టిక్కెట్లు కొని
చక్కని బహుమతులు పొందండి.
శ్రీ ఏ. కాశేశ్వరరావు. చేర్మన్.
శ్రీ కే. వి. రంగారెడ్డి. వైస్ చేర్మన్.
రాఫిల్ కమిటీ,
శ్విన్ హౌస్, సైఫాబాద్, హైదరాబాద్-4. (దక్కన్.)



[illegible]

"ఇదేమిటి . . . [illegible] . . . ఏం చెప్పేవేంటి ?" — నరసమ్మగార్ని [illegible]

"[illegible] బామ్మా?" —

"[illegible] — నాయనా!" — అంటో [illegible]

[illegible]

"బాగ్రత్త! గోపీని ఏమనకండి" అని మరి [illegible] నిర్మల [illegible]

"[illegible] నిర్మలా! [illegible]"

సాగుతున్న యాత్ర

(4 వ పేజీ తరువాయి)

యంటే ఆ పని ఇప్పుడే పూర్తి చేస్తాను" అన్నారు.

ఆ విజయనగరమే ఇప్పుడు పెద్ద పోలీస్ శాఖకు అధిపతిగానో, ఉపాధిపతిగానో వున్నారు.

కాని, నా ఇన్స్యూరెన్స్ వ్యాసంగంలో ఇటువంటి అనుభవాలు ఎన్నార్లో మరువలేదు. ఈ పని నాకు తక్కువైన పని. ఎప్పుడో కాకతాళీయంగా ఇటువంటి కేసులు ఒకటి, రెండు సంభవిస్తూంటాయి. నాని ఏజెంట్లు ఎరిగా పని చెయ్యాలి. వారు ప్రతిబంధకాలు. ఏదేమైనా సరే. అనేకొన్ని విశాఖపట్నం నుంచి నెల్లూర్ వెళ్ళాను కారులో ఏకాకిగా — అక్కడ ఉన్న సరుకుల సంబంధాల దిక్కే రిజిస్ట్రార్ నా కెంతో బిజినెస్ ఇస్తారనే నమ్మకంతో. ఏమి లేదు. అరోభంగం తప్ప. ఈ కార్ ప్రయాణపు ఖర్చు అంతా నేనే భరించాలి. పైగా, ఆంధ్రప్రదేశ్ నంతటా పర్యటనం చెయ్యడానికి వీలుగా నేను కాకినాడలో ఒక ఆఫీసు, విశాఖపట్నంలో కూడా ఒక ఆఫీసూ వుంచాను. వీటికైనా అయ్యే అదనపు ఖర్చు నేనే భరించాలి. అంతేత, నా వ్యక్తిగత ప్రాబల్యంవల్ల, కంపెనీకి ఇదివరకు మన ప్రాంతంలో లేని పేరుప్రతిష్ఠలు సంపాదించానన్న మాటేగాని, ఆర్థికంగా చాలా నష్టపడిపోయాను, నేను. ఇదీ, మరి కొన్ని పరిస్థితులూ ఏకమై నేను నా ఇన్స్యూరెన్స్ పని లోంచి విరమించుకోవలసిన అగత్యం ఏర్పడింది. "ఇక ఇతను ఈ పనిలో వుండరాదు. ఇతను మానుకున్నాక, ఆంధ్రలో వేరే ఆఫీస్ అవసరం లేదు, పూడు. బెజవాడలో బ్రాంచి మూసివేసి, కాగితాలూ, ఆఫీస్ సామగ్రీ అంతా పట్నం పంపివెయ్యండి" అని హుకుం జారీ చేశారు, కలకత్తా నుంచి డైరెక్టర్లు.

కలకత్తా నుంచి వచ్చిన కంపెనీ ఇన్స్పెక్టర్ బాగ్చి చాలా ఆశ్చర్యపోయారు : "ఇదేమిటి! నువ్వు ఇంత మంచివాడవు! ఇంతటి సంస్కారము కలవాడవు, ప్రతిభావంతుడవు. వూళ్లో అందరూ నిన్ను ఇంతగా గౌరవిస్తున్నారు. నీ బిజినెస్ ఫెయిల్ అవడము ఏమి వింత ఇది!" అని.

నేను నవ్వి వూరుకున్నాను.

ఆ మధ్యాహ్నమే, ఆఫీస్ మూసివేసి, కాగితాలూ, సామగ్రి అంతా పట్నం పంపివేశాము. రైల్వే గుడ్స్ క్లార్కు రంగయ్య, మా పాలసీ హోల్డర్, మూడేసి నెలల కొకసారి మా ఆఫీసుకి వచ్చి తన ప్రీమియం పైకము చెల్లించి వెళుతూ వుంటాడు. నేనంటే అతనికి ఎంతో గౌరవము. అతనే వచ్చి బీరువాలకు చాపలు చుట్టించి సరిగా బందోబస్తు చేసి సామానంతా పట్నంపుకు వెళ్లి వాగెన్‌తో వేయించాడు. వెళుతూ వెళుతూ అన్నాడు : "మీరు లేకపోతే వూరే చిన్నపోతుంది. మేము ఈవేపు రానే రాము ఇక!" అని, ఎంతో జాలిగా.

జాగ్నని కలకత్తా మెయిల్ ఎక్కింది, కార్ నిండా పెట్రోల్ పోయించుకుని, తిన్నగా మద్రాసుకు ప్రయాణ మయ్యాను నేను.

మద్రాసులో నాన్నగారిని చూచాను. చిరునవ్వు నవ్వుతూ, అన్నారు, ఆయన ఇంగ్లీషులో : "సో, యు ఆర్ ఎ ఫ్రీ మాన్ నౌ!" అని. అనగా, "నీవు మళ్లా తీంకెలు లేనివాడ వయ్యావు" అని. [illegible] నాకు కార్ ఇచ్చిన కంపెనీ వారికి ఫోన్ చేస్తూ నాన్నగారు అన్నారు కంపెనీ మనేజర్ రావుతో "మా వాడు, మీరు అతని కిచ్చిన కార్ మీకు అప్పజెప్పడానికి వస్తున్నాడు. అప్పగించుకోండి. బాకీ వాయిదాలు నింపాదిగా చెల్లిస్తాడు" అంటూ, నా ఉద్యోగం పోవడం విషయం కూడా చెప్పారు రావుతో.

నా గుండె గతుక్కుమంది. "ఎలాగ, నా కార్‌ను నేను వదలినేయడమా! మూడేళ్ళు, రాత్రిం బవళ్లు నాతో వుండి, నా వూహలను, నా అనుభవాలను, నా ఆశలను, నా నిరాశను, నాతో సరిసమానంగా పంచుకున్న ఈ కార్‌ను నేను వదలుకో వలెనా! ఇది తప్పదా?" అనుకున్నాను.

కన్నులు నీరు గ్రమ్మిన నా ముఖముకేసి చూస్తూ, నాన్నగారు అన్నారు : "మీ అక్కయ్యకు టెలిగ్రామ్ ఇచ్చాను. ఈ రాత్రే నీ ప్రయాణము. ఆమె వద్ద కొంత కాలము వుండు. నింపాదిగా ఉద్యోగ ప్రయత్నము చెయ్యవచ్చును" అని. తర్వాత, అన్నారు చాలా ప్రేమతో:"ఎ రోలింగ్ స్టోన్ గాదర్స్‌నోమాస్!" (దొర్లుతూన్న బొమ్మ రాయికి పాచి అంటదు) ఇదీ ఒకందుకు మంచిదేమో! ఈ వ్యాపకము నుంచి నువ్వు బయట పడటమే మేలేమో! ఎవరికి తెలుసు? — ముందు ముందు నీవు ఏ వ్యాసకంలో రాణిస్తావో!", అని.

జీవిత సంగ్రామంలో అన్ని విధాల ఓడిపోయిన నేను తల వంచుకు వచ్చివేశాను, వారి సముక్షము నుండి.

కంపెనీ వారి గుమాస్తా కార్‌ను స్వాధీనం చేసుకుంటూ వుండగా, కార్‌డాష్ బోర్డు కు మధ్యగా నేను అమర్చిని చదువుకునే ఐక్సీఫిట్‌ను చూచి అత డన్నాడు : ' 'ఇది కార్‌తో వచ్చినది కాదు, మీ స్వంతం, తీయించి ఇస్తాను" అని, మెకానిక్‌చేత, దానిని తీయించి ఇచ్చాడు నాకు. ఆ దీపము క్రిందనే అంటించి [illegible] ఎప్పటి సింగ్ కర్క్ పైన (రాజేశ్వరి లక్క) రాసా కవివరు, గోపాలరావు:

ఈ వెడయూర్పు నాన్ను [illegible]
[illegible]
పూవు లేకు లూడి [illegible]
[illegible]
స్నానిక [illegible]
[illegible]
ఈ పర [illegible]
ధరియింతు [illegible]

పదిలంగా ఆ కార్డును ఒకసి, జేబులో వేసుకున్నాను.

ఇంతలకు పదిగి, రాజమార్గం నుండి పరిచయం వెళుతూ అనుకున్నాను: ఆ నాడు, సహ్యంలో "ప్రభా" అని వుండవలసిన చోట "ప్రభ", అని పిల్చి (రాశాను;వాని,నిజాక్, ఉండు ఏకిమ, "ప్రభా" యే, పరి :

"ఒక్కి యురి వైతుమో నా మేను, నీ వ్మణాల [illegible]
విరిదాస్యమం దభయు వంతగాన్మె పరియింతు వో ప్రభా!" — ఇదే సరియైన పాఠము, అనుకున్నాను.

[illegible] పురం బంగాళాలో, మూర్తుని ఉదయగిరిలో కాటూరి వారి పద్యాలు పదిగి. వారి మాటలు ఇంత చప్పున, ఇంత మాటగా, నాకే అన్వయిస్తాయి అనుకోలేదు, ఆ నిముషం నేను :

పూలు రాలుగాక, పాలి పోక తుది మొదలో
నిలువు సూత్రమై నా నే గ్రహించి
రాలినట్టి పూల మాలిక దెట్టునా?
సాక్షిగాగ నా ప్రయత్నములకు!

రాలినట్టి పూలవగాల చేత బుచ్చుకునే రైలు ఎక్కాను, నేను, అపదలలో నన్ను ఆదుకునే మా అక్కయ్య వద్దకు వెళ్లడానికి — అక్కడ, తల దాచుకోడానికి.

ఎలా పరిణమిస్తుందో భావి జీవితము!

కవిత ఏపత్తి దండ పద [illegible] మమ్ము [illegible]
ఖలుడు విధాత పిండితముగా నొనరించి నితాంత చింతయున్
ఐరితపు సారెపై నిలిపి పాయక [illegible] దండము ద్రిప్పుచున్న వా
డలిమి కులాలు రీతి, దెలియం గనరాదెవరి యేమి సేయునో!

(భర్తృహరి)

తిక్కన మహాకవి చాతుర్యం

(3 వ పేజీ తరువాయి)

[illegible] సీతకు కనబడదాయెను. సీతా పరిత్యాగము రామునికి సంకటమును అకీర్తిని బాయునదిగ నెంచెను! కాని, తన నింద నివారించుటకు సీతకు మార్గమే దొరుకలేదు. ఆ నిందతోనే యుండుట సీతకు సాధ్యమా? అందుకే "ఏమి సేయుదును" అని విచారించినది.

లక్ష్మణుడు సీతను అక్కడ వదలిపోయెను. "ఇపుడు నిలిచి కాల మెట్టుంగి గడుపుదు నా" ని ఆమె అడలి ఏడ్చుచుండెను. అతి దీన స్వరమున విలపించు సీతను 'కొందరు మునిపుత్రకులు చూచిపోయిరి. పోయి వారు సీత దీనావస్థను గూర్చి వాల్మీకితో చెప్పిరి. ఈ సందర్భమున ఆమె అవస్థను చిత్రించిన తిక్కన కవితా వైభవ్యాం మాడుడు.

"ఒక నారీ తిలకంబు కాననములో
నుద్దామ శోకార్తయై
వికలాలోకన ముక్తధారలను
బ్రత్యేకేణు శిష్యాంగముం
బ్రకటాక్రందనమున్ వికర్ణ
కబరీభారంబు వక్త్రాబ్జ శో
షక నిశ్వాస సమాజ్మముం గల
యవస్థం బొందగా నయ్యెడన్."

ఈ పద్యమందలి ప్రతి శబ్దం సీతయొక్క దీనావస్థను చిత్రించగల్గుచున్నది. ఒక వస్తువును వర్ణనాత్మకంగా చిత్రింపదలచినప్పుడు, పద్యమందలి ప్రతి పదములందే ఆ వస్తువును స్ఫురింపజేయుట, తిక్కన కవితా శిల్ప ధర్మములం దొకటి. సీత విలపించు చుండెను. ఒంటిగ నుండి విలపించుచుండెను. ఒంటిగ నుండె నను విషయము అన్నిటికంటె ముందే చెప్పుటవలన ఆమె అవస్థ ముందే తెలియుచున్నది. రెండింతలుగా కనబడగలదు. ఈ ప్రయోజనం సాధించుటకే కవి తొట్టతొలిగా "ఒక" నారీ తిలకమని చెప్పెను.

ఏకత మనుభవించుచు ఏడ్చుచుండిన సీత "నారీతిలకం". 'ఒక' అను పదం వెంబడి వచ్చిన "నారీతిలక" శబ్దప్రయోగం యొక్క మెత్తదనమును అసహాయస్థితిని తెలుపుచున్నది. ఈ శబ్దం వెంటనే "కాననములో నుద్దామ శోకార్తయై" యుని కవి ప్రయోగించెను. ఒక నారీతిలక ముండిన దెక్కడ? కాననంలో! ఏమి చేయుచుండెను? ఉద్దామ శోకార్తయై యుండెను. ఇట్లు పదముల క్రమమును చక్కగా పాటించి సీతయొక్క దీనావస్థను క్రమంగా పరాకాష్ఠకు తీసికొని పోవుటలో కవి యొక్క శిల్పచాతుర్యం కనబడుచున్నది. సీత కన్నీరు కార్చుచుండెను. ఆమె దేహమున కంతయు దుమ్ము అంటియుండెను. ఆమె గట్టిగ ఆక్రందన మొనర్చుచుండెను. ఆమె శిరోజములు చెదరియుండెను. వేడి నిట్టూర్పులు ఆమె ముఖపద్మమును వాడిపోవ నల్లానర్చుచుండెను. సీత దీనావస్థను పైపద్యమునంగు శబ్దగతము చేసినాడు కవి. సహజంగా చేసినాడు. గొప్ప సామర్థ్యం చూపాడు. ఇట్లు తిక్కన పదప్రయోగ ఔచిత్యము గల్గి, పాత్రలకు మెరుగు దిద్దుచుండును.

ప్రణాళికలో స్వల్పమైన మార్పులు

ప్రధాని నెహ్రూ సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 7—ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో అక్కడక్కడ స్వల్పమైన మార్పులు అవసరమైనవి చేయడం తప్ప, దానిలో ఏ కార్యక్రమాన్ని అమలు జరపకుండా వుండాలని ఇండియా ప్రభుత్వం భావించడం లేదని ప్రధాని నెహ్రూ నేడు అన్నారు.

ఒక విలేకరి ప్రశ్నకు ప్రధాని నెహ్రూ సమాధాన మిస్తూ ద్వితీయ ప్రణాళిక కాలంలో ఉద్దేశించిన ఉద్యోగ భృత అవకాశాలు పూర్తిగా సాధించబడని మాట నిజమేనని, ఇందుకు చాలా కారణాలు కలవని ఈ సంగతి 8, 9 తేదీలలో ఢిల్లీలో జరుగనున్న జాతీయాభివృద్ధి సంఘం చర్చించగలదని ప్రధాని అన్నారు.

హైదరాబాద్, నవంబర్ 7— ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నవంబర్ 15 వ తేదీన ఇక్కడినుంచి బయలుదేరివెళ్ళి కోస్తా ఆంధ్ర జిల్లాలలో వరదలకు దెబ్బతిన్న ప్రాంతాలలో ఒక వారం రోజులపాటు పర్యటిస్తారు. ఆయన తూర్పు గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో పర్యటించి నవంబర్ 21 వ తేదీకి తిరిగి హైదరాబాద్ వస్తారు.

అప్పటికే జనం గుంపు కాస్త పల్చబడి వుంది. సవ్వగిన్ని మోపెత్తుకొని బేరంకోసం మునెమ్మ అలాగే నిలబడి వుంది. కోటిగాడు పలకరించి సన్నగా కన్ను గీటాడు. మునెమ్మ గుండె గులాబి పువ్వులా కందింది. నెత్తిమీద మోపుకి బేరం ఎప్పుడు కుదిరింపో, కోటిగా డేమిచ్చాడో నరసమ్మగారికి తెలియదు. మొత్తానికి బండిలో మునెమ్మ మోపుని విసిరింది. విసిరే ముందు ఎలుపెట్టు, మునెమ్మ పమిట కొంగును — [illegible] అమె, మెడనంపునీ ముద్దెట్టుకొన్నాయి. మునెమ్మ గిలిగింతలతో కోటి ని చూస్తూ "రేపేడే కనిపించు మావోయ్!" అంటూ మాలపల్లివేపుకి తిరిగి — తిరిగి చూస్తూ వెళ్లిపోయింది. ఇంత రసన జరిగినా నరసమ్మగారికేమీ తెలియలేదు. ఆమె మనస్సులో గోపీ కనబడుతున్నాడు. గోడెక్కి బాదంకాయలు కోస్తున్నట్లుగా వూహించుకోసాగింది. గోడ ప్రక్కనే సయ్యి వుంది. అందులో కాలుజారి పడినాడను గనా! ఆమె భయపడుతూ, కంగారు పడుతూ ఆలోచించుకోసాగింది. మళ్లా తనకి తన గోపీ నవ్వుతూ కేరింతంతో కనిపిస్తాడో లేదో! నరసమ్మగారి గుండెలు బెంగతో అలిసి సొమ్మసిలి పోయేసరికి కోటి తోలుకొస్తున్న బండి కుదుపుతో యింటిముందు కొచ్చి ఒక్కసారిట్టుగా ఏడిచిన ట్లాగింది.

25 సంవత్సరములుగా ప్రఖ్యాతిగాంచినది!
టాన్సినాల్ TONSINOL (REGD)
గొంతుకండలు (టాన్సిల్సు) సమస్త గొంతువ్యాధులకు అపూర్వమైన మందు.

నాస్ట్రినాల్ NOSTRINOL
సమస్త ముక్కు వ్యాధులకు ప్రఖ్యాతిగాంచినది
టాన్సినాల్ లేబొరేటరీ, మద్రాసు-1

శాశ్వతంగా వుండే బహుమానాలు
గ్యారంటీగల వజ్రాలు
బంగారపు నగలు
వాచీలు, గడియారాలు
వెండి సామానులు
Surajmal's
PIONEERS OF INDIA'S DIAMOND TRADE AND FINE GOLD JEWELLERY
313, ఎస్ప్లనేడ్, మద్రాసు
గ్రామ్సు: సూరజ్‌మల్
ఫోన్: 2250.

[illegible]

హైదరాబాదు: (నవంబరు 19 వ తేదీ ...) ... 4 గం. నుండి 7-30 గం. ... 28 వ తేదీ ... 7-30 ... 12-30 ... ఫోన్: 5391.

గుంటూరు: (నవంబరు 11 వ తేదీ ఉ. 9 గం. నుండి సా. 6 గం. వరకు ...) ... ఫోన్: 181.

విజయవాడ: (నవంబరు 12 వ తేదీ (ఉ. 7-30 గం. నుండి మ. 12-30 వరకు, సా. 4 గం. నుండి సా. 6 గం. వరకు) ... ఫోన్: 286

రాజమండ్రి: (నవంబరు 13 వ తేదీ (ఉ. 7-30 గం. నుండి సా. 3 గం. వరకు) ... ఫోన్: 22-5.

నెల్లూరు: (నవంబరు 14 వ తేదీ (ఉ. 7-30 గం. నుండి మ. 12-30 గం. వరకు) ... ఫోన్: 100.

మద్రాసు: (నవంబరు 14 వ తేదీ (సా. 4 గం. నుండి 7-30 గం. వరకు), 15 వ తేదీ (ఉ. 7-30 గం. నుండి మ. 12-30 గం. వరకు, సా. 4 గం. నుండి 7-30 గం. వరకు) 26 వ తేదీ సా. 4 గం. నుండి 7-30 వరకు) ... 27 వ తేదీ (ఉ. 7-30 నుండి 11 గం. వరకు) ... ఫోన్: 86461.

కొవ్వూరు: (నవంబరు 16 వ తేదీ (ఉ. 7-30 గం. నుండి మ. 12-30, సా. 4 గం. నుండి 7-30 గం. వరకు) ... 25 వ తేదీ (సా. 3 గం. నుండి 7-30 వరకు) ... 26 వ తేదీ (ఉ. 7-10 గం. నుండి మ. 12-30 గం. వరకు) ... 5, ... ఫోన్: 2161.

... (నవంబరు 17 వ తేదీ (ఉ. 7-30 గం. నుండి 12-30 ... సా. 4 గం. నుండి 7-30 వరకు) ... ఫోన్: 580.

[illegible]

NAVRATNA KALPA PHARMACY,
Jullundur City (India)
N-9

బొల్లి మహాపాడ
చర్మవ్యాధులకు
చికిత్స గ్యారంటీ
కటలాగు సలహా ఉచితం
జి.వి.రెడ్డి & కొ
గోపాలపురం తూ.గో.జిల్లా రిజిస్టర్డ్

“ఏదో ప్రణాళిక ఆపు చేయాలి”

సర్దార్ స్వరణ్‌సింగ్ సూచన

[illegible]



హైదరాబాదులో అక్టోబరు 27 వ తేదీన ... శ్రీ ... గారు ప్రారంభోత్సవం జరిపారు

సంగీత కచేరీలు

ప్రొఫెసర్ పి. సాంబమూర్తి

[illegible]

సుబ్రహ్మణ్యం

[illegible]

వాస్తుశాస్త్ర ప్రాధాన్యత

(3 వ పేజీ తరువాయి)

[illegible]

ఏలూరు, నవంబరు 7—... [illegible]

గానసాహిత్య రచన

శ్రీ ప్రొఫెసర్ ఆర్. శ్రీనివాసన్

[illegible]

కాల ప్రమాణం

[illegible]

సంగీత రచన

[illegible]

సహజత్వం, ఆవేశం

[illegible]

వివిధ రకాల రచనలు

[illegible]

రమణీయమైన ప్రయోగాలు

[illegible]

ఉపాసనా సంగీతం

[illegible]

నాటక సంగీతం

[illegible]

రాజమహేంద్రవరంలో నాటకశాల నిర్మాణానికి కృషి

[illegible]

అలంకారాలు

[illegible]

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

... AJANTA ART CALENDAR MFG. Co. 17, Godown St., P.B. 255, Madras-1.

ఉంగరాల జుట్టు

[illegible] ... రు. 5/-

ప్రకటన

... 100 ... రు. 8/-
K. MANUBHAI & CO., Anand (RD)

... 30 ... Royal Telegraph Institute (Recognised by Govt.) Sunkuvar Agraharam St., Madras-2.

... 14 ... 14 ... 20-11-58 సా. 4 గం. ... మునిసిపల్ ...

[illegible]

అమ్మకము

... 8-9 ... మద్రాసు-1.

... 179-180, ... మద్రాసు-3.

ఉబ్బసము

... 26-11-58 ... Manager, Shri Mahatma Naga Baba Ayurvedashram P.O., CHITRAKOT, U.P.

కావలెను

... Sree Kamakshiamman Industrials, Bhavani via. Erode, S.Ry.

... నెం. 368, ... మద్రాసు-2.

... 20-11-58 తేది గురువారం 4 గం. ...
(సం) జి. వేదాంత రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు

1958 వ సం. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ... 20-11-1958 తేది సా. 4 గం. వరకు సీల్డు టెండర్లు తీసికొనబడును. ... పంచాయతీ ఆఫీసు నుండి పొంద వచ్చును.
... ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

పబ్లిక్ నోటీసు

... 2 & 3 ... మద్రాసు-2 ... పబ్లిక్ నోటీసు
... నెం. 168 ... 9-10-58 నుండి మార్చివేయబడింది. ... మద్రాసు-1.

నోటీసు

... లిమిటెడ్, ... అనంతపురం (జిల్లా)
1956 ... 412 ...
... రు. 200/—
... రు. 125/—
... రు. 125/—
... 2-0-0 రూపాయలు ... సెక్రటరీ.

టెండరు నోటీసు

... 17-11-58 సా. 3 గంటల వరకు ... 1 కి రు. 10/— ... రు. 1,000 — ... సెక్రటరీ, ... మచిలీపట్టణం.

... 17-11-58 న సా. 4 గం. వరకు ... సా. 4-30 గంటలకు పంచాయతీ ఆఫీసులో తెరువబడును. ...
1. ... రు. 2360/— టెండరు డిపాజిట్ రు. 120/—
2. ... (1) సైజు 12"×6' (2) సైజు 18"×3' టెండరు డిపాజిట్ రు. 50/—
3. ... టెండరు డిపాజిట్ రు. 10/—
4. ... 100 ... టెండరు డిపాజిట్ రు. 50/—
5. ... టెండరు డిపాజిట్ రు. 20/—
(సం) ..., ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, కారంచేడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

టెండరు నోటీసు

హైదరాబాదు, రాజేంద్రనగర్‌లోని, డెవలప్‌మెంట్ ఆఫీసర్ల శిక్షణ కేంద్రం 1 వ, 2 వ, 3 వ గ్రూపులు — లోని పనులకై టెండర్లు స్వీకరించు తుది గడువు 5-11-58 నుండి 14-11-58 వ తేదీ సా. 3 గం. వరకు పొడిగించబడింది. 12-11-58 తేదీ వరకు ఆఫీసు పనిచేయు రోజులలో టెండరు పత్రములు లభించగలవు.

ఆర్. ఎస్. ..., ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, పి. డబ్ల్యు. డి. స్పెషల్ భవన నిర్మాణ డివిజన్ నెం. 3, ... సుల్తాన్ బజార్, హైదరాబాద్.

టెండరు నోటీసు

మాచ్‌ఖండ్ జల విద్యుత్పథకం, కోరాపుట్ జిల్లా, ఒరిస్సా

పని పేరు : ...

పైన ఉదహరించిన పనికి టెండర్లు స్వీకరించు తుది గడువు 31-10-58 నుండి 13-11-58 సా. 3 గం. వరకు పొడిగించబడింది.

(సం) కె. కొండయ్య, ... ఇంజనీరు, మాచ్‌ఖండ్ జల విద్యుత్పథకం. ... "..." మాచ్‌ఖండ్

వేలం విక్రయ ప్రకటన

[illegible] 1959 సంవత్సరమునకు [illegible] కార్యాలయములో నవంబరు 24, 25 తేదీలలో ప్రతి దినము ఉ. 11 గం. లకు జరుగునని [illegible] తెలియచేయడ మైనది.

వేలము విక్రయము [illegible] వివరములతో కూడిన [illegible] తెలుగు, ఉర్దూ భాషలలో [illegible] కారికి వ్రాసినచో [illegible] పంపబడును.

(సం) వి. ఎస్. [illegible]

విశ్లేతరబడి బాధపడుచుంటిరా
ఇతర వైద్యములతో నయముగాని
ఉబ్బసము [illegible]
[illegible]
కడుపునొప్పుల (PEPTIC)
[illegible] శూలలు 4 [illegible]
ఉత్తమ సిద్ధౌషధ చికిత్సచే
[illegible]
జవాబులకు పోస్టు కవరు పంపండి
డా. పి. భీమారావు,
[illegible] కడుపునొప్పులు [illegible], 4-5-55
[illegible]



చిట్ టెండరు నోటీసు

ఆంధ్ర ప్రదేశ్-హైవేసు డిపార్టుమెంటు

26-11-58 [illegible] 17-11-58 [illegible]

పనిపేరు				
[illegible]	15-30 [illegible]	[illegible] 2800	9 మాసములు	
[illegible]	25-50 [illegible] కృష్ణా	4930	12 మాసములు	
[illegible] 4/0 నుండి 7/3				
[illegible]	25-50 [illegible]	4510	9 మాసములు	

సూపరింటెండింగ్ ఇంజనీరు,
హైవేసు సర్కిల్ 1, కాకినాడ.

క్రీడాలోకం

పూనా క్రికెట్ పోటీ 'డ్రా' అయిన వైనం

సేన్ సెంచరీ

పూనా, నవంబర్ 7— [illegible]

[illegible] 100 [illegible]

[illegible] 170.

[illegible] 207. [illegible]

[illegible] 27 [illegible]

[illegible] 42 [illegible]

విశ్వ విద్యాలయ కుస్తీ పోటీలు.

పూనా, నవంబర్ 6— [illegible]

[illegible] 13 [illegible] 12 [illegible]

రిజిస్ట్రేషన్ ఫీజులు, స్టాంపు డ్యూటీలు పెంచే యోచనలు

మంత్రి శ్రీ కళా వెంకటరావుగారి సూచన

హైదరాబాద్, నవంబర్ 7—

రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ఆంధ్రలో ఇప్పుడు హెచ్చు రేట్లలో వున్న స్టాంపు డ్యూటీని తెలంగాణాలోను, తెలంగాణాలో హెచ్చురేట్లలో వున్న రిజిస్ట్రేషన్ ఫీజులను ఆంధ్ర ప్రాంతంలోను వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్నట్టు ప్రకటించారు.

[illegible]

రసాయనిక ఎరువుల అమ్మకానికి లైసెన్సులు

పొందాలని ప్రభుత్వం ఉత్తరువు

[illegible], నవంబర్ 3— [illegible]

[illegible]

'ప్రధాని నెహ్రూను ప్రాసిక్యూట్ చేయాలి'

సీతారామ్ ఫిమికా దరఖాస్తు

అలహాబాదు, నవంబర్ 7— [illegible]

[illegible] 1957 [illegible] 6 [illegible]

[illegible] 295-ఎ [illegible]

టిబెట్‌లో కల్లోలం

బ్రిటిష్ పత్రికల వార్తలపై ప్రధాని నెహ్రూ ఖండన

[illegible], నవంబర్ 7— [illegible]

"[illegible] 64 [illegible]"

దామన్‌లో మాంసం కరువు

దొంగతనంగా పశువులను తోలుకొనిపోవడానికి యత్నం

[illegible], నవంబర్ 7— [illegible]

[illegible]

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, నవంబర్ 7— [illegible]

[illegible]

ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాలు

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ

తిరుపతి, నవంబర్ 7—శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన 1958 వ సంవత్సరం సెప్టెంబర్ నెలలో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలో దిగువ పేర్కొన్న రిజిస్టర్ నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీ యం. రామయ్య నాయుడుగారు ప్రకటిస్తున్నారు—

First Class: 932 and 1334 only.
Second Class: 16 476 934 38 58 1335 574 86 89 603 06 14 2088 100 and 05.

PART I

1 2 7 14 36 to 38 45 47 51 52 56 to 58 61 to 63 71 74 80 84 86 90 92 93 98 105 06 08 10 11 13 17 22 to 24 26 28 39 40 42 46 47 49 51 to 55 57 63 67 69 71 74 81 to 83 86 88 89 91 92 95 97 to 201 03 05 to 09 11 12 18 to 22 24 26 29 to 34 36 to 41 43 to 46 53 54 59 51 62 456 59 61 65 67 69 72 75 79 82 84 94 505 23 to 36 38 to 41 48 54 57 58 62 64 66 74 75 78 79 81 84 to 86 96 to 99 606 09 to 12 17 18 20 23 35 39 40 42 43 45 46 48 50 52 to 54 56 59 62 to 67 69 to 7? 79 81 84 85 87 88 90 92 95 98 700 01 09 11 to 16 18 to 22 24 854 64 66 68 70 86 89 95 96 98 900 06 37 40 43 46 53 55 57 59 63 64 69 73 75 76 79 84 86 89.

1008 12 to 18 29 33 38 40 42 45 53 58 63 65 67 86 87 93 98 to 103 06 08 to 13 15 to 18 20 21 24 26 29 30 33 37 38 51 59 60 62 64 67 70 72 76 80 81 86 89 91 93 336 37 48 63 75 to 79 81 84 86 88 91 92 97 to 99 401 to 03 05 09 11 13 to 15 19 22 26 32 34 36 40 47 to 50 53 54 56 59 60 64 to 67 69 70 73 to 76 78 82 86 88 to 92 95 598 604 05 12 13 17 20 to 26 29 to 31 37 to 39 41 45 46 55 57 to 59 702 04 to 06 10 11 14 17 20 to 22 26 29 to 31 33 36 41 44 48 53 55 58 60 62 78 79 86 88 89 93 97 98 801 04 06 07 09 12 to 14 16 to 20 23 24 26 28 to 30 36 40 41 45 55 56 58 62 64 75 84 85 89 91 to 94 96 903 05 07 12 13 16 17 21 25 29 32.

2084 87 103 06 09 13 15 19 20 24 31 34 35 38 39 45 46 48 to 53 55 59 to 63 65 67 68 73 76 to 81 83 85 86 90 93 97 201 02 25 28 to 30 32 to 34 36 38 to 40 42 43 46 to 58 61 63 65 67 68 78 82 83 87 94 96 99 300 02 04 to 06 08 to 13 15 17 18 20 22 24 25 27 to 31 33 34 448 54 59 60 and 73.

PART II

1 2 4 5 8 to 14 17 19 20 22 to 28 30 to 35 37 38 45 46 50 53 54 56 to 59 61 63 64 68 to 71 74 131 33 35 to 38 268 to 75 77 to 80 82 to 93 454 56 to 65 67 to 74 77 to 79 81 to 84 86 88 89 91 92 95 to 97 500 to 02 04 to 06 10 11 14 to 16 18 22 23 25 27 28 87 to 95 726 29 to 32 35 to 45 47 850 51 54 57 78 to 80 910 35 to 37 39 to 41 43 45 to 47 50 53 56 61 to 63 65 to 67 69 to 71 73 to 77 79 to 81 83 86 87 89 95

1000 03 04 07 10 71 72 75 76 78 to 83 85 197 to 204 06 to 08 336 38 39 44 45 48 49 55 56 59 to 61 63 65 69 to 72 74 to 77 420 96 98 to 501 73 75 to 77 79 80 82 84 85 87 90 93 94 96 98 601 10 12 15 to 17 20 25 to 27 29 31 37 to 39 41 45 to 47 49 52 55 56 58 59 62 63 66 67 69 to 71 73 to 75 80 81 83 84 89 91 94 96 to 701 03 to 06 67 to 77 935 37 39 41 42 44 to 47 49 to 51 53 54 56 to 58.

2083 to 86 89 92 94 to 96 99 102 03 06 to 09 11 13 15 to 27 29 to 33 35 to 40 44 46 47 49 to 51 53 to 55 57 to 60 62 64 66 to 73 212 to 16 19 20 22 335 to 39 41 to 49 51 to 59 448 to 50 52 61 to 64 and 75.

PART III

6 76 79 80 83 86 to 89 92 93 95 98 101 03 05 11 13 14 18 19 22 33 37 294 96 to 98 303 07 to 09 11 17 to 22 24 29 30 34 39 43 45 47 48 54 56 58 to 62 65 68 71 to 75 77 78 80 82 85 91 94 to 96 98 401 to 04 10 11 14 to 17 20 22 24 26 to 28 33 to 35 37 40 45 46 51 60 68 530 32 36 38 53 58 66 75 78 81 85 88 90 to 92 748 to 50 53 to 55 57 61 62 66 68 to 73 75 78 79 82 to 84 86 91 92 94 to 89 802 04 to 06 08 09 11 17 18 21 24 25 27 33 40 65 67 71 72 76 79 912 to 14 19 21 22 24 38 30 59.

1018 19 24 28 39 40 43 52 54 59 68 72 75 77 to 82 212 16 18 22 24 25 28 31 32 34 to 36 45 46 53 62 66 to 68 71 to 73 79 80 83 to 85 87 92 to 94 97 98 300 04 05 13 15 to 18 20 25 26 28 30 31 33 79 86 97 402 05 13 14 502 06 11 13 15 to 18 22 25 31 34 38 42 48 49 52 54 55 57 59 62 67 71 72 77 94 601 05 13 712 13 20 22 27 33 35 36 41 48 60 65 67 72 to 74 959 60 62 68 70 71 73 77 78 81 83 86 89 91 94 96.

2003 07 11 13 21 24 to 27 33 36 39 40 43 to 45 47 49 to 51 53 58 59 63 64 72 to 74 78 79 82 107 79 82 83 90 91 94 96 98 203 06 14 15 17 19 20 22 363 to 70 72 to 74 79 81 to 85 87 90 400 02 03 05 06 11 16 18 22 28 to 31 34 37 39 and 41 to 46.

Results of candidates with the following Reg. Nos. will be announced later: 1421 1796 and 2391.

Results of the candidates with the following Reg. Nos. are withheld: 556 630 1062 1064 1226 1859 and 2409.

Marks statements will be despatched from the University Office on 17.

హైదరాబాద్, నవంబర్ 7— ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు ఈ నెల 13 వ తేదీన రాజోలిబండ ఆనకట్ట ప్రాంతాన్ని సందర్శిస్తారు. ఆయన 12 వ తేదీన మహబూబ్ నగర్ వెళ్ళి జిల్లా ఇరిగేషన్ సభకు అధ్యక్షత వహిస్తారు. మరునాడు రాజోలిబండ ఆనకట్టను పరిశీలించి రాత్రికి హైదరాబాద్ తిరిగి వస్తారు.

రేడియో

(నవంబర్ 10, సోమవారం)

విజయవాడ: 337.1 మీటర్లలో ఉదయం: 6-30 భక్తిరంజని; 6-35 ప్రసార వివరాలు; 6-40 భక్తిరంజని – [illegible] ఎస్. ఎస్. [illegible]; 7-0 (తె. వా); 7-15 వి. వి. పాటస్కర్ (హైదరాబాద్ నుండి రిలే); 7-45 సంగీత శిక్షణ (హైదరాబాద్ నుండి రిలే); 8-0 (ఆం. హిం. వా); 8-30 సంగీత సమ్మేళన్–లలిత సంగీతం; (మద్రాసు నుండి రిలే): మధ్యాహ్నం: 1-0 మహిళాసమాజం (హైదరాబాద్ నుండి రిలే); 1-30 [illegible]; 1-40 (హిం. తె. వా); 2-0 [illegible]: పమురిన్; 2-15 [illegible] – దీపావళి ప్రత్యేక కార్యక్రమం; 3-15 వాతావరణ సూచన; సాయంత్రం: 3-30 'సంగీత సమ్మేళన్' – లలిత సంగీతం (మద్రాసు నుండి రిలే); 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 (ప్రాంతీయ వార్తలు); 6-15 గ్రామస్థుల కార్యక్రమం – దీపావళి ప్రత్యేక కార్యక్రమం; దీపావళి: [illegible]; [illegible]; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం–[illegible]: [illegible]; 7-30 ఆంధ్రభక్తుల [illegible] (హైదరాబాద్ నుండి రిలే); 7-40 (త); 8-30 ఢిల్లీనుండి రిలే; 8-40 [illegible]; 9-0 (ఆం. వా); 9-15 [illegible] (ఆం); 9-30 (త); 9-45 [illegible]; 10-0 [illegible]: పమురిన్; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 7-30 [illegible]: నాదస్వరం (తిరుచ్చి నుండి రిలే); 8-15 (త); 8-30 సంగీత సమ్మేళన్ – లలిత సంగీతం; మధ్యాహ్నం: 1-30(త); 1-40 (హిం.వా); 1-50 (త); 2-10 వాతావరణ సూచన; సాయంత్రం: 5-30 'సంగీత సమ్మేళన్' 'లలిత సంగీతం'; 7-50 (త), 8-30 ఢిల్లీ నుండి రిలే; 9-0 ఆకాశవాణి రికార్డులు; 9-15 [illegible]; 9-30 ముత్తుస్వామి దీక్షితర్ కృతులు: [illegible]; [illegible]: [illegible]; 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 వాద్య సంగీతం: [illegible]; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-0 (త); 1-30 (ఆం. వా); 1-40 (త); 1-50 (తె. వా); 2-0 ఆకాశవాణి రికార్డులు; సాయంత్రం: 5-30 (త); 5-50 స్థానిక ప్రకటనలు, వార్తలు; 6-0 (ఆం. వా); 6-15 (త); ముత్తుస్వామి దీక్షితర్ కృతులు: ఎన్. [illegible]; 7-0 (తె. వా); 7-15 (త); 8-30 సంగీత సమ్మేళన్ – లలిత సంగీతం; 9-0 (ఆం. వా); 9-15 [illegible]: [illegible]; 9-30 ప్రసంగం (ఆం); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ): 405.4 మీ॥ ఉ॥ 6-30 (త); 6-35 కార్యక్రమ వివరాలు; 6-40 భక్తిరంజని – ముత్తుస్వామి దీక్షితర్ [illegible] కృతులు; 7-15 వి. వి. పాటస్కర్; 7-45 కర్ణాటక సంగీతశిక్షణ ([illegible]); 8-15 (హిం. వా); మధ్యాహ్నం 1-30 వి. వి. పాటస్కర్; 2-0(త); 2-10 (ఉ. వా); 2-30 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 దీపావళి ప్రత్యేక కార్యక్రమం (హిం); 7-15

(మిగతా 5 వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

నాటిక (ఉ); 8-30 ఢిల్లీ నుండి రిలే; 9-15 (ఉ. వా); 9-30 [illegible] సంగీత్ ఢిల్లీ నుండి రిలే; 10-0 వి. వి. పాటస్కర్; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ॥ ఉ॥ 7-0 (తె. వా); 8-0 (ఆం. వా); 8-30 లలిత సంగీతం (మద్రాసు నుండి రిలే); మధ్యాహ్నం: 12-30 [illegible]; 1-0 [illegible]; [illegible] – ప్రసంగం; ఎన్. [illegible]; దీపావళి పాటలు; సంగీతం; 1-50 (తె.వా); 2-0 (న్యూ. త); 2-30 వాతావరణ సూచన; సాయంత్రం: లలిత సంగీతం (మద్రాసు నుండి రిలే), 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 విజయవాడ రిలే; 7-0 (తె. వా); 7-15 విజయవాడ రిలే; 7-30 ఆంధ్రభక్తుల అనువాద [illegible]: [illegible] – ప్రసంగం: [illegible]; 7-40 [illegible]; 7-45 [illegible]: [illegible] (విజయవాడ నుండి రిలే); 8-30 సంగీత సమ్మేళన్–లలిత సంగీతం (మద్రాసునుండి రిలే); 9-0 (ఆం. వా); 9-15 (న్యూ. త); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

జయంతి ట్యుటోరియల్ కాలేజీ
నెం. 48, హారిస్‌రోడ్డు, పుదుపేట, మద్రాసు - 2.
Phone: 84773.

జయంతి కాలేజీలో జయం నిశ్చయము
గత సెషన్ల అతులిత ఫలితం.
అనేకమంది డిష్టింక్షనులతో ఉత్తీర్ణులు
మద్రాసు, ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయముల
ఉన్నత విద్యలో ఉత్తమ శిక్షణ
ఈ కాలేజీ ప్రాశస్త్యం.
అనేక సంవత్సరాల అనుభవంతో
ఆరితేరిన అధ్యాపకులు. మాటలు వేయునేల?–
ఈ విద్యాపీఠము
విద్యార్థుల కల్పకంబు - వినరా ఆంధ్రా!

ఈ క్రింది పరీక్షలకు చదివేవారికి సలక్షణమైన శిక్షణ:
(I) Pre-University: (II) I. A: (III) I. A. Sc. (IV) B. A: (V) B. Sc:
సకల యంత్రసాధన రసాయన సంపత్తిగల లేబొరేటరీ
స్వగృహాలతో సాటిగా సర్వ సౌకర్యాలు గల హాస్టలు
1959 సం॥ మార్చి పరీక్షలకు
12-11-58 శ్రీ వెంకటేశ్వర ఇంటర్ క్లాసులు ప్రారంభం
ఆంధ్ర ప్రీ యూనివర్సిటీ, బి. ఏ., బి. ఎస్‌సి., తరగతులు జరుగుతున్నవి.
"తామసించి వేయదగ దెట్టి కార్యంబు
వెంటనే దరఖాస్తు పంపండి."
25 న. పై. పోస్టు బిళ్లలు పంపినవారికి కాలేజీని గూర్చిన సమగ్ర వివరములు గల ప్రాస్పెక్టస్ పంపబడును.
జయంతి లక్ష్మీనారాయణ, ఎం. ఏ., ప్రిన్సిపాల్



"దీపావళి"
పండుగకు
"కోప్ - ఫాబ్రిక్సు"
చేనేత వస్త్రములను
కొనండి.

స్పెషల్ రిబేటు రూపాయి 1 కి 0-12 నయాపైసలు
చొప్పున 15-11-58 వరకు మాత్రమే.

మా విక్రయశాలలు ఆంధ్రప్రదేశమంతటనూ, మరియు మద్రాసు, బెంగుళూరు, బెర్హాంపూరు, మరియు కటక్ నగరములలోనూ కలవు.

ఆంధ్రదేశ చేనేత సహకారసంఘము
గవర్నరుపేట—విజయవాడ 2.



భారత దేశములో కెల్ల ఆశ్చర్యకరముగా శుభ్రము చేసే ప్రప్రథమముగా తయారైన ఆధునిక డెట్ వాడి మీరు గర్వించవచ్చును. అది ఉప్పు నీటితోగాని, మంచినీటితోగాని సబ్బుకంటే ఎక్కువ బాగుగా మరింత త్వరగా శుభ్ర పరుస్తుంది. అది బట్టలను పాడైపోకుండా శుభ్రపరచడమేకాకుండా, రంగులను మన్ని ఎక్కువ ప్రకాశవంతముగాను మరియు మెత్తగాను ఉంచుతుంది. వేల పింగాణి సామానులు, గాజు సామానులు, మురికినీరు చేరుచోటు, గోడలు మరి ఏవైనా సరే. వాటిని శుభ్రపరచుటకు డెట్ చాల మంచిది. డెట్‌నే ఎల్లప్పుడూ వాడండి.

డెట్—ఆశ్చర్యకరముగా శుభ్రపరుచును.
స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.



తక్కువ రుణాల మంజూరుకు సుగమమైన విధానం

[illegible]

బొంబాయి - మైసూరు సరిహద్దు వివాదం

[illegible]

కొత్త ట్రేడ్ యూనియన్లు

[illegible]

'ఆంధ్రనుంచి అతిగా బియ్యం ఎగుమతి కాలేదు'

ఆహారసమస్యలో ప్రాంతీయదృక్పథంతగదని కేంద్ర మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 7— కేంద్ర ఆహారమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జెయిన్, దక్షిణ ఆహార మండలం నుంచి బియ్యాన్ని విపరీతంగా కేంద్రం తరలించిన దనే ఆరోపణలను నిరాకరించాడు.

నేడు ఇక్కడ జరుగుతున్న దక్షిణ ఆహార మండలంలోని రాష్ట్రాల ఆహార మంత్రుల సమావేశంలో మంత్రి శ్రీ జెయిన్ ప్రసంగిస్తూ, 1957 జులైలో దక్షిణ ఆహార మండలాన్ని ఏర్పాటుచేసిన దిమ్మట ఆంధ్రప్రదేశ్‌నుంచి కేంద్రం మొత్తం 2,50,000 టన్నుల బియ్యాన్ని సేకరించిందని వివరించారు. ఇందులో 1,96,000 టన్నులను కేరళ, మద్రాసు, మైసూరులకు పంపగా, అందులో 1,42,000 టన్నులు కేరళకు పంపినట్లు కూడా వివరించారు. పోగా మిగిలిన మొత్తం 52,000 టన్నులను మాత్రమే ఉత్తరాది రాష్ట్రాలకు ఎగుమతి చేసినట్లుగా అంగీకరించారు.

దేశం మొత్తంగా తిండిగింజలకు కొరత అనుభవిస్తున్న దృష్టిలో వుంచుకొనాలే కాని, ఈ సమస్యను సంకుచితమైన లేదా ప్రాంతీయమైన దృక్పథంతో యోచించడం తగదని వివరించారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు సమానంగా తిండిగింజలను సప్లయి చేయడానికి కేంద్రం ప్రయత్నిస్తున్నదని కూడా శ్రీ జెయిన్ అన్నారు.

దక్షిణ రాష్ట్రాలు ఇప్పుడు ధాన్యాల సప్లయిలో పూర్తిగా ఉత్తరాది రాష్ట్రాలనుంచి జరుగవలసి వుంటుంది ... కేంద్రం ఏమాత్రం గిరాకీ ... ఈ సంవత్సరంలో కేంద్ర ఆహారమంత్రి ఉదాహరించారు.

"ఒక ప్రాంతంలో తిండి గింజలు కొరత వుంటే, దీని దేశం మొత్తంమీదనుంచి భర్తీ చేయవలసి వుంటుంది" అని కూడా ఆయన అన్నారు.

కనుక బియ్యం సప్లయిలో దక్షిణాది రాష్ట్రాలు 'మాకే అంతా కావాలి. ఇతర ప్రాంతాలకు ఏమీ ఇవ్వబోము' అనే వైఖరిని అవలంబించరాదని కూడా శ్రీ జెయిన్ అన్నారు. ఉత్తరాది రాష్ట్రాలలో బియ్యం ఉత్పత్తి 40 లక్షల టన్నులు తగ్గినప్పటికీ, ఈ ఏడాది దక్షిణాదినుంచి ఉత్తరాదికి జరిగిన ఎగుమతులు చాలా తక్కువగా వున్నాయని వివరించారు. దక్షిణాది ఆహార మండలం ఏర్పడడానికి పూర్వం ఆంధ్రనుంచి సాలుకు ఒకటిన్నర లేదా రెండు లక్షల టన్నుల బియ్యం ఉత్తరాదికి ఎగుమతి అవుతూ వుండేదని, కాని దక్షిణాది ఆహార మండలం ఏర్పాటు దిమ్మట 52,000 టన్నులు మాత్రమే ఎగుమతి జరిగినదని వివరించారు కూడా.

కేరళలోని ఆహార పరిస్థితిని గురించి వివరిస్తూ, అక్కడ ఇప్పుడువున్న ధరలు, దక్షిణ మండలంలోని ఇతర రాష్ట్రాలలో కంటె హెచ్చుగా లేవని, చివరకు ఉత్తరాది బొంబాయి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో కంటె కూడా తక్కువగా వున్నాయని అన్నారు. 1958 జనవరినుంచి అక్టోబరు మధ్యవరకు వ్యాపారులు ద్వారా ఆంధ్రనుంచి, తంజావూరు జిల్లానుంచి కేవలం రైలు మీద 2,25,000 టన్నులు రవాణా జరిగింది. ఇవికాక రోడ్డుమీద కూడా హెచ్చు రవాణా సాగుతున్నది. మైసూరులోని సరిహద్దులనుంచి కూడా కొన్ని టన్నులు జరుగుతున్నాయి. పోతే మద్రాసునుంచి 70,000 టన్నులు అదనంగా సప్లయి జరిగాయి అని కూడా అంటూ కేరళప్రభుత్వం పక్షపాతం చూపుతున్నారనే వాదనను ఖండించారు. "కేరళకు జరిగిన బియ్యం రవాణా దృష్ట్యా చూచినా లేక ఆ రాష్ట్రంలో బియ్యం ధరలు, తక్కువగా వున్న ధరల దృష్ట్యా చూచినా, దక్షిణ ఆహార మండలం ఏర్పాటు సమర్థనీయమని ధ్రువపడుతున్నది" అని కూడా చెప్పారు.

ధరల సమస్యలు

ఈ చర్చలలో పాల్గొన్న ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ శ్రీ వి. టి. కృష్ణమాచారిగారు, ముతక బియ్యం కంట్రోలు ధరను పెంచాలని ఆంధ్రప్రదేశ్ ఆహార మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారి వాదనను గురించి ప్రస్తావిస్తూ తిండిగింజల ధరలు ... ద్వితీయ పంచవర్ష ప్రణాళికపై ... ఫలితాలను కూడా యోచించవలసిందని కోరారు. తిండి గింజల ధరలు పెరిగితే వాటితోపాటు వస్త్రాలు వగైరా నిత్యావసరాల వస్తువుల ధరలు కూడా పెరిగిపోగలవని, అప్పుడు రైతులకు ఆచరణలో లాభించేదేమీ వుండదని వివరించారు.

మైసూరు ఆహార మంత్రి శ్రీ పాటిల్ మాటాడుతూ దక్షిణ ఆహార మండలంనుంచి బొంబాయికి బియ్యం దొంగ రవాణాను నివారించడానికి గాను, మైసూరు-ఆంధ్ర, మైసూరు-బొంబాయి సరిహద్దులలో రవాణా నిషేధం ప్రాంతాలను ఏర్పాటు చేయాలని అందరూ అంగీకరించారు.

కేరళలో ఏరివిగా వెలసిల్లిన చౌక డిపోలకు హెచ్చుగా బియ్యం సప్లయిలు కావాలని కేరళ ప్రభుత్వం కోరగా, మద్రాసునుంచి కేరళకు మరొక రకంగా బియ్యం రవాణా జరగకుండా వుంటే తాము 1,50,000 టన్నుల బియ్యాన్ని కేరళకు సప్లయి చేయగలమని మద్రాసు ఆహార మంత్రి శ్రీ భక్తవత్సలం సూచించారు.

కేంద్రం కూడా బియ్యం సేకరణలో కేరళకు సహాయపడగలదని మంత్రి శ్రీ జెయిన్ అంటూ కేరళలోని 6000 చౌక డిపోలకు బియ్యం సప్లయికి పూర్తి బాధ్యతను మాత్రం కేంద్రం స్వీకరించలేదని చెప్పారట.

ఇప్పుడే సమాలోచనలు పూర్తి అయిన పిమ్మట ఆంధ్రనుంచి కేరళకు బియ్యం సప్లయి విషయమై ఆంధ్ర మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు, కేరళ మంత్రి శ్రీ ఖాద్రిగారు సమాలోచనలు జరుపుతున్నారు.

విద్యార్థి సంఘాల సమావేశం

హైదరాబాద్, నవంబరు 7—ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని కాలేజీల విద్యార్థి సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం, విద్యార్థుల సమస్యల పరిశీలనకు గాను డిసెంబరు మొదటి వారంలో హైదరాబాదులో జరుగుతుందని ప్రదేశ్ విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. రాజగోపాలాచారిగారు నేడొక ప్రకటన చేశారు. [illegible] ఈ సమావేశం ఉద్దేశించబడింది.

పొగాకు రైతుల సమస్యలు

హైదరాబాద్, నవంబరు 7—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, రాష్ట్రంలోని పొగాకు ఉత్పత్తిదారులనుంచి తమ చిక్కులను తొలగించాలనే విజ్ఞప్తులు, సెంట్రల్ ఎక్సయిజ్ నిబంధనలను కేంద్రంనుంచి సడలింపు చేయాలనే విజ్ఞప్తులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి కేంద్రంతో సంప్రదించగలదట కూడా.

హైదరాబాద్, నవంబరు 7—భారత సేవక్ సమాజ్‌వారు నవంబరు 1 నుంచి షాద్‌నగర్ బ్లాక్ నిర్వహిస్తున్న శిక్షణ శిబిరంలో మొత్తం 50 మంది ఉపాధ్యాయులు పాల్గొంటున్నారు. [illegible] ద్వారా చేస్తున్నారు.

బిపిన్ చంద్రపాల్ శత జయంత్యుత్సవాలు

ప్రత్యేక తపాలా బిళ్ల జారీ

న్యూఢిల్లీ, నవంబరు 7—భారత జాతీయోద్యమం తొలి నాయకులలో ఒకరైన కీర్తిశేషులు శ్రీ బిపిన్‌చంద్రపాల్ శత జయంత్యుత్సవాల సందర్భంలో నేడు భారత తంతి-తపాలశాఖ ఒక ప్రత్యేక తపాలా బిళ్లను జారీ చేయగలదు. ఆ తపాలా బిళ్లపై శ్రీ బిపిన్ చంద్రపాల్ బొమ్మ, ఆంగ్ల హిందీ భాషలలో ఆయన పేరు, జన్మించిన తేదీ, మరణించిన తేదీ ఇంగ్లీషు అంకెలలో వుంటాయి. ఆలివ్ ... రంగులో వుండే ఈ తపాలా బిళ్ల విలువ 15 నయాపైసలు. దీని నమూనాను భారత సెక్యూరిటీ ప్రెస్‌కు చెందిన చిత్రకారులు తయారు చేశారు.

బొంబాయి రాష్ట్రం భవిష్యత్తు

ప్రస్తుత వ్యవస్థ ఫలితాలను చూడవలసిని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 7—ద్విభాషా రాష్ట్రంగా బొంబాయిని ఏర్పాటుచేయడానికి ముఖ్యనిర్ణయం చేసేప్పుడున్నట్లు, ఆచరణలోనేమి, సిద్ధాంతరీత్యా కూడా అది సంతృప్తికరంగా వున్నట్లు కాంగ్రెస్ భావించినప్పుడు దాని ... మంచిదని భారత ప్రధాని నెహ్రూ నేడు విలేఖరుల సమావేశంలో ప్రకటించారు.

"బొంబాయి గురించి పునర్విమర్శ అవకాశం లేదని నేను అనను; నేనలా ఎలా అనగలను? ద్విభాషా రాష్ట్రపు ఫలితాలు పరిశీలించడమే న్యాయం" అని కూడా భారత ప్రధాని వ్యాఖ్యానించారు.

కాంగ్రెసుకు సంబంధించినంతవరకు బొంబాయిపై నిర్ణయం తిరగతోడదని, మార్పులకు అతీతమైనదని భావించవచ్చునా? అని ఒక విలేకరి ప్రశ్నించగా ప్రధాని పై విధంగా జవాబిచ్చారు.

"ఏదైనా అంతిమ నిర్ణయం చేయవలసింది ప్రజలు. [illegible]" అని ఆయన అన్నారు.

పండిట్ నెహ్రూ యింకా యిలా చెప్పారు:

"బొంబాయి సమస్య విషయంలో కాంగ్రెస్ వైఖరి స్పష్టంగా వున్నది. ఆచరణలో నేమి, సిద్ధాంతరీత్యానేమి ప్రస్తుత వ్యవస్థ సంతృప్తికరంగా వున్నది. వ్యక్తిగతంగా నేను [illegible] అనుకుంటున్నాను.

బొంబాయి ప్రస్తుత వ్యవస్థకింకా రెండు సంవత్సరాలు పైనుంచి వున్నది. ఒక ముఖ్య నిర్ణయం చేసేప్పుడు దానిని అమలులో వుండనివ్వడం మంచిది. మార్పుకు ఎట్టి అవకాశం లేదని కాదు, అవకాశం లేదని నే నెలా అంటాను? ప్రస్తుత వ్యవస్థను కొనసాగించి ఫలితాలను పరిశీలించడమే మంచిది.

"మహా గుజరాత్ పరిషత్తు సభ్యులు ఈ సమస్యపై ఇతరులతో చర్చించదలచితే ఆటంకం చేయవచ్చునని బరోడాలో మీరు చెప్పుతున్నారు కదా? అయితే మీ ఉద్దేశ్యం బొంబాయి భవిష్యత్తు గురించి చర్చలు జరపవచ్చుననే కదా?" అని ఒక విలేకరి ప్రశ్నించాడు.

"కాలం, అవకాశం వుంటే ఏ విషయంపైనైనా చర్చలు జరిపి, నాకు నచ్చినది తోచినదాన్ని గురించి ఒప్పించి, ఇతరులు తాము నచ్చినది భావించినదాని గురించి నన్ను ఒప్పించేందుకు అవకాశమివ్వడానికి నే నెప్పుడూ సిద్ధమే" అని పండిట్ నెహ్రూ జవాబిచ్చారు.

"బొంబాయి సమస్యను తిరగదోడడంలో సిద్ధాంతా లేవీ అడ్డుగావని, పార్లమెంటు తన నిర్ణయాన్ని మార్చుకో వచ్చునని బరోడాలో మీరు చెప్పినారట కదా! అలా అయితే బొంబాయి సమస్య పునః పరిశీలన కోరుతూ పార్లమెంటులోని కాంగ్రెస్ పార్టీ సభ్యులు సమష్టిగా విజ్ఞప్తి చెయ్యడంపై గల నిషేధాన్ని మీరు తొలగింపగలరా?" అని ఒక విలేకరి ప్రశ్నించాడు.

"నిషేధం వున్నదనడం నిజంకాదు. నిజమేమంటే, అసలా సమస్య తలయెత్తలేదు. సాధారణంగా ఒక సమస్య పార్లమెంటు పరిశీలనకు వస్తున్నప్పుడు తగు ఆదేశాలు యివ్వబడుతూ వుంటాయి; వెలుపల మరెడు వాటిని జారీచెయ్యరు. అయితే, ఇటువంటి సమస్య పార్లమెంటులో తెచ్చినప్పుడు విధి నిషేధాలు అమలు జరుపుతూ వుంటాము. అవి ముఖ్యమైనా, అవసరమైనావా" అని పండిట్ నెహ్రూ జవాబిచ్చారు.

ఇతరులతో కలిసి కాంగ్రెస్ సభ్యులు విజ్ఞప్తులపైన సంతకాలు చెయ్యడం ప్రోత్సహించదగినది కాదని పండిట్ నెహ్రూ అన్నారు. కాంగ్రెస్ సభ్యులు తమకు తామే విజ్ఞప్తులు తయారు చేసి సంతకాలు చెయ్యడం కూడా మంచిది కాదన్నారు.

కాంగ్రెసు సభ్యులు ఏదైనా చెప్పదలచితే పార్టీ సమావేశంలో చెప్పవచ్చునని కూడా ఆయన చెప్పారు.

శ్రీ కృష్ణమీనన్

న్యూఢిల్లీ, నవంబరు 6— మంగళవారం నుంచి తీవ్ర జ్వరంతో బాధపడుతూ, ఇటీవలనే స్వల్పంగా జ్వరం తగ్గుముఖం పట్టిన శ్రీ వి. కె. కృష్ణమీనన్‌కు నిన్న రాత్రి టెంపరేచర్ తిరిగి కొద్దిగా హెచ్చింది. పూర్తిగా విశ్రాంతి తీసుకోవలసిందని డాక్టర్లు ఆయనకు సలహాయిచ్చారు. ఆయన మామూలు ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని డాక్టర్లు చెప్పారు.

విపణి వీథి

సవరను రేటు

మద్రాసు, నవంబరు 8 —

	రూ. అ. పై.
సవరం చిల్లరధర	73-8-0
హైద్రా బంగారం	113-10-0
సూరత్ బంగారం	110-12-0
వెండి 100 తులాలు	190-8-0
వెండి తులం 1-కి	1-15-0

వేరుసెనగ గింజలు

(531 తూములు) కొత్త పంట 168.00

మొత్తం వెం రెడీ క్షేరం 14

ప్రతియూనిట్ డ్యూటీ రు 25/-

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎఫ్. ఎస్. ఎ. రెడీ (పన్నుతోపాటు) 335.00

ఆముదం 500 తిరువత్తూరు రు 330.00

కొబ్బరినూనె 37½ సెంట్

ఎం. ఎఫ్. గ్రేడ్	40.50
అరోర్ గ్రేడ్	39.50

పంచదార

(సెల్ఫ్ లాక్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోపాటు) (2 కట్టు)

ఉయ్యూర్ రు. 107.00

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబరు 8 —

	రు. న.పై.
వెండి 100 తులాలు రెడీ	184 25
" " " ఫార్వర్డ్	184 75
మైసూరు బంగారం రెడీ	112.75
సవరను	74.00

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబరు 8 —

	రు. అ. పై.
వెండి 100 తులాలు రెడీ	187-1-0
వెండి100తులాలు ఫార్వర్డ్	188-1-2
బంగారు రెడీ	111-4-0
" ఫార్వర్డ్	111-5-6
సవరను	72-12-0

ఆదోని మార్కెట్

ఆదోని, నవంబరు 8 —

వేరుశెనగ:—గింజలు(పుట్టి)	165-50
పీపల్ (పుట్టి)	6-2-0
కోరమాండల్	6-1-0

వేరుసెనగనూనె: రెడీ 15 65, డిసెంబరు 15-05, జనవరి 14-26, [illegible] 14.45.

వేరుసెనగ పిండి: పుట్టి రు. 274-0-0.

న్యూయార్క్ ప్రత్తి (డిసెంబర్)

న్యూయార్క్, నవంబరు 7 —

నేటి క్లోజింగ్	....	36.28
నేటి ఓపెనింగ్	....	36 27

1958 నవంబరు 9, ఆదివారం

విలంబినామ సంవత్సర

ఆశ్వయుజ బహుళ త్రయోదశి

[illegible] 7-20 [illegible]

[illegible] 9-40 [illegible]

[illegible] 4—45 నుండి 6-10 [illegible]

లండన్‌లోని [illegible] "శ్రీ" అనే పదాన్ని తుడిచివేసినందుకు 10 రూపాయల జరిమానా [illegible] విధించబడింది.





Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA. MADRAS.
సంపుటి: 21 — సంచిక: 254
12 పేజీలు: వెల 13 నయాపైసలు
మద్రాసు: సోమవారం
10-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 808217

అల్లరి పిల్లలకు శిక్ష

అలహాబాదు, నవంబర్ 7—నలుగురు "రోడ్డుమీది రసికులకు" పోలీసులు నేడు వింతశిక్ష విధించారు. రోడ్డుపక్కగా నిలబడి బడికి వెళుతున్న బాలికలను ఇబ్బంది పెడుతూ ఈ నలుగురు బాలకులను పోలీసులు అరెస్టు చేసి, వారందరిని బాలిక ఒకరి ఇంటికి పిలుచుకువెళ్ళి వారి తలిదండ్రులతోపాటు మరి కొందరిని అకస్మాత్తుగా సమావేశపరిచి, వారి తప్పులు విచారించారు. ఈ "రోడ్డుమీది రసికులు" చాల సిగ్గుపడి, ఇక ఇలాటి పనులు చెయ్యబోమని ప్రమాణం చేశారు.

కమతాల బిల్లులోని ప్రాతిపదికలలో ఎలాంటి మార్పులు జరగబోవట

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్టు సమావేశంలోనే బిల్లుపై తుది చర్చలకు ఏర్పాట్లు

ఎ.ఐ.సి.సి. ఉపసంఘం చర్చల ప్రభావం దీనిపై వుండబోదు

1961 నాటికి భూసంస్కరణల శాసనాలు జరగాలని ఢిల్లీలో నిర్ణయాలు

హైదరాబాద్, నవంబర్ 9— ఆంధ్రప్రదేశ్ వ్యవసాయపు కమతాల బిల్లు—ప్రస్తుతం సెలక్టు కమిటీ పరిశీలనలో వున్నది—రాష్ట్ర అసెంబ్లీ శీతాకాలపు సమావేశాలలో చర్చకు రాదని తెలుస్తున్నది. 1959 లో జరగనున్న బడ్జెటు సమావేశాలలో అది చర్చకు రావచ్చునట కూడా.

అఖిల ఇండియా కాంగ్రెసు కమిటీ నాగపూర్ సమావేశంలో నియమించిన భూసంస్కరణల కమిటీ నివేదిక జనవరిలో నాగపూర్‌లో జరగనున్న కాంగ్రెసు మహాసభ సందర్భంలో సమగ్రంగా చర్చించబడగలదని కూడా రాజకీయ వర్గాలు భావిస్తున్నవి.

అయితే ఇలా ఎ. ఐ. సి. సి. ఉప సంఘం చర్చల ప్రభావంవల్ల ఆంధ్రప్రదేశ్ కమతాల బిల్లులోని ప్రధానమైన ప్రాతిపదికలను మార్పు చేయడం జరగదని కూడా చెప్పబడుతున్నది.

పంజాబ్ యువక వ్యాయామాల సమావేశం ... పంజాబ్ గవర్నర్ శ్రీ యన్. వి. గాడ్గిల్ ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు

కాంగ్రెసు కార్యదర్శిగా బాధ్యతల స్వీకారం

న్యూఢిల్లీ, నవంబర్ 8—కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు నిన్నను ఇక్కడికి వచ్చి, తమ కార్యదర్శి బాధ్యతలను స్వీకరించారు.

కాంగ్రెసు కార్యదర్శులలో ఒకరైన శ్రీ సత్యనారాయణ రాజుగారు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, పంజాబు, హిమాచల్ ప్రదేశ్‌లలోని కాంగ్రెసు వ్యవహారాలను చూస్తూ వుంటారు. శ్రీ సాదిక్ ఆలీ బొంబాయి రాష్ట్రం, దక్షిణాది రాష్ట్రాల వ్యవహారాలు, శ్రీ ... జెయిన్, బీహారు, బెంగాల్, అస్సాం, ఒరిస్సా ఆది తర ప్రాంతాల వ్యవహారాలను చూస్తున్నారు.

శ్రీ వి. కె. కృష్ణమీనన్

న్యూఢిల్లీ, నవంబర్ 8—ఇండియా రక్షణ శాఖమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ జ్వరం క్రమంగా తగ్గుతున్నది. ఎక్కువ బాధ లేకుండా నిన్న ఆయన గడిపారు. ఆయన పరిస్థితి నేడు కూడా సంతృప్తికరంగా వున్నది.

ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు కృష్ణమీనన్ యింటికి వెళ్ళి క్షేమ సమాచారం తెలుసుకొని అరగంటసేపు గడిపారు. ప్రధాని నెహ్రూ కూడా రోజూ వెళ్ళి మీనన్ ఆరోగ్యం గురించి తెలుసుకొంటూ వున్నారు.

మైసూరునుంచి ప్రయోగించిన రాకెట్

జలంధర్ సమీపంలో భూమిమీద పడినది

(మన విలేఖరి)

చండీగఢ్, నవంబర్ 8—మైసూరులోని ఇండియన్ యూనివర్శిటీ నాటికల్ సొసైటీవారు నవంబర్ మొదటి వారం ప్రయోగాత్మకంగా రోదసిలోనికి పంపిన రెండు అంచెల రాకెట్, క్రిందటి బుధవారం నాడు ఇక్కడకు సుమారు 100 మైళ్ళ దూరంలో కపుర్తలా జిల్లాలోని జలంధర్ సమీపంలోని ఫగ్వారా అనే చోట భూమిమీద పడిపోయినట్లు నేడు ఇక్కడకు చేరిన సమాచారం తెలుపుతున్నది.

తుత్తునియలైపోయిన ఆ రాకెట్ శిథిల భాగాలను సేకరించి న్యూఢిల్లీలోని నేషనల్ లేబరేటరీవారికి అందచేయవలసిందిగా ఫగ్వారా సబ్ డివిజనల్ ఆఫీసర్ పోలీసులను ఆదేశించారు.

స్థానిక విద్యార్థులు తమ తమ పాఠశాలలకు వెడుతూ వుండగా, గ్రాండ్ ట్రంకు రోడ్డు సమీపంలో ఏదో వింతగా కనిపిస్తున్న వస్తువులు చిందర వందరగా పడివుండడం చూశారనీ, వారిలో కొందరు సమీపంలోవున్న పోలీసు స్టేషన్‌కు వెళ్ళి ఆ సంగతిని తెలియపరిచారనీ తెలుస్తున్నది.

అంతట, పోలీసులు వెంటనే ఆ చోటికి వెళ్ళి ఆ వస్తువుల నన్నింటిని ఏరి సబ్-డివిజనల్ ఆఫీసరు వద్దకు తీసుకొని వెళ్ళగా, ఆయన వాటిని న్యూఢిల్లీలోని నేషనల్ ఫిజికల్ లేబొరేటరీకి పంపవలసిందిగా వారిని ఆదేశించారు.

గవర్నర్ల విధి, బాధ్యతలు

మద్రాసు ప్రభుత్వం సిద్ధపరచిన నియమావళికి పండిట్ పంత్ ప్రశంస

గవర్నర్ల ఆడంబరం తగ్గించడంలో ముఖ్యమంత్రులు శ్రద్ధ తీసుకోవాలని సలహా

న్యూఢిల్లీ, నవంబర్ 8— గవర్నర్ల విధులను గురించి మద్రాసు ప్రభుత్వం సిద్ధపరచిన నియమ నిబంధనలు ఇతర రాష్ట్రాల పరిశీలనకు పంపబడతాయని తెలుస్తున్నది.

ఈ నిర్ణయం నేడిక్కడ హోంశాఖామంత్రి పండిట్ పంత్ అధ్యక్షతను జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రుల మహాసభలో చేయబడింది.

ఈ విషయమై మద్రాసు ప్రభుత్వం సిద్ధపరచిన నియమావళి చాలా ఉదారంగా వున్నదని, లోగడ సర్దార్ వల్లభభాయి పటేల్ రాష్ట్రాల పరిశీలనకు పంపిన నమూనా నియమావళికి మెరుగులు దిద్దిందని పండిట్ పంత్ ప్రశంసించారు.

గవర్నర్ల ఆడంబరాన్ని తొలగించాలని, లేక కనీసం తగ్గించాలని పండిట్ పంత్ సూచించారు. ముఖ్యమంత్రులు తమ గవర్నర్లతో సంప్రదించి ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

హరిజనులు, వెనుకబడిన తరగతులవారు ఉపేక్షించబడ్డారని, వారి పునరుద్ధరణలో ముఖ్యమంత్రులు వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ హరిజన సంక్షేమంకోసం కేటాయించబడిన సొమ్ము ఖర్చు కాకుండా పోకుండా చూడాలని అయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు హరిజనుల, గిరిజనుల సమాచారాన్ని సకాలంలో తెలుపుకపోవడంపై షెడ్యూల్డు కులాల, తెగల కమీషనర్ చేసిన ఫిర్యాదును ఆయన ప్రస్తావించారు.

హైకోర్టులలో అదనంగా న్యాయమూర్తులను నియమించినప్పటికీ, పని తెమలక పోవడాన్ని గురించి పండిట్ పంత్ ప్రస్తావించి ఏ దావా కాని, రెండు సంవత్సరాలకు మించి పరిష్కారం కాకుండా వుండరాదన్నారు. అనవసరమైన విలంబనవల్ల ప్రజలలో అసంతృప్తి పెరగడం, దానిని ప్రతిపక్షాలవారు దుర్వినియోగం చేసుకొనడం సంభవిస్తున్నదని అన్నారు.

న్యాయమూర్తుల పని రోజులు హెచ్చించాలని సంవత్సరానికి 210 ఎంత పని రోజులుండవచ్చునని ఆయన సూచించారు. యూనియన్ హోంశాఖ సిద్ధపరుస్తున్న అఖిల భారత న్యాయ...

[మిగతా 2 వ పేజీలో]

సెలవు

1958 నవంబర్ 10 వ తేది సోమవారం దీపావళి పండుగ సందర్భంగా "ఆంధ్రప్రభ" కార్యాలయానికి సెలవు. నవంబర్ 11 వ తేదీ గల పత్రిక వెలువడదు. తిరిగి పత్రిక వెలువడడం నవంబర్ 12 వ తేదీ బుధవారం.

—మేనేజర్.

హంస్‌రాజు యూరప్ వెళతాడట

కార్యక్రమం సిద్ధం

... నవంబర్ 8—బోర్నాన్ రాజా ... ఆరోగ్య వృద్ధికోసం యూరప్‌కు వెళ్ళ వలెనని ... యూరప్‌కు బయలు దేరుతున్నారు. ... అధికార వర్గాలు ప్రకటించినవి.

... బోర్నాన్‌లో వచ్చి ... సఖ్యతతో ఒక కొన్సిల్ నియమించబడింది.

ఎగుమతి, దిగుమతుల తప్పుడులెక్కలు చూపిన వారికి కఠిన శిక్ష

—పాక్ ప్రభుత్వం ఉత్తరువు

కరాచీ, నవంబర్ 8— ఎగుమతి, దిగుమతి చేసుకొనే సరకుల నాణ్యం, సంఖ్య విలువ మున్నగువాటి విషయంలో తప్పు ప్రకటనలు ఇచ్చినవారికి గరిష్ఠపక్షం పది సంవత్సరాలు వరకు కఠినశిక్ష విధించబడుతుందని పాకిస్తాన్ ప్రభుత్వం నేడొక ఉత్తరువు జారీ చేసింది.

మార్షల్ లా అమలు కాకముందు ఎగుమతి దిగుమతి సరకులను హెచ్చు తగ్గులుగా లెక్కలు కట్టి ప్రభుత్వానికి తెలుపడం సర్వ సాధారణమైన అలవాటు. ఈ విధంగా పలువురు ఎగుమతిదారులు, దిగుమతిదారులు విదేశీ బ్యాంకీలో విదేశ కరెన్సీని అసంఖ్యాకంగా నిలవచేసుకున్నారు. ఈ కొత్త ఉత్తరువు వల్ల విదేశ మారకద్రవ్యాన్ని కంట్రోలుచేసి సక్రమంగా పంపిణీ చేయడానికి అవకాశం కలుగుతుంది.

వస్త్రాల ధరలు నిర్ణయం

పదిహేను మిల్లులు ఉత్పత్తి చేసిన వస్త్రాలు, 16 మిల్లులు ఉత్పత్తి చేసిన దారం తాలూకు మిల్లు దగ్గర ధరలను పాకిస్తాన్ నేడు నిర్ణయించింది. చిల్లర ధరలు మిల్లు దగ్గర ధరకంటే నూటికి పది వంతులు మించరాదని కూడా నిర్ణయించింది.

కాశ్మీర్ కుట్ర కేసు నిందితులు అబ్దుల్లా మరి ఇరవై మందికి తమ సహాయం చేస్తున్నట్లు వేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైన వని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది.

అబ్దుల్లా, తక్కిన 20 మంది నిందితులకు అధికారుల నుంచి సహాయం పొందుతున్నారని, ఆయుధాలు, ధనము కూడా పాకిస్తాన్ వారికి అందుతున్నాయని ఆరోపించబడింది. ఈ ఆరోపణలు నిరాధారమైన వని, పాక్ ప్రభుత్వం అధికారులెవరూ అబ్దుల్లాకు ఇండియాతో అపసంలో వున్న కాశ్మీర్‌లో మరొకరికి గాని ఎప్పుడు ఎలాంటి ధనం ఆయుధాలు సరఫరా చేయలేదని పాక్ ప్రకటించింది.

రాష్ట్రానికి ఖాదీబోర్డు

—గవర్నరుచే ఆర్డినెన్సు జారీ

హైదరాబాద్, నవంబర్ 9—రాష్ట్రంలో ఖాదీ, కుటీర పరిశ్రమల బోర్డు స్థాపనకు, దానికి సంబంధించిన వ్యవహారాలకు గాను ఆంధ్రప్రదేశ్ గవర్నరు నేడొక ఆర్డినెన్సు జారీ చేశారు.

ఈ ఆర్డినెన్సు రాష్ట్రం మొత్తానికి వర్తిస్తుంది. ఇది ఆంధ్రప్రాంతంలో వెంటనే అమలులోకి వస్తుంది. తెలంగాణాలో ప్రభుత్వం నిర్ణయించిన తేదీనుంచి అమలులోకి వస్తుంది. అనాటినుంచి హైదరాబాద్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు రద్దు అవుతుంది కూడా.

ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు కేంద్ర కార్యాలయం హైదరాబాద్‌లో వుంటుంది. ఆస్తిని పొందడానికి, కలిగివుండడానికి, విక్రయం చేయడానికి అధికారాలు కలిగి వుండి, ఆర్డినెన్సులో ఉద్దేశించిన లక్ష్యాలకు అవసరమైన ఏర్పాట్లన్నింటిని చేయడానికి కూడా అధికారాలను వినియోగిస్తుంది.

ఈ బోర్డుకు గ్రామీణ పరిశ్రమల శాఖా మంత్రి చెయిర్మన్‌గా వుంటారు. ప్రభుత్వం నామినేట్ చేసే నలుగురు ఆఫీసర్లతో సహా 14 మందికి తక్కువ కాని సభ్యులు వుంటారు. అధికార సభ్యులలో ఒకరు వైస్-చెయిర్మన్‌గా వుంటారు. ప్రతి సభ్యుని పదవీకాలపరిమితి మూడు సంవత్సరాలు. అవసరమైతే వారిని తిరిగి నియమించే అవకాశం వుంది. కనీసం మూడు నెలలకొకసారి బోర్డు సమావేశమవుతూ వుండాలి.

ఈ బోర్డు విధులలో, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి పథకాలు సిద్ధపరచడం, అవసరమైన ఏర్పాట్లు చేసి, వానిని అమలు జరపడం ప్రధానమైనదిగా వుంది. ఖాదీ, గ్రామీణ పరిశ్రమలలో తగినంతమందికి శిక్షణ ఏర్పాట్లను కూడా ఇది ఏర్పాటు చేయవలసి వుంటుంది.

పాత ముడి పదార్థాలు, పనిముట్లు వగైరాలు నిల్వచేసి, సముచితమైన ధరలకు ఈ పరిశ్రమలలోనివారికి సప్లయి చేయడం, ఈ పరిశ్రమలలో తయారైన సరుకు అమ్మకానికి మార్కెటింగ్ ఏర్పాట్లు చేయడం, ఉత్పత్తికి కొత్త పద్ధతులలో పరిశోధనలు జరిపించడం, ఇందుకు సంబంధించిన సమస్యల పరిశీలనకు ఏర్పాట్లు; ఈ పరిశ్రమలకు సంబంధించిన సంస్థలను నిర్వహించడం లేదా సహాయం చేయడం కూడా ఈ బోర్డు విధులలో ప్రధానమైనవిగా వున్నాయి. సహకార సంఘాల ద్వారాను, స్వచ్ఛందంగాను పనులు చేసుకొనే ఏర్పాట్ల ద్వారాను ఖాదీ పరిశ్రమ అభివృద్ధికి, గ్రామీణ పరిశ్రమల ప్రోత్సాహానికి ఈ బోర్డు కృషి చేస్తుంది.

గ్రామీణ పరిశ్రమల, కుటీర పరిశ్రమల పనివారు తెలుసుకొనడానికి, నిరుద్యోగ నివారణకు అనువుగా వీని అభివృద్ధికి గల అవకాశాలను తెలుసుకొనడానికి కూడా ఈ బోర్డువారు తగిన సర్వే ఏర్పాట్లను చేస్తారు.

ఈ ఆర్డినెన్సులోని నిబంధనల ప్రకారం ... ఈ బోర్డుకు గ్రాంటులు, ... కూడా.

ఈ బోర్డు విధులలో, ఖాదీ, గ్రామీణ ...

భూసంస్కరణలకు శాసనాలు

1961 నాటికి జరిగి పోవాలని కాంగ్రెసు ఉపసంఘంలో సూచన

(మన విలేకరి)

న్యూఢిల్లీ, నవంబర్ 8—ఎ.ఐ.సి.సి. నియమించిన భూ సంస్కరణల ఉప సంఘం రేపు ఇక్కడ సమావేశమైనప్పుడు ఇప్పటి భూపరిమితులకు గరిష్ఠ ప్రమాణ నిర్ణయ సమస్యపై తుది నిర్ణయం చేస్తూనే, ఇందుకు సంబంధించిన శాసన నిర్మాణాన్ని 1961 నాటికి లేదా, ఏ పరిస్థితులలోను వచ్చే ఎన్నికలలో గాను పూర్తి చేయాలని అన్ని రాష్ట్రాలకు ఆదేశించగలదని తెలుస్తున్నది.

ఇలా శాసనాలు చేసిన పిమ్మట, గరిష్ఠ ప్రమాణానికి మించి వున్న భూమును స్వాధీనం చేసుకొని, పంపిణీ చేయడమనేది ఎన్నికల తరువాత జరపవచ్చునని, ఈలోగా అవసరమైన శాసనాలను, పరిపాలన రీత్యా చేయవలసిన ఏర్పాట్లను వెంటనే పూర్తిచేయాలన్న అభిప్రాయం ఈ కమిటీ సభ్యులలో హెచ్చుమందికి కలదని తెలుస్తున్నది.

మిగులు భూములను భూవసతి లేని పేదలకు పంచిపెట్టడం, సహకార క్షేత్రాల ప్రాతిపదికపై వానిని సాగుచేసే ఏర్పాట్లు చేయడంవల్ల, మిగులు భూములను వ్యక్తిగతంగా కౌలు దారులకు పంచిపెట్టడం వల్ల రాగల చిక్కులను ఎదుర్కొనే వచ్చునని చెప్పబడుతున్నది.

అయితే భూ సంస్కరణల శాసనాలవల్ల, కృత్రిమంగా చిన్న చిన్న కమతాలు ఏర్పడి, ఉత్పత్తి నష్టపరచకుండా చూడాలన్న ఆందోళన ఈ సంఘ సభ్యులలో హెచ్చుగా కానవస్తున్నది.

పోతే గరిష్ఠ భూవసతిగా ఎంత వుండాలనేది. ఆయా రాష్ట్రాలు తమ ప్రాంతాల పరిస్థితులను బట్టి నిర్ణయించుకొనడానికి తగిన అవకాశాన్ని యివ్వగలరట. అయితే కుటుంబ కమతానికి మూడురెట్లుగాను, లేదా డబ్బురూపంలో చెప్పాలంటే సాలుకు 3,600 రూపాయల నికరాదాయం రాగల దానిని భూవసతికి గరిష్ఠ ప్రమాణంగా నిర్ణయించాలని ప్లానింగ్ కమిషన్ చేసిన సిఫారసును కాదని, హెచ్చు మొత్తంలో భూ...

(మిగతా 2 వ పేజీలో)

పర్షియా, ఇండొనీసియాలలో ఆకస్మిక సైనిక విప్లవాలు సంభవించగల సూచనలు

(మన విలేకరి) లండన్, నవంబర్ 8—

ఆసియా ఖండంలో కనీసం మరి రెండు దేశాలలో అద్యతన భావిలో ఆకస్మిక సైనిక విప్లవాలు జరగవచ్చునని ఇప్పటి రాజకీయ వర్గాలవారు సూచిస్తున్నారు.

నిన్న రాత్రి ఇక్కడి సోవియట్ రాయబారి కార్యాలయంలో రష్యన్ అక్టోబర్ విప్లవం 41 వ వార్షికోత్సవ సందర్భంగా జరిగిన విందులో దౌత్య ప్రతినిధులు పై విధంగా సూచించారు.

పర్షియా, ఇండొనీసియాలోని అత్యాశాపరులు, అధికార వ్యామోహ పరులు అయిన సైనిక నాయకులు, పాకిస్తాన్‌లో జనరల్ అయూబ్ ఖాన్ జయప్రదంగా ప్రయోగించిన పద్ధతులనే వినియోగించి తమ దేశాలలో ప్రధాని నెహ్రూ చెప్పినట్లు నగ్న సైనిక నియంతృత్వాన్ని ప్రవేశపెట్టగలరని ఈ వార్తల వారు భావిస్తున్నారు.

పర్షియా రాజు తన దేశంలో సైనిక విప్లవం రావచ్చునని భయాందోళనలు చెందుతున్నట్లు వెలువడుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవంటూ న్యూఢిల్లీలోని పర్షియన్ రాయబారి కార్యాలయం సలహాదారు శ్రీ మనూచాదేరీ ఖండిస్తున్నప్పటికీ, మొత్తంమీద పర్షియాలో రాజు భయపడవలసిన పరిస్థితులు నెలకొని వున్నవనడం నిస్సందేహమని ఇప్పటి దౌత్య వర్గాలు వారు అంటున్నారు.

అనేక కారణాలవల్ల తన పరిపాలనను దేశంలో కంటగించుకోవడం క్రమంగా ఎక్కువైపోతున్న సంగతి పర్షియారాజుకు చక్కగా తెలుసు ననడం సర్వవిదితమైన సంగతే. బాగ్దాద్‌సంధిని విడనాడకుండా ఇప్పటికీ పర్షియారాజు దానిని బలపరుస్తూ వుండడం ఆయనపట్ల దేశంలో భక్తిప్రపత్తులు తగ్గిపోవడానికి ప్రధాన కారణం. పెట్రోల్ విస్తారంగా ఉత్పత్తి అయ్యే పర్షియాను తన గుప్పెటలో వుంచుకొనడానికి బ్రిటన్ ఈ బాగ్దాద్ సంధిని ఏర్పాటుచేసిందని పర్షియన్ ప్రజల ప్రబల విశ్వాసం. బ్రిటన్ సలహాపైనే పర్షియా రాజు మాజీ ప్రధాని ముసాదిక్‌ను బర్తరఫ్ చేశాడని వారు విశ్వసిస్తున్నారు. ముసాదిక్‌ను బర్తరఫ్ చేసినప్పుడు, బ్రిటన్‌తో పెట్రోల్ వ్యాపారానికి సంబంధించి కొత్త ఒడంబడికను చేసుకోవడంతోనే ప్రజల జీవన ప్రమాణాన్ని హెచ్చించి, ఆర్థిక స్థితిగతులను చక్కబరుస్తానని రాజు వాగ్దానం చేశాడు. కాని, దానిని నిలబెట్టుకోలేదు.

కాగా, క్రిందటి శీతకాలంలో పర్షియాలో తినడానికి తిండిలేక అనేక మంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు వార్తలపై వార్తలు రావడం ప్రారంభించినందున, అట్టి చావుల వార్తలను ప్రచురించరాదని మిలిటరీ గవర్నర్ వార్తాపత్రికలకు ఉత్తరువులు జారీ చేయవలసివచ్చింది. ఇటీవల ఒక వ్యక్తి తాను కట్టుకున్న బట్టలనిండా పెట్రోల్ పోసుకుని పార్లమెంటు భవనంమెట్లపై "ముసాదిక్ చిరంజీవి అగుగాక!" అని అరుస్తూ బట్టలకు నిప్పు అంటించుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ముసాదిక్‌కు రాజకీయ అధికారాలేమీ లేకుండా చేయబడినప్పటికీ, ఆయనను ప్రజలు యిప్పటికీ మహా దేశభక్తుడుగా పరిగణిస్తున్నారు. దీని ఫలితంగా రాజుకు కోపం, చికాకు ఎక్కువైపోయి మరింత నిరంకుశుడుగా ప్రవర్తిస్తున్నాడు. 1957 లో పార్లమెంటుకు జరిగిన ఎన్నికలలో రాజు తనకు యిష్టులను అభ్యర్థులుగా నిలిపించి వారందరు గెలిచేటట్లు చేయించాడు.

కాని, తనపట్ల దేశంలో ప్రబలి పోతున్న నిరసనలనుచూసి రాజు భయపడిపోతున్నాడనడం నిజం. అందుచేత ఆయన త్వరలోనే ప్రధాని డాక్టర్ ఎక్బాల్‌ను బర్తరఫ్‌చేసి ముసాదిక్ అనుయాయి అయిన అలియాయా సాలేను ప్రధాని...

(మిగతా 2 వ పేజీలో)

పోర్చుగీస్ సైనికులచే సరిహద్దుల అతిక్రమణ

డయ్యూ సమీపంలో జరిగిన సంఘటన

బొంబాయి, నవంబర్ 8— నవంబర్ నాల్గవ తేదీ వుదయం 15 మంది పోర్చుగీస్ సైనికులు 20 మంది పౌరులు ఒక కెప్టెన్ నాయకత్వాన డయ్యూ సమీపాన ఇండియా సరిహద్దునుదాటి ఇండియన్ స్పెషల్ రిజర్వు గస్తీ పోలీసులను బెదరించినట్లు బొంబాయికి వార్త చేరింది.

సౌరాష్ట్రంలోని అమ్రేలీ జిల్లాలోకల కోట్డా వద్ద పై సంఘటన జరిగిందట. ఈ సంఘటనకు సంబంధించి యింకా క్రింది వివరాలు తెలియవచ్చినవి:

"డయ్యూలోని బ్రాంకస్‌బారానుంచి అక్కడి జాలర్లు ఒక నావను వదలడం గురించి వివాదం ఏర్పడింది. పోర్చుగీస్ సైనికుల మధ్యవర్తిత్వంతో జాలర్లు నావను వదలడం నిమిత్తం బ్రాంకస్‌బారా, కోట్డా మధ్య ఒక మైలు పొడుగునా మోకు కట్టారు. ఇందువల్ల ఇండియా సరిహద్దు పోలీసులు తుకారాం నాకాకు వెళ్ళడానికి అవరోధం ఏర్పడింది. పోర్చుగీస్ సైనికులు కాని, జాలర్లు కాని ఇండియా ప్రాంతంలో దాదాపు 300 అడుగులు లోపలికి వచ్చేకాని కోట్డావద్ద మోకు కట్టలేరు.

ఇండియన్ పోలీసులు మోకు ముడిని విప్పి, మోకు కట్టబడిన స్తంభాన్ని తొలగిస్తూ వుండగా రెండు నావలలో పోర్చుగీస్ సైనికులు వచ్చి మనవారిని సవాలు చేశారు. బుడతకీచుల వద్ద రైఫిల్సు, రివాల్వర్సు, మర తుపాకులు వున్నవి. మోకుతాడును, స్తంభాన్ని, మనవారికి చెందిన పడవను ఇచ్చివెయ్యమని గద్దించారు. లేకపోతే చంపివేస్తామని బెదరించారు.

అక్కడేవున్న డిప్యూటి పోలీసు సూపరింటెండెంట్ శ్రీ దిన్‌సింగ్ రాణా ధైర్యంగా నిలిచి తమ వారివద్ద రివాల్వర్లు మాత్రమే వున్నప్పటికీ చలించక బుడతకీచుల బెదిరింపులను ఖాతరు చెయ్యలేదు.

ఇంతలోనే మరొక ఇండియన్ పోలీసు దళం వస్తూవుండడం చూసి పోర్చుగీస్ సైనికులు పరారైనారు. గంటసేపు వాదించినా ప్రయోజనం లేదు, వారు పోతూ పోతూ మళ్ళీ వచ్చి మోకు తీసుకుపోతామని బెదరించారు. ఇంతచేస్తే మోకు, స్తంభం ఖరీదు పది రూపాయలైనా వుండదు.



ఉచితము

గృహ విద్యా పఠనము

క్రీస్తు జీవిత చరిత్రలోని గమనాంశములు

ఆత్మీయ అనుభవమునకు అమోఘమైన సాధనము

హామ్సడి డివిజను తెలుగు భాగము

బాక్సు 36, బెంగుళూరు-1

మా అభిమానులకు, ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు యావన్మందికి ఆనందకరమైన

దీపావళి కోరుతున్నాము

శ్రీ విరాక్

43, టి. పి. కోయిల్ వీధి, మద్రాసు—5.

ఓగివ వాటికి ప్రతినిధులు:

1 నాగపూర్ గ్లాస్ ఎక్స్ప్రో లిమిటెడ్, నాగపూర్—2.

ఆంధ్ర ఏజెంట్లు:

(ఎ) పొత్తూరు బాలయ్య సన్, విజయవాడ.

(బి) భోగయ్య (హైదరాబాద్) 84 ఉ. బన్సీలాల్ పేట, సికింద్రాబాద్.

2 ఏ. పాంలేన్ (ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి—37.

3 ట్రేడర్స్ యునైటెడ్, బొంబాయి—1.

4 అసోసియేటెడ్ ఎలెక్ట్రిక్ అండ్ మెటల్ ప్రొడక్ట్స్, అలిఫెల్.

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for tender No. PC|GM|1|846|IP|817-Ai CB4|58 for supply of Tin Ingot Large to D.G.S. & D.s No. (26-50) — 30 ...

టెండరు ఫారములు స్టోర్స్ కంట్రోలర్ (పి సెక్షన్) గార్డెన్ రీచ్, కలకత్తా—23 ద్వారా పొందవచ్చును. ఇందుకుగాను కాపీకి రూ. 5 —(వాపసు చేయబడదు) బయట వూళ్ల వారము లైనచో ఆయనకు సరాసరి మణి ఆర్డరు ద్వారా పంపిగాని, లోకల్ వారము లైనచో కలకత్తా—23, గార్డెన్ రీచ్, ఆగ్నేయ రైల్వే, చీఫ్ కాషియర్ కు చెల్లించి, సదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును. టెండరుకు బయానా సొమ్ము రూ 1,000/— టెండరు ముగింపు తేదీ 24—11—58 మ. 12 గంటలు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని వారు టెండర్లతో సరైన ఇన్ కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ బయానా సొమ్ము డిపాజిట్ రశీదుతో జతపరిచి పంపవలెను.

జనరల్ మేనేజరు.

ఆగ్నేయ రైల్వే

(టెండరు ప్రకటనకు సవరణ)

కాంబినేషన్ ప్లేట్లుకు బోల్ట్లు, బ్రిడ్జి ... కు హుక్ బోల్ట్లు సరఫరాకు టెండరు నెం. ... /28/ డి/58-59 ... చెల్లించవలసిన బయానా సొమ్ము రు. 1,000/- కాని, ఇటీవల ఈ పత్రికలో ప్రకటించినట్లు రు. 500/- కాదు.

జనరల్ మేనేజరు

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for Tender No. CON|COS|29|CEE|57|HC|58 for supply of 180 yds. Low Tension 3½ core 5 sq. inch cable with shaped conductors, impregnated paper insulated, bed sheathed, lapped with two compounded paper tapes, compounded jute served, overall to BSS 480|1954, 1,100 volts grade Tenders will be opened on 27-11-'58 at 12 noon.

టెండరు ఫారములు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ (కన్స్ట్రక్షన్ సెక్షన్) గార్డెన్ రీచ్, కలకత్తా—23 నుండి పొందవచ్చును. ఇందుకు ప్రతి కాపీకి రు. 2/— (వాపసు చేయబడదు) బయటివూళ్ల వారము లైనచో ఆయనకు సరాసరి మణియార్డరు ద్వారా పంపిగాని, లోకల్ వారము లైనచో కలకత్తా, గార్డెన్ రీచ్, ఎస్. ఇ. రైల్వే చీఫ్ కాషియర్ కు చెల్లించి సదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

ఈ రైల్వే చీఫ్ కాషియర్ కు రు. 250/- ధరావతు సొమ్ము డిపాజిటుచేసి, సదరు రశీదు టెండరుతో జతపరచవలెను. లేనిచో టెండర్లు తిరస్కరింపబడును. స్టోర్స్ కంట్రోలరు వద్ద ఇదివరకే రు. 1,000/— పర్మనెంట్ డిపాజిట్ కట్టిన అప్రూవ్డ్ కంట్రాక్టర్లు ధరావతు సొమ్ము చెల్లించ వవసరం లేదు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని వారము టెండర్లతో సరైన ఇన్ కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ జతపరచి పంపవలెయును.

స్టోర్స్ కంట్రోలర్.

ఆచార్య భావే

సౌరాష్ట్రంలో ప్రవేశం

భావనగర్, నవంబర్ 8— పాదయాత్ర జరుపుతున్న ఆచార్య వినోబాభావే నేడు సౌరాష్ట్రంలో ప్రవేశించారు.

ఈ సందర్భంలో సౌరాష్ట్ర ప్రజలనుద్దేశించి ఆయన ఒక సందేశమిస్తూ "ప్రజలు భయాందోళనలను విడనాడాలన్నదే తన ముఖ్యసూత్రం" అని ఆచార్య భావే అన్నారు.

ఈ సందేశాన్ని ఆల్ ఇండియా రేడియో రాజకోట స్టేషన్ ప్రసారం చేసింది.

కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖలో మంత్రి డాక్టర్ శ్రీమాలి బొంబాయినుంచి శుక్రవారం నాడు బెంగుళూరు వచ్చారు.

కేరళలో శాంతి మండలి

స్థాపించడానికై సర్వోదయ నాయకుల నిర్ణయం

అల్వే, నవంబర్ 8— కేరళలో సాంఘిక జీవితంలో ఉద్రిక్త పరిస్థితులను తొలగించాలన్న ఉద్దేశంతో కేరళ శాంతి మండలి స్థాపించబడింది. దీనికి రాజకీయ పక్షాలు ఏమాత్రం సంబంధం లేదు.

ప్రముఖ సర్వోదయ నాయకులు, రాజకీయ పక్షాలతో నిమిత్తం లేకుండా సంఘ సేవకులు గత రెండు రోజులుగా జరిపిన చర్చల ఫలితంగా నేడు ఈ సంస్థ ఏర్పాటుచేయబడింది.

గాంధీ స్మారక నిధి కేరళశాఖ ప్రధాన ధర్మకర్త శ్రీ కె. జనార్దనన్ పిళ్లై ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. సర్వోదయ నాయకులలో ప్రముఖులైన శ్రీ కె. కేలప్పన్ ఈ సభకు ప్రారంభోపన్యాసం జరిపారు.

శాంతి మండలి శాఖలు జిల్లా, తాలూకా కేంద్రాలలోను, ప్రతి గ్రామంలోను కూడా స్థాపించబడును.

ఏ రాజకీయ పక్షంతోగాని, లేదా ఏ మత సంస్థతోగాని సంబంధంలేకుండా వుండి, దోపిడి నుంచి, పోత్తిడినుంచి సంఘాన్ని రక్షించాలని కోరుతున్న వారెవరైనా సరే ఈ మండలిలో చేరవచ్చు.

శ్రీ కె. జనార్దనన్ పిళ్లై కన్వీనరుగా 8 మంది సభ్యులతో ఒక తాత్కాలిక సంఘం ఏర్పాటు చేయబడింది. శ్రీ కె. కేలప్పన్ కూడా ఈ అడ్ హాక్ కమిటీలో సభ్యులు. శాంతి మండలిని స్థాపించడానికి, మరొక ఏడుగురు సభ్యులను అడ్ హాక్ కమిటీలో చేర్చుకొనడానికి కూడా ఈ కమిటీకి అధికార మివ్వబడినది.

ప్రస్తుతం సాంఘిక, ఆర్థిక వ్యవస్థలలో పరస్పర విరుద్ధములైన సంబంధాలు ప్రజల మధ్య ఏర్పడి వుండడానికి దేశం మొత్తంలో గల కల్లోలితమైన పరిస్థితులే కారణమని, రాజకీయ పక్షాలు పర్యవర్యల్ల అప్పుడప్పుడు తమ లక్ష్యాల సాధనకై హింసా చర్యలకు వొడిగట్టడం వల్ల కేరళలో పరిస్థితులు ఇలా పరిణమించినవని కూడా ఈ సమావేశంలో తీర్మానించబడింది.

ఈ కారణంగా సర్వోదయ సూత్రాలపై కేరళలోని సాంఘిక వ్యవస్థను పునర్నిర్మించడంపై కేరళలోని పరిస్థితులు ఆధారపడి వుండగలవని కూడా ఈ సమావేశంలో అభిప్రాయపడినట్లు సమావేశం గురించి జారీచేయబడిన ప్రకటనలో కలదు.

తమ లక్ష్యం పట్ల విశ్వాసంతో, తమ కార్యక్రమం పట్ల దృఢవిశ్వాసంతో మండలివర్కర్లు కృషి చేయవలెనని శ్రీ కేలప్పన్ ఉద్బోధించారు. ప్రస్తుతం అవిశాంతోళనా సంభరితమై వున్న కేరళ రాష్ట్రంలో ప్రజల మధ్య పరస్పర విశ్వాసాన్ని, సుహృద్భావాన్ని నెలకొల్పి, పరిస్థితులను చక్కబరవడానికి తమ శక్తిమేరకు కృషి చేయగలమని కూడా శ్రీ కేలప్పన్ అన్నారు.

"ఆజాద్ భవనా"నికి రాష్ట్రపతిచే శంకుస్థాపన

నవంబరు 11 వ తేదీన

న్యూఢిల్లీ, నవంబర్ 7—భారత సాంస్కృతిక సంబంధాల సంస్థ ప్రధాన కార్యాలయానికి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈ నెల 11 వ తేదీని శంకుస్థాపన చేస్తారు. మౌలానా ఆజాద్ జన్మదినం కావడంవల్ల నవంబరు 11 వ తేదీకి గొప్ప ప్రాముఖ్యం వుంది. ఈ సంస్థ స్థాపకుడూ అధ్యక్షుడూ అయిన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ స్మారకార్థం ఆ భవనానికి "ఆజాద్ భవన్" అని నామకరణం చేశారు.

న్యూఢిల్లీలో హార్డింజివంతెన సమీపాన కేంద్ర రెవిన్యూ బోర్డు భవనాల వెనుక ఇంద్రప్రస్థ ఎస్టేటులో ఒకటిన్నర ఎకరాల విస్తీర్ణంలో ఈ భవనాన్ని 8,50,000 రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నారు. 1959 వ సంవత్సరానికి ఈ భవన నిర్మాణం పూర్తి అవుతుందని అనుకుంటున్నారు.

పూర్తి అయిన తరువాత దీనిలో 5,000 మంది కూర్చునేందుకు అవకాశం గల ఒకఆడిటోరియమూ, రెండు ఎగ్జిబిషన్ గేలరీలు, అన్నిహంగులూగల ఒక లైబ్రరీ, ఒక రీడింగురూమూ, లెక్చర్ గదులూ, పరిశోధనలు సాగించేందుకు సౌకర్యాలు ఉంటాయి.

ఈ సంస్థకు కేంద్ర శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ అధ్యక్షులు.

సోషలిజానికి సహకారోద్యమం

మంత్రి శ్రీ వి. బి. రాజు వివరణ

హైదరాబాద్, నవంబర్ 6—సోషలిస్టు పద్ధతి సమాజ స్థాపనకు పటిష్టమైన సహకారోద్యమాభివృద్ధి అత్యవసరమని ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు నేటి సాయంకాలం అఖిల భారత సహకార వారోత్సవంలో పారిశ్రామిక ఉత్పత్తిదారుల, కార్మికుల దినోత్సవానికి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలోని కార్యక్రమా లన్నింటికి సహకారోద్యమాన్ని వ్యాపింపజేయాలని అంటూ ఇందులో సహకారవాదులు గురుతరమైన బాధ్యతలను నిర్వహించవలసి వుంటుందని అన్నారు. పట్టణాలలో వుంటూ హెచ్చు సౌకర్యాలను పొందుతున్నవారు సహకార సంఘాల నిర్మాణంలో గ్రామీణులకు మార్గదర్శకులు కావాలని కోరారు.

పంచాయతీ సమితుల స్థాపన ద్వారా పరిపాలనా వ్యవస్థను వికేంద్రీకరింపజేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యల ప్రాధాన్యాన్ని శ్రీ రాజుగారు వివరిస్తూ వీనివల్ల కూడా గ్రామీణ ప్రాంతాలలో సహకారోద్యమం ప్రముఖ పాత్ర వహించడానికి అవకాశాలు కలగగలవని అన్నారు.

అంతకుముందు యూనియన్ అధ్యక్షుడు శ్రీ మాధవరావు అన్వారీ సభికులకు స్వాగతం చెప్పారు. సమావేశానికి డిప్యూటీ స్పీకరు శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ అధ్యక్షత వహించారు. ఈ రోజున పెక్కు పారిశ్రామిక సహకార సంఘాలలోని కార్మికులు పూరేగింపులు జరిపారు.

స్కూల్ ఫైనల్ పరీక్షలో అక్రమాల విచారణ

—రాష్ట్ర ప్రభుత్వంచే కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 8—ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షలో కాపీ చేయడం వంటి అక్రమాల గురించి విచారణ జరిపి, వాటిని నివారించడానికి తీసుకోవలసిన చర్యలను సూచించే నిమిత్తం నలుగురు సభ్యులతో ఒక కమిటీని నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఆంధ్ర ప్రాంతంలో ఇటీవల కొన్ని సంవత్సరాలలో జరిగిన ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షలలో అభ్యర్థులు కాపీ చేయడం వంటి అక్రమ మార్గాలను అనుసరించినట్టు కొన్ని ఆరోపణలు చేయబడినవి. ఈ ఆరోపణల గురించి విచారణ జరిపి, అట్టి అక్రమాలను నివారించడానికి తీసుకొనదగు చర్యలను సూచించే నిమిత్తం కమిటీ ఏర్పాటు చేయబడింది.

మూడు మాసాలలోపల నివేదికను సమర్పించవలసిందిగా ఈ కమిటీని ప్రభుత్వం కోరింది.

ఈ కమిటీ సభ్యులలో విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ రామలాల్, కాకినాడ ప్రాంతం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఏ. రామచంద్రన్ గార్లు కలరు.

ఇంగ్లీష్ పాఠ్య పుస్తకంలో కొన్ని పాఠాల తగ్గింపు

ఆంధ్రప్రదేశ్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు జాయింట్ సెక్రటరీ ఇలా ప్రకటిస్తున్నారు: "1959 ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షకు నిర్ణయింపబడిన ఇంగ్లీష్ పాఠ్య పుస్తకంనుంచి దిగువ పాఠాలు తగ్గించబడినవని, 1959 లో జరగనున్న ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షలకు హాజరు అయ్యే అందరు అభ్యర్థులకు, (స్కూల్, ప్రయివేట్ అభ్యర్థులు) రాష్ట్రంలోని అన్ని సెకండరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఇందు మూలంగా తెలియజేయడమైనది.

"గద్యం: "ది ఇంపీచ్ మెంట్ ఆఫ్ వారెన్ హేస్టింగ్స్"—నోట్స్ తోసహా పాఠ్య పుస్తకంలో 103 వ పేజీనుంచి 121 వ పేజీవరకు.

"ది ఏప్ హౌస్ ఇన్"—నోట్స్ తోసహా పాఠ్య పుస్తకంలో 148 వ పేజీనుంచి 166 వ పేజీవరకు.

"పద్యం: "ఆన్ రిసీట్ ఆఫ్ మై మదర్స్ పిక్చర్" (విలియం కూపర్) నోట్స్ తోసహా పాఠ్య పుస్తకంలో 10 వ పేజీనుంచి 13 వ పేజీవరకు.

అక్కంచెరువు శ్రోత్రియం కేసు

ట్రిబ్యునల్ తీర్పు హైకోర్టులో రద్దు

హైదరాబాద్, నవంబర్ 6—ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, న్యాయమూర్తి శ్రీ కె. భీమశంకరంగార్లతో కూడిన డివిజన్ బెంచివారు, మద్రాసు ఎస్టేట్ల రద్దు చట్టంలోని నిర్వచనం ప్రకారం అక్కంచెరువు శ్రోత్రియం ఈనాము ఎస్టేటు కాదని నూజివీడులో ఎస్టేట్ల ట్రిబ్యునల్ చెప్పిన తీర్పులు అంగీకరిస్తూ న్యాయమూర్తి శ్రీ ఉమామహేశ్వరంగారు చెప్పిన తీర్పుపై అప్పీలుకు వచ్చిన రిట్ అర్జీని ఆమోదించారు. ట్రిబ్యునల్ తీర్పును రద్దు చేస్తూ "రిట్" ను జారీ చేశారు.

మద్రాసు ఎస్టేట్ల చట్టంలోని 9 (7) సెక్షన్ మీద హైకోర్టు పూర్తి బెంచి వ్యక్తం చేసిన అభిప్రాయం ప్రకారం వీరి నిర్ణయం చేశారు.

ఎస్టేట్ల చట్టంలోని 9 (7) సెక్షన్ ప్రకారం "అందుకు విరుద్ధమైన సాక్ష్యం లేనప్పుడు, సెటిల్ మెంటు ఆఫీసరు, ట్రిబ్యునల్ కూడా ఈనాము గ్రామాన్ని ఈనాము ఎస్టేటుగా పరిగణించవచ్చు."

క్లుప్తంగా ఈ కేసు సారాంశ మిది :—

అక్కంచెరువు శ్రోత్రియం అనేది నెల్లూరు జిల్లాలోని గ్రామం. ఈనాముల రిజిస్టరు ప్రకారం 224 ఎకరాల మూడు సెంట్లు మాగాణి, 62.25 ఎకరాల పోరంబోకు భూములు మూడవ రెస్పాండెంటు అయిన ఇందూరు పట్టాభిరామరెడ్డిగారి పూర్వీకులకు మంజూరు చేయబడింది. దేవాదాయంగా 24 సెంట్లు ఇవ్వబడింది. అంకమ్మ పేరంటాలు దేవతకు సేవచేయడానికి ఈ గ్రాంటు యివ్వాడు.

ఈ శ్రోత్రియాన్ని చట్టంలోని నిబంధన ప్రకారం ఈనాము ఎస్టేటుగా సెటిల్ మెంటు ఆఫీసరు పరిగణించాడు. కాని, కౌలుదార్లు తమ వాదనను నిరూపించుకొననందున,ఇది ఎస్టేటు కాదని ఎస్టేట్ల ట్రిబ్యునల్ నిర్ణయించింది. దీనిపై ట్రిబ్యునల్ ముందు వ్యవహారాన్ని రద్దు చేయాలని కౌలుదార్లు రిట్ వేశారు. దీనిని న్యాయమూర్తి శ్రీ ఉమామహేశ్వరంగారు విచారించి ట్రిబ్యునల్ తీర్పును ఆమోదించారు. దీనిని డివిజన్ బెంచి ముందు సవాలు చేయగా ఇప్పుడు ఈ తీర్పు చెప్పబడింది.

ఈ కేసులో అప్పీలుదారులు—శ్రీయుతులు నల్లూరు సుందరరామరెడ్డి, జమ్మల్ల చిన్నయ్య, గార్ల వెంకటసుబ్బారెడ్డి, చిట్టిబోయిన రంగయ్య గార్లు. ప్రతివాదులు—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున నెల్లూరు జిల్లా కలెక్టర్, నూజివీడు (ప్రస్తుతం చిత్తూరులో వున్న) ఎలక్షన్ ట్రిబ్యునల్ శ్రీ ఇందూరు పట్టాభిరామరెడ్డిగార్లు. అప్పీలుదారుల తరఫున శ్రీ జి. వెంకట్రామశాస్త్రి (అడ్వకేటు) గారు, ఒకటి, రెండు ప్రతివాదుల తరఫున శ్రీ డి. వి. రెడ్డిపంతులుగారు, మూడవ ప్రతివాది తరఫున శ్రీ వి. వేదాంతాచారి (అడ్వకేటు) గారు హాజరైనారు.

జెమ్ షెడ్పూర్ వద్ద యురేనియం గనులు

జమ్ షెడ్ పూర్, నవంబర్ 6—ఇక్కడికి సమీపంలో వున్న బుడగోరా గ్రామంలోని రాగి గనులలో రాగి దొరకక వదలివేయబడిన ప్రాంతాలలో యురేనియమ్ వున్న సూచనలు కనుపించినవి. ఇందును గురించి పూర్తిగా పరిశీలనలు జరపడానికి ఇండియా ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేస్తున్నది.

ఐ. ఏ. ఎస్. లకు పంత్ హితవు

నూతన దృక్పథం అలవరచుకోవాలని

న్యూఢిల్లీ, నవంబర్ 6—ఇండియన్ యూనియన్ హోంశాఖా మంత్రి పండిట్ గోవింద వల్లభ పంత్ నేడు ఐ. ఏ. ఎస్. శిక్షణాలయంలో ఐ. ఏ. ఎస్. ప్రొబేషనర్ల సమావేశంలో ప్రసంగిస్తూ, భావి భారత పరిపాలకులైన ఐ. ఏ. ఎస్. ప్రొబేషనర్లు సమర్థత, సమైక్యం, నిస్వార్థసేవ, తమ ఆదర్శంగా పెట్టుకోవాలని, తమ వ్యక్తిత్వాన్ని మన సమష్టి జాతీయతలో విలీనం చేయాలని ఉద్బోధించారు.

"నేడు పరిపాలన, ప్రభుత్వం ప్రజల నిత్యజీవితంతో సన్నిహితమవుతున్నవి. కనుక ఐ. ఏ. ఎస్. అధికారులు స్వాతంత్ర్యానంతరం ప్రజలను ప్రోత్సహిస్తున్న ఆశలను, ఆశయాలను గ్రహించి,వారికి సహచరభావంతోసేవచేయాలి." అని ఆయన అన్నారు.

ఈ యుగంలో మనమందరం మన దేశంలో నూతన వ్యవస్థను నెలకొల్పడానికి నిశ్చయించుకొన్నామని ఆయన అంటూ ఇంకా యిలాఅన్నారు:

"మీలో ప్రతివారూ మన ఆదర్శాలను ఆకళింపుకొని, ఉత్సాహవంతులు కావాలి. మన ఆదర్శాలు మన రాజ్యాంగం పీఠికలో స్పష్టపరచబడ్డాయి. స్వతంత్ర ప్రజాస్వామ్య భారతం మాత్రమే మన లక్ష్యంకాదు. సోషలిస్టు పద్ధతి వ్యవస్థ నిర్మాణం కూడా మన ఆదర్శమని అంగీకరించాము. ఈ నవ వ్యవస్థా నిర్మాణానికి అందరికీ సమానమైన అవకాశాలు కల గాలి. దళితాతి దళితులు ఉత్తమ స్థాయికి రావాలి. ఈ లక్ష్యసిద్ధి దృష్టితో మీరు కృషిచేస్తే, మీ విధ్యుక్త ధర్మం నెరవేర్చిన వారవుతారు. మీ కర్తవ్యం ఫలవంతంగా నెరవేర్చినట్లు మీకు కూడా సంతృప్తి వుంటుంది.

"దేశంలో శాంతిభద్రతల రక్షణ అవసరం. కాని, శాంతిభద్రతల రక్షణ ఆర్థిక, బౌద్ధిక, సాంఘికాభ్యుదయ సాధనకు సాధనం మాత్రమే.

"మనకు కొన్ని సంప్రదాయాలు, పద్ధతులు వారసత్వంగా వచ్చాయి. వాటిలో కొన్ని స్వాతంత్ర్య సంసిద్ధితో వారినా ఈ కాలానికి అనుగుణంగా లేవు. ప్రభుత్వం వుత్తరువును నిర్వహించే సివిల్ అధికారులు (ఐ. సి. ఎస్. అధికారులు) ప్రజలకు వెలిగా వుండిపోయారు. ఇదంతా నేడు మారాలి. మనమంతా ఇప్పుడు ఒకే మాతృదేశపు సంతానం. ఉజ్వల గత వైభవంగల దేశంవారం, మన భవిష్యత్తు కూడా ఉజ్వలంగా వుండగలదనే విశ్వసిస్తున్నాను. కనుక మనం మన పరిపాలన వ్యవహారాలను సహచరభావంతో నిర్వహించుకోవాలి. నేడు ప్రజలను, అధికారులను వేరుచేసే అడ్డుగోడలు లేవు.

"మనకు వచ్చిన మరొక చెడ్డ సంప్రదాయం సివిల్ అధికారులు తమ జీతాలు, సీనియారిటీ, ప్రమోషనులు గురించి విశేష శ్రద్ధ తీసుకోడం. ఏదో జీవనోపాధి సంపాదించుకోడం ప్రతివారికీ అవసరమే. కాని, మీ సీనియారిటీని గురించి, జీతబత్తేలను గురించి, పరిహార ద్రవ్యాన్ని గురించి ఇలాటి ఇతర విషయాలను గురించి నియమ నిబంధనలు తిరగవేయడంలోనే కాలహరణం చేయనక్కరలేదు. ప్రజలకు సేవచేయడానికి ఈ పదవివల్ల విశేషావకాశం కలిగినందుకు సంతోషించాలి.

"ప్రజల మధ్య మెలగడానికి మీరు నేర్చుకోవాలి. మేము గొప్ప అనే భావంతో ప్రవర్తించరాదు. పరిపాలన కళ అనేది ప్రజలు తమ అభివృద్ధికోసం తమకు అధికారులు సహాయపడుతున్నారని భావించేట్లు వుండాలి.

"మనకు కలిసికట్టుతనం అత్యవసరం. ప్రజలు శక్తియుక్తులను సాధన సంపత్తిని అభివృద్ధి చేయ్యడానికి కృషి చేయాలి. ఇది మన సమష్టి కృషివల్లనే సాధ్యమవుతుంది. నిజానికి పరిపాలనా కార్యంలోని వారందరూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే ఆ కార్యం సమర్థంగా నిర్వహించబడుతుంది. ప్రతివారూ వ్యక్తిగతంగా ప్రవర్తిస్తే తాము చేసే పనిలో కొంత కూడా చేయలేరు.

"ఇక్కడ శిక్షణ పొందుతున్నవారు నిర్వర్తించవలసిన బాధ్యత గురుతరం. వారు నూతన సంప్రదాయాలు నెలకొల్పాలి. కమ్యూనిటీ ప్రాజెక్టులలో వారికి నూతన సేవారంగాలు సిద్ధంగా వున్నాయి. ప్రభుత్వం నిర్వహించే పరిశ్రమలలోను, వ్యవసాయరంగంలోను, కుటీర పరిశ్రమలలోను వారికి పెక్కు అవకాశాలున్నాయి. ఈ అవకాశాలను వారు వినియోగించుకొనడానికి వారు నిర్మాణాత్మక దృక్పథం అవలరచుకొని, నూతన భావాలకు అభిముఖంగా వుండాలి."

గుంటూరు చెయిర్మన్ పై ఆరోపణలు

కౌన్సిల్ ప్రత్యేక సమావేశానికి రిక్విజిషన్ నోటీసు

హైదరాబాద్, నవంబర్ 9—గుంటూరు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ నడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావుగారు కొన్ని సందర్భాలలో అక్రమంగా వ్యవహరించారని,ఆరోపించి, వాటిని గురించి చర్చించడానికై నవంబరు 17 వ తేదీన మునిసిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని జరపవలెనని కోరుతూ, కౌన్సిల్ సభ్యులు 12 మంది రిక్విజిషన్ నోటీసు ఇచ్చారు.

ఈ 12 మంది సభ్యులు కాంగ్రెసు పార్టీకి చెందినవారే.

కారు లేకుండానే, కారుకింద అలవెన్సును చెయిర్మన్ తీసుకుంటున్నారని రిక్విజిషన్ నోటీసులో వీరు ఆరోపించి, ఈ విధంగా చెయిర్మన్ తీసుకున్న డబ్బును కౌన్సిల్ కు వాపసు చేయాలని కూడా వీరు కోరారు.

హరిదాస్ ముంద్రాకు తీవ్రమైన సుస్తీ

తిరిగి అరెస్టుకు వారంట్ జారీ

లక్నో, నవంబర్ 8—కాన్పూర్ లోని బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ ను మోసగించినాడన్న నేరంపై హరిదాసు ముంద్రాను విచారిస్తున్న లక్నో అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు నేడు తిరిగి ముంద్రాను అరెస్టుచేయడానికి క్రొత్తగా నాన్ బెయిలబుల్ వారంట్ జారీచేశాడు.

కలకత్తాలోని స్పెషల్ పోలీసు ఎస్టాబ్లిష్ మెంట్ ను స్వయంగా ఈ వారంటును అమలు జరుపవలసిందిగా అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు కోర్టు ఉత్తరువు చేసింది. ఈ వారంటును అమలు జరిపేటప్పుడు ప్రెసిడెన్సీ సర్జన్ హాజరులో వుండాలని కూడా ఈ ఉత్తరువులో కలదు.

పోలీసు సూపరింటెండెంటు ముంద్రా ఆరోగ్యం గురించి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొనవలెనని, ముంద్రా సుస్తీగా వుంటే ఆయనను ఇబ్బంది పెట్టరాదని కూడా దీనిలో వివరించబడింది.

హరిదాసు ముంద్రా తరపున వాదిస్తున్న న్యాయవాది ఆయన రక్తగ్రహణి వ్యాధితో బాధపడుతూ అతి ప్రమాదస్థితిలో వున్నాడనీ, ఆయన కలకత్తాలో సొంత యింటిలోనే వున్నాడని, అందుచేత ఆయనను అరెస్టు చేయడానికి లోగడ అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు జారీ చేసిన వారంటు సురద్దు చేయాలని కోరుతూ ఒక అప్లికేషన్ పెట్టగా, దానిపైన ఈ విధంగా మేజిస్ట్రేటు ఉత్తరువు జారీచేశాడు. ముంద్రా న్యాయవాదులలో ఒకరైన శ్రీ రమేశ్ చంద్ర మహేశ్వరి ఒక అఫిడవిట్ ను దాఖలుచేస్తూ నవంబర్ 6 వ తేదీన కలకత్తాలో ముంద్రా వున్న ఇంటిలో ఆయనను తను కలుసుకున్నానని, ఆయన సుస్తీగా వున్నాడని, కలకత్తాకు చెందిన డాక్టర్ ఏ. కె. సాహా, డాక్టర్ సత్యపతి గారలు ఆయనను పరీక్ష చేసినారని కూడా ధ్రువీకరించాడు.

ముంద్రాకు సుస్తీగా వున్నట్టు కలకత్తా ప్రెసిడెన్సీ సర్జన్ వ్రాసి యిచ్చిన రెండు సర్టిఫికేట్లు కూడా దాఖలు చేయబడినవి.

నాన్ బెయిలబుల్ వారంటును ఉపసంహరించుకోవలసిందిగా ముంద్రా తరపున న్యాయవాది దాఖలు చేసిన అప్లికేషను త్రోసిపుచ్చుతూ ఈ వారెంటును రద్దుచేయడానికి వీలులేదని, ముంద్రాకు సుస్తీగావుంటే ఆయనను ఇబ్బంది పెట్టవలదని సూచిస్తూ కలకత్తా స్పెషల్ పోలీసు ఎస్టాబ్లిష్ మెంట్ కు యిప్పుడు తను పంపుతున్న ఉత్తరువుచేతగాని, లోగడ జారీ చేయబడిన వారంట్ నిలిపివేయబడినట్లుగా భావించవచ్చునని అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు వివరించారు.

ప్రభుత్వం తరపున వాదిస్తున్న న్యాయవాది రాయ్ బ్యాన్సే మిశ్రా ముంద్రా తరపున న్యాయవాది దాఖలు చేసిన అప్లికేషను ప్రకటిస్తు అడిషనల్ మేజిస్ట్రేటు అనేకసార్లు స్వయంగా కోర్టుకు హాజరు కావలసిందిగా ముంద్రాకు ఉత్తరువులు జారీచేసినప్పటికీ, ఆయన కోర్టుకు హాజరు కాకుండా చాలా కాలంనుంచి తప్పించుకొంటున్నందున నాన్ బెయిలబుల్ వారంట్ ను రద్దు చేయడానికి వీలులేదన్నారు.

ముద్దాయి పారిపోయినట్లుగా ప్రకటించి, ముద్దాయికి గల ఆస్తిపాస్తులను జప్తుచేయడానికి అధికారమిస్తున్న క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లోని 87,88 సెక్షన్ల క్రింద ఉత్తరువులను జారీ చేయాలని కూడా ఈయన వాదించాడు.

ఆహార ధాన్యాలలో ప్రభుత్వ వ్యాపారం

మిగులు రాష్ట్రాలు ముందుగా జరపాలని కేంద్రంలో సూచన

న్యూఢిల్లీ, నవంబరు 8—ఆహార ధాన్యాలలో వ్యాపారం ప్రభుత్వ పరంగా జరగాలనే సూచన నేటి జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో జరిగినట్లు తెలుస్తున్నది.

ధరల స్థాయిని నిలబెట్టడానికి ఇది సహాయపడగలదని, పెక్కుమంది ఈ ప్రతిపాదనను బలపరిచారట కూడా. అయితే తుది నిర్ణయానికి ముందు దీనిని గురించి పెక్కు పరిశీలనలు జరగవలసి వున్నాయట.

రైతుల శ్రేయస్సుకు భంగం కలగకుండా, మధ్య వ్యాపారులలో హెచ్చుమందిని తొలగింపజేయాలన్నది ఈ ప్రతిపాదన ప్రధానోద్దేశ్యంగా వుందట. సిద్ధాంతరీత్యాచూస్తే, ప్రభుత్వపు వ్యాపారానికితోడు, ధాన్య సేకరణలో గుత్తాధికారం కూడా ప్రభుత్వానికి వుండే ధరలను కచ్చితంగా అదుపులో పెట్టవచ్చు. అయితే ధాన్య సేకరణలో ప్రభుత్వానికి గుత్తాధికారం లేకుండానే, ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించ వచ్చునన్నది ఇప్పటి సూచన సారాంశంగా వుంది.

ఇలా ఆహార ధాన్యాలలో ప్రభుత్వ వ్యాపారమనేది కూడా ముందుగా కొన్ని రాష్ట్రాలలోనే అదికూడా మిగులు రాష్ట్రాలలోనే ప్రారంభించి ఫలితాలు చూడాలని తలంచబడుతున్నది.

కేంద్రప్రభుత్వం ఖాతాను దిగుమతి చేయబడిన ఆహార ధాన్యాలను ప్రభుత్వం అనుమతి పొందిన డీలర్లకు మినహా ఇతరులకు విక్రయించడాన్ని నిషేధిస్తూ కేంద్రప్రభుత్వం నేడొక ప్రకటన జారీ చేసింది.

గవర్నర్ల విధులు

(1 వ పేజీ తరువాయి)

మూర్తుల జాబితాకు రాష్ట్ర ప్రభుత్వాలు పేర్లు సూచించాలని ఆయన కోరారు.

ముఖ్యమంత్రుల మహాసభ అధికారరీత్యా జరుగడానికి ముందు శ్రీ దేబర్ కాంగ్రెస్ ముఖ్యమంత్రుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, స్థానిక వివాదాలను త్వరలో పరిష్కరించడం అవసరమన్నారు. ఈ పరిష్కారంవల్ల కాంగ్రెస్ సంస్థ మండల స్థాయిలో బలపడడానికి అవకాశ ముంటుందని అన్నారు.

ఈ చర్చలో ప్రధాని పండిట్ నెహ్రూ కూడా పాల్గొన్నారు.

ఆసియాలో సైనిక విప్లవాలు

(1 వ పేజీ తరువాయి)

పదవిని స్వీకరించవలసిందిగా ఆహ్వానించవచ్చునని అనుకుంటున్నారు.

పోతే, సైన్యం తనను రాజ్యభ్రష్టునిగా చేసి దేశంనుంచి పారద్రోలకుండా చేసుకొని సింహాసనం నిలుపుకోవాలని రాజు అమితంగా తాపత్రయ పడుతున్నాడనడానికి, సివిలియన్ ప్రజలకు ఆయన ఇటీవల ఎక్కువగా చూపుతున్న సౌకర్యాలే తార్కాణం. తిరిగి ఎలాగైనా ప్రజాదరణను సంపాదించుకోవాలని ఇటీవల ఆయన ఈ క్రింది చర్యలు తీసుకున్నాడు: భూస్వాములు కౌలుదార్ల వద్దనుంచి కానుకలను పరిగ్రహించడ మనే సంప్రదాయసిద్ధమైన ఆచారాన్ని నిషేధించడం ప్రభుత్వోద్యోగుల జీతాలను, సైనికుల జీతాలను హెచ్చించడం, గృహాలను నిర్మించుకొనలేని వారికి గృహవసతి కలుగజేయ వలసిందిగా స్థానిక అధికారులను శాసించడం, నిత్య జీవితావసర వస్తువులలో కొన్నింటి ధరలను తగ్గింప జేయడం.

ఇండొనేసియన్ సేనాని ఆశయం

ఇక, ఇండొనేసియాలో లెఫ్టినెంట్—జనరల్ నసూతియాన్ తాను సైనిక నియంత కావాలనే ఆశయంతో పనిచేస్తున్నట్టు తెలుస్తున్నది.

ప్రజల గౌరవాభిమానాలను పూర్తిగా చూరగొన్న ప్రెసిడెంట్ సుకర్నోను పదవీచ్యుతునిగా చేయడానికి ప్రస్తుతానికి ఇంకా ఎట్టి సన్నాహాలను చేసుకొనక పోయినప్పటికీ, జనరల్ నసూతియాన్ అప్పుడే తన పేరుతో ఉత్తరువులను జారీచేయడం ప్రారంభించాడు. ప్రెసిడెంట్ సుకర్నోను ఇండొనేసియన్ నజీబ్ గా పరిగణిస్తూ ఆయన వెనుక ఈజిప్టులో నాజర్ నిర్వహించిన పాత్రను ఇప్పుడు ఇండొనేసియాలోనిర్వహిస్తున్నాడు. అయితే, పాకిస్తాన్ లో జనరల్ అయూబ్ ఖాన్ ప్రెసిడెంట్ మీర్జాను పదవీచ్యుతునిగా చేసినంత సులభంగా తాను డాక్టర్ సుకర్నోను పదవీభ్రష్టునిగా చేయజాలనని జనరల్ నసూతియాన్ భావిస్తున్నాడట.

భూ సంస్కరణలు

(1 వ పేజీ తరువాయి)

వసతికి గరిష్ఠప్రమాణాన్ని నిర్ణయంప జేయాలనే సూచనలు ఇక్కడ ఎవ్వరూ బలపరచడం లేదని తెలుస్తున్నది.

అధికాహారోత్పత్తి పథకం

ఇండియాలో 1955—56 నాటికి ఆహార ధాన్యాల ఉత్పత్తి 650 లక్షల టన్నులు కాగా, తృతీయ పంచవర్ష ప్రణాళిక నివరకు దానిని 1173 లక్షల టన్నులకు పెంచగల వివరాలతో కేంద్ర ఆహార వ్యవసాయశాఖ వారు ఒక పథకాన్ని సిద్ధపరచారు.

1966 నాటికి దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తిని రెట్టింపుచేయాలని హైదరాబాదు ఏ.ఐ.సి.సి.లో తీర్మానం జరిగిన పిమ్మట సిద్ధపరచిన ఈ నివేదికలో అదనంగా 523 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తిని సాధించాలంటే అదనంగా 700 కోట్లు రూపాయల పెట్టుబడి అవసరం కాగలదని కూడా అంచనావేశారట.

ఏ.ఐ. సి. సి. నియమించిన భూ సంస్కరణల ఉప సంఘం వారు కూడా ఈ పథకాన్ని పరిశీలించిన పిమ్మట ధ్రువపరచినట్లు తెలుస్తున్నది. ఈ పథకంలోని లక్ష్యసాధనకుగాను హెచ్చు భూములను సాగుకు లాయకీగా చేయాలని, సగటున ప్రతి ఎకరాకు దాలుబడిని పెంచాలని కోరారట కూడా.

మేజర్ ఇరిగేషన్ పథకాలవల్ల 450 లక్షల టన్నులు, మైనర్ ఇరిగేషన్ పథకాలవల్ల 38 లక్షల టన్నులు, భూసార సంరక్షణ, స్థానికాభివృద్ధి పథకాలవల్ల 87 లక్షల 80 వేల టన్నులు, రసాయనిక ఎరువుల వినియోగం వల్ల 170 లక్షల టన్నులు, మేలురకం విత్తనాల ద్వారా 60 లక్షల టన్నులు పంటల సంరక్షణ పథకాల వల్ల 60 లక్షల టన్నులు, రెండు పంటలు పండించడం వగైరా మేలురకం వగైరా వ్యవసాయ పద్ధతుల వల్ల 37 లక్షల టన్నులు ఆహార ధాన్యాలు అదనంగా పండించవచ్చునని అంచనా వేస్తున్నారు.

వన్య మృగాలవల్లను, కీటకాలవల్లను, తెగుళ్ల వల్లను పంటలకు జరుగుతున్న నష్టాలనుపూర్తిగా నివారించినప్పుడు ఇప్పుడు పండించబడుతున్న పంటలలోనే చాలాభాగాన్ని కాపాడుకొనవచ్చునని భావిస్తున్నారు. ఈ మూడు రకాల నష్టాల వల్లను సాలుకు 400 కోట్ల రూపాయలు చొప్పున జాతీయాదాయం దేశంలో నష్టమౌతున్నట్టు అంచనా వేస్తున్నారు. ఈ నష్టాన్ని నివారించడానికి చేసే ప్రయత్నాలలో ప్రజల మానసికతత్వం, అభిమానాలు హెచ్చుగా అడ్డువస్తున్నవని చెప్పబడుతున్నవి. కనకనే ఈ నష్టాల నివారణకు మాత్రమే కాక, ప్రజలలో సాంఘిక, వైజ్ఞానిక ప్రచారానికి కూడా శ్రద్ధ చూపవలసి వుంటుందని అంటున్నారు.

లక్ష్యసాధ్య అధికాహారోత్పత్తిలో దాదాపు మూడవ వంతును ఎరువుల వినియోగంద్వారా సాధించవచ్చునని ఈ పథకం వివరిస్తున్నది. ఇందుకుగాను దేశంలో సాలుకు 16 లక్షల టన్నుల నత్రజని ఎరువులు, అయిదు లక్షల టన్నుల భాస్వరం ఎరువులు అవసరం కాగలవట. ఇలా ఎరువుల సప్లయికి కాగల ఖర్చులను తగ్గించడానికి గాను ఇప్పటినుంచి ఎరువుల ఉత్పత్తి పథకాలను సిద్ధపరచాలని భావిస్తున్నారు.

కంటోన్మెంట్ బోర్డు

హైదరాబాద్, నవంబర్ 6—స్వల్పాదాయ వర్గ గృహనిర్మాణ పథకానికి, షెడ్యూల్డు తరగతుల, వెనుకబడిన జాతుల సముద్ధరణకు సహాయం చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడానికి సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు నిశ్చయించింది.

కంటోన్మెంట్ ఆధీనంలో గల 12 గ్రామాలను అభివృద్ధిపరచడానికి బోర్డువారు ఒక ప్రణాళికను సిద్ధంచేసే ప్రతిపాదనను ఆమోదించారు.

టార్ బండ్ లో 22,000 రూపాయల ఖర్చుతో నిర్మింపబడిన పాఠశాల భవనాన్ని నామమాత్రపు అద్దెకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖకు అప్పగించడానికి బోర్డు నిశ్చయించింది.

"కమ్యూనిస్టు సమాజ నిర్మాణానికి శాంతి మిక్కిలి అవసరం"

శ్రీ ఖ్రుశ్చెవ్ ఉద్ఘాటన

మాస్కో, నవంబర్ 7—"మనకు యుద్ధం అవసరం లేదు. కమ్యూనిస్టు సమాజ నిర్మాణానికి కావలసినది శాంతి" అని సోవియెట్ ప్రధాని శ్రీ నికిటా ఖ్రుశ్చెవ్ నేడిక్కడ అక్టోబర్ విప్లవం 41వ వార్షికోత్సవం సందర్భంగా జరిగినవిందులో ప్రసంగిస్తూ ఉద్ఘాటించాడు.

శాంతియుత సహజీవనం, సమస్త దేశాలతోను సఖ్యం—ఇవే సోవియెట్ విదేశాంగ విధానంలోని ముఖ్య సూత్రాలనీ,అందుచేతనే రష్యా సకల దేశాలతోను తన సంబంధ బాంధవ్యాలను చక్కబరచుకోవడానికి, ప్రపంచశాంతికి సుస్థిరతను సాధించడానికి సర్వదా దీక్షతో కృషిచేస్తున్నదనీ శ్రీ ఖ్రుశ్చెవ్ స్పష్టం చేసినట్టు సోవియెట్ వార్తాసంస్థ 'టాస్' ఉల్లేఖించింది.

ప్రపంచ ఆహార సమస్యా పరిష్కారం

బడుగు దేశాల పాత్రపై శేన్ వివరణ

మిత్రరాజ్యసమితి కార్యాలయం, న్యూయార్క్, నవంబర్ 7—బడుగు దేశాలు విజ్ఞాన శాస్త్రాన్ని పూర్తిగా వినియోగించినట్లయితే ప్రపంచాన్నిపీడిస్తున్న ప్రధానసమస్యలలో ఒకటైన ఆహార కొరత సమస్య పరిష్కారం కాగలదని మిత్రరాజ్య సమితికి చెందిన ఆహార, వ్యవసాయ విషయక సంస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ బినాయ్ శేన్ నేడు ప్రకటించాడు.

ఆహార, వ్యవసాయ విషయక సంస్థ కౌన్సిల్ సమావేశంలో పాల్గొని రోమ్ నుంచి విమానంలో యిక్కడకు వచ్చిన శ్రీ శేన్ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ ఇప్పటికి కనుగొనబడిన విజ్ఞానశాస్త్ర పద్ధతులను పూర్తిగా వినియోగించుకొన్నట్లయితే ప్రపంచం అవసరాలకు రెట్టింపు ఆహార పదార్థాలు ఉత్పత్తి చెయ్యబడగలవన్నాడు. అయితే దీనిని సాధించడానికి అనేక సంవత్సరాలు తీవ్రంగా కృషిచెయ్యడం, వివిధ దేశాల మధ్య, సమితికి చెందిన వివిధ సంస్థల మధ్య సహకారము అవసరమై వున్నదన్నాడు.

శ్రీ శేన్ ఇంకా యిలా సెలవిచ్చాడు:

"చాలా దేశాలలో వాతావరణం సరిగా లేనందున 1957—58 సంవత్సరంలో ప్రపంచంలో వ్యవసాయోత్పత్తి తగ్గిపోయినది. 1959-60లో వ్యవసాయోత్పత్తి బహుశా పెరగవచ్చు. మొత్తం మీద పరిస్థితి అసంతృప్తికరంగానే వున్నది. ప్రపంచ జనాభా సంవత్సరానికి వెయ్యికి 16 సంఖ్యన పెరుగుతున్నది. ఆహారోత్పత్తి నూరింట రెండు వంతులు హెచ్చుతున్నది.

"ఆహారోత్పత్తి విధానాలు ఉత్తమమైనవి కాకపోవడం చేత పెక్కు బడుగుదేశాలలో ఎకరాకు ఆహారోత్పత్తి వుండవలసినంతగా వుండడంలేదు. ఉదాహరణకు, ఇండియాలో ఎకరానికి పండే ధాన్యానికి మూడింతలు జపాన్ లో పండుతున్నది.

"ఆకలిపై యుద్ధం సాగించి ప్రపంచ ఆహార సమస్యను పరిష్కరించడం మిత్రరాజ్య సమితి ఆహార, వ్యవసాయ విషయక సంస్థ లక్ష్యమై వున్నది."

టోగోల్యాండ్ భవిష్యత్తు

ధర్మకర్తృత్వపు ఒడంబడిక రద్దుకు సిఫారసు

మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యాలయం, న్యూయార్క్, నవంబర్ 6—1960 లో టోగోల్యాండ్ స్వతంత్ర రాజ్యంగా అవతరించగానే ధర్మకర్తృత్వపు ఒడంబడికను రద్దు చెయ్యవలసిందని మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీని అభ్యర్థిస్తూ సమితి ధర్మకర్తృత్వ సంఘం నేడు ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించింది. ఈ ఒడంబడిక క్రిందనే ఫ్రాన్సు టోగోల్యాండ్ ను పరిపాలిస్తున్నది.

సహాయానికై టోగోల్యాండ్ చేసే అభ్యర్థనను సానుభూతితో పరిశీలించవలసిందని సమితి సెక్రటరీ జనరల్, ఆర్థిక సాంకేతిక సహాయ సంస్థల ప్రతినిధులను జనరల్ అసెంబ్లీని కూడా కోరడానికి ఉద్దేశించబడిన మరొక ప్రతిపాదన కూడా ఏకగ్రీవంగా ఆమోదించింది. వీటిని ప్రతిపాదించినదేశాలలో ఇండియా కూడా కలదు.

శరణార్థులకు సహాయం

మిత్రరాజ్య సమితి సంఘం ప్రణాళిక

మిత్రరాజ్యసమితి కార్యాలయం, నవంబర్ 7—ప్రపంచ రాజ్యాల శరణార్థులకు సహాయం చెయ్యడంనిమిత్తం "వరల్డ్ రెఫ్యూజీ యియర్" పేరిట సభలు ఇతర కార్యక్రమాలు నిర్వహించడం నిమిత్తం మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీకి చెందిన జీవకారుణ్య, సాంఘిక, సాంస్కృతిక సంఘం క్రొత్త తీర్మాన పాఠాన్ని ఆమోదించింది.

ఆ తీర్మానంలో "వరల్డ్ రెఫ్యూజీయియర్" లక్ష్యాలు యిలా పేర్కొనబడినవి.

శరణార్థుల సమస్యపట్ల ప్రపంచం దృష్టిని కేంద్రీకరించడం, శరణార్థులకు విరాళాలు ఇతోధికంగా సేకరించడం.

శరణార్థులకు వారి వారి అభీష్టం అనుసరించి పునరావాసం కల్పించడం ద్వారా వారి సమస్యను శాశ్వతంగా పరిష్కారం చెయ్యడానికి అదనపు అవకాశాలు చూపించడం.

బెంగుళూరులోని కర్నాటక సరిహద్దు కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. అనంతరామన్ శనివారంనాడు బెంగుళూరులో పత్రికా విలేకరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ బెల్గాం, నిప్పాణి, కార్వార్ లు తమకు చెందాలని మహారాష్ట్రులు చేస్తున్న వాదం అర్థరహితమైనదన్నారు.

యూరప్ లో అణ్వస్త్ర నిషిద్ధ మండలం ఏర్పాటు సూచన

కొత్త రపాకీ ప్రణాళికను త్రోసిపుచ్చరాదని నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 7— యూరప్ లో ఒక అణ్వస్త్ర నిషిద్ధ మండలాన్ని ఏర్పాటు చేయాలనే క్రొత్త రపాకీ ప్రణాళికను గురించి, త్రోసిపుచ్చకుండా అంజదరు శ్రద్ధగా ఆలోచించగలరనే తాను ఆశిస్తున్నానని ప్రధాని నెహ్రూ విలేకరుల గోష్ఠిలో విశదం చేశారు.

పోలిష్ విదేశాంగ మంత్రి శ్రీ రపాకీ తాను ఆదిలో ప్రతిపాదించిన ప్రణాళికనే ఇప్పుడు కొన్ని మార్పులతో తిరిగి ప్రకటించాడు.

శ్రీ నెహ్రూ ఇంకా యిలా వివరించారు:

"ఈ పోలిష్ ప్రణాళిక ఆదిలో ప్రతిపాదించబడినప్పుడు నేను దానిని మెచ్చుకున్నాను. ఇది సముచితమైన దృక్పథమని మనం ఇప్పటికీ భావిస్తున్నాము. ఈ ప్రణాళికాక పెద్ద పెద్ద సమస్యలను పరిష్కరిస్తుందని, సంఘర్షణలను నివారిస్తుందని ఎవరూ అనబోవడం లేదు. కాని, ఇది ప్రపంచంలో ఉద్రిక్తత తగ్గడానికి తప్పక ఉపకరించగలదని మాత్రం నేను చెప్పగలను. ఇంతకంటే కావలసిన దేమి వుంటుంది. అందుచేతనే అవసరమైతే కొన్ని మార్పులు చేయబడినప్పటికీ, ఈ ప్రణాళికను మనం హర్షిస్తున్నాము కనుక, అందరు దీనిని గురించి శ్రద్ధగా ఆలోచించగలరని ఆశిస్తున్నాను. ఇటీవల మరణించిన కేథలిక్ మత పీఠాధిపతి పోప్ 12 వ పయస్ ఈ రపాకీ ప్రణాళికను (ప్రాత రూపంలో) మెచ్చుకున్న సంగతి మీకు జ్ఞాపకం వుండే వుంటుంది. ఆయన కమ్యూనిస్టు పక్షపాతిఅని ఎవరూ అనజాలరు. ఆయన శాంతి కామి. అందుచేతనే దానిని మెచ్చుకొన్నాడు."

కొరియానుంచి అన్ని విదేశ దళాల ఉపసంహరణ

సమితి రాజకీయ సంఘంలో సూచన

మిత్రరాజ్యసమితి కార్యాలయం, నవంబర్ 7—కొరియా ఏకీకరణ గురించి నేడు మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ రాజకీయ సంఘ సమావేశంలో చర్చ తిరిగి ప్రారంభమైనప్పుడు ఆస్ట్రేలియా ప్రతినిధి శ్రీ డబ్ల్యు. డి. ఫోర్సిత్ మాట్లాడుతూ, ఉత్తర కొరియానుంచి చైనీస్ దళాలు ఉపసంహరించబడినంత మాత్రాన సమస్య పరిష్కారం ఆధారంగా కాక ఇతరుల షరతులపై ప్రాతిపదికగా కొరియా సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి కమ్యూనిస్టులు సిద్ధంగా వున్నారని ఎక్కడా బుజువు కాలేదన్నాడు.

చైనీస్ కమ్యూనిస్టులు, కొరియనులు నిజంగా కొరియా ఏకీకరణను కోరుతూవుంటే మిత్రరాజ్య సమితి ఆధ్వర్యాన ఎన్నికలు జరపడానికి ఎందుకు అభ్యంతరం చెబుతున్నారో తెలియకుండా వున్నదని లైబీరియా ప్రతినిధి శ్రీ హెన్రీ కూపర్ అన్నాడు.

కొరియా సమస్య శాంతియుత పరిష్కారానికి కొరియానుంచి అన్ని విదేశ దళాలను ఉపసంహరించడం అవసరమని రుమేనియా ప్రతినిధి వక్కాణించాడు.

జపాన్ ప్రతినిధి డాక్టర్ కోటో మట్సుదైరా మాట్లాడుతూ, అసెంబ్లీ సిఫారసులకు అనుగుణంగా సమస్య శాంతియుత పరిష్కారానికి షరతులన్నీ సిద్ధంచెయ్యబడే వరకు మిత్రరాజ్య సమితి దళాలను తరలించివేయరాదని వాక్కొచెప్పాడు.

కొరియా ఏకీకరణకు దోహదమిచ్చే ఏ చర్యనైనా తాము బలపరచగలమని కొలంబియా ప్రతినిధి జీసస్ జారెట్ మోరెనో వక్కాణించాడు.

న్యూఢిల్లీ, నవంబర్ 8—కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలో ఆదాయ శాఖ డైరెక్టరేటు ఆక్టోబర్ నెలలో 1957 వ సంవత్సరపు విదేశ మారకం నిబంధన చట్టం క్రింద 26 ఉల్లంఘన నేరాలను విచారించి, నేరస్థులపై మొత్తం 32,551 రూపాయల జరిమానా విధించారు. జరిమానా పడినవారిలో వ్యాపార సంస్థలూ, కంపెనీల యజమానులూ, భాగస్వాములూ మొదలైన వారున్నారు.

జరిమానాలకు తోడు కొన్ని కేసులలో నేరస్థులను విదేశాలలో వారి ఖాతాలలో జమగావున్న సొమ్మును స్వదేశానికి తిరిగి తెప్పించుకోవలసిందిగా ఆదేశించారు.

ఈ దీపావళి శుభసమయమున మా ఖాతాదారులకు, అభిమానులకు, మిత్రులకు మా శుభాకాంక్షలు



ఇన్ డస్కో

స్లో స్పీడ్ హారిజంటల్ క్రూడాయిల్ ఇంజన్లు

6/7, 8/9, 10/11, 11/12 H. P.

రెడీ స్టాకునుండి దొరకును.

సోల్ ఏజంట్లు:

Telegram: ROBUST Phone: 3507

నేషనల్ అగ్రికల్చరల్ & డీసెల్ ఇండస్ట్రీస్,

1/11, ఎర్రబాలుచెట్టి వీధి, P. B 1939, మద్రాసు—1



దేశంలో పారిశ్రామిక విప్లవ విజయానికి మార్గాలు

అధికాహారోత్పత్తి, చిన్న పరిశ్రమలు, ప్రజలకు అధికారాలు మాత్రమేనని శ్రీ నెహ్రూ వివరణ

జాతీయాభివృద్ధి మండలిలో ప్రారంభోపన్యాసం

(మన విలేకరి) న్యూఢిల్లీ, నవంబర్ 8—

ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రారంభమైన జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో మాట్లాడుతూ దేశంలో పారిశ్రామిక విప్లవాన్ని పూర్తిచేయడం అత్యవసరమని అన్నారు. పారిశ్రామిక విప్లవం విజయాలు వ్యవసాయోత్పత్తి మీదనే హెచ్చుగా ఆధారపడి వుంటాయని కూడా నొక్కి వక్కాణించారు.

ఈ ఫలితాలను సాధించడానికి మొదటి మెట్టుగా ప్రజలకు పూర్తి చొరవను, అధికారాన్ని ఇవ్వాలని, ఇలా ఇవ్వడంవల్ల వారు తప్పులు చేసినా విచారపడవలసిన అవసరంలేదని, తప్పులు చేయడం ద్వారానే ప్రజలు పూర్తి అనుభవాన్ని పొందగలరని నొక్కి వక్కాణించారు.

కేవలం పెద్ద పథకాలవల్లనే అభివృద్ధి సాధ్యమని వాని పట్ల హెచ్చు శ్రద్ధ చూపుతున్న ధోరణికి ప్రధాని విచారాన్ని ప్రకటించారు. ప్రజలలో హెచ్చుమందికి పని చూపగల, చొరవ తీసుకొని పనులు చేయడానికి హెక్కు అవకాశాలను ఇవ్వగల చిన్న పరిశ్రమలు, చిన్నతరహా ఇరిగేషన్ ఏర్పాట్లవల్లనే నిజమైన అభివృద్ధి సాధ్యపడగలదని కూడా అన్నారు.

జాతీయ అభివృద్ధి మండలి పదకొండవ సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ, జాతీయంగా జరిగే కృషి మాత్రమే అభ్యుదయాన్ని సాధించగలదని ప్రధాని నెహ్రూ అన్నారు. అభ్యుదయమన్నది ఆలానే పెద్దిమ్మందని నొక్కి వక్కాణించారు.

ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ప్రపంచ బ్యాంకు సమావేశం గురించి, వెనుకబడిన దేశాలు అనుభవించే వాటి సమస్య యిటువంటి ప్రపంచ గోష్ఠి ముందు పైకి తీసుకురావడంలో ఆ సమావేశం ప్రాధాన్యం గురించి చెప్పారు. ఋణాలు మొదలైన వాటి రూపంలో మనకి వస్తూన్న సహాయం గురించీ, విదేశ మారక ద్రవ్యం విషయంలో మన ప్రస్తుత చిక్కులు తొలగించడానికి ఆ యీ సొమ్ము తోడ్పడడం గురించీన్నీ కూడా ప్రస్తావించారు.

కానైతే మనం యెప్పుడూ ఒక విషయం జ్ఞాపక ముంచుకోవాలి. ప్రపంచంనుంచి, విదేశాలనుంచి మనకి వచ్చే సహాయమంతా కూడా కేవలం కొద్దిపాటి సహాయమేనన్న మాట గుర్తుంచుకోవాలి. ఈ దేశంలో మనం చేయగల కృషి మాత్రమే అసలుకి పనికి వచ్చేది. మనం నమక విశ్రాంతి తీసుకోవాలనుకుంటే ఇతరులు చూపిన మార్గంలో గాక మన మార్గం రీత్యా యీ భారాన్ని వహించాలన్న విషయం మనం విస్మరిస్తే చాలా ప్రమాదముంది" అని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

ఈ దేశానికి పారిశ్రామిక విప్లవం అవసరమంటూ, పారిశ్రామిక విప్లవాలు, వ్యవసాయోత్పత్తి మీద ఆధారపడి వుంటాయన్నారు. ఇది సాధించడానికి మొట్టమొదటి మెట్టు ప్రజలకు అధికారం యివ్వడమే నన్నారు.

"ప్రజానీకంనుంచి మనకి లభించవలసిందంతా అంటే వారిఉత్సాహం ఈ వ్యవహారంలో ఆనందంతో మనసారా కొండంత ఆశతో వారు దిగేటట్టు చేయకపోవడం అన్నది అతి ముఖ్యమైన విషయం. మరోవిధంగా చెప్పాలంటే చక్కని ఆఫీసర్లనీ, వాళ్ళనీ యెంచుకోవడమలా వుంచి రైతులనుంచి, వ్యవసాయదార్లనుంచీ బాధ్యతగల వారిని యెన్నుకోవడమన్నదే ప్రధానాంశం. రైతులనుంచి యీ విషయంలో మనమేదైనా ప్రతిఫలం పొందాలంటే అతనికి అధికారమిచ్చి ముందుకు పొమ్మని చెప్పడం ఒక్కటే మార్గమని నా ఉద్దేశం" అంటూ ప్రధాన మంత్రి, ప్రజలు తప్పులు చేయవచ్చు కాబట్టి వారికి అధికారం యివ్వకూడదన్నవాదం చాలా బేసబబుగా వుందన్నారు. మీరు వారికి అధికారం, చొరవకు అవకాశం, సాంకేతిక సహాయం, ఇంకా చెప్పాలంటే యితర సహాయం యివ్వవలసిందే. కాని ప్రధానంగా అమలు విషయంలో అధికారాలు గ్రామాల్లో ప్రజలకు దత్తం చేయాలి. వారిని పని చేసుకోనివ్వండి. చేస్తారో, లక్షలాది తప్పులు చేయనీయండి. ఈ విషయంలో యేమీ భయపడకండి. మన ఆలోచన ఒక పద్ధతిలో వుంటుంది. ఆ ఆలోచన, మనలో బహుపరిమితంగా వుంటోంది. పంచాయతీలకు పూర్తి అధికారం యిద్దాం"అని ఉద్ఘాటించారు.

సహకార సంఘాలు బలపరచడ కూడా అవసరమని వక్కాణిస్తూ "ఒక సహకార సంఘమన్నది అధికారులు నిర్వహించేటట్లు చూడడం అసలు దాని మూల సూత్రానికే విరుద్ధం. ఆఫీసర్లు కొంతవరకు సాయంవచ్చుగాక. అది వేరు విషయం. పూర్తిగా ఆఫీసర్లమయం మాత్రం కారాదు"అని హెచ్చరించారు. వివిధ రాష్ట్రాలలో సహకార చట్టాలు బహుపరిమితంగా లోపభూయిష్ఠంగానూ వున్నాయని తన అభిప్రాయమన్నారు.

సోషలిస్టు సమాజం

సోషలిస్టు సాంఘిక వ్యవస్థా స్వరూపం గురించీ, ఆ లక్ష్యం గురించీ మాట్లాడుతూ ఈ లక్ష్యాన్ని పదే పదే నొక్కి చెప్పడం అవసరమంటూ "మనం సోషలిస్టు సంఘ స్వరూపం గురించి మాట్లాడుతూ వుంటాం. మనకు సంబంధించినంతవరకూ యీ విషయంలో యేమీ సందేహం లేదు. కాని మనం యిది మరిచిపోయామనీ, దీనికి చాలా దూరంలో వున్నామని, పత్రికలూ, యితరులూ సూచిస్తూ వున్నారు. దీనివల్ల ప్రజల్లో, వారి ఆలోచనలో కొంత ప్రభావం యేర్పడుతుంది. నా వుద్దేశం మన లక్ష్యాలు యేమిటో, మనం ఏమి చేయదల్చుకున్నామో ప్రజలకు స్పష్టం చేస్తూ ఉండాలి. ఈ అపార్థం, యీ అనవసర భయం యిలా సాగనీయకూడ"దని అన్నారు.

ఆయన ఇండియా 1958 ప్రదర్శనాన్ని గురించి ముచ్చటిస్తూ, యీ దేశం, యీ జాతి యేమి సాధించగలదో యిది వివరించిందనీ, కొందరు వ్యాపింపచేసిన అవిశ్వాస వ్యాధికి యిది మంచి విరుగుడనీ చెప్పారు. ఇతర దేశాల్లో

చిన్న తయారవుతున్న యంత్రాలూ మొదలైనవి మన దేశపు ఇరవులతో మనం తయారు చేసుకోగలమన్న విషయం యిది ఋజువు చేసిందన్నారు.

చిన్న పరిశ్రమల ప్రాధాన్యం గురించి యిలా అన్నారు :—"చిన్న పరిశ్రమలకు సంబంధించినంత వరకూ మనం వాటికి ప్రోత్సాహమివ్వాలి. వీటిలో నేను కుటీర పరిశ్రమలు కూడా చేరుస్తున్నాను. ఇవి అభివృద్ధి చేయడం అవసరమని నా వుద్దేశ్యం. ఉపాధి కల్పించడంలోనేమి, ప్రజాస్వామ్యక కృషికి అవకాశాలు లభింపచేయడంలోనేమి, జాతి మూలధనాన్ని పెంచడంలోనేమి—యీ చిన్న పరిశ్రమల్లో యెంతో వీలుంది. మరొకటి యేమిటంటే, చాలామంది ప్రజలకు సాంకేతిక విజ్ఞానం విషయంలో యివి ఒక విధమైన ఉబలాట మేర్పరుస్తాయి."

పెద్ద పెద్ద పథకాలమీద దృష్టిని కేంద్రీకరించడం బాగాలేదనివిచారిస్తూ అనేకమైన చిన్నతరహా పరిశ్రమల విషయంలోనూ, వేలాది చిన్నరకపు ఇరిగేషన్ పథకాల విషయంలోనూ అసలు అభివృద్ధి సాగాలన్నారు. సుమారు 10 వేల రూపాయల వరకూ జరిగే యీ కృషి ప్రజల ద్వారానే సాగాలన్నారు.

ఆదిలో అనుకున్నట్టుగా ప్రణాళికకోసం ఇరవులు సంపాదించడంలో యెదుర్కొంటున్న కష్టాలు గురించి చెబుతూ, అసలు విషయాలు సరిగ్గా గ్రహించడం జరిగిందనీ, మొత్తంమీద వాటి రీత్యా యీ విషయంలో సూచన యిలా వున్న మాట విజమేననీ, కానైతే యీ రీత్యా మనం యెటు మొగ్గుతున్నదీ జాగ్రత్తగా ఆలోచించాలన్నారు. "ఒక చిన్న సంసారపక్షపు ఉదాహరణతో చెబుతాను. మీ లోక వంటెన కట్టాలనుకోండి. మూడు వంతులు కప్పేశావని, తక్కిన భాగం లేదు కాబట్టి చేతులు ముడుచుకుంటే యెలా వుంటుంది? అదేమంత బాగుండదు. ఆర్థికమైన యిరవులు యీ విషయంలో కొంత అదుపులో వున్నమాట వాస్తవమే. జ్ఞాపకముంచుకోవలసిన అసలు విషయం మనం దృష్టిలో పెట్టుకున్న లక్ష్యం కేవలం భౌతిక లక్ష్యాలమీద చూపు పెట్టుకుని కృషి చేయడంవల్ల మానసికమైన దృష్టి అంతా కూడా చాలా క్షీణమైపోతుంది.

ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కయ్యే ఖర్చుని యెక్కువ చేస్తున్న కొన్ని అంశాల గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించారు. "ప్రభుత్వం యివ్వగలిగిందానికన్న, అసలు యివ్వాల్సిందానికన్న యెంతో యెక్కువైన, బ్రహ్మాండమైన జీతాలలో ప్రైవేటు రంగంలోని వారికి ఉద్యోగాలు లభిస్తున్నాయి. భారతదేశంలో పనిచేయడం ప్రారంభించిన విదేశ కంపెనీలతో వచ్చిన సంప్రదాయ మిది. ఇది తప్పు సంప్రదాయం. భారతీయ సంప్రదాయం కాదు. నిర్మాణం విషయాల్లో చాలా పెద్ద ఎత్తున యెంతో పొదుపు చేయవచ్చునని"కూడా శ్రీ నెహ్రూ అభిప్రాయం. ప్రభుత్వపు డిపార్టుమెంట్లు నిర్వహిస్తేనేమి, కాంట్రాక్టర్లు నిర్వహిస్తేనేమి ఎలా అయినా మారింట పదివంతులు పొదుపు చేయవచ్చని నొక్కి చెప్పారు. నిజానికి యిలాంటి యత్నం జరిగినప్పుడల్లా నూరింట 30 వంతులు పొదుపు చేయడం సంభవమయిందన్నారు. కాంట్రాక్టుల్లో కార్మికుల సౌకర్యాలకని కేటాయింపులు జరిపినా, ఆ సౌకర్యాల విషయంలో శ్రద్ధ లేకపోవడం గురించి శ్రీ నెహ్రూ చాలా గట్టిగా మాట్లాడారు.

కేరళలో తోటల కార్మికుల సమ్మె

ఆదివారంనాడు నిర్ణయంజరిగే సూచన

ఎర్నాకుళం, నవంబర్ 7—తోటల కార్మికులకు, యజమానులకు మధ్య పొడసూపిన వివాదాలను పరిష్కరించడం కోసం చర్చలు జరుగడానికి అవకాశం కలిగించడానికి వీలుగా అక్టోబర్ 27 వ తేదీన ప్రారంభం కావలసిన సమ్మెను వాయిదా వేయడం జరిగిందని, ఈ నిర్ణయం తిరిగి, అన్ని కార్మిక సంస్థల ప్రతినిధులు సమావేశమై కొత్త కార్యక్రమాన్ని నిర్ణయించే వరకు అమలు వుండగలదని సమష్టి కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ ప్రాకులమ్ భాసీ నేడు ఇక్కడ చెప్పాడు. వివిధ కార్మిక సంస్థలు ప్రతినిధుల సమావేశం ఆదివారంనాడు యిక్కడ జరుగనున్నది. సమష్టి కార్యాచరణలో చేరివున్న కార్మిక సంఘంకు, ఇతర స్వతంత్ర కార్మిక సంఘాలకు కూడా ఆహ్వానాలు పంపబడుతున్నవని ఆయన వివరించారు.

లండన్‌కు రాధాకృష్ణన్ రాక

లండన్, నవంబర్ 7—ఇండియా వైస్—ప్రెసిడెంట్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పారిస్ నుంచి విమానంలో నేడిక్కడకు వచ్చారు. వ్యక్తిగత హోదాలో ఆయన లండన్ వచ్చారు. విమానాశ్రయంలో ఆయనకు ఇండియన్ హై కమిషనర్ శ్రీమతి విజయలక్ష్మి స్వాగత మిచ్చింది.

పాకిస్తాన్‌లో సైనిక పరిపాలన

ప్రజలకు మార్గదర్శకం కావాలంటని బక్షీ హెచ్చరిక

బొంబాయి, నవంబర్ 7—కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నేడు సాయంకాలం ఇక్కడ ఒక బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, భారతదేశానికి పంచవేలు ఆదర్శమనీ, నవీన పంటలనీ ఒడంబడికలు చేసుకోవలసిన అవసరమేమీ లేదని, భారతదేశం బలం భారత ప్రజల నిరంతర సన్నిహిత త్యాగాలపై ఆధారపడి వుంటుదని అన్నాడు.

ఈ బహిరంగ సభను బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చౌపాటీలో ఏర్పాటు చేసింది.

కాశ్మీర్ ప్రధాని గడచిన పది సంవత్సరాలుగా ఇండియా, పాకిస్తాన్‌లలో జరిగిన అభివృద్ధికి సంబంధించిన సమస్యలను పరిష్కరించుకొంటూ మనతర అభ్యుదయాన్ని సాధించగా, పాకిస్తాన్ భయంతో, అరాజక పరిస్థితిలో, నైరాశ్యంలో చిక్కుకొని, మిలిటరీ ఒడంబడికలు చేసుకొని, పెద్ద ఎత్తున ఆయుధాలు సేకరించుకుంటున్నదని అన్నాడు.

పాకిస్తాన్‌లోని మిలిటరీ పరిపాలనను ఆయన ప్రస్తావించి, జనరల్ అయూబ్‌ఖాన్ ఆర్డినెన్సులపై ఆర్డినెన్సులు జారీ చేస్తున్నాడని, ఈ ఆర్డినెన్సులవల్ల పాకిస్తాన్ లోపాల తొలగడం గాని, పరిస్థితి చక్కబరచడం గాని జరుగదని అన్నాడు. మిలిటరీ పాలకులు పాకిస్తాన్ ప్రజలకు నిజమైన మార్గదర్శకులైన నాయకులను కైదు చేశారని ఆయన అన్నాడు.

బహిరంగ సభకు బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. ఎం. యాజ్ఞిక్ అధ్యక్షత వహించాడు.

అంతకుముందు కాశ్మీర్ ప్రధాని బొంబాయిలోని పరమాణుశక్తి పరిశోధక కేంద్రాన్ని పరిశీలించాడు.

ఉద్యోగుల వేతనాలకై అదనపు పన్నులు విధింపు

—ఆంధ్ర ప్రదేశ్‌లో కోటిన్నర మేరకు

(మన విలేకరి) న్యూఢిల్లీ, నవంబర్ 8—

వేతనాల సంఘంవారు ప్రభుత్వోద్యోగుల వేతనాలను పెంచడానికి సిఫారసులు చేసే పక్షంలో వానిని అమలు జరపడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అదనపు పన్నులు విధించవలసి వస్తుందట.

ప్రణాళికకు అందుబాటులో వున్న నిధులను గురించి ప్లానింగ్ కమిషన్‌వారు తాజాగా చేసిన పరిశీలనల ఫలితంగా ఈ విషయం తెలియ వచ్చింది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికకుగాను కేంద్రం 40 కోట్ల రూపాయల మేరకు, రాష్ట్రాలు మొత్తంగా 12½ కోట్ల రూపాయల మేరకు కొత్త పన్నులు విధించాలని ఆదిలో నిర్ణయించారు. ఇవికాకుండా ఉద్యోగుల వేతనాలు పెంచడానికిగాను అదనపు పన్నులు విధించవలసి వుంటుందట. ఉత్తరప్రదేశ్ నాలుగు కోట్లు, బొంబాయి 260 లక్షలు, ఆంధ్రప్రదేశ్ కోటిన్నర, మధ్యప్రదేశ్ కోటిన్నర రూపాయల మేరకు అదనపు పన్నులు విధించగలవని తెలుస్తున్నది.

కేంద్రంనుంచి రాష్ట్రాలకు ఈ ఏడాది 221 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం జరిగింది. ఇది వచ్చే రెండు సంవత్సరాలలోను హెచ్చగలదని, అందులోను వచ్చే ఏడాదికి 230 కోట్లు, ఆ తరువాత ఏడాదికి 240 కోట్లుగాను వుండగలదట. మొదటి మూడు సంవత్సరాలలోను రాష్ట్రాల లోటు బడ్జెట్లు మొత్తం 85 కోట్ల రూపాయలుగా వుంది.

రాజస్థాన్ జమీందారీ, బిశ్వదారీల రద్దు బిల్లులోని మూడవ క్లాజును కూడా ఆమోదించిన పిమ్మట దీపావళి సెలవులకై రాజస్థాన్ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారంనుంచి వాయిదా వేయబడినవి.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఎకడమిక్ కౌన్సిల్ నిర్ణయాలు

హైదరాబాద్, నవంబర్ 8—ఉస్మానియా యూనివర్శిటీ ఎకడమిక్ కౌన్సిల్ నేడు జరిగిన సమావేశంలో విద్యా సంవత్సరంలో 180 రోజులను పని దినాలుగా నిర్ణయించింది.

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ చేసిన సూచన ననుసరించి ఈ నిర్ణయం తీసుకొనబడింది. వైస్—ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డిగారు కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

తెలంగాణా ప్రాంతంలోని విద్యా సంస్థలలో అభ్యర్థులను చేర్చుకొనడానికి అనుసరించవలసిన నిబంధనలపై ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతీయ సంఘం చేసిన తీర్మానాన్ని గురించి చర్చను కౌన్సిల్ వాయిదా వేసింది. ప్రాంతీయ సంఘానికి చెందిన ఉపసంఘంవారు ఈ సమస్య గురించి పరిశీలన జరుపుతున్నందున ఈ నిర్ణయం తీసుకొనబడింది.

నాగార్జున ఆర్ట్స్, సైన్స్ కాలేజీ మేనేజిమెంటును ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న విషయాన్ని కౌన్సిల్ రికార్డు చేసింది.

హైదరాబాద్‌లోని రావుబహదూరు వెంకట్రామ రెడ్డి కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ మల్లికార్జున రావుగారి మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ కౌన్సిల్ తీర్మానించింది.

మీకు సంతోషకరమైన దీపావళి,
ఐశ్వర్యప్రదమైన నూతన సంవత్సరము నాకాంక్షించుచు
మీ సేవకై మేము మమ్ము తిరిగి అంకితము చేసుకొనుచున్నాము
భారత్ పల్వరైజింగ్ మిల్సు ప్రైవేట్ లి.,
589, తిరువొత్తియూర్ హైరోడ్డు, మద్రాసు—19.
Gram: 'HEXAMAR'. Tel: 2240
సుభిక్షమైన పంట! మంచి ఆరోగ్యము!!
ఉపకరించుటకు :
HEXAMAR
చీడపురుగుల మందు, ఎలుకల మందు, కుక్కగొడుగుల మందు,
కలుపు మొక్కల మందు వగైరాలను.
పారిశ్రామిక అభివృద్ధికి, అభ్యుదయమునకు ఖనిజ ద్రవ్యములు, ముడి లోహములు, తత్సంబంధమైన ఇతర సరుకులు తయారు చేయువారు.

సంతోషకరమైన నూతన సంవత్సరం
R. R. Paints
Render Radiant Protection
ఆర్. ఆర్.
పెయింట్ ఇండస్ట్రీస్
(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
Manufacturers of:—
R. COBRITE Synthetic Enamel

పండుగ రోజులలో కానుకలు

పండుగ రోజులలో బహూకరించడానికి ఏ రకమైన ఫిలిప్స్ రేడియో అయినా ఉత్తమమైన కానుక కాగలదు. మీకు నచ్చినది, ఎన్నుకోడానికి వీలుగా అనేక రకాలున్నవి. ఫిలిప్స్ రేడియో కొని అనేక పండగలను కులాసాగా గడపండి.
ధ్వనిలో క్రొత్త ప్రపంచం
ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియో
—అనుమతి పొందిన ఫిలిప్స్ రేడియో డీలర్—
సిటీ ఎంపోరియం
తణుకు మరియు ఏలూరు

కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్
అమరావతి రోడ్డు, గుంటూరు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే B.E. or B.Sc. (Engg.) డిగ్రీలకు సమానముగ రికగ్నయిజ్ కాబడిన A.M.I.E. పరీక్షలకు, అనుభవము గొప్ప విద్యార్హత కలిగిన ఇంజనీర్లు, ప్రొఫెసర్లు, లెక్చరర్లచే మంచి శిక్షణ, ప్రాక్టికల్ ట్రెయినింగు, అప్రెంటీస్ షిప్‌తో INTER, B.A., B.Sc. విద్యార్థులకు మూడు సంవత్సరముల కోర్సు (Intermediate Part III M.P.C. తో ప్యాసైన వారికి) శ్రీ యూనివర్శిటీ మాథ్ మెటిక్సు, ఫిజికల్ సైన్సులతో ప్యాసైనవారికి నాలుగు సంవత్సరముల కోర్సు. ప్రాస్పెక్టసు, అడ్మిషను ఫారములకు రు. 1 మనియార్డరు పంపవలెను.

November Session తే 6—11—58 నుండి ప్రారంభము.
శ్రీ పి. వి. రెడ్డి B.Sc. (Eng.) Edin. M.I.E.
శ్రీ జి. వి. వెంకటరావు B.Sc. (Eng.) A.M.I.E.
శ్రీ టి. సూర్యనారాయణరావు C.E., A.M.I.E.
శ్రీ ఎ. ఈశ్వర్ B.E.
శ్రీ పి. యస్. రామచంద్రరావు M.Sc.
శ్రీ Y.M. శర్మ M.A., B.Ed.
శ్రీ ఎం. ప్రసాదరావు M.A.
శ్రీ A.V.N. రావు M.Sc.
శ్రీ M.V. కృష్ణారావుగారు U.S.E.

టి. సూర్యనారాయణరావు.
C.E. A.M.I.E. (India) ప్రిన్సిపాల్.

ఈ దీపావళి శుభ సమయమున
భారతదేశమున ప్రప్రథమమున తయారు కాబడిన
కృష్ణవేణి ఇంకుసు
మీ విలువగు ఫౌంటెన్ పెన్‌లకు ముదావహంతో వాడి, వాని వలన సుఖము ననుభవించ కోరుతూ, మా శుభాకాంక్షలు సందడేయుచున్నారము.
డిస్ట్రిబ్యూటర్లు : నేషనల్ ప్రోడక్ట్సు సిండికేట్,
292, తిరువత్తియూర్ హైరోడ్, మద్రాసు - 21

ఈ దీపావళి శుభసమయమున మా ఖాతాదారులకు శుభాకాంక్షలు
MICO
మైకో
పొగాకు తెగుళ్ళకు, జాడ్యములకు
"మైకో" 20% హెప్టాక్లోర్ ఇ. సి. భూమి లోపలి క్రిమికీటకములకు
"మైకో" 3% హెప్టాక్లోర్ పొడి మట్టి పురుగునకు
"మైకో" 20% ఎన్డ్రిన్ ఇ. సి. లద్దె పురుగులకు
"మైకో" 25% పారాథియన్ నీళ్ళమందు పేనుకు
మైకొప్ డబ్ల్యు—50 నీళ్ళమందు తెగుళ్ళకు (FUNGUS)
మరియు
మైకో 999—బూడిద తెగులుకు
ఇతర వివరములకు వ్రాయండి :
ది మైసూరు ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ,
31—ఏ, వాల్టు బీచ్ రోడ్డు, మద్రాసు—1
ఆంధ్రమున ముఖ్య ప్రదేశములందు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు గలరు.

మీ కెల్లరకును
సంతోషకరమైన దీపావళిని, ఐశ్వర్యప్రదమైన నూతన సంవత్సరమును ఆకాంక్షించుచున్నాము
మేము స్టాకులనుంచి దిగువ వాటిని ఇవ్వగలము :
5 నుంచి 40 హెచ్. పి. ఇంగ్లీషు ఇంజనులు; పంపింగ్ సెట్లు; పిండిమరలు వరిమర్లు అమలులో ఉండిన పేరొందిన అన్ని రకముల ఇంజన్లకును యావత్తు విడిభాగములు ఇంజను పేరును విడిభాగపు నంబర్లును తెలుపుడు మీకు కావలసిన వాటికి వ్రాయండి.
DHARAMSI ENGINEERING CORPORATION
9-D, Sukhiya Building, Nadirsha Sukhiya Street, Fort, BOMBAY 1.
Gram: "FARMENGINE"
(ఉత్తరములు హిందీలోగాని, ఇంగ్లీషులోగాని వ్రాయండి)

మా డీలర్లకు, ఖాతాదార్లకు, అభిమానులకు, యావన్మందికీ
ఆనందకరమైన దీపావళి, ఐశ్వర్య ప్రదమైన నూతన సంవత్సరము కోరుతున్నాము

సిజిల్ ఇండియా సెరూనెస్ ప్రైవేట్ లిమిటెడ్
రస్టన్
2/17, లింగిచెట్టి వీధి, మద్రాసు—1
ఫోన్: 55909 గ్రామ్స్: WIPAC
డీసెల్, పెట్రోల్, కిరోసిన్ ఇంజన్ విడి భాగముల స్పెషలిస్టులు. రస్టన్ ఇంజన్లకు, విడి భాగములకు అప్రూవుడు డీలర్లు

డి. టి-14-బి 14 హెచ్. పి.
బైలారస్ (Byelarus) 45 హెచ్. పి.
రష్యన్ డీసిల్ ట్రాక్టర్లు
అతి చౌక ధరలకు అమ్మకముకు సిద్ధముగా నున్నవి
అత్యుత్తమమైన, మన్నికనిచ్చు ఇంజన్లతో అమర్చబడినవి
వ్యవసాయమునకు, బరువులాగుటకు మిక్కిలి ఉపయోగమైనవి
డి. టి-14 బి ప్రత్యేకతలు
1. హైడ్రాలిక్ పంపు అండ్ లిఫ్ట్
2. పి. టి. ఒ. అండ్ బెల్ట్ పుల్లీ
3. సెల్ఫు స్టార్టింగ్
4. గంటలు చూపు మీటరు
5. మూడు లైట్లు
6. రివర్సిబుల్ స్టీరింగ్ అండ్ గేర్ బాక్సు
7. గ్రౌండ్ క్లియరెన్సు ఎడ్జస్టబుల్
8. డ్రైవర్స్ కెనోపీ
9. సెట్ ఆఫ్ స్పేర్స్ అండ్ టూల్సు
దంపదుక్కికి, కుప్పనూర్పిళ్లకు మిక్కిలి అనువైనది

చక్రాలు, పళ్ళిపేటుల్లు, దమ్మువ్రసములు
అదనపు ధరకు సప్లయి చేయబడును
45 హార్సు పవరునకు బుల్‌డోజరూ, బ్లేడూ, అమర్చుటకు ఏర్పాటుగలదు
మా జిల్లా సబ్ డీలర్లు:
ఎగ్రికల్చరల్ అండ్ కమ్మర్షియల్ ఏజన్సీస్
(ట్రంక్‌రోడ్ – నెల్లూరు) (చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు)
ఎగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ ఏజన్సీస్
తాడేపల్లిగూడెం
(తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాలకు)
ఆంధ్రప్రదేశ్‌లోని మిగతా జిల్లాలకు సబ్ డీలర్‌షిప్ ఇవ్వబడును
ఏకైక ఏజంట్లు: సోల్ సబ్ డిస్ట్రిబ్యూటర్స్, ఆంధ్రప్రదేశ్
డి. టి.-14-బి విజయవాడ డెలివరీ ధర : రు. 5985/- మాత్రమే (సేల్సు టాక్సు అదనం)
సుభారత్ ఎగ్రికల్చరల్ అండ్ కమ్మర్షియల్ కార్పొరేషన్, బిసెంట్‌రోడ్, విజయవాడ-2.

మా అభిమానులకు హృదయపూర్వక ప్రేమ అభినందనలు!

అన్ని పండుగలలోకెల్ల దీపావళి ప్రశస్తమైనది!

అన్ని పంపు సెట్లలోకెల్ల పి. ఎస్. జి. ప్రశస్తమైనవి!



పి. ఎస్. జి. పంపు సెట్లను కొనండి.

పి. ఎస్. జి. ఇండస్ట్రియల్ ఇన్స్టిట్యూట్

పీలమేడు, కోయంబత్తూరు-4. దక్షిణ ఇండియా



కిరణ్
కాయిల్డ్ కాయిల్

ఏజంట్లు:
ఓరియంటల్ మెర్కంటైల్ కంపెనీ లి.,
కలకత్తా – ఢిల్లీ – కాన్పూర్ – బొంబాయి – మద్రాసు

హృదయపూర్వకమైన దీపావళి, నూతన సంవత్సర అభినందనలు



Prabhat pressure cooking stoves lighten the housewife's task and Prabhat Gas Lanterns brighten the homes where electricity is not available. Prabhat Blow Lamps are indispensable for small or big workshops alike. In fact the words "Prabhat Products" have become a watch-word in home and industry alike.

"India First... still the Best!"

PRABHAT (STOVE & LAMP) PRODUCTS CO. PRIVATE LTD.
Noble Chambers Parsee Bazar Street, Fort, Bombay-1.

KSK



1958

దాదాపు నూరుసంవత్సరముల పైగా కోట్లకొలది జనులు మెండు సంతోషముతో రోజువాడ బడునది.

ప్రపంచము బొండు

షణ్ముగం ముక్కుపొడి

ORIGINAL
SHUNMGAM SNUFF (ESTD 1839) CO.
P. B. 140. MADRAS-1

సహకార మార్గంలో వ్యవసాయాభివృద్ధి

రెవిన్యూ మంత్రి శ్రీ వెంకటరావు వివరణ

హైదరాబాద్, నవంబర్ 8–రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నిన్న సాయంకాలం ఇక్కడ ప్రసంగిస్తూ సహకార వ్యవసాయంలో గల సాధక బాధకాలను గుర్తించి, వాటిని పరిష్కరించుకోవడం అత్యవసరమని సూచించారు.

హైదరాబాద్‌లో సహకార వారోత్సవాలు నిన్న సమాప్తమైనవి.

ఈ ఉత్సవాల సందర్భంగా నిన్న జరిగిన ప్రతాలిక దినోత్సవానికి మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు అధ్యక్షత వహిస్తూ పరిశ్రమలు, వ్యవసాయం, మార్కెటింగ్ రంగాలకు సహకార పద్ధతులను విస్తరింపజేయడం అవసరమని, సహకార మార్గంలో సోషలిస్టు పద్ధతి సమాజ స్థాపన లక్ష్యానికి అది అనుగుణమైనదని వివరించారు.

పరపతి సౌకర్యాలను, మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించడానికి సర్వీస్ కో–ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయడం అవసరమని, అట్టి సంఘాలు ఆహారోత్పత్తికి దోహదమివ్వగలవని ఆయన స్పష్టీకరించారు.

చిన్న తరగతి రైతులను ఎదుర్కొంటున్న సమస్యలలో పెక్కింటిని జయప్రదంగా పరిష్కరించడానికి సహకార వ్యవసాయం ఒక్కటే ఉత్తమ మార్గమని ఆయన అన్నారు.

సహకార వ్యవసాయాన్ని చిన్న ఎత్తున ప్రారంభించడానికి ఏర్పాట్లు చేయబడుతున్నవని, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో రెండు సహకార వ్యవసాయ సంఘాలు ఏర్పాటు చేయబడుతున్నవని, ఈ సంఘాల ద్వారా కొల్లేరు ప్రాంతంలో గల దాదాపు 58,000 ఎకరాల భూమిని సాగు చేయవచ్చునని, ఆంధ్రలో దాదాపు 200 ఫీల్డ్ లేబర్ సహకార సంఘాలు పని చేస్తున్నవని ఆయన పేర్కొన్నారు.

సమష్టి వ్యవసాయ పద్ధతికి తాను ప్రతికూలుణ్ణి అని, ఆ పద్ధతి నిష్ప్రయోజనమని నిరూపింపబడిందని, ఆంధ్రలో కమతాలకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించినప్పుడు రైతులు సహకార మార్గాన్ని అనుసరించడానికి అనువైన పరిస్థితులు ఏర్పడగలవని ఆయన సూచించారు.

దారిద్ర్య నిర్మూలనకు అభివృద్ధి పథకాలు అమలుపరచబడుతున్నవని, అయితే, జనాభా కూడా పెరుగుతున్నదని, జనాభాకు, ఉత్పత్తికి మధ్య సమన్వయం సాధించిన పక్షంలో దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను అభివృద్ధి ప్రణాళికల ద్వారా త్వరలోనే పరిష్కరించడం సాధ్యం కాగలదని, ప్రథమ ప్రణాళిక లక్ష్యాలను నూటికి 90 వంతులవరకు సాధించగలిగినామని, ద్వితీయ ప్రణాళిక కాలంలో కూడా అంత ఘన విజయాలను సాధించగలమని విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

దేశాభ్యుదయ కార్యక్రమాలు ఏమైనా మందగతిని సాగుతున్నవంటే అందరు దేశభక్తిని పూర్తిగా ప్రదర్శించకపోవడమే కారణమని, సహకారోద్యమంలో ఇదే పెద్ద లోపమని, రాజ్యాంగం ద్వారా కల్పింపబడిన స్వాతంత్ర్య ప్రయోజనాలను అనుభవిస్తూ బాధ్యతలను గుర్తెరిగి క్రమశిక్షణతో దేశాభ్యుదయానికి ప్రజలుపాటుపడవలెనని ఆయన విజ్ఞప్తి చేశారు.

స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయడం ప్రతి భారతీయుని ధర్మమని, ఇట్టి దేశభక్తి భావాన్ని పెంపొందించుకున్న పక్షంలో దేశంలోని మార్కెట్లు విస్తరించగలవని, జాతీయ ఉత్పత్తి పెరగగలదని ఆయన పేర్కొన్నారు.

భారతదేశంలోని రైతులు జపాను రైతులను ఆదర్శంగా ఎంచుకొని తమ ఆదాయాన్ని వృద్ధి పరచుకోడానికి ఉపవృత్తులను అవలంబించాలని, తద్వారా తమ జీవన ప్రమాణాన్ని అభివృద్ధి పరచుకోవాలని ఆయన సలహా యిచ్చారు.

ప్రారంభంలో ప్రజారోగ్యశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్తగారు మాట్లాడుతూ, సహకార సంఘాలు సాధారణ భీమా, బ్యాంకింగ్ వర్తకాలను వశం చేసుకోవాలని, జాతి పునర్నిర్మాణానికి నిధులను సమకూర్చుకోడానికి అది తోడ్పడగలదని సూచించారు.

దేశంలో పబ్లిక్ రంగానికి ప్రత్యామ్నాయంగా సహకార రంగం అభివృద్ధి కావడం అత్యవసరమని ఆయన అన్నారు.

శ్రీ ఎం. ఎస్. రాజలింగం (ఎం. ఎల్. ఏ) గారు మాట్లాడుతూ, ప్రయివేట్ పెట్టుబడులను తొలగించడానికి సర్వీస్ కో–ఆపరేటివ్ సొసైటీలను స్థాపించాలని కోరారు.

వాణిజ్యశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. వి. రావుగారు మాట్లాడుతూ, పారిశ్రామిక సంఘాలను ఏర్పాటుచేసి గ్రామ పరిశ్రమలకు, గ్రామీణ వృత్తులకు ప్రోత్సాహమివ్వాలన్నారు.

పంచాయతీలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు

రెండు మూడు బోర్డులకు కలిపి నియమించడానికి ప్రభుత్వం యోచిస్తున్నదట

(మన విలేకరి)

కర్నూలు, నవంబర్ 5— రెండు మూడు పంచాయతీలకు కలిపి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను నిర్ణయించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నదని స్థానిక స్వపరిపాలన శాఖాధికారి శ్రీ జి. సింహాద్రిగారు ఇటీవల కర్నూలు జిల్లా పంచాయతీ అధ్యక్షుల సంఘ రాయబారవర్గానికి తెలియజేశారు.

రాయబార వర్గంలో శ్రీ డి. హనుమారెడ్డి (అధ్యక్షులు), శ్రీ పి. రామిరెడ్డి (కార్యదర్శి), శ్రీ పి. భీమిరెడ్డి, శ్రీ కె. హరిరెడ్డిగార్లు వున్నారు.

తదుపరి శ్రీ జి. సింహాద్రిగారు వారిచ్చిన మెమొరాండంకు సమాధానమిస్తూ జిల్లా సంఘాల పంచాయతీ భవనాలు స్వంతంగా నిర్మించుకోవచ్చు నన్నారు. గ్రామాలలోని వీధి విద్యుద్దీపాల రేటును 15 శాతం నుంచి 20 శాతం వరకు పెంచేలాగున, జిల్లా సంఘ కార్యవర్గ సభ్యులకు ప్రయాణ ఖర్చులు, ఇంజినీర్ల ఖర్చులు, రేడియోలకు రు. 120 లు నుండి విద్యుచ్ఛక్తి రేడియోలకు రు. 25, బ్యాటరీ రేడియోలకు రు. 100 ప్రకారం ఇంకా తదితర వసతులను కల్పించాలని కోరిన కోర్కెలను ప్రభుత్వంతో సంప్రతించి తగు సహాయం లభించేలాగా చూస్తానని కూడా వాగ్దానం చేసినట్లు శ్రీ హనుమారెడ్డిగారు ప్రకటిస్తున్నారు.

"ఆసవారిష్టాలపై నిషేధం తొలగించాలి"

ఆయుర్వేద మహామండలి గుంటూరుజిల్లా శాఖ అభ్యర్థన

తెనాలి, నవంబర్ 5—ఆయుర్వేద మహామండలి గుంటూరుజిల్లా శాఖ వార్షికోత్సవం స్వరాజ్ టాకీసులో ఆయుర్వేదాచార్య వి. టి. వి. రామానుజస్వామిగారి అధ్యక్షతను ఇటీవల జరిగింది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య (ఎం. ఎల్. ఏ.) గారు పతాకోత్సవం చేశారు.

స్వామి హంసానంద సరస్వతిగారు ధన్వంతరి పతాక ప్రతిష్ఠాపనవ గావించి ఆయుర్వేద వైద్యం అభ్యున్నతిని కోరారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ పసుపులేటి కృష్ణమూర్తిగారు స్వాగతం చెప్పి, ఆయుర్వేద శాస్త్రంలోని ముఖ్య విషయాలు వెల్లడికి తీసుకురావలెనని పండితులను అర్థించారు.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి అధ్యక్షులు శ్రీ ప్రాణాచార్య డి. రంగాచార్యులుగారు మహాసభను ప్రారంభిస్తూ, ఆయురారోగ్యప్రదమైన ఆయుర్వేద వైద్య ప్రచారమునకు నిరంతర కృషి జరుగవలెనన్నారు. సభాధ్యక్షులు పండిత రామానుజస్వామి తమ ప్రసంగమున ఆయుర్వేద సముద్ధరణ ఆవశ్యకతను, విధానం గురించి ప్రస్తావించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు వెంటనే యిందుకు పూనుకొనవలెనని వక్కాణించారు.

జిల్లా మండలి అధ్యక్షులు శ్రీ వేదాంతం శ్రీనివాసాచార్యులుగారు వార్షిక నివేదిక సమర్పించి తోటి కార్యకర్తలకు కృతజ్ఞత తెలియజేశారు. డాక్టర్ డి. ఏ. ఏ. ఆచార్య, శ్రీ ముక్కామల వెంకటశాస్త్రి, శ్రీ తూములూరి సుబ్బయ్య, శ్రీ నాగలింగం వేంకటేశ్వరశాస్త్రి, శ్రీ ధూళిపాళ్ల సీతారామశాస్త్రి, శ్రీ గూడూరి నమశ్శివాయ, శ్రీ టి. వెంకటప్పదాసుగార్లు ఆయుర్వేదాభివృద్ధి విషయములను గురించి ఉపన్యసించారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు ఆయుర్వేద చికిత్సావిధానం అభివృద్ధి స్కీములను పంపుటకు కాలవ్యవధిని పెంచవలెనని, ఆయుర్వేద విశ్వవిద్యాలయమును వెంటనే స్థాపించవలెనని, ఆయుర్వేదౌషధము తయారు చేసుకొనుటకు అత్యంతావశ్యకమైన గంధకం, మణిశిల పాదరసం—మున్నగు దినుసులను వైద్యులకు సులభంగా, చౌక ఖరీదులలో అభ్యపరచవలసినదని, ప్రతి ఫిర్కాకు ఒక ఆయుర్వేద ధర్మ వైద్యశాలను స్థాపించవలసినదని, ఆసవారిష్టాల తయారీపై గల నిషేధమును తొలగించవలసినదని, ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషన్ వెంటనే ప్రారంభింపజేయవలసిందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములను కోరుతూ తీర్మానించారు.

ఆయుర్వేద ప్రచారం నిమిత్తం ఒక మాసపత్రికను ప్రదేశ్ మహామండలివారు ప్రారంభించవలెనని ఆయుర్వేద వైద్యులు సమైక్యముగ కృషిచేసి మండలి ప్రతిష్ఠను కాపాడవలెనని కూడా తీర్మానం చేశారు.

శ్రీ వేదాంతం శ్రీనివాసాచార్యులుగారు అధ్యక్షులుగను; శ్రీ తూములూరి సుబ్బయ్య, శ్రీ మాగంటి వీరరాఘవయ్యనాయుడు, శ్రీ వినుకొండ హయగ్రీవాచార్యులుగార్లు ఉపాధ్యక్షులుగను శ్రీ మురికిపూడి రామకోటేశ్వరరావుగారు ప్రధానకార్యదర్శిగను శ్రీ తమిరిశ రామాచార్యులుగారు కోశాధికారిగను శ్రీ డి. భద్రిరాజు, శ్రీ పి. లక్ష్మీనారాయణరావుగార్లు కార్యదర్శులుగను, 34 మంది సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది.

పశ్చిమ ప్రాంతీయ పశు ప్రదర్శనం

న్యూఢిల్లీ, నవంబర్ 6—బొంబాయి రాష్ట్రంలో ఆనంద్ వద్ద ఉన్న వ్యవసాయసంస్థలో నవంబర్ 27 నుంచి డిసెంబర్ 2 వరకు ఒక ప్రాంతీయ పశు ప్రదర్శనం జరుగుతుంది. నవంబర్ 30 నుండి ఒక కోళ్ళ ప్రదర్శనం కూడా జరుగుతుంది.

బొంబాయి, మధ్య ప్రదేశ్ రాష్ట్రాలతో కూడిన పశ్చిమ ప్రాంతంలో పశువుల, కోళ్ళ అభివృద్ధిని ప్రోత్సహించడమే ఈ ప్రదర్శనాల లక్ష్యం. పోటీలో నెగ్గినవారికి ట్రోఫీలు, షీల్డులు మొత్తం 15,000 రూపాయల నగదు బహుమతులు పంచిపెడతారు. ఈ ప్రదర్శనంలో పాడి పోటీలు, దుక్కి దున్నడం సామర్థ్యాన్ని ప్రదర్శించే పోటీలు, సాంస్కృతిక వినోద కార్యక్రమాలు, పశు పోషణ విధానాలకు సంబంధించిన ప్రదర్శనలు జరుగుతాయి.

రైల్వే అధికారులు పోటీలో పాల్గొనే పశువులను తక్కువ రేట్లకు రవాణా చేయడానికి అవకాశం కల్పించారు. బొంబాయి ప్రభుత్వం ఈ ప్రదర్శనం జరిగే సందర్భంలో ఒక మాండలిక వ్యవసాయ ప్రదర్శనం కూడా ఏర్పాటు చేస్తుంది.

హైదరాబాద్, నవంబర్ 8—సింగరేణి బొగ్గు గనులలో అక్టోబర్ నెలలో ఉత్పత్తి 1,71,861 టన్నులు. గత ఏడాది ఇదే నెలలో జరిగిన ఉత్పత్తి 1,66,681 టన్నులు.

సోడా వుప్పు పరిశ్రమకు రక్షణ కల్పించే విషయాన్ని గురించి టారిఫ్ కమిషన్ సమర్పించిన నివేదిక(1958)పై భారత ప్రభుత్వ నిర్ణయం యీవార్పి భారత ప్రభుత్వ గెజెటులో ప్రకటించారని కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వ శాఖ ఒక పత్రికా ప్రకటన చేసింది.

రేడియో

(నవంబర్ 11, మంగళవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6–30 శుభోదయం; 6–35 ప్రసార విశేషం; 6–40 భక్తిరంజని – తరంగాలు: వి. లక్ష్మీ గోపాలరత్నం; 7–0 (తె వా); 7–15 డి. పార్వతి: గాత్రం; 7–45 సంగీత శిక్షణ; 8–0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1–0 మేడూరి నరసింహారావు: వీణ; 1–30 (రి.); 1–40 (హిం. తె. వా); సాయంత్రం: 3–0 (స్వా. రి); 4–15 వాతావరణ సూచన; 6–0 స్థానిక ప్రకటనలు; 6–05 ప్రాంతీయ వార్తలు; 6–15 గ్రామస్థుల కార్యక్రమం–విశేషాలేమిటి? దీపావళి, బసవరాజు గేయం: వ్యవసాయగోష్ఠి: చెరుకుపంట చీడల నివారణ: డి. కృష్ణస్వామినాయుడు; ఫిల్మ్ గీతం; "భలు' గాథలు: కాలంబరి-ప్రసంగం: అద్దేపల్లి నా. గోపాలరావు; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7–0 (తె.వా); 7–15 గ్రామస్థుల కార్యక్రమ–నరకాసుర వధ: పురాణకాలక్షేపం – సి హెచ్. ఎల్. ఎన్. ఆచార్యులు; 7–30 'దీక్షిత స్మృతి పంచిక' సంపాటకీయం: ఘుతి ప్రసంగం; 8–0 మేడూరి నరసింహారావు: వీణ; 8–30 ఢిల్లీ నుండి రిలే (ఆం); 9–0 (ఆం. వా); 9–15 సాహిత్యనందిని – తెగిన తీ: కథానిక రచన: పి. రామచంద్రయ్య; 9–30 ఎ.ఐ.ఆర్. వాద్యబృందం; 10–0 డి. పార్వతి: గాత్రం; 10–30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 7–30 ఆలంగాపుం ఎస్. రామచంద్రన్ (గా); మధ్యాహ్నం: 1–30 (రి); 1–40 (హిం.వా); 1–50 (రి); 2–40 వాతావరణ సూచన; సాయంత్రం: 5 30 లల్. కె. శ్రీరాములు: వయొలిన్ 7–30(రి): 7–45 ఎస్.రాధాకృష్ణనాయుడు: క్లారినెట్, ఎ. సుబ్బయ్య: వయొలిన్; మద్రాసు ఎ. కణ్ణన్: మృదంగం; 9–0 (రి); 9–15 హిందీపాఠం; 9–30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం (విజయవాడనుండి రిలే); 10–0 (న్యూ. రి); 10–30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7–0 (తె. వా); 7–15 వాద్య సంగీతం: నిలయ విద్వాంసులు; 8–0 (ఆం. వా); మధ్యాహ్నం: 1–0 (రి); 1–30 (ఆం. వా); 1–40 (రి); 1–50 (తె. వా); 2–0 (రి); సాయంత్రం: 5–30 (రి); 5–50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు; 6–0 (ఆం. వా); 6–15 (రి); వి. శారద; 7–0 (తె. వా); 7–15 (రి); 8–30 ఢిల్లీ నుండి రిలే; 9–0 (ఆం. వా); 10–30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ): 405.4 మీ॥ ఉ॥ 6–30 (రి); 6–35 కార్యక్రమ వివరణ; 6–40 భక్తిరంజని; 7–45 కర్నాటక సంగీత శిక్షణ (జూనియర్లకు); 8–15 (హిం. వా); మధ్యాహ్నం: 1·0 అజీజ్ రహమాన్; 2–10 (ఉ. వా); 2–30 వాతావరణ సూచన; సాయంత్రం: 6–0 స్థానిక ప్రకటనలు; 7–30 ప్రసంగం (ఉ); 7–40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉ); 8–30 సంగీత గోష్ఠి; 9·0 విరామసంగీతం; 9–15 (ఉ.వా); 9–30 పద్యనాటిక (ఉ); 10–0 అజీజ్ రహమాన్; 10–30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ॥ ఉ॥ 7–0 (తె. వా); 7–15 డి. పార్వతి (విజయవాడనుండి రిలే); 8–0 (ఆం.వా); మధ్యాహ్నం: 12–30 (స్వా. రి); 1–30 వాద్యగోష్ఠి; నిలయవిద్వాంసులు; 1–50 (తె. వా); 2–0 వయొలిన్: నిలయ విద్వాంసుడు; 2–30 వాతావరణ సూచన; సాయంత్రం: 6–0 ప్రాంతీయ వార్తలు; 6–15 విజయవాడ రిలే; 7–0 (తె. వా); 7–15 విజయవాడ రిలే; 7–30 (స్వా. రి); 8–0 (రి); 8–40 ఢిల్లీ నుండి రిలే; 9–0 (ఆం. వా); 9–15 సాహితీనందిని-స్వీయకవిత: వి. నరసింహాచార్య; 10–30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

1958 నవంబర్ 10, సోమవారం

విలంబనామ సంవత్సర

ఆశ్వయుజ బహుళ చతుర్దశి

చతుర్దశి సా॥ 3-44 గంటలవరకు
చిత్త ఉ॥ 6–56 గంటలవరకు
వర్జ్యం: సా॥ 11–51 నుంచి 1–15 గం.వరకు

బాణసంచా పేలగా ముగ్గురికి గాయాలు

పొన్నూరులో

నిడుబ్రోలు, నవంబర్ 8—నిన్న సాయంకాలం పొన్నూరులో యిక్కడ ఒక యింటిలో బాణసంచా తయారు చేస్తుండగా మందు పేలింది. ఆ సందర్భంలో ఒక యువకుడు, అతని భార్య, ఒక ముస్లిం బాలిక తీవ్రంగా గాయపడ్డారు.

గాయపడ్డ కడియం అనసూయమ్మ పరిస్థితి ప్రమాదకరంగా వున్నది. ఆమె ముఖం మీద తీవ్రమైన గాయాలు తగిలినవి. ఆమె, ఆమెభర్త రంగారావు శార్వేషన్ హాస్పిటల్‌లో చేర్చబడ్డారు. షేక్ అబ్దుల్ ఉన్నీసా కూడా శార్వేషన్ హాస్పిటల్‌లో చేర్చబడింది.

పోలీసు సబిన్‌స్పెక్టర్ శ్రీ ముక్కామల వెంకటరావుగారు దర్యాప్తు చేస్తున్నారు.

హైదరాబాద్, నవంబర్ 7—ఆంధ్రప్రదేశ్ ప్రజా–సోషలిస్టుపార్టీ ప్రెసిడెంట్ శ్రీ ఎస్.బి. గిరిగారు నేడొక ప్రకటన ద్వారా, గత రాత్రి సికిందరాబాద్ స్టేషన్‌కు ఎదురుగావున్న ఇరానీ హోటల్ ముందు జరిగిన రౌడీ చర్యలను పోలీసులు నిర్లక్ష్యంగా చూస్తూ వూరుకొనడాన్ని ఖండించారు. ఈ సంఘటనలలో 15 మందికి గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది. నేరస్తులను శిక్షించాలని, నిష్పక్షికంగా వ్యవహరించే పోలీసులను ఈ ప్రాంతంలో వుంచాలని, అర్ధరాత్రి తరువాత హోటలును పని చేయనివ్వరాదనికూడా ఆయన సూచించారు.

ప్రశంసిత
పాలిషింగ్ బఫ్
మరియు
ఎమరీ తోలు

ఇండియా అంతటా ఆమోదించబడి విరివిగా వ్యాప్తిలోనికి వాడబడుతున్నవి. మీ పాలిషింగ్ పనికి ఒకసారి వాడి చూడండి.

విక్రేతలు:
పి. ఆర్. కంబ్లే అండ్ బ్రదర్సు
57, గోవర్థన్ నివాస్, ... రోడ్డు, బొంబాయి—2.

S.A.S.

స్టేషనరీ మరియు ప్రింటింగ్ కంట్రోలరు ఆఫీసు, మద్రాసు-1

వేలం నోటీసు

బహిరంగ వేలము

పనికిరాని టైప్‌రైటర్లు, డూప్లికేటర్లు, పనికిరాని ఇతర స్టేషనరీ సామానులు బహిరంగ వేలములో మద్రాసు, ఫస్ట్ లైన్ బీచి, గవర్నమెంటు స్టేషనరీ స్టోర్సువద్ద 24—11—58 ఉ. 12 గం. లకు అమ్మబడును.

సంతకం: ఎస్. కృష్ణస్వామి, స్టేషనరీ అండ్ ప్రింటింగ్ కంట్రోలరు, మద్రాసు—1.

ఆగ్నేయ రైల్వే – టెండర్లు

Sealed tenders are invited for Tender No. CON|COS|28|1|71| GB5|58 for supply of 500 gal's. paint ready mixed red lead non-setting priming as per Specn. IS 102-1950. Tenders will be opened on 26-11-'58 at 12 noon.

టెండరు ఫారములు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ (కన్‌స్ట్రక్షన్ సెక్షన్), గార్డెన్ రీచ్, కలకత్తా —23 నుండి పొందవచ్చును. ఇందుకుగాను కాపీ 1కి రు. 2/—(వాపసు చేయబడదు) బయటి వూళ్ల ఫరములైనచో ఆయా రకు పరాసరి మణియార్డరు ద్వారా పంపిగాని, లోకల్ ఫరములైనచో ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి సదరు పసుదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

ఈ రైల్వే చీఫ్ కాషియరుకు రు. 350/- ధరావతు సొమ్ము డిపాజిటుచేసి, సదరు రశీదు టెండరుతో జతపరచవలెను. లేనిచో టెండర్లు నిరాకరింపబడును. స్టోర్సు కంట్రోలరు వద్ద ఇదివరకే రు. 1,000/— పర్మనెంట్ డిపాజిట్ కట్టిన అప్రూవ్డ్ కంట్రాక్టర్లు ధరావతు సొమ్ము చెల్లింప నవసరం లేదు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు టెండర్లతో సర్వైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేట్ జతపరిచి పంపవలెను.

స్టోర్సు కంట్రోలరు.

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

ప్రసిద్ధమైన మా తివాసీలు మరియు బెడ్‌షీట్లు అమ్మకమునకు ఆర్డర్లు సేకరించుట కొరకు కమీషన్ పద్ధతిపై ఏజంట్లు కావలెను.

KUMARESAN TEXTILES,
P.B. 61, Bhavani P.O.

కావలెను

బొంబాయిలో సుస్థాపితమైన ఒక ఫరంకు అర్హత గల అకౌంటెంటు కావలెను. అనుభవము, అర్హతలు, లోగడ తెచ్చుకొంటున్న జీతములు, ఇప్పుడు కావలసిన జీతము మొదలైన వివరాలతో దరఖాస్తులు స్వదస్తూరిలో దిగువ అడ్రెసుకు పంపండి. బాక్సు నెం. 368, కేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు—2.

ప్రకటన

టెలిగ్రాఫిస్టులు, టెలిఫోన్ ఆపరేటర్లు, పార్ట్ టైం రేడియో సర్వీసింగ్ కోర్సులు ప్రారంభం ప్రాస్పెక్టసుకు 30 న. పై. స్టాంపులు పంపండి.

Royal Telegraph Institute (Recognised by Govt.) Sunkuvar Agraharam St., Madras-2.

అమ్మకము

ఏ ఇసి, డి1, కోస్టా, పి. ఎం. 501, పరికరాలు, రేడియో, అండ్ ట్రాం లాంపులు, ట్యూబులు, ప్లాస్టిక్ వైర్లు, కేసీ షేడ్లు, కాసెట్సు ఫానులు, రాష్మి చోక్సు, యూనివర్సల్ వి. ఐ. ఆర్. డబ్లియు. పి. వైర్లు వగైరాలు టోకుగాను, చిల్లరగాను మా వద్ద దొరకును. వాజిలింగ్ ఎలెక్ట్రికల్స్, 62, పైక్రాఫ్ట్స్ రోడ్డు, ట్రిప్లికేన్, మద్రాసు—5.

ఉబ్బసం

ఉబ్బసం రోగులు గమనించండి: ప్రసిద్ధికెక్కిన ఉబ్బస హిమాలయ మూలిక 26—11—58 పౌర్ణమి నాడు పాలతో చేర్చి సేవించుటవలన, ఉబ్బసము, దొమ్ము పడిసెము, దగ్గు, శ్వాసదిబ్బెడ, కఠినశ్వాస, ఊపిరితిత్తులకు సంబంధించిన రోగములను నివారించును. వెంటనే ఇంగ్లీషులో వ్రాయుండి.

Shri Mahatma Sidh Baba Sewa Ashram, P.O. Chitrakot, U.P.

DENA BANK
DEVKARAN NANJEE BANKING CO. LTD.

హృదయపూర్వకమైన
దీపావళి & ఉగాది
శుభాకాంక్షలు

భవిష్యత్తుకు ఆదా చెయ్యండి

దేనా బ్యాంకు వారి

క్రొత్త సేవింగ్సు స్కీము పడి 2½% చెక్కుల ద్వారా డబ్బు తీసికొనవచ్చును

5 సం. ల కాష్ సర్టిఫికేట్లు పడి 4¼% రు 82·50 పెట్టుబడిచేసి రు. 100 లు పొందండి

సాధారణ బ్యాంకింగు మరియు విదేశ ద్రవ్య మారక వ్యాపారము చేయబడును

ప్రవీణ్ చంద్ర వి. గాంధి
మేనేజింగ్ డైరెక్టరు

ఆంధ్రప్రదేశ్ అంతటను ఉన్న మా ఖాతాదార్ల కెల్లరకును మా హృదయపూర్వక దీపావళి అభినందనలు.



కాయకష్టం చేసే పాటక జనం మొదలు భోగ భాగ్యాలతో తులతూగే భూస్వాముల వరకు ఎల్లరును మా

★ ఇంటర్ లాక్
★ ఈజిప్షన్ &
★ 2/80' మెర్సిరైజ్డ్

బనియన్లు మాత్రమే ధరించ గోరుచున్నారు.

ఛాంపియన్ నిట్టింగ్ కంపెనీ,
తిరుప్పూర్.

స్టాకిస్టులు: మెసర్సు అమ్మిన గురువుమూర్తి అండ్ సన్స్, విజయవాడ-1; మోహన్‌లాల్ గోకుల్‌దాస్ అండ్ కో., సికింద్రాబాద్, దక్కన్; నాటుకాల కృష్ణయ్య చెట్టి అండ్ సన్స్, చిత్తూరు; శ్రీ యం. చంపాలాల్ మెహతా, బళ్లారి; మెసర్సు రాజా స్టోర్సు, కాకినాడ; ఘట్టా వెంకటపతి శ్రేష్ఠి అండ్ సన్స్, కడప.

ఐక్య ఆంధ్ర ప్రదేశ్ సాధించినందుకు ఆంధ్రులను అభినందిస్తూ బలవత్తరమైన ఐక్యజాతిని నిర్మించడంలో వారి కృషి జయప్రదమగు గాక యని కోరుతున్నాము.

మా మనఃపూర్వకమైన
దీపావళి అభినందనలు
అందజేస్తున్నాము.

★ దిల్‌కుష్ రిఫైండ్ ఆయిల్
★ ప్రకాశ్ వనస్పతి
★ ఏరోప్లేన్ బ్రాండ్ సోజీ మైదా మరియు పిండి

వగైరాలకు మమ్ము సంప్రదించండి

రాజా వెజిటబల్ ఆయిల్స్ కంపెనీ,
(దిల్‌కుష్ భవనము)

పంచదార, బియ్యం, ధాన్యాలు,
పప్పు ధాన్యాల టోకు వర్తకులు

పోస్టుబాక్సు నెం. 664 పాత తరుగుపేట,
టెలిఫోన్: 3609 3608 (రెసిడెన్సు)
బెంగుళూరు—2.
Tel: DILKUSH.

బ్రాంచీలు:
కొత్త తరుగుపేట, బెంగుళూరు-2. ఫోన్: 3611
సంతపేట, మైసూరు. ఫోన్: 433
కమర్షియల్ వీధి. బెంగుళూరు (కంటోన్మెంటు) ఫోన్: 5556



అధికారం పొందిన హెచ్. ఎం. వి. డీలరు వద్ద కొనండి.
గిరి అండ్ కో., మెయిన్ బజార్, కాకినాడ.

ప్రాచీన సంస్కృతి వైభవ పునరుద్ధరణ

'గురుకులాలు' బాధ్యత వహించాలని మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ ప్రబోధం

రాజమండ్రిలో 'నవభారతి' ఆడిటోరియంప్రారంభోత్సవం

(మన విలేకరి)

రాజమహేంద్రవరం, నవంబర్ 7—''ఆరువేల సంవత్సరాల క్రితం మన దేశంలోని మహెంజొదారో, హరప్పాలలో విశిష్ట నాగరికత వున్నట్లు మనకు తెలుస్తోంది. అయితే ఆ నాగరికత యీనాడు ఏమైంది ? తరచి చూస్తే సత్యాన్వేషణ, సత్య ప్రియత్వం, క్రమశిక్షణ మనలో లోపించడమే మనం వెనకపడడానికి కారణమని తోస్తుంది. ఇప్పుడు మరల పూర్వపు ఔన్నత్య సాధనకు మన దేశంలో కొంత కృషి జరుగుతూండడం సంతోషకరం. గురుకులాల వంటి సంస్థలపై యీ విషయంలో విశేష బాధ్యత వున్నది'' అని, కేంద్ర ప్రభుత్వంసాంస్కృతిక శాఖా మంత్రి ప్రొఫెసర్ హుమయూన్‌కబీర్ గత 4 వ తేదీని రాజమండ్రి నవభారతిగురుకులంవారి ఆడిటోరియంప్రారంభోత్సవం చేస్తూ ఉద్ఘాటించారు.

ఈ ఉత్సవానికి పుర ప్రముఖులే కాక పెక్కుమంది యితర ప్రాంతాల వారు కూడా వచ్చారు. సభకు శాసన సభ్యులు శ్రీ ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్‌గారు అధ్యక్షత వహించారు. గురుకులం కరస్పాండెంటు శ్రీ తన్నీరు బుల్లెయ్యగారు హరిశ్చంద్రప్రసాద్‌గారికి, శ్రీ మాదిరెడ్డి చలపతిరావుగారు ప్రొఫెసర్ హుమయూన్‌కబీర్ గారికీ స్వాగతపత్రాలు సమర్పించారు. తూర్పుగోదావరిజిల్లా ఫిజికల్ ఎడ్యుకేషన్ సంస్థ తరపున శ్రీకొట్టి నరసింహారావుగారు కూడా మంత్రికి సన్మానపత్రం సమర్పించారు. శ్రీ పులుగుర్త రామారావుగారు, మరికొందరు పండితులు పద్యాలు చదివారు.

అనంతరం శ్రీ బుల్లెయ్యగారు నివేదికను అందజేస్తూ యీ ఆడిటోరియంకు 56 వేల రూపాయలు ఖర్చు అయినదనీ, దీని నిర్మాణానికి తమ గురుకులవిద్యార్థులంతా శ్రమదానం చేశారనీ చెప్పారు. ఈ ఆడిటోరియంకు కేంద్రప్రభుత్వం 35 వేలు మంజూరు చేసిందన్నారు. తర్వాత ఈరోజునే హరిశ్చంద్రప్రసాద్‌గారిచే శంకుస్థాపన జరపబడిన శ్రీపెండ్యాల రంగారావు మెమోరియల్ హాస్టల్‌ను గురించి బుల్లెయ్యగారు ప్రస్తావిస్తూ యిందుకు లక్షా 92 వేల రూపాయలు ఖర్చు కాగలదనీ, కేంద్ర ప్రభుత్వం వారు లక్షా యాభై వేల రూపాయలు అప్పుగా యిస్తున్నారనీ చెప్పి మొత్తంమీద ఆడిటోరియంకు, హాస్టల్‌కూ కలిపి 80 వేలు లోటు వస్తున్నదనీ, దీనికి ఉదారుల సహాయం కావాలనీ అన్నారు.

శ్రీయుతులు కుందూరు ఈశ్వరదత్, పి. వి. రాజమన్నార్, యస్. బి. పి. పట్టాభిరామారావుగార్లు, మరికొందరు పంపిన సందేశాలను బుల్లెయ్యగారు చదివిన తర్వాత అధ్యక్షులు హరిశ్చంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ మన ప్రాంతంలో యిటువంటి గురుకుల విద్యా సంస్థలు చాలా తక్కువనీ యీ నవభారతి గురుకులమే ప్రధానమైనదిగా కన్పిస్తున్నదనీ యింకా యిటువంటి సంస్థలు అనేకం నెలకొల్పి విద్యార్థుల్ని ఉత్తమ పౌరులుగానూ, దేశ నాయకులుగానూ తీర్చి దిద్దవలసిన అవసర మున్నదనీ అన్నారు. నేడు విద్యాస్థాయి చాలా దిగజారిపోతున్నదనీ, డిగ్రీలు పొందినవారు సహితం సరిగా దరఖాస్తు కైనా వ్రాయలేక పోతున్నారనీ, ఈ విచారకర పరిస్థితులను తొలగించడానికి తీవ్ర కృషి సాగాలని చెపుతూ తమ బావఅయిన కీ. శే. రంగారావుగారి పేరిట నిర్మింపబడే హాస్టల్‌కు తాము కూడా తృణమో పణమో సహాయం చేయగలమని వాగ్దానం చేశారు.

తర్వాత గురుకులం ఆర్టిస్టు శ్రీ ఆర్. వెంకట్రావుగారు తాము చిత్రించిన 'మెన్ అండ్ రివర్స్' చిత్రాన్ని హుమయూన్‌కబీర్ గారికీ, బుద్ధుని చిత్రాన్ని హరిశ్చంద్రప్రసాద్ గారికీ బహూకరించారు:

మంత్రి శ్రీహుమయూన్ కబీర్ తమ ప్రసంగంలో ఇంకా యిలా అన్నారు.

''ఇండియాలో ప్రకృతి సంపదలు విశేషంగా వున్నప్పటికీ మనం పేద స్థితిలోనే వున్నాము. జపాన్ ఎంత చిన్న దేశమైనా, ప్రకృతి సంపదలు తక్కువైనా వారు అమితంగా కష్టపడి తమ దేశాన్ని అభివృద్ధి చేసుకొన్నారు. ముఖ్యంగా దేశాభ్యుదయం కోసం నిరక్షరాస్యతను నిర్మూలించడానికి విద్యావంతు లంతా కృషి చెయ్యాలి. మనకు స్వరాజ్యం సిద్ధించిన తర్వాత యీ పది సంవత్సరాలలోను సుమారు కోటి మందికి విద్య నేర్పే ఏర్పాట్లు జరిగినా, యింకా కోట్లాది బాల బాలికలు నిరక్షరాస్యులుగా వున్నారు. మరొకసంగ తేమంటే, నేడు మనం క్లిష్ట పరిస్థితులతో కూడిన ప్రపంచంలో వున్నందున ప్రతి విషయంతోనూ పరిచయం మేర్పరచుకుని, అన్నిటినీ అవగాహన చేసుకోవాల్సిన అగత్యమున్నది. పోతే, వీటన్నిటితోబాటు క్రమ శిక్షణ, ఉత్తమ శీలం అలవర్చుకోవాలి.

''ప్రాంతీయ సంకుచిత దృష్టిని విడనాడడం, పని వృత్తి గౌరవ ప్రదమైనదని గ్రహించడం కూడా అవసరం. కనుక యిటువంటిఉత్తములుగా విద్యార్థులను రూపొందించడానికి యీ గురుకులం వంటి సంస్థల ఆవశ్యకత ఎంతైనా వున్నది. ఆదర్శ మార్గంలో యీ సంస్థను నిర్వహిస్తున్న శ్రీబుల్లెయ్యగారికీ, తదితరులకూ నా అభినందనలు తెలుపుతున్నాను.''

గురుకులం ప్రధానోపాధ్యాయులు శ్రీ కొట్టి నరసింహారావుగారి వందనాలతో సభ ముగిసిన తర్వాత వినోద ప్రదర్శనలు జరిగాయి. కో-ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ కె. సత్యనారాయణ చౌదరిగారు మంత్రి ప్రసంగాన్ని అనువదించారు.

విద్యా మంత్రి నవీన మేతంగా రాజమండ్రి వచ్చి పెక్కు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

మొట్టమొదట శ్రీ కబీర్ శ్రీ దామెర్ల రామారావు ఆర్టు గ్యాలరీని సందర్శించగా, ఆచార్య దామెర్ల వెంకట్రావుగారు వివిధ కళా ఖండాలను చూపించారు. ఈ సందర్భంలో ఆయన మంత్రి గారి కొక మెమోరాండం సమర్పిస్తూ, దీనిని వివిధ సంస్థలకు ప్రాతినిధ్యం వహించే సెంట్రల్ ఆర్టు గ్యాలరీగానూ, సెంట్రల్ స్కూలుగానూ అభివృద్ధి చేయాలన్నది తమ ఆశయమనీ, అందువల్ల దీని నిర్వహణకు లలిత కళా అకాడెమీ ప్రతి సంవత్సరం గ్రాంటు యిచ్చే ఏర్పాటు జరిపించాలనీ, కాంపౌండు గోడ నిర్మాణానికి, స్కూలు గదుల నిర్మాణానికీ కలిపి 15 వేల రూపాయలు యిప్పించాలనీ కోరారు.

అనంతరం శ్రీ హుమయూన్ కబీర్ గౌతమీ విద్యా పీఠాన్ని దర్శించారు. అక్కడ శ్రీ అవసరాల రామారావు (యం. యల్. సి.) గారి అధ్యక్షతను జరిగిన సభలో ఆ సంస్థ కార్యదర్శి శ్రీ కె. జె. గోపాలరావుగారు మెమోరాండం అందజేస్తూ ఈ విద్యా పీఠం కేంద్ర ప్రభుత్వంచే గుర్తించబడిందనీ, శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్‌గారు కూడా ఒకప్పు డిందులో సభ్యులనీ తెలిపి, ఈ సంస్థ అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహాన్ని అర్థించారు. మంత్రి మాట్లాడుతూ, మన పూర్వపు సంస్కృతినీ, వారసత్వాన్నీ పునరుద్ధరించడానికి యిటువంటి సంస్థలు చాలా అవసర మన్నారు.

ఇంతకుముందే విక్రమ హాలులో ''ఆంధ్ర సింహ'' మాదిరెడ్డి చెన్న కేశవరావు, కామినేని ఈశ్వరరావు, 'హెర్క్యులస్'' అర్జ జనార్దనరావుగార్ల సన్మాన సభలో మంత్రి పాల్గొన్నారు. గురుకులం స్థాపకులు శ్రీ తన్నీరు బుల్లెయ్యగారీ సభకధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘం తరఫున సన్మానితులకు శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారు సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీ చెన్నకేశవరావు, శ్రీ ఈశ్వరరావు, శ్రీ జనార్దనరావుగార్లకు సువర్ణ పతకాలను చేయించి యిచ్చిన శ్రీ రవణం శ్రీరాములుగారు మాట్లాడుతూ, యిటువంటివాటికి ప్రభుత్వ సహాయ మున్నట్లయితే మరింత ఉత్సాహంతో వారు ముందంజవేస్తారనీ, యితరులు కూడా ఆకర్షింపబడతారనీ అన్నారు. కామినేని ఈశ్వరరావు, అర్జ జనార్దనరావుగార్ల బలప్రదర్శనం కూడా జరిగింది. ఈ ప్రదర్శన ప్రేక్షకులను అమితంగా ఆకర్షించింది. మంత్రి కబీర్‌గారు సన్మానితులకు సువర్ణ పతకాలను బహూకరిస్తూ, ఆరోగ్యం నిజానికి నేరమనీ, శరీరాభివృద్ధి మేధాశక్తి పెంపొందడానికీ, మనోవికాసం కలగడానికీ పునాది వంటిదనీ చెపుతూ, ఎక్కడల వున్నట్లయితే యిటువంటి ఆంధ్ర సింహులూ, మిస్టర్ ఆసియాలూ, మిస్టర్ హెర్క్యులస్‌లూ యింకా ఎంతోమంది తయారు కావచ్చుననీ అన్నారు.

పొట్టి శ్రీరాములు జనతా కాలేజి ప్రారంభోత్సవం

ఈ సభ ముగిసిన పిమ్మట రూరల్ యూనివర్సిటీ అసోసియేషన్‌చే ప్రారంభించబడిన పొట్టి శ్రీరాములు జనతా కాలేజీకి మంత్రి ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీయుతులు మాదిన నరసన్న, దామెర్ల వెంకట్రావు, తన్నీరు బుల్లెయ్యగార్ల కృషితో ఇది ప్రారంభించబడింది. శ్రీ దామెర్ల, వెంకట్రావుగారు, మంత్రి కొక మెమోరాండం అందజేస్తూ, యిపుడు ఉన్నత విద్య అంతా పట్టణాలలోనే వుంటున్నదనీ, గ్రామసీమలకు విజ్ఞానాన్ని ప్రాకించి విద్యార్థుల్ని ఉత్తమ పౌరులుగా రూపొందించే ఆశయంతో యిది నెలకొల్పబడుతున్న దన్నారు. పల్లెలకు సేవచేసే యీ కాలేజీ ప్రారంభించబడుతున్నందుకు శ్రీ కబీర్‌గారు తమ సంతోషాన్ని ప్రకటించారు.తర్వాత విక్రమ హాలులోనే ఏర్పాటు చెయ్యబడిన శ్రీ నేదునూరి గంగాధరంగారి అముద్రిత జానపద వాఙ్మయ ప్రదర్శనను కూడా మంత్రి సందర్శించి, యిటువంటి అమోఘమైన భాషాసేవ చేస్తున్న శ్రీ గంగాధరంగారి కృషిని ప్రశంసించారు.

తర్వాత కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో ఏర్పాటైన సహకార సప్తాహ సభకు మంత్రి హాజరయ్యారు. కర్నల్ డి. యస్. రాజు (యం. పి. గారి సభ కధ్యక్షత వహించారు. పెక్కు సంస్థలవారు మంత్రిని పూలమాలలతో అలంకరించారు.

ఆంధ్రా స్టేట్ కో-ఆపరేటివ్ యూనియన్ తరపున శ్రీ చింతలూరి హనుమంతరావుగారు, రాజమండ్రి సహకారవాదుల తరపున శ్రీ టి.వీరాస్వామిగారు, ఆంధ్రప్రదేశ్ హోమియో వైద్య సంఘం తరపున డాక్టర్ పి. దీక్షితులుగారు, ఆంధ్రరాష్ట్ర ఫుట్‌బాల్ సంస్థ తరపున శ్రీ యస్. భాస్కరరావుగారు మంత్రికి మెమొరాండంలు అందజేశారు.

శ్రీ హుమయూన్ కబీర్‌గారు ప్రసంగిస్తూ, సహకారోద్యమానికి నిజాయితీ,సాంఘిక మిత్రత్వం పునాదులనీ, డెన్మార్క్ చిన్న దేశమైనా పటిష్ఠమైన సహకారోద్యమం మూలంగా విశేషాభ్యున్నతిని సాధించిందనీ చెప్పారు. సూనవాభ్యుదయానికి గాని, దేశాభ్యుదయానికి గాని సహకారమే మూలాధారమని చెపుతూ ఫుట్‌బాల్ సంస్థవారు కోరిన స్టేడియం, హోమియో అసోసియేషన్‌వారు కోరిన కోరికలు మొదలైనవన్నీ కూడా ఏర్పరస్పర సహకారంవల్ల నెరవేరగల వన్నారు.

కార్మిక నాయకునికి కత్తిపోట్లు

క్విలన్, నవంబర్ 7—రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ ఆధ్వర్యాన వున్న స్థానిక మునిసిపల్ కార్మికుల యూనియన్ కార్యదర్శి శ్రీ పి. జాన్‌ను ఎవరో కత్తితో పొడవగా మూడు గాయాలు తగిలినందున ఆయన ఆసుపత్రిలో చేర్చబడినాడు.

హైదరాబాద్, నవంబర్ 7—సికింద్రాబాద్ కంటోన్‌మెంటు బోర్డువారు,అను హద్దులలోని 2 గ్రామాలలోను, సివిల్ ప్రాంతాలలోను ఆరోగ్య సౌకర్యాలను 1959—60 సంవత్సరంలో మెరుగుపరచడానికి ఉద్దేశించిన పథకాన్ని ఆమోదించారు.

ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి జన్మదినోత్సవం

ఢిల్లీలో ఆంధ్ర సంఘం యాజమాన్యాన నిర్వహణ

ఢిల్లీ, నవంబర్ 6—ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి 94వ జన్మదినోత్సవం ఢిల్లీలో ఆంధ్ర సంఘం 2వ తేదీ సాయంకాలం ఘనంగా జరిపింది. కేరళ రాష్ట్ర గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారి సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ కృష్ణమూర్తి శాస్త్రిగారి పాండిత్య ప్రతిభా విశేషాలను గురించి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు ప్రసంగించారు ఆంధ్ర సంఘం తరఫున శ్రీ ఆచంట సన్మాన పత్రం చదివారు. శ్రీ లవధాని, శ్రీ సీతాపతిగార్లు తాము చెళ్లపిళ్లవారిని సాహిత్య సేవను గురించి వ్రాసిన పంచరత్నములను చదివిన పిమ్మట శ్రీ పి. యస్. శాస్త్రి, శ్రీ కపిల కాశీపతి, శ్రీ కొండాలి లక్ష్మీ నరసయ్యగార్లు శ్రీ శాస్త్రిగారి ఆంధ్ర, సంస్కృత భాషా పాండిత్య ప్రతిభను గురించి చెప్పారు.

సభ తరఫున శ్రీ బచ్చు జగన్నాథదాసుగారు ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి శాస్త్రిగారు దుశ్శాలువతో సత్కరించారు. తరువాత శ్రీ కృష్ణమూర్తి శాస్త్రిగారు ఉచిత రీతిని సమాధానమిస్తూ తెలుగు, సంస్కృత సాహితీ రంగాలలో తాము చేసిన కృషిని వివరించారు. తమిప్పుడు 33 సంవత్సరాలేనని చమత్కరించారు. షష్టిపూర్తి చేసుకొన్న తరువాత మున్నుది నాలుగవ సంవత్సరంలో పడిన యువకుడ నన్నారు. ఆయన కష్టరాభ్యాసం చేసిన రెండు సంవత్సరాలకు గాని అక్షరములు పూర్తిగా రాలేదట ! తమ పదహారవయేట తెలుగు కవిత చెప్పటం ప్రారంభించామనీ, తమ జీవితంలో పూర్వీకులు సంపాదించిన ఆస్తిని అమ్మివేసి,లక్షలు ఖర్చుపెట్టి మూడు ముద్రాక్షరశాలలు, అయిదు పత్రికలు నడిపామనీ, తెలుగులో దినపత్రిక మొదటగా ప్రారంభించింది తామేననీ, తాము 'వేణీసంహారం' తప్ప మరే గ్రంథం అనువాదం చేయలేదనీ, మిగితా రెండువందల పైచిలుకు రచనలన్నీ స్వతంత్రంగా చేసినవేననీ, వాటిలో సుమారు నలుబది నాటకా లున్నాయనీ చెబుతూ, 'బొబ్బిలి యుద్ధం' నాటకంలోని కొన్ని పద్యాలను చదివి వినిపించారు.

ఆయన దాదాపు గంటసేపైగా అసర్గళంగా మాట్లాడుతూ వుంటే, గత డెబ్బది సంవత్సరాల తెలుగు సాహిత్య చరిత్ర సభికుల కళ్లముందు పెట్టినట్లయినది. ఈ జన్మదినోత్సవం జరుపడానికి బెజవాడ పౌరులాహ్వానించారు కాని, ధర్మరాజు న్యాయం పరిపాలించిన రాజ్యానికి ముఖ్యపట్టణమైన యీ 'హస్తినాపురం' (ఢిల్లీ)లో తా మీ జన్మదినోత్సవాన్ని జరుపుకోవటకు నిశ్చయించామనీ, ఆంధ్ర సంఘంవారు చేసిన సన్మానానికి తాము కృతజ్ఞులమని తెలిపారు. ఈ వయస్సులో కూడ వారమునకొక ఉద్గ్రంథమును వ్రాసి యివ్వగలనని ఆయన ఘంటాపథంగా చెప్పినపుడు సభికులు కరతాళధ్వనులు ఎన్నుముట్టేరవి. ఆ తరువాత మురళీ వాయించిన అంధుడు బలరామశర్మ, భక్తిగీతాలను పాడి సభికులను భక్తి సముద్రంలో నోలలాడించిరి శ్రీ కె. బాలకృష్ణారావు, శ్రీమతి రమాదేవి దంపతులకు ఆంధ్ర సంఘం తరఫున శ్రీ కృష్ణమూర్తిశాస్త్రిగారు ఫలపుష్ప తాంబూలములనందజేసి ఆశీర్వదించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఈ కార్యక్రమం నేర్పాటుచేసినందులకు ఆంధ్ర సంఘం తరఫున శ్రీ బచ్చు జగన్నాథ దాసుగారు వారికి, సభాసదులకు, శ్రీ బూర్గుల రామకృష్ణ రావుగారికి, శ్రీ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారికివందన సమర్పణ గావించారు. ఈ తరుణంలో సభికుల కెల్లరకు ఆంధ్ర సంఘంవారు తాంబూలాలు యిచ్చారు.

రాజమండ్రి సభలో జోహార్లు

రాజమహేంద్రవరం, నవంబర్ 4—ఆంధ్ర ఆస్థాన కవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి 93వ జన్మ దినోత్సవం 2వ తేదీన రాజమండ్రిలో వైభవోపేతంగా జరిగింది. ఉదయం ఊరేగింపు తర్వాత శ్రీ రామేన ఆదినారాయణ దంపతులు మునిసిపల్ ఆవరణలోని శాస్త్రిగారి శిలా విగ్రహానికి పూజ చేశారు.

అక్కడే శ్రీ కె. ఎ. రత్నంగారి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీ కృష్ణమూర్తి శాస్త్రిగారి ప్రతిభను కొనియాడుతూ శ్రీయుతులు పొంకొడేటి రామలింగేశ్వరరావు, అవసరాల కామరాజు, బుగ్గా పాపయ్య శాస్త్రి, రామేన ఆదినారాయణగార్లు మాట్లాడారు.

సాయంత్రం టౌన్ హాలులో శ్రీ సిడదర్తి కృష్ణమూర్తి శాస్త్రిగారి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీయుతులు పురాణపండ రామమూర్తి, ముట్నూరి సోమసుందరం, కె. నారాయణ మూర్తి, ఎ. సుబ్రహ్మణ్యశాస్త్రి, సత్యవోలు అప్పారావు ప్రభృతులు శాస్త్రిగారి రచనా శక్తిని ప్రస్తుతించారు. శాస్త్రిగారిపై తాము వ్రాసిన పద్యాలను శ్రీ ఏనుగ తమ్మిరాజు, శ్రీ చిల్లా రాధాకృష్ణమూర్తి, శ్రీ యిన్నం వీరాజు, శ్రీ పి. వి. రామమూర్తిగార్లు చదివారు.

సభానంతరం శ్రీ మంచిరాజు సత్యనారాయణ మూర్తిగారి గానసభ జరిగింది. శ్రీ ఏలూరి సత్యనారాయణగారు ఎయిరోర్, శ్రీ ధర్మాల రామమూర్తిగారు ఫిడిలుగం [illegible] వారు. లద్దుంటి వెంకటేశ్వరరావుగారి సంగీతంలో కార్యక్రమం ముగిసింది.

భీమవరంలో సహకార సప్తాహం

భీమవరం నవంబర్ 2— అఖిల భారత సహకార సప్తాహ మహోత్సవం నిన్న యిచ్చట కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఆఫీసు భవనంలో శ్రీ కె. వెంకట్రామయ్య (భీమవరం కో-ఆపరేటివ్ సబ్డిప్యూటి రిజిస్ట్రార్) గారి అధ్యక్షతను ప్రారంభించబడింది.

సహకార వారోత్సవం శ్రీ వెంకట్రామయ్యగారు ఎదుటివారికి కో-ఆపరేటివ్ సంస్థల వలన రైతులు కూలీలకు జరుగుతున్న సదుపాయములు వివరించారు. అనంతరం భీమవరం మార్కెటింగ్ సొసైటీ ప్రెసిడెంట్ శ్రీ నేదేటి వెంకట సోమరాజు, శ్రీ గిద్దె వెంకటరత్నం, సబ్డిప్యూటి రిజిస్ట్రార్, శ్రీ హెచ్. వి. ఉమ్మ కో-ఆపరేటివ్ సంస్థలను గురించి చెప్పారు. ఈ తాలూకాలోని సహకార కార్యకర్తలు, రైతులంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొని సభ జయప్రదం గావించారు.

హైదరాబాద్, గుంటూరు, బెజవాడ,రాజమండ్రి, నెల్లూరు, మద్రాసు, బెంగుళూరు, మైసూరు, పిలుపు.

పేరు పొందిన వైద్యులు బిరుదు పొందిన కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ గారిని సంప్రదించండి.

హైదరాబాద్: ప్రతినెల 10 తేది సా. 4 గం. నుంచి 7—30వరకు మరియు 27 తేదీ (సా 4 నుంచి 7—30 గం. వరకు, 28 తేదీ ఉ 7-30 గం. నుంచి మ. 12—30 గం. వరకు తాజ్ మహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్డు, ఫోన్ 5591.

గుంటూరు: ప్రతినెల 11 తేదీ ఉ. 9 గం. నుంచి సా 6 గం. వరకు ఉడిపి శ్రీ కృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు, ఫోన్: 181.

బెజవాడ: ప్రతినెల 12 తేదీ (ఉ. 7—30 గం. నుంచి మ. 12-30 వరకు, సా. 4 నుంచి సా. 6 గం. వరకు వెల్‌కమ్ హోటల్, సువాతి బిల్డింగ్సు, గాంధీనగర్, ఫోన్: 286.

రాజమండ్రి: ప్రతినెల 13 తేదీ (ఉ. 7—30 గం. నుంచి సా. 3 గం. వరకు) శాంతినివాస్, ఫోన్: 22—ఏ.

నెల్లూరు: ప్రతినెల 14 తేదీ (ఉ. 7-30 గం. నుంచి మ. 12—30 గం. వరకు) అజంతా హోటల్, ట్రంక్‌రోడ్, ఫోన్: 100.

మద్రాసు: ప్రతినెల 14 తేదీ (సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు), 15 తేదీ (ఉ. 7—30 గం. నుంచి మ. 12—30 గం. వరకు సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు) 26 తేదీ సా. 4 గం. నుంచి 7—30 వరకు) మరియు 27 తేదీ (ఉ. 7—30 నుంచి 11 గం. వరకు) ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్, మైలాపూర్. ఫోన్: 86461.

బెంగుళూరు: ప్రతినెల 16 తేదీ (ఉ. 7—30 గం. నుంచి మ. 12—30, సా. 4 గం. నుంచి 7-30 గం. వరకు) మరియు 25 తేదీ (సా. 3 గం. నుంచి 7—30 వరకు) మరియు 26 తేదీ (ఉ. 7-30 నుంచి మ. 12—30 గం. వరకు) మద్రాసు వుడ్‌లాండ్సు హోటల్, 5, సంపంగి టాంకు రోడ్డు,ఫోన్: 2161.

మైసూరు: ప్రతినెల 17 తేదీ (ఉ. 7—30 గం. నుంచి 12—30 వరకు, సా. 4 గం. నుంచి 7—30 వరకు) ఇంద్రాభవన్ హోటల్, ధన్వన్త్రి రోడ్డు, ఫోన్: 590.

వీరు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

పై షెడ్యూలు గమనించి, ఇంకా దిగువ జబ్బులకు ఆరితేరిన వారి సలహా పొందండి.

నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, రక్తం విషమెక్కుట, అతిమూత్ర వ్యాధి, మూలవ్యాధి, పిమ్మెలు, బోదకాలు, మూర్ఛ, ఉబ్బసం, బొల్లి.

NAVRATNA KALPA PHARMACY,
Jullundur City (India)

N-9

అన్ని సుగంధ ద్రవ్యములకు మూలమైనది

మైసూరు చందన నూనె

పరిశుభ్రతకు గవర్నమెంటుచే పూచీ యివ్వబడింది

మైసూరు గవర్నమెంటు సీలుతోను, లేబిల్‌తోను ఉన్న ఒరిజనల్ కంటెయినర్లు మాత్రమే కొనేట్లు రూఢిపరచుకొనండి

గవర్నమెంటు శాండల్‌వుడ్ ఆయిల్ ఫ్యాక్టరీ, మైసూరు.

దయచేసి ఈ ప్రకటనను కత్తిరించి, తరువాత గమనింపుకొరకు ఉంచుకొనండి.

మీ పట్టాలను గురించి బాగా శ్రద్ధ వహింపనివ్వండి

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ తమ పట్టా-గమనింపు శాఖను బాగా బలపరచి వుంది. తమ పట్టాదారుల గురించి తగిన శ్రద్ధ వహించు కొరకు ఎప్పటికంటె ఉత్తమ పై విచారణ యేర్పాట్లు చేసియున్నది.

కార్పొరేషన్ మీ ప్రయోజనాల్ని రక్షింపవలసినచో, పట్టాదారులుగా వున్న మీ సహాయం అత్యవసరం....ఈ క్రింది నియమాల్ని పాటించడం ద్వారా వారికి మీరెంతో సాయపడగలరు.

మీ పట్టాగురించి పత్రవ్యవహారం జరుపు సందర్భంలో లేదా మీ ప్రీమియములను చెల్లించునప్పుడు

- మీ పట్టా నెంబరు తెలియపరచండి.
- ఎల్.ఐ.సి. ఆఫీసు పేరు లేదా మీకు పట్టా జారీ చేసిన భీమా కంపెనీ పేరు పేర్కొనండి.

మీ ప్రీమియములను తప్పనిసరిగా చెల్లించవలసిన చోటు

- ఎల్.ఐ.సి. వారే మీకు పట్టా జారీ చేసియున్నట్లైతే, మీ ప్రీమియములను యెప్పటివలె పుచ్చుకొను ఎల్.ఐ.సి. బ్రాంచి ఆఫీసుకు
- లేదా రాష్ట్రీకరణానికి ముందు మీకు పట్టా జారీ చేసిన భీమా కంపెనీ యొక్క బ్రాంచి యూనిట్టుకు

మీ ప్రీమియములను అధికారం పొందిన బ్యాంకుద్వారా చెల్లించునప్పుడు, ఈ క్రింది విషయాల్ని మరవకండి:

- మీ పట్టా నెంబరు
- చెల్లింపు విధానము
- మీకు పట్టా జారీచేసిన కంపెనీ లేక ఎల్.ఐ.సి. ఆఫీసు పేరు.

ఆలస్యమేమవుతుంది

- ప్రీమియములను పై పేర్కొన్న చోటలో తప్ప మరెచ్చట చెల్లించినా, రసీదుల రవాణాలో—
- మీ పట్టా నెంబరు, మరితర వివరాలు తెలియపరచని యెడల, మీకు ఐదుల వ్రాయడంతో, మీ పత్ర వ్యవహార విషయాల్ని గమనించడంతో.

మీ సహకార సహాయాల్ని కార్పొరేషన్ ఎంతో మెచ్చుకుంటుంది. తద్వారా మీ పట్టాను గురించి యెక్కువ శ్రద్ధ వహించటానికి అవకాశం కలుగుతుంది.

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రవి కాంట్రెక్ట్సు వారి దీపావళి శుభాకాంక్షలు!
రవి గ్లిసరిన్ సోప్: మీ అందమును, ఒళ్ళునున్నును కాపాడును. అన్ని కాలములలో వాడదగినది.
రవి వెజిటబుల్ హెరాయిల్: మీ కేశములను ఎదిగిన పెంపొందించును.
రవి స్నో: మీ ముఖ విలాసమును అభివృద్ధి చేయును. సోలేజెంట్లు:
ది న్యూ సార్ అండ్ కో.,
తండియార్పేట, మద్రాసు–21

SF SUBBIAH PUMPS



సుబ్బయ్య పంపులు
జాతీయ ఆహారరంగంలో ప్రథమ శ్రేణికి చెందినవి 'ఎస్ ఎఫ్' పంపులు ఇండ్లలోను, తోటలలోను, ఫ్యాక్టరీలలోను, పొలాలలోను నీళ్లు పంపుచేయడానికి శ్రేష్ఠమైనవి.

'ఎస్. ఎఫ్.' పంపులు
- చాలకాలం మనును
- చౌక
- సాఫీగా పనిచేయును

5 హా. ప. 'ఎస్. ఎఫ్.' మోటారు గ్యారంటీ. రెడీ స్టాక్‌నుండి రు. 500 లభించును

PHONE: 535 SUBBIAH FOUNDRY GRAMS: FOUNDRY
PAPPANAICKENPALAYAM, COIMBATORE.

దీపావళి శుభ సమయంలో

L. R. AUTOMOBILES

Authorised Leyland Sub-dealer
Anicut Road—— Nellore

సమర్పించు శుభాకాంక్షలు

L. R. AUTOMOBILES

Authorised Leyland Sub-dealers
&
Distributors for Western Batteries
FOR

నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపూరు.

తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందుటకు
ప్రసిద్ధమైన ఒరిజినల్



11 & 14 HP.
రస్టన్

రస్టన్ ఆయిల్ ఇంజన్లు & స్పేరు పార్టులు
హెచ్చు ఆట దిగుబడి ఇచ్చు
క్రాన్‌ఫెస్ పుల్లీలుగల భీమభల్ హల్లర్లు వాడండి



No. 4, 8 & 2
భీమభల్

వివరములకు:—
గ్రీవ్స్ కాటన్ & కంపెనీ, లిమిటెడ్ వారి
అప్రూవుడు డీలర్లు
మా స్టాకునుండి సప్లయి చేయబడును.
(తూర్పు, పశ్చిమగోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు)

దీ అగ్రికల్చరల్ అండ్ యిండస్ట్రియల్ ఇంజనీరింగు కో
ఫోను: 176 మిల్లు స్టోర్సు, మెయిన్ రోడ్డు, కాకినాడ టెలిగ్రాం: "MILLSTORES"

మీ కందరికి ఆనందమయమైన దీపావళి శుభోదర్కమైన
నూతన సంవత్సరము కోరుతున్నాము

1893 GENUINE UNIQUE SERVICE

వీ కంసీ జూయలర్స్

స్థాపితము: 1893
ఎన్. ఎస్. సి. బోస్ రోడ్డు, మద్రాసు-1

ఎయిర్ కండిషన్ చేయబడిన థియేటరు, మెత్తల పర్నీచరు, పచ్చని మొక్కలు,
త్వరలో మా ఎయిర్ కండిషన్ షోరూములకు చేర్చబడును.

మా ఖాతాదార్లకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు దీపావళి శుభాకాంక్షలు.
30 సంవత్సరాలుగా ఇనుప పెట్టెలు, ఉక్కు బీరువాలు, క్యాషు బాక్సులు మొదలైన వాని తయారీలో ప్రసిద్ధి పొందిన సంస్థ. అనేక యోగ్యతా పత్రికలు పొందినవి



నాణ్యమైన సరుకు, మన్నికైన వస్తువులు,
సరసమైన ధరలు
పేరు ప్రతిష్ఠలు లేని కంపెనీల సరుకు కొని నష్టపోకండి!
స్కీములు, లాటరీల పేరుతో మోసపోకండి!

లల్లూరాం అండ్ కంపెనీ,
(స్థాపితము. 1928)

హెడ్డాఫీసు: పెంగలేటివారి వీధి, విజయవాడ-1
బ్రాంచి: 2/156 బ్రాడ్వే, మద్రాసు-1

మీ ఆరోగ్య సౌభాగ్యాలకి...
ప్రతి యింటిలో ప్రతి వంటలో
రుచికరమైన ... ఆరోగ్యకరమైన
వాడ వలసిన వనస్పతి
TGL DOUBLE REFINED EDIBLE OIL
విజయవాడ, కాకినాడ, కడప, అనంతపురం.
టి. జి. లక్ష్మయ్య శెట్టి & సన్సు, ఆదోని.
NVKR-Advtg

ఖర్చులలో పొదుపుద్వారా ప్రణాళిక లక్ష్యాల సాధన

జాతీయ అభివృద్ధి మండలి తుది నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 8—

నేడిక్కడ జరిగిన రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కూడిన జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో ద్వితీయ పంచవర్ష ప్రణాళికకింద ఆదిలో లక్షించిన ఉత్పత్తి కోటాలను యథాతథంగా వుంచడానికి నిర్విరామ సమయత్నం చేయనున్నట్లు తెలుస్తున్నది.

...

ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు మొత్తం 4,800 కోట్ల రూపాయల పెట్టుబడిని ఆదిలో లక్షించారు. కాని ప్లానింగ్ కమిషన్‌వారు తాజాగా వేసిన అంచనాల ప్రకారం మొత్తం 4,220 కోట్ల రూపాయలు మాత్రమే ఇందుకింద లభ్యంకాగలవని తెలుస్తున్నది. ...

(ప్రణాళికకు లక్షించిన నిధులలో 280 కోట్ల రూపాయలమేరకు కొరత ఏర్పడవచ్చు ... 100 కోట్ల రూపాయలమేరకు ...)

ద్వితీయ ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలోను 882 కోట్ల రూపాయల కరెన్సీ నోట్లను అవసరంగా చెలామణిలో పెట్టారు. ...

4,220 కోట్ల రూపాయలకు పరిమితం చేయకున్నప్పుడు వచ్చే రెండు సంవత్సరాలలోను అంటే 1959—60 లో 890 కోట్లు, 1960—61 లో 864 కోట్లు పెట్టుబడి పెట్టాలి. ప్రణాళిక కాలంలో విదేశ ఆర్థిక సహాయాన్ని 1100 కోట్ల రూపాయలకు వినియోగించుకొనవచ్చు ననుకున్నారు. అందులో 458 కోట్ల రూపాయలు మొదటి మూడు సంవత్సరాలలోను లభ్యమైనట్లుగా చెప్పారు.

...

రైల్వే మంత్రితో ముఖ్యమంత్రుల సమావేశం

ఉమ్మడి సమస్యలపై చర్చలు

న్యూఢిల్లీ, నవంబర్ 7—రైల్వేలకూ, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఉమ్మడి విషయాలు నేడిక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రులు రైల్వే మంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌తో జరిపిన సమావేశంలో చర్చకు వచ్చాయి.

రాష్ట్ర ముఖ్యమంత్రులు, రైల్వేల ఉపమంత్రి శ్రీ షా నవాజ్‌ఖాన్, రైల్వేబోర్డు అధ్యక్షుడూ, సభ్యులూ, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు ఈ సమావేశానికి హాజరైనారు.

...

కొత్త రైలు మార్గాలను నిర్మించాలని అన్ని రాష్ట్రాలు కోరుతున్నవనీ, ...

రైల్వేలు, రోడ్డు రవాణా సర్వీసుల మధ్య ...

కొత్త ఓవర్ బ్రిడ్జిలు, లెవెల్ క్రాసింగుల నిర్మాణ కార్యక్రమం ...

రాష్ట్ర ప్రభుత్వాలకు చెందుతున్న రైల్వే ప్రయాణికుల పన్నులో కొంత మొత్తం ఇందుకు కేటాయించాలని సూచించబడింది. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సూచించిన అంశాలపై చర్చ జరిగింది.

ఎర్నాకులం, మట్టంచేరి, కొచ్చిన్ పోర్టు ప్రాంతాలను కలిపి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయవలసిందిగా ఎర్నాకులం మునిసిపాలిటీ శుక్రవారంనాడు ఒక తీర్మానం చేసింది.

క్రీడాలోకం

బొంబాయిపై కేరళ విజయం

దక్షిణ మండలాల వాలీబాల్ ఫైనలులో

తిరువేంద్రం, నవంబర్ 8—నేటి దక్షిణ మండల వాలీబాల్ ... బొంబాయిని 3—2 గేములతో ఓడించడం ద్వారా దక్షిణ మండలం అంతర్విశ్వవిద్యాలయ వాలీబాల్ టోర్నమెంటును గెలుచుకొన్నది. ... 11—15, 15—11, 12—15, 15—12, 15—10 పాయింట్లలో గెలుపొందింది.

...

మోలాన్ స్టార్, నేతాజీ జట్లు ఫుట్‌బాల్ పోటీ "డ్రా" అయిన ఫైనల్

మద్రాసు, నవంబర్ 8—నేటి సాయంత్రం ... ఫుట్‌బాల్ టోర్నమెంటు ... "డ్రా"గా అంతమైంది. ఏటూ గోలు కాలేదు.

...

వెంకటగిరిలో టేబుల్ టెన్నిస్ పోటీలు

శ్రీ సూర్యనారాయణరావుగారి విజయం

వెంకటగిరిటౌన్, నవంబర్ 4—వెంకటగిరి సంస్థాన క్రికెట్ క్లబ్ ... టేబుల్ టెన్నిస్ సింగిల్సు, డబుల్సు ఓపెను ఛాంపియన్‌షిప్ టోర్నమెంటు ఇటీవల జరిగినవి. ...

ఫైనల్సు స్కోర్లు వివరం:—

సింగిల్సు: కాకినాడ సూర్యనారాయణరావు 3—2 చేత గుంటూరు భాస్కర్‌ను ఓడించారు. (19—21, 21—14, 21—19, 11—21, 21—18 పాయింట్లు.)

డబుల్స్: కె. భాస్కర్, ... 3—1 చేత ... ఓడించారు. (21—12, 18—21, 21—12, 23—21.)

నాన్‌మెడలిస్టు సింగిల్స్:—వెంకటగిరి ఎల్. జగదీష్—జి. శ్యామసుందర్ గారిని 3—1 చేత ఓడించిరి. (22—24, 21—19, 21—14, 21—11.)

నాన్—మెడలిస్టు డబుల్స్:—వెంకటగిరి శ్రీ వి. జి. కె. యాదేంద్ర, శ్రీ ఆర్. జగదీశగార్లు ... 3—0 తో ఓడించిరి. (21—13, 21—16, 21—18).

...

బాడ్మింటన్ టోర్నమెంట్

రాజమండ్రిలో

రాజమహేంద్రవరం, నవంబర్ ౯— రాజమండ్రిలో భారత మోటార్స్ వారి ఆధ్వర్యాన ... ఆల్ ఇండియా బాడ్మింటన్ (ఫైవ్) టోర్నమెంటు ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభించబడుతుంది.

ఎంట్రీలు పంపడానికి ఆఖరు తేదీ నవంబర్ 16 వ తేది.

నవంబర్ 17 వ తేదిన 'డ్రా' జరుగుతుంది. ... నవంబర్ 16 వ గాని, ... ఇంతోనే గాని అందేటట్లు టి. వెంకటనారాయణ, భారత మోటార్స్, రాజమండ్రి ... టోర్నమెంటు కమిటీవారు తెలుపుతున్నారు.

జాతీయ హాకీ పోటీలు

హైదరాబాద్‌లో ఏర్పాట్లు

బొంబాయి, నవంబర్ 7—ఈసారి నేషనల్ హాకీ ఛాంపియన్ షిప్ పోటీలు వచ్చే ఫిబ్రవరి చివరి వారంలో హైదరాబాద్‌లో జరుగుతాయి ...

...

సెంట్రల్ వర్కింగ్స్...
విల్లా
... శ్రేష్ఠమైన రేకు

FM/SUR 4/58

శుభకర దీపావళి
ఉగాది
అభినందనలు
Loma
సహజసిద్ధంగా
పెంపుదలను
సౌందర్యం కలిగించే
...
MPS

మీ ఆభరణాలకు అత్యుత్తమమైనది
అజంతా వజ్రములే!
వివరములకు:— అజంతాడైమండ్ కంపెని జాఫర్‌సా వీధి తిరుచిరాపల్లి-8.
AJANTHA DIAMONDS JAFARSA STREET Tiruchirapalli-8

భారత దేశంలో శ్రేష్ఠమైన పాల చాకొలెట్లు!
SATHE'S MILK CHOCOLATE
సాథేవారి మిల్క్ చాకొలెట్లు
HEROS NO. 87 TE

బహుమతులు రూ. 1,00,000 లు.
శ్రీ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు
హెచ్. పి. టి. రాఫిల్
ముగింపు తేది 31-3-59 డ్రా 25-4-59
1. వ బహుమతి రూ. 25,000 | 3. వ బహుమతి రూ. 5,000
2. ,, రూ. 10,000 |
టిక్కెట్టు రూ. 1-15
డాక్టర్ జి. వి. నరసింహారావు, ... విజయవాడ—1.

ఆ మోటార్ సెన్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్
నెపకాని
ఈ అసోసియేషన్ ... తమ అవిరామిమానములను చూపిన మా అభిమానులకు, వినియోగదారులకు హృదయపూర్వక
అభినందనలు

ఆనంద దీపావళికి
మా శుభాకాంక్షలు
TYREWORKS
టైర్ వర్క్స్

మిల్క్ ఆఫ్ మెగ్నీసియా
పైత్యానాశిని విరోచనకారి
ఎల్లప్పుడును అడగవలసినది.
MILK OF MAGNESIA
MANUFACTURED IN INDIA BY
MARTIN & HARRIS (PRIVATE) LTD.
18 ASHUTOSH MUKHERJEE ROAD, CALCUTTA 20

దీపావళి

మసక మసక చీకటులూ
నలు వంకల పరుపు కెత్త
విషమానిషి యెడందలో
విరిసెను అమృతపు పువ్వులు

దీపావళి – దీపావళి.

[illegible] లో [illegible]
లే సంస్థలో తోరణముల గల గలలు
[illegible] లో [illegible]
[illegible]

దీపావళి – దీపావళి

ప్రతి యింటా దీపావళి
ప్రతి యెడద వెల్లువాళి
ప్రతి కలమున తెల్లు [illegible]
పతితము మధురిమలు [illegible]

దీపావళి – దీపావళి

పాపాలను పోగొట్టే కేలావళి
రాధా కృష్ణుల ప్రేమావళి
పేద మనంబుల కోపావళి
దీపావళి – దీపావళి

దీపావళి – దీపావళి.

రచన:—కుంటిపల్లి రాధాకృష్ణ

"నరకాసురవధ"

చిత్రకారుడు:—శ్రీ ఎ. వి. యస్. ఆర్. జోస్యులు

గ్రామ సౌభాగ్యం

శ్రీమతి

శరణం కమలాదేవి

మన దేశ జనాభాలో [illegible] భారత దేశానికి వెన్నెముక. ఆ గ్రామ [illegible] వేదకాలము నాటినుండి [illegible] లుగా వుండేవి. అంతేకాదు. [illegible] పరణం, [illegible] శాంతియుత జీవనం, [illegible] సృష్టమైన భారతీయ సంస్కృతిని [illegible] ఇచ్చినప్పటికీ [illegible] బ్రిటిష్‌వారు మన దేశములో [illegible] తల్లక్రిందై పోయినది. [illegible] గ్రామీణ జీవితము అస్తవ్యస్తమైనది. [illegible] స్వయం పరిపాలన, స్వయంపోషకత్వం [illegible] ఈ విధముగా [illegible] [illegible] గ్రామాదులను స్వయం [illegible] మనకర్తవ్య మేమిటి? స్వయం పోషకతయే దాని ధ్యేయమని మహాత్ముడు [illegible] గ్రామాదులకు పటిష్టం చేయాలన్నారు. గ్రామ [illegible] అవసరాలను, వాటి ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో వుంచుకొని గ్రామాభ్యుదయం కొరకు పాటుపడ్డాడు. రామరాజ్యమునకు పునాది గ్రామ సీమలని తలచి జీవితాంతమువరకు ఈ గ్రామాదులను స్వయంపోషకం చేయడానికి కృషిచేసినాడు.

గ్రామసీమలలో చైతన్యాన్ని కలిగించి కొంత సౌఖ్యాలను నెలకొల్పటానికి మన దేశములో రాజకీయముగా బాపూజీ విప్లవము సాగించి మనలను దాస్యమునుండి విముక్తుల జేసినాడు. [illegible] మొన్నటివరకు రాజకీయ పారతంత్ర్యమే భారత దేశాభ్యుదయానికి ప్రతిబంధకముగా నుండేను. నేడు స్వాతంత్ర్య భానూదయముతో [illegible] బ్దాలుగా దేశాన్ని అలుముకొన్న కారు చీకట్లు [illegible] తొలగిపోయి ఆత్మ విశ్వాసముతోపాటు [illegible] త్సాహం వృద్ధి పొందుచున్నది. మన మనుకుంటున్న విధానాన్ని బట్టి మన వ్యక్తిత్వాన్ని [illegible]

[illegible] పోవలెను. మనము పురోభివృద్ధి గాంచ [illegible] ఆర్థిక, సాంఘిక, సాంస్కృతికాది [illegible] కృషి చేయవలయును. [illegible] స్వాతంత్ర్యము సంపూర్ణ [illegible] అప్పుడే గ్రామాలలోని [illegible] అజ్ఞానము, అనారోగ్యము [illegible] ఈ పరిస్థితులలో దేశ పుర [illegible] పురుషులతోపాటు స్త్రీలు గూడ [illegible] దేశం చెప్పుకోతగిన అభివృద్ధి [illegible] దేశాభ్యుదయానికి అవసర [illegible] ఏ రంగములోనైనా మహిళలు [illegible] స్త్రీ జనోద్ధరణకు జరిగే [illegible] కార్యక్రమాలలో నిమగ్నలు కావలెను. [illegible] సేవా కార్యక్రమాలకు తగు ప్రోత్సాహ [illegible] మన దేశానికి స్వరాజ్యము సంపాదించి [illegible] తెరిచినని భావించక మహో [illegible] ద్వారా దేశములో పలు [illegible] చేకూర్చి శ్రేయో [illegible] మహిళలమైన మనము [illegible] మహిళలు దేశ బాధ్యతలను వివ్య [illegible] దేశ సమస్యలను క్షుణ్ణంగా [illegible] భారతదేశమున ఉత్తమ సంప్రదాయా [illegible] అత్యావశ్యమై యున్నది. గ్రామీణ మహిళలు అభ్యుదయ కార్య క్రమాలలో పాల్గొనుటకు సాంఘికముగా కొంత [illegible] కలుగుచున్నది. మన దేశములో తర [illegible] పురుషులతో సర్వములకు హక్కు [illegible] చేసినారు. అనేక విషయా లలో స్త్రీలు అడుగుపెట్టడం ఇప్పటికే అపరాధ [illegible] పరిగణించేవా రున్నారు. అంతేగాదు; కొంత [illegible] మహిళలు గూడా సాధారణంగా పై దృష్టి [illegible] అంగీకరించడం [illegible] అత్యావశ్యమైన విషయము. దేశా భ్యుదయ కార్యక్రమాలలో గాని, సాంఘిక పురోభి వృద్ధి కార్యక్రమాలలో గాని పురుషులతోపాటు మహిళలు పాల్గొనలేకపోవడం, పాల్గొనడం [illegible] [illegible] స్త్రీలకు తగిన విద్యా [illegible] లేకపోవుటవలననే.

మన దేశ భవితవ్యము పురుషులపైకంటే స్త్రీలపై హెచ్చుగా నాధారపడి యున్నదని [illegible] రాజా రామమోహన్‌రాయ్, కందుకూరి వీరేశలింగం, రఘుపతి వెంకటరత్నం నాయుడు, మహాత్మా గాంధి, డాక్టర్ కార్వే మొదలైన మహా [illegible] స్త్రీ జనోద్ధరణ విషయములో వచ్చిన [illegible] విజృంభణలను లెక్క చేయక [illegible] (స్త్రీల అభ్యుదయా [illegible] నేటి మన

(మిగతా 8 వ పేజీలో)

పెనవేసుకొనే తీగలు

శ్రీ

సాధన వీరాస్వామి నాయుడు

భోగిమంటలు పూరంతా వెలిగించారు. అగ్ని జ్వాలలు ఆకాశమునకు అర్రులు చాస్తున్నవి. పచ్చి తుమ్మకొమ్మలు కాలిన "చిటపట" ధ్వనులు. కాకరపత్తుల వంటి పువ్వులు సింగారంగా పూరి గుడిసెలపైన నక్షత్రాలు దిగి వచ్చునట్లున్నది. మొన్న దీపావళి పండుగ టపాకాయల జోరు దీసి ముందు దేనికి? అప్పుడే పూరిలో పిల్లకారంతా అర్ధ రాత్రి అయినా పట్టపగలుగా వీధులలో పోగయ్యారు. ఊళ్లో గుమ్మడివాయలు అంత ర్థానమై పోతున్నవి. వీధి బయట పాత మంచాలు, పూరి తడకలు ఉంటే అవి ఇక బ్రతుకవు. మి కింకా యీ కష్టా లెందుకని—అవతారాలు చాలిం చండి అని వానికి దహన సంస్కారాలు చేస్తున్నారు పిల్లలు. ఈ పనులలో కొందరు పెద్దవాళ్ళు కూడా పిల్లలై పోతున్నారు!

బయట అల్లరికి వాసు లేచాడు. మెల్లగ వీధి తలుపు తెరచాడు. అందరి వాకిళ్ళు అందంగా మెరుస్తున్నవి. మంటల చుట్టూ పిల్లలు మంచి హుషారుగా ఉన్నారు. వాసుకు ఉత్సాహం పొంగి పోయింది. ఒక్క గంతేశాడు. పక్క పక్కలో ముసుగు తన్నిఉన్న తమ్ముడు దాసును కాలు గిరాడు. దాసున కీ సైగలు బాగా తెలియును. కన్నులు తెరిచాడు. ఏదుటు అన్నయ్య వాసు. మరు నిముసమే దాసు వాసుతో చేరాడు. ఇక మామూలు కొండి తమాషా. కొంతసేపటికే వీరింటి ముందు కూడా బ్రహ్మాండమైన భోగిమంట పుట్టింది. ఆ యింటి కేదైనా, ఏమైనా వెలుగు పెట్టేది యీ యిద్దరు బిడ్డలే! వారు సవతి తల్లుల పిల్ల లైనా రామలక్ష్మణులవలె ఉంటారు. ఒక కంచాన తిని ఒక మంచాన పండుకొనువారే కాని, ఆ యింటి కాళికాదేవి ఎప్పటి కప్పుడు ఈ పెరిగి పెనవేసుకొనే లేదీగలను త్రుంచి దూరంగా పార వేస్తుంది. అప్పయ్య ఆ పూరిలో ఒక సామాన్య మైన రైతు. అతని మొదటి భార్య మహా ఇల్లాలు. ఆమె కొడుకే వాసు. వాసుని కెనిమి దెండ్ల వయసులో మశూచి రోగములో ఆ తల్లి చెల్లుకుంది. అమ్మకొరకు వాసు ఏడ్చి ఏడ్చి వాడి పోయాడు. మరొక పెండ్లి చేసుకొంటే పిల్లవాని దిగులు తీరుతుంది. పినతల్లి సంసారాన్ని చక్క జేసికొంటుందని బంధువులంతా అప్పయ్యను ఒప్పి చెప్పారు. ఇష్టము లేకపోయినను అయిన సరే అన్నాడు.

వాసు అమ్మ పెండ్లి చూచాడు. అమ్మ వచ్చిం దని అందరు చెప్పగా ఆనందించాడు. కాని, వాసు దురదృష్టము. కొండ నాలుకని మందువేసికుంటే ఉన్న నాలుక వూడిపోయిందట! ఆ గతి అయింది వాసుకు. అమ్మ అని అత డెంత ప్రీతితో దగ్గర చేరితే అంత దూరముగా పొమ్మని దా సవతి తల్లి. ఆమె పుణ్యమాయని వాసు చదువున కుద్వాసన మయింది. అప్పయ్య క్రొత్త పెండ్లాము కులుకు లకు అర్పణై పోయినాడు. అతా మామెచేత కీలు బొమ్మ. ఆ యింటి పెత్తనమంతా ఆమెదే. ఇరుగు పొరుగు ఆమె నోటికి వెరచి పూరు కుంటారు. ఇక వాసుకు దిక్కెవరు? అన్న [illegible] [illegible]

పుట్టాడు సంతోషం. రాత్రి 8 గంటలకు పూరిలో భజన. వాసు భజన పాటలో దేవుతాడు. ఆ చిన్న వయసులో కూడ అందరికి [illegible] మెండు. ఆ భజన వేంకటేశ్వరస్వామి గుడి దేవ గనే ఆ మందిరము జరిగి పూరిపోతుంది. ఆ మధ్య ఆ గ్రామములో సర్కారువారు వయోజనులకు రాత్రి బడి పెట్టారు. వాసు పినతల్లి చదువు మాన్పించినను, ఈ బడిలో వాసు రాత్రి

పూట చదువు కొంత నేర్చుకొంటూనే వున్నాడు. అతడు సహజముగ చురుకైన అబ్బాయి. ఏ పని నైన చలాకీగా చకచక చేయగలడు. ఇతనికి చదువుకూడ సునాయాసముగ వచ్చుచున్నది. రాత్రి బళ్ళో యితని తెలివి తేటలకు అందరికి ముద్దు. అందువల్లనే వాసంటే అందరికి ఇష్టం. అతనికి ఇంటిలోనే కటిక చీకటి! బయట అంతా వెన్నెల. ఆ కారుచీకటిలో కూడ అతని కింపైన చిన్ని వెలుగు దాసు. దాసు వాసుల నడుమ ప్రేమ, సరాగము అనుపమానము!

భోగి పండుగకు పూరంత సందడిగ ఉండే దాసు తల్లిని కోళ్ళు లేపినా నిద్ర లేవలేదు. బాల భానుని కిరణాలు పైబడినప్పటికి ఒళ్ళు తెలిసిం దామెకు! ప్రక్కలో దాసు లేడు. ఇక మొదలు పెట్టింది దండకము—"[illegible] దాసి కొడుకు ఆ యమ్మ పోలికే యీ పిల్లవాడికి. వీడు వెదెది గాక మావాణ్ణి చెరుస్తున్నాడు. వయసుకు కొరికే యీ చలిలో—మంచులో ఈ ఒక్క పిల్లను—ఈ గాలిపటము ఎక్కడకు తీసికొనిపోయినాడో నా బిడ్డని. పీడ పాడు బుద్ధులన్నీ మావానికి వస్తున్నయ్" ఈ యోగానుసమునకు అప్పయ్యకు ఒళ్ళు మండుతుంటుంది. అయినా, [illegible] రానీయలేదు. సరే బారెడు ప్రొద్దు [illegible]

ఎక్కి దాసు—వాసు చెట్టాపట్టాలతో, గుమ్మడి పూలతో, పూమడాకులతో ఇంటికి వచ్చారు. మహా రౌద్రముతో గుమ్మలకిమి దాసుని లాక్కొని, వాసుని లెంపలు వాయించింది. పాప మా పసిగండు లేపి చేస్తారు? ఇద్దరు ఒకరిని చూచి మరొకరు పాల బుగ్గలపైన వెన్నెలి ఓంపులు బొట బొట రాల్చారు.

కొంతసేపటికి దాసు ఏటుపుల దోలుకొని పోయాడు. ఆ నాడు గడచింది. మరునాడు సంక్రాంతి. కమ్మని పిండి వంటలతో—క్రొత్త గుడ్డల మిలమిలలతో అందరికి బాగానే గడిచింది. వాసి, వాసు కేమి ఉంది? క్రొత్త గుడ్డలు సరిగదా యిదకు పండుగపూట పోయిగ తమ్మునితో కాలం గుప్పలేదు. అతడు గొడ్ల కాపరి. ఏదో వేళ కింత తిండి. అదే దండుగాని పిన్నమ్మ దృష్టికి. వీడాది కౌకనారి పచ్చే పండుగలవి. వచ్చినవి. పోతున్నవి. వాసున కీ యానందము లేదు—దబాయింపులు తప్ప.

మూడవ రోజు పశువుల పండుగ. ఉదయము నవే పూళ్ళోవారంతా తమ ఆలమందలను చెరువు పదు తోలుకొనిపోతారు. వాసు ఆనంద మింతం రాదు. ఈ దినమే అతనికి నిజమైన పండుగ. తాను మేపే పశువులకు పండుగ. ఇదే తనకును పండుగ. వాసు కూడా పశువులను ఏడవాడు గుంటకు. ఆ గుంటలో అవుల నీడించి ఉభ్ర ముగ వానిని కడుగుతాడు. అక్కడినుండి పశు వులు మేతకు పొస్తాడు. సాయంత్రవేళ పశువులకు పూజ చేస్తారు. మెళ్ళో మువ్వలు—గజ్జలు కట్టి, కొమ్ములకు కుప్పెలు కొట్టి, నుదుట పసుపు కుంకుమ పెట్టి,ఇంకారంగులు కూడ పూస్తారు. తంగేడు పూలదండలు ఉగిర్ల హంగళ్ళు పొంగించి పశువులను పూరి వెలుపలికి తోలుతారు. అక్కడ పాలివేరలో — మైదానములో పశువులను మంద గట్టి పాలి చల్లుతారు. తరువాత వానిని స్వేచ్ఛగా పరుగు లెత్తిస్తారు. ఆ ఉత్సవ మెంతో ఆనందం. అలా గోవాలం ఆనందోత్సాహాలతో ఓంలాడు తారు. గామము సంవత్సరము జరిగిన ఈ దృశ్య [illegible] వాసు తలపులకు వస్తున్నవి.

వాసు పొంగిపోయాడు. ఆనందముతో పశువు లను పరుగెత్తించాడు చెరువునకు, దాసు అమ్మ కన్నులతో దుమ్ముకొట్టి ఆవు వెంబడి పరుగెత్తే తేగవలె పరుగెత్తాడు అన్నయ్య వెంట. వాసు ఆవులను నీళ్ళలో ఈత దోలాడు. ఒకచోట మంద గొట్టాడు. వానిని కడిగే పనిలోనిమగ్నమైనాడు. చిన్నవానికి అన్నయ్య పని తాను కూడా చేయాలని ఉబలాటం.

ఏవ్వుడు నీళ్ళలో దిగినాడో ఏమో ఆవుల మంద ప్రక్క కొంత దూరములో దాసు మునక లు వేస్తున్నాడు.చురుకైన దాసు అమ్మని గమ నిస్తూనే ఉన్నాడు క్షణములో ఇది జరిగింది. వెంటనే గుర్తించాడు. వాసుకు ఈతవచ్చు. అతనిది ఎండ, గాలి, వానలకు తట్టుకొనే మొండి శరీరము. పాపము దాసు పసివాడు. అమ్మ అతన్ని ఇల్లు దాటనీదు.మరి దాసు కేత ఎట్లా వస్తుంది? వాసు దాసుని గట్టు చేర్చాడు. ఒక్క నిముసములో గండం గడచింది. నీళ్ళ రేవులో ఉన్న మిగతవా రంతా పరుగెత్తుకొని వచ్చారు. అందరు అబ్బా

యిని యింటికి చేర్చారు. వాసు తల్లికి జరిగింది చెప్పాడు. వాసే దాసుకు ప్రాణమని తల్లికి తెలి సింది. కన్నీటి ధారతో ఇద్దరిని కౌగలించుకుంది.

దీపావళి టపాకాయ

నా దేశమున నేటి నరకాసురుల సంఖ్య
లెక్కింపగల యోర్మి లేదు నాకు!
[illegible] విహరించు ధనాసురుల శక్తి
[illegible] ఎయిమము నాకు లేదు!
పేదల గుండెల్ల చెరలించు పెనుభూత
ముల నిరోధించు యుమ్మలును లేవు!
కార్మిక జగతి రెక్కల కష్టముల దోచు
భోగులతో నేను పోరలేను!
కినుక యుగముల కథ, నరకాసురవధ
గర్వమున దాటి; ఖ్యాతిగా రాలుచుట్టి
చినిగి తడిసిన యట్టియా చిన్న తాటి
యూహలను టపాసుల గాల్చి యూర్చుమింకే

[illegible]

దీపావళి శుభసమయమున మా హృదయపూర్వక అభినందనలు



సిద్ధమకరధ్వజము
నరములకు పటుత్వము కండపుష్టి బలమునిచ్చును
స్వర్ణక్రవ్యాదరసము
చిరకాలాజీర్ణములను పోగొట్టును
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా
మద్రాస్ ఏజన్సీ: 2,రత్తన్ బజార్
ఆంధ్రదేశము నందంతట బ్రాంచీలు, ఏజన్సీలు కలవు
హైదరాబాద్ బ్రాంచి: 712 [illegible]



ఒక పద్ధతిని ఆఫీసు లైటింగు ఏర్పాటు జరిగినా పరికరాలకు దీపాలంత ప్రాముఖ్యతా వుంది. ఎలవన కోరిన రీతిని దీపకాంతి పడునట్లు పరికరాలు తోడ్పడును. అందుకే ఫిలిప్స్‌వారి పద్ధతిని అమర్చిన లైటింగు అంటే ఫిలిప్స్ 'టియల్' ఫ్లోరెసెంట్ దీపాలతో సహా ఫిలిప్స్ పరికరాలు కూడ అన్నమాట. అత్యుత్తమంగా చేయబడి, శాస్త్రీయ పద్ధతిని పరీక్ష చేయబడ్డ ఫిలిప్స్ పరికరాలు ఫిలిప్స్ దీపాల కాంతిని యినుమడింపచేయును. మీ ఆఫీసులో ఫిలిప్స్ దీపాలను పరికరాలు, సామగ్రితో సహా అమర్చుకోండి.

[illegible] ఫిలిప్స్
[illegible] సరసమైన ధరలకు కొనండి

PHILIPS

ఉచితం: మీ ఆఫీసు లైటింగు అభివృద్ధిచేయడానికి ఫిలిప్స్ లైటింగు [illegible] సలహాను ఉచితంగా పొందండి. మీ దగ్గరి ఫిలిప్స్ ఆఫీసుకు వెళ్ళి కలుసుకోండి.

మీ డీలరు ఫిలిప్స్ [illegible] [illegible]
[illegible] ఇండియా లిమిటెడ్
P 2093

సర్వారాయ టెక్స్‌టైల్స్ లిమిటెడ్
ఫ్యాక్టరీ:
పిఠాపురం రోడ్డు, కాకినాడ.
రిజిస్టర్డు ఆఫీసు:
199, మౌంట్ రోడ్డు, మద్రాసు-2.
ఆధునికమైన టెక్స్‌టైల్ మెషినరీతో
అమర్చబడి నాణ్యమైన నూలు
తయారు చేస్తున్నది.
కదుళ్లు: 17,280
వీకిన నంబర్లు: 20, 26, 60
మేనేజింగ్ ఏజంట్లు:
సర్వారాయ ఏజన్సీస్, (ప్రైవేట్) లి.
కాకినాడ

వివిధ రంగుల
1959 క్యాలెండరు
కొంతకాలము వరకు ప్రతి
బర్నాల్ ట్యూబ్‌తోను
ఉపిలయము
తెగుళ్ళు, గాయములు, చిన్న చిన్న
పొరుగులు కుట్టుట, తగరధలు, చర్మ
వ్యాధులు, కాలుట వీటికి అదర్శప్రాయ
మైన అంటిసెప్టిక్ పూతమందు
వాడండి.


నార్ధాన్ సెంటు
5 రోజులు పరిమళముండును
అన్ని చోట్ల దొరకును
దేవరపల్లి సత్యనారాయణరావు, కొవ్వూరు

మహా దీపావళి అభినందనలు
'విజయ' పంపులను, ఎలెక్ట్రిక్ మోటార్లను
అమ్ముకొనండి.
అవి చాలకాలం ఉత్తమంగా పనిచేయును.


కోయంబుత్తూరు
'విజయ' పంపులు
విజయ పంపులు
అన్ని సైజులలో దొరకును
దృఢమైనది
గ్యారంటీ గలది
PHONE: 382 (RES. PHONE: 1332.)
GRAMS 'VIJAYAPUMPS'
విజయ ఫౌండరీ
పాపనాయకన్‌పాళెం... కోయంబుత్తూరు.
బ్రాంచిలు: 31, తంబుచెట్టి వీధి, జి. టి. మద్రాసు.
66, పాండి రోడ్డు, విల్లుపురం.
59, సిల్వర్ జూబిలీ పార్కు రోడ్డు, బెంగళూరు 2.

శూలహారిణి

పరిణామశూలలకు లేక కడుపునొప్పులకు ప్రసిద్ధి గాంచిన దివ్యౌషధము. పై వ్యాధి ఎన్ని సంవత్సరములనుంచియున్ననూ, యెంత సోడా పుష్కలముగా సేవించి యున్ననూ, ఏ వయస్సులో యున్ననూ బాగు చేయబడును. ఆపరేషన్ అవసరము లేదు.
15 రోజుల మందు ఖరీదు రు. 20/— ముందుగా రు. 5/— అడ్వాన్సు పంపవలెను.
అనుభవ వైద్యశాల,
నెల్లూరు. ఫోన్ నం. 71.
బ్రాంచి: 177, గోవిందప్ప నాయకన్ వీధి, మద్రాసు — 1.

ఈయన ఎవరు! చూడండి.
ఈయన అసమాన శక్తిగల మహనీయుడు. తనకు దైవదత్తమైన ఆకర్షణ దృష్టిగల కళ్ళతో భవిష్యత్తులో జరగబోయే మీ ఆరోగ్యం, ఐశ్వర్యం, వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, లాభనష్టాలు, లాటరీ, అదృష్టం, ఫిడేలు, ప్రమాదములు మొదలగు

వానిని గురించి వ్రాసి తగిన సలహాలతో సహా జాతక వరాము వివరంగా వ్రాసిపంపుటకు రు. 5/-; పేరు, వయస్సు, కార్డు వ్రాసేట్లు వ్రాసిపంపండి.
NOOR AHMED SHERIFF,
Astrologer & Spiritualist,
Pothurivari Thotta, GUNTUR.

దివ్యద్దివ్య దీపావళి

—జ్ఞానానంద కవి

రా రండోయి యనుంగు తెల్గు జనులారా! నేటి యానంద నం
ధారి ప్రీణ మహోత్సవ ప్రకట దీవ్యద్దివ్య దీపావళీ
శ్రీరమ్యత్వము గాంచగా, తెలుగుధాత్రిన్ తొంటి యాంధ్రోజ్జ్వలత్
స్ఫారస్మంగళ కాంతిపుంజ మలరింపన్ సంపదల్ పెంపుగన్.

మొన్ననే కలగన్న మూడు కోట్లాంధ్రుల
ప్రాజ్యకాంక్షను దీర్చె రాష్ట్రపూజ
నిన్ననే కృష్ణవేణీఘనీ కంఠాన
తురగలించెను మేలి విరులవంద
ఇందాకనే తెలుంగుం ఎల్లి కని పొంగె
సరవి నాగార్జున సారగమ్ము
ఈనాటి అలమూరులోని నిర్మాణమ్ము
తెలుగు జాతికి కళాదీప చరిత
మద్రాసకు నైన నొకసారి మనసులోన
దివ్య దాంధ్రావనీ మహోత్తేజ సాధ
నాలు - కార్యక్రమాలు - ప్రణాళికా ప్ర
యత్నములం గాంచి హర్షించు మనుసు తండ్రి.

ఈ దీపముల కాంతి లీనుగాక యశేష
మహదాంధ్ర జాతీయ గృహములందు
ఈ క్రొత్త పుట్టమ్ము లేయుగాక త్రిలింగ
ధరణీతిలాన క్రొత్తిందనమ్ము
ఈ తెల్గు బాల వీరేంద్రుల మోములన్
గానుపించిన లసత్కాంతి రేఖ
ఈ యాంధ్ర పుణ్యాంగనాయత్తమైన. ద్వా
రాల దీపాల హేరాళ పంక్తి
ఈ మతాబు తారాజువ్వ లీ సిసింద్రు
లీ - టపాకాయ జింకాలు నీ తెలుంగు
నేలపై తేలిపండు వెన్నెలల గురియు
ఆంధ్ర నందన కనుమ దీపాళి వేళ.

దారిద్ర్యమ్మును లంచగొండి తనమున్ దాస్యంపు భావాలునున్
పేరున్ మోసిన నల్లమార్కెటుయు నబ్బ్రి: యీ సిద్ధ్యర్థమ్ముగాన్
దీరున్ దేశమునందు పాదుకొనె నీ దీపావళీ వేళ ర
క్షాయోధమ్ముగ పూనుకొమ్మికను దీక్షన్ దేశరక్షారతా!

ఇవె సోదర్యుల కిచ్చు దీవనలు నే నీవేళ దీపాళి
ప్రవణోత్సాహము తెల్గు జాతి కగు విశ్వక్షోణి చారిత్రమం
దవతారింపవలెన్ తెలుంగు చరితం బయ్యారె! నీనాటి పెన్
దివిటీ నెత్తుమురా! మహాంధ్రతనయా: నేడే మహానందమున్.

భారతి రచన

(9 వ పేజీ తరువాయి)

ఏలాటి. జైన రామాయణ కథనా, వాల్మీకి రామాయణ కథనా కొన్ని భేదాలు కానవస్తున్నవి. అలాగే జైనులు ఒక భారతం కూడా వ్రాసినట్లు కన్పించేవేమో! తెలియదు. ఒకవేళ జైన భారతం వుండియూ ప్రత్యేకంగా ఒకటి లేకపోయినా, జైన సంప్రదాయమునకు చెందిన భారతం (పంపుని) ఒకటి మనకు కనబడుతున్నది గదా! తమిళంలో పెరుందేవనారు భారతం ఎటువంటిదో సరిగా తెలియరాలేదు. ప్రాచీన తమిళ కవులలో పలువురు జైనులే. తమిళ వేద (తిరుక్కురళ్) కర్త అన తిరువళ్ళువరు జైనుడు. తమిళ పంచ కావ్యాలను పంతరించిన కవులు జైన బౌద్ధులు. అలంకార గ్రంథములు వ్రాసిన అమిత సాగరుడు జైనుడే. కనుక పెరుందేవనారు ఎవరో! ఇకపోతే చిన్నమనూరు శాసనంతో భారతం తమిళం చేయించబడిందని స్పష్టంగా పేర్కొనబడింది. మరి అంతకుపూర్వంవెలసిన భారతం సంస్కృతానువాదం కాదా?

అథర్వణాచార్యుడు జైనుడని ప్రతీతి. అథర్వణ భారతం గురించి చెప్పబడుతున్న పుక్కిటి పురాణాలు నమ్మదగినవి కావు. కాని అతడు తెనుగున భారతం ఒకటి వ్రాసినాడని మాత్రం నిస్సందేహంగా చెప్పవచ్చును. బహుశః యిది జైన సంప్రదాయమునకు చెందినదై వుండవచ్చును.

కనుక ఆనాళ్ళలో జైనమత విజృంభణమునూ, జైన సాహిత్య వ్యాప్తినీ అరికట్టదలచిన రాజ రాజనరేంద్రుడు వైదిక మతోద్ధరణకై నన్నయ భట్టును వ్యాసమునీంద్రుని భారతమునే అనువదింపుమని కోరడంలో ఆశ్చర్య మేముంది? తెనుగు భారతం వైదిక మత పరంగానే వెలసెను. కాని తెనుగు సాహిత్యమునకు శ్రీకారం చుట్టిన రసవత్కావ్యం అది!

మా అబ్బాయి చదువు

మీ అబ్బాయి చదువును వి. ఎస్. మూర్తి, ఎం. ఏ. వ్రాసిన విద్యాదర్శిని అనే పుస్తకం చదివి నిర్ణయించండి. అందులో 32 రకాల యూనివర్సిటీ చదువులను గురించి, 84 రకాల వృత్తి చదువులను గురించి, 20 రకాల స్కాలరు చదువులను గురించి, వీటికి స్కాలర్‌షిప్పులు చదువు పూర్తి చేసిన కోర్సు, స్కాలర్‌షిప్పులు చదువు అయిపోగానే కాలేజీ చదువు అవసరం లేకుండా డబ్బు సంపాదనకు ఉపకరించే ఎన్నో ఇతర చదువులు, మన దేశంలోని అనేక రకాల కాలేజీలు, వాటి అడ్రసులు, వాటిలో చెప్పే చదువులు, వాటికి అయ్యే ఖర్చులు, ఆ చదువుల వివరాలు, స్కూలు ఫైనలు తప్పినవారికి మంచి భవిష్యత్తునిచ్చే చదువులు, ఆడ పిల్లలకు తగినవి, పిల్లల చదువులకు సంబంధించిన అన్ని విషయాలు విద్యాదర్శినిలో ఉన్నాయి. చదువుకొనే పిల్లలున్న ప్రతివారికీ యీ 'విద్యాదర్శిని' అనే పుస్తకం చాలా అవసరం. 320 పేజీలు. వెల వి. పి. పోస్టు ఖర్చుతో రు. 5. మూర్తి బుక్ డిపో, 83, పీటర్సు రోడ్డు, మద్రాసు—14 అనే అడ్రసుకు మీకు కూడా ఒక పుస్తకం వెంటనే పంపించమని ఒక ఉత్తరం వ్రాయండి.



పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణా
గర్భాశయ టానిక్
Diamond 1898 1958 Jubilee
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్,
మదరాసు-17.

అమ్మకపు ఏజంట్లు మరియు సర్వీసు వార్లు:
జెం అండ్ కంపెనీ., పెన్ స్పెషలిస్టు, మద్రాసు-1

గ్రామ సౌభాగ్యం

(7 వ పేజీ తరువాయి)

రాజ్యాంగములో పొందుపరచబడుటకు కారణము ఆ మహనీయులు లోగడ చూపిన కార్యదీక్ష యే.

మన కేంద్ర ప్రభుత్వము హిందూ ధర్మశాస్త్ర సవరణ చట్టాన్ని ప్రవేశపెట్టి బహు భార్యా నిషేధం, విడాకులు, ఆస్తిపాస్తులలో స్త్రీలకు భాగం, దత్తత స్వీకారములో స్త్రీలకు సమాన హక్కులు—ఇంకా అనేక అభ్యుదయకరమైన శాసనములను చేసి, స్త్రీజాతికి సాంఘిక ప్రతిపత్తిని, గౌరవాన్ని హెచ్చు గావించినది. ఇట్టి అభ్యుదయకరమైన శాసనముల ద్వారా మహిళలకు లభ్యమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను, సమాన అవకాశములను చక్కగా వినియోగించుకొనుట మన ధర్మమై యున్నది. మన దేశ నాగరికత, పవిత్రత నిలుపవలసినవారు స్త్రీలే. స్త్రీ ప్రకృతి సిద్ధముగా నిర్వర్తించవలసిన విధులనేకము గలవు. గృహ నిర్వహణ స్త్రీ ప్రథమ కర్తవ్యం. మాతగా, జీవనదాత్రిగా మహిళకు ప్రముఖ స్థానమున్నది. జీవితాన్ని జీవన యోగ్యంగా మార్చడమే గాక, బిడ్డలను ఉత్తమ పౌరులుగా పెంచి పెద్ద చెయ్యడం స్త్రీ కర్తవ్యం. సమర్థురాండ్రు, ఉత్తమురాండ్రుఅయిన మాత లున్నప్పుడే ఉత్తమ జాతి రూపొందగలుగుతుంది.

"తగినంత ప్రజ్ఞావంతురాలను కాను" అని మహిళ తనకు తానుగా భావించినందువల్ల పరిపాలనలో గాని, రాజకీయాలలో గాని ప్రముఖ స్థానమున ప్రవేశార్హతను కోల్పోయినది. సమాన అవకాశాలు, సమానమైన ఆర్థిక, రాజకీయ, సాంఘిక హక్కులున్న ఈనాడు ఈ రంగాలలో బాధ్యత వహించి మహిళలు ముందుకు రావడానికి అవరోధంగాని, వెనుకాడవలసిన అగత్యంగాని లేదు. ప్రాచీన హైందవ మత సంప్రదాయము ననుసరించి స్త్రీ శక్తి స్వరూపిణిగా అర్ధాంగినిగా, గృహిణిగా, సహధర్మచారిణిగా, పరిగణింపబడి యున్నది. స్త్రీ తన పవిత్ర శీలబలముచే, అపార విజ్ఞానసంపత్తిచే, అజేయ రణ కౌశలముచే పతితో సమానమైన మానవ సంఘము సుద్ధరించిన యనేక సంఘటనలు ప్రాచీన భారత తేతిహాసములు కొల్లలుగా నిస్తున్నవి. ఝాన్సీ లక్ష్మీబాయి ప్రథమ భారత స్వాతంత్ర్య యుద్ధమున స్వరాజ్య స్వధర్మ యజ్ఞమునందు సంపూర్ణముగా ప్రాణము లాహుతిపరచి వీర స్వర్గమును చూరగొని కార్యకౌశలమున గాని, శక్తి సామర్థ్యము లందు గాని స్త్రీ పురుషుని కేమాత్రము తీసిపోదని నిరూపించినది.

గృహ నిర్వహణ, శిశు పోషణ, ఆరోగ్య సంరక్షణ, విద్య, విజ్ఞానాలలో మహిళలు అభివృద్ధి చెందితే గృహాలు స్వర్గసీమలుగా తయారుకాగలవు. స్త్రీ తన ధర్మమును తా నెరిగి చక్కగా మెలగిన ఆ యిల్లు స్వర్గమే. తన ధర్మమును తా నెరింగి నడిపించిన ఆ యింటికంటె మంచి సౌకర్యమే లేదు. కనుక మహిళలు తమ ధర్మము తెలుసుకొని మెలగ వలసి యున్నది. మహిళలు తమ స్వతంత్ర్యమును చూసుకుంటూ తేతర సహకారములలో ఎంతో సంస్కృతి ధర్మపరమైన కార్యకలాపాలలో ఆవశ్యకమైన పాత్ర నిర్వహించవలసిన అప్పుడే గ్రామాభ్యుదయము, మహిళాభ్యుదయము సర్వతోముఖాభివృద్ధి గాంచగలవు.

పూజ్య బాపూజీ దేశమునకు పునాది స్త్రీ అని విశ్వసించినాడు. ఈ సత్యాన్ని గుర్తెరింగి మహిళా సమస్యల నన్నింటిని అవగాహన చేసుకొని మహిళల స్వేచ్ఛా స్వాతంత్ర్యములకొరకు, సమాన హక్కుల కొరకు మిక్కిలి కృషి సలిపి మహిళాభ్యుదయమునకు అహర్నిశలు పాటుపడినాడు.

నేడు కుల మత వర్గ తత్వాలతో పరస్పరము కలహించుకొంటూ దేశాభ్యుదయమును కుంటుపరచుచున్న దుష్టశక్తులను నిర్మూలించుటలో మహిళలమైన మనము ప్రముఖ పాత్ర వహించవలసి యున్నది. అనేక త్యాగాలుచేసి అష్టకష్టాలు పడి మన పెద్దలు సాధించిపెట్టిన దేశ స్వాతంత్ర్యాన్ని తిరిగి చేజారిపోకుండా కాపాడుకొనవలసిన బాధ్యత మనందరిపైనే నున్నది. మరల ఆ దౌర్భాగ్యానికి భారత జాతి గురికాకుండా జాగ్రత్త వహించవలసిన బాధ్యత మన కర్తవ్యంగా భావించాలి. స్త్రీలమైన మనము మన విధులను, బాధ్యతలను చక్కగా ఆకళింపు చేసుకొని అన్యోన్య సహకారముతో, నిష్కామ బుద్ధితో సేవ చేసినచో మన స్త్రీజాతిని అభివృద్ధి నొందించుకొనుటయే గాక దేశ గౌరవమును, ప్రతిష్ఠను ఇనుమడింపచేయగలము.

మనకు స్వరాజ్యము వచ్చినది గాని గ్రామాలలోని దారిద్ర్యాన్ని పోగొట్టలేకున్నాము. మన గ్రామాలకు ఆర్థిక సమానత్వ మేర్పడి దారిద్ర్య నిర్మూలనము ఏనాడు జరుగునో ఆనాడే మన దేశము అన్ని విధాలా అభివృద్ధి చెందుతుంది. ఈ ఆర్థిక అసమానతలను తొలగించుటలో మనము విశేష కృషి సల్పి మన విధ్యుక్త ధర్మమును నిర్వహించవలసి యున్నది. ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, వైజ్ఞానిక రంగాలలో మన జాతి పురోగమించుటకు పురుషులతోపాటు మహిళలు బహుముఖముగా, నిరంతరము కృషి సలుపవలసి యున్నది. కాయకష్టము చేయుట అగౌరవమనియు, అనాగరిక లక్షణమనియు మన మహిళలలో కొందరికి ఒక దురభిప్రాయ మున్నది. స్వయం కృషిచే జీవించడం గౌరవప్రదమని, శరీర కష్టమే దేశ సౌభాగ్యమునకు పునాది అని విశ్వసించునట్లు మహిళలలో ప్రబోధము గావింపవలసి యున్నది. మనము ప్రతి పనికి ప్రభుత్వముపై నాధారపడక స్వయం కృషిచేసిన గ్రామసీమలలో కుటీర పరిశ్రమలు, ఆరోగ్య కేంద్రములు, మాతా శిశు సంరక్షణ కేంద్రములు, వయోజన పాఠశాలలు, వైజ్ఞానిక కేంద్రములు నేర్పాటు గావించుకొని మహిళలకు సేవా కార్యక్రమములందు ఆసక్తిని, ఉత్సాహమును కలిగించవలసి యున్నది. దీనివలన మహిళలు సాంఘికముగా, రాజకీయముగా, వైజ్ఞానికముగా ముందుకు రావడమే గాక దేశాభ్యుదయ కార్యక్రమాలకు మిక్కిలి తోడ్పడగలరు. మన ప్రభుత్వమువారు మహిళలకొరకు అనేకరకాల కుటీర పరిశ్రమలు ప్రత్యేకముగా నేర్పాటు చేసియున్నారు. ఆ పరిశ్రమలు ముఖ్యముగా గ్రామీణులకు ముఖ్యముగా గ్రామీణ మహిళలకు సహాయపడవలెనే. గ్రామ సౌభాగ్యము పెంపొందింప నుద్దేశించిన కుటీర పరిశ్రమలకు మహిళలు తోడ్పడుటయే గాక గ్రామసీమలలో పరిశ్రమ ప్రచారము చేసి నాటి ఏక దీక్షకు మహిళలు ఎంతో కృషి సలుపవలసి యున్నది.

ఇప్పటి గ్రామీణ వ్యవస్థకన్నా న్యాయమైన, అభ్యుదయకరమైన నవ్య వ్యవస్థను కల్పించి సంపూర్ణ సుఖ జీవనము గడుపుటకు వీలైనదిగ దానిని రూపొందించుట మన ధర్మమై యున్నది. అట్టి వ్యవస్థను దృష్టిలో పెట్టుకొని మనము భవిష్యత్తువైపునకే మన దృష్టిని సారించవలెను; పురోగమించవలెను. అప్పుడే మన జీవన ప్రమాణాన్ని అభివృద్ధి చేసుకొనగలము. అప్పుడే గ్రామాదులు శాంతి సుభిక్షాలకు నిలయములు కాగలవు.

గ్రామ సౌభాగ్యమునకు విపుల యత్నములు జరుగుచున్న ప్రస్తుత సమయములో మన ప్రభుత్వమువారు ఏర్పాటుచేసిన జాతీయ వికాస కేంద్రాలు, కమ్యూనిటీ ప్రాజెక్టులు, పంచాయతీ సమితులు మొదలగువాని కార్యక్రమాలకు మన మహిళల సహకారము విరివిగా అందినప్పుడే సత్వర ఫలితా లీడేరగలవు. అప్పుడే మన సౌఖ్య సౌభాగ్యాలు పెంపొంది గ్రామీణ ప్రజల జీవిత పరిస్థితులు చక్కబడు సనుటలో సందేహించ నవసరము లేదు. కనుక అట్టి అభ్యుదయకరమైన కార్యక్రమాలను జయప్రద మొనర్చుటకై ప్రాధాన్య మిచ్చుటయే గాక మన ప్రజ్ఞా పాటవాలు చూపెట్టి మన అభ్యుదయ జీవిత కావ్య రంగము లన్నింటిలోను చైతన్యవంతముగా పని చెయ్యవలె.

గాంధీజీ కలలు కన్న గ్రామ సౌభాగ్యాభ్యుదయాలను రూపొందించుటకు మనం కృషి చేయాలి.

పండుగనాటికి కనులపండుగచేసే ముస్తాబు


1958 నవంబరు 15 వరకు అమ్మకాలపై
ప్రత్యేక తగ్గింపు ఉంటుంది
1 రూపాయికి 12 నయా పైసలు
చేనేత వస్త్రాలు
ఆల్ ఇండియా హాండ్‌లూమ్ బోర్డు
షాహ్ బాగ్ భవనం, విట్టల్ రోడ్, బొంబాయి.
DA 58/249

దీపావళి పండుగ
సందర్భమున
మా అభిమానులకు
శుభప్రదమైన దీపావళి
సౌభాగ్య దాయకమైన
నూతన సంవత్సరము
కోరుతున్నాము.

ఆఫ్ఘన్ స్నో
సౌందర్య పోషకములు
ఇ. ఎస్. పటేన్‌వాలా, బొంబాయి-27.

దగ్గు తక్షణం
ఆగిపోయింది
నా దగ్గు చాలా ఎక్కువైంది. మరణించేద ననుకొన్నాను. తీవ్రమైన దగ్గువల్ల గొంతు కురియు గుండె నొప్పి ... పెప్స్ తెప్పించుకోవడం నా మందుల వ్యాపారి వద్దకు వెళ్లాను. ఈ దివ్యమైన పెప్స్ ... దగ్గు పూర్తిగా పోయింది.
24 గంటలలో అంతరించిపోవడం ... గొంతు కురియు గుండె నొప్పిని ఎల్లప్పుడూ దగ్గిరుంచుకుంటున్నాను.
పెప్స్
గొంతు కురియు గుండె నొప్పి దగ్గు, రొమ్ము పడిశము, గొంతు బొంగురు, జలుబులకు, అందరు వ్యాపారులందరి వద్దను దొరకును.
సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.



"దీపావళి వినోదం"

—చిత్రకారుడు: వాడపల్లి సత్యన్నారాయణ

ప్రీమియర్
మోటార్
CPC

ప్రీమియర్
ఎలక్ట్రిక్ మోటార్లు
1 నుంచి 20 హా. వ. సైజులలో
దొరకును.
ప్రీమియర్ స్టార్టర్లు & స్విచ్చీలు
కూడ ఇప్పుడు లభించును.
ప్రతిచోట ఏజంట్లు కావలెను.
ఫోన్ 230
టే.పో: 810
తంతి: ప్రీమియర్
కోయంబత్తూరు
ప్రీమియర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్
34, అవనాశి రోడ్ — కోయంబత్తూరు.
ఫ్యాక్టరీ: పటేల్ రోడ్ - కోయంబత్తూరు
బ్రాంచిలు:
82-B టవున్ హాల్ రోడ్, మధుర — 169 పాండీ రోడ్ - విజయపురం
ఫోను: 757 ఫోను: 68

దక్షిణాపథంలో భారత రచన తీరు తెన్నులు

శ్రీ చల్లా రాధాకృష్ణశర్మ

భారత ఐక్యప్ప పాండ్యైక రాజరాజ నరేంద్రుడు భారత రచన గురించి నన్నయ భట్టుతో అడిన మాటలు ఎంతైనా గమనింపదగినవి. ఆమాటలతో అతని ఆత్మీయత అందాలు దిద్దుకొన్నది. అంతేకాదు. ఆ నాళ్లలో భారత కథకు ప్రచుర ప్రచారం ఉండినట్లు పేర్కొనబడింది. ఈ క్రింది పద్యం అందుకు తార్కాణం:

"బహుభాషల బహు విధముల
బహు జనముల వలన వినుచు భారత బద్ధ
స్పృహా అగు వారికి చెప్పుడు
బహు యాగంబుల ఫలంబు పరమార్థమగున్"

రాజరాజ నరేంద్రుని నాటికి భారతం బహు భాషలలో వెలసెను. భారత కథను బహు విధాలుగా చెప్పుకొనేవారు. భారత శ్రవణాసక్తి గలవారు ఆ కథలను ఆకర్ణించేవారు. ఏ భాషలో వెలసినా, ఏ విధంగా వెలసినా సరే భారత కథాశ్రవణం వల్ల బహు యాగముల ఫలం సమకూరుతుందనే భావం అతనిలో గాఢంగా ఉండేది. ఈ కారణం వల్లనే అతడు నన్నయభట్టును 'కృష్ణద్వైపాయన ముని రచించిన భారతమునే అనుసరించి తెనుగులో భారతం రచింపుమని కోరినాడు.

ఈ సందర్భమున రెండు విషయాలు పరిశీలింపదగినవి. ఒకటి: నన్నయ నాటికే భారతం పలు భాషలలోనికి అనువదింపబడింది. అయితే, ఆ భాష లేవి? రెండు: వ్యాస రచిత భారతమునే అనుసరించి తెనుగున భారతం వెలయింపుమని నన్నయభట్టును కోరడంలో రాజ రాజ నరేంద్రుని ఆంతర్య మేమిటి?

దక్షిణా పథంలో ఆ నాళ్లలో ప్రాబల్యం గడించి బహుళ ప్రచారంలో ఉన్న భాషలు తమిళము, తెనుగు, కన్నడం మొదలైనవి. వీటిలో ప్రాచీనత గల భాష తమిళ మనడం సమంజసం. ఈ గౌరవం తమిళమునకు దక్కడానికి కారణం అంనాటి జైన బౌద్ధుల సాహిత్యాసక్తి. జైన బౌద్ధులు మత ప్రచారంతో పాటు సారస్వత కృషి కూడ చేసినారు. తమిళములో వలె కన్నడములో కూడ నేటికి జైన బౌద్ధులు నిర్మించిన సారస్వతం నిలిచి వున్నది. కాని, తమిళ, కన్నడ భాషలవలె ప్రాచీనమైన తెనుగు భాషలో మాత్రం జైన బౌద్ధులు నిర్మించిన సారస్వతం ఉన్నట్లు లేకపోవడం శోచనీయం.

తమిళ సారస్వతంలో తొలి యుగమైన సంగ(ఘ) యుగములోనే భారతం ఒకటి వెలుగులోనికి వచ్చింది. పెరుం దేవనార్ అనే ఒక కవి దీనిని సంతరించినట్లు తెలియవస్తున్నది. భారత రచన వల్ల ఇతనికి చిరయశస్సు లభించినట్లును తెలియవస్తున్నది. ఈ విషయమై సుప్రసిద్ధ పండిత పరిశోధకులు శ్రీ కి. వా. జగన్నాథన్‌గారు వెలిబుచ్చిన అభిప్రాయాలను ఉదాహరించడం అవసర మనుకుంటున్నాము.

"......ఈ గ్రంథము (భారతం) అందరి ఆదరాభిమానాలను చూరగొన్నది. ఇందుకు నిదర్శనం తదనంతరుకు 'భారతం రచించిన పెరుందేవనార్' అనే బిరుదు ఏర్పడడమే. దీనిని రచించడమే అతనికి కీర్తిహేతువు కాగా, మరి దీని పేరు పెంపు కొట్టితో ఊహించుకోవలసినదే....." (శ్రీ జగన్నాథన్‌గారి 'తమిళ్ కాప్పియంగళ్').

తొలి తమిళ లక్షణ గ్రంథమైన తొల్కాప్పియమునకు వెలసిన వ్యాఖ్యాన గ్రంథములలో పెరుందేవనార్ భారతము లోనివని కొన్ని పద్యాలు ఉదాహరించబడినవి. కనుక ఆ నాళ్లలో పెరుందేవనార్ భారతమునకు విశేష వ్యాప్తి ఉన్నట్లు భావించవచ్చును. కాని, నేడీ గ్రంథం ఉపలబ్ధం కాలేదు. ఎప్పుడు వ్రాయబడిందో కూడ సరిగా తెలియరావడంలేదు. సంగ యుగమనడం వల్ల ఇది బహు ప్రాచీనమైనదని మాత్రం చెప్పవచ్చును.

క్రీస్తుశకం 9 వ శతాబ్దములో పెరుందేవనార్ అనే ఒక కవి భారతమును గేయ రూపంలో రచించినట్లు చెప్పబడుతున్నది. దీనిపేరు 'భారత వెణ్బా' కథ ఒకటే అయినా, ఈ గ్రంథములోని గేయములకూ, సంగయుగములోని భారతము సందర్భ పద్యములకూ భేదం కానరావడం వల్ల ఈ ఇరువురు కవులూ ఒక్కరు కారని విజ్ఞుల అభిప్రాయం. 9 వ శతాబ్దంలోనే మరొక భారతం వెలసిన కారణంగా, అంతకు పూర్వం వెలసిన భారతానికి ప్రచారం తగ్గిపుండవచ్చునని శ్రీ జగన్నాథన్‌గారి అభిప్రాయం.

10 వ శతాబ్దములో రాజ్యము చేసిన రాజసింహు డనే పాండ్యుడు వేయించిన చిన్నమనూరు శాసనములో అతని పూర్వులు చేసిన పలు కార్యములు పేర్కొనబడినవి. వాటిలో ఒకటి సంస్కృత మహా భారతమును తమిళము లోనికి వెలయింపచేయుట:

"మా భారతం తమిళ్‌ప్పడుత్తుం
మదురాపురి చ్చంగం వైత్తుం......"
(మహా భారతమును తమిళము చేయు
మధురాపురి సంఘమును నెలకొల్పి—)

ఇట్లు మటచే సంస్కృతము నందలి భారతమును (వ్యాసకృతం) తమిళము చేయించే అభిలాషతో పాండ్యులు మధురా నగరంలో ఒక పరిషత్తు నెలకొల్పినట్లు స్పష్టమవుతున్నది. అయితే ఎవరు నెలకొల్పినది మాత్రము తెలియరాలేదు. అంతే కాక పై పరిషత్తు తమిళ మొనర్చిన భారతం పెరుందేవనార్‌దో మరి ఎవరిదో తెలియరాలేదు. బహుశా ఇదే పెరుందేవనార్‌కు పేరు పెంపులు చేకూర్చిన భారతమై ఉండవచ్చునని విశ్వసించబడుచున్నది. ఇది కనుక నిజమైనచో క్రీ. శ. 10 వ శతాబ్దిలో ప్రాచీన పాండ్య భూపతుల సమాదరణమున తమిళములో సంస్కృత భారతమునకు తొలి అనువాదం వెలసినదని చెప్పవచ్చును.

తరువాతి కాలమున—అనగా 13 వ శతాబ్ది ప్రారంభమున—అరుళిన్నిక్కర్ అనే కవి భారతమును తమిళము లోనికి అనువదించినట్లు శాసనం ఒకటి సాక్ష్యం ఇస్తున్నది. ఆ శాసనములో అతడిట్లు పేర్కొనబడినాడు. "అరుళ్ నిల్లై విశాకన్ (త్రైలోక్య మల్లన్ వత్సరాజన్" అని.

పిమ్మట 14 వ శతాబ్దము మధ్య భాగములో తమిళమున మరొక భారతం వెలసెను. నేడు తమిళమున బహుళ ప్రచారమున ఉన్న భారతం ఇదే. దీనిని విల్లి పుత్తూరార్ అనే పండిత కవి సంతరించినాడు. అందువల్ల దీనికి విల్లిపుత్తూరార్ భారతం అనే పేరు కలిగింది. కాని దీని ప్రసిద్ధనామం 'విల్లి భారతం'.

విల్లి భారతం సంస్కృతమున అగస్త్యభట్టు అనే కవి రచించిన భారతమునకు అనువాదమని శ్రీ జగన్నాథన్‌గారి అభిప్రాయం. కొన్ని చోట్ల అగస్త్యభట్టును అనుసరించి, మరికొన్ని చోట్ల కథను విస్తరించి విల్లి భారత రచన చేసెను. విల్లి భారతం సంస్కృత పద భూయిష్ఠం. తనకు పూర్వులైన తమిళ కవులు చేపట్టని కొత్త ఛందస్సులను కూడ అతడు చేపట్టెను. విల్లి పుత్తూరార్ ప్రధాన శీర్షికకు పర్వమని, ఉపశీర్షికకు సర్గమని పేర్లు ఉంచినాడు.

విల్లి భారతమునకు తరువాత కూడ తమిళములో మరి కొన్ని భారతములు వెలసినవి. నల్లాపిళ్లై అనే కవి విల్లి భారతంలో చెప్పబడని కొన్ని ఉపాఖ్యానాలు రచించి భారతమును విస్తరించెను. రంగనాథుడనే మరో కవికూడ భారతం రచించెను. మావిందం అనే కృతిలో భారత గాథ సంక్షిప్తంగా చెప్పబడిందని పండితుల విశ్వాసం. ఇది దొరకడంలేదు. వ్యాస కృత భారతానికి ఆధారమని అనదగిన 'ఆదివరునత్తు, ఆదివరుమం' అనే ఒక గ్రంథం వెలసినట్లు తెలియవస్తున్నది. ఆ నాళ్లలో భారత కథకు ఎంత ప్రచారం ఉండేదో ఈ విషయాధికం ప్రబల నిదర్శనం.

ఇక కన్నడమును పరిశీలిద్దాం. క్రీ. శ. 940 ప్రాంతాల పంపకవి భారతమును కన్నడమున సంతరించినాడు. దీనికి విక్రమార్జున విజయం, పంప భారతం అనే పేర్లు కలవు. గ్రంథ నాయకుడు అర్జునుడు కథా నాయకుడని మనం గ్రహించవచ్చును. పాత్ర పోషణ దృష్టితో చూచినప్పుడు పంపని భారత కథకూ, వ్యాసుని భారత కథకూ భేదం చాల ఉన్నది. 949 లో కన్నడ 'రత్నత్రయము'లో కడపటివాడైన రన్నకవి గదా యుద్ధమును సంతరించినాడు.

ఇది కూడ భారతకథైన అది కన్నడ పండితుల విశ్వాసము. దీనికి సాహస భీమ విజయం అనే నామాంతరం ఉన్నది. ఇందులో భీముని పాత్రయే కాక దుర్యోధనుని పాత్ర కూడ సజీవంగా చిత్రించబడడం గమనింపదగిన అంశం. కన్నడములో భారత కథను తీసికొని కావ్యాలు సంతరించిన పంపకూ, రన్నకూ జైన కవులే. కాగా ఈ రెండు కృతులూ జైన సంప్రదాయమునకు చెందినవిగా గణించబడుతున్నవి. పంపని భారతంలో కథా నాయకుడైన అర్జునునికి కృతిపోషకుడైన తెంచన అరికేసరికి అభేదం కల్పించబడింది.

నన్నయభట్టు తోనే తెనుగున కావ్యం రచన ఆరంభం కావడంవల్ల, భారత రచనకు కూడ అతడే ఆద్యు డనడంలో సందేహం లేదు. కాని నన్నయకు పూర్వమే తెనుగులో కూడ ఏదో ఒక రూపంలో భారతం వెలసి వుండవచ్చునని పూహాగానం చెయ్యవచ్చును. నన్నయకు సమకాలికుడని కొందరు తలచుకున్న తలచుచున్న అథర్వణాచార్యుడు కూడ తెనుగున భారతం సంతరించినాడు. ఇది నేడు దొరకకపోయినా, ఇందులోని కొన్ని పద్యాలైనా దొరకడం మన అదృష్ట విశేషమే. అయితే అథర్వణుడు భారతమును పూర్తిగా వ్రాసెనో లేదో తెలియవచ్చుట లేదు.

ఇక రాజరాజ నరేంద్రుడు వ్యాసుని భారతమునే అంగీకరింపుమని నన్నయను కోరడంలోని ఆంతర్యమును పరిశీలిద్దాం.

వైదిక మతోద్ధరణకు పనుము లింగించిన మహారాజు రాజరాజ నరేంద్రుడు. వైదిక మత ధర్మాలకు పరమావధి వ్యాసమునీంద్రుని భారతం. అది పంచమ వేదమని కూడ ప్రసిద్ధి చెందినది. "ధర్మ తత్త్వజ్ఞులు......" అనే పద్యంలో నన్నయ వర్ణించిన విధమును కనుక గమనిస్తే వ్యాసుని రచన పరమ పవిత్రమైన రచనగానే కాక విజ్ఞాన సర్వస్వంగా కూడ గోచరిస్తుంది. వేదవ్యాసుడు మాత్రం తక్కువవాడా? ఆయన విష్ణు సన్నిభుడు. మీదుమిక్కిలి విశ్వజనీన దృష్టితో వ్రాయబడినది భారతం. అందువల్లనే రాజరాజ నరేంద్రుని దృష్టి తద్రచన మీదికి ప్రసరించి వుంటుంది. దానిని తెనుగు చేయించడం తన ధర్మ మనుకున్నాడు. అందుకు తనవలె వైదిక మతావలంబకుడైన ఒక మహాకవిని నియమించినాడు. కృతకృత్యుడైనాడు.

సూక్ష్మంగా పరిశీలిస్తే మన కొక విషయం స్ఫురిస్తుంది. ఆదినుంచీ భారతీయ వ్రాతయాన్ని ఏకంపదం చేసుకున్న రమణీయ రచనలు రామాయణ మహాభారతాలు. ఈ విషయాన్ని జైన బౌద్ధులు గుర్తించే వుంటారు. ఇందుకు నిదర్శనం తమిళ కన్నడ భాషలలో జైన రామాయణాలు ఉండడమే. అనగా తమ మత పరంగా రామాయణ కథను వారు రచించుకొన్నా రన్న

[మిగతా 8 వ పేజీలో]

స్లొరిజెక్స్‌పోర్టు, ప్రొహా, జెకొస్లొవేకియా
సిగ్మా పంపులు
● లిఫ్ట్ ఇరిగేషన్ ● సిమెంట్ ప్లాంట్స్
● వాటర్‌వర్క్స్ ● పేపర్ మిల్స్
● డ్రెయినేజీ స్కీములు ● కెమికల్ వర్క్స్
● షుగర్ ఫ్యాక్టరీలు ● గనులు,
● సబ్‌మెర్సిబుల్ కొల్లరీస్ వగైరా.
దక్షిణ ఇండియాలో సోల్ ఏజంట్లను సంప్రతించండి.
నేషనల్ ఇంజనీరింగ్ కంపెనీ
(మద్రాసు) ప్రైవేట్ లిమిటెడ్
379 నేతాజీరోడ్డు ::: మద్రాసు-1.
బ్రాంచీలు:
సికింద్రాబాద్—విజయవాడ—కాకినాడ—చిత్తూరు.

ఏజంట్లు: దావా అండ్ కో., సోల్.
88, వైసెయిప్పనాయక్ వీధి, మద్రాసు-1.

For Iris INKS
CONTACT
M/s. RESEARCH CHEMICAL LABORATORIES,
MADRAS-4 BANGALORE-3

ఈ దీపావళి శుభసమయమున మా ఖాతాదారులకు అభినందనలు
మా మల్లు తానులు
A. 31, A. 301 & A. 3001

గ్యారంటీ
★ మేలి రకానికి
★ సరసమైన ధరలకు
★ సరైన కొలతలకు
పేరొందినవి
★
ఆంధ్రప్రదేశ్ అంతటా
ప్రజాదరణ పొందినవి.
వ్యాపార భోగట్టాలకు వ్రాయండి.
Aiyappan Swadeshi Cloth Stores,
K.M.R.S. Muthuswamy Chettiar & Co.,
HAND-LOOM CLOTH MERCHANTS,
ESWARAN KOVIL STREET, ERODE.

డాడ్జ్
డీసెల్ ట్రక్‌లు మరియు బస్సులు
ఫార్గో
దీపావళి
అభినందనలు
ది ప్రీమియర్
ఆటోమొబైల్స్,
లిమిటెడ్,
బొంబాయి


రీటా కురుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెండ్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్, తల వెండ్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేను కొరుకు, ఇంకను తల వెండ్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరు కూడా నేటినుండియే రీటా వాడుడు.
రీటా హిందూదేశమంతటా దొరకును
కేశ సంపదకు
రీటా

"నా కాలేజి స్నేహితులు" చిత్రకారుడు:—కస్తూరి భాస్కరరావు

పగటి వేషాలు

శ్రీమతి జి. మాణిక్యాంబ

జానపద కళలలో చాలా 'రకాలువ్నాయి! మన ప్రాచీన సంగీత రూపకమయిన బుర్ర కథ, హాస్య, వినోద ప్రధానమయిన తోలు బొమ్మలూ, వీధి భాగోతాలూ — ఇవన్నీ దేశీ శాఖ క్రిందకే వస్తాయి. ఈ దేశీయ శాఖల క్రిందకే వస్తుంది — మన ప్రాచీన వినోద కళ అవదగిన పగటి వేషధారణ అనబడే విచిత్ర వేషధారణ కూడా!

అయితే — ఈ పగటి వేషాలే ఇతర రాష్ట్రాలలోనూ, ఇతర దేశాలలో నూ చాలా తేడాగా కనిపిస్తుంది— దానికి కారణం ఆయా జాతుల అభిరుచులకూ, ఆయా మాండలిక వాతావరణానికి తగినట్లు— ఆయా వేషాలూ, రూపాలూ, పాటలూ వుంటాయి. అలాగే మన ఆంధ్ర దేశంలో మన చారిత్రక గాథలూ, వాటి సమస్యలూ— అక్కడి ప్రజల అభిరుచులకు అనుగుణంగా వుంటాయి అన్నది మన కందరకూ తెలిసిన విషయమే!

ఆంధ్రదేశంలో తోలు బొమ్మలూ, బుర్ర కథలూ, పగటి వేషాలూ చాలా ప్రచారం, ఆదరణా పొందినట్లుగానే చైనాదేశంలో "కీలు బొమ్మలు" అని పిలువబడే విచిత్ర వేషధారణ ప్రదర్శనం చాలా ప్రచారమూ బహుళ జనాదరణా పొందింది — తోలు బొమ్మలూ, పగటి వేషాలూ మనకు ఎంత ప్రాచీన మయినవో — చైనావారికి ఈ "కీలుబొమ్మలు" అంత ప్రాచీన మయినవి. ఖచ్చితంగా చెప్పాలంటే రెండు, మూడు శతాబ్దాలనాడే ఈ చైనా జాతీయ కళ చాలా ప్రచారంలో వుండి వున్నట్లు చారిత్రకాధారాలు కనుపిస్తున్నాయి. పోతే, ఇక్కడ ఒక విషయం మనం చెప్పుకో వలసి యుంటుంది. ఏమిటీ అంటే — నాడు మన బుర్ర కథలూ, పగటి వేషాలూ, తోలు బొమ్మలూ — వాటి ప్రాచీన చారిత్రక గాథల ఇతివృత్తంగా గొని ప్రదర్శించే వారు. కాని, నేడు — ప్రాచీన కళారూపా లన్నింటి లోనూ నూతన ప్రక్రియలు అమలులో వున్నాయి.

ఛాయా ప్రదర్శనల (షేడో ప్లేస్) పేరున తోలుబొమ్మలనే— నేటి అభిరుచులకూ, అవసరాలకూ అనుగుణంగా — మార్చి ప్రదర్శిస్తున్నారు — అలాగే బుర్రకథలూ, పగటి వేషాలూ కూడా!

దీనికి తార్కాణగా చూడండి! బుర్రకథలకు పూర్వం — ప్రాచీన చారిత్రక గాథలు మూలంగా ఎంచుకోబడినాయి, నేడు నేటి ప్రజా సమస్యలూ, పోరాటాలూ కథలుగా తయారయినాయి. అలాగే పగటి వేషాలూ, తోలు బొమ్మ లనబడే ఛాయా ప్రదర్శనాలూ కూడా!

కాని, విచిత్రమూ, విశేషమూ ఏమిటీ అంటే — ఈ ప్రాచీన కళా స్వరూపాలు నేటికీ ఎంతో గౌరవించబడుతూ చక్కని వినోదాన్నీ, విజ్ఞానాన్నీ, సందేశాలనూ ఇస్తూండడము!

ముఖ్యంగా ఈ వ్యాసం ప్రధానోద్దేశ్యం— "పగటి వేషాలు"ను గురించి కనుక—దానిని గురించి చూదాం!

"పగటి వేషాలు" అన్న పేరులోనే — ఈ వేషాలు పగలు వేసుకొని ప్రదర్శిస్తారని మనకు తెలియ వస్తుంది. పగటి వేషధారణవల్ల పూర్వకాలంలో చాలా లాభాలు సాధించే వారని చెప్పుకోడం విన్న విషయమే!

ఆయా వేషంకు తగ్గట్లు — వేషధారణ, దుస్తులలో, రూపులో, నడకలో, కట్టులో, బొట్టులో — తీర్చి దిద్దినట్లు తయారయి— ఆయా వేషాలకు తగినట్లు — హాస్యపూరిత మయిన గొంతుకతో మాట్లాడుతూంటే కడుపుబ్బ నవ్వొస్తుంది — ఈ విషయం ఈ పగటి వేషాలు గ్రామాలలో చూసిన ప్రతివారికీ జ్ఞాపకం వుండే వుంటుంది.

ఈ పగటి వేషాలు 64 రూపాలు. వీటినే జాతీయాలని అంటారు — జాతీయాలనడం పరిపాటి!

పూర్వకాలంలో కూడా — జాతినీ, సంఘాన్నీ నానారకాలుగానూ — పెద్దరికం పేరుతోనో, లేక మరో విధంగానో దోచుకోవడం పరిపాటి! ఈ విషయం మనకు మన ప్రాచీన చరిత్ర చెప్పిన జగ మెరిగిన చరిత్ర సత్యం! అలా దోపిడీల-క్రింద, అధికారకబందకరాళ హస్తాల క్రింద నలిగి బాధపడుతూన్న అమాయక ప్రజల కష్టాలను — బట్టబయలు చేయడం అవసరం. అలాటి పరిస్థితులలో — వాటిని ప్రచారం చేయడానికి బుర్రకథలు లాగానే ఈ పగటి వేషాలు ఎంతో ఎంతో సహాయపడ్డాయన డంలో సందేహం లేదు.

పదమూడవ శతాబ్దం నాటికే ఈ పగటి వేషాలు ప్రచారంలో వుండి వున్నట్లుగా కనిపిస్తుంది. ఈ పగటి వేషాలనే విచిత్ర వేషాలు, లేక ప్రచ్ఛన్న వేషాలు అనడం కూడా జరుగుతూంది.

అసలు ఈ పగటి వేషాలు ఆంధ్రలో ప్రచారంలోకి రావడానికి ప్రధాన కారకులుగా— మూల పురుషులుగా — ఏల్చూరిజల వెంకట్రామయ్య గారని చెప్తారు. రెండు, మూడు శతాబ్దాల క్రితం — మైసూరు ప్రాంతాల నుంచి వచ్చి ఈయన ఈ పగటి వేషాలను— రేపల్లె కేంద్రంగా — ఇక్కడి వారికి తర్ఫీదు చేశారని చెప్తారు. కాని ఈ పగటి వేషాలకు కృష్ణా జిల్లాలో వున్న గడ్డిపాడు ప్రధాన కేంద్రంగా నిలిచింది — అందుకే వీటికి గడ్డిపాడు భాగోతులని పేరు ఏర్పడిందని చెప్పడం జరుగుతూంది.

ఈ పగటి వేషాలు వేసే వారిలో గొప్పతనం — అన్ని కులాల, మతాల, వర్గాల వారూ మాట్లాడే భాషోచ్చారణా, అచ్చంగా అలాగే మాట్లాడడం — ఈ విషయంలో గడ్డిపాడు వేషధారులను ప్రత్యేకంగా పేర్కొనవలసి యుంటుంది.

చారిత్రకంగా తిలకించినా పగటి వేషాల ప్రాధాన్యం చాలా ప్రధానంగా కనిపిస్తుంది— అందుకు కొన్ని ఉదాహరణలు పరికిద్దాము :

1. ప్రతాప రుద్రీయ నాటకం — చాలా మందికి తెలిసినదే — అందులోని యుగంధరుని పాత్రను ఒక్కసారి తిలకిస్తే — మనకు విచిత్ర వేషాల ప్రాధాన్యత గోచరించక పోదు. మంత్రి యుగంధరుడు అలా పగటి వేషం (మారు వేషధారణ) వేసుకొని, ప్రతాపరుద్రుని విడిపించుకొన్న గాథ ద్వారా ఈ విచిత్ర వేషధారణ ఎంతటి ప్రాచీనమైనదో, ఎంతటెంతటి పనులను సాధించే ఆయుధంగా వుండేదో మన మూహించగలము!

అదే కాదు — చాలా ప్రాచీన చరిత్రనే తిలకిద్దాము — పాండవుల అజ్ఞాతవాసం ఏమిటి అంటారు? పంచపాండవులు మారు వేషంలో అజ్ఞాతవాసము చేసిన పవిత్ర చరిత్ర ఆంధ్రుల మయిన మన కందరకూ దగ్గరి గాదే!

పోతే — కర్ణాటాంధ్రక్ష్మా వల్లభుని కొలువులో — పౌశ్య చక్రవర్తి తెనాలి రామలింగడు ఎన్ని మారువేషాలు వేసి — ఎన్ని విచిత్రాలు సల్పాడో — తెలిసిన విషయమే!

దీనినిబట్టే ఈ "పగటి వేషాలు" ద్వారా ఎంతెంత పనులు ఎలా సాధించగలిగే వారో— ఈ ప్రాచీన, వినోదకళకు — ఎంతటి చరిత్ర, ప్రఖ్యాతి వుందో మనకు అర్థమౌతూంది!

ఈనాడు గడ్డిపాడు వారిదే ఈ ప్రదర్శనలో ప్రథమ నామం!

"వీరు ఆంధ్రదేశ మంతటా తిరిగి, ఎందరో జమీందార్లనూ, ప్రజలనూ తమ విద్యచే మెప్పించి అగ్రహారాలు పొందారనీ, తర్వాత కూచిపూడి వారూ, ఈతముక్కల జంగాలూ ఈ పగటి వేషధారణా విద్యను అభ్యసించి — ప్రచారంలోకి తెచ్చారనీ, గడ్డిపాడు వారూ, కూచిపూడి వారూ కళ్ళే వేషాలు సత్త్వ గుణ ప్రధాన మయినవీ, సాంఘిక సంక్షేమం ఆశించినవి నవీ, ఈతముక్కు జంగాలు మాత్రం— శూర్పణఖ వేషం, తామస వేషధారణలకు దిగి— పగటి వేషాలను భీభత్సం క్రిందకు మార్చారనీ, క్రమంగా ఈ తామస వేషాలకే ప్రాధాన్యం ఎక్కువయి, ప్రయోజన శూన్య మవడంతో— నానాటికీ క్షీణించడం జరిగిందనీ" శ్రీ శ్రీనివాస చక్రవర్తి గారు నాటక కళా పరిణామం అన్న వ్యాసంలో వివరించి వున్నారు.

ఈ పగటి వేషాలు అనేవి, విచిత్ర వేషాలు అనేవి నేడు కూడా చాలా ప్రధాన ప్రదర్శనలకు పనికి వచ్చేవే! నేటి సాంఘిక పరిస్థితులను — ప్రజల దృష్టిక్కీ, ప్రభుత్వాల దృష్టిక్కీ తీసుకు రావడంలో ఇవి చాలా ఉపయోగపడ్తాయి!

నేడు విచిత్ర వేషధారణ (నూతన పద్ధతిలో) ప్రదర్శకులలో ప్రథములుగా—చక్కని కీర్తిని గడించుకున్న ప్రధాన వ్యక్తిగా — డాక్టర్ చంద్రశేఖరం గారిని పేర్కొనవలసి యుంటుంది. ఈయన గాంధీ, నెహ్రూ, జిన్నా, మొదలయిన నాయకుల వేషాలు వేసి — ఆంధ్రదేశం అంతటా ఎంతో ఖ్యాతి గడించుకొన్నారు. ఆహార్యంలో విశాలాంధ్ర మొత్తంమీద పేర్కొనాలంటే డాక్టర్ చంద్రశేఖరం గారినే పేర్కొనవలసి యుంటుంది!

ఎటునుంచి ఎటు చూసినా, నిన్నటి నుంచి నేటి వరకు గమనించినా — బుర్రకథలకూ, తోలుబొమ్మలకూ వున్నంత గౌరవమూ, ఈ పగటి వేషాలకూ వుంది — ఇటువంటి ప్రాచీన వినోద జాతీయ దేశి కళలకు ప్రభుత్వమూ, ప్రజలూ, నాయకులూ — వేయేల — అన్ని వెంపుల నుంచీ ప్రోత్సాహం అందాలి — అలా అందిన నాడు తెలుగువారి ప్రాచీన కళలు తిరిగి మరొక్కసారి ప్రపంత ప్రజానీకంచేత నివాళు లెత్తించుకొంటుందనుటలో సందేహం లేదు!

ఖమ్మంమెట్టు, నవంబర్ 1— ఖమ్మంజిల్లా భారత సేవక్ సమాజ్ ఆధ్వర్యాన జక్కూర్లారావుపేట గ్రామంలో విద్యార్థి శిబిరము నడువబడుతున్నది. శిబిరంలోని శిక్షణార్థులు గ్రామం నుంచి పాలేరు రోడ్డుకు కలపడానికి రోడ్డు పోస్తున్నారు. 65 మంది విద్యార్థులు నేటికి మూడు ఫర్లాంగుల రోడ్డు పోయగలిగారు. జిల్లా భారత సేవక్ సమాజ్ కన్వీనర్ శ్రీ పెరవల్లి వెంకట రమణయ్యగారు కార్యకలాపాలు సాగిస్తున్నారు.

"వియోగ పరితప్తులు" చిత్రకారుడు —వరూ శ్రీనివాసశర్మ

మాంత్రిక శిరోమణి

(12 వ పేజీ తరువాయి)

వేద్చుకుని భాస్కరులకు గంగ ఒడ్డున వచ్చి కూర్చున్నారు. పండితు లందరూ వచ్చి సమావేశం అయారు. కుంకుమానంద స్వాముల వారు దూరంగా కూర్చున్నారు.

ఒక పండితుడు మానుషాదిటి ప్రశ్న వేశాడు. భాస్కరరాయమణి జంకూ గొంకూ లేకుండా అలాగే కూర్చుండి 'సావధానంగా వినండి. ఇదుగో యోగినీగణం పేర్లూ, చరిత్ర చెబుతున్నాను' అని చెప్ప నారంభించాడు.

ఆ సంధ్యా సమయంలో గంగా నదిపై నీలాకాశం మీద కొన్ని కోట్ల గంటలు మ్రోగినట్టు కంఠధ్వనులు వినవచ్చాయి. మణికింకిణులు ధ్వనిస్తున్నాయి. పద్మాసన బద్ధుడైన భాస్కరరాయమణి పెదవులు నిర్విరామంగా ఉచ్చరిస్తున్నాయి. ఆ ఒక్క కంఠంలో కొన్ని కోట్ల కంఠధ్వనులు కలిసి ఒక్కమారే పేర్లూ, చరిత్రలూ చెబుతున్నాయి. ప్రక్కనే ప్రశాంతంగా ప్రవహిస్తూన్న భువన పావని భాగీరథి పులకరించినట్లు ఉత్తుంగ తరంగాలు దొంతర దొంతరలుగా లేచి పైన నిరవకాశమైన ఆకాశరంగం మీద చతుష్షష్టి కోటి విమానాలలో ఆసీనలై తమ పేర్లనూ, చరిత్రలనూ చెబుతూన్న యోగినీ గణాలను ఆహ్వానిస్తున్నాయి.

ఎదురుగా కూర్చున్న పండితులు విశ్వేష్టులై పోయారు. ఎడతెరపి లేక వస్తూన్న ఆ ధ్వనిని వింటూనే వున్నారు. భాస్కరరాయమణి అలాగు చెప్పుకుని పోతున్నాడు. వారి కేమీ తోచలేదు. దూరంగా కూర్చుండి ఆనంద బ్రహ్మోపాసకుడై వున్న కుంకుమానంద స్వాముల వారి యొద్దకు వెళ్ళి

స్వామీ! ఏమి టే వింత? అని తడబాటుతో అడిగారు. స్వాములవారు నవ్వి మాట్లాడక తన కమండలూదకంతో వారి కళ్ళు తుడిచి భాస్కరరాయమణిని చూడం డన్నాడు. చూచారు.

భాస్కరరాయమణి దక్షిణ భుజాగ్రంమీద లలితాంబ, వామ భుజాగ్రంపై శ్యామలాంబ ఉన్నట్టు కనుపించారు.

కాశీ పండితు లందరూ చట్టున వెళ్ళి భాస్కరరాయమణికి అభివందనాలు చెల్లించు కున్నారు. భాస్కరరాయమణి పరదేవతకు ప్రతినిధి అని గాఢంగా నమ్మి ఆయన పలికినదే లలితా సహస్రనామాలకు యథార్థమైన భాష్యం అని ప్రవర్తించారు.

భాస్కరరాయమణి కవితా విలాసాలు చెప్పాలంటే వ్యాసం త్రివిక్రమావతారం అయిపోతుందని ఇంతలో విడిచిపెట్టుతున్నాను.

పరదేవతను ఉపాసించేవారూ, పరదేవతను మించి శక్తి లేదని విశ్వసించేవారూ పరమభక్తితో ఆ జగదంబను పూజించే శుభదివస మిది. కనుక మానవ జగతికి అవతరించిన పుంభావ సరస్వతి, మహా మాంత్రిక శిరోమణి, భాస్కరరాయమణిని పుత్రరత్నంగా కన్న ఆంధ్ర వసుంధర సార్థక నామ్నిగా, ఆమెనూ, ఆ రత్నాన్నీ స్మరించి జోహారు లర్పించడం ఆంధ్ర జాతి కంతకూ అవశ్యం అనుష్ఠేయం.

ఈ టైరు విూ వ్యవసాయ ఖర్చులను తగ్గిస్తుంది

ట్రాక్టర్‌కు డన్‌లప్ ఆర్ టి 33 ఓపెన్ సెంటర్ ట్రాక్టర్ టైర్ వాడినచో ట్రాక్టర్‌తో వ్యవసాయం చేయడం చాలా తేలిక. గట్టి, పాడుపోయిన నేలమీద దృఢత్వంతో పనిచేయడానికి అవసరమైన ఎక్కువ గ్రిప్ వారిని దీనికి ప్రత్యేక ట్రాక్టర్ మీద నష్టమయ్యే నవర్‌ను తగ్గించి, రోజుకు ఎక్కువ ఎకరాల భూమిని దున్నడానికి ఈ టైరు సాయపడుతుంది.

ఇతర రకాలకంటె ఎక్కువగా డన్‌లప్ ఆర్ టి 33 టైరులే ఇండియాలో ట్రాక్టర్ లకు వాడబడుతున్నవి.

డన్‌లప్

DTC-15 T6

సంతోషకరమైన దీపావళి అభినందనలు
మా ఖాతాదారులు, శ్రేయోభిలాషులు అందరికీ
మినగలకు
జ్యోతి, సన్‌బ్రైట్, అపోలో-స్టార్ డైమండ్లు
ఎన్నుకొనండి. అన్ని సెంటర్లలో దొరకును.
ధరల జాబితాకు వ్రాయండి:
K. ALAGIAMANAVALAN CHETTY,
Post Box No. 411, TIRUCHIRAPPALLI-8.

మా ఖాతాదారులకు, హితైషులకు దీపావళి శుభాకాంక్షలు



షేక్ ఇస్మాయిల్ అండ్ సన్
బావుటా బీడీ ఫ్యాక్టరీ, తెనాలి
బ్రాంచి: చాకలపేట — మద్రాసు 21



ఆగ్గండీ ధరించు గుడ్డలు,
ఆకర్షణీయమైన ప్రింట్లు
చీరెలు, వాయిల్స్, లాన్ గుడ్డలు,
జేబు రుమాలాలు
మినిరన్ పాప్లిన్లు,
"సాన్‌ఫొరైజ్డ్" మార్కు పాప్లిన్లు
ఛొక్కా గుడ్డలు
ధోవతులు
లాంగ్‌క్లాత్,
దుప్పట్లు, దోమతెర గుడ్డలు,
తుండు గుడ్డలు

కాలిక్లాత్ కాలికో మిల్స్ గుడ్డలు

calicloth

మీకు
దీపావళి
శుభము గూర్చుగాక

తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్
టుషార్ వనస్పతి, నిరాలా సబ్బు ఉత్పత్తిదారులు

హెడెంజా

మూల వ్యాధులకు.
ప్రతి చోట దొరుకును

శాస్త్రీయమైన
ఆయుర్వేద ఔషధములకు
జి. వి. రెడ్డి అండ్ కో,
(రిజిస్టర్డు)
గోపాలపురం, తూర్పు గోదావరిజిల్లా
నేడే క్యాటలాగుకు వ్రాయండి.
బొల్లి, మేహపాద, చర్మ సుఖ వ్యాధులకు ప్రత్యేక చికిత్స !!

ప్రజల గిరాకీ తీర్చడానికి
ఇప్పుడు
ప్రవేశపెట్టుచున్నాము



లక్ష్మీ బ్రాండ్
జామా ఆయిల్
4 ఔన్సుల సీసాలలో
లాభకరమైన ధర
తలనొప్పి, దగ్గు, జలుబు
మున్నగువాటికి
1910 నుంచి ప్రఖ్యాతిగాంచిన సిద్ధౌషధము
అన్ని చోట్ల దొరుకుతుంది
ఉత్పత్తిదారులు
అమర్‌చంద్ శోభాచంద్
95, నైనియప్పనాయకన్ వీధి,
పోస్టు బాక్స్ 618, మద్రాసు-3.

CANARA SPRINGS

అంతర్జాతీయ ప్రమాణములకు
తగినట్లు నిర్మింపబడిన స్ప్రింగు

43 సంవత్సరాల అనుభవంతోను, భారత రోడ్ల పరిస్థితుల పరిజ్ఞానం తోను, సమస్త ఆధునిక సాంకేతిక సాధన సంపత్తి తోను, అమెరికాలో శిక్షణ పొందిన నిపుణుడైన యింజనీర్ పర్యవేక్షణ క్రిందను, ప్రతి స్ప్రింగు అన్ని ప్రయోజనాలకు అక్కరకు వచ్చేటట్లు తీవ్రముగా పరీక్షింపబడి అంతర్జాతీయ ప్రమాణములకూ, భారత రోడ్ల పరిస్థితులకు అనుగుణంగా తయారుచేయబడింది. అందువల్లనే, కెనరా స్ప్రింగులు ఎట్టి పరిస్థితులలో కూడ నమ్మకముగా పనిచేయును.



తయారుచేయువారు:
కెనరా వర్కుషాప్స్ లిమిటెడ్,
మెంగళూరు-3.

మద్రాసు ఆఫీసు: 40, జనరల్ పాటర్స్ రోడ్డు, మౌంట్‌రోడ్డు, మద్రాసు—2.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: దక్షిణ ఇండియాకు (కొచ్చిన్ మినహా) టి. వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మధురై. బ్రాంచీలు: సుందరం మోటార్సు ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు—6; మద్రాస్ ఆటోసర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాస్ అండ్ బెంగుళూరు; ట్రిచూరుకు: పాపులర్ ఆటోమొబైల్స్.



ఈమె సౌందర్యవతి — ఈమెతో
కాలక్షేపము ఆనందముగా ఉంటుంది
... దీని రహస్యము



టాటావారి
జై
మోహక పరిమళముగల సౌమ్యమైన టాయిలెట్ సబ్బు!
టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

మా
అభిమానులందరకు
మాహృదయపూర్వక
దీపావళీ
శుభాభినందనలు

ది పంజాబ్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్
స్థాపితం: 1895

ఎస్. పి. జైన్ — చెయిర్మన్
ఏ. యం. వాకర్ — జనరల్ మేనేజర్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

(1350 ఫసలీ, హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ ఆక్టు క్రింద ఇండియాలో స్థాపింపబడినది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఆక్టు, 1956 క్రింద పేరు మార్చబడి పరిమితమైన బాధ్యతతో మూలధనము రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బ్రాన్స్ఫరు చేయబడినది.)

అధికారము పొందిన మూలధనము: రు. 1,00,00,000
జారీచేయబడిన & చెల్లింపబడిన మూలధనము: రు. 50,00,000

ఇండియా అంతటను అల్లుకొనియున్న 49 ఆఫీసుల ద్వారాను, కరెస్పాండెంట్ల ద్వారాను సంపూర్తిమైన బ్యాంకింగ్ సర్వీసును ఇచ్చుచున్నది.

హెడ్డాఫీసు: హైదరాబాద్ (ఆంధ్రప్రదేశ్)

బొంబాయిలో ఆఫీసులు:

ఫోర్టు బ్రాంచి:	మండ్వి బ్రాంచి:
న్యూ ఇండియా అష్యూరెన్సు బిల్డింగ్, మహాత్మాగాంధి రోడ్డు, ఫోర్టు, బొంబాయి—1.	262—270, నర్సీనాథ వీధి, భట్ బజార్, బొంబాయి—9.

మద్రాసు ఆఫీసు: 41, కంచిన్నివీధి.

ఇతర ఆఫీసులు, ఆంధ్రప్రదేశ్:

ఆదిలాబాద్, బోధన్, చేట్ బ్రాంచి (పతేర్గట్టి, హైదరాబాద్), గద్వాల్, జడ్చర్ల, జగిత్యాల్, జనగాం, కరీంనగర్, ఖమ్మంమెట్టు, కొత్తగూడెం, మహబూబ్‌గంజ్ (హైదరాబాద్), మహబూబ్‌నగర్, [illegible] నాగార్జునసాగర్, నల్గొండ, నిజామాబాద్, నారాయణపేట, పెద్దపల్లి, సికింద్రాబాద్, సిర్పూర్ (కాగజ్ నగర్), సుల్తాన్‌బజార్ (హైదరాబాద్), సూర్యాపేట, తాండూరు, వరంగల్, జహీరాబాద్.

బొంబాయి స్టేటు:

ఔరంగాబాద్, బీడ్, ధర్మాబాద్, హింగోలి, జాల్నా, లాతూర్, పర్బణి, నాందేడ్, ఉస్మానాబాద్, వసమత్, పర్లి-వైజనాథ్, శైలు, ఉద్గీర్, వైజాపూర్.

మైసూరు స్టేటు:

బీదర్, గుల్బర్గ, కొప్పళ్, రాయచూర్, సేడమ్, యాద్గిరి.

అన్ని రకముల విదేశ ద్రవ్య మారకపు వ్యాపారములు నిర్వహించబడును. ఇతర సర్వీసుల వివరములు, డిపాజిటు రేట్ల వివరములు బ్యాంకు యొక్క ఏ బ్రాంచి నుండియైనా తెలిసికొనవచ్చును.

'అనాసిన్'
తలనొప్పులు, జలుబులు, జ్వరం,
వొళ్లు నొప్పుల నుండి
శీఘ్ర విముక్తిని గలిగించును
ఎందుచేతననగా దానిలో
నాలుగు మందులున్నవి



Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

మాంత్రిక శిరోమణి

శ్రీ యామిజాల పద్మనాభస్వామి

"శ్రీ[illegible] కలకలిక! కన్నె నవులనా
రామచంద్ర! నన్ను
నన్నేలుటకు దిక్కు కెవరయ్య?
రామచంద్ర!
సీతమ్మకు చేయిస్తి చింతాకు పతకము
రామచంద్ర! ఆ
పతకమునకు పచ్చ పదివేల వరహాలు
రామచంద్ర!
భరతునకు చేయిస్తి పచ్చల పతకము
రామచంద్ర! ఆ
పతకమునకు పచ్చ ఆయుదువేల వరహాలు
రామచంద్ర!
కలికి తురాయి నీకు [illegible] చేయిస్తి
రామచంద్ర!
కులుకుచు తిరిగేవు ఎవరబ్బ సొమ్మని
రామచంద్ర!

* * * *

రామదాసు బిరుదం పొందిన కంచర్ల గోపన్న పాడిన కీర్తన ఇది. ఇదేవిధంగా ప్రచారంలో ఉన్న కీర్తన. 'పచ్చలహారం' అంటే అర్థం తెలుస్తూనే ఉంది. 'కలికితురాయి' అంటే మనోజ్ఞమైన తురాయి అని అర్థం. ఎమరీవాల నిర్మితం కాదు. కలికి మనోజ్ఞమైన అని అర్థం. ఇక—

'సీతమ్మకు చేయించిన చింతాకు పతకం' అంటే? చింతాకు వంటి పతకమా? అర్థం దురూహ్యం. పరిశోధన వల్ల తెలుసుకోవలసి వచ్చింది.

'చింతాకు పతకము' అని పాడడం అపరూపంగా చెప్పవలసి వచ్చింది. 'చింతాకు' అని కాదు. 'చింతాక' అని మార్చుకోవాలి. దానికి తిరుగు లేని ప్రమాణం చూపుతున్నాను చిత్తగించండి.

'కనకాంగద కేయూర
కమనీయ భుజాన్వితా!
రత్నగ్రైవేయ చింతాక
లోల ముక్తా ఫలాన్వితా!
(లలితా సహస్రనామ శ్లోక సంఖ్య 64)

దీనికి సౌభాగ్య భాస్కరమనే పేరున వ్యాఖ్య వ్రాసిన శ్రీ భాస్కరరాయమఖి ఇల్లా వ్రాశారు:

'రత్నఖచిత గ్రైవేయేణ గ్రీవాభరణ చింతాకేన .... రత్నమయం గ్రీవా సంబంధి యదు చింతాకం ......

'చింతాకం ఆంధ్ర దేశేషు ప్రసిద్ధమ్.........

రతనాలు పొదిగిన చింతాకమనే ఆభరణం కంఠ భూషణం. ఆంధ్ర దేశములో చింతాకం సుప్రసిద్ధం అని చెప్పాడాయన. ఆ చింతాకపతకానికి చుట్టూ వేలించేట్టుగా ముత్యాలు కూరుస్తారు. అలాటి ఆభరణం ధరించినదని లలితాదేవికను వర్ణించిన సందర్భం ఇది.

కాగా వ్యాఖ్యాతృ చక్రవర్తి శ్రీ భాస్కరరాయమఖి ఈ కంఠాభరణం ఆంధ్రులు విరివిగా ధరిస్తారని ధ్వనిగా ఆంధ్రదేశంలోను చింతాకం ప్రసిద్ధం అన్నారు.

లేఖక గాయక ప్రమాదం వల్ల చింతాకము రానురాను 'చింతాకు' అయిపోయింది.

భాస్కరరాయ మఖికి తెలుగు దేశంలో విడని సంబంధం ఉన్నట్లు ఆయన చరిత్ర చెబుతూంది.

భాస్కరరాయ మఖి శిష్యులలో అగ్రగణ్యుడు విశ్వామిత్ర సగోత్రుడు శ్రీ జగన్నాథ పండితుడు. 'భాస్కర విలాసం' అనే పేరిట తన గురువుగారి జీవిత చరిత్రను సంగ్రహించి పద్యాత్మకంగా ఒక కావ్యం వ్రాశాడు. దానిలో ఉన్నది ఉదాహరిస్తున్నాను. అది పదునారవ శతాబ్దం ఉత్తరార్థం. బీజపూర్ సుల్తాన్ మంత్రి మండలిలో గంభీరరాయుడు ఒక మంత్రి. విద్య, శీలం, బుద్ధి, నీతి శాస్త్ర పారీణత, సిరి సంపద గంభీరరాయ మంత్రికి ఆజన్మసిద్ధమైన మహా భాగ్యం. ఏదం ఏడ సామగ్రితో ఆయన తన వంశానికి మూలపురుషుడైన విశ్వామిత్ర బ్రహ్మర్షికి అన్నింటా తగినవాడని అనాడు కీర్తిని ప్రతిష్ఠ పొందుకున్నాడు. సుల్తాన్ కోరికతో పారసీక భాషలోనికి మహా భారతం అనువదించిన వివిధ భాషాభూషణుడు. యజ్ఞ యాగాదులు చేసి సోమపీతి అయాడు. మంత్రాంగం లోనే కాక సిరి సంపదలో కూడా సాటిలేని క్రియాదక్షుడు. ఆయన ధర్మపత్ని కోనాంబ.

పన్ను పనులు చేయడానికి గంభీరరాయ పండితుడు మంత్రి హోదాతో సుల్తానుకై హైదరాబాద్‌లో మకాం పెట్టాడు. అనాడు భాగా నగరం అని హైదరాబాదుకు పేరు ఉన్నది. కారణాంతరాల చేత గంభీరరాయ మఖి హైదరాబాద్ వాస్తవ్యుడైపోయాడు. కొంతకాలానికి ఆ దంపతులకు ఒక పుత్ర రత్నం జనించింది. ఆ రత్నానికి 'భాస్కరరాయు'డని పేరు పెట్టారు. ఆ భాస్కరరాయలే ఈ వ్యాసానికి నాయకుడు.

భాస్కరరాయలకు బాల్యంలో విద్యలన్నీ తండ్రి ఉపదేశంతోనే సంక్రమించాయి. విశిష్టమైన అన్ని [illegible] సంక్రమించడం సముచితం కదా!

తండ్రి గంభీరరాయలు తీర్థయాత్రలు చేస్తూ కాశీ వెళ్లాడు. అప్పటికి భాస్కరరాయలు పిల్లవాడు. క్రొత్త విధానంగా తండ్రి [illegible] కాశీలో కుమారునకు ఉపనయనం చేశాడు. విద్యాభ్యాసం గురుముఖత జరగడం ఎంత శ్రీమంతుడికైనా ఒక సముదాచారం. కాగా భాస్కరరాయలు నృసింహాధ్వరి అనే పండితచంద్రుని దగ్గర కళలన్నీ ఉపదేశ మాత్రంలో తనవిగా చేసుకున్నాడు.

నృసింహాధ్వరి సామాన్యుడు కాడు. ఆయన జప నిష్ఠాగానికి పరదేవత ప్రత్యక్ష మయిందని పలుకుబడి. శాస్త్ర సముద్రాలను తంచి సారం అందినా వేదుకున్న విబుధ గురువని ప్రసిద్ధి. నారాయణ[illegible] అనే పిల్లగానికి [illegible] గ్రామంలో నృసింహ[illegible] ఈ నృసింహాధ్వరి పిల్ల అన్నాడట. [illegible] మండలంలో [illegible] ప్రకాశ విలాసాధులనే [illegible] ఉన్న పండితుల వల్ల పూర్ణ దీక్ష పొందారు భాస్కరరాయలు. 'పూర్ణదీక్ష' అంటే [illegible] మంత్రోపదేశం పొందడం అన్నమాట.

స్వయంప్రకాశమానమైన ప్రతిభ, పిత్రార్జితమైన విజ్ఞానం, గురువనుగ్రహం వల్ల ఒనగూడిన అష్టాదశ విద్యలు, పూర్ణదీక్ష కలిగి భాస్కరుడు భూసుర భాస్కరు డయాడు.

ఇది భాస్కరరాయల జనన, విద్యా, మంత్రాధికారాలకు సంబంధించి క్లుప్తమైన ఇతివృత్తం. ఇక ఆ భూసుర భాస్కరుని మహిమాదికం గూర్చి వినండి—

ఇన్ని విద్యలూ, ఇంత మంత్రశక్తీ, ఇంత ప్రతిభా, అంత పాండిత్యం కలవానికి కవిత్వం పెంపొందటమా? అని మనం ఆశ్చర్యం పొందనక్కరలేదు. నెమంత్యమైన మానసత్వంలో అన్ని విధాలా దేవత్వానికి స్థానం కల్పించుకున్న మహా మహుడు అని ఒక్క పదంలో చెబితే సాహసోక్తి కాదు. సామాన్యోక్తి మాత్రమే.

భాస్కరరాయలు అగ్నిష్టోమాది క్రతువులు చేసి సోమపానం చేసిన సోమయాజి. భాస్కరరాయలుగా తాను సుల్తాను కొలువులో కుదురుకోక పిల్లలమైన మంత్రి పదవిని మాత్రం విడిచిపెట్టి స్వచ్ఛమూ, స్వచ్ఛందమూ అయిన జీవితాన్ని నడుపుతున్నాడు.

భాస్కరరాయ మఖి సేతువు మొదలు శీతగిరి వరకూ తిరగని చోటు గాని, మునగని తీర్థం గాని, చూడని క్షేత్రం గాని లేదు. ఉత్తర దిక్కున కామరూప దేశాలు దాటిన తరువాత కూడా ప్రయాణం చేశాడు. ఆ తరువాత దిగ్విసములయిన స్త్రీ పురుషులు దూరంగా ఉండగానే కనిపించారు. పాపభీతితో అక్కడకు వెళ్లలేక వెనుకకు వచ్చాడు. అనాగరకంగా, ఆటవికంగా స్వైరవిహారాలు గడిపే జీవులు ఉన్నంతవరకూ భారతదేశాన్ని పర్యటించిన సిద్ధయోగి భాస్కరరాయుడు. తాను తిరిగిన దేశం యావత్తు లోనూ దాసుడు కని రాజు, సాధ్యములు కాని విద్యలూ లేవు.

భాస్కరరాయలు చేయని క్రతువులు లేవు. ఆశ్రయించిన వారికి అన్న బంధువుగా ఆదుకునేవాడు. తన విద్యలనూ, మంత్ర శక్తినీ, కవితనూ లోక క్షేమం కోసం దానం చేసిన దానశీలుడు భాస్కరరాయ మఖి ఒక్కడే.

మహారాష్ట్ర రాజ్యాధిపతి శహాజీకి ధనాజీ జాదవ్ సేనాపతి. అతని కొడుకు చంద్రసేన జాదవ్. ఆ చంద్రసేనుడు భాస్కరరాయ మఖికి ప్రియ శిష్యుడు. యాత్రలు చేస్తూ స్వగ్రామానికి వచ్చిన గురువుగారిని చంద్రసేనుడు భార్యతో కూడా వెళ్ళి దర్శించి ఉపచారాలు చేసి సంతతి లేకపోవడం ఒక్కటే దుఃఖకరంగా ఉన్నదని మనవి చేశాడు. భాస్కరరాయలు అనుగ్రహించారు. 'నా ఆశిస్సు అమోఘం. నీకు కొడుకు జన్మించుతాడు' అన్నాడు. సంతోషించి చంద్రసేన దంపతులు ఇంటికి పోయారు.

కొంతకాలానికి భాస్కరరాయ మఖి శిష్యులలో కడు ధీరుడు, వాక్పాటవం అయిన నారాయణ దేవుడనే ఆయన చంద్రసేనుని వూరికి వచ్చాడు. తమ గురువుగారి శిష్యుడు కదా అని సంబరంతో చంద్రసేనుడు నారాయణదేవుకి అతిథి మర్యాదలు చేసి గర్భవతియై యున్న తన భార్యను చూపి ఈమెకు కలిగే సంతతి ఏదో సెలవీయవలసిందని ఉత్సుకుడై అడిగాడు. నారాయణదేవుడు వెంటనే 'ఆడుబిడ్డ' పుడుతుం దన్నాడు. వెంటనే చిన్నపోయి చంద్రసేనుడు గురువుగా ఇచ్చిన వరం మాట చెప్పాడు. విని నారాయణదేవు మండిపడ్డాడు! 'అరే మూర్ఖా! గురువుగారి మాటకు సందేహించి నన్ను పరీక్షిస్తున్నావా? ఎంత పని చేశావు! పో! గురువుల మాట జరిగితీరవలసిందే. నేనన్నదీ వారి మాటే అనుకో. ఇది అంతే' తిరుగులేదు— అని తర్జించి పంపివేశాడు.

చంద్రసేనుని భార్య నీళ్లాడింది. గురు శిష్యుల మాట తారాపోకుండా స్త్రీ పుం లక్షణ యుక్తంగా సంతానం కలిగింది. నపుంసకుడు పుట్టాడన్నారు. ఆ సంతానం పేరు రామచంద్రుడు. ఇంతకంటే సంతానం లేకున్నప్పుడే నిశ్చింతగా వుండేదనుకొని చంద్రసేనుడు కుసిల్లిపోతూ ఉన్నారు.

భాస్కరరాయలు దైవికంగా ఆ వూరు వచ్చారు. చంద్రసేనుడు భార్యనూ, రామచంద్రునీ తీసుకొని వెళ్ళి గురు వందనం చేశాడు. నమస్కరించిన రామచంద్రుని ఆకారం గుర్తించి ఏమిటి వికటం? అని భాస్కరు లడిగారు. జరిగిన దంతా చెప్పాడు చంద్రసేనుడు. గురువుగారి మనస్సు జాలితో కరిగింది. తన మాట నిలుపుకోవాలని ఆ సంతానమును తీసుకొని కర్నాట రాజ్యానికి చెందిన 'ముకిమడ్' అనే మూల్రహద క్షేత్రానికి పోయి అక్కడ నివసించారు. ఏవిధంగానైనా రామచంద్రుడు తన మాట ప్రకారం పూర్ణంగా పురుషు డవాలి.

ఆశ్రమంలో శిష్యులు పరిచర్యలు చేస్తున్నారు. కాని స్నానానికి కృష్ణ దూరంగా ఉంది. ఇప్పటికే మఖి శరీర పటుత్వం తగ్గింది. కృష్ణకి వెళ్ళి రావడంలో పాదాలు పరిగి వాచిపోతున్నాయి. శిష్యులు గురువు గారితో 'ఆచార్య వర్యా! కృష్ణా తీరంలో ఆశ్రమం ఏర్పరుచుకుంటే ఇంత శ్రమ వుండదు కదా' అని అన్నారు. గురువుగారు ఆ మాటకు నవ్వి

'మన ఆశ్రమానికి దగ్గరగా కృష్ణ నెందుకు తెప్పించరు?' అని అంటే ఎంత బాగుంటుందో యీ అని తెల్లవారనే ఆశ్రమ ప్రాంతంలో [illegible] భాస్కరుణ్ని ఉపాసించి ఆహ్వానించారు. భాస్కరుడు భూసురుడైన భాస్కరుణ్ని అనుగ్రహించి ప్రత్యక్షమయాడు. [illegible]

[illegible] వుంటాయి. వానికి విరుద్ధంగా నేను చేయడం అనుమానాస్పదం, అసాధ్యమున్నూ.

'ఇక, ఆ నపుంసకుడు పూర్ణ పురుషుడు కావాలనేదే నీ సంపూర్ణ వాంఛ అయితే నా మాట పోకగానే ఆ కోర్కె నెరవేరేట్టు చేస్తాను. దానికోసం త్రివార్షిక దానాదికం అనుష్ఠానం, కృష్ణ ప్రవాహాన్ని మళ్లించడం అనావశ్యకం' అని సెలవిచ్చారు.

భాస్కరమణికి అరికాలు మంట నెత్తికెక్కింది.

సూర్యుడా! నన్ను ఎవడో భిక్షుకుడని అనుకొంటున్నావా? రామచంద్రజాడుకి మగతనం కలిగించడానికి నాకు శక్తి లేదనుకున్నావా? ఆగంతుకంగా వచ్చిన దోషం ఆగంతుకమైన ఉపాయం చేతనే మళ్లించవచ్చు. ఒక్క మాట విను.

నీ ఉపాసన మార్గాన్ని సలక్షణంగా కాపాడుకోవాలనే ఉద్దేశం నీకు వుంటే నా నిత్య కర్మానుష్ఠాన సౌకర్యం కోసం కృష్ణా ప్రవాహం ఇక్కడికి మళ్లించు. కాదంటావా? నీ ఉపాసనకు సంబంధించే విధంఅంతా భూలోకంలో ఎన్ని విధాల ఖండించి నాశనం చేయాలో అన్ని విధాలా ప్రయత్నించి నాశనం చేస్తాను. ఇక నేను చేయవలసే పని అదే. భాస్కరరాయ డంటే ఘటనా ఘటన సమర్థుడన్న మాట. మరిచిపోకు. వెళ్ళు' — అని గద్దించి పలికాడు.

సూర్యునకు భాస్కరమణి పలుకులు ఉక్కు ములుకులుగా తగిలాయి. ఒక్కసారి కదిలిపోయాడు. 'సరే ఒక నిర్ణయం విను. భాస్కరమణీ! నీవు జీవించి వున్నంత వరకూ కృష్ణ ప్రవాహం నీ ఆశ్రమం భూమితోట నడిమి నుండి వెళ్లుతుంది. తరువాత మాత్రం యథా పూర్వంగా మరలిపోతుంది. ఇందుకేనా అంగీకరించు' — అని అన్నాడు.

'సరే అలాగే కానీ — అన్నాడు భాస్కరమణి. సూర్యుడు వెళ్ళిపోయాడు. కృష్ణ ఆశ్రమం సమీపానికి వచ్చింది. రామచంద్రుడు నిండు మగతనం పొందాడు. కుమారుడు మగవాడైనందుకు ఉప్పొంగిపోయి చంద్రసేనుడు గురువుగారికి 'మూలహ్రదమనే గ్రామమును అన్ని హక్కులతో సమర్పించుకున్నాడు. లోక క్షేమం కోసం విద్యా మంత్ర శక్తులను వెచ్చిస్తూన్న కర్మయోగికి గ్రామ మెందుకూ? భాస్కరమణి ఆ గ్రామాన్ని అక్కడ వున్న బ్రాహ్మణులకు అగ్రహారంగా ఇచ్చివేశాడు. ఆ గ్రామం ఇచ్చివేస్తూ ఆయన ఒక నిర్ణయం చేశాడు. ఆ గ్రామంలో చింతచెట్లు మిక్కుటంగా వున్నాయి. 'వాటివల్ల వచ్చే ఫలసాయం అమ్మకూడదు.'—

కాలక్రమంగా ఆ గ్రామం నిజాం రాజుల పరిపాలనలో చేరిపోయింది. రాజ పురుషులెవరేనా ఆ ఫలసాయం అమ్మితే పంట అంతా పురుగు పట్టి పాడవుతుంది. ఇప్పటికీ చూడా

(మిగతా 12 వ పేజీలో)



ప్రతీ మాటూ విజయం...
మీరు నిజంగా నమ్మదగినది షెల్

దీపావళి అభినందనలు

ఇప్పుడే
కొనండి!

- స్టయిలుకు
- సౌకర్యానికి
- మన్నికకు

ఫ్లెక్స్ పాదరక్షలు
కొనండి.

రు. 26.50
రు. 6.00
రు. 9.20
రు. 18.69
రు. 8.50
రు. 6.90
రు. 18.44
రు. 12.50
రు. 6.90

ఫ్లెక్స్ పాదరక్షలు ఏ సమయం లోనైనా అందులో దీపావళి పండుగ సమయంలో కుటుంబానికి ఉత్తమమైన బహుమతులు.

అమ్మకం పన్ను అదనము
ఫ్లెక్స్ డీలర్ల అన్ని షాపులలో దొరకును

Flex
కుటుంబం అంతటికీ
మంచి పాదరక్షలు.

బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఉత్పత్తి నార్త్ వెస్ట్ టానరి బ్రాంచి, కాన్‌పూర్, యు. పి.

దీపావళి పర్వదినం సందర్భంలో
విశాలాంధ్ర ప్రజానీకానికి
విజయ సారథి ఫిలిమ్స్
సమర్పించు
శుభాకాంక్షలు.
విజయ సారథి ఫిలిమ్స్,
సర్ త్యాగరాయరోడ్, త్యాగరాయనగర్, మద్రాసు-17

ఆంధ్ర ప్రజానీకానికి అనుపమవారి దీపావళి శుభాకాంక్షలు



మహాంధ్ర శిరోమణి

(11 వ పేజీ తరువాయి)

[illegible]

'వాక్ + సౌశీ' అని ... [illegible]

ఇక ఆయన గ్రంథాలు [illegible] ... వ్యాఖ్యానాలు, కొన్ని స్తోత్రాలు, కొన్ని శాస్త్రీయాలున్నాయి. వానిలో [illegible] శాస్త్రానికి సంబంధించి [illegible] సహస్రనామ వ్యాఖ్య, లలితా సహస్రనామ వ్యాఖ్య [illegible] ప్రచారంలో వున్నాయి.

[illegible]

లలితా సహస్రనామాలు వ్యాఖ్య వ్రాయడానికి సన్నాహం చేసుకున్నారు. [illegible] 'ఆ పని నీవు చేయనక్కర్లేదు. [illegible] ఇంకొకరు ఉన్నారు.' అని [illegible] ఆగ్రహంతో జవాబిచ్చారు. అప్పు డేమీ అనలేదు. [illegible] వ్యాఖ్య వ్రాయ [illegible] బుద్ధి స్తబ్దమై పోయింది. [illegible] కంటె చూపు [illegible] పోయింది. ఇంక చేసే దేముంది? లలితా [illegible] అని కరుణించింది. అంతే వ్యాఖ్య వ్రాసే ప్రయత్నం విరమించుకున్నారు. ఇది లలితా సహస్రనామ వ్యాఖ్యకు సంబంధించిన కథ చెప్తలు చెబుతారు.

భాస్కరరాయునికి అంబ ఆజ్ఞ ఇచ్చింది. ఆయన కాశీలో నివసిస్తున్న కాలం అది. వ్యాఖ్య ఆరంభించారు. కాశీ పండితులకు మత్సరం కలిగింది. భాస్కరరాయుని పాండిత్యం ఏపాటిదో? అని పరీక్షించ బోయారు.

ఆనాడు కాశీ పండితులకు తలమానికం శ్రీ కుంకుమానంద స్వాములవారు. పండితులందరూ స్వాములవారి దగ్గర భాస్కరరాయుని పాండిత్య ప్రస్తావన చేశారు. ఆయన [illegible] పరదేవత ఆజ్ఞ ననుసరించి [illegible] మహానుభావుడు. సందేహం లేదు. అయినా, మీకు అనుమానం వుంటే వెళ్లి ఏదైనా ఒక ప్రశ్న వేయండి. మీకే తెలుస్తుం దన్నారు. పండిత [illegible] భాస్కరరాయుణిని చూచి

'ఏమయ్యా! పరదేవత ఆజ్ఞాపించింది నాకు. లలితా సహస్రనామ భాష్యం వ్రాస్తున్నానని అంటున్నావే. అంత పరదేవతానుగ్రహం పుష్కలంగా వుంటే [illegible]

[illegible] — అని [illegible] నామములో చెప్పిన అరవై నాలుగు కోట్ల యోగినుల పేర్లూ, చరిత్రలూ ఏమిటో చెబుతావా?' అని అడిగారు.

భాస్కరరాయుని చిరునవ్వుతో

'ఓ! చెబుతాను. సాయంకాలం పూజా కృత్యం నెరవేర్చుకొని గంగా తీరానికి వస్తాను. మీరు అప్పుడు దయచేయండి' అన్నాడు.

సాయంకాలం అయింది. [illegible]

(మిగతా 10 వ పేజీలో)

Prnted and Published by A Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

డిస్ట్రిబ్యూటర్లు: ఆంధ్ర ప్రదేశ్ : శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్, విజయవాడ, గుంతకల్, మద్రాసు, సికింద్రాబాద్. మైసూరు : నేషనల్ పిక్చర్స్, బెంగుళూరు—9.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 255
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: బుధవారం
12-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 808218

నోబెల్ శాంతి బహుమానం

ఆస్లో, నవంబర్ 10—బెల్జియన్ డొమినికన్ ఫాదర్ జార్జెస్ పిరేకు ఈ సంవత్సరపు శాంతి బహుమానం నిర్ణయించినట్లు నేడు అధికార ప్రకటన వెలువడింది. జార్జెస్ పిరే 1910 ఫిబ్రవరి 10 వ తేదీన బెల్జియమ్‌లోని డినాంట్‌లో జన్మించాడు. 1938 లో రెండు ధర్మ సంస్థలు నెలకొల్పడం ద్వారా శరణార్థుల సహాయ కృషి ప్రారంభించాడు. 1950 సెప్టెంబర్‌లో హుయిలో కాందిశీక ఆశ్రమం స్థాపించాడు. ప్రపంచంలో అప్పటికి అది ఆశ్రమం వేరొకటి లేదట.

యూరప్‌కు బయలుదేరిన హుస్సేన్ అమ్మాన్‌కు పునరాగమనం

తనను చంపాలని సిరియాలో తన విమానంపై కాల్పులు జరిపినట్లు జోర్డాన్ రాజు ఆరోపణ

అనుమతి లేకుండా సరిహద్దు దాటిన విమానాన్ని పంపివేసినామని కయిరో ప్రకటన

అమెరికాకు జోర్డాన్ ఫిర్యాదు

అరబ్ న్యూస్ ఏజెన్సీ కథనం

బీరూట్, నవంబర్ 10— జోర్డాన్ రాజు హుస్సేన్ యూరప్ యాత్రకు తలపెట్టిన విహారం గురించి అరబ్ న్యూస్ ఏజెన్సీ ఒక వార్త ప్రచారం చేస్తూ, డమాస్కస్ విమానాశ్రయాధికారులు హుస్సేన్ రాజు తన విమానంతో డమాస్కస్‌లో దిగవలెనని గట్టిగా చెప్పినా వినక ఆయన చెప్పి, తిరిగి అలా చేయకుండా విమానాన్ని వెనుకకు మళ్లించి మళ్లీ వెంటనే జోర్డానియన్ సరిహద్దు వైపున వెళ్లినట్లు వెల్లడించింది.

హుస్సేన్ విమానం డమాస్కస్ విమానాశ్రయానికి చేరకపోయేసరికి సిరియా సరిహద్దులోని మిగ్ జెట్ ఫైటర్ విమానాలు హుస్సేన్ విమానం కోసం అన్వేషణ ప్రారంభించి వెంటబడినవని ఈ లోగా హుస్సేన్‌రాజు అమ్మాన్‌కు వార్త పంపగా అమ్మాన్ వెంటనే రాజు విమానం అమ్మాన్ విమానాశ్రయం చేరేవరకు రక్షణగా హాంటర్ జెట్ విమానాలు పంపింది. ఆయన క్షేమంగా అమ్మాన్ చేరారు.

హుస్సేన్ రాజు పునరాగమన వార్త రాజధానిలో వ్యాపించగానే రాజభవనం ముందు మూకలు చేరి నృత్యాలు చేసి, ఆనందంతో తుపాకులు ప్రేల్చి, టపాకాయలు ప్రేల్చి "రాజు వర్ధిల్లాలి" అనే నినాదాలు చేసినట్లు కూడా అరబ్ న్యూస్ ఏజెన్సీ తెలియజేసింది.

హుస్సేన్ రాజు పునరాగమనానికి సంబంధించిన వివరాలన్నింటినీ జోర్డాన్ ప్రభుత్వం అమ్మాన్‌లోని అమెరికా ప్రతినిధికి తెలియపరచింది.

అమ్మాన్ నుంచి బయలుదేరే ముందు హుస్సేన్ రేడియో ప్రసంగం

అమ్మాన్ నవంబర్ 10— జోర్డాన్ రాజు హుస్సేన్ అమ్మాన్ నుంచి బయలుదేరేముందు, నిన్న రాత్రి, రేడియోలో ప్రసంగిస్తూ "పరిస్థితి తొలగిపోయింది" అని అన్నారు.

"ప్రజలు చూపిన భక్తి ప్రభుత్వ [illegible] ఏకాయుతి వల్ల దేశంలో సుస్థిరత ఏర్పడింది యూరప్ నుంచి తిరిగివచ్చిన [illegible] కోసం తిరిగి [illegible]" అని కూడా హుస్సేన్ వ్యాఖ్యానించారు.

టెల్అవీవ్, నవంబర్ 10— జోర్డాన్‌రాజు హుస్సేన్ నేడు రేడియోలో ఒక ప్రకటన చేస్తూ నేటి ఉదయం తాను అమ్మాన్ నుంచి విమానంలో యూరప్‌కు పయనమై సిరియా మీదుగా ప్రయాణిస్తున్నప్పుడు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ జెట్ ఫైటర్ విమానాలు తన విమానంపై కాల్పులు సాగించిన కారణంగా తిరిగి రావలసి వచ్చినది పేర్కొన్నారు.

అమ్మాన్‌కు హుస్సేన్ రాజు పునరాగమనం గురించి అమ్మాన్ రేడియో ఇంతకుముందు ఒక ప్రకటన చేస్తూ, హుస్సేన్ రాజు చెయ్యగల ఒక ముఖ్య ప్రసంగం కోసం వేచివుండవలసిందని చెప్పింది.

యూరప్‌లో మూడు వారాలపాటు విశ్రాంతి తీసుకోవడానికై నేటి ఉదయం హుస్సేన్‌రాజు రెండు ఇంజన్ల స్వంత విమానంలో అమ్మాన్ నుంచి బయలుదేరాడు. కొంత దూరం తానే విమానం నడపాలని ఆయన ఉద్దేశించాడు.

జోర్డాన్ భవిష్యత్తుకు సంబంధించిన ఒక ముఖ్య ప్రకటనను ఆలకించడం నిమిత్తం, జోర్డాన్ పార్లమెంటు సమావేశం రేపటి ఉదయం ఏర్పాటు చేయబడినట్లు అమ్మాన్ రేడియో ప్రకటించింది. రేపు పాఠశాలలు, దుకాణాలు, ఆఫీసులు మూసివేయబడుతున్నవి. మంత్రివర్గ సమావేశం కూడా నేడే ఏర్పాటు చెయ్యబడింది.

హుస్సేన్‌రాజు రేడియో ప్రసంగాన్ని [illegible] కొన్ని [illegible] యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ జెట్ ఫైటర్ విమానాలు తన విమానంపై ప్రయోగించినా కొద్దిలో ప్రాణాపాయం తప్పినట్లు ఆయన పేర్కొన్నారు.

సిరియాపై ప్రయాణిస్తున్నప్పుడు [illegible] అనుమతి [illegible] పొందినట్లు హుస్సేన్ పేర్కొన్నారు.

ఈ విషయం ఇతర [illegible] జోర్డాన్ [illegible] వెలిగిస్తున్నట్లు.

"యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు చెందిన రెండు మిగ్ జెట్ ఫైటర్ విమానాలు అడ్డగించి నా విమానంపై కాల్పులు జరిపినవి. కాని అల్లా కృప వల్ల అంతా ఒక విధంగా [illegible]" అని జోర్డాన్ రాజు చెప్పారు.

సిరియన్ ఫైటర్ విమానాలు తన విమానాన్ని వెంబడిస్తూ జోర్డాన్ భాగంలోకి రాగా [illegible] వచ్చినట్లు కూడా హుస్సేన్ ఆరోపించారు.

జోర్డాన్ రాజు రేడియో ప్రసంగపాఠమిది:

"నేటి ఉదయం 8—20 గంటలకు [illegible] విమానంలో నేను అమ్మాన్ నుంచి బయలుదేరాను.

"సిరియా సరిహద్దును చేరగానే విమానం పైలట్ డమాస్కస్ విమానాశ్రయాధికారులకు మా రాక గురించి తెలియపరిచాడు. మేము ప్రయాణం సాగించవచ్చునని డమాస్కస్ అధికారులు చెప్పారు.

"అంతట మేము ప్రయాణం కొనసాగిస్తూ వున్నాము. డమాస్కస్ విమానాశ్రయాధికారులు మాకు ఎప్పుడైనప్పుడు మా స్థితిగతులు తెలియ పరుస్తూ వున్నాము. డమాస్కస్ యింకా 15 మైళ్ళు వుందనగా డమాస్కస్ మీదుగా సుమారు ఏ సమయంలో మేము వెళ్లనున్నదీ అధికారులకు తెలియజేశాము.

"అప్పుడు విమానాశ్రయాధికారులు మా ప్రయాణానికి అనుమతి లేదని డమాస్కస్‌లో మేము దిగిపోవాలని చెప్పారు. అయితే మేము అమ్మాన్‌కు వెళ్లిపోతామని మా పైలట్ డమాస్కస్‌కు వార్త పంపి, అమ్మాన్‌కు విమానాన్ని మళ్లించాము.

"మేము అమిత వేగంతో తిరుగు ప్రయాణం సాగించాము. కాని జోర్డాన్ సరిహద్దు చేరక ముందు రెండు మిగ్ జెట్ ఫైటర్ విమానాలు అడ్డగించి, మా విమానంపై కాల్పులు జరిపినవి.

అల్లా కృప వల్ల అంతా ఒకవిధంగా ఆ దాడులు విఫలమైనవి. జోర్డాన్ సరిహద్దు చేరుకొన్నాము. క్షేమంగా జోర్డాన్‌లో ప్రవేశించాము.

"రెండు సిరియన్ ఫైటర్ విమానాలు మమ్మల్ని వెంబడిస్తూ జోర్డాన్ సరిహద్దు లోనికి [illegible] అమ్మాన్ కొద్ది దూరంలో వున్నదనగా అవి వెనుకకు వెళ్ళి పోయినవి.

ప్రస్తుతానికి నేను యూరప్ ప్రయాణాన్ని విరమించుకున్నాను. నా దేశంలోనే వుండడం మంచిది అనుకుంటున్నాను.

"ఈ ఘోరమైన దాడికి తమ సమాధానం చెప్పడం గురించి, మన గౌరవ ప్రతిష్ఠలను కాపాడడం గురించి నా ప్రభుత్వం పర్యాలోచిస్తున్నది. రాజకీయాలను రేపు పార్లమెంటు సమావేశం కూడా పరిశీలించుకుంటుంది.

జోర్డాన్ ఆరోపణ కయిరోచే ఖండన

హుస్సేన్ రాజు విమానం అనుమతి పొందకుండా వచ్చినట్లు ప్రత్యారోపణ

లండన్, నవంబర్ 10— హుస్సేన్ రాజు విమానాన్ని నేల దింపడం కోసం యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ఫైటర్ విమానాలు వెంబడించిన ట్లుగా హుస్సేన్ చేసిన ఆరోపణ అసత్యమని ఫస్ట్ ఆర్మీ కమాండ్ (సిరియా) చేసిన ప్రకటనను కయిరో రేడియో నేటి సాయంకాలం బ్రాడ్‌కాస్ట్ చేసింది.

ఫస్ట్ ఆర్మీ కమాండ్ ప్రకటన పాఠమిది:

(మిగతా 2 వ పేజీలో)

ఉత్తరప్రదేశ్ మంత్రుల రాజీనామా సమస్యపై ముఖ్యమంత్రి వైఖరి

—కేంద్ర పార్లమెంటరీబోర్డు సమ్మతి

న్యూఢిల్లీ, నవంబర్ 10—

కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నేడు సమావేశమై ఉత్తరప్రదేశ్ మంత్రుల రాజీనామా సమస్యను దాదాపు గంట సేపు చర్చించి, తిరుగుబాటుదారుల పట్ల ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ అవలంబించిన వైఖరిని ఆమోదించింది.

బోర్డు నిర్ణయాన్ని ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ ఆలీ నేడు ప్రకటించారు.

"కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు! ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం సభ్యులు కొందరు రాజీనామా యివ్వడానికి కారణమైన సంఘటనల పరంపరను గురించి చర్చించింది. ఈ విషయానికి సంబంధించిన అన్ని పరిస్థితుల దృష్ట్యా ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ అవలంబించిన వైఖరిని ఆమోదించడానికి నిర్ణయించింది." అని శ్రీ సాదిక్ అలీ ప్రకటించారు.

బోర్డు సమావేశానికి పండిట్ నెహ్రూ, ప్రధాని, హోంశాఖ మంత్రి పండిట్ పంత్ వున్నారు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ అధ్యక్షత వహించారు.

డాక్టర్ సంపూర్ణానంద్ వైఖరిని సమర్థించడానికి బోర్డు నిర్ణయించడాన్ని బట్టి, ఆయనకు (డాక్టర్ సంపూర్ణానందకు) ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ [illegible] సంతృప్తి కలిగించేది ప్రతిబింబం.

ప్రభుత్వ విధానాలకు సంబంధించిన వ్యవహారాలలో ముఖ్యమంత్రికి ప్రతికూలంగా పుస్తకాలు, తమ భావాలు స్పష్టంగా ప్రకటించడానికి అవకాశం వుండాలని తిరుగుబాటుదారులంటారు.

రాజీనామాలకు ప్రభుత్వం ఆమోదం

లక్నో, నవంబర్ 10— ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఏడుగురు మంత్రులు చేసిన రాజీనామాలు అంగీకరించినట్లు నేడు రాజభవన్ నుంచి ప్రకటన వెలువడింది.

వీరిలో మున్నురు స్టేట్ మంత్రులు శ్రీయుతులు మంగళా ప్రసాద్, ముజఫర్ హుసేన్, రామమూర్తి, ముగ్గురు డిప్యూటీ మంత్రులు శ్రీయుతులు మహమ్మద్ రవూఫ్ జాఫ్రీ, డాక్టర్ జవహర్‌లాల్, శ్రీమతి ప్రకాశవతి ఉన్నారు. కార్మిక, సంఘ సంక్షేమ శాఖామంత్రి ఆచార్య జుగల్ కిషోర్ రాజీనామాను ఈ నెల 4వ తేదీన గవర్నర్ ఆమోదించినట్టు, పైన పేర్కొన్న ఏడుగురు మంత్రులు, ఒక పార్లమెంటరీ కార్యదర్శి రాజీనామాలు దాఖలు చేశారు.

సెంట్రల్ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో పాల్గొన్నమీదట ఢిల్లీ నుంచి ఇక్కడికి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ తన అభిప్రాయాలతోపాటు ఆ రాజీనామాలను గవర్నర్‌కు పంపారు. ఆయన నేడు ఉదయం అరగంటసేపు గవర్నర్‌తో సంప్రతించారు కూడా.

కాంగ్రెస్ సంస్థకు సంబంధించిన వ్యవహారాలతో భావస్వాతంత్ర్యం విషయమై ఏర్పడిన అభిప్రాయభేదంతో ఆచార్య జుగల్ కిషోర్, పార్లమెంటరీ కార్యదర్శితో సహా ఎనిమిదిమంది తిరుగుబాటుదారులు తమ రాజీనామాలు అందజేశారు.

ఇండియా-పోర్చుగల్ వివాదం

ఢిల్లీ సమాధానానికి హేగ్ కోర్టుచే గడువు పొడిగింపు

హేగ్, నవంబర్ 10—ఇండియా భూభాగం గుండా వెళ్లడానికి తమకు హక్కు కలదని పోర్చుగల్ చేస్తున్న వాదనపై ఉభయ దేశాలకు ఏర్పడిన వివాదం సందర్భంతో ఇండియా ప్రభుత్వం సమాధానం దాఖలు చెయ్యడానికి మరి రెండు నెలలు గడువు యిచ్చేందుకు ప్రపంచ న్యాయస్థానం అంగీకరించిందని నేడిక్కడ ఇండియా రాయబారి కార్యాలయ ప్రతినిధి అన్నారు.

1959 జనవరి 25 వ తేదీ లోగా సమాధానం పంపవచ్చునని ప్రపంచ న్యాయస్థానం నుంచి లేఖ వచ్చినట్లు ఆయన వెల్లడించారు కూడా.

డామన్ నుంచి ఇండియాలోని "తమ ఎంక్లేవ్సు" దాదాపు నగర్ హవేలీలకు వెళ్లడానికి తమకు గల హక్కును గుర్తించవలసిందిగా ప్రపంచ న్యాయస్థానాన్ని పోర్చుగల్ అభ్యర్థించిన విషయం చదువరులకు విదితమే.

ఇందుకు ఇండియా సమాధాన మివ్వడానికి మూడు నెలలు కాక నాలుగు నెలలు గడువు యివ్వబడినట్లు క్రిందటి ఫిబ్రవరి 20 వ తేదీన ప్రపంచ న్యాయస్థానం ప్రకటించింది. తరిమిలా గడువు 1958 నవంబర్ 2 వ తేదీని పొడిగించబడింది.

హైదరాబాద్, నవంబర్ 11— ఆంధ్రప్రదేశ్‌లో 1957—58 వ సంవత్సరంలో మొత్తం 20,865 ఎకరాల భూమి యంత్రాల సహాయంతో సాగు చేయబడింది. వ్యవసాయ శాఖవారు రైతులకు సప్లయి చేసిన ట్రాక్టర్ల సహాయంతో ఈ పథకం అమలుపరచబడింది.

పాకిస్తాన్‌తో కొత్తగా అమెరికా రక్షణ సంధి

—బాగ్దాద్ ఒడంబడికకు మద్దత్తుగా

వాషింగ్టన్, నవంబర్ 11—

బాగ్దాద్ ఒడంబడికకు మద్దత్తుగా ఇరాన్, టర్కీ పాకిస్తాన్‌లతో అమెరికా కొత్తగా దేశరక్షణ, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒడంబడికలను చేసుకొనడానికి చర్చలు జరుపుతున్నట్లు నేడు అమెరికా విదేశాంగ శాఖాధికారులు వెల్లడించారు.

గత జులైలో లండన్‌లో జరిగిన బాగ్దాద్ ఒడంబడిక రాజ్యాల సమావేశంలో అమెరికా ఇచ్చిన హామీలను అమలు జరపడానికై చర్చలు ప్రారంభించబడినవి. ఒడంబడిక సభ్యత్వం గల రాజ్యాల రక్షణకు అమెరికా తోడ్పడ ఇచ్చినన్న హామీల దృష్ట్యా ఈ చర్చలు జరుగుతున్నవని కూడా వీరు అన్నారు.

ఇరాక్ మాజీ ప్రధానికి మరణదండన

సైనిక న్యాయస్థానం తీర్పు

బాగ్దాద్, నవంబర్ 19— అయిదుగురు ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా ఏర్పాటు చెయ్యబడిన సైనిక న్యాయస్థానం మాజీ ఇరాకీ ప్రధాని శ్రీ ఫజిల్ అల్ జమాలికి, మరి యిద్దరు మాజీ అధికారులకు మరణ దండన విధించింది.

మిగిలిన యిద్దరిలోను అరబ్ యూనియన్ సాయుధ బలాల యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు రఫిక్ ఆరిఫ్, మరొకరు మాజీ ఇరాకీ ఉపయుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ గాజీ [illegible]. వీరి శిక్షలను ఇరాక్ ప్రధాని బ్రిగేడియర్ కరీమ్ ఖాసిమ్ ధ్రువపరచవలసి వుంది.

ఇంపీరియలిస్టుల మన్నతులో సిరియాలో ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి యత్నించడాన్ని ప్రెసిడెంట్ నాజర్‌ను అవమానించారని, ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని, ఎన్నికలను ప్రతిబంధకాలు కల్పించారని కూడా ఆయనపై ఆరోపించబడింది.

నాగపూర్, నవంబర్ 10— రాష్ట్రీయ స్వయంసేవక సంఘం కార్యదర్శి ఏకనాథ్ రెనడే నేడొక ప్రకటన చేస్తూ, నవంబరు 16 వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు రెండు వారాల పాటు దేశం మొత్తంలో గోహత్య నిరోధ సమితి [illegible] ఉత్సవాలను పాల్గొనవలసిందిగా స్వయం సేవక సంఘం సభ్యులను హెచ్చరించారు.

హిందూ సంఘంలోని వివిధ వర్గాల నాయకులతో ఏర్పాటు చేయబడిన గోహత్య నిరోధ సమితి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు గోవధను నిషేధించాలని కోరుతూ దేశం మొత్తంలో ప్రచారం సాగించనున్నది.

బస్తీలలోని ఆదాయాలకు గరిష్ఠ ప్రమాణ నిర్ణయం

కమతాలకు పరిమితుల నిర్ధారణ 1962నాటికి పూర్తికావాలని ఉపసంఘం సిఫార్సు

(మన విలేకరి) న్యూఢిల్లీ, నవంబర్ 9—

ఎ. ఐ. సి. సి. భూసంస్కరణల ఉపసంఘంవారు, ఇప్పటి భూ వసతులకు గరిష్ఠ ప్రమాణాలను 1962 సంవత్సరారంభానికి అన్ని రాష్ట్రాలు నిర్ణయించి తీరాలని నేడిప్పుడు నిర్ణయించారు. బస్తీలలోని ఆదాయాలకుకూడా గరిష్ఠ ప్రమాణాలను నిర్ణయించాలనే సూత్రానికికూడా వీరు అంగీకరించారుకాని, దీనిని అమలు జరపడం తేదీని మాత్రం సూచించలేదు.

పల్లెలకు—పట్టణాలకు మధ్య ఆదాయాలలో విచక్షణ చూపుతున్నారనే అభిప్రాయాలను తొలగించడానికిగాను వీరీ నిర్ణయానికి వచ్చారు.

ఇలాంటిది జరగనప్పుడు భూసంస్కరణలను గురించి గ్రామీణులలో దురభిప్రాయాలు పెరిగి పోగలవని మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం గారు గట్టిగా వాదించిన పిమ్మటనే ఉపసంఘంవారు ఈ నిర్ణయాన్ని చేశారు.

ఇప్పటి సమావేశాలను ముగింపు చేసిన ఈ ఉపసంఘంవారు, భూసంస్కరణలకు సంబంధించిన వివాదాలకు అవకాశం లేని అంశాలలో శాసనాల నిర్మాణం 1959 మార్చి 31 నాటికి పూర్తి కావాలని ఇదివరకే నిర్ణయించిన సంగతి చదువరులకు విదితమే. [illegible] స్థిరమైన సాగు హక్కులు, [illegible] కౌలుదార్లకు, ఉపకౌలుదారులకు [illegible] హక్కులు; భవిష్యత్తులో భూములకు సంపాదించే పరిమితులు సంబంధించి చేస్తున్నారు.

ఇదివరకు సూచించిన విధంగానే, [illegible] భూ వసతులు ఎంతగా వుండవలసినదీ, స్వాధీనపు పర్చవలసినదీ [illegible] పరిస్థితులనుబట్టి నిర్ణయించుకోనే అవకాశాలు రాష్ట్ర ప్రభుత్వాలకు వుండాలని ప్లానింగ్ కమిషన్ చెప్పిన విషయాన్ని ఈ ఉపసంఘం వారూ ఆమోదించారు.

ఇతర ఎ. ఐ. సి. సి. భూసంస్కరణల సంఘం చేసిన ఈ నిర్ణయాలను, అభిప్రాయాల సేకరణకుగాను ఇక రాష్ట్ర ప్రభుత్వాలకు, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలకు పంపిస్తున్నారు. డిసెంబరు మధ్యలో వీరు తిరిగి సమావేశమై వారు నాటి విరివరకు అందిన అభిప్రాయాలు [illegible] పరిశీలిస్తున్నారు. ఆ తరువాత 1959 జనవరి మొదటి వారంలో నాగపూర్‌లో [illegible] కాంగ్రెస్ మహాసభ [illegible] సమర్పిస్తారు.

[illegible] ప్లానింగ్ కమిషన్ [illegible] కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ప్రధాని నెహ్రూ, ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రభృతులు పాల్గొన్నారు.

పశ్చిమ న్యూగినీ భావి

హాలెండ్‌తో ఇక చర్చలు జరపబోమని ప్రెసిడెంట్ సుకర్నో స్పష్టీకరణ

డచ్ పరిశ్రమల స్వాధీనానికి నిర్ణయం

జకార్తా, నవంబర్ 8—

డచ్‌వారి అధీనంలోగల పశ్చిమ న్యూగినీ విషయమై నెదర్లాండ్స్‌తో తమ దేశం యిక ఎట్టి రాయబారాలు జరపగోరడంలేదని, ఇండొనేసియాలోని డచ్‌వారి పరిశ్రమలన్నీ స్వాధీనం చేసుకొనబడగలవని ప్రెసిడెంట్ సోకర్నో నేడు పేర్కొన్నారు.

[illegible] ఇండొనేసియా [illegible] ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రెసిడెంట్ సుకర్నో ఈ విధంగా అన్నారు:

"రాయబారాలు జరపడంవల్ల డచ్‌వారిని [illegible] అన్వేషించాము. వారు నిరాకరించారు. ఇప్పుడు మేము రాయబారాలు జరుపుగోరడం లేదు.

"ఇరియన్ (పశ్చిమ న్యూగినీ) సమస్య సర్వవిధాల జరుగుతూనే వుంది. ఇండొనేసియా శాసనసభ [illegible] చేసుకొనడం [illegible] అవకాశం కనిపించడంలేదు."

ప్రెసిడెంట్ [illegible] ఇండొనేసియా ప్రజాభద్రత చెప్పింది.

కేరళకు బియ్యం సప్లయి

ఆంధ్రనుంచి పది వేల టన్నులు

మద్రాసు, నవంబర్ 10— ఆంధ్రప్రదేశ్ నుంచి పదివేల టన్నుల బియ్యం కేరళకు సప్లయి చేయడానికి ఏర్పాట్లు జరిగినట్లు తెలుస్తున్నది.

ఢిల్లీలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల ఆహార మంత్రుల సమావేశంలో పాల్గొని, తిరువనంతపురం వెళుతూ విమానం మీద నేడిక్కడికి వచ్చిన కేరళ ఆహార మంత్రి శ్రీ కె. సి. జార్జి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, కేరళకు బియ్యం సప్లయి చేయడంలో కేంద్రం చిక్కులను ఎదుర్కొంటున్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారి సహాయంతో మార్కెట్‌లో బియ్యం కొనడానికి తగిన ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలియజేశారు. దీని ప్రకారం వెంటనే ఐయిదు వేల టన్నుల బియ్యం కేరళకు కొనసప్లయి కాగలదట. త్వరలోనే మరొక అయిదువేల టన్నుల కోటా కూడా సప్లయి చేస్తారు. వీనితో కేరళలో ప్రస్తుతం ఏర్పడిన క్లిష్ట పరిస్థితులు తొలగిపోగలవని భావిస్తున్నారు.

కొరియా నుంచి దళాల విరమణ

అమెరికా షరతు

వాషింగ్టన్, నవంబర్ 8—కొరియా సమస్యకు సముచిత పరిష్కారం లేనిదే దక్షిణ కొరియా నుంచి అమెరికన్ దళాలను తరలించడంవల్ల తూర్పు ఆసియాలో ఉద్రిక్తత తగ్గదనే అభిప్రాయాన్ని అమెరికా విదేశాంగ శాఖాధికారులు నేడు పునరుద్ఘాటించారు.

దక్షిణ కొరియా నుంచి అమెరికన్ దళాలను తరలించాలని సోవియట్ అధికార వార్తా సంస్థ "టాస్" నేడు చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించడానికి అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి నిరాకరించారు. చైనా క్రిందటి నెలలో చేసిన సూచనను అమెరికా [illegible] ప్రభుత్వం [illegible] అని అధికారులు [illegible] సూచించారు.

బరోడా సమీపంలో విరివిగా పెట్రోలు

ఆరు నెలల పరిశోధనల తర్వాత భారతీయ నిపుణుల కృషి ఫలితం

లూనెజ్‌లో కన్న ఇక్కడ విరివిగా దొరికే అవకాశాలు పుష్కలమని అంచనా

బరోడా, నవంబర్ 10—

భారత భూగర్భ శాస్త్రనిపుణులు ఆరునెలలుగా పరిశోధన జరుపుతున్న బరోడా సమీపంలోని వాడ్‌సేర్‌లో పెట్రోలు కనిపించి ఇక్కడ గడచిన ఆరు నెలలుగా పరిశోధనలు జరుపబడుతున్నాయి వాడ్‌సేర్ బరోడాకు నాలుగుమైళ్లలో వుంది.

పెట్రోలు నిన్న ఉదయం కనిపించింది. లూనెజ్‌లో మహా చేసిన రష్యా పెట్రోలు నిపుణులు నేడు ఉదయం ఇక్కడికి వచ్చి, వెంటనే పెట్రోలు లభించిన స్థలానికి వెళ్ళారు.

ఆరు వందల అడుగుల మేర మాత్రమే త్రవ్వగా వెంటనే పెట్రోల్ సుమారు 60 అడుగుల ఎత్తున పైకి చిమ్మిందని తెలుస్తున్నది. వెంటనే ఆ ఒడుపు తగ్గిందని తెలుస్తున్నది. ప్రెస్ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి అక్కడికి వెళ్లి చూడగా పెట్రోలు అప్పుడప్పుడు పైకి రావడం కనిపించింది. పైకి వచ్చిన పెట్రోలు రంగు నునుపు పచ్చగా, దాదాపు క్రూడ్‌ఆయిల్ అంత చిక్కగా వుంది. త్రవ్వకం కొనసాగుతున్నది.

బరోడా నుంచి వాడ్‌సేర్‌కు బస్ల రాకపోకలు ఆపివేయబడ్డాయి. అత్యాయిక పరిస్థితిలో సిద్ధంగా వుండడానికి బరోడా నుంచి అగ్నిమాపక [illegible]

ఈ ప్రాంతంలో గ్యాసు కనిపించినందున భారత ప్రభుత్వం పెట్రోల్, గ్యాసు కమిషన్ వాడ్‌సేర్‌లో త్రవ్వకాలు సాగించడానికి నిర్ణయించింది. ఈ త్రవ్వకాలు గడచిన 25 రోజులుగా సాగుతున్నవి. ఇవి ఇండియా పెట్రోలు నిపుణులు కొనసాగించిన 12వ త్రవ్వకపు పరిశీలన. త్రవ్వినచోట వాడ్‌సేర్ మంజల్‌పూర్‌లను కలిపే రోడ్డు ప్రక్కన ఇండియా పెట్రోల్ నిపుణులు బరోడాలోని కమిషన్ ఆఫీసుకు టెలిఫోన్ కొలది అక్కడ దొరికిన ద్రవాన్ని పంపారు.

యూనియన్ మంత్రి ప్రకటన

యూనియన్ ప్రభుత్వ గనుల, పెట్రోల్ శాఖామంత్రి పెట్రోల్, గ్యాస్ కమిషన్ చైర్మన్ శ్రీ కె. డి. మాలవీయ నేడు చేసిన ప్రకటనలో వాడ్‌సేర్‌లో పెట్రోల్ లభించే సూచనలు భారతీయ నిపుణులకు ప్రోత్సాహం కలిగించినా, పెట్రోలును కనిపించినంతమాత్రాన మునుపు నాకే హెచ్చు ఆశ పడరాదని, పెట్రోలు ఎంత వరకు లభించగలదనే విషయాన్ని ధ్రువపరచడానికి ఇంకా త్రవ్వకం అవసరమని అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"బరోడా నగరంలో పాతగొట్టపు బావులలో గ్యాసు కనిపించినందున బరోడాపరిసర భూగర్భం సమాచారం కోసం ఆరు నెలలుగా బరోడా చుట్టూ పెట్రోల్, గ్యాసు కమిషన్ తాలూకు నిపుణులు పరిశీనార్థం రంధ్రాలు వేసి పరిశోధనలు జరుపుతున్నారు. ఇటీవల కాంబే సమీపంలోని లూనేజ్‌లో తొలిసారిగా త్రవ్విన తొలి బావిలో పెట్రోలు దొరకడం వల్ల త్రవ్వకాల కార్యక్రమం ఇంకా చురుకుగా కొనసాగించబడుతున్నది. బరోడా నగరంలోను, దాని చుట్టూను ఇంతవరకు 12 బావులు త్రవ్వబడ్డాయి. నవంబర్ 9 వ తేదీన 12వ బావిని పరిశీలిస్తుండగా, 165 మీటర్లలోతులోనూనె కనిపించింది. ఈ బావి పరిశోధన కొనసాగుతూనే వుంది.

"ఈ బావిలో పెట్రోలు కనిపించడం వల్ల నిపుణులకు కొంత ప్రోత్సాహం కలిగినా, వేనిపోని ఆశలు పెట్టుకోక, జాగ్రత్తగా పరిశోధన జరుపవలసివుంటుంది. ఇప్పుడు కనిపించిన పెట్రోలు ఈ ప్రాంతంలో ప్రజల వాడకానికి విరివిగా దొరకగలిగినంత పెట్రోలు వున్నదనడానికి సూచనేమీ కాదు. ఇంకా త్రవ్వకాలు సాగించడం అవసరం. నిపుణులు ఈ ప్రాంతంలో తమ కార్యక్రమం మరింత తీవ్రంగా కొనసాగిస్తున్నారు.

"వాడ్‌సేర్‌లో పెట్రోలు దొరికిన వార్తను ఈ విషయమై ఇంకా విస్పష్టమైన సూచనలను దొరికేవరకు ప్రజలకు తెలుపకుండా ఆపవలసింది. కాని, సంతోషోత్సాహాలు మితిమీరడం వల్ల ఇప్పుడే తెలుపబడింది. అయినా, లూనేజ్‌లో కంటె ఈ ప్రాంతంలో విస్తారి ప్రాంతంలో పెట్రోలు దొరకగల దనే సూచనలు మాత్రం ధ్రువపడుతున్నాయి.'

జంషెడ్‌పూర్‌లోని టాటా కంపెనీలో గత నెలలో సమ్మె జరిగిన సందర్భంలో కర్మాగారాన్ని చెరుగొట్టినారన్న ఆరోపణపై కొందరు కార్మిక నాయకులపై దాఖలు చేయబడిన కేసుల విచారణ ఈ కోర్టులో నేడు ప్రారంభమవుతుంది.

సైప్రస్ సమస్య పట్ల బ్రిటన్ వైఖరి

ప్రధాని మాక్మిలన్ సమర్థన

లండన్, నవంబర్ 10— తమకు యిష్టం కాకపోయినా, అప్పుడప్పుడు తీసుకోవలసివచ్చిన చర్యల నిర్వహణలో బ్రిటిష్ ప్రభుత్వం సైప్రస్ లోని అధికారులకు సర్వవిధాల తోడ్పాటు నివ్వగలదని బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ నేటిరాత్రి యిక్కడ పేర్కొన్నారు.

లండన్ లార్డ్ మేయర్ గిల్డ్‌హాలులో చేసే వార్షిక విందు సమావేశంలో ప్రసంగిస్తూ తాను ఏథెన్సు, అంకారా, సైప్రస్‌లతో [illegible] విషయంలో బ్రిటన్‌కు ఎట్టి స్వార్థచింత లేదని, దాని విషయంలో తమకు గల బాధ్యతను వదిలివేయడం వల్ల తమకు అప్రతిష్ఠ, యూరప్‌తో శాంతికి ప్రమాదం తప్పదన్నారు.

"టర్కిష్ ప్రభుత్వం ఆదిలో ప్రతిఘటించినప్పటికీ మా విధానాన్ని అంగీకరించింది గ్రీక్ ప్రభుత్వం మా విధానాన్ని ఆమోదించ లేకపోయింది. ఉత్తర అట్లాంటిక్ రాజ్యాలు శ్రీ స్పాక్ సూచించిన విధంగా సమావేశంలో పాల్గొనడానికి కూడా గ్రీస్ అంగీకరించలేదు.

"ఈ ఆశాభంగాలు అలా వుండగా మనం ఈ సమస్యతో సంబంధం కలవారి కందరికు న్యాయసమ్మతం కాగల పరిష్కార మార్గాన్వేషణకు మనం ప్రయత్నాలను కొనసాగిస్తూనే వుండాలి.

"క్లిష్టమైన ఈ సమస్యా పరిష్కారానికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సక్రమమైనదని నేను నిశ్చయంగా చెప్పగలను. శాశ్వత పరిష్కారానికి మార్గాన్ని నిర్ణయించలేక పోయినట్లయితే, సైప్రస్‌లో శాంతిస్థాపనకు దారి తీయగల తాత్కాలిక ఏర్పాటు కొనసమైనా ప్రయత్నించాలి. ఈ పరిస్థితిని గురించి చర్చించడానికి మేము ఎప్పుడు సిద్ధంగా వున్నాము. ఇతర పక్షాలు కూడా సమావేశంలో పాల్గొనడానికి అంగీకరించ గలవనే విశ్వసిస్తున్నాము అని కూడా అన్నాడు.

3,000 మంది సైప్రస్ కార్మికులపై నిషేధాజ్ఞ

రాయల్ వైమానిక దళం చర్య

నికోసియా, నవంబర్ 10— రాయల్ వైమానిక దళం స్థావరాలలోను, శిబిరాలలోను జరుగుతున్న విధ్వంసక చర్యల దృష్ట్యా 3,000 మందిపై సైప్రియట్ కార్మికులు రాయల్ విమానదళం పనికి రావలదని నిషేధించినట్లు నేడు అధికారరీత్యా ప్రకటించబడింది.

వీరిస్థానే బ్రిటన్ నుంచే సైప్రస్‌కు కొత్త పనివారు విమానాలలో గొనిరాబడగలరట.

బ్రిటిష్ సైనికుల భోజన ఫలహార శాలలో పని చేస్తున్న 1100 మంది గ్రీక్ సైప్రియట్లు నేటినుంచి పనిలోకి రాకుండా నిషేధించబడ్డారు. నికోసియా విమానాశ్రయంలోని వైమానికులు ఫలహారశాలలో ఒక సైప్రియట్ బాంబు విసర్ర ప్రేల్చి, యిద్దరు వైమానికులు మరణించారు. ఏడుగురు గాయపడ్డారు.

ఇదే సమయంలో బ్రిటిష్ పౌరులపై దౌర్జన్యవాదులు కక్ష సాధిస్తున్నందున అధికారులు వారికి పిస్తోళ్లను సరఫరా చేస్తున్నారు. అయితే ఎంతమందికి ఆయుధాలు సరఫరా చేయబడినదీ వెల్లడించబడలేదు.

హైదరాబాద్ నగరంలోని హిమ్మత్‌నగర్ కాంగ్రెసు కమిటీ వారు, మధ్యమ తరగతుల పేద వర్గాల మహిళలకు గృహాలలోనే పనులు చూపడానికి గాను జనతా కుట్టు మిషనులు, పిండి శాఖీల [illegible] సహకార సంస్థను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నారు.

ఆగ్నేయ రైల్వే – టెండర్లు

SEALED tenders are invited for Tender No. CON/COS/31/P & M/WP/484/B/58 for supply of 2 Nos. "Crab Winches double purchase 5 tons capacity details to be obtained from the tender schedule". Tenders will be opened on 29-11-'58 at 12 noon.

టెండరు ఫారములు ఆగ్నేయ రైల్వే, కలకత్తా—23, గార్డెన్ రీచ్‌లోని డిపుటీ సెంట్రల్ కందారు(కన్‌స్ట్రక్షన్ సెక్షన్) ఆఫీసు వద్దనుండి పొందవచ్చును. ఇందుకుగాను కాపీ 1కి రు. 2/— (వాపసు చేయబడదు.) బయటివూళ్ళ వారు రైల్వే ఆయనకు సరాసరి పంపాలి ద్వారా పంపిగాని, లోకల్ ఫరుములైనచో ఈ రైల్వే చీఫ్ కాషియరుకు చెల్లించి పొందిన రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

రు. 240/— బయానా సొమ్ము ఈ రైల్వే చీఫ్ కాషియరు వద్ద డిపాజిటు చేసి, సదరు రశీదు టెండరుతో చేర్చి పంపవలెను. లేనిచో టెండరు నిరాకరింపబడగలదు. స్టోర్స్ కంట్రోలర్‌వద్ద ఇదివరకే రు.1,000/- పర్మనెంట్ డిపాజిట్టు కట్టియున్న కంట్రాక్టర్లు బయానా సొమ్ము చెల్లింప నవసరంలేదు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరుములు టెండర్లతో పనైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్లను ధరావతు సొమ్ము డిపాజిటు రసీదుతో జతపరిచి పంపవలెను.

స్టోర్సు కంట్రోలరు.

సంగ్రహ ప్రకటనలు

శ్రీ మెహెర్ బాబా ప్రకటన

శ్రీ మెహెర్ బాబా ఏకాంత వాసంలో నుండి తమను ప్రేమించే వారి నుద్దేశించి ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

"మునుపు అపూర్వము అయిన సంఘటన ఒకటి ఆధ్యాత్మిక రంగంలో త్వరలో తటస్థించబోతోంది. దీని సంగతి అటుంచి, ఈ నవంబరు నెలాఖరువ ఏమి జరిగినా, ఏమి జరుగకపోయినా, మీరు నాయందు సంపూర్ణ విశ్వాసముతో వుండాలి. నన్ను విడువకుండా గట్టిగా ఆశ్రయించుకొని వుండడానికి ప్రయత్నించాలని, చివరకు నాకు విధేయులైనా ఆజ్ఞలను పాలిస్తూ వుండాలని మిమ్మల్ని కోరుతున్నాను.

"అలా చెయ్యడానికి మీరు సంసిద్ధులై వున్నారా? ఈ ఒక్క విషయానికి మాత్రమే మీరు వెంటనే నాకు జవాబు వ్రాయండి. ఇది తప్ప ఈ నవంబరు ఆఖరుదాకా మీరు నాకుగాని, ఆదాచ్‌కి గాని ఏమీ వ్రాయవద్దు."

నాకు ప్రేమించే స్త్రీలు, పురుషులు, పెద్ద పిల్లలు తమ జవాబులను వెంటనే ఈ నవంబరు 20 తేదీ లోగా నాకు చేరే లాగున ఇంగ్లీషులో నాలుగు పంక్తులకు మించకుండా వ్రాసి నా పేరుతొయాను కు పంప గోర్తాను.

ఆది. కె. ఇరానీ,
మెహెర్బాబా వారి కార్యదర్శి,
మెహెరాబాద్, అహమ్మద్ నగర్
(బొంబాయి స్టేటు)

సవరణ

హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, హైకోర్టు ఆఫ్ జుడికేచరు.

ఎ. పి. నం 99/1 ఆఫ్ 1953—54. 7—11—58 వ తేదీ ఆంధ్రప్రభ దినపత్రిక 2 వ పేజీ మొదటి కాలంలో ప్రచురించబడిన పై ప్రకటనలో అప్పిలెంటు పేరు "పి. సీతాపతి రాయునింగార్" బదులు "పి. శేషపతి రాయునింగార్" అని చదువుకొనవలెను.

టెండరు నోటీసు

మాచర్ల పంచాయతీ

గుంటూరు జిల్లా మాచర్ల పంచాయితీకి ఈ దిగువ సామానులకు సీలువేసిన టెండర్లు 15—11—58 వ తేదీ సా. 4 గం. వరకూ పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే స్వీకరించబడి అదే రోజు సా. 4—30 గం లకు తెరువబడును. వివరములకు ఆఫీసు తెరచియుండు కాలములో తెలిసికొనవచ్చును.

ధరావతు

1 ఆఫీసుకు కావలసిన ఫర్నిచరు రు. 25/—
2 1958—59 సం. నకు స్టేషనరీ సప్లయి చేయుట రు. 20/—
3 ఆఫీసు స్టీలు అలమర (కొటేషన్)
4 1958—59 సం. నకు కిర్సనాయిల్ సప్లయి చేయుట రు. 5/—
5 1958—59 సం. నకు లైటింగు సామానలు రు. 10/—

షరతులు —

1 ధరావతు లేని, సీలు లేని టెండర్లు నిరాకరించబడును.

2. పంచాయితీ ఆమోదము పొందిన వెంటనే సామానులు సాధ్యమైనంత త్వరలో సప్లయి చేయవలెను. పంచాయితీ ఆమోదించని టెండర్ల తాలూకు ధరావతు సాధ్యమైనంత త్వరలో తిరిగి ఇచ్చివేయబడును.

3. సామానులు మేలు రకముగా యుండవలెను. తనకు వివిధముగా నచ్చకపోయినచో సామానులు నిరాకరించుటకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారికి అధికారము గలదు.

4. ఇతర టెండర్లకు వర్తించు షరతు లన్నియు ఈ టెండర్లకు కూడా వర్తించును.

(సం) పి. కోటేశ్వరరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

హైదరాబాద్, నవంబర్ 9—నల్లగొండ జిల్లాలో స్మాల్ సేవింగ్స్ ఉద్యమం క్రింద ఇంతవరకు అయిదున్నర లక్షలు వసూలు జరిగింది. జిల్లా కలెక్టరు శ్రీ శ్రవణకుమార్ అధ్యక్షతను శుక్రవారం నాడు జరిగిన జిల్లా సమావేశంలో ఈ విషయం తెలియవచ్చిందట.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

1958 నవంబర్ 12, బుధవారం

ప్రభుత్వ సహాయం

శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలో పర్యటనసల్పి వచ్చిన రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగార్ల ప్రకటనలనుబట్టి చూడగా వరదబాధకు లోనైన పై రెండు జిల్లాల ప్రజలు అదివర కెన్నడు ఇంతటి కష్టనష్టాలకు గురి కాలేదని విదితమౌతున్నది.

చేలకు, ఇళ్లకు, నీటి వసరులకు సంభవించిన నష్టం వివరాలు ఇంకా తేలవలసివున్నా, ఇప్పటికి తెలిసిన దానినిబట్టి లక్ష ఎకరాలకు పైగానే చేలమీద పంట దెబ్బతిన్నదనీ, పదివేల ఎకరాల సారవంతమైన భూములు వ్యవసాయానికి లాయకు కాకుండా పోయాయనీ వింటున్నాము. పూర్తిగా కూలిపోనీ, కొంతవరకే శిథిలం కానీ మొత్తంమీద వరదలవల్ల నష్టపడిన ఇళ్లు 18,000 లకు పైమాటగా చెబుతున్నారు. దాదాపు 5000 ఎకరాల భూమిలో ఇసుక మీటలు వేసినట్టుకూడా తెలుస్తున్నది.

రెవిన్యూ మంత్రి శ్రీ వెంకటావుగారి అంచనాల ప్రకారం ఒక్క శ్రీకాకుళంజిల్లాలోనే వరదలవల్ల ప్రజలకు కల్గిన నష్టం రెండు కోట్ల రూపాయలకు మించగలదట. పై లెక్కను రెండు జిల్లాలలో సంభవించిన మొత్తం నష్టం 4 కోట్లు దాటడం ఆశ్చర్యకరం కాదు.

పోతే, వరదల మూలంగా దెబ్బ తిన్న మేజర్ ఇరిగేషన్ వసరులు 400; మైనర్ వసరులు 4,400. ఇదివరలో వేసిన అంచనా ప్రకారం వీటి నష్టం దాదాపు 50 లక్షల రూపాయలు. అయితే, ఇప్పుడే హైదరాబాద్ నుంచి వచ్చిన వార్త ననుసరించి, రైల్వే వంతెనల నష్టం మినహాగా, ఇరిగేషన్ వసరుల వల్లనేమి, రహదారుల నిమిత్తంగానేమి రాష్ట్ర ప్రభుత్వానికి సంభవించిన మొత్తం నష్టం కోటి రూపాయలకు పైగా వుండగలదని అధికారులు ఊహిస్తున్నారు.

జన నష్టం విషయమై అధికారుల ప్రకటనలకు, ప్రజల అంచనాలకు హెచ్చు వ్యత్యాసాలున్నాయనుకోండి. మొత్తం మీద, ఏ దృష్టితో చూచినా పై రెండు జిల్లాలలో వరదలవల్ల ప్రజలకు, ప్రభుత్వానికి కూడా విపరీతమైన నష్టం కల్గడం నిస్సందేహం. తరుచు క్షామబాధలకు లోనౌతున్న పై ప్రాంతాల ప్రజలు "గోరు చుట్టుపై రోకటిపోటు"వలె వరదలవల్ల ఏర్పడిన నూతన సమస్యలను ఎలా ఎదుర్కొన గలుగుతున్నారో ఊహించలేకున్నాము.

వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు విశాఖపట్టణం జిల్లాకు రెండు లక్షలు, శ్రీకాకుళానికి ఒక లక్ష రూపాయలు మంజూరు చేసింది. అవసరమైన పక్షంలో ఇంతకు మించిన మొత్తాలను ఖర్చు చెయ్యడానికి కూడా జిల్లా కలెక్టరులకు అధికారం ఇవ్వబడిందట. అయినా, రెవిన్యూ మంత్రి తెల్పిన నష్టం అంచనాలనుబట్టే ప్రభుత్వం మంజూరు చేసిన ధనసహాయం అతి స్వల్పమని విశదమౌతున్నది.

పోతే, వరద పీడిత ప్రాంతాలన్నిటిలో శిస్తులను, అప్పు బకాయిలను వాయిదా వెయ్యాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి కలదనీ, రైతులకు కొత్తగా అప్పులు ఇవ్వడానికి కూడా ప్రభుత్వం సంకల్పించిందనీ మంత్రి శ్రీ వెంకటావుగారు హామీఇచ్చారు. రెండవ పంటకు హెచ్చుగా నీటిని సరఫరా చెయ్యడం విషయాన్ని ప్రభుత్వం పరిశీలించగలదని చెప్పారు. బియ్యం ధరలు పెరిగినచోట్ల చౌకడిపోలను ఏర్పాటుచేయడానికి ఉత్తరువు లిచ్చామని వెల్లడించారు.

నేడు కొత్తగా చేరిన వార్తలనుబట్టి ఇసుకమీటవేసిన భూముల సమస్యను పరిష్కరించడానికిగాను వరద పీడిత ప్రాంతాలకు వ్యవసాయ శాఖకు సంబంధించిన ఇద్దరు ఉద్యోగులను ప్రత్యేకంగా ప్రభుత్వం పంపించినట్టు కూడా తెలుస్తున్నది.

వరద నష్టం వివరాల సేకరణ ఇంకా జరుగుతున్నా, ఇప్పటికే ఇద్దరు మంత్రులు స్వయంగా వరద పీడిత ప్రాంతాలను సందర్శించి రావడంచేత ప్రజల కష్టనిష్ఠురాలను గురించి ప్రభుత్వానికి తెలియనిదేమీ ఉండదు. అందుచేత, ప్రజలకు కావలసిన సహాయాన్ని సకాలంలో అందజెయ్యడమేమి, అట్టి సహాయం లాంఛన ప్రాయంగా కాకుండా, వారి నష్టాన్ని కొంతవరకైనా భర్తీ చేయగలిగేట్టు చూడడమేమి అవసరం.

ఇరిగేషన్ వసరులు, రహదారులు మొదలైనవాని మరమ్మతులకుకానీ, ప్రజల విషయంలో చేయవలసిన సహాయ కార్య క్రమాలకుగానీ కేంద్రం నుంచి ఆర్థిక సహాయం కోరడానికి రెవిన్యూమంత్రి ఢిల్లీకి బయలుదేరగలడని నేటివార్త తెల్పుతున్నది. రాష్ట్రంలో ఏర్పడిన అవాంతర పరిస్థితుల నెదుర్కొనడానికి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం తగు సహాయం అందజేయ గలదనే ఆశిస్తున్నాము.



"ఇక ఇద్దరికీ ఒకే దైవం"

నవంబరు 1, 2 తేదీలలో రష్యాలో రెండుసార్లు అణ్వస్త్ర పాటవ పరీక్షలు జరిగినందున, అక్టోబర్ 31 నుంచి ఒక సంవత్సరం పాటు అణ్వస్త్ర పరీక్షల విరమణకు లోగడ అమెరికా చేసిన వాగ్దానం చెల్లించనక్కరలేదని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రకటన.

సింగరేణి బొగ్గు గనులలో ఉత్పత్తి

అక్టోబర్‌లో పెరుగుదల

హైదరాబాద్, నవంబర్ 10—సింగరేణి బొగ్గు గనులలో ఈ సంవత్సరం అక్టోబర్‌లో 1,71,861 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయబడింది. క్రిందటి సంవత్సరం అక్టోబరులో 1,66,681 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయబడింది.

ఈ సంవత్సరం అక్టోబరు నెల ఆఖరునాటికి 17,44,434 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయబడింది. క్రిందటి సంవత్సరం అక్టోబరు ఆఖరునాటికి 15,53,145 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయబడింది.

జోర్డాన్‌రాజు ఆరోపణ

(1 వ పేజీ తరువాయి)

"జోర్డానియన్ మిలిటరీ విమాన మొకటి జెరూసలెం నుంచి బీరూట్‌కు వెడుతూ తగు అనుమతి లేకుండా సిరియా సరిహద్దు నుదాటింది. ఈ చర్య అంతర్జాతీయ ఒడంబడికకు విరుద్ధమైనది.

"డమాస్కస్ విమానాశ్రయాధికారులు సిరియా సరిహద్దును అతిక్రమించిన విమానాన్ని దాని ప్రయాణోద్దేశం గురించి, గమ్యం గురించి ప్రశ్నించారు. ఈ సమాచారం వెల్లడి చెయ్యడానికి ఆ విమానం పైలట్ నిరాకరించాడు. తగు వాజ్మూలమిచ్చి సిరియా ఆకాశ ప్రాంతంపై ప్రయాణం కొనసాగించడానికి వీలుగా డమాస్కస్ విమానాశ్రయంలో దిగవలసిందని పైలట్‌ను కోరారు. ఇందుకు కూడా ఆయన నిరాకరించాడు. జోర్డాన్‌కు వెళ్లిపోతానని పైలట్ సమాధాన మిచ్చాడు.

"అందుచేత, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌పై విమాన దాడి జరుగగల అవకాశాలు కలవనే హెచ్చరిక అములులో వున్నందున, గస్తీ తిరుగుతున్న రిపబ్లిక్ వైమానిక దళం విమానాలు జోర్డానియన్ విమానంసిరియా ఆకాశ ప్రాంతం వదలివెళ్లేవరకు దాని వెంట వెళ్లవలసిందిగా ఆదేశించబడినవి.

"జోర్డానియన్ విమానాన్ని నేలదించే ఉద్దేశంతో దానిపై రిపబ్లిక్ విమానాలు దాడి చేసినవని జోర్డాన్ చేసిన ఆరోపణ నిజమైనది కాదు. జోర్డానియన్ విమానానికి ఎట్టి నష్టం కలిగించకుండా ఆకాశ ప్రాంతం దాటివెళ్లే వరకు వాటి వెంట మా విమానాలు వెళ్లినమాట నిజం.

'జోర్డానియన్ విమానాన్ని నేల దించివేసే శక్తి మా విమానాలకు వున్నప్పటికీ అలా చెయ్యలేదు. జోర్డాన్ ఆరోపణలు అసత్యములని చెప్పడానికిదొక నిదర్శనం.

"క్రితంవారం జోర్డానియన్ రాయల్ వైమానిక దళం విమానాలు మా ఉత్తర మండలంపై విహరించడానికి రిపబ్లిక్ అధికారులు అనుమతియిచ్చి వున్న విషయం ఈ సందర్భంలో గమనార్హం. జోర్డానియన్ విమానాలు ఎట్టి కష్టనష్టాలకు గురి కాకుండా విహారాలు ముగించినవి కూడా."

పై ప్రకటనను కయిరో రేడియో 15 నిమిషాలలో రెండుసార్లు ప్రసారం చేసింది.

హుస్సేన్ నిర్ణయం

మాస్కో రేడియో కథనం

లండన్, నవంబర్ 10— జోర్డాన్ రాజు హుస్సేన్ యూరప్‌కు బయలుదేరుతున్నట్లు మాస్కో రేడియో నేడు ప్రకటించి, ఆయన తన సోదరుడైన ప్రిన్స్ హుస్సేన్‌కు రాజరికం అప్పగించి సింహాసన పరిత్యాగం చెయ్యదలచినట్లు భావించబడుతున్నదని తెలియ జేసింది.

(ప్రిన్స్ హుస్సేన్ 12 సంవత్సరాల బాలుడట.)

డాక్టర్ భార్గవాపై ప్రతికూల ప్రదర్శనాలు

ఏ. ఐ. సి. సి. నిరసన

న్యూఢిల్లీ, నవంబర్ 8—డాక్టర్ గోపీచంద్ భార్గవా పట్ల ఇటీవల రేవారీలో అవమానకరంగా ప్రవర్తించిన కాంగ్రెస్‌వారు తగురీతిగా శిక్షించబడాలని ఏ. ఐ. సి. సి. విశ్వసిస్తున్నది.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ రేపు పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌ను కలుసుకున్నప్పుడు కాంగ్రెస్ హైకమాండ్ అభిప్రాయాన్ని ఆయనకు తెలియజేస్తారట.

ఈ విషయమై డాక్టర్ గోపీచంద్ భార్గవ చేసిన ప్రకటనను ఏ. ఐ. సి. సి. ఆమోదించినట్టు విశ్వసించబడుతున్నది. ఇక తప్పుచేసినవారిని శిక్షించడమొక్కటే తరువాయి.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ నేడు పంజాబ్ రెవిన్యూ మంత్రి శ్రీ రాల్‌రేందర్ సింగ్‌ను ఈ విషయం చర్చించడంకోసమే కలుసుకున్నాడని తెలుస్తున్నది. రెవిన్యూ మంత్రి అనుయాయులు డాక్టర్ భార్గవాకు ప్రతికూలంగా ప్రదర్శనాలు జరుపడంలో ప్రధాన పాత్ర వహించారని ఆరోపించబడుతున్నది.

సిద్ధాపురం చెరువుకు మరమ్మతులు

ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 6—కర్నూలుజిల్లాలో సిద్ధాపురం చెరువుకు పడిన గండ్లకు మరమ్మతులను వెంటనే జరిపించాలని శ్రీ ఇ. అయ్యపురెడ్డి (ఎం. ఎల్. ఏ.), శ్రీ సుబ్బారెడ్డి (ఎం.ఎల్.సి.) గార్లు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆ చెరువుకు గండ్లు పడినందువలన నష్టపడిన రైతులకు తగు సహాయం చేయాలని కూడా వారు కోరారు.

స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యగారికి సమర్పించిన ఒక మెమోరాండంలో ఆ చెరువుక్రింది రైతులకు శిస్తు రెమిషన్ మంజూరుచేయాలని, తక్కావి అప్పుల వసూళ్లను వాయిదా వేయాలని కోరబడింది.

వచ్చే ఏప్రిల్ నాటికి సిద్ధాపురం చెరువు మరమ్మత్తులు పూర్తిచేయాలని, గోసాయికుంట చెరువును పునరుద్ధరించాలని, ఆ చెరువుకింద 2,300 ఎకరాలకు నీటి సప్లయి నిమిత్తం అవసరమైన కాల్వలను నిర్మించాలని, వరదరాజ ప్రాజెక్టు స్కీమును అమలుపరచాలని కోరబడింది.

హైదరాబాద్, నవంబర్ 9— సిటీ మేజిస్ట్రేటు కోర్టులో ఆరు నెలలు శిక్ష విధించబడిన మందుల వ్యాపారి శ్రీ కిషన్ అగర్వాల్ మహైదరాబాద్ అడిషనల్ సెషన్సు జడ్జి శ్రీ నందగిరి వెంకటరావుగారు అప్పీలును దాఖలు చేసుకుని బెయిల్‌మీద విడుదల చేశారు.

సాంఘిక విద్యలో శిక్షణ: హైదరాబాద్ కేంద్రం ముగింపు

హైదరాబాద్, నవంబర్ 11—హైదరాబాద్‌లో గత అక్టోబర్ 27 వ తేదీ నుంచి 13 రోజులపాటు నిర్వహింపబడిన సోషల్ ఎడ్యుకేషన్ వర్కర్ల శిక్షణ కేంద్రానికి 20 మంది స్త్రీల సమేతంగా మొత్తం 68 మంది అభ్యర్థులు హాజరైనారు.

వారిలో ప్రభుత్వానికి అనధికార సంస్థలకు చెందిన ప్రతినిధులు కలరు.

ఉత్తరాంధ్రలో వరదల నష్టం

ఇసుకమీటలు వేసిన పొలాల మరమ్మతుకు ఆఫీసర్లు

హైదరాబాద్, నవంబర్ 11— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో దారుణమైన వరదలవల్ల సంభవించిన నష్టాలను ఎదుర్కొనడానికి కేంద్రం నుంచి ఆర్థిక సహాయాన్ని కోరినట్లుగా తెలుస్తున్నది.

ఈ రెండు జిల్లాలలోను వరదలవల్ల రైల్వే వంతెనలు మినహా ఇరిగేషను వసరులు, రహదార్లు వగైరా రాష్ట్ర ప్రభుత్వం ఆస్తులకు కోటి రూపాయలకు పైగా నష్టం సంభవించినట్లు అధికార వర్గాలు అంచనా వేస్తున్నట్లు తెలుస్తున్నది.

కేంద్రం నుంచి ఆర్థిక సహాయాన్ని పొందడంలో ఆయా శాఖల మంత్రులతో సమాలోచనలకుగాను రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ఢిల్లీ వెళ్లగలరట కూడా.

వరదలవల్ల ఇసకమీటలు వేసిన ప్రాంతాలలో చేయవలసిన ఏర్పాట్లను సూచించడానికిగాను ఆ జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరు వ్యవసాయ శాఖాధికారులను పంపించింది కూడా.

ఇచ్ఛాపురం ఎం. ఎల్. ఎ. శ్రీ యు. రంగబాబుగారు ఆదివారంనాడు రెవెన్యూ మంత్రిని కలుసుకొని రధకన్న, లొద్దపుట్టి, తులసిగం, ధర్మపురం, సన్యాసి పుట్టుగు, మాణిక్యపురం, గొల్లగండి వగైరా గ్రామాలలో వెయ్యి ఎకరాలకు పైగా పొలాలమీద వున్న పంటలు దెబ్బతినిపోయినవని వివరించారు. బాహుదానదికి దిగువ గ్రామాల భూములు ఇసుకమీటలు వేసి, మరి సాగుకు పనికిరాకుండా పోయినవని కూడా చెప్పి శిస్తులు, తక్కావి అప్పుల వసూలు వాయిదా వేయాలని, భూముల మరమ్మతుకు గ్రాంటులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

దీనికి రెవెన్యూ మంత్రి సమాధానం చెబుతూ 3,000 ఇరిగేషన్ వసరుల మరమ్మతుకు, కట్టలు వేయడానికి తగిన సొమ్మును ప్రభుత్వం మంజూరు చేసినట్టుగా తెలియజేశారని శ్రీ రంగబాబుగారి ద్వారా తెలుస్తున్నది.

రాబి పంటల అధికోత్పత్తి

మహబూబ్‌నగర్ జిల్లాలోని 600 గ్రామాలలో ప్రచారానికి ఏర్పాట్లు

హైదరాబాద్, నవంబర్ 10—మహబూబ్‌నగర్ జిల్లాలోని 600 గ్రామాలలో రాబి పంటల ప్రచారోద్యమం నిర్వహింప బడుతుంది. కొన్ని ప్రత్యేకమైన పంటలను అధికంగా ఉత్పత్తి చేయవలసిన అవసరాన్ని గురించి వివరించడానికి ఈ ఉద్యమం ఉద్దేశింపబడింది.

ఈ జిల్లాలో వరి, జొన్న, గోధుమ పంటల అధికోత్పత్తి సాధించడానికి తీవ్రంగా ప్రచారం జరిగే నిమిత్తం తగు ఏర్పాట్లు చేయబడినవి.

మొత్తం 59 ప్రచార దళాలు ఏర్పాటు చేయబడినవి. మహబూబ్‌నగర్ జిల్లాలో నూటికి 50 వంతుల వరకు ఆహార ధాన్యాల ఉత్పత్తులను హెచ్చించడం సాధ్యం కాగలదని భావింపబడుతున్నది.

మహబూబ్‌నగర్ హెడ్ పోస్టాఫీస్

హైదరాబాద్, నవంబర్ 10—మహబూబ్‌నగర్‌లోని హెడ్ పోస్టాఫీసులో చెక్కుల పద్ధతి ప్రవేశపెట్టబడింది. జిల్లా కలెక్టర్ శ్రీ బి. వెంకటరత్నంగారు ఈ చెక్కుల పద్ధతికి ప్రారంభోత్సవం చేస్తూ, పొదుపరితనాన్ని అలవరచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మద్రాసు, నవంబరు 11—మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఆహార ధాన్యాలలో టోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగించాలని సూచిస్తూ, అది అధికార విధానంగా జాతీయాభివృద్ధి మండలివారు నిర్ణయించారని చెప్పారు.అయితే, ఇందుకు సంబంధించిన వివరాలు ఇంకా తయారు కావలసి వున్నాయని కూడా న్యూఢిల్లీ నుంచి ఇక్కడికి తిరిగి రాగానే ఆయన వివరించారు.

పాము కాటుతో కుష్ఠు నివారణ

పరిశీలన జరపాలని డాక్టర్ బి. వి. సుబ్బారెడ్డిగారి సూచన

హైదరాబాద్, నవంబర్ 9—ఉస్మానియా మెడికల్ కాలేజి వైద్యక చరిత్రాచార్యుడు డాక్టర్ బి. వి. సుబ్బారెడ్డిగారు నిన్న ఆదిలాబాద్‌లో ఒక యువకుడు పాముకాటుతో కుష్ఠు రోగాన్ని చికిత్సించి రూపుమాపాడనే వార్తపై వ్యాఖ్య చేస్తూ, పాముకాటుతో కుష్ఠు రోగ నివారణ మనే విషయాన్ని సత్యాసత్యాల పరిశీలన నిమిత్తం ఇండియన్ మెడికల్ కౌన్సిల్ వంటి సంస్థ పరిశీలనకు పంపాలని సూచించారు. పాము కాటుతో రోగ నివారణ తెలిపే పెక్కు కట్టుకథలను ఆయన ఈ సందర్భంలో ప్రస్తావించి యిలా అన్నారు:

"పర్షియా వైద్యక చరిత్రలో ఆరువందల ఏళ్ళనాటి ఇలాటి గాథ ఒకటుంది: బాగ్దాద్‌లో సుప్రసిద్ధ వైద్యుడైన నిజబ్ ఉల్లా అబు హజర్ కబ్ (ఇతనికి వాయిల్—ఉల్—జమా అనే బిరుదుండేది) ఏనుగు కాలు వ్యాధితో బాధపడుతూ వుండేవాడట. ఈ ఘోర వ్యాధినుంచి విముక్తుడు కావడానికి తన దేహాన్ని తను కొంతకాలంగా చేనికోసమో ఆహారం లేకుండా అట్టే పెట్టిన విష సర్పాలతో కరిపించుకున్నాడట. దీనివల్ల ఏనుగు కాలు నయమైనా, చూపు పోయిందట. పూర్వకాలంలోను, మధ్యకాలంలోను వైద్యులు కూడ ఏనుగు కాలు, కుష్ఠు ఒక్కటేనని భ్రాంతి పడేవారు.

"ఈ పద్ధతులు అనుసరించడానికి ముందు మానవ జీవిత రక్షణ దృష్టితో పరిశీలన, పరిశోధనలు జరగాలి."

"దోబీగా జమీన్"

ఆచార్య భావేకు ఖైదీచే భూదానం

వార్తేజ (భావనగర్ సమీపంలో), నవంబర్ 10—భావనగర్ సెంట్రల్ జైలులోని ఖైదీలు నిన్న భావనగర్ నుంచి ఆచార్య వినోబాభావే ఇక్కడికి రాగా ఆయనకు 80 రూపాయలు సంపత్తి దానంగా ఇచ్చారు. భావనగర్‌కు 7 మైళ్ల దూరంలో వార్తేజ వుంది.

జైలులోని ఖైదీలు అందరూ ఒక రోజు భోజనం మానుకొని, తమ భోజనానికి అధికారులు ఇచ్చిన డబ్బును సేకరించి, ఆచార్య భావేకు ఇచ్చారు. తాము స్వయంగా వడికిన 165 పిల్ల ఖద్దరు నూలును కూడా వీరు వినోబాకు కానుకగా ఇచ్చారు. జైలులో శిక్షననుభవిస్తున్న పురుషోత్తం లాల్‌జీ తనకు వున్న రెండున్నర ఎకరాల భూమిని కూడా ఆచార్య భావేకు భూదానంగా ఇచ్చారు.

ఖైదీల దాతృత్వాన్ని ప్రశంసిస్తూ, సంఘం నుంచి తా నేదైనా కోరే ముందు, సంఘానికి దేనినైనా ప్రతి మానవుడు ఇచ్చి తీరాలని ఆచార్య భావే అన్నారు. సంఘానికి సేవ జేయడానికి సిద్ధమైనప్పుడే భూమాత పుత్రుడుగా హక్కును మానవుడు అనుభవించడానికి అర్హత పొందగలడని, ఇలా సంఘ సేవకు తన జీవితాన్ని అంకితం చేయలేని వ్యక్తి సంఘానికి భారం కాగలడని కూడా వినోబా అన్నారు.

జైలులో తను గడిపిన జీవితాన్ని గురించి ప్రస్తావించి, ఆచార్య భావే ఇలా అన్నారు :— "మీరు చేసిన తప్పుదారి చిన్నదైనా పెద్దదైనా దాని ఫలితంగానే మీరు కారాగార వాసమనుభవిస్తున్నారు. అలాంటి తప్పిదాలను ఇక ముందు మీరు చేయకూడదని మీరు నిశ్చయించుకున్ననాడు, మీరు విడుదలై బయటికి వెళ్లగానే సత్పౌరులు కాగలరు."

పట్టణ పారిశుద్ధ్యం

ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ సూచనలు

హైదరాబాద్, నవంబర్ 10—ప్రజారోగ్యశాఖా డైరెక్టర్ డాక్టర్ సి. ఆర్. నాయుడుగారు కర్నూలు, అనంతపురం, తిరుపతి, కాళహస్తి, కడప మునిసిపాలిటీలను సందర్శించి వచ్చారు. డాక్టర్ నాయుడుగారు నేడిక్కడ మాట్లాడుతూ, పారిశుద్ధ్య పరిస్థితులను అభివృద్ధి పరచవలసిందిగా స్థానిక అధికారులకు సలహా ఇచ్చినట్టు తెలియజేశారు.

నీటి సరఫరా సౌకర్యాలను అభివృద్ధి పరచడానికి డ్రైయినేజి సౌకర్యాలను కల్పించడానికై సమగ్రమైన పథకాలను సత్వరమే అములుపరచవలసి వున్నదని ఆయన అన్నారు.

కేరళ తోటల కార్మికుల వివాదం

నవంబరు 25 న నిరసన సమ్మె

తిరువేంద్రం, నవంబర్ 10—కేరళలోని తోటల కార్మికుల యూనియన్‌ల ప్రతినిధులు నేడు ఇక్కడ సమావేశమై కేరళ రాష్ట్రంలో గల అన్ని తోటలలోను నవంబర్ 25 వ తేదీన నిరసన సమ్మెను ప్రకటించడానికి సమష్టి కార్యాచరణ సంఘానికి అధికార మిచ్చారు.

కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ ప్రామ్ లంభాసీ నేడు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో మాట్లాడుతూ, తోటల కార్మికులు తమ వాంఛితాలను ఈడేర్చుకొనడానికై సాగించనున్న తుది పోరాటానికి 25 వ తేదీ జరగనున్న నిరసన సమ్మె కేవలం నాంది ప్రస్తావన వంటిదే కాగల దన్నాడు.

తేయాకు, రబ్బరు తోటలు మొత్తం 500 కు పైగా వున్న తోటలలో గల రెండున్నర లక్షల మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన గలరని కూడా ఆయన అన్నాడు.

తోటల కార్మికుల కోర్కెలను గురించి విచారించడానికి నేషనల్ ట్రిబ్యునల్‌ను నియమించరాదని కూడా ట్రేడ్ యూనియన్‌ల ప్రతినిధులు తీర్మానించారు.

నేషనల్ ట్రిబ్యునల్ నియామకం ఇంకా సూచన స్థితిలోనే వున్నప్పటికీ, కార్మికులపై ఈ సూచనను కేంద్ర ప్రభుత్వం బలవంతంగా రుద్దగల దనుకోడానికి తగిన కారణాలు కలవని కూడా ఈ తీర్మానంలో పేర్కొని, కార్మికులు సమైక్యంగా పోరాడేందుకు గల హక్కులను కేంద్ర ప్రభుత్వం భంగపుచ్చరాదని కూడా దీనిలో పేర్కొన్నారు.

అన్ని ట్రేడ్ యూనియన్‌లకు చెందిన కార్మికులను సమైక్యం చేసేందుకై నవంబర్ 13 వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు ఒకే ప్లాట్‌ఫారంపై ప్రదర్శనాలను, సభలను సమష్టి కార్యాచరణ సంఘం నిర్వహించ నున్నది. కేరళ కార్మిక శాఖా మంత్రి శ్రీ టి. వి. థామస్ నిన్న తిరువేంద్రంలో ప్రసంగిస్తూ, తోటల కార్మికుల వివాదాన్ని పరిష్కరించడానికై నేషనల్ ట్రిబ్యునల్‌కు పంపడం ప్రభుత్వానికి ఎంత మాత్రం ఇష్టం లేదన్నారు.

యజమానులకు, కార్మికులకు రాజీ కుదర్చడానికే ఇంకా తాను ప్రయత్నించ గలనని కూడా కార్మిక మంత్రి అన్నారు.

కేరళ తోటల యజమానుల సంఘం ఈ వివాదాన్ని పరిష్కర్త తీర్పుకు పంపడం ఒక్కటే ప్రస్తుతానికి ఉత్తమమైన మార్గమని ఒక ప్రకటన చేసింది.

భూసార పరిరక్షణ

వచ్చే మార్చినాటికి 19,410 ఎకరాలలో సౌకర్యాలు

హైదరాబాద్, నవంబరు 11—ఆంధ్రప్రదేశ్‌లో భూసార పరిరక్షణకు కోటాగా నిర్ణయించిన 19,410 ఎకరాలలో పని 1959 మార్చిలోగానే పూర్తి కాగలదని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు. ఇందులో 11,406 ఎకరాలలో ఏర్పాట్లు గత మే నెలాఖరుకే పూర్తి చేశారట.

రాష్ట్రంలోని పెక్కు ప్రాంతాలలో భూసార పరిరక్షణ ప్రధాన సమస్యగా వుందట. వివిధ పథకాల కింద ప్రత్యేకంగా నియమించిన సిబ్బంది ప్రస్తుతం ఈ కృషిలో నిమగ్నమై వున్నారు.

ఇలా అమలు జరుగుతున్న పథకాల వివరాలివి : (1) మాచ్‌ఖండ్‌లోయలో స్కీము (2) విశాఖపట్టణం జిల్లాలోని అరకులోయ పథకం. (3) కర్నూలు, అనంతపురం జిల్లాలలో నల్ల మట్టి స్కీము (4) అనంతపురం జిల్లాలో ఎర్ర మట్టి స్కీము (5) విశాఖపట్టణం జిల్లాలోని పెందుర్తి బ్లాకు స్కీము (6) తెలంగాణాలో సామపులలో కట్టల పోత స్కీము.

హైదరాబాద్, నవంబర్ 11—ఉస్మానియా యూనివర్శిటీలోని ఎడ్యుకేషన్ కాలేజి నుంచి సేవాగ్రామానికి యాత్రగా వెళ్ళిన వారు నిన్నను ఇక్కడకు తిరిగి వచ్చారు.

స్కౌట్ ఉద్యమం లక్ష్యాలు

ఢిల్లీ మహాసభలో ప్రముఖుల ఉద్బోధ

వ్యాషిల్లీ, నవంబర్ 9—యూనియన్ పంచశ్రమల మంత్రి శ్రీ ఎం. ఎం. షా నేడిక్కడ అఖిలభారత స్కౌటర్ల మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ గ్రామాభ్యుదయ కార్యక్రమాలలో శ్రద్ధ వహించడం స్కౌట్ ఉద్యమం లక్ష్యంగా ఎంచుకోవాలని ఉద్బోధించారు. ఎక్స్‌టెన్షన్ కేంద్రాలు, శిక్షణ—ఉత్పత్తి కేంద్రాల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రాంతాలలో స్కౌట్ శిబిరాలను, స్కౌట్ సమావేశాలను నిర్వహించాలని ఆయన సూచించారు.

చేనేత పరిశ్రమ, కుటీర పరిశ్రమలు, చేతి పరిశ్రమలలో స్కౌట్లకు శిక్షణ నివ్వడానికి ఆ కేంద్రాలు తోడ్పడగలవని, గ్రామ ప్రాంతాలలో సేవ చేయడానికి అట్టి శిక్షణ పొందడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.

స్కౌట్ ఉద్యమం ప్రభుత్వ సహాయంపై ఆధారపడరాదని సలహా యిస్తూ, స్థానిక ప్రజల సహాయ సహకారాలతో తమ లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని శ్రీ షా ఉద్బోధించారు.

ఈ మహాసభకు చటారి నవాబ్ అధ్యక్షత వహిస్తూ, స్కౌట్ ఉద్యమం పట్ల ఒక దశాబ్దం క్రితం చూపినంత శ్రద్ధాసక్తులను ఇప్పుడు చూపకపోవడం శోచనీయ మన్నారు.

స్కౌట్ ఉద్యమ సందేశాన్ని దేశంలోని ప్రతి బాలునికి అందజేసిన పక్షంలో బాలురలో ఇంతగా క్రమశిక్షణా రాహిత్యం ప్రబలి వుండేది కాదని, స్కౌట్ ఉద్యమ వ్యాప్తికి విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తిగా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ మహాసభ జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ యూనియన్ మంత్రులు, ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ వి. వి. గిరి, బక్షీ ఘులాం మహమ్మద్, శ్రీ సి. డి. దేశముఖ్ మున్నగువారు సందేశాలు పంపారు.

గ్రామ ప్రాంతాలలోని బాలురలో, పాఠశాలలకు హాజరుకాని పిల్లలలో స్కౌట్ ఉద్యమ వ్యాప్తికి తగు చర్యలను తీసుకొనవలసిందిగా దేశంలో స్కౌట్ సంఘానికి చెందిన అన్ని శాఖలను కోరుతూ ఈ మహాసభలో తీర్మానింపబడింది.

స్కౌట్ ఉద్యమం గురించి ప్రజలలో ప్రచారం జరపడానికి బాలుర స్కౌట్ దళాలు గ్రామ ప్రాంతాలలో వినోద కేంద్రాలను, చేతి పరిశ్రమల కేంద్రాలను నిర్వహించాలని సూచిస్తూ తీర్మానింపబడింది.

ఈ మహాసభకు హాజరైన ప్రతినిధులు నేటి ఉదయం ప్రధాని నెహ్రూను కలుసుకున్నారు.

యూనియన్ రెవిన్యూ మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు నిన్న ఆ మహాసభలో ప్రసంగిస్తూ, ప్రజలలో క్రమ శిక్షణను, ఆత్మ విశ్వాసాన్ని, సేవా శీలాన్ని పెంపొందించడంలో స్కౌట్ ఉద్యమం నిర్వహించవలసిన పాత్ర అత్యంత ప్రధానమైన దన్నారు.

శ్రీ గోపాలరెడ్డిగారు ఈ మహాసభను ప్రారంభిస్తూ, స్కౌట్ ఉద్యమం లక్ష్యాలు విశిష్టమైనవని, ఎన్. సి. సి. దళాలు క్రమ శిక్షణను, ధైర్య సాహసాలను పెంపొందించడానికి మాత్రమే తోడ్పడగలవని, కాని స్కౌట్ ఉద్యమానికి మానవ సేవ అత్యంత ప్రధానమని, గ్రామ నాయకులు లక్షలాదిగా శిక్షణ పొందడం అత్యవసరమని, సముచిత నాయకత్వాన్ని నిర్మించడానికి స్కౌట్ ఉద్యమం ఉత్తమంగా తోడ్పడగలదని విశ్వసిస్తున్నాని పేర్కొన్నారు.

క్వారీ పనివారలకు కనీస వేతనాలు

రాష్ట్ర ప్రభుత్వంచే కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 10—రాష్ట్రంలో క్వారీ పనివారల కనీస వేతనాలను సవరించే నిమిత్తం హైవేస్ చీఫ్ ఇంజనీరు చైర్మన్‌గా ఒక కమిటీని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఈ కమిటీలో యజమానుల, కార్మికుల ప్రతినిధులు, ఫ్యాక్టరీల శాఖకు చెందిన ఒక ఉద్యోగి సభ్యులుగా వున్నారు. ఈ కమిటీకి హైదరాబాద్‌లోని ఫ్యాక్టరీల రీజియనల్ ఇన్‌స్పెక్టర్ కార్యదర్శిగా వుంటారు.

క్వారీ పనివారల స్థితిగతుల గురించి సమగ్ర విచారణ జరపడానికి ఈ కమిటీ నియమించబడింది. మొత్తం రాష్ట్రంలో క్వారీ పనివారలకు కనీస వేతనాలు నిర్ణయింపబడగలవు.

ఈ కమిటీవారు ఆరు మాసాలలో తమ నివేదికను సమర్పించాలి.

తెలంగాణా ఉపాధ్యాయ మహాసభ కార్యక్రమం

హైదరాబాద్, నవంబర్ 10—ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం మహాసభ కమిటీవారు వచ్చే నెలలో హైదరాబాద్‌లో జరగనున్న మహాసభ కార్యక్రమాన్ని నిర్ణయించారు. ఈ మూడు మహాసభ మూడు రోజులు జరుగుతుంది. ఈ మహాసభ సందర్భంలో ఎగ్జిబిషన్, ప్రయిమరీ, సెకండరీ విద్యకు సంబంధించిన సమస్యలపై చర్చలు, "క్షీణిస్తున్న విద్యా ప్రమాణాలు" అన్న అంశంపై గోష్ఠి, భాషోపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయబడినవి. ఉపాధ్యాయుల సమావేశం ప్రత్యేకంగా జరుగుతుంది.

జమిగొల్వేపల్లి గ్రామానికి విద్యుచ్ఛక్తి సప్లయి

హైదరాబాద్, నవంబర్ 10—గ్రామీణ విద్యుచ్ఛక్తి సరఫరా పథకం కింద కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకాకు చెందిన జమిగొల్వేపల్లి గ్రామానికి విద్యుచ్ఛక్తి సప్లయి చేయబడింది. పామర్రు రెవిన్యూ ఫిర్కాలో ఇంతవరకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడిన తొలి గ్రామం ఇదే.

ప్రముఖ రచయిత సోమర్‌సెట్ మామకు ఆహారంలో విష పదార్థాలు కలిసినందున సుస్తీ చేసిందని, ఆయన లండన్‌లోని హోటల్‌లో వున్నాడని వాషింగ్టన్ వార్త.

బెజవాడ, రాజమండ్రి, నెల్లూరు, మద్రాసు, బెంగుళూరు, మైసూరు, హైదరాబాద్ పింట్లు.

మీ వ్యాధులకు దిగువచోట్ల కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ వైద్య వాచస్పతిని సంప్రదించండి.

బెజవాడ: ప్రతినెల 12 తేదీ (ఉ. 7—30 గం. నుంచి మ. 12-30 వరకు, సా. 4 నుంచి సా. 6 గం. వరకు వెస్టర్న్ హోటల్, మహతి బిల్డింగ్సు, గాంధీనగర్, ఫోన్. 286

రాజమండ్రి: ప్రతినెల 13 తేదీ (ఉ. 7—30 గం. నుంచి సా. 3 గం. వరకు) శాంతినివాస్, ఫోన్: 22—వి.

నెల్లూరు: ప్రతినెల 14 తేదీ ఉ. 7-30 గం. నుంచి మ. 12—30 గం. వరకు) ఉడిపి హోటల్, ట్రంక్‌రోడ్, ఫోన్: 100.

మద్రాసు: ప్రతినెల 14 తేదీ (సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు), 15 తేదీ (ఉ. 7—30 గం. నుంచి మ. 12—30 గం. వరకు సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు) 26 తేదీ సా. 4 గం. నుంచి 7—30 వరకు) మరియు 27 తేదీ (ఉ. 7—30 నుంచి 11 గం. వరకు) ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్, మైలాపూర్. ఫోన్: 86461.

బెంగుళూరు: ప్రతినెల 16 తేదీ (ఉ. 7—30 గం. నుంచి మ. 12—30, సా. 4 గం. నుంచి 7-30 గం. వరకు) మరియు 25 తేదీ (సా. 3 గం. నుంచి 7—30 వరకు) మరియు 26 తేదీ (ఉ. 7-30 నుంచి మ. 12—30 గం. వరకు) మద్రాసు వుడ్‌లాండ్సు హోటల్, 5, వంపంగి టాంకు రోడ్డు, ఫోన్: 2161.

మైసూరు: ప్రతినెల 17 తేదీ (ఉ. 7—30 గం. నుంచి 12—30 వరకు, సా. 4 గం. నుంచి 7—30 వరకు) ఇంద్రాభవన్ హోటల్, ధన్వన్త్రి రోడ్డు, ఫోన్: 590.

హైదరాబాద్: (తిరుగు ప్రయాణంలో) ప్రతినెల 27 తేదీ (సా. 4 గం. నుంచి 7—30 వరకు) మరియు 28 తేదీ ఉ. 7—30 గం. నుంచి మ. 12—30 వరకు) తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠి రోడ్డు, ఫోన్: 5591.

పీరు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

పై షెడ్యూలు గమనించి, ఎగా దిగువ జబ్బులకు అరితేరిన వారి సలహా పొందండి.

నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, రక్తం విషమెక్కుట, అతిమూత్ర వ్యాధి, మూలవ్యాధి, పిమ్మెలు, బోదకాలు, కుష్ఠు, ఉబ్బసం, బొల్లి వగైరా.

NAVRATNA KALPA PHARMACY, Jullundur City (India)

N-10 A

పంజాబ్ ప్రజలకు గవర్నర్ ఉద్బోధ

భాషా సమస్యపై వివేకంపులు తగిపని

అంబాలా, నవంబర్ 9— పంజాబ్‌లో భాషా సమస్యపై ఏమైనా భిన్నాభిప్రాయాలు వుంటే, వాటిని వివేకంపుల ద్వారా గాని, సత్యాగ్రహం ద్వారా గాని, కాకుండా పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చునని పంజాబ్ గవర్నర్ శ్రీ యస్. వి. గాడ్గిల్ నేడు ఇక్కడ అన్నారు.

ఇలాంటి ముఖ్యమైన సమస్య లన్నింటినీ హింసా ప్రయోగం ద్వారా గాని, వత్తిడి వల్ల గాని పరిష్కరించడం అసంభవమని, ఇలాంటి సమస్యలను ముఖాముఖి చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ఉత్తమమని ఆయన అన్నారు.

ప్రస్తుతం దేశంలో శాంతిస్థాపన అత్యవసరమని సరిహద్దు, ఎలాంటి పరిస్థితుల లోను ప్రభుత్వం లొంగదని కూడా ఆయన అన్నారు.

పంజాబ్ ఇంటర్ కాలేజియేట్ సంగీతం, నాటక పోటీకి ప్రారంభోత్సవం జరుపుతూ పై విధంగా పంజాబ్ గవర్నర్ అన్నారు.

దేశంలో రేపే చర్యలకు ఎన్నడూ అవకాశం యివ్వబడదని వివరిస్తూ ప్రజాస్వామ్యంలో శాంతి భద్రతలను భగ్నపరచేవారు అందుకు తగిన శిక్ష ననుభవించడానికి సిద్ధంగావాలని కూడా ఆయన అన్నారు.

దేశానికి సరిహద్దులో వున్న రాష్ట్రం కావడం చేత పంజాబ్‌లోని ప్రజలందరు పరస్పర సమైక్యంతో, సుహృద్భావంతో వ్యవహరిస్తూ దేశ రక్షణకు సర్వదా ఉద్యుక్తులై వుండాలని కూడా ఆయన అన్నారు.

నేడు పరిష్కారం కాని సమస్య ఏదైనా వుంటే రేపు దానిని ఇరువర్గాలవారు రాజీగా పరిష్కరించుకోవచ్చునని, ఇది సర్వదా సాధ్యం కాగలదని కూడా ఆయన అన్నారు.

ఎలెక్ట్రిసిటీబోర్డు ఖర్చులకు కావలసిన ఆదాయం రాగల విధంగా కేరళలో ఎలెక్ట్రిసిటీ రేట్లు డిసెంబరు ఒకటవ తేదీ నుంచి సవరించబడనున్నవని తిరువేంద్రం వార్త.

కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్
అమరావతి రోడ్డు, గుంటూరు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములచే B.E. or B.Sc. (Engy.) డిగ్రీలకు సమానముగ రక్షణియబడిన A.M.I.E., పరీక్షలకు అనుభవము గొప్ప విద్యార్థులు కలిగిన ఇంజనీర్లు, ప్రొఫెసర్లచే మంచి శిక్షణ, ప్రాక్టికల్ ట్రైనింగ్ అప్రెంటిస్ షిప్‌తో Inter; B.A.; B.Sc. విద్యార్థులకు మూడు సంవత్సరముల కోర్సు (Intermediate Part III M.P.C. తో ప్యాసయివుండాలి) ప్రీ యూనివర్సిటీ మాథమేటిక్సు, ఫిజికల్ సైన్సుతో ప్యాసైన వారికి నాలుగు సంవత్సరముల కోర్సులు. నవంబరు నెలను 6—11—58 నుండి ప్రారంభము. ప్రాస్పెక్టసు, అడ్మిషన్ ఫారాలకు ఒక్కరూపాయి మనియార్డరు పంపవలెను.

తాతినేని సూర్యనారాయణ రావు, C.E.; A.M.I.E. (India) ప్రిన్సిపాల్.

ది ఈస్టరన్ షిప్పింగ్ కార్పొరేషన్ ల్.,
మద్రాసు—నాగపట్టణం/స్ట్రెయిట్స్ టి.ఎస్.ఎస్. "స్టేట్ ఆఫ్ మద్రాస్"

పై స్టీమరు ప్రయాణీకులతో మద్రాసు నుండి 12-11-58, నాగపట్టణం నుండి 13-11-58 తేదీ బయలుదేరును.

మద్రాసులో ప్రయాణపు లాంఛనాలు నార్త్ క్వే వద్ద మ. 12 గంటలకు ప్రారంభమగును. పై స్టీమరు సా. 4 గం.లకు బయలుదేరును.

ఏజంట్లు:
కె. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కో.,
41, లింగిచెట్టివీధి, మద్రాసు-1.
టెలిఫోన్ నం. 4972.
Telegrams: "EASTSHIPCO"

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for Tender No. CON|COS|29|CEE|57|HC|58 for supply of 180 yds. Low Tension 3½ core 5 sq. inch cable with shaped conductors, impregnated paper insulated, bed sheathed, lapped with two compounded paper tapes, compounded jute served, overall to BSS 480|1954, 1,100 volts grade. Tenders will be opened on 27-11-58 at 12 noon.

టెండరు ఫారములు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ (కన్‌స్ట్రక్షన్ సెక్షన్) గార్డెన్‌రీచ్, కలకత్తా—23 నుండి పొందవచ్చును. ఇందుకుగాను కాపీకి రు. 2/— (వాపసు చేయబడదు) బయటివూర్ల ఫరము లైనచో ఆయనకు సరాసరి మనియార్డరు ద్వారా పంపిగాని, లోకల్ ఫరము లైనచో కలకత్తా, గార్డన్‌రీచ్, ఎస్. ఇ. రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి నదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు రు. 250/- ధరావతు సొమ్ము డిపాజిటుచేసి, సదరు రశీదు టెండరుతో జతపరచవలెను. లేనిచో టెండర్లు నిరాకరింపబడును. స్టోర్స్ కంట్రోలరు వద్ద ఇదివరకే రు. 1,000/— పర్మనెంట్ డిపాజిట్ కట్టిన అప్రూవ్డ్ కంట్రాక్టర్లు ధరావతు సొమ్ము చెల్లింప నవసరం లేదు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు టెండర్లతో సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ జతపరిచి పంపవలయును.

స్టోర్స్ కంట్రోలర్.

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for Tender No. CON|COS|28|1|71|GB5|58 for supply of 500 gal's. paint ready mixed red lead non-setting priming as per Specn. IS 102-1950. Tenders will be opened on 26-11-'58 at 12 noon.

టెండరు ఫారములు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ (కన్‌స్ట్రక్షన్ సెక్షన్), గార్డెన్ రీచ్, కలకత్తా—23 నుండి పొందవచ్చును. ఇందుకుగాను కాపీ 1కి రు. 2/—(వాపసు చేయబడదు) బయటి వూర్ల ఫరము లైనచో ఆయనకు సరాసరి మనియార్డరు ద్వారా పంపిగాని, లోకల్‌ఫరములైనచో ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి నదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

ఈ రైల్వే చీఫ్ కాషియరుకు రు. 350/- ధరావతు సొమ్ము డిపాజిటుచేసి, సదరు రశీదు టెండరుతో జతపరచవలెను. లేనిచో టెండర్లు నిరాకరింపబడును. స్టోర్స్ కంట్రోలరు వద్ద ఇదివరకే రు. 1,000/— పర్మనెంట్ డిపాజిట్ కట్టిన అప్రూవ్డ్ కంట్రాక్టర్లు ధరావతు సొమ్ము చెల్లింప నవసరం లేదు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు టెండర్లతో సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్ జతపరిచి పంపవలెను.

స్టోర్సు కంట్రోలరు.

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

SEALED tenders are invited for Tender No. CON|COS|30|P & M|OL|29|10|C|58 for supply of one pneumatic drills upto reversible for upto 1-1/4" drilling capacity in steel with portable Diesel Air Compressor complete (one) with all accessories, attachments similar to as described in Catg. No. WP3 (May '57 edition) against M/s. Justs Engg. Co. Lt., Calcutta. Tenders will be opened on 28-11-'58 at 12 noon.

టెండరు ఫారములు దిగువ సంతకముదారు (కన్‌స్ట్రక్షన్ సెక్షన్) గార్డెన్ రీచ్, కలకత్తా—23 నుండి పొందవచ్చును. ఇందుకుగాను కాపీకి రు. 2/—(వాపసు చేయబడదు) బయట వూర్ల ఫరములైనచో ఆయనకు నేరుగా మణియార్డరు ద్వారా పంపిగాని లోకల్ ఫరములైనచో ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి నగదు రశీదు చూపించి గాని టెండరు ఫారములు పొందవచ్చును.

బయానా సొమ్ము రు. 280/— ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి నదరు రశీదును టెండరు ఫారముతో చేర్చి పంపవలెను. లేనిచో టెండరు నిరాకరించబడగలదు. కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ వద్ద ఇదివరకే రు. 1000/—అ పర్మనెంట్ డిపాజిట్ కలిగిన కంట్రాక్టర్లు బయానా సొమ్ము చెల్లించ నక్కరలేదు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్టున్ను టెండరుతో జతపరచి పంపవలెను.

కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు

పశ్చిమ పాకిస్తాన్‌లో మార్షల్ లా సడలింపు

కరాచీలో మినహాగా అంతటా సైనికదళాల ఉపసంహరణ, మిలిటరీ కోర్టుల ఎత్తివేత

లాహోర్, నవంబర్ 10—

పశ్చిమ పాకిస్తాన్‌లో మార్షల్‌లా విమల నిర్వహణకు నియమించబడిన పాకిస్తాన్ సైనిక దళాలు ఉపసంహరించబడ్డాయనీ, మార్షల్ లా కోర్టులు రద్దుచేయబడ్డాయనీ ప్రెసిడెంట్ జనరల్ అయూబ్‌ఖాన్ ఇక్కడికి వచ్చిన తర్వాత అధికార రీత్యా ప్రకటించబడింది. ఇంతమాత్రాన మార్షల్‌లాను ఎత్తివేసినట్లు కాదని ఈ ప్రకటనలో స్పష్టపరచబడింది.

పాకిస్తాన్ ప్రెసిడెంట్ జనరల్ మహమ్మద్ అయూబ్‌ఖాన్ నేడు ఉదయం ఇక్కడికి వచ్చి, పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ శ్రీ అఖ్తార్ హుస్సేన్ తోను, పశ్చిమ పాకిస్తాన్ ప్రధాన శాసన నిర్వాహకునితోను సంప్రదించిన మీదట ఈ ప్రకటన చేయ బడింది.

కాని, కరాచీ, పకీర్ ప్రాంతంలో వున్న సైనిక దళాలు మాత్రం ఉపసంహరించుకోబడలేదు. ఈ ప్రకటన మార్షల్‌లా నిర్వహణాధికారి లెఫ్టినెంట్ జనరల్ భక్తియార్ రాణా ప్రధాన కార్యాలయం నుంచి వెలువడింది.

మిలిటరీ కోర్టులు ప్రస్తుతం మూసివేయబడినా, దొంగ రవాణాను, దేశద్రోహకర చర్యలను అరికట్టడానికి ఎప్పటి కప్పుడు మరల పునరుద్ధరించబడుతాయని, అవసరమైనప్పుడు మార్షల్‌లా చర్యలు కూడా తీసుకోబడుతాయని ఈ ప్రకటన తెలియజేసింది. ఇప్పుడు పదవి నుంచి విరమించిన పాకిస్తాన్ ప్రెసిడెంట్ మేజర్ జనరల్ ఇస్కందర్ మీర్జా అక్టోబర్ 7 వ తేదీన మార్షల్ లాను అమలు జరిపారు. లాహోర్ నుంచి నేడు జరిగిన ప్రకటన ఇలా తెలిపింది:

"ఈ చర్యవల్ల పౌర పరిపాలన సక్రమంగాను, సమర్థంగాను కొనసాగడానికి విధించబడిన మార్షల్ లా ఎత్తివేయబడినట్లు భావించరాదు. మార్షల్‌లా లక్ష్యోద్దేశాలు సంతృప్తికరంగా నెరవేరాయని, సివిల్ పరిపాలన వ్యవస్థ నుంచి వెలువలివారి పలుకుబడి తొలగిపోయిందని మార్షల్ లా నిర్వాహక వర్గం అభిప్రాయపడుతున్నది.

"దేశంలో దొంగ రవాణా ఆగిపోయింది. పరిపాలన చాలావరకు సివిల్ అధికారులకు అప్పగించడానికి వీలుగా దేశంలో పరిస్థితులు కల్పించబడ్డాయి."

శాంతియుతంగా సమస్యా పరిష్కారం

అయూబ్‌ఖాన్ సూచన

లాహోర్, నవంబర్ 10—జనరల్ మహమ్మద్ అయూబ్‌ఖాన్ నేడు ఇక్కడ రావల్పిండిలో పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ, ఇండియా, పాకిస్తాన్‌లు తమ పరస్పర వివాదాలను శాంతియుతంగాను, సామరస్యపూర్వకంగాను పరిష్కరించుకొని, స్నేహ సంబంధాలు నెలకొల్పుకోవాలని అన్నాడు.

ఉభయ దేశాల పరిస్థితిని స్థిరపరచుకొనడానికి అదొక్కటే మార్గమని ఈయన అన్నాడు.

పాకిస్తాన్ అంతరంగ సమస్యలను గురించి అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ, తన ప్రభుత్వం ప్రధాన కర్తవ్యం రాజకీయ వాదులు వీర్పరచిన పరిస్థితిని ఎదుర్కొని, వ్యాపారస్థులు, పారిశ్రామికులు సహా ప్రజ లందరి మనస్సులలో వున్న అనుమానాలను తొలగించడమని, రాజకీయజ్ఞులు పెక్కు సంవత్సరాలు చేసిన లోపాలను తొలగించడానికి తన ప్రభుత్వం తీవ్ర కృషి చేస్తున్నదని అన్నాడు.

పాకిస్తాన్‌లోని ప్రతి పౌరుడూ, శాంతితోను, ఇతరులతో సామరస్యంతోనూ జీవించాలనేది తన దృఢ విశ్వాసమని అన్నాడు.

తూర్పు పాకిస్తాన్‌లో పరిస్థితి ముందుకన్నా చక్కబడిందని, నరుకుల దొంగ రవాణా ఆగిపోయిందని అన్నాడు.

ఇండియాతో పాకిస్తాన్ తన వివాదా లన్నిటిని న్యాయ సామరస్యాలు ప్రాతిపదికగా పరిష్కరించుకో దలచిందని జనరల్ అయూబ్‌ఖాన్ అన్నట్లు పాకిస్తాన్ రేడియో నేడు ఒక వార్త ప్రసారం చేసింది.

ప్రజ లందరికీ తన ప్రభుత్వం న్యాయం కలిగిస్తుందనీ, పరిస్థితులు ముందుకన్న చాలా బాగుపడ్డాయని, ఇంకా జరుగవలసింది చాలా వుందని ఆయన ఒక విలేకరి ప్రశ్నకు సమాధానమిచ్చినట్లు కూడా రేడియో తెలిపింది.

సౌరాష్ట్ర సరిహద్దులో పోలీసు పికెట్‌లు

రాజ్‌కోట్, నవంబర్ 9—క్రిందటి వారం పోర్చుగీస్ సైనికులు డయ్యూ సమీపంలో ఇండియా సరిహద్దును అతిక్రమించినప్పటినుంచి దక్షిణ సౌరాష్ట్రంలో డయ్యూ సరిహద్దున 10 మైళ్ళ పొడుగునా సాయుధులైన పోలీసు పికెట్‌లు నియమించబడినారు.

సరిహద్దు ప్రాంతాల అడిషనల్ డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ వి. జి. కానేట్కర్ వారాంతంలో కల్లోల ప్రాంతానికి వెళ్ళి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు తెలుస్తున్నది.

కొత్త గోవా గవర్నర్-జనరల్

లిస్బన్, నవంబర్ 8—పోర్చుగీస్ ఇండియా గవర్నర్—జనరల్ పదవినుంచి తనంత తాను విరమించిన జనరల్ బెనార్డ్ గ్వెడెస్ స్థానంలో బ్రిగేడియర్ వాసలో ఏ సిల్వా నియమించబడినాడు.

బెల్గాంలో ప్రశ్నించాలపై గల నిషేధాజ్ఞలను ధిక్కరించినందుకు స్థానిక అడ్వకేట్, సాంగ్లీ నియోజకవర్గంనుంచి పార్లమెంట్‌కు ఎన్నిక అయిన సభ్యుడు శ్రీ బి. పి. పాటిల్‌కు, మరొక 11 మందికి జుడిషియల్ సిటీ మేజిస్ట్రేటు ఒక నెల నిడిఖైదు, 50 రూపాయల జరిమానా విధించారు.

రెండవ అమెరికన్ పయొనీర్ రాకెట్

తూర్పు ఆఫ్రికాపై వాయుమండలంలో చేరి మండిపోయిందట

కేప్ కనవెరాల్ (ఫ్లారిడా), నవంబర్ 8— చంద్రమండలం చుట్టూ ప్రదక్షిణాలు చేయడానికి అమెరికా నేడిప్పట స్థావరంనుంచి ప్రయోగించిన రెండవ "పయొనీర్" రాకెట్ రోదసిలో సుమారు 1,000 మైళ్ళ ఎత్తువరకు వెళ్ళిన పిమ్మట, తూర్పు మధ్య ఆఫ్రికాపై తిరిగి వాయుమండలంలోనికి పడిపోయి, అక్కడ గాలి పొరలతో ఒరపిడికి నిప్పు అంటుకొని మండిపోయింది.

ఈ రాకెట్‌లోని మూడవ అంచె అనుకొన్న ప్రకారం ప్రేలనందున ప్రయోగం విఫలమైందనీ, రాకెట్ గంటకు 16,000 మైళ్ళ గరిష్ఠ వేగంతో ప్రయాణించిన పిమ్మట పడిపోయిందనీ తెలుస్తున్నది.

బెర్లిన్‌పై కంట్రోల్

రెండు జర్మన్ ప్రభుత్వాలకు అగ్రరాజ్యాలు అప్పగించాలని రష్యా ప్రధాని సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 10—

తూర్పు బెర్లిన్‌పై తనకుగల అధికారాన్ని సోవియెట్ యూనియన్ తూర్పు జర్మన్ ప్రభుత్వానికి అప్పగించివేయడం సమంజసం కాగలదనే తాను భావిస్తున్నానని సోవియెట్ ప్రధాని శ్రీ నికిటా ఖ్రుశ్చెవ్ నేడు మాస్కోలో పేర్కొన్నాడని పాశ్చాత్యరాజ్యాలుకూడా యిదేవిధంగా చెయ్యాలని సూచించాడని అన్నట్లు మాస్కో రేడియో ప్రకటించింది.

పోలిష్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ వ్లాడిస్లాస్ గోముల్కానాయకత్వంలో మాస్కోకు పోలిష్ రాయబారవర్గం వచ్చిన సందర్భాన జరిగిన పోలిష్—సోవియెట్ మిత్రత్వ సమావేశంలో ప్రసంగిస్తూ పాట్స్‌డమ్ ఒడంబడిక ఫలితంగా బెర్లిన్‌పై యిప్పటికీ నాలుగు అగ్రరాజ్యాలకు కంట్రోల్ మిగిలి వుందని, తూర్పు జర్మనీని గుర్తించకుండానే దాని భూభాగంమీదుగా రైలు, రోడ్డు, విమాన మార్గాలలో ప్రయాణాలు సాగించడానికి, దాని ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం పెట్టుకోడానికి బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులకు అవకాశం వున్నదని ఆయన అన్నాడు.

"పాట్స్‌డమ్ ఒడంబడిక విషయం మనం పునర్విమర్శ చేసి, దానినుంచి ఉపసంహరించుకొనవలసిన సమయం రాలేదా ?" అని శ్రీ ఖ్రుశ్చెవ్ ప్రశ్నించినపుడు హర్షధ్వానాలు చేశారు.

శ్రీ ఖ్రుశ్చెవ్ యింకా యిలా అన్నాడు:

"జర్మనీ సమస్యను శాశ్వతంగా అపరిష్కృతంగా వుంచడం ద్వారా పాశ్చాత్య రాజ్యాలు ప్రపంచంలో ఉద్రిక్త స్థితికి శాశ్వత కారణాన్ని కల్పిస్తున్నవి. పశ్చిమ జర్మనీ అణ్వస్త్రాలతో సన్నద్ధం కాజూస్తున్నది. అది ప్రమాదకరమైన మార్గాన్ని అనుసరిస్తున్నదని మేము హెచ్చరించ గోరుతున్నాము. హిట్లర్ కూడా తూర్పు యూరోపియన్ దేశాలపై దండయాత్ర జరపడం కోసం యుద్ధోన్మాదాన్ని ప్రేరేపించడానికి ఆలోచించాడు. ఆలోచన ఏవిధంగా పరిణమించినదీ అందరికీ తెలుసు. మాపై కనక తిరిగి కొత్తగా దాడిజరపడానికి పశ్చిమ జర్మనీ యోచిస్తే అది దాని వినాశానికే దారి తీయగలదు.

"జర్మనీ సమస్యను పరిష్కరించాలన్న కోరికే పశ్చిమ జర్మనీ ప్రభుత్వానికి వున్నట్లయితే, అది తూర్పు జర్మనీతో సన్నిహిత సంబంధాలను పెట్టుకొనే మార్గాన్ని అనుసరించాలి. జర్మనీ సమస్యను జర్మన్ ప్రజలే పరిష్కరించుకోవాలి.

"జర్మన్ ఫాసిజాన్ని, సైనిక తత్వాన్ని నిర్మూలించడమే పాట్స్‌డమ్ ఒడంబడిక లక్ష్యం. వాటినే గాక హిట్లర్‌కు తోడ్పడిన గుత్తవ్యాపారసంస్థలను నిషేధించాలని కూడా పాట్స్‌డమ్ ఒడంబడిక సూచించింది. ఇప్పటికి 13 సంవత్సరాలు గడిచినవి. అయినప్పటికే పాశ్చాత్య రాజ్యాలలో సైనిక తత్వం హెచ్చుగానే వుంది.

"బ్రిటిష్—ఫ్రెంచి సైన్యాల కంటె కూడా బలిష్ఠమైన సైన్యం పశ్చిమ జర్మనీలో ఏర్పాటు చెయ్యబడుతూ వుంది. ఇంపీరియలిస్టు రాజ్యాలు పోలెండును సోషలిస్టు శిబిరం నుంచి విడదీయడానికి ప్రయత్నించాయి. కాని వైఫల్యం పొందాయి.

"మన దేశాల మధ్య స్నేహపూర్వకంగా పరిష్కారం కానేరని సమస్యలు ఏవీ లేవు.

"సోషలిస్టు ఉద్యమ విచ్ఛిత్తికి యుగోస్లావియా చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ శ్రీ గోముల్కా చేసిన ప్రసంగాలను నేను హర్షిస్తున్నాను. యుగోస్లావ్ రివిజనిజం విషయంలో శ్రీ గోముల్కా వెలిబుచ్చిన అభిప్రాయాలను మేము బలపరుస్తున్నాము.

"సోవియెట్, యుగోస్లావ్ సంబంధాలు బలపడడానికి మేము సర్వవిధాల కృషి చేస్తాము. యుగోస్లావియాకు అభ్యంతరపెనది ఏదైనా వుంటే అది విశ్వసిస్తాము. ఆ దేశం నుంచి కొనదగినది ఏదైనా వుంటే కొంటాము.

"ఉభయ దేశాల మధ్య అనేక రాయబారాలు వచ్చి, వెళ్లడం జరిగింది. కార్మిక, రైతు ప్రతినిధివర్గాలు ఒక దేశానికి మరొక దేశం యింకా వెడుతూ వుండాలి. ఉభయదేశాల మధ్య స్నేహం యింకా బలపడాలి.

"పెక్కు అంతర్జాతీయ సమస్యల విషయంలో మా దృక్పథాలు ఏకీభవిస్తాయి. రాజకీయ సిద్ధాంతాలకు సంబంధించిన విభేదాల విషయంలో మార్క్సిజం, లెనినిజంలకు వ్యతిరేకంగా సాగించే ఉద్యమాన్ని మేము ప్రతిఘటిస్తూనే వుంటాము. రివిజనిజానికి వ్యతిరేకంగా మేము సాగించే సమరం కార్మికోద్యమాన్ని బలపరచడానికే వుద్దేశించబడింది."

శ్రీ గోముల్కా రష్యన్ భాషలో ప్రసంగిస్తూ సోవియెట్ యూనియన్ పోలెండ్‌ల మధ్య నెలకొనిదివున్న సహకారం ఫలితంగా పోలెండ్‌లో పరిశ్రమలు విశేషంగా వృద్ధి పొందినవి. యుగోస్లావియాకు, యితర కమ్యూనిస్టు పార్టీలకు మధ్య ఏర్పడివున్న విభేదాలకు బాధ్యత యుగోస్లావియాదే. యుగోస్లావియాకు, మనకు మధ్య యింతకుముందు ఏర్పడివున్న విభేదాలకు మాత్రం బాధ్యత మనది. పోలెండ్ కూడా యుగోస్లావియాతో ప్రభుత్వస్థాయి సంబంధాలను పెట్టుకొన గోరుతున్నది. అయితే సిద్ధాంతాల స్థాయిని సామరస్యం పొసగాలంటే దానికి యుగోస్లావియాయే ప్రయత్నించాలి. పోలెండ్ పశ్చిమ సరిహద్దు రక్షణకు మా మిత్రరాజ్య తూర్పు జర్మనీ పూనిపడుతున్నది. పోలిష్ ప్రజలు సోవియెట్ ప్రజలతో మైత్రిని పెంపొందించుకోవాలనే కోరుతున్నారు" అని కూడా శ్రీ గోముల్కా అన్నాడు.

ఖ్రుశ్చెవ్ సూచనకు బ్రిటన్ తిరస్కృతి

బెర్లిన్‌పై కంట్రోల్‌ను రెండు జర్మన్ ప్రభుత్వాలకు అప్పగించి వేయడంలో సోవియెట్ యూనియన్ పద్ధతినే పాశ్చాత్య రాజ్యాలు అనుసరించాలంటూ సోవియెట్ ప్రధాని శ్రీ నికిటా ఖ్రుశ్చెవ్ చేసిన సూచనను ఒక బ్రిటిష్ ప్రతినిధి నేటి రాత్రి తిరస్కరించాడు.

వేర్వేరు అంతర్జాతీయ ఒడంబడికల ఫలితంగా తమపైన బడిన బాధ్యతలను పాశ్చాత్య రాజ్యాలు గానీ, సోవియెట్ ప్రభుత్వం గానీ, తముకు తామై రద్దు చేసుకొనజాలవని ఈ ప్రతినిధి అన్నాడు.

"పాట్స్‌డమ్ ఒడంబడిక పరంగా మిగిలి వున్నది బెర్లిన్‌పై నాలుగు రాజ్యాల కంట్రోల్ మాత్రమే అని శ్రీ ఖ్రుశ్చెవ్ అంటున్నాడు. 1945 లో జర్మనీ బేషరతుగా లొంగిపోవడం నుంచే నాలుగు రాజ్యాలకు ఆక్రమణాధికారం సంక్రమించింది" అని కూడా ఈ ప్రతినిధి అన్నాడు.

"లైన్స్ క్లబ్" కోయంబత్తూరు బ్రాంచివారు దీపావళి సందర్భంగా సేవా నిలయంలోనివారికి, స్థానిక గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీదలకు నూతన వస్త్రాలు పంచిపెట్టారు.

ఇండియా, అమెరికాల స్నేహం

వృద్ధి గాంచగలదని శ్రీ చాగ్లా ఆశాభావం

వాషింగ్టన్, నవంబర్ 8—అమెరికాలో కొత్తగా ఇండియా రాయబారిగా నియమించబడిన శ్రీ ఎం. సి. చాగ్లా నేడు యిక్కడికి వచ్చిన సందర్భంలో పత్రికావిలేకరులతో ముచ్చటిస్తూ, తను వాషింగ్టన్‌లో వున్న కాలంలో ఇప్పటికే స్నేహపూర్వకంగా వున్న ఇండియా, అమెరికాల మధ్య ఆ స్నేహ సంబంధం మరింత వృద్ధి గాంచేందుకు ప్రయత్నించగల నన్నారు.

న్యూయార్క్ నుంచి ఇక్కడికి శ్రీ చాగ్లా రైలులో వచ్చారు. స్టేషన్‌లో పత్రికా విలేకరులతో ఇలా అన్నారు:

"ప్రాచ్యఖండంలో వున్న ప్రజాస్వామిక రాజ్యాలలో ఇండియా పెద్దది. పశ్చిమ ఖండంలోని ప్రజాస్వామిక రాజ్యాలలో అమెరికా పెద్దది. ఈ రెండు ప్రజాస్వామిక రాజ్యాలు పరస్పర సన్నిహితత్వంతో, స్నేహభావంతో కృషి చేయవలసివున్నది."

శ్రీ చాగ్లా వెంట ఆయన భార్య, ఆయనకుమారుడు జహంగీర్ వున్నారు. వీరికి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ తరఫున ప్రోటోకోల్ చీఫ్ విలిబక్‌నన్ స్వాగత మిచ్చారు. ఫొటోగ్రాఫర్లు ఫొటోలు తీసుకున్న అనంతరం వాషింగ్టన్ ప్రజలనుద్దేశించి మైక్రోఫోన్‌లో ప్రసంగిస్తూ శ్రీ చాగ్లా ఇలా అన్నారు:

"అమెరికా వచ్చి, ఇండియా రాయబారి పదవిని స్వీకరించినందుకు చాలా ఆనందిస్తున్నాను. అమెరికన్ ప్రజలు, భారతీయులు సర్వదా స్నేహ సంబంధం కలిగివున్నారు.

"నేను ఇండియా రాయబారి పదవిని నిర్వహించే కాలంలో ఈ స్నేహానుబంధం మరింత దృఢతరం కాగలదని ఆశిస్తున్నాను.

"అమెరికా, ఇండియా ప్రజల మధ్య విశేషమైన సామ్యాలున్నవి. ప్రజాస్వామ్య సిద్ధాంతాల పట్ల రెండు దేశాల ప్రజలకు గల విశ్వాసం ఒక్కటే. వారి గుణగణాలు ఒక్కటే. జాతిపట్ల వారి దృక్పథం కూడా ఒక్కటే.

దక్షిణ కొరియానుంచి అమెరికా దళాల తరలింపు

సోవియెట్ యూనియన్ అభ్యర్థన

మాస్కో, నవంబర్ 8—దక్షిణ కొరియా నుంచి అమెరికా దళాలు ఉపసంహరించబడాలని సోవియెట్ యూనియన్ నేడు కొత్తగా అభ్యర్థించింది.

ఈ సందర్భంలో సోవియెట్ అధికార వార్తా సంస్థ "టాస్" యిలా ప్రకటించింది:

"కొరియాలో నేమి, ప్రాచ్య ఖండమంతటా నేమి శాంతి సుస్థిరతలు దక్షిణ కొరియానుంచి అమెరికా దళాలు వైదొలగుతవా లేదా? అన్న విషయంపై ఆధారపడి వుంటవి.

"అమెరికన్ దళాలు వైదొలగినట్లయితే ఉత్తర, దక్షిణ కొరియాల ప్రజలు శాంతి మార్గంలోను, ప్రజాస్వామిక సూత్రాలకు అనుగుణంగాను తమ మాతృ దేశాన్ని ఏకం చెయ్యడం గురించి మరింత త్వరగా ఒప్పందానికి రాగలరనడంలో సందేహం లేదు.

"మిత్రరాజ్య సమితి దళాలుగా వ్యవహరించబడుతున్న అమెరికన్ సాయుధ దళాలను కొరియానుంచి తరలించడానికి మిత్రరాజ్యసమితి తగు చర్యలు తీసుకోవాలి.

"ఉత్తర కొరియానుంచి చైనీస్ వలంటీర్లందరూ ఉపసంహరించబడినారు. ఈవిధంగా కొరియాలో ఉద్రిక్తత తగ్గి కొత్త వాతావరణం ఉదయించడానికి, కొరియా సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి అవకాశం కలుగజేసింది.

"ఇటు చైనా ఇలా చెయ్యగా అటు అమెరికా తమ దళాలను ఉపసంహరించకపోగా అదనపు దళాలను పంపుతున్నది. ఎటామిక్, రాకెట్ అస్త్రాలను చేర్చుతున్నది.

"అమెరికన్ సైనిక వర్గాల మద్దతుతో దక్షిణ కొరియా ప్రెసిడెంట్ ఉత్తర కొరియాతో యుద్ధం రెచ్చగొట్టుతున్నాడు."

దిగుమతులపై బాన్ నిర్బంధాలు

ఇండియా నిశిత విమర్శ

జెనీవా, నవంబర్ 7—దిగుమతి కోటాలపై పశ్చిమ జర్మనీ విధించిన నిర్బంధాలు అంతర్జాతీయ వాణిజ్య సుంకాల ఒడంబడిక న్యాయ, నైతిక సూత్రాలకే పెద్ద దెబ్బ అని నేడిక్కడ అంతర్జాతీయ వాణిజ్య ఒడంబడిక రాజ్యాల 13 వ సమావేశంలో భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఎల్. కె. ఝా విమర్శించాడు.

నిర్బంధాల సడలింపు గురించి బుధవారం నాడు పశ్చిమ జర్మనీ ప్రతినిధి డాక్టర్ హెల్మట్ క్లీన్ చేసిన ప్రతిపాదనలను పరిశీలించినమీదట ఇండియాకు అత్యవసరమైన అనేక వస్తువులపై ఇంకా నిర్బంధాలు వున్నట్లు కన్పిస్తున్నదనీ, ఇది ఇండియాకు ఆందోళనకరమని ఆయన చెప్పాడు. ఇండియా పట్ల ఇట్టి విచక్షణ చూపడానికి [illegible] లేవన్నాడు. బియ్యం, యంత్రాలు వంటివి [illegible] మార్కులవంటి మారక సౌలభ్యంలేని కరెన్సీని ఇండియా సంపాదించుకోలేకుండా వున్నదన్నారు.

ఇండియా సూచనలను పశ్చిమ జర్మనీ సహకార భావంతో పరిశీలించగలదని డాక్టర్ క్లీన్ హామీ యిచ్చాడు.

ఇండియా విమర్శను సింహళం, కెనడా, ప్రతినిధులు బలపరచినట్లు మహాసభ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

నికోసియా విమానాశ్రయంలో ప్రేలుడు

ఇద్దరు బ్రిటిష్ వైమానికుల మృతి

నికోసియా, నవంబర్ 8—నికోసియా విమానాశ్రయంలోని నాఫీక్యాంటీన్‌లో నేటి రాత్రి ఒక బాంబు ప్రేలగా ఇద్దరు బ్రిటిష్ వైమానికులు మరణించినట్లు అధికార రీత్యా ప్రకటించబడింది.

గవర్నర్ సర్ హ్యూఫుట్ నేటి రాత్రి రేడియోలో ప్రసంగిస్తూ బ్రిటిష్ పౌరులపై ఏయోకా విప్లవకారుల దాడిని అరికట్టడానికి కొత్తగా తీసుకొన్న చర్యలను వివరించి విప్లవకారుల దాడి ప్రమాదం యింకా వున్నదని హెచ్చరించాడు.

దేశానికి బహుమానం

స్విట్జర్లెండ్‌లో వున్న భారతీయుని కానుక

బొంబాయి, నవంబర్ 9—జూరిక్‌లో వున్న ఒక భారతీయుడు జాతీయాభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ఖర్చు చేసేందుకై విమానం పార్సిల్ ద్వారా 6000 తులాల బంగారాన్ని ప్రధాని నెహ్రూ పేర పంపించారు.

ప్రధాని నెహ్రూ పేర పంపించారు.

ప్రధాని నెహ్రూకు బహుమతిగా పంపించబడిన ఈ పార్సెల్ ఖరీదు 6 లక్షల రూపాయలని అంచనా వేయబడింది.

ఈ పార్సెల్ ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్‌కు చెందిన విమానంలో బొంబాయికి చేరింది. దీనిని పంపిన వ్యక్తి పేరు యం. కె. లాల్‌చంద్. ప్రధాని నెహ్రూకు దీనిని అందజేయాలని ఈ పార్సెల్‌పై వ్రాశాడు.

దక్షిణాఫ్రికా రచయిత పరారీ

జోహాన్స్‌బర్గ్, నవంబరు 10—రాజద్రోహ నేరంకింద విచారించబడుతున్న రచయిత శ్రీ ఆల్‌ఫ్రెడ్ హచిసన్ దక్షిణాఫ్రికా నుంచి పరారీ అయినాడని, ఘనా చేరబోతున్నాడని, ఘనా ఆశ్రయం కోరదలచాడని తెలుస్తున్నది.

ఇప్పుడూ ఎప్పుడూ కూడా
ఆహారము మొదటి అవసరము

ఎల్. జి మిశ్రమ ఇంగువ

ఈ దీపావళి—నూతన సంవత్సర సందర్భమున మా ఖాతాదారులకు, అభిమానులకు, మిత్రులకు రాబోవు దినములలో సుఖ సౌభాగ్యములు కోరుతూ అధికాహారము, ఉత్తమాహారము, పుష్టికరాహారముల జాతీయ ఉత్పత్తి కార్యక్రమంలో మా కృషి సాధనములను అంకితం చేస్తున్నాము....

వంటకములను రుచిపరచడంలో ఎల్లప్పుడూ ప్రశస్తమైన నాణ్యత కలిగివుంటుంది. గిరాకీకి తగినట్టుగా ఉత్పత్తి చేయబడుతున్నది.

లాల్‌జీ గోధా & కంపెనీ, మద్రాసు-1

హెడ్డాఫీసు: బొంబాయి
బ్రాంచి: కుంభకోణం

కెనరా బ్యాంక్ లిమిటెడ్
స్థాపితం: 1906

సంతోషపూర్వకముగా తెలియపరచున దేమన మా
కొల్హాపూర్ బ్రాంచి
మా 68 వ బ్రాంచి
బొంబాయి స్టేట్‌లో
మా 16 వ బ్రాంచి
12—11—58
బుధవారంనాడు
లక్ష్మీపురిలో
ప్రారంభింపబడును

Gujarat

ఆరోగ్యమైన జీవనము—!

సీమంత మహోత్సవము

స్త్రీ జీవితమునకు సఫలత మాతృత్వములోనే ఉంది. కడుపులో పిల్ల పడినతరువాత తల్లికి ఉండి విషయములో ఎన్నో యిష్టాయిష్టములు ఏర్పడుతాయి. ఆమె శరీర కాంతిలో క్రొత్త తేజము వస్తుంది, మరియు ఆమె ముఖములో సంతోషము కనపడుతుంది. ఇంట్లో పెద్దవారు ఆమెకు సీమంతము గొప్పగా చేయడానికి యిష్టపడతారు. కడుపుతో ఉండినపుడు రోగములవంటివి రాకపోయినా తూలింతరాలి ఆరోగ్య విషయమై ప్రత్యేకముగా శ్రద్ధతీసుకోవటం అవసరము. తల్లి ఆరోగ్యమే కడుపులోని బిడ్డ ఆరోగ్యము.



రక్షణకు పూర్వకాలము నుండి నేటివరకు ఆయుర్వేద వైద్యము అమూల్యమైనదిగా ఉంటోంది.

రక్తదోషాంతక— రక్తశుద్ధికి పేరుగాంచినది

APHALI మీరు నమ్మగల చిహ్నము

ఆయుర్వేద వైద్య అభివృద్ధి సాధనలో 25 ఏళ్ల సార్థకమైన సేవ
ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్, అహ్మదనగర్.
రజితోత్సవము
1933-1958

AYD-58-2-TEL EVEREST

ప్రత్యేక ఫలహారాలకు, భోజనాలకు ప్రశస్తమైన చోటు
మద్రాసు సిటీ మధ్యలో
హోటల్ ఎయిర్‌లైన్సు
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా
* ఎయిర్ కండిషన్ గదులు * విశాలమైన సౌకర్యాలు * సరసమైన ధరలు
ఫోన్: 84170 లేదా 84173

ట్రేడ్ మార్కు హెచ్చరిక నోటీసు

ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియ పరచుట ఏమనగా, శ్రీ విశాలాక్షీ దేవి చిహ్నం కలిగిన పై ట్రేడ్ మార్కు శ్రీ విశాలాక్షీ పేరు అఖిలభారత ప్రాతిపదికమీద 1940 ట్రేడ్ మార్కుల ఆక్టు క్రింద, 1942 ట్రేడ్‌మార్కు రూల్సు IV షెడ్యూలు 23 వ తరగతిలో చేరిన కాటన్ నూలు సంబంధించి, రిజిస్టరు నం. 172731 క్రింద మా క్లయింట్లు అయిన మెస్సర్సు శ్రీ విశాలాక్షీ మిల్స్ లిమిటెడ్, తల్లాకులం, పి. ఓ. మధుర వారి పేర రిజిస్టరు కాబడినది. సదరు రిజిస్ట్రేషను ఎట్టి డిస్‌క్లయిమర్లుగాని పరిమితులుగాని షరతులుగాని లేకుండ సర్వ స్వతంత్రమైనది.

పై ట్రేడ్ మార్కుగాని దానిని పోలిన అనుకరణగాని కాటన్ నూలు గురించి ఎవరైన ఇండియన్ యూనియన్‌లో అంతటా ఎక్కడైనను వాడిన యెడల, అది సదరు ట్రేడ్ మార్కు వాడకమునందు మా క్లయింట్లకు గల నిక్కైకమైన హక్కుకు భంగము కలిగించినట్లగును. అట్టివారి పైన చట్ట ప్రకారం తగిన చర్య తీసుకొనబడును.

అందరు ఆ విధంగా నడుచుకొనవలెను.

కామత్ అండ్ కామత్

ట్రేడ్ మార్కు అండ్ పేటెంట్ అటార్నీస్ బొంబే మ్యూచువల్ బిల్డింగ్స్,

333, లింగిచెట్టి వీధి, మద్రాసు-1



రేడియో

(నవంబర్ 13, గురువారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 ఉపోదయం; 6-35 ప్రసార తరంగిణి; 6-40 భక్తి రంజని: రామదాసు కీర్తనలు; 7-0 (తె. వా) 7-15 జగ్గయ్యపేట ఖాసిమ్‌సాహెబ్: బ్యాండ్ వాద్యము; 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం. వా); 8-30 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 1-0 మహిళా మండలి (మద్రాస్ నుండి రిలే); 1-30 బడే గులామ్ అలీఖా (రి); 1-40 (హిం. తె. వా); 2-0 ప్రసార సమాప్తి. సాయంత్రం: ప్రసారం 3-0 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; శ్రీ. విష్ణువర్ధనరావు: సంస్కృత పాఠము; 3-30 వయొలిన్; 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే); 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. సాయంత్రం: ప్రసారము 5-0 'కుటలవ' పిల్లల ప్రత్యేక కార్యక్రమము; 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం-విశేషేమిటి? అడుగుదాటి రామదాసు కీర్తన; వ్యవసాయగోష్ఠి-గ్రామదాసము, దాని సమస్యలు; వార్తావాహిని; రామయ్య డైరీ: ప్రకటనలు, ధరలు, వాతావరణము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమము-లలిత సంగీతము: ఆర్. కనకవల్లి; 7-30 ఆంధ్రప్రదేశ్ ఆర్థిక స్వరూపము: పారిశ్రామిక ఆర్థిక స్వరూపము - ప్రసంగం; (హైదరాబాద్ నుండి రిలే); 1-40 వీణా సంగీతము; 7-45 రాగం, తానం, పల్లవి దేవకోట్టై ఎ. నారాయణ అయ్యంగార్: వీణ; (మద్రాస్ నుండి రిలే); 8-30 జాతీయ పిల్లల దినం గురించి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రసంగం: 8-40 గాత్ర సంగీతము (రి); 9-0 (ఆం. వా); 9-15 లలిత సంగీతం: ఆర్. కనకవల్లి: 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము శాకుంతలమ్ (కాళిదాస) సంస్కృత నాటిక (ఢిల్లీ నుండి రిలే); 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ. 7-0 తుదిప్పాదర్‌గళ్; 7-30 శ్రీ. వి. లక్ష్మి (స. మా); 8-15 ప్రసార సమాప్తి; మధ్యాహ్నం: 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; 1-0 మహిళా మండలి ప్రత్యేక కార్యక్రమం నిర్వహణ: సి. పద్మావతిదేవి; 1-30 (రి); 1-40 (హిం. వా) 1-50 (రి); 2-40 వాతావరణ సూచన; సాయంత్రం: 5-30 వి. మాణిక్యం (వా); 7-40 (రి); 7-45 రాగం, తానం, పల్లవి దేవకోట్టై ఎ. నారాయణ అయ్యంగార్: వీణ తిరుచ్చి ఎస్. రాఘవన్: మృదంగం; 8-30 (రి); 8-40 కర్ణాటక ప్రాంతపు జానపద గీతాలు; 9-0 (న్యూ); 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము శాకుంతలమ్ (కాళిదాస) సంస్కృత నాటిక (ఢిల్లీ నుండి రిలే) 11-0 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ. 7-0 (తె. వా); 7-15 వాద్య సంగీతం, నిలయ విద్వాంసులు; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 ఆకాశవాణి రికార్డులు; సాయంత్రం: 5-30 (రి); 5-50 ... 6-15 మద్రాసు వి. రంగాచారి: గాత్రం; 7-0 (తె. వా); 7-15 (రి); 7-30 వేణువు క్లారినెట్ నిలయ విద్వాంసులు; 8-30 (ఢిల్లీ నుండి రిలే); 8-40 నిరామ సంగీతము; 9-0 (ఆం. వా); 9-25 నిరామ సంగీతము: 11-0 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ): 405.4 మీ. ఉ. 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తి రంజని; 7-0 హైదరాబాద్ బి వలె; 7-45 కర్ణాటక సంగీత శిక్షణ (సీనియర్లకు); 8-0 హైదరాబాద్ బి వలె; 8-15 (హిం. వా) 8-30 హిందుస్థానీ సంగీత పాఠము; 8-45 ప్రసార సమాప్తి; మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 స్త్రీ సంసార్ (ఉర్దూ); 1-30 (రిలే): 1-50 హైదరాబాద్ బి వలె; 2-0 (రి); 2-10 (ఉ. వా); 2-20 పాఠశాలలకు (ఉర్దూ) 2-50 (రి); 3-0 హైదరాబాద్ బి వలె; 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. సాయంత్రం: 5-0 హైదరాబాద్ బి వలె; 6-0 స్థానిక ప్రకటనలు 6-5 హైదరాబాద్ బి వలె; 7-0 హైదరాబాద్ బి వలె: 7-15 మున్షీ జీకా దూసరావ్యాహ్ హాస్యనాటిక రచన: కౌకబ్ తప్కీ; 7-30 హైదరాబాద్ బి వలె; 8-30 ఢిల్లీ నుండి రిలే; 8-40 నిరామ సంగీతము; 8-45 (రి); 9-0 హైదరాబాద్ బి వలె; 9-15 (ఉ. వా); 9-30 హైదరాబాద్ బి వలె; 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ. ఉ. 6-30 హైదరాబాద్ ఎ వలె; 7-0 (తె. వా); 7-15 జగ్గయ్యపేట ఖాసిమ్ సాహెబ్: బ్యాండ్ వాద్యము (విజయవాడనుండి రిలే); 7-45 హైదరాబాద్ ఎ వలె; 8-0 (ఆం. వా); 8-15 హైదరాబాద్ ఎ వలె; 8-45 ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 12-30 హైదరాబాద్ ఎ వలె; 1-0 వాగీశ్వరీ వారాయుణ్; 1-30 హైదరాబాద్ ఎ వలె; 1-50 (తె. వా); 2-0 హైదరాబాద్ ఎ వలె; 2-10 (రి); 2-20 ఉప్పద్రష్ట కృష్ణమూర్తి: వయొలిన్; 2-50 హైదరాబాద్ ఎ వలె; 3-0 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడనుండి రిలే); 3-30 (రి); 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రశ్నావళి ఎలా చదవాలి? (సౌందరనందమునుండి); 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. సాయంత్రం: 5-0 'కుటలవ' పిల్లల ప్రత్యేక కార్యక్రమము (విజయవాడనుండి రిలే); 6-0 హైదరాబాద్ ఎ వలె; 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); లలిత సంగీతము: ఆర్. కనకవల్లి; 7-30 ఆంధ్రప్రదేశ్ ఆర్థిక స్వరూపము: పారిశ్రామిక, ఆర్థిక స్వరూపము ప్రసంగము; 7-40 వీణా సంగీతము; 7-45 రాగం, తానం, పల్లవి; 3-30 హైదరాబాద్ ఎ వలె; 9-0 (ఆం. వా); 9-15 లలిత సంగీతము: ఆర్. కనకవల్లి (విజయవాడ నుండి రిలే); 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము సంస్కృత నాటిక శాకుంతలమ్ (కాళిదాస) (ఢిల్లీనుండి రిలే); 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

భారత ప్రభుత్వ రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు అక్టోబరు 21 వ తేదీన పెనుగంచిప్రోలులోని శ్రీ కాకాని వెంకటరత్నం బోర్డు హైస్కూలు నూతన భవనముల ప్రారంభోత్సవ సమయంలో శ్రీ కాకాని వెంకటరత్నం (యం. యల్. ఏ.) గారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు

సమగ్రమైన అభివృద్ధికి సహకారోద్యమం

సహకార సప్తాహ సభలలో ప్రబోధం

విజయవాడ, నవంబర్ 8— అఖిల భారత సహకార సప్తాహం విజయవాడ పట్టణంలోని ఆంధ్రా స్టేటు కో-ఆపరేటివ్ బ్యాంకు, ఆంధ్ర స్టేటు చేనేత సహకార సంఘం, విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు మొదలుగాగల సహకార సంస్థలవారు ఒకటినుంచి 7 వ తేదీవరకు విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు భవనములో జరిపారు.

ఒకటవతేదీ ఉదయం అలంకరింపబడిన విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకువద్ద సహకారపతాకావిష్కరణతో ఉత్సవం ప్రారంభమైంది. సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఇ. బాలవీరరాఘవయ్యగారు జెండా ఆవిష్కరించినారు. తదనంతరం సమావేశమైన వారందరికి అల్పాహార విందు జరుపబడినది. పిల్లలకు పంచదార బిళ్ళలు మొదలగునవి పంచిపెట్టబడినవి. తదుపరి బ్యాండు మేళములతో సహకార సిద్ధాంతములు వ్రాయబడిన అట్టలు పట్టుకొని పురవీధుల వెంట పూరేగింపు జరిపారు. పట్టణంలోని సహకార శాఖాధికారులు, అనధికారులు, సహకార సేవకులు, పలువురు పురప్రముఖులు కార్యక్రమంలో పాల్గొనినారు.

రెండవ రోజు సాయంత్రం విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు భవనంలో శ్రీ కిడాంబి రాజగోపాలాచారి హాలులో సభ జరుపబడినది. సభకు సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఇ. బాలవీరరాఘవయ్యగారు అధ్యక్షత వహించారు. సభను ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ జి. సుబ్బరాజుగారు ప్రారంభించారు. సభలో విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఉపాధ్యక్షులు శ్రీ పెదర్ల వెంకట సుబ్బయ్యగారు, శ్రీ పేట బాపయ్యగారు (యం. ఎల్. ఎ) విజయవాడ పశ్చిమ సర్కిల్ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ కె. గోపాలరావు, తూర్పు సర్కిల్ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ ఎ. బాలనాగన్నగార్లు ఉపన్యసించారు.

సభాధ్యక్షులు తమ తొలి పలుకులో ఈ సప్తాహము ఉద్దేశ్యం సహకార ఉద్యమం పురోభివృద్ధిని మననం చేసుకొని, పొందదగు అభివృద్ధిని నిర్ణయించుకొని ఉద్యమ ఉద్దేశాలను ప్రచారం సల్పుట యని తెలియపరచారు. సహకారోద్యమం వివిధ రంగాలలో చేసిన పురోభివృద్ధిని వివరించారు. తదుపరి శ్రీ యస్. సుబ్బరాజుగారు తమ ప్రారంభోపన్యాసంలో సహకార సిద్ధాంతం విశిష్టత, ప్రభుత్వం సహకార సంస్థలకిచ్చుచున్న ప్రోత్సాహం, పంచవర్ష ప్రణాళికలలో సహకార సంస్థల స్థానం గురించి వివరించారు. ఉపన్యాసకులు పలువురు సహకారం భారత దేశమునకు క్రొత్తది కాదని, సహకార సూత్రములు భారతీయులలో ఎప్పటినుంచో జీర్ణించియున్నవని, ప్రాచీన భారత గ్రామాదులలో వివిధ వర్గముల వారిమధ్యగల సహకారం వివరించారు. గత 200 సంవత్సరాల బ్రిటిష్ పరిపాలనలో భారతీయులు ప్రాచీన సహకార సూత్రాలు మరచిపోయినారని. యిప్పుడు తిరిగి సహకారం వివిధ రంగాలలో ఏ విధంగా పురోభివృద్ధి సాగించుచున్నదీ చెప్పారు. శ్రీ దుగ్గిరాల సత్యనారాయణరావుగారు యీ కార్యక్రమములు సఫలం కావలెనని ఆశించుచూ శ్రీ కె. డి. మాలవీయ మొదలైనవారు పంపిన సందేశములు చదివినారు.

సభ ముగిసిన పిదప విజయవాడ సిస్టర్సు అండ్ పార్టీ జైహింద్ కళా సమితి, విజయవాడవారిచే భరత నాట్యం ప్రదర్శింపబడినది. అంతటితో ఆ రోజు కార్యక్రమం ముగిసినది.

మూడవరోజు యువకుల దినోత్సవం సలుపబడినది. సభకు విజయవాడ మునిసిపల్ ఛైర్మన్ డాక్టర్ జంధ్యాల దక్షిణామూర్తిగారు అధ్యక్షత వహించారు. సభలో శ్రీ ఇ. బాలవీరరాఘవయ్యగారు, శ్రీ పేట బాపయ్యగారు (యం.ఎల్. ఎ), శ్రీ ముళ్ళపూడి రామనాథంగారు, శ్రీ బోడపాటి సుబ్బారావుగారు, విజయవాడ పశ్చిమ, తూర్పు సర్కిల్సు డిప్యూటీ రిజిస్ట్రారులైన శ్రీ కె. గోపాలరావు, ఎ. బాలనాగన్నగార్లు ఉపన్యసించినారు.

సభను ప్రారంభిస్తూ అధ్యక్షులు అనాదిగా భారతీయులలో గల సహకార సిద్ధాంతములు, ప్రస్తుత సహకార రంగంలో శ్రీ రామదాసు పంతులు, శ్రీటంగుటూరి ప్రకాశంపంతులుగార్లు సల్పిన కృషిని వివరించారు. యువకులకు ఈ రంగంలోగల స్థానం, వారు వహించవలసిన బాధ్యతలు వివరించినారు. ఉపన్యాసకులు పలువురు సహకారం భారతీయ జీవితానికి వెన్నుపూస వంటిదని, జీవితావసరములు తీర్చుకొనుటకు సహకార సంస్థలే సరియైన సాధనాలని వివరించారు. ఈ సహకార సంస్థల పురోభివృద్ధికి ఉత్సాహవంతులైన యువకులు యీ రంగంలోకి దుమికి నడుం కట్టి పని చేయాలని, నీతి నియమాలతో పని చేయుచూ యిటీవల కొన్ని సహకార సంఘములలో జరుగుచున్న అక్రమములు, అవినీతికరమగు పనులు అరికట్టవలసి నదని ప్రబోధించారు. వి.సి.సి. బ్యాంకు డైరెక్టరు శ్రీ దుగ్గిరాల సత్యనారాయణరావుగారు వందన సమర్పణ చేసినారు.

సభానంతరం గానసరస్వతి శ్రీమతి పోపూరి రమణకుమారి అండ్ పార్టీ భారతీయ కళా సమితి వారిచే గాన సభ జరుపబడినది. గాయనిని అభినందిస్తూ శ్రీ పైడిపాటి సుబ్బరామ శాస్త్రిగారు, శ్రీ ముళ్ళపూడి రామనాథంగారు ఉపన్యసించినారు.

గుంటూరులో

గుంటూరు, నవంబర్ 4— గుంటూరులో గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ యాజమాన్యాన సహకార సప్తాహానికి 1వ తేదీన ప్రారంభోత్సవం జరుపబడింది. సహకార పతాక ఎగురవెయ్యబడింది.

మార్కెటింగ్ కో-ఆపరేటివ్ సొసైటీభవనాలలో జరిగిన ఈ ఉత్సవానికి వివిధ సహకార సంస్థల ప్రతినిధులు హాజరైనారు. మద్రాసు రీజినల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ శిక్షార్థులు కూడా ఉత్సవంలో పాల్గొన్నారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు శ్రీ జి. వి. పున్నయ్య శాస్త్రిగారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ అగ్నీశ్వరన్ పిళ్లె పతాకోత్సవం చేశారు. బిజినెస్ మేనేజర్ శ్రీ వి. నాగేశ్వరరావుగారు వందన సమర్పణ చేశారు.

నెల్లూరులో

నెల్లూరు, నవంబర్ 4— అఖిల భారత సహకార సప్తాహోత్సవ సందర్భమున ఆదివారం జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారిగారి అధ్యక్షత క్రింద యిచ్చట జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకులో బహిరంగసభ జరిగినది.

శ్రీ యం. యస్. నరసింహారావుగారు సహకార పతాకమును ఎగురవేసిన పిమ్మట, బ్యాంకు అధ్యక్షుడు శ్రీ రేబాల దశరథరామి రెడ్డిగారు, స్వాతంత్ర్య సముపార్జనానంతరం ప్రభుత్వం సహకార ఉద్యమం పట్ల యితోధిక శ్రద్ధ కనుబరుస్తున్నదని పేర్కొని, జిల్లాలో జరిగిన కృషిని జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకు పాత్రను వివరించారు.

కలెక్టర్ శ్రీ శ్రీనివాసాచారిగారు మాట్లాడుతూ, నిశ్చితంగా ప్రజాదరణ పొందిన ఉద్యమం సహకారోద్యమమని, సహకార సంస్థలు సకాలంలో అవసరమైన వారికి సహాయం చేయవలెనని చెప్పారు. ఈ ఉద్యమంలోని అధికారులు కేవలం మార్గదర్శకులుగాను, సహాయకులుగాను ఉన్నారని ఎక్కువ భాగం కృషి అంతా అనధికారులే నిర్వహించవలసి ఉన్నదని చెప్పారు. నేటి ఆహార ధాన్యాల ధరలను గూర్చి ప్రస్తావిస్తూ, సహకార సంఘములు తొకటియ్యం డిపోలు ప్రారంభించుటకు ముందుకు వచ్చే యెడల కేంద్ర ప్రభుత్వ నిల్వల నుండి స్టాకు సరఫరా చేయించగలమని చెప్పారు.

శ్రీ బెజవాడ రామచంద్ర రెడ్డిగారు సహకార వ్యవసాయం అనుభవములు ఆశాజనకంగా లేవు కాబట్టి, ఈ పద్ధతిని విస్తృతంగా అమలు జరుపుటలో తొందరపాటు తగదని చెప్పారు. శ్రీ బి. శంకరయ్యగారు, (యం. యల్. ఏ.), సహకార వ్యవసాయ విధానాన్ని పూర్తిగా బలపరుస్తూ, నవచైనాలో దీనివల్ల కలిగిన సత్ఫలితాలను వివరించారు. బ్యాంకు కార్యదర్శి శ్రీ రామకృష్ణారెడ్డిగారు సహకార ఉద్యమ ప్రమాణమును చదివి వినిపించారు.

విజయనగరంలో

విజయనగరం, నవంబర్ 1— అఖిల భారత సహకార వారోత్సవాలు విశాఖ జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం ఆవరణలో నేడు ప్రారంభమైనవి. మహారాజా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వసంతరావు వెంకటరావుగారు సహకార పతాక ఎగురవేసి, సభను ప్రారంభించారు.

మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ పూసపాటి విజయరామ గజపతి రాజు అఖిలభారత యూనియన్ అధ్యక్షులు, ఇండియా ప్రభుత్వ మంత్రులు అగు శ్రీ కె.డి. మాలవీయ, శ్రీ వి. ఎస్. దేశముఖ్ పంపిన సందేశాలు చదివారు. కేంద్ర సహకార బ్యాంకి కార్యదర్శి శ్రీ కె. పాపారావు పిల్లలకు మిఠాయి పంచి పెట్టారు.

సభకు కేంద్ర సహకార బ్యాంకి అధ్యక్షులు శ్రీ పూసపాటి లక్ష్మీనరసింహరాజు, మునిసిపల్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ ఎ. అప్పన్నదొర (ఎం. యల్.సి.), శ్రీ గుమ్మలూరు రంగారావు నాయుడు (ఎం. ఎల్. సి.) శ్రీ పి. ఆంథోనిరెడ్డి (యం. యల్. ఏ.), డాక్టర్ ఎ. ఎల్. ... గార్లు మొదలగు అధికార, అనధికార ప్రముఖులు హాజరైనారు.

"గోవధ నిషేధానికి ప్రభుత్వాన్ని ఒత్తిడి చెయ్యాలి"

స్వామి రామచంద్రవీర్‌జీ ప్రచారం

వరంగల్లు, నవంబర్ 7— ఇటీవల వరంగల్లులో రక్షా సమితివారు ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో శ్రీ స్వామి రామచంద్రవీర్‌జీ మాట్లాడుతూ, గోవధ నిషేధానికి ప్రజలంతా కలిసి కట్టుగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు.

తాను హైదరాబాద్‌లో 40 రోజులు ఉపవాసం చేసినప్పుడు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డిగారు, గోవధ నిషేధంపై త్వరలో ఒక శాసనం ఆంధ్రప్రదేశ్ శాసన సభలో ప్రవేశపెట్టుటకు ప్రయత్నాలు చెయ్యగలనని హామీ నిచ్చారని, కనుక ఈ విషయంలో మనమందరం కలిసి కట్టుగా పని చెయ్యాలని కోరారు.

సమావేశానికి శ్రీ జె. లక్ష్మీనారాయణగారు అధ్యక్షత వహించారు.

శ్రీ స్వామి రామచంద్రవీర్‌జీని గత గురువారం సాయంత్రం వరంగల్లు నగరంలో పూరేగించారు.

గోవధ నిషేధాన్ని వెంటనే అమలుపరచాలని కోరుతూ శుక్రవారం అన్ని షాపులు, టీ కొట్లు, పాన్ షాపులు మూసివేశారు.

విద్యుచ్ఛక్తి వినియోగంతో అధికాహారోత్పత్తి

నత్తవాడ కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ అనంతశయనం అయ్యంగార్ సలహా

నగరి, నవంబర్ 8— లోకసభ స్పీకర్ శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ 4 వ తేదీని యిచ్చటికి సమీపంలో గల నత్తవాడ గ్రామానికి వచ్చారు.

నత్తవాడ పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ పొన్నురంగ మొదలి శ్రీ దొరస్వామి నాయుడు గారు (ఉపాధ్యక్షులు) అధికార, అనధికారులు ముఖ్యమంత్రికి, లోకసభ స్పీకర్ శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్లకు స్వాగతమిచ్చారు.

నత్తవాడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చెయ్యబడిన విద్యుచ్ఛక్తి సరఫరా కేంద్రానికి శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంలో నత్తవాడ పంచాయతీ బోర్డు ఉపాధ్యక్షులు శ్రీ దొరస్వామి నాయుడుగారు శ్రీ అయ్యంగార్‌కు సన్మాన పత్రం సమర్పించారు.

సభకు శ్రీ కె. ఆర్. కుమారస్వామిశెట్టిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ తన ప్రసంగంలో మానవుని పురోభివృద్ధికి విద్యుచ్ఛక్తి చాలా అవసరమని, ప్రాశ్చాత్య దేశాలలో విద్యుచ్ఛక్తి వల్ల చాలా ముందడుగు వేస్తున్నారని అన్నారు.

మన దేశంలో విద్యుచ్ఛక్తి నాడకం చాలా తక్కువని, విద్యుచ్ఛక్తినాడకాన్ని ఎక్కువ చేసి అధిక ఆహారోత్పత్తి సాధించి దేశసౌభాగ్యానికి చేయూత నివ్వాలన్నారు.

విద్యుచ్ఛక్తి శాఖాధికారులు, శ్రీ ఎ. కె. కన్నయ్య నాయుడుగారు విద్యుచ్ఛక్తి ఉపయోగాలను వివరించారు.

నత్తవాడ పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ పొన్నురంగ మొదలిగారి అభివందనాలతో సభ ముగిసింది.

హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ పోటీలు

హైదరాబాద్, నవంబర్ 10—రాష్ట్ర ఛాంపియన్ షిప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ రెండవ సంవత్సరం పోటీలు వచ్చే ఫిబ్రవరిలో హైదరాబాద్ లోని గోషా మహల్ స్టేడియంలో జరుపబడగలవు. ఈ పోటీలు "బి" డివిజన్ జట్లకు ఉద్దేశింపబడినవి. ప్రయివేట్ క్లబ్‌లకు ప్రోత్సాహమిచ్చుటకోసం ప్రవేశపు రుసుము రద్దు చేయుటకు టోర్నమెంట్ కమిటీ నిశ్చయించింది.

ప్రభుత్వపరిశ్రమలలోని నారప, పరాహసయల

కార్మికులకు ... పెయిమెంట్

... పే" యూనియన్ ... కార్యవర్గం ఎన్నిక

... యూనియన్ ... కార్యవర్గ ... సమావేశంలో శ్రీ ... (అధ్యక్షులు) ... ఎన్నికయ్యారు.

శ్రీ ... (వైస్ ప్రెసిడెంట్), ... శ్రీ ఎ. పి. బుర్రారావు (కార్యదర్శి, ఎలక్ట్రిసిటీ ...), శ్రీ కె. పి. కన్నం (కార్యదర్శి, ఎలక్ట్రిసిటీ కన్‌స్ట్రక్షన్ వర్క్సు ... యూనియన్), శ్రీ ... శ్రీ యల్లా రామారావు, శ్రీ ... రాష్ట్రగార్లు మున్నగు ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రైవేట్, పబ్లిక్ రంగాలలో కార్మికులు ... విధి నమస్యలను ... శ్రీ ఎ. పి. బుర్రారావుగారు కార్యదర్శి నివేదిక సమర్పించారు.

క్రింది తీర్మానాలు ఆమోదించబడినవి:

పే కమీషన్‌కు ఆంధ్రరాష్ట్ర ... నివేదికను ... సదరు నివేదిక ప్రకారం ... పేకమీషన్ ను, ప్రభుత్వాన్ని కోరారు.

ఆహార ధాన్యాలు పెరగకుండా సత్వర చర్యలు తీసుకొని, రిజిస్టర్డు ... యూనియన్ కార్మికులకు చౌక ధరలకు ఆహార్యం సరఫరా చేసే ఏర్పాట్లు చేయవలసిందిగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు.

ఆరురూపాయల ఆదనపు కరువు భత్యాన్ని హనుమంతరావు కమిటీ సిఫార్సుల ప్రకారం కనీస వేతనాన్ని పి. డబ్ల్యు. డి. వర్క్‌షాప్ లోను, ఎలెక్ట్రిసిటీ కన్‌స్ట్రక్షన్, ఆపరేషన్ సెక్షన్‌లలోని వర్క్ చార్జ్‌డ్ ఎంప్లాయీస్‌కు సెంటిగాండ్రను ... టీఓను జారీచేసి, అమలుజరుపుట ద్వారా, ఐ. యన్. టి. యు. సి. ఆంధ్ర శాఖవారికి ... ప్రభుత్వం లోగడ యిచ్చిన వాగ్దానాన్ని ... హర్షాన్ని తెలియజేశారు.

ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జి. ఓ. లో నిపుణులగు కార్మికులకు ... అనంతర్యాన్ని ... టించారు. ప్రభుత్వ పరిశ్రమలలో, డిపార్టుమెంటులలోని వివిధ తరగతుల కార్మికులకు న్యాయంగా రావలసివున్న పెయిమెంట్ వెంటనే ... త్వరలో పూర్తి చేయవలసిందని ప్రభుత్వాన్ని కోరారు.

ప్రభుత్వ శాఖలు, పరిశ్రమలలోని ఆల్ ఇండియా సర్వీసెస్ యస్. యస్. ఆర్ మున్నగు పేర్లతో వందలాది కార్మికులకు ఆదనపు కరువు భత్యాన్ని కనీస వేతనాన్ని వర్తింపచేయకపోవడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు.

ఒక వైపున తన యాజమాన్యంలోని పరిశ్రమలలో కార్మికులకు వర్తింపజేసిన జి. ఓ.లలో ... మరొక వైపున హనుమంతరావుకమిటీసిఫార్సులను అమలు జరుపవలసిందని ప్రయివేట్ పరిశ్రమలవారిపై ఒత్తిడి చేసే నైతిక శక్తి, ప్రభుత్వం కోల్పోవడంతో ప్రయివేట్ రంగంలోని కార్మికులకు తీవ్రనష్టం చేకూరుతున్నందుకు నిరసన తెలియచేశారు.

జీవన వ్యయప్రమాణం చాలా పెరిగి పోయినందున ఏలూరు మార్కెట్ రేటు ప్రకారం ధవళేశ్వర పి. డబ్ల్యు. డి. వర్క్‌షాప్స్‌లోని కార్మికుల జీతములు పెంచుతూ, సూపరింటెండెంగ్ ఇంజనీర్ సిఫారసులను వెంటనే అంగీకరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

గండ్లు మరమ్మత్తుకు

... కృషి

... నవంబర్ 8— ... వర్షాలు ... ఆనకట్టలకు గండ్లు పడినవి ... బ్యారేజ్ ... తెలుస్తున్నది.

... 39 గండ్లు, ... 13 గండ్లు మొత్తం, 52 గండ్లు 8 ... మైళ్ళ వరకు ... 4 పెద్ద గండ్లు 700 నుండి 1600 అడుగుల ... 13 గండ్లలో 1400 నుండి 1600 అడుగుల ... పెద్ద గండ్లు ... చెరువులు ఉన్నాయి, ... గండ్లు ... గోకవరం గట్టు గండ్లు ... మరమ్మత్తులకు రెండు లక్షలు మొత్తం 8 లక్షలు ఖర్చు కాగలదని అంచనా వేసినట్లు తెలుస్తున్నది.

... శాఖయందు ... మొత్తం 10 గండ్లు రెండు మైళ్ళ పొడుగునా ఉన్నాయి, 8 చెరువులు గండ్లు పొందియున్నవి వీటి మొత్తం మరమ్మత్తులకు గాను పేరుకు 1½ లక్షల అంచనా వేసినట్లు. ప్రత్యేకంగా పైన పేర్కొనబడిన పని మ్మత్తులను ఇప్పుడు ప్రత్యేక సూపర్‌వైజరు నియోగింపబడి మరమ్మత్తులు చురుకుగా జరుపుచున్నారు. యులమంచిలి, అనకాపల్లి తాలూకాలలో వరదల వలన కలిగిన మరమ్మత్తులకుగాను ప్రత్యేక సబ్‌డివిజన్ ఏర్పడి ఈ సంవత్సరాంతంలో సదరు మరమ్మత్తులు పూర్తి చెయ్యడానికి డిపార్టుమెంటువారు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లును రూఢిగా తెలుస్తున్నది.

హెచ్. ఎస్. సి. టెక్నికల్ కోర్సులు

హైదరాబాద్, నవంబర్ 6— హెచ్. ఎస్. సి. టెక్నికల్ కోర్సులలో కొన్ని రద్దు చేయబడిన దృష్ట్యా సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డువారు చేసిన సిఫారసులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా శాఖ వారు ఆమోదించారు. ఈ సిఫారసుల ననుసరించి ఆ కోర్సులలో తప్పిన అభ్యర్థులు వాటిని పూర్తిచేయుటకు 1957 అక్టోబర్ నుంచి నాలుగుసార్లు హాజరు కావడానికి అవకాశాలు కల్పించబడగలవు. అంటే 1959 మార్చిలో జరుగగల పరీక్ష సమేతంగా అంతకు లోపుగా వుండే పరీక్షలకు హాజరు కావచ్చునన్నమాట. ఈ కోర్సులు రద్దు చేయబడినవి. హెచ్. ఎస్. సి. (టెక్నికల్), హెచ్. ఎస్. సి. కామర్స్), హెచ్. ఎస్. సి. (అగ్రికల్చర్), హెచ్. ఎస్. సి. (గృహశాస్త్రం), హెచ్. ఎస్. సి. (టెక్స్‌టైల్). ఈ కోర్సులలో లోగడ టెక్నికల్ హైస్కూల్స్‌లో శిక్షణ ఇచ్చేవారు.

1959 మార్చి తర్వాత ఈ కోర్సులలో పరీక్షలు వుండవు. 1959 మార్చిలో జరుగగల పరీక్షలో తప్పిపోయిన అభ్యర్థులు హెచ్. ఎస్. సి. పరీక్షకు (నాన్-టెక్నికల్) హాజరు కావడానికి అనుమతి యివ్వబడుతుంది.



ఆగ్నేయ రైల్వే – టెండర్లు

Sealed tenders are invited for tender No. PC|GM|1|846|IP|817-A| GB4|58 for supply of Tin Ingot Large to D.G.S. & D.s No. (26-50) — 30 Tons.

టెండరు ఫారములు స్టోర్సు కంట్రోలర్ (పిసి సెక్షన్) గార్డెన్‌రీచ్, కలకత్తా—23 నుండి పొందవచ్చును. ఇందుకుగాను కాపీకి రు. 5 —(వాపసు చేయబడదు) బయట పూర్ల ఫరము లైనచో ఆయనకు నరాసరి మనీ యార్డరు ద్వారా పంపినాని, లోకల్గా ఫరము లైనచో కలకత్తా —23, గార్డెన్‌రీచ్, ఆగ్నేయ రైల్వే, చీఫ్ కాషియర్‌కు చెల్లించి, సదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును. టెండరుకు బయానా సొమ్ము రు. 1,000/— టెండరు ముగింపు తేదీ 24—11—58 మ. 12 గంటలు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు టెండర్లతో పన్ను ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్ బయానా సొమ్ము డిపాజిట్ రశీదుతో జతపరిచి పంపవలెను.

జనరల్ మేనేజరు.

రెడ్డి అండ్ కో. రిజిష్టర్డు 1920
శ్రీకృష్ణాశ్రమము గోపాలపురం H.O. తూర్పుగోదావరిజిల్లా
బొల్లి, మేహపొడ, చర్మ, సుఖ, వ్రాధులకు, గ్యారంటీ చికిత్స
కేటలాగు సలహా ఉచితం



ఎయిర్ కన్‌డిషన్డ్ గదులలో బస చెయ్యండి

అంబీస్ కఫే

6, బ్రాడ్వే, మద్రాసు-1.
జార్జిటౌన్‌లో ఎ. సి. గదులు, స్నానపు వసతితో కూడిన గదులు ఉన్న హోటల్ ఇది ఒకటే.

ప్రమాదము

మీ ఇంటిలో తిరుగాడు ఈగలు ... ప్రమాదకరమైనవి. ... టుగాన్ ... ఈగలను, దోమలను ... కలుగును.

టుగాన్‌తో మీ గృహమును కాపాడుకోండి.

ప్రకటన

సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు

1950 సం.పు మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు ఆక్టుయొక్క 47 సెక్షన్ క్రింద ప్రకటన:

మైలాపూర్ గవర్నమెంట్‌యొక్క స్వల్ప రాబడి వారి నివాస గృహముల వసతి స్కీము.

ఇందు మూలమున తెలియపరచున దేమనగా దిగువ షెడ్యూలు దాఖలా హద్దులలోని ఏరియాకు మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టీల బోర్డు వారు ఒక నివాస గృహముల వసతి స్కీమును తయారుచేసి యున్నారు.

2 దిగువ డాక్యుమెంట్లతో సహా స్కీమును గూర్చిన అన్ని వివరములు మద్రాసు—15, నెం. 33 మౌంట్‌రోడ్డు నందలి బోర్డు ఆఫీసులో పని దినములలో, ఏ దినమున నైనను ఆఫీసు వేళలలో (ఉ. 11 గం. ల నుండి సా. 5 గం. ల వరకు) ఉచితముగా చూచుకొనవచ్చును.

స్కీముయొక్క డ్రాఫ్ట్ క్లాజులు.

స్కీములో చేరిన ఏరియా పటము. (నందనం ఎక్స్‌టెన్షన్ కంబైండ్ స్ట్రీట్ మరియు రాబడి గృహముల వసతి స్కీము పటము, ... ఒకటే) ప్లాన్ నెం. 1.

బిల్డింగ్ డిజైన్లు (5 సం.లు) —ప్లాన్ నెం. 111.

పై (1) నుంచి (3) అయిటములలో తెలిపిన డాక్యుమెంట్ల కాపీలు నగదుగా రు. 9/— చెల్లించి బోర్డ్ చైర్మన్ వద్ద నుంచి పొందవచ్చును. నెం. 2 ప్లాన్ కాపీలు కూడా (నందనం ఎక్స్‌టెన్షన్ స్ట్రీట్ మరియు రాబడి గృహముల వసతి స్కీము. కే—బొట్... ఒక్కటే) నగదుగా రు. 2/— చెల్లించి చైర్మన్‌గారి వద్ద నుంచి పొందవచ్చును.

స్కీములో తెల్పబడిన ప్రతిపాదనకు ఏమైనా అభ్యంతరం వున్నయెడల, అవి 1958 డిసెంబరు 12 వ తేదీనగాని లేక అంతకు ముందుగా గాని చైర్మన్ గారిచే తీసుకొనబడును.

షెడ్యూలు:

ఏరియా సరిహద్దులు:

ఉత్తరం: చామియర్స్ రోడ్డు.

తూర్పు: ఆర్. యస్. నెం. 3884 మరియు మైలాపూర్ ఆర్. యస్. నెం. 3886.

దక్షిణం: ఆర్. యస్. నం. 3886, అడయార్ నది.

పశ్చిమం: ఆర్. యస్. నెం. 3885 కాలువ.

మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టీల బోర్డు తరపున వారిచే ప్రకటింపబడినది.

(Capt.) D. Gnanaolivu, I.A.S.,
CHAIRMAN.

నెం. 33, మౌంట్‌రోడ్డు, సైదాపేట,
మద్రాసు—15. 4—10—1958.

సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు

1950 మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు ఆక్టు 51 (3) సెక్షన్ క్రింద నోటీసు.

ఇందు మూలమున తెలియపరచున దేమనగా, దిగువ షెడ్యూలు దాఖలా వివరణ గల స్కీము 27—9—58 తేదీ జరిగిన సమావేశములో మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంటు కొరకు ట్రస్టీల బోర్డు వారిచే తుదిసారి ఆమోదింపబడినది. సదరు స్కీము ఆమోదింపబడిన ప్రకారము, 1950 మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు ఆక్టు 51 (1) సెక్షన్ ననుసరించి గవర్నమెంటుకు పంపబడినది.

షెడ్యూలు

హామిల్టన్ బ్రిడ్జి ఏరియా స్ట్రీట్ ఇంప్రూవ్‌మెంటు స్కీము.

ఏరియాకు హద్దులు:

ఉత్తరం: ముత్యాల్యా మొదలి వీధి, ఆర్. ఎస్. నం. 787, ఆర్.ఎస్. నం. 745/2, 5, 6, 10, 14, 20, 25 మరియు 758

తూర్పు: ఆర్. ఎస్. నం. 825/1, 829, 832

దక్షిణం: లాయడ్స్ రోడ్డు

పశ్చిమం: ముత్యాల్యా మొదలి వీధి, ఆర్. ఎస్. నం. 790 మరియు వెంకటాచల మొదలి వీధి.

మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టీల బోర్డు తరఫున వారిచే ప్రకటింపబడినది.

(Capt.) D. Gnanaolivu, I.A.S.,
CHAIRMAN.

ప్రెస్ కార్మికులకు కనీస వేతనాలు

ఇప్పించాలని

నెల్లూరు సభ అభ్యర్థన

నెల్లూరు, నవంబర్ 7—నెల్లూరు పట్టణ ప్రెస్ వర్కర్ల తృతీయ వార్షిక మహాసభ యుటీవలం టౌన్‌హాల్‌లో శ్రీ పెళ్ళకూరు రామచంద్రా రెడ్డిగారి అధ్యక్షత క్రింద జరిగినది.

శ్రీ బెజవాడ పాపిరెడ్డి (యం. యల్. సి.) గారు సభను ప్రారంభిస్తూ, వివిధ రాజకీయ పార్టీలను ఆహ్వానించి, వారి సలహాలు, సహకారము పొందుటలో ఈ యూనియన్ కృషి ప్రశంసనీయమైనదని చెబుతూ, మున్ముందు సభ్యులు ఇందులో యెక్కువగా చేరి సంస్థను పటిష్ఠం చేయవలెనని ఉద్బోధించారు. తర్వాత శ్రీ పాపిరెడ్డిగారు పాఠ్య గ్రంథములను జాతీయం చేయడం వల్ల కలిగిన ఇబ్బందులను పేర్కొంటూ, ముఖ్యంగా అనుభవం కలిగిన పలువురు ప్రెస్ కార్మికులు తమ పనులు పోగొట్టుకొనవలసి రావడం శోచనీయమని పేర్కొన్నారు. ఇతర చోట్లగల ప్రెస్ వర్కర్లు కూడా ఇట్టి ప్రమాదమునకు గురి గాకుండా జాగ్రత్త పడవలెనని కోరారు.

పిమ్మట శ్రీయుతులు గండికోట వెంకటేశ్వర్లు, సి. వి. నరసింహం, జి. సి. కొండయ్య, మహమ్మద్ ఇస్మాయిల్, రావిపాటి మహానందగార్లు ప్రెస్ వర్కర్ల యిబ్బందులను గురించి వారి జీతభత్యములు,సర్వీసు నిబంధనలను చట్టబద్ధంగా అభివృద్ధి చేయవలసిన అగత్యమును గూర్చి మాట్లాడారు.

మధ్యాహ్నం మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ పుట్టా బలరామ రెడ్డిగారి పర్యవేక్షణ క్రింద జరిగిన సమావేశంలో క్రింది కార్యకర్తలు ఎన్నుకోబడినారు. శ్రీయుతులు పెళ్లకూరు రామచంద్రారెడ్డి (గౌరవాధ్యక్షుడు), పి. ఎతిరాజులు (అధ్యక్షుడు), అరిగెల రాఘవయ్య (ఉపాధ్యక్షుడు), వై. కృష్ణమూర్తి (కార్యదర్శి), డి. ముక్కంటి, జి. వెంకటేశ్వర్లు (సహాయ కార్యదర్శులు), ఎ. యమ్. గోవిందస్వామి (కోశాధికారి) గార్లు.

పాఠ్య గ్రంథములు జాతీయం చేయుటవల్ల ప్రెస్ కార్మికులలో నిరుద్యోగము ప్రబలుతున్నందున, ఆ కార్యక్రమము నిలుపుదల చేయవలసినదిగాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయములోని ఉద్యోగముల విషయంలో రాష్ట్రవాసులకు ప్రాధాన్య మివ్వవలసిందిగాను, వేతనం ప్రెస్ కార్మికులకు అన్వయించచేయవలసినదిగాను, ముద్రణాలయములకు అవసరమైన కాగితము విరివిగా, న్యాయమైన ధరలకు లభించునట్లు విదేశముల నుండి కాగితం దిగుమతి వసతులు కలిగించవలసినదిగాను ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

"లారీలను మితిమీరిన వేగంతో నడపరాదు"

రాజమండ్రి, నవంబర్ 8—ఇచ్చట కాంగ్రెస్ భవనంలో పట్టణ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం శ్రీ మామిడి అప్పారావుగారి అధ్యక్షతను జరిగింది.

రాజమండ్రి పట్టణ పౌర సమస్యల పరిష్కారానికి తీవ్రకృషి చేస్తూ, కాంగ్రెసును పటిష్ఠం చేయుటకు శ్రీ మామిడి అప్పారావు (కన్వీనర్), శ్రీ క్రొవ్విడి లింగరాజు, శ్రీ కె.ఎల్. నరసింహారావు, శ్రీ పోలాటి అప్పారావు, శ్రీ రాయపూడి రామకృష్ణారావుగార్లతో ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు.

పిమ్మట క్రింది తీర్మానాలు ఆమోదించబడినవి.

శ్రీ పున్నవ లక్ష్మీనారాయణగారి మృతికి సంతాపం ప్రకటించి, ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

ఇటీవల గోదావరి నదిలో మునిగిపోయిన వెంకటరమణ లాంచి ప్రమాదమునకు కల కారణము లన్నింటిని గురించి సమగ్ర దర్యాప్తు జరిపించి, యిందుకు బాధ్యులైన అధికార, అనధికార్లపై తీవ్ర చర్యలు తీసుకొని చనిపోయినవారి కుటుంబాలకు తగిన నష్ట పరిహార మివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు.

ట్రాఫిక్ నిబంధనలను పూర్తిగా నిర్లక్ష్యం చేసి మితి మీరిన వేగంతో లారీలు నడపబడుతూండటం కారణంగా విషాదకర సంఘటనల పట్ల ఆందోళన వ్యక్తపరచారు. స్పీడ్ కంట్రోల్ చేసి, ట్రాఫిక్ రూల్సును కట్టుదిట్టంగా అమలు జరిపి తగిన అజమాయిషీ జరపవలసిందిగా జిల్లా పోలీస్ అధికార్లను కోరారు.

సత్తెనపల్లిలో శ్రీ పొట్టి శ్రీరాములు పఠన మందిర ప్రారంభోత్సవం

సత్తెనపల్లి, నవంబర్ 7— సత్తెనపల్లిలోని పార్కు రోడ్డులో శ్రీ మాదల వీరభద్రరావుగారి కృషి ఫలితంగా స్థాపింపబడిన శ్రీ పొట్టి శ్రీరాములుగారి పఠన మందిరానికి ప్రారంభోత్సవం జరుపబడింది. అనేకమంది పురప్రముఖులు, విద్యావేత్తలు, పౌరులు సభకు వచ్చారు. ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడిన బహిరంగ సభకు శ్రీ చతుర్వేదుల సీతారామశాస్త్రిగారు అధ్యక్షత వహించారు.

స్థానిక హైస్కూలు మాస్టర్ శ్రీ పరుచూరి ఆంజనేయాచార్యులుగారు తన ఉపన్యాసంలో మనదేశంలో వేదకాలంనుండి కూడ విజ్ఞానార్జన కొరకు ఎంతగానో కృషి జరగడమేగాక, ఆర్జించిన దానిని దేశదేశాలకు వ్యాపింపజేసి సర్వమానవ కళ్యాణానికి తోడ్పడటం ఆచారంగా వున్నదని సోదాహరణంగా చెప్పారు.

మన గ్రామం ప్రధాన కార్యాలయంగా వెలువడనున్న "శాంతి" వారపత్రిక ఆవిష్కరణ గూడా ఇవచే జరిపించడం ఎంతో భాగ్యంగా భావించుచున్నా నన్నారు. దాని ప్రధాన సంపాదకుడైన శ్రీ పి. యం. ఖాన్‌గారు యువకు డైనప్పటికి కృషి చేసి ఈ తొలి సంచికను శోభాయమానంగా పూరించగలిగాడు. తదుపరి గాంధీ ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పి.వి. రాజుగారు మానవుడు పుట్టిన దగ్గర నుండి వివిధ దశలకు చెందిన పరిణామాలను గురించి విజ్ఞాన సముపార్జన కొరకై చేసిన కృషిని గురించి ప్రసంగించారు.

'శాంతి' వారపత్రిక సంపాదకుడు ఏ ఆశయంతో పత్రిక స్థాపించినదీ తెలియజేశారు.

తూర్పు గోదావరి జిల్లా భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యాన ఆలమూరులో అక్టోబర్ 16 వ తేదీనుంచి 29 వ తేదీవరకు హార్డింజ్ బోర్డు హైస్కూల్లో శ్రీ ఏ. వి. సుబ్రహ్మణ్యంగారి నాయకత్వాన జరుపబడిన తాలూకా బాలుర శిక్షణ శిబిరంలో ప్రతిరోజూ ఉదయం ఏర్పాటైన శ్రమదానం జరిగింది

తెలుగునాడు

ప్రొద్దుటూరు

చేనేత పారిశ్రామిక సంఘాన్ని పునరుద్ధరించడానికి స్థానిక పారిశ్రామికులు శ్రీ కంభం చంనాయుడుగారి అధ్యక్షతన సమావేశమైనారు. చేనేత పారిశ్రామిక సంఘాన్ని పునరుద్ధరించడం మిక్కిలి అవసరమని పలువురు వక్తలు స్పష్టీకరించారు. సభ్యత్వాన్ని చేర్పించడానికి 15 మంది సభ్యులతో సంఘ నిబంధనావళిని రూపొందించి ఆర్గనైజింగ్ కమిటీ నొకదానిని ఎన్నుకొన్నారు. శ్రీ కంభం చెన్నాయుడుగారిని కన్వీనర్‌గా ఎన్నుకొన్నారు. మంగళగిరిలో జరుగనున్న చేనేత సదస్సులో పాల్గొనుటకు కూడా ఆమోదించారు. చీరెలు, ధోవతులు చేనేత పరిశ్రమకే కేటాయించాలని, నేత మిల్లులకు సరపరా ధరలకే నూలును చేనేత పరిశ్రమకు అందుబాటు కలిగించాలని, నూలు రంగుల ధరలు పెరగకుండా పారిశ్రామికుల కందుబాటులో నుంచాలని, ప్రభుత్వ అవసరాలకు చేనేత బట్టనే విధిగా వాడాలని, చేనేత బట్టలను విదేశాలకు విరివిగా ఎగుమతి చేయుటకు ఏర్పాటు గావించాలని సహకారేతర రంగములో నున్న చేనేత మగ్గ మునకు రు. 200 లను స్వల్ప వడ్డీపై దీర్ఘకాలము ఋణ మివ్వాలని పై తీర్మానాలను గావించారు.

మోరి

మోరి చేనేత పారిశ్రామిక సహకార సంఘాధ్యక్షుడుగా శ్రీ కుందెం సత్యనారాయణమూర్తిగారు మూడవసారి ఎన్నికయ్యారు. శ్రీయుతులు కటకం వెంకటరత్నం (ఉపాధ్యక్షుడు), బళ్ల వీర్రాజు, చింతపట్ల సుబ్రహ్మణ్యం, చింతా సూర్యప్రకాశరావు, చింతా వీరభద్రం, గాడి వెంకటరత్నంగార్లు నూతన సంవత్సర పాలక వర్గ సభ్యులుగా ఎన్నుకొనబడ్డారు.

నర్సాపురం

స్థానిక "సేవ సమితి" వారు నరసాపురం చైర్మన్ శ్రీ ఎర్రమిల్లి నారాయణమూర్తిగారి గౌరవార్థం అల్పాహార విందు చేశారు. సభకు శ్రీ బొళ్ల వీరరాఘవులుగారు అధ్యక్షత వహించారు. డాక్టర్ కోసూరి ఆదినారాయణగారు శ్రీ పెంటపాటి రెడ్డయ్యగారు మరి కొందరు మాట్లాడారు.

నిడదవోలు

ఇక్కడి శ్రీ అరవిందయోగి సాధన మందిర వార్షికోత్సవం గత వారంలో జరిగింది. మానవ ధర్మ సమాధ్యక్షులు శ్రీ స్వామి ఆనంద్‌గారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు మావ్రాప్రగడ శ్రీరాములు, విశల పురుషోత్తం, ఇవటూరి చెన్నమల్లి ఖార్జునరావుగార్లు ఆహ్వాన సంఘం తరఫున అతిథులకు స్వాగతం చెప్పారు. ఈ సందర్భంలో జరిగిన చర్చలలో అనేకమంది శ్రీ అరవింద భక్తులు పాల్గొన్నారు.

ఉంగుటూరు

ఉంగుటూరు గ్రామంలో శ్రీ మహాబలేశ్వర దంపుడు బియ్యం సహకార కుటీర సంఘానికి శ్రీ తల్లాప్రగడ నరసింహ శర్మగారు ప్రారంభోత్సవం చేశారు. గణపవరం బి. డి. ఒ. ఎ. కె. సింహాచలరాజుగారు దీనిని ఏర్పాటు చేశారు. పై సంఘమునకు దొంతంసెట్టి శ్రీరామమూర్తిగారు అధ్యక్షుడు. శ్రీ దోలారి సూరన్నగారు కార్యదర్శి.

రాజమహేంద్రవరం

స్థానిక గౌతమీ జీవకారుణ్యసంఘ సర్వసభ్య సమావేశం గత వారంలో సంఘాధ్యక్షులు డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగింది. సంఘ వ్యవస్థాపకులు శ్రీ కారుణ్యానంద స్వామిగారిచే ప్రార్థన కార్యక్రమం జరిపించబడిన తర్వాత డాక్టర్ నాగేశ్వరరావుగారు నిబంధనావళిలోని మార్పులను చదివారు. కార్యదర్శి శ్రీ కనకం అప్పలస్వామిగారు ప్రవేశపెట్టిన జమాఖర్చుల నివేదిక ఆమోదించబడిన పిమ్మట జరిగిన కార్యవర్గ ఎన్నికలో డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావుగా రధ్యక్షులుగను, శ్రీయుతులు, కంచర్ల గంగాధరం, యస్. ఆదినరాహంగార్లు ఉపాధ్యక్షులుగనూ, శ్రీ మండవల్లి అరవిందంగారు కార్యదర్శిగనూ, శ్రీయుతులు కనకం అప్పలస్వామి, ఈమని కృష్ణమూర్తిగార్లు సంయుక్త కార్యదర్శులుగనూ, శ్రీ కర్రి గంగరాజుగారు కోశాధికారిగనూ, శ్రీ కొత్త పేర్రాజుగారు సూపర్‌వైజర్‌గనూ ఎన్నుకొనబడ్డారు.

నెల్లూరు

శ్రీ సర్వోదయ జ్యోతి మండలి సర్వసభ్య సమావేశం గత శనివారం జరిగినపుడు, సంస్థ పేరును నెల్లూరు ఫైన్ ఆర్ట్స్ అకాడెమీగా మారుస్తూ తీర్మానించారు. వార్షిక కార్యక్రమం, జమా ఖర్చుల వివరాలను ఆమోదించిన పిమ్మట నూతన సంవత్సరానికి శ్రీ డబ్బ్యు. రామారావుగారిని అధ్యక్షులుగాను, శ్రీ యస్. పాండురంగారావుగారిని కార్యదర్శిగాను, శ్రీ ఎం. సేతుమాధవరావుగారిని కోశాధికారిగాను ఎన్నుకున్నారు.

కడవకుదురు

కడవకుదురు పంచాయతీ బోర్డువారు రైల్వే స్టేషన్ హద్దు మొదలుకొని గ్రామంలోకి $2\frac{1}{2}$ ఫర్లాంగులు కంకరరోడ్డు నిర్మించినారు. గ్రామంలో ఏడు మంచినీరు బావులు కూడా వేయించారు.

నర్సాపురం

నర్సాపురం ఆఫీసర్ల క్లబ్బులో గత వారంలో నర్సాపురం అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ ఎస్. కె. సింగ్‌గారు సమావేశం జరిపారు. నర్సాపురం ఆఫీసు క్లబ్ ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్‌కు ఒక నాటక కళా పరిషత్తు పోటీలు జనవరి 3 వ వారంలో జరుప నిశ్చయించారు. కార్యనిర్వహణకు ఒక కమిటీని పదిమంది సభ్యులతో ఏర్పాటు చేశారు. మొత్తంమీద నాటకముల లోను, నాటకంలోను గెలుపొందినవారికి నాలుగువేల రూపాయల కిమ్మత్తు కలిగిన బహుమతు లివ్వ నిర్ణయించారు. ఈ కమిటీకి అధ్యక్షులుగా శ్రీ ఎస్. కె. సింగుగారు, కార్యదర్శిగా డాక్టర్ పొన్నపల్లి సుబ్రహ్మణ్యంగారు, సహాయ కార్యదర్శిగా శ్రీ జి. కృష్ణమూర్తి, శ్రీ ఐ. పాండురంగారావుగార్లు ఎన్నుకోబడ్డారు.

బంటుమిల్లిలో వయోజన విద్యాకేంద్రం స్థాపన

బంటుమిల్లి, నవంబర్ 8— ఆంధ్రప్రదేశ్ వార్షికోత్సవ సందర్భంలో బంటుమిల్లి గ్రామం హరిజనవాడలో బంటుమిల్లి పంచాయతీ బోర్డు వైస్ ప్రెసిడెంట్ శ్రీ కొర్లా గోపాలరావుగారి అధ్యక్షతన వయోజన విద్య కేంద్ర ప్రారంభోత్సవం జరుపబడింది.

హరిజనవాడలోని యువకులు, పెద్దలు, స్త్రీలు సుమారు 60 మంది సభకు హాజరైనారు. శ్రీ పి. జోబ్‌గారు సభను ప్రారంభిస్తూ వయోజన విద్యా ప్రాముఖ్యం గురించి చెప్పారు.

వయోజన విద్య ఆవశ్యకతను గురించి హరిజనవాడలోని యువకులు, పూర్తిగా గ్రహించలేదన్నారు. బ్లాక్ కార్యకర్తలు, బహుళ ప్రచారం ద్వారా వయోజన విద్యావ్యాప్తికి కృషి చెయ్యాలని చెప్పారు.

శ్రీమతి ఎస్. పరిపూర్ణగారు వయోజనులకు నిర్ణయింపబడిన పాఠ్య ప్రణాళికను ఏ విధంగా అనుసరించ వలసినదీ తెలియజేశారు.

శ్రీ పి. బాలకోటయ్యగారు (బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్) వయోజనులు కేవలం, అక్షరాస్యులు కావడమే కాక, తమ జీవితాన్ని ప్రవర్తనను, మార్పు చెందుతున్న సంఘానికి అనుగుణంగా మార్చుకొంటూ ముందడుగు వేయడం కూడా నేర్చుకోవాలని చెప్పారు.

శ్రీ టి. ధనచంద్రరావుగారు వయోజనులు, విద్యతో పాటు, అప్పుడప్పుడు, వైజ్ఞానిక కార్యక్రమాలు జరపవచ్చునని, తెలిసినవారు ఇది తరులకు మన దేశచరిత్రను, కథలు రూపంలో చెప్పవచ్చునని, ఈ కేంద్రంలో వయోజనులు క్రొత్త విషయాలను, వింతలను, పరస్పరం తెలిసికొని తమ లోకజ్ఞానాన్ని అభివృద్ధి చేసికొనే అవకాశము ఎంతగానో ఉన్నదని చెప్పారు.

తరువాత శ్రీ ఆకునూరి రాజరత్నంగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

వద్దిముక్కల అగ్రహారంలో హరిజన దినోత్సవం

పామర్రు, నవంబర్ 6— పామర్రుకు 3 మైళ్ల దూరంలో వున్న వద్దిముక్కల అగ్రహారంలో అక్టోబర్ 30 వ తేదీన హరిజన దినోత్సవం శ్రీ యస్. గురునాథరావుగారి ఆధ్వర్యాన జరుపబడింది. రామమందిరం వద్దకు హరిజనులు, సవర్ణులు భజనలతోవచ్చి ఆలయ ప్రవేశం చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం బహిరంగ సభ జరుపబడింది.

హరిజనవాడలో శుభ్రంగా వుంచిన ఇద్దరికి బహుమతులు, 12 మంది హరిజన విద్యార్థులకు పలకలు, బలపాలు, పిల్ల తల్లులు, అరుగురికి తువ్వాలలు, సబ్బు బిళ్లలు శ్రీ గురునాథరావుగారు పంచిపెట్టారు.

"స్పుట్నిక్" పత్రిక ఆవిష్కరణోత్సవం

రాజమహేంద్రవరం, నవంబర్ 7—శ్రీ సరమాత్ముని చెంచురామయ్యగారి సంపాదకత్వాన ప్రారంభింపబడిన 'స్పుట్నిక్' పక్ష పత్రికను 1 వ తేదీన రామకృష్ణ మఠాధ్యక్షులు శ్రీ నిర్వికల్పానందస్వామిగారు ఆవిష్కరించారు. సభకు అధ్యక్షత వహించిన కెప్టెన్ వి. యస్. రాజు (యం. పి.) గారు మాట్లాడుతూ సత్యంమీద ఆధారపడినంత కాలం పత్రికలు నిలువగలవన్నారు. పత్రికను ఆశీర్వదిస్తూ శ్రీయుతులు టి. యల్. యస్. రెడ్డి, పెంకోజేటి సూర్యప్రకాశరావు, క్రొవ్విడి లింగరాజు, జి. యస్. కృష్ణ, మాదిరెడ్డి అప్పారావు, మందిరాల చంద్రశేఖరం, రెడ్డిప్రగడ సూర్యనారాయణ, పురాణపండ రామమూర్తి, దామెర్ల వెంకటరావుగార్లు ప్రసంగించారు.

వందన సమర్పణతో సభ ముగిసింది.

నృత్య, నాటకకళల పునరుద్ధరణ

హైదరాబాద్ సభలో విద్యామంత్రి ఉద్బోధ

హైదరాబాద్, నవంబర్ 6—ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు నిన్న రాత్రి ఇక్కడ ప్రసంగిస్తూ, నృత్య నాటక కళల పునరుద్ధరణ ప్రాధాన్యాన్ని వివరించారు.

తెలుగు సాహిత్యం, నృత్య, నాటకాది కళల అభివృద్ధికి కృషిచేసే సంస్థ అయిన "కళా నికేతన్"కు మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు ప్రారంభోత్సవం చేస్తూ, ఫిల్ములు ప్రచారంలోకి రావడంవల్ల నృత్య, నాటక కళలు అలక్ష్యం చేయబడిన వన్నారు.

కళల పునరుద్ధరణకు ప్రభుత్వం తగు సహాయం చేయగలదని, అయితే, కళల పునరుద్ధరణ బాధ్యత అంతిమంగా ప్రజలదేనని, నాట్య కళోద్ధరణలో నవ్యరీతులను అనుసరించాలని, ఈ సంస్థ అచిరకాలంలోనే వృద్ధిచెంది ఆంధ్రప్రదేశ్ రాజధానికి కీర్తి ప్రతిష్ఠలను సంపాదించగలదని ఆశిస్తున్నానని ఆయన తెలిపారు.

కార్యదర్శి శ్రీ పి. సూర్యనారాయణగారు నివేదికను సమర్పించారు. కళా నికేతన్ అధ్యక్షుడు శ్రీ బాబుల్‌రెడ్డిగారు హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో కళల పునరుద్ధరణకు ఈ సంస్థ కృషి చేయగలదని తెలిపారు.

శ్రీ ఎ. ధర్మారావు, శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి, డాక్టర్ బి. రామరాజుగార్లు ప్రసంగించారు. తర్వాత వినోద ప్రదర్శనాలతో ఉత్సవం సమాప్తమైంది.

న్యాయవాదుల విధులు

ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డిగారి వివరణ

హైదరాబాద్, నవంబర్ 9—ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డిగారు నిన్న సాయంకాలం ఇక్కడ లా అప్రెంటిస్‌లకు ఏర్పాటు చేయబడిన ఉపన్యాసాలను ప్రారంభిస్తూ, న్యాయవాది వృత్తిలో ప్రవేశించేవారి సంఖ్య అధికమవుతున్నదని, న్యాయవాదులలో నైరాశ్యాన్ని తొలగించడానికి కోర్టుల వ్యవహారాలు కొత్త రంగాలకు విస్తరించడం తోడ్పడగలదని విశ్వసిస్తున్నా నన్నారు.

న్యాయవాదులు ప్రజాసేవ చేయడానికి విశేషమైన అవకాశాలు కలవని, న్యాయ, స్వాతంత్ర్యాలను ఉన్నత ప్రమాణాలలో సంరక్షించడం వారి ధర్మమని, న్యాయ నిర్వహణశాఖ స్వాతంత్ర్యాన్ని సంరక్షించడానికి తోడ్పడాలని ఆయన పేర్కొన్నారు.

ప్రారంభంలో అడ్వకేట్—జనరల్, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు అయిన శ్రీ డి. నరసరాజుగారు ప్రధాన న్యాయమూర్తికి స్వాగతం చెప్పారు. శ్రీ శ్రీరాములుగారు వందన సమర్పణ చేశారు.

సహకారోద్యమం; మహిళల పాత్ర

హైదరాబాద్, నవంబర్ 5—దేశంలో సహకారోద్యమ వ్యాప్తికి మహిళలు నిర్వహించగల ప్రముఖ పాత్రను గురించి అఖిల భారత సహకార వారోత్సవం సందర్భంలో నేటి సాయంకాలం జరిగిన మహిళల—సహకారుల దినోత్సవంలో పాల్గొన్నవారు నొక్కి వక్కాణించారు. బేగం మెహదీ నవాజ్ జంగ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీమతి సుందరంగారు సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఎం. ఎల్. ఏ.) గారు ప్రజాస్వామ్య జీవిత విధానానికి సహకారోద్యమం చక్కగా సహాయపడగలదని సహకారంలో ప్రజలు సన్నిహితమై ఉమ్మడి శ్రేయస్సుకోసం కృషి చేసుకోవడానికి తోడ్పడగలదని చెప్పారు. సహకార వ్యవసాయంవల్ల రైతులకు లాభం కలుగుతుందన్నారు. శ్రీమతి శారద (ఎల్. బి. వి. ఎల్. కాలేజి) గారు ఆవిభక్త కుటుంబ వ్యవస్థలో సహకారోద్యమం మూల సూత్రము కలదని ఇది ఇండియాకు కొత్త కాదన్నారు. ఐయితే సహకారోద్యమాన్ని ఇతర దేశాలలోవలె కొత్త మార్గాలలో అభివృద్ధి చేసుకోవాలని కోరారు. బేగం మెహదీ నవాజ్ జంగ్ తన అధ్యక్షోపన్యాసంలో గ్రామీణులు పొదుపును ఆచరించాలని కోరారు.

సికింద్రాబాద్‌లో ఓపెన్‌ఎయిర్ థియేటర్

నిర్మాణ ప్రతిపాదనపై ప్రభుత్వం పరిశీలన

హైదరాబాద్, నవంబర్ 9—హైదరాబాద్‌లో ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను నిర్మించడానికి ఒక ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు నిన్న సాయంత్రం ఇక్కడ వెల్లడించారు.

సికిందరాబాద్‌లో "ఆదర్శ కళాసమితి"కి ఆర్థిక మంత్రి ప్రారంభోత్సవం జరుపుతూ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కార్యక్రమాలను అమలుపరచడంలో సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ప్రత్యేకంగా శ్రద్ధాసక్తులు వహించబడుతున్నవని అన్నారు.

కళలకు, సారస్వతానికి సేవచేయడానికి "ఆదర్శ కళాసమితి" ఉద్దేశించినందుకు మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ప్రశంసించారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన సికింద్రాబాద్ మేయర్ శ్రీ ఎ. నారాయణస్వామిగారు ప్రాచీన కాలంనుంచి ప్రజలను నైతికంగా ఉద్ధరించి, వారిని విజ్ఞానవంతులను చేయడానికి నాటకాలు ఎలా ఉపకరిస్తున్నదీ వివరించారు. సికిందరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నగరంలో ఒక ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను నిర్మించడానికి ఒక ప్రతిపాదనను తయారు చేసిందని ఆయన వెల్లడించారు.

అసెంబ్లీ సభ్యుడు శ్రీ కె. యస్. నారాయణగారు సభ ప్రారంభంలో మంత్రికి, అతిథులకు స్వాగతం చెబుతూ కళాసమితి లక్ష్యాలను వివరించారు. సంగీత కచేరీలను నిర్వహించడం, నాటకాలు ప్రదర్శింపడం, సాంస్కృతికోత్సవాలను నిర్వహించడం సమితి లక్ష్యమన్నారు. కళాకారులకు, రచయితలకు ఉపకరించగల విధంగా ఒక గ్రంథాలయాన్ని స్థాపించాలని కూడా సమితి ఆశిస్తున్నదన్నారు. సభానంతరం ప్రదర్శనం జరిగింది.

"మల్లారెడ్డి" నవల ఆవిష్కరణ

హైదరాబాద్ సభలో ప్రముఖుల ప్రశంసలు

హైదరాబాద్, నవంబర్ 6—ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు నిన్న రాత్రి ఇక్కడ "మల్లారెడ్డి" అను చారిత్రక నవల ఆవిష్కరణోత్సవం జరిపారు. ఈ ఉత్సవాన్ని ఆంధ్ర సారస్వత పరిషత్తువారు ఏర్పాటు చేశారు.

శ్రీ నోరి నరసింహ శాస్త్రిగారు ఈ నవలను రచించారు.

పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎస్. నరోత్తమరెడ్డి (ఎం. పి.) గారు తన ప్రసంగంలో ఆంధ్ర సారస్వత పరిషత్తు రాష్ట్రంలో, ప్రత్యేకించి వెనుకటి ఫ్యూడల్ వ్యవస్థలో కొన్ని దశాబ్దాలుగా అణచివేయబడిన తెలంగాణాలో తెలుగు సాహిత్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని, తెలంగాణాలో తెలుగు భాషా సాహిత్యాల పునరుజ్జీవన ఉద్యమం సమృద్ధి కోత్సాహంతో కొనసాగింపబడుతున్నదని ప్రకటించడానికి సంతోషిస్తున్నానని తెలిపారు.

ఉత్తమ గ్రంథాన్ని రచించినందుకు శ్రీ నరసింహ శాస్త్రిగారిని శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు అభినందించారు.

పురాతత్వ పరిశోధన శాఖ డైరెక్టర్ డాక్టర్ పి. శ్రీనివాసాచారిగారు ఈ చారిత్రక నవల విశిష్టతను వివరించారు.

క్షయ రోగుల పునరావాసానికి కృషి

వైద్యశాఖ డైరెక్టర్ వివరణ

హైదరాబాద్, నవంబర్ 8—వైద్యశాఖ డైరెక్టర్ మేజర్ కె. ఎస్. రావుగారు నిన్న మాట్లాడుతూ, క్షయ రోగులకు పునరావాస కేంద్రాలను ప్రారంభించవలసిన అవసరాన్ని వివరించారు.

క్షయ రోగులు ఆరోగ్యంగా, సాంఘికంగా ఉన్నత స్థితిలోకి రావడానికి తగు సౌకర్యాలను కల్పించడం అవసరమని ఆయన అన్నారు.

భారత క్షయ నివారణ సంఘంవారు ఏర్పాటు చేసిన ఉద్యమ తరగతులను మేజర్ రావుగారు ప్రారంభోత్సవం చేస్తూ, హైదరాబాద్‌లో త్వరలోనే క్షయ రోగులకు పునరావాస కేంద్రం ప్రారంభింపబడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

గత 30 సంవత్సరాలుగా క్షయ చికిత్సకు అనుసరిస్తున్న పద్ధతులలో వచ్చిన మార్పులను గురించి ప్రస్తావిస్తూ, ఆరోగ్య సూత్రాలు, వైద్య విద్యా వంటి సాధారణ సద్గుణాలను అనుసరించాలని ఆయన సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌లో క్షయ చికిత్సకుగల సౌకర్యాలను గురించి పేర్కొంటూ, ప్రతి జిల్లా ప్రధాన కేంద్రంలోను ఒక క్షయ వైద్యశాల పని చేస్తున్నదని క్షయ వ్యాధి నివారణకు అవసరమైన పక్షంలో వచ్చే ప్రణాళికల కింద అన్ని తాలూకా ప్రధాన కేంద్రాలలో క్షయ వైద్యశాలలు ప్రారంభింపబడగలవని ఆయన తెలిపారు.

క్షయ రోగుల పునరావాసం కూడా ప్రధానమైన విషయమని ఆయన అన్నారు.

ప్రారంభంలో హైదరాబాద్ క్షయ నివారణ సంఘం గౌరవ కార్యదర్శి డాక్టర్ ఎం. కె. పండిట్ స్వాగతం చెప్పారు. క్షయ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కన్వాల్ చాందర్ వందన సమర్పణ చేశారు.

ఆదర్శగ్రామంగా పోచంపల్లి అభివృద్ధి

అధికారుల పరిశీలన

హైదరాబాద్, నవంబర్ 6—డిప్యూటీ డెవలప్‌మెంట్ కమీషనర్ శ్రీ ఇ. వి. రామారెడ్డిగారు నిన్న నల్లగొండజిల్లా భువనగిరి పంచాయతీ సమితి బ్లాకులో గల పోచంపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఆ గ్రామ ప్రజల తక్షణ అవసరాలను గురించి, వాటిని చేకూర్చడానికి గల అవకాశాల గురించి, అభివృద్ధి కార్యక్రమాలు గురించి ఆయన పరిశీలించారు.

పోచంపల్లి గ్రామమే ఆచార్య వినోబాభావే భూదానోద్యమానికి జన్మస్థానం.

జిల్లా కలెక్టర్ శ్రీ శ్రవణకుమార్, జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ గణేశ్‌సింగ్, భూదాన సమితి కార్యకర్త శ్రీ కేశవరావుగార్లుకూడా పోచంపల్లి గ్రామాన్ని సందర్శించారు.

భూదానంగా లభించిన భూములను సాగులోకి తీసుకురావడానికి ఒక ఇరిగేషన్ బావిని నిర్మించడానికి, ఒక ఆయిల్ ఇంజన్ కొనడానికి 2,000 రూపాయల సొమ్మును అప్పుగా యివ్వాలని గ్రామస్థులు కోరినారట. రవిరాల ఏగువ కాల్వ నిర్మించాలని, అలీనగర్ ఆనకట్టకు మరమ్మత్తులు జరపాలని కోరబడింది. ఈ స్కీముల ఫలితంగా అదనంగా 500 ఎకరాల భూమి సాగులోకి తీసుకుని రాబడగలదు.

సహకార వ్యవసాయ సంఘాన్ని ఏర్పాటు చేసుకోవలసిందిగా హరిజనులకు అధికారులు సలహా యిచ్చారు.

కోడిగ్రుడ్లను అమ్మకంపన్నునుంచి మినహాయించాలని ఎర్నాకులం వాణిజ్యమండలి శనివారం నాడు కోరింది.

గోదావరి లంక గ్రామాలలో పంటల నష్టం

ఓడ్రేవు, నవంబర్ 6— సెప్టెంబర్ మొదటి వారంలో సంభవించిన గోదావరి వరదల వల్ల లంక భూములలోని మొక్కజొన్న, కొర్ర, పెసర మొదలగు పంటలు పూర్తిగా నాశనమై రైతులకు తీరని నష్టాలు కలుగజేసినవి. చాలా ప్రదేశములలో సారవంతమైన భూములు యిసుక తిన్నెలు వేసి కప్పబడి భూములను నిస్సారంచేసి, సాగు చేయుటకు పనికిరాకుండాచేసినది.

వరదలు తగ్గినప్పటి నుంచి విపరీతమైన వర్షములు కురియుట వలన వరదలు తరువాత నాటిన జొన్న, మిర్చి, చోడి ఉలవ మొదలగు పంటలు కూడా పూర్తిగా దెబ్బ తిన్నవి. ఈ పంటల వలన రైతులు పెట్టుబడి పెట్టిన సొమ్ము కూడా వచ్చే అవకాశము లేదు. కిస్తీలు సమీపిస్తున్నవి. ఈ పరిస్థితులలో ప్రభుత్వానికి చెల్లించవలసిన కిస్తీలు చెల్లించే అవకాశము రైతులకు లేదు. ఈ పంటలను పరిశీలన చేయించి రైతులు చెల్లించవలసిన కిస్తీలకు తగు రిమిషన్ యిప్పించగలందులకు రెమిషన్ ఆర్డర్లు మంజూరు అయ్యేవరకు కిస్తీ వసూలు ఆపు చేయగలందులకు ప్రభుత్వమువారిని నరసాపురం తాలూకా లంకరైతులు కోరుతున్నారు.

తెనాలి తాలూకా హయ్యర్ సెకండరీ స్కూలు క్రీడోత్సవాలు

తెనాలి, నవంబర్ 5— తెనాలి తాలూకా హయ్యర్ సెకండరీ స్కూలు వార్షిక క్రీడోత్సవాలు యిటీవలజరిగినవి. శ్రీ బి. బి. వి. సుబ్బరాయశాస్త్రి (ప్రధానోపాధ్యాయులు) గారు స్వాగతోపన్యాసం చేశారు.

శ్రీ పి. నాగభూషణం నాయుడు (మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్) గారు మార్చి పాస్టులో వందనం స్వీకరించారు. శ్రీ కె. సి. పాల్ (సబార్డినేటు జడ్జి) గారు తెనాలిగారి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీమతి డి. బాలసుందరం (బాలికా పాఠశాల ఇన్‌స్పెక్ట్రెస్) గారు బహుమతులు పంచిపెట్టారు.

దాదాపు 450 మంది బాలురు, 80 మంది బాలికలు ఉత్సవములో పాల్గొన్నారు. శ్రీ వేమూరి కృష్ణమూర్తి (ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్) గారు వారి రిపోర్టులో ఆరు ఛాంపియన్ షిప్పు కప్పులు బహుమతులు యిచ్చిన శ్రీ కె. ఎస్. కృష్ణమూర్తి (హైస్కూలు కార్యదర్శి) గారికి జూనియర్ ఛాంపియన్‌షిప్ రోలింగ్ కప్పు యిచ్చిన శ్రీ రెడ్డిబత్తుల రామిరెడ్డి (బాల కళా పరిషత్తు కార్యదర్శి) గార్లకు కృతజ్ఞతా పూర్వక వందనములు తెలిపారు.

హయ్యర్ ఫారముల ఛాంపియన్‌షిప్ శ్రీ వి. శ్రీమన్నారాయణ (6 వ ఫారం)కు, లోయర్ ఫారముల ఛాంపియన్‌షిప్ శ్రీ కె. వసంతరావుకు ఇవ్వబడినవి. ఇంటర్‌మీడియట్ ఛాంపియన్‌షిప్ హయ్యర్ ఫారములలో శ్రీ వై. సాంబశివరావుకు, లోయర్ ఫారముల ఛాంపియన్‌షిప్ శ్రీ యస్. బుల్లెయ్యకు యివ్వబడినవి. కుమారి వి. వెంకాయమ్మ, కుమారి జి. కమలా దేవిగార్లకు ఛాంపియన్‌షిప్పులు యివ్వబడినవి.

శ్రీ పి. రామకృష్ణమూర్తి (ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు) వందన సమర్పణ గావించారు.

రీజినల్ కమిటీ సమావేశం

హైదరాబాద్, నవంబర్ 9—ఆంధ్రప్రదేశ్ రీజినల్ కమిటీ సమావేశం నవంబర్ 19 వ తేదీ ఉదయం 9 గంటలకు లెజిస్లేచర్ భవనంలోని అసెంబ్లీ హాలులో జరుగుతుంది.

కళ్ళికోటలో కేరళ విద్యార్థి ఫెడరేషన్ తృతీయ వార్షిక సమావేశం ఆదివారంనాడు ప్రారంభమైంది. ఈ సమావేశం మూడు రోజులపాటు జరుగుతుంది.

ఆరోగ్యమునందు ప్రీతిగలవారు, ఎల్లప్పుడూ
లైఫ్‌బాయ్‌తో స్నానముచేయుదురు

గృహమందు నివసించియుండే వారందరూ, పిల్లలుగాని, పెద్దవారుగాని మనోల్లాసంగా వుండునదే నిజంగా ఆనందయుతమైన గృహము.
ఆరోగ్యవంతులనుండియే మనోల్లాసము వెలువడును. ఎటులైనా, మురికి ఆరోగ్యానికి విడువని ప్రమాదము. మనమెంత జాగ్రత్తగానున్నప్పటికీ మురికినుండి తప్పించుకోలేము - మురికిలో వ్యాధికారక క్రిములుండును. లైఫ్‌బాయ్ సబ్బు మురికియందలి ఆ క్రిములను కడిగివేసి మీ ఆరోగ్యమును కాపాడును.
ప్రతిరోజూ లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానముచేసి మురికిలోని క్రిములబారి నుండి మీ ఆరోగ్యమును కాపాడుకోండి. అది మిమ్ములను ఎంతో హాయిగానుంచును!



L. 273-X
ఇండియాలోని హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారిచె తయారు చేయబడినది.

సంగ్రహ ప్రకటనలు

ఉద్యోగము

[illegible] Manager, Shri Mahatma Naga Baba Ayurvedashram P.O. CHITRAKOT, U.P.

కావలెను

[illegible]

టెండరు నోటీసు

[illegible]

TENDER NO HAL/PROV 345-58.

1959-[illegible] 28—11—58 [illegible] 10 [illegible] రు. 17.50 [illegible]

నోటీసు

[illegible] 1956 కంపెనీస్ ఆక్ట్ 412 సెక్షన్ ప్రకారం నోటీసు

[illegible] రు. 20 —నుండి రు. 50 — [illegible] 310 [illegible]

27—8—58 [illegible] నం. 91 [illegible]

అందువల్ల సెక్షన్ 412 [illegible]

(డైరెక్టర్ల బోర్డు వారి ఆనుమతిపై)
పి. వెంకయ్య చెట్టి, డైరెక్టర్—ఇన్—ఛార్జి,
పుత్తూరు, 7—11—58.

క్రీడాలోకం

ఆంధ్ర కబడి పోటీల ప్రారంభం

[illegible] నవంబర్ 10—[illegible] 16 [illegible]

బరోడా-వెస్టు ఇండిస్ క్రికెట్ పోటీ

బరోడా, నవంబర్ 11—[illegible] 239 [illegible] 36 [illegible] 133 [illegible]

హోలార్ స్టార్స్ తిరిగి విజయం

[illegible] నవంబర్ 10—[illegible] 2—0 [illegible]

తిరుపతిలో బాస్కెట్ బాల్ పోటీ

అనంతపురం జట్టు విజయం

తిరుపతి, నవంబర్ 6—[illegible] 41—31 [illegible]

'పేయన్ టాల్ బ్రోస్'

Payen Talbros
Guaranteed Gaskets

[illegible]

కృష్ణా కమర్షియల్ కార్పొరేషన్ (రిజిష్టర్డు)
గోపాలరెడ్డి రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2.

మీ ఖరీదైన దుస్తులకు
—తాతావారి
501 స్పెషల్ సబ్బు మంచిది!



మీ ఖరీదైన దుస్తులను ఉతుకుకొనుటకు, హానికరమైన పదార్థములు చేరని శుద్ధమైన తాతావారి 501 స్పెషల్ సబ్బు దివ్యమైనది. దీనిలో ఉతుకుకొంటే దుస్తులు క్రొత్త నాటివలెనే చాల కాలము ఉంటాయి!

టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

TO. 5361

[illegible] ఆగష్టు 20 వ తేదీన [illegible]

రాష్ట్రప్రభుత్వాలద్వారా ఆహార ధాన్యాలలో టోకు వ్యాపారం

—జాతీయ అభివృద్ధి మండలి నిర్ణయం

[illegible] నవంబర్ 9—ఆహార ధాన్యాలలో టోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించాలని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కూడిన జాతీయాభివృద్ధి మండలివారు నిర్ణయించినట్లు నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

[illegible] 4,000 [illegible]

సహకార సంఘాలు

[illegible] 90 [illegible] 150 [illegible]

మద్రాసు ఆహారమంత్రి వివరణ

మద్రాసు, నవంబర్ 9—[illegible]

సహకారోద్యమం అభివృద్ధి

మండలివారి నిర్ణయాలు

[illegible]

ప్రజాశక్తినకు పన్నెండు [illegible]

150 కోట్లుగా [illegible]

[illegible] 450 [illegible] 455 [illegible] 230 [illegible] 220 [illegible] 225 [illegible]

ఆఫ్ఘనిస్తాన్ వాణిజ్య మంత్రి

[illegible]

[illegible] నవంబర్ 10—[illegible] "1958" [illegible]

ఉద్యోగుల ప్రమోషన్లు

—రాష్ట్ర ప్రభుత్వానికి ఢిల్లీ సూచనలు

[illegible] నవంబర్ 9—[illegible] 2.1 [illegible]

మార్కెట్ ధరలు

[illegible] నవంబర్ 11—

[illegible]	[illegible]	[illegible]
[illegible]	1 3	[illegible]
[illegible]	111	0 6
[illegible] 100 [illegible]	100	8 6
[illegible] 1	[illegible]	1 0

వేరుసెనగ [illegible]

1531 [illegible]
[illegible] 25/-
5% [illegible] 332.00
ఆముదం 500 [illegible] 330.00
కొబ్బరినూనె 37½ [illegible]
[illegible] 40.00
[illegible] 39.50

న్యూయార్కు [illegible] (డిసెంబర్)
[illegible] నవంబర్ 10
[illegible]
[illegible] 30.[illegible]

1958 నవంబర్ 12, బుధవారం
విలంబినామ సంవత్సర
కార్తీక శుద్ధ [illegible]
[illegible] 8 31 [illegible]
[illegible] 13 [illegible]
[illegible] 10 31 [illegible]

సింధు నదీ సమస్య

పాక్ [illegible]

ఇండియా [illegible]

[illegible] నవంబర్ 8—[illegible]

చికాకుగా ఉన్న మీ పాపకు
బోసినవ్వు వచ్చేలా చేయుటకు
మేనర్స్
గ్రైప్ మిక్చర్ యివ్వండి

మందు దుకాణంలో శ్రేష్టమైన యీ చిహ్నం చూడండి ఇది మేనర్స్ ఉత్పత్తి

GEOFFREY MANNERS & CO. PRIVATE LTD
BOMBAY • DELHI • CALCUTTA • MADRAS

1958-59 లో మీ అదృష్టము

[illegible] రు. 1—4—0 [illegible] 12 [illegible] (ఎం-13) [illegible]

Pt. DEV DUTT SHASTRI,
RAJ JYOTISHI, (M-13), Jullundur City.

పాపం, వానికి తగినంత పోషణ లభించుటలేదు!

[illegible] 'సంపూర్ణ ఆహారము' [illegible]

వనస్పతి—శుద్ధమైన బొమైన [illegible]

[illegible] విటమిను 'ఏ' 700 ఇంటర్ నేషనల్ యూనిట్ల పరిమాణములో చేర్చబడినది, [illegible]

వనస్పతి
[illegible]

ఈ ప్రసిద్ధిగాంచిన కంపెనీలలో ఒక కంపెనీ తయారుచేసిన వనస్పతినే కావాలని అడగండి:

[illegible]

వనస్పతి మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 256
4 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: గురువారం
13-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

808219

అమెరికా ప్రభుత్వానికి హోప్ వజ్రం

న్యూయార్క్, నవంబర్ 11—ప్రపంచ ప్రసిద్ధమైన హోప్ వజ్రాన్ని ఒక పౌరుడు అమెరికా ప్రభుత్వానికి అప్పగించాడు. 44½ కారట్లు గలిగిన ఈ ముదురు నీలపురంగు రత్నాన్ని ఇటీవలనే న్యూయార్క్ నగల వర్తకుడు హరీ విన్‌స్టన్ కొన్నాడు. దీని పుట్టుక గురించి తెలియదు. ఆయన దీనిని వాషింగ్టన్‌లోని స్మిత్సోనియన్ సంస్థకు పంపుతాడు. అయితే ఫ్రెంచి రాణి మేరీ అంటొనెట్, ఫ్రెంచి రాజులు 14 వ 16 వ లూయీలు, టర్కీ సుల్తాన్ అబ్దుల్ హమీద్, రష్యన్ రాణి కాథరిన్ గ్రేట్ వీరివద్ద ఒకప్పుడిది ఉన్నట్లు చరిత్ర చెబుతున్నది.

దేవాదాయ, ధర్మాదాయాలకు ప్రభుత్వంచే సమగ్రమైన కొత్త బిల్లు

తెలంగాణాకు కూడా అది వర్తించగలదని మంత్రి శ్రీ అసనాని భగవంతరావు ప్రకటన

దేవాలయాలను సొంత ఆస్తులుగా భావించి, అనుభవించ వీల్లేదని సంకల్పం

హైదరాబాదు నవంబర్ 12— తెలంగాణాలోని అన్ని దేవాలయాలకు, ధర్మసంస్థలకు కూడా వర్తించగలిగే విధంగా, ఆంధ్రప్రదేశ్ మొత్తానికి వర్తించగల సమగ్రమైన దేవాదాయం, ధర్మాదాయం బిల్లు ప్రస్తుతం సిద్ధం చేయబడుతున్నది.

ధర్మాదాయాల శాఖ మంత్రి శ్రీ అసనాని భగవంతరావుగారు, నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు.

దేవాలయాల యజమానులు, పూజార్లు దేవాలయాలను తమ సొంత ఆస్తులుగా పరిగణించి, అనుభవించడాన్ని నివారించడానికిగాను ఈ బిల్లును ఉద్దేశిస్తున్నామని ఆయన చెప్పారు.

దీనికి ప్రస్తుతం ఆంధ్రలో ఆయన ఒక చట్టం అమలులో వుంది. తెలంగాణాలో చట్టం అంటూ లేదు. కాని దేవాలయాల నిర్వహణ నిబంధనలు మాత్రమే వున్నాయి. వీని స్థానే ఇప్పుడు సమగ్రమైన శాసనాన్ని చేయవలసి వున్నారు.

అస్సాం సరిహద్దులో పాక్ కాల్పులు

షిల్లాంగ్ సమాచారం

షిల్లాంగ్, నవంబర్ 11— ఖాసీ—జయంతియా కొండల జిల్లాలోని బాగాలి ప్రాంతంలో పాకిస్తానీ సాయుధ దళాలు అకారణంగా కాల్పులు సాగించి, ఇండో—పాక్ యుద్ధవిరమణ ఒడంబడికను ఉల్లంఘించాయని నేడిక్కడ అధికార రీత్యా తెలుపబడింది.

అస్సాం ప్రభుత్వం ఈ కాల్పులకు నిరసన తెలుపుతూ పాకిస్తాన్ అధికారులకు ఉత్తరం వ్రాసింది.

సరిహద్దులోని కొన్ని ప్రాంతాలలో పెద్ద ఎత్తున సైనిక దళాలు సమీకరించబడుతున్నాయని, పాకిస్తానీ సైనికుల జోక్యంవల్ల, బెదిరింపులవల్ల ఇండో—పాక్ సరిహద్దు వ్యాపారం పూర్తిగా ఆగిపోయినట్లు సరిహద్దులోని ఆదిమ జాతివారు తెలుపుతున్నారు.

న్యూఢిల్లీ, నవంబరు 10—స్వీడెన్ రాజు గస్టావ్ జయంతి సందర్భాన రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆయనకు క్రింది అభినందన సందేశం పంపారు:

"ఇండియా ప్రభుత్వము, ప్రజల తరఫున, నా తరఫున, మీకు మీద్వారా స్వీడెన్ ప్రభుత్వానికీ, ప్రజలకూ మా హార్దికమైన అభినందనలను అందజేయ గోరుతున్నాను. మీకు దీర్ఘాయురారోగ్యాలు కల్గాలని, స్వీడెన్ ప్రజలు శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నాను."

సవుదీ అరేబియా రాజుకు రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, నవంబర్ 11— సవుదీ అరేబియా జాతీయ దినోత్సవ సందర్భాన సవుదీ అరేబియా రాజుకు రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ క్రింది అభినందన సందేశం పంపారు.

"సవుదీ అరేబియా జాతీయ దినోత్సవ శుభ సందర్భాన, మీ దేశం యితోధిక అభ్యుదయ సౌభాగ్యాలను సాధించాలనీ మీకు ఆరోగ్యైశ్వర్యాలు కల్గాలనీ, ఆకాంక్షిస్తూ, ఇండియా ప్రభుత్వమూ, ప్రజలూ, నేనూ మీకు మా హృదయపూర్వకమైన అభినందనలను అందజేస్తున్నాను."

ఘనా ప్రధాని హత్యకు కుట్ర

43 మంది అరెస్టు

అక్రా, నవంబర్ 10—ఘనా ప్రధాని డాక్టర్ క్వామె క్రూమా, మరి ఇద్దరు మంత్రులను హత్య చెయ్యడానికి జరిగిన కుట్రలో పాల్గొన్నారని ఆరోపణపై 43 మందిని వెంటనే అరెస్టు చెయ్యడానికి ఘనా ప్రభుత్వం నేటి రాత్రి ఉత్తరువులు జారీచేసింది.

పశ్చిమ పాక్‌లో నీటి వనరుల అభివృద్ధి

700 కోట్ల వ్యయంతో పథకం

లాహోర్, నవంబర్ 12—భారత ప్రభుత్వం పశ్చిమ పాకిస్తాన్‌కు నీటి సరఫరా చేసే గడువును 1962 వరకు నిర్ణయించింది గనుక, అర్వాత, పాకిస్తాన్ భారత దేశంపై ఆధారపడకుండా ఉండడం కోసం లింకు కాలువల నిర్మాణానికి పాక్ ప్రభుత్వం చురుకుగా పూనుకుంటున్నదని అధికార వర్గాలనుంచి తెలుస్తున్నది.

కొత్త నీటి వనరులు ఎలా కనుక్కోవాలి, లింకు కాలువలు ఎలా తవ్వాలనే విషయమై నిరుడు స్థాపించబడిన పశ్చిమ పాకిస్తాన్ జల, విద్యుచ్ఛక్తి అభివృద్ధి సంస్థ ప్రధానంగా కృషి చేస్తున్నదని అధికార వర్గాలవారు తెలుపుతున్నారు. పథకానికి దాదాపు 700 కోట్ల రూపాయల పెట్టుబడి వుండగలదని, దీనిలో దాదాపు 300 కోట్ల రూపాయలు లింకు కాలువల నిర్మాణానికి ఖర్చు పెట్టబడుతుందని తెలుస్తున్నది.

ఈ సంస్థ వెంటనే పూనుకొనే మరొక కార్యక్రమం—గొట్టపు బావులను తవ్వి సాధ్యమైనంత హెచ్చు భూమిని సాగుకు తేవడం.

పశ్చిమ పాకిస్తాన్‌లో కొత్త నీటి వనరుల కోసం కచ్చితమైన కార్యక్రమాన్ని రూపొందించవలసి వుంది. కాని, మంగళాడాం, గుడ్డు బారేజి, వార్సాక్ ప్రాజెక్టు వంటి పెద్ద ప్రాజెక్టుల అమలుకు పూనుకోబడుతుందని తెలుస్తున్నది.

లైబీరియన్ నౌకకై అన్వేషణ విరమణ

లంక నౌక "విజయ" కొలంబోకు తిరిగి పయనం

కొలంబో, నవంబర్ 12— లైబీరియన్ పెట్రోల్ రవాణానౌక 'క్లో'తో హఠాత్తుగా [illegible] జరిగిందని రేడియోలో వార్తలు రావడంతో ఆ వార్తల నిజానిజాలను తెలుసుకొనడానికి హిందూ మహాసముద్రాన్ని విస్తృతంగా మధ్యాహ్నం నుంచి గాలించవలసిందట లంకరాయల్ నౌకాదళానికి చెందిన 'విజయ' నౌక నేడు తన అన్వేషణ ప్రయత్నాలను విరమించుకొని కొలంబో రేవుకు నేటి మధ్యాహ్నం తిరిగి వస్తున్నది.

ఈ నౌకకు సాయపడిన 'కాటియా' అనే నౌక నేటి ఉదయమే తిరిగి వచ్చింది.

పశ్చిమ సింధుశాఖ నుంచి మెల్‌బోర్న్ వెడుతున్న ఈ నౌక కోసం ఇండియన్ నౌకలు అన్వేషణ కొనసాగించవచ్చునని, ఆ నౌక ఇండియా సముద్ర జలాలలో ప్రవేశించి వుండవచ్చునని లంక నౌకా శాఖాధికారులు తలపోస్తున్నారు.

ఇదే సమయంలో ఇండియా పశ్చిమ కోస్తాలోని కార్వార్ రేడియో స్టేషన్‌కు అందిన ఒక వార్తలో 'క్లో' నౌకాధికారి 'మా రేడియో ఆపరేటర్ అస్వస్థంగా వున్నందువల్లనే ఈ నిరుద్ధ వార్తలు వ్యాపించినవి. మీకు తిరిగి తెలియ చేస్తాను' అని అన్నాడు.

ఈ లైబీరియన్ నౌక యిప్పుడు బొంబాయికి వెళుతున్నది.

పశ్చిమ పాకిస్తాన్‌లోని మాంట్‌గోమరిలో వున్న బిర్లాల కంపెనీ సెట్లజ్ కాటన్ మిల్స్ జనరల్ మానేజర్‌ను ఆదాయం పన్ను ఎగవేత నేరంపై సైనిక శాసనం క్రింద అధికారులు అరెస్టు చేశారు.

ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ ఇటీవల లండన్ వెళ్ళినప్పుడు విమానాశ్రయంలో ఇండియా రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ స్వాగతం చెప్పారు

కయిరోపై భద్రతా సంఘానికి జోర్డాన్ ఫిర్యాదుచేసే తలంపు

—హుస్సేన్ పన్నాగంపై కయిరో విమర్శ

అమ్మాన్, నవంబర్ 11— హుస్సేన్ రాజు విమానంపై సిరియా "దాడి" గురించి జోర్డాన్ భద్రతా సంఘానికి ఫిర్యాదు చేస్తున్నదనీ, తమ ఫిర్యాదుపై స్వయంగా శ్రద్ధ తీసుకొని సత్వరమే చర్య తీసుకోవలసిందని సమితి సెక్రటరీ-జనరల్ శ్రీ హామర్ షెల్డ్‌ను జోర్డాన్ కోరుతుందని నేడు పార్లమెంటులో ప్రధాని శ్రీ సమీర్ రిఫాయ్ ప్రకటించాడు.

సిరియా చర్య తీవ్రమైనదిగా పరిగణించబడదనీ, జోర్డాన్ ప్రతిష్ఠను, ప్రయోజనాలను, ముఖ్యమైన రహదారులను ప్రభుత్వం కాపాడుకొనడం అత్యవసరమని కూడా ప్రధాని అన్నాడు.

పార్లమెంటు అత్యవసర సమావేశంలో శ్రీ రిఫాయ్ ప్రసంగిస్తున్న సమయంలో జోర్డాన్ ఆనందోత్సాహతరంగాలలో ఓలలాడింది. హుస్సేన్ రాజుకు ప్రాణాపాయం తప్పినందుకు ప్రజలు, పోలీసులు సంయుక్తంగా సంతోషంలో [illegible] వీధులలోనే నృత్యాలు చేశారు.

రాజధానిలో ప్రజలు గుంపులు గుంపులుగా చేరారు. వారితో పోలీసులు కూడా చేరి వీధులలో నాట్యం చేశారు.

క్రిందటి ఏప్రిల్ నుంచి "మార్షల్ లా" అమలులో వున్నప్పటికీ ప్రదర్శకులు ఆ విషయమే మరచిపోయారు. హుస్సేన్ రాజే సర్వసేనాని కూడా. ఆయనకు అపాయం తప్పిపోవడంతో సైనికులు కూడా సంతోష సంరంభాలతో మునిగిపోయారు. వందలాది [illegible] సైనికులు అనేక ట్రక్కులలో రాజధాని చేరారు.

ప్రదర్శకులు ఆకాశంలోకి పిస్టల్స్, రైఫిల్స్, తుపాకులు ఆనందంతో ప్రేల్చేసరికి యుద్ధ వాతావరణం [illegible]. రంగురంగుల దీపాలతో భవనాలు అలంకరించబడినవి కూడా.

చీకటి పడేసరికి సాయుధులైన పోలీసులు [illegible] ఏ అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకొనబడినవి.

హుస్సేన్ రాజు సురక్షితంగా తిరిగి రావడం వ్యక్తిగతంగా ఆయనకు ఘనవిజయంగా చాలా మంది భావిస్తున్నారు.

హుస్సేన్ [illegible] విమానం చిక్కులలో చిక్కుకొన్నట్లు [illegible] జోర్డానియన్ సైనికులు రాజు ప్రాసాదానికి వెళ్ళి రాజు క్షేమంగా తిరిగి రాకపోతే శిక్షించగలమని రాజ [illegible] ప్రభుత్వాన్ని బెదిరించినారట.

అమ్మాన్‌కు హంటర్ జెట్‌ఫైటర్ విమానాల రాక

బ్రిటన్‌లో తయారైన రెండు హంటర్ జెట్ విమానాలు శబ్దానికి మించిన వేగంతో అమ్మాన్ చేరినవి.

అమెరికా సైనిక సహాయ కార్యక్రమం క్రింద జోర్డాన్‌కు చేరవలసిన 12 విమానాలలో ఇవి మొదటివి. స్పెయిన్ నుంచి ఇవి చేరినవి.

సిరియా హుస్సేన్ రాజు విమానానికి [illegible] వింగ్ కమాండర్ జాయిక్ డాగ్లటీష్ నేడొక ప్రకటన చేస్తూ సిరియన్ జెట్ విమానాలు తమ విమానంపైకి విసురుగా వచ్చినవని, కాల్పులు జరిపే ఉద్దేశంతోనే అవి వచ్చినవనడానికి తన కెట్టి సందేహం లేదని చెప్పారు. హుస్సేన్ రాజు విమానం, తప్పించుకొనే సమాధానం [illegible] దాదాపు 20 నిమిషాలు కాలయాపన చేసిందంటూ సిరియా విమానాలు అపుకు తోడుగా వచ్చినవనడం మిక్కిలి హాస్యాస్పదమని వ్యాఖ్యానించాడు.

హుస్సేన్ రాజు విమాన సంఘటన గురించి ప్రధాని రిఫాయ్ నేడు పార్లమెంటు అత్యవసర సమావేశంలో ఒక ప్రకటన చేస్తూ, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ చర్య మిత్రరాజ్య సమితి [illegible], అరబ్ లీగ్ ప్రణాళికకు విరుద్ధమైనదని అన్నాడు.

శ్రీ రిఫాయ్ ఇంకా ఇలా పేర్కొన్నాడు:

"అరబ్ రాజ్యాలు సఖ్యతతో మెలగవలెననే విధానాన్ని అనుసరించడానికి జోర్డాన్ సర్వ ప్రయత్నాలు చేసింది. కాని ఈ యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ విమానాలు [illegible] దాని దుష్ట ఉద్దేశాలను, దుష్ట పథకాలను వెల్లడిచేసింది.

[మిగతా 2 వ పేజీలో]

ఆసియాదేశాల ఆర్థికాభివృద్ధి సాధనకు ఐసెన్‌హోవర్ పంచసూత్ర ప్రణాళిక

వాణిజ్యాభివృద్ధి, సాంకేతిక సహాయం ముఖ్యమని స్పష్టీకరణ

దక్షిణ, ఆగ్నేయ ఆసియాదేశాలకు ప్రస్తుతం విదేశ సహాయం అత్యవసరమని ఇండియా ప్రతినిధి సూచన

సియాటిల్, నవంబర్ 11— ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నిన్న కొలంబో ప్రణాళిక సలహా సంఘ సమావేశంలో దక్షిణ, ఆగ్నేయ ఆసియాల పురోభివృద్ధి సాధనకు ఒక పంచసూత్ర ప్రణాళికను సూచించాడు.

18 రాజ్యాల సలహాసంఘ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ఈ ప్రాంతం ఆర్థికాభివృద్ధి సాధనకు కొలంబో ప్రణాళిక ఉత్తమ సాధనమని అమెరికా గుర్తించినదని, దక్షిణ ఆగ్నేయ ఆసియాల ఆర్థికాభివృద్ధికి తన కార్యక్రమాలను నిర్ణయించుకొనడంలో వాటి సహకార పూర్వక వైఖరిని పూర్తిగా వినియోగించుకొనగలదనీ కూడా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అన్నాడు.

ఆర్థికాభివృద్ధి సాధనకు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఈ అయిదు సూత్రాలు ముఖ్యమైనవని వివరించాడు. మొదటిది : అంతర్జాతీయ వాణిజ్యం అభివృద్ధి. రెండవది : సాంకేతిక నిపుణుల సహాయం. మూడవది : ప్రయివేటు పెట్టుబడులు. నాలుగవది : ఋణ సహాయం. ఐదవది : ముఖ్యమైన ప్రాజెక్టులకు అప్పు తీసుకొనే రాజ్యాలకు తిరిగి చెల్లించడంలో సౌకర్య మిస్తూ పెట్టుబడి సహాయం.

ఈ సందర్భంలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఇంకా ఈవిధంగా అన్నాడు:

"అమెరికాయే గాక, ఏ యితర స్వతంత్ర్య రాజ్యాలైనా పాల్గొనదగు సమగ్ర ఆర్థికాభివృద్ధి కార్యక్రమం యిదే. అమెరికా ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా వున్నందునను, దాని సంపదలు దినదినాభివృద్ధి పొందుతున్నందువల్లను ఈ కార్యక్రమాన్ని సముత్సాహంగా నిర్వహించడం అమెరికాకు సాధ్యపడగలదనే నేను తలపోస్తున్నాను."

కాంగ్రెసులో యిప్పుడు ప్రాబల్యం లభించిన డెమొక్రాటిక్ పార్టీ వైఖరి తెలిసేవరకు పెట్టుబడుల సహాయం విషయంలో అమెరికా తీసుకోదగు చర్యలపట్ల ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ కొంత మెలకువతోనే వర్తించగలడని దీనినిబట్టి తేటపడుతున్నది.

కొలంబో ప్రణాళిక అప్పుడే 'స్వతంత్ర ఆసియా' లోని 70 కోట్ల మంది ప్రజల జీవిత పరిస్థితి చక్కబడడానికి విశేషమైన కృషి చేసిందని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అన్నాడు.

ఇప్పటికి సాధించినది తక్కువ కాకపోయినప్పటికీ, ఇంకా అభివృద్ధి పొందని బడుగు దేశాలలో మానవుని అవసరాలు, చిక్కులు తీరడానికి ఎంతో కృషి జరగవలసి వుందని ఆయన అన్నాడు.

"తమస్వాతంత్ర్యాన్ని పదిలపరచు కొనడంలో కొనసాగే శాంతియుతమైన కృషి సందర్భంగా తనకు గల బాధ్యతను పూర్తిగా నిర్వర్తించడానికి అమెరికా సిద్ధంగా వున్నది" అని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ వివరం చేశాడు.

వాణిజ్యాభివృద్ధి విషయంలో నేమి, ఇంతవరకు దానిని నిరోధిస్తున్న నిర్బంధాలు తొలగించబడడంలోనేమి అన్ని దేశాలు సహకరించగలవనే తాను ఆశిస్తున్నానని ఆయన పేర్కొన్నాడు.

ఆర్థికాభివృద్ధికి సాంకేతిక నైపుణ్యం మూలాధారమైనదని, ఆ నైపుణ్యం కొరవడిన పక్షంలో ఎంత పెట్టుబడి సహాయం చేసినా అభివృద్ధి ఆశించిన మేరకు సాధ్యపడబోదని ఆయనఅన్నారు.

ఆర్థికాభివృద్ధి సాధనకు ప్రయివేటు వ్యాపారం కూడా ఉత్తమ సాధనమని అమెరికా గుర్తించి వున్నదని, బడుగుదేశాల అభివృద్ధికి అమెరికా సాయం చెయ్యదలచిన పక్షంలో దాని సంపదలు సాధ్యమైనంత ఎక్కువగా వినియోగం కావలసి వున్నదని ఆయన స్పష్టీకరించాడు.

"బడుగు దేశాలలో ఆర్థికాభివృద్ధి సాధనకు ప్రయివేటు పెట్టుబడులు ఉపకరించదగుమార్గాలను మనం కనిపెట్టగలమనే విశ్వాసం నాకు కలదు" అని ఆయన అన్నాడు.

అభివృద్ధి ప్రాజెక్టుల నిర్వహణ సౌలభ్యానికి అమెరికన్ కాంగ్రెస్ క్రిందటి సంవత్సరంలో అభివృద్ధి ఋణ నిధిని ఏర్పాటు చేసిందని, కొలంబో ప్రణాళిక రాజ్యాలు ఈ నిధి నుంచి సగానికి పైగా ఋణసహాయం పొందివున్నవని, ముఖ్యమైన ప్రాజెక్టుల నిర్వహణకు వీలుగా ఆ నిధికి యింకా ద్రవ్యం సమకూర్చడం అవసరమని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అన్నాడు.

అంతర్జాతీయ ద్రవ్య నిధి, ప్రపంచ బ్యాంకి యిటీవల న్యూఢిల్లీలో సమావేశమైనపుడు ప్రపంచం బ్యాంకికి అనుబంధ సంస్థగా ఒక అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ఏర్పాటు విషయమై అమెరికా చేసిన ప్రతిపాదనను ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ పునరుద్ఘాటించాడు.

వాణిజ్యాభివృద్ధి సాధనకు, సాంకేతిక సహాయ...

ఇండియా సూచన

ఇండియా ఆర్థిక ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రస్తుతంలో దక్షిణ ఆగ్నేయ ఆసియా రాజ్యాలకు విదేశాలు ఇతోధికంగా సహాయం చెయ్యడం అత్యంత ముఖ్యమని నేటి కొలంబో ప్రణాళిక రాజ్యాల సలహా సంఘ సమావేశంలో పేర్కొన్నాడు.

ఈ సమావేశంలో ఆయన ఇంకా ఇలా పేర్కొన్నారు.

"ప్రపంచంలోని సంపన్న దేశాలు తమ సంపదలో కొంత భాగాన్ని బడుగు దేశాల అభివృద్ధికి వినియోగించని పక్షంలో స్వయంపోషక దశనందుకోగల విధంగా అభివృద్ధి పొందడం కష్టసాధ్యమని ఆయన పేర్కొన్నారు.

క్రిందటి సంవత్సరపు అభివృద్ధి కృషికి సంబంధించిన వార్షిక నివేదికను, వచ్చే సంవత్సరపు అభివృద్ధి కార్యక్రమాన్ని గురించి చర్చిస్తున్న సందర్భంలో, దక్షిణ, ఆగ్నేయ ఆసియా దేశాల అభివృద్ధికి క్లిష్టతరమైన దశలో విదేశాల నుంచి పెట్టుబడుల సహాయం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ కొలంబో ప్రణాళిక దేశాలకు అందజేసిన సందేశంలో సూచించిన పంచసూత్ర ప్రణాళిక పట్ల హర్షం వెలిబుచ్చుతూ అభివృద్ధి ఋణ సహాయ నిధి ఏర్పాటు వల్ల హెచ్చుగా ప్రయోజనాలను సాధించవచ్చునన్నారు.

పారిశ్రామికంగా విశేషాభివృద్ధి సాధించిన దేశాలు ఆసియా, ఆఫ్రికా దేశాలకు ఎక్కువగా తోడ్పడి, తమ జీవన ప్రమాణాన్ని ఆ దేశాల ప్రజలు హెచ్చించుకొనడంలో ఎక్కువగా తోడ్పడాలని శ్రీ భగత్ అన్నారు.

ఇండియా విదేశ మారక ద్రవ్యంలో ఇబ్బంది ఎదుర్కోనడానికి కారణం ప్రయివేటు, ప్రభుత్వ రంగాలలో ఎక్కువ పెట్టుబడులు జరుగుతూ వుండడమేనని, యిటీవల కొన్ని మిత్రరాజ్యాల నుంచి ఇండియాకు ఎక్కువగా సహాయం అందుతూనే వున్నదని కూడా శ్రీ భగత్ వక్కాణించారు.

కెనడా విరాళం హెచ్చింపు

పార్లమెంటు ఆమోదానికి లోబడి కెనడా వచ్చే మూడు సంవత్సరాలకు కొలంబో ప్రణాళికకు తన విరాళాన్ని ప్రస్తుతపు 3,50,00,000 డాలర్ల నుంచి అయిదు కోట్ల డాలర్లకు హెచ్చించగలదని కెనడియన్ విదేశాంగ మంత్రి శ్రీ సిడ్నీ స్మిత్ ప్రకటించాడు.

బ్రిటన్ అదనపు విరాళం

వచ్చే నాలుగు సంవత్సరాలకు బ్రిటిష్ ప్రభుత్వం కొలంబో ప్రణాళిక పరంగా సాంకేతిక సహాయం క్రింద మరి 20 లక్షలు పౌనులు లభ్యం చెయ్యగలదని 1955లో వాగ్దానం చెయ్యబడిన 20 లక్షల పౌనులు కాకనే ఈ సహాయం అదనంగా జరుగగలదని బ్రిటిష్ విదేశాంగశాఖ స్టేట్ మంత్రి కమాండర్ అలాన్ నోబుల్ అన్నారు.

హైదరాబాద్, నవంబర్ 12— ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసువారు శిక్షణ తరగతులను నిర్వహించడానికి నిశ్చయించారు. కార్యదర్శి శ్రీ కె. ఎల్. నరసింహం (ఎం. ఎ.) గారు ఈ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఈ కేంద్రం నవంబర్ 16 వ తేదీనుంచి రెండు వారాలపాటు నిర్వహింపబడుతుంది.

తూర్పు పాకిస్తాన్‌లోను మార్షల్ లా సడలింపు

గవర్నర్ ప్రకటన

ఢాకా, నవంబర్ 14—తూర్పు పాకిస్తాన్‌లోను మార్షల్ విధుల నిర్వహణ కోసం నియమించబడిన సైనిక దళాలు ఉపసంహరించబడ్డాయని రాష్ట్ర గవర్నర్ శ్రీ జకీర్ హుస్సేన్ నేడు ఢాకారేడియోలో ప్రసంగించిన సందర్భంలో ప్రకటించాడు.

మిలిటరీ కోర్టులు, సమ్మరీ మిలిటరీ కోర్టులు రద్దు చేయబడుతున్నాయని, దొంగరవాణా, దేశ ప్రతికూల మార్షల్ లా ప్రతికూల చర్యలను విచారించడానికి కొన్ని మిలిటరీకోర్టులు మాత్రం వుంచబడ్డాయని ఆయన ప్రకటించాడు.

అవసరమైతే వినియోగించుకొనడం కోసం మార్షల్ లా వుంటూనే వుంటుందని ఆయన తెలిపాడు.

కరాచీలోను సైనికదళాల ఉపసంహరణ

కరాచీ, నవంబర్ 12—కరాచీ ప్రాంతంలోని పౌర అధికారులకు సహాయం చేస్తున్న సైనిక దళాలు కూడా ఉపసంహరించబడుతాయని, మిలిటరీ కోర్టులు కూడా రద్దుచేయబడుతాయని నిన్న రాత్రి మంత్రివర్గ సెక్రటేరియట్ ప్రకటించింది.

ఈ ప్రకటనతో పాకిస్తాన్‌లో అన్నిప్రాంతాలలోను మార్షల్ లా విధుల నిర్వహణ కోసం నియమించబడిన సైనిక దళాలు ఉపసంహరించబడినట్లే.

ఉభయ పాకిస్తాన్‌లలోను నిన్నటినుంచి సైనికాధికారుల పరిపాలన రద్దయింది. ఇంకా పరిష్కారం కాని కేసుల నివారణ కోసం స్పెషల్ మిలిటరీ కోర్టులు మాత్రం మరికొన్ని రోజులపాటు వుంటాయి.

మిలిటరీ అధికారులు సివిల్ అధికారులకు పరిపాలనలో తోడ్పడుతూ వుంటారని కొత్త ప్రకటన తెలిపింది.

మీర్జాకు 34 వేల రూపాయల సాలుసరి పెన్షన్

పాకిస్తాన్ మాజీ ప్రెసిడెంట్ మేజర్ జనరల్ ఇస్కందర్ మీర్జాకు సంవత్సరానికి 34 వేల రూపాయల పెన్షన్ మంజూరు చేయబడినట్లు "సండే పోస్ట్" పత్రిక నేడు ప్రకటించింది.

ఈ పెన్షన్‌కు మీర్జా రాజకీయాలలో చురుకుగా పాల్గొననంతవరకు అర్హుడుగా వుంటాడని కూడా ఈ పత్రిక తెలిపింది.

లంచగొండి తనానికి శిక్ష

కరాచీలో ఒక ఊడ్పుపని మేస్త్రీకి

కరాచీ, నవంబరు 12—నేడు కరాచీలో జీవా అనే ఒక ఊడ్పుపని మేస్త్రీకి స్పెషల్ మిలిటరీ కోర్టు ఐదు కొరడాదెబ్బలు, ఆరు నెలల కఠిన కారాగార శిక్ష, 500 రూపాయల జరిమానా, చెల్లించకపోతే మరి ఎనిమిది నెలల కఠిన కారాగార శిక్ష విధించింది.

తనక్రింద పనిచేసే ఒక ఊడ్పు పనివాని సోదరుని నుంచి పది రూపాయలు లంచం పుచ్చుకున్నాడనే ఆరోపణపై జీవాను మార్షల్ లా అధికారులు ఈనెల 1 వ తేదీన అరెస్టు చేశారు.

పోర్చుగల్‌లో బెవన్ పర్యటన నిషేధం

లిస్బన్, నవంబర్ 11— బ్రిటిష్ లేబర్ పార్టీ అధికారంలోకి వస్తే విదేశాంగ శాఖ మంత్రిగా వ్యవహరించగల శ్రీ అన్యూరిన్ బెవన్ ఈ వారంలో పోర్చుగల్‌లో పర్యటించి ఉపన్యాసాలివ్వడానికి పోర్చుగీస్ ప్రభుత్వం అనుమతి నిరాకరించింది.

ప్రభుత్వాన్ని వ్యతిరేకించే ఒక వర్గం శ్రీ బెవన్‌ను పోర్చుగల్‌కు ఆహ్వానించిందట.

ఇండియా-అమెరికాల సంయుక్త కృషిద్వారా లఘు పరిశ్రమల అభివృద్ధి

(మన విలేకరి) న్యూఢిల్లీ, నవంబర్ 11— అమెరికా వాణిజ్యవర్గం నాయకుడు మిస్టర్ నథానియల్ నోయల్స్ నేడిక్కడ మాట్లాడుతూ, దేశీయ పెట్టుబడి దారులతో కలిసి ఉమ్మడిగా పెద్ద లఘు పరిశ్రమలను నెలకొల్పడానికి గల అవకాశాలను తన ప్రతినిధివర్గం తెలుసుకొనదలుస్తున్నదని వెల్లడించారు.

ఇండియా నుండి వివిధ వస్తువులను, చేతితో తయారుచేసిన వస్తువులను, [illegible] అమెరికాకు ఎగుమతి [illegible] అవకాశాలు [illegible] ప్రభుత్వానికీ, ఇండియాలోని వ్యాపారులకు కూడా సూచించగలమని చెప్పారు.

[illegible] ఇప్పటికీ, అమెరికా ప్రభుత్వం [illegible] ఇండియా [illegible] అమెరికా నుండి [illegible] కూడా మిస్టర్ నోయల్స్ వివరించారు.

ఆరుగురు సభ్యులతో మిస్టర్ నోయల్స్ నాయకత్వాన వచ్చిన ఈ ప్రతినిధి వర్గంవారు నవంబరు 15 వ తేదీన ఇక్కడ కేంద్ర [illegible] శ్రమిక మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిగారితోను, ఆ శాఖలోని ఉన్నతోద్యోగులతోను సమాలోచనలు జరుపుతారు. 17 వ తేదీ నుంచి 20 రోజులపాటు రాజస్థాన్, పంజాబు, ఉత్తరప్రదేశ్‌లలోని ప్రధానమైన పట్టణాలలో పర్యటనలు చేస్తారు.

అమెరికాతో హెచ్చుగా వ్యాపారాన్ని కొనసాగించడానికి ముందు [illegible] షరతులను ఇండియా వ్యాపారులు పూర్తి చెయ్యవలసి వుంటుందని మిస్టర్ నోయల్స్ వివరించారు. (1) సరుకులలో నిర్ణీతమైన నాణ్యానికి కట్టుబడి వుండడం, (2) సకాలంలో పంపడం, (3) చాలినంతగా సప్లయిలు అనేవి ఈ మూడు షరతులుగా వున్నాయన్నారు. ఇండియాలోని పరిశ్రమలు చాలవరకు లఘు పరిశ్రమలుగా వున్నందున, చాలినంతగా సరుకులను చాలా సందర్భాలలో సప్లయి చేయలేక పోయినవని చెప్పారు. కనుక అమెరికా మార్కెట్‌కు తగినంతగా సప్లయిలు పెంచడానికి ఈ చిన్న కంపెనీలు తమ శక్తి అన్నింటిని సమీకరించుకోవాలని కోరారు.

తమ పర్యటనలో సరుకులు కొనడానికి కేవలం [illegible] తమకు అనుమతులు లేకపోయినా ఉభయ దేశాలలోని వర్తక వాణిజ్య వర్గాల మధ్య సన్నిహితమైన సంబంధాలను పెంచడానికి తాము కృషి చేయగలమని అన్నారు.

[illegible] పరిశ్రమలకు సంబంధించినంతవరకు అనేక అమెరికన్ కంపెనీలు ఆటో మొబయిల్ పరిశ్రమలకు, లాంతరులకు, పాదరక్షల పరిశ్రమలకు, కలపతో పనులకు, లోహాలతో పనులు చేయడానికి, పైకా వగైరా ముడి ఖనిజాల వినియోగానికి అవసరమైన పరిజ్ఞానాన్ని పూర్తి భాగాలను విక్రయించడానికి సిద్ధంగా వున్నట్లు మిస్టర్ నోయల్స్ వివరించారు. అంతేకాదు, దేశీయ కంపెనీలతో కలిసి ఉమ్మడిగా పరిశ్రమలను నెలకొల్పడానికి కూడా [illegible] సిద్ధంగా వున్నారు. ఇలాంటి పరిశ్రమలవల్ల ఏవైనా చిక్కులు ఎదురైనప్పుడు, అమెరికా వ్యాపార పద్ధతులు, సాంకేతిక పద్ధతులను గురించి పూర్తి సమాచారం, సహాయాన్ని పొందవచ్చునని కూడా అన్నారు. ఇలాంటి పరిశ్రమలలోని అమెరికన్ భాగస్వాములు తీసే హెచ్చు లాభాలతో, వారు ఇండియా సరుకులను ఎక్కువగా కొనడానికి వీలు కలుగుతుందని కూడా మిస్టర్ నోయల్స్ వెల్లడించారు.

ఇలాంటి ప్రతినిధివర్గమే వచ్చే మార్చి నెలలో కలకత్తాకు, ఆ తరువాత శీతాకాలంలో మరొక ప్రతినిధివర్గం మద్రాసుకు, ఆ తరువాత ఇంకొక ప్రతినిధివర్గం బొంబాయికి అమెరికా నుంచి రాగలవని తెలుస్తున్నది.

జపాను ప్రతినిధివర్గం

మద్రాసు, నవంబరు 11—జపాను పారిశ్రామిక ప్రతినిధివర్గం నాయకుడు మిస్టర్ ఎం. నకాగో సంపదర్శ ప్రణాళికలలో లఘు పరిశ్రమలకు, కుటీర పరిశ్రమలకు ఇండియా ప్రభుత్వం హెచ్చు ప్రాధాన్య మివ్వడాన్ని ప్రశంసించారు.

అయిదుగురు సభ్యులతో కూడిన ఈ ప్రతినిధివర్గం రెండు వారాలుగా ఇండియాలో పర్యటిస్తూ నిన్న ఉదయం ఇక్కడ నుంచి బయలుదేరి కొలంబో వెళ్లారు.

మిస్టర్ నకాగో విమానాశ్రయం వద్ద పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇండియా లఘు పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు సక్రమమైన పద్ధతులలో అభివృద్ధి చెందుతున్నవని, అవి తమను ఎంతగానో ఆకర్షించినవని చెప్పారు.

జనాభా, ప్రకృతి సంపద హెచ్చుగా వున్న ఇండియా వంటి దేశంలో లఘు పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు మాత్రమే నిరుద్యోగ సమస్యను పరిష్కరించగలవని వివరించారు.

రాజమండ్రి, నెల్లూరు, మద్రాసు, బెంగుళూరు, మైసూరు, హైదరాబాద్ పిలుపు

పిరా వ్యాధులకు దిగువ పోట్ల కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ వైద్య వాచస్పతిని సంప్రదించండి.

రాజమండ్రి: (నవం. 13 తేదీ (ఉ. 7—30 గం. నుంచి సా. 3 గం. వరకు) శాంతినివాస్, ఫోన్: 22—వి.

నెల్లూరు: (ప్రతినెల 14 తేదీ (ఉ. 7-30 గం. నుంచి మ. 12—30 గం. వరకు) అజంతా హోటల్, ట్రంక్‌రోడ్, ఫోన్: 100.

మద్రాసు: (ప్రతినెల 14 తేదీ (సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు), 15 తేదీ (ఉ. 7—30 గం. నుంచి మ. 12—30 గం. వరకు సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు) 26 తేదీ సా. 4 గం. నుంచి 7—30 వరకు) మరియు 27 తేదీ (ఉ. 7—30 నుంచి 11 గం. వరకు) ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్, మైలాపూర్. ఫోన్: 86461.

బెంగుళూరు: (ప్రతినెల 16 తేదీ (ఉ. 7—30 గం. నుంచి మ. 12—30, సా. 4 గం. నుంచి 7-30 గం. వరకు) మరియు 25 తేదీ (సా. 3 గం. నుంచి 7—30 వరకు) మరియు 26 తేదీ (ఉ. 7-30 నుంచి మ. 12—30 గం. వరకు) మద్రాసు వుడ్‌లాండ్స్ హోటల్, 5, నంపంగి టాంకు రోడ్డు, ఫోన్: 2161.

మైసూరు: (ప్రతినెల 17 తేదీ (ఉ. 7—30 గం. నుంచి 12—30 వరకు, సా. 4 గం. నుంచి 7—30 వరకు) ఇంద్రాభవన్ హోటల్, ధన్వన్త్రి రోడ్డు, ఫోన్: 590.

హైదరాబాద్: (తిరుగు ప్రయాణంలో) (ప్రతినెల 27 తేదీ (సా. 4 గం. నుంచి 7—30 వరకు) మరియు 28 తేదీ ఉ. 7—30 గం. నుంచి మ. 12—30 వరకు) తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠి రోడ్డు, ఫోన్: 5591.

పీరు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

పై పెడ్యూలు గమనించి, యీ దిగువ జబ్బులకు అరితేరిన వారి సలహా పొందండి.

వరముల బలహీనత, జీర సంబంధమైన వ్యాధులు, రక్తం విషమెక్కుట, అతిమూత్ర వ్యాధి, మూలవ్యాధి, పిప్పళ్లు, బోదకాలు, మూర్ఛ, ఉబ్బసం, బొల్లి వగైరా.

NAVRATNA KALPA PHARMACY, Jullundur City (India)

N. 10-B

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు నోటీసు

1. ఈ దిగువ నుదహరించిన పనికిగాను సీలు వేసిన టెండర్లు శ్రీ నాగార్జునసాగర్ కుడి కాల్వల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే హిల్ కాలనీ, విజయపురి నార్తు వారి ఆఫీసునందు 9—12—58 సాయంత్రము 4 గం. వరకు తీసుకొనబడును.
2. టెండరు ఫారముల ఖరీదు సేల్సు టాక్సుతో సహా రు. 16.32 లు. పదునారు రూపాయలు ముప్పదిరెండు నయాపైసలు.
3. టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు 25—11—58 వ తేదీ లోపున పంపవలెను.
4. కంట్రాక్టు ఫారము—లంప్‌సమ్.
5. టెండరు ఫారములు 26—11—58 వ తేదీ తరువాత యివ్వబడును.
6. టెండరు ఫారముల ఖరీదు శ్రీ పే-అండ్ అకౌంట్సు ఆఫీసరు నెం. 3. విజయపురి నార్తు వారి పేర స్టేట్ బ్యాంకిలో చెల్లించి పిదప రశీదు (డ్రాఫ్టు) టెండరు ఫారముల దరఖాస్తుతో జతపరచి పంపవలయును.

1. నాగార్జున సాగరు కుడి కాలువ మై. 16. 2,130 వద్ద అండర్ టనల్ కట్టుట.
ఎర్నెస్టు మని డిపాజిట్టు రు. 7,000/—
సెక్యూరిటీ డిపాజిట్టు రు. 7,000/—
కంట్రాక్టు కాలపరిమితి 12 నెలలు.

(సం) ఎం. ఎ. రహమాన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
నాగార్జునసాగర్ కుడికాల్వ సర్కిల్.

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

SEALED tenders are invited for Tender No. CON|COS|31|P & M| WP|484|B|58 for supply of 2 Nos. "Crab Winches double purchase 5 tons capacity details to be obtained from the tender schedule". Tenders will be opened on 29-11-'58 at 12 noon.

టెండరు ఫారములు ఆగ్నేయ రైల్వే, కలకత్తా—23, గార్డెన్ రీచ్‌లోని దిగువ సంతకందారు (కన్‌స్ట్రక్షన్ సెక్షన్) ఆఫీసు వద్దనుండి పొందవచ్చును. ఇందుకుగాను కాపీ 1 కి రు. 2/— (వాపసు చేయబడదు.) బయటవూళ్ళ వారు రైల్వే ఆయనకు సరాసరి మనీఆర్డరు ద్వారా పంపిగాని, లోకల్ ఫారములైనచో ఈ రైల్వే చీఫ్ కాషియరుకు చెల్లించి సదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

రు. 240/— బయానా సొమ్ము ఈ రైల్వే చీఫ్ కాషియరు వద్ద డిపాజిటు చేసి, సదరు రశీదు టెండరుతో చేర్చి పంపవలెను. లేనిచో టెండరు నిరాకరింపబడగలదు. స్టోర్సు కంట్రోలర్‌వద్ద ఇదివరకే రు.1,000/- పర్మనెంట్ డిపాజిట్టు కట్టియున్న కంట్రాక్టర్లు బయానా సొమ్ము చెల్లింప నవసరంలేదు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు టెండర్లతో సరైన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లును ధరావతు సొమ్ము డిపాజిటు రశీదుతో జతపరచి పంపవలెను.

స్టోర్సు కంట్రోలరు.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

1958 నవంబర్ 13, గురువారం

అన్యోన్య విరుద్ధ ప్రకటనలు

ఎవరి ఇంటిని వారే చక్కబెట్టుకొనాలి. పొరుగువారికి ప్రమాదకరంగా పరిణమించనంత వరకు ఒకరి గృహచ్ఛిద్రాలను గురించి రెండవవారు పట్టించుకొనడం పాడి కాదు.

పదకొండు సంవత్సరాల నుంచి పాకిస్తాన్‌లో ఎన్నికలే జరగలేదు. ఆరేడు మారులు ప్రభుత్వాలు తలక్రిందులైనాయి. సౌష్ఠవమైన పద్ధతులపై రాజకీయ పక్షాలు నిర్మాణం కాలేదు. చివరకు, ఇటీవల నెలకొల్పబడిన సైనిక నియంతృత్వం మూలంగా ప్రజాప్రభుత్వం నామమాత్రంగానైనా మనకుండా పోయింది.

ప్రజాస్వామిక వాదులకు, విశేషించి, నిన్న మొన్నటివరకు ఒకే జాతిగా జీవించి ప్రస్తుతం ఇరుగు పొరుగు దేశాలలో వసిస్తున్న భారతీయులకు, పాకిస్తాన్ పరిస్థితులు చింతాకరంగా తోచడం సహజమే. అయినా, తనకు సంబంధించని పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారాలను గురించి ఇండియా ఏమాత్రం పట్టించుకొనవలసిన పని లేదు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య వివాదగ్రస్తమైన కాశ్మీర్, నదీజల సమస్యల విషయంలో కూడా గత పది సంవత్సరాల లోపల సమాధాన పూర్వకమైన పరిష్కారానికే ఇండియా ప్రయత్నించింది. అంతే కాదు; ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య నిర్యుద్ధ ప్రకటనకు సయితం భారతదేశమే సిద్ధపడింది.

పై పరిస్థితులలో, ప్రజాస్వామిక సూత్రాలను కాలరాచి, రాజ్యాంగాన్ని రద్దుచేసి, శాసన సభలకు, మంత్రివర్గాలకు స్వస్తి చెప్పి, ప్రెసిడెంట్ మీర్జాను పదభ్రష్టుని చేసి, సైనికశాసనం అమలుజరిపి సర్వాధికారం గుత్తకు పుచ్చుకున్న జనరల్ మహమ్మద్ అయూబ్‌ఖాన్ అధికారంలోకి వచ్చీ రావడంతోనే "కాశ్మీర్, సింధు నదీ జలాల సమస్యల సందర్భంగా అవసరమైతే ఇండియాతో యుద్ధానికి సిద్ధమే" ననడంకంటె అవిచారితమైన ప్రకటన వేరొకటి ఉండబోదు.

అందుచేతనే, ఆంతవరకు పాకిస్తాన్ రాజకీయాలను గురించి వ్యాఖ్యానించడానికే ఇష్టపడని ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ, జనరల్ అయూబ్‌ఖాన్ ప్రకటన వెలువడిన అనంతరం ఆయన వివేకాన్ని శంకిస్తూ, పాకిస్తాన్ బెదిరింపులకు భారతదేశం చింతాకంతైనా ఆందోళన చెందవలసిన అవసరం లేదని హెచ్చరించడం జరిగింది.

నిన్న లాహోర్ నుంచి వెలువడిన వార్త ప్రకారం పాక్ మిలిటరీ ప్రెసిడెంట్ జనరల్ అయూబ్‌ఖాన్ రావల్పిండిలో పత్రికావిలేకరులతో ముచ్చటిస్తూ ఇండియా, పాకిస్తాన్‌లు పరస్పర వివాదాలను శాంతియుతంగా, సామరస్యపూర్వకంగా పరిష్కరించుకొని, స్నేహసంబంధాలను నెలకొల్పుకొనడమే తన అభిమతమనీ, ఉభయదేశాల పరిస్థితులను స్థిరపరచుకొనడానికి అదొక్కటే మార్గమనీ వక్కాణించాడు.

భారత ప్రధాని అభిప్రాయాన్ని గమనించిన పిమ్మట పాకిస్తాన్ ప్రెసిడెంట్ తన తొందరపాటును గుర్తించి, పైవిధంగా తిరిగి నిన్న తన అభిప్రాయాన్ని సవరించుకున్న పక్షంలో ఆయనను అభినందించవచ్చు.

అయితే, పాకిస్తాన్ పాలనకు సారథ్యత వహించిన రాజకీయ నాయకులు సయితం ఇండియా విషయంలో ఇదివరకు ఇట్టి పరస్పర విరుద్ధమైన ప్రకటనలను ఎన్నిటినో చెయ్యడం తటస్థించింది. అందుచేత, పాక్ నాయకుల ప్రకటనలకంటె వారి చేతలకు, భారత-పాకిస్తాన్ వ్యవహారాల విషయంలో వారు అనుసరించే విధానాలకు మాత్రమే విలువ ఇవ్వడం సమంజసం.

ఇండియా - పాకిస్తాన్ సమస్యల సందర్భంలో జనరల్ అయూబ్‌ఖాన్ అనుసరించగల వైఖరియు ముందుగాని బయల్పడదు. అయినా, షేక్ అబ్దుల్లా విచారణను గురించి పాకిస్తాన్ ఇండియాపై భద్రతా సంఘానికి క్రొత్తగా చేసిన ఫిర్యాదునుబట్టి పాకిస్తాన్ ప్రభుత్వ ధోరణిలో మార్పు వచ్చినట్టు భావించలేము.

పాకిస్తాన్‌లో ప్రజాప్రభుత్వం పూర్తిగా రూపుమాసి, సైనిక నియంతల చేతులలో అధికారం యావత్తు కేంద్రీకృతం కావడం చేత, అన్ని విషయాలలో, అన్ని వేళలలో కూడా ఇండియా అప్రమత్తంగా వుండడం అత్యవసరం కాగలదు.

పరంబికుళం నీటి వివాదం

మద్రాసు, కేరళ ప్రభుత్వాలమధ్య ఒడంబడిక

తిరువేంద్రం, నవంబర్ 10—పరంబికుళం జలాల పంపిణీ విషయమై మద్రాసు, కేరళ ప్రభుత్వాల మధ్య కొంత కాలంగా వున్న వివాదం పరిష్కారమైంది.

స్థూలంగా ఉభయ ప్రభుత్వాల మధ్య ఒడంబడిక కుదిరిందని, అది ప్రాతిపదికగా, సాంకేతికమైన వివరాలు సిద్ధపరచవలసి వుంటుందని నేడు ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ పత్రికా ప్రతినిధులతో అన్నాడు.

ఈ ఒడంబడిక ప్రకారం పరంబికుళం ప్రాంతం నుంచి మద్రాసు రాష్ట్రానికి 1650 కోట్ల ఘనపుటడుగుల నీరు లభిస్తాయని, షోలయార్ నదీ జలాలు పూర్తిగా కేరళకే వినియోగించబడుతాయని అన్నాడు. సాంకేతిక నిపుణులు ఈ విషయమై వివరాలు సిద్ధపరచవలసి వుందని అన్నాడు.

ఈ వివాదం పరిష్కారం పట్ల కేరళ ప్రభుత్వం ఈ ప్రాంతంలో ఇంతవరకు ఆపిన ఇరిగేషన్ పథకాలన్నిటినీ ప్రారంభించగలదని అన్నాడు.

కేరళ, మద్రాసు ముఖ్య మంత్రులు సంతకాలు చేసిన ఒడంబడిక దక్షిణ మండలం చైర్మన్ పండిట్ పంత్‌కు నిన్న ఢిల్లీలో అందజేయబడింది.

ఈ పరిష్కారంలో ఏ గడ భావించినట్టుగా, మధ్యవర్తిత్వం అవసరం లేకపోయింది.

(1 వ పేజీ తరువాయి)

"అమ్మాన్‌లోని ప్రతినిధి ద్వారా మిత్రరాజ్య సమితి సెక్రటరీ జనరల్‌కు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ "దురాక్రమణ" గురించి వివరాలను వెంటనే తెలియపరిచాము.

"ఈ అతి తీవ్ర సంఘటన గురించి భద్రతా సంఘానికి ఫిర్యాదు చెయ్యడం జోర్డాన్ అభిమతమై వున్నది. కాగా సమితి సెక్రటరీ—జనరల్ తన విధులు, బాధ్యతలు పురస్కరించుకొని త్వరగా ఈ విషయంలో చర్యలు తీసుకోవలసిందని జోర్డాన్ కోరుతున్నది.

"జోర్డాన్ తన ప్రతిష్ఠను, ప్రయోజనాలను ముఖ్య రహదారులను కాపాడుకోడానికి అవసరమని తోచిన ఏ చర్యలనైనా తీసుకొనగలదు."

"హుస్సేన్ కథలు హాలీవుడ్‌లో చెల్లాలి"

కయిరో పత్రికల విమర్శ

కయిరో, నవంబర్ 11—హుస్సేన్ రాజు తన కల్పనాశక్తిని, నటనశక్తిని, హాలీవుడ్‌లో వినియోగిస్తే రాణిస్తాడని, అక్కడి వారు కల్పిత సాహస వీరగాథలంటే చెవికోసుకుంటారని కయిరో నుంచి వెలువడే పత్రిక "అల్ అక్బార్" ప్రకటించింది.

తన విమాన ప్రయాణానుభవం గురించి హుస్సేన్‌రాజు చేసిన ప్రకటనపై ఇతర ఈజిప్షియన్ వార్తాపత్రికలుకూడా అదే విధంగా వ్యాఖ్యానించినవి. ఆయన చెప్పేది కట్టుకథ అన్నవి. హుస్సేన్ రాజు విరుసిగా అమ్మాన్‌లో బుకాయించడానికి ఇతే కథ అల్లినాడని ఒక పత్రిక వ్యాఖ్యానించింది.

జోర్డాన్ ప్రజల సానుభూతి సంపాదించి, రాజకీయంగా స్థిరపడడం కోసం హుస్సేన్ అల్లిన మంత్రతో ఆయన ప్రచారం చేసిన కథ అని కయిరో లోని అధికారవర్గాలు సూచించినవి.

హుస్సేన్ రాజు తన ప్రాసాదానికి తిరిగివచ్చిన ఉత్తర క్షణంలోనే ఉపాహారములు, ఉపాకులు ఆనందంతో "ప్రజలు" ప్రేల్చడం, రాజధానియంతా ఉల్లాసంతో ఉప్పొంగిపోవడం వంటివి ముందే ఏర్పాటు చేసుకొని వుండకపోతే వింతే సంభవమని అధికారులు ప్రశ్నిస్తున్నారు కూడా.

కొరియా నుంచి సేనల ఉపసంహరణ

సమితి రాజకీయ సంఘంలో లంక ప్రతినిధి విమర్శ

మిత్రరాజ్య సమితి కార్యాలయం, నవంబర్ 11—స్వతంత్ర సమైక్య ప్రజాస్వామిక రాజ్యంగా కొరియా ఏర్పడేటందుకు శాంతియుత సాధనాల ద్వారా కృషి చెయ్యడానికే మిత్రరాజ్య సమితి [illegible] (ఇటలీ, అమెరికా, బ్రిటన్, ఇతర [illegible]) రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానం [illegible] రాజకీయ సంఘం ఆమోదించింది.

ఈ తీర్మానానికి అనుకూలంగా 52 రాజ్యాలు, వ్యతిరేకంగా తొమ్మిది రాజ్యాలు వోటు చేశాయి. 18 రాజ్యాలు తటస్థంగా వుండిపోయాయి.

సోవియట్ కూటమి రాజ్యాలు వ్యతిరేకంగా వోటు చేశాయి.

కొరియా సమైక్య సాధనకు వీలుగా నిర్నిబంధంగా ఎన్నికలు జరిపించాలనే సూచనకు తాము సూత్రప్రాయంగా అంగీకరించినప్పటికీ, ఎన్నికలు జరిపించడం విషయంలో పాశ్చాత్య రాజ్యాలు తమ తీర్మానంలో చేసిన సూచనతో ఏకీభవించ జాలమని ఇండియా, మరికొన్ని తటస్థ రాజ్యాలు అన్నవి.

దక్షిణ కొరియా నుంచి మిత్రరాజ్యసమితి బలాలు ఉపసంహరించబడాలని సోవియట్ ప్రతినిధి శ్రీ వెలెరియన్ జోరిన్ అన్నాడు.

ఉత్తర కొరియాపైన, కమ్యూనిస్టు చైనాపైన అణ్వస్త్రాలతో దురాక్రమణ జరపడానికి అమెరికా యోచిస్తున్నదని కూడా శ్రీ జోరిన్ నిందించాడు.

కొరియాలో నిర్నిబంధమైన ఎన్నికలను జరిపించ దగు తేదీకి అంగీకరించవలసిందిగా కమ్యూనిస్టులను కోరడమే గాక, సర్వపక్ష ప్రాతినిధ్యం గల ప్రభుత్వం ఏర్పడాలని ఈ తీర్మానం సూచించింది.

లంక ప్రతినిధి సర్ క్లాడ్ కోరియా ప్రసంగిస్తూ తన ప్రతినిధి వర్గం కొరియా విషయంలో మిత్రరాజ్య సమితి లక్ష్యాలకే కట్టుబడి వున్నదని అన్నాడు.

కొరియాలో ఎన్నికలు జరిపించడానికి ఉభయ పక్షాలు అంగీకరించడంతో ఒక అవరోధం గడిచిపోయిందని, ఇక సేనల ఉపసంహరణే మిగిలి వుందని, చైనీస్ వలంటీర్ల ఉపసంహరణను తనిఖీ చెయ్యవలసిందిగా కమ్యూనిస్టులు 'తటస్థ రాజ్యాల పర్యవేక్షక సంఘాన్ని' కోరినప్పుడు ఆ సంఘం ఏవో విపరీతమైన కారణాలను చెప్పి నిరాకరించడం, బాధ్యతా రహితమైన వైఖరిగా తోస్తున్నదని లంక ప్రతినిధి విమర్శించాడు.

"పన్నుల భారం తగ్గింపు జరగదు"

శ్రీ మురార్జీ వివరణ

బొంబాయి, నవంబర్ 11— ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడిచ్చట మాట్లాడుతూ, పన్నుల వసూలులో బాధలు తగ్గింపజేయడానికి, త్వరితంగా పన్నుల వసూలు జరగడానికి, పన్నుల ఎగవేతకు అవకాశాలు లేకుండా చేయడానికిగాను పన్నుల వ్యవస్థను సంస్కరించడానికి "నిరంతరం" ప్రయత్నిస్తున్నదని అన్నారు. "ఇలా నేనేది చేస్తున్నప్పటికి, పన్నులభారాన్ని తగ్గించడమనేది నేను చేయనని ముందుగానే చెప్పదలుస్తున్నాను." అని కూడా ఆయన ఈ సందర్భంలో స్పష్టం చేశారు.

(గ్రీన్) హొటలులో అభ్యుదయసంఘంవారు ఏర్పాటు చేసిన సన్మానసభ, ప్రశ్నోత్తరాలసభలో ఒకరి ప్రశ్నకు శ్రీ మురార్జీ సమాధానం చెబుతూ ఇండియాలో పన్నుల భారం హెచ్చుగా లేదని అంటూ పన్నుల భారాన్ని తగ్గించవలసిన సమస్య ఇప్పట్లో లేదని కూడా నొక్కి వక్కాణించాడు. పన్నులు చెల్లించగల శక్తి వున్నవారిమీద అదనపు పన్నులు విధిస్తామన్నారు.

అద్యతన బావిలో ఇండియా పెక్కు చిక్కులను ఎదుర్కొనవలసి వున్నప్పటికీ, ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి కార్యక్రమాలను అది జయప్రదంగా పూర్తి చేసుకొని అభ్యున్నతిని సాధించుకొనగలదనే నమ్మకాన్ని కూడా ఆర్థిక మంత్రి ప్రకటించారు.

దేశంలో ధరలు స్థిరంగానే వున్నాయని కూడా మరొక సభ్యుని ప్రశ్నకు శ్రీ మురార్జీ సమాధానం చెప్పారు.

భీమా వ్యాపారంలో కూడా జీవిత భీమా వ్యాపారాన్ని మాత్రమే ప్రభుత్వం జాతీయం చేసిందని, కనకనే బ్యాంకుల వ్యాపారాన్ని జాతీయం చేయడమనే సమస్య వుండదని అన్నారు. ఇలాంటి వివాదాస్పదమైన చర్చలతో దేశంలో ఆందోళనను, అనుమానాలను రెచ్చగొట్టడం తగదని చెప్పారు.

రాష్ట్రాలలో మద్యనిషేధం జయప్రదమైనదని, ఆదాయం పొందుతుందనే కారణాల తోనే ఇంకా కొన్ని రాష్ట్రాలలో అది అమలుజరగడం లేదని కూడా శ్రీ మురార్జీ అన్నారు. బొంబాయి వంటి రాష్ట్రాలలో మద్యనిషేధం అమలుజరిగినా ప్రభుత్వానికి రాబడి హెచ్చుగానే వుందని కూడా ఆయన స్పష్టం చేశారు.

వికలాంగుల వసతి గృహం

విశాఖపట్టణంలో ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 12— హిందూ ధర్మాదాయ సంస్థవారు నవంబర్ 21వ తేదీ నుంచి విశాఖపట్టణం జిల్లాలో వికలాంగుల వసతి గృహాన్ని ప్రారంభిస్తున్నారు.

ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇలాంటి వసతి గృహాలలో మొదటిదిగా వున్న ఇది రాష్ట్రం మొత్తంమీద వరుసగా నెలకొల్పబడబోయే పెక్కు వసతి గృహాలకు నాంది కానున్నది.

జిల్లా కేంద్రాని కొకటి చొప్పున వికలాంగుల వసతి గృహాలను నెలకొల్పి నిర్వహించాలన్నది ప్రస్తుత లక్ష్యంగా వుంది. వీనికి కావలసిన నిధులను ట్రస్టులు వున్న దేవాలయాల నుంచి సమకూరుస్తున్నారు.

విశాఖపట్నంలో నెలకొల్పుతున్న ఈ గృహానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం చేస్తారు.

ప్రపంచ దేశాల మధ్య ఇతోధిక సాన్నిహిత్య సాధన ప్రాముఖ్యం

—ప్రెసిడెంట్ ప్రసాద్ వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 11—

అమితవేగంతో పోయే ఆధునిక ప్రయాణ సాధనాల ఫలితంగా నేడు ప్రపంచంలోని దేశాలమధ్య దూరభారాలు నశించి అవి పరస్పరం మున్నెన్నడూ లేనంత సాన్నిహిత్యాన్ని పొందిన మాట నిజమే అయినప్పటికీ, మానవునికి మానవునికి, జాతికి జాతికి మధ్య సద్భావ సామరస్యాలు నెలకొనేటట్టు చేయవలసిన కృషి ఇప్పటికీ పూర్తిగా మిగిలి వున్నదని ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడిక్కడ అభిభాషించారు.

మౌలానా ఆజాద్ సంస్థాపించిన భారత సాంస్కృతిక సంబంధాల సంఘం (ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్) ప్రధాన కార్యస్థానంగా వుండగల ఆజాద్ భవనానికి శంకుస్థాపన చేస్తూ డాక్టర్ ప్రసాద్ ఇంకా క్రింది విధంగా పేర్కొన్నారు:

"ఒకరి సంగతులు ఒకరికి సరిగా తెలియకపోవడంవల్ల పెరిగిపోయే అపోహలు తొలగిపోయి, ముఖ్యంగా పరస్పర సహకారానికి ఒక రాచబాట ఏర్పడి, విజ్ఞాన ఫలాన్ని ప్రకృతి దత్తమైన సంపదలను అందరు పంచుకొని సమైక్యంగా కృషి చేసి ప్రపంచం నుంచి బాధా దారిద్ర్యాలను పారద్రోలడానికి అనువుగా ప్రపంచంలోని వివిధ భాగాలలో జీవిస్తున్న ప్రజలు ఒకరి నొకరు చక్కగా అర్థం చేసుకోవడం నేడు అత్యంత అవసరం.

"సమస్త దేశాలతోను సఖ్యాన్నే నెరపుతున్న మన భారతదేశంలో ఇట్టి సాంస్కృతిక సంబంధాల సంఘం వుండడం ఎంతైనా సముచితంగా వున్నది. ఈ సంఘం స్థాపించబడిన పిమ్మట గడచిన ఎనిమిదేళ్ల స్వల్పకాలంలోను ఇది ప్రశంసాపాత్రమైన కృషి చేసి న్యూఢిల్లీలో సొంత ప్రధాన కార్యస్థానాన్ని నెలకొల్పుకుంటున్నందుకు నా కెంతో ఆనందంగా వున్నది.

"ప్రస్తుతం ప్రపంచంలో వివిధ దేశాల మధ్య సాంస్కృతిక సంబంధ బాంధవ్యాల ప్రాముఖ్యాన్ని గురించి నేను వేరే వివరించ నక్కరలేదు. పరస్పర వాణిజ్యాభివృద్ధి దృష్ట్యా నైతేనేమి, సమాన లక్ష్య సాధన కృషి దృష్ట్యా నైతేనేమి ఒకరి నొకరు చక్కగా అర్థం చేసుకుంటూ పరస్పర లాభదాయకంగా వ్యవహరించాలనే ఉత్కంఠ, ప్రయత్నం మానవ సమాజంలో ఆదినుంచి కూడా వుంటున్నవే. భూసముద్ర మార్గాల ద్వారా ప్రయాణాలు చేయడం బహువ్యయ ప్రయాసలతో కూడుకొని వున్న ప్రాచీన కాలంలో సయితం వివిధ దేశాలు పరస్పరం సన్నిహిత సంబంధ బాంధవ్యాలను నెలకొల్పుకొని అన్యోన్యంగా కృషి చేసిన సంగతిని చరిత్ర ఉద్ఘోషిస్తున్నది. ఒకరితో ఒకరు సంబంధాలు కలిగి పరస్పర లాభదాయకంగా కృషి చేయాలనే ఈ కోరికే మానవులలో లేకపోతే ప్రపంచ చరిత్ర గతే మరొక విధంగా వుండి వుండవచ్చు ననడానికేమీ సందేహం లేదు.

"హుయాన్ త్సాంగ్, ఫా-హియాన్, ప్రఖ్యాత భూగోళ శాస్త్రవేత్త టోలెమీ, ఇబిన్ బటూటా, అల్బరూనీ, మార్కోపోలో మున్నగు యాత్రికులు ఈ దేశంలో ఆ మూల నుంచి ఈ మూల వరకు పర్యటించి తమ అనుభవాలను గ్రంథస్థం చేసివుండకపోతే భారతదేశ చరిత్ర రచన ఏ విధంగా సాగివుండేదో అని అప్పుడప్పుడు నేను అనుకుంటూ వుంటాను.

"అనేక విధములైన విశిష్టతలతో, విజ్ఞాన శాస్త్రాలు సాధించిన విజయాలతో, పెక్కు నూతన యంత్రాలతో, పరికరాలతో ఆధునిక యుగం ఆవిర్భవించింది. వీటి అన్నింటి ఫలితంగా అంతర్జాతీయ సాంస్కృతికాది సంబంధ బాంధవ్యాల సరళిలో సహజంగా కొన్ని మార్పులు, సర్దుబాట్లు అవసరం కాక తప్పదు. అయితే, సాంస్కృతిక అనుబంధాలు ప్రాతిపదికగా ఏర్పడిన అంతర్జాతీయ సంబంధాలు తక్కిన విషయాలు ప్రాతిపదికగా ఏర్పడిన వాటికంటె ఎక్కువ క్షేమదాయకంగాను, చిరస్థాయిగాను వుండగలవనే సంగతిని ఎవరూ విస్మరించజాలరు.

"కాగా, మిత్రరాజ్య సమితికి చెందిన వివిధ శాఖా సంస్థలు ప్రపంచ దేశాల మధ్య సామరస్య సాధనకై ప్రయోజనకరమైన సేవ చేస్తున్నవి. అయితే, ఈ విషయమై ఇతర అధికార, అనధికార సంస్థలు కృషి చేయడానికి కూడా ఎంతో అవకాశం వున్నది. ఒక దేశం మరొక దేశానికి తన విద్యార్థి బృందాలను పర్యటనకై, ఉన్నత విద్యాభ్యాసానికై పంపడం, సమానంగా ఆసక్తి గల విషయాలపై ప్రముఖుల ఉపన్యాసాలను, విద్వద్గోష్ఠులను ఏర్పాటు చేయడం మున్నగు కార్యక్రమాలను ఈ సంస్థలు అమలు జరిపించవచ్చు."

మౌలానా ఆజాద్‌కు జోహారు అర్పిస్తూ డాక్టర్ ప్రసాద్ ఇలా అన్నారు :

"మౌలానా ఆజాద్ విజ్ఞుడైన రాజనీతిజ్ఞుడు, దూరదృష్టి గల పరిపాలనాదక్షుడు, స్వార్థ త్యాగ నిరతుడైన దేశ భక్తుడు మాత్రమే కాక, గొప్ప విద్యాంసుడు, వక్త కూడా. ప్రాచ్య సాహిత్య సంప్రదాయాలను ఆయన పూర్తిగా ఆకళించుకొనడమే గాక, పాశ్చాత్య సంస్కృతికి గల కొన్ని ఉత్తమ లక్షణాలను సయితం పరిగ్రహించారు. మనలో చాలామందిమి ఆయనను ప్రాక్పశ్చిమ సంస్కృతీ సంప్రదాయ సమ్మేళనానికి ఒరవడిగా పరిగణిస్తున్నాము."

శంకుస్థాపనోత్సవం జరపవలసిందిగా ప్రెసిడెంట్ ప్రసాద్‌ను ఆహ్వానించడానికి ముందు విజ్ఞాన శాస్త్ర పరిశోధన, సంస్కృతీ శాఖల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ ప్రసంగిస్తూ, ఈ సంఘంలో కడసారి ప్రసంగించిన సందర్భంలో ప్రపంచ దేశాల మధ్య ఇతోధిక స్నేహ సామరస్యాలు నెలకొనవలసిన అగత్యాన్ని గురించి మౌలానా ఆజాద్ ఉగ్గడించిన సంగతిని, ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఇంతకు ముందు గల అపోహలు, పరస్పర భయ సందేహాలు తొలగిపోయి ఆ రెండు దేశాల మధ్య ఇతోధిక స్నేహ సామరస్యాలతో కూడిన శకం ప్రారంభం కాగలదని ఆయన ఆశించిన సంగతిని జ్ఞప్తికి తెచ్చారు.

సరిహద్దులో ప్రయాణికుల ఇబ్బందులు

స్వయంగా తెలుసుకొనడానికి ఢాకాలోని ఇండియా డిప్యూటీ హైకమిషనర్ పరిశీలన

ఢాకా, నవంబర్ 11—ఢాకాలోని ఇండియా డిప్యూటీ హైకమిషనర్ డాక్టర్ పూర్ణేందు కుమార్ బెనర్జీ, ఇద్దరు అధికారులతో పాటు నిన్న జెస్సూర్, ఖుల్నా పరగణా జిల్లాల సరిహద్దులోని బేనాపోల్ పెట్రాపోల్‌లలో ఇండియా పాకిస్తాన్ తనిఖీ ఠాణాలను పరిశీలించారు.

సక్రమమైన ప్రయాణపు అనుమతిగల ప్రయాణికులు సరిహద్దు దాటుతున్నప్పుడు చాల చిక్కులకు గురి చేయబడ్డారనే ఫిర్యాదులు రావడం వల్ల ఈయన పరిశీలించాడు. ఇలాటి చిక్కులు కలిగించి వాటిని తగ్గించడానికి గల అవకాశాలను సాధ్యమైతే స్థానికాధికారులతో చర్చించడానికి ఈ పరిశీలన ఉద్దేశించబడింది.

జెస్సూర్‌లో డాక్టర్ బెనర్జీ రాజషాహి డివిజన్ మిలిటరీ కమాండర్ బ్రిగేడియర్ అస్లంఖాన్‌ను, ఇతర అధికారులతోను సరిహద్దు సమస్యలను గురించి చర్చించాడు. జెస్సూరు పోలీసు సూపరింటెండెంటు, సబ్ డివిజనల్ ఆఫీసరు, అసిస్టెంట్ మేజిస్ట్రేటులతోసాటు డాక్టర్ ముఖర్జీ పాకిస్తాన్ ప్రాంతంలోని బేనాపోల్ తనిఖీ ఠాణాను చూడడానికి వెళ్లాడు. బేనాపోల్ జెస్సూరుకు 35 మైళ్లలకి వుంది. బేనాపోల్ రైలు స్టేషనులో ఈయన కలకత్తా నుంచి వచ్చిపోయే రైళ్లను, సరిహద్దులో రోడ్డుకు ఇరువైపులా వున్న తనిఖీ ఠాణాలను పరిశీలించాడు.

బేనాపోల్ నుంచి ఈయన సరిహద్దు దాటి ఇండియా ప్రాంతంలో ప్రవేశించి, ఇండియా అధికారులతో చర్చలు జరిపాడు. పాకిస్తాన్ తనిఖీ ఠాణాగుండా ఇండియాలో ప్రవేశించిన కొందరిని ఆయన అధికారుల ప్రవర్తనను గురించి దర్యాప్తు చేశాడు. పాకిస్తాన్ కస్టమ్స్ అధికారులు ప్రయాణికులను పూర్తిగా తనిఖీ చేయడం ఆయన చూచాడు. ప్రయాణం, ప్రయాణంలో కలిగే చిక్కులు మున్నగు వాటిని గురించి పూర్తిగా తెలుసుకొనడానికి ఆయన పలువురు ప్రయాణీకులను కలుసుకుని సంభాషించాడు.

ఢాకాకు తిరిగి వెళ్లడానికి ముందు ఆయన మరొకమారు బ్రిగేడియర్ అస్లంఖాన్‌ను కలుసుకొని, ప్రయాణికులకు ప్రస్తుతం కలుగుతున్న చిక్కులను తొలగించే దృష్టితో కొన్ని విషయాలను గురించి చర్చించాడు.

పంజాబు కాంగ్రెసు అధ్యక్షుడు

సర్దార్ దర్బార్ సింగ్ ఎన్నిక కాగల సూచన

(మన విలేకరి)

చండీఘర్, నవంబర్ 11— సర్దార్ దర్బార్ సింగ్, మాజీ మంత్రి, ప్రదేశ్ కాంగ్రెసు మాజీ కార్యదర్శి, పంజాబ్ కాంగ్రెసు అధ్యక్షులుగా, రాజీనామా చేసిన శ్రీ గురుముఖ్‌సింగ్ ముసాఫిర్ స్థానే ఎన్నిక కాగలరని తెలుస్తున్నది.

సర్దార్ దర్బార్ సింగ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్, ప్రదేశ్ కాంగ్రెసులోని యువకుల అభిమానాన్ని చూరగొన్న వ్యక్తి అని కాంగ్రెసులోని అభివృద్ధి వర్గాల ద్వారా తెలుస్తున్నది. కాంగ్రెసు హైకమాండ్‌వారు శ్రీ దర్బార్ సింగ్ అభ్యర్థిత్వానికి అంగీకరించినట్లు చెప్పబడుతున్నది కూడా.

రాజధానిలో తెలుస్తున్న సమాచారాన్ని బట్టి ఈ పదవికి మరొక పోటీ అనేది వుండకపోవచ్చునని, చివరి నిముషంలో ఒకవేళ ఎవ్వరైనా పోటీ చేయదలచినా సర్దార్ సింగ్ పెద్ద మెజారిటీతో ఎన్నిక కావడం తథ్యమని భావిస్తున్నారు.

కొత్త అధ్యక్షుని ఎన్నుకొనడానికి గాను పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యనిర్వాహక సమావేశం ఈనెల 20 వ తేదీన పాటియాలాలో జరుగుతున్నది. కాంగ్రెసు రిటర్నింగ్ ఆఫీసర్‌గా శ్రీ దుర్గాదాస్ ఖన్నాను కూడా సమావేశంలోనే ఎన్నుకొనగలరని తెలుస్తున్నది.

ఇలా అధ్యక్షుడు, రిటర్నింగ్ ఆఫీసర్ ఎన్నికతో పాటు ఎ. ఐ. సి. సి.కి అయిదుగురు డెలిగేట్లను కూడా ఈ సమావేశంలో ఎన్నుకొనవలసి వుంది. పోతే ఉపాధ్యక్షుడు, కార్యదర్శి వగైరాల ఎన్నిక మరొక సమావేశంలో జరుగుతుందని, కాగా కార్యవర్గాన్ని నియమించుకొనే అధికారాన్ని మాత్రం ఈ సమావేశంలోనే కొత్తగా ఎన్నిక కానున్న అధ్యక్షునికి ఇవ్వగలరని తెలుస్తున్నది.

ఇండియాలో పర్యటించడానికై నేపాల్ నుంచి వచ్చిన 15 మంది విద్యార్థులు గల ప్రతినిధివర్గం సోమవారంనాడు బొంబాయి నుంచి రైలులో మద్రాసుకు బయలుదేరి వెళ్లింది.

సింగపూరు ప్రభుత్వం చర్య

శ్రీ ఛటోపాధ్యాయ విమర్శ

హైదరాబాద్, నవంబర్ 11—ప్రసిద్ధ భారతీయ కవి శ్రీ హరీంద్రనాథ ఛటోపాధ్యాయ సింగపూరులో సుమారు ఒక పక్షం రోజు లున్న తర్వాత ఇక్కడికి తిరిగి వచ్చారు.

శ్రీ ఛటోపాధ్యాయ నేడిక్కడ మాట్లాడుతూ సింగపూరులో తన పర్యటన కాలాన్ని కుదించవలసిందిగా సింగపూరు ప్రభుత్వం నిర్బంధించిందని, భారతీయ సంస్కృతి వ్యాప్తిని అరికట్టడానికి ఉద్దేశపూర్వకంగా ప్రయోగించబడిన ఆ చర్య అంతర్యమని పేర్కొన్నారు.

తన సింగపూరు పర్యటనానుభవాలను తెలియజేస్తూ శ్రీ ఛటోపాధ్యాయ ఇలా అన్నారు :—

"సింగపూరులో పలు కొన్ని పాఠశాలలలో సరోజినీ నాయుడు, రవీంద్రనాథ టాగోర్‌ల పద్యాలను, ఇతర గేయాలను నేను గానం చేశాను. ఆ పాఠశాలల ప్రిన్సిపాల్స్ భారతీయులైన్నా, భారతీయ సంస్కృతిని అవగాహనం చేసుకోడానికి తమకు జ్ఞానదృష్టి ప్రసాదించుమని అన్నారు.

"రాజకీయాల గురించి నేను ఏమీ మాట్లాడలేదు. కాని, నేను సందర్శించిన పాఠశాలలలో భారతదేశం పట్ల అమోఘమైన శ్రద్ధాసక్తులు కలిగినవి. నా సింగపూరు పర్యటనకు కేవలం సంస్కృతీ వ్యాప్తియే ప్రధాన కారణం. ఇందులో రాజకీయం ఏమీ లేదు. నేను ఏదో ఒక సిద్ధాంత వాదిని కాను. నేను కేవలం కళాభిమానిని. నేను మార్క్సు గురించి వినడం తప్ప ఆయన గ్రంథాలు ఎన్నడూ చదువలేదు.

"భద్రత కారణాల దృష్ట్యా సింగపూరు నుంచి వెళ్లిపోవలసిందిగా నన్ను కోరారు. భారతీయ లలిత కళా సమితి సింగపూరులో కల ఒక థియేటర్‌లో పెద్ద ప్రదర్శనాన్ని ఏర్పాటు చేసింది. కాని, ఆ ప్రదర్శనానికి రెండు రోజులకు ముందుగానే సింగపూరు నుంచి వెళ్లిపోవలసిందిగా వలసల కంట్రోలర్ నాకు తెలియజేశాడు. సింగపూరు మరొకసారి వెడదామని అనుకుంటున్నాను."

జాతి పునర్నిర్మాణానికి మార్వాడీల తోడ్పాటు

హైదరాబాద్ సభలో గవర్నర్ ఉద్బోధ

హైదరాబాద్, నవంబర్ 12—దీపావళి ఉత్సవం సందర్భంగా రాజస్థానీ ప్రగతి సమాజ్ యాజమాన్యాన నిన్న ఇక్కడ మార్వాడీ హిందీ విద్యాలయంలో జరిగిన సభలో గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ప్రసంగిస్తూ, తమ తరగతులకు చెందిన ప్రజల పురోభివృద్ధికి మార్వాడీలు, ఇతర వర్గాలు జరుపుతున్న కృషిని ప్రశంసించారు.

మార్వాడీలు, ఇతర తరగతుల వారు జాతి శ్రేయోభివృద్ధికి కృషి జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉత్తమ పద్ధతులలో వర్తక, వాణిజ్యాలను జరపాలని ఆయన సలహా ఇచ్చారు.

సత్యం, చిత్తశుద్ధి వర్తక వాణిజ్యాలకు మార్గాలు కావాలని ఆయన ఉద్బోధించారు.

రాజస్థానీ సమాజ్ అధ్యక్షుడు శ్రీ రాధాకిషన్ జోగీ స్వాగతం చెప్పారు. శ్రీ రామకిషన్ ధూత్ సమాజ్ కార్యక్రమాలను వివరించారు.

కేరళ తోటల పనివారి వివాదాలు

స్పెషల్ ట్రిబ్యునల్ పరిశీలనకు పంపాలని ఐ. ఎన్. టి. యు. సి. అభ్యర్థన

ఎర్నాకుళం, నవంబర్ 12—కేరళ రాష్ట్రంలోని తోటల కార్మికుల వివాద పరిష్కారానికి చేసిన కృషి ఇప్పుడు సఫలమైంది గనుక వివాదాలను స్పెషల్ ట్రిబ్యునల్ పరిష్కారానికి పంపాలని కేరళ ప్రభుత్వం ఉత్తరువు చేయాలని కోరుతూ ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కేరళ కమిటీ నేడు తీర్మానించింది.

ఈ అభ్యర్థనను ప్రభుత్వం త్రోసిపేస్తే, కార్మికులు ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకత్వాన ఉద్యమం జరుపుతారని ఈ తీర్మానంలో హెచ్చరించబడింది.

కమిటీ సమావేశానికి (కమిటీ అధ్యక్షుడు) శ్రీ వి. కె. నాయర్ అధ్యక్షత వహించాడు. రాష్ట్రంలోని అన్ని తోటల ప్రాంతాల ఐ. ఎన్. టి. యు. సి. యూనియన్‌ల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. ఎ. దామోదర మీనన్ ప్రత్యేకాహ్వానంపై కొంతసేపు సమావేశంలో పాల్గొన్నాడు.

నక్రేకల్లు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

హైదరాబాద్, నవంబర్ 12—నల్గొండ జిల్లాలో గల నక్రేకల్లు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భవనం నిర్మించే నిమిత్తం స్థానిక ప్రజల నుంచి విరాళ రూపంలో 10,000 రూపాయల సొమ్ము వసూలు చేయబడింది. ఈ భవన నిర్మాణానికి విరాళాలు వసూలు చేసే నిమిత్తం ఇటీవల ఉపసంఘం ఏర్పాటు చేయబడింది.

ఈ భవన నిర్మాణానికి కావలసినంత సొమ్మును గ్రామస్థుల నుంచి వసూలు చేయబడిన తొలి ఫ్లాకు ఈ జిల్లాలో ఇదే. ఈ కేంద్రం నక్రేకల్లు ఏర్పాటు చేయబడుతుంది.

హైదరాబాద్‌లో సహకార వారోత్సవాలు సమాప్తి

హైదరాబాద్, నవంబర్ 12—అఖిల భారత సహకార వారోత్సవాలు నిన్న ఇక్కడ సమాప్తమైనవి. ఈ ఉత్సవాల సందర్భంలో నిన్న హైదరాబాద్ మహిళా పారిశ్రామిక సహకార సంఘం వారు సభ్యులకు విందు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ కో—ఆపరేటివ్ యూనియన్ కార్యదర్శి శ్రీ వెంకటేశ్వర రావుగారు సభకు అధ్యక్షత వహించారు. సాంస్కృతిక ప్రదర్శనాలు జరిగినవి. శ్రీమతి బాదిజమాల్ నిస్సా బేగమ్ వందన సమర్పణ చేశారు.

ఉద్యోగులు

హైదరాబాద్, నవంబర్ 9—ఆర్థిక శాఖలో అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ డి. కామయ్య విద్యా శాఖలో అసిస్టెంట్ సెక్రటరీగా నియమించబడ్డారు. ఈ స్థానంలో వున్న శ్రీ కె. రమణారెడ్డి అదే శాఖలో అసిస్టెంట్ సెక్రటరీగా వుంటారు. ఈ స్థానంలో వున్న శ్రీ జి. ఎం. అహమ్మద్ ఆర్థికశాఖలో డిప్యూటీ సెక్రటరీగా నియమించబడ్డారు.

డిప్యూటీ కలెక్టర్ శ్రీ జి. హెచ్. అన్సారీ డిప్యూటేషన్‌కై పిలిపించబడి, పరిశ్రమలు, వాణిజ్య శాఖ డైరెక్టరేకు టెక్నికల్ అసిస్టెంట్‌గా నియమించబడ్డారు. ఈ స్థానంలో వున్న శ్రీ డి. రామచంద్ర రావు రిలీవ్ అయ్యారు.

శ్రీ జె. సత్యనారాయణ మూర్తి సెలవు అనంతరం గుంటూరు జిల్లా గురజాలలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడి కాల్వ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులైనారు. ఈ స్థానంలో వున్న శ్రీ సి. హెచ్. వెంకట్రామయ్య పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో జనరల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ చేయబడ్డారు. ఈ స్థానంలో వున్న శ్రీ బి. వి. రమణమూర్తి కృష్ణా జిల్లాలో తహశీల్దారుగా రివర్టు అయ్యారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో భూ సంస్కరణలు

సత్వరమే అమలు జరపాలని ప్రజా-సోషలిస్టుపార్టీ విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 11—ప్లానింగ్ కమిషన్ సిఫారసుల ననుసరించి భూస్వామ్య సంస్కరణలను అమలుపరచడానికి సత్వరమే తగు చర్యలను తీసుకొనవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యవర్గం తీర్మానించింది. భూసంస్కరణలను అమలు పరచడంలో ఇప్పటికే ఎక్కువగా ఆలస్యం చేయబడిందన్న అభిప్రాయాన్ని కూడా ఆ కమిటీ వ్యక్తపరచింది.

ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యవర్గం రెండు రోజుల సమావేశం ఖమ్మంలో నవంబర్ 9 వ తేదీన సమాప్తమైంది. పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. గిరినారు ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో భూ సంస్కరణలపై తీర్మానం ఆమోదించబడింది.

సాలుకు 5,400 రూపాయల నికరాదాయమిచ్చే భూవసతిని గరిష్ఠ పరిమితిగా నిర్ణయించే ప్రతిపాదనను విమర్శిస్తూ ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యవర్గం తన తీర్మానంలో ఇలా పేర్కొన్నది :

"సాలుకు 3,600 రూపాయల ఆదాయమిచ్చే భూవసతిని గరిష్ఠ ప్రమాణంగా నిర్ణయించాలని ప్లానింగ్ కమిషన్ సిఫారసు చేసింది. ఈ సిఫారసును అమలు పరచడం అవసరం. భూస్వాముల నుంచి మిగులు భూమిని నష్టపరిహారం చెల్లించకుండా స్వాధీనం చేసుకొని భూవసతిలేని రైతులకు పంచిపెట్టాలి.

"ప్రభుత్వం సంకల్పించిన సహకార వ్యవసాయం సమష్టి వ్యవసాయానికి, దాని నుంచి భూములపై ప్రభుత్వం గుత్తాధికారానికి దారితీసి, రైతులు బానిసల స్థితిలోకి దిగజారిపోవలసిన పరిస్థితులు ఏర్పడవచ్చు, కావున సహకార సేవా సంఘాలను మాత్రమే ఏర్పాటు చేయాలి. అట్టి సహకార సంఘాల ద్వారా రైతులకు ఎరువులను, ట్రాక్టర్లను, విత్తనాలను, ఇతర వ్యవసాయ పరికరాలను సప్లయి చేయాలి. ఈ సంఘాల ద్వారా వాటిలో సభ్యులు కానివారికి కూడా ప్రయోజనాలను చేకూర్చాలి."

భూ సంస్కరణలపై ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి పోరాటాలను జరిపే నిమిత్తం అయిదుగురు సభ్యులతో ఉపసంఘం ఏర్పాటు చేయబడింది. ఇట్టి పోరాటాలలో చేరడానికి సంసిద్ధమౌతున్న ఇతర ప్రజాస్వామ్య పక్షాల సహకారంతో పోరాటాలు జరపాలని ఆ కమిటీ కోరబడింది.

పురపాలక సంఘాలకు ఎన్నికలు

రాష్ట్రంలో పురపాలక సంఘాలకు ఎట్టి ఆలస్యం లేకుండా ఎన్నికలు జరిపించాలని ప్రభుత్వాన్ని ఆ కమిటీవారు కోరారు.

తెనాలి మునిసిపాలిటీ రద్దును విమర్శిస్తూ వెంటనే ఎన్నికలు జరపాలని వారు కోరారు.

హనుమంతరావు కమిటీ సిఫారసులను ప్రయివేట్ రంగంలో గల పరిశ్రమలలోని కార్మికులకు వర్తింపజేయడానికి ప్రభుత్వం తన శక్తి కొలది తోడ్పడాలని ఆ కమిటీ విజ్ఞప్తి చేసింది.

అధిక వేతనాలు చెల్లించవలసి వచ్చిన పక్షంలో పరిశ్రమలను మూసివేయగలమని యజమానులు చేసే బెదిరింపులకు లొంగిపోరాదని ప్రభుత్వం కోరబడింది.

ఆయా పరిశ్రమలకు అర్హులైన వ్యక్తులను కేటాయించడంలో ప్రభుత్వానికి తోడ్పడే నిమిత్తం సలహా సంఘాన్ని నియమించాలని కూడా సూచించబడింది. ప్రస్తుతం గ్రాంటులు, అప్పులు తగిన వ్యక్తులకు అందడంలేదని, అందుచేత పేదలు నష్టపడుతున్నారని పేర్కొనబడింది.

కాశ్మీర్—జమ్మూ పోలీసులు ఢిల్లీ [illegible] బలరాజ్‌పై జరిపిన దౌర్జన్యాన్ని ఖండిస్తూ తీర్మానించబడింది.

ఆత్మకూరు బై-ఎలెక్షన్

ఆత్మకూరు నియోజకవర్గంలో త్వరలో జరుగనున్న బై—ఎలెక్షన్‌కు పార్టీ కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్యగారిని అభ్యర్థిగా కార్యవర్గం నిశ్చయించింది. శ్రీ కొండయ్యగారిని బలపరచవలసిందిగా అన్ని ప్రతిపక్షాలకు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో వరద బాధితులకు తగు సహాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది. శిస్తు రెమిషన్ మంజూరు చేయాలని, ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా సామగ్రి సప్లయి చేయాలని, చౌకధాన్యం డిపోలను ప్రారంభించాలని, పశువుల కొనుగోలుకు ఆర్థిక సహాయం చేయాలని కోరబడింది.

హైదరాబాద్, నవంబర్ 9—ఆర్యసమాజం నాయకుడు శ్రీ [illegible] ప్రారంభించిన [illegible] కోరుతూ జైపదీన్‌భాగ్‌లో ప్రారంభించిన యజ్ఞం అయిదవ రోజు సాగుతున్నది. దీనికి పెక్కుమంది హాజరవుతున్నారు.

అన్ని షోపుల్లో దొరుకును

మీరు మలబార్ గ్లోరి టాయిలెట్ సబ్బును ఎన్నుకొన్నది మిక్కిలి సరి

ది వెజిటబుల్ సోప్ వర్క్సు,
కోచికోడ్-1.

B·I

ఎస్. ఎస్. "రజూలా"

మద్రాసు, నాగపట్టణం నుంచి స్ట్రెయిట్స్ పోర్టులకు ప్రయాణం చేసే "రజూలా" లో బుక్ చేయబడిన ప్రయాణీకులు, ప్రయాణం రోజులు దిగువ తెలిపిన ప్రకారం మార్చబడినవని తెలిసికొనగోరుతున్నాము.

మద్రాసునుంచి — 21-11-58
నాగపట్టణంనుంచి — 22-11-58

బిన్నీ & కో (మద్రాస్) లి॥ 7, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1. | మధురై కంపెనీ ప్రైవేట్ లి॥ ఫస్టు లైన్ బీచి రోడ్డు, నాగపట్టణం

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు నం. 4

దిగువ పనులకు సీల్డు టెండర్లు 15—12—58 మ. 12 గం. వరకు చేరులాగున విజయవాడ, దక్షిణ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంట్ గారిచే కోరబడుతున్నవి.

వరుస సం.	పని పేరు.	పని సుమారు ఖరీదు	చెల్లించవలసిన ధరావతు సొమ్ము
1	గుని : అదనంగా 70 పెట్టెలు పట్టే లూప్ లైన్ సందర్భంలోను రెండవ హై లెవెల్ ప్లాట్‌ఫారం సందర్భంలోను రైల్వే భూమికి వెలుపల గట్టు నిర్మాణమును లారీల ద్వారా గాని, ఇతర సాధనముల ద్వారా గాని మట్టి పని	రు. 15,360/—	రు. 461/—
2	విజయవాడ: సత్యనారాయణ పురంలో 100 యూనిట్లు II టైప్ క్వార్టర్సు, 8 యూనిట్లు III టైప్ క్వార్టర్సు, 4 యూనిట్లు IV టైప్ క్వార్టర్సుకు రోడ్లు, సిటి వసతులు, డ్రైనేజి ఏర్పాట్లు	రు. 60,832/—	రు. 1825/—
3	ఏలూరు: II గ్రేడు కొత్త హెల్త్ యూనిట్ నిర్మాణము	రు. 69,894/—	రు. 2097/—

1 టెండరు ఫారములు అమ్మకుటకు కడపటి తేదీ 10—12—58.
2 మద్రాసు, చీఫ్ కాషియరువద్దగాని, విజయవాడ, డివిజనల్ పేమాస్టరువద్ద గాని, ధరావతు సొమ్ము తీసుకొనుటకు కడపటి తేదీ 12—12—58 మ. 12 గంటలు.
3 ఒక్కొక్క టెండరు ఫారం ఖరీదు క్రింద రు. 10/—మద్రాసు చీఫ్ కాషియరుకు గాని, విజయవాడ డివిజనల్ పేమాస్టరుకు గాని, దక్షిణ రైల్వే మీద ఏ స్టేషన్ మాస్టరుకు గాని చెల్లించి సదరు రశీదు చూపించిన మీదట టెండరు ఫారములు విజయవాడ, డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్సు) నుంచి పొందవచ్చును.
4 టెండరు ఫారముల ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు. సింగా వివరములు విజయవాడ, వర్క్సు ఆఫీసు, డివిజనల్ సూపరింటెండెంటు నుంచి పొందవచ్చును.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

ఉద్యోగం లేని వారు 100 జపానీస్ స్మాల్ స్కేల్ కాటేజి ఇండస్ట్రీస్ బుక్కు చదవండి. రు. 8/—(జాబులు ఇంగ్లీషులో వ్రాయండి) K. MANUBHAI & CO., Anand (KD)

ఉబ్బసము

చిత్రకోట ఉబ్బసనివారణ విభూతి, 28-11-58 శిర్ణమినాడు పాలతోచేర్చి సేవించుటవలన ఉబ్బసము, రొమ్ము పడిసెము, దగ్గు, శ్వాసదిబ్బెడు కఠినశ్వాస, పూపిరి ఆడకపోవుటను నివారించును. వెంటనేఇంగ్లీషులో వ్రాయండి Manager, Shri Mahatma Naga Baba Ayurvedashram P.O., CHITRAKOT, U.P.

ప్రకటన

పిటికట్ బాలికా మాధ్యమిక పాఠశాల, సామర్లకోట
1. పెద్దు టైము పని చేయుటకు ట్రెయిండ్ గుట్లో యోగ్యతలు గల ఉపాధ్యాయిని.
2. హిందీ ప్రచారక ప్యాసై సంగీతములో యోగ్యత గల ఉపాధ్యాయిని.
3. ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రెయినింగు పొందిన ఉపాధ్యాయిని.
గవర్నమెంటువారు అనుమతించిన ప్రకారము జీతములు ఇవ్వబడును. దరఖాస్తుదారులు ఒక నాపీ రాజమండ్రి బాలికా పాఠశాల ఇన్‌స్పెక్ట్రస్ వారి ఆఫీసుకు పంపవలెను.
కరస్పాండెంటు.

కోర్టు నోటీసు

1వ మునిసిఫ్ కోర్టులో, బెంగుళూరు
ఓ. ఎస్. 491/1958
వాది : ఓసెల్ (ఇండియా) తరఫున పార్ట్నర్, ఎస్. ఎం. పటేల్.
ప్ర. వాదులు : (1) కే. సుంకప్ప, బ్యాండ్ లార్డు, ఆల్గటూర్ గ్రామం, గుత్తి తాలూకా, కర్నూలు జిల్లా, (2) జి. వెంకటసుబ్బయ్య, వ్యాపారి, మేజిస్ట్రేట్ కోర్టు, నెంబరు 9/141, ఖజార్ స్టార్, అనంతపురం.
ఇందు మూలమున తెలియజేయునది ఏమనగా ప్రతివాదులకు నోటీసుల నిమిత్తం సై దావా 25—11—58 వ తేదీకి వాయిదా వేయబడింది. సదరు విచారణ రోజున ప్రతివాదులు కోర్టుకు హాజరు కాని పక్షంలో, దావా వారి పరోక్షమున తీర్మానించబడును.
కె. ఎస్. రామదాస్,
వాది తరఫు అడ్వకేటు, బెంగుళూరు.

శ్రీ మెహర్‌బాబా ప్రకటన సవరణ

12—11—58 ఆంధ్రపత్రిక దిన పత్రిక 2వ పేజి 1వ కాలంలో ప్రచురించబడిన ప్రకటనయందు "ఏదరకు నాకు ఏదేయుట్లై......" "బదులు చివరి వరకు నాకు ఏదేయుట్లై" అని చదువుకొనవలెను.

నోటిఫికేషన్

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు
రోగివ ట్యూబెర్‌క్యులస్ టీక్ డిప్లమో పరీక్ష చదివిన అభ్యర్థులకు, 1959 మార్చిలో, 17—3—59 తేదీ ప్రారంభించి సప్లిమెంటరీ పరీక్ష జరుపబడును. సై పరీక్షకు దరఖాస్తు ఫారములు దరఖాస్తుమీద, వాల్తేరులోని, ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు వద్ద నుండి పొందవచ్చును. నిర్ణీతమైన పరీక్ష రుసుముతో దరఖాస్తులు 30—11—58 వరకు స్వీకరించబడును.
(ఆజ్ఞానుసారము)
కె. వి. గోపాలస్వామి, రిజిస్ట్రారు,
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

క్రీడాలోకం

గార్ఫీల్డ్ సోబర్స్‌చే సెంచరీ

బరోడాతో వెస్ట్ ఇండీస్ జరిపిన క్రికెట్ పోటీలో

బరోడా, నవంబర్ 12—నిన్నటి రోజు బరోడా జట్టు బరోడా వెస్ట్ ఇండీస్‌లకు జరుగుతున్న క్రికెట్ పోటీలో నిన్న వెస్ట్ ఇండీస్ ఆటగాళ్ళు, వీరిని చేతిలో ఆటే వ్యక్తి శ్రీ గార్ఫీల్డ్ సోబర్స్ 108 పరుగులు చేసి, నిన్న సాయంకాలం ఆట ఆపుచేసేసరికి అవుట్ కాలేదు.

ఇండియాలో వెస్ట్ ఇండీస్ జట్టు పర్యటన ప్రారంభించిన పిదప వెస్ట్ ఇండియన్ సెంచరీ కొట్టడం ఇదే మొదలు. నిన్న సాయంకాలం ఆట ఆపుచేసేసరికి స్కోరు ఇలా వుంది:

వెస్ట్ ఇండీస్ : మొదటి ఇన్నింగ్స్ 239.
బరోడా : మొదటి ఇన్నింగ్స్ 133.
వెస్ట్ ఇండీస్ : రెండవ ఇన్నింగ్స్ : ఒక వికెట్ నష్టానికి 223 పరుగులు.

నేడు మధ్యాహ్నం భోజన విరామ సమయానికి బరోడా రెండవ ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లుకు 80 పరుగులు సాధించింది.

అంతకుముందు వెస్ట్ ఇండీస్ వున్నటి స్కోరుకే "డిక్లేర్" చేసింది.

ప్రసాద్ ఫైవ్స్‌పై నెప్ట్యూన్స్ గెలుపు

మద్రాసు బాడ్మింటన్ కడపటి పోటీ ఫలితం

మద్రాసు, నవంబర్ 12—నిన్న సాయంకాలం సైదాపేటలోని కార్పొరేషన్ హైస్కూలు గ్రౌండ్స్‌లో జరిగిన సైదాపేట రిక్రియేషన్ క్లబ్ బాల్ బాడ్మింటన్ టోర్నమెంటు ఫైనల్సులో ప్రసాద్ ఫైవ్స్ "బి" పై నెప్ట్యూన్ స్టుడియోస్ స్టాఫ్ క్లబ్ "బి" 2—1 గేములతో 25—29, 29—24, 29—26. పాయింట్ల ప్రకారం ఓడించి ఎస్. ఆర్. వి. ఆరను రోలింగ్ కప్పును చేటట్టేరది.

ఆట తీరుని చూడగా ప్రసాద్ ఫైవ్స్‌ను విజయలక్ష్మి వరించడం తథ్యమని తోచింది. అయితే, చివరి గేములో 12 పాయింట్లు వెనుకపడివున్న నెప్ట్యూన్స్ అద్భుత శక్తి యుక్తులు ప్రదర్శించి ఆట గతిని మార్చివేసింది. చీకటి పడడం ప్రసాద్ బృందాన్ని చిక్కులో పెట్టినట్లు తోస్తున్నది.

విజేతలలో రామారావు, అప్పారావు నార్లు, ద్వితీయ స్థాన మలంకరించిన వారిలో రైల్వే ప్రముఖ ఆటగాడు శ్రీ వై. వి. ఆర్. ప్రసాద్, శ్రీ ఆనందకుమార్‌లు (పెరంబూర్) అత్యంత ప్రతిభాపూర్వకంగా ఆడినారు.

రెండు టీముల ఆటగాళ్ళ పేర్లివి :—
నెప్ట్యూన్స్: అప్పారావు, మృత్యుంజయ రావు, రామారావు, గంగాధరం, కృష్ణమూర్తి గారలు.
ప్రసాద్ ఫైవ్స్ : వై. వి. ఆర్. ప్రసాద్, కుప్పరాజ్, ఆనందకుమార్, షాజహాన్, కన్నన్ గారలు.

ఈటె రువ్వడంలో కొత్త ప్రమాణం

బక్షీస్‌సింగ్ ప్రతిభ

పాటియాలా, నవంబర్ 9—నిన్న యిక్కడ పంజాబ్ పోలీసు పాటియాలా బ్రిగేడ్ ఎత్లెటిక్ పోటీలో ఈటె రువ్వడంలో మొత్తం భారత దేశానికి కొత్త ప్రమాణం సాధించబడింది.

శ్రీ బక్షీష్ సింగ్ 203 అడుగుల 2½ అంగుళాల దూరానికి ఈటె విసిరి కొత్త ప్రమాణం నెలకొల్పారు. ఇంతవరకు భారత ప్రమాణం ఇంతకంటె మూడు అడుగుల 11½ అంగుళాలు తక్కువ.

భారతీయ విద్యాభవన్ మద్రాసు శాఖ

గవర్నర్ శ్రీ మెధీచే ప్రారంభోత్సవం

మద్రాసు, నవంబర్ 9— మద్రాసు గవర్నర్ శ్రీ బిష్ణురాం మెధీ నేడు సాయంకాలం ఇక్కడ భారతీయ విద్యాభవన్ మద్రాసు శాఖకు ప్రారంభోత్సవం జరిపి, విద్యాభవన్ ప్రచురించిన ఐదు నూతన గ్రంథాలను శ్రీ రాజగోపాలాచారి రచించిన మహాభారతం లక్షవ ప్రతిని, రామాయణం 50 వేలవ ప్రతిని ఆవిష్కరించారు.

మైలాపూర్ రసిక రంజని హాలులో జరిగిన ఈ సమావేశానికి అత్యధిక సంఖ్యాకులు హాజరయ్యారు. సభ ఆచార్య టి. ఎ. వి. దీక్షితర్‌గారి వేదపఠనంతో ప్రారంభమైంది.

శ్రీ రాజగోపాలాచారి తాను ఈ సమావేశంలో పాల్గొనవందుకు విచారం ప్రకటిస్తూ పంపిన సందేశాన్ని శ్రీ ఎం. సుబ్బారావు అయ్యర్ చదివి వినిపించారు. శ్రీయుతులు మురార్జీ దేశాయ్, చింతామణిదేశ్‌ముఖ్, వై. బి. చావన్, భీమసేన్ సచార్, సి.పి. రామస్వామి సందేశాలను శ్రీ కె. బాలసుబ్రహ్మణ్య అయ్యర్ చదివి వినిపించారు.

భారతీయ విద్యాభవన్ సంస్థాపకుడు శ్రీ కె. ఎం. మున్షీ సభ్యులకు స్వాగతం చెబుతూ, మద్రాసు పౌరులు భవన్ కార్యకలాపాన్ని ప్రోత్సహించినందుకు ధన్యవాదాలు అర్పించారు.

పిదప మద్రాసు గవర్నర్ పుస్తకాలు ఆవిష్కరించారు. పిదప భవన్ మద్రాసు శాఖకు ప్రారంభోత్సవం జరిపారు.

తర్వాత విద్యాభవన్ బుక్ యూనివర్సిటీ జాయింట్ ఎడిటర్, గాంధీ స్మారకనిధి చైర్మన్ శ్రీ ఆర్. ఆర్. దివాకర్ విద్యాభవన్ కృషిని వివరించారు.

గరిష్ఠ కమతాల నిర్ణయానికి ముందుగానే పంపిణీ ఏర్పాట్లు

ఎ. ఐ. సి. సి. ఉపసంఘం చర్చల ఫలితంపై మద్రాసు మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

మద్రాసు, నవంబర్ 11— భూసంస్కరణలలో భూసంస్కరణలకు సంబంధించి ప్రభుత్వ విధానం, అందుకు సంబంధించిన ఇతర వివరాలతో గరిష్ఠ కమతాల నిర్ణయం అమలు పరచడానికి సంబంధించిన ఎ. ఐ. సి. సి. నియమించిన భూసంస్కరణల ఉపసంఘంతో ఈ విషయం కొంతకాలం క్రితం సమావేశంలో చర్చించిన మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం గారు నేడు విలేకరులకు వివరించారు.

ఢిల్లీ నుంచి నేడిక్కడికి తిరిగివచ్చిన శ్రీ సుబ్రహ్మణ్యంగారు సెక్రటేరియట్‌లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, భూసంస్కరణలకు సంబంధించి ప్రభుత్వ నిర్ణయమనేది "అంతిమమైన తీర్మానం" అనుకున్న కాదని అందరికీ అంగీకరించిన దని చెప్పారు. ప్రభుత్వరీత్యా పరిపాలనా సంబంధమైన ప్రాథమికమైన ఏర్పాట్లు అనేకం జరగవలసి వుండడమేగాక, దూరదృష్టితో కూడిన యోచనలు, చురుకుగా నిర్ణయాలు అమలు జరిగిపోవడం కూడా అత్యవసరంగా కావాలని చెప్పారు. ప్రజలకు హెచ్చుగా లాభించే విధంగా మిగులు భూములను ఏ విధంగా, ఎలాంటి పద్ధతిలో పంపిణీ చేయాలనేది ముందుగా నిర్ణయించుకొనకుండా భూస్వాముల నుంచి సవాలు మిగులు భూములను తీసుకొనడమనేది సాధ్యపడదని కూడా వివరించారు.

గరిష్ఠ ప్రమాణానికి మించిన మిగులు భూముల నిర్ణయం, అందుకు తగిన ఏర్పాట్లతోపాటు, ఈ నిర్ణయాల ఫలితంగా ఏర్పడగల కొత్త సమస్యలు, అంటే మిగులు భూములలో వెంటనే వ్యవసాయాన్ని ప్రారంభింపజేయడానికి అవసరమైన పెట్టుబడులు వగైరాలకు కూడా తగిన ఏర్పాట్లు జరగాలని అన్నారు. ఈ ఏర్పాట్లను ఎంతవరకు సహకారోద్యమంతో ముడిపెట్టవచ్చునో, మిగులు భూములను ఏ మేరకు ఈ సహకార రంగం నిర్వహించగలదో కూడా ముందుగానే యోచించుకొనవలసి వుంటుందని చెప్పారు. రైతులకు సహాయపడగల సహకార సంఘాలను దేశం మొత్తంమీద విస్తరింపజేయునప్పుడు, ముందుముందు చిక్కులు ఏర్పడవచ్చునని హెచ్చరించారు. ఈ విధంగా వున్న సమస్యలను గరిష్ఠ కమతాలను నిర్ణయించడానికి పూర్వమే పూర్తిగా యోచించుకొని, తగినన్ని ఏర్పాట్లు చేసుకొని భూసంస్కరణలను జయప్రదం చేయడానికి సిద్ధపడనప్పుడు, అసలు ఆ సమస్య నోలికే పోవడం సాధ్యపడదు" అంటూ ఢిల్లీ చర్చల ఫలితంగా ఈ విషయమై సుస్పష్టమైనదని అన్నారు. ఇందులో ఎంతవరకు ముందుకు పోగలం, ఎంతగా కోటాలను నిర్ణయించుకొని వ్యవహరించుకొనగలమనేది వివరంగా తయారుచేసుకొనవలసి వుంటుందని అంటూ, ఇలా వాస్తవికమైన సమస్యల గుర్తింపు కూడా ఈ సందర్భంలో కావలసినదనేది నిజంగా వాంఛనీయమైన ధోరణిగానే చెప్పుకొనవచ్చునని మద్రాసు ఆర్థిక మంత్రి అన్నారు.

భూదానం కింద వచ్చిన భూముల పంపిణీ సందర్భంలో తాము వివరించిన సమస్యలలో కొన్ని అన్ని రాష్ట్రాలకు అనుభవానికి వచ్చాయని, మిగులు భూములను సంపాదించడం సులభమే కాని, భూ సంస్కరణలను జయప్రదం చేయడానికి అనువుగా వానిని క్రమంగాను, వెంటనే ఫలితాలను ఇచ్చేవిధంగాను పంచిపెట్టడమనేది చాలాకష్టమైన పని అని కూడా ఆయన అన్నారు.

కౌలుదార్ల సమస్యలు

నిర్ణీతమైన తేదీలోగా కౌలుదార్లకు యాజమాన్యపు హక్కు ఇవ్వడమనేది రైత్వారీ పట్టాదార్ల విషయంలో ఎలా వర్తించగలదో చెప్పాలని విలేకరులు కోరగా ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు ఇందుకు సంబంధించిన బొంబాయి శాసనాన్ని ఉదాహరించారు. ప్రభుత్వానికి—సాగు చేసుకొనేవారికి మధ్య వుండే దళారుల (ఇందులో సొంత సాగు చేయని రైత్వారీ పట్టాదారులను కూడా బొంబాయి శాసనంలో చేర్చారు) సమస్యను రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా ఆలోచించవలసి వున్నాయన్నారు. మధ్య దళారి అంటే జమీందార్లు, ఈనాందార్లు అనే అర్థాన్ని మాత్రమే ఇంతవరకు చెప్పుకొనడం జరుగుతున్నదని,ఇప్పుడీ విషయాన్ని సొంత సాగు చేయని రైత్వారీ పట్టాదార్లను కూడా దృష్టిలో వుంచుకొని రాష్ట్ర ప్రభుత్వాలు జాగ్రత్తగా యోచించవలసి వుంటుందని కూడా శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

కేంద్ర వేతన నిర్ణాయక సంఘం

సిఫారసుల ప్రకటనలో విలంబన సూచన

మద్రాసు, నవంబరు 11— మద్రాసు ప్రభుత్వం ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు గత వారంలో ఢిల్లీలో వుండగా కేంద్ర వేతన నిర్ణాయక సంఘంతో చర్చలు జరిపారు.

మద్రాసు ప్రభుత్వోద్యోగులకు సంబంధించినంతవరకు ఈ చర్చల పర్యవసాన మేమిటని ప్రశ్నించగా, డిసెంబరునాటికల్లా వేతన నిర్ణాయక సంఘం సిఫారసులు వెల్లడి కాగలవని లోగడ తాము పడిన అభిప్రాయం నిజం కాకపోవచ్చునని, ఏనాటికి ఈ సంఘం సిఫారసులు వెల్లడి అయ్యేది ప్రస్తుతానికి కమిషన్‌కే తెలిసినట్లు లేదని ఆర్థిక మంత్రి అన్నారు.

ఏమైనప్పటికీ కేంద్ర వేతన నిర్ణాయక సంఘం చేయగల సిఫారసుల ప్రభావం రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీతాలపై కూడా పడగలదని శ్రీ సి సుబ్రహ్మణ్యంగారు వివరించారు.

హైదరాబాద్, నవంబర్ 9—ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు రహీం ఫుట్‌బాల్ కోచింగ్ స్కూలుకు ప్రధాన పోషకులుగా వుండడానికి సమ్మతించారని దాని గౌరవ కార్యదర్శి శ్రీ మహమ్మద్ మొహియుద్దీన్‌గారి ద్వారా తెలుస్తున్నది.

మైసూరు ప్రభుత్వం బియ్యపు నిల్వలు

ఐచ్ఛికమైన ధాన్య సేకరణ విధానం ద్వారా ఏర్పాటు

బెంగుళూరు, నవంబర్ 11— మైసూరు ప్రభుత్వం, ఇప్పుడి ప్రతిపాదనల ప్రకారం, పంటల కాలంలో ఐచ్ఛిక ధాన్యసేకరణ విధానం ద్వారా న్యాయమైన ధరలకు లక్షటన్నుల బియ్యాన్ని బఫర్ నిల్వగా ఏర్పాటు చేయగలుగుతున్నది.

ఈ పథకం కింద గత సంవత్సరం కాలంలో అర లక్ష టన్నుల బియ్యాన్ని సేకరించి, మార్కెట్‌లో బియ్యం ధరలు పెరిగినప్పుడు వీటిని విడుదల చేయడం ద్వారా ధరలను తగ్గించగలిగింది. ఇందులో ఇంకా 15,000 టన్నుల బియ్యం ప్రభుత్వం వద్ద నిల్వలో వున్నాయి. వచ్చేనెల మధ్యలో కొత్త పంట మార్కెట్‌లోకి వచ్చేలోగా వాటినందరాలు ఏరుల్లోనే చిక్కులను నివారించడానికిగాను ఈ సరుకును విడుదల చేయదలుస్తున్నారు కూడా.

రాష్ట్రం మొత్తంమీద ఈ ఏడాది పరిస్థితి బాగా పండినట్లు ఇప్పటికి అందిన వార్తల వల్ల తెలుస్తున్నది. కనుక ఈ ఏడాది కూడా ఈ పథకం జయప్రదం కాగలదని భావిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు త్వరలోనే ప్రకటించగలరట కూడా.

పాత ఆహార ధాన్యాలతో టోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగించాలని ఢిల్లీలో జరిగిన నిర్ణయం పిమ్మట ఇక్కడి వర్గాలలో కొందరి ఆమోదం, కొందరి విముఖత్వం కానవచ్చింది. ఆందోళనతో వివరాల కోసం వీరందరూ ఎదురు చూస్తున్నారు.

మైసూరు నుంచి బొంబాయికి బియ్యం దొంగ రవాణాలను నివారించడానికి గాను మైసూరు — బొంబాయి సరిహద్దులలో రవాణా నిషిద్ధ ప్రాంతాన్ని నాలుగైదు వారాలలోనే ఏర్పాటు చేసి, కొత్త పంట మార్కెట్‌లోకి రావడానికి ముందుగానే ఈ కట్టుదిట్టాలు పూర్తి చేయగలరని తెలుస్తున్నది. బొంబాయి మైసూరు సరిహద్దులలోని మైళ్ళ పరిధి తండిగింజల సిల్వలకు, రవాణా లైసెన్సు పద్ధతిని ప్రవేశపెట్టగలరని తెలుస్తున్నది. దక్షిణ ఆహార మండలంలో ఇలాంటి ఏర్పాటు జరగాలని మైసూరు ఆహారమంత్రి శ్రీ కె. ఎస్. పాటిల్ సూచనను ఢిల్లీలో జరిగిన దక్షిణ రాష్ట్రాల ఆహార మంత్రుల సభలో ఆమోదించారు.

సింధు జలాల వినియోగ వివాద

మ్యూనిచ్ నిపుణునితో ఇండియా సంప్రతింపులు

న్యూఢిల్లీ, నవంబర్ 9—సింధు నదీ జలాల వినియోగ వివాదంపై ప్రపంచ బ్యాంకి ఆధ్వర్యాన వాషింగ్టన్‌లలో జరుగ నున్న చర్చలలో పాల్గొనడానికి ముందుగా భారత ప్రభుత్వ ప్రతినిధి వర్గం మ్యూనిచ్ విశ్వవిద్యాలయ అంతర్జాతీయ న్యాయశాస్త్ర నిపుణుడు డాక్టర్ బెర్‌బెర్‌తో సంప్రతింపులని తెలుస్తున్నది.

భారత ప్రభుత్వం నూతన పథకం, 1952 నాటి ప్రపంచం బ్యాంకి పథకం ఆధారంగా నూతన పథకం సిద్ధపరచబడుతుందని తెలుస్తున్నది.

వచ్చే నెల చర్చలు

కరాచి, నవంబర్ 8—సింధు జలాల వినియోగంపై వాషింగ్టన్‌లో చర్చలు వచ్చే డిసెంబర్ మొదటి వారంలో జరుగ నున్నవని అధికార వర్గాల వారు తెలిపారు.

ఈ చర్చలు ఈ నెల జరుగుతాయని లోగడ భావించబడింది.

మీ మధుర సంతోష కాలం
డి న్యూట్రైన్ కన్‌ఫెక్షనరి కంపెని లిమిటెడ్
చిత్తూరు, ఆంధ్రప్రదేశ్

తామర?


కెంప్ కంపెనీవారి రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంట్ వాడండి
తక్షణమే గుణమునిచ్చుచూ ఆదినుండి నాటుకలో మన్న తామరపందు.
తామర, నదుములగజ్జి, దద్దులు తదితర చర్మవ్యాధులకు నివారణమగు ఆయింట్‌మెంట్—అది సుఖముగా పనిచేయును.
తయారుచేయువారు:
కెంప్ & కం. లిమిటెడ్
బొంబాయి — కలకత్తా
ఢిల్లీ — మద్రాసు.


ఆగ్నేయ రైల్వే — టెండర్లు

SEALED tenders are invited for Tender No. CON/COS/30/P & M/OL/29/10/C/58 for supply of one pneumatic drills upto reversible for upto 1-1/4" drilling capacity in steel with portable Diesel Air Compressor complete (one) with all accessories, attachments similar to as described in Catg. No. WP3 (May '57 edition) against M/s. Josts Engg. Co. Lt., Calcutta. Tenders will be opened on 28-11-58 at 12 noon.

టెండరు ఫారములు దిగువ సంతకముదారు (కన్‌స్ట్రక్షన్ సెక్షన్) గార్డెన్ రీచ్, కలకత్తా—23 నుండి పొందవచ్చును. ఇందుకుగాను కాపీకి రు. 2/—(వాపసు చేయబడదు) బయటవారు ఫరములకై నదో ఆయనకు నేరుగా మణి యార్డరు ద్వారా పంపిగాని లోకల్ ఫరములైనచో ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి నగదు రశీదు చూపించి గాని టెండరు ఫారములు పొందవచ్చును.

బయానా సొమ్ము రు. 280/— ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి సదరు రశీదును టెండరు ఫారముతో చేర్చి పంపవలెను. లేనిచో టెండరు నిరాకరించబడగలదు. కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ వద్ద ఇదివరకే రు. 1000/—ల పర్మనెంట్ డిపాజిట్ కలిగిన కంట్రాక్టర్లు బయానా సొమ్ము చెల్లించ నక్కరలేదు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్టున్ను టెండరుతో జతపరచి పంపవలెను.

కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు

ఇది అలోచించారా

[illegible] 70 [illegible] 8 [illegible] ఓ. ఏ. [illegible] 6 [illegible] ఏ. యస్. [illegible] 320 [illegible] రు. 5/— [illegible] అండ్ వినాయకం, 83, పీటర్సు రోడ్డు, మద్రాసు—14 కు ఉత్తరం వ్రాస్తే, పోస్టు ద్వారా పంపబడును.

ఇప్పుడు నేను హాయిగా ఉన్నాను!

ఈనో కడుపులోని అస్వస్థతకు త్వరగా ఉపశమనము కలిగించును!

మీరు చికాకుగా, బద్ధకముగా, మరియు చిటచిటలాడుతూ ఉన్నా, లేక మితిమీరి తిన్నా, కడుపులో అస్వస్థతతో బాధ పడుతున్నా, ఒక గ్లాసెడు మెరయుచు పొంగే ఈనోను త్రాగండి! అది త్వరగా గుణము కలిగించుట ప్రారంభించి, కడుపులోని బాధాకరమైన అస్థిమును పోగొట్టును. ఒంట్లో వేడిని తగ్గించును మరియు శక్తి ఉత్సాహములను తిరిగి ఇచ్చును!

సౌమ్యమైన, త్రాగుటకు బాగుండే ఈనోను కుటుంబములో పిన్నా పెద్దా అందరూ వాడవచ్చును. త్వరితముగా ఉపశమనము పొందుటకు ఒక గ్లాసెడు ఈనోను త్రాగండి!

ఈనో 'ఫ్రూట్ సాల్ట్' సహోత్సాహమును కలిగించును!
'ఈనో' మరియు 'ఫ్రూట్ సాల్ట్' అను మాటలు రిజిస్టరు చేయబడిన ట్రేడుమార్కులు
గ్రూప్ లేబొరెటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

మీరు వీరిలో ఎవరిని ఎన్నుకొంటారు?
'సాన్ఫొరైజ్డ్' దుస్తులను ధరించిన వారినని వేరే చెప్పాలా!

వికారమైన వేషధారణతో మంచి అవకాశములను జారవిడుచుకోకండి! మీరు నూలు బట్టలు లేక కుట్టి తయారుగా ఉన్న దుస్తులను కొనునపుడు వాటిమీద 'సాన్ఫొరైజ్డ్' ('Sanforized') లేబిలును చూడాలని జ్ఞాపక ముంచుకోండి. 'సాన్ఫొరైజ్డ్' లేబిలుగల బట్టలతో కుట్టిన దుస్తులు చాలా సార్లు ఉతికినా కూడ వాలనట్లుగా ఎన్నటికీ కుంగవని మీరు నమ్మవచ్చును!

లేబిలు మీద 'సాన్ఫొరైజ్డ్' గుర్తు ఉన్నదా అని గమనించండి
అలాచేస్తే మీ దుస్తులు ధాలనట్లుగా ఎన్నటికీ కుంగవు!

రిజిస్టరు చేయబడిన 'సాన్ఫొరైజ్డ్' అనే ట్రేడు మార్కునకు అధికారులైన క్లూయట్, పీబోడీ అండ్ కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో సంస్థాపితము) వారిచే ప్రచురింపబడినది, ఈ కంపెనీ యొక్క కచ్చితమైన ప్రమాణములకు తగినట్లుగా కుంగకుండా ఉండే బట్టలమీదనే 'సాన్ఫొరైజ్డ్' ట్రేడ్ మార్కు వేయుటకు అంగీకారము ఇవ్వడం.

వివరములకు : 'సాన్ఫొరైజ్డ్' సర్వీస్, 86 మెరీన్ డ్రైవ్, బొంబాయి 2

ఫోర్‌హన్స్ టూత్‌పేస్టును గురించి ఆశ్చర్యకరమైన వార్తలు

భారతదేశమందలి అన్ని ప్రాంతాలనుంచి అయాచితంగా వచ్చిన యోగ్యతా నిరూపక జాబులు ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు యొక్క అమోఘమైన విలువను బుజువు పర్చుచున్నవి.

ఇటీవల జరిగిన ఫోర్‌హన్స్ మెరిసే చిరునవ్వు పోటీ కాలంలో భారతదేశమందలి అన్ని ప్రాంతాలనుంచి అనేక యోగ్యతా నిరూపక జాబులు వచ్చినవి, అవి ఫోర్‌హన్స్ టూత్‌పేస్టుయొక్క అమోఘమైన విలువను బుజువు పర్చుచున్నవి.

ఈ స్వీయ గాథలను చదవండి :

"ఇప్పుడు నా వయస్సు 65 ఏళ్లు, నాకు కృత్రిమ పండ్లు లేవు, నా పండ్లేమాత్రమూ జరుగలేదు, పనుచిగుళ్ల బాధ లేదు, నా పండ్లు సంపూర్ణమైనదృఢంగా నున్నవి... ఇరవైయేళ్ళ ఫోర్‌హన్స్ టూత్‌పేస్టును విడువకుండా రోజూ వాడుతుండుటవల్లనే సంభవించినదని నేను దృఢంగా చెప్పుచున్నాను."

"నేను ఎల్లప్పుడూ నా రోగులకు ఫోర్‌హన్స్‌ను ఉపాదము చేసియున్నాను వారు పండ్లు లేక పనుచిగుళ్ల బాధలని నాకు తెలిపినప్పుడల్లా. అందులకు ఆ రోగులు నాయెడల చాల కృతజ్ఞులై యున్నారు."

"1953 లో నేను ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు వాడుట ప్రారంభించాను. అంతకుముందు నా పనుచిగుళ్లనుండి చాలా ఎక్కువగా నెత్తురు కారుచుండెను. ఈనాడు అనేకమంది యువకులకంటే చాల మేలైన పలువరుసను గలిగియున్నానని సగర్వంగా చెప్పుచున్నాను, నాకు పనుచిగుళ్ల బాధలేమాత్రమూ లేవు."

ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు అమెరికాయందలి దంత వైద్యుడైన డాక్టర్ ఆర్. జె. ఫోర్‌హన్ చే తయారు చేయబడినది. ఫోర్‌హన్స్ ఒక్కటే పనుచిగుళ్ల కొరకు డాక్టర్ ఫోర్‌హన్ గారి ప్రత్యేక పోషక పదార్థములను గలిగియున్న టూత్ పేస్టు.



ఫోర్‌హన్స్
మెరిసే తెల్లని పండ్లు మరియు ఆరోగ్యవంతమైన గట్టి పనుచిగుళ్ల కొరకు ఫోర్‌హన్స్

S. 21-TEL   GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

కాల్గేట్ క్లోరోఫిల్ చిగుళ్లను గట్టిపరుస్తుందని వైద్యపరీక్షల్లో రుజువైంది!

చిగుళ్లను బలపరుస్తుంది! కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్‌తో రోజూ పళ్లను క్రమంతప్పకుండా తోముకుంటే చిగుళ్లు గట్టిపడడానికి అవసరమైన జీవకణాలు పెరుగగలవు.

దుర్గంధాన్ని వెంటనే, గట్టిగా నిర్మూలిస్తుంది! ఇతర మామూలు టూత్ పేస్ట్‌లకంటే కాల్గేట్ క్లోరోఫిల్ టూత్ పేస్ట్ దుర్గంధాన్ని గట్టిగా నిర్మూలించగలదని ఇటీవల జరిగిన పరీక్షలో రుజువైంది.

దంతక్షయాన్ని నివారిస్తుంది! భుజించగానే కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్‌తో పళ్లు తోముకుంటే పళ్ల మెరుగును హరించే ఆమ్లాలను తగ్గించి, తద్వారా దంతక్షయాన్ని నివారించగలము!

ఇంతకు మించి సచ్చేతనమైన క్లోరోఫిల్ కలిగివున్న మరొక టూత్‌పేస్ట్‌లేదు



నీటిలో కరిగే క్లోరోఫిలిన్స్ గలవు.

ఇప్పుడు! ఆదాయకరమైన పెద్దసైజులో దొరుకుతుంది

రేడియో

(నవంబర్ 14, శుక్రవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 మంగళవాద్యం; 6-35 ప్రసార ఆరంభం; 6-40 భక్తిరంజని — దేవీస్తుతి. ఎమ్. అప్పారావు, కె. శాంతకుమారి, పి. సత్యవతి; 7-0 (ఇ. వా) 7-15 శ్రీ ఆంజనేయులు: పాట), (హైదరాబాద్ నుండి రిలే); 7-40 [illegible]; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-0 ఆర్కెస్ట్రా వాద్యబృందం: సంగీతం; 1-30 (రి); 1-40 హిం. వా; సాయంత్రం: 3-0 (న్యూ. రి); 3-15 వాతావరణ సూచన; 3-0 జాతీయ బాల దినోత్సవం ప్రత్యేక కార్యక్రమము; (ఢిల్లీ నుండి రిలే); 5-30 వివిధ దేశాల పిల్లల కథలు; 6-0 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం (గ్రామలక్ష్మి: గ్రామస్త్రీల కార్యక్రమం; గీతార్థసారము; ఊరి బావి మంచి నీరు; మన పల్లెలలో పిల్లలు, తల్లులబాధ్యత, పిల్లల చదువు — ప్రసంగం; జాతీయగీతాలు; పురాణగాథలు: సీతాదేవి అనసూయ; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (ఇ. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం-రంగురాట్నం పిల్లలకార్యక్రమం; (హైదరాబాద్ నుండి రిలే); 7-30 ప్రకటించబడును; 8-30 ఢిల్లీ నుండి రిలే అం); 8-50 వివాహ సంగీతం; 9-0 (ఆం. వా); 9-15 పెండ్లి పరీక్ష: నాటిక (హైదరాబాద్ నుండి రిలే); 9-30 (న్యూ. రి); 9-50 అల్లంరాజు సోమేశ్వరరావు: (గా); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 7-30 ఎ. ఎస్. చిన్నతంబిపిళ్లై; నాదస్వరం; (తిరుచ్చి నుండి రిలే); మధ్యాహ్నం: 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-10 వాతావరణ సూచన; సాయంత్రం: 5-0 ఢిల్లీ నుండి రిలే; 5-30 ప్రకటించబడును; 6-0 (రి); 9-0 ఆకాశవాణి వార్తలు; 9-15 (న్యూ. రి): 9-30 లలిత సంగీతం: 9-50 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (త. వా); 7-15 వాద్యసంగీతం: సినిమా పాటలు; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (త. వా); 2-0 ఆకాశవాణి రికార్డులు; సాయంత్రం: 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-15 వి. రుక్మిణి సంగీతం: పాట; 7-0 (త. వా); 7-15 (రి); 8-30 ఢిల్లీ నుండి రిలే; 8-50 (రి); 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-25 (రి); 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ): 405.4 మీ॥ ఉ॥ 6-30 సుప్రభాతం; 6-35 కార్యక్రమవివరణ; 6-40 భక్తిరంజని; 8-15 (హిం. వా); 8-30 పిల్లల ప్రత్యేక కార్యక్రమం (ఉ); మధ్యాహ్నం: 1-0 స్త్రీలకోసం (హిం.); 1-30 నార్మల్ పోజిస్; 2-10 (ఉ. వా); 2-20 పాతకాలపు (ఉ); 2-50 వివాహ సంగీతం: 4-15 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు 6-10 [illegible] (ఉ)-కవిత; రవీంద్ర కృతులు; 6-45 వివాహ సంగీతం; 7-15 గాంధీచర్చ (హిం; 8-30 ఢిల్లీ నుండి రిలే; 8-50 వివాహ సంగీతము; 9-15 (ఉ. వా); 9-50 [illegible]; 10-10 [illegible]; 10-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ॥ ఉ॥ 7-0 (తె. వా); 7-15 శ్రీ. ఆంజనేయులు: పాట; 7-40 గాంధీచర్చ; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-0 శ్రీ. ఆంజనేయులు: పాట; 1-50 (తె. వా); 2-0 వ్యవసాయ: విలయ విద్యార్థులు; 2-10 విలయ విద్యార్థులు:

ఆంధ్రలో ప్రజా-సోషలిస్టు, సోషలిస్టుపార్టీల ఏకీకరణ

—స్థానిక నాయకుల మధ్య చర్చలు

హైదరాబాద్, నవంబర్ 11—

ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రజా-సోషలిస్టు, సోషలిస్టు పార్టీలవారు "సోషలిస్టు, ప్రజాస్వామ్యశక్తుల" ఏకీకరణకుగాను గత వారంలో ప్రాథమిక సమాలోచనలు జరుపుతున్నారు. "చాలవరకు ఆశాజనకమైన విధంగా" ఆ సమాలోచనలు సమాప్తమైనట్టు తెలుస్తున్నది.

ఇండియా రాజకీయాలలో నేడున్న పరిస్థితులలో, నానాటికి ప్రజలతో సన్నిహితమైన సంబంధాన్ని కోల్పోతున్న కాంగ్రెసు సవాలును ఎదుర్కొనవలసి వున్న పరిస్థితులలో, ఏకీకరణ కదా సన్నిహితమైన సంబంధాలు అత్యవసరమని ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రజా-సోషలిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీల నాయకులు భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో జరిగిన సమాలోచనలలో ప్రజా-సోషలిస్టు పార్టీ తరఫున దాని చెయిర్మన్ శ్రీ ఎస్. బి. గిరిగారు, కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్యగారు, సోషలిస్టు పార్టీ తరఫున దాని చెయిర్మన్ శ్రీ అయిన పూడి వరధర్‌గారు, పార్లమెంటరీ సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ వి. వి. జి. రాజుగారు పాల్గొన్నారు.

ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యవర్గం నవంబర్ 8, 9 తేదీలలో ఖమ్మంలో సమావేశమైనప్పుడు సమైక్య సమాలోచనల ధోరణిని శ్రీ కొండయ్య గారు వివరించారు.

తొలిదశ సమాలోచనల వల్ల ఆశాజనకమైన పరిణామాలు సంభవం కాగలవనే నమ్మకం కలిగినందునే, ఈ ఉభయ పార్టీల నాయకుల మధ్యను ఇంకా కొన్ని సమాలోచనలు త్వరలోనే జరుగగలవని తెలుస్తున్నది.

సోషలిస్టు పార్టీతో సమాలోచనలు సాగించు ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యవర్గం అయిదుగురు సభ్యులతో ఉపసంఘాన్ని నియమించింది కూడా. దీనిలో శ్రీ ఎస్. బి. గిరి, శ్రీ కొండయ్య, శ్రీ ఆర్. ఉమారెడ్డి, శ్రీ ఆర్. ఎస్. [illegible]రెడ్డి, డాక్టర్ ఉపేంద్రరావుగార్లు వున్నారు.

పైరుల రక్షణ చర్యలు

తీవ్రతరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు

హైదరాబాద్, నవంబర్ 11— రెండవ ప్రణాళిక పూర్తి అయ్యే లోపల పైరుల రక్షణ పథకం కింద మందులు వగైరాలను జల్లడానికి ఉపయోగించే 340 పవర్ స్ప్రేయర్సు, 2,060 హ్యాండ్ స్ప్రేయర్సు, కొనడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

1956—57 లో 16.66 లక్షల ఎకరాలలో పైరుల రక్షణ చర్యలు జరుపబడినవి. దాదాపు 1031 లక్షల పండ్ల చెట్లు తెగుళ్ల నుంచి రక్షింపబడినవి.

1957—58 లో 6.59 లక్షల ఎకరాలలో పైర్లు, 1.86 లక్షల పండ్ల చెట్లు తెగుళ్ల ముప్పును వాటినుంచి రక్షింపబడినవి.

నేడిక్కడ అధికార ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, రాష్ట్రంలో పైరుల రక్షణ చర్యలు జరుపడంలో రైతులు విశేషంగా శ్రద్ధాసక్తులు ప్రదర్శిస్తున్నారని, అగ్రికల్చరల్ డిపోల ద్వారా, ప్రయివేట్ ఏజెన్సీల ద్వారా పెద్ద మొత్తాలలో మందులు వగైరాలు సప్లయి చేయబడిన వని, ప్రణాళిక కాలంలో పైరుల రక్షణ చర్యలు తీవ్రతరం చేయబడగలవని, అందు నిమిత్తం అదనపు పరికరాలు కొనుగోలు చేయబడగలవని, గ్రామ గ్రామానికి వెళ్లి పైరుల తెగుళ్లను నివారించడానికి ఉపయోగించే మందులు వగైరాలు రైతులకు అమ్మడానికి వ్యానులు కూడా ఏర్పాటు చేయబడగలవని తెలియజేశారు.

మత్స్య పరిశ్రమ అభివృద్ధి

ఆంధ్ర ప్రభుత్వం ఏర్పాట్లు

హైదరాబాద్, నవంబర్ 11—మత్స్య పరిశ్రమ కేంద్రాలను అభివృద్ధిపరచే దృష్ట్యా చెరువుల గురించి ప్రాథమికపు సర్వే జరుపడానికి ఉద్యోగుల దళాన్ని ఏర్పాటుచేసే ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది.

ప్రభుత్వానికి చెందిన చెరువులలో అన్ని కాలాలలోను నీరుండే వాటిని స్వాధీనం చేసుకొని, చేపల ఉత్పత్తిని హెచ్చించడానికి మత్స్య పరిశ్రమ శాఖవారు నిశ్చయించారు.

చెరువుల గురించి సర్వే జరుపబడిన తర్వాత చేపల పెంపకానికి అనువైనవి ఎన్నుకొనబడగలవు. అట్టి చెరువులు మత్స్య పారిశ్రామికులకు కౌలు కివ్వబడగలవు. ద్వితీయ ప్రణాళిక కాలంలో 600 చెరువులను స్వాధీనం చేసుకొనడానికి నిశ్చయింపబడింది.

బొంబాయికి 4570 మైళ్ళ దూరంలో శుక్రవారం ఉదయం భూకంపం సంభవించినట్టు బొంబాయిలోని సెసిమోగ్రాఫ్ కార్యాలయంలో రికార్డు అయింది.

[illegible] సంగీతం; 3-0 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడనుండి రిలే); 3-30 వివిధ సంగీతం; 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు: 4-15 వాతావరణసూచన, సాయంత్రం: 5-0 ఢిల్లీ నుండి రిలే; 5-30 'పిల్లల ప్రత్యేక కార్యక్రమం'—ముఖ్య అతిథి: శ్రీమతి [illegible] సంజీవరెడ్డి; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 [illegible]; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం-రంగురాట్నం పిల్లల కార్యక్రమం; 'జాతీయ బాల దినోత్సవం' జరుపవలసినంలోని బాలల సన్మాన కార్యకలాపాలు —రేడియో నివేదిక; 7-30 కర్నాటక సంగీతం; 9-0 (ఆం. వా); 9-15 పెండ్లి పరీక్ష: నాటిక — రచన: టి. కృష్ణ[illegible]రావు; 9-30 (న్యూ, రి); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

శ్రీకాకుళం, విశాఖ వరద బాధితులకు తక్షణ సహాయం

కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 11—శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలోని వరద బాధితులకు సహాయం చేసే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పడవలసిందిగా ఇండియా ప్రభుత్వానికి భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ కమిటీ విజ్ఞప్తి చేసింది.

ఆ కమిటీవారు నేడిచ్చిన ప్రకటనలో ఇలా పేర్కొనబడింది :—

"అతివృష్టివల్ల నష్టపడిన ఈ రెండు జిల్లాలలో తక్షణ సమస్యలపై ప్రభుత్వానికి సలహా లివ్వడానికి, వరద బాధితుల సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి జిల్లా, తాలూకా స్థాయిలలో అఖిల పక్షం సలహా సంఘాలను ఏర్పాటు చేయాలి.

"సన్నకారు రైతులకు వ్యవసాయిక ఋణాలను, విత్తనాలను, పశువులను, ఇళ్ళ నిర్మాణానికి అవసరమైన ఇతర వస్తువులను ఉచితంగా సప్లయి చేయాలి. చౌక ధాన్యం డిపోలను విరివిగా ఏర్పాటు చేయాలి. ఇంతవరకు 25 చౌక ధాన్యం డిపోలు మాత్రమే ప్రారంభింపబడినవి. ప్రజల అవసరాల దృష్ట్యా అవి మాత్రం చాలవు. ఈ డిపోల ద్వారా పరిస్థితులు పూర్తిగా మెరుగు పడే వరకు ఆహార ధాన్యాలను సప్లయి చేయాలి.

"వరదల మూలంగా ఈ రెండు జిల్లాలలో అపరిమితమైన ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించినవి. వరద పీడిత ప్రాంతాలలో అంటు వ్యాధులు ప్రబలవచ్చు. కాబట్టి అంటు వ్యాధుల నుంచి ప్రజలను కాపాడడానికి అవసరమైన చర్య లన్నిటిని తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము."

వరద బాధితులకు ప్రేమ సమాజం సహాయం

విశాఖపట్నం, నవంబర్ 6—విశాఖపట్నంలోని ప్రేమ సమాజం వారు వరద బాధితులకు దిగువ పేర్కొన్న సహాయం చేశారు: యలమంచిలి తాలూకాలో 8,339 గురికి భత్యం, 2400 మందికి పాలు, 1500 మందికిబట్టలు, 450 మందికి మందులు, అనకాపల్లి తాలూకాలో 3,817 మందికి భత్యం, 2,000 మందికి పాలు, 1,128 మందికి బట్టలు, 200 మందికి మందులు పంచిపెట్టబడినవి. చోడవరం తాలూకాలో కూడ సహాయ కార్యక్రమం నిర్వహించబడుతున్నది.

విపణివీధి

నవరసు రేటు

మద్రాసు, నవంబర్ 12—

	రూ. అ. పై.
నవరసు సిల్వర్ధర	73-8-0
హైగ్రేడ్ బంగారం	113-4-0
మామూలు బంగారం	111-0-0
వెండి 100 తులాలు	190-8-0
వెండి తులం 1-కి	1-15-0

వేరుసెనగ గింజలు

(531 పౌం. లు) కొత్త పంట 163-00 / 164-00

మొత్తం వెల రెడీ క్రేతం 1కి ఎక్సైజు డ్యూటీ గ. 25/-

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎస్. ఎస్. ఎ. రెడీ (సమ్మతోపా) 330.00

ఆముదం 500 [illegible] 330.00

కొబ్బరినూనె 37½ పౌండ్

ఎం. ఎస్. బ్రాండ్	40.50
ఆరోగ్య బ్రాండ్	39.50

పంచదార (సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా) (2 కన్.)

ఉయ్యూరు రూ. 107.00

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబర్ 12— రూ. న.పై.

వెండి 100 తులాలు రెడీ	184 12
" " " ఫార్వర్డ్	184 62
మైసూరు బంగారం రెడీ	112 75
నవరసు	74 00

న్యూయార్క్ ప్రత్తి (డిసెంబర్)

న్యూయార్క్, నవంబర్ 11—

నేటి క్లోజింగ్	36.21
నేటి ఓపెనింగ్	36.19

1958 నవంబర్ 13, గురువారం

విలంబినామ సంవత్సర

కార్తీక శుద్ధ తదియ

తిథియు రా॥ 2-28 గంటలవరకు

జ్యేష్ఠ రా॥ 8-15 గంటలవరకు

వర్జ్యం: తె॥ 3-41 నుండి 5-10 వరకు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

[illegible]

1. [illegible]
2. [illegible]

[illegible] 4-12-58 [illegible] 4 [illegible]

1. ఆసుపత్రి [illegible] నిర్మాణము.
   టెండరు ఫారముల ఖరీదు రూ. 10—20.
   ప్రథమ ధరావతు రూ. 2,800/—
   అగసవు ధరావతు రూ. 2.800/—
   టెండరు ఫారముల కొరకు దరఖాస్తు ఆఖరు తేది 27—11—58.
2. కొత్తగా నిర్మించబడిన భవనములకు కలుపుతూ నడవను నిర్మించుట.
   టెండరు ఫారముల ఖరీదు రూ. 10—20.
   ప్రథమ ధరావతు రూ. 3,000/—
   అగసవు ధరావతు రూ. 3,000/—
   టెండరు ఫారముల కొరకు దరఖాస్తు ఆఖరు తేది 27—11—58.

(సం) సి. కృష్ణారెడ్డి,
సూపరింటెండింగు ఇంజనీరు,
విజయవాడ సర్కిల్, విజయవాడ.

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఆఫీసు, ఒరిస్సా

నోటీసు నెం. 34747 Ind కటక్, 8—11—58.

డ్రెస్ లెదర్ అమ్మకం

టిటిలాఘర్—బౌద్ [illegible] టానరీలలో తయారు చేయబడిన సుమారు 30,000 పౌ. ల డ్రెస్సింగ్ చేయబడిన ఆవుల చర్మాలు 20,000 పౌ.ల ఎనుము తోలిక చర్మాలు టిటిలాఘర్‌లోను, బర్హంపూరులోను అమ్మకానికి దొరకును. ఆవుల చర్మము, ఎనుముల చర్మము, రెండు చోట్లా విడివిడిగా అమ్మబడును. టెండర్లు 24—11—58 మధ్యాహ్నం వరకు తీసుకొనబడును. వివరములు దిగువ సంతకందారు వద్ద నుండి పొందవచ్చును.

అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్, (లెదర్) ఒరిస్సా, కటక్—1.

వాడి చూడండి

చమత్కారమైన నిగనిగలాడే రంగు

షాలిమార్ సూపర్‌లాక్

సింథటిక్ ఎనామెల్

లోహము, చెయ్యి, చేయుటకు త్వరగా ఆరి, గట్టిగానద్ది వుండే దీర్ఘకాలం మన్నే, అందమైన నిగారింపుగల ఎనామెల్. ఇండ్లలోను, ఫ్యాక్టరీలలోను ఎటువంటి ప్రదేశానికైనా బ్రష్‌తోను, స్ప్రేతోను లేక వస్త్రము మూలంగా వేయవచ్చును.

ఒకదానితో నొకటి కలిపి వాడుకొనుటకు 38 రంగులలో 1 పైంటు, 1 గాలను టిన్నులలో, మరియు 5 గాలన్ల డ్రమ్ములలో లభించును.

SPW 458

SHALIMAR PAINT, COLOUR & VARNISH CO., PRIVATE LTD.,
CALCUTTA • BOMBAY • MADRAS • NEW DELHI • KANPUR



అద్భుతంగా పని చేస్తుంది

తలనొప్పి - కీళ్ళనొప్పి

జలుబు - కఫ నివారణకు

కోహినూర్ నీలగిరి తైలం

అన్నిచోట్ల దొరకును

స్వస్తిక్ ఏజన్సీ - మద్రాసు

ఏజంట్లు:— సి. ఎ. క్రిషన్, నెల్లూరు. నామా సత్యనారాయణ, బళ్ళారి

నీరసమును పోగొట్టుకొని క్రొత్తజవసత్వములను పొందండి

ఆ "క్రూషన్ సుఖమునకు" ధన్యవాదాలు

[illegible] "నీరసమును" అధిగమించవలెను. ఇది సామాన్యంగా శరీర ప్రకృతిలో [illegible] క్రూషన్ సాల్ట్సు [illegible] నిత్యము [illegible] కొనండి.

క్రూషన్ కెమిస్టులందరివద్దను అన్ని స్టోరులందును దొరుకును

అమ్మ ఒక్క రోజు జబ్బుపడ్డా జరగదు. అందుచేతే మలేరియా నుండి కాపాడుకోడానికి విడవకుండా 'పాలుడ్రిన్' వేసుకుంటుంది.

చెల్లెలు కాంత క్రమము తప్పక 'పాలుడ్రిన్' వేసుకుంటుంది. ఎందుకంటే మలేరియా వచ్చి ఆమె నాట్యపాఠములు చెడకుండా వుండుటకు.

'పాలుడ్రిన్'

మలేరియా నుండి

[illegible] సంరక్షించును

[illegible] 'పాలుడ్రిన్' [illegible]



చిన్న తమ్ముడు రాము మలేరియా జ్వరం [illegible] విడవకుండా 'అతడు' 'పాలుడ్రిన్' వేసుకుంటున్నాడు.



నాన్నగారు 1948 లో మలేరియా వచ్చేవరకూ ఎప్పుడూ దాని తలంచే లేదు. అప్పుడు నాన్నకు డాక్టరు 'పాలుడ్రిన్' యిచ్చారు. అప్పటినుండి నాన్న 'పాలుడ్రిన్' విడవకుండా ప్రతి వారం తీసుకుంటున్నారు.

ICI

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

ICP 797

హాయి డూమెక్స్ అన్నారా?

డూమెక్స్ బేబి సోప్‌తో స్నానము చేయునప్పుడు మీ బిడ్డ ఆనంద పరవశ చేష్టలకు మీరు ఆశ్చర్యపడి, సంతుష్టి జెందుదురు. ఏడ్పులకు బదులు చిరునవ్వులు [illegible]—ఎందుచేతననగా డూమెక్స్ మృదువైన చర్మములకున్ను పసి కన్నులకున్ను సౌమ్యమైనది మరియు కోమలమైనది. డూమెక్స్ వాడుట ప్రారంభించండి. ఇది లేత గులాబీ మరియు నీలం రంగుల రేపర్లలోనున్న లేత గులాబీ సబ్బు.

డూమెక్స్ బేబి సోప్

బిడ్డల చర్మమునకు శ్రేష్ఠమైనది



డూమెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, శివాజి హౌస్, బెల్లార్డ ఎస్టేట్, బొంబాయి—1.

మీకు మంచి బహుమతంటే ఇష్టమేనా? అయితే పోస్టుకి 30-11-58 లోగా 50 న. పై. పోస్టు బిళ్ళలు మాత్రం పంపండి.

ఆర్యన్ టూత్ బ్రష్ రెండిందాల ఉపయుక్తమైనది ... రెండిందాల సమర్థమైనది అవటంచేత దినదినం మీకు మెరుగైన దంత శ్రద్ధ నిస్తుంది! ఇతర టూత్ బ్రష్‌లకన్న ఎక్కువ మన్నికైనదై సరిగా సగం మొత్తం పేస్టు లేక టూత్‌పౌడర్‌తోనే మీ దంతాలను బహు బాగా, కుదురుగా శుభ్రపరుస్తుంది!



నిర్దుష్టంగా తయారుచేయబడిన **టూత్ బ్రష్**

స్టాండర్డు సైజులోను, బిడ్డల సైజులోను దొరుకును. ప్లాస్టిక్ కంటెయినర్లు, ఆర్యన్ శ్రేష్ఠమైనవి కూడా కలవు.

చాల తెల్లగా శుభ్ర పరుస్తుంది — చాల కాలం మన్నుతుంది

మద్రాసు మరియు కేరళ స్టేట్సుకు డిస్ట్రిబ్యూటర్సు:

ఎం. జి. సహాని అండ్ కంపెని బొంబాయి ప్రైవేట్ లిమిటెడ్, పి.బి. నం. 1956 మద్రాసు-1.

Printed and Published by A Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 257
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: శుక్రవారం
14-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

808220

12,500 మైళ్ల వెళ్లే రాకెట్ గ్లైడర్

కాని ఆన్టోనియో (టెక్సాస్), నవంబరు 12—రష్యా 12,500 మైళ్ల దూరంవరకు వెళ్లగల రాకెట్ గ్లైడరు రూపొందిస్తున్నట్టు అమెరికన్ రోదసీ శాస్త్రజ్ఞుడు డాక్టర్ [illegible] నేడిక్కడ ఒక విద్యాగోష్ఠిలో వెల్లడించాడు. రేడియో తరంగ వాదితమై మూడు అంచెలలో ప్రయాణించి ఈరాకెట్టు రష్యానుంచి మధ్య అమెరికా ప్రాంతంపైకి, కొరితే శుక్ర, అంగారక గ్రహాలమీదికి కూడా ప్రయోగించవచ్చునని ఆయన వివరించాడు.

టోకు వ్యాపారం కంట్రోల్ రైతులకు, వాడకందారులకు లాభం

ధాన్యం ధరలు కృత్రిమంగా పెరిగే అవకాశం వుండదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

డిశంబరునుంచి కేంద్రం అనుసరించే సేకరణ విధానం చర్చకు రాలేదట

(మన విలేకరి) హైదరాబాదు, నవంబరు 13—

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఆహార ధాన్యాలలో టోకు వ్యాపారం నిర్వహణకు రాష్ట్రాలలో విడిగా కార్పొరేషనుల నిర్మాణంవల్ల అటు రైతులకు, ఇటు వాడకం దారులకు కూడా న్యాయం జరుగుతుందని అన్నారు.

రైతులు హెచ్చు పంటలు పండించేటట్లు [illegible] ప్రోత్సహించడానికిగాను న్యాయమైన ధరలు వారికి అందజేస్తూనే, సరసమైన ధరలకు వాడకందారులకు కూడా తిండి గింజలను సప్లయి చేయడానికే టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించాలనే నిర్ణయం జరిగినట్లు శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పారు. రైతులు పొందే ధరలకు, వాడకందారులు చెల్లిస్తున్న ధరలకు మధ్య నేడు కానవస్తున్న విపరీతమైన తేడాను చాలావరకు తగ్గింపచేయవచ్చునని కూడా ఆయన అన్నారు.

ఈ కొత్త పథకం క్రింద, కొంతరు టోకు వ్యాపారులను లైసెన్సుల మీద ప్రభుత్వం నియమించడంవల్ల కృత్రిమంగా ధరలను పెంచివేయగల అవకాశాలు వుండవని, చిల్లర దుకాణాలలోని ధరలపై అధికారుల అజ్మాయిషీ నిరంతరం వుంటుందని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

కాని, [illegible]

సహకార సంఘాలు

[illegible]

సంజీవ రెడ్డిగారు [illegible] చెప్పారు.

కేంద్రం చేసే ధాన్య సేకరణ

[illegible] ధాన్యాల టోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఎలా నిర్వహించాలనే పథకం [illegible] జిల్లాలలోని మిల్లర్ల నుంచి ధాన్యం సేకరించడానికి కేంద్రం అనుసరిస్తున్న విధానం ఎలా మారుతుందనేది ముఖ్య మంత్రి కచ్చితంగా చెప్పలేక పోయారు.

అయితే కొత్త పంటలు డిశంబరులో మార్కెట్ కు వచ్చేదాకా [illegible] అని ఆయన అంగీకరించారు. కాని ఈ వ్యవహారాన్ని గురించి తాను ఢిల్లీలో చర్చలు కొనసాగించడానికి, జాతీయాభివృద్ధి మండలి సమావేశాల వల్ల అవకాశం లేకపోయినదట.

కేంద్రం అనుసరిస్తున్న "లాభం లేని ధరల" విధానం క్రింద కేంద్రం అధికారులు మిల్లుల నుంచి బియ్యం సేకరించడం వల్ల నిరసనగా 3200 మిల్లులను మూసివేయడంతో ధరలు పెరిగిపోయినందున, వెంటనే ధరలు తగ్గింపజేయడానికి, మిల్లులు తిరిగి పని చేసేటట్లు చేయడానికిగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిపై నాలుగు డెల్టా జిల్లాలలోను కేంద్రం బియ్యం సేకరణను నిలుపు చేసిన సంగతి చదువరులకు విదితమే.

ఇలా కేంద్రం అక్టోబరులో నిలుపుచేసిన బియ్యం సేకరణ విధానాన్ని, డిశంబరులోని పంటల కాలం నుంచి తిరిగి కేంద్రం ప్రారంభించగల దేమో తాను చెప్పలేనని ముఖ్య మంత్రి చెప్పిన [illegible] ఈ విషయంలో [illegible] ఊహించడానికి వీలు లేకుండా వుంది.

కాని పరిశీలకులు మాత్రం, తిండి గింజల ధరలు ఇంకా హెచ్చుగానే వుంటున్నందున, మాసాలు సమయంలో కూడా "ఉపేక్షించే" విధానాన్ని అనుసరించినప్పుడు, మధ్య వ్యాపారులు తిరిగి రైతుల నుంచి చౌక ధరలకు ధాన్యాన్ని

చైనాలో కొత్త వ్యవసాయ పద్ధతులు

కేంద్ర వ్యవసాయ మంత్రి వివరణ

మధుర, నవంబరు 13—కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ పంజాబురావు దేశముఖ్ నేడిక్కడ మాట్లాడుతూ, గింజకు గింజ చొప్పున చైనాలో [illegible] హెచ్చు పంటలు పండించే పద్ధతులను, అవి భారత రైతులు [illegible] అనుసరించవచ్చునేది తెలుసుకొనడానికి [illegible] మీద ప్రయోగ పరిశీలనలు [illegible] వెల్లడించారు.

[illegible] డాక్టర్ దేశముఖ్ [illegible] మాట్లాడుతూ, [illegible] విత్తనాలు చల్లడంతోపాటు కొత్త [illegible] తుల ద్వారా చైనావారు [illegible] కంటె హెచ్చుగా [illegible] వివరించారు. [illegible] వరకు నాగలితో దున్నినట్టు [illegible] వివరించారు. [illegible] భాగాన అమర్చడంతో [illegible] వాయువులు బయటికి పోవడానికి, మంచి వెలుతురు, గాలి భూమి పొరలలోకి పోవడానికి వీలు కలుగుతున్నదని కూడా వివరించారు. ఈ కొత్త పద్ధతి సాగులో గోధుమలు, మినుమ్ కాయగూరలలో [illegible] పంటలను [illegible] వెల్లడించారు.

ఈ వ్యవసాయ పద్ధతులను ఇండియాలో కూడా అనుసరించడానికి [illegible] నిపుణులను చైనాకు పంపించి [illegible] జరిపించగలమని కూడా తెలియజేశారు. [illegible] చైనాలో హెచ్చు [illegible] దానికి, మేలు రకం [illegible] వ్యవసాయ కూలీలు ఒకరి కొకరు పోటీ [illegible] తున్నారని కూడా అన్నారు.

వరి పంటను [illegible] నీరు పెట్టి పండించే కొత్త పద్ధతిని [illegible] దానికి ప్రయత్నిస్తున్నారని, ఇంకా పరిశీలన జరగవలసిన ఈ పథకం క్రింద పంట పెరిగే క్రమంలో పొలానికి నీరు పెట్టవలసిన అవసరం ఎంతమాత్రం వుండదని కూడా డాక్టర్ దేశముఖ్ భావించారు.

ఈ కొత్త వ్యవసాయ పద్ధతులను గురించి నవంబరు 22, 23 తేదీలలో [illegible] సమావేశమైనప్పుడు వ్యవసాయదారుల [illegible] సమితి వారు చర్చలు జరపగలరని, వివిధ రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు కూడా ఈ సమావేశానికి రాగలరని కేంద్ర వ్యవసాయ మంత్రి వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ లో భూ సంస్కరణలు

కాంగ్రెసు నిర్ణయాలు తెలిసేవరకు బిల్లు వాయిదా అవసరమని ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్ నవంబరు 13—

భూస్వామ్య సంస్కరణలపై అఖిల భారత కాంగ్రెసు కమిటీ నిర్ణయాలు వచ్చే జనవరిలో ప్రకటితం కాగలవని, కావున, రాష్ట్రంలో భూసంస్కరణలను ప్రవేశ పెట్టడానికి ఉద్దేశింపబడిన బిల్లును పెద్ద మార్పులు అవసరంలేకుండా ఆమోదించడానికి అప్పటివరకు వేచివుండడం సముచితమని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిక్కడ వెల్లడించారు.

అఖిల భారత కాంగ్రెసు కమిటీ తన నిర్ణయాలు చేయడంలో ఏమైనా ఆలస్యం జరిగినట్లయితే ప్రస్తుతం పరిశీలనలో వున్న భూసంస్కరణ బిల్లును ఆమోదించడానికి అనుమతించమని [illegible] కాంగ్రెసు హైకమాండును కోరగలనని ముఖ్య మంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు చెప్పారు.

ప్రస్తుతం పరిశీలనలో వున్న భూసంస్కరణ బిల్లు ప్రకారం [illegible] 5,400 [illegible] నిర్ణయించబడగలదు.

దేశమంతటా ఒకే విధమైన భూసంస్కరణ [illegible] కావచ్చునని, కాని అన్ని రాష్ట్రాలలు ఒకే విధమైన విధానాన్ని నిర్ణయించడం సాధ్యం కాకపోవచ్చునని, స్థానిక పరిస్థితుల దృష్ట్యా [illegible] అభిప్రాయం దృష్ట్యా ప్రత్యేక పద్ధతులు అవలంబించవలసి వుండగలదని శ్రీ సంజీవ రెడ్డిగారు వివరించారు.

అఖిల భారత కాంగ్రెసు కమిటీ [illegible] ఆంధ్రప్రదేశ్ ఉభయ శాసన సభల సంయుక్త సమావేశం జరిగిన పోవచ్చునని, భూసంస్కరణల బిల్లులో పెద్ద మార్పులు చెయ్యవలసిన అవసరం లేకుండా బిల్లు ఆమోదాన్ని సులభతరం చేయడానికి ఈ బిల్లును వాయిదా వేయడం అవసరమైందని ఆయన స్పష్టీకరించారు.

భూసంస్కరణలపై కాంగ్రెసు విధానం ఏవిధంగా వున్నప్పటికీ ప్రస్తుతం పరిశీలనలో వున్న బిల్లును పెద్ద మార్పులు లేకుండా ఆమోదించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెసు హైకమాండ్ అంతిమంగా అనుమతి నివ్వగలదన్న అభిప్రాయాన్ని ముఖ్య మంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు వ్యక్తపరిచారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశం

నవంబరు 24 వ తేదీన తిరిగి ప్రారంభం

హైదరాబాద్, నవంబరు 12—ఆగస్టులో ప్రోరోగ్ చేయబడిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాన్ని స్పీకర్ శ్రీ భీమసేన్ సచార్ నవంబరు 24 వ తేదీ నుంచి ఏర్పాటు చేశారు.

అసెంబ్లీ వచ్చే సమావేశంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రణాళిక స్థానంలో ప్రతిపాదించబడిన బిల్లు చర్చకు రాగలదని భావింపబడుతున్నది. ఈ బిల్లు ఇప్పుడు ఉభయ శాసన సభలు సెంబిరు జాయింటు సెలెక్టు కమిటీ పరిశీలనలో వుంది.

ఆచార్య వినోబా భావే భూదానోద్యమానికి దానంగా ఇవ్వబడిన గ్రామాల, భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఉద్దేశింపబడిన బిల్లు కూడా అసెంబ్లీ సమావేశంలో ఈసారి చర్చకు రాగలదని తెలుస్తున్నది.

డీగోల్ తో రాధాకృష్ణన్ గారి సమావేశం

పారిస్, నవంబరు 12—ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ గారు నేడు ఫ్రెంచి ప్రధాని జనరల్ డిగోలును కలుసుకొన్నారు.

సెంట్రల్ తిరువాన్కూర్ ప్రాంతంలోని పంపాషుగర్ ఫ్యాక్టరీ వద్ద రెండు వారాలుగా పంచదార చెరకు ఉత్పత్తిదారులు నిర్వహిస్తున్న సత్యాగ్రహం ఉత్పత్తిదారుల సంఘానికి, ఫ్యాక్టరీ యజమానులకు ఒడంబడిక కుదిరినందున శుక్రవారంనాడు విరమించబడింది.

రాష్ట్ర మంత్రివర్గంలో తిరుగుబాటుదారులకు ప్రాతినిధ్యం సమస్య

—త్వరలో హైదరాబాద్ లో చర్చలు

హైదరాబాద్, నవంబరు 12—

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులోని తిరుగుబాటు దారులకు శ్రీ నీలం సంజీవరెడ్డిగారి నాయకత్వాన గల రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించే విషయమై గతవారంలో ఢిల్లీలో చర్చలు జరిగిన వని, అయితే, ఆ చర్చలు ఇంకా పూర్తి కాలేదని నేడిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

తిరుగుబాటుదారులకు చెందిన ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, జాతీయ అభివృద్ధి సంఘ సమావేశానికి ముఖ్య మంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు ఢిల్లీ వెళ్ళినప్పుడు ఈ సమస్య గురించి సమాలోచనలు జరపడానికి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యు. ఎన్. ఢేబర్ సూచనపై ఆరు ప్రతినిధులు అయిదుగురు యూనియన్ రాజధానికి వెళ్ళినారని తెలియజేశారు. ఆ చర్చలలో తిరుగుబాటుదారుల ప్రతినిధులుగా శ్రీ కె. [illegible], శ్రీ కె. ఓబుల రెడ్డి, శ్రీ గోపాలరావు ఎక్బోటే, శ్రీ బొమ్మకంటి సత్యనారాయణ, డాక్టర్ ఎం. చెన్నారెడ్డి గార్లు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులో విభిన్నాభిప్రాయాలు గల రెండు వర్గాల మధ్య సామరస్యాన్ని సాధించడానికి కేంద్రమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ సహాలోచనలు జరపడానికి ప్రయత్నించారు. అయితే, ఈ చర్చలలో పాల్గొనడానికి ముఖ్య మంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు వైముఖ్యాన్ని ప్రకటించిన కారణంగా సమాలోచనలు పూర్తి కాలేదట.

నవంబరు ఆఖరు లోగా ఎప్పుడైనా ఈ విషయమై హైదరాబాద్ లో సమాలోచనలు జరిపి, వాటి పర్యవసానాన్ని కాంగ్రెసు హైకమాండుకు తెలియజేయవలసిందిగా కేంద్ర [illegible] కోరబడినట్లు విశ్వసించబడుతున్నది. ఆ ఒప్పందం స్వభావాన్ని గురించి విడిగా నివేదికలు పంపబడగలవట.

ఈ సూచన ప్రకారం జరుగగల చర్చల ఫలితం ఏమయినా ఇప్పుడే చెప్పడం తొందర పాటు అయినప్పటికీ, గత వారంలో ముఖ్య మంత్రి

(మిగతా 2 వ పేజీలో)

"ఆహార మండలాలు బహుశా రద్దు కావచ్చు"

మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ జెట్టి సూచన

(మన విలేకరి) బెంగుళూరు, నవంబరు 12—

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జెట్టి నేడిక్కడ మాట్లాడుతూ, ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించడం ఆచరణలో [illegible] తిరిగి ప్రవేశపెట్టడం వంటిది కాదని స్పష్టం చేస్తూ, కొత్త ఏర్పాట్లలో దేశంలోని ఇప్పటి ఆహార మండలాల విభజన వుండకపోవచ్చునని సూచించారు.

తిండిగింజల ధరలు [illegible] ధాన్యాలను తామే కొనుగోలు చేసి, వాడకందారులకు, ఉత్పత్తిదారులకు [illegible] సప్లయి చేయవలసివుంటుం దానికి [illegible] అన్నారు.

[illegible]

టోకు వ్యాపారం నిర్వహణకు పశ్చిమ బెంగాల్ ఆమోదం

[illegible], నవంబరు 12- [illegible] టోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించాలని [illegible] ప్రభుత్వం ఆమోదించింది. [illegible] ఈ నిర్ణయం జరిగింది.

దిగుమతి చేసిన ధాన్యాల అక్రమ విక్రయాల నివారణ

[illegible], నవంబరు 8- [illegible] ప్రభుత్వం 1958 వ సంవత్సరం [illegible]

[illegible]

కీ॥శే॥ డాక్టరు కోనేరు నాగయ్య చౌదరి ఎం.బి., బి.ఎస్.

జననం: [illegible] 15, 1901; మరణం: నవంబరు 7, 1958

పెద్ద కర్మ 16-11-1958 తేదీన బందరు రోడ్డునగల శ్రీవారి స్వగృహమునందు జరుపబడును.

— [illegible]



1959
శ్రీ విద్యా
డైరీలు
READY.
శ్రీ విద్యా పబ్లిషింగ్ హౌస్
కుంభకోణం.

"బాలప్రభ" డిసెంబరు ప్రత్యేక 25వ సంచిక [illegible] 22 వ తేదీ లోపున పైకం పంపవలెను. [illegible] 3/-. [illegible]
"బాలప్రభ" తిరుత్తణి (చిత్తూరు జిల్లా)

శ్రీ రంగనాథ
యాత్రా స్పెషల్
17-11-58 నెల్లూరునుంచి బయలుదేరును
35 రోజులు - రామేశ్వరయాత్ర
జ్యోతిర్ అయినాచలం ముక్కోటికి శ్రీరంగం చేరును
భోజనములతో సహా టిక్కెట్టు 1కి రు.150
20 సీట్లు మాత్రమే వున్నవి
25 రూపాయలు అడ్వాన్సు పంపిన సీటు రిజర్వు చేయబడును
17 తేదీ నెల్లూరు లేక 19 తేదీ రేణిగుంట యాత్రికులు చేరవలెను
వివరములకు:
కె. కన్నయ్య, ఆర్గనైజరు, 21/352, వాడివారి వీధి, నెల్లూరు.

సంగ్రహ ప్రకటనలు

మిల్లు అద్దె వేలం నోటీసు

భీమవరం గ్రామంలో పాలకొల్లు-పామర్రు రోడ్డుమీద వెల్కం సినిమా హాలుకు ఎదురుగా వున్న శ్రీ భీమవరం రైస్ అండ్ ఫ్లోర్ మిల్లు 1-12-58 తేదీ మొదలు 30-11-1962 వరకు నాలుగు సంవత్సరములు అద్దెకు యిచ్చుటకు 17-11-58 తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు మిల్లు వద్ద వేలం వేయబడును. సదరు వేలంలో పాల్గొనేవారు రు 1,000 లు ముందు అడ్వాన్సుగా డిపాజిట్టు చేసి పాటలో పాల్గొనవలెను. పాట పాడిన మొత్తమునకు పాట ఖాయము చేయబడును. అద్దె షరతులు పాటకు ఒక రోజు ముందు నుండి మిల్లు ఆఫీసులో తెలుపబడును.

గుండు కృష్ణావతారం,
భీమవరం, 10-11-58.

ఉబ్బసము

శ్రీ[illegible]కోట ఉబ్బసనివారణ విభూతి, 28-11-58 [illegible] వివాడు పాలతోచేర్చి సేవించుటవలన ఉబ్బసము, రొమ్ము పడిసెము, దగ్గు, శ్వాసదిబ్బెడు, క్షీణశ్వాస, పూపిరి ఆడకపోవుటను నివారించును. వెంటనేఇంగ్లీషులో వ్రాయుండి Manager, Shri Mahatma Naga Baba Ayurvedashram P.O., CHITRAKOT, U.P.

ప్రకటన

గూడూరు పురపాలక ఆయుర్వేద అనువైద్య శాలకు కాంపౌండరు పనికిగాను అర్హత గలవారు దరఖాస్తులు 20-11-58 తేదీ లోపల చేరులాగున పంపుకొనవలయును. జీతము రు.40-లు 40-1-55 స్కేలులో మరియు అందుకు సంబంధించిన అలవెన్సులు యివ్వబడును.

కమీషనర్, గూడూరు మునిసిపాలిటీ.

టెండరు నోటీసు

జగ్గయ్యపేట పంచాయతీ

కృష్ణాజిల్లా జగ్గయ్యపేట పంచాయతీ వారి గాంధి పార్కులోని పిల్లల ఆటస్థల విభాగములో కాంబినేషన్ సెట్, మెర్రీ గోరౌండ్, సీసా, హారిజాంటల్ బార్ వగైరా ఆటవస్తువులను అమర్చి ఒప్పగించుటకు 19-11-58 తేదీ (బుధవారం) సాయంత్రం 4 గంటల వరకు పంచాయతీ ఆఫీసులో ఈ క్రింది సంతకము చేసినవారిచే సీల్డు టెండర్లు తీసుకొనబడును. సదరు టెండర్లు అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు తెరువబడును. ముందుగా రు. 25 లు డిపాజిట్టు చెల్లించి రసీదును టెండరుతో జతపర్చిననేగాని టెండర్లు అంగీకరించబడవు. ఇతర వివరములు ఆఫీసు పని వేళల వేళలో తెలుసుకొనవచ్చును.

(సం) టి. ఆంజనేయులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

గుంటూరు తాలూకా నూతక్కిలో వేంచేసియున్న శ్రీ వరద వేణుగోపాలస్వామివారి దేవస్థానంలో మండపం కట్టుటకు సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి.

పని విలువ సుమారు రు. 5,000/-
టెండరు డిపాజిట్టు రు. 200/-
టెండరు ముగింపు తేదీ 25-11-58

[illegible], మేనేజింగు ట్రస్టీ.

టెండర్లు

[illegible]

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

1958 నవంబర్ 14 శుక్రవారం

విదేశాల సహాయం

దక్షిణ, ఆగ్నేయ ఆసియా దేశాల ఆర్థికాభ్యుదయ సాధనకై కొలంబో ప్రణాళిక సలహా సంఘ సమావేశంలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సూచించిన పంచసూత్ర ప్రణాళిక ఆసియా ఖండ ప్రజలకు హర్షకారణం కాగలదు.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ మొన్న తన ప్రసంగంలో సూచించిన అంతర్జాతీయ వాణిజ్యాభివృద్ధి, సాంకేతిక నిపుణుల సహాయం, ప్రైవేటు పెట్టుబడులు, ఋణ సహాయం, ప్రాజెక్టులకు అప్పులు పెట్టడంలో ప్రత్యేక సౌకర్యాలు అనే అయిదు విధానాలు ఆసియాలోని బడుగు దేశాల ఆర్థికాభివృద్ధికి తోడ్పడగలవనడానికి సందేహం లేదు.

ఆర్థికాభ్యుదయాన్ని ఆశించే ఏదేశం కానీ ప్రధానంగా స్వయంసహాయంపై ఆధారపడవలసిన మాట వాస్తవమే. అయితే, చారిత్రక, రాజకీయ కారణాలవల్ల ప్రాక్పశ్చిమ రాజ్యాల పరిస్థితులలో ఏర్పడిన అంతరాన్ని బట్టి, పారిశ్రామిక రంగంలో విశేషంగా వెనకబడిన ఆసియా ప్రజల సత్వరాభ్యుదయానికి వారి స్వావలంబనంతో పాటు సంపన్న రాజ్యాల సహాయం కూడా అవసరం.

ఆర్థిక రంగంలో నేడు ఉన్నత స్థాయి నందుకున్న పాశ్చాత్య రాజ్యాలు అన్యోన్య సహాయం లేకుండానే అట్టి అభ్యుదయాన్ని కాంచ లేదు. అందుచేత, వెనుక బడ్డిన ప్రజలు ఇతరుల నుంచి ఆర్థిక సౌకర్యాలను అపేక్షించడంలో సిగ్గు పడవలసిన అవసరం లేదు.

దీర్ఘకాలం రాజకీయ పారతంత్ర్యానికి గురి చేయబడిన ఆసియా ఖండప్రజల సముద్ధరణ పట్ల పాశ్చాత్య జాతులకు గల నైతిక బాధ్యత విషయం అటుంచి, దక్షిణ, ఆగ్నేయ ఆసియాలోని దాదాపు 70 కోట్ల ప్రజల ఆర్థికాభ్యుదయం సంపన్న రాజ్యాలకు ప్రయోజనకరమే కాని, హానికరం కాజాలదు.

కొలంబో ప్రణాళిక సలహా సంఘ సమావేశంలో భారతదేశం పక్షంగా మాట్లాడిన ఇండియా ఆర్థిక ఉపమంత్రి శ్రీ భగత్ సూచించిన విధంగా, సంపన్న దేశస్థులు పెట్టిన పెట్టుబడుల ఫలితంగా బడుగుదేశాల ప్రజల జీవన ప్రమాణాలు పెరిగినప్పుడు పెట్టుబడి వినియోగానికి అవకాశాలు పెరగగలవు. వర్తక, వాణిజ్యాలుసయితం వృద్ధిచెందగలవు. అందుచేత, బడుగుదేశాల ఆర్థికాభ్యుదయం ఆ దేశాలకే కాకుండా, సంపన్న దేశాలవారికి కూడా లాభకరమేనని దూరదృష్టిచే గ్రహించవచ్చు.

కొలంబో ప్రణాళికలో సభ్యత్వం గల ఆసియా దేశాలు ఇండియా, పాకిస్తాన్, సింహళం, మలయా, బర్మా, కంబోడియా, నేపాల్, ఇండొనీసియా, లావోస్, వియత్‌నామ్, థాయ్‌లెండ్, ఫిలిప్పీన్‌లూ, బ్రిటిష్ ఆధిపత్యం కిందగల సింగపూర్, బోర్నియో, సారవాక్‌లు. పైదేశాలకు సహాయం చేస్తున్న రాజ్యాలు అమెరికా, బ్రిటన్, కెనడా, జపాన్, న్యూజీలెండ్, ఆస్ట్రేలియాలు.

పైనుదహరించిన దేశాల సహజ దారిద్ర్యానికి తోడు, వాని ఆర్థిక పరిస్థితి మరింత అధ్వాన్నం కావడానికి గడచిన ఒకటి, రెండు సంవత్సరాలలో మరి కొన్ని కారణాలు తోడైనవి. పంటలు పాడై, ఓయ్యం ధర పెరగడం వల్ల ముఖ్యంగా ఇండియా, పాకిస్తాన్, ఫిలిపీన్‌లు దెబ్బతిన్నవి. ప్రజల జీవన ప్రమాణాలలో సాధించబడిన స్వల్పమాత్రపు అభివృద్ధి జనాభా పెరుగుదల మూలంగా విఫలం కావడం ఘటించింది. రష్యా చేసిన తగరం ఎగుమతులు మలయా, ఇండొనీసియాలకు నష్టం కలిగించగా, మిల్లు గుడ్డల విషయంలో చైనా పోటీ ఇండియా, జపాన్‌లను దెబ్బ కొట్టింది. ప్రపంచమంతటా రబ్బరు ధర తగ్గడం వల్ల సింహళం, మలయా, ఇండొనీసియాలు నష్టం పాలైనవి.

విశేషించి, ఇండియా పంచవర్ష ప్రణాళికలను కొనసాగించడంచేత, విదేశ మారక సౌకర్యం కొరతవడడం కారణంగా అది పరదేశాల సహాయంపై ఆధారపడవలసిన పరిస్థితులు ఏర్పడినవి. ఇండియా ఆర్థిక పోషవాన్ని గురించి విదేశాల ఆర్థిక వేత్తలే సంతృప్తి వెలిబుచ్చారు. ప్రణాళికా బద్ధంగా ఇండియా నిర్వహిస్తున్న ఆర్థికాభివృద్ధి పథకాలలో పబ్లిక్, ప్రైవేటు రంగాలమధ్య సమన్వయం సాధించబడిందని ఇటీవల అంతర్జాతీయ ద్రవ్యనిధుల సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ జీన్‌వాన్ హౌటీ అంతటి నిపుణుడే ప్రశంసించాడు.

అందుచేత, ఇండియా కేమి, కొలంబో ప్రణాళికకు చెందిన తదితరదేశాల కేమి ఇతోధికమైన ఆర్థిక సహాయాన్ని చెయ్యడానికి, పెట్టుబడులను పెంచడానికి సంపన్నరాజ్యాలు వెనుదీయవనే ఆశిస్తున్నాము.

రాగల మూడేళ్లలో కెనడా కొలంబో ప్రణాళికకు తన విరాళాన్ని 3½ కోట్ల నుంచి 5 కోట్ల డాలర్లకు పెంచగలనని చెప్పింది. వచ్చే నాలుగేళ్లలో సాంకేతిక సహాయంకింద బ్రిటిష్ ప్రభుత్వం 20 లక్షల పౌనులు అదనంగా సహాయం చెయ్యడానికి అంగీకరించింది. ఇది ముదావహమే. కొలంబో ప్రణాళికద్వారా ఆసియా దేశాలు అమెరికానుంచి ఇంతవరకు పొందిన సహాయం తక్కువ కాదు. అయినా, ప్రపంచ రాజ్యాలలో అత్యంత సంపన్నమైన అమెరికా బడుగుదేశాల అభ్యుదయానికి ఎంత సహాయమైనా చెయ్యవచ్చు. ఐసెన్‌హోవర్ పంచసూత్రాలు అందుకు సాధనం కాగలవని నమ్ముతున్నాము.

సాక్షులకు అబ్దుల్లా అనుచరుల బెదరింపు

జమ్మూ, నవంబర్ 12—షేక్ అబ్దుల్లాను, మరి 25 మందిని విచారిస్తున్న స్పెషల్ మేజిస్ట్రేట్ కోర్టుకు ప్రాసిక్యూషన్ తరపు ప్రధాన న్యాయవాది నేడు ఒక అర్జీ దాఖలు చేస్తూ తమ సాక్షులను బెదరించడానికి అబ్దుల్లా అనుయాయులు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నాడు.

ముద్దాయిల అనుయాయులు సాక్షులను కలుసుకొని తమకు ప్రతికూలంగా సాక్ష్యమిస్తే ఎదుర్కొనవలసిన ప్రమాదాలను గురించి హెచ్చరించినారట.

పోలీసులకు లోగడ యిచ్చిన వాఙ్మూలానికి భిన్నంగా సాక్ష్య మివ్వడంలో ప్రమాదమేమీ లేదని కొందరు సాక్షులకు వారు చెప్పినట్లు ప్రాసిక్యూషన్ తరపు ముఖ్యన్యాయవాది చెప్పినట్లు శ్రీ మిత్తర్ తెలియజేశాడు.

హజ్రత్‌బాల్ కేసులో జామీనుపై విడుదల చెయ్యబడిన కొందరు ముద్దాయిలు ప్రాసిక్యూషన్ తరపు సాక్షులను ఎదురు సాక్ష్యం చెప్పవలసిందని కోరడానికి ప్రయత్నిస్తున్నట్లు శ్రీ మిత్తర్ వెల్లడించాడు.

పిమ్మట మేజిస్ట్రేటు షేక్ అబ్దుల్లాను ప్రతివాదం చెయ్యడానికి ఏర్పాట్లు పూర్తి చేసుకొన్నావా? అని అడిగారు.

ప్రధాని నెహ్రూకు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్‌కు తాను వ్రాసిన లేఖలను అధికారులు కొట్టివేసినారని, ఆ న్యాయవాదిని ఏర్పాటు చేసుకోడానికి సంబంధించినవని, కేసు విచారణను వాయిదా వేయవలసిందని తన యూత, డిఫెన్సు తరపు న్యాయవాది అయిన అబ్దుల్ లతీఫ్ నుంచి టెలిగ్రాము వచ్చినదని షేక్ అబ్దుల్లా చెప్పాడు.

అంతట కేసు విచారణను నవంబర్ 28 వ తేదీకి వాయిదా వేశారు.

భార్య అపహరణ; భర్తకు ప్రహరణ

రిజర్వు పోలీసు కానిస్టేబుల్ అరెస్టు

మద్రాసు, నవంబరు 12—సాయుధ రిజర్వు దళానికి చెందిన ఒక పోలీసు కానిస్టేబుల్ ఆవడిలో వున్న ఒక యువతిని నేటి పోలీసులు పట్టుకున్నారు. ఈ యువతి గత శనివారం సాయంత్రం భర్తతో కలిసి హాంటరోడ్‌లో నడిచి వెళ్తూ వుండగా, ఆ పోలీసు ఆమెను ఎత్తుకొని పోయినాడని ఆరోపించబడుతున్నది. ఆమె భర్తను కొట్టి, అతని జేబులో వున్న పర్సును కూడా ఆ పోలీసు గుంజుకొని వెళ్ళినాడని, దానిలో 40 రూపాయలు కూడా వుండిన కూడా ఆరోపించబడింది. ఈ రిజర్వు పోలీసు ఇటీవల ఎగ్మూరు రైల్వే స్టేషనులో కనిపించిన 20 ఏళ్ల వయస్సు కలిగిన ఇంకొక యువతిని కూడా ఫిల్మ్ స్టూడియోలో ఉద్యోగం ఇప్పిస్తానని మోసగించి తీసుకొని వెళ్ళినాడని ఇప్పుడు వెల్లడి అయింది.

గత శనివారం సాయంత్రం ఈరోడ్‌లోని రైల్వేస్టేషన్‌లో గల రెస్టారెంట్‌లో పని చేస్తున్న ఎం. ఎస్. గోపాల్, అతని భార్య మరియంబి కలిసి హాంటరోడ్‌లో నడిచి వెళ్తూవుండగా ఈ రిజర్వుపోలీసు గోపాల్‌ను కొట్టి, అతని వెంట వున్న భార్యను తీసుకొని వెళ్ళినాడని ఫిర్యాదు చేయబడింది. గోపాల్ ఇచ్చిన ఫిర్యాదులో తను, తన భార్య పోట్లాడుకున్నామని, ఆ కోపంతో తన భార్య అక్టోబరు 30 వ తేదీన ఈరోడ్ నుంచి వెళ్ళిపోయిందని ఆమెను వెదుకుతూవుండగా, నవంబరు 8 వ తేదీ ఉదయం ఆమె సెంట్రల్ స్టేషన్‌లో తనకు కనిపించిందనీ, ఆ సాయంత్రమే ఆమె, తను హాంటరోడ్‌లో నడిచి వెళ్తూ వుండగా, తమవెంట సైకిల్‌మీద వస్తున్న ఒక నడికారు వ్యక్తి సింప్సన్ కంపెనీ వద్దకు వచ్చేసరికి తన చెంపపైన కొట్టి, తన భార్యను ఒక రిక్షాలో ఎక్కించి, తన జేబులో వున్న పర్సును గుంజుకొని, పోలీసుస్టేషనుకు రమ్మన్నాడని పేర్కొన్నాడు.

ఈ పోలీసుగాని, తన భార్య మరియంబిగాని నవంబరు 9 వ తేదీదాకా తనకు కనిపించలేదని [illegible] అసిస్టెంట్ డిప్యూటీ పోలీసు కమీషనర్ శ్రీ ఆదిత్యనాదార్‌కు గోపాల్ ఫిర్యాదు చేశాడు.

అంతట పోలీసులు దర్యాప్తు జరుపగా, ఈ పోలీసు కానిస్టేబుల్, మరియంబి కోడంబాకమ్‌లో కనుపించారు.

రిజర్వు పోలీసు కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసి, అతనిపై ఇండియన్ పీనల్‌కోడ్ లోని 392, 365 సెక్షనుల కింద పోలీసులు కేసు పెట్టారు.

పోలీసులు ఈ కేసు విషయమై దర్యాప్తు జరిపిన సందర్భంలో ఎగ్మూర్ స్టేషన్‌లో కనుపించిన ఒక 20 ఏళ్ల యువతిని కూడా సినిమాలలో చేరుస్తానని చెప్పి, ఆశపెట్టి విశ్వనాథన్ తీసుకొని వచ్చినట్టు కూడా తేలింది.

బస్సు సర్వీసుల జాతీయకరణ

హైదరాబాద్, నవంబర్ 13—ఆంధ్రలో బస్సు సర్వీసుల జాతీయకరణను రద్దు చేస్తూ సుప్రీం కోర్టు చెప్పిన తీర్పువల్ల ఆందోళన చెందవలసిన దేమీ లేదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు నేడిచ్చట పత్రికా విలేకరులకు చెప్పారు.

ఈ స్కీములో సుప్రీం కోర్టువారు సూచించిన లోపాలను రాష్ట్ర ప్రభుత్వం న్యాయశాఖవారు పరిశీలిస్తున్నారని, కోర్టువారు సూచించిన ప్రకారం ఈ లోపాల పరిష్కారానికి తగిన చర్యలను ప్రభుత్వం తీసుకొనగలదని కూడా శ్రీ సంజీవ రెడ్డి గారు వివరించారు.

భాక్రా ఆనకట్ట సురక్షితం కాదా?

కొండ పగిలి విరిగిపడినందున ఉత్పన్నమైన సమస్య

[illegible], నవంబర్ 12—భాక్రా ఆనకట్ట [illegible] కొండలో కొంతభాగం విరిగిపడిన [illegible] "అసలు భాక్రా ఆనకట్ట సురక్షితంగా వుండగలదా" అన్న ప్రశ్న ఉత్పన్నమైంది.

భాక్రా ఆనకట్టను కుడివైపున వున్న 4,000 అడుగుల ఎత్తు కొండలో కొంతభాగం 1,600 అడుగుల ఎత్తు నుంచి గత అక్టోబర్ 28 వ తేదీన పడింది. ఇలా విరిగిపడిన కొండలో కొంత భాగం కింద వున్న భాక్రా ఆనకట్ట ప్రవాహంలో కూలింది. అప్పుడు అక్కడ వున్న 5 లక్షల ఖరీదుచేసే పెద్ద షెడ్ ధ్వంసం, 200 మంది కార్మికులు సకాలంలోనే అక్కడి నుంచి తొలగించబడి, వారి కేమాత్రం ప్రమాదం సంభవించకుండా నివారించగలిగినప్పటికీ, భూమిలోపల ఏర్పడిన పగుళ్ల సారంగం కూలిపోయింది. ఇందువల్ల దాదాపు లక్ష రూపాయల దాకా నష్టమై వుండవచ్చునని అంచనా వేశారు.

పుట్టినప్పుడే వున్న కొండలు ఒకదానిలో ఒకటి చొచ్చుకొనిపోయి వుండనందున ఇది సర్వదా ఒక సమస్యగానే వుండగలదని భాక్రా వద్ద గల నిపుణులు అంటున్నారు. భాక్రా ఆనకట్టకు పునాదులువేయడం అతి విషమ సమస్యలలో కూడినవున్నదని, ప్రపంచంలో ఏ ప్రాజెక్టుకు ఇలాంటి సమస్యలు ఎదురు కాలేదని వీరు సూచిస్తున్నారు.

ఈ కొండ ఎక్కడి కక్కడ అవుకు అవుకుగా వుండడం, మధ్య మధ్యన దానిలో మట్టి పొరలు వుండడంవల్ల, ఇది ఎప్పటికైనా ప్రమాదకరంగా పరిణమించవచ్చని వారు అభిప్రాయపడుతున్నారు.

"అస్వదేశాలలో [illegible] సైనిక స్థావరాలను అమెరికా ఎత్తివేయాలి"

—సమితి సంఘంలో రష్యా హెచ్చరిక

మిత్రరాజ్యసమితి కార్యాలయం, నవంబర్ 12—అమెరికాలో పరిపాలక వర్గాలవారు తమ ప్రజలలో యుద్ధోన్మాదరాన్ని కల్పిస్తూ, రోదసిని సైనిక ప్రయోజనాలకై వినియోగించుకొంటూ విదేశభూభాగాలను తమ అదుపు ఆజ్ఞలలో వుంచుకొనవచ్చుననే కలలను వారు కనేటట్టు చేస్తున్నారని సోవియట్ ప్రతినిధి శ్రీ వలేరియన్ జోరిన్ నేడు ఆరోపించాడు. రాజకీయంగాను, సైనికంగాను అమెరికా ఆలోచనలు కోరుతీసీ దీనిని బట్టి చక్కగా గ్రహించవచ్చునని ఆయన అన్నాడు.

మిత్రరాజ్య సమితి రాజకీయ సంఘంలో రోదసి శాంతియుత వినియోగంపై చర్చను ప్రారంభిస్తూ శ్రీ జోరిన్ ఇంకా క్రింది విధంగా పేర్కొన్నాడు:

"రష్యా, అమెరికాల భద్రతకు సరిసమానమైన ప్రాముఖ్యమివ్వని ఏ ప్రతిపాదనను సోవియట్ యూనియన్ ఆమోదించజాలదు. యూరప్‌లోను, మధ్యప్రాచ్యాల లోను తాను స్థాపించుకొన్న సైనిక స్థావరాలను ముందు పూర్తిగా ఎత్తివేయవలసిందిగా అమెరికాను ఈ సందర్భంలో గట్టిగా కోరుతున్నాను.

"రోదసిని సైనిక ప్రయోజనాలకై ఎవరూ వినియోగించుకోరాదని నిశ్చయించడంలో రష్యా దేశంలో విదేశాలు వున్న సైనిక స్థావరాలను నిర్మూలించడమే [illegible] ప్రతిపాదన అందులో ఒక భాగమైనట్లు [illegible] ఆ [illegible] సోవియట్ [illegible] పై [illegible] రక్షణ [illegible] సమర్థమైన కంట్రోల్ విధానం కూడా ఆయుత పరచబడాలి.

"విదేశాలలో పాశ్చాత్య రాజ్యాలు స్థాపించుకున్న సైనిక స్థావరాలు సోవియట్ రష్యాకు వ్యతిరేకంగా చర్య తీసుకోడానికి ఉద్దేశించబడ్డాయి. ఈ స్థావరాల నుంచి ఆయుధాలు అమర్చిన మధ్యశ్రేణి రాకెట్‌లను రష్యాలోను, ఇతర సోషలిస్టు దేశాలలోను గల కీలక స్థానాలపై ప్రయోగించవచ్చు.

"కాగా, రోదసి శాంతియుత ప్రయోజనాలకై మాత్రమే వినియోగించబడాలని అమెరికా కూడా కోరుతున్నది. కాని, అది ప్రపంచశాంతికి భంగం కలుగకుండా చేయాలనే సదుద్దేశంతో కాక సైనిక సాంకేతిక రంగంలో రష్యా కంటె తనదే పై చేయిగా చేసుకోవాలనే ఉద్దేశంతో మాత్రమే అలాగ కోరుతున్నది. ఇందుకు రష్యా ఎన్నడూ సమ్మతించబోదు.

"ఇప్పుడు యుద్ధం స్వభావమే పూర్తిగా మారిపోయింది. ఈ రోజులలో దురాక్రమణ జరిపిన దేశం ప్రపంచంలో ఎంత మారుమూలలవున్నప్పటికీ దానిపై కొద్ది నిమిషాల సేపటిలోనే తుడిచిపెట్టి వేసేటట్టు ప్రతీకార చర్య తీసుకోవచ్చు."

పిమ్మట, అమెరికా ప్రతినిధి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జి సమాధానం చెబుతూ, సైనిక స్థావరాల స్థాపనకు సంబంధించి అమెరికా ఉద్దేశాలను శ్రీ జోరిన్ కావాలని అపోహలు కలుగజేసేటట్లు చిత్రించాడని నిందారోపణ చేశాడు. సోవియట్ రష్యా ఆలోచనలు లేదు ఈ విధంగా వుండడం మిక్కిలి శోచనీయమనీ, దాని ఆలోచనలు ఇతరులకు అపకారం కలిగించగల దురాలోచనతో కూడి వున్నవనీ ఆయన అన్నాడు.

విదేశాలలో అమెరికా సైనిక స్థావరాలను ఆయా దేశాల ఆమోదంతో సమష్టి రక్షణ కోసం స్థాపించిందనీ, అవి ఇతరులపై దురాక్రమణకు ఉద్దేశించబడినట్టివి ఎంతమాత్రం కావని శ్రీ లాడ్జి వక్కాణించాడు.

ప్రాక్పశ్చిమ రాజ్యాల మధ్య ఏర్పడిన ఈ అభిప్రాయ భేదాలకు అప్పుడే గొరంతలకు కొండంత ప్రాముఖ్య మిచ్చి ప్రాముఖ్య మివ్వడం, జనరల్ అసెంబ్లీ చర్చించవలసిన అత్యంత ముఖ్యమైన ఈ సమస్య పరిష్కారానికి ఏమంత మంచిది కాదని డెలిగేట్‌లు ప్రయివేటుగా తెలియజేసినట్టు రాయిటర్ విలేకరి వ్రాస్తున్నాడు.

"వచ్చిన్న యుద్ధం అప్పుడే రోదసీకుహరంలోనికి సయితం వ్యాప్తి నందింది" అని ఒక ప్రతినిధి వ్యాఖ్యానించాడు.

పశ్చిమ జర్మనీలో సైనిక తత్వ పునరుద్ధరణ

—తూర్పు జర్మనీ ఆందోళన

న్యూఢిల్లీ, నవంబర్ 12—పశ్చిమ జర్మనీ ఆయుధ పునర్ధారణ పట్ల—ముఖ్యంగా దాని బలాలను అణ్వస్త్ర సన్నద్ధం చెయ్యడంపట్ల తీవ్రమైన ఆందోళన తెలుపుతూ తమ ప్రభుత్వం మిత్రరాజ్య సమితిలోని అన్ని రాజ్యాలకు అందజేసిన మెమొరాండం ప్రతులను న్యూఢిల్లీలోని తూర్పు జర్మనీ వాణిజ్య ప్రతినిధి శ్రీ ఇ. రెన్నిసిన్ నేటి సాయంకాలం పత్రికా ప్రతినిధులకు అందిజేశాడు.

ముందు తూర్పు జర్మనీపైన, ఆ తరువాత మధ్య యూరప్‌లోని రాజ్యాలపైన దురాక్రమణ యుద్ధానికి అడెనోవర్ ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ రెన్నిసిన్ అన్నాడు.

"మా ప్రజలు నివసించడానికి యింకా ఎక్కువ చోటు కావాలి" అనే పాత నినాదాలు తిరిగి వినవస్తున్నాయి. పోలెండ్, చెకోస్లావాకియా, ఆస్ట్రియాలలో కొత్త ప్రాంతాలు తమకు చెందాలనే వాదం కూడా పునరుద్ధరింపబడుతున్నది" అని కూడా ఈ ప్రతినిధి అన్నాడు.

గత ప్రపంచ యుద్ధానికి బాధ్యులైన సైనిక తత్వ వాదులను, పారిశ్రామిక వేత్తలను పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, జర్మనీలోని రెండు ప్రాంతాలను ఏకం చెయ్యడానికి సూచించబడిన న్యాయ సమ్మతమైన ప్రతిపాదనలను నిరాకరించిందని ఈ మెమొరాండం ఆరోపించింది.

పశ్చిమ జర్మనీలో కొన్ని వర్గాలకు ప్రజలపైన ఎక్కువ పలుకుబడి వుండడం కారణంగా యివి మొత్తంమీద జర్మన్ ప్రజల శ్రేయస్సుకు వ్యతిరేకంగా జరిగేటట్లు చెయ్యవచ్చునని, తన ప్రభుత్వం ఏకీకరణ క్రమ ఘట్టాలలో జరగాలనే సూచించిందని శ్రీ రెన్నిసన్ అన్నాడు.

రెండు జర్మనీలను ఒక కాన్ ఫెడరేషన్‌గా ముందు రూపొందించాలని, యూరోప్ అణ్వస్త్ర నిషిద్ధ మండలం ఏర్పాటుకు సూచించబడిన రష్యా ప్రణాళికను సమర్థించాలని, జర్మన్ భూభాగం నుంచి విదేశ సైన్యాలన్నీ వైదొలగాలనీ తూర్పు జర్మనీ ప్రభుత్వం అభిప్రాయ పడ్డట్లు ఆయన పేర్కొన్నాడు.

ఫ్రెంచి అధికారులతో మైత్రిని పెంపొందించుకొనడం ద్వారా పశ్చిమ జర్మనీ ఉత్తరాఫ్రికాలో రాజకీయ ప్రాబల్యం సంపాదించుకొనడానికి చూస్తున్నదని కూడా శ్రీ రెన్నిసిన్ అన్నాడు.

జర్మనీ నుంచి రష్యన్ బలాల పిలిపింపు

తూర్పు జర్మన్ ప్రధాని గ్రోటెవాల్ సూచన

బెర్లిన్, నవంబర్ 12—జర్మనీ భూభాగం నుంచి తన బలాలను ఉపసంహరించుకొనడానికి రష్యా సిద్ధంగా వున్నదనే తాను విశ్వసిస్తున్నానని తూర్పు జర్మనీ ప్రధాని హెల్ ఓట్టో గ్రోటెవాల్ నేడు అన్నాడు.

రష్యా తన బలాలను ఉపసంహరించుకొన్నప్పుడు పాశ్చాత్య రాజ్యాలు కూడా అలాగే చెయ్యాలనే షరతును బహుశా పెట్టవచ్చునని శ్రీ గ్రోటెవాల్ అన్నాడు. ఆ తర్వాత తూర్పు జర్మన్ న్యూస్ ఏజెన్సీ ఏడిఎన్ ఒక ప్రకటన చేస్తూ పాశ్చాత్య రాజ్యాలు కూడా అదేవిధంగా చెయ్యాలనే షరతు పెట్టడం సహజంగదా అని వ్యాఖ్యానించింది.

బెర్లిన్‌పై నాలుగు రాజ్యాల కంట్రోల్‌కు స్వస్తి చెప్పాలని సోవియట్ ప్రధాని శ్రీ నికిటా క్రుశ్చేవ్ సోమవారంనాడు చేసిన ప్రతిపాదనకు పెంబడినే పాశ్చాత్యరాజ్యాలు తీవ్రవిమర్శ చేసినవి.

బాన్ విమర్శ

బాన్, నవంబర్ 12—బెర్లిన్ భవిష్యపై సోవియట్ యూనియన్ చేసిన ప్రతిపాదనలు ప్రస్తుత ప్రపంచ రాజకీయ పరిస్థితికి ప్రమాదకరమైన ఉద్రిక్తతలను తెచ్చిపెట్టగలవని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

[illegible] సోవియట్ యూనియన్ [illegible] ఉద్రిక్తమైనది [illegible] రాజకీయ పరిస్థితి [illegible] ఈ ప్రకటన అన్నది.

కొలంబో ప్రణాళిక క్రింద ఆస్ట్రేలియాలో శిక్షణ

సియటిల్, నవంబర్ 12—కొలంబో ప్రణాళిక రాజ్యాల సమావేశంలో ఆస్ట్రేలియా ప్రతినిధి శ్రీ హెరాల్డ్ హోల్ట్ ప్రసంగిస్తూ, కొలంబో ప్రణాళిక పథకం కింద ఆస్ట్రేలియాలో శిక్షణ ఇవ్వబడుతున్నవారి సంఖ్య 900 నుంచి 1,000 కి హెచ్చించడానికి యోచిస్తున్నట్లు అన్నాడు. ఇంతకుముందు శిక్షణ యివ్వబడేవారి సంఖ్య 800 నుంచి 850 కి లోపుగానే పరిమితమై వుంది.

శ్రీకాకుళం, విశాఖ జిల్లాల వరద బాధితులకు పూర్తి సహాయ చర్యలు

—ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి హామీ

హైదరాబాద్ నవంబర్ 13—శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో వరద బాధితుల కష్టనష్టాలను తొలగించడానికి అవసరమైన సహాయ చర్యలన్నిటినీ రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించగలదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిక్కడ పేర్కొన్నారు.

వరద బాధితులకు సహాయం చేసే నిమిత్తం ఆర్థిక సహాయం చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అప్పుకుండా కోరుతున్నామని, అయితే, కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం లభించేవరకు వేచి వుండడం సమంజసం కాదని, వరదల మూలంగా ప్రజలకు కలిగిన కష్టనష్టాలను తొలగించే విషయంలో ఆలస్యం చేయజాలమని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు తెలియచేశారు.

వరద బాధితులకు సహాయం అందచేయడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఆశించినంత సహాయం లభించకపోవచ్చునని, లోగడ ఇట్టి సందర్భాలలో పొందిన అనుభవం దృష్ట్యా ఈ విషయాన్ని తెలియజేస్తున్నానని, వరద కొన్ని సందర్భాలలో కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన సహాయం ఇంకా అందచేయవలసి వున్నదని ఆయన పేర్కొన్నారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో వరద బాధితులు [illegible] అవసరమైనంత సొమ్మును ఖర్చు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు హామీ ఇచ్చారు.

వరద పీడిత ప్రాంతాలలోని పరిస్థితులను స్వయంగా పరిశీలించే నిమిత్తం రెండు మూడు రోజులలోనే వెళ్ళనున్నానని, ఆ ప్రాంతాలలో వరద బాధితులకు సహాయం చేయడానికి జరుపబడిన ఏర్పాట్లను గురించి కూడా పరిశీలించగలనని ఆయన వెల్లడించారు.

ఆంధ్ర ప్రదేశ్ పోలీసు ఉద్యోగికి ప్రధాని మెడల్

జైపూర్, నవంబర్ 10—ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. సుబ్రహ్మణ్యం, మద్రాసు రాష్ట్రానికి చెందిన పోలీసు కానిస్టేబుల్ రామస్వామిలకు ప్రధాన మంత్రి మెడల్స్ దాట్లు ఆల్ ఇండియా పోలీసు డ్యూటీ [illegible] సమాప్తి ఉత్సవం సందర్భంలో రాజస్థాన్ గవర్నర్ గత 7 వ తేదీన బహూకరించారు.

ఇతరుల ప్రాణాలను రక్షించిన పోలీసు ఉద్యోగులకు ఈ బహుమానాలు ఇవ్వబడుతున్నవి. ఈ [illegible] 8 మంది పోలీసు ఉద్యోగులకు ఈ బహుమానాలు ఇవ్వబడినవి.

ఈ సంవత్సరం జూన్ 28 వ తేదీన గూడూరు గ్రామంలో [illegible] వుండగా, ఒక ఇంటిలో ధైర్యంగా సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. సుబ్రహ్మణ్యంగారు ప్రవేశించి, ఒక వ్యక్తిని కాపాడగలిగినందుకు ఈ మెడల్ బహూకరింపబడింది.

రైతులకు మార్కెటింగ్ సొసైటీలు

మంత్రి డాక్టర్ దేశముఖ్ సూచన

తిరువేండ్రం, నవంబర్ 13—కేంద్రంలో వ్యవసాయం సహకార శాఖల మంత్రి డాక్టర్ పంజాబు రావు దేశముఖ్ నేడిచ్చట మాట్లాడుతూ వ్యవసాయోత్పత్తుల అమ్మకాన్ని చేస్తున్న పోటీలో ఎదుర్కొనడానికిగాను మార్కెటింగ్ సొసైటీలకు పూర్తిగా సహాయపడవలసిన కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా వుందని చెప్పారు.

సుగంధద్రవ్యాలు, జీడిపప్పు, పొకల మార్కెటింగ్ సొసైటీల మూడు రోజుల సమావేశానికి డాక్టర్ దేశముఖ్, అధ్యక్షత వహిస్తూ ఉత్పత్తిదారుల సహకార సంఘాలను సక్రమంగా నడుపుకున్నప్పుడు, వ్యాపారాన్నంతటిని సాధించడం [illegible] వ్యాపారుల కంటె ఉత్పత్తిదారుల సొసైటీలు ఎక్కువ జయాన్ని పొందగలవని అన్నారు. మన దేశంలోని వ్యాపారాలలో మధ్య దళారులు హెచ్చుమంది వున్నందున ఉత్పత్తి ఖర్చులనేవి పెరిగిపోతున్నవని, దీనివల్ల విదేశ మార్కెట్లలో పోటీ పడి వ్యాపారం చేయడం కష్టమైపోతున్నదని కూడా డాక్టర్ దేశముఖ్ అన్నారు.

కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖవారు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, మార్కెటింగ్ సొసైటీల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

సత్యజిత్ రాయ్‌కు ప్రథమ బహుమతి

ఉత్తమ డైరెక్టరుగా

శాన్ ఫ్రాన్సిస్కో, నవంబర్ 12—[illegible] జరుగుతున్న అంతర్జాతీయ చలన చిత్ర ప్రదర్శనోత్సవం సందర్భంగా "అపరాజిత" చిత్రాన్ని డైరెక్టు చేసిన శ్రీ సత్యజిత్ రాయ్‌కి ఉత్తమ డైరెక్టరుగా ప్రథమ బహుమతి [illegible].

ఈ ఉత్సవంలో [illegible] "పాథేర్ పాంచాలి" [illegible].

[illegible] "రోడ్ టు [illegible]" [illegible].

[illegible]

[illegible] సంపూర్ణ వికాసానికి [illegible] కృషి

గవర్నర్ శ్రీ [illegible] ఉద్బోధ

[illegible], నవంబర్ 12—[illegible] నవంబర్ 14 [illegible] బాలల దినోత్సవం [illegible] బాలల [illegible] ప్రద్ధ వహించాలి [illegible].

[illegible] ఆ సందేశంలో ఇలా అన్నారు:—

"నవంబర్ 14 వ తేదీన మనము దేశమంతటా బాలల దినోత్సవం జరుపుకోబోతున్నాము. [illegible] ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు పుట్టిన రోజు కూడా [illegible] సంతరించుకున్నది.

"[illegible] బాలల [illegible] కృషి జరపడం [illegible] అభిప్రాయపడుతున్నాను. నేటి బాలలే నాటి పౌరులు. వారు ఉత్తమ పౌరులు కావడానికి మనము శాయశక్తులా కృషి చేయాలి. [illegible] విషయంలో [illegible] బాలల కిచ్చే [illegible] కలిగించేదిగా వుండాలి. [illegible] ప్రతిబంధకాలను [illegible] ఎదుర్కొనగల శక్తి [illegible] పెంపొందించాలి.

"కేంద్రంలో, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో [illegible] బాలల దినోత్వం జరపడానికి [illegible] అనధికార సంస్థలన్నిటికీ [illegible]. మన దేశ భావి [illegible] బాలలకు [illegible] ఆనందకరంగా ఈ మహోత్సవం జరుపుదురు గాక!"

న్యాయవాది వృత్తి ధర్మోల్లంఘన

హైదరాబాద్ అడ్వకేట్‌ను సస్పెండ్ చేస్తూ హైకోర్టు తీర్పు

హైదరాబాద్, నవంబర్ 12—బార్ కౌన్సిల్ చట్టంలోని 10 వ సెక్షన్ కింద వృత్తి ధర్మోల్లంఘనం నేరానికి అడ్వకేట్ శ్రీ అబ్దుల్ ఖురేషీని ఆరు మాసాలపాటు ప్రాక్టీస్ చేయడం నుంచి సస్పెండు చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఫుల్ బెంచివారు తీర్పు చెప్పారు.

ఈ కేసు వివరాలు సంగ్రహంగా ఇవి: వారసత్వపు పత్రాన్ని పొందడానికి ఇద్దరు స్త్రీలు తమ తరఫు న్యాయవాదిగా శ్రీ అబ్దుల్ ఖురేషీని నియమించుకున్నారు. అయితే, ఈ ఇద్దరి స్త్రీలలో ఒకరి విషయాన్ని గురించి ప్రస్తావన లేకుండా రెండవ వారి తరఫున మాత్రమే వారసత్వపు పత్రానికి న్యాయవాది దరఖాస్తును దాఖలు చేశాడు.

వెనుకటి హైదరాబాద్ హైకోర్టుకు చెందిన బార్ కౌన్సిల్ ట్రిబ్యునల్ వారు ఈ ఫిర్యాదు గురించి మొదటగా విచారణ జరిపారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులు శ్రీ పి. సత్యనారాయణ రాజు, శ్రీ ఏ. శ్రీనివాసాచారి గార్లు వున్న ఫుల్ బెంచి వారు ట్రిబ్యునల్ నిర్ణయాలను ఆమోదిస్తూ, ఇద్దరు కక్షిదారులలో ఒకరి తరఫున మాత్రమే సర్టిఫికేట్‌కు దరఖాస్తును దాఖలు చేయడంలో న్యాయవాది చర్య అత్యంత అనుచితమని పేర్కొన్నారు.

న్యాయమూర్తులు తమ తీర్పులో ఇంకా ఇలా అన్నారు:—

"న్యాయవాదుడిచే ద్రోహం చేయబడిన నిరక్షరాస్యులైన కక్షిదారుల యోగక్షేమాలను పరిరక్షించడం హైకోర్టు విధ్యుక్త ధర్మం. గౌరవ, విశ్వాసాలు గల వృత్తిపై ఒక న్యాయవాది తన ధర్మాలను తగు శ్రద్ధతో నిర్వర్తించకుండా ద్రోహం చేసినందువల్ల కక్షిదారు హక్కులకు భంగం కలిగిన పక్షంలో అట్టి న్యాయవాదిపై కఠిన చర్యను తీసుకొనడం అవసరం.

"ఈ కేసు విషయంలో ఆరు మాసాలపాటు ప్రాక్టీసు చేయడం నుంచి అడ్వకేట్‌ను సస్పెండ్ చేయడం న్యాయ సమ్మతమని మేము భావిస్తున్నాము."

కేరళలో భూసంస్కరణలు

వ్యవసాయదారుల సంఘం సూచనలు

త్రివేండ్రం, నవంబర్ 13—కేరళ వ్యవసాయదారుల సంఘం, అఖిల కేరళ వ్యవసాయదారుల [illegible] నిన్న ఇక్కడ [illegible]. [illegible] దృష్ట్యా [illegible] అఖిల భారత [illegible].

[illegible]

[illegible], నవంబర్ 13—ఆంధ్ర [illegible] ఆదిలాబాద్ [illegible].

(14 వ పేజీ చూడుము)

[illegible]

వార్సా సంధిని బలపరచవలసిన ఆవశ్యకత

రష్యా, పోలెండ్‌ల ఏకగ్రీవాభిప్రాయం

మాస్కో, నవంబర్ 11— [illegible] పాశ్చాత్య రాజ్యాలు [illegible] వార్సా [illegible] ఆవశ్యకత [illegible] రష్యా, పోలెండులు [illegible]

[illegible] సోవియట్ [illegible] నేటి ఉదయం [illegible]

[illegible]

పోలెండ్ [illegible] సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ అంగీకరించినట్లు కూడా ఈ ప్రకటన నూచించింది.

బ్రిటన్, అమెరికాలలో ఆయుధాల బేరం

టునీసియా నిరాకరణ

టునిస్, నవంబర్ 11—టునీసియా సర్వసత్తాక ప్రతిపత్తిని బ్రిటన్, అమెరికాలు గుర్తించనందువల్ల, బ్రిటన్, అమెరికాల నుంచి ఆయుధాలను ఖరీదు చెయ్యడానికి టునీసియన్ ప్రభుత్వం నిరాకరించినట్లు టునీసియన్ అధికార వర్గాల వారు నేడు అన్నారు.

బ్రిటన్, అమెరికన్ ప్రభుత్వాలు ఈ సందర్భంలో వాణిజ్య సంప్రదాయాలను ఖాతరు చెయ్యక, మరో రాజ్యానికి ఈ ఆయుధాల బేరానికి సంబంధించిన వివరాలను వెల్లడించినవని వీరు అన్నారు.

తమ ఆయుధ సరఫరాలు అల్జీరియన్ విప్లవోద్యమానికి అందకుండ చూడాలని బ్రిటన్, అమెరికాలు కోరినవని, తమ జాతీయ ప్రతిపత్తికి అనుగుణం కాని షరతులకు టునీసియన్ ప్రభుత్వము వహించబోదని వీరు అన్నారు.

టునీసియన్ ప్రభుత్వం ఇప్పుడు స్కాండినేవియన్ దేశాల నుంచి ఆయుధాలను కొనడానికి యత్నిస్తున్నది.

లిటిల్‌రాక్ బడులలో జాతి విచక్షణ

స్కూల్ బోర్డుకు అప్పీల్ కోర్టు జడ్జీల ఉత్తరువు

సెంట్‌లూయిస్, మిస్సోరి, నవంబర్ 11—ఆర్కన్సాస్ రాజధానిలోని నాలుగు ఉన్నత పాఠశాలలలోను నీగ్రో—శ్వేతజాతి విద్యార్థులు కలిసి మెలిసి విద్యాభ్యాసం చెయ్యకుండా వారించే ప్రయత్నాలను చేటనీ చెయ్యవలదని యిక్కడి ఎనిమిదవ అప్పీల్ కోర్టుకు చెందిన ముగ్గురు ఫెడరల్ జడ్జీలు లిటిల్‌రాక్ స్కూల్ బోర్డుకు ఉత్తరువు చేశారు.

ఈ పాఠశాల భవనాలను ప్రయివేటుగా జాతి విచక్షణను పాటిస్తూ నడపడానికి ఉద్యుక్తమైన కార్పొరేషన్‌కు అద్దెకీయవచ్చునా, కూడదా అనే వివాదంలో 27 రోజులపాటు వాదోపవాదాలను విన్నమీదటనే కోర్టు ఈ ఉత్తరువు జారీ చేసింది.

బ్రిటిష్ నౌకకు ప్రమాదం

డర్బన్, నవంబరు 10—డర్బన్‌కు దక్షిణంగా పోండో తీరానికి ఎదురుగా దాదాపు 18 మైళ్ల దూరంలో అగ్నిప్రమాదానికి గురైన గత రాత్రి వదలివేయబడిన బ్రిటిష్ సరుకుల రవాణా నౌక ఫారెస్‌బ్యాంక్ నేటి ఉదయం మెరక కొట్టుకొన్నది. దానిని పైకి తీసే ఆశలేమీ లేవు.

చిన్న ఓడ ఇంజన్ రూములో పెద్ద అగ్నిప్రమాదం జరిగింది. ఒక బాయిలర్ ప్రేలిపోయినదట. తత్కారణంగా ఒక ఇండియన్ నావికుడు మరణించాడు. మిగిలిన నౌకా సిబ్బంది—14 మంది శ్వేత జాతీయులు, 41 మంది భారతీయులు సిటీ ఆఫ్ యార్క్ అనే బ్రిటిష్ నౌకచే రక్షించబడినారు. వారిలో ఎవ్వరికీ గాయాలు తగులలేదట. ఫారెస్‌బ్యాంక్ తాము చాలా అపాయంలో వున్నట్లు వార్త పంపగానే సిటీ ఆఫ్ యార్క్ వచ్చి రక్షించింది.

రాత్రి ఫారెస్‌బ్యాంక్ నౌకలో చిన్న చిన్న ప్రేలుడులు జరిగినవి. తెల్లవారుజామున అది వున్న ప్రాంతం "జ్వాలా ద్వీపం" గా కన్పించింది.

ఈయన ఎవరు? చూడండి!

ఈయన అసమాన శక్తిగల మహనీయుడు, తనకు దైవదత్తమైన ఆకర్షణ దృష్టిగల కళ్లతో భవిష్యత్తులో జరగబోయే మీ ఆరోగ్యం, ఐశ్వర్యం, వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, ల భనష్టాలు, లాటరీ, అదృష్టం మొదలగు [illegible] వానిని గురించి సూచి జాతక ప్రకారము ప్రశ్న [illegible] రు. 2/-, [illegible] రు. 5/- [illegible]



NOOR AHMED SHERIFF,
Astrologer & Spiritualist,
Pothurivari Thotta, GUNTUR.

త్రిపుర గ్రామంపై పాక్ దుండగుల కాల్పులు

ఇద్దరు భారతీయుల మరణం

పతారియా సరిహద్దులో పాక్ పటాలాల సమీకరణ

అగర్తలా, నవంబర్ 12—

సాయుధులైన పాకిస్తానీ దుండగులు నవంబర్ 10 వ తేదీ అర్ధరాత్రి త్రిపురలోని సరిహద్దు గ్రామం కమలాసాగర్‌లో కాల్పులు జరపగా ఇద్దరు గ్రామస్థులు అక్కడికక్కడే మరణించారని, మరి ఇద్దరు క్షతగాత్రులైనారని నేడిక్కడ అధికార రీత్యా తెలియవచ్చింది.

కమలాసాగర్‌లో దుండగులు [illegible] [illegible] కూడా [illegible]

పతారియా సరిహద్దులో పాక్ సైన్యాల కేంద్రీకరణ

పతారియా సరిహద్దులో పాకిస్తాన్ విస్తారంగా తన పటాలాలను కేంద్రీకరిస్తున్నట్లు నేడు కరింగంజ్‌కు అధికారరీత్యా వర్తమానం చేరింది.

అక్టోబరు 31 వ తేదీన పాకిస్తాన్ రేడియో ఒక అసత్య వార్తను ప్రసారం చేసిందని, మదన్‌పూర్ వద్ద పాకిస్తాన్ సరిహద్దు మీదుగా ఇండియనులు కాల్పులు జరిపినట్లు అసత్యారోపణ చేసిందని ప్రభుత్వ ప్రతినిధి ఒక డన్నాడు.

సరిహద్దులో, ముఖ్యంగా పతారియా వద్ద పటాలాలను సమీకరించడం సమర్థించుకొనడం కోసం, పాకిస్తాన్ పటాలాల కాల్పులకు దొంగ కారణాలు చూపడం నిమిత్తం పాకిస్తాన్ ఆట్టి అసత్య ప్రచారం చేస్తున్నదని స్పష్టమైనదని కూడా ఆయన అన్నాడు.

ఈలోగా నూన్—నెహ్రూ ఒడంబడిక ననుసరించి సుర్మా సరిహద్దులో సమష్టిగా పరిశీలనలు జరిపే కార్యక్రమం కొనసాగించబడుతున్నట్లు వార్త అందింది.

సుర్మా నదిలోనే ఇండియనులు, పాకిస్తానీలు నిరవరోధంగా చేపలు పట్టుకొంటున్నారని, నదిపై రాకపోకలు, సరుకుల రవాణా కూడా నిర్విఘ్నంగా సాగుతున్నదని తెలియవచ్చింది.

టుకేర్‌గ్రామ్ నుంచి పరారై భంగాబజార్‌లో తలదాచుకొన్న హిందువులు యింకా టుకేర్‌గ్రామ్‌కు తిరిగి వెళ్లలేదు. ఆ గ్రామం యిప్పటికీ పాకిస్తానీ పటాలాల ఆక్రమణలోనే వున్నది.

తమంతట తామే తగులబెట్టుకొన్న ఇండియన్ ముస్లిములు

ఇండియా సరిహద్దు గ్రామంలోని 10 ముస్లిం కుటుంబాలు తమ యిళ్లనుతగులబెట్టి త్రిపుర నుంచి వెళ్లిపోయినట్లు అగర్తలాకు వార్త చేరింది. పోలీసులు ఆ గ్రామానికి హుటాహుటిగా వెళ్లి గ్రామంలో వున్న ఒక పాకిస్తానీ ముస్లిమును అరెస్టు చేశారు.

బాగాలీ దుస్సంఘటనపై త్వరలో ఢిల్లీ నిరసన

క్రిందటి సోమవారంనాడు బాగాలీవద్ద జరిగిన కాల్పులపై ఇండియా ప్రభుత్వం పాకిస్తాన్‌కు నిరసన తెల్పనున్నదని నేడు న్యూఢిల్లీలో విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకడు ప్రకటించాడు.

తూర్పు పాకిస్తాన్ అధికారులకు అస్సాం ప్రభుత్వం ఈ దుస్సంఘటనపై ఈపాటికే నిరసన తెల్పింది. కాల్పులు గురించి పూర్తి వివరాల కోసం కేంద్ర ప్రభుత్వం నిరీక్షిస్తున్నది. నివేదిక చేరిన పిమ్మట పాకిస్తాన్‌కు నిరసన తెల్పుతుందట.

బాగాలీ కాల్పులు నూన్—నెహ్రూ ఒడంబడికకు విరుద్ధమని విదేశాంగ శాఖ ప్రతినిధి అన్నాడు.

కరాచీలోని మన విమాన సంస్థ ఆఫీసుపై దాడి

మ్యాపుల తొలగింపు; కొన్ని పత్రాల జప్తు

కరాచీ, నవంబరు 12—కరాచీ పోలీసులు నేడు ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ ఆఫీసుపై దాడిచేసి కాశ్మీర్ ఇండియాలో భాగంగా చూపే రెండు మ్యాపులను తొలగించారు. ఎయిర్‌లైన్స్ వారి టైమ్‌టేబుల్స్, రేట్ల టేబుల్స్, ఇతర పత్రాలు తీసుకొని వెళ్లారు.

కాశ్మీర్ ఇండియా అంతర్భాగంగా చూపే మ్యాపులపై కరాచీ చీఫ్ కమిషనర్ ఏడు నెలల క్రితం విధించిన నిషేధం అనుసరించి పోలీసులు పై చర్య తీసుకొన్నారు.

ఇండియన్ హైకమిషన్ పాకిస్తాన్ పోలీసుల చర్యకు నిరసన అందజేసినట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

సింధు నదీ జలాల వినియోగ సమస్య

వాషింగ్టన్‌లో డిసెంబర్ రెండవ తేదీన తిరిగి చర్చ

వాషింగ్టన్, నవంబర్ 12—సింధు నదీజలాల వినియోగ వివాదంపై వాషింగ్టన్‌లో డిసెంబర్ రెండవ తేదీన తిరిగి చర్చలు ప్రారంభం కాగలవని ప్రపంచ బ్యాంకి ప్రతినిధి ఒక డన్నాడు. ఆ రోజున బ్యాంకి అధికారులు భారత ప్రతినిధి వర్గాన్ని కలుసుకొని పాకిస్తాన్ తాజా ప్రతిపాదనలపై ఇండియా అభిప్రాయాన్ని తెలుసుకొని డిసెంబర్ తొమ్మిదవ తేదీన పాకిస్తాన్ ప్రతినిధివర్గాన్ని కలుసుకొంటారట.

ఉభయదేశాల ప్రతినిధులు తమ తమ అభిప్రాయాలను తెలియజేసినమీదట ప్రపంచ బ్యాంకి, ఇండియా, పాకిస్తాన్‌ల ప్రతినిధుల సమావేశం జరుగగలదని బ్యాంకి ప్రతినిధి చెప్పాడు.

"పాక్‌కు అమెరికా సైనిక సహాయం నిలిపి వేయాలి"

ఆయుధాలు ఆకలి తీర్చవని జె. జె. సింగ్ విమర్శ

న్యూయార్క్, నవంబరు 11—పాకిస్తాన్‌కు సైనిక సహాయాన్ని అమెరికా వెంటనే నిలిపివేయాలని, ప్రస్తుత పరిస్థితులలో ఇది ఎంతైనా ముఖ్యమని, ఆయుధాలు బదులు ఓటలువారిడ పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చెయ్యడానికి ఆర్థిక సహాయం చెయ్యడం మంచిదని ఇండియా లీగ్ ఆఫ్ అమెరికా అధ్యక్షుడు శ్రీ జె. జె. సింగ్ నేడు పేర్కొన్నాడు.

"న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్" పత్రికకు ఆయన ఒక లేఖ వ్రాస్తూ, పాకిస్తాన్ సామాన్య ప్రజకు పాకిస్తాన్ సాయుధ దళాలకు అత్యస్త్రాలను ప్రయోగించే అవకాశాలు కలదా అన్నది ముఖ్య విషయం కాదని, తిన తిండి, తలదాచుకొనేందుకు నివాసం వారికి అత్యవసరమై వున్నవని అన్నాడు. వీటిని యింకా—చాలాకాలంపాటు నిరాకరిస్తే ఇప్పటి "ఉక్కు మనిషి" పరిపాలన కూడా ఎందుకూ కొరగాకుండా పోయి పాకిస్తాన్‌లో సంక్షోభం తాండవించడం తప్పదని ఆయన వివరం చేశాడు.

300 పైగా రిట్ పిటీషన్‌లు

రెండేళ్లగా సుప్రీంకోర్టులో వున్న వైనం

న్యూఢిల్లీ, నవంబర 12— హెబియస్ కార్పస్ దరఖాస్తులు లేకుండా 300 పైగా రిట్ పిటీషన్‌లు ప్రస్తుతం సుప్రీం కోర్టులో దాఖలై వున్నవని, వీటిలో చాలాభాగం గత రెండు సంవత్సరాల క్రితమే దాఖలై ఇంకా పరిష్కారం కాకుండా వున్నవని తెలుస్తున్నది.

సర్వసాధారణంగా అయిదుగురు న్యాయమూర్తులు వుండగల కాన్‌స్టిట్యూషన్ బెంచి రిట్ పిటీషన్‌లను విచారించి తీర్పులు చెప్పగలదు. వీటికంటే ముఖ్యమైనవి, రాజ్యాంగ చట్టానికి సంబంధించినవి అతి జరూరైనవి కొన్ని కేసులు వున్నందున, వాటిని అవసరంగా పరిష్కరించవలసివున్నందున రిట్ పిటీషన్‌లను పరిష్కరించడంలో విలంబన జరుగుతున్నదని తెలుస్తున్నది.

ఈ రిట్ పిటీషన్‌లలో కొన్ని, వాటికి సంబంధించిన అప్పీళ్లతోపాటు విచారించబడుతున్నవి. మరికొన్నింటి విషయంలో వాటిని దాఖలు చేసినవారే వాయిదాలు కోరివున్నారు. రెండేళ్లకు పైగా నిలబడివున్న 203 రిట్ పిటీషన్‌లలో 140 దాకా గ్రూప్ పిటీషన్‌లు కలవు. ఇవి ముందు పరిష్కరించబడగలవు.

రష్యన్ భాష నేర్చుకొనడానికి ఆసక్తి

ఇండియా ప్రభుత్వోద్యోగులలో ఎక్కువగా వున్న వైనం

న్యూఢిల్లీ, నవంబర 12— ఇండియా ప్రభుత్వానికి చెందిన ఉన్నతాధికారులు రష్యన్ భాషను అభ్యసించడానికి చాలా ఆసక్తిని కలిగివున్నట్లు విశదమౌతున్నది.

దేశరక్షణ శాఖకు చెందిన విదేశ భాషల బోధనాలయం ఇంగ్లీషు, భారతీయ భాషలలో తప్ప, మిగతా అన్ని భాషలను ఉన్నతోద్యోగులకు బోధిస్తున్నది. ఈ సంస్థ నెలకొల్పబడిన నాటినుంచి ఇంతవరకు 1,000 మంది ఆఫీసర్లకు ఈ కోర్సును పూర్తి చేసింది. వీరిలో ఎక్కువమంది ఫ్రెంచి, జర్మన్ భాషలను ఎన్నుకొంటున్నారు. ఏ భాష కావలెనో ఎవరికి వారే ఎన్నుకొనే స్వేచ్ఛ వుంది.

ప్రస్తుతం ఇక్కడ విద్యాభ్యాసం చేస్తున్నట్లు 400 మంది వున్నారు. వీరిలో 150 మంది దాకా రష్యన్ భాషను, 135 మంది దాకా ఫ్రెంచి భాషను అభ్యసిస్తున్నారు. మిగతా వారు అరబిక్, జర్మన్, చైనీస్, జపనీస్, పర్షియన్, టిబెటన్, బర్మీస్ భాషలు నభ్యసిస్తున్నారు.

శ్రీ చావన్ ఎన్నిక చెల్లదన్న దరఖాస్తు కొట్టివేత

నాగపూర్, నవంబర్ 9—బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చావన్ ఎన్నిక చెల్లదని శ్రీ కె. ఏ. పావర్ పెట్టుకున్న దరఖాస్తును నాగపూర్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ కె. టి. మంగళమూర్తి ఏకైక సభ్యుడుగా నియమించబడి ఎలక్షన్ ట్రిబ్యునల్ నేడు కొట్టివేసింది.

1951 ప్రజా ప్రాతినిధ్య చట్టపు 82 వ సెక్షన్ నియమ నిబంధనలకు ఈ కేసు అనుగుణంగా లేదని ట్రిబ్యునల్ అభిప్రాయపడింది. ఈ చట్టం 90 (3) వ సెక్షన్ కింద ఈ దరఖాస్తు కొట్టివేయబడిందని తీర్పు తెల్పుతున్నది.

బరోడావద్ద దొరికిన నూనెగని

డ్రిల్లింగ్ తాత్కాలికంగా నిలిపివేత

బరోడా, నవంబర్ 12— గత ఆదివారం నాడు ఇక్కడికి సమీపంలో వున్న వడ్సార్ వద్ద పెట్రోలియమ్ గనుల అన్వేషణకై డ్రిల్లింగ్ జరుగుతున్న సందర్భంలో నూనె జల పడినచోట, ఆ జల ఉరవడిగాన్ని ఇప్పుడు మూసివేశారు.

వడ్సార్ ఇక్కడికి నాలుగు మైళ్ల దూరంలో వుంది. ఈ ప్రాంతాన్ని పోలీసులు కాపలా కాస్తున్నారు.

ఇంకా డ్రిల్లింగ్‌ను సాగించడానికి లోనెక్ నుంచి డ్రిల్లింగ్ పరికరాలు తీసుకొని రావలసివున్నదని, అందువల్లనే ఇప్పటికి ఈ కార్యక్రమం నిలిపివేయబడిందని తెలుస్తున్నది.

అస్సాంలో మరొక నూనెబావి

డిగ్బాయ్, నవంబర్ 12— అస్సాంలోని నహర్‌కాతియా వద్ద 36 వ నెంబరు నూనెబావి 10,293 అడుగుల లోతు వరకు త్రవ్వబడిందని, దీనిలో నూనె బాగా పొందగలదని తేలిందని తెలుస్తున్నది.

ఈ ప్రాంతంలోనే మరొక బావిని కూడా త్రవ్వడానికి ప్రయత్నిస్తున్నారు. దీనికి 37 వ నెంబరు బావి అని పేరు పెట్టారు.

హైదరాబాద్‌లో సర్దార్ పటేల్ స్మారక చిహ్నం

హైదరాబాద్, నవంబర్ 12—హైదరాబాద్‌లో ఇటీవల సర్దార్ పటేల్ స్మారక సంఘం ఏర్పాటు చేయబడింది. అసెంబ్లీ భవనం ముందు సర్దార్ పటేల్ విగ్రహం ప్రతిష్ఠించబడుతుంది. ప్రముఖ శిల్పి జీలానిచేత విగ్రహాన్ని తయారు చేయించడానికి స్మారక సంఘం వారు నిశ్చయించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠాపనకు రెండు లక్షల రూపాయల నిధిని ఏమాలు చేయడానికి నిర్ణయించబడింది.

దేశాన్ని అభివృద్ధి పరచడానికి కృతనిశ్చయులైవున్న ప్రజలకు వెనుక క్రమ శిక్షణతో విద్యార్థులు నిలవాలని కేరళ విద్యామంత్రి జోసెఫ్ ముందస్సేరి ఆదివారంనాడు కళ్లికోటలో అన్నారు.

జెనీవాలో ప్రాకృశ్శమ రాజ్యాల సమావేశాలలో నేటికీ ప్రతిష్టంభన

జెనీవా, నవంబర్ 12—ఆకస్మిక దండయాత్రల నివారణపైన, అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపైన ఇక్కడ ప్రాకృశ్శమ రాజ్యాల ప్రతినిధుల మధ్య జరుగుతున్న రెండు సమావేశాలలోను కూడా ఏజెండాల నిర్ణయం విషయమై సాగుతున్న ప్రతిష్టంభన నేడు సంయితం తొలగలేదు.

నేడు ఈ రెండు సమావేశాలు కూడా రేపటికి వాయిదా వేయబడ్డాయి. రేపటి సమావేశాలలో ఒక సమాధానానికి రావడానికి తిరిగి ప్రయత్నం జరుగగలదని తెలుస్తున్నది.

ఆకస్మిక దండయాత్రల నివారణ సమావేశంలో, ఆ సమావేశం నిర్వహించవలసిన పనిని నిర్దిష్టమైన ఆయుధ విసర్జన సమస్యలతో ముడిపెట్టి చర్చలు జరపాలని సోవియట్ ప్రతినిధి వర్గం పట్టుబట్టినందున ప్రతిష్టంభన ఏర్పడినట్లు అభిజ్ఞ వర్గాల వారు విశదం చేస్తున్నారు. కాగా, ఆయుధ విసర్జన ఈ సమావేశంలో చర్చకు ఉద్దిష్టమైన సమస్య కాదని పాశ్చాత్య ప్రతినిధులు వాదిస్తున్నారు. నేటి సమావేశం గంటన్నర సేపు జరిగింది.

ఈ సమావేశంలో పాశ్చాత్య రాజ్యాల తరపున బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, కెనడా, ఇటలీల ప్రతినిధులు, కమ్యూనిస్టు రాజ్యాల తరపున రష్యా, చెకొస్లొవాకియా, పోలెండ్, రుమేనియా, అల్బేనియాల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

ఇక, అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపై ఇక్కడ ప్రాకృశ్శమ రాజ్యాల ప్రతినిధుల మధ్యన అక్టోబర్ 31 వ తేదీ నుంచి జరుగుతున్న సమావేశంలో, ఏజెండా నిర్ణయం విషయమై సాగుతున్న ప్రతిష్టంభన తొలగగల సూచనలు నేడు కొద్దిగా కానవచ్చినట్లు తెలుస్తున్నది.

నేటి సమావేశంలో అమెరికా ఒక క్రొత్త ఏజెండాను ప్రతిపాదించగా దానిని బ్రిటన్ అధికారరీత్యా బలపరిచిందట. సోవియట్ యూనియన్ కూడా మరొక క్రొత్త ఏజెండాను నేడు సమర్పించిందట. ఇంతకు ముందు ఆమోదానికై మొత్తం మూడు రకాల ఏజెండాలు ప్రతిపాదించబడి వున్నవి. ఈ సమావేశం చర్చల వివరాలు రహస్యంగా వుంచబడుతున్నందున, క్రొత్త ఏజెండాలలోని అంశాలను బహిర్గతం చేయడానికి ఉభయ పక్షాల ప్రతినిధులు నిరాకరిస్తున్నారు.

నేటి సమావేశం ఒక గంటా 40 నిమిషాలసేపు జరిగింది. క్రిందటి సోమవారం నాడు, నిన్నను ఉభయ పక్షాల ప్రతినిధుల మధ్య ప్రయివేటుగా రెండుసార్లు ఇష్టాగోష్టి సమావేశాలు జరిగిన ఫలితంగా నేటి సమావేశంలో ప్రతిష్టంభన తొలగగల సూచనలు కానవచ్చినవనీ, నేటి చర్చల అనంతరం ప్రతినిధులు సమావేశ భవనం నుంచి చిరునవ్వులతో బయటికి రావడమే ఇందుకు తార్కాణ మనీ సమావేశ వర్గాలవారు, విశదంచేశారు. మొత్తం మీద ఏజెండాపై ప్రతిష్టంభన ఇంకా పూర్తిగా తొలగలేదని గట్టిగా చెప్పవచ్చునని వీరు అన్నారు.

నేటి సమావేశానికి మిత్రరాజ్య సమితి సెక్రటరీ—జనరల్‌కు ప్రత్యేక ప్రతినిధిగా వచ్చిన శ్రీ టి. జి. నారాయణన్ పరిశీలకుడుగా హాజరైనాడు.

నేటి రాత్రి బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడు తక్కిన దేశాల ప్రతినిధు అందరికీ విందు చేస్తున్నాడు.

జెనీవా చర్చలపట్ల ఫ్రాన్సు వైఖరి

పారిస్, నవంబర్ 12—అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణ సాధనపై ప్రస్తుతం జెనీవాలో జరుగుతున్న సమావేశం చేయగల నిర్ణయాలకు ఫ్రాన్సు బద్ధమై వుండజాలదని, తన ప్లూటోనియంను వినియోగించి తన తొలి యాటం బాంబును నిర్మించుకోడానికే ఫ్రాన్సు కృత నిశ్చయమై వున్నదనీ ఫ్రెంచి డిప్యూటీ రక్షణ మంత్రి శ్రీ పియరీ గిల్లౌమాట్ నేడిక్కడ ప్రకటించాడు.

అయితే, ఫ్రాన్సు సంకల్పించిన ఈ తొలి అణ్వస్త్ర పాటవ పరీక్ష వచ్చే కొద్ది వారాలలో జరగబోయేది కాదని ఆయన పత్రికా విలేకరుల గోష్టిలో ఒక విలేకరి ప్రశ్నకు సమాధానంగా పేర్కొన్నారు.

భారతీయ నృత్యకళా పరిషత్తు

కలకత్తా, నవంబరు 12—కలకత్తాలో భారతీయ నృత్య కళాపరిషత్తు అన్న పేరుతో ఒక సంఘం నెలకొల్పబడింది. శాస్త్రీయ, ఆధునాతన, జానపద నృత్యాలను ప్రచారం చేయడం భారతదేశంలో నృత్య కళాశాలను గురించి, ఇతర లలితకళలను గురించి పరిశోధనలు జరపడం ఈ సంస్థ లక్ష్యం. ఈ సంస్థ కార్యాలయం చిరునామా 5, లూకాస్ లేన్, కలకత్తా—1.

ప్రతి సంవత్సరం జరుగుతున్నట్లు డిసెంబర్ 7 వ తేదీన గాక, ఈ ఏడాది డిసెంబర్ 5 వ తేదీనే సైనిక దళాల పతాక దినోత్సవం నిర్వహించబడగలదు. అయితే, ఈ సందర్భంలో జరిగే నిధివసూళ్లు మాత్రం డిసెంబర్ 7 వ తేదీ దాకా నిర్వహించబడగలవు.

సింగపూర్ భారతీయులు

పౌరసత్వాల రద్దును గురించి చర్చ తీసుకోవాలని ఢిల్లీకి వినతి

మద్రాసు, నవంబర్ 12—

సింగపూర్‌లో వేలాదిగా భారతీయులు యిప్పుడు ఎదుర్కొంటున్న పౌరసత్వ విహీన పరిస్థితి విషయమై వెంటనే స్పష్టీకరించవలసినదిగా కోరుతూ ఇండియా ప్రభుత్వ విదేశాంగశాఖ కార్యదర్శికి సింగపూర్‌లోని భారతీయ వాణిజ్యసంఘం ఒక లేఖ వ్రాసింది.

సింగపూర్ 'పౌరసత్వం' అంగీకరించడం వల్ల ఏర్పడే పరిణామాల విషయంలో అపోహలు కలిగించే సలహాల నిచ్చినందుకు సింగపూర్‌లోని ఇండియన్ కమిషన్‌ను, మలయాలోని హైకమిషన్‌ను కూడా భారతీయ వాణిజ్య సంఘం నిందించింది.

1957 సంవత్సరాంతంలో జరిగిన వోటర్ల నమోదును సింగపూర్ పౌరసత్వంగా భావించరాదని, నిజానికి అది వోటర్ల నమోదే కాని అసలు పౌరసత్వం కాదని వాణిజ్య సంఘం పేర్కొన్నది. సింగపూర్‌లోని ఇండియన్ కమిషనర్ సలహాపై వెంకు వేలుగా భారతీయులు ఈ నమోదు పొందారనీ, ఆ తర్వాత ఇండియా పౌరసత్వ శాసనంలో మార్పులు జరగడంతో బ్రిటిష్, కాలనీల పౌరసత్వం పొందినవారికి ఇండియా ప్రభుత్వం నుంచి ఎట్టి రక్షణ లభించదని గ్రహించారనీ వాణిజ్య సంఘం అన్నది.

సింగపూరు పౌరసత్వం, అంతర్జాతీయ వ్యవహారాలకు గాక కేవలం దేశీయ వ్యవహారాలకు, సంబంధాలకు మాత్రమే వర్తించగలదు కనక సింగపూర్ ప్రభుత్వం నుంచి భారతీయులు ప్రయాణానుమతి పత్రాలను పొందే అవకాశం లేకుండా పోయిందని కూడా వాణిజ్య సంఘం అన్నది.

సింగపూర్ పౌరసత్వానికి అంతర్జాతీయ ప్రతిపత్తి లేనందున ఆ పౌరసత్వం సరాసరిగా కోరి పొందినవారికి బ్రిటిష్, కాలనీల పౌరసత్వం నిరాకరించబడుతున్నదని వాణిజ్య సంఘం పేర్కొన్నది. ఈ చిక్కు లన్నింటివల్ల సింగపూర్‌లోని భారతీయులు ఏ విధంగా చూసినా పౌరసత్వ విహీనులై యిబ్బంది పరిస్థితి నెదుర్కొంటున్నారని, 1954లో కూడా సింగపూర్, మలయాలలోని భారతీయులు అక్కడి ఇండియా ప్రభుత్వ ప్రతినిధుల ప్రోత్సాహంపై బ్రిటిష్, కాలనీల పౌరసత్వం పొంది, ఆ తర్వాత మారిన ఇండియా పౌరసత్వ శాసన నిబంధనల ఫలితంగా తమకు ఇండియా నుంచి ఎట్టి రక్షణ లేదని గ్రహించారని, ఈ విషయమై తాము సింగపూర్‌లోని ఇండియన్ కమిషనర్‌కు, కౌలాలంపూర్‌లోని హైకమిషనర్‌కు ఎన్నిసార్లు లేఖలు వ్రాసినప్పటికీ జవాబివ్వబడలేదని భారతీయ వాణిజ్య సంఘం వివరించింది.

బ్రిటిష్ కాలనీల పౌరసత్వం పొందినవారు ఇండియా పౌరసత్వాన్ని పొందగల విధానాన్ని వివరించవలసిందని, బ్రిటిష్ కాలనీల పౌరసత్వాన్ని వర్జించడానికి సిద్ధపడేవారు కనీసంలో విదేశ భారతీయులుగా నమోదు పొందగల అవకాశం కలిగించవలసినదనీ వాణిజ్య సంఘం ఇండియా ప్రభుత్వానికి విజ్ఞాపన చేసింది.

శీఘ్రా సింగపూర్ క్రొత్త రాజ్యాంగం వచ్చే సంవత్సరం అమలుకు వచ్చి, సింగపూర్ పౌరసత్వం కామన్వెల్తు పౌరసత్వం ప్రాతిపదికపై అంగీకరించబడేవరకు రద్దయిపోయిన ఇండియా పాస్‌పోర్టులను పునరుద్ధరించవలసిందని కోరింది.

"ఇది చాలా క్లిష్టమైన పరిస్థితి. ఇండియన్ కమిషన్ సలహాపైనే భారతీయులు ఈ చిక్కులలో పడ్డారు. వేలాది భారతీయులను యిబ్బందిలో పెట్టడం ఇండియా ప్రభుత్వం అభిప్రాయమై వుండదనే మేము విశ్వసిస్తున్నాము. ఈ సందర్భంలో యిక్కడి భారతీయులు ఎదుర్కొనే చిక్కుల పరిష్కారానికి ఒక మార్గం సూచిస్తూ, పరిస్థితిని పూర్తిగా స్పష్టీకరించవలసిందని కోరుతున్నాము." అని కూడా భారతీయ వాణిజ్య సంఘం అన్నది.

కలకత్తా ట్రాంవే కార్మికుల సమ్మె

కారణాల గురించి త్వరలోనే విచారణ

న్యూఢిల్లీ, నవంబరు 12—ఇండియా ప్రభుత్వం కార్మిక శాఖ జాయింట్ కార్యదర్శి శ్రీ ఆర్. ఎల్. మెహతా ఈ నెల మూడవ వారంలో కలకత్తా వెళ్లి ఇటీవల జరిగిన కలకత్తా ట్రాంవే కార్మికుల సమ్మె కారణాలను గురించి దర్యాప్తు జరపగలడని తెలుస్తున్నది.

సెప్టెంబర్ 20 వ తేదీన జరిగిన త్రైపాక్షిక సమావేశంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అనుమతిని ముందుగా పొందిన పిమ్మట, ఈ విషయం గురించి విచారణ జరపాలని నిర్ణయించబడింది. ఈ విచారణను నిర్వహించే వారితో యజమానుల, కార్మికుల ప్రతినిధులు వుంటారు.

కలకత్తా వెళ్లి ట్రాంవే కార్మికుల సమ్మె కారణాలను గురించి శ్రీ ఆర్. ఎల్. మెహతా విచారణ ప్రారంభించేలోగా, గత జులై 25 వ తేదీన బొంబాయిలో ప్రీమియర్ ఆటోమొబైల్ కంపెనీ కార్మికులు జరిపిన సమ్మె గురించి తను జరిపిన విచారణమీద నివేదికను తయారుచేసి, ప్రభుత్వానికి పంపించగలరు.

పెట్రోలియం కార్మికుల కోర్కెలు

నేషనల్ ట్రిబ్యునల్ నియామకం సంభవం

న్యూఢిల్లీ, నవంబర్ 12— పెట్రోలియం పరిశ్రమకు సంబంధించిన వివాదాన్ని పరిష్కరించడానికై నేషనల్ ట్రిబ్యునల్‌ను నియమించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వాలతో ఇండియా ప్రభుత్వం సంప్రతింపులు జరుపుతున్నట్లు తెలుస్తున్నది. దేశం మొత్తంమీద పెట్రోలియమ్ పరిశ్రమలోని కార్మికుల వేతనాలు, బోనస్ మున్నగు సమస్యలను గురించి నేషనల్ ట్రిబ్యునల్ విచారణ జరిపి, ఈ సమస్యలను దేశం మొత్తంమీద నిర్ణయించాలని పెట్రోలియమ్ కార్మికుల ఫెడరేషన్ కోరుతున్నది.

ఇందుకు పెట్రోలియం కంపెనీల యజమానులు అంగీకరించకపోవడం, వివిధ కంపెనీల యజమానులు వారివారి కార్మికులతోను, కొన్ని రాష్ట్రాలలోని కార్మికుల యూనియన్‌లతోను ఒడంబడికలు చేసికొనివుండడం ఇందుకు ఒక అవరోధంగా చెప్పబడుతున్నది

ధర్మకర్తృత్వ ప్రాంతాలకు స్వాతంత్ర్యం

హైతీ తీర్మానం

మిత్రరాజ్యసమితి కార్యాలయం, నవంబర్ 11—ధర్మకర్తృత్వ ప్రాంతాలు స్వాతంత్ర్యం పొందే తేదీలు ఆ ప్రాంతాలను పాలించే రాజ్యాలు నిర్ణయించకపోవడం సహేతుకం కాదని హైతీ నేడు మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ధర్మకర్తృత్వ సంఘ సమావేశంలో పేర్కొన్నది.

హైతీ, మరి ఆరు రాజ్యాలు కలిసి ప్రతిపాదించిన తీర్మానపాఠాన్ని శ్రీ మాక్స్ డోర్సిన్‌విల్లి ప్రశంసించాడు.

ధర్మకర్తృత్వ ప్రాంతాలు వీలైనంత త్వరగా స్వయంపరిపాలన సాగించడానికి, లేదా స్వాతంత్ర్యం పొందడానికి వీలుగా రాజకీయ, ఆర్థిక, సాంఘిక, విద్యా రంగాలలో అభ్యుదయానికి గడువు నిర్ణయించవలసిందిగా పాలక రాజ్యాలను జనరల్ అసెంబ్లీ కోరడానికి ఈ తీర్మానం దోహదమిస్తుంది.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ సమస్య

సోవియట్ వాదంపట్ల బ్రిటన్ వైఖుఖ్యంపై మాక్మిలన్ వివరణ

లండన్, నవంబర్ 11— అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణపై జరుగగల ఒడంబడిక సక్రమంగా అమలుజరిగేటట్లు చేయడానికి తగు కంట్రోల్ విధానంపై ఒడంబడిక జరగకుండానే అణ్వస్త్ర పరీక్షలను నిషేధించాలనే సోవియట్ వాదాన్ని బ్రిటిష్ ప్రభుత్వం ఆమోదించజాలదని ప్రధాని మాక్మిలన్ నేడు కామన్స్ సభలో ప్రకటించాడు.

సోవియట్ ప్రతిపాదనలను ఆమోదించడానికి బ్రిటిష్ ప్రభుత్వానికి గల అభ్యంతరమేమిటని లేబర్ పార్టీ సభ్యులు ప్రశ్నించగా సమాధానం చెబుతూ ప్రధాని మాక్మిలన్ పై విధంగా పేర్కొన్నాడు.

ఇరాక్‌కు ఇండియా వస్త్రాల

తగ్గిపోగల [illegible]

కలకత్తా, నవంబర్ 12— [illegible]రంతో ఇరాక్‌కు ఇండియా వస్త్రాల ఎగుమతి ఇంకా [illegible] కానవస్తున్నదని అధికార [illegible]స్తున్నది.

రెండు సంవత్సరాల [illegible] కోరా గుడ్డల దిగుమతి [illegible] ఇప్పుడు తెలుపు చేసిన వస్త్రాల [illegible] మున్నగువాటికి దిగుమతి [illegible] ఇరాక్ ప్రభుత్వం నిలిపివేసిం[illegible] వెనుకటి నుంచి ఇరాక్[illegible] ఉన్న ఇతర రకాల వస్త్రా[illegible]కై లైసెన్సులు జారీ చేయబడ్డ[illegible]

ఇరాక్‌లోని మోసుల్ [illegible] రోజా 35,000 గజాల [illegible] అవుతున్నవని, ఇందులో [illegible] తెలుపు చేయబడిన వస్త్రా[illegible] రీటేలు వుంటున్నవని, ఇక్క[illegible] వస్త్రాలే ఇరాక్ మార్కెట్‌[illegible] వున్నవని తెలుస్తున్నది.

ఇండియా నుంచి ఇరాక్‌[illegible] వస్త్రాలు 1957 లో [illegible] వరకు తగ్గిపోగా, ఇరాక్‌కు[illegible] మతి అవుతున్న వస్త్రాలు [illegible] పెరిగినవి.

వ్యవసాయ [illegible] రికార్డు[illegible]

న్యూఢిల్లీ, నవంబర్ 1[illegible] సాయపు పరిస్థితులను [illegible] వారు సర్వే చేయించడ[illegible] ప్రాంతాలవారీగాను, భూవ్య[illegible] పరణాల వారీగాను ముఖ్యమైన[illegible] లోను అభ్యుదయకరమై [illegible] రైతులు పండించే పద్ధతు[illegible] చేయడం వీరి ప్రధాన లక్ష్య[illegible] ఆర్థికంగాను, సాంకేతి[illegible] అజ్మాయిషీ కింద జరిగే [illegible] ప్రభుత్వం నియమించగల[illegible] జరుగుతుంది. ప్రస్తుతం [illegible] ప్రాంతాలలో జరుగుతున్న [illegible] దేశం మొత్తానికి విస్తరింపజే[illegible]

అడ్రెసు మార్పు

12-11-58 లగాయతు మా అడ్రెసు మార్పు దయచేసి గమనించ[illegible]

రేయాన్ ట్రేడ[illegible]
ప్రైవేట్ లిమిటెడ్
61, పెంబుదాస్ వీధి, మద్రాసు[illegible]

ప్రేయాను రేయాన్ నూలు,
ప్రేయోఫేన్
(ఆధునికమైన ప్యాకింగు సాధనము)లకు స్టాకి[illegible]



45 రోజులు!!
కన్యాకుమారి శ్రీశైలంతో
పూర్ణ యాత్ర
విజయవాడ నుండి ...బయలుదేరును.
...సముతో రు. 175/- రు. 260/-
...సారథి ట్రావెల్స్, ...దాను-5. ...విజయవాడ-1.

...మాన్యుయల్
... రు. 6/-, ఎలక్ట్రికల్ ... స్టీమ్ ఇంజన్ (డ్రైవింగ్ ... ఇంజన్ (డ్రైవింగ్ రు 5/- ... 5/-, అన్నియు తెలుగు ... యజ్ఞ రామశర్మ, ఎం.ఎ., ...అరు పొన్ను, (కృష్ణాజిల్లా.)

...నొప్పు ...మువల్ల మీరు ...బాధపడుచున్నారా?
...నివారణ
...కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.

జామా రబ్
జలుబుకు దగ్గుకు తలనొప్పులకు

...కోర్టు, మద్రాసు
2050 ఆఫ్ 1958
...కొండ రెడ్డి యార్.
1 టి. సుమిత్రాదేవి, 2. ...శెట్టి, 3. బి. రామిరెడ్డి, 4. ...5. పి. వెంకయ్య ...ప్రొడక్షన్స్.
...విజయా ప్రొడక్షన్సు (ప్రైవేట్) వారి వద్ద ...నెగెటివ్‌లు గాని, ...నా ముడి ...గాని తీసుకొన...
...18 ఎగ్జిబిటర్ల ...వారి నుంచి నెగటివ్‌లు ...రాదు
...ఏ ఎట్టి కోటా ...
...శ్రీ. శ్రీనివాస అయ్యంగార్, వాది తరఫు అడ్వకేటు, ...చేంబర్స్, హైకోర్టు, మద్రాసు.

ఆహార ధాన్యాల అధికోత్పత్తి

భువనగిరి తాలూకాలో పంచాయతీ సమితి కృషి

హైదరాబాద్, నవంబర్ 12—భువనగిరి తాలూకాలో రావి పంటల అధికోత్పత్తి పథకం క్రింద దాదాపు 6,000 ఎకరాలకు కావలసిన రసాయనపు ఎరువులు, మేలి రకం విత్తనాలు సప్లయి చేయబడగలవు.

ఎరువులు, విత్తనాలు వగైరాల కొనుగోలు నిమిత్తం రైతులకు అప్పుల రూపంలో 30,000 రూపాయల సొమ్మును భువనగిరి పంచాయతీ సమితి మంజూరు చేసింది.

ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి విరివిగా ప్రచారం జరుపబడుతున్నది.

భువనగిరి ప్రాంతంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి నూటికి 20 వంతుల వరకు పెరగగలదని భావింపబడుతున్నది.

సంస్కృత పరీక్షా ఫలితాలు

చిత్తూరు, నవంబర్ 12— చిత్తూరు సంస్కృత భాషా ప్రచారిణీ సంస్థ వారిచే 1958 వ సంవత్సరం సెప్టెంబర్ 13, 14 తేదీలలో వివిధ కేంద్రాలలో జరుపబడిన పరీక్షలలో క్రింది నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు పరీక్షా మంత్రి శ్రీ కె. శ్రీనివాసాచార్యులు గారు ప్రకటిస్తున్నారు:—

I పరిచయం

ప్రథమ శ్రేణి : 1 3 5 7 9 11 12 43 44 53 61 68 69 72 73 75 83 84 85 87 91 97 98 103 09 29 32 82 95 202 08 19 21 23 25 30 31 34 39 51 55 58 59 60 61 62 63 67 69 76 84 85 86 87 306 16 31 74 84 87 407 08 09 10 11 12 17 32 38 39 43 56 57 58 59 60 61 65 66 67 85 86 88 90 96 524 25 26 33 37 81 85 87 603 04 06 07 26 47 48 50 51 56 58 710 11 15 34 38.

ద్వితీయ శ్రేణి : 2 4 6 8 54 55 58 59 70 71 86 90 104 05 06 17 22 24 25 27 28 30 34 35 36 37 38 39 72 74 75 76 77 78 83 84 96 97 211 12 15 17 18 20 24 27 28 32 36 38 43 53 56 68 73 78 81 88 94 96 300 01 02 03 04 05 17 18 19 20 21 22 23 24 25 26 29 33 34 35 37 66 67 68 69 71 72 73 75 81 82 94 95 96 404 14 15 16 23 25 26 27 30 31 36 37 40 54 55 62 63 84 87 89 91 93 95 98 518 19 30 32 34 78 80 82 83 86 95 612 13 25 30 33 35 36 37 38 40 42 43 59 60 63 64 65 97 704 12 13 14 16 17 18 19 20 21 23 28 30 31 33 35 37 39.

తృతీయ శ్రేణి : 10 17 36 37 42 62 74 107 18 40 79 99 200 04 07 10 16 22 29 33 35 37 52 54 95 97 98 312 13 15 27 28 30 32 36 38 70 76 88 89 91 92 93 401 02 03 05 20 21 28 34 35 41 42 516 17 20 22 31 35 90 94 608 09 10 11 22 27 29 31 32 41 44 45 57 81 88 89 93 94 96 98 705 22 29.

II అభిజ్ఞ

ప్రథమ శ్రేణి : 13 64 99 100 01 10 49 52 59 63 65 244 48 64 346 48 49 51 468 71 73 76 538 39 40 43 49 51 55 57 59 707.

ద్వితీయ శ్రేణి : 14 15 16 45 47 67 120 47 48 53 54 62 85 249 72 90 307 09 40 42 43 44 45 47 50 52 53 58 61 77 413 47 50 52 72 74 501 09 11 44 45 50 52 53 54 56 61 63 99 616 19 20 85 86 725 27 40 41.

తృతీయ శ్రేణి : 27 31 32 33 46 66 77 79 80 119 42 44 45 46 50 51 56 58 60 61 64 86 87 245 89 308 11 39 41 54 55 56 57 59 63 97 98 445 46 48 49 69 99 502 05 06 07 23 47 48 58 60 62 98 601 17 18 66 67 71 72 73 74 83 84 87 99 701 02 03 24 26 42 46 47 49 50 51.

III విచక్షణ

ప్రథమ శ్రేణి : 102 112.

ద్వితీయ శ్రేణి : 93 96 111 113 114 116 188 189 364 378 379 453 662 708.

తృతీయ శ్రేణి : 23 24 92 94 95 115 121 166 168 169 170 171 399 675 676 677.

IV సమర్థ

ప్రథమ శ్రేణి : 752 మాత్రమే.

ద్వితీయ శ్రేణి : 266 513 514 515 565 678.

తృతీయ శ్రేణి : 82 265 679.

V కోవిద

ప్రథమ శ్రేణి : 464 మాత్రమే.

ద్వితీయ శ్రేణి : 48 49 50 51 190 191 193 194 418 753 754.

తృతీయ శ్రేణి : 257 మాత్రమే.

ఈ పరీక్షలలో సర్వ ప్రథములుగా ఉత్తీర్ణులయిన క్రింది వారికి పారితోషికములు పంపబడును:—

1. పరిచయ : 276 సూర్యదేవర హరినారాయణ, చింతలపాడు 96%.
2. అభిజ్ఞ : 159 కె. సరోజ, కోయంబత్తూరు 91%.
3. విచక్షణ : 102 అంగర పార్థసారథి భట్టాచార్యులు, కాండ్రేగుల 79%.
4. సమర్థ : 752 వనజాక్షి, హైదరాబాద్ 71%.
5. కోవిద : 464 యం. ఆర్. లలితాంబాళ్, పుదుక్కోట్టై 73%.

చిత్తూరుజిల్లా పులిచెర్ల గ్రామంలో అక్టోబర్ 31 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సభకు లోకసభ స్పీకర్ శ్రీ యం. అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షత వహించారు.

కొత్తపట్నం - కంభం రైలు మార్గం

నిర్మించాలని ఒంగోలులో ముఖ్యమంత్రికి విజ్ఞాపన

ఒంగోలు, నవంబర్ 8—ఒంగోలు రైల్వే స్టేషన్‌లో 4 వ తేదీ సాయంత్రం జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి ఒంగోలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నలమలపు సీతారెడ్డిగారు ఒక మెమోరాండం సమర్పించారు.

అందులో కొత్తపట్నం నుంచి కంభంవరకు కొత్త రైలుమార్గం నిర్మించవలెనని, అందువల్ల రాయలసీమ—నెల్లూరు జిల్లాలకు రైలుమార్గం పూర్తి యగునని, శ్రీశైలం నుంచి మార్కాపురం వరకు కొత్త రైలుమార్గం నిర్మించవలసిన అవసరమున్నదని, బిట్రగుంట—రేణిగుంట కోచ్ నడుపవలెనని, మద్రాస్—హైదరాబాద్‌కు స్పెషల్ బండి నడుపవలెనని, విజయవాడ విమాన కేంద్రాన్ని అభివృద్ధిపరచి ప్రయాణీకులకు వసతులుకల్పించవలసినదని, పేర్కొన్నారు.

ప్రయాణీకులరైలుబండ్లు సరియైన వేళలకు నడుచునట్లు శ్రద్ధ తీసుకొనవలసిన దన్నారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, గూడూరు వద్ద జి. టి. ఎక్స్‌ప్రెస్‌కు ప్రత్యేక పెట్టెను తగిలించి, రేణిగుంట—హైదరాబాద్‌కు నడిపే ఆలోచన గలదని, ఇటీవల హైదరాబాద్‌లో రైల్వే మంత్రితో ప్రత్యేక బండ్లు నడిపే విషయం చర్చింపగా మద్రాసు—విజయవాడల మధ్య ఎక్కువ ట్రాఫిక్ కలదని, జంట రైలు నిర్మాణం ప్రారంభమై పని జరుగుతున్నదని, ఈ జంట రైలు నిర్మాణం పూర్తి అయిన పిదప ప్రత్యేక బండ్లు నడిపే విషయం ఆలోచింపబడగలదని చెప్పారు.

శ్రీ ఆర్. ఎల్. నరసింహారావు (రైల్వే ప్రయాణీకుల సంఘ ఉపాధ్యక్షులు) గారు రైల్వే ప్రయాణీకుల ఇబ్బందులను గురించి విన్నవించారు.

శ్రీ రొండా నారపరెడ్డి (ఎం. పి.) గారు ముఖ్యమంత్రితో కొత్త రైల్వే లైనుల నిర్మాణమును గురించి మాట్లాడారు.

కలరావల్ల 15 మంది మృతి

చీరాలలో

చీరాల, నవంబర్ 7— చీరాలలో కలరా వ్యాధి అక్టోబర్ 20 వ తేదీ నుంచి వ్యాపిస్తున్నది. ఇప్పటివరకు 33 మందికి వ్యాధి సోకగా 15 మంది చనిపోయినారు. ఆరోగ్యశాఖాధికారులు వ్యాధి నిరోధక చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటివరకు సుమారు 8000 మందికి సూది మందు వేశారు. ఎ. ఎల్. టి. డి. కంపెనీ డాక్టర్ సాలెన సత్యనారాయణగారు సుమారు 2000 మందికి సూది మందు వేశారు.

కారుమూరు పంచాయతీబోర్డు అధ్యక్షుని ఎన్నిక

రేపల్లె, నవంబర్ 8—కారుమూరు పంచాయతీ బోర్డు అధ్యక్షుని ఎన్నిక తాలూకా డిప్యూటీ పంచాయతీ ఆఫీసర్ శ్రీ కె. సైదయ్యగారు జరిపారు. సుప్రసిద్ధ కాంగ్రెస్ సేవకుడు డాక్టర్ నల్లూరు నరసింహాచార్యులుగారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

అనంతరం అల్పాహారవిందు జరిగింది. గ్రూప్ ఫొటో తీయబడింది. మేళతాళాలతో ఊరేగింపు జరిగింది. తదుపరి పౌరసభ శ్రీ అయినంపూడి సీరయ్యగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ యడం చెన్నయ్య (ఎం. ఎల్. ఎ.), శ్రీ మాదల వెంకట్రామయ్యగార్లు ప్రసంగించారు.

రేపల్లె తాలూకా భారత్ సేవక్ సమాజ్ కన్వీనర్ అరెస్టు

రేపల్లె, నవంబర్ 9— ఓలేరులోని హైస్కూల్ ఉపాధ్యాయులకు నెలసరి జీతాలు అందడంలో కలుగుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తెచ్చి, వాటిని తొలగించగోరుతూ తాలూకా భారత్ సేవక్ సమాజ్ కన్వీనర్ శ్రీ వరుచూరు వెంకటరత్నంగారు స్కూల్సు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫీసులో పెన్ పికెటింగ్ చేశారు. ఈ సందర్భంలో ఆయన అరెస్టు చెయ్యబడ్డారు. (స్వ. వి.)

రైల్వే పథకాలలో కత్తిరింపు వుండదట

మీటర్ గేజీలలో ప్రయాణాలకు వసతులు పెంచాలని ప్లానింగ్ కమిషన్ సూచన

(మన ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, నవంబర్ 12—

రైల్వేల అభివృద్ధికి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కేటాయించిన 1,125 కోట్ల రూపాయలలోను ఎలాంటి కత్తిరింపులు జరగవని ప్లానింగ్ కమిషన్‌వారు రైల్వే శాఖవారికి తుదిమాటగా చెప్పివేశారు.

రైల్వేలలో రవాణా రద్దీ పెరగవచ్చును కనుక దానిని తట్టుకొనడానికి మరి 200 కోట్ల రూపాయలు రైల్వే పథకాలకు అదనంగా కావాలని ఇదివరలో కోరారు. కాని రవాణా రద్దీ అనుకున్నంత హెచ్చుగా వుండకపోవచ్చునని ఇప్పుడు తెలియవస్తున్నందున అదనపు మొత్తం కావాలనే పట్టుదలను ఇప్పుడు విరమించారు. పెట్టుబడులు పరిమితంగా వున్నందున అభివృద్ధి ప్రణాళికల అమలులో చురుకుదనాన్ని తగ్గించినందున ఈ పరిణామం సంభవించినట్లు తెలుస్తున్నది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో రైల్వేలకు కేటాయించిన కోటా ప్రకారం ప్రణాళిక చివరకు 16 కోట్ల 20 లక్షల టన్నుల సరుకును రవాణా చేయవలసివుంది. ప్రణాళికలోని ఉత్పత్తి కోటాల ప్రాతిపదికపై తాము రవాణా చేయవలసిన సరుకులు 18 కోట్ల 10 లక్షల టన్నులు కావచ్చునని రైల్వే శాఖవారు అంచనా వేశారు. అయితే ఇప్పటి కోటాల ప్రకారం 16 కోట్ల 80 లక్షల టన్నులు లేదా ప్రణాళికలో కేటాయించిన దానికంటె 60 లక్షల టన్నులు మాత్రమే అదనంగా వుండవచ్చునని అంచనా వేస్తున్నారు.

ప్లానింగ్ కమిషన్‌వారు మొదటి రెండు సంవత్సరాలలోని రవాణా ధోరణులనుబట్టి ఈ అంచనాలను ఆమోదిస్తూ, అదనంగా జరగవలసిన రవాణాలను కూడా ఆదిలో కేటాయించిన మొత్తంతోనే సరిపెట్టుకోవాలని ప్లానింగ్ కమిషన్‌వారు ఇప్పుడు రైల్వే శాఖవారికి సూచించారట.

ప్రయాణీకుల రద్దీకి సంబంధించినంత వరకు ఆదిలో అంచనా వేసినట్లుగా నూటికి 15 వంతుల పెరుగుదలలో ఎలాంటి మార్పులను తలపెట్టడంలేదట. అయితే కొన్ని ప్రాంతాలలో ప్రయాణీకుల రద్దీ హెచ్చుగా వున్న కారణాన అన్ని మార్గాలలోను నూటికి 15 వంతులుగా ప్రయాణీకుల రద్దీ పెరగగలదని కొత్త ఏర్పాట్లు చేయడం కంటె రద్దీ హెచ్చుగా వున్న మీటర్‌గేజి మార్గాలలో నూటికి 23 వంతులుగాను, రద్దీ తక్కువగావున్న బ్రాడ్‌గేజ్ మార్గాలలో నూటికి పది వంతులుగాను అదనపు ఏర్పాట్లు చేయాలని రైల్వేబోర్డువారిని ఇప్పుడు కోరినట్లుగా తెలుస్తున్నది.

రైల్వేల అభివృద్ధి పథకాలు

అదనంగా నాలుగున్నర లక్షల మందికి ఉపాధి కల్పన

(మన విలేకరి)

న్యూఢిల్లీ, నవంబర్ 11— ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద 1125 కోట్ల రూపాయలతో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నందున అదనంగా దాదాపు నాలుగున్నర లక్షల మందికి ఉపాధి లభిస్తున్నది.

వీరిలో 1300 మంది గెజెటెడ్ ఆఫీసర్లు మినహా, కొత్తగా లభిస్తున్న ఉద్యోగాలన్నీ మూడు, నాలుగు తరగతుల సర్వీసులకు చెందిన, తక్కువ వేతనాలు వున్న గుమాస్తాలకు చెందినవిగానే వున్నాయి.

ఇందులో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద జరగనున్న కొత్త కట్టడాల నిర్మాణంలో కూడా అదనంగా 1,00,000 మందికి పనులు లభించగలవట. పోతే నిర్వహణ ఏర్పాట్లు హెచ్చినందున 1,50,000 మందికి, రాజీనామాలు చేసి ఇతర ఉద్యోగాలు చూచుకొనేవారి వల్లను, సర్వీసు నుంచి రిటైర్ అవుతున్నవారి వల్లను దాదాపు 2,00,000 మందికి కొత్త ఉద్యోగాలు లభించగలవని అంచనా వేస్తున్నారు.

గత ఏడాది మార్చి నెలాఖరుకు ఇండియా రైల్వేలలో మొత్తం పది లక్షల మంది పనివారు వున్నారు. కుటుంబానికి సగటున అయిదుమంది వున్నారనుకుంటే, దాదాపు అర కోటిమందికి ఇండియా రైల్వేలు జీవనోపాధి కల్పిస్తున్నాయి.

రైల్వేలకు కావలసిన సప్లయిల ఆర్డర్లను ఇవ్వడం ద్వారా దేశంలోని ఇతర పరిశ్రమలలోని మరి 20 లక్షలమందికి కూడా పరోక్షంగా ఇండియా రైల్వేలు ఉపాధిని కల్పిస్తున్నవి. దేశీయ పరిశ్రమలను భారత రైల్వేలు, 1950—51లో 62 కోట్ల రూపాయల సప్లయిలను కొనగా 1956—57లో 126 కోట్ల రూపాయల సప్లయిలను పొందినవి కూడా.

హైదరాబాద్, నవంబర్ 11— శ్రీ డి. సూర్యనారాయణ స్వామిగారు, ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ కార్యదర్శి పదవిని నేడు స్వీకరించారు.

దక్షిణ రైల్వే కార్మికుల సమస్యలు

నివారణకు రాజమండ్రి సభ సూచనలు

రాజమహేంద్రవరం, నవంబర్ 8—స్థానిక దక్షిణ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యాన డివిజనల్ మెడికల్ అండ్ మెకానికల్ మహాసభ గత వారంలో రాజమండ్రిలో జరిగింది.

నాలుగవ తరగతి డివిజనల్ మెడికల్ సభకు శ్రీ యం. మోహన్‌గారు అధ్యక్షత వహించారు. శ్రీ కె. యల్. నరసింహం, (యం. పి.) గారు సభను ప్రారంభించారు.

కార్మికుల కష్టనష్టాలను గురించి శ్రీయుతులు ఇ. అప్పారావు, సుందరమూర్తి, పోతురాజు ప్రభృతులు మాట్లాడారు. మెడికల్ డిపార్టుమెంటు నుంచి ట్రాఫిక్, ఇంజనీరింగ్ మొదలైన డిపార్టుమెంట్లకు ప్రమోషన్లపై తీసుకోవాలనీ, పది మంది స్వీపర్లపై ఒక మేస్త్రీని, అయిదుగురు మేస్త్రీలపై ఒక హెడ్ మేస్త్రీని వుంచాలనీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లపై జులుం తొలగాలనీ కోరుతూ తీర్మానం ఆమోదించారు.

మెకానికల్ సభకు శ్రీ వై. సుందరమూర్తి గారు అధ్యక్షత వహించారు. శ్రీ యం. మోహన్ గారు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీయుతులు కె. నరసింహం, యల్. రామారావు, కె. నమ్మయ్య, జి. కనకయ్యరెడ్డి ప్రభృతులు మాట్లాడిన తర్వాత బెజవాడ డివిజన్‌లోని లోకో షెడ్‌లో ఫిట్టర్స్, బాయిలర్ మేకర్స్ 102—50 ప్రకారం కొలువున చేయాలనీ, ప్రతిషెడ్‌లోనూ వాష్‌పైపులు సప్లయి చేయాలనీ, హైడ్రేట్లను రిపేరు చేయాలనీ, టెక్నికల్ స్కూళ్లు ఏర్పాటు చేయాలనీ తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

సాయంత్రం సభలో పార్లమెంటు ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ ఏ. కె. గోపాలన్‌గారు మాట్లాడుతూ మన దేశంలో కార్మికోద్యమానికి రైల్వే కార్మికులే పునాదివంటివారనీ, అయితే, అనైక్యతవల్ల వారు తమ న్యాయసమ్మతమైన కోరికలను కోరికలను సాధించుకోలేకపోతున్నారనీ, అందువల్ల కార్మికులు సమైక్యాన్ని పెంపొందించుకోవాలనీ అన్నారు.

"రైలు ప్రమాదాలకు కారకులు కార్మికులు కారు"

రాజమహేంద్రవరం, నవంబర్ 8— దక్షిణ రైల్వే యూనియన్ స్థానిక బ్రాంచి వార్షికసభ ఇటీవల శ్రీ ఎస్. గురుస్వామి (అఖిల భారత రైల్వేమెన్స్ ఫెడరేషన్ అధ్యక్షులు) గారి అధ్యక్షతను జరిగింది.

శ్రీ కె. ఎల్. నరసింహం, (ఎం. పి.) గారు పతాకావిష్కరణ జరిపారు. శ్రీ వి. వి. రాముగారు కార్యదర్శి నివేదికను సమర్పించిన తర్వాత శ్రీ జి. ఎస్. బాలాజీదాస్‌గారు మాట్లాడుతూ, ఆంధ్రావనిలో 4 జోన్‌లుగా విడిపోయివున్న రైల్వేలను ఒకే జోన్ క్రిందకు తేవాలన్నారు.

వివిధ కార్మిక శాఖలలోని వారి కష్టాలను గురించి శ్రీయుతులు కె. హనుమంతరావు, శ్రీరాములు, ఎస్. సూర్యనారాయణ, చెంగల్ రాయుడు, ఇ. సత్యనారాయణగార్లు మాట్లాడారు.

ఆ సాయంత్రం జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో శ్రీ గురుస్వామిగారు మాట్లాడుతూ, రైల్వే ప్రమాదాలకు కార్మికులు కారకులని రైల్వేబోర్డు ఆలోచిస్తున్నదనీ, ఇది సత్యదూరమనీ, ప్రధానంగా దశాబ్దాల నుంచి మరమ్మతులు చేయించక పోవడం, టెక్నికల్ లోపాలను సరిచేసుకొనకపోవడం కారణాలని అన్నారు.

అయిదు బళ్ల మార్కెట్‌లో జరిగిన బహిరంగసభకు శ్రీగురుస్వామిగారధ్యక్షత వహిస్తూ 34 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఈ ఫెడరేషన్‌లో కాంగ్రెస్ తప్ప అన్ని సంస్థలు కలిసివున్నవనీ, దురదృష్టవశాత్తు కాంగ్రెస్ వారు పోటీ సంస్థను నెలకొల్పడమేగాక అడుగడుగునా కార్మికుల ఐక్యతను భగ్నం చేస్తున్నారనీ, ఈ పరిస్థితిని కార్మికులు ఎదుర్కొనకపోతే కార్మిక సమస్యలు తీరవనీ చెప్పారు.

శ్రీయుతులు కె. ఎల్. నరసింహం, పి. హెచ్. శివరామశర్మ, వై. సుందరమూర్తిగార్లు కూడా కార్మిక సమస్యలపై ప్రసంగించారు. శ్రీ వి. వి. రాముగారి వందనాలతో సభ ముగిసింది.

గ్రామాలలో వైద్యసేవ

డాక్టర్లకు ప్రోత్సాహం కలిగించాలని ప్రభుత్వానికి సూచన

బందరు, నవంబర్ 8— అఖిల భారత మెడికల్ అసోసియేషన్ కృష్ణాజిల్లా శాఖ వార్షికోత్సవం, బందరు కెడింబివారి అగ్రహారములోని సంఘం స్వంత భవనమైన 'గిరిహౌస్'లో 2 వ తేదీని జరిగింది.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ (రిటైర్డు) ప్రస్తుతం విశాఖపట్నం కింగ్‌జార్జి ఆసుపత్రిలో ఆనరరీ సర్జన్ డాక్టర్ యం. రమణమూర్తి గారు సభకు అధ్యక్షత వహించారు. గ్రామీణ ప్రాంతాలలో సర్వీసు ప్రాక్టీసును గూర్చి ప్రసంగించారు. ప్రభుత్వం ఆశిస్తున్నవిధంగా యువక వైద్యులు గ్రామాలలో స్థిరనివాసం ఏర్పరచుకునే విషయంలో గల చిక్కులను పేర్కొంటూ, వాటిని ప్రభుత్వం తొలగించి గ్రామాలలో చేరేటందుకు వైద్యులలో ఉత్సాహం కలిగే పరిస్థితులు కలుగజేయ్యాలన్నారు. వైద్య విద్యలో స్థాయి తగ్గుతున్నదన్నారు. వైద్య కళాశాలల సంఖ్యతోపాటు, కళాశాలలో విద్యార్థుల సంఖ్య ఏటా పెంచుతున్నారని, అందుకు అనుగుణంగా ప్రతి విద్యార్థికీ 10 పడకలు కళాశాలతో చేరివున్న ఆసుపత్రులలో కేటాయించలేకుండా వున్నారని, ఈ విషయంలో క్యాసిస్టమ్ అనర్థదాయకమని ప్రమాణం పడిపోకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిదని సలహా యిచ్చారు.

గుంటూరు జనరల్ ఆసుపత్రిలో ఫిజీషియన్ డాక్టర్ కె. కోదండరామయ్యగారు 'హృద్రోగ నిదానంలో కొన్ని విలక్షణ లక్షణములు'ను గూర్చి ప్రస్తావించారు. డాక్టర్ కె. అన్నపూర్ణమాంబ (యం.పి.), విజయవాడ 'రోగ నిదానంలో ముఖ్యంగా గర్భిణీ చికిత్స సందర్భమున డాక్టర్లకు మనస్తత్వ శాస్త్రమెంత అవసరమో స్వానుభవాలను పేర్కొంటూ నిరూపించారు.

డాక్టర్ సి. ఎస్. గిరిగారు సంతాన నిరోధ ఉద్యమంలో గుడివాడ తాలూకాలో తాము జరిపిన ప్రచార ఫలితాలను పేర్కొన్నారు. ప్రజాహృదయంలో ఈ విషయం ఇంకా రోతలో వున్న స్థితిలోనే వున్నట్లు ఆ వివరాల వల్ల తేలింది. డాక్టర్ డి. సుబ్బారావు, సంఘ కార్యదర్శి వందనార్పణం చేశారు.

డాక్టర్ కవిపురపు సుబ్బారావుగారి చిత్రపటా విష్కరణ

సమావేశ ప్రారంభంలో ఒకస్సాను అవివంపూనికి అధ్యక్షత వహించి, చిరుత్రసాయంలోనే స్వర్గస్థులైన డాక్టర్ కవిపురపు సుబ్బారావుగారి చిత్ర పటాన్ని శ్రీ వి. ఎస్. రావుగారు (కృష్ణాజిల్లా (వాణిజ్య మండలి అధ్యక్షులు) ఆవిష్కరించారు. ఆయన తన ప్రసంగంలో "డాక్టర్ సుబ్బారావు అద్భుత మేధావులు, రోగ నిదానంలో అందెవేసిన చేయి. స్వాతంత్ర్య ప్రియుడు. నిష్కల్మష మనిషి. ఆయన శేముషి ఆయనకు, కుటుంబానికే గాక బయటివారికి బాగా ఉపకరించింది. ఏదో ఒకనాడు వారి సలహా పొందని తోటి వైద్యులు ఆనాడు లేరు. 48 ఏళ్ళనాడే చనిపోయినవారు చివరి ఏండ్లలో ఆధ్యాత్మిక దృష్టి అలవర్చుకొని, అంతర్ముఖులుగా వచ్చారు." అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కోరుతూ సభ్యులు ప్రార్థించారు.

ఆయన జీవిత విశేషాలను గురించి శ్రీ వి. ఎస్. రావు, డాక్టర్ కుర్మపాటి సుబ్బారావు, శ్రీ మోచర్ల అనంత పద్మనాభరావు, శ్రీ కుప్పావెంకట్రామ శాస్త్రిగార్లు ప్రసంగించారు.

విషయ నిర్ణయ సభకు సంఘం అధ్యక్షులు డాక్టర్ సి. బి. ఎతిరాజులుగారు (జిల్లా వైద్యశాఖాధికారి) అధ్యక్షత వహించారు. కార్యదర్శి డాక్టర్ డి. సుబ్బారావుగారు లోగడ కార్యదర్శి డాక్టర్ జె. వి. ఆర్. శర్మ సందేశమును చదివిన అనంతరం గత సంవత్సరం నివేదికను ఆనరరీ ఆడిటర్ శ్రీ యం. పి. శాస్త్రి చే ఆడిట్ చేయబడిన లెక్కలను సభ్యుల ముందుంచగా వారు వాని నామోదించారు.

గుడివాడ డాక్టర్లు తమకు వేరు సంఘము కావలెనని కోరుటచే, వారి సంఘమునకు అనుమతిని, కేంద్ర సంఘం నుండి తాము తెప్పించి గుడివాడ శాఖ ఏర్పాటుకు తోడ్పడితిరని కార్యదర్శి నివేదించారు. అందువల్ల కృష్ణా జిల్లా శాఖ సభ్యత్వము 50 మంది 33కు తగ్గినది. ఈ ఏడు ఎల్. ఎ. యం., జి. సి. ఐ. యం. వైద్యులను జిల్లా సంఘమునకు అసోసియేట్ సభ్యులుగా చేరుకున్నారు.

కొత్త కార్యవర్గం

కొత్త సంవత్సరానికి ఎన్నికలు జరిగినవి. జిల్లా సంఘ కార్యవర్గం అధ్యక్షుడు, డాక్టర్ సి. బి. ఎతిరాజులు, (డి. యం. ఓ.) ఉపాధ్యక్షుడు డాక్టర్ సి. సుబ్బారావు, కార్యదర్శి డాక్టర్ డి. సుబ్బారావు, సహాయ కార్యదర్శి డాక్టర్ టి. వి. యస్. సుబ్రహ్మణ్యేశ్వరరావు, సభ్యులు డాక్టర్ సి. ఎస్. గిరి, డాక్టర్ యం. వెంకటేశ్వరరావు, డాక్టర్ యన్. హనుమంతరావు. కేంద్ర సంఘ ప్రతినిధులు డాక్టర్ ఎం. శేషాచారి, డాక్టర్ ఎన్. రామారావు. ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులుగా డాక్టర్ కె. విశ్వనాథరావు 12 వోట్లతో ఎన్నుకోబడినారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ సి. యస్. గిరి, డాక్టర్ నాగేశ్వరరాజు, డాక్టర్ ఇ. ఎస్. రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

రేడియో

(నవంబర్ 15, శనివారం)

విజయవాడ: 337.1 మీటర్లలో ఉదయం; 6-30 శుభోదయం; 6-35 ప్రసార తరంగిణి; 6-40 భక్తిరంజని — వి. శ్రీనివాసన్, బృందం; 7-0 (తె. వా); 7-15 జి. కనకవల్లి : వయొలిన్; 7-45 సంగీతశిక్షణ (హైదరాబాద్ నుండి రిలే); 8-0 (అం. హిం. వా); మధ్యాహ్నం : 1-0 వనితావాణి — కార్యక్రమం; 1-30 ఏకాంకిక : యాపకం-రచన : వై. కామేశ్వరరావు; 1-40 (హిం. తె. వా); 2-0 బొమ్మరిల్లు కార్యక్రమం; 3-0 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయవార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం-విశేషాలేమిటి? పాడమేటి : ఇంద్రగంటిగేయం; వెలుగుబాటలు : మహిళాసంఘాలు—ప్రసంగం : వి. వసుంధరాదేవి; ఫిల్మ్‌గీతం; జానపద గేయ శిక్షణ; మార్కెట్ సమీక్ష; ప్రకటనలు, ధరలు, వాతావరణము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం — లోకాభిరామాయణం; 7-30 పుస్తక సమీక్ష : బొడుపల్లి పురుషోత్తం; 7-40 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం; 7-50 'వార్తావదర్శని'; 8-0 హైదరాబాద్ వి వత; 8-15 ఆంధ్రదేశపు జానపదగీతాలు-సమర్పణ: ప్రయాగ నరసింహశాస్త్రి; 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుండి రిలే, అం); 8-40 జి. కనకవల్లి : వయొలిన్; 9-0 (అం. వా); 9-15 హాస్యవల్లరి—'ఓవర్‌కార్డ్స్' : నాటిక— తమిళ మాతృక: మణి — పాల్గొనువారు : కె. వి. ఎస్. కుటుంబరావు, ప్రయాగ నరసింహశాస్త్రి, ఎస్. ఎన్. శాస్త్రి, లత: 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం — టి. ఆర్. మహాలింగం : వేణువు (ఢిల్లీ నుండి రిలే); 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఏ): 319.1 మీటర్లలో ఉ॥ టి. వి. సుందరరాజన్ : గాత్రం; మధ్యాహ్నం : 1-0 (స్థా. రి); 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-10 వేణువు : నిలయ విద్వాంసుడు; 2-30 సంగీతగోష్ఠి : కె. అరుణాచలం, టి. ఎన్. కోకిలం; 2-40 వాతావరణ సూచన; సాయంత్రం: 5-30 ఆర్. పద్మ : గాత్రం; 8-0 వి. సి. పద్మ : వీణ; 8-30 కె. ఎస్. వెంకటరామన్ : గాత్రం, ఆర్. కె. వెంకట్రామశాస్త్రి : వయొలిన్, పాల్‌ఘాట్ కె. కుంజుమణి : మృదంగం; 9-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 వాద్యసంగీతం : నిలయ విద్వాంసులు; 8-0 (అం. వా); మధ్యాహ్నం: 1-0 పిల్లల కార్యక్రమం (అం); 1-30 (అం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 వేణువు : నిలయ విద్వాంసుడు; సాయంత్రం: 5-30 (రి); 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు; 6-0 (అం. వా); 6-15 టి. వి. సుందరరాజన్ : గాత్రం; 7-0 (తె. వా); 7-15 వి. సి. పద్మ : వీణ; 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీనుండి రిలే ఆం); 8-40 (రి); 9-0 (అం. వా); 9-15 ప్రసంగం (అం); 9-25 (రి); 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీ నుండి రిలే); 11-0 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఏ): 405.4 మీ॥ ఉ॥ 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమవివరణ; 6-40 భక్తిరంజని; 7-45 కర్ణాటక సంగీత పాఠం (జూనియర్లకు); 8-15 (హిం. వా); మధ్యాహ్నం : 1-30 కుర్బన్ హుస్సేన్; 2-0 సారంగి : నిలయ విద్వాంసుడు; 2-10 (ఉ. వా); 2-20 కుర్బన్ హుస్సేన్; 3-0 వాతావరణ సూచన; సాయంత్రం : 6-0 స్థానిక ప్రకటనలు 6-15 'నగరవాణి'; 7-15 ప్రసంగం (ఉ); 7-45 ప్రసంగం (హిం); 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 నిరాజు సంగీతము; 8-45 (రి); 9-15 (ఉ. వా); 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండిరిలే); 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ॥ ఉ॥ 7-0 (తె. వా); 7-15 జి. కనకవల్లి : వయొలిన్; (విజయవాడ నుండి రిలే); 8-0 (అం. వా); 8-30 బాలానందం—చిన్నపిల్లల కార్యక్రమం; మధ్యాహ్నం : 12-30 (స్థా. రి); 1-0 వనితావాణి (విజయవాడ నుండి రిలే); 1-50 (తె. వా); 2-0 బొమ్మరిల్లు—పిల్లల కార్యక్రమం; (విజయవాడ నుండి రిలే); 3-0 వాతావరణ సూచన, సాయంత్రం: 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 విజయవాడ వలె; 7-30 పుస్తక సమీక్ష (విజయవాడనుండి రిలే); 7-45 (రి); 8-0 ప్రసంగం (ఆం); 8-10 (రి); 8-15 ఆంధ్రదేశపు జానపద గేయాలు; (విజయవాడనుండి రిలే); 9-0 (అం. వా); 9-15 హాస్యవల్లరి; 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

అను పారిశ్రామిక సంస్థలు ప్రయోజనం నిమిత్తమై ఇండియా ప్రభుత్వానికి చెందిన స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీసు ఇన్‌స్టిట్యూట్ వ్యాపార నిర్వహణలో రెండు నెలలపాటు శిక్షణ తరగతులను తిరువేంద్రంలో నిర్వహించ నున్నది.

Feature-wise
Price-wise
Quality-wise
NOVAK

ప్రసిద్ధి చెందిన బెల్జియం రేడియో మేలైన కొనుబడి
మోడల్ 684 టి హి-ఫి రు. 550/- 6 వాల్వులు * ప్రత్యేక టో-హై టోన్ కంట్రోల్సు * పియానో కీలు * రెండు స్పీకర్లు * రొటేటింగ్ "ఫెర్రైట్" ఎం. డబ్ల్యు. అంటెనా * కన్‌సీల్డ్ ఎస్. డబ్ల్యు ఏరియల్ * ఉత్తమమైన వెనీర్ కేబినెట్ వగైరా.
TELERAD PRIVATE LTD., BOMBAY-10.
దక్షిణ ఇండియాకు డిస్ట్రిబ్యూటర్లు ఓబుల్ రెడ్డి (మద్రాసు) ప్రైవేట్ లి.,

For Iris INKS
CONTACT
M/s. RESEARCH CHEMICAL LABORATORIES, MADRAS-4 BANGALORE-3

కావలెను
గుంటూరుజిల్లా, ఫిరంగిపురంలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సన్‌డే స్టాండర్డు, స్క్రీన్, దినమణి, దినమణి కదిర్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రికలను అమ్మడానికి ఒక ఏజంటు కావలెను.
కడపజిల్లా, బద్వేల్‌లో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సన్‌డే స్టాండర్డు, స్క్రీన్, దినమణి, దినమణి కదిర్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రికలను అమ్మేందుకు ఒక ఏజంటు కావలెను.
సర్క్యులేషన్ మేనేజరు, ఆంధ్రప్రభ, మద్రాసు.

తరచుగా మూత్ర విసర్జన
తరచుగా మూత్రం విసర్జించడం ప్రమాదకరమైన విషయం. అది శరీర తత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, రోజు రోజుకూ రోగిని మృత్యు సమీపానికి తీసుకువస్తుంటుంది. ఆరంభంలో, శారీరకంగా కానీ, మానసికంగా కానీ శ్రమపడడానికి అయిష్టత, వడుం నొప్పి, సృష్టి మాంద్యం, తొడల వద్ద ఉమ్మిరి, సర్వసాధారణంగా బలహీనత మొదలైన లక్షణాలు కనపడుతూ వుంటవి. ఈ లక్షణాలు గోచరించడంతోనే తగిన చికిత్స చేయకపోతే, పుత్తు, కోర్కె అమిత దాహం, ఆకలి, నోరు, గొంతు ఎండుకుపోవుట, దురద, కాళ్లలో సంకటం, బరువు తగ్గడం, శరీరమంతా పొక్కులు, కీళ్లవాతం, కళ్లపొర, టి. బి., కురుపులు, రాచ పుండు ఇత్యాది తీవ్ర వ్యాధులకు గురికావలసి వస్తుంది. "పీవస్ చారం" బిళ్లలు వాడి, వేలాది మంది శమనం పొంది మృత్యువాత పడకుండా తప్పించుకొన్నారు. "పీవస్ చారం" బిళ్లలు ప్రాచీన యునాని వైద్య సిద్ధాంతం ప్రకారం శాస్త్రీయంగా, అరుదైన మూలికలతోను, పవిత్రముల సారములతోను, స్వాభావికమైన క్షారములతోను తయారుచేయబడ్డవి. ఈచికిత్స మొదలు పెట్టిన రెండవ లేదా మూడవ రోజునుంచే అమిత దాహం తగ్గి తరచుగా మూత్రవిసర్జన చేయడం నిలిచిపోతుంది. కొద్ది రోజులలోనే మీకు పరిపూర్ణ స్వస్థత చేకూరిన ట్లనిపించును. "పీవస్ చారం" ఖర్చు తక్కువ. విరివిగా దొరకడం సులభం. ప్రత్యేక కఠిన పథ్యాలు కానీ, వుపవాసాలు చేయవలసిన అవసరం కానీ వుండవు. రోగులు పుష్టికోసం ఐరోపవర్ణకమైన వివిధ పదార్థములను భుజించవచ్చును. కోరిన వారికి పూర్తి వివరాలు కల సారపత్రం ఇంగ్లీషులో పంపబడును. 50 బిళ్లల ఖరీదు రు. 6.75 వ. పై. మాత్రమే. ప్యాకింగు, పోస్టేజీ ఉచితం. దొరుకుచోటు
వీనస్ రీసర్చి లేబరేటరి, (A. H.)
పో. బా. నం. 587, కలకత్తా.

మద్రాసు సిటీ నడిబొడ్డులో
హోటల్ ఎయిర్‌లైన్స్
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా
టెలిఫోన్ : 84170

'పదవులలో ఎప్పుడూ ఒకరే వుండడం వాంఛనీయం కాదు'

కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలలో సాన్నిహిత్యంఅలవరుచుకోవాలని శ్రీ పి. రంగారెడ్డిగారి అభిభాషణ

(మన విలేకరి)

నంద్యాల, నవంబర్ 8—కేవలం రాష్ట్రంలో శాంతి భద్రతలు, రక్షణలను గురించి కేంద్ర ప్రభుత్వం వారు, నాయకులు, ప్రజలు గమనిస్తున్నారని తాలూకా, పట్టణ కాంగ్రెసు సంఘాల వారు పంజీవ నగరంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డిగారు వక్కాణించారు.

శ్రీ పి. రంగారెడ్డి గారు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి అలంకరించిన తర్వాత నంద్యాలకు రావడం ఇదే. ప్రథమం వారు రహదారి బంగళా దగ్గరకు రాగానే జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి (ఎం.ఎల్.సి.), ప్రధాన కార్యదర్శి శ్రీ వై. మహానంది రెడ్డి, శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య (ఎం. పి.), శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య (ఎం.ఎల్.సి.), తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గుండం వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ డి. రామిరెడ్డి, పట్టణ కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ కె. నరసింగరావు, శ్రీ సాని సత్యనారాయణ, శ్రీ జి. సి. సుబ్బయ్యగార్లు, తదితర ప్రముఖులు ఘన స్వాగతమిచ్చారు.

అనంతరం తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం వ్యాయామ మండలిలో ఏర్పాటు చేశారు. సమావేశానికి శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి (ఎం. ఎల్. సి.) గారు అధ్యక్షత వహించారు.

సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ పి. రంగారెడ్డిగారు మండల కాంగ్రెసు సంఘాల కార్యక్రమాలను గురించి చెప్పారు. ద్వితీయ ప్రణాళిక అభివృద్ధి కార్యకలాపాలను ప్రజలకు ప్రచారం ద్వారా తెలియచేస్తూ, గ్రామాల అవసరాలను ప్రభుత్వానికి తెల్పుతూ వుండాలన్నారు. శ్రీ మద్దూరు సుబ్బారెడ్డిగారు శ్రీ పి. వెంకటసుబ్బయ్యగారు కాంగ్రెసులో వుంటున్న అనీతిని, పదవీ వ్యామోహాన్ని విమర్శిస్తూ, శ్రీ రంగారెడ్డిగారు చేస్తున్న కృషిని అభినందించారు. కమ్యూనిస్టులుచేస్తున్న అసత్య ప్రచారాలను ఖండించారు.

తర్వాత స్థానిక పురపాలక సంఘం వారు శ్రీ పి. రంగారెడ్డిగారిని సన్మానించారు. ఆ సందర్భంలో స్థానిక మునిసిపల్ హైస్కూలు ఆవరణలో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. శ్రీయుతులు ఆత్మకూరు నాగభూషణం, (అధ్యక్షులు), శ్రీ జి. నరసింహులు (ఉపాధ్యక్షులు), శ్రీ పి. సుబ్బరాయుడు, శ్రీ జంబులయ్యగార్లు, యింకా తదితర పురపాలక సంఘ సభ్యులు ఘనమైన స్వాగత మిచ్చారు.

అనంతరం తాలూకా, పట్టణ కాంగ్రెసు సంఘాల ఆధ్వర్యాన బ్రహ్మాండమైన వూరేగింపు నంద్యాల ముఖ్యమైన వీధులగుండా జరిగింది. 1947 తర్వాత యింత పెద్ద ఉత్సవాలు, ఊరేగింపులు నంద్యాలలో జరుగలేదు. ఆటు పిమ్మట సభాస్థలికి శ్రీ రంగారెడ్డిగారిని ఆహ్వానించారు.

ఆ సందర్భంలో తాలూకా, పట్టణ,కాంగ్రెసు యువజన కాంగ్రెసు, చేనేత కాంగ్రెసు, జిల్లా వెనుకబడిన జాతుల సంఘము, కావాల రైతు సంఘం, కళాశాల సంఘం, మానవాభ్యుదయ సమితి, నీరా సంఘం, యింకా తదితర గ్రామాల వారు సన్మాన పత్రాలు, స్వాగతపత్రాలు సమర్పించారు. వాటిలోని ముఖ్యాంశాలివి:

“నంద్యాలపట్టణంలో కళాశాలను స్థాపించాలి. కర్నూలు—కడప కెనాలు నీరును రెండపంటకు సరఫరా చేయాలి. భూ సంస్కరణలు త్వరలో అమలు పరచాలి. నంద్యాల చుట్టుపక్క గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలి. సిద్దేశ్వరం ప్రాజెక్టును తృతీయ పంచవర్ష ప్రణాళికలో ప్రారంభంలో ప్రవేశపెట్టాలి. నంద్యాలనుండి తమ్మడపల్లి మీదుగా మహానందికి మెటలురోడ్డు నిర్మించాలి.”

శ్రీ పి. రంగారెడ్డిగారు సమాధాన మిస్తూ యిలా అన్నారు:

“భాషాప్రయుక్తంగా రాష్ట్రాలు ఏర్పడిన తర్వాత ఆంధ్రరాష్ట్రంలో జరిగిన అభివృద్ధి పథకాలు ఏరాష్ట్రంలో యింత త్వరగా జరగలేదు. అభివృద్ధి కార్యక్రమాలలో అగ్రస్థానం అలంకరించింది.’

తర్వాత కమ్యూనిస్టులు చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండించారు.

“ముఖ్యంగా కాంగ్రెసు కార్యకర్తలు పదవీ వ్యామోహం లేకుండా, నిష్పక్షికంగా ప్రజాసేవ చేస్తూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రచారం చేయడమేకాక, ప్రజలలో దేశాభిమానాన్ని కలిగించేలా చూడాలి. కాని, కాంగ్రెస్‌లో చేరి, కాంగ్రెసునే విమర్శించడం ప్రతిపక్షాలకంటె దేశానికి ద్రోహం మరింత ఎక్కువ చేయడమే. హైదరాబాద్‌లో అఖిల భారత కాంగ్రెసు వారు చేసిన తీర్మానం లాగానే కాంగ్రెసులో ఒకసారి నిర్వహించిన అధ్యక్ష, కార్యదర్శి పదవులు సంవత్సరంకంటె వుండకూడదనడము చాల మంచిది. అదే విధంగా శాసన సభ్యులు, మంత్రులు కూడా మళ్ళోకపర్యాయం ఆ పదవులలో వుండరాదని నా అభిప్రాయం. వినోద, విలాస పురుషులకు, పదవి ఆనందంగా వుండుంది కాని, ప్రజాసేవచేసే వ్యక్తికి మరింత ఎక్కువ బాధ్యతలమీద పడుతున్నాయి. కాబట్టి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి గ్రామానికి వెళ్లి విరివిగా ప్రచారం చేయాలి.”

అనంతరం శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, (ఎం. ఎల్. సి.), శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య (ఎం. పి.), శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య (ఎం. ఎల్. సి.), శ్రీ డి. రామిరెడ్డి (తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి), శ్రీ సాని సత్యనారాయణ శ్రీ కె. నరసింగరావుగార్లు తదితరులు ఉపన్యసించారు.

శ్రీ రంగారెడ్డిగారి గౌరవార్థం శ్రీ జి. అబ్దుల్లా గారు విందు చేశారు. ఆ సందర్భంలో శ్రీ యస్. నాగప్ప, శ్రీ బి. నరసింహులు గార్లు తదితర ఉద్యోగస్థులు పాల్గొన్నారు.

రాజోలు వ్యవసాయశాఖ డిమాన్‌స్ట్రేటర్ శ్రీ సి. సుబ్బారావుగారు బదిలీఅయి రామచంద్రపురం వెడుతున్న సందర్భంలో 7 వ తేదీ రాత్రి వారికి స్థానిక బార్ అసోసియేషన్ క్లబ్ భవనంలో విందు చేయబడింది. పలువురు అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్లలో వైద్య, విద్యా సౌకర్యాలు

వెంటనే కలుగజెయ్యవలసిందిగా మంత్రి శ్రీ సంజీవయ్యగారికి అభ్యర్థన

కోయిలకుంట్ల, నవంబర్ 8— కర్నూలు జిల్లా కోయిలకుంట్ల తాలూకాలో వరదలకు నష్టపడ్డ గ్రామాలను స్వయంగా చూచుటకు స్థానిక స్వపరిపాలనశాఖామాత్యుడు శ్రీ దామోదరం సంజీవయ్యగారు తాడిపత్రి నుంచి 2 వ తేదీన కొలిమిగుండ్ల గ్రామం వచ్చారు.

వీరివెంట పార్లమెంటు సభ్యులు శ్రీ ఉస్మాన్ ఆలీఖాన్, శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య, పి. డబ్ల్యు. డి. ఇంజనీరు శ్రీ శివరామిరెడ్డి నంద్యాల అసిస్టెంటు కలెక్టర్ శ్రీ వి. కె. థార్ గార్లు వున్నారు.

స్థానిక ప్రముఖులు శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం, రెడ్డి వెంకటరెడ్డి, పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు, కోయిలకుంట్ల తాలూకా కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంటు శ్రీ ఎస్. హోబులరెడ్డి, కర్నూలు జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యుడు శ్రీ జ్వాలా నరసింహులు గార్లు, కోయిలకుంట్ల తహసీల్దారు శ్రీ జి. జేసురత్నంగారు బ్యాండు వాయిద్యములతో మంత్రికి ఘనమైన స్వాగత మిచ్చి మిడిల్‌స్కూలువద్ద సభాస్థలికి తీసుకు వచ్చారు.

కొలిమిగుండ్ల మిడిల్ స్కూలుకు గాను లోకల్ డెవలప్‌మెంటు స్కీము క్రింద 20 వేల రూపాయల ఎస్టిమేటుతో నిర్మించబడుతూ, ప్రభుత్వ గ్రాంటు లేక నిలబడిపోయిన బిల్డింగు గోడలను మంత్రి చూచారు.

అక్కడ జరిగిన బహిరంగ సభలో శ్రీ పి. వెంకటసుబ్బయ్య (యం. పి.) గారు మంత్రిని సభికుల కెరుకపరచారు. వారు కొలిమిగుండ్ల ఫిర్కా గ్రామాలు వెనుకబడిన కొండ ప్రాంతాలైనప్పటికి ప్రజలు ముందుకువచ్చి మిడిల్ స్కూలుకు గాను రు. 10,000 —లు, డిపాజిట్ చేశారని, లోకల్ డెవలప్‌మెంటు స్కీము క్రింద రు. 20,000 —ల ఎస్టిమేటుతో స్కూలు బిల్డింగు ప్రజల విరాళంతో కట్టుచున్నా, ఇక పైకప్పుకు డబ్బు లేక నిలబడి పోయినదని, ఈ ప్రాంతము నంజాముల బ్లాకులో చేరినదను కారణమున ప్రభుత్వం వాగ్దానం చేసిన రు. 10,000 —ల విరాళ మివ్వలేదని చెప్పారు.విద్యాభివృద్ధికి గాను ప్రభుత్వమువారు ఏదో రూపంగా ధన సహాయము చేయవలసినదిగా మంత్రిగారిని అభ్యర్థించారు. శ్రీ కృష్ణమూర్తి (హెడ్మాస్టర్) గారు పురజనుల తరఫున మంత్రిగారికి మెమోరాండం చదివి సమర్పించారు. ఆ మెమోరాండము నందు స్కూలు బిల్డింగును ప్రభుత్వము పూర్తి చేయాలని, ఈ గ్రామంలో ఒక ఆసుపత్రి కావాలని ఈ గ్రామానికి సమీపములో శిథిలావస్థలో వున్న చెరువును మరమ్మతు చేయించి కఱవు కాటకాల వాలమైన ఈ ప్రాంతమును రక్షించవలసినదిగా కోరారు.

మంత్రి శ్రీ సంజీవయ్యగారు తన ఉపన్యాసంలో ఇలా చెప్పారు:

“ఇంత ఘనంగా నన్ను ఆదరించి, సత్కరించినందులకు ప్రజలకు కృతజ్ఞుడను. ఈ గ్రామ ప్రజలు పేదవారైనను సంసిద్ధభావంతో శ్రద్ధతో ధనసహాయము చేసి ఈ బిల్డింగును పైకప్పు వరకు కట్టగలిగినందుకు సంతోషించదగ్గ విషయం. ప్రజలు దీక్షతోను, ఉత్సాహంతోను చేస్తున్నప్పుడు ప్రభుత్వం తగిన సహాయం చేయడం ప్రజా ప్రభుత్వ ధర్మమని నాకు తోచినది. లోకల్ డెవలప్‌మెంటు స్కీము క్రింద జాతీయ విస్తరణ ప్రణాళికలో చేరిన ప్రాంతానికి కిచ్చుటకు వీలు లేదని తెలుపబడినదన్నారు. వీద ప్రాంతమైన కొండ ప్రాంతాలు కాబట్టి ఏదో ఒక రూపముగా కొంత ధనసహాయము ప్రభుత్వం చెయ్యగలదు.

“కాని, ప్రక్క గ్రామాల ప్రజలు కూడా వారి పిల్లలు ఉన్నత విద్య అభ్యసించుటకు సౌకర్యం కలుగుతుంది. కాన పరిసర గ్రామప్రజలు గ్రామ పంచాయతీలు, కొంత ధనసహాయం చెయ్యవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ గ్రామ ప్రజలు శిథిలమైన చెరువును మరమ్మతు చేయించకోరారు. దానిని పి. డబ్ల్యు. డి. డిపార్టుమెంటు ఇంజనీర్ తనిఖీ చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు. వారు చెప్పిన మేరకు చేయవలసి వుంటుంది. అది లాభదాయకంగా వుంటుందని ప్రభుత్వానికి నివేదించిన తప్పక కరువు నుంచి కాపాడుటకు ఆ చెరువును మరమ్మతు చేయించి రైతులకు నీరు సరఫరా చేయించగలము.

“ఆరోగ్య విషయమున ప్రత్యేము యిది వరకే ప్రతి ఫిర్కా గ్రామానికి కొక ఆసుపత్రి నిర్మించాలని తీర్మానించివున్నది. కాన ఆసుపత్రి విషయం తప్పక ఆలోచించబడును. రహదారుల సౌకర్యములకు కూడా ప్రభుత్వము ఎంతగానో డబ్బు వినియోగించుచున్నది. కాన ప్రభుత్వం చేయు అభివృద్ధి పనుల యందు ప్రజలు యితోధిక శ్రద్ధ వహించాలి.”

తరువాత వందన సమర్పణతో సభ ముగిసినది. అల్పాహార విందు అనంతరం మంత్రిగారు వరదలకు నష్టపడ్డ గ్రామాలు చూచుటకు వెళ్ళారు.

“నాగంభొట్ల ఖండిగ చెరువు వెంటనే మరమ్మత్తుచేయించాలి”

నెల్లూరు, నవంబర్ 10—నెల్లూరు తాలూకా పక్కేపల్లి మజిలీ నాగంభొట్లఖండిగ చెరువుక్రింద సుమారు 200 ఎకరాలు ఆయకట్టు వున్నదని, ఈ రైతుల వద్దనుంచి మామూలుతరం శిస్తులు అన్నీ వసూలు చేస్తున్నప్పటికీ చెరువుకట్టకు మరమ్మత్తులు లేక పోవడమేగాక, ఈ చెరువు పైభాగంలోని కొంత గుంట చెరువుక్రింద ఆయకట్టుదారులు కొందరు రేపలు పది ఎకరాల పంటను దృష్టిలో పెట్టుకొని ఎప్పటికాలంలో అనధికారంగా పై ఖండిగ చెరువుకట్టకు గండ్లు కొట్టడం వల్ల పైని పేర్కొన్న 200 ఎకరముల పంట దాదాపు వారం రోజులు నీట మునిగిపోతున్నదని, కాబట్టి ప్రభుత్వం వెంటనే చెరువుకట్ట మరమ్మత్తులు జరిపిస్తూ, అక్రమంగా చెరువుకట్టకు గండ్లు కొట్టుటను నివారించవలెనని ఈ గ్రామ వాసుల తరఫున భూముల అభివృద్ధి సంఘం కార్యదర్శి శ్రీ టి. రామకృష్ణయ్యగారు వ్రాస్తున్నారు.

ఏనాది, ఎరుకల, సుగాలీలకు నివేశన స్థలాలు

మంజూరు చెయ్యాలని ఆదిమజాతి సేవక సంఘ కార్యవర్గం సూచన

నెల్లూరు, నవంబర్ 10—ఆంధ్రరాష్ట్ర ఆదిమజాతి సేవక సంఘం కార్యవర్గం సింగుపూరు జిల్లా వినయాశ్రమంలో శ్రీ స్వామి సీతారాం గారి అధ్యక్షత క్రింద సమావేశమైనప్పుడు క్రింది తీర్మానాలు చేయబడినవి:

1958—సంవత్సరం జమా ఖర్చులను పరిశీలించి, 1959 సంవత్సరం ఆయవ్యయముల అంచనా పట్టిక ఆమోదించబడింది. ఆంధ్ర ప్రభుత్వం వారు లోగడ ఏనాది, ఎరుకల (లంబాడీ) సుగాలీ జాతుల విద్యార్థులకు పూర్తి బడిజీతములు, తరగతి, వయస్సు, దూరము మొదలగు నిబంధనలు రద్దుచేస్తూ జారీచేసిన జి. ఒ. నెంబర్ 1667 (1968 సంవత్సరం జూన్ 29 వ తేదీ)ను 1968 సంవత్సరం చివరి వరకు పాటించుచూ, యీ టీవం నేస్తున్న జాతులనుండి షెడ్యూల్డు జాతులుగా పరిగణించబడిన ఈ జాతుల సాంఘిక అభివృద్ధికి తోడ్పడవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

14సంవత్సరాల వయస్సులోపు బాల బాలికలకు నిర్బంధ ఉచిత విద్యా సౌకర్యాలు కలుగజేయాలని, ఆదివాసులైన ఏనాది, ఎరుకలు, సుగాలీలకు నివాసయోగ్యమైన నివేశనస్థలములు, ఇళ్ళ సామానులు ఉచితంగా యిచ్చుటకు భారత జాతీయ నాయకుడు శ్రీ ఢేబర్ యిచ్చిన వాగ్దానాన్ని త్వరలో అమలు జరపవలెనని, ఆంధ్ర పరిపాలన అంతా ఆంధ్ర దేశంలోనే నిర్వహించవలెనని, ప్రయివేటు హాస్టల్సును ప్రభుత్వం స్వాధీనం చేసుకునే పక్షంలో అట్టి వాటిని ఆదివాసులకు ప్రత్యేకించి, వాటిలో ఆదివాసి ప్రోత్సాహకులను నియమించవలెనని కూడా తీర్మానించారు.

* * * *

గాంధీ స్మారకనిధి ఆంధ్రశాఖ సంచాలక్ శ్రీ రామానందగారు ఆంధ్రరాష్ట్ర ఆదిమజాతి సేవాసంఘ కార్యదర్శి శ్రీ వెన్నెలగంటి రాఘవయ్య గారితో కలిసి గత వారంలో నెల్లూరు జిల్లాలో ఆదిమవాసుల కొరకు పై నిధినుండి కలిగించబడిన వసతులను పరిశీలించారు.

వారుయిరువురు సిద్ధిపురం, పెనుబర్తి, అనికేపల్లి యానాది గాంధీ సంఘాలలో ఆంధ్రరాష్ట్ర ఆదిమజాతి సేవాసంఘం యాజమాన్యాన సాగుచెయ్యబడుతున్న సుమారు 600 ఎకరముల భూమిని, కోవూరు, గుండాలమ్మపాలెం, ఎర్రప్పగుంట ఏనాది గాంధీ సంఘాలలో నిర్మించిన జరుగుతున్న రంగు చాపల అల్లిక పరిశీలించారు.

శ్రీ రామానందగారు ఎర్రప్పగుంట, కోవూరు సంఘాలలో రామ మందిరాలకు శంకుస్థాపన చేశారు. కోవూరులోని దంపుడు బియ్యం యానాది వసతి సంఘాన్ని, ఆదివాసి హాస్టళ్ళను కూడా వారు దర్శించారు. ఆంధ్రదేశంలోని అన్ని ఏనాది, ఎరుకల సంఘాలకు ‘గాంధీ సంఘములు’ అని పేరు పెట్టినందుకు శ్రీ రామానంద గారు తమ హర్షం ప్రకటించారు.

ఈ సంవత్సరం సెప్టెంబర్ వరకు గాంధీ స్మారక నిధినుండి ఆంధ్రరాష్ట్రానికి యివ్వబడిన రు. 10,000 లు గ్రాంటులో రు. 6,551లు ఆదివాసుల దేశీయవృత్తులకు, రు. 670 లు వారి వ్యవసాయమునకు, రు. 5,499 లు వారి గృహవసతుల క్రింద ఖర్చుచేయబడినది.

ప్రజాస్వామ్య రక్షణకు న్యాయవాదుల సహకారం

నెల్లూరు సభలో శ్రీ అనంతశయనం అయ్యంగార్ విజ్ఞప్తి

నెల్లూరు, నవంబర్ 10—లోకసభ స్పీకర్ శ్రీ యం. అనంతశయనం అయ్యంగార్ గత శనివారం స్థానిక న్యాయవాదుల సంఘంలో మాట్లాడుతూ, ఇటీవల కొన్ని ఆసియా దేశాలలో ఏర్పడిన పరిణామాల దృష్ట్యా, న్యాయవాదులు దేశ వ్యవహారములపట్ల యితోధిక ఆసక్తి కనుపరచవలెనని కోరారు. ప్రజాస్వామ్యం స్థానంలో పార్టీ నియంతృత్వం, లేక సైనిక నియంతృత్వం ఏర్పడుతున్న ఈ రోజుల్లో ప్రజాస్వామ్యమునకు పట్టుకొమ్మలైన మధ్య తరగతి ప్రజలకు న్యాయవాదులు నాయకత్వం వహించుటకు ముందుకు రావలెనని, తద్వారా భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిపాలన సాఫీగా సాగుటకు తోడ్పడవలసినని ఉద్బోధించారు.

ప్రజాస్వామ్యం ఫలప్రదమగుటకు శక్తిమంతమైన ప్రతిపక్షం అవసరమనుట నిస్సందేహమనీ, కాని అట్టి ప్రతిపక్షాలను సృష్టించుటలో కాని, వాటిని బలీయంగా రూపొందించుటకు కాని పాలకపక్షానికి ఎట్టి బాధ్యత లేదని శ్రీ అయ్యంగార్ చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నాయకులకు పాలకపక్షం తన అభ్యర్థులను పోటీపెట్టకుండుటను వారు సమర్థించారు.

రాత్రి శ్రీ అయ్యంగార్ తమ గౌరవార్థం శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు చేసిన విందులో పాల్గొన్న అతిథుల ముందట ప్రసంగిస్తూ, శ్రీ రామచంద్రారెడ్డిగారి వంటి అనుభవపరులు, విజ్ఞానవంతులు పార్లమెంట్‌లో ఉండుట అవసరమని చెప్పారు. ముఖ్యంగా బ్రిటన్ అయిన సుప్రీంకోర్టు జడ్జీలు, గవర్నర్‌లు రాయబారులు వంటి ప్రముఖులకు కేంద్రంలోను, రాష్ట్రాలలోను గల ఎక్కువ శాసన సభలలో స్థానములు యిచ్చి వారి అనుభవమును, తెలివితేటలను లాభదాయకంగా ఉపయోగించుకొనుటకు అవకాశములు కలిగించవలెనని సూచించారు.

మిర్యాలగూడెం, నవంబర్ 8—దక్షిణ భారత హిందీ ప్రచార సభ ప్రవేశిక, విశారద, ప్రాథమిక, విశారద ఉత్తరార్థ తరగతులు నవంబర్ 1 వ తేదీనుంచి జరుపబడుచున్నవి. 1959 ఫిబ్రవరిలో జరుగనున్న పరీక్షలకు శిక్షణ యివ్వబడుచున్నది. ఈ తరగతులలో చేరదలచిన వారు శ్రీ కె. శివరాజు, ప్రధానాధ్యాపకులు, హిందీ విశారద విద్యాలయం, మిర్యాలగూడెం, నల్గొండ జిల్లాకు వ్రాసివివరాలు పొందవచ్చును.

'రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి ప్రజలు బాధ్యత వహించాలి'

ఆంధ్రప్రదేశ్ వార్షికోత్సవాలలో ప్రబోధం

ఖమ్మంమెట్టు, నవంబర్ 5—ఆంధ్రప్రదేశ్ అవతరణ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ పి. సి. జేకబ్‌గారి అధ్యక్షతన స్థానిక సకలార్థ సాధకోన్నత పాఠశాల ఆవరణలో బహిరంగ సభ జరిగింది. రాష్ట్రంలోని అభివృద్ధి కార్యకలాపాలను గురించి, ప్రజాశక్తిని గురించి ప్రజల బాధ్యతలను గురించి శ్రీయుతులు పర్సా శ్రీనివాసరావు, యస్. అప్పారావు, (పి. యస్. పి.) గార్లు ఉపన్యసించారు. ఉదయం ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలపై జాతీయ పతాక ఎగురవేశారు. సాయంత్రం కళాశాల విద్యార్థులు కళాశాల ఆవరణలో ‘పురపాలకులు’ నాటిక ప్రదర్శించి ప్రేక్షకుల ఆనందపరచారు.

కలకత్తాలో

ఆంధ్రప్రదేశ్ ద్వితీయ వార్షికోత్సవ సందర్భాన ఆంధ్ర సాహితీ ప్రచారసభ ప్రథమ సమావేశం ఈ ఆదివారం ఇక్కడ ఆంధ్ర జన సేవా సంఘ నిలయంలో జరిగింది.

శ్రీ విశ్వనాథ కవి సభికులకు స్వాగతం చెప్పి, ప్రవాసాంధ్ర రచయితలలో కాలానుగుణమైన రచనలు, విమర్శనోత్సాహం పెంపొందవలసిన ఆవశ్యకత యిపుడు ఎంతో కానవస్తున్నదని సూచించారు.

శ్రీ కర్రి త్రిమూర్తికవి “పార్వతీ శతకం” స్వీయ కవితా రసభరిత పద్యపుష్పాలను చదివి వినిపించారు.

సమావేశంలో “వంగలక్ష్మి” ప్రాంతీయ గణేశాంధ్ర గ్రంథాలయ నిర్వాహకులు శ్రీ అప్పలస్వామిగారు, గొండెల్‌పారా ఆంధ్ర పాఠశాలోపాధ్యాయులు శ్రీ శరభయ్యగారు మున్నగు సాహితీ కృషీకులు పాల్గొన్నారు.

ఆంధ్ర సారస్వత సాంఘిక జీవన రంగాలలో తమ ప్రతిభా విశిష్ట రచనా నిర్మాణ సేవా పరంపరతో జాతీయాభ్యుదయాన్ని సాధించి, ప్రశస్తి కెక్కిన హాస్యబ్రహ్మ శ్రీ భమిడిపాటి కామేశ్వరరావు, ఉన్నవ లక్ష్మీనారాయణ, తెన్నేటి సూరి, గొబ్బూరు వెంకటానంద రాఘవరావు, వేపా రామేశం గార్ల మరణాల పట్ల ఆంధ్ర సాహితీ ప్రచారసభ ప్రకటించిన హృదయపూర్వక సంతాప తీర్మానం సమావేశంలో ఆమోదింపబడ్డది.

ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభ్యుదయాన్ని కోరుతూ ప్రవాసాంధ్ర రచయితలు తమ హృదయాలలో నిలుపుకొంటున్న శుభాకాంక్షల ప్రకటనతో సమావేశం ముగిసింది.

ఢిల్లీలో

ఢిల్లీ, నవంబర్ 5— ఆంధ్రప్రదేశ్ ద్వితీయ వార్షికోత్సవం నవంబర్ 1 వ తేదీ సాయంత్రం ఢిల్లీ ఆంధ్ర సంఘంవారిచే, ఆంధ్ర పాఠశాల ప్రాంగణము నందు ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన పందిరి క్రింద వైభవంగా జరుపబడింది. ఈ సందర్భంలో కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారికి, ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ వి. వి. గిరిగారికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పచార్ గారికి ఆంధ్ర సంఘం తరఫున సన్మాన పత్రములు సమర్పించబడినవి. ముగ్గురు గవర్నర్లు ఉచిత రీతిని సమాధాన మిచ్చారు.

తరువాత యువజనోత్సవంలో పాల్గొనుటకు వచ్చిన ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులు బృందగానము చేసి సభికులను రంజింపజేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ నటబృందం ‘మనస్తత్వాలు’ నాటికను, దక్షిణ భారత నటీనట సంఘము వారు శ్రీ కె. వెంకటేశ్వరరావుగారి దర్శకత్వమున డాక్టర్ కె. గంగాధరరావుగారు. రచించిన “గుడ్డిలోకము” నాటకమును ప్రదర్శించి సభికుల మన్ననల నందుకున్నారు.రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌గారి వద్ద నుండి బహుమతి నందుకొన్న అంధుడు, చిరంజీవి బలరామ శర్మ మురళి వాయించి రంజింపజేశారు. శ్రీ కొడాలి అచ్యుత రామయ్యగారు యోగ వ్యాయామ ప్రదర్శనలను చేశారు. కేంద్ర ఆంధ్ర మంత్రులు, న్యాయమూర్తులు, ఇంజనీర్లు ఆదిగాగల ప్రముఖులు, కళాప్రపూర్ణ శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి గారు ఉత్సవానికి వచ్చారు.

కార్యదర్శి శ్రీ అర్జునరావుగారి వందన సమర్పణ తరువాత ‘జనగణ’ గేయంతో నాటి ఉత్సవ కార్యక్రమం ముగిసింది.

చీపురుపల్లిలో

చీపురుపల్లి, నవంబర్ 4— ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం చీపురుపల్లి బోర్డు హైస్కూలులో జరుపబడింది. తహసీల్దార్ శ్రీ సాంబశివరావుగారు ఉదయం జాతీయ పతాక ఎగురవేశారు. శ్రీ దంతులూరి భాస్కర నరసింహరాజుగారు సాయంకాలం సభ కధ్యక్షత వహించారు. విజయనగరం మునిసిపల్ హైస్కూలు తెలుగు పండితులు శ్రీ ధవళ లక్ష్మీనారాయణగారు ఆంధ్ర భాషావైశిష్ట్యం గూర్చి ఉపన్యసించారు.

పాఠశాల బాల బాలికలు నృత్యం చేశారు. శ్రీ వాణీ నాట్య నిలయంవారు శ్రీ రావికొండ రావుగారు రచించిన “కుక్కపిల్ల దొరికింది” అను నాటికను ప్రదర్శించారు. శ్రీ ఆర్. వి. గోపాలంగారు నిర్వహించారు. ‘చిదంబరం’ పాత్రధారి శ్రీ ఆనందరావు, ‘సీను’పాత్రధారి శ్రీ శ్రీనివాసరావుకు బహుమతులు లభించాయి. స్థానిక రిక్రియేషన్ క్లబ్బు ఆవరణలో డాక్టర్ మండపాక కామేశ్వరరావుగారు ఉపన్యసించారు. స్వతంత్ర కళా సమితివారు “కూలిపిల్ల” అను నాటకాన్ని ప్రదర్శించారు.

గోపాలపురంలో

గోపాలపురం(ఒరిస్సా), నవంబర్ 2—ఆంధ్రప్రదేశ్ ద్వితీయ వార్షికోత్సవం నిన్న యిక్కడ సివిల్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆర్టిజన్ల క్వార్టర్లలో ఆంధ్ర శిల్పుల ఆధ్వర్యాన వైభవంగా జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ కె. సి. [illegible], (డిప్యూటీ డైరెక్టర్) గారు అధ్యక్షత వహించారు. శ్రీ [illegible] కేశవరావుగారు [illegible] స్వాగత మిచ్చారు.

శ్రీ [illegible] సత్యనారాయణమూర్తి గారు [illegible] ఈ సమాజంలో ప్రతి వ్యక్తి సమగ్రమూ, సౌష్ఠవంమూ, సమన్వితమూ అయిన జీవనాన్ని గడపడానికి అనుగుణమైన మానసిక వాతావరణాన్ని, ఉత్సా

హాస్పిటల్ కల్పించడానికి అంతా సమైక్యంగా కృషి చేయాలని వివరించారు.

శ్రీయుతులు టి. అన్నాజీరావు, భమిడిపాటి సూర్యనారాయణమూర్తి (పి. ఎస్. పి.) గార్లు ఆంధ్రుల సమైక్యతకు కృషి సలిపిన నాయకులు జోహార్లర్పించి వారి అడుగుజాడలలో ఆంధ్రాభ్యున్నతికి దోహదం చేయవలసిన ఆవశ్యకతను గురించి చెప్పారు.

ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడిన తేనీటి విందుకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. శిక్షణ కేంద్రం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. హనుమంతు గారి వందన సమర్పణతో సభముగిసింది.

భీమవరంలో

భీమవరం, నవంబర్ 2— భీమవరం పట్టణంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ వార్షికోత్సవం, వివిధ సంస్థలచే వైభవంగా జరుపబడింది. టౌన్ హాలులో శ్రీ ఉద్దరాజు అచ్యుతరామరాజుగారు జెండా ప్రతిష్ఠాపన చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు టౌన్ హాలు అధ్యక్షులు శ్రీ వేగేశ్న వెంకట సోమరాజుగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పోడూరి జోగయ్య, పంగిల వెంకటప్పయ్యగార్లు ఉపన్యసించారు.

తరువాత టౌన్ హాలుకు రు. 500 —ల విరాళ మిచ్చిన శ్రీ ఉద్దంరాజు అచ్యుతరామరాజు (పురపాలక సంఘ సభ్యులు) గారి ఛాయాచిత్రాన్ని టౌన్ హాలులో శ్రీ వేగేశ్న వెంకటసోమరాజుగారు ఆవిష్కరించారు. శ్రీ సోమరాజుగారు వారి దాతృత్వాన్ని శ్లాఘించారు. శ్రీ తటవర్తి వెంకట సుబ్బారావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

పెదపాడులో

పెదపాడు స్థానికోన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ అవతరణ వార్షికోత్సవ సందర్భమున శనివారం ఉదయం విద్యార్థులు, ఉపాధ్యాయులు సమావేశమై పతాకవందనం చేశారు. పిదప ఉత్సవ ప్రాముఖ్యమునుగురించి ప్రధానోపాధ్యాయులు శ్రీ చేబ్రోలు లక్ష్మణరావుగారు ముచ్చటించారు.

తదుపరి పాఠశాల విద్యార్థుల శాసనసభ ద్వితీయ సమావేశం జరిగినది. అందు విద్యార్థులు తమపాఠశాల గత మార్చి నెలలో జరిగిన స్కూలు ఫైనల్ పరీక్షలలో 53% ఉత్తీర్ణులను చేసి, జిల్లాబోర్డు ఉన్నత పాఠశాలలన్నింటిలోను అగ్రస్థానం వహించి, జిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసర్‌గారి మన్నన అందుకొన్నందులకు ఉపాధ్యాయవర్గమును కొనియాడుచూ, బోర్డు అధికారులను వారి పాఠశాల భవనమును మరమ్మత్తు చేయుటకు పలుయు ధనసహాయం చేయవలసినదిగా కోరుతూ తీర్మానించారు. పెదపాడు పంచాయతీ బోర్డు వారిని స్కూలునకు విద్యార్థులు ఎప్పుడు వచ్చుటకు కంకర రోడ్డు వేసి విద్యార్థులకు సౌకర్యం కలిగింపవలసిందిగా కూడా అర్థించారు.

టెక్కలిలో

ఇటుల జరిగిన బహిరంగ సభలో శ్రీయుతులు యం. కృష్ణమూర్తి (ప్రధానోపాధ్యాయుడు) భ. రామమూర్తి శాస్త్రి, ఎం. శేషగిరిరావుగార్లు ఆంధ్ర రాష్ట్రోద్యమ సంగ్రహ చరిత్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ యింతవరకు సాధించిన విజయాలు, ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న సమస్యలు, తన్నివారణకు ప్రభుత్వం చే రూపొందింపబడిన ప్రణాళికలు మున్నగు విషయాలను గూర్చి ప్రసంగించారు. తహసీల్దార్ శ్రీరామమూర్తి పట్నాయక్‌గారు అధ్యక్షత వహించారు.

పొన్నూరులో

ఆంధ్రప్రదేశ్ ద్వితీయ వార్షికోత్సవం ఇచ్చట జరుపబడింది. గ్రామంలో విరాళాలు, వస్తువుల రూపం వసూలు చేసి, స్థానిక డిప్యూటీ తహసీల్దార్ శ్రీ యస్. గురునాథరావుగారి ఆధ్వర్యాన ఆఫీసు ఆవరణలో 1200 మంది పేదలకు అన్నదానం చేశారు.

పాలకొల్లులో అగ్నిమాపక వారోత్సవం

పాలకొల్లు, నవంబర్ 10— పాలకొల్లు ఫైర్ స్టేషన్ వారు అగ్నిమాపక వారోత్సవాల సందర్భంలో స్థానిక అగ్నిమాపక దళం ఉద్యోగి శ్రీ మహమ్మద్ హుస్సేన్ గారి నాయకత్వాన ప్రదర్శనాలు పాలకొల్లు పట్టణంలోను, పెనుమదం, కొంతేరు, జిన్నూరు, శిరగారపల్లి, పూలపల్లి, లంకలకోడేరు గ్రామాలలో జరిగింది.

శ్రీ మహమ్మద్ హుస్సేన్‌గారు ప్రజలకు అగ్నిమాపక దళం వారి సహాయ విధానం గురించి చెప్పారు. ప్రజలు తమకు కావలసినప్పుడు తెలియజేసి మాచే సేవ చేయించుకొనవలసిందని కోరారు.

అగ్నిమాపక శకటాలను అలంకరించారు. దూరశ్రవణ సాధనాలలో సహాయ కార్యక్రమం గురించి జనానికి తెలియజేశారు.

వెంకటగిరి కోటదగ్గర శ్వేతార్క గణపతి అవతరణ

మదనపల్లి, నవంబర్ 7—ఇటీవల చిత్తూరు జిల్లా వెంకటగిరి కోట వద్ద ఒకచోట శ్వేతార్క గణపతి ఉద్భవించాడని విని, మదనపల్లె వాస్తవ్యులు శ్రీ నందూరి సుబ్బరామయ్యగారు అక్కడికి వెళ్ళి శ్వేతార్క గణపతిని ప్రత్యేక పూజా పురస్కారాలతో మదనపల్లెకు తెచ్చారు.

మదనపల్లెలో ప్రజలు తండోపతండములుగా ఈ వింతను రోజూ చూచి ప్రార్థిస్తున్నారు.

పురాణాలలో ఇట్టి శ్వేతార్క గణపతి తెల్ల జిల్లేడు చెట్టుకు 25 సంవత్సరాలు అయిన పిమ్మట చెట్టు మొదటిలో ఉద్భవించునని, అప్పుడు ఆ జిల్లేడుచెట్టు పువ్వులన్నీ ఆ చెట్టు మొదటిలోనే పడిపోవునని వున్నదట. అప్పుడు ప్రజలు అందు గణపతి ఉద్భవించినాడని ఎంచి పూజాది క్రియలు చేస్తారు.

ఈ తెల్ల జిల్లేడు చెట్టు మొదలే గణపతి ఆకారంలో తొలుదొలుత ఉద్భవిస్తుంది. ఆ మొదలను సరిగా త్రవ్వి శ్రీ సుబ్బరామయ్యగారు యిక్కడికి తెచ్చారు.

ఈ గణపతికి ఎక్కువ మహాత్మ్యం కలదని, ఈ చెట్టు మూలికలు పలు ఔషధములకు ఉపకరించగలదని అంటున్నారు. (మ.వి.)

'క్షయ నివారణకు, చికిత్సకు దీక్ష వహించాలి'

బందరు ఆసుపత్రిలో కొత్తవార్డు ప్రారంభోత్సవంలో ఉద్బోధ

బందరు, నవంబర్ 8—

స్థానిక ఆసుపత్రిలో జిల్లా టి. బి. సంఘం జిల్లా సంక్షేమ నిధి సంఘం కృషి చేసి క్షయరోగులకు ఒక వార్డు నిర్మించి 28 పడకలు వసతి కల్పించింది. ప్రభుత్వం క్షయశాఖ నిర్వాహకు ఒక సర్జన్‌ను నియమించింది. ప్రస్తుతం డాక్టర్ ఏ. వి. రామచంద్రారెడ్డిగారు ఆ శాఖను నిర్వహిస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం బందరు ఆసుపత్రిలో ప్రత్యేక క్షయ చికిత్సాలయాన్ని మంజూరు చేస్తూ జూన్ మాసంలో ఉత్తర్వులు పంపింది. అందుకు కావలసినపరికరాలనిమిత్తం, ఏటా రు 5,000 -లు ప్రభుత్వంభరిస్తుంది.ఎక్స్‌రేయూనిట్ లేబరేటరీల నిమిత్తం కేంద్ర ప్రభుత్వం పది వేల రూపాయలు మంజూరు చేసింది.

ఈ శాఖ ప్రత్యేకత ఏమంటే, ఇందులో చేరి పల్లెల్లో నివసించే వారు ఆసుపత్రికి, రోగులకు మధ్య సంధానకర్తలుగా పని చేస్తారు. రోగులను వారి వారి ఇళ్ళ వద్ద కలుసుకొని తగు సలహాలిస్తూ వుంటారు. ఎక్స్‌రే ద్వారా, క్రమంగా ఊరిలోని వారందరిని పరీక్షించి రోగ లక్షణాలుగల వ్యక్తులను గుర్తించి, రోగి కంటె ముందుగా తెలుసుకొని వారికి వారివారి ఇళ్ళ వద్దనే తగు చికిత్స చేస్తారు. జబ్బు కుదిరినవారికి వృత్తి వసతులలో యిమిడ్చి చికిత్స చెయ్యడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి. ఇందుకుగాను అనువగు లేబరేటరీ కేంద్ర ప్రభుత్వం సహాయంతో సమకూరినది.

జిల్లా ఆసుపత్రికి ఉపాంగంగా మంజూరు చెయ్యబడిన టి. బి. క్లినిక్ అడ్మిషన్ బ్లాక్ నిన్న ప్రారంభించబడింది. ప్రారంభోత్సవానికి పురజనులు పెక్కుమంది వచ్చారు. జిల్లా కలెక్టర్ శ్రీ బి. సి. గంగోపాధ్యాయగారు ప్రారంభోత్సవం చేశారు. ఆసుపత్రి క్రమాభివృద్ధికి కారకులైన వారందరినీ ఆయన అభినందించారు. టి. బి. క్లినిక్ ఉపయోగాన్ని తెలుసుకొని అవసరమైన ప్రతి ఒక్కరూ పూర్తిగా సహాయాన్ని పొంది, భయంకరమైన ఈ వ్యాధి సంఘంలో వృద్ధి పొందకుండా అరికట్టే కృషిలో ఉద్యోగులకు పూర్తి తోడ్పాటు యివ్వాలని ఆయన ప్రబోధించారు.

జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి. బి. ఎతిరాజులుగారు సభికులకు స్వాగతమిస్తూ తమ నివేదికలో క్లినిక్‌కు సంబంధించిన పూర్వోత్తర వివరాలు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, డాక్టర్ సీతాపతిరావుగారికి, హాస్పిటల్ అభివృద్ధి సంఘానికి దాని అనధికార కార్యదర్శి శ్రీ సర్వా వెంకటసూర్యనారాయణగారికి ధన్యవాదా లర్పించారు. ఏటా ఈ ఆసుపత్రికి ఏడెనిమిది వందలమంది వరకు క్షయరోగులు వస్తుంటారని, పట్టణంలోను, జిల్లా వ్యాప్తంగాను ఈ వ్యాధి ప్రబలంగా వుంటున్నదని, దీనిని అరికట్టే కృషిలో ప్రజలు ఉత్సాహంతో ముందుకు వచ్చి తోడ్పడాలని కోరారు.

డాక్టర్ కస్తూరి సీతాపతిరావు, డాక్టర్ రాళ్ళపల్లి అచ్యుతరామయ్యగార్లు వ్యాధి లక్షణాలు, వ్యాప్తి, చికిత్స అనంతరం జాగ్రత్తలు, పరిసరాలు వుంచవలసిన తీరు మున్నగు విషయాలు ఆయన తెలియజేశారు. శ్రీ సర్వా వెంకటసూర్యనారాయణగారు అనధికార సహకారం గురించి చెబుతూ, అనధికారుల కప్పగించిన వివిధ శాఖలను నిర్వహిస్తూ విశేష వ్యయం భరిస్తున్నామనే సాకుతో రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రి అభివృద్ధిలో నిర్లక్ష్యం చేయడం బాగులేదన్నారు. శ్రీ కె. వి. రమణయ్య నాయుడుగారు, త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రి మెయిన్ బిల్డింగ్ పునర్నిర్మాణం చేయగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు. డాక్టర్ రామచంద్రారెడ్డిగారు వందన అర్పించారు.

యలమంచిలి తాలూకాలో వరదబాధితులు

సహాయక సంఘం కృషి వివరణ

యలమంచిలి, నవంబర్ 10—యలమంచిలి తాలూకా వరద బాధితుల సహాయక సంఘం వారు సంఘాధ్యక్షులు శ్రీ సి. వి. సూర్యనారాయణరాజు (ఎం. ఎల్. ఏ.) గారి అధ్యక్షతను 9 వ తేదీని తాలూకా కచ్చేరీలో సమావేశమై వరద బాధితులకు గావించిన సహాయాన్ని సమీక్షించారు.

ఇంతవరకు ఈ తాలూకాలో వరద బాధితుల సహాయార్థం రు. 1642 లు వసూలుచేసి, రు. 450 లు ఖర్చుపెట్టినట్టు, 793 నూతన వస్త్రాలు వసూలుచేసి 640 పంచిపెట్టినట్టు, 26 లారీల పశువుల గడ్డి వసూలుచేసి, 21 లారీల గడ్డి పంచిపెట్టినట్టు 18 బస్తాల బియ్యం, 11 బస్తాల ధాన్యం వసూలుచేసినట్టు 6 బస్తాలు ధాన్యము మినహా మిగతా పంచిపెట్టినట్టు జమాఖర్చులు విశదీకరించబడినవి. వరదబాధితుల సహాయార్థం తీవ్ర కృషి గావించి, ధన వస్తు రూపేణా వసూళ్ళు చేయవలసిందిగా సభ్యులు అధ్యక్షుని కోరారు.

సదరు వరద బాధితుల సహాయార్థం ఈ గ్రామంలో పీసపాటి నరసింగరావు కమిటీవారిచే “కురుక్షేత్ర నాటకం” జిల్లా కలెక్టర్ శ్రీ ఐ. జె. నాయుడుగారి అధ్యక్షతను ప్రదర్శించడానికి ఏర్పాట్లు గావించబడినవి. ఇంజనీరింగ్ డిపార్టుమెంటు వారు ప్రభుత్వమిచ్చిన ప్రత్యేకాధికారాలను అనుసరించి, వరద వలన పడిన గండ్లను ఈ అఫీషియల్ సంవత్సరాంతంలోగా పూడ్చుటకు తీవ్రకృషి చేస్తున్నారు.

విశాఖజిల్లా వరద బాధితులకు విశ్వవిద్యాలయం విద్యార్థుల సహాయం

వాల్తేరు, నవంబర్ 8—ఆంధ్ర విశ్వ విద్యాలయంలో శాస్త్రీయ పద్ధతులపై సాంఘిక సేవాశాస్త్రాన్ని అధ్యయనం చేస్తున్న విద్యార్థులు, తదితర విద్యార్థులు కలిసి విశాఖజిల్లా బాధితుల సహాయార్థం రు. 1,372 లు విశ్వవిద్యాలయం విద్యార్థుల దగ్గరనుంచి విరాళరూపంగా సేకరించి ఈ నిధికి 5 వ తేదీని సెనేట్ హాలులో వైస్ ఛాన్సలర్ అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో జిల్లా కలెక్టర్ శ్రీ టి. జె. నాయుడుగారికి సాంఘిక విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ బి. టి. గోపాలకృష్ణ చెక్కు సమర్పించారు.

సభలో రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ప్రసంగించారు. ఆయన విద్యార్థుల కృషిని అభినందించారు. ఆయన విద్యార్థులు దేశాభివృద్ధికి కృషిచెయ్యవలసిందిగాఉద్బోధించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యాయుల తరఫున శ్రీ పి. మహదేవన్ (ప్రిన్సిపాల్) గారు రు. 1,000 చెక్కు శ్రీ డి. జె. నాయుడు కలెక్టర్‌కు సమర్పించారు.మంత్రి శ్రీ కళావెంకటరావుగారు ఉపాధ్యాయుల కృషిని ప్రశంసిస్తూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం అభివృద్ధిని అభినందించారు.

రాజమండ్రిలో మాతృకళా కేంద్ర ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో డిసెంబర్ 5 వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు చిత్రకళ మహోత్సవాలు జరుగుతాయనీ, పౌరాణిక గ్రంథాల పారాయణ, సూర్యనమస్కారాలు, నవగ్రహ జపం, ఉపన్యాసాలు, హరికథలు, బుర్రకథలు, గాన సభలు, భరతనాట్య ప్రదర్శనాలు, నాటికలు ఏర్పాటుచేయబడుతున్నవనీ, కళారాధకులు, కళా పోషకులూ వీటిలో పాల్గొనవలసిందనీ ఆర్గనైజర్ శ్రీ వి. ఆర్. శ్రీపతిగారు కోరుతున్నారు.

అగ్ని ప్రమాద నివారణకు తీసుకోదగు చర్యలు

రాజమండ్రి సభలో సూచనలు

రాజమహేంద్రవరం, నవంబర్ 8—నవంబర్ 1 వ తేదీవరకు స్థానిక ఫైర్ సర్వీసు శాఖ వారి ఆధ్వర్యాన అగ్ని ప్రమాద నివారణోత్సవాలు జరిగాయి.

ఈ సందర్భంలో అగ్ని ప్రమాద నివారణకు ఉపయోగించే పరికరాల ప్రదర్శనం కూడా ఫైర్ ఆఫీస్‌లో ఏర్పాటుచెయ్యబడింది. ఫైర్ ఆఫీసర్ శ్రీ పి. మల్లయ్యగారి ఆధ్వర్యాన పట్టణంలోని పెద్ద హైస్కూళ్లలో అగ్ని ప్రమాద నివారణ ప్రదర్శనాలు జరిగాయి.

పిమ్మట శ్రీ అల్లూరి రాజారావు (ఎం.ఎల్.సి.) గారి అధ్యక్షతను ఏర్పాటు చెయ్యబడిన బహిరంగ సభలో ఈ ఉత్సవాల ప్రాధాన్యం, అగ్ని ప్రమాదాల నివారణకు పౌరులపైగల బాధ్యతలను వివరిస్తూ డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావు (యం. ఎల్. ఏ.), శ్రీ పి. భాస్కరరావు ప్రభృతులు ప్రసంగించారు.

రాజమండ్రిలో సారంగధర క్వారీలు

మందుతో పేల్చించరాదని కార్మికుల అభ్యర్థన

రాజమహేంద్రవరం, నవంబర్ 8— రాజమండ్రిలోని సారంగధర క్వారీ వర్కర్ల యూనియన్ సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ కలబరి గి రామారావుగారి అధ్యక్షతను జరిగింది. క్రింది తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

సుమారు 200 కుటుంబాల వారు నివసిస్తున్న ప్రాంతంలో రాజమండ్రి—గోకవరం రోడ్‌ను ఆనుకొని క్వారీలు వున్నందున వాటిని మందుతో ప్రేల్చే సందర్భంలో ఆ కుటుంబాలకు ప్రమాద మేర్పడే అవకాశ మున్నది. కనుక అక్కడ ఇలా మందుతో క్వారీలను పేల్చే పద్ధతి మాన్పించాలని యజమానులను, ప్రభుత్వాన్ని కోరడమైనది.

తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీయుతులు బుడగంటి ముసలయ్య, దేవా కన్నయ్య, చిటికిన అప్పారావు, వాకా పుల్లయ్య, సూరంపూడి సత్యం, వాకా కృష్ణమూర్తిగార్లు కూడా మాట్లాడారు. అధ్యక్షుడు మాట్లాడుతూ పై ప్రమాదానికి 200 కుటుంబాలవారు లోను కాకుండా జిల్లా కలెక్టర్, ఫ్యాక్టరీ ఛీఫ్ ఇన్‌స్పెక్టర్, రీజనల్ ఇన్‌స్పెక్టర్ చర్య తీసుకోవాలన్నారు.

ధవళేశ్వరం పబ్లిక్ వర్క్స్ శాఖ కార్మికుల అభ్యర్థన

రాజమహేంద్రవరం, నవంబర్ 8—ధవళేశ్వరం జాతీయ పి. డబ్ల్యు. డి. వర్కర్ల యూనియన్ సర్వసభ్య సమావేశం యిటీవల శ్రీ సలాది వీరన్నగారి అధ్యక్షతను జరిగింది.

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వాలాటి అప్పారావుగారు యూనియన్ కార్యకలాపాలను సమీక్షించిన తర్వాత ధవళేశ్వరం పి. డబ్ల్యు. డి. వర్క్‌షాపులలోని అదిక వేజస్ వర్కర్ల జీతాలను మార్కెటింగ్ రేట్లకు అనుగుణంగా పెంచాలనీ, ఈ సందర్భంలో యస్. ఇ. గారి సిఫారసులను అంగీకరించి 58 ఆగస్టు 1 నుంచి అమలు వుత్తరువు ఆర్డర్లు చేయాలనీ ప్రభుత్వాన్ని, ఛీఫ్ ఇంజనీర్‌ను కోరుతూ తీర్మానించారు.

వివిధ సెక్షన్‌లలోని ఖాళీలను, భర్తీచేయడంలో జరిగే విలంబనకు అసంతృప్తి తెలుపుతూ సీనియారిటీ ప్రకారం వెంటనే యిది భర్తీ చేయాలని. జి. హెచ్. డివిజన్ ఇంజనీర్‌ను కోరుతూ మరొక తీర్మానం చేశారు.

క్రీడాలోకం

ఆంధ్ర పోలీసుపై కరాచీ జట్టు గెలుపు

రోవర్స్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో

బొంబాయి, నవంబర్ 12—నేడు ఇక్కడ రోవర్స్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటు క్వార్టర్ ఫైనలులో ఆంధ్రప్రదేశ్ పోలీసు టీమును (నిరుటి విజేతలు) కీమారి మహమ్మడన్స్ అనే కరాచీ టీము 2—0 గోలులతో ఓడించివేసింది.

విరామ సమయానికి పాకిస్తానీలు రెండు గోలుల ఆధిపత్యంలో వున్నారు. పోటీ రెండవ భాగంలో ఏలాంటి గోలు లేదు.

పశ్చిమ భారత ఫుట్‌బాల్ టోర్నమెంటులో కల్లా ముఖ్యమైనదైన రోవర్స్ కప్పును ఆంధ్ర పోలీసు జట్టేకాక, హైదరాబాద్ పోలీసు జట్టు ఏడు పర్యాయాలు గెలుచుకొని వున్నది.

పోటీ రెండవ భాగంలో ఆంధ్ర పోలీసులు గోలులు కొట్టే అవకాశాలు కొన్ని సంపాదించుకొన్నారు కాని గోలులుగా వాటిని వారు మార్చుకొనలేకపోవడం ఉన్నది. దీనికి తోడు పోటీ ప్రారంభంలోనే వారి ఉద్యమం [illegible] లెఫ్ట్ హాఫ్) ఏడమ కాలుకు [illegible] విరమించవలసివచ్చింది.

పోటీ మొదటి భాగంలో పాకిస్తానీలు బలంగాను, అమిత వేగంగాను ఆడి ఆంధ్రులను విస్మయ చకితులను చేశారు. 16 వ నిమిషంలో రసూల్ బక్స్, 17 వ నిమిషంలో షాజీ గోలులు కొట్టారు.

విశాఖ టీముపై విహ్యో విజయం

మద్రాసు, నవంబర్ 12—నేటి సాయంకాల మిక్కడ ఎస్. యు. సి. గ్రౌండ్స్‌లో సోషల్ సర్వీస్ సొసైటి ఫుట్‌బాల్ టోర్నమెంటు క్వార్టర్ ఫైనలులో విశాఖపట్నం టీము పోలార్ స్టార్ క్లబ్బును స్థానిక జట్టు విహ్యో స్పోర్ట్స్ క్లబ్ ఒకే ఒక గోలుతో ఓడించింది. పోటీ రెండవభాగం ఆరంభంలో ఇన్‌సైడ్ లెఫ్ట్ ఆర్ముగం ఆ ఒక్క గోలూ సాధించాడు.

పోటీ మొదటి భాగం మధ్యలో విశాఖ గోల్ కీపర్ వెంకటరావుగారికి దెబ్బ తగిలి విరమించారు. తర్వాత వింగ్‌హాఫ్ బాబూరావు గోల్ కీపర్‌గా వున్నారు. అలా ఒక్కరు తక్కువైనా విశాఖవారు దీక్షతో ఆడినారు. ఓడిపోయినా గట్టివారని అనిపించుకున్నారు.

డ్యూరాండ్ పోటీలలో ఆంధ్ర ఎలెవెన్ ఓటమి

న్యూఢిల్లీ, నవంబర్ 10—నేడు ఇక్కడ డ్యూరాండ్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ రెండవ రౌండ్‌లో ఆంధ్ర ఎలెవెన్ టీమును గౌహతి జట్టు 5—1 గోలులతో ఓడించింది.

ఆంధ్ర టీము నాలుగు గోలుల తేడాతో ఓడిపోయినప్పటికీ పోటీలో ఎక్కువకాలం ఆంధ్రులదే పై చేయిగా వుంది. అయితే గోలులు కొట్టే అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకొనలేకపోవడమే జరిగిన లోపమల్లా.

వెస్ట్ ఇండీస్ విజయం

హాల్, రామదిన్‌ల ప్రతిభ

బరోడా, నవంబర్ 12— రంజీ ట్రోఫీ ఛాంపియనులైన బరోడాను వెస్ట్ ఇండీస్ నేడు ఇన్నింగ్స్ 185 పరుగుల తేడాతో ఓడించింది. ఇండియాలో వెస్ట్ ఇండీస్ జట్టు ఈసారి పర్యటన ప్రారంభించిన మొదలు సాధించిన ప్రథమ విజయ మిదే. హాల్, రామదిన్‌లు బౌలింగ్‌లో చూపిన ప్రతిభ వెస్ట్ ఇండీస్ విజయానికి ప్రధాన కారణమైనది.

మూడు రోజులు సాగిన ఈ పోటీ స్కోరు వివర మిది:

వెస్ట్ ఇండీస్: మొదటి ఇన్నింగ్స్—239.

బరోడా: మొదటి ఇన్నింగ్స్—133.

వెస్ట్ ఇండీస్: రెండవ ఇన్నింగ్స్—ఒక వికెట్‌కు 223 పరుగులు, డిక్లేర్.

బరోడా: రెండవ ఇన్నింగ్స్—144 (ఘోర్పడే 57, శోధన్—25; హాల్ 41 పరుగులకు ఐదు వికెట్లు, రామదిన్ 27 పరుగులకు నాలుగు వికెట్లు నష్టపరిచారు.

జూనియర్ క్రికెట్ టోర్నమెంటు

మద్రాసు జట్టుకు ఎమ్. ఎమ్. కుమార్ నాయకత్వం

మద్రాసు, నవంబర్ 12— [illegible] జరుగనున్న ఇంటర్ అసోసియేషన్ క్రికెట్ టోర్నమెంటులో మైసూరుతో పోటీ చేయ్యగల మద్రాసు జట్టుకు నాయకుడుగా ఆంధ్ర యువకుడు ఎమ్. ఎమ్. కుమార్ (ఎమ్. సి. సి.) ఎన్నుకోబడినారు. ఈ టీములో [illegible] రావు ప్రభృతులు వుంటారు. ఈ పోటీ మద్రాసులో నవంబర్ 15 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు జరుగుతుంది.

హైదరాబాద్ టీముకు రహ్మాన్ నాయకత్వం

హైదరాబాద్ జట్టుకు ఖలీలుర్ రహ్మాన్ కెప్టెనుగా ఎన్నుకోబడినారు. [illegible] ముంతాజ్‌అలీ బేగ్, ముజాహిర్, కాంత్, [illegible] ఇస్తియాకుద్దీన్, అబిద్ [illegible] శివరాజ్, అబిదాలి [illegible] రేవంరాజు కూడా వుంటారు.

హైదరాబాద్—మైసూర్ పోటీ మైసూరులో నవంబర్ 21 వ తేదీ నుంచి జరుగుతుంది.

లఘు పరిశ్రమలకు ఆర్థిక సహాయం

మంత్రి శ్రీ భగవంతరావు వివరణ

హైదరాబాద్, నవంబర్ 12— [illegible] లఘు పరిశ్రమల బోర్డు [illegible] లఘు పరిశ్రమల అభివృద్ధికి నిర్దేశిస్తున్నారని [illegible] సహాయం చేయడానికేగాక [illegible] ఏర్పాటు చేయడానికి [illegible] కేంద్ర మంత్రి శ్రీ మనుభాయ్ షా అధ్యక్షతను ఈ బోర్డు సమావేశం జరిగినప్పుడు [illegible] ఏలాంటి నిర్ణయాన్ని చేయలేకపోయినారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో లఘు పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ లఘు పరిశ్రమల అభివృద్ధి పథకాల కింద ప్రభుత్వం చేస్తున్న సహాయానికి అనుబంధంగా కొత్త సహాయాన్ని ఏలా చేయించవలసినది ఇప్పటి ప్రధాన సమస్యగా వుందని అన్నారు. స్టేట్ బ్యాంకి, రిజర్వు బ్యాంకిలతో సహా బ్యాంకులలో ఏ ఒక్కటి ఇందుకు ఏజెంటుగా వ్యవహరించడానికి సిద్ధపడడంలేదని అన్నారు. అంతేకాదు, ఏదీనా ఒక బ్యాంకిని నెలకొల్పడానికి కూడా అవి అంగీకరించడంలేదని, ఇంకా బ్యాంకింగ్ సంస్థలను నెలకొల్పడం వాంఛనీయం కాదని అవి భావిస్తున్నవని కూడా వివరించారు.

పోతే లఘు పరిశ్రమలకు ఆర్థిక సహాయం జపానులో ఏలా ఇవ్వబడుతున్నది పరిశీలించడానికి గాను ఒక ప్రతినిధివర్గాన్ని అక్కడికి పంపించాలని కేంద్ర మంత్రి శ్రీ మనుభాయ్ షా సూచించారని, అక్కడితో ఆ సమస్య అలా వుండిపోయిందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో లఘు పరిశ్రమలను నిర్వహిస్తున్నవారికి తగిన సలహాలు ఏర్పాటు ఇవ్వడానికి హైదరాబాదులో ఒక ఇంజనీరింగ్ కాంప్లెక్స్ ప్రారంభించాలని తాను చేసిన సూచనని కలకత్తాలోని జపాన్ ప్రభుత్వ ప్రతినిధి అంగీకరించడని కూడా శ్రీ భగవంతరావుగారు వెల్లడించారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో లఘు పరిశ్రమల అభివృద్ధికిగాను 200 కోట్ల రూపాయలు కేటాయించారు. కాంచుటే, ఏలాంటి తగ్గింపు జరుగరాదనే అభిప్రాయాన్ని బోర్డు సభ్య లందరూ ఏకగ్రీవంగా వ్యక్తం చేశారని కూడా శ్రీ భగవంతరావుగారు చెప్పారు.

క్షయవ్యాధి నివారణ

డాక్టర్ బెంజమిన్ వివరణ

హైదరాబాద్, నవంబర్ 11—ఇండియా జనాభాలో నూటికి ఇద్దరు క్షయ వ్యాధిపీడ్ల మరణిస్తున్నారని, ఈ వ్యాధి బస్తీలలో హెచ్చుగా వున్నా, గ్రామాలలో కూడా త్రోసిపేయడానికి వీలు లేనంతగా ఇది కానవస్తున్నట్లు నేషనల్ శాంపిల్‌సర్వే వల్ల తెలియ వచ్చింది.

ఇండియా ప్రభుత్వంలో క్షయ వ్యాధి సలహాదారు డాక్టర్ పి. వి. బెంజమిన్ నిన్న సాయంకాలం ఆంధ్రప్రదేశ్ మెడికల్ సైన్సుల అకాడమీలో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. అకాడమీ అధ్యక్షుడు మేజర్ కె. ఎస్. రావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

డాక్టర్ బెంజమిన్ ప్రసంగిస్తూ బి. సి. జి. టీకాల ద్వారా, టి. బి. క్లినిక్కుల ద్వారాను, గృహాలలోనే చికిత్స ద్వారాను క్షయ వ్యాధి నివారణకు జరిగిన ఏర్పాట్లను వివరించారు. ప్రతి క్లినిక్కుకు ఇండియా ప్రభుత్వం వారు అర లక్ష రూపాయల కిమ్మత్తు చేసే పరికరాలను ఇవ్వగలరని, ఈ కార్యక్రమాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించినప్పటికీ, ఇంతవరకు జరిగిన అభివృద్ధి చాలా తక్కువగా వుందని చెప్పారు. క్షయ వ్యాధికి జాతీయ శిక్షణ సంస్థను కేంద్రం నెలకొల్ప దలుస్తున్నదని, దానిలో డాక్టర్లు మాత్రమే కాక, ఇతర టెక్నీషియనులు కూడా శిక్షణ పొందవచ్చునని వివరించారు.

మేజర్ కె. ఎస్. రావుగారు మాట్లాడుతూ, గృహాలలోనే చికిత్సా సౌకర్యాల పథకం జయప్రద మైనదని చెప్పారు. ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన డాక్టర్ లోరెన్ క్షయ వ్యాధి నివారణ కృషి ఆంధ్రప్రదేశ్‌లో చాలా హెచ్చుగా జరిగిందని చెప్పారు. డాక్టర్ కావాల్ చందర్ సందేశాలను చదివి వినిపించారు. డాక్టర్ తహసీల్ స్వరేష్ అభినందనాలు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ టి. బి. సంఘం వారి మెడల్‌ను, క్షయ వ్యాధి నివారణకు చేస్తున్న కృషికిగాను ప్రశంసాపూర్వకంగా డాక్టర్ బెంజమిన్ గారికి సమర్పించారు.

శ్రీ గొబ్బూరు వెంకటానంద రాఘవరావుగారి మృతికి సంతాపం

విశాఖపట్నం, నవంబర్ 10—సుప్రసిద్ధ పరిశోధకులు, భాగోళ శాస్త్రవేత్త, బహు గ్రంథకర్త, దేశభక్తుడు అయిన శ్రీ గొబ్బూరు వెంకటానంద రాఘవరావుగారి మృతికి సంతాపం తెలుపుటకు నిన్న సాయంకాలం విశాఖ కవితా సమితి ఒక సమావేశం జరిపింది.

శ్రీ [illegible] గారు సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు [illegible] మంతి సింహాచలం, అంగర సూర్యారావు, [illegible] వీరరాజకవి, కొల్లూరు [illegible] విశ్వనాథాచారి, పురిపండా అప్పలస్వామిగార్లు శ్రీ రాఘవరావుగారి జీవిత విశేషాలు, వారి బహుముఖ ప్రజ్ఞను గురించి ప్రసంగించారు. సాహిత్య రంగంలో వారి మృతివల్ల కలిగిన లోటు తీర్చరానిదన్నారు. మరణశయ్యమీద వుండి కూడా వారు [illegible] గురించి పరిశోధన [illegible] చేస్తూనే జీవితం విడిచిపెట్టారన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

పండిట్ నరేంద్రజీ

హైదరాబాద్, నవంబర్ 12— రాష్ట్ర ఆర్య ప్రతినిధి సభ అధ్యక్షుడు పండిట్ నరేంద్రజీ నవంబర్ 17 వ తేదీన హైదరాబాద్‌నుంచి పంజాబ్ వెడతారు. నవంబర్ 19 వ తేదీ నుంచి అక్కడ జరగనున్న రాష్ట్ర ఆర్య మహాసభలో ఆయన పాల్గొంటారు. నవంబర్ 21 వ తేదీ నుంచి రెండు రోజులపాటు ఢిల్లీలో జరుగనున్న అఖిల భారత ఆర్య సమితి కార్యవర్గ సమా వేశంలో కూడా ఆయన పాల్గొంటారు.

కేరళ తోట కార్మిక వివాదంలో కొత్త ఘట్టం

నేషనల్ ట్రిబ్యునల్ నియామకానికై ఢిల్లీకి యజమానుల సూచన

కేరళ రాష్ట్రప్రభుత్వం విముఖత్వం

న్యూఢిల్లీ, నవంబర్ 12—

ఇండియా ప్రభుత్వానికి కేరళతోట యజమానుల నుంచి, తమ పరిశ్రమలో ప్రస్తుతం ఏర్పడిన వివాదాన్ని, నేషనల్ ట్రిబ్యునల్ మధ్యవర్తిత్వానికి పెట్టాలని కోరుతున్న అర్జీ చేరినట్టు తెలుస్తున్నది.

ఈ అర్జీని సంబంధి [illegible] తోటల పరిశ్రమ అనేది [illegible] ప్రభుత్వం అధికారానికి [illegible] కాని 10 (1 ఏ) సెక్షన్ [illegible] జాతీయ [illegible] ట్రిబ్యునల్ తీర్పుకు పెట్టడానికి ఇండియా ప్రభుత్వానికి అధికారం వుంది.

[illegible] కేరళలోని ఈ వివాదాన్ని జాతీయ [illegible] ట్రిబ్యునల్ తీర్పుకు పెట్టడానికి మధ్యవర్తిత్వా కేంద్రానికి అధికారం వుంది. కాని అలాంటి సర్వ [illegible] ప్రస్తుతం పరిశీలిస్తున్నారు.

ఇలాంటి మధ్యవర్తిత్వ తీర్పును వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు చెందిన ఇతర యూనియనులు [illegible] రాష్ట్ర వ్యాపితంగా, [illegible] యజమానులు [illegible] జాతీయ ట్రేడ్ యూనియన్ [illegible] ప్రాంతం [illegible] తీర్పుకు పెట్టాలని కోరుతూ, [illegible] యజమానులతో కలసి రాష్ట్ర ప్రభుత్వానికి అర్జీని పెట్టినట్లున్నది. [illegible] జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు [illegible] అర్జీని త్రోసివేసింది.

కేరళ్లోప్ప విభిన్నాభిప్రాయాలు, పరిశ్రమ [illegible] వ్యక్తుల మధ్య, కేంద్రం జోక్యం కలిగించుకొని వివాదాన్ని నేషనల్ ట్రిబ్యునల్ పరిశీలనకు పెట్టడంలో వుండగల ఫలితాలను గురించి ఇక్కడ జాగ్రత్తగా పరిశీలనలు జరుపుతున్నారు :

ఇదివరలో నేషనల్ ట్రిబ్యునల్‌ను నియమించడానికి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రతించడం మాత్రమే కాక, వాని అనుమతిని కూడా పొందుతూ వుండేది. ఇక ఇప్పుడు కేరళ ప్రభుత్వం ఆమోద మనేది పొందనప్పటికీ, దాని అభిప్రాయాలను తప్పక తెలుసుకొని దానికి ఇవ్వదగిన విలువను ఇచ్చిన పిమ్మటనే తగిన చర్యను కేంద్ర ప్రభుత్వం తీసుకొనగలదని చెప్పబడుతున్నది.

రాష్ట్ర ప్రభుత్వం విముఖత్వం: కార్మిక మంత్రి ప్రకటన

తిరువేండ్రం, నవంబర్ 12—కేరళ కార్మిక మంత్రి శ్రీ టి. వి. థామస్ నేటి రాత్రి ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తోటల కార్మికుల వివాదాన్ని నేషనల్ ట్రిబ్యునల్ తీర్పుకు పెట్టమనే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించజాలదని చెప్పారు.

రాజీ ద్వారా ఒడంబడిక కుదుర్చుకొనే పరిస్థితి ఇంకా ఏర్పడలేదని, అలాంటప్పుడు మెజారిటీ కార్మికులమీద కేంద్రం బలవంతంగా మధ్యవర్తిని నియమించడ మనేది సమంజసం కాదని అన్నారు. రాజీ సమాలోచనల ద్వారా ఒడంబడిక కుదుర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఉభయ పక్షాలతోనూ సమాలోచనలు జరుపుతున్నట్లు చెప్పారు.

మున్నార్‌లో జరిగిన పోలీసు కాల్పులు

విచారణ వాయిదా

తిరువేండ్రం, నవంబర్ 12— [illegible] మున్నార్ ప్రాంతంలో జరిగిన పోలీసు కాల్పుల విషయమై విచారించడానికి నియమించబడిన శ్రీ [illegible] [illegible] శ్రీ గోవింద [illegible]

ప్రభుత్వాన్ని [illegible] విచారణను [illegible] శ్రీ [illegible] అన్నారు.

నేడు మున్నార్‌లో ఈ విచారణ ప్రారంభం కాగానే శ్రీ [illegible] ఈ ప్రకటన చేశారు.

నిన్నటి విచారణకు తోటల యజమానులు, కార్మికుల ప్రతినిధులు, పోలీసులు హాజరైనారు.

బాలల జాతీయ దినోత్సవం: రాష్ట్రపతి సందేశం

[illegible]

పంజాబు కాంగ్రెసు రాజకీయాలు

కైరాన్-ముసాఫిర్‌ల మధ్య రాజీ

(మా విలేకరి)

చండీఘర్, నవంబర్ 12— పంజాబు ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్‌కు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన సర్దార్ గురుముఖ్ సింగ్ ముసాఫిర్‌కు మధ్య నేటి ఉదయం దాదాపు మూడు గంటలసేపు, నేటి సాయంకాలం దాదాపు ఒక గంటసేపు రాజీ సమాలోచనలు జరిగినాయి.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికపై వీరి మధ్య ఏకాభిప్రాయం కుదిరినట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునిగా శ్రీ దర్బార్ సింగ్ ఎన్నికకు ఇక ఏలాంటి అవరోధం లేదని, ఒకవేళ వున్నా, పెద్ద మెజారిటీతో ఆయన ఎన్నిక తథ్యమని చెప్పబడుతున్నది.

పంజాబు ప్రదేశ్ కాంగ్రెసులో విభిన్నాభిప్రాయాలు కలిగిన విషయం ఒకటి మాత్రమే ఇంకా మిగిలివున్నది, శ్రీ ముసాఫిర్ మాటలలో చెప్పాలంటే, దానిని పెద్దగా పరిగణించవలసిన అవసరం లేదని తెలుస్తున్నది. సర్దార్ కైరాన్‌తో జరిపిన సమాలోచనల వల్ల తనకు సంతృప్తి కలిగిందని, తనకు, కైరాన్ అనుయాయులకు మధ్య ఏకాభిప్రాయం కుదిరిందని సర్దార్ ముసాఫిర్ నేడిక్కడ తన అనుయాయులకు చెప్పారట.

రాష్ట్రంలోని ప్రముఖ నాయకులు కూడా పెక్కుమంది పాల్గొన్న ఈ సమాలోచనల వల్ల పంజాబు కాంగ్రెసులో చీలికల ప్రమాదం తప్పిపోయినట్లుగా భావిస్తున్నారు. ఈ సమాలోచనల ఫలితంగా రాష్ట్రంలో కాంగ్రెసు ప్రతిష్ఠ పెరిగినట్లుగా కూడా అభిజ్ఞ వర్గాలు భావిస్తున్నవి.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక నవంబర్ 20 వ తేదీన జరుగనున్నది. అంతకు ముందుగానే కాంగ్రెసు వ్యవహారాల పర్యాలోకనులుగాను రాష్ట్రంలోని కాంగ్రెసు కార్యవర్గాల సంఘరింప నవంబర్ 17 వ తేదీన ఇక్కడ సమావేశపరచాలని కూడా ఈ సమాలోచనలలో ఏకగ్రీవంగా నిర్ణయించారు కూడా.

వృత్తి శిక్షణ, సాంకేతిక రంగాలు

21,973 మందికి తర్ఫీదు

న్యూఢిల్లీ, నవంబర్ 8—వృత్తి పనివారల, నిరాశ్రయుల శిక్షణ పథకం క్రింద 1958 సెప్టెంబర్ నెలాఖరునాటికి వివిధ వృత్తి శిక్షణ, సాంకేతిక రంగాలలో 21,973 మంది తర్ఫీదు పొందుతున్నారు. అంతకుముందు నెలాఖరునాటికి 20,796 మంది మాత్రమే తర్ఫీదు పొందేవారు.

సెప్టెంబరు నెలాఖరున శిక్షణ పొందుతున్న వారిలో 1840 మంది నిరాశ్రయులు. 826 మంది స్త్రీలు. వీరికితోడు ఉమేజా వారి శిక్షణ పథకాల క్రింద 574 మంది నిరాశ్రయులు ఉత్పత్తి పనిలో ప్రాక్టికల్ ట్రెయినింగ్ పొందుతున్నారు.

సమీక్షా కాలంలో కోసి—బిలాస్‌పూర్, బొంబాయిలో శిక్షణ సంస్థలలో బోధకులుగా 324 మంది, ఢిల్లీలో మహిళల పారిశ్రామిక శిక్షణ సంస్థలలో బోధకులుగా 29 మంది స్త్రీలూ తర్ఫీదు పొందుతున్నారు.

మంత్రి శ్రీ సంజీవయ్యగారిచే సిద్ధాపురం చెరువు గండి పరిశీలన

(మా విలేకరి)

[illegible], నవంబర్ 5—ప్రకృతి చిన్న [illegible] సిద్ధాపురం చెరువుకు గండి పడితే ప్రభుత్వాన్ని సహాయ్యార్థులు నిర్మించడం [illegible] మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు పై చెరువును వుండి [illegible] సందర్భంలో అన్నారు.

[illegible] సిద్ధాపురం చెరువు [illegible] పరిశీలించడానికి వెళ్లారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ సంఘం అధ్యక్షులు శ్రీ [illegible] (ఎం. ఎల్. ఎ.) లోకసభ సభ్యులు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య, శ్రీ ఉస్మాన్ ఆలీఖాన్, శాసన సభ్యులు శ్రీ ఎస్. కె. లింగం, శ్రీ కె. అయ్యపురెడ్డిగార్లు, ఇంకా అధికార ప్రముఖులు వున్నారు.

[illegible] రైతులంతా [illegible] గురించి మంత్రిగారికి విన్నవించుకున్నారు.

[illegible] శ్రీ డి. సంజీవయ్యగారు ఇలా అన్నారు:

"[illegible] ప్రభుత్వానికి కూడా [illegible] రాష్ట్రంలో [illegible] ప్రభుత్వం [illegible] ప్రభుత్వం ఆదేశించింది."

[illegible] ఆయన [illegible] గ్రామాల భూములను పరిశీలించారు. [illegible] నేరుగా కర్నూలు [illegible] హైదరాబాద్ వెళ్లారు.

పెంగులు రాష్ట్రాల బియ్యం సప్లయి

ఢిల్లీకి ఒరిస్సా మద్రాసు యజమానుల సూచన

[illegible], నవంబర్ 12— [illegible]

ఈ మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆహార మంత్రులు, [illegible] హోంమంత్రి, ఆహార మంత్రి, ప్లానింగ్ మంత్రి [illegible] వివరించారు. [illegible] రాష్ట్రాలలోని ఉత్పత్తిదారులకు, [illegible] లాభించగల ఏర్పాట్లను గురించి చర్చలు జరిపారు.

కేంద్ర మంత్రులకు ఒరిస్సా మిల్లు యజమానులు పంపిన [illegible] ఇలా వుంది:

"ద్వితీయ పంచవర్ష ప్రణాళిక దిగ్విజయానికి గాను తరుగు ప్రాంతాలలో ఆహార ధాన్యాల ధరలను తగ్గించవలసి వుంటుంది. ఒరిస్సా, ఆంధ్ర, మధ్యప్రదేశ్‌లలో ఈ ఏడాది విరివిగా పండిన పంట తరుగు ప్రాంతాలన్నింటికి సరిపోతుంది. ఈ మూడు రాష్ట్రాలు నేరు దాదాపు 16 లక్షల టన్నులు సప్లయి చేయగలవు."

ముంద్రా అరెస్టు

పోలీసు కాపలాతో లక్నోకు ప్రయాణం

కలకత్తా, నవంబర్ 12— హరిదాస్ ముంద్రాను లక్నో జిల్లా అడిషనల్ మేజిస్ట్రేటు జారీ చేసిన బెయిల్ ఇవ్వడానికి వీలులేని వారంటు మీద ఇండియా ప్రభుత్వం స్పెషల్ పోలీసులు కలకత్తాలోని ఆయన స్వగృహంలో తమ కస్టడీలోకి తీసుకున్నారు.

పోలీసు కాపలాతో ముంద్రాను నేటిరాత్రి రైలులో లక్నోకు తీసుకువెళ్లారు.

కలకత్తాలోని కేంద్ర పోలీసుశాఖ కార్యాలయానికి ముంద్రా ఒక లేఖ వ్రాస్తూ, లక్నోలో తాను కోర్టుకు హాజరు కాదలుచుకొన్నందున తన వెంట ప్రయాణం చేయడానికి ఒక ఆఫీసరును పంపించాలని కోరారు. ఆ వెంటనే పోలీసు ఆయను ఇంటికి వచ్చి అరెస్టు చేశారు.

ముంద్రా అస్వస్థతగా వున్నట్లు చెప్పబడినందున, ఆయనను పరీక్షించడానికి ఒక డాక్టరును పిలిపించారు. ఆయన పరీక్ష పూర్తి అయిన తరువాత నేటిరాత్రికే ముంద్రాను లక్నోకు తీసుకొనివెళ్లాలని నిర్ణయించారు. బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ (కాన్పూరు)కు ఏడు లక్షల రూపాయల మేరకు మోసంచేశాడనే ఆరోపణ ముంద్రా మీద లక్నో జిల్లా అడిషనల్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణలో వుంది.

ముంద్రా వెంట ఆయన డాక్టర్, ఒక సర్వెంటు, నౌకర్లు, పోలీసు కాపలావార్లు కూడా రైలులో లక్నో వెళ్లారు.

లక్నో అడిషనల్ మేజిస్ట్రేటు నవంబర్ మూడవ తేదీన బెయిల్ ఇవ్వడానికి వీలు లేని అరెస్టు వారంటును జారీ చేశారు కాని, ముంద్రా జాడ కానరావడం లేదని నవంబర్ ఆరవ తేదీన పోలీసులు కోర్టువారికి చెప్పారు. దానిమీద నవంబర్ 15వ తేదీకి దోషిని కోర్టులో హాజరు పెట్టాలని ఆదేశిస్తూ నవంబర్ ఆరవ తేదీన కోర్టువారు కొత్త వారంటును జారీ చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో కంది పంట

ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 12—ఆంధ్ర ప్రదేశ్‌లో దాదాపు 3,35,200 ఎకరాలలో కంది పంట వేయబడినట్లు 1958—59 వ సంవత్సరపు తొలి నివేదికలో ప్రకటించబడింది. క్రిందటి సంవత్సరంలో కంటె ఈ ఏడాదిలో నూటికి నాలుగు వంతులు ఎక్కువ అధిక ప్రాంతంలో కంది పంట వేయబడింది.

తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, చిత్తూరు, హైదరాబాద్, మెదక్, నల్గొండ, కరీంనగర్ జిల్లాలలో కంది పంట ప్రాంతం తగ్గింది. తక్కిన జిల్లాలలో ఆ పంట ప్రాంతం పెరిగింది.

ఈ సంవత్సరంలో దాదాపు 11,97,900 ఎకరాలలో ఖరీఫ్ నాటు [illegible] పండించబడినట్లు [illegible] వేయబడింది. క్రిందటి సంవత్సరంలో కంటె ఈ ఏడాది [illegible] ప్రాంతంలో [illegible] పండించబడినవి.

ముఖ్యమంత్రి పర్యటన

హైదరాబాద్, నవంబర్ 12— ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు నవంబర్ 15 వ తేదీన [illegible] మంగళగిరి, నాదెండ్లకోట, [illegible] రాయవరం, [illegible] పల్లి, విశాఖపట్నం, పార్వతీపురం, [illegible] శ్రీకాకుళం [illegible]

[illegible] శ్రీ [illegible] గారు [illegible] కడప జిల్లా [illegible] నవంబర్ 14 వ తేదీన హైదరాబాద్ వస్తారు.

ఆంధ్రప్రదేశ్ [illegible] నవంబర్ 20 వ తేదీ నుంచి 21 వ తేదీన [illegible] జరుగుతుందని శ్రీ [illegible] రావు (రాష్ట్రపతి [illegible]) గారు ప్రకటించారు.

పైపంట వీధి

నవరసు రేటు

[illegible], నవంబర్ 13—

	రూ. అ. పై.
నవరం [illegible]	73- 8-0
స్టాండర్డు బంగారం	113- 8-0
మేలిమి బంగారం	111-12-0
వెండి 100 తులాలు	190- 0-0
వెండి [illegible] 1-కి	1-15-0

వేరుసెనగ గింజలు

(531 పౌ॥ లు) కొత్త పంట 160.00

[illegible] పెల రెడీ [illegible] 1కి

[illegible] 25/-

వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎస్. ఎస్. ఎ. రెడీ (సప్లైతోసహా) 330.00

ఆముదం 500 తిరువణ్ణామలై రు 330.00

కొబ్బరినూనె 37½ వీసెల

ఎం. ఎ. రెండి	40.50
ఆర్. రెండి	39.50

పంచదార

(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా) (2 కట్స్)

ఉయ్యూర్ రు. 107.00

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబర్ 13—

	రూ. న. పై.
వెండి 100 తులాలు రెడీ	183 69
,, ,, ,, ఫార్వర్డ్	184 25
స్టాండర్డు బంగారం రెడీ	112 50
నవరసు	74 00

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 13—

	రూ. అ. పై.
వెండి 100 తులాలు రెడీ	187- 2-0
వెండి 100 తులాలు ఫార్వర్డ్	187-11-0
బంగారు రెడీ	111-14-0
,, ఫార్వర్డ్	111-11-0
నవరసు	73-8-0

న్యూయార్క్ ప్రత్తి (డిసెంబర్)

న్యూయార్క్, నవంబర్ 12—

నేటి క్లోజింగ్	....	36.16
నేటి ఓపెనింగ్	....	36.02

1958 నవంబర్ 14, శుక్రవారం

విలంబినామ సంవత్సర

కార్తీక శుద్ధ చవితి

[illegible] రా॥ 12-7 గంటలవరకు

[illegible] రా॥ 6-32 గంటలవరకు

[illegible] సా॥ 5-3 నుండి 6-32 వరకు

[illegible] 3 44 నుండి 5 16 వరకు

హత్యచేసిన నేరానికి మరణ శిక్ష

కాళహస్తి, నవంబర్ 9—చిత్తూరు అడిషనల్ జిల్లా సెషన్సు జడ్జి, కాళహస్తి తాలూకా [illegible] బొమ్మిరెడ్డిపల్లెకు చేరిన సాలావల్లి అంకడు [illegible] వెంకటనాయుడు అదే గ్రామంలో సాల [illegible] హత్య చేసిన నేరానికి మరణశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. ఆర్. మురళీధర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. వి. సూర్యారావు గార్లు కేసు దర్యాప్తు చేసి, చార్జిషీటు దాఖలు చేశారు. శ్రీ ఎం. రామస్వామి అయ్యంగార్ అడిషనల్ ప్రాసిక్యూటర్ ప్రాసిక్యూషన్ పక్షాన, [illegible] తరఫున ప్రభుత్వ వ్యాయవాది వాదించారు.





DUCK TARPAULINS

FOR SHELTER & SAFETY

100% WATER PROOF

Phone: 30932 Grams: "VELTHAKKER"

DWARKADAS VELJI TALPATRIWALA

P. B. No. 3099, 36, ESSAJI STREET, BOMBAY-3.

దక్షిణ స్టేట్స్‌కు రిప్రజెంటేటివ్: సి. ఎం. ఆర్. నాయుడు, 21, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3.

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 258
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: శనివారం
15-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

80822

నెహ్రూకు కొత్త కానుక

న్యూఢిల్లీ, నవంబర్ 14—ప్రధాని నెహ్రూ 69 వ జన్మదినోత్సవం సందర్భంగా నెహ్రూ కొత్త రకం కానుక ఇవ్వబడింది. రాజస్థాన్‌లోని 20 కమ్యూనిటీ బ్లాక్‌లలో గ్రామీణుల ఇన్సూరెన్సు స్కీముకింద చెల్లించబడిన 5,000 ఎండోమెంట్ పాలసీలను కానుకగా ప్రధాని నెహ్రూకు రాజస్థాన్ అధికారులు నేడు బహూకరించారు.

69 వ జన్మదినోత్సవం సందర్భంలో ప్రధాని నెహ్రూకు శుభకాంక్షలు

ప్రెసిడెంట్ ప్రసాద్‌చే ప్రేమతో పుష్పగుచ్ఛ సమర్పణ

అభినందన పరంపరంతో భారత బాలబాలికలచే వివిధ వస్తువుల బహూకరణ

నవభారత నిర్మాత నెహ్రూ

పండిత్ పంత్ జోహారు

న్యూఢిల్లీ, నవంబరు 13— ఇండియా హోంశాఖా మంత్రి శ్రీ జి. బి. పంత్ నేటిక్కడ ప్రధాని నెహ్రూకు జోహారు అర్పిస్తూ, ఆయన నిజమైన ప్రజాస్వామ్యవాది అనీ, శాంతి స్నేహ సూత్రాలు ప్రాతిపదికగా నూతన సమాజ పునర్నిర్మాణానికి ఆయన కంకణం కట్టుకొని నిర్విరామ కృషి కొనసాగిస్తున్నారనీ అభిభాషించారు.

నేడు ప్రధాని నెహ్రూ 69 వ జన్మదినోత్సవం సందర్భంగా నేటి సాయంకాలం ఇక్కడ మిత్ర రాజ్యసమితి యువజన సంఘంవారు ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ, భారతదేశం నేడు ఇంత ఉచ్ఛస్థితికి రాగలిగిందంటే దానికి గాంధీ మహాత్ముడు, ప్రధాని నెహ్రూ ఇద్దరి నాయకత్వమే ప్రధానకారణమనీ, చరిత్రలో శ్రీ నెహ్రూ పేరు నవభారత నిర్మాతగా సువర్ణాక్షరాలతో లిఖించబడగలదనీ, ఆయన ఒక్క భారత ప్రజల స్వాతంత్ర్యం కోసం మాత్రమే కాక మొత్తం ప్రపంచ ప్రజానీకపు స్వాతంత్ర్యానికై పోరాడిన మహావీరుడనీ పండిత్ పంత్ పేర్కొన్నారు.

మిత్రరాజ్యసమితి సమర్థవంతమైన ప్రపంచ సంస్థగా అభివృద్ధి చెందడానికి జరిగిన కృషిలో ప్రధాని నెహ్రూ పాత్రను గురించి వివరిస్తూ, మిత్రరాజ్యసమితి స్థాపన జరగడానికి పూర్వం నుంచి కూడా నేటి సమితి ప్రణాళికలో పొందుపరచబడివున్న సూత్రాలను ఆచరణలోనికి గొనిరావడానికి ఆయన దీక్షతో కృషి చేస్తూనే వున్నారనీ, మొత్తం మానవజాతి నంతను ఒకే కుటుంబంగా పరిగణించాలనే ఆదర్శం పట్ల ఆయనకు అమితమైన అపారమైన విశ్వాసం కలదనీ శ్రీ పంత్ వివరం చేశారు.

కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సింహళం శాఖకు అతిథులుగా అయిదుగురు బ్రిటిష్ పార్లమెంటు సభ్యులు సింహళంలో పర్యటించడానికి త్వరలో రానున్నారని కొలంబో వార్త.

న్యూఢిల్లీ, నవంబర్ 14—

భారత ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ 69 వ జన్మదినోత్సవం నేడు భారత దేశమంతటా మహానందంతో జరుపబడింది. ఈ జన్మదినోత్సవం సందర్భంగా దేశమంతటా బాలల దినోత్సవం కూడా జరుపబడింది.

ప్రధాని నేడు శీతకాలపు లేఎండలో తన ఇంట ఆవరణలోని పచ్చిక బయలులో రెండు గంటలపాటు బాలబాలికలతో సంతోషంతో గడిపారు. బాలబాలికలు ఆయనకు పూలమాలలు వేసి, ఆటవస్తువులు బహూకరించి, దీర్ఘాయురారోగ్యాలు కోరుతూ పాటలు పాడారు.

ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రధాని నెహ్రూకు ఒక ఎర్ర గులాబీ పూలగుత్తి బహూకరించి స్నేహంలో కౌగిలించుకున్నారు.

కేంద్ర ప్రభుత్వ మంత్రులు, పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర ముఖ్యమంత్రులు మున్నగువారు ఆయనకు శుభాకాంక్షలు అందజేసి అభినందించారు.

ఒక బృందం విద్యార్థులు ప్రధానిని అభినందించారు. ప్రధాని [illegible] బహూకరించారు.

ప్రధాని నెహ్రూ ఉదయం 7—45 గంటలకు తన ఇంటి వెలుపలికి వచ్చి, [illegible] బాలల దినం [illegible] అభినందించిన వారికి ఆయన సంతోషంతో కృతజ్ఞత తెలిపారు.

బాలల దినోత్సవం కోసం ప్రత్యేకంగా జారీ చేయబడిన 15 నయాపైసల బిళ్లపై "బాల్ దిన్—14-11-1958" అని, బాల ఐక్యంతో [illegible] ముద్రించబడివుంది.

ఈ బొమ్మలోని వ్యక్తి అశోక్ బహదూర్. ఈ బాలుణ్ణి తర్వాత ప్రధానికి పరిచయం చేశారు. ఆయన ఆ బాలుని పిల్చి ప్రేమతో తల్పి పుష్పగుచ్ఛం బహూకరించారు. ఆ బాలు[illegible]

[illegible]కి పక్షపాతం కొంత ఎక్కువ. [illegible] ఎత్తుకుంది.

ప్రధాని ఇంటివారు 69 వ జన్మదినోత్సవ సందర్భంగా ప్రత్యేకమైన రొట్టె చేశారు. ఈ రొట్టె ప్రధాని నెహ్రూ కోర్కె ప్రకారం "ఏ బంచ్ ఆఫ్ ఓల్డ్ లెటర్స్" అనే పుస్తకాకారంలో చాకలెట్ తెలుపు. [illegible] రంగులతో తయారు చేయబడింది. [illegible] భాషలు హిందీ, ఇంగ్లీషు, ఉరుదూ, అరబిక్, బెంగాలీలలో శుభాకాంక్షలు ఉన్నాయి.

నేడు అమ్మకానికి విడుదల చేయబడిన ఈ పుస్తకాన్ని దాని ప్రచురణ కర్త, ముద్రాపకుడు దానిని నెహ్రూకు బహూకరించారు. ప్రధాని నెహ్రూ దానికి వ్రాసిన పీఠికలో "ఈ ఉత్తరాలను చదివితే, [illegible] విషయాలు మరింత జ్ఞానానికి వస్తాయి" అని అన్నారు.

ఈ ఉత్తరాలలో చాలాగాను ఇతరులు నెహ్రూకు వ్రాసినవి. కొన్ని నెహ్రూ ఇతరులకు వ్రాసినవి. వ్రాసినవారిలో పండిట్ మోతీలాల్ నెహ్రూ, మహాత్మా గాంధి, సుభాస్‌చంద్ర బోస్, సర్ స్టాఫర్డ్ క్రిప్స్, ఎం. ఏ. జిన్నా, జార్జి బెర్నార్డ్‌షా, శ్రీమతి సరోజినీ నాయుడు మున్నగువారు వున్నారు.

[మిగతా 2 వ పేజీలో]



మార్షల్ బుల్గానిన్‌పై క్రుశ్చేవ్ నిశిత విమర్శ

కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేక వర్గంలో చేరాడని

మాస్కో, నవంబర్ 13—

సోవియట్ మాజీ ప్రధాని మార్షల్ నికోలై బుల్గానిన్ కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకవర్గ సభ్యుడుగా ఒక అధికార పూర్వకమైన నివేదికలో నిరసించబడినట్లు సోవియట్ అధికార వార్తాసంస్థ "టాస్" నేటిరాత్రి ప్రకటించింది.

ప్రస్తుత ప్రధాని శ్రీ నికిటా క్రుశ్చేవ్ క్రొత్త సోవియట్ సప్త వర్ష ప్రణాళికపై సమర్పించిన నివేదికలో మార్షల్ బుల్గానిన్‌ను పై విధంగా నిరసించాడు.

పార్టీ వ్యతిరేక వర్గంలో బుల్గానిన్ పేరు చేర్చబడడం ఇదే ప్రథమం. ఇంతకుముందు మాజీ ప్రధాని శ్రీ మాలెంకోవ్, మాజీ విదేశాంగ మంత్రి శ్రీ మోలటాఫ్, మాజీ ప్రథమ ఉపప్రధాని శ్రీ కగనోవిచ్, మరొక మాజీ విదేశాంగ మంత్రి శ్రీ షెపిలోవ్ పార్టీ వ్యతిరేకులుగా పరిగణించబడి నిరసించబడిన సంగతి విదు[illegible] తెలిసినదే. ఈ యేడు మార్చి నెలలో మార్షల్ బుల్గానిన్‌ను పదవీచ్యుతునిగా చేసి ఆయన స్థానే శ్రీ క్రుశ్చేవ్ స్వయంగా ప్రధాని పదవిని స్వీకరించాడు.

అప్పుడు శ్రీ బుల్గానిన్ సోవియట్ స్టేట్ బ్యాంకికి ఛైర్మన్‌గా నియమించబడ్డాడు. తరువాత క్రిందటి ఆగస్టు నెలలో ఆయన ఆ ఉన్నత పదవి నుంచి తప్పించబడి దక్షిణ రష్యాలోని ప్రాంతీయ ఆర్థిక సంఘానికి అధ్యక్షుడుగా నియమించబడినాడు.

శ్రీ క్రుశ్చేవ్ తన నివేదికలో క్రింది విధంగా వివరించినట్లు "టాస్" ఉల్లేఖించింది:

"పూర్వాచారాలను, బూజుపట్టిన పాత విధానాలను ఇప్పటికీ పట్టుకొని ప్రేలాడుతూ లెనినిస్టు విధానం అమలును వ్యతిరేకించే అభివృద్ధి నిరోధకులపై పోరాటాన్ని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ దీక్షతో కొనసాగిస్తున్నది.

"కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం పార్టీ వ్యతిరేక వర్గానికి చెందిన మాలెంకోవ్, కగనోవిచ్, మోలటాఫ్, షెపిలోవ్‌లను, వారితో చేతులు కలిపిన బుల్గానిన్‌ను తీవ్రంగా నిరసించి, వారు అనుసరించిన అభివృద్ధి నిరోధక వైఖరిని బయటపెట్టి పదవిచ్యుతులుగా చేసింది.

"ఈ వర్గం సోవియట్ కమ్యూనిస్టు పార్టీ తన 20 వ కాంగ్రెస్‌లో ఆమోదించిన లెనినిస్టు విధానాన్ని వ్యతిరేకించి, పార్టీలో చీలికలు తీసుకురావడానికి గట్టిగా ప్రయత్నించింది. కాని పార్టీ వ్యతిరేకవర్గం బహిష్కరించబడి పార్టీ ఐక్యం నిర్మూలించబడి గావించబడడంతో సోవియట్ కమ్యూనిస్టు పార్టీతో సమైక్యత మరింతగా పెంపొంది అది లెనినిస్టు విధానాన్ని విశ్వాసపూర్వకంగా అనుసరించడానికి ప్రతిబంధకాలు తొలగిపోయాయి."

మార్షల్ బుల్గానిన్ (వయస్సు 63 ఏళ్లు) స్టాలిన్ ఆధిపత్యం క్రింద చాలా కాలం సోవియట్ అగ్రనాయకవర్గ సభ్యుడుగా వున్నాడు. ద్వితీయ ప్రపంచ మహాయుద్ధం ముగిసిన పిమ్మట బుల్గానిన్ స్టాలిన్ స్థానే సోవియట్ రక్షణ మంత్రి అయినాడు. మాస్కోకు దక్షిణంగా 800 మైళ్ల దూరంలో వున్న స్టావ్రోపోల్ ప్రాంతపు ఆర్థిక సంఘానికి మార్షల్ బుల్గానిన్ అధ్యక్షుడుగా నియమించబడినట్లు ప్రకటన క్రిందటి ఆగస్టులో జరిగింది. సెప్టెంబరులో ఆయన సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రెసిడియంనుంచి తొలగించబడినట్లు ప్రకటించబడింది. మార్షల్ బుల్గానిన్ అనారోగ్యంగా వుంటున్నట్లు ఇంతకు పూర్వం వచ్చిన కొన్ని వార్తలు తెలియజేశాయి.

నిజానికి 1957 లో బుల్గానిన్ పార్టీ వ్యతిరేక వర్గాన్ని నిరసించినప్పటికీ, అప్పుడు ఆయన మోలటాఫ్, మాలెంకోవ్, కగనోవిచ్‌లు బర్తరఫ్ చేయబడిన పార్టీ ప్రెసిడియం సమావేశంలో ఆ విషయంపై కఠిన వైఖరిని అనుసరించకుండా డోలాయమాన మానసుడుగా వ్యవహరించాడని, దానితో ఆయన క్రుశ్చేవ్ విశ్వాసాన్ని గోల్పోయాడనీ తూర్పు యూరోపియన్ వర్గాలకు చెందిన కొందరు విశదం చేశారు.

పార్టీ వ్యతిరేక వర్గానికి చెందిన తక్కిన సభ్యులు ప్రస్తుతం ఈ క్రింది ఉద్యోగాలను నిర్వహిస్తున్నారు.

మోలటాఫ్—మంగోలియాలో సోవియట్ రాయబారి.

మాలెంకోవ్—మైబీరియాలోని ఒక [illegible] కగనోవిచ్—కామెనోగోర్స్క్ వద్ద [illegible] ఎలక్ట్రిక్ స్టేషనుకు మేనేజరు.

షెపిలోవ్—మైబీరియాలోని ఒక సిమెంటు [illegible]

చంద్ర మండలంలో అగ్ని పర్వత విజృంభణ

మాస్కో, నవంబర్ 13—చంద్రమండలంలో ఒక అగ్నిపర్వతం బద్దలైన దృశ్యాన్ని సోవియట్ ఖగోళ శాస్త్రజ్ఞుడు నికోలై కోజిరేవ్ నవంబర్ 3 వ తేదీని కళ్లారా చూసినట్లు సోవియట్ వార్తా సంస్థ "టాస్" నిన్న రాత్రి ప్రకటించింది. దీనితో చంద్రగోళపు ఉపరితల నిర్మాణానికి సంబంధించి ఇంతవరకు ప్రచారంలో వున్న సిద్ధాంతా లన్నీ తారుమారైనాయని చెప్పవచ్చు.

50 అంగుళాల వ్యాసం గల దర్పణంతో కూడిన టెలిస్కోప్‌తో చంద్రమండలాన్ని పరిశీలిస్తూ వుండగా ఆల్ఫాన్స్ అగ్నిపర్వతం చుట్టూ ప్రొఫెసర్ కోజిరేవ్‌కు ఎర్రని రేఖ మెరుస్తూ ఒకటి కనిపించిందనీ, ఈవిధంగా మూడు వారాలపాటు పరిశీలిస్తూ ఆయన ఆల్ఫాన్స్ అగ్నిపర్వత గహ్వరానికి మొత్తం 20 ఫోటోగ్రాఫులు తీశాడనీ "టాస్" వివరించింది.

చంద్రమండలంలో అగ్నిపర్వతం బద్దలు కావడాన్ని శ్రీ కోజిరేవ్ నిజంగా చూశాడనడానికేమీ సందేహం లేదని తెల్పుతూ, సోవియట్ విజ్ఞానశాస్త్ర పరిషత్తుకు చెందిన ఖగోళశాస్త్ర సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ అలెగ్జాండర్ మైకైలాఫ్ ఇంకా ఇలా పేర్కొన్నాడు:—

"చంద్రగోళంపై ఉల్కలు విస్తారంగా పడినందునే దాని ఉపరిభాగం అంత ఎగుడు దిగుడుగా వున్న దంటూ ఇంతవరకు శాస్త్రజ్ఞులు చెబుతూ వచ్చిన వాదం పూర్తిగా నిరాధారమైనదని ఇప్పుడు మనం పరిగణించవచ్చు.

"చంద్రమండలంలో అగ్నిపర్వతం బద్దలు కావడంవల్ల, చంద్ర గర్భంలో కూడా భూగర్భంలో వచ్చే మార్పులను పోలినట్టివే వస్తూ వుంటాయనీ, అక్కడ, ఇక్కడా కూడా పర్వత పంక్తులు ఒకే క్రియ ఫలితంగా ఏర్పడుతున్నవనీ స్పష్టమౌతున్నది."

పంజాబ్‌లోని కర్నాల్ జిల్లాలో బందిపోటు వర్ణించబడిన హజారాసింగ్ నిరుడు వధింపబడిన సందర్భంలో అతని తల్లి చేసిన ఫిర్యాదుపై న్యాయమూర్తి విచారణ జరిపిన ఫలితంగా అరెస్టు గావించబడిన 10 మంది పోలీసు అధికారులను జిల్లా సెషన్స్ జడ్జి గురువారంనాడు బెయిల్‌మీద విడుదల చేశారు.

[illegible] ఫ్యాక్టరీకి మేనేజరుగా పని చేస్తున్నట్లు తెలుస్తున్నది.

మాజీ విదేశాంగ మంత్రి శ్రీ షెపిలోవ్ ప్రస్తుతం ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నట్లు కొన్ని వార్తలు సూచించినప్పటికీ, ఆయనకు ఏర్పాటైన ఉద్యోగ మేదీ ఇంతవరకు అధికారికంగా ప్రకటించబడలేదు.



'బాలల సంక్షేమం ప్రభుత్వం బాధ్యత'

అఖిల భారత శిశు సంక్షేమ దినోత్సవం సందర్భంగా ప్రెసిడెంట్ ప్రసాద్ ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబర్ 13—

ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఆల్ ఇండియా రేడియోలో ప్రసంగిస్తూ, బాలలు జాతీయనిధివంటి వారని, పైగా అన్ని విలువైనదైన ఏ జాతీ బాలల సంక్షేమంపంటి ప్రధాన సమస్యను గాలికో, మాశికో వదలడానికిగాని, పూర్తిగా తలిదండ్రుల పోషణకే వదలడానికిగాని అవకాశం లేదని అన్నారు.

[illegible]

పటాస్కర్ అవార్డు అమలు సమస్యలు

ఆంధ్రప్రదేశ్, మద్రాసు ప్రభుత్వోద్యోగుల పరిశీలన

మద్రాసు, నవంబర్ 13—ఆంధ్రప్రదేశ్, మద్రాసు ప్రభుత్వోద్యోగులు రేపు ఇక్కడ సెక్రటేరియట్‌లో సమావేశమై మద్రాసు—ఆంధ్ర సరిహద్దు సమస్యల పరిష్కారానికి పటాస్కర్ అవార్డు అమలుపరచడానికి సంబంధించిన సమస్యలు [illegible] చర్చలు జరుపుతారు.

ఈ సమావేశంలో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం [illegible] శాఖ కార్యదర్శి శ్రీ [illegible] శ్రీ కె. వి. [illegible] శ్రీ ఎస్. వెంకటరామ అయ్యర్ [illegible] నేటి సాయంకాలం [illegible]

1957 [illegible] 1958 [illegible] 18 కోట్ల [illegible]

లెబనాన్‌లో 6 నెలలపాటు డిక్రీ ద్వారా పరిపాలన

—పార్లమెంటు ఆమోదం

బీరూట్, నవంబర్ 13—

లెబనాన్ పార్లమెంటు నిన్న రాత్రి ఆమోదించిన అధికారాంపరంగా లెబనాన్ [illegible] ఆరు మాసాలు డిక్రీ ద్వారానే పరిపాలన కొనసాగిస్తుంది.

[illegible]

600 కాళ్లు

BAYER

టుగాన్‌తో మీ గృహమును కాపాడుకోండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు
నోటీసు

1. ఈ దిగువ సుదహరించిన పనికిగాను సీలు వేసిన టెండర్లు శ్రీ నాగార్జునసాగర్ కుడి కాల్వల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే హిల్ కాలనీ, విజయపురి నార్తు వారి ఆఫీసునందు 9—12—58 సాయంత్రము 4 గం. వరకు తీసుకొనబడును.
2. టెండరు ఫారముల ఖరీదు సేల్సు టాక్సుతో సహా రు. 16.32 లు. పదునారు రూపాయలు ముప్పదిరెండు నయాపైసలు.
3. టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు 25—11—58 వ తేదీ లోపున పంపవలయును.
4. కంట్రాక్టు ఫారము—లంప్‌సమ్.
5. టెండరు ఫారములు 26—11—58 వ తేదీ తరువాత యివ్వబడును.
6. టెండరు ఫారముల ఖరీదు శ్రీ పే అండ్ అకౌంట్సు ఆఫీసరు నెం. 3. విజయపురి నార్తు వారి పేర స్టేట్ బ్యాంకీలలో చెల్లించి సదరు డ్రాఫ్టు టెండరు ఫారముల దరఖాస్తుతో జతపరచి పంపవలయును.

1. నాగార్జునసాగరు కుడి కాలువ మై. 16. 2,130 వద్ద అండర్ టనల్ కట్టుట.
ఎర్నెస్టు పని డిపాజిట్లు రు. 7,000/—
సెక్యూరిటీ డిపాజిట్టు రు. 7,000/—
కంట్రాక్టు కాలపరిమితి 12 నెలలు.

(సం) ఎం. ఏ. రహమాన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
నాగార్జునసాగర్ కుడికాల్వ సర్కిల్.

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు - రద్దు

సౌత్ వెస్టు లైన్‌లో బొమ్మిడి—జేనిస్‌పేట మధ్య ఖంట మార్గముల నిర్మాణం సందర్భంలో బొమ్మిడి — లోకూర్ మధ్య డౌన్ లైనులో ఫార్మేషన్, సర్వీసు రోడ్డు వగైరాలకు మట్టిపని నిమిత్తం మద్రాసు—8, ఎగ్మూరు, డిప్యూటీ చీఫ్ ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్) వారిచే టెండర్లు కోరబడుతూ ప్రకటింపబడిన నోటీసు యిందుమూలమున రద్దు పరచబడ్డినది.

కె. ఏ. కె. స్వామి హత్యాభియోగం

సుప్రీం కోర్టులో ముగ్గురిపై శిక్షల రద్దు

న్యూఢిల్లీ, నవంబరు 13—ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీ ప్రముఖ సభ్యుడు శ్రీ కె. ఏ. కె. స్వామి హత్యాభియోగంలో యావజ్జీవ కారాగార శిక్షను విధిస్తూ మద్రాసు హైకోర్టు చెప్పిన తీర్పుపై ఎస్. ఎస్. తంగవేలు, ఎస్. షెరువుగార్, మరొక వ్యక్తి దాఖలుచేసిన అప్పీల్ పిటిషన్‌లను ఆమోదిస్తూ సుప్రీంకోర్టు నేడు తీర్పు చెప్పింది.

ఈ కేసులోనే ముద్దాయిలు అయిన శాంటి మాగొ, మరి ముగ్గురు వ్యక్తులు దాఖలుచేసిన అప్పీల్ పిటిషన్‌ను తోసివేసి, వారికి యావజ్జీవ కారాగార శిక్షలను విధిస్తూ హైకోర్టు జారీ చేసిన ఉత్తరువును సుప్రీంకోర్టు ఖాయ పరచింది.

1956 సెప్టెంబర్ 18 వ తేదీన టుటికోరిన్‌లో స్వామి హత్య చేయబడ్డాడు.

పండిట్ పంత్

డిసెంబరు మూడవ వారంలో మద్రాసు ఆగమనం

న్యూఢిల్లీ, నవంబర్ 13— తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ మద్రాసులో ఏర్పాటు చేస్తున్న అఖిల భారత ఖాదీ, స్వదేశీ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరపడానికై డిసెంబరు మూడవ వారంలో ఇండియా ప్రభుత్వం హోంశాఖ మంత్రి పండిట్ గోవిందవల్లభ పంత్ మద్రాసు వెళ సున్నారు.

మద్రాసు నగరం శివారు గ్రామంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారకనిధి సహాయంతో నిర్మించబడిన ఆసుపత్రికి,కోడంబాకం (మద్రాసు) కేంద్రానికి కూడా పండిట్ పంత్ ప్రారంభోత్సవాలు జరుపగలరు.

పంపు బాగుచేయబోగా ఒకని మృతి

మద్రాసు, నవంబర్ 14—వడపళని (మద్రాసు) టుప్పొండ్ సమీపంలోగల ఒక హోటల్ యజమాని డి. జె. రాజారావు విద్యుచ్ఛక్తి తీగె తగిలి మరణించాడు.

ఆ హోటల్‌లోని నౌకరు మాధవన్‌కు ఎలెక్ట్రిక్ షాక్ తగిలి స్మారకం తప్పిపోగా ఆసుపత్రిలో చేర్చారు.

విద్యుచ్ఛక్తితో నడపబడుతున్న హోటల్‌లోని పంపును వీరిద్దరు మరమ్మత్తు చేయడం ప్రారంభించినారని, అప్పుడు వారికి ఎలెక్ట్రిక్ తీగె తగిలిందని, హోటల్ యజమాని రాజారావు అక్కడికక్కడే మరణించాడని తెలిసింది. మాధవన్‌ను జెనరల్ ఆసుపత్రిలో చేర్చి ఐరన్ లంగ్‌లో చికిత్సచేస్తున్నారు.

ఆంధ్రప్రభ

ఎడిటర్. నార్ల వెంకటేశ్వర రావు

1958 నవంబర్ 15 శనివారం

నెహ్రూ

పండిట్ నెహ్రూ పుటిన రోజు కావడంవల్ల ఇండియాకు నేడు—14 వ తేదీ—పండుగ దినం. ఇండియాకు మాత్రమేనా, ప్రపంచానికే పర్వదినం.

ఔను; ప్రపంచానికే నేడు పర్వదినం. పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఇండియాకు ప్రధానామాత్యుడే కాదు; కాంగ్రెస్ నేతలలో, భారత దేశనాయకులలో అగ్రగణ్యుడే కాదు; ప్రపంచ శాంతిసంధాతలలో, నవయుగ నిర్మాతలలో మణిపూసగా పేర్కొనదగిన వాడు.

ప్రధాన మంత్రి పదవిని ఆక్రమించినవారు ప్రపంచంలో ఎందరు లేరు? ప్రముఖ రాజ్యాంగ వేత్తలుగా పేరుకాంచిన వారు ఇంకెందరు లేరు? వారికీ నెహ్రూకు గల అంతర మేమి? పదవులను బట్టి వారి కీర్తి ప్రతిష్ఠలు పెరగగా, నెహ్రూవంటి వ్యక్తులు తా మాక్రమించిన పదవులకే విశిష్టతను చేకూర్చ గలుగుతున్నారు.

భారత ప్రభుత్వం ప్రధాన మంత్రిత్వంలో కాక, కోటానుకోట్ల భారత ప్రజల హృదయాలలో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ సుప్రతిష్ఠితుడు. కొంత కాలం తమ దేశీయులందరి విశ్వాసానికి పాత్రులైన వ్యక్తు లుండవచ్చు. చిరకాలం తమప్రజలలో కొందరి అభిమానాన్ని చూరగొన్నవారూ ఉండవచ్చు. కాని, ఇంతకాలం, ఇంతగా, ఇందరి ప్రేమానురాగాలను, ఆకట్టుకోజాలిన వ్యక్తులు అరుదు.

భారతదేశంలోని ప్రజానీకాన్ని, ప్రజల సుఖదుఃఖాలను, వారి దైనందిన జీవిత సమస్యలను, వారి గుణ దోషా లన్నిటిని అవగాహన చేసుకుని వానితో తాదాత్మ్యం పొందగల్గడమే అశేష భారతజాతిపై నెహ్రూ ప్రభావం చిరస్థాయి కావడానికి, ఆయన నాయకత్వానికి ప్రపంచంలో ఈడు లేకపోవడానికి ప్రధాన కారణం.

నెహ్రూ ప్రభావం భారత దేశానికీ, ఆసియా ఖండానికే కాక, యావత్ప్రపంచానికి విస్తరించడానికి కారణాలు లేకపోలేదు. ప్రాక్పశ్చిమ సంస్కృతులను, ఆధునిక ప్రాచీన విజ్ఞానాలను అంతగా సమన్వయింప జేసుకొనజాలినవాడు ప్రపంచ నాయకులలో వేరొకడు లేడు. అందుచేతనే నెహ్రూ వాణి ప్రాక్పశ్చిమ ఖండాలలో సర్వత్రా విజ్ఞలోకంచే గుర్తించబడుతున్నది.

సామాన్య దృష్టికి పరస్పర విరుద్ధంగా కన్పించే అనేక గుణాలు పండిట్ నెహ్రూలో సరసంగా మేళవించబడడం మరొక విశేషం. నెహ్రూ దేశభక్తికి సాటి రాగల్గినదే ఆయన అంతర్జాతీయ దృష్టి. నెహ్రూ ఎంతటి ఆగర్భ శ్రీమంతుడో అంతటి త్యాగశీలుడు. ఉత్సాహోద్రేకాలకు ఆయన ఎంతగా లోనౌతాడో, కర్తవ్య నిష్ఠలో, కార్యపరత్వంలో అంతటి పూనికను, పట్టుదలను ప్రదర్శించగలడు.

అన్నిటిని మించి నెహ్రూ పురోగామి. మానవుని అభ్యుదయాన్ని, మానవుని స్వాతంత్ర్యాన్ని, మానవుని విమోచనను అరికట్టే శక్తులకు నెహ్రూ పరమ వరోధి. అందుచేతనే, సంకుచితత్వాన్ని, అభ్యుదయ నిరోధకతత్వాన్ని ఆయన సహించలేడు.

69 సంవత్సరాల ప్రాయంలో పండిట్ నెహ్రూ దేహ మనో బలాలు ఏమాత్రం సడలని, సంపూర్ణ ఆరోగ్యవంతుడై, నిత్య యౌవ్వనునివలె నవనవోన్మేషంతో మని వుండడం భారత జాతి అదృష్టం—కాదు; మానవ జాతి అదృష్టమే.

పాశ్చాత్య రాజ్యాలకు ఖ్రుశ్చేవ్ సవాల్

తమ ఆర్థిక వ్యవస్థతో పోటీ చెయ్యవలసిందని

మాస్కో, నవంబర్ 13— శాంతియుత మార్గాలలో ఆర్థిక వ్యవస్థను పెంపొందించుకొనడంలో తమతో పోటీ చెయ్యవలసిందని సోవియెట్ ప్రధాని శ్రీ నికిటా ఖ్రుశ్చేవ్ నేడు పాశ్చాత్య రాజ్యాలకు ఒక సవాల్ చేశాడని సోవియెట్ అధికార వార్తా సంస్థ 'టాస్' నేడు ప్రకటించింది.

1959 నుంచి 1965 లోపుగా అమలు జరపబడగల కొత్త సోవియెట్ సప్తవర్ష ప్రణాళికలోనే ఆయన ఈ సవాల్ చేశాడని 'టాస్' అన్నది.

ఈ సప్తవర్ష ప్రణాళికపై శ్రీ ఖ్రుశ్చేవ్ అందజేసిన నివేదికను సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం సర్వసభ్య సమావేశంలో ఆమోదించబడింది.

సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ 21 వ మహాసభ వచ్చే జనవరిలో జరగడానికి ముందు సోవియెట్ యూనియన్‌లో విస్తృతంగా చర్చించబడే నిమిత్తం శ్రీ ఖ్రుశ్చేవ్ నివేదిక ప్రచురించబడుతున్నది.

1958 లో కంటె నూరింట 80 వంతులు పారిశ్రామికోత్పత్తులను హెచ్చించడానికి ఏర్పాటు జరిగినవని శ్రీ ఖ్రుశ్చేవ్ అన్నాడు.

భారీ పరిశ్రమల అభివృద్ధి ప్రాతిపదికగా ఆర్థిక వ్యవస్థకు చెందిన అన్నిశాఖలలోను పురోభివృద్ధి సాధించాలనే ప్రణాళిక లక్ష్యించిందని సోవియెట్ ప్రధాని పేర్కొన్నాడు.

వచ్చే ఏడేళ్లలోను ప్రభుత్వపు పెట్టుబడులు గత 41 సంవత్సరాల సోవియెట్ ప్రభుత్వ పరిపాలనకాలంలోను జాతీయార్థిక వ్యవస్థ అభివృద్ధికి చెయ్యబడిన పెట్టుబడులతో సమానం కాగలదని, జాతీయాదాయంనూరింట 62 నుంచి 65 వంతుల వరకు హెచ్చగలదని, ఫ్యాక్టరీ కార్మికుల సంఖ్య ఏడేళ్లకుపిమ్మట 6,60,00,000 మించగలదని, వారి రాబడిలో నూరింట 40 వంతులు హెచ్చగలదని శ్రీ ఖ్రుశ్చేవ్ వివరించాడు.

"వారానికి అయిదు రోజులు మాత్రమే పని చేసే పద్ధతి ప్రవేశపెట్టాలని, ఏడేళ్లలోను పట్టణాలలోనేమి, కాలనీలలోనేమి పనివారికి 1,50,00,000 ఇళ్లు, గ్రామసీమలలో 70,00,000 ఇళ్లు నిర్మించాలని కూడా ఈ ప్రణాళిక సూచించింది.

అమెరికా జాతి విభేదసమస్యలు

ఐసెన్‌హోవర్‌తో అమృత్‌కర్ చర్చ

వాషింగ్టన్, నవంబర్ 13— ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ నేడు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌తో అమెరికా జాతివిభేద సమస్యలను గురించి చర్చించారు.

అరగంటసేపు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌తో మాట్లాడివచ్చిన అనంతరం పత్రికా విలేకరులతో శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ ముచ్చటిస్తూ అమెరికనులు జాతి విభేదా సమస్యను పరిష్కరించగలరని తనకు పూర్తిగా విశ్వాసం కలదన్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ సమస్యలు, పశ్చిమ ఆసియా సమస్యలు, ఇండియా ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సమస్యలను గురించి కూడా తాము ఐసెన్‌హోవర్‌తో మాట్లాడినట్లు శ్రీమతి అమృతకౌర్ చెప్పారు.

శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ అమెరికా రావడం ఇది మూడవతూరి. వెనుక ఆమె ఇక్కడికి వచ్చినపుడు ఇండియా ప్రభుత్వం ఆరోగ్య శాఖామంత్రి పదవిని నిర్వహిస్తూ వున్నారు.

అమెరికాలో ఇండియా రాయబారి

విదేశాంగ శాఖకు శ్రీ చాగ్లా నియామక పత్రాల సమర్పణ

వాషింగ్టన్, నవంబర్ 13— అమెరికాలో ఇండియా రాయబారిగా నియమించబడిన శ్రీ యం. సి. చాగ్లా నేడు అమెరికా విదేశాంగ శాఖకు తన నియామక పత్రాలను సమర్పించారు.

అమెరికా విదేశాంగ శాఖామంత్రి డల్లెస్ ప్రస్తుతం సియాటల్‌లో జరుగుతున్న కొలంబో ప్రణాళిక రాజ్యాల సమావేశంలో పాల్గొంటు వుండుటచే, ఆయన స్థానంలో తాత్కాలిక విదేశాంగ మంత్రిగా వ్యవహరిస్తున్న క్రిస్టియన్ హెర్టర్‌తో శ్రీ చాగ్లా 15 నిమిషంసేపు మాట్లాడారు.

సమావేశానంతరం శ్రీ చాగ్లా పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ తాను హెర్టర్‌ను మామూలుగా కలుసుకొని, మామూలు విషయాలే చర్చించానని అన్నారు. వైట్‌హౌస్‌లో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు శ్రీ చాగ్లా తన నియామక పత్రాలను సమర్పించడానికి ఇంకా తేదీ నిర్ణయం కాలేదు.

గత శనివారంనాడే శ్రీ చాగ్లా ఇక్కడికి వచ్చారు. ఈ నెలాఖరుకు మెక్సికోకు వెళ్లి మెక్సికో ప్రెసిడెంట్‌కుఇండియా రాయబారిగా తననియామక పత్రాలను సమర్పించవలసి తాము అనుకుంటున్నానని శ్రీ చాగ్లా వెల్లడించారు.

కేరళలోని చందనాలాప్ వద్ద జరిగిన పోలీసు కాల్పుల విచారణ నుంచి ఇక రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ ఉపసంహరించు కొనగలదని ఆ పార్టీ కేరళశాఖ కార్యదర్శి ప్రకటించాడు.



"69 ఏళ్ల నవ యౌవనుడు"

—నవంబర్ 14 ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ జన్మదినం

పండిట్ నెహ్రూ జన్మదినోత్సవం

(1 వ పేజీ తరువాయి)

ఒక బాలుడు ఆయనకు ఒక ఆట తుపాకీ బహూకరించాడు. "చాచా నెహ్రూ జిందాబాద్" అనే నినాదాలతో కొందరు బాల బాలికలు ఆయన నొసట కుంకుమరేఖ దిద్దారు.

ప్రధాని పచ్చిక బయలులో గుంపులు గుంపులుగా కూర్చున్న బాల బాలికల మధ్యకు వెళ్లగా వారు ఆయనపై పూలవాన కురిపించి, దండలు వేశారు. ఒకకప్పుడు ఆయనే వారిపై పూలు కురిపించాడు. బరైలీ బాల నేరస్థుల కారాగారంలో శిక్షణ అనుభవిస్తున్న కొందరు ప్రధాని నెహ్రూకు స్వాగతం చెప్పారు.

తర్వాత ప్రధాని కొందరు పిల్లలతోపాటు ఫోటో తీయించుకున్నారు. నెహ్రూ యింటివారు, రాజస్థాన్ రైతులు కొందరు, ప్రెస్ ఫోటోగ్రాఫర్లు కొందరు నెహ్రూతోపాటు ఫోటో తీసుకొనే అవకాశం కలిగింది.

ప్రధాని నెహ్రూకు బహూకరించిన వస్తువులలో దేశం మొత్తంపైన 65 వేల మంది సంతకాలున్న ఒక శపథ పత్రం ఒకటి. ఆ శపథం ఇలా ఉన్నది : "దేశ హితం నా ప్రథమ కర్తవ్యం. నేను కుల, మత, సంస్థలతో కలవను, అస్పృశ్యత పాటించను. నేను స్వదేశీ వస్తువులను ప్రోత్సహిస్తాను. ప్రజాస్వామ్య సోషలిజంను, కులమతాతీతను విశ్వసిస్తాను. కట్నాలు తీసుకోను."

ఒక రాజస్థాన్ రైతు ప్రధానికి దీర్ఘాయువు కోరుతూ అభినందించగా "ఇంకా దీర్ఘం కావాలని కోరుతున్నారా? ఇప్పటికే దీర్ఘమైంది" అని ఆయన చలోక్తి విసిరారు ఆ చలోక్తి విని వారు "నెహ్రూ జిందాబాద్" అని నినాదాలు చేశారు.

త్రివిధ బలాల అధిపతుల శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, నవంబర్ 13—ప్రధానమంత్రి 69వ జన్మదినోత్సవం సందర్భంలో సైనిక,నౌకా, వైమానిక దళాల అధిపతులు ప్రధానమంత్రి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ, తమ భక్తి శ్రద్ధలను వెల్లడిస్తూ శుభాకాంక్షలను పంపారు.

జనరల్ కె. యస్. తిమ్మయ్య సందేశం

"సైన్యంలోని అందరు ఆఫీసర్లు, జె. సి. ఓ.లు, జవానులు, సివిలియన్ సిబ్బంది తరఫునే మీ జన్మదినోత్సవ శుభ సమయంలో హృదయపూర్వకమైన శుభాకాంక్షలను అందజేసే అదృష్టం కలిగినందుకు ఎంతో ఆనందిస్తున్నాను. సాయుధ బలాల సిబ్బంది పట్ల మీరు చూపే ప్రేమ, వారి కృషి పట్ల మీరు కనపరిచే శ్రద్ధాసక్తులు విశేష బాధలతో కూడిన వా విధి బాధ్యతలను సూనాయాసంగా నెరవేర్చడానికి ఎంతగానో తోడ్పడుతున్నాయి. భగవంతుడు మీకు దీర్ఘ ఆయురారోగ్యాలను ప్రసాదించుగాక!"

వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారి సందేశం

"మీ జన్మదినోత్సవ శుభ సమయాన భారత నౌకాదళానికి చెందిన అందరు ఆఫీసర్ల తరఫునా, యితర సిబ్బంది తరఫునా, నా తరఫునా, హృదయపూర్వకమైన శుభాకాంక్షలను అందచేస్తున్నాను. మీ పట్ల మాకు గల భక్తిశ్రద్ధలను, సిరంతర విశ్వాసాన్ని వెల్లడిస్తున్నాము. మీరు దీర్ఘకాలం ఆయురారోగ్యాలతో వర్ధిల్లి, మీ నాయకత్వం క్రింద భారతదేశం ఇతోధిక కీర్తి ప్రతిష్ఠలనార్జించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాం."

ఎయిర్ మార్షల్ యస్. ముఖర్జీ

"భారత వైమానికదళం సిబ్బంది తరఫునా, నా తరఫునా మీ జన్మదినోత్సవ శుభ సమయాన హృదయపూర్వక శుభాకాంక్షలు పంపుతూ, ఆయురారోగ్యాలతో మీరు దీర్ఘకాలం వర్ధిల్లాలని కోరుతున్నాను. మీ జన్మదినోత్సవాలు అనేకంగా జరిపే అదృష్టం మాకు కలిగి, మీ నాయకత్వం క్రింద భారతదేశం పరింత పురోభివృద్ధి చెంది అఖండ కీర్తి ప్రతిష్ఠల నార్జించగలదని విశ్వసిస్తున్నాను."

మద్రాసు ప్రభుత్వం సమాచార శాఖ డైరెక్టర్

మద్రాసు, నవంబర్ 14— మద్రాసు ప్రభుత్వం సమాచారశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఆర్. కొళందవేలు, తాత్కాలికంగా సమాచార శాఖ డైరెక్టర్‌గా నియమింపబడినారు.

"కేరళ ప్రభుత్వ విధానాలు మారకపోతే కల్లోలం"

బొంబాయి సభలో శ్రీ దేబర్ హెచ్చరిక

బొంబాయి, నవంబర్ 13—కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. దేబర్ కేరళ డెమొక్రాటిక్ ఫ్రంట్ రిలీఫ్ కమిటీ రాజకీయ బాధితుల సహాయం కోసం ఏర్పాటు చేసిన నాలుగు రోజుల కథాకళి నాట్యోత్సవాలను ప్రారభిస్తూ, కేరళంలో పరిపాలన, సాంఘిక, ఆర్థిక రంగాలలో పరిస్థితి చక్కబడకపోతే త్వరలో కల్లోలం తప్పదని హెచ్చరించారు.

"కేరళంలో తెలిసో, తెలియకో ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణం కాని విధానాలు అనుసరించబడుతున్నాయని, ఈ విధానాలు వివిధ పక్షాల మధ్య విద్వేషాన్ని, సాంఘిక జీవితంలో విచ్ఛేధాన్నీ కలిగిస్తున్నాయని అన్నారు. కమ్యూనిస్టు పార్టీలోని కిందివారు హింసా చర్యలకు పూనుకొనివుండడం సంభవమని అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"కేరళంలో జరుగుతున్న ప్రతీదీ సైవారు ముట్టమొదటే ఆలోచించి చేసిందని కాని, ఏర్పాటు చేసిందని కాని నేనను. కాని, ప్రతివారు ఆలోచించదగింది అక్కడ కొంత జరుగుతున్నదని మాత్రమే నేననడం. కమ్యూనిస్టు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు మూడు విషయాలకు దారి తీస్తున్నాయి. మొదటిది ప్రజలలో ఒక వర్గానికి మరొక వర్గానికి విద్వేషాలు కలిగించడం, రెండవది సంఘ జీవితంలో విచ్ఛిత్తి, పరిస్థితిని చక్కబరచకపోతే కల్లోలం. కేరళ ఆర్థిక పరిస్థితినే పూర్తిగా ధ్వంసం చేయగల పరిస్థితి వుందని గాని, పరిస్థితి పూర్తిగా అదుపు తప్పి, మనం వెంటనే ఎదుర్కొనాలని నేను అనడం లేదు. కేరళలో జరుగుతున్న విషాద సంఘటనలను దుర్వినియోగి పరుచుకోవాలని గాని, కేరళ ప్రభుత్వాన్ని విమర్శించడం గాని నా ఉద్దేశం కాదు. నిజానికి కమ్యూనిస్టులు కేరళలో అధికారానికి రాగానే నేను చేసిన పనేమిటంటే, కాంగ్రెస్‌వారు చట్టబద్ధమైన ప్రతిపక్షంగా వ్యవహరించి, దేశానికొక ఉదాహరణప్రాయంగా వుండాలని నిర్ణయించడం.

"నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం పరిపాలనకు పూనుకోడానికి కొంతకాలం పడుతుంది కనుక కేరళ ప్రభుత్వం చర్యలపై అప్పుడే తొందరపడి తీర్పులు ఇవ్వవలదని నేను కేరళంలోని నా మిత్రులను సంవత్సరంపాటు ఆపాను. కాని, దురదృష్టవశాత్తు కొన్ని సంఘటనలు జరగడం వల్ల నేను ఆలోచించవలసి వచ్చింది.

"కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అంతర్యుద్ధప్రకటన, కేరళ ప్రభుత్వం విధానాల ప్రకటన ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు అనుగుణమైనవి కావు."

ఈ నాట్యోత్సవాలకు బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కె. షా అధ్యక్షత వహించారు.

25 వేల రూపాయలు సేకరించడానికి ఉత్సవ నిర్వాహకులు వాగ్దానం చేశారు శ్రీ ఆ.పి. నాయర్ 5,080 రూపాయల విరాళం ప్రకటించాడు.

జాతి విచక్షణ విధాన నిషేధం

బ్రాక్వే బిల్లు

లండన్, నవంబర్ 13—వర్ణ, జాతి, మత, వర్ణవివక్షలు నైన నిషేధించే బిల్లును పార్లమెంటులోని లేబర్ పార్టీ సభ్యుడు శ్రీ ఫెన్నర్ బ్రాక్వే నేడు ప్రవేశపెట్టారు.

ఈ ప్రతిపాదిత బిల్లు యిప్పుడున్న రూపంలో చట్టం చెయ్యబడితే జాతివిచక్షణను పాటించేవారికి మొదటి దఫా ఐదు సౌనుల జరిమానా, దరిమిలా తడవకు 25 పౌనుల జరిమానా విధించబడుతుంది.

హోటళ్ళు, నృత్యమందిరాలు, కార్యాలయాలు మున్నగువాటిలో జాతివిచక్షణను ఈ బిల్లు నిషేధిస్తున్నది.

తెల్లిచేరి మునిసిపల్ కౌన్సిల్ చెయిర్మన్‌పై కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు, ముస్లింలీగ్ పార్టీ సభ్యులు కలిసి చేసిన అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించి, చెయిర్మన్‌ను పదవి నుంచి తొలగిస్తూ కేరళ ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది.

ఇండియాకు గోధుమ సప్లయి

జెనీవా సమావేశం నిర్ణయాలు

న్యూఢిల్లీ, నవంబర్ 13—వచ్చే జనవరి ఆఖరున లండన్‌లో అంతర్జాతీయపు గోధుమ సరఫరా పరిశీలక సంఘం రెండవ సమావేశం జరుగుతుంది.

అంతర్జాతీయపు గోధుమ సరఫరా ఒడంబడిక కింద ఇండియాకు సప్లయి చేయబడిన గోధుమ ధరను తగ్గించాలని భారతదేశం చేసిన సూచన పరిశీలింపబడగలదని తెలుస్తున్నది.

జెనీవాలో జరిగిన తొలి సమావేశంలో గోధుమ సరఫరా ఒడంబడిక ప్రకారం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలకు, బడుగు దేశాలకు సప్లయి చేయబడిన గోధుమ ధరలలో తేడాలు వుండడం అవసరమని ఇండియా ప్రభుత్వం సూచించింది.

జెనీవాలో అక్టోబర్ 28 వ తేదీ నుంచి నవంబర్ 7 వ తేదీ వరకు జరిగిన సమావేశంలో కొత్త ఒడంబడిక స్వరూప స్వభావాదుల గురించి చర్చలు జరిగినవి. ప్రస్తుతపు ఒడంబడిక కాల పరిమితి 1959 జులై 31 వ తేదీతో పూర్తి కాగలదు.

ఈ సమావేశానికి ఇండియా ప్రతినిధులుగా ఆహార, వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ బి. బి. ఘోష్, డిప్యూటీ సెక్రటరీ శ్రీ బి. ఎల్. సహనీ, అవధికారవు సలహాదారు శ్రీ పి. ఎస్. మధురదాస్ వాసన్‌జీ హాజరైనారు.

ఈ సమావేశంలో ఆరు గోధుమ ఎగుమతి దేశాలైన అమెరికా, కెనడా, ఫ్రాన్సు, ఆస్ట్రేలియా, స్వీడన్, అర్జెంటైనాల సమేతంగా 44 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అమెరికా వాణిజ్య ప్రతినిధివర్గం

హైదరాబాద్‌లో జరిగిన ఏర్పాట్లకు సంతృప్తి

హైదరాబాదు, నవంబర్ 13—గత అక్టోబర్ 30, 31 తేదీలలో హైదరాబాదు సందర్శించిన అమెరికా వాణిజ్య ప్రతినిధివర్గంవారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశ్రమలశాఖ డైరక్టర్‌కు ఒక లేఖ వ్రాస్తూ, హైదరాబాద్‌కు తమ రాక లమిత సంతృప్తి కలిగించిందని, చేనేత వస్త్రాలను, చేతి పరిశ్రమలలో ఉత్పత్తి అయ్యే వస్తువులను చూడడానికి జరిగిన ఏర్పాట్లు చక్కగా వున్నవని తెలియజేశారు.

హైదరాబాద్‌కు తమ రాక ఫలితంగా ప్రయోజనాలు సిద్ధింపగలవన్న ఆశాభావాన్ని ఆ ప్రతినిధివర్గంవారు వ్యక్త పరచారు.

హైదరాబాద్ సదర్శనప్పుడు కలుసుకొన్న వ్యాపార సంఘాల, సంస్థల అధ్యక్ష, కార్యదర్శులకు, ఇతర సభ్యులకు ఆ ప్రతినిధివర్గంవారు కృతజ్ఞత ప్రకటించారు.

శిశు దినోత్సవ ప్రత్యేక స్టాంపుకు తొలినాటి కవర్లు

న్యూఢిల్లీ, నవంబరు 12—శిశు దినోత్సవ సందర్భంలో జారీచేసే ప్రత్యేక స్టాంపులకు తొలినాటి కవర్లను ముందుగా విక్రయించడానికి ఢిల్లీలోని తపాలా శాఖాధికారులు ఏర్పాట్లు చేశారు.

న్యూఢిల్లీ హెడ్ పోస్టు ఆఫీస్, ఢిల్లీ జి. పి. ఓ, పార్లమెంటు, కరోల్‌బాగ్, లోడీరోడ్, కన్నాట్ ప్లేస్, వ్యవసాయ పరిశోధనా సంస్థ, జనపథ్, విజ్ఞాన భవన్, అశోక హోటలు, జంగ్‌పూరా, చాందినీచౌక్, సివిల్ లైన్స్, దార్యాగంజ్, సాదర్ బజార్ పోస్టు ఆఫీసులలోను 56 ఏ. పి. ఓ. లోను యీ కవర్లు ముందుగా అమ్ముతారు. న్యూఢిల్లీ ఫైలాటెలిక్ బ్యూరోలో నవంబరు 14 న మొదటిరోజు తపాలా ముద్రలు వేయబడతాయి.

అధికాహారోత్పత్తికి రైతుల సమీకరణ

కేరళ కమ్యూనిస్టు పార్టీ మహాసభ సూచనలు

ఆల్వే, నవంబర్ 13—కేరళ కమ్యూనిస్టు పార్టీ ప్రత్యేక మహాసభ నే డిక్కడ సమాప్తమైంది. ఇది నాలుగు రోజులు జరిగింది.

రాష్ట్రంలో అధికాహారోత్పత్తి సాధించడానికి ప్రతి గ్రామంలోని రైతులను సమీకరించే నిమిత్తం ఇప్పటినుంచి ఒకటి, రెండు మాసాల లోపం సమగ్రమైన కార్యక్రమాన్ని రూపొందించాలని ప్రభుత్వాన్ని, పార్టీ నాయకత్వాన్ని ఈ మహాసభ కోరింది.

ప్రస్తుతం అసెంబ్లీ సెలెక్టు కమిటీ పరిశీలనలో వున్న కేరళ భూసంస్కరణల బిల్లుపై పార్టీ విధానానికి తుది రూప మివ్వడానికి ఈ మహాసభ జరిగింది.

ఈ మహాసభ కేరళలో ఆహార సమస్య తీవ్ర స్వభావాన్ని గుర్తించి, రాష్ట్రంలో సాధ్యమైన పక్షంలో ఉత్పత్తిని రెట్టింపు చేయడానికి తగు చర్యలను తీసుకోవలెనని అభిప్రాయపడింది.

రాష్ట్ర మంతట నుంచి దాదాపు 400 మంది ప్రతినిధులు మహాసభకు వచ్చారు.

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్, కేరళ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. గోవిందన్ నాయర్‌లు సమర్పించిన నివేదికలపై ప్రధానంగా చర్చలు జరిగినవి.

కేరళ ముఖ్య మంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్, మరి కొందరు మంత్రులు ఈ మహాసభకు హాజరైనారు.

అఖిల భారత కిసాన్ సభ కార్యదర్శి శ్రీ ఎన్. ప్రసాద రావు, ఆంధ్ర కిసాన్ సభ ఉపాధ్యక్షుడు శ్రీ వాసుదేవ రావు గార్లు ప్రత్యేక ఆహ్వానంపై మహాసభకు వచ్చారు.

గత మే నెలలో జరిగిన దేవికులం బై—ఎలెక్షన్ అనంతరం రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితుల గురించి సమీక్షిస్తూ, ట్రేడ్ యూనియన్ విధానాలను, పోలీస్ విధానాన్ని ప్రభుత్వం అమలుపరచడంలో కొన్ని లోపాలు కలవని మహాసభ అభిప్రాయపడినట్లు పార్టీ సన్నిహితమైన అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

పోలీసుల క్రమశిక్షణకు, ప్రవర్తనకు సంబంధించిన నిబంధనలను స్పష్టంగా నిర్వచించే సమస్యను పరిశీలించడానికి ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని ఆ మహాసభ సూచించింది.

దేశంలో శాంతి, భద్రతలను పరిరక్షించడానికి తుపాకులను ప్రయోగించవలసిన పరిస్థితి ఎన్నడూ కలగకుండా చూడడానికి సమగ్రమైన పోలీస్ నిబంధనలను రూపొందించడం అత్యవసరమని పేర్కొనబడింది.

కార్మికులు తమ కోర్కెలను సాధించుకొనడానికి సమిష్టిగా పోరాడే హక్కును వినియోగించినప్పుడు ఏర్పడిన పరిస్థితిని పరిష్కరించడంలో తుపాకులను ఉపయోగించడం తీవ్రమైన సమస్యగా పరిణమించిందని, ఇప్పుడు అది అఖిల భారత సమస్య అయిందని, కావున ఈ సమస్య గురించి ఉన్నత రాజకీయ స్థాయిని పరిశీలించి, ఉత్తమ పరిష్కార మార్గాన్ని కనుగొనడం అవసరమని ఆ మహాసభ ప్రకటించింది.

ధనిక వర్గానికి రాజ్యాంగంలో కొన్ని ప్రాథమిక స్వత్వాలు హామీ ఇవ్వబడినవని, అవి కార్మికుల సమిష్టి పోరాటపు హక్కులకు విరుద్ధమైనవని పార్టీ ప్రతినిధి అన్నారు.

ఈ వైరుధ్యాలను తొలగించవలసిన పక్షంలో పార్టీ ప్రకటించిన ట్రేడ్ యూనియన్ విధానాలను, పోలీస్ విధానాన్ని ప్రభుత్వం సమగ్రంగా అమలుపరచజాలదని మహాసభ అభిప్రాయపడిందని ఆయన తెలిపారు.

ఈ లక్ష్యాలను సాధించడానికి అనుసరించదగు మార్గాల గురించి మహాసభ చర్చించింది.

ఈ వైరుధ్యాలను నిర్మూలించడానికి యూనియన్ ప్రభుత్వం ఆమోదంతో ట్రేడ్ యూనియన్ చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, వంటి కార్మిక శాసనాలను సవరించడానికి ప్రభుత్వం తగు చర్యలను తీసుకొనవలెనని మహాసభ సూచించింది.

కేరళలో ఆహార సమస్య తీవ్ర స్వరూపాన్ని గుర్తించి, అధికాహారోత్పత్తి సాధించడానికి తీసుకొనదగు చర్యల విషయమై మహాసభ పరిశీలించింది.

ఆహార ధాన్యాల టోకు వర్తకాన్ని ప్రభుత్వం అధీనంలోకి తీసుకొని రావడానికి జాతీయ అభివృద్ధి సంఘం చేసిన నిర్ణయంపై మహాసభ తన అభిప్రాయాన్ని ప్రకటిస్తూ, ఈ నిర్ణయం ఫలితంగా దేశంలో ఆహార మండలాలు క్రమంగా రద్దు కాగలవని పేర్కొనబడింది. ఈ కొత్త ప్రతిపాదన కారణంగా ఆహారంలో లోటు రాష్ట్రమైన కేరళకు ఆర్థిక సంబంధమైన, తదితర సమస్యలు ఏర్పడగలవని పార్టీ ప్రతినిధి అన్నారు.

కేరళలో ఆహార సమస్యను పరిష్కరించడానికి ఒక్కటే మార్గం కలదని, అదే అధికాహారోత్పత్తిని సాధించడానికి సర్వ శక్తులను కేంద్రీకరించడమని, ఆ లక్ష్య సాధనకు రాష్ట్రంలోని రైతులను సమీకరించవలెనని మహాసభ అభిప్రాయపడింది.

విజయనగరం కాలేజీకి భూరి విరాళం

శ్రీ పి. వి. జి. రాజగారి ఔదార్యం

విజయనగరం, నవంబర్ 13— విజయనగరం రాజా, ఆంధ్ర ... శ్రీ పి. వి. జి. రాజా ... భూమి, తన పూర్వులు కట్టించిన కోట విజయనగరం మహారాజా కాలేజి విరాళమిచ్చివేశారు.

ఆయన దాన మిచ్చిన భూమి సుమారు రెండు వేల యకరాలు. దీనిమీద ఏటా రమారమి లక్ష రూపాయల ఆదాయం వస్తుంది కోటలోని మోతీ మహల్ రౌండ్ మహల్, ఇతర కార్యాలయ భవనాలు కాలేజికి ఇచ్చివేయ్యబడినవి.

నిన్న సాయంకాలం ప్రత్యేకంగా ఏర్పాటు చెయ్యబడిన బహిరంగ సభలో శ్రీ పి వి. రాజాగారు తన విరాళం గురించి ప్రకటన చేశారు. ఆయన ఇలా అన్నారు —

"సుమారు శత సంవత్సరాలకు పూర్వం మా పూర్వులు కట్టించిన, విజయనగర మహారాజా కాలేజీ శాశ్వతమైన సహాయం చెయ్యా లనుకున్నాను. ఇందుకు నాకు స్వామి జ్ఞానానంద (ఆంధ్ర విశ్వవిద్యాలయం) తగు ప్రోత్సాహమిచ్చారు."

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ వి. ఎస్. కృష్ణగారు శ్రీ పి వి జి రాజాగారి ఔదార్యాన్ని, ఆయన ఇచ్చిన విరాళాన్ని ప్రశంసించారు. ఈ విరాళం ఐహిక దృష్టితో - కాక పారమార్థిక చింతతో చెయ్యబడిం దన్నారు

స్వామి జ్ఞానానంద, శ్రీ పి వెంకటరావుగారు (కాలేజీ ప్రిన్సిపాల్), శ్రీ రాజా సత్యవాయి వెంకటకృష్ణ రాజుగారు శ్రీ పి వి జి రాజా గారి దానశీలాన్ని ప్రస్తుతించారు

ఆస్తికి ట్రస్టీగా శ్రీ పి ఎల్ ఎన్ రాజా గారు నియమింపబడ్డారు.

విజయనగరం మహారాజా కాలేజీలో సాహిత్య, శాస్త్ర, విజ్ఞాన శాఖకు నిధిగాను స్థాపిని పేర్కొన్న ఆస్తి విరాళ మివ్వబడింది "సత్యాన్ని అన్వేషించి, దర్శించి, అనుసరించడం, పారమార్థిక చింతతో జీవితం మానవ జన్మకు సార్థకం" అని శ్రీ పి. వి రాజాగా రన్నారు.

విజయనగరం కోటను 1740 వ సంవత్సరంలో ఫ్రెంచి సేనాని బస్సీ విజయనగరం రాజుకు కట్టించి ఇచ్చాడు.

టిపిన్ జాండ్ సభలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు :—

"కళలు, విజ్ఞానం పరస్పరం పూరకమే గాని మారకం కాదు. ఇటువంటి దానశీలురయిన్ల రాజులు గల విజయనగరంలోని పౌరులను నేను అభినందిస్తున్నాను."

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అమలు

జయప్రదంగా జరగగలదని శ్రీ గోపాలరెడ్డిగారి ఉద్ఘాటన

బొంబాయి, నవంబర్ 13— ద్వితీయ పంచవర్ష ప్రణాళికను జయప్రదంగా అమలుపరచడానికి అవసరమైన విదేశ కరెన్సీ లభ్యం కాదేమో నన్న భయసందేహాలు పెట్టుకో నవసరం లేదని, అంతర్జాతీయ ద్రవ్యనిధి, దాని అనుబంధసంస్థలు సహాయం చెయ్యగలమని వాగ్దానం చేసినట్లు చెప్పవచ్చునని ఇండియా రెవిన్యూ, పౌరవ్యయ శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నే డిక్కడ వ్యాఖ్యానించారు.

వాణిజ్య శాస్త్ర పట్టభద్రుల నుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ఇటీవల ఢిల్లీలో జరిగిన ప్రపంచం బ్యాంకి, అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశంలో పాల్గొన్నవారు యింతవరకు ఇండియా సాధించిన విజయం చూచి ముగ్ధులై పోయినారంటూ "ఆర్థికాభ్యుదయానికి ఆశారేఖగా ఇండియా నిలచింది"దని ప్రపంచం బ్యాంకి అధ్యక్షులు శ్రీ జాకబ్సన్ చేసిన ప్రశంసను ప్రస్తావించారు.

ప్రజాస్వామిక విధానాలలో ఇండియా సాగిస్తున్న మహత్తర ప్రయత్నం ఆఫ్రికా, ఆసియా, దక్షిణ అమెరికాలలోని బడుగు దేశాల నెంతో ప్రోత్సహించిందని కూడా శ్రీ గోపాలరెడ్డిగారు చెప్పారు.

ఆంగ్ల గ్రంథాల అనువాదం

వినోబా సూచన

రాజకోట్, నవంబరు 12—ఆంగ్ల విద్య నభ్యసించిన భారతీయులు తమ జీవిత కాలంలో ఒక్క ఇంగ్లీషు పుస్తకాన్ని ఒక భారతీయ భాషలోకి అనువదించడానికి కృత నిశ్చయులు కావాలని భూదానోద్యమ నాయకుడు ఆచార్య వినోబా భావే నేడు ఉద్బోధించారు.

ఇక్కడకు 80 మైళ్ల దూరంలో వున్న సమోస్కా గతంలో వృత్తి విద్యా మహాసభలో విద్యా విధానంలో ఆంగ్లం స్థానం గురించి ఆయన ప్రసంగిస్తూ, ఆంగ్లంలో విద్య నభ్యసించిన 8,00,000 మందిలోను కనీసం 50,000 మంది ఆంగ్ల గ్రంథాలను భారతీయ భాషలలోకి అనువదించినట్లయితే వివిధ విషయాలపై భారతీయ భాషలలో గ్రంథాల కొరత తగ్గగలదని అన్నారు.

చిన్న పిల్లలు మొదట ఎనిమిది సంవత్సరాలు మాతృ భాషలో విద్య నభ్యసించి ఆ పిమ్మటనే ఆంగ్లం నేర్చుకోవాలని ఆచార్య భావే సూచించారు.

కేరళ రాష్ట్రంలోని భారతీయ జనారణ్యం మండలి ప్రతినిధుల సమావేశం నవంబర్ 23 వ తేదీన పాలఘాట్‌లో జరుగుతుంది.

సంగ్రహ ప్రకటనలు

ఉబ్బసము

చిత్రకోట ఉబ్బసనివారణ విభూతి, 26-11-58 పౌర్ణమినాడు పాలలోవేసి సేవించుటవలన ఉబ్బసము, రొమ్ము పడిసెము, దగ్గు, శ్వాసదిబ్బడు శతిశక్యాన, పూసిరి ఆడకపోవుటను నివారించును. వెంటనే ఇంగ్లీషులో వ్రాయండి Manager, Shri Mahatma Naga Baba Ayurvedashram P.O., CHITRAKOT, U.P.

ప్రకటన

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా అప్పాపురములోని శ్రీ లక్ష్మీసత్యనారాయణ రైసుమిల్లు వర్కింగు నిమిత్తము కంట్రాక్టుకు 1-12-58 వ తేది నుంచి 30-11-61 తేది వరకు మూడు సంవత్సరములకు 24-11-58 వ తేదీన పగలు 10 గం. లకు మిల్లు వద్ద పాట జరుగును గాన మిగతా వివరములు మేనేజరుగారినుండి తెల్సుకోవలెను.

బొలిశెట్టి కామయ్య వ్రాలు, మేనేజరు, శ్రీలక్ష్మీసత్యనారాయణ రైసుమిల్లు, అప్పాపురము.

కృష్ణా జిల్లా గన్నవరం తాలూకా ఉయ్యూరు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర రైస్ మిల్లును (హెచ్. పి. 30-35 హార్సుపవర్సు 2, షెల్లర్సు 2) ముమారు పదివేల బస్తాల ధాన్యం నిల్వ వుంచుకొను తగిన గోడౌన్స్ వెయ్యి బస్తాల బియ్యం నిల్వవుంచుకొను తగిన 6 కొట్లున్నూ గల వర్కింగ్ కండిషన్‌లో వున్న మిల్లును 15-12-58వ తేదీనుండి 15-11-60 తేది వరకు వర్కింగు చేసుకొనుటకు అద్దెకు ఇచ్చుటకు సదరు రైసుమిల్లు బిల్డింగ్సులో 25-11-58 వ తేదీన 11 గం. ల నుండి బహిరంగముగా వేలంపాట జరుపబడును. కావలసినవారు పాటకాలముందు రు. 250/- లు డిపాజిట్టు చేసి పాట షరతులకు లోబడి పాట పాడుకొనవచ్చును. పాట షరతులు పాటకాలమందు తెలియపరచబడును.

అమిరెడ్డి శివరామకృష్ణారావు, రామలింగేశ్వర రైసుమిల్లు పాలకవర్గ సభ్యుడు.

టెండరు నోటీసు

ఈ క్రింది నోటు వేయబడిన రోడ్డు పనులకు టెండరుబడిన టెండర్లు 1958 సం. రం నవంబరు 25 వ తేదీ సా. 4 గం. ల వరకు గోపాలపురం పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడును. అదే తేదీ సా. 4-30 గం. ల వరకు టెండర్లు తెరువబడును.

పనుల పేరు రోడ్డు
ఎస్టిమేటు మొత్తం రు. 4,675/-
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 235/-

టెండరులు ఆఫీసు పనివేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం) సి. హెచ్. జగ్గిరెడ్డి, ప్రెసిడెంట్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇన్‌చార్జి, గోపాలపురం, తూ. గో. జిల్లా.

గూడపల్లి పంచాయతీ రేపల్లి తాలూకా 26-11-58 వ తేదీ సా. 4 గం. ల వరకు ఈ దిగువ సంతకం చేసినవారిచే ఈ క్రింద వివరించినవాట్లకు సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

(1) షెర్‌వుడ్ బర్నర్సు (Sherwood burners with oil tanks.) గ్లోబు చిమ్నీలతోసహా, ఇనుప స్తంభములు, అద్దములతోసహా దూములు, టేకు కొయ్య స్తంభములు.
(పైవాటికి రు. 20/- డిపాజిట్టు చెల్లింపవలెను.)

(2) రోడ్డు వేయుట మొదలగు పనులను (ముమారు రు. 3,200/- లు మతింపుగల ఎస్టిమేట్లు) కంట్రాక్టు పద్ధతిపైన చేయుటకు
(పతి ఎస్టిమేటుకు 5% వంతున డిపాజిట్టు చెల్లించవలెను.)

ఇతర టెండరు కండిషనులను ఈ ఆఫీసు పనివేయుకాలములో తెలుసుకొనవచ్చును.

వి. దేవరాజన్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

శ్రీకాకుళం జిల్లా, బొబ్బిలి తాలూకా మెట్టవలస పంచాయతీ తా. సాలాపురిణే అనే పేరుగల మంచినీళ్ల నూయి తిరిగి రిపేరు చేయుటకు సీల్డు టెండర్లు రిజిష్టర్డు కంట్రాక్టర్లు వద్దనుంచి 13-12-58 వ తేదీ సా. 4 గం.ల వరకు ఈ దిగువ సంతకము చేసినవారిచే తీసుకొనబడి, ఆ రోజుననే సా. 4-30 గం.కు తెరువబడును. టెండరు వివరములు తదితర షరతులు ఆఫీసు పనివేయు కాలములో తెలుసుకొనవచ్చును.

ఎస్టిమేటు మొత్తము రు 3 200/-
డిపాజిట్టు మొత్తము రు. 160/-

తడకా నరసింహులు, పంచాయతీ ప్రెసిడెంటు.

శిఖరాగ్ర చర్చలకు పాశ్చాత్య రాజ్యాల ప్రతిపాదనలు

రష్యా వైఖరిపై బ్రిటన్ వ్యాఖ్య

లండన్, నవంబర్ 12-శిఖరాగ్ర సమావేశం విషయంలో పాశ్చాత్య రాజ్యాలు చేసిన ప్రతిపాదనలను సోవియెట్ ప్రభుత్వం ఈ సంవత్సరం 'ఖాతరు' చెయ్యలేదంటూ నవంబర్ ఆరవ తేదీని బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ చేసిన ప్రకటనను బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ప్రతినిధి నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఒక ప్రశ్నకు సమాధానంగా గుర్తుకు తెచ్చాడు.

నిన్నటి సోవియెట్ - పోలిష్ ప్రకటనలో శిఖరాగ్ర సమావేశం విషయంలో బ్రిటన్ మీద జరిగిన నిందారోపణలు గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ప్రతినిధి శ్రీ మాక్మిలన్ ప్రకటనను పేర్కొన్నాడు.

సూర్యునిచుట్టూ తిరిగే కృత్రిమ గ్రహం

అమెరికా నిర్మిస్తున్నదట

శాన్ అంటోనియో (టెక్సాస్), నవంబర్ 12-అమెరికా సైనిక శాఖ చంద్రునిపైపు గురిపెట్టి ఒక రాకెట్‌ను ప్రయోగించి దానిని సూర్యునిచుట్టూ మన భూమివలె ప్రదక్షిణాలు చేసే మానవ కల్పితమైన కృత్రిమ గ్రహంగా వుండేటట్టు చేయడానికి సంకల్పించిందని అమెరికన్ రాకెట్ నిపుణుడు డాక్టర్ వెర్నర్‌వాన్ బ్రౌన్ నేడిక్కడ ఒకవిద్యార్థిసంఘంతో ప్రసంగిస్తూ వివరించాడు.

భూమ్యాకర్షణశక్తిని అధిగమించి, చంద్రమండలాన్ని దూసుకొని రోదసీ కుహరంలో సూర్యుని చుట్టూ శాశ్వతంగా ప్రదక్షిణాలు చేయగలంతటి మహావేగంతో ఈ రాకెట్‌ను సైనికశాఖ ప్రయోగించబోతున్నదని ఆయన వివరించాడు.

రాబ్సన్ ఇండియా సందర్శనం

జనవరిలో

కార్డిఫ్ (వేల్సు), నవంబర్ 12-అమెరికన్ నీగ్రో గాయకుడు శ్రీ పాల్‌రాబ్సన్ వచ్చే శీతకాలంలో ఇండియా సందర్శించవలెనని, జనవరి 26 వ తేదీన న్యూఢిల్లీలో జరుగగల రిపబ్లిక్ వార్షికోత్సవాలలో పాల్గొనాలని తలపోస్తున్నాడు.

"సంగీత కచేరీలు జరపడానికి కాక మిత్రునిగా ఇండియాకు వెడుతున్నాను" అని ఒక గోష్ఠిలో ఆయన పేర్కొన్నాడు.

భారతీయ జానపద గేయాలు గురించి తను పరిశీలనలు జరుపుతున్నానని శ్రీ రాబ్సన్ వెల్లడించాడు. తాను ఎన్నుకొన్న జానపద గేయాలు ఇప్పటికీ దక్షిణ భారతంలో గానం చెయ్యబడుతున్నట్టు వినినానని జగత్ప్రసిద్ధ నీగ్రో గాయకుడు పేర్కొన్నాడు.

అమాయక బాల "నేరస్థులు"

న్యూయార్క్, నవంబర్ 11- ఉత్తర కరోలినాలోని మన్రోలో ముగ్గురు చిన్నపిల్లలు-ఇద్దరు నీగ్రో బాలురు, ఒక శ్వేతజాతి బాలిక-ఆడుకొంటున్నారు.

ఆటలో ఆ బాలికను తొమ్మిదేండ్ల నీగ్రో బాలుడు హానోవర్ సింప్సన్ ముద్దాడాడు. బాలిక యింటికి వెళ్లి ఆ సంగతి చెప్పింది. తండ్రి మండిపడ్డాడు. తుపాకి తీసుకొని వెళ్లి ఇద్దరు నీగ్రో బాలురను, వారి తలిదండ్రులను కాల్చివేస్తానని బెదరించాడు. ఇంతలోనే తండోపతండాలుగా పోలీసులు వచ్చారు. హానోవర్ సింప్సన్, మరొక నీగ్రో బాలుడు ఫజీ సింప్సన్లను "రక్షణకోసం" జైలుకు తీసుకొని వెళ్లి అక్కడ వారిని నేరారోపణ చెయ్యకుండానే ఆరు రోజులు నిర్బంధించారు.

తర్వాత, పది నిమిషాలు మాత్రమే గడువు యిచ్చి నీగ్రో బాలుర తల్లులను, బాల నేరస్థులను విచారించే కోర్టుకు రమ్మన్నారు. "శ్వేతజాతి బాలికపై అత్యాచారం" అన్న నేరం ఆ బాలురపై మోపబడింది. జడ్జి శ్రీ హాంప్టన్ వారిని నేరస్థులుగా నిర్ధారించి బాల నేరస్థుల ట్రెయినింగ్ కేంద్రానికి పంపాడు. "వారుకొత్త ప్రదేశంలో బాగా వున్నారు. ఈ సంగతిని పత్రికలలో వేయకూడదని నా అభిలాష" అని న్యాయమూర్తి చెప్పాడు. ఈ వార్త యిక్కడ ప్రకటించబడలేదు.

దక్షిణ ఆగ్నేయ ఆసియా దేశాల అభివృద్ధికి ఇతోధిక సహాయం - సియటిల్‌లో చర్చల సమాప్తి

సియటిల్, నవంబర్ 13-

కొలంబో ప్రణాళిక సలహా సంఘంలోని 18 రాజ్యాలు తమ చర్చలను ముగిస్తూ 'ఐదుగుదేశాల ఆర్థికాభివృద్ధి సాధన తెచ్చి పెటిన తీవ్రమైన సవాల్‌ను నాగరిక ప్రపంచం శాంతియుత మార్గంలో ఎదుర్కొనవలసిన అవసరం ఎంతైనా కలదని నేటిరాత్రి ప్రకటించాయి.

దక్షిణ ఆగ్నేయ ఆసియా దేశాలలో ఆర్థికాభివృద్ధి సాధనకు రూపొందించబడిన కొలంబో ప్రణాళిక రాజ్యాల సలహా సంఘంలోని 18 రాజ్యాల మంత్రులు వచ్చే సంవత్సరంలో సమావేశం ఇండోనేసియాలో జరిపించడానికి నిర్ణయించారు.

ప్రస్తుత సమావేశం అక్టోబరు 20 వ తేదీని ఉద్యోగుల స్థాయిని ప్రారంభమయింది. గత సోమవారం నుంచి అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ జాన్‌ఫాస్టర్ డల్లెస్ ఆధ్వర్యంలో 18 రాజ్యాల మంత్రులు సమాలోచనలు జరుపుతున్నారు. కొలంబో ప్రణాళిక రూపొందించబడిన తర్వాత గత పది సంవత్సరాలలోను ఈ సమావేశం అమెరికాలో జరగడానికిదే మొదలు.

ఐదుగుదేశాల అభివృద్ధి అవసరాల మూలంగా ఏర్పడుతున్న సమస్యలను సహకార ప్రాతిపదికపై పరిష్కరించడానికి కొలంబో ప్రణాళిక అతి ముఖ్యమైన అంతర్జాతీయ సాధనమని సమావేశానంతరం వెలువరించబడిన తుది ప్రకటన పేర్కొన్నది.

కొలంబో ప్రణాళిక రాజ్యాలు కోటానుకోట్ల ప్రజల అవసరాలను తీర్చి, వారి వ్యక్తిత్వం పెంపొందా హెచ్చడానికి తీవ్రమైన కృషి చెయ్యగలవనే విశ్వాసాన్ని సియటిల్ చర్చలు ఆ రాజ్యాల ప్రతినిధులకు కలిగిస్తున్నవని, సియటిల్ సమాలోచనలలో కొలంబో ప్రణాళిక సంప్రతింపుల విధానంలోని విలువ గుర్తించబడిందని ఈ ప్రకటన సూచిస్తున్నది.

విదేశాల నుంచి ప్రయివేటు పెట్టుబడుల ఆవశ్యకత విశేషంగా గుర్తించబడినదని, దక్షిణ ఆగ్నేయ ఆసియా దేశాల అభివృద్ధికి సాంకేతిక సహాయావశ్యకత ప్రాధాన్యం కూడా ఎక్కువగా గుర్తించబడినదని ఈ ప్రకటన పేర్కొన్నది.

ఈ ప్రాంతంలోని కొన్ని దేశాలలో ఇన్‌ఫ్లేషన్ ఒత్తిడి, ఎగుమతి రాబడి పడిపోయి, దిగుమతులు హెచ్చుగా జరగడం, ఆహారోత్పత్తి తగ్గుదల సంభవించినవని, ఈ యిబ్బందులు మొత్తంమీద ఈ ప్రాంతం ఆర్థికాభివృద్ధి కృషికి యిబ్బంది కలిగించవనే సమావేశం విశ్వసిస్తున్నదని ఈ ప్రకటన అన్నది.

కొలంబో ప్రణాళిక రూపొందించబడిన పిదప యిప్పటికి ఈ దేశాల ఆర్థికాభివృద్ధికై 500 కోట్ల రూపాయలు వెచ్చించబడినవని కూడా ఈ ప్రకటన అన్నది.

"క్విట్ ఆఫ్రికా" ఉద్యమం

డిసెంబరు ఒకటవ తేదీన

కయిరో, నవంబర్ 13-అనధికారం ... యైన ఆఫ్రో ఏషియన్ సమైక్యతా సాధన సంస్థ శాశ్వత కార్యాలయం డిశంబరు ఒకటవ తేదీన "క్విట్ ఆఫ్రికా" దినోత్సవాన్ని జరపాలని ఆదేశించింది.

ఆసియా, ఆఫ్రికా ఖండాలలో వున్న తన శాఖ లన్నింటికీ కేబుల్స్ పంపుతూ బహిరంగ సభలు జరిపి, ఈ ఉద్యమానికి అనుకూలంగా తీర్మానాలు చేయించాలని కూడా ఆదేశించింది.

కమ్యూనిస్టు రాజ్యాలనుంచి ఆయుధ సేకరణకై ట్యునీసియా యత్నం

-పాశ్చాత్యరాజ్యాలకు బౌర్గిబా హెచ్చరిక

ట్యునిస్, నవంబర్ 13-

ట్యునీసియా తనకు జరుగురుగా కావలసిన ఆయుధాల విషయంలో చెకొస్లోవాకియా, యుగోస్లావియా, స్వీడన్‌లతో సంబంధం పెట్టుకోవలసి వచ్చిందని ప్రెసిడెంట్ బౌర్గిబా నేడు పేర్కొన్నాడు.

"పాశ్చాత్య రాజ్యాలపట్ల మా వైఖరి కొంత మారింది. మా పరిస్థితిని పాశ్చాత్య రాజ్యాలు గ్రహించి, సమయం మించిపోకుండా తమ వైఖరిని మార్చుకోవలసి వుంది." అని కూడా ఆయన అన్నాడు.

తమ సర్వసత్తాక ప్రతిపత్తి మన్నించబడనందున బ్రిటన్, అమెరికాలతో ఆయుధాల బేరం కొనసాగించడానికి ట్యునీసియా నిరాకరించిందని, ట్యునీసియన్ అధికార వర్గాలవారు ఈ వారంలో అన్నారు.

బ్రిటన్, అమెరికాలు ట్యునీసియా తమకు కావలసినవన్ని ఆయుధ సామగ్రి వివరాలను మరొక రాజ్యం ఫ్రాన్సుకు వెల్లడించిందని, ఆల్జీరియన్ విప్లవకారులకు యివి అందబోవని హామీను కోరిందని కూడా ఈ వర్గాలవారు అన్నారు.

ట్యునీసియాతో ఆయుధాల బేరం విషయంలో సంప్రతింపులు నిలిచిపోలేదని, ట్యునీసియన్ కాల్బల దళానికి కావలసిన ఆయుధాలు గురించి రాయబారాలు జరుగుతున్నవని అమెరికన్ విదేశాంగశాఖ నిన్నరాత్రి అన్నది.

ప్రెసిడెంట్ బౌర్గిబా నేడుచేసిన ప్రకటనలో ఈ సంవత్సరారంభంలో తమకు బేషరతుగా ఆయుధాలు సరఫరా చెయ్యడానికి ఫ్రాన్సు నిరాకరించిన పిమ్మట, వాటికోసం ట్యునీసియా చేస్తూ వచ్చిన ప్రయత్నాలను వివరించాడు. ట్యునీసియాకు అవసరమైన ఆయుధాల పూర్తి జాబితా బ్రిటన్, అమెరికాలకు గత మే 17 వ తేదీని అందజేయబడిందని ఆయన అన్నాడు.

ఈ సందర్భంలో ప్రెసిడెంట్ బౌర్గిబా ఇంకా ఇలా అన్నాడు.

"ప్రాక్పశ్చిమ రాజ్యాల కూటాల పట్ల మా వైఖరిని గురించి ఏమి చెబుతూ వచ్చామో అది యిప్పటికీ చెల్లుతుంది. అయితే మా విధానాన్ని మట్టుకు కొంచెం మార్చుకోవలసి వచ్చింది. మాకు ఆమోదయోగ్యం కాని షరతులపై ఆయుధాలను అంగీకరించలేము. మాకు వెంటనే అవసరమైన ఆయుధాలను సేకరించుకొనడమే రక్షణ లక్ష్యం. చెకొస్లోవాకియా, స్వీడన్, యుగోస్లావియాలతో మాకు వాణిజ్య సంబంధాలున్నాయి. మా దేశం నుంచి అవి వస్తుసామగ్రిని ఖరీదు చేస్తున్నాయి. కాగా కేవలం వాణిజ్య సరళిలో మేము ఆయుధాలను సరఫరా చెయ్యవలసినదిగా ఈ దేశాలను కోరాము. మా పరిస్థితిని గమనించి పాశ్చాత్య రాజ్యాలు సమయం మించిపోకుండా తమ వైఖరిని మార్చుకోవాలని, అరబ్ రాజ్యాల సానుభూతిని కోల్పోకుండా తగు చర్యలను తీసుకోవాలని నేను విజ్ఞాపన చేస్తున్నాను."

పెకింగ్‌పై డల్లెస్ విమర్శ

65 కోట్ల మంది ప్రజలను బానిసత్వంలో ముంచి వుంచిందని

సియటిల్, నవంబర్ 13-తన 65 కోట్ల మంది ప్రజలను కమ్యూనిస్టు చైనా బానిసత్వంలో ముంచి వుంచిందని అమెరికన్ విదేశాంగ మంత్రి శ్రీ జాన్‌ఫాస్టర్ డల్లెస్ నేడు నిరసించాడు.

18 రాజ్యాల కొలంబో ప్రణాళిక సలహా సంఘం సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, కమ్యూనిస్టు చైనా తన ప్రజలను ఒత్తిడి పెట్టడాన్ని దక్షిణ, ఆగ్నేయ ఆసియాలలోని 70 కోట్ల మంది ప్రజల జీవిత పరిస్థితి చక్కబడడానికి సమావేశాలలో పాల్గొన్న రాజ్యాలు చేస్తున్న కృషిని పోల్చి చూపాడు.

చైనా అనుసరిస్తున్న కొత్త వ్యవసాయ, పరిశ్రమల విధానాల వివరాలు యిప్పుడిప్పుడే బయల్పడుతున్నవని, మానవునకు వ్యక్తిత్వమే అక్కడ నిరాకరించబడుతూ, కేవలం ప్రభుత్వపు కార్మికుడుగానే పరిగణించబడుతున్నాడని, తన ఆస్తిని, కుటుంబాన్ని కూడా కోల్పోతున్నాడని శ్రీ డల్లెస్ అన్నాడు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"పెకింగ్ ప్రవేశపెట్టిన ఈ కొత్త 'కమ్యూన్‌ల' విధానం క్రింద 10 నుంచి 40 వేల మంది కార్మికులు స్త్రీలు, పురుషులు విడివిడిగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన బసలలో నివసించవలసి వుంటుంది. బిడ్డలు యూక ఉమ్మడిగా నర్సరీలలో వుంచబడుతారు. పూర్వీకుల సమాధులు-యితర ప్రాంతాలు అన్నీ సాగ బడి కొనిరాబడతాయి. పెకింగ్ ప్రభుత్వం 'పురోభివృద్ధికి గొప్ప మెట్టు" అని చెబుతూ చేస్తున్న ఈ ప్రయత్నంలో చైనా సంస్కృతి, ఆచార సంప్రదాయాలు తుడిచిపెట్టుకు పోతున్నాయి. అతి క్రూరమైన ఒత్తిడి ద్వారానే ఈ చర్యలు అమలు జరపబడుతున్నాయి. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం అధికారం హెచ్చడానికి వీలుగా చైనీస్ కమ్యూనిస్టు పాలకులు బానిస రాజ్యంగా తమ దేశాన్ని రూపొందిస్తున్నారు."

సమితి సభ్యులకు ట్రాన్స్‌వాల్ ఇండియన్ కాంగ్రెస్ విజ్ఞప్తి

జోహాన్స్‌బర్గ్, నవంబర్ 12-ట్రాన్స్‌వాల్ ఇండియన్ కాంగ్రెస్ మిత్రరాజ్య సమితి సభ్యులకు ఒక మెమొరాండం పంపింది. దక్షిణాఫ్రికాలో నివసిస్తున్న ఐదు లక్షల మంది భారతీయులు నిరంకుశత్వంలో మ్రగ్గి నానా బాధలు పడుతున్నారని వారు మెమొరాండంలో పేర్కొన్నారు. జాతి ప్రాంతాల చట్టం కింద తీసుకోబడుతున్న చర్యలు భారతీయులకు కలిగిస్తున్న కష్ట నష్టాల గురించి కూడా వారందులో పేర్కొన్నారు. దక్షిణాఫ్రికా ప్రభుత్వం హిట్లర్ మార్గం అనుసరించకుండా చెయ్యడానికి తమ పలుకుబడిని వినియోగించవలసిందని సభ్యులను కోరారు.

సైప్రస్ పట్ల బ్రిటన్ విధానం

ప్రధాని మాక్మిలన్ వివరణ

లండన్, నవంబర్ 12-సైప్రస్‌లో సర్వ...ాత్మకమైన రాజకీయ పునరభివృద్ధికి ఉద్దేశించిన విధానాన్ని బ్రిటిష్ ప్రభుత్వం వదులు... దౌర్జన్యాలకు గాని బెదిరింపులకు గాని వెనుదీయకుండా, అక్కడ శాంతి భద్రతల రక్షణకు, ప్రజాస్వామ్య [illegible] ... బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ నేడు కామన్స్ సభలో పేర్కొన్నాడు.

సైప్రస్‌లోను, వెలుపల కూడా [illegible] ... అంగీకారయోగ్యం కాగల విధానాన్ని బ్రిటన్ అన్వేషణను కొనసాగించగలదని, ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ కౌన్సిల్ చర్చలలో [illegible] ... సమావేశంలో పాల్గొనడానికి టర్కీష్ ప్రభుత్వం [illegible] ... గలదనే తాను విశ్వసిస్తున్నానని శ్రీ మాక్మిలన్ అన్నాడు.

అణ్వాస్త్ర ఆసక్తి నిర్మాణానికి రష్యా అప్పు

మరికొన్ని వివరాలు

[illegible], నవంబర్ 12- అణ్వాస్త్ర ఆసక్తి నిర్మాణానికి రష్యా యివ్వజూపిన 40 కోట్ల రూబుల్స్ ఆసక్తి నిర్మాణంలో మొదటిఘట్టం పూర్తి కావడానికి ఈజిప్టు అంచనా వేసిన వ్యయమొత్తానికి సరిపోయినని నేడిక్కడ తెలియవచ్చింది. ఈ ఘట్టం పూర్తి కావడానికి నాలుగు సంవత్సరాలు పట్టుతుంది.

సోవియెట్ యూనియన్ ఇచ్చే రూబులకు వడ్డీ ఏటికి 2½ రూబుల్స్.

మొదటి ఘట్టం నిర్మాణం పూర్తి అయి, మరి 20 లక్షల ఫెడ్డాన్లు సారవంతమై, ఈజిప్టు జాతీయాదాయం నాటికి 35 వంతులు పెరిగిన నాటినుంచి ఈజిప్టు బాకీ చెల్లించడం ప్రారంభించాలి. 12 సంవత్సరాలలో బాకీ తీర్చ వలసివుంటుంది.

ఆర్జెంటీనాలో విప్లవ వైఫల్యం

బ్యూనస్‌ఎయిర్స్, నవంబర్ 12- అర్జెంటీనా ప్రెసిడెంట్ శ్రీ అర్టురో ఫ్రాండిజ్ నేటి రాత్రి తన భవనంలో విప్లవాన్ని విఫలం చేశాడు. సైనిక దళాల సహాయం తీసుకొని ఆయన విప్లవం కొనసాగకుండా చేసినాడట. వైస్ ప్రెసిడెంట్ శ్రీ అలెజాండ్రో గోమెజ్ నాయకత్వాన తిరుగుబాటుకు కుట్ర జరిగినదట.

అస్సాం సరిహద్దు కాల్పుల ఆపివేత

తూర్పు పాకిస్తాన్‌తో ఒడంబడిక

షిల్లాంగ్, నవంబర్ 13-ఖాసీ, జయంతియా కొండజిల్లా సరిహద్దులోని బాగాలి ప్రాంతంలో కాల్పుల ఆపివేతకు షిల్లాంగ్ (అస్సాం), సిల్హట్ (తూర్పు పాకిస్తాన్) కలెక్టర్ల మధ్య ఒడంబడిక కుదిరినట్టు నేడు అధికారికంగా ప్రకటించబడింది.

బాగాలి ప్రాంతంలోని ఒక స్థలం వారికి చెందాలనే విషయమై షిల్లాంగ్, సిల్హట్ సబ్ డివిజన్ ఆఫీసర్లు దర్యాప్తు చేయడానికి ఇద్దరు కలెక్టర్లు అంగీకరించారని అస్సాం ప్రభుత్వం నేడు సాయంకాలం ప్రకటన చేసింది.

కాల్పుల ఆపివేత నేడు ఉదయం 6-0 గంటల నుంచి అమలులోకి వచ్చింది.

పాకిస్తాన్ సైనికులు బాగాలి ప్రాంతంలో ఈ నెల 10 వ తేదీన కాల్పులు జరిపారు. ఈ కాల్పులు అకారణంగాను, సరిహద్దు సమస్యలపై ఇటీవలే జరిగిన నెహ్రూ-నూన్ ఒడంబడికకు ప్రతికూలంగాను జరిగాయని అస్సాం ప్రభుత్వం విమర్శించి తూర్పు పాకిస్తాన్‌కు తీవ్ర నిరసన తెల్పింది.

ఇండియా పౌరులు పాకిస్తానీ భూముల వ్యవసాయం ప్రారంభించారనే ఆరోపణతో పాకిస్తాన్ సైనికులు కాల్పులు ప్రారంభించారని, లోగడ కూడా పాకిస్తానీలు ఇలాటి ఆరోపణలే చేశారని, కాని, తర్వాత దర్యాప్తు చేయగా ఇండియా పౌరులు తమ పొలాలనే సాగు చేస్తున్నట్టు బుజువైందని నేడు అస్సాం ప్రభుత్వ ప్రతినిధి తెలిపాడు.

"గడచిన మే నెలలో వీరేంద్రనగర్ సరిహద్దు ఔట్‌పోస్ట్‌లోని పాకిస్తాన్ పోలీసులు పశ్చిమ బెంగాల్ ప్రాంతానికి చెందిన భూమిని మేఘ్‌సింగ్ బసన్ అనే ఇండియా పౌరుడు సాగు చేస్తుండగా, జోక్యం చేసుకున్నారు. తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం ఈ విషయమై నిరసన కూడా తెలిపింది. కాని తర్వాత బాధ్యతగల అధికారులు దర్యాప్తు చేయగా, పాకిస్తానీ అధికారులు చేసిన వాదం, వారి ఆరోపణలు నిరాధారమైనవని బుజువయింది. ఈ దర్యాప్తు ఫలితం తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి తెలుపబడింది. తర్వాత చిక్కులేమీ కలుగలేదు.

టూకేర్‌గ్రాం ఆక్రమణపై చర్చ

అస్సాం సరిహద్దులో ఇండియా గ్రామమైన టూకేర్‌గ్రాంను పాకిస్తానీలు చాలకాలం నుంచి ఆక్రమించుకొని వుండడం గురించి కాచార్ జిల్లా ప్రతినిధులతో అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిమలా ప్రసాద్ చాలిహా నేడు చర్చలు జరిపాడు. మరి 30 ఇండియా గ్రామాలు తమవేనని పాకిస్తాన్ చేస్తున్న వాదం గురించి కూడా చర్చలు జరిగాయి.

పథారియా రిజర్వు ఫారెస్టుకు సంబంధించిన వివాద పరిష్కారం కోసం నేడు ఇండియా-పాకిస్తాన్ ఫారెస్టు కన్సర్వేటర్లు సమావేశమౌతున్నారు.

ఫైలేరియా వ్యాధి నివారణ గురించి [illegible] ... జరుపుతున్న భారతీయ నిపుణుల సంఘం సెంట్రల్ అమెరికా, యూరప్, సింహళాలలో పర్యటించి విమానంలో కొలంబో నుంచి బయలుదేరి [illegible] వారంనాడు మద్రాసు చేరింది.

ఆసుపత్రిలో ముంద్రా నిర్బంధం

లక్నో స్పెషల్ మేజిస్ట్రేటు ఉత్తరువు

లక్నో, నవంబర్ 13 -లక్నో ఆడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు నాన్ బెయిలబుల్ వారంట్‌ను ఈ నెలారంభంలో జారీచేసిన ఫలితంగా కలకత్తా నుంచి ఇక్కడికి తీసుకొని రాబడిన హరిదాస్ ముంద్రాను నేడు స్పెషల్ మేజిస్ట్రేటు మామూలు హాజరు పరచగా, నవంబరు 15 వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు బలరాంపూర్ ఆసుపత్రి లోని ప్రయివేట్ వార్డులో పోలీసు కాపలా కింద ఉంచాలని ఆ మేజిస్ట్రేటు ఉత్తరువు చేశారు.

కలకత్తా నుంచి అమృత్‌సర్ మెయిల్‌లో హరిదాస్ ముంద్రాను పోలీసులు ఇక్కడికి తీసుకొని వచ్చారు. అయితే, లక్నో అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు మహారాజ్‌సింగ్ నేడు సెలవులో వున్నందున ముంద్రాను ఆయన కోర్టులో నేడు హాజరుపరచడానికి వీలు లేకపోయింది. కాగా, నేడు స్పెషల్ మేజిస్ట్రేట్ కోర్టులో ముంద్రాను హాజరుపరచారు. నవంబరు 15 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ముంద్రాను అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు కోర్టులో హాజరు పరుస్తారు. అంతటిదాకా, ఆసుపత్రిలో వుంచడానికి స్పెషల్ మేజిస్ట్రేటు ఉత్తరువు చేశారు.

అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు మహారాజ్‌సింగ్ నేడు, రేపు కూడా సెలవులో వున్నందున నేడు ముంద్రాను స్పెషల్ మేజిస్ట్రేటు కోర్టులో హాజరు పరచగా, స్టేట్ కౌన్సిల్ రామశ్రీ మిశ్రా వాదిస్తూ "ముంద్రాపై దాఖలు చేయబడిన అభియోగాన్ని విశదీకరించి, ఈ కేసును విచారిస్తున్న అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు నవంబరు 15 వ తేదీన సెలవు నుంచి తిరిగి వచ్చే వరకు కస్టడీలో వుంచాలని స్పెషల్ మేజిస్ట్రేట్‌ను కోరాడు.

ముద్దాయి ముంద్రా తరపు న్యాయవాది శ్రీ జి. జి. చటర్జీ వాదిస్తూ, ముంద్రాకు సుస్తీగా వున్నందున, లోగడ కోర్టుకు హాజరు కాలేకపోయాడని, కోర్టుకు రాకుండా వుండాలన్న తలంపుతో ఆయన ముఖంతప్పించలేదని అన్నాడు. ఈ కారణంగా ముద్దాయికి నవంబరు 15 వ తేదీ వరకు తగిన షరతులపై బెయిల్‌ను ఇవ్వవలసిందిగా స్పెషల్ మేజిస్ట్రేట్‌ను ముద్దాయి తరపు న్యాయవాది కోరాడు. అందుపై స్పెషల్ మేజిస్ట్రేటు ఉత్తరువును జారీచేస్తూ నవంబర్ 8 వ తేదీన జారీచేయబడిన నాన్‌బెయిలబుల్ వారంట్‌మీద ముంద్రా అరెస్టు జరిగిందని, కలకత్తా ప్రెసిడెన్సీ డాక్టర్ నవంబరు 12 వ ఆయన ఇచ్చిన సర్టిఫికెట్‌లో ముంద్రాకు కొంచెం స్వస్థత కలిగిందని, అయినా ఇంకా చికిత్స పొందుతున్నాడని పేర్కొన్నాడని, కాగా ముంద్రా ఇక్కడికి అతి జాగ్రత్తగా తీసికొని రాబడినాడని, ఈ పరిస్థితులలో కోర్టులోని జైలుకు పంపడం న్యాయం కాదని తను భావిస్తున్నానని పేర్కొన్నాడు. అయితే, ఈ కేసులో ముద్దాయికి బెయిల్ ఇచ్చే అధికారం తనకు లేనందున బలరాంపూర్ ఆసుపత్రిలోని ప్రయివేట్ వార్డులో పోలీసు పహరా కింద నవంబరు 15 వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు ముద్దాయిని వుంచాలని, ఆలోగా తనపై గల కేసును విచారిస్తున్న లక్నో అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు వద్ద నుంచి ముద్దాయి బెయిల్ ఉత్తరువు తెచ్చుకోవచ్చునని, అది సాధ్యంకానిచో ముద్దాయిని ఆ తర్వాత లక్నో జిల్లా జైలు అనుమతికి పంపించాలని కూడా స్పెషల్ మేజిస్ట్రేటు ఈ ఉత్తరువులో ఉదాహరించారు.

బలరాంపూర్ ఆసుపత్రిలో ముద్దాయికి కాపలా వుండడానికి తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయవలసిందిగా లక్నో సీనియర్ పోలీసు సూపరింటెండెంట్‌కు కూడా స్పెషల్ మేజిస్ట్రేటు ఉత్తరువు చేశాడు. నేడు స్పెషల్ మేజిస్ట్రేటు కోర్టులో వాద ప్రతివాదాలు జరుగుతున్నంతసేపు ముద్దాయి హరిదాస్ ముంద్రా మెదలకుండా కూర్చొని వున్నాడు. ఆయన వెంట కలకత్తా నుంచి ఇక్కడికి వచ్చిన ఆయన డాక్టర్, ఇద్దరు సేవకులు కూడా కోర్టులోనే వున్నారు.

ముంద్రా తరపున వాదించనున్న అడ్వకేట్ శ్రీ పి. ఆర్. దాస్ కూడా అమృత్‌సర్ మెయిల్ లోనే కలకత్తా నుంచి ఇక్కడికి వచ్చారు. నవంబరు 15 వ తేదీన అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు కోర్టులో ఆయన వాదిస్తారు.

నేడు అమృత్‌సర్ మెయిల్ లక్నో చేరినప్పుడు స్టేషన్‌లోను, ముంద్రా స్పెషల్ మేజిస్ట్రేటు కోర్టులో హాజరు పరచబడినపుడు అక్కడ కూడా ముంద్రాను చూడ్డానికి జనం చేరారు.

ముంద్రాపై మరొక అరెస్టు వారంట్

కాన్పూర్, నవంబర్13-బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ మాజీ చెయిర్మన్ హరిదాస్ ముంద్రాను అరెస్టు చేయడానికి నాన్-బెయిలబుల్ వారంట్‌ను జుడిషియల్ మేజిస్ట్రేటు శ్రీ ఆర్. సి. నిగమ్ నేడు జారీచేశాడు. హరిదాస్ ముంద్రాకు పూచీకత్తుకింద చెల్లించబడిన రెండు ధరావతులను ఎందుకు వశపరచుకొనరాదో సంజాయిషీ ఇవ్వవలసిందిగా కూడా జుడిషియల్ మేజిస్ట్రేటు ఉత్తరువు చేశారు.

బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్‌కు చెందిన ఎల్జిన్ మిల్స్ డబ్బు దాదాపు మూడు లక్షలను మోసంచేసి, ఫోర్జరీ చేసి, కుట్రచేసి అపహరించినారని హరిదాస్ ముంద్రా, ఆర్. సి. మిత్ర, బలదేవ్‌దాస్ డాగాలపై మేజిస్ట్రేట్ కోర్టులో ప్రభుత్వం ఒక కేసు పెట్టింది. ఆ కేసు నేడు మేజిస్ట్రేటు కోర్టులో విచారణకు రాగా ముంద్రా కోర్టుకు హాజరు కావలసిన అవసరం లేకుండా ఉత్తరువులు జారీచేయవలసిందని ముంద్రా తరపు న్యాయవాది కోరాడు.

లక్నో అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు కోర్టులో హాజరుపరచడానికి ముంద్రాను పోలీసులు తీసుకొని వెళ్తున్నారని, ఒకవేళ ఆయన ఈ కోర్టుకు హాజరు కాలేకపోయినాడని కూడా ఆ న్యాయవాది వాదించాడు.

ముంద్రా తరపు న్యాయవాది దరఖాస్తును మేజిస్ట్రేటు తోసిపుచ్చుతూ, ముంద్రాను అరెస్టు చేయడానికి నాన్ బెయిలబుల్ వారంట్‌ను జారీచేశారు.

గమనింపు

పారిశ్రామిక వేత్తలు! మిల్లర్లు! బాయిలర్ యజమానులు!

ప్రతిరోజు మీ బాయిలరు ఉపయోగించుచున్న ఫీడ్ వాటర్‌లో సూపర్ బాయిలర్ కాంపోజిషన్ "కోటెక్స్" వాడి [illegible] ఇంధనపు ఖర్చులు తగ్గుతాయి. మీ బాయిలర్లు ఎక్కువకాలం ఆయుర్దాయం కలిగివుంటాయి

తయారుదారులు - కోటెక్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్
పొన్నూరు, ఆర్ ఎస్. సింగుపాలెం.
'Grams "COATEX" 'Phone: 2331

శీఘ్రంగాను, సమర్థంగాను, భద్రంగాను సరుకుల రవాణాకు
శ్రీ గణపతి ట్రాన్స్‌పోర్ట్సు
మీద ఆధారపడండి
హెడ్డాఫీసు: 28/30, ఆదియప్పనాయక్ వీధి, మద్రాసు-1
Phone: 55915 Grams "Gantrans"
బ్రాంచీలు: ట్రిచీ, మధురై, కోవై, ఈరోడ్డు, కోయంబత్తూరు, పాలఘాట్, [illegible], విజయవాడ, [illegible], కొచ్చిన్, ఆల్వాయి, [illegible].

స్థాపితము 1906 హెడ్డాఫీసు ఉడిపి, ద. కెనరా
THE CANARA BANKING CORPORATION LIMITED.
కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
మీ సొమ్ముకు భద్రత మరియు హామీతో పాటు
మంచి వరుంబడి వచ్చుటకు
మమ్ములను సంప్రదించండి.
దేశమంతటా అల్లుకొనియున్న 53 బ్రాంచీలతోను, ఏజన్సీ ఏర్పాట్లతోను అన్ని రకముల బ్యాంకింగ్ వ్యాపారములు చేయబడును.
ఇది ఒక షెడ్యూల్డు బ్యాంకు. బ్యాంకింగ్‌లో 52 సంవత్సరములకు పైబడిన అనుభవము కలిగిన సంస్థ

కండరముల అన్ని నొప్పులకు వాడండి
హక్స్‌లీవారి వింటోజెనో
నడుము నొప్పి, కీళ్లపోటు, తుంటి నొప్పి, వాతం, నాడీ జబ్బులు, గుండె జబ్బులు వగైరాలకు రామబాణము



కెమిస్టు అందరివద్ద దొరకును.
దక్షిణ ఇండియాకు డిస్ట్రిబ్యూటర్లు
దాదా అండ్ కో.,
లైనియప్పనాయక్ వీధి, మద్రాసు.
సిడిల్ స్క్వయర్ అండ్ కో.,
(ఇండియా) ప్రైవేట్ లి.,
నం. 20, అంగప్పనాయక్ వీధి, మద్రాసు.
హక్స్లీ & కో (ఇండియా) బొంబాయి-1.

కావలెను

గుంటూరుజిల్లా, ఫిరంగిపురంలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సన్‌డే స్టాండర్డు, స్క్రీన్, దినమణి, దినమణి కదిర్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రికలు అమ్మడానికి ఒక ఏజంటు కావలెను

కడపజిల్లా, బద్వేల్‌లో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సన్‌డే స్టాండర్డు, స్క్రీన్ దినమణి, దినమణి కదిర్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రిక లు అమ్మేందుకు ఒక ఏజంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు, ఆంధ్రప్రభ, మద్రాసు.

ఉబ్బసం-జలుబు రొమ్ముపడిశం వార్త వేలాదికి సంతోషదాయకం

[illegible] మెండాకో (Mendaco) [illegible] మెండాకో (Mendaco) [illegible]

ఆంధ్రప్రభ 19-11-58
సచిత్ర వార పత్రిక

ఇందులో

"ఈ దినం [illegible] ఈ వర్షంలో [illegible] కాంతమ్మ. చివరికి బావ వచ్చిందే కథ అన్నా తిరుగుతుంది.

— పరివేష్టిత

మరో నాలుగు రసవత్తరమైన కథానికలు:
వెలుపు మలుపులు; శుభోదయం; అపమార్గాలు; హంతకుని హత్య
చిట్టిగాడి చదువు నాటిక
రత్నాన్వేషణం — విచిత్ర ప్రపంచం
పరువు ప్రతిష్ఠ — సీరియల్
ప్రమదావనం:
అంచుల్లో జాకెట్లు
బాలప్రభ:
యుక్తికి యుక్తి — గేయం: ఆయిపోయింది; పెండ్లి కథలు
రాజఖడ్గం — బొమ్మల కథ
విజయపథం : సీరియల్
చిత్రప్రభ
బి ఆర్ చోప్రా కొత్త చిత్రం: ఆహానువారిని ఆకర్షించిన
మన నృత్యాలు — వ్యాసాలు
మామూలు శీర్షికలన్నీ

64 పేజీలు వెల: 25 నయాపైసలు

పొడుగాటి నిగనిగలాడు వెంట్రుకలకు
రామతీర్థ బ్రాహ్మీ ఆయిల్
స్పెషల్ నం. 1 రిజిష్టర్డు (ఆయుర్వేదౌషధము) వాడండి.
వెంట్రుకలకు, మెదడుకు అమూల్యమైన టానిక్కు.

వెంట్రుకలు రాలడం ఆపి కొత్తగా ఆరోగ్యవంతమైన వెంట్రుకలను పెంచి సహజమైన నలుపు రంగుకు మార్చును.



బట్టతలను పోగొట్టును. జ్ఞాపకశక్తిని పెంపొందించును. హాయిగా నిద్రపట్టించును. అన్నిరుతువులలోను ప్రతివారికి ప్రయోజనకరమైనది.

రు. 4/- పెద్దసీసా; రు. 2/- చిన్న సీసా. పోస్టేజి లదనం. వి.పి.పి.గా పంపబడదు.
ఆరోగ్యంగాను, దృఢంగాను వుండడానికి అవశ్యకమైన మా ఆసన చార్టు (పటము)కు వ్రాయండి. ఇందులో యోగాసనములు చూపబడినవి పోస్టేజి కలుపుకొని రు. 2.50 మణిఆర్డరుద్వారా చెల్లించిన వారికి పంపబడును. ఈ ఆసనములను ఇంటివద్ద సులభంగా చేసుకొనవచ్చును.

శ్రీ రామతీర్థ యోగాశ్రమం
దాదర్ (సెంట్రల్ రైల్వే), బొంబాయి-14.
Phone: 62599. Grams: 'PRANAYAM' Dadar, Bombay.

జీతాల కమిటీ సిఫారసుల అమలుకు అదనపు పన్నులు

—ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి సూచన

హైదరాబాద్, నవంబర్ 15

ద్వితీయ ప్రణాళిక మూడవ సంవత్సరం పథకాలను అదనపు పన్నులను విధించవలసిన అవసరంలేకుండా విజయవంతంగా అమలు పరచగలమన్న విశ్వాసాన్ని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిక్కడ వ్యక్తపరచారు.

ప్రభుత్వోద్యోగుల జీతాల విచారణ కమిటీ సిఫారసులను అమలుపరచవలసి వచ్చినప్పుడు అవసరం కాగల అదనపు నిధులను సమకూర్చుకొనడానికి కొన్ని కొత్త పన్నులకు ప్రజలు సంసిద్ధం కావలసి వుండగలదని ఆయన అన్నారు.

ఆ కమిటీ సిఫారసులను అమలుపరచే నిమిత్తం కాగల అదనపు ఖర్చు విషయమై అంచనాలు ఇంకా స్పష్టంగా తెలియలేదని, కావున అదనపు పన్నుల ద్వారా సమకూర్చుకోవలసిన ఆదాయాన్ని గురించి వివరంగా తెలియజేయగల స్థితిలో లేనని, ఈ అదనపు పన్నులు వ్యవసాయ రంగంలోనో, అమ్మకం పన్నుల రంగంలోనో వుండగలవని, అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోడానికి రాష్ట్రానికి గల మార్గాలు ఆ రెండు మాత్రమేనని ఆయన వివరించారు.

ప్రణాళిక పథకాలను విజయవంతంగా అమలు పరచడానికి తీసుకొనవలసిన చర్యల గురించి వివిధ శాఖల అధిపతులతో చర్చలు జరపనున్నానని, ఈ చర్చలు జరిపిన తర్వాత ప్రణాళిక పథకాలను శీఘ్రగతిని కొనసాగించడం విషయమై రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులతో సమాలోచనలు జరపగలనని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వం ద్వితీయ ప్రణాళిక పెట్టుబడి మొత్తం 175 కోట్లు అని, అందులో నూటికి 52 వంతుల వరకు 1958—59 వ సంవత్సరం ఆఖరునాటికి వినియోగించబడుతుందని, ప్రణాళిక పథకాలను పూర్తిగా అమలుపరచడానికి ఇంకా మిగిలివున్న రెండు సంవత్సరాలలో నూటికి 48 వంతుల సొమ్మును ఖర్చు చేయవలసి వుంటుందని, ఏ పథకాలపైనైనా తక్కువగా సొమ్ము వినియోగించబడినప్పుడు ఆ మొత్తాలు అధికాహారోత్పత్తి పథకాలకు వినియోగింపబడగలవని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు స్పష్టీకరించారు.

రేడియో

(నవంబర్ 16, ఆదివారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం; 6-30 శుభోదయం; 6-35 ప్రసార తరంగిణి; 6-40 భక్తిరంజని – అన్నమాచార్య కీర్తనలు: ఎస్. వి. రమణమూర్తి; 7-0 (తె. వా); 7-15 (న్యూ. ఢి); 7-45 సంగీతశిక్షణ (హైదరాబాద్ నుండి రిలే); 8-0 (ఆం. హిం. వా); 8-30 అమరవాణి: సంస్కృత కార్యక్రమం–ప్రవచనం(సంస్కృతము); 'హనుమత్సందేశం' (రామాయణ సుందరకాండంనుండి) కావ్యపఠనం; మధ్యాహ్నం: 1-0 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం (మద్రాసు నుండి రిలే); 1-30 (ఢి); 1-40 (హిం. తె. వా); 2-0 బాలవినోదం (హైదరాబాద్ నుండి రిలే); 3-0 వాగ్గంచమి: రేడియో సంక్షిప్త చిత్రం (మద్రాసు నుండి రిలే); 4-0 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం–ఆకాశదీపం: సంగీతరూపకం; ప్రకటనలు, ధరలు, వాతావరణము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం–కార్తీకదీపం: సంగీత రూపకం; 7-30 వార్తా చిత్రాల సమీక్ష: తుర్లపాటి వెంకటకుటుంబరావు; 7-40 లలిత సంగీతం: ప్రఖ్య ఆంజనేయశాస్త్రి, 8-0 కె. రాజమణి: గాత్రం; 8-30 (న్యూ. ఢి); 9-0 (ఆం. వా); 9-15 లలిత సంగీతం: ప్రఖ్య ఆంజనేయశాస్త్రి; 9-30 రసమయి – సార్వత్రిక కార్యక్రమం; (హైదరాబాద్ నుండి రిలే); 9-45 జాతీయ: వినయ విద్వాంసుడు; 10-0 కె. రాజమణి: గాత్రం; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 7-30 ఆర్. పిచ్చుమణి: వీణ, తంజావూర్ ఆర్. నారాయణస్వామిపిళ్ళై: మృదంగం; మధ్యాహ్నం: 1-0 ఆటవిడుపు–పిలుపుపాట; ఉత్తరాలనంచి; మహిళలనిమార్చిన ప్రతిజ్ఞ: నాటిక; పాటనేర్చుకో; తాతయ్య కథ, వినోదాలు; 1-40 (హిం. వా); 1-50 (ఢి); 2-10 ఆకాశవాణి రికార్డులు; 2-30 భక్తిగీతాలు: కె. బి. వెల్లప్ప; 3-0 వాగ్గంచమి – రాజరాజేశ్వరి ఫిల్మ్స్ వారి తెలుగు టాకీ: రేడియో సంక్షిప్త చిత్రం; 4-0 వాతావరణ సూచన; సాయంత్రం: 5-30 శివశంకర్ కనకసభాపతి: గాత్రం; 8-30 నాగ్‌పూర్ అలమేలూ మహాలింగం: వయొలిన్; 9-15 ఆకాశవాణి రికార్డులు; 9-30 (ఢి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 వాద్యసంగీతం: వినయ విద్వాంసులు; 8-0 (ఆం. వా); 8-30 అమరవాణి – సంస్కృత కార్యక్రమం (విజయవాడ నుండి రిలే); మధ్యాహ్నం: 1-0 ఆకాశవాణి వాద్యగోష్ఠి; 1-30 (ఆం. వా); 1-40 (ఢి); 1-50 (తె వా); 2-0 వేణువు: వినయ విద్వాంసుడు; 3-0 తంజావూర్ పి. ఆర్. మణి: క్లారినెట్, ఆర్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్, పి. ఎస్. రామస్వామి: మృదంగం; సాయంత్రం: 5-30 (ఢి); 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-15 (ఢి); 7-0 (తె. వా); 7-15 (ఢి); 7-30 (న్యూ. ఢి); 7-45 ఎ. ఆర్. అలమేలు: గాత్రం; 9-0 (ఆం. వా.); 9-15 (న్యూ. ఢి, ఆం); 9-30 రసమయి (హైదరాబాద్ నుండి రిలే); 9-45 టి. కె. రామస్వామి: గాత్రం; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ): 405.4 మీ. ఉ॥ 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమవివరణ; 6-40 భక్తిరంజని; 7-15 వై. సత్యనారాయణ: సితార్; 7-45 కర్నాటక సంగీత పాఠం (బాలయిర్లకు); 8-15 (హిం. వా); 8-45 పిల్లలకు కొత్తపాటలు (హిం); 9-0 పిల్లల కార్యక్రమం; (హిం); మధ్యాహ్నం: 12-30 (న్యూ. ఢి); 2-0 (ఢి); 2-10 (ఉ. వా); 4-0 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 'నగరవాణి'; 7-15 (ఢి); 8-30 అంతోనీ మాత్యూస్: వయొలిన్, శంకర్: సితార్; 8-50 (న్యూ. ఢి); 9-15 (ఉ. వా); 9-45 (న్యూ. ఢి); 10-0 వై. సత్యనారాయణ: సితార్; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ. ఉ॥ 7-0 (తె. వా); 8-0 (ఆం. వా); 8-30 సంస్కృత కార్యక్రమం (విజయవాడ నుండి రిలే); 9-0 (న్యూ. ఢి); మధ్యాహ్నం: 1-0 ఆకాశవాణి వాద్యబృందం (విజయవాడనుండిరిలే); 1-30 (న్యూ. ఢి); 1-50 (తె. వా); 2-0 బాలవినోదం – [illegible] కార్యక్రమం; 3-0 [illegible] రేడియోసంక్షిప్త చిత్రం (విజయవాడనుండి రిలే); 4-0 వాతావరణ సూచన; సాయంత్రం: 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 విజయవాడ వలె; 7-30 (ఢి); 8-0 (న్యూ. ఢి); 9-0 (ఆం. వా); 9-15 (న్యూ. ఢి), 9-30 రసమయి – సార్వత్రిక కార్యక్రమం: [illegible] డి. వెంకటా రావు, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

"కవి సామ్రాట్" శ్రీ నోరి నరసింహశాస్త్రిగారు రచించిన చరిత్రాత్మక నవల "మల్లారెడ్డి" కి హైదరాబాద్‌లోని ఆంధ్ర సారస్వత పరిషత్తు కార్యాలయంలో నవంబర్ 5 వ తేదీన ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ఆవిష్కరణోత్సవం జరిపారు

"చదువుతో పాటు విద్యార్థులు దేశభక్తి అలవరచుకొనాలి"

కుప్పం హైస్కూలు సభలో శ్రీ అనంతశయనం అయ్యంగార్ హితవు

కుప్పం, నవంబర్ 12— "విద్యార్థులు నిష్పక్షపాత బుద్ధి కలిగి, నీతి నియమాలను పాటిస్తూ, క్రమశిక్షణతో విద్య అభ్యసించి దేశాన్ని అభ్యుదయ నిరోధక శక్తుల బారిన పడకుండా కాపాడుతూ, దేశ పురోభివృద్ధి సాధనకు దీక్ష వహించాలి." అని లోకసభ స్పీకర్ శ్రీ యం. అనంతశయనం అయ్యంగార్ కుప్పం బోర్డు ఉన్నత పాఠశాలలో స్థానిక శాసన సభ్యులు శ్రీ డి. రామబ్రహ్మంగారి అధ్యక్షతను జరిగిన విద్యార్థుల సభలో సలహా యిచ్చారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ పతాకోత్సవం చేశారు. పాఠశాల ఎన్. సి. సి. దళం కార్యక్రమాలను చూచి, దళం సైనిక వందనం స్వీకరించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎన్. గోపాలరత్నంగారు నాయకులకు పుష్పమాలలు వేశారు.

అధ్యక్షోపన్యాసంలో శాసన సభ్యులు శ్రీ డి. రామబ్రహ్మంగారు క్రమశిక్షణతో కుప్పం విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండడం సంతోషదాయకమన్నారు. ఈ తాలూకా సమీపంలో కళాశాల లేకపోవడంచాలా ఇబ్బందిగావున్నదన్నారు.విద్యార్థులకు పరిశ్రమ కేంద్రం స్థాపించడం అవసరమన్నారు.

తరువాత శ్రీ అనంతశయనం అయ్యంగార్ తన ప్రసంగంలో, "విద్యార్థులు రాజకీయాలలో ప్రవేశించరాదు. వారి కర్తవ్యం విద్య నభ్యసించడం మాత్రమే. దేశభక్తి చిన్నతనం నుంచి అలవరచుకొనాలి. మీరు మీ దేశాన్ని, మీ నాయకులను గూర్చి గర్వించాలి. ఇకముందు రాజ్య పరిపాలనకు సంబంధించిన కార్యకలాపాలు మీ మీదే ఆధారపడవలసివుంది. ఈనాటి విద్యార్థులే రేపటి పౌరులు, ఇకముందు ఇండియా ప్రెసిడెంటు పదవి, ప్రధాని పదవి, స్పీకర్ పదవి అలంకరించవలసిన వారిలో మీలో నుండే రావాలి. కావున కమ్యూనిస్టుల తప్పుడు ప్రచారములకు లోబడక మీ కర్తవ్యాన్ని పాలించి, గాంధీ సిద్ధాంతాలను అలవరచుకొనండి. నెహ్రూ ప్రభుత్వాన్ని బలపర్చాలి." అన్నారు.

తెలుగు పండితులు శ్రీ జి. సీతారామశర్మగారి వందనసమర్పణతో సభ ముగిసింది. సభకు ఎందరో అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు వచ్చారు.

(5 వ కాలం తరువాయి)

ఈ [illegible] జంగ్, శ్రీ పి. పి. [illegible] శ్రీ [illegible] పోరేవారా, శ్రీ [illegible] గార్లు [illegible] న్నారు.

[illegible] శ్రీ [illegible] అయ్యంగార్, శ్రీ అన్నారుల్లా [illegible] హాజ [illegible] నారు. [illegible] శ్రీ డి. డి. పంపుగారు [illegible]

సహకార విధానంతో సంక్షేమ రాజ్య స్థాపన

—సప్తాహ సభలలో ప్రబోధం

నంద్యాల, నవంబర్ 8—భారతదేశ శ్రేయోభివృద్ధికి సహకారోద్యమం చాలా అవసరమని నంద్యాలలో జరిగిన సహకార సప్తాహం ముగింపు సందర్భంలో ఏర్పాటు చేయబడిన బహిరంగసభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డిగారు వక్కాణించారు.

శ్రీ పి. రంగారెడ్డిగారు రాగానే ఆయనకు డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ యం. కె. రామారావు, బ్యాంక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ సాలమన్, శ్రీ పి. వి. శర్మ, శ్రీ సి. హెచ్. జోసఫ్, శ్రీ అద్దంకి నాయుడు, శ్రీ కె. దస్తగిరయ్య (గిరిధర్) గార్లు, తదితరులు ఘన స్వాగతమిచ్చారు. శ్రీ యుతులు మద్దూరు సుబ్బారెడ్డి (ఎం. ఎల్. సి.), శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య (ఎం.ఎల్.సి.), శ్రీ పి. వెంకటసుబ్బయ్య(ఎం.పి.), శ్రీ వై. మహానందిరెడ్డి, (కార్యదర్శి, జిల్లా కాంగ్రెసు సంఘం) తాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ గుండం వెంకటరెడ్డిగార్లు శ్రీ రంగారెడ్డిగారి వెంట వున్నారు.

అధ్యక్షులు శ్రీ రంగారెడ్డిగారికి స్వాగతపత్రం శ్రీ బి. రామారావుగారు సమర్పించారు. శ్రీ ఎం. కె. రామారావుగారు స్వాగతం చెప్పారు.

శ్రీ రంగారెడ్డిగారు సహకారోద్యమం వల్ల దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందడమేకాక అధిక ఆహారోత్పత్తి జరుగుతుందని, వ్యవసాయ కూలీలకు పేద ప్రజానీకానికి ఆర్థికంగా లాభం కలుగగలదని చెప్పారు. తరువాత గిద్దలూరులో జరిగిన అభివృద్ధిని గురించి మాట్లాడారు.

తరువాత శ్రీ పెండెకంటి వెంకటసుబ్బయ్యగారు (ఎం.పి.) ఇలా అన్నారు:

"సహకార సంఘాలు స్థాపించి ప్రజలను సహకరించవలిందని కోరవలసి రావడం శోచనీయం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో, మంచి లక్ష్యం కోసం, పేద ప్రజానీకం కొరకు ఈ సహకార సంఘాల ద్వారా కృషి చేయాలని [illegible]. శ్రీ నెహ్రూ సహకార సంఘాలను గురించి [illegible] చెప్పిన ప్రకారం సంఘాలలో అప్పుగా తీసుకునేందుకు దాదాపు ఎనిమిది మాసాలు పట్టేదని చెప్పారు. భారత ప్రజలకే ఈ సహకార సంఘాల పరిపాలన అర్థం కాకపోతే ఇతరులకు అర్థం కావడం మరింత కష్టం. ఈ సహకారోద్యోగస్థులు ప్రజలతో సహకరించకపోవడం చాల పొరపాటు. కాని, ఈ విషయమై ప్రభుత్వం కూడా తగు చర్య తీసుకోలేక పోతున్నది. ఉద్యోగులు దేశాభిమానంతో సర్వవిధాల ప్రజలతో సహకరించి, పరస్పర సహకారంతో మెలగాలి."

తరువాత శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, శ్రీ ఓ. రామిరెడ్డి, శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్యగార్లు తదితరులు ఉపన్యసించారు.

ప్రారంభంలో శ్రీ రంగారెడ్డిగారు ప్రదర్శనశాలను తిలకించారు. అందులో భారత సేవక సమాజ్ ఏర్పాటుచేసిన మహిళా కుట్లుపని కేంద్రాన్ని సందర్శించి అభినందించారు. కుమారి రంగనాయకమ్మ, కుమారి నివర్తి సీత, శ్రీమతి జోగమ్మ, శ్రీమతి [illegible], [illegible] లక్ష్మీదేవమ్మ, [illegible] ఇంకా అనేక మహిళలు ప్రదర్శనశాల ఏర్పాటుకు కృషి చేశారు.

ఈ సప్తాహం ఈ నెల 1 వ తేదీ [illegible] కలెక్టరు శ్రీ బి. ఎస్. ఓటియా ప్రారంభించారు. ప్రదర్శనాలను శ్రీమతి పెరిన్ ఓటియాగారు ప్రారంభించారు. ప్రతి రోజు పల్లెలనుండి వేలాది ప్రజలు పాల్గొన్నారు.(మ.వి.)

* * * *

"భారతదేశంలో అనాదినుంచి సహకార విధానాన్ని అవలంబిస్తున్నారు. ఆనాటి పెండ్లి సందర్భంలో చదివింపులు(బహుమతి) రూపంగా కొంతధనాన్ని సేకరించి రూరల్ బ్యాంకి లాగా ఉపయోగించారు" అని నంద్యాలలో జరిగిన సహకార సప్తాహంలో జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డిగారు (ఎం. ఎల్. సి.) తమ ప్రసంగంలో చెప్పారు.

బందరులో

[illegible], నవంబర్ 6—అఖిల భారత సహకార [illegible] సందర్భంలో [illegible] కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి [illegible] జరిగింది. [illegible] శ్రీ [illegible] గారు సభకు [illegible]. శ్రీమతి [illegible] కో-ఆపరేటివ్ ఉద్యమం సంబంధమైన వివిధ విషయాలను గూర్చి శ్రీయుతులు [illegible], విన్నకోట ఉదయభీమ రాజు, [illegible] నరసింహమూర్తి, డాక్టర్ [illegible], హనుమంతరావు, గురజాడ రఘువర్మగార్లు ప్రసంగించారు.

భారత స్వాతంత్ర్యానంతరం శ్రేయోరాజ్య సిద్ధాంతానుగుణంగా వివిధ రంగాలలో కో-ఆపరేటివ్ ఉద్యమమేవిధంగా వ్యాప్తికి వచ్చినదీ గ్రామీణ వృత్తులు, కుటీర పరిశ్రమల అభివృద్ధికి ఈ శాఖ ఏ విధముగా సాయపడుచున్నదీ తీరార్ధు కృష్ణాజిల్లా కో-ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ ఎం వజీరుద్దీన్‌గారు వివరించారు.

సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు స్థానిక శాసన సభ్యుడు శ్రీ కె. రమణయ్య నాయుడుగారు సభా ప్రారంభంలో అతిథులకు స్వాగతం చెప్పి చివర వందన సమర్పణ చేశారు. ఈ సందర్భాన తమ బ్యాంకు అభివృద్ధిని గూర్చి ప్రస్తావిస్తూ ఈ యేడు వసూలు కాని బాకీలనుకునే వాటిలో చాలభాగం వసూలుచేసిన డిపార్టుమెంటు సూపర్వైజర్ శ్రీ కృష్ణమూర్తిగారిని అభినందించారు.

* * *

మచిలీపట్నం కన్స్యూమర్స్ కో-ఆపరేటివ్ సొసైటీవారు మొన్న సహకారోత్సవం జరిపారు. సొసైటీ అధ్యక్షుడు శ్రీ విన్నకోట ఉదయ భీమరాజుగారు సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ కె. వి. రమణయ్యనాయుడు, శ్రీ యం. వజీరుద్దీన్‌గార్లు ఈ సందర్భమున కో-ఆపరేటివ్ ఉద్యమ వ్యాప్తిని గూర్చి ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ యం. కృష్ణమూర్తిగారు వందనార్పించారు. అనంతరం పాటకచేరీలు ఏర్పాటు చేయబడినవి.

కాళహస్తిలో

కాళహస్తి, నవంబర్ 8—అఖిలభారత సహకార వారోత్సవం కాళహస్తి టౌన్ కో-ఆపరేటివ్ బ్యాంకి ఆధ్వర్యాన 7 వ తేదీని శ్రీ ఎస్. యల్లప్పరెడ్డిగారి అధ్యక్షతను జరుపబడింది. శ్రీ టి. మునశాలనాయుడు (డిప్యూటీ రిజిస్ట్రార్, తిరుపతి) గారు సభకు ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్ర కో-ఆపరేటివ్ యూనియన్ ప్రచురించిన ప్రణాళికలేవో, అమాయక ప్రజలు ఏవిధంగా పెద్దలచే మోసపడుచున్నారో ఆయన తెలియజేశారు. ద్వితీయ ప్రణాళికలో సహకారోద్యమానికి ఎక్కువ ప్రాధాన్య మివ్వబడిందని, వర్తకులకు, రైతులకు చిన్న ఉద్యోగులకు అందరికీ అన్ని విధాల సహకార సంస్థలు నెలకొల్పబడి వున్నవన్నారు. అందరు ఆయా సంస్థలలో సభ్యులుగా చేరి, సహకార ఉద్యమం అభివృద్ధికి సహకరించవలసిందిగా అర్థించారు.

శ్రీ ఎస్. ఎల్లప్పరెడ్డిగారు ధన్యవాదార్పిస్తూ, సహకార ఉద్యమం ప్రజలలో ఇక్కాగా ప్రచార మగుటకు యీ వారోత్సవము తోడ్పాటు చేశారన్నారు.

తేనీటివిందు అనంతరం సభ ముగిసింది.

స్థానిక కో ఆపరేట్సు మిల్సు సప్లయి సొసైటీ, ఆంధ్ర స్టీటు, హాండ్‌లూమ్ వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటీవారు యీ ఉత్సవములలో పాల్గొని జయప్రదంగా జరిపించారు.

హుజూరాబాద్‌లో

హుజూరాబాద్, నవంబర్ 8 – అఖిలభారత సహకార వారోత్సవ సందర్భంలో స్థానిక హైస్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు కలిసి ఊరేగింపు జరిపారు. హైస్కూలు గ్రౌండ్సులో తహసీల్దారు సహకార పతాకావిష్కరణ చేశారు. తరువాత ఆయన తాలూకాలోని వివిధసంఘాలపరిస్థితులనుగురించి, గ్రీన్ బ్యాంకులలో జరుగుతున్న తప్పుడు నడకలను గురించి స్థానిక ప్రజలు పట్టుదలతో అరికట్టి మంచి పద్ధతులతో నడిపించుటకు తోడ్పడవలసిందిగా తెలిపారు. తేనీటివిందు చేయబడినది.

శ్రీ కె. గోపాలరెడ్డిగారి అధ్యక్షతను హైస్కూలు ఆవరణలో పెద్ద బహిరంగసభ జరిగింది. శ్రీ కె. జనార్దనాచారిగారి సహకార గేయంతో సభా కార్యక్రమం ప్రారంభింపబడింది. శ్రీ జి. ధర్మారెడ్డి కార్యదర్శి టాకాగారు అఖిలభారత నాయకుల సహకార సందేశములు వినిపించారు. శ్రీ ఇ. ఎస్. రాజారావు, మరికొందరు ప్రసంగించారు. శ్రీ బి. సీతారాం నాయుడుగారు, శ్రీ కె. గోపాలరెడ్డిగారు మాట్లాడారు. [illegible]

గుంటూరులో

గుంటూరు, నవంబరు 9 — అఖిల భారత సహకార వారోత్సవ సందర్భంలో గుంటూరులో [illegible] "ఉత్పత్తి [illegible]" [illegible] శ్రీ [illegible] అధ్యక్షతను జరుపబడింది. అధ్యక్షులు [illegible] ముఖ్యంగా [illegible] జరిపించారు.

కో-ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్ శ్రీ [illegible] సహకార పద్ధతులపై నడపవలసిన ఆవశ్యకతను గురించి చెప్పారు.

నిజాం ధర్మసంస్థ నిర్వహణ

హైదరాబాద్ సివిల్ కోర్టులో పిటిషన్ తోసివేత

హైదరాబాద్, నవంబర్ 13— నిజాం ధర్మసంస్థ నిర్వహణలో అవకతవకలు కలవని ఆరోపిస్తూ, మత, ధర్మ సంస్థల నిర్వహణ చట్టం (1920) లోని 3, 4 సెక్షన్ల కింద శ్రీ సుబ్రహ్మణ్యం అయ్యర్‌గారు, మరొకరు దాఖలు చేసిన పిటిషన్‌ను తోసివేస్తూ, నేడు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు అడిషనల్ చీఫ్ జడ్జి శ్రీ సయ్యద్ ఉస్మాన్ జఫర్ తీర్పు చెప్పారు.

(మిగతా 2 వ కాలంలో)

శ్రీ చింతపల్లి జగన్నాథరావుగారు మానవ జీవితానికి అవసరమైన వస్తువులన్నీ సహకార పద్ధతులపై తయారుచేయబడినప్పుడే దేశం అభ్యుదయం చెందగలదని వక్కాణించారు. శ్రీ వందిపాటి వీరావారిగారు రష్యా, అమెరికాలలోని వుత్పత్తి విధానాలు రెండునూ వాంఛనీయం కాదని, మహాత్ముడు సూచించిన పద్ధతులపై వ్యక్తి స్వామ్యంతో నడుపబడు సహకార విధానమే పుత్తమోత్తమమైనదని వుద్ఘాటించారు.

శ్రీ నవరం నాగేశ్వరరావుగారు భారతదేశం స్వాతంత్ర్యం బడసినప్పటినుండి మహాత్ముని ఆశయాలపై అభ్యుదయం సాధిస్తున్నదన్నారు. కర్మాగారం అధ్యక్షులు శ్రీ అంగలకుదిటి వీరజనవాచార్యులుగారు స్వతివరులైన వారెల్లరు సహకార సంస్థలకు తోడ్పడటానికి ముందుకు రావాలని కోరారు. సభ్యులకు ఫలములు పంచబడ్డాయి. కార్యదర్శి శ్రీ గుండిమెడ విశ్వనాథశాస్త్రిగారి అభివందనాలతో సభ ముగిసింది.

పేరాలలో

పేరాల, నవంబర్ 8—అఖిల భారత సహకార వారోత్సవ సందర్భంలో పేరాల చేనేత సహకార సంఘ కార్యాలయంలో సభ జరిగింది. సభకు సంఘ అధ్యక్షులు శ్రీ ప్రగడ యల్లయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీ అక్కల కోటయ్యగారు సహకార సంఘాల ప్రాధాన్యం గూర్చి చెప్పి, అందరు సంఘాలలో చేరి వాటి వల్ల కలిగే ప్రయోజనాన్ని పొందాలని వుద్బోధించారు.

కో-ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్ శ్రీ కె. వెంకయ్య చౌదరిగారు సహకార సంఘాలలో చేరిన సభ్యుల విధులను వివరించారు. అనంతరం ప్రమాణపత్రం చదువబడింది.

శ్రీ గోలి సుబ్బారావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ముటుకనూరులో

ముటుకనూరు, నవంబర్ 10— ముటుకనూరు గ్రామంలోని చేనేత, ఉన్ని పారిశ్రామిక, గ్రామీణ వృత్తుల సిల్కు, రూరల్ బ్యాంక్, గ్రీన్ బ్యాంకులకు సంబంధించిన సహకార సంఘములు కలిసి సహకార సప్తాహమును విజయవంతంగా జరిపినవి.

ముటుకనూరు గ్రామంలో ప్రతి రోజు వుదయం సంఘముల కార్యాలయాలపై జెండా ఎగురవేశారు, రాత్రులందు దీపములు వెలిగించారు. ఆ 7 రాత్రులు హరికథలు, బుర్రకథలు జరిపి సహకార సప్తాహ ప్రాముఖ్యాన్ని, సహకార సూత్రములను, సహకార పద్ధతిని తెలిపి, సహకార సంఘముల ప్రజాభివృద్ధికి, దేశాభ్యున్నతికి ఏవిధాదిరిగా తోడ్పడుచున్నవో వక్తలు విశదీకరించారు.

శ్రీ ఆర్. దామోదర్, శ్రీ రామచంద్రం, శ్రీ ఎ. రాజవీరు, శ్రీ కృష్ణారెడ్డి, శ్రీ జి. వీరయ్యగార్లు శ్రేయోమార్గం, 'పతి బ్రతికిన రైతు', మొదలగు ఇతర సహకార బుర్రకథలు చెప్పారు.

సభలలో శ్రీ గోపాలరావు, శ్రీ పి. సంక్రదయ్యగార్లు వుపన్యసించారు. ఈ సహకార సప్తాహ సందర్భమున ముటుకనూరు నకు ప్రక్కన గల గోపాలపురం, రత్నగిరి, ధర్మారం, కొత్తపల్లి గ్రామాలలో కూడా బహిరంగ సభలు జరుపబడినవి.వక్తృత్వపోటీలు,ఆటలపోటీలు జరుపబడినవి.

సాయంత్రం అలంకరించబడిన బండ్లతో, బ్యాండు వాద్యముతో వూరేగింపు జరిపారు. రాత్రి డాక్టర్ నాగేశ్వరరావుగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది.

బహిరంగసభలో శ్రీయుతులు [illegible] సహకార సంఘములు దేశాభివృద్ధి కార్యక్రమంలో వహించవలసిన పాత్రను గురించి తెలిపారు. శ్రీ పి. [illegible] గారు సహకార [illegible] సభ్యుల [illegible] పద్ధతులను గురించి బోధించారు.

ఆటల పోటీలలో, వక్తృత్వ పోటీలలో, వ్యాసరచన పోటీలలో నెగ్గినవారికి శ్రీ ఎ. రాజారెడ్డిగారు బహుమతులు పంచారు. సభానంతరం ఎస్. ఇ. ఎస్. బ్లాక్ వారు చూపించిన 5 వార్తా చిత్రముల ప్రదర్శనతో సప్తాహ కార్యక్రమం ముగిసినది.

ప్రెస్ కార్మికులకు కనీస వేతనాలు

నిర్ణయించడానికి త్రైపాక్షిక సంఘాన్ని నియమించాలని అభ్యర్థన

[illegible]

కాగితం ధరలు పెరిగినందువల్ల ప్రెస్‌లలో పనిలులేక అనేక మంది ప్రెస్ కార్మికులు నిరుద్యోగానికి గురి కావలసి వస్తున్నది. కావున ప్రభుత్వం కాగితం ధరలను అదుపులోపెట్టి ప్రెస్సులకు కావలసిన కాగితం సరిపడా సప్లయి అయ్యేటట్లు చూసి ప్రెస్ పరిశ్రమకు రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి ఈ సమావేశం విజ్ఞప్తి చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు పనిచేస్తున్న పేపరు మిల్లులలో తయారగుచున్న పేపరు రాష్ట్రంలోని ప్రింటింగ్ అవసరాలకు సరిపడుటలేదు. అన్ని రకముల పేపరును వుత్పత్తి చేసే ఆధునిక యంత్రాలతోకూడిన ఒక పేపరు మిల్లును ప్రభుత్వం స్థాపించాలి. ఆంధ్రప్రదేశ్‌లో పేపరుమిల్లు స్థాపనకు కావలసిన వనరులు వున్నవి. వీటిని ఉపయోగించుకొని మిల్లు స్థాపనకు పూనుకోవలసివున్నది. ఈ పని రాష్ట్రంలోని ప్రెస్ పరిశ్రమ అభివృద్ధికి, నిరుద్యోగ నివారణకు సహాయపడగలదని ఈ కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వుంది.

పాఠ్యపుస్తకాలను ప్రభుత్వం జాతీయం చేస్తూ, కొన్ని పుస్తకాలను అచ్చువేయడానికి సంకల్పించింది. ఇందుకుగాను ప్రత్యేకించి ఒక ప్రెస్‌నుగూడా స్థాపించింది. పుస్తక జాతీయకరణ విస్తరిల్లినకొలది ఎక్కువ మంది [illegible] గల ఆంధ్ర ప్రాంతంలో ప్రెస్ కార్మికులకు నిరుద్యోగం వస్తుంది. కావున పాఠ్యపుస్తకాలను అచ్చువేసే ప్రెస్‌ను ఆంధ్ర ప్రాంతమునకే మార్చాలని ఈ కమిటీ ప్రభుత్వాన్ని కోరుతూ వుంది.

వోటర్ల జాబితా మొదలగు ప్రింటింగ్ పనులను ప్రభుత్వం ఆయా ప్రాంతాలలోని ప్రెస్‌లు అన్నింటికి విభజించి ప్రెస్సులన్నింటికి పనులు కల్పించే విధానాన్ని అనుసరించాలి. ఇన్సూరెన్స్ కంపెనీలను జాతీయం చేసిన తర్వాత వీటి తాలూకు ప్రింటింగ్ వర్క్సును మద్రాసు మొదలగు పట్టణాలలో ఇవ్వకుండా ఆయా ప్రాంతములలోనే ఇవ్వాలని ఈ సమావేశం కోరుచున్నది.

కార్మిక వివాదాలలో ట్రిబ్యునల్స్ అవార్డులను యజమానులు అమలుజరుపకుండా నిర్లక్ష్యం చేయడంవలన కార్మికులకు కోర్టు తీర్పులు వుపయోగంలేకుండా పోతున్నవి. బందరు, కాకినాడలోని ప్రెస్ యజమానులు ఈ విధంగా ట్రిబ్యునల్స్ ఇచ్చిన అవార్డులను ఇంతవరకు అమలుజరుపలేదు. వీరిపై తగిన చర్యలు తీసుకొని, అవార్డులు వెంటనే అమలు జరిపేటట్లు చూడాలని సమావేశం కోరుతున్నది.

కార్మిక వివాదాలలో కోర్టు తీర్పు ఇచ్చేవరకు నిరుద్యోగంతో బాధపడే కార్మికునికి అతని జీతంలో సగ వంతు మొత్తాన్ని ప్రభుత్వమివ్వాలని, వెంట వెంటనే వివాదాలు పరిష్కారం అయ్యేటట్లు ప్రభుత్వం చర్య తీసుకోవాలని ఈ కమిటీ కోరుతూ వుంది.

హనుమంతరావు కమిటీ సిఫార్సులను ప్రెస్ కార్మికులకు గూడా వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని ఈ కమిటీ కోరుతూ వుంది.

ప్రెస్ కార్మికులకు కనీస జీతం నిర్ణయించడానికి ఒక త్రైపాక్షిక కమిటీని ప్రభుత్వం నిర్ణయించాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరుతూంది.

మెడికల్ ఇన్సూరెన్స్, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాలు సంఖ్యతో నిమిత్తంలేకుండా అన్ని ప్రెస్‌లలోని కార్మికులకు వర్తింపచేయాలి.

సమావేశం ప్రారంభంలో రాజమండ్రి యూనియన్ కార్యకర్త జి. రామపులిగారి మరణానికి సమావేశం తన సంతాపాన్ని వెలిబుచ్చుచూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ వుంది.

'గోవధను నిషేధించాలి'

సత్తెనపల్లిలో గోపాష్టమి ఉత్సవం

సత్తెనపల్లి, నవంబర్ 10—నిన్న సత్తెనపల్లిలో గోపులతోను, బ్యాండుమేళములతోను ప్రజలు గోపాష్టమి నిర్వాహకసంఘ ఆధ్వర్యాన బ్రహ్మాండమైన వూరేగింపు జరుపబడింది. వూరేగింపులో "గోహత్యనిషేధించాలి" "గోసంతతి వర్ధిల్లాలి" అని నినాదాలు చేశారు.

సాయంత్రం గాంధీచౌక్‌లో గోపాష్టమి నిర్వాహక సంఘం ఆధ్వర్యాన శ్రీ జనిమి సత్యనారాయణగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో గోహత్యా నిషేధ ఆవశ్యకతను గురించి శ్రీ [illegible] వెంకటేశ్వర్లుగారు (హైస్కూల్ హెడ్మాస్టర్), శ్రీ సాధు సత్యనారాయణగారు (హిందీ [illegible] ఉపాధ్యాయులు), వ్యాకరణం లక్ష్మీకాంతశర్మగారు (హైస్కూల్ తెలుగు పండిట్), శ్రీ [illegible] లక్ష్మీనారాయణగారు, శ్రీ వందిరాజు శ్రీహరిరావుగారు (రాష్ట్రీయ స్వయంసేవక సంఘ కార్యదర్శి) [illegible] గార్లు ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ [illegible]

[illegible] ఒకటవ తేదీతో అంతమైన వారంలో [illegible] రాష్ట్రంలో మొత్తం 56 మంది కలరా వ్యాధివల్ల మరణించినారని అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

కర్షకలోకానికి శ్రీ ఎన్. జి. రంగాగారి సేవ

జన్మదినోత్సవ సభలో [illegible]

[illegible]

సభకు ఈ గ్రామం చుట్టు [illegible] గ్రామాల నుండి సుమారు 5,000 మంది వచ్చారు.

సభా ప్రారంభానికి పూర్వం శ్రీ ఎన్. జి. రంగాగారిని, వారి సతీమణి శ్రీమతి భారతీదేవిగారిని, డాక్టర్ [illegible] రామారావుగారిని 59 జతల ఎడ్లతో, బ్యాండుమేళాలతో, హరేరామ భజనలతో ఊరేగింపు గావించారు. తదుపరి రంగాగారిని, వారి సతీమణిని పలువురు వ్యక్తులు పుష్పమాలాలంకృతులను గావించి, నూతన వస్త్రములు, పండ్లు ఉపహారించారు.

స్వర్ణ గ్రామ కిసాన్ సమ్మేళనం వారు, ఆదిమనివాసుల సంఘం వారు, గుంటూరు జిల్లా వెనుకబడిన జాతుల సంఘం వారు చీరాల సబ్—తాలూకా కిసాన్ సమ్మేళనం వారు, చీరాల గీత పారిశ్రామిక సంఘం వారు, చీరాల పురప్రముఖులు, చీరాల చేనేత కాంగ్రెస్ కమిటీ వారు, ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన జాతుల సంఘం వారు స్వాగత పత్రాలు చదివి సమర్పించారు.

తరువాత ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ వచ్చిపులుసు సుబ్రహ్మణ్యంగారు సభికులకు స్వాగతం చెబుతూ గత 30 సంవత్సరాలుగా శ్రీ రంగాగారు ప్రజలకు చేస్తున్న సేవను సమీక్షించారు.

ఈ జన్మదినోత్సవ సభ దిగ్విజయంగా కొనసాగవలెనని, శ్రీ ఎన్. జి. రంగాగారికి ఆయురారోగ్యములు భగవంతుడు ప్రసాదించుగాక అని కోరుతూ పలువురు సందేశాలు పంపారు.

ఆహ్వాన సంఘం తరపున శ్రీ పుష్పాల రత్తయ్యగారు, సంఘం వారు ప్రచురించిన 59 వ జన్మదిన సంచికను శ్రీ రంగాగారికి బహూకరించారు.

తరువాత స్థానిక శాసన సభ్యులు శ్రీ ప్రగడ కోటయ్యగారు, విజయవాడ మాజీ పురపాలకాధ్యక్షులు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావుగారు ప్రసంగించారు.

అపురూప శరీర సౌందర్య పోషణకు
పైలట్ టాయిలెట్ సబ్బు

A BANGALUXMI PRODUCT
బంగ లక్ష్మీ సోప్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్
7 చౌరంగీ రోడ్, కలకత్తా-13

మొటిమలు మాయమగును
3 రోజులలో మూలక్రిముల సంహారణ
నిక్సోడెరం (NIXODERM) వాడిన మొదటి మోతాదుకే మొటిమలు అద్భుతముగా మాయమగుచుండును. ఈ రాత్రి నిక్సోడెరం (NIXODERM) వాడండి ఉదయానికే మీ చర్మము శుభ్రముగాను మృదువుగాను మారుట కనిపెట్టగలరు. నిక్సోడెరం (NIXODERM) నూతన పరిశోధన. మొటిమలు, కురుపులు, తామర మచ్చలు, ఎగిమా, కామెర, పుండ్లు మున్నగు వాటికి కారణమైన క్రిములను చంపును, మీ చర్మ పురోమ కూపములలో దాగియున్న క్రిములను సంహారించినగాని మీరు చర్మ వ్యాధులనుండి విముక్తి చెందరు. నిక్సోడెరం (NIXODERM) మీ మొటిమలను మాన్పి చర్మమును శుభ్రపరచునని గ్యారంటీ మీదనే మీరు మీ కెమిస్టునుండి నిక్సోడెరం(NIXODERM) కొనండి. అది పనిచేయనిచో ఖాళీ ప్యాకేజి వాపసు చేసిన మీ సొమ్ము వాపసు
Nixoderm నిక్సోడెర్మ్
చర్మ వ్యాధులకు. చేయబడును.



ఎల్లప్పుడు సూపర్ పవర్ బ్యాటరీలనే
కోరి కొనండి

వేలకొలది మోటారు కార్లకు, ట్రాక్టర్లకు యీ సూపర్ పవర్ బ్యాటరీలు ఉపయోగించబడుచున్నవి. సాధారణంగా దానినే అందరూ కోరుచున్నారు.
మీరుకూడా దానిని ఉపయోగించుకోవచ్చు
త్వరలో స్టార్టు చేయుటకు. ప్రకాశమైన దీపములకు ఉత్తరవాదముగా పనిచేయును. ఇప్పుడు నవీనముగా ద్రావకముచేత చెడనటువంటి "సెపర్ గ్లాస్" ప్రత్యేకముగా అమర్చబడి యున్నది. తయారుచేయువారు:
SUPER POWER BATTERIES INDIA, PRIVATE LTD.,
Krishna Nivas, Charni Road Corner,
New Queen's Road, BOMBAY-4.
హెడ్డాఫీసు: బొంబాయి
డిస్ట్రిబ్యూటరు:
రహీం & [illegible], [illegible] నం. 21, కాశీశ్వరరావు [illegible], విజయవాడ.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నం. 1

[illegible] 10-12-58 [illegible] 12 గం. [illegible] విజయవాడ, దక్షిణ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంట్ గారిచే కోరబడుచున్నవి.

వరుస నెం.	పని పేరు.	[illegible]	చెల్లించవలసిన ధరావతు సొమ్ము
1.	[illegible] 70 [illegible] [illegible] పని	రూ. 13,260/-	రూ. 461/-
2.	విజయవాడ: [illegible] 100 [illegible] II [illegible] 8 [illegible] III [illegible] 4 [illegible] IV [illegible]	రూ. 60,832/-	రూ. 1825/-
3.	[illegible] II [illegible]	రూ. 69,804/-	రూ. 2097/-

1. [illegible] తేదీ 10-12-58.
2. [illegible] విజయవాడ [illegible] ధరావతు [illegible] తేదీ 12-12-58 [illegible] 12 గంటలు.
3. [illegible] టెండరు ఫారం ఖరీదు [illegible] రు. 10/- [illegible] దక్షిణ రైల్వే మీద ఏ స్టేషన్ మాస్టరుకు గాని చెల్లించి [illegible] టెండరు ఫారములు విజయవాడ, డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్) నుండి పొందవచ్చును.
4. టెండరు ఫారముల ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు. మిగతా వివరములు విజయవాడ, వర్క్స్ ఆఫీసు, డివిజనల్ సూపరింటెండెంటు నుంచి పొందవచ్చును.

శ్రీకాకుళం జిల్లాలో అంటువ్యాధుల నివారణకు చర్యలు

శ్రీ లచ్చన్నగారి విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 12— [illegible] విశాఖపట్నం జిల్లాలో ఇటీవల కురిసిన అధిక వర్షాల కారణంగా [illegible] సంభవించినవని, ఈ పరిస్థితులను [illegible] దానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అధిక [illegible] యాన్ని పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం [illegible] ప్రయత్నించాలని శ్రీ జి. లచ్చన్నగారు విజ్ఞప్తి చేశారు.

రెవిన్యూ మంత్రి శ్రీ [illegible] సమర్పించిన ఒక మెమోరాండంలో [illegible] నడిన ప్రాంతాలలో [illegible] తరం చేయవలసిన [illegible] లచ్చన్నగారు పేర్కొన్నారు. శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలను ఆపన్నమైనవిగా [illegible] నల కింద వరద పీడిత ప్రాంతాలుగా [illegible] అని ఆయన కోరారు.

వరి పైరులు [illegible] పొలాలు ఇసుక మేటలు వేయడంవల్ల [illegible] కొట్టుకొనిపోవడం వల్ల దాదాపు 4 కోట్ల రూపాయల వరకు నష్టం సంభవించిందని శ్రీ లచ్చన్నగారు తెలియచేశారు.

శ్రీకాకుళం జిల్లాలో కల్లు [illegible] తాలూకాకు అమిత నష్టం సంభవించిందని ఆయన పేర్కొన్నారు.

శ్రీకాకుళం జిల్లా సాధారణ పరిస్థితులలో ఆహారంలో మిగులు ప్రాంతమైనప్పటికీ ఈ నష్టాల కారణంగా ఈ ఏడు ఇతర ప్రాంతాలపై ఆధారపడవలసి రావచ్చునని ఆయన అన్నారు.

దాదాపు 520 గ్రామాలకు నష్టాలు కలిగినవని, 25,000 కుటుంబాలు కష్టాల పాలైనవని, 1,20,000 ఎకరాలలో పైరుపైర్లు దెబ్బతిన్నవని, 11,000 పైగా ఇళ్లు నేల మట్టమైనవని ఆయన తెలియచేశారు.

ఇండియా ప్రభుత్వం నుంచి అధిక సహాయం లభించే లోపున కరువు పనులను ప్రారంభించే నిమిత్తం శ్రీకాకుళం జిల్లా బోర్డుకు 20లక్షల రూపాయల సొమ్మును అప్పగించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ వరదల వల్ల దాదాపు 1,25,000 మంది ప్రజలు కష్టాల పాలైనారని, వారికి ఆహార పదార్థాలను సప్లయి చేయడానికి అవసరమైన చౌక ధాన్యం డిపోలను ప్రారంభించాలని, వరద పీడిత ప్రాంతాలలో అంటువ్యాధులు ప్రబలే పరిస్థితుల దృష్ట్యా ప్రజారోగ్యాన్ని కాపాడడానికి తగు చర్యలను తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విశాఖ జిల్లా వరద పీడితులకు సేవ

ప్రేమసమాజం కృషి

విశాఖపట్నం, నవంబర్ 8—గత నెల చివరి వారంలో వరదల వల్ల విశేషంగా అనకాపల్లి, ఎలమంచిలి, చోడవరం తాలూకాలు నష్టపడినవి. ఇతర ప్రాంతాల నుంచి నష్టపడిన గ్రామాలకు ఋధా ప్రకారం [illegible] డిప్పుడే పీలు కలుగుతున్నది. ప్రేమ సమాజం వారు వివిధ ప్రదేశాలలో సహాయ కేంద్రాలు నెలకొల్పి, బాధితులకు ఆహారం, వస్త్రం, మందులు, పాలు సరఫరా చేస్తూ సేవ చేస్తున్నారు. కొన్ని గ్రామాలలోని గంజి సత్రాలు ఇంకా చాలా కాలం కొనసాగవలసి వుంది.

వరద పీడితుల సేవలో జిల్లా వరద నివారణ కమిటీ బహు విధాల కృషి చేసి ప్రేమ సమాజానికి అవసరమైన సహాయం చేస్తోంది. ఇంత వరకు ఈ కార్యక్రమానికి దిగువ పేర్కొన్న విధంగా దాతలు విరాళా లిచ్చారు:

ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థులు మొదటి వాయిదా రు. 1374—శ్రీ విజయనగరం రాజావారు రు. 1116—రెక్రియేషన్ సొసైటి రు. 1000—ఆంధ్ర యూనివర్సిటీ అధ్యాపక వర్గం రు. 1000—రోటరీ క్లబ్బు రు. 517—యువరాజ్ ఆఫ్ [illegible] రు. 500—ఎ. వి. ఎన్. కాలేజి విద్యార్థులు, ఉద్యోగులు మొదటి వాయిదా రు. 351—ప్రేమ సమాజం ద్వారా హుండీ రాబడి రు. 284—ఎ. వి. ఎన్. కాలేజి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ రు. 208—ఇండియన్ కాన్ఫరెన్సు ఆఫ్ సోషల్ వర్క్ (ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్) రు. 200—ఎమెన్స్ ఇండియన్ అసోసియేషన్ రు. 116—బార్ అసోసియేషన్ రు. 116—లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఉద్యోగులు రు 116—హోటల్ మర్చంట్స్ అసోసియేషన్ రు. 116—ఆకెళ్ల సూర్యనారాయణగారి మహిళా భవనం రు. 116—[illegible] రు. 108—రాజా సాహెబ్ ఆఫ్ [illegible] రు. 100—మెస్సాసిక్ లాడ్జ్ రు. 100—శ్రీ నవాబ్ మెహదీ నవాజ్‌జంగ్ బహదూర్ (హైదరాబాద్) రు. 100—[illegible] రు. 100—[illegible] రు. 100—[illegible] రు. 100. రు. 100—[illegible] విరాళం 1330. మొత్తం రు. 9168.

వరద పీడితులకు సహాయం చేయవలసిన కార్యక్రమం చాలా వుంది ముఖ్యంగా వేలకొలది స్త్రీలకు చీరెలు కావలసి వున్నవి. [illegible] వడిన ప్రాంతాలలోని గంజి కేంద్రాలు కనీసం ఈ నెలాఖరు వరకైనా నిర్వహించవలసి వుంది తమ తమ విరాళాలు ఇంకా అందజేయని దాతలు సత్వరం సహాయం చేయుటకు సిద్ధం కావలెనని జిల్లా వరద నివారణ కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

నాగావళి వరద పీడిత ప్రాంతంలో నాయకుల పర్యటన

శ్రీకాకుళం, నవంబర్ 11—శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ తరఫున లోక సభ సభ్యులు శ్రీ బి. రాజగోపాలరావు, శ్రీ తమ్మరాజు వెంకట శివరావు, శ్రీ [illegible], శ్రీ [illegible] సూర్యనారాయణ, శ్రీ కొమర శంకరనారాయణ గార్లు బొంతలకోడూరులో వరద పీడిత ప్రాంతంలో పర్యటించారు. [illegible] ప్రయాణించేసి [illegible] చూచారు.

బొంతలకోడూరు గ్రామంలో 100 ఎకరములు సస్యశ్యామలమైన భూమి, ఎకరానికి 5 వేల రూపాయల ఖరీదు గల భూమి నాగావళి నది తన గర్భంలో కలుపుకొన్నది. [illegible]

వరద పీడిత చేనేత పారిశ్రామికులకు సత్వర సహాయం

ప్రభుత్వానికి, ప్రజలకు అభ్యర్థన

[illegible] నవంబర్ 12—[illegible] కుళం జిల్లాలలో [illegible] వరదలవల్ల [illegible] చేనేత పరిశ్రమ [illegible] సహాయం [illegible] ప్రభుత్వం [illegible] చేనేత కార్మికుల నాయకులు శ్రీ [illegible] (ఎం. ఎల్. ఎ.), [illegible] (ఎం. ఎల్. ఏ.) శ్రీ [illegible] గారలు సంయుక్తంగా యిలా తెలియచేస్తున్నారు:—

"ఈ రెండు జిల్లాలలోను [illegible] చేత, చేతివృత్తులవారికి [illegible] కూడా లేక [illegible] అప్పులు ఎగిరిపోయినారు. ఇన్ని సుడిగాలులతోపాటు వారు పనిపాటలు చేసుకోవడానికి [illegible] కూడా పనికి ఉపయోగపడకుండా పోయినాయి. ఈ పరిస్థితులలో వారు [illegible] [illegible] మగ్గాలకు [illegible] సాధనాలు [illegible] లేవు. కాని, మగ్గానికి రు. 30—లుగా యిచ్చే ధన సహాయముతో క్రొత్తగా ఇళ్లు నిర్మించుకోవడం సాధ్యంకాదు సరికదా, అప్పు చేసుకొని మగ్గాన్ని కట్టుకొన్నప్పటికీ, పని చేసుకోవడానికి పనిముట్లు లేకుండా తమ తమ వృత్తులను సాగించుకోలేరు. అందువల్ల చేనేత, చేతివృత్తులవారికి కావలసిన పనిముట్లను ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

"వ్యవసాయం సాగించుకోవడానికి రైతులకు వివిధంగా ఋణాలు మంజూరు చేయబడుచున్నవో, ఆదేవిధంగా చేతివృత్తులవారికి తమ పనిపాటలను సాగించుకోవడానికి కుటుంబానికి కనీసం రు. 200—ఋణాన్ని యివ్వాలి.

"ప్రభుత్వ సహాయముతో వేలకొలదిగావున్న చేనేత, చేతివృత్తులవారికి పూర్తిగా పునరావాస సౌకర్యములు కలిగించుట కష్టం. అందువల్ల ప్రజలు, ప్రజా సంస్థలు, ముఖ్యంగా ఆంధ్రదేశ చేనేత సహకార సంఘం, అనుబంధ ప్రాథమిక చేనేత సహకార సంఘాలు, చేతివృత్తుల సహకార సంఘాలు కూడా ఉదారంగా విరాళాలిచ్చి సాయపడాలి. సహకార సంఘాలు తమ తమ సామూదాయక ప్రయోజన నిధి నుండి లేదా జనరల్ ఫండ్సు నుండి యిచ్చే విరాళాలు యిచ్చుటకు ప్రభుత్వం కూడా అంగీకరిస్తూ ఉత్తరువులు చేయాలి.

"ఈ వరద బాధితుల సహాయనిధిని ఆంధ్రదేశ చేనేత సహకార సంఘం ప్రారంభించడం సముచితంగా వుంటుందని భావిస్తున్నాము. అది జరుగు లోపల విరాళాలు పంపదలచేవారు "అధ్యక్షులు, ఆంధ్రదేశ చేనేత సహకార సంఘం, విజయవాడ—2" చిరునామాకు పంపవలసిందిగా ప్రార్థన."

జమిగొల్వేపల్లిలో విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం

బందరు, నవంబర్ 6—గుడివాడ తాలూకా జమిగొల్వేపల్లి గ్రామంలో విద్యుద్దీపాలకు సి. హెచ్. [illegible] (ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కన్‌స్ట్రక్షన్) గారు 4 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. పామర్రు [illegible] ఫీడర్లలో విద్యుచ్ఛక్తి ఈ గ్రామానికి ప్రథమంగా సరఫరా చెయ్యబడింది. ఈ సందర్భంలో శ్రీ [illegible] ("[illegible]" సంపాదకులు) శ్రీ కె. [illegible] (జిల్లా ప్లానింగ్ పబ్లిసిటీ అసిస్టెంట్) గార్లు ప్రసంగిస్తూ, గ్రామీణ పరిశ్రమలు, వ్యవసాయాభివృద్ధికి విద్యుచ్ఛక్తి వినియోగించుకోవలసిందిగా గ్రామస్థులకు [illegible]. పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ టి. వి. ఆర్. ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

భీమవరంలో వేద శాస్త్ర పరిషత్

భీమవరం, నవంబర్ 12—గునుపూడి శ్రీ సోమేశ్వరజనార్దనస్వామివారి పంచరామక్షేత్రంలో వేద పండితుల మహాసభ జరిగింది. సభకు వ్యాకరణ, తర్క, వేదాంత శిరోమణి శ్రీ [illegible] వెంకటశాస్త్రులుగారు అధ్యక్షత వహించారు. దేశము నలు ప్రాంతములనుండి సుమారు 200 పండితులు సభకు వచ్చారు.

దేవాలయంఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ [illegible] సత్యనారాయణగారు సభకు వచ్చిన పండితులకు పూర్ణకుంభములతోను, మంగళవాద్యములతోను స్వాగతం చెప్పారు. తదుపరి ఆయన హిందూ మత [illegible], హిందూ దేవాలయముల ప్రాముఖ్యం గురించి ఉపన్యసించారు. [illegible] డాక్టర్ కె. [illegible] సోమయాజులు, [illegible] శాస్త్రి, కె. సత్యనారాయణశాస్త్రి [illegible] మొదలయిన పండితులు వేదశాస్త్రముల [illegible] గొప్పను గురించి ఉపన్యసించారు. దేవాలయ శాఖవారు [illegible] రు. 200, పెరులు [illegible] రు. 1,000 లతో పండితులను సత్కరించారు.

వరదలకు కూడా మరింత భూమి నదీగర్భంలో కలిసిపోయింది. ఇదేవిధంగా నాగావళి [illegible] చేసినారు [illegible] దనికంటె సందేహం లేదు. [illegible]

[illegible]

[illegible] శ్రీ రాజు [illegible]

[illegible] అక్కడి పారిశ్రామికులు [illegible]



కడపలోని గవర్నమెంట్ ఆర్ట్సు కాలేజీలో పారిశుద్ధ్య వారోత్సవానికి అక్టోబర్ 29 వ తేదీన కడప జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. రామచంద్రా రెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు

తెలుగునాడు

రాజమండ్రి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆఫీసు గెజిటెడ్ ఉద్యోగుల సంఘం స్థానికశాఖ [illegible] సమావేశం యూనియన్ శ్రీ [illegible] అధ్యక్షతన జరిగింది. రాజమండ్రి లేబర్ ఆఫీసులోని లేబర్ ఆఫీసర్‌గారి జవాన్ అయిన శ్రీ [illegible] యొటీవల క్వార్టర్సులో [illegible] మరణించినందుకు సంతాపం [illegible] అందుకు కారకులైన లారీ డ్రైవర్, యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూతీర్మానించారు. [illegible] కుటుంబానికి సహాయనిధి నిమిత్తం ఉదారంగా విరాళాలు అందజేయాలని తాలూకా, జిల్లా సంఘాలలోని అందరు గజిటెడ్ ఉద్యోగులను కోరుతూ మరొక తీర్మానం ఆమోదించారు.

మల్లిపురం

స్థానిక ఏ. ఎఫ్. డి. టి. హైస్కూలు ఉపాధ్యాయుడు శ్రీ టి. ముప్పిడి నరసింహమూర్తి గారు ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంలో వారికి వీడ్కోలు యివ్వబడింది. మల్లిపురం హైస్కూలులోనే ఉపాధ్యాయ వృత్తి చేసి విరమించిన శ్రీ రుద్రాభట్ల అప్పల నరసయ్యగారిని కూడా ఈ సమయంలోనే సత్కరించారు. సభకు రాజోలు నియోజకవర్గం శాసనసభ్యుడు శ్రీ అల్లూరి వెంకట్రామరాజుగారు అధ్యక్షత వహించారు. మధ్యాహ్నం మల్లిపురం హైస్కూలు పూర్వ విద్యార్థి సంఘం అల్పాహార విందు చేసింది. మల్లిపురం హైస్కూలు కమిటీ గౌరవ కార్యదర్శి శ్రీ మంతెన సత్యనారాయణ మూర్తిగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. శ్రీ ముప్పిడి నరసింహమూర్తిగారికి పూర్వ విద్యార్థి సంఘం తరఫున శాలువ సమర్పింపబడినది. శ్రీ అప్పల నరసయ్యగారిని నూతన వస్త్రములతో సత్కరించారు. స్కూలు ఉపాధ్యాయులు శ్రీయుతులు ముదునూరి సూర్యరాజు, కె. సత్యనారాయణ మూర్తిగార్లు శ్రీ నరసింహమూర్తిగారికి రజితపాత్రను బహూకరించారు. హైస్కూలు కమిటీ తరఫున శ్రీ అప్పల నరసయ్య గారికిరు. 116 లు శ్రీ మంతెన [illegible] రు. 20 లు యిచ్చి సత్కరించారు. శ్రీ ఎం. వి. రాఘవులుగారు కృతజ్ఞత తెలిపారు.

పొట్టి సుబ్బయ్యపాలెం

గత వారంలో వేటపాలెం కమ్యూనిటీ డెవలప్‌మెంటు బ్లాకు ఆధ్వర్యాన, పొట్టి సుబ్బయ్యపాలెంలో (చీరాల సమీపంలో వున్న మత్స్యకారుల గ్రామం) ఏకోపాధ్యాయ [illegible] పాఠశాల ప్రారంభోత్సవం జరుపబడింది. పాఠశాలకు ప్రారంభోత్సవం గావించారు. [illegible] సబ్-కలెక్టరు శ్రీ సి. కృష్ణస్వామిగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు [illegible] (బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు), [illegible] నాగభూషణరావుగార్లు సభలో విద్యా ప్రాముఖ్యం గురించి ఉపన్యసించారు. [illegible] రు 50 మంది విద్యార్థులు పాఠశాలలో చేర్చుకున్నారు. హరిజన్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడుగా శ్రీ పి. [illegible] గారు ఉపాధ్యాయుడుగా పనిచేయుచున్నారు. పిల్లలకు [illegible] పంచి పెట్టబడింది.

మైలవరం

ఈ [illegible] వార్షికోత్సవం 7 వ తేదీన జరిగింది. [illegible] విద్యాశాఖాధికారిణి [illegible] గారు సభకు అధ్యక్షత వహించారు. [illegible]

[illegible]

భీమవరం

[illegible]

[illegible]

* * * *

[illegible]

[illegible] వందన సమర్పణతో సభ ముగిసింది.

గూడూరు

గూడూరు పెద్దబజారులోని కేర్ యన్. దత్తుమియ్యండ్ గోపాలక్రిష్ణ నగల షాపులో దొంగలుపడి రు. 4000 లు పైగా విలువ చేసే, 48 జతల బంగారు కమ్మలు, 4 నెక్ లేసులు, విప్పి ఉంగరాలు, జుకుమ్ములు, 109 జతల వెండి గొలుసులు తీసికొని పారిపోయినారు. నెల్లూరు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు మిస్టర్ ఎస్. ఏ. నసీ, సర్కిల్ ఇన్స్పెక్టరు మహమ్మద్ మహబూబ్, హెడ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ పి. ఎ. రమణయ్యగార్లు దర్యాప్తు చేస్తున్నారు.

చీరాల

చీరాల నటరాజ కళాసమితి దశమ కార్యక్రమం మల్లేశ్వరస్వామివారి ఆలయం ఆవరణలో శ్రీ ఆమూరు శేషగిరిరావు (ఆనరరీ బెంచి మేజిస్ట్రేటు) గారి అధ్యక్షతను జరిగింది. శ్రీ కొల్లి వర నాగలింగదేవరగారి శిష్యులు చిరంజీవులు కోని సోదరీమణుల ఫిడేలు కచేరీ నృత్త కచేరీ జరుపబడినది. సమితి గురించి శ్రీ శేషగిరిరావు మాట్లాడి, చిరంజీవులకు రజితపాత్రను బహూకరించారు.

కొల్లూరి

తణుకు తాలూకా కొల్లూరి గ్రామంలో తణుకు పశుగణాభివృద్ధి కేంద్రం ఆధ్వర్యాన ఒక ఉపకేంద్రానికి పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ కాకర్ల సుబ్బన్నగారు ప్రారంభోత్సవం చేశారు. ప్రణాళిక సర్వాధికారి శ్రీ సాంబశివరావుగారు ప్రణాళిక యుద్దేశాలను రైతులకు ఎరుకపరచి ప్రణాళిక నిర్వహించుటలో స్థానిక రైతుల సహాయ సహకారములు కొరకు విజ్ఞప్తి చేశారు శ్రీ ముళ్లపూడి సుబ్బారాయుడుగారు వందన సమర్పించారు. ఈ కేంద్రమునకు శ్రీ కె. రామమోహనరావుగారు బాధ్యత వహిస్తున్నారు.

తణుకు

తణుకు శ్రీ యర్రాప్రగడ వారి మేడలో అంబర్ చరఖా కేంద్రం 40 చరఖాలతో ప్రారంభింపబడినది. ఆప్పటి సభకు శ్రీ [illegible] సింహారావుగారు అధ్యక్షతవహించారు. శ్రీ ముదుగంటి జగ్గన్నశాస్త్రిగారు ప్రారంభోత్సవమును గావించారు. తణుకు మండల కాంగ్రెసువారు సదస్సులకు ఫలహారములు యిచ్చారు. శ్రీ ఆకుల వెంకట్రావుగారు వందనము సమర్పించారు.

రేపల్లె

రేపల్లె నాట్యకళాపరిషత్తువారు తెనాలి బాల కళాపరిషత్తువారిని ప్రత్యేకంగా ఆహ్వానించి శ్రీకృష్ణ సినిమాహాలులో భరతనాట్య ప్రదర్శనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ డి. వి. వి. సత్యనారాయణబాబుగారు అధ్యక్షత వహించారు. శ్రీ డీ. సుబ్రహ్మణ్యంగారు భరతనాట్య శాస్త్రం విశిష్టతను గురించి చెప్పారు. శ్రీ కాండూరి నరసింహయ్యగారు రేపల్లె కళాపరిషత్తువారు చేస్తున్న కృషిని తెలియజేశారు. తెనాలి బాలకళాపరిషత్తు ఉపాధ్యాయులు డాక్టర్ చంద్రహాస సత్యనారాయణగారు శ్రీ ఎమిడి ముక్కల లక్ష్మణరావుగారు పరిషత్తు అధ్యక్షులు శ్రీ వేదాంతం లక్ష్మీపతిగారు ప్రసంగించారు. అనంతరం తెనాలి బాల కళాపరిషత్తువారి భరతనాట్య ప్రదర్శనం జరిగినది.

ఉత్తరప్రదేశ్‌లో శ్రీ గోపరాజు రామచంద్రరావుగారి పర్యటన

[illegible] నవంబర్ 10—[illegible]

[illegible]

స్వామి సీతారాం చిత్రపటావిష్కరణ

రేపల్లె కౌన్సిల్ హాలులో శ్రీ కాశేశ్వరరావుగారిచే

రేపల్లె, నవంబర్ 8—స్పెషల్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు రేపల్లె పురపాలక సంఘ కార్యాలయంవారి ఆహ్వానంపైన నే డిప్పటికి రాగా వారిని రైలుస్టేషన్ నుంచి మేళతాళాలతో ఊరేగింపుగా పురపాలక సంఘ కార్యాలయానికి తీసుకువచ్చారు. చెయిర్మన్ శ్రీ గొట్టిపాటి విజయరామయ్యగారు శ్రీ కాళేశ్వరరావుగారిని పుష్పమాలాలంకృతులను గావించి వారిని పరిచయంచేసి సన్మానపత్రం చదివి సమర్పించారు. పిదప స్వామిసీతారాం చిత్రపటాన్ని ఆవిష్కరింపవలసిందని కోరారు.

శ్రీ కాళేశ్వరరావుగారు స్వామి సీతారాం చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంలో ఆయన ఇలా ప్రసంగించారు

"శ్రీ స్వామి సీతారాం చిత్రపటాన్ని ఆవిష్కరించే భాగ్యం నాకు కలిగింది. స్వామి సీతారాం దేశమునకు చేసిన సేవ అపారం. గాంధీజీభావాలను స్వామిసీతారాం నూటికి నూరు పాళ్లు ఆర్థంచేసుకున్నారు. మేము ఎన్నికలలో పాల్గొని కొంతమైౖలపడినాము, ఆయన గాంధీగారి నిర్మాణ కార్యక్రమాన్ని తు. చ. తప్పకుండా ఆచరించిన గొప్ప వ్యక్తి. ఈనాడు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో అమలుజరుపుతున్న చేతిపనులు పరిశ్రమలు స్వామివారి కార్యక్రమమే.

"ఆంధ్రలో దేశభక్త కొండ వెంకటప్పయ్యగారికి మంత్రిగా వుండి రాజకీయ విప్లవ చైతన్యాన్ని కలిగించిన మహా సాహసికుడు స్వామి సీతారాం. ఆయన చిత్రపటాన్ని ఆవిష్కరించే భాగ్యం నాకు కలిగించిన పురపాలక సంఘం వారికి కృతజ్ఞత తెలుపుతున్నాను."

తాలూకా భారత సేవక సమాజ కన్వీనర్ శ్రీ ఏరుమారు వెంకటరత్నంగారు శ్రీ కాళేశ్వరరావుగారికి స్వాగతపత్రం సమర్పించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వుప్పల చింపయ్య, శ్రీ యడం చన్నయ్య (ఎం. ఎల్. ఎ.) గార్లు శ్రీ కాళేశ్వరరావుగారి త్యాగ జీవితాన్ని ప్రశంసించారు. బాలికలు ప్రార్థన చేశారు. శ్రీ విజయరామయ్యగారు వందన సమర్పణ గావించారు. శ్రీ కాళేశ్వరరావుగారు అక్కడ నుంచి శ్రీ స్వామి సీతారాంగారిని నూజిగుంటకు వెళ్లి యాత్రాశ్రమం వెళ్లారు. శ్రీ ఎన్. జి. రంగా, శ్రీ [illegible] కోటయ్యగార్లు పంపిన సందేశాలు చదువబడినవి.

రిటైరు కావలసిన ప్రభుత్వోద్యోగులకు ఉద్యోగ కాలపరిమితి పొడిగింపు

న్యూఢిల్లీ, నవంబర్ 12—1956, 57 సంవత్సరాలలో మొదటి 19 నెలలలోను సుమారు 4,400 మంది రిటైరు కావలసిన ప్రభుత్వోద్యోగులను ఉద్యోగాలలో మరి కొంత కాలంపాటు ఉండనివ్వడం అయింది.

826 మంది ఉద్యోగుల ఉద్యోగ కాలపరిమితి పొడిగించడం అయింది ఉద్యోగాలు నెలల నుండి 3 ఏండ్ల వరకు సందర్భాన్నిబట్టి పొడిగించడం అయింది. 3,500 మందికిపైగా ఉద్యోగులను రిటైరు అయిన అనంతరం, తిరిగి నియమించడం అయింది. వారిని సందర్భాన్నిబట్టి 3 నెలలనుంచి 4 ఏండ్ల వరకు పునర్నియమించారు

[illegible] ఉద్యోగాలలో తప్పనిసరి [illegible] అనివార్యమైన ఉద్యోగాలలో [illegible] కూడా అనేకుందిని [illegible] జరుగుతోంది.

[illegible]

పెడకాపుల బెడద

[illegible] నవంబర్ 8—[illegible]

[illegible]

శ్రీ దువ్వూరి రామిరెడ్డి రచనల ప్రశంస

జన్మ దినోత్సవ సభలో

[illegible] నవంబర్ 10—[illegible] శ్రీ దువ్వూరి రామిరెడ్డిగారి జన్మదినోత్సవం [illegible] ఆదివారం [illegible] మందిరంలో జరిగింది.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ వర్దా వెంకట కృష్ణమూర్తిగారు మాట్లాడుతూ, శ్రీ రామిరెడ్డిగారి కవిత్వం ఎంత సరళమైనదో వారు అంతే సరసులని పేర్కొంటూ, పాత, క్రొత్త కవిత్వ రీతులను మేళవించి పండిత, పామర రంజకంగా రామిరెడ్డిగారు కవిత్వం సాగించినారని అన్నారు. అంతేగాక వారు సంపన్న గృహస్థులైనను నిరాడంబరులని, ఆట్టి కవిశేఖరుని జయంతి జరుపుట సముచితమని చెప్పారు.

శ్రీ మోచర్ల రామకృష్ణయ్యగారు కవికోకిల రచనలను గూర్చి ప్రసంగిస్తూ, కళాశాల చదువులు, డిగ్రీలు లేకపోయినప్పటికీ స్వయంకృషితో రామిరెడ్డిగారు ఆంధ్ర, ఆంగ్ల, సంస్కృత, పారశీక భాషలలో వైదుష్యం సంపాదించారని అన్నారు. ఉమర్‌ఖయ్యాం, రుబాయత్ అను వారు పారశీకమూలంలో చదివి, రసానుభూతి పొందినపిదప దానిని రసవత్తరంగా తెనిగించారని, కే. శే. రామిరెడ్డిగారు తమ రచనల ద్వారా నెల్లూరు మండలమునకేగాక, ఆంధ్రదేశమునకు, ఆంధ్రభాషకు యశస్సు సంపాదించిపెట్టారని వివరించారు. పిమ్మట శ్రీ రామకృష్ణయ్యగారు రామిరెడ్డిగారి రచనలు 'పానశాల, కృషీవలుడు, జలదాంగన, కడపటి వీడ్కోలు' మొదలు వాటి నుండి ఎన్నుతగినటువంటి పద్యములను కొన్నిటిని శ్రావ్యంగా చదివి వినిపించి, వాటి ద్వారా వ్యక్తమైన కవి హృదయం, వారి భావనా పటిమ, సొంపులను వివరించారు. కవిగానేగాక చిత్రకారుడుగా కూడా రామిరెడ్డిగారు పేరు పొందారని, వైజ్ఞానిక పరిశోధనల ఎడ్ల వారికి ఆసక్తి మెండు అని పేర్కొన్నారు.

శ్రీ పాటూరు సుబ్బారామయ్యగారు రామిరెడ్డిగారితో తమ స్నేహ సంబంధములను గురించి పేర్కొంటూ,వారి బహుముఖ పరిశ్రమ, ప్రజ్ఞ, ఆసక్తిని గురించి తెలియజేశారు.

ఈ జయంతి సందర్భమున 'చందమామ' సంపాదకుడు శ్రీ కొడవటిగంటి కుటుంబరావు గారికి 'కవికోకిల వైజ్ఞానిక బహుమతి' గా రామిరెడ్డిగారి కుమారుడు శ్రీ వేణుగోపాలరెడ్డిగారు బహూకరించిన 300 రూపాయలు సమర్పించబడినవి.

శ్రీ కుటుంబరావుగారు బహుమతిని స్వీకరిస్తూ, శాస్త్ర విజ్ఞానం అనాది నుండి మానవాభ్యుదయమునకు సహాయకారిగా వున్నదని, దానిని విరివిగా ప్రజలలో వ్యాప్తి చేయుట అవసరమని, అందుకొరకు తాము కృషి చేయగలమని కృతజ్ఞత ప్రకటించారు. వర్ధమాన సమాజం కార్యదర్శి శ్రీ పి. వి. సుబ్బారెడ్డిగారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

కవి సన్మానం

కొవ్వూరు, నవంబర్ 4—స్నేహలతా కవితా సంపాదకులు, శతాధిక గ్రంథకర్త, కొవ్వూరు తీరవాసులు శ్రీ వాజపేయాజుల రామసుబ్బరాయ కవీంద్రుని 64 వ జన్మ దినోత్సవ సందర్భమున కొవ్వూరు పురవాసు లందరు వారిని సత్కరించారు.

శ్రీ పాలకోడేటి రామలింగేశ్వరరావుగారి అధ్యక్షతను శ్రీ అరవింద నివాస్ భవనమునందు శ్రీ కవిగారిని వేదోక్తముగా ఆశీర్వచనములు గాయత్రీ పూజాదికములు జరిగించిన పిమ్మట మధ్యాహ్నం సభ జరుపబడింది.

శ్రీ రామలింగేశ్వరరావుగారు కవిగారి భాషాసేవను గురించి, ఆయన రచించిన గ్రంథాలను గూర్చి ఉపన్యసించారు. పెక్కుమంది కవులు వారివారి పద్యరూపంలోఆశీస్సులను సభకు అందజేశారు. మహామండలేశ్వర శ్రీ శివానంద మహర్షి హృషీకేశం నుంచి ప్రత్యేక ఆశీస్సు పంపారు. శ్రీగబ్బిట సోమసుందర కవిగారు, శ్రీ చతుర్వేదుల అమరశాస్త్రిగారు, శ్రీ వారణాసి గంగాధరశాస్త్రిగారు మొదలగు పెక్కు మిత్ర కవితా మండలి పద్య ఆశీస్సులు, సందేశాలు పంపారు.

జంగారెడ్డిగూడెం సంస్థానాధీశులు వారి కవితా సన్మానం అందజేశారు. కవిగారికి పట్టు వస్త్రముల తరపున శ్రీ రామలింగేశ్వరరావుగారు పండిత శాలువలు బహూకరించారు.

భద్రాచలంలో బాలవీర సంఘం స్థాపన

భద్రాచలం, నవంబర్ 10—[illegible] తాలూకా [illegible] జిల్లా [illegible] ఆధ్వర్యాన [illegible] సంఘం ఆవరణలో జరిగినది. [illegible] 200 మంది కిశోరీలు, [illegible] యూనిట్ల 80 మంది [illegible] 40 మంది బాలిక నాయకులు, [illegible] నాయకులు ఉత్సాహంతో పాల్గొన్నారు.

సంఘం అధ్యక్షులు శ్రీ కె. వి. ఎన్. [illegible] శ్రీ [illegible] పార్థసారథి, [illegible] [illegible] ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు ఎన్. [illegible], డాక్టర్ బి. వి. లక్ష్మణరావు, [illegible] డి. వి. [illegible] సత్యనారాయణ, జి. రాములుగార్లు పాల్గొన్నారు.

శ్రీ కామశాస్త్రి (ఎస్. ఆర్. [illegible] ప్రధానోపాధ్యాయులు) క్యాంపు [illegible] గాను, శ్రీ పి. రామమోహనరావు [illegible] కమాండెంట్‌గాను, శ్రీ టి. వి. జి. ఆర్. కృష్ణమూర్తి కమాండెంట్‌గాను [illegible] నిర్వహించారు.

రెండవ రోజు బాలవీరులు, యువవీరులు సుమారు నూరు మంది రెండు ట్రూప్స్‌లు, రెండు రోడ్లు బాగుచేసి ప్రజల రాకపోకలకు సౌకర్యాలు కలుగజేశారు.

డాక్టర్ బి. వి. లక్ష్మణరావు, సీతమ్మ, [illegible] రాజుగార్లు బాలబాలికలకు ఆరోగ్య సూత్రములను గూర్చి చెప్పారు.

నాల్గవ రోజు సుమారు 300 వరకు బాలవీరులు, కిశోరవీరులు, గైడ్స్, బుల్‌బుల్స్ నాయకులు బ్యాండు మేళములతో పట్టణ వీధులలో ఊరేగారు.

ఆ రోజు సాయంత్రం అఖిల భారత బాలవీర సంఘం ఆర్గనైజింగ్ కమీషనర్ శ్రీ డి. పి. జోషి (న్యూఢిల్లీ) గారు రాగా వారికి స్వాగతమిచ్చారు. జిల్లా కార్యదర్శి శ్రీ టి. వి. జి ఆర్ కృష్ణమూర్తి గారిని అభినందించారు. భద్రాచలంలో (ఇన్‌లెండ్ సీ స్కౌట్స్ (గ్రూప్) స్థాపించవలసినదిగా ఆయన సలహా ఇచ్చారు. భద్రాచలంవంటి యాత్రాస్థలంలో బాలవీర సంఘాలు ముఖ్యమని చెప్పారు.

అనంతరం బాలవీర క్యాంపును సందర్శించి, బాలబాలికల కుద్దేశించి హిందీలో వుపన్యసించారు. చివరి రోజు శ్రీ వి. పార్థసారధిగారి అధ్యక్షత క్రింద బహిరంగసభ జరుపబడింది.

శ్రీయుతులు వి. కామశాస్త్రి, డి. వి. భద్రం, టి. వి. జి. ఆర్. కృష్ణమూర్తి, (స్కౌటు కమీషనర్), పి. సిహెచ్. సత్యనారాయణ మూర్తి, జి. రాములు, పి. రామమోహనరావు, జి. కృష్ణమూర్తి, పి. వాసుదేవ రావు గార్లు బాలవీర వుద్యమం గురించి ముచ్చటించారు.

బాలబాలికలు ప్రదర్శనలు చేశారు. శ్రీ కృష్ణమూర్తిగారు నేటి వరకు ఈ జిల్లా అభివృద్ధిని గురించి, శిక్షణ కేంద్రాలను గురించి చెప్పారు.

వారంరోజులు ప్రతి రాత్రి బాలబాలికల ప్రదర్శనలు జరుపబడినవి.



ZANDU

చ్యవనప్రాశ

అవలేహం



జండూ ఫార్మసుటికల్ వర్క్సు లిమిటెడ్, గోకలె రోడ్ సౌత్, బొంబాయి 28

నూర్జహాన్ సెంట్సు — 5 రకాల పరిమళములు — అన్నిచోట్లదొరకును — దేవరపల్లి సత్యనారాయణరావు & కో.

మూత్రపిండముల పెరుగ్గత స్త్రీ, పురుషులకు హానికరము

సిస్టిస్, పైలటిస్ వంటి సాధారణ మూత్ర పిండముల రుగ్మతచే 35 సం॥ వయస్సు దాటిన స్త్రీ, పురుషుల శక్తిని, ధాతుపుష్టిని కోల్పోవుదురు. ఇట్టి మూత్ర పిండముల వ్యాధి అపాదించినపుడు వెన్నుపోటు, కీళ్లు, కండరములలోని నొప్పి, చురుకు నొప్పి, మంట, దురదతో మూత్రము వెడలుట, రాత్రిగాని పగలుగాని తరచు మూత్ర విసర్జన, కాళ్ల నొప్పివుండి తురకు నిద్రలేమిని, శక్తి హీనతను కలిగించును. తరచు చలి, జ్వర లక్షణములు కనుపించును. ఇట్టి మూత్ర పిండ వ్యాధులను ఎదుర్కొనుటకు మరియు మూత్ర పిండములను ఉత్తేజపరచుటకు 30 సం॥ నుండి లక్షలాది జనులు దీనిని ఉపయోగించుచున్నారు. యీ రోజే మందుల షాపునుండి సిస్‌టెక్స్ (CYSTEX) తెచ్చుకొనండి. అది ఎంత త్వరగా గుణమిచ్చునో మీకే తెలియును.

అది అతని కళ్లలోను, నడతలోను, అతడు ధరించిన దుస్తుల వైఖరిలోను గోచరిస్తూంది. అటువంటి ఆత్మ విశ్వాసం, నాగరికతకు సంస్కృతికి పేరుపడ్డ కుటుంబ సంప్రదాయాన్ని సూచిస్తుంది.



ఈ యువకుడు బాగా ముందుకు పోతాడు

బిన్నీ కంపెనీవారు సుమారు ఎనభై సంవత్సరాల క్రితం, నాణెమైన వస్త్రాలను తయారుచేయడం ప్రారంభించి నప్పుడు. యువకులంతా గుడ్డలలో నూతన ప్రమాణాన్ని కనిపెట్టారు. ఎందుకనగా, అంతకుముందు కలలో కూడ ఎరగని అనేక రకాల కొత్త కొత్త రంగులు డిజైనులు, నేత కలిసి అవతరించినవి. పేంట్లు గబార్డిన్‌కార్డ్, బిన్నీవారు మరతలు పడని సూటింగులు యూనియన్ గుడ్డలు మొదలైన కొత్త రకాలను కూడ తయారుచేయటం కొనసాగించారు. అప్పటినుంచి, కొద్ది కాలంలోనే బిన్నీవారి పేరు ఇంటింటా వాడుక పదం అయింది. బిన్నీవారి గుడ్డలను కొనటం కుటుంబ సంప్రదాయంగా పరిణమించింది.

ఈ రోజుల్లో ఎక్కువమంది ఎక్కువ గుడ్డలను కొనగలుగుతున్నారు. అయితే విచక్షణాపరులు మాత్రం, తాము కొనే బట్టలమీద నమ్మకమైన బిన్నీ కంపెనీవారి ట్రేడ్ మార్కుల కోసం వెతుకుతారు

బిన్నీస్ - బట్టలలో గొప్ప పేరు

ది బకింగ్‌హాం & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్
ది బెంగుళూరు ఉలెన్, కాటన్ & సిల్క్ మిల్సు కంపెనీ లిమిటెడ్
మేనేజింగ్ ఏజెంట్లు:
బిన్నీ & కో (మద్రాసు) లిమిటెడ్., మద్రాసు.

BY 349

క్రీడాలోకం

సోవియెట్ సోకర్ శక్తికిది ఋజువు

అంతర్జాతీయ పోటీలో రష్యా ఓడిపోయిన్ను ఫలితం

[illegible]

జాతీయ బాడ్మింటన్ పోటీలు

కేరళ జట్టు ఎన్నిక

మద్రాసు, నవంబర్ 13—డిసెంబర్ 24 వ తేదీ నుంచి తిరువేంద్రంలో జరుగనున్న జాతీయ బాల్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలకు క్రింది కేరళ టీము ఎన్నుకోబడినట్లు తిరువేంద్రం నుంచి వార్త వచ్చింది:

శ్రీయుతులు కె. ఎ. నాయర్ (కెప్టెన్), సుబ్రామకృష్ణ అయ్యర్, పి. జి. జోసఫ్, వి. ఏ. ఎమ్. షరీఫ్, గోపీ.

రిజర్వులు : నటేశ్, వి. పి. పరమేశ్వర్.

స్త్రీల, బాలుర టీములు కూడా ఎన్నికో బడినవి.

ఈ సంవత్సరపు ఛాంపియన్ షిప్‌లు చేసేట్లు అవకాశాలు హైదరాబాద్, ఆంధ్ర, కేరళలకు కలవని తలంచబడుతున్నది.

భారత వ్యాయామ విద్యా మహాసభ

నాగపూర్, నవంబర్ 12—14 వ తేదీ సాయంకాలం ఇక్కడ భారత విద్యా మంత్రి డాక్టర్ శ్రీ మాలి ప్రారంభించనున్న అఖిల భారత వ్యాయామ విద్యా మహాసభకు ఆంధ్ర నుంచి డాక్టర్ ఏ. పి. రంగా, డాక్టర్ కె. సుబ్బ్రహ్మణ్యం, శ్రీ దాసర్ల జనార్దన రావు, స్వామి దేవరాయలు, డాక్టర్ పి. పూర్ణచంద్ర రావు గార్లు పాల్గొంటున్నారు.

15, 16 తేదీలలో ఆఖిల భారత వ్యాయామ విద్యా బోధకుల మహాసభ కూడా జరుగుతుంది.

ఆంధ్ర యూనివర్శిటీ ఆటల పోటీలు

తూర్పు గోదావరి మండలం మ్యాచీల ఫలితం

కాకినాడ, నవంబర్ 13—ఆంధ్ర విశ్వవిద్యాలయం అంతర్ కళాశాల ఆటల పోటీలు తూర్పు గోదావరి జోన్ జట్ల మధ్య పి. ఆర్. గవర్నమెంటు కళాశాల (గౌండ్సులో) జరిగినవి. ఈ పోటీలలో రాజమండ్రి ఆర్ట్సు కళాశాల, కాకినాడ పి. ఆర్. గవర్నమెంటు కళాశాల, కాకినాడ ఇంజనీరింగు కళాశాల, అమలాపురం ఎస్. కె. బి. ఆర్. కళాశాల జట్లు పాల్గొన్నవి. పోటీలలో గెలిచిన జట్ల వివరం యిది :-

వాలీబాల్ : ఆంధ్ర ఇంజనీరింగు కళాశాల (కాకినాడ) అమలాపురం కళాశాల జట్టును ఓడించినది.

కబడి : ఆంధ్ర ఇంజనీరింగు కళాశాల (కాకినాడ) పి. ఆర్. గవర్నమెంటు కళాశాల జట్టును ఓడించినది.

బాడ్మింటన్ : పి. ఆర్. గవర్నమెంటు కళాశాల (కాకినాడ) అమలాపురం కళాశాల జట్టును ఓడించినది.

బాస్కెట్ బాల్ : అమలాపురం కళాశాల జట్టు, పి. ఆర్. కళాశాల (కాకినాడ) జట్టుపై గెలుపొందినది.

[illegible]

కడుపు బాధలకు ఇది రూఢిగా గుణమిచ్చేయున్నది. వైద్యులచే సిఫారసు చేయబడింది.



35 పండ్లకు పైబడిన స్త్రీ పురుషులకు శక్తినిమ్చును

వయోవృద్ధులుగా, అలసటగా నిస్సత్తువగా మరియు నిరుత్సాహముగా వుండి మీ యవ్వనములో వలె శరీర కష్టముతో కూడిన పనులు చేయలేక పోవుచున్నారా? అట్లైనచో యిప్పుడే, యీ రోజే మీ మందుల షాపు వద్ద వై-టాబ్స్ (Vi-Tabs) ను అడగండి. ఈ ఆధునిక టానిక్ ... శరీర శక్తిని ... గాను మరియు శరీర కష్టముతో కూడిన పనులన్నియు ఉత్సాహముతో చేయుటకు ... వై-టాబ్స్ (Vi-Tabs) ఒక్కు కొని సేవించి త్వరగా ... సంపూర్ణ తృప్తికి హామీ యివ్వబడున్నది.

కార్మికుల యూనియన్‌లు

యజమానులకు మంత్రి శ్రీ నందా సలహా

[illegible] నవంబర్ 13— ఇండియా ... కార్మిక శాఖామాత్యులు శ్రీ గుల్జారీలాల్ నందా ... కార్మిక సలహా సంఘం ... పారిశ్రామిక సంస్థలలో సమ్మెలు, వివాదాలు ... పరిష్కరించుకోవడం ... మంత్రి శ్రీ నందా అన్నారు.

పారిశ్రామిక సంస్థలలో సమ్మెలు, వివాదాలు దీర్ఘకాలం కొనసాగకుండా ... వివాద పరిష్కారానికి ఇతర మార్గాలు ... పరస్పరం చర్చల ద్వారా వివాదాల పరిష్కారానికి ప్రయత్నించడం శ్రేయస్కరం కావాలని మంత్రి అన్నారు.

కార్మికులు తమతో పూర్తిగా సహకరించాలని యజమానులు కోరుతున్న పక్షంలో ఏ పరిస్థితిలోను కార్మికుల శ్రేయస్సుకు భంగకరం కాకుండా యజమానులు వ్యవహరించాలి. కార్మికుల నుంచి పూర్తి సహకారాన్ని పొందడానికై వారికి యజమానులు శిక్షణ నిచ్చి, వారి జీవన వ్యయ ప్రమాణాలను వృద్ధి చేయాలని కూడా మంత్రి అన్నారు.

పారిశ్రామిక వ్యవస్థలో కార్మిక సంస్థలు ఒక భాగం మాత్రమే గనుక కార్మికుల యూనియన్‌లను యజమానులు గుర్తించి, వాటిని విచ్ఛిన్నం చేయకుండా పోషించడానికే ప్రయత్నించడం కూడా అవసరమని మంత్రి శ్రీ నందా ... అన్నారు.

ఒరిస్సాలో ధాన్యం టోకు వ్యాపారం

ప్రభుత్వంచే ఏర్పాట్లు

కటక్, నవంబర్ 13— ధాన్యం, బియ్యం టోకు వ్యాపారాన్ని స్వాధీనపరచుకొనే విషయాన్ని, ధాన్యం, బియ్యం రెండింటికీ గిట్టుబడుల ధరలను నిర్ణయించే విషయం కూడా ఒరిస్సా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఇక్కడి అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

వచ్చే కొద్ది వారాలలోనే ఈ రెండు విషయాల పైన తుది నిర్ణయం జరుగగలదని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించాలని జాతీయ అభివృద్ధి సంఘం నిర్ణయించినందున ఒరిస్సా ప్రభుత్వం ఇందును గురించి పరిశీలిస్తున్నది.

ఈ ఏడు ఒరిస్సాలో పరిమంట విశేషంగా పండినదని, మొత్తం 23 లక్షల టన్నుల బియ్యం పండవచ్చునని, నాలుగైదు లక్షల టన్నుల దాకా ఈ ఏడు మిగులు తేలవచ్చునని అధికారులు అంచనా వేస్తున్నారు.

వర్కింగ్ జర్నలిస్టుల వేజ్ కమిటీ

న్యూఢిల్లీ, నవంబర్ 13— వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల నిర్ణయ చట్టం క్రింద నియమించబడిన వేజ్ కమిటీ నవంబర్ 14 వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు కలకత్తాలో పత్రికా సంస్థల యజమానులను విచారించనున్నదని నేడు ప్రకటించబడింది.

ఇంటర్-స్టేట్ స్కూల్స్ క్రికెట్ పోటీ

ఆంధ్ర జట్టు ఎన్నిక

[illegible]

అగ్ని ప్రమాద నివారణ వారోత్సవం గత 7 వ తేదీన పూర్తి అయిన సందర్భంలో ఈ ఉత్సవాల సందర్భంలో చక్కగా ప్రదర్శనం జరిపిన దళానికి హైదరాబాద్‌లోని పోలీస్ ఇన్‌స్పెక్టర్-జనరల్ కార్యాలయంలో పోలీస్ ఇన్‌స్పెక్టర్-జనరల్ బహుమాన మిచ్చారు

కోలార్‌లో మరికొన్ని బంగారపు గనులు

ఆంధ్రప్రదేశ్‌లో రాగికోసం అన్వేషణ

గోదావరి లోయలో బొగ్గుకోసం డ్రిల్లింగ్ కొనసాగిస్తున్నట్లు అధికారుల వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 14—

మైసూర్ రాష్ట్రంలోని కోలార్ ప్రాంతంలో మరికొన్ని బంగారపు గనులు, రాజస్థాన్‌లో రాగి గనులు వున్నట్లు రుజువైనదని ఇండియా భూగర్భ పరిశోధకశాఖ డైరెక్టర్ డాక్టర్ బి. సి. రాయ్, ఇతర అధికారులు నేడు వెల్లడించారు.

జర్నలిస్టుల బృంద మొకటి తూర్పు ఇండియాలో ప్రభుత్వం యాజమాన్యంలో వున్న బొగ్గుగనులను సందర్శించి, కేంద్ర భూగర్భ పరిశోధనశాఖ ప్రధాన కార్యాలయం వున్న కలకత్తా చేరింది. భూగర్భ పరిశోధనశాఖ డైరెక్టర్, ఇతర అధికారులు జర్నలిస్టులతో మాట్లాడుతూ మైసూర్‌లోని బంగారు గనులు గురించి ఏవిధంగా పటాలు మున్నగునవి తయారుచెయ్యబడినవని, ... శాఖలో ఏం చేస్తున్న భూగర్భ పరిశోధనలు ... కొనసాగిస్తున్నామని చెప్పారు.

ఇంతవరకు జరిగిన పని ఫలితంగా మున్నెన్నడూ ఊహించని ... కోలార్‌లో బంగారు గనులు వున్నట్లు రుజువైనదని చెప్పారు.

"కొత్తగా కనుగొన్న గనుల నుంచి స్వర్ణం ఎంత లభించగలదో ఇప్పుడే తెలియదు. అయినా ఎక్కువగానే వుండగలదని చెప్పవచ్చు" అని వారన్నారు.

భూగర్భ పరిశోధక శాఖవారు ఇంకా క్రింది విషయాలు వెల్లడించారు.

"బీహార్‌లోని సింఘ్‌భూమ్ జిల్లాలో రాగి గనుల గురించి ... పరిశోధనలు జరుపబడినవి. రాజస్థాన్‌లోని ఖేత్రి రాగి గనుల ప్రాంతంలో విస్తృతంగా పరిశోధనలు సాగించబడినవి. అక్కడ రాగి మరికొంత, చాలా హెచ్చు కొంచాలో, లభించగలదని ఆశిస్తున్నాము.

"ఆంధ్రప్రదేశ్‌లోను, యు. పి. లోని హిమాలయ ప్రాంతంలోను రాగి కోసం అన్వేషణ యింకా కొనసాగుతున్నది.

"ఇక బొగ్గు గనుల సంగతి. ఇండియాలో అనేక వందల కోట్ల టన్నుల బొగ్గు లభించే గనులు వున్నట్లు రుజువు కనుగొనబడింది. ఝరియా ప్రాంతంలో విశేషంగా బొగ్గు గనులు వున్నట్లు రుజువైనది వెల్లడయింది.

"ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి లోయ ప్రాంతంలో బొగ్గు కోసం త్రవ్వకాలు జరుగుతున్నవి. బీహార్‌లోని కరన్‌పూర్ మండలంలో కూడా బొగ్గు కోసం గాలింపు జరుగుతున్నది.

"నాగపూర్, భండారా, బాలాఘాట్ జిల్లాలలోను, మధ్యప్రదేశ్‌లోను దాదాపు 12 కోట్ల టన్నుల మాంగనీస్ వున్నట్లు వెల్లడయింది. ఆ ప్రాంతాలలో ... పరిశోధనలు ఇటీవల జరుపబడినవి.

"ఖనిజాలు, ... కూడా భూగర్భ పరిశోధనశాఖ ... [illegible] ... వున్నట్లు వెల్లడయింది."

దక్షిణ ప్రాంతంలో కొత్త కంపెనీలు

ఆంధ్రప్రదేశ్‌లో మూడు

మద్రాసు, నవంబర్ 13—1957 సెప్టెంబరు 30 వ తేదీతో అంతమైన మూడు నెలల్లోనూ మద్రాసు, ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ రాష్ట్రాలు గల దక్షిణ ప్రాంతంలో 45 కొత్త కంపెనీలు రిజిస్టరయినాయి. అ కంపెనీ లన్నీ ప్రయివేటు లిమిటెడు కంపెనీలు. వాటి అధికారం పొందిన మూలధనం మొత్తం 89.60 లక్షల రూపాయలు. ఈ 45 కొత్త కంపెనీలలోను 21 మద్రాసు రాష్ట్రంలోనివి. 15 కేరళలోనివి. 6 మైసూరు రాష్ట్రంలోనివి. మూడు ఆంధ్రప్రదేశ్ లోనివి.

పై మూడు నెలల కాలంలోనూ చెల్లించిన మూలధనం పెరుగుదల దృష్ట్యా మొత్తం పెట్టుబడి 221.12 లక్షల రూపాయలు. వీటిలో చిట్ ఫండ్ కంపెనీల సంఖ్య అత్యధికం. ఇవి 9నివి. తర్వాత సినిమా కంపెనీలు. చిన్న ట్రేడింగ్ సంస్థలు వస్తాయి.

సమీక్షా కాలంలో ఒక బ్యాంకింగు కంపెనీ, ఒక లాభాపేక్ష లేని సంస్థలతో సహా 79 కంపెనీలు లిక్విడేటు అయినాయి. వాటియొక్క చెల్లించిన మూలధనం 3.28 లక్షల రూపాయలు. 28 కంపెనీలు కంపెనీల రిజిస్ట్రారు నుంచి తొలగించారు. ఒక ప్రయివేటు కంపెనీ, ఒక బ్యాంకింగు కంపెనీలు, కంపెనీల రిజిస్ట్రారులో తిరిగి చేర్చబడ్డాయి. ఒక ప్రయివేటు కంపెనీ పబ్లిక్ కంపెనీ కింద మారుతున్నది. ఒక పబ్లిక్ కంపెనీ ప్రయివేటు కంపెనీ కింద మార్పు చెందింది.

అమెరికాలోని ఓహియో రాష్ట్రంలో నెలకొల్పబడిన ఒక విదేశ కంపెనీ మద్రాసు రాష్ట్రంలో ఒక వ్యాపార శాఖను నెలకొల్పింది.

రెండు ప్రయివేటు కంపెనీలు తమ రిజిస్టర్డు ఆఫీసులను ఆంధ్రప్రదేశ్ నుంచి బొంబాయికి మార్చుకున్నాయి. లాభాపేక్ష లేని మరొక సంస్థ కూడా తన రిజిస్టర్డు ఆఫీసును ఆంధ్రప్రదేశ్ నుంచి ఢిల్లీకి మార్చుకున్నది.

వార్షిక సర్వ సభ్య సమావేశాలు జరపకుండా ... పైన 67 కేసులు పెట్టబడ్డాయి. లిక్విడేటర్లపైన మూడు కేసులు పెట్టారు. 96 కేసులలో తీర్పులు వచ్చాయి. వీటిలో 67 కేసులలో ముద్దాయిల పై నేరాలు రుజువైనాయి. 25 కేసులలో ముద్దాయిలను విడిచేశారు. మిగిలిన 4 కేసులు ఎత్తివేశారు.

దక్షిణ రైల్వేకు చెందిన ఇద్దరు ఉద్యోగులకు జైలు శిక్షలు

మద్రాసు, నవంబరు 13—తమల పాకుల బుట్టలను రవాణా చేయడానికి తమలపాకుల వర్తకుని వద్ద నుండి రు. 3—2—0 లంచం తీసుకున్నందుకు దక్షిణ రైల్వేకు చెందిన ఒక ... [illegible] ... 68 ... 18 ... [illegible]

కోలార్ గనుల కార్మికుల బోనసు వివాద పరిష్కారం

[illegible] నవంబర్ 13— కోలార్ బంగారు గనుల ... కార్మికులకు ... 1955 ... 1956 ... 41,34,000 ... 1960 61 ... [illegible] ... 70 ... [illegible] ... 20,000 ...

సుగంధ ద్రవ్యాల వ్యాపారానికి సహకార వ్యవస్థ

డాక్టర్ పంజాబ్‌రావు దేశముఖ్ ప్రసంగం

తిరువనంతపురం, నవంబర్ 13—'ఉత్పత్తిదార్ల సహకార సంఘాల పద్ధతిని వ్యాపారంలో వ్యవస్థీకృతమైతే మన విదేశ వాణిజ్యాన్ని విస్తరింపచేయడంలో ప్రయివేటు వ్యాపారుల కంటె ఎక్కువ తోడ్పడగలవు. తద్వారా ఆయా ఉత్పత్తిదార్లకే కాక ఇటు దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా ప్రయోజనాలు చేకూరగలవు. మన వ్యాపారరంగంలో దళారుల సంఖ్య విపరీతం కావడంవల్ల ఉత్పత్తి వ్యయం పెరిగిపోవడం జరుగుతోంది. విదేశ మార్కెట్లలో మన వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి ఇది పెద్ద అవరోధంగా పరిణమించింది" అని కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశముఖ్ సుగంధద్రవ్యాలు, పొక, జీడి గింజలను సహకార సంఘాల ద్వారా క్రయ విక్రయాలను జరిపే విషయమై పరిశీలించడానికి ఏర్పాటైన సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. ఈ సమావేశాన్ని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, మార్కెటింగు సొసైటీల ప్రతినిధులు హాజరైనారు.

స్వార్థపరుల అక్రమ పోటీని తట్టుకునేందుకు సహకార సంఘాలకు సహాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం సర్వదా సిద్ధంగా వున్నదని, శ్రీ పంజాబ్‌రావ్ దేశముఖ్ హామీ ఇచ్చారు. భారతదేశంలోని మార్కెటింగు సొసైటీలు తమ సభ్యులలో అవసరమైన విశ్వాసాన్ని కల్పించలేక పోయాయనీ, దానికి కారణం సభ్యులకు చెందిన సరుకును స్థానిక వర్తకులకు విక్రయించడం, అప్పుడప్పుడు వర్తకులతో కలిసి మార్కెటు రేట్లను తగ్గించడమనీ ఆయన వివరించారు. ఇప్పుడు ప్రభుత్వం తలపెట్టిన ఏర్పాట్లు ఫలిస్తే, సహకార మార్కెటింగు వల్ల కలిగే ప్రయోజనాలు ప్రత్యక్షంగా తెలియగలవని కూడా ఆయన చెప్పారు.

జీడిపప్పు వ్యాపారాన్ని గురించి ప్రస్తావిస్తూ, ఉత్పత్తిదార్లకు అత్యధిక ప్రయోజనం కలిగించేందుకు మార్కెటింగు సొసైటీలు జీడిపప్పును తయారు చేయడమే గాక వాటిని కేంద్రాలకు నేరుగా ఎగుమతి చేయవలసి వుంటుందని ఆహార వ్యవసాయ మంత్రి వెల్లడించారు. పొకచెక్కల ఉత్పత్తిదార్లకు తమ సరుకుకు గిట్టుబాటు ధర రావాలంటే, అధికోత్పత్తికి వారిని ప్రోత్సహించా లంటే, సహకార సంఘాలు దేశీయ సరుకు, దిగుమతి సరుకు అమ్మకం ధరలను ఆటు ఉత్పత్తిదారులకూ లాభసాటిగా, ఆటు వాడకందారులకు భారం లేకుండా క్రమబద్ధం చేయాలని డాక్టర్ దేశముఖ్ హితవు చెప్పారు.

దిగుమతుల దరఖాస్తులు పంపే గడువు తేదీ పొడుగింపు

న్యూఢిల్లీ, నవంబరు 13—ప్రస్తుత లైసెన్సింగు కాలంలో అంటే 1958 అక్టోబరు నుంచి 1959 మార్చి వరకూ రంగంలో వున్న వ్యాపారుల కోటాలను నిర్ణయించడానికి ఆఖరు తేదీ 1958 నవంబరు 15 నుంచి 1958 డిశంబరు 20 వ తేదీ వరకూ పొడిగించడమైనది.

రంగంలోని వ్యాపారుల దరఖాస్తులు పంపే గడువు తేదీ కూడా 1958 డిశంబరు 1 వ తేదీ నుంచి 1959 జనవరి 15 వరకూ పొడిగించారు.

మద్రాసులో బస్సు ప్రమాదం

మద్రాసు, నవంబర్ 13— నేడు మద్రాసులో స్టేట్ ట్రాన్స్‌పోర్టు బస్సులో ప్రయాణం చేస్తున్న ప్రయాణీకులు దైవికంగా ప్రమాదం నుంచి బయటపడ్డారు.

జార్జిటౌన్‌నుంచి మందవెల్లికి వెళ్తున్న బస్సు ఒకటి రాయపేటలోని "కేసరి కుటీరం" వద్ద కు వచ్చేసరికి ముందుచక్రం ఒకటి జన్నలు కావడంవల్ల హఠాత్తుగా కుడి వైపుకు తిరిగి ఎదురుగావున్న చెట్టుకు కొట్టుకొని, ఆగిపోయింది డ్రైవర్ సెరిపోవడంవల్ల బస్సు దైవు ఆదుపులో వుంచలేకపోయినాడు. అయితే ప్రయాణీకులలో ఒక్కరికీ స్వల్పమైన గాయాలు కూడా తగలలేదు. ఈ విషయమై దర్యాప్తు జరుగుతున్నది.

[illegible] 40 ... 12 వ తేదిన ... 17, 8, 6 ... [illegible]

ఆవినీతి నేరాల విచారణకు ప్రత్యేక న్యాయమూర్తులు

న్యూఢిల్లీ, నవంబరు 13—ప్రత్యేక పోలీసు శాఖ పెట్టే కేసులను మాత్రం విచారించడానికి పూర్తి కాలం పనిచేసే ప్రత్యేక న్యాయమూర్తులను నియమించాలని కేంద్ర దేశీయాంగ మంత్రిత్వ శాఖ రాష్ట్రాలను కోరింది. ఇందు నిమిత్తం స్పెషల్ మేజిస్ట్రేట్లను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాలను లోగడే కోరడం జరిగింది. మామూలు న్యాయస్థానాలు హత్యలు, బందిపోట్లు, తదితర కేసులను విచారిస్తుండడంవల్ల, ఈ కేసుల విచారణ ఆలస్యం లేకుండా ఈ ఏర్పాటు ...

ఉత్తర ప్రదేశ్‌లో పూర్తి కాలం పనిచేసే ఒక ప్రత్యేక న్యాయమూర్తి లక్నోలో వున్నారు. అక్కడి అనుభవాన్ని బట్టి ఈ విధాయం ప్రత్యేక పోలీసు శాఖ కేసుల సత్వర పరిష్కారానికి తోడ్పడగలదని తేలింది. ... ప్రత్యేక పోలీసు శాఖకు చెందిన పూర్తి కాలం పనిచేసే పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రత్యేక న్యాయమూర్తులు, ప్రత్యేక మేజిస్ట్రేట్లు ... [illegible]

కేంద్ర దేశీయాంగ మంత్రిత్వ శాఖ ... ప్రత్యేక పోలీసు శాఖ ... అవినీతి, దుర్నీతి, ... నేరాలను నివారించడానికి కృషి చేస్తున్నది. ... ఎక్కువ కేసులను ... 1956 లో 819 కేసులు ... 1957 లో 1061 కేసులు ...

[illegible] ... కేంద్ర విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

మార్కెట్ రేట్లు

నవరసు రేటు

మద్రాసు, నవంబర్ 14—

	రూ. అ. పై.
[illegible]	73 8-0
[illegible] బంగారం	113 8-0
[illegible] బంగారం	111 12-0
వెండి 100 తులాలు	189 8 0
వెండి [illegible]	1-15-0

వేరుసెనగ గింజలు

(531 లో ...) ... 160-00

[illegible] ... 1కి

వర్తకుల ... 25/-

వేరుసెనగ నూనె బజారు ధర —

3% ఎస్. ఎస్. ఎ. రెడీ (...) 323 00

ఆముదం 500 ... 20.00

కొబ్బరినూనె 3/4 పౌండ్

ఎం. ఎ. బెండ్	40 00
ఆరోగ్య బెండ్	39.50

పంచదార

(సేల్స్ టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా) (2 కన్సు)

సామర్లకోట	రూ. 107 00
ఉయ్యూర్	రూ. 107 00

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబర్ 14—

	రూ. న. పై.
వెండి 100 తులాలు రెడీ	183 62
" " " ఫార్వర్డ్	184 12
స్టాండర్డు బంగారం రెడీ	112 75
ఎవరకు	74 00

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 14—

	రూ. అ. పై.
వెండి 100 తులాలు రెడీ	186-15-0
వెండి100తులాలు ఫార్వర్డ్	187-6-0
బంగారు రెడీ	112- 0-0
" ఫార్వర్డ్	111-13 0
ఎవరకు	73-8-0

ఆదోని మార్కెట్

ఆదోని, నవంబర్ 14—

వేరుశెనగ:—గింజలు పుట్టి	167 00
సీపట్ (గుత్త)—	6-9-0
కోరమాండల్	6-8 0

వేరుసెనగనూనె: రెడీ 15 45, నవంబర్ 15-10, డిసెంబర్ 14-43, జనవరి 14-26.

వేరుసెనగ పిండి: టన్ను రు. 275-0-0.

న్యూయార్క్ ప్రత్తి (డిసెంబర్)

న్యూయార్క్, నవంబర్ 13—

నేటి క్లోజింగ్	36.00
నేటి ఓపెనింగ్	36.05

1958 నవంబర్ 15, శనివారం

విలంబనామ సంవత్సర కార్తీక శుద్ధ పంచమి

పంచమి రా॥ 10-37 గంటలవరకు

పూర్వాషాఢ సా॥ 5-32 గంటలవరకు

వర్జ్యం: రా॥ 1-28 నుండి 3-3 వరకు

ఇక సాధించటం అంటు సర్వసామాన్యమా? ... నిర్మించిన ... చిత్రం

పైలట్ (హిందీ)

నేడే చూడండి

విజయవాడ — శేషమహల్

రాజమండ్రి—కుమారి పిక్చర్ ప్యాలెస్

... — విశాఖపట్టణం — ప్రభాత్ టాకీస్

— నవయుగ



కాళీ బ్రాండ్

ఎవర్ సిల్వర్ పాత్రలు

తయారు చేసేవారు:

కాళీ బ్రాండ్

కుంభేశ్వరర్ సన్నిధి, కుంభకోణం.

ప్రతిచోట దొరుకును

మొట్టమొదటి అట్లాంటిక్ జెట్ సర్వీస్

బి.ఓ.ఏ.సి విమానములు "ఫ్యూర్ జెట్" ప్యాసెంజర్ సర్వీస్‌తో అట్లాంటిక్ మీదుగా ప్రయాణమును సాగించిన మొట్టమొదటివి. ఎందువేత? మొదటి కారణం, కామెట్ 4 జెట్ లైనర్‌లు నియామక కాలముకంటె ముందుగా తయారై ప్రయాణమందు ప్రవేశ పెట్టబడినవి. రెండవ కారణం. ఈ చరిత్రాత్మకమైన మొట్టమొదటి ప్రయాణమును సాగించినట్టి కామెట్ 4 అత్యధికంగా పరిశోధించబడినట్టి ప్రపంచంలో ఎన్నడూలేని విమానం... మూడవ కారణం, బి.ఓ.ఏ.సి. ఏ యితర విమాన సర్వీస్‌కంటే జెట్ విమానములతో ఎక్కువ తరబడిగా ఎక్కువ అనుభవమును గలిగియున్నది.

జెట్ ప్రాప్ బ్రిటాన్నియా విమానంలో లండన్‌కు ప్రయాణం చేయండి



బి.ఓ.ఏ.సి విమానములలో ... కామెట్ అతి వేగమైన బ్రిటాన్నియా విమానం ... జెట్-ప్రాప్ విమానం, బి.ఓ.ఏ.సి బ్రిటాన్నియా విమానంలో మీరు బొంబాయినుంచి ... ప్రయాణము చేయవచ్చును.

ఇంకా వివరములకోసం మీ స్థానిక ట్రావెల్ ఏజెంటుతోగాని లేక బి.ఓ.ఏ.సి ఆఫీసు, 35/4 మౌంట్ రోడ్, మద్రాసు-2. టెలిఫోన్ నం. 85391 తో గాని సంప్రదించండి.

FLY B·O·A·C

జెట్ విమాన ప్రయాణమందు లోకప్రసిద్ధమైన బి.ఓ.ఏ.సి విమానంలో ప్రయాణం చేయండి.

బ్రిటిష్ ఓవర్‌సీస్ ఎయిర్‌వేస్ కార్పొరేషన్

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

ఆదివారం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు   808222

Regd. No. M. 4475.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 20 — సంచిక: 46
8 పేజీలు: వెల 13 నయాపైసలు
మద్రాసు: ఆదివారం
16-11-1958

కైరోలో తొలిసారిగా భారత బాలల దినోత్సవం

కైరో, నవంబర్ 14—కైరోలోని 400 మంది భారతీయ బాలబాలికలు నేడు ఇక్కడ తొలిసారిగా బాలల దినోత్సవం జరుపుకున్నారు. ఈజిప్టు [illegible] ప్రెసిడెంట్ [illegible] పిల్లలతోపాటు ఇతరజాతి బాలబాలికలుకూడా పాల్గొన్నారు. ఇండియా రాయబారి సతీమణి రాజన్ నెహ్రూ ఈ కృత్యానికి అధ్యక్షత వహించింది. సంగీత, నాట్య ప్రదర్శనాలు జరిగాయి. శ్రీమతి నెహ్రూ పిల్లలకు టోపీలు, బెలూన్లు, [illegible] పంచిపెట్టింది. ఈజిప్షియన్ అగ్రనాయకులు బాలల దినోత్సవం ఏర్పాటును ప్రశంసించారు.

కృష్ణా జిల్లానుంచి గవర్నమెంటు బస్సుల ఉపసంహరణ

సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి వుండడానికి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

రాజీనామాకు మంత్రి శ్రీ వి. బి. రాజు సంసిద్ధత

హైదరాబాద్, నవంబర్ 15—ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు, అసెంబ్లీకి ఆయన ఎన్నిక చెల్లదని ఎలెక్షన్ ట్రిబ్యునల్ [illegible] తీర్పు చెప్పిన కారణంగా మంత్రి పదవికి రాజీనామా చేయడానికి సిద్ధపడినట్టు తెలుస్తున్నది.

అయితే ముఖ్య మంత్రి శ్రీ సంజీవ రెడ్డి గారు, ఈ విషయంలో తా మొక నిర్ణయానికి రావడానికి వీలుగా ఒకటి, రెండు రోజులు వేచి వుండమని శ్రీ రాజుగారికి ఇప్పుడు చెప్పినట్టు చెప్పబడుతున్నది.

ఈ ఎన్నిక చెల్లదని ఎలెక్షన్ ట్రిబ్యునల్ చెప్పిన ఆర్డరుమీద శ్రీ వి. బి. రాజుగారు హైకోర్టుకు అప్పీలు చేయగలరని తెలుస్తున్నది కూడా.

ఇరాక్ మంత్రులు ఇద్దరి రాజీనామా?

కైరో, నవంబర్ 14—ఇరాక్ మంత్రులు ఇద్దరు తమ పదవులకు రాజీనామాలు ప్రధాని [illegible] కందజేసినట్లు ఉన్నత వర్గాలు నేటి రాత్రి ఇక్కడ పేర్కొన్నవి.

అయితే వారి రాజీనామాలు ఆమోదించబడినదీ లేనిదీ ఇంకా తెలియలేదు. బాగ్దాద్ అంతటా [illegible] హెచ్చు కట్టుదిట్టాలతో అమలులో వున్నదట. కర్నల్ అరెఫ్ [illegible] నిరుడు రాజీనామా చేశారు. [illegible] ప్రధాని [illegible] రాజీనామా చేసినవారు [illegible].

పాకిస్తాన్‌లో అవినీతి నిర్మూలన

ప్రత్యేక సంఘాల నియామకం

కరాచీ, నవంబర్ 14—అవినీతికి పాల్పడినట్లుగాను అసమర్థులని రుజువు చెయ్యబడిన అధికారులను తొలగించడానికి పాకిస్తాన్ అంతటా వివిధ స్థాయిలలో కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం నేటి రాత్రి ఒక ప్రకటన చేసింది. దుర్నీతి సాగించినట్లు ఆధారం వున్న అధికారుల గురించి విచారణ జరిపేందుకు ఈ కమిటీలు నియమించబడతవి. నేరం రుజువైన వారిపై కేసులు పెట్టబడుతవి.

నవంబర్ 20 నుంచి ఆపరేటర్లకు బస్సులు నడుపుకొనే స్వేచ్ఛ

ఆ తరువాత కోర్టువారు చెప్పిన పద్ధతులలో జాతీయకరణ విధానం అమలుకు ఏర్పాట్లు

హైదరాబాద్, నవంబర్ 15—

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేటి ప్రత్యేక సమావేశమై కృష్ణాజిల్లాలోని రెండు రూట్లనుంచి రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ బస్సులను నవంబరు 20 వ తేదీ నుంచి ఉపసంహరించాలని నిర్ణయించింది. ఆ తరువాత ప్రయివేటు బస్సు ఆపరేటర్లు అక్కడ తమ బస్సులను నడుపుకొనడానికి స్వేచ్ఛను కలిగివుంటారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు నేటి మధ్యాహ్నం ఈ విషయాన్ని విలేకరుల సమావేశంలో వెల్లడిస్తూ, బస్సు సర్వీసుల జాతీయకరణ పథకాన్ని అమలుజరిపే విషయంలో [illegible] సుప్రీం కోర్టు వారు [illegible] ప్రభుత్వం [illegible] ఈ నిర్ణయానికి వచ్చిం దన్నారు.

[illegible] బస్సులను ఉపసంహరించిన తర్వాత సుప్రీం కోర్టువారు చెప్పిన పద్ధతులను తు. చ. తప్పకుండా జాతీయకరణ పథకం అమలుజరపడానికి ప్రభుత్వం ఆయత్తపడుతుందని కూడా శ్రీ సంజీవరెడ్డిగారు వివరించారు. ప్రయివేటు ఆపరేటర్లు, ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ [illegible] ముఖ్యమంత్రి [illegible] బస్సు సర్వీసుల జాతీయకరణకు భవిష్యత్తులో తీసుకోవలసిన చర్యలన్నీ ఈ నిర్ణయాన్ని బట్టి వుంటాయి కూడా.

ఇదివరకే ప్రభుత్వం తీసుకున్న బస్సు రూట్ల విషయంలోను సుప్రీంకోర్టు చెప్పిన తీర్పులో ఆదేశమ నేదేమీ లేదని, కాగా ఆ తీర్పు స్ఫూర్తిలో స్వాధీనం చేసుకొనవలసిన రూట్లకు మాత్రమే వర్తింపజేయాలని అధికార వర్గాలు చెబుతున్నవి. అయితే, రాష్ట్ర ప్రభుత్వం చట్ట నిబంధనలను తు. చ. తప్పకుండా గౌరవించదలచుకొంటున్నందునే ఇదివరకే స్వాధీనం చేసుకున్న రూట్ల మీద నుంచి కూడా తన బస్సులను ఉపసంహరింపజేయాలనే నిర్ణయానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వచ్చింది.

ఆంధ్ర ప్రాంతంలో బస్సు సర్వీసుల జాతీయకరణకు నాందిగా కృష్ణా జిల్లాలోని రెండు బస్సు రూట్లను ఏప్రిల్ నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకొంది. ఈ రూట్లలో ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు చెందిన బస్సులు 4[illegible] ఈ రెండు రూట్లు మీద (గుంటూరు— విజయవాడ, విజయవాడ — మచిలీపట్నం) నడుస్తున్నవి.

నవంబర్ 20 వ తేదీకి ముందుగానే బస్సు ఆపరేటర్లు తమ బస్సులను నడుపవచ్చునని, ప్రభుత్వం ఎలాంటి అభ్యంతరాలు చెప్పదని కూడా ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు విలేకరుల సమావేశంలో చెప్పారు. ప్రయివేటు ఆపరేటర్లు తమ బస్సులను నడుపుకొనడానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోడానికి ఉపయోగపడే నవంబర్ 20 వ తేదీ నిర్ణయించబడిందని అన్నారు.

ఈ కొత్త నిర్ణయం [illegible] పని చేస్తున్న బస్సు కార్మికులకు ఎలాంటి చిక్కులూ కలుగవని అభిప్రాయాన్ని కూడా ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ కార్మికులు మొత్తం 180 మంది వున్నారు. వీరికి అభ్యంతరాలు లేనట్టయితే తెలంగాణా ప్రాంతంలోని ఇతర రూట్లలో వీరిని పనిలో పెట్టడానికి ప్రయత్నించగలరని కూడా అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

కృష్ణా జిల్లాలో బస్సు రూట్ల జాతీయకరణ

అభ్యంతరాలు డిసెంబర్ 9 న తెలుపుకొనవలసిందిగా ఆపరేటర్లకు నోటీసు

విజయవాడ, నవంబర్ 15—కృష్ణా జిల్లాలో బస్సు రూట్లు జాతీయం చెయ్యటమై ఎన్ని యన్నెం శ్రీ గుమ్మళ్ళ వెంకటేశ్వర రావుగారు, మరి కొందరు దాఖలు చేసుకున్న రిట్ పిటిషన్ మీద సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బస్సు యజమానులను అభ్యంతరాలు తెలుపవలసిందిగా కోరుతూ నోటీసులు జారీచేసింది.

బస్సు రూట్లను జాతీయం చెయ్యడంపై [illegible] ఆపరేటర్లకు [illegible] అభ్యంతర [illegible], ఆ విషయం పరిశీలించకుండా జాతీయం చెయ్యడం చెల్లనేరదని సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. ఈ తీర్పును పురస్కరించుకొని బస్సు రూట్లను జాతీయం చెయ్యడానికి ప్రభుత్వం [illegible] అభ్యంతరాలను [illegible] తెలుపవలసిందిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నోటీసులు జారీచేసింది.

ఈ అభ్యంతరాలను, అభ్యంతరాలు డిసెంబరు 9 వ తేదీ ఉదయం 11 గంటలకు [illegible] [illegible].

నవంబర్ 30 వ తేదీ [illegible] దాఖలు చెయ్యాలని [illegible] నోటీసులో పేర్కొనబడింది. ఆ తరువాత ఆక్షేపణలను దాఖలు చేసుకొని [illegible] అని పరిశీలించబడును. సుప్రీం కోర్టు తీర్పులో ఉదహరించబడిన [illegible] అప్పటికల్లా నవంబరు 30 వ తేదీ లోగా దాఖలు చేసుకొని [illegible] బస్సు ఆపరేటర్లనైనా, వారి ప్రతినిధులనైనా డిసెంబర్ 9 వ తేదీని ప్రభుత్వం [illegible] ఆక్షేపణలు [illegible] ప్రభుత్వ [illegible] 9 వ తేదీ [illegible] సెక్రటరీ శ్రీ వి. [illegible] ఈ నెల 12 వ తేదీన జారీచేశారు.

ఈ [illegible] ప్రకటించబడింది.

ప్రధాని నెహ్రూ 69 వ జన్మదినోత్సవం సందర్భంలో నవంబరు 14 వ తేదీ ఉదయం ఆయన బసకు వెళ్ళి బాలబాలికలు ఆయనను అభినందించడం

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ నిర్వహణ ప్రతిపాదన

పరిస్థితులుమారి, కాలదోషం పట్టిందని కెనడా ప్రధాని డిఫెన్‌బేకర్ ప్రకటన

[illegible], నవంబర్ 14—

ఇండియా, పాకిస్తానుల మధ్య కాశ్మీర్ వివాద పరిష్కారానికై మార్గంగా ప్లెబిసైట్ నిర్వహించాలని పది సంవత్సరాల క్రితం భద్రతా సంఘానికి మాజీ అధ్యక్షులుగావున్న శ్రీ మెక్‌నాటన్ (కెనడా) సూచించిన పిదప, ఆ సమస్యా పరిష్కారంపై అభిప్రాయాలలో చాలా మార్పు వచ్చిందని కెనడా ప్రధాని శ్రీ డిఫెన్‌బేకర్ నేడు యిక్కడి పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు.

స్వయం నిర్ణయాధికారాన్ని మన్నించాలి [illegible] ఒక సూత్రంగా కెనడా [illegible] శ్రీ డిఫెన్‌బేకర్ అన్నారు.

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ నిర్వహణను [illegible] సమర్థిస్తారా అని ప్రశ్నించగా, నిర్దిష్టంగా అడిగే అన్ని ప్రశ్నలకు తాను జవాబీయలేనని ఆయన అన్నారు.

ప్లెబిసైట్ నిర్వహణ ప్రతిపాదనను [illegible] మెక్‌నాటన్ సమర్థించినాడని గుర్తించగా "అది పదేళ్ళనాటి మాట. ఆ తర్వాత ఆ సిద్ధాంతం [illegible] చాలా మార్పులకు లోనైంది" అని కెనడా ప్రధాని అన్నారు.

[illegible] కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి దారి తీయగలిగే దేనినైనా [illegible] శ్రీ డిఫెన్‌బేకర్ అన్నారు. "ఈ విషయంలో కెనడా మధ్యవర్తిత్వం [illegible] సఖ్యతే ఒక కారణం" అని కెనడా ప్రధాని అన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌లకు [illegible] [illegible].

పాకిస్తాన్‌కు కెనడా సాయం ఇచ్చేయం చెయ్యడం [illegible] ఇన్ని యేళ్ళు [illegible] 1,50,00,000 డాలర్లు [illegible] కెనడా [illegible] పాకిస్తాన్‌కు [illegible] [illegible] జరిగినట్లు [illegible] ఆయన అన్నారు.

ఇండియా సందర్శన

[illegible], నవంబర్ 14—కెనడా ప్రధాని శ్రీ డిఫెన్‌బేకర్ న్యూఢిల్లీకి నవంబర్ 18 న చేరు[illegible] [illegible].

సింగపూర్‌లో భారతీయులకు పౌరసత్వ ప్రదానం

ఢిల్లీ చేస్తున్న కృషి

("ఆంధ్రప్రభ" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబర్ 14—సింగపూరు పౌరసత్వం కోసం సమ్మోదు పొందిన భారతీయులందరికి పూర్తి హక్కులు ఇవ్వగలరని ఇండియా ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వ శాఖ నుంచి తెలియవచ్చింది.

సింగపూర్‌లో శాశ్వతంగా స్థిరపడిపోయిన భారతీయుల పౌరసత్వ విషయంలో అక్కడి భారతీయ వాణిజ్య సంఘం ఇటీవల ఇండియా ప్రభుత్వానికి ఒక మెమోరాండం అందజేస్తూ ఆందోళన తెలిపింది.

సింగపూర్ భారతీయులు వోటరులుగా నమోదు పొందినప్పటికే, ఆ పౌరసత్వం పొందడానికి చాలునని, అయితే పౌరసత్వ ప్రదానం విషయంలో విలంబన జరగకుండా తగు చర్యను త్వరలో తీసుకొనేటట్లు చెయ్యడానికి తగు కృషి జరుగుతున్నదని విదేశాంగ మంత్రిత్వ శాఖకు సన్నిహితులైన వర్గాలవారు అన్నారు.

రాధాకృష్ణన్‌కు పశ్చిమ జర్మనీ డాక్టరేట్ బిరుదు

బాన్, నవంబర్ 14—ఇండియా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్‌కు [illegible] యూనివర్శిటీ (ఫ్రాంక్‌ఫర్టులో) గౌరవ డాక్టరేట్ బిరుదు సమర్పించ నిశ్చయించినట్లు పశ్చిమ జర్మనీ [illegible] ప్రకటించింది.

డాక్టర్ రాధాకృష్ణన్ నవంబర్ 16వ తేదీన ఫ్రాంక్‌ఫర్ట్ రానున్నారు.

[illegible] పశ్చిమ జర్మనీ [illegible] ప్రెసిడెంట్ [illegible] డాక్టర్ రాధాకృష్ణన్ గౌరవార్థం విందు [illegible].

కొత్త 10 రూపాయల నోట్లు

బొంబాయి, నవంబర్ 14—త్వరలో పది రూపాయల నోట్ల కొత్త సరళి జారీచేయబడుతుందని రిజర్వు బ్యాంకి నేడు ప్రకటించింది. కొత్త నోట్ల డిజైనులో మార్పు ఏమీ వుండదు కాని నంబర్ల చోట "ఏ" ఇంగ్లీషు పెద్ద అక్షరం ముద్రించబడి వుంటుందట.

న్యూఢిల్లీ, నవంబర్ 13— పర్యాటకం అభివృద్ధి చేసుకోడానికి స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌కు ఇండియా ప్రభుత్వం లైసెన్సు ఇచ్చినట్టు తెలుస్తున్నది. [illegible] ఇటీవల పెరిగింది. దీనిని [illegible] లైసెన్సు ఇవ్వబడిందట.

మంత్రి శ్రీ వి. బి. రాజు ఎన్నిక త్రోసివేత

ఎన్నిక ఖర్చులన్నీ పూర్తిగా చూపలేదని ఎలెక్షన్ ట్రిబ్యునల్ తీర్పు

(మన విలేకరి) హైదరాబాద్, నవంబర్ 14—

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజు గారి ఎన్నిక చెల్లదని శ్రీ డబ్ల్యు. ఎస్. కృష్ణస్వామి నాయుడు గారితో ఏర్పడిన ఎలక్షన్ ట్రిబ్యునల్ నేడు తీర్పు చెప్పింది.

శ్రీ రాజుగారు గత ఎన్నికలలో హైదరాబాదు నగరంలోని అబిడ్ నగర్ నియోజకవర్గం నుంచి ఎన్నికైనారు. ఆయనతో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు, ఒక సోషలిస్టు అభ్యర్థి పోటీ చేశారు.

వారిలో ఒకరైన శ్రీ వి. రామచంద్రరావు గారు, వోటర్లను పోలింగ్ స్టేషన్‌కు చేర్చడానికి గాను శ్రీ రాజుగారు బండ్లను ఏర్పాటు చేశారని, ఎలక్షన్ కమిషన్‌కు అందజేసిన ఎన్నికల జమా ఖర్చులలో అన్ని ఖర్చులను చేర్చలేదని ఆరోపిస్తూ ఎన్నికల అర్జీని దాఖలు చేయగా, వానిని ఎలక్షన్ ట్రిబ్యునల్ విచారించి, అవి ధ్రువపడినట్టు ఇప్పుడు తీర్పు చెప్పింది.

మంత్రివర్గ సభ్యుని ఎన్నిక చెల్లదని ఎలక్షన్ ట్రిబ్యునల్ ప్రకటించడం ఇక్కడ ఇదే ప్రథమం.

ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 77 (1) (2) సెక్షన్లను ధిక్కరించడం జరిగిందని, శ్రీ రాజుగారు విడిగా, సరైన జమాఖర్చులను వుంచలేదని, దాఖలుచేసిన పత్రాలు అలాంటి కాతాకు అసలు నకలుగా లేవని కూడా ఎలక్షన్ ట్రిబ్యునల్ వారు కనుగొన్నారు.

మొదటి ప్రతివాది (శ్రీ రాజుగారు) అనుమతితో రిక్షాలను, మోటారుకార్లను అద్దెకు తీసుకొనడం, సేకరించడం జరిగిందని ఇలా చేయడం ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం ఎన్నికల అవినీతి కాగలదని కూడా జడ్జి చెప్పారు.

చట్టరీత్యా ఎన్నికల ఖర్చులకు గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించడ మనేది, ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని కొత్త పరిమితికి మించిన ఖర్చులు జరగరాదనే ఉద్దేశ్యంతో జరిగిందని వివరిస్తూ, హైదరాబాద్ జిల్లా కాంగ్రెసు కమిటీ వంటివి ఖర్చులు చేయడానికి అనుమతించి, వానిని ఎన్నికల ఖర్చులలో చేర్చకపోవడంవల్ల, చట్టరీత్యా ఖర్చులకు పరిమితి సంగతి ఎలా వున్నా, కాంగ్రెసు ఎన్నికల సంఘం ఎంత సొమ్మునైనా ఖర్చు చేయవచ్చుననే పరిస్థితి ఏర్పడుతుందని, ఇది ఎలక్షన్ కమిషన్ దృష్టిలోనికి రాదని కూడా అన్నారు. రాజకీయ పార్టీలు, తదితర ఆర్గనైజేషన్లు ఇలాంటి ఖర్చులు చేయకుండా నివారించడానికే చిత్తు బిల్లులో ఇందుకు ఉద్దేశించిన క్లాజును పార్లమెంటువారు దానిని ఆమోదించేలోగా విసర్జింపు చేసివున్నారని కూడా వివరించారు.

శ్రీ రాజుగారు తన ఎన్నికల ఖర్చుగా 5,368—9—9 చూపించారు. చట్టరీత్యా ఆయన 7,000 రూపాయల వరకు ఖర్చు చేయవచ్చు. ఎన్నికల సందర్భంలో పెక్కు ఖర్చులు జరిగాయని, వానికి శ్రీ రాజుగారి అనుమతి కలదని, కాని వానిని ఎన్నికల జమాఖర్చులలో ఆయన చూపలేదని కూడా ఎలెక్షన్ ట్రిబ్యునల్ వారు తమ తీర్పులో వివరించారు. వోటర్ల సౌకర్యం కోసం ఏర్పాటుచేసిన రిక్షాలకు చెల్లించిన బాడుగను కూడా శ్రీ రాజుగారు తమ కాతాలో చూపవలసిందని, అది హెచ్చు మొత్తంలో వుండి వుండవచ్చునని అన్నారు. అలాగే వోటర్ల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన కార్లకు, టాక్సీలకు కూడా పెట్రోలు వగైరాల కింద జరిగిన ఖర్చులు ఇందులో అంతర్భాగం కాగలవు. కాని అవి అలా చూపబడలేదని చెప్పారు.

ఎలక్షను ట్రిబ్యునల్ వారు ఎన్నికలకు జరిగిన ఖర్చులను, సాక్ష్యంమీద తెలియవచ్చిన ఖర్చులు, తెలియరానప్పటికీ చేర్చవలసిన ఖర్చులు అనే రెండు భాగాలుగా విభజించారు. ఇందులో మొదటి వర్గానికి చెందినవి 4229—7—9 అని ట్రిబ్యునల్ వారు కనుగొన్నారు. రెండవ మొత్తాన్ని పూర్తిగా తెలుసుకున్నప్పుడు, అది అసలు మొత్తం కంటె హెచ్చుగా వుంటుందన్నారు. ఇలా వున్న రెండు మొత్తాలను కలిపి చూస్తున్నప్పుడు, శ్రీ రాజుగారు చట్టరీత్యా నిర్ణయించిన దానికంటె హెచ్చు మొత్తాన్ని ఎన్నికలకు ఖర్చు చేశారనే నిర్ణయానికి ఎలక్షన్ ట్రిబ్యునల్ వచ్చింది. ఇది ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని ధిక్కరించడమేనని, దాని నిబంధనల ప్రకారం ఎన్నికలలో అవినీతి చేసినట్టుగా చివరకు స్థిరపరచారు.

ఎన్నికలలో ఒక పోలింగ్ వద్దకు రెండు లారీలలో వోటర్లను చేరవేస్తున్నారని అక్కడి ప్రిసైడింగ్ ఆఫీసరుకు అర్జీదారు చేసిన ఫిర్యాదు పత్రాలు వంటి కొన్ని ఎలక్షన్ రికార్డులను దాఖలు చేయనందుకు ప్రభుత్వంమీద ట్రిబ్యునల్ కొన్ని రిమార్కులు చేసింది. ఎన్నికల పత్రాలు చాలా ముఖ్యమైనవని, అవి కనిపించడం లేదని చెప్పడం శోచనీయమని విమర్శించారు.

చివరకు ట్రిబ్యునల్‌వారు శ్రీ వి. బి. రాజు గారి ఎన్నిక చెల్లదని చెబుతూ, అలా ప్రకటించడంతోపాటు తాను ఎన్నికైనట్టుగా ఆదేశించాలని అర్జీదారు శ్రీ రామచంద్రరావుగారు చేసిన విజ్ఞప్తిని త్రోసివేశారు. అయితే అర్జీదారుకు ఖర్చులకింద 1,000 రూపాయలను శ్రీ రాజుగారు చెల్లించాలని కూడా ట్రిబ్యునల్‌వారు ఆదేశించారు.

శ్రీ వి. బి. రాజుగారి తరఫున అడ్వొకేట్-జనరల్ శ్రీ సి. నరసరాజుగారు, శ్రీ కామరాజు కృష్ణమూర్తిగారు, శ్రీ ఎ. సత్యనారాయణరావు గారు వాదించగా, అర్జీదారు తరఫున శ్రీ బి. పి. జీవన్, శ్రీ శివశంకర్‌గార్లు వాదించారు.

జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు

—నెలకొల్పడానికి రెండు బిల్లులు

హైదరాబాద్, నవంబర్ 15—

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం, జిల్లాలు, పంచాయతీల స్థాయిలో పరిపాలనా వ్యవస్థను మెరుగు పరచడానికి ఉద్దేశించిన జిల్లా పరిషత్తు, పంచాయతీ సమితుల బిల్లులను నేటి సమావేశంలో ఆమోదించింది.

నవంబరు 24 [illegible] శాసన సభలో [illegible] ప్రతిపాదించ [illegible].

ఈ బిల్లుల ప్రకారం [illegible] జిల్లాబోర్డుల స్థానే [illegible].

సమితులు బ్లాకు [illegible] పంచాయతీ [illegible].

జిల్లా పరిషత్తులలో జిల్లా అధికారులు, [illegible] పంచాయతీ సమితుల అధ్యక్షులు కూడా సభ్యులుగా వుంటారు. [illegible] పంచాయతీ సమితులలో [illegible] వుంటారు [illegible] ప్రాంతం [illegible].

ఇండియాకు బ్రిటన్‌చే కోటిపౌనుల సహాయం

లండన్, నవంబర్ 14—

1955 వ సంవత్సరపు స్టెర్లింగ్ నిల్వల చట్టంకింద 1962-64 సంవత్సరాలలో ఇండియాకు ఇయ్యవలసిన మొత్తంలో కోటి పౌనులను అడ్వాన్సుగా వాయిదాలలో యివ్వడానికి బ్రిటన్ ఏర్పాట్లు చేసిందని కామన్‌వెల్త్ సంబంధాల కార్యాలయం నేడు ప్రకటించింది.

[illegible] బ్యాంకు [illegible] పాకిస్తాన్ [illegible] ఫలితంగా 1959 [illegible] 31 న [illegible] బ్రిటిష్ ప్రభుత్వం [illegible] 3,85,00,000 [illegible] అర్థిక [illegible] పేర్కొన్న కోటి పౌనుల మొత్తం ఇండియా [illegible] మొత్తం ఎక్స్‌పోర్ట్ గ్యారెంటీ [illegible] (1949) [illegible] ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నట్లు కామన్‌వెల్త్ సంబంధాల కార్యాలయం ప్రకటనలో వెల్లడించబడింది.

ఇండియా ఆర్థికపు చిక్కులను చూచి దేశం [illegible] సూచకంగా [illegible] కామన్‌వెల్త్ సంబంధాల శాఖ ప్రతినిధి [illegible].

కోటి స్టెర్లింగ్ పౌనులకు స్టెర్లింగ్ నిల్వల చట్టం (1955) [illegible] [illegible] వహించింది.

ఉన్ని గుడ్డలు

శీతాకాలం నుంచీ, ఎముకలు కొరికే చలినుంచీ రక్షణ పొందడానికి

రేమండ్ వులెన్ మిల్స్ జనతా రగ్గులు, రేమండ్ రగ్గులు, పాపులర్ రగ్గులు, పీపిల్స్ రగ్గులు, జనతా శాలువలు, సుధామ శాలువలు, లక్ష్మీ శాలువలు, గోపాల్ శాలువలు, హనుమాన్ శాలువలు

ఇంకను

'లీడర్' వులెన్ మిక్స్ అండ్ ఆసియన్ ప్యూర్ వులెన్ హోజైరి అనగా స్లీప్ ఓవర్లు, పుల్ ఓవర్లు, జాకెట్లు, కోట్లు, మఫ్లర్లు, మంకీ క్యాపులు పిల్లల దుస్తులు.

అందరి అభిరుచులకు తగినట్లు అందమైన రంగులలో

డీలర్లకు, స్టాంపేషన్ సప్లయర్లకు ప్రత్యేకంగా తగ్గింపబడిన ధరలకు సప్లయి చేయబడును.

కొత్త ధరల జాబితాకు వ్రాయండి

ఎం. కన్యాలాల్ అండ్ బ్రదర్స్

రేమండ్ మిల్స్ సబ్ ఏజంట్లు చిక్ పేట, బెంగుళూరు-2.

Phone 4669.   Tele: "HOSIERY."



ఆగ్నేయ రైల్వే

పూరి - హైదరాబాద్ ప్యాసెంజరు బండ్ల రాకపోకలలో స్వల్పమార్పులు

1-10-58 నుండి అమలులోనున్న ఆగ్నేయ రైల్వే టైంటేబిల్ పేజీ 7, ... 36, 37 పేజీలలో హైదరాబాద్ ఎక్స్ ... 48 అప్, 47 డౌన్ (పూరి—హైదరాబాద్ ప్యాసెంజర్లు) కు చూపబడిన రాకపోకల వేళలు ... ప్రకారము స్వల్పంగా మార్చబడినవి.

48 అప్. హైదరాబాద్ 47 డౌన్
08—45 గం. రా. పో. 20—05 గం.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్

ఆగ్నేయ రైల్వే – టెండర్లు

SEALED tenders are invited for tender No Con COS 33 1 35 F1 58 for supply of 16 tons 1G Bolt "J with square nuts 3'8'x6' long to I.S.S. 730-1956 Tenders will be opened on 10-12-58 at 12 noon

టెండరు ఫారములు ఆగ్నేయ రైల్వే, కలకత్తా—23, గార్డెన్ రీచ్‌లోని దిగువ సంతకందారు(కన్‌స్ట్రక్షన్ స్టోర్స్)ఆఫీసు వద్దనుండి పొందవచ్చును. ఒక్కొక్క కాపీకి రు. 2/- (వాపసు చేయబడదు) బయటవున్న ఫారము కైనచో ... ఈ రైల్వే చీఫ్ కాషియరుకు చెల్లించి పిదప నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

రు. 500/— బయానా సొమ్ము ... కాషియరు వద్ద డిపాజిటు చేసి, ... రశీదు టెండర్లతో చేర్చి పంపవలెను. లేనిచో టెండరు నిరాకరింపబడగలదు. స్టోర్స్ కంట్రోలర్‌వద్ద ఇదివరకే రు.1,000/- పర్మనెంట్‌డిపాజిట్టు పెట్టియున్న కంట్రాక్టర్లు బయానా సొమ్ము చెల్లింప నవసరంలేదు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు టెండర్లతో సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్టును జతపరిచి పంపవలెను.

స్టోర్స్ కంట్రోలరు.

సంగ్రహ ప్రకటనలు

సదవకాశము

ప్రీ యూనివర్సిటీ, మెట్రిక్, ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాస్ అయినవారును, తప్పిన వారును మా కాలేజీ కేంద్రమున 1959 జనవరి, ఏప్రియల్‌లలో జరుగు డి. కాం. (డిప్లొమా ఇన్ కామర్సు) (ఢిల్లీ, బొంబాయి) పరీక్షలకు చదువ నర్హులు. ఇంటర్ డి. కాం. ప్యాస్ అయినవారు బి. కాం చదువవచ్చును. ఈ పరీక్షలు ప్యాస్ అయినవారికి ఉద్యోగావకాశములు గలవు. ఆంధ్ర యూనివర్శిటి బి. ఏ., బి. కాం, ఇంటర్, పి. యు. సి, మెట్రిక్ మార్చి 1959 పరీక్షలకు అన్ని గ్రూపు సబ్జక్టులలో సలక్షణమైన శిక్షణ యివ్వబడును. సీట్లు పరిమితము. వివరములకు 25 న. పై. పంపవలయును.

ప్రిన్సిపాల్, జనతా కాలేజి, వాచ్ రోడ్డు, గుంటూరు—1.

ప్రకటన

బాపట్ల మునిసిపాలిటి

బాపట్ల మునిసిపాలిటీలో ఈ దిగువ సుదువరించినపనులు చేయుటకుగాను 20—11—58 తేదీ సా. 4 గం. వరకు మునిసిపల్ ఆఫీసు నందు శ్రీ కమీషనరు గారిచే గాని, లేక వారి అధికారము పొందిన వారిచేగాని సీలు వేసిన టెండర్లు మునిసిపల్ రిజిస్టర్డు కంట్రాక్టరుల నుండి తీసుకొనబడునని ఇందు మూలముగా తెలియపరచడ మైనది. టెండరు ఫారములు మునిసిపల్ ఆఫీసు నందు ఫారము 1 కి రు. 4/—లు చొప్పున చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు మునిసిపల్ ఆఫీసుకు వ్రాసుకొని గాని, ఆఫీసు పనిచేయు కాలమందు స్వయముగా వచ్చిగాని తెలుసుకొనవచ్చును.

1. ఉప్పరపాలెం రోడ్డు నుంచి బాపట్ల—పెదనందిపాడు రోడ్డు వరకు గల రైలుపేట మెయిన్ రోడ్డుకు తారు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 10,500/—
   చెల్లించవలసిన డిపాజిటు రు. 525/—
2. మునిసిపల్ హైస్కూలు వెనుక ప్రక్కనుంచి రైలుగేటు వరకు గల ఉప్పరపాలెము రోడ్డుకు తారు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 2,200/—
   చెల్లించవలసిన డిపాజిటు రు. 110/—
3. తేరు వీధి నుండి పింజమూరి వారి వీధి వరకు గల రోడ్డుకు తారు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 1,300/—
   చెల్లించవలసిన డిపాజిటు రు. 65/—
4. తేరు వీధి నుండి పింజమూరి వారి వీధి వరకు గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయము రోడ్డుకు తారు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 1,600/—
   చెల్లించవలసిన డిపాజిటు రు. 80/—
5. శ్రీ భావనారాయణ స్వామి దేవాలయము నుండి సిర్లిమద గోడ్డ వరకుగల రోడ్డుకు తారు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 2,000/—
   చెల్లించవలసిన డిపాజిటు రు. 100/—
6. విజయలక్ష్మీపురము రెండవలైన్ రోడ్డుకు మరమ్మత్తు చేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 1,700/—
   చెల్లించవలసిన డిపాజిటు రు. 85/—

(సం) వై. వి. సుబ్బారావు, కమీషనరు, మునిసిపల్ ఆఫీసు, బాపట్ల, 12—11—58.

గత అక్టోబర్‌లో మధురై పట్టణంలో పోలీస్ కానిస్టేబుల్ చిన్ను హత్య గావించబడిన సందర్భంలో మధురై మునిసిపల్ కౌన్సిలర్ యం. హీరా శుక్రవారంనాడు సేలంలో అరెస్టు గావించబడినాడు.

ఆంధ్రప్రభ
ఎడిటర్ నార్ల వెంకటేశ్వర రావు
1958 నవంబర్ 16 ఆదివారం

విజ్ఞాన భిక్ష

ఆంధ్రదేశం దాతలకు గొడ్డుపోలేదు. తెనుగు జాతిలో దానకర్ణులు కరువు కాలేదు. తెనుగు వాని చేతికి ఎముక లేదు.

తమ పూర్వీకులు నెలకొల్పిన విజయనగరం మహారాజా కళాశాలకు మొన్న ఆంధ్ర సోషలిస్టు పార్టీ నాయకుడు, లోక సభా సభ్యుడు శ్రీ పి. వి. జి. రాజు ప్రకటించిన భూరివిరాళమే పైన మేము వ్రాసిన వాక్యాలకు పరమ తార్కాణం.

దాదాపు నూరేళ్ళ కిందట ఉన్నత పాఠశాలగా ప్రారంభమై, ప్రథమశ్రేణి కళాశాలగా అభివృద్ధి పరచబడిన పిమ్మట కూడా రాజపోషణ కిందనే కొనసాగుతూ వచ్చిన విజయనగరం కళాశాలకు 1947 లో శ్రీ పి. వి. జి. రాజు గారు ఒక భవనాన్ని దానం చేశారు. దానికి తోడు నేడు, పూర్వం తమ వంశీకులు కట్టించుకున్న కోటను—అందలి మోతీ మహల్, రౌండ్ మహల్, ఇతర కార్యాలయ భవనాలతో సహా—కళాశాలకు దఖలు పరిచారు.

అంతటితో తనివినొందక, తనకు గల రెండువేల ఎకరాల భూమిని కూడా పై విద్యా సంస్థకే కట్టబెట్టారు. విజయ నగరం మహారాజా కళాశాలలో సాహిత్య, శాస్త్ర, విజ్ఞాన శాఖల నిధికి గాను పైనుదహరించిన ఆస్తి యావత్తు వినియోగం కాగలదట.

శాతవాహనుల నాటినుంచి నిన్న మొన్నటి వరకు కూడా తెనుగు సాహిత్యం, తెనుగు కళలు రాజపోషణ క్రింద వర్ధిల్లడం సుప్రసిద్ధమే. కవులకు, కళాభిజ్ఞులకు గజారోహణలు, గండపెండేరాలు, కనకాభిషేకాలు, తులాభారాలు జరప బడడం కూడా యథార్థమే.

ఇటీవలి కాలంలో అట్టి సంప్రదాయాన్ని పోషించిన వారిలో మొట్టమొదట పేర్కొనదగిన వ్యక్తి ఆంధ్రభోజుడుగా, రసజ్ఞశేఖరుడుగా ప్రసిద్ధికెక్కిన శ్రీ ఆనంద గజపతి మహారాజు. సంస్థానాలు, సంస్థానాధీశులు అంతరించి, సర్వ సమతా సిద్ధాంతంపై నవసమాజ నిర్మాణం జరుగుతున్న ఈనాడు తిరిగి అదే వంశానికి చెందిన శ్రీ పి. వి. జి. రాజు పురోగామి దృక్పథాన్నే కాక, వంశక్రమానుగతమైన విద్యాభిమానాన్ని, దానతత్పరతను ప్రదర్శించడం ప్రశంసనీయం.

మొన్న విజయనగరంలో జరిగిన బహిరంగ సభకు అధ్యక్షత వహిస్తూ ఆంధ విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ వి. ఎస్. కృష్ణ పక్కాణించినట్టు ఆంధ్ర ప్రదేశ్ విస్తీర్ణం, జనాభాలను బట్టి రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల సంఖ్యను మూడునాల్గింతలు పెంచడానికైనా అవసరం వున్నది. అందుచేత, శ్రీ పి. వి. జి. రాజుగారిచ్చిన విరాళానికితోడు దానశీలురైన శ్రీమంతులు, స్థానిక ప్రముఖులు నిధికి సాయపడిన పక్షంలో తెలుగువారికి విజయనగరంలో మరొక విశ్వవిద్యాలయం స్థాపనకావడానికి, విజయనగరం విద్యానగరంగా శోభించడానికి ఎంతోకాలం పట్టదు.

సంఘంలోని ప్రతివ్యక్తి కనీసపు జీవితావసరాలను తృప్తి పరచడానికి ప్రయత్నం జరుగుతున్న ఈ రోజులలో, దేశ విస్తృతంగా విద్యాభివృద్ధికై ప్రభుత్వం చేస్తున్న కృషికి దోహదపడి వదాన్యులైన వారు శక్తివంచనలేకుండా ప్రజలకు విజ్ఞాన భిక్షను పెట్టడం ముఖ్య కర్తవ్యం.

ఇటి సముద్యమానికి మార్గదర్శకులైనందుకు శ్రీ పి. వి. జి. రాజుగారినీ, వారిని ఇట్టి పనికి ప్రోత్సహించిన స్వామి జ్ఞానానంద గారినీ అభినందిస్తున్నాము.

రోదసీ సమస్యలపై సమితి ప్రత్యేక సంఘం

రాజకీయ సంఘానికి 20 రాజ్యాల తీర్మానం

మిత్రరాజ్య సమితి కార్యాలయం, నవంబర్ 13—రోదసీ సమస్యంపై ఒక ప్రత్యేక మిత్ర రాజ్య సమితి సంఘం స్థాపించబడాలని పాశ్చాత్య రాజ్యాల మద్దతుతో రూపొందించబడిన తీర్మానాన్ని నేడు సమితి రాజకీయ సంఘంలో ఇరాన్, నేపాల్‌లు మరి 18 రాజ్యాలతో కలిసి ప్రవేశ పెట్టాయి.

ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన తక్కిన 18 రాజ్యాలు ఇవి : అమెరికా, ఆస్ట్రేలియా, బెల్జియం, బొలీవియా, కెనడా, డెన్మార్క్, ఫ్రాన్సు, గ్వాటిమాలా, ఐర్లండ్, ఇటలీ, నెదర్లాండ్స్, న్యూజిలెండ్, స్వీడన్, టర్కీ, దక్షిణాఫ్రికా, బ్రిటన్, ఉరుగ్వే, వెనిజులా.

మిత్రరాజ్య సమితి రోదసీ పరిశీలనకు ఒక ఏజెన్సీని నెలకొల్పాలని సూచిస్తూ క్రిందటి శుక్రవారంనాడు సోవియెట్ రష్యా ప్రవేశపెట్టిన తీర్మానానికి ప్రత్యామ్నాయంగా నేడు ఈ 20 రాజ్యాల తీర్మానం ప్రతిపాదించబడింది. అయితే, సోవియెట్ తీర్మానంలో రోదసిని సైనిక ప్రయోజనాలకై వినియోగించుకోరాదనే విశేషం వివిధ దేశాలలోని విదేశీయ సైనిక స్థావరాల రద్దు సమస్యతో ముడిపెట్టబడింది.

పోలీసు కాల్పులు

తదితర రాష్ట్ర ప్రభుత్వాలతో కేరళ సంప్రతింపులు

తిరువేంద్రం, నవంబర్ 15—పోలీసులు ఎప్పుడు కాల్పులు సాగించవచ్చు నన్న సమస్యపై ఒక విధానాన్ని నిర్ణయించేందుకై ఇతర రాష్ట్ర ప్రభుత్వాలతో కేరళ ప్రభుత్వం సంప్రదించనున్నదని కేరళ ముఖ్య మంత్రి శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్ నేడు ఇక్కడ అన్నారు.

పోలీసు కాల్పుల విషయమై కేరళ ప్రభుత్వం అమితంగా ఆందోళన చెందుతున్నదని వివరిస్తూ పోలీసులు కాల్పులు జరపవలసి వస్తే ఎదుటివారిని వధించేందుకే కాల్పులు సాగించాలని నియమాన్ని నిర్ణయించడం ఎంతమాత్రం వాంఛనీయం కాదని, ఈ నియమాన్ని సవరించి తీరాలని కూడా పత్రికా విలేకరుల గోష్ఠిలో నేడు కేరళ ముఖ్యమంత్రి అన్నారు.

కేరళలోని తాము మాత్రమే గాక, వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులు, తుదకు ప్రధాని కూడా పోలీసుల కాల్పుల పట్ల అనేకసార్లు ఆందోళన ప్రకటించినారని, ఒకసారి ప్రధాని నెహ్రూ ఈ విషయమై ముఖ్య మంత్రులకు వ్రాసి వున్నారని, ఇది చాలా తీవ్రమైన సమస్యయని, ఇందును గురించి చర్య తీసుకోవడం అత్యవసరమని కూడా ఆయన అన్నారు.

ప్రయివేట్ రంగం

డాక్టర్ గోపాలరెడ్డిగారి హామీ

అహమ్మదాబాద్, నవంబర్ 14—ఇండియా ఆర్థికంగా త్వరితగతిని అభివృద్ధి చెందాలని ఆశించేవారు ప్రయివేట్ రంగం అవసరమే కాని దాని పరిధిలో మాత్రమే అది అవసరమన్న విషయాన్ని గుర్తించాలని కేంద్ర రెవిన్యూ శాఖా మంత్రి డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డి గారు నేడిక్కడ పేర్కొన్నారు.

ఇండియన్ ఎక్స్‌చేంజి బ్యాంకి బ్రాంచికి ఆయన ప్రారంభోత్సవం జరుపుతూ ఇండియాలో ప్రయివేట్ రంగం క్రమ క్రమంగా విస్తరింపజేయబడి, ప్రయివేట్ రంగం త్రోసివేయబడుతున్న దన్న ఆరోపణలను ఖండించి, ప్రయివేట్ రంగాన్ని రద్దుచేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని హామీ ఇచ్చారు.

ప్రభుత్వపు పన్నుల విధానం దేశోత్పత్తి దయ్యాన్ని అరికట్టుతున్నదని, ప్రయివేట్ రంగం పని చెయ్యకుండా నిరోధిస్తున్నదని చెయ్యబడిన ఆరోపణ సత్య దూరమని నొక్కి చెప్పారు. పారిశ్రామికాభివృద్ధికి ప్రయివేటు రంగానికి విశేషావకాశాలను ప్రభుత్వం వదిలి వున్నదని ఆయన వక్కాణించారు. ప్రయివేటు రంగానికి సహాయం చెయ్యడం నిమిత్తం అనేక ఆర్థిక సంస్థలను ప్రభుత్వం నెలకొల్పిందని చెప్పారు.

కలకత్తాలో వేజ్ కమిటీ విచారణ

కలకత్తా, నవంబర్ 14—వర్కింగ్ జర్నలిస్టుల వేతనాలను నిర్ణయించడానికి నియమింపబడిన వేజ్ కమిటీ నేడు ఇక్కడి అసెంబ్లీ హాలులో విచారణ ప్రారంభించింది. పాట్నా పత్రికలు "సెర్చ్‌లైట్", "ప్రదీప్" ల యజమానులు, శివార్‌లోని డాల్టన్‌గంజికి చెందిన ప్రెస్ కరస్పాండెంట్ల అసోసియేషన్, కటక్‌కు చెందిన "ఈస్టరన్ టైమ్స్", కాశీకి చెందిన "సంసార్" ల ప్రతినిధులు నేడు సాక్ష్యమిచ్చారు.

నవంబరు 18 వ తేదీ వరకు వేజ్ కమిటీ ఇక్కడ విచారణ జరుపుతుంది. ఆ రోజున ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యజమానులు కూడా సాక్ష్యమిస్తారు.

బ్రిటిష్ పార్లమెంట్ సభ్యులు ఒయిదుగురు గల ప్రతినిధివర్గం శనివారంనాడు కొలంబో చేరింది.



సోవియెట్ మాజీ ప్రధాని మార్షల్ బుల్గానిన్‌పై కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేకవర్గ సభ్యుడని శ్రీ కృశ్చేవ్ ఆరోపించాడు

చదువు, సందెలు నేర్వడం బాలబాలికల జన్మహక్కు

ఢిల్లీలో "బాల్ భవన్" శంకుస్థాపన చేస్తూ ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

బాలల సమస్యలను పరిష్కరిస్తే దేశసమస్యలే పరిష్కారం కాగలవని ఆశాభావం

న్యూఢిల్లీ, నవంబర్ 14—

భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడు జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఇక్కడ "బాల్‌భవన్"కు శంకుస్థాపనచేస్తూ చదువుకోడం ప్రతి బాలబాలికల జన్మహక్కన్నారు. "శిక్షణ ప్రేమాదరాలు, తగిన దుస్తులు, జీవితాభివృద్ధికి అవకాశాలు పొందడం, ప్రతిబాలల జన్మహక్కు" అని ఆయన నొక్కి వక్కాణించారు.

తర్వాత ప్రధాని "బాలల రైల్వే"కు దాని ఇంజనులో ఎక్కి ప్రయాణం చేయడం ద్వారా ప్రారంభోత్సవం జరిపారు.

ఈ చిన్ని రైలు "ఫీల్‌గాంవ్" స్టేషను నుంచి, బయలుదేరగానే అక్కడ వినోదం చూడడానికి వచ్చిన వేలాది బాలలు "చాచా నెహ్రూ జిందాబాద్" అని నినాదాలు చేశారు. చిన్న ఇంజనులో డ్రైవరు ఎక్కన కూచున్న ప్రధాని నెహ్రూ తన టోపి రుమాలు ఎత్తి ఊపారు.

పిల్లలతో కిటకిట లాడుతున్న రైలును ఎక్కడానికి సంకోచిస్తూ, "ఇంతమంది పిల్లలను చూచి నేను భయపడి పోయాను" అన్నాడు రైల్వే శాఖా మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం "మీకేమీ భయం లేదు. ఇంజనులో పండిట్‌జీ కూర్చున్నారు" అని అన్నాడు. అయితే మనం సురక్షితంగా ఉంటాము" అని అంటూ పంత్ పెట్టె ఎక్కాడు.

ప్రధాని నెహ్రూ బండి తిరిగి వచ్చిన తర్వాత ఇంజను దిగి, ఇంజను డ్రైవరుతో సహా ఫైర్‌మెన్‌తోను, గార్డుతోను కరచాలనం చేశారు. వారు ముగ్గురు రైల్వే ఉద్యోగులు. "పిల్లలు స్వయంగా రైలు నడపడానికి మీరు త్వరలో నేర్పాలి. పిల్లలు నేర్చుకున్న తరువాత మీరు ఇక్కడ నుంచి బదిలీ చేయబడుతారు" అని ప్రధాని వారితో అన్నారు.

అంతకుముందు ప్రధాని నెహ్రూ బాలల సమావేశంలో ప్రసంగిస్తూ, బాల్ భవన్‌ను అన్ని వర్గాల ప్రజల పిల్లలు—బీదవారు ధనవంతులు వినియోగించుకోవాలని అన్నారు. ఢిల్లీలోని పిల్లలందరికీ ఈ బాల భవన్ చెందవలసినదని వాస్తవమేనని, కాని, బిహారి పిల్లలు, లేనివారి పిల్లలు అని కాని, అధికారుల పిల్లలు, ఇతరులు అని గాని, ఎలాంటి విచక్షణా చూపబడదనీ అన్నారు ఆయన ఇంకా ఇలా అన్నారు :

"పిల్లలకు ఎక్కువ తక్కువనే భేదా లేవీ తెలియవు. వాళ్ల తలిదండ్రులు ఏమి పని చేసినా వారందరూ సమానం. పిల్లలు ఎదిగిన తర్వాత పెద్దవారిలో కంటె వారిలో సమానభావం హెచ్చుగా వుండగలదని ఆశిస్తున్నాను. వృత్తులలో గాని అధికారాలలో గాని కులమత తత్వమేమీ వుండరాదు.

"స్వరాజ్యం ప్రతి భారతీయుని జన్మహక్కని 50 సంవత్సరాల క్రితం తిలక్ అన్నాడు నేడు ఆ సూత్రాన్ని పిల్లల హక్కులకు కూడ వినియోగించవచ్చు. ప్రేమాదరాలు పొందడం పిల్లల హక్కు, చదువు సందెలు నేర్చి, ఇతరులతో పాటు జీవితంలో సమానావకాశాలు పొందడం వారి జన్మహక్కు. పిల్లలకు వారి జన్మహక్కును పొందే అవకాశం కలిగిస్తే భారతదేశ సమస్యలు పరిష్కరించబడుతాయి.

"పిల్లలు హెచ్చు తగ్గులనే భావం లేకుండా, సమాన భావంతో ఆటలాడుతూ పెరిగి పెద్దవారు కావడానికి పట్టణాలలోను గ్రామాలలోను "శిశు గృహాల" నెలకొల్పడం సాధ్యమనే అనుకుంటున్నాను."

దేశం నాలుగంచులా నెహ్రూ జన్మదినోత్సవం

ఆనందభవన్‌లో వేడుకలు

అలహాబాద్, నవంబరు 14— ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవం నేడు జాతీయ బాలల దినోత్సవంతోపాటు దేశ మంతటా మహోత్సవంతో జరుపబడింది.

ప్రధాని నెహ్రూ జన్మస్థలమైన అలహాబాదులోని వారి ఇల్లు ఆనందభవన్ నేడు నగరవాసులందరినీ ఆకర్షించింది. అన్ని రంగాలవారు ఉదయం నుంచే ఆనందభవన్‌కు రాసాగారు. ఆనందభవన్‌లోనివారు పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. నగరంలోని కళాశాలలోను, పాఠశాలలోను బాలల దినోత్సవం, ప్రధాని జన్మదినోత్సవం జరుపబడ్డాయి. సిటీ కాంగ్రెసు కార్యాలయంలో పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంలో స్థానిక ఫౌంటెన్ పెన్ల తయారీ ఫ్యాక్టరీ ఒడి పిల్లలకు 500 ఫౌంటెన్ పెన్నులు బహూకరించింది.

బొంబాయి గవర్నర్ ప్రశంస

బొంబాయి, నవంబరు 14— ప్రధాని నెహ్రూ 69 వ జన్మదినోత్సవం సందర్భంగా ఇంటర్‌నేషనల్ క్లబ్‌వారు ఏర్పాటుచేసిన విందులో బొంబాయి గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ సరళ స్వభావుడు, సహృదయుడు, విశాలహృదయుడు అని ప్రశంసించారు. ప్రధాని నెహ్రూ సాధారణంగా ప్రజలు అర్థం చేసుకొనే రాజనీతిజ్ఞుడు కాదని, గాంధీజీ, నెహ్రూ రాజకీయాలలో నైతికపు విలువలు ప్రవేశపెట్టారని అన్నారు.

ఇంటర్‌నేషనల్ క్లబ్ అధ్యక్షుడు యూనియన్ రవాణా, రహదారి శాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రసంగిస్తూ, ప్రధాని నెహ్రూ నేడు ప్రపంచంలో జీవించిన ప్రజాస్వామ్యవాదులలో అగ్రగణ్యుడని, ప్రధాని నెహ్రూ ప్రజాస్వామ్య ప్రభుత్వం స్వరూపం కాదని, జీవిత విధానమని అన్నారని. ఆ ప్రధాన దృష్టితోనే ప్రధాని ప్రపంచ శాంతి సామరస్యాలు నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు.

కాశ్మీర్‌లో ఉత్సవం

శ్రీనగర్, నవంబరు 14—ప్రధాని జన్మదినోత్సవం, బాలల దినోత్సవం జరుపుడానికి నేడిక్కడ జరిపిన ఏర్పాట్లలో కిండర్ గార్టన్ తరగతుల విద్యార్థులు ప్రధాని నెహ్రూ జీవితంలోని వివిధ ఘట్టాలను ప్రదర్శించడం విశేషం.

కాశ్మీర్ అంతటా ప్రధాని జన్మదినోత్సవాన్ని ప్రజలు ఉత్సాహంతో జరిపారు. ప్రధానికి పెక్కు బహుమానాలు పంపబడ్డాయి.

కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ బాలల సమావేశంలో ప్రసంగిస్తూ, నవభారత మహానిర్మాత జన్మదినోత్సవంలో ఇతర రాష్ట్రాల ప్రజలతో కాశ్మీర్ ప్రజలు కూడా చేరుతున్నారని అన్నారు. ప్రధాని నెహ్రూ జీవిత చరిత్ర ఉదాహరణప్రాయమైనది, అది దేశాభ్యుదయం కోసం పాటుపడడానికి ప్రజలను ప్రోత్సహించిందని అన్నారు.

ప్రధాని నెహ్రూ తన జీవితాన్ని భారతాభ్యుదయానికే కాక, ప్రపంచ శాంతికే అంకితం చేశాడని అన్నారు.

జమ్మూలో జరిగిన బాలల దినోత్సవంలో కాశ్మీర్ న్యాయ, రెవెన్యూ శాఖామంత్రి శ్రీ దీనానాథ్ మహాజన్ ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవాన్ని బాలల దినోత్సవంగా జరుపడం ప్రశంసనీయమని, ప్రధాని నెహ్రూ మహానాయకుడు మాత్రమే కాక, ప్రపంచ శాంతియత్నానికి మార్గదర్శకుడని అన్నాడు.

ప్రధాని నెహ్రూకు జన్మదిన బహూకరణలు

న్యూఢిల్లీ, నవంబరు 14— ప్రధాని నెహ్రూకు నేడు జన్మదినోత్సవం సందర్భంగా కమ్యూనిటీ అభివృద్ధి ప్రాంతాల ప్రజలు 1700 కు పైగా పాఠశాలలు, 3377 ఎకరాల భూమిని బహూకరించారు.

ప్రధాని నెహ్రూకు ఈ బహుమానాలు ఇవ్వబడినప్పుడు జరిపే తంతుం, ఉత్తరాల ఆల్బంను కమ్యూనిటీ అభివృద్ధి శాఖా మంత్రి శ్రీ ఎస్. కె. డే ప్రధానికి అందజేశారు.

ఈ సంవత్సరం ప్రధానికి చేయబడిన బహూకరణల్లో 400 బాలల వినోద కేంద్రాలు, ఒక క్రీడాస్థలం, దాదాపు 2,69,000 స్మాల్ సేవింగ్స్, పాఠశాలల అభివృద్ధికి 30,85,000 రూపాయలు ఉన్నాయి.

గ్రామ పాఠశాలలో పిల్లల మధ్యాహ్న భోజనానికి పశ్చిమ బెంగాల్ గ్రామీణులు 5,000 రూపాయలు విరాళ మిచ్చారు.

ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోని ప్రజలు 13 కొత్త పాఠశాలలు, 32 బాల గ్రంథాలయాలు, 58 వేల రూపాయలు బహూకరించారు. పుదుచ్చేరి ప్రజలు పిల్లలకోసం కొన్ని రేడియో సెట్లు బహూకరించారు.

నాగపర్వత ప్రాంతాలవారు ప్రధానికి ఒక కర్ర పళ్ళెం, ఐదు అలంకరించిన పాత్రలు, రెండు పట్టువస్త్రాల ఒరలు బహూకరించారు. పాఠశాలలకోసం 50 వేల రూపాయలు విరాళమిచ్చారు.

ఉత్తరప్రదేశ్ 743 కొత్త పాఠశాలలు బహూకరించి కొత్తగా విద్యా సౌకర్యాలు కలిగించడంలో ఇతర రాష్ట్రాల కంటె అగ్రస్థానం వహించింది.

త్రిపుర ఇతర వస్తువులతోపాటు ఒక సంచార శిశుపోషణశాలను బహూకరించింది.

ప్రధాని నెహ్రూకు కృశ్చేవ్ జోహార్లు

సోవియెట్ ప్రధాని శ్రీ నికిటా కృశ్చేవ్ నేడు భారత ప్రధాని పండిట్ నెహ్రూకు 69 వ జన్మదినోత్సవం సందర్భంగా పంపిన సందేశంలో "మీకు, మీ కుటుంబానికి దీర్ఘాయు రారోగ్య సౌఖ్యాలు కలుగాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాను. భారత ప్రజల శ్రేయస్సుకోసం, ప్రపంచ శాంతికోసం మీ రాజనీతిజ్ఞత నూతన విజయం సాధించుగాక! అని కోరడానికి అనుమతించండి" అని అన్నాడు.

డాక్టర్ హోచి - మిన్ జోహార్లు

వియత్ నామ్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ డాక్టర్ హోచి మిన్ నేడు ప్రధాని నెహ్రూను అభినందిస్తూ సందేశం పంపాడు.

వియత్ నామ్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ ఫామ్‌వాన్—డాంగ్ కూడా శుభ సందేశం పంపాడు.

బొంబాయిలో

బొంబాయి నగరంలో బాలల దినోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాలలో పెక్కు వినోదాలు జరిగాయి. ఉదయం పిల్లలకు 22 సినిమా థియేటర్లలో ఉచితంగా సినిమా చూపబడింది. సాయంకాలం వినోద ప్రదర్శనాలు జరిగాయి.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఏర్పాటుచేసిన బాలల సమావేశంలో అధ్యక్షుడు శ్రీ కె. కె. షా ప్రసంగిస్తూ, దేశాన్ని సవ్యమైన మార్గంలో నడపగల ఏకైక నాయకుడు నెహ్రూయేనని అన్నారు.

కటక్‌లో

కటక్‌లో బాలల దినోత్సవం, ప్రధాని జన్మదినోత్సవం బారాబతీ స్టేడియంలో గవర్నర్ శ్రీ వై. ఎన్. సుక్‌థాంకర్ అధ్యక్షతన జరిగింది. ప్రాథమికపాఠశాల విద్యార్థుల విచిత్రవేషధారణం, డ్రిల్లు, నాట్యాలు, ప్రపంచ శాంతికి ప్రధాని నెహ్రూ కృషిని గురించి వక్తృత్వపు పోటీలు జరిగాయి.

అపూర్వ సాహసం, అపూర్వ సేవ చేసిన ఇద్దరు బాలలకు గవర్నర్ పతకాలిచ్చారు. ఈ సంవత్సరం మొత్తం పదిహేను మంది బాలలకు పతకా లివ్వబడ్డాయి.

భువనేశ్వర్‌లో రెవిన్యూ మంత్రి శ్రీ సత్యప్రియ మహారాజ్ 3,000 మంది బాలల విద్యార్థులతో వందనం స్వీకరించారు. సాయంకాలం ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ మెహతాబ్ పిల్లల సమావేశంలో ప్రసంగించారు.

మలయాళంలో గవర్నర్ బూర్గుల సందేశం

తిరువేంద్రం, నవంబర్ 14—కేరళ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణారావుగారు నేడు యిక్కడ బాలల దినోత్సవానికి అధ్యక్షత వహించిన సందర్భంలో తొలిసారిగా మలయాళంలో ప్రసంగించారు.

కొంతసేపు తర్వాత ఆయన ఇంగ్లీషులో ప్రసంగిస్తూ, తను ఒకసారి ఎంత బాగా ప్రసంగించలేకపోయామని, ఇంకొకసారి బాగా ప్రసంగించడం మాత్రమే కాక మెప్పు వడయగలనని కూడా అన్నారు.

కోయిలాన్‌లో బాలల ఉత్సవ కార్యక్రమంలో పతాక వందనం, వినోద కార్యక్రమాలు, జరిగాయి. గవర్నమెంటు గర్ల్స్ స్కూలులో శిశు ప్రదర్శనం జరిగింది.

బాలల అభివృద్ధికి అన్నివిధాల కృషి

హైదరాబాద్ బాలల దినోత్సవంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి హామీ

హైదరాబాద్, నవంబర్ 14— ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ రాష్ట్రంలోని ఇతర పట్టణాలలోను నేడు అఖిల భారత బాలల దినోత్సవం, ప్రధాని నెహ్రూ 69 వ జన్మదినోత్సవం మహోత్సాహంతో జరుపబడ్డాయి.

ఈ ఉత్సవం బాలల విద్యావృద్ధికి, సంక్షేమాభివృద్ధికి తోడ్పడగలదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు తమ సందేశంలో ఆశాభావం ప్రకటించారు.

హైదరాబాద్ నగరంలో బాలానంద సంఘం వారు బాలల సహాయం కోసం విచిత్ర వేషధారణ ఏర్పాటు చేశారు.

ఆలిండియా రేడియో హైదరాబాద్ కేంద్రంలో పిల్లలకోసం ప్రత్యేకంగా ఒక కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

భారత ప్రభుత్వ శిశు సంక్షేమ సంఘంవారి సహకారంతో స్థానిక సంస్థలు బాలల మేలా ఏర్పాటు చేశాయి. ఈ మేలాలో ఆట వస్తువులు, తినుబండారాలు, పుస్తకాలు మున్నగువివి బాపూజీ బాల్ వారు ఏర్పాటు చేశారు. 14 సంవత్సరాల లోపు వయస్సు పిల్లలకు ఉచితంగా క్షీరశాలలు ఏర్పాటు చేయబడ్డాయి.

ముఖ్యమంత్రి సందేశం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు బాలల దినోత్సవం సందర్భంగా ఎగ్జిబిషన్ మైదానంలో జరిగిన మూడువేల మంది పిల్లల సమావేశంలో ప్రసంగిస్తూ, "మీలో కొందరు ఒకానొక రోజు ప్రధాని నెహ్రూ అంతటి ప్రఖ్యాతులు కావచ్చు. మీరు మంచి గుణాలు అలవరచుకొని ఉత్తమ భారత పౌరులు కావాలి' అని వారిని కోరారు.

తర్వాత వివిధ పాఠశాలల పిల్లలు ఉప వినోద ప్రదర్శనం జరిపారు.

దానితో జాతీయ సంఘంవారు మోహన్ నగర్‌లో జరిపిన ఉత్సవానికి శ్రీ వి. సోమలింగం అధ్యక్షతవహించారు. శ్రీయుతులు బి. లక్ష్మయ్య, ఎస్. ఎల్లయ్య, జి. అప్పనాయులు మున్నగువారు ప్రసంగించారు.

ప్రధాన మంత్రికి బాలల రైల్వే బహూకరణ

రైల్వే మంత్రి ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబర్ 14—ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ జయంత్యుత్సవ సందర్భంగా రైల్వే మంత్రి శ్రీ జగ్జీవనరాం ఈ వేళ న్యూఢిల్లీలో బాల భవనంలో ప్రధాన మంత్రికి ఒక బాలల రైల్వేను బహూకరించారు.

బాలలకు విజ్ఞానంతోపాటు వినోదం కూడా కల్గించే, యీ కానుకను స్వీకరించవలసిందిగా ప్రధాన మంత్రిని కోరుతూ రైల్వే మంత్రి ఇలా ప్రసంగించారు :—

ప్రధాన మంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంలో శిశు దినోత్సవం కూడా జరగడం ముదావహం. శిశువులు జాతికి పెన్నిధివంటివారు. వారు భావి పౌరులు. అందుకే ప్రధాన మంత్రి వారి యోగ క్షేమాల విషయంలో ఎంత శ్రద్ధ వహిస్తున్నారు.

దేశంలో రోజూ రైళ్లలో ప్రయాణం చేసే 38 లక్షల మంది ప్రయాణికులలో శిశువుల సంఖ్య ఏమంత తక్కువ కాదు. మొత్తం ప్రయాణీకులలో శిశువులసంఖ్య నూటికి పది లేక పన్నెండే అనుకున్నా, రోజూ రైళ్లలో ప్రయాణం చేసే బాలల సంఖ్య 4 లక్షలకు పైబడుతుంది. అంటే ఢిల్లీలోని అన్ని పాఠశాలలలోను చదువుకున్న బాలల సంఖ్య కంటె ఇది ఎక్కువ.

ఆకర్షణీయం

"రైలు కూత, ఇంజను చేసే చప్పుడు, రైలు కదలిక ఇవన్నీ బాలల్ని ఆకర్షించి మంత్రముగ్ధుల్ని చేస్తాయి. ప్రయాణీకులతో కిటకిటలాడుతూ రైలు వెగరుస్తూ పరుగెత్తుకుపోతూ వుంటె అది చూసిన బాలలకు తాము ఏదో విచిత్ర ప్రపంచంలోకి అడుగు పెట్టిన ట్లుంటుంది. ఈ లేత వయస్సులో బాలల మనస్సులో అంకురించే జిజ్ఞాసను విజ్ఞానం కింద మార్చి వాటికి రైళ్లు చేసేది బోధిస్తే ప్రయోజనకరంగా ఉంటుంది.

"బాలల రైల్వే 15" గేజిపైన నిర్మించబడింది దీని పొడవు అర మైలు. పిల్ల లోకోమోటివ్ నిడివి 25 అడుగులు. బరువు 8 6 టన్నులు. మామూలు ఆధునిక లోకో మోటివ్ పొడవు 25 అడుగులు, బరువు 150 టన్నులు వుంటుంది. పిల్ల రైలింజనును పశ్చిమ జర్మనీకి చెందిన మెస్సర్స్ క్రాస్ మఫే, మెస్సర్స్ లోకోమోటివ్ అండ్ ఇంజినీరింగ్ కంపెనీవారు విరాళంగా ఇచ్చారు. ఈ ఇంజనుకు 2 రైలు పెట్టెలు తగిలించబడి వున్నాయి. వీటిలో 50 మంది పిల్లలు కూర్చోవచ్చును. ఉత్తర రైల్వేవారు వాటిని అమృతసర్ వర్కుషాపులో తయారు చేశారు.

"రైలుతోపాటు సిగ్నలు పరికరాలు, షెడ్లు, స్టేషను, బ్రిడ్జి, సొరంగం మొదలైనవి కూడా సమకూర్చబడ్డాయి.

భావి రైల్వే ఉద్యోగులు

"భారతీయ రైల్వేలలో ఇప్పుడు సుమారు 11 లక్షల మంది పని చేస్తున్నారు. ఈ బాలల రైలులో ప్రయాణించే పిల్లలలో కొంతమంది పెరిగి పెద్దవారై రైల్వే ఉద్యోగులు కావచ్చును. ఈ జాతీయ సంస్థ నిర్వహణలో పాల్గొనవచ్చును. బాలలుకూడా ఈ బాలల రైల్వేవల్ల ప్రయోజనం పొందగలరని ఆశిస్తున్నాను.

"బాలల రైలులో ప్రయాణించే పిల్లలకు వలెనే ప్రధాన మంత్రికి కూడా ఈ రైల్వేకు ప్రారంభోత్సవం జరపడం ముదావహం కాగలదనడంలో సందేహం లేదు. ఈనాడు దేశం అంతటా ప్రధాన మంత్రి జయంత్యుత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంలో నేను ఆయనకు ఈ కానుక సమర్పించడం ఎంతో సముచితంగా ఉంది.

"శిశువుల విజ్ఞానానికీ, వినోదానికీ తోడ్పడే ఈ భారతీయ రైల్వేల బహుమతిని స్వీకరించవలసిందిగా ప్రధాన మంత్రిని కోరుతున్నాను"

భారతీయ గ్రామంలో పాకిస్తానీల దురాగతం

మాతృదేశంతో సంబంధాలు వదులుకోకపోతే ప్రమాదం తప్పదని హెచ్చరించినారట

కలకత్తా, నవంబర్ 13—

పాకిస్తాన్ సాయుధ దళాలవారు, పౌరులు ఇండియాపై దుష్ప్రచారానికి అవలంబిస్తున్న ఒక కొత్త విధానం గురించి పశ్చిమ బెంగాల్ ఉన్నత పోలీసు అధికారులు నేడిక్కడ వెల్లడించారు.

ఇండియా సరిహద్దుతో సంబంధాలు లేని గ్రామాలలో పాకిస్తానీలు ఆక్రమించి ప్రవేశించి గ్రామస్థులను ఇండియాతో సంబంధాలను త్రెంచుకోవలసిందని చెప్పినట్టు పశ్చిమ బెంగాల్ అధికారులు తెలియజేశారు.

నలుగురు పాకిస్తాన్ సాయుధ దళ సభ్యులు, అన్సార్‌ల హాబీ ఆధీనంతో సహ కొందరు పాకిస్తానీ జాలరులు నవంబర్ 11 వ తేదిన జల్పాయిగురి (ఇండియా) లోని సకాటి గ్రామములో దురాక్రమణ జరిపి తాము చెప్పినట్లుగా ఇండియాతో సంబంధాలు త్రెంచుకోకపోతే ఘోర ప్రమాదానికి గురి కావలసి వస్తుందని బెదిరించినారట. వారు గ్రామంలో కాసేపు విన్యాసం జరిపి వెళ్లిపోయినారట.

అదే ప్రాంతంలో నవంబర్ 7 వ తేదీన కూడా అట్టి సంఘటన జరిగినట్లు తెలియవచ్చింది.

పాకిస్తాన్ అధికారులకు తీవ్ర నిరసన తెల్పవలసిందని జల్పాయిగురి డిప్యూటీ కమిషనర్ ఆదేశించబడినాడు.

ఐ. ఏ. సి ఆఫీసుపై దాడికి ఢిల్లీ నిరసన

న్యూఢిల్లీ, నవంబర్ 14—రెండు రోజుల క్రితం కరాచీ లోని ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ కార్యాలయంపై దాడి జరిపి వ్యక్తులు జప్తు చేయడం పట్ల పాకిస్తాన్ ప్రభుత్వానికి కరాచీలోని ఇండియా యాక్టింగ్ హైకమిషనర్ శ్రీ ఎస్. ఎస్. ... నిరసన తెల్పాడు.

పాక్ అధికారులు చాలా దురుసుగా వ్యవహరించినారని, అంతర్జాతీయ విమానయాన ఒడంబడిక ప్రకారం ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ (ఐ. ఏ. సి.) పొందివున్న సౌకర్యాలను వారు భగ్నపరచినారని విదేశ వ్యవహారాల శాఖ ప్రతినిధి ఒక రన్నారు.

విమానం సర్వీసులు నడపడంపై ఇండియా, పాకిస్తాన్‌లు చేసుకున్న ఒడంబడిక కూడా కరాచీ కాల ఉల్లంఘించబడిందని ఆయన విమర్శించాడు.

బాలల దినోత్సవం

బొంబాయి, నవంబర్ 13— భారత ప్రభుత్వ ఫిల్మ్స్ డివిజన్ తయారుచేసిన "బాలల దినోత్సవం" అన్న డాక్యుమెంటరీ చిత్రం బాలల దినోత్సవం రోజునే నవంబర్ 14న దేశవ్యాప్తంగా విడుదల అవుతున్నది.

కిందటేడు దేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన బాలల దినోత్సవ దృశ్యాలు ఈ చిత్రంలో వున్నాయి. బాలల రేడియో కార్యక్రమం సందర్భంలో చాచా నెహ్రూ బాలల బృందంలో జరిపిన సంభాషణలు కూడా వినవచ్చును.

ఆంధ్ర ప్రభ వివిధవ్యాసానుబంధం

బోరోబదూర్ స్తూపం విశిష్టత

ఈనాడు మనం 'జావా' అని పిలుస్తున్న [illegible] హిందూదేశ పరిసరంలోవున్న ద్వీపం పురాణ యుగంలో "సువర్ణ ద్వీపం" "యవద్వీపం" అని పిలువబడేది. దీన్ని గురించి వాల్మీకి రామాయణం "సువర్ణకార మండితం" అని [illegible] చేస్తున్నది. [illegible] అనేక శిల్పావశేషాలు ఈ ద్వీపంలోనే [illegible] లోనే వివిధ శిల్పాలలో [illegible]. ఇంకా ఎన్నెన్నో [illegible] వుండడంవల్ల [illegible] నాటికీ నేటికీ కూడా యవద్వీపానికి [illegible] శిల్ప గౌరవం వుంటూనే వున్నది. [illegible] వాసుల మత—[illegible] ఏనాడో యవద్వీపానికి [illegible] వర్మ, సంజయుడు అనే రాజులు క్రీ. శ. 450 ప్రాంతాలలోనే అక్కడ రాజ్యం చేసినట్లు ఆధారాలున్నవి. బౌద్ధమతానికంటె ముందుగా హిందూమతమూ, హిందూ శిల్ప సంస్కృతులూ అక్కడ తావు చేసుకొన్నవి. ఆ తరువాత హిందూమతానికి అనుగుణబడ్డ అని చెప్పదగ్గ బౌద్ధమతమూ—శిల్పమూ ఆ దీవిలో మూడు పూలూ, ఆరు కాయలుగా [illegible]. జావాలోని బౌద్ధ శిల్పానికి ప్రధాన చిహ్నం బోరోబదూర్ స్తూపం. ఇది ప్రపంచం మొత్తంలోని బౌద్ధ స్తూపాలన్నింటికీ తలమానికం అని చెప్పవచ్చు. ఈ వ్యాసంలో బోరోబదూర్ స్తూపశిల్పాన్ని గూర్చే క్లుప్తంగా ప్రస్తావిస్తాను. ఈ బోరోబదూరు అరాదు ధర్మపురమని పిలువబడేదని చారిత్రకులు వూహిస్తున్నారు. ఇంకో దృష్టితో చూస్తే ఎందరో బుద్ధులున్న ప్రదేశం అని కూడా తోస్తున్నది. ఇక్కడ ఒక ప్రధాన బౌద్ధస్తూపం చుట్టూ 72 చిన్న చిన్న బౌద్ధస్తూపాలు చుట్టుకొని వుంటవి. ఎంతో గొప్పదయిన ఈ బౌద్ధ దేవాలయం క్రీ. శ. ఎనిమిదో శతాబ్దంలో నిర్మితమయినది. అనాటికి మన అమరావతి—నాగార్జున కొండలలోను, సాంచీ స్తూపంలోను [illegible] లోనూ, అజంతా ఎల్లోరాలలోనూ, ఇంకా [illegible]

కొన్ని [illegible] [illegible] [illegible] జీవితగాథలు, జాతక కథలు

శ్రీ

కొండూరు వీరరాఘవాచార్యులు

[illegible] చిత్రింపబడినవి. భారతీయ జీవనానికి సంబంధించిన శిల్పాలూ, స్వర్గ నరక దృశ్యాలూ, పాపాత్ములు నరకలోకంలో పొందే కష్టాలను కళ్ళకు కట్టేటట్లు శిల్పాలు [illegible] మనోహరంగా చిత్రింపబడ్డవి. బౌద్ధుల వరకా లేదా హిందూ పురాణాలు వర్ణించే [illegible] అనేక విషయాలలో పోలికలున్నవి. [illegible] స్వర్గ విషయాలలోను పోలికలున్నవి. ఈ శిల్ప దృశ్యాలను చూస్తుంటే త్రిభువనములలోని జీవన విధానాలు రేఖామాత్రంగా మనకు గోచరిస్తాయి. బాలిక కథలో [illegible]—కూర్మ జాతక కథల ద్వారా సిద్ధార్థుని పూర్వజన్మవృత్తాంతాలు మనకు బుద్ధ్యారూఢమవుతవి. మాయాదేవి రథయాత్ర లుంబినీవనంలో ప్రయాణం చేస్తున్న శిల్పం అనాటి మనుషుల [illegible] ఇంకా ఆశ్చర్యచకితులను చేస్తుంది.

[illegible] రూపాలు [illegible] [illegible] మొగంలో, దీన దీనంగా [illegible] చిత్రింపబడ్డవి. [illegible] భావాలను [illegible] కటిన గండ [illegible] చిత్రించడం, [illegible] ఎంత కష్టం. అయినా ఆ శిల్పులు కృతకృత్యులే అయినారు.

[illegible] సిద్ధార్థుడు తన శిరోజాలను కత్తిరించి [illegible] కిచ్చే దృశ్యం [illegible] [illegible] దేవతలు [illegible] పూలు [illegible] కంటక [illegible] ఉద్యానవనంతో నిండి వుంటుంది. [illegible] శరీరుడైన బుద్ధునికి [illegible] శిల్పం ఎంతో గంభీరంగా వుంటుంది. ఇంకా బోధిసత్వుడు [illegible] స్నానంచేసే శిల్పం, [illegible] సిద్ధార్థుని [illegible] ప్రవర్తించిన చిత్రం, [illegible] (సారనాథ్)లో [illegible] వారణాసిలో ధర్మచక్ర ప్రవర్తనం మొదలైన శిల్పాలు అత్యంత [illegible] బుద్ధుని బోధ మహాభినివాస్ని రేకెత్తిస్తూ వుంటవి.

ఇంకా మంజుశ్రీ అవలోకితేశ్వరం—ప్రజ్ఞాపారమితాది బౌద్ధ దేవతామూర్తుల శిల్పాలు, ఉపాసక జన పరివేష్టితుడైన సమంతభద్రుని [illegible] సుఖాసనుడున్న చిత్రమూ, మైత్రేయ బోధిసత్వుల చిత్రాలూ, సూర్య చంద్రుల నడుమ ధ్యానావస్థలో వున్న బుద్ధదేవుని శిల్పమూ, అయిదవ శతాబ్దపు బుషి, యోగాచార బౌద్ధ ప్రవర్తకుడూ అయిన అసంగుని శిల్పమూ, వజ్రసత్వ—వజ్రధర—ధ్యానిబుద్ధ ప్రతిమలూ అన్నీ హిందూ, బౌద్ధ శిల్ప సౌందర్యానికి ఆటపట్టులు. ఇందులో పెక్కు శిల్పాలు మహాయాన బౌద్ధానికి ప్రతిరూపాలు. తాంత్రిక బౌద్ధ శిల్పాలుగూడ లేకపోలేదు. మొత్తంమీద ఎనిమిదో శతాబ్ది వరకు వికసించిన బౌద్ధ మత కళామర్మాలకి బోరోబదూరు శిల్పం లక్ష్యప్రాయంగా వున్నదని చెప్పవచ్చు. యుగధూళి పడి కొంతవరకు ఈ శిల్పాలు పుట్టన్నములయి నప్పటికీ తమ లోకోత్తర సౌందర్యాన్ని కోల్పోలేదు. ఈనాడు మన అమరావతీ—నాగార్జున కొండల శిల్పాలు పుట్టన్నములైనవి కాబట్టి నాటి సమగ్ర స్వరూపం మనకు గోచరించదు. పోగా సాంచీస్తూపం మాత్రం ఒక ప్రత్యేకత గలదై భారతీయుల బౌద్ధ శిల్పానికి ఒక చిహ్నంగా వున్నది. పై భారతీయ బౌద్ధ శిల్పాలను మాతృకగా చేసికొని వెలసిన బోరోబదూరు బౌద్ధ శిల్పం ప్రపంచ బౌద్ధ శిల్పానికే ధ్వజప్రాయమైనదనడం అతిశయోక్తి కాదు.

బోరోబదూర్ స్తూపం



తల్లులకు హెచ్చరిక!

ప్రమాదకరమైనవ్యాధికిదించకముందే మీబిడ్డజలుబుబాధనివారించుకోండి!

ఈ మంచి ఘాటైన పూత మందును ముక్కు, గొంతు, గుండెల బాధల నివారణకు రాత్రిపూట రుద్దండి!

మీ బిడ్డకు జలుబు చేసినపుడు అశ్రద్ధ చేయవద్దు మీ బిడ్డ గుండెల మీద, వీపుకు, గొంతుకు రాత్రిపూట నిద్రపోబోయే ముందు రుద్దండి. ఎక్కడైతే జలుబు బాధలు వుంటాయో అక్కడల్లా అతడికి కొంత ఉపశమనం కలుగుతుంది. రాత్రల్లా మీ బిడ్డ హాయిగా నిద్రపోతూ వుండగానే మీ బిడ్డ జలుబు బాధలను విక్స్ వేపోరబ్ నివారిస్తూనే వుంటుంది. తెల్లవారేసరికల్లా అతను మామూలుగా అవుతాడు.

జలుబును 2 విధాల నివారిస్తుంది:

1 ముక్కు ద్వారా పనిచేస్తుంది. మీ బిడ్డ గాలిని పీల్చునపుడు విక్స్ వేపోరబ్ ఘాటైన వాసన శ్వాస నాళాలలోనికి పోయి ముక్కు, గొంతుల జలుబు బాధలను నివారిస్తుంది.

2 చర్మం ద్వారా పనిచేస్తుంది. విక్స్ వేపోరబ్ మీ బిడ్డ చర్మానికి వెచ్చదనం చేకూర్చి, ఉపశమనం కలిగించి, తద్వారా గుండెలలోని జలుబు బాధలను నివారిస్తుంది.

గుండె, గొంతు, వీపులపై రుద్దండి!

విక్స్ వేపోరబ్

విక్స్ వేపోరబ్ ఇప్పుడే వాడి చూడండి!

క్రొత్తది,చేతిలోఇముడు నమూనాసైజుడబ్బాధర40నయాపైసలుమాత్రమే

328 TE

భారతశిశు సంక్షేమ సమితి ధైర్యసాహసాలను ప్రదర్శించిన బాలబాలికలకు ప్రజాసేవా నిరతులైన బాల బాలికలకు నేషనల్ అవార్డులు ప్రకటించింది. ఈ బహుమతులను పొందిన పూనమల్లిబోర్డు హైస్కూలు విద్యార్థి సత్యన్నారాయణకు. (ఎడమవైపు) తంజావూరులోని జూనియర్ సర్టిఫైడ్ స్కూలు విద్యార్థి మురుగన్‌కు నవంబరు 14 వ తేదీన ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ ఆ బహుమతులనిచ్చారు

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

SEALED tenders are invited for tender No. Con|COS 32 WP|CEC| 612 D 58 for supply of 166 Nos. Tie plate for switches 90 R.F.F. B.S.S. to IRS Drg. No. T3006 alt. 7 and to IRS specn No. T-10|56. Tenders will be opened on 2-12-58 at 12 noon.

టెండరు ఫారములు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ (కన్‌స్ట్రక్షన్ సెక్షన్), గార్డెన్ రీచ్, కలకత్తా—23 నుండి పొందవచ్చును. ఒండొకదానికి కాపీ 1 కి రు. 2/—(వాపసు చేయబడదు) ఒకటి పూర్తి ఫారము రైనచో అది [illegible] మనీయార్డరు ద్వారా పంపిగావి, లోకల్ ఫరములైనచో ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి సదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

ఈ రైల్వే చీఫ్ కాషియరుకు రు. 220/- ధరావతు సొమ్ము డిపాజిటుచేసి, సదరు రశీదు టెండరుతో జతపరచవలెను. లేనిచో టెండర్లు నిరాకరింపబడును. స్టోర్సు కంట్రోలరు వద్ద ఇది వరకే రు. 1,000/— పర్మనెంట్ డిపాజిట్ కట్టిన అప్రూవ్డ్ కంట్రాక్టర్లు ధరావతు సొమ్ము చెల్లింప నవసరం లేదు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని [illegible] టెండర్లతో సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్ జతపరిచి పంపవలెను.

సోర్సు కంట్రోలరు.

బాలల సంక్షేమంపట్ల ప్రత్యేక బాధ్యత

రచన

శ్రీమతి ఇందిరా గాంధి

మనిషికి శైశవ దశ ఒక్కసారే వస్తుంది. వయోజన సంక్షేమ కార్యక్రమం కొంత ఆలస్యమైనా ఇబ్బంది లేదు కాని శిశు సంక్షేమ కృషిలో ఆలస్యం జరిగితే బాలలకు తీరని నష్టం కలుగుతుంది. ఇంతకంటె ముఖ్యమైన విషయం ఏమిటంటే, ప్రణాళికలో శిశు సంక్షేమ కార్యక్రమాలను పేర్కొన్నంత మాత్రాన మన 14½ కోట్లమంది బాలలకూ ఆరోగ్యాన్ని చేకూర్చలేము. విడివిడిగా ప్రతి శిశువు యొక్క పరిస్థితిని బట్టి ఈ కార్యక్రమం కొనసాగాలి.

అనేక అవరోధాలు

ఈ సంవత్సరపు జాతీయ బాలల దినోత్సవ కార్యక్రమం ముఖ్యాంశం పట్ల ప్రతి తల్లికీ, తండ్రికీ, శిశువుల శ్రేయోభిలాషులకూ సంపూర్ణమైన సానుభూతి వున్నది. అస్వస్థులుగా వున్న బాలల సంక్షేమం ప్రభుత్వం యొక్క, సంఘం యొక్క ప్రత్యేక బాధ్యతని అందరూ అంగీకరించిన విషయమే. ఇట్టి సంక్షేమ కృషి జరగాలన్న వాంఛకూ, దానిని ఆచరణలో పెట్టి సత్ఫలితాలు సాధించడానికీ మధ్య అనేక అవరోధాలు ఉన్నాయి. జనాభా సత్వర పెరుగుదల, శిక్షణ పొందిన సిబ్బంది, వైద్యులు, మానసిక శాస్త్రవేత్తలు, నర్సులు మొదలయినవారి కొరత, వైద్య పరికరాల కొరత, ఆస్పత్రుల కొరత లాంటి అనేక కారణాలున్నాయి. వీటన్నింటినీ సమకూర్చడానికి డబ్బు కొరత వుండనే వుంది. వీటన్నింటినీ మించినది అస్వస్థ బాలల ప్రత్యేకావసరాలను గురించి ప్రజలు జాగరూకులై వుండకపోవడం.

ప్రజల ఆసక్తి

శిశు ఆరోగ్య కార్యక్రమాల ప్రాముఖ్యాన్ని ప్రజలు ఎక్కువగా గుర్తించేటట్లు చేయడం అవసరం. అప్పుడే మామూలు బాలలయొక్క, వికలాంగ బాలలయొక్క ప్రత్యేక అవసరాలను సక్రమ దృక్పథంతో గుర్తించి యుండు కవసరమైన పథకాలను తృతీయ ప్రణాళికలోనైనా చేర్చడానికి వీలవుతుంది.

14½ కోట్ల మంది బాలలు

ప్రణాళికలు కొంతకాలం తీసుకుంటాయి. కాని శిశు సంక్షేమ కార్యక్రమాలు యిప్పుడిప్పుడే అమలు జరగాలి. మనిషికి శైశవ దశ ఒక్కసారే వస్తుంది. వయోజన సంక్షేమ కార్యక్రమాలలో విలంబన జరిగినా ఇబ్బంది లేదు. శిశు సంక్షేమం ఆలస్యమైతే ఆ వయోవర్గానికి చెందిన వారందరికీ నష్టంవాటిల్లుతుంది. కేవలం ప్రణాళికలో ఈ కార్యక్రమాలను పేర్కొన్నంత మాత్రాన జరిగేదేమీలేదు. ప్రతి శిశువుకూ ఈ కార్యక్రమం ప్రయోజనాలు కలిగేట్లు చూడాలి.

నివారణ చర్యలు

ప్రతివ్యక్తి, ప్రతివర్గం, ప్రతి తల్లి, తండ్రీ, అధ్యాపకుడు ఈ విషయంలో చేయదగినది ఎంతో వుంది. ఇంచుమించుగా మన ఇబ్బందుల వంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్న చైనా ఈ పరిష్కారానికి తీవ్రంగా కృషి చేస్తున్నది. వ్యాధిని నివారించడానికి కనీసం వ్యాధి అంకురించినప్పుడే చికిత్స చేయడానికి శాయశక్తులా కృషి జరుగుతోంది. మొదట్లోనే చికిత్స చేస్తే వ్యాధిని తేలికగా కుదర్చవచ్చును.

మన బాలలకు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలంటే వ్యాధి నివారణ కృషికి మనం ఎక్కువ ప్రాముఖ్యమిచ్చి, సుఖ జీవనానికి అవసరమైన మంచి అలవాట్లను ఏర్పరచాలి. బాల్యావస్థలోనే భవిష్యత్తుకు బీజం వున్నది.

సక్రమాహారం

ఆరోగ్యవంతమైన శరీరం ఏర్పడాలన్నా, శరీరానికి వ్యాధి నిరోధక శక్తి కలగాలన్నా, ఆహారమే అతి ముఖ్యం. ఆహార విషయంలో సాంఘిక నియమాలు ఏర్పడ్డా [illegible] మంచి, చెడూ జరిగి [illegible]. ఆహారం విషయంలో ఒక్కొక్కవ్యక్తి అభిరుచి అతని శారీరక, మానసిక నిర్మాణం, గుణగణాలనుబట్టి వుంటుంది. ఆయన సమస్యలను పరిష్కరించే పద్ధతులు, పరిస్థితులను ఎదుర్కొనడం, లేక భయపడడం మొదలయినవి అతని ఆహారపు అలవాట్లనుబట్టి ఏర్పడతాయి. పిల్లల ఆహార పోషణ తల్లిదండ్రుల ప్రధాన బాధ్యతలలో ఒకటి. పిల్లల మనస్తత్వం, సుపోషకాహారాలను గురించి తల్లిదండ్రులకు బాగా తెలిసివుండాలి. బాలలకు పసితనంలో ఆహార విషయకంగా అయిన అలవాట్లపైనే భవిష్యత్తు ఆరోగ్యం, సాంఘిక జీవితం ఆధారపడివుంటాయి. చాల సందర్భాలలో తమ పెద్దల అలవాట్లే పిల్లలకు వస్తాయి. ఆర్థిక వత్తిడులు, మానసిక ఉద్రేకాలకు తావు లేకుండా నిత్యం మంచి భోజనం తినే యిళ్లలోని పిల్లలు సంతృప్తిగా భుజించడమే గాక, జీవితంలో కూడా తృప్తిని పొందగలుగుతారు.

క్రమమైన అలవాట్లు

పిల్లల మనస్సులు పెద్దల మనస్సుల కంటె సున్నితమైనవి. వారిని ఎక్కువ ఉద్రేకపరిచినా, ప్రయాసపెట్టినా వారికి బలహీనత ఏర్పడుతుంది. ముఖ్యంగా ఆహారం, నిద్రల విషయాలలో వారికి క్రమమైన అలవాట్లు కలుగచేయాలి.

పాఠశాలలోని అనేకమంది బీద విద్యార్థులు వెనుకబడి వుండడానికి కారణం వారికి సుపోషకాహారం చాలినంత లేకపోవడమే. వారికోసమే అనేకచోట్ల పాఠశాలలలో మధ్యాహ్న భోజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ ప్రోత్సహించి, దీనిని దేశమంతటా విస్తరింపచేయాలి.

ఆరోగ్య పరీక్ష

ప్రతి పాఠశాలలోనూ, విద్యా సంస్థలలోనూ విద్యార్థిని పూర్తిగా వైద్య పరీక్ష తప్పకచేయించి చికిత్స అవసరమైతే దానిని ఏర్పాటు చేయాలి. టీకాలు వేయించుకోవల్సిన అవసరాన్ని అందరూ గుర్తించాలి. సూది మందు, తదితర వ్యాధి నిరోధక చర్యల నుపయోగాన్ని ప్రజలు ఎక్కువగా గుర్తించలేదు. సుపోషకాహారం, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, అంటువ్యాధుల నిరోధం, ప్రమాదాల నివారణకు సంబంధించిన ప్రాథమిక సమాచారమంతా పాఠశాలలలోని అతి చిన్న తరగతినుంచి పై తరగతి వరకూ పాఠ్య విషయంలో భాగంగా వుండాలి. ఆస్పత్రి చికిత్స, వైద్య చికిత్సలంటే, పిల్లలు మొదట్లో విముఖత్వం చూపినా, వాటి యొక్క ప్రయోజనాలను విద్యార్థులకు తెలియచెప్పాలి.

వ్యాయామ విద్య

వ్యాయామం ప్రతి పాఠశాల కార్యక్రమంలోనూ విధిగా వుండాలి. వ్యాయామం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యాలను కలిగిస్తుంది. భారతదేశంలో ప్రాచీనంగా వున్న హఠయోగ విధానం శరీరాన్ని తీర్చిదిద్దుతుంది. మనస్సును నిగ్రహిస్తుంది. ప్రస్తుత పాఠశాలలోని వ్యాయామశాలలలో చేసే కసరత్తు కంటె హఠయోగ విధానం అత్యంత ప్రయోజనకరం. సిటీ గిండాల [illegible] బాలల సంఖ్య భారతదేశంలో ఎక్కువగా వున్నది. ఈత, ఇతర ప్రాణ రక్షణ విధానాలను బాలలు నేర్చుకుంటేనే [illegible] ప్రమాదాల సంఖ్య తగ్గడమే కాకుండా, వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. [illegible] మంచి ఆరోగ్యాన్ని [illegible] ఇస్తుంది.

రక్షణ చర్యలు

శారీరకంగానూ మానసికంగానూ వెనుకబడ బాలలకు నివారణ చికిత్స [illegible] ఎక్కువగా వున్నాయి. దేశం మొత్తంమీద ఇలాంటి సంస్థలు 120 మాత్రమే వున్నవి. [illegible] వారే ఈ సమస్యను పరిష్కరించ గలరు. ప్రమాదాల నివారణకు గట్టి కృషి జరిగితే వీటిలో సంఖ్య కొంతవరకు తగ్గగలదు. మనదేశంలో యంత్రాల సంఖ్య పెరిగినకొద్దీ రక్షణ చర్యలను గురించి ఎక్కువగా తెలియవలసిన అవసరం పెరిగింది. యూరప్, అమెరికాలలోని పాఠశాలలలో విద్యార్థులకు రక్షణ చర్యలను గురించి సాంఘిక బాధ్యతలను గురించి తెలియచేయడానికి ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నారు.

పోలీసు శాఖ, అగ్ని నివారణ శాఖ సిబ్బంది స్కౌట్లు [illegible], ట్రాఫిక్ నిబంధనలు విద్యార్థులకు నేర్పుతున్నందున, విద్యార్థులలో వాటియెడ్ల సహకారభావం ఏర్పడి వాటి ప్రయోజనాలను గుర్తించ గలుగుతున్నారు.

సంపూర్ణ సహకారం

బాలల దినం యిప్పుడు మన జాతీయ జీవితంలో ఒక భాగమైనది. ప్రభుత్వం, దాన శాఖలు, అనధికార సంస్థలు కలిసి దీనిని విజయవంతంచేయాలి. అయితే, ఈ కృషి ఒక్కరోజున జరిపి పూరుకుంటే సరిపోదు. ఇది సంవత్సరం పొడుగునా ప్రతిరోజూ జరగాలి. ప్రజలందరూ సహకరించి ఈ కృషియం దాసక్తిగలవారందరూ ముందుకు వచ్చి భారతదేశంలో శిశు సంక్షేమ ఉద్యమాన్ని సుసంఘటితం చేయగలరని ఆశిస్తున్నాను.

"చట్టరీత్యా గోవధను నిషేధించాలి"

గోపాష్టమి ఉత్సవ సభలో విజ్ఞాపన

రాజమహేంద్రవరం, నవంబర్ 12—గోపాష్టమి ఉత్సవాల సందర్భంలో 9 వ తేదీ సాయంత్రం డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు (యం. యల్. ఏ.) గారి అధ్యక్షతను శ్రద్ధానందఘాట్‌లో బహిరంగ సభ జరిగింది.

శ్రీ పురజపంద రామమూర్తి గారి గోమాత ప్రాధాన్యాన్ని గురించి ఉపన్యసిస్తూ మన దేశంలో అనాది నుంచి గోమాత దేవతా స్వరూపిణిగా భావింపబడుతున్నదని, కర్మలు కూడా గోపూజతో ప్రారంభ మవుతాయని చెప్పి బ్రిటిష్ ప్రభుత్వ హయాం నుంచి గోవధ నిషేధానికి ఆందోళన జరుగుతున్నా ఇప్పటికీ ఫలించలేదన్నారు.

దేశంలో ఇప్పుడు సగటున 10 వేల గోవులు రోజూ వధించబడుతున్నవని, గోహత్య జరిగే దేశం కరువు కాటకాలతో కృంగిపోతుందని కూడా చెప్పి ప్రభుత్వం ఇకనైనా గోవధ నిషేధానికి శాసనం చేయాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో తొందరగా గోవధ నిషేధం బిల్లు శాసన రూపం దాల్చగలదని ఆశిస్తూ శ్రీ జె. ఆర్. త్రివేది గారు ప్రసంగించిన పిమ్మట గౌతమీ జీవకారుణ్య సంఘం స్థాపకులు శ్రీ కారుణ్యానంద స్వామిగారు ప్రసంగిస్తూ ప్రభుత్వము వారు వెంటనే ఈ శాసనం చేయని పక్షంలో తమవంటి సాధువులు సత్యాగ్రహం జరిపి అయినా ఈ ఆశయ సిద్ధికి పాటుపడ గలమన్నారు.

ఇంకా ఈ గోహత్యా నిషేధ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ శ్రీయుతులు అవసరాల రామారావు, (యం. యల్. సి.,) బుద్ధవరపు వెంకటరత్నం, ఆత్మూరి సూర్యనారాయణ, వేలూరి వెంకట్రామయ్య, గార్లు కూడా మాట్లాడారు. ఏ కారణంచేతనైనా ఆవులు, ఆవు దూడలు, ఎద్దులు వధించబడరాదన్న సవరణతో వెప్తుతం అంధ్ర శాసన సభలో ప్రతిపాదించబడిన గోహత్యా నిరోధ బిల్లును శాసనంగా రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

విజ్ఞానమందిరాల పాత్ర

శ్రీ హుమయూన్ కబీర్ వివరణ

[illegible], నవంబరు 14—విజ్ఞాన మందిరాలు గ్రామ ప్రజలలో శాస్త్రీయ జ్ఞానాన్ని వ్యాపింపజేసి, వారికి శాస్త్రీయ దృక్పథం అలవడేందుకు గొప్పకేంద్రాలుగా వ్యవహరించాలని కేంద్ర శాస్త్రీయ పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ యిక్కడ ఈనాడు ప్రారంభమైన విజ్ఞాన మందిరాల ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

[illegible] ఎన్నెన్నో పరిష్కారాలని శాస్త్ర ప్రయోజనాలు విపులంగా వివరించాలని, విజ్ఞాన మందిరాలు తెలియచెప్పాలనీ, భూమి, నీరు, మొక్కలు, [illegible] వ్యాధులను గురించి తెలుసుకోవడానికి గ్రామ ప్రజలకు తోడ్పడాలని శ్రీ కబీర్ అన్నారు. శాస్త్ర సంబంధమైన ముఖ్య విషయాలు, గ్రంథాలయాలు విజ్ఞాన మందిరాలలో ఉండవలసినవి అని కూడా అన్నారు.

గ్రామ ప్రాంతాలలో పనిచేసే వివిధ ప్రభుత్వ సంస్థల మధ్య ఇతోధిక సమన్వయం అత్యవసరం. ఆ ప్రాంతంలో సక్రమమైన శాస్త్రీయ వాతావరణాన్ని ఏర్పరచడానికి విజ్ఞాన మందిరాల అధ్యాపకులు కింద గ్రామీణ సైన్సు క్లబ్బులను ఏర్పాటు చేయాలి. ఇవి మూడు రకాలుగా వుండాలి. వయోజనులకు పనికివచ్చేవి, పాఠశాల పిల్లలకు పనికివచ్చేవి, అధ్యాపకులకు పనికివచ్చేవి మొత్తం మూడు రకాలు వుండాలి. విజ్ఞాన మందిరాల పథకాన్ని విజయవంతంగా అమలు పరచడానికి గ్రామాలలోని ఉద్యోగులు, విద్యార్థుల సహకారాన్ని పొందాలని చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విజ్ఞాన మందిరాల ఉద్యోగులు తమ సాధక బాధకాలను తెలియచేశారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో ఎక్కువగా విజ్ఞాన మందిరాలను నెలకొల్పడానికి వీలుగా ఈ పథకంలో కొన్ని చేర్పులు, మార్పులను గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు. ద్వితీయ ప్రణాళికా కాలం ఆఖరుకి దేశం మొత్తంమీద 90 విజ్ఞాన మందిరాలు ఏర్పడతాయి. ఇప్పటికి వివిధ రాష్ట్రాలలోనూ 18 విజ్ఞాన మందిరాలను నెలకొల్పారు.

ప్లాన్ హైడ్రోసిల్ ఔషధము గుంటూరని [illegible]

చికిత్స గ్యారంటీ కేటలాగు సలహా ఉచితం

జి. వి. రెడ్డి & కో. గోపాలపురం. [illegible]



కాలి వాపులు, అతడు జామ్-బక్ వాడేవరకు అతనిని పనిలోకి వెళ్లకుండా జేసినవి

సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్., బొంబాయి.

సోల్ ఏజంట్లు: దావా అండ్ కో., 86, వెనియప్ప నాయక్ వీధి, మద్రాసు—1.



రాబిన్ బ్లూ (నీలం)

ప్రకృతి సహజమైన తెల్లదనానికి

● రాబిన్ బ్లూ (నీలం) నీటిలో సమానంగాను త్వరితంగాను కరిగిపోతుంది.

● రాబిన్ బ్లూ (నీలం) వాడితే ఇతర రకాల బ్లూల వలె బట్టలపై గీతలు పడవు. ఇతర రకాల బ్లూయింగ్‌ల కంటెను ఆదాయకరమైనది. కనుక పూర్తిగా లాభదాయకమైనది.

● రాబిన్ బ్లూ (నీలం) బట్టకు ఉపకరించే గాలివలె క్లీనింగ్ మందు రాదు, కనుక బట్టలు చెడిపోవు

● ప్రకృతి సహజమైన తెల్లదనం మీ బట్టలకు వుండాలంటే ఒక్క రాబిన్ బ్లూ (నీలం)వల్లనే సాధ్యం.

అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్ (ఇంగ్లాండులో స్థాపితం)

PSAE-83

తారాబలం-చంద్రబలం

1958 నవంబరు 16 వ తేది ఆదివారం నుండి 21 వ తేదీ శుక్రవారం వరకు

గ్రహస్థితి:

గ్రహస్థితి: ... రాహువు; ... బుధ, శుక్రులు ... కేతువు ...

* * * *

... 16, 17 తేదీలలో ...

* * * *

... 16,17,18 తేదీలలో ...

మేషం: [అశ్వని, ... 1 వ పా.]

వృత్తి, ఉద్యోగాలలో ఈ వారం ... మార్పులు కనబడుతవి. ... స్థిమితం వస్తుంది. ... కార్యకలాపాలు నిర్వహించుకొనగలుగుతారు. ... ధనాదాయం కూడా పెరుగుతుంది. ఈ వారం విజయవంతంగా వుంటుంది. ... వుంటూ వచ్చిన ... నుంచి బయటపడగలుగుతారు. ... ఒకటితో లౌకిక వ్యవహారాలలో ... స్తారు. శుభ, పుణ్యకార్య ... ప్రయాణాలు చేస్తారు 20, 21, 22 తేదీలలో చిన్న ప్రయాణాలు, ...

వృషభం: [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

గత వారంకన్నా ఈ వారం సుఖవంతంగా కనబడుతుంది. ఎబ్బు విషయంలో కూడా ఈ వారం కొంత ప్రోత్సాహకరంగానే కనబడుతుంది. దానికన్నా కుటుంబంలో ప్రశాంత పరిస్థితి ఏర్పడుతుంది. దేహ స్వస్థత, మనః స్థిమితం ఏర్పడుతుంది. స్థిరాస్తి సంబంధమైన లాభం కుదురుతుంది. వారం రెండవ భాగంలో దూరదేశ ప్రయాణాలు ... కారవాలు లభిస్తవి. ఇతరులకు సహాయం చేయ్యగలుగుతారు. పిల్లల శుభకార్యాల విషయంలో అనుకూలంగావుంటుంది. వారాంత్యంలో కొద్ది అనారోగ్యం చేసే సూచన ఉంది. 16,17 తేదీలలో గాయాలు; అధికారుల హృదయాళుత.

కర్కాటకం: [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష.]

... విషయాలలో సెబ్బుదిలలు పెరిగటం వల్ల అప్పులుగా వుంటి, సహాయం చేస్తూ వుండే వారిలో విరోధులు వస్తారు. ఈ వారం దేహారోగ్యం తృప్తికరంగా వుండదు. వాయు సంబంధమైన బాధలు ఏర్పడుతవి. వారం ప్రారంభంలో అకస్మాత్తుగా దూరపు ప్రయాణాలు చేస్తారు. కోర్టు వ్యవహారంలో విజయం లభిస్తుంది. వారం చివరి రోజులలో సంపదలు పుష్కలంగా ధనపవి మొదలయిన ఉపద్రవాలు కనబడగల అవకాశం వుంది. కాబట్టి జాగ్రత్తగా వుండండి. వృత్తిలో అభివృద్ధి కనబడుతుంది. 20,21, 22 తేదీలలో గౌరవం; లాభం, గెలుపు.

సింహం: [మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

కొత్తగా గొప్ప అభివృద్ధి లక్షణాలు కనబడుతవి. కొత్తగా మిత్రులు, బంధువులు ఏర్పడుతారు. అప్పుల సంఖ్య పెరుగుతుంది. ఈ వారం ధనాదాయం కూడా పెరుగుతుంది. పిల్లల పెళ్లి పేరంటాల వంటి కార్యకలాపాలు తృప్తికరంగా అందివస్తవి. స్థిరాస్తి సంబంధంలో ఉంటూవున్న చిక్కులను తొలగించుకొనగలుగుతారు. కొత్తగా స్థిరాస్తిని పెంచుకొనగలుగుతారు. లౌకిక వ్యవహారాలలో జయప్రదంగా వుంటుంది. 16,17 తేదీలలో పుణ్యకార్యాలు: ప్రయాణాలు.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

మీరు మీ స్వంత, మంచి చెడ్డలపైన ఎక్కువ నిఘా పెట్టవలసి వుంది. ఇతరులకు ఉపకారం, సహాయంచేయటం అవసరమే అయినా, అది స్వంత వ్యవహారాలకు అడ్డు కాకూడదు. రేసు, లాటరీ మొదలయిన దారులనుంచి లాభం ఉండదు. మిమ్ములను ఆశ్రయించుకొని ఉండేవారే మీమీద విరోధభావం వహిస్తారు. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతవి. ఉద్యోగ, వ్యాపారాలలో పెంపుదల కనబడుతుంది. 20,21 తేదీలలో అనారోగ్యం: తగాదాలు; బంధువర్గం నుంచి ధనాదాయం.

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈవారం డబ్బు ఖర్చు ఎక్కువ. కుటుంబంలో బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువ. వగలు, వాహనాలు మొదలయినవి కొంటారు. దైవ కార్యకలాపాలు తృప్తికరంగా నెరవేరుతవి. ఈ సమయంలో ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా వుండాలి. వారం చివరి రోజులలో ఎక్కువ శ్రమ కలిగించే దూరపు ప్రయాణాలు చేస్తారు. స్థిరాస్తిని మంచి స్థితికి తెచ్చే విషయంలో మీరు చేసే ఆలోచనలు కార్యరూపం పొందుతవి. వృత్తి, ఉద్యోగాల విషయంలో కూడా ఈ వారం ప్రోత్సాహకరంగా కనబడుతుంది. దైవకార్య, ఉపాసనలకు ఈ వారం బాగుంటుంది. 16,17 తేదీలలో ధనాదాయం శుభవార్తలు వినటం.

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

సుఖం తక్కువ. శ్రమ ఎక్కువ, మనస్సుకు ఆవేదన ఎక్కువ. అయినా, ఈ వారం విజయవంతంగా వుంటుంది. అధికారులు మీకు అవసరమైన సహాయం చేస్తారు. వ్యవహారాలు చిక్కులు తీరి, ఒక్కని పరిష్కారానికి వస్తవి. ఈ సంబంధంలో ఒకటి రెండు చిన్న ప్రయాణాలు చేయవలసి వస్తుంది. మీరు మాట్లాడే మాటలు వెలుసుగా కనబడినా, చివరకు పదిమందిలో మెప్పుకు వస్తుంది. ఈ వారం ధనాదాయం కూడా బాగుంటుంది. శుభకార్యాల ఆలోచన ఒక నిర్ణయానికి వస్తుంది. 20, 21, 22 తేదీలలో తీర్థక్షేత్ర ప్రదర్శనం; పుణ్యప్రసంగాలు.

ధనుస్సు, [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఈ వారం అంతగా అనుకూలంగా నకనబడదు. ఈ వారం ఎంతో డబ్బు ఖర్చు అయినా, మనస్సుకు తృప్తి వుండదు. ఈ వారం వృత్తి, వ్యాపారంలో శ్రమ యెక్కువ. ఫలితం తక్కువ. ఈ వారంలో బంధు మిత్రుల వల్ల అశాంతి కలుగుతుంది. వారికోసం మీరు ఎంతో శ్రమపడతారు; డబ్బు ఖర్చుచేస్తారు. ... రణంపు వుండదు. స్థిరాస్తిమీద డబ్బు ఖర్చు అవుతుంది కాని, ప్రయోజనం కనబడదు. ఈ వారం మీరు దూరపు ప్రయాణాలు మానటం మంచిది. వృత్తి, వ్యాపారాలలో ఆడంబరం, గౌరవం ఎక్కువ. ధనాదాయం తక్కువ. 20, 21 తేదీలలో దైవకార్యాలు: విశేష ధనవ్యయం.

మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4 పా. శ్రవణ, ధనిష్ఠ 1, 2 పా.]

ఈ వారం యోగదాయకమైనదే. స్థిరాస్తి సంబంధమైన చిక్కులు తొలగిపోతవి. అధికారులు, అప్పులు సహాయం చేస్తారు. ఉద్యోగ వ్యాపారాలలో శ్రమలేకుండా మంచి స్థిమితం ఏర్పడుతుంది. ... వారందరితోనూ స్నేహం ఏర్పడుతుంది. ... సంఘంలో గౌరవ మర్యాదలు వృద్ధి ... శుభకార్య ప్రయత్నాలు తృప్తికరంగా ఒక నిర్ణయానికి వస్తవి. వారం చివర రోజులలో విజలు సంతమైన ప్రయాణాలు చేస్తారు. ... గ్రహబలం ... సంఘ నాయకత్వం వంటివి లభిస్తవి. ఆరోగ్యం మధ్యమంగా ఉంటుంది. 20, 21 తేదీలలో వ్యవహార జయం, దైవ కార్యాలు.

కుంభం: [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈ వారం గ్రహబలం చాలా అనుకూలంగా వుంది. ప్రారంభించిన ప్రయత్నం కొటు లేకుండా ఫలిస్తుంది. డబ్బు, మాట పలుకుబడి ...

మీనం: [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి.]

ఇతరుల బుద్ధి బలానికి లొంగి, కొంత ప్రమాదటం, నిరుపయోగంగా డబ్బు ఖర్చు చెయ్యడం జరుగుతుంది. అయితే, ఈ ప్రతికూల ఒంగాలు వారం ప్రారంభంలోని ఒకటి రెండు రోజులలో మాత్రమే కనబడుతవి. వారం రెండవ భాగంలో ఎంతటివారినైనా ధిక్కరించి నిలువగల ధైర్య సాహసాలు వస్తవి. వారం చివరి రోజులలో పరోపకారార్థం ప్రయాణాలు చేస్తారు. విలువగల వస్తు వాహనాలు సమకూర్చుకొంటారు. కుటుంబంలోని అప్పుల బాధ, సంతోష కార్యాలు అంది వస్తవి. దేహ సౌఖ్యం తక్కువ. వృత్తి, ఉద్యోగాలలో లోగడ కన్నా అభివృద్ధి కనబడుతుంది. 18, 19 తేదీలలో నూతన వ్యక్తుల స్నేహానుకూలత; దైవ కార్యాలు: శుభ వార్తలు.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి, 147/11 డి, బాలాజీ నగర్, మద్రాసు-14.

యోగ్యులైన ... వికీ. రావ్పు (వ) హైదరాబాద్‌లో ... డర్పి (శ్రీ బి. కృ... ఉబ్బురీత్యా చాలా అనుకూలంగా ... టించారు. ... ప్రయత్నం, శ్రమలేకుండా ఆగి... యం కనబడుతుంది. అంతేగారు. ... ండు నష్టపడిన, పోగొట్టు... ఆస్తి, అధికారం మొదలయినవి

వీళ్లతరబడి ఆతర వైద్యము మందికి పైగా గుణమిచ్చింది

ఉబ్బసము ... దగ్గు, ఆయాసం ... కడుపునొప్పి ... నమ్మకమైన ... ఉత్తమ సి...

డా. పి. ... వ్రణము, కడుపునొప్పి ... సమ్మకోంజి ...

Surajmal's

313, ఎస్ప్లనేడ్, మద్రాసు
గ్రామ్సు: ...
ఫోన్: 2250.

రెడ్డి అండ్ కో; స్థాపితము 1920 రిజిష్టర్డు
శ్రీకృష్ణాశ్రమము గోపాలపురం H.O ... కేట్లాగు నెలసరి ఉచితం
బొల్లి. మేహపాడ. చర్మ, సుఖ,వ్యాధులకు, గ్యారంటీ చికిత్స

కావలెను

గుంటూరుజిల్లా, ఫిరంగిపురంలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సండే స్టాండర్డు, స్క్రీన్, దినమణి, శివమణి కదిర్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రికలను అమ్మడానికి ఒక ఏజంటు కావలెను.

కడపజిల్లా, బద్వేల్‌లో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సండే స్టాండర్డు, స్క్రీన్, దినమణి, దినమణి కదిర్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రికలను అమ్మేందుకు ఒక ఏజంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు.

సంఘ సంస్కర్త, కాంగ్రెసువాది శ్రీ సామి వెంకటాచలం చెట్టి

దేశభక్తుడు, ... సంస్కర్త, వైశ్యకుల నాయకుడు, ... సామి ... నాయకుడు 72 సంవత్సరాల జీవితంలో కాల ప్రభావం, పురోగమనం, తిరోగమనాలు కనిపిస్తవి.

గాంధీ మహాత్ముని యుగ ప్రభావంవల్ల జాతీయవాదిగా ఆయన మారారు. అందువల్ల ఆయన జీవితంలో పురోగమనం ఏర్పడింది. అంతకుముందు కాలంలో మద్రాసు వైశ్యకుల నాయకుడుగా వుండవలసిన్నా, ఆసక్తి ఎల్ల తిరోగమనం కనిపడుతుంది. ఈ రెంటికి మధ్య జరిగిన పోరాటంలో వాటి సమన్వయం చెయ్యాలన్న జీవిత దృక్పథం కనుపించుతుంది. మద్రాసు వైశ్యులలో మెజారిటి మత పిచ్చుకు, మూఢ నమ్మకాలకు దాసులయ్యారు. గాంధీ యుగంలో జాతీయవాదం సంఘ సంస్కరణలు ప్రజలకు ఆదర్శాలయినాయి. కాని, ఈ గొప్ప మార్పులు మద్రాసు వైశ్యకులంలో కనుపించవు. కాంగ్రెస్ వాదిగా, కాంగ్రెస్ నాయకుడుగా పురోగతిని, కుల నాయకుడుగా తిరోగతిని సామి తన జీవితంలో తప్పించుకోలేకపోయిరి. ఈ రెంటికి మధ్య జరిగిన పోరాటంలో తన జీవితంలో ఊగిసలాట సామికి తప్పలేదు.

కాల పరిస్థితులు

ఆయన జీవితాన్ని అర్థం చేసుకోవడానికి, ఆయన జన్మించిన కులాన్నేగాక, ఆ కాల పరిస్థితులను కూడా తెలుసుకోవాలి. 1886 సంవత్సరం నవంబరు 1920 ... ప్రాంతంలోని ... కుటుంబంలో ... గొప్ప ... సంఘ సంస్కరణ ... ప్రజలలో ... ఆంగ్ల విద్య, సాంఘిక ... వైశ్య ... అభివృద్ధి నిరోధకమైన వాతావరణం ...

దరిశి చెంచయ్య

... నుండి రక్షించుటకు కందుకూరిలాంటి సంఘ సంస్కరణవాదులు బయలుదేరిరి. ఈ రెండు వాదాలకు చేరనివారు కులతత్వ వాదులయ్యారు. అలాంటి వాతావరణంలో జన్మించాడు శ్రీ సామి.

మతపిచ్చి-కులతత్వం

ఆయన మొదటి ముప్పయి అయిదు సంవత్సరాల జీవితంలో ఆ వాతావరణం బాగా పని చేసింది. అంతేగాక, ఆయన పుట్టిన వైశ్య కులంలో, అనగా మత పిచ్చికి, గుడ్డి నమ్మకాలకు, అభివృద్ధి నిరోధకాలకు ముఖ్యమైన కులం వైశ్యకులమే. బ్రాహ్మణేతరులలో కుల తత్వవాదం ఆరంభమయినప్పుడు ఒక్కొక్క కులంలో ప్రత్యేక లక్షణాలు వుండినవి. ముఖ్యంగా, వైశ్యకుల తత్వంలో రెండు శాఖలు ఏర్పడినవి. కొందరు తాము ద్విజులమని, ఆర్యులమని బ్రాహ్మణులతో సమానులమని అనిపించుకొనుటకు ప్రయత్నించిరి. మతాధిపతులను ధిక్కరించిరి. తమ కులంలోనే కొందరిని వైదిక వృత్తికి తయారుచేయించిరి. వేద పాఠశాలలు, సంస్కృత విద్యాలయాలను స్థాపించిరి. మరి కొందరికి ఆ పై ఆలోచనలు, కార్యక్రమాలు ఎంతమాత్రమూ నచ్చలేదు. ఇంగ్లీషు విద్య నేర్చుకొని ప్రభుత్వోద్యోగాలలో చేరి కులాభివృద్ధికి పూనుకొనిరి. సామి ఈ రెండవ శాఖకు సంబంధించిన ముఖ్య నాయకులలో ఒకరు.

వైశ్యకులంలో సామాన్యంగా పురుషులు అందరూ చదువుకొంటారు. వారిలో ఎంత బీదవాడయినా వ్యాపార వృత్తిలో సంసారాన్ని పోషించగలడు. ఆర్థికంగా ఇతర కులాలవారికి వున్న కష్టాలు వీరికి లేవు. అయితే ఈ కులం వారిలో గొప్ప విద్యావంతులు, సంగీత సాహిత్యాల్లో నిపుణులు, సంస్కృత గలవారు లేరు. అందువల్ల సంఘానికిగాని, దేశానికిగాని నాయకులుగాగాని, మార్గదర్శకులుగాగాని కాలేక పోయిరి. అందువల్ల వీరి కులానికి గౌరవ మర్యాదలు చాల తక్కువగా వుండేవి. ఈ 'ఇన్‌ఫీరియారిటి కాంప్లెక్సు' ను పోగొట్టుటకు, గౌరవ మర్యాదలను సంపాదించుటకు ఇంగ్లీషు విద్య, ప్రభుత్వ వుద్యోగాలు అవసరమయ్యాయి. ద్రవ్య వంతులయిన వ్యాపారస్థులు తమ వృత్తిలో బాగా లాభాలు వుండినందున తమ బిడ్డలను ఇంగ్లీషు చదివించుటకు ఆ విధంగా సేవకావృత్తిలో ప్రవేశపెట్టుటకు అంగీకరించలేదు. కాని కులోద్ధరణకు ఇంగ్లీషు చదివేవారు, సేవకావృత్తికి సమ్మతించేవారు అవసరము య్యారు. బీద వైశ్య బాలురకు జీతాలు, భత్యాలు, వసతులు ఉచితంగా ఇచ్చి చదివించవలసిన అవసరం ఏర్పడింది.

దానధర్మ సంస్థలు

ఈ సందర్భంలో శ్రీ సామి వెంకటాచలం చెట్టిగారు చెయ్యగలిగినంత మరెవరుగాని చెయ్యలేకపోయిరి. ఆ కాలంలో మద్రాసు వైశ్యులు గొప్ప వ్యాపారాలు చేస్తూ, గొప్ప లాభాలు గడిస్తూ వుండిరి. కొందరు దానధర్మ సంస్థలు స్థాపించిరి. శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో కోట్ల రూపాయల ఆస్తులు, లక్షల రూపాయల ఆదాయం వస్తూ వుండెను. అలాంటివే చిన్నవి పది సంస్థలు వున్నవి. వాటిలో కూడా లక్షల రూపాయల ఆస్తులున్నవి. అయితే, కులతత్వం బయలుదేరకముందు వైశ్యులకు మత గురువులు నాయకులు అయిన బ్రాహ్మణుల బోధల ప్రకారం దానధర్మాలను బ్రాహ్మణులకు గోవులకు మాత్రమేననే సాంప్రదాయాన్ని ఏర్పరచిరి. మరొక విధంగా పరలోకంలో పుణ్యం లభించదని ఆ కాలంలో మూఢనమ్మకం వుండెను. అలాగు ఇచ్చితంగా కొన్ని సంస్థలలో వ్రాసుకోవడమే గాక, ఇతర కులాలవారికి ఏలాంటి దానధర్మాలు ఇవ్వకూడదని ఆచరణలో పెట్టారు. ఎందరో బ్రాహ్మణ విద్యార్థులకు వుచితంగా భోజనం, వసతి, జీతాలు ఏర్పరచి వారిని వృద్ధికి తెస్తూ వుండిరి.

విద్యాదానం

కులతత్వ వాదం వృద్ధికి రావడంతో బీద వైశ్య బాలురకు మాత్రమే విద్యాదానం చెయ్యవలసిందని తీర్మానించుకొనిరి. మద్రాసులో వున్న వైశ్య ధర్మ సంస్థలకు, మద్రాసు వైశ్య కుల నాయకుడయిన శ్రీ సామి ధర్మకర్తగా చేరి వైశ్యులకు విద్యాదానం ఎంతైనా చేశారు. ఈలాగు తోడ్పడిన నాయకులెందరో వున్నారు. కాని సామిని అందరూ ముఖ్య నాయకుడుగా ఎంచవలసియున్నది. మద్రాసు నగరంలోవలెనే ఆంధ్ర, మైసూరు రాష్ట్రాలలోని నగరాలలో వైశ్య నాయకులు సామిని అనుకరించి ఇంగ్లీషు విద్యను వైశ్యకులంలో వ్యాపింపచేసిరి. 1900 సంవత్సరంనాటికి, సాలుకు ఒక్క వైశ్యుడయినా పట్టభద్రుడు కాలేదు. 1910 సంవత్సరంలో అయిదుగురు పట్టభద్రులయిరి. ఇప్పుడు సంవత్సరానికి సుమారు 250 మంది వకీళ్లుగాను, ఇంజనీర్లుగాను డాక్టర్లుగాను టీచర్లుగాను, వుద్యోగస్థులుగాను తయారవుచున్నారు. సామి ద్వారా ఎన్నో వేల మంది తయారయ్యారు. 1920 నాటికి గాంధీ యుగంలో జాతీయవాదులుగాను, సంఘ సంస్కర్తలుగాను, వైశ్యకుల నాయకులుగాను, వ్యాపారస్థులుగాను తయారైనవారిలో పై పట్టభద్రులే ముఖ్యులు. ఈ కాలంలో వైశ్య యువకుడు ఎంత బీదవాడయినా, ఎంత వున్నత ...

సంఘ సంస్కర్త

శ్రీ సామి వైశ్యులలోకి ... మూఢనమ్మకాలు, సంఘ సంస్కర్త ... నిరాడంబరంగా కార్యరూపంలో ... జీవిత పర్యంతమూ ఆచరించుచునే వుండిరి. వీరు జన్మించినదిమొదలు జీవితాంతంవరకు ఆయనను పీడించిన ప్రతిబంధకం, మతపిచ్చి, మూఢాచారాలు గల మద్రాసు వైశ్యకులం ఒక్కటే. సంఘ సంస్కరణల విషయంలో ఆయనను ముందుకు పోనీయక వెనుకకు లాగుతూ వుండెను. మద్రాసు వైశ్యులు నాయకత్వాన్ని వదలిపెట్టలేకపోవడమే ఆయన చేసిన గొప్ప పొరపాటు. ఆయన వూగిసలాటకు, తిరోగమనానికి అదే ముఖ్య కారణం.

1910 సంవత్సర ప్రాంతంలో ఒక మద్రాసు వైశ్యుడు ఇంగ్లాండుకు వెళ్ళి వచ్చిరి. వారే ప్రప్రథముడు. ఆయనను కులంలో చేర్చుకోవడమా, మానడమా అనే విషయాన్ని మద్రాసు వైశ్యులు తీర్మానించుకొనుటకు సభలు, వాగ్వివాదాలు జరిపి తర్జన భర్జనలు చేసి తీర్మానించుకోలేక, రెండు కక్షలుగా చీలిపోయారు. ఆ రెండూ (1) నాటు కక్షి (2) సీమ కక్షి. ఈ రెంటికీ మధ్య తీవ్రమైన పోరాటాలు కొన్ని సంవత్సరాల కాలం జరిగినవి. కుల బహిష్కారాలు చేసుకొన్నారు. మద్రాసు వైశ్యులు ఎంతో బాధలు పడ్డా, అభివృద్ధికి పాటుబడిన సీమకక్షి నాయకుడయిన సామి తీవ్రంగా పనిచేసి సాంఘిక కష్టాలకు గురి అయ్యాడు. చివరకు 1920 సంవత్సరంనాటికి మద్రాసులో వైశ్యకులానికి నాయకుడయ్యారు. సంఘ సంస్కరణాభిలాషి అని అనిపించుకొన్నారు.

వితంతూద్వాహం

1920 మొదలు 1930 మధ్యకాలంలో జాతీయవాదాభివృద్ధి జరుగుతూ వుండెను. ఆ కాలంలో రజస్వలానంతర వివాహాలు, వితంతూద్వాహాలు మొదలగు సంఘ సంస్కరణాలు వైశ్యకులంలో తీవ్రంగా ప్రచారంలోకి ఆచరణలో వచ్చాయి. ఆ కాలం ప్రారంభదశలోనే శ్రీ ముత్తా వెంకటసుబ్బారావుగారు వితంతూద్వాహం చేసికొనిరి. మద్రాసు వైశ్యులు ఆయనతోకే సహపంక్తి భోజనాలు మానేసి, చాల సంకుచితంగా ప్రవర్తించిరి. ఆయన ఈలాంటి కష్టాలను ఎంతమాత్రమూ లక్ష్యపెట్టలేదు. కాని తన కులంలో వుండిన మతపిచ్చుకు, మూఢనమ్మకాలకు ఎంతో ఏవగపడిరి. 1925 సంవత్సరంలో అడయారులో జరిగిన థియసాఫికల్ సొసైటీ జూబిలీకి సుమారు 200 మంది వైశ్యులు ఇతర చోట్ల నుండి వచ్చియుండిరి. వీరు సంఘ సంస్కరణవాదులు. శ్రీ ముత్తా వెంకటసుబ్బారావుగారికి గొప్ప విందు చేసి, గౌరవించిరి. ఆ సందర్భంలో మద్రాసు నగరంలో వైశ్యులకు నూరు మందికి ఆహ్వానాలు పంపగా, వచ్చినది ఒక్కరే—శ్రీ సామి. అందుకు మద్రాసు వైశ్యులు సామిని కుల బహిష్కారం చేసిరి. అలాగు ఆ కాలంలో జరుగునని ఆయన అనుకోలేదు. కొంతకాలం జరిగిన తరువాత ఎంతో కష్టంతో కులంలో చేరిపోగలిగిరి.

అన్నిటికంటె తన వివాహ విషయంలో తాను గొప్ప సంస్కరణాభిలాషియని నిరూపించుకొనిరి. ఆయనవలెనే మానవత్వాన్ని ప్రదర్శించి మార్గదర్శకులయిన నాయకులు దేశంలో ఈ కాలంలో కూడా ఎందరో లేరు.

రాజకీయ రంగం

రాజకీయరంగంలో ఆయన దేశానికి చేసిన సేవలన్నింటిలోకి ముఖ్యమైనది కాంగ్రెస్‌లో చేరడమే. మద్రాసు నగరంలో 1920 ప్రాంతంలో బ్రాహ్మణేతరులు జస్టిసు పార్టీలో చేరుతూ వుండిరి. సామికి ఆ పార్టీ నాయకులతో సన్నిహిత సాంగత్యం వుండెను. వారితో చేరి పోవలసిందని సామికి గొప్ప గొప్ప ఆశలు పెట్టిరి. మంత్రిత్వం ఇవ్వడానికి కూడా సిద్ధపడిరి. కాని, ఆయన ఆ పార్టీలో చేరలేదు. కాంగ్రెస్‌లో చేరిరి. అది ఒక గొప్ప అపజయంగా జస్టిసు పార్టీ వారు భావించి, సామిమీద కసి తీర్చుకోవాలని వారిలో కొందరు సిద్ధపడిరి. శత్రువులకు ఒక గొప్ప అవకాశం లభించింది.

జస్టిసుపార్టీవారు పెట్టిన కష్టాలు

సామి గొప్ప ద్రవ్యవంతుడు. కులవృత్తి అయిన వ్యాపారంలో చాల గడించియుండిరి. కాంగ్రెస్ రాజకీయాలలో చేరి, నాయకుడై జస్టిసు పార్టీతో పోట్లాడుతూ, వ్యాపారాన్ని నిర్లక్ష్యంచేసి, అప్పులుచేసి తన ఆస్తి సంతటిని తనఖా వ్రాసియిచ్చి ... ఆస్తిని పూర్తిగా 1930 సంవత్సరంనాటికి నష్టపడి బీదస్థితిలో వుండిరి. ఆస్తులన్నీ పోయినతర్వాతకూడ ఆయన వ్రాసియిచ్చిన ప్రాంసరీనోట్లు కొన్ని మిగిలిపోయాయి. కొందరు జస్టిసు పార్టీ వారు ఆయన ... రించుకొని, ఆ ప్రాంసరీనోట్లను కొని సామిని దివాలాకోరనిపించాలని ప్రయత్నించిరి. ఆ విధంగా రాజకీయాల నుండి ... చేయించవచ్చునని తలచి, ... ప్రయత్నించిరి. ఈ విషయాన్ని తెలుసుకొన్న సామి వుదుపేటకి వెళ్లి తలదాచుకొనిరి. ఈ విషయాలు తెలిసిన వెంటనే ఆయన వైశ్య స్నేహితులు గుంటూరు, ఏలూరు, రాజమండ్రిలలో నిధి ... ఆయన అప్పులు తీర్చి, రాజకీయ జీవితాన్ని రక్షించిరి. వైశ్య కులానికి ఆయన చేసిన అపార సేవకు తన కులం వారు కష్టసమయంలో చేసిన సహాయం ఎంతో వుపకరించింది.

ఆయన రాజకీయాలు, ... ఏలాగుండినా ఆయన తన కులానికి చేసిన విద్యాదానం, ఆచరించిన సంఘ సంస్కరణలు ఎంతో ప్రశంసనీయం.

(మిగతా ... వ పేజీలో)

రూపవాణి

సినీ రచయితల బాధ్యత

—పండిట్ ముఖరం శర్మ సూచన

"చలన చిత్రాలకు కథలు, సంభాషణలు—సినిమా వ్రాయడం విషయంలో—చలన చిత్రరంగంలో పేరు ప్రతిష్ఠలు సంపాదించుకొనడం విషయంలో విరాట్‌లో బడి పంతులుగా వున్న నేను నా మిత్రుని మాట విని బొంబాయి వచ్చిన తర్వాత ఆ మిత్రుని పల్కులలో ఎంత ప్రగల్భ మున్నదో గ్రహించగలిగాను. పత్రికలకు కథలు, గేయాలు వ్రాస్తూండేవాణ్ణి అంత వరకూను. బొంబాయి వచ్చిన తర్వాతనే, చలన చిత్ర కథారచనకు నేర్చు, అనుభవం, సాధన వుండాలని గుర్తించాను." అని ప్రసిద్ధ హిందీ సినీ రచయిత పండిట్ ముఖరం శర్మ 'ఆంధ్రప్రభ' బొంబాయి ప్రతినిధితో జరిపిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

ఎన్నో చిక్కులు యిబ్బందులు ఎదుర్కొని, ఆ తర్వాత ప్రభాత్ ఫిలిం కంపెనీ వారికి "సెవ్ ఓ క్లాక్" చిత్రానికి మాటలు, పాటలు కూడా వ్రాశాడు శ్రీ ముఖరం శర్మ. వెంబడినే ఎన్నో చిత్రాలకు కథలు, మాటలు వ్రాశాడు. వాటిలో ఆయనకు ఎక్కువ ప్రసిద్ధి తెచ్చిపెట్టినవి 'షాదిసే—పహ్లే', 'బౌలద్', 'అధికార్', 'ఏక్-హి రస్తా' వంటివి కలవు.

కష్టపు రోజులలో కూడా ఆత్మ విశ్వాసాన్ని వదులుకొనకపోవడం, నిజానికి, నీటికి నిలబడి కృషి చెయ్యడం— ఇవే విజయానికి మూలం అని పండిట్‌జీ అంటాడు.

బొంబాయి ఫిలిం రంగంలో ఆయనను 'పండిట్‌జీ' అనే పేర్కొంటూ వుంటారు.

"మామూలు కథలు వ్రాయడానికి చలన చిత్రాలకు కథలు వ్రాయడానికి ఏమిటి తేడా?" అంటే ఆయన ఇలా అన్నాడు:

"మామూలు కల్పనా కథలలో మనం ఇష్టం వచ్చిన రీతిగా వర్ణనలు జొప్పించవచ్చు. ఎక్కువ పాత్రలను ప్రవేశపెట్టవచ్చు. సినీ కథలలో వర్ణనలకు తావు లేదు. సన్నివేశాలను అభినయం ద్వారాను, మాటల ద్వారాను మాత్రమే నిరూపించవలసి వున్నాము. చలన చిత్రాలకు కథలు వ్రాయడంలో సాంఘికంగానేమి, నైతికంగా నేమి రచయితపై విశేషమైన బాధ్యత వున్నది. చలన చిత్రాలను సంఘంలోని అన్ని అరపోల ప్రజలు చూస్తారు. రచయిత సమూహాలు గుప్పించక అందరకు తెలిసే విధంగా సంభాషణలు వ్రాయడం కూడా అవసరం. దీనిని బట్టి చక్కని సంభాషణలు చలన చిత్రానికి జీవం పోస్తాయనే సంగతి విదిత మౌతుంది. ఈ సంభాషణలు ప్రేమ, ద్వేషం, హాస్యం, వ్యంగ్యం, రౌద్రం మున్నగు వాటికన్నిటికీ ప్రాధాన్యమిస్తూ చిత్రం రసస్ఫూర్తికి తోడ్పడేటట్లు ఉండవచ్చు.

"హాలీవుడ్‌లోని ఫిలిం నిర్మాతలు ప్రపంచ ప్రసిద్ధి పొందిన నవలలను, కథలను చలన చిత్రాలుగా రూపొందించారు. మన దేశంలో అటువంటిది కానరాదు. మన రచయితలలో ప్రసిద్ధులైనవారికి చలన చిత్రాలంటే అంత సదభిప్రాయం లేనట్లు కనిపిస్తుంది. ఉత్తమ రచనలు చలన చిత్రాలుగా నిర్మింపబడడం వల్ల పరిశ్రమ ధోరణి మారే అవకాశం వుంది.

"చలన చిత్రాల కథలకు ఇతివృత్తాలను ఎన్నుకొనడం కూడా ముఖ్యమైన విషయమే. ఈ కథా ధోరణులు ఒక చక్రం మాదిరిగా మారుతూ వుంటాయి. ఆ ధోరణులు ప్రజల అభిరుచిపై ఆధారపడివుంటాయి. కొన్నాళ్ళు ... రాధ చిత్రాలు, వాటికి వెంబడినే పౌరాణిక చిత్రాలు, తరువాత చారిత్రక చిత్రాలు, ఆ పైన సాంఘిక చిత్రాలు ఈ వరుసలో తయారవుతూ వుంటాయి.

"... మన చలన చిత్రాలు ... ఎక్కువగా రావడం వల్ల సంఘంలోని అనర్థాన్ని తొలగించి, ... సంస్కరించవలెనని ... దానిని ప్రోత్సహించడానికే దారి ఏర్పడవచ్చు. చలన చిత్రాలవల్ల కలుగుతున్న చేటును గురించి, అవి బాలలకు చేస్తున్న అపచారాన్ని గురించి మూడు సంవత్సరాల క్రితం ఢిల్లీలోని మహిళలు ఆక్షేపణ తెలిపారు. అది ప్రజాభిప్రాయానికి ఒక కొలబద్దు. మనం చిత్రంలో ప్రదర్శించే మంచి, చెడుగు కూడా ప్రేక్షకుల హృదయాలపై అంకితమౌతూ వుంటుంది. చలన చిత్రాలలో వాస్త వికతకు దూరమైన సన్నివేశాలను ప్రవేశపెట్టరాదు. పాత్రలను సృష్టించరాదు. ఫిల్ములలోని కథానాయకులవలె యువకులు 'వేషధారణ' జరిపినా, ప్రవర్తించినా మనం ఆక్షేపిస్తాము. కాని ఆ ప్రభావ మట్టిది. దానిని గుర్తించే మనం చిత్ర నిర్మాణం సాగించాలి.

"చలన చిత్రాలలో మన నిత్యజీవన పరిస్థితులు యథాతథంగా చిత్రించాలి. అదే విజయానికి కీలకం. మన దైనందిన సమస్యలను చర్చించాలి. నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తూ వుండాలి. సంఘంలోని అనర్థాలను తొలగించడానికి ప్రయత్నిస్తూ వుండాలి.

"చలన చిత్రం విజయం పొందడానికి మంచి కథకు తర్వాత తోడ్పడేది సమర్థమైన దర్శకత్వం. కథలోని లోపాలను దర్శకుడు నిశిత దృష్టితో చూపగలడు. మహాశక్తివంతంగా, హృదయాలకు హత్తుకు పోయేటట్లు ప్రదర్శించగలడు.

"కొందరు నటీనటులు కెమెరా యాంగిల్సును, తన్ను గ్రహణాన్ని, రచనను, కథను విమర్శిస్తూ వుండడం కద్దు. హాలీవుడ్‌లో గాని, ఇతర దేశాలలో గాని అటువంటి సంఘటనకు అవకాశ మేమీలేదు. కళాకారులు తమ ప్రతిభను సద్వినియోగం చేసుకొనడానికి తమ శ్రద్ధా సక్తులను కేంద్రీకరించడం అత్యంత సమంజసమైన చర్య కాగలదు.

"మరొక సంగతి. నాయకా నాయకుల ప్రేమకు కథలో ఎంత ప్రాముఖ్య మున్నదో, అంత ప్రాముఖ్యము కేరెక్టర్ యాక్టర్లకు కూడా వున్నది. కుటుంబంలో ఒకరేనా వుండేది? పెద్దలు, పిన్నలుకూడా వుంటారు. పెద్దల బాధ్యత కూడా తక్కువ కాదు. కనక నా కథలలో కేరెక్టర్ యాక్టర్లకు కూడా అవకాశం వుంటుంది.

"చలన చిత్రాలు జాతీయ భాషగా హిందీ వ్యాపకానికి ఎక్కువగా దోహదమిచ్చిన వనడం నిర్వివాదాంశం. బ్రహ్మాండమైన ఈ కృషిలో సినీ కథ రచయితలు కూడా స్వల్పంగా నైనా కొంత బాధ్యతను నిర్వర్తించడం నాకు ఎంతో తృప్తి కలిగిస్తున్నది." ('స్క్రీన్' మంచి)

చిత్రజగతి

శ్రీ జగ్గయ్య, రమణా రెడ్డి, కుటుంబరావు, రాజసులోచన, హేమలత, కుమారి జమున మున్నగువారు నటిస్తున్న విశ్వ రూపా వారి 'కూతురు కాపురం' చిత్రం పూర్తి కావచ్చింది. ఈ చిత్రానికి శ్రీ శోభనాద్రిరావు దర్శకులు.

* * * *

నేషనల్ ఆర్ట్స్ థియేటర్స్‌వారి 'సీతాకళ్యాణం' చిత్రానికి యుటీవలనే వాహినీ స్టుడియోలో ప్రారంభోత్సవం జరిగింది. శ్రీమతి అంజలీదేవి, శ్రీ ఎన్. టి. రామారావు ఈ చిత్రంలో సీతారాముల పాత్రలు ధరిస్తున్నారు.

* * * *

ప్రమోదా ఫిలింస్‌వారు 'వేములవాడ భీమకవి' చిత్రం నిర్మిస్తున్నారు.

లండన్‌కు కృష్ణమీనన్ రాక

లండన్, నవంబర్ 13— ఇండియా రక్షణ శాఖామంత్రి, ఐక్యరాజ్య సమితిలో భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ న్యూయార్క్ నుండి బొంబాయి మంచి విమానంలో నేటిరాత్రి యిక్కడకు వచ్చారు. రేపు రాత్రి ఆయన అమెరికాకు పయనం కాగలరని తెలుస్తున్నది.

బొంబాయి రాష్ట్రంలోని జమాల్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో డిసెంబర్ 28 వ తేదీన ఉప-ఎలక్షన్ జరుగగలదు.

... ... హోటల్ ...

... వాంపుబ్లిష్మెంట్ ఓట్ డిపో,
... ప్రొప్రయిటర్లు ... మద్రాసు

ఎక్కువకాలం మన్నుతుంది.



'రాయల్' బనియన్లు

రాయల్ నిట్టింగ్ కంపెని, తిరుపూర్

స్టాకిస్టులు: శ్రీ వెంకటేశ్వర ఎక్స్‌చేంజ్ కంపెనీ, ... (నెల్లూరు జిల్లా)



పండిత నోరి రామశాస్త్రులవారి
జీవనవటి
ఆయుర్వేద నిలయము, విజయవాడ-1.

టీ గర్ల్ టీ డస్ట్

ఇది మంచి చిక్కని టీ ఇచ్చును

LIPTON (INDIA) LIMITED (Incorporated in England)

హైదరాబాద్ ... నెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ... ఎదురుగా (దక్కన్)

ప్రత్యేక ఫలహారాలకు,
భోజనాలకు ప్రశస్తమైన చోటు
మద్రాసు సిటీ మధ్యలో
హోటల్ ఎయిర్‌లైన్సు
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్సు బుకింగ్ ఆఫీసు ఎదురుగా
• ఎయిర్ కండిషన్ గదులు • దివ్యమైన పాకములు • సరసమైన చార్జీలు
ఫోన్ 84170 లేదా 84173

అధికాహారోత్పత్తికి కొత్త ఉద్యమం

మెరుగైన పంటల ప్రచారంలో రైతులకు అవసరమైన సహాయ కార్యక్రమాల నిర్వహణ

దే[illegible] ఆహారోత్పత్తి [illegible] పోతున్నారు. [illegible] కాని ముఖ్యంగా రైతులు [illegible] సంబంధం [illegible] పెంపకంతోను [illegible] తోను [illegible] కాలంలో (హింగారి లేక [illegible]) [illegible] పెంపకం [illegible] ఉద్దేశ్యంతో [illegible] శాఖ [illegible] ఈ [illegible] ప్రభుత్వమున [illegible] ద్వారా [illegible] 'పైరు (లాభి [illegible]) అధికోత్పత్తి [illegible] ప్రభుత్వం, [illegible] జేస్తోంది.

ప్రస్తుతం [illegible] ప్రదేశ్, బీహా[illegible] మైసూరు, [illegible] ప్రదేశ్, ఢిల్లీ [illegible] చున్నది. ఈ పైరు (లాభి లేక హింగారి) [illegible] వందు పండించు [illegible] పంటలు, అనగా గోధుమ, జొన్న [illegible] పైరుల యధికోత్పత్తికై [illegible] క్రమ ముంతయు [illegible] చున్నది.

ఇంతవరకు [illegible] బయల్వెడలిన [illegible] ఎరువుల. [illegible] గాగల విషయములందు రైతులు [illegible] వరచుట జరుగుటలేదు. [illegible] తెలియపరచినప్పటికి [illegible] పనిముట్లు, [illegible] మందులు [illegible] బాటులో పుండుటలేదు. [illegible] వివిధ రకాల అప్పులు సకాలంలో [illegible] లేదని, యీ విషయంలో [illegible] రైతు అధికోత్పత్తి కొరకెంతో [illegible] వంతవరకు వారి [illegible] సహాయ మందజేయవలె నదేదే యీ ఉద్యమం యొక్క ముఖ్యోద్దేశము.

ఆచరణ పద్ధతులు

ఈ ఉద్యమ నిర్వహణకై ప్రభుత్వ వ్యవసాయ పరిశోధనా కేంద్రములందును, వ్యవసాయ శాఖ యందును, జాతీయ విస్తరణ శాఖ, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ శాఖలందును పనిచేయు వ్యవసాయ శాస్త్రజ్ఞులు, ఇతర యుద్యోగులు నియమింపబడినారు. ఆయా ప్రాంతమందున్న అధికారులందరిని కొన్ని [illegible] లేక దళములుగా విభజించి, ఒక్కొక్క [illegible] దగ్గర దగ్గరగానున్న ఐదుగురు [illegible] తెప్పెదరు. సామాన్యంగా [illegible] రెండు అయిదుగురు సభ్యు లుందురు. వారిలో బాగా అనుభవం గలవారొకరిని నాయకుడుగా నిర్దేశించెదరు. ఈ దళ సభ్యులందరికీ ముందుగనే, ఆయా గ్రామ లేక ప్రాంతీయ వ్యవసాయ [illegible] కేంద్రములో [illegible] తెలియచేయుదురు. [illegible] గ్రామములతో వారికి [illegible] చేసెదరు. [illegible] రైతులలో [illegible] వారి [illegible] పరిచయము [illegible] పెంచుకొనవలెను. [illegible] వెళ్ళవలసియుండును. [illegible] ఆ గ్రామ రైతులతో [illegible] తెలిసికొని వారి [illegible] కొనసాగింప వలెను. [illegible] పైరు [illegible] కాలంలో [illegible] వేయవలసిన [illegible] మరొకసారి, తరువాత పైరులకు వచ్చు చీడపురుగుల తెగుళ్ల నివారణకై మరొకసారి, ఈ ఉద్యమ ప్రధాన మొంత వర కున్నదీ చివరి సారిగా యీ దళము రైతులను కలిసికొనవలసియున్నది.

ఈ దళ సభ్యులు గ్రామములకు పోయి రైతులను కలిసికొనినప్పుడున్నూ, యీ కార్య క్రమ నిర్వహణలోను —యీ క్రింద సూచించిన విషయములు జాగ్రత్తగా గుర్తుంచుకొనవలసినదిగా నిర్దేశింపబడినవి:—

(1) ఈ దళ సభ్యులకు ఈ ఉద్యమమందు విశ్వాసముండవలెను. ప్రతి సభ్యుడీ యుద్యమము జయప్రదం చేయుటకు శాయశక్తులా కృషిచేయవలెను.

(2) ఈ సభ్యులు రైతులతో పరిచయం చేసికొనుటకు మొదటిసారిగా గ్రామములకు పోయినప్పుడు—యీ కార్యక్రమమునం దుత్సుకత చూపించి, ఆదటి రైతుల నమ్మకము బడిసిన, నాయకత్వము వహించుట ఆసర్హ రైతుల సహకారమును తప్పక పొందవలెను.

(3) గ్రామములకు పోయినప్పుడు, అధికాహారోత్పత్తి సాధించుటలో రైతులకు గల సాధక బాధకములను స్పష్టంగా తెలిసికొని, వారికి తగు సహాయం చేయుటకు సిద్ధంగా నున్నట్లుగా వారిని నమ్మించవలెను. రైతులకే దళ సభ్యులపై విశ్వాసం కలుగునటుల ప్రవర్తించవలెను.

(4) చెప్పేది వానిలో అతిశయోక్తులు, అబద్ధములు యుండరాదు. ఏ విషయం గురించి యైనా రైతు అడిగినప్పుడు తెలియనియెడల 'తెలియదని' చెప్పుట ఉత్తమం. ఆ విషయమై పై అధికారులతో సంప్రదించి యీసారి వచ్చినప్పుడు వారికి తెలియ జెప్పెదనని చెప్పవలెను. "అది చేస్తాం! ఇది చేస్తాం" అని యనవసర వాగ్దానాలు మాత్రం చేయరాదు.

(5) రైతులతో వాగ్వివాదమునకు దిగరాదు. అయినంత వరికి కలిసి వచ్చేది లేదు.

(6) మొదటిసారిగా గ్రామమునకు పోయి నప్పుడు గ్రామ రైతుల యవసర మేమిటో వివరించి తెలుసుకోవలెను. [illegible] గ్రామములకు సంబంధించిన ఏదో శెలెక్ట్ చేయాలో మునుగా సుంచాలి [illegible] లేక గ్రామ [illegible] లుయు ఇష్టమగా [illegible]

(7) సామాన్యంగా ఏమి చేయవలెనో రైతులకు తెలుసు. ఏం చేయవలసిన దేమంటే, ముఖ్యంగా రైతులకు కావలసిన వేటిలో సకాలంలో సరిగా చేయు ఎకు ప్రయత్నించాలి. ఈ కార్యక్రమములు జాతీయ విస్తరణ ప్రణాళిక శాఖలుగాని, లేక ఆయా ప్రభుత్వ శాఖలుగాని పూర్తి చేయునటుల చూడవలెను. రైతుల అవసరం తీరువరకు, దళ సభ్యులీ విషయంపై తగు కృషి చేయుదురనే యుండవలెను. నష్టపోటితో వానిని వదిలిపెట్టరాదు.

(8) గత కాలంలో పైరు అధికాహారోత్పత్తి చేయుటలో ఎంతవరకు కృషి జరిగినది, ఎంత వరకు రైతుల యవసరములను తీర్చుటలో వారికి సహకార సహాయము లభించినది దానిపై ప్రస్తుతము పైరు అధికాహారోత్పత్తి సాధింపు

రచన

"రా రా వు"

లలో ఆటు రైతులు, ఇటు ప్రభుత్వము చేయవలసినవేవి యనే వాటిని గురించి విపులంగా తెలిసికొని, ప్రాను ప్రకార మీ వుద్యమ కార్యక్రమమును కొనసాగించవలసియుండును.

(9) 'చేతులన్నీ కాలిన తరువాత ఆకులు పట్టినట్లుగా' గాక సకాలంలోనే రైతుల అవసరములను తీర్చుటకు అత్యధిక వేగంగా కృషిచేయవలసియున్నది. ఆలస్యం చేస్తే అమృతం కూడ విషమవుతుందన్నారు పెద్దలు.

(10) గ్రామములకు పోయి ఏదో ఆషామాషీగా తిరిగి వచ్చుటగాక, నిజంగా రైతులకు సహాయం చేద్దామనే వుద్దేశ్యంతో కృషిచేసి, రైతుల విజ్ఞానదాహమును తీర్చ గలిగిన రైతు లా మేలు నీ జన్మలో మరచిపోరు.

(11) గ్రామములందు రైతులకు కావలసిన తాత్కాలిక సహాయమునేగాక, ఆ రైతుల శాశ్వతావసరము లేమిటో తెలిసికొని, వాటి తీర్మానం నిమిత్తం పునాది వేయుటకు కృషి సలుపవలెను.

(12) రైతుల అవసరములలో కొన్నింటిని తీర్చలేక పోవచ్చు. అందుకని వాటిని బుట్టదాఖలు చేయడంకంటె మరే పాపం లేదు. దళ సభ్యులు కలిసి గాని సమన్యలనలాగే మురుగబెట్టుటకంటె పై అధికారికి—అంటే దళ నాయకునికి అవసరమైన, చివరకు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖవరకు తెలియపరచి ఆ అవసరములను తీర్చునంతవరకు కృషి చేయవలెను.

(13) దళం చేసే ప్రతి పనిని, దళం విన్న ప్రతి దానిని నమోదు చేసికొనియుంచుట మరచి

(14) ప్రతిసారి ఏదం గ్రామమునకు పోయినప్పుడు "ఏ క్షేమము ఎట్లాగు బాబూ!" అని రైతు అడుగకుండా, "ఈ దళం వాళ్ళేన్ని సార్లొచ్చినా ఏమీ అంతేయుండును" అనే దళం రాకను వారు వెయురు [illegible] పై వారికి నమ్మకం కలుగునటుల సేవ చేయవలసి వుండును.

పైరుకాలపు పంటలు

ఈ పైరు (రబి లేక హింగారి) కాలమునందు పండించు పంటలలో గోధుమ, బార్లీ, జొన్న, శనగ పంటల విషయములలోనే ఈ ఉద్యమమును కేంద్రీకరించుట జరుగుచున్నది. ఈ పంటల విషయంలో ఈ ఉద్యమ ప్రధానంపలన ఆంధ్ర ప్రదేశ్‌నం దెట్లే విధంగా అధికాహారోత్పత్తి కొనసాగింపుటకు వీలుపడునో పరిశీలింతము.

ఆంధ్ర ప్రదేశ్‌నందు బార్లీపంట పండించుట లేదు. గోధుమ కూడ చాల తక్కువ విస్తీర్ణము మేరనే. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల యందును, గుంటూరు తెలంగాణా జిల్లాల యందును చెదురు, చెదురుగా పండించబడుచున్నది. (ముడ్డ) శనగ పైరు దాదాపు అన్ని జిల్లాలయందును ముఖ్యంగా నల్ల భూములందే యీ పైరు కాలమునందు పెంచబడుచున్నది. ఈ నాలుగు పంటలలోను ఆంధ్ర ప్రదేశ్‌నం తత్యధిక విస్తీర్ణంమేర పండించే నాటిలో 'జొన్న' ప్రధాన మైనది కాబట్టి ఈ ఉద్యమంలో పాల్గొను దళ సభ్యు లెక్కువగా జొన్న పంట అధికోత్పత్తిపై కేంద్రీకరించవలసి యున్నది.

ఈ పైరుల విషయంలో ఏయే అభివృద్ధికరమైన విధానములను రైతు లవలంబించవలసిన దీగా దళ సభ్యులు ప్రచారంచేసి, వారికి తగు సదుపాయములు కలుగజేయవలసి యున్నదో తెలిసికొందము.

పైరు జొన్న

పూర్వ(ముంగారి, లేక ఖరీఫ్) కాలంలో కూరగాయలు, లేక జొన్న కుటుంబమునకు చెందని మరే ఇతర పైరు నైనా అధికంగా ఎరువులువేసి, నీరు పెట్టి పండించిన, ఆ పొలమునందే పైరు (రాబి లేక హింగారి) కాలంలో గనుక జొన్నను విత్తిన బాగా పండురుంది.

ఆ పొలమునకు దుష్టంలోనే అయిదు నుండి 20 బండ్ల పశువుల ఎరువు, లేక కంపోస్టు ఎరువు వేయవలసియుండును. కాగా నీరు పెట్టి పండించిన ఎకరాకు 15 నుండి 20 బండ్లవరకే ఎరువును వేయవలసియుండును. ఈ ఎరువు వేయుటవలన భూమియం దెక్కువ సత్తువ వుండుటయే గాక, నేలలో నీ తెక్కువగా ఆకట్టుకొని యుండుటకు వీలుపడును. చివరి సారిగా దున్నిన కొంతకాలం తరువాత విశ్రాంతి నిచ్చి విత్తుట మంచిది. ఈ లోగా నేల స్థిరపడుటకు వీలు కలుగును.

రకములు

రైతులు ఆయా ప్రాంతీయ వ్యవసాయ శాఖాధికారులనుగాని, లేక యీ దళ సభ్యులను గాని తమ కే రకపు విత్తనములు వాడుట మంచిదో తెలిసికొని ఆ విత్తనములను తెప్పించవలసి యుండును. ఆంధ్ర ప్రదేశ్‌లో పూర్వాంధ్ర జిల్లాలయందు జొన్న పండించు విస్తీర్ణంలో నూటికి 38 పాళ్ళనున్నూ, తెలంగాణా ప్రాంతంలో నూట కొక పాలున్నూ అభివృద్ధి చేయబడిన జొన్న వంగడములు విత్తుట జరుగుచున్నది.

కర్నూలు, అనంతపురం జిల్లాలలో నల్లరేగడి భూములందు దాదాపు 3,90,000 ఎకరముల మేర జొన్న పండించబడుచున్నది. ప్రస్తుత మీ విస్తీర్ణంలో మూడవ వంతు మాత్రమే హెచ్. 1రకం, ఎన్ 1,3,4,5 రకములు పండించబడుచున్నది. అటులనే గుంటూరు జిల్లాలో నల్లరేగడి భూములందు (2,43,000 ఎకరములలో) నూటికి 24 పాళ్ళ మాత్రమే జి. 2. అనుకొన్న రకము పండించబడుచున్నది. శ్రీకాకుళం విశాఖపట్టణం, గోదావరి జిల్లాల యందు అనకాపల్లి 1, 2 రకములు పండించుట కనువుగా నున్నవి. నీరు పెట్టి పండించుటకు యస్. 47—3 అను జొన్న రకము చాల ప్రశస్తముగా నున్నదని చెప్పబడుచున్నది. మామూలుగా నీరు పెట్టకనే పైరు కాలము నందీ రకము కూడ పండించుట కనువుగా నున్నదని, ముఖ్యంగా విత్తిన తరువాత నేల యందు తేమ తక్కువగా నున్న నల్ల భూములందీ రకము ఇతర రకముల కంటె బెట్టను తట్టుకొని ఎక్కువ దిగుబడి నిచ్చునున్నదట! ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్, భారత దేశపు జొన్న పంట పుత్పత్తిలో నూటికి 13 పాళ్ళ ఉత్పత్తి చేయుచున్నది.

జొన్న విషయంలో భారతదేశపు సరాసరి ఎకరా రాలుబడి 364 పౌనులు కాగా ఆంధ్ర ప్రదేశ్ సరాసరి ఎకరా రాలుబడి 405 పౌనులు. కాని, ప్రపంచపు సరాసరి ఎకరా రాలుబడి 736 పౌనులంటె ఇది యెక్కువే! వివిధ పరిశోధనా కేంద్రములందీ ప్రపంచపు సరాసరి దిగుబడిని మించి జొన్న పంట దిగుబడి పొందుట జరుగుచున్నది. ఈ అభివృద్ధికర పద్ధతులను కూడ రైతు లావలంబించిన మన సరాసరి జొన్న దిగుబడిని తేలికగా ప్రపంచపు దిగుబడి నందుకొనవచ్చును.

విత్తనములు చల్లడం

సామాన్యంగా ఎకరా కెక్కువ జొన్న విత్తులు జల్లుట పరిపాటి. మంచి దిగుబడిని పొందవలెనని ఎకరాకు 4 పౌనుల జొన్న విత్తనసరిపోవును. ఎకరాకు 10 నుండి 12 పౌనులు విత్తి, ఆ తరువాత కావలసిన మొక్కలు మాత్రమే పెరుగనిచ్చి, ఎక్కువైనా నున్న మొక్కలను పెరికివేయుట మంచిది.

జొన్న విత్తులను పొలమంతా వెదజల్లి విత్తుటకంటె, చాల్లతో విత్తిన తరువాత పైపాటు వేయుటకు, కుప్ప తీయుటకు, ఎరువులు వేయుట కనువుగా యుండును. మంచి సారవంతమైన పొలములో చాలు చాలునకు 1½ అడుగు లుండునట్లున్నూ, మధ్యరకపు పొలమైన వరుసల మధ్య ఎడమును 1½ అడుగుల యెడలో ఒక అడుగు దూర ముండునట్లు విత్తవచ్చును. వేసెడు ఎరువులుబట్టి, భూసారమును బట్టి పైరు పెరుగుదల కాలములో పడు వర్షపాతమునుబట్టి ఈ వరుసల మధ్య దూరమును నిర్ణయించుకొనవచ్చును.

కాటుక తెగులు

జొన్న పైరును కాటుక తెగు లొకటి పట్టు కొని అమితంగా నష్టం కలుగజేస్తోంది. ఈ తెగులు విత్తనము నుంచియే వచ్చుచున్నది. ఈ తెగులాశించిన జొన్న కంకి యందు ముత్యములవంటి గింజలుగాక నల్లటి మసి యుండును. అందుచే నీ తెగులు నివారణకై గింజలను గంధకపు పొడితో కలిపి చల్లిన యీ తెగులును మట్టు బెట్టవచ్చును. ఒక బొన్ను గంధకపు పొడి 15 పౌనులు జొన్న విత్తులకు కలుపుటకు సరిపోవును. ఇందుల కొక "త్రిప్పుడు పీపా" గల పని ముట్టొకటి గలదు. అందు గంధకపు పొడిని, విత్తులను పోసి త్రిప్పిన, గంధకపు పొడి గింజలపై చక్కగా పట్టును.

కొద్ది శ్రమతో బహుస్వల్ప ఖర్చు (ఎకరాకు అర్ధణా) తో దాదాపు నూటికి 25 నుండి 40 వంతులకు యీ తెగులువలన నాశనమగు పైరును రక్షించుకొనవచ్చును.

చీడ పురుగులు

జొన్న పైరును కాండమును దొలుచు పురుగు దక్కను మిడుత, అగ్గి పురుగు, గొంగళి పురుగులు—మొదలగునవి పట్టి నష్టమును కలుగజేయుచున్నవి. ఈ చీడ పురుగుల బాధ యున్న వెనువెంటనే దళం సహాయంతో వాటిని నివారించుటకై రైతులు కృషి చేయవలసి యున్నది

జొన్నకు 'మల్లె'

"మల్లె" యనెడిది మరొక మొక్క. ఇది తనంత తాను నేలనుండి ఆహారమును సంపాదించకుండా, జొన్న వేళ్ళను పట్టి, జొన్న మొక్కకు భూమినుండి వచ్చెడి పోషక పదార్థములను "మల్లె" లాగివేయును. అందుచే దీనిని "పరాన్నభోక్త" యని పిలిచెదరు! ఈ మల్లె వలన జొన్న పైరు దెబ్బ తినుటచే దిగుబడి తగ్గిపోవుచున్నది జొన్న పైరునందీ మల్లె ఎక్కువగానున్న ఫెర్రోస్ సల్ఫేట్, ఆగ్రోక్సోను, లేక డై ప్రొటూక్సు అను మందులను చల్లిన "మల్లె" మొక్కలు చనిపోవును. జొన్న పైరున కెట్టి ప్రమాదములేదు.

నంద్యాల పరిశోధనా స్థానమునందు దక్షిణా ప్రికానుండి తెప్పించిన జొన్న రకములతో మన దేశవాళీ రకములను సంకరముచేసి మల్లెను తట్టుకొనెడి మంచి జొన్న వంగడములను ఎంపిక చేయబడినవి. వానిలో 8194/1; 31—1. అను రకములు మంచి ఫలితముల నిచ్చుచున్నవని తెలియుచున్నది. కాబట్టి "మల్లె" బాధ ఎక్కువైనా యున్న చోటుల యీ సంకరజాతి జొన్న రకములను విత్తుట మంచిది.

ఈవిధంగా జొన్న పైరు విషయంలో ఆదినుండి అంతమువరకు తక్కువ ఖర్చు, తక్కువ శ్రమతో కూడిన మంచి పద్ధతుల నవలంబించి [illegible] మెట్ట భూములనుండి కనీసం ఎకరాకు 100 నుండి 300 పౌనులవరకు అదనపు దిగుబడి పొందవచ్చును. పంటల పోటీలలో పాల్గొని 1955—56 సంవత్సరంలో రాష్ట్ర బహుమానము పొందిన శ్రీ ఎ.

(మిగతా 6 వ పేజీలో)

ఆకాశవాణి మద్రాసు కేంద్రం ఇటీవల రేడియో సంగీత సమ్మేళనం నిర్వహించిన సందర్భంలో నవంబరు 5 వ తేదీన రాజా అణ్ణామలై హాలులో శ్రీమతి టంగుటూరి సూర్యకుమారి పాటకచ్చేరీ జరిగింది

అభ్యుదయకరమైన పద్ధతులపై వ్యవసాయంవల్ల ప్రయోజనాలు

గ్రామీణ ప్రజలు అభ్యుదయకరమైన మార్పులు అవసరమని నిజంగా విశ్వసించి, [illegible] కృషి చేసినప్పుడే మన గ్రామాలు అభివృద్ధిలోకి రాగలవు. దేశంలోని వివిధ ప్రాంతాలలోను కొంతమంది రైతులు అవలంబిస్తున్న శాస్త్రీయ విధానాలతో వారి దృక్పథంలో వచ్చిన పరిణామాలను యీ వ్యాసంలో వివరించబడింది.

ఆంధ్రప్రదేశ్‌లోని మల్కాజ్‌గిరి గ్రామానికి చెందిన శ్రీ నరికొండ మధుసూదన రెడ్డి కులాసా కోసమని పంటల పోటీలో పాల్గొని అనుకోకుండా రాష్ట్రంలో ప్రథమ బహుమతి సంపాదించడంతో, అప్రత్యాశితమైన పేరు ప్రఖ్యాతి లభించాయి. బంగాళా దుంపల పంటల పోటీలో ఆయన పాల్గొన్నారు. తాను గెలుస్తానని ఆయన కలలో కూడా అనుకోలేదు. కాని తీరా రాలుబడి చూస్తే ఎకరానికి 32 మణుగులు పండింది. దీనితో రాష్ట్రంలో ఆయనకు ప్రథమ బహుమతి లభించింది. రెడ్డిగారు విద్యావంతులు. అందువల్ల ఆయనకు వ్యవసాయ వృత్తిని సమర్థతతో నిర్వహించే దక్షత కల్గింది. తనకు ప్రథమ బహుమతి వచ్చినందుకు ఆయన ఎంతో సంతోషించారు. ఎరువులు—రసాయనిక ఎరువుల మూలంగానే తానింత పంట పండించగల్గానని ఆయన అభిప్రాయం.

ఇక పశ్చిమ బెంగాలులో బంగారిప్‌కు చెందిన శ్రీ సుధాంశ్ర నారాయణ సర్కార్ అనే రైతు బంజరుగా పడివున్న భూమిని నాలుగేళ్ళలో సుక్షేత్రమైన బంగారం పండే పండించేపొలంగా తయారు చేశారు. ఇప్పుడా భూమి ఎంత సారవంతంగా వుందంటే, నిరుడు ఆ నేలలో ఎకరానికి 52 మణుగుల వడ్లు రాలినవి. దేశంలో ఎకరానికి సగటున 15 మణుగులు మాత్రమే వరిపంట పండుతుంది. జపానులో ఎకరానికి సగటున 47 మణుగులు పండుతుంది.

నేల బీదది కావడంచేత, దానినిగూర్చి ప్రత్యేకమైన శ్రద్ధ వహించవలసి వచ్చింది. తొలకరిలో రైతు పొలాన్ని ఆరుసార్లు దున్నాడు. నాట్లకు ఒక వారం రోజుల ముందు, రసాయనిక ఎరువులు చల్లాడు. ఈ రైతు చేసిన కృషి చూచి మెచ్చుకొని విస్తరణ శాఖాధికారులు అతని వ్యవసాయ క్షేత్రంలో ఒక ప్రదర్శన (డిమాన్‌స్ట్రేషను) కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

మధ్యప్రదేశ్‌కు చెందిన శ్రీ ఓంకార్ ప్రసాద్ శుక్లా ఇలాంటి చిక్కులే ఎదుర్కోవలసివచ్చింది. ఆయనకు 50 ఏళ్ళ నుంచి బంజరుగా పడివున్న తాత ముత్తాతల నాటి భూమి కొంత సంక్రమించింది. నేలలో అసలే సారం లేదు. దానికితోడు పక్కన వున్న వాగు భూమిని కోసేసింది. ఆ రైతు పట్టుదలతో భూసారాన్ని పెంచడానికి పూనుకున్నాడు. చెరువులోని ఒండ్రుమట్టి తెచ్చి ముందు పొలం అంతటా చల్లాడు. దానిపైన టక్కొద్ది ఎరువు తోలాడు. ఈ కృషిఫలితంగా ఆ రైతు నిరుడు ఎకరానికి 39¼ మణుగుల గోధుమ పండించగల్గాడు. ఇది దేశంలో ఎకరానికి సగటున పండే పంటకంటే నాల్గరెట్లు పైగా ఎక్కువ. జపానులోని సగటు పంట—(23—5 మణుగులు)— కంటె కూడా ఇది అధికం. ఆస్ట్రేలియాలో సగటు పంట 12.25 మణుగులు, రష్యాలో సగటు పంట 10.4 మణుగులు.

పంజాబులోని ఇద్దరు జ్ఞాతులు ఒకరితో ఒకరు పోటాపోటీ పడి పంట ఇబ్బడి ముబ్బడిగా పండించారు. ఫిరోజ్పూర్ జిల్లాలోని అబోహర్లో వీరు నివసిస్తున్నారు. వీరిపేర్లు ప్రేమనాథ్ విజ్, వీరప్రకాశ్‌విజ్. ప్రేమనాథ్ విజ్ కూరగాయలు పండిస్తే, వీరప్రకాశ్‌విజ్ పత్తి పండించాడు. ఆదర్శప్రాయమైన వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటుచేసుకొని ఆధునికమైన శాస్త్రీయ విధానాలను వారు అవలంబిస్తున్నారు. ప్రేమనాథ్ ఎకరానికి 400 మణుగుల ఉల్లిపాయలు పండించాడు. ఆ ప్రాంతంలో అనేక తరాలనుంచి పత్తి పండిస్తున్నారు. అయితే, కొత్తపంట తొక్కి ఆయన కూరగాయలు పండించ నారంభించారు. ఆ చుట్టుపక్కల గ్రామాలన్నీ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలనుండి కూరగాయలను దిగుమతి చేసుకుంటున్నాయి. కూరగాయలకు గిరాకీ ఎక్కువగా వుండడంచేత ఆయన పూనిక వహించి వాటినే పండించడానికి ప్రారంభించాడు.

ఒక్కొక్కప్పుడు చిక్కులే మనిషికి ధైర్యాన్ని పురికొల్పుతాయి. అలహాబాదు జిల్లాలోని రామచంద్ర పాండే అనే రైతు విషయంలో సరిగ్గా ఇల్లాగే జరిగింది. రైతులకు మేలిరకం విత్తనాలు తగినన్ని ఎలా సరఫరా చేయాలో తోచక అలహాబాదులోని బ్లాకు ఎలపు సంఘం తికమకపడుతూ వుంటే, పాండే తాను తన గ్రామంలోనే తగినన్ని విత్తనాలు ఉత్పత్తి చేస్తానని హామీ ఇచ్చాడు. "ఈ విత్తనాలుఉత్పత్తి చేయడంవల్ల గ్రామానికి అదనంగా 15,000 రూపాయలు లాభం వస్తుంది. 90 కుటుంబాలు వీటిని ఉత్పత్తి చేయాలనుకుంటే కుటుంబానికి ఏడాదికి 180 రూపాయలు లాభం వస్తుంది." అని ఆయన వివరించాడు.

పరికరాలు

దేశంలోని రైతులు కొందరు పొలపు పాటు తగ్గించుకోడానికి కొత్త కొత్త రకాల పరికరాలు కనిపెడుతూ ఉంటారు. పేడనుంచి ఇంధన వాయువును తయారుచేయడానికి భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ ఒక పరికరం కనిపెట్టింది. ఉత్తరప్రదేశ్‌లో రామ్‌నగర్ వాస్తవ్యుడైన రావ్‌బక్స్ సింగ్ అనే రైతు ఈ విషయం విని ఢిల్లీవెళ్లి అక్కడ ఆ పరికరాన్ని స్వయంగా పరిశీలించి, రెండేళ్ల క్రిందట తన స్వగ్రామంలో అటువంటి పరికరా న్నొకదానిని నిర్మాణంచేయించాడు. ఈ పరికరానికి 200 రూపాయలు ఖర్చు అయింది. ఇందువల్ల కట్టెలు ఇంధన ఖర్చు బాగా తగ్గిపోయింది. పైగా యీ యంత్రానికి కావలసిన ముడిసరుకల్లా కొట్టంలో సులభంగా దొరికే గొడ్లపేడే గనుక దానిమీద పైకం వెచ్చించ నవసరం లేదు.

రావ్ బక్స్ యీ పరికరంతోపాటు గది వెచ్చగా ఉండేట్టు చేసే ఒక హీటరు, ఒక ఫాను కూడా తయారుచేశారు. వీటిని పేడనుంచి వచ్చే ఇంధన వాయువుతోనే నడపవచ్చును. పేడనుంచి ఇంధన వాయువును తీసిన తర్వాత కూడా దానిని ఎరువుగా ఉపయోగించుకోవచ్చునన్న విషయం అతనికి తెలుసు. అంటే పై పరికరం సహాయంతో ఇంధన వాయువుకు ఇంధన వాయువూ ఎరువుకు ఎరువూ లభిస్తాయన్న మాట.

(4 వ పేజీ తరువాయి)

ఆయనకు తెలుగు, ఇంగ్లీషు సాహిత్యాలయందు చాల ఆసక్తి వుండెను. ఎంతో ఖర్చు పెట్టి, ఎన్నో గ్రంథాలు కొని ఎన్నో విషయాలను గురించి చదువుచుండిరి. పెద్ద లైబ్రరీని సేకరించిరి. ఎంత చదివినా ఏ విషయంలో కూడా సంతృప్తిపడక, కాలేజీ చదువులు లేకపోయినందున శాస్త్రపద్ధతితో [illegible] కలిగిన తోపాలను గ్రహించిరి. [illegible] యుండిరి. విజ్ఞానం సంస్కృతి [illegible] అభివృద్ధికి రావాలని ఎంతో [illegible] చుండిరి. 'కల్చరు' వల్ల వ్యక్తుల [illegible] కొంత మృదుత్వం, దయాదాక్షిణ్యాలు [illegible] కఠినంగా ఇతరులతో వ్యవహరించకూడదని, హింసావాదానికి ఒప్పరని, [illegible] పక్షం వాదాలకు నమ్మకించరాదని [illegible] చూపించి, అందరితో స్నేహ [illegible] సాగించుకొంటూ వుంటారని [illegible] ప్పుడు నిర్వచనం చెప్పారు. [illegible] కొరకు ప్రయత్నించుచుండిరి.

తిరోగతి

అభివృద్ధి నిరోధకులును, మతపిచ్చి, మూఢ నమ్మకాలు వుండిన తన మద్రాసు వైశ్యకులం వారికి నాయకుడుగా వుండాలనే [illegible] ఆయన రాజకీయ జీవితాభివృద్ధికి [illegible] మయింది. గాంధి యుగంలో [illegible] ఆధ్యాత్మిక నైతిక [illegible] సంఘ సంస్కరణలు ఏర్పడినవి. [illegible] వివాహాలు, అంటరానితనము [illegible] వర్ణాంతర వివాహాలు, [illegible] మొదలయినవి వృద్ధికి [illegible] వితంతూద్వాహాలు, సహపంక్తి [illegible] కూడా జననమ్మతమగుచుండినవి. [illegible] అభివృద్ధికరమైన [illegible] పెట్టుతూ, యుగ ధర్మాన్ని [illegible] జాలని మద్రాసు వైశ్యకులానికి [illegible] పుండవలెనన్న ఆయన [illegible] పురోగమనానికి అడ్డు వచ్చింది. కాంగ్రెస్ నాయకుడగుటకు [illegible] తన కుటుంబ [illegible] రైరి. అలాంటివారి తోక పట్టుకొని [illegible] వాదమనే గోదావరిని ఈదలేకపోయిరి. కాంగ్రెస్ నాయకులకు సహాయిన్నూ, [illegible] చేస్తూ తృప్తిపడుతూ పుండేవారు తన [illegible] నిరోధకులైన తన కుటుంబ [illegible] ర్కొనలేక, చివరకాలంలో దేశానికి [illegible] వడలేకపోయిరి. మద్రాసు వైశ్యకులం [illegible] నిపించుకొనడంతోనే తృప్తిపడుచుండిరి.

ఆయన లక్ష్మీనందన్నును. [illegible] తీక్షణమైన బుద్ధిశాలి. [illegible] ఆయివుండి కూడా, గాంధీ [illegible] కావలసిన లక్షణాలు [illegible] సామి రాణించలేకపోయిరి. [illegible]

నాకేగాక, నాలాంటి [illegible] విద్యాదానం చేయుటవలన వైశ్యులలో [illegible] వృద్ధికి తెచ్చిరి. మరణించేవరకూ, [illegible] మిత్రులకు సహాయసహాయాలు చేయుచుండిరి.



రీటా కుశళ్ళకు బలమునిచ్చి, నిగనిగలాడు నీలినాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తల వెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేను కొరుకు, ఇంకను తల వెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరు కూడా నేటినుండియే రీటా వాడుడు.

రీటా హిందూదేశమంతటా దొరకును

కేశ సంపదకు

రీటా



ఈ యజమాని తన కారుకు విద్యుచ్ఛక్తి పరికరాలను గురించి వ్యసనపడనవసరం లేదు

కాని, మీకు ఒక కారు ఉంటే, మీరు మీ కారులోని విద్యుచ్ఛక్తి పరికరాలను సరైన స్థితిలో ఉంచుకొనాలి బ్యాటరీ, డైనమో, స్టార్టర్, కాయిల్, ఇగ్నిషన్ స్విచ్చి, కండెన్సరు పిటన్నిటినీ అప్పుడప్పుడు పరిశీలించుకొని మంచి స్థితిలో ఉంచుకోవలెను

మీ కారులోని విద్యుచ్ఛక్తి పరికరాలన్నిటిని, పరీక్షించి, మరమ్మతు చేసి, ఓవర్‌హాల్ చేయడానికి కావలసిన ప్రత్యేక పనిముట్లు మావద్ద ఉన్నవి. ఈ పనులన్నీ చేసే నిమిత్తం అందుకుగాను ప్రత్యేకంగా శిక్షణ పొందిన నిపుణులు మా ఫ్యాక్టరీలో నియమింపబడి ఉన్నారు.

రేడియేటర్లను సరిచూడడానికీ మరమ్మతు చేయడానికీ, మావద్ద ప్రత్యేక పరికరాలు ఉన్నవి. అన్నిరకాల ప్యాసెంజరు కార్లకు రేడియేటర్ కోరులు సప్లయి చేయగలము.

• మోటారు విడి భాగాలు కూడ అనేక రకాలతో మా వద్ద స్టాకు సిద్ధంగా ఉన్నది.

మావద్ద ఉన్న ప్రత్యేక పరికరాలలో కొన్నిటి వివరాలు క్రింద:
స్పీడో మీటర్ టెస్టర్ & కాలిబేటర్—స్పీడో మీటర్లను సరిచూడడానికి, ఎక్కువపరచడానికి.
ఎలెక్ట్రికల్ టెస్ట్ బెంచి—డైనమోలు, కాయిల్సు, కండెన్సర్లు సరిచూడడానికి.
ప్లగ్ క్లీనరు—పాత ప్లగ్గులను పరీక్ష చేయడానికి అవి కొత్త ప్లగ్గులంత బాగా ఉండేట్లు చేయడానికి.
బ్యాటరీ ఛార్జర్—ఛార్జి చేయడానికి, బ్యాటరీలను మరమ్మతు చేయడానికి.

TVS　మద్రాస్ ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్
(టివిఎస్ యూనిట్) మద్రాసు - బెంగుళూరు

గుడి మంటపం కూలగా ఒకని మరణం, మరొకనికి గాయాలు

రాజమండ్రిలో

(మా విలేఖరి)

రాజమండ్రి, నవంబర్ 13— 11 వ తేదీ రాత్రి రాజమండ్రి లోని శ్యామలాంబ గుడి తాలూకు మంటపం ఒక్కసారిగా కూలి పోయిన కారణంగా ఇద్దరు వ్యక్తులు అందులో చిక్కుకొని గాయాలు [illegible] వారిలో ఒకరు వెంటనే మరణించారు. మరణించిన వ్యక్తి కొత్తపేట గ్రామస్థుడని, పేరు పెద్దింటి శ్రీరామమూర్తి అని, వయస్సు 45 సంవత్సరాలని తెలుస్తోంది. రెండవ వ్యక్తి నెల్లూరుజిల్లా ఆత్మకూరు వ్యాస్తవ్యుడు. పేరు ధనిశెట్టి రామయ్య, ఆయన యింకా ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారు. చాలాకాలంగా ఈ గుడికి ఏ విధమైన మరమ్మత్తులు జరిపించ నందువల్లనే ఈ ప్రమాదం సంభవించిందని ప్రజలంతా భావిస్తున్నారు.

ఈ సందర్భంలో మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ వల్లు సూర్యనారాయణ గారి నాయకత్వాన ఆ వార్డు ప్రజలు నిన్న దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ టి. సీతారామరావు గారిని కలుసుకొని ఒక మెమొరాండం అందజేశారు. ఈ శ్యామలాంబ గుడికి సాలీనా తొమ్మిదివేల రూపాయల వరకు ఆదాయం వస్తున్నా ధర్మకర్తలు వెయ్యి రూపాయలు మాత్రమే పూజా పునస్కారాలకు ఖర్చు పెడు తున్నారనీ, మిగత సొమ్ము దుర్వినియోగ మవుతు న్నట్లు తోస్తున్నదనీ ఎంతోకాలంనుంచి ఆల యానికి తగిన మరమ్మత్తులు కూడాలేనందున ఈ ప్రమాదం సంభవించిందనీ అందువల్ల గుడి వ్యవహారాలను ప్రభుత్వం వెంటనే పరిశీలించి ఆలయాన్ని స్వాధీనం చేసుకోవాలనీ మెమొరాం డంలో కోరబడినట్లు త్వరలో పరిశీలన జరిపి తగు చర్యలు తీసుకోవడానికి డిప్యూటీ కమీషనర్ హామీ యిచ్చినట్లు తెలుస్తోంది.

హైదరాబాద్, నవంబర్ 13— నిర్ధనులు, యోగ్యులైన కళాకారులకు గ్రాంటులుఇవ్వడా నికి రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకానికి హైదరాబాద్‌లోని నృత్యనికేతన్ ప్రధాన కార్య దర్శి శ్రీ బి. కృష్ణరాజుగారు సంతృప్తి ప్రకటించారు

వీళ్లతరబడి బాధపడుతూ

ఇతర వైద్యములతో నయముగాని

ఉబ్బసము దగ్గులు

దడ, ఆలుష్ట, ఆయాసము

కడుపునొప్పులలో (PEPTIC)

పుండ్లతో పరి

నున్న శూలలు 4 వారములలో

ఉత్తమ సిద్ధౌషధ చికిత్సచే

తప్పక నయమొనర్చబడును.

జవాబుకు పోస్టు కవరు పంపండి

డా. పి. భీమారావు,

ఉబ్బసం, కడుపునొప్పుల ఆస్పత్రి, 4-5-55 హనుమాన్‌గంజి వెనుక-కోఠి-హైదరాబాద్.

బొల్లి

మేనిమచ్చలు

తెల్లని మచ్చలు కు గ్యారంటీ చికిత్స

వివరములకు కి టంగాను ఉచితము

జయరామ్ & కో (రిజిష్టర్డ్)

పసలపూడి (వయా) రామచంద్రపురం తూ.గో. జిల్లా.

PUJA CONCESSION

ఒక వాచీ ఉచితం

ఈ వాచీలన్నీ పేరొందిన ఫ్యాక్టరీలలో తయారు చేయబడినవి. 5 సం. గ్యారంటీ. ఉచితం : ఏ 3 వాచీలైనా ఒక్కసారి తీసు కుంటే 1 రేడియం డయల్ వాచి, 2 తీసు కుంటే 1 సాదా డయల్ వాచి, ఒక వాచి తీసుకుంటే 1 పాంటెన్ ఉచితం.



21 జా. వాటర్ ప్రూఫ్ క్రోం 128/- 60/-

21 జా. రో. గో. 140/- 65/-

15 జా. వాటర్ ప్రూఫ్ 120/- 55/-



21 జా. వాటర్ ప్రూఫ్ క్రోం 130/- 62/-

21 జా. రో. గో. 140/- 68/-

17 జా. వాటర్ ప్రూఫ్ 125/- 60/-



స్త్రీలకు

17 జా. రో. గో. 120/- 55/-

21 జా. 20 మైక్రాన్స్ 125/- 60/-



5 జా. క్రోం కేసు 66/- 32/-

5 జా. రో. గో. 70/- 34/-

రేడియం పాకెట్ వాచి 32/- 15/-

సాదా డయల్ పాకెట్ వాచి. 28/- 13/-

PIONEER WATCH CO.

P.O. BOX NO. 11428, CALCUTTA 6

అధికాహారోత్పత్తికి కొత్త ఉద్యమం

(5 వ పేజీ తరువాయి)

నామకృష్ణారెడ్డి (ఆత్మకూరు, కర్నూలు జిల్లా) ఎకరమునకు 5,963 పౌన్ల జొన్న పండించ గలిగారు. అటులనే 1954—55 లో కృషి పండిత బిరుదును పొందిన శ్రీ వెంకట్రావ్ భాగా పాటిల్ (బొంబాయి) సిరుపెట్టి ఎకరాకు 88 మణుగుల 22 శేర్ల జొన్న పండించారు. వారి కృషి నాదర్శముగ తీసికొని మిగతా రైతుల్ను కూడ ఎక్కువ పండించి తాము లాభపడుటయే గాక, దేశ ఆహార కొరతను తీర్చినవారగుదురు.

శనగ, గోధుమ పైరులు

జొన్న పైరు వలెనే ఆయా ప్రాంతము లందు పండించు గోధుమ, శనగ విషయాంలో కూడ అభివృద్ధికరమైన శాస్త్రీయ పద్ధతుల నవలంబించిన, ఇపు డెకరాలో పండించుదాని కంటె నూటికి 25 పాళ్ల నుండి 50 పాళ్ల వరకు సునాయాసంగా అదనపు దిగుబడిని పొంద వచ్చును. యన్. పి. 797, యన్. పి. 200 అను రెండు గోధుమ రకములు ఆంధ్రప్రదేశ్ నందు సాగు చేయుటకు మంచివని సిఫారసు చేయబడినవి. అటులనే నెం. 482 (ఒ 1) అను శనగ రకము కూడ మంచి దిగుబడి నివ్వు చున్నదని, దానిని రైతులు పండించుటకై సిఫారసు చేయబడినది.

రైతుల బాధ్యత

మన రాష్ట్రమునందు వ్యవసాయ డిమాన్ స్ట్రేటర్లు ఇతర వ్యవసాయ శాఖోద్యోగులు, అనేక కారణముల వలన గ్రామముల తిరుగుట కవకాశము లేకుండా వున్నదనీ, రైతులకు సరిగా సలహా లిచ్చుటకు వీలు పడుట లేదనీ, అవసర సమయములలో తగు సహాయ మంద జేయుట యందు తగు జాప్యము జోరుగా జరుగుచున్నదని చెప్పుకొనుట జరుగుతున్నది. అంతేకాదు ఈ విషయమై ఆంధ్ర అసెంబ్లీలో అనేకసార్లు పలువురు సభ్యులు తమ యసం తృప్తిని వెలిబుచ్చుట జరిగినది. ఇందుల కనేక కారణము లున్నవి. కాని వ్యవసాయ డిమాన్ స్ట్రేటర్లకు, స్టోర్సు పని, అంటే ఎరువులు, మందులు వగైరా నిలువచేసే అమ్మకము చేసే పనిలో ఎక్కువ కాలము, శ్రమ వ్యయపరచ వలసి యుండుటచే వారు గ్రామాదులకు సరిగా రాకపోవుచున్నా రనేది ముఖ్య కారణము. కాని ఇప్పు డీలాంటి ఉద్యమము పెద్ద ఎత్తున ప్రభుత్వమే తలపెట్టుట వలన రైతులు ఆయా ఆఫీసులకు తాము పోవుటకు బదులు, ఈ ఉద్యమ కాలంలో ఆయా ఉద్యోగులు గ్రామా లకు వచ్చుటచేత, రైతుల యసంతృప్తి తొలగించుట కింతకంటె పెద్ద యవకాశము లేదు. వ్యవసాయ దళములు రైతులకు తగు సహా యము చేయవలెననే సత్సంకల్పముతో గ్రామ ములకు వచ్చుచున్నవి. అట్టివారికి రైతులు తమ యవసరములను తెలిపి, వారి సమస్యలను పరిష్కరింపబడు నటుల, ఆ దళములతో శాయ శక్తులా సహకరించవలసి యుండును. ఆ వచ్చిన వారు 'చుట్టపు చూపుగా వచ్చినట్లుగా భావించి, ఆ విధముగనే వారిని సాగ నంపినను, లేక 'వాళ్లేదో వచ్చి పోతున్నారులే! మన కెందుకులే' యని ముఖావము వహించినను — ప్రభుత్వము తలపెట్టిన యుద్యమము యావత్తూ బూడిదతో పోసిన పన్నీరయిపోవును.

జాతీయ విస్తరణ, కమ్యూనిటీ డెవలప్ మెంటు శాఖల యధికారుల వ్యవసాయ శాఖాధి కారుల సేవను తమ లాభములకుపయోగించు కొనుటలో రైతులు శ్రద్ధ చూపరాదు. ఈ ఉద్యమము బలపడి జయము పొందిన, మున్ముందీ విధముగనే, ఆ దళములు రైతుల సేవ చేయుటకు మరింత యుత్సాహముతో ముందుకు వచ్చెదరు.

ప్రభుత్వోద్యోగ బృందము యొక్క బాధ్యత ఈ ఉద్యమము జయప్రదముగా నిర్వర్తించుటలో నెంతేని గలదు. అనేక శాస్త్రీయ విషయము లను గురించి అనేకానేక వ్యవసాయ పరిశోధనా కేంద్రము లందు తగు కృషి కావించబడినది. కొన్ని మంచి మంచి పద్ధతులా పరిశోధనల నుండి బయల్వెడలినవి. ఆ పద్ధతుల నాచరణలో పెట్టిన పంటల దిగుబడి హెచ్చుగునని రూఢిగా చెప్పుట కాధారములు గలవు. కాని ఈ పద్ధతులను రైతులు విస్తృతముగా నాచరించుట లేదంటే — అందుకు రైతుల లోపము గావచ్చు లేక ఉద్యోగ బృందముయొక్క అలసత్వము గావచ్చు! లేక రెండును గావచ్చు! ఒక వేళ రైతు లాయా పద్ధతుల నాచరించుటకు ముందుకు వచ్చినప్పటికీ వారికి తగు వసతులు సకాలములో కల్పించకుండా కూడ జరుగుతున్నది. సకాలములో అప్పులు మంజూరగుట లేదు. సకాలములో కావలసిన రసాయనికపు టెరువులు లభ్యమగుట లేదు. అందుచే రైతులు నిరుత్సాహ పడుటలో ఆశ్చర్యము లేదు. కాబట్టి మంచిదనుకున్న పద్ధతిని నచ్చ చెప్పుట యొక యెత్తు! గొంతముతో రైతులకు నచ్చ చెప్పుట కెన్ని పద్ధతుల నవలంబించవలెనో అన్నిటిని అవలంభించవలెను. ఒక్క రోజులో జరిగేది ఏది గాదిది! ఎన్నిసా ర్లెక్కువగా రైతులతో కలిసి వారి కి విషయములను — (చెప్పినదే చెప్ప వలసి వచ్చినప్పటికీ) — చెప్పిన అంత ప్రయో జన ముండును. ఒకసా రా పద్ధతి యందు విశ్వాసము కుదిరి, ఆచరించుట కుద్యుక్తు లైనపుడు రైతునకు కావలసిన సహాయము— నేరుగుట రెండవ యెత్తు. మంచి విత్తులను, ఎరువులను పనిముట్లను సరఫరా చేయడంలో గాని లేక వారికి కావలసిన అప్పులను మంజూరు చేయుటలో గాని ఎట్టి జాప్య ముండరాదు.

ఒక రింట్లో పెండ్లి జరిగేటప్పుడు— ఆ పెండ్లి పను లన్నిటినీ నలుగురూ సహకరించి ఏవిధంగా నెరవేరుస్తారో అలాగే అన్ని ప్రభుత్వ శాఖలు సహకారం ఈ విషయంలో కావలసి యుంటుంది. ముఖ్యంగా వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖ, సహకార సంస్థలు, పి. డబ్ల్యు. డి. శాఖలు అత్యంత సహకారంతో పని చేయవలసి యున్నది. దళములు గ్రామములకు పోయి రైతులను కలుసుకొని తమ పంటల నెక్కువగా పండించుటలో అవసరమైన సలహాల నిచ్చి, తదనుగుణంగా రైతుల యవసరములను కాల హరణం లేకుండా వెనువెంటనే తీర్చునటుల కృషి చేయవలసి యున్నది. ఈ ఉద్యమం యొక్క ముఖ్యోద్దేశ మిదియే!

అటు రైతులు, ఇటు వ్యవసాయ తదితర శాఖోద్యోగులు ఒకరి కొకరు సహకరించి ఈ పైరు (రాబి, లేక హింగారి) కాలపు పంటల యధికోత్పత్తి యుద్యమమును జయప్రద మొనర్చెదరు గాక!

వ్యాసపీఠం

మానవ యంత్రం

రచన: శ్రీ ముదిగంటి [illegible] శాస్త్రి.

ఇది లోకంలోని లక్ష్య యంత్రాలను మించిన మానవయంత్రం కథ. ఇది ఎల్లకాలమైనది. యంత్రయుగంలో, అణుయుగంలో కూడా మానవుని మహామహిమాన్వితయాన్ని వివరించె చక్కని వ్యాస సంపుటి యిది.

మానవ యంత్రము, మానవకీటకము, శరీరము ప్రతిరుత్థానము, మంత్రశక్తి, దుఃఖము, సమయపాలన, విశ్రాంతి, ప్రయోజనము, శరీర స్వభావము, భయము, ధైర్యము, మానవుని ఆల్పత్వ, మహత్వములు, ఆత్మజ్ఞానము, ముందు చూపు, విజయీభవ, దిగ్విజయీభవ, ఇతరులున్నా రోయ్, ఎర్రజెండా, పేరులేని తెగులు,డబ్బు పిచ్చి, శీలము, అభ్యాసము, దురభిమానము, మనస్సును కాలిచేయుట, శీలము, యుద్ధరంగము, నైతిక సౌందర్యము-అను శీర్షికల క్రింద వ్రాయబడిన ఈ వ్యాసావళి మానవుడు పుట్టిన నాటినుండి గిట్టే వరకు సాగించే జీవితయాత్రలో ఎదుర్కొనే సమస్యలు, నిర్వర్తించవలసిన కర్తవ్యాలు, పొందే అనుభూతులు ఆత్యంతహృదయంగమంగా అభివర్ణించ బడ్డాయి. మానవుడు తనలో గర్భితమై వున్న శక్తులను వివిధంగా పెంపొందించుకొని, మానవతను సార్థకం కావించుకోవలసింది విశదీకరించ బడిన అత్యుత్తమ గ్రంథ మిది. ఒక్కొక్క వ్యాసం జీవితంలోని ఒక ఉద్వేగం, ఒక భావం, ఒక అనుభూతి, ఒక ప్రేరేపణగా, ఉత్తేజనం కలిగించగల శైలిలో మానవయంత్ర ప్రాధాన్యం వివరించిన రచయిత కృషిని ఎంతయినా ప్రశంసించవచ్చు.

క్రౌనుసైజు: 108 పుటలు. మూల్యం రూపాయిన్నర.

ప్రచురణ: [illegible] గ్రంథమండలి, విజయవాడ.

పిల్లల రాజ్యం

రచన: శ్రీ. సభా.

పార్టీలు, రాజకీయాలు, కలతలు, విభేదాలు మున్నగు వాటితో సతమతమై, కల్లోలిత మైపోతున్న ప్రపంచంనుంచి పాఠకుని దృష్టిని ఒక్క అరగంటకాలం మధుర మనోజ్ఞ సుందర లోకానికి గొనిపోతుంది ఈ పిల్లల రాజ్యం.

ఆ రాజ్యంలో వున్న వారంతా మూడడుగుల పొడుగు మించనివారే. అందులో ఒక ఉపాధ్యాయుడు అడుగుపెట్టాడు. స్వర్ణసేన్ అనే అబ్బాయి కలుసుకున్నాడు. స్వర్ణసేన్ సరిహద్దు రక్షణశాఖ సభ్యులాలు గులాబిని పరిచయం చేశాడు. అక్కడనుంచి పిల్లలు నిర్వహించే విద్యాలయాలను, పత్రికలను, తోటలను, సినిమాలను, శిల్పక్షేత్రాన్ని, అసెంబ్లీని అన్నింటిని చూస్తాడు ఉపాధ్యాయుడు. ఆ రాజ్య నిర్వహణలో సలహా లిస్తున్న సత్యసేన్ మహాశయుని చూశాడు. ఆ ద్వీపంలో రాజ్యమేలుతున్నది ప్రేమ, పాలిస్తున్నది కరుణ, రక్షణ వహిస్తున్నది సత్యం. నిర్వహిస్తున్నది ఓర్పు. అధికారం వహించినది శాంతి అని ఆయన సూచిస్తాడు. ఆ దివ్య సందేశాన్ని అందుకొని తిరిగి బయటబడ్డాడు. ఇంతకీ అదొక దివ్య స్వప్నం. ఆ పిల్లల రాజ్యం అతడు కన్న కల. ఆ కలే పెద్దల రాజ్యాంగా యథార్థమైతే నిజమైన ప్రజాస్వామిక రాజ్యం అవతరించిం దన్నమాటే.

చక్కని గేయాలతో, సుబోధకమైన శైలిలో శ్రీ సభా రచించిన పసందైన పిల్లల కథ యిది.

క్రౌన్ సైజు: అందమైన రంగుల ముఖచిత్రం. 80 పేజీలు. వెల: ఒక రూపాయి.

ప్రతులకు: ఆదర్శ గ్రంథమండలి, విజయవాడ.

వైకుంఠ పాళి

రచన: శ్రీ పి. వి. కృష్ణమూర్తి.

సికిందరాబాద్‌లో ప్రసిద్ధిచెందిన వేశ్య కనకాంగి, కుమార్తె పంకజం. ఆమె చదువుకోవాలని కాంక్షించి, తల్లి అనుసరించిన నీచవృత్తిని నిరసించింది. చదువుకొంది. ఆ చదువుకొనడంలో అనేక అవాంతరాలను ఎదుర్కొన్నది. చివరకు భాస్కరం అనే యువకునికి తన హృదయాన్ని అర్పించింది. ఆ భాస్కరం తన తండ్రి అని ఎవరినైతే తల్లి చూపించినదో అతని కుమారుడే నని గ్రహించడంతో నిలువున కృంగిపోయి, ఆయోమయ స్థితిలో పడిపోయిన విషాద కరుణ రసమయ గాథ యిది.

క్రౌన్ సైజు 132 పేజీలు. వెల: రూపాయిన్నర.

ప్రచురణ: ఆదర్శ గ్రంథమండలి, విజయవాడ.

బొమ్మలు చెప్పిన భూగోళం

రచన: శ్రీశైలం.

సంచారి అనే అయిదేళ్ల కుర్రవాడు తన తండ్రిని ప్రశ్నించి, దిక్కులు, భూమి, సూర్యుడు, పగలు రాత్రి, జంతువులు, వృక్షాలు, ఖండాలు, ఇండియా స్వరూపం, రాష్ట్రాలు, దేశంలో ముఖ్యపట్టణాలు, పరిశ్రమలు—అన్నీ తెలుసుకున్న నైనాన్ని బొమ్మలద్వారానే వివరించిన పుస్తక మిది.

పిల్లలను ఆకర్షించే చిత్రాలు, పిల్లలకు ఆసక్తికొలిపే విషయాలు కల ఈ పుస్తకం బాలలకు విశేషంగా ఉపకరిస్తుంది.

క్రౌన్ సైజు. 58 పేజీలు: వెల: 75 నయా పైసలు.

ప్రచురణ: భవాని పబ్లిషింగ్ హౌస్, విజయవాడ.

జంతు కృషి

రచన: కీర్తిశేషులైన శ్రీ గొట్టేటి జోగిరాజు.

జంతుకృషి రెండవ భాగ మిది. వ్యవసాయ విజ్ఞానవేత్తగా పేరొంది, అనేక గ్రంథాలు రచించిన రచయిత ఈ గ్రంథంలో తేపలు, తేనెటీగలు, పట్టు పురుగులు, లక్కపురుగుల పెంపకం పద్ధతులు, సుబోధకంగా వివరించారు. వివరణకు తగినట్లు చిత్రాలు కూడా పొందు పరచబడినవి. వీటి పెంపకంపట్ల ఆసక్తి కలవారికి విశేషంగా ఉపయోగించగల పుస్తక మిది.

క్రౌన్ సైజు. 148 పేజీలు. వెల: రూపాయిన్నర.

ప్రచురించింది: ఆంధ్రగ్రంథాలయ ట్రస్టు పటమటలంక, కృష్ణాజిల్లా.

నిజం చెప్పినా నమ్మరు

రచన: శ్రీ టెంపోరావ్.

మద్రాసునుంచి ఢిల్లీవెళ్లే విమానంతో పంప బడుతున్న ఏది ల్యాంకు పైకి ఖరీదుచేసే వజ్రాలహారం అపహరించబడిన కేసును డిటెక్టివ్ అశ్వద్థామ, మిస్ సురేఖలు ఛేదించిన విచిత్ర విధానమే ఈ నవలకు ఇతివృత్తం.

రచనాశిల్పం, కథాసంవిధానం, ఆత్యద్భుతంగా విశిష్టంగా వున్న చక్కని నవల యిది. పాకెట్ సైజు 128 పేజీలు. మూల్యం: ఒకరూపాయి.

ప్రతులకు: భారత్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, 21, సుంకురామచెట్టి వీధి, మద్రాసు—1.

చచ్చి సాధించాడు

రచన: శ్రీ పాలగుమ్మి పద్మరాజు.

మద్రాసు వెళ్లే మెయిల్‌లో రాజమండ్రి స్టేషన్‌లో ఎక్కిన ముఖ్యప్రాణరావు 'ఇదే నా ఆఖరు ప్రయాణం' అన్నాడు. ఆయనతోపాటు వెంకటప్పయ్య, సోమసుందరం, అతని ప్రియురాలు రాధారాణి, డిటెక్టివ్ కెమాల్, యింకా మరి కొందరు ప్రయాణం చేశారు. మద్రాసు చేరుకునే సరికి ముఖ్యప్రాణరావు ఆఖరు ప్రయాణం అని అన్నట్లే జరిగింది. ఆయన హత్యచేయబడి వున్నాడు. ఆయన హత్యా రహస్యాన్ని కెమాల్ పరిశోధించిన వైనమే ఈ కథ.

ప్రపంచ కథానికల పోటీలో బహుమానం పొందిన ప్రసిద్ధ రచయిత శ్రీ పద్మరాజుగారు వ్రాసిన తొలి అపరాధ పరిశోధక నవల యిది.

రచన, కథా సంవిధానం బాగున్నాయి.

పాకెట్ సైజు. తివర్ణ ముఖచిత్రం. 144 పేజీలు. మూల్యం: ఒక రూపాయి.

ప్రతులకు: భారత్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, 21, సుంకురామచెట్టివీధి, మద్రాసు—1.

రామకృష్ణుని రచనా వైఖరి

రచన: సరస్వతీపుత్ర శ్రీమాన్ పుట్టపర్తి నారాయణాచార్యులు.

ఉస్మానియా కళాశాల తెలుగుభాషా సమితి ఆధ్వర్యాన కర్నూలులో జరిగిన సంస్కృతి మహోత్సవముల సందర్భంగా శ్రీ నారాయణాచార్యులు గారిచ్చిన మహోపన్యాసముల సంపుటి యిది.

ఈ ఉపన్యాసాలలో తెనాలి రామకృష్ణుని జీవితము, ఆయన రచనలు, ప్రసంగాంశంగా తీసుకొనబడినవి. రామకృష్ణుని హాస్యం, ఆయన కవిత,సోదాహరణంగా, విమర్శ దృష్టితో ప్రతిభావంతంగా చర్చించబడినవి.

క్రౌన్‌సైజు: 135 పేజీలు. మూల్యం: రెండు రూపాయలు.

ప్రతులకు: బాలసరస్వతీ బుక్‌డిపో, కర్నూలు.

—రాధాకృష్ణ

స్వీకారం:

కథాంజలి దీపావళి సంచిక

శ్రీ వి. ఎస్. రఘువాచారి 20 సంవత్సరాలుగా వెలువరిస్తున్న 'కథాంజలి' దీపావళి ప్రత్యేక సంచికలో శ్రీ కె. పి. బాబు వ్రాసిన 'మిత్రధర్మాలు' అనే కథ, 'పాదపల్లవం' అనే శ్రీమతి రూపాబాయ్ మోతీలాల్ రచించిన శ్రవ్య నాటిక, ఇంటాబయటా— (రాజకీకథ) యింకా ఇతర కథలు, వ్యాసాలు వున్నవి. అనేక చిత్రాలతో సంచిక ఆకర్షణీయంగా వున్నది.

క్రౌన్ సైజు: 66 పేజీలు. మూల్యం: 62 నయా పైసలు.

ప్రచురణ: కథాంజలి, 32, కృష్ణప్పనాయకన్ టాంకు వీధి, సౌకార్పేట్ పోస్టు, మద్రాసు—1.

ధ్వని

శ్రీ వాగాపు రామన్ సంపాదకత్వంలో వెలువడుతున్న ఈ ప్రారంభసంచికలో శ్రీ రావూరి భరద్వాజ, సినీనటుడు శ్రీ కె. జగ్గయ్య, శ్రీ టెంపోరావు వ్రాసిన వ్యాసాలు, సినిమా వార్తలు, వింతలూ, విడ్డూరాలు, చిత్రవిచిత్రాలు వున్నవి. పత్రిక ½ డెమ్మీసైజులో ఆకర్షణీయంగా వున్నది. 12 పేజీలు. విడిసంచిక వెల: 20 నయాపైసలు.

ప్రచురణ: ధ్వని, 15, హిందీ ప్రచార్ సభ స్ట్రీట్, మద్రాసు—17.

డిటెక్టివ్

డిటెక్టివ్ దీపావళి విశేష సంచికలో బుజ్జాయి బొమ్మల కథ, శ్రీ టెంపోరావు వ్రాసిన మామయ్య మరణం, రావూరి జయదేవ్ రచించిన విధినిర్ణయం శ్రీ జి. వి. జి. రచించిన పొగగూడు (చిన్న నవల) శ్రీ చిత్రలేఖ రచన: నేరంలోని మార్పు. శ్రీ కాంతికిరి సీరియల్ నిప్పుతో చెలగాటం, దొంగల్లోదొర అనే చక్కని కథలున్నాయి. డబుల్‌క్రౌన్ సైజు, 80 పేజీలు. వెల: 75 నయాపైసలు:

ప్రచురణ: డిటెక్టివ్ కార్యాలయం, 21 సుంకురామచెట్టివీధి, మద్రాసు—1.

హైదరాబాద్ - సికింద్రాబాద్ గైడ్, డైరెక్టరీ, హూ ఈజ్ హూ

సంపాదకుడు: శ్రీ కె. ఎస్. రావు, బి. ఎస్. సి. (ఇంజనీరింగ్) 1958—59 సంవత్సరాలకు వెలువరించబడిన ఈడైరెక్టరీలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్, మంత్రులు, శాసన సభ సభ్యులు, హైదరాబాద్, సికిందరాబాద్ జంట నగరాలలోని పురప్రముఖుల సంగ్రహ జీవిత చరిత్రలు, వ్యాపార సంస్థల, ఇతరసంస్థల పత్రికల, హోటళ్ల చిరునామాలు, దర్శనీయస్థలాలు వివరించబడినవి. కొత్తగా ఆంధ్రప్రదేశ్ రాజధానీ నగరాన్ని,సికిందరాబాద్‌ను దర్శించగోరే వారికి, అక్కడి వ్యాపార సంస్థల చిరునామాలు, వివరాలు తెలుసుకొనగోరేవారికి మార్గదర్శినిగా ఉపకరించగల డైరెక్టరీ ఇది. ఇటువంటిడైరెక్టరీలను దేశంలో ప్రతిరాష్ట్రంకూడా వెలువరించడంవల్ల ఎంతైనా ప్రయోజనం వుండగలదు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన అనేక వివరాలు ఈ విధంగా సమగ్రంగా అంద జేసిన ప్రకాశకుల ప్రయత్నం ప్రశంసనీయం.

డెమ్మీసైజు. 182 పేజీలు. మూల్యం: రు. 1—8—0.

ప్రచురించినది: ఎగ్జిక్స్ (ప్రయివేట్) లిమిటెడ్, 3—6—735 హిమాయత్ నగర్ హైదరాబాద్—1. ఆంధ్రప్రదేశ్.

ఇండియాలో ఎక్కువగా వస్తువులు నిర్మించబడుతూ వుండడంవల్లనే దేశంలో నిరుద్యోగం పెచ్చుపెరగడానికి కారణమని ప్రజాస్వామ్య ధృక్పథం ప్రచార సమితి కలకత్తా నుంచి ప్రచురించిన నివేదికలో పేర్కొన్నది.

'రాష్ట్రం అభివృద్ధికి పొదుపు ఉద్యమం ద్వారా సహాయపడాలి'

ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవ సభలో ప్రబోధం

[illegible], నవంబర్ 12—[illegible] సాధించుకున్నాము. దీని [illegible] మనం దిద్దుకోవలసి వున్నది. ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖ వికాసానికి మనం ఎన్నో పథకాలు వేసుకున్నాము. వీటి నిర్వహణకు మనం చాలా వలసినంత దీక్షను చూపలేకున్నాము. పొదుపు వుద్యమం ద్వారా ధనసేకరణ చేసి మన పంచవర్ష మనం పుత్పత్తి చేసుకొనాలి. కార్యాచరణకు మనం దీక్షగా పూనుకొనాలి'' అంటూ తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్, శ్రీ బి. ప్రతాపరెడ్డి రోటరీ క్లబ్ ఆధ్వర్యాన జరిగిన ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ పలికారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యాన నిర్వహింపబడుతున్న విద్యార్థుల ఆరోగ్య పథకం—పేటల పరిశుద్ధ్యం—ఇవి సమీక్షించబడినవి. శ్రీ బచ్చు సన్యాసిరావు, తదితరులు ప్రసంగించారు. శ్రీ జె. బెనర్జీ వందన సమర్పణ చేశారు.

కాకినాడ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి సంఘం ఆధ్వర్యాన ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం జరిగింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీ కె. వి. గోపాలస్వామిగారు ప్రధాన అతిథి. వీరు తమ ప్రముఖ వుపన్యాసంలో బుజువర్తనను విద్యార్థిదశ నుంచి అలవరుచుకొనాలని, అప్పుడే సమాజంలో మనం నిర్వహించవలసిన బాధ్యతలను నిర్వహించగలమని, బుజువర్తన నేడు అనేక కార్య రంగాలలో ఇది లోపించి వుందని ఆయన హెచ్చరించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి. వి. ఎల్. రావు, విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ ఎం. వి. ఎస్. బిరించిగార్లు అతిథులకు, సదస్యులకుస్వాగతం చెప్పారు. నాగపూర్ విశ్వవిద్యాలయపు తత్వశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ దేశముఖ్ అవతార్ మెహర్‌బాబా ప్రబోధాలను గురించి ప్రసంగించారు. ఆ తరువాత 'పిట్టపోరు' అను నాటిక ప్రదర్శించబడింది. పాటకచేరీ జరిగింది. ఈ సందర్భంలో శ్రీ బసవేశ్వర్‌కు ప్రత్యేక బహుమతి ఇవ్వబడింది. వందన సమర్పణతో సభ ముగిసింది.

గిల్డ్ ఆఫ్ సర్వీస్ సంస్థ ఆధ్వర్యాన నర్సరీ పాఠశాలలో డాక్టర్ కస్తూరి వెంకటాచలంగారి అధ్యక్షతను ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం జరిగింది. శ్రీయుతులు కొమాండూరి శఠకోపం, రివరెండ్ జాక్ మత్సుల్లా, జె. వి. బి. రామన్, భారత యువక సమాజపు కార్యదర్శి శ్రీ టి. రామకృష్ణారావు, డాక్టర్ చంద్రరావు, డాక్టర్ జోగారావు, శ్రీమతి కోకా కృష్ణవేణమ్మ గార్లు ప్రసంగించారు. కాకినాడ రోటరీ క్లబ్ వా రిచ్చిన వంద రూపాయల విరాళంతో నర్సరీ పాఠశాల బాలబాలికలకు యూనిఫారమ్‌లు ఇవ్వబడినవి. కలెక్టర్ సతీమణి శ్రీమతి సుగుణా ప్రతాపరెడ్డి బిడ్డలకు యూనిఫారమ్స్ బహూకరించారు. కార్యదర్శి శ్రీ టి.కె.బి. శాస్త్రిగారు నర్సరీ పాఠశాల నిర్వహణకు విరివిగా విరాళాలిచ్చి తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర ప్రదేశ్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా పట్టణ పురపాలక సంఘ కార్యాలయంలో మునిసిపల్ చెయిర్మన్ శ్రీ దంటు భాస్కరరావు గారు పతాకావిష్కరణ గావించారు.

* * *

తూర్పు గోదావరి జిల్లా ప్రాథమిక వుపాధ్యాయ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ కొరిపెల్ల వీరన్న చౌదరి, శ్రీ అయ్యగారి వెంకటరావుగార్లు, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పి. ఆదినారాయణగారిని సందర్శించి విజ్ఞప్తి పత్రాన్ని దాఖలు చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి తాము సానుభూతితో విజ్ఞప్తి పత్రంలోని సమస్యలను పరిశీలిస్తామని అన్నారు.

విశాఖపట్టణంలో

విశాఖపట్నం,నవంబర్ 10—ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం సందర్భంలో కళాశాల ఆవరణంలో మునిసిపల్ చెయిర్మన్ శ్రీ ఎ. వి. భానోజీరావుగారు, (ఎం. ఎల్. ఏ.) కళాశాల యాజమాన్యాన పతాకోత్సవం జరిపారు. దేశక్షేమము కొరకు ప్రయత్నించ శపథమును చేయుడని విద్యార్థులకు ఆయన ప్రబోధించారు.

శ్రీ కందాళ సర్వేశ్వరశాస్త్రిగారు ఆంధ్ర వీర సంస్మరణ మొనరించి విద్యార్థులకు దేశసేవా ప్రబోధం చేశారు.

శాస్త్రీయ సంగీతము, జంత్రవాద్యముల పోటీలు జరిగినవి.

సాయంకాలం ఆంధ్రప్రదేశ్ మండలి వివిధ కళాశాలలనుండి వచ్చిన విద్యార్థులతో అంత, కళాశాలా విద్యార్థి వ్యక్తృత్వపుపోటీలు జరిగినవి.

కావలి, చీరాల కాలేజీ విద్యార్థులు మహారాజా కాలేజీ విజయనగరం, మిసెస్ ఏ.వి.యన్ కాలేజీ విశాఖ, యూనివర్శిటీ కాలేజీ వాల్తేరు, ఇంజనీరింగ్ కాలేజీ కాకినాడ, థియోసాఫికల్ కాలేజీ మదనపల్లి, మొదలగు సంస్థలు పాల్గొన్నవి.

"విద్యా సంస్థలలో ఆధునిక పాశ్చాత్యేతర విషయప్రాధాన్య ప్రణాళికానుసరణము నియమితాధ్యయనమునకు విద్యార్థులకు తీరని లోపం కలుగుచున్నది'' అనే విషయము వాదింపబడినది.

కాకినాడ ఇంజనీరింగ్ కాలేజీ వారు జయమొంది ట్రోఫీ బహుమానం పొందారు.

సాయంకాలం శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారికి కవి పూజ జరుపబడినది. డాక్టర్ వి. వి. రామనాథంగారధ్యక్షత వహించారు. శ్రీ సత్యనారాయణగారు ఆధునిక విద్యా విధానముగూర్చి, తెనుగు ప్రాసన్యమునుగూర్చి ఆంధ్ర కావ్యపఠనావసరమునుగూర్చి, ఆంధ్ర కావ్యావసరాలను గూర్చి గంభీర ముగా ఉపన్యసించారు.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ అనుకరణ జరిగింది. ఉన్న వరామారావుగారు స్పీకర్‌గా వ్యవహరించారు.

మెదక్ జిల్లాలో పారిశుద్ధ్యం వారోత్సవం

హైదరాబాద్, నవంబర్ 14—మెదక్ జిల్లాలో గత శనివారం నుంచి ఉత్సాహంతో పారిశుధ్య వారోత్సవాలు జరుపబడినవి. పారిశుద్ధ్యం, కాయకష్టం ప్రాధాన్యాన్ని గురించి ప్రచారం జరపడం ఈ ఉత్సవాల లక్ష్యం. ఈ ఉత్సవాల సందర్భంలో నూ రే గిం పు లు జరిగినవి. వాటిలో బడి పిల్లలు, సంఘ సేవకులు, మునిసిపాలిటీల సభ్యులు, ఆరోగ్య, పారిశుద్ధ్య శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

రేడియో

(నవంబర్ 17, సోమవారం)

విజయవాడ: [illegible] మీటర్లలో [illegible] 6-50 [illegible] 6-30 [illegible] 6-40 భక్తిరంజని: [illegible] 7 0 (తె. వా); 7-15 హైదరాబాద్ [illegible]: 7-45 [illegible] (హైదరాబాద్ నుండి రిలే), 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-0 మహిళా [illegible] (హైదరాబాద్ నుండి రిలే); 1-30 (రి) 1-40 (హిం. తె. వా); 2-0 [illegible]; సాయంత్రం: 3-0 [illegible] పాఠశాలవిద్యార్థులకు-నవలలు, [illegible] చింతకుర్తి-ప్రసంగం: [illegible]; [illegible] గానం; పి. ఎస్. [illegible] బాలికలచే; 3-50 [illegible] విద్యాంసుడు; 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే); 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం-విశేషా లేమిటి? అభ్యుదయగేయం; పద్యము, గ్రామపాడసమస్య —ప్రసంగం; కుటుంబనియంత్రణ, సాధకబాధకాలు — ప్రసంగం; సానూన్యుని ఆలోచనలు; పల్లెలలో సహకార గృహనిర్మాణం; చేయుంగం విన్నపములు; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం – కథానిక: కొర్లపాటి శ్రీరామమూర్తి; 7-30 ప్రసంగం (హైదరాబాద్ నుండి రిలే); 7-40 (రి); 7-45 ఆండాళ్—సంగీత నాటిక దేవులపల్లి కృష్ణశాస్త్రి, (హైదరాబాద్ నుండి రిలే); 9-0 (ఆం. వా); 9-15 కాశ్మీర్ చేతిపనులు-ప్రసంగం: జె. ఎస్. శర్మ; 9-30 (రి); 9-45 శ్రీ శారదాదేవి చరిత్రం కథాకాలక్షేపం-కథకులు: డి. దానయ్య భాగవతర్; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 7-30 మధురై ఐ. ఎమ్. మధుగనిసాహెబ్: నాదస్వరం (తిరుచ్చి నుండి రిలే); మధ్యాహ్నం: 1-0 (రి); 1-40 (హిం.వా); 1-50(రి); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (ఆం); 2-40 వాతావరణ సూచన; సాయంత్రం: 5-30 బృందా నిరోడి: హిందూస్థానీ సంగీతం; 7-50 శ్రోతలు కోరిన రికార్డులు; 8 3 మహారాజపురం సంతానం; 9-15 హిందీపాఠం, 9-30 తిరువయ్యార్ సుబ్రహ్మణ్యం. వయొలిన్, ఎస్. వి. ఎస్. నారాయణన్: మృదంగం; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 వాద్యసంగీతం: నిలయ విద్వాంసులు; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 (రి); సాయంత్రం: 5-30 (రి); 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా), 6 15 సంధ్యా సంపత్; 7-0 (తె. వా), 7-15 ఆకాశవాణి వ్యాగోష్ఠి; 9-0 (ఆం. వా); 9 15 మహాశోధన డిటెక్టివ్ నాటిక-రచన: జి. వి. జి. కృష్ణ; 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ) 405.4 మీ॥ ఉ॥ 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమవివరణ; 6-40 భక్తిరంజని; 7-15 సీ హెచ్. భీమశంకరరావు, 7-45 కర్నాటక సంగీత పాఠం జూనియర్లకు); 8 15 (హిం. వా); 8-30 హిందూస్థానీ సంగీతపాఠం; మధ్యాహ్నం: 1-30 (న్యూ. రి); 2-0 (రి); 2-10 (ఉ. వా); 2-20 పాఠశాల విద్యార్థులకు (ఉ); 2-50 (రి); 3-30 వివిధసంగీతం, 4-1 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 వినోద కార్యక్రమం (హిం); 7-15 హాస్యరూపకం (ఉ); 9-15 (ఉ. వా); 9-30 సీ హెచ్. భీమశంకరరావు; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ॥ ఉ॥ 7-0 (తె. వా); 8-0 (ఆం. వా). మధ్యాహ్నం: 12-30 (ర); 1-0 మహిళా సమాజం: దాచుకున్నదే దక్కుడు—ప్రసంగం: ఎ. సుగుణమణి; ఈ పాట వినండి; 'అమ్మ పిలుస్తుంది'; మంగళం; 1-50 (తె. వా); 2-10 (రి); 2-20 సింగిరాజు సూర్యనారాయణరాజు; 3-0 మాధ్యమిక పాఠశాల విద్యార్థులు (విజయవాడ నుండి రిలే); 3-30 వివిధ సంగీతం; 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (ఆం); 4-15 వాతావరణ సూచన, సాయంత్రం: 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 విజయవాడ వలె; 7-[illegible] (తె. వా); 7-15 విజయవాడ వలె; 7-30 సంధిగ్ధావస్థ: ఏమున్నా తప్పే - ప్రసంగం: మునిమాణిక్యం నరసింహారావు; 7-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 7-45 ఆండాళ్ సంగీతనాటిక రచన: దేవులపల్లి కృష్ణశాస్త్రి; సమర్పణ: [illegible]; 9-0 (ఆం. వా); 9 15 (న్యూ. రి). 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

నంద్యాలలో ఉచిత నేత్ర చికిత్స కేంద్రం

ఎనిమిది గంటలలో 408 ఆపరేషన్‌లు

హైదరాబాద్, నవంబర్ 14—కర్నూలు జిల్లా నంద్యాలలో ఏర్పాటు చేయబడిన ఉచిత నేత్ర చికిత్సా కేంద్రంలో ప్రసిద్ధ నేత్ర వైద్యుడు శ్రీ ఎం. సి. మోడి ఎనిమిది గంటలలో 408 కంటి ఆపరేషన్‌లు చేశారు.

డాక్టర్ మోడి ఈ కేంద్రంలో మరి యింకు మంది క్రొత్త రోగులకు ఉచితంగా సంప్ లిచ్చారు. నంద్యాలలో ప్రజల సహకారంతో ఏర్పాటు చేయబడిన ఉచిత నేత్ర చికిత్సా కేంద్రాలలో ఇది మూడవది.

ఈ కేంద్రాన్ని నడపడంలో ఎస్. పి. జి. మిషన్ ఆస్పత్రి వారు తోడ్పడుతున్నారు.

ఆత్మకూరు వాస్తవ్యులు శ్రీ ఎల్లా రెడ్డి గారు కూడా డాక్టర్‌కు సహాయ పడుతున్నారు. ఈ కేంద్రం 15 రోజులపాటు నిర్వహింపబడుతుంది. ఈ కేంద్రానికి దూర ప్రాంతాల నుంచి కూడా రోగులు వస్తున్నారు.

సంగీతంలో ఆసక్తి కొందరికి...



కాని, ప్రతివారికి ఆసక్తి



Parry's ప్యారీస్ మిఠాయిల్లోనే

ఎందుకంటె, అవి అంత రుచిగలవి, అంత పరిశుభ్రమైనవి, అంత ఆరోగ్యమైనవి.

తయారుచేయువారు : ప్యారీస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్, మదరాసు.

NATIONAL HOMOEO LABORATORY

110, LOWER CIRCULAR ROAD, CALCUTTA-14

అధునాతనమైన లేబరేటరీలో ఉత్తమ రకము హోమియో డైల్యూషన్స్, టింక్చర్లు వగైరా తయారు చేయువారు.

వివిధ మునిసిపాలిటీలకు, గవర్నమెంటు, డిస్ట్రిక్టు బోర్డు, ధర్మ ఆసుపత్రులకు, ఇతర ప్రయివేటు సంస్థలకు సప్లయిదారులు

కోరువారికి ధరల జాబితా ఉచితము.

ATTRACTIVE DISCOUNT ALLOWED TO WHOLESALERS.

కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్

అమరావతి రోడ్డు, గుంటూరు.

కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలచే B E or B.Sc. (Engg.) డిగ్రీలకు సమానముగ రికగ్నయిజ్ కాబడిన A M I E. పరీక్షలకు, అనుభవము గొప్ప విద్యార్హత కలిగిన ఇంజనీర్లు, ప్రొఫెసర్లు, లెక్చరర్లచే మంచి శిక్షణ, ప్రాక్టికల్ ట్రెయినింగు, అప్రెంటిస్ షిప్‌తో INTER BA, B.Sc. విద్యార్థులకు మూడు సంవత్సరముల కోర్సు (Intermediate Part III M.P.C తో ప్యాసైనవారికి) శ్రీ యూనివర్శిటీ మాథమెటిక్సు, ఫిజిక్స్ సైన్సుతో ప్యాసైనవారికి నాలుగు సంవత్సరముల కోర్సు. ప్రాస్పెక్టసు, అడ్మిషను ఫారములకు రు. 1 మనియార్డరు పంపవలెను.

November Session తే 6—11—58 నుండి ప్రారంభము.

శ్రీ ఎ. ఎ. చౌదరి B Sc (Eng) Edin M I E

శ్రీ జి. వి. చలపతి రావు B.Sc (Eng) A M I.E.

శ్రీ టి. సూర్యనారాయణరావు C.E, A M I E.

శ్రీ ఎ. [illegible] BE.

శ్రీ ఎ. యన్. రామచంద్ర రావు M Sc.

శ్రీ YM. శర్మ MA, BED.

శ్రీ ఎం. ప్రసాదరావు M A.

శ్రీ A.V N. రావు M Sc

శ్రీ M.V. కృష్ణారావు U S E.

టి. సూర్యనారాయణరావు,

C.E. A M I.E. (India) ప్రిన్సిపాల్.

ఆంధ్రప్రభ 19-11-58

సచిత్ర వార పత్రిక

కథలో

"[illegible] ఎదురుగా వున్న [illegible] ? ఈ పర్వంలో [illegible] కాంతమ్మ. [illegible]"

—పరివేష్టిత

[illegible]

[illegible]: [illegible]: ఆపమూర్తాయి హంతకుని [illegible]

చిట్టిగాడి [illegible]

[illegible]స్వేషణం — [illegible] ప్రపంచం

పరువు ప్రతిష్ఠ — సిరి

ప్రసాదాంశం:

అంబుల్లో జాకెట్లు

బాల[illegible]:

[illegible] — గేయం: అయిపోయింది; పెండ్లి: కథలు

రాజకుట్టం—బొమ్మల కథ

విజయప్రభ : సినిమాల్

చిత్రప్రభ

బి ఆర్. చోప్రా కొత్త చిత్రం: జపానువారిని ఆకర్షించిన మన నృత్యాలు — వ్యాసాలు

మామూలు శీర్షికలన్నీ

64 పేజీలు వెల: 25 నయాపైసలు

సంగ్రహ ప్రకటనలు

ఉంగరాల జుట్టు

తల వెంట్రుకలు వుంగరాలవలె ఉంకీలా చేయును తెలుపు, చుండ్రు, పేను కొరుకు పోగొట్టును. POST FREE [illegible] రు. 3/- కర్లింగ్ హెరాయిలు పెద్ద రు. 5/- [illegible] కర్లింగ్ (హెడ్డు) [illegible]

మీ అభిమాన సినిమాతారల ఒరిజినల్ ఫొటోలు అందమైన పోజులలో, 6 ఒకటి రు. 3, డజను 1 రు. [illegible] సినీ స్టార్సు ఫోటో [illegible]

అమ్మకము

డీసెల్ ఇంజన్ [illegible] మోటార్లు, స్టార్టర్లు [illegible] మాకు వ్రాయండి. [illegible] 8—9. ఎర్రజాలు చెట్టి [illegible]—1.

ఉబ్బసము

చిత్రకోట ఉబ్బసనివారణ ఔషధం, 26-11-58 పౌర్ణమినాడు పాలతోచేసి సేవించు వారి ఉబ్బ సము, దొమ్ము పడిశెము, దగ్గు, [illegible] కటినశ్వాస, ఛాతిపై ఆయాసము [illegible] వెంటనేఉత్తర్వులకు వ్రాయుడి Manager, Shri Mahatma Naga Baba Ayurvedashram P.O., CHITRAKOT, U P

జ్యోతిష్యం

ఐదు ప్రశ్నలు వ్రాసి కవరులో వేసి సీలు వేసి పంపిన కవరు విప్పకనే సరియైన ఫలితములు వ్రాసి మీ కవరుతోసహా చెప్పే పి. ఏ. వేయుటకు రు. 2/—

శ్రీ దేవి ప్రసన్న, బెంగుళూరు—2.

మోక్షసాధని

నైతిక, ధార్మిక, ఆధ్యాత్మిక ప్రబోధములు, మహాభక్తుల జీవిత గాథలు [illegible] నూతన శీర్షికలతో ప్రకటించబడుచున్న మాసపత్రిక. సంవత్సరమునకు చందా రు 3/—. [illegible] నయా పైసలు పంపువారికి శాంపిల్ ప్రతి ఉచితం. శ్రీ రామనామ క్షేత్రం, [illegible]—1.

కొటేషన్లు ప్రకటన

పేటేరు పంచాయితీ

పేటేరు పంచాయతీ ఆఫీసుకు యీ క్రింద [illegible] బడిన సామాన్లు సప్లయి చేయువారినుండి సీలు వేసిన కొటేషన్లు 25—11—58 మంగళ వారము సాయంత్రము 4—0 గంటలలోపల పంచాయతీ ఆఫీసులో యీ దిగువ సంతకము చేసినవారికే గాని లేక వారి అనుమతి పొంది తప్పాలుద్వారాగాని దాఖలుచేయవలెను. ప్రతి కొటేషను దారుడు రు. 50/— డిపాజిట్టు చెల్లించి, పవరు రశీదు జతపరచి పంపవలెను. ఇతర వివరములు ఆఫీసునందు తెలుసుకోవచ్చును.

1. ఒకు కుర్చీ 1
2. ఒకు మేజా 1 (యిరు ప్రక్కల 3 డ్రాయర్లు) 5'×2'—6"×3'—6"
3. గాడ్రెజ్ ఇనుపపెట్టె 1 (ఫైర్ ప్రూఫ్) లేక [illegible]
4. గాడ్రెజ్ ఆఫీసు బీరువా లాకర్ 1
5. గాడ్రెజ్ ఆఫీసు తాళ్ళు [illegible] 2
6. టెకు పిజన్ హోల్ స్టాండు 1 (లోకొలతలు ప 4'—3"×2'—10"×2'—6")

(సం) పి. [illegible], [illegible] ఆఫీసరు.

ప్రకటన

[illegible] POST FREE [illegible] రు. 3/- [illegible]

కావలెను

[illegible] (ఎన్నుకొన్న) వారి, [illegible] రు. 45—2—75—1—75 [illegible] 1. [illegible] —ఒకరు 2. [illegible] —ఒకరు 3. ఆడ [illegible] —ఒకరు

[illegible] కే. కే. లింగం, మునిసిపల్ హెల్త్ ఆఫీసరు, ప్రొద్దుటూరు.

శిక్షణ ఇవ్వబడును

ఎస్. ఎస్. ఎల్. సి., లేక హెచ్. ఎస్. సి. పాస్ లేక పాలిటెక్నిక్ [illegible] విద్యార్థినులు హాస్టల్ అండ్ రైల్వే టెలిగ్రాఫ్ ట్రెయినింగు, స్టెనోగ్రాఫర్లు, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లు, వైర్‌లెస్ ఆపరేటర్లుగను మరియు టెలిఫోన్ ఆపరేటర్లు [illegible] శిక్షణ [illegible] శిక్షణ కాలము 3 నెలలు. [illegible] ఆపరేటర్లుగా శిక్షణ పొందబడిన వారికి 1 నెల మాత్రమే. పూర్తి వివరములకు 8 నయా పైసలు పంపవలెను.

ప్రిన్సిపాల్, ఆంధ్ర [illegible] ట్రైనింగ్ కాలేజి, [illegible]—1.

టెండరు నోటీసు

[illegible] పంచాయతీ

[illegible] సీలు వేయబడిన టెండర్లు ది 24—11—58 తేది సాయంత్రం 4 గంటల [illegible] పంచాయతీ ఆఫీసరుకు చేరవలెను. టెండర్లు [illegible] 4—30 గంటలకు టెండరు దారుల [illegible] ఎదుట తెరువబడును. దీనికి సంబంధించిన వివరములు [illegible] పంచాయతీ ఆఫీసు [illegible] తెలుసుకోవచ్చును.

[illegible] పంచాయతీ [illegible] అండ్ [illegible] 'బి'—11 [illegible] 42 [illegible] 42 [illegible] 22 [illegible] 40 [illegible] 7 [illegible] 22 [illegible] 40 [illegible] 3 [illegible] 6 [illegible] రు. 25—00.

[illegible] స్పెషల్ ఆఫీసరు.

క్రీడాలోకం

పూర్వాంధ్ర రాష్ట్రం కబడీ పోటీలు

ఉయోలా, పెదపాడు టీములకు ఛాంపియన్‌షిప్

విజయవాడ, నవంబరు 13— [illegible] [illegible] పోటీలు [illegible] 11 [illegible] [illegible]

[illegible] ఉయోలా కాలేజి [illegible] రాజా మెమోరియల్, పెదపాడు టీము వారికి 5 పాయింట్లు, [illegible] అయింది. కాబట్టి రెండు టీములవారు [illegible] విభజించుకున్నారు.

ఛాంపియన్‌షిప్ ట్రోఫీ 6 మాసములు ఒక టీము, మరొక 6 మాసములు ఇంకొక టీము ఉంచుకొంటాయి. ఉయోలా కాలేజి టీములో ఆడిన కె. పర్మంనాథుకు పెదపాడు టీములో ఆడిన కె. శీతారాంరెడ్డి గారికి ఆంధ్ర జింగు కమిటి వారు వారి ఆటకు మెచ్చి రజిత పతకములను బహూకరించిరి. ఈ పోటీలనుండి 20 మంది ఆటగాండ్రను రాష్ట్ర జట్టుకు ఎన్నుకొని వారి నుండి మరొకసారి ట్రయల్ జరిపి అత్యుత్తమ ఆటగాండ్రను ఎన్నుకొనెదరు.

ఆంధ్ర జింగు కమిటి అధ్యక్షులు శ్రీ ఎం. మల్లికార్జునరావుగారు. గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ ఎం. గోపాలకృష్ణయ్యగారు ఈ సందర్భంలో మాట్లాడిరి. ఈ పోటీలకు కారకులు కబడి ఆటయందు ఉత్సాహవంతులు, అయినాడు అయిన శ్రీ ఎస్. చంద్రమౌళీశ్వరరావుగారు ఈ ఆట పూర్వ చరిత్రను గురించి చెప్పారు.

కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణరావు గారు నివేదికను చదివిరి. విజేతలకు బహుమతులను పెదపాడు గ్రామ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు పంచిపెట్టారు.

సహకార సంఘాలద్వారా దేశం మొత్తంలో 3 ఏళ్లలో వ్యవసాయాభివృద్ధి

—ఏ. ఐ. సి. సి. ఉపసంఘం నిర్ణయం

[illegible] నవంబర్ 14— [illegible] [illegible] "కాంగ్రెసు [illegible]" [illegible] చెప్పింది.

[illegible] కాంగ్రెసు [illegible] [illegible] రాష్ట్ర [illegible] ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం [illegible] ప్రతిరోజు తెలియజేసిందని కార్యవర్గం ప్రతినిధి అన్నాడు.

ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటి సమావేశం సూచించి, తర్వాత జరిగిన భూస్వామ్య సంస్కరణల ఉపసంఘం, జాతీయాభివృద్ధి సంఘం సహకార సంఘాలను గురించి కార్యవర్గానికి ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ నివేదికను సమర్పించినట్లు తెలుస్తున్నది.

వచ్చే మూడు సంవత్సరాలలోను దేశం మొత్తములో సహకార సంఘాల ద్వారా వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీచే నియమించబడిన ఉపసంఘం ఒక నివేదికను తయారు చేసింది. కార్యవర్గానికి శ్రీ మెహతాబ్ చెప్పిన [illegible] అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది. ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల [illegible]

ధాన్యం వ్యాపారులకు లైసెన్సుల పద్ధతి

—మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు

మద్రాసు, నవంబర్ 14—

మద్రాసు ప్రభుత్వం నేడు ఆహారధాన్యాల వ్యాపారుల లైసెన్సుల ఆర్డరును (1958) జారీచేసింది. ప్రభుత్వం నిర్ణయించిన తేదీ నుంచి దీని నిబంధనలు అమలులోకి రామన్నవి కూడా.

నేడు జారీ చేసిన ఉత్తరువు ప్రకారం ప్రభుత్వం నిర్ణయించగల తేదీ నుంచి, ప్రభుత్వం నుంచి తగిన షరతులతో, నిబంధనలతో లైసెన్సు పొందకుండా, ఆహార ధాన్యాలలో వ్యాపారం చేయడానికి వీలుపడదు.

వ్యాపారం చేస్తున్న స్థలం లేదా నిల్వలు చేసిన ప్రాంతాలలోని కమ్మర్షియల్ టాక్సు ఆఫీసర్లు ఈ లైసెన్సులను మంజూరు చేస్తారు.

"డీలరు"(వ్యాపారి) అన్నప్పుడు ఆహారధాన్యాల్ని ఎప్పుడైనా లేదా ఏదో ఒక ధాన్యంలో ఒకదఫా 100 మణుగులకు మించిన సరుకును కొనడం, అమ్మడం, నిల్వ చేయడం వగైరాలు చేసేవాడన్న నిర్వచనం చెప్పారు.

ఇలా ఇవ్వబడే ప్రతి లైసెన్సు, అది ఇవ్వబడిన తర్వాత రాగల మార్చి 31వ తేదీ వరకు అమలులో వుంటుంది. ఏటేటా ఒక ఆర్థిక సంవత్సరం చొప్పున దీనిని పొడిగింపు చేస్తారు. ఎప్పుడెప్పుడు వ్యాపారాలువుంటే అన్నిచోట్ల విడివిడిగా లైసెన్సులు వుండాలి.

తాము ఉత్పత్తి చేసుకున్న ఆహార ధాన్యాలను నిల్వ చేసుకొనేవారికి, విక్రయించేవారికి, ఈ ఆర్డరు వర్తించదు.

ప్రతి లైసెన్సుకు ఫీజు ఐదు రూపాయలు. రెన్యూవల్ ఫీజు రెండు రూపాయలు. డూప్లికేట్ లైసెన్సుకు ఒక రూపాయి.

లైసెన్సు ఇవ్వడానికి లేదా రెన్యూ చేయడం నిరాకరించడానికి కూడా సంజాయిషీకి తగిన అవకాశమివ్వని పిమ్మట, అధికారులకు అవకాశం వుంటుంది.

లైసెన్సు నిబంధనలను ఉల్లంఘించిన సందర్భాలలోను, ఇతర్రతాను కూడా లైసెన్సులు ఇచ్చే అధికారులు వ్యాపార స్థలంలో ప్రవేశించడానికి, సోదా చేయడానికి, నిల్వలో ఉన్న లేదా రవాణాలో వున్న ధాన్యాలను స్వాధీనపరచుకొనడానికి అధికారాన్ని కలిగి వుంటారు.

రాష్ట్రాల ఆహార ధాన్యాల ధరలు పెరిగిపోవడాన్ని అరికట్టడానికి, ఆహార ధాన్యాలలో టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించడానికి తొలి చర్యగా మద్రాసు ప్రభుత్వం ఈ ఉత్తరువును నేడు జారీ చేసింది.

దిస చెప్పారు. పూర్తి వివరాలు అందిన వెంటనే ఈ పథకాన్ని శాసనసభ ముందు పెట్టగలమని కూడా వివరించారు.

ఈ కొత్త పథకం రైతుల నుంచి నిర్ణీత మైన ధరలకు ధాన్యం కొనడానికిగాను టోకు వ్యాపారులకు తగిన లైసెన్సులను ప్రభుత్వం ఇస్తుందట. ఇలా కొన్న సరుకును సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నిల్వ చేస్తుంది. ఏ దరకు వీలని అమ్మకాలపోలో కూడా నిర్ణయిస్తుంది. మైసూరులో సివిల్ సప్లయిల శాఖ ఇంకా పని చేస్తున్నందున అదనంగా ఖర్చులు వుండవు కాని, అవశ్యమైతే సిబ్బందిని ఏర్పాటు చేయడానికి అదనపు ఖర్చు కావచ్చునని అన్నారు.

ఈ కొత్త పథకం కింద రేషన్ కార్డులనేవి వుండవని కూడా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇలా ఈ పద్ధతిని మూడు సంవత్సరాలు పని చేయించడంతో కొంత అనుభవం, కొన్ని ఏర్పాట్లు స్థిరపడగలవని, అప్పుడు ధాన్యాలను కొనడం, నిల్వ చేయడం విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు స్థిరమైన నిర్ణయాలకు రాగలవని వివరించారు.

బియ్యపు నిల్వలు పూర్తిగా స్వాధీనం

మధ్యప్రదేశ్‌లో

భోపాల్, నవంబర్ 14— మధ్యప్రదేశ్ ప్రభుత్వం, చిల్లర వ్యాపారానికి ఎలాంటి భంగం లేకుండా రాష్ట్రంలోని బియ్యపు నిల్వల నన్నింటినీ స్వాధీనం చేసుకోవడానికి నిర్ణయించింది.

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించాలని జాతీయాభివృద్ధి మండలివారు ఈ మధ్యన చేసిన తీర్మానం ప్రకారం బియ్యం వ్యాపారాన్ని కంట్రోల్ చేయడానికిగాను మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఈ నిర్ణయం చేసింది.

ఈ నిర్ణయం ఫలితంగా మధ్య వ్యాపారులు [illegible] లాభాలు తీయగల అవకాశాలు తగ్గిపోగలవు. రైతులకు, వినియోగదారులకు కూడా న్యాయం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది. ఏ పద్ధతిలో నిల్వలను స్వాధీనం చేసుకొనేది కొద్ది రోజులలోనే వివరంగా ప్రకటించగలమని కూడా తెలియజేశారు.

మైసూరులో ఏర్పాట్లు

ముఖ్యమంత్రి శ్రీ జెట్టి వివరణ

బెంగుళూరు, నవంబర్ 14— మైసూరు ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జెట్టి నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించడం వల్ల "మామూలు వ్యాపారానికి భంగం కలుగక పోగా, వ్యాపారానికి తగిన ప్రోత్సాహం చేస్తుంది" అని అన్నారు.

కొత్త పథకం ప్రకారం, వ్యాపారులు [illegible] టోకు వ్యాపారులను, చిల్లర వ్యాపారులను కూడా వారాలను సరిగా నిర్వహించి, ప్రభుత్వ నిబంధనలను పట్టుబడి వుండాలని కోరడం జరుగుతుందని చెప్పారు. [illegible] వాడకందారులకు, ఉత్పత్తిదారులకు న్యాయమైన ధర వుండేటట్లు చూడడమే ఈ కొత్త పథకం ప్రధాన లక్ష్యంగా వుండని వివరించారు.

టోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడానికి అవసరమైన ఆదేశాలు, ఇంతలోనే కేంద్రం నుంచి రాగలవు. ఏలోగా రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిని గురించి ఆలోచించింది [illegible]

రాజస్థాన్‌లో

జయపూర్, నవంబర్ 14— రాజస్థాన్ ప్రభుత్వం జయపూర్ నుంచి, టాంక్ జిల్లా నుంచి ఆహార ధాన్యాల ఎగుమతిని నిషేధించింది. ఎగుమతి వ్యాపారులను ఆ రెండు కొనిపెట్టి వుండాలని పోలీసులకు ఆదేశించింది. [illegible] [illegible] ధరలు పెరిగిపోతున్నందున ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది.

పటియాలా, నవంబరు 13— [illegible] లో [illegible] రైతులు ఉత్సాహభరిత [illegible] నవంబర్ 14 [illegible] [illegible] జవహర్‌లాల్ నెహ్రూ చిత్రంలో [illegible] రాష్ట్రంలో సేకరించిన [illegible] సంపద, [illegible] కొత్త [illegible] [illegible] కూడా ఈ చిత్రంలో వున్నాయి.

కేరళకు ఆంధ్ర నుంచి 5,000 టన్నుల బియ్యం ఎగుమతి

మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారిద్వారా నిర్ణయం

అనంతపురం, నవంబర్ 13—ఢిల్లీలో జరిగిన దక్షిణ ప్రాంతం ఆహార శాఖామాత్యుల సమావేశానికి వెళ్లి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ఆహారశాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు ఇక్కడ యిచ్చిన "ఆంధ్రప్రభ" విలేకరి ఇంటర్వ్యూలో ఈరోజు కేరళ, మద్రాసు ఆహారశాఖ మంత్రి శ్రీ [illegible] ఉత్పత్తి దారులు అధికంగా పండించడానికి వారికి తగిన ప్రోత్సాహం కలిగించే ధరలు ఉన్నాయని ఢిల్లీ సభలో తెలియజేశారన్నారు.

ఆ సమావేశంలో ఆంధ్ర మిగులు బియ్యం [illegible] శ్రీ తిమ్మారెడ్డిగారి ద్వారా 5,000 టన్నుల బియ్యం సరఫరాకు కేరళ మంత్రి శ్రీ [illegible]గారు ఒప్పుదం చేసుకున్నారు.

ఒక మణుగు బియ్యము రు. 20 నుంచి 21 రూపాయల వరకు పెంచడానికి నిర్ణయమైనదని కూడా శ్రీ తిమ్మారెడ్డిగారు తెలియజేశారు. ఆయన యింకా యిలా అన్నారు:

"దక్షిణ ప్రాంతంలోని యితర రాష్ట్రాలలో మణుగు బియ్యం, 20 నుంచి 21 వున్నప్పుడు ఆంధ్రదేశంలో మాత్రం రు. 15—8—0 నుంచి 16— వుండడం చూస్తున్నాము. ప్రొక్యూర్‌మెంటు పేరిట ఆంధ్ర రైతులకు నిర్బంధంగా తక్కువధరలు గిట్టుతున్నవి. ప్రొక్యూర్‌మెంటు అన్ని రాష్ట్రాలలో కూడా ఏర్పాటు కావలసివున్నది. ప్రతి రాష్ట్రంలోనూ అదనంగా పండించే చోట్లనుంచి, వ్యక్తుల వద్ద నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసుకోవలసింది.. ఉత్పత్తికగు ఖర్చుల సమన్వయమాత్రం యింకను పూర్తికాకున్నది. ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు శ్రీ వి. టి. కృష్ణమాచార్యులు ఉత్పత్తికగు ఖర్చులు నిర్ణయించడం అసాధ్యమన్నారు అంతర్జాతీయ నిపుణులుకూడా యిది అసాధ్యమని తెలియజేశారు. ఏది ఎట్లున్నా మనం యిచ్చే ధర ధాన్యం ఉత్పత్తి కగు ఖర్చులకు తగినట్లు లేదు. అందుచేత ధాన్యాలకు తగిన ధరిలిస్తేనే రైతులకు ప్రోత్సాహం కలుగగలదు. ఎరువులమాదిరిగా గింజల ధరలు అధికమై నవని గోల వినిపిస్తున్నది. కాని, ప్రతి వస్తువుకు ఒక కనీసధర నిర్ణయించి అంతకుమించినప్పుడే ధర పెరిగిందని చెప్పడం సబబు. ఇనుము ధర పెరిగింది. బట్టల ధర పెరిగింది, వ్యవసాయపు పనిముట్ల ధర పెరిగింది, ఎద్దుల ధర పెరిగింది. రైతులపై వేసే పన్నులు పెరిగినవి. కాని పండించే ధాన్యాల ధరలు మాత్రం పెరగకూడదని ఘోషించడం న్యాయం కాదు.

"జాతీయ అభివృద్ధి కౌన్సిల్, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలని నిర్ణయించినది. ఈ విషయమై వివరాలు పూర్తిగా వచ్చిన పిమ్మట ప్రారంభింపబడగలవు."

బెయిలుమీద ముంద్రా విడుదలకు కొత్త దరఖాస్తు

లక్నో, నవంబర్ 14—లక్నో సెషన్సు జడ్జి కోర్టులో హరిదాసు ముంద్రాను బెయిలు మీద విడుదల చేయవలసిందిగా కోరుతూ ముంద్రా తరపు న్యాయవాది పి. ఆర్. దాసు నేడొక అప్లికేషన్ దాఖలు చేశారు.

మోసం, ఫోర్జరీ, కుట్రల నేరాలపై అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు కోర్టులో హరిదాసు ముంద్రా 15 వ తేదీన విచారింపబడవలసి వున్న సంగతి పాఠకులకు విదితమే. ఈయనను నాన్ బెయిలబుల్ వారంట్‌మీద అరెస్టు చేసి కలకత్తా నుంచి లక్నోకు తీసుకొనివచ్చిన సంగతి పాఠకులకు విదితమే. 15 వ తేదీన విచారణ ప్రారంభ మయ్యే వరకు ముంద్రాను పోలీసు రక్షణ క్రింద బలరాంపూర్ ఆసుపత్రిలోని ప్రైవేట్ వార్డులో వుంచవలసిందిగా స్పెషల్ మేజిస్ట్రేటు నిన్న ఉత్తరువు చేశారు.

ఈలోగా బెయిల్ అప్లికేషన్‌ను సెషన్సు జడ్జి కోర్టులో ముంద్రా తరపు న్యాయవాది నేడు దాఖలు చేశారు.

ఈ అప్లికేషన్ దాఖలు చేసినట్లు ప్రభుత్వం తరపున న్యాయవాది మిశ్రాకు తెలియజేయగా, పోలీసుల వద్ద నుంచి తగు సలహాలు పొందడానికి రేపటి వరకు తనకు వ్యవధి నివ్వవలసిందిగా ఆయన కోరగా, ఆ విధంగా కోర్టువారు వ్యవధి నిచ్చారు.

బాణసంచా మందు ప్రేలగా ఒకనికి గాయాలు

మార్టేరు. నవంబర్ 10—నెగ్గిపూడి (మార్టేరు) గ్రామానికి చెందిన పోలిశెట్టి రామారావు దీపావళికి బాణసంచా తయారు చేస్తుండగా మందులు ప్రేలిన సందర్భంలో ఆయన ముఖం, రొమ్ము కాలిపోయినవి. కళ్లకు కూడా దెబ్బతగిలింది.

* * * *

వెలగలేరు గ్రామ కాపురస్థులు శ్రీ గుడిమెళ్ల సర్రెడ్డిగారి పశువులపాక బాణసంచా కాల్పుల సందర్భంలో దగ్ధమైంది. సుమారు రు. 300—లు నష్టం సంభవించినట్లు తెలుస్తున్నది.

క్షీరపండరి క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు

బందరు, నవంబర్ 15—బందరు సమీపంలోని చిల్లకలపూడి క్షీరపండరి క్షేత్రంలో శ్రీ పాండురంగస్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కార్తీక శుద్ధ ఏకాదశి 20 తేదీ నుండి 26 తేదీ వరకు మామూలు ప్రకారం భజనలు, హరికథలు మొదలగు సత్కాలక్షేపాలతో మహా వైభవంగా జరుగగలవు. ఈ క్షేత్రంలో సమస్త భారతీయులచే మాన్యత పొందగల 'సహస్రలింగ కైలాసమండపం' నల్లరాతితో తయారౌతున్నది. ఈ మండపంలో వెయ్యి శివలింగములు, అష్టోత్తర శతలింగములు, ఏకాదశ రుద్రులు, ద్వాదశ ఆదిత్యులు, అష్టదిక్పాలకులు, సప్త మహాఋషులు, నవగ్రహములు మొదలగు విగ్రహములు స్థాపించబడును.

మంత్రి శ్రీ కళా వెంకటరావు

హైదరాబాద్, నవంబర్ 14— రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నవంబర్ 16 వ తేదీన విమానం మీద బయలుదేరి ఢిల్లీ వెళ్లి కొలువుదారీ పన్నుం, వరదల ప్రమాదాలు, మైనర్ ఇరిగేషన్ సమస్యలపై ప్లానింగ్ కమిషన్‌తోను, ఆయా శాఖల కేంద్ర మంత్రులతోను సంప్రదింపులు జరుపుతారు. వరదల వల్ల కలిగిన నష్టాల నివారణకుగాను, కేంద్రం నుంచి ఆర్థిక సహాయాన్ని కోరి, నవంబర్ 20 వ తేదీకి ఢిల్లీ తిరిగి వస్తారు.

భద్రాచలంలో నలుగురు గజదొంగల అరెస్టు

దొంగసొత్తు స్వాధీనం

భద్రాచలం, నవంబర్ 14— అనేక జిల్లాలలో దొంగతనాలు చేసిన దుండగులు నలుగురిని పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. ఎస్. ఆర్. శర్మగారు ఎస్.ఐ. శ్రీ వి. వెంకటరావుగారి సహాయంతో నేర్పుగా పట్టుకున్నట్లు వార్త తెలిసింది.

పట్టుబడినవారు ఎరుకల న్యాంగుకు చెందినవారు. వీరు గుంటూరు జిల్లా సీతానగరం పేటలోని వారు. వీరు ఖమ్మంలో రాత్రి 1 గంట 4 గంటల మధ్య నాలుగుచోట్ల తలుపులు బద్దలు కొట్టి ఇళ్లలో చొరబడి దొంగతనాలు చేశారు.

వీరివద్ద నుంచి దొంగ సొత్తు బంగారు, వెండి నగలు స్వాధీనం చేసుకొనబడినవి. ఈ నలుగురు స్థానిక సబ్ జైలులో రిమాండునందుంచబడ్డారు. వీరిలో ఇద్దరు యిక్కడికి తొమ్మిది మైళ్ల దూరంలో వున్న నెల్లిపాకలో ఆగస్టు 17 వ తేదీని జరిపిన పెద్ద దొంగతనానికి కారకులని గుర్తింపబడినది. అనాటి దొంగతనంలో పదివేల రూపాయల సొత్తు అపహరించబడింది. దర్యాప్తు జరుగుతున్నది.

మద్రాసు హిందూ శాఖ మంత్రి శ్రీ యం. భక్తవత్సలం మధురైలో రామా టెక్స్‌టైల్ మిల్లు యూనియన్ కార్మికులకు శిక్షణ నివ్వడానికై వెంకోర్సు ఇన్‌స్టిట్యూట్‌కు గురువారం నాడు ప్రారంభోత్సవం జరుపుతూ దక్షిణాదిన ఇంకా ఎక్కువగా మరి మగ్గాలకు లైసెన్సు లివ్వే సమస్యను టెక్స్‌టైల్ పరిశ్రమ ప్రస్తుతం ఎదుర్కొన్న సమస్యల దృష్ట్యా పరిశీలించవలసి వున్న దన్నారు.

శ్రీహరికోటపేటు - ఇండియన్ వైమానిక దళం

ఇండియన్ ఎయిర్ ఫోర్సులో ఎయిర్‌మెన్ల రిక్రూట్‌మెంటు జరుగును.

వయస్సు: నవంబర్ నాటికి 17 నుండి 20 సం. ల వయస్సు (20 సం. ల వయస్సు మించరాదు.)

అర్హతలు: మెట్రిక్యులేషన్ కాని, దానికి సమానమైన పరీక్ష కాని ప్యాసు కావలెను.

శరీర ప్రమాణము: ఎత్తు కనీసం 5 అడు. [illegible], [illegible] 105 పౌనులు. ఛాతి, రొమ్ము 30 " ఎక్స్‌పాండ్ చేసినప్పుడు 32".

దృష్టి, వినికిడి శక్తి, సాధారణ ఆరోగ్యము [illegible] ప్రమాణంలో వుండవలెను.

సెలక్షన్

అభ్యర్థులు, ఎయిర్ ఫోర్సు రిక్రూటింగు ఆఫీసరుచే చేయబడు పరీక్ష లలో ప్యాసు కావలెను.

అర్హులైన అభ్యర్థులు, దిగువనివ్వబడిన ఆయా తావుల్లో (ఒరిజినల్స్) తమ స్వంత ఖర్చుమీద క్రింద ఎయిర్ ఫోర్సు రిక్రూటింగు ఆఫీసరు ఎదుట హాజరు కావలెను.

1. విద్యార్హతల సర్టిఫికెట్టు 2. ఒక గెజిటెడ్ ఆఫీసరువద్ద, కుటుంబదివో [illegible] చదివిన విద్యా సంస్థ ప్రధానాధికారివద్ద గాని ఇవ్వబడిన ప్రవర్తన సర్టిఫికెట్టు 3. 18 సంవత్సరాల లోపు వయస్సు గల అభ్యర్థులు తమ తండ్రి లేదా గార్డియన్ నుంచి అంగీకారపు సర్టిఫికెట్టు దాఖలు చేయవలెను. (సర్టిఫికెట్టు ఫారము పరిశీలించిన మీదట రిక్రూటింగు ఆఫీసు నుండి పొందవచ్చును.) 4. కేరళ స్టేట్ నుంచి వచ్చే అభ్యర్థులు తాము పుట్టిన తేదీ సర్టిఫికెట్టు, ఇంగ్లీషు లోకంలో, తాము క్రిందటి దఫా చదివిన విద్యా సంస్థ ప్రధానాధికారిచే సంతకం చేయించి దాఖలు చేయవలెను.

సెలెక్షనుకు హాజరయ్యే నిమిత్తం దరఖాస్తు ఫారములు అవసరం లేదు.

ఎయిర్ ఫోర్సు రిక్రూటింగు ఆఫీసరు, తాంబరం, మద్రాసు.

నెం.	తేదీ	వేళ	స్థలము
1.	19—11—58	ఉ 8 గం.	ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీసు, విశాఖపట్నం.
2.	23—11—58	మ. 2 గం.	ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజి ఆఫీసు, నెల్లూరు.
3.	28—11—58	ఉ 7 గం.	ఎయిర్ ఫోర్స్ స్టేషన్, తాంబరం.
4.	4—12—58	ఉ. 9 గం.	ఎక్స్-సర్వీస్‌మెన్ సెంటర్, మధుర.
5.	8—12—58	మ 2 గం.	ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీసు, తిరుచునాపల్లి.
6.	12—12—58	ఉ 9 గం.	ట్రావెలర్స్ బంగళా, తంజావూరు.

ఎయిర్ ఫోర్సు రిక్రూటింగ్ ఆఫీసరు, బెంగుళూరు.

ఇంటర్వ్యూ, పరీక్షలు, అర్హులైన అభ్యర్థుల సెలెక్షను, బెంగుళూరు, హై గ్రౌండ్స్ ఇన్‌ఫెంటరీ రోడ్ ఎండ్ వందర ఎయిర్ ఫోర్సు రిక్రూటింగు ఆఫీసరుచే 17, 24—11—58, 2, 8, 15—12—58 ఉ. 8 గం. కు జరుగును.

డిఎ-273 (4)

బహుమతులు రు. 85,000 లు గెలవండి

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుచే అనుమతింపబడినది

హైదరాబాద్ పాలిటెక్నిక్ రాఫిల్, ముగింపు తేదీ 31-3-59

డ్రా తేదీ 25-4-59 | టిక్కెట్టు 1 కి రు. 1-0-0

11 టిక్కెట్ల లోపు పోస్టుద్వారా తెప్పించుకొనువారు 0-15 నయాపైసలు పోస్టేజికిగాను అదనముగా పంపవలెను. 11 టిక్కెట్లకు పైబడిన పోస్టేజి ఉచితము.

టిక్కెట్లు కావలసినవారు పై రేట్ల ప్రకారము మొత్తమును మనియార్డరు ద్వారా పంపుచూ, వారి పూర్తి అడ్రసులను తెలిపినయెడల టిక్కెట్లు పోస్టుద్వారా పంపబడును.

పి. శివనాగిరెడ్డి, ఏజంటు, గుండ్లకుంట పోస్టు, జమ్మలమడుగు తాలూకా. కడప జిల్లా.

ప్రకటన

ఆధునిక పద్ధతులలో యంత్రపు నావలతో సముద్రపు చేప లను పట్టేటిలో శిక్షణ నిమిత్తము కాకినాడ మత్స్య శిక్షణ కేంద్రములో 15—1—1959 నుండి 6 నెలల వరకు శిక్షణ పొందుటకు ఈ దిగువ నుదహరించిన అర్హతలు గల అభ్యర్థులు దరఖాస్తులు పంపుకొనవచ్చును:

విద్య :— తెలుగు వ్రాయుటకు చదువుటకు నేర్చియుండవలెను.

అనుభవము :—సముద్రపు చేపల వేటాడుట యందు కనీసము ఐదు సంవత్సరముల అనుభవము కలిగి యుండవలెను. (ఈ విషయమును రుజువుపరచుటకై వారి గ్రామాధికారి నుండి గాని, ఫిషరీసు అధికారి నుండిగాని ఒక ధృవ పత్రము పొందవలెను.)

వయస్సు :— 18 సంవత్సరముల నుండి 35 సం. వరకు గల అభ్యర్థులే తీసుకొనబడుదురు. (ఈ విషయమును రుజువు చేయుటకై గ్రామాధికారి నుండి ధృవ పత్రము పొందవలెను.)

ఆరోగ్యము :—మంచి ఆరోగ్యవంతులై వుండవలెను. (ఈ విషయమును రుజువు చేయుటకు రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనరు గారి ధృవపత్రము, శిక్షణకు ఎన్నుకొనబడిన అభ్యర్థులు శిక్షణములో చేరునప్పుడు సమర్పించుకొనవలెను. లేకున్న శిక్షణార్హులు కారు.)

ఈ శిక్షణ కాలములో ఒక్కొక్క అభ్యర్థికి నెలకి రు. 50 —వేతనము ఇవ్వబడును. శిక్షణ కాలములో జరుగు ఏ విధమైన ప్రమాదములకు ప్రభుత్వమువారు బాధ్యులు కారు.

ఈ శిక్షణా నంతరము సముద్రపు చేపల వేటనే వృత్తిగా అవలంబింతుమని, అవసరమైనప్పుడు, సముద్రపు వేటకొరకు ప్రభుత్వము వారిచే వినియోగించబడుతున్న యంత్ర నావలపై ఉద్యోగము చేయుదుమని ప్రతి ఒక అభ్యర్థి లిఖితపూర్వకముగా ఒక పత్రము వ్రాసి ఇవ్వవలెను. ఈ పత్రము శిక్షణారంభమున సమర్పించవలెను.

దరఖాస్తులో పై వివరములతోపాటు దరఖాస్తుదారుని పేరు, తండ్రి పేరు, పూరిపేరు, జిల్లా వివరములు పూర్తిగా ఇవ్వవలెను. వయస్సు, అనుభవము, విద్యార్హతల రుజువు పత్రములు దరఖాస్తుతో పంపుకొనవలెను.

ఈ దిగువ చిరునామాలకు అభ్యర్థులు తమ దరఖాస్తులను 5—12—1958 తేదీ లోపుగా పంపవలెను.

నెల్లూరు జిల్లా, గుంటూరు జిల్లా, కృష్ణా జిల్లా,	అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ ఆఫీసు, విజయవాడ—2.
పశ్చిమగోదావరి జిల్లా, తూర్పు గోదావరి జిల్లా,	అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ ఆఫీసు, రాజమండ్రి.
విశాఖపట్టణము జిల్లా, శ్రీకాకుళం జిల్లా.	అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ ఆఫీసు, విశాఖపట్టణం—4.

ఎరా :—శిక్షణకు ఎన్నుకొనబడిన అభ్యర్థులు కేంద్రములో చేరుటకు తమ సొంత ఖర్చులపై రావలెను. శిక్షణానంతరము వారి వారి గ్రామములకు స్వంత ఖర్చులతో వెళ్ళవలెను. పైన నేర్కొనబడిన అర్హతల రుజువులు లేని దరఖాస్తులు పరిశీలింపబడవు.

(సం) డైరెక్టర్ ఆఫ్ అనిమల్ హజ్‌బండ్రి మరియు ఫిషరీస్

ఈస్టరన్ షిప్పింగ్ కార్పొరేషన్ లిమిటెడ్

మద్రాసు—నాగపట్టణం / సైగాన్



టి. ఎస్. ఎస్. "స్టేట్ ఆఫ్ మద్రాసు"

సైగాను ప్రయాణంలో మద్రాసునుండి 3-12-58 మరియు నాగపట్టణం నుండి 4-12-58 బయలుదేరును.

ఇతర వివరములకు మమ్ము సంప్రతించండి:

ఏజంట్లు:

కే. పి. వి. షేక్ మహమ్మద్ రాథర్ అండ్ కంపెనీ,

41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1 | పండకశాలై, నాగపట్టణం.

టెలిఫోన్ నెం. 4972. | టెలిఫోన్: నెం. 72.

Telegrams: "EASTSHIPCO" | Telegrams: "EASTSHIPCO"

సైనోల్

కండ్లనొప్పులు,మరియుఅనేక,కంటిజబ్బులకులాభకరమైన ఔషదము,లక్షలాదిమందిలాభముపొందుచున్నారు

సైనోల్ కాజల్

కండ్లనుమంచిగామరియుసుందరముగాచేయును

ఢిల్లీ కెమికల్స్ - 8 - దరియాగంజ్ - ఢిల్లీ

ఆల్ ఇండియా డిస్ట్రిబ్యూటర్స్:- మూలచంద్‌ట్రేడర్స్—దరియాగంజ్‌ఢిల్లీ

Probhat Pub.

అభివృద్ధి బొందగోరు పురుషులు తమ షర్టులను ఎల్లప్పుడూ దిగువ షర్టింగులతో తయారు చేయించు కొందురు

శాంతి నికేతన్ • శ్రీ నికేతన్ • నికేతన్ • రాజ్ నికేతన్ • లార్డ్‌షిప్

షర్టింగ్

సాదావి, చారలవి - మెర్సరైజ్డ్ మరియు

పాప్లిన్

సాదావి, రంగువి

ఇంటా కోటింగ్ ★ పైజామా షర్టింగ్

కోర్ట్ పాప్లిన్ ★ క్రేమేక్

ది స్టాండర్డ్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ (న్యూ చైనా మిల్స్) సివ్రీ, బొంబాయి - 15

SISTA'S-SH.12181.

స్టాండర్డ్

మోటార్ కార్ల తయారీ



స్టాండర్డ్

సంతృప్తి నొసగు కారు

యూనియన్ మోటార్స్ (మోటార్స్) ప్రైవేట్ లిమిటెడ్,

స్టాకులో ఉన్నవి
ఉత్తమ తరగతి
మాంగనీస్ ఉక్కువి

ఒగించినట్టి మరియు ఊగునటి బాలు. పార్కర్, పెగసస్, గుడ్విన్, హెడ్‌ఫీల్డు, బాక్స్టర్, థామస్ ఫాస్టర్, ఫియరెంటిని, యూనివర్సల్, గ్రుయెండ్లర్, మార్సడెన్, వింగెట్, గ్రేటర్ స్టోన్‌క్రషర్లకు మరియు గ్రాన్యులేటర్లకు. వి ఇతర మెషినులకు గాని కాంపిల్స్ పంపిన యారుచేసి ఇవ్వబడును.

జనరల్ మెషినరీ & ఎలక్ట్రికల్ స్టోర్స్ ప్రైవేట్ లిమిటెడ్.,

షో రూమ్: 133, కానింగ్ వీధి, కలకత్తా-1. మెయిన్ ఆఫీసు: 158, కానింగ్ వీధి, కలకత్తా-1.

హైద్రాబాద్ పాలిటెక్నిక్ సహాయార్థం

టిక్కెట్టు 1 కి రు. 1/- వంతున రాఫిల్ టిక్కెట్లు కొనండి.

శ్రీ ఏ. కాశేశ్వరరావు, | శ్రీ కే. వి. రంగారెడ్డి,

రాఫిల్ కమిటీ,

హైదరాబాద్-4.

తెలంగాణాలో చిన్న నీటివసతుల అభివృద్ధి

మహబూబ్‌నగర్ జిల్లా సభలో మంత్రి వివరణ

హైదరాబాద్, నవంబర్ 14—ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు గత బుధవారంనాడు మహబూబ్‌నగర్ ఇరిగేషన్ మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ, ఎలక్ట్రిసిటీకు సంబంధించిన కంట్రాక్టులను స్వల్ప పెట్టుబడి వారికే ఇవ్వాలని సూచించారు.

నాగార్జునసాగర్, నిజాంసాగర్ వంటి పెద్ద ప్రాజెక్టులను నిర్మించడం అత్యావశ్యకమే అయినా, అయితే, తక్షణమే ఫలితాలు నివ్వగల మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించడానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యం, ఆంధ్రలో మైనర్ ఇరిగేషన్ స్కీములకు 15 లక్షల రూపాయల సొమ్ము కేటాయించబడిందని, రైతులకు ఇతోధిక సౌకర్యాలను కల్పించే నిమిత్తం ఒక్క తెలంగాణ ప్రాంతంలోనే మైనర్ ఇరిగేషన్ స్కీముకు 71 లక్షల రూపాయల సొమ్ము వినియోగింపబడుతున్నదని ఆయన పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులలో నుండి పనిచేసిన చెరువులకు మరమ్మతులు జరుపబడుతున్నవని ఆయన అన్నారు.

దాదాపు 15 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు కాగల పనులకు భారత్ సేవక్ సమాజ్‌కు కంట్రాక్టు ఇవ్వబడుతుందని ఆయన వెల్లడించారు.

ద్వితీయ ప్రణాళిక కార్యక్రమాల నిర్వహణలో ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చీఫ్ ఇంజనీరు శ్రీ బాల్‌ప్రసాద్‌గారు మాట్లాడుతూ, ద్వితీయ ప్రణాళిక కాలంలో ఇంత పెద్ద మేజర్ ప్రాజెక్టు స్కీము ఒక్కటి కూడా ప్రారంభింపబడలేదని అన్నారు.

సర్లా సాగర్ ప్రాజెక్టు పూర్తి అయినప్పుడు 4,000 ఎకరాలు భూమి సాగులోకి రాగలదని, కోయిల సాగర్ ఆనకట్ట కింద 12,000 ఎకరాల భూమి సాగులోకి రాగలదని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణాలో మైనర్ ఇరిగేషన్ పద్ధతుల అభివృద్ధికి హెచ్చు సొమ్మును కేటాయించాలని శ్రీ కె. అచ్యుతరెడ్డి (ఎం. ఎల్. ఏ.) గారు కోరారు.

జిల్లాలో వెనుకబడిన కల్వకుర్తి-అచ్చంపేట ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని శ్రీమతి శాంతాబాయి (ఎం. ఎల్. ఏ.) గారు కోరారు.

శ్రీ జనార్దనరెడ్డి (ఎం. ఎల్. ఏ.) గారు మాట్లాడుతూ, 20,000 రూపాయల వరకు ఖర్చు కాగల స్కీములను మంజూరు చేయడానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు అనుమతి నివ్వాలని సూచించారు.

శ్రీ రామచంద్రారెడ్డి (ఎం. ఎల్. ఏ.) గారు జిల్లాకు విద్యుచ్ఛక్తి సరఫరాను విస్తరింపజేయాలని కోరారు.

రాజోలి బండ డైవర్షన్ పథకం స్కీమును శీఘ్రగతిని కొనసాగించాలని శ్రీ జి. సత్యరెడ్డి (ఎం. ఎల్. ఏ.) గారు కోరారు.

శ్రీయుతులు మురళీధర రెడ్డి, రామచంద్రరావు, ప్రతాప రెడ్డి (ఎం. ఎల్. సి.), శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడు (ఎం. ఎల్. సి.) గార్లు మాట్లాడుతూ, ఇరిగేషన్ స్కీములను అమలు పరచడానికి ఇతోధిక శ్రద్ధ వహించాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ బి. వెంకటరత్నం గారు మాట్లాడుతూ, జిల్లాలోని చెరువుల పల్లె కార్యక్రమాలు ప్రారంభింపబడినవని, అవి త్వరలోనే పూర్తి చేయబడగలవని తెలియజేశారు.

కేరళ తోటల కార్మికుల వివాదం

పరిష్కారానికై కన్సిలియేషన్ బోర్డు స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన

త్రివేండ్రం, నవంబర్ 14—

కేరళ తోటల కార్మికుల వివాదాన్ని పరిష్కరించడానికై స్వతంత్రంగా వ్యవహరించగల ఒక హైకోర్టు న్యాయమూర్తి చెయిర్మన్‌గా కన్సిలియేషన్ బోర్డును ఏర్పాటు చేయడానికి కేరళ ప్రభుత్వం నేడు ప్రతిపాదించింది.

కేరళ ప్రభుత్వం చేసిన ప్రతిపాదన ప్రకారం ఈ కన్సిలియేషన్ బోర్డులో తోటల కార్మికుల ప్రతినిధులు, యజమానుల ప్రతినిధులు చెరి సమంగా వుంటారు. చెయిర్మన్‌గా మాత్రం హైకోర్టు న్యాయమూర్తి నియమించబడగలరు.

ఈ కన్సిలియేషన్ బోర్డు రెండు, మూడు వారాలలోగా నివేదికను సమర్పించాలని గడువు పెట్టాలని కూడా కేరళ ప్రభుత్వం సూచించింది.

ఈ ప్రతిపాదనను వివరాలలో సహా ప్రభుత్వం ఒక ప్రకటన రూపంలో నేడు ప్రచురించింది.

పారిశ్రామిక వివాదాల చట్టంలోని 5వ సెక్షన్ మేరకు ఈ కన్సిలియేషన్ బోర్డును ప్రతిపాదిస్తున్నట్లు కేరళ ప్రభుత్వం పేర్కొని, ప్రస్తుత పరిస్థితులలో ఇది ఒక్కటే సముచితమైనదని పేర్కొన్నది.

తోటల కార్మికుల వివాదాన్ని పరిష్కరించడంలో అన్ని వర్గాలు సహకరించగల ఆశాభావాన్ని కూడా ఈ ప్రకటనలో ప్రభుత్వం వెల్లడించింది.

పరిష్కర్త తీర్పుకు పంపడానికి కమ్యూనిస్టుపార్టీ విముఖత్వం

ఎర్నాకులం, నవంబర్ 14— భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయఘోష్ నేడు ఇక్కడ పత్రికావిలేకరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ, కేరళలోని తోటల యజమానులకు, కార్మికులకు మధ్య పొడసూపిన వాదాన్ని పరిష్కారానికి ప్రతిపాదించడానికి కమ్యూనిస్టు పార్టీ ఎన్నటికీ ఆమోదించజాలదని, ఇందుకు గల కారణాలు అందరికీ విదితమేనని అన్నారు.

వెనుకపొందిన అనుభవందృష్ట్యాను, ప్రస్తుతం తోటలలో వున్న పరిస్థితుల దృష్ట్యాను పరిష్కారానికి ఈ వివాదాన్ని పంపడమంటే, సమస్యా పరిష్కారంలో విలంబన చేయడానికి, ఆ విధంగా కార్మికుల శ్రేయస్సును భంగపుచ్చడానికి యజమానులు అవకాశ మివ్వడమే కాగలదని కూడా శ్రీ అజయఘోష్ అన్నారు. ఈ వాదాన్ని పరిష్కర్త తీర్పుకు పంపించాలని ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, యజమానులు ఎందుకు కోరుతున్నారని ప్రశ్నించగా, తోటలు జాతీయాదాయానికి అతిముఖ్యమైనవి గనుక తోటల యజమానులు "రాజకీయపు కొట్లాట"లేస్తున్నారని, కార్మికులపై తమకు ప్రాబల్యం పోయినందున జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కూడా ఈ సూచనను ఆమోదించి వుండవచ్చునని శ్రీ అజయఘోష్ అన్నారు.

ఒక పారిశ్రామిక వివాదాన్ని పరిష్కర్త తీర్పుకు పంపడానికి ఆమోదించడమూ, లేదా అని నిర్ణయించుకొనడానికి, అది ఎంతవరకు శ్రేయస్కరం కాగలదన్నది తప్ప. ఇంకొక దృష్టియే కమ్యూనిస్టుపార్టీకి లేదనికూడా ఆయన అన్నారు.

విలేకరుల గోష్ఠిలోనే కేరళ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ యం. యస్. గోవిందన్ నాయర్ కూడా మాట్లాడుతూ, మున్నార్ ప్రాంతంలోను, ఇతర ప్రాంతాలలోను గల తోటల కార్మికులలో వివాదాన్ని పరిష్కర్త తీర్పుకు పంపవలెనా, లేదా అన్న సమస్యపై రిఫరెండం తీసుకొనడానికి ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు సంసిద్ధంగా కలదన్నారు.

ఆల్వాయిలో నాలుగు రోజులపాటు జరిగిన కేరళ కమ్యూనిస్టు పార్టీ సమావేశం చేసిన నిర్ణయాలను శ్రీ నాయర్ వివరిస్తూ, కేరళ వ్యవసాయ సంబంధాల బిల్లుపై తన అభిప్రాయాలను పార్టీ క్రోడీకరించిందని, సెలెక్టు కమిటీలో వున్న ఈ బిల్లు తగు విధంగా సవరించబడగలదని అన్నారు.

ఉదకమండలంలో ముడిఫిల్ము ఫ్యాక్టరీ

తూర్పు జర్మనీతో త్వరలోనే రాయబారాల ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబర్ 13— ఉదకమండలంలో ముడి ఫిల్ము ఉత్పత్తికి ఫ్యాక్టరీ ఏర్పాటు చెయ్యడాన్ని గురించి త్వరలోనే ఇండియా, తూర్పు జర్మనీ ప్రభుత్వాల మధ్య రాయబారాలు ప్రారంభం కాగలవని తెలియవస్తున్నది.

ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమయ్యే విదేశ మారక ద్రవ్యం 4,50,00,000 రూపాయలు లోగడ, రెండు కోట్ల రూపాయలు విదేశ మారక ద్రవ్యాన్ని భరించడానికి తూర్పు జర్మనీ నిరాకరించడం ఫలితంగా కొంత కాలం క్రితం ఈ రాయబారాలలో ప్రతిష్టంభన ఏర్పడ్డది.

ఈ ద్రవ్యంతో పశ్చిమ జర్మనీ, స్విట్జర్లాండ్‌ల నుంచి కొంత యంత్రసామగ్రి కొనవలసి వుంది.

ఇప్పుడు విదేశ మారక ద్రవ్యం విషయంలో బాధ్యత పూర్తిగా తాము వహించడానికే తూర్పు జర్మనీ అంగీకరించినందున రాయబారాలు త్వరలోనే ప్రారంభం కావచ్చు.

ఫ్యాక్టరీ నిర్మాణానికి మొత్తం తొమ్మిది కోట్ల రూపాయలు ఖర్చు కాగలదట.

దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు దేవాలయాల భూములపై ఆదాయాన్ని రాబట్టడం ఎలా కష్టంగా వున్నందున అద్దె కంట్రోల్ చట్టాన్ని, బాడుగ ఇళ్లలో వుండేవారి రక్షణ చట్టాన్ని సవరించాలని తిరుచిరాపల్లిలో జరిగిన దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సమావేశంలో తీర్మానించబడింది.

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the Editor: Narla Venkateswara Rao. "Indian Express" Press Express Estates, Mount Road, Madras.

శ్రీ దేబర్‌తో అతుల్యఘోష్ చర్చ

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు వ్యవహారాలపై

న్యూఢిల్లీ, నవంబర్ 14—పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఇటీవల రాజీనామా నిచ్చిన శ్రీ అతుల్యఘోష్ నేడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేబర్‌ను కలుసుకొని ఆయనతో మాట్లాడారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు వ్యవహారాలను గురించి, విశేషించి ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యుల రాజీనామాలను గురించి, కొత్త అధ్యక్షుడు, కార్య నిర్వహణాధికారుల ఎన్నిక గురించి వీ రిద్దరు చర్చించినట్లు తెలుస్తున్నది.

శ్రీ అతుల్యఘోష్ పార్లమెంట్ సభ్యుడు కూడా కావడంచేత ఒకే వ్యక్తి రెండు పదవులను నిర్వహించరాదని కాంగ్రెసు హైకమాండ్ చేసిన నిర్ణయం ఫలితంగా శ్రీ అతుల్యఘోష్ పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు.

రాజస్థాన్ ముఖ్య మంత్రి శ్రీ సుఖాడియా కూడా నేడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేబర్‌ను కలుసుకొని ఆయనతో మాట్లాడారు.

రాజస్థాన్ కాంగ్రెసు శాసనసభ పార్టీ నాయకుడుగా శ్రీ సుఖాడియాపై విశ్వాస ప్రకటన తీర్మానం ఆమోదించబడిన తర్వాత కూడా రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెసులో ముఠా తత్వాలు ఎంతమాత్రం తగ్గలేదు. అక్కడి తిరుగుబాటుదారులు ఇప్పటికీ మంత్రివర్గ సభ్యులపై లంచగొండితనం, అవినీతి నేరాలను ఆరోపిస్తూనే వున్నారు.

ఈ ఆరోపణలను గురించి విచారించి నివేదికను సమర్పించవలసిందిగా సూచిస్తూ ముగ్గురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని ఇటీవలనే రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నియమించింది.

కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బొగ్గు గనులు

ఉత్పత్తి హెచ్చించడానికి తీవ్ర కృషి

న్యూఢిల్లీ, నవంబర్ 14— బొగ్గు ఉత్పత్తి విషయంలో ద్వితీయ ప్రణాళికలో పెట్టుకున్న లక్ష్యాన్ని నిర్ణీత కాలానికి ముందే చేరుకోనగలగడానికి వీలుగా ప్రభుత్వం ఆధ్వర్యంలో బొగ్గు గనులలో త్వరితం పనులు తీవ్రం చెయ్యబడుతున్నవని తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం యాజమాన్యంలో వున్న 23 బొగ్గు గనులు 1961 సంవత్సర మధ్యం నాటికి 105 లక్షల టన్నుల ఉత్పత్తిని అదనంగా అందజేయవలసి వుంటుంది. ఈ బాధ్యత నేషనల్ కోల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు అప్పగించబడింది.

ద్వితీయ ప్రణాళిక ముగిసే నాటికి ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలోని బొగ్గు ఉత్పత్తి యిప్పటి నాలుగు కోట్ల టన్నుల ప్రమాణం నుంచి 6,20,00,000 టన్నులకు హెచ్చగలదని అనుకుంటున్నారు.

ఈ ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్ణీత గడువుకు లోపుగా కాకున్నప్పటికీ, కనీసం అనాటికైనా చేరగలమనే తమ విశ్వాసాన్ని కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆర్. ఎస్. కృష్ణస్వామి పత్రికా ప్రతినిధులకు సూచించారు.

స్థానిక అభివృద్ధి పథకాల నిర్వహణ

నల్లగొండజిల్లా అధికారుల పరిశీలన

హైదరాబాద్, నవంబర్ 14—నల్లగొండ జిల్లాలో వివిధ పరిపాలన శాఖల ప్రతినిధుల సమావేశం గత బుధవారంనాడు జరిగింది. ఆచార్య వినోబాభావే భూదానోద్యమానికి జన్మస్థానమైన పోచంపల్లి గ్రామంలో సహకార వ్యవసాయ సంఘాన్ని ఏర్పాటు చేయడానికి ఆ సమావేశంలో నిశ్చయించబడింది.

జిల్లా కలెక్టర్ శ్రీ శివకుమార్ ఆ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ప్రతి బ్లాకులోను కొత్త పరిశ్రమ కేంద్రాలను అభివృద్ధిపరచడానికి శ్రద్ధ వహించాలని బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్లను కోరారు.

స్థానిక అభివృద్ధి కార్యక్రమాల కింద జిల్లాలకు అదనపు నిధులు కేటాయించబడినవని, దాదాపు 50,000 రూపాయల సొమ్ము జిల్లాకు లభించగలదని, 1959 మార్చి లోగా ఆ నిధులను పూర్తిగా వినియోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాబి పంటల అధికోత్పత్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రైతులకు సొంత సెక్యూరిటీపై 50 రూపాయల మేరకు అప్పులు ఇవ్వడానికి నిశ్చయించబడింది. అన్ని గిడ్డంగులకు మేలి రకం విత్తనాలను సప్లయి చేయడానికి కూడా నిర్ణయించబడింది.

భోపాల్‌లో కాంగ్రెసు సేవాదళ్ సమావేశం

ప్రధాన మంత్రి సందేశం

న్యూఢిల్లీ, నవంబర్ 14— భోపాల్‌లో నవంబర్ 15 నుంచి 17వ తేదీవరకూ జరుగనున్న కాంగ్రెసు సేవాదళ్ సమావేశం సందర్భంలో ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఈ క్రింది సందేశం పంపారు.

"భోపాల్‌లో జరుగనున్న కాంగ్రెసు సేవాదళ్ సమావేశం సందర్భంలో నా శుభాకాంక్షలను పంపుతున్నాను. కాంగ్రెసు సేవాదళ్ ద్వారా ప్రజాసేవ చేస్తున్న సంస్థ, శాంతాయుత కృషి దీని లక్ష్యం. క్రమశిక్షణ, నాయకత్వంలో కూడిన యితర కృషి దీని కార్యక్రమంలో ముఖ్యమైనవి.

ఈ సమావేశం, స్వచ్ఛందంగా ఎట్టి వ్యయప్రయాసలు లేకుండా నిర్వహించడం ముదావహం. ఆత్మవిశ్వాసంతో కూడిన ఈ ప్రవృత్తిని ప్రోత్సహించాలి.

రానున్న కాలంలో మనకు శ్రమ అధికం కాగలదు. మనం పురోగమిస్తున్నా, ఇబ్బందులు పెరుగుతూనే వుంటాయి. ఆ పనిని మనం సమధికోత్సాహంతో నిర్వహించాలి."

బులియన్

మద్రాసు రేట్లు

పూటకు గీను ధర	114 0 0
పాత బంగారం	114 8 0
మేలి బంగారం	112 8 0
వెండి 100 తులాలు	180 0 0

వేరుసెనగ గింజలు

(331 పౌ. లు) కొత్త పంట 160-00

3% ఎ. ఎస్. ఎ. రెడీ 327.00

ఆముదం 500 తులాలు 320.00

కొబ్బరినూనె 37½ పౌండు

ఎం. ఎ. రెండు	10.50
ఆరోపీ రెండు	39.50

పంచదార

(ఎక్సైజ్ డ్యూటీతోనహా) (2 కట్టి)

సామర్లకోట	రు. 107.00
ఉయ్యూర్	రు. 107.00

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబర్ 15—

వెండి 100 తులాలు రెడీ	183 87
,, ,, ,, ఫార్వర్డ్	184 39
మైసూరు బంగారం రెడీ	113 75
పవను	74 25

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 15—

వెండి 100 తులాలు రెడీ	187- 8-0
వెండి 100 తులాలు ఫార్వర్డ్	187-13-0
బంగారు రెడీ	113- 0 0
,, ఫార్వర్డ్	112- 0 6
పవను	73-12-0

న్యూయార్క్ ప్రత్తి (డిసెంబర్)

న్యూయార్క్, నవంబర్ 14—

నేటి క్లోజింగ్	.... 36.06
నేటి ఓపెనింగ్	.... 36.08

1958 నవంబర్ 16, ఆదివారం

విలంబినామ సంవత్సర

కార్తీక శుద్ధ షష్ఠి

షష్ఠి రా॥ 9-55 నిముషాలకు

ఉత్తరాషాఢ సా॥ 5-19 నిముషాలవరకు

వర్జ్యం: రా॥ 9-25 నుంచి 11-3 వరకు

ZANDU

వనితకు వరప్రసాదము!



సటావ్‌రెక్స్

జండూ ఫార్మసూటికల్ వర్క్సు లిమిటెడ్, బొంబాయి-28

దేశం సొంత ఛాకొలెట్లు



ఇండియాలో ఛాకొలెట్లు తయారు చేసే పరిశ్రమ ఇతర వాటితో పోలిస్తే చాలా ఇటీవలే ప్రారంభించబడింది. అయినా స్వల్ప వ్యవధిలోనే సాఠేవారి ఛాకొలెట్లు మేలి రకానికి చెందినవి కావడంచేత దేశం మొత్తంలో పేరుగాంచినవి. అందువేతనే వీటిని దేశం సొంత ఛాకొలెట్లు అని సగర్వంగా మేము చెప్పగలుగుతున్నాము. ఒకసారి రుచి చూసి, అనుభవంమీద తెలుసుకోండి.

సాఠేవారి ఛాకొలెట్లు

రుచికరమైనవి, ఆరోగ్యప్రదమైనవి:

సాఠే బిస్కట్ & ఛాకొలెట్ కం. లి., పూనా-2

ఏజంట్లు: గొల్లపూడి బ్రదర్స్, సత్యనారాయణపురం, విజయవాడ.

'అనాసిన్'

తలనొప్పులు, జలుబులు, జ్వరము, వొళ్ళునొప్పులకు చాలామేలైనది

ఎందుచేతనగా దానిలో నాలుగు మందులున్నవి



అనేక అత్యంత గుణకరములైన బాధా నివారక ఔషధ దినుసులను సరియైన నిష్పత్తిలో కలిగియున్న ఔషధ సూత్రమైన 'అనాసిన్'—ఒక్కటే మందుగల ఇంకే ఔషధ సూత్రము కన్నను ఎక్కువ వేగముగా ... అతి సురక్షితముగా ... అతి పూర్తిగా ... బాధా నివారణను కలిగించును అని వైద్యాధికారులు ప్రకటించుచున్నారు. జ్ఞాపకముంచుకొనుడు! 'అనాసిన్' లో వైద్యుని ఔషధ సూత్రమువలె నిర్ణీతముగా కూడియున్న నాలుగు మందులున్నవి. కావున, 'అనాసిన్' తలనొప్పులు, జలుబులు, జ్వరము, పంటినొప్పి, వొళ్ళు నొప్పులనుండి పూర్తియైన అతి శీఘ్ర బాధానివారణను చాలా మేలైనది. 'అనాసిన్' ను గృహమందు ఎల్లప్పుడూ వుంచుకోండి.

GEOFFREY MANNERS & CO. PRIVATE LTD. REGISTERED USER

K. 67 (R) TEL.

"మీ పోరాపుల అమెరికాలో వున్న పా ఉత్తమమైన పోరాపులతో పోల్చవచ్చును"

అని, అమెరికా వాణిజ్య ప్రతినిధివర్గ సభ్యుడు, అమెరికాలో అనేక బట్టల మిల్లులను నిర్వహిస్తున్న యునైటెడ్ మాన్యుఫాక్చరర్స్ కార్పొరేషన్ వైస్ ప్రెసిడెంటు అయిన మిస్టర్ ఎడ్మండ్ పి. బిర్సర్. 3-11-58 తేదీన మా పోరాపులను సందర్శించినప్పుడు వ్రాస్తూ, మా సిల్కు మిల్లుల గురించి సంతోషపూర్వకంగా తన అభిప్రాయాలను వ్రాతమూలకంగా తెలియపర్చారు.

"మిల్లుల నిర్వహణలో నా అనుభవాన్ని బట్టి, మీ నిర్దుష్టమైన పరికరాలకు, పద్ధతులకు, పనులకు మిమ్మ అభినందిస్తున్నాను. ప్రయివేటు పరిశ్రమలకు ఇది ప్రశస్తమైన దృష్టాంతము."

(సం) ఎడ్మండ్ పి. బిర్సర్ ట్రేడ్ డెలిగేషన్ 1958, యు. ఎస్. ఏ.

ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ హెచ్. ఇ. క్రో, మా పట్టుపరిశ్రమ విషయంలో విశేషమైన ఆశాభావం వ్యక్తపరుస్తూ ఈ విధంగా వ్రాశారు "మా సమీక్షకు మీరు సమర్పించిన అద్భుతమైన ప్రదర్శనకు మేము మనఃపూర్వకంగా ప్రశంసిస్తున్నాము. మీ ఉత్సాహము, అమూల్యమైన తెలివితేటలు, ... ప్రశస్తమైన ... అర్హమైనవి"

(సం) హెచ్. ఇ. క్రో. ట్రేడ్ డెలిగేషన్, 1958, యు. ఎస్. ఏ.

సీతాలక్ష్మి హాల్, చిక్‌పేట, బెంగుళూరు-2. ఫోన్: 3010

Grams: ESSELTEX

సీతాలక్ష్మి టెక్స్‌టైల్స్, నగర్తపేట, బెంగుళూరు-2. మాన్యుఫాక్చరర్లు & నాణ్యమైన మైసూరు సిల్కు గుడ్డల ఎగుమతిదార్లు. ఫోన్: 2260

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 259
4 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: సోమవారం
17-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 808 223

అంబర్ చరఖాపై దర్యాప్తు

[illegible] పరిశ్రమ శాఖా మంత్రి [illegible] ప్రధాని నెహ్రూ [illegible] సంఘ [illegible] ప్రజాసోత్సవం ప్రసంగిస్తూ, అంబర్ [illegible] అవకాశాన్ని గురించి భారత ప్రభు[illegible] ఈ విషయమై దేశంలో అభిప్రాయం [illegible] ప్రధాని నెహ్రూలతో ఆలోచించిన [illegible] జరుగగలదని అన్నారు.

సోవియెట్ మాజీ ప్రధాన మంత్రి శ్రీ జార్జి మాలెంకోవ్ హత్య?

కమ్యూనిస్టుపార్టీ విద్రోహుల ఏరివేత సందర్భంలో సాక్షిగా సహకరించడానికి నిరాకరించిన ఫలితంగా

దర్యాప్తు జరిపిన ఉద్యోగి కాల్చి చంపివేసినట్టు న్యూయార్క్ పత్రిక కథనం

న్యూయార్క్, నవంబర్ 16—

సోవియెట్ మాజీ ప్రధాని శ్రీ జార్జి మాలెంకోవ్ తుపాకితో కాల్చి చంపివేయబడినట్లు "న్యూయార్క్ సన్‌డే న్యూస్" పత్రిక నేడు ప్రకటించింది. ప్రస్తుత సోవియెట్ ప్రధాని శ్రీ నికిటా క్రుశ్చెవ్ పార్టీ విద్రోహుల పరివేతకు సంబంధించి తలపెట్టిన విచారణలో సాక్షిగా సహకరించడానికి నిరాకరించినందుననే శ్రీ మాలెంకోవ్ చంపివేయబడినట్టు ఈ పత్రిక వివరించింది.

[illegible] మాలెంకోవ్, మొలటోవ్, ఝుకోవ్, [illegible] శ్రీ క్రుశ్చెవ్ ఈ [illegible] "సైబీరియాకు పంపడం అనిశ్చిత విరామాలు" [illegible]

"కేసు దర్యాప్తు [illegible] ఉద్యోగి [illegible] శ్రీ మాలెంకోవ్‌ను [illegible]"

"శ్రీ మాలెంకోవ్ [illegible] శ్రీ క్రుశ్చెవ్ [illegible] మాలెంకోవ్ హత్యచేసి [illegible] సోవియెట్ [illegible]"

[illegible] శ్రీ మాలెంకోవ్ [illegible] సైబీరియాలో ఒక సిమెంట్ [illegible]

[illegible] "సన్‌డే న్యూస్" [illegible]

మాలెంకోవ్ హత్యా [illegible] శ్రీ క్రుశ్చెవ్ [illegible] "ప్రావ్దా" ఉత్తమపుట [illegible] ఇంజనీరింగ్ [illegible] ఈ న్యూయార్క్ [illegible]

కేరళ తోటల కార్మికుల వివాదం

రాష్ట్ర ప్రభుత్వ సూచనపై భిన్నాభిప్రాయాలు

ఎర్నాకుళం, నవంబర్ 15— కేరళ తోటల కార్మికుల యూనియన్ల సమ్మె [illegible] సంఘం కన్వీనర్ [illegible] చేస్తూ తోటల యజమానులకు, కార్మికులకు [illegible] ఏర్పాటు చేయవలసి [illegible] ప్రతిపాదించడానికి [illegible]

ఈ వివాదాన్ని [illegible] ఇప్పుడు [illegible] ప్రభుత్వమేనని కూడా ఆయన అన్నాడు.

కేరళ ప్రభుత్వం [illegible] నవంబర్ 25 వ తేదీ [illegible] సమ్మె, దాని తర్వాత ప్రారంభం [illegible] చర్యలు కొంతకాలం [illegible] వచ్చునని కూడా శ్రీ [illegible]

తోటల యజమానుల [illegible] ప్రభుత్వం [illegible] జాతీయ [illegible] శ్రీ జి. [illegible] సాధన [illegible] ప్రస్తుత పరిస్థితులలో [illegible] కాగలదన్నారు.

ఈ వివాదాన్ని [illegible] ప్రభుత్వం [illegible] కుండా అవరోధం [illegible] కేరళ ప్రభుత్వం [illegible] కార్మికులకు [illegible] అవకాశం వుండగా, [illegible] ప్రభుత్వం [illegible] తాను ప్రయత్నిస్తున్నాను [illegible] ఆశ్చర్యకరంగా [illegible]

ఆకస్మిక సైనిక ముట్టడుల నివారణ

జెనీవా చర్చలలో యిప్పటికి ప్రతిష్టంభన

జెనీవా, నవంబర్ 16— [illegible]

లోకసభ సమావేశాలు

నేటినుంచి ప్రారంభం

[illegible]

న్యూఢిల్లీ, నవంబర్ 16— [illegible] కేంద్రీకరించి [illegible] రెండవది. ఆర్థిక మంత్రి శ్రీ [illegible] విదేశ పర్యటనలో [illegible] కొత్త బిల్లులను ఆమోదించ[illegible] శ్రీ ఎం. ఏ. [illegible] ప్రారంభం కానున్నవి.

[illegible] మొత్తం 19 కొత్త బిల్లులను ఆమోదించవలసి వుంది. [illegible] సమావేశాలు [illegible] 24 [illegible]

సింధు నదీజలాల సమస్య:

వాషింగ్టన్ చర్చలలో ఇండియా నిర్మాణాత్మక పథకం సూచించగలదట

న్యూఢిల్లీ, నవంబర్ 15—

పంజాబ్‌లోని పడమటి నదులను పాకిస్తాన్‌కు, తూర్పు నదులను ఇండియాకు కేటాయించాలని ప్రపంచబ్యాంకి 1954 లో చేసిన పథకం ఆధారంగా సింధునదీ జలాల వినియోగం వివాదాన్ని త్వరలో పరిష్కరించడానికి డిసెంబర్ 2 వ తేదీన వాషింగ్టన్‌లో జరుగగల సమావేశంలో భారత ప్రభుత్వం నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలు చేయనున్నదని తెలుస్తున్నది.

పాకిస్తాన్ ప్రభుత్వం సిద్ధపరచిన 360 కోట్ల రూపాయల పథకంపై భారత ప్రభుత్వం ప్రకటించిన భావాలలో ఈ ప్రతిపాదనలు ఒక భాగమని తెలుస్తున్నది. ఈ ప్రతిపాదనలు ప్రపంచ బ్యాంకి ప్రతినిధులకు తెలియజేయబడుతాయి.

[illegible] 1961 [illegible] 25 వ తేదీన [illegible] పాకిస్తాన్‌కు [illegible]

ఇండియా, పాకిస్తాన్‌ల పరస్పర [illegible]

[illegible] భాక్రా, రాజస్థాన్ ప్రాజెక్టులు పూర్తవుతాయి. [illegible] భారత ప్రభుత్వం [illegible]

లింకు కాలువలు

పాకిస్తాన్ [illegible] 50 లక్షల [illegible] పాకిస్తాన్‌కు 25 కోట్ల రూపాయలు [illegible] 60 [illegible]

ఇండియా ప్రతినిధి [illegible]

సైప్రస్‌కు స్వాతంత్ర్యం

మిత్రరాజ్యసమితిని గ్రీస్ కోరగలదని ఆర్చిబిషప్ మకారియోస్ వివరణ

ఏథెన్స్, నవంబర్ 14—

సైప్రస్‌కు స్వాతంత్ర్యం మీయవలసినదిగా మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీని గ్రీక్ ప్రభుత్వం సైప్రియట్ ప్రజల తరఫున కోరగలదని ఆర్చిబిషప్ మకారియోస్ నేటి రాత్రి పేర్కొన్నాడు.

[illegible]

న్యూయార్క్‌కు పయనం

ఏథెన్స్, నవంబర్ 1[illegible] [illegible]

"ఆజాద్ కాశ్మీర్" నాయకులతో ఆయూబ్ చర్చలు

లాహోర్, నవంబర్ 14— "ఆజాద్ కాశ్మీర్" [illegible] పాకిస్తాన్ ప్రెసిడెంట్ జనరల్ ఆయూబ్‌ఖాన్‌తో [illegible]

[illegible] "ఆజాద్ కాశ్మీర్" [illegible] జనరల్ ఆయూబ్‌ఖాన్ [illegible]

విజయవాడలో

[illegible] సమావేశం

[illegible] నవంబర్ 14— [illegible] 1960 [illegible]



ప్రధాని పండిట్ నెహ్రూ 13 వ తేదీన "ఇండియా 1958" జాతీయ ప్రదర్శనాన్ని సందర్శించినపుడు ఇండియన్ పెనోరమ స్టాల్‌లోవున్న "తాజ్‌మహల్" నమూనాను శ్రద్ధగా పరిశీలించారు

అణ్వాస్త్ర పరీక్షల విరమణ: బ్రిటన్, అమెరికాల వైఖరిపై రష్యా ప్రధాని క్రుశ్చెవ్ విమర్శ

మాస్కో, నవంబర్ 14—

అణ్వాస్త్ర పరీక్షలను ఎక్కడా, ఎప్పటికీ జరగకుండా నిలిపి వేయడానికి దోహదమీయగల నిర్ణయాన్ని చెయ్యడం మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి అసంభవం కాగల పరిస్థితిని బ్రిటన్, అమెరికాలే తెచ్చిపెట్టినవని రష్యా నేడు వాటిని నిందించింది.

అణ్వాస్త్ర పరీక్షల విరమణపై ఒడంబడిక కుదరకుండా వాటిని కొనసాగిస్తూ వుండడానికి అవకాశమీయడానికే వుద్దేశించబడిన ఆంగ్లో అమెరికన్ ప్రతిపాదనకు అనుకూలంగా పెక్కు రాజ్యాలు వోటు చెయ్యడానికి అమెరికా పెట్టిన ఒత్తిడి, చేసిన బెదిరింపులు కారణమని 'టాస్' వార్తాసంస్థ అన్నది.

[illegible]

"అమెరికా, బ్రిటిష్ ప్రభుత్వాలు [illegible]"

"[illegible] అక్టోబర్ 31 వ తేదీన అణ్వాస్త్ర పరీక్షల విరమణపై [illegible]"

[illegible]

సోవియెట్ సూచనాయిదా వివరాలు

[illegible]

రెండవది: [illegible]

మూడవది: [illegible]

లక్నో, నవంబర్ 14— [illegible] భారత ప్రభుత్వం [illegible]

రైల్వేలు ఖరీదు చేస్తున్న ఖద్దరు

50 లక్షల రూపాయలకుపైగా

[illegible], నవంబర్ 15— 1956—57 [illegible] 54 లక్షల రూపాయలు ఖరీదు [illegible] ఖద్దరు వస్త్రాలతో [illegible] ఇండియన్ రైల్వేలు [illegible]

1957—58 [illegible] ఈ మొత్తం [illegible]

[illegible] తూర్పు [illegible] ఖద్దరువస్త్రాలను [illegible] 12.3 లక్షల రూపాయలు [illegible] సెంట్రల్ రైల్వే 10.6 లక్షల ఖరీదు చేసే ఖద్దరు కొన్నది. రైల్వేలు ఖరీదు చేస్తున్న ఖద్దరు వస్త్రాలలో [illegible] టేబుల్ క్లాత్, తువ్వాళ్ళు, [illegible] కర్టెన్‌లు, [illegible] జెండాల కుడయా [illegible] రకాలున్నవి.

[illegible] ఉపయో[illegible] కూడా అఖిల [illegible] కమిషన్ [illegible] ఖద్దరు యూని[illegible] సిబ్బందికి [illegible] అందరికీ వీలి [illegible] ఉపయోగించబడుతున్నవి.

రాజేంద్రప్రసాద్‌కు ఇండొనేసియా సత్కారం

[illegible], నవంబర్ 14—డిసెంబర్‌లో [illegible] ఇండియా [illegible] రాజేంద్రప్రసాద్‌కు అనరరీ [illegible] ఇండొనేసియా యూనివర్శిటీ [illegible] వార్తాసంస్థ ప్రకటిం[illegible] న్యాయ శాస్త్రానికి సంబం[illegible] రాజేంద్రప్రసాద్ రచించిన [illegible] ఆది సమర్పించ[illegible]





అంబీస్ కఫే బోర్డింగ్ అండ్ లాడ్జింగ్ అనెక్స్
6 & 7, [illegible], మద్రాసు — 1.

L.B Swami

గజ్జి (ECZEMA) మొదలైన చర్మ వ్యాధులకు లిచ్చెన్సా వాడండి

అన్ని చోట్ల దొరకును.
జెర్మనీలో తయారుచేయబడినది.

ఈయన ఎవరు? చూడండి!

ఈయన అసమాన శక్తిగల మహనీయుడు తనకు దైవదత్తమైన ఆకర్షణ దృష్టి గల కర్తలో భవిష్యత్తులో జరగబోయే మీ ఆరోగ్యం, ఐశ్వర్యం, వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, లాభనష్టాలు, లాటరీ, అదృష్ట ఫలితాలు, ప్రమాదాలు మొదలగు



వానిని గురించి చూచి జాతక ప్రకారము వ్రాసి పంపుటకు రు. 2/-, సంపూర్ణ వ్రాయుటకు 5/- పేరు, వయస్సు, కార్డు వ్రాసి పంపండి.

NOOR AHMED SHERIFF,
Astrologer & Spiritualist,
Pothurivari Thotta, GUNTUR.

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసు

గుణదల పంచాయతీ

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా గుణదల గ్రామ పంచాయతీ ఏర్పాటుల(?) ఈ క్రింద ఉదహరించిన పనులు 15—3—59 లోపల పూర్తి జరిపించుటకు సీలు వేసిన టెండర్లు 27—11—58 వ తేదీన సాయంత్రము 2 గంటలకు పంచాయతీ అధ్యక్షులచే తీసికొనబడి వెంటనే తెరువబడును.

1. క్రీస్తురాజపురంలో పరిషమందిరము(?) నిర్మించుట.
ఎస్టిమేటు మొత్తం రు. 3,200/—
ధరావతు రు. 160/—
2. టీచర్సు కాలనీలో 6' డయామీటరు గల బావి నిర్మించుట.
ఎస్టిమేటు మొత్తం రు. 2,000/—
ధరావతు రు. 100/—
3. వటమటికి వెళ్ళు రోడ్డులో 6' డయామీటరు గల బావి నిర్మించుట.
ఎస్టిమేటు మొత్తం రు. 2,000/—
ధరావతు రు. 100/—
4. ఆర్. ఎస్. నెం. 239లో మరుగుదొడ్ల నిర్మాణము.
ఎస్టిమేటు మొత్తం రు. 2,000/—
ధరావతు రు. 100/—
5. ఆర్. ఎస్. నెం. 315 లో మరుగుదొడ్ల నిర్మాణము.
ఎస్టిమేటు మొత్తం రు. 2,000/—
ధరావతు రు. 100/—
6. కామారు డొంకకు రస్తాలు(?) వేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 2,000/—
ధరావతు రు. 100/—
7. జి. ఎస్. టి. రోడ్డు నుండి కమ్మవారి రామాలయం వరకు మెటలు రోడ్డు వేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 1,470/—
ధరావతు రు. 75/—
8. కె. కనకారావుగారి యింటి నుండి వాగు వరకు మెటలు రోడ్డు వేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 900/—
ధరావతు రు. 45/—
9. బండి రత్తయ్యగారి యింటివద్ద నుండి పుల్లేటి వరకు మెటలు రోడ్డు వేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 600/—
ధరావతు రు. 30/—
10. గొల్లం(?) పేటకి మెటలు వేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 300/—
ధరావతు రు. 15/—
11. గోళ్ళమూడివారి పేటకి సైడ్డు పెంచుట.
ఎస్టిమేటు మొత్తం రు. 525/—
ధరావతు రు. 25/—
12. కామారు డొంకలో [illegible] డొంక నుండి మట్టిరోడ్డు నిర్మించుట.
ఎస్టిమేటు మొత్తం రు. 500/—
ధరావతు రు. 25/—
13. చిన్న చెరువునుండి, కామారు డొంక వరకు మట్టిరోడ్డు నిర్మించుట.
ఎస్టిమేటు మొత్తం రు. 500/—
ధరావతు రు. 25/—
14. 3 టన్నులు బరువుగల రాతి చేతి రోలరు హ్యాండిల్ తో సహా కొటేషనుపై సప్లయి చేయుట.

ఈ కార్యాలయము పనిచేయు వేళలలో ఎస్టిమేట్లు వివరం, నిబంధనలు తెలిసికొనవచ్చును. ధరావతు సొమ్మును పంచాయతీ [illegible] చెల్లించి, సదరు రసీదును టెండరు [illegible] జతపర్చి పంపవలెను. [illegible] టెండర్లు ఆమోదించబడవు. [illegible] 1 వ నెంబరు నుండి [illegible] 30—6—59 వరకు కాలము పొడిగించబడినది.

(సం) [illegible] ప్రెసిడెంటు(?)

ఇప్పటికే ఇండియాలో చెలామణిలో వున్న బ్రిటిష్ శాసనాలను [illegible] ఒక బిల్లును వచ్చే పార్లమెంటు సమావేశంలో ఇండియా ప్రభుత్వం ప్రతిపాదించనున్నది.

మోటారు రవాణా అభివృద్ధి

కేంద్ర సలహా సంఘం సూచనలు

న్యూఢిల్లీ, నవంబర్ 15—రోడ్డు రవాణా, నీటి రవాణా అభివృద్ధి సలహా సంఘం రెండు రోజుల సమావేశం నేడు సమాప్తమైంది(?). జాతీయ రవాణా అభివృద్ధి విధానాన్ని రూపొందించడానికి ఒక కమిటీని నియమించవలెనని ఆ సమావేశం సిఫారసు చేసింది.

ఈ సమావేశానికి రవాణా శాఖలో మంత్రి శ్రీ రాజబహదూర్ అధ్యక్షత వహించారు.

మోటారు బండ్ల పన్నుల రేట్లను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవడం అత్యంతావసరమని ఆ కమిటీ అభిప్రాయపడింది.

ప్రస్తుతం మద్రాసులో అమలులో వున్న మోటారు బండ్ల పన్నుల రేట్లలో నూటికి 75 వంతులను మోటారు బండ్ల పన్నుల రేట్లుగా [illegible] నిర్ణయించవలెనని కూడా ఆ కమిటీ సూచించింది. పరోక్షపు పన్నులను [illegible] రద్దు చేయాలని కూడా సిఫారసు చేయబడింది.

రెట్టింపు పన్నులను వసూలుచేసే పద్ధతిని రద్దు చేయవలసిన అవసరాన్ని కమిటీ స్పష్టీకరించింది. మోటారు బండ్లపై ఒకేసారి పన్నులను వసూలుచేసే పద్ధతిని అన్ని రాష్ట్రాలు ఆమోదించి, అమలుపరచేటట్టు చూడాలని కూడా సిఫారసు చేయబడింది.

మంత్రి ప్రసంగం

నిన్న యిక్కడ జరిగిన రోడ్డు రవాణా, నీటి రవాణా సలహా సంఘం ప్రథమ సమావేశంలో ప్రసంగిస్తూ, రవాణా శాఖలో మంత్రి, శ్రీ రాజ్ బహదూర్ ఇలా అన్నారు :—

"రోడ్డు రవాణా, నీటి రవాణా సలహా సంఘం ప్రథమ సమావేశం ప్రధాని పుట్టిన రోజు పండుగనాడు జరగడం ముదావహం. ప్రధాన మంత్రి దీర్ఘాయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నాను.

దేశంలోని ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలు ఏకమై రవాణా పరిశ్రమ అభివృద్ధికి ఉమ్మడిగా కృషి ప్రారంభించ యుండడానికి నేటి యీ సమావేశమే నిదర్శనం.

రోడ్డు రవాణాకు సంబంధించిన వ్యవహారాలపై ప్రభుత్వానికి సలహా యివ్వడానికి ఈ క్రింది సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి: 1. రవాణా సలహా మండలి, 2. కేంద్ర రవాణా మండలి, 3. కేంద్ర రవాణా మండలి స్థాయీ సంఘం.

మొదటి రెండు సంఘాల విధులు విధానాలకు సంబంధించినవి. కాగా [illegible] రవాణా సంబంధమైన రోడ్డు, రోడ్డు రవాణాకు సంబంధించిన సమస్యలను గురించి కేంద్ర రవాణా మండలి క్రింద ప్రాజెక్టులను గురించి పరిశీలించడం ఏర్పాటైయుంది(?).

రవాణా సలహా మండలి చాలా పెద్ద సంఘంగా తయారు అయిందనీ, నిర్ణయాలు చేయడానికి దీర్ఘకాలం పడుతోందనీ, అదీకాక రవాణా సలహా మండలిలో అనధికార సంస్థలకు ప్రాతినిధ్యం యివ్వాలనీ, రవాణా పరిశ్రమకు సంబంధించిన అనధికార సంస్థలు వాదిస్తూ వచ్చాయి. ఈ అన్ని విషయాలు ఆలోచించిన పిదప, రవాణా సలహా మండలిని, కేంద్ర రవాణా మండలిని, కేంద్ర రవాణా మండలి స్థాయీ సంఘాన్ని రద్దు చేయాలనీ, వాటి స్థానే యీ క్రింది సంఘాలను ఏర్పాటు చేయాలనీ నిర్ణయించాము :—

రవాణా అభివృద్ధి మండలి, రోడ్డు రవాణా, నీటి రవాణా సలహా సంఘం, కేంద్ర రవాణా సమన్వయ సంఘం.

రవాణాభివృద్ధి మండలి కేవలం ప్రభుత్వ సంఘంగా ఉంటుంది. అందులో రవాణా శాఖకు సంబంధించిన కేంద్ర రాష్ట్ర మంత్రులు ఉంటారు. రోడ్డు, రోడ్డు రవాణా, దేశీయ జల రవాణాకు సంబంధించిన విధానాలను గురించి ఇండియా ప్రభుత్వానికి యీ సంఘం ఉన్నత స్థాయిలో సలహా యిస్తుంది. వివిధ రవాణా సాధనాల మధ్య సమన్వయాన్ని సాధించడం విషయమై గూడా యీ మండలి ఇండియా ప్రభుత్వానికి కోరినప్పుడు సలహా యిస్తుంది.

రోడ్లు, రోడ్డు రవాణా, దేశీయ జల రవాణా సంబంధించిన సమస్యలను చర్చించి, రవాణా అభివృద్ధి మండలికి సిఫార్సులు చేయడానికి రోడ్డు, దేశీయ జల రవాణా సలహా సంఘం ఏర్పాటు చేయబడింది.

రాష్ట్రాలలో రవాణా వ్యవస్థను పునర్వ్యవస్థీకరించే విషయమై సిఫారసులు చేయడానికి పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. ఆర్. మసాని అధ్యక్షులుగా ఇండియా ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ నివేదిక యింకో రెండు నెలల్లో అందవచ్చును.

అంతర్రాష్ట్ర మార్గాలలో రవాణాను అభివృద్ధిపరచి సమన్వయపరచే నిమిత్తం 1958 మార్చిలో ఇండియా ప్రభుత్వం అంతర్రాష్ట్ర రవాణా కమీషను నెలకొల్పింది. [illegible] ఆ కమీషనులో ఒక అధ్యక్షుడు, రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతినిధితో సహా ముగ్గురు సభ్యులు ఉన్నారు. ఈ కమీషను ఇప్పుడే పని ప్రారంభించింది. రోడ్డు రవాణా అభివృద్ధికి అనువైన [illegible] కోరింది.

ప్రయివేటు రంగంలోని రవాణా ఆపరేటర్లను తొందరపడి బెదరగొట్ట కూడదని, తృతీయ ప్రణాళిక అంతంలోగా సరుకు రవాణాను జాతీయం చేయకపోవచ్చని ఇండియా ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా యిచ్చింది.

అన్ని రకాల రవాణాలలోకి రోడ్డు రవాణా ముఖ్యమైనది. రైలు మార్గాలు వెయ్యడానికి చాలా ఖర్చు అవుతుంది గనుక రోడ్లను వేయడమే సులువైన తెరువు(?).

[illegible]

రైల్వేలు వాణిజ్య [illegible] రవాణాను అభివృద్ధి చేయడం అవసరం. రోడ్డు రవాణా అభివృద్ధి దేశంలోని రోడ్ల నిడివిని బట్టి ఉంటుంది. 1943 వ సంవత్సరంలో నాగపూర్ [illegible] ప్రణాళిక లక్ష్యం 1960—61 లో నెరవేరవచ్చు(?). అయినా ఆ రోడ్ల నిడివి కూడా మనకు చాలదు. కొత్త అవసరాలు తీరేందుకు వీలుగా మన రోడ్ల విధానాన్ని పునర్నిర్ణయించాలి. అన్ని రాష్ట్రాల ప్రభుత్వాల చీఫ్ ఇంజనీర్లు బొంబాయిలో యీమధ్య సమావేశమై 1961 నాటికి నిర్ణయించిన లక్ష్యం కంటె నూటికి 83 వంతులు అధికంగా రోడ్లు వెయ్యాలని ప్రతిపాదించారు. ఎక్స్ప్రెస్ మార్గాల ఏర్పాటు, గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధిని గురించి కూడా వారు తమ ప్రతిపాదనలో సూచనలు చేశారు. మన దేశం ప్రధానంగా వ్యవసాయక దేశం గనుక యీ సూచనలను తప్పక దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుంది.

రోడ్డు రవాణా అభివృద్ధికి మోటారు వాహనాలపై పన్నుల భారం, లైసెన్సింగు విధానాలు మోటారు వాహనాల రాకపోకలపై నిర్బంధాలు మొదలైనవి అడ్డంకులుగా ఉన్నాయి. [illegible] కృషి జరుగుతున్నా, ఆ కృషి [illegible] కాలేదు. ఈ [illegible] తగిన మార్గం [illegible].

ఇక దేశీయ జల రవాణా విషయం. దేశంలో జల రవాణా అభివృద్ధికి రెండో ప్రణాళికలో కేటాయించిన మొత్తం 3 కోట్ల నుంచి 1.42 కోట్లకు తగ్గించారు. [illegible] కార్యక్రమాలు, విధానాలు [illegible] దేశీయ జల రవాణా సంఘం [illegible] సిఫార్సులు చేసింది. అవి ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయి.

భోపాల్ ఎలక్ట్రిక్ ఫ్యాక్టరీ

మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి శంకుస్థాపన

భోపాల్, నవంబర్ 15— కేంద్ర పరిశ్రమల, వాణిజ్య మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ మాట్లాడుతూ దేశంలో ఆర్థిక స్వయం సమృద్ధి [illegible] కొరతలను ఎదుర్కొంటున్న సమస్యను శాశ్వతంగా [illegible] వుంటుందని అన్నారు. [illegible] సంపాదించుకొని, ఎగుమతులను పూర్తిగా పెంచుకోవడం ద్వారానే ఈ సమస్య పరిష్కారం కాగలదని చెప్పారు.

ఇక్కడికి పది మైళ్ళ దూరంలో భోపాల్—రాంచీ రోడ్డుల మీదవున్న స్థలంలో 61 కోట్ల రూపాయల ఖర్చుతో నెలకొల్పుతున్న భారీ—ఎలక్ట్రికల్ యంత్రాల ఫ్యాక్టరీకి మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి శంకుస్థాపన చేస్తూ విదేశీ కరెన్సీ భారం ఈనాడు దేశంమీద పెద్దదిగా పరిణమించిందని అన్నారు. ఎరువులకు [illegible] వాణిజ్య శాఖకు ఏటా 40 కోట్ల రూపాయలను కేటాయిస్తే, ఈ "భారం" తగ్గిపోగలదని తాను ఆర్థికమంత్రికి చెప్పియున్నట్లు వెల్లడించారు.

భోపాల్ ఫ్యాక్టరీకి తొలి ఘట్టంలో భవనాల నిర్మాణం వగైరాలకు 20 కోట్ల 20 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేశారు.

ఈ సభకు మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ హెచ్. వి. పటాస్కర్ అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి డాక్టర్ కె. ఎన్. కట్జూ, ఇతర మంత్రులు కూడా పాల్గొన్నారు.

కాంగ్రెసు సేవాదళ సభ

భోపాల్ లో ప్రారంభం

భోపాల్, నవంబర్ 15—కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతి కాదని వ్యవహరించడంలో వున్న ప్రమాదాలను గురించి ప్రజలను హెచ్చరిస్తూ, స్వల్పమైన తప్పిదం చేసినా దేశానికి మహా ప్రమాదం సంభవించగలదని అన్నారు.

దేశ [illegible] వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన 3,000 మంది వలంటీర్లతో జరిగే అఖిల భారత కాంగ్రెసు సేవాదళ మూడు రోజుల సభను శ్రీ శాస్త్రి నేడు ప్రారంభోత్సవం చేశారు. కాంగ్రెసు సేవాదళం వారి ఆధ్వర్యాన దేశంలో ప్రప్రథమంగా జరుగుతున్న సేవాదళ మహాసభ యిదే. దాదాపు 700 మంది వలంటీర్లు దూరప్రాంతాలనుంచి కొందరు సైకిళ్ళమీదను, ఇంకా కొందరు కాలి నడకను ఇక్కడకు వచ్చారు.

శ్రీ శాస్త్రి తన ప్రారంభోపన్యాసంలో పొరుగు దేశాలలోని పరిణామాలను గురించి ప్రస్తావిస్తూ, వానిని గుణ పాఠాలుగా తీసుకొని, భారతీయులు క్రమశిక్షణతో వ్యవహరించాలని అన్నారు. ఇండియాలో ప్రజలకు ప్రజాస్వామ్యం మీద పూర్తి నమ్మకం కలదని, ఈ పద్ధతి ప్రభుత్వాన్ని సర్వకాలాలలోను కాపాడుకోవాలని వారు కోరుతున్నారని కూడా ఆయన అన్నారు. అయితే దేశాన్ని ఎదుర్కొన్న సమస్యలను కొన్ని సందర్భాలలో పరిష్కరించడం సాధ్యపడనందున వారు ఆందోళన, చికాకు చెందడం సహజమని, కనక వివిధ సమస్యలను సత్వరంగా పరిష్కరించడానికి ప్రయత్నం జరగాలని, అలా చేయడంలో [illegible] కాకుండా కూడా జాగ్రత్త పడాలని వివరించారు.

ప్రధాన మంత్రిచే ఇండియా 1958 ప్రదర్శనం సందర్శనం

న్యూఢిల్లీ, నవంబర్ 13—ప్రధాన మంత్రి ఈవాళ ఇక్కడ "ఇండియా 1958" ప్రదర్శనాన్ని మరోసారి సందర్శించారు. ఆయన ఈ ప్రదర్శనాన్ని చూడడం ఇది అయిదోసారి.

ప్రధాన మంత్రి ఈ ప్రదర్శనంలో రెండు గంటలకు పైగా గడిపారు. ఆహార, వ్యవసాయ శాఖ ప్రదర్శనశాలనూ, రవాణా, కమ్యూనికేషన్ల కేంద్రం విభాగాలనూ, ఉత్తరప్రదేశ్ ఇంజనీరింగు పరిశ్రమల ప్రదర్శనశాలనూ ఆయన చూశారు.

యునైటెడ్ స్టేట్స్ వ్యాపార ప్రతినిధి వర్గం సభ్యులు కూడా ఈవాళ ఈ ప్రదర్శనాన్ని సందర్శించారు. వారి వెంట భారతదేశంలోని యునైటెడ్ స్టేట్స్ రాయబారి బంకర్ కూడా వున్నారు. మొదట వారు ఎగుమతి ప్రోత్సాహక సంస్థ ప్రదర్శనశాలనూ, ఆ తరువాత ఇతర విభాగాలనూ చూశారు.

హరిదాస్ ముంద్రాను లక్నో సెంట్రల్ జైలుకు పంపుతూ జడ్జి ఉత్తరువు

లక్నో, నవంబర్ 15—హరిదాసు ముంద్రాను లక్నో సెంట్రల్ జైలుకు పంపాలని లక్నో జిల్లా సెషన్సు జడ్జి ఉత్తర్వు జారీ చేశారు(?). నవంబర్ 13 న [illegible] కలకత్తానుంచి పోలీసు రక్షణతో ముంద్రా లక్నో తీసుకొని రాబడిన సంగతి పాఠకులకు విదితమే. అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు వారంట్—బెయిల్ బుల్ వారంటును జారీ చేసిన ఫలితంగా కలకత్తా నుంచి ముంద్రా ఇక్కడికి కొనిరాబడినాడు. ఆ రోజున అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు సెలవుపై వున్నందున, స్పెషల్ మేజిస్ట్రేటు ఎదుట ముంద్రాను హాజరు పరిచినా, ఆయనను 15 వ తేదీ మధ్యాహ్నం వరకు బలరాంపూర్ ఆసుపత్రిలో పోలీసు రక్షణ కింద వుంచవలసిందిగా స్పెషల్ మేజిస్ట్రేటు ఉత్తరువు చేసినాడని పాఠకులకు విదితమే.

నిన్న జిల్లా సెషన్సు జడ్జి కోర్టులో ముంద్రాను బెయిలు మీద విడుదల చేయవలసిందిగా కోరుతూ ముంద్రా తరపు న్యాయవాది పి ఆర్. దాసు బెయిలు అప్లికేషన్ దాఖలు చేశాడు. అందుమీదనే స్టేట్ కౌన్సిల్ పోలీసుల వద్దనుంచి సమాచారం పొందడానికి తనకు వ్యవధి కావాలని కోరగా, నేటి వరకు అప్లికేషన్ విచారణను జడ్జి వాయిదా వేశారు.

నేడు ఈ దరఖాస్తు విచారణకు రాగా సెషన్సు జడ్జి తాత్కాలికంగా ఉత్తరువును జారీ చేస్తూ, 21 వ తేదీ దాకా అప్లికేషన్ పై విచారణను వాయిదా వేస్తూ అంతవరకు ముద్దాయిని లక్నో సెంట్రల్ జైలుకు పంపించవలెనని పేర్కొన్నాడు.

నేడు సెషన్సు జడ్జి కోర్టులో బెయిల్ పిటీషన్ విచారణకు వచ్చిన సందర్భంలో ముంద్రా తరపు న్యాయవాది పి. ఆర్. దాసు వాదిస్తూ, ముంద్రాకు సుస్తీగా వున్నందునే ఆయన అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు కోర్టుకు హాజరు కాలేక పోయినాడని, ఆయనను పోలీసులు లాకప్ లో వుంచితే ఆ కేసు వాదించుకోడానికి ఆయనకు అవకాశం వుండదని న్యాయవాది అన్నాడు.

స్టేట్ కౌన్సిల్ మిశ్రా వాదిస్తూ, బొంబాయిలోని ప్రెసిడెన్సీ సర్జన్ ముంద్రాకు సుస్తీగా వున్నదని ఇచ్చిన సర్టిఫికేట్ కలకత్తాలోని ప్రత్యేకంగా ఒక వ్యక్తి ద్వారా పంపించబడిందని అన్నాడు.

తిరిగి ముంద్రా తరఫున న్యాయవాది పి.ఆర్. దాసు వాదిస్తూ, ముంద్రాకు సుస్తీగా వున్నట్లు ఆ సర్టిఫికేట్ విశదపరుస్తున్నదని, అందుచేతనే ఆయన అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు కోర్టుకు హాజరు కాలేక పోయినాడని, నవంబర్ 6 వ తేదీన ఆ కోర్టులో ముంద్రా తరఫున ఒక పిటీషన్ దాఖలు చేయబడిందని, దానిలో ముంద్రా కోర్టుకు హాజరు కావడానికి ఇచ్చిన వ్యవధి చాలా స్వల్పమని పేర్కొనబడిందని, అయినా కలకత్తాలోని ముంద్రా ఇల్లు సోదా చేయబడిందని, ఆ రోజున ముంద్రా రెండవ ఇంటిలో వున్నాడని శ్రీ దాసు అన్నాడు.

అంతట జిల్లా సెషన్సు జడ్జి బ్రూక్ అందుకొని ఇలా అన్నారు:

"ముంద్రా సుస్తీగా వున్నాడు. అయినా ఇంకొక ఇంటికి వెళ్ళాడు. కాని ఆయన ఎక్కడికి వెళ్ళిందీ ఆయన కుటుంబీకులకు కూడా తెలియదు. ఇదే గదా అసలు సంగతి. దీనిని బట్టి కుటుంబీకుల అండతో ముంద్రా పోలీసులకు దొరకకుండా తప్పించుకున్నాడని మీరు ఒప్పుకుంటున్నా రన్నమాట."

దాసు: "ముంద్రా ఎక్కడ వున్నదీ ఆయనకు కుటుంబీకులకు తెలిసి వుండవచ్చు. వారు కావాలనే పోలీసులకు చెప్పివుండక పోవచ్చు."

ఇంతలో శ్రీ మిశ్రా జోక్యం కలిగించుకొని ముంద్రా ఇంతకాలంగా వారంట్లు పుచ్చుకోకుండా తప్పించుకొని తిరుగుతున్నా డన్నారు.

సర్టిఫికేట్ కథ

ముంద్రా ఇంతవరకు వారంట్ను పుచ్చుకోకుండా తప్పించుకొని తిరుగుతూ వున్నాడని, ఇక గత్యంతరం లేని పరిస్థితి ఏర్పడినప్పుడే ఆయన లొంగిపోయినాడని వివరిస్తూ శ్రీ మిశ్రా ఇలా అన్నారు:

"ప్రెసిడెన్సీ సర్జన్ ఇచ్చిన మెడికల్ సర్టిఫికేట్ను గురించి పదే పదే ప్రస్తావించడం జరుగుతున్నది. ఆ సర్టిఫికేట్ ఎలా సంపాదించబడిందన్నదీ తెలుసుకుంటే అదీ ఒక విచిత్రమైన కథగా కనుపించగలదు."

శ్రీ మిశ్రా ఇంకా ఇలా అన్నారు.

"కలకత్తాలో డాక్టర్ సాహా ప్రెసిడెన్సీ సర్జన్. ముంద్రాకు వైద్యం చేస్తున్న డాక్టర్ సత్యపతి తనకు సలహా నివ్వడానికై ప్రెసిడెన్సీ సర్జన్ డాక్టర్ సాహాను పిలిపించాడు. ఆయన రాగానే మరుగుదొడ్డి నుంచి బయటికి వస్తున్న ఒక వ్యక్తిని చూపించి ఆయనకి వాంతులు అవుతున్నాయని చెప్పారు. తర్వాత [illegible] డాక్టర్ సాహా పరీక్ష చేశారు. కాని తర్వాత తాను పరీక్ష చేసిన వ్యక్తి పేరు హెచ్.సి. ముంద్రా అని పోలీసులకు డాక్టర్ సాహా వ్రాసిన లేఖలో పేర్కొన్నారు. కాని ముద్దాయి పేరు హరిదాస్ ముంద్రా (హెచ్. డి. ముంద్రా) ఆ వ్యక్తిని పరీక్ష చేసి, డాక్టర్ సాహా బయలుదేరుతూ వుండగా, డాక్టర్ సత్యపతి, అతనివెంట వున్న మరొక వ్యక్తి కావాలా సర్టిఫికేట్ ఇవ్వవలసిందిగా డాక్టర్ సాహాను కోరారు. అంతట సర్టిఫికేట్ ఎందుకు కావాలని అడుగుతూ తాను పరీక్ష చేసిన వ్యక్తి ప్రభుత్వోద్యోగియా అని అడిగారు. [illegible] సర్టిఫికేట్ కావలసి వున్నదని చెప్పారు. [illegible] డాక్టర్ సాహా ఇచ్చారు. ఈ సంభాషణ అంతా [illegible] ఒక లేఖ కూడా వ్రాశారు."

ఈ సంఘటన ఎంతవరకు నిజమైనదని కోర్టు వారు [illegible] అన్నారు.

[illegible] ముంద్రా ప్రయత్నించినాడని, [illegible] జైలుకు పంపించాలని మిశ్రా అన్నారు.

ముంద్రా సుస్తీగా వున్నందున ఆయనను [illegible] మరి కొంతసేపు ప్రతివాదనలు జరిగిన తర్వాత నవంబర్ 21 వ తేదీ దాకా వాయిదా వేస్తూ అప్పటిదాకా ముంద్రాను లక్నో సెంట్రల్ జైలుకు పంపించాలని సెషన్స్ జడ్జి తాత్కాలికంగా ఉత్తరువు జారీ చేశాడు.

నేడు అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు కోర్టులో ముంద్రా హాజరు కాగా, ముంద్రాను పరీక్ష చేసి, ఆయనను విచారించడానికి అనువైన స్థితిలో వున్నాడో లేదో తెలుపవలసిందిగా లక్నో సివిల్ సర్జన్ ను అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ కోరాడు. ఈ మెడికల్ రిపోర్టు సోమవారం ఉదయం 11 గంటలకు అందాలని, విచారణకు హాజరు కాలేని స్థితిలో ఇప్పుడు ముంద్రా వుంటే, ఆయనకు కోర్టుకు హాజరు కాగల స్థితి ఎప్పుడు రాగలదో సర్జన్ సూచించాలని కూడా అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ ఇంతలో ఉవాహరించాడు(?).

ఆత్మకూరు బై-ఎలెక్షన్

న్యూఢిల్లీ, నవంబర్ 15— ఆత్మకూరు నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి బై—ఎలెక్షన్ జరపడానికి ఉత్తరువు చేయబడింది.

శ్రీ బి. గోపాలరెడ్డిగారు అసెంబ్లీ స్థానానికి రాజీనామా చేసిన ఫలితంగా ఈ బై—ఎలెక్షన్ జరపబడుతున్నది.

ఈ బై—ఎలెక్షన్ విషయమై నేడిక్కడ జారీ చేయబడిన అధికార ప్రకటనలో ఇలా పేర్కొనబడింది.

ఈ బై—ఎలెక్షన్లో డిసెంబర్ 28 వ తేదీన పోలింగ్ జరుగుతుంది. నామినేషన్లను దాఖలు చేయడానికి చివరి తేదీ నవంబర్ 25. నామినేషన్ల పరిశీలన నవంబర్ 26. డిసెంబర్ 1వ తేదీలోగా నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చు.

నెల్లూరు రైల్వే స్టేషన్లో నష్టం

విద్యార్థుల [illegible]లవల్ల

(మన విలేకరి)

న్యూఢిల్లీ, నవంబర్ 15— ఇటీవల నెల్లూరు స్టేషన్లో [illegible] తేదీన విద్యార్థులు చేసిన అల్లరి ఫలితంగా రైల్వేవారికి తీవ్రమైన నష్టం సంభవించింది. నష్టం వివరాలను ఇంకా అంచనా వేస్తున్నారని తెలుస్తున్నది.

అయితే ఆ ఒక్క రోజున ప్రయాణీకుల రాకపోకలకు 25 గంటల నిరోధం కలిగించిందని, రైళ్ళ — రాకపోకలలో పెక్కు అవరోధాలు కలిగినవని తెలియవచ్చింది.

నెల్లూరు స్టేషన్లోని పెక్కు వస్తువులను విద్యార్థులు ధ్వంసం చేసినారని, సిగ్నల్స్ను, టెలిఫోన్ తీగలను కత్తిరించారని, గూడ్సు షెడ్డులోని పెక్కు సరుకులకు నిప్పు పెట్టారని ఆరోపించబడుతున్నది. రైలు పట్టాలమీద కూర్చుని, రైళ్లను నడవకుండా చేశారట కూడా.

స్థానిక ప్రయివేటు [illegible] వెంకటగిరి రాజా కాలేజీలో జీతాలను పెంచిన దానికి నిరసనగా విద్యార్థులు రెండు వారాలు జరిపిన సమ్మె కారణంగా చిక్కులు ప్రారంభమైనాయి. సమ్మె వల్ల ఫలితం కనిపించక పోవడంతో, కాలేజీ అధికారుల మీద కలిగిన పగను తీర్చుకోవడానికిగాను విద్యార్థులు రైల్వే ఆస్తుల మీద పడినట్టుగా చెప్పబడుతున్నది.

తృతీయ పంచవర్ష ప్రణాళిక

1960 నాటికే తొలి సంవత్సర కార్యక్రమం

న్యూఢిల్లీ, నవంబర్ 14— తృతీయ పంచవర్ష ప్రణాళికలోని తొలి సంవత్సరానికి కార్యక్రమం 1960 సంవత్సరాంతానికి తయారు కాగల దని ప్లానింగ్ కమిషన్కు తాత్కాలికంగా నియమించబడిన కార్యక్రమం వల్ల తెలుస్తున్నది.

1961 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి తృతీయ పంచవర్ష ప్రణాళిక అమలులోనికి వస్తుంది.

ఈ ప్రణాళిక కార్యక్రమం నాలుగు ఘట్టాలలో తయారుచేయబడుతున్నది. ఇందులో తొలి ఘట్టం అప్పుడే ఆరంభించబడింది.

తృతీయ ప్రణాళికకు సంబంధించినంతవరకు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి, వ్యవసాయ సమస్యలను గత మూడు నాలుగు మాసాలుగా ప్లానింగ్ కమిషన్ పరిశీలిస్తున్నది.

అభివృద్ధి కార్యక్రమాల పరిశీలనకై ప్లానింగ్ కమిషన్ను పోలిన పరిశీలక సంఘాలను నెలకొల్పవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా ఇవ్వబడింది.

ఆర్థిక మంత్రిత్వ శాఖలో వ్యయ విభాగం కార్యదర్శి అయిన శ్రీ ఏ. ఎస్. వాయ(?), శ్రీ ఏ. వి. వెంకటేశ్వరన్ స్థానే కేంద్ర [illegible] మండలికి ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రతినిధిగా నామినేటు చేయబడ్డారు.

జిల్లాబోర్డుల స్పెషల్ ఆఫీసర్లు

మరొక సంవత్సరం పొడిగింపువానికి కొత్త బిల్లు

హైదరాబాద్, నవంబర్ 15— ఆంధ్రలోని జిల్లా బోర్డుల స్పెషల్ ఆఫీసర్ల [illegible] 1959 నవంబర్ 10 వరకు పొడిగించడానికి [illegible] ప్రవేశపెట్టబడుతుంది(?).

ఆంధ్ర ప్రాంతంలోని 11 జిల్లా బోర్డులు 1952 నుంచి స్పెషల్ ఆఫీసర్ల పాలనలో వున్నాయి(?).

స్థానిక [illegible] నిర్ణయించింది. [illegible] సమావేశం ప్రతిపాదించనున్నది కూడా.

అందుచేత జిల్లా బోర్డుల అధికారాలు జిల్లా పరిషత్తులు స్వీకరించిన తరువాతనే స్పెషల్ ఆఫీసర్ల పదవీకాలం పూర్తి కాని విధంగా ఇప్పుడే బిల్లులో తగిన ఏర్పాట్లు జరిగాయి కూడా.

దేశీయాంగ మంత్రిత్వ శాఖలో కార్యనిర్వహణ

ద్వంద్వ అజ్మాయిషీ తొలగింపు

న్యూఢిల్లీ, నవంబర్ 14—కేంద్ర దేశీయాంగ మంత్రిత్వ శాఖలో ఒక ఉద్యోగి చేసిన పనిని మరో ఉద్యోగి తిరిగి చేయకుండా నివారించడానికి పని విధానంలో కొత్త ఏర్పాటు చేశారు.

ఈ పునర్నిర్మాణం ఫలితంగా ఆ శాఖలోని సెక్షన్లు ఒక అండర్ సెక్రటరీ ఆఫీసు క్రిందో లేక ఒక డిప్యూటీ సెక్రటరీ ఆఫీసు క్రిందో వుంటాయి గాని ఇద్దరి కిందా వుండవు. ఏ ఒక సెక్షను నుంచి ఏ ఒక ఫైలు కూడా అండర్ సెక్రటరీ, డిప్యూటీ సెక్రటరీ ఇద్దరికి వెళ్లడం సంభవించదు.

సాధారణ [illegible] వ్యవహారాల విషయంలో సెక్షన్లు వేరుగా డిప్యూటీ కార్యదర్శి ఆఫీసు క్రింద వున్న సందర్భంలో, [illegible] అజ్మాయిషీ చేయడానికి, [illegible] ఒక అండర్ సెక్రటరీని ప్రత్యేకంగా కేటాయిస్తారు. ఆ విధంగా కేటాయించబడిన [illegible] అజ్మాయిషీ అందుకు సంబంధించిన డిప్యూటీ కార్యదర్శి నిర్వహిస్తారు.

ఈ మంత్రిత్వ శాఖలోని అన్ని బ్రాంచీలలో పాలక సంబంధమైన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సునిశ్చితమైన కృషిని జరపడానికి వ్యవస్థీకరణ, విధానాల యూనిట్లు ఒకటి వుండనే వున్నది. ఈ యూనిట్లు ప్రతి సెక్షను లోని పని భారాన్ని మదింపు చేయడమే గాక, పని పేరుకుపోయిన పక్షంలో అందుకు తగిన చర్యలను తీసుకుంటుంది.

ఈ మంత్రిత్వ శాఖ ప్రస్తుత కలాపాలను, భవిష్యత్తు కలాపాలను, ఖర్చును పరిశీలించడానికి ఒక పొదుపు సంస్థ వున్నది. ఈ పొదుపు సంస్థ అవసరమని అంగీకరిస్తే తప్ప ఏ కొత్త ఉద్యోగాన్ని కల్పించరు. ప్రస్తుతం వున్న ఖాళీలు భర్తీ చేయరు.

ఇండియా నుంచి చక్కెర ఎగుమతి

లక్షన్నర టన్నుల కేటాయింపు

న్యూఢిల్లీ, నవంబర్ 13— సెప్టెంబర్ 22, అక్టోబర్ 24 తేదీల మధ్య జెనీవాలో జరిగిన అంతర్జాతీయ చక్కెర సరఫరా మహాసభ రూపొందించిన పథకంప్రకారం ఇండియా ఏటాటికి లక్షన్నర టన్నుల చక్కెర ఎగుమతి చెయ్యడానికి అవకాశం వున్నట్లు తెలుస్తున్నది.

జెనీవా మహాసభలో పాల్గొన్న ఇండియా ప్రతినిధివర్గం కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందజేయనున్నది. దానిని పరిశీలించిన మీదట జెనీవా మహాసభ రూపొందించిన ఒప్పందంలో చేరడమా లేదా అన్న విషయంపై ఒక నిర్ణయం చేస్తుంది.

1953 లో రూపొందించబడిన అంతర్జాతీయ చక్కెర ఒడంబడిక ఎలా పని చేసినదో పరిశీలించి, చక్కెర పరిశ్రమ అవసరాల దృష్ట్యా మరి ఐదు సంవత్సరాల పాటు ఒడంబడికను అమలులో వుంచడమా లేదా అన్న విషయంపై [illegible] నిమిత్తం జెనీవా మహాసభ జరిగింది.

1953లో జరిగిన ఒడంబడికపై ఇండియా సంతకం చెయ్యలేదు. ఈ ఒడంబడిక కాలం 1958 డిసెంబర్ 31వ తేదీతో ముగుస్తుంది.

1958 లో అక్టోబర్ మాసాంతానికి 50 వేల టన్నుల చక్కెరను ఎగుమతిచెయ్యడానికి ఇండియా ప్రభుత్వం తాత్కాలికంగా నిర్ణయించి వున్నది.

దిగుమతి కోటాల నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 13— 1958 అక్టోబర్ నుంచి 1959 మార్చి వరకు దిగుమతి కోటాలను నిర్ణయించే [illegible] దరఖాస్తులకు గడువు నవంబర్ 15 వ తేదీ నుంచి డిసెంబర్ 10 వ తేదీ వరకు పొడిగించబడింది.

[illegible] 30 [illegible] ప్రకటించింది.

1958 నవంబర్ 17, సోమవారం

విలంబనామ సంవత్సర

కార్తీక శుద్ధ సప్తమి

సప్తమి రా॥ 10-4 ని॥ వరకు

శ్రవణం సా॥ 5-54 నిమిషాలవరకు

వర్జ్యం: రా॥ 10-8 నుంచి 11-50 వరకు

ఆంధ్ర బ్యాంకి మాంబళం బ్రాంచి అక్కౌంటెంట్

కనిపించుటంలేదని పోలీసులకు ఫిర్యాదు

మద్రాసు, నవంబర్ 15—మద్రాసు సిటీ [illegible] తీవ్రంగా గాలిస్తున్నారు.

ఈ [illegible] ఆంధ్ర బ్యాంకి త్యాగరాయనగర్ బ్రాంచిలో అకౌంటెంటు సూర్యనారాయణ. ఈయన వయస్సు 35 సంవత్సరాలు. ఈయన 13 వేల రూపాయలతో మధ్యాహ్నం లింగిచెట్టి వీధిలోని ఆంధ్ర బ్యాంకి హెడ్ ఆఫీసు [illegible] తర్వాత కనుపించలేదు.

పోలీసులు చెప్పిన సంగతులు ఇవి :— నిన్న ఉదయం ఆంధ్ర బ్యాంకి త్యాగరాయనగర్ బ్రాంచిలో ఖాతా వున్న ఒక ఫర్మ్ [illegible] ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకిలో తన ఖాతాకు [illegible] 13 వేల రూపాయలు [illegible] ఆ బ్రాంచి మేనేజరు [illegible] ఇన్ఛార్జిగా వున్న సూర్యనారాయణ చేతికి ఇచ్చారు. [illegible] ఒక ఇంజనీరింగ్ కంపెనీకి ఇచ్చిన 16,500 రూపాయల చెక్కును కూడా సూర్యనారాయణకు అందజేసింది(?).

సూర్యనారాయణ నిన్న మధ్యాహ్నం 12 గంటలకు మౌంట్రోడ్డులోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకి బ్రాంచికి ఫర్మ్ కంపెనీ వారి వ్యానులో వెళ్లాడు. ఆయన వెంట ఆయన ఆఫీసు తాలూకు ఒక బంట్రోతు కూడా వున్నాడు. 13 వేల రూపాయల చెక్కును మార్చిన తర్వాత సూర్యనారాయణ ఆ వ్యానులో లింగిచెట్టి వీధిలోని ఆంధ్ర బ్యాంకి హెడ్ ఆఫీసుకు [illegible] త్యాగరాయనగర్ బ్రాంచి రావాదేవీల కోసం 40 వేల రూపాయలు [illegible]. తన బ్రాంచి ఆఫీసు బంట్రోతు ఈ డబ్బు [illegible] సూర్యనారాయణ వెలుపలికి వచ్చాడు.

ఆఫీసు ముందు ఆయన వాక్స్హాల్ కారు ఎక్కుతున్నట్టు [illegible] చెప్పారు. ఆ కారు నంబరు, కారు ఎవరిదైనదీ తెలీలేదు. బ్యాంకి అధికారులు "మనిషి కనిపించడం లేదు" అని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సమష్టిగా లఘు పరిశ్రమల ఏర్పాటు

అమెరికన్ పెట్టుబడిదారులు సత్వర లాభాల నాశించడం లేదట

("ఆంధ్రప్రభ" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబర్ 14—భారతీయ పారిశ్రామికుల సహకారంతో అమెరికన్ ప్రయివేటు పారిశ్రామికులు సమష్టిగా లఘు పరిశ్రమలను స్థాపించే సందర్భంలో, భారతీయ పారిశ్రామికులు నూటికి 51 వంతులు పెట్టుబడి పెట్టాలని పట్టుదల వహించబోరని అమెరికన్ వాణిజ్య రాయబారవర్గ నాయకుడు శ్రీ నాథానియల్ నోల్స్ నేడు ఇక్కడ అన్నాడు.

రెండు చోట్ల పన్ను చెల్లించవలసిన అవసరం లేకుండా వుండే ఏర్పాటుపై అమెరికాకు భారతీయ ప్రతినిధి వర్గం వచ్చి వెళ్లడంలో ఒడంబడిక కుదరగలదనే తాను ఆశిస్తున్నానని ఆయన అన్నాడు.

అమెరికన్ పెట్టుబడిదారులు తమ ద్రవ్యం పెట్టుబడి పెట్టే దేశాలలో పటిష్టమైన ఆర్థిక వ్యవస్థకు వీలుగా పునాదులు వేయడం కోసం దీర్ఘకాలిక కార్యక్రమాన్నే ఆశిస్తున్నారు కాని, సత్వర లాభాలు కోరడం లేదనీ, తమ లాభాలను కొందరు ఇప్పుడే వేరొక్క విధంగా పెట్టుబడి పెట్టాలని కొందరు లాభాలను తమ దేశానికి గొనిపోగోరుతున్నారని శ్రీ నోల్స్ అన్నాడు.

ఖనిజాల వినియోగం

పబ్లిక్ రంగంలో కార్పొరేషన్ ఏర్పాటు

(మన విలేకరి)

న్యూఢిల్లీ, నవంబర్—15 కేంద్రంలో గనులు, నూనెలు శాఖామంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడిచ్చట మాట్లాడుతూ పబ్లిక్ రంగంలో బొగ్గు, నూనెలు, [illegible] వాయువులు మినహా మిగిలిన ఖనిజాలను పబ్లిక్ రంగంలో ఉత్పత్తి చేసి, వినియోగపరచడానికి గాను విడిగా "ది నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ప్రయివేట్) లిమిటెడ్"ను నెలకొల్పినట్లు ప్రకటించారు. బొగ్గు వగైరాలకు విడిగా కార్పొరేషన్ ఇదివరకే వున్నాయి.

15 కోట్ల రూపాయలు అనుమతి పొందిన మూలధనంతో నెలకొల్పబడుతున్న కొత్త కార్పొరేషన్ ఇనుప ఖనిజం, రాగి, వజ్రాలు, గంధకం, [illegible] ఖనిజాల అభివృద్ధికి [illegible] దేశం మొత్తం మీద పబ్లిక్, ప్రయివేటు రంగాలలో జరుగు [illegible] కృషిని కూడా ఇది సమన్వయపరుస్తుంది.

[illegible] 100 మంది [illegible] కార్యక్రమాన్ని డిసెంబర్ 15 నుంచి ప్రారంభించవలెనని కూడా మంత్రి [illegible]. [illegible]

కొత్తగా నెలకొల్పబడిన కార్పొరేషన్ వారు [illegible] 20 లక్షల [illegible] శ్రీ మాలవీయ అన్నారు.

ఇండియా ప్రభుత్వం ఫిల్మ్ ప్రొడక్షన్ బ్యూరో సంస్థాపించబడనున్నదని న్యూఢిల్లీ వార్త.

శ్రీకాకుళం జిల్లాలో వరదల నివారణ

పథకాల విషయమై 26 వ తేదీన హైదరాబాద్లో రాష్ట్ర సంఘం పరిశీలన

హైదరాబాద్, నవంబర్ 16—

ఆంధ్రప్రదేశ్ వరదల నివారణ సంఘం నవంబర్ 26 వ తేదీన ఇక్కడ సమావేశమై శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో వరదల నివారణకు సంబంధించిన కొన్ని పథకాల గురించి పరిశీలించ గలదని తెలియవచ్చింది.

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో ఇటీవలి వరదల మూలంగా కలిగిన నష్టాల గురించి పరిశీలించి, భవిష్యత్తులో అట్టి వరదలు సంభవించకుండా నివారించడానికి తీసుకోదగు చర్యల విషయమై ఆ సంఘం చర్చలు జరపగలదని భావింపబడుతున్నది.

శ్రీకాకుళం జిల్లాలో వరదలను నివారించడానికి తక్షణ చర్యలను తీసుకోవలసిందిగా కోరుతూ శ్రీ యు. రంగబాబు (ఎం. ఎల్. ఏ—ఇచ్ఛాపురం) గారు సమర్పించిన వినతి పత్రానికి ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు సమాధానమిస్తూ ఈ పై విషయాన్ని తెలియజేశారు.

శ్రీ రంగబాబుగారు తన మెమొరాండంలో ఇలా పేర్కొన్నారు :—

"నాగావళి, బాహుదా, వంశధార వరదల నివారణకు ప్రభుత్వం కొన్ని శాశ్వతమైన పద్ధతులను తీసుకోవడం అత్యవసరం. ఇటీవల వచ్చిన వరదలలో ఇచ్ఛాపురం, తులసీగాం, [illegible] గ్రామాలకు అమితమైన నష్టాలు సంభవించినవి. పంటచేలు విస్తారంగా ఇసుకమేటలు వేసినవి. ప్రభుత్వం సహాయం చేసినప్పటికీ ఇసుకమేటలను తొలగించడం కష్టసాధ్యం.

"బాహుదా నదికి కుడి కట్టను నిర్మించాలి. ఆ నది ఎడమ కట్టను మూడు అడుగుల ఎత్తు పెంచి బలపరచాలి. ఇటీవల వచ్చిన వరదలలో ఆ నది ఎడమ కట్టకు గండి పడినందున ప్రజలు భయాందోళనలు చెందారు.

"ఇచ్ఛాపురంకు ఉత్తరంగా పోయినట్టి ఛానల్ హెడ్ వరకు దాదాపు 12 మైళ్ళ పొడవున నాగావళి నదికి ఎడమ కట్టను నిర్మించాలి. [illegible] గ్రామాలు [illegible] రెవిన్యూ డిపార్టుమెంట్ [illegible] నిర్మించాలి. అవి గాక [illegible] భూములు మునిగిపోకుండా నివారించడానికి తోడ్పడగలదు. రోడ్డు, భూములు కోసుకొని పోకుండా నివారించగలదు కూడా."

ఈ పరిస్థితులను ప్రభుత్వం పూర్తిగా గుర్తించిందని, ఆ జిల్లాలోని వరదల నివారణ పథకాలను గురించి దర్యాప్తు జరపడానికి ఉత్తరువులు జారీ చేయబడినవని, రాష్ట్రీయ వరదల నివారణ బోర్డు నవంబరు 26 వ తేదీన ఇక్కడ సమావేశమై ఆ నివేదికలను పరిశీలించి తగు నిర్ణయాలు చేయగలదని మంత్రి శ్రీ నరసింగరావుగారు హామీ ఇచ్చారు.

అల్జీరియన్ స్వతంత్ర ప్రభుత్వ ప్రధాని అబ్బాస్

ఆకస్మికంగా జెనీవాకు పయనం

కయిరో, నవంబర్ 15—"స్వతంత్ర అల్జీరియన్ ప్రభుత్వం" ప్రధాని శ్రీ ఫెర్హత్ అబ్బాస్ నేటి వుదయం ఆకస్మికంగా ఇక్కడనుంచి విమానంలో జెనీవాకు బయలుదేరి వెళ్లారు. కాని ఈ విషయం అధికారికంగా ప్రకటించబడలేదు.

ఆయన జెనీవాకు బయలుదేరివెళ్లినట్లు [illegible] అల్జీరియన్ ప్రభుత్వపు సెక్రటేరియట్ ధ్రువపరచలేదు. అయితే, ప్రధాని అబ్బాస్ భార్య ఆయన జెనీవాకు వెళ్లినట్లు తెలియజేసింది.

అల్జీరియాలో యుద్ధవిరమణపై రాయబారాలకు ఫ్రెంచి అధికారులతో ప్రాథమిక సంప్రదింపులు జరపడానికి శ్రీ అబ్బాస్ వెళ్లినట్లు విశ్వసనీయ వర్గాలవారు సూచన చేశారు.

అల్జీరియాలో యుద్ధానికి స్వస్తి చెప్పే నిమిత్తం, [illegible] చర్చించడానికి తాను సిద్ధమేనని శ్రీ అబ్బాస్ ఇటీవల ప్రకటించిన సంగతి పాఠకులకు తెలిసినదే.

వచ్చేనెలలో ఆసియా రాజ్యాలకు చెందిన వ్యవసాయ నిపుణుల సమావేశం కొలంబోలో [illegible] వారంనాడు ప్రారంభమైంది.

బెర్లిన్ ప్రతిపత్తిపై మిగతా రాజ్యాలకు నిర్దిష్ట ప్రతిపాదనలు

—క్రుశ్చేవ్ ప్రకటన

మాస్కో, నవంబర్ 14— బెర్లిన్ ప్రతిపత్తిని గురించి గత యుద్ధంలో అక్షరాజ్యాలతో పోరిన రాజ్యాలకు "నిర్దిష్ట ప్రతిపాదనలను" చెయ్యాలనే రష్యా అభిప్రాయపడ్డదని సోవియట్ ప్రధాని శ్రీ నికిటా క్రుశ్చేవ్ నేడు సోవియట్ సైనిక కళాశాలల నుంచి పట్టభద్రులైన యువకులనుద్దేశించి పేర్కొన్నాడు.

ఈ సందర్భంలో తన ప్రభుత్వం ఒక మనిషి విధాను సిద్ధం చేస్తున్నదని శ్రీ క్రుశ్చేవ్ అన్నట్లు సోవియట్ వార్తా సంస్థ 'టాస్' ప్రకటించింది.

బెర్లిన్‌పై నాలుగు రాజ్యాల కంట్రోల్‌లో గల పరిస్థితి అధికారాన్ని లోపున్న ఐక్యనికి అవసరం గింత పెట్టడం సమంజసం కాదని రష్యాకు తోచినట్లు తాను అనుకుంటున్నానని శ్రీ క్రుశ్చేవ్ నాలుగు రోజుల క్రిందం అన్నాడు.

నేటి ప్రసంగంలో శ్రీ క్రుశ్చేవ్ 'పశ్చిమ బెర్లిన్‌ను తమ క్రింద అట్టే పెట్టుకోవడానికి సాయుధబలాన్ని ఉపయోగించవానికైనా పాశ్చాత్య రాజ్యాలు సిద్ధంగా వున్న' ఎందుకు అమెరికన్ విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లస్ చేసిన ప్రకటనను వుదహరించాడు.

"బెర్లిన్ అంశాన్ని గురించి ప్రస్తావించినప్పుడు పాశ్చాత్య రాజ్యాలకు ప్రతికూలంగా నేను పోరుతామని అంటారు. ఈ మాటలు ఎప్పుడూ అంటారు. సోవియట్ యూనియన్‌ను గాని, సోషలిస్టు రాజ్యాలను గాని ముట్టడించే దురాక్రమణదారులకు ఘోరపరాజయం సంభవించక తప్పదనే మేము అన్నాము." అని శ్రీ క్రుశ్చేవ్ పేర్కొన్నాడు.

రష్యా కొత్త ప్రధానమంత్రి ప్రణాళికపై నిన్న లావు అందకోసిన నివేదిక ప్రతిని తెచ్చి, 'భారీ పరిశ్రమలకు ప్రాధాన్యం యివ్వడం ద్వారా సోవియట్ ఆర్థిక వ్యవస్థకు చెందిన అన్ని శాఖలలోను పురోభివృద్ధిని సాధించడమే దాని లక్ష్యం'అని సోవియట్ ప్రధాని పేర్కొన్నాడు.

పాశ్చాత్య రాజ్యాల సేనానులు, ముఖ్యంగా యూరప్‌లోని ఉత్తర అట్లాంటిక్ బలాల ఉపసేనాని జనరల్ సర్ రిచర్డ్ నెల్సన్ గేల్ చేసిన ప్రకటనలపై వ్యాఖ్యానిస్తూ శ్రీ క్రుశ్చేవ్ ఇలా అన్నాడు.

"ఈనాడు తయారైవున్న ఆధునిక మారణాస్త్రాల ఫలితంగా నగరాలు, పట్టణాలు, దేశాలు కూడా ఒక్క దెబ్బకు తుడిచిపెట్టుకు పోగలవు. ప్రజలలో భయాందోళనలను రేపే ప్రసంగాలను చెయ్యరాదని మేము అనేకసార్లు చెప్పి వున్నాము. బెదిరింపులకు, బలప్రయోగానికి పూనుకొనకుండ రాయబారాల ద్వారానే వివాదాలను పరిష్కరించుకోవడం సముచితం కాగలదు.

"శ్రీ డల్లెస్ మమ్ము బెదిరింపులతో భయపెట్టచూస్తున్నాడు. ఆ బెదిరింపులకు మేము జడియబోము. ఇద్దరు తగవు పడుతున్నప్పుడు వెంటనే ఒకరు రెచ్చిపోయి, పిస్టలునో, కత్తినో పైకి తీసే ధోరణిలో శ్రీ డల్లెస్ వంటి రాజనీతిజ్ఞులు మాట్లాడరాదు. ఎవరిపైనైతే దాడి జరపాలనుకొంటారో వారివద్ద అదే ఆయుధం, అంతకంటె భయంకరమైన ఆయుధం కలదనే సంగతిని వారు గుర్తించాలి.

"ఇంపీరియలిస్టులు కోరిన విధంగా బెదిరింపులు సాగించే రోజులు పోయాయి. ప్రపంచ శాంతి రక్షణకు సోవియట్ యూనియన్, సోషలిస్టు రాజ్యాలు యావచ్ఛక్తితోను కృషి చేస్తున్నాయి."

ఉత్తరప్రదేశ్‌కు చెందిన పర్వత జయుల్లలో చైనాకు చెందిన పశువులు మేతకు రావడం గురించి ఇండియా ప్రభుత్వం చైనా ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నదని నాఫెన్ వార్త.

తిండిగింజలలో టోకు వ్యాపారం

కేంద్రానికి ఆరు రాష్ట్రాల వర్తమానం

(మనవిలేకరి)

న్యూఢిల్లీ, నవంబర్ 15— ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం కొనసాగించాలనే విషయంలో ఆరు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ నుంచి కొంత వివరణను కోరినట్లు తెలుస్తున్నది.

ఇందులో ఉత్తరప్రదేశ్, ఏం జా బు బొంబాయి, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు వున్నాయి.

ఆహార ధాన్యాలలో టోకు వ్యాపారాన్ని ప్రభుత్వాలు నిర్వహించాలని మాత్రం జాతీయాభివృద్ధి మండలివారు నిర్ణయించినప్పటికి ఈ పథకం వివరాలు కేంద్ర ఆహార శాఖ, ప్లానింగ్ కమిషన్ మధ్య ఇంకా చర్చలో వున్నాయి.

రాష్ట్రప్రభుత్వాలు పెద్దఎత్తున ఆహారధాన్యాల క్రయ—విక్రయాలకు సంబంధించిన ఆర్థిక విషయాలను గురించి పై ఆరురాష్ట్రాలు ఇప్పుడు వివరాలు కోరినట్లు తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, నవంబర్ 14—డాల్మియా సంస్థల వ్యవహారాలు గురించి విచారణ జరపడానికై ఇండియా ప్రభుత్వం నియమించిన కమిషన్ కాలపరిమితిని 1959 సెప్టెంబర్ మాసాంతం వరకు పొడిగిస్తారని తెలుస్తున్నది. మొట్టమొదటి నిర్ణయం ప్రకారం ఈ కమిషన్ కాలపరిమితి వచ్చే డిసెంబర్ మాసాంతంతో ముగియవలసి వున్నది.

భూసంస్కరణలపట్ల కేరళ కమ్యూనిస్టుల వైఖరి మార్పు

కుటుంబవు ఆదాయం ప్రాతిపదికగా గరిష్ఠ కమతాల నిర్ణయానికి బిల్లులో సవరణలు

ఎర్నాకుళం, నవంబర్ 14—కేరళ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎం. ఎన్. గోవిందన్ నాయర్ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ప్రస్తుతం సెలెక్టు కమిటీ పరిశీలనలో వున్న భూసంస్కరణల బిల్లు జనవరిలో జరుగనున్న అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలలో ఆమోదింపబడవచ్చునని అన్నారు. సెలక్టు కమిటీ తన కార్యక్రమాన్ని ఎంత త్వరితంగా పూర్తిచేస్తే, బిల్లు ఆమోదం అంత త్వరితంగా జరుగవచ్చునని వివరించారు.

భూ పరిమితులకు గరిష్ఠ ప్రమాణాల నిర్ణయంలో కమ్యూనిస్టు పార్టీ తన అభిప్రాయలను మార్పు చేసుకొనవలసి వుంటుందని కూడా శ్రీ నాయర్ చెప్పారు. ఇంతవరకు కుటుంబ వారీగా భూముల విస్తీర్ణాన్ని బట్టి సంస్కరణలను ఉద్దేశించారు. కాని ఇప్పుడు కుటుంబానికి గల భూమిపై వచ్చే ఆదాయాన్ని కూడా పరిగణించి గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించవలసి వుంటుందని అన్నారు. ఇందుకుగాను ఈ రాబడిని బట్టి భూములను కొన్ని తరగతులుగా విభజించి ఏరాల వారీగా కమతం విస్తీర్ణాన్నిబట్టి గరిష్ఠ ప్రమాణ నిర్ణయానికి ఒక పథకాన్ని కనుగొనదలుచున్నారు. ఇందులో కమతం విస్తీర్ణం ప్రధానమైనదిగా వున్నా, భూమి నుంచి వచ్చే రాబడికి సంబంధించిన సూత్రాలను కూడా అసెంబ్లీ ముందు చర్చలో వున్న బిల్లులో చేర్చగలరట.

చిన్న భూస్వాములను పిడిగా చూడవలసిన అవసరాన్ని కమ్యూనిస్టుపార్టీ గుర్తించిందని కూడా శ్రీ నాయర్ చెప్పారు. అయితే, ఇలా వరిగణించి ఎంతగా సౌకర్యాలను ఇవ్వాలనేది అమరకపు స్వభావంపైన ఆధారపడి వుంటుందని అన్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో పూర్వకాలపు భూస్వామి—కౌలుదారు సంబంధాలు కలవని, ఇలాంటివానిలో భూమిమీద యాజమాన్యపు హక్కులు చిన్న అసామీలకు వున్నా, కౌలుదారు శాశ్వతపు జిరాయితీని అంగీకరించవలసి వుంటుందని అన్నారు.

నష్టపరిహారం చెల్లించడంలో కూడా భూస్వామి కౌలుకు ఇచ్చిన భూములు, కౌలుదారులు తమ సొంత పెట్టుబడితో అభివృద్ధి చేసి సాగుచేసుకొనే భూములు అనే వ్యత్యాసాన్ని చూపవలసి వుంటుందని చెప్పారు. తరాలవారీగా కౌలుదార్లు సాగు చేసుకుంటున్న భూములకు చెల్లించే పరిహారానికి, సొంతంగా ఆధీనంలో వుంచుకొని సాగు చేసుకొనే భూములకు చెల్లించే పరిహారానికి వ్యత్యాసం వుండాలని కమ్యూనిస్టు పార్టీ భావిస్తున్నదని అన్నారు.

భూములపై యాజమాన్యపు హక్కులు మినహా మిగిలిన విషయాలలో దేవాలయాల భూములకు మినహాయింపులేవీ వుండడానికి వీలులేదని అన్నారు.

బిల్లు ప్రధానోద్దేశానికి భంగం కలగకుండా సాధ్యమైనంత హెచ్చు మందికి హెచ్చు సంతృప్తి కలిగే విధంగా బిల్లులో తగిన మార్పులు అవసరం కాగలవని శ్రీ గోవిందన్ నాయర్ చివరకు చెప్పారు.

కాశ్మీర్‌లో భూసంస్కరణలు

శ్రీ అల్లూరి ప్రశంస

(మన విలేకరి)

న్యూఢిల్లీ, నవంబర్ 14— కాశ్మీర్‌లో రెండు నెలలు విశ్రాంతి తీసుకొని, ఈమధ్యనే ఢిల్లీకి తిరిగి వచ్చిన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు నేడిచ్చట మాట్లాడుతూ, కాశ్మీర్ లోయలో జరిగిన "విప్లవాత్మకమైన" భూసంస్కరణలను ప్రశంసించారు. ఇతర రాష్ట్రాలలో ఎక్కడా జరగని ఉత్తమమైన ఇలాంటి భూసంస్కరణలు శ్రీ బక్షీ గులాం మహమ్మద్ నాయకత్వాన కాశ్మీర్‌లో మాత్రమే అనుభవానికి వచ్చాయని కూడా అన్నారు.

కాశ్మీర్‌లో పరిస్థితులు ప్రశాంతంగా వున్నాయని, ఇండియాలోని ఇతర ప్రాంతాలకు వలెనే కాశ్మీర్ ప్రజలు కూడా పూర్తి ప్రజాస్వామ్యాన్ని అనుభవిస్తున్నారని కూడా అన్నారు. పత్రికలకు స్వేచ్ఛ కలదని, ప్రతిపక్షాలు చాలా తీవ్రంగా పని చేస్తున్నవని వివరించారు. ఎక్కడ చూసినా భద్రత, చట్టరీత్యా సంతృప్తికరమైన పాలన తనకు కానవచ్చిందని కూడా శ్రీ సత్యనారాయణ రాజుగారు అన్నారు.

కాశ్మీర్‌లో చట్టబద్ధమైన పరిపాలన జరగడం లేదని డెమొక్రాటిక్ నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు శ్రీ సాదిక్ ఈమధ్యను చేసిన ఆరోపణలకు శ్రీ రాజుగారు తన విచారాన్ని ప్రకటించారు. అందరూ సమైక్యతతో కృషి చేయవలసిన అవసరం కలదని అన్నారు.

అజ్మీర్‌లో భూసంస్కరణలు

గతం నుంచి అమలులోకి రావచ్చునని సుప్రీం కోర్టు తీర్పు

న్యూఢిల్లీ, నవంబర్ 14— సుప్రీంకోర్టులో రాజ్యాంగ సమస్యలను పరిశీలించే బెంచివారు, అజ్మీర్ ఎస్టేట్ల రద్దు చట్టాన్ని (1955) సవాలు చేస్తూ రావు గణపతిసింగ్ వగైరా భూస్వాములు దాఖలు చేసిన మొత్తం 69 రిట్ పిటిషన్లను కొట్టి వేశారు.

ఈ చట్టంలోని నాల్గవ సెక్షన్ ప్రకారం ఎస్టేట్ దారులకు భూముల మీద వున్న హక్కులన్నీ రాష్ట్ర ప్రభుత్వానికి చెందుతున్నవి. 1955 అక్టోబర్ 1వ తేదీనుంచి ఈ ఎస్టేట్లు రాష్ట్ర ప్రభుత్వానికి చెందగలవని ప్రకటించారు కూడా. ఈ చట్టంలోని ఎనిమిదవ సెక్షన్ ప్రకారం 1950 జూన్ 1వ తేదీ నాటికి సేవా ఆ అర్హ

పంజాబులో గోధుమల నిల్వలు

వివరాలు వెల్లడించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువు

జలంధర్, నవంబర్ 15— పంజాబు ప్రభుత్వం, రాష్ట్రంలో [illegible] గోధుమల [illegible] 50 [illegible] ఉత్తర్వుల [illegible].

[illegible] 30 [illegible] 30 [illegible] ప్రకటించింది.

రాష్ట్ర ఆహార మంత్రి పండిట్ మోహన్ లాల్ మనుష్యుల విలేకరులతో మాట్లాడుతూ, ఈ ఉత్తర్వులను ఉల్లంఘించినవారిని దేశ ద్రోహులుగా పరిగణించగలమని అన్నారు. గోధుమల ధరలు అరికట్టడానికి గాను ఈ చర్యను చేపట్టామన్నారు. ఈ నిల్వలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనగలదని కూడా చెప్పారు. ఈ ఉత్తర్వు కారణంగా రాష్ట్రంలో గోధుమ నిల్వలు బయటపడగలవని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

యుస్ యస్. "రాజులా" నౌక నవంబర్ 21వ తేదీన మద్రాసునుంచి సింగపూరుకు వెడుతుంది. మద్రాసు నగరంలోని సబ్ పోస్టాఫీసులలో నవంబరు 20వ తేదీ ఉదయం 10 గంటల వరకూ, జి. పి. ఒ. లో మధ్యాహ్నం 3 గంటల వరకూ వేసిన తపాలు ఆ నౌకకు అందిస్తారు.

కొరియా ఏకీకరణకు మిత్రరాజ్యసమితి కృషి

జనరల్ అసెంబ్లీ తీర్మానం

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, నవంబర్ 14— [illegible] కొరియా [illegible].

[illegible] 54 రాజ్యాలు, [illegible] రాజ్యాలు వోటు వేశాయి. 17 [illegible].

[illegible] కొరియా [illegible] జనరల్ అసెంబ్లీ [illegible] కొరియా [illegible] జనరల్‌ను కోరింది కూడా.

సోవియట్ కూటమి రాజ్యాలు మాత్రమే వ్యతిరేకంగా వోటు చేశాయి. నేపాల్ హాజరు కాలేదు.

బాగ్దాద్, నవంబర్ 13— ఓటమిలో స్త్రీల పైన, పురుషుల పైన, బిడ్డల పైన ఓటమిలోని దౌర్జన్యాలు యింకా కొనసాగుతూనే వున్నవని ఓమన్ డిప్యూటీ ఇమాం ఒమార్ గలబ్ జిన్ అబ్దుల్ హారెతి నేడు అన్నాడు.

ఇరాక్ పాత ప్రభుత్వం తన ప్రవేశానికి అవకాశం లేకపోయిందని, విప్లవ ప్రభుత్వం అధికారానికి వచ్చిన తర్వాతనే తన రాక సాధ్యపడ్డదని ఆయన అన్నాడు.

భారతీయ విప్లవకారుడు

అమెరికాలో 50 ఏళ్ళ ప్రవాసానంతరం తిరిగి రాక

బొంబాయి, నవంబరు 15—1909 లో బ్రిటిష్ వ్యతిరేక చర్యల ఫలితంగా దేశం నుంచి వెళ్ళిపోయిన భారతీయ విప్లవకారుడు సర్దార్ భగవాన్‌సింగ్ గ్యాని 50 ఏళ్లపాటు అమెరికాలో నివసించిన పిమ్మట ఇండియాకు తిరిగి వచ్చాడు. ఆయన వయస్సు యిప్పుడు 74 ఏళ్ళు.

"నేను జాతీయవాదిని. తిరిగి నా మాతృభూమికి రాగలిగినందుకు ఎంతో సంతోషిస్తున్నాను. నేను యీ దేశంలోనే స్థిరపడతాను" అని ఆయన పత్రికా ప్రతినిధులతో అన్నాడు.

భారత స్వాతంత్ర్యానికి విదేశాలలో కృషి చేస్తూవచ్చిన ఘద్దార్ పార్టీలో ఆయన ఒక ప్రముఖ సభ్యుడు.

నేపాల్ అడ్వయిజరీ అసెంబ్లీ

ఖాట్మండూ, నవంబర్ 15— 89 మంది సభ్యులతో నేపాల్‌కు అడ్వయిజరీ అసెంబ్లీ స్థాపించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ అసెంబ్లీలో 11 మంది స్త్రీలు వుండగలరు. దానికి నవంబరు 19వ తేదీన నేపాల్ రాజా మహేంద్ర ప్రారంభోత్సవం జరుపనున్నారు.

అసెంబ్లీలో సివార్డర్లుగా నియమించగలవారు ఈ కోసం నేపాల్ పబ్లిక్ సర్వీసు కమిషన్ దరఖాస్తు దారులను పరీక్షిస్తున్నది.

పంజాబు రాష్ట్రంలో భూగర్భంలో వున్న జలప్రవాహం పైకి తేలుతున్నదని జలంధర్ వార్త.

సంగ్రహ ప్రకటనలు

కనబడుటలేదు

చింకపాటి గోపాలకృష్ణ, వయస్సు 23 సంవత్సరములు. చామనచాయ. కాపు కులం. తెనాలి తాలూకా తురుమెళ్ళ కాపురస్థుడు. పది రోజుల నుండి మతిభ్రమణముతో తిరుగుచున్నాడు. ఆచూకీ తెలిసినవారు ఈ క్రింది అడ్రసుకు తెలియజేసిన కృతజ్ఞత వారి రిది కొనివెళ్లగలము.

ఈడ్పుగంటి వెంకటేశ్వరరావు, తురుమెళ్ల (పోస్టు), వయా తెనాలి

కావలెను

ప్రొద్దుటూరు మునిసిపాలిటీలో దిగువ ఉద్యోగములకు అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు 24—11—58 వరకు కోరబడుచున్నవి. జీతం స్కేలు రు. 45—2—55—1—75 యున్ను అనుమతించబడిన డి ఏ, ఇంటి అద్దె అలవెన్సు వగైరాలున్ను యివ్వబడును.

1. జనన మరణముల రిజిస్ట్రారు —ఒకరు
2. వాక్సినేటరు —ఒకరు
3. ఆడ వాక్సినేటరు —ఒకరు

డాక్టరు. కే కే లింగం, మునిసిపల్ హెల్తు ఆఫీసరు, ప్రొద్దుటూరు

ఉబ్బసం

ఉబ్బసం రోగులు గమనించండి: ప్రసిద్ధికెక్కిన ఉబ్బస హిమాలయు మూలిక 26—11—58 పౌర్ణమి నాటి రాత్రి సేవించుటవలన, ఉబ్బసము, రొమ్ము పడిసెము, దగ్గు శ్వాసబిగ్గర, కఠినశ్వాస, ఊపిరితిత్తుల బాధలు నివారించును. వెంటనే ఇంగ్లీషులో వ్రాయండి

Shri Mahatma Sidh Baba Sewa Ashram, P.O. Chitrakot, U P.

టెండరు

30—11—58 వ తేదీ సా. 3 గంటల వరకు రు. 27,600/— గోడౌన్ కట్టుటకు సీలు వేసిన టెండర్లు అంగీకరించబడును. వివరములు పొస్టాఫీసు పనిచేయు దినములలో ఉదయం 11 మండి సా. 5 గంటల కాలములో స్వయంగా తెలుసుకోవచ్చును. జి. లింగయ్య, ప్రెసిడెంటు, ఫిర్కా సహకార సంఘం లిమిటెడ్, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా.

వేలం అమ్మకము

తిక్కవరపులో వున్న "ప్రభాకర్ సాన్ ఫ్లవర్ మిల్స్ లిమిటెడ్" గుడ్‌విల్ వగైరాలతో అందులోని గ్రామంలోని ఆర్. ఎస్. నం. 590/7 ఏ— నందలి 2 ఎకరముల 34 సెంట్లు స్థలం మెషినరీ కలుపుకొని అన్ని ఫిట్టింగులతో మద్రాసు—21, తండియార్‌పేట, నం. 18, వాల్ 19 శివమ్యూన్ కోయిలో ఏలి భూమి, బిల్డింగులు, పెట్టె, ఓటి బోర్లు, వగైరా అవరణ వద్ద ఒకే లాటుగాని, మాన్యములైన లాట్లలో గాని 27—11—58 ఉదయం 10—30 గంటలకు వో. ఏ. నం. 234/57లో మద్రాసు హైకోర్టు అఫీషియల్ లిక్విడేటరు ఇన్‌స్ట్రక్షన్స్ క్రింద, మద్రాసు—1, నం. 117, ఆర్మీనియన్ వీధి యందలి చంద్రా మూలే అండ్ కంపెనీ వారిచే వేలంలో అమ్మబడును.

ప్రకటన

పి ఎస్‌జీ ఇంజనీరింగ్ కాలేజి, పీలమేడు, కోయంబత్తూరు

ఏ క్రింది పనులకు సామాన్యముగా ప్రభుత్వము వారిచే నిర్వహింపబడు కోర్సుల పి. ఎస్. జి. ఇ. టెక్నికల్ ఇ. (సివిల్, మెకానికల్) మరియు ఇన్‌స్టిట్యూట్ సర్టిఫికెట్ తరగతులలో ప్రవేశమునకు ఈ నెల 30 వ తేదీ వరకు అవకాశము గలదు. రూ. 1—పంపి (ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారములను పొందవచ్చును. ప్రిన్సిపాలు

చీరాల పంచాయతీ

చీరాల మున్సిపల్ పూటిత ఆయుర్వేద వైద్యశాల భవన నిర్మాణమునకుగాను చీరాల గ్రామములో ఉచితముగా గాని, ఖరీదుకుగాని 10 సెంట్ల భూమి అవసరం. సిద్ధముగా గలవారు స్థలాన్ని దానము (gift) ఇచ్చుటకు ఆసక్తి కలవారు దరఖాస్తులతో సంప్రదించవలెను.

(సం) ఎన్విర్ వాస్సేన్, మునిసిపల్ కమిషనరు, అండ్ స్పెషల్ ఆఫీసరు.

ఉద్యోగం లేని వారు 100 జపానీస్ స్మాల్ స్కేల్ కాటేజి ఇండస్ట్రీస్ బుక్కు చదవండి. రు 8/—(బాబులు ఇంగ్లీషులో వ్రాయండి)

K MANUBHAI & CO, Anand (KD)

టెండరు నోటీసు

రాజోలు పంచాయతీ

ఈ క్రింది పనులకు తారీకు 21-11-58 తేదీ సా. 4 గంటల వరకు దిగువ చూపిన పనులు చేయుటకు సీలు టెండర్లు తీసుకొనబడి 5 గంటలకు హాజరు టెండరుదారుల యెదుట తెరువబడును. వివరములు పంచాయతీ ఆఫీసు పని వేళల సమయంలో తెలుసుకొనవలెను.

I. స్కావెంజరి పనులకు కార్టులను సరఫరా చేయుట.
II. 1. గ్రావెలు రోడ్లు
2. శీ మెటలింగు
3. పర్మనెంట్ రోడ్లు వేయుట
4. గోదావరి రేవుకు మెట్లు
5. సిమ్మెంటు పలకలు పరచు వేయుట

(సం) కె వెంకటస్వారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వేలం నోటీసు

ఆహారధాన్యాల వేలం

పశ్చిమ గోదావరిజిల్లా నరసాపురం గ్రామంలో యున్న వుప్పలు బియ్యం, నిరుపయోగంగా తయారుచేయు ఎక్స్ట్రాసైడు గింజలు రెండు సంవత్సరములకు అద్దెకు 20-11-58 తేదిని ఉదయం 11 గంటలకు తగాయితు ఎదురు సమీపంలోని నరసాపురం సబ్‌కోర్టు హైకోర్టు o/s 2/46 నెంబరు దావాలో అప్పులుంటు కొనుటకు యిష్టమున్న నేను వేలం వేయుదును. పాటదార్లు రు. 5,000 క్యాష్ డిపాజిట్టు చెల్లించవలెను. హెచ్చు పాట వారు పాటకైన వేలం కొట్టివేయబడును. వేలం కొట్టివేయబడిన వెంటనే పాట మొత్తములో ¼ వంతు సొమ్ము చెల్లించవలెను. ఇతర వివరములు నాకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

(సం) ఎం. ఏ. అజీజ్, అడ్వకేట్ అండ్ రిసీవర్, నరసాపురం, పశ్చిమ గోదావరి జిల్లా

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
Diamond 1898 1958 Jubilee
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్, మదరాసు-17.

నోటీసు

ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

1. ఈ దిగువ ఉదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు శ్రీ నాగార్జునసాగర్ కుడి కాలువ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే హిల్ కాలనీ—విజయపురి వార్డు వారి ఆఫీసునందు 16—12—58 సాయంత్రము 4 గం. వరకు తీసుకొనబడును.
2. టెండరు ఫారము ఖరీదు సేల్సుటాక్సుతో సహా రు. 8 16 (ఎనిమిది రూపాయల పదునారు నయాపైసలు.)
3. టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు 6—12—58 తేదీ లోపుగ పంపవలయును.
4. టెండరు ఫారములు 7—12—58 తేదీ తరువాత అమ్మబడును.
5. కంట్రాక్టు ఫారము—ఎంఫ్ ఎం.
6. టెండరు ఫారముల ఖరీదు శ్రీ పే అండ్ అకౌంట్సు ఆఫీసరు నెం 3, విజయపురి వార్డు వారి పేర ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంటు బ్యాంకీలో చెల్లించి సదరు డ్రాఫ్టు టెండరు ఫారముల దరఖాస్తులలో జతపరచి పంపవలయును.

సీరియల్ నెం.	పని పేరు	ఎర్నెస్టు మనీ డిపాజిటు	సెక్యూరిటీ డిపాజిటు	కాలపరిమితి
1.	నాగార్జునసాగర్ కుడికాలువ మై. 41/0 నుండి 41/2 వరకు ప్రవృలు.	రు. 7,500	రు. 7,500	మాసములు 12
2.	„ 41/2 నుండి 41/4 „	7,500	7,500	12
3.	„ 41/4 „ 41/6 „	5,000	5,000	9
4.	„ 41/6 „ 42/0 „	5,000	5,000	9
5.	„ 42/0 „ 42/2 „	8,800	8,800	12
6.	„ 42/2 „ 42/4 „	7,500	7,500	12
7.	„ 42/4 „ 43/0 „	10,000	10,000	12
8.	„ 43/0 „ 43/4 „	20,000	20,000	18
9.	„ 43/4 „ 44/0 „	17,500	17,500	18
10.	„ 44/0 „ 44/2 „	5,000	5,000	9
11.	„ 44/2 „ 44/4 „	7,500	7,500	12
12.	„ 44/4 „ 44/6 „	5,000	5,000	9
13.	„ 44/6 „ 45/0 „	5,000	5,000	9

(సం) ఎం ఏ రహమాన్, సూపరింటెండింగ్ ఇంజనీరు



బెరాడ్ రేడియో



తయారీ:
బెరాడ్ ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీస్
మద్రాసు-3
పంపిణీదారులు: జె. ఓ. ఫాన్ కంపెనీ,
13, మింట్ స్ట్రీట్, మద్రాసు-3.

For Iris INKS
CONTACT
M/s. RESEARCH CHEMICAL LABORATORIES,
MADRAS-4 BANGALORE-3

క్రీడాలోకం

హైదరాబాద్, బల్గేరియా సాకర్ టీముల పోటీ

జనవరిలో

[illegible]

మద్రాసులో క్రామర్ బృందం పోటీలు

సెడ్జ్‌మన్, సెగూరా, ట్రాబర్ట్, రోజ్వాల్‌లు పాల్గొంటారట

[illegible]

విశ్వవిద్యాలయ బాస్కెట్‌బాల్ పోటీలు

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ జట్టు ఎన్నిక

[illegible]

మద్రాసులో జాతీయ బిలియార్డ్సు పోటీలు

[illegible]

సహకార వ్యవసాయ సంఘాల అభివృద్ధి

—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాట్లు

[illegible]

కొత్త భూమి తనఖా బ్యాంకులు

తెలంగాణాలో ఏర్పాట్లు

హైదరాబాద్, నవంబర్ 14— [illegible] 1958-59 [illegible]

ఎరువుల పంపిణీ

సహకార సంఘాల ద్వారా ఈ ఏడాది కూడా ఆంధ్రలో

హైదరాబాద్, నవంబర్ 14— [illegible] 1958-59 [illegible]

సహకార సంఘాలు

పెట్టుబడిని పెంచే కొత్త ప్రతిపాదనలు

హైదరాబాద్, నవంబర్ 14— [illegible] 4,000 [illegible] 1958-59 [illegible] 74 [illegible]

109 [illegible] 76 [illegible]

రాజేశ్వర్ దయాళ్

[illegible]

వరద బాధితులకు పూర్తి సహాయం

రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

[illegible]

రేడియో

(నవంబర్ 18, మంగళవారం)

[illegible]

మద్రాసు (ఏ): 319.1 మీటర్లలో ఉ॥ 7-30 శారదా శంకర్; మధ్యాహ్నం: 1-0 (ర); 1-40 (హిం. వా); 1-50 (ర); 2-40 వాతావరణ సూచన; సాయంత్రం: 5-30 పి. లక్ష్మీనారాయణ్: [illegible]; 7-30 (ర); 7-45 [illegible]; 9-0 (న్యూ. ర); 9-15 [illegible]; 9-30 [illegible]; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 వాద్యసంగీతం: [illegible] 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-30 (ఆం. వా); 1-40 (ర); 1-50 (తె. వా); 2-0 ఆకాశవాణి [illegible]; సాయంత్రం: 5-30 (ర); 5-50 [illegible]; 6-0 (ఆం. వా); 6-15 [illegible]; 7-0 (తె. వా); 7-15 (ర); 9-0 (ఆం. వా); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఏ): 405.4 మీ॥ ఉ॥ 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరం; 6-40 భక్తిరంజని; 7-45 కర్నాటక సంగీత శిక్షణ [illegible]; 8-15 (హిం. వా); 8-30 [illegible]; మధ్యాహ్నం: 1-0 [illegible]; 2-10 (ఉ. వా);

(మిగతా 5 వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

2-20 పాఠశాల విద్యార్థులకు (ఉ); 2-50 క్లారినెట్: [illegible]; 4-15 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 [illegible]; 7-30 [illegible]; 7-40 [illegible]; 7-45 [illegible]; 9-15 (ఉ. వా); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ॥ ఉ॥ 7-0 (తె. వా); 7-15 పి. శె. సరోజ: (విజయవాడ నుండి రిలే); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-30 ఆర్. స్వామినాథన్: [illegible]; 1-30 [illegible]; 1-50 (తె. వా); 2-0 (ర); 2-10 (న్యూ. ర); 3-0 [illegible]; 3-30 [illegible]; 3-45 [illegible]; 4-15 వాతావరణ [illegible]; 6-05 [illegible]; 6-15 [illegible]; 7-0 (తె. వా); 7-15 [illegible]; 7-30 (న్యూ. ర); 8-0 (ర); 8-30 (న్యూ. ర); 9-0 (ఆం. వా); 9-15 [illegible]; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఇది ఆలోచించారా

[illegible]

వెంట్రుకలు నల్లబరచడానికి
వాస్మోల్
అవసరమైనది
3
మంచి కారణాలవల్ల

✔ వెంట్రుకలను నిజంగా నల్లబరచి, తెల్లబడకుండా చేయును.
✔ వెంట్రుకలు ఎదుగుదలకు తోడ్పడును. మందు మీద శైన చేయుటకు జబ్బులను నివారించును.
✔ సుస్థిరమైన వాసన గలిగి వెంట్రుకలను అందపరచును. వెంట్రుకలను ఎలా దువ్వుకొన తలంచిన అలా దువ్వుకోవచ్చు.

Vasmol
The HAIR DARKENER that keeps its promise

వాస్‌మోల్ తైలం రూపంలో తల 5 ఔ. ప్యాకింగు రూ. 2; 1ఔ. ప్యాకింగు రూ. 4.75; వాస్‌మోల్ పొమేడ్ రూ. 2.50; [illegible]

హైజినిక్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్
పి. ఓ. బాక్సు 1192, బొంబాయి-1.

మద్రాసు డిస్ట్రిబ్యూటర్లు:
ఆర్. ఎల్. [illegible] & కో.,
59, [illegible] మద్రాసు-1.

2-నిమిషాలు
సక్రమంగా తోముకుంటే
కాల్గేట్
టూత్ పౌడర్
మీకు ఈ మూడింటినిస్తుంది!

✔ కమ్మని వాసన!
✔ దంతక్షయం తగ్గుదల!
✔ తెల్లని పళ్లు!



పూర్తిగా నోటికి రక్షణయేగాక పళ్లు తళతళా మెరుస్తూ వుండాలంటే, దంతవైద్యులు ఆమోదించిన విధంగా క్రమం తప్పకుండా కాల్గేట్ టూత్ పౌడర్ వాడండి:

★ భోజనం చేసినపుడల్లా, వెంటనే 2 నిమిషాలు కాల్గేట్ టూత్ పౌడర్‌తో పళ్లు తోముకోండి.
★ లోపల, బయట, పైన—మూడు వైపులా తోముకోండి.
★ ఎల్లప్పుడూ చిగుళ్లకు తగులకుండా పళ్లు తోముకోండి.

రుజువైన విధానం ప్రారంభించండి నేడే!

సత్ఫలితాలకు దంతవైద్యులు ఆమోదించిన విధానం!

TP G/17

స్టాండర్డ్
...అత్యుత్తమమైన దేశీయ బ్యాటరీ

★ అసలైన గట్టి రబ్బరు కేసు
★ సింథెటిక్ సెపరేటర్లు
★ 'స్టాండర్డ్' ఎస్. వి. 56 ఎల్లాయ్ గ్రిడ్
★ నవీన సాంకేతిక అంశములు
★ క్రొత్త కార్లు మరియు ట్రక్కులలో మొదట వేస్తే ఉపకరణములతో అమర్చబడుచున్నది



STB 4993

స్టాండర్డ్
పేరుగాంచిన 'పిజి' బ్యాటరీలను మరియు 'మైపెక్స్' సెపరేటర్లను తయారు చేయువారిచే చేయబడే బ్యాటరీ!

స్టాండర్డ్ బ్యాటరీస్ లిమిటెడ్, - బొంబాయి
డిస్ట్రిబ్యూటర్లు:
సుందరం మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు 6 • మద్రాసు ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు మరియు బెంగుళూరు • టి. వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మదురై మరియు బ్రాంచీలు



ప్రతి రోజు 1,50,000 శేర్ల పాలు!

నేడు, పాలను సరఫరాచేయు పాత, ఆరోగ్యరక్షకముకాని పద్ధతులకు స్వస్తి వాచకము చెప్పబడుతోంది. వాటికి బదులు సరిక్రొత్త పద్ధతులలో ప్రోసెస్ చేయు యూనిట్లుగల ఆధునికమైన డెయిరీలు, లక్షలాది జనులకు ఆరోగ్యకరమైన పేస్చురైజ్‌డ్ పాలను అందచేసేవి ఎన్నో వస్తాయి.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికక్రింద ముఖ్యమైన పథకములలో పెద్ద ఎత్తున పాలు సరఫరాచేయు డెయిరీలకు ఒక గొప్ప స్థానము ఉంది. ఈ కార్యక్రమమునకులోనైన 44 డెయిరీలను ప్లానుచేసి నిర్మించినందుకు లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్ వారమగు మేము సహజముగా గర్వపడుచున్నాము. వాటిలో కొన్ని దేశములోకెల్లచాల పెద్ద డెయిరీలు. ఉదాహరణకు, ఆనంద్ దగ్గరనున్న 'కైరా' డెయిరీ ప్రతి రోజు 1,92,000 కుటుంబములకు సరిపోయే 1,50,000 శేర్ల పాలను ప్రోసెస్ చేస్తుంది. అంతేకాదు, అక్కడ వెన్న, పాల పొడి, నేయి, గడ్డ పాలు మరియు పాలవిరుగుడు మొదలగు వవి కూడ ఉత్పత్తి అవుతాయి.

ఎక్కువ ఆహార పదార్థములను ఉత్పత్తి చేయుటలో సహాయము

20 ఏళ్ల క్రితము బొంబాయిలో స్థాపింపబడిన మా కంపెనీ, ఆహారమును ఉత్పత్తి చేయు మరియు ప్రోసెస్‌చేయు యంత్ర సామగ్రులను నిర్మించే రంగమునందు దేశములోకెల్ల చాల పెద్ద యింజనీరింగ్ సంస్థగా అభివృద్ధి చెందింది. డెయిరీ యింజనీరింగులో అగ్రగణ్యమైనదిగా ఉంటున్న మా కంపెనీ యిప్పుడు డెయిరీ మిషనరీ, పాల కొట్టెలు, వెన్న చిలుకు కవ్వములు మరియు యితర డెయిరీ సామగ్రిని తయారుచేస్తోంది. పాల పొడిని చేయుటలో కావలసిన ఎంతో పెద్ద స్ప్రే-డ్రయింగ్ యంత్ర సామగ్రి మొదలుకొని పాలను పరీక్షచేసే చాల చిన్న లాక్టోమీటర్ల వరకు తయారుచేస్తూ మేము జాతీయ అవసరములను తీరుస్తున్నాము.

కాతాదారులకు సేవ

పూర్తిగా శిక్షణపొందిన మరియు సమర్థులైన ఇంజనీర్లు మరియు సాంకేతిక జ్ఞానముగల పనివారలు, యంత్ర సామగ్రిని సర్వీసుచేయుటకు ఆధునికమైన కర్మాగారములు, దేశమంతటా స్టాకిస్టులు మరియు డీలర్లు ఉండుటవలన మేము మా కాతాదారులకు ఎప్పటివలె సేవచేయగలము. ఇంకా, ఆహార ఉత్పత్తిని అధికముచేయుటకు అవసరమయే యంత్ర సామగ్రులను తయారుచేయుట, సరఫరాచేయుట మరియు పెట్టుట మొదలగు సేవల ద్వారా జాతీయ ఉత్పత్తిని అధికముచేసి, జాతీయ సౌభాగ్యమును కలిగించే ఉద్యమములో మేము సహాయపడుటకు కూడ సర్వసిద్ధమై యున్నాము.

లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్
దేశాభివృద్ధికి పాటుపడే ఇంజనీర్లు
పి. ఓ. బాక్సు 278, బొంబాయి!
బ్రాంచీలు: కలకత్తా - మద్రాసు - న్యూ ఢిల్లీ - బెంగుళూరు - కొచ్చిన్

డెయిరీ మరియు రెఫ్రిజెరేషన్
భూమిని చదునుచేయు మరియు వ్యవసాయ సామగ్రి
డ్రిల్లింగ్ మరియు పైపింగ్
[illegible] మెషినరీ
పారిశ్రామిక ఉపకరణములు
విద్యుత్ పరికరములు మరియు స్విచ్‌గేర్
సివిల్ ఇంజనీరింగ్
యంత్రములను తయారుచేయు, పెట్టు మరియు సర్వీసుచేయు వారు

LT 2917 (a)

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the Indian Express Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 260
4 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: మంగళవారం
18-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 808224

బంగారపు జుట్టు రహస్యం

కలకత్తా, నవంబర్ 10—బ్యాంగ్‌కాక్‌నుంచి నేడు ఇక్కడి డమ్‌ డమ్‌ విమానాశ్రయానికి విమానంలో వచ్చిన ఒక భారతీయ వనిత, జుట్టు ముడిలో బంగారం దాచి వుంచింది. ఈ విధంగా కస్టమ్స్‌ అధికారులకు దొరికిన బంగారం 90 తులాల బరువుంది. దాని విలువ 9 వేలు వుంటుంది.

వ్యాపారుల సహకారంతోనే ఆహార ధాన్యాలలో టోకు వర్తకం

వారు సహాయం చేయకపోయినా పథకం అమలు జరగాలని పార్లమెంటు కాంగ్రెసుపార్టీలో

శ్రీ నెహ్రూ సూచన

గ్రామాలలో చిన్న సహకార సంఘాలు విరివిగా స్థాపన

ఎన్ని ప్రతిబంధకాలు అయినా, వ్యవసాయంలోనే హెచ్చుఉండదని పని చూపాలని వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 17— ప్రధాని నెహ్రూ నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో మాట్లాడుతూ ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించటంలో ఇప్పుడున్న వ్యాపారులను వినియోగించుకొనటానికి ప్రయత్నించగలవని, ప్రభుత్వం తరపున వ్యాపారాన్ని కొనసాగించడానికి వారికి లైసెన్సులు ఇవ్వగలవని చెప్పారు.

[illegible]

పారిశ్రామికాభివృద్ధి

[illegible]

పార్టీ సమావేశాలు

[illegible]

దేశంలో వ్యవసాయోత్పత్తులను పెంపొందించవలసిన అవసరాన్ని ప్రధాని వివరిస్తూ, ఇందుకోసం కేవలం ఫ్యాక్టరీలలో తయారు కాగల రసాయనిక ఎరువులమీదనే ఆధారపడి వుండరాదని అన్నారు. పచ్చి ఆకు ఎరువులు వగైరాలను స్థానికంగా విరివిగా తయారు చేసుకోవాలని కూడా చెప్పారు. చైనా, జపానులలో ఎంతో కొంతగా ఆహార విలువ ఉన్నంతవరకు, తప్పి తప్పి వాటినే లోకల్ ధాన్యాల ఉత్పత్తి పెంచడానికి స్థానికంగా [illegible]

లోకసభ కార్యాలయం ఆదా

న్యూఢిల్లీ, నవంబరు 17—లోకసభ కార్యాలయం [illegible]

ఇండియా ప్రాంతంలో రెండుచోట్ల పాక్ సైనికుల దురాక్రమణ

—అస్సాం తీవ్ర నిరసన

[illegible] నవంబర్ 16.

షిల్లాంగ్‌కు 60 మైళ్ళ దూరంలో వున్న [illegible] సరిహద్దులో ఇండియా ప్రాంతంలో పాకిస్తాన్ సైనికులు అనుమతి లేకుండా ప్రవేశించినందుకు కచార్ (అస్సాం) జిల్లా కలెక్టర్ సిల్హట్ (తూర్పు పాకిస్తాన్) జిల్లా కలెక్టరుకు తీవ్రమైన నిరసన తెలిపారు.

[illegible]

మరొకచోట పాక్ దురాక్రమణ

కలకత్తా, నవంబర్ 16— [illegible]

పాక్ సరిహద్దులోని నిర్వాసిత శిబిరం

దోపిడీదొంగల దాడి

అగర్తలా, నవంబర్ 16—తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని అరుంధతీనగర్ అనే పట్టణంలోని నిర్వాసిత స్త్రీల శిబిరంపై [illegible] దోపిడీదొంగలు దాడి చేసి 4,500 రూపాయల రొక్కం అపహరించినట్లు తెలుస్తున్నది.

[illegible]

పాక్ మంత్రివర్గంలో మరొక సభ్యుడు

కరాచీ, నవంబర్ 15—శ్రీ మహమ్మద్ షోయబ్ నేడు మధ్యాహ్నం వాషింగ్టన్‌నుంచి రాగానే పాకిస్తాన్ మంత్రివర్గ సభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈయన వయస్సు 52 సంవత్సరాలు. ఈయన ఆర్థిక శాఖను నిర్వహిస్తాడు.

ఆర్థిక శాస్త్ర నిపుణుడైన శ్రీ షోయబ్ వాషింగ్టన్‌లో ప్రపంచ బ్యాంకి ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుగా వున్నారు.

[illegible] 15 రోజుల [illegible]

[illegible] 12 వేల రూపాయల [illegible]

"కేరళ పరిస్థితి చక్కబడాలి"

శ్రీ డేబర్ సూచన

భోపాల్, నవంబర్ 16—[illegible] శ్రీ యు. ఎన్. డేబర్ నేడు [illegible]

[illegible]

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ సంవత్సరం డిసెంబర్ మాసంలో ఇండోనేసియా పర్యటనకు [illegible]

మంద్రా కంపెనీల షేర్ల కొనుగోలు

జోన్ కమిషన్ విచారణ

పార్లమెంటులో ప్రధాని వివరణ

(మన విలేకరి)

న్యూఢిల్లీ, నవంబర్ 16— [illegible]

[illegible]

"పాకిస్తాన్ పరిస్థితులు జాగ్రత్తగా కనిపెట్ట దగినవి" —ప్రధాని నెహ్రూ సూచన

(మన విలేకరి) న్యూఢిల్లీ, నవంబర్ 16—

ప్రధాని నెహ్రూ నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ, మిలిటరీ నియంతృత్వాలలో అంతర్గతంగా వుండే ప్రమాదాల దృష్ట్యా పాకిస్తాన్‌లోని "పరిస్థితుల పట్ల ఉపేక్షా భావం చూపకుండా జాగ్రత్తగా గమనిస్తూ వుండాలి" అని చెప్పి హెచ్చరించినట్టు తెలుస్తున్నది.

[illegible] "పాకిస్తాన్‌లో వున్న పరిస్థితి ఎలాంటిదో తెలుస్తూనే వుంది" అని కూడా చెప్పారు.

పార్లమెంటు శీతాకాలపు సమావేశాలు ప్రారంభం కానున్న సమయంలో నేడు గంటసేపు జరిగిన కాంగ్రెసు పార్టీ సమావేశంలో ప్రధాని ప్రసంగిస్తూ, పాకిస్తాన్‌లో సంభవిస్తున్న "విచిత్ర పరిణామాలు" [illegible]

[illegible]

పార్టీ సమావేశంలో ప్రధాని 70 వ జన్మదినోత్సవం సందర్భంగా పార్టీ సభ్యులు ఆయనకు [illegible]

[illegible]

ఆంధ్రా బ్యాంకి ఉద్యోగి హత్య

ఒక వ్యక్తి అరెస్టు: మరిద్దరికోసం గాలింపు

13 వేల రూపాయల నగదుతో కనుపించకుండా పోయిన సూర్యనారాయణ కారులోంచి దిగడానికి పెనుగులాడిన వైనం

[illegible] నవంబర్ 16—

ఆంధ్రాబ్యాంకి, త్యాగరాయనగర్ బ్రాంచి అక్కౌంటెంట్ శ్రీ సూర్యనారాయణగారు చెంగల్పట్టు సమీపంలో హత్య గావింపబడినారు. బహుశా ఆయన హత్య గావింపబడిన 36 గంటలకు గాని ఆయన శవం దొరికింది.

శ్రీ సూర్యనారాయణ కనిపించడం లేదని పోలీసులకు ఆంధ్రాబ్యాంకి యజమానులు ఫిర్యాదు చేసిన తర్వాత సూర్యనారాయణ స్నేహితుడని చెప్పబడుతున్న నారాయణస్వామి అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మరొక ఇద్దరు వ్యక్తులకోసం పోలీసులు గాలిస్తున్నారు.

[illegible]

హత్యకు కారణం?

మద్రాసు, నవంబర్ 17—ఆంధ్ర బ్యాంకి త్యాగరాయనగర్ బ్రాంచికి చెందిన శ్రీ సూర్యనారాయణ హత్య విషయమై సిటీ పోలీసులు జరిపిన దర్యాప్తు ఫలితంగా శ్రీ సూర్యనారాయణ వద్ద గల 13 వేల రూపాయలకు [illegible]

(మిగతా 2 వ పేజీలో)

[illegible]

మాస్టర్ తారాసింగ్ పరాజయం

గురుద్వారా ప్రబంధక్ కమిటీ అధ్యక్షుని ఎన్నికలో

అమృతసర్, నవంబర్ 16—అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలో [illegible] తారాసింగ్‌కు 74 ఓట్లు రాగా, [illegible] సింగ్‌కు 77 ఓట్లు వచ్చాయి.

మొత్తం ఓట్లు 161. ఇందులో 153 [illegible]

కార్మికులలో విద్యావ్యాప్తి

సెంట్రల్ బోర్డు సంస్థాపన

న్యూఢిల్లీ, నవంబరు 16— కార్మికులలో విద్యా ప్రచారానికి ఇండియా ప్రభుత్వం సెంట్రల్ బోర్డును నెలకొల్పింది. సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం కింద ఈ బోర్డు రిజిస్టరు చేయబడింది. ఢిల్లీలో వచ్చేమాసం ప్రారంభంలో ఈ బోర్డు మొదటి సమావేశం జరుగుతుంది.

ఈ బోర్డు కార్మికులలో విద్యావ్యాప్తికి ఒక స్కీమును తయారుచేసి, ఆ స్కీమును అమలు జరుపుతుంది.

కార్మికులందరికి ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో శిక్షణ ఇవ్వడం, యూనియన్‌ల నిర్వహణలో కార్మికులకు శిక్షణ నివ్వడం, వరిశ్రమలలో క్రమ శిక్షణతో వ్యవహరించడాన్ని నేర్పడం ఈ కార్యక్రమంలో ప్రధానాంశం.

బెంగుళూరు, నవంబర్ 16—ఇక్కడవున్న నాలుగు కేంద్ర పరిశ్రమలకు చేర్చి కొత్తగా ఏర్పాటుచేసిన కార్మిక సంఘాల ఫెడరేషన్ అధ్యక్షుడుగా శ్రీ ఎస్. అబాయిన్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సంస్థ మొత్తం 20 వేల మంది కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తుంది.





వివిధ రంగుల 1959 క్యాలెండరు కొంతకాలము వరకు ప్రతి బర్నాల్ ట్యూబ్‌తోను ఉచితం

పగుళ్ళు, గాయములు, చిన్న చిన్న పురుగులు కుట్టుట, కాలిన బొబ్బలు, [illegible] పైన ఆంటిసెప్టిక్ ప్రాయము నొసంగి.

ఓరుగల్లు అటవీ శాఖ
వేలం విక్రయ ప్రకటన

[illegible] 20, 21 [illegible]

1. [illegible] 40
2. [illegible] 8
3. [illegible] 8
4. [illegible] 2

మొత్తము 58

(సం) వి. సీతారామశాస్త్రి,
ఓరుగల్లు అటవీశాఖ కార్యాలయ అధికారి.

ఆగ్నేయ రైల్వే – టెండర్లు

Sealed tenders are invited for tender No. CON GM 29 P&M 475 B 58 for supply of 3 Nos. each of (1) steam hoist 5 tons capacity and (2) verticle boiler for above 120 150 lbs. working pressure. Tenders will be opened on 11-12-58 at 3 p m.

టెండరు ఫారములు స్టోర్స్ కంట్రోలరు (కన్‌స్ట్రక్షన్ సెక్షన్) గార్డెన్ రీచ్, కలకత్తా —23 నుండి పొందవచ్చును. ఇందుకుగాను కాపీకి రు. 5/—(వాపసు చేయబడదు) బయట వూళ్ళ ఫరములైనచో ఆయనకు నేరుగా మణి యార్డరు ద్వారా పంపిగాని లోకల్ ఫరము లైనచో ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి నదరు రశీదు చూపించి గాని టెండరు ఫారములు పొందవచ్చును.

బయానా సొమ్ము రు. 1000/— లు ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి నదరు రశీదును టెండరు ఫారములో చేర్చి పంప వలెను. లేనిచో టెండరు నిరాకరించబడగలదు. కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ వద్ద ఇదివరకే రు. 1000/—లు పర్మనెంట్ డిపాజిట్ కలిగిన కంట్రాక్టర్లు బయానా సొమ్ము చెల్లించ నక్కరలేదు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్టున్న టెండరులో జతపరచి పంపవలెను.

జనరల్ మేనేజరు.

సంగ్రహ ప్రకటనలు

కోర్టు నోటీసు

DISTRICT MUNSIFF COURT,
SRIKAKULAM.
S. C. 299|1958
Plaintiff: C. Vasudeva Rao.
Defendant: E. Ethirajan.
THIS suit posted for hearing on 1-12-58 at 11 a. m.
M. B. S. PRASAD RAO, Advocate.

శిక్షణ ఇవ్వబడును

ఎస్. ఎస్. ఎల్. సి., లేక హెచ్. ఎస్. ఎల్. సి. [illegible] రైల్వే [illegible], అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను మరియు [illegible] గను శిక్షణ ఇవ్వబడును. [illegible] 3 నెలలు. [illegible] పొందదలచిన వారికి 1 నెల [illegible] వివరములకు 8 నయా పైసలు పంపవలెను.

ప్రిన్సిపాల్,
ఆంధ్ర టెలిగ్రాఫ్ అండ్ వైర్‌లెస్ [illegible] కాలేజి, [illegible], గుంటూరు—1.

టెండరు నోటీసు

బాపట్ల మునిసిపాలిటీ

బాపట్ల మునిసిపాలిటీలోయున్న [illegible] లపై టెండరు వేయదలచువారు [illegible] టెండర్లు 20—11—58 న [illegible] 4 గం. ల లోపుగా [illegible] అధికారము పొందినవార్కి గాని మునిసిపల్ ఆఫీసులో అందచేయవలెను. ప్రతి టెండరుకు రు. 75/— లు డిపాజిటు చెల్లించవలెను. ఇతర షరతులు మునిసిపల్ ఆఫీసులో [illegible] వచ్చిగాని తెలుసుకోవచ్చును.

(సం) వై. వి. [illegible], [illegible]

[illegible] పరిశ్రమ [illegible] గల కొత్త [illegible] కేంద్ర ఆహార పరిశ్రమ [illegible] ఢిల్లీ వార్త.

ఆంధ్రప్రభ [illegible] నవంబర్ 18 [illegible]

అనవసరమైన ఆందోళన

తిండిగింజల విషయంలో [illegible] దేశంలో కొన్ని మిగులు రాష్ట్రాలు మరి కొన్ని కొరత రాష్ట్రాలు కావడం చేత, సరిపడాలేనేమి, ధాన్యం ధరల సంబంధంలోనేమి మొత్తం దేశానికి స్పష్టమైన విధాన మొకటి అమలులో లేకపోవడం మూలంగా ఆహార ధాన్యాలకు సంబంధించి అనేక సమస్యలు ఉత్పన్నం కావడం సహజమే.

ఉత్పత్తిలో ఏటేటా పెరుగుదలకు బదులు విదేశాలనుంచి లక్షలాది టన్నుల ధాన్యం ఏటేట దిగుమతి జరుగుతూనే వుంది. చాలినంత నిల్వలు తమ వద్ద వున్నాయని కేంద్ర ఆహార మంత్రివర్గంవారు ఎప్పటికప్పుడు ప్రకటిస్తూనే వున్నారు. మిగులు రాష్ట్రాలనుంచి కేంద్రమే ధాన్యాన్ని సేకరిస్తున్నది. అయినా, పెక్కు తావులలో ప్రజలకు ధాన్యం అందుబాటులో లేకపోవడమేమి, ధరలు విపరీతంగా పెరిగిపోవడమేమి చూస్తూనే వున్నాము.

ఆహార మండలాలను ఏర్పాటు చేసి ధాన్యం సరఫరాలను కట్టుదిట్టు చెయ్యడానికి ప్రయత్నించినా, రాష్ట్రాల మధ్య దొంగ వ్యాపారం అరికట్టబడలేదు. ఉత్పత్తిదారయిన రైతు తక్కువ ధరకు తన సరకును విక్రయిస్తున్నాడు. పేదవారైన ప్రజలు హెచ్చు ధర పెట్టి గింజ కొంటున్నారు. మధ్యను దళారీ దారులు మాత్రం బాగుపడుతున్నారు.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ధాన్యసేకరణ విధానంలో లోపమనండి, లేదా ధాన్యం మిల్లుదారుల అనహకార వైఖరులనండి, ఏమైతేనేమి విరివిగా పండించి ఇతర రాష్ట్రాలకు సయితం ధాన్యం సరఫరా చేయగలుగుతున్న ఆంధ్రప్రదేశ్ లోనే ఇటీవల అంతూపొంతూ లేకుండా ధరలు పెరిగిపోవడం, ప్రజలకు అసౌకర్యం కల్గడం తటస్థించింది.

అంతేకాదు; మొన్న హైదరాబాద్ విలేకరుల గోష్ఠిలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు చెప్పినట్లు బొంబాయిలో బియ్యం ధర మణుగు 30 రూపాయలు, మద్రాసు, కేరళ రాష్ట్రాలలో 22 మొదలు 24 వరకు ఉండగా, ఆంధ్రలో ప్రభుత్వ సేకరణకు నిర్ణయించబడిన 16 రూపాయల వెల కంటె తక్కువ ధరకు వ్యాపారస్తులు రైతుల నుంచి ఖరీదు చెయ్యడమేమి, రాష్ట్రంలోనే హైదరాబాద్ మొదలైన మరి కొన్ని ప్రాంతాలలో అపరిమితమైన ధరలకు అమ్మడమేమి సంభవించింది.

ఇలాంటి చిక్కులలో ఉత్పత్తిదారులేమి, వాడకందారులేమి, దూరంగా వుండి స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు తిన్నగా తెలుసుకోడానికి అవకాశం లేని కేంద్ర ప్రభుత్వంపై ఆధార పడవలసి వస్తున్నది. సన్నిహితమైన రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి ప్రజల సమస్యలను పరిష్కరించడానికి వీలులేకుండా పోతున్నది.

ఇంకే విషయం పట్లనైనా ఇట్టి లోపాలను తాత్కాలికంగా సహించవచ్చునేమో గాని, ఆహారం సందర్భంలో మాత్రం ఇటువంటి అవకతవకలను చిరకాలం సాగనివ్వడం ప్రమాదభరితమనడానికి సందేహంలేదు. అందుచేత, పై లోపాలను సవరించి ఉత్పత్తిదార్లకు, వాడకందార్లకుకూడా న్యాయమైన ధరలను నిర్ణయించాలనే మహోద్దేశంతో రాష్ట్రాలలో విడిగా నిర్మించబడే [illegible] సంఘాలద్వారా ప్రభుత్వమే [illegible] టోకు వ్యాపారాన్ని నిర్వహించడానికి జాతీయాభివృద్ధి మండలి సిఫార్సు చేసింది.

పై నిర్ణయంవల్ల ప్రభుత్వ లక్ష్యం స్పష్టమైనా, దేశంలో అమలు జరుగవలసిన విధానం ఇకముందుగాని రూపొందవలసి వుంది. అయితే, ఇండియా ప్రధాని నిన్న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ముచ్చటిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు టోకు వ్యాపారాన్ని నిర్వహించడంలో ఇప్పుడున్న వ్యాపారులను వినియోగించుకొనడానికి యత్నించగలవని, ప్రభుత్వం పక్షంగా వ్యాపారం సాగించడానికి వారికి లైసెన్సులు ఇవ్వడం జరుగుతుందనీ సూచించారు.

ప్రభుత్వం తలపెట్టిన పద్ధతి వల్ల ప్రస్తుతం ధాన్య వ్యాపారంలో అక్రమ లాభాలను పొందుతున్న దళారీ దారులకు నష్టం సంభవించవచ్చు. అది మరికొన్ని కొత్త సమస్యలను కూడా ఎదుర్కొనవలసి రావచ్చు. అయితే, అంతమాత్రంచేత, జాతీయకరణ విధానాన్నే ఆక్షేపించడమేమి, అనవసరమైన భయాన్ని పురికొల్పి ప్రజలను బెదరకొట్టడానికి యత్నించడమేమి సమంజసం కాజాలదు.

ధాన్య వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించిననే తప్ప ధాన్యం సరఫరాలకు, ధరవరలకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కాజాలవని ఈ విషయంలో సమగ్రమైన విచారణ కొనసాగించిన అశోక మెహతా కమిటీ ఇప్పటికి దాదాపు సంవత్సరం క్రితమే తన నివేదికలో సూచించింది. ఆ నివేదిక వెలువడిన వెంటనే ప్రభుత్వం పై సూచనను అమలు జరపడానికి ప్రయత్నించిన పక్షంలో ఆహార విషయకంగా దేశం బహుశా ఇప్పుడిట్టి సమస్యలను ఎదుర్కొనవలసిన అవసరం తప్పి ఉండవచ్చు.

ఇంతటనైనా ప్రభుత్వం ఈ నిశ్చయానికి రావడం ముదావహమే. ఆహార ధాన్యాలకు సంబంధించిన వ్యాపారంలో ప్రభుత్వం జోక్యం కలగజేసుకొనే పద్ధతి ప్రపంచానికి కొత్త కాదు. కెనడా, ఆస్ట్రేలియా, ఇటలీ, జపాన్, బర్మా మొదలైన దేశాలలో ఇట్టి విధానం తరతమ భేదాలతో చాలా కాలంగా అమలులో వున్నదే.

పై నుదహరించిన దేశాలు ప్రజాస్వామ్య పరిపాలనా విధానాన్ని అనుసరించేవే కాని, కమ్యూనిస్టు రాజ్యాలు కావు. ఆ దేశాలలో చక్కగా కొనసాగుతున్న పద్ధతి ఇండియాలో విపరీత పరిణామాలకు దారి తీయగలదని వాదించడం సహేతుకం కాదు.

అయితే, ప్రధాని నెహ్రూ పక్కాణించినట్లు గ్రామ స్థాయిలో సహకార సంఘాలను స్థాపించిన పక్షంలో వాటిద్వారా పై విధానాన్ని ఎక్కువ సౌలభ్యంతో నిర్వహించడానికి సాధ్యం కావచ్చు. ఏమైనా అనుభవంమీద తగు సవరణలను చేసుకొనడానికి అభ్యంతరం ఉండనక్కర లేదు.

[illegible], నవంబర్ 17—[illegible]

[illegible] శ్రీ [illegible] సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. ఎ. ఖాదర్‌గారు [illegible] జరిగిన గ్రామానికి వెళ్ళారు.

దేశం ఐశ్వర్యాభివృద్ధికి ప్రజల తోడ్పాటు
మంగళగిరివద్ద క్షయ ఆసుపత్రి పిల్లలవార్డుశంకుస్థాపనోత్సవంలో ముఖ్యమంత్రి ప్రబోధం

[illegible], నవంబర్ 16—[illegible] మంగళగిరి [illegible] 4½ [illegible] 20 [illegible]

[illegible] ప్రజా బాహుళ్యంలో కలుగుతున్న [illegible] ఈ వ్యాధిని నిర్మూలించవచ్చునని ఆయన చెప్పారు.

అనంతరం ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఉపన్యసిస్తూ [illegible] వారు స్వాతంత్ర్యం సాధించారని, దేశాన్ని ఐశ్వర్యంగాను, సౌభాగ్యవంతంగాను చెయ్యవలసిన బాధ్యత ఈతరంవారిదని చెప్పారు. దేశం అభివృద్ధికి అనేక ప్రణాళికలు అమలు జరుపబడుతున్నవన్నారు. ఈ ప్రణాళికల నిర్వహణకు ఎందరో సాంకేతిక నిపుణులు కావలసి వున్నారన్నారు. ఇటీవల ఆర్ట్సు కాలేజీల కంటె పాలిటెక్నిక్ సంస్థలు, సాంకేతిక కళాశాలలు ఎక్కువ అవసరమన్నారు. ప్రజలు సమైక్యంగా కృషి చెయ్యాలని చెప్పారు. అవసరమైతే కొన్ని ఆర్ట్సు కాలేజీలు మూసివేసి అయినాసరే పాలిటెక్నిక్ సంస్థలు స్థాపించడం ఉపయోగకరమన్నారు.

గుంటూరులో ఇంజనీరింగ్ కాలేజీ స్థాపించడానికి ప్రభుత్వం అంగీకరించే పక్షంలో తాను రెండు లక్షల రూపాయలు విరాళమివ్వడానికి, జూన్ నెల లోగా మరి మూడు లక్షలు సేకరించడానికి కారంచేడు వాస్తవ్యులు శ్రీ రామనాథబాబుగారు వాగ్దానం చేశారు.

శ్రీ రామనాథబాబుగారి వాగ్దానానికి ఆయనను ముఖ్య మంత్రి అభినందించారు. ధనికులందరు ఆయన దానశీలాన్ని ప్రదర్శించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

రాజషాహిలో భారత ఉద్యోగులపై దౌర్జన్యం
తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి నిరసన

ఢాకా, నవంబర్ 15— రాజషాహిలోని అసిస్టెంట్ హైకమిషనర్ కార్యాలయం అక్కౌంటెంట్ శ్రీ కె. సి. అయ్యర్‌ను, ఆయన భార్యను నిన్నరాత్రి దర్శన వద్ద వున్న పాకిస్తాన్ తనిఖీ ఠాణాలోని తూర్పు పాకిస్తాన్ సైనికులు కొట్టి అవమానించారని నేడిక్కడికి వార్త చేరింది.

వివరా లింకా తెలియలేదు. కాని, శ్రీ అయ్యర్, ఆయన భార్య దర్శనలో చికిత్స పొందుతున్నారని తెలుస్తున్నది.

ఢాకాలోని ఇండియా డిప్యూటీ హైకమిషనర్ డాక్టర్ పూర్ణేందుకుమార్ బెనర్జీ తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి తీవ్రమైన నిరసన తెలిపారు. ఈ విషయాన్ని వెంటనే దర్యాప్తు చేసి, అవసరమైన చర్య తీసుకుంటానని తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

ఇండియా హైకమిషన్ తాలూకు ఇద్దరు ఉద్యోగులపై ఢాకా రైలు స్టేషనులో ఇటీవల జరిగిన దౌర్జన్యాల విషయమై కూడా తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి నిరసన తెలుపబడింది.

స్వాతంత్ర్యం పొందిన ధర్మకర్తృత్వ ప్రాంతాలు
సమితి ఆధ్వర్యాన నిధి ఏర్పాటు చేయాలని ఇండియా అభ్యర్థన

మిత్రరాజ్యసమితి కార్యాలయం, నవంబర్ 16—కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు అభ్యుదయం సాధించడానికి సరాసరి విదేశ సహాయం కంటె మిత్రరాజ్యసమితి ఆధ్వర్యం వహించే అంతర్జాతీయ నిధులు ఎక్కువగా తోడ్పడగలవని 14 వ తేదీన జరిగిన మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ధర్మకర్తృత్వ సంఘ సమావేశంలో ఇండియా ప్రతినిధి శ్రీ రస్తోగి వక్కాణించారు.

ఆరు రాజ్యాలు కలసి ప్రతిపాదించిన తీర్మానానికి ఇండియా, ఇరాక్, గ్వాటిమాలు ఒక సవరణను ప్రతిపాదించినవి. 1960 లో ఇటాలియన్ సోమాలిల్యాండ్ స్వాతంత్ర్యం పొందిన పిమ్మట దానికి ఆర్థిక, సాంకేతిక సహాయం నొసగడానికి సమితి ఆధ్వర్యాన ఒక నిధిని ఏర్పాటు చేయవలసిందని ధర్మకర్తృత్వ సంఘం [illegible] ఈ సవరణను ఆమోదించవలసిందిగా శ్రీ రస్తోగి కోరారు.

[illegible] చర్చ పిమ్మట ఆయా రాజ్యాల తీర్మానసారాం ఆమోదించబడింది.

[illegible] ఇండియా [illegible] జరిపిన ఎగుమతి, దిగుమతి వ్యాపారంలో ఇండియా ఎగుమతి చేసినదానికంటె దిగుమతి చేసుకున్న వస్తువులు 6.4 కోట్ల దాకా అదనంగా తేలినవి.

పాకిస్తాన్‌లోని పరిణామాలు
లోకసభకు ఆరు అడ్జర్న్‌మెంటు తీర్మానాలు

న్యూఢిల్లీ, నవంబర్ 17—[illegible]

[illegible] తర్వాత, విదేశ వ్యవహారాలపై ఒక్కరోజో, లేదా మరొక సందర్భంలోనో సభ వారు తగిన చర్చ జరుపవచ్చునని ప్రధాని సూచించారు.

పాకిస్తాన్ ప్రెసిడెంట్ (జనరల్ అయూబ్ ఖాన్) యుద్ధపు బెదిరింపులతో ప్రకటనలు చేయడం, ఇండియా సరిహద్దులలో పాకిస్తాన్ సైన్యాల సంచలనం, పాకిస్తాన్ నుంచి సాయుధులైన వ్యక్తులు విరివిగా ఇండియాలోకి చొచ్చుకొని రావడంవంటివాని ద్వారా ఇండియా శాంతికి, భద్రతకు కలుగుతున్న తీవ్రమైన ప్రమాదాన్ని గురించి చర్చించాలని ఈ అడ్జర్న్‌మెంట్ తీర్మానాలలో ఒకటి కోరుతున్నదని స్పీకర్ ప్రకటించారు.

ఢాకాలోని ఇండియా డిప్యూటీ హైకమిషన్ అకౌంటెంట్, ఆయన సతీమణిపైన రెండు రోజుల కిందట తూర్పు బెంగాల్ రైల్వే స్టేషన్‌లో జరిపిన దౌర్జన్యాన్ని గురించి చర్చించాలని కోరుతూ పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ హేమ్‌బారువా ఒక అడ్జర్న్‌మెంట్ తీర్మానం తెచ్చారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగే, జనరల్ ఆయూబ్‌ఖాన్ బెదరింపుల దృష్ట్యా పాకిస్తాన్‌కు ఇంకా అమెరికా ఆయుధాలను సప్లయి చేయడం ఇండియాకు ప్రమాదాన్ని తెచ్చిపెట్టగలదని తన అడ్జర్న్‌మెంట్ తీర్మానంలో చెప్పారు.

ఇండియా తూర్పు సరిహద్దులలో పాకిస్తానీ అధికారులు, సైనికులు కొనసాగిస్తున్న శత్రు చర్యలను గురించి చర్చించాలని శ్రీ ఎస్. జి. గోరే తమ తీర్మానంలో సూచించారు.

ఇండియాతో యుద్ధాన్ని నివారించగల అవకాశాన్ని సూచించగలనంటూ రాజా మహేంద్ర ప్రతాప్ ఒక తీర్మానం తెచ్చారు. పాకిస్తాన్ కనక ఇండియా మీద దండయాత్ర చేస్తే, అది తమ మీద దండయాత్రగా పరిగణించేటట్లు ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్‌లతో ఇండియా ఒడంబడిక చేసుకోవాలని ఈయన సూచించగానే సభ్యులు నవ్వారు.

పాకిస్తాన్‌తో తెగతెంపులు
హిందూమహాసభ కార్యవర్గం అభ్యర్థన

బొంబాయి, నవంబర్ 16—నేటితో సమాప్తమైన అఖిల భారత హిందూ మహాసభ కార్యవర్గం ద్వితీయ సమావేశంలో ప్రస్తుత పాకిస్తాన్ ప్రభుత్వంతో దౌత్య సంబంధాలు పూర్తిగా తెగతెంపులు చేసుకోవాలని భారత ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది.

బొంబాయి, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. తాత్కాలికాధ్యక్షుడు శ్రీ మహంత్ దిగ్విజయనాథ్ అధ్యక్షత వహించాడు.

భారత ప్రభుత్వం ఇప్పటి పాకిస్తాన్ మిలిటరీ నియంత ప్రభుత్వాన్ని గుర్తించరాదని, దీనిని దురాక్రమణచేసిన ప్రభుత్వంగా పరిగణించాలే గాని, చట్టబద్ధంగా ఏర్పడిన దానిలా భావించరాదని ఈ తీర్మానంలో హెచ్చరించబడింది.

పాకిస్తాన్‌లో సైనిక నియంతృత్వం భారత దేశం భద్రతకే భంగకరమని ఈ తీర్మానం అభిప్రాయపడింది.

గడచిన అక్టోబర్‌లో కమ్యూనిస్టు చైనా సైనికులు ఇండియా ప్రాంతంలో ప్రవేశించడం, తత్ఫలితంగా కాల్పులు జరగడం మొదలగు ఘటనలను కమిటీ తీవ్రంగా భావిస్తూ, ఇది సరిహద్దులోని కమ్యూనిస్టు సైనికులు క్రమశిక్షణలేక చేసే చర్యలు కాక, సోవియెట్ రష్యా మద్దత్తుతో చైనా చేస్తున్న విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఈ కమిటీ భావిస్తున్నదని మరొక తీర్మానంలో తెలుపబడింది. [illegible] కాలంనుంచే చైనాచూపు టిబెట్, నేపాల్, భూటాన్, లడఖ్, ఈశాన్య సరిహద్దు ప్రాంతాలపై వుండేదని ఈ తీర్మానం జ్ఞాపక పరచింది.

ఇప్పటి ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని భాషాప్రయుక్తంగా విడగొట్టాలని మరొక తీర్మానం చేసింది.

దేశ రక్షణకోసం హిందువులు ముఖ్యంగా పాకిస్తాన్‌లో మిలిటరీ పాలనదృష్ట్యా, సైనిక శిక్షణ పొందాలని మరొక తీర్మానం చేసింది.

పాకిస్తాన్‌కు కెనడా సహాయం
సూత్రప్రాయంగా అంగీకారం

కరాచీ, నవంబర్ 16—పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నేడు కెనడా ప్రధాని జార్జి డిఫెన్‌బేకర్‌తో జరిపిన చర్చల ఫలితంగా నిర్దుష్టమైన నిర్ణయాలు ఏమీ జరుగలేదని, పాకిస్తాన్‌కు కెనడా సహాయం చేయాలని సూత్రప్రాయంగా అంగీకరించబడిందని తెలుస్తున్నది. ఈ విషయమై కూడా ఉభయదేశాల ప్రతినిధులు ఇంకా చర్చలు జరుపవలసి వుంది. ఈ చర్చలలో ఇండో—పాక్ సంబంధాలవంటి సమస్యలు కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తున్నది. ఈ పరిస్థితులలో ఇండో—పాక్ విభేదాలను గురించి పరిష్కరించడానికై డిఫెన్‌బేకర్ మధ్యవర్తిత్వం జరిపే అవకాశమేమీలేదని కూడా తెలుస్తున్నది.

చీనా రేకు కుప్ప డబ్బాతో అణుశక్తి 'రియాక్టర్'

మాంచెస్టర్, నవంబర్ 16—మాంచెస్టర్ విశ్వవిద్యాలయంలో ఒకరున్న ఒక ప్రయోగంలో ఉపయోగించడానికి, చిత్తు [illegible]

[illegible]

ఈ చీనా రేకు డబ్బాలోకి మధ్య, అణుశక్తి ఉత్పాదక ద్రవ్యం యురేనియం పైన [illegible] ఉంచడానికి ఒక ప్లాస్టిక్ స్తంభాన్ని ఉపయోగించారు. దీనితో రేడియో ధార్మిక శక్తియుక్తమైన న్యూట్రాన్ ఉత్పాదక ద్రవ్యం [illegible]. పిమ్మట డబ్బాను, ప్లాస్టిక్ స్తంభం చుట్టూ [illegible] నీటితో నింపారు.

ఈ క్రొత్తరకం అణుశక్తి "రియాక్టర్" నుంచి రేడియో ధార్మిక శక్తి బయటికి ప్రసరించకుండా దాని చుట్టూ ఇప్పుడు బలమైన సిమెంట్—కాంక్రీట్ గోడను కడుతున్నారు.

ఆంధ్రా బ్యాంకి ఉద్యోగి హత్య

(1 వ పేజీ తరువాయి)

రూపాయల నోట్లు సైజులో గల తెల్ల కాగితాలను మార్చడానికి హంతకులు ప్రయత్నించిన సందర్భంలోనే వివాదం చెలరేగి సూర్యనారాయణ హత్యకు దారితీసినట్లు తెలుస్తున్నది.

ఆంధ్ర బ్యాంకి హెడ్ ఆఫీసుకు ఎదురుగా శుక్రవారం మధ్యాహ్నం నారాయణస్వామి కారు నిలబడి వున్నదని, దానిలోనికి సూర్యనారాయణ ఎక్కగానే ఆ కారు గబగబా పారిస్ కార్నర్‌వైపు వెళ్ళిందని, అక్కడ ఆ కారులోనికి ఇద్దరు పంజాబీలు ఎక్కినారని తెలుస్తున్నది.

రిజర్వు బ్యాంకికోసమై బీచ్‌రోడ్‌పై నిర్మిస్తున్న భవనాలవద్దకు ఆ కారు చేరేసరికి, కారులో వున్నవారు నోట్లు మార్చుకొనడానికి ప్రయత్నించినారని, అప్పుడు సూర్యనారాయణ వద్ద గల అసలు నోట్లకు మారుగా, పైన కింద మాత్రం రూపాయల నోట్లు పెట్టి మధ్యలో తెల్ల కాగితాలు వున్న కట్టలను ఆయనకు ఇవ్వడానికి ప్రయత్నించడం జరిగిందని, అప్పుడు తను మోసగించబడుతున్నానని గ్రహించి, కారు నుంచి బయటపడడానికి సూర్యనారాయణ ప్రయత్నించినాడని తెలుస్తున్నది.

అయితే ఆయనను దిగనివ్వకుండా కారులో వున్నవారు అడ్డపడినారని, తర్వాత కారువెళ్ళుతూ వుండగానే సౌత్ బీచ్ రోడ్‌లోని ఐరెన్ బ్రిడ్జి వద్ద సూర్యనారాయణ హత్య గావించబడినాడని కూడా తెలుస్తున్నది.

దారినపోయే వారు అనుమానించకుండా కారు తలుపులు మూసివేయబడినవట కూడా.

బీచ్ రోడ్‌మీద ఉత్తరంగా వెళుతున్న ఈ వాక్సాల్ కారు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయం దగ్గరికి వెళ్ళేసరికి చెడిపోయిందట. అంతట కారు యజమాని నారాయణస్వామి అయిదుగురు రిక్షావాళ్లను పిలిచి, వాళ్లచేత ఓషియానిక్ హోటల్‌దాకా దానిని త్రోయించుకొని వెళ్లినాడట.

అక్కడ ఒక మెకానిక్ సహాయంతో కారును బాగుచేసి, చెంగల్పట్టువైపు కారును తీసికొని వెళ్లినాడట.

కారుతో వున్న సూర్యనారాయణ శవాన్ని చెంగల్పట్టు సమీపంలో పారవేసిన తరువాత ఈ కారు తిరిగి వస్తూ వుండగా, ఆ కారు మళ్లీ చెడిపోయిందట. అంతట దానిలో వస్తున్న నారాయణస్వామి మద్రాసు దాకా నడిచివచ్చి, ఒక మెకానిక్‌ను తీసికొని, టాక్సీలో వెళ్లి కారును బాగు చేయించుకొని, దానిని తీసికొని

సూర్యనారాయణ శవం దొరికినచోట పోలీసులకు రక్తపు మరకలు గల గుడ్డలు దొరికినవి. నల్లటి వాక్సాల్ కారు కూడా పోలీసులకు దొరికింది.

రిజర్వు బ్యాంకి భవనం ఎదుట కారులో వున్నవారు గుంజుకుంటూ వుండగా చూసినవారు, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయం ఎదుటి నుంచి కారును త్రోసికొని వెళ్లిన రిక్షావాళ్లు, నారాయణస్వామి మోటార్ మెకానిక్‌ను తీసికొని వెళ్లడానికి ఉపయోగించిన టాక్సీ కూడా దొరికినవి.

సూర్యనారాయణతోను, నారాయణస్వామితోను కారులో ప్రయాణం చేసిన ఇద్దరు పంజాబీలకోసం పోలీసులు గాలిస్తున్నారు.

సూర్యనారాయణ పచ్చయప్ప కాలేజీలో చదివి బి. ఏ. ఆనర్స్ డిగ్రీ పొందాడు. సినిమాలలో వేషాలు కూడా వేస్తూ వుండేవాడు. ''సువర్ణమాల'', ''స్వప్నమాయ'', ''సీతారామాంజనేయ యుద్ధం'' మున్నగు సినిమాలలో ఆయన నటించాడు. ప్రస్తుతం అరెస్టు చేయబడిన నారాయణస్వామి కూడా గ్రాడ్యుయేట్. చాలా సినిమాలలో నటించాడు. నారాయణస్వామి, సూర్యనారాయణ అయిదు సంవత్సరాలుగా స్నేహితులని చెప్పబడుతున్నది.

కాపీ రైట్స్
ఇండో-పాక్ ఒడంబడిక విషయమై చర్చలు

న్యూఢిల్లీ, నవంబర్ 17—నేడు లోకసభలో ప్రధాని నెహ్రూ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ కాపీరైట్స్ విషయమై పాకిస్తాన్‌తో ఇండియా చేసుకొనదలచిన ఒడంబడిక విషయమై ఏమాత్రం అభివృద్ధి గాంచలేదని చెప్పారు.

ఈ సందర్భంలోనే అన్వార్ హర్వాని ప్రశ్నకు ప్రధాని నెహ్రూ సమాధానం చెబుతూ సాహిత్య అకాడెమీ ప్రచురించిన మౌలానా అజాద్ రచనలు పాకిస్తాన్‌లోకూడా ప్రచురించబడినవని అన్నారు.

లోకసభ శీతాకాలపు సమావేశం నేడు ప్రారంభమైంది.

నికోసియా, నవంబర్ 15— సైప్రస్ గవర్నర్ సర్ హ్యూఫుట్ నేటి రాత్రి రేడియోలో ఒక విజ్ఞాపన చేస్తూ దీవిలో దౌర్జన్యాలు చెలరేగకుండా వారించడానికి శాయశక్తులా యత్నించవలసిందని కోరాడు.

రైస్, పిండి మిల్లులలో కార్మికుల కనీస వేతనాల నిర్ణయం
పరిస్థితులను పరిశీలించడానికి కమిటీ నియామకం

హైదరాబాద్, నవంబర్ 16—మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లోని రైస్ మిల్లులు, పిండి మరలలో పని చేసే కార్మికులందరికి అన్వయించే విధంగా కనీస వేతనాలను నిర్ణయించడానికి ఆయా మిల్లులలో, మరలలో సర్వీసు నిబంధనలను పరిశీలించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది.

ఇంతకుముందే నిర్ణయించబడ్డ వేతనాల విషయమై కూడా ఏమి చెయ్యవలసినదీ ఈ కమిటీ సలహా ఇవ్వగలదు.

ఈ కమిటీకి వ్యవసాయ శాఖ రాష్ట్ర మార్కెటింగ్ ఆఫీసర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఫ్యాక్టరీల రీజినల్ ఇన్‌స్పెక్టర్ (కాకినాడ), వరంగల్లులోని ఫ్యాక్టరీ రీజినల్ ఇన్‌స్పెక్టర్, ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కె. నాగభూషణంగారు (భీమవరం), శ్రీ జాలయ్య (ఎం. ఎల్. ఎ.), శ్రీరాంపిళ్ల సయ్యద్ అప్పారస్వామి, డాక్టర్ జి. ఉపేంద్రరావు (ఖమ్మంమెట్టు) గార్లు కూడా కమిటీలో సభ్యులుగా వుంటారు.

ఆరు మాసాలలో తుది నివేదిక అందజెయ్యాలని ప్రభుత్వం కమిటీని కోరింది.

తక్కువ పొలంలో హెచ్చు పంటలు
చైనాలోని కొత్త పద్ధతి

ఎర్నాకులం, నవంబర్ 15— కేంద్ర సహకార, వ్యవసాయమంత్రి డాక్టర్ పంజాబురావ్ దేశముఖ్ నేడిచ్చట మాట్లాడుతూ వ్యవసాయోత్పత్తిని పెంచడానికి ఎంతగానో కష్టపడి పని చేస్తున్న చైనా రైతును ఆదర్శంగా తీసుకొనాలని భారత రైతాంగానికి సలహా చెప్పారు.

ఈ మధ్యనే చైనాలో పర్యటించి వచ్చిన డాక్టర్ దేశముఖ్ తిరువేంద్రం జిల్లా కర్షక సమాజ్ సభలో ప్రసంగిస్తూ చైనా రైతులు చేతులతో అయిదు నుంచి 14 అడుగుల లోతు వరకు త్రవ్వి, ఎరువులతోను, మలమూత్రాలతోను పొరలు పొరలుగా పొలాలను పై వరకు మరమ్మత్తు చేసుకుంటూ వస్తారని అన్నారు. ఇలా ఎకరాకు 380 టన్నుల వరి పంటను, అంటే చదరపు అడుగుకు 18 పౌండుల వరిని పండిస్తున్నారని చెప్పారు. ఇలా నూరు చదరపు అడుగుల పొలంలో పండించిన పంట అయిదుగురు వున్న కుటుంబానికి సాలు పొడుగునా తిండికి సరిపోగలదని వివరించారు. ఇండియాలో భూములను ముక్కలుగా, చెక్కలుగా పంపిణీ చేసుకొనే సమస్యను పరిష్కరించుకొనేవరకు ఇండియాలో కూడా ఈ పద్ధతులను అనుసరించడం సముచితం కాగలదని అన్నారు. అందులోను మలమూత్రాలను ఎరువులుగాపూర్తిగా వినియోగించుకొనడానికి అలవాటు పడాలని నొక్కి వక్కాణించారు.

తిండిగింజల టోకు వ్యాపారం
కేరళ ముఖ్యమంత్రి వివరణ

తిరువేంద్రం, నవంబర్ 16—కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నిన్నను ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించాలని, సహకార సంఘాలను చురుకుగా అభివృద్ధి చేయాలని జాతీయాభివృద్ధి మండలి చేసిన నిర్ణయాలు ''అత్యంత ప్రాధాన్యమైనవి''గా వర్ణించారు. ఈ నిర్ణయాలను అమలు జరపడంలో రాష్ట్రంలోని అన్ని వర్గాలు రాజకీయ విభేదాలు లేకుండా తమతో సహకరించాలని కోరారు కూడా.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను అమలు జరపడంలో ఎదుర్కొంటున్న చిక్కులను ధైర్యంగా ఎదుర్కొనాలని కూడా జాతీయాభివృద్ధి మండలివారు నిర్ణయించారని చెప్పారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు పెట్టుబడిగా 4,800 కోట్ల రూపాయలను నిర్ణయించి, అప్పటి ధరల స్థాయి ప్రకారం ఉత్పత్తి కోటాలను నిర్ణయించడం జరిగిందని అన్నారు. కాని ఈమధ్యను ధరలు పెరిగిపోవడంతో ప్రణాళికకు పెట్టుబడి మొత్తాన్ని పెంచడమో, లేదా ఉత్పత్తి కోటాలను తగ్గించడమో చేయవలసిన పరిస్థితి ఏర్పడినట్లు వివరించారు. అయితే, ఆదిలో లక్షించిన మేరకు ఉత్పత్తి కోటాలను ఇప్పటి పరిస్థితులలో సాధించడానికి ఎంత పెట్టుబడి అదనంగా కావాలనేది దురదృష్టవశాత్తు ప్లానింగ్ కమిషన్‌వారు అంచనా వేసి చెప్పలేదని అంటూ, అలా అంచనానువేస్తే, ఇప్పుడు లక్షిస్తున్న 4,500 కోట్ల రూపాయల పెట్టుబడిలోను ఆదిలో ఉద్దేశించిన ఉత్పత్తి కోటాలనునూటికి పాతికనుంచి ముప్ఫై వంతులకు తక్కువగా సాధించవచ్చునని తాను భావిస్తున్నట్లుగా చెప్పారు.

అయితే, పరిస్థితులు శృతిమించినట్లుగాను, తగినంతగా పెట్టుబడులు లభించనందున ప్రణాళికల లక్ష్యాలను, ఉత్పత్తి కోటాలను తగ్గించాలనిగాని జాతీయాభివృద్ధి మండలివారు భావించడంలేదని కూడా కేరళ ముఖ్యమంత్రి అన్నారు. పైగా ఇప్పుడు ఎదుర్కొన్న చిక్కుల పరిష్కారానికి అది కొన్ని నిర్ణయాలు చేసిందని, అందులో ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించడం, సహకార సంఘాల అభివృద్ధి అనేవి ప్రధానమైనవిగా వున్నాయని శ్రీ నంబూద్రిపాద్ వివరించారు.

ప్రెసిడెంట్ ప్రసాద్

ఉజ్జయిని, నవంబర్ 16—ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నవంబర్ 20 వ తేదీన స్పెషల్ ట్రెయిన్‌లో ఇక్కడికి వచ్చి, ఇక్కడ మూడు రోజులు వుంటారు. ఆయన ఇక్కడ జరగనున్న కాళిదాస జయంత్యుత్సవాలకు హాజరు కానున్నారు.

శాంతి, భద్రతల పరిరక్షణ
పోలీసుశాఖ కృషికి ముఖ్యమంత్రి ప్రశంస

హైదరాబాద్, నవంబర్ 16—ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు నిన్న సాయంకాలం ఇక్కడ ప్రసంగిస్తూ, పోలీసులకు, ప్రజలకు మధ్య మరింత సహకారంతో రాష్ట్రంలో నేరాల సంఖ్యను తగ్గించివేయడానికి అవకాశాలు కలవన్నారు.

ఆంధ్రప్రదేశ్ పోలీస్, ఫైర్ సర్వీసుల రెండవ సమావేశం ముగింపు సందర్భంలో నిన్న పోలీస్ స్టేడియంలో జరిగిన ఉత్సవంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ, బలప్రయోగం లేకుండా శాంతి భద్రతలను కాపాడడంలో ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ ప్రఖ్యాతి పొందినదని, నేరాల సంఖ్యను కూడా తగ్గించగలిగిందని తెలియజేశారు.

పోలీసు శాఖలో ఆఫీసర్లకు, సిబ్బందికి మధ్య, పోలీసులకు, ప్రజలకు మధ్య సుహృద్భావపూర్వకమైన సంబంధాలు పెంపొందడం ప్రశంసనీయమన్నారు. పోలీస్ శాఖ ఘన విజయాలను సాధించడానికి అదే కారణమన్నారు.

పోలీస్ ఇన్‌స్పెక్టర్—జనరల్ శ్రీ పి. కె. కె. నంబియార్ మాట్లాడుతూ, పరిశోధన జరిపే నేరాల సంఖ్య నూటికి 36 వంతులనుంచి 42 వంతుల వరకు పెరిగిందని, మూడు రాయలసీమ జిల్లాలలో హత్యల సంఖ్య 220 నుంచి 174 వరకు తగ్గిపోయినదని వెల్లడించారు.

హైదరాబాద్‌లో ప్రకాశం విగ్రహం
అసెంబ్లీ భవనం వద్ద ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు

హైదరాబాద్, నవంబర్ 16—హైదరాబాద్‌లో కీర్తిశేషులు శ్రీ టంగుటూరి ప్రకాశం స్మారకార్థం విగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి విరాళాలను వసూలుచేసే నిమిత్తం మేయర్ శ్రీ కె. కృష్ణస్వామిగారు అధ్యక్షుడుగా ఒక కమిటీఏర్పాటు చేయబడింది.

అసెంబ్లీ భవనానికి ఎదురుగా వున్న పెద్ద స్థలంలో ప్రకాశం విగ్రహాన్ని నెలకొల్పడానికి నిశ్చయింపబడింది. ఈ స్థలంలోనే పూలతోట కూడా వేయడానికి ప్రతిపాదించబడింది. ఈ విగ్రహ ప్రతిష్ఠాపనకు 30,000 రూపాయల సొమ్ము ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

మహిళా సేవాసమాజ్
హైదరాబాద్ శాఖకు ప్రారంభోత్సవం

హైదరాబాద్, నవంబర్ 16—స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు నేటి సాయంకాలం ఇక్కడ ప్రసంగిస్తూ సర్వీసులలో అవినీతి ప్రబలడంవల్ల ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లగలదని హెచ్చరించారు.

మహిళా సేవా సమాజ్ హైదరాబాద్ శాఖకు మంత్రి శ్రీ సంజీవయ్య గారు ప్రారంభోత్సవం చేస్తూ, జిల్లాలలో పర్యటించినప్పుడు అవినీతి ప్రబలిపోతున్నదన్న అభిప్రాయం కలిగిందని పేర్కొన్నారు.

ప్రణాళిక కేటాయింపులను సద్వినియోగ పరచాలని, అవినీతిని నిర్మూలించడం అందరి కర్తవ్యమని ఆయన అన్నారు.

కుటీర పరిశ్రమలను, చేతి వృత్తులను ప్రారంభించి అదనపు ఆదాయాన్ని సంపాదించడానికి స్త్రీలకు తోడ్పడాలని ఆయన సూచించారు.

శ్రీమతి డి. కృష్ణవేణి సంజీవయ్యగారు బాలల విభాగానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీమతి రమణమ్మ చంద్రారెడ్డిగారు పఠన మందిరానికి, హిందీ తరగతులకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీమతి జి. రాధాబాయి వరసింగరావుగారు నృత్య, సంగీత విభాగాలకు, శ్రీమతి కళా రాజేశ్వరమ్మ వెంకటరావుగారు చర్కా విభాగానికి, శ్రీమతి బి. ఏ. సుబ్రహ్మణ్యంగారు కుట్టు తరగతులకు, శ్రీమతి ఎస్. ప్రమీల భగవాన్‌దాసుగారు ఆటల విభాగానికి ప్రారంభోత్సవం చేశారు.

కోర్టుఫీజుల చట్టం
కొన్ని దరఖాస్తులకు రెమిషన్ మంజూరు

హైదరాబాద్, నవంబర్ 16— ఆంధ్ర కోర్టు ఫీజుల, దావాల విలువల చట్టం కింద మొత్తం రాష్ట్రంలో కొన్ని దరఖాస్తులపై చెల్లించవలసిన ఫీజులను రద్దుచేస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువుచేసింది.

ఈ దిగువ దరఖాస్తులపై కోర్టు ఫీజులు రద్దు చేయబడినవి. ఏ నిందితుడైనా తనపై మోపబడిన నేరం విషయమై దాఖలు చేసిన దరఖాస్తులు లేక పిటిషన్‌లు, ప్రభుత్వానికి, లేక రెవిన్యూబోర్డుకు, లేక చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారికి, లేక పబ్లిక్ ఆఫీసరుకు, లేక పబ్లిక్ ఆఫీసుకు ప్రజా శ్రేయస్సుకు సంబంధించిన విషయాన్ని గురించి దాఖలు చేయబడిన అప్లికేషన్‌లు లేక పిటిషన్‌లు. ఈ అప్లికేషన్‌లు ప్రజా సన్నద్ధ తరఫునగాని, ప్రజాసంస్థచేగాని, రాష్ట్ర, కేంద్ర శాసన సభ్యులుగాని, ఆ ప్రత్యేకమైన సమస్యలలో ప్రత్యక్షంగా ఆసక్తిలేని వ్యక్తిగాని దాఖలుచేసినప్పుడు కోర్టు ఫీజులు మినహాయింపబడగలవు.

ఖాన్‌సాహెబ్ హంతకునికి ఉరిశిక్ష

లాహోర్, నవంబర్ 17—డాక్టర్ ఖాన్ సాహెబ్‌ను హత్య చేసినాడన్న నేరంపై అతా మహమ్మద్‌కు లాహోర్ జిల్లా సెషన్స్ జడ్జి మరణశిక్ష విధించారు.

ఈ హత్యకై జరిగిన కుట్రలో సంబంధం కలదన్న ఆరోపణపై అరెస్టుచేసి, విచారించబడిన ఖాక్సార్ నాయకుడు అల్లామా మష్రికీని సెషన్స్ జడ్జి నేరం రుజువు కాలేదని విడిచిపుచ్చారు.

యు. పి. మంత్రి వర్గంలో మార్పు

ఇప్పటి వారిలోనే సర్దుబాట్లు

(మన విలేకరి)

లక్నో, నవంబర్ 16—ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గంలోని ఇద్దరు డిప్యూటీ మంత్రులను ఉపమంత్రులుగాను, నలుగురు పార్లమెంటరీ కార్యదర్శులను డిప్యూటీ మంత్రులుగాను మార్పుచేయడంలో డాక్టర్ సంపూర్ణానంద్ తన మంత్రివర్గాన్ని నేడు పునర్నిర్మాణం చేశారు.

మంత్రుల శాఖలలో కూడా జరిగిన మార్పులవల్ల శ్రీ సయ్యద్ అలీ జహీర్ ఆర్థిక మంత్రిగా వచ్చారు.

నేడు కొత్త మంత్రుల నియామకం జరగలేదు. బహుశా త్వరలోనే నియమించడం జరుగుతుందని తెలుస్తున్నది.

ఉపమంత్రులుగా (డిప్యూటీ మినిస్టర్లుగా) నియమించబడినవారిలో శ్రీ ... సింగ్ నేగీ, శ్రీ లక్ష్మీనారాయణ ... గార్లు వున్నారు. శ్రీ ... శాఖను, శ్రీ ఆచార్య ... శాఖలను నిర్వహిస్తారు.

డిప్యూటీ మంత్రులుగా నియమించబడిన నలుగురు పార్లమెంటరీ కార్యదర్శులలో శ్రీ హెచ్. ఎస్. ... (కార్మిక), శ్రీ ... సింగ్ ఆర్య (మెడికల్, ఆరోగ్య), శ్రీ ... సింగ్ (పి. డబ్ల్యు. డి.) శ్రీ ... యాదవ్ (స్థానిక స్వపరిపాలన) వున్నారు.

ప్రస్తుతం ఆర్థిక మంత్రిగా నియమింపబడిన శ్రీ అలీ జహీర్ ఇంతవరకు ఆహారం, పోలీసు సప్లయిలు, న్యాయ శాఖా మంత్రిగా వుండేవారు. ఇంతవరకు ఆర్థిక మంత్రిగా వున్న శ్రీ చరణ్ సింగ్ ఇకనుంచి విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్, రెవిన్యూ శాఖలను నిర్వహిస్తారు. ఇంతవరకు విద్యుచ్ఛక్తి శాఖా మంత్రిగా వున్న శ్రీ హుకుంసింగ్ న్యాయ, ఆరోగ్య, మెడికల్ శాఖలను నిర్వహిస్తారు. ప్లానింగ్, పరిశ్రమలు, పరిపాలనా నిర్వహణ శాఖలతోపాటు కార్మిక శాఖను కూడా స్వీకరించారు. శ్రీ కమలాపతి త్రిపాఠీ హోం, విద్య, సమాచార శాఖలతో పాటు హరిజన సంక్షేమశాఖను కూడా స్వీకరించారు.

తిరువేంద్రం, నవంబర్ 16—కేరళ ముఖ్య మంత్రి శ్రీ నంబూద్రిపాద్, ఆర్థిక మంత్రి శ్రీ అచ్యుతమీనన్ నే డిచ్చట జరిగిన స్మాల్ సేవింగ్స్ సభలో మాట్లాడుతూ స్వల్ప మొత్తాల పొదుపు ఈ స్కీముకు సమకూర్చడం దేశభక్తితో కూడిన విధ్యుక్తధర్మంగా ప్రతి పౌరుడు భావించాలని విజ్ఞప్తి చేశారు.

మర్దాన్ సెంట్సు
అన్నిచోట్ల దొరకును
... సత్యనారాయణరావు & కో.

గొంతు నొప్పి తక్షణం పోయింది
అతని గొంతు నొప్పిగా వుండి, మండుచుండెను, అతని గుండెలో భారంగా నుండెను. అతడేమి చెయ్యాలి? అతడు గొంతు మరియు గుండె దిక్కలైన పెప్స్ సీసాకోసం మందుల వ్యాపారి వద్దకు వెళ్లాడు. అతడు అరుపమైన పెప్స్ బిళ్లలను చప్పరించ నారంభించాడు. నివారణ అద్భుతం. త్వరలో అందలి రమనకర ఆవిరులు క్రిములన్నిటిని చంపి నొప్పులను పోగొట్టినవి. గొంతు మరియు గుండె దిక్కలైన పెప్స్ అతని గొంతు నొప్పిని ఒక్క రోజులో నివారించినవి.
పెప్స్
గొంతు మరియు గుండె దిక్కలు దగ్గులు, రొమ్ము పడిశెములు, గొంతు నొప్పులు, జలుబులకు.
సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.,
ఏజంట్లు: ... అండ్ కో., ...
86, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు-3.

ఇతర గ్రహాలలో ప్రాణికోటి ఉనికిపై పరిశోధనలు

దుందుడుకుతనం తెచ్చిపెట్టగల ప్రమాదాలపై బ్రిటిష్ శాస్త్రజ్ఞుని హెచ్చరిక

లండన్, నవంబర్ 16—

సూర్య కుటుంబానికి చెందిన తక్కిన గ్రహాలలో కూడా జీవరాసులు కలవా అనే విషయాన్ని కనుగొనడానికి మానవుడు "దుందుడుకుతనం"తో పట్టుదలగా ప్రయత్నిస్తున్నాడని జోడ్రెల్ బ్యాంక్‌లోని రేడియో ఎస్ట్రానమీ స్టేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఏ. సి. బి. లొవెల్ నేడు హెచ్చరిక చేశాడు.

నా.., రోదసి ... విశేషాలు గ్రహించడానికి, రహస్యాలను భేదించడానికి జరుగుతున్న ఈ ప్రయత్నాలవల్ల అతి భయంకరమైన ప్రమాదాలతో కూడుకున్న ... అంతరిక్షంలోనికి ... అమెరికా ఇటీవల ప్రయోగించిన 'పయొనీర్' రాకెట్ రోదసి కుహరంలో ప్రయాణించినప్పుడు దాని జాడను జోడ్రెల్‌బ్యాంక్‌లోని రేడియో టెలిస్కోప్ ద్వారా కనిపెట్టి తెల్పిన ఈ ప్రొఫెసర్ వక్కాణించాడు.

నేను బి. బి. సి. లో (సంగీతం) ... ప్రొఫెసర్ లోవెల్ ఇంకా యిలా వివరించాడు:

"సూర్య కుటుంబంలోని తక్కిన గ్రహాలలో ఏదో రూపమైన ప్రాణికోటులు ఏదో ఒక రూపంలో వుండి వుండవచ్చునని శాస్త్రజ్ఞులు చాలాకాలంగా తర్జనభర్జనలు చేస్తూనే వున్నారు. ఈ సమస్యను అవో యిటో తేల్చివేయాలని ఇప్పుడు మనం దుందుడుకు తనంతో పట్టుదలగా ప్రయత్నాలను సాగిస్తున్నాము.

రష్యన్‌ల పరిశోధనలు

"విశ్వసృష్టి రహస్యానికి సంబంధించి రష్యన్‌లు రూపొందించిన సిద్ధాంతాలు భౌతిక తత్వసంప్రదాయాలు ప్రాతిపదికగా గలట్టివి. మొత్తం ప్రపంచంలో లభ్యం కాగల అత్యుత్తమ ఖగోళశాస్త్రంతో సోవియట్ ఖగోళశాస్త్రం పోటీ చేయగల నూతన శకం ఇప్పుడు ప్రారంభమైంది. సౌర కుటుంబానికి సంబంధించి ఇటీవల సోవియట్ శాస్త్రజ్ఞులు జరిపిన పరిశోధనల ఫలితాలను చూస్తే యుద్ధానంతరం సోవియట్ యూనియన్‌లో ఖగోళశాస్త్ర పరిశోధనలలో ఎంత గొప్ప అభివృద్ధి జరిగినదో బోధపడుతుంది. నక్షత్రశాస్త్రంలోను ఖగోళశాస్త్ర పరిశోధనలలో మొత్తం ప్రపంచంలో సాధించబడగల విజ్ఞానంకంటె ఘనతరమైన విజయాలను రష్యా సాధించగలదని నేను భావిస్తున్నాను.

భూమండలావతరణం

"మన భూగోళం సంకలన క్రియవల్ల ఏర్పడింది. అంటే పరస్పర సంఘర్షణవల్ల చిన్నాభిన్నములైన మూలాధాతువుల సూక్ష్మ శకలాలు విశ్వాంతరాళంలో నిండివున్న ప్రక్కన ధూళి రేణువులతో ఏకమవడంవల్ల ఏర్పడిందనిపిస్తుంది.

"ఈ ప్రేయ సత్యం కావడానికి కొన్ని కోట్ల సంవత్సరాలు పడుతుంది. మన భూగోళం విశ్వాంతరాళ ధూళి వర్షఘాతానికి గురికావడం ఇప్పటికీ కొనసాగుతూనే వున్నది. ఈ విధంగా సంవత్సరానికి కొన్నికోట్ల టన్నుల ధూళిరేణువుల దెబ్బకు భూగోళం గురి అవుతున్నది. అయితే, భూగోళాన్ని రక్షణ కవచంవలె ఆవరించివున్న వాతావరణం ఈ సూక్ష్మధూళికణాలు భూతలాన్ని చేరకుండా నివారిస్తున్నందున, ఈ విషయాన్ని తెలుసుకోవడానికి మనం ఒక కృత్రిమ ఉపగ్రహాన్ని రోదసీ కుహరంలోనికి పంపవలసి వచ్చింది.

"భూగోళంగా రూపొందిన ఇట్టి ధూళి మేఘం 300 నుంచి 600 కోట్ల సంవత్సరాలకు పూర్వం ఏర్పడింది. అయితే, నక్షత్రాలు, నక్షత్ర రాసులు ఏర్పడి బహుశా 900 కోట్ల సంవత్సరాలకుపైగా అయివుంటుంది.

"ఈ మధ్యకాలంలో ఏమి జరిగిందో తెలుసుకుంటేనేగాని సూర్య కుటుంబం పుట్టు పూర్వోత్తరాలను గురించి తెలిసిన దానితో హాయిగా సంతృప్తి పడజాలము. ఈ విషయంపైనే మన గ్రహకుటుంబం పరిష్కృత పట్ల, మనకు తెలిసిన జీవరాసుల విశిష్టత పట్ల మన ఊహలు, జనన్తి ఆధారపడి వుంటాయి.

"రోదసీ కుహరపు లోతులలోని ప్రాంతాలలో కోటాను కోట్లాది సంవత్సరాలకు పూర్వం పరిస్థితులు ఎలాగ వుండేవో తెలుసుకోవడానికి తగిన యంత్రాలు, పరికరాలు ఇప్పుడు మనకు వున్నవి. కాని, మన సూర్య కుటుంబం విషయంలో మాత్రం ఈ ప్రాచీన చరిత్రను తెలుసుకొనడం సాధ్యం కాదు.

"మన నేర్పుగల మహాధూళి మేఘం క్రమంగా గ్రహాలుగా రూపొందినందున వాటి పుట్టుకకు సంబంధించిన విశేషాలు తెలుసుకొనడానికి తగు ఆధారాలు ఇప్పుడు దాదాపు లభించవనే చెప్పాలి. ఆ మేఘం పుట్టుకకు సంబంధించి ప్రచారంలో వున్న సిద్ధాంతాలను ప్రయోగాల ద్వారా ధ్రువపరచడానికి ఇప్పుడు అవకాశం లేకుండాపోయింది.

"అయితే, సౌర కుటుంబానికి సంబంధించిన నూతన విశేషాలు కృత్రిమ ఉపగ్రహాల ద్వారా నానాటికి ఎక్కువగా లభ్యమౌతున్నందున, మన భూగోళానికి ... సౌర కుటుంబంలోవున్న రోదసీలోని పరిస్థితులను గురించి ప్రచారంలో వున్న పెక్కు సిద్ధాంతాలలో కొన్ని మాత్రమే సక్రమమైనవని, సముచితమైనవని మున్ముందు తేలగలదు."

ఇండియాలో చెక్ వయొలిన్ విద్వాంసుని పర్యటన

ప్రేగ్, నవంబర్ 15—చెకొస్లావేకియాలో పేరుగాంచిన వయొలిన్ విద్వాంసులలో ఒకడైన రాడిస్లావ్ జాసెక్ త్వరలో ఇండియా సందర్శించనున్నాడు. ... యూనివర్శిటీలో మూడు సంవత్సరాలనుంచి వయొలిన్ బోధకునిగా పని చేసి యుండు ఈ యువ విద్వాంసుడు ఇండియా వెళ్లనున్నాడు.

న్యూయార్క్, నవంబర్ 15—ఇండియా ... శ్రీ ... ఐక్యరాజ్యసమితిలో ఇండియా ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించడానికి నేడు ... డకు వచ్చారు.

నాయకత్వంనుంచి వైదొలగడానికి నెహ్రూ సంసిద్ధత?

(మన విలేకరి)

లండన్, నవంబర్ 14—1955 వ సంవత్సరపు ... చట్టం సంబంధిత క్రింద ఇండియాకు ఒక కోటి స్టర్లింగ్ పౌనులు అప్పుగా యివ్వడానికి బ్రిటిష్ కోశాంగశాఖ నిర్ణయించుకున్నట్లు నేటి ఉదయం ఇక్కడ కామన్ వెల్త్ సంబంధాల శాఖా కార్యాలయం చేసిన ప్రకటనను వివిధ పక్షాలకు చెందిన అనేకమంది పార్లమెంటు సభ్యులు హర్షిస్తున్నారు. భారత ప్రధాని 69 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆనందసూచకంగా కోశాంగ మంత్రి శ్రీ హీత్‌కోట్ అమెరీ ఈ నిర్ణయం చేశాడని చెప్ప వచ్చునని వీరు అంటున్నారు.

కాగా, నేడు ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవం రావడంతో చాలామంది రాజకీయవేత్తలు "నెహ్రూ తరవాత ఇండియాలో పరిస్థితి ఏమౌతుంది?" అనే ప్రశ్నను గురించి మళ్లీ తర్జన భర్జనలు ప్రారంభించడానికి తిరిగి అవకాశం ఏర్పడింది. భారత ప్రజలకు సముజ్జ్వల భవిష్యత్తును రూపొందించే పనిని వయస్సులో తనకంటె చిన్నగా వుండే సమర్థుని కెవరికైనా అప్పగించాలని పండిట్ నెహ్రూ ఉవ్విళ్లూరుతున్నారని ఇండియాలోనే కాక ఇక్కడ కూడా జ్యోతిష్కులు తిరిగి జోస్యాలు చెప్పడం ప్రారంభమైంది.

నాయకత్వం నుంచి వైదొలగడానికి మానసికంగా సిద్ధపడుతున్న లక్షణాలు ఇప్పుడు ప్రధాని నెహ్రూలో కానవస్తున్నట్లు ఢిల్లీలోని పరిశీలక వర్గాలవారు అభిప్రాయ పడుతున్నారట. ఆయనలో ఇట్టి మార్పు కలగడానికి ఈ క్రింది రెండు కారణాలను వీరు చెబుతున్నారు. (1) వయస్సు మళ్లినందున తాను ఇంక చాలాకాలం బ్రతకనని విషయాన్ని ఆయన గుర్తించడం; (2) జాతీయ అంతర్జాతీయ వ్యవహారాలపై తనకు ఇంతవరకు వున్న భ్రాంతి తొలగిపోయినట్టు ఆయనలో భావం ఏర్పడడం.

ఈ క్రొత్త భావం ఫలితంగా, వైరాగ్యం పొందామనే చింతను తొలగించడానికి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చేసిన సూచనల పట్ల శ్రీ నెహ్రూ సుముఖత ఇనుమడించిందని భారత వ్యవహారాలు చక్కగా తెలిసిన ఒక ప్రముఖుడు పేర్కొన్నాడు. దేశీయ వ్యవహారాలలోను, అంతర్జాతీయ వ్యవహారాలలోను కూడా వరుసగా అనేకసార్లు ఆశాభంగాలు పొందిన ఫలితంగానే ప్రధాని నెహ్రూలో ఇట్టి వైరాగ్యం ఏర్పడిందని ఈయన వివరించాడు. హంగరీ, సూయజ్ మున్నగు వ్యవహారాలలో పాశ్చాత్య రాజ్యాలు చేసిన తప్పులను నిశితంగా విమర్శించడంలో నేమి, కమ్యూనిస్టు రాజ్యాలను తన సలహాలను పాటించేటట్టు చేయడంలో నేమి తాను కృతకృత్యుడను కాలేకపోయాననే భావం శ్రీ నెహ్రూలో ఇప్పుడు ఏర్పడింది. కమ్యూనిస్టు ప్రపంచం సరళ విధానాలను అనుసరించేటట్లు చేయాలనే ఆశయంతోను, ఆగ్నేయ ఆసియాతో చైనా సామరస్యపూర్వకంగా వ్యవహరించేటట్లు చేయాలనే ఆశయంతోను ఆయన పట్టుదలతో కృషి చేశారు. చైనా టిబెట్‌లో నిర్దాక్షిణ్యంగా అనుసరిస్తున్న దమన విధానాన్ని మానిపించడానికి, ఇండియా సరిహద్దులోని కొన్ని కొన్ని ప్రాంతాలు, భూటాన్ తనకే చెందాలనే చైనా వాదాన్ని ఖండించడానికి, బర్మాలో సాగుతున్న తంత్రాలలో అది జోక్యం పెట్టుకోకుండా చేయడానికి శ్రీ నెహ్రూ చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనందున, తన తటస్థ విధానం సార్థక్యం పొందలేదని ఆయన ఇప్పుడు భావిస్తున్నారు.

ఇండియా కలకాలం పాశ్చాత్య రాజ్యాల సహాయంపై ఆధారపడవలసిన స్థితి తప్పక పోతున్నందుకు కూడా ప్రధాని నెహ్రూ మనస్సులో బాధపడుతున్నట్లు తెలుస్తున్నది. ఒక్క విదేశీ కరెన్సీల కొరత కారణంగానే కాక దేశంలో చాలినంతగా వస్తుసంపద లభ్యం కాకుండా వున్నందున కూడా ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సక్రమంగా అమలు జరపకుండా దెబ్బ తినవచ్చునని ఇప్పుడు దాదాపు రూఢి అయింది.

పోతే, తనకు నుంచిన పని అప్పగించబడుతున్నందున నేమి, ప్రభుత్వ శాఖలు పెరిగిపోయినందున నేమి, కొద్దిపాటి మంది అనుభవజ్ఞులైన ఐ. సి. ఎస్. ఉద్యోగులకు పెక్కు బాధ్యతలు అప్పగించబడినందునసేమి పరిపాలనాయంత్రాంగం సమర్థంగా పనిచేయలేక దక్షతను కోల్పోతున్నది.

శ్రీమతి కుసుం గజపతిరాజుగారు

అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా

హైదరాబాద్, నవంబర్ 16—శ్రీమతి కుసుం గజపతిరాజుగారు ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

శ్రీమతి రాజుగారు విశాఖపట్నం జిల్లా గజపతి 'నగరం' జనరల్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికైనారు.

శ్రీమతి రాజుగారి రాజీనామాను అసెంబ్లీ స్పీకర్ ఆమోదించారు. ఈ విషయం గెజెట్‌లో అధికారపూర్వకంగా ప్రకటింపబడుతున్నది.

"బెర్లిన్‌పై ఎవరు దిగ్బంధన జరిపినా ప్రతి చర్యలు తప్పవు"

అడెనోవర్ హెచ్చరిక

బాన్, నవంబర్ 15— బెర్లిన్‌కు బయట ప్రపంచంతో సంబంధాలు రష్యనులుగాని, తూర్పు జర్మనులు గాని విచ్ఛేదించే పక్షంలో తాము ప్రతిచర్యలను తీసుకోగలమని పశ్చిమజర్మనీ ఛాన్సలర్ డాక్టర్ అడెనోవర్ నేడు అన్నాడు.

ఒక క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ, బెర్లిన్ ప్రతిపత్తి విషయమై సోవియట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ చేసిన ప్రకటన పశ్చిమ జర్మనీకే కాక, మొత్తం మీద ప్రపంచానికే మహాప్రమాదకరమైన పరిస్థితిని తెచ్చిపెట్టిందని డాక్టర్ అడెనోవర్ అన్నాడు.

సోవియట్ యూనియన్‌లో ఏమి జరుగుతున్నదో తెలియనందున మాస్కో వహించిన ఈ తీవ్ర వైఖరికి కారణమేమో గ్రహించడం అసాధ్యంగా వున్నదని ఆయన అన్నాడు.

వచ్చే నెలలో జరగనున్న సోవియట్ కమ్యూనిస్టు పార్టీ మహాసభలో మార్షల్ బుల్గానిన్‌పై చర్య వంటి ఆంతరంగిక వ్యవహారాలను గాక విదేశ వ్యవహారాలను గురించే శ్రీ క్రుశ్చేవ్ పర్యాలోచించుకున్నట్లు కనిపిస్తున్నదని, సెప్టెంబర్ 19 వ తేదీనాటి సోవియట్ సందేశానికి తాము సమాధానంగా యివ్వనున్న జవాబు అత్యవసరమైన ధోరణిలో వుండబోదని డాక్టర్ అడెనోవర్ పేర్కొన్నాడు.

జర్మనీ ఏకీకరణ సాధనకు తగు చర్యలను నిర్ణయించే నిమిత్తం నాలుగు 'రాజ్యాల ఉప సంఘాన్ని' ఏర్పాటు చెయ్యాలని పశ్చిమ జర్మనీ ప్రతిపాదించగా, ఆ ప్రతిపాదనను రష్యా సెప్టెంబర్ 19 వ తేదీనాటి సందేశంలోనే తిరస్కరించింది.

పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థచే కొత్తగా బాండుల జారీ

న్యూఢిల్లీ, నవంబర్ 16—

భారత పారిశ్రామిక ఆర్థిక సహాయసంస్థ నాలుగుకోట్ల రూపాయల మేరకు బాండులు జారీ చెయ్యడానికి నిర్ణయించింది. బాండులపై వడ్డీ నూటికి నాలుగున్నర రూపాయలు. పదేళ్ళకు బాండు మొత్తం చెల్లించివేయబడుతుంది.

బాండులు మొదట ఖరీదుచేసేటప్పుడు వాటి అసలు విలువతో నూటికి 99 రూపాయలు మాత్రమే చెల్లించవలసి వుంటుంది.

నవంబర్ 24 వ తేదీ నుంచి 29 వ తేదీ వరకు బాండులు జారీ చెయ్యబడుతవి. ఈ లోగానే అసలు మొత్తం వసూలైతే వెంటనే బాండుల జారీ నిలిపివేయబడుతుంది.

సంస్థలలో పెట్టుబడులు పెట్టేవారు విరివిగా బాండులు కొనడానికి ఈవరకే అంగీకరించారు. ప్రజలు కూడా హెచ్చుగా బాండులు తీసుకోగలరని ఆశిస్తున్నట్లు భారత పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ నేడు చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నది.

బాండులకు సంబంధించిన అసలు మొత్తం, వడ్డీ తిరిగి చెల్లించడానికి కేంద్ర ప్రభుత్వం హామీ వున్నది. ఇండియన్ ట్రస్టు ఆక్టు, ఇన్స్యూరెన్స్ చట్టం బ్యాంకింగ్ కంపెనీల చట్టం కింద ఈ బాండులు ఆమోదించబడిన సెక్యూరిటీలు. ఇండియా రిజర్వు బ్యాంకి షెడ్యూల్డ్ బ్యాంకులకు అడ్వాన్సు ఇవ్వడానికి అర్హమైన సెక్యూరిటీలుగా ఇవి పరిగణించబడుతవి.

మద్రాసు, బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, ఢిల్లీలలోని రిజర్వు బ్యాంకి ఆఫీసులలో బాండులు అమ్మబడుతవి. ప్రాస్పెక్టస్ కాపీలు, దరఖాస్తు ఫారములు పై ఆఫీసులలోను, పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ ఆఫీసులలోను లభించగలవు.

1948 లో స్థాపించబడిన ఈ సంస్థ ఈవరకే రెండు సార్లు మొత్తం 12½ కోట్ల రూపాయలమేరకు బాండులను జారీచేసి వున్నది. కార్పొరేషన్ ఇచ్చిన బుణాలు ఇప్పుడు 63 కోట్ల రూపాయలు మించింది. గత రెండు సంవత్సరాలలోను 18 కోట్ల రూపాయల మేరకు బుణాలు మంజూరు చేసి వున్నది.

గత రెండు సంవత్సరాలలోను సంస్థ వారు షేర్లపై డివిడెండ్‌లను ప్రభుత్వపు సబ్సిడీ లేకుండా తమ లాభాల నుంచే ఇస్తున్నారు. 1958 లో క్రితం సంవత్సరాలలో డివిడెండ్ ఇవ్వడానికై ప్రభుత్వం నుంచి తీసుకొన్న సబ్సిడీలో కొంత ప్రభుత్వానికి తిరిగి ఇచ్చివేసింది.

హైదరాబాద్‌లో భిక్షుక గృహం

కార్పొరేషన్‌చే తొమ్మిదివేల కేటాయింపు

హైదరాబాద్, నవంబర్ 16— హైదరాబాద్ మేయర్ శ్రీ కృష్ణస్వామి ముదిరాజుగారు నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, నగరంలో భిక్షాటనను నిర్మూలించడానికి సంబంధించిన ప్రతిపాదనలు తీవ్రంగా పరిశీలింపబడుతున్న వన్నారు.

భిక్షుక గృహాన్ని స్థాపించడానికి కార్పొరేషన్ ప్రస్తుత సంవత్సరం బడ్జెట్టులో 9 వేల రూపాయల సొమ్ము కేటాయింపబడిందని, ఆరంభంలో దాదాపు 100 మంది భిక్షుకులతో ఆ గృహం ప్రారంభింప బడుతుందని, ఈ గృహాన్ని నడపడానికి కయ్యే ఖర్చులో సగభాగాన్ని భరించడానికి యూనియన్ ప్రభుత్వం అంగీకరించిందని, ఈ గృహానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా గ్రాంటు యివ్వగలదని ఆశిస్తున్నామని మేయర్ శ్రీ కృష్ణస్వామి ముదిరాజుగారు పేర్కొన్నారు.

దక్షిణాది రాష్ట్రాలలోని 25,000 చెరువులు మరమ్మత్తు

ఆంధ్ర ప్రదేశ్‌కు మరి 25 లక్షలు యిస్తున్నట్టు కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ కృష్ణప్ప వివరణ

బెంగుళూరు, నవంబర్ 16—

దక్షిణాది రాష్ట్రాలలో మైనర్ ఇరిగేషన్ సౌకర్యాలను పెంచడానికి గాను, వచ్చే అయిదు సంవత్సరాలలోను దాదాపు 25,000 చెరువులను మరమ్మతు చేయడానికి పథకాలు సిద్ధమౌతున్నవని కేంద్ర వ్యవసాయ శాఖలో డిప్యూటీ మంత్రి శ్రీ యం. వి. కృష్ణప్పగారు నేడిచ్చట వెల్లడించారు.

ప్రస్తుతానికి సాలుకు 1,500 చెరువుల చొప్పున మరమ్మత్తులు చేస్తున్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు ... ద్వితీయార్ధంలో మైనర్ ఇరిగేషన్ సౌకర్యాలను ఇతోధికం చేయాలని పూర్తి ఏర్పాట్లు చేస్తున్నామని కూడా ఆయన నేడిచ్చట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వాలను, అందులోను చెరువులు హెచ్చుగా వున్న ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలను చెరువుల సర్వేలకు, మరమ్మత్తులకుగాను ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటుచేయాలని కూడా కోరినట్టుగా చెప్పారు. సమగ్రమైన పథకాలను తయారు చేయడానికిగాను తోయలవారీగా సర్వేలు జరుపగలరని కూడా అన్నారు.

దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిని త్వరితంగా పెంచడానికి మైనర్ ఇరిగేషన్ సౌకర్యాలు తోడ్పడగలవని, వీనికి విదేశ కరెన్సీ ఖర్చుకూడా వుండదని, అందువల్లనే ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మిగిలిన వ్యవధికి, తృతీయ ప్రణాళికలో కూడా హెచ్చు ప్రాధాన్యాన్ని మైనర్ ఇరిగేషన్‌లకు యివ్వాలనే నిర్ణయానికి వచ్చినట్టు చెప్పారు. ద్వితీయ ప్రణాళికలో కేటాయించిన 130 కోట్ల రూపాయలలోను 75 కోట్లు వ్యవసాయపుశాఖ పథకాలకు, 50 కోట్లు కమ్యూనిటీ ప్రాజెక్టుల శాఖ పథకాలకు చెందిన వని చెప్పారు. ఇందులో వ్యవసాయశాఖకు మొదటి మూడు సంవత్సరాలకు కేటాయించిన మొత్తాలు పూర్తిగా ఖర్చు చేశారు. పోతే, అధికాహారోత్పత్తి పథకాలు అమలు జరపడానికి అదనపు మొత్తాలను వ్యవసాయశాఖవారు యిప్పుడు కోరుతున్నారట. సాంకేతిక నిపుణుల కొరత వల్లను, తదితర కారణాలవల్లను, కమ్యూనిటీ ప్రాజెక్టుల శాఖలోని ఈ పథకాలు చురుకుగా అమలు జరగడం లేదని, కనుక వాని నిర్మాణాన్ని కూడా చురుకుగా జరిపించే యోజనలు జరుగుతున్నాయని, ఇలా మైనర్ ఇరిగేషన్‌ల ద్వారా మొత్తం 90 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యాలు కలిగించాలనే నిర్ణయం జరిగిందని వెల్లడించారు.

దక్షిణాది రాష్ట్రాలు మైనర్ ఇరిగేషన్ స్కీములకుగాను సంవత్సరారంభంలో మూడు కోట్ల రూపాయలు కేటాయించారు. గత జులైలో హైదరాబాద్‌లో ఇరిగేషనుల సభ జరిగినప్పుడు, సంవత్సరంలో మిగిలిన వ్యవధికి ఇంకా కోటిన్నర రూపాయలు కావాలని కోరారు. అయితే, గత నాలుగు నెలలలో జరిగిన ఖర్చులను బట్టి ఆంధ్రప్రదేశ్, మైసూరు, మద్రాసు, కేరళ రాష్ట్రాలకు చెరి పాతిక లక్షల చొప్పున మొత్తం కోటి రూపాయలు అదనంగా యివ్వడానికి ఇండియా ప్రభుత్వం యిప్పుడు నిర్ణయించిందని అంటూ, ఈ సొమ్మును బావుల ప్రత్యేకానికి, లిఫ్ట్ ఇరిగేషన్‌లకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు, చిన్న ఆనకట్టలు ... కానికి పూర్తిగా వినియోగించగలరని కూడా మంత్రి శ్రీ కృష్ణప్ప వెల్లడించారు.

అఖిల భారత చెరువుల కోర్స్, ... 1959 ఫిబ్రవరి 15 వ తేదీన బెంగుళూరులో జరుగనున్నది. దేశంలోని అన్ని ప్రాంతాలనుంచి దాదాపు 500 మంది ప్రతినిధులు, విదేశాల నిపుణులు కూడా ఈ సమావేశానికి హాజరు కాగలరని శ్రీ కృష్ణప్ప పత్రికా విలేకరులకు చెప్పారు.

దేశంలోని ప్రతి గ్రామం నుంచి ... గ్రంథాన్ని ప్రచురించడానికి స్పెషల్ బుక్ ట్రస్ట్ ఒక స్కీమును తయారుచేసిందని న్యూఢిల్లీ వార్త.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ స్వతంత్ర విధానం

ప్రెసిడెంట్ నాజర్ వివరణ

కయిరో, నవంబర్ 14—"ఇంపీరియలిజం ఇప్పుడు ఏడెన్‌లో తన తుది పోరును సాగిస్తున్నదని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నేడు బెనిసూయెఫ్ (ఈజిప్టులో) ఉపన్యసిస్తూ ప్రకటించారు.

"ఏడెన్ అరబ్ రాజ్యంలో ఒక భాగమైనందున ఈ పోరాటాన్ని మనదో పోరాటంగానే మన మందరం పరిగణిస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు. ఎల్‌మిన్యానుంచి కయిరోకు తిరిగి వస్తూ దారిలో బెని సూయెఫ్‌లో ఆగిన సందర్భంలో ప్రసంగిస్తూ, అరబ్ జాతీయతత్వాన్ని బల పరచడం, ఏ ప్రత్యర్థి రాజ్యకూటంలోను చేరకుండా తటస్థంగా వుండడం, సోషలిస్టు డెమొక్రాటిక్ కో-ఆపరేటివ్ సమాజాన్ని స్థాపించడం—ఇవే యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ విధానానికి ప్రాతిపదికలని ప్రెసిడెంట్ నాజర్ పునరుద్ఘాటించారు.

హాలివుడ్ నటుని మరణం

హాలీవుడ్, నవంబర్ 15— ప్రముఖ హాలీవుడ్ నటుడు టైరన్ పవర్ నేడు ఇక్కడ ఒక ఫిలిమ్‌లో నటిస్తూ వుండగా హృద్రోగం రావడంవల్ల మరణించాడు.

"సాలోమన్ అండ్ షీబా" సినిమాలో నటిస్తూ కత్తి పోరాటం వున్న ఘట్టంలో నటిస్తూ వుండగా టైరన్‌పవర్ కూలిపోయాడు. వెంటనే ఆయనను దగ్గరలో వున్న ... హోమ్‌కు తీసుకొని వెళ్లారు. చికిత్స చేయకముందే ఆయన అక్కడ మరణించాడు. ఆయన మరణించేవరకు ... వున్న దుస్తులు కూడా అలాగే వున్నవి.

టైరన్ పవర్ వయస్సు 45 సంవత్సరాలు. మూడుసార్లు వివాహం చేసుకున్నారు. మొదటి భార్యలు ఇద్దరికీ విడాకులిచ్చారు. గత మే నెలలో ... ఆయన వివాహం చేసుకున్నాడు. ఆమె వయస్సు 26 సంవత్సరాలు. ప్రస్తుతం గర్భవతిగా వుంది.

కార్మిక శాసనాల అమలు

మేజిస్ట్రేట్ల నియామకం

హైదరాబాద్, నవంబర్ 16—కార్మిక చట్టాల ... దానికి పారిశ్రామిక చట్టం సెక్షన్ 7—ఎ క్రింద నియమింపబడిన గుంటూరు, హైదరాబాద్ నగరాలలోని లేబర్ కోర్టుల ప్రిసైడింగ్ ఆఫీసర్లు, హైదరాబాద్‌లోని ప్రెసిడెంట్ ఆఫీసర్, ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ ఆఫ్ ... మేజిస్ట్రేట్లుగా వ్యవహరించగలరని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది.

ప్రాంతీయ సైన్యం పాత్ర

మద్రాసు గవర్నరు వివరణ

మద్రాసు, నవంబర్ 15— ప్రాంతీయ సైన్యం నవమ వార్షికోత్సవ సందర్భంలో మద్రాసు గవర్నర్ శ్రీ విష్ణురాం మేధీ నేటిరాత్రి ఆకాశవాణి మద్రాసు కేంద్రం నుంచి ప్రసంగిస్తూ, ప్రాంతీయ సైన్యం పాత్రను వివరించి ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఆ సైన్యంలో చేరాలని విజ్ఞప్తి చేశారు.

ప్రాంతీయ సైన్యం భారతదేశ రక్షణలో ప్రముఖ పాత్ర వహించగలదనీ, అర్హులైనవారికీ, కోరిన ప్రజలకూ సైనిక శిక్షణ అది యివ్వగలదనీ, శిక్షణ పొందినవారు దేశరక్షణకు తోడ్పడడానికి యిది ఉపకరిస్తుందనీ ఆయన చెప్పారు. ద్వితీయ రక్షణ శ్రేణిగా ఈ పౌర సైన్యాన్ని నిర్మించడం వల్ల రక్షణ వ్యయం కొంతవరకు తగ్గగలదనీ, మన దేశం సువిశాలమైనది కావడంవల్ల మన సాయుధ బలాలకు తోడుగా ఈ పౌరసన్నాహం అవసరమని మద్రాసు గవర్నర్ అన్నారు.

ఆయన ప్రసంగంలో యింకా ఇలా అన్నారు:

మంచి శిక్షణ పొందిన సమర్థమైన ప్రాంతీయ సైన్యం వుంటే సాయుధ బలాల సంఖ్యాబలాన్ని కనీస అవసరాలమేరకు ఉంచడానికి వీలవుతుంది. తద్వారా మన సాధన సంపత్తిని అభివృద్ధి కృషికి వినియోగించుకోవచ్చు.

మన విదేశాంగ విధానానికి పంచశీల ప్రాతిపదిక. రక్షణ దళాలకు నిర్వహించవలసిన బాధ్యత లుండనే వున్నాయి. మన ఇళ్ళ వాకిళ్లను రక్షించుకోవడానికి మనం సిద్ధంగా వుండాలి. దేశరక్షణతో మనకు పని లేదనుకోవడం పొరపాటు.

ప్రాంతీయ సైన్యంలో చేరినవారిని వెంటనే సైనిక విధులకు నియోగించరు. అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడే సైన్యంలోకి వారికి పిలుపు వస్తుంది. పైగా ఇందులోనివారు తమ మామూలు పనులు నిరభ్యంతరంగా చేసుకోవచ్చును. ఈ శిక్షణ పొందినవారు తమ జీవిత రంగంలోని విధి బాధ్యతలను కడుసమర్థంతోను, ఆత్మవిశ్వాసంతోను నిర్వహించుకో గలుగుతారు. ప్రాంతీయ సైన్యం తాలూకు రాష్ట్రీయ, నగర యూనిట్లకు ఇతర సిబ్బంది విషయంలో మన లక్ష్యం నాటికి 90 పాళ్లు సిద్ధించింది. ఆఫీసర్లు, జె. సి. ఓల వర్గంలో ఎక్కువమంది ముందుకు రావడం లేదు.

ఈ సైన్యం సంఖ్యా బలాన్ని పెంపొందించడానికి విద్యావంతులైన పౌరులు ఎక్కువగా ముందుకు రావలెనని విజ్ఞప్తి చేసి ... ఈ స్థానిక పథకాన్ని వివరించారు.

ప్రాంతీయ సైన్యంలోని సిబ్బంది యొక్క, ప్రజాసామాన్యం యొక్క, దేశం యొక్క దృష్ట్యా దీనిని మీ దానినిగా చేసుకోవాలని ప్రజలకు శ్రీ మేధీ విజ్ఞప్తి చేశారు.

బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ చవాన్ ప్రాంతీయ సైన్యం అధికారులకు, సైనికులకు శుభసందేశం పంపారు.

పండిట్ నెహ్రూకు పుత్రశోకం

1924 లో సంభవించిన వైనం

న్యూఢిల్లీ, నవంబర్ 15—ప్రధాని పండిట్ నెహ్రూకు 34 సంవత్సరాల క్రితం ఒక కుమారుడు పుట్టాడు. అతడు జీవించివుంటే, ఇప్పుడు ఆయన 34 సంవత్సరాల ... వాడున్నవాడు.

1924 నవంబరులో పండిట్ నెహ్రూకు కుమారుడు జన్మించాడు. కాని ఒక వారం రోజులలోనే ఆ శిశువు మరణించాడు.

అప్పుడు సబర్మతీ ఆశ్రమంలో వున్న గాంధీ మహాత్మునికి ఈ దుఃఖవార్త తెలియజేయగా, "పిల్లవాడి మరణం వార్త విని విచారించాను; దైవం ఎలా నిర్ణయిస్తే అలా జరుగుతుంది" అని ఆయన సమాధానంగా వార్త పంపారు.

ఈ వివరాలు అన్నీ మొన్న ప్రచురింపబడిన ప్రధాని నెహ్రూ కొత్త పుస్తకం "లేఖావళి"లో కలవు.

1924 సంవత్సరం చివరి ఆరుమాసాలలోను పండిట్ నెహ్రూ ఇతరత్రా కూడా చాలా చిక్కులలో నైనాడు.

ఆరోజులలో పూర్తిగా కాంగ్రెసు సేవలోనే ఆయన నిమగ్నమై వున్నాడు కాని, సొంత ఖర్చులకు తగు డబ్బులేక తండ్రికి తను భారంగా తయారైనానని ఆయన బాధపడ్డాడు.

ఈ సంగతి మోతీలాల్ నెహ్రూకు తెలిసినపుడు ఆయన చాలా చిరాకుపడ్డాడు. అంతటితో సలహాకై గాంధీ మహాత్మునివద్దకు జవాహర్‌లాల్ వెళ్లాడు. మోతీలాల్ నెహ్రూకు మరింత కోపం తెప్పించే విధంగా తనుగాను, జవాహర్‌లాల్‌గాని వ్యవహరించకుండా చూడాలని ఆందోళనపడిన గాంధిమహాత్ముడు జవాహర్‌లాల్‌ను ఓదార్చాడు. ఈ విషయంలో జవాహర్‌లాల్‌కు గాంధి మహాత్ముడు వ్రాసిన లేఖలో అయిన డబ్బు ఇప్పించే ఏర్పాటు చేస్తానని కూడా హామీ యిచ్చారు.

జవాహర్‌లాల్ నెహ్రూ కోరిన స్వతంత్రంగా వుండగల ఉద్యోగం విషయంలో వార్తాపత్రికల విలేకరిగా గానీ, ప్రొఫెసర్‌గా గానీ ఉద్యోగం చేయాలన్న వాంఛితాన్ని వెల్లడించారు. కాని, జవాహర్‌లాల్ నెహ్రూ అంతకంటే ఉత్తమోత్తమమైన కార్యం సాధించాలని దైవం నిర్ణయించినట్లు కనుపిస్తున్నది.

బెంగుళూరులోని కేంద్ర పరిశ్రమలు

కార్మికులకు ఉమ్మడిగా ఫెడరేషన్ ఏర్పాటు

బెంగుళూరు, నవంబర్ 15— ఇండియా ప్రభుత్వానికి ఇక్కడ వున్న నాలుగు పెద్ద పరిశ్రమల ఉద్యోగులు నేటిరాత్రి ఇక్కడ సమావేశమై తమ యూనియను లన్నింటిని చేర్చి సెంట్రల్ ఇండస్ట్రీస్ ఎంప్లాయీస్ ఫెడరేషన్‌గా ఏర్పడాలని తీర్మానించుకున్నారు.

హిందూస్థాన్ విమానాల ఫ్యాక్టరీ, టెలిఫోన్ ఫ్యాక్టరీ, మెషిన్ పరికరాల ఫ్యాక్టరీ, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌కు చెందిన సిబ్బంది మొత్తం 20 వేల మంది ఈ నాలుగు ట్రేడ్ యూనియన్‌లలోను వున్నారు. సభ్యత్వాన్ని బట్టి ఈ ఫెడరేషన్ కౌన్సిల్‌ను వీరు రేపు ఇక్కడ ఏర్పాటు చేసుకుంటారు.

కేంద్ర పరిశ్రమల సిబ్బంది రెండు రోజుల సభకు అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ పి. రామమూర్తి నేడిచ్చట టవున్ హాలులో ప్రారంభోత్సవం చేశారు. దేశంలోని వివిధ ట్రేడ్ యూనియన్ల నాయకులు ఈ సభలో ప్రసంగించారు.

రీఫైనాన్స్ కార్పొరేషన్ వర్తక, వాణిజ్య సంస్థలకు అంతగా సహాయకారిగా వ్యవహరించడం లేదని భారత వాణిజ్య మండలుల సమాఖ్య విమర్శించిందని కలకత్తా వార్త.

ఉద్యోగులు

హైదరాబాద్, నవంబర్ 14—ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు శ్రీ జి. నారెడ్డికి నవంబర్ 17 వ తేదీనుంచి ఆరు వారాలపాటు సెలవు మంజూరు చేయబడింది.

న్యాయ శాఖలో అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ ... అదే శాఖలో డిప్యూటీ సెక్రటరీగా నియమితులైనారు.

న్యాయశాఖలో డిప్యూటీ సెక్రటరీ శ్రీ సయ్యద్ వలీయుల్లా హుస్సేన్ అదే శాఖలో ... నియమితులైనారు.

ఖమ్మం డిప్యూటీ కలెక్టర్ శ్రీ ఉమాపతిరావు ఆదిలాబాద్ కలెక్టర్‌కు పెర్సనల్ అసిస్టెంట్‌గా నియమితులైనారు. ఈ స్థానంలో వున్న శ్రీ బి. మహమ్మద్ ఖాసిం ఖమ్మం డిప్యూటీ కలెక్టరుగా బదిలీ చేయబడ్డారు.

హైదరాబాద్‌లో పాఠ్య పుస్తకాల స్పెషల్ ఆఫీసర్ శ్రీ బి. లక్ష్మణ నారాయణరావు తాత్కాలికంగా రాజమండ్రిలోని గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా ప్రమోట్ చేయబడ్డారు. ఈ స్థానంలో వున్న శ్రీ ఏ. ఎస్. త్యాగరాజ బదిలీ చేయబడ్డారు.

విద్యా శాఖలో అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ జి. ఎం. అహమ్మద్ తాత్కాలికంగా పరిశ్రమల శాఖలో డిప్యూటీ సెక్రటరీగా నియమితులైనారు. ఈ స్థానంలో వున్న శ్రీ ఎం. లోకనాథం గనులు, భూగర్భ పరిశోధన శాఖ డైరెక్టర్‌గా నియమింపబడ్డారు.

హైదరాబాద్ జిల్లాలో పరిశ్రమలు, వాణిజ్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ పి. అనువుల్లా ఖాన్ ఖమ్మం మెట్టులో పరిశ్రమలు, వాణిజ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా బదిలీ చేయబడ్డారు.

మాచ్‌ఖండ్‌లో డివిజనల్ ఇంజనీరు శ్రీ సి. సి. రాజు సర్వీసులు ఇండియా ప్రభుత్వానికి అప్పగింపబడినవి. ఆయన కేంద్ర భూసార సంరక్షణ బోర్డు కింద లయజాన్ ఆఫీసర్‌గా నియమింపబడగలరు.

చేనేత మగ్గాల డైరెక్టర్, జాయింట్ రిజిస్ట్రార్ శ్రీ యు. వి. గోపాలరావు హైదరాబాద్ వ్యవసాయ సహకార సంఘం స్పెషల్ ఆఫీసర్‌గా నియమితులైనారు.

శ్రీ పి. వి. మోహన్ సెలవు అనంతరం వరంగల్లులో సహకార సంఘాల అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా బదిలీ చేయబడ్డారు. ఈ స్థానంలో వున్న శ్రీ కె. గోపాల నాయుడు హైదరాబాద్‌లో ఆంధ్ర—కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ బిజినెస్ మేనేజర్—డిప్యూటీ రిజిస్ట్రార్‌గా నియమింపబడ్డారు.

విశాఖ పట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజీలో ఇ. ఎన్. టి. ప్రొఫెసర్, డాక్టర్ పి. నరసింహారావు విశాఖ పట్నంలోని కింగ్ జార్జి ఆస్పత్రిలో సూపరింటెండెంట్‌గా నియమింపబడ్డారు.

విశాఖ పట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్ కింగ్ జార్జి ఆస్పత్రిలో ఫిజీషియన్ డాక్టర్ కె. సూర్యనారాయణ విశాఖ పట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజీలో తెరాప్యూటిక్స్ ప్రొఫెసర్‌గా, కింగ్ జార్జి ఆస్పత్రిలో ఫిజీషియన్‌గా బదిలీ చేయబడ్డారు.

డాక్టర్ ఆర్. నటరాజన్ మనీలా ప్రయాణం

హైదరాబాద్, నవంబర్ 16— మానసిక ఆరోగ్యానికి, కుటుంబ జీవనానికి సంబంధించిన సమస్యలను చర్చించడానికి డిసెంబర్ 6 వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు మనీలాలో జరుగనున్న ప్రథమ ఆసియా గోష్ఠికి ఇండియా ప్రతినిధిగా హైదరాబాద్‌లోని పిచ్చి ఆస్పత్రి సూపరింటెండెంట్, ఉస్మానియా మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్ అయిన డాక్టర్ ఆర్. నటరాజన్ నియమింపబడ్డారు. ప్రపంచ ఆరోగ్య సంఘం యాజమాన్యాన ఈ గోష్ఠి ఏర్పాటు చేయబడింది. డాక్టర్ నటరాజన్ డిసెంబర్ 3 వ తేదీన మద్రాసు నుంచి బయలుదేరి మనీలా వెడతారు.



అత్తర్ మజ్‌మువా (96)
మంచి సువాసన గలిగిన మనోహరమైన పరిమళము.
హామి అండ్ కో.,
జుమ్మా మసీదు, బొంబాయి — 2.

1958-59 లో మీ అదృష్టము



మీ పేరు, అడ్రెసు, ఒక పుష్పం పేరు పోస్టుకార్డుమీద వ్రాసి పంపండి. రు. 1—4—0 లకు (పోస్టేజి అదనం) రాబోవు 12 నెలలకు మీ జీవిత ఫలితములు, వ్యాపారంలో లాభనష్టములు, ప్రమోషను, ట్రాన్సఫర్, పుట్టుక, పెండ్లి వగైరాలు వ్రాసి పంపెదము. దుష్ట గ్రహముల బాధ తొలగించుటకు తగిన విధానంకూడా తెలుపుతాము. ఒకసారి తెప్పించుకొని చూడండి. పండిట్ దేవదత్ శాస్త్రి, రాజ్‌జ్యోతిషి, (ఎం–13) జలంధర్‌సిటీ.
Pt. DEV DUTT SHASTRI,
RAJ JYOTISHI, (M-13), Jullundur City.

మద్రాసు సిటీ మధ్యలో
హోటల్ ఎయిర్‌లైన్స్
మద్రాస్, మౌంట్‌రోడ్డు.
ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా
• మద్రాసునగరం మధ్యలో స్థాపింపబడి, అన్ని వ్యాపార సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయములకు, థియేటర్లకు, రైల్వే టర్మినస్‌కు మిక్కిలి దగ్గరగా వున్నది. వాటి వద్దనే రవాణా వసతులు కలవు.
• హాయిగా సుఖప్రదమైన వసతి ఏర్పాట్లు—అనేక ఎయిర్ కండిషన్ రూములు—ప్రశస్తమైన భోజన వసతులు కలవు.
టెలిఫోన్: 84170

ప్రకాశవంతమై
కనులు మిరుమిట్లు
గొలుపని వెలుగు
ఫిలిప్స్
అర్జెంటా
దీపములు
ఏమని వాడుచున్నవి
చెప్పుట సులభము


ఫిలిప్సు నాణ్యమైన వస్తువులను సరియగు ధరలకు కొనుడు
ఫిలిప్సు ఇండియా లిమిటెడ్

ప్రమాదము

[illegible]

టుగాన్‌తో మీ గృహమును కాపాడుకోండి.

క్రీడాలోకం

వెస్ట్ ఇండీస్, బొంబాయి టీముల క్రికెట్ పోటీ "డ్రా"

కంట్రాక్టర్ చే సెంచురీ

బొంబాయి, నవంబరు 16— ఇండియా క్రికెట్ కంట్రోల్ బోర్డు ... [illegible] ... వెస్ట్ ఇండీస్, బొంబాయి టీముల మధ్య జరిగిన క్రికెట్ పోటీ "డ్రా" అంతమైంది. ... [illegible] ... 110 పరుగులు చేసిరి. ... [illegible] ... 350 ... 110 ... [illegible]

వెస్ట్ ఇండీస్— మొదటి ఇన్నింగ్సు— ఆరు వికెట్లకు "డిక్లేర్" చేయగా 316.

బొంబాయి— మొదటి ఇన్నింగ్సు— 124.

బొంబాయి రెండవ ఇన్నింగ్సు— ... 227.

ఇండియా క్రికెట్ టెస్ట్ టీమ్

ఇద్దరు కొత్తవారికి స్థానం

బొంబాయి, నవంబర్ 16— నవంబరు 28 వ తేదీనుండి బొంబాయిలో వెస్ట్ ఇండీస్‌తో జరుగనున్న మొదటి క్రికెట్ టెస్ట్ పోటీకి ఇండియా జట్టుకు క్రింది వారు ఎన్నుకొనబడినారు:

[illegible]

బొంబాయి సినిమాస్ ... [illegible]

గుంటూరులో టేబిల్ టెన్నిస్ పోటీలు

కె. సూర్యనారాయణరావుగారి గెలుపు

గుంటూరు, నవంబర్ 16— గుంటూరు ... [illegible] ... 7, 8, 9 తేదీలలో జరుగనున్న టేబిల్ టెన్నిస్ ... [illegible]

... 21—17, 21—15, 20—19 ... 20— 22, 21—16, 21—15, 21—12 ... 21—15, 18—21, 24—26, 21—12, 21—16 ... [illegible] ... 21—13, 21—12, 21—12 ... 14—21, 18—21, 21—17, 21 — 13, 21—17 ... [illegible]

ఇతర వార్తలు

ఇండియాలో హాకీజట్టు పర్యటన

నవంబర్ 16 వ తేదీ నుండి డిసెంబర్ 14 వ తేదీ వరకు ఇండియాలో ... [illegible] ... 18 ... [illegible]

[illegible]

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

SEALED tenders are invited for tender No. Con/COS 32 WP CEC 612 D/58 for supply of 166 Nos. Tie plate for switches 90 R.F.F. BSS to IRS Drg. No. T3006 alt. 7 and to IRS. specn. N... T-10-56. Tenders will be opened on 2-12-58 at 12 noon.

[illegible] ... రు. 1,000/— ... [illegible]

స్టోర్సు కంట్రోలరు.

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

SEALED tenders are invited for tender No. Con COS 33 1 35 FI 58 for supply of 16 tons I.G Bolt "J" with square nuts 3/8"x6" long to I.S.S. 730-1956. Tenders will be opened on 10-12-58 at 12 noon.

[illegible] ... రు. 500/— ... రు. 1,000/— ... [illegible]

స్టోర్సు కంట్రోలరు.

కుటుంబ నియంత్రణ పథకాలు

గ్రామసీమలలో విజయవంతంగా సాగించాలని బోర్డు సూచన

[illegible] ... 400 ... 1959 ... 80 ... 320 ... [illegible]

[illegible]

పాలం విమానాశ్రయం వద్ద పాక్ విమాన ప్రమాదం

విచారణ సంఘం నివేదిక

న్యూఢిల్లీ, నవంబర్ 14— పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ ... 1958 ... 15 వ తేదీన పాలం విమానాశ్రయం వద్ద జరిగిన ప్రమాదాన్ని గురించి విచారించడానికి భారత ప్రభుత్వం నియమించిన కమిటీ ... [illegible]

[illegible]

(7 వ కాలం తరువాయి)

[illegible] ... 6-0 ... 6-15 ... 7-15 ... 7-45 ... 7-55 ... 8-30 ... 9-15 ... 10-15 ... 10-30 ... [illegible]

హైదరాబాద్ (బి): 44.02 మీ॥ ... 7-0 (తె. వా); 7-15 ... 8-0 (ఆం. వా); ... 1-0 ... 1-30 ... 1-50 (తె. వా); 2-10 (ర); 2-20 ... 3-0 ... 3-30 ... 3-43 ... 4-15 ... 6-15 ... 7-0 (తె.వా); 7-15 ... 7-30 ... 7-40 (ర), 8-0 ... 9-0 (ఆం. వా); 9-15 ... 9-30 ... 10-30 ... [illegible]

కృష్ణాజిల్లాలో బస్సు మార్గాల జాతీయకరణ

సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా ముఖ్యమంత్రిచే స్వయంగా డిసెంబర్ 9 న విచారణ

హైదరాబాద్, నవంబర్ 16— కృష్ణాజిల్లాలో బస్సు మార్గాల జాతీయకరణ ... డిసెంబర్ 9 న ... [illegible]

[illegible]

కర్నూలులో ఓపద విద్యార్థులకు 100 అంబర్ చర్ఖాలు

ఖాదీ గ్రామోద్యోగ డైరెక్టర్ వాగ్దానం

[illegible] ... 100 అంబర్ ... [illegible]

శ్రీహరికోట ప్రాంతంలో సరుగుడు తోటలు: ప్రభుత్వం సహాయం

హైదరాబాద్, నవంబర్ 14— నెల్లూరు జిల్లా శ్రీహరికోట ప్రాంతంలో 1955—56 సంవత్సరంలో 327 ఎకరాలలో ... 1,635 ... 94 ... 96 ... [illegible]

డాల్మియా సిమెంట్ కంపెనీ

న్యూఢిల్లీ, నవంబర్ 16— డాల్మియా ... [illegible]

గ్రామ ప్రాంతాలలో వైద్య సౌకర్యాల అభివృద్ధి

తాండూరు సమ్మేళన సభలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, నవంబర్ 14— ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ... [illegible]

[illegible]

రైతులకు పరపతి సౌకర్యాలు

మంత్రి డాక్టర్ దేశముఖ్ వివరణ

నాగపూర్, నవంబర్ 16— ... 1957—58 ... 1956 ... 20 కోట్ల ... 65 ... 4,470 ... [illegible]

'అన్ని రకాల ఆస్తులకు గరిష్ఠ పరిమితి నిర్ణయించాలి'

[illegible]

ప్రజోపయోగంగా సమాజాభ్యుదయ కృషి

హైదరాబాద్ జిల్లా గోష్ఠిలో ముఖ్యమంత్రి ఉద్బోధ

హైదరాబాద్, నవంబర్ 14— ... [illegible] ... 200 ... 20 ... [illegible]

[illegible]

ఏపకటి వీధి

నవరను రేటు

బొంబాయి, నవంబర్ 17—

	రు. అ. పై.
ఏకరం బంగారం	75- 0-0
[illegible] బంగారం	115 12-0
[illegible] బంగారం	114 8-0
వెండి 100 తులాలు	190 0-0
వెండి [illegible] 1-కి	1-15-0

వేరుసెనగ గింజలు

(531 కిలోలు) కొత్త పంట 160-00

[illegible] ... 25/-

[illegible]

3½% ఎస్. ఎస్. ఏ. రేటు (ఎన్యుటీలు)	330.00
[illegible] 500 [illegible]	520.00
కొబ్బరినూనె 37½ [illegible]	
[illegible]	40 75
[illegible]	39.75

పంచదార

([illegible])

(2 [illegible])

[illegible]	రు. 107 00
[illegible]	రు. 107.00

ఆదోని మార్కెట్

ఆదోని, నవంబర్ 17—

వేరుసెనగ:— [illegible] 169-00

[illegible]	6-13-6
[illegible]	6-12-6

[illegible] 15-34. [illegible] 15-40. డిసెంబర్ 14-50. [illegible] 14-53.

[illegible] 270 0-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబర్ 17—

	రు. న. పై.
వెండి 100 తులాలు రెడీ	184 04
" " " [illegible]	185 30
[illegible] బంగారం రెడీ	114.50
[illegible]	74 50

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 17—

	రు. అ. పై.
వెండి 100 తులాలు రెడీ	188-10-0
వెండి 100 తులాలు [illegible]	187-13-0
బంగారు రెడీ	113-10-0
" [illegible]	113- 0 6
[illegible]	73-12-0

1958 నవంబర్ 18, మంగళవారం

విలంబినామ సంవత్సర

కార్తీక శుద్ధ అష్టమి

అష్టమి రా॥ 11-4 [illegible]

[illegible] రా॥ 7-19 [illegible]

[illegible] 3-9 [illegible] 4-54 [illegible]

రేడియో

(నవంబర్ 19, బుధవారం)

విజయవాడ: 378.4 [illegible]

6-30 ... 6-40 ... 7-0 (తె. వా); 7-15 ... 7-45 ... 8-0 ... 1-0 (ర), 1-30 ... 1-40 ... 2-0 ... 3-0 ... 3-30 ... 4-00 ... [illegible]

6-0 ... 6-15 ... 7-0 (తె.వా); 7-15 ... 7-30 ... 8-00 ... 8-30 ... 9-0 ... 9-30 ... 10-15 ... 10-30 ... [illegible]

మద్రాసు (ఎ): [illegible] 7-30 ... 1-30 (ర); 1-40 ... 1-00 ... 2-30 ... 7-0 ... 8-00 ... 8-30 ... 9-0 ... 9-30 (ర); 10-30 ... [illegible]

మద్రాసు (బి): 211.3 మీ॥ 7-0 ... 7-15 ... 8-0 ... 1-00 (ర); 1-15 ... 1-40 ... 1-50 (తె.వా); 2-0 ... 5-30 ... 6-0 ... 6-15 (ర); 7-0 (తె. వా); 7-15 ... 7-30 ... 7-40 ... 8-0 ... 8-30 ... 8-50 ... 9-0 ... 9-25 ... 9-30 ... 10-15 ... 10-30 ... [illegible]

హైదరాబాద్ (ఎ): 405.4 మీ॥ 6-30 ... 6-35 ... 6-40 ... 7-45 ... 8-15 (హిం. వా); 8-30 ... 12-30 ... 2-0 (ర); 2-10

(మిగతా 3 వ కాలంలో)



PEARLINE PARIS PRIVATE LTD
P.O. Box 493, BOMBAY-1.

ప్రజల గిరాకీ తీర్చుటకై
ఇప్పుడు
ప్రవేశపెట్టుచున్నాము

లక్ష్మి బ్రాండ్
జామా ఆయిల్
4 ఔన్సుల సీసాలలో
లాభకరమైన ధర
తలనొప్పి, దగ్గు, జలుబు
మున్నగువాటికి
1910 నుండి ప్రఖ్యాతిగాంచిన సిద్ధౌషధము
అన్ని చోట్ల దొరుకుతుంది
అమర్ చంద్ శోభాచంద్
95, నైనియప్ప నాయకన్ వీధి,
పోస్టు బాక్సు 518, మద్రాసు-1.





శుద్ధమైన కాఫీ మీరు ఇస్తే మీకు మంచి పేరు వస్తుంది.
Stanes
స్టేన్స్ శుద్ధమైన కాఫీ
[illegible] 3 హ. 7 హ. 14 హ. 20 హా. [illegible]
ది యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ లిమిటెడ్,
కోయంబత్తూరు, దక్షిణ ఇండియా

[illegible]

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 261
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: బుధవారం
19-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 803225

కుటుంబ ప్రమాణం: రక్తపు పోటు

లండన్, నవంబర్ 18—కుటుంబంలో సభ్యులు ఎంత ఎక్కువ మంది వుంటే తల్లిదండ్రులలో రక్తపు పోటు అంత తక్కువగా వుంటుందని పరిశోధనలు జరిపిన వెల్ష్ శాస్త్రజ్ఞులు బ్రిటిష్ మెడికల్ జర్నల్‌లో వెల్లడించారు.

"బ్రహ్మచారులకు వివాహితులకంటె రక్తపుపోటు ఎక్కువగా వుంటుంది; కొద్దిమంది పిల్లల తండ్రికి "కుచేల సంతానం" కన్న తండ్రికంటె రక్తపు పోటు అధికంగా వుంటుంది" అని ఈ జర్నల్‌లో విశదపరచబడింది.

తుంగభద్ర ఎగువ కాల్వ తొలిదశ పథకానికి కేంద్రం మంజూరు

12 కోట్లు ఖర్చుతో 183 వేల ఎకరాలు సాగు కాగలదని లోకసభలో శ్రీ హాతీ ప్రకటన

ఉమ్మడి నివేదిక పంపమని ఆంధ్ర, మైసూరులకు సూచన

116 మైళ్ల వరకు కాల్వ త్రవ్వకం, మధ్య పెన్నకు రెగ్యులేటర్, అక్కడినుంచి కాల్వలు

న్యూఢిల్లీ, నవంబరు 18—

తుంగభద్ర ఎగువకాల్వ పథకంలో తొలి దశకు మాత్రమే దబ్బు రేని కాంజాన కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని డిప్యూటీ ఇరిగేషన్ మంత్రి శ్రీ జై సుక్‌లాల్‌హాతీ నేడు లోక సభలో ప్రకటించారు.

శ్రీ నాగిరెడ్డిగారి ప్రశ్నకు శ్రీహాతీ సమాధానం చెబుతూ ఈ తొలిదశ పథకం స్వయంపోషకమైనదని, 12 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని, 183 వేల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యాలు కలిగింప వచ్చునని అంచనా వేస్తున్నారని కూడా ప్రకటించారు.

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల సలహా సంఘం చేసిన సిఫారసు ప్రకారం తుంగభద్ర ఎగువకాల్వ ప్రాజెక్టు తొలిదశలో (1) 116 మైళ్ల వరకు ఎగువ కాల్వను త్రవ్వుతారు. (2) మధ్యపెన్నకు రెగ్యులేటర్ నిర్మిస్తారు. (3) మధ్య పెన్న ఉత్తర, దక్షిణ కాల్వల త్రవ్వకం జరుగుతుంది.

ఈ తొలిదశ పథకాన్ని గురించి పూర్తి వివరాలతో ఉమ్మడి నివేదికను సమర్పించమని ఆంధ్రప్రదేశ్—మైసూరు ప్రభుత్వాలను కోరినట్లుగా కూడా శ్రీహాతీ చెప్పారు. ఈ పథకాన్ని అంచెలవారీగా ఎలా నిర్మించేదీ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మిగిలిన వ్యవధిలోను, తృతీయ ప్రణాళికలోను కూడా దీనికి కావలసిన నిధులను ఎలా సమకూర్చ దలచినదీ వివరించమని కూడా ఈ రెండు ప్రభుత్వాలను కోరినారట.

దీనిపై అనుబంధ ప్రశ్నలకు డిప్యూటీ మంత్రి సమాధానం చెబుతూ ప్రాజెక్టులలో రెండవ దశకు తొమ్మిదికోట్ల రూపాయలు ఖర్చు కావచ్చునని అంచనావేసినట్లు వెల్లడించారు.

యు. పి. మంత్రివర్గం పునర్నిర్మాణం

8 మంది రాజీనామాలు చేసిన ఫలితంగా

లక్నో, నవంబర్ 17—కాంగ్రెసు పార్టీ వ్యవహారాలపై భిన్నాభిప్రాయాలు వెల్లడించిన కొందరు మంత్రులకు పూర్వపదవులు లేకపోయిన విషయమై ముఖ్యమంత్రితో కలిగిన అభిప్రాయభేదాల ఫలితంగా ఈ నవంబరు ఆరంభంలో ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంనుంచి ఒక మంత్రి, 8 మంది డిప్యూటీ మంత్రులు రాజీనామాలు చేసినందున, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ నేడు మంత్రివర్గాన్ని పునర్నిర్మించారు. ఇద్దరు డిప్యూటీ మంత్రులను మంత్రులుగాను, నలుగురు పార్లమెంటరీ కార్యదర్శులను డిప్యూటీ మంత్రులుగాను నియమించి, మంత్రివర్గ సభ్యుల సంఖ్య మొత్తం వెనుకటివలె 20 గానే వుండేటట్టు ముఖ్యమంత్రి చూచారు.

పోర్టుఫోలియోల పునర్విభజనలో రాజీనామా చేసిన మంత్రి ఆచార్య జుగల్ కిశోర్ లోగడ నిర్వహించిన కార్మికశాఖను ముఖ్యమంత్రియే స్వీకరించారు.

ఇంతవరకు ఆలీజహీర్ నిర్వహిస్తూ వచ్చిన ఆహారం, సివిల్ సప్లయిల శాఖను కొత్తగా మంత్రిగా నియమించబడిన జగ్‌మోహన్ సింగ్ నేగికి అప్పగించారు.

మంత్రి ఆలీ జహీర్‌కు ఆర్థిక శాఖను అప్పగించి, ఆ శాఖను ఇంతవరకు నిర్వహిస్తున్న చరణసింగ్‌కు రెవిన్యూ, పవర్, ఇరిగేషన్ శాఖలిచ్చారు.

డిప్యూటీ మంత్రులనుండి కొత్తగా మంత్రులుగా నియమింపబడిన లక్ష్మీరామన్ ఆచార్య, జగ్‌మోహన్‌సింగ్ నేగీ, పార్లమెంటరీ కార్యదర్శి పదవులనుంచి డిప్యూటీ మంత్రులుగా నియమించబడిన బలదేవసింగ్ ఆర్య, హెచ్. యస్. బహుగుణా, రామస్వరూప్ యాదవ్, మహిసీర్ సింగ్‌లచేత ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ వి. వి. గిరిగారు నేడు పదవీ ప్రమాణాలు చేయించారు.

నేపాల్‌లో రష్యా ప్రెసిడెంట్ పర్యటన

జనవరి నెలలో

ఖట్మండూ, నవంబర్ 17—సోవియట్ ప్రెసిడెంట్ మార్షల్ వోరోషిలోవ్ నేపాల్ రాజా మహేంద్ర ఆహ్వానంపై వచ్చే జనవరిలో నేపాల్‌లో పర్యటించడానికి ఇక్కడికి రానున్నారు.

సోవియట్ ప్రెసిడెంట్ నేపాల్ పర్యటనకు రావడానికి ముందుగానే 22 మంది నిపుణులు గల రష్యన్ ప్రతినిధివర్గం నేపాల్‌తో ఆర్థిక సహాయ ఒడంబడికలు చేసుకొనడానికి ఖట్మండూకు రాన్నున్నదని, ఈ ప్రతినిధివర్గం బహుశా నవంబరు నెలాఖరుకే ఇక్కడికి చేర వచ్చునని తెలుస్తున్నది.

గత జూన్ మాసంలో రష్యాలో నేపాల్ రాజు పర్యటించిన సందర్భంలో నేపాల్, రష్యాలు ఆర్థిక రంగంలో పరస్పర సహకారంతో వ్యవహరించాలని సూత్రప్రాయంగా అంగీకరించబడింది.

ఈ ఒడంబడికకు తయారు చేయడానికే రష్యన్ నిపుణుల బృందం ఇక్కడికి రానున్నది.

నేపాల్‌లోని రష్యా రాయబారి సెర్గీ పజాలెవ్ వచ్చే రెండు వారాలలోను ఖట్మండూకు రానున్నారు.

గవర్నమెంటు అడ్వర్‌టైజ్‌మెంట్లు

వార్తాపత్రికల జాబితాకుగాను ప్రజా ప్రతినిధుల సలహాలు

న్యూఢిల్లీ, నవంబర్ 18—లోకసభ అంచనాల సంఘంవారు, గవర్నమెంటు అడ్వర్‌టైజ్‌మెంట్లను ఇచ్చే వార్తాపత్రికల జాబితాను సిద్ధపరచడంలో ఆయా ప్రాంతాల శాసన సభ్యులను కూడా సంప్రతించవలసిన అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చారు.

ఇలాంటి జాబితాలను సిద్ధపరచడానికి రాష్ట్ర ప్రభుత్వాలను గాని, శాసన సభ్యులను గాని సంప్రతించవలసిన అవసరం లేదని తమ ప్రశ్నలకు కేంద్ర హోంశాఖవారు, సమాచారశాఖవారు సమాధానాలు పంపించిన ఫలితంగా అంచనాల సంఘంవారు ఈ సిఫారసును చేశారు.

ఈ సిఫారసుతో కూడిన అంచనాల సంఘం 29 వ రిపోర్టు నేడు లోకసభకు సమర్పించబడింది.

అడ్వర్‌టైజ్‌మెంట్లకు వార్తాపత్రికల జాబితాలను సిద్ధపరచడంలో కొన్నిచోట్ల రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రతిస్తున్నట్లు, శాసన సభ్యులను సంప్రతించనట్లు, ఇందుకు కారణాలను తమ సమాధానాలలో పై రెండు శాఖలవారు వివరించలేదని వీరి నివేదికలో చెప్పారు. పత్రికల ప్రసిద్ధి, సర్క్యులేషన్ వగైరాలతో తమ ప్రాంతాల పరిస్థితులు శాసన సభ్యులకు పూర్తిగా తెలిసి వుంటుంది కనక వారిని కూడా సంప్రతించడం అవసరమనే సూచన చేశారు.

విదేశాల ఆర్థిక సహాయం

ఆర్థిక మంత్రి ప్రకటన నేడే

(మన విలేకరి)

న్యూఢిల్లీ, నవంబర్ 17—ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ ఇండియా ప్రభుత్వానికి అందజేసిన తన నివేదికలో తాను ఈ మధ్యను యూరప్‌లోను, అమెరికాలోను పర్యటించినప్పుడు, జాతీయ పంచవర్ష ప్రణాళికను అమలు జరపడంలో సహాయపడాలనే భావాలు విరివిగా కానవచ్చినవని అన్నారు. ఇండియాను ఎదుర్కొన్న చిక్కులను పరిష్కరించడానికి ప్రణాళికకు మిగిలిన వ్యవధిలో సహాయపడడానికి సంసిద్ధతను తెలియజేశారని కూడా వివరించారట.

తన పర్యటన వివరాలను తెలియజేస్తూ నవంబరు 19 వ తేదీన శ్రీ మురార్జీ దేశాయ్ లోకసభలో ఒక ప్రకటన చేయగలరని తెలుస్తున్నది.

బ్యాంగ్‌కాక్‌లో నవంబర్ 24 వ తేదీనుంచి జరుగనున్న బుద్ధ మహాసభకు ఇండియా బుద్ధ సంఘం అధ్యక్షుడు శ్రీ పి. యన్. రాజభోజ్ ఆహ్వానించబడినారు.

అణ్వస్త్రాలు వున్న విమానాలు

ఇతర దేశాలపై విహారం నిషేధానికి రష్యా కొత్త ప్రతిపాదన

జెనీవా, నవంబర్ 17—హైడ్రోజన్, ఎటామిక్ అస్త్రాలు వున్న విమానాలు ఇతర దేశాలపైన, సముద్రాలపైన విహరించడాన్ని నిషేధించడానికి అంగీకరించవలసిందిగా పాశ్చాత్య రాజ్యాలను సోవియెట్ యూనియన్ నేడు అభ్యర్థించింది.

ఆకస్మిక దాడుల నివారణ మహాసభలో సోవియెట్ యూనియన్ పై ప్రతిపాదన చేసింది. 10 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్న ఈ మహాసభలో సోవియెట్ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ వి. వి. కుజ్నెట్సోవ్ చేసిన ఈ ప్రతిపాదనను పాశ్చాత్య రాజ్యాలు త్రోసిపుచ్చగలవని భావించబడుతున్నది.

కేవలం సాంకేతిక విషయాలను చర్చించడానికి ఏర్పాటు చేయబడిన ఈ మహాసభలో రాజకీయ విషయాలకు స్థానం లేదనే కారణంపై రష్యా ప్రతిపాదనను పాశ్చాత్య రాజ్యాలు త్రోసి పుచ్చుతవట.

కొత్తగా 23 మంది కార్డినల్స్ నియామకానికి కృషి

వాటికన్ సిటీ, నవంబర్ 17—కొత్తగా 23 మంది కార్డినల్స్‌ను నియమించడానికి 23 వ పోప్ జాన్ డిసెంబర్ 15 వ తేదీన పోప్, కార్డినల్స్‌ల సెనెట్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నేడిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించబడింది. కొత్తవారు కూడా నియమించబడితే మొత్తం 75 మంది కార్డినల్స్ వుండగలరు. 400 ఏండ్లుగా లేని పెద్దతిని పోప్ జాన్ అమలు పరుస్తున్నారు.

నెల్లూరులం, ఆలెప్పీ, కొట్టాయంలలో గల పెద్ద పింం డిప్రెస్ట్ బ్యాంకింగ్ కంపెనీలు ఎద సూచించినట్లుగా 500 మంది ఉద్యోగులకు సక్రమం భృతి, జీతాల స్కేల్స్, సరికొన్ని సౌకర్యాలు చేకూర్చగల విధంగా ఒక్కో ఆలియూని యన్‌తో ఆ కంపెనీల యజమానులు ఒడంబడికలు చేసుకున్నారు.



హైదరాబాద్ సమీపంలోని తాండూరులో రెండవ జిల్లా స్థాయి గోష్ఠికి గత 12 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు. మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

సూడాన్‌లో సైన్యం తిరుగుబాటు

జనరల్ ఇబ్రహీం అబ్బౌద్‌చే ప్రభుత్వం నిర్వహణకు సైనిక సంఘం ఏర్పాటు

పార్లమెంటును, రాజకీయ పక్షాలను రద్దుచేస్తూ, దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటన

కయిరో, నవంబర్ 17—

జనరల్ ఇబ్రహీం అబ్బౌద్ నాయకత్వంలో సూడానీస్ సైన్యం నేటి అరుణోదయాత్పూర్వం తిరుగుబాటు జరిపి, ప్రభుత్వాధికారాన్ని కైవసం చేసుకొంది.

ప్రభుత్వాధికారాన్ని స్వాధీనం చేసుకోగానే జనరల్ అబ్బౌద్ పార్లమెంటును, అన్ని రాజకీయ పక్షాలను రద్దుచేసినట్లు ప్రకటించాడు. వార్తా పత్రికలను మూసివేయవలసినదిగా ఉత్తరువు చేశాడు.

దేశం అంతట అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించాడు కూడా.

అత్యవసర పరిస్థితి ప్రకటనపురంగా ఎన్నికల సమావేశాలు జరపరాదని, రాజకీయ పక్షాల రద్దుకు, పత్రికలు మూసివేతకు చేసిన ఉత్తరువును అందరూ పాలించాలని జనరల్ ఇబ్రహీం అబ్బౌద్ పేర్కొన్నాడు.

కొత్త ప్రభుత్వం సూడానీస్ రాజ్యాంగాన్ని కూడా రద్దు చేసిందని, దేశ పరిపాలనాధికారం వహించడానికి ఒక సైనిక సలహా సంఘాన్ని కూడా ఏర్పాటుచేసిందని కయిరోలోని సూడానీస్ రాయబారి కార్యాలయం ప్రతినిధి అన్నాడు.

సూడాన్ రాజధాని ఖార్టూమ్ నేడు శాంతంగా వున్నది. పనిపాటులు మామూలుగా జరుగుతున్నవి.

సాయుధ కవచ శకటాలు, సాయుధ సైనికులు ఖార్టూమ్ వీధులలో గస్తీ తిరుగుతున్నారు. కొన్ని సైనిక దళాలు ప్రభుత్వ భవనాల వద్ద, విదేశ రాయబారి కార్యాలయాల వద్ద కాపలా వున్నాయి. తిరుగుబాటు వార్తను ఓంప్రథమంగా సూడాన్ రేడియో ప్రకటించింది. తిరుగుబాటు స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 3 గంటలకు జరిగిందని రేడియో అన్నది.

కొత్త ప్రభుత్వం ప్రభుత్వంలోని అవినీతిని నిర్మూలించి నిజాయితీని చిత్తశుద్ధిని పెంపొందించడానికి, సూడానీస్ ప్రజల శ్రేయోభి వృద్ధికే కృషి చెయ్యగలదని జనరల్ అబ్బౌద్ చేసిన ప్రకటనను కూడా రేడియో ఆ తర్వాత బ్రాడ్‌కాస్ట్ చేసింది.

సూడాన్‌కు, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు మధ్య ఇంకా వివాదం రేగుతున్న సమస్యలన్నింటిని పరిష్కరించి సంబంధాలను చక్కబరచడం కూడా తమ లక్ష్యాలలో ఒకటి అని జనరల్ అబ్బౌద్ అన్నాడు.

నైల్‌నదీ జలాల వివాదంపైన యితర సమస్యలపైన అధికారరీత్యా రాయబారాలు జరపడానికి నిన్ననే కయిరోలోని యిద్దరు సూడానీస్ నాయకులకు, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ నాయకులకు మధ్య ప్రాథమిక సదిరిందని, 1956 జనవరి నుంచి సూడాన్‌లో అధికారాన వున్న రెండు పార్టీల మిశ్రమ ప్రభుత్వం ప్రధాని అబ్దుల్లా ఖలీల్‌కు, ప్రెసిడెంట్ నాజర్‌కు మధ్య సంభాషణలు ప్రారంభం కానున్న వని తెలియ వచ్చింది.

రెండేళ్ల క్రితం స్వతంత్ర రాజ్యాంగా అవతరించిన సూడాన్‌లో జరిగిన ఈ తిరుగుబాటు గురించి ఓంటర్‌మన్ రేడియో ఓంప్రథమంగా వ్యాఖ్యానిస్తూ మునుపటి అరబ్ రిపబ్లిక్‌తో సుహృద్భావ సంబంధాలను పెంపొందించుకొని రెండు రాజ్యాలకు మధ్య ఏర్పడివున్న 'కృత్రిమ' విభేదాలను తొలగించడం తిరుగుబాటుకు గల ప్రధాన లక్ష్యాలలో ఒకటి అని అన్నది.

పార్లమెంటు కొత్త సమావేశం నేడు ప్రారంభం కావలసి వుంది. కాని శ్రీ ఖలీల్ సర్వపక్ష ప్రాతినిధ్యం గల కొత్త ప్రభుత్వం ఏర్పాటు చెయ్యగలగడానికి వీలుగా శనివారంనాడు పార్లమెంటు సమావేశం డిసెంబర్‌కు వాయిదా వేయబడింది.

ఖార్టూమ్ కొత్త ప్రభుత్వం ప్రతినిధి ఒక ప్రకటనచేస్తూ జనరల్ అబ్బౌద్ ఇలా అన్నాడని వివరించాడు.

"మేము వెట్టి స్వప్రయోజనాలను ఆశించలేదు. మాకు ఎవరిపైన ద్వేషం లేదు. అందరికీ సమత్వం లభించాలనే మేము కోరుతున్నాము.

"అందరినీ మామూలుగా పనిపాటులకు పోవలసిందిగా కూడా కోరుతున్నాము. దేశ పరిపాలనకు సూడానీస్ సాయుధబలాలు యిప్పుడు బాధ్యత వహిస్తున్నవి. స్వతంత్ర సూడాన్ అన్ని రాజ్యాలతోను, ముఖ్యంగా అరబ్ రాజ్యాలతోను సమాన ప్రతిపత్తిపై స్నేహపూర్వక సంబంధాలను పెట్టుకొనగలదు."

జనరల్ అబ్బౌద్ ఖార్టూమ్‌లోని 22 రాజ్యాల రాయబారులను పిలిపించి, వారితో సైన్యం ప్రభుత్వాధికారాన్ని కైవసం చేసుకున్న సంగతి వివరించాడు. సూడాన్ కొత్త ప్రభుత్వాన్ని ఆ రాయబారుల ప్రభుత్వాలు గుర్తించవలని కోరాడు.

మంత్రుల నిర్బంధం

సూడానీస్ ప్రభుత్వం మంత్రులు, యితర రాజకీయపక్షాల నాయకులు తమ ఇళ్లలోనే నిర్బంధించబడి వున్నారని నేటి రాత్రి తెలియ వస్తున్నది.

ఈ తిరుగుబాటుతో ప్రెసిడెంట్ నాజర్‌కు గాని, ఏ యితర విదేశ వర్గానికిగాని సంబంధం లేదని సూడానీస్ సైనిక వర్గాల వారు అన్నారు.

ఉమ్మా, షెప్ (పీపుల్స్ డెమొక్రాటిక్) పార్టీల నాయకులు తిరుగుబాటును హర్షించారని,

(మిగతా 2 వ పేజీలో)

పెద్యూల్డు తరగతుల విద్యార్థులకు సౌకర్యాలు

మరి అయిదేళ్లవరకు నిండు జీతాన్ని మినహాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువు

హైదరాబాద్, నవంబర్ 18—ఆంధ్ర ప్రాంతంలోని హైస్కూళ్లలో విద్య నభ్యసించే షెడ్యూల్డు తరగతుల విద్యార్థులకు నిండు జీతం మినహాయింపు సౌకర్యాన్ని మరి అయిదు సంవత్సరాలవరకు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువును ఇదివరకే జారీచేసినట్లు తెలియ వచ్చింది.

కాలేజీలకు సంబంధించినంతవరకు షెడ్యూల్డు తరగతుల విద్యార్థులకు నిండు జీతం మినహాయింపు సౌకర్యం పొందడానికి కాల పరిమితి ఏమీ లేదు.

షెడ్యూల్డు తరగతులకు చెందిన 56 మంది ప్రీ—యూనివర్శిటీ విద్యార్థుల పేర్లను హాజరు పట్టీలనుంచి తొలగించడంలో మచిలీపట్టణం లోని హిందూ కాలేజీ మేనేజిమెంటు తీసుకున్నట్లు చెప్పబడుతున్న చర్యపట్ల ఇక్కడ అధికార వర్గాలవారు ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

షెడ్యూల్డు తరగతుల విద్యార్థులు నిండు జీతాన్ని కోరడంలో మేనేజిమెంటువారు ... ప్రాసింగ్‌వర్ద ఎల్—క్లాసు వంతెన. కొప్పులకొండ, మురికిపెళ్ల ...

ఈ విషయమై ... మచిలీపట్టణంలోని హిందూ కాలేజీ ప్రిన్సిపాల్‌ను కోరుతున్నారట.

56 మంది విద్యార్థుల పేర్లను హాజరు పట్టీలనుంచి తొలగిస్తూ ప్రిన్సిపాల్ జారీ చేసిన ఉత్తరువును నిలుపుదల చేయడం గురించి కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

హైస్కూళ్లలోని హరిజన విద్యార్థులకు నిండు జీతం మినహాయింపు సౌకర్యాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తరువులు ఇదివరకే ఆయా సంస్థల అధికారులకు పంపబడినవి.

కాశీ హిందూ విశ్వవిద్యాలయం

త్వరలోనే లోకసభలో చర్చ

(మన విలేకరి)

న్యూఢిల్లీ, నవంబర్ 17—కాశీ హిందూ విశ్వవిద్యాలయం వ్యవహారాలను గురించి నవంబర్ 28 వ తేదీన లోక సభలో చర్చ జరగవచ్చునని తెలుస్తున్నది. అయితే ఈ చర్చ ఏ రూపంలో జరగనున్నదో స్పీకరు తుది నిర్ణయం చేయవలసి వుంది.

హిందూ యూనివర్శిటీ వ్యవహారాలను గురించి వచ్చిన ఒక అడ్జర్నమెంటు తీర్మానాన్ని, త్వరలోనే ఇందుకు సంబంధించిన చర్చ జరగనున్నందున స్పీకర్ నేడు త్రోసివేశారు.

మొదలియార్ కమిషన్ నివేదిక ప్రకారం ... తరగతులను మెరుగుపరచడానికి ... లోకసభ గత సమావేశంలో ... 500 ... 3—12—58 ... జరిపారు ... మూతపడివుంది. అది అలాగే వుంటే ... మంది విద్యార్థులకు విద్యా సౌకర్యాలు లోపించగలవని ప్రతిపక్షంవారు వాదిస్తున్నారు. పూర్వపు నిర్ణయం ప్రకారం కాశీ హిందూ విశ్వవిద్యాలయం నేటినుంచి పనిచేయవలసి వుంది.

సిక్కింలో జనరల్ ఎన్నికలు

పోలింగ్ సమాప్తం

కలకత్తా, నవంబర్ 18—ఇండియా ఉత్తర సరిహద్దులో హిమాలయ పర్వతశ్రేణిలో వున్న రాజ్యం సిక్కింలో నిన్న వయోజనులకు వోటింగ్ అధికారంపై ఎన్నికలు జరిగినవి. నిన్న జరిగిన పోలింగ్‌లో స్టేట్ కౌన్సిల్‌కు 20 మంది సభ్యులు ఎన్నిక కాగలరు.

సిక్కిం చరిత్రలో ఇది రెండవ జనరల్ ఎలెక్షన్.

సిక్కిం జనాభా 60 వేలు. ఇందులో ముఖ్యంగా నేపాలీస్, లెప్చా—భూటియన్ అని రెండు తెగలవారు వున్నారు. స్టేట్ కౌన్సిల్‌కు నేపాలీస్ ప్రతినిధులు ఆరుగురు, లెప్చా—భూటియాలు ఆరుగురు, లామాల ప్రతినిధి ఒకరు, ఒక మహిళా ప్రతినిధి ఎన్నిక కాగలరు. కౌన్సిల్‌లో ఇంకా మిగిలి వుండగల ఆరు స్థానాలను నామినేషన్ ద్వారా సిక్కిం మహారాజా భర్తీ చేస్తారు.

మహాగుజరాత్, జనతా పరిషత్తు చర్య హిస్తున్న వీర వరుల స్మారక చిహ్నం, సత్యాగ్రహోద్యమం సందర్భంగా సోమవారంనాడు 46 మంది వలంటీరులు అరెస్టు చేయబడినారు.

ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం కొనుగోలు

చర్చలకై కేరళ మంత్రి హైదరాబాద్ ప్రయాణం

తిరువేండ్రం, నవంబర్ 18—కేరళ ప్రభుత్వం ఆహార శాఖా మంత్రి కె. సి. జార్జి నవంబరు 20 వ తేదీన ఇక్కడినుంచి బయలుదేరి హైదరాబాద్ వెళ్లి, ఆంధ్రప్రదేశ్ మార్కెట్‌లో కేరళ ప్రభుత్వం బియ్యం ఖరీదు చేసే విషయమై ఆంధ్రప్రదేశ్ ఆహారశాఖా మంత్రితో చర్చలు జరుపగలరు. మంత్రి శ్రీ జార్జి ఆంధ్రలో రెండు రోజులు వుండగలరు.

ఆంధ్రప్రదేశ్‌లో వుండగానే బియ్యపు వర్తకులతో కూడా కేరళ మంత్రి చర్చలు జరుపగలరు.

శ్రీకాకుళం, విశాఖలకు కేంద్రం ఆర్థిక సహాయం

—లోకసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, నవంబరు 18—

తుఫానుదలో ఈ పర్యాయ వరదలవల్ల కలిగిన నష్టాల నివారణకు సహాయపడగల విషయం కేంద్రం పరిశీలనలో కలదని ఆహార మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జెయిన్ నేడు లోకసభలో చెప్పారు.

ఈ వర్షాలను సంభవించిన వరదలవల్ల కొట్టుకొనిపోయిన మైనర్ ఇరిగేషన్ల మరమ్మతుకు సహాయపడాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిపై ఎలాంటి చర్య తీసుకున్నామని శ్రీ టి ఎన్ విశ్వనాథరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆహార మంత్రి సమాధానం చెబుతూ ఇలా అన్నారు.

"ఇందుకు సంబంధించిన ఆంధ్ర మంత్రి ఇప్పుడే క్లుప్తంగా తగిన వివరాలను నాకు అందజేశారు. ఈ ఆంధ్ర మంత్రి చెప్పిన ఆర్థిక మంత్రిత్వ శాఖ ... ఈ వ్యవహారాన్ని మేము పరిశీలిస్తున్నాము."

తాజాగా అందిన వార్తలనుబట్టి, దేశం మొత్తంమీద వరి పంట ఈ వివాద పరిస్థితి వరంగా వుందని తెలియవచ్చినట్లు డిప్యూటీ మంత్రి శ్రీ కృష్ణప్పగారు ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. వాస్తవానికి ఒరిస్సాతో సహా పెద్ద రాష్ట్రాలలో వరి పంట పుష్కలంగా పండినట్లు తెలియవచ్చినదని అన్నారు.

అధికంగా వర్షాలు కురిసి, నీరు నిల్వవుండడం వల్ల పంజాబులోను, యు.పి. రాజస్థాన్‌లలోను కొన్ని ప్రాంతాలలోను జొన్నపంట కొంత వరకు దెబ్బతినిపోయినట్లు తెలుస్తున్నదని చెప్పారు.

శ్రీ రామస్వామి అడిగిన ప్రశ్నకు ఆహార మంత్రి శ్రీ జైన్ సమాధానం చెబుతూ ఈ మధ్యను తాను దేశం నలుమూలలా పర్యటించినప్పుడు కొత్తగా వేసిన పునాస పంటలు సర్వైన స్థితిలో వున్నట్లుగా కనుగొన్నానని అన్నారు.

స్వేచ్ఛా వాణిజ్య మండలం నిర్మాణంపై చర్చల వాయిదా

ఫ్రెంచి వైఖరి ఫలితంగా బ్రిటన్ నిర్ణయం

పారిస్, నవంబర్ 17—

బుధవారంనాడు పారిస్‌లో పునఃప్రారంభం కావలసిన స్వేచ్ఛా వాణిజ్య ప్రాంత నిర్మాణ సమస్యపై చర్చలను బ్రిటన్ కాల నిర్ణయం లేకుండా వాయిదా వేయవలసివచ్చిందని బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి ఒకడు గత రాత్రి పేర్కొన్నాడు.

స్వేచ్ఛా వాణిజ్య మండలమును ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఆమోదయోగ్యంగా కన్పించడం లేదని క్రితం వారం ఫ్రెంచి సమాచార శాఖా మంత్రి శ్రీ జాక్వెస్ సౌస్టెల్లి ప్రకటించిన ఫలితంగా నిరుత్సాహకరమైన, నిరాశాజనకమైన పరిస్థితి ఏర్పడిన కారణంగా బ్రిటన్ ఈ నిర్ణయం చేసినట్లు కూడా ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించాడు.

బ్రిటిష్ పే మాస్టర్—జనరల్ గా సంవత్సరంగా స్వేచ్ఛా వాణిజ్య మండల నిర్మాణంపై చర్చలు నిర్వహిస్తున్న 17 రాజ్యాల కమిటీ అధ్యక్షుడు అయిన శ్రీ రెజినాల్డ్ మాడ్లింగ్ ఈ వారంలో పారిస్‌కు తిరిగి రానవసరం లేదని నిర్ణయించినాడట.

శ్రీ సౌస్టెల్లి ప్రకటనవల్ల ఉత్పన్నమైన కొత్త పరిస్థితి దృష్ట్యా చర్చలను కాల నిర్ణయం లేకుండా వాయిదా వేయడం సర్వోత్తమమని శ్రీ మాడ్లింగ్ భావించాడు. ఈ పరిస్థితులతో ఇక మిగిలిన ఉత్తమ చర్య గురించి ఆలోచించడానికి వ్యవధి కావాలని ఆయన అన్నాడు కూడా.

స్వేచ్ఛా వాణిజ్య మండల నిర్మాణంపై చర్చలు గురించి దీర్ఘ కాలానికి ఏ ఎపరిల నిర్ణయమేమీ ... బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

నోటీసు

గొల్లపూడిలో I. L. T. D. Co. కి ప్రక్కనవున్న, కృష్ణా మార్కెట్ కమిటీ వారి భవనములు ఆవరణముతో సహా అద్దెకివ్వబడును. దరఖాస్తులు సెక్రటరీ గారికి పంపగోరుచున్నాను.

షేక్ హుసేన్

సెక్రటరీ, కృష్ణా మార్కెట్ కమిటి, విజయవాడ-2.



మీరు మలబార్ గ్లోరీ టాయిలెట్ సబ్బును ఎన్నుకొన్నది మిక్కిలి సరి

ది వెజిటెబుల్ సోప్ వర్క్సు,
కోజికోడ్-1.

ఆగ్నేయ రైల్వే

చౌక ఆహారపు పొట్లాల అమ్మకము

ప్రయాణీకుల సౌకర్యార్థం, పరిశుద్ధమైన చౌక ఆహారపు పొట్లాలు రైలుబండ్ల వద్దను, స్టేషనులోను అమ్మే నిమిత్తం ఈ రైల్వే మీద ఖరగ్‌పూర్, బిలాస్‌పూరు, వాల్తేరు, లాతానగర్, కటక్, కుర్ధారోడ్డు, రాయపూర్ స్టేషన్ల వద్ద కాటరింగ్ డిపార్టుమెంట్ వారిచే ఏర్పాటు చేయబడినవి.

వివిధ రకాల ఆహార పదార్థములు పొట్లాలలో అమ్మబడును. వాటి వివరణ, ధరలు దిగువ తెలుపబడినవి.

1. శాకాహారపు పలావు పొట్లం	రు.	0—25.
2. పూరి (4) కూరలు		0—28
3. మాంసాహారపు పొట్లాలు		
(మేక మాంసం బిరియాని)	,,	0—28
4. చపాతీలు, 4 చపాతీలు	,,	0—25
5. పొంగలి అన్నం	,,	0—25
6. పెరుగన్నం	,,	0—25
7. టాఫ్‌మట్	,,	0—12
8. టాఫ్‌మట్	,,	0—06
9. బంగాళాదుంపల బోండ	,,	0—12
10. బంగాళాదుంపల చిప్స్	,,	0—25
11. బంగాళాదుంపల చిప్స్	,,	0—12
12. జీడిపప్పు	,,	0—12
13. వేరుశనగపప్పు	,,	0—12

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్.

రెడ్డి అండ్ కో.
స్థాపితము 1920
రిజిష్టర్డు
ఆక్యుప్లాశ్రమము గోపాలపురం P.O. మూర్పుగోదావరిజిల్లా
బొల్లి, మేహపొడ, చర్మ, సుఖ, వ్యాధులకు, గ్యారంటీ చికిత్స
కేటలాగుసలహా ఉచితము

'భూముల అన్యాక్రాంతం చెల్లకుండా చెయ్యాలి'

ముఖ్యమంత్రికి అభ్యర్థన

పీసూర్లకోట, నవంబర్ 17— ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి నేడిక్కడ ఘన స్వాగత మివ్వబడింది. కలెక్టరు శ్రీ ప్రతాపరెడ్డిగారు, కర్నూలు రాజాగారు (యం. పి.), శ్రీ రామలింగ ప్రసాద్‌గారు (కార్యదర్శి, తూర్పు గోదావరి జిల్లా భారత్ సేవక్ సమాజ్) గార్లు ముఖ్యమంత్రికి స్వాగత మిచ్చినవారిలో కలరు.

శ్రీ రామలింగ ప్రసాద్‌గారు ముఖ్యమంత్రికి మెమోరాండం సమర్పించారు. భూసంస్కరణలు రాబోతున్న వన్న అభిప్రాయంతో భూస్వాములు తమ భూములను అన్యాక్రాంతం చెయ్యడం చట్టం ఉద్దేశానికే విఘాతం కలుగుతున్నదని మెమొరాండంలో పేర్కొనబడింది. ఆ విధంగా అన్యాక్రాంతం చెయ్యడం తగదని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు హెచ్చరించారని కూడా మెమొరాండంలో ఉదాహరించబడింది. ఆవిధంగా అన్యాక్రాంతం జరగడానికి వీలు లేకుండా ఆర్డినెన్సు జారీ చెయ్యవలసిందిగా విజ్ఞప్తి చెయ్యబడింది. ఇదివరకే జరిగిన అన్యాక్రాంతాలు చెల్లకుండా చెయ్యాలని కూడా అభ్యర్థించబడింది.

ముఖ్యమంత్రి తన సమాధానంలో అన్యాక్రాంతం జరగకుండా త్వరలో గట్టి చర్య తీసుకొనబడగలదని హామీ ఇచ్చారు.

"ఇండియా 1958" ప్రదర్శనం

రాష్ట్రపతిచే నాలుగోసారి సందర్శన

న్యూఢిల్లీ, నవంబర్ 16—రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈవాళ ఇక్కడ "ఇండియా 1958" ప్రదర్శనాన్ని దాదాపు రెండున్నర గంటలసేపు చూశారు. రాష్ట్రపతి ఇండియా ప్రదర్శనాన్ని సందర్శించడం యిది నాలుగోసారి.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ శాస్త్రీయ, రక్షణ శాఖల ప్రదర్శన శాలలనూ, ఖద్దరు, గ్రామ పరిశ్రమలు, చేతి వృత్తుల ప్రదర్శన శాలలనూ, రవాణా, శౌఖ, తంతి - తపాలా శాఖ, రాష్ట్రాల పారిశ్రామిక ప్రదర్శన శాలలనూ, రవాణా, కమ్యూనికేషన్ల కేంద్రంలో ప్రదర్శన శాలనూ, భారీ, లఘు ఇంజినీరింగ్ పరిశ్రమల ప్రదర్శన శాలనూ, మార్కెటింగ్ కేంద్రాలనూ చూశారు.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1958 నవంబర్ 19, బుధవారం

విస్మయ కారణాలు

స్టాలిన్ మరణానంతరం కొంత కాలం సోవియెట్ ప్రధాని పదవి నధిష్ఠించిన శ్రీ జార్జి మాలెంకోవ్ హత్య చెయ్యబడినట్టు "న్యూయార్క్ సన్‌డే న్యూస్" అనే అమెరికన్ పత్రిక ప్రకటించిన వార్త ఎంతవరకు సత్యమో గట్టిగా చెప్పజాలము.

పై పత్రిక వెల్లడించిన వివరాలను బట్టి శ్రీ మాలెంకోవ్ నిన్న మొన్నటివరకు సైబీరియాలోని సిమెంట్ ఫ్యాక్టరీ మేనేజర్ పదవిని నిర్వహించాడట. సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ తనకు ప్రత్యర్థులుగా పరిగణిస్తున్న మాలెంకోవ్, మొలటావ్, ఝుకోవ్, కగనోవిచ్, బుల్గానిన్ ప్రభృతులపైదను తొలగించుకోడానికై బహిరంగ విచారణము తలపెట్టినాడనీ, ఆ విచారణలో సహకరించడానికి శ్రీ మాలెంకోవ్ నిరాకరించడంతో ఆయనను ప్రశ్నలు వేస్తున్న ఒక ఉద్యోగస్థుడు తన ఆగ్రహం ఆపుకోలేక మాలెంకోవ్‌ను తుపాకితో కాల్చి చంపివేశాడనీ 'సన్‌డే న్యూస్' వెల్లడించింది.

రష్యా, అమెరికాలకు గల పరస్పర రాజకీయ విద్వేషాల మూలంగా, ఒక దేశంలో జరిగే సంఘటనలను రెండవ దేశంవారు గోరంతలు కొండంతలు చేసి వ్రాయడమేమి, అట్టి వార్తలను ప్రతికూల ప్రచారానికి సాధనంగా ఉపయోగించుకొనడమేమి ఆశ్చర్యకరం కాదు. అందుచేత, పై వార్త ధృవపడేటంతవరకు అమెరికన్ పత్రిక చేసిన ప్రకటన ఎంతవరకు వాస్తవమో నిర్ణయించలేము.

అయితే, పై ప్రకటన నిజానిజాల మాట ఎలావున్నా, ఇటీవల కొంతకాలంగా సోవియెట్ రష్యాలో తలయెత్తుతున్న పై ఖరులు ఆదేశంపట్ల ఏవిధమైన దురభిప్రాయం లేని వారికి సయితం శోచనీయాలు కాకపోవు.

నోబెల్ బహుమతికి అర్హుడుగా నిర్ణయించబడిన సుప్రసిద్ధ సోవియెట్ రచయిత బోరిస్ పాస్టర్‌నక్ విషయంలో రష్యన్ ప్రభుత్వాధికారులు ప్రదర్శించిన వైఖరి అత్యంత సంకుచిత మనడానికి అనుమానం లేదు. పాశ్చాత్య దేశాల ప్రజల మెప్పు పొందినంత మాత్రాన సోవియెట్ పత్రికలు శ్రీ పాస్టర్‌నక్‌ను తెగడుతూ కావించిన తీవ్ర విమర్శలు ప్రపంచంలోని సాహిత్యాభిమానులకు, స్వాతంత్ర్య ప్రియులకు సంతాప కారణమైనాయి.

పోతే, కిందటి మార్చినెల వరకు సోవియెట్ ప్రధాని పదవి నాక్రమించి, శ్రీ క్రుశ్చేవ్ తోపాటు లోగడ ఇండియాలో పర్యటించిన మార్షల్ బుల్గానిన్‌ను హఠాత్తుగా కమ్యూనిస్ట్‌పార్టీ వ్యతిరేక సభ్యుడని నిరసించడమేమి, అదివరలో పదవీచ్యుతి నందిన మాలెంకోవ్, మొలటాఫ్ మొదలైన వారితో చేతులు కలిపినాడని ఆయనపై తీవ్రమైన ఆరోపణలు మోపడమేమి ఇతర దేశాలవారికి విస్మయ కారణాలు కాగలవు.

చాలాకాలం సోవియెట్ అగ్ర నాయకులలో నొకడై, ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం స్టాలిన్ స్థానంలో సోవియెట్ రక్షణ మంత్రిగా, అనంతరం సోవియెట్ ప్రధానిగా అధికారం చలాయించిన మార్షల్ బుల్గానిన్ క్రిందటి ఆగస్టు నెలలో దక్షిణ రష్యాలోని ప్రాంతీయ ఆర్థిక సంఘానికి అధ్యక్షుడుగా నియమించబడినాడు. సోవియెట్ విదేశాంగ మంత్రిగా దీర్ఘకాలం పనిచేసిన శ్రీ మొలటాఫ్ ఔటర్ మంగోలియాలో సోవియెట్ రాయబారి పదవికి నియమితుడైనాడు. మాజీ ఉపప్రధాని శ్రీ కగనోవిచ్ సైబీరియాలోని సిమెంట్ ఫ్యాక్టరీ మేనేజరైనాడు. మాజీ విదేశాంగ మంత్రి శ్రీ షెపిలోవ్ ఉపాధ్యాయ పదవిని నిర్వహిస్తున్నట్టు వదంతి. హత్య చేయబడినట్టు అమెరికన్ పత్రికచే పేర్కొనబడిన శ్రీ మాలెంకోవ్ మరొక మారుమూల ప్రదేశానికి తరిమి వేయబడిన సంగతి విదితమే.

పై నుదహరించిన ప్రముఖుల జీవితాలలో కలిగిన పరిణామాలనుబట్టి సోవియెట్ రష్యాలో ఎంతటి ఉన్నత స్థానాన్ని ఆక్రమించిన వ్యక్తికైనా ప్రమాదం వెన్నంటి వున్నట్టే భావించక తప్పదు. ఈనాడు దేశభక్తులుగా పరిగణించబడినవారు ఏ క్షణాన క్షమించబడరాని దేశద్రోహులుగా పరిణామం చెందుతారో ఊహించడానికి సాధ్యం కాదు. దానిని నిర్ణయించడమైనా అప్పటికి సర్వాధికారం చేపట్టిన ఒక్క వ్యక్తి ఆగ్రహానుగ్రహాలపైనే ఆధారపడివుంటుంది.

ఇట్టి పరిస్థితులకు సోవియెట్ రష్యాలో అమలునరదున్న పరిపాలనా విధానమే కారణ మనడానికి అనుమానం లేదు. ఇతర విధాల ఎన్ని లోటుపాట్లున్నా, ప్రజాస్వామ్యంలో వ్యక్తిస్వాతంత్ర్యానికి గల ప్రాముఖ్యం ఇందువల్లనే తేట తెల్లం కాగలదు.

లెబనాన్‌లోని సమితి పరిశీలకులు

క్రమేపీ తగ్గించబడవచ్చునని శ్రీ హామర్‌షెల్డ్ సూచన

మిత్రరాజ్యసమితికార్యాలయం, న్యూయార్క్, నవంబర్ 17—లెబనాన్‌లో యిప్పుడు ఏర్పడివున్న పరిణామాల దృష్ట్యా అక్కడి మిత్రరాజ్య సమితి పరిశీలకుల సంఖ్యను క్రమ ఘట్టాలలో తగ్గించుకొనడానికి అవకాశమీయవచ్చునని సమితి సెక్రటరీ-జనరల్ శ్రీ హామర్‌షెల్డ్ నేడు యిక్కడ ప్రచురించబడిన ఒక నివేదికలో పేర్కొన్నాడు.

క్రిందటి నెలాఖరుకు లెబనాన్‌లోని సమితి పరిశీలకుల సంఖ్య 505 అని, ఈ సంఖ్య యిక హెచ్చకపోవచ్చునని హామర్‌షెల్డ్ జనరల్ అసెంబ్లీకి సమర్పించిన తన నివేదికలో పేర్కొన్నాడు.

అరబ్ రిపబ్లిక్‌పై ఫిర్యాదు ఉపసంహరణ

బీరూట్, నవంబర్ 17—తమ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం పెట్టుకొంటున్నదని ఆరోపిస్తూ యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌పై గత మే నెలలో లెబనాన్ చేసిన ఫిర్యాదును ఎజెండా నుంచి తీసివేయవలసినదిగా లెబనీస్ విదేశాంగ మంత్రి హుస్సేన్ స్వీనీ నేడు భద్రతా సంఘం అధ్యక్షునకు లేఖ వ్రాశాడని బీరూట్‌లోని అధికార వర్గాలవారు అన్నారు.

దీనివల్ల యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు లెబనాన్‌కు మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు నెలకొనవచ్చుననే లెబనీస్ ప్రభుత్వం ఆశిస్తున్నదని కూడా ఆయన అన్నాడు.

సూడాన్ కొత్త ప్రభుత్వానికి అరబ్ రిపబ్లిక్ పరిగణన

కయిరో, నవంబర్ 18—సూడాన్ కొత్త ప్రభుత్వాన్ని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ గుర్తించిందని కయిరో పత్రిక అల్ అహ్రామ్ నేడు ప్రకటించింది.

భద్రాచలంలో దొంగతనాలు

నలుగురి అరెస్టు

హైదరాబాద్, నవంబర్ 18—భద్రాచలంలో ఇళ్లకు కన్నాలువేయడం, దొంగతనాలు జరిగిన సందర్భంలో నలుగురు వ్యక్తులు అరెస్టు చేయబడ్డారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. ఎస్. ఆర్. శర్మగారు ఈ అరెస్టులు జరిపిన పోలీసులకు నాయకత్వం వహించారు.

ఈ నలుగురు వ్యక్తులు ఒక ఎరుకుల ముఠాకు చెందినవారట. ఆ ముఠాలో కొన్ని జిల్లాల వారు వున్నారట. ఈ ముఠా పెక్కు నేరాలు జరిపించుట.

అరెస్టుచేయబడిన నలుగురు వ్యక్తులు సీతానగరం సెటిల్మెంట్ కేంద్రం నుంచి తప్పించుకొని పోయినవారట. వారు భద్రాచలంలో దొంగతనాలు మొదలుపెట్టారట. వారు నాలుగు ఇళ్లకు కన్నాలు వేశారట.

అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలో వోడిపోయాడు

సూడాన్‌లో సైనిక విప్లవం

(1 వ పేజీ తరువాయి)

ఖార్టూమ్‌లో దుకాణాలు మామూలుగా తెరువబడినవని ఒమ్‌డర్మన్ రేడియో అన్నది.

మెజారిటీ గల ప్రభుత్వ పక్షం ఉమ్మాపార్టీ అధ్యక్షుడు సయ్యద్ సిద్దిక్ ఎల్. మెహిదీ తనకు ఈ తిరుగు బాటు వార్త విస్మయం కలిగించిందని, సూడానీస్ ప్రజలకు, సైన్యానికి గల దేశభక్తి విషయంలో తనకు సంపూర్ణమైన విశ్వాసం కలదనీ అన్నాడు.

సూడాన్‌లోని అన్సర్ మతస్థుల నాయకుడు సయ్యద్ సిద్దిక్ తాను రేపు విమానంలో ఖార్టూమ్ వెడుతున్నానన్నాడు.

ఇంతవరకు అధికారంలో వున్న మిశ్రమ మంత్రివర్గంలో ఉమ్మాపార్టీ సభ్యులు 10 మంది, పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ సభ్యులు ఆరుగురు వున్నారు.

అర్ధ శతాబ్దంపాటు ఆంగ్లో ఈజిప్షియన్ కొండొమినియం క్రింద పాలించబడుతూ వచ్చిన సూడాన్‌కు 1953 లో స్వయంనిర్ణయాధికారమీయబడింది. 1955 లో సూడాన్ ప్రతినిధుల సర్వ స్వతంత్ర రాజ్యాంగా అవతరించడమే తమ అభిప్రాయమని ప్రకటించింది. 1956 లో ఆ మేరకు ఒక ప్రకటన జరిగింది.

కొత్త ప్రభుత్వం విధానాలను గురించిగాని, దాని మంత్రివర్గసభ్యులను గురించిగాని వివరాలు యింకా తెలియనప్పటికీ, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌తో ఎక్కువ సామరస్య పూర్వకమైన విధానాన్నే అది అనుసరించవచ్చునని పరిశీలకులు తలపోస్తున్నారు.

సూడానీస్ ప్రజల పరిస్థితి చక్కబడడం కోసమే జరుగుతున్న ఈ మార్పుల పట్ల అధికార వర్గాలవారు హర్షం ప్రకటించారు.

జనరల్ అబ్బూద్, శ్రీ మీర్ఘానీ నాయకత్వంలోని ఖట్మియా వర్గానికి చెందిన వాడు, శ్రీ మీర్ఘానీ యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వ పక్షమైన ఉమ్మాపార్టీ అనుసరిస్తూ వచ్చిన విధానాలను తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాడు. ఈ విధానాలు సూడానీస్ ప్రజలకు ఆర్థికంగా చిక్కులు కలిగిస్తున్న వని ఆయన విమర్శించాడు. సూడాన్ యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌తో సన్నిహిత సంబంధాలను పెంపొందించుకోవాలని ఆయన కొన్ని వారాలుగా బాహాటంగా ప్రకటిస్తూ వచ్చాడు. ఖలీల్ మంత్రివర్గంలోని తన అనుచరుడు శ్రీ ఆలీ అబ్దుల్ రహిమాన్‌ను యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్‌తో సమావేశాలు జరిపే నిమిత్తం కయిరోకు పంపించాడు కూడా.

మిశ్రమ ప్రభుత్వంలోని రెండు రాజకీయ పక్షాల మధ్య యిటీవల తీవ్ర విభేదాలు రేగినవి. ఈ విభేదాలను పరిష్కరించుకొనే పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు శ్రీ మీర్ఘానీ మాజీ ప్రధాని శ్రీ ఆలీ అసహారీ నాయకత్వంలోని నేషనల్ యూనియనిస్టు పార్టీతో మిశ్రమ మంత్రివర్గం స్థాపనపై చర్చలను ప్రారంభించాడని తెలుస్తున్నది.

దేశంలో ఏర్పడిన విషమ రాజకీయ పరిస్థితుల దృష్ట్యా, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, సూడాన్‌ల మధ్య ఇంకా పరిష్కారం కాని సమస్యలను గురించి ప్రెసిడెంట్ నాజర్‌తో సంప్రతించడానికి ప్రధాని శ్రీ ఖలీల్ వచ్చే వారం కయిరోకు వెళ్లడానికి అంగీకరించాడు కాని ఈ లోపుగానే రెండు పార్టీల వివాదాలవల్ల క్లిష్టపరిస్థితి ఏర్పడకుండా సైన్యమే రక్తపాతంతో నిమిత్తంలేని తిరుగుబాటును జరిపింది.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లో కొత్త ప్రభుత్వం సామరస్యం పెంపొందించుకొనడం వల్ల అశ్వాన్ ఆనకట్ట నిర్మాణం సుంభసాధ్యం కాగలదని యిక్కడి పరిశీలకులు తలపోస్తున్నారు.

నైల్‌నదీ జలాల వివాదంపై చర్చలకు ఖలీల్ ప్రభుత్వం అదేపనిగా నిరాకరిస్తూ రావడం వల్ల సూడాన్ అనుమతి లేకుండానే అశ్వాన్ ఆనకట్ట నిర్మాణానికి పూనుకున్నది.

ఖలీల్ ప్రభుత్వం అమెరికా, బ్రిటన్‌లపై నే యిటీవల ఎక్కువగా ఆధారపడుతూ వున్నదని ప్రతిపక్షం పత్రికలు యిటీవల కొన్ని వారాలుగా విమర్శిస్తున్నవి. సూడాన్ తటస్థ విధానాన్ని అనుసరించాలని, సోవియెట్ యూనియన్‌నుంచి కూడా సహాయం పొందాలని అవి అన్నవి.

ఢిల్లీలో రాయబారి విస్మయం

న్యూఢిల్లీ, నవంబర్ 17— తనదేశంలో సంభవించిన సైన్యం తిరుగుబాటు విషయమై ఢిల్లీలోని సూడానీస్ రాయబారి సయ్యద్ రహంతుల్లా అబ్దుల్లా, నేడు విస్మయం వెలిబుచ్చాడు.

తనకు ఈ సందర్భంలో ఇంకా వివరాలు ఏవీ అందలేదనీ, యిటువంటిది జరిగవచ్చునని తనకు ఎట్టి సూచన జరగలేదని కూడా ఆయన అన్నాడు.

కాశీ హిందూ విశ్వవిద్యాలయం

పునఃప్రారంభానికి విద్యార్థుల ఆందోళన

వారణాశి, నవంబర్ 17—అక్టోబర్ 8వ తేదీని కాలనియతి లేకుండా మూసివేయబడిన కాశీ హిందూ విశ్వవిద్యాలయాన్ని తిరిగి తెరిపించడానికి విద్యార్థులు ఆందోళన ప్రారంభించడంతో విశ్వవిద్యాలయం ఆవరణలో కాపలాకు రాష్ట్ర సాయుధ పోలీసుదళాల సభ్యులు రప్పించబడ్డారు.

ఇక్కడి విద్యార్థులే కాక, లక్నో, అలహాబాద్, కాన్పూర్‌లలోని విద్యార్థులు, ఉత్తరప్రదేశ్‌లోని యితర నగరాలలోని విద్యార్థులు కూడా ఇటీవల అలహాబాదులో జరిగిన ఉత్తరప్రదేశ్ విద్యార్థి మహాసభ ఆదేశానుసారంగా నేడు తమ తరగతులకు వెళ్లకుండా అసమ్మతి ప్రదర్శనం జరిపారు.

కాశీ హిందూ విశ్వవిద్యాలయం వ్యవహారాలను పరిశీలిస్తూ గత ఆగస్టులో మొదలియార్‌కమిటీ తన నివేదికను వెలువరించిన పిమ్మట, నివేదికలోని కొన్ని భాగాలపట్ల అసమ్మతి సూచనగా విద్యార్థులు ఆరు వారాలపాటు ఆందోళన జరిపారు.

కొత్తగా నియమించబడిన విశ్వవిద్యాలయం కార్యవర్గం విద్యార్థుల అక్రమచర్యలను, చట్టధిక్కారాన్ని సహించలేక కాలనియతి లేకుండా విశ్వవిద్యాలయాన్ని మూసివేయడానికే నిర్ణయించింది.

విశ్వవిద్యాలయం మూసివేయబడే వున్నప్పటికీ కార్యవర్గం యిటీవల చేసుకున్న నిర్ణయానికి అనుగుణంగా నేడు హాజరైనారు.

ఇక్కడి కాలేజీలలోను, పాఠశాలలలోను వున్న విద్యార్థులు నేడు కాశీ హిందూ విశ్వవిద్యాలయం విద్యార్థులపట్ల సానుభూతి సూచకంగా హర్తాళ్ జరిపారు.

రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఒక నెల రోజులపాటు నగరంలో సమావేశాలు, ఊరేగింపులు జరపరాదని నిషేధిస్తూ 144 వ సెక్షన్ క్రింద ఉత్తరువులు జారీచేశారు.

విద్యార్థుల దురుసుతనం పట్ల వర్తకుల ఆక్షేపణ

అలహాబాద్, నవంబర్ 17—తమ దుకాణాలను మూసివేయించాలనే అభిప్రాయంతో విద్యార్థులు నేడు కొన్ని అంగడుల తలుపులు, కిటికీలు, వస్తు సామగ్రి నష్టపరచడం పట్ల యిక్కడి సివిల్‌లైన్స్ ప్రాంతంలోని దుకాణదారులు నేడు సమావేశమై ఆక్షేపణ తెలియజేశారు.

పోలీసులు ఈ సందర్భంలో తగు రక్షణ యివ్వకపోవడంపట్ల నిరసన తెలుపుతూ వీరు ఒక తీర్మానాన్ని ఆమోదించారు కూడా.

ఆంధ్రా బ్యాంకి ఉద్యోగి హత్య

అదృశ్యమైన ఉత్తరాది వారికోసం అన్వేషణ

మద్రాసు, నవంబర్ 18—గత శుక్రవారం నాడు హత్య గావించబడిన ఆంధ్ర బ్యాంకి త్యాగరాయనగర్ బ్రాంచి అక్కౌంటెంట్ శ్రీ సూర్యనారాయణను చెన్నపురిలోని ఆంధ్రా బ్యాంకి హెడ్ ఆఫీసువద్ద నుంచి నల్లటి హెర్బాల్ కారులో తీసికొని వెళ్ళిన వారారుణస్వామిలోపాటు, ఆ కారులో ఎక్కిన ఇద్దరు ఉత్తరాదివారికోసం పోలీసులు గాలిస్తున్నారు. వీరిద్దరు ఈ కారులోనికి పరిగ్ కార్నర్‌వద్ద ఎక్కిన సంగతి పోలీసులకు విదితమే. వీరి పేర్లు జోగిందర్, విజయ్ అని తెలుస్తున్నది.

వీరిద్దరిని వెదుకడానికై ఉత్తరాదికి పోలీసు దళాలు పంపించబడినవి.

శనివారం రాత్రి అరెస్టు చేసిన నారాయణ స్వామిని పోలీసులు ఇంకా ఈ హత్య వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.

న్యూయార్క్, నవంబరు 16—వెనిజులా ప్రభుత్వం నిన్న విఫ్లవానికై జరిగిన కుట్రను విఫలం చేసివేసినట్లు న్యూయార్క్ రేడియో ప్రెస్ నేడు ప్రకటించింది.

అరవడుగురు మంది సైనికాధికారులు అరెస్టు చెయ్యబడినారు. ఇంకా కొంతమందిని అరెస్టు చెయ్యనున్నారట.

వెనిజులాను పరిపాలిస్తున్న సైనిక విప్లవ నాయక సంఘం ప్రెసిడెంట్ రియర్ అడ్మిరల్ వుల్ఫ్‌గాంగ్ లారాజబల్ గత రాత్రి రాజీనామా యిచ్చారు. వచ్చే నెలలో ప్రెసిడెంట్ పదవికి జరగనున్న ఎన్నికల సందర్భంగా జరిగే ప్రచారంలో స్వేచ్ఛగా పాల్గొనడానికై ఆయన రాజీనామా యిచ్చివున్నాడు.

హరిదాస్ ముంద్రాకు కోర్టుకు హాజరు కాలేనంత సుస్తీ

డాక్టర్ నివేదికపై విచారణ వాయిదా

లక్నో, నవంబర్ 17—మోసం, ఫోర్జరీ, కుట్రలు నేరాలపై ఇండియన్ పీనల్ కోడ్ లోని 420, 467, 471 సెక్షన్ల కింద హరిదాస్ ముంద్రాను విచారిస్తున్న లక్నో అడిషనల్ జిల్లా మెజిస్ట్రేటు శ్రీ మహారాజసింగ్, ఈసారి కేసును విచారణకు నవంబరు 29 వ తేదీకి వాయిదా వేశారు.

హరిదాస్ ముంద్రాను పరీక్షించిన లక్నో సివిల్ సర్జన్ డాక్టర్ ఆర్. సి. శ్రీవత్స నేడు అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటుకు నివేదికను పంపుతూ కోర్టులో విచారించడానికి తగిన స్థితిలో ముంద్రా లేడని వివరించినమీదట విచారణను నవంబరు 29 వ తేదీ దాకా అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు వాయిదా వేశారు.

లక్నో అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు మహారాజసింగ్ జారీచేసిన నాన్ బెయిలబుల్ వారంట్ మీదనే కలకత్తాలో హరిదాసు ముంద్రాను అరెస్టు చేసి, పోలీసుల రక్షణతో నవంబరు 13వ తేదీన లక్నోకు తీసికొని రావడం జరిగింది. ప్రస్తుతం ముంద్రా లక్నో జైలులో వుంచబడినాడు. 15 వ తేదీన ఆయనకు కోర్టుకు హాజరు కావలసివుంది. ఆ రోజున ముంద్రాకు సుస్తీగా వున్నదని వివరించబడినందున ఆయనను లక్నో సివిల్ సర్జన్ పరీక్ష చేయాలని ఆ రోజున లక్నో అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు ఉత్తరువు చేశాడు. ఆ ఉత్తరువు ప్రకారం ముంద్రాను పరీక్ష చేసిన మెడికల్ ఆఫీసర్ అయిదురోజుల తర్వాత ముంద్రాకు విచారణకు హాజరు కాగల స్థితి చేకూరగలదని వ్రాసినందున నేడు విచారణను నవంబరు 29 వ తేదీదాకా అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు వాయిదా వేశారు.

ఈలోగా ముంద్రాను బెయిలుమీద విడుదల చేయాలని కోరుతూ లక్నో సెషన్స్ జడ్జి కోర్టులో ముంద్రా తరఫున న్యాయవాది దాఖలు చేసిన దరఖాస్తు నవంబరు 21వ తేదీన విచారణకు రానున్నది.

సామి వెంకటాచలంచెట్టి మృతికి లోకసభ సంతాపం

న్యూఢిల్లీ, నవంబర్ 17—మద్రాసు వర్తక ప్రముఖులు శ్రీ సామి వెంకటాచలం చెట్టి ఇటీవల మరణించినందుకు సంతాప సూచకంగా లోకసభ సభ్యులు నేడు ఒక నిమిషంసేపు మౌనం వహించారు.

లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ మాట్లాడుతూ, శ్రీ వెంకటాచలం చెట్టిగారు 1934 నుంచి 1938 వరకు వెనుకటి లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యులని, మద్రాసు శాసన సభలో అప్పుడు ప్రతిపక్షంగా వున్న కాంగ్రెసు పార్టీ నాయకత్వాన్ని కూడా వారు నిర్వహించినారని అన్నారు. కేంద్ర శాసన సభలో అప్పుడు శ్రీ వెంకటాచలం చెట్టిగారు ప్రముఖులుగా వుండేవారని, ఆయన కుటుంబానికి లోకసభ సభ్యులు సానుభూతి తెలుపగలరని ఆశిస్తున్నానని కూడా అన్నారు. అంతట సభ్యులు లేచి నిలబడి ఒక నిమిషంసేపు మౌనం వహించారు.

చెన్నపురిలో సభ

మద్రాసు, నవంబర్ 18—శ్రీ సామి వెంకటాచలం చెట్టి మృతికి సంతాపం తెలుపడానికై చెన్నపురి ఆంధ్రమహాసభవారు 19 వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటలకు ఎ. పి. హాలులో సభను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సభకు మద్రాసు హైకోర్టు జడ్జి జస్టిస్ బషీర్ అహమ్మద్ సయ్యద్ సాహెబ్ అధ్యక్షత వహిస్తారు.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌పై జోర్డాన్ ఫిర్యాదు ఉపసంహరణ

అమ్మాన్, నవంబర్ 17—క్రిందటి వారంలో జోర్డాన్ రాజు హుస్సేన్ యూరోప్ ప్రయాణం సందర్భంగా సిరియా భూభాగంపై యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ విమానాలు అటకాయించిన సందర్భంలో మిత్రరాజ్య సమితికి జోర్డాన్ చెయ్యదలచిన ఫిర్యాదు హుస్సేన్ రాజు కోరికపై ఉపసంహరించబడిందని నేడు యిక్కడ జోర్డాన్ ప్రధాని రిఫై ప్రకటించాడు.

సింహళ మంత్రి వర్గంలో కొత్తగా అయిదుగురు పార్లమెంటరీ కార్యదర్శులు మంగళవారం నాడు నియమించబడినారు.

నాగరాజుపల్లి హత్యాభియోగం

ఆరుగురు ముద్దాయిలపై శిక్షలు రద్దుచేస్తూ హైకోర్టు తీర్పు

హైదరాబాద్, నవంబరు 17— నాగరాజుపల్లి హత్యకేసులో ముగ్గురు ముద్దాయిలకు విధించబడిన మరణశిక్షను, మరి ముగ్గురు ముద్దాయిలకు విధించబడిన యావజ్జీవ కారాగార శిక్షను రద్దుచేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు చెప్పింది.

ఈ కేసు వివరాలు ఇవి:

మొత్తం ఆరుగురు ముద్దాయిలు. వారు అందరు అన్నదమ్ములు. కుమరయ్య అను వ్యక్తి హత్య చేయబడ్డాడు.

కుమరయ్యకు, నిందితులకు మధ్య ఒక చింత చెట్టు, ఒక బావి గురించి తగాయిదా వుండేది. ఒకప్పుడు వారి మధ్య రాజీ కుదిరింది. కాని కొంతకాలం గడిచిన తర్వాత కుమరయ్య మురుగు నీటిని నిందితుల చేలలోకి వదిలిపెట్టడం ప్రారంభించాడట. ఈ తగాదాలలో కుమరయ్యను చంపివేయగలమని నిందితులు బెదిరించారట. 1958 మార్చి 14 వ తేదీ రాత్రి నిందితులు గొడ్డళ్లు ఉపయోగించి కుమరయ్యను హత్యచేశారు. ఈ కేసులో మొదటి ముగ్గురు ముద్దాయిలు నరసయ్య, మల్లయ్య, బుచ్చయ్య నిజంగా హత్య చేశారు. తక్కిన ముగ్గురు ముద్దాయిలు రామయ్య, రాజయ్య, ఎల్లయ్య హత్య జరిగినప్పుడు కాపలా వున్నారు.

ఈ ఆరుగురు ముద్దాయిలపై హత్యచేసిన నేరం ఆరోపించబడింది. మెదక్ సెషన్స్‌జడ్జి, ఈ కేసును విచారణ జరిపి, ఇండియన్ పీనల్ కోడ్‌లోని 302 వ సెక్షన్ కింద దోషులుగా నిర్ణయించి, మొదటి ముగ్గురు ముద్దాయిలకు మరణ శిక్షను, తక్కిన ముగ్గురికి యావజ్జీవ కారాగార శిక్షను విధించారు.

సెషన్స్ జడ్జి తీర్పుపై హైకోర్టుకు అప్పీలు చేయబడింది. న్యాయమూర్తి శ్రీ కె. భీమశంకరం, న్యాయమూర్తి శ్రీ సి. సంజీవరావు నాయుడుగార్లు కల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్‌బెంచి వారు ఈ కేసును విచారణ జరిపారు. చివరి ముగ్గురు ముద్దాయిలకు విధించబడిన యావజ్జీవ కారాగార శిక్షను రద్దుచేస్తూ న్యాయమూర్తులు ఉత్తరువు చేశారు. మొదటి ముగ్గురు ముద్దాయిలకు విధించబడిన శిక్షల విషయంలో న్యాయమూర్తులు విభిన్నాభిప్రాయాలను ప్రకటించారు. న్యాయమూర్తి శ్రీ కె. భీమశంకరంగారు ఆరుగురు ముద్దాయిలను విడుదల చేయడానికి నిశ్చయించారు.

ఈ కేసులో ముద్దాయిలు దోషులుకావచ్చునని, కాని సాక్ష్యాన్నిబట్టి ముద్దాయిలను దోషులుగా ఏ కోర్టు నిర్ణయించజాలదని ఆయన పేర్కొన్నారు.

న్యాయమూర్తి శ్రీ సి. సంజీవరావు నాయుడుగారు భిన్నాభిప్రాయాన్ని ప్రకటిస్తూ మొదటి ముగ్గురు ముద్దాయిలను దోషులుగా నిర్ణయించడంలో సెషన్స్‌జడ్జితో ఏకీభవించారు.

అంతట ఈ కేసుపై మూడవ న్యాయమూర్తి శ్రీ ఉమామహేశ్వరంగారి అభిప్రాయం కోరబడింది. చివరి ముగ్గురి ముద్దాయిలపై శిక్షను రద్దు చేయడానికి డివిజన్‌బెంచిలోని ఇద్దరు న్యాయమూర్తులు అంగీకరించినందున మొదటి ముగ్గురు ముద్దాయిలపై శిక్ష గురించి న్యాయమూర్తి శ్రీ ఉమామహేశ్వరంగారు తన అభిప్రాయాన్ని ప్రకటించారు.

ఆ ముగ్గురు ముద్దాయిలు కూడా దోషులు కారని న్యాయమూర్తి శ్రీ ఉమామహేశ్వరంగారు నిర్ణయించారు.

సాక్ష్యాన్ని పూర్తిగా పరిశీలించిన తర్వాత మొదటి ముగ్గురు ముద్దాయిలు హత్య జరిపినారని సందేహించకుండా నిరూపించడంతో ప్రాసిక్యూషన్ విఫలమైందన్న అభిప్రాయం కలిగిందని ఆయన పేర్కొన్నారు.

న్యాయమూర్తి శ్రీ ఉమామహేశ్వరంగారి అభిప్రాయాన్ని అనుసరించి ముద్దాయిలకు విధింపబడిన శిక్షలను రద్దుచేసి వెంటనే విడుదల చేయవలసిందిగా డివిజన్ బెంచి ఆదేశించింది.

శ్రీ రేలంగికి పితృవియోగం

మద్రాసు, నవంబర్ 17—ప్రముఖ సినిమాహాస్య నటుడు శ్రీ రేలంగి వెంకట్రామయ్యగారి తండ్రి శ్రీ రామదాసుగారు నేటి సాయంత్రం త్యాగరాయనగర్‌లోని స్వగృహంలో మరణించారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు.

నవంబర్ రెండవ వారంలో కురిసిన వర్షాల ఫలితంగా ఆంధ్రలోని నాలుగు జిల్లాల రైతులకు 100 ఎకరాలలో పంట కొట్టుకొని పోయింది.

వర్కింగ్ జర్నలిస్టుల వేజ్ కమిటీ

డిసెంబరు నెలాఖరుకే నివేదిక పూర్తికాగలదట

న్యూఢిల్లీ, నవంబర్ 17—వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల నిర్ణయానికై ప్రస్తుతం కృషి చేస్తున్న వేజ్ కమిటీ నివేదిక ఈ ఏడాది ఆఖరుకు ప్రభుత్వానికి చేరవచ్చునని అనుకుంటున్నామని నేడు లోకసభలో ఒక ప్రశ్నకు కార్మిక శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ అబిద్ ఆలీ సమాధానం చెప్పారు.

పత్రికల యజమానులు కమిటీ కృషికి అవరోధాలు కల్పిస్తున్నారా లేక కమిటీతో సహకరిస్తున్నారా అని శ్రీ కె. టి. కె. తంగమణి ప్రశ్నించారు.

ఇందుకు శ్రీ అబిద్ ఆలీ సమాధానం చెబుతూ, పత్రికల యజమానుల సంఘాలు, రెండు మూడు వార్తా సంస్థలు, 84 పత్రికా సంస్థలు వేజ్ కమిటీకి వ్రాతపూర్వకంగా మెమొరాండములు పంపించినవని, దీనినిబట్టి పత్రికల యజమానులు పూర్తిగా కమిటీతో సహకరిస్తున్నారనే అనుకోవలసి వస్తున్నదని అన్నారు.

అనుబంధ ప్రశ్నకు కార్మికశాఖ డిప్యూటీ మంత్రి సమాధాన మిస్తూ, కమిటీ వేగంగా కృషి చేస్తున్నదని వర్కింగ్ జర్నలిస్టులు సంతృప్తి వెల్లడించినారని, దీనినిబట్టి కమిటీ కృషిని వారు హర్షిస్తున్నారనే భావించవలసి వుంటుందని అన్నారు.

కొన్ని వార్తా పత్రికలలోని కొందరు ఉద్యోగులకు ఉద్యోగాలనుంచి తొలగిస్తూ నోటీసులు జారీ చేయబడుతున్న విషయం, ఒక వార్తా పత్రికల సంస్థ యజమానులు తమ పత్రికలను నిలిపివేస్తున్నట్టు ఆ పత్రికలలోని ఉద్యోగులందరికీ నోటీసులు జారీచేసిన విషయం కూడా వేజ్ కమిటీ గమనించిందా అని శ్రీ డి. సి. శర్మ ప్రశ్నించారు.

ఇందుకు శ్రీ అబిద్ ఆలీ జవాబు చెబుతూ, పత్రికా సంస్థలలోని కొందరు ఉద్యోగులకు నోటీసులు జారీ చేయబడినట్టు ఫిర్యాదులు వచ్చినవని, ఆ ఫిర్యాదులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించబడినవనిఅన్నారు. తమపత్రికల ప్రచురణను నిలిపివేస్తామని ఉద్యోగులందరికీ నోటీసులు జారీచేసిన పత్రికా సంస్థ యజమానులు ఆ నోటీసులనుపసంహరించుకున్నారని కూడా ఈ సందర్భంలో శ్రీ అబిద్ ఆలీ వివరించారు.

యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా

పునరుద్ధరించే ప్రసక్తిరాదని కేస్కర్ వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 17—సహకార పద్ధతులు గాని లేదా పత్రికలు అన్నీ కలిసి గాని కొత్త వార్తా సంస్థను స్థాపించడానికి దోహద మివ్వగల ఏ ప్రతిపాదనైనా ఇండియా ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని నేడు లోకసభలో సమాచారశాఖ మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ అన్నారు.

యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా వార్తా సంస్థ మూసివేయబడిన విషయమై లోకసభ సభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబులు చెబుతూ పై విధంగా డాక్టర్ కేస్కర్ అన్నారు.

యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియాను పునరుద్ధరించడం గాని లేదా కొత్త వార్తా సంస్థను నెలకొల్పడం గాని ఇండియా ప్రభుత్వానికి సాధ్యం కాదని ఆయన ఈ సందర్భంలో స్పష్టపరిచారు.

అనుబంధ ప్రశ్నకు డాక్టర్ కేస్కర్ సమాధానమిస్తూ, అనేక నెలలుగా పోస్టు టెలిగ్రాఫ్ శాఖకు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా చెల్లించవలసిన డబ్బును అది చెల్లించనందున, ఆ సంస్థకు టెలిప్రింటర్ లైన్లను పోస్టు—టెలిగ్రాఫ్ శాఖ తెంచివేసిందని, దాని ఫలితంగా ఆ సంస్థ మూసివేయబడిందని అన్నారు.

పోస్టు, టెలిగ్రాఫ్ శాఖకు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా 3.75 లక్షల రూపాయలను అప్పుపడిందని, ఆ సంస్థకు మొత్తం అప్పులు 12.40 లక్షల దాకా వున్నవని అన్నారు.

స్వాతంత్ర్య సమరం రోజులలో యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా జాతీయోద్యమానికి చేసిన సేవను గమనించి ఇండియా ప్రభుత్వం ఆసంస్థకు సహాయం చేసి, ఆ సంస్థలో వున్న 400 మంది ఉద్యోగులు నిరుద్యోగులు కాకుండా చేయగలరా అని శ్రీ జోకిమ్ ఆల్వా ప్రశ్నించారు.

అందుకు డాక్టర్ కేస్కర్ సమాధానమిస్తూ, జాతీయోద్యమానికి యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా చేసిన సేవ సంగతి ప్రభుత్వానికి బాగా తెలుసునని, కాని ఏ వార్తా సంస్థ వ్యవహారమైనా, ఏ సంస్థ వ్యవహారమైనా ప్రస్తుతం అది వున్న స్థితిని పరిశీలించాలి గాని దాని గత చరిత్రను గమనించి వ్యవహరించడం సబబు కాదని, యు. పి. ఐ. సంగతి పూర్తిగా ప్రభుత్వం పరిశీలించి, దానికి విశేషంగా సబ్సిడీ ఇస్తేతప్ప ఆ సంస్థను బాగు చేయడం అసంభవమన్న నిర్ణయానికి వచ్చిందని అన్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశాలు

ప్రతి గురువారంనాడు

న్యూఢిల్లీ, నవంబర్ 17—ఇకముందు పార్లమెంట్ సమావేశం జరిగినంతకాలం ప్రతి గురువారంనాడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశం జరుగుతూ వుంటుంది.

పార్లమెంట్‌లో చర్చకు రాగల సమస్యలను గురించి చర్చించి, సభ్యులు అవలంబించదగు వైఖరిని నిర్ణయించడానికి ప్రతివారం పార్టీ సమావేశం జరగాలని నిన్న జరిగిన పార్టీ సమావేశంలో ఒక సభ్యుడు సూచించగా, అందుకు పార్టీ నాయకుడు పండిట్ నెహ్రూ సమ్మతించారు.

ఇంతవరకుపార్టీ సమావేశం నెల కొకసారి మాత్రమే జరుగుతూ వుండేది.

పంజాబ్ రాష్ట్రాన్ని పీడిస్తున్న "వ్యాధు" లేమిటో తను గ్రహించినానని పంజాబ్ గవర్నర్ శ్రీ యన్. వి. గాడ్గిల్ జలంధర్‌లో సోమవారం నాడు అన్నారు.

కృష్ణా జిల్లాలో జాతీయకరణ పథకానికి ఆక్షేపణల విచారణ

నోటీసు

గుమ్మడిల్లి నాగేశ్వరరావు మరి కొందరికి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ మరి ఒకరికి మధ్య డబ్ల్యు. పి. నం. 100/1958 లో సుప్రీం కోర్టు వారు తీర్పునిచ్చుచూ 14—11—57 తేదీన ఆంధ్రప్రదేశ్ గెజెట్టులో, రోడ్ ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు ద్వారా ప్రకటించబడిన జాతీయకరణ పథకములు విచారణానంతరము గవర్నమెంటు వారిచే ఆమోదించబడలేదనుట్లు, సక్రమంగా లేవని రద్దు చేశారు. సిటిజన్సుకు దాఖలు చేయబడిన ఆక్షేపణల సందర్భంలో తిరిగి అవసరమైన విచారణలు జరపడానికి న్యాయశాస్త్ర సూత్రాల ప్రకారం స్టేటు గవర్నమెంటుకు ఎట్టి ప్రతిబంధకము లేదనియు, పిటిషనర్లు ఇతరుల ఆక్షేపణలు కూడా రికార్డు చేయడానికి దాఖలు చేసుకోడానికి స్వేచ్ఛ కల్గించాలని కూడా తమ జడ్జిమెంటులో సుప్రీంకోర్టువారు తెలిపారు.

సుప్రీము న్యాయశాస్త్ర సూత్రాల ప్రకారం తిరిగి విచారణ జరపడానికి ప్రభుత్వం నిశ్చయించింది. అందుచేత, కృష్ణా జిల్లాలో బస్సు సర్వీసుల జాతీయకరణ పథకానికి ఆక్షేపణగా ఇదివరకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుకు అభ్యంతరాలు దాఖలు చేసిన వారందరికీ యిందు మూలమున తెలియపరచునదేమనగా వారు గాని, వారి ప్రతినిధులు గాని 9—12—58 ఉ. 11 గం. లకు హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు, ముఖ్యమంత్రిగారి యెదుట, హైదరాబాద్ సెక్రటేరియట్ భవనాలలోని ముఖ్యమంత్రిగదిలో తమ ఆక్షేపణలను, అభ్యంతరాలను స్వయంగా తెలియచేసుకొనవచ్చును. సుప్రీం కోర్టువారు తమ తీర్పులో ఆదేశించిన ప్రకారం ఇదివరకు ఆక్షేపణ తెలిపినవారు ఏమైనా అదనంగా ఆక్షేపణలు వున్నయెడల, వాటిని కూడా స్టేట్ గవర్నమెంటుచే విచారింపబడే నిమిత్తం 30—11—58 లోగా గవర్నమెంటుకు దాఖలు చేసుకొనవచ్చునని కూడ యిందుమూలమున తెలపడమైనది. సదరు తేదీ తరువాత చేరు ఆక్షేపణలు విచారణకు తీసుకొనబడవు. ఆక్షేపణలు దాఖలు చేయదలచినవారందరికీ తెలియగలందులకుగాను ఈ నోటీసు ప్రకటించబడుచున్నది.

వి. రాజేశ్వరరావు,
గవర్నమెంటు సెక్రటరీ,
హోం (ట్రాన్స్‌పోర్టు) డిపార్టుమెంటు.

టెండరు నోటీసు

నంబూరు రైల్వే స్టేషనుకు 2 మైళ్ల దూరములో వున్న ఎన్. సి. సి. క్యాంపు స్థలం వద్ద దిగువ అయిటములు అహార సామగ్రి సప్లయి చేసే నిమిత్తం నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

టెండర్లు 28—11—58 లోగా దాఖలు చేయవలెను.

స్వంత అడ్రెసు వ్రాసి స్టాంపు అంటించిన కవరు పంపుతూ దరఖాస్తు పీద OC 1st ANDHRA Battalion N.C.C. నుంచి టెండరు ఫారములు పొందవచ్చును.

Major OC 1st ANDHRA Bn. NCC, (HARCHAND SINGH), GUNTUR.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజి, మచిలీపట్నం

బి. ఇ. డిగ్రీకు సమానమునా ప్రభుత్వము వారిచే రికగ్నయిజు కాబడిన ఎ. ఎమ్. ఐ. ఇ సెక్షన్ ఎ. (సివిల్, మెకానికల్) మరియు స్టూడెంటు షిప్ తరగతులలో ప్రవేశమునకు ఈ నెల 30 వ తేదీ వరకు అవకాశము గలదు. రూ. 1—పంపి ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారములను పొందవచ్చును. ప్రిన్సిపాలు

తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం తాలూకా, కొమరగిరి పట్నం పంచాయతీకి ఈ దిగువ మదహరింపబడిన మెటలు మరియు గ్రావెలు పని స్థలమునకు సప్లయి చేయుటకు. కొటేషనులు ఈ పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరు వారిచే గాని వారిచే అధికారము పొందిన వారిచే గాని 27—11—1958 తేది సా. 4 గం. వరకు తీసుకొనబడును. అదే రోజు 4-30 గం. లకు కొటేషనులు తెరువబడును. ఇతర విషయములు ఆఫీసు పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

రోలింగు మెటలు 0—6" క్యూబిక్కు 30 యూనిట్లు
కాటర్‌సైజు మెటలు 1½ నుంచి 3" సైజు 25 యూనిట్లు
గ్రావెలు 10 యూనిట్లు.
కట్టవలసిన ధరావత్తు మొత్తం రు. 150/—
ఎం. ఎం డి. నురుద్దీన్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా, మామిళ్లపల్లి గ్రామములో వేంచేసియున్న శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానమునకు, వాహన శాల కట్టుటకు, సీల్డు టెండర్లు సదరు దేవస్థానం మేనేజింగు ట్రస్టీ గారిచే 27—11—58 తేదీన ఉ. 10 గం. ల మొదలుకొని, సా. 4 గం. వరకు తీసుకొనబడును. 29—11—58 తేదీన శ్రీ స్వామివారి దేవస్థానములో ఉ. 11 గం. లకు ట్రస్టు బోర్డు సమక్షములో తెరువబడును.

ఎస్టిమేటు	రు. 4,200/—
కొంక్షన్	రు. 3,800/—
డిపాజిట్టు మొత్తం	రు. 200/—

మిగతా వివరములు మేనేజింగు ట్రస్టీగారి వలన తెలుసుకొనవచ్చును.

మొవ్వా వెంకటకృష్ణయ్య, మేనేజింగు ట్రస్టీ.

బెర్లిన్ సమస్యపై రష్యా బెదరింపులకు ఐక్య గట్టి సమాధానం

న్యూయార్క్, నవంబర్ 17—బెర్లిన్ నగరంపై నాలుగు రాజ్యాల కంట్రోలును అంతమొందించడానికి సోవియట్ యూనియన్ చేసిన బెదరింపుకు ఆమీ తుమీ తేల్చివేయగల సమాధానాన్ని అమెరికా చెప్పవలదిందని. ఇందుకు ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ మద్దత్తు పొందడానికి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రయత్నించ దలచాడని తెలుస్తున్నది.

ఈ విధంగా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌తో తీవ్ర వివాదానికి సన్నద్ధమౌతున్నాడు.

ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ రాజ్యాల విదేశాంగ శాఖ, రక్షణశాఖ మంత్రులు వచ్చే నెలలో పారిస్‌లో సమావేశమైనప్పుడు బెర్లిన్ సమస్య గురించి వారు చర్చించవచ్చునట. ఈ సమావేశానికి ఐసెన్‌హోవర్ వెళ్ళవచ్చునని కూడా తెలుస్తున్నది.

బెర్లిన్ ప్రతిపత్తిని మార్చడానికి రష్యా ఏకపక్షంగా ఎట్టి చర్యకు ఉపక్రమించినప్పటికీ అది యూరప్ శాంతికి భంగకరమైనదిగా పాశ్చాత్య రాజ్యాలు భావించగలవని మాస్కోను హెచ్చరించవలెనని అమెరికనులు కోరుచున్నారట.

శ్రీ క్రుశ్చేవ్‌కు బెర్లిన్‌లో సైనిక దురాక్రమణ జరిపే ఉద్దేశం లేదు కాని, తూర్పు జర్మనీ ప్రభుత్వాన్ని పాశ్చాత్య రాజ్యాలు గుర్తించేటట్లు బలవంతం చెయ్యడమే ఆయన కోరిక అని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ భావిస్తున్నట్లు తెలుస్తున్నది. బెర్లిన్‌లో రష్యనులు యిప్పుడు నిర్వహిస్తున్న బాధ్యతలలో కొన్నింటిని తూర్పు జర్మనీవారికి అప్పగించడం ద్వారా క్రుశ్చేవ్ పై ఆశయాన్ని సాధించ దలచాడట.

పంజాబ్‌లో నూతన పరిణామాలు

తారాసింగ్ పరాజయంపై అభిజ్ఞవర్గాల అంచనా

లూధియానా, నవంబరు 17—శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ అధ్యక్ష పదవి పోటీలో మాస్టర్ తారాసింగ్ ఓడిపోవడం ఇక్కడ అన్ని వర్గాలవారూ హర్షిస్తున్నారు. దీనితో పంజాబ్ రాజకీయాలలో నూతన పరిణామాలు ఏర్పడగలవని అందరూ భావిస్తున్నారు. తారాసింగ్‌ను ఓడించడానికి ఏకమైన వివిధ వర్గాల శిక్కుల ఐక్యమత్యంపై భావి ఆధార పడుతుందని ప్రముఖ శిక్కు నాయకులు తెలుపుతున్నారు. ఒకప్పుడు ప్రముఖ అకాలీ నాయకుడు, ప్రస్తుతం కాంగ్రెస్‌లో వున్నవాడు అయిన శ్రీ అజ్మేరసింగ్ (ఎం. ఎల్. ఏ.) తారాసింగ్ ఓటమిపై వ్యాఖ్యచేస్తూ, తారాసింగ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై అవలంబించిన నూతన వైఖరి ప్రాంతీయ పథకాన్ని అమలు జరిపి పరిశీలించకుండా పంజాబీ రాష్ట్రమనే వాదాన్ని శిక్కులు హర్షించడం లేదనేది స్పష్టమని అన్నాడు. జాతీయ ప్రణాళిక అమలుకు శాంతియుతమైన వాతావరణం వుండాలని శిక్కులు అభిప్రాయపడుతున్నారని, ఏమైనా తారాసింగ్ ప్రవంగాలు కాలానుగుణం, సమయానుగుణంగావని జాతీయ వాదులైన శిక్కులు కొంత కాలంగా అభిప్రాయపడుతున్నారని ఆయనఅన్నాడు.

తారాసింగ్ అనుయాయులైన అకాలీ నాయకులు ఆయన పరాజయంతో చాలా ఆందోళన చెందుతున్నారు. జలంధర్, పాటియాలా డివిజనులలో మహాసభలు జరుపడం ద్వారా ఆయన పంజాబీ రాష్ట్రోద్యమాన్ని తీవ్రతరం చేయగలడని వీరు అభిప్రాయపడుతున్నారు.

ఇటీవల కొన్ని జిల్లాలలో జరిగినట్లుగా, పలువురు అకాలీలు అకాలీదళ్‌నుంచి రాజీనామా యిచ్చి కాంగ్రెస్‌లో చేరనున్నారని మరొకరు అంచనా వేస్తున్నారు.

జ్ఞానీకర్తార్‌సింగ్ విజయం కాంగ్రెస్ హైకమాండ్ దృష్టిలో ఆయనకు విశేష గౌరవ ప్రతిపత్తులు కలిగించడమే కాక, అకాలీ పార్టీలోను ఆయనకు బలాన్ని ఇనుమడింపజేసిందని అమృతసర్ శిఖ్ వర్గాలవారు భావిస్తున్నారు.

ఈ నెల 20 వ తేదీన జరుగనున్న ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికపై కూడా కర్తార్‌సింగ్ విజయ ప్రభావం పడవచ్చునని భావిస్తున్నారు.

తారాసింగ్ ఈ పంజాబీ రాష్ట్రోద్యమాన్ని తీవ్రతరంచేసి, అకాలీలపై క్రమశిక్షణా చర్యలు ప్రారంభించిన, ఆయన ఉద్యమానికి అంతగా బలం వుండదని భావించబడుతున్నది. శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ జనరల్ ఎన్నికలు 1959 ఆఖరులో జరుగనున్నవి. వాటిలో కూడా తారాసింగ్ పరాజయం కొత్త పరిణామాలు కలిగించవచ్చునని భావించబడుతున్నది.

పంజాబ్‌లో శిక్కు కుంతత్వం సడలిపోవడానికి తోడ్పడే ఏ వ్యక్తితోనైనా శిక్కులు పోటీ చేయడానికి నిశ్చయించుకున్నట్లు తెలుస్తున్నది.

శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ కార్యవర్గ సభ్యులు పదకొండు మందిలో ఇద్దరే ఎన్నుకోబడడంతో తారాసింగ్‌కు మరొక పరాజయం కలిగింది.

రైల్వే గుమాస్తాకు 10 వేల రూపాయల జరిమానా

[illegible], నవంబర్ 16—పదివేల రూపాయలు రైల్వే సొమ్మును అపహరించినందుకు గాను ఉత్తర రైల్వేలో పనిచేస్తున్న పే క్లర్క్‌కు పదివేల రూపాయలు జరిమానా విధించారు.

ఆ గుమాస్తాకు రెండేళ్ళ కఠిన శిక్ష కూడా విధించారు.

దేశీయాంగ మంత్రిత్వ శాఖ తాలూకు ప్రత్యేక పోలీసు శాఖ యీ కేసును దర్యాప్తు చేశారు.

దక్షిణాది ప్రజాస్వామిక సోషలిస్టు శక్తులను సమైక్యం చేసేందుకై జనవరిలో బెంగుళూరులో చర్చలు ప్రారంభం కాగలవు.

“పదవి వివాదం ఉత్తుత్తి”

శ్రీ ఢేబర్ ప్రకటన

[illegible], నవంబరు 16—[illegible] శ్రీ యు. ఎన్. ఢేబర్ [illegible] ప్రధాని [illegible] కాంగ్రెస్ [illegible] తాను [illegible] తెయ్యడం అన్నారు.

అయితే, ఇప్పుడు ఏం చేస్తారు? అని ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ కాంగ్రెస్ సేవకునిగా తాను ఇకముందు కూడా ఆ సంస్థకు సేవ చేస్తూ వుండగలనని జవాబిచ్చారు.

కొత్త కాంగ్రెస్ అధ్యక్షుని గురించి అడిగిన ప్రశ్నలన్నిటిని ఆయన దాటవేశారు. తన స్థానంలో ఎవరినైనా ఎన్నుకొనేది అఖిలిండియా కాంగ్రెస్ కమిటీ డెలిగేట్లని జవాబిచ్చారు.

చైనా, టిబెట్‌లతో చిక్కు తెచ్చిపెట్టగల వేసవి వినోదం

(మన విలేకరి)

లక్నో, నవంబర్ 15—ఇండియా, టిబెట్‌ల మధ్య సరిహద్దులో సముద్రపు మట్టానికి సుమారు 17,000 అడుగుల ఎత్తున దాదాపు ఒక చదరపు మైలు విస్తీర్ణం కలిగి మంచుతో కప్పబడివుండే బారాహోటీ అనే ప్రాంతం ప్రతి సంవత్సరం వేసవికాలంలో ఇండియా, టిబెట్‌ల మధ్య వివాదానికి కారణమవుతున్నది.

వేసవికాలం రావడంతోనే ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకోడానికి సరిహద్దులోని ఉత్తర పట్టణంలో వుండే రాష్ట్ర సాయుధ పోలీసు దళ సభ్యులకు, చైనా ఆధిపత్యం క్రింద గల టిబెటన్ అధికారులకు మధ్య పెద్ద పోటీ ప్రారంభమవుతుంది. ఆ ప్రాంతానికి ఎవరు ముందుగా చేరితేవారు అక్కడ శిబిరాన్ని స్థాపించుకోవడం, వేసవికాలం పూర్తి అయేవరకు దానిపై ఆధిపత్యం కలిగివుండడం జరుగుతున్నది.

శీతకాలంలో భారతీయులు, టిబెటన్‌లు తమ తమ స్థావరాలకు దిగి వెళ్లిపోతారు. మళ్లీ వేసవికాలం రావడంతోనే ఈ పోటీ మొదలవుతుంది.

ఇండియా, చైనాల మధ్య సత్సంబంధ బాంధవ్యాలు కొనసాగినంతకాలం స్నేహపూర్వకమైన ఈ పోటీ ఏ విధమైన ఆకర్షణలేని అంతఎత్తయిన పర్వత శిఖరాలపై కష్టపడి జీవితాన్ని గడిపేవారికి కొంత ఉబుసుపోకను, ఉత్సాహాన్ని కల్పించేమాట నిజమే. కాని, అసాధారణ పరిస్థితులు ఏర్పడితే మాత్రం ఈ విషయం అంత సులభంగా తేలిపోదు.

ఇండియానుంచి టిబెట్‌కు వెళ్లే మార్గంలో నిక్కిరి ఎత్తుగా వున్న నిటి కనుమను దాటడంతోనే బారాహోటీని చేరతాము. అక్కడనుంచి కొద్దిపాటి సెలయేళ్లను దాటి కొద్ది మైళ్లు ముందుకు వెడితే సరిహద్దును దాటి టిబెట్ భాగంలో ప్రవేశిస్తాము.

వేసవి కాలంలో ఈ ప్రాంతాన్ని పశువుల మేతకు బీడుగా వినియోగిస్తారు. ఆర్థికంగా చూస్తే దానికి అణుమాత్రం విలువలేదు. గాని, ప్రతిష్ఠ దృష్ట్యా చూస్తే దీనికి అమిత ప్రాముఖ్యం వున్నట్టు తోస్తుంది.

బారా హోటీని ఆక్రమించుకోడానికి టిబెటన్ ప్రభుత్వం 1902 లో ప్రయత్నించినట్టు ఇక్కడ లభించిన సమాచారం తెల్పుతున్నది. అప్పుడు లాన్స్‌డౌన్‌లోని బ్రిటిష్ సైనికులతోను కొందరు గూర్ఖాలతోను కూడిన సైన్యం ఒకటి గర్వాల్‌నుంచి బయలుదేరి నిటి కనుమగుండా వెళ్ళి ఈ ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నది. అప్పటినుంచి ఇది ఇండియాకు చెందిన నిర్వివాద ప్రాంతంగా వుంటున్నది.

“భాషా వివాదాలకు స్వస్తి చెప్పాలి”

ఢేబర్ ఉద్బోధ

భోపాల్, నవంబర్ 16—విధ్వంసకరమైన భాషా, రాష్ట్ర, మత వివాదాలకు స్వస్తి చెప్పి నిజమైన జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమంలో పరస్పరం సహకరించవలసిందని ప్రజలను కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. యన్. ఢేబర్ నేడిక్కడ ఉద్బోధించారు.

భోపాల్, గుజరాత్ సమాజ్ తనకు చేసిన సన్మానానికి శ్రీ ఢేబర్ సమాధానమిస్తూ బొంబాయి భవితవ్యంపై గుజరాత్ మహారాష్ట్ర సోదరుల మధ్య జరుగుతున్న వివాదాల పట్ల విచారం ప్రకటించారు. ద్విభాషారాష్ట్రం విజయవంతంగా పని చెయ్యగలదా లేదా అన్న విషయం బొంబాయి ద్వారా నిర్ణయించడానికై జరుగుతున్న కృషిని ఆయన ఈ సందర్భంలో వివరించారు.

సేవాదళ్ వలంటీర్ల బాధ్యత

భోపాల్, నవంబర్ 16—ప్రజల హృదయాలలోను మనసులలోను శాంతిభావంనెలకొనేటట్లు చెయ్యనంత కాలం ప్రపంచంలో శాంతి స్థాపనకై జరుగుతున్న కృషి ఫలించదని, ప్రజలలో శాంతి భావం కలుగజేయవలసింది సేవాదళ్ వలంటీర్లేనని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. యన్. ఢేబర్ నేడిక్కడ పేర్కొన్నారు.

అఖిలిండియా కాంగ్రెస్ సేవాదళ్ వలంటీర్ల [illegible] సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ “ప్రపంచం ప్రమాదకరమైన మార్గంలో ప్రయాణిస్తున్నది. అగ్ర నాయకులు తరచు కలిసికోవటం, మైత్రివాక్య [illegible] వస్తున్నారు. అయితే, ప్రజల మనసులలోను, హృదయాలలోను శాంతిభావం నాటుకొననిదే వీరి ప్రయత్నాలు ఫలప్రదం కాజాలవు” అని అన్నారు.

పంచశీల ద్వారా మానవకోటి సంక్షేమానికి సేవాదళం వలంటీర్లు పాటుపడాలని శ్రీ ఢేబర్ ఉద్బోధించారు.

1956—57 సంవత్సరంకంటె 1957—58 సంవత్సరంలో 240 లక్షల మంది ఎక్కువగా ఇండియన్ రైల్వేలలో ప్రయాణం చేశారు.

అస్సాం సరిహద్దులలో పాక్ సైనికుల కుయుక్తులు

కాల్పులకు తోడు సైనిక సంపటనం

షిల్లాంగ్, నవంబర్ 17—అస్సాం-తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో ఇక్కడికి ఎనిమిది మైళ్ల దూరంలో వున్న ఇండియా గ్రామం గోవిందపూర్‌కు ఎదుట పాకిస్తానీ సైనికులు కందకాలు త్రవ్వుతున్నారని నేడు అధికార వర్గాల వారు తెలిపారు. లాటూ, సూతర్‌కండీ అనే ఇండియా గ్రామాల ఎదుట పాకిస్తాని సాయుధ సైనికులు గస్తీ తిరుగుతున్నారని కూడా తెలుస్తున్నది.

రాజషాహీలోని ఇండియన్ అసిస్టెంట్ హైకమిషనర్ కార్యాలయం ఉద్యోగి శ్రీ కె. సి. అయ్యర్‌పై జరిగిన అత్యాచారం విషయమై దర్యాప్తు జరిపాలని, అధికారుల నివేదికకోసం ఎదురుచూస్తున్నారు. ఢాకాలోని ఇండియా డిప్యూటీ హైకమిషనర్ కార్యాలయానికి తూర్పు పాకిస్తాన్ అధికారులు తెలియజేశారు.

ఈ నెల 14 వ తేదీన శ్రీ కె. సి. అయ్యర్‌ను, ఆయన భార్యను నర్సాజాబాద్ అనే తానాలో తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ దళానికి చెందిన సైనికులు అనుమానించి చేయి చేసుకున్నారు. వారిని రాజషాహీవరకు పోలీసుల తోడుతో పంపి వచ్చింది.

శ్రీ అయ్యర్, ఆయన భార్య సైనికుల దెబ్బలనుంచి ఇంకా కోలుకోలేదు. ఈ దౌర్జన్యం రైలుసెక్షన్‌లో ఇతర ప్రయాణీకుల ఎదుట జరిగిందని తెలుస్తున్నది.

కస్టమ్స్ అధికారులు మామూలు తనిఖీచేసిన [illegible] కొన్ని వస్తువులు [illegible]. సామాను తనిఖీ చేసేటప్పుడు ఆయన నిలబడి వుండాలని కూడా పట్టుపట్టారు. ఎందుకు నిలబడాలని శ్రీ అయ్యర్ అడుగగా, సైనికులు ఆయనని తీవ్రంగా కొరడాలతో కొట్టి, ఆయన భార్యను చెయపట్టి లాగారు. ఉర్దూలో మిలిటరీ కోర్టు దర్యాప్తు జరిగింది.

ఈ వార్త తెలిసిన వెంటనే ఢాకాలోని ఇండియా డిప్యూటీ హై కమిషనర్ శ్రీ పి. కె. బెనర్జీ తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి తీవ్ర నిరసన తెలిపారు.

ఇండో-సోవియెట్ వాణిజ్యపు ఒడంబడిక

మాస్కో, నవంబర్ 16—ఇండియా, సోవియెట్ యూనియన్‌ల మధ్య అయిదేళ్ళ వరకు అమలులో వుండగల ఒక క్రొత్త వాణిజ్యపు ఒడంబడిక నేడు జరిగింది.

సరిసమాన ప్రతిపత్తి, ఉభయ పక్షాలకు లాభం ప్రాతిపదికగా పరస్పరం వాణిజ్యాన్ని అధికతరంగా పెంపొందించుకోడానికి ఈ ఒడంబడిక ఉద్దేశించబడిన ఈ ఒడంబడిక ప్రకారం బాకీల చెల్లింపులు స్టర్లింగ్‌వంటి ఇతర కరెన్సీలలోనికి మార్చుకొన నవసరంలేకుండా రూపాయలలో జరుగగలవని సోవియెట్ వార్తా సంస్థ “టాస్” వివరించింది.

ఉభయ దేశాల మధ్య మొదటి వాణిజ్య ఒడంబడిక 1953 డిసెంబర్ 2 వ తేదీన జరిగింది.

త్వరితగతిని మార్పులకు చిన్న ప్రాజెక్టుల నిర్మాణం

—ప్రధాని నెహ్రూ సూచన

(మన విలేకరి)

న్యూఢిల్లీ, నవంబర్ 17—బ్రహ్మాండమైన పథకాలపట్ల వ్యామోహం కలిగివుండడంలో వున్న ప్రమాదాలను గురించి ప్రధాని శ్రీ నెహ్రూ నేడిచ్చట హెచ్చరిస్తూ చిన్న తరహా ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులను, ప్రజలు అవగాహనం చేసుకొనగలవి. వాని నిర్మాణంలో తాముగా సహాయపడగలవి పెక్కింటిని నిర్మించినప్పుడే ఇండియా రూపురేఖలు పూర్తిగా మారిపోగలవని అన్నారు.

కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి బోర్డు మూడు రోజుల సమావేశానికి ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తూ పెద్ద ప్రాజెక్టుల నిర్మాణంలో కంట్రాక్టర్లు వగైరా మధ్యదళారులను పూర్తిగా తొలగించినప్పుడు, దేశంలో హెచ్చుగా అభ్యమవుతున్న మానవబలాన్ని విరివిగా వినియోగించినప్పుడు పెద్ద ప్రాజెక్టులకు ఖర్చులను చాలవరకు తగ్గించవచ్చునేది తన నమ్మకాన్ని వివరించారు.

ఒక పెద్ద ప్రాజెక్టుకంటె పదివేల చిన్న పథకాలవల్ల హెచ్చు ఫలితం వుంటుందని, డజను పెద్ద ప్రాజెక్టులకంటె హెచ్చు మార్పులను చిన్న ప్రాజెక్టుల ద్వారా దేశంలో కలిగించవచ్చునని అన్నారు. పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం జరగవలసిందేనని, కేవలం “భారీతనంకోసం భారీ ప్రాజెక్టులను నిర్మించడంవల్ల ప్రయోజనమేమీ లేదు” అని కూడా అన్నారు.

ఇంజనీర్లు “సమన్వయ దృక్పథాన్ని” కలిగి వుండాలని ప్రధాని కోరుతూ నీరు నిల్వ వుండడంవల్లను, అందుబాటులో వున్న సౌకర్యాలను వినియోగించుకొనకుండా వుంటున్నందున, అందుబాటులో వున్న మానవబలాన్ని పూర్తిగా వినియోగించుకొనడం వగైరా సమస్యల పరిష్కారానికి అందువల్ల సహాయంజరుగుతుందని చెప్పారు. పూర్వకాలపు పద్ధతులలో నిర్మాణాలు కొనసాగించడం ఇప్పుడు లాభంలేదని, ఖర్చులను చాలవరకు తగ్గించవచ్చునని సూచించారు.

చిన్న పథకాలకు హెచ్చు ప్రాధాన్య మివ్వాలనే తన వాదనను శ్రీ నెహ్రూ వివరిస్తూ, వీని నిర్మాణంలో ప్రజలు హెచ్చుమంది, సన్నిహితంగా పాల్గొనడానికి, ఆ తరువాత ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకొనడానికి అవకాశాలు పెరగగలవని, దీనితో సాంఘికంగా కొత్త విలువలు, పరిణామాలు సంభవించగలవని చెప్పారు. ప్రాజెక్టుల నిర్మాణం తమకోసమే జరుగుతున్నదనే భావం ప్రజలకు కలగనప్పుడు, వానివల్ల పెద్దగా సిద్ధించగల ప్రయోజనం వుండదని అన్నారు. వెంటనే ఫలితాలను పొందగల ప్రాంతాల ప్రజలు, చిన్న పథకాల విలువను, ప్రాధాన్యాన్ని సులభంగా అర్థంచేసుకొనగలరని చెప్పారు. దామోదరలోయ ప్రాజెక్టులోని కార్మికులు, తాము కట్టలలో పుట్టిన ఎందుకు మోస్తున్నదీ చెప్పలేకపోవడం తనకెంతో బాధ కలిగించిందని కూడా అన్నారు.

పెక్కు చిన్న పథకాలకు ఖర్చులు హెచ్చుగా జరుగగలవనే వాదనను ప్రధాని నిరాకరించారు. ఖర్చులనే గానిని పెద్ద ప్రాజెక్టులవల్ల కలిగే “తలకిందులు” పరిణామాల దృష్ట్యా కూడా చెప్పాలన్నారు. పెక్కుచోట్లనుండి తను వ్యక్తులాలను విడిచి, ఇతర ప్రాంతాలలో కొత్తగా నివసించవలసి వచ్చే పరిస్థితులువంటి వానిని దృష్టిలో వుంచుకొని తానీ విషయాన్ని చెబుతున్నానన్నారు. చిన్న పథకాలతో ఇలాంటిది జరగనక్కర లేదని వెంటనే ఫలితాలు కూడా పెక్కింటికి లభించగలవని చెప్పారు.

పెద్ద ప్రాజెక్టుల నిర్మాణంవల్ల ఉత్పన్నమవుతున్న నీరు నిల్వపడిపోవడంవంటి కొత్త సమస్యలు ఏర్పడడంవల్ల మన యోధులలో ఎక్కడో లోపం కందన్న అనుమానం కలుగుతున్నదని చెప్పారు. కాల్వ నిర్మాణం వగైరాలతో తమ పని పూర్తి అయినట్టుగా ఇంజనీర్లు భావించరాదని, సాంఘికంగాను, ఆర్థికంగాను, మానవ జీవితాలలోను రాగల మార్పులను గురించి కూడా వారు శ్రద్ధగా ఆలోచించాలని కోరారు. ఒక మంచి పనిని వల్ల ప్రమాదకరమైన పరిణామాలు సంభవిస్తే అసలు పని సవ్యంగా జరగనట్లు భావించవలసి వుంటుందని అన్నారు.

జల ప్రవాహాలవల్ల భూమి కోతపడకుండా చెట్లను, అడవులను పెంచుకొనవలసి గురించి ప్రధాని ప్రస్తావిస్తూ చెట్లను చిత్తం వచ్చినట్టుగా కొట్టివేసే మనస్తత్వాన్ని నిరసించారు. నాటిన మొక్కలను చక్కగా పెంచడానికి శ్రద్ధ చూపనప్పుడు సాలీనా వనమహోత్సవాలు జరపడం నిష్ప్రయోజనమని అన్నారు. చెట్లను చిత్తం వచ్చినట్టుగా కొట్టివేసేవారు, తమ తలలు నరికివేసేనట్టుగా బాధితులు కావాలని చెప్పారు.

ప్రొఫెసర్ థాకర్ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ దేశంలో ఇరిగేషన్ సౌకర్యాలు హెచ్చుగా కావాలని కోరుతున్నారు కాని అందుబాటులో వున్న వసతులకు, వాని వినియోగాలకు మధ్య సమన్వయం కనిపించడం లేదని చెప్పారు. కనక సమకూర్చిన సౌకర్యాలు, రైతులకు చూపిన ప్రోత్సాహం వగైరాను వెంటనే దర్యాప్తు జరిపించాలని సూచించారు.

నదీలోయ ప్రాజెక్టులలోని రిజర్వాయర్లలో మట్టి పేరుకొని పోవడంతో వస్తున్న ప్రమాదాలను గురించి వెంటనే శ్రద్ధచూపాలని అన్నారు. ఆవిరి, పూడ వగైరాల ద్వారా కాల్వల నీరు వృథాపోతున్న సమస్యను కూడా పరిశీలించాలని సూచించారు.

జడ్జీల సర్వీసు నిబంధనల బిల్లు

లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 17—లోకసభవారు హైకోర్టు జడ్జీల సర్వీసు నిబంధనల బిల్లును నేడు ఆమోదించారు. అనేక ఇతర మార్పులతోపాటు “జడ్జి” అనే పద నిర్వచనంలో యాక్టింగ్ జడ్జి, అడిషనల్ జడ్జీలను కూడా చేర్చడానికి అంగీకరించారు. ఈసమయంలో హైకోర్టులకు నియమించబడిన ఇలాంటివారికి పెన్షనులు మదింపు వేయడానికి వీరి సర్వీసును కూడా లెక్కలోకి తీసుకొనడానికి ఈ మార్పు అవకాశ మిస్తుంది.

లాయరు సభ్యుడు శ్రీ ఫ్రాంక్ ఆంథొనీ, పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవలు హైకోర్టు జడ్జీల సెలవు రోజులను ప్రెసిడెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయిస్తూ వుండగలరని బిల్లులో జరిగిన ఏర్పాటును విమర్శించారు. ఇంతకంటె సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి నిర్ణయానికి ఈ విషయాన్ని వదిలిపెట్టడం మంచిదికాగలదని అన్నారు. న్యాయస్థానాల స్వాతంత్ర్యాన్ని కుంచింపచేయడానికి ప్రభుత్వం ఇలా చేస్తున్నదని కూడా శ్రీ ఆంథొనీ ఆరోపించారు.

హోం మంత్రి పండిట్ పంత్ ఆర్పుడు [illegible] ఈ ఆరోపణలను నిరాకరించారు. న్యాయస్థానాల స్వాతంత్ర్యాన్ని, హుందాతనాన్ని నిలబెట్టడానికి అందరికంటె హెచ్చుగా ప్రభుత్వం శ్రద్ధ చూపుతున్నదని కూడా అన్నారు. సెలవుల నిర్ణయాన్ని ప్రధాన న్యాయమూర్తికి వదిలిపెట్టే ఏర్పాటు కొందరు జడ్జీలకు నచ్చనపోవచ్చునని కూడా చెప్పారు.

చైనీస్ పీపుల్స్ రిపబ్లిక్ శాంతినైనా పేరుకొనబడని కోమిన్‌టాంగ్ [illegible] నా తిరస్కరించిందని ప్రధాని జనరల్ చియాంగ్ కై షేక్ ప్రకటించారు.

అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆందోళన

సిల్చార్, నవంబర్ 17—పాకిస్తాన్‌లో మిలిటరీ ప్రభుత్వం ఏర్పడడం పట్ల, దానివల్ల సరిహద్దులోని అస్సాం ప్రాంతాలపై కలిగే పరిణామాల పట్ల ఆందోళన ప్రకటిస్తూ నేడొక తీర్మానం చేసింది.

అస్సాం—పాకిస్తాన్ సరిహద్దులలో నెహ్రూ—నూన్ ఒడంబడికకు ప్రతికూలంగా కాల్పులు జరగడం, పెద్ద పెద్ద గోడలు కట్టడం, సరిహద్దు వ్యాపారం ఆపివేత, ఇండియా భాగమైన టూకేర్‌గ్రామం పట విరుద్ధంగా ఆక్రమించుకొనడం మున్నగు తీవ్రపరిణామాల పట్ల కాంగ్రెస్ కమిటీ ఆందోళన ప్రకటించింది.

ఈ పరిస్థితికి అనుగుణమైన చర్యలు తీసుకోవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

అకారణంగా జరుగుతున్న దాడుల వల్ల, నైతేనేమి, సరిహద్దు వ్యాపారం ఆపివేయడంవల్ల నైతేనేమి చిక్కులు పడుతున్న సరిహద్దు [illegible] పట్ల సానుభూతి తెలుపుతూ తీర్మానించింది.

ఈ తీర్మానాన్ని ‘అస్సాం ఆదిక శాఖ మాజీ మంత్రి శ్రీ మోతీరామ్‌బోరా ప్రతిపాదించగా, శ్రీ సతీశ్‌చంద్ర కాకోటి బలపర్చింనాడు. ముఖ్యమంత్రి శ్రీ చాలిహా సమావేశం ప్రారంభంలో పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడికలను ఎలా ఉల్లంఘిస్తున్నదీ వివరించాడు.

హిందూ మహాసభ నాయకుల అభ్యర్థన

బొంబాయి, నవంబర్ 17—హిందూమహాసభ తాత్కాలిక అధ్యక్షుడు మహంత్ దిగ్విజయనాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీ వి. జి. దేశ్‌పాండే నేడు చేసిన ప్రకటనలో పశ్చిమ ఆసియా దేశాలలోని పరిణామాల వెంటనే పాకిస్తాన్‌లో మిలిటరీ పరిపాలన ఏర్పడడంవల్ల మహాసభ తీవ్రంగా ఆందోళన పడుతున్నదని ఈపరిణామాల కారణం, ఏర్పడే ఎలాంటి పరిస్థితిని అయినా ఎదుర్కొనడానికి భారతదేశంలో సిద్ధంగా వుండాలని, భారతదేశంలో నిర్బంధ సైనిక శిక్షణ, అవసరమైతే నిర్బంధంగా సైన్యంలో భర్తీ జరుపాలని అన్నారు.

కాశ్మీర్ పరిషద్ సూచన

జమ్మూ, నవంబర్ 17—జమ్మూ—కాశ్మీర్ ప్రజా పరిషద్ కార్యవర్గం నేడు సాయంకాలం ఠాకూర్ ప్రేమ్‌నాథ్ డోగ్రా అధ్యక్షతన సమావేశమై పాకిస్తాన్‌లో జరుగుతున్న యుద్ధ సన్నాహాలను గురించి, జనరల్ అయూబ్‌ఖాన్ యుద్ధ వినాదాలను గురించి ఆందోళన ప్రకటిస్తూ రాష్ట్రంలోని యువజనులందరికీ సైనిక శిక్షణ యివ్వాలని, సరిహద్దు ప్రజలకు ఆయుధాలు సరఫరా చేయాలని కోరింది.

ఆసియా నట బృందం ఇటీవల కొలంబో ప్రణాళిక రాజ్యాల సమావేశం సందర్భంలో తొలి ప్రదర్శనాన్ని నిర్వహించిన తర్వాత అమెరికా మొత్తంలో “టర్నింగ్ ఆఫ్ ది టైడ్” నృత్యనాటిక ప్రదర్శనం ప్రారంభమైందని శాన్‌ఫ్రాన్సిస్కో వార్త.

ఆశోకా వారిచే నిర్వహించబడు యాత్రలు
1958-59 లో
క్రిస్టమస్ యాత్ర
[illegible] 20 రోజులు బయలుదేరు తేదీ 21-12-58
[illegible]
[illegible] రు. 250/-
మహాశివరాత్రి యాత్ర
[illegible] (బీహార్) — 45 రోజులు.
బయలుదేరు తేదీ 9—2—1959
[illegible] 3 వ తరగతి — — రు. 375/—
వివరములకు: అశోకా ట్రావెల్ సర్వీస్,
ఫోన్: 4076. 21, [illegible] - 1. టెలిగ్రాం: "PILGR. IAGE"

పిట్ టెండరు నోటీసు

దిగువ పేర్కొన్న పనులకై ప్రతిదానికి ప్రత్యేకంగా సీల్డు టెండర్లు అనంతపురంలోని అనంతపురం సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే, అనంతపురంలోని వారి కార్యాలయంలో పనులకు ఎదురుగా చూపబడిన తేదీలలో సా. 3 గంటల వరకు స్వీకరించబడును. అదే రోజు సా. 4 గంటలకు టెండర్లు తెరువబడును.

2. ప్లానులు, పెద్యూళ్ళు వగైరాలతో సహా నిర్ణీత ఫారములో టెండరు వివరాలు ప్రతి పనికి ప్రత్యేకంగా అమ్మకం పన్నుతో సహా రు. 5.10 న. పై. లు చెల్లించి, దరఖాస్తు చేసి (ఈ డబ్బు మరలా ఇవ్వబడదు) అనంతపురం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయం మేనేజరువద్ద నుంచి 21—11—58 నుండి 29—11—58 వరకు ఆఫీసు పనిచేయు రోజులలో పొందవచ్చును.

3. దిగువ పేర్కొన్న 12 పనులకుగాను చెల్లించవలసిన బయానా ధనం ఆయా పనులకు ఎదురుగా పేర్కొనబడింది.

4. కంట్రాక్టు ఫారం కె 2.

1. ఎం. ఆర్. పి. ప్రాజెక్టు దక్షిణపు కాల్వలో క్రింది సొరంగముల నిర్మాణం:— అనంతపురం తాలూకా, అనంతపురం జిల్లా

వరుస నం.	పని వివరము	మైలేజీ	బయానా ధనం రు.	టెండరు స్వీకరించు తుది గడువు
1	2	3	4	5
1.	క్రింది సొరంగం	0/5/ 66 వద్ద	1,400	2—12—58
2.	,,	0/7/200 వద్ద	4,100	,,
3.	,,	1/5/100 వద్ద	4,100	,,
4.	,,	6/0/ 90 వద్ద	5,200	,,
5.	,,	8/6/360 వద్ద	4,100	,,
6.	,,	9/5/360 వద్ద	4,100	,,
7.	,,	10/4/200 వద్ద	2,300	,,
8.	,,	10/7/150 వద్ద	1,000	,,
9.	,,	11/7/160 వద్ద	3,000	,,
10.	,,	12/6/460 వద్ద	4,100	,,
11.	,,	13/7/490 వద్ద	4,100	,,
12.	,,	20/4/100 వద్ద	3,300	,,

2. ఎం. ఆర్. పి. ప్రాజెక్టు దక్షిణపు కాలువమీద వంతెనల నిర్మాణం; అనంతపురం తాలూకా, అనంతపురం జిల్లా

1	2	3	4	5
1.	ఎనకట్ల, మారుట్ల క్రాసింగ్‌వద్ద ఎల్—క్లాసు వంతెన.		500	5—12—58
2.	కొప్పులకొండ, ముదికిచిళ్లపల్లి క్రాసింగ్‌వద్ద ఎల్—క్లాసు వంతెన.		500	,,
3.	మర్నాడు, బూదేడు క్రాసింగ్ వద్ద ఎల్—క్లాసు వంతెన.		400	,,
4.	మర్నాడు, గార్లదిన్నె క్రాసింగ్‌వద్ద ఎల్—క్లాసు వంతెన.		400	,,
5.	తాడిచెర్ల, వడియంపేట క్రాసింగ్ వద్ద ఎల్—క్లాసు వంతెన.		300	,,

3. ఎం. ఆర్. పి. ప్రాజెక్టు దక్షిణపు కాల్వమీద అక్విడెక్టుల నిర్మాణం; అనంతపురం తాలూకా, అనంతపురం జిల్లా.

1	2	3	4	5
1.	తిరిబండవంకమీద అక్విడెక్టు		3,200	3—12—58
2.	కోతికూం ,, ,,		1,300	,,
3.	మూరవ ,, ,,		1,200	,,
4.	ఎర్రగుంట్ల ,, ,,		2,500	,,
5.	కాలవమడి ,, ,,		2,200	,,
6.	పెద్దచెరువు ,, ,,		2,600	,,
7.	గొరిల్లా ,, ,,		2,600	,,
8.	ఉరవ ,, ,,		1,800	,,

(సం) సైయద్ హసన్ అలీ,
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి., అనంతపురం సర్కిల్, అనంతపురం.

ఆంధ్రప్రభ దినపత్రిక చందా వివరాలు

	లోకల్ రు. న. పై.		పోస్టుద్వారా రు. న. పై.	
నెలకు	2	40	2	65
3 నెలలకు	7	00	7	90
6 నెలలకు	14	00	15	50
సాలుకు	28	00	31	00

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు.






చిత్తూరుజిల్లా పులిచెర్ల గ్రామంలో అక్టోబర్ 31 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సభకు లోకసభ స్పీకర్ శ్రీ యం. అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షత వహించారు

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for tender No. CON|COS|34|BSP|138 GB1|58 for supply of 7 tons 3 cwt. I.G. Bolts 'J' with square nuts 3/8" x 8" long to IS 730|56. Tenders will be opened on 12-12-58 at 12 noon.

టెండరు ఫారములు ... కంట్రోలరు (కన్‌స్ట్రక్షన్ సెక్షన్) గార్డెన్‌రీచ్, కలకత్తా—23 నుండి పొందవచ్చును. ఇందుకుగాను కాపీకి రు. 2/— (వాపసు చేయబడదు) బయటివూళ్ల వరకు లైసెన్ ఆయనకు నరాసరి మనియార్డరు ద్వారా పంపిగాని, లోకల్ వరకు లైసెన్ కలకత్తా, గార్డెన్‌రీచ్, ఎస్. ఇ. రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి నదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు రు 210/- ధరావతు సొమ్ము డిపాజిటుచేసి, సదరు రశీదు టెండరుతో జతపరచవలెను. లేనిచో టెండర్లు నిరాకరించబడును. స్టోర్సు కంట్రోలరు వద్ద ఇదివరకే రు. 1,000/— పర్మనెంట్ డిపాజిట్ కట్టిన అప్రూవ్డ్ కంట్రాక్టర్లు ధరావతు సొమ్ము చెల్లింప నవసరం లేదు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని వరములు టెండర్లతో సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ జతపరిచి పంపవలయును.

స్టోర్సు కంట్రోలర్.

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for tender No. CON|GM|30|P&M|581| C|58 for supply of 6 Nos. Air Compressor Portable 210 Cfm|250 Cfm. Tenders will be opened on 5-12-58 at 3 p.m.

టెండరుఫారములు వివరములతో ఆగ్నేయరైల్వే కలకత్తా—23, గార్డెన్‌రీచ్‌లోని స్టోర్స్ కంట్రోలర్ (కన్‌స్ట్రక్షన్ సెక్షన్) ఆఫీసు వద్దనుండి పొందవచ్చును. ఇందుకుగాను కాపీ 1కి రు. 5/— (వాపసు చేయబడదు.) బయటివూళ్ల వరకు లైసెన్ ఆయనకు నరాసరి మనిఆర్డరు ద్వారా పంపిగాని, లోకల్ వరములైనచో ఈ రైల్వే చీఫ్ కాషియరుకు చెల్లించి నదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

రు. 1000/— బయానా సొమ్ము ఈ రైల్వే చీఫ్ కాషియరు వద్ద డిపాజిటు చేసి, నదరు రశీదు టెండరుతో చేర్చి పంపవలెను. లేనిచో టెండరు నిరాకరించబడగలదు. స్టోర్స్ కంట్రోలర్‌వద్ద ఇదివరకే రు.1,000/- పర్మనెంట్‌డిపాజిట్టు కట్టియున్న కంట్రాక్టర్లు బయానా సొమ్ము చెల్లింప నవసరంలేదు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని వరములు టెండర్లతో సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్టును జతపరిచి పంపవలెను.

జనరల్ మేనేజరు.

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for tender No. S|239|SH|0|3|58 for clearance of sea-borne stores at Calcutta Port consigned to the South Eastern Railway from chartered vessels or vessels arriving at Calcutta Port on Railway Account. Tenders will be opened at 3 p.m. on 19-12-58 in the office of the General Manager.

టెండరు ఫారములు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, షిప్పింగ్ సెక్షన్ (వెయింటవెన్స్), గార్డెన్ రీచ్, కలకత్తా—23 నుండి పొందవచ్చును. ఇందుకుగాను కాపీ 1కి రు. 5/—(వాపసు చేయబడదు) బయటి వూళ్ల వరము లైసెన్ ఆయనకు నరాసరి మనిఆర్డరు ద్వారా పంపిగాని, లోకల్‌వరములైనచో ఈరైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి నదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

ఈ రైల్వే చీఫ్ కాషియరుకు రు.1000/- ధరావతు సొమ్ము డిపాజిటుచేసి, నదరు రశీదు టెండరుతో జతపరచవలెను. లేనిచో టెండర్లు నిరాకరించబడును.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని వరములు టెండర్లతో సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్ జతపరిచి పంపవలెను.

జనరల్ మేనేజరు

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for tender No. CON|GM|29|P&M|475|B|58 for supply of 3 Nos. each of (1) steam hoist 5 tons capacity and (2) verticle boiler for above 120|150 lbs. working pressure. Tenders will be opened on 11-12-58 at 3 p.m.

టెండరు ఫారములు స్టోర్స్ కంట్రోలరు (కన్‌స్ట్రక్షన్ సెక్షన్) గార్డెన్ రీచ్, కలకత్తా —23 నుండి పొందవచ్చును. ఇందుకుగాను కాపీకి రు. 5/—(వాపసు చేయబడదు) బయటి వూళ్ల వరములైనచో ఆయనకు నేరుగా మనియార్డరు ద్వారా పంపిగాని లోకల్ వరము లైనచో ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి నగదు రశీదు చూపించి గాని టెండరు ఫారములు పొందవచ్చును.

బయానా సొమ్ము రు. 1000/— ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి నదరు రశీదును టెండరు ఫారముతో చేర్చి పంపవలెను. లేనిచో టెండరు నిరాకరించబడగలదు. కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ వద్ద ఇదివరకే రు. 1000/—పర్మనెంట్ డిపాజిట్ కలిగిన కంట్రాక్టర్లు బయానా సొమ్ము చెల్లించ నక్కరలేదు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని వరములు సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్టును టెండరుతో జతపరచి పంపవలెను.

జనరల్ మేనేజరు.

గ్రామీణ పరిశ్రమ సహకార సంఘాల ఫెడరేషన్

ఏర్పాటు చేసుకోవలసినది

మంత్రి ఎ. భగవంతరావుగారి అభిభాషణ

హైదరాబాద్, నవంబర్ 17 — గ్రామీణ పరిశ్రమల సహకార సంఘాల ఫెడరేషన్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసుకొనవలసిందని సర్కారు. రాయలసీమ, తెలంగాణా లాంటి ప్రాంతీయ సంఘాలు స్థాపించుకొనవలసిందని లఘు పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు నిన్న యిక్కడ ఆంధ్రప్రదేశ్ నూనె గానుగల సహకార సంఘం మహాసభలో సూచించారు. ఈ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహం నివ్వగలదని ఆయన సూచించారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు గానుగ సహకార సంఘాలు విశేష కృషి చెయ్యవలసి వున్నదని మంత్రి అన్నారు. నూనె పరిశ్రమాభివృద్ధికి ఇండియా ప్రభుత్వం పూర్తి అవకాశాలు కల్పించగలదని వివరించారు. గానుగ పరిశ్రమల వల్ల నిరుద్యోగ సమస్య కొంతవరకు నివారణ కాగలదని ఆయన చెప్పారు. ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు గ్రామాలలో ఆపరిశ్రమాభివృద్ధికి కృషి చెయ్యడానికి సంకల్పించిందని శ్రీ భగవంతరావుగారు తెలియజేశారు.

శ్రీ కల్లూరి సుబ్బారావుగారు (ఎం. ఎల్. ఎ.) సహకార సంఘాలతో పాటు వ్యక్తుల యాజమాన్యాన కూడా ఇటి పరిశ్రమలను స్థాపించుకొనడం మంచిదన్నారు.

ఇంతకుముందు గానుగ పరిశ్రమ ఆర్గనైజర్ శ్రీ ఎస్. చంద్రమౌళిగారు సదస్యులకు స్వాగతమిస్తూ ఈ పరిశ్రమపై 15 వేల కుటుంబాలు ఆధారపడి వున్నవని, ఈ పరిశ్రమకు గొప్ప భవిష్యత్తు కలదని అన్నారు.

కొత్తగా అక్షరాస్యులైన వారికి గ్రంథాలు

ఆరవ ఉత్తమ గ్రంథాల పోటీ

న్యూఢిల్లీ, నవంబర్ 16—కొత్తగా అక్షరాస్యులైన వారికి పనికివచ్చే గ్రంథాలలో ఉత్తమమైన వాటిని నియమించడానికి ఆరవ పోటీకి అన్ని భారతీయ భాషలకు చెందిన గ్రంథాలను, వ్రాత ప్రతులను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ కోరుతున్నది.

ఈ గ్రంథాలు, వ్రాత ప్రతులు ... ఏ విషయము భాషకైనా చెంది వుండవచ్చును. గ్రంథ విషయం మాత్రం కొత్తగా అక్షరాస్యులైన వయోజనుల ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక జీవితాలకు పనికివచ్చేట్లుగా వుండాలి. అవి 48 పుటలను మించకుండా, డెమ్మీ అక్టోవో సైజులో వుండి, సులభమైన ఆకర్షవంతమైన శైలిలో రచించి వుండాలి. వాటిలో అవసరమైన బొమ్మలు కూడా వుండాలి.

ముద్రించబడిన గ్రంథముయొక్క లేక వ్రాత ప్రతియొక్క నాలుగేసి ప్రతులు పంపాలి. అట్టి గ్రంథాలు, వ్రాత ప్రతులు చేరవలసిన గడువు తేది 1959 ఏప్రిల్ 30.

మొత్తం 40 బహుమతు లుంటాయి. వెయ్యేసి రూపాయల బహుమతులు ఐదు, ఐదేసి వందల రూపాయల బహుమతులు ముప్పయి ఐదు మొత్తం 40 వుంటాయి. పోటీకి వచ్చిన గ్రంథాలలో ఉత్తమమైన వాటి రచయితలకు అన్ని భారతీయ భాషల వారికి న్యాయం చేకూరే విధంగా ఇవ్వబడతాయి.

బహుమతి పొందిన గ్రంథంయొక్క 1500 ప్రతులను సమాజాభివృద్ధి కేంద్రాలకు పంపిణీ చేయడానికి ఖరీదు చేయబడతాయి. ఇవిగాక తగిన యోగ్యత వున్న పుస్తకాలకు ఆమోదం ప్రకటించారు. ఈవిధంగా ఆమోదం ప్రకటించబడిన గ్రంథాలను వివిధ రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తెచ్చి సమాజాభివృద్ధి కార్యక్రమ ప్రాంతాలకు, విద్యా సంస్థలకు, గ్రంథాలయాలకు వాటిని కొనవలసిందిగా కోర్తారు.

పంపవలసిన ప్రతుల సంఖ్య, ప్రవేశ రుసుము లకు సంబంధించిన వివరాలకు ఈ క్రింది చిరునామాకు వ్రాయాలి :—"స్పెషల్ ఆఫీసరు (లిటరేచర్) సెక్షను యస్. డబ్ల్యు—2. మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ.

కడప మునిసిపాలిటీ

హైదరాబాద్, నవంబర్ 17—కడప మునిసిపాలిటీని ప్రథమ తరగతి పురపాలక సంఘంగా పరిగణించే ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించింది.

ఈ కొత్త ఏర్పాటు ఫలితంగా కడప మునిసిపాలిటీకి వుండదగు కార్యాలయ సిబ్బందిని, పన్నులు వగైరాల వసూళ్ళ సిబ్బందిని నిర్ణయించవచ్చు. ఆ సిబ్బంది జీతపు స్కేల్సును నిర్ణయించవచ్చు. కమీషనర్‌ను నియమించవచ్చు.

ఏలూరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

రోడ్డు వగైరా మరమ్మత్తు పనుల పరిశీలనకు కమిటీ నియామకం

ఏలూరు, నవంబర్ 13—నిన్న సాయంకాలం చైర్మన్ శ్రీ దామరాజు వెంకట్రావు గారి అధ్యక్షత క్రింద జరిగిన మునిసిపల్ కౌన్సిల్ జరూరు సమావేశంలో మంజూరు చేయబడి యింతవరకు పూర్తి గాకున్న రోడ్లు వగైరా పనులు జరిగేచోట్ల నిల్వచేయబడిన కంకర వగైరా సరిగా వున్నవోలేదో చూచి మూడు రోజుల లోపల కౌన్సిల్‌కు రిపోర్టు చెయ్యడానికి గాను శ్రీయుతులు నంగులూరి రామమోహనరావు, అత్తలూరి సర్వేశ్వరరావు, రంభా వెంకటప్పయ్య, పూడి అప్పలస్వామి, సరహరిశెట్టి సూర్యనారాయణ గార్లు సభ్యులుగా ఉపసంఘాన్ని నియమిస్తూ తీర్మానం చేశారు.

ఇంజనీర్ యిచ్చిన పనులనుగా సాధ్యమైన పూర్తి వివరాల నివేదికపై సమగ్రంగా చర్చించడానికి సమావేశం జరుపబడింది.

ఇంజనీర్ శ్రీ కోకా వెంకటేశ్వరరావు గారు తమ నివేదికను పురపాలక సంఘానికి సమర్పించి, ఇంతవరకు మంజూరు చెయ్యబడిన 175 పనులలో 145పనులు రు.3,60,000 లతో పూర్తి గావించబడ్డాయని, మిగతా 30 పనులలో అనగా రు. 34,783ల పనులు పూర్తి గావించబడలేదని తెలియజేశారు.

అందులో 11 పనులు మాత్రమే కంట్రాక్టర్లు పని ప్రారంభించలేదని 19 పనులు (బిటుమెన్)రోడ్డు రోలరులేక ఆగిపోయాయని, కావలసినసామగ్రి కంకరు వగైరా కంట్రాక్టర్లు పోగుచేసే వుంచారని, పనిచేయకుండా అశ్రద్ధ చేస్తున్న కంట్రాక్టర్లు మీద కఠిన చర్యలు ఎప్పటికప్పుడే తీసుకొనబడుచున్నవని, పనులు జరగడం లేదని మూక ఉమ్మడిగా ఆరోపణలు చేయడం న్యాయం కాదని, కౌన్సిల్ వారు మంజూరు చేసిన పనులన్నీ సక్రమంగా చేసేశామని, ఇంకా చేయుచున్నామని, ఏవైనా పనులు జరిగివుండకపోతే అలా జరుగక పోవడానికి కారణాలున్నాయని, పనులు జరుగకుండా తాము బుద్ధిపూర్వకంగా ఆటంకాలు పెటుతున్నా మనడం సత్యానికి దూరమని అన్నారు.

తమ నివేదికను సాకల్యముగా చిత్తగించి కౌన్సిల్ వారు ఏ విధంగా పనులను పూర్తి చేయించమంటే ఆవిధంగా చేయించడానికి తాము సిద్ధంగా వున్నామని చెప్పారు.

తదుపరి ఇంజనీర్ యిచ్చిన రిపోర్టుపైన చాలాసేపు పురపాలక సంఘం చర్చించింది.

చైర్మన్ శ్రీ వెంకట్రావుగారు చర్చను ముగింపుచేస్తూ వ్యక్తులపైన తమ కెలాంటి కోపంగాని, ద్వేషంగాని లేదనియు, పురపాలక సంఘ పనులు చక్కగా సక్రమంగా పురజనుల ఉపయోగం నిమిత్తం జరగాలనేదే తమ ఆశయమని, ఆ ఆశయంకోసమే తాము ప్రయత్నిస్తున్నామని, పూర్తిగాని పనుల వద్ద నిల్వచేసిన కంకర, చిప్పలు వగైరా సరిగానున్నవో లేదో కొలిచి కౌన్సిల్‌కు నివేదించడానికి తాము సంకల్పించామని అన్నారు. కౌన్సిల్ పై నుదహరించిన సభ్యులతో కూడిన సబ్ కమిటీని నియమించింది.

జిల్లాకాంగ్రెస్ భవనం

పూర్తి చెయ్యడానికి సహాయం చెయ్యాలని విజ్ఞప్తి

ఏలూరు, నవంబర్ 11—పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మాలే వెంకట నారాయణగారు క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు:

"స్వర్గీయ శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణ మూర్తి" గారి పేరుతో శ్రీ మాగంటి రంగయ్యగారి కృషి ఫలితంగా సుమారు 20 వేల రూపాయల వ్యయంతో పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు భవన నిర్మాణం గత అయిదేళ్ల క్రితం జరిగింది.

"సదరు భవనం యింకా అసంపూర్తిగానే వున్నది. ... సహాయము యింకా ఎన్నో వున్నాయి. ఇవిగాక దీనిపై భాగమును పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు అగ్ర నాయకులు "స్వర్గీయ సర్దార్ దండు నారాయణ రాజు" గారి పేరుతో హాలు నిర్మాణం చెయ్యాలని ... ఇందుకు ... కృషి ...

"ఈ సందర్భంలో డాక్టరుగారు చేసిన కృషి ... కాంగ్రెసు నేత ... శ్రీ నల్లపాటి వెంకటరామయ్యగారు డాక్టరుగారి ద్వారా కాంగ్రెసు భవన నిర్మాణనిధికై రు. 1116లు విరాళం యిచ్చారు. డాక్టర్ రంగయ్యగారు కూడా లోగడ తాము వాగ్దానం చేసిన 1116 రూపాయలు యిచ్చివేశారు.

"... ... ... అభినందనలు అర్పిస్తున్నాను."

ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్యాభివృద్ధి

రెండేళ్లలో ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకం కాగలదని శ్రీ నీలం సంజీవరెడ్డిగారి ఆశాభావం

కాకినాడలో మెడికల్ కాలేజీకి ప్రారంభోత్సవం

కాకినాడ, నవంబర్ 17—ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఈ పట్టణంలోని రంగరాయ మెమోరియల్ మెడికల్ కాలేజీకి నేడు సలాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. కాలేజీ పేరు చెక్కిన చంద్రకాంత శిలా ఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు.

ఈరాష్ట్రంలో ప్రజల విరాళాలతో స్థాపించబడ్డ మెడికల్ కాలేజీ యిప్పటి కిదే. ఇది గత సెప్టెంబర్ మాసంలో నెలకొల్పబడింది. దీనిని స్థాపించినది మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీ. ఇది ఆంధ్ర విశ్వ విద్యాలయానికి అనుబంధం చెయ్యబడింది. ఇంతవరకు ఈ రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అయిదు కలవు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు తమ ఉపన్యాసంలో ధారాళంగా విరాళాలిచ్చిన కాకినాడ పౌరులను అభినందించారు. కాలేజీ స్థాపనకు ప్రభుత్వం విధించిన కఠినమైన షరతులను పాటించినందుకు మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీని ఆయన ప్రశంసించారు. రిజర్వు నిధి పది లక్షలు వసూలుచేసి, ప్రభుత్వంచేసే సూచనల ప్రకారం పాలక వర్గాన్ని ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వం నిర్దేశించింది.

మరి రెండేళ్ళలో వరంగల్లులో ఒక మెడికల్ కాలేజీ, తిరుపతిలో మరొక మెడికల్ కాలేజీ నెలకొల్పడంతో వైద్య విద్య విషయంలో ఆంధ్రప్రదేశ్ యితర రాష్ట్రాలకు మార్గదర్శకం కాగలదని శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు. పాలకవర్గం సమర్థులు,అనుభవజ్ఞులుఅయిన అధ్యాపకులను ఈ కాలేజీలో నియమించినందుకు ఆయన అభినందించారు.

శాసన సభ్యుడు శ్రీ జి. రామిరెడ్డిగారి మృతి

కర్నూలు, నవంబర్ 17—శాసన సభ్యులు శ్రీ జి. రామిరెడ్డిగారు (నంద్యాల) కర్నూలు హాస్పిటల్‌లో నిన్న 11—58 గంటలకు మరణించారు.

ఈయనను చికిత్స నిమిత్తం నంద్యాల నుంచి కర్నూలు తీసుకువచ్చారు.

శ్రీ రామిరెడ్డిగారి భౌతిక దేహాన్ని ఆయన బంధువులు నంద్యాలకు తీసుకొని వచ్చారు

ఆంధ్ర కో-ఆపరేటివ్ ఇన్‌స్టిట్యూట్ పరీక్ష ఫలితాలు

హైదరాబాద్, నవంబర్ 17—1958 ... జరిగిన ఆంధ్ర సెంట్రల్ కో ఆపరేటివ్ ఇన్‌స్టిట్యూట్ పరీక్షలలో ... ఈ క్రింది అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

COOPERATION
First Class Nil.
Second Class: 16 17 20 to 23 39 45 56 59 67 75 79 83 89 92 97 103 10 15 16 21 31 48 55

BANKING
First Class Nil.
Second Class 3 6 14 15 19 20 25 to 28 33 to 38 39 41 45 67 75 78 85 95 99 102 16 19 21 28 31 32 47 46

AUDITING
First Class Nil.
Second Class 1 5 10 to 12 20 22 25 29 31 34 37 40 49 59 60 to 62 70 75 94 96 103 05 08 12 22 27 30 33 37.

BOOK-KEEPING
First Class 16 24 108 20 22 28
Second Class. 7 11 12 26 29 37 to 39 48 50 55 68 69 74 75 78 80 81 83 92 99 101 04 07 15 19 21 31 35 28 40 41 48 59 61.

... అన్నారు. ... ఈ మొత్తం ... కాంగ్రెసు ... శ్రీ సీతారామస్వామిగారి ... విరాళాల ... భవన నిర్మాణం ... తోడ్పడ ప్రార్థిస్తున్నాను.

"ఇందుకు విరాళము లిచ్చిన వారికి, ముఖ్యంగా భారీ విరాళము నొసంగిన శ్రీ సీతారామస్వామి గారికి, వేటికీ కృషి చేయుచున్న డాక్టరు గారికి పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు కమిటీ తరపున, నా తరపున నా కృతజ్ఞతలు ...

మైకా కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘం నియామకం

గూడూరులో

గూడూరు, నవంబర్ 16 — ... మైకా పరిశ్రమలో పనిచేసే కార్మికుల ... సమస్యలను పరిష్కరించుకొనడానికి సంఘం ఒకటి స్థాపించాలని ... "మైకా కార్మిక సంఘం" ఏర్పాటు చేయడానికి ఇటీవల జరిగిన సమావేశం కలిసేనురో జరిపారు.

సమావేశంలో చాలా మంది కార్మికులు పాల్గొన్నారు. తాత్కాలిక కార్యవర్గం ఎన్నుకో చెయ్యబడింది. సభ్యులను చేర్పించుకొనే కార్యక్రమానికి ఉపక్రమించారు. సుమారు ... 800 మంది కార్మిక సభ్యులు ... అధికారరీత్యా "గూడూరు మైకా కార్మికసంఘం" స్థాపించారు.

ఈ సంఘం ప్రథమ సర్వసభ్య సమావేశం గత వారం ... శ్రీ యస్ పి. శేషయ్య గారి అధ్యక్షతన జరిగింది. 16 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. వీరినుండి శ్రీ యస్. వెంకట శేషయ్యగారు అధ్యక్షులుగాను, శ్రీ అల్లూరు రంగారెడ్డిగారు ఉపాధ్యక్షులుగాను, శ్రీ వి. శంకరరెడ్డిగారు కోశాధికారిగాను, శ్రీ నోటి గోపాలరెడ్డిగారు కార్యదర్శిగాను, శ్రీ ఆర్. సుబ్బరామయ్యగారు సంయుక్త కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు.

... 'కార్మిక డే' ... జరుపుకొనవలెననీ, ... కార్మికులు ... ప్రమాదాలు ... ఉన్నందువల్ల మైకా పరిశ్రమలోని కార్మికులకు వేతనాలను హెచ్చించవలసిందిగా గని యజమానులను కోరుతూ తీర్మానించారు.

ఇప్పటి వరకు ఈ సంఘంలో 2000మంది సభ్యులుగా చేరినట్లు వీరి ప్రతినిధులు సుమారు 50 మంది సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నట్లు తెలుస్తున్నది. (స్వ.వి.)

ఆంధ్ర ... వ్యవసాయ మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలంగారు నవంబర్ 16 వ తేదీన ... జరిగిన సభలో ... జిల్లాలో 5,700 చెరువుల, కాల్వల మరమ్మత్తుల పథకం త్వరలోనే ప్రారంభించబడుతుందన్నారు.

'రైతు సంఘాలన్నీ సుసంఘటితం కావాలి'

శ్రీ ఎన్. జి. రంగాగారి విజ్ఞప్తి

నిడుబ్రోలు, నవంబర్ 15—భారత కిసాన్ సమ్మేళన్ గౌరవాధ్యక్షులు శ్రీ ఎన్. జి. రంగాగారు ఒక ప్రకటన చేస్తూ రైతు సంఘాలన్నీ తమ తమ విభేదాలకు స్వస్తిచెప్పి సుసంఘటిత పడవలసిందిగా విజ్ఞప్తి చేశారు. "రూరల్ పీపుల్స్ ఫెడరేషన్" పతాకచ్ఛాయ కింద రైతు సంఘాలన్నీ కలియదగునని ఆయన సూచించారు. న్యూఢిల్లీలో డిసెంబర్ 14 వ తేదీని జరుగనున్న అఖిలభారత రైతు మహాసభకు రైతు ప్రతినిధులందరు హాజరుకావలసిందిగా కోరారు. శ్రీ రంగాగారు తన ప్రకటనలో ఇంకా కింది విధంగా తెలియజేశారు:

"భూస్వామ్యంపై గరిష్ఠ పరిమితి నిర్ణయించాలని ప్లానింగ్ కమిషన్ చేసిన సూచనను హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సభలో స్థిమితంగా పరిశీలించదగునని నిర్ణయించడం సంతోషదాయకం. ఇది వివేక పూర్వకమైన నిర్ణయం. మన రైతులు సాయుకారి భూస్వాములుకారు. కుటుంబ కమతాలు చేసే వారు. వ్యవసాయమే తమకు జీవనాధారంగా పరిగణించే వారు. అట్టి రైతులు ప్లానింగ్ కమిషన్, ప్రభుత్వ పన్నుల విధానం తెచ్చిపెట్టిన పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించాలి. వ్యవసాయదారుల బలహీనతను వ్యవసాయదారులపట్ల పట్టణ ప్రజలకుగల దురభిప్రాయాలను ఆసరా గా తీసుకొని భారత వాణిజ్య మండలి ప్రభుత్వానికి రైతులపై పన్నుల భారం మోపవలసిందని సలహా ఇవ్వడం శోచనీయం. సాంఘిక న్యాయం జరగాలని ఎలుగెత్తి చాటే నాయకులు కూడా రైతుల దగ్గరకు వచ్చేసరికి సాంఘిక అన్యాయాన్ని సుస్థిరపరచడానికి సంకోచించడం లేదు.

"కనుక రైతు సంక్షేమం కోరేవారందరు కుటుంబ కమతాలు చేసుకొనే రైతులను, కుటుంబ కమతాలను కాపాడ్డానికి కావలసిన త్యాగం చెయ్యడానికి సంసిద్ధులుగా వున్నవారు. అందరు సుసంఘటితులవలసిన తరుణమిది. దేశ వ్యాప్తంగా గ్రామ గ్రామాలలో ఈ విషయమై ఉద్యమం సాగించాలి. రైతు జనంలో చైతన్యం కలిగించాలి. ఇప్పటికంటె ఎక్కువగా ఉత్పత్తి చెయ్యడానికి, సక్రమంగా పంపకం జరిపించడానికి రైతులు చెయ్యవలసిన కృషిని గురించి ప్రబోధం చెయ్యాలి. డిసెంబర్ 14 వ తేదీలో జరిగే మహాసభ ... రైతు ప్రతినిధులందరినీ హాజరుకావలసిందిగా అందరినీ కోరుతున్నాను."

మౌలానా ఆజాద్ స్మారక సంచిక

న్యూఢిల్లీ, నవంబర్ 16—నవంబర్ 11 వ తేదీన మౌలానా ఆజాద్ 70వ జయంతి సందర్భంలో కేంద్ర ... మౌలానా ఆజాద్‌ను గురించి ... ప్రకటించారు. ... ఈ సంచికలో ...

... ఉపసంహారం ... డిసెంబర్ 20 కి ...

మౌలానా ఆజాద్ ... హుమాయూన్ కబీర్ ... స్వాతంత్ర్య పోరాటంలోనూ, ప్రభుత్వ రంగంలోనూ స్వతంత్ర భారతావని సాంస్కృతిక సంబంధాలను పెంపొందించడంలోనూ ... మౌలానా యీ సంచికలో ...

సోషలిస్టు సమాజ స్థాపనకు రాజకీయ పార్టీల విధానం

శ్రేయస్కరం కాదని

శ్రీ ఎన్. జి. రంగాగారి వివరణ

తెనాలి, నవంబర్ 14—శ్రీ ఎన్. జి. రంగాగారు ... జరిగిన గుంటూరుజిల్లా కిసాన్ సమ్మేళన్ కార్యకర్తల సమావేశంలో సోషలిజం లక్ష్య సాధనకు వివిధ రాజకీయ పార్టీలు అవలంబిస్తున్న విధానం కర్షకులకు, ... అనర్థదాయకమని చెప్పారు. ఆ విధానాలు ఆర్థిక స్వాతంత్ర్యానికి, వ్యక్తి స్వాతంత్ర్యానికి గొడ్డలి పెట్టు వంటివని స్పష్టీకరించారు.

సభకు సమ్మేళన్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు.

శ్రీ రంగాగారు తమ ఉపన్యాసంలో యింకా ఇలా చెప్పారు:—

"వివిధ రాజకీయ పార్టీలు సోషలిజం లక్ష్య సాధనకు అవలంబించే విధానాలు 20 వ శతాబ్దపు పద్ధతులకు అనుగుణమైనవి కావు. ప్రాథమిక జనుల ఆర్థిక స్వాతంత్ర్యంతోపాటు స్వాతంత్ర్యాన్ని సంరక్షించడం ఉదాత్త సోషలిస్టు లక్ష్య విధానం కాని ఇక్కడ కిసాన్, కరివిడ ఉద్యమాల ఆశయాలు ఈ పద్ధతిని అవలంబిస్తున్నవి. ఇవి అభ్యుదయదాయకమైన సోషలిజం స్థాపనకు కృషి చేస్తున్నవి"

అనంతరం కార్యవర్గం ఎన్నుకోబడింది గౌరవాధ్యక్షులు—శ్రీ ఎన్. వెంకయ్యగారు(ఎం.ఎల్.ఎ), ఉపాధ్యక్షులు — శ్రీ వై. వెంకటరావు గారు, శ్రీ పి. కోటేశ్వరరావుగారు (దాచూరు), ప్రధాన కార్యదర్శి—శ్రీ ఏ. వి. శివయ్యగారు(ఎం.ఎల్.ఏ.) సంయుక్త కార్యదర్శులు—శ్రీ బి. వి. సుబ్బారావుగారు శ్రీ వై. ఆర్. కె. రెడ్డిగారు మరి ఆరుగురు సభ్యులు కార్యవర్గానికి నామినేట్ చెయ్యబడ్డారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, నవంబర్ 17—హైదరాబాద్‌లోని ఆయుర్వేదం, యునానీ వైద్య కళాశాలను గవర్నర్ సందర్శించారు. హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్‌లోగల మహిళా నవజీవన మండలిలో జరిగిన స్నేహ సమ్మేళనానికి శ్రీమతి లలితా పవార్ అధ్యక్షత వహించారు.

రేడియో

(నవంబర్ 20, గురువారం)

విజయవాడ: 3.7.12 మీటర్లలో ఉదయం: 6-30 ... 6-35 ... ; 6-40 ... ; 7-0 (తె. వా); 7-15 ... ; 7-40 ... ; 8-0 (ఆం. వా); 8-15 ... ; 8-30 ప్రసార సమాప్తి; మధ్యాహ్నం 1-0 మహిళామండలి (మద్రాస్ నుండి రిలే), 1-30 శాస్త్రీయ సంగీతం (రి); 1-40 (హిం. తె. వా); 2-0 వాతావరణ ...; ... 3-0 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు - పాఠ్యాంశాలు: రోడ్లు, ... పాఠ్యాంశాలు ... ; 3-30 విజయవాడ (వ): 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే); 4-15 ప్రసార సమాప్తి; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? మొక్కజొన్న, వ్యవసాయ ... : పంట తెగుళ్ళు, వాటి నివారణ, వార్తావాహిని, ప్రశ్నోత్తరాలు: వ్యవసాయ విషయములు, ప్రకటనలు, ధరలు, వాతావరణము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమము-లలిత సంగీతం: పి. సూర్యారావు; 7-30 చర్చావేదిక (హైదరాబాద్ నుండి రిలే); 7-45 రాగం, తానం, పల్లవి (తిరుచ్చి నుండి రిలే); 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 శాస్త్రీయ సంగీతం (రి); 9-0 (ఆం. వా); 9-15 లలిత సంగీతం: పి. సూర్యారావు; 9-30 అఖిలభారత రూపక కార్యక్రమం, సుత్తి పరిశ్రమ; 10-0 పాకాల సావిత్రీదేవి (గా) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో 7-10 నేటి కార్యక్రమ వివరణ; 7-30 హైమవతీ త్యాగరాజన్ (గా): 1-0 మహిళా మండలి — భావగీతము, స్వగతము: రేణుక ప్రసంగం: మాలతీ చందూర్: కనిపెంచుటలోని బాధలు - ఆటపాటలకు అవకాశాలు ప్రసంగం పి. సుందరం; అమ్మతోకలిసి వినుపాప-మంగళం; 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-40 వాతావరణ సూచన; సాయంత్రం: 5-30 ఎస్. కె. రామస్వామి భాగవతర్ (గా); 7-30 (రి); 7-45 రాగం, తానం, పల్లవి తిరుచ్చినుండి రిలే); 8-30 (రి); 9-0 హిందూస్థానీ వాద్య సంగీతము; 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో 7-0(తె.వా); 7-15 వాద్యసంగీతం: నిలయ విద్వాంసులు; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-00 (రి); 1-30(ఆం.వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 ఆకాశవాణి రికార్డులు; సాయంత్రం: 5-30 (రి); 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు; 6-0 ఆం. వా); 6-15 కివనూర్ సుబ్రహ్మణ్య అయ్యర్; 7-0 (తె. వా); 7-15 (రి); 7-30 ఆకాశవాణి వాద్యగోష్ఠి; 7-45 తిరుచ్చినుండి రిలే; 8-30 ఢిల్లీనుండి రిలే; 8-40 తమిళదేశపు జానపద గేయాలు (తిరుచ్చినుండి రిలే); 8-55 విరామ సంగీతం; 9-0 (ఆం. వా); 9-25 విరామ సంగీతం; 9-30 అఖిల భారత రూపక కార్యక్రమము మత్స్య పరిశ్రమ (విజయవాడ నుండి రిలే); 10-15 (న్యూ. రి.) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ): 405.4 మీ లో 6-30 సుప్రభాత్; 6-35కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని; 7-45 కర్ణాటక సంగీత శిక్షణ (సీనియర్లకు); 8-15 (హిం. వా); 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ; మధ్యాహ్నం 12-30 (న్యూ. రి.); 2-0 (రి); 2-10

(మిగతా 2 వ కాలంలో)

(8 వ కాలం తరువాయి)

(ఉ.వా); 2-20 పాఠశాల విద్యార్థులకు (ఉ), 4-15 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 మరాఠీ శ్రోతలకు, 7-15 నాటిక (ఉ); 8-45 (న్యూ. రి); 9-15 (ఉ. వా.); 10-0 మాధవరావ్ సాటర్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 41.02 మీ లో 7-0 (తె. వా); 7-15 ... సంగీతం (విజయవాడ నుండి రిలే): 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-0 ... ; 1-50 (తె.వా), 2-10 (రి.); 2-20 ... 3-0 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడ నుండి రిలే); 3-30 విరామ సంగీతం: 3-45 ఉన్నత పాఠశాలలకు: ... రేడియో ... 4-15 వాతావరణ సూచన, సాయంత్రం: 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 విజయవాడ రిలే; 7-0 (తె.వా); 7-15 విజయవాడ రిలే; 7-30 విజయవాడ రిలే; 7-45 విజయవాడ రిలే; 9-0 (ఆం. వా); 9-15 విజయవాడ రిలే; 9-30 విజయవాడ రిలే; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

"దేశాభివృద్ధి బాధ్యత తమదని ప్రజలు గుర్తించాలి"

కుప్పం, పలమనేరు తాలూకాల పర్యటనలో శ్రీ అనంతశయనం అయ్యంగార్ అభిభాషణ

కుప్పం, నవంబర్ 15—లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ ... పలమనేరు, బైరెడ్డిపల్లె ... వెంకటగిరికోటకు వచ్చారు. ... జిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శులు శ్రీ ఆర్. సోమ రామిరెడ్డి, స్థానిక శాసనసభ్యులు శ్రీ డి. రామబ్రహ్మం గారు ఆదితరులు కూడా వచ్చారు.

పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ సి. ఎం. రామమూర్తిగారు నాయకులకు స్వాగతం పలికి పుష్పహారాలు వేశారు. శాసనసభ్యులు శ్రీ డి. రామబ్రహ్మంగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది.

శ్రీ అనంతశయనం అయ్యంగార్‌కు పంచాయతీ బోర్డు తరఫున శ్రీ రామమూర్తిగారు విన్నతిపత్రం సమర్పించారు. వెంకటగిరి కోటలో పూర్వం నెలకొల్పబడి, కొద్ది సంవత్సరాలకు మునుపు పలమనేరుకు మార్చబడిన సబ్ మేజిస్ట్రేటు కోర్టు ప్రభుత్వ భవనాలు ఖాళీగా వున్నవని, రామకుప్పం బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసును రామకుప్పంనుంచి యిప్పటికి మార్పించవలసిందని, ప్రభుత్వానికి నూతనంగా రామకుప్పంలో భవన నిర్మాణానికి కాను సుమారు 40 వేల రూపాయలు మిగిల్చి ఆ సొమ్మును మరొక విధంగా రైతుల సౌకర్యాలకు వినియోగించాలని, ప్రస్తుతమున్న రూరల్ డిస్పెన్సరీని లోకల్‌ఫండు అనువర్తిగా మార్చాలని, ఆ గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని పాలారునది మంచి వెంకటగిరి కోట పెద్ద చెరువుకు కాల్వలు త్రవ్వించాలని, అచ్చట ప్రతివారం జరిగే సంత ఆదాయం జిల్లా బోర్డుకు కాక తమ పంచాయతీకి ఋప్పించాలని విన్నతిపత్రంలో కోరారు.

తదుపరి శ్రీ లక్ష్మయ్య నాయుడుగారు విన్నతిపత్రం సమర్పిస్తూ మొదట ప్రభుత్వం వారిచే 'కేంపల్లి చెరువు' ఆనకట్టను మరమ్మత్తు చేయించి, ప్రస్తుతము ప్రభుత్వమునకు తగిన తిరువులు రాకపోవుటచే రైతులు తమవద్దనుంచి దానికి అయివుండిన ఖర్చులకు వసూలు చేయను జారీ చేసియుండిన ఉత్తరువులను ఆపివేయాలని కోరారు.

శ్రీ డి. రామబ్రహ్మం గారు మాట్లాడుచూ వెంకటగిరికోట—రామకుప్పం ఫిర్కాలు తన వియోజక వర్గానికి చేరియుండుటచే తాము రామకుప్పం బ్లాకు ఆఫీసు సుస్థిరంగా నెలకొల్పే విషయంలో జోక్యం కలిగించుకోనని, ప్రజలు తమ ప్రాంతాల అభివృద్ధికి నిలోధికంగా బ్లాకు డెవలప్‌మెంటు ఉద్యోగులతో సహకరించవలసిందని కోరారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ తన ప్రసంగంలో "రామకుప్పం బ్లాకు ఆఫీసు స్థాపన విషయమై మీరిచ్చిన సలహా మంచిది. కాని, నేను ఒక్కమారు బ్లాకు ఆఫీసును చంద్రగిరినుంచి రేణిగుంటకు మార్చవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాను. ఇందులకు తాలూకా హెడ్ క్వార్టర్సులోనే వుండాలని నాకు చెప్పారు. కాని, రామకుప్పం అటువంటిది కాదు. కావున నేను తగు ప్రయత్నము చేస్తాను. వెంకటగిరి కోటలో లోకల్ ఫండు ఆసుపత్రి, రామకుప్పంలో ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించడానికి ప్రభుత్వంతో సంప్రదించి తగు ఏర్పాట్లను చేస్తాను" అని హామీ యిచ్చారు.

"మన రాజ్యాన్ని మనమే పరిపాలించుకొను చున్నాము. మనదేశానికి రాజులేరు. ప్రజలే రాజులు. పిల్లలే యువరాజులు. రాజ్యం సుఖంగా వుండాలంటే రాజ్యపరిపాలన చక్కగా వుండాలి. ప్రజలు సుఖంగా వుంటేనే దేశం పురోభివృద్ధి చెంది సకల ఐశ్వర్యములతో తులతూగగలదు. ఇందులకు ప్రజలు తమ కర్తవ్యాన్ని చక్కగా గుర్తెరిగి ఇతర దుష్ట రాజకీయ పార్టీలకు లొంగక స్వతంత్రంగా పద్ధతులతో నడుచుకోవాలి" అని ఆయన కోరారు.

శ్రీ ఆర్. సుబ్బారెడ్డిగారు నాయకులను రాజుపేటలో విందు చేశారు. రామకుప్పంలో శ్రీ డి. రామబ్రహ్మంగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఉపన్యసిస్తూ "మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి కొద్ది కాలమే అయినది. మొదటి పంచవర్ష ప్రణాళిక పూర్తికావచ్చింది. రెండవ పంచవర్ష ప్రణాళికను ప్రవేశపెట్టాము. ప్రపంచంలో ఇంత కొద్దికాలంలో ఇంతటి అభివృద్ధి ఏ దేశము సాధించలేదు. ప్రపంచంలో అన్ని వైపులనుండి పేరుగాంచిన గొప్ప నాయకులు మన దేశమునకు వచ్చి, మన కార్యక్రమములను పరికించి చూచి, ఆశ్చర్యచకితులై నెహ్రూ ప్రభుత్వాన్ని వెయ్యినోళ్ల పొగుడుతున్నారు. కావున ప్రజలు నెహ్రూ ప్రభుత్వాన్ని బలపరుస్తూ తమ దేశాన్నిగూర్చి గర్వించాలి" అని ముగించారు.

శ్రీ అనంతశయనం అయ్యంగారికి రామకుప్పంలో పంచాయతీబోర్డు తరఫున శ్రీ ఆర్. రాఘవరెడ్డిగారు వినతిపత్రమును చదివి వినిపించారు. అందులో రామకుప్పం బ్లాకు ఆఫీసును అచ్చటినుండి మార్చకూడదని కోరారు.

తదుపరి విజలాపురం సమీపమున కెంచనబల్ల గ్రామంలో బ్లాకు డెవలప్‌మెంట్ వారు నూతనంగా నిర్మించిన పాఠశాలకు ప్రారంభోత్సవం సల్పారు. తదుపరి నాయనపల్లెలో జరిగిన బహిరంగ సభలో ఉపన్యసించి రాత్రి కుప్పం చేరారు.

శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారికి మాతృవియోగం

బందరు, నవంబర్ 12—సుప్రసిద్ధ ఆంధ్ర కవి శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారికి మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి వయస్సు 91 సంవత్సరాలు. ఆమె తుది ఘడియలలో శ్రీ కాటూరు వెంకటేశ్వరరావుగారు కూడా దగ్గర వున్నారు.

స్థానిక సంగీత పాఠశాల వార్షికోత్సవం సందర్భంలో నిన్న బందరు వచ్చిన శ్రీ మాడపాటి హనుమంతరావుగారు, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు, త్రివేణి పత్రికాధిపతులు శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావుగారు శ్రీ లక్ష్మీకాంతం గారిని పరామర్శించారు.

ప్రతి గ్రామంలో ఉచిత చికిత్సకు ఆయుర్వేదడిస్పెన్సరీ

ఆంధ్ర ప్రదేశ్ మహాసభలో డాక్టర్ లక్ష్మీపతిగారి సూచన

విజయవాడ, నవంబర్ 16—ఆయుర్వేద [illegible] ప్రారంభోత్సవం [illegible] 27 వ ఆయుర్వేద మహాసభ [illegible].

[illegible] 'సంతపాలోత్సవం' [illegible] డాక్టర్ లక్ష్మీపతిగారు [illegible].

ఆయుర్వేద వైద్య వ్యాప్తికి కృషి సలిపిన [illegible] కోరారు.

మహాసభకు ఆంధ్ర ప్రదేశ్ నలు ప్రాంతాల నుంచి 5,000 మంది పైగా ప్రతినిధులు హాజరైనారు.

రొంపేరు బంజర్ల పంపకం

యకరం జీ. వో. వర్తింపజెయ్యరాదని విజ్ఞప్తి

చీరాల, నవంబరు 13—"దాదాపు 6 వేల యకరాలభూమిని 2½ యకరాల చొప్పున పంచి పట్టాలిచ్చి, ఇంకా పంచుటకు మిగిలివున్న 4, 5 వందల యకరములకు "యకరం జీ. వో." ఈ రొంపేరు భూములకు వర్తింపజేయటం వల్ల, ఎప్పటినుంచో ఆక్రమించుకొని వున్న పాత ఆక్రమణదారులకు తీరని అన్యాయం జరుగుతున్నది. అందులో ఈ భూములు కొన్ని ప్రత్యేక జీ.వో.ల వల్ల పంపిణీ చేయబడినవి. మార్కెట్టు ధర కూడా వసూలు చేయబడుతున్నది. కావున కారణాల దృష్ట్యా రొంపేరు బంజర్లకు 'యకరం జీ.వో.' వర్తింపజేయరాదని ఉత్తరువులు వెంటనే పంపవలసిందని ప్రభుత్వాన్ని అర్థిస్తూ యిటీవల ఇచ్చట స్థానిక శాసన సభ్యులు శ్రీ ప్రగడ కోటయ్యగారు అధ్యక్షతను జరిగిన రొంపేరు ఇరిగేషన్ డెవలప్‌మెంటు కమిటీ సాధారణ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించబడినది. సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించబడినది.

పలు [illegible] గ్రామాలనుంచి వచ్చిన రొంపేరు బంజర్ల ఆక్రమణదారులు [illegible] సమావేశంలో పాల్గొన్నారు.

కమిటీ కార్యదర్శి శ్రీ మేడువరపు వెంకటేశ్వర్లుగారు రొంపేరు బంజర్ల పంపిణీలో కమిటీ కార్యదర్శి శ్రీ మేడువరపు వెంకటేశ్వర్లుగారు రొంపేరు బంజర్ల పంపిణీలో ప్రస్తుతం ఏర్పడిన యిబ్బందులను గూర్చి చెప్పారు. శ్రీ కోటయ్యగారు మాట్లాడుతూ, "ఈ జీ. వో. వల్ల కొందరు ఆక్రమణదారులకు నష్టం కలుగుతున్నమాట యదార్థం. ప్రభుత్వ దృష్టికి తెచ్చి అందరికూ న్యాయం కలిగేటట్లు చేయుటకు కృషి చేయగల"నన్నారు. ఆ తరువాత క్రింది తీర్మానాలు ఆమోదించబడినవి.

యకరంజీ.వో.జిల్లా కలెక్టరు,చీరాల రొంపేరు తహశీల్దారు ఆఫీసుకు చేరేసరికి ఈ జీ.వో. జారీ చెయ్యబడిన తేదీనుంచి 20, 30 రోజులు పట్టింది. ఈ లోపల చీరాల స్పెషల్ తహశీల్దారు పాత 2½ యకరముల జీ. వో. ప్రకారం 2, 3 వందల యకరాలకు పట్టా లివ్వడం జరిగింది. మరికొన్ని యకరాలకు పట్టా లివ్వడానికి అన్ని కార్యకలాపాలు పూర్తిచేసి కాగితాలు సిద్ధం చేయబడి ఆఫీసులో నిలువ ఉన్నవి. ఇవి గాక ఇటాల మంజూరుచెయ్యబడిసిద్ధంగావున్నా,అనేక కారణాలవల్ల తీసుకోలేక ఆఫీసులో పెండింగ్‌లో ఉన్నవి. ఇప్పుడు అధికారులు యకరం జీ. వో. జారీచేయ్యబడిన జులై 25 వ తేదీ నుంచి ఇచ్చిన పట్టాలు, ఆఫీసులో ఏ కారణాలవల్లనైనా వరే నిలువ ఉన్న పట్టాలు, గ్రాంటు అయిన వాటిలో సహా రద్దుచేసి యకరం ప్రకారం పునరిస్తామనిచెప్పడం ఆక్రమణదారులలో చాల భయాందోళనలు కలుగ జేస్తున్నవి. అందువల్ల ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి రొంపేరు తహశీల్దారు ఆఫీసుకు యకరం జీ.వో.చేరే నాటికి "గ్రాంటు ఆర్డరు" పడిన వాటికి ఈ యకరం జీ. వో. వర్తించకుండులాగ చేయవలసిందని, రొంపేరు తూర్పు భూముల పైనున్న నిషేధపు యుత్తరువులు తొలగించి చీరాల స్పెషల్‌దారు ఆఫీసు ద్వారా ఈ భూముల పంపిణీ చేయుటయేగాక శాశ్వతంగా రొంపేరు, తూర్పు, పడమర భూములు పంచే వరకు చీరాల స్పెషల్ తహశీల్దార్ ఆఫీసు కాలాన్ని పొడిగించాలి"

కేసనపల్లి ఫీల్డు లేబర్ సొసైటీ భూములకు పట్టాలివ్వాలని వినతి

కవలి, నవంబర్ 14—రాజోలు తాలూకా కేసనపల్లి శివారు తూర్పుపాలెంలో శ్రీ రాపాక ఆదినారాయణ మూర్తిగారి అధ్యక్షతను వ్యవసాయ కార్మికుల సభ జరిగింది.

సభలో శాసన సభ్యులు శ్రీ గంజి నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ ప్రభుత్వం చాలా కాలం క్రితమే ఫీల్డు లేబర్ సొసైటీలకు లీజుకు యిచ్చిన పోరంబోకు భూములకు, బంజరు భూములకు యింతవరకు పట్టా లివ్వలేదని, సొసైటీలు తమంతట తాముగా, శాసన సభ ద్వారా ఎన్నో విజ్ఞప్తులు చేసుకుంటున్నప్పటికీ ప్రభుత్వం గుర్తించలేదని, అభ్యంతరంలేని పోరంబోకు స్థలాలలో వున్న ఇళ్లస్థలాలకు గ్రామ కంఠాలలోను, తరం కట్టిన గయ్యాళి భూములలోను వేసుకున్న యిళ్ళకు కూడా పట్టాలు యివ్వకుండా అధిక పెనాల్టీలు విధిస్తూ వుండని చెప్పారు.

తరువాత తూర్పుపాలెం ఫీల్డు లేబరు సొసైటీ భూములకు వెంటనే పట్టాలు యివ్వాలని, ఈ పాలెంలో హరిజనులు, పద్మశాలీలు, అగ్నికుల క్షత్రియులు ఆక్రమణ స్థలాలలో వేసుకున్న యిళ్ళపై విధించే అధిక పెనాల్టీలను రద్దు చేసి వెంటనే పట్టాలు యివ్వాలని తీర్మానాల ద్వారా విజ్ఞప్తి చేశారు.

తెలుగునాడు

నిడదవోలు

[illegible] జరిగింది. [illegible]

* * * *

[illegible] 21 [illegible] ప్రశంసించారు.

కాకినాడ

[illegible]

* * * *

[illegible]

తాతపూడి

కపిలేశ్వరపురం బ్లాక్‌కు చెందిన తాతపూడి గ్రామంలో పిల్లల పార్కుకు ప్రారంభోత్సవం తూర్పు గోదావరి జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ అల్లూరి సింగరాజుగారు జరిపారు. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ ఓరుగంటి బాపినీడు, ఆలమూరు సివ్యూటీ తహసీల్దార్, బ్లాక్ విస్తరణాధికారులు, గ్రామస్థులు, బాలబాలికలు ఈ వుత్సవంలో పాల్గొన్నారు. సభకు తాతపూడి పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్ శ్రీ తటవర్తి వెంకటసుబ్బారాయుడుగారు అధ్యక్షత వహించారు. జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ పాడుపు పద్యమం గురించి, శాస్త్రీయ పద్ధతులలో వ్యవసాయం చెయ్యడంవల్ల కలుగగల ప్రయోజనాలను గురించి చెప్పారు.

గూడూరు

జాతీయ విద్యా కుటీర భవనంలో అధ్యక్షులు శ్రీ యర్రపల్లి కామేశ్వరరావుగారి అధ్యక్షతన జాతీయ విద్యా కుటీరం కమిటీ సభ్యులు, హిందీ ప్రేమీ మండలి సభ్యులు సమావేశమైనారు. కుటీరం నిర్వహిస్తున్న హిందీ తరగతుల కార్యక్రమాన్ని శ్రీ రాజ్యలక్ష్మి పుస్తకాలయ నిర్వాహ భారాన్ని హిందీ ప్రేమీ మండలికే అప్పగించారు. నవంబరు 15 వ తేదీ నుంచి హిందీ తరగతులు ప్రారంభించవలసిందిగాను, అయిదవ ఫారం, ఆరవ ఫారం విద్యార్థులకు హిందీ క్లాసులు నడుపుటన్నట్లు తీర్మానించారు. హిందీ ప్రేమీమండలి అధ్యక్షులుగా శ్రీ పొన్నలూరు చెంగారెడ్డిగారు ఎన్నుకోబడ్డారు. జాతీయ విద్యా కుటీర సంచాలకులు శ్రీ గుడ్డేటి వీరయ్యగారు హిందీ ప్రచారకులుగా తరగతులను నడుపుటకు సమ్మతించారు. హిందీ ప్రచార బాధ్యతను హిందీ పండితులు శ్రీ యర్రపల్లి కామేశ్వరరావుగారికి అప్పగించారు. సార్థక నిరాశ దాతలందరికి లభించుటయును తెలియజేస్తూ సమావేశాన్ని ముగించారు. (స్వ. వి)

ఖమ్మంమెట్టు

ఖమ్మం జిల్లాలోని పంచాయతీ కమిటీ అధ్యక్షుల సమావేశం జిల్లా పంచాయతీ ఆఫీసర్ శ్రీ శంకరరావు దేశాయిగారి అధ్యక్షతన జరిగింది. 1956 పంచాయతీ చట్టం ప్రకారం పంచాయతీల నిర్వాహణలో కలుగు ఇబ్బందులను గురించి చర్చించి, వాటి నివారణకు తగు సలహా లివ్వడానికి, పంచాయతీ అవసరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరావడానికి ఈ సమావేశం జరుపబడింది. దాదాపు వందమంది సభ్యులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో వివిధ పంచాయతీల అధ్యక్షులు తమ తమ సలహాలిచ్చారు. తరువాత జిల్లా పంచాయతీ సంఘమునకు ఎన్నుకొన్నారు. శ్రీ సంపత్‌కుమార్ అధ్యక్షులుగను, శ్రీ డి. పుల్లయ్య ఉపాధ్యక్షులుగను, పెండ్యాల సత్యనారాయణ కార్యదర్శిగను, ఎస్. శంకరరావు సంయుక్త కార్యదర్శిగను, ఎస్. భద్రయ్య కోశాధ్యక్షులుగను ఎన్నుకోబడ్డారు.

పుయ్యూరు

గురజాడ శ్రీ రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో పుయ్యూరు సహకార భూమి తనఖాబ్యాంకు మహాజన సభ ప్రెసిడెంట్ శ్రీ కనకమేడల వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను గతవారంలో జరిగింది. పాలకవర్గం దిగువ పేర్కొన్న వారితో ఎన్నుకోబడింది: శ్రీయుతులు కనకమేడల వెంకటేశ్వరరావుగారు, బొడ్డపాటి సత్యనారాయణగారు, ఉలిపాని వెంకటకృష్ణయ్యగారు, గురజాడ నరసింహరావుగారు, సూర్యదేవర సుబ్బయ్యగారు, తప్పెరు లక్ష్మయ్యగారు, కొడాలి కోటేశ్వరరావుగారు, అయినంపూడి తిరుమలరావుగారు, మద్రా నాగభూషణంగారు. 1957—58 పరిపాలనా నివేదిక, 1958—59 బడ్జెట్, వగైరా తీర్మానములు ఆమోదించిన పిమ్మట సభ్యులకు అల్పాహారవిందు జరుపబడి సభ సమాప్తమైనది.

ముల్కనూరు

హుజూరాబాద్ తాలూకాలోని ముల్కనూరు గ్రామ దేవాలయంలో గ్రామ ప్రజలందరు గోష్పద మీ వుత్సవాలను తగురీతిగా జరుపుటకు గోహత్యా నిరోధ సమితి ఆధ్వర్యాన సమావేశం జరిపారు. శ్రీ రేపా కోటేశ్వరరావుగారు గో ప్రాముఖ్యతను, గోహత్యా నిరోధ శాఖ ఆవశ్యకతను, నిరోధ సమితి ఇంతవరకూ యావద్భారతంలో జరిపిన కృషిని తెలియజేశారు. ఉత్సవ కార్యనిర్వాహక సమితి ఏర్పాటు చెయ్యబడింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ గోష్పద మినహా మన ప్రాంతములో గోవధను పూర్తిగా నిషేధించి గోసంరక్షణ జరపాలని తీర్మానం ఆమోదింపబడ్డది.

ఆకివీడు

శ్రీపులవర్తి లక్ష్మణస్వామి హైస్కూలు భవనంలో సర్వోదయ సభ ఏర్పాటు చెయ్యబడింది. సభకు ప్రధానోపాధ్యాయులు శ్రీ జ. కర్యగారు అధ్యక్షత వహించారు. ఆకివీడు సమాజ వికాస కేంద్రం అధికారి శ్రీ సింహాచలంగారు జాతీయ ప్రభుత్వం దేశ పునర్నిర్మాణానికి అమలు పరుస్తున్న పంచవర్ష ప్రణాళికలను గురించి విద్యార్థులకు తెలియజేశారు. జాతీయ ప్రణాళిక విషయంలో విద్యార్థుల కర్తవ్యంగురించి చెప్పారు.

పెదఅవుటపల్లి

పెదఅవుటపల్లి బోర్డు ఎలిమెంటరీ స్కూలు నూతన పాఠశాల భవనానికి జిల్లా కలెక్టర్ బి. సి. గంగోపాధ్యాయగారు ప్రారంభోత్సవం చేశారు. కలెక్టరును గ్రామస్థులు, పాఠశాల విద్యార్థులు బ్యాండు మేళముతో పాఠశాల వద్దకు తీసికొని వచ్చారు. అనంతరం జాతీయ పతాకావిష్కరణ, పాఠశాల ప్రారంభోత్సవం జరిగినవి. కలెక్టరు గౌరవార్థం అల్పాహార విందు జరిగింది. అధికార అనధికార ప్రముఖులు విందులో పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాఠశాల ఏర్పడిన పాఠశాలాభివృద్ధిని గూర్చి చెప్పారు. కలెక్టరు అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ శ్రీ కాట్రగడ్డ కుటుంబరావుగారు గ్రామస్థుల తరఫున విన్నతిపత్రం సమర్పించారు. శ్రీ వెలివెల సీతారామయ్య, శ్రీ ఎంగూరు సీతాపతిగారు ఉపన్యసించారు. అధ్యక్షులు స్మాల్ సేవింగ్స్ కార్యక్రమంలో యిందుకు ప్రజలు సహకరించి స్మాల్ సేవింగ్స్ దిగ్విజయ మొనర్చవలెనని ఉద్బోధించారు.

"కల్పవల్లి" కృతి సమర్పణోత్సవం

విజయవాడ, నవంబర్ 14—లోకసభ సభ్యురాలు కుమారి మోతే వేదకుమారికి నిన్న శ్రీ [illegible] "కల్పవల్లి" గీతావళి కృతి సమర్పించారు. ఈ ఉత్సవానికి 500 మంది పైగా కవులు పుర ప్రముఖులు వచ్చారు. ప్రారంభంలో శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారు పుష్పమాల పండు తాంబూలాదులతో సత్కరించారు.

డాక్టర్ తోటేటి కనకరాజుగారు సభను ప్రారంభిస్తూ కృతి సమర్పణోత్సవాల ప్రాశస్త్యాన్ని గురించి చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీ బందా కనకలింగేశ్వరరావుగారు ప్రసంగిస్తూ కవి రాఘవరావుగారి ప్రతిభను ప్రశంసించారు.

"ప్రేమపంత్" గీతాన్ని ఉదాహరణంగా చూపిస్తూ—కవిని ఆదరించడం మన విధి అని శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తిగారన్నారు.

శ్రీయుతులు నార్ల చిరంజీవి, మైడిపాటి సుబ్బరామ శాస్త్రిగార్లు "కల్పవల్లి" కావ్యాన్ని ప్రశంసించారు. శ్రీ యలమంచిలి సత్యనారాయణగారు రచయిత జీవితం సాహిత్యసేవకే అంకితమైందని, నిరాడంబరంగా—నిరపేక్షతో వారు సాహిత్య సేవ చేస్తున్నారని చెప్పారు. డాక్టరు తెన్నేటి చలపతిరావుగారు కృతిని ఆశీర్వదించినారు. శ్రీమతి గుమ్మపూడి ఇందుమతిదేవిగారు కుమారి వేదకుమారిని—కృతిని దీవించినారు.

సరస్వతి సామ్రాజ్యం పక్షమున కుమారి వేదకుమారికి సన్మాన పత్రం సమర్పింపబడినది.

శ్రీమతి వేద కుమారికి పసుపు కుంకుమ, పళ్ళు నూతన వస్త్రాలు కవిగారు సమర్పించినారు. "ఈ కృతి కన్యను నీ సోదరి గ్రహించు" అన్నారు. కుమారి వేదకుమారి శ్రీ శివరామారావుగారికి శాలువ లిచ్చి సత్కరించి గీతాలు పాడినారు. ఆ సమయంలో విజయవాడ ఆకాశవాణి కృష్ణబ్బారావు కృతికన్యకకు రు. 116 లు బహూకరించినారు.

శ్రీయుతులు వింజమూరి లక్ష్మి, శ్రీరంగం గోపాలరత్నం, శ్రీయుతులు మంగళంపల్లి బాలమురళీకృష్ణ, బాలాంత్రపు రజనీకాంతరావు, ముసునూరి వెంకటరమణమూర్తి "కల్పవల్లి" లోని గీతాలు పాడి వినిపించారు.

శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారి వందన సమర్పణతో సభ సమాప్తమైంది.

కవి సన్మానం

మహబూబ్‌నగర్, నవంబర్ 10—ఇటీవల మహబూబ్‌నగర్ పట్టణంలో గల శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయమున హైస్కూల్ ఆంధ్ర ప్రధానోపాధ్యాయులు శ్రీ రు. రామానుజాచార్యులుగారి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీ [illegible] శ్రీ కవిసింహ పోకూరి కాశీపత్యవధానులుగారు చిత్ర కవిత్వం, ఆశు కవిత్వం, గర్భ కవిత్వం, బంధ కవిత్వం చెప్పారు. పలువురు పుర ప్రముఖులు, ఉద్యోగులు, పండితులు, కవులు సభలో పాల్గొన్నారు.

శ్రీ కంది [illegible] శ్రీ గోలకొండ రామమూర్తిగారు [illegible] 120 రూపాయలు [illegible] శ్రీ వి. నారాయణరెడ్డి గారి ద్వారా సమర్పించారు. [illegible] రామస్వామిగారు అవధానులుగారి ప్రతిభా విశేషాలను సుక్తిలీ ప్రశంసించారు.

[illegible] "[illegible] కేంద్రం" [illegible] స్థాపించడానికి కేరళ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కేరళ న్యాయశాఖా మంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ త్రిచూర్‌లో ఆదివారంనాడు వెల్లడించారు.

స్వయం కృషితో గ్రామాల స్వయం పోషకత్వ సాధన

అల్లూరు శిబిరం శిక్షార్థులకు హితవు

[illegible] 50 మంది రైతులు వ్యవసాయిక [illegible] 1,000 లు [illegible].

మొదటి రోజు ఊరేగింపు జరిపారు. తదుపరి [illegible] శిబిర ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ ఆరికట్ల పెద్దరామిరెడ్డిగారు ప్రార్థనా, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తరువాత జరిగిన బహిరంగసభకు అల్లూరు గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ ఆరికట్ల ఎల్లారెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీ జి. రామకృష్ణయ్య (సాంఘిక విద్యా కార్యనిర్వాహకులు) సామాజికాభివృద్ధి కార్యక్రమాలను గురించి, ప్రజల బాధ్యతలను గురించి, అధిక ఆహారోత్పత్తి ప్రాధాన్యం గురించి చెప్పారు. వ్యవసాయ శాఖ విస్తరణాధికారి శ్రీ యల్. శంకరరెడ్డిగారు వివిధ వ్యవసాయ పద్ధతులను అవలంబించి హెచ్చు పంటలను పండించుకోవలసిందిగా సలహా యిచ్చారు. అమెరికాలోని తన పర్యటన అనుభవాలను, వారి వ్యవసాయ పద్ధతులను తెలియజేశారు.

రెండవ రోజున జిల్లా ప్రణాళికా శాఖాధికారి శ్రీ పి. రాజగోపాలరావుగారు ఇలా చెప్పారు:

"సమాజ వికాస కార్యక్రమాలలో ప్రజలే హెచ్చుగా పాల్గొనాలి. ఉద్యోగస్థులు సలహాలు మాత్రం యిస్తుంటారు. ప్రజల సహకారం హెచ్చుగా పొందాలని పంచాయతీ సమితులను ఏర్పాటు చేస్తున్నారు. బాధ్యత అంతా ప్రభుత్వమే భరించజాలదు. ప్రజా సంస్థలద్వారా కార్యక్రమాలను నిర్వహించుకోవాలి. వ్యవసాయం, పశుసంతానాభివృద్ధికై ప్రతిరైతు కృషిచేయాలి. శ్రమదానం వంటి కార్యక్రమాలలో ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొనాలి. శిక్షితులందరు యిక్కడ జరిగే విషయాలను నేర్చుకొని తోటి రైతులకు చెప్పాలి."

ఫీల్డు పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీ కృష్ణారావుగారు పంచవర్ష ప్రణాళికను గురించి ఉపన్యసించారు. మన దేశంలో గ్రామరాజ్యం, దానిద్వారా రామరాజ్యం స్థాపించుకొనడానికి ఉద్యోగస్థులు ప్రజలు కృషి చేయాలని తెలిపారు. పబ్లిసిటీ అసిస్టెంటు శ్రీ నాగభూషణం రెడ్డి పీటీ ఎరువుల ప్రాధాన్యం గురించి చెప్పారు. కంపోస్టు ఎరువుల ఇన్‌స్పెక్టర్ శ్రీ సోమేశరరెడ్డిగారు క్రమ పద్ధతిలో కంపోస్టు ఎరువులను తయారుచెయ్యడం గురించి చెప్పారు. శ్రీ ఆరికట్ల ఎల్లారెడ్డి ప్రజలలో చైతన్యం రేకెత్తించాలని, గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొనాలని, ప్రభుత్వం మంజూరుచేసే వ్యవసాయ ఋణాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయాభివృద్ధి కొరకు పాటుపడాలని ఉద్బోధించారు.

నాటి మధ్యాహ్నం జరిగిన బహిరంగ సభకు లోక సభ సభ్యులు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ వి. యల్. యన్. శాస్త్రిగారు శిక్షణార్థులనుద్దేశించి శిక్షణ అనంతరం ప్రతి గ్రామ సహాయకుడు అధిక ఆహారోత్పత్తిని సాధించుటకుగాను కృషి చేయాలని, రైతులు విత్తనం ఎక్కువ వేయుచున్నందున తక్కువ పంట పండుచున్నదని, పంటలు తెగుళ్లను నివారించుటకుగాను బ్లాకు సిబ్బంది సలహాలు తీసుకోవాలని వర్షాధారపు పంటలకు కూడ రసాయనిక ఎరువులు ఉపయోగించాలని చెప్పారు.

అధ్యక్షులు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య (యం.పి.) యిలా చెప్పారు:

"గ్రామాలలో ఏది ముందు, ఏది వెనుక చేయాలనే విషయాన్ని ప్రజలే నిర్ణయించాలన్నారు.

రెండవ ప్రణాళికలో పెద్ద పరిశ్రమలను, కుటీర పరిశ్రమలను నెలకొల్పి ప్రజలకు జీవనోపాధి కల్పింపబడినదని చెప్పారు. స్త్రీలు నూలు వడకడం, అల్లికలు, కత్తిరింపులాంటి చేతి వృత్తుల ద్వారా జీవనోపాధి కల్పించుకోవాలన్నారు. స్త్రీ విద్య పెంపొందాలని చెప్పారు. చేతి వృత్తులను అభివృద్ధి చేయాలన్నారు. ఖద్దరు వల్ల గ్రామీణులకు బ్రతుకు తెరువు కలుగుతుందని తెలియజేశారు. చేనేత పరిశ్రమలను బాగా ప్రోత్సహించాలన్నారు.

మూడవరోజు జరిగిన బహిరంగ సభకు "ఆంధ్రవాణి" సంపాదకులు శ్రీ యన్. శ్రీకంఠంగారు అధ్యక్షత వహించారు. ఆంధ్రవాణి ఉప సంపాదకులు శ్రీమతి యన్. స్వరాజ్యలక్ష్మిగారు గ్రామాల ఆర్థిక పరిస్థితి [illegible] ఉన్నారు. గ్రామాలు స్వయంపోషకం కావాలని చెప్పారు. ప్రతి వస్తువుకు యితరులపై ఆధారపడే ప్రవృత్తిని మార్చుకోవాలని కోరారు.

"ప్రభుత్వం వారు వచ్చి చేస్తారని కాక మనమే చేసుకుంటామని కార్య తీరత్వాన్ని అలవరచుకున్న నాడే గ్రామస్వరాజ్యం సిద్ధించగలదు. అదే మన నిజమైన స్వాతంత్ర్యం. జపాన్ దేశంలో ఏనాటికి సగారు మంది విద్యావంతులయ్యారు. చేతివనులు రానివారు లేరు. [illegible] ఆరోగ్యకరంగా వుంటారు. చైనాదేశంలో కూడ వ్యవసాయ పద్ధతులు మారుతున్నారు. సమష్టి వ్యవసాయక్షేత్రాలు నిర్వహించుకున్నారు. ఉత్సాహములో ప్రతి రైతు కృషిచేయుచున్నాడు. బ్లాకు సిబ్బంది ప్రోత్సహిస్తారు. మన మేలుకు మనమే కలిసి మెలసి కృషి చేయాలి" అని ఆయన చెప్పారు.

అధ్యక్షులు శ్రీ యన్. శ్రీకంఠంగారు ఉపన్యసిస్తూ గ్రామాలలో అనైక్యత వ్యక్తిగత ద్వేషాలు మాని ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు.

తదుపరి జరిగిన స్త్రీల ప్రత్యేక సభలో శ్రీమతి ఎస్. స్వరాజ్యలక్ష్మి, సాంఘిక విద్యాశాఖ నిర్వాహకురాలు శ్రీమతి ఎస్. సరోజినీప్రసాద్ గారలు ఉపన్యసించారు.

శిక్షితులకు మూడు రోజులలోను వ్యవసాయం, పశుపోషణ, సాంఘిక విద్య, పారిశుధ్యం మొదలగ విషయాలపై ప్రత్యక్ష ప్రదర్శనాలు ఏర్పాటు చెయ్యబడింది.

గుళ్ళదుర్తి గ్రామం మహిళా సంక్షేమకేంద్రం కార్య నిర్వాహకురాలు శ్రీమతి [illegible] గ్రామీణ వస్తు ప్రదర్శన శాలను ఏర్పాటు చేశారు.

శిక్షితులు, గ్రామ ప్రజలు, బ్లాకు సిబ్బంది కలిసి శ్రమదానంచేసి గ్రామంలో ఒక ఫర్లాంగు మట్టి రోడ్డును నిర్మించారు.

మొదటిరోజు రాత్రి కేంద్ర ప్రభుత్వం సమాజ వికాస మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యమున పంచవర్ష ప్రణాళికలపైన, సమాజ వికాస కార్యక్రమాలపైన చలనచిత్ర ప్రదర్శనం ఏర్పాటు చేయబడెను. తదుపరి [illegible] నాటక సంఘం వారిచే "శ్రీరామాంజనేయ యుద్ధం" ప్రదర్శింపబడింది. నాటిరాత్రి దాదాపు 6,000 మంది ప్రజలు ప్రదర్శనాలను చూచి ఆనందించారు.

రెండవనాటి రాత్రి అల్లూరు గ్రామం నవజవాన్ క్లబ్‌వారిచే "వారణాసి వ్యాపారం" అను హిందీనాటకం ప్రదర్శించారు.

ఈ సందర్భంలో గ్రామీణ ఆటల పోటీలు నిర్వహింపబడినవి. అల్లూరు, ఉడుములదిన్నె, గ్రామాల వారి మధ్య జరిగిన వాలీబాలు పోటీలో అల్లూరు జట్టు గెలుపొందినది. చాలామంది ప్రజలు ఉత్సాహముతో తిలకించారు. పిల్లల ప్రదర్శనములు పశు ప్రదర్శనములు కూడా ఏర్పాటు చెయ్యబడినవి.

నాటి సాయంకాలం జరిగిన బహిరంగ సభకు విజయులూరు గ్రామం శ్రీ వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ జి. రామకృష్ణయ్య (యస్. ఇ. ఒ.) గ్రామ సహాయకుల విధులను గురించి ఉపన్యసిస్తూ, ప్రతిగ్రామ సహాయకుడు తాను నేర్చుకున్నవాటిన్నిటినీ ఆచరించి యితరులు కూడా అనుసరించునట్లు చూడాలన్నారు. శ్రీ వి. యల్. శాస్త్రి (బి.డి.ఓ.) గారు పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు పంచారు.

శ్రీ మాడపాటి హనుమంతరావుగారికి పౌర సన్మానం

బందరులో

బందరు, నవంబర్ 12—[illegible] శ్రీ మాడపాటి హనుమంతరావుగారికి [illegible] పుర పాలక సంఘంవారు పౌర సన్మానం చేశారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ కొల్లిపర్తి శ్రీనరసింహారావుగారు సన్మానపత్రం చదివి సమర్పించారు. సన్మానపత్రంలో శ్రీ హనుమంతరావుగారి దేశభక్తి ప్రస్తుతించబడింది. ఆయన ఆధ్వర్యాన [illegible] నెలకొల్పగలరని ఆశాభావం ప్రకటించారు.

పౌర సన్మానానికి శ్రీ హనుమంతరావుగారు సమాధానమిస్తూ, తమకు చేసిన గౌరవానికి కృతజ్ఞత తెలిపారు. మూడు సంవత్సరములు తాము హైదరాబాద్ మేయరుగా పనిచేసి వుండడంచేత స్థానిక స్వపరిపాలన విషయం తనకు కొంత తెలుసు నన్నారు. కౌన్సిలర్లు నిస్వార్థ ప్రజాసేవ ద్వారా ఆదరణ పొందాలని చెప్పారు. భారత దేశానికి చుట్టుప్రక్కల దేశాలలో మిలిటరీ శాసనం గూర్చి ప్రస్తావిస్తూ, ప్రపంచానికే శాంతిదూతగా వ్యవహరిస్తున్న పండిట్ నెహ్రూ మన ప్రధానిగాను వున్నంతవరకు మనకు శ్రీరామరక్ష అన్నారు.

తను చిన్నవాడు, కృష్ణాజిల్లా నాయకులనుండి దేశాభ్యుదయ కార్యక్రమాలపట్ల ఆసక్తి ప్రబోధము పొందామంటూ వారందరికీ ధన్యవాదా లర్పించారు.

సదస్యుల కోర్కెపై శ్రీ కాళేశ్వరరావుగారు మాట్లాడుతూ హనుమంతరావుగారు వివిధ రంగాలలో చేసిన సేవను గురించి చెప్పారు. తెలంగాణావారు — నైజాముతోసహా, బందరు రేవును కోరివున్నారని, అట్టి బందరు రేవు పూర్వాంధ్రతోపాటు తెలంగాణా వారికి దక్కినదని ఇక దాని అభివృద్ధికి వారు తీవ్ర కృషి జరపాలని పలికారు. శ్రీ కొల్లిపర్తి నరసింహారావు గారు వందనా లర్పించారు.

అనంతరం నాయకులు ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీకి వెళ్లి చూచారు. శ్రీ ఇ. లక్ష్మీపతిగారు, (జనరల్ మేనేజరు) స్వాగతమిచ్చి కంపెనీ వివిధ శాఖలను చూపారు.

మధ్యాహ్నం శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారు ఆంధ్ర జాతీయ కళాశాల విద్యార్థుల సభలో ప్రసంగించారు. గత 50 సంవత్సరాల చరిత్రను సమీక్షించి ప్రస్తుత యువకుల కర్తవ్యం గూర్చి హెచ్చరించారు. సభకు శ్రీ యం. హనుమంతరావుగారు అధ్యక్షత వహించారు.

ప్రిన్సిపాల్ శ్రీ యం. శివకామయ్యగారు వందనా లర్పించారు.

కొప్పరపు సుబ్బారావు స్మారక నాటక కళాపరిషత్తు కార్యదర్శి విజ్ఞప్తి

గొల్లప్రోలు, నవంబర్ 16—శ్రీ కొప్పరపు సుబ్బారావు స్మారక నాటక కళా పరిషత్తు కార్యదర్శి శ్రీ సుసర్ల వెంకటరత్నం గారు ఇలా వ్రాస్తున్నారు:—

"శ్రీ కొప్పరపు సుబ్బారావు స్మారక నాటక కళోత్సవాలు తృతీయ వార్షికోత్సవం 1959 జనవరి మూడవ వారంలో గొల్లప్రోలులో జరుపబడతాయి. పోటీ నాటికా నాటకములలో ఉత్తమ ప్రదర్శనకు, ఉత్తమ రచయితకు, ఉత్తమ నటీ నటులకు వేర్వేరుగా బహుమతు లీయబడును.

"ఇది నాటక పరిషత్తు సంఘం వారు ఏర్పాటు చేసే ప్రత్యేక నాటిక ప్రత్యేక ఏక పాత్రాభినయములకు కూడ ఉత్తమ ప్రదర్శనా బహుమానములు గలవు. ప్రవేశ రుసుంలో దరఖాస్తులు కార్యదర్శికి 1958 డిసెంబరు 5 వ తేదీలోగా పంపాలి. నిబంధనలు, దరఖాస్తు ఫారములు యితర వివరములకు కార్యదర్శికి వ్రాయగోరుచున్నాను.

నా చీరను చూడండి

ఇది



RAYONS

"రేయాన్స్"

రేయాన్ నూలుతో నెయ్యబడింది

మీ చీర ఎంతో అందంగా, మన్నికగా ఉండాలంటే 'రేయాన్స్' రేయాన్ నూళ్లు ఉత్తమమైనవి. ఆధునిక పద్ధతులతో తయారు చేయబడిన 'రేయాన్స్' రేయాన్ నూళ్లతో ఇంపుసొంపైన వస్త్రాలను కొద్ది ఖరీదులో ధరించవచ్చు. 'రేయాన్స్' రేయాన్ నూళ్లు 120 నుండియు 150 డెనియర్లలో తయారుచేయబడి పంపిణీ చేయబడుచున్నవి.



సోల్ ఏజెంట్లు:

రేయాన్స్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్,

నెం. 61, సెంబుదాస్ వీధి, మద్రాసు-1.

Grams: "CELYARN"

బ్రాంచీలు:

Phone: 253, Grams: "CELYARN", 68/416, మెయిన్ రోడ్డు, సేవాపేట, సేలం.

Phone: 598, Grams: "CELYARN", 114-ఎ, [illegible] వీధి, మధురై.

Grams: "RAYONS", యునైటెడ్ ఇండియా బిల్డింగ్, అవినాశిరోడ్డు, కోయంబత్తూరు.

చేతికి అమిరివుండే అరపింట్ 'డూలక్స్' మార్కు రంగులలో ఇంకొకటి

హాయిగా వుండి, చేతిలో అమరికగా వుండే అర పింట్ డబ్బాలలో ఇప్పుడు "డూలక్స్" రంగులు దొరకగలవు. శాశ్వతంగా రంగు నిలిచివుండి, ఆటి వచ్చే రంగులలో ఉత్తమమైనదిగా ప్రపంచ ప్రసిద్ధి గాంచిన "డూలక్స్" రంగులు రవాణా వాహనాలకు, సైకిళ్ళకు, గాలి తగిలే ఇతరమైనవాటికి పూత పూయడానికి శ్రేష్ఠమైనవి.

ఉత్పత్తిదారులు: ది ఆల్కలీ & కెమికల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

సోల్ సెల్లింగ్ ఏజెంట్లు: ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్. కలకత్తా. బొంబాయి. మద్రాసు. న్యూఢిల్లీ.

ICI

ICC-469 T డి

ఆంధ్రప్రభ 19-11-58

సచిత్ర వార పత్రిక

ఇందులో

''ఈ దినం బావ వస్తాడు. [illegible] ఈ రోజున వస్తున్నాడు. ఈ దినం [illegible] ఈ వర్షంలో భయపడి ఆగిపోయాడా? ఊహూ. [illegible]'' అనుకుంటుంది కాంతమ్మ. చివరికి బావ వచ్చిందే కథ అడ్డం తిరుగుతుంది.

—పరివేష్టిత

మరో నాలుగు ఆసక్తికరమైన కథానికలు:

వలపు మలుపులు; శుభోదయం; అపమార్గాలు; హంతకుని హత్య

చిటిగాడి చదువు: నాటిక

రత్నాన్వేషణం—విచిత్ర ప్రపంచం

పరువు ప్రతిష్ఠ—సీరియల్

ప్రమదావనం:

అంచుల్లో జాకెట్లు

బాలప్రభ:

భుక్తికి యుక్తి—గేయం; అయిపోయింది; పెండ్లి; కథలు

రాజఖడ్గం—బొమ్మల కథ

విజయప్రభ: సీరియల్

చిత్రప్రభ:

బి. ఆర్. చోప్రా కొత్త చిత్రం; జపానువారిని ఆకర్షించిన మన నృత్యాలు—వ్యాసాలు

మామూలు శీర్షికలన్నీ

64 పేజీలు — వెల: 25 నయాపైసలు

శ్రీ రామకోటి వద్రాల యాత్ర

రాజమండ్రి నుండి ప్రయాణము 12—12—58. తిరిగి రాజమండ్రి చేరుట 23—12—58. ముక్కోటి ఏకాదశి ... నిర్ణయముగా ... విశాలమయిన పెద్ద లాంచిలలో యాత్ర ... భోజనం, కాఫీ, టీ, లాంటి వారికి ... మేనేజిమెంటు బాధ్యత ... రు. 33—5—0. తక్కువ టిక్కెట్లు మాత్రమే ఇవ్వబడును. వెంటనే ... రు. 10.— పంపించి ... రిజర్వు చేసుకోవలెను.

... 1937.

'పేయన్ టాల్ బ్రోస్'

ఇండియావారిచే తయారుచేయబడు గేస్కెట్లు ఆంధ్ర ప్రాంతమునకు సోల్ డిస్ట్రిబ్యూటర్లుగా మేము వ్యవహరించుచున్నాము. ... ఆర్డర్లు పంపి ... చేయగలము.

Payen Talbros
Guaranteed Gaskets

కృష్ణా కమర్షియల్ కార్పొరేషన్ (రిజిష్టర్డు)
గోపాలరెడ్డి రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2.

రైసు మిల్లు వేలం ప్రకటన

... శ్రీ కృష్ణాజిల్లా కొల్లిపాటి ... ఓ. ఎస్. నెం. 58—50. ఇ. ఏ. నెం. 446—లర

... రాఘవయ్య ఎగ్జై రా—పిటీషనర్లు.
... కృష్ణారావు ఎగ్జైరా—ప్రతివాదులు.

కృష్ణా డిస్ట్రిక్టు, బందరు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, బందరు తాలూకా ... గొల్లపాలెం గ్రామంలోని డి. నెం. 476—6 నుసారు ఎ.7—81 యున్నా, అందులో వున్నటువంటి శ్రీ జయలక్ష్మి రైసు మిల్లు బిల్డింగులు, లాంకిషైరు బాయిలరు ఎమ్. 1547 కాంపౌండు డబుల్ ... అమెరికన్ గేదరులతో నిర్మింపబడిన షెల్లర్ ... రైసు మిల్లున్నూ, ... యావత్తు పరికరములున్నూ మిల్లు నిర్మింపబడిన యావత్తు స్థలము, కొబ్బరితోట కలిసిన ఆవరణతో ది7-12—58న ప. 3 గంటలకు పైరు మిల్లు ఆవరణలో మావే బహిరంగముగా వేలము వేయబడును. పాట పాడదలచినవారు ... కమీషనర్లను కలుసుకొని పాట షరతులు, ... తెలుసుకొనవచ్చును. ... పాట రు. 60,000.

జి. వి. యం. సుబ్బారావు,
చింతలపూడి పోష్టు, సి. యల్. నరసయ్య,
మచిలీపట్టణం. 15—11—58. కమీషనర్లు.

వాణిజ్యమైన **జన్ సేవక్**
బిల్డర్స్-హార్డ్ వేర్ ఇంకను
తాళాలు

మార్కెటింగు చేయువారు.
నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (ఢిల్లీ) ప్రైవేట్ లిమిటెడ్
61, సుందర్ నగర్, న్యూఢిల్లీ. (ఇండియా గవర్నమెంటు ...)
వ్యాపార కోట్లాటలకు ... దిగువ అడ్రెసుకు వ్రాయండి:
నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (ఢిల్లీ) ప్రైవేట్ లిమిటెడ్,
ప్రీమియర్ నగర్, అలిఘర్.

క్రీడాలోకం

హాకీ ఫెడరేషన్, మహారాష్ట్ర టీముల పోటీ "డ్రా"

రెండు జట్లు చెరి ఒక గోలు చేసిన వైనం

పూనా, నవంబర్ 16—ఇండియన్ హాకీ ఫెడరేషన్ టీము దేశంలో పర్యటన ప్రారంభించింది. ఈ టీముకు మహారాష్ట్ర ఎలెవెన్ కు నేడిక్కడ జరిగిన పోటీ "డ్రా"గా సమాప్తమైనది. రెండు జట్లు చెరి ఒక గోలు చేసినవి.

బొంబాయిలో 15 రోజుల శిక్షణ అనంతరం ... ఫెడరేషన్ టీము కాని, మహారాష్ట్ర టీము కాని పోటీ మొదటి భాగంలో గోలు చెయ్యలేకపోయినవి. విరామానంతరం మహారాష్ట్ర ఆటలో పైచేయిగా వుండి కాని ఆట గడిచి ... ఫెడరేషన్ టీము గోలు సాధించింది. ... రైట్ హాఫ్ ... ఆ గోలు సాధించాడు. తర్వాత మహారాష్ట్ర ... మరికొద్ది సేపటికే ... గోలుచేసి సమఉజ్జీ అయినారు.

రెండు జట్ల ఆటగాళ్ల పేర్లివి:

ఫెడరేషన్: లక్ష్మణన్, మూర్తి, బాలకిషన్, ధనవాడ్ దాస్, చున్ ఖిల్, హెచ్.నిమల్, జోగిందర్ సింగ్, పీటర్, ఉద్ధం సింగ్, ఎర్మన్, చావన్.

మహారాష్ట్ర: దాన్, ... ఎస్. ఎస్. సయ్యద్, దేశ్ ముఖ్, సుమంత్, మూర్తి, శివాజీ గయిక్వాడ్, కొల్తే, శంకర్ గయిక్వాడ్, షిండే, ఎ. పిళ్ళే.

ఒకేసారి ఆరు కత్తులతో సాము

నాగపూర్ వ్యాయమ విద్యా మహాసభలో ఆంధ్రుని ప్రదర్శనం

నాగపూర్, నవంబర్ 16—నాల్గవ అఖిల భారత వ్యాయమ విద్యా మహాసభ సందర్భంగా నిన్న నిక్కడ జరిగిన వ్యాయామ విద్యా ప్రదర్శనలో "యోగ వ్యాయమ సింహ" డాక్టర్ ఏ. పి. రంగాగారు కత్తి యుద్ధం (ఫెన్సింగ్), కత్తి సాము (స్వోర్డ్ ప్లే), సైక్లింగ్, చెవుల, తలపై చర్మము, కండరముల ఆధీన ప్రదర్శనం, ... విద్యలు ప్రదర్శించారు. ఒకేసారి ఆరు కత్తులతో యుద్ధం, సాము ప్రదర్శించగా స్టేడియమ్ లోని సభికులు విస్మయ చకితులైనారు. డాక్టర్ ఏ. పూర్ణచంద్రరావుగారు ప్రత్యక్ష వ్యాఖ్య చెప్పారు.

పూర్వాంధ్ర రాష్ట్రం టేబిల్ టెన్నిస్ పోటీ

గుంటూరులో ఏర్పాటు

గుంటూరు, నవంబర్ 16—పూర్వాంధ్ర రాష్ట్రం టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలు నవంబర్ 26 వ తేదీనుంచి 28 వ తేదీ వరకు గుంటూరులోని శ్రీ ఏకా దండయ్య పంతులు హాలులో అన్నంరాజా సీతాపతిరావు మెమోరియల్ టోర్నమెంట్స్ కమిటీ నిర్వహిస్తుందని టోర్నమెంట్ సెక్రటరీ శ్రీ జి. ప్రసాద్ తెలియజేస్తున్నారు.

పోటీలో పాల్గొనువారు 25 వ తేదీలోగా దరఖాస్తులు పంపుకోవాలి. ఇతర ప్రాంతాలనుంచి వచ్చే ఆటగాళ్ళకు ఉచిత భోజన, వసతులు ఏర్పాటుచేయబడుతవట. ఇతర వివరాలు సెక్రటరీవద్ద లభించగలవు.

మద్రాసుపై మైసూర్ గెలుపు

క్రికెట్ పోటీలో

మద్రాసు, నవంబర్ 17—మూడు రోజుల పాటు యిక్కడ మద్రాసు—మైసూర్ టీములకు జరిగిన ఇంటర్ అసోసియేషన్ క్రికెట్ పోటీలో మైసూర్ టీము రెండు వికెట్లతో గెలుపొందింది. మద్రాసు జట్టు కెప్టెన్, ఆంధ్ర యువకుడు శ్రీ ఎమ్. ఎమ్. కుమార్ రెండు ఇన్నింగ్సులోను ... ప్రదర్శించారు. స్కోరు వివరమిది:

మద్రాసు: మొదటి ఇన్నింగ్సు—126.
మైసూరు: మొదటి ఇన్నింగ్సు—79.
మద్రాసు: రెండవ ఇన్నింగ్సు—109.
మైసూర్: రెండవ ఇన్నింగ్సు—ఎనిమిది వికెట్లకు 161.

ఆంధ్ర-మైసూరులనుంచి పొరుగురాష్ట్రాలకు బియ్యం రవాణాలపై నిషేధాలు

... నవంబర్ 17—ఆంధ్రప్రదేశ్, మైసూరులకు బొంబాయి, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలకు మధ్యవున్న సరిహద్దు ప్రాంతాలలో అయినమైళ్ల వరకు అక్కడి నుంచిగాని, అక్కడికిగాని, అలోపలగాని, బియ్యపు రవాణాలమీద ఆంక్షలను విధిస్తూ ఇండియా ప్రభుత్వం నేడొక ఉత్తరువు జారీచేసింది.

నత్వరా ప్రకటించబడిన ... ఉత్తరువు దక్షిణ బియ్యపు మండలంలో రవాణా కంట్రోలు అర్ధరాత్రి నుంచి అమలులోకి వచ్చినట్లు విదితం ఒకగింది.

ఈ ఉత్తరువు ప్రకారం ఈ సరిహద్దులలో లోపలి ప్రాంతాలకు, దీనికి బయటి ప్రాంతాల నుంచిగాని లేదా బయటికి దీనిలోపలి ప్రాంతాలనుంచి లేదా ఈ ప్రాంతంలోని ఒక చోటునుంచి మరొకచోటుకుగాని, రాష్ట్ర ప్రభుత్వాలు లేదా వారిని అనుమతిపొందిన అఫీసర్ల నుంచి పర్మిట్టు లేకుండా రవాణా చేయడానికి వీలుపడదు.

అయితే ప్రభుత్వం ఖాతాలో లేదా మిలిటరీ దళముల నిమిత్తం జరిగే రవాణాలకు, ఈ ప్రాంతాలలోని అదే పట్టణాలలోను లేదా గ్రామాలలోను లేదా గ్రామంనుంచి ఆంధ్రప్రదేశ్ మధ్యప్రదేశ్‌లలో దగ్గరవున్న మార్కెట్టుకు అది సరిహద్దులకు లోపలగా వున్నా, బయటవున్నా జరిగే రవాణాలకు ఈ ఆంక్షలు వర్తించవు.

ఈ ప్రాంతాలలో నివాసం వుంటున్న వారు సొంతవాడకానికి గాను దఫాకు 20 శేర్లకు మించకుండా తీసుకొనివెళ్ళే బియ్యానికి లేదా ఈ ప్రాంతాలలో ప్రయాణాలుచేసే వారు తమ సామానులలో భాగంగా అయిదు శేర్లకు మించకుండా తీసుకొని వెళ్ళడానికి కూడా ఈ ఉత్తరువు ప్రకారం అవకాశం వుంటుంది.

పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు

త్వరలోనే జరగగలవని ప్రధాని నెహ్రూ వాగ్దానం

న్యూఢిల్లీ, నవంబర్ 17—పుదుచ్చేరి అసెంబ్లీని ఈ మధ్యను రద్దుచేయడం, అక్కడ మంత్రివర్గాన్ని చీఫ్ కమీషనర్ ఏర్పరచలేకపోవడంతో అక్కడ ఏర్పడిన అనిశ్చిత పరిస్థితులను గురించి చర్చించడానికి గాను ప్రతిపక్ష సభ్యుడు శ్రీ కె. టి. కె. తంగమణి నేడు లోక సభలో తెచ్చిన అడ్జర్నమెంటు తీర్మానాన్ని, ఏర్పాట్లు పూర్తి అయిన వెంటనే పుదుచ్చేరిలో ఎన్నికలు జరగగలవని వాగ్దానంచేస్తూ ప్రధాని నెహ్రూ సభలో ప్రకటించిన తర్వాత, స్పీకర్ త్రోసివేశారు.

దీనిపై శ్రీ తంగమణి మాట్లాడుతూ గత పర్యాయం తాను విషయాన్ని సభలో ప్రస్తావించినప్పుడు, పుదుచ్చేరిలో విభిన్నాభిప్రాయాలు కలిగిన కాంగ్రెసు వారలు గ్రూపులు మారుతూ వున్నందుననే అక్కడ అనిశ్చిత పరిస్థితులు ఏర్పడినట్లుగా ప్రధాని చెప్పివున్నా రన్నారు. ఆ తరువాత చీఫ్ కమీషనర్ అక్కడి అసెంబ్లీని రద్దుచేయడం జరిగిందని అంటూ కొత్త అసెంబ్లీకి ఎన్నికలు ఎప్పుడు జరుగగలవో చెప్పాలని కోరారు.

దీనికి ప్రధాని నెహ్రూ సమాధానం చెబుతూ ప్రెసిడెంటును ఎన్నుకొనడానికి జరిపిన సమావేశాన్ని దాని అధ్యక్షుడు వాయిదా వేయగా, కొందరు అప్పుడే సమావేశమై అధ్యక్షుని ఎన్నుకున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించి వీరు ఇలా చేయడం చట్ట విరుద్ధమని నిర్ణయించిందని అన్నారు. పోతే ఈ అసెంబ్లీ కేవలం సలహా చెప్పేది మాత్రమేనని, నిజమైన అధికారం చీఫ్ కమీషనర్‌కు కలదని, అయితే అసెంబ్లీ అధికారాన్ని చీఫ్ కమీషనర్ పాటించే సంప్రదాయాన్ని నెలకొల్పడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ చట్ట విరుద్ధంగా వ్యవహారాలు జరిగినప్పుడు, సుస్థిరత్వాన్ని నెలకొల్పడం అసంభవం కనుక అసెంబ్లీని రద్దుచేయాలనే నిర్ణయానికి వచ్చామని చెప్పారు. త్వరలోనే కొత్త అసెంబ్లీకి ఎన్నికలు జరుగగలవని కూడా వాగ్దానం చేశారు.

అయిదుగురు సభ్యులుగల బ్రిటిష్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం మూడు రోజులు సింహళంలో పర్యటించి సోమవారం రాత్రి కొలంబో నుంచి బయలుదేరి బ్రిటన్ వెళ్ళింది.

తేయాకు పరిశ్రమకు సహాయం

లోకసభలో సూచనలు

న్యూఢిల్లీ, నవంబర్ 17—నేడు లోకసభలో తేయాకు కస్టమ్సు, ఎక్సయిజు సుంకాల బిల్లుపై జరిగిన అసమగ్రమైన చర్చలో పాల్గొన్న వివిధ పార్టీల సభ్యులు సామాన్యం తేయాకుమీదా ఎగుమతి సుంకాన్ని తగ్గించడం ద్వారా ఇండియా తేయాకు కోల్పోయిన ... పట్టుకొనడానికి సహాయపడాలని ... చేశారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎ. ఆర్. ... సుంకాన్ని పూర్తిగా రద్దు చేయాలని కోరారు. మామూలు తేయాకుమీద ఎక్సయిజు సుంకాల భారాన్ని రకరకాలు తగ్గించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు. ఈ తగ్గింపు ఇదివరకే జరిగింది కూడా.

శ్రీ త్రిదీప్ కుమార్ చౌదరి (ఆర్. ఎస్. పి. బెంగాల్) లండన్ మార్కెట్టులోను, తదితర మార్కెట్లలోను ధరల పోటీలో ఇండియా అట్టే కొనలేకుండా వుందని అన్నారు. కనుక ఈ మార్కెట్లను తిరిగి చేట్టుకొనగల విధంగా తేయాకు పరిశ్రమకు సహాయం చేసే విషయం క్రొత్తగా ఆలోచించాలని కోరారు.

శ్రీ [illegible] సి. బరూవా (స్వతంత్ర—బొంబాయి) ఈ బిల్లు ప్రకారం పౌనుకు ఏడు నయాపైసలు చొప్పున చేస్తున్న తగ్గింపు చాలదని అన్నారు. దీర్ఘకాలపు దృక్పథంతో తేయాకు పరిశ్రమకు పూర్తి సహాయం చేయడానికి ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు.

మామూలు రకాల తేయాకు ఎగుమతిని ప్రోత్సహించాలని బెంగాల్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ యు. ఎస్. బర్మన్ కోరుతూ ఎక్కువ మినహాయింపులు ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం తగ్గినా, ఎగుమతులు పెంచడం ద్వారా విదేశ కరెన్సీని హెచ్చుగా సంపాదించవచ్చునేమో పరిశీలించాలని కోరారు.

హిమాచల్ ప్రదేశ్, కంగ్రా ప్రాంతంలో పండించే పచ్చ తేయాకు పరిశ్రమకు సహాయపడాలని పంజాబు కాంగ్రెసు సభ్యుడు శ్రీ హేమరాజ్ కోరారు. కేరళ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. టి. పున్నూస్ తేయాకు పరిశ్రమకు సహాయం చేయదలచినప్పుడు ఆ తోటలలో పనిచేసే కార్మికుల స్థితిగతులను కూడా దృష్టిలో వుంచుకోవాలని సూచించారు.

ఆంధ్ర కాంగ్రెసు సభ్యుడు శ్రీ హెచ్. సి. హెడా, పరిశ్రమకు చేస్తున్న సహాయాన్ని హర్షిస్తూ ఇలాంటి తగ్గింపులు చేయడానికి ముందు తేయాకు పరిశ్రమలోని ఖర్చుల సంగతి సమగ్రంగా పరిశీలించారా అని ప్రశ్నించారు. శ్రీ బి. సి. ఘోష్ (పి. ఎస్. పి. బెంగాల్) ఎక్సయిజు సుంకాల తగ్గింపువల్ల ఎగుమతులలో వచ్చిన మార్పులను, ఉత్పత్తిదారులకు కలిగిన లాభాలను వివరించాలని కోరారు. శ్రీ ఎ. సి. గుహ (కాంగ్రెసు బెంగాల్) అప్పుడప్పుడు తేయాకు పరిశ్రమ ఇలాంటి చిక్కులను ఎందువల్ల ఎదుర్కోవలసి వస్తున్నదీ ప్రభుత్వం పరిశీలింపజేయాలని, విదేశ మార్కెట్లను పోగొట్టుకొనకుండా వుండడమనేది లక్ష్యంగా వుండాలని కోరారు.

శ్రీ కె. ఆర్.ఆచార్ (కాంగ్రెసు—మైసూరు) ఇండియాలోని తేయాకు పరిశ్రమనుంచి విదేశాలకు పోతున్న పెట్టుబడులవల్లనే ఈనాడు మన తేయాకు పరిశ్రమ తగిన పోటీని ఎదుర్కొంటున్నదని చెప్పారు. ఇలా విదేశ పెట్టుబడి ఎందువల్ల పోతున్నదీ, దర్యాప్తు జరిపించాలని సూచించారు.

అంతకుముందు రెవెన్యూ సివిల్ ఖర్చుల మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు బిల్లును ప్రతిపాదిస్తూ ఇండియాలో ప్రస్తుతం 70 కోట్ల పౌనులు తేయాకు ఉత్పత్తి జరుగుతున్నదని, అందులో 25 కోట్ల పౌనులు మామూలు తేయాకు వుండదని అన్నారు. దేశం నుంచి మొత్తం 46 కోట్ల పౌనులు ఎగుమతి చేస్తున్నారని వివరించారు. సామాన్య తేయాకు ధరలు విదేశ మార్కెట్లలో పోటీ పడడానికి వీలుగా పౌనుకు పది నయాపైసలు చొప్పున సుంకాన్ని తగ్గిస్తున్నామని, దీనివల్ల ప్రభుత్వానికి సాలీనా తగ్గగల రాబడి 158 లక్షల రూపాయల వరకు వుండవచ్చునని తెలుస్తున్నది.

నెహ్రూతో కామెరూన్స్ నాయకుని గోష్ఠి

స్వాతంత్ర్య పోరాటం బలపరచవలసిందని అభ్యర్థన

న్యూఢిల్లీ, నవంబర్ 16— ఆఫ్రికాలోని సమితి ధర్మ కర్తృత్వ ప్రాంతం కామెరూన్స్‌లోని రాజకీయపక్షాలలోకెల్ల పెద్దదైన "యూనియన్ ఆఫ్ పాపులేషన్స్ ఆఫ్ ది కామెరూన్స్" ఉపాధ్యక్షుడు శ్రీ ఎర్నెస్ట్ ... నేడు ప్రధాని నెహ్రూను కలుసుకొని ఆ ప్రాంతం ప్రజల స్వాతంత్ర్యం, ఏకీకరణ వాంఛలను బలపరచవలసిందని ... ఆయనకు ఆందజేశారు.

కామెరూన్స్ ప్రస్తుతం రెండు భాగాలుగా వున్నది. ఒకటి బ్రిటిష్ ప్రభుత్వంలోను, రెండవది ఫ్రెంచి ప్రభుత్వంలోను ధర్మకర్తృత్వం క్రింద ఉన్నది. రెండు భాగాలలోను అప్పు రాజకీయ పక్షాలు నిషేధించబడినవి.

వి ప ణి వీ ధి

నవరసు రేటు

మద్రాసు, నవంబర్ 18—

...	75-0-0
... బంగారం	1 5 8-0
మూరా బంగారం	114- 0-0
వెండి 100 తులాలు	191- 8-0
వెండి ... 1-కి	1-15-0

వేరుసెనగ గింజలు

'531 ... 163-00
... 25/-
వేరుసెనగ నూనె బజారు ధర—
3% ... (...) 332.00
ఆముదం 500 ... 620.00
కొబ్బరినూనె 37½ పౌండ్
ఎం. ఎ. బేండ్ 40.75
... బేండ్ 39.75

పంచదార

(పేల్ టాక్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా) (2 కన్న్)

...	రు. 107.00
...	రు. 107.00

ఆదోని మార్కెట్

ఆదోని, నవంబర్ 18—

వేరుశెనగ:—గింజలు ...	169 0
పినటీ (...)	6-11-0
కోరమాండల్	6-10-0

వేరుసెనగ ... రేటు 15 50, నవంబర్ 15 42, డిసెంబర్ 14-47, జనవరి 14 48.
వేరుసెనగ పిండి: టన్ను రు. 274-0-0.

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 18—
రు. అ. పై

వెండి 100 తులాలు రేటు	188-11-0
వెండి 100 ...	189-13-0
బంగారు రేటు	113-9-0
" ...	112- 0 6
నవరసు	73-10-0

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, నవంబర్ 17—

నేటి క్లోజింగ్	...	36.46
నేటి ఓపెనింగ్	..	36.56

1958 నవంబర్ 19, బుధవారం
విలంబనామ సంవత్సర
కార్తీక శుద్ధ నవమి
... రా॥ 12-47 గంటలవరకు
... రా॥ 9-27 గంటలవరకు
... తె॥ 4-34 గంటలనుండి

మొరాకో రాజుకు రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, నవంబర్ 17—మొరాకో జాతీయ దినోత్సవ సందర్భాన రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ మొరాకో రాజుకు యీ విధంగా అభినందన సందేశం పంపించారు:

"మొరాకో జాతీయ దినోత్సవ శుభసందర్భాన మీ దేశం అభ్యుదయ సౌభాగ్యాలను, మీ వ్యక్తిగత యోగక్షేమాలను ఆకాంక్షిస్తూ, ఇండియా ప్రభుత్వం, ప్రజలూ, నేనూ మీకు హృదయపూర్వకమైన అభినందనలను అందజేస్తున్నాము."

ఇది ఆలోచించారా

... 20 ... 32 ... 84 ... బి.ఏ., యం. ఏ., ఇంటర్ ... 6 ... ఎ. యస్. మూర్తి, ... 'విద్యాదర్శిని' అనే 320 పేజీల పుస్తకంలో పొందుపరచబడి ఉన్నాయి. మీకు చాలా ... రు. 5/— మూర్తి అండ్ వినాయకం, 83, ... మద్రాసు—14 కు ఉత్తరం వ్రాస్తే, పోస్టు ద్వారా పంపబడును.

"మీ దంతముల జాగ్రత్త పర్చండి"

విజ్డమ్ దంత వైద్యుడు అది యెట్లో మీకు తెల్పును.





Wisdom



ఎక్కువ మన్నికగల టూత్ బ్రష్



ఉక్కు ఉత్పత్తి లక్ష్యాలు

సాలీనా 60 లక్షల టన్నుల ఉక్కును
ఉత్పత్తి చేయటం ఇండియా
తక్షణ లక్ష్యం—ప్రస్తుతావసరాలకు ఇది
బొటాబొటిగా సరిపోతుంది.
తృతీయ ప్రణాళికలో సాలీనా
180 లక్షల టన్నులు ఉత్పత్తి చేయాలన్నది
ఇండియా లక్ష్యం—ఇది సాధ్యమే.
ప్రపంచం మొత్తంలో ఎక్కువగా
ఇనుము తేలే గనులు ఇండియాలోనే
ఉన్నందున నూరు సంవత్సరాల వరకు
గనులనుంచి ఇనుమును తీయవచ్చు.
బొగ్గు ఇతర ఖనిజాలుకూడా
ఎక్కువగా లభ్యం

కాగలవు కనుక సాంకేతిక
విజ్ఞానాన్ని, దేశంలో
లభ్యం కాగల ఖనిజాలను కలిపి
సద్వినియోగం చేసుకుంటే
ప్రపంచం మొత్తంలోనికి అతి చౌకగా
ఉక్కును ఇండియా ఉత్పత్తి చేయగలదు.
ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెని
తక్షణ లక్ష్యం పరిశుద్ధమైన
800 వేల టన్నుల ఉక్కును,
280 వేల ముడి ఇనుమును ఉత్పత్తిచేయడం.

ఉక్కు
ప్రాథమికమైనది
నేడు అత్యవసరమైనదే గాని
ఉక్కును వాడండి.
రేపు ... దొరకగలదు.

INDIAN IISCO STEEL

ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెని, లిమిటెడ్
వర్క్సు: బర్న్ పూర్ మరియు కుల్టీ.
హెడ్ ఆఫీసు: 12, మిషన్ రో, కలకత్తా.

'డాల్డా'

రు. 1=00 తక్కువ ధరకు 10 పౌనుల డబ్బాను కొనండి

అట్లే ఇంకా చిన్న డబ్బాలను
దామాషా ప్రకారం తక్కువ ధరకు కొనండి:

5 పౌనుల డబ్బాకు 50 నయాపైసలు;
2 పౌనుల డబ్బాకు 20 నయాపైసలు;
1 పౌను డబ్బాకు 10 నయాపైసలు;
½ పౌను డబ్బాకు 5 నయాపైసలు;
మిగుల్చుకోండి.

వంట క్రొవ్వు పదార్థమే గాక — అది ఆహారము!

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్, బొంబాయి. DL. 472-X52 TL

Printed and Published by A Ramaswami Iyer, B.A., B.L. at the 'Indian Express' Press Express Estates, Mount Road Madras. Editor: Narla Venkateswara Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 262
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: గురువారం
20-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

803226

వోటు తెచ్చిన చేటు!

గోరఖ్‌పూర్, నవంబర్ 18—గడచిన ఆదివారం [illegible] మునిసిపల్ ఎన్నికల సందర్భంగా ఒక పోలింగ్ బూత్‌లో వోటింగ్ ఎన్నటి [illegible] ఒక మహిళను ఆమె భర్త చెంపపై కొట్టాడు. పోలింగ్ బూత్‌నుంచి భార్య వెలుపలికి రాగానే బ్యాలట్ పత్రంపై ఎలా గుర్తు పెట్టావని అడ్గి ఆదుర్దాతో [illegible] భర్త చెప్పిన ప్రకారం చేయలేకపోయినందుకు ఆమె కొంచెం గాభరాపడింది. [illegible] ఆమెకు ఈ విషయంలో శిక్షణ ఇస్తున్న భర్త కోపగించి "[illegible] పొరపాటు చేస్తావు, ఎన్నికల బూత్‌లోను పొరపాటు చేస్తావా?" అంటూ చెంపపై కొట్టాడు. నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ [illegible] త్రిపాఠి [illegible]

ప్రణాళికకు పూర్తిగా సహాయపడడానికి పెక్కు దేశాల సంసిద్ధత

వచ్చే ఏడాది ప్రారంభంనుంచి అప్పులు సాగగలవని లోకసభలో మంత్రి శ్రీ మురార్జీ ప్రకటన

మిగిలిన రెండు సంవత్సరాలకు ఇంకా 65 కోట్ల డాలర్ల ఆవశ్యకత

అప్పులను తీర్చడానికి తగినట్టుగా దేశం ఆర్థిక స్తోమతను పెంచుకోవాలని అభ్యర్థన

(ఏ. పి.) న్యూఢిల్లీ, నవంబర్ 19—

ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ నేడు లోకసభలో మాట్లాడుతూ, స్థూలంగా అంచనావేసి చూడగా, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చివరి రెండు సంవత్సరాలకు వ్యవసాయపు పంటల కొనుగోలుకు ఉద్దేశించిన మొత్తంకాక, 65 కోట్ల డాలర్ల మేరకు విదేశ ఆర్థిక సహాయం అవసరంకావచ్చునని వెల్లడించారు.

ప్రణాళికలో చివరి రెండు సంవత్సరాలకు ఆర్థిక సహాయాన్ని పొందడానికి వుద్దేశించిన సంప్రదింపులు వచ్చే ఏడాది ఆరంభంనుంచి ప్రారంభించవచ్చి వుంటుందని కూడా చెబుతూ ఇంకా ఇలా అన్నారు:

"అభివృద్ధికి మనం కొనసాగిస్తున్న కృషిలో నిర్మాణాత్మకం గాను, నిరంతరంగాను సహాయపడడానికి సంసిద్ధతను పెక్కు మిత్ర దేశాలనుంచి మనకు వెల్లడించింది."

ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్, ఈ మధ్యనే బ్రిటన్, అమెరికా, కెనడా వగైరా దేశాల్లో పర్యటించి వచ్చిన పిమ్మట నేడు లోకసభలో ఒక ప్రకటన చేస్తూ, ప్రణాళికకు చివరి రెండు సంవత్సరాలలోను మొత్తం ఆరు కోట్ల డాలర్లు అప్పుగా ఇవ్వడానికి తమ సంసిద్ధతను పశ్చిమ జర్మనీ అధికారులు తాను అక్కడకు వెళ్ళినప్పుడు యాచించారని వెల్లడించారు. ఇద్యతన భావిలో ఇవ్వగలమని వాగ్దానం చేసిన నాలుగు కోట్ల డాలర్లు కాక, వారు ఈ మొత్తాన్ని అదనంగా ఇవ్వగలరని చెప్పారు.

ప్రణాళికలో కీలకంగావున్న పథకాలను పూర్తి చేయడానికి విదేశాలనుంచి ఇంకా ఇలాంటి సహాయాన్ని పొందవలసిన అవసరాన్ని ఆర్థిక మంత్రి నొక్కి వక్కాణిస్తూ, ప్రణాళికని పది సంవత్సరాలలో మనకు నిధుల అవసరాలు ఎంతగా వుండగలవో, అవి ఎంతవరకు అందుబాటు కాగలవో అప్పుడే జాబితావేసి చెప్పడానికి సాధ్యపడదని అన్నారు.

"కాని గత కొన్ని నెలలుగా విదేశ ఆర్థిక సహాయాన్ని పొందడానికి మనం కొనసాగించిన సమాలోచన ఫలితాలను బట్టి చూడగా, మన అవసరాలను అందరూ పూర్తిగా గుర్తించి హర్షిస్తున్నారని, ఇతర దేశాలతోను, అంతర్జాతీయ సంస్థలతోను చక్కగా చర్చించి, త్వరితంగా సహాయం పొందగల అవకాశాలు కలవని మనం నమ్మకంగా చెప్పుకొనవచ్చు" అని కూడా శ్రీ మురార్జీ దేశాయ్ అన్నారు.

అంతర్జాతీయ బ్యాంకిలోని మిత్ర దేశాల సంబంధి పొందుతున్న సహాయం కాక, ఇతర మిత్ర రాజ్యాలనుంచి కూడా అమూల్యమైన సాంకేతిక సహాయాన్ని, ఆర్థిక సహాయాన్ని కూడా ఇండియా పొందుతున్నట్లు శ్రీ మురార్జీ దేశాయ్ వివరించారు. ఈ సందర్భంలో సోవియట్ యూనియన్‌నుంచి 60 కోట్ల రూపాయలమేరకు పొందిన సహాయాన్ని గురించి, రుమేనియానుంచి మాసె ఉద్దిక్కా [illegible] గారాలకు పొందిన 520 లక్షల రూపాయల సహాయాన్ని, చెకొస్లొవాకియానుంచి పొందిన 850 లక్షల రూపాయల సహాయాన్ని కూడా ఉదాహరించారు. అలాగే మందుల ఫ్యాక్టరీలకు కూడా సోవియట్ రష్యానుంచి సహాయం పొందడానికి సమాలోచనలు సాగుతున్నట్లు వున్నారు.

ఇంతవరకు పొందిన ఆర్థిక సహాయానికి గాను విదేశాలకు ఇండియా తరఫున ఆర్థిక మంత్రి కృతజ్ఞత తెలియజేస్తూ, ప్రణాళిక బద్ధంగా కొనసాగిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు జయప్రదం కావడ మనేది చివరకు స్వశక్తిమీదను, దేశంలో లభ్యం కాగల నిధులను సమీకరించడం

(మిగతా 8 వ కాలంలో)

అణుశక్తి ప్రసారంనుంచి రక్షణ

ఆగ్నేయ ఆసియా శాస్త్రజ్ఞులకు బొంబాయిలో శిక్షణ

బొంబాయి, నవంబర్ 17—ఇండియా, ఆగ్నేయ ఆసియా రాజ్యాల పదార్థ విజ్ఞాన శాస్త్రజ్ఞులకు రేడియో ధార్మికశక్తి, అణుశక్తి ప్రసారంనుంచి ఏర్పడ గల హానికర విధానాలలో శిక్షణ నేడు యిక్కడ ప్రారంభమైంది. శాంతికాల ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించే పనిలో వారికి హాని కలిగించే మార్గాలు వారికి బోధించబడుతవి.

శిక్షణ తరగతులకు బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ చావన్ ప్రారంభోత్సవం జరిపారు.

ఇండియా అణుశక్తి శాఖ ప్రపంచ ఆరోగ్య సంస్థ కలిసి అమెరికా అణుశక్తి పరిశోధన సంస్థ సహకారంతో ఈ కేంద్రాన్ని నిర్వహిస్తవి.

ఇండియా, ఆస్ట్రేలియా, చైనా, జపాన్, ఇండొనేసియా, ఫిలిప్పైన్స్, థాయ్‌లెండ్‌లనుంచి 20 మంది పదార్థ విజ్ఞాన శాస్త్రజ్ఞులు యిక్కడ ఆరు వారాలపాటు శిక్షణ పొందుతారు.

శిక్షణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ ఎల్బ్. ఆండర్సన్. అమెరికా అణుశక్తి పరిశోధక సంఘానికి చెందిన ఓక్ రిడ్జ్ నేషనల్ లేబరేటరీతో ఈమె పదార్థ విజ్ఞాన శాస్త్రశాఖ ఆరోగ్య విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎల్. సి. ఎమర్సన్, శ్రీ టామీవ్ ఎఫ్. నార్మియా అనే అమెరికన్ టెక్నిషియన్ ఈమెకు సహాయపడుతారు.

క్రుశ్చేవ్ శాంతివాది

లంక రాయబారి ప్రశంస

మద్రాసు, నవంబర్ 18— సోవియట్ యూనియన్‌లోని లంక రాయబారి శ్రీ మల్లశేఖర తన ప్రభుత్వంతో సంప్రతింపులకు స్వదేశానికి వెడుతూ నేడు యిక్కడ ఆగిన సందర్భంలో సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ శాంతి వాది అని, ఆయన మాటలు కొన్ని యుద్ధ కోరేటి ప్రతిధ్వనించినప్పటికీ ఆయనకు యుద్ధం అవసరం లేదని శ్రీ మల్లశేఖర అన్నారు.

నవంబర్ 24 వ తేదీని బ్యాంగ్‌కాక్‌లో జరగనున్న ప్రపంచ బౌద్ధ మహాసభకు అధ్యక్షత వహించడానికై ఆయన లంకనుంచి బ్యాంగ్‌కాక్‌కు వెడతారు.

బెల్గాం, నవంబర్ 19—కర్నాటక కార్యాచరణ సంఘం ఈ నెల 23 వ తేదీన బెల్గాం, కర్వార్ జిల్లాల కన్నడ ప్రజాప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో మైసూరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య, శ్రీ జె. భూపాల్ (ఎం. పి.), శ్రీ ఆర్. దివాకర్, ఇతర నాయకులు పాల్గొంటారు.

ఇండియా శాంతి కృషికి కెనడా ప్రధాని జోహార్లు

ఢిల్లీలో డీఫెన్ బేకర్‌కు ఘనంగా స్వాగతం

న్యూఢిల్లీ, నవంబరు 18—

శాంతి, స్నేహ, సుహృద్భావ సంబంధాలను, వృద్ధిపరచడం ఇండియా, కెనడాల లక్ష్యమనీ, రేపు ప్రధాని నెహ్రూతో తాను ప్రారంభించనున్న చర్చలు ఇండియా, కెనడాల మధ్య ఈ సంబంధాలను దృఢతరం చెయ్యడానికి దోహదమివ్వగలవని ఆశిస్తున్నానని కెనడా ప్రధాని శ్రీ జాన్ డీఫెన్‌బేకర్ నేటి మధ్యాహ్నం న్యూఢిల్లీ రాగానే చేసిన ప్రసంగంలో పేర్కొన్నాడు.

పాలం విమానాశ్రయంలో ప్రత్యేకంగా నిర్మించబడిన వేదికమీది కెనడా ప్రధాని శ్రీ డీఫెన్‌బేకర్ ప్రసంగిస్తూ భారత ప్రధాని నెహ్రూకు, [illegible] కెనడాలో ఇండియాలో ఉంతగా పేరు ప్రఖ్యాతులు కలిగిన తొలి వ్యక్తి వేరొకరు లేరని ప్రజలు విస్మయ పడేటంతగా ఆయన వినావాలు చేశారు.

కెనడా ప్రధానికి ఘనంగా స్వాగతమిచ్చిన వేళాది ప్రజలను, ప్రముఖులను ఉద్దేశించి పండిట్ నెహ్రూ ప్రసంగిస్తూ శ్రీ డీఫెన్‌బేకర్ రాక మూలంగా ఇండియా, కెనడాల మధ్యవున్న స్నేహ, సుహృద్భావ సంబంధాలు మరింత పటుతరం కాగలవన్నారు.

శ్రీ డీఫెన్ బేకర్ ఇండియాలో పదిరోజుల పాటు పర్యటిస్తాడు. శ్రీ డీఫెన్ బేకర్ వెంట ఆయన సతీమణి, సోదరుడు వున్నారు.

పండిట్ నెహ్రూ శ్రీమతి ఇందిర గాంధిని డీఫెన్‌బేకర్ సతీమణికి, కేంద్ర మంత్రులను శ్రీ డీఫెన్‌బేకర్‌కు పరిచయం చేసినమీదట కెనడా ప్రధాని మూడు సాయుధ దళాల వందనం స్వీకరించాడు.

ప్రత్యేక వేదికకు డీఫెన్‌బేకర్ ఎంపతుల వెళ్లారు. వారికి స్వాగతమిస్తూ పండిట్ నెహ్రూ ప్రసంగించారు. శ్రీ డీఫెన్‌బేకర్ సమాధానమిస్తూ [illegible] ధాం మిచ్చినమీదట పండిట్ నెహ్రూ, శ్రీ డీఫెన్‌బేకర్ రాష్ట్రపతి భవన్‌కు కారులో వెళ్లారు. వారి కారు వెళ్లిన రోడ్ల ఇరుపక్కల, [illegible] పతాకాలతో శోభాయమానంగా అలంకరించబడినవి.

మిత్రుల సమావేశం

పాలం విమానాశ్రయంలో శ్రీ డీఫెన్‌బేకరుకు స్వాగతం చెప్పిన సందర్భంలో పండిట్ నెహ్రూ యిలా ప్రసంగించారు:

"మీరు (శ్రీ డీఫెన్‌బేకర్) ఒకవిధం[illegible] ప్రపంచానికి వచ్చారు. ఉయితా యిది చాలా భిన్నమైనదిగా భావించరని ఆశిస్తున్నాను.

మిత్రులు సమావేశమైనప్పుడు [illegible] ఒక్కటే. మాకు స్నేహసంబంధాలు [illegible] మహాదేశం ప్రధానిగానే కాక [illegible] మీకు స్వాగత మిస్తున్నాము. ఇండియా, కెనడాల సంబంధాలు దృఢతరం కావాలని ఆశిస్తున్నాను.

ఇండియా, కెనడాలు కామన్‌వెల్తులో సభ్యత్వం కల రాజ్యాలు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట ఉభయ దేశాల మధ్య సంబంధాలు వర్ధిల్లినవి.

పండిట్ నెహ్రూకు జోహార్లు

శ్రీ డీఫెన్ బేకర్ యిలా సమాధానమిచ్చారు.

"మీ మాటలు, ఇక్కడ చేరినవారు, నాకిచ్చిన స్వాగతం ఎన్నో చెలంపజేసినవి.

"మీకు (పండిట్ నెహ్రూకు) మా దేశంలో, ఈ దేశంలో అంతగా పేరు ప్రఖ్యాతులు వున్నవి. మీరు, మీ దేశము ప్రపంచశాంతికి ఎంతగానో కృషిచేసినందువల్లనే ఈ భావం ఏర్పడివున్నది. కామన్‌వెల్తులో మనం కలిసి పనిచేస్తున్నాము. ప్రాక్పశ్చిమ విభేదాలులేకుండా మనం ఒకే లక్ష్యంతో పనిచేస్తున్నాము.

కొలంబో పథకం [illegible] విజయాలు సాధించి వున్నాము. [illegible] ఇటీవల జరిగిన వాణిజ్య, ఆర్థిక మహాసభ [illegible] కొన్ని రంగాలలో [illegible] అవకాశం యిచ్చింది.

కెనడా [illegible] తీసుకొనివచ్చాను. ఆ మైత్రి, [illegible] మనలను ఏకం చేసినది. శాంతి, స్నేహ, సుహృద్భావ సంబంధాలు [illegible] ఇండియా, కెనడాలు [illegible] నెహ్రూతోను, ఇతర మంత్రులతోను నేను జరపనున్న చర్చలు ఈ సంబంధాలను దృఢతరం చెయ్యగలవని ఆశిస్తున్నాను."

గాంధీజీకి కెనడా ప్రధాని శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, నవంబర్ 19—కెనడా ప్రధాని శ్రీ డీఫెన్‌బేకర్ నేటి వుదయం రాజఘాట్‌వెళ్ళి గాంధిజీ సమాధిపై పుష్పగుచ్ఛం వుంచినారు.

శ్రీ డీఫెన్‌బేకర్ వెంట ఆయన సతీమణి, ఆయన బృందంలోని ఇతరులు వెళ్లారు.

చీఫ్ ఆఫ్ ప్రొటోకాల్ శ్రీ ఆర్. కె. [illegible] శ్రీ డీఫెన్‌బేకర్ బృందాన్ని [illegible] తీసుకొని వెళ్లారు.

తొలివార్త

న్యూఢిల్లీ, నవంబర్ 17—కెనడా ప్రధాని శ్రీ జాన్ డీఫెన్‌బేకర్ ఇండియాలో పదిరోజుల పర్యటన [illegible] ఈ 19 [illegible] పండిట్ నెహ్రూతో ఆయన చర్చలు ప్రారంభిస్తున్నారు. ఎప్పుడు ఆ అధికారులు స్థాయిలో చర్చలు కొనసాగించబడవు.

ముఖ్యమైన ప్రపంచ సమస్యలను ఇండియా, కెనడాల నైఖరి దాదాపు ఒకేవిధంగా వున్నందున నెహ్రూ—డీఫెన్‌బేకర్ చర్చలు సహృదయంతో జరుగవచ్చునని భావించబడుతున్నది

[మిగతా 2 వ పేజీలో]

రోడసి వినియోగ సమస్యలు

ఇండియాకు సభ్యత్వం కల సంఘం నియమించాలని రష్యా ప్రతిపాదన

న్యూయార్క్, నవంబర్ 18— రోదసి వినియోగానికి సంబంధించిన సమస్యలు గురించి పరిశీలించి జరిపే అంతర్జాతీయ సంఘానికి కార్యక్రమం, నియమ నిబంధనలు తయారు చేయడానికి 11 మంది సభ్యులతో "ప్రిపరేటరీ గ్రూప్" ఏర్పాటు చేయాలని సోవియట్ యూనియన్ నేడు ప్రతిపాదించింది.

సోవియట్ విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి [illegible] ప్రతిపాదన గురించి ప్రతినిధులకు వివరిస్తూ "ప్రిపరేటరీ గ్రూప్"లో [illegible] ప్రతిపాదించింది. [illegible] నాలుగు అగ్రరాజ్యాలు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, స్వీడన్, చెకొస్లొవేకియా, [illegible] రుమేనియా, అర్జెంటీనా [illegible] రష్యా కోరింది. మిత్ర [illegible] లోబడి అంతర్జాతీయ [illegible] నియమించాలని కూడా సూచించింది.

నెహ్రూ—డీఫెన్‌బేకర్ చర్చల ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబర్ 19—ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, కెనడా ప్రధాని శ్రీ డీఫెన్ బేకర్ నేటి ఉదయం గంటన్నరసేపు [illegible] జరిపారు.

[illegible] పరస్పరం అభిప్రాయాలు తెలుపుకొన్నట్లు తెలుస్తున్నది.

భారత న్యాయవాద రాయబార వర్గంతో క్రుశ్చేవ్ గోష్ఠి

మాస్కో, నవంబర్ 18—సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ నేడు భారత న్యాయవాదుల రాయబార వర్గంతో ముచ్చటించినట్లు "టాస్" ప్రకటించింది. సోవియట్ సుప్రీం కోర్టు ఆహ్వానంపై రష్యాలో పర్యటిస్తున్న ఈ ప్రతినిధివర్గానికి ఇండియా న్యాయ శాఖ మంత్రి శ్రీ ఏ. కె. సేన్ నాయకుడు.

పటేల్, కామత్‌లకు సంజాయిషీ నోటీసులు

వారి సమాధానాలకు పక్షం రోజులు వ్యవధి

(మన విలేకరి) న్యూఢిల్లీ, నవంబర్ 18—

ఇండియా ప్రభుత్వంవారు, జీవిత భీమా కార్పొరేషన్ మాజీ-చెయిర్మన్ శ్రీ జి. ఆర్. కామత్ పైన, ఆర్థిక శాఖ మాజీ-ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. యం. పటేల్‌పైన ముంద్రా కంపెనీల షేర్ల బేరాన్ని గురించి దర్యాప్తు చేసిన బోసు కమిషన్ నివేదికలోని నిర్ణయాలు ప్రాతిపదికగా తీసుకొనవలసిన చర్యలను నేడు స్థిరపరచారు.

హెచ్. యం. పటేల్‌కు బాధ్యతలను నిర్లక్ష్యం చేసినందుకు, జీవిత భీమా కార్పొరేషన్ వ్యవహారంలో జోక్యం కలిగించుకున్నందుకు సర్వీసునుంచి ఎందువల్ల డిస్‌మిస్ చేయరాదో సంజాయిషీ చెప్పుకొనమనే నోటీసును, జి. ఆర్. కామత్‌కు బాధ్యతలను విస్మరించిన కారణంగా విధిగా సర్వీసునుంచి ఎందువల్ల రిటైర్ కారాదో సంజాయిషీ చెప్పమనే నోటీసును ఒకటి రెండు రోజులలో జారీ చేయగలరని తెలుస్తున్నది.

ఈ నోటీసులమీద సంజాయిషీ చెప్పుకొనడానికిగాను ఈ ఆఫీసర్లు ఇద్దరికి పదిహేను రోజులు వ్యవధిని ఇవ్వగలరట. ఆ తరువాత వానిని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరిశీలనకు పంపగలరట కూడా.

నేటి సాయంకాలం హెచ్. యం. పటేల్ వద్ద విచారించగా, ప్రభుత్వంనుంచి తన కింకా ఎలాంటి నోటీసు అందలేదని ఆయన చెప్పారు.

ఆఫీసర్లమీద క్రమశిక్షణచర్య తీసుకొనడానికి అనుసరించవలసిన పద్ధతులలో ఇలా నోటీసులు జారీచేయడమనేది కూడా అంతర్భాగంగా వుంది. ఈ నోటీసులకు ఈ ఆఫీసర్లనుంచి సంజాయిషీలు వచ్చిన పిమ్మట, వానిమీద పబ్లిక్ సర్వీస్ కమిషన్ అభిప్రాయాలను కూడా తెలుసుకొన్న పిమ్మట వీరికి విధించదగిన పెనాల్టీని గురించి ఇండియా ప్రభుత్వం తుది నిర్ణయం చేయగలదట.

జూన్ 21 వ తేదీన జరిగిన ముంద్రా కంపెనీల షేర్ల బేరానికి వీరే పూర్తిగా బాధ్యులని అనుమానాలకు అవకాశ మివ్వకుండా బోసు కమిషన్ వారు తమ నివేదికలో సూచించినప్పటికీ, వీరికి విధించదగిన పెనాల్టీని గురించి మాత్రం ఏ రెలాంటి సిఫారసు చేయలేదని తెలుస్తున్నది.

ఆఫీసర్ల సర్వీసు నిబంధనల ప్రకారం పెక్కు రకాలుగా శిక్షలు విధించే అవకాశాలు వున్నాయి. పోతే ఆఫీసర్లకు ఎలాంటి నోటీసులు జారీ చేయాలనేది హోంశాఖవారు ఇప్పుడే నిర్ణయించారు.

ఉన్నత పదవిలో వున్న ఒక ఐ. సి. ఎస్. ఆఫీసరునుంచి కామత్, పటేల్‌లిద్దరూ చిరకాలంగా, సమర్థతతో ప్రభుత్వంలో సర్వీసు చేసి వున్నందున ఇప్పుడు వారిమీద వచ్చిన కేసులను సానుభూతితో పరిశీలించాలని కోరుతున్న విజ్ఞప్తి ఒకటి ప్రభుత్వానికి చేరినట్టు తెలుస్తున్నది. ఇండియా—పాకిస్తాన్ విభజన సంఘంలో సభ్యుడుగా వుండి హెచ్. యం. పటేల్ దేశానికి చేసిన ప్రముఖమైన సేవను గురించి ఈ సందర్భంలో ఉదాహరించారట కూడా.

అదికాక ముంద్రా కంపెనీల షేర్ల బేరంపై దర్యాప్తు చేసిన ఛాగ్లా కమిషన్‌గాని, బోసు కమిషన్‌గాని ఈ వ్యవహారంలో ఈ ఆఫీసర్లు దురుద్దేశ్యంతో వ్యవహరించారనే ఆరోపణలను చేసి వుండనందున కూడా వీరి పట్ల సానుభూతితో కూడిన దృక్పథాన్ని అనుసరించాలని కోరారు.

మొత్తంమీద ఈ విషయా లన్నింటిని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అభిప్రాయం కూడా తెలుసుకున్న పిమ్మట కేంద్ర ప్రభుత్వం పరిశీలించి తగు నిర్ణయానికి రాగలదట.

డాక్టర్ రాధాకృష్ణన్‌కు మైంజ్ యూనివర్సిటీ గౌరవ బిరుదు

మైంజ్, నవంబర్ 18—ఇండియా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్‌కు మైంజ్ విశ్వ విద్యాలయం తత్వశాస్త్రశాఖవారు గౌరవ డాక్టర్ బిరుదం ఇచ్చారు.

ఈ బిరుద ప్రదానోత్సవానికి పశ్చిమ జర్మనీ విదేశాంగ శాఖా మంత్రి డాక్టర్ హెన్రిచ్ వాన్ బ్రెంటానో ముఖ్యులుగా హాజరయ్యారు. బిరుదాన్ని తత్వశాస్త్ర డీన్ ప్రొఫెసర్ వాల్టర్‌మార్క్ ఇచ్చారు.

డాక్టర్ రాధాకృష్ణన్ నేడు వుదయం ఇక్కడికి వచ్చినప్పుడు మైంజ్ విశ్వ విద్యాలయంలోని భారతీయ విద్యార్థులు ఆయనకు పూలదండ వేశారు.

డాక్టర్ రాధాకృష్ణన్ ఆదివారంనాడు పశ్చిమ జర్మనీకి వచ్చారు. నాలుగు రోజులపాటు పశ్చిమ జర్మనీలో ప్రయాణం చేస్తారు. నిన్న ఆయన బాన్ విశ్వవిద్యాలయంలో ప్రసంగించారు.

(3 వ కాలం తరువాయి)

మీదను, ప్రజలతో [illegible] గిందుకోవలెనని [illegible] గించిని చెప్పారు.

"ఇలా [illegible] పొందడంవల్ల, ముందు [illegible] తీర్చుకోవలసిన విధిగా [illegible] తను, విదేశ కరెన్సీ [illegible] బాధ్యత మనమీద [illegible] మనం కష్టపడి కృషి చేయాలి [illegible] దానికి అలవాటు పడాలి. [illegible] వృద్ధికి అనుగుణంగా ఎగుమతులు [illegible]" అని కూడా ఆర్థిక మంత్రి విజ్ఞప్తి చేశారు.

"భూవసతులకు గరిష్ఠ ప్రమాణాల నిర్ణయం రాజ్యాంగ బద్ధమే"

—సుప్రీంకోర్టువారి తీర్పు

న్యూఢిల్లీ, నవంబర్ 18—

ఇండియా సుప్రీంకోర్టు రాజ్యాంగ వ్యవహారాల బెంచీవారు భూవసతులకు గరిష్ఠ ప్రమాణ నిర్ణయంద్వారా సమానంగా భూముల పంపిణీకిగాను బొంబాయి ప్రభుత్వం చేసిన కౌలుదారీ, వ్యవసాయపు భూముల చట్టం (1956) చెల్లుతుందని నేడు తీర్పుచెప్పారు.

అందువల్లనే ఈ చట్టం చెల్లదని కొల్హాపూర్, షోలాపూర్ జిల్లాల భూస్వాములు తెచ్చిన రిట్ పిటిషన్లను త్రోసివేశారు.

1956 ఆగస్టు 1 వ తేదీనుండి బొంబాయి రాష్ట్రంలో అమలులోకి వచ్చిన ఈ చట్టాన్ని సోషలిస్టు పద్ధతి సమాజ స్థాపన లక్ష్యంగాను, సంపదలు, ఉత్పత్తి సాధనాలు కొందరి చేతులలో కేంద్రీకరించబడకుండా వుమ్మడి శ్రేయస్సుకు అనువుగా వ్యవసాయపు భూములపై యాజమాన్యాన్ని, కంట్రోలును వికేంద్రీకరించడానికి, పంపిణీ చేయడానికిగాను దాని ప్రకారం తగిన ఏర్పాట్లు చేశారు.

ఈ చట్టం చెల్లదని భూస్వాములు బొంబాయి హైకోర్టులో సవాలు చేయగా అక్కడ వారి అర్జీలను ముందుగా త్రోసివేశారు.

ఈ అర్జీదారుల తరఫున సుప్రీంకోర్టు ముందు జరిగిన వాదనల సారాంశ మిది: ఈ శాసనానికి సంబంధించిన విషయం మీద అధికారం రాష్ట్ర ప్రభుత్వపు అధికారాల జాబితాలో లేదు కనక రాష్ట్ర శాసన సభకు ఈ చట్టాన్ని చేసే అధికారంలేదు; రాజ్యాంగరీత్యా 14 వ సూత్రం (చట్టం ముందు సమానత్వం) 19వ సూత్రం (ఆస్తిని కలిగివుండడానికి, క్రయవిక్రయాలకు స్వేచ్ఛ) 31 వ సూత్రం (చట్టరీత్యా అధికారంలేకుండా ఆస్తిని తేకుండా చేయడం) ద్వారా తమకుగల పౌరస్వత్వ హక్కులను ఈ చట్టం భంగం కలిగిస్తున్నది.

జస్టిస్ భగవతి తీర్పు చెబుతూ రాజ్యాంగరీత్యా రాష్ట్ర ప్రభుత్వానికిగల అధికారాల జాబితాలో వ్యవసాయపు భూముల సంగతి కూడా వుందని, ఈ శాసనం దానికి వర్తించగలదని అన్నారు.

బొంబాయి రాష్ట్రంలో వ్యవసాయపు సంస్కరణలకుగాను 1948 లోనే శాసనం జరిగిందని, రాజ్యాంగరీత్యా దానిని కాదని సవాలు చేయనప్పుడు, అప్పటి చట్టాన్ని, సోషలిస్టు పద్ధతి సమాజ స్థాపనకుమరికొంత ముందడుగు వేస్తున్న ఇప్పటి చట్టాన్ని కూడా కాదనడానికి వీలు పడదని అన్నారు.

ఈ చట్టం రాజ్యాంగంలోని 31 వ సూత్రానికి వెందుతుందని, దీనివల్ల అర్జీదారుల స్వత్వపు హక్కులకు కూడా భంగం కలిగిందని, కనక 32 వ సూత్రం ప్రకారం ఈ అర్జీలు నిలవవని చెప్పారు.

చివరకు ఈ చట్టం ఆస్తి [illegible] కూడా కాదని న్యాయమూర్తి శ్రీ భగవతి వివరించారు. ఆసామి సొంతంగా సేద్యం చేయడానికి గరిష్ఠమైన భూవసతిని మాత్రమే ఈ చట్టం నిర్ణయించి, అంతకుమించిన భూమిని సాగు చేసుకుంటున్న కౌలుదారులకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నది. అందులోను కౌలుదారు తగిన ధరను ఆసామికి చెల్లిస్తున్నాడు. చివరకు కౌలుదారు కూడా గరిష్ఠ కమతానికి మించిన భూవసతిని కలిగి వుండరాదు. ఈ విధంగా ఆసామి—కౌలుదారు శ్రేయస్సునుద్యమిస్తూ సాధిస్తూ, తద్వారా ఉత్పత్తి సాధనాలు వుమ్మడి శ్రేయస్సుకు విరుద్ధంగా కేవలం ఒకరి చేతిలోనే కేంద్రీకరించబడకుండా ఈ చట్టం చెస్తున్నదని అన్నారు.

విజయవాడలో బాలనేరస్థులకోర్టు

హైదరాబాద్, నవంబర్ 18— విజయవాడలో బాల నేరస్థుల కోర్టుకు సభ్యులుగా శ్రీమతి తోలేటి శేషమ్మ, డాక్టర్ కె. రాజ్యశ్రీ, శ్రీమతి కె. పద్మావతి, శ్రీమతి బి. వి. కృష్ణమూర్తి, శ్రీమతి మల్లాది అన్నపూర్ణ, శ్రీమతి కె. ద్వారక శాంబశివరావు, శ్రీమతి కె. రంగమ్మ రెడ్డిగార్లు నియమితులైనారు. వారు గత అక్టోబర్ 29 వ తేదీనుంచి ఒక సంవత్సరంపాటు అధికారంలో వుంటారు. శ్రీమతి తోలేటి శేషమ్మగారు ప్రిసైడింగ్ మేజిస్ట్రేట్‌గా నియమితులైనారు. ఆక్కినే ఆరుగురు గౌరవ సభ్యులుగా వుంటారు.

రైళ్లలో నేరాల పెరుగుదల

అధికారులు తగు శ్రద్ధ తీసుకోడం లేదని లోకసభలో పలువురు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, నవంబర్ 18—నేడు లోకసభలో రైలు ప్రయాణం భద్రతను గురించి రెండు గంటలపాటు జరిగిన చర్చలో రైళ్లలో నానాటికి హెచ్చివస్తున్న నేరాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్ర ప్రభుత్వం రైల్వే శాఖ సహకరించడంలేదని పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు.

చర్చలో కాంగ్రెస్ సభ్యుడు పండిట్ డి. ఎన్. తివారీ ప్రసంగిస్తూ, గడచిన నాలుగు సంవత్సరాలలో, రైళ్లలోను, స్టేషన్లలోను హత్యలు, దోపిడీలు వంటి నేరాలు మితిమీరి పోయి, రైలు ప్రయాణం భద్రంగా సాగుతుందనే అభిప్రాయం ప్రజలకు పోయిందని అన్నారు. [illegible] బాధ్యత [illegible] ప్రభుత్వానిదే అయినా యూనియన్ రైల్వే శాఖ ఈ విషయంలో తన బాధ్యతను తప్పించుకోవడానికి అవకాశం లేదని ఆయన అన్నారు.

రైళ్లలో శాంతిభద్రతల బాధ్యత గల అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించడం లేదని పండిట్ డి. ఎన్. తివారి, శ్రీ [illegible] (స్వతంత్ర) విమర్శించారు.

శ్రీ [illegible] (కాంగ్రెస్) ప్రసంగిస్తూ, రైల్వే పోలీసు శాఖ రెండు విధాలుగా వున్నట్టు ఉభయ ప్రభుత్వాలవల్ల కాక, రైల్వేలకిందే వుండాలని అన్నారు. రైల్వేల రక్షణకోసం నియమించబడిన దళాలు తమ విధులను నిర్వహించడం లేదని అన్నారు.

శ్రీ కె. ఎ. కె. అంగముత్తు (కమ్యూనిస్టు—మద్రాసు) ప్రసంగిస్తూ రైల్వే అధికారులు [illegible] నిర్లక్ష్యంతో [illegible] నేరాలు అధికమౌతున్నాయని అన్నాడు.

శ్రీ [illegible] (కాంగ్రెస్-పశ్చిమ బెంగాల్) ప్రసంగిస్తూ ప్రస్తుతం రైళ్లలో జరిగే నేరాల బాధ్యత రైల్వే పోలీసులపైన, రైల్వే రక్షణ దళాలపైన లేదని, కనుక ఈ లోపం తొలగించాలని అన్నారు.

గడచిన సంవత్సరం రైళ్లలో 42 హత్యలు, 72 లూటీలు, దోపిడీలు, మూడు కోట్ల రూపాయల విలువగల ఆస్తి అపహరణ జరిగిందని, గడచిన నాలుగు సంవత్సరాలలోను 15 మంది ఆడ ప్రయాణీకులపై దౌర్జన్యం జరిగిందని సభ్యులు విమర్శించారు.

రైల్వేల డిప్యూటీ మంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ చర్చలకు సమాధానం చెబుతూ ఈ నేరాలకు గాబరా పడవలసిన అవసరమేమీ లేదని, ఇండియా రైళ్లలో రోజూ 30 లక్షల మంది ప్రయాణం చేస్తుండగా, దేశంలో నేరాలు హెచ్చుతున్నప్పుడు రైళ్లలోను నేరాలు హెచ్చడం సహజమేనని అన్నాడు. శ్రీ షానవాజ్ ఖాన్ హోంశాఖ ప్రకటించిన 1956 నేరాల నివేదిక ఉదాహరించి దేశంలో ఒక్క దొంగతనాలు మినహాగా అన్ని రకాల నేరాలు హెచ్చాయని అన్నారు. దేశంలో 1956 లో 10,028 హత్యలు జరుగగా, రైళ్లలో 26 మాత్రమే జరిగాయని అన్నారు. ఆయన చెప్పిన వివరాలను బట్టి సదరన్ రైల్వేలో లూటీలు, దోపిడీలు, స్త్రీల అవమానాలు లేనేలేవని, దొంగతనాలు, హత్యలు చాలా తక్కువని అన్నారు.

చర్చలు బుధవారానికి వాయిదా పడ్డాయి.

ఆనందసుధ
బలమును కండ పుష్టిని కలిగించు ఔషధ రాజము
8 ఔన్సులు రు. 3-0-0
శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్స్ రాజమండ్రి.

ఆంధ్రప్రభ 26-11-58

సచిత్ర వార పత్రిక

ఇందులో
"నీ నా అమ్మాయిని [illegible]" సత్యనారాయణ నోటినుండి వెలువడ్డ ఈ వాక్యం [illegible] 'హతోస్మి' అంటూ [illegible] అడిగింది ఎవరు?

—అసమర్థుని సమర్థత

మరో లక్ష మంచి కథానికలు:
నిష్ఫలం; జ్యోతిష్కునికి శుభదినం; ఇంటి పెద్ద; కల్పనలో నిజం; అత్తగారికి; లాఠీసాటి వేరం
నరభక్షకుల నాయకులు—విచిత్ర ప్రపంచం
వరుసు ప్రతిష్ఠ—సీరియల్
శ్రీ రమణాశ్రమ లేఖలు—మరో భాగం ఈ వారమే ఆరంభం
రెండు నాటికలు:
అక్కయ్య పెళ్లి; అలోక సమావేశం
ప్రయాణం.
జూకెట్ల మీదిక; నయాగరా
కాలక్షేపం:
అల్ప ప్రాణులు—గేయం; విజయపథ—సీరియల్; ఇంటూ గుర్తులూ, రైటు మార్కులూ—కథ
రాజఖడ్గం—బొమ్మల కథ
చిత్రపథ
తీరికలేని నర్గీస్—వ్యాసం
తెలుపు-నలుపు
మామూలు శీర్షికలన్నీ
64 పేజీలు వెల: 25 నయాపైసలు



టైగర్
తామర మందు
అమోఘమైన పని శక్తి పెంతమైన నది ఒక్కొక్క బుడ్డితో ఐదు ఎలోప్ఫేడ్ రింగ్ ఇదియు తయారు చేసేవారు:
డి. ఎల్. అమోర్
ప్రైవేట్ లిమిటెడ్.
ఏజంట్లు: జి. కే. సిండికెట్, ఆర్మీనియన్ వీధి, మద్రాసు & ఎర్నాకులం.

చిట్ టెండరు నోటీసు

కాకినాడ పారిశ్రామిక శిక్షణ కేంద్రములో శాలాశాల మరియు వర్కుషాపు, భవనములు కట్టుటకు సీలు వేసిన టెండర్లు ధవళేశ్వరం సర్కిలు సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే వారి కార్యస్థానమందు 10—12—58 సా. 4 గం. ల వరకు తీసుకొనబడును. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులందును వాపసు చేయబడదు.

1. కంట్రాక్టు ఫారము ₹ 2
2. ధరావతు సొమ్ము రు. 9,200/—
3. టెండరు షెడ్యూల్సు ఖరీదు రు. 10.20

అన్ని వివరములు గల టెండరు పత్రములు 28—11—58 తేది నుంచి 7—12—58 తేదీ వరకు సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము నుండి పై జెప్పిన సొమ్ము చెల్లించి పొందవచ్చును.

సూపరింటెండింగు ఇంజనీరు,
ధవళేశ్వరం సర్కిలు.

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for (1) Tender No PA|124|CS|GB9 for supply of 6396 pairs socks worsted woollen army pattern etc. and (2) Tender No PA|123|CS|GB9 for supply of 1074 Nos Jercy Pullover Woollen Khaki Army pattern etc.

టెండరు ఫారములు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ (శ్రీ పి. సెక్షన్), గార్డన్‌రీచ్, కలకత్తా—23 నుండి పొందవచ్చును ఇందుకుగాను కాపీ 1 కి రు. 2/—(వాపసు చేయబడదు) బయటి వూళ్ల ఫరము క్రైవచో ఆయనకు సరాసరి మణి యార్డరు ద్వారా పంపిగాని, లోకల్ ఫరము క్రైవచో ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి ధరు వగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

ఈ రైల్వే చీఫ్ కాషియరుకు 1 వ ఐటమునకు రు. 260, 2 వ ఐటముకురు. 200 ధరావతుసొమ్ము డిపాజిటు చేయవలెను. టెండర్లు ముగింపు తేదీ 15—12—58 మ.12 గం. ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలోలేని ఫరములు టెండర్లతో సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెటున్ను, ధరావతు సొమ్ము డిపాజిట్ రశీదున్ను జతపరిచి పంపవలెను.

స్టోర్సు కంట్రోలరు.

కెనడా ప్రధాని జోహార్లు

(1 వ పేజీ తరువాయి)

ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలపైన నెహ్రూ, డీఫెన్ బేకర్‌లు చర్చిస్తారు. నవంబర్ 24 వ తేదీని సంయుక్తంగా ఒక ప్రకటన చేస్తారు. 22 వ తేదీన ప్లానింగ్ కమిషన్ సభ్యులతో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అమలు గతిపైన, తృతీయ పంచవర్ష ప్రణాళికకు సన్నాహాలు గురించి శ్రీ డీఫెన్ బేకర్ చర్చిస్తాడు. మిగిలిన కామన్‌వెల్త్ దేశాలను సందర్శించడం నిమిత్తం డీఫెన్ బేకర్ బృందం 24 వ తేదీ తర్వాత న్యూఢిల్లీ నుంచి బయలుదేరుతారు.

కెనడా సహాయంలో అధిక భాగం కొలంబో పథకం పరంగా జరుగుతున్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని మిగిలిన కాలానికి ఇండియాకు అవసరమైన విదేశ కరెన్సీని తెలియజేస్తే ఒట్టావా చెయ్యగల సహాయం నిర్ణయించబడగలదని, న్యూఢిల్లీ చర్చలు ఇందుకు కూడా ఉద్దేశించబడినవని తెలుస్తున్నది.

పారిశ్రామిక సహకార సంఘాల నిర్వహణ

జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. వి. రావు వివరణ

హైదరాబాద్, నవంబర్ 18—పరిశ్రమలు, వాణిజ్యశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. వి. రావుగారు నిన్న ఇక్కడ మాట్లాడుతూ, పారిశ్రామిక సహకార సంఘాలను పరిశ్రమలు, వాణిజ్యశాఖకు అప్పగించవలసి ఉద్దేశ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఉత్తరువు జారీ చేయగలదన్నారు. రిజిస్ట్రేషన్ [illegible] జరపడానికి, అప్పులను, గ్రాంటులను [illegible] మంజూరు చేయడానికి ఈ కొత్త పద్ధతి తోడ్పడగలదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ నాసుగ నూనె పరిశ్రమ సహకార సంఘాల ప్రతినిధుల సమావేశంలో డాక్టర్ రావుగారు [illegible] వ్యాప్తికి ఈ చర్య విశేషంగా తోడ్పడగలదని, పారిశ్రామిక సహకార సంఘాలపై పరిశ్రమలు, సహకార శాఖలు రెండింటికి అధికారముండే పద్ధతి రద్దు కాగలదని వివరించారు.

నూనె గానుగ పరిశ్రమ అభివృద్ధి గురించి మాట్లాడుతూ, ప్రతి పదేసి గ్రామాల కొకటి చొప్పున నూనె గానుగ పరిశ్రమ సహకార సంఘాలను, ప్రతి జిల్లా కొక కేంద్ర సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

ఈ సమావేశానికి సికింద్రాబాద్ మాజీ మేయర్ శ్రీ టి. సాంబయ్యగారు అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ నూనెగానుగ పరిశ్రమ సహకార సంఘాల ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయడానికి నియమావళిని రూపొందించే నిమిత్తం పదకొండుమంది సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేయబడింది.

ఆంధ్రప్రభ
ఎడిటర్. నార్ల వెంకటేశ్వర రావు
1958 నవంబర్ 20, గురువారం

ఇండియా; కెనడా

చరిత్ర, భూగోళం, జాతి, మతం, భాష మొదలైన అనుబంధాలు లేకున్నా ఆసియా ఖండంలోని ఇండియా, నూతన ప్రపంచానికి చెందిన కెనడాల మధ్య ఇటీవల కొన్ని సంవత్సరాలుగా వర్ధిల్లిన మైత్రి ఉభయ రాజ్యాలు ఘనంగా చెప్పుకోదగింది.

ఇండియా, కెనడాలు రెండూ కామన్‌వెల్త్‌లో సభ్యత్వం కలిగి వున్నమాట వాస్తవమే. రెండు దేశాలు ఒకదాని నొకటి అర్థం చేసుకోడానికి, ఒకదానితో నొకటి సహకరించడానికి కామన్‌వెల్త్ సంబంధం కొంత వరకు తోడ్పడి కూడా వుండవచ్చు. కాని, కామన్‌వెల్త్‌లో సభ్యత్వం గల దేశాలు ఇంకెన్ని లేవు? వాటి కన్నిటికీ ఇండియా, కెనడాలకు వలె ఇంతటి స్నేహబంధం సమకూరిందా?

కొలంబో ప్రణాళిక ద్వారా కెనడా ఇండియాకేమి, ఆసియాలోని ఇతర రాజ్యాల ఆర్థికోద్ధరణకేమి శక్తివంచన లేకుండా సాయపడుతున్నది. కొరియా విషయంలో, ఇండో-చైనా సందర్భంలో, ఇటీవల లెబనాన్ వ్యవహారంలో కూడా ఇండియా, కెనడాలు సమరస పరిష్కారాలకు, శాంతి సంస్థాపనకు సమిష్టిగా కృషి చేశాయి.

ప్రజాస్వామ్యం ద్వారా ఆర్థికాభ్యుదయాన్ని సాధించబూనిన ఇండియా పరిస్థితులను కెనడా సమగ్రంగా అవగాహన చేసుకొనడమే కాక, ఆసియా జాతులలో ప్రస్ఫుటమౌతున్న రాజకీయ చైతన్యాన్ని సయితం సానుభూతితో తిలకించగల్గడం చేతనే ఇండియా, కెనడాల దృక్పథాలలో ఇట్టి సామ్యం కుదిరింది.

అందుచేతనే అంతర్జాతీయ సమస్యలలో, విశేషించి ప్రాక్పశ్చిమ రాజ్యాల మధ్య జనించే అనేక సంఘర్షణలలో ఇండియా, కెనడాల ప్రతినిధులు సమాధాన కర్తలుగా, శాంతి సంధాతలుగా పాటుపడడం సంభవిస్తున్నది.

ఇరు దేశాల మధ్య ఇట్టి స్నేహానుబంధం పెంపొందడం వల్ల, నిన్నటి దినం ఢిల్లీకి అరుదెంచిన కెనడా ప్రధాని శ్రీ జాన్ డీఫెన్‌బేకర్‌కు ఇండియా హృదయ పూర్వకమైన స్వాగతం అందజెయ్యడమేమి, ప్రపంచ శాంతి సంరక్షణ పట్ల ఇండియా కృషిని, ప్రత్యేకించి ప్రధాని నెహ్రూ పాత్రను కెనడా ప్రధాని ప్రస్తుతించడమేమి లాంఛన ప్రాయంగా భావించదగినవికావు.

జాతి, మత, దేశ భేద మెరుగని నిష్కళంకమైన రెండు విశాల హృదయాలనుంచి వెలువడే భావాలు ఒకదాని కొకటి ఏ విధంగా ప్రతిధ్వనులు కాగలవో పాలం విమానాశ్రయం వద్ద శ్రీ డీఫెన్‌బేకర్, పండిట్ నెహ్రూల ముఖతా వెడలిన ఈ క్రింది సుభాషితాల వల్లనే గ్రహించవచ్చు.

కెనడా ప్రధాని నుద్దేశించి శ్రీ నెహ్రూ "ఒకవిధంగా యోచించిన పక్షంలో మీ రిప్పుడు అడుగుపెట్టినది (మీ ప్రపంచానికి భిన్నమైన) వేరొక ప్రపంచమే అయినా, తరచి చూచినప్పుడు ఇది మరొక ప్రపంచం కాదని మీకే విశదపడగలదు. మిత్రులు పరస్పరం కలుసుకున్నప్పుడు యావత్ప్రపంచం ఒక్కటే" అన్నారు.

ఇండియా ప్రధాని నెహ్రూను గురించి ప్రధాని డీఫెన్ బేకర్ నుడివిన పల్కు లివి: "ప్రపంచ శాంతి సాధనకై మీరు, మీ దేశం చేస్తున్న అవిరళ కృషి ఫలితంగా మీ దేశంలో వలె మా దేశంలో కూడా మీకు సమధికమైన కీర్తి ప్రతిష్ఠ లేర్పడివున్నవి. కామన్‌వెల్త్‌లో మన దేశాలు రెండూ సమాన లక్ష్యాలనిమిత్తం పాటు బడుతున్నవి. మన ఆదర్శాలకు సంబంధించినంత వరకు ప్రాక్పశ్చిమాలకింద ప్రపంచం వేరు కాదు."

ప్రాక్పశ్చిమ రాజ్యాలకు సంబంధించిన సమస్యలలోనే కాదు, ఇండియా, పాకిస్తాన్‌ల మధ్యగల వివాదాల సందర్భంలో కూడా కెనడా ప్రధాని వాస్తవికమైన, నిష్పాక్షికమైన వైఖరినే అవలంబిస్తున్నాడనడానికి ఇటీవల కరాచీలో పాకిస్తాన్ విలేకరులతో ముచ్చటిస్తూ, కాశ్మీర్ సమస్య ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సంప్రతింపుల ద్వారా పరిష్కారం కావలసిందే కాని, ప్లెబిసైట్ నిర్వహణ అప్రస్తుత మని తన అభిప్రాయాన్ని అసందిగ్ధంగా వెలిబుచ్చడమే నిదర్శనం. కాశ్మీర్ సమస్యపై ఇంత విస్పష్టంగా అభిప్రాయాన్ని ప్రకటించిన పాశ్చాత్య రాజ్యాంగ వేత్తలలో కెనడా ప్రధాని శ్రీ డీఫెన్ బేకరే ప్రప్రథముడు.

ప్రస్తుతం ఇండియాకు కెనడా ప్రధాని రాకవల్ల, ఇండియా, కెనడా ప్రధానుల సంభాషణల ఫలితంగా ఉభయదేశాల సంబంధ బాంధవ్యాలు మరింత దృఢతరం కాగలవనడానికి అనుమానం లేదు.

హరిజనులకు విద్యా సౌకర్యం

విద్యాసంస్థల అధికారులకు శ్రీ వేముల కూర్మయ్యగారి విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 16— శాసన సభ్యులు శ్రీ వేముల కూర్మయ్యగారు ఇలా వ్రాస్తున్నారు:

"హరిజన విద్యార్థులకు అన్ని విద్యా సంస్థలలోను 10 సంవత్సరాల వరకు ఉచిత విద్య గరపడానికి మద్రాసు ఉమ్మడి ప్రభుత్వం 1947 లో ఒక జీ.వోను చేసింది. ఆ పది సంవత్సరాల గడువు 1958 తో ముగిసినది. విద్యా సంస్థలు హరిజన విద్యార్థులను జీతములు చెల్లించవలసిందిగా వొత్తిడి చేస్తున్నట్లు, కొన్ని విద్యాసంస్థలు జీతాలు చెల్లించలేని విద్యార్థుల పేర్లను రిజిస్టర్‌ల నుంచి తొలగించినట్లు నాకు అనేక జిల్లాల నుంచి ఉత్తరాలు వచ్చుచుండుటచేత మొన్న (14—11—58) హరిజన మంత్రిని, సాంఘిక సంక్షేమ డైరెక్టర్ గారిని కలుసుకున్నాను.

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత పది సంవత్సరాల జి. వోను మరి 5 సంవత్సరాలకు పొడిగిస్తూ ఆర్డరులు జారీ చేసింది. అన్ని హైస్కూళ్లలోను హరిజన విద్యార్థులకు మరి 5 సంవత్సరాలపాటు ఉచిత విద్య గరపబడగలదు. ఈ సౌకర్యం కాలేజీ విద్యార్థులకు గూడా వర్తింపజేయుటకు ప్రభుత్వం సానుభూతితో ఆలోచిస్తున్నది. విద్యాశాఖ డైరెక్టర్ పై ఆర్డరులను త్వరలోనే అన్ని విద్యా సంస్థలకు జారీ చేయబోతున్నది. విద్యా సంస్థలు ఆర్డరులు వచ్చువరకు హరిజన విద్యార్థుల పట్ల కొంత సానుభూతి చూపగోరుతున్నాను."

ఆంధ్ర యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ఎన్నిక వాయిదా

(మన విలేకరి)

నిడుబ్రోలు, నవంబర్ 14— డిసెంబర్ 8 వ తేదీన జరుగవలసివున్న ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఎన్నికను నాలుగు నెలల కాలం వాయిదా వేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

ప్రస్తుత వైస్ ఛాన్సలర్ కాలపరిమితి డిసెంబర్ 8 వ తేదీతో అయిపోతుంది. ఆంధ్రా యూనివర్శిటీ చట్టం సెక్షన్ 12(1) ప్రకారం కొత్తగా ఎన్నిక జరుగవలసి వున్నది.

ఈ చట్టాన్ని సవరించి చేర్పులు తగ్గింపులతో సహా వైస్ ఛాన్సలర్ పదవికి సంబంధించిన నిర్ణయాలతో సహా ప్రభుత్వం ఒక చట్టాన్ని చెయ్యబోతున్నదని, అందువల్ల ఈ ఎన్నిక వాయిదా అవసరమైందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన ఉత్తరువులో తెలియజేసింది.

న్యూఢిల్లీ, నవంబర్ 18—కేంద్ర సమాచార ఆకాశవాణి మంత్రిత్వశాఖకు చెందిన సంగీత కేంద్ర సలహా సంస్థ సభ్యులుగా యీ క్రింది వారిని నియమించారు. డాక్టర్ యస్. యన్. రతన్ జాంకర్, ఉపాధ్యక్షులు, ఇందిరా కళా సంగీత విశ్వ విద్యాలయం, మధ్యప్రదేశ్, శ్రీ న్యాయమూర్తి డి. ఎల్. వెంకట్రామయ్యర్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి, డాక్టర్ వి. రాఘవన్, సంస్కృతంలో ప్రొఫెసర్, మద్రాసు విశ్వ విద్యాలయం, వీరు 1958 ఆగస్టు 25 నుంచి మరొక రెండు సంవత్సరాలపాటు సభ్యులుగా వుంటారు.



సమాధుల సహనిర్మాణం

సూడాన్‌లో ప్రభుత్వాధికారాన్ని స్వాధీనం చేసుకున్న జనరల్ అబ్బౌద్ పార్లమెంటును, అన్ని రాజకీయ పక్షాలను రద్దుచేసి, వార్తా పత్రికలను మూసివేయవలసిందిగా ఉత్తరువు చేశాడు.

వరద బాధితులకు ప్రభుత్వ సహాయం

సాధ్యమైనంతవరకు విధిగా చెయ్యగలదని విశాఖజిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి వివరణ

ప్రభుత్వంపై పూర్తిగా ఆధారపడరాదని కూడా వివరణ

యలమంచిలి, నవంబర్ 19—ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నిన్నటినుంచి విశాఖ జిల్లాలోని వరదపీడిత ప్రాంతాలలో పర్యటన చేస్తున్నారు. నిన్న పాయకరావుపేటలో అసిస్టెంటు కలెక్టర్, తహసీల్దార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (విశాఖపట్నం) స్పెషల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (అవకాపల్లి) హైవేస్ అసిస్టెంట్ ఇంజనీర్లు, జిల్లా ఆరోగ్య, వైద్య శాఖాధికారులు ముఖ్యమంత్రి వెంటవున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కూడా ముఖ్యమంత్రితో కూడా వున్నారు.

మిడిల్ స్కూలులో బహిరంగ సభ ఏర్పాటు చెయ్యబడింది. పంచాయతీ బోర్డు తరఫున శ్రీ డి. కులివెంకటరావుగారు ముఖ్యమంత్రికి మెమొరాండం సమర్పించారు. శ్రీ గద్దం సన్యాసిరాజుగారు మాట్లాడుతూ వరద బాధితులకు ప్రజలు యథాశక్తి సహాయం చెయ్యవలసిందిగా కోరారు. తరువాత ముఖ్యమంత్రి ప్రభృతులు రాయవరం వెళ్లారు.

తాలూకా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ డి. రామమూర్తిగారు పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ డి. అప్పన్నగారు ముఖ్యమంత్రికి స్వాగత మిచ్చారు. ముఖ్యమంత్రి ప్రభృతులకు అల్పాహార విందు చేశారు. తరువాత బహిరంగ సభ జరుపబడింది.

రాయవరం పంచాయతీ బోర్డు తరఫున, శారద నది వరద బాధితుల రైతుల తరఫున ముఖ్యమంత్రికి వినతి పత్రాలు సమర్పించబడినవి. వరద బాధితులకు సహాయం చెయ్యవలసిందిగా అర్థించారు. వరాహా నదికి రాయవరం దగ్గర వంతెన నిర్మించవలసిందిగా కోరారు.

అక్కడనుంచి ముఖ్యమంత్రి ప్రభృతులు యలమంచిలిమీదుగా జంతపాలెం వెళ్లారు. అక్కడ 1200 నుంచి 1500 అడుగుల మేరకు రెండు పెద్ద గండ్లు పడినవి. తరువాత వారు శారద నది తీరానికి వచ్చారు. అక్కడ శాసన సభ్యులు శ్రీ వి. అప్పారావు, ప్రభృతులు ముఖ్యమంత్రికి స్వాగత మిచ్చారు. బహిరంగ సభ ఏర్పాటు చెయ్యబడింది. రెండువేల మంది వరద పీడితులు సభకు వచ్చారు. పిదప ముఖ్యమంత్రి ప్రభృతులు యలమంచిలికి తిరిగివచ్చారు. శ్రీ పైడియ్యనాయుడుగారు ముఖ్యమంత్రికి, పరివారానికి నరసింగపల్లిలో కొత్తగా నిర్మించబడిన సహకార గిడ్డంగిలో విందుచేశారు. యలమంచిలి తాలూకా ఆఫీసులో బహిరంగ సభ జరుపబడింది. శ్రీయుతులు వి. సూర్యనారాయణ రాజు, వి. శ్రీహరిగార్లు ముఖ్యమంత్రికి స్వాగత మిచ్చారు. పంచాయితీబోర్డు తరఫున, రైతుల తరఫున, కిసాన్ కాంగ్రెస్ తరఫున ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రాలు సమర్పించబడినవి. శారద నది వరద పీడిత రైతుల తరఫున సమర్పించబడిన మెమొరాండంలో నదికి పడిన గండ్లు, రైతులకు వాటిల్లిన నష్టాల వివరాలు తెలియజెయ్యబడినది. అందుకు కావలసిన సహాయం గురించి వివరించబడింది.

పాయకరావుపేట, రాయవరం, మేలుపల్లి, యలమంచిలి గ్రామాలలో జరిగిన సభలలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రసంగిస్తూ, వరద ఒత్తిడివల్ల [illegible] ఈ ప్రాంతాలకు రాలేకపోయినానని తెలియజేశారు. తాను ఢిల్లీకి వెళ్లి ప్రధాని నెహ్రూను వరద బాధితులకు సహాయం చెయ్యవలసిందని కోరానని, ఈ ప్రాంతాలను చూడడానికి రెవిన్యూ మంత్రి శ్రీ కళావెంకటరావుగారిని పంపానని చెప్పారు. ప్రధాని వెంటనే 15 వేల రూపాయలిచ్చారని తెలియజేశారు.

పూర్వకాలంలో కూడా వరదలు వస్తుండేవే నష్టాలు కలుగుతుండేవేగాని రాకపోకల సౌకర్యాలు, వార్తా ప్రసార సౌకర్యాలు లేకపోవడంచేత ఎక్కడ ఎంత నష్టం సంభవించేదో యితరులకు తెలిసేది కాదన్నారు. బాధితులకు ఇతర ప్రాంతాలకు సహాయం లభించేది కాదని చెప్పారు. ఈ రోజులలో వార్తలు తీవ్రంగా వ్యాపిస్తున్నవని, సహాయం అందజెయ్యబడుతున్నదని చెప్పారు.

"ఈ ప్రాంతాలలో పంటలు నష్టమైపోయినవన్నమాట నిజం. పొలాలలో ఇసుకమేటలు వేసినవి. శిస్తు రెమిషన్ యిచ్చి తీరవలసినదే. ఇది ముఖ్యంగా జరగవలసిన పనే. వరదలు రావడం, పంటలు నష్టం కావడం మామూలే. ఇటీవల కడప, కర్నూలు జిల్లాలలో వరదలు వచ్చినవి. ఇంతమాత్రంచేత రైతులు అధైర్యపడరాదు" అని ముఖ్యమంత్రి అన్నారు. ఆయన యింకా ఇలా చెప్పారు:

"సహాయం మూడు విధాల చెయ్యవచ్చు. పేదలకు సర్వవిధాల సహాయం చెయ్యబడగలదు. మధ్య తరగతివారికి ప్రభుత్వం సహాయం చెయ్యగలదు. మిగిలిన సగం ఋణ రూపంలో సహాయం చెయ్యగలదు. దరికుంకు పూర్తిగా ఋణ సహాయమే చెయ్యగలదు. ఇసుక మేటలన్నిటినీ వెంటనే తొలగించడం సాధ్యంకాదు. ఇందుకు కొంత వ్యవధికావాలి. సాధ్యమైన సర్వసహాయం చెయ్యవలసిందిగా కలెక్టరుకు ఉత్తరువు లివ్వబడగలవు. పంటలను పరిశీలించి, రెమిషన్ యివ్వవలసిందిగా కూడా ఉత్తరువు లివ్వబడగలవు.

"గండ్లు పూడ్చవలసిందిగా, కాల్వలు, చెరువులు బాగు చెయ్యవలసిందిగా ఇంజనీరింగ్ సిబ్బందికి ఉత్తరువు లివ్వబడగలవు. రైతులు నిరుత్సాహపడరాదని, వారికి కావలసిన సహాయం మంతటికి కేవలం ప్రభుత్వంపైనే ఆధారపడరాదని, ప్రభుత్వం ప్రజలకు శక్తివంచనలేకుండా సహాయం చేస్తున్నది కనుక ప్రజలు కూడా ప్రభుత్వాన్ని శక్తివంచన లేకుండా బలపరచాలని కోరుతున్నాను."

రాయవరం ప్రజలు వరద బాధితులకు 290 రూపాయలు విరాళం సేకరించి యిచ్చారు. శ్రీ సి. వి. సూర్యనారాయణ రాజుగారు వందన సమర్పణ చేశారు.

తరువాత ముఖ్యమంత్రి 115 కొత్త చీరలు, ధోవతులు వరద బాధితులకు పంచిపెట్టారు. ఈ వస్త్రాలను విశాఖపట్నం వరదబాధితుల సహాయ సంఘం సేవా సమాజం ద్వారా పంపినది.

శ్రీ బి. ఎల్. నారాయణగారు చేసిన విందులో పాల్గొని ముఖ్యమంత్రి ప్రభృతులు అనకాపల్లి వెళ్లారు.

అప్పీలులో మరణశిక్ష రద్దు: హైకోర్టు తీర్పు

హైదరాబాద్, నవంబర్ 18—సికిందరాబాద్ సెషన్సు జడ్జి "జటప్రోలువాని హత్య కేసు"లో నిందితుడైన ఒక వ్యక్తికి విధించిన మరణ శిక్షను రద్దుచేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి తీర్పు చెప్పింది.

ఆ బెంచిలో న్యాయమూర్తి శ్రీ మనోహర ప్రసాద్, న్యాయమూర్తి శ్రీ ఎస్. [illegible] గార్లు వున్నారు.

న్యాయమూర్తులు [illegible] కేసులో ప్రత్యక్ష సాక్ష్యం [illegible] అన్నారు.

న్యూఢిల్లీ, నవంబర్ 18—1958—59 వ సంవత్సరంలో తంతి, తపాలా శాఖకు మొత్తం 256 లక్షల రూపాయల విలువైన భాగాలర్డరులో వాడే కేబుళ్లు అవసరమవుతాయి. ఇందులో 162 లక్షల రూపాయల విలువైన కేబుళ్లను హిందూస్తాన్ కేబుల్స్ లిమిటెడ్ సంస్థ ఉత్పత్తి చేస్తోంది. 98 లక్షల రూపాయల విలువైన కేబుళ్లు దిగుమతి అవుతాయి.

ఈవాళ లోకసభలో శ్రీ [illegible] అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం యిస్తూ కేంద్ర రవాణా, కమ్యూనికేషన్ల శాఖా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ పై విషయం తెలియజేశారు.

అకౌంటెంట్ హత్యకేసు

మరికొన్ని వివరాలు

మద్రాసు, నవంబర్ 19—ఆంధ్ర బ్యాంకి త్యాగరాజనగర్ బ్రాంచి అకౌంటెంట్ సూర్యనారాయణ హత్య కేసు ముద్దాయి హత్యకు ముందు, వెనుకా జరిపిన చర్యల స్పష్టరూపం సిటీ పోలీసులకు చాలవరకు తెలియవచ్చింది.

ఇక మిగిలిందల్లా పరారీలోవున్న ఇద్దరు పంజాబీల ఆచూకీ తెలియడం. పోలీసు తీవ్రంగా దర్యాప్తు జరుపుతున్నారు.

సూర్యనారాయణ శవం దొరికిన ప్రాంతానికి నిన్న స్పెషల్ పోలీసులు వెళ్లి అక్కడికి మైలు దూరంలో వెదకగా తొమ్మిదంగుళాల పొడవు కత్తి, నాలుగంగుళాల పిడి గల ఒక బిచ్చువా, 16,250 రూపాయల ఆంధ్ర బ్యాంకి చెక్కు, దానిని మార్చవలసిందని కోరుతూ వ్రాసిన దానికి చెక్కిన ఒక వుత్తరం, ఆంధ్ర బ్యాంకి తాలూకు ఇతర కాయితాలు, మరొక ప్రయివేటు చెక్కు దొరికాయి. కాని, ఆ చెక్కులో వ్రాసిన మొత్తం ఎంతో స్పష్టంగా తెలియడం లేదు. అక్కడి పొదలు వెదుకుతుండగా వాటితో పాటు ఒక తనఖా వ్యాపారి టికెట్టు, "రేపు మిమ్మల్ని చూస్తాను" అని ముద్దాయి నారాయణస్వామి వ్రాసినట్లు చెప్పబడుతున్న వుత్తరం దొరికాయి.

నిన్న దొరికిన ఈ వస్తువులు రక్తంతో తడిశాయని పోలీసులు తెలుపుతున్నారు.

సిటీ పోలీసు క్రైం బ్రాంచి వారు ఈ నేరం దర్యాప్తు చేస్తున్నారు.

మద్రాసు, నవంబర్ 19—ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్, దక్షిణ భారత హిందీ ప్రచార సభ స్నాతకోత్సవ సభలో ప్రసంగిస్తారు. నవంబర్ 23 వ తేదీ సాయంకాలం అయిదు గంటలకు త్యాగరాయనగర్‌లోని కళామండపంలో ఈ సభ జరుగుతుంది.

దేశీయ వైద్య విధానాల వ్యాప్తి

గవర్నర్ శ్రీ సచార్ సూచనలు

హైదరాబాద్, నవంబర్ 18—గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నిన్న ఇక్కడ యునానీ, ఆయుర్వేద విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ, దేశీయ వైద్య విధానాలను సక్రమంగా ఆచరించినప్పుడు ప్రజలలో విశ్వాసం పెంపొందగలదని తెలిపారు.

యునానీ ఆయుర్వేద వైద్యులలో కొందరు అల్లోపతి మందులను ఉపయోగిస్తున్నారని, అట్టి పద్ధతి దేశీయ వైద్య విధానాల ప్రాశస్త్యం గురించి ప్రచారం జరపడానికి తోడ్పడజాలదని, వైద్య విధానాలలో శిక్షణపొంది, అర్హతలను సంపాదించిన తర్వాత గ్రామ ప్రాంతాలకు వెళ్లి వైద్యసేవ చేయవలసిందిగా విద్యార్థులకు ఆయన ఉద్బోధించారు.

ఆయుర్వేదం, యునానీ కాలేజీ విద్యార్థి సంఘంవారు సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ, ఆయుర్వేదం, యునానీ వైద్య విధానాలు ప్రాచీనమైనవని, అల్లోపతి వైద్యం వ్యయభారతమైనదని. దేశీయ వైద్య విధానాలే ప్రజలకు అందుబాటులో వున్నవని గవర్నర్ శ్రీ సచార్ పేర్కొన్నారు.

ఈ కాలేజీకి గవర్నర్ రాగానే ఆరోగ్యశాఖ డిప్యూటీ సెక్రటరీ శ్రీ ఎ. కె. గోపాలన్, దేశీయ వైద్యం స్పెషల్ ఆఫీసర్ శ్రీ విశ్వేశ్వరశాస్త్రి ప్రభృతులు స్వాగతం చెప్పారు.

నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో 1587 విత్తనాల ఫారంలు ఏర్పరచాలని లక్ష్యంగా పెట్టుకొన్నారని, వీటిలో 1519 బీజ క్షేత్రాలు బహుశా నెలకొల్పవచ్చునని ఆహార, వ్యవసాయ మంత్రి ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు లోకసభలో లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. క్షేత్రాలకోసం భూమి సంపాదించే సమస్య పరిష్కరించడం చాలావరకు సులభమైందన్నారు.

సొంత సేద్యానికి గరిష్ఠ కమతాల నిర్ణయం

సాలుకు 3,600 రూపాయల నికర రాబడికి మించరాదని కేంద్ర సంఘం స్పష్టీకరణ

బెంగళూరు, నవంబర్ 18—

ప్లానింగ్ కమిషన్‌కు చెందిన కేంద్ర భూసంస్కరణల సంఘంవారు, ఇప్పటి భూవసతులకు గరిష్ఠ ప్రమాణాల నిర్ణయానికి కూడా ప్రాతిపదిక, సాలుకు 3,600 రూపాయల నికరరాబడికి మించకుండా వుండాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడిచ్చే సాలుకు 1200 నికర రాబడి వచ్చేది కుటుంబ కమతంగా నిర్ణయించినప్పటికీ, గరిష్ఠ కమతం మాత్రం సాలుకు 3,600 రూపాయల నికర రాబడి వచ్చేదిగా వుండాలని మైసూరు ప్రభుత్వానికి సూచించారు.

హెచ్చుమంది భాగస్తులతో వుండే పెద్ద కుటుంబాలకు గరిష్ఠ ప్రమాణానికి మించిన భూమిని వుంచడానికి కేంద్ర సంఘంవారు కాదనలేదు కాని, ఇలా [illegible] భూమిని, గరిష్ఠ ప్రమాణానికి (3,600 రూపాయల ఆదాయం వచ్చేదానికి) రెట్టింపుకు మించరాదని [illegible]

[illegible] ప్లానింగ్ కమిషన్ [illegible] మైసూరు కాంగ్రెసు [illegible] భూసంస్కరణలపై [illegible] ప్రారంభించింది.

ఇదివరకే మైసూరు ప్రభుత్వం ఇప్పటి ముఖ్యమంత్రి శ్రీ జెట్టి అధ్యక్షతను నియమించిన భూసంస్కరణల సంఘంవారు, యిజమాని [illegible] సాలుకు 1,200 రూపాయల నికర రాబడి వచ్చే భూవసతిని కుటుంబ కమతంగా పరిగణించాలని సిఫారసు చేశారు. మొత్తం రాబడిలో సగం వ్యవసాయపు ఖర్చులకు పోగా, సగం నికర రాబడిగా పరిగణించాలన్నారు. ఇలా కుటుంబ కమతాల విస్తీర్ణాన్ని [illegible]

[illegible] కౌలుదార్లకు [illegible] ఇవ్వాలని [illegible] సాగుకు [illegible] సంవత్సరాల [illegible] నోటీసు వుండాలని [illegible] సూచించింది. కౌలు రేట్లను [illegible] అని కూడా సూచించారు. ఈ [illegible] ప్లానింగ్ కమిషన్ [illegible] సంఘంవారు ఆమోదించారు.

హైదరాబాద్ వార్తలు

హైదరాబాద్, నవంబర్ 18—[illegible] సికిందరాబాద్‌లోని [illegible] కాలేజి హైస్కూల్ [illegible] ప్రారంభోత్సవం చేశారు. శ్రీ గోపాలశాస్త్రిగారు సభకు అధ్యక్షత వహించారు. [illegible] రచించిన "[illegible]" అను నాటకాన్ని [illegible] ప్రదర్శించారు.

* * * *

న్యాయమూర్తి శ్రీ పి. రంగనాథం చెట్టిగారు నిన్న సాయంకాలం సికింద్రాబాద్‌లో దండు హాస్టల్‌కు ప్రారంభోత్సవం చేశారు. దండు కుటుంబంవారు ఈ హాస్టల్‌ను కట్టించారు. ట్రస్టీలు శ్రీ దండు వెంకయ్య, శ్రీ దండు బాలనరసయ్యగార్లు అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ దండు రంగయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. న్యాయమూర్తి శ్రీ రంగనాథం చెట్టిగారు దాతలను ప్రశంసించారు.

* * * *

ఆంధ్ర సాంస్కృతికోత్సవాల నిర్వహణ సంఘం ఏర్పడిన సమావేశం గత వారాంతంలో జరిగింది. ఈ సంఘం 44 కళాశాలలకు ప్రాతినిధ్యం వహిస్తున్నది. డాక్టర్ వి. మధుసూదన రెడ్డిగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు. పదకొండు మంది సభ్యులతో మేనేజింగ్ కమిటీ ఏర్పాటు చేయబడింది.

* * * *

ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం హైదరాబాద్‌లో జనవరి 4 వ తేదీన జరుగుతుంది.

* * * *

గత వారంలో ఇక్కడ న్యూసైన్స్ కాలేజీలో ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి. తోపే అధ్యక్షతను మౌలానా అబుల్ కలాం ఆజాద్ మెమోరియల్ రోలింగ్ ట్రాఫీ వక్తృత్వపు పోటీ జరిగింది. వివిధ కళాశాలలకు చెందిన దాదాపు 40 జట్లు పాల్గొన్నవి. నూతన విద్యా సమితివారు ఈ పోటీలు నిర్వహించారు. ఈ సమితివారు తెలంగాణా ప్రాంతంలో కొన్ని కాలేజీలను, హైస్కూల్స్‌ను నడుపుతున్నారు. తెలుగు, హిందీ, ఉర్దూ భాషలలో వక్తృత్వపు పోటీలు జరిగినవి.

* * * *

ఆంధ్రప్రదేశ్ ఇంజనీర్ల అసోసియేషన్ కార్యవర్గం సమావేశం గత ఆదివారంనాడు జరిగింది. ఆంధ్ర, తెలంగాణా ఉద్యోగాల లీనీకరణ సమస్యల గురించి చర్చలు జరిగినవి. జూనియర్ ఇంజనీర్ల కోరికలను పరిశీలించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయబడింది.

* * * *

జాతీయ బాలల వారోత్సవాల సందర్భంగా ఆంధ్ర బాలానంద సంఘంవారు గత రాత్రి వినోద ప్రదర్శనాలు జరిపారు. ఈ ఉత్సవానికి హాజరైన వారిలో శ్రీమతి నాగరత్నమ్మ సంజీవరెడ్డి, కౌన్సిల్ చెయిర్మన్ శ్రీమాడపాటి హనుమంతరావుగార్లు కలరు.

* * *

గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్, శ్రీమతి లలితా సచార్ ఆదిలాబాద్ జిల్లాలో రెండు రోజులపాటు పర్యటన జరిపి నిన్న రాజధానికి తిరిగివచ్చారు. కడం, రావణీపేట ప్రాంతాలను గవర్నర్ సందర్శించారు. కడంలో శ్రీ జి. నారాయణ రెడ్డి (ఎం. ఎల్. ఏ.) శ్రీ సీతాంబరరావు (ఎం. ఎల్. ఏ.) గార్లు గవర్నర్‌ను కలుసుకొని ప్రజల కోరికల గురించి తెలియజేస్తూ మెమొరాండం సమర్పించారు.

* * *

హైదరాబాద్ ఆర్య సమాజ్‌లో విభిన్న వర్గాల మధ్య సామరస్యం సాధింపబడింది. హైదరాబాద్ మాజీ మంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ (ఎం.పి.) జోక్యం కలిగించుకొని విభేదాలను తొలగింపజేయడంలో కృతకృత్యులైనారు.

* * *

హైదరాబాద్ స్టేట్ బ్యాంకిలో పబ్లిక్ అకౌంట్స్ శాఖకు చెందిన 230 మంది ఉద్యోగులను గత అక్టోబర్ 1 వ తేదీనుంచి స్టేట్ బ్యాంకి ఉద్యోగులుగా పరిగణించడానికి నిశ్చయింపబడింది. ఈ ఉద్యోగులు వెనుకటి హైదరాబాద్ ప్రభుత్వం సర్వీసులో వున్నవారే. గత పదేళ్లుగా వారి భవితవ్యంపై నిర్ణయం జరగకుండా వున్నది.

* * *

పంజాబ్‌లోని తారాదేవిలో జరిగిన వివిధ రాష్ట్రాల జూనియర్ రెడ్‌క్రాస్ కేంద్రానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రతినిధివర్గంవారు నేడు తిరిగి వచ్చారు. ఈ ప్రతినిధివర్గంలో రెడ్‌క్రాస్ సొసైటీకి చెందిన ఆరుగురు జూనియర్లు, ముగ్గురు కౌన్సెలర్లు కలరు. ఈ కేంద్రం పది రోజులపాటు జరిగింది.

* * *

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి డాక్టర్ రాజబహదూర్ గౌడ్ (ఎం.పి.) గారు నిన్న ఇక్కడ ట్రేడ్ యూనియన్ కార్యకర్తలకు ఏర్పాటు చేయబడిన శిక్షణ తరగతులకు ప్రారంభోత్సవం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆఫీసులో ఏర్పాటు చేయబడిన ఈ తరగతులు పదిరోజులపాటు జరుగుతాయి. ఈ తరగతులకు 50 మందికిపైగా కార్యకర్తలు హాజరైనారు.

* * * *

సికిందరాబాద్ పోలీసులు నిన్న అమృత్‌సింగ్ అను విద్యార్థిని అరెస్టు చేశారు. అతని వయస్సు సుమారు 20 సంవత్సరాలు. నిజామాబాద్ డిప్యూటీ కలెక్టర్ శ్రీ ఎస్. ఆర్. నాయుడుగారి ఇంటిలో నవంబర్ 12 వ తేదీ రాత్రి కొన్ని నగలు దొంగిలింపబడినవి. ఈ సందర్భంలోనే అమృత్‌సింగ్ అరెస్టు చేయబడ్డాడు.

* * *

బొలారం పోలీస్ స్టేషన్‌కు చెందిన సబ్—ఇన్‌స్పెక్టర్ శ్రీ దయాకరరావు తిరిగి పదవిలో నియమింపబడ్డారు. బొలారం వర్తకుని కొట్టినట్లు ఆరోపింపబడిన నేరంపై ఆయన సస్పెన్షన్‌లో వుంచబడ్డారు. ఇప్పుడు శాఖస్థాయిలో విచారణ జరగడం పూర్తి అయిన తర్వాత ఆయన తిరిగి పదవిలో నియమింపబడ్డారు.

న్యూఢిల్లీ, నవంబర్ 18—1958 నవంబర్ నుంచి 1959 ఏప్రిల్ వరకుగల కాలంలో నువ్వుల నూనె వ్యాపారం చేసే ఎగుమతిదార్లు దేశంనుంచి ఎగుమతి చేసేందుకుగాను 5 వేల టన్నుల నువ్వులు కేటాయించాలని ఇండియా ప్రభుత్వంవారు నిర్ణయించారు.

ఇండియాకు బ్రిటన్ ఆర్థిక సహాయం

బ్రిటిష్ పార్లమెంటులో ప్రకటన

లండన్, నవంబర్ 17—ఇండియా ప్రభుత్వానికి బ్రిటన్ వెయ్యించిన ఆర్థిక సహాయం గురించి నేడు పార్లమెంటులో కామన్వెల్త్ సంబంధాల అండర్ సెక్రెటరీ శ్రీ సెసిల్ ఆల్పోర్ట్ ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ వివరించాడు. ప్రభుత్వ సహాయం గురించి క్రిందటి శుక్రవారంనాడే అధికార ప్రకటన వెలువడిన విషయం చదువరులకు విదితమే.

బ్రిటన్ దాదాపు 385 లక్షల స్టెర్లింగ్ పౌనుల మేరకు సహాయం చెయ్యటానికి అంగీకరించింది. ఇందులో కోటి పౌనులు సెన్నములకింద 1962, 1963 లోను, 1964 లో కొంతకాలానికి చెల్లించవలసిన మొత్తంలో ముందుగా యిచ్చి వేయాలని నిర్ణయించబడిందని శ్రీ ఆల్పోర్ట్ వివరించాడు.

మిగిలిన 285 లక్షల పౌనులు ఎక్స్పోర్ట్స్ గ్యారంటీస్ ఆక్టు (1949) మూలంగా సెక్షన్ కింద ఋణంగా ఇవ్వబడుతుందని ఆయన తెలియజేశాడు.

ఈ సందర్భంగా ఇండియా ప్రభుత్వంతో చర్చలు కొనసాగింపబడుతున్నట్లు ఆయన వెల్లడించాడు కూడా.

డిసెంబర్ మొదటితేదీ క్విట్ ఆఫ్రికా దినంగా పరిగణించాలి

ఆసియా, ఆఫ్రికాల ప్రజలకు విజ్ఞాపన

కయిరో, నవంబర్ 16—'ఇంపీరియలిస్టులు ఆఫ్రికానుంచి నిర్గమించాలి' అనే ఉద్యమ ప్రారంభాన్ని సూచించే ప్రకటనను, డిసెంబర్ మొదటి తేదీని 'క్విట్ ఆఫ్రికా' దినంగా పరిగణించాలి అనే ప్రకటనను ఆఫ్రో-ఏషియన్ ప్రజల స్నేహాభివృద్ధి సాధన సమితి కార్యవర్గం నేడు వెలువరించింది.

సోవియెట్ యూనియన్ సహా 40 ఆఫ్రో-ఏషియన్ రాజ్యాలకుపైగా గత జనవరిలో యిక్కడ సమావేశం జరిపిన పిమ్మటనే ఈ కార్యవర్గం ఏర్పాటు చెయ్యబడింది. ఈ కార్యవర్గానికి ఒక ఈజిప్షియన్ నాయకుడు సెక్రెటరీ; ఏడుమంది కార్యదర్శులు వున్నారు. వీరిలో కొందరు రష్యా, కమ్యూనిస్టు చైనాలకు చెందిన వారు కూడా వున్నారు.

డిసెంబర్ మొదటి తేదీని ఆసియాలోనూ, ఆఫ్రికాలోను కూడా ప్రజలు సమావేశాలు, ప్రదర్శనలు పెద్ద ఎత్తున జరిపాలని, యిదే ఇంపీరియలిస్టులు వైదొలగడానికి తుది నోటీసుగా పరిగణించబడాలని పేట ప్రకటన ఉద్ఘాటించింది.

ఉగాండాలో బ్రిటిష్ ప్రభుత్వం జరిపించిన ఎన్నికల తంతును, టీగల్ రెఫరెండమ్ను ఈ ప్రకటన నిరసించింది కూడా.

రాక్ ఫెల్లర్ సంస్థ విరాళాలు

న్యూయార్క్, నవంబర్ 17—రాక్ఫెల్లర్ ఫౌండేషన్ విదేశ సంస్థలకు, వ్యక్తులకు గ్రాంటులను ప్రకటించింది. ఢిల్లీ యూనివర్సిటీలో ప్రవేశపెట్టబడనున్న భారత, పాశ్చాత్య సంగీత రీతుల పరిశోధనకు 1,92,000 రూపాయలు, 65,000 డాలర్లు యిచ్చింది. ఇంకా మద్రాసు, ఢిల్లీ యూనివర్సిటీలకు, గ్వాలియర్, పూనాలలోని విద్యా సంస్థలకు రాక్ఫెల్లర్ సంస్థ విరాళాలిచ్చింది.

జనరల్ అబ్బౌద్ ప్రధానిగ సూడాన్‌లో కొత్తమంత్రివర్గం

13 మంది సభ్యులతో విప్లవ సలహా సంఘం కూడా ఏర్పడినట్లు ప్రకటన

కయిరో, నవంబర్ 18

సూడాన్ ప్రభుత్వంనుంచి అధికారం కైవసం చేసుకున్న విప్లవ నాయకుల సంఘం నాయకుడు జనరల్ ఇబ్రహీం అబ్బౌద్ నేడు 12 మంది సభ్యులతో ఒక మంత్రివర్గం, 13 మంది సభ్యులతో ఒక విప్లవ సలహా సంఘం ఏర్పాటు చెయ్యబడిందని ప్రకటించాడు. ఈ రెండింటికీ కూడా తానే నాయకత్వం వహిస్తున్నానని ఆయన అన్నాడు.

మంత్రివర్గంలో అయిదుగురు సివిలియనులు వుంటారని, విప్లవ సలహా సంఘంలో పూర్తిగా సైనిక నాయకులే సభ్యత్వం వహిస్తున్నారని ఆయన అన్నాడు.

కొత్త ప్రభుత్వంలో ప్రధానంగా అధికారం నిర్వహించడానికి ఉద్దేశించబడిన సైనిక సలహా సంఘం నేడు తొలి ఉత్తరువు చేస్తూ సూడాన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్‌గా వెలయగలదని, దాని సర్వ సత్తాక ప్రతిపత్తి ప్రజలకే చెందగలదని పేర్కొన్నది.

రాజ్యాంగాధికారం పూర్తిగా తనదేనని విప్లవ సంఘం ప్రకటించింది. శాసన నిర్మాణ, పరిపాలనాధికారాలను తాము సంఘం అధ్యక్షుడైన జనరల్ అబ్బుద్‌కు దాఖలు పరిచామని అన్నది.

కొత్త మంత్రివర్గంలో జనరల్ అబ్బుద్ ప్రధానిగాను, రక్షణ మంత్రి గాను వ్యవహరిస్తాడు. మంత్రివర్గంలో ఇంకా ఆరుగురు సైనిక నాయకులు వున్నారు. ఈ ఆరుగురూ విప్లవ సంఘంలో కూడా సభ్యులే.

విదేశాంగ, ఆరోగ్య, విద్యా, ఆర్థిక, జంతు సంపద శాఖలకు మంత్రులుగా నియమించబడిన అయిదుగురు పౌర ప్రముఖులు సూడాన్‌లోని ఏ రాజకీయ పక్షంతోను సంబంధంకలవారు కాకపోవడం గమనార్హమని పరిశీలకులు అన్నారు.

విప్లవ సంఘం సభ్యత్వంకల ఆరుగురు సైనిక నాయకులకు దేశీయ, సమాచార, వ్యవసాయ, పబ్లిక్‌వర్క్స్, రవాణా, ప్రెసిడెంట్ వ్యవహారాల శాఖలు అప్పగించబడినవి.

మంత్రుల విడుదల

నిన్న పదవీచ్యుతులు కావించబడి, తమ ఇళ్ళలోనే నిర్బంధించబడివున్న మంత్రులను జనరల్ అబ్బుద్ విడుదల చేయించాడు. ఇతర రాజకీయ నాయకుల ఇళ్ళ దగ్గర కాపలావున్న గస్తీ దళాలను కూడా తొలగించాడు. రాజధాని నగరం ఖార్టూమ్‌లోని బ్యాంకులవద్ద, విదేశ రాయబారి కార్యాలయాలవద్ద, పోస్ట్ ఆఫీసులవద్ద తప్పితే మిగిలిన చోట్ల కాపలాకు ఏర్పాటు చెయ్యబడిన రక్షణ దళాలు కూడా తొలగించబడినవి.

వర్తకులకు హెచ్చరిక

ప్రజలను పీడించే వర్తకులకు కఠినమైన దండన విధించబడగలదని సూడాన్ సైనిక ప్రధాని కార్యాలయం నేడు హెచ్చరించింది.

ఖార్టూమ్‌లో జనరల్ అబ్బుద్ తిరుగుబాటు జరిగి, 24 గంటలు గడిచిన పిమ్మట కూడా సూడాన్‌కు, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు మధ్య టెలిఫోన్ సంబంధాలు పునః ప్రారంభం కాలేదని యిక్కడి ఉద్యోగులు అన్నారు. ఈ సంబంధాలు ఖార్టూమ్‌నుంచే ఛేదించబడినవట.

ఈ తిరుగుబాటు లండన్, వాషింగ్టన్‌లలో చెప్పుకొంటున్నట్లు నాజర్ వ్యతిరేకమైన తిరుగుబాటు కాదని "అల్ అహ్రాం" పత్రిక ప్రకటించింది.

"యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, సూడాన్ ప్రజలమధ్య యిరుగు పొరుగు మిత్రత్వాన్ని ప్రపంచం వున్నంతకాలం వుండగలదని కూడా ఈ పత్రిక అన్నది.

మతాధికారుల సమర్థన

కయిరో, నవంబర్ 17—సూడాన్‌లో ప్రభుత్వాధికారాన్ని సైన్యం వశం చేసుకొని కొన్నిగంటలకే ఎక్కువ ప్రాబల్యంకల అన్సార్, ఖత్మియా మతవర్గాల నాయకులు మహదీ, ఎల్. మీర్గానీలు విప్లవాన్ని తాము సమర్థిస్తున్నామని ప్రకటించారు.

పత్రికల ప్రచురణకు జనరల్ అబ్బౌద్ అనుమతి

కొత్త ప్రధాని జనరల్ అబ్బుద్ సూడానీస్ పత్రికాధిపతులు తనను కలుసుకొన్న సందర్భంలో వారు యథాపూర్వంగా పత్రికలను ప్రచురించవచ్చునని తెలియజేశాడు. పత్రికలపై సెన్సార్ నిర్బంధాలు ఏవీ వుండబోవన్నాడు.

అయితే పత్రికలు విదేశాలకు, ప్రభుత్వానికి, రాజకీయ పక్షాలకు, మత వర్గాలకు వ్యతిరేకంగా ఏమీ ప్రచురించరాదన్నాడు.

కొత్త మంత్రి వర్గానికి తన బాధ్యతల నిర్వహణలో తోడ్పడవలసిందని కోరాడు.

సాయుధ బలాలు కలకాలం ప్రభుత్వాధికారాన్ని తమ క్రిందనే అట్టే పెట్టుకొనదలచలేదని ఆయన అన్నాడు.

తొలి పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ సూడాన్ సర్వవిధాల ప్రజాస్వామిక రాజ్యమై వెలయగల దన్నాడు.

బ్రిటన్ వాగ్దానం చేసిన కానుకలను గురించి, రష్యా వాగ్దానం చేసిన సహాయాన్ని గురించి ప్రశ్నించగా కొత్త ప్రభుత్వం తన స్వాతంత్ర్యానికి వ్యతిరేకం కాగల ఎట్టి సహాయాన్ని అయినా తిరస్కరించగలదని, దేశం శ్రేయోభివృద్ధులకు అనుగుణమైన ఎట్టి సహాయాన్ని అయినా స్వీకరించగలదని జనరల్ అబ్బౌద్ అన్నాడు.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ పరిగణన

కయిరో, నవంబర్ 15—జనరల్ ఇబ్రహీం అబ్బౌద్ ప్రధానిగా సూడాన్‌లో ఏర్పడిన కొత్త ప్రభుత్వాన్ని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ పరిగణించిందని ఒక యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

ప్రెసిడెంట్ నాజర్‌కు ఖార్టూమ్‌లోని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ మిలిటరీ అటాచీకి మధ్య జరిగిన సంప్రతింపుల ఫలితంగానే ఈ పరిగణన జరిగింది. ఈ ఉద్యోగి ఖార్టూమ్‌నుంచి కయిరోకు వచ్చి, అక్కడి విప్లవం సంగతులు ప్రెసిడెంట్ నాజర్‌కు నివేదించాడు.

జోర్డాన్ పరిగణన

సూడాన్ కొత్త ప్రభుత్వాన్ని జోర్డాన్ గుర్తించిందని జోర్డానియన్ ప్రధాని శ్రీ సమీర్ రిఫై నేడు ప్రకటించాడు.

అడెనోవర్‌తో రాధాకృష్ణన్ చర్చ

బాన్, నవంబర్ 17—ఇండియా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ పశ్చిమ జర్మనీ ప్రెసిడెంట్ శ్రీ థియొడర్ హ్యూస్‌ను, ఛాన్సెలర్ కొనార్డ్ అడెనోవర్‌ను నేడు కలుసుకొన్నారు. పండిట్ నెహ్రూ శుభాకాంక్షలను డాక్టర్ రాధకృష్ణన్ తెలియజేశారు.

ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ అడెనోవర్‌తో ప్రపంచ పరిస్థితి గురించి, ఇండియా, పశ్చిమ జర్మనీల సంబంధాలు గురించి చర్చించినట్లు భారత రాయబారి కార్యాలయ ప్రతినిధి ఒక దన్నాడు. డాక్టర్ రాధాకృష్ణన్ గ్రంథాలు పశ్చిమ జర్మనీ ప్రెసిడెంట్ చదివి వున్నారని, వాటిని ఆయన ఎంతో మెచ్చుకొని వున్నాడని తెలియజేశారు.

డాక్టర్ రాధాకృష్ణన్ బుధవారంనాడు పారిస్ చేరుకొంటారు. శనివారంనాడు విమానంలో ఇండియాకు పయనమౌతారని తెలుస్తున్నది.

పెనిసిలిన్ ఉపయోగం

న్యూఢిల్లీ, నవంబర్ 18—రిజిస్టరులో వున్న ఒక వైద్యుడు అనుమతిస్తే తప్ప పెనిసిలిన్ ఎవరికి గూడా ఎవరు అమ్మడానికి వీలులేని రీతిగా ఔషధాల నిబంధనలు సవరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నారు. మితంలేకుండా పెనిసిలిన్ వాడకం అరికట్టడానికి కూడా చర్యలు తీసుకున్నారు.

శ్రీ జె. బి. ఎస్. ఓస్, శ్రీమతి పార్వతీ కృష్ణన్, శ్రీ సుబోద్ హన్స్డా, శ్రీ ఎస్. సి. సామంతా, శ్రీ పాణిగ్రాహిలు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ లోకసభలో నేడు ఈ విషయం వెల్లడి చేశారు.

న్యూఢిల్లీ, నవంబర్ 18—1958 లో [illegible] బర్ 31 వరకు పబ్లిక్ చట్టం (480) ఒడంబడికల కింద అమెరికానుండి 176.7 కోట్ల రూపాయల ఖరీదు గల 4.5 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు సరఫరా అయాయని, ఆహార వ్యవసాయ మంత్రి లోకసభలో నేడు శ్రీ [illegible] ప్రశ్నకు లిఖితంగా జవాబిచ్చారు.

తూర్పు యూరప్‌తో ఇండియా వాణిజ్యం

[illegible]

రష్యాకు అమెరికా నిరసన

తమ విమానాలపై దాడి జరిపినందుకు

వాషింగ్టన్, నవంబర్ 17— [illegible] వెళ్లడి చెయ్యబడింది.

అమెరికా తన [illegible] రోజుల క్రితం మాస్కోలో అందజేసింది.

సోవియెట్ విమానాలు [illegible] బాల్టిక్ సముద్రం [illegible] బడింది.

పాక్ ఆర్థిక విధానాలు

త్వరలో పెద్దమార్పులు సంభవం

కరాచీ, నవంబర్ 17 [illegible]

స్త్రీల [illegible] మండలంపై [illegible] లేఖ

[illegible]

కయిరోలో బేగం ఆగాఖాన్‌పై దౌర్జన్యం

[illegible] నవంబర్ 18 [illegible]

అవసరమైతే మళ్లీ మిలిటరీ కోర్టులు

పాక్ అధ్యక్షుడు జనరల్ అయూబ్‌ఖాన్ హెచ్చరిక

[illegible]

70 మైళ్ల వేగంతో నెహ్రూ కారు వెళ్లిన వైనం

[illegible] నవంబర్ 18—ప్రధాని నెహ్రూ [illegible] 70 మైళ్ళ వేగంతో వెళ్ళారు. [illegible] ప్రధాని శ్రీ [illegible] విమానం [illegible] ముందుగా [illegible] చేరింది. ఈలోగా అక్కడ [illegible] పండిట్‌జీ అతివేగంతో వెళ్లవలసి వచ్చింది.

హిందీ ప్రచార సభ స్నాతకోత్సవం

[illegible] నవంబర్ 19—దక్షిణ భారత హిందీ ప్రచార సభ ప్రధాన కార్యదర్శి శ్రీ [illegible] ఇలా ప్రకటిస్తున్నారు: "హిందీ ప్రచార సభ స్నాతకోత్సవం నవంబర్ 23 [illegible] గంటలకు త్యాగరాయనగరులోని సభ కార్యాలయంలో జరుగుతుంది. [illegible] శ్రీ హరేకృష్ణ మెహతాబ్ స్నాతకోపన్యాసం చేస్తారు. [illegible]"

హైదరాబాద్‌లో ప్రపంచ బాలల పోటీలు

[illegible] నవంబర్ 18—హైదరాబాదులో [illegible] నవంబర్ [illegible] అంతర్జాతీయ బాలల పోటీలు [illegible] ఫిజికల్ ఎడ్యుకేషన్ [illegible] శ్రీ ఎం. [illegible]

చ్యవనప్రాశ

బలహీనులకు, వృద్ధులకు పునర్యౌవనం కలిగించి పుష్టించుట, ఉబ్బసము వగైరాలను తొలగించును.

తయారుచేసినవారు:

ఆర్య వైద్యశాల, కొట్టకాల్ (కేరళ స్టేట్)

(స్థాపితము: 1902)

(బ్రాంచీలు: కాలికోడ ఫోన్: 155), తిరూర్ (ఫోన్: 31), పాల్ఘాట్ ఫోన్: 104, ఈరోడ్ అండ్ ఎర్నాకులం సేల్స్ డిపో: పాల్ఘాట్, (వెల్లిలెకులం రోడ్డుమీద).

హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను. 600 పైగా శాస్త్రీయంగా తయారుచేయబడిన ప్రామాణికమగు ఆయుర్వేద ఔషధములు నిపుణులైన ఆయుర్వేద వైద్యులచే చికిత్సలు లభించును. నవరకిజి, ధార, పిజిచిల్ మొదలైన కేరళ ప్రత్యేక ఔషధములు మావద్ద దొరకును. ఇవి పక్షవాతం, వాత రోగము, కీళ్ళ నొప్పి, రక్తపోటు మొదలైన జబ్బులకు రామబాణం వంటివి. సరసమైన ధరలు. కొట్టకాల్‌లోని మా

గోల్డెన్ జూబిలీ నర్సింగ్ హోంలో లభించును.

సంప్రదింపులకు, చికిత్సలకు మా బ్రాంచీలలో యోగ్యతలు పొందిన అనుభవజ్ఞులైన వైద్యులు కలరు. స్వయంగా మందులు శిఫార్సు చేయబడును. లేదా కొట్టకాల్‌లోని మా చీఫ్ ఫిజీషియన్‌కు వ్రాసి తెప్పించుకోవచ్చును.

మిగతా వివరములకు మేనేజింగ్ ట్రస్టీకి వ్రాయండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిట్ టెండరు నోటీసు

నిజామాబాదు జిల్లా బాన్సువాడ తాలూకాలో సార్య గ్రామంలో పాతచెరువు గండ్లు మరమ్మతు చేయుటకై హైదరాబాద్ ప్రధాన కార్యస్థానంగా గల పి. డబ్ల్యు. డి. మెడక్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే ది 28—11—58 సా. 3 గం. వరకు రిజిస్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధి వహించిన సంస్థల వద్ద నుండి సీలు వేయబడిన టెండర్లు స్వీకరించబడును.

టెండర్లు అదే రోజు సా. 3—30 గం. లకు తెరువబడును. టెండరుదార్లు అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

క్రమ నెం. వివరములు	వర్ణన
1 కంట్రాక్టు పద్ధతి	పూర్తి కంట్రాక్టు
2 బయానా ధనం	రు. 4250/—
3 అగ్రిమెంటు బాండ్ వ్రాయు సమయంలో చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావత్తు	రు. 4250/—
4 పని పూర్తి చేయవలసిన కాల పరిమితి	1959 జూన్ నెలాఖరు.

ప్లానులు, స్పెసిఫికేషన్లతో కూడిన టెండరుపత్రములు దిగువ సంతకం చేసిన అధికారి కార్యాలయమునుండి సెట్టు 1 కి ఖర్చులు పన్నులతో సహా రు. 15—30 లెక్కన ది 20—11—58 నుండి 27—11—58 వరకు ఆఫీసు పనిచేయు ఏ రోజైనా పొందవచ్చును.

సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
మెడక్ సర్కిల్, హెడ్‌క్వార్టర్స్, హైదరాబాదు.

సంగ్రహ ప్రకటనలు

ఉద్యోగములు ఖాళీలు

[illegible] 60 [illegible] 100 [illegible]

(సం) [illegible]
జిల్లా [illegible]
[illegible], 15-11-58.

కావలెను

[illegible] కావలెను. [illegible] కాపీని డి. ఇ. ఓ., [illegible] పంపవలెను.

టెండరు నోటీసు

ఈ దిగువ సామానులు సప్లయి చేయుటకు సీలు వేయబడిన టెండర్లు 25—11—58 తేదీ సా. 4 గం. వరకు ఈ దిగువ సంతకదారుచే స్వీకరించబడును. టెండర్లు అదే దినము సా. 4—30 గం. లకు తెరువబడును.

సప్లయి చేయవలసిన సామానులు:

కావలసిన సంఖ్య

1. ఆర్.సి.సి. తూములు 1'—0'' వ్యాసము 3 అడుగుల పొడవు—20
2. ఆర్.సి.సి. తూములు 1'—0'' వ్యాసము 6 అడుగుల పొడవు—20
3. ఆర్.సి.సి. తూములు 1'—6'' వ్యాసము 3 అడుగుల పొడవు—25
4. ఆర్.సి.సి. తూములు 1'—6'' వ్యాసము 6 అడుగుల పొడవు—25
5. ఆర్.సి.సి. తూములు 2'—0'' వ్యాసము 3 అడుగుల పొడవు—10
6. ఆర్.సి.సి. తూములు 2'—0'' వ్యాసము 6 అడుగుల పొడవు—10
7. ఆర్.సి.సి. తూములు 0'—9'' వ్యాసము 6 అడుగుల పొడవు—20
8. ఆర్.సి.సి. వరలు 4'—0'' వ్యాసము గలవి 96

పై ఒక్కొక్కటికి ధరావతు రు. 100/—

షరా:—టెండరు ఫారాలు కావలసినవారు పంచాయితీ ఆఫీసుకు శ్రీ డెలివరీ అయియుండవలెను. మిగతా వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును. సప్లయి చేయవలసిన సామానులు డివిజను ఇంజనీరుగారిచే సర్టిఫై చేయబడవలెను.

(సం) ఎం.జె. మార్టిన్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
పంచాయితీ ఆఫీసు, కాజ, కృష్ణా జిల్లా.

టెండరు నోటీసు

ఈపూరుపాలెం పంచాయితి

గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా, ఈపూరుపాలెం గ్రామ పంచాయితీకి 1958—59 సం.కు (31—3—59 వరకు) అవసరమయిన లైటింగు సామానులు, కిరసనాయిలు, అగ్గిపెట్టెలు వగైరా సప్లయి చేయుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు యీ దిగువ సంతకము చేసిన వారిచే 29—11—58 తేదీ సా. 4 గంటల వరకు తీసుకోబడును. ప్రతి టెండరుదారు రు. 10/— డిపాజిట్టు చెల్లించి టెండర్లు దాఖలు చేసుకోవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలమున తెలుసుకొనవచ్చును.

(సం) కె. వి. ప్రసాద్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

ఎడ్యుకేషనల్

[illegible] ప్రసిద్ధమైన [illegible] కోచింగ్ [illegible] కరస్పాండెన్స్ [illegible] ఉచిత వివరములకు

Principal, Taurus Institute of Arts & Radio Technology, 126 Broadway, Madras-1.

కోర్టు నోటీసు

[illegible] O.S 14/58

[illegible] ముమ్మడిశెట్టి [illegible] బాపట్ల తాలూకా, [illegible]

[illegible] డిసెంబరు 2 ప్రతివాది [illegible] 6 ప్రతివాదిగాను [illegible] I-A 1166/58 [illegible] ఆక్షేపణలకు 2—12—58 [illegible] 10 గం.కు వాయిదా వేయు [illegible] హాజరు కానిచో [illegible] తెలుసుకొనేది.

ముసునూరి వెంకట నరసింహం,
వాది తరపు అడ్వకేటు.

పబ్లిక్ నోటీసు

సర్వ సాధారణంగా, ప్రజలకు ఇందుమూలముగా తెలియపరచున దేమనగా, లూధియానా జిల్లా [illegible] ఫరములో పార్టనరుగా ఉండిన [illegible] ధల్లా కుమారుడు శ్రీ [illegible] ధల్లా, 22—10—58 తేదిన పార్టనర్‌షిప్ డీడ్ డిసాల్యూషన్ ప్రకారము, 22—10—58 తేదిన సదరు పార్టనర్‌షిప్ నుండి విరమించుకొన్నాడు. సదరు ఫరముతో ఆయన కిప్పుడు ఎలాటి సంబంధమూ లేదు. ఇప్పుడు సదరు ఫరము 23—10—58 తేదీ నుండి దిగువ సంతకందార్ల పార్టనర్‌షిప్‌గా జరుగుతున్నది.

ధరంప్రకాశ్ ధల్లా,
మదన్‌గోపాల్ ధల్లా, వి. కాం.

టెండర్లు

తోలేరు పంచాయితీ

ఈ క్రింద వ్రాయబడిన పనులు పూర్తి చేయుటకు యీ దిగువ సంతకము చేసిన ప్రెసిడెంట్ 28—11—58 తేదీ సా. 3 గంటల వరకు సీలువేసిన టెండర్లు డిపాజిట్టును చెల్లించిన టెండర్లను తీసుకొనబడును. అదే రోజున 4 గంటలకు టెండర్లు తెరువబడును. తక్కిన వివరములు పంచాయితీ ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

1. పెనుమంట్ర—వీరవాసరం రోడ్డునుంచి చీలిన తోలేరు రోడ్డు మరమ్మతు చేయుట, ఎస్టిమేటు మొత్తం రు. 8,500/— చెల్లించవలసిన డిపాజిట్టు రు. 425/—
2. పంచాయితీ లిమిట్సులోనుండుగల వడ్డమాలపాలెం చెర్వు మరమ్మతుచేసి చీడీలరేవు కట్టుట. ఎస్టిమేటు మొత్తం రు. 3,500/— చెల్లించవలసిన డిపాజిట్టు రు. 175/—

తోలేరు విలేజి రోడ్డు మార్జిను ముర్గు కాల్వ వెడల్పు చేయుట. ఎస్టిమేటు మొత్తం రు. 500/— చెల్లించవలసిన డిపాజిటు రు. 25/—

వడపల్లి పాలెం చెర్వుకు దూడలరేవు కట్టుట. ఎస్టిమేటు మొత్తం రు. 610/— చెల్లించవలసిన డిపాజిట్టు రు. 35/—

టి. రామచంద్రరావు, ప్రెసిడెంటు.

ప్రత్యేక ఫలహారాలకు, భోజనాలకు ప్రశస్తమైన చోటు

మద్రాసు సిటీ మధ్యలో

సెంట్రల్ ఎయిర్‌లైన్స్

మద్రాస్, వాల్టాక్స్ రోడ్డు.

[illegible]

• ఎయిర్ కండిషన్ గదులు • [illegible] • [illegible]

ఫోన్: 84170 నుండి 84173



ఆగ్నేయ రైల్వే – టెండర్లు

Sealed tenders are invited for tender No. CON/COS.34/BSP/136/GB1/58 for supply of 7 tons 3 cwt I G. Bolts 'J' with square nuts 3/8" x 8" long to I S. 730/56. Tenders will be opened on 12-12-58 at 12 noon.

టెండరు ఫారములు [illegible] (కన్‌స్ట్రక్షన్ సెక్షన్) గార్డెన్‌రీచ్, కలకత్తా–23 నుండి పంపబడును. ఇందుకు గాను కాపీకి రు. 2/– వాపసు చేయబడదు) బయటివూళ్ళ వరము లైనచో ఆయనకు నేరుగా మణియార్డరు ద్వారా పంపిగాని, లోకల్ ఫరములైనచో కలకత్తా, గార్డన్‌రీచ్, ఎస్. ఇ. రైల్వే చీఫ్ కాషియరుకు చెల్లించి సదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు రు. 210/- ధరావతు సొమ్ము డిపాజిటుచేసి, సదరు రశీదు టెండరుతో జతపరచవలెను. లేనిచో టెండర్లు నిరాకరింపబడును. స్టోర్స్ కంట్రోలరు వద్ద ఇదివరకే రు. 1,000/– పర్మనెంట్ డిపాజిట్ కట్టిన అప్రూవ్డ్ కంట్రాక్టర్లు ధరావతు సొమ్ము చెల్లింప నవసరం లేదు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు టెండర్లతో సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్ జతపరిచి పంపవలయును.

స్టోర్స్ కంట్రోలర్.

ఆగ్నేయ రైల్వే – టెండర్లు

Sealed tenders are invited for tender No. CON/GM/30/P&M/581/C/58 for supply of 6 Nos. Air Compressor Portable 210 Cfm/250 Cfm. Tenders will be opened on 5-12-58 at 3 p.m.

టెండరుఫారములు వివరములతో ఆగ్నేయరైల్వే కలకత్తా–23, గార్డెన్‌రీచ్‌లోని స్టోర్స్ కంట్రోలర్ (కన్‌స్ట్రక్షన్ సెక్షన్) ఆఫీసు వద్దనుండి పొందవచ్చును. ఇందుకుగాను కాపీ 1 కి రు. 5/– (వాపసు చేయబడదు.) బయటవూళ్ల ఫరములైనచో ఆయనకు నరాసరి మణియార్డరు ద్వారా పంపిగాని, లోకల్ ఫరములైనచో ఈ రైల్వే చీఫ్ కాషియరుకు చెల్లించి సదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

రు. 1000/– బయానా సొమ్ము ఈ రైల్వే చీఫ్ కాషియరు వద్ద డిపాజిటు చేసి, సదరు రశీదు టెండరులో చేర్చి పంపవలెను. లేనిచో టెండరు నిరాకరించబడగలదు. స్టోర్స్ కంట్రోలర్‌వద్ద ఇదివరకే రు.1,000/- పర్మనెంట్‌డిపాజిట్టు కట్టియున్న కంట్రాక్టర్లు బయానా సొమ్ము చెల్లింప నవసరంలేదు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు టెండర్లతో సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్టును [illegible]

జనరల్ మేనేజరు.

ఆగ్నేయ రైల్వే – టెండర్లు

Sealed tenders are invited for tender No. S/239/SH/0/3/58 for clearance of sea-borne stores at Calcutta Port consigned to the South Eastern Railway from chartered vessels or vessels arriving at Calcutta Port on Railway Account. Tenders will be opened at 3 p.m. on 18-12-58 in the office of the General Manager.

టెండరు ఫారములు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, షిప్పింగ్ సెక్షన్ (మెయింటెనెన్స్), గార్డెన్‌రీచ్, కలకత్తా–23 నుండి పొందవచ్చును. ఇందుకుగాను కాపీ 1 కి రు. 5/–(వాపసు చేయబడదు) బయటి వూళ్ళ ఫరము లైనచో ఆయనకు నరాసరి మణియార్డరు ద్వారా పంపిగాని, లోకల్‌ఫరములైనచో ఈరైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి సదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

ఈ రైల్వే చీఫ్ కాషియరుకు రు. 1000/- ధరావతు సొమ్ము డిపాజిటుచేసి, సదరు రశీదు టెండరుతో జతపరచవలెను. లేనిచో టెండర్లు నిరాకరింపబడును.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు టెండర్లతో సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్ జతపరిచి పంపవలెను.

జనరల్ మేనేజరు

టెండరు నోటీసు

సంజూరు రైల్వే స్టేషనుకు 2 మైళ్ళ దూరములో వున్న ఎన్. సి. సి. క్యాంపు స్థలం వద్ద దిగువ అయిటములు ఆహార సామగ్రి సప్లయి చేసే నిమిత్తం సీల్డు ఫారములో సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

టెండర్లు 28—11—58 లోగా దాఖలు చేయవలెను.

స్వంత అడ్రసు వ్రాసి స్టాంపు అంటించిన కవరు పంపుతూ దరఖాస్తు పెడితే OC 1st ANDHRA Battalion N.C.C. నుండి టెండరు ఫారములు పొందవచ్చును.

Major OC 1st ANDHRA Bn. NCC,
(HARCHAND SINGH). GUNTUR.

కర్నూలు జిల్లాలో వరదదెబ్బ తగిలిన గ్రామాలకు సాయం

లోకసభ సభ్యుని విజ్ఞాపన

కర్నూలు, నవంబర్ 16 — [illegible] జిల్లాలోని [illegible] తాలూకాలో వరద దెబ్బ తిన్న గ్రామాలను మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు సందర్శించిన సందర్భంలో, రైతులకు జరిగిన నష్టానికి పరిహారం [illegible] రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకొనవలసినదిగా పార్లమెంటు సభ్యులు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యగారు వరద బాధితుల పక్షాన అభిప్రాయాలు ప్రభుత్వానికి తెలుపుతూ క్రింది ప్రకటన చేస్తున్నారు.

"కోయిలకుంట్ల, బనగానపల్లి తాలూకాలు అనాదిగా అటు అతివృష్టివల్ల, ఇటు అనావృష్టివల్ల ప్రతి సంవత్సరం క్షామానికి గురి కావలసివచ్చింది. కర్నూలులో అధిక వానమువల్ల ఈ సంవత్సరం ఆకస్మికంగా తిమ్మనాయునిపేట, హనుమదుగుండ చెరువులకు గండ్లు పడినందువల్ల బి. తాడిపల్లి, బి. ఉప్పలూరు, పేరుసోముల, గిద్దలూరు గ్రామాలకు నష్టంకలగడమే కాక, పేద ప్రజానీకానికంతా అందులో ముఖ్యంగా హరిజనులకు, క్రైస్తవులకు నివాసం, తిండి కూడా లేని పరిస్థితులు ఏర్పడినవి. ప్రకృతి చిన్న చూపునకు ప్రభుత్వ సహాయం అవసరం. రామభద్రునిపల్లె దగ్గర నిమ్మవాగుకు కరకట్ట నిర్మించి కొన్ని వందల ఎకరాలకు నీరు పారుదల కావడమేకాక కరువు నివారణకు మేలు కలుగుతుంది.

"బనగానపల్లి దగ్గర "జుర్రేరు రిజర్వాయరు" నిర్మాణానికి గత 12 సంవత్సరాల నుంచి స్టేట్ కాంగ్రెసు వారు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంతో ఆందోళన చేసినప్పటికి దానిని గురించి కనీసం సర్వే కూడా చేయలేదు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల రెండువేల ఎకరాలు సాగుబడి కావడమేగాక, బనగానపల్లిలోని తోటలకంతా నీరు పారుదల జరుగుతుంది. కాబట్టి యిది వరలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, నీరు పారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగార్లు మన తాలూకాలో పర్యటించిన సందర్భంలో జుర్రేరు ప్రాంతమును పరిశీలించి కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం నిరీక్షించే వారు. కాబట్టి ప్రస్తుతం గత సెప్టెంబర్ నెలలో "జుర్రేరు ప్రాజెక్టు" నిర్మాణానికి అనుమతి నిచ్చినట్లు శ్రీ జైన్ శుక్‌లాల్ హాథీ (కేంద్ర మంత్రి) గారు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు.

"ముఖ్యంగా తాలూకాలో రహదారి సౌకర్యాలు త్వరలో కలుగజేస్తే, వ్యాపారాభివృద్ధే గాక, వ్యవసాయానికి సంబంధించిన పనిముట్లు యితర సౌకర్యాలు, రవాణా వల్ల చేసుకోవచ్చును. అందుకే నెల్లూరు—బొంబాయి రోడ్డును కలిపేందుకు గిద్దలూరు, పేరుసోముల ఇంకా చుట్టుప్రక్క గ్రామాల నుంచి జిల్లా బోర్డు రహదారులను నిర్మించాలి."

మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు వరద ప్రాంతాలలో నష్టపడిన రైతులకు ఆర్థిక సహాయం, తదితర సహకారం యివ్వాలని జిల్లా కలెక్టర్‌కు, ఇంజనీర్లకు ఆదేశమిచ్చారు. మంత్రిగారు ప్రజావసరాలకు త్వరితంగా, స్వయంగా వచ్చి పరిశీలించినందుకు ప్రజలు చాలా కొనియాడుతున్నారు. కాని ఈ పరిస్థితులలో ఉద్యోగులు విలంబన చేసిన యెడల రాష్ట్ర మంత్రులు చేసిన కృషి నాశనమౌతుంది. కాబట్టి ఉద్యోగులు పై కార్యక్రమాలు త్వరలో చూసేందుకు కృషి చేయాలని కోరుతున్నామని ఆయన విజ్ఞప్తి చేశారు.

బనగానపల్లి స్టేట్‌లో వున్నప్పటి కంటే యిప్పుడు ఎక్కువ అభివృద్ధి పనులు త్వరితంగా జరుగుతున్నాయని కూడా శ్రీ వెంకటసుబ్బయ్యగారు పేర్కొన్నారు. (ప. ఏ.)

ఆయుర్వేద వైద్యులకు సర్టిఫికెట్లు యిచ్చే అధికారం

రాష్ట్ర సభలో అధ్యక్షుని సూచన

విజ్ఞాన సాధకంగా సవరింపవలసిన అవసరమున్నదనే వివరణ

విజయవాడ, నవంబర్ 16 – ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహా మండలి 27 వ మహాసమ్మేళనం నేటి ఉదయం శ్రీ కన్యకాపరమేశ్వరీ సత్రములో ప్రారంభమైనది. తొలుత సభా ప్రారంభకులు శ్రీ ఆచంట లక్ష్మీపతి, అధ్యక్షులు మల్లెల శోభనాచల చక్రవర్తిగార్లను కారులో వూరేగించి సభాస్థలికి తీసుకొని వచ్చారు. ఉత్సవానంతరం సభ ప్రారంభమైనది.

శ్రీయుతులు కోట బ్రహ్మయ్య, ఉప్పత్త నారాయణ శాస్త్రి, కె. ఎల్. ఎస్. శర్మ, కోటేశ్వర శాస్త్రిగార్లు వేదపఠనం చేసి ఆశీర్వదించారు. మహా మండలి ప్రధానకార్యదర్శులు శ్రీ శిష్ట్లా సుబ్రహ్మణ్య శాస్త్రిగారు సభా ప్రారంభకులను, అధ్యక్షులను సభికులకు పరిచయం చేశారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ మరుపిళ్ళ చిట్టిగారు స్వాగతం చెపుతూ ఆయుర్వేద వైద్యులు ఐకమత్యంగా ఆయుర్వేద వైద్య ప్రచారం సాగింపవలెనని చెప్పారు. ఆంధ్ర ఆయుర్వేద బోర్డు అధ్యక్షులు శ్రీ ఆచంట లక్ష్మీపతిగారు సభను ప్రారంభించారు.

(ఈయన ఉపన్యాస సారాంశం "ఆంధ్రపత్రిక" నిన్ననే ప్రకటించింది. ఎడిటర్)

ఆహ్వాన సంఘ ఉపాధ్యక్షులు శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారు ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్, కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ కర్మార్కర్, ఆంధ్ర శాసన మండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు, ఆంధ్ర రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు, ఇండియన్ మెడిసిన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ యం. విశ్వేశ్వర శాస్త్రి ప్రభృతులు సభ జయప్రదంగా జరగాలని పంపిన సందేశములను చదివి వినిపించారు.

అధ్యక్షోపన్యాసం

సభాధ్యక్షులు శ్రీ మల్లెల శోభనాచల చక్రవర్తిగారు తమ అధ్యక్షోపన్యాసం చదివి వినిపించారు.

ఆయన తన ఉపన్యాసంలో క్రింది విషయాలు తెలియజేశారు.

"ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషన్ చట్టంలోని కొన్ని నిబంధనలు సవరించవలసి వున్నది. మరి కొన్నిటిని చేర్చవలసియున్నది. అది మన కృషిపై నాధారపడియున్నది.

"ప్రపంచము నందలి ఆధునిక వైద్య విధానము లన్నియు ఆయుర్వేదము నుండే అవతరించినవని విదేశీయ చరిత్రకారుల రచనలు తెల్పుచుండుటచేత, సకల విధ వైద్యశాస్త్రాలకు ఆయుర్వేదము జగద్వైద్య గురువుగా పేర్కొనబడినది.

"ప్రపంచము నందున్న ప్రఖ్యాత విజ్ఞానవేత్తల పరిశోధనలతో తయారగుచున్న ఔషధములచే నివారణ కాని వ్యాధుల నెన్నింటినో ప్రభుత్వాదరణ లేక చెల్లాచెదరైయున్న ఆయుర్వేద ఔషధములు నివారణ చేయుచూ ఆయుర్వేద ఘనతను నిరూపించుచున్నవి.

"వంట యింటిలో నున్న శొంఠి, మిర్యాలు, అల్లము, జీలకర్ర, మెంతులు, ఆవాలు వస్తైలాలును, యింటి ఆవరణలో నున్న చెట్లు, బజారు నందున్న పచారీ కొట్టులోని సరుకులు, వూరు వెలుపల నున్న ఓషధులు ఈ విధముగా స్థావర జంగమాత్మక పదార్థములతో నిండియున్న లోకమంతయు ఆయుర్వేద ఔషధనిలయముగా ఆయుర్వేదము ప్రసాదించుటచే ఔషధముల కొరతలేని వైద్యమును ఆయుర్వేద వైద్యులు చేయుచున్నారు.

"ఈ విధముగా బహుళ సంపత్తితో కూడి, ప్రపంచ విజ్ఞానవేత్తల పోటీలలో నిల్చి విజయవంతముగా వ్యవహరించుచున్న ఆయుర్వేదమును ఆయుర్వేద వైద్యులను చులకనగా భావించక, ప్రభుత్వం బహు శ్రద్ధాభిమానములతో పునరుద్ధరించిన కొలది కాలములో ఆయుర్వేదమునకు సాటియైన వైద్య విధాన మింకొకటి లోకమున లేదని ఆధునిక విజ్ఞానవేత్తలే ప్రకటించగలరు.

"భారతదేశము నందున్న అన్ని భాషలయందు సకల గ్రంథములలో ఆయుర్వేద విషయములు చెప్పబడియున్నవి. ఆ విషయము లన్నియు తెలుపగల ఆయుర్వేద గ్రంథము యింతవరకు అచ్చుపడియుండలేదు. కనుక రాష్ట్రమున కొక ఆయుర్వేద గ్రంథాలయమును స్థాపించి, ఆయుర్వేద విషయములన్ని సంగ్రహముగా తెలుపగల ఆయుర్వేద పాఠ్య గ్రంథమును వ్రాయించవలెను.

"ఆయుర్వేద వైద్యుల నందరను వెంటనే రిజిస్ట్రేషన్ చేసి ఆయుర్వేద పాఠ్య గ్రంథము ననుసరించి ప్రతి తాలూకా సెంటర్ నందు ప్రతి ఆరుమాసములకు కొక పరీక్ష పెట్టి అందు ఉత్తీర్ణులైనవారికి ఆయుర్వేద చట్టములోని హక్కులన్నియు వర్తింపజేయవలెను.

"ఒక్క పాదరసము వల్లనే సకల సిద్ధులు సిద్ధించుననని తెలుపబడుచుండుట వలన "పాదరస పరిశోధనా సంస్థను" సత్వరమే స్థాపించి, ఫలితములను ఎప్పటికప్పుడు ప్రకటించుచుండవలెను.

"సాంఘిక సంక్షేమ, బ్లాక్ డెవలప్‌మెంటు సంస్థలందు ఆయుర్వేద వైద్యులకు ప్రత్యేక సదుపాయములు కల్పించవలెను.

"ఒక్కొక్క వ్యాధిని ప్రతిభావంతముగా నివారించగల ఆయుర్వేద వైద్యులకు ధనసహాయము చేసి వారి ఔషధములు లోకోపకార మగునట్లు చేయవలెను.

"ఆయుర్వేద చట్టము ప్రకారము రిజిస్టరు అయిన వైద్యునికి సర్టిఫికెట్లు యిచ్చే అధికారము కలుగజేయవలెను.

"వైద్యులకు వైద్యవృత్తి వల్ల రోగములను నివారించి ధన మార్జించి, కుటుంబాన్ని పోషించుకోవటం జరుగుతుంది. రోగాలను నివారించడానికి శాస్త్ర జ్ఞానము, అనుభవము, ఔషధములు కావాలి. వాటిని మన పూర్వీకులు సంపూర్ణంగా ప్రసాదించారు. పర పరిపాలన వల్ల అవన్నీ మన దేశంలో చెల్లాచెదరైయున్నవి. వాటి నన్నిటిని ఏకరాశిగా చేర్చటానికే సంఘాలు ఏర్పడి సభలు, సమావేశాలు జరుపుతున్నవి. పలు ప్రాంతముల నుండి పలువురు వచ్చి కలుసుకొని మాట్లాడుకోవడం వల్ల పరిచయమ్ము, స్నేహమ్ము, అభిమానము కలిగి తెలుసుకోవలసిన క్రొత్త విషయాలు తెలుసుకోవటానికి అవకాశ మేర్పడుతుంది. మహామండలి ఉత్తరప్రత్యుత్తరములు అన్నియు జరుగవలయును. అవి ప్రధాన కార్యదర్శికి చేర్చబడును. శాఖా కార్యదర్శుల ద్వారా సమాధానము తెప్పించి అధ్యక్షుని సంతకముతో బయలుకు ప్రధాన కార్యదర్శి పంపవలెను.

"ఇప్పుడు మనకు మండలి ద్వారా 20 జిల్లాలలో కార్యక్రమం జరుగవలసియున్నది. ఇప్పటికి వున్న సభ్యులందరును చెదరకుండా చేసుకోవటం, కొత్తసభ్యులను చేర్పించడం, ఆయుర్వేద విజ్ఞానం కలుగచేయడం, ఉత్తమ ఔషధాలు లభించేటట్లు చేయడం, ఆదాయము పెరిగేటట్లు చేయడం, ప్రభుత్వంతో ఆయుర్వేదాన్ని అభివృద్ధి చేయించడం మున్నగు కార్యాలు ప్రధానంగా మన మహా మండలి ద్వారా జరుగవలసియున్నది. పై ఆశయాలు నెరవేరటానికి క్రింది విషయాలు సూచించుచున్నాను.

"సాంఘిక శాఖ, ఆర్థిక శాఖ, శాస్త్ర శాఖ, అనుభవ చికిత్సశాఖ, ఔషధశాఖ, సిద్ధరస శాఖ, గ్రంథాలయ ప్రదర్శనలశాఖ, ఆరోగ్య శాఖ, సమాచారశాఖ, ప్రచురణశాఖ యిట్లు శాఖలను విభజించి కార్యదర్శులను నియమించవలెను.

"శాఖా కార్యదర్శుల ద్వారా శాఖా కార్యములు సరిగా జరుగునట్లు ప్రధాన కార్యదర్శి చూడవలయును.

"అధ్యక్షుని పేరున, మహా మండలి ఉత్తర ప్రత్యుత్తరము లన్నియు జరుగవలయును. అవి ప్రధాన కార్యదర్శికి చేర్చబడును. శాఖా కార్యదర్శుల ద్వారా సమాధానము తెప్పించి అధ్యక్షుని సంతకముతో బయలుకు ప్రధాన కార్యదర్శి పంపవలెను.

ఉత్సాహము, అభిమానము, దీక్ష గలవారిని కార్యనిర్వాహక వర్గ సభ్యులుగను, స్థాయిసమితి సభ్యులుగను, కార్యదర్శులుగను ఎన్నుకొనవలయును.

సభ్యులందరు శక్తికొలది సంతోషముగా విరాళము లిచ్చి, సంఘమునకు మూల ధనము ఏర్పాటు చేయవలెను.

"ఈ విధముగా మహామండలి నియమావళి ననుసరించిన యెడల నిర్మాణాత్మకముగా సంఘాశయములు నెరవేరగలవు."

మహామండలి ప్రధాన కార్యదర్శి కవి రాజమోహన్ సభా కార్యక్రమ వివరాలను ప్రకటించారు. సాయంత్రం వైజ్ఞానిక సభ తర్వాత విషయ నిర్ణయ సభ రేపు మరల సభ–తీర్మానములు జరుగును. అనేకమంది ప్రముఖ ఆయుర్వేద వైద్యులీ సభలో పాల్గొనుచున్నారు. మూలికా ప్రదర్శనం ఏర్పాటు చేయబడినది.

ప్రాచ్య కళాశాలలకు ప్రాతినిధ్యం

సెనేట్‌లో, ఎకడమిక్ కౌన్సిల్‌లో యిప్పించాలని విద్యామంత్రికి అభ్యర్థన

కొవ్వూరు, నవంబర్ 14—ఆంధ్రప్రదేశ్ ప్రాచ్య కళాశాల ప్రధానోపాధ్యాయులు శ్రీయుతులు కేశరాజు వెంకటనృసింహ అప్పారావు (కొవ్వూరు), కె. కె. శఠకోప రామానుజాచార్యులు (హైదరాబాద్), ఎ. రాజేశ్వర శర్మ (ప్రాచ్య పట్టభద్రుడు), శ్రీమతి బత్తుల కామాక్షమ్మ (రాజమహేంద్రవరం) గార్లు గత వారంలో విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావుగారిని కలుసుకుని తక్కిన కళాశాలలకు వలెనే ప్రాచ్య కళాశాలలకు కూడా విశ్వవిద్యాలయాల సెనేటులోను, ఎకడమిక్ కౌన్సిల్‌లోను ప్రాతినిధ్య మిప్పించవలసిందని, ప్రాచ్య పట్టభద్రులకు కూడ తక్కిన వారికివలె సెనేటులో సముచిత ప్రాతినిధ్య మిప్పించ వలసిందని కోరారు.

వారు చెప్పినది విద్యా మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు శ్రద్ధగా విని, ప్రాచ్య కళాశాలల ప్రధానోపాధ్యాయు లందరకు ఎకడమిక్ కౌన్సిల్ ప్రాతినిధ్యం కొరకు సిఫారసు చేస్తానని, ప్రాచ్య బిరుదములను డిగ్రీలుగా గుర్తించినచో తక్కిన వారితోపాటు ప్రాచ్య పట్టభద్రులకు గూడ సెనేట్‌లో ప్రాతినిధ్యం లభించగలదని, ఆ పని విశ్వవిద్యాలయాలవారే చెయ్యవలెనని చెప్పారు.

ప్రతినిధివర్గాన్ని శ్రీ తానేటి వీరరాఘవులు (ఎం. ఎల్. ఏ., కొవ్వూరు) గారు మంత్రికి పరిచయం చేశారు. (ప. ఏ.)

రాజమహేంద్రవరం, నవంబర్ 14— సుమారు 17 సంవత్సరాల పాటు తూర్పు గోదావరి జిల్లా బోర్డు సభ్యులుగాను, 12 సంవత్సరాలు సరేంద్రపురం గ్రామ పంచాయితీ బోర్డు అధ్యక్షులుగను, చిరకాలం రాజమండ్రి సహకార భూమి తనఖా బ్యాంకు అధ్యక్షులుగాను, రాజమండ్రి కో–ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్‌గాను సేవచేసి, ఈ ప్రాంతం ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న శ్రీ రావుల సూర్యారావుగారు 8 వ తేదీన తమ స్వగ్రామమైన సరేంద్రపురంలో స్వర్గస్థులైనారు. వీరికి ఐదుగురు కుమార్తెలు, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

కేరళ ప్రభుత్వానికి ఆంధ్రనుంచి బియ్యం కొనుగోలు

ఆడిట్ ఆఫీసర్ సాక్ష్యం

[illegible] నవంబర్ 17 — [illegible] మద్రాసు కంపెనీ ద్వారా కేరళ ప్రభుత్వం [illegible] బియ్యం కొనుగోలు [illegible] ఆడిటు ఆఫీసర్ శ్రీ [illegible] సాక్ష్యం చెప్పారు. [illegible] కొనుగోలు [illegible] శ్రీ [illegible] ప్రశ్నలడిగారు.

కేరళ వర్తకుల ద్వారా బియ్యం సప్లయి చేసుకొనే విధానం ప్రభుత్వం సూచించిన పథకాన్ని [illegible] కంటే ఇంతకంటె తక్కువ ఖర్చు అయ్యుండేదని ఆయన అన్నారు.

బియ్యం సప్లయి చేసుకొనడానికి మద్రాసు కంపెనీతో—మెసర్స్ టి. శ్రీరాములు, పి. సూర్యనారాయణ అండ్ కంపెనీతో ఒడంబడిక కుదుర్చుకొనడంలో తక్కువ ఖర్చుతో కూడిన పథకాన్ని విడిచిపెట్టి ఎక్కువ ఖర్చు అయ్యే విధానం అవలంబించబడిందని ఆయన వివరించారు.

కేరళ వర్తకుల ద్వారా బియ్యం కొనుగోలు చేయడంకోసం ప్రభుత్వం సూచించిన పథకం సమగ్రమైనదేకాక, అత్యవసర పరిస్థితులు కొనసాగినంతవరకు కూడా అనుసరణీయమైనదని ఆయన అన్నారు.

ఆ పథకం ద్వారా చౌకధరలకు బియ్యాన్ని కొనుగోలు చేసి, చౌకధాన్యం డిపోల ద్వారా సబ్సిడీ ధరలకు బియ్యం సప్లయి చేయడం సాధ్యమై వుండేదని ఆయన తెలిపారు.

శ్రీ మీనన్ తన సాక్ష్యంలో ఇలా చెప్పారు:— "మద్రాసు కంపెనీ ద్వారా కేరళ ప్రభుత్వం ప్రత్యక్షంగా బియ్యం కొనుగోలు చేయడంవల్ల ఆంధ్ర మార్కెట్‌లో ధరలు పెరిగిపోవడం అటుంచి, కేరళ వర్తకుల ద్వారా బియ్యం సప్లయి చేసుకొనడానికి అంతిమంగా ప్రభుత్వం సూచించిన పథకం కంటె ఆ విధానం వ్యయభరితమైనదని నేను అభిప్రాయపడుతున్నాను."

కాంగ్రెసు శాసన సభ్యులు శ్రీ టి. ఒ. బావ తరఫున న్యాయవాది అభ్యర్థనపై నేడు కమిషన్‌వారు డిప్యూటీ కంట్రోలర్‌ను విచారణ జరిపారు.

శ్రీ మీనన్ తన సాక్ష్యంలో ఇంకా ఇలా అన్నారు:

"మద్రాసు కంపెనీ సప్లయి చేసిన బియ్యం నాణ్యం గురించి, కంపెనీ చెల్లించిన ధర నిర్ణయం గురించి, ఆంధ్రలో మార్కెట్ ధర గురించి ఆడిట్ ఆఫీసర్‌గా నాకు ఇంతవరకు సంతృప్తి కలుగలేదు. ఈ బియ్యం నాణ్యం గురించి అధికారులనుంచి సర్టిఫికెట్లను కోరాను. కాని, నాకు జవాబులు అందలేదు.

"బెజవాడలో కల ఆహారశాఖ జాయింట్ డైరెక్టర్‌నుంచి పొందిన సమాచారాన్నిబట్టి, ఈ బేరం జరిగినప్పుడు ఒక రోజున కాకినాడ మార్కెట్‌లోను, తాడేపల్లిగూడెం మార్కెట్ ఒకచోట బియ్యానికుల ధర మద్రాసు కంపెనీ చెల్లించిన ధరకంటె తక్కువగా వున్నట్లు తెలుస్తున్నది. ఈ సమాచారాన్నిబట్టి ఈ బేరంలో కలుగగల నష్టాన్ని గురించి నేను అంచనా వేశాను.

"ఈ బేరం విషయంలో ఆడిట్ వ్యవహారాలు జరపడానికి సెక్రటేరియెట్, రెవిన్యూబోర్డు రికార్డులను, కొందరు కలెక్టర్లు, ఆంధ్రలోని రైస్ ఆఫీసర్ల రికార్డులను పరిశీలించాను.

"ఆరంభంలో కేరళ వర్తకులకు చెప్పిన షరతులే మద్రాసు కంపెనీకి కూడా చెప్పబడినవి. మద్రాసు కంపెనీ కూడా టెల్కిగ్రాం ద్వారా ఆ షరతులకు ఆమోదాన్ని తెలియజేసింది.

అయితే, తిరువేంద్రంలో గత సంవత్సరం ఆగస్టు 3 వ తేదీన జరిగిన సమావేశంలో మొదటి పథకం విరమించడానికి నిశ్చయింపబడింది. మద్రాసు కంపెనీ సూచించిన కొత్త పథకం ఆమోదింపబడింది. ఇందుకు కల కారణాలు గురించి తెలియడం లేదు."

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం

కేంద్ర సలహాసంఘం చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 15—భారతదేశంలో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమాన్ని తీవ్రతరం చేయడానికి తీసుకోదగు చర్యలను జాతీయ చిన్న మొత్తాల కేంద్ర సలహా సంఘం యీనాటి సమావేశమై చర్చించారు. ఈ సంఘం అధ్యక్షుడూ, పార్లమెంటు సభ్యుడూ శ్రీ టికారామ్ పాలివాల్ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో యీ కార్యక్రమం క్రింద వసూలైన మొత్తాలు, రాష్ట్ర సలహా సంఘాలు, మహిళల చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం తాలూకు కేంద్రం, రాష్ట్ర సలహా సంఘాలు చేసిన సిఫార్సులు యీ సమావేశంలో పరిశీలనకు వచ్చాయి. యజమానులు, వాణిజ్య మండళ్ళు, ఇతర సంస్థలలోని ఉద్యోగులలో పొదుపు బృందాలను ఏర్పర్చాలని వాటి అధిపతులకు విజ్ఞప్తి చేయాలన్న విషయాన్ని కూడ పరిశీలించారు. సేవింగ్స్ సర్టిఫికెట్ల రూపంలో పెట్టుబడి పెట్టేవారు ఎదుర్కొంటున్న యిబ్బందులను పరిశీలించి, పెట్టుబడిదార్లకు యిచ్చే గుర్తింపు పత్రాల విషయంలో అనుసరించే పద్ధతిని సులభతరం చేయాలని నిర్ణయించారు. చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం తగ్గుదల కారణాలను గురించి సేకరణ యంత్రాంగాన్ని పటిష్టం చేసేందుకు సూచనలను గురించి రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా పోస్టుమాస్టర్ల వద్దనుంచి తెలుసుకున్న అభిప్రాయాలను గురించి కూడా యీ సమావేశంలో పరిశీలన జరిగింది.

ఈ ఉద్యమాన్ని పెంపొందించడానికి కృషి చేస్తున్న వివిధ సలహా సంఘాల మధ్య ఇతోధికంగా సమన్వయాన్ని సాధించే విషయాన్ని కూడ యీ సమావేశం చర్చించింది.

వర్తమాన ఆర్థిక సంవత్సరం మొదటి భాగంలో అంటే 1958 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకూ చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం క్రింద వసూలైన నికర మొత్తం 27.81 కోట్ల రూపాయలు. గత సంవత్సరం యిదే కాలంలో వసూలైన మొత్తం 22.03 కోట్ల రూపాయలు.

ఎస్టేట్ల రద్దు బిల్లు

(మన విలేకరి)

న్యూఢిల్లీ, నవంబర్ 17—ఉత్తరప్రదేశ్ ఎస్టేట్ల రద్దు చట్టం సవరణ బిల్లుపై ఇండియా ప్రెసిడెంట్ అమోద ముద్రవేసింది. శిస్తుల తగ్గింపు నోటిఫికేషను జారీచేయుడం ఆలస్యంవల్ల కొందరు ఎస్టేటుదార్లు అవసరంగ వసూలు చేసిన మొత్తాలను వాపసు [illegible] దానికి ఈ బిల్లు ఉద్దేశింపబడింది.

కాశీ హిందూ విశ్వ విద్యాలయ విద్యార్థులపై ఇటీవల జరిగిన లాఠీ చార్జీలను గురించి చర్చించాలని మాదిరినా ఉత్తర ప్రదేశ్ విధాన సభలో సోమవారంనాడు ప్రతిపాదించబడిన రెండు అడ్జర్నుమెంట్ తీర్మానాలను స్పీకర్ త్రోసిపుచ్చారు.

ఉద్యోగులు

హైదరాబాద్, నవంబర్ 17—[illegible] ఆఫీసర్ శ్రీ కె. [illegible] మునిసిపల్ [illegible] శ్రీ కె. [illegible] మూర్తికి 60 రోజులపాటు [illegible] చేయబడింది

పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. [illegible] [illegible] కమాండెంట్‌గా ప్రమోట్ చేయబడ్డారు.

ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసులో టెంపరరీ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ పి. వి. రామరాజుకు 60 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది.

డాక్టర్ (శ్రీమతి) కె. [illegible] వైద్యశాఖనుంచి బదిలీ చేయబడిన తర్వాత హైదరాబాద్‌లో మాతా, శిశు సంక్షేమం బ్యూరోలో పుమన్ మెడికల్ ఆఫీసర్‌గా నియమింపబడ్డారు. ఈ స్థానంలోవున్న డాక్టర్ బి. డి. సౌజారిన్నైర్ అయ్యారు.

డాక్టర్ (శ్రీమతి) బి. సరస్వతి వైద్యశాఖనుంచి బదిలీ చేయబడిన తర్వాత పెద్దాపురం మునిసిపల్ హెల్త్ ఆఫీసర్‌గా నియమించబడ్డారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ ఎం. సత్యనారాయణ మూర్తి బదిలీ చేయబడ్డారు.

డాక్టర్ (శ్రీమతి) ఏ. విగ్ వైద్య శాఖనుంచి బదిలీ చేయబడిన తర్వాత హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజీలో సోషల్, ప్రివెంటివ్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులైనారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ పి. ప్రహ్లాద్ విదేశాలలో శిక్షణ పొందడానికి వెడుతున్నారు.

డాక్టర్ (శ్రీమతి) ఎస్. జాకబ్ వైద్యశాఖనుంచి బదిలీ చేయబడిన తర్వాత హైదరాబాద్‌లోని మాతా, శిశు సంక్షేమం బ్యూరోలో వుమన్ మెడికల్ ఆఫీసర్‌గా నియమింపబడ్డారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ ఎం. జబాయి సెలవు కోరారు.

ఆంధ్ర మహిళా సభ

మద్రాసు, నవంబర్ 17—ఆంధ్ర మహిళా సభ యాజమాన్యాన నవంబర్ 14 వ తేదీన నర్సింగ్‌హోంలో బాలల దినోత్సవం జరిగింది. శ్రీమతి వి. లక్ష్మీపార్వతిగారు అతిథులకు స్వాగతం చెప్పారు. డాక్టర్ నాగసామిగారు బాలలకు కలుగగల ప్రమాదాలను నివారించడానికి అనుసరించవలసిన పద్ధతులను వివరించారు. డాక్టర్ కమలాదేవిగారు వందన సమర్పణ చేశారు.

బ్రిటిష్ కౌన్సిల్‌వారి, అమెరికా సమాచార శాఖవారి బాలల వలన చిత్రాలు ప్రదర్శింపబడినవి. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టబడినవి.

గవర్నర్ శ్రీ నచార్

హైదరాబాద్, నవంబర్ 18—గవర్నర్ శ్రీ భీమసేన్ నచార్ డిసెంబర్ 5 వ తేదీన వాల్తేరు వెళ్ళి, ఆ తర్వాత విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో పర్యటన జరుపుతారు. ఆయన డిసెంబర్ 15 వ తేదీన తిరిగి హైదరాబాద్ వస్తారు. గవర్నర్ శ్రీ నచార్ డిసెంబర్ 19 వ తేదీన హైదరాబాద్‌నుంచి బయలుదేరివెళ్లి కర్నూలు, కడప జిల్లాలలో పర్యటించి జనవరి 1 వ తేదీన తిరిగి హైదరాబాద్ వస్తారు.

ఎక్కడైనా నిర్మాణపు పనులకు
[illegible]

STROJEXPORT

స్ట్రోజెక్స్‌పోర్ట్ (చెకోస్లోవేకియన్)

డీసెల్ వెల్డింగ్ సెట్లు



స్టాకు నుండి దొరకును

ఈస్ట్ ఏషియాటిక్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

భారత్ బిల్డింగ్, మౌంట్‌రోడ్డు, మద్రాసు—2

బెంగళూరు — సికింద్రాబాద్.

గవర్నమెంటు సర్వీస్ సెంటర్

వాల్ టాక్స్ రోడ్డు, మద్రాసు – 1.

(ఆధునిక యంత్ర సామగ్రి అమర్చబడినది)

చేయబడు పనులు

- ప్రెస్ వర్కు
- ఎలెక్ట్రో ప్లేటింగు
- స్పాట్ వెల్డింగు
- ఫోర్జింగు వగైరా

వివరములకు:

సూపరింటెండెంట్
సర్వీస్ సెంటర్

జారీచేసినది డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, మద్రాసు - 5.

శూలహారిణి



పరిణామశూలలకు లేక కడుపునొప్పులకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము. పై వ్యాధి ఎన్ని సంవత్సరములనుంచియున్నను, యెంత సోడా వుప్పు సేవించి యున్ననూ, ఏ వయస్సులో యున్ననూ బాగు చేయబడును. ఆపరేషన్ అవసరము లేదు.

15 రోజుల మందు ఖరీదు రు. 20/— ముందుగా రు. 5/— అడ్వాన్సు పంపవలెను.

అనుభవ వైద్యశాల,
నెల్లూరు. ఫోన్ నం. 71.
బ్రాంచి: 177, గోవిందప్ప నాయకన్ వీధి, మద్రాసు —1.

ప్రతి పరుచు తండ్రికి రెండు సమస్యలు వున్నాయి:

ఒకటి: తన కుటుంబ నిత్యావసరములను ఎదుర్కొనుట

రెండు: పిల్లల చదువు, కూతురు పెళ్లి, వుద్యోగ విరమణానంతరము, అయ్యో ఖర్చులకు వొక ప్రత్యేక నిధిని యేర్పాటు చేయాలి. ఇంకా ముఖ్యంగా అతనికి అకాల మరణము సంభవిస్తే అతనిని పొగొట్టుకున్న కుటుంబము వారి కొరకు నిధిని యేర్పాటు చేయాలి

అన్నపూర్ణా హస్తము...

ఈ ఖర్చు లన్నిటికి చాలినంత డబ్బును మీరు ఎప్పుడైనా నిలవ చేయగలరా? జీవిత భీమా ద్వారా మీరు తప్పక నిలవ చేయగలరు. యిది వుభయత్రా సహాయకారి. మీ జీవిత కాలంలో కాని, తదనంతర కాలంలో కాని డబ్బు చాలా అవసరమైనప్పుడల్లా కొంత మొత్తము అందుబాటులో వుండగలదు అన్న నిశ్చిత వుద్దేశంతో సక్రమంగా ఆదా చేయడానికి జీవిత భీమా దోహద మిస్తుంది.

మీ భావిజీవిత ప్రణాళికలో యే వొక్క సమస్యనైనా పరిష్కరించగల జీవిత భీమా పాలిసీలను గురించి లైఫ్ ఇన్స్యూరెన్స్ యేజెంటును అడిగి తెలుసుకోండి.

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

శ్రీ ముత్తుస్వామి దీక్షితుల బహుముఖ ప్రజ్ఞ

గుంటూరు సభలో జోహార్లు

గుంటూరు, నవంబరు 10—అఖిల భారత కళాభివర్ధక ఆంధ్ర సంసత్ ఆధ్వర్యాన శ్రీ ముత్తుస్వామి దీక్షితుల వారి వర్ధంత్యుత్సవం శ్రీ త్యాగరాయ మందిరంలో జయప్రదంగా జరుపబడింది.

ప్రథమంలో శ్రీ [illegible] శ్రీనివాసరావుగారిచే చిత్రించబడి తమ గురుస్వామి శ్రీ అంబటిపూడి శ్రీరామమూర్తిగారికి బహూకరించబడిన ముత్తుస్వామి దీక్షితులచిత్ర పటమును శ్రీ మానూరి వెంకట రమణయ్యగారు ఆవిష్కరించి శ్రీనివాసరావుగారిని ఆశీర్వదించారు.

కార్యదర్శి శ్రీ జంధ్యాల సీతారామశాస్త్రి గారు సభికులకు స్వాగత వచనములు పలికి సభా కార్యక్రమమును వివరించి చిత్రకారుని పరిచయం చేసి వారి చిత్ర కళా నైపుణ్యమును ప్రశంసించి యింత చక్కని శ్రీ ముత్తుస్వామి దీక్షితులవారి చిత్రమును రచించి సంసత్కు అందించినందులకు అభినందించి అందరకు గౌరవముగా ఆంధ్ర సంసత్ తరపున పుష్పమాలలు సమర్పించారు.

శ్రీ మానూరి వెంకట రమణయ్యగారు తమ ప్రసంగంలో ఇలా చెప్పారు:—

"శ్రీ ముత్తుస్వామి దీక్షితులవారి చిత్రపటము ను ఆవిష్కరించు భాగ్యము కలిగినందులకు తమ సంతోషమును ప్రకటించి శ్రీ ముత్తుస్వామి దీక్షితులు తన 16 వ సంవత్సరమునకే కావ్యనాటకాలంకార వ్యాకరణముల నభ్యసించి సంగీత జ్యోతిష శాస్త్రములయందు పాండిత్యమును సంపాదించిరట్టి, అంతేకాక వైద్యశాస్త్రమునందు సహితము అనుభవము గడించిన ప్రతిభాశాలి. వేదాంత శాస్త్రమును ఉపదేశముపొంది అంతర్యాగ బహిర్యాగముల చేయుచు తిరుత్తనిలోని సుబ్రహ్మణ్య స్వామివారి సన్నిధిలో "శ్రీ సుబ్రహ్మణ్య [illegible]" జపించిన ఫలితముగా తన నోటిలో కండ చెక్కెర పడినట్లు అనుభవించెను.

శ్రీ దీక్షితులవారు మాయామాళవ? రాగమున ఆదితాళములో "శ్రీ నాథాది గురు గుహో జయతి" అనుకీర్తన చేసి అందు గురు శబ్దమునకు ఏడు విభక్తులు వచ్చునట్లు ఉపయోగించి రచన చేసెను. అంతట కంచికేపోయి కామాక్షి అమ్మవారి సన్నిధిలో శ్రీ విద్యోపాసనచేసి "కంజ దళాయతాక్షి" మొదలగు కీర్తనలను రచించెను. తరువాత తిరువయ్యారు వచ్చి శ్రీ త్యాగరాజస్వామిమీద "గురుగుహ" ముద్రతో కీర్తనల రచించెను. షోడశ గణపతుల మీద కీర్తనలు, నవావరణ పూజాపద్ధతులతో నవగ్రహ కీర్తనలు రచించెను. [illegible] చూచి [illegible] అమృతవర్షిణి రాగము గానముచేసిన ఫలితంగా వర్షములు కురిసినట్లు చెప్పుదురు. అట్టి మహా పురుషుడు [illegible] సంవత్సరమున (1835) ఆశ్వయుజ బహుళ చతుర్దశి తిథియందు తాను రచించిన కీర్తనలను తన శిష్యులు గానము చేయుచుండగా ఆనంద మనుభవించుచు హృదయమ్మలో ఐక్యమైయ్యెను. అనేక మంది శిష్యులను తనతో సమానులుగా రూపొందించుకొన్న అదృష్టశాలి."

తరువాత శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు గారి శిష్యులు శ్రీ సంగీతం మీరాసాహెబ్గారు శ్రీ ముత్తుస్వామి దీక్షితులు రచించిన కీర్తనల కొన్నిటిని ఫిడేలు వాయించారు. శ్రీమతి మాడభూషి రామలక్ష్మమ్మగారు దీక్షితులవారి కీర్తనల గానం చేశారు.

అనంతరం భారత ప్రభుత్వ కల్చరల్ స్కాలర్ సంగీత విద్వాన్ శ్రీ పురాణం పురుషోత్తమ శాస్త్రి, ప్రముఖ సంగీత విద్వాంసులు శ్రీ బలిజేపల్లి రామకృష్ణ గారలు, శ్రీ ముత్తుస్వామి దీక్షితులవారు రచించిన కీర్తనల భక్తితో గానం చేసి తమ భక్తి ప్రపత్తుల ప్రదర్శించారు.

ఈ ఉత్సవమున కేతెంచిన విద్వాంసులు, కళాభిమానులు ఎల్లరు శ్రీ ముత్తుస్వామి దీక్షితుల వారి చిత్ర పటముకు పుష్పాంజలి సమర్పించారు.

తరువాత ఆంధ్రసంసత్ సంగీత శాఖ నిర్వాహకులు, ప్రఖ్యాత వైదిక విద్వాంసులు శ్రీ శ్రీమాన్ ఎస్. సి. వి. నారాయణాచార్యులుగారు త్యాగరాజస్వామి దీక్షితులవారి వర్ధంతి ఉత్సవము చేసినట్లుగానే శ్రీ పురంధరదాసు శ్రీ శ్యామ శాస్త్రిగారల వర్ధంతి ఉత్సవములు గూడ ఆంధ్ర సంసత్తు తరపున జరగగలవని ప్రకటించారు.

శ్రీ పాలపర్తి రామమూర్తిగారు తీర్థ ప్రసాదముల పంచ చేశారు.

గుంటూరులో గౌడీయమఠం ఉత్సవాలు

గుంటూరు, నవంబరు 17—గుంటూరులో శ్రీ చైతన్య మహాప్రభు సిద్ధాంతాల వ్యాప్తికి శ్రీ గౌడీయమఠం శాఖ ఏర్పాటుచేసిన పిదప, మద్రాసులోని గౌడీయమఠం నుంచి శ్రీ ఎస్. బ్రహ్మచారి భక్తివైభవ నవంబరు రెండవతేదీని వచ్చి రోజూ సమావేశాలు జరిపి ఉపన్యాసా లిస్తున్నారు.

నవంబరు 12 వ తేదీని శ్రీ గోవర్ధన పూజ అన్నకూట మహోత్సవాలు జరిగినవి. గుంటూరు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ నడింపల్లి నరసింహారావుగారు, యితర కౌన్సిలర్లు ప్రముఖులు ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చెయ్యబడిన బహిరంగ సమావేశానికి హాజరైనారు. శ్రీ ఎస్. బ్రహ్మచారి ఉత్సవ ప్రాధాన్యత వివరిస్తూ ప్రసంగించారు.

శ్రీ కలగ రామస్వామిగారి కాలధర్మం

రాజమహేంద్రవరం, నవంబర్ 14—శ్రీ మ్యాగంటి బాపినీడుగారి మామగారు, రాజమండ్రి సెంట్రల్ జెయిల్ సూపరింటెండెంట్ శ్రీ కృష్ణాజీరావుగారి తాతగారు అయిన శ్రీ కలగ రామస్వామిగారు ఒకటవ తేదీన ఇక్కడ తమ మనుమడైన కృష్ణాజీరావుగారి ఇంటిలో పరమపదించారు.

వీరి వయస్సు 82 సంవత్సరాలు. ప్రముఖ దేశాభిమానులుగా, హరిజన సేవకులుగా, సంస్కారాభిలాషులుగ రామస్వామిగారు పేరు ప్రతిష్ఠల నార్జించుకున్నారు.

శ్రీ బాపినీడుగారి ధర్మపత్ని శ్రీమతి అన్నపూర్ణమ్మగారు వీరి ఏకైక పుత్రిక.

"దీన జన సేవ దేవుని సేవ"

శ్రీ పైడి లక్ష్మయ్యగారి ఉద్బోధ

(మన విలేకరి)

రాజమహేంద్రవరం, నవంబర్ 15—"భారతదేశం ఒక మహత్తర దేవాలయం. అందులో ఎన్నో అంతర్దేవాలయాలున్నాయి. అయితే అన్ని దేవాలయాలకన్నా రోగులకు, అనాథలకు సేవ చేసే సంస్థ మరింత పవిత్రమైన దేవాలయంగా భావించ వచ్చు. రాజమండ్రిలోని గౌతమీ జీవకారుణ్య సంఘం అమోఘమైన దీనజన సేవ చేస్తున్నందున తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంకన్నా, కాశీలోని శ్రీ విశ్వేశ్వరాలయంకన్నా మరే దేవాలయంకన్నా కూడా యిది పవిత్రమైనదిగా నాకు తోస్తున్నది" అని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ శ్రీ పైడి లక్ష్మయ్యగారు నిన్న ఉదయం యిక్కడ గౌతమీ జీవకారుణ్య సంఘం వారి కుష్ఠురోగుల శరణాలయ భవనాలకు శంకుస్థాపనచేస్తూ అన్నారు.

సభకు స్థానిక రామకృష్ణ మఠం అధ్యక్షులు శ్రీ నిర్వికల్పానందస్వామిగారు అధ్యక్షత వహించారు. జీవ కారుణ్య సంఘ వ్యవస్థాపకులగు శ్రీ కారుణ్యానందస్వామి గారి స్వాగత వచనాల తర్వాత అధ్యక్షులు ప్రసంగిస్తూ మనం ఎవరికైనా సహాయంచేస్తే దానిని ఉపకారంగాభావించరాదనీ, భగవంతునికి సేవచేస్తున్నట్లు మాత్రమే తలపోయాలనీ, మోక్షసాధన కిదే మార్గమనీ చెప్పి అద్భుతంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న జీవకారుణ్య సంఘానికి ప్రజలంతా యిప్పటికంటె విశేషంగా తోడ్పడాలని కోరారు.

శ్రీ లక్ష్మయ్యగారు తమ ఉపన్యాసంలో యింకా యిలా అన్నారు:

"వేదశాస్త్ర పురాణాదులన్నీ చదివితే యితరులకు సహాయపడేది పుణ్యమనీ, బాధ కలిగించేది పాపమనీ సూక్ష్మంగా తెలుస్తున్నది. అయితే యితరులకు మనం చేసే సేవ నిష్కామమైనదిగా వుండాలి. మనం భగవంతుని పూజించడానికైనా శక్తికొద్దీ ఎంతోడబ్బు వెచ్చిస్తాము. అలా భగవత్కార్యాలు చేయడం మంచిదే. కాని అంతకన్నా యెక్కువగా దిక్కులేని అనాథులను కష్టపడి పనిచేసేవారినీ ఆదుకోవడం ద్వారా భగవంతుణ్ణి సులభంగా సేవించవచ్చు. అటువంటి సేవను ఫలాపేక్ష లేకుండా సాగిస్తున్న ఈ జీవకారుణ్య సంఘం నిజంగా పవిత్రమైన సంస్థ అనడానికి సందేహం లేదు. అందువల్లనే ఈ కుష్ఠురోగుల శరణాలయ భవనాల నిమిత్తం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నది. ఈ సహాయం సద్వినియోగమై అతి త్వరలో భవనాల నిర్మాణం పూర్తి కాగలదనీ, యీ సంస్థ యింకా అనేక రెట్లు అభివృద్ధికి రాగలదనీ ఆశిస్తున్నాను. అహర్నిశలూ ఈ సంస్థకోసం అవిరళ కృషి సాగిస్తున్న శ్రీ కారుణ్యానంద స్వామి వారికి అదితరులకూ నా అభినందనలు."

తర్వాత శాస్త్రోక్తంగా లక్ష్మయ్యగారిచే శంకుస్థాపన మహోత్సవం జరుపబడింది. ఈ భవనాల నిర్మాణానికి 30 వేల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడినట్లు శ్రీ కారుణ్యానందస్వామిగారు వెల్లడిస్తూ, యిందుకు 3 వేల రూపాయలను శ్రీమతి కంటిపూడి సుబ్బాయమ్మగారూ, రెండువేల రూపాయలను శ్రీమతి విడమర్తి అన్నపూర్ణమ్మ గారూ విరాళ మిస్తున్నట్లు తెలిపారు.

సంఘం కార్యదర్శి శ్రీ యం. అంబిచందర్గారి వందనాలతో ఉదయం సభ ముగిసింది.

సాయంత్రం ఈ సందర్భంలోనే రామకృష్ణ సేవాసమితిలో ఏర్పాటుచెయ్యబడినసభకు తూర్పు గోదావరిజిల్లాజడ్జి శ్రీ పి. డి. వి. రెడ్డిగారు అధ్యక్షతవహించారు. శ్రీ పైడి లక్ష్మయ్యగారు మాట్లాడుతూ దేవాలయాల తాలూకు అదనపు నిధిని దీనజన సేవకు వినియోగించాలని ప్రభుత్వం సంకల్పించిందనీ, కుంటివారికీ, గ్రుడ్డివారికీ, కురూపులకూ భోజనానికీ, బట్టలకూ తమ శాఖవారు ఆర్థిక సహాయమీయ గలరనీ వివరించి ప్రస్తుతం విశాఖపట్నంలోని ప్రేమ సమాజం రాజమండ్రిలోని గౌతమీ జీవకారుణ్య సంఘాలు సక్రమ మార్గంలో నిష్కామ సేవచేస్తున్నందున పై ఏర్పాట్ల నిమిత్తం ఈ సంస్థలకు సహాయపడగల మన్నారు. ముక్తికి మూలాధారాలుగా మన పూర్వులు దేవాలయాలను నిర్మించి వాటి సక్రమ నిర్వహణకు ఆస్తులను కూడా అప్పగించారనీ, అయినప్పటికీ అనేక ఆలయాల నిర్వహణ స్వార్థపరులచేతుల్లో పడినందున దీపారాధనకూడా జరగడం లేదని అంటూ ఈ పరిస్థితిని తొలగించడానికి తమ శాఖ జరుపుతున్న కృషిని వివరించారు.

అనంతరం దేవాదాయ ధర్మాదాయ డిప్యూటీ కమీషనర్ శ్రీ టి. సీతారామారావు నాయుడుగారు మాట్లాడుతూ దీనజన సేవ చేయడంలో జీవ కారుణ్య సంఘం అగ్రస్థానం వహిస్తున్నదనీ, ఈ కారణంచేతనే వికలాంగుల శరణాలయాన్ని దీనికి అప్పగించ దలచామనీ చెప్పి అతి త్వరలో దీనికి ప్రారంభోత్సవం జరుగ గలదన్నారు. శ్రీ కె. రామకృష్ణప్ప (అసిస్టెంటు కమీషనర్) గారు తమ ప్రసంగంలో శ్రీ కారుణ్యానంద స్వామిగారి నిష్కామ్యసేవను, కార్యదీక్షనూ కొనియాడుతూ కుష్ఠురోగుల శరణాలయంలో కూడా మరొక భవన నిర్మాణానికి ప్రజలు పూనుకోవాలని కోరారు. శ్రీ పురాణపండ రామమూర్తిగారు, మాట్లాడుతూ అన్నిటిలోనూ భూతదయ అగ్రస్థానం వహిస్తున్నదనీ, అటువంటి దయనే ప్రధానంగా భావించి సేవచేస్తున్న జీవకారుణ్య సంఘం యింతోదికంగా అభివృద్ధి చెందాలని భగవానుని ప్రార్థిస్తున్నామనీ అన్నారు.

సంఘాధ్యక్షులు డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావుగారి వందనాలతో సభ సమాప్తమైనతర్వాత సంఘ బృందం వారిచే 'వీరాభిమన్యు' బుర్రకథ చెప్పబడింది.

లైసెన్సు లేకుండా బాణసంచా అమ్మిన ఆరోపణపై ఆరుగురి అరెస్టు

పొన్నూరు, నవంబర్ 12—దీపావళి బాణసంచా లైసెన్సు లేకుండా అమ్ముతున్నారన్న ఆరోపణపై పొన్నూరులో ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి వారివద్ద వున్న సుమారు 600 రూపాయల విలువగల సరుకును స్వాధీన పరుచుకున్నారు. వారిమీద కేసు రికార్డు చేసి వారిని జామీనుమీద విడుదల చేశారు.

ప్రపంచ సంక్షేమానికి నెహ్రూ విధానమే శిరోధార్యం

జన్మదినోత్సవంలో కాంగ్రెస్ పెద్దల ప్రబోధం

రాష్ట్రంలో పెక్కుచోట్ల బాలబాలికల వేడుకలు

కర్నూలు, నవంబర్ 15— "భారత ప్రధాని పండిట్ జవాహర్లాల్ నెహ్రూ మన దేశానికే కాక ప్రపంచానికే నాయకుడు" అని శ్రీ నెహ్రూ 69 వ జన్మ దినోత్సవ సందర్భంలో ఆత్మకూరులో ఏర్పాటుచేసిన బాలల దినోత్సవ సభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డిగారు అన్నారు.

శ్రీ రంగారెడ్డిగారికిని ఆత్మకూరు పట్టణ కాంగ్రెసువారు సన్మానించారు. బహిరంగ సభ హైస్కూలు క్రీడాస్థలంలో ఏర్పాటు చేశారు. సభకు శ్రీ సిద్దన్నగారి సుబ్బారెడ్డిగారు (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షత వహించారు.

శ్రీ రంగారెడ్డిగారు మాట్లాడుతూ "భారత దేశానికి ఈనాడు పండుగ రోజు. భారత ప్రజల అభిమాన నాయకుడు ప్రధాని నెహ్రూ ఆదేకాక 14 కోట్లమంది బాలబాలికలకు ఆరోగ్య దినోత్సవం కూడాను. అఖిల భారతవనిలో అశేషంగా వున్న వారి మిత్రులకు కూడా సంతోష దినం. శ్రీ నెహ్రూ పురోభివృద్ధికై ముక్త కంఠంతో సర్వేశ్వరుని ప్రార్థించి ఆయనకు మరెన్నో జన్మ దినోత్సవాలు జరుపుకొనే మహాద్భాగ్యంమనకు కలగాలి. శ్రీ నెహ్రూకు 69 సంవత్సరాలు వచ్చినా యువకుడు ఎన్నో కార్యాలను సాధిస్తున్నారు. అలాగే యువకులు కూడా దేశాభ్యుదయానికి పాటుపడాలి" అని అన్నారు.

తర్వాత కమ్యూనిస్టులు మన ప్రధానిని విమర్శించడం శోచనీయమనీ, వారు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజల దృష్టికి తెచ్చారు. కేరళ రాష్ట్రంలోని శాంతిభద్రతలను గురించి కూడా విశదీకరించారు.

శ్రీయుతులు పెండేకంటి వెంకటసుబ్బయ్య (ఎం. పి.,) యు. అయ్యపురెడ్డి (ఎం. ఎల్. ఏ.), నివర్తి వెంకటసుబ్బయ్య (ఎం. ఎల్. సి.)గార్లు జిల్లాలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను, కాంగ్రెసు చేసిన సేవను, యిదివరలో కమ్యూనిస్టులు స్థానికంగా చేసిన హత్యలను ఖండిస్తూ మాట్లాడారు.

శ్రీ యస్. కె. లింగం (ఎం. ఎల్. ఏ.)గారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ప్రారంభంలో శ్రీ రంగారెడ్డిగారిని పూరేగింపు చేశారు. వీరివెంట జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వై. మహానందిరెడ్డి, నంద్యాలతాలూకా కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ గంగం వెంకటరెడ్డి, శ్రీ బి. రామిరెడ్డి, బండి ఆత్మకూరు శివారెడ్డి, జి. పి. సుబ్బయ్య, శ్రీ కోట నరసింహంగార్లు వున్నారు.

శ్రీ పి. రంగారెడ్డిగారు రాగానే జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యం. సుబ్బారెడ్డి (ఎం. ఎల్. సి.), శ్రీ పి. వెంకటసుబ్బయ్య (ఎం. పి.), శ్రీ యు. అయ్యపురెడ్డి (ఎం. ఎల్. ఏ.) శ్రీ ఎస్. కె. లింగం (ఎం. ఎల్. ఏ.) శ్రీ రామకృష్ణారెడ్డి (పంచాయతీ బోర్డు అధ్యక్షులు), మండల, పట్టణ, తాలూకా కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు ఘనమైన స్వాగత మిచ్చారు. శ్రీ రంగారెడ్డిగారు సిద్ధలూరు నుండి ఆత్మకూరు వచ్చేసందర్భంలో వి.కొడూరు, సంతజూటూరు, బండి ఆత్మకూరు, పరమటూరు గ్రామాల ప్రజలు స్వాగతం దారి పొడుగునా యిస్తూ అభినందించారు.

గుడివాడలో

14 వ తేదీ శుక్రవారం ఉదయం శ్రీ పి. యస్. త్యాగరాజుగారి అధ్యక్షతను గుడివాడ బాలానంద సంఘం శ్రీ నెహ్రూజీ జన్మ దినోత్సవం, ప్రపంచ బాలల దినోత్సవం జరుపబడినవి. శ్రీ ఆదిరాజు అమృతేశ్వరరావుగారు కార్యదర్శి నివేదిక చదివి వినిపించారు. శ్రీ కాకాని నరసింహారావు, శ్రీ యం. కస్తూరిదేవి (కౌన్సిలర్)గార్లు నెహ్రూజీ గూర్చి, బాలల్రకమశిక్షణ గూర్చి ముచ్చటించారు. అధ్యక్షులు నెహ్రూజీ జీవిత విధానమును వివరించి, తమ జీవిత విధానముల సరిదిద్దుకొన వలసినదిగా హితవు పలికారు.

కుమారి చిత్తజల్లు మాధురిగారు భరత నాట్య ప్రదర్శనం గావించారు. శ్రీ సి. ఆర్. దాసుగారి నిర్వహణమున బాలల వినోద కార్యక్రమాలు, నాటిక ప్రదర్శింపబడినవి. అనంతరం బాలల సినిమా ప్రదర్శనం గావింపబడింది. నెహ్రూజీ జిందాబాద్ అనే నినాదాలతో సభ ముగిసింది.

టెక్కలిలో

స్థానిక అధికోన్నత పాఠశాలలో "బాలల దినోత్సవం" అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ వి. నారాయణరావుగారి అధ్యక్షతను జరిగింది.

టెక్కలి పురంలో గల బాల బాలికలు ఉత్సవంలో పాల్గొన్నారు.

తొలుదొల్త జాతీయ పతాక ఆవిష్కరణ జరిగింది. చివరలో పిల్లలకు మిఠాయి పంచి పెట్టబడింది.

నెల్లూరులో

అఖిల భారత శిశు సంక్షేమ దినోత్సవ సందర్భంలో పుర మందిరంలో జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారిగారి అధ్యక్షత క్రింద బహిరంగ సభ జరిగింది.

శ్రీ శ్రీనివాసాచారిగారు తమ ఉపన్యాసంలో శిశు దినోత్సవం, ప్రధాని నెహ్రూ జన్మ దినోత్సవం ఒకేరోజున జరుగుతున్నవని, భవిష్యత్ పౌరులైన బాలల సంక్షేమం పట్ల ప్రతి ఒక్కరూ తగు శ్రద్ధ వహించతగిన ఆగత్యం గూర్చి వివరించారు. బాలలకు కావలసిన వైద్య, విద్య, విహార, ప్రత్యేక సదుపాయములు ఏర్పరచి వారి సమగ్రాభివృద్ధికి తోడ్పడవలెనని పేర్కొంటూ, ఈ విషయంలో భారతీయ శిశు సంక్షేమ సంఘంవారి కృషిని ప్రశంసించారు. తల్లిదండ్రులు, వైద్యులు, ఉపాధ్యాయులు, పాలకులు, సంఘసేవకులు అందరూ ఈ కార్యక్రమంలో యథోచితంగా తోడ్పడవలెననీ, ప్రత్యేకించి వికలాంగులైన పిల్లల పట్ల ఎక్కువ ఆసక్తి, శ్రద్ధ చూపవలెనని కోరారు.

పిమ్మట ఈ ఉత్సవ సందర్భంలో నృత్య, నాట్య ప్రదర్శనలు యిచ్చిన బాల, బాలికలకు బహుమతులు పంచిపెట్టారు. [illegible] జిల్లా [illegible] సందర్భమున వ్యాయామ ప్రదర్శన [illegible] పిల్లలకు అఖిల భారత శిశు సంక్షేమ సంఘంవారు బహూకరించిన షీల్డు కూడా ఈ సందర్భమున ఇవ్వబడింది. శిశు సంక్షేమ సంఘం ఆంధ్ర ప్రదేశ్ శాఖ గౌరవ కార్యదర్శి శ్రీ పి. యస్. ఆర్. ఆంజనేయులుగారు వందన సమర్పణ చేశారు.

* * * *

భారత ప్రధాని పండిట్ నెహ్రూ 69 వ జన్మ దినోత్సవం శ్రీ అప్పల ఆంజనేయులు గారు తమ నివాసం 'ప్రకాశ్ భవనం'లో వైభవంగా జరిపించారు. ఈ సందర్భమున శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీయుతులు యస్. నారాయణస్వామి (జిల్లా కలెక్టర్ పర్సనల్ అసిస్టెంట్) వెన్నెలకంటి రాఘవయ్య, బాజా మెహిదీన్గారలు, ఇతరులు నెహ్రూజీ గుణసంపదను, నాయకత్వమును కొనియాడుతూ, వారికి ఆయురారోగ్యాలు సమకూర్చవలెనని భగవంతుని ప్రార్థించారు. శ్రీ ఆంజనేయులుగారు వందన సమర్పణ చేశారు. అర్వాత అతిథులకు అల్పాహార విందు చేయబడింది.

తాడేపల్లిగూడెంలో

నెహ్రూ జన్మ దినోత్సవం స్థానిక సంస్థలు, మహిళా సంస్థలు, యితర సంఘాలు వైభవంగా జరిపినవి. ముఖ్యంగా బాలానంద కార్యక్రమాలు అనేకంగా జరుపబడినవి. స్థానిక బోర్డు ఎలిమెంటరీ స్కూలులో బ్లాక్ డెవలప్మెంటువారి ఆధ్వర్యాన బాలానంద కార్యక్రమములు నిర్వహింపబడినవి. బోర్డు హైస్కూలులో సబ్-మేజిస్ట్రేట్ శ్రీ జె. సి. ప్రసాద్గారి అధ్యక్షతను నెహ్రూ జన్మదినోత్సవం జరుపబడింది. [illegible] సమితిలో బాలికలు వివిధ స్పర్ధ ప్రదర్శనాలతో వేడుకలు జరిపారు.

గుంతకల్లులో

ప్రపంచ బాలల దినం గుంతకల్లు రైల్వే స్కూల్లో జరిపినవి. సభకు శ్రీ జి. కృష్ణమూర్తి నాయుడు (రైల్వే పి. సి. ఒ.)గారు అధ్యక్షత వహించారు. పిల్లలచే గాన నృత్య ప్రదర్శనాలు గావింపబడినవి. పాఠశాల సహాయ ఉపాధ్యాయులు శ్రీ ఎస్. ఎ. ఆర్. స్వామి (రామస్వామి శాస్త్రి) గారిచే బాలల దిన ప్రాముఖ్యం నెహ్రూ జన్మ దినోత్సవం జీవిత చరిత్ర చెప్పబడింది. పిల్లలకు మిఠాయి పంపిణీ చేయబడింది. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ కె. [illegible] చెట్టిగారు (బి. ఎ. బి. ఇడి.) గారిచే వందన సమర్పణ జరుపబడింది. జాతీయ గీతంతో సమావేశం ముగింపబడింది.

విశాఖపట్టణంలో

స్థానిక ఆంధ్ర బాలానంద సంఘం ఆధ్వర్యమున భారత ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ 69వ జన్మ దినోత్సవం పద్నాలుగవ తేదీనాడు వైభవంగా జరిగింది. ఈ సందర్భములో "నెహ్రూ—విశ్వశాంతి" అనే విషయంపై జరిగిన వక్తృత్వపు పోటీలో అనేక బాల, బాలికలు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలు శ్రీయుతులు కె. యస్. రంగనాయకులు, సి. హెచ్. రఘునాథరావుగార్లు నిర్ణయించిన ప్రకారం మొదటి బహుమతి వి. రామకృష్ణారావుకు, రెండవ బహుమతి సి. వై. దీనకుమార్కు, మూడవ బహుమతి కె. రామచంద్రకు. టి. శివప్రసాదరావుకు, కుమారి కందాళ విజయలక్ష్మికి ప్రత్యేక బహుమతులు లివ్వబడినవి.

సభా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ వడ్డాది బాపిరాజుగారు నెహ్రూ జీవిత చరిత్ర బాల సభ్యులకు క్లుప్తంగా చెప్పారు.

శ్రీ గరిమెళ్ల భాస్కర రామదాస్గారు కుమారి కందాళ సరస్వతిగార్లు పిల్లలకు మిఠాయి పంచి పెట్టారు.

శ్రీ గరిమెళ్ల వెంకట సీతారాంగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

పొన్నూరులో

పండిట్ జవాహర్లాల్ నెహ్రూ జన్మ దినోత్సవం యిప్పట నిడుబ్రోలు, పొన్నూరు పంచాయతీల సమష్టి యాజమాన్యాన జరుపబడినది. నిడుబ్రోలు పంచాయతీవద్ద జెండా ప్రతిష్ఠాపన అనంతరం గొప్ప పూరేగింపు బ్యాండు వాయిద్యాలతో నెహ్రూ చిత్రపటాన్ని పూరేగిస్తూ పొన్నూరు పంచాయతీ వద్ద ఆగి జెండా ప్రతిష్ఠాపన చేసి, "మూర్తి మహల్" సినిమా హాలు వద్దకు చేరారు. పూరేగింపు సినిమా హాలు వద్దకు రాగానే హాలు స్వంతదార్లు బాణాసంచా ప్రేల్చారు. జయజయ ధ్వానాల మధ్య అప్పట బహిరంగసభ జరిగింది.

శ్రీ నెహ్రూ జీవిత విశేషాలను గూర్చి పలువురు ప్రసంగించారు.

శ్రీయుతులు పొన్నూరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ శేషగిరిరావు నిడుబ్రోలు పంచాయతీ అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య, కోటేశ్వరరావు, యింకా పలువురు ప్రసంగించారు.

మూర్తి మహల్ ప్రొప్రయిటర్ శ్రీ ఆలపాటి [illegible]గారు బాలల చిత్రాలు "మన ప్రధాని నెహ్రూ" "జీలం నది" చిత్రాలు ఉచితంగా చూపించారు.

అనంతరం అందరికి పంచాయతీల తరుపున పండ్లు పంచిపెట్టబడినవి.

శ్రీ అధరాపురపు శేషగిరిరావుగారు వందన సమర్పణ చేశారు.

సత్తెనపల్లిలో

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్లాల్ నెహ్రూ 69వ జన్మ దినోత్సవం [illegible] జరుపబడింది. [illegible]

[illegible] శ్రద్ధ వహించి, ప్రతి పాఠశాలలోనూ సభలు జరిపి, నెహ్రూ చిరాయుష్మంతులుగా వర్ధిల్లాలని ప్రార్థనలు జరిపారు.

[illegible] మండల కాంగ్రెస్ కమిటీలు, [illegible] అసోసియేషన్ మొదలగు సంస్థల తరఫున [illegible] జరిపారు. [illegible] సెక్రటరీ శ్రీ కె. రాములు గారి [illegible] వందనములతో సభ ముగింపబడినది.

రేపల్లెలో

ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్జన్ శ్రీ [illegible] స్థానిక [illegible] సంఘం ఆధ్వర్యాన శ్రీ [illegible] జనార్ధన రావుగారు పండిట్ నెహ్రూజీ జన్మదినోత్సవంతోపాటు బాలల దినోత్సవం జరిపారు. ఉదయం నెహ్రూ [illegible] నుంచి రెండు వందల మంది బాలలు బారులు తీరి జాతీయ జెండాలు ధరించి పుష్ప హారాలలో అలంకరించబడిన నెహ్రూ చిత్రపటాన్ని యుంచి బ్యాండు మేళాలతో ప్రారంభింపబడిన పూరేగింపు జరిపారు.

సభకు శ్రీ కాండవల్లి సీతారామయ్య గారు అధ్యక్షత వహించినారు. శ్రీ [illegible] జనార్ధన వాసుదేవ రావుగారు నెహ్రూ జన్మ దినోత్సవం మనం జరుపుకొనుటలో గల విశిష్టతను వివరించారు. శ్రీ సీతారామయ్య గారు నెహ్రూ జన్మ దినోత్సవంలో బాలల దినోత్సవం కూడా కలిసి రావడంలో రెంటికీ గల సంబంధాన్ని వివరిస్తూ ఈ రెంటి కలయికే ఆనందానుభూతిని పొందుటకు కారణమైన దన్నారు. శ్రీ డి. సుబ్బారావు గారు కూడా మాట్లాడిన పిదప బాలలకు విరివిగా లడ్డులు పంచిపెట్టారు.

పటమటలో

పండిట్ నెహ్రూజీ జన్మ దినోత్సవం కృష్ణాజిల్లా పటమట గ్రామ [illegible] ప్రభుత్వ [illegible] ఉపాధ్యాయ శిక్షణాలయంలో పాఠశాల సంస్కృతి సంఘముల ఆధ్వర్యాన వైభవంగా జరుపబడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కారెంపూడి నాగేంద్రుడు గారు జాతీయ పతాకమును ఆవిష్కరించారు. శ్రీ నాగేంద్రుడుగారు పతాకమును ఆవిష్కరించి శిక్షణ పొందుచున్న ఉపాధ్యాయుల నుద్దేశించి, నెహ్రూ జీవిత విశేషాలను గురించి, ఆయన అంతర్జాతీయ రాజకీయ విధానమును గురించి ప్రస్తుతం ప్రపంచము ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితులను గురించి ఉపన్యసించారు. ప్రస్తుత ప్రపంచంలో ఈ విపత్కర పరిస్థితి నుండి కాపాడగల వ్యక్తి పండిట్జీ ఒక్కడేయని ఉద్ఘాటించారు.

నెహ్రూజీకి బాలల యందుగల ప్రేమ, భావి భారత పౌరులు కానున్న బాలల ప్రాముఖ్యమును, వారిని ఉపాధ్యాయులు సరిదిద్ద వలసిన పద్ధతులను గురించి ఉపన్యసించారు. స్థానిక ప్రాథమిక పాఠశాల బాలబాలికల నుద్దేశించి పాఠశాల సహాయోపాధ్యాయులైన శ్రీ పి. పాండురంగారావుగారు ఉపన్యసించారు. సంస్కృతి సంఘ కార్యదర్శి శ్రీ [illegible] బాలసుబ్రహ్మణ్యం గారిచే వందన సమర్పణ గావింపబడింది. బాల బాలికలకు తినుబండారములు పంచబడినవి.

సంగంజాగర్లమూడిలో

సంగం జాగర్లమూడి మహిళా సమాజం ఆధ్వర్యాన ప్రధాని నెహ్రూ జన్మ దినోత్సవం బాలల దినోత్సవం జరుపబడినవి. ఈ ఉత్సవంలో స్థానిక కమిటీ, హిందూ, బోర్డు, లూథరన్, ఎయిడెడ్ పాఠశాలల బాల బాలికలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వివిధములగు ఆటల పోటీలు జరుపబడినవి. బోర్డు, కమిటీ స్కూళ్ల బాలబాలికల వినోద, నాటక ప్రదర్శనాలు జరిగినవి. సభకు శ్రీ వీరమాచనేని సంగమేశ్వరరావు గారు అధ్యక్షత వహించారు. సభకు న్యాయవాదులు శ్రీ పి. వి. సుబ్బారావుగారు బాలల దినోత్సవ ప్రాముఖ్యం, మహిళల కర్తవ్యం, మహిళా సమాజ బాల కృషిని గురించి మాట్లాడారు. సంఘ సంస్కర్త శ్రీమతి కొత్తపల్లి [illegible] గారు మహిళా సమాజముచే నడుపు బడుచున్న హిందీ తరగతుల నుండి ఉత్తీర్ణులైన బాలికలకు యోగ్యతా పత్రము లిచ్చారు. పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు శ్రీమతి డాక్టర్ [illegible] రాణిగారు సుమారు డెబ్బది బహుమతులను పంచిపెట్టారు. ఈ ఉత్సవమున బాల బాలికలు స్త్రీ పురుషులు సుమారు 400 మందికి పైని పాల్గొని సభను జయప్రదం గావించారు. కార్యదర్శిని శ్రీమతి కొత్త రంగనామాంబగారి వందన సమర్పణతో సభ సమాప్తమైంది.

ఆళ్లగడ్డలో

ఆళ్లగడ్డలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ 69 వ జన్మ దినోత్సవ సందర్భంలో బాలల దినోత్సవం భారత సేవక్ సమాజ్, తాలూకా కాంగ్రెస్ వారు వైభవంగా చేశారు. స్థానిక పాఠశాలల బాలురంతా పాల్గొన్నారు. శాసన సభ్యులు శ్రీ పి. పి. తిమ్మారెడ్డిగారు భారత సేవక్ సమాజ్ ఆర్గనైజర్ శ్రీ కె. ఆర్. వి. రావుగారు, తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. పుల్లారెడ్డిగారు, పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ కె. పోలిరెడ్డి, స్థానిక బ్లాక్ డెవలప్మెంటు సాంఘిక విద్యా ప్రచారకులు శ్రీ బి. నరసింహారెడ్డిగారు కృషి చేశారు.

* * * *

వాగిలమర్రిలోని "గాంధీపుర్"లో బాలల దినోత్సవము జరిగినది. శ్రీ రామచంద్రమూర్తి, శ్రీ కొండరాజు, శ్రీ వి. పి. సుబ్బారెడ్డి నాగిరెడ్డి, హనుమంతరావు, శ్రీ వి. నాగిరెడ్డిగార్లు పాల్గొన్నారు.

కర్నూలులో

భారత జాతీయ బాలల దినోత్సవ సందర్భంలో స్థానిక, పట్టణ కాంగ్రెసు, యువజన కాంగ్రెసు వారు [illegible] నెహ్రూ చిత్రపటాన్ని పూరేగించారు. సాయం కాలం కాంగ్రెసు కార్యాలయం ఆవరణలో బహిరంగ సభ శ్రీ పాలాదిరామయ్యగారి అధ్యక్షతను జరిపారు. శ్రీ రామయ్యగారు ప్రధాని నెహ్రూ 69 వ జన్మ దినోత్సవ సందర్భంలో బాలల దినోత్సవ ప్రాముఖ్యతను [illegible] ఆయురారోగ్యాలు [illegible] కోరారు.

అనంతరం ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు కార్యదర్శి [illegible] వందన సమర్పణం చేశారు.

రేడియో

(నవంబర్ 21. శుక్రవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార [illegible]; 6-40 భక్తిరంజని — [illegible] కీర్తనలు: [illegible] కె. శారదాకుమారి, పి. [illegible]: 7-0 (తె. వా); 7-15 ఆర్. కె. [illegible] (హైదరాబాద్ నుండి రిలే); 7-40 గాంధీమార్గం-గాంధీజీ జీవితగాథలు: [illegible]; 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం. 1-0 (రి); 1-40 (హిం.వా); 2-0 వాతావరణ సూచన; సాయంత్రం: 3-0 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు — [illegible]; 3-30 [illegible]; 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే); సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమము—ముచ్చటలు; [illegible]; ప్రకటనలు, దండు, వాతావరణం; 7-0(తె.వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం-[illegible]; పిల్లల కార్యక్రమం; 7-30 చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్లై; 9-0 (ఆం. వా); 9-15 [illegible] నాటిక-రచన: [illegible] శివరామారావు; 9-30 లలితసంగీతం: కె. శారదాకుమారి; 9-50 [illegible] సత్యనారాయణ: గాత్రం; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఏ): 319.1 మీటర్లలో ఉ॥ 7-30 ఎ. ఎ. [illegible] సుందరంపిళ్లె: నాదస్వరం [illegible]; మధ్యాహ్నం: 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-40 వాతావరణ సూచన; సాయంత్రం: 5-30 [illegible], క్లారినెట్: నిలయవిద్వాంసులు; 6-0 (రి); 7-30 చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్లై: గాత్రం, ఓ. కె. విశ్వనాథశర్మ: వయొలిన్, పి. కె. శ్యామసుందర్: మృదంగం; 9-0 ఆకాశవాణి రికార్డులు: 9-15 (వ్యా.రి); 9-40 లలిత సంగీతం; 10-0 (రి.); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె.వా); 7-15 వాద్యసంగీతం: నిలయ విద్వాంసులు; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-00 (రి); 1-30(ఆం.వా); 1-40 (రి); 1-50 (తె.వా); 2-0 ఆకాశవాణి రికార్డులు; సాయంత్రం: 5-30 (రి); 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు; 6-0 ఆం. వా); 6-15 డి. కిట్టప్ప: గోటువాయిద్యం; 7-0 (తె. వా); 7-15 (రి); 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-25 విరామ సంగీతం; 9-40 (రి); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఏ): 405.4 మీ॥ ఉ॥ 6-30 సుప్రభాత్; 6-35కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని; 8-15 (హిం. వా); 8-30 (వ్యా. రి); మధ్యాహ్నం: 1-0 [illegible] (హిం); 1-30 ఎస్. బి. దేశ్పాండే; 2-10 (ఉ. వా); 2-20 పాఠశాలలకు (ఉ): 2-50 సారంగి: నిలయ విద్వాంసుడు; 4-15 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 ఉర్దూలో కార్యక్రమం — సబ్రస్: నాటిక-రచన: ఘులామ్ జిలానీ; 7-15 గాంధీ చర్చ (ఉ); 9-15 (ఉ.వా.); 9-50 ఎస్. బి. దేశ్పాండే; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ॥ ఉ॥ 7-0 (తె. వా); 7-15 ఆర్. కె. సూర్యనారాయణ: వీణ; 7-40 గాంధీ చర్చ; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-30 (వ్యా.రి); 1-0 వి. ఎస్. లక్ష్మీనారాయణన్; 1-50 (తె. వా); 2-0 వి. ఎస్. లక్ష్మీనారాయణ; 2-20 వయొలిన్: నిలయ విద్వాంసుడు; 3-0 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడ నుండి రిలే); 3-30 విరామ సంగీతం; 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు—ఐక్యత (ప్రాముఖ్యము: ఇంగ్లండ్, స్కాట్లండ్ల కలయిక-ప్రసంగం; జరుగుతున్న వ్యవహారాలు; 4-15 వాతావరణ సూచన. సాయంత్రం: 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 విజయవాడ వలె; 7-0(తె.వా); 7-15 విజయవాడ వలె; 7-30 కర్ణాటక సంగీతం; 9-0 (ఆం. వా): 9-15 విజయవాడ వలె; 9-30 విజయవాడ వలె; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు, నవంబర్ 18—కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వి. కె. బి. పిళ్లై అధ్యక్షత క్రింద నేడు యిక్కడ [illegible] ఔషధ [illegible] సమావేశం జరిగింది. ఔషధ నిబంధనల విషయంలో [illegible] చిక్కులు, [illegible] వివిధ ఔషధ వ్యాపార సంస్థలు, పరిశ్రమదారులు సమర్పించిన నివేదికలను సమావేశంలో [illegible] వివరించారు.

ఈ దీపావళి శుభసమయమున మా ఖాతాదారులకు శుభాకాంక్షలు
MICO
మైకో
పొగాకు తెగుళ్లకు, జాడ్యములకు
"మైకో" 20% [illegible]
"మైకో" 3% [illegible]
"మైకో" 20% [illegible]
"మైకో" 25% [illegible]
మైకోప్ [illegible] (FUNGUS)
మైకో 999—బూడిద తెగులుకు
దిమైసూరు ఇన్సెక్టిసైడ్స్ కంపెనీ,
[illegible]
ఆంధ్రదేశమున ముఖ్య ప్రదేశములందు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు గలరు.









క్రీడాలోకం

బొంబాయి కాల్టెక్స్‌కు రోవర్స్ కప్పు

మహమ్మడన్ స్పోర్టింగ్‌పై విజయం

బొంబాయి, నవంబర్ 18—నేడిక్కడ 60 వ రోవర్స్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఫైనల్‌లో బొంబాయి జట్టు కాల్టెక్స్, కలకత్తా టీము మహమ్మడన్ స్పోర్టింగ్‌ను 3—2 గోలులతో ఓడించి రోవర్స్ కప్ చేబట్టింది. బొంబాయిలోని సివిలియన్ జట్టు ఈ కప్పును సాధించడం ఇదే మొదటిసారి. కాల్టెక్స్ ఆటగాడు శ్రీ నెవిల్ డి సౌజ వరుసగా మూడు గోలులు కొట్టి "హ్యాట్రిక్" సాధించాడు.

రెండు టీముల ఆటగాళ్ళ పేర్లివి:

కాల్టెక్స్ స్పోర్ట్స్ క్లబ్ (బొంబాయి): పురుషోత్తం, చంద్రశేఖర్, … , లతీఫ్, … , ఆంథోనీ, పెరీరా, … , ఎస్. డి సౌజ, జె. … , …

మహమ్మడన్ స్పోర్టింగ్ (కలకత్తా): అస్గర్, ముస్తాక్, మొయిన్, ఇబ్రహీం, అబిద్, మహమ్మదాలి, సయ్యద్ అహమ్మద్, రహంతుల్లా, ఉమర్, యూసూఫ్, సాలా హుస్సేన్.

ఆంధ్ర పోలీసుపై గూర్ఖా గెలుపు

డ్యూరాండ్ కప్ ఫుట్‌బాల్ పోటీలో

న్యూఢిల్లీ, నవంబర్ 18—నేడిక్కడ డ్యూరాండ్ కప్పు ఫుట్‌బాల్ పోటీలో … విజేతలు ఆంధ్ర పోలీసును గూర్ఖా … టీము 3—1 గోలులతో ఓడించి ఫుట్‌బాల్ ప్రేమికులను ఆశ్చర్యచకితులను చేసింది. ఈ క్వార్టర్ ఫైనల్ పోటీలో గూర్ఖాలు ప్రతి కిక్ సమయంలోను బంతిని ముందు తీసుకొని ఆంధ్ర పోలీసులను ఎక్కడికక్కడ నిలిపివేశారు. పోటీ కాలం మరి 10 నిమిషాలలో ముగియనున్నదనగా కూడా గూర్ఖావారు 3—0 గోలులతో ఆధిపత్యం వహించి వున్నారు.

ఇతర వార్తలు

గోవనుల్‌పై హాకీ ఫెడరేషన్ టీము గెలుపు

సోమవారంనాడు బొంబాయిలో ఒక ఎగ్జిబిషన్ హాకీ పోటీలో ఫెడరేషన్ హాకీ ఫెడరేషన్ టీము బొంబాయి గోవన్ ఎలెవన్ టీమును 6—3 గోలులతో ఓడించింది.

బొంబాయిలో క్రామర్ బృందం పోటీ

బొంబాయిలో మంగళవారంనాడు "క్రామర్ టెన్నిస్ బృందం" ఎగ్జిబిషన్ టెన్నిస్ పోటీలతో పాల్గొన్న టి. సెగురా, టానీ ట్రాబర్ట్‌ను 3—6, 6—3, 6—3 గేములతోను, రోజ్వాల్, సెడ్జ్‌మన్‌ను 7—5, 1—6, 6—3 గేములతోను ఓడించారు.

పట్టుపురుగుల పెంపు పరిశ్రమకు మరో అయిదేళ్లపాటు రక్షణ

న్యూఢిల్లీ, నవంబర్ 18—పట్టు పురుగుల పెంపకం పరిశ్రమకు మరికొంత కాలంపాటు రక్షణ కల్పించడం విషయమై టారిఫ్ కమిషన్ … చేసిన సిఫారసులపై భారత ప్రభుత్వం తీర్మానం ఇండియా గెజెట్‌లో నేడు ప్రకటించబడినట్లు వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఒక పత్రికా ప్రకటన చేసింది.

ఆ ప్రకటనలో యింకా ఇలా వుంది: ఈ పరిశ్రమకు మరో 5 సంవత్సరాలు—అనగా 1963 డిసెంబర్ 31 వరకు రక్షణ యివ్వాలని, 46, 46—1, 47 ఏ, 47 బి, 47 సి, 48 ఏ, 48 బి, 48 సి నంబర్లు గల టారిఫ్ సరుకులపై రక్షణ సుంకం రేట్లను యథాతథంగా ఉంచాలని టారిఫ్ కమిషన్ చేసిన ప్రధాన సిఫార్సును ప్రభుత్వం ఆమోదించింది. … సుంకం లేకుండానే పట్టు పురుగు గుడ్లను దిగుమతి చేసుకో నివ్వాలనే సిఫార్సును కూడా ప్రభుత్వం అంగీకరించింది.

పరిశ్రమకు సహాయం చేయడం విషయమై కమిషన్ చేసిన మరికొన్ని సిఫార్సులను కూడా ప్రభుత్వం గమనించింది. వాటిని … మేరకు అమలుజరపడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

కేరళ పోలీసుల కాల్పులు

మరణించినవారి కుటుంబాలకు నష్టపరిహారం

తిరువేంద్రం, నవంబర్ 18—మున్నార్, చందనతోవలలో పోలీసుల కాల్పులకు గురి అయిన వారి కుటుంబాలకు చెరి 3,000 రూపాయల ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని కేరళ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

గడచిన జులై 26 వ తేదీన చందనతోవలో ఇద్దరు, అక్టోబర్ 20 వ తేదీన మున్నార్‌లో ఇద్దరు పోలీసు కాల్పులకు మరణించారు.

కాల్పులలో గాయపడినవారికి కూడా నష్టపరిహారం ఇవ్వడం విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కూడ అధికార ప్రకటన … చేయబడింది.

లాహోర్ పత్రికా సంపాదకుని అరెస్టు

లాహోర్, నవంబర్ 17—స్థానిక ఉర్దూ వార పత్రిక "కాలో—ఎహార్" సంపాదకుడు శ్రీ సిబ్తే హస్సన్ అరెస్టుకు సంబంధించిన రాయితాలను ఈ నెల 24 వ తేదీకి తమకు పంపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం హోం శాఖ కార్యదర్శికి పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు ఉత్తర్వు చేసింది.

శ్రీ సిబ్తే హస్సన్‌ను గడచిన అక్టోబర్ 14 వ తేదీన పంజాబ్ ప్రజా రక్షణ చట్టం క్రింద అరెస్టు చేసి డిటెయిన్ చేశారు. ఈ డిటెన్షన్ చెల్లదని సిబ్తే హస్సన్ జైలు నుంచి పెట్టుకున్న దరఖాస్తుపై పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు పైన పేర్కొన్న విధంగా ఉత్తర్వు చేసింది.

(గ్రేటర్ బొంబాయి పోలీసు దళానికి చెందిన ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు పోలీసులు 8 వేల రూపాయల ఖరీదుచేసే విదేశీ … కలిగివున్నందుకు సోమవారంనాడు … అరెస్టు గావించబడినారు.

వరదల నివారణకు కేంద్రంనుంచి సహాయం

ఢిల్లీలో ఇద్దరు ఆంధ్ర మంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, నవంబర్ 18—ఇద్దరు ఆంధ్ర మంత్రులు—శ్రీ కళా వెంకటరావు, శ్రీ అనగాని భగవంతరావుగార్లు ఈ మధ్య శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో వరదలవల్ల సంభవించిన నష్టాలను నివారించడంలో వెంటనే కేంద్రం నుంచి ఆర్థిక సహాయాన్ని కోరడానికి గాను నేడిప్పటికి వచ్చారు.

తాము ఇవ్వదలచిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇచ్చి తీరాలనే షరతు పెట్టకుండా కేంద్రం నుంచి ఆర్థిక సహాయాన్ని వీరు కోరుతున్నారు.

వీరు నేటి ఉదయం కేంద్ర ఆహార మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైనును కలుసుకున్నారు. ఆ తరువాత శ్రీ వెంకటరావుగారు ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చెయిర్మన్ శ్రీ వి.టి. కృష్ణమాచారిగారిని కలుసుకున్నారు. రేపు ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయిని కలుసుకొన నున్నారు.

శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలో పంటలకు, … , కాల్వలకు ఎక్కువగా జరిగిన … (4,500) ఎకరాలకు జరిగిన నష్టం కోటి రూపాయల చొప్పున వుండగలదని అంచనా వేస్తున్నారు. మైనర్ ఇరిగేషన్‌కు కేటాయించిన నిధులనుంచి కొంత సొమ్మును … మరమ్మతులకు గ్రాంటు ఇవ్వాలని ఇప్పుడు వీరు సూచిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనలకు కేంద్రం ఎంతవరకు ఆమోదించగలదనేది రేపు ఆర్థిక మంత్రితో శ్రీ కళా వెంకటరావుగారు జరిపే చర్చలను బట్టి తెలియగలదని భావిస్తున్నారు.

లఘు పరిశ్రమల అభివృద్ధి

… పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు కేంద్ర పరిశ్రమల శాఖలో మంత్రి శ్రీ మనుభాయ్ షాను నేడు కలుసుకొని ఆంధ్రప్రదేశ్‌లో లఘు పరిశ్రమల అభివృద్ధి విషయమై చర్చలు జరిపారు.

ఆంధ్రలో లఘు పరిశ్రమలకు కావలసిన … తగినంతగా … చేయడానికి మంత్రి శ్రీ షా వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది. ఇప్పటి మూడు నెలలకు 340 … ఇచ్చారట. … రాష్ట్ర ప్రభుత్వం చేసిన సూచనను కూడా కేంద్రం సముఖంగా పరిశీలించగలదని తెలుస్తున్నది. … 23 లక్షల రూపాయలవరకు … చేయగలదని ఆంధ్ర ప్రభుత్వ అధికారవర్గాలు అంచనా వేస్తున్నవి.

తెలంగాణాలోని వరంగల్లులో ఒక పారిశ్రామిక నగరం ఏర్పాటును, ఢిల్లీ, రాజకోట, కలకత్తాలలో వలెనే ఆంధ్రలో కూడా లఘు పరిశ్రమల శిక్షణ, ఉత్పత్తి కేంద్రం నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని గూడా కేంద్ర పరిశ్రమల శాఖ సముఖంగా పరిశీలించగలదని తెలుస్తున్నది.

తంతి - తపాలా ఉద్యోగులకు టి. బి. వ్యాధి చికిత్సా సౌకర్యాలు

న్యూఢిల్లీ, నవంబర్ 18—దేశంలోని వివిధ ప్రాంతాలలోని పరిగణన పొందిన టి. బి. వ్యాధి చికిత్సాలయాలలో తమ సిబ్బందికి ఉచిత చికిత్స నిమిత్తం తంతి-తపాలా శాఖవారు 151 పడకలను కేటాయించారు. కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ లోకసభలో నేడు శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ పై సమాచారం వెల్లడించారు.

భారతదేశానికి కనీసం 200 విశ్వవిద్యాలయాలు

శ్రీ దేశ్‌ముఖ్ సూచన

బరోడా, నవంబర్ 17—యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చెయిర్మన్ శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ నేడు మహారాజా సయాజీరావ్ బరోడా విశ్వవిద్యాలయం … స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ, ప్రస్తుతం భారతదేశంలో కళాశాలలకు, విశ్వవిద్యాలయాలకు వెళ్లుతున్న వారు 10 లక్షల మంది విద్యార్థులు … దాదాపు 40 విశ్వవిద్యాలయాల స్థానంలో 200 యూనివర్సిటీలు, రెసిడెన్షియల్ విశ్వవిద్యాలయాలు అవసరమన్నారు.

దాదాపు 5,000 మంది విద్యార్థులకు సౌకర్యాలు కలిగించే ఒక్కొక్క విశ్వవిద్యాలయం స్థాపించడానికి కనీసం కోటి రూపాయలు అవసరమన్నారు.

ఈ అంచనాల ప్రకారం 1961 కి 40.30 కోట్ల రూపాయల ఖర్చు మొత్తంగా 160 కోట్ల రూపాయలు ఈ 200 విశ్వవిద్యాలయాల స్థాపనకు లభించవచ్చునని అన్నారు.

యూనివర్సిటీ రెసిడెన్షియల్ విశ్వవిద్యాలయ స్థాపన నిర్వహణ వ్యయసాధ్యమైనప్పటికీ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కమిషన్ అలాటిది సుసర్తి ప్రతిపాదన లన్నారు.

విద్యార్థుల … 15 …

అహింసా విధానం

శ్రీ మొరార్జీ విజ్ఞాపన

న్యూఢిల్లీ, నవంబర్ 16—… అహింసా విధానాన్ని … ఉండాలని నేడు విజ్ఞప్తి చేశారు.

నేడు యిక్కడ 'అఖిల భారత అహింసా దినం'కు అధ్యక్షత వహిస్తూ, … అహింసా విధానాన్ని అనుసరించడమే … శ్రీ మొరార్జీ దేశాయి అన్నారు.

'మన వివాదాలను శాంతియుతమైన పద్ధతులలో పరిష్కరించుకోవడానికి యత్నించాలి. లేకపోతే ఆ పద్ధతులను యితరులకు సూచించే అధికారం ఎవరికి వుండదు' అని కూడా ఆయన అన్నారు.

హవానా, నవంబర్ 18—వారాంతాన జరిగిన దాడులలో 150 మంది విప్లవకారులు హతమార్చబడ్డారని, గత జులై మొదటి తేదీనుంచి యిప్పటికి పరిమార్చబడిన విప్లవకారుల సంఖ్య 1,300 అని తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగాలు

పబ్లిక్ సర్వీసు కమిషన్లను పై నియమింపులు కోరడం

న్యూఢిల్లీ, నవంబర్ 18—… పబ్లిక్ సర్వీసు కమిషన్ … కేంద్ర ప్రభుత్వానికి కలుగుతున్నది. ఇందులో కొన్ని ఇండియా ప్రెసిడెంటు నియమించేవి, మరికొన్ని బోర్డులకు, ట్రిబ్యునల్స్‌కు, కమిషన్లకు, … సంబంధించినవి వున్నాయి.

… పూర్తి నమ్మకం కలిగించడానికి గాను, ఉద్యోగాలకు నియామకాలు అన్నింటిని యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ సంప్రతింపుతో జరగాలని సూచించారు.

పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ (కాంగ్రెసు) ఇలాంటి ఏర్పాటు జరిగినప్పుడు, అభిమానాలను బట్టి ఉద్యోగాలు పొందవచ్చుననే దురభిప్రాయం ప్రజలలో తొలగిపోగలదని అన్నారు. శ్రీ ఎస్. సి. బరూవా (స్వతంత్ర) ఈ రెజల్యూషన్ ఫలితంగా యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ … నామకార్థంగా … అన్నారు. శ్రీ పి. కె. కొడియాన్ (కమ్యూనిస్టు) కేంద్రం ఇలా చేయడం సమర్థనీయం కాదని చెప్పారు.

హోం శాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. దతార్, … రెజల్యూషన్‌ను … యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ పూర్తి … చెప్పారు.

యూనివర్సిటీ విద్యార్థుల నేషనల్ కౌన్సిల్

… నవంబర్ 17—ఈ నెల 3,4 తేదీలలో ఢిల్లీలో … అలీఘర్, ఆంధ్ర, బరోడా, ఢిల్లీ, గోరఖ్‌పూర్, కురుక్షేత్ర, మద్రాసు, జబల్‌పూర్, ఉస్మానియా, పాట్నా, గౌహతి విశ్వవిద్యాలయాల విద్యార్థుల యూనియన్ల ప్రతినిధులు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ అనే పేరుతో విశ్వవిద్యాలయ విద్యార్థుల యూనియన్ ఫెడరేషన్ ఏర్పాటుచేయడానికి నిశ్చయించారు.

1958—59కి శ్రీ ఆర్. కృష్ణారెడ్డి (ఉస్మానియా విశ్వవిద్యాలయం) అధ్యక్షుడుగా కార్యవర్గం ఎన్నుకోబడింది. ఉపాధ్యక్షులు: అబ్దుల్లా గాజీ (అలీఘర్), సి. డి. అమీన్ (బరోడా); జనరల్ సెక్రటరీ: కృష్ణానందశర్మ (ఢిల్లీ); కార్యదర్శులు: పి. ఎస్. గోధలావాల్ (జబల్‌పూర్ కాలేజి), రామకృష్ణమాచార్యులు (ఆంధ్ర), రామకృష్ణ పట్నాయక్ (మద్రాసు మెడికల్ కాలేజి).

ఇండియా తేయాకు ఎగుమతులు

హెచ్చుగలవని రవిన్యూ మంత్రి శ్రీ గోపాలరెడ్డి ఆశాభావం

న్యూఢిల్లీ, నవంబర్ 18—ఇండియా నుంచి హెచ్చుగా తేయాకు ఎగుమతులకు అవకాశాలను గురించి లోకసభ సభ్యులు నిన్నటి చర్చలలో వ్యక్తంచేసిన నిరాశాభావాలు ఎంతమాత్రం ఆధారం లేనివి అని రెవిన్యూ, సివిల్ ఖర్చుల మంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డిగారు నేడు లోకసభలో చెప్పారు.

తేయాకు ఎక్స్‌పోర్టు సుంకాల బిల్లుపై సభ వారి చర్చకు శ్రీ గోపాలరెడ్డిగారు సమాధానం చెపుతూ, తాజాగా ఉండిన సమాచారాన్నిబట్టి ఈ ఏడాది ఎగుమతులు గత ఏడాదికంటె హెచ్చుగలవని నమ్ముతున్నా నన్నారు. ఈ ఏడాది పది నెలలలోనూ గత ఏడాది ఇదే సమయంలో కంటె అదనంగా నాలుగు కోట్ల మణుగుల తేయాకు ఎగుమతి జరిగింది.

తేయాకుమీద ఎగుమతి సుంకాన్ని పూర్తిగా రద్దు చేయాలనే వాదనను రెవిన్యూ మంత్రి ఆమోదించలేదు. ఇలా చేయడంవల్ల ప్రభుత్వానికి ఆదాయంలో ఏర్పడే నష్టం సంగతి అలా వుంచి, దీనివల్ల పొందే లాభాలన్నీ ఇక్కడి వాడకందారులు, ఉత్పత్తిదారులు కాక యూరపులోని వాడకందారులు, తేయాకును ఎగుమతిచేసే నౌకావాణిజ్య వర్గాలు మాత్రమే లాభాలు పొందగలవనిఅన్నారు.

ఇప్పటి బిల్లులో ప్రకారం పొందుటకు పది నయాపైసలు లేదా నూటికి 26 వంతులు చొప్పున ఇస్తున్న మినహాయింపువల్ల తేయాకు ఎగుమతికి లాభిస్తుందని, పారిశ్రామికులు కూడా ఈ విషయాన్ని అంగీకరిస్తున్నారని చెప్పారు. పరిస్థితులనుబట్టి అవసరమైన ఇతర సహాయాలను కూడా ప్రభుత్వం చేస్తూ వుండగలదని హామీ యిచ్చారు. చివరకు బిల్లును సభవారు ఆమోదించారు.

రవాణాలో పోయిన సరుకులకు క్లెయిములు

న్యూఢిల్లీ, నవంబర్ 18—ఈ సంవత్సరంలో ఏప్రిల్‌నుంచి సెప్టెంబర్‌వరకు రవాణాలో పోయిన సరుకులు … 2 లక్షల క్లెయిములు దాఖలు అయినవి, ఈ సరుకులకు నష్ట పరిహారం క్రింద 88.79 లక్షల రూపాయలు రైల్వే అధికారులు చెల్లించవలసి వచ్చిందని రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి లోకసభలో నేడు శ్రీ … ప్రశ్నకు లిఖితంగా జవాబిచ్చారు.

1958 నవంబర్ 20, గురువారం
విలంబినామ సంవత్సర
కార్తీక శుద్ధ దశమి
దశమి రా॥ 3-2 గంటలవరకు
పూర్వాభాద్ర రా॥ 12-7 గంటలవరకు
శేష వర్జ్యం: ఉ॥ 6-21 గంటలవరకు

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, నవంబర్ 18—

నేటి క్లోజింగ్	36.56
నేటి ఓపెనింగ్	36.39

విద్యా సంస్థల బిల్లులో మార్పులు

కేరళ మంత్రి వివరణ

తిరువేంద్రం, నవంబర్ 17—కేరళ విద్యా మంత్రి శ్రీ జోసెఫ్ ముండస్సేరి నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, సుప్రీం కోర్టు అభిప్రాయం దృష్ట్యా సవరించబడిన కేరళ విద్యా సంస్థల బిల్లు నవంబర్ 24 వ తేదీన ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశంలో పరిశీలనకు రాగలదని వెల్లడించారు.

ఈ బిల్లుకు ఉద్దేశింపబడిన సవరణలో ఒకదాని ప్రకారం బిల్లు వర్తించగల సంస్థలనుంచి ఆంగ్లో—ఇండియన్ స్కూల్స్ మినహాయింపబడగలవని, విద్యాసంస్థలను స్థాపించి చేయకొనడానికి అధికారమిచ్చే నిబంధనలు రాజ్యాంగంలోని 30(1) సూత్రం ప్రకారం హక్కులున్న మైనారిటీ వర్గాల సంస్థలకు వర్తించకుండా చూడడానికి కూడా మరొక సవరణ ఉద్దేశింపబడిందని ఆయన అన్నారు.

తెలుగు లిపి సంస్కరణ

అనంతపురం, నవంబర్ 18—శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారి అధ్యక్షతను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన తెలుగు లిపి సంస్కరణల సంఘంలో ఈ క్రింది వారిని సభ్యులుగా నియమించినట్లు తెలుస్తున్నది.

(1) శ్రీ పప్పూరి రామాచార్యులుగారు ఎం. ఎల్. ఏ. (అనంతపురం) (2) శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు (తిరుపతి) (3) విద్వాన్ కె. సుబ్బరామప్పగారు (మైసూరు) (4) శ్రీ పెద్దింటి రామస్వామిగారు (ఎం. ఎల్. ఏ.) (శ్రీకాకుళం) (5) డాక్టర్ జి. వి. కృష్ణరావుగారు (తెనాలి); కార్యదర్శి శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు.

విపణివీథి

నవరసు రేటు

మద్రాసు, నవంబర్ 19—

	రు. అ. పై.
నవరం దిళ్లరధా	75- 0-0
… బంగారం	115- 4-0
మూసా బంగారం	113 12-0
వెండి 100 తులాలు	191- 8-0
వెండి తులం 1-కి	1-15-0

వేరుసెనగ గింజలు

(531 కిలో) కొత్త పంట	162-00
మొత్తం … శాతం 16	
ఎక్స్‌పోర్టు డ్యూటీ రు 25/-	
వేరుసెనగనూనె ఖరీదు ధర:—	
3% ఎస్. ఎస్. ఎ. రకి (సన్నుకోవా)	333 00
ఆముదం 500 తిరుతుణా	320.00
కొబ్బరినూనె 37½ పౌండు	
ఎం. ఎ. …	40 75
…	39 75
పంచదార (… ఎక్సైజ్ డ్యూటీతోసా) (2 కళ్ళు)	
సామర్లకోట రు.	107 00
ఉయ్యూర్ రు.	107 00

ఆదోని మార్కెట్

ఆదోని, నవంబర్ 19—

వేరుశెనగ:—గింజలుపుట్టి 167-00
వేరుసెనగనూనె: నవంబర్ 15-46, డిసెంబర్ 14-52, జనవరి 14-53.
వేరుసెనగ పిండి: టన్ను రు. 275-0-0.

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 19—

	రు. అ. పై.
వెండి 100 తులాలు రెడీ	188- 6-0
వెండి 100 తులాలు ఫార్వర్డ్	189- 6-0
బంగారు రెడీ	113 6-0
„ ఫార్వర్డ్	112- 8 6
పవరము	73- 6-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబర్ 19—

	రు. న. పై.
వెండి 100 తులాలు రెడీ	135 25
„ „ „ ఫార్వర్డ్	135 75
మైసూరు బంగారం రెడీ	114 75
పవరము	74 37

ప్రకటన

4-8-58 వరకు మా మేనేజరుగా పనిచేస్తున్న కాకినాడలోని శ్రీ రాంగోపాల్ లులాని మా సర్వీసులో లేడు. ఆయన కివ్వబడిన పవర్ ఆఫ్ అటార్నీ రద్దుచేయడమైనది. మా తరపున ఎట్టి వ్యవహారములు జరుపుటకు ఆయనకు అధికారము లేదు. సదరు శ్రీ రాంగోపాల్ లులానితో లావాదేవీలు జరుపువారు వారి స్వంత బాధ్యతమీద చేసినవారగుదురు. అట్టి లావాదేవీలు మమ్ము బద్ధపరుపవు.

మదన్‌లాల్ ఫోంరా, కాకినాడ.

మీ బండిని గాజు పెట్టెలోపల ఉంచుకొనలేరు...

మీ బండిని ఎడతెగకుండా వాడుతూ ఉంటే, దాని ఫలితం కనిపించి, చివరకు బండి మూలపడుతుంది. టి. వి. ఎస్. వారి సర్వీస్‌వల్ల, బండి నిర్వహణకు మరమ్మతులకు, చెడిపోయిన భాగాలు మార్చటానికి అయ్యే ఖర్చులు మిగులుతాయి. అంతేకాదు నిరంతరం, ప—ని—చే—స్తూ—నే—ఉం—టు—ది.

మీకు కారు, బస్సు, లేక ట్రక్కు ఉన్నా, దానిని టి. వి. ఎస్. వారిచేత సర్వీస్ చేయించుకొనడం ఎంతో లాభకరమని మీకు తెలిసివస్తుంది. మోటారు భాగాలను పరీక్షించటానికి, మరమ్మతు చేయటానికి, తిరిగి నిర్మించటానికి, టి. వి. ఎస్. వారివద్ద ఆధునికమైన యంత్రాలు ఉన్నవి. ఒక్కొక్క పనిముట్టు ఎల్లా పని చేస్తుందో తెలుసుకొని ప్రత్యేకంగా తర్ఫీదు పొందిన పనివారు ఆయా పనిముట్లను నిర్వహిస్తుంటారు.

టి. వి. సుందరం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మధురై - తిరుచ్చి - తిరునల్వేలి - పుదుక్కోట - సేలం - కోయంబత్తూరు



TVS సుందరం మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు



రేడియేటర్ ఫ్లొటెస్టర్

ఫ్యూయల్ ఇన్‌జెక్షన్ పంపు టెస్టర్



ప్రెషర్ పర్జర్

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the Indian Express Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి : 21 — సంచిక : 263
6 పేజీలు: వెల పదు నయాపైసలు
మద్రాసు: శుక్రవారం
21-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

808227

లఘు పరిశ్రమగా ఉక్కు ఉత్పత్తి

భోపాల్, నవంబర్ 19—దేశంలో ఇనుము విస్తారంగా లభించే ప్రాంతాలలో లఘు పరిశ్రమలుగా ఉక్కు ఉత్పత్తి కర్మాగారాలను స్థాపించడానికి ఉద్దేశించిన ఒక పథకాన్ని గురించి ప్రస్తుతం ఇండియా ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచిస్తున్నట్లు నేడిక్కడ తెలుస్తున్నది. ప్రధాని నెహ్రూ ఈ విషయమై ప్రత్యేకంగా శ్రద్ధ చూపుతూ, ఇప్పుడు చైనాలో అమలులో వున్న ఇట్టి విధానం ఏ విధంగా పని చేస్తున్నది పరిశీలించి రావడానికి ఒక నిపుణుల బృందాన్ని పంపడానికి సంకల్పించారట.

"పాకిస్తాన్‌లో పరిణామాలపట్ల ఇండియా అశ్రద్ధ వహించరాదు"

ఇండియా విదేశాంగ ఉప మంత్రి లక్ష్మీమీనన్ హెచ్చరిక

ఎప్పుడు ఎట్టి పరిస్థితి ఏర్పడినా ఎదుర్కొనడానికి సిద్ధంగా వుండాలని కూడా ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబర్ 20—

ఇటీవల పాకిస్తాన్‌లో సంభవించిన సంఘటనలు, ప్రత్యేకంగా దాని పొరుగు రాజ్యమైన ఇండియాకు "అత్యంత ముఖ్యమైన"వని ఇండియా ప్రభుత్వ విదేశాంగ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీ ఎన్. మీనన్ నేడు లోకసభలో పేర్కొన్నారు.

ఎట్టి అవసర పరిస్థితులు సంభవించినప్పటికీ, ఎదుర్కొనడానికి తాము సిద్ధపడివుండాలని కూడా ఆమె హెచ్చరించారు.

శ్రీమతి లక్ష్మీమీనన్ ఈ ప్రకటన చేసినప్పుడు ప్రధాని పండిట్ నెహ్రూ లోకసభలో వున్నారు. ఈ సందర్భంలో ఆమె ఇంకా ఇలా అన్నారు:

"ఏ దేశంలోనైనా సైనిక ప్రభుత్వం ఏర్పడి సర్వాధికారాలు చేపట్టిన [illegible] ... అంతా సవ్యంగా జరుగుతున్నదని మనం అనుకోవాలి. అయినప్పటికీ ఎప్పుడు ఎట్టి ఉపద్రవ పరిస్థితి ఏర్పడినా, ఎదుర్కొనడానికి సిద్ధపడి వుండాలి కూడా.

"ప్రస్తుత పరిస్థితిని గురించి ప్రభుత్వం గాని, ప్రజలు గాని విపరీత పరిణామాలు ఏర్పడవచ్చునని భయపడవలసిన అగత్యంలేదు. కాని, ఏమాత్రం ఉపేక్ష వహించవలసిన పరిస్థితి కాదని [illegible]"

శ్రీ ప్రకాశవీరశాస్త్రి, పార్లమెంటు సభ్యులు పాకిస్తాన్‌లోని యుటీవల పరిణామాలను గురించి అడిగిన ప్రశ్నకు, శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రధాని పండిట్ నెహ్రూ తరఫున జవాబిస్తూ ఇలా ఇలా అన్నారు:

"ఈ పరిస్థితిని మేము జాగ్రత్తగా పరిశీలిస్తున్నాము. ఎప్పుడు అవసరమని తోస్తే అప్పుడు ఏ కొత్త భోగుల్యాలైనా సభలో తెలుపగలము. మన పొరుగు రాజ్యాలపట్ల స్నేహపూర్వక వైఖరిని అనుసరిస్తాము. అయితే మన హక్కులను కాపాడుకొనడం విషయంలో మాత్రం దృఢతరమైన వైఖరిని అనుసరించక మానం. పాకిస్తాన్ ప్రజల సౌభాగ్యాన్ని మేము కోరుతున్నాము. వారితో యిరుగు పొరుగు సద్భావనాన్ని పెంపొందించుకొనగోరుతున్నాం కూడా.

సరిహద్దు సంఘటనలు

"పాకిస్తాన్‌లో యిటీవల సంభవించిన పరిణామాలు మనకు అది పొరుగు రాజ్యమైనందువల్లను, దానికి, ఇండియాకు మధ్యగల సంబంధాలు అంత సామరస్యంగా లేకపోవడంవల్లను ప్రత్యేకంగా అవి ఇండియాకు 'అత్యంత ముఖ్య'మైనవి.

"పాకిస్తాన్‌లో సైన్యం తిరుగుబాటుకు పిమ్మట ఇండియా—తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో 13 సంఘర్షణలు, ఇండియా—పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దులో మూడు సంఘర్షణలు మాత్రమే జరిగాయి. ఈ తిరుగుబాటుకు పూర్వం నాలుగు వారాలలో ఇండియా—తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో ఏడు సంఘర్షణలు, ఇండియా—పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దులో ఒక సంఘర్షణ జరిగాయి.

"పశ్చిమ బెంగాల్‌లోని ఇండియా హైకమిషనర్ కార్యాలయం నుంచి ఒక ఉద్యోగిని, అయన భార్యను ఒక పాకిస్తానీ ఏమాదార్ అవమానపర్చడం, నిర్బంధించడం ప్రస్తావించబడ్డాయి. ఇటువంటి దుర్వర్తన, ఆరోజు ఈరోజు హెచ్చుతున్న సంఘర్షణలు పాకిస్తాన్ ప్రభుత్వం కొత్త విధానాన్ని ప్రతిబింబిస్తున్నవి కావు, సరిహద్దు ప్రాంతంలో ప్రభుత్వాధికారం సన్నగిల్లుతున్నట్లు సూచిస్తున్నవి కావచ్చు.

"ఈ జవానులపై క్రమశిక్షణ చర్య తీసుకొనవలసిందిగా తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం చిత్తగించి వేసినట్లు యిప్పుడే వార్త వచ్చింది.

"సరిహద్దులలో సంఘర్షణలు జరిగినప్పుడు అప్పటి కప్పుడు స్థానికాధికారులకు అర్జీలు తెలుపడమే గాక సరిహద్దు తుంటి స్థానాల వద్ద భారతీయులకు జరుగుతున్న అమర్యాద పట్ల, సంఘర్షణల పట్ల ఇండియా ప్రభుత్వం న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమీషనర్ ద్వారా ప్రత్యేకంగా అర్జీలను అందిస్తూనే వుంటుంది కూడా."

పాకిస్తాన్‌కు విదేశాలనుంచి అందుతున్న సైనిక సహాయాన్ని గురించి పేర్కొని శ్రీమతి మీనన్ ఈ విధంగా పేర్కొన్నారు:

"పాకిస్తాన్‌లో ఏర్పడినప్పుడు కొత్త పరిస్థితుల దృష్ట్యా ఈ విదేశ సైనిక సహాయానికి మరింత ప్రాధాన్య మేర్పడుతూ వుంది. అక్కడి దురాక్రమణ తత్పరతను ఈ సహాయం మరింత ప్రోత్సహించవచ్చు.

"పదకొండు సంవత్సరాల క్రితం స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట ఎన్నికలు నిర్వహించలేకపోవడాన్నిబట్టే పాకిస్తాన్‌లో పార్లమెంటరీ అధికారాన్ని రద్దుచేసి, సైనిక శాసనం ప్రకటించవలసి వచ్చింది. కామన్‌వెల్త్ రాజ్యాలలో నియంతృత్వ ప్రభుత్వం ఏర్పడిన మొదటి దేశం పాకిస్తాన్ అవుతున్నది.

"రెండవ తిరుగుబాటులో జనరల్ మీర్జా ఒత్తిడికి లోబడి రాజీనామా యిచ్చినప్పుడు జనరల్ అయూబ్ తాను ప్రెసిడెంట్ పాలననే ఏర్పాటు చేస్తున్నాననన్నారు. రెండవ తిరుగుబాటు సమయంలో అయూబ్‌ఖాన్ ప్రధానిగా ప్రమాణం స్వీకరించారు. ఆ వెంటనే ప్రెసిడెంట్ పదవి నుంచి మీర్జాను తొలగించి, సర్వాధికారాన్ని చేపట్టాడు. మీర్జా క్వెట్టాకు పంపివేయబడ్డాడు. కొలది రోజులకు పిమ్మట సకుటుంబంగా ఇంగ్లండ్ వెళ్ళిపోవడానికి అనుమతించబడినాడు. పాకిస్తాన్ ప్రజాస్వామిక రాజ్యం అని మాట వరసకు అనడానికి కూడా అవకాశం లేని పరిస్థితి ఏర్పడింది. ఏ వ్యక్తి అయినా గాని, పత్రికలు గాని ఈ ప్రభుత్వాన్ని విమర్శించడం సైనిక శాసనం క్రింద నేరంగా పరిగణించబడుతూ వుంది."

ఎగుమతులు తగ్గుముఖం

జపాన్, చైనాల పోటీపై లోకసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, నవంబర్ 20—చైనా, జపానులనుంచి తీవ్రమైన పోటీ ఎదుర్కొంటున్న ఇండియా వస్త్రాలు, తమకు ఈ పరిశ్రమకు ప్రభుత్వం సహాయం చేసినందున, త్వరలోనే విదేశీ ఎగుమతి రాగల అవకాశాలు కలవని పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోకసభలో చెప్పారు.

ఇండియానుంచి వివిధ వస్త్రాల ఎగుమతులు తగ్గిపోతున్నందువల్ల అందోళన ప్రకటిస్తూ చైనా, జపానులనుంచి పోటీ తట్టుకొనడానికి ప్రభుత్వం ఏలాంటి చర్యలు తీసుకున్నదో చెప్పాలని శ్రీ మహావీర్ త్యాగి అడిగిన ప్రశ్నకు పై సమాధానం శ్రీ శాస్త్రి చెప్పారు.

అంతకుముందు వాణిజ్య మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో ఈ సంవత్సరం మొదటి ఎనిమిది నెలలలోను ఇండియా ఎగుమతులు 59 కోట్ల రూపాయలమేరకు తగ్గినవని, ఇందులో పత్తి వస్త్రాలు, జనపనార వస్తువులు, మాంగనీసు, అభ్రకం, చేతితో నేసిన బట్టలు, తోళ్ళు, ముడి వున్ని కలవని చెప్పారు.

గత జనవరినుంచి ఇండియా ఎగుమతులు బాగా తగ్గినవనీ జపాన్, చైనాల పోటీ వస్త్రాల వ్యాపారంలో హెచ్చుగా వుండటంవల్ల ఆసియా మార్కెట్లకు చైనా వస్త్రాలు వివిధ వర్గాల వారు తమ సరుకులకు ధరలు తగ్గించుకొనవలసి వచ్చినప్పుడు ఇండియా వస్త్రాలు వీని పోటీకి తట్టుకొనడం కష్టమని అన్నారు. చైనా ఆర్థిక వ్యవస్థ "కంట్రోలు"లో వుంటుంది, ఉత్పత్తి వ్యయానికి, అవి అమ్మే ధరలకు సంబంధం లేదు. ఏలాంటి సంబంధం వుండదని ప్రభుత్వానికి చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నదని కూడా శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వివరించారు. ఇదివరకు జపాన్ వస్త్రాల ఎగుమతి హెచ్చుగా వుండేదని, కనుక ఆ జపాన్ కూడా చైనా పోటీని తట్టుకొనలేకుండా వుందని చెప్పారు.

ఆస్ట్రేలియానుంచి వచ్చిన పోటీవల్ల ముడి మాంగనీసు ఎగుమతి తగ్గిందన్నారు.

ఇలాంటి పోటీలను తట్టుకొని, ఎగుమతులు

[మిగతా 2 వ పేజీలో]

ఒరిస్సాలో తిరిగి రాజకీయ ప్రతిష్టంభన?

అసెంబ్లీ రద్దుచేయడానికి ఒరిస్సా ముఖ్యమంత్రి వత్తిడి

అసెంబ్లీ ముంచినా రాజీనామా చేయడానికి ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని పట్టుదల

పరిస్థితి మారుతున్న ముఖ్యమంత్రి అభిప్రాయం

భువనేశ్వర్, నవంబర్ 19—ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి, ఒరిస్సా లెజిస్లేటివ్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ చీఫ్ విప్ పదవి నుంచి రాజీనామా చేయడానికి శ్రీ బిరెన్ మిత్ర నిర్ణయించుకున్నట్లు, ఈ విషయమై ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ నేడు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరికి చెప్పారు.

శ్రీ మిత్ర రాజీనామా చేయనున్న విషయమై గురించి విలేకరి హరేకృష్ణ మెహతాబ్‌ను ప్రశ్నించగా, ఆయన పై విధంగా చెబుతూ ఇంకా ఇలా అన్నారు:—

"గత మే నెలలోనే ఈ పదవులకు రాజీనామా చేయాలని శ్రీ మిత్ర అనుకున్నారు. కాని, అక్టోబరులోనే ఈ పదవులు నిర్వహించవలసిందిగా ఆయనను కోరాము.

"ఈసారి రెండు పదవులకు రాజీనామాలు ఆమోదించవలసిందిగా ఆయన పట్టుబడుతున్నారు. ఆయన పార్టీ చీఫ్ విప్ పదవికి ఆయన రాజీనామాను అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామాను ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం, ఏ అవిశ్వాసానికీ లక్ష్యంలో కొత్తవారిని ఆ పదవులకు ఎన్నుకొనవలెను.

"ఆయన రాజీనామా చేసినంతమాత్రం చేత ఒరిస్సా అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ తగ్గిపోదు. ఆయన కాంగ్రెస్ నుంచి కూడా తప్పుకోనందువల్ల కాంగ్రెస్ సభ్యత్వం కోల్పోరు. ఆయన రాజీనామాకు రాజకీయంగా ప్రాధాన్యత ఏమీ వుండదు.

"అసెంబ్లీలో మెజారిటీ ప్రస్తుతకాలం ఒరిస్సాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండగలుగుతుంది". ఒరిస్సా అసెంబ్లీ రద్దుచేయవచ్చునన్న వదంతులను గురించి ప్రశ్నించగా, ఒరిస్సా ముఖ్యమంత్రి ఇలా అన్నారు:—

"అసెంబ్లీ రద్దు ప్రశ్న ఇప్పుడు లేదు. మంత్రివర్గానికి మెజారిటీ వున్నంతకాలం అది అధికారంలో వుంటుంది. రాజ్యాంగ పద్ధతి రీత్యా ప్రతిష్టంభన ఏర్పడి, అసెంబ్లీని రద్దు చేయవలసిన అగత్యం ఏర్పడితే, ఏ క్షణంలోనైనా ఎన్నికలకు మేము సిద్ధంగానే వున్నాము."

140 మంది సభ్యులు గల ఒరిస్సా అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు, దానిని బలపరుస్తున్నవారు కలిసి 72 మంది దాకా వున్నారని, అసెంబ్లీలో ఒక స్థానం ఇటీవలనే ఖాళీ అయినందున ఇప్పుడు సభ్యుల మొత్తం సంఖ్య 139 మాత్రమేనని కూడా ముఖ్యమంత్రి వివరించారు.

శ్రీ బిరెన్ మిత్ర రాజీనామా చేయదలచినట్టు వదంతులను గురించి ఆయననే పత్రికా విలేకరులు ప్రశ్నించగా, అందుపై వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు.

అయితే, ఒరిస్సా అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి అత్యల్పమైన మెజారిటీ మాత్రమే కలదనీ, అందువల్ల అసెంబ్లీని రద్దుచేసి, తిరిగి కొత్తగా ఎన్నికలు జరిపించడం అవసరమని శ్రీ మిత్ర భావిస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలవారు చెబుతున్నారు.

శ్రీ బిరెన్ మిత్ర రాజీనామా

ఉత్కళప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం ప్రకటన

కటక్, నవంబర్ 20—ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి శ్రీ బిరెన్ మిత్ర రాజీనామా చేసినారని, లెజిస్లేటివ్ కాంగ్రెసుపార్టీ చీఫ్ విప్ పదవికి మాత్రం ఆయన రాజీనామా ఇవ్వ లేదని ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ భవాని చరణ పట్నాయక్ నేడు ప్రకటించారు.

నవంబర్ 18 వ తేదీన గల లేఖ ద్వారా శ్రీ బిరెన్ మిత్ర పట్నాయక్‌ను తమకు తెలిపినారని, ఆ రాజీనామా లేఖనుగూర్చి ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో శ్రీ పట్నాయక్ అన్నారు.

ఈ రాజీనామా లేఖ ప్రతిని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్‌కు తెలిపి, స్పీకర్ కాంగ్రెసుపార్టీ చీఫ్ విప్ పదవికి రాజీనామా చేస్తూ శ్రీ మిత్ర వ్రాసిన లేఖ నకలు కూడా తనకు పంపించినారని శ్రీ పట్నాయక్ అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి రాజీనామా లేఖలో గాని, చీఫ్ విప్ పదవికి రాజీనామా లేఖలో గాని శ్రీ మిత్ర ఏలాంటి కారణం ఉదాహరించలేదని, శ్రీ మిత్ర రాజీనామా సంగతి చర్చించడానికి త్వరలోనే ప్రదేశ్ కాంగ్రెసు సంఘం సమావేశాన్ని తాను ఏర్పాటు చేస్తున్నానని కూడా శ్రీ పట్నాయక్ అన్నారు.

నవంబర్ 30 వ తేదీన భువనేశ్వర్‌లో ఒరిస్సా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశం జరుగనున్నది.

తుంగభద్ర ఎగువకాల్వ పూర్తి పథకం మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం పట్టుదల

అది అసంభవమైతే తొలి దశ ఒడంబడికకు నిమిత్తం

హైదరాబాద్, నవంబర్ 19—

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తుంగభద్ర ఎగువ కాల్వకు పూర్తిగా ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని పట్టుబడుతున్నది. దానిలో ఏ త్రిరింపులను, అంచెలవారీగా అమలు జరుపడానికి అది ఆమోదించదని నేడిక్కడ తెలియవచ్చింది.

22 కోట్ల రూపాయలు ఖర్చు కాగల తుంగభద్ర ఎగువ కాల్వ ప్రాజెక్టును రెండు దశలుగా విభజించి, తొలి దశకు 12 కోట్ల ఖర్చు కాగల దానికే ... ఆంధ్రప్రదేశ్‌లో ప్రవహించే ఆ కాల్వ ఒడ్డు 277 మైళ్ళు, దానిలో మొదటి ... అడుగులు కోరుతున్న కేంద్రం ... 102 మైళ్ళు మాత్రమే చేయవలెనని మొదట తొలుత ... రాయలసీమలో ... ఆంధ్రప్రదేశ్‌లో ... 1,13,500 ఎకరాలు, మైసూరులో 60,250 ఎకరాలు సాగు కానున్నది. ... ఆంధ్రప్రదేశ్ అధికారులు సంశయాలు వెలిబుచ్చినట్టు కూడా తెలుస్తున్నది.

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు నేటి మధ్యాహ్నం ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, తుంగభద్ర ఎగువ కాల్వ ప్రాజెక్టులో తొలి దశ పథకానికి 12 కోట్ల 97 లక్షల రూపాయలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఇలా చెప్తే, ఆచరణలో నంచికాని స్కేలు నిర్మాణాన్ని, వరుస ఉత్తర—దక్షిణ రాష్ట్రాలకు, సుంకేసుల్లు ... పూర్తి రాష్ట్రాలకు వినియోగించవలసి వస్తుందని వెల్లడించారు.

ఈ తొలి దశ పథకాన్ని గురించి ప్లానింగ్ కమిషన్‌తో చర్చించి, ఇందుకు సంబంధించిన ఒడంబడికపైన సంతకాలు చేయడానికిగాను ప్లానింగ్ కమిషన్ ఇంజనీర్ శ్రీ ఏ. ఎస్. మెంకట కృష్ణయ్యర్‌గారితో సహా కొందరు ఇంజనీర్లు త్వరలో ఢిల్లీ వెళుతున్నారని కూడా శ్రీ నరసింగరావుగారు చెప్పారు.

ప్లానింగ్ కమిషన్‌వారు ముందుగా తుంగభద్ర ఎగువ కాల్వ ప్రాజెక్టును మొత్తంగా మంజూరుచేసి, అందుకింద తొలి దశ నిర్మాణానికి 12 కోట్ల రూపాయలకు అనుమతించడం మంచిది. ఒడంబడికపైన మాత్రమే ప్లానింగ్ కమిషన్‌తో ఒడంబడిక అనేది జరుగవచ్చునని కూడా మంత్రి శ్రీ నరసింగరావుగారు సూచించారు.

తుంగభద్ర ఎగువ కాల్వ ప్రాజెక్టును 23 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అదివరలో అంచనా వేశారు. కాని, ఇప్పుడు దీనికి 21 కోట్ల 90 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని తెలుస్తున్నది. అయితే, 120 మైళ్ళ పొడవున పరవకొండ ఎగువ కాల్వ త్రవ్వకంలో కాని,

రాజోలిబండ ప్రాజెక్టు

కేంద్రం పంపే 20 లక్షలు మంజూరు

హైదరాబాద్, నవంబర్ 19—తుంగభద్ర ప్రాజెక్టుకు అనుబంధంగా వుండగల రాజోలిబండ డైవర్షన్ స్కీముకు ఇండియా ప్రభుత్వం 20 లక్షల రూపాయలను మంజూరు చేసింది. ఈ పథకం ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 36 లక్షలు ప్రత్యేకించింది. ఇంకా ఈ పథకం కింద మొత్తం 56 లక్షల రూపాయలు ఖర్చు చేయడానికి అవకాశం కలిగినట్లైనది.

ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు నేడీ విషయాన్ని పత్రికా విలేకరులకు వివరిస్తూ, రాజోలిబండ హెడ్‌వర్క్సు కింద వున్న 12 గ్రామాల ఖాళీ విషయమై తాము మైసూరు ప్రభుత్వంతో సమాలోచనలు జరుపుతున్నట్లుగా చెప్పారు. ఈ గ్రామాలు 27 మైళ్ళలో వున్నాయి. ఈ ప్రాజెక్టు మొత్తాన్ని సమర్థంగా పనిచేయించడానికిగాను ఈ ప్రతిపాదనను ఉద్దేశించారట.

ఇప్పటికే కొన్ని ప్రాంతాల కాల్వలకు నీటి సప్లయి చేస్తున్న రాజోలిబండ ప్రాజెక్టు నిర్మాణం పట్ల జూన్ నాటికి పూర్తి కాగలదని శ్రీ నరసింగరావుగారు ఆశాభావాన్ని మంత్రి వెల్లడించారు. ఈ పథకం కింద ఆంధ్రలో 107 వేల ఎకరాలు, మైసూరులో 5,000 ఎకరాలు సాగు కానున్నవి.

ఉప్పు, ఖనిజాలలో ఆసియా మార్కెట్లలో జపాన్‌కే ఎక్కువ ప్రాముఖ్యం కలదని కలకత్తా వార్త.

ఎలెక్షన్ ట్రిబ్యూనల్ ఉత్తరువు నిలుపుదల

మంత్రి శ్రీ రాజుగారి పిటిషన్‌పై తాత్కాలికంగా హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 20—హైదరాబాద్ నగరంలోని అసెంబ్లీ నియోజక వర్గం నుంచి అసెంబ్లీకి ప్రణాళికా మంత్రి శ్రీ వి. బి. రాజుగారు ఎన్నిక చెల్లనేరదని ఎలెక్షన్ ట్రిబ్యూనల్ జారీచేసిన ఉత్తరువు అమలును తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచివారు నేడు ఉత్తరువు మంజూరు చేశారు.

ఈ డివిజన్ బెంచిలో ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, న్యాయమూర్తి శ్రీ పి. సత్యనారాయణరాజుగార్లు వున్నారు.

స్పెషల్ అప్పీలుపై తుది పరిష్కారం జరిగే వరకు ఎలెక్షన్ ట్రిబ్యూనల్ ఉత్తరువును నిలుపుదల చేయాలని కోరుతూ శ్రీ వి. బి. రాజుగారు దాఖలు చేసిన పిటీషన్ విచారణ డిసెంబర్ 1 వ తేదీకి వాయిదా వేయబడింది.

ఎలెక్షన్ ట్రిబ్యూనల్ ఉత్తరువుపై శ్రీ రాజుగారు దాఖలు చేసిన స్పెషల్ అప్పీల్ విచారణ 1959 ఫిబ్రవరి మొదటివారానికి వాయిదా వేయబడింది.

అప్పీలెంట్ శ్రీ రాజుగారి తరఫున అడ్వకేట్ జనరల్ శ్రీ డి. నరసరాజుగారు హాజరైనారు. రెస్పాండెంట్ శ్రీ వి. రామచంద్రరావుగారి తరఫున శ్రీ సి. వి. పారకిగారు నోటీసు తీసుకున్నారు.

జోహాపురం, హోసూరు నీటి సరఫరా పథకాలు

హైదరాబాద్, నవంబర్ 19—కర్నూలు జిల్లా జోహాపురం, హోసూరు పంచాయితీలు 2,900 రూపాయల మేరకు ఖర్చుతో తలపెట్టిన నీటి సరఫరా పథకాలకు దర్యాప్తు జరిపే ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రజారోగ్యశాఖవారు ఆ పథకాల గురించి దర్యాప్తు జరుపుతారు.

మోటారు వెహికల్స్‌పై పన్ను త్వరలో తగ్గించబడగల సూచనలు కలవని కలకత్తా వార్త.

యుద్ధంద్వారా కాక ప్రేమతో, సభ్యతతో సమస్యల పరిష్కారం

—ప్రధాని నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబర్ 19—

ఏక దేశం సమస్యలు కాని, ప్రపంచ సమస్యలు కాని, శత్రుత్వంద్వారా నేమి, యుద్ధంద్వారా నేమి పరిష్కారం కాజాలవని ప్రేమ, సభ్యతలు మాత్రమే ఈ సమస్యల పరిష్కారానికి దోహదమివ్వగలవని భారత ప్రధాని పండిట్ నెహ్రూ నేడిక్కడ వక్కాణించారు.

"ప్రేమ, సభ్యతల మార్గాన్ని మన విదేశాంగ విధానాన్ని నడిపించడానికి ప్రయత్నించాము. క్లిష్ట సమస్యల పరిష్కారంతో మనం కృత కృత్యులమైనది. లేనిదీ వారు తెలియరు గాని ఈ మార్గాలనే మనం తు. చ. తప్పకుండా పాటిస్తున్నామని మాత్రం గట్టిగా చెప్పగలను" అని పండిట్ నెహ్రూ వక్కాణించారు.

కెనడా ప్రధాని శ్రీ డీఫెన్ బేకర్‌కు రెడ్‌ఫోర్ట్‌లోని దివాన్—ఏ—ఖాస్‌లో ఢిల్లీ పుర పాలక సంఘంవారు పౌర సన్మానం చేసిన సందర్భంలో ప్రధాని ప్రసంగిస్తూ, కామన్‌వెల్త్ స్వతంత్ర రాజ్యాల అసోసియేషన్ అని, అందులో ఇండియా రిపబ్లిక్ స్వతంత్ర విధానం అనుసరిస్తున్నదని వెల్లడి చేయడంతో కెనడా నిర్వహించిన పాత్రను ప్రశంసించారు.

"కెనడా ఇండియాపట్ల సుహృద్భావ ప్రవర్తన కనబరిచింది. మిత్రులు ఎందరితో నేమి, ఇతర సంస్థలలోనేమి ఇండియా, కెనడాలు శాంతి రక్షణకు ఒకే విధమైన కృషి చేస్తున్నాయి" అని పండిట్‌జీ పేర్కొన్నారు.

ఢిల్లీ మేయర్ శ్రీమతి అరుణా ఆసఫ్ ఆలీ శ్రీ డీఫెన్‌బేకర్‌కు సన్మాన పత్రం సమర్పిస్తూ, శాంతికి జీవిత మిచ్చినవారిని కెనడాలో ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్నది అన్నారు.

తమకు చేసిన సన్మానానికి శ్రీ డీఫెన్ బేకర్ సమాధానమిస్తూ, సన్మాన పత్రంలో వ్యక్తం చేసిన సుహృద్భావం తనను ముగ్ధుణ్ణి చేసిందన్నారు.

పండిట్ నెహ్రూ సమర్థమైన నాయకత్వం క్రింద ఇండియా అద్భుతమైన అభ్యుదయాన్ని సాధించిందని, కెనడాలో తమకు ఆయనపట్ల అత్యంత గౌరవాభిమానాలు కలవని చెప్పారు.

నిన్న "1958 లో ఇండియా" అన్న ప్రదర్శనాన్ని తాను సందర్శించడం గురించి కెనడా ప్రధాని ప్రస్తావించి ఇండియా అనుసరిస్తున్న సిద్ధాంతాలు, ఇండియాలోని నాక ప్రపంచ మంతటా శాంతికి అది నిర్వహిస్తున్న అద్భుత కృషి ఈ ప్రదర్శనం తెలుపుతున్నది అన్నారు.

"శాంతి రక్షణకోసం, ప్రజాస్వామిక మార్గాలను రక్షించేందుకు ఇండియా, కెనడాలు కలిసి పురోగమిస్తున్నవి" అని ఆయన వక్కాణించారు.

సన్మాన పత్రం సిల్కుపై ముద్రించబడింది. వెండి పేటిక ప్రేములో వుంచి దానిని శ్రీమతి ఆసఫ్ ఆలీ శ్రీ డీఫెన్‌బేకర్‌కు సమర్పించింది. ఆమె ఆయనకు ... డీఫెన్‌బేకర్ సతీమణికి ... బహూకరించింది.

తుపానులో చిక్కుకొని తిప్పవలసవద్ద ఒడ్డు చేరిన కలకత్తా జాలర్లు

హైదరాబాద్, నవంబర్ 19—కలకత్తాకు సమీపానవున్న డైమండ్ హార్బర్‌వద్ద గంగాసాగర్‌లో చేపలు పట్టుకొంటూ వుండగా వచ్చిన తుపానులో చిక్కుకొనిపోయిన పదిమంది జాలర్ల జాడ గురించి నేడిక్కడ అధికార పూర్వకంగా వార్తలు తెలియవచ్చినవి.

తుపానులో చిక్కుకొన్న ఆ పదిమంది జాలర్లు సుమారు నాలుగురోజులు సముద్రంలోకి కొట్టుకొనిపోయినారని, వారు సముద్రంలో గాలివానల మధ్య రోజులు ప్రయాణించాక శ్రీకాకుళం జిల్లా తిప్పవలసవద్ద నవంబర్ 15 వ తేదీన ఒడ్డు చేరినారని ఆ వార్తలు తెలుపుతున్నవి.

ఆ జాలర్లు పోలీసులకు తెలియజేసిన వివరాలివి:

"గంగాసాగర్‌లో మేము చేపలు పట్టుకొంటూ వుండగా తుపాను వచ్చింది. దానిలో చిక్కుకొని మేము సముద్రంలోకి కొట్టుకొనిపోయాము. నాలుగు రోజులు సముద్రంలో గాలివానల ప్రయాణాల చేశాము. చిల్లలువెళ్ళినప్పుడు తిప్పవలస చేరుకున్నాము. మేము బయలు దేరినాయి ఒడ్డు చేరుకున్నాము. మేము బెంగాల్‌లో 24 పరగణాల జిల్లాకు చెందిన వారమని గామ ..."



ఏ రంగు సముదాయము మీ మనస్సులో ఉంది?

కమ్మటి లేత ఛాయులా...
లేక సంతోషపరచు రంగులా?

మీరొక నిశ్చతానికి వచ్చేముందు, మా రంగుల సలహాదారుతో ఒకసారి మాట్లాడమని మా మనవి. ఆతడు రొబ్బియలాక్ ప్లాస్టిక్ ఎమల్షను పెయింటులో మా వద్ద దొరకు 120 అందమైన ఛాయలను గూర్చి అంతా చెప్తాడు—ఇవి గోడలకు, కప్పు లోపలి భాగమునకు మెత్తటి చక్కదనమునిచ్చి చాలకాలము మన్నుతవి....తలుపులకు, కిటికీలకు రొబ్బియలాక్ సూపర్ గ్లాస్ ఎనామెల్.

జ్ఞాపకముంచుకోండి: మీరు రొబ్బియలాక్‌ను కొంటున్నారంటే, ఒక రంగును కొనటమే కాకుండా, మీ డబ్బును విపుల సలహాయందు పెచ్చిస్తున్నారన్నమాట.

జెన్సన్ అండ్ నికల్సన్ వారి సలహా సంఘానికి వ్రాయండి, లేక టెలిఫోను చెయ్యండి.

రొబ్బియలాక్ వల్ల కలర్ జైజర్ స్టైలింగ్

ప్లాస్టిక్ ఎమల్షన్ పెయింట్లున్నూ, సూపర్ గ్లాస్ ఎనామెల్

జెన్సన్ & నికల్సన్

JN/P/159

శ్రీ చలసాని సత్యనారాయణగారి మరణస్మృతి



[illegible]

ఎక్కువ పరిశుభ్రత, ఎక్కువ ఉజ్వలత!
మార్గో టాయిలెట్ సబ్బు
(ప్రకృతిసహజమైన వేపచేరిన సబ్బు) మార్గో-కాన్ని శ్రేష్ఠమైన గుణాలుకలవి
ఉత్పత్తిదారులు: ది కలకత్తా కెమికల్ కం. లి., కలకత్తా 29.
దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

దక్షిణ రైల్వే
1959 ఏప్రిల్ 1 లగాయితు బండ్ల సర్వీసుల మార్పు

1959 ఏప్రిల్ 1 వ తేదీ లగాయితు ప్రయాణీకుల బండ్ల సర్వీసులలో చేయబడు సర్వ సాధారణ మార్పుల సందర్భమున ప్రజల నుంచి సలహాలు కోరబడుతున్నవి. అట్టి సలహాలు, సూచనలు 1—12—58 తేదీలోగా [illegible] సంతకందారుకు చేరుటాగున పంపవలెను. ఉపయుక్తమైనందుకు సాధ్యమైన సూచనలు గాని, సలహాలు గాని 1958 డిశంబరు నెల్లవారంలో మద్రాసునందు సమావేశము కానున్న ఈ రైల్వే టైమ్ టేబిల్ కమిటీవారి యెదుట వుంచబడును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసులు

సికింద్రాబాద్, హకీంపేటలో [illegible] హెడ్ క్వార్టర్స్, తత్సంబంధమైన [illegible] ఏర్పాటుకు, ఎం ఇ ఎస్. అప్రూవుడు కంట్రాక్టర్ల జాబితాలో వున్నవారిలో [illegible] కంట్రాక్టర్లవద్దనుంచి టెండర్లు, ఇండియా ప్రెసిడెంట్ తరఫున మద్రాసు, పోర్ట్‌సెయింట్ [illegible], కమాండర్ వర్క్స్ ఇంజనీర్సు [illegible] తున్నవి. పని సుమారు విలువ రు. 1.3 లక్షలు. టెండరు డాక్యుమెంట్లకు దరఖాస్తు [illegible] వకు 29—11—58 లోగా [illegible]. ఎం ఇ ఎస్ జాబితాలో లేని కంట్రాక్టర్లు తమ దరఖాస్తు ఫారములలో, [illegible], ఆర్థిక స్తోమతు మొదలైన [illegible] ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికెట్లు [illegible] వలెను. 22/-231 (10)

[illegible]
NOVAK
Hi-Fi

Model 684T Hi-Fi Rs. 550/-
TELERAD PRIVATE LTD., BOMBAY-10.
దక్షిణ ఇండియాకు డిస్ట్రిబ్యూటర్లు: ఓబుల్ రెడ్డి (మద్రాసు) ప్రైవేట్ లి., 31, జనరల్ పాటర్స్ రోడ్డు, మద్రాసు-2.

• ఇండియాలో [illegible] ప్రభుత్వం నిర్వహిస్తున్న [illegible] ఇన్‌స్ట్రుమెంట్ ఫ్యాక్టరీలో [illegible] స్థాపించబడిందని కాన్పూర్ వార్త.

ఆంధ్రప్రభ
ఎడిటర్: [illegible]
1958 నవంబర్ 21 [illegible]

[illegible]

ప్రజాస్వామ్య పరిపాలన తుదముట్టి, సైనిక నియంతృత్వం చెలరేగుతున్న పాకిస్తాన్ పరిస్థితుల్లోగాని, కామన్‌వెల్త్‌లో సభ్యత్వం గల పాకిస్తాన్ ప్రజాస్వామ్య విధానానికి స్వస్తి చెప్పడం ఫలితంగా కామన్‌వెల్త్ భవిష్యత్తును గురించి రాని నిన్నటి దినం న్యూఢిల్లీ పత్రికా విలేఖరుల గోష్ఠిలో కెనడా ప్రధాని శ్రీ డీఫెన్ బేకర్ ఆందోళనను విస్మరించ లేము, నిజమే.

సాధ్యమైనంత త్వరలో ప్రజాస్వామ్య పరిపాలనను తిరిగి స్థాపించడమే తమ లక్ష్యమని ప్రస్తుత పాకిస్తాన్ నాయకులు తమకు చెప్పిన మాటలను కెనడా ప్రధాని విశ్వసించి ఉండవచ్చు. ఆనతి కాలంలోనో, కొంతకాలం గడిచిన తరువాతనో పాకిస్తాన్‌లో తిరిగి ఏదోక విధమైన ప్రజా పాలన ప్రవేశపెట్టబడవచ్చు. అంతేకాక, బాధ్యతగల రాజ్యాంగవేత్తలు ఇతర రాజ్యాల వ్యవహారాలపై బహిరంగంగా వ్యాఖ్యానించక పోవడానికి కారణాలు ఉండకపోవు.

అదేమైనా, పాకిస్తాన్ ప్రభుత్వాధికారం యావత్తు ప్రజా ప్రతినిధుల చేతులలోనుంచి తొలగి ఒకే ఒక వ్యక్తి హస్తగతమైనప్పుడు ఇరుగు పొరుగులలో వుండి, పాకిస్తాన్‌తో అనేక సంబంధాలను కలిగి ఉండవలసిన ఇండియా తూష్ణీంభావాన్ని వహించలేదు. అధికారం వహించిన పిమ్మట ఇండియాను గురించి జనరల్ అయూబ్ చేసిన ప్రకటన లేమి, ఆయన హయాంలో ఇండియా—పాకిస్తాన్ సరిహద్దులలో పాక్ సైనికుల దురాగతాలు తీవ్రతరం కావడమేమి ఇండియాను మరింత కలత పరిచాయి. మొన్న లోక సభలో పలువురు సభ్యులు ఉపపాదించదలచిన అడ్జర్న్‌మెంట్ ప్రతిపాదనలలో కూడా ఇదే ఆందోళన వ్యక్తమైంది.

నేడు పార్లమెంటులో ప్రధాని తరఫున విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ చేసిన ప్రకటన ప్రకారం పాకిస్తాన్‌లో సైనిక పాలన ఏర్పడక పూర్వం 4 వారాలలో, ఇండియాకు తూర్పు, పశ్చిమ సరిహద్దులలో మొత్తం 8 సంఘటనలు సంభవించగా, పాక్ సైనికాధికారుల పాలనలో అప్పుడే సరిహద్దు సంఘటనల సంఖ్య 16కు పెరిగింది.

అస్సాం, పాకిస్తాన్ సరిహద్దులలో నెహ్రూ—నూన్ ఒడంబడికకు విరుద్ధంగా పాక్ సైనికులు ఇండియా ప్రాంతంపై కాల్పులు జరిపారు. ఇండియా గ్రామమైన టూకెర్ గ్రామాన్ను చట్టవిరుద్ధంగా ఆక్రమించారు. కరీంగంజ్‌కు 8 మైళ్ళ దూరంలోని గోవిందపూర్‌కు ఎదురుగా పాక్ సైనికులు కందకాలు త్రవ్వడంకూడా జరిగింది.

ఆందోళనను రేకెత్తించగల పై సంఘటనలకు తోడు, గడచిన 14వ తేదీ రాజషాహిలోని ఇండియన్ అసిస్టెంట్ హైకమిషనర్ కార్యాలయోద్యోగి శ్రీ కె. సి. అయ్యర్‌పై, ఆయన సతీమణిపై తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళానికి చెందిన సైనికులు సల్పిన దౌర్జన్యం ఇరుదేశాల ప్రజలలో ఉద్రేకాలను రెచ్చగొట్టగల శోచనీయ సంఘటన. ఇటివంటి సంఘటనలవల్ల పరిస్థితులు వెంటనే విషమరూపం దాల్చుతున్నా, వాని స్వభావాన్ని, తీవ్రతనుబట్టి పాకిస్తాన్‌లో ప్రస్తుతం వ్యాప్తమై వున్న [illegible]. నిరంకుశ పరిపాలనా వైఖరులను గ్రహించవచ్చు.

నేడు పార్లమెంటులో శ్రీమతి లక్ష్మీమీనన్‌గా అన్నట్టు సరిహద్దు సంఘటనల పెరుగుదల, పాక్ సైనికుల అత్యాచారాలు ప్రస్తుతం అధికారంలో వుండే పాకిస్తాన్ ప్రభుత్వం ఇండియాపట్ల అవలంబించదలచిన విధానానికి నిదర్శనమో, లేదా సరిహద్దు ప్రాంతాలలో ప్రముఖాధికారం [illegible] సంయమం [illegible] చెప్పలేము.

ఏమైనప్పటికీ, లోగడ ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ కాంగ్రెస్ పార్లమెంటరీ సమావేశంలో సూచించిన విధంగా సైనిక నియంతృత్వంలో నిర్ణయాలు ఒకరిద్దరు వ్యక్తుల చిత్తవృత్తిపై ఆధారపడి వుండగలవు కాబట్టి, ఇరుగు పొరుగులలో వుండే ప్రజలు అప్రమత్తులై వుండడం అవసరం. భారత ప్రభుత్వం అట్టి జాగరూకతను వహించడం ముదావహం.

మద్రాసు నగరంలో కుంభవృష్టి
ఆంధ్రదేశానికి ప్రమాదసూచన

మద్రాసు, నవంబర్ 20—మద్రాసు నగరంలో [illegible] భారీ వర్షం [illegible] కురుస్తూనే వున్నది. పల్లపు ప్రాంతాలన్నీ నీటిలో మునిగిపోయాయి. [illegible]

బంగాళాఖాతం నైరుతి భాగంలో ఏర్పడిన వాయుగుండం నేడు వాయువ్యంగా ప్రయాణించి తుపానుగా రూపొందినది. నేటి వుదయం 8.30 గంటలకు అది మద్రాసుకు ఆగ్నేయంగా సుమారు 300 మైళ్ల దూరంలో వున్నది. అది ఇంకా ఉధృతరూపం వాయువ్యంగా ప్రయాణించి [illegible] వాతావరణ పరిశోధనాలయం వారు నేడు ప్రకటించారు.

ఈ తుపాను ఫలితంగా మద్రాసు రాష్ట్రంలోను, ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలోను వచ్చే 36 గంటలవరకు కుంభవర్షం [illegible]. మద్రాసు నగరంలోను, గుంటూరు, నెల్లూరు, [illegible] వర్షం కురుస్తుంది.

[illegible]

ఉదయం బంగాళాఖాతంలో పెద్ద వాయుగుండం ఏర్పడిన ఫలితంగా నిన్న రోజంతా మద్రాసు నగరంలో కుంభవృష్టిగా వర్షం కురిసింది. నగరంలో కొన్ని ప్రాంతాలలో వాననీరు [illegible] నిలిచిపోయింది.

వచ్చే 24 గంటలవరకు మద్రాసులోను, దాని [illegible] వర్షం [illegible] వాతావరణ పరిశోధన శాఖ వారు [illegible] హెచ్చరిక చేశారు.

నిన్న సాయంకాలం 5—30 గంటలకు ఈ వాయుగుండం మద్రాసుకుఆగ్నేయంగా సుమారు 400 మైళ్ళ దూరంలో వుండి వాయువ్య దిశగా ప్రయాణిస్తున్నది. దీని ఫలితంగా మద్రాసు రాష్ట్రంలోను, దానిని ఆనుకొనివున్న ఆంధ్ర కోస్తాలోను విస్తారంగా వర్షం కురుస్తున్నది. వచ్చే 36 గంటలవరకు ఈ ప్రాంతాలలో వర్షం తీవ్రతరం కాగలదని వాతావరణ పరిశోధన కార్యాలయం హెచ్చరిక చేసింది.

పోలీస్ కాన్‌స్టేబుల్ హత్యకేసు: అప్పీలులో హైకోర్టు తీర్పు

హైదరాబాద్, నవంబర్ 19— పోలీస్ కాన్‌స్టేబుల్ శ్రీ ఎ. భోగిరాజును హత్యచేసిన నేరానికి [illegible] వెంకటరమణారావు [illegible] విధించిన మరణ శిక్షను [illegible] ఆంధ్రప్రదేశ్ హైకోర్టు [illegible] బెంచి నేడు తీర్పు చెప్పింది.

ఆ డివిజన్ బెంచిలో న్యాయమూర్తి శ్రీ కె. భీమశంకరం, న్యాయమూర్తి శ్రీ పి. [illegible] గార్లు వుండారు.

ఈ కేసులో [illegible] ప్రకటించారు.

కార్మిక వివాదాలు

హైదరాబాద్, నవంబర్ 19—ఇండియన్ హెంప్ స్పైస్ కంపెనీ రామవరప్పాడు బ్రాంచి [illegible], యాజమానులకు మధ్య వేతనాల విషయంలో ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని [illegible] గుంటూరులోని [illegible] ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం [illegible].

[illegible] యాజమానులకు మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని పరిష్కరించవలసిందిగా గుంటూరు లేబర్ కోర్టు [illegible].

[illegible] యాజమానులకు మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించవలసిందిగా గుంటూరు లేబర్ కోర్టు కోరబడింది.

హైదరాబాద్, నవంబర్ 20—[illegible] చివరి రోజున జరిగిన బహిరంగ సభలో గోవధ నిషేధాన్ని రాష్ట్ర మొత్తంమీద నిషేధించాలని కోరుతూ తీర్మానం జరిగింది.

కామన్‌వెల్త్‌ద్వారా ఇండియా, కెనడాల శాంతి కృషి
నెహ్రూ, డీఫెన్‌బేకర్‌ల వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 19—[illegible]

[illegible]

"[illegible] కామన్‌వెల్త్ పాత్ర గురించి శ్రీ డీఫెన్‌బేకర్ ప్రస్తావించి యిలా అన్నారు:

"మనము కల మానసిక భావైక్య దృష్టాప్రయోజనం [illegible] ప్రజలలో పరిగణించినట్లయితే ప్రపంచం ఎంత బాగా వుండేది? మీరు మాతో కాని, మేము మీతో కాని యుద్ధానికి దిగిన మరేది జరగదు. అట్టి [illegible] అవకాశమే లేదు. అందువేత ఈ [illegible] "రాజ్య కుటుంబం"లో (కామన్‌వెల్త్) మనం [illegible] రాజ్యాలుగా, స్వతంత్ర రాజ్యాలుగా, మైత్రితో కొన్ని సూత్రాలకు కట్టుబడి [illegible] వున్నాము."

ఇండియా, కెనడాల మధ్య శ్రీ [illegible] పరింతగా పెంపొందగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

కెనడా సలహా గురించి నెహ్రూ ప్రస్తావన

ఇంతకుముందు పండిట్ నెహ్రూ ప్రసంగించి కామన్‌వెల్త్ రాజ్యాలు స్వతంత్రంగా వ్యవహరించడానికి దారి చూపింది కెనడాయేనని [illegible].

పండిట్‌జీ తన ప్రసంగంలో ఇంకా యిలా పేర్కొన్నారు:

"ఇండియా రిపబ్లిక్‌గా అవతరించడంలో కామన్‌వెల్త్ మినహాయింపుకూ లేని సమస్య ఏదు ఉన్నట్లేదు.

"రహస్యంగా పరిగణించబడగల ఒక విషయాన్ని నేనిప్పుడు వెల్లడి చెయ్యడం అసంగతం కాదనుకొంటాను.

"ఇండియా రిపబ్లిక్‌గా అవతరించినప్పటికీ కామన్‌వెల్త్‌లో సభ్యత్వం పొందివుండాలని మేము తలంచాము. అప్పటి కెనడా ప్రధాని కూడా మనం వుండాలని కాంక్షించారు. ఇతర రాజ్యాలు అలానే [illegible] కామన్‌వెల్త్ ప్రధానుల సభ జరిగినప్పుడు ఈ సమస్య పరిష్కారానికి కెనడా చెప్పుకోదగ్గ [illegible] పాత్ర వహించింది కెనడా.

"ఇండియా, కెనడాలు ఎల్లప్పుడూ ఏకాభిప్రాయం పొందివుండకపోయినా కెనడా ఆలోచనలను అవలంబించిన వైఖరి ఫలితంగా ఉభయ దేశాల మధ్య స్నేహం వృద్ధిచెందింది.

"తూర్పు ఆసియాలోను, ఇండో—చైనాలోను కెనడా, ఇండియాలు కొన్ని బాధ్యతలు వహించినవి, వహిస్తున్నవి. ఇతర కొన్ని రంగాలలో కూడా ఈ రెండు దేశాలు బాధ్యతలను పంచుకొన్నవి."

శాంతి రక్షణ, యుద్ధ నివారణ ఆవశ్యకతను గురించి ప్రస్తావించి పండిట్ నెహ్రూ యిలా అన్నారు:

"ప్రతి దేశమూ శాంతిని కాంక్షించి యుద్ధం వలదనుకొంటున్నప్పటికీ కొన్ని అవరోధాలు ఉత్పన్నమైనవి. వీటిని అధిగమించడం అంత సులభం కాదు. అయితే, మొత్తంమీద తుట్టతుదకు వీటిని దాటిపోతాము అని అనడానికి నేనే విధంగాను సందేహించను. మహాసర్ధాలు నివారించడానికి మానవ జాతితో ఒక విధమైన వివేకోదయం కలుగక మానదని నా విశ్వాసం."

సమస్యలను పరిష్కరించడానికి మానసిక దృక్పథం అవసరమని పండిట్ నెహ్రూ అన్నారు. ఎదుటి పక్షాన్ని ఒప్పించడానికి ప్రయత్నించడం, ఎదుటి పక్షంతో మిత్రులుగా వుండడానికి ప్రయత్నించడమే దీని ఉద్దేశం.

ప్రపంచ సమస్యలపై ఇండియా, కెనడా ప్రధానుల చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 19— ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ, కెనడా ప్రధాని శ్రీ డీఫెన్‌బేకర్ నేటి ఉదయం [illegible] అంతర్జాతీయ పరిస్థితి గురించి చర్చించారు.

ఈ చర్చలు గురించి వివరాలను పత్రికా ప్రతినిధులకు వెల్లడి చెయ్యడానికి శ్రీ డీఫెన్‌బేకర్ నిరాకరించారు.

"అంతర్జాతీయ పరిస్థితి గురించి, ఇండియా, కెనడాల సంబంధాలు గురించి మొత్తంపై మేము చర్చించాము. మేము ఎట్టి దాపరికం లేకుండా అభిప్రాయాలు వెల్లడి చేసుకొన్నామని తప్పితే వివరాలను చెప్పదలచలేదు.

"పండిట్ నెహ్రూతో సంప్రదించినదే మేము చర్చించిన విషయాలను వెల్లడి చేసే వానిలోకి దిగడం మంచిది కాదనుకొంటాను" అని ఆయన అన్నారు.

సూడాన్ నూతన ప్రభుత్వానికి అమెరికా పరిగణన

వాషింగ్టన్, నవంబర్ 20—క్రొత్త సూడాన్ ప్రభుత్వాన్ని గుర్తించడానికి అమెరికా నిర్ణయించుకున్నట్లు నిన్న రాత్రి ఇక్కడ అధికార వర్గాలవారు వెల్లడించారు.

ఆంధ్ర బ్యాంకి ఉద్యోగి డబ్బు నారాయణస్వామికి చిక్కలేదా?
సూర్యనారాయణ శవం కారులో వుండగానే ఉత్తరాది వారిద్దరూ పారిపోయినారట

మద్రాసు, నవంబరు 20—ఆంధ్ర బ్యాంకి ఉద్యోగి శ్రీ సూర్యనారాయణ హత్య సంబంధంలో [illegible] నిన్న పోలీసు గారిమీద ప్రాంతం [illegible] సూర్యనారాయణ శవం, [illegible] తర్వాత [illegible] [illegible] పెంగల్పట్టు పోలీసు [illegible] సంగతి పారాయణం [illegible] గరింపజేసిన ప్రజల [illegible] డిప్యూటీ సూపరింటెండెంటు [illegible].

హోటల్ ప్రొప్రయిటర్ వద్ద ఒంచి కారును [illegible] చేసిన తర్వాత నారాయణస్వామి [illegible] మద్రాసు నగరానికి 38 మైళ్ళ దూరంలో సూర్యనారాయణ శవాన్ని పారవేసివచ్చినాడని [illegible] తెలుస్తున్నది.

కారు వెడిపోయేవరకు నారాయణస్వామి వెంటవున్న ఇద్దరు ఉత్తరాదివారు పారిపోయినాయి [illegible] అదృశ్యమైపోయినారని [illegible] తెలుస్తున్నది. [illegible]

నారాయణస్వామి కారు హోటలు ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయం ముందే వదిలిపోయిందని. [illegible] అక్కడి నుంచి హోటల్ ప్రొప్రయిటర్ దగ్గరకు [illegible] రిక్షావాళ్ళను [illegible] వాళ్ళకు [illegible]. అక్కడనుంచి [illegible] తర్వాత కారును [illegible] చేయిద్దామని వారు అనుకున్నారు.

కాని ఆ కారును వెడ్డిన రిక్షావాళ్ళకు కూలి [illegible] వాళ్ళ ముగ్గురిదగ్గ చిల్లరలేకపోయిందట. అంతట జోగీందర్ అనే వ్యక్తి విజయ్‌కి [illegible] రూపాయల నోటు ఇచ్చి దానిని హోటల్ [illegible]లో మార్చుకొని రమ్మన్నాడట. వాని అతనికి హోటల్‌లో చిల్లర దొరకలేదట. ఇంతలోనే హోటల్‌లో ప్రయాణీకులను దించి, తిరిగిపోతున్న టాక్సీని చూసి, దానిని ఆపి, టాక్సీ డ్రయివర్‌ను రిక్షావాళ్లకు పది రూపాయలు ఇవ్వమని అడిగి, అతని వద్ద తీసుకొని, పది రూపాయలు రిక్షావాళ్ళకు ఇచ్చి, ఆ టాక్సీలో ఎక్కి విజయ్ సరాసరి కోడంబాకమ్ వెళ్ళి, అక్కడి సాహుకారు పేటకు వెళ్ళి కొత్త గుడ్డలు కొనుక్కొని అయిపులేకుండా పారిపోయినాడట. అంతలో జోగీందర్ తన గుండెపై గాయం తగిలిందని చెప్పి, దానికి కట్టు కట్టించుకోవాలనిచెప్పి వెళ్లిపోయినాడట. అతడు వెళ్తూ నారాయణస్వామికి రెండువందల రూపాయల నోట్లు మాత్రం ఇచ్చాడట.

తర్వాత జోగీందర్ చింతాద్రిపేటలో వున్న తన స్నేహితుడి ఇంటికి సాయంత్రం 3—20 గంటలకు వెళ్ళినాడని తర్వాత గుండెకు తగిలిన గాయానికి ఒక కాంపౌండర్ చేత కట్టు కట్టించుకొన్నాడని తెలుస్తున్నది. జోగీందర్ మరో స్నేహితుడి సహాయంతో మూర్‌మార్కెట్‌లో కొత్త గుడ్డలు కొనుక్కున్నాడని, ఆదివారం వుదయం చింతాద్రిపేటలోని స్నేహితుడి ఇంటి నుంచి అదృశ్యమైపోయినాడని తెలుస్తున్నది.

జోగీందర్, విజయ్‌ల కోసం ఇంతసేపు నావ్సాల్ కారులో వేచివున్న నారాయణస్వామి ఒక టాక్సీని పట్టుకొని, దానిలో త్యాగరాయనగర్ వెళ్ళి మెకానిక్‌ను తీసికొని వచ్చాడు. అంతవరకు ఆ కారులో సూర్యనారాయణ శవం ఒక్కటేవుంది.

తర్వాత మెకానిక్‌ను తీసికొనివచ్చి కారును బాగుచేయించుకొని, నల్ల సబా కారును నడుపుకొని వెళ్లి సూర్యనారాయణ శవాన్ని నారాయణ స్వామి పారవేసి వచ్చాడు.

ఉత్తరాది వారిద్దరికోసం ఇంకా పోలీసులు గాలిస్తూనే వున్నారు.

సూర్యనారాయణకు నారాయణస్వామి వ్రాసిన చీటి

మద్రాసు, నవంబర్ 19—

ఆంధ్ర బ్యాంకి త్యాగరాయనగర్ బ్రాంచి అక్కౌంటెంట్ శ్రీ సూర్యనారాయణ హత్య సందర్భంలో సరాసరి వున్న ఇద్దరు ఉత్తరాదివారిలోను ఒకరైన జోగీందర్‌కు మహమ్మద్ యాకూబ్ అని, జోగి అని రెండు మారుపేర్లు గలవని మద్రాసులో విచారించగా తెలిసింది.

శ్రీ సూర్యనారాయణను గత గురువారం నాడు జార్జిటవున్‌లోని ఆంధ్ర బ్యాంకి హెడ్ ఆఫీసు ముందు నారాయణస్వామి కారులో ఎక్కించుకొని పెళ్ళి నతర్వాత, పాటీస్‌హార్బర్ ఎద్ద జోగీందర్, విజయ్‌లనే ఇద్దరు ఉత్తరాది వారు ఆ కారులో ఎక్కినారని, నారాయణస్వామి అరెస్టు గావింపబడినాడని, జోగీందర్, విజయ్‌ల కోసం పోలీసులు గాలిస్తున్నారని పాఠకులకు విదితమే. మద్రాసు సిటీ పోలీసులు జరిపిన దర్యాప్తు ఫలితంగా శ్రీ సూర్యనారాయణ హత్యకు పూర్వం, హత్య జరిగిన తర్వాత కూడా సూర్యనారాయణ స్నేహితుడని చెప్పబడుతున్న నారాయణస్వామి ఏమేమి చేస్తూ వచ్చిందీ ఇప్పుడు పూర్తిగా పోలీసులకు తెలిసిందట.

శ్రీ సూర్యనారాయణ శవం దొరికినచోటు మద్రాసుకు దక్షిణంగా సరిగా 32 మైళ్ళ దూరంలో వుంది. నిన్న సాయుధ స్పెషల్ పోలీసుదళం ఆ ప్రాంతానికి వెళ్లి గాలించింది. ఈ సందర్భంలో సూర్యనారాయణ శవం పడివున్న చోటుకు దాదాపు మైలు దూరంలో [illegible] 9 అంగుళాల పొడవు వున్న ఒక బాకు, ఆంధ్ర బ్యాంకి మీద 16,250 రూపాయలకు వ్రాయబడివున్న చెక్కు, దానికి జతచేయబడిన ఆంధ్ర బ్యాంకి డెబిట్ ఎడ్వయిజ్, ఆంధ్ర బ్యాంకికి సంబంధించిన మరి కొన్ని కాగితాలు దొరికినవి. ఆంధ్ర బ్యాంకి మీద మరొక ప్రయివేట్ పార్టీ వ్రాసి ఇచ్చిన చెక్కు కూడా దొరికింది. అయితే ఆ చెక్కు చిరిగిపోయివున్నందున దానిమీద వున్న మొత్తం ఎంతో తెలియలేదు. ఒక ఆవకట్టు దుకాణదారుడు ఇచ్చిన టిక్కెట్, సూర్యనారాయణకు "నేను రేపు నిన్ను కలుసుకుంటాను" అని నారాయణస్వామి వ్రాసిన చీటికూడా పోలీసులకు దొరికినవి.

నిన్న పోలీసులకు దొరికిన బాకు, చెక్కులు కూడా బాగా రక్తపు మరకలు కలిగి వున్నవని తెలుస్తున్నది.

ఆంధ్రబ్యాంకి ఉద్యోగుల సానుభూతి

"అతి విషాదకర పరిస్థితులలో మరణించిన" తమ సహచరుడు శ్రీ సూర్యనారాయణ మృతికి సంతాపం తెలుపుతూ నిన్న ఆంధ్ర బ్యాంకి త్యాగరాయనగర్ బ్రాంచి వుద్యోగులు ఒక తీర్మానాన్ని చేశారు.

ఈ సభకు ఆంధ్ర బ్యాంకి ఏజెంట్ శ్రీ ఎ. రాజాగారు అధ్యక్షత వహించారు.

బెంగుళూరులో యాకూబ్ అరెస్టు
వాక్సాల్ కారు దొంగతనం సందర్భంలో

బెంగుళూరు, నవంబర్ 19—సాబు అనే యాకూబ్‌ఖాన్ అన్న వ్యక్తి అనుమానించదగిన విధంగా వ్యవహరిస్తున్నందున బెంగుళూరు పోలీసులు నేడు అతనిని అరెస్టుచేసి, అతనివద్ద గల వాక్సాల్ కారును కూడా పట్టుకున్నారు. ఆ కారు నెంబరు యం. వై. ఎ. 6843.

సాబు అనే మారుపేరు గల యాకూబ్‌ఖాన్ స్థానికుడని, బెంగుళూరులో సంభవించిన వాక్సాల్ కారు దొంగతనం సందర్భంలో అతడు అరెస్టు గావించబడినాడని స్థానిక పోలీసులు నేడు అన్నారు.

ఈ కారు ఆసామి పాండురంగప్ప నవంబర్ 18 వ తేదీ రాత్రి తన ఇంటిముందు పెట్టుకున్న కారు నిన్న ఉదయంనుంచి కనుపించడం లేదని ఫిర్యాదు చేశాడు. వెంటనే పోలీసులు దర్యాప్తు ప్రారంభించి హోసూరు—సేలం రోడ్డులో బెంగుళూరు సరిహద్దులకు ఆవల ఒక కారుతో తంటాలు పడుతున్నవారిని ముగ్గురిని చూసినామని ఎవరో చెప్పగా అక్కడికి వెళ్లి ఆ కారుతోపాటు యాకూబ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అతడు బెంగుళూరు నివాసి. ఈ విషయమై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇయోకా నాయకుడు మాటిస్ మృతి
బ్రిటిష్ సైనికుల కాల్పుల ఫలితంగా

నికోసియా, నవంబర్ 19— ఉత్తర సైప్రస్‌లోని ఇయోకా నాయకులలో ముఖ్యుడైన క్కైరికోస్ మాటిస్ బ్రిటిష్ సైనికులచే నేటి మధ్యాహ్నం కాల్చివేయబడినాడు. ఇతని వయస్సు 32 ఏళ్ళు. ఇతడు ఇయోకా నాయకుడైన కర్నల్ జార్జి గ్రీవాస్‌కు కుడిభుజమైన దగ్గరివాడని, యితనికోసం 17 రోజులుగా బ్రిటిష్ సైనికులు తీవ్రమైన ప్రయత్నం చెయ్యడమేగాక, యితనిని పట్టియిచ్చినవారికి 500 పౌనుల బహుమతి కూడా ప్రకటించారని నేటి రాత్రి అధికారికంగా ధ్రువపరచబడింది.

బ్రిటిష్ సైనికులు మరొక సైప్రియట్ గ్రీక్‌ను చంపివేశారు. ఇతడు ఒక బ్రిటిష్ సైనికుని రైఫుల్‌ను స్వాధీనం చేసుకొనడానికి ప్రయత్నించాడట.

క్రీనెసియా ప్రాంతంలో మరి యిద్దరు సైప్రియట్ గ్రీక్ పోలీసులు అరెస్టు చెయ్యబడినారు. దీనితో ప్రస్తుత చర్యల సందర్భంగా నిర్బంధించబడిన గ్రీక్ పోలీసులు అయిదుగురౌతున్నారు.

నిన్న రాత్రి ముసుగులు వేసుకున్న ఆరుగురు సాయుధులు బ్రిటన్‌కు ప్రయాణమై వెళ్లనున్న ఒక సైప్రియట్ గ్రీక్‌ను నిర్బంధించి అతని ప్యాస్‌పోర్టును, ఓడ టిక్కెట్టును అపహరించారట.

ఇయోకా ఉద్యమం సభ్యులు నికోసియాకు పడమరగా వున్న ఖత్యధితా గ్రామంలోని జార్జి యోస్ ఎపిమంటోస్ అనే 56 ఏళ్ళ గ్రీక్ సైప్రియట్‌పై కాల్పులు జరిపి, తీవ్రంగా గాయపరిచారు.

దక్షిణ భారత వాణిజ్య మండలుల ప్రాంతీయ సంఘం

హైదరాబాద్, నవంబర్ 20—దక్షిణ భారతంలోని వివిధ వాణిజ్యమండలుల ప్రాంతీయ సంఘం తొలి సమావేశం 1959 ఫిబ్రవరిలో హైదరాబాదులో "సహకార ప్రాతిపదికపై" ఉమ్మడి వ్యాపార సమన్వయంపై చర్చకుగాను జరగనున్నది.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలుల ఫెడరేషన్ ఈ సమావేశానికి ఆతిథిగా వుంటుంది. హోంమంత్రి పండిట్ పంత్ దీనికి ప్రారంభోత్సవం చేయగలరని తెలుస్తున్నది.

ఈ సభతోపాటు ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలుల ఫెడరేషన్‌వారు రాష్ట్రంలోని వ్యాపారులు తొలి సభకు కూడా ఏర్పాటు చేస్తున్నారు. దీనికి అఖిల భారత ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ బి. పి. సింగరాయ్ అధ్యక్షత వహించగలరట. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారట.

బొంబాయి-మైసూరు సరిహద్దు వివాదం
రాజీ సాధనకు పండిట్ పంత్ కృషి ఫలిస్తున్నదట

న్యూఢిల్లీ, నవంబర్ 19—హోంమంత్రి పండిట్ పంత్, మైసూరు—బొంబాయి సరిహద్దు వివాదాల పరిష్కారానికి చేస్తున్న ప్రయత్నాలు త్వరలోనే ఫలించగలవని, సంయుక్త మహారాష్ట్ర సమితి నడుపుతున్న సత్యాగ్రహం విరమించవచ్చునని, ఇప్పటి సూచనలనుబట్టి తెలుస్తున్నది.

మైసూరు పార్లమెంటు సభ్యులతో పండిట్ పంత్ నేడు పార్లమెంటు భవనంలో సుదీర్ఘమైన సమాలోచనలు జరిపారు. సర్దుబాటులకు అనువైన వైఖరిని అవలంబించాలని వీరికి ఆయన నచ్చజెప్పినట్లు తెలుస్తున్నది.

కేంద్ర మంత్రులు శ్రీ కె. సి. రెడ్డి, శ్రీ బి. ఎన్. దతార్, శ్రీ యం. వి. కృష్ణప్ప ప్రభృతులు కూడా పాల్గొన్న ఈ సమావేశంలో హోంమంత్రి మాట్లాడుతూ, ఉభయ రాష్ట్రాలలోను ఒకే పార్టీ అధికారంలో వున్నందున శాంతి యుతంగా వివాద పరిష్కారమనేది సంభవమేనని అన్నారట కూడా.

సంయుక్త మహారాష్ట్ర సమితికి చెందిన పార్లమెంటు సభ్యులను కూడా పండిట్ పంత్, రేపో—మాపో కలుసుకొనగలరని చెప్పబడుతున్నది.

వివాద పరిష్కారానికి పండిట్ పంత్ ఉభయులమధ్య ముఖాముఖిపరిష్కారం, సూత్రాలను ఆమోదించి వివరాలను మధ్యవర్తికి వదలడం, ఉభయుల ప్రతినిధులతోను తటస్థుని అధ్యక్షతన రాజీ సంఘం ఏర్పాటు అనే మూడు మార్గాలను సూచించారట.

ఇందులో చివరి సూచనకు బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ చవాన్ ఆమోదించారు కాని, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జెట్టినుంచి ఇంకా సమాధానం రాలేదని కూడా శ్రీ పంత్ అన్నారట. పోతే, రాష్ట్రాల పునర్నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం పరిష్కరించి వేసిన సమస్యను పునఃపరిశీలించడ మనేది, అందుకు ఉభయులు ఆమోదించినప్పుడు మాత్రమే సంభవం కాగలదని కూడా నొక్కి వక్కాణించారట. ఉభయులలోను ఇచ్చి—పుచ్చుకొనే ధోరణి వుండడానికి గాను ఇది చాలా అవసరమని కూడా అన్నారట.

ఆ తరువాత జరిగిన చర్చలలో వివాద పరిష్కారానికి సమాలోచనల ప్రారంభానికి ముందు సమితివారు సత్యాగ్రహాన్ని విరమించి తీరాలని పరతుగా కొందరు సభ్యులు సూచించారట. పరిష్కార మనేది సరిహద్దు గీతలలో చిక్కులు లేకుండా వుండడానికి అటూ ఇటూ కొన్ని గ్రామాలను మార్చుకోవడంగా వుండాలి గాని, పెద్ద మార్పులను తలపెట్టరాదని కూడా అన్నారట.

బెల్గాం, కార్వార్ పట్టణాలను బొంబాయికి ట్రాన్స్‌ఫర్ చేయడానికి మైసూరు సభ్యులు ఎంతమాత్రం అంగీకరించ లేదట. అయితే, నిపాణి విషయంలో అంత పట్టుదల చూపలేదట. ఈ పట్టణాలలో మహారాష్ట్రుల జనాభా హెచ్చుగా వున్నా వాని చుట్టుపట్ల కన్నడ భాగాలు హెచ్చుగా కలవని అన్నారట. కన్నడిగులు అందోళన చేయడం లేదన్నంత మాత్రాన మైసూరులో ఈ విషయంపై పట్టుదల లేదని భావించరాదని హెచ్చరించారట.

సరిహద్దుల నిర్ణయానికి గ్రామాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలనే పటాస్కర్ సూత్రాన్ని (ఆంధ్ర—మద్రాసు సరిహద్దులను పరిష్కరించిన దానికి) వీరు వ్యతిరేకతను ప్రకటించారట. దీనివల్ల తికమకలు, అనవసరమైన మార్పులు సంభవించగలవని చెప్పారట. శ్రీ బి. శివరావుగారు, ప్రస్తుతం కేరళలో చేరివున్న కాసరగోడ్‌ను మైసూరుకు చేర్పించాలని కోరారట.

పోతే, సంయుక్త మహారాష్ట్ర సమితివారి భావాలు చూడగా, నిష్పక్షికమైన మధ్యవర్తిని నియమిస్తే, ఆయన తప్పక బెల్గాంను బొంబాయిలో చేర్చాలని సూచించగలరని నమ్ముతున్నారు. అలాగే కార్వార్, నిపాణి తమకు రాగలవని కూడా భావిస్తున్నారు. (మ. వి.)

వ్యవసాయకూలీల కనీస వేతనాలు
విచారణ కమిటీ కార్యక్రమం

హైదరాబాద్, నవంబర్ 19—రాష్ట్రంలో వ్యవసాయ కూలీల కనీస వేతనాలను సవరించడానికి సంబంధించిన సమస్యల గురించి పరిశీలన జరపడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ తొలి సమావేశం జరిగింది. ఈ కమిటీ కార్యక్రమాల గురించి కొన్ని నిర్ణయాలు జరపబడినవి.

కలెక్టర్లు, తదితర అధికారులకు, పార్లమెంటు సభ్యులకు, అసెంబ్లీ సభ్యులకు, కౌన్సిల్ సభ్యులకు ఒకటి, యాజమానులకు, వారి సంఘాలకు ఒకటి, కూలీలకు, వారి సంఘాలకు ఒకటి చొప్పున విడిగా మూడు రకాలతో ప్రశ్నావళి జారీచేయడానికి ఆ కమిటీ నిశ్చయించింది.

ఈ మూడు రూపాలతో జారీ చేయబడగల ప్రశ్నావళి ద్వారా అవసరమైన భోగట్టాను సేకరించిన తర్వాత ఆ కమిటీవారు రాష్ట్రంలో పర్యటన జరుపుతారు.

అహమ్మదాబాద్‌లోని ఒక టెక్స్‌టైల్ మిల్లులో ఒక కార్మికుడు బర్తరఫ్ చేయబడినందున ఆ మిల్లులోని 500 మంది కార్మికులు బుధవారంనాడు ఆకస్మాత్తుగా సమ్మె ప్రారంభించారు. బర్తరఫ్ చేయబడిన కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు ప్రకటించారు.

(1 వ పేజీ తరువాయి)

పెంచడానికి ప్రభుత్వం ఏలాంటి చర్యలు తీసుకున్నదని శ్రీ మహావీర్ త్యాగి ప్రశ్నించగా, ప్రధాని నెహ్రూ జవాబం చెప్పకపోయిని, సర్వవిధాలా దర్యాప్తు జరిపించిన విషయాన్ని గురించి శ్రీ త్యాగి అడుగుతున్నారని, అయితే ఇది ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పవలసింది కాదని, ఇకముందు సందర్భంలో దీనిని గురించి పూర్తిగా చర్చించవచ్చునని అన్నారు.

మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మాట్లాడుతూ స్పీకరు అంగీకరిస్తే, ఎగుమతులు తగ్గడాన్ని గురించి సభవారు సమగ్రంగా చర్చించవచ్చునని ప్రకటించారు.

ప్రణాళికకింద లఘు పరిశ్రమలు
కేటాయింపులో క తిరింపు సంభవం కావచ్చునట

న్యూఢిల్లీ, నవంబర్ 20— పరిశ్రమల శాఖలో మంత్రి శ్రీ మనూభాయ్ షా నేడు లోకసభలో మాట్లాడుతూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో లఘు పరిశ్రమలకు కేటాయించిన 200 కోట్ల రూపాయలలోను కొంత కత్తిరింపు జరగవచ్చునని చెప్పారు.

మద్రాసు రాష్ట్రంలో లఘు పరిశ్రమల అభివృద్ధికి హెచ్చు మొత్తాన్ని ఇవ్వగలరా అని శ్రీ తంగమణి అడిగిన ప్రశ్నకు శ్రీ షా సమాధానం చెబుతూ నిధుల కొరత సంగతి అందరికీ తెలిసినదేనని, ఇప్పటికి కేటాయించబడిన మొత్తం కత్తిరించకుండావుంటె అదృష్టమేనని కూడా ఆయన అన్నారు.

శ్రీ ఆర్. రామనాథన్ చెట్టియార్ ప్రశ్నకు మంత్రి షా సమాధానం చెబుతూ పారిశ్రామికాభివృద్ధికిగాను ప్రణాళిక కాలంలో మద్రాసుకు హెచ్చు సహాయం చేయడం సంభవం కాదన్నారు

భాక్రా ఆనకట్ట నిర్మాణం పురోగతి
జలాశయంలో నిలవచేసిన నీరు 4,71,000 ఎకరా అడుగులు

న్యూఢిల్లీ, నవంబర్ 18—భాక్రా ఆనకట్ట దాలూకు జలాశయంలో మొత్తం 4,71,000 ఎకరా అడుగుల నీరు నిలవ చేశారని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ ఉపమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ నేడు లోకసభలో శ్రీ రామకృష్ణన్ ప్రశ్నకు చెప్పిన సమాధానంలో తెలియజేశారు.

భాక్రా ఆనకట్ట నిర్మాణం నిర్ణీత కార్యక్రమం ప్రకారం కొనసాగుతున్నదని శ్రీయుతులు డి. సి. శర్మ, రామకృష్ణన్‌ల ప్రశ్నకు సమాధానంగా శ్రీ హాథీ సభ్యులకు అందజేసిన ప్రకటన తెలుపుతున్నది. ఆ ప్రకటనలో యింకా యిలా వుంది:

"భాక్రా ఆనకట్టకూ, దానికి ఎడమవైపున గల విద్యుచ్ఛక్తి కేంద్రానికీ 1958 అక్టోబర్ ఆఖరువరకూ 29,50,00,000 ఘనపుటడుగుల కాంక్రీటు వేశారు. రెండవ దశ నిర్మాణానికి కాంక్రీటు పని ప్రారంభమైంది. ఆనకట్ట పొడవునా కాంక్రీటు పని ప్రారంభమై జరుగుతోంది. పునాది లోతు అత్యధికంగా వున్నచోట యీ ఆనకట్ట సగటు ఎత్తు 390 అడుగులు. 1958 జులై ఆఖరు వరకూ అయిన వ్యయం మొత్తం 50,43,00,000 రూపాయలు."

పంజాబులో ఆహార ధాన్యాల సేకరణ ధరలు

న్యూఢిల్లీ, నవంబర్ 18— పంజాబ్ రాష్ట్రంలో 1958 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అక్టోబర్ 31 వరకు కేంద్ర ప్రభుత్వం తరఫున 23వేల టన్నుల బియ్యాన్ని సేకరించారు.

వివిధ రకాల బియ్యానికి చెల్లించిన ధర మణుగు ఒకటింటికీ సంచీలో సహా యీ విధంగా వుంది:—

బెక్మి 18 రూపాయలు, సేలాతోషి రు. 16.50 న.పై.లు.

బస్మతి పచ్చివి 25 రూపాయలు. బస్మతి ఉప్పుడు రు. 22.75 న.పై.లు. హన్స్‌రాజ్ ముష్కిన్, పర్మార్, రాయ్‌జాకైన్, చావారా పచ్చివి రు. 22.25 న.పై.లు. ఉప్పుడువి రు. 22.50 న.పై.లు. తెలుపు టోటా రు. 12.25 న.పై.లు. మోంగ్రా రు.16.25 న.పై. కనీ రు. 8.50 న.పై.లు. ఈ ధరలు న్యాయమైన వరకు సగటు నాణ్యాన్నిబట్టి ఒక్కొక్క రకానికి నిర్ణయించినవి. వీటిలో కొత్త సంచుల ధర కూడా చేరివున్నది. సంచులు లేకుండా విడి ధాన్యం ధర మణుగు 50 న. పైలు తక్కువ.

1958 ఏప్రిల్ ఒకటవ తేదీ లగాయితు అక్టోబర్ 31 వరకు ఉత్తరప్రదేశ్‌లో సాదా బియ్యం ధర మణుగు 19 రూపాయలనుంచి 29.09 రూపాయల వరకు పలికింది.

పై సమాచారాన్ని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి నేడు లోకసభలో శ్రీ అజిత్‌సింగ్ శర్హాదే ప్రశ్నకు యిచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో తెలియజేశారు. ఢిల్లీని ఉత్తర ఆహార మండలంలో చేర్చారనీ, దీని ఫలితంగా ఢిల్లీ మార్కెటు ధరలు మణుగుకు 2.50 రూపాయలనుంచి 6.25 రూపాయలకు తగ్గిపోయాయనీ శ్రీ రామ్‌కృష్ణన్ ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు.

అఖిల భారత వైద్య సంస్థ ఆస్పత్రి

న్యూఢిల్లీలోని అఖిల భారత వైద్య సంస్థకు 250 పడకలు గల శాశ్వతమైన ఒక ఆస్పత్రి మంజూరయిందనీ, అయితే, దానికి సంబంధించిన ప్లానింగ్, అంచనాల విషయమై ఇంకా తుది నిర్ణయం జరగలేదనీ కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ నేడు లోకసభలో శ్రీ రామ్‌కృష్ణన్ ప్రశ్నకు యిచ్చిన లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు.

ఈ ఆస్పత్రి నిర్మించబడేవరకు 100 పడకలుగల ఒక ఆస్పత్రిని యీ వైద్య సంస్థ ఆవరణలోగల నర్సుల భవనంలో తాత్కాలికంగా ఏర్పాటు చేయడానికి 1958 జూన్‌లో అనుమతి యివ్వబడిందనీ, యిది 1958 డిసెంబర్‌నుంచి పని చేస్తుందనీ కూడా ఆరోగ్యమంత్రి తెలియజేశారు.

సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్

హైదరాబాద్, నవంబర్ 19— సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ బి. ఆరోరా నవంబర్ 20 వ తేదీనుంచి డిసెంబర్ 1 వ తేదీవరకు బల్లార్షా, కాజీపేట, సికిందరాబాద్, డోర్నకల్లు, బెజవాడ, భద్రాచలం సెక్షన్‌లను సందర్శిస్తారు.

సాయుధులైన నాగ విప్లవకారులు ఇటీవల మణిపూర్ సమీపంలోని కొండల ప్రాంతాలలో విధ్వంసక చర్యలకు ఒడిగట్టుతున్నారని ఇంఫాల్ వార్త.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజి, [illegible]

[illegible] ఈ నెల 30 వ తేదీ [illegible] లా. 1—[illegible] ఫారములు [illegible]

ఉద్యోగం లేని వారు 100 జపాసే స్టాల్ సేల్ కానీక [illegible] రు. 8/— [illegible]

K MANUBHAI & CO. Anand (KD)

ప్రింటింగ్ ప్రెస్ అమ్మకము

దీనికి [illegible] సంబంధించిన [illegible] పెర్ఫరేటింగ్ మెషిన్, [illegible] నెంబరింగ్ మెషిన్లు [illegible] రులో యున్నవి. 80 [illegible] టైపులు, కేసులు, స్టాండులు, ప్రెస్ [illegible] టకు కావలసిన [illegible] లభ్యబడియున్నవి. [illegible] ఒకసారి వచ్చి [illegible] కోరుచున్నాము.

శ్రీ [illegible] జగ్గయ్యపేట, కృష్ణా జిల్లా.

పేరు మార్పు

వనగడుగుల అప్పారావు (అప్పలస్వామి కుమారుడు), ఇ. యం. పి. 5350 స్టేషను పోర్టరు వాగల్లు స్టేషను అనే నా పేరు యిప్పటినుండి పోర్ట్ర పూడి అప్పారావు (కోటయ్య కుమారుడు) ఇ. యం. పి. 5350 స్టేషను పోర్టరు, సదరన్ రైల్వే, వాగల్లు స్టేషను అని మార్చబడినది.

వనగడుగుల అప్పారావు, వాగల్లు, స్టేషను పోర్టరు, 17—11—58.

నోటిఫికేషన్

మాచర్ల పంచాయతీ

మాచర్ల పంచాయతీ వారు 12—11—58 తేదీ ప్రకటించిన టెండర్ల గడువు 15—11—58 నుంచి 28—11—58 వ తేదీ వరకు టెండర్లు రాని కారణముచేత పొడిగించటమైనది. నానిలో యీ క్రింది ఐటములు కూడా చేర్చటమైనది.

1. పబ్లిక్ హెల్త్ స్టాఫుకు కావలసిన పరికర సామానులు సప్లయి చేయుట.
2. టెండరు ఫారం ఖరీదు రు. 1/—

(సం)వి. కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వేలం నోటీసు

1948 మోడల్ 28.5 హెచ్ పి. పెట్రోలుతో నడిచే ఫోర్డుసన్ మేజర్ ట్రాక్టరు 7—12—58 తేదీన ఉ. 12 గంటలకు ప్రొద్దుటూరులో గవర్నమెంటు గోడవును వద్ద వేలము వేయబడును. ట్రాక్టరును గోడవును వద్ద చూడవచ్చును. వివరములు కడప కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకివద్ద, ప్రొద్దుటూరు కో—ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

టెండరు నోటీసు

చిమళ్లమూడి పంచాయతీ, గుంటూరు తాలూకా పంచాయితీ ఆఫీసుకు 30 కిరసనాయిల్ వీధి దీపములు పోల్సుతో పూర్తి సామానులతో సప్లయి చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 29—11—58 తారీకు 12 గం.ల లోపల ఈ క్రింది సంతకము చేసిన వారికి పంపవలయును. ఒకరోజు 3 గం. లకు టెండర్లు తెరువబడును. టెండరుదారులు రు. 50 మా పంచాయతీ ఆఫీసులో డిపాజిట్టుకట్టి రసీదు టెండరు ఫారముతో జతపర్చవలయును. వివరములు మా ఆఫీసులో తెలుసుకొనవలయును.

[illegible] ప్రెసిడెంటు.

వాల్తేరులోని ఆంధ్రా యూనివర్సిటీ హాస్టళ్లకు కావలసిన [illegible] 15—12—58 నుండి 28—2—59 వరకు సరఫరా [illegible] వేసిన టెండర్లు కావలయును. సదరు టెండర్లు 4—12—58 తేదీ 4 గం.ల లోగా దాఖలు చేయవలయును. వివరములు [illegible] ఆఫీసు నుండి తెలుసుకోనవచ్చును. వార్డెను.

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు

యూనివర్సిటీ [illegible] "Discourse On Method," [illegible] వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు గారివద్ద 29—11—58 [illegible] 4 గం. వరకు [illegible] రిజిస్ట్రారు నుండి [illegible].

వి. [illegible] రిజిస్ట్రారు, యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

టెండర్లు

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు

[illegible] 1—12—58 సా. 4 గం. వరకు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుగారికి [illegible] ఆ రోజుననే సా. 4—05 గం.కు తెరువబడును. టెండరు ఫారముల కాపీలు పదిహేను రూపాయలు మీద రిజిస్ట్రారునుండి పొందవచ్చును.

జి. వి. ఎస్. ఎల్. నరసింహం, అసిస్టెంట్ రిజిస్ట్రారు (అకౌంట్స్), యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

ఆయుధవిసర్జనపై ఒడంబడిక

అవకాశాలు యిప్పుడు హెచ్చుగా కలవని శ్రీ డల్లెస్ ప్రకటన

[illegible], (ఓహియో) నవంబర్ 18— [illegible] సోవియట్ యూనియన్‌ల [illegible] ఒడంబడికలు [illegible] అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ [illegible].

[illegible] జరుగుతున్న [illegible] గురించి నేషనల్ [illegible] ప్రసంగిస్తూ సోవియట్ యూనియన్‌తో ఒడంబడికలు [illegible] అమెరికా [illegible] శ్రీ డల్లెస్ [illegible].

బ్రిటన్‌పై సూడాన్ రేడియో విమర్శ

[illegible], నవంబర్ 19—సోమవారంనాడు సైన్యం విరుగుబాటు జరిపిన తరువాత సూడానీస్ రేడియో నేడు తొలిసారిగా బ్రిటిష్ ఇంపీరియలిజమును విమర్శించింది.

"బ్రిటిష్ ఇంపీరియలిజంవల్ల, రాజకీయ [illegible] సూడానీస్ ప్రజలు [illegible] పొల్పారు" అని [illegible] సూడాన్ రేడియో అన్నది.

అమెరికా వాగ్దానం

సూడాన్‌కు ఆర్థిక సహాయం చెయ్యడానికి అమెరికా వాగ్దానం చేసిందని, ప్రధాని ఖలీల్ ఈ సహాయాన్ని అంగీకరించాడనీ కయిరో పత్రికలలో ప్రకటించబడిన ఖార్టూమ్ వార్త తెలుపుతున్నది.

ఈ సహాయాన్ని నిరాకరించాలని సూడానీస్ ప్రజలు మొత్తంమీద అభిప్రాయపడుతున్నారు.

క్రిందటి సోమవారం పార్లమెంటు సమావేశం జరగడానికి ముందు కొందరు సభ్యులను సబ్బుచ్చి కూడగట్టుకొనడానికి అమెరికన్ రాయబారి కార్యాలయం యత్నించిందని ఈ వార్త తెలుపుతున్నది. అయితే, సోమవారంనాటికి నిర్ణేశించబడిన పార్లమెంటు సమావేశం వాయిదా పడ్డది. ఈ సహాయం సమస్యపై పార్లమెంటులో అనుకూలంగా వోటు వేయించడానికి అమెరికన్ రాయబారి కార్యాలయం ఒక్కరోజున 18,000 డాలర్లు ఖర్చు పెట్టిందట.

కాశ్మీర్‌పై కెనడావారి అభిప్రాయంలో మార్పు

ఉభయ పక్షాలు ముఖాముఖి చర్చలద్వారా పరిష్కరించుకోవాలని డీఫెన్ బేకర్ వివరణ

(మన ప్రత్యేక ప్రతినిధి) [illegible], నవంబర్ 19—

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ప్లెబిసైట్ జరగడం అవసరమని కొన్ని ఏండ్ల క్రిందట జనరల్ మెక్‌నాటన్ ప్రకటించిన తరువాత ఆ సమస్యకు సంబంధించి కెనడాలో అభిప్రాయం మారినటు కెనేడియన్ ప్రధాని శ్రీ జాన్ డీఫెన్ బేకర్ నేడిక్కడ ధ్రువపరిచాడు.

అయితే, ఆ మార్పు ఎంతవరకు వచ్చినదీ తాను తెల్పలేదనుకోలేదని శ్రీ డీఫెన్ బేకర్ తెలియచేశాడు.

[illegible] కామన్‌వెల్త్‌లో సభ్యత్వం గల దగ్గర దేశాలైన ఇండియా, పాకిస్తాన్‌లు ఈ సమస్యను న్యాయసమ్మతంగా, సవ్యంగా పరిష్కరించుకోగలిగినదే తాను ఆశిస్తున్నానని ఆయన అన్నాడు.

నేను ప్రధాని నెహ్రూతో గంటన్నర సేపు జరిపిన సంభాషణలలో కాశ్మీర్ సమస్యను గురించి కూడా చర్చించారా ? అని ఒక విలేకరి ప్రశ్నించగా, తమ సంభాషణల వివరాలను శ్రీ నెహ్రూ అనుమతిలేకుండా తాను బహిర్గతం చేయడం భావ్యంకాదని కెనడా ప్రధాని జవాబు చెప్పాడు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సంబంధ బాంధవ్యాలు చక్కబడేటట్లు చేయడానికి కెనడా తన యానచక్తిని వినియోగించి కృషి చేయగలదనీ, ఇండియా ప్రస్తుత ఆర్థిక క్లిష్ట పరిస్థితిని గడిచి గట్టెక్కడానికి దానికి కెనడా ఇకముందు కూడా ఎప్పటివలె సహాయ మందజేయగలదనీ ఆయన విశదం చేశాడు.

నేను పత్రికా విలేకరులతో జరిపిన ఈ గోష్ఠిలో కాశ్మీర్ సమస్య పట్ల, పాకిస్తాన్‌లోను, ఇతరత్రాను వచ్చిన సైనిక నాయక పరిపాలన పట్ల, పెకింగ్ ప్రభుత్వం పట్ల కెనడా వైఖరిని గురించి ప్రధాని డీఫెన్‌బేకర్ ప్రధానంగా ముచ్చటించాడు.

కాశ్మీర్ పట్ల కెనడా వైఖరి

కాశ్మీర్ సమస్యకు సంబంధించి ఆయన ఇలాగ విశదీకరించాడు:

"నేను కరాచీలో చెప్పినదల్లా కాశ్మీర్ పట్ల అభిప్రాయాలు [illegible] కొన్ని సంవత్సరాల గమనంలో కొంత మార్పు వున్నది. అయితే, ఆ మార్పు [illegible] సుబుకోలేదు.

"కాని, కెనేడియన్ ప్రభుత్వం వైఖరి మార్పు ఏమి లేదని మాత్రం నేను చెప్పగలను. [illegible] పరిస్థితులను దృష్టిలో పుంచుకొని మరి ఈ సమస్యను గురించి ఆలోచించాలి. కామన్‌వెల్త్ ఒక కుటుంబంవంటిదని నేను నమ్ముతున్నాను. కాశ్మీర్ సమస్యకు సంబంధించిన రెండు పక్షాలు ముఖాముఖి చర్చలద్వారా దానిని సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడం అత్యంత సముచితమని నా అభిప్రాయం. ఈ వివాదాన్ని ఇండియా, పాకిస్తాన్‌లు శాంతియుతంగా పరిష్కరించుకొనగలవనేఆశిస్తున్నాను. న్యాయసమ్మతమైన, సరసమైన, హేతుయుక్తమైన ప్రయత్నాలకు దోహదం చేయడమే కెనడా అభిమతం."

పాక్ పరిణామాలు

ప్రస్తుత సైనిక ప్రభుత్వం దుర్వినియోగం చేయవచ్చునుగనుక పాకిస్తాన్‌కు సైనిక సహాయం నిలిపివేయవలసిందిగా కెనడా సిఫారసు చేయగలదా? అని ఒక విలేకరి ప్రశ్నించగా, శ్రీ డీఫెన్ బేకర్ సమాధానం చెప్పడానికి నిరాకరించాడు. అయితే, కెనడా సైనిక సహాయం చేయగలిగే స్థితిలో లేదనీ, ఎట్టి షరతులు లేకుండా అది కొలంబో ప్రణాళిక ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేయడం మాత్రం యథాప్రకారం కొనసాగించగలదనీ ఆయన వివరించాడు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, కొన్ని ఆసియా దేశాలలో సైనిక పరిపాలన స్థాపించబడినంతమాత్రంచేత, ఆసియాలోగాని, మరొచోటగాని ప్రజాస్వామ్యం ప్రాతపడి పనికిమాలినదై పోయిందని భావించరాదనీ, ప్రజాస్వామ్యానికి ప్రాతబడిపోవడమంటూ వుండబోదనీ, అది ఇప్పటికీసజీవమై వున్నదనీ ఆయన పేర్కొన్నాడు.

పాకిస్తాన్‌లోను, ఇతరత్రాను సైనికపాలన అమలులోనికి వచ్చినప్పటికీ కామన్‌వెల్త్ ప్రజాస్వామ్యం దెబ్బ తిన్నదని పరిగణించరాదనీ, ప్రజాస్వామ్యంలో 'పోటు పోటులు' వుంటాయనీ, మారిపోతున్న కాలపరిస్థితులు తెచ్చిపెట్టే సవాళ్ను కామన్‌వెల్త్ సమర్థంగా ఎదుర్కొని నిగ్రహించుకొని రాగలదని తాను నిస్సందేహంగా చెప్పగలననీ ఆయన అన్నాడు. కామన్‌వెల్త్ ప్రపంచాభ్యుదయ సాధనకు అద్భుతంగా దోహదం చేస్తున్నదన్నాడు. కామన్‌వెల్త్ ప్రధానమంత్రుల సమావేశాలు ప్రతిసారి ఒక్క బ్రిటన్‌లోనే కాకుండా ఇతర కామన్‌వెల్త్ దేశాలలో కూడా ఏర్పాటు చేయబడుతూ వుండాలని పునరుద్ఘాటించాడు.

చైనా పరిగణన సమస్య

చైనీస్ రిపబ్లిక్ పరిగణన సమస్యను గురించి ప్రస్తావించి, అది ఒకవిధంగా క్లిష్టమైన సమస్య అయినప్పటికీ, దానికి కడకు ఒక పరిష్కారమార్గం కనుగొనబడడం అవసరమనీ, ఈ విషయంలో కెనడా వైఖరి మార్పులకు అతీతమైనది కాదనీ శ్రీ డీఫెన్ బేకర్ తెలియజేశాడు.

మరొక ప్రశ్నకు జవాబు చెబుతూ, మిత్రరాజ్యసమితి ఒక సైన్యాన్ని నెలకొల్పుకోవాలని తాను చాలాకాలం క్రిందటే సూచించాననీ, శాంతిని సాధించి పరిరక్షించడానికి మిత్రరాజ్యసమితి ఒక అంతర్జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేయడానికి శక్తివంచనలేకుండా కృషి చేయాలని కెనడా కోరుతున్నదనీ ఆయన విశదం చేశాడు.

జాతి వివక్షణ విధానాలకు తాను పూర్తిగా విముఖుడనని ఆయన స్పష్టం చేశాడు. తన పార్టీ అధికారంలోనికి రావడంతోనే పార్లమెంటుకు తాము రెడ్ ఇండియన్‌ల ప్రతినిధిని నామినేట్ చేయడమే తన ఈ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నాడు.

అమెరికన్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితంపై వ్యాఖ్యానిస్తూ కాంగ్రెస్‌లో డెమొక్రాట్‌లకు అధికంగా స్థానాలు లభించినంతమాత్రంచేత అమెరికా విదేశాంగ విధానంలో మార్పు రాగలదని తాను భావించడంలేదని విశదం చేశాడు.

విలేకరుల గోష్ఠిని ప్రారంభిస్తూ [illegible] ప్రజలకు కెనడా ప్రజల [illegible] ఉభయదేశాల మధ్య [illegible] ఇండియాకు వచ్చానని తెల్పి, ఢిల్లీలో [illegible] కెనడా ప్రధాని [illegible].

మరొక ఏడాదిపాటు అధికాహారోత్పత్తి కార్యక్రమం అమలు

—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువు

హైదరాబాద్, నవంబర్ 19—

ఆంధ్ర ప్రాంతంలో ప్రస్తుతం అమలులో వున్న అధిక - ఆహారోత్పత్తి ప్రణాళికను 1368వ ఫసలీ ఆఖరు వరకు కొనసాగించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ ప్రణాళిక ప్రకారం భూమి శిస్తు చెల్లించవలసిన అవసరంలేని చర్చీలు, పాఠశాలలు, ఆస్పత్రులు, అనాథ శరణాలయాలు, శానిటోరియం వంటి సంస్థల ఆవరణలోని భూముల సమేతంగా అన్ని ఖాళీ భూములను కూరగాయలు, ఆహారపు పంటలను పండించడానికి కలెక్టర్లు అనుమతి నివ్వవచ్చు.

ఎట్టి పరిమితి లేకుండా పెరటి దొడ్లలో కూడా శిస్తు చెల్లించవలసిన అవసరం లేకుండా మెట్ట ఆహారపు పంటలను పండించడానికి అనుమతించబడగలదు. గ్రామాలలో, పట్టణాలలో పెరటిదొడ్లు కాకుండా పైరులు పండించడానికి అనువుగావున్న ఖాళీగావున్న స్థలాలలో మినహాగా ఇతర ఆహారపు పంటలను, లేదా కూరగాయలను పండించడానికి సౌకర్యాలు కల్పించబడగలవు.

సముద్ర పిరపు భూములలో బంజరుగా లేక ఇంతవరకు మెట్ట పైరులు పండింపబడనివిగా వున్న వాటి విషయంలో నీటి శిర్వాను మినహాయించాలని కూడా ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

ఈ ప్రత్యేక సౌకర్యాలను ప్రజలు వినియోగించుకొని అధికాహారోత్పత్తికి తోడ్పడగలరన్న ఆశాభావాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యక్తపరచింది.

కాళిదాస మహాకవి జయంత్యుత్సవాలు

ఉజ్జయినిలో విపుల సన్నాహాలు

ఉజ్జయిని, నవంబర్ 19—కాళిదాస మహాకవి జగత్ప్రసిద్ధమైన కావ్య నాటకాలను రచించిన స్థలమని చెప్పబడుతున్న ప్రాచీన నగరం ఉజ్జయినిని ఇప్పుడు కడు శోభాయమానంగా అలంకరిస్తున్నారు. రేపు ఇక్కడ ప్రారంభమౌతున్న కాళిదాస జయంత్యుత్సవాలలో దేశం నలుమూలలనుంచి మహా పండితులు, ప్రముఖులు వచ్చి పాల్గొంటున్నారు.

ఈ జయంతి సప్తాహోత్సవాలను వచ్చే శుక్రవారంనాడు ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రారంభిస్తారు.

సుమారు పదిహేను వందలమంది సుఖంగా కూర్చోడానికి వీలుగా నిర్మించిన పెద్ద పెండాల్‌లో ప్రారంభోత్సవం జరుగుతుంది.

ఈ ఉత్సవాలలో ప్రతి దినం ఉదయంపూట విద్యాంసులు కాళిదాసు జీవితాన్ని, ఆయన రచనలను గురించిన పరిశోధక వ్యాసాలను చదివి వినిపిస్తారు. చర్చలు, ఉపన్యాసాలు జరుగుతాయి. ప్రతి దినం సాయంకాలంపూట కాళిదాస కృత నాటకాలను దేశంలో వివిధ ప్రాంతాలలో గల ప్రసిద్ధులైన కళాకారుల బృందాలు ప్రదర్శిస్తాయి.

నవంబర్ 20 వ తేదీ సాయంకాలం ప్రెసిడెంట్ ప్రసాద్ సమక్షంలో గ్వాలియర్ లలితకళా కేంద్రంవారు "ఋతు సంహారం"ను నృత్యరూపకంగా ప్రదర్శిస్తారు. ఆ మరునాడు కాళిదాసుని "మేఘ సందేశ" కావ్యం ఆధారంగా రచించిన చిత్రాలతో ఏర్పాటుచేసిన చిత్ర కళా [illegible] ప్రదర్శనన్ని ప్రెసిడెంట్ చూస్తారు. ఈ ప్రదర్శనంలో దేశంలో వివిధ ప్రాంతాలలో ప్రసిద్ధులైన సుమారు 125 మంది చిత్రకారులు రచించిన చిత్రాలు వున్నవి. ఈ ప్రదర్శనానికి రేపు ఇండియా మాజీ చీఫ్ జస్టిస్ శ్రీ పతంజలి శాస్త్రి ప్రారంభోత్సవం చేస్తారు.

[illegible] ప్రముఖ [illegible] ఇంత పెద్ద ఎత్తున [illegible] ఉత్సవాలు జరగడం ఇదే ప్రథమం.

[illegible] ప్రాంతంలో కూడా [illegible] ప్రభుత్వం తక్షణ [illegible] ఉజ్జయిని [illegible].

కన్నడ నవల "చెన్న బసవ నాయక్" [illegible] ప్రస్తుతానికి నిలిపివేయాలని సాహిత్య అకాడెమీ నిర్ణయించినట్లు లోకసభలో బుధవారంనాడు సాంస్కృతిక వ్యవహారాల శాఖామంత్రి ప్రొఫెసర్ కబీర్ ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు.

కేంద్ర ఉద్యోగుల వేతనాల సంఘం

లోకసభలో ప్రశ్నలు

(మన విలేకరి)

న్యూఢిల్లీ, నవంబర్ 19—రెండవ వేతన నిర్ణాయక సంఘంవారు సాధ్యమైనంత త్వరితంగా తమ పరిశీలనను ముగింపు చేస్తున్నారు కనుకను, ఇక ఆలస్యమంటూ జరగదు కనుకను, ఉద్యోగులకు రెండవ దఫాగా తాత్కాలిక సహాయం చేయడమనే సమస్య ఏర్పడదని ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ నేడు లోకసభలో సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ వివరించారు.

వేతన నిర్ణాయక సంఘం తుది నివేదిక ప్రభుత్వానికి చేరిందా, చేరితే దాని సిఫారసులు ఏమిటి ? అని ప్రశ్నిస్తూ 14 మంది సభ్యులు సంయుక్తంగా అడిగిన ప్రశ్నకు డిప్యూటీ ఆర్థిక మంత్రి శ్రీమతి తారకేశ్వరి సిన్హా సమాధానం చెబుతూ ఈ సంఘం నివేదిక ఇంకా ప్రభుత్వానికి చేరలేదని అన్నారు.

వేతనాల సంఘం వెయుర్మెన్, సిమెంటు, పంచదార, జనుము పరిశ్రమలకు నియమించిన వేతనాల బోర్డుల వెయుర్మెన్‌లు సమావేశమైనదా అని శ్రీ తంగమణి ప్రశ్నించగా, ఆ సంగతి తమకు తెలియదని ఆర్థిక మంత్రి చెప్పారు.

రాష్ట్రాలలో కూడా వేతనాల సంఘాలను నియమించవలసిందిగా [illegible] ఒక సభ్యుడు ప్రశ్నించగా, [illegible] ఇంకా పరిశీలించనేలేదని [illegible] వెల్లడించారు.

సభ్యులు ఇంకా [illegible] స్పీకర్ జోక్యం కలిగించుకొని, వేతనాల సంఘంవారు ఇంకా వివరాలు పంపలేదని, తుది నివేదికను సమర్పించేవరకు ఏవిధమైన విషయం గురించి ప్రశ్నించి ప్రయోజనం లేదని చెప్పారు.

కాజీపేట రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఏర్పాట్లు

హైదరాబాద్, నవంబర్ 19—కాజీపేట రైల్వే స్టేషను పునర్నిర్మించడానికి 6 లక్షల రూపాయల సొమ్మును సెంట్రల్ రైల్వే వారు మంజూరు చేశారు. సెంట్రల్ రైల్వే పెద్ద జంక్షన్‌లలో కాజీపేట ఒకటి.

కాజీపేట రైల్వే స్టేషన్ యార్డు [illegible] పూర్తి ఏర్పాట్లు జరుపబడుతున్నవి. [illegible] లైటింగ్ ఏర్పాట్లు సరిగా లేవని, [illegible] వుల వేయబడిన సంగతి సాధకులు [illegible].

పంజాబు ప. స. స. అధ్యక్షుని ఎన్నిక

ప. స. స. స. పరిశీలకుడుగా శ్రీ అల్లూరి నియామకం

(మన విలేకరి)

[illegible], నవంబర్ 19 [illegible]

[illegible] శ్రీ [illegible] సింగ్, శ్రీ [illegible] అధ్యక్షుడు శ్రీ [illegible] విర్వాన్‌సింగ్, [illegible] ఇక్కడ రాజకీయవర్గాలు [illegible] గనుక పంపిన [illegible] సంబంధమైన [illegible] పరిశీలకుడిగా [illegible].

ఈబనాన్‌లోని సమితి పరిశీలకుల [illegible]

కార్యక్రమం ముగిసినందున [illegible] ఉపసంహరించవచ్చునని సూచన

[illegible]

లెబనాన్‌లోని మిత్రరాజ్యసమితి పరిశీలకుల బృందం కార్యభారం ముగిసినందున ఆ దేశం నుంచి దాని ఉపసంహరించి వేయవచ్చునని సిఫారసు చేసినట్లు నేడు ఐక్యరాజ్య [illegible] ప్రకటించబడింది.

[illegible] జనరల్ భద్రతా సంఘానికి [illegible] పర్య వేక్షణ [illegible].

ఇదే సమయంలో యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ పెద్ద ఎత్తున జోక్యం చేసుకొంటున్నదంటూ లెబనాన్ లోగడ చేసిన ఫిర్యాదును కొట్టివేయవలసిందిగా కోరుతూ లెబనాన్ మంత్రి భద్రతా సంఘానికి లేఖ పంపింది. యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌పై లెబనాన్ చేసిన ఫిర్యాదు ఫలితంగానే మిత్రరాజ్యసమితి గత జూన్ నెలలో పరిశీలకుల జట్టును ఏర్పాటు చేసింది.

లెబనాన్‌కు వచ్చిన సమితి పరిశీలకులు సంఖ్య 500 మందిని. ఈ పరిశీలకులకు లెబనాన్—సిరియాల సరిహద్దు మీదుగా దొంగతనంగా ఆయుధాల రవాణా జరగకుండా చూస్తూ వుండే బాధ్యత అప్పగించబడింది.

పరిశీలకుల జట్టు భద్రతా సంఘానికి [illegible].

[illegible] తీర్మానం

సర్వసభ్య [illegible] తెలపడానికి [illegible] నిర్ణయం

[illegible], నవంబర్ 18—[illegible]

తూర్పు పాకిస్తాన్ రైలు ప్రమాదంలో 17 మంది మరణం

ఢాకా, నవంబరు 19—

ఢాకాకు 120 మైళ్ల దూరంలో వున్న లక్షమ్ రైల్వే స్టేషన్‌లో నేటి తెల్లవారుజామున ఒక గూడ్సు రైలుతో చిటగాంగ్ మెయిల్ ఢీకొన్నందున 17 మంది మరణించినారని, 40 మంది గాయపడినారని అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

ప్రమాదం జరిగిన స్థలంలో అప్పటి కప్పుడే 16 మంది మరణించారు.

ఆసుపత్రిలో చేర్చబడినవారిలో ఒకరు తర్వాత మరణించారు. దీనితో మృత్యువు సంఖ్య 17 వరకు పెరిగింది.

ఢాకానుంచి బయలుదేరిన చిటగాంగ్ మెయిల్ లక్షమ్ రైల్వే స్టేషన్‌లో నిలిచివున్న ఒక గూడ్స్ బండిని ఢీకొన్నదని, మెయిలు బండి ఇంజన్, దాని వరసనేవున్న నాలుగు ప్రయాణీకుల పెట్టెలు పట్టాలు తొలగినవని తెలుస్తున్నది. గూడ్స్ బండి ఇంజన్ కూడా పట్టాలు తొలగిందని, మూడు వాగన్‌లు ఒక దానిలో ఒకటిగా చొచ్చుకొని పోయినవని తెలుస్తున్నది.

ఈ వార్త తెలియగానే కొమిల్లానుంచి సైనికాధికారులు రెండు అంబ్యులెన్సు కారులను తీసుకొని ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్ళారు.

పిమ్మట ఒక సైనికాధికారి నాయకత్వాన ఒక సైనిక దళం కూడా అక్కడికి వెళ్ళి, మరణించినవారిని, గాయపడినవారిని రైలు పెట్టెల క్రిందనుంచి తీసి ఆసుపత్రిలో చేర్చింది. బాధితులకు సహాయం చెయడానికై ఒక రిలీఫ్ ట్రెయిన్ కూడా వెళ్ళింది.

కొన్ని గంటలసేపు మాత్రం ఈ మార్గంపై రైళ్ల రాకపోకలు నిలిచిపోయినవి. ఉదయం 7—30 గంటలకు మళ్లీ రాకపోకలు ప్రారంభమైనవి.

పాక్ సైనికుల ఖాళీ

సిల్హట్, నవంబర్ 19—ఇక్కడికి ఆరు మైళ్ళ దూరంలోవున్న మమదపూర్ ప్రాంతంలో గల గాంపూర్‌తో సంకేజాలిల్లానుంచి పాకిస్తాన్ సేనలు ఖాళీ చేసినవని తెలుస్తున్నది. తూర్పు పాకిస్తాన్‌లోని సిల్హెట్‌కు చెందిన డిప్యూటీ కమిషనర్‌కు కచార్ డిప్యూటీ కమిషనర్ తీవ్రంగా నిరసన తెలిపిన ఫలితంగానే పాకిస్తాన్ సైనికులు ఖాళీ చేయుడం జరిగింది.

నవంబర్ 13 వ తేదీన ఈ ప్రాంతాన్ని పాకిస్తాన్ సైనికులు ఆక్రమించుకున్న సంగతి [illegible].

శ్రీ యస్. యన్. మిశ్ర ఢాకా ప్రయాణం

[illegible], నవంబర్ 19—పాకిస్తాన్‌లో ఇండియా డిప్యూటీ హైకమిషనర్‌గా [illegible] శ్రీ యస్. యన్. మిశ్ర నేడు [illegible] ఢిల్లీ మీదుగా ఢాకా [illegible].

సూయజ్ విషమ స్థితివల్ల ఇండియాకు కోటి రూపాయల ఖర్చు

[illegible], నవంబర్ 18—[illegible] 1,13,11,077 [illegible].

1956 [illegible].

[illegible].

ఆస్ట్రేలియాలో నవంబర్ 22 వ తేదీన జనరల్ ఎన్నికలు జరుగుతున్నవి.

ఆగ్నేయ రైల్వేలో గూడ్సు ప్రమాదం

డ్రైవర్ మరణం

కలకత్తా, నవంబర్ 19— ఆగ్నేయ రైల్వేకు చెందిన బైహాతోలా స్టేషన్‌లో నేడు రెండు గూడ్స్‌బండ్లు ఢీకొన్న ఫలితంగా ఒక గూడ్స్‌బండి ఇంజన్ డ్రయివర్ మరణించాడు.

ఆ ఇంజన్‌లోని ఇద్దరు ఫైర్‌మెన్‌లకు తీవ్రంగా గాయాలు తగిలినవి.

అనుపూర్—బిలిపెరి బ్రాంచి లైన్‌లో వున్న బైహాతోలా స్టేషన్‌లో ఒక గూడ్స్‌బండి నిలచివుండగా, మరొక గూడ్స్‌బండి వచ్చి దానితో ఢీకొన్నది. దీని ఫలితంగా రెండు గూడ్స్ ఇంజన్‌లలోను గల డ్రయివర్లు, ఫైర్‌మెన్ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడినవారినందరినీ కొట్మా ఆసుపత్రిలో చేర్చగా, ఒక డ్రయివర్ మరణించాడు.

రెండు గూడ్స్ ఇంజన్‌లు బాగా దెబ్బతిన్నవి. ఒక గూడ్స్‌వాగన్‌లు కొన్ని పట్టాలు తొలగినందున రైలుమార్గంపై రైళ్ల రాకపోకలకు అవరోధం కలిగింది.

ప్రమాదం సంభవించిన ప్రాంతానికి సాహోల్, మహేంద్రగఢ్‌లు రెండింటి నుంచి రిలీఫ్ ట్రెయిన్‌లు పంపించబడినవని ఆగ్నేయ రైల్వే పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ నేడు ప్రకటించాడు.

అర్జెంటీనా వైస్ ప్రెసిడెంట్ రాజీనామా

[illegible], నవంబర్ 19—అర్జెంటీనా వైస్ ప్రెసిడెంట్ [illegible] ప్రెసిడెంట్ [illegible] నానికి జరిగిన కుట్రను గురించి [illegible] ఏర్పడిన రాజకీయ సంక్షోభం [illegible] తన పదవికి రాజీనామా ఇచ్చాడు.

[illegible] ఏకే సంబంధం వుందని ఆరోపించారు.

For Iris INKS
CONTACT M/S. RESEARCH CHEMICAL LABORATORIES, MADRAS-4 BANGALORE-2

బళ్లారి సెంట్రల్ కో-ఆపరేటివ్ స్టోర్సు లిమిటెడ్, బళ్లారి.
సర్వసభ్య సమావేశపు నోటీసు

[illegible] 1948 మైసూరు [illegible] సొసైటీస్ యాక్టు 13 వ సెక్షన్ [illegible] (1) బళ్లారి సెంట్రల్ [illegible] స్టోర్స్ లిమిటెడ్, బళ్లారి. (2) [illegible] కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ [illegible] సంస్థ పేర్లతో బళ్లారి సెంట్రల్ కో—ఆపరేటివ్ స్టోర్స్, లిమిటెడ్, బళ్లారిని రెండు సంస్థలుగా విభజించే విషయం గురించి [illegible] ఫ్యాక్టరీ లెక్కలనుంచి స్టోర్స్ లెక్కలు [illegible] ఒక తీర్మానం పైను [illegible] రెండు సొసైటీల మధ్య [illegible] బళ్లారిలోని, బళ్లారి [illegible] కో—ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ [illegible] సర్వసభ్య సమావేశము 5—12—58 [illegible] మ. 2 గం.కు బళ్లారిలో "స్టోర్స్" [illegible] జరుగును.

[illegible] కాపీలున్నూ, కార్యక్రమం కాపీలున్నూ సభ్యులకు, వారి వారి [illegible] పంపబడినవి. సదరు సమావేశానికి హాజరు కావలసిందిగా సభ్యులందరు కోరబడుతున్నారు.

(సం) జి. రుద్రప్ప,
[illegible] రిజిస్ట్రారు, కో-ఆపరేటివ్ సొసైటీస్, బెంగుళూరు డివిజన్, బెంగుళూరు,
క్యాంపు, బళ్లారి, 17—11—58.

పైపులు

[illegible] గాల్వనైజ్ చేయబడ్డవి. [illegible] బాయిలర్ ట్యూబులు, దిగుమతి చేయబడిన [illegible] ఇ. ఆర్. డబ్ల్యు. ట్యూబులు— ¼" నుంచి 2½" [illegible] సరసమైన ధరలకు దొరకును.

[illegible]:
ది మద్రాస్ సర్కిల్ పైప్ డీలర్స్ అసోసియేషన్ లిమిటెడ్.
([illegible] సోల్ ఏజంట్లు)
"గోగినేని బిల్డింగ్స్"
రంగయ్య అప్పారావు వీధి, విజయవాడ.
[illegible]: 6, ఆర్మీనియన్ వీధి, మద్రాసు - 1.
ఇతర ఆఫీసులు:
బెంగుళూరు - సికింద్రాబాద్ (దక్కన్)
కోయంబత్తూరు - కొచ్చిన్ - మంగళూరు.
[illegible] పమీపముగ [illegible] వ్రాయండి.
MCPD-1-SA


ఆర్‌సిఎ
పి. ఎ. సిస్టమ్స్
★ పబ్లిక్ మీటింగులలో ★ పెళ్లిళ్లలో
★ నాటకములు, పండుగలలో పెట్టుకొండి
[illegible] 20, 25, 30, 50, 70 మరియు 120 వాట్ల అవుట్ [illegible]

[illegible] మద్రాసు. [illegible] విశాఖపట్నం.

పుష్పమువలె పరిమళంగాను [illegible] వుండండి.
ఎంతో బాగుగా శుద్ధిపరచుమట్టి సబ్బు, [illegible] ఎంతో సౌమ్యంగా [illegible] మీకు పుష్పరేకులవంటి మృదువైన [illegible] చర్మసౌందర్యము కావలెనంటే జాస్మిన్ టాయిలెట్ సబ్బును వాడండి

జాస్మిన్ టాయిలెట్ సబ్బు
[illegible] వ్రాయండి.

జాగ్రత్తపడిపోండి

స్వారి క్రిములను వ్యాపింపజేయు ఈగలు, దోమలు, నల్లులు, తదితర కీటకములను అరికట్టి నశింపజేయు టుగాన్‌తో మీరు గృహమును కాపాడుకొనండి. నీటిలో కలిపి చల్లితే టుగాన్ క్రిములను చంపి రోగములను రాకుండా కాపాడుతుంది.

టుగాన్‌తో మీ గృహమును కాపాడుకోండి.

టెండరు నోటీసు

నంబూరు రైల్వే స్టేషనుకు ... ఎన్. సి. సి. క్యాంపు స్థలం వద్ద దిగువ ఉయుటుబుల ఆహార సామగ్రి సప్లయి చేసే నిమిత్తం సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు 28—11—58 లోగా దాఖలు చేయవలెను.

స్వంత అడ్రసు వ్రాసి స్టాంపు అంటించిన కవరు పంపుతూ దరఖాస్తు మీద OC 1st ANDHRA Battalion N.C.C. నుంచి టెండరు ఫారములు పొందవచ్చును.

Major OC 1st ANDHRA Bn. NCC,
(HARCHAND SINGH). GUNTUR.

అజీర్ణము
మీరు చింతించుచున్నారా?

అజీర్ణ బాధితులు భోజనవేళ ఆదుర్దాపడక మరియు సంతుష్టిగా భుజించరు. తరుచుగా చింతాక్రాంతులనుచేయు ఈ యవక తవతకు కారణము కడుపులోని అత్యధిక వాయువు. అజీర్ణవర్తనిని క్రమమవర్యాప్తికి దెబ్బ శమనకరమైన హరింత కేయు నివారణ అవసరం.

సంతుష్టిగా భుజించుటయెట్లు

"బిస్‌మాగ్" (Bismag) శీఘ్రవిముక్తిని కలిగించును. దాని నెల్లప్పుడూ దగ్గరనుంచుకొనుడు భోజనానంతరము సేవించిన యెడల "బిస్‌మాగ్" (Bismag) కడుపును శీఘ్రముగా శమనపర్చును మరియు అత్యధిక వాయువును హరింపజేయును. మీ జీర్ణము మామూలుగా సక్రమ వర్యను జరుపుచుండును గనుక మీరు మరోమారు సంతుష్టిగా భుజింపగలరు.

'బిస్‌మాగ్' (Bismag) అజీర్ణమునుండి శీఘ్ర విముక్తికి, దూర్జము లేక మాత్రలు, రిజిస్టర్డు ఉపయోగకులు
జాపి మేస్సర్స్ అంట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for (1) Tender No. PA|124|CS|GB9 for supply of 6396 pairs socks worsted woollen army pattern etc. and (2) Tender No. PA|123|CS|GB9 for supply of 1874 Nos. Jercy Pullover Woollen Khaki Army pattern etc.

టెండరు ఫారములు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ (సి. పి. సెక్షన్), గార్డెన్‌రీచ్, కలకత్తా—23 నుండి పొందవచ్చును. ఇందుకుగాను కాపీ 1 కి రు. 2/—(వాపసు చేయబడదు) బయటి వూళ్ల ఫరము—క్లైనవో అయునకు సరాసరి మణి యార్డరు ద్వారా పంపిగాని, లోకల్ ఫరము క్లైనవో ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి సదరు వగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

ఈ రైల్వే చీఫ్ కాషియరుకు 1 వ అంబుటముకు రు. 260, 2 వ అంబుటముకు రు. 200 దరావతుసొమ్ము డిపాజిటు చేయవలెను. టెండర్ల ముగింపు తేదీ 15—12—58 మ.12 గం. ఈరైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలోలేని ఫరములు టెండర్లతో సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేటు న్ను, ధరావతు సొమ్ము డిపాజిట్ రశీదున్ను జతపరచి పంపవలెను.

స్టోర్స్ కంట్రోలరు.

ఈయున ఎవరు? చూడండి!

ఈయున అసమాన శక్తిగల మహనీయుడు, ఆరకు దైనదత్తమైన ఆకర్షణ దృష్టిగల కళ్ళతో భవిష్యత్తులో జరగబోయే మీ ఆరోగ్యం, ఐశ్వర్యం, వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, లాభనష్టాలు, లాటరీ, వ్యవసాయం, వ్యాజ్యాలు, ప్రయాణాలు మొదలగు విషయాలను గురించి మూడు ప్రశ్నలకు జవాబు కోరుతూ ...



... గురించి మూడు వాటికి ప్రశ్నలు ... రు. 2/-, ... రు. 5/- ... పంపండి.

NOOR AHMED SHERIFF,
Astrologer & Spiritualist,
Pothurivari Thotta, GUNTUR.



జామా ఇన్హేలర్
జలుబుకు
అమర్‌చంద్ సోభాచంద్
కెమిస్ట్ - P.B. 518. మదరాసు-1

రేడియో

(నవంబర్ 22, శనివారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార తరంగిణి; 6-40 భక్తిరంజని-వెంకటాద్రిస్వామికీర్తనలు; 7-0 (తె. వా): 7-15 అల్లు సత్యవతి: వయొలిన్; 7-45 సంగీత శిక్షణ (హైదరాబాద్ నుండి రిలే); 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 వనితావాణి-తీరికవేళలో: దుస్తుల తయారీ - ప్రసంగం; పెళ్ళికూతురు—పాటలతో కూర్చిన రూపకం; ప్రగతి పథము: కొత్త తూనికలు, కొలతలు- ప్రసంగం; మంగళం; 1-30 (ఠ); 1-40 (హిం. తె. వా); 2-0 బొమ్మరిల్లు — పిల్లల కార్యక్రమం; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6 5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమము — విశేషాలేమిటి? పదువుకానుట మేలు: గేయం; వెలుగుబాటు:చిన్నపరిశ్రమలు-ప్రసంగం: అక్కల కోటయ్య: పిల్లగీతం; జానపదగేయ శిక్షణ; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం-మర్రిచెట్టు కింద లోకాభిరామాయణం; 7-30 నా వృత్తి నాకు ప్రియము—డాక్టర్ (ప్రసంగం; 7-40 ఎ. ఐ. ఆర్. వాద్యబృందము; 7-50 'వార్తా ప్రదర్శిని'; 8-0 ప్రకటింపబడును; 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుండి రిలే. ఆం); 8-40 అల్లు సత్యవతి: వయొలిన్; 9-0 (ఆం. వా); 9-15 హాస్యనాటిక-'కుక్క సంపాదించిన బహుమతి' తమిళనాటిక: 'సుఖి'; 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం—గజానన్‌రావ్ జోషి: వయొలిన్ (ఢిల్లీనుండిరిలే); 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 7-30మర్ల సూర్యనారాయణమూర్తి: గాత్రం; మధ్యాహ్నం: 1-0 (మ్యూ. ఠ); 1-30 (ఠ); 1-40 (హిం. వా); 1-50 (ఠ); 2-30 ముడికొండాన్ ఆర్. వి. రాజేశ్వరి: గాత్రం; 3-0 వాతావరణ సూచన; సాయంత్రం: 5-30 బి. ఎస్. లలితాబాయ్: గాత్రం; 7-30 నాటకోత్సవం (తిరుచ్చి నుండి రిలే); 8-30 ఎన్. కల్యాణరామన్: గాత్రం, ఆర్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్, జి. షణ్ముఖానందం: మృదంగం; 9-30 పాశ్చాత్య సంగీతం; 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె.వా); 7-15 వాద్యసంగీతం: నిలయ విద్వాంసులు; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-0 పిల్లల కార్యక్రమం (ఆం); 1-30 (ఆం. వా); 1-40 (ఠ); 1-50 (తె. వా); 2-0 వీణ: నిలయ విద్వాంసుడు; సాయంత్రం: 5-30 (ఠ); 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం. వా); 6-15 కౌసల్యా రామకృష్ణారెడ్డి: వీణ; 7-0 (తె.వా); 7-15 కౌసల్యా రామకృష్ణారెడ్డి: వీణ; 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుండి రిలే, ఆం); 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం; (ఢిల్లీ నుండి రిలే); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ): 405.4 మీ॥ ఉ॥ 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని; 7-45 కర్ణాటక సంగీత శిక్షణ (జూనియర్లకు); 8-15 (హిం. వా); మధ్యాహ్నం: 1-30 యశోదాబాయ్; 2-0 సితార్: నిలయ విద్వాంసుడు; 2-10 (ఉ.వా); 2-20 యశోదాబాయ్; 3-0 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 'నగరవాణి'; 7-15 ఉర్దూలో ప్రత్యేక కార్యక్రమం; 7-45 ప్రసంగం (ఉ); 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 విరామసంగీతం; 8-45 చిత్రజగత్; 9-15 (ఉ. వా.); 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం (ఢిల్లీ నుండి రిలే); 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ॥ ఉ॥ 7-0 (తె. వా); 7-15 అల్లు సత్యవతి: వయొలిన్ (విజయవాడ నుండి రిలే); 8-0 (ఆం. వా); 8-30 బాలానందం – చిన్న పిల్లల కార్యక్రమం; మధ్యాహ్నం: 12-30 ఎ. బాలసుబ్రహ్మణ్యభాగవతర్: గాత్రం; 1-0 వనితావాణి (విజయవాడ నుండి రిలే); 1-50 (తె.వా); 2-0 బొమ్మరిల్లు—పిల్లలకార్యక్రమం (విజయవాడ నుండి రిలే); 3-0 వాతావరణ సూచన; సాయంత్రం: 6-5 ప్రాంతీయవార్తలు; 6-15 విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 విజయవాడ వలె; 7-30 విజయవాడ నుండి రిలే; 7-40 విరామసంగీతం; 7-45 (ఠ); 8-0 ప్రసంగం (ఆం); 8-15 ఆంధ్రదేశపు జానపద గీతాలు; 9-0 (ఆం. వా); 9-15 విజయవాడ వలె; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

"రాజమండ్రి పేపర్ మిల్లు కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించాలి"

రాజమహేంద్రవరం, నవంబర్ 17—రాజమండ్రిలోని ప్రభుత్వ ఆంధ్రా పేపర్ మిల్లు జాతీయ వర్కర్ల యూనియన్ కార్యవర్గ సమావేశం నిన్న శ్రీ కంబరిగి రామారావు (యూనియన్ అధ్యక్షుడు) అధ్యక్షతను జరిగింది.

మిల్లు పనివారందరకు వెంటనే నిర్బంధ జీవితా భీమా, ప్రావిడెంట్ ఫండ్ స్కీములను అమలు జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

15 సంవత్సరాలు మిల్లులో సర్వీస్ చేసిన మహమ్మద్ అలీ షరీఫ్ యిటీవల మరణించినందున అతని భార్యకు వేస్ట్ పేపర్ సార్టింగ్ సెక్షన్‌తో పర్మనెంట్ ఉద్యోగ మిప్పించాలని మేనేజిమెంటును కోరుతూ మరొక తీర్మానం చేశారు.

మిల్లు వెనుక భాగంలో వున్న మిల్లు తాలూకు స్థలాన్ని పనివారికి ఒక్కొక్కరికి 300 చతురపు గజాలు చొప్పున ఇళ్ళు నిర్మించుకునేందుకై ఉచితంగా యివ్వాలనికోరుతూ యింకొక తీర్మానం చేశారు. పేపర్ మెషిన్, బీటర్, ఎలెక్ట్రికల్, సెంట్రల్ పనివారికి వెంటనే వెయి ఓజి యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం ఆమోదించారు.

కేంద్ర గిడ్డంగి కార్పొరేషన్ సాగించిన కృషి

వార్షిక సమావేశంలో శ్రీ దామ్లే ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబర్ 18—ద్వితీయ ప్రణాళిక అంతమయ్యేలోగా కేంద్ర రాష్ట్ర గిడ్డంగి కార్పొరేషన్లు సుమారు రెండు లక్షల టన్నుల ఫలసాయాన్ని నిల్వచేయగల స్థితికి వస్తాయని ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ కార్యదర్శి కేంద్ర గిడ్డంగి కార్పొరేషన్ అధ్యక్షుడూ అయిన శ్రీ కె. ఆర్. దామ్లే న్యూఢిల్లీలో సోమవారంనాడు కార్పొరేషన్ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ వెల్లడించారు. గత సంవత్సరంలో జరిగిన కృషిని ఆయన ప్రశంసించారు. వివిధ రాష్ట్రాలలో ఇంతవరకు ఏబు కేంద్రాలలో గిడ్డంగులు ఏర్పాటైనాయని, వీటిలో అధికభాగం దాన్యాం ప్రాంతాలలోనే వున్నాయని, కాగా ఇప్పుడు ఈ ప్రయోగాన్ని సర్వ రాష్ట్రాలకు కూడా విస్తరించడం జరుగుతోందని ఆయన అన్నారు.

గిడ్డంగుల పథకలో రాష్ట్ర ప్రభుత్వాలు చూపుతున్న శ్రద్ధాసక్తులను గూర్చి ప్రస్తావిస్తూ, ప్రభుత్వ ధాన్య వ్యాపారంవల్ల ఏరర గిడ్డంగులకు గిరాకీ పెరగగలదన్నారు.

సమీక్షా సంవత్సరంలో కేంద్ర గిడ్డంగి కార్పొరేషన్ పని చేసింది మొత్తం ఏడు నెలలే నని, వాటా పెట్టుబడి క్రింద కో—ఆపరేటివ్ సొసైటీలు సంతృప్తికరంగా ధనం సమకూరుస్తున్నాయని అన్నారు. అందువల్ల కో—ఆపరేటివ్ సొసైటీల వాటాలను ఇంకా పెంచాలనే ప్రతిపాదనను కార్పొరేషన్ తీవ్రంగా పరిశీలిస్తోందన్నారు. జీవిత భీమా కార్పొరేషన్‌తో జరిపిన రాయబారాలు ఫలించాయని, ఆ కార్పొరేషన్, ఒకటి రెండు ఇతర ఇన్సూరెన్స్ కంపెనీలు అనేక వాటాలను కొన్నాయని ఆయన వెల్లడించారు.

ఇతర వాటాదార్ల సంగతి ప్రస్తావిస్తూ, షెడ్యూల్డ్ బ్యాంకులకు కార్పొరేషన్ చేసిన విజ్ఞప్తి సానుభూతితో పరిశీలించబడుతున్నదన్నారు.

"బొంబాయి స్టాకు కంపెనీలు పరిగణన పొందిన సంస్థలు తగిన విధంగా పాల్గొనడం లేదు. వ్యవసాయ రంగంలోను దేశ ఆర్థిక వ్యవస్థలోను గిడ్డంగులకు గల ప్రాముఖ్యాన్ని అవి సరిగా అవగతం చేసుకోకపోవడమే ఇందుకు కారణం.

శాస్త్రీయ పద్ధతులలో ధాన్యాన్ని నిల్వ చేయడం, గిడ్డంగి రసీదుల ద్వారా పరపతి సౌకర్యాలను కల్పించడం, వాణిజ్యం అభివృద్ధి కావడం ఇత్యాది మేళ్లనేకం గిడ్డంగులవల్ల సమకూరుతాయి."

"నిరుడు వసూలు అయిన వాటా మూలధనంలో సగానికిపైగా అంటే ఆరు లక్షలు రాష్ట్ర గిడ్డంగి కార్పొరేషన్ల వాటా పెట్టుబడి కింద జమకట్టబడింది. రాష్ట్రాలు కూడా ఈ పథకంలో సమాన భాగస్వాములు కాబట్టి ఇలా జరగడం సహజమే. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకంలో ఎంతో శ్రద్ధాసక్తులు చూపుతున్నాయి. వ్యవసాయదారులతో వాటికి సంబంధం ఎక్కువ గనుక గిడ్డంగులు సమర్థంగా పని చేయాలని అవి కోరుతున్నాయి."

స్వంత గిడ్డంగుల నిర్మాణాన్ని గూర్చి ప్రస్తావిస్తూ, ఆహార ధాన్యాల నిల్వకేగాక, బెల్లం, పత్తి, వేరుశనగ, ఆపిలుపళ్ళు, బంగాళా దుంపలు మొదలైనవాటి నిల్వకుగూడా తాము త్వరలో స్వంత గిడ్డంగులను నిర్మించగలమని ఇంతవరకు తాము గిడ్డంగులను అద్దెకు తీసుకొని పని జరుపుకుంటున్నామని అన్నారు.

కేంద్ర రాష్ట్ర కార్పొరేషన్లు కేంద్ర రాష్ట్ర ఆహార సివిల్ సప్లయిల డిపార్టుమెంటులతో సన్నిహిత సంబంధం ఏర్పాటు చేసుకొడానికి పూనుకున్నాయని, మొదట్లో నిల్వ వార్జీలు కొంచెం ఎక్కువగానే వుండేవని, కాని దరిమిలాను 1958 ఫిబ్రవరిలో వాటిని తగ్గించడం అయిందనీ అన్నారు. ఈ మార్పు నిల్వచేసుకొనేవారందరికీ లాభదాయకంగా పరిణమించింది. ఫలసాయం నిల్వచేసుకునేవారు బ్యాంకింగ్ సంస్థల వద్ద నుంచి ఋణం సంపాదించటంలో మొదట కొంచెం చిక్కుపడవలసి వచ్చింది. కాని ఇప్పుడు ఆ చిక్కులు తొలగి ఋణం తేలిగ్గా దొరుకుతున్నది.

మన రసీదులు ఆధారంగా ఋణం విరివిగా లభ్యం అవుతోంది. గనుక అనేక మంది నిల్వ ఏజెంట్లు ఈ సౌకర్యాన్ని ప్రస్తుతం వినియోగించుకుంటున్నారనడంలో సందేహం లేదు. ప్రాథమిక వుత్పత్తిదార్లకు కూడా ఈ పథకం వల్ల లాభం కల్గాలంటే, మార్కెటింగ్ సొసైటీల వసరులు అభివృద్ధి పరచవలసి వుంటుంది. అనుబంధ కో—ఆపరేటివ్ బ్యాంకులు, జిల్లాలోని వాటి శాఖలు సకాలంలో వాటికి తగినంత ఋణం ఇవ్వాలి. స్టేట్ బ్యాంక్ రిజర్వు బ్యాంకులతో సంప్రదించి ఈ విషయమై తగు చర్యలు తీసుకోడం జరుగుతున్నది."

ఇద్దరు ఆస్ట్రేలియన్ మహిళలనుంచి 400 గడియారాల స్వాధీనం

బొంబాయి, నవంబర్ 19—ఇండియాలో పర్యటనకై వచ్చిన యిద్దరు ఆస్ట్రేలియన్ మహిళలనుంచి బొంబాయి కేంద్ర ఎక్సయిజ్ కలెక్టరేట్ ఉద్యోగులు నేడు 20,000 రూపాయల ఖరీదు చేసే గడియారాలను స్వాధీనం చేసుకున్నారు. బొంబాయికి ఓడలో వచ్చిన వీరు నగరంలోని ఒక చైనీస్ హోటల్‌లో ఆ గడియారాలను అమ్ముతూవున్న సమయంలోనే వీరిని పట్టుకొని యింకా దర్యాప్తు నిమిత్తం కస్టమ్స్ అధికారులకు అప్పగించారు.

శ్రీ కలగ వెంకట్రామ సిద్ధాంతిగారి కాలధర్మం

రాజమహేంద్రవరం, నవంబరు 17—ప్రముఖ సిద్ధాంతి శ్రీ చెలికాని వెంకట ధర్మారావుగారి ఆస్థాన విద్వాంసుడు అయిన శ్రీ కలగ వెంకట్రామ సిద్ధాంతిగారు ఈనెల 10 వ తేదీన యిక్కడకు 25 మైళ్ల దూరంలోవున్న సిద్ధాంతంలో స్వర్గస్థులయ్యారు. ఆయన వయస్సు 79 సంవత్సరాలు. ఈయనకు ఏడుగురు కుమార్తెలు కలరు.

గుంటూరు జిల్లా, మంగళగిరి గ్రామంలో క్షయ ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ భవనానికి, పిల్లల వార్డు భవనానికి గత 16 వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు శంకుస్థాపనోత్సవం జరిపారు

వ్యవసాయ పరిశోధనల అభివృద్ధి కార్యక్రమం

డాక్టర్ రాంధవా ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబర్ 18—వ్యవసాయం, పశు పోషణా పరిశోధనకు సంబంధించిన 300 కొత్త పథకాలను, అమలులోవున్న పథకాల నిర్వహణకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించడానికి భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ తాలూకు సలహా మండలి యీనాడు యిక్కడ సమావేశమైంది. ఈ సంస్థ ఉపాధ్యక్షుడూ, కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి అయిన డాక్టర్ యం. యస్. రాంధవా యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రాష్ట్రాల వ్యవసాయ, పశు పోషణ, వైద్యశాఖల డైరెక్టర్లు, కేంద్ర పరిశోధన సంస్థల డైరెక్టర్లు, కేంద్ర సరుకుల సంస్థలు, విశ్వ విద్యాలయాలు, వ్యవసాయ గోష్ఠుల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశం రేపు కూడా జరుగుతుంది.

డాక్టర్ రాంధవా తమ ప్రసంగంలో వ్యవసాయ పరిశోధనా రంగంలో జరిగిన ముఖ్యమైన అభివృద్ధులను వివరించి దేశంలో పరిశోధనా సంస్థ అభివృద్ధికి కొన్ని సూచనలు చేశారు. దేశం ఈనాడు ఎదుర్కొంటున్న అత్యవసర సమస్య అయిన వ్యవసాయోత్పత్తుల పెంపుదలను ఎకరా పంటను ఎక్కువ చేయడంవల్లనే సాధించగలమని, సాగు సౌకర్యాలు, ఎరువుల సరఫరా, మేలు రకం విత్తనాలు, వ్యవసాయ పనిముట్ల సప్లయి, పంటల రక్షణ చర్యలను కల్పించి యీ కృషిని కొనసాగించాలని ఆయన చెప్పారు.

ఎరువుల ప్రాముఖ్యం

పంటలకు ఎరువులు వేయడం అధికాహారోత్పత్తికి అత్యవసరమని, వాటి వినియోగాన్ని, సరఫరాను పెంపొందించడానికి తీవ్రమైన చర్యలు తీసుకుంటే తప్ప యిది సాధ్యం కాదని ఆయన అన్నారు.

ఎకరాకు 20 పౌనుల నత్రజని ఎరువు వేయడంవల్ల వరి, గోధుమ పంటలు అదనంగా 4½ మణుగులు, 3 మణుగులు పండుతున్నవని, దేశంలోని పదికోట్ల సాగు భూమిలో ఎకరాకు 20 పౌనుల చొప్పున ఈ ఎరువు వేస్తే 1 కోటి 25 లక్షల టన్నుల ధాన్యం, 34 లక్షల టన్నుల గోధుమ అదనంగా పండగలదనీ, రసాయనిక ఎరువులు కొరతగా వున్నందున కంపోస్టు ఎరువులను ఎక్కువ చేయాలని, సాగు నీటి సౌకర్యాలు, వర్షపాతం బాగా వున్నచోట్ల పచ్చి ఎరువులు వేయాలని డాక్టర్ రాంధవా తెలియజేశారు. మేలురకం విత్తనాలను దేశ వ్యాప్తంగా వుపయోగిస్తే 60 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు అదనంగా పండగలవని కూడా ఆయన చెప్పారు.

నూటికి 30 నుంచి 40 వంతుల అదనపు పంట యిచ్చే మిశ్రమ జాతి జొన్న విత్తనాలను తయారు చేయడానికి పరిశోధన కృషి దేశంలో నాలుగు ప్రధాన కేంద్రాలలోనూ, 9 ఉప కేంద్రాలలోనూ సాగుతున్నదనీ, తృతీయ ప్రణాళికా కాలం ఆఖరుకు జొన్న పండించే భూమి యావత్తులోనూ ఈ మిశ్రమ జాతి జొన్నను వేయవచ్చునని, తెలియజేశారు. లాభసాటికాని పశువులవల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు ఒత్తిడి ఏర్పడుతోందని. పరిమితంగావున్న ఆహార సప్లయిల విషయంలో వెంటనే ఒక నిర్ణయం చేయాలని ఆయన అన్నారు. ... మేలురకం వ్యవసాయ పనిముట్లు ... అవుతున్నాయి. దక్షిణ భారతంలో వుపయోగించే ... తయారుచేసి రైతులకు యివ్వాలని ఆయన సూచించారు. దీనిని ... అనుబంధించి రైతులకు ... సహాయం చేయాలన్నారు.

పరిశోధనా సంస్థలు

రాష్ట్రాలలో పరిశోధనా సంస్థలను ... చేయడానికి కేంద్రం సహాయం చేస్తున్నదని, కొత్త సంస్థలను నెలకొల్పడానికి చర్యలు తీసుకుంటున్నదని, యింతవరకు ద్వితీయ ప్రణాళికలో 321.50 లక్షల రూపాయలు కేటాయించారనీ, యీ మొత్తంలో 60 లక్షల రూపాయలు రాష్ట్రాలలోని పథకాలకు ... చెప్పారు. కోకో, ... సంబంధించిన పరిశోధన ... న్నారు.

పశుసంపదాభివృద్ధి

పశు సంపద విషయంలో కూడా కొంత అభివృద్ధిని సాధించారని, దేశ విభజన సమయంలో 250 జాతి పశువులు అవసరం కాగా ఒక్కటి మాత్రం వుండేదని, యిప్పుడు వీటి ఎన్నిక 1.20 వున్నదని, కీలక గ్రామ పథకాల క్రింద 6,300 ఆబోతులు, రెండవ లక్షల జాతి ఎన్నలు, ఆవులు సంఖ్య పెరిగినవని చెప్పారు. పందుల పెంపకం కేంద్రాల నిర్మాణంలో ఒక పథకం రెండవ ప్రణాళికలో చేర్చారు. ఏడి రాష్ట్రాలలో ఏది పందుల పెంపకం కేంద్రాలను, 90 అభివృద్ధి కేంద్రాలను నెలకొల్పగలరు.

రుమేనియా సహాయంతో గౌహతిలో నూనె శుద్ధి కర్మాగారం - 1961 నాటికి స్థాపన

(మన విలేకరి) న్యూఢిల్లీ, నవంబరు 19—గనుల, నూనెల శాఖా మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు లోక సభలో మాట్లాడుతూ, ఇండియా-రుమేనియాల మధ్య ఒడంబడిక కుదరడంతో గౌహతిలో నూనె శుద్ధి కర్మాగారం 1961 ఏప్రిల్ నుంచి పని చేయగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

ఈ నూనె శుద్ధి కర్మాగారం ఉత్పాదకశక్తి సాలుకు ఏడున్నర లక్షల టన్నులుగా వుండగలదు.

అక్టోబర్ 20 వ తేదీన బుహరెస్టులో తాను సంతకం చేసిన ఒడంబడికలోని ప్రధానాంశాలను శ్రీ మాలవీయ లోకసభవారికి వివరిస్తూ, ఈ నూనె శుద్ధికర్మాగారానికి కావలసిన పరికరాలకు, నిపుణులకుగాను అప్పుగా 5,23,80,900 రూపాయలను నాటికి రెండున్నర వడ్డీతో రుమేనియా ఇవ్వగలదని కూడా వెల్లడించారు.

ఈ మొత్తంలో నూటికి 15 వంతులను, ఒడంబడికపై సంతకాలు జరిగిన 30 వ రోజు తరువాతనుంచి ప్రారంభించి ఆరు వాయిదాలలో చెల్లించవలసి వుంది. ఇందులో ఆఖరు వాయిదా మొత్తం, కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభమైన నాటినుంచి చెల్లించవలసి వుంటుంది. పోగా మిగిలిన 85 వంతులను పది వాయిదాలలో చెల్లించాలి. అందులో మొదటి రెండు 1961 డిశంబరు 31 నాటికి, చివరిది 1965 డిశంబర్ 31 నాటికి చెల్లగట్టాలి.

ఇలా ఇండియా చెల్లించవలసిన మొత్తాలకు గాను, రుమేనియా సాధ్యమైనంతవరకు ఇండియాలో సరుకులను కొనుగోలు చేస్తుంది. ఇలా పోగా మిగిలిన మొత్తాలను 1961 ఏప్రిల్ తరువాత ట్రాన్స్‌ఫర్‌కు అవకాశం వున్న కరెన్సీ మార్పు చేసుకొనే స్వేచ్ఛను కలిగివుంటుంది.

బీహారులోని బరౌనీలో సాలుకు 12 లక్షల టన్నుల ఉత్పాదక శక్తి కలిగిన నూనె శుద్ధి కర్మాగారం నెలకొల్పడానికి వచ్చిన ప్రతిపాదనలను గురించి కూడా ప్రభుత్వం త్వరలోనే తుది నిర్ణయం చేయవలసి వుంటుందని చెప్పారు. ఆల్ ఇండియా కార్పొరేషన్‌వారు సాలుకు 25 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్ ఉత్పత్తికి, నిర్ణీతమైన వ్యవధిలో బరౌనీకి పంపుల వేయు డాన్ని పూర్తి చేయుగలరని వివరించారు.

గౌహతిలో నూనె కర్మాగారం నెలకొల్పడానికి జరిగిన ఒడంబడిక ప్రకారం రుమేనియా ప్రభుత్వం డిజైనును తయారు చేసి, అవసరమైన యంత్రాలు ఎక్విపుమెంటు సప్లయి చేసి, ఇందుకు సంబంధించిన అన్ని వ్యవహారాలలో భారత నిపుణులకు తగిన శిక్షణను రుమేనియాలో ఇవ్వగలదని కూడా మంత్రి శ్రీ మాలవీయ వివరించారు. దీనికి తగిన సహాయాన్ని, దేశంలో వున్న సప్లయిలను అందుబాటు చేయడానికి ఇండియా ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, అప్పుడు రుమేనియానుంచి పొందగల అప్పు మొత్తం కూడా తగ్గిపోవచ్చునని హర్షధ్వానాల మధ్య శ్రీ మాలవీయ ప్రకటించారు.

కదం ప్రాజెక్టు గండ్ల దర్యాప్తు

ప్రభుత్వానికి ఇంజనీర్ల సంఘం నివేదిక సమర్పణ

హైదరాబాద్, నవంబర్ 19—ఆదిలాబాదు జిల్లాలోని కదం ప్రాజెక్టుకు గత సెప్టెంబర్ ఆరంభంలో గండ్లు పడడానికిగల కారణాలను దర్యాప్తు చేయడానికి శ్రీ తిరుమల అయ్యంగార్ అధ్యక్షతను ముగ్గురు సభ్యులతో నియమించబడిన సంఘంవారు తమ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేశారు.

ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు నేడీ విషయాన్ని పత్రికా విలేకరులకు వెల్లడిస్తూ ఈ నివేదికను ప్రభుత్వం శంకా పరిశీలించవలసి వుందని అన్నారు. కనుక ప్రాజెక్టు మరమ్మత్తులకు తీసుకొనగల చర్యలను గురించి వివరించలేమని చెప్పారు.

కదం ప్రాజెక్టు నిర్మాణానికి మొత్తం 460 లక్షలు ఖర్చు జరిగింది. అందులో గండ్లుపడిన ఆనకట్ట నిర్మాణానికి 190 లక్షలు ఖర్చు జరిగింది.

ఈ దర్యాప్తు సంఘంలోని మిగిలిన ఇద్దరు సభ్యులలోను ఒకరు శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్, రెండవవారు శ్రీ గులాం హైదర్‌గా వున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో బెరైటీస్ గనులు

భూగర్భ పరిశోధక శాఖ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 19—ఆంధ్రప్రదేశ్‌లో విస్తారంగా బెరైటీస్ గనులు వున్నాయని భారత భూగర్భ పరిశోధన శాఖ తెలియజేసింది.

ఈ గనులు ముఖ్యంగా అనంతపురం, కడప జిల్లాలలోనే వున్నాయి.

ఈ గనులలో బెరైటీస్ ఖనిజం ఎంత దొరుకుతుందో పూర్తిగా తేలేదు కాని, ఈ శాఖ గత రెండు పరిశోధన కాలాలలోనూ ఆ గనులను పరిశీలించింది.

కడప ముఖ్యమైన గనిలో మొత్తం 1,11,500 టన్నుల ఖనిజం దొరుకుతుందని అంచనావేయబడింది. వాటి వివరాలు.

కొత్తపల్లి - 30 వేల టన్నులు, నెరిజాముపల్లి—ఆరువేల టన్నులు, ... 75 వేల టన్నులు.

కడప జిల్లాలో కడప, అనంతపురం తాలూకాలలోను, కర్నూలు జిల్లాలో ధోన్, నంద్యాల తాలూకాలలోను, ఖమ్మంమెట్ జిల్లాలో వెంగవెట్టు, గూడియం కోటాంలోనూ కూడా బెరైటీస్ ఖనిజం లభించగలదని కూడా తేలింది.

ఇప్పటికి ఎంత మొత్తం ఖనిజం లభించగలదో అంచనా వేయలేదు.

భీమవరంలో ధాన్యం ధరలు

భీమవరం, నవంబరు 14- భీమవరం ప్రాంతంలో ... ఎనబది ... మార్కెట్టులకు చేర్చబడేది. ఈ సంవత్సరం ... నూటికి 30 వంతులు తగ్గినట్లు ... ఈ ధాన్యానికి వున్నాడు ... చేస్తుంది, ఎంద్రాసునుంచి మంచి ధరలు ... ధాన్యానికి మైసూరు రాష్ట్రంనుంచి, ఆంధ్ర లరులు జిల్లాలనుంచి మంచి ... అందువల్లనే ఈ ధాన్యం ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ...

(ప్రస్తుత ధరల వివరాలు—ఒక్కొక్క పుట్టి ధాన్యం రు. 27—8—0, బియ్యం రు. 42—8—0, ... ధాన్యం రు. 28 8 0, బియ్యం రు. 45—0—0, బంగారు తీగెలు ధాన్యం రు. 30—0—0, బియ్యం రు. 47—0 0, పాటలు ధాన్యం రు. 30-8-0, బియ్యం రు. 48—0—0, బసంగి ధాన్యం రు. 23-8-0, బియ్యం రు. 38—8—0, బసంగి ఫుడ్డుడు బియ్యం రు. 41—0—0.

ఆహార ధాన్యాల ధరల తగ్గింపు

హైదరాబాద్ సభలో హితవు

హైదరాబాద్, నవంబర్ 18—[illegible]

ఇటీవల ... ఆహార ధాన్యాల ఏర్పాట్లు చేయాలని కోరారు.

సిటీ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కె. ఎల్. మహేంద్ర ... ఈ సంస్కరణలు వాయిదా వేయబడినవని, వ్యవసాయోత్పత్తులను పెంపొందించడానికి కొన్ని కొంది సొమ్ము వినియోగింపబడినప్పటికీ ప్రయోజనాలు కలుగలేదని, ఆహార ధాన్యం ఏర్పాట్ల ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని, ... ప్రయోజనాలు కలుగవు. ప్రభుత్వం స్వయంగా రైతుల వద్ద ఆహార ధాన్యాలను కొనుగోలు చేసి ప్రజలకు ... తెలిపారు. శ్రీ అకోలకర్, శ్రీ ... గార్లు కూడా ప్రసంగించారు.

న్యూఢిల్లీ, నవంబర్ 18—ద్వితీయ ప్రణాళిక కింద ఏర్పాటు చేయదలంచిన ... కొత్త ఆటోమాటిక్ టెలిఫోన్ ఎక్స్‌ఛేంజీలు తంతి-తపాలా శాఖ తాలూకు మద్రాసు సర్కిలులో 1961—62 నాటికి ఏర్పాటు కాగలవని అనుకుంటున్నారు. కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ ఎస్. కే. పాటిల్ లోకసభలో నేడు శ్రీ తంగమణి ప్రశ్నకు లిఖితంగా ఇచ్చిన జవాబులో యీ విషయం వెల్లడించారు.

సోనేపూర్ వంతెన

న్యూఢిల్లీ, నవంబర్ 18—... 31 వరకు సోనేపూర్ వంతెన నిర్మాణంపై 64,27,000 రూపాయల సొమ్ము వెచ్చింపబడింది. ఆ వంతెన నిర్మాణం 1960 సంవత్సరారంభంనాటికి పూర్తి కావాలని నిర్ణయించడమైంది.

ఈనాడు లోకసభలో శ్రీ రఘునాథ్ సిన్హా ఇచ్చిన ప్రశ్నకు వ్రాత మూలకంగా సమాధానం చెబుతూ రైల్వేశాఖ మంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి పై విషయం తెలియజేశారు.

ఇప్పుడున్న వంతెనకు ... ప్రభుత్వానికి ... విషయం పరిశీలనలో వుందని కూడా ఉపమంత్రి మరో ప్రశ్నకు సమాధానం చెప్పారు.

కంప్రెసర్ ఇంజనీరింగ్ కోర్సు

ఉత్తీర్ణులైనవారి భవిష్యత్తును గురించి ప్రభుత్వం యోచిస్తున్నదట

[illegible], నవంబర్ 14—కంప్రెసర్ ఇంజనీరింగ్ ... మూడు సంవత్సరాల ... ప్రభుత్వోద్యోగాలకు ... ప్రభుత్వ పని ఎనవో ... గుర్తింపవలసిందిగా ... ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ... ఉత్తర్వులు ఇంకా రాలేదని ... ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపారు ...

... కంప్రెసింగ్‌లోను ... ఇంజనీరింగ్‌లో ... మూడు సంవత్సరాల ... విద్యార్థుల నిర్ణయించవలసిందిగా ... ప్రభుత్వం పేర్కొన్నది.

ఈ విద్యార్థులు డిసెంబర్ 5 వ తేదీన జరుగనున్న ఆంధ్ర విశ్వవిద్యాలయ సమావేశంలో ... శ్రీ ప్రగడ కోటయ్యగారు ... నోటీసు ఇచ్చారు. (మ వి)

న్యూఢిల్లీ, నవంబర్ 18—"విదేశాలలో భారత వాణిజ్య కేంద్రాలు, ప్రదర్శన శాలలు 28 వున్నాయి. మరికొన్ని ప్రదర్శన శాలలను నెలకొల్పడానికి చర్యలు తీసుకుంటున్నారు పై సంస్థలు ప్రపంచ మార్కెట్టులో భారతదేశ సరుకుల విక్రయానికి విశేషంగా తోడ్పడుతున్నాయి ఈ కేంద్రాలు ప్రదర్శన శాలలు లేనిచోట్ల వస్తు ప్రదర్శనలను ఏర్పాటుచేసి వాణిజ్య ప్రచారం నిర్వహిస్తున్నారు" అని కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోకసభలో శ్రీ ఘోషాల్ ప్రశ్నకు యిచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో తెలియజేశారు.



తెల్లని దుస్తులను తెల్లగాను, రంగుదుస్తులను ప్రకాశవంతంగాను ఉతుకును.
కావేరి
బార్ సబ్బు
మెట్టూర్ కెమికల్‌వారి ఉత్పత్తి
MC.457.TE

వేగంగా ఉత్పత్తి చెయ్యండి....

Kirloskar
ESTD. 1888



'ఎస్ బి ఎస్' టైప్ పంపులు

మోటుపనికి, ఎడతెగని పనికి గాను నిర్మింపబడినవి. 'ఎస్ బి ఎస్' పంపులు డిజైన్ డెవలప్‌మెంటులో అత్యంత ... లక్షణాలు కలిగియున్నవి. సేద్యపు ప్రణాళికలో ఎక్కువగా వాడబడుచున్న ఈ పంపులు 2"×2½", 2½"×3", 3"×4", 4'×4"మరియు 8"×8" ఉనికి. మరమ్మతులు సులభంగా పూడదీయ వచ్చును ...

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.
కిర్లోస్కర్ వాడి, డిస్ట్రిక్టు దక్షిణ సతారా.

ఆంధ్ర రాజధాని నగరంలో డిపో సేల్సు ఆఫీసు:
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.
... సికింద్రాబాద్.
... అండ్ కో లిమిటెడ్.
మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు.

అముల్ వెన్న
ఒకటే ఆ కమ్మని రుచి, ప్రత్యేక సువాసన గలిగి యున్నది



...ఎందుచేతననగా ఇవి ఏనాటి పాడుగునా తాజాదైన తియ్యని, శుభ్రమగు, మీగడనుండి తయారు చేయబడుచున్నవి.

వెన్న కొనునప్పుడు
అముల్
పేరుతో అడగండి

కెయిరా డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మిల్కు ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్, ఆనంద్ (వెస్టర్ను రైల్వే)
దక్షిణ భారతమునకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
స్పెన్సర్ అండ్ కో. లిమిటెడ్, మౌంటు రోడ్ మద్రాసు.

PSKMP—3/58 TEL

పటిష్ఠమైన ప్రజాస్వామ్యంతో స్వాతంత్ర్య పరిరక్షణ

మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారి సలహా

కర్నూలు, నవంబర్ 15—"స్వాతంత్ర్యం నిలబెట్టాలంటే కాంగ్రెసు ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం పటిష్ఠం కావాలి" అని ఆర్థికశాఖా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు నందికొట్కూరు తాలూకా [illegible] కాంగ్రెసు సంఘాలు పంచాయితీ బోర్డులతో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రసంగించారు.

సభకు జిల్లా కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డిగారు (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షత వహించారు.

ఆటుపిమ్మట పంచాయతీ బోర్డువారు, తాలూకా కాంగ్రెసువారు వినతి పత్రాలు సమర్పించారు. మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు సమాధాన మిస్తూ ఇలా అన్నారు :—

"నందికొట్కూరు హైస్కూలును డిసెంబర్ నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని యింకా ఎక్కువగా అభివృద్ధి చేస్తుంది. వచ్చే యేడాదినుంచి స్థానిక ఆసుపత్రి కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకోబోతున్నది. వరదరాజస్వామి ప్రాజెక్టు ద్వితీయ ప్రణాళిక పూర్తి కాబోయేలోపల రిజర్వాయర్‌తో సహా నిర్మింపబడుతుంది.

"కర్నూలు—కడప కెనాల్‌కు రెండవపంటకు గాను మార్చి 15 వరకు నీరు సరఫరా చేసేందుకు ప్రభుత్వం ఆదేశిస్తున్నది. తుంగభద్ర ఎగువకాల్వ ప్రథమ దశలో ఖర్చు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 12 కోట్లు రూపాయలు కేటాయించింది. ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఆహార సమస్యను పార్టీ సమస్యగా పరిశీలించరాదు, రాజకీయ వివాదాలలోనికి దానిని తీసుకరాకూడదు. జాతీయ సమస్యగా పరిష్కరించాలి. మనం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య ఇదే. దేశంలో కోట్లాది కర్షకులలో [illegible] కలుగజేసినప్పుడే ఈ సమస్య పరిష్కార సాధ్యం."

తదుపరి కమ్యూనిస్టులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రస్తావిస్తూ ఆయన యిలా అన్నారు :

"1955 లో కమ్యూనిస్టులకు ప్రజాస్వామిక పార్టీలు ఎన్నికల సందర్భంలో పోటీ చేసినప్పుడు ప్రజలు ఏ పార్టీని బలపరిచిందీ అప్పుడే మన మిత్రులు మరచిపోయారు. ప్రజాస్వామిక సూత్రాల ప్రకారం ఎన్నికలు జరిగిన తర్వాత ఏర్పడిన ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తే ప్రజాస్వామికానికి ప్రాణహాని చేయడమే. కేరళలో అశాంతి ఏర్పడినందువల్ల దానిని కప్పేందుకు ఆంధ్రలో యే విధంగానైనా అశాంతిని రేకెత్తించాలనుకోవడం చాల పొరపాటు. కాని, నేను మంత్రిగా వుంటూ కేరళ ప్రభుత్వాన్ని విమర్శించడం బాగుండదు. అయితే ఆంధ్రలోని కమ్యూనిస్టు సోదరులు అసత్య ప్రచారాలతో అమాయక ప్రజలను మోసగించవద్దని కోరుతున్నాను. కేరళలో దుకాణాలను, కొల్లగొట్టి దోచుకుంటున్నారు కమ్యూనిస్టు కార్యకర్తలు. స్థానిక పోలీసులు కేసు పెట్టే, ఉద్యోగ్యులను బదిలీ చేయడమేగాక, ఉద్యోగ విరమణ, శిక్షలు విధిస్తున్నారు.

"అమృతసర్‌లో మిత్రులుతీర్మానించిన సామ్యవాద సిద్ధాంతాన్ని చూసి కమ్యూనిస్టుల అభిప్రాయం మారిందను కున్నాను. కాని,వారు చేస్తున్న చర్యలు మరోవిధంగా వుండడం శోచనీయం. ముఖ్యంగా కమ్యూనిస్టులకు నేను కోరేదేమంటే 1953 నుండి ఆంధ్రరాష్ట్రంలో ఎప్పుడైనా, ఎక్కడైనా కాల్పులు జరిగినాయా ? అశాంతి కల్గించిందా ? అని అడుగుతున్నాను.

"ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ఏ రాష్ట్రంలో జరుగలేదు. కె. సి. కెనాలు, నాగార్జున సాగర్ యింకా తదితర కార్యక్రమాలను గురించి విమర్శించడం ఏమంత పెద్దపనికాదు. కె. సి. కెనాలు సబ్ కమిటీలో శ్రీ సుందరయ్యగారు సభ్యులుగా వున్నారు. అలాంటప్పుడు ఏమి తెలియకుండా ఈ జిల్లా కమ్యూనిస్టులు తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు. కేరళలో అభివృద్ధి జరిగింది ఏమిటని ప్రశ్నిస్తే దానికి జవాబు రాదు కాని, నిజంగా అక్కడ మంత్రులు, మంత్రులు కలసి పెండ్లి చేసుకున్నారు అంతేకాని పనులు చేయడం లేదా ? లేక మంత్రాలతో డబ్బును సంపాదిస్తున్నారా ?

"ప్రపంచంలోని దేశాలన్నీ శ్రీ నెహ్రూ నాయకత్వాన్ని, శాంతి సందేశాలను ప్రేమిస్తూ వుంటే కేరళ రాష్ట్ర ప్రభుత్వం విషయంలో శ్రీ నెహ్రూ నిష్పక్షికంగా [illegible] సముచితంకాదు. ఈనాడు మనం నష్టాలు, కష్టాలకు గురియైన కూడా అప్పుచెప్పుకొని, ఏ దేశం ఏమైన అనుకొన్న మన అభివృద్ధి పథకాలలో నిమగ్నమై వున్నాము. కాబట్టి దేశాభిమానంతో మాట్లాడి దేశ పురోభివృద్ధికి చేదోడు వాదోడుగా వుండాలి. కాని కేవలం అభివృద్ధి పథకాల లక్ష్యగించరాదు. ప్రతిపక్షాలు వుండడం అవసరమే కాని ప్రభుత్వాలు చేస్తున్న తప్పును విమర్శించాలి కాని యిష్టమొచ్చినట్టు మాట్లాడరాదు" అని పరి శ్రీ మద్దూరు సుబ్బారెడ్డిగారు, కమ్యూనిస్టు శ్రీపుల్లారెడ్డిగారు చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండించారు.

మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు శ్రీశైలం నుంచి నందికొట్కూరుకు రాగానే స్థానిక పంచాయితీబోర్డువారు, శ్రీ యస్. కె. లింగం, శ్రీ ఇ. అయ్యపురెడ్డి, శ్రీ ఆర్. వి. శేషాద్రి, శ్రీ యం. సి. సుధాకర్‌గార్లు యింకా తదితరులు ఘనమైన స్వాగత మిచ్చారు. సభకు పల్లెలనుంచి వేలాది ప్రజానీకం వచ్చి పాల్గొన్నారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, నవంబర్ 18—శ్రీమతి జయవంతరావు, "శ్యామ" నాటక ప్రదర్శన నిర్వహణ సంఘానికి చెందిన పలు మంది సభ్యులు నేడు రాజభవన్‌లో శ్రీమతి లలితాపవార్‌ను కలుసుకున్నారు. శ్రీమతి లలితా పవార్ వుస్మానియా జనరల్ ఆస్పత్రిని సందర్శించారు.

శ్రీ హెచ్. డి. వాసుదేవ, శ్రీ ఎం. సి. మోడి గవర్నర్‌ను కలుసుకున్నారు. హైదరాబాద్ బాలల సహాయ సంఘం కార్యవర్గ సమావేశానికి శ్రీమతి లలితాపవార్ అధ్యక్షత వహించారు.

అంతర్వేదిలో దేవస్థానం భూములు

పంటల జప్తు విషయమై న్యాయవిచారణకు అభ్యర్థన

రాజోలు, నవంబర్ 13—అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భూములపై [illegible] పంటలు జప్తు చేయబడ్డాయి. ఈ [illegible] తూర్పు గోదావరిజిల్లా కలెక్టరుకు న్యాయ విచారణ జరిపించవలసిందిగా కోరినట్లు తెలుస్తున్నది.

[illegible] రైతులు [illegible] అంతర్వేది దేవస్థానం భూములలోనే స్థిరనివాసములు ఏర్పరచి వున్నారు. నీటి పారుదల లేక సాగుకు సాధ్యం కాని భూములను తమ రక్తమాంసాలను హరింపచేసుకొని యిప్పటికి సేద్యము క్రిందకు తెచ్చారని వివరించారు.

[illegible] రైతాంగము [illegible] దేవస్థానం బకాయిలు వసూలుచేయుటకు పంటలను జప్తు చేయడం ఎంత అనుచితమైన వైఖరిని అవలంబిస్తున్నదనీ వివరించారు.

జన్మ ఎంటి ప్రదేశాలలో వృత్తులను కోల్పోయి వచ్చి దీనిపైననే జీవయాత్ర సాగిస్తున్న ఈ పేద రైతాంగానికి రెండవ పంట ఆశ లేని, ఈ భూములలో ఎక్కువ నీటి సదుపాయం లేక మురుగునీటితోనే పండవలసిరావడం గమనించదగ్గ అంశమని కూడా పేర్కొన్నారు.

దర్యాప్తు జరిపించి, జప్తులనుండి పంటలను విడిపించి ఒకటి రెండు వాయిదాలపైన బకాయిలు చెల్లించుకొనే అవకాశ మివ్వవలసినదని రాష్ట్ర ప్రభుత్వానికి కూడా వారు నివేదిస్తున్నారు. (ము.వి.)

విరోధ శక్తుల నుంచి దేశానికి సుస్థిర రక్షణ

ప్రజలు ప్రతిజ్ఞ తీసుకొనాలని లోకసభ స్పీకర్ ప్రబోధం

కుప్పం, నవంబర్ 9—ఏ ప్రభుత్వమైనా ప్రజాప్రభుత్వానికి సహకారం కావాలదని లోకసభ స్పీకర్ శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ కుప్పం రాజాగారి పార్కులో స్థానిక శాసన సభ్యులు శ్రీ డి. రామబ్రహ్మంగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ అన్నారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ కుప్పమునకు రాత్రి నాయనపల్లినుంచి వచ్చారు. ఆయనతో జిల్లా కాంగ్రెస్ సంఘ కార్యదర్శులు శ్రీ ఆర్. సోమరామరెడ్డి, స్థానిక శాసన సభ్యులు శ్రీ డి. రామబ్రహ్మం, శ్రీ యల్. సుందరరాజ అయ్యంగార్, హెచ్. ఆర్. శేషాద్రి గార్లు, తదితరులు వచ్చారు.

కుప్పం పంచాయితీ బోర్డు తరపున అధ్యక్షులు శ్రీ వి.రాధాకృష్ణగారు, తాలూకా కాంగ్రెసు సంఘం తరపున శ్రీ జి. రాముస్తగారు నాయకులకు పూలమాలలు వేశారు.

శ్రీ వి. రాధాకృష్ణగారు పంచాయతీ బోర్డు వినతి పత్రం చదివి వినిపించారు. "కుప్పం చుట్టుపట్ల ప్రాంతాలలో వర్షాభావం చేత తాలూకాలో నీటి సౌకర్యం లేకున్నది. రైతులు వ్యవసాయానికి బావులపై ఆధారపడివున్నారు. పశువులకు మేతలు లభించడం లేదు. గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసి పంపులు ఏర్పాటు చెయ్యాలి. జిల్లా బోర్డు ఆసుపత్రిని ప్రభుత్వ ఆసుపత్రిగా మార్చాలి. రెండేసి జిల్లాలను ఒక్కొక్క మంత్రికి అప్పగించి పురోభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ సహాయం లభింపచెయ్యాలి. ప్రభుత్వోద్యోగుల లంచగొండితనాన్ని నిర్మూలించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయించాలి" అని వినతిపత్రంలో కోరారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ మాట్లాడుతూ "మనది ప్రజారాజ్యం. ప్రజలే రాజులు. ప్రజల అనుమతిపై ప్రజలకు అనుగుణమగు పద్ధతులపై దేశం పరిపాలింపబడుతున్నది. గాంధీజీ నాయకత్వాన అహింసా సిద్ధాంతాంతో మనం రాజ్యాన్ని సాధించాము. మన ఇంటిని మనమే చక్కబరుచుకోవాలి. ఇందులకు కొంత వ్యవధి పడుతుంది. మన దేశంలో అనేక క్లిష్ట పరిస్థితులు ఏర్పడ్డాయి. వాటి నన్నింటిని ఎదుర్కొని గెలిచాము. మొదటి పంచవర్ష ప్రణాళిక పూర్తి అయినది. ఇందులో గొప్ప గొప్ప ఆనకట్టలు, కర్మాగారాలు స్థాపించాము. మన దేశమునకు ఇక క్షామ భయమే వుండబోదు. మన దేశం నుంచి ఇతర దేశాలకు ఆహార ధాన్యాలు రవాణా చేయగల స్థితికి రాగలిగాము.

"రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రస్తుతం ఇప్పుడిప్పుడు అమలులో వున్నది. దీని మూలంగా నిరుద్యోగ సమస్య పరిష్కరింపబడగలదు. ఇందుకు ప్రజలు కొంత ఓపికపట్టి ప్రభుత్వంతో ఎక్కువగా సహకరించాలి. కమ్యూనిస్టుల దుష్ప్రచారానికి మోసపోకండి. రష్యాలో ప్రజలకు ఓటింగు హక్కు లేదు. అది నిరంకుశ ప్రభుత్వం. సుస్థిర శాంతి భద్రతలు అచ్చట లేవు. అమెరికా ఇండియాకు ఆర్థిక సహాయం చేసినప్పటికీ లోలోపల పాకిస్థాన్‌కు ఆయుధ బల సహాయం చేస్తున్నది. ఇది చాలా శోచనీయం. ఇందుకు ప్రతి భారతీయుడు ఇప్పటినుంచి దేశ క్షేమమును కాపాడడానికి కంకణం కట్టి దీక్ష వహించాలి. ప్రజల రాజ్యాన్ని ప్రజలే కాపాడుకోవాలి. ప్రపంచంలో గొప్ప గొప్ప నాయకులు మన దేశం యొక్క పురోభివృద్ధి కార్యక్రమాలను తిలకించి ఆశ్చర్యచకితులై తమ దేశంలో నెహ్రూ ప్రభుత్వాన్ని పొగడుతున్నారు," అని చెప్పారు.

సభకు వేలాది ప్రజలు వచ్చారు. శ్రీ రాముస్త గారి వందనాలతో సభ ముగిసింది. రాత్రి నాయకులకు, శాసన సభ్యులు శ్రీ డి. రామబ్రహ్మంగారు విందు చేశారు.

విద్యుచ్ఛక్తి సప్లయి

హైదరాబాద్, నవంబర్ 18—శ్రీకాకుళం జిల్లాలో హిరమండలం, కొత్తూరు, [illegible] విద్యుచ్ఛక్తి సరఫరాను [illegible] ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పథకానికి 3.67 లక్షల రూపాయలు సొమ్ము ఖర్చు కాగలదని అంచనావేయబడింది.



చీరాలలో గత 7 వ తేదీన శ్రీ యన్. జి. రంగాగారి 59 వ జన్మదినోత్సవం జరుపబడిన సందర్భంలో శ్రీ రంగాగారిని 59 జతల ఎడ్లు పూన్చిన శకటంపై ఊరేగించారు

శ్రీ ఎన్. జి. రంగాగారి ప్రజాసేవ

జన్మదినోత్సవ సభలో జోహార్లు

ఒంగోలు, నవంబర్ 13— అఖిల భారత రైతు నాయకులు, పార్లమెంటు కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ ఎన్. జి. రంగా జన్మ దినోత్సవం యిక్కడ ఆహ్వాన సంఘ యాజమాన్యాన శ్రీ రామభవన్‌లో వైభవంగా జరుపబడింది.

శ్రీ రంగాగారి పటానికి పూజ చెయ్యబడింది. తదుపరి జరిగిన సభకు శ్రీ దాసరి నారాయణరావు (మునిసిపల్ వైస్ చెయిర్మన్) గారు అధ్యక్షత వహించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ వరదా నారాయణరావు నాయుడుగారు అతిథులకు స్వాగతం చెప్పారు.

శ్రీ నాగినేని వెంకయ్య (ఎం. ఎల్. ఏ.) గారు మాట్లాడుతూ శ్రీ రంగాగారి జీవితాన్ని వారి ప్రతిభా విశేషాలను తెలియజేశారు. శ్రీ ఆళ్ల వెంకటసుబ్బయ్యగారు మాట్లాడుతూ, రంగాగారు అనేక పర్యాయాలు గాంధీజీకి తన సిద్ధాంతాలను గురించి చెప్పారు.

డాక్టర్ బి. వి. యల్. నారాయణ (యం. యల్. ఏ.) గారు మాట్లాడుతూ, రంగాగారు మహాపురుషు డనుటలో సందేహము లేదన్నారు. కాని వారి అనుచరులలో కొందరు, చెప్పు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకొంటున్నారన్నారు. తర్వాత శ్రీ సి. ఎ. యస్. శాస్త్రిగారు మాట్లాడారు.

శ్రీ బత్తుల సత్యనారాయణ (అధ్యక్షులు) గారు మాట్లాడుతూ శ్రీ రంగాగారితో కొన్ని విషయాలలో ఏకీభవించకపోయినా, కాంగ్రెసు నాయకులలో రంగాగారి వంటివారు పదవులకు దూరంగా వుండి, ప్రజలకు హితమైన సలహాలివ్వడం అవసరమన్నారు. అనంతరం శ్రీ పెద్దిబొట్ల రామచంద్రరావు, శ్రీ బూదాటి ఆదెయ్య, శ్రీ బసిరెడ్డి కొండారెడ్డి, శ్రీ నల్లమల్లి రంగ నాయకులుగార్లు మాట్లాడారు.

అతిథులకు అల్పాహార విందు చెయ్యబడింది.

నిన్న సాయంకాలం కొండమీద దేవాలయముల వద్ద జరిగిన బహిరంగ సభలో శ్రీ ఎన్. జి. రంగా 59 వ జన్మ దినోత్సవం జరుపబడింది. శ్రీ దాసరి నారాయణరావు (మునిసిపల్ వైస్ చెయిర్మన్) గారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ పసుపులేటి కోటేశ్వరరావు నాయుడుగారు సభను ప్రారంభించారు. శ్రీ యస్. విజయరాజ కుమార్ (సెనేటు సభ్యులు), శ్రీ యన్. పీరావలి, శ్రీ పి. రామచంద్రరావు, శ్రీ ఆళ్ల వెంకటసుబ్బయ్య, డాక్టర్ బి. వి. యల్. నారాయణ (యం. యల్. ఏ.) శ్రీ నాగినేని వెంకయ్య (యం. ఎల్. ఏ.) శ్రీ పుల్లెల రత్తయ్య, శ్రీ ధనేకుల నరసింహం, జనాబ్ షేక్ హుసేన్ సాహెబు, శ్రీ దరుపూరి వీరయ్య, శ్రీ సి. ఏ. యస్. శాస్త్రిగార్లు రంగాగారి, రాజకీయ ప్రతిభా విశేషాలను గురించి మాట్లాడారు.

బందరులో హరిజన విద్యార్థుల ఆందోళన

బందరు, నవంబరు 15—స్థానిక హిందూ కళాశాల అధికారులు తమ కాలేజీ ప్రీ యూనివర్శిటీ తరగతిలో చదువుతున్న హరిజన విద్యార్థుల పేర్లను వారు జీతాలు కట్టలేదనే కారణాన కొట్టివేశారు. ప్రభుత్వం ఈ సందర్భంలో త్వరగా ఉత్తరువులు జారీ చెయ్యని యెడల రాష్ట్ర వ్యాప్తంగా వేలాది షెడ్యూలు తరగతుల విద్యార్థులు చదువులు చాలించవలసిన ప్రమాద మేర్పడగలదు.

1948 లో శ్రీ ప్రకాశం పంతులుగారు ముఖ్యమంత్రిగా వుండగా నెం. 1667 1958 వ సంవత్సరం జూన్ 29 వ తేదీ గల జి. వో. ద్వారా హైస్కూల్సు, కాలేజీలలో చదువుకునే విద్యార్థులకు పూర్తి జీతం మినహాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. హరిజనులకు చెయ్యబడిన ఈ ప్రత్యేకసదుపాయం పదేళ్లవరకు మాత్రమే నని పేర్కొనబడింది. గత సంవత్సరంతో పదేళ్లు పూర్తి అయినవి.

ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఈ సౌకర్యాన్ని పొడిగించగూడదనే భావంతో పెక్కు విద్యాసంస్థలు గత ఆరు మాసాలుగా విద్యార్థులను జీతా లడుగకుండానే చేర్చుకొని వేచి వున్నారు. ఆరు మాసాలు గడవనున్నను ప్రభుత్వం దగ్గరనుంచి ఉత్తరువు రాని కారణాన అక్కడక్కడ కొందరు విద్యా శాఖాధికారులు ప్రభుత్వానికి ఈ విషయమై సూచిస్తూ వ్రాశారు. హిందూ కళాశాల ప్రిన్సిపాల్ గత నవంబరు 1 వ తేదీ నుంచి అయిదారుగురు ప్రీ యూనివర్శిటీ విద్యార్థులను కాలేజీ రోల్సునుండి తొలగించినట్లు గతవారం ప్రకటించారు.

అక్టోబరు 3 వ వారంలో ఇక్కడ జరిగిన జిల్లా ప్లానింగ్ సమావేశంలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. జి.వో. ప్యాసయిన నాడు సాంఘిక సంక్షేమ మంత్రిగా వున్న శ్రీ వేముల కూర్మయ్యగారు జి. వో. పుట్టు పూర్వోత్తరాలు వివరించి, దానిని వెంటనే మరి కొంత కాలం ప్రభుత్వం పొడిగించవలసిన అవసరం వివరించారు.

తూర్పు కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారి తాము విద్యాశాఖ డైరెక్టరుకు వ్రాశామని, జవాబుకొరకు ఎదురుచూస్తున్నామని తెలియజేశారు. కాని, ఆ జవాబు ఇంతవరకు రాలేదు.

ఈలోగా పైన పేర్కొన్నట్టు స్థానిక కాలేజీ ప్రిన్సిపాల్ పేర్లు తీసుకున్నారు. ఈ విద్యార్థులు స్వయంగా జీతాలు కట్టుకోలేరు. జరుగవలసిన పని వారు చదువుకు స్వస్తి చెప్పవలసి రావడమే. పిల్లల తల్లిదండ్రులు కొందరు మున్సి ప్రిన్సిపాల్‌ను, కృష్ణా జిల్లా హరిజన సేవక సంఘం అధ్యక్షులు శ్రీ కొడాలి ఆంజనేయులుగారిని, జిల్లా కలెక్టర్ శ్రీ వి. సి. గంగోపాధ్యాయగారిని కలుసుకొని విద్యార్థుల ఇబ్బందులను గూర్చి మొరపెట్టుకున్నారు.

ప్రిన్సిపాల్ ప్రభుత్వ పుత్తరువులు రానంత వరకు తామేమీ చెయ్యజాలమన్నారు. శ్రీ ఆంజనేయులుగారు ప్రభుత్వంతోను, జిల్లా కలెక్టర్ తోను పుత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది. కృష్ణా జిల్లా బోర్డుకు స్పెషల్ ఆఫీసర్‌గాకూడా జిల్లా కలెక్టర్‌కు ఈ విషయంలో ప్రత్యేక ప్రాధాన్యం గలదు. బోర్డు క్రింద దాదాపు 80 స్కూళ్ళు గలవు. ఆయన కూడా ప్రభుత్వంతో ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు తెలియుచున్నది. ఎక్కరూ అనుకూలమైన పుత్తరువులు సత్వరంగా రాగలవని ఆశిస్తున్నారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి షష్టిపూర్త్యుత్సవం

డిసెంబర్ 31 తేదీన జరపడానికి తాత్కాలికంగా నిర్ణయం

బందరు, నవంబర్ 12—శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి షష్టిపూర్తి సన్మాన సంఘ సర్వసభ్య సమావేశం నిన్న సాయంకాలం పట్టాభి భవనంలో జరిగింది. శ్రీ మండలి వెంకటకృష్ణారెడ్డిగారు సమావేశానికి అధ్యక్షత వహించారు. వసూళ్ళ,భవన నిర్మాణం గురించి యింతవరకు జరిగిన పని తెలియజేశారు. అనుకున్న 60 వేలలో 17 వేల వరకు చందాలు వసూలైనట్లు తెలియజేశారు. సభ్యులెల్లరు మరుకుగా పనిచేసి అనుకున్న మొత్తం పూర్తిచేయవలెనని విజ్ఞప్తి చేశారు.

పట్టాభి భవనానికి సరైన ట్రస్టు ఏర్పాటు చేసి, కార్యక్రమం నడపడానికి ఉప సంఘాన్ని నియమించారు.

శ్రీ బ్రహ్మయ్యగారి షష్టిపూర్తి ఉత్సవం డిసెంబరు 31 వ తేదీన జరపడానికి తాత్కాలికంగా నిర్ణయించారు. ఆ నాడు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం బందరులో జరుపడానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు అంగీకరించారు. ప్రముఖ నాయకులందరు ఆ నాడు బందరులో వుండగలరని అధ్యక్షులు తెలియజేశారు.

గోహత్యా నిషేధం బిల్లు

దేశక్షేమం దృష్ట్యా అందరు ఆమోదించాలని విజ్ఞప్తి

రాజమండ్రి, నవంబర్ 17—శాసన సభ్యులు శ్రీ ఏ.బి. నాగేశ్వరరావుగారు యిలా వ్రాస్తున్నారు:

"గోమాత మనకు పరమ పూజనీయమైనది. ఆమె తల్లి తరువాత తల్లి వంటిది. వ్యవసాయ పరిశ్రమపై పూర్తిగా ఆధారపడిన భారత దేశానికి గోమాత వలన అనంత ప్రయోజనాలున్నాయి. బ్రతికినన్నాళ్లు పాడిపంటలు నిచ్చి, పశు సంపదను వృద్ధి పరచి, గతించిన తరువాత కూడా మనకు ఈ తల్లిచేసే సేవ మరువరానిది. వీటన్నిటిని దృష్టిలో వుంచుకొని ఈ దేశంలో గోవధ చట్టరీత్యా నిషేధింపబడవలసిందిగా చిరకాలం నుండి ఆందోళన జరుగుతూ వచ్చింది. కనీసం స్వాతంత్ర్యం వచ్చిన తరువాతనైనా ఈ ఆశయం సిద్ధిస్తుందని ప్రజలు కలలు కన్నారు. కాని, దేశవ్యాప్తంగా గోవంశ హత్యా నిరోధం చట్టరీత్యా అమలుజరపబడక పోవడంవల్ల దీనికై ఆందోళన తీవ్రమైనది. సత్యాగ్రహాలు, నిరశన వ్రతాలు జరిగాయి.

"ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్ మొదలగు ప్రభుత్వాలు ప్రజావాంఛను గుర్తించి గోహత్యా నిషేధ చట్టాలను ప్యాసుచేశాయి. సుప్రీంకోర్టువారు గూడా దీన్ని సమర్థిస్తూ తీర్పుల నిచ్చారు.

"ఆంధ్రప్రదేశ్ భారతదేశంలోని ప్రముఖ వ్యావసాయిక ప్రాంతాలలో ఒకటి. ఇక్కడ కూడా గోహత్యా నిషేధ చట్టం ఏనాడో ప్యాసు చేయబడి వుండవలసింది. కాని, అలా జరుగక సత్యాగ్రహాలు, నిరశనవ్రతాలు యిక్కడ కూడా జరగడం మరి దుఃఖదాయకం. కనుక, ఇప్పటికైనా జాగుచేయక సత్వరమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు గోహత్యా నిషేధ చట్టాన్ని ప్యాసుచేయుటం ఉచితం. రాబోవు శాసనసభ సమావేశంలో సభ్యులెల్లరు ఈబిల్లునుబలపరుస్తారనిఆశిస్తున్నాను."

ఆంధ్రప్రదేశ్ మాస్టర్ టైలర్ల సంఘ మహాజన సభ డిసెంబర్ రెండవ వారంలో చీరాలలో జరపడానికి నిశ్చయింపబడింది. అందుకు ఆహ్వాన సంఘం ఏర్పాటు చెయ్యబడింది.

సంస్కృతం, వేద విజ్ఞానం వ్యాప్తికి ఇతోధిక శ్రద్ధ

సాంగవేద పాఠశాల షష్ట్యబ్దికోత్సవంలో ప్రబోధం

బందరు, నవంబర్ 12—శ్రీ విద్యాశంకర భారతీస్వాముల వారి సన్నిధిలో బందరు సాంగవేద పాఠశాల [illegible] షష్ట్యబ్దికోత్సవం [illegible] శ్రీ స్వాములవారిచే స్థాపించబడిన శ్రీ గాయత్రీ పీఠం [illegible] హైదరాబాద్‌లోని కేంద్ర సంస్కృత విద్యా పరిషత్తునకు దానిని అనుబంధ సంస్థగా చేయుటకు ఏర్పాట్లు జరిగినవి. సదరు అనుబంధీకరణోత్సవం ఈ షష్ట్యబ్దికోత్సవంతోపాటు జరుపబడింది.

పద్మభూషణ శ్రీ పాడపాటి హనుమంతరావుగారు సభకు అధ్యక్షతవహించారు. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు సభకు ప్రారంభోత్సవం చేశారు. వారికి కార్యదర్శి శ్రీ విట్టా బాలకృష్ణ శాస్త్రిగారు స్వాగత మిచ్చారు.

శ్రీ విద్యాశంకర భారతీస్వామి వారి ఆశీఃపురస్సరంగా సభా కార్యక్రమం ప్రారంభమైంది.

అధ్యక్షులు తమ ఉపన్యాసంలో భారతీయ విజ్ఞానానికి మూలకందమైన సంస్కృత భాషను, వేద విజ్ఞానాన్ని బహుళ వ్యాప్తంచేసి, ఆర్ష సంప్రదాయాలను పునఃప్రతిష్ఠ చేయవలసిన అవసరం గూర్చి ప్రబోధించారు. స్వాములవారు కర్ణధారిగా సాంగవేద పాఠశాల ఆ రంగంలో చేస్తున్న కృషిని ప్రశంసించారు. అదను గుర్తెరిగి ఈ సంస్థను కేంద్ర సంస్కృత విద్యా పరిషత్తుకు అనుబంధీకరిస్తున్న చర్యను శ్లాఘించారు.

శ్రీ కాళేశ్వరరావుగారు తమ ప్రసంగంలో భారతీయ విజ్ఞాన సంప్రదాయాలలో పుట్టి పెరిగిన తనపై ప్రప్రథమంగా రామమోహన రాయ్, వివేకానందుల ప్రభావం ప్రసరించినదని, విద్యార్థి దశలో వివిధ మతాలను తరచి చూచానని, ఇవన్నీ తమ ప్రవర్తననుతీర్చి దిద్దినవని, తరువాత కార్యక్రమానికి రాచబాట చూపినవని. గాంధీజీ అడుగు జాడలలో రాజకీయ రంగంలో ప్రవేశం చిర దారి, అహింసా, సత్య ధర్మముల ప్రాధాన్యం వహించి లోవెలుగును నుద్దీపింప జేసినవని, మన పురాణగ్రంథాలు, ఉపనిషత్తులు, ఓపినంత తరచి చూచుట జరిగినదని, వీని అన్నిటి సమష్టి ప్రభావమున ఆర్షమతసౌష్ఠవం, వేదవిజ్ఞానం సంస్కృత భాష, కుల మత వివక్షతలు లేకుండా ఎల్లరకూ అందుబాటులోకిరావలెననే వాంఛ నాడంగా తమకు కలిగిందని, ఆర్య నాగరికత ఐదువేలేండ్లనాటిదైనా గత రెండు వేల సంవత్సరాలుగా వివిధ మత సంఘర్షణల వల్ల, రాజకీయ పరిణామాల వల్ల పూడిపోయినదని చెప్పారు. ఆ పూడకమును తీసి, పరిశోధనల ద్వారా ఆర్య నాగరికతను పునఃప్రతిష్ఠ చేయవలెనని నుడివారు. కేంద్ర సంస్థతో అనుబంధీకరింపబడుచున్న ఈ పాఠశాల వేద విజ్ఞాన ప్రచారంలో ముందు ముందు సమున్నత పదమును అందగల దని ఆశిస్తూ ముగించారు.

వరుసగా శ్రీ సాంగవేద పాఠశాల, శ్రీ గాయత్రీ పీఠముల కార్యదర్శులు శ్రీ ఆర్. డి. ఎల్. నరసింహమూర్తి, శ్రీ జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగార్లు తమ నివేదికలను సమర్పించారు. వాని సారాంశ మిది: వేదధర్మ ప్రచారార్థం అద్వైత సిద్ధాంత ప్రబోధం జగద్గురు ఆది శంకరులచే పీఠముల స్థాపింపబడినప్పుడు ప్రతి పీఠమునకు అనుబంధంగా నొక వేద శాస్త్ర పాఠశాల ఉంటూ వచ్చింది. ప్రస్తుత విషయంలో ఆ క్రమం తప్పినది. ఈ సాంగ వేద పాఠశాల శ్రీ విద్యాశంకర భారతీయస్వాముల వారిచే పూర్వాశ్రమమునందే స్థాపించబడుట చేతను, ఆశ్రమ స్వీకారంతోపాటు శ్రీ శృంగేరి రాజ సద్గురువుల శ్రీ కామకోటి జగద్గురువుల అనుజ్ఞ తోడను, ఆశీస్సుల తోడను, గాయత్రీ పీఠము స్థాపింపబడుట చేతను ఈ రెండు సంస్థలను ఒకదాని కొకటి అనుబంధములని చెప్పవచ్చును.

శ్రీ జగద్గురువులు శృంగేరి, కామకోటి పీఠాధిపతులునూ, మరి పెక్కురు పెద్దలునూ పంపిన సందేశము లందజేశారు.

అనంతరం కేంద్ర సంస్కృత విద్యా పరిషత్తు పక్షాన శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు అనుబంధీకరణ ముద్ర వేస్తూ మహోపన్యాసం గావించారు. అప్పటికప్పుడు, రచించిన కొన్ని శ్లోకములను పఠించిరి. శ్రీ కుప్పా లక్ష్మావధానులుగారును అదనుకు తగిన గంభీరోపన్యాసం గావించారు.

పాఠశాల విద్యార్థులు శ్రీకులి రంగిరాల జయలక్ష్మి మున్నగు వారు తమ తమ విద్యా ప్రకర్ష ప్రదర్శించారు. విద్యార్థులకు సనదులను, బహుమతులను అధ్యక్షులు అందజేశారు. ఉపాధ్యాయులు శ్రీ మొదిలి శివకామయ్యగారు (ఆంధ్ర జాతీయ కళాశాల ప్రిన్సిపాల్) వందన సమర్పణ చేశారు.

ఆంధ్రప్రదేశ్ క్రైస్తవుల ప్రథమ రాజకీయ మహాసభ

హైదరాబాద్, నవంబర్ 18—కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ డిసెంబర్ 27 వ తేదీన గుంటూరు జిల్లా వినుకొండలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ క్రైస్తవుల ప్రథమ రాజకీయ మహాసభకు ప్రారంభోత్సవం చేస్తారు. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు ఆ మహాసభకు అధ్యక్షత వహిస్తారు.

ఈ మహాసభ మూడు రోజులు జరుగుతుంది. అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి, ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగార్లు మహాసభలో పాల్గొంటారు.

ఈ మహాసభకు ఏర్పాట్లు జరపడానికి డాక్టర్ పి. [illegible] గారు అధ్యక్షులుగా, శ్రీ సి హెచ్. [illegible] గారు కార్యదర్శిగా ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయబడింది.

న్యూఢిల్లీ, నవంబర్ 18—[illegible] ఇండియా, [illegible] రేడియో [illegible] జనరల్ ప్రకటించారు.

నాదోపాసనతో అతీంద్రియానుభూతి

ముత్తుస్వామి దీక్షితుని వర్ధంత్యుత్సవ సభలో ప్రసంగం

గుంటూరు, నవంబరు 14—శ్రీ ముత్తుస్వామిదీక్షిత విద్వత్ సభవారు గుంటూరులోని పట్టాభిపురంలో ఆశ్వీయుజ బహుళ త్రయోదశి ఆదివారం సాయంకాలం జరుపబడింది. ఈ సందర్భంలో కాంగ్రెస్ విహార్‌లో గానసభను శ్రీ నల్లాం చక్రవర్తుల వెంకట నారాయణాచార్యులు గారు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం చిరంజీవులు బొద్దుపల్లి సోదరీమణుల గాత్ర కచ్చేరీ జరిగింది. శ్రీయుతులు రాజనాల వెంకట్రామయ్యగారు ఫిడేలు, తిగెల రామమూర్తి గారు మృదంగం వాయించారు. శ్రీ ప్రయాగ సంగమేశ్వరశాస్త్రిగారి ఆశీర్వచనములతో సభ సమాప్తమైనది. ఆ రాత్రి శ్రీ ములుకుట్ల సత్యనారాయణగారి హరికథా కాలక్షేపం జరిగింది.

మరునాడు సాయంకాలం శ్రీ ముత్తుస్వామి దీక్షితుల వర్ధంత్యోత్సవం వైభవంగా జరిగింది. స్త్రీల కళాశాల అధ్యాపకురాలు శ్రీమతి తెలికిచెర్ల వసుంధరాదేవిగార్లు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ వెంకట నారాయణాచార్యులుగారు దీక్షితులవారి జీవిత సంగ్రహాన్ని సంగీత సాహిత్య, చరిత్ర దృక్పథాలతో వివరించారు. దీక్షితులవారిది విద్వత్తు కుటుంబమని గోవింద దీక్షితుల వారి వంశ పరంపరను ఆ కాలములలోవెలువడిన సంగీత శాస్త్ర గ్రంథాలను గురించి చెప్పారు. 18 వ శతాబ్దం కర్నాటక సంగీత కారులకు స్వర్ణయుగమని చెప్పారు. ముత్తుస్వామి దీక్షితుల వారి కీర్తనలలోకనబడే వైదుష్యాన్ని సోదాహరణంగా ప్రశంసించారు. దీక్షితులు సుబ్రహ్మణ్యేశ్వర భక్తులై తిరుత్తనికివెళ్ళి స్వామి అనుగ్రహమున స్వప్నమందు కలకండ గ్రహించి తదనుగ్రహావేశముతో గురుగుహ ముద్రాంకిత కీర్తనలు రచించినారని తెలియజేసినారు. దీక్షితులువారి పంచలింగస్థల వినాయక, నవగ్రహ, మణిప్రవాళ కీర్తనలను శాస్త్రీయ దృష్టితో పరిశీలించి ముత్తుస్వామి దీక్షితుల వారికి వీణాచార్యులవారు భక్తి అంజలి ఘటించారు.

అనంతరం శ్రీ పిల్లలమర్రి వెంకట హనుమంతరావుగారు ప్రసంగిస్తూ సభ అధ్యక్షత వహించిన వసుంధరాదేవిగారి తండ్రి నారైన స్వర్గీయఆదిపూడి సోమనాధరావుగారితో తమకుగల పరిచయం తెలిపి ఒకనాటి కాలములో హైదరాబాద్ రాష్ట్రములో సంగీత సాహిత్య సామాజిక చైతన్య ఉజ్జీవానికి సోమనాథరావు గారు చేసిన కృషిని సంస్మరించి సభాధ్యక్షురాలి అర్హతను కొనియాడినారు. తరువాత సంగీత త్యాగులకు, అవినాభావ సంబంధమనీ, లలిత కళలన్నీ భగవదుపాసనలకు పనికివచ్చే ఉత్తమ సాధనలనీ, భక్తి వీణాశంగీతమే కాదని, ఏ లలిత కళకు స్థితిలేదని తెలిపారు. అక్షరమైన నాశరహితమైన ఆనందాన్ని దివ్య రసానుభూతిని కలిగించేది మధురమైనది సంగీత మన్నారు. అలాంటి సంగీత కళా తపస్వులలో ముత్తుస్వామి దీక్షితులవారు మహావ్యక్తులని తెలిపారు.

సాహిత్యంలో క్షకార ప్రాసమున్నదప్రా అని అలాంటి దాన్ని గ్రహించి క్షకారములో అక్షయ సౌందర్యాన్ని కరగించిపోసి దీక్షితులవారు అక్షరానంద దాయమైన మోక్షమును సాధించారని తెలిపి దీక్షితులవారి ప్రతిభను ప్రస్తుతించారు. అసుర ప్రకృతిని మానవుడిలోనుంచి పారద్రోల డానికి మానవుడుకాగల్గినాడని దివ్యత్వ సాధనకు సంగీత కళనాద బ్రహ్మోపాసనకు సంగీత కళ ఎంతగానో తోడ్పడుతుందన్నారు. పశు ప్రవృత్తి హెచ్చుతున్న నేటి మానవ సమాజంలో గాన సభలుస్థాపించవలసినందులకు కార్యకర్తలను సభాధ్యక్షులైన శ్రీ చావలి సూర్యనారాయణగారిని అభినందించారు. ప్రత్యేకంగా ప్రశంస లందుకొన అర్హతకలవారు ఆధునిక వాగ్గేయకారులలో శ్రేష్ఠులైన వీణాచార్యులవారు అని చెప్పారు.

తరువాత చక్రపాణి అయ్యంగార్ ప్రసంగిస్తూ మానవుడికి కేవలం ఆహార నిద్రలే ప్రధానాలు కావని కళాద్విపాసకత్వార్చన కూడా చాలా అవసరమని చెప్పారు. ముత్తుస్వామి దీక్షితులవారి ప్రతిభకు శ్రద్ధాంజలి ఘటించారు. పటాభిపురంగాగల సభ శ్రీ చావలి సూర్యనారాయణగారి పట్టుదలతో వర్ధిల్ల గలదని ఆశిస్తూ గాయకులలో ఐక్యమత్యము పెంపొందాలని అప్పుడే గాన సభలు విజయవంతంగా కాగలవని అన్నారు.

అటు తరువాత ముత్తుస్వామి దీక్షితులవారి కీర్తనలు ఒక్కొక్కరు ఒక్కొక్క కీర్తన చొప్పున గుంటూరు పట్టణములోని సంగీత విద్వాంసులు విదుషీమణులు కలసి బృందగాన సమ్మేళనం జరిపి దీక్షితులవారి యశోగానం చేశారు. ఈ సంగీత సమ్మేళనలో శ్రీమతులు కిళాంబి పంకజాదేవి (వీణ), పిల్లలమర్రి సుశీలాదేవి (ఫిడేలు), కే. సరస్వతి, ఇందిర రమాదేవి గాత్రం పాల్గొన్నారు. శ్రీయుతులు నల్లాం చక్రవర్తుల నారాయణాచార్యులు, పురాణం పురుషోత్తమశాస్త్రి, రాజనాల వెంకట్రామయ్య, బలిజేపల్లి రామకృష్ణ, వెంపటి రామాంజనేయులు (ఫిడేలు), ప్రయాగ సంగమేశ్వరశాస్త్రి (గాత్రం) కె. సుబ్రహ్మణ్యశాస్త్రి (ఫ్లూటు), అంబడిపూడి శ్రీ రామమూర్తి (ఫిడేలు), అవ్వారి విశ్వనాథ, తిగెల రామమూర్తిగారు (మృదంగం) ప్రక్క వాద్యములు వాయించారు.

చివర గాన సభ అధ్యక్షులు చావలి సూర్యనారాయణగారు ప్రసంగిస్తూ విద్యాధితులు కళా ప్రవీణులు అయిన శ్రీ పిల్లలమర్రి హనుమంతరావుగారు శంకు స్థాపన జేసిన వేళావిశేషమో అన్నట్లు యీ కాంగ్రెస్ విహార్‌లో విద్యా సంస్థలు వివాహాలు హరికథా కాలక్షేపములు. నాట్య కళా విశేషాలు, యిలా కళా వితం సంతాండించడం సంతోషదాయకంగావుందిఅన్నారు. లలిత కళల అభివృద్ధికి, తత్పోషణకు తాము తాము శక్తివంచన లేకుండా కృషి చేయగలమని చెప్పి యీ సభలో పాల్గొనిన గానసభ స్థాపనలో సహాయపడిన విద్వాంసులకు విదుషీమణులకు కృతజ్ఞత వెల్లడించారు.

ఇబ్రహీంపట్నం తాలూకాకు మరొక గ్రామం బదిలీ

హైదరాబాద్, నవంబర్ 19—హైదరాబాద్ జిల్లా ఇబ్రహీంపట్నం తాలూకాలో ఇదిరాబాద్ గ్రామాన్ని చేర్చవలెనని, ఆ గ్రామం శివార్లైన [illegible] తాలూకాకు చెందిన [illegible] చేర్చవలెనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.



దక్షిణ స్టేట్సుకు రిప్రజెంటేటివ్ : సి. ఎం. ఆర్. నాయుడు,
21, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3.



మద్రాసు స్టేట్‌లో ఏజన్సీకి దరఖాస్తులు కోరబడుతున్నవి
మద్రాసు స్టాకిస్టులు : దామోదర్ అండ్ కో., 113, నైనియప్పనాయకన్ వీధి, మద్రాసు.

ఆంధ్రప్రభ **26-11-58**

సచిత్ర వార పత్రిక

ఇందులో

"నేనా అమ్మాయిని ప్రేమిస్తున్నాను" సత్యనారాయణ నోటినుండి వెలువడ్డ ఆ వాక్యం విన్నవే మూర్తి [illegible] క్రింద ఎడింది. 'హఠాత్తుగా అంటు [illegible] శాస్త్రి ఎప్పిన నోటిని రెండు నిమిషాలవరకూ మూయలేదు [illegible] "[illegible]" అంటూ మొదలుపెట్టాడు "[illegible]" [illegible] కాని సత్యనారాయణ అన్నది సంభవమా ?

—అసమర్థుని సమర్థత

మరో ఆరు మంచి కథానికలు :

నిష్ఫలం; జ్యోతిష్కుని పతనం: ఇంటి పెద్ద; కల్పనలో నిజం; అత్తగారికి; లాభసాటి బేరం

నరభక్షకుల నాయకుడు—విచిత్ర ప్రపంచం

పరువు ప్రతిష్ఠ—సీరియల్

శ్రీ రమణాశ్రమ లేఖలు—మరో భాగం ఈ వారమే ఆరంభం

రెండు నాటికలు :

అక్కయ్య పెళ్లి; అలోక సమావేశం

ప్రయాణానుభవం :

జాకెట్ల మీదికి; నయాగరా

బాలప్రభ :

అల్ప ప్రాణులు—గేయం; విజయప్రభ సీరియల్; ఇంటూ గుర్తులూ, రైలు మార్కులూ—కథ

రాజ్యాఖడ్గం —బొమ్మల కథ

చిత్రప్రభ

తెరిక తేని నర్గీస్—వ్యాసం

తెలుపు-నలుపు

మూగవాలు శీర్షికలన్నీ

64 పేజీలు వెల: 25 నయాపైసలు

మినర్వా ట్యుటోరియల్

శ్రీ వెంకటేశ్వరా యూనివర్శిటీకి

ప్రీ-యూనివర్శిటీ తరగతులు

26-11-58 న ప్రారంభమగును

పి. ఎస్. పరశురాం, ఎం. ఏ., ప్రిన్సిపాల్.

మినర్వా ట్యుటోరియల్ కాలేజి

24, ... మద్రాసు-8

జయంతి ట్యుటోరియల్ కాలేజీ

నెం. 18, ... మద్రాసు - 2.

Phone: 84773.

జయంతి కాలేజిలో జయం నిశ్చయం

గత సెషన్ అతులిత ఫలితం

అనేకుండి చిట్టింపులోని ఉత్తీర్ణులు

ఈ విద్యాపీఠము

విద్యార్థుల కల్పకంబు - మినరా ఆంధ్రా!

(I) Pre-University: (II) I. A: (III) I. A. Sc: (IV) B. A: (V) B. Sc:

1959 ... పరీక్షలకు

24-11-58 శ్రీ వెంకటేశ్వర ... క్లాసులు ప్రారంభం

జయంతి లక్ష్మీనారాయణ, ఎం. ఏ., ప్రిన్సిపాల్

ఆంధ్రప్రభ దినపత్రిక చందా వివరాలు

నెలకు	2	40	2	65
3 నెలలకు	7	00	7	90
6 నెలలకు	11	00	15	50
సాలుకు	28	00	31	00

సర్క్యులేషన్ మేనేజరు,

ప్రభుత్వ పరంగా తంగళింజలకో కొనుగోలు వ్యాపారం

... 1958 ...

గ్రామస్థుల శ్రమదానంతో రోడ్డు నిర్మాణం

... రు. 14,200— ... రు. 7,100— ... 7,100 ...

... 8 మొదలు 11 ... 100 ...

ప్రీ-యూనివర్శిటీ పరీక్షా ఫలితాలు

—శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ

... 1958 ...

Grade A Nil.
Grade B: 1349 only
Grade C: 3 4 7 19 894 902 1022 1048 and 1338

PART I (A) ENGLISH

6 9 to 12 18 25 27 to 29 39 34 35 38 to 40 42 to 44 46 50 51 52 56 to 61 63 67 to 69 71 72 77 78 80 82 to 84 90 92 98 100 03 04 05 08 10 to 13 15 to 17 19 25 31 to 34 38 41 43 45 78 79 81 83 85 to 87 90 to 94 96 98 99 201 02 06 09 11 12 14 to 17 20 21 23 25 to 27 341 55 57 to 59 61 62 64 to 66 68 to 71 73 74 76 78 79 82 86 88 93 94 97 401 02 06 10 13 14 20 21 23 26 to 28 32 34 36 37 42 44 46 47 50 52 54 to 56 73 75 to 77 79 to 83 90 92 93 95 96 99 to 502 06 to 08 10 to 12 14 to 17 19 20 81 82 84 88 91 93 97 99 605 06 12 to 14 20 23 24 28 30 38 40 41 45 46 82 to 84 86 89 701 05 09 12 15 18 to 20 22 23 29 30 32 33 36 39 44 50 57 59 61 64 72 73 75 76 78 79 83 86 to 87 810 11 13 17 to 19 23 25 29 30 32 34 37 to 49 51 901 09 11 15 20 23 29 36 to 39 43 44 46 to 48 51 to 57 60 to 62 64 to 66 68 to 70 81 to 83 85 to 89 91 94 96 97 1031 33 34 36 40 42 45 49 57 59 62 to 67 75 78 80 81 84 86 89 95 100 05 to 07 14 15 18 22 to 24 29 to 31 36 39 to 47 50 51 53 81 83 84 89 to 97 200 to 06 08 to 11 13 17 18 22 25 to 29 33 to 36 38 to 43 45 47 50 51 55 to 61 336 44 53 58 61 62 64 68 17 74 77 78 80 82 83 85 to 87 90 93 94 97 98 400 03 05 10 11 14 to 16 49 to 51 53 54 56 62 63 66 68 70 to 77 81 82 84 85 572 73 77 to 81 83 to 85 88 89 92 to 94 96 to 601.

PART I (b) — SECOND LANGUAGE

1 2 5 6 8 to 10 12 16 21 23 to 25 28 to 36 38 40 to 44 48 50 52 59 to 62 67 69 71 78 82 84 87 to 89 92 94 to 99 101 02 04 05 07 to 10 13 to 15 17 18 20 21 23 25 26 49 52 to 57 60 61 63 64 66 68 69 71 to 73 75 76 229 30 33 35 to 41 43 44 47 to 60 63 65 to 70 72 to 76 79 80 82 to 85 87 88 92 to 94 341 44 45 48 51 53 57 to 59 61 63 to 68 70 73 to 82 84 to 90 92 to 98 402 03 06 14 17 20 21 23 26 58 to 60 64 65 67 68 527 30 31 34 to 38 40 43 45 47 to 49 79 to 81 84 to 86 89 91 93 95 to 98 600 03 05 06 09 11 13 to 16 18 19 31 to 33 35 50 51 53 to 59 72 73 76 77 82 to 84 86 89 to 91 93 96 98 to 701 04 05 07 to 09 12 23 24 30 36 39 46 47 50 56 to 59 89 91 to 93 96 to 800 02 03 05 to 08 52 to 54 56 to 60 62 to 67 70 72 95 96 98 to 901 03 04 06 17 09 to 11 13 to 15 20 29 38 41 to 44 48 51 53 54 71 to 74 77 to 80 93 99 1300 to 05 08 to 11 31 33 34 40 42 44 45 57 59 62 to 65 69 72 75 to 78 80 to 84 86 to 90 92 to 95 97 100 04 05 07 12 17 to 19 21 23 50 to 33 39 62 64 to 72 74 to 76 79 229 63 to 67 69 71 72 74 to 78 81 to 89 337 39 to 42 44 46 47 51 to 53 57 61 to 65 68 71 73 74 77 to 80 82 83 85 to 96 406 09 12 15 26 28 to 30 40 42 46 to 48 89 to 91 93 to 95 97 99 500 03 to 06 08 to 10 12 to 16 18 to 22 24 to 26 28 30 to 37 39 42 44 48 to 53 73 78 to 81 87 602 to 08

PART II (A & B) COMPRISING HUMAN ACHIEVEMENT AND OPTIONALS

16 128 33 34 38 41 43 45 47 49 50 52 56 to 59 64 66 69 71 72 75 296 to 99 301 02 04 06 to 10 12 14 15 17 18 22 26 28 29 42 48 427 32 41 46 47 55 57 59 60 67 69 558 to 60 66 to 70 73 to 75 78 624 to 26 30 to 33 63 66 to 69 71 73 764 70 72 73 76 78 83 87 to 89 91 93 98 99 805 to 08 73 75 76 86 91 961 62 65 66 72 74 77. 1013 to 15 17 19 22 to 24 27 30 38 142 43 46 47 50 53 56 58 62 64 67 69 70 76 292 to 95 99 301 to 04 08 10 11 13 17 to 23 25 to 27 30 to 34 38 46 422 to 25 28 to 30 45 48 556 58 to 60 63 64 66 to 70 609 to 12 14.

Result of candidate with Reg. No 418 will be announced later.

Results of candidates with Reg. Nos. 411, 470 735 1053 and 1367 are withheld.

B. Ed. DEGREE

Whole Examination:— Nil.

Passed in Part I:— 1 to 6 9 11 13 15 31 33 36 37 40 to 46 48 51 52 55.

Passed in Part II:— 1 3 5 to 7 9 11 12 17 to 28 31 to 33 35 to 38 44 to 47 57 to 61.

Passed in Part III:— 12 only

Result of candidate with Reg. No. 30 will be announced later

ENGINEERING

FIRST EXAMINATION

Part I

Whole Examination.— Nil

Passed in Mathematics I. 352 57 60 78 97 411 21 29

Passed in Mathematics II: 353 54 57 59 61 68 79.

Passed in Physics: 352 to 54 58 63 64 67 75 77 79 82 84 87 to 91 93 95 to 97 99 402 03 07 to 09 12 13 15 16 19 to 21 25 28 29 31.

Passed in Chemistry: 352 53 55 to 57 59 62 65 to 67 71 74 75 79 81 83 85 88 89 97 99 to 406 10 12 13 15 16 20 21 23 24 27 to 29 32

Passed in Applied Mechanics I 352 to 55 57 to 59 61 71 79 86 402 03 12 16 28 30.

Passed in Civil Engineering I 352 to 54 73 79.

Passed in Mechanical Engineering I and Electrical Engineering I. 352 to 55 57 58 62 66 71 75 79 86 87 408 10 16 20 23 26 27 29.

Passed in Practical Geometry 352 to 55 92 94 99 400 24 32

Passed in Building Drawing: 352 to 55 400 02

Passed in Machine Drawing. 352 to 55 only.

Passed in Surveying: 352 to 55 only.

Passed in Workshop: 352 to 55 69 70 72 82 400 11 12 17.

Part II

Passed but not eligible for class 439 only.

Passed in Mathematics III: 435 36 41 to 43 50 to 52 55 56 59 61 63 65 to 68 71 73 76 77.

Passed in Applied Mechanics II. 435 36 45 58 75

Passed in Civil Engineering II: 434 to 36 58

Passed in Mechanical Engineering II: 434 to 36 40.

Passed in Electrical Engineering II. 434 40 42 44 51 52 59 74.

Passed in Surveying: 434 to 36 45 46 49 58 72

Passed in Civil Engineering and Drawing.- 434 to 36 47 51 70

Passed in Machine Drawing — 434 to 36 46 54 57 60 66 74

Passed in Estimating:— 434 to 36 46

Passed in Workshop — 434 to 36 only.

B.E. DEGREE

PART I: Civil Branch

Whole Examination:— 486 and 89 only.

Passed in Mathematics — 478 81 82 87 88 91 92 95 97 500.

Passed in Strength of Material and Theory of Structures I:— 481 83 85 87 88 91 92 98

Passed in Hydraulics I:— 478 81 to 83 85 87 88.

Passed in Geology I:— 478 81 to 83 85 87 88 91.

Passed in Civil Engineering I.— 478 82 83 88 91 94 501.

Passed in Civil Engineering II — 478 81 to 83 85 87 88 96.

Passed in Surveying I:— 478 81 to 83 85 87 90

Passed in Structural Engineering, Design and Drawing I — 478 82 88.

Passed in Estimating, Quantity Surveying and Specifications — 478 81 to 83 85 87 88

Mechanical Branch

Whole Examination:— 502 and 06 only.

Passed in Mathematics:— 504 05 08 10 11 13 14.

Passed in Stength of Materials and Theory of Structures I:— 504 05 08 09.

Passed in Hydraulics:— 504 05 08 09.

Passed in Heat Engines I:— 504 05 08 to 11.

Passed in Theory of Machines.— 504 05 08 09.

Passed in Fuels, Gas plants and Boilers:— 504 05 08 09.

Passed in Metallurgy:— 504 05 08 to 12.

Passed in Electrical Technology I:— 504 and 08 only.

Passed in Machine Drawing & Design I:— 505 and 09 only.

Passed in Workshops I:— 504 05 08 09.

ELECTRICAL BRANCH

Whole Examination: Nil.

Mathematics: 515, 17 and 22.

Passed in Strength of Materials and Theory of Structures: 515 and 17

Hydraulics I: 515 and 17.

Passed in Mechanical Technology I: 515, 17 and 18.

Passed in Engineering Electronics: 519 and 21.

Passed in Electrical Machinery I: 517 only.

Passed in Metallurgy: 515, 17 19 and 21.

Passed in Electric Machine Design and Drawing I: 515, 17 and 22.

Passed in Workshops I: 515 and 17.

Passed in Industrial Economics and Administration: 515, 17 and 20.

PART II—Civil Engineering

Second Class: 525 only.

Passed in Theory of Structures II 524, 27 to 29, 31 and 33.

Passed in Hydraulics and Hydraulic Machinery: 524, 30 and 32.

Passed in Surveying II: 524 and 33.

Passed in Irrigation: 524 only.

Passed in Sanitary Engineering: 524 only.

Passed in Structural Engineering: 524 only.

Passed in Design and Drawing III: 524 only.

Passed in sessional work in Design and Drawing II and III: 524 only.

Passed in Project etc.: 524 only.

Mechanical Engineering

Whole Examination: Nil.

Passed in Heat Engines II: 534 to 536.

Passed in Automobile Engineering: 534 and 35.

Passed in Electrical Technology II: 535 and 36.

Passed in Workshop Practice and Machine Tools: 534 and 35.

Passed in Theory of Machines II: 534 and 35.

Passed in Applied Electronics: 534 only.

Passed in Engineering Economics: 534 and 35.

Passed in Design and Drawing II: 534 and 35.

Passed in Workshops II: 534 and 35.

Electrical Engineering

Whole Examination: Nil

Passed in Electrical Machinery II: 538 only.

Passed in Electrical Measuring Instruments: 537 and 38

ORIENTAL TITLES

BHASHA PRAVEENA—Prely.

Whole Examination: Nil.

Passed in Sanskrit: 95 only.

BHASHA PRAVEENA—Final

Whole Examination: Nil.

Passed in Sanskrit: Nil.

విపణి వీధి

వివరాలు రేటు

... 20-

వేరుసెనగ గింజలు

(531 ...) 16 00

... 25/-

3% ... 338 00

... 10.00

చందాదార

... 107 00

బొంబాయి మార్కెట్

... 189-12-0

... 189-12-0

... 113-11-0

... 113- 1 0

... 73- 8 0

కలకత్తా మార్కెట్

... 187 00

... 187 00

... 114 50

... 74 25

న్యూయార్కు ప్రత్తి (బారు)

... 19-

... 36.36

... 36.38

1958 నవంబర్ 21. శుక్రవారం

విలంబినామ సంవత్సర

కార్తీక శుద్ధ ...

... 41 ...

... 3-10 ...

... 10 36 నుండి 12-44 ...

ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు

... నవంబర్ 19—... ప్రభుత్వ సాంకేతిక పరీక్షలకు సంబంధించిన హాల్ టిక్కెట్లు ... పరీక్షా కేంద్రాలు ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ ... ప్రకటిస్తున్నారు.

శ్రీ పడవల చినరంగయ్యగారి మృతి

... నవంబరు 14—స్థానిక ప్రార్థన సమాజ కార్యదర్శి శ్రీ పడవల చినరంగయ్యగారు ... సంవత్సరంనుండి వ్యాధి పీడితులై ఈ నెల 9 వ తారీఖున దివంగతులైనారు. 10 సంవత్సరాల నుంచి ఈయన ప్రార్థన సమాజ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. అన్ని ప్రజాహిత కార్యములలో ఈయన పాల్గొనుచుండెడివారు. ... 10 వ తారీఖున ... జరిపారు.

... ప్రాజెక్టు ... చీఫ్ ఇంజనీర్ శ్రీ ... పర్యటించినారు.



Printed and Published by A Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 264
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: శనివారం
22-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

808228

ట్రాక్టర్ల ఫ్యాక్టరీ

న్యూఢిల్లీ, నవంబర్ 21— ఇండియాలో ట్రాక్టర్ల ఉత్పత్తి చేయడానికి [illegible] ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని నేడు [illegible] ప్రకటించారు.

[illegible] ట్రాక్టర్లు [illegible] ఫ్యాక్టరీలో తయారు [illegible] అన్నారు.

శ్రీకాకుళం, విశాఖ వరద బాధితులకు కేంద్రం సహాయం

నూటికి 50 వంతులదాకా ఖర్చులు భరించడానికి ఢిల్లీ ఆమోదం

వర్షాభావంవల్ల నష్టపడిన ప్రాంతాలకు కూడా సహాయం

రెవిన్యూమంత్రి శ్రీ కళా వారి ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 21— **రాష్ట్రంలో** వరదల మూలంగా విశేషంగా నష్టపడిన ప్రాంతాలలో పెట్టుబడి అవసరంలేని పనులు జరపడానికి కాగల ఖర్చులో నూటికి 50 వంతులవరకు భరించడానికి ఆంధ్రప్రదేశ్ కు ఇండియా ప్రభుత్వం హామీ ఇచ్చింది.

రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన తర్వాత నేడు ఈ విషయాన్ని పత్రికా విలేకరులకు వెల్లడిస్తూ, వరదబాధితుల సహాయ పథకాలపై ఖర్చులో 50-50 నిష్పత్తిపై వాటాను భరించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినదని, ఈ విధంగా కేంద్రం నుంచి సహాయాన్ని పొందడానికి రాష్ట్ర ప్రభుత్వానికి గల 75 లక్షల అత్యవసర నిధిని పూర్తిగా ముందు వినియోగించవలసి వున్నదని, ఆ నిధి పూర్తిగా వినియోగించబడిన తర్వాత 200 లక్షల రూపాయల మేరకు 50:50 నిష్పత్తి ప్రకారం కేంద్ర ప్రభుత్వం సహాయం చేయగలదని వివరించారు.

వరదబాధితుల సహాయ పథకాలపై 200 లక్షల రూపాయలకు మించిన సొమ్ము ఖర్చు అయిన పక్షంలో అదనపు వ్యయంలో నూటికి 75 వంతుల వాటాను భరించడానికి కేంద్ర ప్రభుత్వం సంసిద్ధం కాగలదని ఆయన అన్నారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలలోనే విశేషంగా నష్టాలు సంభవించి వున్నప్పటికీ, అనావృష్టి మూలంగా నష్టాన్ని సంభవించిన రాయలసీమ జిల్లాల వంటి ఇతర ప్రాంతాలకు కూడా కేంద్ర ప్రభుత్వం సహాయం అందచేయబడగలదు.

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో ప్రభుత్వం ఆస్తులకు దాదాపు 1½ కోట్ల రూపాయల వరకు నష్టాలు సంభవించినవని అంచనా చేయబడుతున్నదని చెప్పారు. గవర్నమెంట్ ఆస్తులకు కలిగిన నష్టాలను అంచనా [illegible] కొన్ని తోపాలు వున్నందుని వాటి గురించి ఊహాగానం చేయడానికి మంత్రి శ్రీ వెంకటరావుగారు నిరాకరించారు.

ఈ రెండు జిల్లాలలోనే ప్రభుత్వ ఆస్తులకు [illegible] 4 కోట్ల రూపాయల మేరకు నష్టం [illegible] అధికారులు అంచనాలు వేశారు.

[illegible] ప్రభుత్వం అత్యవసర నిధి కింద [illegible] 75 లక్షల రూపాయలు [illegible] వినియోగించబడినవని తెలియవచ్చింది. [illegible] ఆంధ్రప్రదేశ్ అక్కౌంటెంట్—జనరల్ [illegible] సర్టిఫికేట్ ప్రాతిపదికపై కేంద్ర ప్రభుత్వం సహాయం లభించగలదని మంత్రి శ్రీ వెంకటరావుగారు అన్నారు.

[illegible] రాష్ట్ర ప్రభుత్వం [illegible] పెట్టుబడి [illegible] పథకాలకు [illegible] సహాయం [illegible] మంత్రి శ్రీ వెంకటరావుగారు [illegible].

(4 వ కాలం తరువాయి)

[illegible] కూడా ఒక క్లబ్ లో సభ్యుడు. [illegible] శ్రీ ఎం. ఎస్. సూర్యనారాయణ [illegible] కాల్చడం కొత్తగా [illegible] కట్టడం వల్ల వారి డబ్బు [illegible] వున్నారు. అతడు [illegible] రోజున ఆంధ్ర బ్యాంకి త్యాగరాయనగర్ బ్రాంచి మేనేజర్ సెలవులో వున్నందున ఆ రోజుకు ఆ బ్యాంకికి సూర్యనారాయణయే వున్నతాధికారి.

అదృశ్యమైపోయిన వుత్తరాదివారు జోగిందర్ విజయ్ కుమార్ ల పత్తా ఇంకా తెలియలేదు.



ఇండో-పాక్ సరిహద్దు సంఘటనలు

పాక్ హైకమిషనర్ తో ఇండియా డిప్యూటీ హైకమిషనర్ చర్చ

ఢాకా, నవంబర్ 20— ఇండియాలో పాకిస్తాన్ హైకమిషనర్ మియా జియా ఉద్దీన్, ఢాకాలో ఇండియన్ డిప్యూటీ హైకమిషనర్ డాక్టర్ పూర్ణేందు కుమార్ బెనర్జీ నేడు సమావేశమైనప్పుడు ఇండో-పాకిస్తాన్ ప్రస్తుత వివాదాలు చర్చకు వచ్చాయి.

ఈ చర్చలు 90 నిమిషాలసేపు ఇక్కడి ఇండియా హైకమిషన్ కార్యాలయంలో జరిగింది.

మియా జియాఉద్దీన్ నిన్న సాయంకాలం ఇక్కడికి రాగానే డాక్టర్ బెనర్జీ ఆయనను చూచాడు.

నేడు వుదయం జరిగిన చర్చలలో సరిహద్దు అవిభీ థాణాలో సామాను తనిఖీకి నియమావళి వుల్లంఘన ప్రత్యేకంగా ప్రస్తావించబడినవని తెలుస్తున్నది. దర్శనాలో ఇండియా హైకమిషన్ కార్యాలయం వుద్యోగిపైన, ఆయన భార్యపైన జరిగిన దౌర్జన్యం ప్రస్తావించబడిందట. ఇండియా ప్రభుత్వం తీవ్ర నిరసనవల్ల తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం ఈ విషయమై దర్యాప్తు జరుపుతున్నది.

సాయంకాలం డాక్టర్ బెనర్జీ మియాజియా వుద్దీన్ కు విందు చేశాడు. స్థానిక అధికారులు, విదేశ రాయబార కార్యాలయం వారు విందుకు హాజరయారు.

సరిహద్దు ప్రాంతాలలో శాంతిని కాపాడడం విషయంలో తూర్పు పాకిస్తాన్ అధికారులు శ్రద్ధతో వున్నారని నేడు మియా జియా వుద్దీన్ పత్రికా ప్రతినిధులతో ముచ్చటించిన సందర్భంలో తెలిపాడు.

తను తూర్పు పాకిస్తాన్ ప్రధాన నిర్వాహకుడు మేజర్ జనరల్ ఉమ్రావ్ ఖాన్ ను, చీఫ్ సెక్రటరీ అజ్ ఫర్ ను కలుసుకుని సరిహద్దు సంఘటనలను గురించి చర్చించవలెనని అన్నాడు.

నేరస్థులను శిక్షించడానికి చర్యలు తీసుకోబడ్డాయని కూడా ఆయన అన్నాడు.

ఈ సంఘటనలన్నీ స్వల్పమైనవని, ఇలాటివి ఇండియాలోను, పాకిస్తాన్ లోను జరుగుతున్నాయని, అలాటి వాటిని ఆ ప్రభుత్వాలు లెక్కచేయడమే లేదని అన్నాడు.

ఇండియా సరిహద్దు ప్రాంతాలలో పాకిస్తాన్ సైన్యం వుందని ఇండియా పత్రికలు ప్రకటిస్తున్న వార్తలు సత్యదూరమైనవని, ఆ ప్రాంతాలకు వెళ్లి చూడవలసిందిగా డాక్టర్ బెనర్జీనీ మార్షల్ లా నిర్వాహకుడు, తను కూడా కోరామని ఆయన అన్నాడు.

కలకత్తా మార్కెట్ కు కోడిగుడ్లు, కోళ్ళు, చేపలు మున్నగువాటి సరఫరా సమస్యను గురించి కూడా తాను స్థానికాధికారులతో చర్చించానని, తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం వీటిని ఆపలేదని అన్నాడు.

ఇండియా పత్రికల పెద్ద పెద్ద శీర్షికలతో దాదాపు రోజూ ప్రకటిస్తున్న సరిహద్దు సంఘటనలను గురించి స్వయంగా తెలుసుకొనడానికి తూర్పు పాకిస్తాన్ పర్యటన జరుపుతున్నానని అన్నాడు.

కాళిదాస మహాకవి కృతులలోని ఉదాత్తమైన ఆదర్శాలు

జాతీయ జీవనంలో ఆచరణలోనికి గొనిరావాలని ప్రజలకు డాక్టర్ ప్రసాద్ ఉద్బోధ

ఉజ్జయిని, నవంబర్ 21— కాళిదాస మహాకవి కృతులలో పొందుపరచబడి వున్న దేశభక్తి, జాతీయ సమైక్యత, అందరిపట్ల సద్భావం, ఉదాత్తమైన కళాదృష్టి మున్నగు ఆదర్శాలను తమ జాతీయ జీవనంలో ఆచరణలోనికి గొనిరావలసిందిగా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు భారత ప్రజలను ఉద్బోధించారు.

నేడిక్కడ కాళిదాస మహాకవి జయంత్యుత్సవాలను ప్రారంభిస్తూ ప్రెసిడెంట్ ప్రసాద్ ఇంకా క్రింది విధంగా పేర్కొన్నారు.

"దశ దిశలకు వ్యాపించిన అసంఖ్యాక శ్రోతలను ఆకర్షించుకున్న ప్రపంచ మహాకవులలో ఒకడుగా కాళిదాసు పరిగణింపబడుతున్నాడు. మొత్తం ప్రపంచపు మన్ననలను చూరగొన్న ఈ మహాకవి జీవితాన్ని, ఆయన కవితా ప్రభావాన్ని పూర్తిగా, సముచిత రీతిని గౌరవించవలసిన గురుతర బాధ్యత భారత ప్రజానీకంపైన వున్నది.

"మనకు, సాహిత్య రంగంలో కాళిదాసు సాధించిన ఘనతర విజయాలు కేవలం కళాశాలలకు, విశ్వవిద్యాలయాలకు మాత్రమే పరిమితమైపోకుండా యావద్భారత ప్రజానీకానికి [illegible] కలిగించడం [illegible] ధర్మం అని నేను వేరే చెప్పనక్కరలేదు.

"కాళిదాసు మహాకవి గౌరవార్థం ప్రత్యేకంగా ఒక తపాలా బిళ్లను అచ్చొత్తించడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

"కాళిదాసుని గౌరవించడానికి అవసరమైన చర్యలన్నింటిని తీసుకొని, ఆయనను మనం సతతం స్మరించుకోవడానికి తగు అవకాశాలు కల్పించి, స్వతంత్రదేశం తన మహా పురుషులను అర్హరీతిని గౌరవించుకోవలెనని నిరూపించుకోవాలని నా అభిప్రాయం. అయితే, కాళిదాస కవికి ఉత్తమోత్తమమైన స్మారక చిహ్నాలు మహోదాత్తములైన ఆయన రచనలేనని నేను భావిస్తున్నాను కూడా.

"ఆయన రచనలను మనం ఎంతగా ఎక్కువగా చదివి వాటి సారస్యాన్ని గ్రహించడానికి ఎంత ఎక్కువగా కృషిచేస్తే అంత ఎక్కువగా మనం లాభం పొందడమే కాక ఆయన దివ్యస్మృతిని గౌరవించిన వారమవుతాము. కాళిదాసు రచనలకు అశేష ప్రాచుర్యాన్ని సంతరించాలంటే వాటిని దేశంలోని అన్ని భాషలలోనికి అనువదింపజేసి ప్రతి పాఠకునికి సంస్కృతమూలం, దాని అనువాదం కూడా లభ్యమయ్యేటట్లు చేయడం అత్యుత్తమమైన పద్ధతి అని నేను సూచించదల్చుకున్నాను. మనం కాళిదాస సాహిత్య కేంద్రాలను కూడా స్థాపించి, మహాకవి శబ్ద లాలిత్యాన్ని, కవితా మాధుర్యాన్ని రచనలలో ఆయన చిత్రించిన సమకాలిక భారతదేశంలోని రాజకీయ, సాంఘిక పరిస్థితులను గురించి ఎక్కువ తెలుసుకొనడానికి ప్రత్యేకంగా విద్వద్గోష్ఠులు ఏర్పాటు చేయాలి. ఇంతవరకు కాళిదాసు జన్మస్థలాన్ని గురించి, ఆయన కృతుల రచనా కాలాన్ని గురించి పరిశోధనలు జరిగాయి. ఇంకా వివాదగ్రస్తమైన అంశాలను గురించి తీవ్రంగా పరిశోధన జరగవలసి వున్నది. కాళిదాస సంస్కృతి సమారోహ్ ఈ అంశాలపై ప్రజదృష్టి కేంద్రీకృతమయేటట్లు చేయగల్గితే అది చాలవరకు కృతకృత్యమైనట్లే కాగలదు.

"కాళిదాసుని నాటకాలు ప్రపంచంలోని ప్రధాన భాషలు దాదాపు అన్నింటిలోనికి అనువదింపబడ్డాయి. నాటక ప్రాశస్త్యాన్ని ప్రపంచమంతా గుర్తించింది. ఆయన నాటకాలలో కొన్ని బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్సు మున్నగు యూరోపియన్ దేశాలలో అప్పుడప్పుడు రంగస్థలంపై ప్రదర్శిస్తూ వుంటారు. కూడా సోవియట్ రష్యా ఈ ఏడు ప్రత్యేకంగా ఒక తపాలా బిళ్ళను ముద్రించి కాళిదాసుని అపూర్వంగా గౌరవించింది. ఇలాగే, చైనా, జపాన్ వంటి ఆసియా దేశాలు కూడా కాళిదాసు మహాకవికి అనేక విధాల జోహారు అర్పించి ఆయన దివ్యసంస్మృతిని గౌరవించాయి."

డాక్టర్ ప్రసాద్ ఇంకా యిలా అన్నారు: "కాళిదాసు భారతదేశంలో జన్మించడం వల్ల, భారతీయులుగా మనం కాళిదాసునిగురించి, ఆయన రచనలను గురించి గర్వించడం న్యాయమే. కాని, అపూర్వ మేధా విలాసం వల్ల, అద్భుత కవిత వల్ల ఆయనను ప్రపంచమంతా తనవాడని, ప్రపంచ పౌరుడని భావిస్తున్నారన్న సంగతి మనం విస్మరించగూడదు. పాశ్చాత్య దేశాలకు ఆధునిక యుగంలో భారతదేశంతో ప్రథమ పరిచయం కలిగినప్పుడు, కొందరు పాశ్చాత్య విద్వాంసులు సంస్కృతం నేర్చుకున్నప్పుడు భారతీయ సంస్కృతిని, మన సాహిత్య సంప్రదాయాన్ని వారు కాళిదాసుని రచనల వల్లనే గ్రహించగలిగారు. అప్పుడు కాళిదాసుని నాటకాలు పాశ్చాత్య భాషలలో అనువదించబడ్డాయి. దాని ఫలితంగా పాశ్చాత్య దేశాల విద్యావంతులకు సంస్కృతభాషా సాహిత్యాలను గురించి తెలుసుకోవాలనే కుతూహలం కలిగింది. తమ ప్రాచీన సాహిత్య భండారం ఎడ్ల అశ్రద్ధగా వున్న భారత ప్రజలు, పాశ్చాత్యులు కాళిదాసును, యితర భారతీయ కవులను ప్రశంసించడం చూచి గర్వపడడం ప్రారంభించారనడంలోను కొంత వాస్తవం లేకపోలేదు.

"సంస్కృత సాహిత్యం విశ్వజనీనంగాను, ఉత్తమోత్తమంగాను పరిగణింపడానికి కాళిదాసు రచనలు ఎంతవరకు ఉపకరించాయో చెప్పడం కష్టం. కాని, కాళిదాసునిలాగ ఏ కవీ, ఒంటిగా సంస్కృత సాహిత్య సరస్వతికి సేవ చేయలేదనడం మాత్రం నిస్సంశయం. కాళిదాసునికి ఇంత విశ్వవిస్తృత కీర్తి కలిగించి, ఆయన నాటకాలకు ప్రపంచ రచనలలో ఉత్తమస్థానం కలిగించిన గుణాలేమిటని ఎవరైనా ప్రశ్నించవచ్చు. సుందరశైలి, పదలాలిత్యం, అపూర్వ ఉపమానాదులు అలా వుండగా, దైవ, మానవ ప్రవృత్తుల సమన్వయం ఆయన రచనల అపూర్వ ఖ్యాతికి ప్రధాన లక్షణం. ప్రకృతి సౌందర్య వర్ణన, మానవ మనః ప్రవృత్తుల విశ్లేషణం, పాత్ర పోషణ పాఠకులను ముగ్ధులను చేస్తాయి. ఆయన తన అపూర్వ కల్పనల సహాయంతో, కవితా చమత్కృతితో మానవ స్వభావం గురించి తెలిపిన విషయాలు శాశ్వత సత్యాలుగావుంటాయి.

"కాళిదాసు [illegible] సంస్కృత సాహిత్యానికి స్వర్ణయుగమని భావింపబడుతున్నది. అంతేకాక తనకాలపు కవులలోను కాళిదాసు యుగకర్తగానె విలసిల్లినాడు. దీనికి కారణం కాళిదాసు రచనలు భారత సాహిత్య సంప్రదాయానికి ప్రతిబింబాలు కావడమేనని నా అభిప్రాయం. కాళిదాసు శృంగారం ఆదర్శవంతమైనదని, ఆయన ఆదర్శంలో శృంగార స్పర్శ వున్నదని కొందరు విద్వాంసులు అభిప్రాయపడుతున్నారు. [illegible] ఆయన నాటకాలలో ఆయనకాలపు [illegible]. అయినా, కాళిదాసు [illegible] మానవ స్వభావ చిత్రణ, [illegible] విశ్లేషణ [illegible] వుండగలదు గనుక."

కాళిదాస మహాకవి సందేశం

జాతీయ సమైక్య సంధాయకమని శ్రీ పతంజలి శాస్త్రి వివరణ

ఉజ్జయిని, నవంబర్ 20— భాషా, ప్రాంతీయ దురభిమానాలతో, సంకుచిత భావాలతో క్షుద్ర విషయాలపై పరస్పరం కలహించుకుంటూ కాలక్షేపం చేయడం మాని, జాతీయ సమైక్యానికి చిహ్నాలైన కాళిదాసు మహాకవి రచనలను [illegible] దేశాభ్యుదయం కోసం కృషి చేయవలసిందిగా ఇండియా మాజీ చీఫ్ జస్టిస్ శ్రీ పతంజలి శాస్త్రి నేడు ప్రజలను ఉద్బోధించారు.

ఇక్కడ కాళిదాసు మహాకవి జయంత్యుత్సవాల సందర్భంగా ఏర్పాటు చేయబడిన చిత్రకళా ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తూ, కాళిదాసును జాతీయ మహాకవిగా పరిగణింపవలసునని, ఆయన అభిప్రాయాలను, సంస్కృతీ విశిష్టతను ప్రజానీకంలో ప్రచారం చేయడానికి ప్రయత్నించాలని ఆయన పేర్కొన్నారు.

దేశంలో ప్రసిద్ధులైన చిత్రకారులు కాళిదాస విరచితమైన "మేఘ సందేశ" కావ్యంలోని ఘట్టాలు ఆధారంగా రచించిన చిత్రాలు ఈ ప్రదర్శనంలో వుంచబడ్డాయి.

శ్రీ పతంజలి శాస్త్రి ఇంకా క్రింది విధంగా వివరించారు:

"కాళిదాసు మహాకవి [illegible] ఆయన కవితా ప్రాశస్త్యాన్ని గురించి [illegible] అందరు ఏకగ్రీవాభిప్రాయాన్ని వెలిబుచ్చడమే తార్కాణం. హిందీలో తులసీదాసు వలె, తమిళంలో కంబర్ వలె, బెంగాలీలో టాగూర్ వలె ప్రతి ప్రాంతీయ భాషలోను మహాకవులు వున్నారు. రవీంద్రనాథ టాగూరును ఇండియాకు [illegible] కవిగా పరిగణించారు. కాని, ప్రధానంగా బెంగాలీ కవి అయినందున, ఈ బిరుదుకు ఆయన పూర్తిగా అర్హుడు కాడని నా అభిప్రాయం.

"ఈ ప్రాంతీయ కవుల రచనలన్నీ ఆయా ప్రాంతాలకు పరిమితం కాగా, కాళిదాస మహాకవి రచనలను మాత్రం కోట్లాదిమంది ఆయన దేశస్థులు పఠించి ఆనందించడమే కాక, విదేశాల వారి ఆదరాభిమానాలను సయితం చూరగొన్నవి.

[మిగతా 2 వ పేజీలో]

ఇండియా-నేపాల్ ఒడంబడిక

ఖట్మండూకు 30 మైళ్ళ దూరంలో హైడ్రో-ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు నిర్మాణానికి

ఖట్మండూ, నవంబర్ 20—ఇండియా, నేపాల్ లు నేడొక ఒడంబడికపై సంతకాలు చేసినవి. ఖట్మండూకు నైరుతి దిశగా 30 మైళ్ళ దూరంలో త్రిశూలీవద్ద హైడ్రో-ఎలెక్ట్రిక్ ప్రాజెక్టును నిర్మించడానికి దీని ఉద్దేశించబడింది. నిర్మాణ వ్యయం మూడున్నర కోట్ల రూపాయలని అంచనా వేయబడింది.

ఖట్మండూనుంచి త్రిశూలీ భారీ యంత్ర సామగ్రి తీసుకొని వెళ్ళడానికి రోడ్డు నిర్మాణం అప్పుడే ప్రారంభమైనది.

కోటాహ్ కు కెనడా ప్రధాని బృందం రాక

ఖీమ్ సింగ్ జీ మహారాజా స్వాగతం

కోటాహ్, నవంబర్ 20— కెనడా ప్రధాని [illegible] ఇక్కడికి [illegible] వచ్చారు. కోటాహ్ మహారాజా, [illegible] స్వాగతం [illegible].

[illegible] ప్రాజెక్టు [illegible] నిర్మింపబడుతున్న [illegible] చూచి వెళ్ళారు. శ్రీ డీఫెన్ బేకర్ ప్రాజెక్టును చూచి ఇండియా ఆర్థిక అభ్యున్నతి పరిష్కరించుకొనడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని, అది ఫలించగలదనే తాను అభిప్రాయపడుతున్నానని చెప్పారు.

కెనడా ప్రధాని బృందంలో డీఫెన్ బేకర్ సతీమణి, కెనడియన్ హైకమిషనర్ లు కూడా వుంటారు.

లూథియానా పరిసర గ్రామాలలో 2 వేల మణుగుల గోధుమ విత్తులు పట్టుకొనబడినవి.

నెల్లూరు జిల్లాలో తుపాన్: సర్కారు జిల్లాలలో భారీగా వర్షాలు

మద్రాసు, నవంబర్ 21—బంగాళాఖాతంలో నిన్న ఏర్పడిన వాయుగుండం తుపాన్ గా పరిణమించి, వాయవ్య దిశగా పయనించి, మద్రాసుకు ఉత్తరంగా 30 మైళ్ళ దూరంలో నేటి మధ్యాహ్నం తీరాన్ని తాకింది.

దీని ఫలితంగా సముద్ర తీర ప్రాంత మంతటా నేడు బాగా వర్షాలు కురుస్తున్నవి. అయితే, ఈ తుపాను శక్తి ఉడిగి, ఉత్తర దిశగా పయాణం చేయవచ్చునని వాతావరణ శాస్త్రజ్ఞులు చెప్పుతున్నారు.

ఈ తుపాను ప్రభావంవల్ల ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరంలోని దక్షిణ జిల్లాలలోను, రాయలసీమలోను వచ్చే 36 గంటలవరకు భారీగా వర్షాలు కురవవచ్చు.

మద్రాసు ఉత్తర తీరంలో కూడా వచ్చే 24 గంటలదాకా వర్షాలు కురవగలవు.

మద్రాసు-బెజవాడ లైన్ లో వర్షాలు

ఆలస్యంగా రైళ్ల రాక

మద్రాసు, నవంబర్ 21—గత రెండు రోజులుగా నగరంలో భారీగా వర్షాలు కురుస్తూ వున్నందున ఉత్తర మద్రాసు, దక్షిణ మద్రాసు ప్రాంతాలలో ఏర్పడ్డ [illegible] మునిగిపోయిన ప్రాంతాలలో అనేక కార్మిక కుటుంబాలవారు నిర్వాసితులైనారు.

ప్రస్తుతం కార్మిక శాఖను నిర్వహిస్తున్న మంత్రి శ్రీ భక్తవత్సలం, లేబర్ కమిషనర్ శ్రీ బాలసుందరంగార్లు కలిసి ఉత్తర మద్రాసులో వరద ముంచెత్తిన ప్రాంతాలను సందర్శించారు.

నేడు మద్రాసు సెంట్రల్ నుంచి బయలుదేరి వెళ్లిన రైళ్లు అన్నీ చాలా ఆలస్యంగా బయలుదేరి వెళ్లినవి. సెంట్రల్ కు వచ్చే రైళ్లు కూడా ఆలస్యంగానే వస్తున్నవి. దారి పొడుగునా వర్షాలు కురుస్తూ వుండడమే దీనికి కారణం. బెజవాడ కంట్రోల్ కు, సెంట్రల్ రైల్వే అధికారులకు కొంతకాలంగా సంబంధం కూడా తెగిపోయింది.

నేటి వుదయం నుంచి వర్షం తగ్గింది. ఆకాశం ఇంకా మబ్బులుగా వున్నప్పటికీ, సాయంత్రం నుంచి అప్పుడప్పుడు ఎండ కూడా వస్తున్నది.

తేనాంపేటలోని కృష్ణారావు వీధిలో ఒక మట్టి ఇల్లు కూలి మూడేళ్ల పిల్ల అలాగే కూరుకుపోయి మరణించింది. ఆ పిల్ల తల్లిని [illegible] చేర్చారు.

ఆంధ్ర బ్యాంకి ఉద్యోగి హత్యకేసు:

హత్య జరిగిన తర్వాత ఆంగ్లో-ఇండియన్ వనిత ఇంట్లో జోగిందర్ మకాం

మద్రాసు, నవంబర్ 21—ఆంధ్ర బ్యాంకి త్యాగరాయనగర్ ఏజెంట్ శ్రీ ఎం. ఎస్. సూర్యనారాయణ హత్య సందర్భంగా సిటీ పోలీసులు సాగిస్తున్న దర్యాప్తు ఫలితంగా గత బుధవారం మధ్యాహ్నం నల్లటి వాక్స్ హాల్ కారు వీర్ రోడ్డుపైన నిర్మింపబడుతున్న రిజర్వు బ్యాంకి భవనాల వద్ద నుంచి వేగంగా వెళ్లిన సమయంలోనే కారులోనే ఆయన హత్య గావింపబడినాడని తెలుస్తున్నది.

రిజర్వు బ్యాంకి నూతన భవనాల నిర్మాణంలో పనిచేస్తున్న కార్మికులు కారులో వెళ్లుతున్న వారు కుమ్ములాడుకోవడం చూచి, ఆ కారు వెనుకనే వెళ్లగా, ఆ కారు [illegible] వెళ్లి పోయిందని "ఆంధ్రప్రభ" విలేకరులకు విదితమైంది.

శుక్రవారం సాయంత్రం 3—20 గంటలకే చింతాద్రిపేటకు తిరిగి వచ్చిన జోగిందర్ [illegible] కూడా పోలీసులకు దొరికాడు.

జోగిందర్ చింతాద్రిపేటలోని ఒక స్త్రీ వుంటున్న ఇంటిలోనే శుక్రవారం వున్నట్లు తెలుస్తున్నది. ఆమె ఆంగ్లో-ఇండియన్ మహిళ. ఆమె కూడా ఇప్పుడు కనుపించడంలేదు.

ప్రస్తుతం పోలీసు కస్టడీలో వున్న నారాయణస్వామి వయస్సు 33 సంవత్సరాలు. చిత్తూరు జిల్లాలోని కాళహస్తి సమీపంలోని ఒక గ్రామానికి చెందినవాడని తెలుస్తున్నది.

నారాయణస్వామి ఇంటర్మీడియట్ వరకే చదువుకున్నాడు. అతనికి ముగ్గురు సోదరులు వున్నారు. పెళ్లి అయింది. ఒక పిల్ల కూడా వుంది. పెళ్లి అయిన వెంటనే ఇంట్లో నుంచి పదివేల రూపాయలు తీసికొని నారాయణస్వామి మద్రాసు నగరానికి పారిపోయి వచ్చినాడట. కొంత కాలం బొంబాయిలో [illegible] వెళ్లాడు. ఆ తర్వాత ఆ డబ్బు [illegible] ఖర్చయిపోయింది.

ఇటీవల ఇతరులను మోసగించడమే నారాయణస్వామి వృత్తిగా వుంది. అయితే ఇంతవరకు అతనికి శిక్ష పడలేదు. అతనిమీద పోలీసు కోర్టులలో చాలా కేసులు వున్నవి. "ఎ. బి. సి." క్లబ్ లో సభ్యుడు. [illegible] క్లబ్ లలో కూడా అతను సభ్యుడు. నారాయణస్వామితోపాటు కారులో ఎక్కి, కనుపించకుండా పోయిన వుత్తరాదివారు ఇద్దరిలోను ఒకడైన [illegible]

(మిగతా 2 వ కాలంలో)

ఆర్డరుతో రు. 50/- [illegible] రు. 11/- [illegible] 10 [illegible] నాయిదా [illegible] 200 [illegible]
BOMBAY MERCANTILE CO.
BOMBAY-23

సంగ్రహ ప్రకటనలు

ఉద్యోగమునకు ధరఖాస్తు

విశాఖపట్నణము జిల్లా [illegible] క్రింద ఏరి వేయుటకు రు. 60—2—100 స్కేలుపై [illegible] దరఖాస్తులు కోరబడుచున్నవి.

(ఎం) ఏ. నరసింహులు నాయుడు,
జిల్లా ఆరోగ్యశాఖాధికారి.
విశాఖపట్నము, 15—11—58.

వైద్య గ్రంథములు

1. ఆయుర్వేద ఇంజక్షన్ చెప్పు. 3 రు.
2. అపరేషను వైద్యము 3 రు.
3. [illegible] వైద్యము 3 రు.

యం. లక్ష్మమ్మ,
తేనెగుంట, చిత్తూరుజిల్లా.

ఆహ్వానము

శ్రీ కృష్ణా, బృందావన పాల సరఫరా వర్తకుల యూనియన్ రి. నెం. 59/58 విజయవాడ వారి ఆధ్వర్యమున
ఆంధ్రప్రదేశ్ పాలు, పెరుగు వర్తకుల మహాసభ
ది 25—11—58 మంగళవారం
విజయవాడ గవర్నరుపేటలో శ్రీ ధనలక్ష్మీ రైస్ మిల్లు ప్రక్క సందులో ఫస్టు యూనియన్ ఆఫీసు ఆవరణలో జరుగును.

రాజమండ్రి పాలు, పెరుగు వర్తకుల యూనియన్ ప్రెసిడెంటు శ్రీ కూని వెంకట్రామయ్యగారు సభకు అధ్యక్షత వహించెదరు.
గాన సభ్యులు ప్రతి పాలు పెరుగు వర్తకులు, అభిమానులు యెల్లరు దయచేసి సభను జయప్రదము జేయ ప్రార్థన. ఇట్లు,
అట్లూరు నాగయ్య, ప్రెసిడెంటు.

కావలెను

ఒక సుప్రసిద్ధ వ్యాపార సంస్థకు సేల్స్‌మెన్ కావలెను—పారితోషికము సుమారు రు. 140. పరైనవారికి మంచి పురోభివృద్ధి—వయస్సు—22—30 సం.ల మధ్య వుండవలెను. నగదు సెక్యూరిటీ రు. 1,000 కట్టవలెను. మెట్రిక్యులేషన్ గాని, దానికి సమానమైన పరీక్షగాని కనీస విద్యార్హత కలిగివుండవలెను. తెలుగు తెలిసివుండాలి. ఒరియా కూడ తెలిసినవారికి ప్రాముఖ్యమివ్వబడును. స్వదస్తూరిలో దరఖాస్తులు పంపండి. బాక్సు నం. 369, కేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు—2.

ఉత్తరాదిలో ఒక నూలు మిల్లులో రీలింగ్ మాస్టర్ ఉద్యోగానికి దరఖాస్తులు కోరబడుతున్నవి. పై హోదాలో కనీసము 5 సం.ల అనుభవమున్నవారు దరఖాస్తులు పెట్టుకొనవలెను. అర్హతలు, అనుభవము, అంగీకారయోగ్యమైన కనీస వేతనం మొదలైన పూర్తి వివరములతో దరఖాస్తులు దిగువ అడ్రెసుకు పంపుకొనవలెను. బాక్సు నం. 370, కేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు—2.

సదవకాశము

ప్రీ యూనివర్శిటీ, మెట్రిక్, ఎస్.ఎస్.ఎల్.సి. ప్యాసు అయినవారును, తప్పినవారును మా కాలేజి కేంద్రమున 1959 జనవరి, ఏప్రియల్‌లలో జరుగు డి. కాం. (డిప్లొమా ఇన్ కామర్సు) (ఢిల్లీ, బొంబాయి) పరీక్షలకు చదువ నర్హులు. ఇంటర్ డి. కాం. ప్యాసు అయినవారు బి. కాం. చదువవచ్చును. ఈ పరీక్షలు ప్యాసు అయినవారికి ఉద్యోగావకాశములు గలవు. ఆంధ్ర యూనివర్శిటీ బి. ఎ., బి. కాం, ఇంటర్, పి. యు. సి. మెట్రిక్ మార్చి 1959 పరీక్షలకు అన్ని గ్రూపు సబ్జక్టులలో సలక్షణమైన శిక్షణ యివ్వబడును. సీట్లు పరిమితము. వివరములకు 25 న. పై. పంపవలయును.

ప్రిన్సిపాల్, జనతా కాలేజి,
నాజ్ రోడ్డు, గుంటూరు—1.

పబ్లిక్ సర్వీసు కమిషన్ చర్యలు

శాసనసభ చర్చించలేదా?

బెంగుళూరు, నవంబర్ 20—పబ్లిక్ సర్వీసు కమిషన్ చర్యలను శాసనసభ సవాలు చేయగలదా అన్న ప్రశ్న నేడు మైసూరు అసెంబ్లీలో వుదయించింది.

ప్రొవిషనల్ల నియామకాల్ని సంబంధించిన ఒక ప్రశ్నను ఒక సభ్యుడు నేడు అడుగగా, పబ్లిక్ సర్వీసు కమిషన్ చర్యలను శాసనసభ సవాలు చేయగలదా అన్న పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను ఒక కాంగ్రెస్ సభ్యుడు తెచ్చాడు. అందుమీదట స్పీకర్ రూలింగ్ ఇస్తూ పబ్లిక్ సర్వీసు కమిషన్ చర్యలను విమర్శించే అధికారం శాసనసభకు లేదని చెబుతూ, ఆ సంగతి చర్చించే అధికారం శాసనసభకు కలదని సభ్యులు అభిప్రాయపడుతూవుంటే, ఆ సమస్యను తాను పరిశీలించగలనన్నారు. కాగా అసలు ప్రశ్నను స్పీకర్ వాయిదా వేశారు.

హైదరాబాద్, నవంబర్ 20—సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌వారు, శ్రీ మహమ్మద్ సిద్దికీ గోహత్య నిషేధానికి వెంటనే రాష్ట్రం మొత్తంమీద చర్యలు తీసుకోవాలని కోరుతున్న తీర్మానాన్ని త్వరలో చర్చించనున్నారు. హైదరాబాద్ కార్పొరేషన్ ఇదివరకే ఇలాంటి తీర్మానం చేసింది.

ఆంధ్రప్రభ
ఎడిటర్ నార్ల వెంకటేశ్వర రావు
1958 నవంబర్ 22 శనివారం

అసలు సమస్య

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం ముఖ్యంగా ఎందుచేత తలపెట్టబడిందో, దానివల్ల విశేష ప్రయోజనాలను పొందవలసిన ప్రజల పరిస్థితులు ఏవేవో, అవి సమగ్రంగా నెరవేరక పోవడంవల్ల వచ్చే నష్టమేమో పూర్తిగా గ్రహించిన పక్షంలో తుంగభద్ర ఎగువ కాల్వ నిర్మాణంలో తొలి దశకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఈ మధ్య మంజూరు చేసిందని ఇరిగేషన్ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ మొన్న లోకసభలో ప్రకటించి వుండేవారు కాదు.

12 కోట్ల రూపాయల ఖర్చుతో పూర్తికాగల తొలి దశ పథకం నిర్మాణంవల్ల ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రాలు రెంటిలో 183 వేల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యాలు ఏర్పడగలవనీ, పై పథకం స్వయం పోషకమనీ, ఎగువ కాల్వ నిర్మాణానికి సంబంధించిన మొత్తం పథకాన్ని ప్రభుత్వం మంజూరు చెయ్యకపోవడానికి ధనాభావమే కారణమనీ ఇరిగేషన్ డిప్యూటీ మంత్రి వివరించి చెప్పారనుకోండి.

ఎగువ కాల్వకు సంబంధించిన మొత్తం ప్రాజెక్టు కింద ఆంధ్రప్రదేశ్‌లో 277 వేల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యాలు లభించవలసి వుండగా, తొలి దశను మాత్రమే మంజూరు చెయ్యడంవల్ల, మైసూరు భాగం పోను, ఆంధ్ర ప్రదేశ్‌లో 1,13,500 ఎకరాలకు మాత్రం నీరు సరఫరా కాగలదు. ఇందువల్ల గండికోట పైర్ నిర్మాణాన్ని, కడప ఉత్తర-దక్షిణ కాల్వలను, గుంతకల్లు బ్రాంచి కాల్వలను విరమించవలసి వస్తుందని రాష్ట్రి ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు నిన్న తెలియజేశారు.

తరతరాలుగా క్షామ బాధకు లోనౌతున్న రాయలసీమ ప్రజల సంక్షేమానికిగానే ఇప్పటికి సుమారు ఏ వంద సంవత్సరాల కిందటనో తుంగభద్ర నదీజలాల వినియోగాన్ని గురించి తొలి యోచనలు జరిగాయి. అయితే, ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వాధికారంలో అనేక అంతరాయాలు కల్గడంవల్ల 1944 లో ప్రాజెక్టు పని ప్రారంభమై, 1953 లో కాని కొన్ని కాల్వలతో సహా ఆనకట్ట నిర్మాణం పూర్తికాలేదు.

రాష్ట్రాల పునర్నిర్మాణం ఫలితంగా బళ్లారి జిల్లాలో అధిక భాగం మైసూరుకు సంక్రమించడంతో తుంగభద్ర ప్రాజెక్టు హెడ్‌వర్క్స్ మైసూరుకు చెందిందనుకోండి. అంతేకాక, ఎగువ కాల్వ నిర్మాణం విషయం కూడా ఆంధ్ర, మైసూరు రాష్ట్రాల మధ్య వివాదగ్రస్తమైంది. కాని చివరకు 1956 లో ఉభయ ప్రభుత్వాలు పరస్పరం జరిపిన సంప్రతింపుల ఫలితంగా ఎగువ కాల్వ నిర్మాణానికి మైసూరు సమ్మతించింది. పై ఒడంబడిక ననుసరించి ఎగువ కాల్వ నీటిలో నూటికి 65 పాళ్లు ఆంధ్ర ప్రాంతానికి, మిగిలింది మైసూరుకు లభ్యం కావాలి.

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం జరగాలని చిరకాలంగా ఆంధ్రులు ఆందోళన చేసినా, ఎగువ కాల్వ నిర్మాణాన్ని గురించి వారు మైసూరుతో ఒడంబడిక సాధించినా, తుంగభద్ర నీటిని క్షామపీడితమైన రాయలసీమలో సాధ్యమైనంత ఎక్కువ ప్రాంతానికి అందచేసి, అక్కడి ప్రజల ఆకటి చిచ్చును ఉపశమింప చెయ్యాలన్నదే ప్రధానోద్దేశం. దానిని స్పష్టపరచడానికే ప్రాజెక్టు సంబంధించిన పూర్వాంశాలను తిరిగి ఇప్పుడు మేము సంగ్రహంగా పేర్కొన్నాము.

అయితే, మొన్న లోకసభలో ఇరిగేషన్ ఉపమంత్రి శ్రీ హాథీ ప్రకటించినట్టు ఎగువ కాల్వ నిర్మాణాన్ని ప్రస్తుతం తొలి ఘట్టానికి మాత్రమే పరిమితం చేసిన పక్షాన రాయలసీమలో కాటక బాధలకు విశేషంగా ఆకరమైన కడప జిల్లా వంటి ప్రాంతాన్ని ఉపేక్షించడం జరుగుతుంది. తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణోద్దేశానికే ఇది భంగకరమని చెప్పక తప్పదు.

ఇంతకూ, ఎగువ కాల్వ నిర్మాణంలో తొలి దశను మాత్రమే మంజూరు చేసి ఆంధ్రప్రదేశ్‌లోని అత్యంత క్షామపీడిత ప్రాంతానికి ఇరిగేషన్ సౌకర్యాలను నిరాకరించడంవల్ల కేంద్ర ప్రభుత్వం మిగల్చగల్గేది 9 కోట్ల రూపాయలేనట. ఈ ద్రవ్యాన్ని వెచ్చించడం మూలంగా ప్రజల బాధా నివారణం మాట అటుంచి, అధిక ఆహారోత్పత్తికూడా సాధించవచ్చునన్న విషయాన్ని గుర్తుంచుకున్న పక్షాన 9 కోట్ల రూపాయల ఖర్చుకు ప్రభుత్వం వెనుదీయవలసిన అవసరం వుండదు.

ప్రణాళికకింద ప్రధాన పరిశ్రమలకు తగినంత ద్రవ్యం సమకూర్చుకోవలసిన మాట వాస్తవమే. అయినా, పారిశ్రామికాభివృద్ధికి వ్యవసాయం తల్లివేరు వంటిదనీ, పంటల అధికోత్పత్తి జరిగినప్పుడే పరిశ్రమలకు పునాది ఏర్పడగలదనీ, వ్యవసాయోత్పత్తి తగ్గినట్లయితే ఆ మేరకు ప్రజలు ఎక్కువ భారాన్ని మోయవలసి వుంటుందనీ ప్రధాని పండిట్ నెహ్రూ ఇదివర కెన్నిమారులో ఉద్ఘాటించారు.

అంతేకాదు: ఏటేట ఆహారం నిమిత్తంగా కోట్లకొలది రూపాయలను చెల్లించుకొనడం మూలంగా, విదేశ మారకం చిక్కులు మిక్కుటమై, ప్రణాళికా నిర్వహణలో ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి కావడం లేదా? అందుచేత నేకదా, సాధ్యమైనంత త్వరలో దేశం ఆహార స్వయం సమృద్ధిని సాధించడం అత్యవసరమని అనుదినం మన నాయకులు ఉద్ఘోషించడం.

ఆంధ్రప్రదేశ్‌లో ఆధికోత్పత్తి సాధనకై వెచ్చించబడిన ప్రతి నయాపైసాకు తగు ప్రతిఫలం కన్పిస్తున్నదని ప్రత్యేకించి చెప్పవలసిన పని లేదు. ఆంధ్రప్రదేశ్‌లోని నదీజలాన్ని పూర్తిగా వినియోగించినప్పుడు ఆంధ్ర ప్రాంతంవలె ఆహార స్వయం సమృద్ధికి తోడ్పడగల రాష్ట్రం మరొకటి ఉండబోదని నిర్వివాదం.

అందుచేత, ఏ దృష్టినిబట్టి చూచినా, ఎగువ కాల్వ నిర్మాణానికి సంబంధించిన సమగ్ర పథకాన్ని ఇప్పుడే మంజూరు చేసి, తుంగభద్ర నీటివల్ల రాయలసీమకు పూర్తి ప్రయోజనం అమరేటట్టు చూడడం అవసరం. ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఒప్పించగలదనే నమ్ముతున్నాము.

పార్లమెంటు నుంచి చైనీస్ రచయిత్రికి ఉద్వాసన

పెకింగ్, నవంబర్ 19—"మితవాది"గా కిందటి సంవత్సరం నిరసించబడిన ప్రముఖ చైనీస్ కమ్యూనిస్టు రచయిత్రి టింగ్ లింగ్ చైనీస్ నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (చైనా పార్లమెంటు) సభ్యత్వంనుంచి తొలగించబడినట్టు నేడిప్పుడు తెలుస్తున్నది.

చైనా ఈశాన్య కోస్తాలోని షాంటుంగ్ రాష్ట్రంనుంచి వచ్చే జనవరిలో సమావేశం కాగల రెండవ చైనీస్ పార్లమెంటుకు జరిగిన 77 మంది ప్రతినిధుల ఎన్నికకు సంబంధించిన వార్తను ప్రచురిస్తూ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "పీపుల్స్ డెయిలీ" పై విషయాన్ని వెల్లడించింది.

పరిస్థితి అనుకూలిస్తే బెనారెస్ యూనివర్శిటీ పునఃప్రారంభం

—లోకసభలో మంత్రి హామీ

న్యూఢిల్లీ, నవంబర్ 20—నేడు లోకసభలో [illegible] ప్రశ్నలు జరిగిన తర్వాత కూడా బెనారెస్ విశ్వవిద్యాలయం మరల ఎప్పుడు తెరవబడేదీ స్పష్టంగా తెలియలేదు.

విద్యాశాఖా మంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి సమాధానం చెప్పేందుకు పరిస్థితులు చక్కబడిన తర్వాత విశ్వవిద్యాలయం ఎప్పుడు తెరచేది నిర్ణయించవలసింది విశ్వవిద్యాలయం నిర్వాహక వర్గమేనని మాత్రమే.

నేను పర్యటించి [illegible] సభ్యులు ఎక్కువమంది యూనివర్శిటీని వెంటనే తెరవాలని కోరారు. యూనివర్శిటీ మూసివేయడం వల్ల 10 వేల మంది విద్యార్థుల చదువు [illegible] ధ్వంసమౌతున్నాయి. [illegible] వెంటనే తెరవాలని సభ్యులు కోరుతుండగా, విద్యాశాఖా మంత్రి డాక్టర్ శ్రీమాలి విశ్వవిద్యాలయం ఎప్పుడు తెరచేదీ స్పష్టంగా తెలుపలేదు. విశ్వవిద్యాలయం సాధ్యమైనంత త్వరలో తెరవడానికి ప్రయత్నిస్తానని మాత్రమే ఆయన అన్నాడు. కాని, తను మాత్రం విశ్వవిద్యాలయ కార్య నిర్వాహక వర్గాన్ని విశ్వవిద్యాలయాన్ని తెరువవలసిందిగా కోరానని స్పష్టపరిచాడు. ఆ విషయం నిర్ణయించవలసింది కార్యనిర్వాహక వర్గమేనని, సామూలు పరిస్థితులు ఏర్పడగానే విశ్వవిద్యాలయం తెరువబడుతుందని నిర్వాహకవర్గంలోని ప్రముఖులు పార్లమెంటు సభ్యుల వాంఛితాలను ఇతర విషయాలను పర్యాలోచించి ప్రస్తావిస్తారని భావిస్తున్నానని అన్నాడు.

బెనారెస్ విశ్వవిద్యాలయం మూసివేతపై చర్చను డాక్టర్ రామ్ సుభగ్‌సింగ్ (కాంగ్రెస్) ప్రారంభించాడు. చర్చలు అతి తీవ్రంగా జరిగాయి. విశ్వవిద్యాలయం మూసివేయ వలసిన పరిస్థితిని వివరించేటప్పుడు ఇతర ప్రశ్నలకు సమాధానం చెప్పేటప్పుడు డాక్టర్ శ్రీమాలీని, కాంగ్రెసు సభ్యులు ప్రతిపక్ష సభ్యులు కూడా వెక్కిరించారు. కొందరు సభ్యులు మంత్రిచెప్పిన వివరాలను సవాలుచేసి, తమకు చేరిన వివరాలు విభిన్నమైనవని అన్నారు.

ఈ చర్చకు లోగడ నిర్ణయించబడిన రెండున్నర గంటల వ్యవధి అయిపోయి, అధిక సంఖ్యాకులు కోరడంవల్ల మరొక గంటకూడా కేటాయించబడింది. రోజంతా ఈ చర్చకు కేటాయించబడాలని కొందరు కోరారు. కాని, స్పీకరనుమతించ లేదు.

విశ్వవిద్యాలయాన్ని మూసివేయాలని కార్యనిర్వాహక వర్గం చేసిన నిర్ణయాన్ని మంత్రి శ్రీమాలి, కొందరు కాంగ్రెసు సభ్యులు సమర్థించగా, కొందరు విద్యార్థుల చర్యలవల్ల అధిక సంఖ్యాకులు బాధపడడం ఉచితంకాదని ప్రతిపక్ష సభ్యు లన్నారు.

శ్రీ హేమ్‌బారువా (ప్రజా-సోషలిస్టు) ప్రసంగిస్తూ, విశ్వవిద్యాలయం మూసివేత నిరంకుశ విధానమని విమర్శించగా, మిస్ మణిబెన్ పటేల్ (కాంగ్రెస్) విశ్వవిద్యాలయంలోని దుష్టశక్తుల తొలగేవరకు తెరవరాదని అన్నది. పలుపురు వైస్ ఛాన్సలర్ల వినుగుతో వెళ్లిపోవకాన్ని బట్టి, అక్కడి పరిస్థితి ఎలా వున్నదీ స్పష్టమవుతుందని అవసరమైనన్నాళ్లు ఒకటి, రెండు, మూడు సంవత్సరాలుపాటు మూసివున్నా సరవాలేదని ఆమె అన్నది.

ఇప్పటి వైస్-ఛాన్సలర్ ఉడుపాను తొలగించవలెనని డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ కోరాడు. శ్రీ ఆర్. కె. ఖాదిల్‌కర్ (స్వతంత్ర), శ్రీ హేమ్‌బారువా (ప్రజా-సోషలిస్టు) సమర్థించారు. పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ (కాంగ్రెస్) ప్రసంగిస్తూ, వైస్‌ఛాన్సలర్ రాజీనామాను వెంటనే అంగీకరించడం అభిలషణీయమని లోకసభ సభ్యులందరూ కోరుతున్నారని అన్నాడు. విద్యామంత్రి సమాధానంచెబుతూ, విద్యార్థుల ఒత్తిడిమూలానా, ఇతర వర్గాల నిర్బంధంవల్లనో వైస్-ఛాన్సలర్ తొలగిపోవడానికి వీలులేదన్నాడు. వైస్-ఛాన్సలర్ రాజీనామా పరిస్థితి ముందులాగే వుందని, ఆయన రాజీనామా యిచ్చాడని, కాని ప్రభుత్వమే పదవిలో వుండవలసిందిగా కోరిందని అన్నాడు.

శ్రీ బ్రిజ్‌సింగ్ (సోషలిస్టు) ప్రసంగిస్తూ, పార్లమెంటు సభ్యుల సంఘం విశ్వవిద్యాలయానికి వెళ్లి విశ్వవిద్యాలయం మరల తెరవడానికి తగిన పరిస్థితులు కల్పించాలని సూచించాడు. ఈ సూచనను బెనారెస్ యూనివర్శిటీ మాజీ వైస్-ఛాన్సలర్ శ్రీ గోవిందమాలవీయ సమర్థిస్తూ, ఇలాంటి సంఘం వాస్తవ విషయాలను తెలుసుకోగలదని, మంత్రి చెప్పిన వివరాలను పలువురు సవాలు చేశారు కనుక అలాంటిసంఘాన్ని పంపడం ఉచితమని అన్నాడు. కాని, శ్రీ హెచ్. సి. దాసప్ప (కాంగ్రెస్) అలాంటి సంఘాన్ని నియమించడం చెడ్డ సంప్రదాయాన్ని ఏర్పాటుచేయడం వంటిదన్నాడు.

విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి జోక్యం చేసుకొని, రాజకీయ నాయకులు యూనివర్శిటీ వ్యవహారాలలో జోక్యం చేసుకోనకపోతే, త్వరలోనే తెరవబడుతుందని అనగా ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా నిరసించారు.

శ్రీ బ్రిజ్‌రాజ్‌సింగ్ మంత్రి ఆక్షేపణ నిరాధార మన్నాడు. విశ్వవిద్యాలయాల వ్యవహారాలలో రాజకీయ పక్షాలు జోక్యం చేసుకుంటున్నవనడం పొరపాటని అన్నాడు. సాధారణంగా ఇలాంటి ఆరోపణలు చేసినప్పుడు, ప్రతిపక్షాల జోక్యమని ధ్వనిస్తుంది కాని, నిజానికి కాంగ్రెస్ నాయకులే ఎక్కువగా జోక్యం చేసుకుంటున్నారని అన్నాడు.

శ్రీ రఘునాథ్‌సింగ్ (కాంగ్రెస్) బెనారస్ విశ్వవిద్యాలయంలోని ఇప్పటి పరిస్థితికి రాజనీతిజ్ఞులను దూషించడం వల్ల ప్రయోజనం లేదని, దేశంలో ప్రజాస్వామ్యం వున్నంతవరకు విద్యార్థులు, విద్యాలయాలు ఏదో ఒక రాజకీయ పక్షాలతో సంబంధం వుంచుకోవడం సహజమని అన్నారు.

రామ్‌సుభగ్‌సింగ్:—ఒకప్పుడు జాతీయతకే కంచుకోటగా వున్న బెనారెస్ విశ్వ విద్యాలయం నేడు సాయుధ పోలీసుల కోటగా వున్నదని, విద్యార్థులు, ఉపాధ్యాయుల శీలం గురించి చేసిన ఆరోపణలు పునఃసంహరించుకోవాలి. పోలీసులను

విశ్వవిద్యాలయానికి పిలిపించడమే ఒక ఘోరం. సెలవులు కోరిందే, విద్యార్థులు [illegible] అన్నారు కూడా.

తర్వాత [illegible] ప్రశ్నోత్తరాల [illegible] డాక్టర్ శ్రీమాలి విశ్వవిద్యాలయాన్ని మూసివేయడానికి కార్యనిర్వాహక వర్గం చేసిన నిర్ణయాన్ని సమర్థిస్తూ, విశ్వవిద్యాలయంలో జరుగుతున్న సంఘటనల ఫలితంగా అంతకన్నా గత్యంతరం కనిపించడం లేదని అన్నారు.

కార్యనిర్వాహక వర్గం చర్యలను ఇంతగా విమర్శించిన వారు విద్యార్థుల చర్యలను గురించి ఒక్క మాట కూడా అనలేదని, విద్యార్థులతో తమ ఉపాధ్యాయులను, వైస్-ఛాన్సలర్‌ను ఎన్నుకొనడానికి అవకాశం ఇవ్వాలా అని ఆయన ప్రశ్నించాడు. మన విశ్వవిద్యాలయాల వ్యవహారాలను సరిచేసుకోకపోతే, పరిస్థితి ప్రమాదకరం కాగలదని అన్నారు.

చర్చలు శుక్రవారానికి వాయిదా పడ్డాయి.

ఒరిస్సా రాజకీయ పరిస్థితి

నివేదికలకై హైకమాండ్ నిరీక్షణ

న్యూఢిల్లీ, నవంబర్ 20—ఒరిస్సా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బిరేన్ మిత్రా [illegible] కాంగ్రెస్ [illegible] నుండి, ఒరిస్సా ముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ నుండి నివేదికల కోసం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎదురు చూస్తున్నది.

ఒరిస్సా కాంగ్రెస్ నాయకులతో చర్చించడానికి నేడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేబర్ వాళ్లు ప్రయత్నించారు. కాని, సెలిపోన్ లైన్లు సరిగా లేనందున ఆయన కృషి ఫలించలేదు.

ఒరిస్సా రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులను కాంగ్రెస్ హైకమాండ్‌కు వివరించడానికై ఒరిస్సా పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ బీరేంద్ర సాహు రేపు ఇక్కడికి రానున్నారు.

తగినంత గట్టి కారణాలు వుంటేనే తప్ప ఒరిస్సాలో తిరిగి ఎన్నికలు జరపాలన్న సూచనను కాంగ్రెస్ హైకమాండ్ ఆమోదించజాలదని తెలుస్తున్నది.

లండన్‌లో గల లోకమాన్య బాలగంగాధర తిలక్ జయంత్యుత్సవాల కమిటీ కార్యదర్శి బొంబాయిలో బుధవారంనాడు ఒక ప్రకటన చేస్తూ లండన్‌లో తిలక్ స్మారక చిహ్నాన్ని స్థాపించడానికై ఇండియాలో విరాళాలు వసూలు చేయడానికి ఏర్పడిన కమిటీకి అధ్యక్షుడుగా వుండడానికి మైసూరు మహారాజాఆమోదించినా రన్నారు.

ప్రయివేట్ విద్యుచ్ఛక్తి సంస్థల జాతీయకరణ

లోకసభలో విభిన్నాభిప్రాయాల ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 20—ప్రయివేట్ విద్యుచ్ఛక్తి సంస్థలను జాతీయం చేయాలని [illegible] నేడు లోకసభలో సభ్యులు విభిన్నాభిప్రాయాలు ప్రకటించారు.

విద్యుచ్ఛక్తి సరఫరా బిల్లును జాయింట్ సెలెక్ట్ కమిటీ పరిశీలనకు పంపవలెనని ప్రభుత్వ ప్రతిపాదనపై నేడు లోకసభలో చర్చ జరిగింది. రేపు కూడా చర్చ కొనసాగించబడుతుంది.

మొదట శ్రీ సి. ఆర్. రామకృష్ణన్ (కాంగ్రెసు—మద్రాసు) మాట్లాడుతూ విద్యుచ్ఛక్తి సరఫరాను ప్రభుత్వమే గుత్తగా తీసుకొంటే విత్తం వస్తున్న ప్రవర్తించి వినియోగదార్ల అవసరాలను తీర్చుతుందని విమర్శించాడు. కోయంబత్తూరులో నాలుగేళ్లనుంచి విద్యుచ్ఛక్తి రేట్లను తగ్గించాలని, దానిని తొలగించవలసిందని ఎంత అభ్యర్థించినా తన పర్యలు తీసుకోబడ లేదని ఆయన విమర్శించాడు.

పండిట్ ఠాకూర్ దాస్ భార్గవ (కాంగ్రెస్—పంజాబ్) మాట్లాడుతూ జాతీయకరణవల్ల లోకానికి, సమర్థంగా విద్యుచ్ఛక్తి సప్లయి చెయ్యడం సాధ్యమైతే ప్రయివేటు రంగంలో జాతీయం చెయ్యవచ్చునన్నాడు.

విద్యుచ్ఛక్తి రేట్లు దేశమంతటా ఒకే విధంగా వుండాలని శ్రీ హరీష్‌చంద్ర మాథుర్ (కాంగ్రెస్—రాజస్థాన్) సూచించాడు.

ప్రయివేట్ విద్యుచ్ఛక్తి సంస్థలను జాతీయం చెయ్యాలని శ్రీ సాధన్ చంద్ర గుప్త (కమ్యూనిస్టు—పశ్చిమ బెంగాల్) నొక్కి వక్కాణిస్తూ ఈ సంస్థలలోని కార్మికులకు లాభాలలో వాటా యివ్వడానికి, రేట్లు తగ్గించడానికి చట్టం చెయ్యా లన్నాడు.

జాతీయకరణవల్ల రేట్లు పెరిగి, సమర్థత తగ్గుతూ వున్నందువల్ల విద్యుచ్ఛక్తి సంస్థలను జాతీయం చెయ్యరాదని శ్రీ వాజపేయి (జనసంఘం—యు. పి.) వక్కాణించాడు.

పంచవర్ష ప్రణాళికలో పెక్కు విద్యుచ్ఛక్తి ప్రణాళికలు చేర్చకపోవడంవల్ల శ్రీ హెచ్. సి. దాసప్ప (కాంగ్రెస్—మైసూరు) విచారం ప్రకటించాడు.

నడుస్తున్న రైలులో సరకుల అపహరణ

హైదరాబాద్ కోర్టులో ముగ్గురిపై నేరం ఆరోపణ

హైదరాబాద్, నవంబర్ 20—నిన్న ఇక్కడ రైల్వే స్పెషల్ మేజిస్ట్రేట్ కోర్టులో ముగ్గురు వ్యాగన్ లిఫ్టర్లు రాజులు, పెద్ద మల్లయ్య, మహమ్మద్ యాసిన్‌లపై చార్జిషీట్ దాఖలు చేయబడింది.

"నడుస్తున్న రైలులోగల సరకులనుంచి విలువగల వస్తువులు దొంగిలించబడిన సందర్భంలో ఈ ముగ్గురు వ్యక్తులపై నేరం ఆరోపింపబడింది.

ప్రాసిక్యూషన్ వాదమిది:

బొంబాయిలోని కొన్ని కంపెనీలచే ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలలోని కొందరు వర్తకులకు, దాదాపు 7,000 రూపాయల విలువగల మోటార్ విడిభాగాలు, విద్యుచ్ఛక్తి సామగ్రి, సైకిల్ విడిభాగాలు, విలువైన పరికరాలు ప్యాసింజర్ రైలులో పంపబడినవి.

కాజీపేట, పెండ్యాల రైలు స్టేషన్ల మధ్య ముద్దాయిలు పార్సిల్ వ్యాన్‌లో ప్రవేశించి ఏడు మూటల వస్తువులను క్రిందికి తోసివేశారు. వారు ఆవస్తువులను ఎత్తుకొని పోయి ఒక్కొక్కటి 1,400 రూపాయల విలువగల కొన్ని లెవెలింగ్ పరికరాలను, ఇతర సామగ్రి వరంగల్లు, కాజీపేటలలో అమ్మినారు.

దాల్మియా కంపెనీల వ్యవహారాల దర్యాప్తు

లోకసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, నవంబర్ 20—దాల్మియా కంపెనీల వ్యవహారాలను విచారిస్తున్న కమిషన్ కొంతవరకు న్యాయ విచారణ సంఘం కనుక దాని నివేదిక ఎప్పుడు ప్రభుత్వానికి అందగలదో చెప్పడం కష్టమని నేడు లోకసభలో ఒక ప్రశ్నకు వాణిజ్య, పరిశ్రమల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సతీశ్‌చంద్ర సమాధానం చెప్పారు.

ఈ కమిషన్ ఆదిలో సెప్టెంబర్ నెలాఖరు వరకే నియమించబడిందని కూడా ఆయన అన్నారు.

దాల్మియా కంపెనీలు నిర్వహిస్తున్న బొగ్గు గనులు కొన్ని ఇటీవల మూసివేయబడినవని వివరిస్తూ, వాటి సంగతి కూడా విచారించాలని కమిషన్‌ను కోరగలరా అని శ్రీ టి. బి. విఠల రావు ప్రశ్నించగా, ఆ సంగతి కమిషన్‌తోనే చర్చించవలసి వుంటుందని శ్రీ సతీశ్‌చంద్ర జవాబు చెప్పారు.

దాల్మియా నగర్‌లో దాల్మియా కింద గల సంస్థల సంగతి కూడా ఈ కమిషన్ విచారించగలదా అని శ్రీ ఎస్. ఎల్. బెనర్జీ ప్రశ్నించగా, ఆదిలో 9 కంపెనీల వ్యవహారాలను మాత్రమే విచారణ చేయవలసిందిగా కమిషన్ కోరబడిందని, దాల్మియా—జైన్ కంపెనీని కూడా కమిషన్ పరిధిలో చేర్చిందని, దాల్మియా నగర్‌లోని దాల్మియా కంపెనీలు ఇందులో చేర్చబడలేదని శ్రీ సతీశ్‌చంద్ర అన్నారు. ఏ కంపెనీని గురించి అయినా సభ్యులకు ఏదైనా సమాచారం తెలిస్తే దానిని కమిషన్‌కు పంపవచ్చునని కూడా ఆయన అన్నారు.

ఈ కమిషన్ విచారణలో ఇంకొక కంపెనీని దేనినైనా చేర్చవలెనంటే ఆ విషయం ప్రభుత్వం దృష్టికో, లేదా కమిషన్ దృష్టికో సభ్యులు తేవలసి వుంటుందని స్పీకర్ అన్నారు.

కమిషన్ విచారణాంశాలలో దాల్మియాకు చెందిన కంపెనీలను చేర్చడానికి అవకాశం కలదని, అందుచేత సభ్యులు ఈ విషయమై కమిషన్‌కు సూచించడమే మంచిదని స్పీకర్ అన్నారు.

బొంబాయి, మైసూర్ సరిహద్దు వివాదం

త్వరలోనే రెండు రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు సభ్యుల సమష్టి చర్చ

('ఆంధ్ర ప్రభ' ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, నవంబర్ 20—

ఇండియా పార్లమెంటులో మైసూరు సభ్యులకు, సంయుక్త మహారాష్ట్ర సమితికి చెందిన బొంబాయి సభ్యులకు మధ్య రెండు రాష్ట్రాల సరిహద్దు వివాదంపైన సమాధానం కుదుర్చుకోగల అవకాశాలను పరిశీలించే నిమిత్తం త్వరలోనే సమష్టి సమావేశం జరగగలదని తెలుస్తున్నది.

సమితి సభ్యులు కేంద్రప్రభుత్వం హోం మంత్రి పండిట్ పంత్‌ను నేటి మధ్యాహ్నం కలుసుకున్నప్పుడు ఈ మేరకు జరిగిన సూచనను అంగీకరించారు. వీరు త్వరలోనే మైసూరు రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులకు ఆహ్వానాలు అందజేస్తున్నారు.

సత్యాగ్రహం విరమించవలసిందిగా పండిట్ పంత్ వీరిని ముఖాముఖిగా కోరినప్పటికీ, దానిని కొనసాగించడం వల్ల తన కార్యభార నిర్వహణ కష్టసాధ్యమౌతున్నదని ఆయన సూచించారు.

ప్రస్తుతం సరిహద్దు వివాదం పట్ల ఆక్షేపణ సూచనగా సాగుతున్న సత్యాగ్రహాన్ని, యింతకు ముందు ప్రకటించిన విధంగా తీవ్రం చెయ్యబోమని సమితి సభ్యులు హోం మంత్రికి వాగ్దానం చేశారు. రెండు సంవత్సరాలుగా ఎటూ తెగకుండా వున్న సరిహద్దు వివాదాన్ని ప్రజల దృష్టికి గొనిరావడంకోసమే సత్యాగ్రహం ప్రారంభించబడిందని వారు వివరించారు.

ఇండియా ప్రభుత్వం ఉభయ పక్షాల మధ్య ఒడంబడిక కుదరడానికి సత్యాగ్రహ విరమణను ఒక షరతుగా పెట్టక, పరిష్కారానికి తోడ్పడాలని వీరు సూచించారు కూడా.

ఈ సమస్యా పరిష్కారానికై ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య చర్చలు ప్రారంభం కావడానికి తాను లోగడ చేసిన ప్రయత్నాలను వివరిస్తూ, తనకు దీని పరిష్కారం పట్ల ఆశాభావం కలదని, డిసెంబర్ మాస మధ్యంలో మండల సంఘ సమావేశం సందర్భంగా ఈ సమస్యలను తిరిగి చర్చించగలనని పండిట్‌పంత్ అన్నారు.

పండిట్ పంత్ తిరిగి మైసూరుకు చెందిన పార్లమెంటు సభ్యులను కలుసుకోవచ్చునని తెలుస్తున్నది. మైసూరు సభ్యులు నేడు తమలో తామే ఈ సమస్యను గురించి చర్చించుకున్నారని, సరిహద్దు వివాద పరిష్కారానికై ఏ పద్ధతైనా ప్రారంభం కావడానికి ముందు సత్యాగ్రహం విరమించబడాలంటూ అంతకు ముందు చేసిన నిర్ణయాన్ని పునరుద్ఘాటించారనీ విదితమౌతున్నది. బెల్గాం, నిపాణి, కార్వార్‌ల విషయంలో యథాపూర్వ పరిస్థితే వుండాలని కూడా వీరు సూచించారు.

మూడు పద్ధతులు

ఉభయ రాష్ట్రాల సభ్యులతోను జరిపిన చర్చల సందర్భంగా పండిట్ పంత్ మూడు ప్రత్యామ్నాయ పద్ధతులు సూచించారని విదితమౌతున్నది. అందులో ఒకటి: ఉభయ రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు వివాద పరిష్కారం విషయమై చర్చించడానికి సమావేశం కావాలి. రెండవది: సరిహద్దుల నిర్ణయానికి సంబంధించిన సూత్రాలను ముందే నిర్ణయించుకొని, ఆ మార్పుల బాధ్యతను ఒక సంస్థకు అప్పగించాలి. మూడవది: రెండు రాష్ట్రాలకు సమసంఖ్య గల ప్రతినిధులు, మరొక తటస్థ ప్రతినిధి, వీరితోపాటు కేంద్రప్రభుత్వం ప్రతినిధి అధ్యక్షుడుగా మధ్యవర్తుల సంఘం ఏర్పాటు చెయ్యాలి.

బొంబాయి ప్రభుత్వం తుది పద్ధతిపట్లనే సుముఖత్వం చూపెంటని లా బీ వర్గాలవారు అన్నారు.

మైసూరు ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి యింకా యోచిస్తున్నట్లు పండిట్ పంత్ పార్లమెంటు సభ్యులకు తెలియజేసి వుంటారనుకుంటున్నారు.

ఈ వివాదాన్ని సామరస్యపూర్వకంగా పరిష్కరించుకొనడానికి వీలైనంత అనుకూలవాతావరణాన్ని ఏర్పాటుచెయ్యవలసినదని పండిట్ పంత్ రెండు పక్షాల వారికీ విజ్ఞాపన చేశారు.

పార్లమెంటులోని మైసూరు రాష్ట్రానికిచెందిన కాంగ్రెసు సభ్యులు హోం మంత్రి సూచన దృష్ట్యా ఈ సమస్యను పరిశీలించే నిమిత్తం నేడు సమావేశమైనారు. తమ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీతోను, రాష్ట్రకాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీతోను సంప్రతించిన మీదటనే తమ తుది అభిప్రాయాన్ని వెల్లడించాలని వీరు నిర్ణయించుకున్నారు.

రైల్వే గుమస్తాల కోరికల పరిశీలన

సికిందరాబాద్ సభలో నాయకుల విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 20—డాక్టర్ జి. ఎస్. మేల్కోటే (ఎం. పి.) ఇక్కడ ప్రసంగిస్తూ, కార్మిక నాయకుడు నిర్వహించవలసిన బాధ్యతలు సాధారణంగా, ప్రత్యేకించి పెక్కు రాజకీయ పక్షాలు వున్నప్పుడు అత్యంత క్లిష్టమైనవని పేర్కొన్నారు.

నవంబర్ 15 వ తేదీన సికింద్రాబాద్‌లో అఖిల భారత రైల్వే కమర్షియల్ గుమస్తాల సంఘం డివిజన్ బ్రాంచికి డాక్టర్ మేల్కోటే ప్రారంభోత్సవంచేస్తూ, రాజకీయంగా ఏ పక్షానికి చెందిన వారైనప్పటికీ కార్మిక నాయకులు కార్మిక సంక్షేమానికి పాటుపడవలెనని ఉద్బోధించారు.

రైల్వే కమర్షియల్ గుమస్తాల కోరికలపట్ల సానుభూతి తెలియజేస్తూ, చిత్తశుద్ధితో, శ్రద్ధాసక్తులతో పనిచేసే ఉద్యోగులు అదనపు గంటలు పనిచేయడం అనివార్యమైనప్పుడు అదనపు జీతాలను చెల్లించే ఏర్పాటు వుండడం అత్యవసరమని ఆయన అన్నారు.

నేషనల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి శ్రీ బి. మల్లికార్జునరావుగారు మాట్లాడుతూ, రైల్వేలలోని కమర్షియల్ గుమస్తాల పరిస్థితులు దుర్భరమైనవని, రైల్వే అధికారులు సత్వరమే వారి కోరికలను పరిశీలించాలని తెలిపారు.

తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ ఎం. ఏ. ఆరీఫ్ సభకు అధ్యక్షత వహించారు. డాక్టర్ మేల్కోటే అధ్యక్షుడుగా, శ్రీ సంతానం కార్యదర్శిగా ఎన్నికైనారు.

గొల్లగూడెంలో హత్య: ఏడుగురు వ్యక్తుల అరెస్టు

హైదరాబాద్, నవంబర్ 20—గొల్లగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ పెద్దినేని జీడయ్య నవంబర్ 10 వ తేదీ రాత్రి హత్య చేయబడ్డారు.

ఈ హత్య సందర్భంలో గత సోమవారం నాడు వరంగల్లు జిల్లా, మహబూబాబాద్ పోలీసులు ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశారు.

అరెస్టు చేయబడిన వ్యక్తులు నిన్న మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ ఎం. కృష్ణ మోహన్ ముందు హాజరుపరచబడ్డారు. వారు కోర్టు కస్టడీలో రిమాండ్ చేయబడ్డారు.

బొంబాయి రాష్ట్రంలోని బందా జిల్లాలో 6 ఏండ్లు తూర్పు పాకిస్తాన్ శరణార్థి కుటుంబాలకు పునరావాస సౌకర్యాలు కల్పించే నిమిత్తం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి తయారు చేసిన స్కీము ప్రస్తుతానికి విరమించబడింది.

మద్రాసులో 12 దుక్కుల వర్షం

విమానం సర్వీసుల నిలుపుదల

మద్రాసు, నవంబర్ 21—నేటి తెల్లవారు జాము 2—30 గంటలతో అంతమైన గత 24 గంటలలోను మద్రాసు నగరంలో 12 దుక్కుల వర్షం కురిసింది.

మొన్నటి నుంచి గాలి, వాన ప్రారంభం కాగా, నగరంలోని పల్లపు ప్రాంతాలు అన్నీ నీటిలో మునిగిపోయి, అనేక ప్రాంతాల ప్రజలు చాలా బాధలు పడుతున్నారు.

పల్లపు ప్రాంతాలలో నీటిలో మునిగిపోయిన ఇళ్ల నుంచి కుటుంబాలను పోలీసు దళాలు, అగ్నిమాపకదళాలు సురక్షిత ప్రాంతాలకు చేరవేస్తున్నవి.

గత రాత్రి ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్లవలసిన విమానం సర్వీసులు అన్నీ నిలిపివేయబడినవి. కొలంబో నుంచి మద్రాసు వరకు సర్వీసులు నడుపుతున్న సియిడ్ సిలన్ వారి విమానం కూడా నిలిపివేయబడింది.

గత రాత్రి ఎగ్మూర్ నుంచి బయలుదేరిన లస్టి రైళ్లు చెంగల్పట్టు స్టేషన్‌కు ఉవల వైపున ఆపివేయబడినవి. పాలార్ నదికి వరద తగిలినందువల్ల దానిపై గల వంతెన దెబ్బతిన్న దేమోనన్న అనుమానంతో ఈ రైళ్లను ఆపివేశారు. తర్వాత రైల్వే ఇంజనీరు ఆ వంతెనను తనిఖీచేసి, అది సురక్షితంగా వున్నదని చెప్పిన మీదట అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ రైళ్లు అన్నీ బయలుదేరి వెళ్ళినవి.

తుపాను ఫలితంగా సముద్రమంతా మొన్నటి నుంచి అల్లకల్లోలం కావడం ప్రారంభం కాగానే, హార్బరులో తుపాన్‌ను సూచించే సిగ్నల్స్ పెట్టి, హార్బరులోని నౌకలన్నింటినీ సముద్రంలోనికి పంపించివేశారు. నౌకల మంచి దిగుమతి, ఎగుమతులు పూర్తిగా నిన్నటి మంచి బంద్ చేయబడినవి.

మద్రాసు సమీపంలోని సివిల్, మిలిటరీ విమానాశ్రయా లన్నింటిలోను తుపాన్‌ను సూచించే సిగ్నల్స్ పెట్టారు.

మద్రాసు నగరంలోని అనేక రోడ్లపై రెండు, మూడు అడుగుల లోతున నీరు ప్రవహిస్తున్నది. రోడ్లపై గల చెట్లు కొన్ని పడిపోవడంచేత రాకపోకలకు మరింత అవరోధం కలిగింది. పరుశువాకంలోని చెల్లప్ప మొదలి వీధి, తండియార్పేట సమీపంలోని కార్పొరేషన్ నగర్, పెరంబూరులో గల బకింగ్‌హామ్ కర్నాటిక్ మిల్లు కార్మికుల బారెక్స్ ప్రాంతాలు అతి విశేషంగా నీరు నిలిచినందున, రాకపోకలకు ఏంతమాత్రం అవకాశం లేకుండా పోయింది.

అనేక కుటుంబాల వారు కార్పొరేషన్ స్కూల్స్‌లో కాలం గడుపుతున్నారు.

కొరుక్కుపేట రైల్వేస్టేషన్‌లో ఖాళీగా వున్న రైలుపెట్టెలలో కూడా వరద ముంపు ప్రాంతాలలోని కొన్ని కుటుంబాలవారు కాపురాలు పెట్టారు.

నిన్న నగరంలోని విద్యాలయాలు దాదాపు అన్నీ మూసివేయబడినవి.

వేపేరిలోని రండాల్స్‌రోడ్‌లో గల ఒక ఇంటి గోడ కూలిపోగా ఇద్దరు స్త్రీలకు, ఒక పిల్లవానికి గాయాలు తగిలినవి. ఆ ఇల్లు ఏ క్షణంలోనైనా పడిపోయేటట్టు తయారు కాగా, దానిని అగ్ని మాపకదళం వారు పడగొట్టారు.

మద్రాసు నుంచి సరాసరి తిరుపతి వెళ్ళే బస్సులు నగరంవరకు వెళ్లిన తర్వాత అక్కడినుంచి రోడ్డుమీద వర్షపునీరు ప్రవహిస్తూ వున్నందున తిరిగి వచ్చినవి.

మద్రాసు నగరం నుంచి ఇతర ప్రాంతాలకు గల టెలిగ్రాఫ్ లైన్‌లు అన్నీ చెడిపోయినవి.

(1 వ పేజీ తరువాయి)

"కాళిదాసు రచించిన శాకుంతలం'లో కల్పనా కమనీయత, రచనా రామణీయకం, శబ్ద సౌకుమార్యం, భావ గాంభీర్యం, రసపుష్టి పరాకాష్ఠ చెందినవి. దానిని మించిన ఉత్తమ నాటకాలు మరి లేవని చెప్పవచ్చు. దానిలోని కవిత్వ ప్రాశస్త్యాన్ని కవులే చక్కగా అర్థం చేసుకొని మెచ్చుకో గలుగుతారు."

పిమ్మట, శ్రీ సతంజలి శాస్త్రి కాళిదాస జయంత్యుత్సవ నిర్వాహక సంఘంవారిని అభినందించారు.

మధ్యప్రదేశ్ విద్యాశాఖా మంత్రి డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ శ్రీ శాస్త్రిగారికి స్వాగతం చెప్పారు.

ప్రదర్శనంలోని చిత్రాలలో ఉత్తమోత్తమమైనదిగా పరిగణించబడిన "విరహిణి యక్షిణి" అనే చిత్రానికి మొదటి బహుమానం లభించింది. దీనిని శ్రీ విశ్వామిత్ర వస్వాని (గ్వాలియర్) రచించారు.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కాళిదాస జయంత్యుత్సవ సప్తాహం నేడిక్కడ ప్రారంభమైంది.

ఈ ఉత్సవాలలో పాల్గొనడానికి దేశం నలుమూలలనుంచి చాలామంది ప్రసిద్ధులైన విద్వాంసులు, కవులు వచ్చారు.

ప్రెసిడెంట్ ప్రసాద్ ఆగమనం

నేటి ఉదయం ఇక్కడ ప్రారంభమైన కాళిదాస జయంత్యుత్సవాలలో పాల్గొనడానికి ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నేటి సాయంత్రం న్యూఢిల్లీనుంచి ఇక్కడకు స్పెషల్ ట్రెయిన్‌లో వచ్చారు. ఆయన ఉజ్జయినీ నగరంలో మూడు రోజులు వుంటారు.

నేడు చిత్రకళా ప్రదర్శనంతో కాళిదాసు జయంత్యుత్సవాలు ప్రారంభమైనప్పటికీ, వీటిని ప్రెసిడెంట్ ప్రసాద్ రేపు స్థానిక మాధవ కళాశాల ఆవరణలో నిర్మించబడిన పెద్ద పెండాల్‌లో అధికారరీత్యా ప్రారంభోత్సవం చేస్తారు.

ప్రెసిడెంట్ ప్రసాద్ ట్రెయిన్‌నుంచి దిగడంతో ఆయనకు మునుముందుగా రాష్ట్ర గవర్నర్ శ్రీ హెచ్. వి. పటాస్కర్, ముఖ్యమంత్రి డాక్టర్ కె. ఎన్. కట్జూ స్వాగతం చెప్పారు. ఉజ్జయిని రైల్వే స్టేషన్‌ను తోరణాలతో, జెండాలతో కడు రమ్యంగా అలంకరించారు.

ప్రెసిడెంట్‌కు స్వాగత మివ్వడానికి స్టేషన్‌కు వేలాది జనం వచ్చారు. ఆయన స్టేషన్‌నుంచి సర్క్యూటు హౌస్‌కు టాప్ లేని కారులో ఊరేగుతూ వెళుతూ వుండగా రోడ్డుకు రెండు వైపుల గుంపులు గుంపులుగా నిలిచివున్న జనం ఆయనను చూడడంతోనే మిన్నుముట్టేలాగ జయజయ ధ్వానాలు చేశారు. ప్రెసిడెంట్ ప్రసాద్ వారికి చేతులు మోగిడ్చి చిరునవ్వుతో ప్రత్యభివాదం చేస్తూ వెళ్లారు.

రాధాకృష్ణన్ ఢిల్లీకి తిరిగి రాక

కయిరోలో నాజర్ కాన్కు

న్యూఢిల్లీ, నవంబర్ 20—(యునెస్కో [illegible]) సమితి సమావేశంలో పాల్గొని, తరువాత పశ్చిమ జర్మనీలో పర్యటించిన ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడిక్కడ రాజధానికి తిరిగి వచ్చారు.

డస్సెల్ డార్ఫ్ నుంచి ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ విమానంలో నేను బొంబాయి చేరి అక్కడనుంచి న్యూఢిల్లీ వచ్చారు.

డాక్టర్ రాధాకృష్ణన్ కయిరో [illegible] యంలో గంటసేపు ఆగారు. ఈ [illegible] అరబ్ రిపబ్లిక్ [illegible] వైస్-ప్రెసిడెంట్‌కు [illegible] కయిరో గవర్నర్ [illegible] రాధాకృష్ణన్‌కు [illegible] అందజేశారు.

నాజర్ [illegible] ప్రెసిడెంట్ [illegible] జేయవలసిందిగా [illegible]

కయిరోలో ఇండియా రాయబారి శ్రీ ఆర్. కె. నెహ్రూ, [illegible] డాక్టర్ రాధాకృష్ణన్‌కు స్వాగతం చెప్పారు.

1959—60 ఆర్థిక సంవత్సరాంతానికి త్రిపుర ప్రభుత్వంలోని [illegible] పొకర్యాల కల్పనశాఖ రద్దు చేయబడగలదు.

Cuticura SOAP

ఇస్సుకు చెమట పొక్కులను పోగొట్టడానికి మిక్కిలి శక్తిమంతమైన విష నివారకము ★ అక్తమర్ చేరివున్నది. చెమటకాయల వల్ల కలిగే దురద, మంట ఈ ఔషధీకృతమైన కూటికూర సబ్బుతో వెంటనే మటుమాయ మగును. దీనిలో రుద్దుకున్న ప్రతి తడవ తరువాత అనేక గంటల వరకు ఇది క్రిముల నుండి చర్మమును కాపాడును. కూటికూర శక్తిమంతమైన విషనివారిణి, అయినా మంచి సువాసన గలది.

ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ

హూప్ ఐరన్/గోనె రాపర్లు

వేలం అమ్మకము

ST. I (P & D) 86965/58 A

రీజనల్ డైరెక్టర్ (ఆహారం) ఇండియా గవర్నమెంటు, మద్రాసు 25—11—58 తేదీ ఉ. 10 గంటలకు [illegible] స్టోరేజి డిపోవద్ద, 11,441 [illegible] హూప్ ఐరన్, 8,360 [illegible] గోనె రాపర్లు వేలంలో విక్రయించెదరు. వేలం షరతులు, నిబంధనలు దరఖాస్తుమీద ఉచితంగా [illegible] సెంట్రల్ స్టోరేజి అసిస్టెంట్ డైరెక్టర్ (డిపో) నుంచి పొందవచ్చును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

విద్యుచ్ఛక్తి శాఖ

స్పెసిఫికేషన్ ఎ. పి./టి./63/58

గడువు పొడిగింపు

స్పెసిఫికేషన్ ఎ పి/టి/63/58— హెచ్. టి. ప్రొటెక్టివ్ టెలిఫోను సామాగ్రి విషయంలో టెండర్లు స్వీకరించు తేదీ 17—11—58 నుండి 15—12—58 సా. 4 గంటల వరకు, టెండర్లు తెరచు గడువు 18—11—58 నుండి 16—12—58 సా. 3 గంటల వరకు పొడిగింపబడింది.

సూపరింటెండింగ్ ఇంజనీరు, టెక్నికల్/ఎలక్ట్రికల్.

10—2—3 ఎ. సి. గార్డ్స్,
హైదరాబాద్—4.
టెలిఫోన్—2604. [illegible]

అడెనోవర్‌పై పాశ్చాత్య అగ్రరాజ్యాల కినుక

రష్యాతో శాంతి సంధి ప్రతిపాదనలు తమ విధానానికి భిన్నమని హెచ్చరిక

(సం రాయిటర్) లండన్, నవంబర్ 19

పశ్చిమ జర్మనీ ఛాన్సెలర్ డాక్టర్ అడెనోవర్‌కు బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలకు మధ్య పెదపేచీ ఏర్పడ్డదని నేటి డెయిలీ ఎక్స్‌ప్రెస్ పత్రిక వ్రాస్తున్నది. సోవియట్ యూనియన్‌పట్ల, తూర్పు జర్మనీ పట్ల ఆయన మరీ ఎక్కువ మెత్తదనం చూపుతున్నాడని పాశ్చాత్య అగ్రరాజ్యత్రయం తీవ్రంగా చెప్పింది.

[illegible] తూర్పు జర్మనీతో [illegible] అనుమానం బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు వహిస్తుందని 'డెయిలీ ఎక్స్‌ప్రెస్' వ్రాస్తున్నది. జర్మనీ ఎన్నటికి ముఖ్యంగా జర్మనీ శాంతి సంధికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి రష్యా సహా అగ్రరాజ్య చతుష్టయం సమావేశం కావాలని డాక్టర్ అడెనోవర్ రష్యాకు సూచించి వుండవచ్చునని ఆ మూడు పాశ్చాత్య అగ్రరాజ్యాలు అనుకుంటున్నవి.

తూర్పు, పశ్చిమ జర్మనీల ప్రతినిధులు అగ్రరాజ్య చతుష్టయం సమావేశంలో పాల్గొనాలనే సూచనను కూడా డాక్టర్ అడెనోవర్ చేసివుండవచ్చునని కూడా అని అన్నది.

ఈ ప్రతిపాదనలు తాము అంగీకరించిన విధానానికి భిన్నమని పాశ్చాత్య అగ్రరాజ్యాలు అభ్యంతరం చెప్పినవి కూడా.

మాస్కోకు బాన్ సందేశం

బాన్, నవంబర్ 18— పశ్చిమ జర్మనీ ప్రభుత్వం నేడు సోవియట్ ప్రభుత్వానికి ఒక సందేశం అందజేస్తూ, జర్మనీ ఏకీకరణ సమస్యను గురించి చర్చించే నాలుగు రాజ్యాలు ఉపసంఘం జర్మనీ శాంతి సంధి ఏర్పాటులను గురించి కూడా పరిశీలించవచ్చునని అన్నది.

సెప్టెంబర్ 18 వ తేదీన సోవియట్ సందేశానికి జవాబుగా నిన్న (సోమవారం) మాస్కోలో పశ్చిమ జర్మనీ రాయబారి డాక్టర్ హాన్స్ క్రోల్ అందజేసిన సందేశంలోనే ఈ సంగతి పేర్కొనబడింది.

నాలుగు రాజ్యాల ఉపసంఘం తమ చర్చలలో జర్మన్ నిపుణులు పాల్గొనడం విషయం కూడా పరిశీలించాలని సూచించింది.

జర్మనీ ఏకీకరణకు ప్రణాళికలు సిద్ధం చేసే నిమిత్తం నాలుగు రాజ్యాల ఉపసంఘాన్ని ఏర్పాటుచేయాలంటూ పశ్చిమ జర్మనీ చేసిన ప్రతిపాదనను సోవియట్ యూనియన్ సెప్టెంబర్ 18 వ తేదీనాటి తన సందేశంలో తిరస్కరించింది.

తూర్పు, పశ్చిమ జర్మనీల ప్రతినిధులతో నాలుగు రాజ్యాల ఉపసంఘం జర్మనీ శాంతి సంధిని గురించి చర్చించాలన్న తూర్పు జర్మనీ ప్రతిపాదనను సోవియట్ యూనియన్ సమర్థించింది.

బెర్లిన్‌పై కంట్రోల్

తూర్పు జర్మనీకి వదిలివేయదలచినట్లు క్రుశ్చెవ్ వివరణ

బాన్, నవంబర్ 20—బెర్లిన్‌పై కంట్రోలును సోవియట్ యూనియన్ తూర్పు జర్మనీకి అప్పగించివేయదలచిందని సోవియట్ ప్రధాని శ్రీ నికిటా క్రుశ్చెవ్ కిందటి వారం ప్రకటించాడు.

1945 లో ద్వితీయ ప్రపంచ సంగ్రామం ముగిసిన పిమ్మట తూర్పు జర్మనులు సోవియట్ మండలంలోని తూర్పు బెర్లిన్‌ను రాజధానిగా చేసుకున్నారు. అయితే పాశ్చాత్య రాజ్యాలు తూర్పు జర్మనీని గుర్తించలేదు.

తూర్పు జర్మనీని పాశ్చాత్య రాజ్యాలు గుర్తించక తీరని పరిస్థితి కల్పించడానికి శ్రీ క్రుశ్చెవ్ ఉద్దేశించినట్లు యిక్కడ భావించబడుతున్నది.

అయితే ఈ వారంలో తూర్పు బెర్లిన్‌ను విడచి వుండడానికి వదిలివేస్తే ప్రతి చర్యలు తీసుకోబడగలవని పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ డాక్టర్ అడెనోవర్ హెచ్చరించాడు.

అడెనోవర్‌తో డిగోల్ సమావేశం

స్వేచ్ఛా వాణిజ్య మండలం వివాద సమాప్తి

పారిస్, నవంబర్ 19—స్వేచ్ఛా వాణిజ్య మండలంపై వివాదాన్ని త్వరగా తుదముట్టించే అభిప్రాయంతో ఫ్రెంచి ప్రధాని జనరల్ డిగోల్ వచ్చే వారంలో బాన్‌కు వెళ్ళి పశ్చిమ జర్మనీ ఛాన్సెలర్ డాక్టర్ అడెనోవర్‌ను కలుసుకోనున్నాడని ఫ్రెంచి ప్రధానికి సన్నిహితులైన వర్గాలవారు అన్నారు.

జనవరి మొదటి తేదీనుంచి సమష్టి మార్కెట్ సంస్థ లోగడ అనుకున్నట్లుగానే ఏర్పడడానికి వీలుగా, సమష్టి మార్కెట్ రాజ్యాలుగాక మిగిలిన వాటి వాణిజ్య ప్రయోజనాలమధ్య సమన్వయం కుదిరే సూచనలను జనరల్ డిగోల్ చెయ్యగలడని కూడా ఈ వర్గాలవారు అన్నారు.

రోదసి వినియోగ సమస్యలు

రష్యా తీర్మానం గురించి మరికొన్ని వివరాలు

న్యూయార్క్, నవంబర్ 18—రోదసి వినియోగానికి సంబంధించిన సమస్యలు గురించి పరిశీలనకు జరిపే అంతర్జాతీయ సంఘానికి కార్యక్రమం నియమ నిబంధనలు తయారు చేయడానికి ఇండియాతోసహా 11 మంది సభ్యులతో "ప్రిపరేటరీ గ్రూప్" ఏర్పాటు చేయాలని కొన్ని మార్పులతో రూపొందించిన తీర్మానాన్ని సోవియట్ యూనియన్ నేడు మిత్రరాజ్య సమితి రాజకీయ సంఘంలో ప్రతిపాదించింది. సైనిక స్థావరాల రద్దు విషయం ఈ తీర్మానంలో ప్రస్తావించబడలేదు.

"అంతర్జాతీయ భూ పదార్థ పరిశోధన సంవత్సరం" కింద ప్రస్తుతం జరుపబడుతున్న విశ్వాంతరాళ పరిశోధనలను ఇకముందు కూడా కొనసాగించడం, కాస్మిక్ పరిశోధనలవల్ల కొత్తగా కనుగొనబడిన అంశాలను ఒకరి కొకరు వెల్లడించుకోడానికి ఏర్పాట్లు చెయ్యడం, రోదసిని గురించి జరిగే పరిశోధనలను సమన్వయం చెయ్యడం అంతర్జాతీయ సంఘం విధులు కావాలని శ్రీ జోరిన్ ప్రవేశపెట్టిన తీర్మానంలో పేర్కొనబడింది.

అమెరికా ప్రతినిధి శ్రీ లాడ్జ్ ప్రసంగిస్తూ సోవియట్ కొత్త తీర్మాన పాఠాన్ని దీర్ఘంగా పరిశీలించవలసి వున్నదన్నాడు. రోదసిని సైనికకార్యాలకు వినియోగించడాన్ని నిషేధించే సమస్యతో దానికి సంబంధంలేని విషయాలను జోడించడం రష్యా ఈ సారి విరమించినట్లు తోస్తున్నదన్నాడు. "రోదసి వినియోగ సమస్యలో కొంత అభివృద్ధి నేడు కానవచ్చింది" అని ఆయన వ్యాఖ్యానించాడు కూడా.

విదేశ స్థావరాల రద్దు గురించి సోవియట్ యూనియన్ ఒత్తిడి చెయ్యకపోవడం హర్షదాయకమని బ్రిటిష్ ప్రతినిధి సర్ పియర్సన్ డిక్సన్ వ్యాఖ్యానించాడు.

రష్యా ప్రతిపాదనను యింకా దీర్ఘంగా పరిశీలించవలసి వున్నదని, అయితే, ఇప్పటికి పాశ్చాత్య రాజ్యాల తీర్మానమే రష్యా తీర్మానం కంటె తనకు నచ్చినదని ఆయన చెప్పాడు.

కృత్రిమ ఉపగ్రహాలు

ఈ యేడు అమెరికా ఇక ప్రయోగించబోదట

వాషింగ్టన్, నవంబర్ 19—వ్యాన్‌గార్డ్ రాకెట్‌ను రోదసిలోనికి ప్రయోగించడానికి ఈ యేడు తానింక ఎట్టి ప్రయత్నం చేయబోవడం లేదని అమెరికా ప్రభుత్వం నిన్న రాత్రి ప్రకటించింది.

భూపదార్థ విజ్ఞాన శాస్త్ర ప్రయోగాల సంవత్సరం వచ్చే డిసెంబర్ 31 వ తేదీతో అంతమయ్యేలోపున, భూగోళం చుట్టూ ప్రదక్షిణాలు చేయగల ఫుట్‌బాల్ పరిమాణంలో వుండే మరొక్క కృత్రిమ ఉపగ్రహాన్ని రోదసిలోనికి ప్రయోగించాలని అమెరికన్ నౌకాశాఖ ఆదిలో సంకల్పించింది.

సూడాన్‌కు బ్రిటన్ పరిగణన

లండన్, నవంబర్ 19—సూడాన్ కొత్త ప్రభుత్వాన్ని బ్రిటన్ గుర్తించిందని ఓమ్‌దుర్మన్ (సూడాన్) రేడియో నేటి రాత్రి ప్రకటించింది.

సూడానీస్ విదేశాంగ మంత్రి శ్రీ అహమ్మద్ ఖేర్ బ్రిటిష్ రాయబారితో జరిపిన సమావేశంలో సూడానీస్ రిపబ్లిక్ కొత్త ప్రభుత్వాన్ని బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించినట్లు [illegible]

ఇథియోపియా కూడా సూడాన్ ప్రభుత్వాన్ని గుర్తించింది.

లండన్‌లోని కామన్‌వెల్త్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ కెన్రిక్ డి. బ్రస్టి గత 17వ తేదీన న్యూఢిల్లీ వచ్చినప్పుడు ఆయనకు ఇండియా ప్రభుత్వం సాంస్కృతిక వ్యవహారాల శాఖామంత్రి హుమయూన్ కబీర్ స్వాగత మిచ్చారు

"సైప్రస్ సమస్యా పరిష్కార కృషి యింకా కొనసాగాలి"

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో బ్రిటన్ ప్రతిపాదన

[illegible] నవంబర్ 19—

సైప్రస్ సమస్యా పరిష్కారానికి జరిగే కృషిని సమర్థిస్తూ యితర పార్టీలు—గ్రీస్, టర్కీలను ఈ కృషిలో సహకరించవలసినదిగా మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ఆహ్వానించాలని సూచిస్తూ బ్రిటన్ నేడు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించింది.

ఆ తీర్మానం పాఠ మిది:

"సైప్రస్ సమస్యను పరిశీలించి [illegible] (1956 ఫిబ్రవరిలో) మిత్రరాజ్య సమితి [illegible] ప్రజాస్వామిక సిద్ధాంతాలకు అనుగుణమైన శాంతియుత వాతావరణంలోనే పరిష్కార మార్గం అన్వేషించబడాలని, అందుకు అనుగుణంగా చర్చలు ప్రారంభం కావాలని మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ [illegible]

"ఇప్పటికే [illegible] అంగీకారయోగ్యమైన పరిష్కార [illegible] నిర్మాణం చేయడానికి బ్రిటన్ చేస్తున్న కృషిని జనరల్ అసెంబ్లీ గుర్తించింది.

"ఇంతవరకు పరిష్కార మార్గం [illegible] అందుకు విచారం ప్రకటిస్తున్నది

"పరిష్కార మార్గాన్వేషణకు కృషిని కొనసాగించవలసినదిగా బ్రిటన్‌ను కోరుతూ, ఈ సందర్భంలో సహకరించవలసిందిగా యితర పక్షాలను కోరుతున్నది. సైప్రస్‌లో రేగుతున్న దౌర్జన్యాలను తుదముట్టించడానికి శాయశక్తుల ప్రయత్నించవలసిన [illegible] కలవారి నందరిని జనరల్ అసెంబ్లీ కోరుతూ వుంది కూడా."

ఇండియా వైఖరి పట్ల పాకిస్తాన్ నిరసన

కరాచీ, నవంబర్ 20—పాకిస్తాన్‌లో ఏర్పడిన కొత్త ప్రభుత్వం పట్ల ఇండియా అనుసరిస్తున్న వైఖరి పట్ల, అది చేస్తున్న విమర్శల పట్ల పాకిస్తాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి వాలా నిరసనగా వ్యాఖ్యానించాడు.

"మొరిగే కుక్కలను మొరగ నివ్వండి" అని ఈ సందర్భంలో పాకిస్తాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి అన్నాడు. ఈ వాక్యాన్ని ఆయన పూర్తి చెయ్యనేలేదు.

"ఆంధ్రప్రభ" [illegible] ఇంటర్వ్యూ చేయగా, పాకిస్తాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి మాట్లాడుతూ ఇండియాపై యుద్ధం చేసే తలంపు పాకిస్తాన్‌కు లేదని ఇటీవల పదేపదే ఇండియాకు పాకిస్తాన్ హామీ యిస్తున్నదని, ధాకాలోని ఇండియన్ డిప్యూటీ హైకమిషనర్‌కు హామీ ఇవ్వబడిందని కూడా ఆయన అన్నాడు.

భారతీయ వార్తాపత్రికలలో ప్రచురింపబడుతున్న వార్తల ప్రచారం ఇటీవల [illegible] సంఘటనలు [illegible] చిత్రించబడుతున్నవని, [illegible] ఇండియా [illegible] సంఘటనలు [illegible] అన్నాడు. ఈ సంఘటనలను గురించి [illegible] దానికై ఉభయదేశాల అధికారులు జరిపిన ప్రతి సమావేశంలోను పాకిస్తాన్ [illegible] పాకిస్తాన్ దేశం [illegible] మారిందని [illegible] అని కూడా ఆయన అన్నాడు.

నెహ్రూ—నూన్ ఒడంబడిక [illegible] వున్నదని, దానిని తాము గౌరవించగలమని కూడా పాకిస్తాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి అన్నాడు.

[illegible] ఒడంబడిక [illegible] కూడా [illegible] ఆరోపించాడు.

పరిస్థితి గంభీర సమస్య ఆందోళన [illegible] ఎదుర్కొంటుంది [illegible] ప్రజాస్వామ్య సమావేశంలో ప్రధాని [illegible] కి సంబంధించి [illegible] 1950 [illegible] ఇండియా రాయబారి శ్రీ రాజేశ్వర్ దయాళ్ [illegible] శ్రీ అనిల్ కె. చందా [illegible] శ్రీ రాఘవన్ [illegible] ప్రభుత్వ లిఖితంగా ఇవాళ [illegible]

సమితివార్తాప్రచారశాఖ నివేదిక

విమర్శలపై శ్రీ వెంకటరామన్ ఖండన

[illegible] నవంబర్ [illegible] మిత్రరాజ్య సమితి అడ్మినిస్ట్రేటివ్, బడ్జెట్ కమిటీ సమావేశంలో ఇండియా ప్రతినిధి శ్రీ ఆర్. వెంకట్రామన్ నిన్న ప్రసంగిస్తూ వాస్తవిక పరిస్థితులకు సంబంధించిన యావత్తు సమాచారాన్ని అందజేయాలనే ప్రధాన సూత్రానికి ఇండియా కట్టుబడి వున్నదని, మిత్రరాజ్య సమితిని గురించి ప్రజలు ఎక్కువగా గ్రహించడానికి సాధ్యమైనంత ఎక్కువ కృషి జరగాలనే ఇండియా ప్రతినిధివర్గం భావిస్తున్నదని అన్నారు.

మిత్రరాజ్యసమితి ప్రజలకు వాస్తవిక పరిస్థితులను గురించి తెలియజేయడంలో సమితి అడ్మినిస్ట్రేటివ్, బడ్జెటరీ కమిటీ అనుచిత రాజ్యాల నిపుణుల నివేదికను గురించి చర్చిస్తున్న సందర్భంలోనే శ్రీ వెంకటరామన్ పై విధంగా అన్నారు. మిత్రరాజ్యసమితి సర్వ కాలాలలోను వాస్తవ పరిస్థితులకు సంబంధించిన యావత్తు సమాచారాన్ని స్వేచ్ఛగా యివ్వగలగాలని, అన్ని దేశాల ప్రభుత్వాలు సమితి సభ్యత్వం కల రాజ్యాలు ఈ విషయంలో తమ వంతు బాధ్యతలను నిర్వహిస్తూ, సమితి పట్ల ప్రజల విశ్వాసం పెంపొందించడానికి ప్రయత్నించాలని, తమ దేశాలలోనికి సమితి వార్తలు నిర్నిబంధంగా రాకుండా ఎట్టి అడ్డంకులు కల్పించరాదని శ్రీ వెంకటరామన్ పేర్కొన్నారు.

సమితి సెక్రటేరియెట్‌కు చెందిన ఒక ప్రధాన శాఖలోని నిపుణులు రూపొందించిన ఈ నివేదిక అత్యంత ప్రతిభావంతమైనదని, అయితే, నివేదికను స్థూలంగా మాత్రమే పరిశీలించిన కొందరు దానిని తీవ్రంగా విమర్శించడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

సమితి వార్తా ప్రచార కేంద్రాలు [illegible] తగ్గించాలనే నివేదిక సూచించినట్లు చేసిన విమర్శలను ఖండిస్తూ, నిజానికి యింకా ఈ సౌకర్యాలను హెచ్చించాలనే నివేదిక సూచించిందని, సమితి పత్రికా విలేకరుల సంఘం ఈ సందర్భంలో ఫిర్యాదోలనలను వెలిబుచ్చడం సమర్థనీయం కాదని శ్రీ వెంకటరామన్ విమర్శించారు.

సమితి సమాచార కేంద్రాలు ఎక్కువగా [illegible]

లంకలోని భారతీయ తోట పనివాండ్లకు ఉద్వాసన - మంత్రివర్గంలో విభేదాలు

[illegible] 20

సింహళంలోని భారతీయ తోటపనివారలను "వదిలించుకోవడం" గురించి మంత్రివర్గం నేడు చర్చించింది కాని ఏ నిర్ణయానికీ రాలేకపోయింది. ఈ సమస్యపై మంత్రివర్గంలో తీవ్రమైన భేదాలు పొడసూపినవి

ఉత్తర సింహళం [illegible] గురించి [illegible] మంత్రి [illegible] భారతీయ [illegible] ప్రతినిధి [illegible] ఆయన అన్నారు.

ఆహారము భూమి [illegible] మంత్రి శ్రీ ఎస్. జి. [illegible] నాయక విశదీకరించారు. భారతీయ తోట కార్మికులను తప్పనిసరిగా భారతీయ పౌరులుగా రిజిస్టర్ చేసి, వారి దేశానికి పంపించివేయాలని అన్నాడు. వారికి తోటలలో ఈనాటికే లేక సదుపాయాలు, మంచి ప్రావిడెంట్‌ఫండ్ [illegible] అమలులో వున్నవని చెప్పాడు.

మంత్రివర్గంలో ఈ రెండు వాదాలను బలపరిచారు. తుదివరి చర్చ వాయిదా వేయబడింది.

కార్మిక మంత్రి విచక్షణ సూచినట్లయితే ప్రభుత్వం పునాదిని కదిలించివేయగల పరిణామాలు, దేశం ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతిన పరిస్థితులు ఏర్పడగలవని ప్రధాని శ్రీ బండారనాయకేకు చెప్పినట్లు సిలన్ వర్కర్స్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తొండమాన్ కొలంబోలో "ఆంధ్రప్రభ" విలేకరికి చెప్పారు.

ప్రభుత్వంపట్ల విశ్వాస రాహిత్యం

అత్యయిక పరిస్థితిపై ప్రతిపక్షం విమర్శ

కొలంబో, నవంబర్ 20—బండార నాయకే ప్రభుత్వం అత్యయిక పరిస్థితిని పొడిగించడం ద్వారా సాయుధ బలాలు రాజకీయాశయాలను పెట్టుకొనడానికి ప్రోత్సహిస్తున్నాడని నేడు సింహళం పార్లమెంటులో ప్రతిపక్షం నాయకుడు డాక్టర్ ఎన్. ఎమ్. పెరీరా ఆరోపించాడు.

సాయుధ దళాల అధికారాలను పెంచిన అత్యయిక పరిస్థితిని మరికొంత కాలంపాటు అమలులో వుంచినందుకు ప్రభుత్వంపట్ల అవిశ్వాసం ప్రకటించే తీర్మానంపై ప్రతినిధుల సభలో నేడు చర్చ ప్రారంభమైంది. రెండు రోజులు చర్చ సాగుతుంది.

డాక్టర్ పెరీరా చర్చను ప్రారంభిస్తూ దేశంలో పరిస్థితిని చూడగా అత్యయిక పరిస్థితి ప్రకటన మరొక్క రోజయినా అవసరం కాదని ఋజువు కాగల దన్నాడు. ప్రభుత్వం విశేషాధికారాలను వినియోగించడానికి, శాంతి భద్రతలు వున్నవనే భ్రాంతి ప్రజలలో కలిగించడానికి అత్య[illegible]

ధర్మకర్తృత్వ ప్రాంతాలలోనే నెలకొల్పబడాలని కూడా ఆయన అన్నారు.

బ్రిటిష్, సోవియట్ ప్రతినిధులు నిపుణుల నివేదికపై విమర్శ అక్రమమైనదన్న ఇండియా సూచనతో ఏకీభవించారు.

మిత్రరాజ్యసమితి సమాచారాలు పూర్తిగా వాస్తవ పరిస్థితులకే సంబంధించి వుండాలని అని ఎట్టి ప్రచారానికి, లేదా సమితి అనుసరించని ప్రత్యేక వైఖరిని దేనినైనా ప్రచారం చెయ్యడానికి వినియోగించబడరాదని సోవియట్ ప్రతినిధి శ్రీ కె. వి. లెవిష్కిన్ అన్నారు.

ఐగ్గేథీస్ నీల్సన్ మృతి

న్యూఢిల్లీలోని డేనిష్ రాయబారి

న్యూఢిల్లీ, నవంబర్ 20—న్యూఢిల్లీలోని డేనిష్ రాయబారి శ్రీ ఐగ్గే థీస్ నీల్సన్ నిన్న మధ్యాహ్నం కాలధర్మం చెందాడు. ఈయన వయస్సు 48 సంవత్సరాలు. కొద్ది కాలంగా ఈయనకు సుస్తీగా వున్నది. ఈయనకు భార్య, కుమార్తె కలరు.

శ్రీ థీస్ నీల్సన్ 1956లో డేనిష్ రాయబారిగా నియమించబడినాడు. అంతకు ముందు 1949 నుంచి 1953 వరకు బొంబాయిలో ట్రేడ్ కమిషనర్‌గా పని చేశాడు.

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉత్పత్తి చేస్తున్న చిన్న చిన్న ఆయుధాలను విదేశాలకు ఎగుమతి చేసే విషయమై ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కలకత్తా వార్త.

దక్షిణ రైల్వే - టెండరు నోటీసు

దిగువ పనులకు [illegible] టెండర్లు 15—12—58 మ. 1 గం వరకు మద్రాసు - 8, [illegible] దక్షిణ రైల్వే, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) వారిచే కోరబడుతున్నవి

పని పేరు	పని సుమారు విలువ	ధరావతు సొమ్ము	పూర్తి చేయ వలసిన కాలం	టెండరు ఫారం ఖరీదు
	రు.	రు.		రు.
1. వార్ధా వెన్న శైనులో వేసగుంట, పుత్తూరు మధ్య జంట మార్గాల నిర్మాణం. [illegible] కావలసిన [illegible] ఇసుక, [illegible] వగైరా సప్లయి	72,500	1,813	4 నెలలు	10
2. [illegible] వెన్న శైనులో [illegible] తిరుత్తణి [illegible] జంట మార్గ నిర్మాణం [illegible] చేయడం వగైరాలకు [illegible] సప్లయి.	10,500	263	3 నెలలు	10
3. వార్ధా [illegible] సూరారెడ్డిపాలెం మధ్య జంట మార్గముల నిర్మాణం. [illegible] కం, నేల చదును చేయడం వగైరాలకు కావలసిన గుండురాళ్ళ సప్లయి.	66,800	1,670	4 నెలలు	10

మద్రాసు—3, పార్కుటౌన్, [illegible] డిపాజిటు చేయడానికి కడ తేది 12-12-58 మ. 12 గం.ల

టెండరు ఫారములు [illegible] 12—12—58 మ. 12 గం.లు.

టెండర్లు తెరచు తేదీ, సమయం 15—12—58 మ. 3 గం.లు

ఒక్కొక్క టెండరు ఫారం ఖరీదు క్రింద రు. 10/— మద్రాసు—3, పార్కుటౌన్, దక్షిణ రైల్వే చీఫ్ కాషియరుకు గాని, [illegible] దక్షిణ రైల్వే [illegible] 12-12-58 మ. 12 గం. లోగా [illegible] మిగతా వివరములు, టెండరు ఫారములు మద్రాసు—8, [illegible] దక్షిణ రైల్వే, డిప్యూటీ చీఫ్ ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్) ఆఫీసు నుంచి పొందవచ్చును.

నవయౌవ్వనులుగావుండండి నూతనముగా వుండండి ఆహ్లాదముగా వుండండి

వయోవృద్ధులుగా, అలసటగా విసుగ్గా మరియు నిరుత్సాహముగా వుండి మీ యవ్వనములో వలె శరీర కష్టముతోకూడిన పనులు చేయలేక పోవుచున్నారా? అటులైనచో యిప్పుడే, యీ రోజే మీ మందుల షాపునకు వెళ్లి వై-టాబ్స్ (Vi-Tabs)ను అడగండి. ఈ ఆధునిక ఔషధము మీ శరీర అవయవములను త్వరగా చలనము గలిగించి, మిమ్ములను యవ్వనులుగాను, శక్తివంతులుగాను మరియు శరీర కష్టముతోకూడిన పనులన్నియు ఉత్సాహముతో చేయునట్లుగా చేయును దీనిని విసర్జించి, అకాల వృద్ధాప్యము పాల్పడకండి యీ రోజే మీ మందుల షాపునుంచి వై-టాబ్స్ (Vi-Tabs) తెప్పుకొని సేవించి త్వరగా యౌవ్వనులుకండి. సంపూర్ణ తృప్తికి హామీ యిచ్చుచున్నాము.



ఇంక్ అనకండి-క్వింక్ అని అడగండి

క్వింక్ ఒక్కటే, మీరు వ్రాయుచుండగా మీ పెన్నును శుభ్రపర్చు సోల్వ్-X ను కలిగియున్నది. [illegible] [illegible]

పారీ అండ్ కంపెనీ లిమిటెడ్ [illegible] మద్రాసు-1.

డైమండ్ ఎలక్ట్రికల్ కేబుల్సునే

ఎల్లప్పుడు వాడండి

పరీక్షింపబడినవి & నమ్మకమైనవి

DIAMOND RUBBER WORKS PRIVATE LTD.,

276, Nagdevi Street, Bombay-3.

Phone: 20719. Grams: 'COMRADE'

ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులోనే.

ఎస్.ఎఫ్. పంపులను అమర్చుకొని మీఫలసాయమును అధికపరుచుకోండి.



S. F. మోనో బ్లాక్ పంపు సెట్లు

సుబ్బయ్య ఫౌండ్రి. ఫోన్ 535 కోయంబత్తూరు

రిప్రజెంటేటివ్: ఎస్. బి. దాస్, చంద్రగిరి, చిత్తూరు జిల్లా.

వీటిని కలిగించును

పసుచిగుల్ల ఆరోగ్యమును పండ్ల దృఢత్వమును దుర్గంధరహిత ఊపిరిని

ఫోర్‌హన్స్ టూత్‌పేస్టును వాడి మీ పండ్లు మెరిసే తెల్లగాను ఆరోగ్యవంతమైన దృఢంగాను వున్నందుకు గర్వించండి.

ఇటీవల జరిగిన ఫోర్‌హన్స్ మెరిసే చిరునవ్వు పోటీకాలంలో, భారత దేశములోని అన్ని ప్రాంతాలనుంచి ఫోర్‌హన్స్ టూత్‌పేస్టుయొక్క అమోఘమైన విలువను ప్రశంసించుచున్నట్టి అనేక యోగ్యతా నిరూపక జాబులు వచ్చినవి. ఆశ్చర్యమేమీ లేదు... ఎందుచేతననగా ఫోర్‌హన్స్ ఒక్కటే పసుచిగుళ్లకోసం డాక్టర్ ఆర్. జె. ఫోర్‌హన్ గారి ప్రత్యేక ఔషధ పదార్థమును కలిగియున్న టూత్‌పేస్టు, ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు పసుచిగుళ్ల ఆరోగ్యమును,పండ్ల దృఢత్వమును, దుర్గంధరహిత ఊపిరిని కూర్చును. ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు వాడి మీ పండ్లు మెరిసే తెల్లగాను, ఆరోగ్యవంతమైన దృఢంగాను వున్నందుకు గర్వించండి



ఫోర్‌హన్స్ — దంత వైద్యునిచేత నిర్మించబడిన టూత్‌పేస్టు

Geoffrey Manners & Co. Private Ltd.

కేరళ ప్రభుత్వానికి ఆంధ్ర నుంచి బియ్యం కొనుగోలు

రైస్ ఆఫీసర్ సాక్ష్యం

ఎర్నాకుళం, నవంబర్ 19—"సెప్టెంబర్ మాసంలో కేరళ ప్రభుత్వం ఖాతాలో ఆంధ్రనుంచి అయిదు వేల టన్నుల బియ్యం కొనుగోలు గురించి విచారణ జరుపుతున్న న్యాయమూర్తి శ్రీ పి. టి. రామన్ నాయర్ ముందు నేడు శ్రీ టి. మాధవమీనన్ సాక్ష్యం చెప్పారు. ఈ బేరం జరిగినప్పుడు శ్రీ మాధవమీనన్ ఆంధ్రలో స్పెషల్ రైస్ ఆఫీసర్‌గావున్నారు.

ఈ బేరం జరిగినప్పుడు మార్కెట్ ధర విషయమై ఆంధ్రలో వివిధ వర్గాలనుంచి సేకరించిన సమాచారాన్నిబట్టి, ఈ విషయమై తాను జరిపిన విచారణలనుబట్టి మద్రాసు కంపెనీ చెల్లించిన ధర, మార్కెట్ ధర ఒక్కటిగానే వున్నవని తెలియవచ్చినదని ఆయన అన్నారు.

గత సంవత్సరం ఆగస్టు 19 వ తేదీకి, 28 వ తేదీకి మధ్య బియ్యం ధర బస్తా 37 రూపాయల పైచిలుకు వున్నదని వివిధ వర్గాలు తెలియజేసినవని, గత సంవత్సరం సెప్టెంబర్ 10 వ తేదీ వరకు ఆంధ్రలో వున్నానని, అప్పటివరకు బియ్యం ధర నిలకడగా వున్నదని ఆయన అన్నారు.

శ్రీ మాధవమీనన్ తన సాక్ష్యంలో ఇంకా ఇలా చెప్పారు:—

"మద్రాసు కంపెనీకి బియ్యం అమ్మిన మిల్లర్లు, ఆ రోజులలో మద్రాసు కంపెనీతో బేరాలు జరపని ఒకరిద్దరు మిల్లర్లు మద్రాసు కంపెనీ బేరాలు తప్ప ఇతరత్రా మార్కెట్‌లో పెద్ద బేరాలు లేవని నాకు చెప్పారు.

"రైల్వేలలో బియ్యం రవాణాలేకపోవడంవల్ల ఆ విషయం ధ్రువపడింది. ఆ రోజులలో పెద్ద బేరాలు జరిగినవి ఇవే. కావున మద్రాసు కంపెనీ చెల్లించిన ధర మార్కెట్ ధరగా నేను నిర్ణయించాను."

కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ టి. ఓ. బవా తరపున న్యాయవాది జరిపిన క్రాస్ పరీక్షలో కేరళ ప్రభుత్వానికి సప్లయి చేయబడిన బియ్యం నాణ్యాన్ని పరిశీలించినానని, తూనికలు కూడా పరీక్షింపబడినవని శ్రీ మాధవ మీనన్ తెలిపారు.

వృక్ష వాతావరణ శాస్త్రంలో శిక్షణ తరగతి

న్యూఢిల్లీ, నవంబర్ 20—బర్మా, సింహళం, ఇండియా, నేపాల్, పాకిస్తాన్‌లకు చెందిన శాస్త్రజ్ఞులకు జయపూర్‌లో డిసెంబర్ 3 మొదలు 21 వరకు వృక్ష వాతావరణ శాస్త్రంలో శిక్షణ తరగతిని నిర్వహిస్తారు.

విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ పరిశోధనా కార్యక్రమంకింద విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ, కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఈ తరగతిని సంయుక్తంగా ఏర్పాటు చేస్తాయి. మాంట్‌పెల్లియర్ విశ్వ విద్యాలయం తాలూకు వృక్షశాస్త్ర సంస్థ డైరెక్టర్, ఫ్రెంచి అకాడెమీ సభ్యుడు అయిన ప్రొఫెసర్ ఎల్. ఎంబర్గర్ ఈ తరగతికి సంచాలకత్వం వహిస్తారు. కొందరు భారతీయ నిపుణులు ఆయనకు తోడ్పడతారు.

ఈ తరగతిలో చేరే విద్యార్థులకు పరిశోధనా గారంతోపాటు క్షేత్ర శిక్షణ గూడా యిస్తారు. ఎడారి ప్రాంతాల్లోనూ, అనావృష్టి ప్రాంతాల్లోనూ వృక్ష జాతుల పటాలు తయారు చెయ్యడానికిన్నీ గూడా యీ తర్ఫీదు ఉపకరిస్తుంది.

అల్యూమినియం పరిశ్రమకు రక్షణ పొడిగింపు విషయంలో టారిఫ్ కమిషన్ అందజేసిన నివేదిక (1958) పై భారత ప్రభుత్వ తీర్మానం ప్రభుత్వ గెజెట్‌లో ప్రకటించారు.

ఉబ్బసం, రొమ్ము పడిశం ఆపివేస్తుంది

ఉబ్బసము, రొమ్ము పడిశెము, ఆయాసంతో బాధపడే వారికి మెండాకో (Mendaco) సేవించడంవల్ల వెంటనే శ్వాసావరోధం, దగ్గు, శ్వాసకోశ చిక్కబడ్డతం, దిగుసు పోయి ఉందడం మున్నగువాటి నుంచి విముక్తి పొందుతున్నారు. ఈ క్రొత్త శాస్త్రీయ అమెరికన్ ఔషధం రక్తంద్వారా ఊపిరితిత్తులలోనికి, అక్కడి నుంచి శ్వాసనాళం ద్వారా ముక్కులోనికిపోయి కఫాన్ని పలచబరిచి, తర్వాత క్రమేపీ కరిగించివేస్తుంది. అప్పుడు హాయిగా ఊపిరి ఆడుతుంది. పనిసల్పగలిగినంత నిద్రపోతారు. మందుల దుకాణం నుంచి మెండాకో (Mendaco) తెప్పించుకోండి. తృప్తి లేకపోతే డబ్బు వాపసు ఇవ్వబడునని హామీ వుంది.

ఎగ్జిమా గజ్జి 7 నిమిషాల్లో అంతరించును

మీ చర్మంమీద 5 కోట్ల చిన్నచిన్న రంధ్రాలు, గౌడువాపములు కలవు. క్రిములు వీటిలో దాగి, పగుళ్లు, ఎగ్జిమా, మంట, దురద, తామర, మొటిమలు, పాదముల గజ్జి, కురుపులు చర్మవ్యాధులను కలిగించును. సాధారణ చికిత్సలు తాత్కాలికముగా ఉపశమనము కలిగించును. ఎందువల్లననగా, అవి క్రిముల కారణమును రూపుమాపవు. క్రొత్తగా కనిపెట్టిన నిక్సోడెర్మ్ (NIXODERM) 7 నిమిషాల్లో క్రిములను సంహరించి ఒక వారములో మీ చర్మమును మృదులపరచును. అది పనిచేయనిచో ఖాళీప్యాకేజి వాపసుచేసిన వెంటనే డబ్బు తిరిగి యిచ్చివేయబడును. నేడే మీ కెమిస్టులవద్దనుండి గ్యారంటీ నిక్సోడెర్మ్ కొనండి. అది పనిచేయనిచో ఖాళీ ప్యాకేజి వాపసు చేసిన మీ సొమ్ము వాపసు చర్మ వ్యాధులకు Nixoderm నిక్సోడెర్మ్ చేయబడును.

భారత విమాన యానసంస్థ సాధించిన ప్రగతి

హెచ్చుమంది ప్రయాణీకుల, సరుకుల చేరవేత

న్యూఢిల్లీ, నవంబర్ 18 భారత విమాన సంస్థ 1958 జూన్ 30 తో అంతమయ్యే అర్ధ సంవత్సరంలోను హెచ్చుమంది ప్రయాణీకులను చేరవేసిందని, ఈ సంస్థ విమానాలు హెచ్చు మైళ్ళు ప్రయాణం చేశాయని, హెచ్చు సరుకు చేరవేయబడిందని నేడు ప్రచురించబడిన అర్ధ సంవత్సరం నివేదికలో పేర్కొన్నారు.

ఈ నివేదికలో ఇంకా ఈ వివరాలు వున్నవి:— విమాన సర్వీసుల విషయంలో భారత ప్రభుత్వం, బెహరాన్, సోవియెట్ రష్యా ప్రభుత్వాలతో ఒడంబడికలు చేసుకొన్నది. బొంబాయిలోని శాంతాక్రజ్ విమానాశ్రయంలోని టెర్మినల్ భవనం పని చేయడం ప్రారంభించింది. భారతదేశంలోని ఇట్టి భవనాలలో కల్లా ఇది పెద్దది.

డమ్ డమ్ విమానాశ్రయం— కలకత్తాలో కొత్త ట్రాన్స్మిటింగ్ కేంద్రం నెలకొల్పబడింది. ఈ కేంద్రం ఆగ్నేయాసియాలోని ఇట్టి కేంద్రాలన్నింటికంటె పెద్దది.

భారత విమానయాన సంస్థ తన సిబ్బంది సర్వీసుకు విమానాలు జకార్తా వద్ద ఆగడానికి ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ స్టేట్ ఎయిరో క్లబ్ ఆంధ్రప్రదేశ్ ఫ్లయింగ్ క్లబ్ అనే పేరుతో తన కార్యకలాపాలు తిరిగి ప్రారంభించింది. అస్సాంలో ఒక కొత్త ఫ్లయింగ్ క్లబ్ స్థాపించబడింది.

భారత విమానయాన సంస్థ షెడ్యూల్డ్ సర్వీసులలో 316,437 మంది ప్రయాణీకులను, 47,858,085, పౌనుల సరుకులను, 5,703,862 పౌనుల బరువుగల తపాలును ఈ సమీక్షా కాలంలో చేరవేసింది. ఇంతకు ముందు అర్ధ సంవత్సరంలో ఈ సంస్థ షెడ్యూల్డ్ సర్వీసుల తాలూకు విమానాలు 8,527,964 మైళ్ళు ప్రయాణం చేశాయి. 261,298 మంది ప్రయాణీకులను, 41,691,648 పౌనుల సరుకులను, 5,871,139 పౌనుల తపాలును చేరవేశాయి.

1958 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఢిల్లీ—ఆగ్రా—జైపూర్ మార్గంలో ఈ సంస్థ డకోటా విమానాలకు బదులు హెరాన్ విమానాలను ప్రవేశపెట్టింది. ఢిల్లీ—నాగపూర్—మద్రాసు మార్గంలోని ఢిల్లీ—నాగపూర్—ఢిల్లీ భాగానికి ఈ సంస్థ నడిపే రాత్రి విమాన సర్వీసులో స్కైమాస్టర్ విమానానికి బదులు ఒక వైకౌంట్ విమానాన్ని, ఒక డకోటా విమానాన్ని 1958 ఏప్రిల్ 9 వ తేదీ నుంచి ప్రవేశపెట్టింది. కలకత్తా—బొంబాయి మార్గంలో 1958 మే 1 వ తేదీ నుంచి రోజు వారీ సర్వీసులో స్కైమాస్టర్ విమానానికి బదులు వైకౌంట్ విమానాన్ని ప్రవేశపెట్టింది. 1958 ఏప్రిల్ 7 వ తేదీ నుంచి ఢిల్లీ—శ్రీనగర్‌ల మధ్య వారానికి రెండుసార్లు నిర్వహించే సర్వీసులో మధ్యలో ఎక్కడా ఆగని డకోటా సర్వీసును ప్రవేశపెట్టింది. కలకత్తా—సిల్చార్ రోజువారీ సరుకుల విమానాల సర్వీసు 1958 జూన్ 6 వ తేదీ నుంచి వారానికి 10 సార్లు చొప్పున ఎక్కువ చేశాయి.

1958 జూన్ 15 నుంచి ఢిల్లీ—హైదరాబాద్—మద్రాసు మార్గంలోని రోజు వారీ షెడ్యూల్డ్ సర్వీసులో వైకౌంట్ విమానాలు ప్రవేశపెట్టారు. ఇంతకుముందు మద్రాసు—హైదరాబాద్—నాగపూర్—భోపాల్— ఢిల్లీ మార్గంలో డకోటా సర్వీసు వుండేది. దాని స్థానంలో ఇప్పుడీ మార్పు చేశారు.

ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్

ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ విమానాలు 1958 మొదటి అర్ధ సంవత్సరంలో తన షెడ్యూల్డ్ సర్వీసులలో 3,180,387 మైళ్ళు ప్రయాణం చేశాయి. 37,831 మంది ప్రయాణీకులను, 1,567,527 పౌనుల సరుకును, 780,932 పౌనుల బరువుగల తపాలును చేరవేశాయి. అంతకుముందు అర్ధ సంవత్సరంలో ఈ విమానాలు 3,380,185 మైళ్ళు ప్రయాణం చేశాయి. 14,675 మంది ప్రయాణీకులను, 1,613,383 పౌనుల సరుకులను, 728,532 పౌనుల బరువుగల తపాలును చేరవేశాయి. బొంబాయి—మద్రాసు—సింగపూర్—డార్విన్—సిడ్నీ మార్గంలో ఈ సంస్థ నిర్వహించే సర్వీసు విమానాలు జకార్తాలో 1958 జనవరి 3 వ తేదీ నుంచి ఆగడానికి ఏర్పాటు చేసింది.

రాత్రి విమాన సర్వీసులు

1958 వ సంవత్సరం మొదటి అర్ధభాగంలో రాత్రి విమాన సర్వీసులు 38,741 మంది ప్రయాణీకులను, 1,576,653 పౌనుల సరుకులను, 2,146,314 పౌనుల బరువుగల తపాలును చేరవేశాయి. 1957 వ సంవత్సరం రెండవ అర్ధ భాగంలో ఈ సర్వీసులు 32,807 మంది ప్రయాణీకులను, 1,552,686 పౌనుల సరుకును 2,192,254 పౌనుల బరువుగల తపాలును చేరవేశాయి.

నాన్ షెడ్యూల్డ్ సర్వీసులు

1958 జూన్ 30 నాటికి ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్, భారత విమానయాన సంస్థ గాక సబ్సిడీలు ఇచ్చిన 12 ఫ్లయింగ్ క్లబ్‌లు, 6 విమాన రవాణా సంస్థలు నాన్ షెడ్యూల్డ్ సర్వీసులను నిర్వహించడానికి అనుమతి పత్రాలు పొందివున్నాయి. విహార షికార్లకు మరొక విమాన కంపెనీకి అనుమతి పత్రం ఇవ్వబడింది. నాన్ షెడ్యూల్డ్ సర్వీసుల తాలూకు విమానాలు 1958 జూన్ 30 తో అంతమైన అర్ధ సంవత్సరంలో 65,249 మంది ప్రయాణీకులను, 40,915,291 పౌనుల సరుకును చేరవేశాయి. ఈ సర్వీసుల తాలూకు విమానాలు 1958 డిసెంబర్ 31 తో అంతమైన అర్ధ సంవత్సరంలో 55,705 మంది ప్రయాణీకులను, 40,630,982 పౌనుల సరుకును చేరవేశాయి.

విమానాశ్రయాలు

మాల్దా విమానాశ్రయాన్ని విమాన ప్రయాణాలకు తెరవడంవల్ల, బెలోనియా విమానాశ్రయాన్ని రద్దు చేయడంవల్ల, పౌర విమానయాన శాఖ క్రింద వున్న యిటువంటి సంఖ్య 84 లో మార్పు ఏమీ రాలేదు.

బొంబాయిలోని శాంతాక్రజ్ విమానాశ్రయంలోని కొత్త టెర్మినల్ భవనం 1958 మార్చి 5 వ తేదీ నుంచి పని ప్రారంభించింది.

రౌర్కేలాలో మరొక పెద్ద ఎరువుల ఫ్యాక్టరీ

రెండున్నర సంవత్సరాలలో ఉత్పత్తి ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబర్ 20 -

సింద్రీ వద్ద వున్నంత పెద్ద ఎరువుల ఫ్యాక్టరీని రౌర్కేలాలో స్థాపించడానికి హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్ కంపెనీ, ఒక విదేశీయ కంపెనీతో ఈ వారాంతంలోగా ఒక ఒడంబడికను చేసుకొనబోతున్నది.

ఏటా 5,80,080 టన్నుల ఎరువుల ఉత్పత్తి చేయడానికి వీలుగా నిర్మించబడుతున్న ఈ కర్మాగారం, ఇంచుమించి 28 మాసాలలో ఉత్పత్తిని ప్రారంభించగలదు. దీని నిర్మాణానికి దాదాపు 15 కోట్ల రూపాయలవరకు ఖర్చు కాగలదు.

రౌర్కేలా ఉక్కు కర్మాగారంలో ఒక భాగంగానే ఈ ఎరువుల ఫ్యాక్టరీ స్థాపించబడగలదు. ఉక్కు కర్మాగారానికి ఎక్కువగా ప్రాణ వాయువు అవసరమైనందున, గాలినుంచి ప్రాణ వాయువును విడదీసేటప్పుడు మిగిలగల నత్రజనిని వినియోగించి ఎరువుల నుత్పత్తి చేయడం అతి తేలికగావడమే దీనికి కారణం.

ఉక్కు ఉత్పత్తికి అవసరం కాకుండా విశేషంగా మిగలగల నత్రజనిని, చిన్న చిన్న సున్నపురాళ్ళను ఎరువుల ఉత్పత్తికి వినియోగించవచ్చు గనుక, ఈ కర్మాగారంలో అతి చౌకగా ఎరువులు ఉత్పత్తి కావచ్చు. ఈ కర్మాగారాన్ని, సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీయే నిర్మిస్తుంది. ఇందుకు 8 కోట్లవరకు కంట్రాక్టు సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీ కిచ్చి, మిగత 7 కోట్ల కంట్రాక్టును ఆ విదేశీయ కంపెనీ కిస్తారు.

బ్లాస్ట్ ఫర్నేస్

న్యూఢిల్లీ, నవంబర్ 20- జర్మన్లు నిర్మించిన రౌర్కేలా ఉక్కు కర్మాగారంలోని బ్లాస్ట్ ఫర్నేస్ ఈ డిసెంబర్‌నుంచి పని ప్రారంభించవలసి వుంది గాని, ఇప్పుడు వచ్చే సంవత్సరం ప్రారంభంలో గాని ఇది పని ప్రారంభించజాలదని తెలుస్తున్నది.

బ్లాస్ట్ ఫర్నేస్ నిర్మాణం కార్యక్రమాన్ని పరిశీలించడానికై నవంబర్ 29 వ తేదీన హిందూస్తాన్ స్టీల్ కంపెనీ డైరెక్టర్ల సమావేశం జరుగనున్నది. కనీసం 1959 జనవరిలో నైనా ఇది పనిని ప్రారంభించేందుకు తగు సన్నాహాలను బోర్డు డైరెక్టర్లు చేయనున్నారు.

రౌర్కేలాలో జర్మన్లు నిర్మిస్తున్న బ్లాస్ట్ ఫర్నేస్‌కంటే ముందుగా భిలాయ్‌లో తాము నిర్మిస్తున్న బ్లాస్ట్ ఫర్నేస్‌ను పూర్తి చేయడానికి రష్యన్లు పాటుపడుతున్నారు. అయితే, ఈ విషయంలో జర్మన్‌లే నెగ్గగలరని సర్వత్రా భావించబడుతున్నది.

408 ఎన్నికల తగాదాలపై తీర్పు

రాష్ట్రాలలో 48 తీర్పు సంఘాలు

న్యూఢిల్లీ, నవంబర్ 20—ఈ ఏడాది నవంబర్‌నాటికి గత ఎన్నికలకు సంబంధించిన 64 తగాదాలు మాత్రమే పరిష్కారం కావలసి వున్నాయి. వాటిలో 19 తగాదాలు సుప్రీం కోర్టు లోనూ, లేదా హైకోర్టు లలోనూ విచారణ కావలసి వుంది.

405 శాసనసభా నియోజకవర్గాలలోనూ, 55 లోక సభ నియోజకవర్గాలలోనూ జరిగిన ఎన్నికలు చెల్లనేరవంటూ ఎలెక్షన్ కమిషన్‌కు 472 దరఖాస్తులు వచ్చాయి.

పరిష్కారమైన దరఖాస్తులు

పరిష్కారమైన దరఖాస్తుల వివరాలివి: 315 దరఖాస్తులను తీర్పు సంఘాలూ, లేదా అప్పీలు కోర్టులూ కొట్టివేశాయి. 16 దరఖాస్తులను ఎలెక్షన్ కమిషన్ కొట్టివేసింది. 27 దరఖాస్తులు ఉపసంహరించుకొన బడ్డాయి. ముగ్గురు దరఖాస్తుదారులు మరణించడంవల్ల మూడు దరఖాస్తులు రద్దు అయ్యాయి. 47 దరఖాస్తులను మాత్రమే —అంటే మొత్తం సంఖ్యలో నూటికి 12 వంతులు మాత్రమే విచారణకు అనుమతించారు.

గత ఎన్నికల తరువాత జరిగిన ఉప ఎన్నికలకు సంబంధించి ఈ ఏడాది నవంబర్ మధ్యవరకు 12 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. వీటిలో మూడింటిని కొట్టివేశారు. మిగిలిన ఎలెక్షన్ కమిషన్ ముందు విచారణకు రావలసి వున్నాయి.

ప్రస్తుతం వివిధ రాష్ట్రాలలో 46 తీర్పు సంఘాలు పని చేస్తున్నాయి. జనరల్ ఎన్నికల తరువాత వాటి సంఖ్య 150 కి పెరిగింది. ఎన్నికల తగాదాలను పరిష్కరించడంలో తీర్పు సంఘాలు సాగిస్తున్న కార్యకలాపాలను ఎలెక్షన్ కమిషన్ ఎప్పటి కప్పుడు తెలుసుకుంటోంది. ప్రతి తీర్పు సంఘమూ ఎలెక్షన్ కమిషన్‌కు ఒక నెలసరి నివేదికను పంపుతున్నాయి.

సికిందరాబాద్ కార్పొరేషన్ సిబ్బందికి ప్రయాణపు అలవెన్సు

హైదరాబాద్, నవంబర్ 20—కార్పొరేషన్ ఫీల్డు సిబ్బందిలో కొంతమంది ఉద్యోగులకు ప్రయాణపు అలవెన్సు ఇవ్వడానికి సూత్రప్రాయంగా నిర్ణయించి, అందుకు సంబంధించిన ప్రతిపాదనకు సికిందరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీవారు సర్వసభ్య సమావేశం ఆమోదాన్ని కోరారు.

కార్పొరేషన్‌కు చెందిన సాంకేతిక శాఖోద్యోగులకు ప్రయాణపు అలవెన్సును కోరిన సంగతి పరిశీలనలో విడిచారు.

ఒరిస్సాలో నృత్యం, నాటకం, సంగీతాలలో శిక్షణ ఇస్తున్న సంస్థలలో పెద్దదైన "కళా వికాస కేంద్రం" ఆరవ వార్షికోత్సవం ఇటీవలనే జరిగిందని పిటిఐ వార్త.

పంజాబ్ కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక

ముఖ్యమంత్రి సూచించిన అభ్యర్థి విజయం

పాటియాలా, నవంబర్ 20— పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడుగా అసెంబ్లీ సభ్యుడు సర్దార్ దర్బార్‌సింగ్ నేడు ఎన్నిక అయినాడు. ఆయనతో పోటీ చేసిన డిప్యూటీ మాజీ ముఖ్యమంత్రి శ్రీ బృషభాన్ వోడిపోయారు. సర్దార్ దర్బార్ సింగ్‌కు 133 వోట్లు, శ్రీ బృషభాన్‌కు 39 వోట్లు వచ్చినవి. రెండు వోట్లు మురిగిపోయినవి.

సర్దార్ దర్బార్‌సింగ్ పేరును అధ్యక్ష పదవికి పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ ప్రతిపాదించగా, శ్రీ బృషభాన్ పేరును పార్లమెంటు సభ్యుడు జ్ఞాని గుర్ముఖ్ సింగ్ ప్రతిపాదించారు.

పంజాబ్ కాంగ్రెసు సంఘ సభ్యులు 187 మందిలోను 174 మంది నేటి సమావేశానికి హాజరైనారు.

ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణగారు ఈ ఎన్నికను దగ్గర వుండి జరిపించారు.

తోళ్ల పరిశ్రమలో శిక్షణ

భారత దేశానికి నెదర్లాండ్స్ సహాయం

న్యూఢిల్లీ, నవంబర్ 19—ఉత్తర ప్రదేశ్‌లోని బక్షి—కా—తాలబ్‌లో ఆదర్శప్రాయమైన శిక్షణ—వుత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పడానికి నెదర్లాండ్స్ ప్రభుత్వం, ప్రపంచాహార వ్యవసాయ సంస్థ, భారత ప్రభుత్వం ఒక ఒప్పందాన్ని చేసుకున్నాయి.

చర్మాలను ఒలవడం, పదును చేయడం, చాలిజోళ్ళు, తోళ్ళ వినియోగాలలో అఖిల భారత స్థాయిలో శిక్షణ గరపడం ఈ కేంద్రం ప్రధాన లక్ష్యం. నెదర్లాండ్స్ ప్రభుత్వం, తమ పార్లమెంటు ఆమోదానికి లోబడి యంత్ర పరికరాల కొనుగోలుకూ, నెదర్లాండ్స్ నుంచి ముగ్గురు ప్రవీణులను సేకరించడానికి, ప్రపంచాహార వ్యవసాయ సంస్థకు అవసరమైన నిధులకూ, 12 ½ లక్షల రూపాయల సహాయాన్ని చేస్తుంది.

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ ప్రాజెక్టు ఇప్పుడు విస్తృతం చేస్తారు. 1952 నుంచి ప్రపంచాహార వ్యవసాయ సంస్థ ఈ ప్రాజెక్టుకు సహాయం చేస్తున్నది. ఈ పథకం సాంకేతిక నిర్వహణను గురించి ప్రపంచాహార సంస్థ నెదర్లాండ్స్, భారత ప్రభుత్వాలకు సలహాలను, సహాయాన్ని ఇస్తుంది. స్థానిక సిబ్బందికి, భవనాలకు, నిర్వహణ వ్యయానికి అవసరమైన ధనాన్ని భారత ప్రభుత్వం, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం సమకూరుస్తాయి.

"నెదర్లాండ్స్ ప్రభుత్వం, భారత ప్రభుత్వం, ప్రపంచాహార సంస్థల ప్రతినిధులు కుదుర్చుకున్న ఈ ఒప్పందం అంగీకార రేఖలు పరస్పరం అందజేసుకొన్న తర్వాత తాత్కాలికంగా అమలులోకి వస్తుంది.

రకరకాల తోలు సరుకులను తయారు చేయడానికి చర్మాలు చాల ఎక్కువ కావాలి. భారతదేశంలో సాలీనా 3,400 లక్షల రూపాయల విలువగల 200 లక్షల చర్మాలను ఖరీదు చేస్తున్నారు. ఇవిగాక పశు పుత్పత్తులైన ఎముకల పొడి, మొదలైనవి పశుగ్రాసం క్రింద, ఎరువు క్రింద వుపయోగించగలుగుతాయి.

ఇప్పుడు చచ్చిపోయిన పశువుల తోళ్లను వల్చడం, పదును చేయడం మొదలైన పని ఎక్కువలో నాటు పద్ధతులలో జరుగుతున్నందున ఎక్కువ నష్టం జరగడమే గాక నాణ్యం కూడా దెబ్బతింటోంది. ఈ విధమైన నష్టాలు లేకుండా చేయడానికి తోళ్ళ పరిశ్రమకు శిక్షణ కేంద్రాలను నెలకొల్పడానికి భారత ప్రభుత్వం ఒక పథకాన్ని మంజూరు చేసింది. బక్షీ-క-తాలబ్‌లో రాష్ట్ర ప్రభుత్వం 1952 లో నెలకొల్పిన శిక్షణ కేంద్రాన్ని విస్తృతం చేయడానికి నిర్ణయించారు.

చర్మాలను ఒలవడం, పదును చేయడం, పాదరక్షలు, తోళ్ల వినియోగాలలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రయివేటు తోళ్ళ ఫ్యాక్టరీలకు చెందిన సాంకేతిక సిబ్బందికి ఈ కేంద్రంలో శిక్షణ ఇస్తారు. సాలీనా 100 మంది విద్యార్థులకు ఇందులో శిక్షణ గరపగలరు. తోళ్లను ఒలవడంలో 90 మందికి, పదునుచేయడంలో 20 మందికి, పాదరక్షల తయారీలో 20 మందికి శిక్షణ ఇస్తారు.

బోరా బొగ్గుగని ప్రమాదం

న్యూఢిల్లీ, నవంబర్ 20—ఈ సంవత్సరారంభంలో కేంద్ర బోరా బొగ్గు గనిలో జరిగిన ప్రమాదానికి ఆ గని యజమాని మాజీ మేనేజర్ బాధ్యులని విచారణ న్యాయస్థానం తేల్చిందనీ, దానిమీద వారిపై క్రిమినల్ కేసు పెట్టడం అయిందనీ, ప్రస్తుతం కేసు నడుస్తోందని కేంద్ర కార్మిక మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. మిశ్ర లోకసభలో ఈవేళ శ్రీ డి. బి. సింగ్ వారు ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

గనుల ప్రాంతీయ ఇన్‌స్పెక్టర్ తన విధ్యుక్త ధర్మాన్ని సక్రమంగా నిర్వహించలేదని వార్త పెట్టాడనీ, ఆయన పంచాయితీ పరిశీలనలో వుందనీ శ్రీ మిశ్రా చెప్పారు.

శ్రీనాథ్‌జీ దేవాలయం నగలు, నాణెములు

15 లక్షలు ఖరీదు చేసేవి మహంత్ నుంచి స్వాధీనం

కోట, నవంబర్ 20 — నాథద్వారా దేవాలయం (శ్రీనాథ్‌జీ) నుంచి నాథద్వారా మహంత్ తిలకాయత్‌జీ వద్ద నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న నగలలో విలువగల వజ్రాలు వస్తువులు వున్నట్లు తెలుస్తున్నది.

ఇంతవరకు జరిగిన పరిశీలనబట్టి ఈ నగల విలువ దాదాపు 15 లక్షల వరకు వుంటుందని భావిస్తున్నారు.

బంగారు పాత్రలు కొన్ని కూడా స్వాధీనమైనవి. మొగలాయి కాలంనాటి అపూర్వమైన నాణెములు, అతి విలువైన రత్నాలతో పొదిగి వున్న ఒక హారం కూడా ఇందులో కలవు.

గత డిసెంబర్‌లో మొట్టమొదటిసారిగా ఏర్పాటుచేసిన నాథ ద్వారా నిధి తాలూకు వస్తువులు ఎంతో ప్రస్తుతం జైపూర్‌లో వున్న నాథద్వారా మఠం పీఠాధిపతి తిలకాయత్‌జీ మహరాజ్ కారులో ఢిల్లీ వెళ్లుతున్నాడని, ఆ నిధి తాలూకు వస్తువులను ఢిల్లీలో అమ్మడానికే ఆయన ప్రయాణం కట్టినాడని తెలిసి అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్ ఎస్. ఎల్. త్రివేది నాయకత్వాన జైపూర్ పోలీసులు బయలుదేరివెళ్లి అంబర్ వద్ద ఆయనను నిలవేశారు. తిలకాయత్‌జీ మహరాజ్ బృందానికి చెందిన మహంత్ కార్లను సోదా చేయగా లక్షలకొలది విలువ చేయగల పైన వివరించిన నగలు దొరికినవి.

తన బదులు మహంతపత్రాన్ని నిర్వహించడానికి తన ప్రతినిధులను నియమించి తిలకాయత్‌జీ మహారాజ్ స్వయంగా ఈ నగలను అమ్మడానికి ఢిల్లీకి ప్రయాణం కట్టాడు.

స్థానిక నగల వర్తకుల సహాయంతో తాము పట్టుకున్న నగల పేరిజు పత్రాన్ని జైపూర్ పోలీసులు తయారుచేస్తున్నారు. ఇంతవరకు వారు తయారుచేసిన పట్టీకనుబట్టి ఆ నగల విలువ పదిహేన్ను లక్షల దాకా వుంటుందని తెలుస్తున్నది.

పోలీసులు పట్టుకున్న నగలలో 1707 నాటి నాణెములు కూడా దొరికినవని, అప్పటికి నాథ్ ద్వారా దేవాలయం నిర్మాణం కానేలేదని తెలుస్తున్నది. పోలీసులు పట్టుకున్న నగలలో చాలాభాగం తెగిపోయి వున్నవని, కావాలనియే వీటిని తెగగొట్టి వుండడం జరిగివుంటుందని పోలీసులు చెబుతున్నారు.

శ్రీ నాథ్‌జీకి అలంకారాలుగా వినియోగించబడుతున్నవని చెప్పబడుతున్న కొన్ని నగలు వాడినట్లుగా కనుపించడం లేదని, అవి తాళం వేసి జాగ్రత్తగా భద్రపరుపబడినట్లు కనిపిస్తున్నవని కూడా వారన్నారు.

తిలకాయత్‌జీ మహారాజ్ వద్ద పోలీసులు పట్టుకున్న నగలను తిరిగి ఆయనకు అప్పగించవలదని కోరుతూ శ్రీనాథ్‌జీ దేవాలయం ధర్మకర్తలైన వైష్ణవ కమిటీ బొంబాయి నుంచి రాజస్థాన్ పోలీసు ఇన్‌స్పెక్టర్—జనరల్‌కు ఒక తంతిని పంపినట్లు కూడా తెలుస్తున్నది. మహంత్‌కు ఆ నగలను తిరిగి ఇచ్చివేసేలోగా వాటిని పరిశీలించడానికి తమ కొకసారి అనుమతి నివ్వాలని కూడా ఈ కమిటీ కోరింది.

నాథ్ ద్వారా నగలను పోలీసులు పట్టుకున్న విషయమై రాజస్థాన్ మంత్రివర్గం గత మంగళవారంనాడు సమావేశమైనపుడు చర్చించినట్లు కూడా తెలుస్తున్నది.

ముడిఫిల్ము విడుదల

ప్రాధాన్య క్రమం నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 20— లైసెన్సింగ్ అధికారులు ఈ క్రింది ప్రాధాన్య క్రమాన్ని అనుసరించి ఫిల్ము పరిశ్రమకు ముడి ఫిల్మును విడుదల చేయాలని ఇండియా ప్రభుత్వం నిశ్చయించింది:

(1) 1957 జూన్ 7 వ తేదీకి పూర్వం ప్రారంభించబడి, నిర్మాణం చాలవరకు పూర్తి అయిన ఫిల్ములు. చాలకాలంగా రంగంలో ఉన్న నిర్మాతలకు మాత్రమే ఇది వర్తిస్తుంది.

(2) అనుస్యూతంగా చిత్రాలను తయారు చేస్తున్న నిర్మాతలు.

(అ) పూర్వం ఎనిమిది అనుభవం ఉన్న చిత్ర నిర్మాతలు.

(ఆ) 1957 జూన్ 7 కి పూర్వం 3 ఏళ్ళ నుంచి నిరంతరాయంగా చిత్రాలను నిర్మిస్తూ వచ్చిన స్టూడియో యజమాని నిర్మాతలు.

(ఇ) 1957 జూన్ 7 కి పూర్వం 3 ఏళ్ళనుంచి మూడు లేక అంతకంటె ఎక్కువ పూర్తి సాధ్యమైన చిత్రాలను తయారుచేసిన నిర్మాతలు.

(ఈ) జూన్ 7 కి పూర్వం 3 ఏళ్ళనుంచి చిత్రాలను నిర్మిస్తూ, ఆ గడువులో 2 చిత్రాలను పూర్తిచేసిన నిర్మాతలు. జూన్ 7 కి పూర్వం 3 ఏళ్ళనుంచి చిత్రాలను నిర్మిస్తూ, ఆ గడువులో ఒక చిత్రాన్ని పూర్తిచేసి 1957 జూన్ 7 నాటికి మరో చిత్ర నిర్మాణానికి పూనుకున్న నిర్మాతలు.

(3) 1952, 1957 జూన్ 7 వ తేదీల మధ్య కనీసం ఒక చిత్రాన్ని సెన్సారు చేయించుకున్న నిర్మాతలు.

(4) 1957 జూన్ 7 కి ముందు చిత్ర నిర్మాణాన్ని ప్రారంభించిన పూర్వానుభవంలేని నిర్మాతలు.

(5) పూర్వానుభవంలేని స్టూడియో యజమానులు.

(6) 1957 జూన్ 7 వ తేదీ తర్వాత చిత్ర నిర్మాణం ప్రారంభించిన పూర్వానుభవంలేని నిర్మాతలు.

(7) పూర్వానుభవం వున్నప్పటికీ కొంతకాలంగా పని చేయనటువంటి సంస్థలు, ఫిల్ము లైబ్రరీలు, భాగస్వాములు.

(8) ఆగంతుకులు.

(9) ఇతర కేసులను సంబంధాన్నిబట్టి పరిశీలించడం అవుతుంది.

1958 సెప్టెంబర్‌లో భారతదేశంలో 111 కొత్త పారిశ్రామిక వివాదాలు సంభవించాయి. వీటితో ఆ నెలలో మొత్తం వివాదాల సంఖ్య 132. లాకౌట్ల సంఖ్య 8. అంతకుముందు నెలలో 117 కొత్త వివాదాలు సంభవించాయి. వాటితో కలిపి ఆ నెలలో పుట్టి వివాదాల సంఖ్య 147.

రేడియో

(నవంబర్ 23, ఆదివారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం 6-30 ...; 6-35 ...; 6-40 ...; 7-0 (తె. వా); 7-15 (...); 7-40 ...(హిందూస్థానీ ...); 8-0 (ఆం. హిం. వా), 8-30 ...; మధ్యాహ్నం 1-0 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం (మద్రాసు నుండి రిలే); 1-30 (ఠి); 1-40 (హిం. తె. వా); 2-0 ... పిల్లల కార్యక్రమం; 3-0 (స్వా. ఠి); 4-0 వాతావరణ సూచన. సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-05 ...; 6-15 గ్రామస్థుల కార్యక్రమం— ... వ్యవసాయం, పశుపోషణ, వాతావరణం, 7-0 (తె.వా), 7-15 గ్రామస్థుల కార్యక్రమం—ఆదర్శగ్రామం ... కార్యక్రమం; 7-30 ఉభయకుశలోపరి—శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 7-40 (స్వా. ఠి); 8-0 హరి త్యాగశంకర రామ నరసింహశాస్త్రి: గాత్రం; 8-30 ప్రసంగం (ఢిల్లీ నుండి రిలే. ఆం); 8-45 (ఠి); 9-0 (ఆం. వా); 9-15 (స్వా. ఠి); 9-30 మద్రాసు బి వలె; 9-45 (స్వా. ఠి); 10-0 హరి త్యాగశంకరరామ నరసింహశాస్త్రి; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 7-30 తేరియూర్ ఆర్. నారాయణస్వామి: గాత్రం, తిరుచ్చి బాలసుబ్బరాయలు: వయొలిన్. ఆర్. కృష్ణమూర్తి: మృదంగం; మధ్యాహ్నం: 12-30 ...కాంతి – వినోదకార్యక్రమం (తిరుచ్చి నుండి రిలే); 1-0 ఆటవిడుపు—పిల్లల కార్యక్రమం, 1-40 (హిం. వా); 1-50 (ఠి); 2-10 ఆకాశవాణి రికార్డులు; 2-40 భక్తిగీతాలు (తిరుచ్చి నుండి రిలే); 4-0 వాతావరణ సూచన; సాయంత్రం: 5-30 ఎ. పద్మనాభన్: గాత్రం; 7-30 భక్త తులసీదాస్—హరికథ: టి.ఎస్. సుబ్రహ్మణ్య భాగవతర్; 8-30 ఎ. ఎస్. వెంగన్నరాయన్: వయొలిన్; 10-15 (ఠి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె.వా); 7-15 వాద్యసంగీతం: విలయ విద్వాంసులు; 8-0 (ఆం. వా); 8-30 హైదరాబాద్ బి వలె; 8-45 మాస్తి వెంకటేశ అయ్యంగార్ కృతులు; మధ్యాహ్నం: 1-0 ఆకాశవాణి వాద్యగోష్ఠి; 1-30 (ఆం. వా); 1-40 (ఠి); 1-50 (తె. వా); 2-0 వేణువు: విజయ విద్వాంసులు; సాయంత్రం: 5-30 (ఠి); 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం. వా); 6-15 (ఠి); 7-0 (తె. వా); 7-15 (ఠి); 7-45 కమలా అనంతకృష్ణన్: గాత్రం; 8-30 ప్రసంగం (ఢిల్లీ నుండి రిలే, ఆం); 8-45 (ఠి); 9-0 (ఆం. వా); 9-15 (స్వా. ఠి, ఆం); 9-30 రసమయి: సారస్వత కార్యక్రమం—క్రీడాభి రాముని నాటి ప్రజా జీవనం—ప్రసంగం: టి. కోదండరామయ్య; 9-45 సేలం జి దేశికర్: గాత్రం; 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ): 405.4 మీ॥ ఉ॥ 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని; 7-45 సంగీత శిక్షణ; 8-15 (హిం. వా); 8-45 పిల్లలకు కొత్త ఉర్దూపాటలు; 9-0 పిల్లల కార్యక్రమం (ఉ); మధ్యాహ్నం: 12-30 (ఠి); 2-0 (ఠి); 2-10 (ఉ. వా); 4-0 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 స్థానికప్రకటనలు; 6-15 'నగరవాణి'; 7-15 (ఠి); 8-30 ప్రసంగం (ఢిల్లీ నుండి రిలే, ఆం); 8-50 'రేడియో వార్తావాహిని' 9-15 (ఉ. వా); 9-45 (ఠి); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ॥ ఉ॥ 7-0 (తె. వా); 8-0 (ఆం. వా); 8-30 'మందాకిని' సంస్కృత కార్యక్రమం: వాల్మీకి రామాయణ రససౌందర్యం—ప్రసంగం; 9-0 డి. నటరాజన్; మధ్యాహ్నం: 1-0 ఎ.ఐ.ఆర్. వాద్యబృందం (మద్రాసు నుండి రిలే); 1-30 (స్వా. ఠి); 1-50 (తె. వా); 2-0 బాలవినోదం—పిల్లల కార్యక్రమం; 3-0 విజయవాడ నుండి రిలే; 4-0 వాతావరణ సూచన; సాయంత్రం: 6-5 ప్రాంతీయ వార్తలు, 6-15 విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 విజయవాడ వలె; 7-30 (ఠి), 9-0 ... గాత్రం, 9-0 (ఆం.వా), 9-15 (ఠి); 9-30 రసమయి (మద్రాసు నుండి రిలే); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

1959-60 ప్రణాళిక పథకాలు

డిసెంబర్ 3 వ తేదీన రాష్ట్ర సంఘం పరిశీలన

హైదరాబాద్, నవంబర్ 20—రాష్ట్ర ప్రణాళిక సలహా సంఘం మూడవ సమావేశం డిసెంబర్ 3 వ తేదీన హైదరాబాద్‌లో జరుగుతుంది.

జాతీయ ప్రణాళిక పునఃపరిశీలన దృష్ట్యా 1959—60 వ సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర ప్రణాళిక పథకాల గురించి ఆ సమావేశంలో చర్చలు జరుగగలవు.

తృతీయ పంచవర్ష ప్రణాళిక గురించి చేయబడిన సూచనల గురించి కూడా ఆ కమిటీ పరిశీలించగలదు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, నవంబర్ 19— పండిట్ ఆనందస్వామిగారు రాజభవన్‌లో నేడు గవర్నర్‌ను కలుసుకున్నారు. రాజభవన్‌లో విందు జరిగింది.

అధికారుల సిఫార్సుపై అనర్హమైన వాడకం దార్లకు పాదరసాన్ని విడుదల చేయడానికి ప్రభుత్వ వాణిజ్య సంఘ ఏర్పాట్లు చేస్తున్నది.





ఆంధ్రప్రభ 26-11-58

సచిత్ర వార పత్రిక

ఇందులో

"కేనా అన్నాయిని ప్రేమిస్తాను" సత్యనారాయణ ... అంటూ ... "నిధు లింపుగా!" ... కాని సత్యనారాయణ ...

—అనసూయుని సమర్థత

మరో ... కథలు:

నిష్ఫలం; జ్యోతిష్యుని శుభదినం; ఇంటి పెద్ద; కల్పనలో నిజం; అత్తగారికి; లాభసాటి బేరం

నరభక్షకుల నాయకుడు—విచిత్ర ప్రపంచం

ఎరువు ప్రతిష్ఠ—సీరియల్

శ్రీ రమణాశ్రమ లేఖలు—మరో భాగం ఈ వారమే ఆరంభం

రెండు నాటికలు.

అక్కయ్య పెళ్లి; ఆలోక సమావేశం

ప్రయాణానం

జా కెట్లు మీదికి; నయాగరా

ఇంకా:

అల్ప ప్రాణులు—గేయం; విజయపురి సీరియల్; ఇంటూ గుర్తులూ, రైతు మార్కులూ—కథ

రాజఖడ్గం—బొమ్మల కథ

చిత్రపథ

తెరికలేని నర్గీస్—వ్యాసం

తెలుపు—నలుపు

మామూలు శీర్షికలన్నీ

64 పేజీలు వెల: 25 నయాపైసలు

చే నేత పరిశ్రమాభివృద్ధికి ఆర్థిక సహాయసంస్థ

ఆంధ్రప్రదేశ్ సదస్సు అభ్యర్థన

మంగళగిరి, నవంబర్ 17—ఆంధ్ర ప్రదేశ్ చేనేత పనివారల సదస్సు ఈనెల 15, 16 తేదీలలో మంగళగిరి [illegible] జరిగింది. [illegible] 16 మంది ప్రతినిధులు హాజరైనారు. [illegible] ప్రధాన ద్వారానికి [illegible] [illegible] అధ్యక్షతవహించారు. [illegible]

ఆహ్వాన సంఘాధ్యక్షులు [illegible] ఆంధ్ర చేనేత సంఘం అధ్యక్షులు శ్రీ మెట్ల [illegible] చేనేత పరిశ్రమాభివృద్ధికి [illegible] జరిగిన కృషిని తెలియజేశారు.

తర్వాత చేనేత సంఘ కార్యదర్శి [illegible] శ్రీ పుత్సల సత్యనారాయణ (ఎం. ఎల్. ఏ.) గారు గత మూడు సంవత్సరాలలోను చేనేత ఉద్యమం ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితులను గురించి, ముఖ్యంగా టెక్స్‌టయిల్ విచారణ సంఘం సిఫార్సుల ఫలితంగా చేనేత వారికి కలిగిన, కలుగనున్న క్లిష్ట పరిస్థితులు, ప్రభుత్వం పక్షాన మిల్ పరిశ్రమలో సంభవించిన సంక్షోభం, తమను కాపాడుకొనడానికి చేనేత ఉద్యమవాదులు చేపట్టిన పనులను గురించి సుదీర్ఘమైన నివేదికను ప్రవేశపెట్టారు.

ఈ నివేదికపై 18 మంది ప్రతినిధులు చర్చలో పాల్గొన్నారు. తమ తమ ప్రాంతాలలోని పరిస్థితులు గూడా వివరించారు. ముఖ్యంగా "చేనేత—స్టేట్ (బోడు" అనే నూతన కేంద్ర విధానంపై సుదీర్ఘమైన చర్చలు జరిగినవి.

ఆ తరువాత చేనేతకు చీరలు, ధోవతులు రిజర్వు చేయాలని, బట్టల మిల్లుల వారికి దొరికే నూలు పన్నులు చేయాలని, రంగులు, రసాయనాలపై దిగుమతుల నిర్బంధాలు సడలించి ధరలు తగ్గించాలని, దక్షిణ ప్రాంతీయ కౌన్సిలు "చేనేత గుడ్డను తామేకొని విక్రయించు [illegible] స్టేట్ (బోడు" విధానాన్ని ముందుగా అనుసరించి దక్షిణదేశంలో గల దాదాపు 14 లక్షల మగ్గాలను కాపాడాలని, కుటీరేతర చేనేత పరిశ్రమకు గూడా తగు సౌకర్యాలు కల్పించాలని, రెండు స్టేటు సప్లై టీలను వెంటనే ఏర్పాటు చేయాలని, ఇండియా టెక్స్‌టయిలు బోర్డులో చేనేత ప్రతినిధులను చేర్చాలని, [illegible] వెంటనే అమలు చేయాలని, [illegible] చేనేతకు కమీ మొత్తంగా [illegible] రు. 60 కోట్లు తగ్గింపు చేయ [illegible] కోరారు. టెక్స్‌టయిలు విచారణ సంఘం సిఫార్సులను వివరిస్తూ వివిధ ఉత్పత్తి [illegible] కోటాలను పునర్నిర్ణయించాలని, "చేనేత ఆర్థిక సహాయ సంస్థ"ను ఏర్పరచాలని, [illegible] ఉద్యోగులపై జరుగుతున్న [illegible] ఉండిస్తూ, సహకార సంస్థలను సహకార స్వామ్యయుతంగా నవరించాలని సదస్సు తీర్మానాలను ఆమోదించారు.

ఎర్రటి గుడ్డపై "ఆంధ్ర ప్రదేశ్ చేనేత సంఘం" అనే తెల్లటి అక్షరాలు గల జెండా సంఘానికి ఉండాలని నిర్ణయించారు.

అనంతరం 1959 ఏప్రిల్ మే మాసంలో ఆంధ్ర ప్రదేశ్ మహాసభను ఏలూరులో జరపాలని నిశ్చయిస్తూ క్రింది వారితో ఒక ఆర్గనైజింగ్ కమిటీని ఎన్నుకున్నారు.

శ్రీయుతులు మెట్ల వీరయ్య (కన్వీనర్), పుత్సల సత్యనారాయణ, కడుపు రాములు, బంకా సప్పు రామప్ప, గంజి మునలయ్య, జి. దేశప్ప, [illegible] వరసింహులు, అల్లక తాతాచారి, సముల వెంకట సుబ్బయ్య, [illegible] వాసుదేవ్, [illegible]రావు, చిట్టిమిల్లి మల్లయ్యగార్లు.

మహాసభ వాటికి నిబంధనావళి రచించి సమర్పించటానికి శ్రీ పుత్సల సత్యనారాయణ, శ్రీ మెట్ల వీరయ్య, శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణగార్లతో ఒక ఉప సంఘాన్ని నియమించారు.

16 వ తేదీ రాత్రి శివాలయం వద్ద గొప్ప బహిరంగ సభ జరిగింది. శ్రీ మెట్ల వీరయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. భూసంస్కరణలు అమలు జరపటం ద్వారా దేశంలో కొనుగోలు శక్తిని పెంచి తద్వారా చేనేతకు దేశంలో శాశ్వత మార్కెట్టును కల్పించవలసిన ఆవశ్యకతను, నేడు చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న రకరకాల ఇబ్బందులు గురించి, సదస్సు చేసిన తీర్మానాల ప్రాముఖ్యం గురించి, శ్రీయుతులు కడియాల గోపాలరావుగారు, శ్రీ పుత్సల సత్యనారాయణ, (ఎం. ఎల్. ఏ.) శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణగార్లు ఉపన్యసించారు. తర్వాత "కొంగసిరిదు" లో నాటక ప్రదర్శనం జరిగింది.

పత్తికొండ తాలూకాలో పంటల నష్టం

ఋణాల వసూళ్ళు వాయిదా వెయ్యాలని విజ్ఞాపన

(మన విలేకరి)

పత్తికొండ, నవంబరు 17—ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ సభ్యులు శ్రీ పి. భీమిరెడ్డి, పత్తికొండ తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. రామకృష్ణ రెడ్డిగార్లు క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు:—

"కర్నూలు జిల్లాలో పత్తికొండ తాలూకా చాలా వెనుకబడింది, ముఖ్యంగా రైతు దబ్బు పంట వేరుసెనగ మాత్రమే. ఈ పంట తాలూకాలో చాలా వాసం పండేది. కాని, ఈ సంవత్సరం చాలా దెబ్బతినడమేగాక రైతు అన్నివిధాల నష్టపడటమే గాక ఎవరికీ మూడు మణుగులు మాత్రమే పండినవి. నాటి మార్కెటు ధర ప్రకారం జమ్మా వేరుసెనగ వేస్తే కనీసం ఖర్చులుకూడా రాకపోతే రైతు ఎలాగుంటు [illegible] ప్రభుత్వం ఆలోచించాలి. [illegible] విధించవలసిందిగా [illegible] కాబట్టి [illegible] విధించే అదనపు పన్ను [illegible] ఋణాల వసూళ్ళు వాయిదా వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము."

రేపల్లె మునిసిపాలిటీ హాలులో స్వామి సీతారాంగారి చిత్ర పటాన్ని ఇటీవల ఆంధ్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఆవిష్కరించినప్పటి ఫొటో

మొత్తం రాష్ట్రానికి తెలంగాణా కౌలుదారీ చట్టం

వర్తింపజెయ్యాలని

రాజమండ్రి గోష్ఠి విజ్ఞాపన

రాజమహేంద్రవరం, నవంబరు 17—"కనీసం తెలంగాణాలో అమలులోవున్న హైదరాబాద్ కౌలుదారీ, వ్యవసాయ భూముల నిర్ణీత పరిమితి బిల్లునైనా తగు మార్పులతో మొత్తం రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్తింపజెయ్యడం సమంజసం." అని 15 వ తేదీన రాజమండ్రి జీవ కారుణ్య సంఘకార్యాలయంలో జరిగిన భూ సంస్కరణల గోష్ఠిలో తీర్మానించబడింది. ఆంధ్ర ప్రదేశ్ భూ సంస్కరణల ప్రచార సమితి ఆధ్వర్యాన ఏర్పాటు చెయ్యబడిన ఈ గోష్ఠికి శ్రీ ఉమ్మెత్తల కేశవరావుగారు అధ్యక్షత వహించారు.

కౌన్సిల్ సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి గోష్ఠిని ప్రారంభిస్తూ ప్రగతికి మూలమైన తెలంగాణా బిల్లును అవసరమైన మార్పులతో ఆంధ్రకు కూడా పొడిగించి అమలు జరపాలన్నారు. వివిధ ప్రాంతాలకు, పార్టీలకు సంబంధించిన పెక్కుమంది ప్రముఖ కార్యకర్తలు యిందులో పాల్గొన్నారు.

డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ, ఈ భూ సంస్కరణల విషయంలో తెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీలోని అభ్యుదయవాదులు పూనుకొని పార్టీపై ఒత్తిడి తేవాలన్నారు. శ్రీ దుగ్గిరాల రాజశేఖరరావుగారు ప్రసంగిస్తూ భూ సంస్కరణలు అమలు జరపడానికి జరిగే కృషిలో అందరూ పాల్గొని చేయూత నివ్వాలన్నారు.

శ్రీ పోలకోడేటి సూర్యప్రకాశరావుగారు ప్రసంగిస్తూ ఈ విషయంలో మరం మాదా తెలంగాణా వారిలో కలసి [illegible] చేయాలన్నారు.

భూ సంస్కరణల ప్రధాన్యత వివరిస్తూ శ్రీయుతులు యం. చంద్రశేఖరం, ఇనుగంటి నారాయణరావు, సి. హనుమంతరావుగార్లు కూడా మాట్లాడిన పిమ్మట శ్రీ మిత్తింటి [illegible] మూర్తిగారు మాట్లాడుతూ జగా [illegible] తేనేగాని ఏ విషయంలోను ఫలితం దక్కదన్నారు.

సర్వోదయ సమాజానికి ప్రతివారు కృషి చేయాలని కోరుతూ శ్రీ పాలాటి అప్పారావుగారు ప్రసంగించిన పిమ్మట శ్రీ ఆర్. బి. పెండ్యాల ప్రసంగిస్తూ దున్నేవారికే భూమి ఇవ్వాలిగాని ఇతర వృత్తులలో వున్నవారికి ఇవ్వరాదన్నారు. శ్రీయుతులు కె. సుబ్బారావు, రాయపూడి రామకృష్ణారావు, అన్నె వెంకటేశ్వర్రావు, ఇందుకూరి సుబ్బరాయి, [illegible] రావు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, [illegible] లింగరాజు, ఏమారి సూర్యనారాయణ, ఆర్. కె. రామలింగారెడ్డి, ప్రభాకర్‌జీ ప్రభృతులు కూడా ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

"కలికివాయి బిట్రగుంట దగ్గర రైల్వేస్టేషన్ నెలకొల్పాలి"

నెల్లూరు, నవంబర్ 14—కందుకూరు తాలూకాలోని కలికివాయి బిట్రగుంట, జరుగుమల్లి, వాలివేటిపాడు, రాయవరపు పాలెం, నందవనం, పాకల గ్రామస్థులు గత మాసాంతంలో కలికివాయి బిట్రగుంటలో సమావేశమై తమ ప్రాంతానికి ఒక రైల్వే ప్రయాణీకుల సింహాన్ని నెలకొల్పుటకు తీర్మానిస్తూ దిగువ పెద్దలను వారిని కార్యకర్తలుగా ఎన్నుకున్నారు:

శ్రీయుతులు [illegible] (అధ్యక్షుడు). [illegible] కోటారెడ్డి (ఉపాధ్యక్షుడు). [illegible] (కార్యదర్శి). [illegible] (సహాయ కార్యదర్శి). కె. నర్సరాజు, బి. అప్పారావు, ఎ. ఓబులస్వామి, ఆర్. శ్రీనివాసులు, యస్. రామకృష్ణారెడ్డి, ఇ. రామమూర్తిగారలు సభ్యులు.

పై సభవారు ఒక తీర్మానం చేస్తూ, ఈ ఆరు గ్రామాలకు దగ్గరలో రైలు స్టేషన్ లేనందున ప్రయాణీకులు చాలా యిబ్బంది పడుతున్నారని, అంతేకాక యీ ప్రాంతం నుండి [illegible], తెనాలి, మద్రాసు మొదలైన స్థలాలకు [illegible] ధాన్యాలు, [illegible] ఎగుమతి కావలసి ఉన్నది కాబట్టి, దక్షిణరైల్వే అధికారులు వెంటనే కలికివాయి బిట్రగుంట సమీపంలో క్రొత్తగా ఒక రైల్వే స్టేషన్‌ను ప్రారంభించి ప్రయాణ, రవాణా సౌకర్యాలు కలిగించవలసిందిగా కోరారు.

వగిడాల నుంచి సంగమేశ్వర క్షేత్రానికి రోడ్డు నిర్మాణం

[illegible] నవంబరు 19—[illegible] తాలూకా [illegible] సంగమేశ్వరస్వామి క్షేత్రానికి వగిడాల నుంచి [illegible] నిర్మించేందుకు [illegible] [illegible] [illegible] [illegible] సుబ్బారెడ్డి (ఎం. ఎల్. ఏ.) గార్లు తెలియజేస్తున్నారు. (మ. వి.)

దీనస్థితిలో వున్న మహిళలకు విడిగా స్కూళ్లు

రాష్ట్రంలో మూడింటి ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 20—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మహిళలకు [illegible] సెకండరీ [illegible] మెంటు స్పెషల్ స్కూళ్లను నెలకొల్పడానికి ఉత్తర్వులు జారీ చేసింది. 1958 డిసెంబర్ లోగానే వీటిని ప్రారంభించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నారు.

వీటిలో ఒకటి నెల్లూరు జిల్లా సర్ప కోస్తా ఆంధ్రప్రాంతంలో పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం లేదా కృష్ణాజిల్లాలోని గన్నవరం లేదా [illegible] జిల్లాలోని [illegible]లో, అక్కడ భవనాలు లభ్యంకావడాన్ని బట్టి, స్కూలుకు, హాస్టలుకు పనికివచ్చే [illegible] కావడానికి రాగల వీలు [illegible] నెలకొల్పుతారు.

రెండవదానిని కూడా ఇలాగే నెల్లూరు, రాయలసీమ జిల్లాలకు చేర్చి అనంతపురం జిల్లా గుత్తిలోనో, తాడిపత్రిలోనో నెలకొల్పుతారు. మూడవదానిని తెలంగాణాకుగాను హైదరాబాద్ లేదా సికిందరాబాద్‌లకు ఏర్పాటు చేస్తారు.

విద్యావంతులుగా వుండి చిక్కులలో వున్న (వితంతువులు, తండ్రి—తల్లి లేనివారూ పేద కుటుంబీకులు) వారికి, (18—35 వయస్సు వారికి) ఈ పాఠశాలలను ఉద్దేశించారు. ఇందులో ఫీజులు వుండవు. అందరికీ నెలకు 30 రూపాయలు [illegible] కోర్సులోను [illegible] ప్రతి స్కూలుకు [illegible] దీనిలో విద్యార్థినులకు ఉచితంగా నివాస సౌకర్యం కలుగజేస్తారు.

ప్రతి స్కూలుకు అనుబంధంగా ఒకటినుంచి ఐదవ తరగతి వరకు మోడల్ ప్రయిమరీ స్కూలు వుంటుంది. దీనిలోని పిల్లలకు ఉచితంగా పుస్తకాలు అలవెన్సులు లేదా మధ్యాహ్న భోజనాలు, ఇందులో తల్లిదండ్రులు కోరిన వానిని ఇస్తారు.

ఈ స్పెషల్ స్కూలుకు నియమించే టీచర్లకు కూడా శాశ్వత భవనాలు నిర్మించిన పిమ్మట ఉచితంగా గృహవసతి సౌకర్యాలు సమకూర్చనున్నారు.

పట్టిసీమ దేవాలయం పునరుద్ధరణ

దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్యగారి వాగ్దానం

కొవ్వూరు, నవంబర్ 18—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హిందూ దేవాదాయ, ధర్మాదాయ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్యగారు యిటీవల యిచ్చటికి సుమారు 18 మైళ్ల దూరంలోవున్న సుప్రసిద్ధ పట్టిసీమ దేవాలయం (వీరభద్ర స్వామి ఆలయం, గోదావరి మహానదీ గర్భంలో వున్నది)ను డిప్యూటీ కమిషనర్ శ్రీ సీలాద్రి రావు, అసిస్టెంట్ కమిషనర్ శ్రీ కృష్ణారావు గార్ల సమక్షంలో [illegible] దర్శించారు.

అప్పుడు పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ [illegible] (ఎం. ఎల్. ఏ.), శ్రీ [illegible]గార్లు [illegible] ఈ దేవాలయం [illegible] [illegible] [illegible] సౌకర్యార్థం వెంటనే నిర్మింపవలసిందని అందుకు తగ్గ నిధులను సేకరించడానికి ప్రయత్నించగలమని చెప్పారు. తమ అంచనాల ప్రకారం సుమారు 70 వేల రూపాయలు ఖర్చు లగునన్నారు.

అందుమీద శ్రీ లక్ష్మయ్యగారు ప్రభుత్వం పూర్తి సహకారం దేవాలయ పునరుద్ధరణకు చెయ్యగలదని వాగ్దానం చేశారు. అందుకు తగు ఖర్చు మొత్తం అంచనాలను తయారుచేయవలసిందని ఇంజనీర్‌ను ఆదేశించారు. (మ. వి.)

కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని విజ్ఞప్తి

కర్నూలు, నవంబరు 19—కర్నూలు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ [illegible]గారు (ఎం. ఎల్. ఏ.) క్రింది ప్రకటన చేస్తున్నారు.

"జిల్లాలోని [illegible] [illegible]

అభివృద్ధి కృషి నిర్వహణ బాధ్యత

ప్రజలకే అప్పగించాలని ఉద్బోధ

మైసూరు, నవంబర్ 16—ప్రభుత్వానికి ఎట్టి నష్టమూ, ఖర్చూ లేకుండా గ్రామ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ భారాన్నంతటినీ ప్రజా ప్రతినిధులకే అప్పజెప్పేందుకు ఏర్పాటు తీసుకోవాలని సూచించుచున్నారని కేంద్ర సమాజాభివృద్ధి మంత్రి శ్రీ ఎస్. కే. డే సాంవత్సరికంగా, రాజకీయనేతలకూ ఉద్బోధించారు. ఆ వారాంతంలో యిక్కడ కేంద్ర సమాజాభివృద్ధి కార్యక్రమ పరిశోధనా సంస్థలో సమావేశమైన [illegible] ప్రారంభ సమావేశంలో శ్రీ డే ప్రసంగించారు.

గ్రామ పంచాయతీలూ, సహకార సంఘాలూ, పాఠశాలలూ నిర్వహించదగు యే అభివృద్ధి కార్యక్రమాలూ గ్రామ స్థాయిలో ప్రభుత్వం చేపట్టదని ఢిల్లీలో యీ మధ్య జరిగిన జాతీయాభివృద్ధి మండలి, అభివృద్ధి శాఖ విస్తరణ సిబ్బంది సమావేశాలూ, కేంద్ర సలహాసంఘమూ స్పష్టంగా ఆదేశమిచ్చారని కూడా ఆయన వెల్లడించారు. గ్రామాభివృద్ధి కమిటీలో సమ్మిళితంగానూ, స్వతంత్రంగానూ, సంపూర్ణంగానూ పని చేసేందుకు వీలుగా ఆ సంస్థలను పెంపొందించేందుకే ప్రభుత్వ ప్రయత్నం వుంది. "సమాజానికి ఇవ్వడే సమాజాభివృద్ధి ప్రధాన కర్తవ్యం. ఒక ప్రభుత్వ ప్రభుత్వ సంస్థలూ, ఏదో ఒక్క యీ పనుల సంస్థల మధ్య ఆదర్శాలూ, ఆర్థిక, సాంకేతికాది విషయాలకు సంబంధించి పోటీ వుండరాదు" అన్నారు శ్రీ డే. ప్రజలకు అధికారం అప్పజెప్పే యీ కొత్త కార్యక్రమం ఫలం కావాలంటే ప్రజా ప్రతినిధులు తప్పులు చేసినా అంత యిబ్బంది లేదని ఆయన చెప్పారు.

సమాజాభివృద్ధి కార్యక్రమం ప్రతిపాదించి మూడేళ్లు, కేంద్ర సమాజాభివృద్ధి పరిశోధనా సంస్థ స్థాపనను దోహదం చేసిన విషయాలను వివరించారు. దేశంలోని అన్ని ప్రాంతాలలోనూ నిర్మాణ కార్యకర్తల అనుభవాలను క్రోడీకరించి పరిశీలించి, వారి విజయానికి గల కారణాలను విశదీకరించి, వాటి ప్రచారంలోకి తీసుకురావడం యీ సంస్థ విధి. ఈ సంస్థ ఆ విజయాలకు గుర్తించి, కొత్త విజయాలను సాధించడానికి మార్గాలు అన్వేషించాలి. పాలక సిబ్బంది, అనధికారులూ గడించిన అనుభవాలు కార్యక్రమం ఎంచి చెప్పడం ఎత్తిచూపుటకేనేందుకు ఉపకరిస్తాయి.

జాతీయ బాలల దినోత్సవం ప్రాముఖ్యాన్ని గురించి కూడా శ్రీ డే ప్రసంగించారు. బాలల సంక్షేమ కార్యక్రమాలకు సమాజాభివృద్ధి ప్రాంతాలలో ప్రజలు చాలా ప్రోత్సాహమిస్తున్నారన్నారు. గ్రాంటులు లేకపోయినా, స్వచ్ఛందంగా విరాళాలిస్తూ వారు చేస్తున్న సహాయం చాలా ముదావహమని, బాలల సంక్షేమం పట్ల సమాజంలో ప్రతి వ్యక్తీ చూపుతున్న శ్రద్ధకూ, ప్రాముఖ్యానికి అది తార్కాణమని శ్రీ డే చెప్పారు.

"సాంఘిక భద్రత వున్న ప్రజాస్వామిక దేశాల్లోనే స్థిరాస్తి రూపకంగానూ, సెక్యూరిటీల రూపకంగానూ, నగదు రూపకంగానూ స్వేచ్ఛ పెంపుకోవడానికి సీలవుతుంది. గత కొద్ది నెలలోనూ సిరి పోరుగు దేశాలు ఒకదాని తరువాత ఒకటి సైనిక పాలన క్రిందికి వచ్చాయి. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలంటే, దాని ప్రాతిపదికను పెన్నత్తం చేయడం, ప్రజలలో రాజకీయ చైతన్యం పెంపొందించి, రాజకీయంగా [illegible] [illegible] [illegible] మస్వారిలోని యీ సంస్థ ఉద్దేశ్యం" అని శ్రీ డే అన్నారు.

కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ వైస్-ఛెయిర్మన్ ఎన్నిక

కర్నూలు, నవంబరు 17—[illegible] [illegible] [illegible]

"శివానందలహరి" ఆంధ్రీకరణ

నర్సాపురం సభలో కృతి సమర్పణోత్సవం

నరసాపురం, నవంబర్ 16—15 వ తేదీ టైలర్ ఉన్నత పాఠశాలలో శ్రీ శిష్ట్లా వేంకట సుబ్బయ్యగారు ఆంధ్రీకరించిన 'శివానందలహరి' కావ్యాన్ని దేవ నాసరుల్లు లు, నరసాపురం తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మస్సె బుల్లితిరుపతి రాయుడుగారికి అంకిత మిచ్చారు.

సభకు హిందూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ పైడి లక్ష్మయ్యగారు అధ్యక్షత వహించారు. కవిగారి ఇంటినుంచి ఊరేగింపు జరిగింది. కృతికర్తను, కృతిభర్తను, అధ్యక్షులను పుష్ప హారాలంకృతులను చేశారు.

కృతికర్త అధ్యక్షుని ప్రశంసిస్తూ పద్య ప్రసూనాంజలి సమర్పించారు. కృతి పఠనానంతరం కృతిభర్త అధ్యక్షునికి ఇద్దరు [illegible] బహూకరించారు. కృతికర్తను నూతన వస్త్రములతో వెండి పళ్లెరములో రు. 1116 (వెయ్యి నూటపదహార్లు)తో సత్కరించారు. కృతిభర్త శాలువలతో, ఏడేసే రూపకంతో పండితులను సత్కరించారు. శ్రీ మల్లాది సుబ్బావధాని, శ్రీ కల్లూరి వీరభద్ర శాస్త్రిగార్లు వేదాశీర్వచనం చేశారు.

శ్రీ పైడి లక్ష్మయ్యగారు ప్రసంగిస్తూ శివానందలహరి ఆదిశంకరుల సంభావనమని తమకు గ్రంథం కంఠస్థమని శ్లోకాలు ఉదహరించారు. మనుచరిత్ర, వసుచరిత్ర, ఆముక్తమాల్యద, విజయవిలాసము మున్నగు గ్రంథములలోని ఉదాహరణలతో కృతి ప్రశస్తిని వివరించారు. శ్రీ [illegible] [illegible] లహరి [illegible] ఆంధ్రీకరణములోని అంద చందాలను వ్యాఖ్యానించారు. అనువాద విద్య ఎంత సొగసుగావున్నదో వివరించారు. మహాలము లోని పద్యములను [illegible] [illegible] ములు రావలసినదోపు ఎంతో చక్కగానో తెలిసిన చిన ఘట్టములను వినిపించారు.

పిదప శ్రీ [illegible] మూర్తిశాస్త్రి, శ్రీ కల్లూరి వీరభద్ర శాస్త్రిగార్లు ఉపన్యసించారు. దీక్షిత భాగవతారుగారు కృతికర్త, కృతిభర్త, అధ్యక్షులను గూర్చి పద్యములతో గానముచేసి, ఉపన్యసించి కృతికర్తను నూతన వస్త్ర తాల్యాదులతో బహూకరించారు. శ్రీ మస్సె సుబ్బారావు కృతిభర్తను కృతి కర్తను గౌరవించారు. బొండాడ వెంకట్రాజు గుప్తగారు కవిగారిని కాశ్మీరు శాలువతో గౌరవించారు. శ్రీ [illegible] ప్రభాకర శాస్త్రిగారు బొమ్మనుండి పంపిన పద్యమును కృతికర్తకు 'కవితావతంస' బిరుద ప్రదానమును అధ్యక్షులు శ్రీ కల్లూరి వీరభద్ర శాస్త్రిగారిచే ప్రతిపాదింపచేసి ఏభాంగీకారముతో అధ్యక్షులు కృతికర్తకు బిరుదునిమర్పించారు. ఆ బిరుదమును బహూకరిపిచేసి కవి సమూహమును తలదాల్చి దానిని సార్థకము చేసికొన ప్రయత్నింతుమని కవిగారు వినయముతో సమాధానించారు. శ్రీ వల్లూరి గణపతి వందనసమర్పణ చేశారు.

శ్రీ చదువుల వీర్రాజు శర్మగారికి సన్మానం

తాడేపల్లిగూడెం, నవంబర్ 18—ఇక్కడ సతీహిత సమితి భవనంలో 45 రోజులుగా భాగవత సప్తాహం [illegible] 15 వ తేదీని ఏకాహము జరిపిన శ్రీ చదువుల వీర్రాజు శర్మగారికి భక్తులెల్లరు సన్మానం చేశారు. శ్రీ బండారు [illegible] రావుగారు [illegible] [illegible] [illegible] సమర్పించారు. [illegible] శ్రీ శర్మగారికి వివిధ కానుకలు సమర్పించారు.

"రెండవ పంటకు కె. సి. కెనాల్ నీరు సరఫరా చెయ్యాలి"

కర్నూలు, నవంబర్ 18—[illegible]—కర్నూలు కెనాల్ నీరు రెండవ పంటకు సరఫరా చేయాలని కోరడానికి మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారి దగ్గరకు జిల్లా కాంగ్రెసు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. మహానంది రెడ్డిగారి ఆధ్వర్యాన హైదరాబాద్‌కు ఒక రాయబారవర్గం వెళ్లింది.

హైదరాబాద్‌లో ఎన్. సి. సి. డైరెక్టర్

హైదరాబాద్, నవంబర్ 20—ఎన్. సి. సి. డైరెక్టర్, [illegible] [illegible] [illegible]

ఏనాది, ఎరుకల, సుగాలీలకు డబ్బు మంజూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయం

[illegible] [illegible] [illegible] శ్రీ వెల్లంకి [illegible]

ప్రస్తుతం ఈ విషయం లో [illegible] జనరల్ పరిధిలో క్రింద [illegible] 1959 సంవత్సరం మొదలు [illegible] [illegible] ఆదివాసుల [illegible] [illegible] శ్రీ రాఘవయ్యగారు వివరించారు.

'కాలేజి వైద్య' శిక్షణ కేంద్రం

అనంతపురంలో స్థాపించాలని విజ్ఞప్తి

ధర్మవరం, నవంబర్ 14—ఆంధ్రప్రదేశ్ అనుభవ, ఆయుర్వేద ఆయుర్వేద, యునాని వైద్య మహా మండలి కార్యవర్గ సమావేశం శ్రీ బి. హనుమంతప్పగారి అధ్యక్షత క్రింద 13 వ తేదీన కేంద్ర కార్యాలయమందు జరిగింది.

రాష్ట్ర మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ బి. నారాయణస్వామిగారు మాట్లాడుతూ, ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషన్ చట్టంలో 'ఎ' క్లాసు 'బి' క్లాసు అను రెండు తేడాలుగా విభజిస్తూ, 'బి' క్లాసు వైద్యులకు [illegible] ఆరోగ్య [illegible] మైనా [illegible] ప్రభుత్వం [illegible] తీసుకోనందులకు తీవ్రంగా విమర్శిస్తూ ఈ అన్యాయాన్ని గూర్చి [illegible] ఆయుర్వేద వైద్య మండలి అందోళన చేయాలన్నారు.

జనాబ్ ముస్తక్ వలీ సాహెబ్‌గారు మాట్లాడుతూ, ప్రతి ఫిర్కాకు ఒక ఉచిత ఆయుర్వేద వైద్యశాలను ఏర్పాటుచేసి, అందులో 'బి' క్లాసు వైద్యుల్ని నియమించాలని కోరారు. శ్రీ యర్. [illegible] నారాయణస్వామిశెట్టిగారు, శ్రీ టి. వీరభద్రంగారు, శ్రీ [illegible] కె. యం. [illegible]గారు మాట్లాడిన తరువాత క్రింది తీర్మానాలు ఆమోదించారు:

అనంతపురంలో కాలేజి వైద్య శిక్షణ కేంద్రమును ఏర్పాటు [illegible] మొదలు [illegible] ఆయుర్వేద ఔషధములు తయారుచేయుటకు అత్యంతావశ్యకములైన గంధకం, పాదరసం, నాభి—మున్నగు దినుసులు వైద్యులకు చౌకధరలకు లభ్యమగునట్లు చూడాలని, ప్రతి ఫిర్కాకు ఉచిత ఆయుర్వేద వైద్య శాలను నెలకొల్పుతూ అందు 'బి' క్లాసు వైద్యుని నియమించాలని, ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషన్ చట్టంలోని లోపములను సవరించి వెంటనే వైద్యుల రిజిస్ట్రేషన్ [illegible] జరపాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

హైదరాబాద్, నవంబర్ 20—సంగారెడ్డిలో హరిజన కాలనీకి మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ ఎన్. కె. [illegible] శంకుస్థాపన చేశారు. ఇక్కడ 40 గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 20,000 రూపాయలు మంజూరు చేసింది.

19 వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్, ఆంధ్ర ప్రదేశ్

ఇండియాలో బృహత్తరమైన పరిశ్రమల సాధక ప్రదర్శనం

1-1-59 నుండి | 10-2-59 వరకు

[illegible]

స్టాళ్ళకోసం దరఖాస్తులు 5-12-58 వరకు తీసుకోబడును

వివరములకు,

అంకిత కేంద్రం,

ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్

ముక్కరం జాహి రోడ్డు, హైదరాబాద్.



ఆ తల నొప్పులను పారద్రోలి

"కృషన్ సౌఖ్యమును" అనుభవించండి

శీఘ్రముగా విడువని తల నొప్పులు శరీర ప్రకృతిలో ఏదో చెరుపునకు చిహ్నము. పనికి మాలిన విష పదార్థము క్రమంగా ప్రతిరోజూ బైటకు తొలగింపబడుటకు బదులుగా అక్కడ నిలవచేయబడుచున్నది. కృషన్ యందలి ఆరు ముఖ్య లవణములు మాంద్యమైన మూత్రపిండములను మెల్లగా ఆరోగ్యవంతమైన క్రియకు పురికొల్పి మలినములతో గూడియున్న రక్త ప్రవాహమును పరిశుద్ధ పరచును. ప్రతీ రోజూ కృషన్ మోతాదు మనకును ప్రుంగించే తల నొప్పులను కలుగనీయకుండా మిమ్ములను ఆరోగ్యముగా నుంచును. జ్ఞాపక ముంచుకోండి, కృషన్ సురక్షితమైనది. రేపే గుణరహితమైనది, అలవాటు కానీయనట్టిది, కనుక ప్రతీ రోజూ కృషన్ చిన్న మోతాదును సేవించుచూ క్రొత్త ఆరోగ్యమును, సౌఖ్యమును అనుభవించండి.

కృషన్ కెమిస్టులందరివద్దను, స్టోరులందును దొరకును



కాలుచున్న సిగరెట్టు పీకలను గాని, అగ్గి పుల్లలను గాని పెట్టెల లోపల పడవేయవద్దు.

మీ పెట్టెలలో "స్టౌవు" ను వెలిగించ వద్దు.

ప్రేలుడు వస్తువులను, [illegible], తేలికగా మండుచుండునట్టి వస్తువులను మీ సామానుతో తీసుకొని వెళ్లవద్దు.

ఆగ్నేయ రైల్వే

FLICK THE LEVER —and up goes the shutter so says Mr. WISEMAN about

STANDARD ELECTRICALLY OPERATED ROLLING SHUTTERS

THE STANDARD ROLLING SHUTTERS & ENGINEERING WORKS
OPP. JAI HIND CINEMA NEXT TO BYCULLA GOODS YARD BOMBAY 12
Tel. 41624 Grams: ROLSHUTTER

మద్రాసు బ్రాంచి: 252/8, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

HEWLETT'S MIXTURE

వాయువిచ్ఛే... మిశ్రమము బాధలు... భోజనానంతరం రెండు టీస్పూన్ల నీటితో సేవించిన పొట్టలో కలిగేబాధలు పోవును. అన్ని మందుల షాపుల్లో 4, 10 ఔన్సుల సీసాలలో, ఇన్ని మందు... కలిపియున్న లభించును.

సూర్యప్రభ సెంటు — 50 రోజుల వరకు... అన్ని షాపులలో దొరకును. దేవరపల్లి సత్యనారాయణరావు.

మూత్రాశయపు నొప్పి దేహ దారుఢ్యతను తగ్గించును

కిడ్నీలు, బ్లాడర్ వంటి సాధారణ మూత్ర పిండముల రుగ్మతలే 35 సం॥ వయస్సు దాటిన స్త్రీ పురుషుల శక్తిని, ధాతుపుష్టిని కోల్పోవుదురు. ఇట్టి మూత్ర పిండముల వ్యాధి ఆపాదించినపుడు నెమ్ముపోటు, కీళ్లు, కండరములలోని నొప్పి, తుంటి నొప్పి, మంట, దురదతో మూత్రము పిడకుట, రాత్రిగాని పగలుగాని తరచు మూత్ర విసర్జన, కాళ్లనొప్పులుండి తుదకు విద్రలేమిని, శక్తిహీనతను కలిగించును. తరచు చలి, జ్వర లక్షణములు కనుపించును. ఇట్టి మూత్ర పిండ వ్యాధులను ఎదుర్కొనుటకు మరియు మూత్ర పిండములను ఉత్తేజపరచుటకు 30 సం॥ నుండి లక్షలాది జనులు దీనిని ఉపయోగించుచున్నారు. నేడే మందుల షాపునుండి సిస్‌టెక్స్ (CYSTEX) తెప్పించుకొనండి. అది ఎంత త్వరగా గుణమిచ్చునో మీకే తెలియును.

క్రీడాలోకం

ఇండియన్ ఫాస్ట్ బౌలర్‌లకు ఆల్ఫ్ గోవర్ శిక్షణ

విజయనగరం మహారాజకుమార్ ప్రకటన

కలకత్తా, నవంబర్ 20—వచ్చే మార్చిలో ఇండియా క్రికెట్ జట్టు ఇంగ్లండులో పర్యటించే ముందు ఇండియాలో మూడు వారాలపాటు ఫాస్ట్ బౌలర్లకు ఉన్నత శిక్షణ ఇవ్వవలసిందని రాను... ఆల్ఫ్ గోవర్ అంగీకరించినారని ఇండియా క్రికెట్ కంట్రోల్ బోర్డు మాజీ అధ్యక్షుడు విజయనగరం మహారాజకుమార్ ఇక్కడ నిన్న ప్రకటించారు.

ఆస్ట్రేలియానుంచి ప్రముఖులు తిరిగి వచ్చేముందు ఇండియాలో శిక్షణ కేంద్రం నిర్వహించవలసిందని "విజ్జీ" కోరినారు. ఇండియా క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రస్తుత అధ్యక్షుడు శ్రీ ఆర్. కె. పటేల్ అంగీకరిస్తే ఈ ఏర్పాటు జరుగును.

కలకత్తాలో ప్రపంచం బిలియార్డ్సు పోటీలు

మాల్టా ఆటగానిపై హిర్జీ విజయం

కలకత్తా, నవంబర్ 20—ప్రపంచం ఏమెచూర్ బిలియార్డ్సు ఛాంపియన్ షిప్ పోటీలు నేడిక్కడ ప్రారంభమైనవి.

ఇండియా నేషనల్ ఛాంపియన్ శ్రీ చంద్ర హిర్జీ మాల్టా ఛాంపియన్, జర్నలిస్టు అయిన శ్రీ ఫెర్రెడ్ అస్సియాక్ పై 2373—1339 పాయింట్లతో విజయం పొందారు. ... గంటలసేపు ఈ పోటీ జరిగింది.

ట్రాబర్ట్‌పై సెడ్జిమన్ విజయం

"క్రామర్ బృందం" టెన్నిస్ పోటీలు

బొంబాయి, నవంబర్ 19—క్రామర్ బృందం నేడిక్కడ జరిపిన ఎగ్జిబిషన్ టెన్నిస్ పోటీల ఫలితాలివి: (మొదట పేర్కొన్నవారు గెలుపొందినట్లు.)

ఎఫ్. సెడ్జిమన్, (ఆస్ట్రేలియా మాజీ చాంపియన్, ఆస్ట్రేలియా): టోనీ ట్రాబర్ట్ (అమెరికా) 6—4, 6—3 గేములు.

కెన్ రోజ్వాల్ (ఆస్ట్రేలియా): పి. సెగూరా (అమెరికా) 6—2, 2—6, 6—4.

సెడ్జిమన్, రోజ్వాల్: ట్రాబర్ట్, సెగూరా 6—3, 8—6.

పార్లమెంటు సభ్యులైన 8 మంది ... అవసరమైనప్పుడు ... చేయగలమని లోకసభ స్పీకర్‌కు తెలిపారు. వీరిలో డాక్టర్ శ్రీమతి కె. ... గారు కూడా ఒకరు.

వాలీబాల్ ఆటలో ఇండియా పురోగతి

అన్ని దేశాల విశిష్ట విధానాలను స్వీకరించాలని ఏమోరోవ్ ఉద్బోధ

... నవంబర్ 20—"ఇండియా వాలీబాల్ ఆటలో ప్రావీణ్యం, ... ఇండియా ... దేశాల ఆట ... తెలుగుకొని ... పొందినది" అని సోవియట్ వాలీబాల్ శిక్షకుడు శ్రీ ఏమోరోవ్ ... ఇక్కడ (మద్రాసు కేంద్రం) వాలీబాల్ శిక్షణ కేంద్రంలో ... ప్రసంగిస్తూ అన్నారు.

... కేంద్రంతో పాటియాలా 30 మంది క్రీడకులు, 18 మంది ... శిక్షణ పొందారు. ... అభివృద్ధి ... పాల్గొనాలనికూడ వున్నారు.

పట్టుదలతో ప్రకటించిన

శ్రీ ఏమోరోవ్ ఈ క్రింది సలహాలిచ్చారు:

"వాలీబాల్ ఆటలో భారతీయులు మొదట యూరోపియన్ రాష్ట్రాలను పోలిన శక్తి సంపాదించాలి. ఈ విధంగా అంతర్జాతీయ పోటీలలో ఇండియా అనదగిన చెప్పదగిన ఒక రీతి, ఒక శక్తిని, ఒక పద్ధతిని ప్రదర్శించాలి.

ఇది ఒక్క రోజులో, ఒక్క శిక్షణ కేంద్రం వల్ల సాధ్యమయ్యేది కాదు. కొన్ని సంవత్సరాల తీవ్ర కృషి అవసరం. ఏవో మూలాలు కృషి కాదు, దీక్షతో నిర్మాణాత్మక కృషి సాగించాలి. కేవలం దేహదార్ఢ్యం పెంచుకోవడంవల్ల విజయాలు సాధ్యంకావు. క్రింది ఆరు సూత్రాలను ఆచరించడం ఎంతైనా అవసరం:

(1) సముచిత ప్రాతిపదికపై వాలీబాల్ ఆటను ప్రచారంలోకి తీసుకొని రావాలి. పాఠశాలల, కళాశాలల వ్యాయామ విద్య కార్యక్రమంలో వాలీబాల్ ఒక ముఖ్యాంశంగా చేర్చాలి.

(2) ... ముఖ్యమైన ... పిల్లలకు ... ఆడుటకు సమయం ... రోజులు శిక్షణ ఇవ్వాలి.

(3) శిక్షణ కాలంలో వాలీబాల్ టెక్నిక్ గురించి ముఖ్యంగా బంతి నేలుగా ... గురించి ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

(4) వేర్వేరు తరగతుల, టీముల మధ్య ... పోటీలు జరిపించాలి.

(5) వాలీబాల్ ఆటలో ఆధునిక పద్ధతులను "సోవియట్ బండిలా" ప్రపంచ ... అంతర్జాతీయ వాలీబాల్ ఫెడరేషన్ ... టీములను ఆహ్వానించి, విదేశాలకు ఇండియన్ టీములను పంపాలి.

(6) ... ప్రయోగించాలి. ... ఏర్పాటు చేసుకోవాలి.

(... 170 ... పాల్గొన్నారు.)

* * * *

... నవంబర్ 19—ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ ... పోటీలు ఏట ... డిసెంబర్ 9 నుండి జరుగుతాయి. ... డిసెంబర్ 1 వ తేదీ లోపల ... ఈ క్రింది ... సెక్రటరీ ... కృష్ణారెడ్డి.

ప్రభుత్వ పరంగా ధాన్యం వ్యాపారంలో సాధక బాధకాలు

—కేంద్ర ప్రభుత్వం పరిశీలన

న్యూఢిల్లీ, నవంబర్ 20—

ఆహార ధాన్యాలలో ప్రభుత్వ వాణిజ్యానికి సంబంధించిన కొత్త పథకాన్ని రూపొందించే విషయమై ప్లానింగ్ కమిషన్‌తో, యూనియన్ ప్రభుత్వం ఆహార మంత్రిత్వ శాఖాధికారులు ... ప్రారంభమైనవి.

... ధాన్య ... ప్రభుత్వ ... సమస్యలు ... మంది విధానాలను కోరినవి.

ఈ ప్రతిపాదనను గురించి ... కమిటీ వారు, ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చెయిర్మన్ శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు అధ్యక్షులుగా వున్న అధికారోత్పత్తి కమిటీ వారు పరిశీలన జరిపి ఆమ అభిప్రాయాలను తెలియజేసి పున్నప్పటికి యూనియన్ ప్రభుత్వం ఆహార మంత్రిత్వ శాఖ నాటికి స్పష్టమైన అభిప్రాయాలు లేవని తెలుస్తున్నది.

సాలుకు దాదాపు 20 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు మార్కెట్టులో విక్రయాని కొస్తున్నవి, అంటే మొత్తం ధాన్యం వ్యాపారం విలువ దాదాపు 800 కోట్ల రూపాయలు ఉంటుందని యూనియన్ ప్రభుత్వం ఆహార మంత్రిత్వ శాఖ ... ఊహించారు.

ఈ అంచనాల ... ప్రభుత్వ ... అని అన్నారు.

ఈ అంచనాల ప్రకారం ధాన్య వ్యాపారం ప్రభుత్వ పరంగా నిర్వహించదలిస్తే ... యూనియన్ ప్రభుత్వం ఆహార మంత్రిత్వ శాఖ వారు ప్లానింగ్ కమిషన్‌తో, రాష్ట్ర ప్రభుత్వాలతో, రిజర్వు బ్యాంకితో, స్టేట్ బ్యాంకితో విపులంగా సంప్రదింపులు జరిపి, పెద్ద నిశ్చయాలు తీసుకొనవలసి ఉంటుంది.

ఈ కార్యక్రమం అంతా పూర్తి కావడానికి ఎంతో కాలం పట్టదు. ... కావలసి ఉంటుంది.

ఈ విషయంలో ... పంట పండిన ... దృష్టిలో ... ఎంతో అవసరమని ... అభిప్రాయాన్ని వ్యక్తపరచారు.

ఈ చర్చలను ... ఆహార ధాన్యాల ధరలను ... నేరుగా ... అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు.

ప్రభుత్వ వాణిజ్యానికి ముఖ్యంగా జాతీయ అభివృద్ధి సంఘం నిర్ణయం చేసినప్పటికీ, అందుకు అనుగుణమైన పథకాన్ని రూపొందించడంతో, అమలుపరచడంలో పెక్కు సాధక బాధకాలు కలవని, ఈ పథకాన్ని ప్రవేశపెట్టడానికి ఇప్పుడు కాల పరిమితిని నిర్ణయించజాలమని, వచ్చే సంవత్సరారంభం నాటికి ఈ పథకం అమలులోకి రాగలదో, లేదో, ఊహించజాలమని ఆయన చెప్పారు.

"ఇండియా 1958" ప్రదర్శనం

గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, నవంబర్ 20—న్యూఢిల్లీలో "ఇండియా 1958" ప్రదర్శనం గడువును 1958 నవంబర్ 30 వ తేదీ నుండి 1959 జనవరి 1 వ తేదీవరకు పొడిగించాలని ... ప్రభుత్వం నిర్ణయించింది.

... శ్రీ ... దేవ్, ... ప్రదర్శనం పూర్తి ... అయింది ... లక్షల రూపాయలు ... 57 లక్షల రూపాయలు ... 30 లక్షల రూపాయలు ... 35 లక్షల రూపాయలు ... 1958 నవంబర్ 15 వ తేదీ వరకు 2 లక్షల 48 వేల ... సందర్శించారు.

"ప్రణాళిక: రైల్వే రవాణా"

కొత్త డాక్యుమెంటరీ

బొంబాయి, నవంబర్ 20—"ప్రణాళిక: రైల్వే రవాణా" అనే పేరుతో నవంబరు 21 న దేశ వ్యాప్తంగా ఫిల్ము డివిజన్ వారి డాక్యుమెంటరీ చిత్రం విడుదల అవుతోంది.

చౌకగా ప్రయాణికులను, సరుకులను రవాణా చేయడానికి రైల్వేలు ఏవిధంగా ఉపకరిస్తున్నదీ ఇందులో వివరించబడింది.

ప్రణాళికాబద్ధంగా దేశంలో పురోగమించు ... సరుకులను, ప్రయాణీకులను రైల్వేలు ... త్వరితంగా రవాణా చేయవలసి ఉంటుంది. భారతీయ రైల్వేలు ... ఈ డాక్యుమెంటరీ చిత్రించింది.

పెరంబూరులోని రైలుపెట్టెల ఫ్యాక్టరీ, చిత్తరంజన్ రైలు ఇంజను ఫ్యాక్టరీకి సంబంధించిన దృశ్యాలు, ... ప్రాంతంలో కొత్త రైలు మార్గాలు వెయ్యడం, త్వరితగతిని రవాణా సాగించడానికి ఉపయోగిస్తున్న ఆధునిక విధానాలు అన్నీ ఇందులో చిత్రీకరించబడ్డాయి.

ధాన్య వ్యాపారానికి లైసెన్సుల పద్ధతి

మద్రాసు ప్రభుత్వం కొత్త ఉత్తరువు

మద్రాసు, నవంబర్ 20—మద్రాసు సివిల్ సప్లయిస్ కమీషనర్ శ్రీ ఎస్. వెంకటేశ్వరన్ నేడిక్కడ మాట్లాడుతూ, మద్రాసు ప్రభుత్వం నవంబర్ 13 వ తేదీన ధాన్య వర్తకుల లైసెన్సుల ఉత్తరువును జారీచేసిందని, ధాన్య వ్యాపారాన్ని అదుపులో పెట్టడానికి ఎట్టి చర్య ... తీసుకొనడానికి ఈ పద్ధతి ... తోడ్పడగలదని, ఇట్టి ఉత్తరువు దక్షిణ మండలంలో మద్రాసు రాష్ట్రంలోనే ప్రథమంగా జారీచేయబడినదని పేర్కొన్నారు.

శ్రీ వెంకటేశ్వరన్ ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఆహార ధాన్యాలలో ప్రభుత్వ వాణిజ్యానికి సంబంధించిన ప్రతిపాదన విషయమై కేంద్ర ప్రభుత్వంనుంచి వివరాలకోసం ఎదురుచూస్తున్నామని, ధాన్య వ్యాపారాన్ని అదుపులో పెట్టడానికి ఎట్టి చర్యలను తీసుకొనవలసి వచ్చినప్పటికీ మద్రాసు ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు ననుసరించి అమలులోకి రాగల లైసెన్సుల పద్ధతి ఉపయోగకరం కాగలదని, ఈ మార్గంలో ఇదే తొలిచర్య ... చారు.

ఈ ఉత్తరువు నవంబర్ 24 వ తేదీనుంచి అమలులో వుండగలదని, ఈ సంవత్సరం డిసెంబర్ 15 వ తేదీలోగా లైసెన్సులకోసం వర్తకులు దరఖాస్తులు పెట్టుకోవలసి ఉంటుందని, 1959 జనవరి 1 వ తేదీ తర్వాత ధాన్యం, బియ్యం, ... ఒకేసారి 100 ... లైసెన్సులు లేకుండా ... చెప్పారు.

ఈ ఉత్తరువు ... అమలుపరచడంలో ... ఆయన ...

ఈ ఉత్తరువుతో పేర్కొనబడినంత మేరకు 1958 ... 15 వ తేదీనుండి ...

విపణి వీథి

నవరసు రేటు

మద్రాసు, నవంబర్ 21—

	రు. అ. పై.
...	75-0-0
... బంగారం	116-0-0
... బంగారం	114-0-0
వెండి 100 తులాలు	153-0-0
... 1-8	1-15-6

వేరుసెనగ గింజలు

(531 సేరు ...) ...	160-00
... వెల రేడి కేరం 1కి	
... 23/-	
వేరుసెనగ నూనె ...	
9% ... రేడి (...)	540 00
ఆముదం 500 ...	520.00
కొబ్బరినూనె 3¾ ...	
...	41.00
...	40.00

పంచదార (... (2 ...))

...	రు. 107 00
...	రు. 107 00

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 21—

	రు. అ. పై.
వెండి 100 తులాలు రేడి	190-9-0
వెండి100తులాలు ఫార్వర్డ్	191-9-0
బంగారు రేడి	115-1-0
,, ఫార్వర్డ్	114-7-0
పవరు	73-12-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబర్ 21—

	రు. న.పై.
వెండి 100 తులాలు రేడి	187-00
,, ,, ,, ఫార్వర్డ్	187 50
... బంగారం రేడి	115 75
పవరు	74 25

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, నవంబర్ 20—

నేటి క్లోజింగ్	....	35.43
నేటి ఓపెనింగ్	....	36.26

1958 నవంబర్ 22, శనివారం

విలంబినామ సంవత్సర

కార్తీక శుద్ధ ద్వాదశి

ద్వాదశి పూర్తిగా

రేవతి పూర్తిగా

వర్జ్యం సా॥ 4-44 నుంచి 6-33 వరకు

విశాఖపట్టణానికి అడ్మిరల్ డి. కటారి రాక

విశాఖపట్టణం, నవంబర్ 19—భారత నౌకా దళాధిపతి వైస్-అడ్మిరల్ ఆర్. డి. కటారి నేటి ఉదయం ఇక్కడికి కలకత్తానుంచి రైలులో వచ్చారు. గత ఏప్రిల్ నెలలో ఆయన నౌకా దళాధిపతి పదవి స్వీకరించిన తర్వాత తొలిసారిగా విశాఖపట్టణంలోని నౌకాదళ కార్యాలయాన్ని, సంస్థను తనిఖీచెయ్యడానికిగాను ఆయన యిక్కడికి వచ్చారు. ఆయన వెంట ఆయన సతీమణి, ఆయన అంతరంగిక సిబ్బంది వున్నారు.

వాల్తేరు స్టేషన్‌లో ఆయనకు తూర్పు కోస్తా కమొడోర్ ఎం. కె. హెచ్. ... స్వాగతమిచ్చారు. నౌకాదళం వారు చేసిన వందనాన్ని వైస్-అడ్మిరల్ స్వీకరించారు. రైల్వే ప్లాట్ ఫారం మీద హిందూస్థాన్ షిప్‌యార్డ్ మేనేజింగ్ డైరెక్టర్ బి. ఎస్. తెలే, కలెక్టర్ వి. జి. నాయుడు, పోలీసు సూపరింటెండెంట్ పి. వనరాజులు నాయుడుగార్లు, స్థానిక సైనిక, సివిల్ శాఖల అధికారులు స్వాగతమిచ్చిన వారిలో కలరు.

శ్రీ ఆర్. డి. కటారి హిందూస్థాన్ షిప్‌యార్డ్‌ను తనిఖీచేశారు. బాలురకు శిక్షణ యిచ్చే కొత్త స్థలాన్ని చూచారు.

"స్వర్గమందలి సుగంధము"

ఈవి మహోజ్జ్వలము స్వర్గమందలి సుగంధము అని వర్ణించియున్నట్టి గులాబీ పరిమళము దివ్యము గా తిరిగి వశపర్చుకోబడి సబ్బులలో రాణా యనదగు పెద్ద-సైజు గోద్రెజ్ నం. 1. యందు యంత్రమూలమున ఇముడ్చబడినది.

నూతన పరిశోధనలు, పద్ధతులున్ను, ఆధునిక యంత్రములు మరియు సంవత్సరాల తరబడిగా పొందిన అధికానుభవమున్ను, ఇతర గోద్రెజ్ సబ్బులతోపాటు ఈ మొదటి కూరగాయల నూనె టాయిలెట్ సబ్బుయందలి సాంప్రదాయంగా పరిశుభ్రపరచునట్టిన్ని మార్దవకర మైనట్టిన్ని సదార్థములను ఇంకా ఎక్కువగా వృద్ధినొందింపజేసినవి.

గోద్రెజ్ నం. 1. టాయిలెట్ సబ్బు

అతి శ్రేష్ఠమైనది మరియు స్వదేశీ



శ్రీ రాజగోపాలాచారి:

"గోద్రెజ్ నేను చిన్నప్పుడే గౌరవించుటకు తెలిసికొన్న పేరైయుండెను. ఉత్కృష్ట శరీరశా సామగ్రి మూలంగా కాదు, గాని అప్పట్లో మిక్కిలి ఖ్యాతి పొందిన వాటితో ఎంతో స్థూతిగా పాటిష్టిక శ్రమమూలంగా."

గోద్రెజ్ సబ్బులకు అత్యుత్తమ నామచిహ్నము

విక్రమ

VEC

టాంకర్ - ట్రెయిలర్స్



600 నుంచి 1500 గ్యాలన్ల కెపాసిటీ - విడివిడిగా, ట్రెయిలర్లమీద అమర్చబడును. లేదా చేసిసమేత కలిపి అమర్చబడును.

తయారుచేసినవారు:

విక్రమ ఇంజనీరింగ్ కంపెనీ,

మెకానికల్ అండ్ స్ట్రక్చరల్ యింజనీర్స్.

లాటిస్ బ్రిడ్జి రోడ్డు, అడయార్, మద్రాసు — 20.

ప్రకటన

4-8-58 వరకు మా మేనేజరుగా పనిచేస్తున్న కాకినాడలోని శ్రీ రాంగోపాల్ లులాని మా సర్వీసులో లేడు. ఆయన కివ్వబడిన పవర్ ఆఫ్ అటార్నీ రద్దుచేయడమైనది. మా తరఫున ఎట్టి వ్యవహారములు జరుపుటకు ఆయనకు అధికారము లేదు. సదరు శ్రీ రాంగోపాల్ లులానితో లావాదేవీలు జరుపువారు వారి స్వంత బాధ్యతమీద చేసినవారగుదురు. అట్టి లావాదేవీలు మమ్ము బద్ధపరుపవు.

జానకి ప్రసాద్ మోతీలాల్, కాకినాడ.

పంటలను చీడపీడలచే పాడుచేయ నీయకండి

అవి మీ పంటలను తిని జీవించును.
అది పత్తిపై తెల్లకంకి వేయునది యా?
పొగాకుపై లద్దె పురుగా?
చెరకుపంట పంటపై దాసరి పురుగా?
ప్రత్తిపై కాయ పురుగా?
చెరుకుపై మాదేకుల పురుగా?
మామిడిపై తేనెయంచు పురుగా?
లేక అది ఏమైనా కూరగాయల పురుగా?
మరి ఏమిటి?

పైనుదహరించిన కీటకములలో మీ పలసాయాన్ని వీటి నాశనము చెయ్యాన్నా వాటినుంచి పంటలను అవశ్యం సంరక్షించుటకు పంట దిగుబడిని హెచ్చించుటనేందుకు, ఈ రోజే షెల్ ఆనావారిణ వఠితాని...

ఎన్‌డ్రెక్సు 20
డీల్‌డ్రెక్సు 18
షెల్ కాప్పర్

SHELL

మరియు షెల్ కంపెనీవారి ఇతర వ్యవసాయకౌషధములను సప్లయి చేయుచున్న "బర్మా-షెల్" రసాయన ఏజెంట్ల ద్వారా తెప్పించుకోండి.

గృహిణికి

విశ్వాసపాత్రమైనవి

శుడర్

అగ్గిపెట్టెలు



ఉత్పత్తిదారు:
గవర్నమెంట్ మాచ్ వర్క్స్
పెరంబూరు, మద్రాసు.

దొరకుస్థలము:
ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్
సేల్స్ ఎంపోరియం,
166-ఏ, మౌంట్‌రోడ్, మద్రాసు-2.

Printed and Published by A Ramaswami Iyer, B.A., B.L., at the 'Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

Regd. No. M. 4475.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి : 20 — సంచిక : 47
8 పేజీలు: వెల 13 నయాపైసలు
మద్రాసు: ఆదివారం
23-11-1958

ఆదివారం
THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

808229

సూర్య ప్రదక్షిణాలు చేసే రాకెట్

వాషింగ్టన్, నవంబర్ 21—చంద్రగోళాన్ని దాటుకొని పోయి సూర్యమండలం [illegible] ప్రదక్షిణాలు చేయగల ఒక రాకెట్‌ను డిసెంబర్ 5 వ తేదీన రోదసిలోనికి ప్రయోగించ డానికి అమెరికన్ సైనికాధికారులు [illegible] చేస్తున్నట్లు "మిసిల్స్ అండ్ రాకెట్స్" అనే పత్రిక నేడు ప్రకటించింది.

ఆంధ్రలో బియ్యానికి కొత్త ధర డిసెంబరు చివరన నిర్ణయం

తన ఖాతాను వడ్లు కొనమని ఒరిస్సాకు, మధ్యప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఆదేశం

ఆహార మండలాలలో మార్పు రాదని మంత్రి శ్రీ జైన్ వెల్లడి

టోకు వ్యాపారం నిర్వహణ పథకం సిద్ధమౌతున్నట్లు లోకసభలో వివరణ

(మన విలేకరి) న్యూఢిల్లీ, నవంబర్ 21—

ఆంధ్ర ప్రాంతంలో బియ్యానికి కొత్తగా కనిష్ఠపు ధరలను డిసెంబరు నెల చివరకు నిర్ణయించగలరని తెలుస్తున్నది.

అప్పటికి ఆంధ్ర ప్రాంతంలోని కొత్త పంటలు హార్వెస్ట్‌లోకి రాగలవని కూడా [illegible] న్నారు.

కేంద్రం తరఫున వడ్లు కొనుగోలు

ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లలో

న్యూఢిల్లీ, నవంబర్ 21—వ్యవసాయ, ఆహార మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ నేడు లోకసభలో సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ, మామూలు బియ్యానికి [illegible] 15 రూపాయలకు సమానమైన ధరలో వడ్లను కేంద్ర ప్రభుత్వం తరఫున కొనమని ఒరిస్సా, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలను కోరినట్లుగా వెల్లడించారు.

ఈ రాష్ట్రాలలో బియ్యం ధరలు పడిపోయిన దున ఈ చర్య తీసుకున్నట్లు ఆయన వివరించారు. పంటలు బాగా పండినందున రాష్ట్రాలలో బియ్యం ధరలు తగ్గినట్లుగా తెలుస్తున్నదని కూడా అన్నారు.

ఆహార ధాన్యాల ధరలకు కనీసపు ధరలు నిర్ణయించగలరా, టోకు వ్యాపారాన్ని ప్రభుత్వ పరంగా జరిపించగలరా అని శ్రీ హేమ్ బారువా అడిగిన ప్రశ్నకు ఆహార మంత్రి సమాధానం చెబుతూ మొత్తంగా చూస్తే ఈ సమస్య చాలా క్లిష్టమైనది, చిక్కులతో కూడినదిగా కనిపిస్తున్నదని అన్నారు. టోకు వ్యాపారాన్ని ప్రభుత్వ పరంగా నిర్వహించడానికి సంబంధించిన వివరాలను ప్రభుత్వం ఇప్పుడు పరిశీలిస్తున్నదని కూడా అన్నారు.

బియ్యాన్ని కొనమని ఒరిస్సా ప్రభుత్వానికి ఆదేశం ఇచ్చామన్నారు.

అంతకుముందు డిప్యూటీ ఆహార మంత్రి శ్రీ థామస్ కొందరు సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ, ఆహార ధాన్యాల అక్రమ నిల్వను నివారించడానికిగాను బ్యాంకులు చూపే పరపతి సౌకర్యాలను స్తంభింపజేస్తూ గత ఏడాది చేసిన ఏర్పాట్లు ఇంకా కొనసాగించబడుతున్నవని అన్నారు. ఈ ఏడాది బ్యాంకులకు తనఖా పెట్టిన ఆహార ధాన్యాలు గత ఏడాదికంటె తక్కువగా వున్నాయని కూడా అన్నారు. వ్యాపారుల అందుబాటులో వున్న నిల్వలను గురించి ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తూ జరుపుతున్నట్లు చెప్పారు. గోధుమల ధరలను స్థిరీకరింపజేయడానికిగాను గరిష్ఠపు ధరల నిర్ణయం, లైసెన్సుల పద్ధతి వగైరా ఏర్పాట్లు చేశామని కూడా అన్నారు.

ఆహార మండలాలు

శ్రీ డి. ఎన్. తివారీ: ఒకచోట ధరలు హెచ్చుగాను, మరొకచోట తక్కువగాను వున్నందున, ఆహార మండలాల పునర్నిర్మాణానికి ఏమైనా పథకం వున్నదా?

శ్రీ జైన్: అలాంటిది ప్రభుత్వం దగ్గర లేదు.

గోధుమలు ఉత్పత్తి చేసే పంజాబు, యు. పి., రాజస్థాన్‌లలో గత సెప్టెంబర్‌నుంచి గోధుమల ధరలు పెరగడానికి కారణ మేమని ఒక సభ్యుడు ప్రశ్నించగా, ఉత్పత్తి తగ్గినందున, ఇది పెళ్లిళ్ల సమయం కావడంవల్లను పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌లో గోధుమల ధరలు హెచ్చినా కంపని ఆహార మంత్రి అన్నారు.

కొత్త పంటలు వచ్చినందున ఒరిస్సాలోను, పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ జిల్లాలలోను ధరలు అప్పుడే తగ్గుముఖం పడుతున్నందున, రైతులకు గిట్టింపు అయిన ధర వచ్చేటట్లు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించమని శ్రీ యు. ఎస్. [illegible] అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం చెబుతూ, కేంద్రం తరఫున మనుకు 15 రూపాయలు [illegible]

బెర్లిన్‌పై నాలుగు రాజ్యాల కంట్రోల్

ఐసెన్‌హోవర్ వైఖరి

అగస్టా, జార్జియా, నవంబర్ 21—బెర్లిన్‌లో నాలుగు రాజ్యాల ప్రతిపత్తిని నిలుపుకొనడానికి యునైటెడ్ స్టేట్స్ దృఢంగా సంకల్పించినదని వైట్‌హౌస్ నేడు ప్రకటించింది.

ప్రెసిడెంట్ పత్రికాశాఖ కార్యదర్శి శ్రీ జేమ్స్ హాగర్టీ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ బెర్లిన్ విషయంలో తాజా పరిస్థితిని గురించి అగస్టాలో పది రోజులపాటు విశ్రాంతి తీసుకొనడానికి వచ్చిన ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు వాషింగ్టన్ నుంచి టెలిఫోన్‌లో తెలియజేయబడిందని అన్నాడు.

ఇది కేవలం అమెరికాకు మాత్రమే గాక, బ్రిటన్, ఫ్రాన్సులకు కూడా సంబంధించిన సమస్య కనుక అమెరికా వాటితో కూడా సంప్రతిస్తున్నదని, పాశ్చాత్య అగ్రరాజ్యాలు పశ్చిమ బెర్లిన్ స్వాతంత్ర్యాన్ని రక్షించడానికి దృఢంగా సంకల్పించుకుని వున్నారని, బెర్లిన్ నుంచి వారిని వెళ్లగొట్టడానికి సోవియట్ యూనియన్ ప్రయత్నించినప్పటికీ తుదికంటా నిలబడడానికే నిశ్చయించుకున్నారని శ్రీ హాగర్టీ అన్నాడు.

బుల్గానిన్ ప్రమాద స్థితిలో వున్నాడా?

లండన్, నవంబర్ 21—సోవియట్ మాజీ ప్రధాని మార్షల్ నికొలై బుల్గానిన్ (వయస్సు 63 ఏళ్లు) గుండెలో తీవ్రమైన కాలేయ వ్యాధితో బాధపడుతూ ప్రస్తుతం ప్రమాద స్థితిలో వున్నట్లు ఒక తూర్పు యూరోపియన్ [illegible] నేడిక్కడ వెల్లడించాడు.

రక్షితకౌలుదార్ల భూములు అన్యాక్రాంతంపై ఆంక్షలు

అసెంబ్లీలో చర్చకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఆరు కొత్త బిల్లులు ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 20—

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఈ అసెంబ్లీ సమావేశాలలో ప్రతిపాదనకుగాను మొత్తం ఆరు బిల్లులను నేడు గెజెట్‌లో ప్రకటించింది. ఇందులో తెలంగాణాలో కౌలుదారీల బిల్లు, తెలంగాణాలో అభివృద్ధి పన్నుల బిల్లు ప్రధానమైనవిగా వున్నాయి.

హైదరాబాద్ కౌలుదారీ, వ్యవసాయ భూముల చట్టం సవరణ బిల్లును రక్షిత కౌలుదార్లు తాము యాజమాన్యం పొందిన భూముల పై హక్కులను, అవి పొందిన తేదీనుంచి ఏడేండ్ల సంవత్సరాలకు [illegible] అన్యాక్రాంతం చేయకుండా నివారించడానికి ఉద్దేశించారు. ఇలాంటి అన్యాక్రాంతాలు, [illegible] జరిగినప్పుడు [illegible] తాసిల్దార్లు తమ [illegible] గించడానికి ఈ బిల్లు అధికారమిస్తున్నది. అయితే ఈ భూమిని ప్రభుత్వం తరఫున, [illegible] పరిహారాన్ని, సహేతుకమైన ధరకు [illegible] ట్రిబ్యునల్ నిర్ణయించిన ప్రకారం చెల్లించి తీసుకొనడానికి కూడా అధికారమిస్తున్నది.

తెలంగాణాలో కూడా ఆంధ్రలోవలెనే అభివృద్ధి పన్నులు (బెటర్‌మెంట్ లెవీ) విధించడానికిగాను, ఇందుకు సంబంధించిన హైదరాబాద్ చట్టాన్ని రద్దుచేస్తూ, ఆంధ్రలో అమలులో వున్న చట్టాన్ని తెలంగాణాకు వర్తింపజేయడానికి రెండవ బిల్లు ఉద్దేశింపబడింది.

ఈ బిల్లువల్ల ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ఒకేరకంగా అభివృద్ధి పన్నులు విధించడానికి వీలుకలగడం మాత్రమే గాక, రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కూడా పెరుగుతుంది.

ఆంధ్ర చట్టం ప్రకారం ఎకరా రూపాయలు [illegible] మించి ఇరిగేషన్, మురుగు పథకాల ప్రకారం ప్రయోజనం పొందిన భూములపైన అభివృద్ధి పన్ను విధించగా, హైదరాబాద్ చట్టం ప్రకారం 2,000 ఎకరాలకు మించిన భూమికి లాభించిన పథకాలు అమలు జరిగినప్పుడు మాత్రమే తెలంగాణాలో అభివృద్ధి పన్నులు విధించే వారు.

అంతేగాక ఇప్పటి బిల్లు ప్రకారం, తెలంగాణాలో ఏప్రిల్‌కు పూర్తిచేయబడిన పథకాలకు మాత్రమే ఆంధ్రలోవలె అభివృద్ధి పన్నులు విధించడానికి, ఇదివరకే పూర్తిచేయబడినవానికి హైదరాబాద్ చట్టం ప్రకారం అభివృద్ధి పన్నుల విధింపుకు ఏర్పాట్లు జరిగాయి.

హైదరాబాద్ నగర గ్రామాల రద్దు చట్టాన్ని (1952) కొత్తగా సవరించేయడానికి ఉద్దేశించిన బిల్లు కూడా నేడు ప్రకటించబడింది. ఈ చట్టంలోని ప్రధానమైన ఏర్పాట్లు కొన్ని చెల్లవని హైకోర్టువారు చెప్పినందున ఇప్పుడు బిల్లు తేవలసి వచ్చింది. నగర గ్రామాల రద్దు చేస్తున్న [illegible] కోర్టువారు చెప్పిన ప్రకారం పరిహారం చెల్లించే ఏర్పాట్లు ఈ బిల్లులో జరిగాయి. కొన్ని మత, ధర్మ సంస్థలకు నగర గ్రామాలలో [illegible] కొన్ని కొత్త ఏర్పాట్లు ఈ బిల్లులో జరిగాయి.

దర్మిలా ఈనాముల బిల్లు

మద్రాసు ఎస్టేట్ల రద్దు చట్టం సవరణ బిల్లు కూడా నేడు [illegible] అసలు ఎస్టేట్లకు సంబంధించిన నోటిఫికేషన్ తేదీనుంచి, వానిలో అంతర్భాగంగా దర్మిలా ఈనాములు (మార్పిడితో [illegible]

(మిగతా 2 వ పేజీలో)

జమ్ముపై పాకిస్తాన్ విమానం?

జమ్ము, నవంబర్ 21—నేడు మధ్యాహ్నం ఎవరిదో గుర్తింపరాని ఒక విమానం జమ్ము ప్రాంతంపై ఎగిరింది. ఈ విమానం పాకిస్తాన్ వైపునుంచి వచ్చి పూంఛ వైపు వెళ్లిందని దీనిని చూచినవారు తెలిపారు. వెండిరంగుతో తెల్లగావుండే ఈ విమానం సుమారు 40 వేల అడుగుల ఎత్తున ఎగిరిందట.

ఈ విమానం మనదికాదని, ఆ సమయంలో ఇండియా విమానమేదీ ఎగరలేదని జమ్మూలోని సైనికాధికారులు తెలిపారు. ఈ విమానం మొదట ఒంటి గంటకు, తర్వాత రెండు గంటలకు కనిపించింది.

'లంక అయూబ్ ఖాన్'

పార్లమెంట్‌లో సింహళ మంత్రి ఆరోపణ

విశ్వాసరాహిత్య తీర్మానం త్రోసివేత

కొలంబో, నవంబర్ 21—

సింహళంలోని ఒక సీనియర్ పోలీస్ ఆఫీసర్‌ను "అధికారంలోకి రావడానికి కలలు గంటున్న లంకపాలిటి అయూబ్ ఖాన్"గా నేడు ప్రతినిధుల సభలో ఆహార, వ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఫిలిప్ గుణవర్ధనె వర్ణించాడు. విద్రోహకర చర్యలలో పాల్గొంటూ వున్నందున ఆయనను తక్షణమే బర్తరఫ్ చెయ్యాలని కోరాడు కూడా.

మంత్రివర్గపు సంప్రదాయాన్ని ఆయన త్రోసిపుచ్చి, ప్రతినిధుల సభలోనే ప్రధానికి వ్యతిరేకంగా విజ్ఞప్తి చేశాడు.

అంతకుముందు ఆర్థిక శాఖా మంత్రి శ్రీ స్టాన్లీ డిసోశా మాట్లాడుతూ సందులకు గుర్తైన ఆఫీసర్ తన పోపరుడేనని, అయితే, ఆయన దుష్ప్రవర్తనను ప్రతిపక్షం ఋజువు చెయ్యాలని సవాలు చేశాడు.

అవిశ్వాస తీర్మానం త్రోసివేత

దేశంలో అత్యయిక పరిస్థితిని పొడిగించినందుకు ప్రభుత్వం పట్ల విశ్వాస రాహిత్యాన్ని ప్రకటిస్తూ ప్రతిపక్షం ప్రతిపాదించిన ఒక తీర్మానంపర్చకు వచ్చినప్పుడు యుద్ధం మంత్రుల మధ్య వాగ్వివాదం జరిగింది.

చివరకు విశ్వాసరాహిత్య తీర్మానాన్ని 52—20 వోట్లతో త్రోసిపుచ్చారు. కమ్యూనిస్టు పార్టీ, ఫెడరల్ పార్టీ వోటింగ్‌లో పాల్గొనలేదు.

ప్రతిపక్షం నాయకుడు డాక్టర్ ఎన్. ఎమ్. పెరీరా విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించిన సందర్భంలో పోలీసు ఆఫీసర్‌పై ఆరోపణలు చేశాడు. గత మేలో తమిళులకు, సింహళీయులకు సంఘర్షణలు జరుగగా అత్యయిక పరిస్థితి ఏర్పడినట్లు ప్రభుత్వం ప్రకటించి దరిమిలా పొడిగించింది.

పోలీసు ఆఫీసర్‌పై చేసిన ఆరోపణలను ఋజువు చూపవలసిందని ప్రతిపక్షాన్ని ఆర్థిక మంత్రి సవాలు చేస్తూ "నా సోదరుడు నేర [illegible]

(మిగతా 2 వ పేజీలో)

బెర్లిన్‌నుంచి రష్యన్‌ల నిర్గమనంలో తొలిచర్య

సోవియెట్ సైనికుల కుటుంబాల తరలింపు

బెర్లిన్, నవంబరు 21—

తూర్పు బెర్లిన్‌లోని సోవియెట్ సైనిక ప్రధాన కార్యాలయానికి చేరువగావున్న వసతి గృహాలనుంచి సోవియెట్ సైనికుల కుటుంబాలు ఉపసంహరించబడుతున్నట్లు స్వయంగా చూసినవారు నేడు చెబుతున్నారు. ఇదే సమయంలో బెర్లిన్‌లో నాలుగు రాజ్యాల ప్రతిపత్తి నిలుపుకొనడానికే అమెరికా దృఢంగా సంకల్పించుకొని వున్నదని వాషింగ్టన్‌లో వైట్‌హౌస్ ప్రకటించింది.

బెర్లిన్‌లో అగ్రరాజ్య ఐక్యప్రయత్నం అధికారం ప్రతిపత్తిని ముగించనున్నారని, తూర్పు బెర్లిన్ నుంచి ఉపసంహరించుకోనున్నారని [illegible] వచ్చిన ప్రకటనలకు అనుగుణంగానే సోవియెట్ కుటుంబాల ఉపసంహరణ విషయంలో తొలియ చర్య ఇదేనని పాశ్చాత్య రాజ్యాల పరిశీలకులు భావిస్తున్నారు.

తూర్పు బెర్లిన్‌లోని కార్ల్‌హోర్స్ట్‌లోని సోవియెట్ సైనిక ప్రధాన కార్యాలయం ఆవరణ ప్రాంతంలోని 12 వసతి గృహాలను ఖాళీచేస్తున్నారు. మాత్రమే ఇప్పటికే రష్యనులు ఉపయోగించుకొంటున్నట్లు కనిపిస్తున్నదని, ఆ ప్రాంతం నుంచే పయనించే రైలు ప్రయాణికులు అన్నారు.

రష్యనులు తూర్పు జర్మనీలోని మరొక ప్రాంతానికి వెళ్లారేమో తెలియదు కాని యిది బహుశా జరిగివుండునని సోవియట్ [illegible]

సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చెవ్ ఈ సమస్యపై ఒక సందేశాన్ని పాశ్చాత్య రాజ్యాలకు త్వరలోనే అందజేయగలరనుకొంటున్నారు.

సోవియెట్ రాయబారి శ్రీ స్మిర్నోవ్ పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ డాక్టర్ అడెనోవర్‌తో జరిపిన సంభాషణలోను బెర్లిన్‌లో నాలుగు రాజ్యాల అక్రమణ ప్రతిపత్తికి స్వస్తి చెప్పడానికి సోవియెట్ యూనియన్ తీసుకోదలచిన చర్యను తెలియజేశారు.

ఇప్పటికే త్వరగా జరగడానికి దారితీయగలదని వేరే వార్త శ్రీ స్మిర్నోవ్ డాక్టర్ అడినోవర్‌కు తెలియజేశారా అని పత్రికా ప్రతినిధులు పశ్చిమ జర్మనీ ప్రభుత్వ ప్రతినిధిని ప్రశ్నించగా 'లేదని చెప్పగలనని' ఆయన అన్నాడు.

అడెనోవర్‌తో రష్యా రాయబారి చర్చ

బాన్‌లోని బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికన్ రాయబారులు విడివిడిగా జర్మనీ విదేశాంగ కార్యాలయానికి విచ్చేశారు. బెర్లిన్‌లో నాలుగు రాజ్యాల అక్రమణకు స్వస్తి చెప్పడానికి రష్యా డాక్టర్ అడెనోవర్‌కు వివరించిన పథకాన్ని గురించి వారికి తెలియజేయబడింది. రష్యా రూపొందించిన పథకం వివరాలు బాన్‌లోని సోవియెట్ రాయబారి నేడు ఉదయం డాక్టర్ అడెనోవర్‌కు వివరించారు.

త్వరలోనే జర్మన్‌లకు బెర్లిన్ అప్పగింత

సోవియెట్ రాయబారి స్మిర్నోవ్ ప్రకటన

బాన్, నవంబర్ 21—బాన్‌లోని సోవియెట్ రాయబారి శ్రీ ఆండ్రి స్మిర్నోవ్ నేడు యిక్కడి ఇండొనేసియన్ రాయబారి కార్యాలయంలో ఇండొనేషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబంద్రియో గౌరవార్థం జరిగిన విందు సంద

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ కన్యకా పరమేశ్వరి యాత్రా స్పెషల్

సంపూర్ణ దక్షిణదేశ రామేశ్వర యాత్ర

వైకుంఠ ఏకాదశికి శ్రీరంగములో రంగనాథుని దర్శింతుము.

15-12-58 తిరుపతినుండి యాత్ర ప్రారంభము.

రెండు పూటలు భోజనంతో రైల్వే టిక్కెట్టు 1 కి పూర్తి యాత్రకు రు. 155/- సీటు [illegible] రు. 25-0-0 అడ్వాన్సు పంపి సీట్లు రిజర్వు చేసుకొనవలెను.

పూర్తి వివరములకు: [illegible] సుబ్రహ్మణ్యం శెట్టి, 289, కొత్త వీధి, తిరుపతి (చిత్తూరు జిల్లా).

శ్రీ రామకోటి భద్రాచల యాత్ర

హరికథలు, భజనలు, భగవత్కాలక్షేపములు

రాజమండ్రి నుండి ప్రయాణము 12—12—58. తిరిగి రాజమండ్రి చేరు 23—12—58. ముక్కోటి ఏకాదశి, [illegible] గోదావరి [illegible] నిర్ణయముగా ప్రయాణము చేయుటకు స్పెషల్ ఏర్పాట్లు. స్పెషల్ పెద్ద లాంచీతో యాత్ర [illegible] భోజనం, కాఫీ, టీ, లాంచి చార్జి, [illegible] 8 రోజులు [illegible] బాధ్యత చార్జీలతో 12 రోజుల టిక్కెట్టు రు. 35-5-0. [illegible] ఇవ్వబడును. వెంటనే మనిషి 1 కి రు. 15/- పంపించి మీ సీట్లు రిజర్వు చేసుకొనవలెను. పూర్తి వివరములకు మా ప్రోగ్రాము పేపరులో తెలుసుకొనగలరు.

[illegible], కార్యదర్శి, [illegible] శెట్టి [illegible]
ప్రొప్రయిటర్ ఆఫ్ లాంచెస్, శ్రీ రామకోటి భవనం, రాజమండ్రి.



PRASADS.

గుంటూరు శ్రీ కాశీ విశ్వ[illegible] కంపెనీ భాగస్తులు శ్రీ [illegible] వెంకటేశ్వర్లుగారు వ్యాపారార్థం ఇంగ్లండు, యూరప్ దేశములకు 12—11—58 న బొంబాయినుంచి బయలు దేరి వెళ్లిరి.

కావలెను

ఉత్తరాదిలో ఒక నూలు మిల్లులో డీలింగ్ మాస్టర్ ఉద్యోగానికి దరఖాస్తులు కోరబడుతున్నవి. పై హోదాలో కనీసం 5 సం.ల అనుభవమున్నవారు దరఖాస్తులు పెట్టుకొనవలెను. అర్హతలు, అనుభవము, అంగీకార యోగ్యమైన కనీస వేతనం మొదలైన పూర్తి వివరములతో దరఖాస్తులు దిగువ అడ్రెసుకు పంపుకొనవలెను.

బాక్సు నెం. 370,
కేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు-2.

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

ప్రపంచ ఖ్యాతిగాంచిన మా జంపకానాలకు, దుప్పట్లకు దురుకుదనం కల ఏజంట్లు కావలెను.

BALAN TEXTILES,
Jambai Post (Via) Bhavani, S.I.

వేలం అమ్మకము

తిరువళ్లూరులో వున్న "ప్రభాకర్ గ్లాస్ వర్క్స్ లిమిటెడ్" గుడ్‌విల్ వగైరాలతో అంబత్తూరు గ్రామంలోని ఆర్. ఎస్. నం. 590/7 ఏ—నంబరి 2 ఎకరములు 34 సెంట్లు మెరక భూములు మెషినరీ కలుపుకొని అన్ని ఫిట్టింగులతో మద్రాసు—21, తండియార్‌పేట, నం 18 అండ్ 19 శేణియమ్మన్ కోయిల్ వీధి యందలి భూమి, బిల్డింగులు, షెడ్డు, బోట్ హౌస్, వగైరా ఆవరణ వద్ద ఒకే లాటుగాగాని, అనుకూలమైన లాట్లలో గాని 27—11—58 ఉదయం 10—30 గంటలకు వో. సి. నం. 234/57లో మద్రాసు హైకోర్టు అఫిషియల్ లిక్విడేటర్ ఉత్తర్వుల క్రింద, మద్రాసు—1, నం. 117, అర్మీనియన్ వీధి యందలి చంద్రా మణి అండ్ కంపెనీ వారిచే వేలంలో అమ్మబడును.

"సింహళం ఆయూబ్‌ఖాన్"

(1 వ పేజీ తరువాయి)

స్వదేశీ చట్టం ప్రకారం కఠినంగా శిక్షించవలసిందే. నేరం బుజువుకాక ప్రతిపక్షం వారు చేసినది దుష్ప్రచారమని, అధికారుల పట్ల ప్రజలలో విశ్వాసం సడలించడానికి అట్టి ప్రచారం చేశారని చెప్పవలసి వస్తుంది" అని అన్నాడు.

"మీర్జాలు లేరు"

శ్రీ గుణవర్ధనే తన ప్రసంగంలో యిలా అన్నాడు :

"ఈ పోలీసు ఆఫీసర్ ఇటీవలనే విదేశాలలో విశ్రాంతి తీసుకొని వచ్చాడు. సైనిక విప్లవానికి సన్నాహాలు చేయడం నిమిత్తం సైనిక, నౌకా దళాధికారులను ఈయన కలుసుకొంటున్నాడు.

"మీర్జాలు (పాకిస్తాన్ మాజీ ప్రెసిడెంట్) ఆయనకు దొరకలేదు. మీర్జాలుగా రావడానికి కొందరు సిద్ధపడ్డారు కాని, ఇటీవల పాకిస్తాన్‌లో పరిణామాలు చూసి, మీర్జాల వెంట ఆయూబ్‌లు వుంటారని తెలుసుకొని, మీర్జాలుగా రావడానికి వారు దుదకు యిష్టపడడంలేదు. ఈ పోలీస్ ఆఫీసర్ సింహళదేశపు ఆయూబ్‌ఖాన్ కాదలచాడు.

"ప్రస్తుత ప్రభుత్వం కొనసాగాలంటే ప్రధాని వెంటనే ఆ ఆఫీసర్‌ను తొలగించాలి.

"ఇతర ఆగ్నేయాసియా రాజ్యాలకు సింహళానికీ వ్యత్యాసం లేకుండాపోయింది. శక్తి సంపన్నులు ఏమి చేస్తున్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వం పడిపోతే విద్రోహం జరుగవచ్చు. ప్రస్తుత ప్రభుత్వం వివిధ సంస్థలను జాతీయం చెయ్యటంలో నిమగ్నమైంది. ఇట్టి ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి నిర్ణయించుకోవచ్చు.

"ఆర్థిక మంత్రి చేసిన ప్రకటన స్వల్పమైనది. ఈ విషయాలు చెప్పక తప్పిందికాదు."

బండారనాయకే హామీ

ప్రధాని బండారనాయకే ఉపన్యాసం ముగిస్తూ పోలీసు ఆఫీసర్ గురించి ప్రస్తావించ లేదు కాని, పోలీసు దళాన్ని పునర్వ్యవస్థీకరించి మరింత సమర్థంగా అది పని చేసేటట్లు చెయ్యాలని హామీ యిచ్చాడు. విద్రోహకర చర్యలు జరిగే ప్రమాదం ప్రస్తుతం లేదన్నాడు. అట్టి పరిస్థితి వస్తే దాన్ని ఎదుర్కోవటానికి ప్రభుత్వం సిద్ధంగా వుందన్నాడు.

ప్రభుత్వం విశ్వాసరాహిత్య తీర్మానం నిరాకరించబడింది.

ఇంతవరకు 36 జి. ఎస్. ఎన్నికలలో ఎలక్షన్ కమిషన్ వోటింగులో కొత్త పద్ధతిని ప్రవేశపెట్టి చూసిందని, అది జయప్రదంగా వుందని గత వారంలో గత సోమవారంనాడు ఇండియా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అన్నారు.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

1958 నవంబర్ 23 ఆదివారం

కాళిదాసు

భారతాత్మ దివ్యరూపం, భారత జాతి మహితి స్వరూపం ప్రజాసామాన్యం అవగాహన చేసుకొనడానికి మహా పురుషుల, మహా కవుల సంస్మరణోత్సవాలను భారత ప్రభుత్వం ఏర్పాటు చేయడం శుభోదర్కం. అలాటి ఉత్తమ కార్యాలలో ఒక్కటి మొన్న ఉజ్జయినీ నగరంలో ప్రారంభమైన కాళిదాస జయంతి.

ఉత్కృష్ట సాధన, ఉదాత్త భావన, కమనీయ కల్పన-ఈ త్రివేణుల సంగమమే కాళిదాసు. నేల నాలుగు చెరగులూ ఏకమై, విశ్వజనీనత వెల్లివిరిస్తున్న నేడు కాళిదాసు భారతీయుడనడం విడూరంగా ఉంటుంది. అతని రచనలు భారతీయ సంప్రదాయ నియమాలకు, ప్రాదేశిక ప్రవృత్తుల పరిధులకు పరిమితమయి ఉంటే గెటే వంటి పాశ్చాత్యులు వాటిని చదివి ఆనంద తన్మయులు కావడం సంభవించదు. నిజానికి ఒక జాతి భావ, సంప్రదాయం మనిషికీ, మనిషికీ మధ్యన అడ్డుగోడల వంటివికావు; ఒక హర్మ్యం నుంచి మరొక హర్మ్యానికి దారితీసే సుందర ద్వారాలు. ఈ దృష్టితో చూచినప్పుడు కాళిదాసు విశ్వకవి. విశ్వజనీనత అతని రచనలో తొణికిసలాడే విశిష్ట లక్షణం.

విశ్వ ప్రజల హృదయాలను స్పందింపజేయనివాడు మహాకవి కాడు. కాళిదాసు రచన లక్ష్యం దైవమానవ ప్రవృత్తుల సుందర సమన్వయం. సాధన నానావిధాలు; అన్ని సాధనలూ ఒక్క పరమార్థసిద్ధికే. ఒకరు యోగంతో, మరొకరు భక్తితో, ఇంకొకరు జ్ఞానంతో గమ్యం చేరితే కవి సౌందర్యారాధనతో, నరసభావనతో సిద్ధుడవుతాడు. కాళిదాసు అలాటి రససిద్ధుడు. ఆతడు రసరాజమని పలువురు నిర్వచించిన శృంగారాన్ని ప్రధానంగా వర్ణించాడు. కాని, ఆ శృంగారం మానుషమైన, ప్రాకృతికమైన కామవాసనా కలుషిత కామన కాదు. దీనికి ఒక్క పార్వతీ వర్ణన ఘట్టమే నిదర్శనంగా చాలు. ఆయన భావించిన సౌందర్యం అప్రాకృతం. కానప్పుడు

"యదుచ్యతే పార్వతి
పాపవృత్తయే
నరూప మిత్య
వ్యభిచారి తద్వచః,
తథాపి తే రూప
ముదార దర్శనే
తపస్వినా మ
ప్యుపదేశతాం గతం"

అని ఆతడు చెప్పి ఉండడం పొసగదు. ఉత్తమరూపం పాపవృత్తి ప్రేరకం కాదు—అన్నది కాళిదాసు అభిప్రాయం. ఈ అభిప్రాయమే ఆయన రచనలన్నిటా ముత్యాలలో వెలుగు లాగ దర్శనమిస్తుంది.

అతని రచనలను విశ్వజనీనం చేసిన మరొక విలక్షణత మానవ మనస్తత్వ వివేచనం. ఈ వివేచనం రస నిర్భరతతో సహృదయులను తన్మయులను చేస్తుంది. దేవజాతి యక్షుడు మొదలు, మృగీ మృగాలవంటి తిర్యక్కుల వరకు ఆయన మనః ప్రవృత్తి విశ్లేషణ నైపుణి అసదృశం. కాంతావిరహ గురుపైన శాపంతో ఆపన్నుడైన యక్షుడు, రమ్యవస్తువులను చూచినా పర్యుత్సుకి అయిన రాజరాజు దుష్యంతుడు, గిరీశుని తపసిగా ఉపచరించే నగరాజసుత, నట్టుపరాలు ఊర్వశి, నిష్కపట హృదయ శకుంతల—ఇలా వీరందరూ ఆయన లోకవృత్తి పరిశీలనకు, చిత్త వృత్తి వివేచనకు ప్రమాణాలు, వ్యాసుని లక్ష్యం వేరు—ఆయనది అంబ్యాక పాత్రల ఇతిహాసం. వాల్మీకి లక్ష్యం మరొకటి—ఆయనది నీతి ప్రేరణచణమైన రామాయణం. కాళిదాసు ఆదర్శం ఈ రెండింటికీ అన్యం కానిదీ, అతీతమైనదీని. అదొక అనుపమ సుషమానుభూతి, అతినిదొక సౌందర్య దర్శనం. కనుకనే 'కనిష్ఠికాధిష్ఠిత కాళిదాసః' అని, "ఉపమాకాళిదాసస్య" అని, కవికుల గురుః కాళిదాసో విలాసః "అని, "త(త)పిచశకుంతలా" అనీ నానుడులు వెడలి ఆయనను యుగకర్తను చేశాయి.

మన సంస్కృతికీ, విజ్ఞానానికి ప్రతిబింబ సాహిత్యం యుగకర్తలు వాటికి మూల సంఘలవంటివారు. వారిని గురించి ప్రజాసామాన్యం తెలుసుకోడానికి, వారి రచనల పఠన శ్రవణాలు అవసరం. ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నట్టు ఆంగ్లేయుల హృదయ పీఠంలో షేక్స్‌పియర్ ఏ విధంగా అధివసించాడో, కాళిదాసు మన ప్రజల మనఃఫలకంపై అలామసలాలి. ఇతర దేశాలలో రచయితలకు—సమకాలిక రచయితలకు కూడా-ఆదర సత్కారాలు అపారం. మన దేశ ప్రజలూ మన సాహిత్య సౌరభాలను దిదిగంతాలకు వ్యాపింపజేసిన కాళిదాసువంటి వారి రచనల నన్నా చదవడం అవసరం. అలాంటప్పుడే వారిలక్ష్యాలు హృదయంలో అంకితమై జాతి పురోగమనానికి కారణమౌతాయి. కాళిదాసు రచనలు సంస్కృతంలో. వాటికి తెలుగులో ఎన్ని అనువాదాలున్నా పండిత వేద్యాలుగానే ఉండడం సహజం. వాటిని ప్రజా సామాన్యానికి అందుబాటులో వుండేట్టు చూడడం మన విద్యుక్తధర్మం.

కాళిదాసే ప్రకరణాంతరంలో అన్నట్టు ఆయన రచనల లావణ్యం రేఖామాత్రంగానైనా ప్రజానీకం ఆస్వాదించి ఆనందించడం అవసరం.

హరిదాస్ ముంద్రా బెయిల్ దరఖాస్తు

తీర్పుకు వాయిదా

లక్నో, నవంబర్ 21—గత 14 వ తేదీన హరిదాస్ ముంద్రా తరఫున ఆయన న్యాయవాది సెషన్స్ జడ్జి కోర్టులో దాఖలు చేసిన బెయిల్ దరఖాస్తుపైన సెషన్స్ జడ్జి తీర్పును నేడు వాయిదా వేశారు.

ఈ పిటీషన్‌పై వాద ప్రతివాదాలు నేడు పూర్తి అయినవి. ఇక సెషన్స్ జడ్జి తీర్పు చెప్పడమే తరువాయి.

ప్రాణాలు తీసిన పదిహేను పైసలు!

కలకత్తా, నవంబర్ 21—తను అరువిచ్చిన 15 దమ్మిడీలను చెల్లించక పోయినందుకు తన సొరుగువాణ్ణి హత్యచేసిన సిరాజుల్ హక్ షేక్ అనే 20 సంవత్సరాల యువకునికి హౌరాజిల్లా సెషన్స్‌జడ్జి శ్రీ ఆర్. ఎన్. దత్ యావజ్జీవ కారాగారవాస శిక్ష విధించారు.

జెస్ పోస్ట్ అని జూరీ అందరూ ఏకగ్రీవంగా నిర్ణయించారు. నిందితుని లేత వయస్సును చూచి తను ఈ శిక్ష విధించినానని జడ్జి అన్నారు.

సిరాజుల్ 1958 ఫిబ్రవరి 6 వ తేదీన ముజీబ్‌ను, ఆయన భార్య, ఇతరులు ఉండగానే వెంటనే డబ్బు ఇవ్వలేదని ముజీబ్ అన్నందుకు పొడిచి చంపాడని ప్రాసిక్యూషన్ వారన్నారు.

రష్యన్‌ల నిర్గమనం

(1 వ పేజీ తరువాయి)

ల్యంగా ప్రతినిధులతో ప్రసంగిస్తూ "మేము జర్మనులకు బెర్లిన్‌ను తిరిగి అప్పగించి వేస్తున్నాము. ఇది త్వరలో జరుగగలదని నేను ఆశిస్తున్నాను. జర్మనులు క్రెమ్లిన్ పెరుగును శాంతియుతంగా పరిష్కరించగలరనే ఆశిస్తున్నాను కూడా" అని అన్నాడు.

మరొక ప్రశ్నకు జవాబిస్తూ "ఈ సందర్భంలో అన్ని ఏర్పాట్లు మాస్కోనుండే జరిగినవని, ఈ చర్య 'ఉద్రిక్తత' తగ్గడానికి దారితీయగలదని' తాను విశ్వసిస్తున్నానని కూడా ఆయన అన్నాడు.

ఈ సంవత్సరం ఆస్ట్రేలియాలో గోధుమ గత అయిదు సంవత్సరాలకంటె విశేషంగా పండగలదని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారని పిటీ వార్త.



"మొగుణ్ణి కొట్టి మొత్తొత్తిన" చందం

సైప్రస్‌లో చెలరేగుతున్న దౌర్జన్యాలను తుదముట్టించడానికి సహకరించవలసిందిగా కోరుతూ మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో బ్రిటన్ తీర్మానాన్ని ప్రతిపాదించింది.

లఘు పరిశ్రమల అభివృద్ధి

మంత్రి శ్రీ భగవంతరావు హర్షం

హైదరాబాద్, నవంబర్ 21—ఆంధ్ర ప్రదేశ్ లఘు పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు నేడొక ప్రకటనచేస్తూ, జపాను, చైనాలలోవలె ఇండియాలో కూడా లఘు పరిశ్రమలను, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడానికి కేంద్ర నాయకులలో కానవస్తున్న పట్టుదలకు, సమిష్టియ కృషికి హర్షాన్ని వ్యక్తం చేశారు.

లఘుపరిశ్రమలుగా చిన్న ఉక్కు ఫ్యాక్టరీలను నెలకొల్పాలని, చైనాలో అవి ఎలా నిర్వహించబడుతున్నదీ పరిశీలించడానికి ఒక ప్రతినిధివర్గాన్ని అక్కడకు పంపాలని ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనకు కూడా ఆయన సంతోషాన్ని ప్రకటించారు.

లఘుపరిశ్రమల స్థాయిలో ఉక్కు ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి రెండు పనులు ముందుగా జరగాలని, అందులో ఒకటి చిన్న పారిశ్రామికులకు, పారిశ్రామిక సహకార సంఘాలకు దీర్ఘకాలపు ప్రాతిపదికపై పరపతి సౌకర్యాలు సమకూర్చడం నాను, రెండవది లఘుపరిశ్రమ అనే దానికి నిర్వచనాన్ని మార్పుచేసి దానికి మూలధనం పది లక్షలుగా వుండడానికి అవకాశమివ్వడంగాను వుండని అన్నారు. దీర్ఘకాలపు పరపతి సౌకర్యాలు, సాంకేతిక నిపుణులు లేనికారణాన దేశంలో లఘు పరిశ్రమలు యింతవరకు దెబ్బతింటూ వున్నాయని చెప్పారు.

హెచ్చుమందికి పనులు చూపడమనేది లఘుపరిశ్రమల అభివృద్ధికి ప్రధాన లక్ష్యంగావుండని కూడా శ్రీ భగవంతరావుగారు అన్నారు.

ఇతోధికంగా ఉద్యోగ కల్పనకు ప్రత్యేక సంఘం

కేంద్ర ప్రభుత్వం స్థాపించనున్నట్టు లోకసభలో డిప్యూటీ మంత్రి శ్రీ ఆబిద్ ఆలీ ప్రకటన

సిబ్బంది తగ్గింపు, సంస్థల మూసివేత నిషేధించడం సాధ్యం కాదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 21—దేశంలోని ఉద్యోగ, నిరుద్యోగ పరిస్థితిని పరిశీలించి, ఉద్యోగావకాశాలను విస్తరింపజేయడానికి తగిన చర్యలను సూచించడానికి కేంద్ర ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించనున్నది.

ఈ సంఘంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సభ్యులు, ఆర్థిక నిపుణులు, నలుగురు పార్లమెంటు సభ్యులు వుంటారు. నేషనల్ ఎంప్లాయ్‌మెంట్ సర్వీస్ అభివృద్ధిని గురించిగూడా ఈ సంఘం సిఫారసు చేస్తుంది.

కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ ఆబిద్ ఆలీ ఈ విషయాన్ని శ్రీ డి. సి. శర్మ (కాంగ్రెస్) ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై ప్రసంగిస్తూ ప్రకటించారు. దేశంలోని నిరుద్యోగ సమస్యను పరిశీలించి తగు చర్యలు సూచించడానికి ఒక కమిటీని నియమించాలని ఈ తీర్మానంలో కోరబడింది. కేంద్ర ప్రభుత్వం ఈలాటి ఒక సంఘాన్ని నియమించనుండడంవల్ల, ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిందని శ్రీ ఆబిద్ ఆలీ శ్రీ శర్మను కోరారు. తదుపరి అనుమతితో శ్రీ శర్మ తన తీర్మానం ఉపసంహరించుకొన్నారు.

ఈ తీర్మానాన్ని కాంగ్రెస్‌వారు, ప్రతిపక్షాలవారు కూడా తీవ్రంగా సమర్థించారు. దేశంలోని నిరుద్యోగ పరిస్థితికి సభ్యులందరూ ఆందోళన చెందారు.

శ్రీ బ్రిజ్‌రాజ్‌సింగ్ (సోషలిస్ట్) ప్రసంగిస్తూ, ప్రతి సంవత్సరం కొత్త కార్మికవర్గాలు వస్తున్నకొద్దీ, వ్యవసాయరంగంలోను, పరిశ్రమల రంగంలోను పెద్ద ఎత్తున సిబ్బంది మూసివేత వారణంగా చాలమంది నిరుద్యోగులవుతున్నారని అన్నాడు.

బట్టల మిల్లులు, ఇతర పరిశ్రమలు మూసివేయబడుతున్నందుకు శ్రీ కె. టి. కె. తంగమణి (కమ్యూనిస్ట్), శ్రీ ఆర్. కె. ఖాదిల్కార్ (స్వతంత్ర) ఆందోళన ప్రకటించారు. సిబ్బంది తగ్గింపును, పరిశ్రమల మూసివేతలను నిషేధిస్తూ చట్టం చేయాలని శ్రీ తంగమణి కోరారు. ప్రజాస్వామిక ప్లానింగ్ పద్ధతితో నిరుద్యోగ సమస్యను తగ్గించగలమని భారత ప్రభుత్వం నిరూపించలేకపోతే, దేశ అభివృద్ధి కుంటుపడిపోగలదని అన్నారు.

కుటీర పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమలు ఎక్కువ ఉద్యోగాలకు అవకాశం [illegible] వాటిని అభివృద్ధి పరచాలని [illegible] అన్నారు.

కార్మిక శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఆబిద్ ఆలీ సమాధానమిస్తూ, నిరుద్యోగ సమస్య ఒక్క రోజుతో [illegible] ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 60 లక్షలమందికి కొత్త ఉద్యోగాలు [illegible] ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో 20 లక్షల మందికి ఉద్యోగావకాశాలు [illegible], ఈ సంవత్సరం మరి 10 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించబడుతున్నాయని అన్నారు.

సిబ్బంది తగ్గింపును పూర్తిగా నిషేధించడం సాధ్యంకాదని, సిబ్బంది [illegible] చేయాలని, [illegible] నష్టపరిహారం [illegible] అని ఆయన అన్నారు. [illegible] రాదని ఉత్తర్వులు చేయడం [illegible] కాదని, [illegible] నివారణకు [illegible] సిబ్బందిని తగ్గించడం కూడా నివారించడం సాధ్యంకాదని ఆబిద్ ఆలీ అన్నారు.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు

సంస్థను పటిష్టం చేయడానికి లెవీ వసూలు

జంషెడ్‌పూర్, నవంబర్ 21—అఖిల భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గం నేడు ఇక్కడ సమావేశమై జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసును పటిష్టం చేయడానికై కాంగ్రెస్ సభ్యులందరు ఏడాదికి ఒక రూపాయి ప్రత్యేక రుసుముగా చెల్లించి తీరాలన్న ఒక ప్రతిపాదనను ఆమోదించవలసిందిగా జనరల్ కౌన్సిల్‌కు సిఫారసు చేయడానికి నిర్ణయించింది.

ఈ విధంగా లెవీ ద్వారా వసూలు చేయబడిన సొమ్ములో ఏ ప్రాంతంలో వసూలు అయినదానిలో ఆ ప్రాంతానికి 75 వంతులు ఇవ్వాలని, మిగతా 25 వంతులు కేంద్ర సంస్థకు జమ కట్టాలని కూడా ఈ తీర్మానంలో కలదు.

దేశంలో కార్మికుల స్థితిగతులను గురించి ప్రత్యేకంగా సమీక్ష చేసింది. రాష్ట్రాల వారీగాను, పరిశ్రమల వారీగాను ఈ సమీక్ష జరిగింది.

నేడు జరిగిన కార్యవర్గ సమావేశంలో అత్యధిక భాగం సంస్థను పరిపుష్టం చేయగల విధానాలను గురించియే ముఖ్యంగా చర్చ జరిగింది. ఇందుకు ఒక కార్యక్రమాన్ని నిర్ణయించి, కాంగ్రెసుకు అనుబంధంగా వున్న సంస్థలన్నింటికీ ప్రతి విషయంలోను కేంద్ర సంస్థతో సహకరించవలసిందిగాను, జాతీయ పరిశ్రమల ఫెడరేషన్‌లను ఏర్పాటు చేయవలసిందిగాను హెచ్చరించడానికి నిర్ణయించింది.

24439 మంది సభ్యులు గల 54 కొత్త యూనియన్‌లను అనుబంధ సంస్థలుగా కార్యవర్గం గుర్తించింది. 35 యూనియన్‌లను జాతీయ కాంగ్రెసు నుంచి తొలగించిన తర్వాత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులో సభ్యత్వంగల వారి సంఖ్య 14 66,324 గా వున్నదని కూడా ప్రకటించింది.

నేటి కార్యవర్గ సమావేశానికి ఇండియా ప్రభుత్వం కార్మిక శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా, ఖండూభాయ్ దేశాయ్, కె. పి. త్రిపాఠి, బొంబాయి కార్మిక మంత్రి శాంతిలాల్ షా, జి. రామానుజం, ఖండూభాయ్ దేశాయ్, యం. జాన్, యస్. ఆర్. వాసవద్, ఆర్. పి. కాశీముఖర్జీ ప్రభృతులు హాజరైనారు.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రభుత్వం దాదాపు 15 సంవత్సరాల పూర్తి సంబరం కూడా నేడు సమావేశమై సంస్థ తరఫున ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించవలసిన పద్ధతులను గురించి కూడా చర్చించారు.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు జనరల్ కౌన్సిల్ సమావేశం రేపు జరుగుతుంది. ఈ సమావేశంలో కేరళలో కార్మికుల పరిస్థితిని గురించి వివరంగా చర్చ జరుగవచ్చు.

కాళిదాస మహాకవికి ప్రపంచదేశాల జోహార్లు

ఉజ్జయినిలో జయంత్యుత్సవం వివరాలు

ఉజ్జయిని, నవంబర్ 21—భారత జాతీయ అమర కవి కాళిదాసు మహా మేధాసంపత్తిని, ఆయన కవితా ప్రతిభా [illegible] సాహిత్యం [illegible] ఇక ఉన్నత శిఖరాల నందుకొనడానికి ఆయన చేసిన దోహదాన్ని కొనియాడుతూ ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, బ్రిటిష్, చైనీస్, సోవియట్, పర్షియన్ ప్రభృతుల ప్రతినిధులలో పలు అనేకమంది ప్రసిద్ధులైన సంస్కృత విద్వాంసులు, కళాకారులు, కవులు నేడు ఇక్కడ జోహారు అర్పించారు.

విక్రమాదిత్య మహారాజు ఏలిన చరిత్ర ప్రసిద్ధమైన ఈ ప్రాచీన ఉజ్జయినీ నగరంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం వారు ఏర్పాటుచేసిన కాళిదాసు మహాకవి జయంత్యుత్సవ సప్తాహానికి ప్రెసిడెంట్ ప్రసాద్ నిన్న ప్రారంభోత్సవం చేశారు. మొత్తం భారత దేశంలోని సాహిత్యవేత్తలందరు పాల్గొనడానికి అనువుగా ఇంత పెద్ద ఎత్తున కాళిదాసు జయంత్యుత్సవాలను ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం.

ప్రారంభోత్సవంలోను, తరువాత కాళిదాసు రచనపై జరిగిన విద్వద్గోష్ఠిలోను పాల్గొన్న పక్షం చేసిన కూడా ప్రజలు కాళిదాసు జీవిత విశేషాలను, ఆయన కవితా వైభవాన్ని గురించి ఇతోధికంగా తెలుసుకొని ఆనందించడానికి అనువుగా ఆయన తన రచనలలో పొందుపరచిన ఉదాత్తమైన ఆదర్శాలకు విస్తృత ప్రచార మివ్వడానికి తగు చర్యలన్నీ తీసుకోవడానికి ఏకగ్రీవాభిప్రాయం వ్యక్తం చేశారు.

కళా, సంస్కృతులకు అవధు లనేవి వుండవనీ, విభిన్న నాగరికతలకు చెందిన వివిధ దేశాల ప్రజలను పరస్పరం సన్నిహితులుగా చేయడానికి అవి సమర్థమైన సాధనాలనీ వారు ఉగ్గడించారు.

ఈ ఉత్సవం సందర్భంగా యిక్కడ ఏర్పాటు చేయబడిన సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలలోని ఒకటైన [illegible] లో ఇండియా మాజీ చీఫ్ జస్టిస్ శ్రీ పతంజలి శాస్త్రి, ఆచార్య హజారీ ప్రసాద్ ద్వివేది, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్, శ్రీ భగవంతరావ్ ఉపాధ్యాయ, పండిట్ ఓంకార్ నాథ్ ఠాకూర్, రాజస్థాన్ ఆర్థిక మంత్రి శ్రీ హరిభావు ఉపాధ్యాయ, లక్నో యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ కె. పి. ఎస్. అయ్యర్ ప్రభృతులతో పాటు దేశ రాష్ట్రాలనుంచి వచ్చిన దాదాపు 50 మంది విద్వాంసులు, మరి 70 మంది కళాకారులు పాల్గొంటున్నారు.

సోవియట్ రష్యా జోహార్లు

ఈ కాళిదాస జయంత్యుత్సవాలు జయప్రదం కావాలని కోరుతూ చైనీస్, సోవియట్, పర్షియన్ ప్రభృతుల ప్రతినిధులు ప్రత్యేకంగా సందేశాలు పంపించారు. చైనీస్, సోవియట్ ప్రతినిధులు ప్రారంభోత్సవానికి హాజరై ఈ సందేశాలను స్వయంగా అందజేశారు.

సోవియట్ ప్రతినిధి శ్రీ వాలోనికో హిందీలో ప్రసంగిస్తూ, కాళిదాసు రచనలు తమ దేశానికి క్రొత్తవి కావని, నిజానికి ఆయన రచనలలో చాలా వాటిని తాము రష్యన్ భాషలోనికి అనువదించుకొన్నామని, తమ కిప్పుడు కాళిదాసు సాహిత్యం విశేషంగా వున్నదనీ, కాళిదాసు మహాకవి సంస్మరణార్థం తమ దేశంలో ఇదివరకే ఇట్టి ఉత్సవాలను తాము జరిపామనీ, కాళిదాసు జయంతి సందర్భంగా తమ ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక తపాలాబిళ్లను ప్రచారంలోనికి తెచ్చిందని కూడానని వివరించేశాడు.

ఇప్పుడు ఇండియా, రష్యాల మధ్య నెలకొని వున్న స్నేహపూర్వక సంబంధాలు సంస్కృతి సంబంధాలను పెంపొందించుకొనడం ద్వారా మరింత బలపడగలవని ఆయన అన్నాడు.

ఇంతకుముందు న్యూఢిల్లీలోని సోవియట్ రాయబారి కార్యాలయం ఒక సందేశం పంపిస్తూ, సోవియట్ ప్రజలలో సాహిత్యప్రియులకు నవారికి కాళిదాసుని గురించి పూర్తిగా తెలుసునని, ప్రేమ సౌందర్యాలను అత్యంత ఉదాత్తంగా చిత్రించిన మహా కవిగా వారు ఆయనను పరిగణిస్తున్నారని, ఆయన రచించిన "అభిజ్ఞాన శాకుంతలం" ప్రపంచ నాటక రంగానికే అమూల్యాలంకారమని, ఆయన కావ్యాలు "మేఘ సందేశం", "కుమార సంభవం" కవితా చాతుర్యానికి పెట్టినవి పేరని పేర్కొన్నది.

చైనీస్ ప్రతినిధి శ్రీ పూ షుంగ్ మాట్లాడుతూ, కాళిదాసు రచనలు ఆంగ్లభాషలోనికి, అనువదించబడడానికి ఆరు వందల సంవత్సరాలకు ముందే తొలిసారిగా టిబెటన్ భాషలోనికి అనువదించబడ్డాయని, జగత్ప్రసిద్ధులైన పదిమంది మహా కవులలోను కాళిదాసు ముఖ్యుడనీ, ఆయన "శాకుంతల" నాటక మంటే చైనీస్‌కు ఎంతో యిష్టమని తెలియజేశాడు. "శాకుంతల" నాటకం తమ దేశంలో అనేకసార్లు రంగస్థలంపై ప్రదర్శింపబడిందని వివరించారు.

గత మూడు వేల సంవత్సరాలుగా చైనా, ఇండియాల మధ్య స్నేహపూర్వక సంబంధ బాంధవ్యాలు కొనసాగుతున్నందున, ఈ మహాకవి రచనలు తమకు క్రొత్తవి కావని పేర్కొన్నాడు.

ఈ ఉత్సవాలకు హాజరుకావడానికి పెకింగ్ నుంచి ప్రత్యేకంగా విమానంలో యిక్కడకు వచ్చిన ఈ చైనీస్ ప్రతినిధి చైనీస్ భాషలోనికి అనువదించబడిన కాళిదాసు రచనలను కొన్నింటిని జయంత్యుత్సవ నిర్వాహక సంఘం అధ్యక్షుడైన డాక్టర్ కె.ఎన్. కట్జూకు కానుకగా సమర్పించాడు.

పర్షియా ప్రతినిధి టెహరాన్ విశ్వవిద్యాలయం తరఫున కొన్ని గ్రంథాలను విక్రమ విశ్వవిద్యాలయానికి కానుకగా సమర్పించాడు.

ఇటాలియన్ మధ్య, మధ్యప్రాచ్య వ్యవహారాల సంఘం అధ్యక్షుడు శ్రీ జీసెప్పీ టూక్సీ ఒక సందేశం పంపుతూ కాళిదాసు రచనలను ఆయన దేశస్థులు చెప్పునే కాక మొత్తం ప్రపంచం మెచ్చునే మార్గాన్ని, ఆయన రచనలు మొత్తం ప్రపంచానికంతటికీ చెందినవనీ, ఆయన ప్రపంచంలో అవతరించిన కొద్ది మంది మహా కవుల లోను ఒకరని పేర్కొన్నాడు.

గవర్నరు గిరిగారి సందేశం

ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ వి. వి. గిరిగారు తన సందేశంలో ఇలా అన్నారు:

"కాళిదాసు రచనలు ప్రపంచం మన్ననలను పొందాయి. కాని, మన దేశంలో మాత్రం ఆయన రచనలను పఠించి ఆనందించే భాగ్యం సంస్కృత విద్వాంసులకు మాత్రమే పరిమితమైపోయింది. ఇట్టి జయంత్యుత్సవాలు ఏర్పాటు ద్వారా ఆ మహాకవి రచనల ప్రాశస్త్యాన్ని తెలుసుకొనే భాగ్యం సామాన్య ప్రజానీకానికి కూడా లభించవలసిందని ఆశిస్తున్నాను."

ఈ విధంగా సందేశాలను పంపించిన ప్రముఖులలో కేరళ గవర్నర్ శ్రీ బి. రామకృష్ణారావు, మద్రాసు గవర్నర్ శ్రీ విష్ణురాంమేధి, రాజస్థాన్ గవర్నర్ శ్రీ గురుముఖ్ నిహాల్‌సింగ్, సుప్రీం ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. ఆర్. దాస్, యూనియన్ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, యూనివర్సిటీ (గ్రాంట్స్) కమిషన్ చైర్మన్ శ్రీ సి. డి. దేశముఖ్ ప్రభృతులు వున్నారు.

కొత్త బిల్లులు

(1 వ పేజీ తరువాయి)

రుణాముల) నిర్మూలించడం ఈ బిల్లు ఉద్దేశించబడింది. న్యాయపరమైన కోర్టు తీర్పులు, డిక్రీలు, ఆర్డర్లలో [illegible] ఉపయోగించిన ఫైనల్ ఈనాములను రద్దుచేయడానికి ఈ బిల్లు ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది.

[illegible] ఇనాం తగ్గింపు చట్టం [illegible] కూడా [illegible] ఇనాము గ్రామం [illegible] 20 సంవత్సరాల ప్రభుత్వం జారీచేసిన నోటీసు [illegible] రద్దుకు తగిన [illegible] ఈ బిల్లు ద్వారా ప్రభుత్వం పొందుపరచబడింది.

అమ్మకం పన్నుల బిల్లు

అమ్మకం పన్నుల చట్టం ప్రకారం విధించిన [illegible] అసెంబ్లీ ఆమోదించిన [illegible] ప్రభుత్వం [illegible] మద్రాసు [illegible] రద్దు కాగలవు. [illegible] ఈ బిల్లును ప్రవేశపెట్టారు.

ఆంధ్ర రాష్ట్రంలోని రిజర్వు అడవులలోని గిరిజన [illegible] కలప నిల్వ ప్రాంతాలుగా ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించింది.

'యూగోస్లావియా లొంగదు'

సోవియట్ కూటం రాజ్యాలకు టిటో హెచ్చరిక

బెల్‌గ్రేడ్, నవంబర్ 20—సోవియట్ కూటం రాజ్యాలలో యూగోస్లావియాకు వ్యతిరేకంగా ఉద్యమ ప్రచారాలు సాగించినంత మాత్రాన దానిని లొంగదీయజాలరని ప్రెసిడెంట్ టిటో నేడు ఇక్కడ పేర్కొన్నాడు.

ఉత్తర యూగోస్లావియాలోని [illegible] సెర్బియా [illegible] ప్రెసిడెంట్ టిటో [illegible] ఈ విధంగా అన్నాడు:

"మాపై మరొకసారి నిందారోపణ జరిగింది. మాపై ఆరోపించిన ఆరోపణలు వేరు [illegible] ఏ విధంగానైనా [illegible] తీసుకోవాలని సోవియట్ కూటం రాజ్యాలు ప్రయత్నిస్తున్నవి. కాని మమ్మల్ని [illegible] లొంగదీయజాలరు." అని కూడా ప్రెసిడెంట్ టిటో అన్నాడు.

[illegible] ప్రెసిడెంట్ టిటో [illegible] అన్నాడు.

[illegible] యుగోస్లావియా [illegible] ఆయన అన్నాడు.

టిటోతో శ్రీ బి. సి. రాయ్ సమావేశం

బెల్‌గ్రేడ్, నవంబరు 18—పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ యుగోస్లావియా [illegible]

టిటో పాకిస్తాన్ సందర్శన

ప్రెసిడెంట్ టిటో వచ్చే జనవరిలో ఆసియా దేశాల పర్యటన సాగించినప్పుడు పాకిస్తాన్‌ను సందర్శించగలడని తెలుస్తున్నది.

ఆంధ్రపత్రిక వివిధవ్యాసానుబంధం

అభినవ సాహితీ - పొదులు; పొలస

శ్రీ రాయప్రోలు సుబ్బారావు

ఇరువదవ శతాబ్దములో — తొలి దశలో— ప్రారంభమయింది ఈ క్రొత్త రచన. [illegible] మొట్టమొదట పెట్టిన పేరు అభినవ కవిత. 1913 లో తృణకంకణము ప్రకటింపబడినపుడు దానికి ఉపోద్ఘాతము వ్రాయుచు [illegible] సర్వోత్తమ రావుగారు వ్రాసిరి. [illegible] జాతి కవితకు భావి కవిత అని నామకరణ మిచ్చిరి.

అభినవ కవిత ప్రభవించిన దినాలలో ఆంధ్ర వాఙ్మయం [illegible] పోతుంది. [illegible] ఎగురుతుంది. అయినా [illegible] శరత్తులో నీరు తేటపడినట్లు [illegible] దకం నిరుస్తున్నది. [illegible] రేపిన సంఘ సంస్కారం — తుపాను వలె — అన్ని వ్రక్కలా విసిరింది. అది ఇంకా అణగ లేదు.

శ్రీ తిరుపతి వేంకట కవుల పేరుని రచనా — అద్భుతమయిన అవధాన ప్రసారము—పోషకుల వలె — అంతటా అల్లుకొన్నది. ఇతరుల సృజనలు — దివిటీ వెలిగేటప్పుడు దివ్వెలలాగా— ప్రకాశించినవి కావు. కవుల కలహం అలవాటై వీధికెక్కి పరంపరంగా పాండిత్యం సంకులంగా మారింది.

మద్రాసులో గంటివారు తంజావూరు నాటి శృంగార కావ్యాలను ప్రకటింపసాగిరి. విశాఖపట్టణము మంచి వ్యావహారిక వాదం లేపినా మడిసింది.

అటు రాజకీయంగా, ప్రార్థనా ప్రాయంగా ఉన్న జాతీయోద్యమం అల్లకల్లోలములోకి దిగింది. వంగదేశ విప్లవాశయములు పాముల వలె పుట్టలలో నుంచి బయటికి వచ్చినవి. బాంబుల వేట ప్రారంభమైనవి. ప్రజలలో కుట్ర — ప్రభుత్వ చర్యలో నిరంకుశత్వము— ప్రబలింది. ఆ కాలములోనే ఆంధ్ర సాహిత్య పరిషత్తు స్థాపిత మయింది. వారి ఆదర్శములు చాలా గొప్పవి. ఉన్న బలము కూడా గొప్పది. అయినా — తొలుదొలుత వారు పురోహితులుగా కాక ప్రాయశ్చిత్త పరులుగా వ్యవహరించారు. భాష సంకరమై సాంగముగా గంగలో కలిసిపోతున్నదని వారి విశ్వాసము. ఆ విపత్తు నిరోధించడం మొదటి పని.

సంస్థాధిపతు లందరూ నీరి పక్షమే. అధికార వర్గములో వున్న భాషాభిమానులు వీరివారే. ఇక విద్వాంసులను వారికే అండ. ఇక్కడ ఒక్క ముక్క చెప్పడగును. పరిషత్పక్ష మందున్న పెద్ద పెద్ద విద్వాంసులలో ప్రవేదము వేంకటరాయ శాస్త్రిగారే అధికాధికంగా సృష్టి కర్త, వాఙ్మయమందు — పేరు బోధకులుగా — వ్యాఖ్యాతలుగా — అనువాదకులుగా — దీపక రచయితగా స్వతంత్ర కల్పనా విశిష్టులని చెప్పక తప్పదు. పైగా వీరు శోధించినట్లు — సమన్వయించినట్లు— కావ్య మండలమును పాటించి పాలించిన వారు తక్కువ. వాఙ్మయ లోకంలో గ్రామ్య గ్రాంథిక వాదంలో పండ్లు కొరికినంత మాత్రంతో సరిపోదు. అప్రయుక్తమైన వ్యాకరణ మాత్రాలతో ప్రౌఢ వాదము చేసినా లాభము లేదు. అటు ఏదయినా సృష్టించి సంపాదించి సారస్వము ప్రకాశింపచేయగల సామర్థ్యం వుండాలి. అది వేదం వారికి పుష్కలంగా వుండేది. అందువల్లనే వారిని కూడగట్టుకోడానికి పరిషన్నిర్వాహకుల పాటుపడేవారు. ఇంతైనా సజీవమైన సరస సాహితీ విధాతగా వేంకటరాయ శాస్త్రిగారు తమ స్వతంత్ర పథమును వదలిన వారు కారు. అన్నదాదుల కా సంగతి బాగా తెలుసును.

1909 — 10 లో నేను రాజమహేంద్రవరములో వుంటిని. ఆంధ్రదేశములో — రాజకీయాలకు బందరు — సాహిత్య సంరంభానికి రాజమహేంద్రవరము — పుట్టిన ఇండ్లే కాక ఠవ్వు చావళ్ళుగా పైతము రాణించిన రంగభూములు. ఆ దినాలలో రాజమహేంద్రవరములో సాహిత్య సభలో ఉపన్యసించి—వేదిక దిగడం దుస్సాధ్యంగా వుండేది. 1909 లో నేను లలిత అనే చిన్న కావ్యం వ్రాసితిని. దానిని చింతామణి ముద్రాపకులు ప్రకటించిరి. 500 ప్రతులు — వెల : 0—4—0. రెండు మాసములలో ఆ ప్రతులు అమ్ముడు పోయినవి. గున్నేశ్వర రావుగారు 'ఇది నీ లలితమ్మ' సంపాదించింది అని డబ్బది రూపాయలకు పైగా నవ్వుచూ ఇచ్చిరి. ఆ డబ్బయి రూపాయలు ఈనాటి రు. 700 లకు సమానమేమో.

1912 లో దీనిని స్వతంత్రంగా — సంవిధానుసారంగా — సొంత పద్యాలతో పెంచితిని. ఆ వ్రాత ప్రతిని శ్రీ వెల్లపిల్ల వెంకట శాస్త్రి గారికి పంపి తప్పులు దిద్దమని విన్నవించుకొంటిని. వారు అనుగ్రహించిన పంక్తులను పీఠికగా సంతకం చేసి 1912 లో గుంటూరులో చంద్రికా ముద్రాలయమున ప్రకటించితిని. ఈ చిన్న కృతిలోని పద్యాలను ఆనాటి విద్యార్థులలో చదివి సంగీతాలు తీయని వారు తక్కువ.

1911 చివ్వరి నేను మద్రాసు వచ్చితిని. పగలు విజ్ఞాన చంద్రికా మండలిలోను, రాత్రి 10 గంటల వరకు ఆంధ్ర [illegible] లోను సహాయకారిగా వుండే వాడను.

రాజమహేంద్రవరములో [illegible] గురుజాడ వారి పేరు నేను వినలేదు. [illegible] దొర వ్రాతలను చదివితిని. వెట్టి లక్ష్మీ నరసింహం గారి రచనలు [illegible]. 1913 లో తృణ కంకణ [illegible] కన్యాశుల్కము [illegible] అందింది. అది 1912 ప్రచురణ.

కన్యాశుల్కం [illegible] తుపాను రేగింది. ఏ పత్రికలో చూచినా [illegible] వచ్చే కానవచ్చేది — అటు భాషాపరంగా — ఇటు నాటక లక్షణ పక్షంలో — [illegible] నాయకా నాయక — రసపోషణ [illegible] ముఖ్యయులుగా ఆ విమర్శ [illegible] కవసించినంత కాక — కర్తృత్వం — ఇరు పక్షములు తీవరించింది. [illegible] పోటీలు నిక్కుటం. అయితే — [illegible]

[illegible] — [illegible] గ్రంథ [illegible] ప్రకటించారు. [illegible] ఆట — రస — [illegible] శృంగార మున్నారు [illegible] శృంగార [illegible] శృంగార [illegible]

[illegible] మూలాలతోపాటు ఒకటి ఉన్నవి. కొన్ని కొమ్మలు విరిగినవి. ఇంకా కొన్ని చెలుపులు హెంగినవి. వాలానికుకు మువ్వ్య లాగిపోయింది. పదునైన లాగా క్రొత్త మువ్వాలలాగా కొన్ని పలుకులు అక్కడక్కడ విరుకొనడానికి దొరికినవి.

ఆ వివాద ప్రసారములో పొడకట్టిన విషయాలలో కొన్నిటిని స్మరిస్తాను.

1. [illegible] — [illegible] — [illegible] — [illegible] ఇత్యాది శబ్దాలు ఔచిత్య— అనుభూతులను భంగిస్తవి. జాతి వాచకా అనే వ్యాకరణ ఉన్నా — రసాత్మక మయిన కావ్య సిద్ధి [illegible].

2. సంభోగ వర్ణనాములు సంస్కృత సమాసములతోపాటు అనుకూలములై తెనుగు మాటలలోకి వచ్చినప్పుడు అశ్లీలములు కావు. అశ్లీలము భావానికే [illegible] తగుల్తుంది. ఇంక కావ్యము సంబంధిత చెప్ప నక్కర లేదు.

3. శృంగారము పిడనే ఎన్న ఉద్ఘంగా— గాఢంగా జరిగింది. ఒక్కొక్కప్పుడు అతి శాస్త్రీయమై పోయ్యేది. కాని అంతరరకు పరిచితములు కాని క్రొత్తలు చాలా వెల్లడించారు.

శృంగారము సర్వ ప్రాణి సులభ మయినది. కావున దానికి జాతి పరత ఉత్తమ అధమ ప్రసక్తి లేదన్నారు. కాని ఇది — ఉజ్జ్వలంగా ప్రధానంగా వుండాలి. సంభోగ విప్రలంభాలలో సంభోగము క్షణికము — కార్యమూ కాబట్టి అది రసపోషణ కంతగా ఉపకరింపదు. కాగా విప్రలంభమందే రస ప్రతీతి యగును. విప్రలంభ మంటే శోకము — ఈ శోకము విషాద పర్యవసాయి — అంటే ట్రాజిక్ కాదు. అసలు దీనిని శృంగార భావమని — శృంగార రసమని విభాగించారు. భావము ఆస్వాదన స్థితికి పూర్వ దశ. పరిణతమై అనుభూతికి వచ్చునది రసము. ఒకరు ప్రౌఢముగా రసన వంటిది భావ మన్నారు.

శుచి అంటే అవ్యభిచారమని వ్యాఖ్యానించి— నిత్యానురాగ ప్రాయ మన్నారు. అంతేకాని స్నానాదికమయిన నాగరక శుద్ధి కాదన్నారు. ఉజ్జ్వలతకు కూడా ఇలాగే అపూర్వమయిన తాత్పర్యము చెప్పారు. ఉద్దీపనాదుల సహాయము లేకుండా స్వతః దీపించే కావ్యావస్థయే ఉజ్జ్వలత. అది ఏకాగ్రమయిన ఒక ఆరాటం. అలంకారాదులు సాహిత్యానికి సహజ మయినను అనుప్రయుక్తము అగు సౌష్ఠవ సౌందర్యములవంటిని కావు. ఇది లేకపోయినంత మాత్రాన కావ్యం రసాత్మకం కాకపోదు. శృంగారం శుష్కించదు.

ఇక భాషలో గురుజాడ వారి వాదం అందరును ఎరిగిందే — కాగా చందస్సులు, నీరున్న

[illegible] ముఖ్యంగాగా రుచిభరితమై [illegible] కావ్య [illegible] న్నారు. అంతేగాని యుద్ధ్రేము [illegible] [illegible] సన్యసించి [illegible]. ఆ పొందులో ఇలాటి [illegible] [illegible] పైకి [illegible] [illegible] పైకి పోతుంది. [illegible] పొందు [illegible] గతి గుణములు పొందే [illegible] అన్నారు.

'ఆకాశ మార్గాన అరిగెనే (అరిగింది) హంస వాలైన కాలనే — బంగారు కంఠ్ణా . . . '

ఇవి ఉదాహరణలుగా ఇప్పుడు జ్ఞాపకం.

ఇక శృంగారం ఎక్కడ భంగ మవుతుంది? [illegible] ప్రధానంగా — అన్యరస [illegible] తప్పి మవుతుంది. అంటే బాల వృద్ధులకు శృంగారం ఉచితము. దుఃఖ బీభత్సాది సన్నివేశాలలో విరామిస్తుంది. అంతేకాని నాగరకమని గ్రామ్యమని శృంగారము సంతు ఉప్పు నిలలు పాటించరాదు. ముఖ్యంగా ఈ ప్రథమ రసానికి తారుణ్యం. భుక్తము కాని ఉత్కృష్ట పయోవాశ — అపవిత్ర కామినాము — కాదాదె. ఈ సందర్భములో 'యూనో రన్యోన్య విషయా స్థాయా నీవ్యారతర్భవేత్' అని సంకేతించారు. (ఇది ఎక్కడిదో జ్ఞాపకం లేదు.) రతి — సురతములకు భేదము గుర్తించాలె నన్నారు. పైగా రతి — అనురాగాలు— నాయికా నాయక ప్రబన్ధములే కాని — నాయికా నాయకు లంటే అలు మగలని మాత్రమే అన్వయము రాదన్నారు — పయసులో నున్న పరస్పర అనురక్తులు. కాబట్టి శృంగారం అనివార్యంగా సంభోగ పర్యవసాయి కానక్కర లేదు.

ఇలాటి భావాలు — అపూర్వ విషయాలు. స్వతంత్ర వ్యాఖ్యానములు. ఆనాడు లేవనెత్తిన నాదములో తలుపూని ఏడాపెడల తాకి ప్రొక్కినవి. ఆ మూపులో వీరేశలింగం గారు కొమ్రరాజు వారు — వానిని కొంతు వారు మిగిలిన జయంతి సంఘాలు గాని నిద్ర వ్యర్థం కూడా తప్పించుకో లేదు. ఆ విసురు తగిలనిది వేదం వారి కొక్కరికే. వారు కూడా పలం కదపలేదు. కాగా, ఈ వాదోప వాద ప్రవాదాలలో నాపోటి వారికి కొందరికి సాహిత్య ప్రసాదం లభించిన మాట వాస్తవము. ఇతరుల విషయం ఇంటుదదలివేస్తాను. స్వయమునే అనుసరిస్తాను.

నా దృష్టి మారడానికి ఇది చాలా హేతువయింది. అటు తంజావూరి శృంగారముతో అసహ్యపడి, ఇటు పూర్వ శృంగార వ్యవస్థ నవ్యక ఊసులాడుచున్న అంతరము అది. అది పరకే నేను ఆంధ్రదేశిరిలో అభిజ్ఞాన శాకుంతలమును గురించి 4, 5 వ్యాసములు వ్రాసి యుంటిని. అందులో ముఖ్య విషయం నాటకములోని సంభోగ సంనివేశమూ, దానివలన కలిగిన ఆపత్తి — కణ్వుడు మహర్షి, కులపతి. ఆయన ఆశ్రమం పవిత్రమైంది. ఆడపిల్ల లున్నారు. విద్యార్థు లున్నారు. వీరి కందరికీ అమ్మగా వృద్ధ గౌతమి వున్నది. అందువలన ఆ ప్రదేశము స్త్రీ పురుష సంయోగమునకు తగిన తావు కాదు. పూర్వానురాగమును, ప్రాణి నిసర్గమయిన ప్రవృత్తి ప్రసారమును బుతు వికాసము ననుసరించి, ఎంతైనా పోషింప వచ్చును. కాని, పూజాస్థానమున ఆధ్యాత్మికావరణములో నాయికా నాయకుల కలయిక తలపరానిది. పైగా నాయిక కణ్వుడు పెంచినది. గౌతమి దిద్దుచున్న శీలాదికము కలది. నాయకుడు పూరు వంశ సంభూతు డైన ధీరోదాత్తుడు. అలాంటి పరిస్థితులలో ఈలాటి పారవశ్యం ప్రమాదపాత మగును. 'కించి దుద్వేజనం' లేకపోలేదు కదా! అయితే, మహాకవి నాటకమును పఠించిన సాహిత్య ప్రియులకు గాని, రూపకమును వీక్షించిన ప్రేక్షక సహృదయులకు గాని ఇలాటి అపస్వర తగులదు. తగిలినట్లే తోచదు. కావ్య శిల్పములో వాటిల్లిన ఈ స్వల్ప అనిష్టము మహాకవి కావ్య కళలో తిరోహితమై పోయింది. ఇదంతా ఎందుకు

[illegible] ప్రపంచమే సాహిత్యంలో ప్రధాన [illegible] శృంగార [illegible] ఇలాటి [illegible] సంక్రమించినదని తెలుపు [illegible].

ఈ ప్రకారంగా అభినవ సాహిత్యములో శృంగారము చైతన్య ఛాయల వంటి విస్తరించింది. అందువల్లనే స్త్రీ నాటకముల వల్ల జాగ్రత్త వహించవలసి వచ్చినది. అనౌచిత్యము ధ్వనించే పదములు [illegible]. స్త్రీ పురుష సంబంధము [illegible] ఇలా [illegible] ప్రసారంగా [illegible]. స్నేహంగా — వాత్సల్యంగా — సఖీమయి విశ్వాసంగా — సాంగత్య సుఖంగా, పలు త్రోవలు త్రొక్కినవి. ఇంక కలుషకారి కాగినది సంయోగము. అది దాంపత్య పవిత్రత్వం విపరీతము. కాగా, మలిన మయిన సంయోగమును ఈ శృంగారములో సహిరించినందున ఆ మలిన మంటిని. అంతేకాని సంభోగ శృంగారము మలినమని భావము కాదు.

అన్ని రుచులు పూనిన మానవులే అలంబనము. అన్ని అందాలకూ,చందాలకూ గృహము, సమాజము సంనివాతాపరణము అయినవి. అవు సంటిలో అన్ని రుచులు ఉన్నట్లు 'వయసు పంకలు తిరుస్తుంది — సిగ్గు విడికింది' ఇలాటి పుట్టింటి మాటలలో ప్రసరించే ధ్వని విశాలమయిన సాహిత్య మండలాలన భాసింపజేసి అందరి సౌందర్య మాధుర్యములను చవి చూపించింది.

ఇల్లు స్వజనం — ముట్టాలు — వారి వారి నరుసలూ — ఇరుగూ పొరుగూ, బాంధవ ప్రాయమైన స్నేహ సహవాసం — ఊరు— సమాజం — సఖ్యం సాంగత్యం, ఈ ఛాయలలో సంతటా అల్లుకొని పల్లవించి ప్రసరించింది అభినవ కవితావృత్తి.

ఈ ఆవరణం దాటితే ప్రకృతి, అభినవ కావ్యలోకములో ప్రకృతి సర్వేశ్వరిగా భాసిస్తుంది. జీవికి ప్రాప్తింపగల — అనుభవింపగల ప్రతికరణ పిపాసకూ — ఉపాసనకూ ఇందే సేయ ధ్యేయములు స్థూలంగాను, సూక్ష్మంగాను ప్రకీర్ణంగానో వికీర్ణంగానో — ఉపస్థితములు. కవి శిశువుగా ఆస్వాదించి కుశలుడుగా పెరిగి — మంగళ యాచకుడుగా త్రిమూర్తి మాధుర్య మననములో మథితుడై సౌందర్య సాధకుడుగా తపించును.

కవి సహజంగా మంగల్య మంగళములనే గవేషిస్తాడు. కలుష కిల్బిషాలను పరిహసిస్తాడు. ముండ్ల చెట్లు కొట్టడం అతని పని కాదు. తీయ మామిళ్ళను వెదికి పాలు పోస్తాడు. కావ్యం హ్లాదైక రామణీయక మనే లాక్షణికుల భావ మిదే.

ప్రాణి భేద మోదములను ప్రకృతి—స్వామిని వలె — సఖివలె — పంచుకుంటుంది. అనే భావన అభినవ కవితలో అధికంగా ఉన్నది.

"ఉద్గలిత దర్భకబళా మృగాః — పరిత్యక్త నర్తనా మయూరాః। అపసృత పాండు పత్రా ముంచంతి అశ్రూణీవలతాః."

"—రోష భీషణ స్ఫురణ వహించెనో యన నభోమణి తాల్చె కషాయ దీధితిన్."

పరిశీలించితే మహాకవి స్వభావ పర్యాయముగా భావించి జీవచ్ఛాయల నందియ్యగా పెద్దన ఉత్ప్రేక్షగా అలంకరించి ఊరుకొన్నాడు. నిసర్గమయిన లావణ్యానికీ — అలంకారమయిన పూతకూ ఎంతో అంతరం వున్నది. ఈ సందర్భమున నవ్యకవులు పూర్తిగా అభేదా ధ్వనసాయను నేసివేసిరి.

'నా విరహాగ్నిగతి కవ్వయము చెప్పి శిరసు లూపుదు మున్నవి చిగురు పాదలు' అని చేతనా చేతనముల మధ్య — మానవ మానవేతర ప్రాణి వర్గముల నడుమ కానబడే అంతరం రసాత్మక మయిన వాక్యంలో ఆనంద కోశంలో అంతరించింది.

రాజులమీద వలెనే దేవతల మీద కూడా నవ్య సాహిత్యం అంతగా ప్రసరింపదు. రాజుల జీవితము సుందరమైనను, సంస్కృతమైనను అది ప్రాణికి సహజము అయిన — అకృతకము

(మిగతా 6 వ పేజీలో)



గత 15 వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన సభలో రుమేనియా రాయబారికి అఖిల భారత చేతి పరిశ్రమల బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయగారు చేతితో తయారుచేయబడిన అందమైన వస్తువులను బహూకరించారు. వాటిలో కొన్ని పై ఫోటోలో కలవు

భూఖండాలు ముక్కలు కాకుండా నివారించగల ఉత్తమ మార్గం

శ్రీ పి. రాజగోపాల్ నాయుడు

భారతదేశంలో వ్యవసాయం లాభసాటి కాకపోవడానికి, ఇతర కారణాలతోపాటు, చిన్న కమతాల వ్యవసాయం కూడ కారణమని చాలమంది అభిప్రాయం. అంతేగాక రైతుల కున్న భూమి గూడ ఒక ఖండంగా వుండకుండా నాలు గైదు ఖండాలుగా, చెదురుగా, దూర దూరంగా వుండడము కూడ మరొక కారణమని అనేకమంది విశ్వాసం.

లెక్కలు పరిశీలిస్తే చిన్న చిన్న కమతాలు గూడ రాను రాను ఇంకా ముక్కలై చెల్లా చెదరై పోతున్నవని, అందువల్ల వ్యవసాయానికి ఉపయుక్తం కాకపోతున్నవని తెలుస్తున్నది.

పంజాబులో బోర్డ్ ఆఫ్ ఎకనామిక్ ఎన్క్వయిరీ చేసిన పరిశోధన వల్ల అప్పట 1928 లో మూడెకరాలలోపు కమతాలు 43.4% వుంటే 1939 నాటికి అవి 48.8% అయినవని తెలిసింది. అవిభక్త మదరాసు రాష్ట్రంలో "ఫెమిన్ ఎన్క్వయిరీ కమిషన్" వారి పరిశీలన వల్ల 10 రూపాయలు, అంతకంటె తక్కువ శిస్తు చెల్లించు వారి సంఖ్య ఇరవై ఏండ్లలో 69.5% నుండి 87.65% వరకు వచ్చిందని ఏర్పడింది. బొంబే రాష్ట్రంలో ఒకానొక గ్రామంలో డాక్టర్ మనూ గారు చేసిన సర్వే ననుసరించి 1871 లో సగటున 40 ఎకరాలున్న కమతాలు 1914—15 నాటికి 7 ఎకరాలకు దిగిందని తేలింది. 1949 లో హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణం సంఘం వ్రాసిన నివేదికను బట్టి 1880 లో కమతాల సగటు విస్తీర్ణం 23 ఎకరా లుంటే అవి 1945—46 నాటికి 14 ఎకరాలకు దిగజారినవని బోధపడుతున్నది.

అంతేకాక ఈ క్రింది వివరాలు దేశమంతటా వున్న కమతాల విస్తీర్ణాల స్వరూపాన్ని తెలియ చేస్తున్నవి.

విస్తీర్ణాన్ని బట్టి కమతాల పంపకం: రాష్ట్రం.	కమతాల సగటు విస్తీర్ణం.	100 కి 5 ఎకరాలకు లోపుగా వున్న కమతాల సంఖ్య.	100 కి 10 ఎకరాలకు లోపుగా వున్న కమతాల సంఖ్య.	100 కి 15 ఎకరాలకు లోపుగా వున్న కమతాల సంఖ్య.	100 కి 25 ఎకరాలకు లోపుగా వున్న కమతాల సంఖ్య.
మదరాసు రాష్ట్రం:	45	82	89	—	—
పంజాబు:	10	63.7	80	87.9	93.7
ఉత్తరప్రదేశ్	—	81.2	93.9	—	99.1
బెంగాల్:	4.4	71.3	88.3	—	—
బొంబే	13.3	41.9	60.9	72.5	85.2
మైసూర్:	6.2	65.9	86.7	—	—
అస్సాం	4.8	66.4	87.4	—	—
ఒరిస్సా:	4.9	79.2	89.5	94.3	97.8.

కమతా లీ విధంగా ముక్కలు ముక్కలై పోవడానికి కారణం మన దేశంలో వున్నవారి సత్వపు హక్కులు ప్రధాన కారణం. అమ్మకాలు గూడ దీనికి తోడ్పడుతూవున్నవి.

విభాగాల కంటె ప్రమాదకరమైనది ఉన్న భూమి గూడ ఒక్క చోట లేకుండా పోవడం. పంజాబు రాష్ట్రంలో నున్న బైరాంపూర్ అనే గ్రామంలో 1873 పొలాలు 1/5 ఎకరా కంటే తక్కువగా వున్నవని, 2890 కమతాలు మూడు ముక్కల క్రింద వేరై వున్నవని తెలుస్తున్నది. మధ్యప్రదేశ్ లో వెట్టిస్ఘర్ ప్రాంతంలో పది, పంద్రెండెకరాల కమతాలు గ్రామంలో సుమారు 30 లేక 40 ముక్కలుగా విడగొట్టబడి వున్నాయని తేలుతున్నది. బొంబే రాష్ట్రంలో ఒక్కొక్క కమతానికి మూడు లేక నాలుగు సొలా లున్నవని, ఆజ్మీరులో గూడ ఈ పరిస్థితే వున్నదని తెలియవస్తున్నది.

జనాభా పెరుగుదల వల్లను, వారసత్వపు హక్కుల వల్లను, అమ్మకాల ఫలితంగాను, ఈ విధంగా కమతాలు ముక్కలు ముక్కలై, చెల్లా చెదరై పోతుంటే వ్యవసాయం లాభసాటి కాగలుగుతుందా? ఈ పరిస్థితి పరిష్కరించకపోతే వ్యవసాయ రంగం భవిష్యత్తు ఏమవుతుంది? దీని పరిష్కారం అంటే ఏవి మార్గాలు అనుసరించాలి? అనే ప్రశ్న దేశంలో వున్న ఆర్థిక రాజకీయ వేత్తలందరినీ కలవరపెట్టింది. ఇంకా పలవిధ పెడుతూనే వున్నది.

దీనికి విరుగుడుగా చాలమంది చాల సూచనలు చేశారు. ఆ సూచనల ననుసరించి దేశంలోని కొన్ని రాష్ట్రాలలో కొన్ని శాసనాలు

పరిష్కరించబడుతుంది. దీనినే భూముల ఏకీకరణ అంటారు. లేక 'చెక్బంది' అంటారు.

దేశం మొత్తంమీద 'చెక్బంది' పూర్తిచేయ కలిగితే వ్యవసాయ రంగంలో ఒక మార్పు విప్లవం వచ్చి తీరుతుంది. భూముల అభివృద్ధి జరుగుతుంది. ఉత్పత్తి తప్పనిసరిగా హెచ్చుతుంది.

అంతేగాక గ్రామీణ పునర్నిర్మాణానికి 'చెక్బంది' చాల హెచ్చుగా తోడ్పడుతుంది. ప్రస్తుతం గ్రామాలలో పాఠశాలలు కట్టాలన్నా, ధాన్యాల నిల్వం కోసం గోదాములు కట్టాలన్నా, సమాజానికి పనికివచ్చే పనులే కట్టడాన్ని నిర్మించాలన్నా కావలసిన ప్రదేశం లేకున్నది. గ్రామానికి గ్రామానికి రోడ్లు వేయాలంటే సాధ్యం కాకున్నది. అందువల్ల చెక్బంది ద్వారా గ్రామ సాముదాయక అవసరాలకు, రోడ్లకు కావలసిన భూములను మినహాయించి మిగతా భూములనే రైతులకు మార్చి ఇవ్వవచ్చు. ఈవిధంగా చూచినప్పుడు దేశానికి చెక్బంది చాల అవసరమౌతున్నది.

ఈ అవసరాన్ని సంయుక్త పంజాబు రైతులు 1920 లోనే గుర్తించారు. సహకార సంఘాలు

కూడ చేయబడినవి. ఈ సమస్యను పరిష్కరించడానికి హైదరాబాదులో ఇంతవరకే ఒక శాసనం చేయబడింది. అది ఇప్పుడు రెండు తాలూకాలలో మాత్రమే ప్రభుత్వం అమలు పెడుతున్నవి. ఈ శాసనాన్ని ఆంధ్ర ప్రాంతానికి కూడ అనువర్తింపజేయాలని శ్రీ కళా వెంకటరావుగారు వ్యవసాయ సంస్కరణల చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెడుతూ సూచన చేసినా అన్నారు. అందువల్ల ఈ సమస్యను గూర్చి అందరూ తెలుసుకొని వుండాలి.

ప్రస్తుతం రైతుల కున్న భూములన్నీ ఒక చోట లేవు. అందువల్ల వారి వ్యవసాయం కష్టతర మవుతున్నది. చాల వ్యయభరిత మవుతున్నది. అందువల్ల ఒక్కొక్క రైతుకు అచ్చటచ్చటా వున్న భూముకు బదులు ఏదో ఒక చోట భూమియిచ్చి [illegible] ఈ సమస్య

స్థాపించుకొని వాటిద్వారా చెక్బందిని నిర్వహించు కొన్నారు. 30 ఏండ్లలో ఆ సంఘాలు 7 లక్షల ఎకరాల చెక్బంది చేయగలిగినవి. పంజాబులో ఈ ఉద్యమానికి ప్రారంభ దశ గనుక ఇది జయప్రదం కావడానికి చాల ఏండ్లు పట్టింది. అయినప్పటికీ ఇది స్వేచ్ఛాయుతమైన చెక్బంది గనుక దీనివల్ల రైతాంగంలో గొప్ప సంతృప్తి వెలసింది. చెక్బంది నాడ పయప్రదమై భారతదేశానికే ఆదర్శప్రాయమయింది.

మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, పెప్సూ, బొంబాయి మొదలైన రాష్ట్రాలు గూడ చెక్బంది విషయంలో పంజాబు రాష్ట్రాన్ని అనుసరించినవి. ఉత్తరప్రదేశ్ లో చెక్బంది నిర్వహించే సంఘాలు 422 స్థాపించబడినవి. వాటిద్వారా 13,851 ఎకరాల విస్తీర్ణం చెక్బంది చేయబడింది. ఢిల్లీ రాష్ట్రంలో 53 సంఘాలు స్థాపించబడి 64,165 ఎకరాల విస్తీర్ణాన్ని చెక్బంది చేయగలిగినవి. మధ్యప్రదేశ్ లో 9 గ్రామాలు మాత్రం ఈ సంఘాల ద్వారా స్వేచ్ఛగా చెక్బంది చేయబడినవి.

ఈ చెక్బందివల్ల పొలాల సంఖ్య సుమారు 1/5 భాగం తగ్గిపోయింది. లెక్కలు వ్రాయడం గూడ చాల తేలికయిపోయినది. గ్రామాలకు కావలసిన, రోడ్లకు, ఇండ్లకు, ఆసుపత్రులకు, బడులకు, పార్కులకు, ఆట స్థలాలకు, ఎరువు దిబ్బలకు, సంతలకు, తక్కిన అన్ని అవసరాలకు కావలసిన భూములు ప్రత్యేకించబడినవి.

పంజాబులో సాముదాయికావసరాలకని 500 ఎకరా లున్న పల్లెలలో 15 ఎకరాలు, 1,000 ఎకరా లున్న పల్లెపట్టులలో 20 ఎకరాలు, 2,000 ఎకరా లున్న గ్రామాలలో 30 ఎకరాలు, 5,000 ఎకరా లున్న గ్రామసీమలలో 50 ఎకరాలు, ఈ విధంగా భూములు ప్రత్యేకించబడినవి. అందువల్ల గ్రామాలుల ఒక వినూత్న శోభను పొందినవి. కనుక చెక్బందియొక్క ప్రాధాన్యతను దేశమంతా గుర్తించింది. ప్రభుత్వం గూడ దీని ఆవశ్యకతను గుర్తెరిగింది. దీని ఫలితంగా మొట్టమొదటిసారిగా మధ్యప్రదేశ్ ప్రభుత్వం 1928 వ సంవత్సరంలో చెక్బంది శాసనాన్ని ప్రవేశపెట్టింది. ఆమీద 1939 లో సంయుక్తరాష్ట్రం ఈ శాసనాన్ని ప్రవేశపెట్టింది. మరలా జమ్మూ—కాశ్మీర్ సంస్థానంలో ఈ చట్టం చేయబడింది.

ఈ శాసనం రాకముందు చెక్బంది రైతుల ఇష్టా నిష్టాల ననుసరించి చేయబడినది. కాని ఈ శాసనాలలో కొంత నిర్బంధం ప్రవేశపెట్టబడింది.

ఆమీద 1947 లో బొంబాయిలోను, 48 లో తూర్పు పంజాబులోను, 1956 లో హైదరాబాద్లోను చెక్బంది శాసనాలు చేయబడినవి. ఈ శాసనాలలో చెక్బంది చేయడానికి గాక భవిష్యత్తులో భూములు చిన్న చిన్న ముక్కలు కాకుండా వుండడానికి, చెల్లాచెదరు కాకుండా వుండడానికి కొన్ని నిబంధనలు అమలుపరచబడినవి.

హైదరాబాద్ శాసనంలో చెక్బంది నిర్బంధం చేయబడింది.

ఈ శాసనాలలో మూడు ప్రధాన సమస్యలు ఇమిడి వున్నవి. వాటివల్ల కలిగే ఫలితాలు ఎలా వుంటున్నవి? అనే విషయాన్ని సాకల్యంగా చర్చించితేనేగాని ఈ శాసనాలవల్ల రైతులకు లాభమా, నష్టమా అనే విషయం తేలదు.

[మిగతా 6 వ పేజీలో]

రాజస్థాన్, పంజాబ్ లలో ప్రస్తుతం వున్న ఎడారిప్రాంతం కొన్ని సంవత్సరాలలోనే సస్యశ్యామలమై ఇండియాయూనియన్ కి గోధుమ ధాన్యాగారంగా మారనున్నది. భాక్రా ఆనకట్ట నిర్మాణం పూర్తికాగానే, దాని క్రింద ఆ ప్రాంతమంతా సాగుబడి కాగలదు. ఇటీవల భాక్రా ఆనకట్ట ప్రాంతాన్ని సందర్శించిన ప్రధాని నెహ్రూ ఆనకట్ట స్థలంనుంచి గోవిందసాగర్ రిజర్వాయర్ నిర్మించబడుతున్న ప్రాంతాన్ని చూశారు

తారాబలం-చంద్రబలం

1958 నవంబర్ 23 వ తేదీ ఆదివారంనుంచి నవంబర్ 29 వ తేదీ శనివారంవరకు

గ్రహస్థితి:

[illegible]

*   *   *   *

[illegible] 25, 26, 27 తేదీలలో [illegible]

[illegible] 25, 26, 27 తేదీలలో [illegible]

మేషం: [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

ఈ వారం కుటుంబంలో అశాంతి యెక్కువ. అప్పులను గురించిన ఆందోళనలు ఏర్పడుతవి. దూరపు ప్రయాణాలు చేయవలసి వస్తుంది. డబ్బు ఖర్చు యెక్కువ. మనస్సుకు విశ్రాంతి వుండదు. స్థిరాస్తి విషయంలో తగాదాలు, కోర్టు వ్యవహారాలు రాగల సూచనలున్నవి. ఈ సంబంధంలో చివరకు గెలుపు కనబడినా మొదట చికాకు యెక్కువ. వారం ప్రారంభంలో ఆయుధ భయం, ప్రమాదం వుంటవి. వారం చివరి రోజులు బాగా అనుకూలత కనబడుతుంది. వృత్తి, వ్యాపారాలలో శ్రమ యెక్కువ. 26, 27 తేదీలలో బంధు మిత్రుల రాకపోకలు యెక్కువ, పుణ్యకార్యాలు.

మిథునం: [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పా.]

ఈ వారం ఎంతో డబ్బు చేతిలోకి వస్తుంది. ఖర్చు అవుతుంది. అయితే, మీరు ముఖ్యంగా చెయ్యదలచుకొన్న పనులు చెయ్యలేరు. అవసరమైన వాటికి ఖర్చులు పెట్టలేరు. అంతే గాదు. ఈ వారం అంతా, విశ్రాంతి లేకుండా ఏదో పని చేస్తూ ఉన్నట్లే వుంటారు. కాని, ఒక్క పనీ సొంతంగా గట్టెక్కదు. దైవచింత, దైవకార్య నిర్వహణ యెక్కువ. ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకొనవలసిన అవసరం యెక్కువగా వుంటుంది. కోర్టు కచేరీ వ్యవహారాలలో అనుకూలత తక్కువ. వృత్తిలో లోగడ కన్నా ప్రోత్సాహకరంగా ఉంటుంది. 28, 29 తేదీలలో డబ్బు రాబడి, సంఘ గౌరవం.

వృషభం: [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఆరోగ్యం సరిగా వుండదు. అకస్మాత్తుగా అనారోగ్యం చేస్తుంది. వ్యవహార రంగంలో చిక్కులు యెక్కువ అవుతవి. ధన వ్యయం ఎక్కువ. అయినప్పటికీ, పనులు అనుకొన్నట్లుగా జరుగవు. డబ్బు వచ్చేటట్లు కనబడమేగాని చేతికిరాదు. దూర దేశంలో ఉన్న ఆప్తుల వద్ద నుంచి, శుభవార్తలు తెలుస్తవి. ఈ వారం మధ్య రోజులలో ప్రయాణాలు ఎక్కువ. నౌకర్ల వల్ల కార్యహాని, ధనహాని మొదలయిన చిక్కులు వస్తవి. స్థిరాస్తి విలువగల వస్తు వాహనాల అభి వృద్ధి ప్రయత్నాలలో డబ్బు ఎక్కువ ఖర్చు అవుతుంది. వృత్తిలో గౌరవ, మర్యాదలు పెరుగుతవి. 24, 25 తేదీలలో గాయాలు, త్రిప్పట, డబ్బు చిక్కు.

కర్కాటకం: [పునర్వసు 4 వ పాదం. పుష్యమి, ఆశ్లేష.]

ఈ వారం అంత ప్రోత్సాహకరమైన కాలం అని అనుకొనే అవకాశాలు లేవు. ఈ వారంలో, లోగడ నడుస్తూ ఉన్నదానినే బండి, మెల్లిగా సాగిపోతుంది. కాని, ఉత్సాహంతో కొత్త జోక్యాలు ఏవీ పెట్టుకొనడానికి అనుకూలత కనబడదు. శత్రు వాతావరణం యెక్కువ. మీరెన్నైనా కొత్త ప్రయత్నం తలపెట్టితే, అందుకు తమకు ప్రయోజనం లేక పోయినా ఆటంకాలు కల్పించేవారు ఏర్పడుతారు. డబ్బు సంబంధంలో సాహసపు ఆలోచనలు పెట్టుకోరాదు. శుభ, పుణ్యకార్యాల విషయంలో కూడా అనుకూలత కనబడదు. ఉద్యోగ, వ్యాపారాలలో హెచ్చు బాగుంటుంది. శ్రమ యెక్కువ. 23, 24 తేదీలలో అధికారులవల్ల సహాయ, లభిమానాలు, ప్రయాణాలు.

సింహం: [మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

మాట పలుకుబడి చలామణీ బాగుంటుంది. మనస్సులో ఉన్న ఆలోచనలను ధైర్యంగా బయటికి చెప్పినట్లు కార్యరూపంలో చెయ్యగలుగుతారు. ఈ వారం డబ్బు విషయంలో ప్రతిక్షణమూ శ్రమగా ఉంటుంది. అయినా, ఎప్పటికప్పుడు, ఏదో ఒక విధంగా, డబ్బు చిక్కు సర్దుబాటు అవుతూ ఉండటం, మళ్లీ కొత్త సమస్య ప్రారంభం కావటం జరుగుతూ ఉంటుంది. నిద్రా, భోజన సౌఖ్యాలు సరిగా అమరవు. కుటుంబ శుభ, పుణ్యకార్యాలు కొంత నిదానంగా, కలిసివచ్చే సూచనలున్నవి. వృత్తిలో ఏ మంత అనుకూలత కనబడదు. 28, 29 తేదీలలో వ్యవహార విషయాలలో అనుకూలత, విలువగల నగలు, వాహనాలు మొదలయినవి కొనటం.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

ఇది ఆడంబర యోగకాలం; కాని, సౌఖ్యం, మనశ్శాంతి ఉండవు. ఎంత జాగ్రత్తగా సరిదిద్దుకొని వస్తూ ఉన్నా డబ్బు చిక్కులు బాధిస్తూనే ఉంటవి. ఒక శ్రమ తగ్గుతూ ఉంటే, యింకొక బరువు పైనబడుతూ ఉంటుంది. స్థిరాస్తి విషయంలో, తగాదాలు, డబ్బు ఖర్చులు యెక్కువ, అయితే, ఎట్లాగో శ్రమపడి, గౌరవం కాపాడుకొనగలుగుతారు. ఈ వారం మధ్యలో, విజయవంతమైన దూరపు ప్రయాణం ఒకటి సాగుతుంది. పిల్లల శుభ, క్షేమ కార్యాలు శ్రమ లేకుండా అందివస్తవి. బంధువులతో తగాదాలు వస్తవి. 26, 27 తేదీలలో పరోపకారం; సంఘంలో ప్రతిష్ఠ.

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

యోగకాలమేగాని, సుఖంలేదు. మీరు ప్రారంభించే ప్రతిపనీ, లోటు లేకుండా తృప్తికరంగా గట్టెక్కుతవి. వాటివల్ల ఏర్పడిన శ్రమను, ఖర్చును మరచిపోయే టట్లు చేయగల ప్రతిఫలం కనబడదు. ఎదుటివారి తృప్తికోసం, సంతోషంకోసం మీ సుఖాన్ని, శాంతిని వదులు కొనటం జరుగుతుంది. కొద్ది అనారోగ్యం ఏదో ఒకటి బాధిస్తూ ఉంటుంది. పిల్లల ఆరోగ్యం, క్షేమాల విషయమై అశ్రద్ధగా ఉండవద్దు. పైకి తెలియకుండా డబ్బు చిక్కు పెరిగిపోతుంది. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండండి. ధనాదాయం మధ్యమంగా ఉంటుంది. 27, 28 తేదీలలో చిన్న ప్రయాణాలు; గౌరవంతో ధనాదాయం.

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

గ్రహబలం బాగున్నది. ప్రయత్నించిన పనులు నిరాటంకంగా నెరవేరుతవి. ధనబలం, మనుష్య సహాయం చక్కగా అమరుతవి. నిరుత్సాహపరిచే వారు ఎవరూ ఉండరు. దైవానుకూలత చక్కగా ఉండటం వల్ల మీ ధైర్య సాహసాలు మంచి ఫలితాన్నే యిస్తవి. ఈ సమయంలో సహజంగా మనుష్య, లౌకిక ప్రయత్నాల మీద కన్నా దైవబలంమీద విశ్వాసం ఎక్కువగా దృఢపడుతుంది. లౌకిక వ్యవహారాలలో మీ ఆలోచనలు, మాట ఎంతో గణనకు వస్తవి. కుటుంబంలో శాంతి, తృప్తి ఏర్పడుతవి. వృత్తి ఇచ్చాను సారం సాగుతుంది. 28, 29 తేదీలలో ధన వ్యయం ఎక్కువ; అసౌఖ్యం.

ధనుస్సు: [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

మీ శ్రమకు, ఫలితం యింకొకరు పొందుతారు. గౌరవం మీరు దక్కుతుంది. సుఖం తక్కువ త్రిప్పట, ఖర్చు ఎక్కువ. మీ బుద్ధిబలంతో కీర్తి సంపాదించుకొనగలుగుతారు. అనేకమందికి సహాయం చెయ్యగలుగుతారు. బంధు, మిత్రుల మధ్య త్తు బాగుంటుంది. ఈ వారం బంధువుల నిమిత్తం సుఖోప భోగ వస్తు వాహనాలకోసం డబ్బు ఖర్చు అవుతుంది. స్థిరాస్తి సంపాదన ప్రయత్నం కొంతవరకు అనుకూలపడుతుంది. కోర్టు వ్యవహారాలలో అనుకూలత తక్కువ. ఉద్యోగ, వ్యాపారాలలో ప్రోత్సాహకరమైన సంఘటనలు జరుగుతవి. 25, 26 తేదీలలో డబ్బు చిక్కు; శ్రమ; అనారోగ్య భయం.

మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4 పా శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

గత నాలుగైదు వారాలలో కన్నా ఈ వారం గ్రహబలం ఎక్కువ అనుకూలంగా ఉంటుంది. లౌకిక వ్యవహార కార్యకలాపాలలో యింతవరకు ఉంటూ వచ్చిన వ్యతిరేక లక్షణాలు తొలగిపోతవి. ఎంతోకాలంనుంచి మీరు చేసూ వచ్చిన శ్రమకు యిప్పుడు చాలా మంచి ఫలితం కనబడుతుంది. మీ మనస్సులో ఉన్న పెద్ద ఆలోచనలు కార్యరూపేణ ఆచరణలోకి వస్తవి. కొత్త మిత్రులు ఏర్పడుతారు. సుఖావసర వస్తువులు కొనటం జరుగుతుంది. వృత్తి, ఉద్యోగాలలో ఈ వారం మరి కొంత అభివృద్ధి కనబడుతుంది. 26, 27 తేదీలలో కుటుంబంలో పెద్ద ఖర్చులు; అనారోగ్యం; ప్రయాణాలు ఆటంకాలు.

కుంభం: [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈ కాలం అనుకూలమైనదే. లౌకిక వ్యవహారాలలో మొదలు శ్రమ త్రిప్పట మొదలయినవి ఉన్నా చివరకు, ఫలితం చాలా అనుకూలంగా ఉంటుంది. మీ ప్రయత్న, ఉత్సాహాలకు ఆప్తుల సహాయం కూడా తగినంత లభిస్తుంది. వ్యవహారపు మెలికలలో మీ మాట నేర్పు ఎంతో సహాయం చేస్తుంది. వారం ప్రారంభంలో చిక్కుతో దూరపు ప్రయాణం చెయ్యటం జరుగుతుంది. ఈ వారం రెండవ భాగంలో డబ్బు రాబడి బాగుంటుంది. వివాదాలు పరిష్కారం అవుతవి. వృత్తిలో సుఖవంతమైన మార్పులు వస్తవి. 26, 27 తేదీలలో, దేహ అసౌఖ్యం; డబ్బు సమస్య; పెద ఖర్చులు.

మీనం: [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి.]

ఈ వారం కూడా చాలా అనుకూలంగా వుంటుంది. ఆడంబరం, హడావిడి లేకుండా సౌమ్యంగా సమస్త ప్రయత్నాలను చక్కబరచుకొనగలుగుతారు. ఈ వారం డబ్బు రీత్యా చాలా యోగదాయకంగా ఉంటుంది. "ఎట్లా బయటపడగలుగుతాము" అనిపించిన బాధ్యతలలోనుంచి, చిక్కు సమస్యలలోనుంచి బయటపడతారు. పేచీలవల్ల, వివాదాలవల్ల డబ్బు, గౌరవం లభిస్తవి. ఇది ఒక వింత లక్షణమే. వారాంతంలో పుణ్యకార్యాలు నెరవేరుతవి. కోర్టు వ్యవహారాలు అనుకూలం అవుతవి. వృత్తిలో లాభకరంగా ఉంటుంది. 23, 24 తేదీలలో కుటుంబ ఆనందం; సాధు, సజ్జన మైత్రి; వృత్తిలో అభివృద్ధి.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147/11 డి, బాలాజీ నగర్, మద్రాసు-14.

సెంట్రల్ వేర్‌హౌసింగ్ వార్షిక సమావేశం గత 17 వ తేదీన న్యూఢిల్లీలోని కృషి భవన్‌లో జరిగిన సందర్భంలో కార్పొరేషన్ చెయిర్మన్ శ్రీ కె. ఆర్. దామ్లే ఉపన్యసించారు

లక్షణ గ్రంథములు: శతకోదాహృతులు

విద్వాన్ రావూరి దొరసామిశర్మ (బి. ఓ. యల్.)

ఆంధ్ర వాఙ్మయములో పురాణములు, ఇతిహాసములు, ప్రబంధములు, ద్విపదలు, శతకములు, ఉదాహరణములు, దండకములు, యక్షగానములు, చాటువులు ఇత్యాదిగా వివిధ శాఖలు 11 వ శతాబ్ది మొదలు క్రమ క్రమముగా పత్తిల్ల జొచ్చినవి. ఈ వివిధ శాఖలలో శతకములు తెనుగు వాఙ్మయములో ప్రత్యేకత, పండిత పామరలోకమున బహుళ ప్రచారము గలిగియున్నవి. తొలుత గవుల చరిత్ర సంతరించిన కందుకూరి వీరేశలింగము పంతులు శతక కవులకు దన గ్రంథములో స్థానమొసగని విషయ మెల్లరకు విదితమే. ఆతడు కావ్యములు, లక్షణగ్రంథములు రచించిన కవులకు మాత్రమే తన కవుల చరిత్రలో ప్రవేశం కల్పించె.

శతక కవిత్వము, పండరి విషయోదాత్తత, ప్రబంధ కవిత కెంత మాత్రము తక్కువ గాదనియు, మహా కవులు శతక రచయితలుగా విఖ్యాతి నందియున్నవారనియు గమనించిన వంగూరి సుబ్బారావుగారు శతక కవుల చరిత్రను రచించి భాషకు మహోపకార మొనర్చిరి. సుబ్బారావుగారు తన కాలమున దనకు లభించిన శతకముల బరిశీలించి చాల శ్రమపడి తత్కర్తృ చరిత్రల నందించ వివరించిరి.

19 వ శతాబ్దినుండి శతక రచన యత్యంతాభివృద్ధి గాంచియున్నది. నేడు శతకము లసంఖ్యాకములు బయలు వెడలినవి. అందనేకములు పీఠికంతో ముద్రితములైనవి. శతకకారుల పుత్రాంతములు వాలవరకు బహిర్గతములైనవి. వీని నెల్ల బరిశీలించి ప్రకృతము శ్రీ వేదము వేంకటకృష్ణ శర్మగారు శతక వాఙ్మయ సర్వస్వము నిటీవల రచించి ప్రకటించిరి. వారి కృషి సహృదయ ప్రశంసాపాత్రము.

ఇక ప్రకృతమునకు వత్తము.

మల్లికార్జున పండితారాధ్యుల శివతత్త్వసారము తెలుగులో ప్రథమ శతక రచనగా గన్పట్టుచున్నది. (12శతాబ్ది) శతక నామము సార్థకముగా నియ్యది పద్య శతకము గాదు. ఇందు సుమారు 500 పద్యములదాక గలవు. ఇంకను గొంత గ్రంథ ముండు నని పండితుల యభిప్రాయము. నూరు పద్యముల గ్రంథమునకే శతక నామము చెల్లుట సమంజసము. అందు దెనుగున ప్రతి పద్యాంతమున మకుట రచనా సంప్రదాయ మొకటి యవిచ్ఛిన్నముగా నాటినుండి నేటివరకు గానబడుచున్నది. ఒకే విధమైన పద్యమే శతకమందు నిరచితమై యుండును. ఏకంవిధ రీతులతో వొప్పారునది, యతి ప్రాచీనమైనది, పాల్కురికి సోమనాథుని వృషాధిప శతకము. ఇదియే ప్రథమ శతక మనజెల్లును. తర్వాత బేరెన్నికగన్న శతకములు—పోతన నారాయణ శతకము, త్రిపురాంతకుని యొంటిమెట్ట రఘువీర శతకము, సుమతి శతకము, దేవకీనందన శతకము, భాస్కర శతకము, కాళహస్తీశ్వర శతకము మున్నగునవి. శతకములు భక్తి జ్ఞాన వైరాగ్య నీతి శృంగార హాస్య ప్రభృతి విషయములను రసవంతముగా సహృదయ హృదయంగమముగా ప్రబంధించును. ఇందు కావ్యమువలె నితివృత్త మనుస్యూతముగా రచింపబడదు.

ఇట్టి శతకములను లాక్షణికులు క్షుద్ర కావ్యముల క్రింద జమకట్టిరనియు, లక్షణ గ్రంథములలో శతక పద్యములకు లక్ష్యములుగా ప్రవేశము లేకపోయె ననియు, శతక వాఙ్మయ ప్రక్రియను లాక్షణికులు చిన్న చూపు చూచిరనియు నాక కొందర యాక్షేపము వినవచ్చుచున్నది. ఆ యాక్షేపము, నట్టి యభిప్రాయము నిరాకరణము యాధారపూర్వకముగా నిరూపిందుటే ఈ రచన కుద్దేశము.

కావ్యాలంకార చూడామణి కర్త విన్నకోట పెద్దన శతకముల జాటు ప్రబంధములలో జేర్చెను.

"ఇలువలెని ముక్తకాది, స్ఫుటతర చాటు ప్రబంధముల లక్షణముల్ పటుమతి నెరుగుట సుయశో, ఘటనంబుల కెల్ల గుదురు కవి నృప తులకున్, సరగు ముక్తక మేక పద్యంబు....... శతక మన నొప్పు మరి పద్య శతముగూడ" (4 ఉల్లాసము—8, 9)

అంతామాత్యుడు పెద్దన ననుసరించియే "వెలయు శతక మనగ వెండి యష్టోత్తర, శతక మనగ నిట్లు సకల సుకవి, సమ్మతముగ నెగడు జాటు ప్రబంధము, లభిమతార్థ రచన నబ్జనాభ" (3—62 ఛందోదర్పణము) అని శతకములను జాటు ప్రబంధముల క్రిందనే చెప్పినాడు.

అప్ప కవియు గావ్య భేదముల వివరించు సందర్భమున "కావ్యంబు ద్వివిధమై యతిశయిల్లు, బరువడి ప్రబంధ చాటు ప్రబంధములన' నని వ్రాసి, ఉదాహరణ ముక్తకాది శతకములను జాటు ప్రబంధ భేదములగా జెప్పినాడు. శతకములు క్షుద్ర కావ్యములుగా లాక్షణికులెవ్వరు పేర్కొన్నట్లు నాకు గోచరము గాలేదు. విన్నకోట పెద్దన్న యప్పకవిగారి మార్గమునే యనుసరించి శతకములు క్షుద్ర కావ్యములని నిర యించినాడని వంగూరి సుబ్బారావుగారు శతక కవి చరిత్ర పీఠికలో వ్రాయుట వింతగా నున్నది.

మూర్తి యొక్కడు వరస భూపాలీయములో క్షుద్ర ప్రబంధములను భేదమును జేర్కొని యం దుదాహరణ ఏకవాళి విరుదావళి మంజరీ తారావళ్యాదుల జెప్పెను. అత డీనియు నందులో శతకమును జేర్చలేదు, కాని తారావళిం జెప్పియుండుటంబట్టి శతకము సయితము సలక్షణముగా గొందరు గ్రాహ్యమని తలంచెదరు గాబోలు. ఒకడో నెవ్వడేని శతకమును క్షుద్ర ప్రబంధముగా జెప్పియున్నచో బాధకము గాదనియే నా తలంపు. క్షుద్రమను శబ్దమునకల్పమని యర్థము జేసికోవలయు గాని నీచమని ఏల భావింపవలయునో తెలియరాకున్నది. ఉదాహరణ దండక శతకాదులు మహా ప్రబంధములు గావుగదా? మహాకవులు శతకదండకోదాహరణాదుల రచించి యట్టి కృతులు రచించిన ఘనతను దదుపరి స్వవిరచిత ప్రబంధములలో జెప్పుకొని యున్నారు. దీనిం బరిశీలింప క్షుద్ర ప్రబంధమనగా అల్ప (చిన్న) గ్రంథమను నర్థమును గ్రహింపక యును దూషణమనుటలో నిందుకయు నందియు నుక్కరలేదు.

సాధారణముగా గప్ప లందరు బాల్యమున గవితా రచనాభ్యాసముకై శతకములు రచింతురు గాన నయ్యది లక్ష్యముగా గ్రహింప యోగ్యమనుచు నాసన లాక్షణికులు బహిష్కరించిన పూని యుండునని నాక మరుమ గలదు. ఈ సూత్రము సర్వత్ర నొత్తించదు. ప్రౌఢ వయః పరిపాకమునను మహాకవులు రచించిన శతకములు గొన్ని యున్నవి. వృషాధిప, కాళహస్తీశ్వర, కుక్కుటేశ్వర, రామలింగేశ్వర, రఘువీర శతకాదు లిందుకు నుదాహరణములు.

ఇక రెండవ విషయము—శతకములకు లక్షణ గ్రంథములలో ప్రవేశము గలుగలేదనుట ఎంత వరకు వాస్తవము?

లక్షణ గ్రంథములు లక్ష్యప లక్ష్యలు గలవన్నా డప్పకవి. ఈ మాట యతిశయోక్తి. తెనుగులో శతాధికముగా లక్షణ గ్రంథములు గలవనుటలో నత్యుక్తి లేదు. వీ పది పండ్రెండో ముద్రితములై నేడు ప్రచారములోనున్నవి. తక్కిన వానిలో గొన్ని యసమగ్రములు, అముద్రితములు. అయున్నవి గూడ నొక్కచోట లేవు. అందందు గ్రంథాలయములలో జెదరి యున్నవి. వాని వివరములైనను సరిగా దెలియరాకున్నవి. వస్తుమైనపోగా మిగిలిన యీ లక్షణ గ్రంథములనేని పరిశీలించి ముద్రించి ప్రకటించుటకు బూనుకొను సాహిత్య సంస్థ యేదియు నేడు తెలుగు దేశాన లేదు. వీదుమిక్కిలి యిప్పటి వారలకు లక్షణ గ్రంథములందు నాసక్తి నాస్తియనుట సాహసోక్తిగాదు. ఇది విషయాంతరము.

మన విమర్శకు కన్పింటికి ముద్రిత కతిపయ లక్షణ గ్రంథములే యాధారము. అందు ప్రాచీన కవి కృత గ్రంథస్థ పద్యముల లక్ష్యములుగా గైకొన్నవి. కవిజన సంజీవని (అసమగ్రము), సులక్షణసారము, అప్పకవీయము, కవి సంశయ విచ్ఛేదము, సర్వలక్షణ సార సంగ్రహము, రంగరాట్ఛందము అనునవి మాత్రమే. ఇందు లక్షణకారులలో బూర్వులు చూపిన లక్ష్యములనే సాధారణముగా దరువాతివారు చూపియున్నారు. మనకు లభించిన యీ కొన్ని లక్షణ గ్రంథములలో శతక పద్యోదాహృతులు గలవు. వాని నీ క్రింద జూపెద—

1. తాతంభట్టు రచించిన కవిచింతామణి (క్రీ. శ.) అముద్రితము. దీని ప్రతి మదరాసు ప్రాచ్య లిఖిత గ్రంథాలయములో నున్నది. దీనిని వావిళ్ల కంపెనీవారు ప్రకటనార్థము నాచే బరిష్కరింపించిరి. కాని యిందాక వెలుగునకు రాలేదు. అందు భాషా లక్షణాధికారమున నారాయణ శతకములోని పద్య ముదాహృతము.

"నెరయ న్నిర్మలమైన నీ స్తుతి కథానికంబు పద్యంబులో......నారాయణా"

ఈ కవి చింతామణిలోనే క్షుద్ర ప్రబంధ భేదముగా బరిగణింపబడ్డ భోగినీ దండకభాగము గూడ లక్ష్యముగా నొసగబడియున్నది.

2. అప్పకవీయము—ఎవరో యిటీవల అప్పకవి శతకముల క్షుద్ర కావ్యముల క్రింద జమ కట్టినాడని వ్రాసినది చదివినట్లు జ్ఞాపకము. ముందే చెప్పితి, అప్పకవీయములో నట్టి వాక్యము లేదని. చాటు ప్రబంధములలో శతకము నొక భేదముగా బేర్కొన్నా డప్పకవి. అంతియ కాక తానే "శ్రీ నగాధిశ సుశ్లేష నిందాస్తుతి భావ గర్భిత సీస పద్య శత(క) ము" వ్రాసినట్లు చెప్పుకొన్నాడు. (చూ—అప్పకవీయ పీఠిక—85 పద్యము) ఇత డొక నాలుగు శతకముల నుండి పద్యముల లక్ష్యములుగా జూపెను.

మరున్నందన శతకము (లుప్త విసర్గ యతికి లక్ష్యము)

కోసాటోపము కుప్పిగంతులు—దాసోహమ్మ రున్నందనా (3—19)

భాస్కర శతకము—(నిత్య సమాస యతి క్రింద)

దక్షతలేని యింటికి (బదార్థము—భాస్కరా (3—149)

దేవకీనందన శతకము—(అఖండవడి సరామర్శలో)

చతురంభోధి పరీత భూవలయ రాజన్యాళి కోటీర (3—209)

వజ్ర పంజర శతకము (ప్లుతయుగ విశ్రామము)

శ్రీ గజగామినీ మణిని సీతనుగా (3—257)

ఇన్ని శతకముల ప్రమాణములుగా గ్రహించి తానే శతక కర్తయైన యప్పకవి చెప్పని మాట నాతనిపై నారోపించి యాతని వృథా తెగడనేల?

3. సర్వ లక్షణసార సంగ్రహము (కూచిమంచి తిమ్మన)

రేఫ రకార ప్రకరణము

భీమకవి సుమతి శతకము

ఏరకుమీ కసుగాయలు

దూరకుమీ బంధుజనుల దోషము సుమ్మీ.....

ఈ తిమ్మకవి కుక్కుటేశ్వర భర్గ శతకవ్యయము రచించెను. ఇందు మరొక్క విషయము—సుమతి శతక కర్త యెవ్వడో యీ శతకాన పేర్కొనబడలేదు. ఈ తిమ్మకవి యిందా హృతిసిల్ల సుమతి శతక కర్త భీమకవియని తెలియవచ్చెను. మరి యుతరాధారము లేమి దీనికి. ఇది యిట్లుండ నీ నిర్ణయమును ద్రోసి

(మిగతా 5 వ పేజీలో)

రూపవాణి

ముడి ఫిల్మ్ పంపిణీ

సలహా సంఘం ప్రస్తుత విధానాన్ని సవరించవలసిన అవశ్యకత

కేంద్ర ముడి ఫిల్ము సలహా సంఘం వచ్చే వారంలో సమావేశం కాబోతూవుంది. ఆ సమావేశం ఎజెండా ఏమో ఇంకా తెలియలేదు. అదిఏమైనప్పటికీ ఈ సంఘం ప్రస్తుతంలో ముడి ఫిల్ము సరఫరాకు అనుసరించబడుతున్న విధానాన్ని సవరించడాన్ని గురించి యోచించడం మట్టుకు అవసరం.

ప్రస్తుత విధానం ఎంతమాత్రం తృప్తికరంగా లేదని అనేకమంది ముక్తకంఠంతో చాటుతున్న సమయంలో, సలహా సంఘం సరఫరా విధానాన్ని సవరణ చెయ్యవలసినపుడు ఫిలిం పరిశ్రమలోని వారితో సంప్రతించడం కూడా అవసరమని ప్రత్యేకించి చెప్ప నగత్యం లేదు.

ఫిలిం నిర్మాతలకు ఈ సంఘంలో ప్రాతినిధ్యం వున్నప్పటికీ, బొంబాయిలోని ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్‌లో సభ్యులైన పెక్కుమంది నిర్మాతలు తమ అసోసియేషన్‌కు తగు ప్రాతినిధ్యం వున్నప్పుడు గాని తమ ప్రయోజనాలకు న్యాయం సమకూరక పోవచ్చునని భావిస్తున్నారు. ఈ భావన అసమంజసమని చెప్పలేము.

ముడి ఫిల్ము పంపిణీకి ఏ పద్ధతిని అనుసరించినప్పటికీ కొన్ని ముఖ్యమైన సూత్రాలను దృష్టిలో వుంచుకొనడం అవసరం. మొదటిది: ఫిలిం నిర్మాణమే ప్రధాన వ్యాసంగంగా నిర్మాణం సాగిస్తున్నవారికి తగినంత ముడి ఫిల్ము సరఫరా చెయ్యాలి. వారు రంగంనుంచి వైదొలగక తీరని పరిస్థితిని కల్పించ కూడదు.

రెండవది: ముడి ఫిల్ము వినియోగంలో పొదుపును పాటించేటట్లు చూడాలి.

మూడవది: సరుకు దొంగ మార్కెటు చేరకుండా చూడాలి. ఇప్పుడు అమలులో వున్న విధానం ఈ మూడు విషయాలలోను కూడా పూర్తిగా జయప్రదం కాదని చెప్పవచ్చు. పర్మిట్లున్నవారు ముడి ఫిల్మును ఎట్టి గరిష్ఠ పరిమితి ప్రమాణాలతోను నిమిత్తం కాకుండా సేకరించుకోవచ్చు. ముఖ్యావసర వస్తువుల చట్టం దీనికి పూర్తిగా అనువర్తింపజేసినట్లు కనిపించదు. ప్రయారిటీ పథకం ఒకరికంటె మరొకరికి ప్రాధాన్య మీయబడినట్లు అపోహపడడానికి అవకాశ మిస్తూవుంది.

మన నిర్మాతలలో చాలామంది నిడి వికిగా ఒక్కొక్క చిత్రమే తయారుచేసుకొనేవారే కావడం వల్ల వారికి ప్రత్యేకంగా లైసెన్సులు యివ్వడం, ఒకటి మించి చిత్రాలు తయారుచేసే సంస్థలకు వారి విషయం ప్రత్యేకంగా యోచించడం అవసరం. ఒకటి మించి ఎక్కువగా చిత్రాలు తయారుచేసే నిర్మాతలు లేదా సంస్థల విషయంలో, నిర్మాణం కుంటుపడితే ఎంతమంది ఆ సంస్థలో నిరుద్యోగులు కాగలరనే విషయం యోచించడం కూడా అవసరం.

నిర్మాత లోగడ ఎన్ని చిత్రాలు తయారుచేశాడనే విషయం అతనిపట్ల ప్రత్యేకాభిమానం చూపించడానికి గాక, స్టుడియో యజమాని అయినా, స్వతంత్ర నిర్మాత అయినా అసలు లైసెన్సుకు అర్హుడా కాదా అనే సంగతిని పరిశీలించడానికే ఆలోచించాలి.

నెగెటివ్, సౌండ్, పాజిటివ్ తరహాల ముడి ఫిల్ము—"రషెస్" కోసం, ప్రింట్ల కోసం పరఫరాచేసే సందర్భాలలో ఒక పరిమితిని ప్రమాణాన్ని నిర్ణయించాలి. ఈ పరిమితిని నిర్ణయించడంలో ఆ నిర్మాత తయారుచేస్తున్న చిత్రం సాంఘిక, చారిత్రక, పౌరాణికాలలో దేనికి చెందినదో, నటీ నటు లెవరో, ఏ సూత్రం ఖర్చుపై చిత్రం నిర్మించబడుతున్నదో గుర్తించడం కూడా యుక్తం కాగలదు.

ఈ పరిమితి ప్రమాణాలకు లోబడే నిర్మాతలు చిత్రనిర్మాణం సాగించాలి. వీరికి అవసరమైతే ఆ తర్వాత అదనంగా కొంత ముడి ఫిల్ము మంజూర్లు చేసినప్పటికీ గరిష్ఠ పరిమితికి ఒక ప్రమాణం నిర్ణయించడం అవసరం.

చిత్ర నిర్మాణం జరిగే కేంద్రాలలో తయారవుతూ వుండే సంఖ్యనుబట్టి సాలుకు యిన్ని చిత్రాలకు అని ఒక నిబంధన పెట్టుకొనే పర్మిట్లు జారీ చెయ్యడం అభిలషణీయం కాగలదు. ఈ విధంగా నిబంధన పెట్టుకొన్న సభ్యులు సుమారు 100 కి 75 వంతులు క్రమం తప్పక నిర్మాణం సాగించే నిర్మాతలకు (స్టుడియో యజమానులు సహా), మిగిలినది కొత్తగా రంగంలో ప్రవేశించే వారికి, తాత్కాలికంగా నిర్మాణంలో లేని వారికి, ప్రత్యేక సందర్భాలకు కేటాయించాలి. ఈ విధంగా నిర్మించబడే చిత్రాల సంఖ్య, వున్న ముడి ఫిల్ము పరిమితి తెలుసుకోగలిగినపుడు సరఫరాలు సక్రమంగా అందజేయడం సాధ్యపడుతుంది.

చిత్రజగత్

బొంబాయి క్వాలిటా ఫిలింసువారు నర్గీస్, ప్రదీప్ కుమార్, ప్రాణ్, జవహర్ కౌల్ మున్నగువారితో "అదాలత్" చిత్రం నిర్మిస్తున్నారు.

*   *   *   *

బొంబాయి నవ కేతన్ ఫిలింస్‌వారు "కాలాపాని" చిత్రం నిర్మిస్తున్నారు.

ఈ చిత్రంలో దేవ్ ఆనంద్, మధుబాల, నళినీ జయవంతి మున్నగువారు నటిస్తున్నారు.

*   *   *   *

బొంబాయి రత్నదీప్ పిక్చర్స్‌వారు రాజేంద్ర కుమార్, కామిని కదంలతో "మా జాన్" చిత్రం నిర్మిస్తున్నారు.

ఈ చిత్రాన్ని శ్రీ ఎ. ఎం. న్యాస్ డైరెక్టు చేస్తున్నారు.

స్నేహాలకు నార్వేజియన్ కాంస్య కిరీటం బహూకృతి

ఆస్లో, నవంబరు 20—నార్వే ప్రధాని ఎయినార్ గెర్‌హార్డ్‌సన్ ఇండియాను దర్శించడానికి వచ్చినప్పుడు 1740 లో స్టావెంగర్ రేవు పట్టణంలో తయారు చెయ్యబడిన ఒక పాత కాంస్య కిరీటాన్ని బహూకరించగలరని తెలుస్తున్నది.

పశ్చిమ నార్వేలోని గ్రామసీమలలో పెళ్లిళ్ల సందర్భాన యిప్పటికీ వివాహ సమయంలో కిరీటాలు ధరించడం సంప్రదాయం.

'పంజరం' నాటక ప్రదర్శనం

మద్రాసు, నవంబరు 21—ఉత్తర ప్రపూర్ణ రాఘవకళాసమితి (కావినాడ) వారు మద్రాసు వాణీమహల్‌లో 19 వ తేదీన "పంజరం" నాటకాన్ని ప్రదర్శింపడానికి ఏర్పాటు చేసుకొన్నారు. కాని, గత మూడు రోజులుగా నగరంలో కురుస్తున్న వర్షం మూలంగా 24 వ తేదీన ఈ నాటకం ప్రదర్శించబడగలదు.

46,000 మందికి పైగా గుణమిచ్చింది

నేలమీద పరిచేందుకు
బిర్లా
జనపనార తివాచీలకన్న శ్రేష్ఠమైనవి లేవు



ఇండ్లకు, ఆఫీసులకు స్కూళ్లకు, హోటళ్లకు వగైరాలకు ప్రశస్తమైనవి.

తయారు చేసినవారు: బిర్లా జూట్ మాన్యుఫాక్చరింగ్ కం, లి. 8, ఇండియా ఎక్స్‌చేంజి ప్లేస్, కలకత్తా-1.

PPS/BJM-4/58.

డిస్ట్రిబ్యూటర్లు: మోడరన్ ట్రేడ్ ప్రమోటర్స్, 42, లింగిచెట్టివీధి, మద్రాసు. గాంధినగర్, విజయవాడ.

బొల్లి
మేహమచ్చలు
వైశైతశ్చి వ్యాధులకు గ్యారంటి చికిత్స
వివరములకు కీటకాలు ఉచితము
జయరామ్ & కో (రిజిష్టర్డు) పసలపూడి (తూ.గో.) రామచంద్రపురం

రాజా హెయిర్ ఆయిల్ [illegible]

మనోహరంగా కనపడండి
రాజా స్నో

శ్రేష్ఠమైన సౌందర్య పోషణ ద్రవ్యము; అది ముఖ వికాసమును పెంపొందించును. ఇప్పటినుండే రాజా స్నో ప్రారంభించండి.

Use RAJA KASTURI SOAP for luxury Bath.
RAJA BAR SOAP for easy washing.

MFRS: MANYAM & CO., BANGALORE-3......

రైసు మిల్లు వేలం ప్రకటన

మహారాజశ్రీ కృష్ణాజిల్లా కోర్టువారి సముఖమున
ఓ. ఎస్. నెం. 58—50. ఐ. ఏ. నెం. 446—58
కూనపరెడ్డి రాఘవయ్య వగైరా—పిటిషనర్లు.
కూనపరెడ్డి కృష్ణారావు వగైరా—ప్రతివాదులు.

కృష్ణా డిస్ట్రిక్టు, బందరు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, బందరు తాలూకా నూలాసగరం, గొల్లపాలెం గ్రామంలోని డి. నెం. 476—6 సుమారు య 7—8 సెంట్లు లున్నూ, అందులో వున్నయిపంటి శ్రీ జయలక్ష్మి రైసు మిల్లు బిల్డింగులు, లాంకెషైర్ బాయిలరు ఎస్. 1547 కాంపౌండు డబుల్ సిలిండరు ఇంజను, అమెరికన్ గేడరుతో నిర్మింపబడిన సెల్లరు సిద్ధముగల రైసు మిల్లున్నూ, దానికి సంబంధించిన యీ వస్తువులున్నూ, కరములున్నూ మిల్లు నిర్మింపబడిన యావత్తు స్థలము, కొబ్బరితోట కలిసిన ఆవరణకు 27-12-58వ సా. 3 గంటలకు సదరు మిల్లు ఆవరణలో మాచే బహిరంగముగా వేలము వేయబడును. పాట పాడదలచినవారు యీ దిగువ సుదాహరింపబడిన కమీషనర్లను కలుసుకొని పాట షరతులు, కావలసిన విషయములు తెలుసుకొనవచ్చును. సర్కారు పాట రు. 60,000.

చింతలపూడి పోస్టు, మచిలీపట్నం, 15—11—58.

జి. వి. యం. సుబ్బారావు,
సి. యల్. నరసయ్య.
కమీషనర్లు



హైదరాబాద్ బ్రాంచి: సుల్తాన్ బజార్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఎదురుగా (దక్కన్)

ఆంధ్రప్రభ 26-11-58

సచిత్ర వార పత్రిక

ఇందులో

"నేనా అమ్మాయిని ప్రేమిస్తున్నాను" సత్యనారాయణ నోటినుండి వెలువడ్డ ఈ వాక్యం విన్నదే మూర్తి చేతిలోని సిగరెట్టు క్రింద పడింది. 'హలోస్మీ' అంటూ వెనుకకు పడ్డాడు. శాస్త్రి విప్పిన నోటిని రెండు నిమిషాలవరకూ మూయలేదు. మాసిన తరువాత "కలయో వైష్ణవ మాయయో" అంటూ మొదలుపెట్టాడు. "జలనిధు లింకునాక! సూర్యుడు పశ్చిమాన ఉదయించుగాక! కానీ సత్యనారాయణ అన్నది సంభవమా?

—అసమర్థుని సమర్థత

మరో ఆరు మంచి కథానికలు:

నిష్ఫలం; జ్యోతిష్కుని శుభదినం; ఇంటి పెద్ద; కల్పనలో నిజం; అత్తగారికి; రాధసాటి చేరం

నరభక్షకుల నాయకులు—విచిత్ర ప్రపంచం

పరువు ప్రతిష్ఠ—సీరియల్

శ్రీ రమణాశ్రమ లేఖలు—మరో భాగం ఈ వారమే ఆరంభం

రెండు నాటికలు:

అక్కయ్య పెళ్లి; అలోక సమావేశం

ప్రమదావనం:

జాబిల్లి మీదికి; నయాగరా

బాలప్రభ:

అల్ప ప్రాణులు—గేయం; విజయప్రభ—సీరియల్; ఇంటూ గుర్తులూ, రైతు మార్కులూ—కథ

రాజఖడ్గం—బొమ్మల కథ

చిత్రప్రభ:

తీరికలేని నర్గీస్—వ్యాసం

తెలుపు—నలుపు

మామూలు శీర్షికలవీ!

64 పేజీలు వెల: 25 నయాపైసలు

చిన్నకథ

దూరదృష్టి

శ్రీ తంగిరాల వెంకట నరసింహమూర్తి

''ప్రియమైన కమలా,

ఈ ఉత్తరము [illegible] నేను ఈ ప్రపంచాన్ని విడిచిపెట్టి వుంటానేమో! [illegible] లేదు. నా [illegible] పరీక్ష [illegible] కలిసి, నా జబ్బును [illegible] చేశారు. కాని వారికి అంతు చిక్కలేదు. ఇంతటి నా దురదృష్టం యున్నా, [illegible] ప్రయత్నాలు [illegible] వారు తెల్పినది నా [illegible] వచ్చునని. అందుకనే ఈ ఆఖరి [illegible], నా వూపిరి [illegible] ఈ ఉత్తరం వ్రాస్తున్నాను. ఈ ఉత్తరం [illegible] నా భర్తకు కూడా తెలియకుండా వ్రాస్తున్నాను. [illegible] చెప్పాలని నా మనస్సు తొందరపెడుతోంది కూడా. నేను వ్రాసే ఈ ఉత్తరం యొక్క ఫలితం, ఆశయం నెరవేరిందీ లేనిదీ తెలుసుకొనటానికి వీలుండదు. కాని ఒక ఆశతో నేను ఆఖరి వూపిరి పీలుస్తాను— అది యేమిటంటే నా ఆశయం నెరవేరితేనే ఆత్మ శాంతిస్తుందని సంతోషిస్తున్నది.

''నిజం చెప్పాలంటే చనిపోతున్నానంటే చాల విచారంగా వుంది. కారణం—చావును ఎవరూ కోరరు కాబట్టి. నేనూ అటువంటివారిలో జేరినవాన్నే. కాని 'చావు' తప్పదని తెలిసినప్పుడు, చనిపోవటం ఖాయం అని రూఢీ అయినపుడు విచారించటం మూర్ఖత్వం. అందుకనే గుండెను రాయి చేసి చావు అంటే భయాన్ని విడిచి పెట్టాను. చనిపోతున్నానంటే సంతోషంగా వుంది. ఈ బాధలతో కూడుకున్న ప్రపంచాన్ని విడిచిపెడుతున్నందుకు. కాని రెండు విషయాల గురించి ఈ ఆఖరి దశలో నా మనస్సు చాలా వ్యాకులపడుతోంది. నేను చనిపోతే నా భర్త, నా యీ ముద్దుబిడ్డల గతి ఏమవుతుందో! అనే ఆవేదన పీడిస్తున్నది. అందుకనే నీ కింత విశదమయిన పెద్ద ఉత్తరం వ్రాస్తున్నాను. నీవు నన్ను చెప్పినా అర్థం చెయ్యవని నాకు తెలుసును.

''నా యీ ఆఖరి ఘడియల్లో గడచిన విషయాలన్నీ గుర్తుకు వస్తున్నాయి. అందులో మన యిద్దరికీ సంబంధించిన కొన్ని విషయాలు యిక్కడ నీకు గుర్తుకు వ్రాయాలని వ్రాస్తున్నాను. నీకు గుర్తు వుండేవుంటుంది. మనం చిన్నతనంనుంచి ఒకర్ని విడిచి ఒకరం వుండవద్దని, చనిపోయేటప్పుడు కూడా యిద్దరం కలిసి చనిపోదామని అనుకునేవారం. విడిపోవలసి వస్తుందేమోనని ఆ చిన్నతనంలో తెలిసి తెలియని జ్ఞానంతో పెండ్లిళ్ళు కూడా చేసికోకూడదనుకునేవారం. అందరి స్నేహం ఒకటి, అప్పటి మన యిద్దరి స్నేహం ఒకటి. దానికి సాటి లేదు. నాకు బాగా గుర్తు వుంది. [illegible] నీవు నాకోసం ఎంత బాధపడేదానివో [illegible] కాలేజీలో చేరేటట్లు నీ తండ్రిని నా తండ్రిచేత ఒప్పించావు. అంతే కాదు! తరువాత నీ భర్త పోయినప్పుడు నీవు స్వతంత్రంగా నిన్ను నీవు పోషించుకొనటానికి నేను సహాయం చేసి చెప్పించిన చదువు ఉపయోగపడుతున్నదని ఎన్నో కృతజ్ఞతా వందనాలర్పిస్తూ నీవు వ్రాసిన ఉత్తరాలు నా దగ్గర వున్నాయి. అవి ఎన్నిసార్లు చదివానో నాకే తెలియదు. అవి చదివినప్పుడల్లా మనస్సు నా కళ్ళు నీటితో నిండేవి. నీ పెండ్లి అయిన భర్తతో వెళ్ళేముందు మా ఇంటికి వచ్చి నా వళ్లో తలపెట్టి నన్ను విడిచి వెళ్ళవలసి వస్తున్నందుకు ఎంత ఏడిచావో నాకు గుర్తు వుంది. అంత దుఃఖంలోనూ మనం చిన్నప్పుడు చేసుకున్న వాగ్దానాలు బూడిదలో పోసిన పన్నీరయినాయని గుర్తు చేసినపుడు నవ్వుకున్న నవ్వులు ఈ రోజుకి కూడా చెవుల్లో మారు మ్రోగుతున్నాయి. తరువాత నా పెండ్లిలో నీవు, నీ భర్త వచ్చి పెండ్లిలో చేసిన సెత్తనము కూడా గుర్తు వుంది. నీవు నీ భర్త పోయిన తరువాత నాకు వ్రాసిన ఉత్తరంలో ఒక విషయం వ్రాశావు గుర్తుందా! నీ భర్త చనిపోతూ 'కమలా! నీవు చాలా దురదృష్టవంతురాలివి. అతి స్వల్పకాలంలోనే నీవు భర్తృవిహీనురాలి వవుతున్నావు. నీవు తిరిగి వివాహం చేసికొంటే నా ఆత్మ ఎంతో సంతోషిస్తుం'దని అన్నారని వ్రాశావు. ఆ విషయాన్నే నేను నీకు గుర్తుకు తెస్తూ ఎన్నో ఉత్తరాలు వ్రాస్తే ''అది భగవంతుడు ఆదేశిస్తే తప్ప జరుగదు'' అని వ్రాసేదానివి.

''నా గురించి నా భర్త ఎంత బెంగపడి పోతారో అదేది నన్ను ఈ చివరి ఘడియలో చాలా బాధిస్తోంది. నా పెండ్లయినప్పటి నుంచీ నేను పొందిన వివాహ జీవిత సుఖాన్ని, ఆనందాన్ని మరే స్త్రీ పొందివుండదని నేను అనుకొనటం అతిశయోక్తి కాదు. నన్ను విడిచి ఒక్క నిమిషమయినా వుండలేక పోయేవారు. మా నాయన యింట్లో బాగుండనపుడు ఆయన్ను చూద్దామని నేను వెళ్లితే, వెళ్ళిన మరుసటి రోజున నా తండ్రిని కూడా వెంటబెట్టుకుని వెంటనే రావలసిందని రెండు టెలిగ్రాంలు యిచ్చారు. నేను ఓ రోజు ఆలస్యం చేసేటప్పటికి ఆయనే వచ్చేశారు మా వూరికి. అంత 'ముదిగ' విడిచిపెట్టి వుండలేకపోయారు. అంతటి నిష్కల్మష హృదయుడిని జన్మజన్మాలకు భర్తగా ప్రసాదించమని భగవంతుడ్ని రోజూ ప్రార్థించే దాన్ని. నేను కడుపుతోవున్నప్పుడు నన్ను యిక్కడిది కాలు అక్కడ పెట్టనివ్వకుండ నన్ను పువ్వులలో చూశారు. నేను ప్రసవించి మగబిడ్డను కన్నప్పుడు వారి వళ్లో తలపెట్టి ఆనందాన్ని పట్టలేక ఏడ్చేశారు. నాకు నవ్వాగలేదు. తరువాత వారు కూడా నాతో పాటు పిచ్చిగా నవ్వేరు. ఆ బిడ్డకే ఏం పేరు పెట్టమంటావని నీకు వ్రాస్తే 'నీ భర్త పేరును' వ్రాసేవు. ఏరోజయితే నాముద్దుబిడ్డను కన్నానో ఆ రోజు నించే నా ఆరోగ్యం క్షీణించడం మొదలెట్టింది. ఎంత [illegible] డాక్టర్లకు చూపించారు. ఎన్నెన్నో పూర్లు తీసికెళ్లారు. ఎన్నెన్నో మందులు వాడారు. కాని అస్వస్థత ఎక్కువ కావొచ్చింది. రోజు రోజుకు ఎక్కువ కావొచ్చింది. నా బిడ్డకు నా పాలను కూడా సరిగా యివ్వనివ్వ లేదు. నేనెంత బాధ పడేదాన్నో భగవంతుడికే తెలుసు. దొంగతనంగా ఒక రోజు నా బిడ్డను పాలివ్వుతుంటే ఎప్పుడూ కోప్పడని నా భర్త నన్ను ఆ రోజు కోప్పడి తరువాత నా దగ్గర చిన్నపిల్లవాడిలా కళ్ళ నీళ్ళు పెట్టి ఎంతగానో బాధ పడ్డారు. ఆ రోజునుంచి నా బిడ్డను నా దగ్గరికి కూడా రాకుండా చేశారు. రోజుకు ఒకటి రెండుసార్లు మాత్రం నాకు చూపించి తీసికొని వెళ్లిపోయేవారు. నావంటి దురదృష్టవంతురాలు యింకొకర్తి వుండదు. అన్నివుండీకూడా ఇంత బాధ పడే స్త్రీ మరొకర్తె వుండదు. ఇటువంటిది శత్రువుకూడా కలగకూడదని భగవంతుడిని ప్రార్థించే దాన్ని. చివరికి కన్నబిడ్డను సాకే సంతోషం కూడా లేకపోయింది. నాకు నా బిడ్డ విన్ని హృదయం ఎంత బాధపడుతున్నదో ఎట్లా తెలుస్తుంది? ఎవరికి చెప్పగలదు ఆ అమాయక హృదయం. నేను విడిచివెళ్లిపోతే ఎంత బాధ పడుతాడో! తల్లి అనే వస్తువును యింత బాల్య దశలో పోగొట్టుకొనేకంటే వేరే దురదృష్టం ఏముంది. యింకో నాలుగు రోజుల్లో వస్తున్న మొదటి పుట్టిన రోజు బహుశా నా చావు దినాల దుఃఖంలో గడపవలసి వస్తుందేమో! ఇవన్నీ యిప్పుడా పసికందుని హృదయానికి ఏమి తెలుస్తాయి. తెలిసికొనే వయస్సు వచ్చినపుడు ఎంత బాధపడుతాడో కదా! నా బిడ్డ పెద్దవాడై తప్పటడుగులు వేస్తుంటేచూసి ఎంత ఆనందించాలనుకున్నా ననుకున్నావు. గడపదాటితే పడుదుంగ, అడుగులు వేస్తుంటే పండగ ఎన్నెన్నో చేసుకోవాలనుకున్నాను. కాని ఈ జబ్బు మూలంగా ఏమీ చేసుకోలేకపోయాను. డాక్టర్లు నన్ను కదలవద్దనడంచేత, నా జబ్బు లక్షణం చేత, సరియయిన పోషణ లేక నా బిడ్డ మామూలు బిడ్డలకు వున్నట్లు లేడు. నా సేవలోనే నా భర్త సగం అయిపోయారు. ఆయన పడుతున్న బాధ, దుఃఖం బయటకు కనబరిస్తే నేనెక్కడ బాధపడిపోతానో అని లోలోపలే అణచుకుని దిగులుపడి చిక్కిపోతున్నారు. దీనికి తోడుగా నా బిడ్డ సంరక్షణ, పోషణ కూడా ఆయన మీదే పడ్డాయి. ఎంతమంది దాసీలు, పనిచేసే వారున్నా మాతృదేవి చేతి స్పర్శకు సాటి ఏది. ఆ లోటు నాబిడ్డకు ఎట్లా తీరుతుంది.

''ఇదంతా నీకు ఎందుకు ఈ ఆఖరి ఘడియల్లో వ్రాస్తున్నానంటే నా బిడ్డ, నా భర్త ఆదరించే దిక్కు లేక ఎందుకూ పనికిరానివారయి [illegible]

[illegible] రించాలనుకున్నా, ఆ తిరస్కారం వినటం ఇష్టం లేకే ఉత్తరం నా అవసాన దశలో వ్రాస్తున్నాను. నా భర్తను గురించి నీకు తెలుసు. నేను వ్రాస్తే అది గొప్ప చెబుతున్నట్లుగా వుంటుంది. ఈ ఇంట్లో వారి మూలంగా ఏ విధమయిన హాని నీకు కలుగదని నేను హామీ యివ్వగలను. నీ శీలానికి ఏ విధమయిన అపకారం జరుగదు. ఉపకారం చేసేవారికి అపకారం తలపెట్టే కష్టం, దుఃఖం కలిగించే యటువంటి నీచహృదయం కాదు నా భర్తది. ఏ రోజైనా అటువంటిది జరిగితే నీవు నా బిడ్డను, యింటిని విడిచిపెట్టి వెళ్లిపోవచ్చును. ఆ రోజు నా ఆత్మ ఎక్కడ వున్నా సరే తప్పక దుఃఖిస్తుంది. అటువంటిది ఎపుడూ జరుగదని నా దృఢ నమ్మకంగావుంది. కనుక నీవు నా కోరికను తిరస్కరించక యిక్కడకు వచ్చి నా బిడ్డకు తల్లిలేని లోటును కలుగకుండా చేయుమని ప్రార్థిస్తున్నాను. నీవు నా బిడ్డని, నా భర్తని చూస్తూ నన్ను ఎంత మరచిపోయేట్లున్నా చేస్తే నా ఆత్మ అంత ఎక్కువగా సంతోషిస్తుంది. నాకే యింట్లో వున్న స్థానంను నీవు క్రమేణా ఆక్రమించగలిగితే నా ఆత్మకు వేరేమీ కావాలి. ఈ ఉత్తరం మా వారికి తెలియకుండా వ్రాస్తున్నాను. ఎందుకంటే వారికి తెలిస్తే నీవు బాధ పడుతావని, నీ స్వాతంత్ర్యానికి, నీ సంతరించుకునేదానికి అడ్డు కలుగుతుందని వారు బాధ పడతారు. వ్రాయనివ్వరు. కాని నా బిడ్డ మీద వుండే అనురాగం, మమకారం నన్ను నీకు పురికొల్పి నీకే ఉత్తరం వ్రాయిస్తున్నాయి. నీవు ఎంత కష్టపడవలసి వచ్చినా నా కోరిక మన్నిస్తావని తలుస్తాను. ఈ విషయంలో నేను స్వార్థపరత్వంతో ప్రవర్తిస్తున్నానని నాకు తెలుసు. కాని వేరు గత్యంతరం లేదు. ఆ విధంగా నీవు వచ్చి ఈ ఇంటిలో వుంటే సంఘం అనుమానం పడి అపవాదులు వేస్తుందని నాకుతెలుసు. కాని నీ మనస్సు నాకు తెలుసు. మనసునన్నయు నిష్కల్మషమయినప్పుడు సంఘం ఎంత అనుమాన పడినా, ఏమనుకున్నా మనం లెక్క చేయకూడదని నీవు ఎన్నోసార్లు అన్నావు, ఉత్తరాల్లో కూడా వ్రాసేవు—నాకు తెలుసు. నీవు ఈ స్వార్థంతో కూడుకున్న కుత్సిత సంఘంను లెక్క చెయ్యవని, ఈ ఉత్తరం అందగానే నీవు నా మాట మన్నించి వచ్చి నా బిడ్డడ్ని రక్షిస్తావని తలుస్తాను. ఇంతకంటె మన స్నేహానికి నిదర్శనంగా నేను కోరేది వేరేమీ లేదు. ముగిస్తున్నాను. ఇందుతో నాకు సంక్రమించిన నా తండ్రి ఆస్తిసంత నీ పేర దఖలు చేస్తూ వ్రాసిన పత్రం కూడా పంపుతున్నాను.

నీ ప్రియ స్నేహితురాలు,
సరోజిని.''

అని తన ప్రాణస్నేహితురాలు వ్రాసిన ఉత్తరాన్ని చదివి కమల నిశ్చేష్టురాలయి ఏమి చేయటాన్కి తోచక కుర్చీలో కూలబడింది. ఇప్పుడు తన కర్తవ్యం ఏమిటి. తను చేస్తున్న ఉద్యోగం విడిచిపెట్టి వెళ్లి ప్రాణస్నేహితురాలి తుది కోర్కెని వస్తుంది ఆ చిన్నబిడ్డ పోషణ చేయుడమా? లేక ఒకసారి వెళ్లి చూసి కొంచెంకాలం వుండి 'ఎవరి కర్మ [illegible] వుంటే అట్లా అవుతుందని' తిరిగి వచ్చి తన ఉద్యోగం సాగించడమా! ఏమి చేయటాన్కి తోచని కమలకు ఒక్కసారి తన గడచిన రోజులు, జీవితం అంతా గుర్తుకు వచ్చింది. [illegible]

[illegible] దిగి గుర్రపు బండిలో [illegible] సరోజ యింటికి బయలుదేరింది.

బండి దిగి గేటు దాటి లోపల అడుగుపెట్టగనే వంటి పిల్లవాడి గొంతుగా వినిపించింది. అడుగులు తొందరగా వేసింది. ఇంట్లోకి అడుగు పెట్టగనే కనపడిన దృశ్యాన్ని చూసేటప్పటికి ఒక్కసారిగా కళ్లలో నీళ్లు తిరిగాయి. ఏడుస్తున్న వంటి పిల్లవాడిని భుజాన్ని వేసుకొని యిటూ అటూ యింట్లో తిరుగుతున్నాడు సరోజ భర్త శ్రీనివాసమూర్తి. పనిచేసేవాళ్లు ఇద్దరిగా నిశ్శబ్దంగా నిలబడి చూస్తూ ఒక మూల నిలబడ్డారు. బహుశా వారిని వూరడించటం సంతు అయిపోయివుంటుంది. మూర్తి కుడిచేతిలో పాలసీసా వుంది.

కమలను చూడగానే మూర్తి కళ్లలో నీళ్ళ గిర్రున తిరిగాయి.

''సరోజ నిన్ను ఉదయం వన్ను, ఈ వంటి బిడ్డని వదిలి వెళ్లిపోయింది కమలా!'' అంతే ఇంక ఏమీ అనలేకపోయాడు. ఏడుస్తున్న పిల్లవాడిని దగ్గరున్న పనిమనిషి కిచ్చి లోపలికి తన గదిలోకి వెళ్లిపోయాడు మూర్తి. వంటపిల్లవాడి ఏడుపు మరీ ఎక్కువయింది పనిమనిషి చేతిలో.

పనిమనిషి చేతిలోంచి ఏడుస్తున్న పిల్లవాడిని తీసికొని కమల పాలబుడ్డిని నోట్లో పెట్టి లాలించడం మొదలుపెట్టింది. ఎవరనుకున్నాడో ఏమో కమల వంటిట్లోకి చేరగనే కిక్కురు మనకుండా పాలు త్రాగటం మొదలెట్టాడు వంటపిల్లవాడు. పాలు త్రాగించి వంటపిల్లవాడిని భుజం మీదకు తీసికొని గదిలో యిటూ అటూ కాస్సేపు తిరిగేటప్పటికి నిద్రపోయాడు పిల్లవాడు. పిల్లవాడిని వూయాలలో పడుకోబెట్టింది. నిశ్చింతగా నిద్ర పోతున్నాడు. సరోజ వ్రాసింది నిజమే. పోషణ లేక పిల్లవాడు నీరసం అయివున్నాడు. గది అంతా కలియచూసింది. పిల్లవాడి కోసం కొన్న ఆటవస్తువులు, పిల్లవాడి గుడ్డలు చిందరవందరగా గది అంతా చిమ్మేసివున్నాయి. గది గోడలనిండా పిల్లవాడివి, పిల్లవానితో సరోజ, సరోజ భర్తతో తీయించుకున్న ఫోటోలు వ్రేలాడుతున్నాయి. సరోజ ఒక్కతే నవ్వుతూ తీయించుకొన్న ఫొటో చూసేటప్పటికే కమల కళ్ళు నీళ్లతో నిండాయి. ''నాకు తెలుసు కమలా నేను లేని లోపాన్ని నీవు తప్పక తీర్చగలవని'' చెబుతున్నా యీ కళ్ళు అన్నట్లున్నాయి. సరోజ వ్రాసిన సంగతులన్నీ జ్ఞప్తికి వచ్చాయి. ఆ యింటిలో తనకు బదులుగా వుండిపొమ్మని వ్రాసింది. ఆ వ్రేలాడుతున్న ఫోటోలలో సరోజకు బదులుగా తను వున్నట్లుగా మనస్సులో వూహించుకుంది. ఒక్కసారి సరోజకు హృదయంలో నమస్కారాలు చెప్పుకుంది. ఆ గదిలో ఎక్కువసేపు వుండలేకపోయింది. హాయిగా నిద్ర పోతున్న పిల్లవాడి తలను చేతితో నిమిరి గది బయటికి వెళ్లిపోయింది.

మూర్తి గదిలోకి వెళ్లింది. మూర్తి పడక కుర్చీలో కూర్చుని గది సరంబీ కేసి రెప్ప వాల్చకుండా చూస్తూ వున్నాడు. కళ్ళు నీళ్లతో నిండి వున్నాయి. చెంపల మీద నుంచి జారిన కన్నీటి చారలు కనపడుతున్నాయి.

''మీరూ కూడా చిన్న పిల్లవానివలె యింత బెంగ పెట్టుకుని బాధ పడుతూంటే ఎట్లా? వెళ్లిపోయిన సరోజ ఎట్లాగూ రాదూ కదా!''

''నా గురించి కాదు కమలా! ఏమీ ఎరుగని అమాయకపు ఈ నలుసును గురించి. ఎట్లాగా పోషించవడమా అని. వాడి గురించి చాలా బెంగ పెట్టుకున్నాను. సరోజ చనిపోయే ముందు 'తన చిహ్నమయిన' పిల్లవాడిని జాగ్రత్తగా చూస్తానని వాడచేత చేతిలో చెయ్యి వేయించుకొని వాగ్దానం చేయించుకుంది. ఈ రెండు రోజుల నుంచి ఎందరు ప్రయత్నించినా ఒక్క చుక్క పాలు త్రాగలేదు. ఒకటే ఏడుపు. యిపుడే నీవు వచ్చేటే త్రాగి పడుకున్నాడు.''

''నారు పోయించినవాడు నీరు పోయడా! అన్నింటికీ ఆ భగవంతుడే వున్నాడు. లేచి నీళ్ళు పోసుకుని భోజనం చెయ్యండి. నిన్ననల్లా భోజనం చేయలేదుట. పనివాళ్ళు చెప్పా''రు

మూర్తి కమల బలవంతం మీద ఏదో యెంగిలిపడ్డాడు. రెండు రోజుల నుంచి నిద్ర సరిగా లేదేమో వంటిపిల్లవాడు హాయిగా నిద్ర పోయి సుమారు సాయంత్రం నాలుగు గంటలకు లేచాడు. ఒళ్లు వేడినీటి గుడ్డతో తుడిచి పౌడరు వేసి బట్టలు తొడిగి కాసిని పాలు మళ్లీ పట్టించింది. ఏమీ మారాం చేయకుండా పాలు త్రాగాడు. ఊయలలో పడుకో బెట్టింది. తనలో తను ఏదో అనుకుంటున్నాడు. పిల్లవాడిని చూడడానికి వచ్చిన మూర్తి గది బయటనుంచే యిది అంతా చూస్తూ నిలబడిపోయాడు. పిల్లవాడిని ఊయల్లో పడుకోబెట్టి వెనక్కు తిరిగింది కమల. మూర్తిని చూసింది కమల. మూర్తి కళ్లంపట నీళ్ళు కారుతున్నాయి. యింక అక్కడ నిలబడలేకపోయాడు. డాబామీది వరండాలోకి పోయి పచార్లు చేస్తున్నాడు. అతని వెనకాలే కమల కూడా డాబా మీదికి వెళ్లింది.

''సరోజ లేని యీ యింట్లో ఈ బిడ్డని నే నెట్లా పెంచగలను కమలా!''

''అట్లా పదే పదే అనుకుని విచారిస్తే ఎట్లా? గుండెను రాయి చేసుకుని ఎలాగో ఒకలాగు గడపాలి కాని. బాధ పడి మనస్సును, ఒంటిని పాడుచేసుకుంటే పిల్లవాడికి యింక దిక్కెవరుంటారు?''

''నీవు రాకపోతే బెంగ పెట్టుకొని పాలు త్రాగక పిల్లవాడు నాకు దక్కకుండా పోయి వుండేవాడు. సరోజ కిచ్చిన వాగ్దానం పాటించలేకపోయేవాడిని. సరోజ స్వర్గంలోంచి నన్ను అసమర్థుడనని తిట్టుకునేది. ఎట్లా గడుస్తాయో మా యిద్దరి రోజులు. ఇదే నాకు బాధ.''

''పోయిన సరోజ యింక తిరిగి రాదు కదా! ఆలాంటప్పుడు మీరు బాధ పడి ఏమి ప్రయోజనం. పిల్లవాడి పుట్టిన రోజు రేపని వ్రాసింది సరోజ. బజారుకు పోయి క్రొత్త చొక్కా ఏదైనా తీసికొని రండి'' అని చెప్పి క్రిందికి వెళ్లి పోయింది కమల.

కొంచెంసేపు అటూ ఇటూ పచార్లు చేసి ఏమనుకున్నాడో ఏమో బజారుకు బయల్దేరాడు మూర్తి కొంచెం స్థిమితపడిన మనస్సుతో. పిల్లవాడికి రాత్రి పాలు పట్టించి ఊయలలో పడుకోబెట్టి తను ప్రక్కనే మంచం వేయించుకుని పడుకుంది కమల. మూర్తి [illegible] తన గదిలో పడుకున్నాడు.

ఉదయమన్నే లేచి కమలే పిల్లవాడికి నీళ్ళు పోసి, [illegible] తెచ్చిన క్రొత్త బట్టలు తొడిగి [illegible]. పిల్లవాడు కమల వళ్లో [illegible]. ఇది చూసి మూర్తి [illegible]

[illegible] తను [illegible] రోజే బయలుదేరితేనే కాని సెలవాఖరుకు [illegible].

''నేను వారం రోజులే సెలవు పెట్టి వచ్చాను. రేపు బయలుదేరితేనే కాని ఎల్లుండికి [illegible] చేరుకోను.''

''అప్పుడే వెడతావా కమలా! ఈ పసిపిల్లవాడిని విడిచిపెట్టి. నీవు కొన్ని రోజులుంటావు. పిల్లవాడు పూర్తిగా కోలుకుంటాడు అనుకున్నాను. నీవు రేపే వెడితే యింక నాకు [illegible]. ఎట్లా దక్కుతాడు. [illegible] తీర్చగలుగుతావు. యింకా కొంతకాలం సెలవు పెట్టి కమలా ఈ బిడ్డ కోసమైనా.''

ఆ రోజే మరో వారం సెలవు పొడిగించమని అధికార్లకు వ్రాసింది కమల. ఇట్లాగే ఒక నెల సెలవు పెట్టింది. సెలవాఖరుకు బయల్దేరే రోజు మళ్ళీ వచ్చింది.

''నేను రేపు బయల్దేరి వెడతాను మూర్తిగారు.''

''నీవు వెళ్లిపోతానంటే నా కెంతో బాధగా వుంది కమలా! నీ మనస్సుకు కష్టం కలిగించటంటే నేనే కొంచెం చెబుదా మనుకుంటున్నాను నీకు.''

''.................''

''నీవు ఆ ఉద్యోగాన్ని విడిచిపెట్టేసి ఇక్కడ కొద్దికాలం వుండమని అడుగుతున్నాను. నా బిడ్డ కొంత స్థిమితపడి పూర్తిగా కోలుకున్నాక వెళ్లవచ్చును. నీ కిక్కడ ఏ విధమయిన ఆటంకము వుండదు. నాకేమీ నీవు బరువు కాదు. నా మాట మన్నించకపోయినా నీ ప్రాణ స్నేహితురాలి గుర్తు అయిన ఈ బిడ్డ కోసమయినా వుండు కమలా!'' అంటుంటే మూర్తి కళ్ళు నీళ్లతో నిండాయి.

ఏమనుకుందో ఏమో కమల అక్కడనుంచి వెళ్లిపోయింది. అట్లాగే వారాలు, నెలలు గడిచాయి. ఆ యింట్లో యిపుడు తనే యజమాని. పిల్లవాడి పోషణ అంతా కమలే చూస్తున్నది. ఆ యింట్లో కమలకు ఏ విధమయిన లోటు లేదు. మూర్తి చాలా సరళస్వభావుడు. పిల్లైనంత వరకు కమలకు దూరంగానే మసల జొచ్చాడు. సరోజను గురించిన బాధ వేదనలే. ఎంత ప్రయత్నించినా మరవలేకపోతున్నాడు. ఈ విచారాన్ని మరపించడానికి కమలే ఏదో విధంగా అతని మనస్సును మరలించడానికి ప్రయత్నిస్తూ వచ్చింది. పిల్లవాడిని వెంటబెట్టుకొని మూర్తితో పాటు పార్కులకు, అపుడప్పుడు సినిమాలకు వెడుతూ వచ్చింది. తను వచ్చి అప్పటికప్పుడే ఏడాదిన్నర దాటింది.

* * * *

మెలకువ వచ్చి చూసేటప్పటికి మూర్తి గదిలో లైటు కనబడింది కమలకు. సుమారు రాత్రి రెండు గంటలయింది. లైటు ఆర్పడం మరచి పోయాడేమోనని లైటు ఆర్పడానికి వెళ్లింది కమల. మూర్తి మెలకువగానే వున్నాడు. సరోజ ఫొటో ఎదుటపెట్టుకొని ఏడుస్తున్నాడు. కమల వచ్చినది కూడా తెలియలేదతనికి.

''ఇంత రాత్రివరకు మెలకువగా వుండి ఏడుస్తూంటే ఏమి ప్రయోజనం. మీరు బాధ పడిన కొద్దీ సరోజ ఆత్మకు శాంతి వుండదు. పిల్లవాడి కోసమనైనా మళ్లీ పెండ్లిచేసుకోవటం మంచిది.''

''చేసికోను కమలా! యింతకాలం నీ చేతిలో అలవాటుపడి సరోజను మర్చిపోయిన పిల్లవాడిని యింకో క్రొత్త స్త్రీ చేతిలో పెట్టి మళ్లీ మొదటికి తీసికొనిరాలేను—రానుకూడ. అది ఈ జన్మకు యింకలేదు కమలా!''

''అట్లా అంటే ఎట్లా! ఎంతకాలమని చనిపోయిన సరోజ కొరకు యిట్లా బాధ పడతారు.'' మూర్తి ఏమీ మాట్లాడలేదు. అట్లాగే నీళ్లతో నిండిన కళ్లతో సరోజ ఫొటోకేసి చూస్తూవుండి పోయాడు. కమల తన గదికి వెళ్లిపోయింది.

ఇట్లా ఎన్నోసార్లు చెప్పింది కమల. తను చెప్పినకొద్దీ మూర్తికి విచారం యెక్కువ కాజొచ్చింది. పిల్లవాడికి మూడు సంవత్సరాలు నిండాయి. ''అమ్మ'', ''అమ్మ'' అంటూ తనను పిలుస్తుంటే దుఃఖం ఎంత వస్తున్నా లోపల మనస్సులో ఏదో తెలియని ఆనందం పొంద జొచ్చింది కమల. ''నాన్నాలు,నాన్నాలు'' అనుకుంటూ తను ఎక్కువ బిస్కట్లు పెట్టనపుడు మూర్తి దగ్గరకు వెళ్లి పిల్లవాడు ''అమ్మ బిక్కత్తులు పెట్టలేదు'' అని తన మీద ఫిర్యాదు చేసినపుడు కమల తను ఈ జన్మలో నోచుకోని సంతోషాన్ని పొందేది. మూర్తి బాధను చూడలేకపోయింది. ఆ పసివాడి కేం తెలుసు తనెవరో; తనకూ మూర్తికీ గల సంబంధ మేమిటో సరోజ వ్రాసిన ఆఖరి ఉత్తరాన్ని పదేపదే చదివింది. 'నా కోరికను తిరస్కరించక యిక్కడకు వచ్చి నా బిడ్డకు తల్లిలేని లోపాన్ని కలుగకుండా చేయమని ప్రార్థిస్తున్నాను. నీవు నా బిడ్డని, నా భర్తని చూస్తూ నన్ను ఎంత మరచిపోయేట్టు చేస్తే నా ఆత్మ అంత ఎక్కువగా సంతోషిస్తుంది. నాకీ యింట్లో వున్న స్థానం నీవు క్రమేణా ఆక్రమించగలిగితే నా ఆత్మకు వేరేమీ అక్కరలేదు' అని వ్రాసిన సరోజ వాక్యాలు గది అంతా ప్రతిధ్వనిస్తున్నట్లనిపించింది కమలకు. అన్ని ఫోటోలు సంతోషంతో ఆశీర్వదిస్తున్నట్లనిపించింది కమలకు.

''నాకు నీవు యింతకంటే చేయగల సహాయం యింకేది లేదు—నా ఆత్మకు శాంతి దొరికిం'' దంటున్నాయవి. అక్కడ యిక వుండలేకపోయింది. ఆ యింట్లో అట్లా వుండటం తనకు భరించరానిదయింది. తన మనస్సుకు శాంతి లేదు. ఇప్పుడు తన కర్తవ్య మేమిటి? సుడి గుండంలో చిక్కుకున్న పడవవలె వుంది తను యిప్పుడు. మూర్తి పడుతున్న బాధ చూడలేకపోతున్నది. పిల్లవాడి మీద తనకు కలిగిన అనురాగం తనని, పిల్లవాడిని విడదీయలేని బంధంగా తయారయింది. పిల్లవాడిని తను, తనని పిల్లవాడు విడిచి ఒక్క నిమిషమయినా వుండలేని పరిస్థితి ఏర్పడింది. పిల్లవాడు తనని నిజమయిన తల్లిగనే భావిస్తున్నాడు. ఎంతకాలమని అట్లా వుండిపోయి ఆ చిన్నవాడి మనస్సును మోసం చేయటం. తను చిన్నవాడికి నిజంగా తల్లిగానే అవుతే, అంటే తను సరోజ స్థానం ఆక్రమించటం. అంటే తనికి పునర్వివాహమన్నమాట మూర్తితో. ఇదే సరోజ వ్రాసిన ఉత్తరంలోని ధ్వని. కాని మూర్తి . . . . .

ఆ ఉత్తరాన్ని పుచ్చుకొని తిన్నగా మూర్తి గదిలోకి వెళ్లింది. మూర్తి నిశ్శబ్దంగా [illegible]

భారత జాతీయభాషలు పదినాల్గింటినుంచి అనువదించి, శ్రీ వి. వి. రాజేశ్వర రావుగారు ఎడిట్ చేసి ప్రచురించిన ఆధునిక భారతీయ పద్య కావ్యాన్ని ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవంనాడు ఆయనకు బహూకరించారు

లక్షణ గ్రంథములు

(4 వ పేజీ తరువాయి)

[illegible] గానరాకుండుటకు కారణ మేమో ?

4. రంగరాట్ఛందము (మల్లారి రంగకవి)

జానకీనాయక శతకము ([illegible])

[illegible]

పై శరీరం బొసిరించు (3—107)

శంతత్ప్రసారము (ప్లుతయతి)

ఆయతి ద్విపరాంతక దేవా (3—130)

[illegible] శతకము.

[illegible] (3—131)

కాళహస్తీశ్వర శతకము (అభేదయతి)

సీమంగాక కవిత్వ మెవ్వరికి (3—275)

[illegible] వేంకటరమణ కవి రచించిన లక్షణ శిరోమణిలో భాస్కరుడు చెప్పిన — కందుకూరి [illegible] మూలోని పద్య మొకటి యుదాహృతము. ఈ గ్రంథ ముముద్రితము. ఇవి ముద్రిత లక్షణ గ్రంథములలో శతకోదాహృతు లెన్ని యున్నవో కదా?

శ్రీ మానవల్లి రామకృష్ణ కవి ప్రకటించిన గ్రంథముల పీఠికలను పరిశీలింపగా [illegible]

[illegible] లక్షణ గ్రంథ [illegible] (4 పుట) [illegible] (పుట 35) [illegible]

ఈ [illegible] సుమతి శతకము [illegible] లక్షణ గ్రంథములో [illegible], ఈ లక్షణ గ్రంథ మెప్పటిదో తెలియదన్నారు వంగూరి వారు.

త్రిపురాంతకుని రఘువీర శతక మా కాలమున [illegible] వ్యాప్తి [illegible] లాక్షణికులు అంగీకరించుటచే ప్రౌఢ గ్రంథముగ ప్రసిద్ధి కెక్కి యుండును (107 పుట). ఇట్లు వ్రాయుటచే లాక్షణికు లెవ్వరో యీ శతక పద్య ముదాహరించి యుండవలయు.

ప్రసిద్ధ లాక్షణిక కవులైన శ్రీపతి (సుమతి శతకము), [illegible] (భానుమద్భవ శతకము), [illegible] (శ్రీ [illegible] శతకము), గణపవరపు వేంకటకవి (యమళశతకము), కూచిమంచి తిమ్మన (కుక్కుటేశ్వర శతకము), అడిదము సూరన (రామలింగేశ శతకము) మున్నగువారు విఖ్యాత శతక నిర్మాతలేకదా? క్షుద్రప్రబంధములను [illegible] బరిగణించియున్నచో వీరు శతకముల వ్రాయుదురా?

ఈ పరామర్శవలన శతకములపై లాక్షణికులకు చిన్నచూపు లేదని, యువి క్షుద్ర ప్రబంధములు గావని, వాఙ్మయమున శతకములకు గావ్య గౌరవము గలదని సహృదయులు తెలుసుకొందురు గాక!

ప్రధాన మంత్రి జన్మదినోత్సవ దృశ్యాలు

బొంబాయి, నవంబరు 20—''చాచా'' నెహ్రూ 69 వ జన్మదినోత్సవం సందర్భాన ఢిల్లీ బాలబాలికలు ఆయనను అభినందిస్తున్న దృశ్యాలు, రాజస్థాన్‌లోని సమాజాభివృద్ధి బ్లాకులోని గ్రామీణులు 5,000 భీమా పాలసీలను ప్రధాన మంత్రికి బహూకరించడం— మొదలైన ఘట్టాలు ఫిల్ము డివిజన్ వారి క్రొత్త వార్తా చిత్రంలో చిత్రీకరించబడ్డాయి. ఈ వార్తా చిత్రం దేశ వ్యాప్తంగా నవంబరు 21 వ విడుదల అవుతుంది.

బొంబాయిలో చెకొస్లోవాకియా కళాకారులు ప్రదర్శించిన తోలుబొమ్మలాట, రోమ్ లో ప్రదర్శించిన తోలుబొమ్మలాట, రోమ్ లో పోప్ జాన్ XXIII పట్టాభిషేకం దృశ్యాలు కూడా ఇందులో ఉన్నాయి.





మీరు సేవిస్తారా?

వైటోన్

బిడ్డలకు, పెద్దవారికి, జబ్బుపడి కోలుకొంటున్న వారికి తేలికగా జీర్ణమయే ఆహార పానియం. పుష్టికరమైన పూంస కృత్తులు కలిగి యున్నది.

VYTONE PRODUCTS
P. B. 66, MYSORE.

L.R.Swami

ఈ జబ్బులతో బాధపడుతున్నారా?

* కడుపునిండినట్లుగా వుండడం
* మంట
* పుల్లత్రేన్పులు
* ఆకలిలేకపోటం
* విరేచన బద్ధకం
* కడుపుబ్బరం
* అతిసారము
* వికారం

వీటికి చికిత్స కనుగొన్నారా?

లేనియెడల

నవరత్న కల్ప

వాడి చూడండి.

అతి శ్రమములు, నీలములు, కెంపులు, ముత్యములు, పచ్చలు, పగడములు, వైడూర్యములు మొదలైన నవరత్నములతో తయారు చేయబడిన మిశ్రమము.



కనిపెట్టినవారు
కవిరాజ్ పండిట్
దుర్గాదత్ శర్మ
వైద్య వాచస్పతి

NAVRATNA KALPA PHARMACY,
Jullundur City (India)
N—65

బ్రాహ్మిమహాపాద

చర్మవ్యాధులకు
చికిత్స గ్యారంటి
కేటలాగు, సలహా ఉచితం

జి.వి.రెడ్డి & కో

గోదావరి జిల్లా | రిజిష్టర్డు

తగ్గింపు 15 రోజుల వరకే

ఒక వాచీ ఉచితం

ఈ వాచీలన్నీ పేరొందిన ఫ్యాక్టరీలలో తయారు చేయబడినవి. 5 సం. గ్యారంటీ. ఉచితం: ఏ 3 వాచీలైనా ఒక్కసారి తీసుకుంటే 1 రేడియం డయల్ వాచీ, 2 తీసుకుంటే 1 సాదా డయల్ వాచీ, ఒక వాచీ తీసుకుంటే 1 పాంటెన్ ఉచితం.



NO. 9 — SIZE $10\frac{1}{2}$'''

21 జా. వాటర్ ప్రూఫ్ క్రోం	125/-	60/-
21 జా. రో. గో.	140/-	65/-
15 జా. వాటర్ ప్రూఫ్	120/-	55/-

NO. 10 — SIZE $8\frac{3}{4}$'''

21 జా. వాటర్ ప్రూఫ్ క్రోం	130/-	62/-
21 జా. రో. గో.	140/-	68/-
17 జా. వాటర్ ప్రూఫ్	125/-	60/-



NO. 11 — SIZE $5\frac{1}{4}$'''

స్త్రీలకు 17 జా. రో. గో.	120/-	55/-
21 జా. 20 మైక్రాన్	125/-	60/-



NO. 12 — SIZE $10\frac{1}{2}$'''

5 జా. క్రోం కేసు	66/-	32/-
5 జా. రో. గో.	70/-	34/-
రేడియం టైంపీస్ వాచీ	32/-	15/-
సాదా టైంపీస్ వాచీ	29/-	13/-

PIONEER WATCH CO.
PO. BOX NO. 11428, CALCUTTA 6

అభినవ సాహితి

(3 వ పేజీ తరువాయి)

... పొందాలని, సామాజిక ... వారం. ఏంది కష్టైరుగని ఇల్లాండ్రు ... తపియుని ... సాహిత్యములో ప్రథమ స్థానముగాని ప్రతిపత్తి గాని లేదు. అందుకేతము పాలేదు.

అలాగే దేవతలు కూడా. వారికి, అందాలు ఉండుగాక. అటుల లేని ఆర్తి ... జీవిత ముండుగాక — ఎప్పుడి ... దాటని వయసుతో ఏమని ... లేక ప్రాత క్రొత్తలు లేక — ... లేక — ఖనిజమైన కళా ప్రతిభలు ... ప్రకృతిలో ఏభావాని భావములకు — ... స్థాయీ ... ఎంత తాపు లేదు. రాబట్టి ఆ ... ఏవిధ ... అంతగా దొరకవు. అందుకనే అంది ... దివ్య లోకాలను తనవలేదు.

కాని, మానవ జీవితాన్ని మహోత్తర వైఖ... ప్రతిగా విశ్వసిస్తారు నవ్య కవులు. ... నలుసు — జీర్ణ వస్త్రాలు విడిచి — ... ధరించిన్ట్లు పాటించ ... భావకవిత. అయితే ఒక బుతువును వదలి ఇంకొక బుతువులో ప్రవేశించే కాలదేవత పాలకు ... నవ్యులకు. ఆ తీరే అభినవ కవితలో పరోక్షంగా — ప్రత్యక్షంగా 'బుతువుని కొక్కరూపు నవరించి' అని ధ్వనించింది.

శబ్దమునకు వైయాకరణు లెన్ని నిర్వచనాలు చేసినా నవ్యులు 'తల్లి కంఠమునే' భాషకు జన్మస్థానంగా వివక్షించుకొన్నారు. అది నవ్యులకు నైజమయిన జీవత్ సౌరభం నిత్య మధువు. ఇతర భాషలు సంస్కార రూపమయిన పరిమళము వంటివి. కావుననే నవ్యులు పలుకుబడికి పెట్టుబడి ముగ్ధులైనారు. అసలు తెనుగు తియ్యని — తిన్నని భాష. నుడికారంలోని నునుపు ననుపులు — చెలువు చెణుకులు — ఒడుపు ఒయ్యారములు — చెవిని మురిపిస్తవి. చిత్తమును పులకరింపచేస్తవి. అందువలన ఇలాంటి లాలనా లాలిత్యముగల పదాలను ఆదరించి ఆ రూపాలలో వాడుకొన్నారు.

పద కల్పనలో కూడా ఆంధ్రునికి గల నయగారమును గుర్తించారు. ప్రత్యయములను తెలుగువాడు పాలిండ్లు అని పలికాడు. పలుకు ఇండ్లు. ఆ పలుకు చెవికి తగులగానే ధ్వని రెక్కలు విప్పుతుంది. పాలు గుడిచే పాపల మీద వ్రాలుతుంది. పులకరించి ఆర్ద్రస్మిత తాక్షుంతో తమ్మయురాలయిన తల్లి అవ్యక్త నంద వీథుల కెగురుతుంది. అలాగే పూల పాలు — సంస్కృతాలను ఎంతో చక్కగా కలుపుకొన్నాడు తెలుగు కవి. యౌవనమును పెంపకం తెచ్చుకొని జవ్వనం చేసి — జవ్వని అనే స్త్రీలింగ రూపమును పింగిరించాడు. సంస్కృత ధాతువులకు తెనుగు ప్రత్యయాలు నందించాడు. పవమాన వీథులు జాతీయంగా మార్చుకొన్నాడు. 'పడకుక పెల్లవాథరముపై పడసాగెను చిల్కా లీమునన్' అని పదుకు తనవు పన్నెలను చూపించాడు. విస్తరింపడానికి ఇది తావు కాదు.

పదాలు ఇలా కుదిరినవి. కాని పాలనలో ప్రథమ భాగం సాహితీ సమితి వారిది. సమితి అంటే శ్రీ శివశంకర శాస్త్రిగారే. వారి చొరవతో — ప్రోత్సాహంతో ఈ పదాలకొక కావలసినంత పయస్సు వచ్చింది. కవిత తీగెలు పారి పచ్చగిల్లి — పూలు పూచింది.

ఆంధ్రములోని వాఙ్మయము చాలా భాగము సంస్కృత చ్ఛాయ అంటే అతిశయోక్తి కాదు. జాను తెనుగు అని వాకొన్న శైవ కవులు కూడా సంస్కృత సంబంధం తప్పించుకోలేక పోయిరి. విలిచిపోయినది ఒక్క నాటకానువాదమే.

ఆంగ్ల భాషా సంబంధము తగిలిన తరువాత, మారేండ్లు గడిచేసరికి ఆ భాషయందు ఆరితేరిన ప్రౌఢులు పలువురు సంఘమందు తేలిరి. ఆ వాఙ్మయములోని సౌందర్య సారస్యము లను రచనా రామణీయకములను వారు తెనుగు సంస్కృతములోని అంద చందాలతో తావిళ్లు వేయడం అక్కడక్కడ జరుగుతూ వచ్చింది. అనుకరణాలు అనువాదాలు మెల్ల మెల్లగా ప్రారంభమైనవి.

రవీంద్ర మహాకవి గీతాంజలి పాశ్చాత్యుల బహుమానాంజలిని పొందింది. తోడ్తో రాజకీయ దుమారం — బాంబుల ప్రయోగాలు వార్తాపత్రికెక్కి ప్రాకినవి. ఆదివరకే బ్రహ్మ సమాజ ముఖముగా బెంగాలీ మనీషుల రాకపోకలు — బోధలు — ఉపదేశములు — ఆంధ్రుల బుద్ధులను, విశ్వాసములను అభినివేశములను నాచికొన్నవి. అంటే, వాఙ్మయాభిరుచి మాత్రము గీతాంజలితో వందేమాతర గేయముతో చవికొల్పిం దనడం సమంజసము. అంటే వంగ సాహిత్య గంధం గాఢంగా మనకు తగిలింది. ఆ సువాసనలకు తెనుగు బాగా అభిముఖమై — ఆకర్షిత మయింది. కాని ఈ తూర్పు గాలిలో సాహిత్య సాంత్వనముకంటె అవేశ ఉత్సాహమే దేశమునందు ఎక్కువగా సుడివేసింది. ఆ వేడికి, ఎడమా యుడుకున ఉద్రేకించి పొంగింది. దేశాభిమాన గేయానికి అంకురార్పణ కూడా జరిగింది. ... మొలకెత్తిన ఆంధ్రోద్యమం ... ముట్నూరి వారి జేబిని అప్పుడప్పుడు — ... రమూ అయిన ఒక కరుణమూ ... తెనుగు పంక్తిలో పోసింది. 'తెనుగు తల్లి' అనే తియ్యని నుడువు — తొలకరికి ... పిక్కటిల్లిన ... అంతటా ... విలుగు విచ్చింది.

దేశము దాని పూర్వ చరిత — సంపత్తి — ఐశ్వర్యములతో రచన ధారాళంగా — ప్రాలగా రేగింది. ఆనాటి పద పద్య ఖండములంతా సాహిత్యమనే దేశం ... కాని ప్రాత ఛిద్రాలలో క్రొత్త తెనె పోశాయి.

ఇది అభినవ కవితా ప్రతిపత్తి. స్మృతి అగాధ మయింది. తీగె కదిపితే పాద అంతా కదలిస్తుంది. చరిత్ర ధ్యాసతో — సాహిత్య ... ప్రాయంగా ... రంగా ... కట్టు ... ఒక ప్రత్యేక గ్రంథ సముదాయం బెడాలు ...

ఆనాటి కావ్య రచన ప్రారంభమయిన ... కొంత స్వతంత్ర ... [illegible] ... ప్రారంభం ... కొన్నారు. అంచేత, రూపీ ... పాలం ... వ్యవహరించారు.

ఈ సందర్భం సమాన్యంగా ... సభలో ... నాయిక ... సభకు ... ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రస్తుతం ఇండియాలో పర్యటిస్తున్న కెనడా ప్రధాని డీఫెన్‌బేకర్ వెంటవచ్చిన ఆయన సతి గత 19 వ తేదీన న్యూఢిల్లీలోని లేడీ ఇర్విన్ కాలేజిని సందర్శించారు

భూ ఖండాల రక్షణ

(3 వ పేజీ తరువాయి)

చెక్బంది స్వేచ్ఛాయుతంగా వుండాలా? నిర్బంధం చేయబడాలా? కొంత స్వేచ్ఛ కొంత నిర్బంధం వుండాలా? అనేది మొదటి సమస్య. భవిష్యత్తులో భూములు చిన్న చిన్న విభాగాలు చేయబడకుండా నిబంధన వుండవలసి వున్నదా? చెల్లాచెదరు కాకుండా నిషేధ ముంచవలసిన అవసర మున్నదా? అలా నియమా లుంచితే వాటివల్ల కలిగే ఫలిత మేమిటి? అనేది రెండవ సమస్య. ఈ చెక్బంది కయ్యే ఖర్చు ఎంత అవుతుంది? దాని నెవరు భరించాలి? అనేది మూడవ సమస్య.

మొదటి సమస్యను పూర్తిగా అర్థం చేసుకోవాలంటే చెక్బంది ఎలాగా చేస్తారు? అనే విషయాన్ని తెలుసుకోవాలి.

చెక్బంది నిర్వహించడానికి సాధారణంగా ఒక ఉద్యోగి నియమించబడుతాడు. ఇతణ్ణి కన్సాలిడేషన్ ఆఫీస రంటారు. వారు మొట్టమొదట గ్రామానికి వస్తారు. రైతుల్ని, గ్రామోద్యోగస్థుల్ని కలుసుకొంటారు. గ్రామం ప్లానును తీసుకొని పరిశీలిస్తారు. పట్టాదారుల పేర్లు, వారి భూములు, వాటి విస్తీర్ణం, వాటి శిస్తు, వాటి తరగతులు—ఈలాటి వివరా లన్నీ సేకరిస్తారు. ఆ పని పూర్తయిన తర్వాత గ్రామంలో వున్న రైతులకు భూముల మీద వున్న హక్కుల ననుసరించి ఒక లిస్టు తయారుచేస్తారు. అప్పుడు రైతు హక్కుల్ని ... ప్లాను తయారవుతుంది. ... ఆ భూములకు విలువలు నిర్ణయిస్తారు. ఒక్కొక్క రైతు కున్న భూములకు ఒక్కొక్క ఖాతా ఏర్పరచి, అందులో భూముల వివరాలను, వాటి విలువలను వ్రాసి, మొత్తం భూముల విస్తీర్ణాన్ని, వాటి మొత్తం విలువను ... చేస్తారు.

ఆ పని పూర్తి అవుతూనే గ్రామంలో పెద్ద భూఖండాన్ని తీసుకొని దాని యజమానుడైన రైతుకు ఇతరత్రా వున్న భూముల విలువకు సమానమైన భూమిని ఆ భూఖండం ప్రక్కన గుర్తిస్తారు. అసలు దానికంటె చిన్న భూఖండాన్ని తీసుకొని, దానిమీద యాజమాన్యం కలిగిన రైతుయొక్క తక్కిన భూములకు తగ్గట్టు దాని ప్రక్కనే కొంత భూమిని గుర్తిస్తారు. ఈవిధంగా గ్రామంలోని భూమినంతా పునర్విభజించి క్రొత్త ప్లాన్ తయారు చేస్తారు. ప్రప్రథమంలోనే గ్రామానికి కావలసిన భూములను, రోడ్లకు కావలసిన భూములను ప్రత్యేకిస్తారు. గ్రామం మొత్తం భూముల విస్తీర్ణంలో దానిని తగ్గిస్తారు. ఈలాగా ప్రత్యేకించబడిన భూముల విస్తీర్ణం ఎంత వుందో అంత విస్తీర్ణాన్ని, రైతుల భూముల విస్తీర్ణా న్ననుసరించి తగ్గించి వారికి రావలసిన భూములను లెక్కగట్టుతారు.

ఈవిధంగా భూములను పునర్వ్యవస్థీకరించినప్పుడు ముందు ఎంత భూమి వున్నదో అంత భూమి ప్రతి రైతుకూ రాకపోవచ్చు. అంతేగాక అంత విలువ గూడ రాకపోవచ్చు. విలువలో ఒక రైతుకు తగ్గినప్పుడు, ఆ డబ్బు ఏ రైతునుండి రాబట్టవలసి వున్నదో లెక్కలు గట్టి వ్రాసి వుంచుతారు.

ఈ పునర్వ్యవస్థీకరణ రైతులకు తెలిసేటట్లు గ్రామంలో ప్రకటిస్తారు. అది సరిగా లేకుంటే ఏ రైతైనా అపీలు చేసుకోవచ్చు. అపీలులో ఏ నిర్ణయం ... ఆ నిర్ణయం ప్రకారం రైతులు ... ఇదీ చెక్బంది విధానం.

... తరగతికి చెందిన ... భూములను ... (1) రెండు పంటలు పండే మాగాణి. (2) ఒక పంట పండే మాగాణి. (3) పల్లపు ... భూములు. (4) ఇతర భూములు. ఈవిధంగా గ్రామాన్ని విభజించి ప్లానులో గుర్తించి ఒక్కొక్క తరగతి భూములకు ప్రత్యేకమైన రంగు వేస్తారు. ఈ పద్ధతులన్నీ గూడ రైతులు ... తెలుసుకొంటారు.

ఇది చెక్బంది విధానమైనా ఆచరణలో ఈ విధానంలో ఎన్నో చిక్కులు వస్తున్నాయి. గ్రామాలలో ఈ నాలుగు తరగతుల భూములే గాక ... [illegible]

... [illegible]

మధ్యప్రదేశ్ శాసనం ప్రకారం, ఒక నిర్ణీతమైన విస్తీర్ణం భూమి గల ఏ ఇద్దరు రైతులైనా తమ భూములను చెక్బంది చేయవలసినదని కన్సాలిడేషన్ ఆఫీసరుకు పిటీషన్ పెట్టుకోవచ్చు. అప్పుడు వారి భూములు చెక్బంది చేయబడుతవి. అంతేగాక ఆ గ్రామంలో వున్న రైతులలో నూటికి 50 వంతులకు పైగా అర్జీ పెట్టుకొన్నప్పుడు, ఆ రైతులకు ఆ గ్రామంలో 2/3 భాగం కంటె ఎక్కువ భూమి వున్నప్పుడు మాత్రం చెక్బంది ఆ గ్రామంలో వున్న రైతు లందరికీ నిర్బంధంగా వర్తింప చేయబడుతుంది. లేకపోయినప్పుడు అది అర్జీలో సంతకం చేసిన వారికి మాత్రమే వర్తిస్తుంది.

ఈ శాసనంలో వాలవరకు రైతులకు స్వేచ్ఛ ఇవ్వబడింది. కొంతవరకు మాత్రమే ఇందులో నిర్బంధం ప్రవేశపెట్టబడింది. కొంతైనా నిర్బంధం లేకపోతే చెక్బంది త్వరితంగా సాగదనే ఈ నిర్బంధాన్ని శాసనంలో పొందుపరిచారు. ఈ శాసనంకంటె, జమ్మూ, కాశ్మీర్ సంస్థానంలో చేయబడిన శాసనంలో హెచ్చుగా స్వేచ్ఛ ఇవ్వబడింది. గ్రామంలో వున్న రైతులలో 2/3 కంటె హెచ్చుమంది అర్జీ పెట్టుకొంటేనే అంటేగాక ఆ రైతులకు గ్రామం మొత్తం భూములలో ¾ వంతు భూమి వుంటేనే మొత్తం గ్రామానికి చెక్బంది వర్తిస్తుంది. లేకుంటే అర్జీదారులకు మాత్రమే అది వర్తిస్తుంది. ఇది చాలా సమంజసంగా వున్నది. గ్రామంలో హెచ్చుమంది సమ్మతించని పనులు రైతులతో సమ్మతించనప్పుడు చెక్బంది నిర్బంధం అవసరం లేదు. అందుకోసం అభివృద్ధి ఆగిపోవలసిన అవసరం లేదు.

కాని గ్రామంలో వున్న రైతులలో చాలా భాగం చెక్బందికి ఒప్పుకోనప్పుడు కూడ అది నిర్బంధం చేయబడవలసిందేనా అనేది అసలైన ప్రశ్న. ఈనాడు హైదరాబాద్ శాసనంతో చెక్బంది రైతుల సమ్మతితో నిమిత్తం లేకుండా నిర్బంధం చేయబడింది. ప్రస్తుతం ఈ శాసనం రెండు తాలూకాలలో అమలు జరుపబడుతున్నది. ఇందువల్ల చిన్న చిన్న రైతు లెన్నో బాధలకు లోనవుతున్నారని తెలుస్తున్నది.

ఆచరణలో పెద్ద రైతులకే తెలంగాణాలో చెక్బంది లాభిస్తున్నది. పెద్ద పెద్ద రైతులకు సాధారణంగా మంచి నీటి వసతి వున్నచోట, సారవంతమైనచోట హెచ్చు భూము లుంటున్నవి. అందువల్ల వారి కెచ్చటైనా మరి కొన్ని పొలాలు నిలిచిపోయి వుంటే నాటి విలువ గల భూముల్ని ఈ పొలాం దగ్గరనే ఇప్పిస్తారు. వారి కిప్పించిన భూములు ముందు చిన్న చిన్న రైతులకు సంబంధించినవని అనుకొందాము. వారు ఆ పెద్ద రైతుల కితర ప్రదేశాలలో వున్న భూములకు బదిలీ చేయబడుతారు. చిన్న చిన్న రైతులకు విస్తీర్ణంలో హెచ్చు భూములు వచ్చినా అవి నిస్సారమైనవిగా, బవుడు భూములుగా, సరిగా పండని భూములుగా, నీరందని భూములుగా వుండిపోతున్నవి. అందువల్ల చిన్న చిన్న రైతులు చాల నష్టపడవలసి వస్తున్నది. నిర్బంధయుతమైన చెక్బంది ఎప్పు డెప్పుడు ప్రవేశపెట్టబడినదో ఆ రాష్ట్రా లన్నిటిలో చిన్న రైతులు నష్టపడినారు. వారిలో హెచ్చు అసంతృప్తి ఏర్పడింది. కాని ఎప్పు డెప్పుడు హెచ్చు స్వేచ్ఛ, కొంత నిర్బంధం అనుసరించబడిందో అప్పుడు పెద్ద రైతులు చిన్న రైతులతో ముందే రాజీ చేసుకోవలసి వచ్చింది. అందువల్ల చిన్న రైతులకు లాభం కలగడమే గాక వారిలో హెచ్చు సంతృప్తి కనబడింది. కనుక నిర్బంధయుతమైన చెక్బందివల్ల భూముల ఏకీకరణ త్వర త్వరగా సాగిపోవచ్చు నేమో గాని, అందువల్ల రైతులలో చాల అలజడి, అసంతృప్తి కలిగి చెక్బందియొక్క ఆశయమే తల్లక్రిందులైపోతుంది. సామాన్య జనాలలో నిరుత్సాహము ఏర్పడి ఉత్పత్తి కెంతో దెబ్బ తగులుతుంది. కాబట్టి మధ్యప్రదేశ్ శాసనం మన దేశానికి అర్హమైనదే గాని, హైదరాబాద్ శాసనం అనుసరించదగినది కాదు. గనుక ఆ శాసనాన్ని ఆంధ్రకు అనుసరింపు చేయరాదు.

అయితే ఇప్పుడు ... కూడ ... హైదరాబాద్ శాసనంలో రైతులకు స్వేచ్ఛ ... [illegible]

... [illegible]

కూడా హక్కు విడిపోవడాన్ని నిరోధించవచ్చునా? అనే ప్రశ్న మిగిలిపోతున్నది. మన దేశంలో వున్న వారసత్వపు హక్కులవల్ల భూమి విభాగాలు కాక తప్పదు. దీనిని నిరోధించక పోతే చెక్బంది చేయడంవల్ల లాభ మేమున్నది? అని చాలమంది వాదిస్తారు. ఈ వాదానికి బలం చేకూరడంవల్లనే బొంబాయి, హైదరాబాద్ తక్కిన రాష్ట్రాలలో ఈ భూముల విభాగాన్ని, భూములు చెల్లాచెదరు కావడాన్ని నిషేధిస్తూ శాసనాలు చేశారు. చెక్బందితోపాటు ఈ నిబంధనలు కూడ వీటిలో పొందుపరచబడినవి.

వారసత్వపు హక్కులను మార్చడానికి వీలు లేదు. కాని విభజన పద్ధతిని మార్చడానికి మాత్రం ప్రభుత్వానికి అధికార మున్నది గనుక పై శాసనాలలో ఇంతకంటె తక్కువ భూఖండాన్ని విభజించరాదని, భూములు విభజించ దలిస్తే రెవిన్యూబోర్డు వద్ద పర్మిషన్ తీసుకోవాలని, అలాటి విభజన నిర్ణయించిన విస్తీర్ణం కంటె తక్కువ వున్నప్పుడు ఆ విభజన చెల్లదని, అలాటి పరిస్థితుల్లో దానిమీద హక్కులు కలిగిన వారిలో కొందరు నష్ట పరిహారం తీసుకొని భూమిని తక్కినవారికి వదిలివేయాలని విధించబడి వున్నది.

ఏ భూఖండంగాని 8 ఎకరాల మెట్టకంటె తక్కువగా వుండగూడదని, 2 ఎకరాల మాగాణికంటె తక్కువగా వుండగూడదని, వాటిని విభజించగూడదని, అందులో హక్కు లున్న వారు నష్టపరిహారం తీసుకొని ఒక్కరికే హక్కులు వదలిపెట్టాలని ఈ శాసనాలు చెబుతున్నవి. ఒకవేళ ఎవ్వరూ అందు కొప్పుకోకపోతే అప్పుడు లాటరీ ద్వారా ఎవ రాభూమిని కలిగివుండవలెనో దానిని నిర్ణయించాలని వాటిలో చెప్పబడివున్నది. ఎవరైనా ఏ పొలాన్నయినా విక్రయించదలిస్తే, దానికి ప్రక్క నున్న రైతుకు, లేక ప్రభుత్వం నిర్దేశించిన వారికే విక్రయించాలని ఒక నిబంధన వుంది.

ఈ నిబంధనవల్ల భవిష్యత్తులో కూడ చెక్బంది ఫలితాలు తల్లక్రిందులు కాకుండా వుండగలుగుతవి. కాని దీనివల్ల ఒక దారుణమైన ఫలితం మాత్రం కలుగక మానదు. ప్రస్తుతం మన దేశంలో హెచ్చు జనాభా భూముల మీదనే ఆధారపడి వున్నారు. ప్రస్తుతం ప్రారంభిస్తున్న పరిశ్రమలు గాని, ప్రభుత్వం కల్పిస్తున్నపనులుగాని పెరుగుతున్నజనాభాకుమాత్రమే సరిపోతున్నది. కాని ప్రస్తుత మున్న నిరుద్యోగాన్ని తొలగించలేకున్నవి. ఈ పరిస్థితులలో ఈ నిబంధనలవల్ల చిన్న రైతులలో చాల మంది భూములను విడిచిపెట్టవలసి వస్తుంది. అప్పుడు వారికి వేరు వృత్తి లేకుండా పోతుంది. వారికి ఎచ్చే నష్ట పరిహారం వారికి మరొక వృత్తిని కల్పింపజాలదు. అందువల్ల లక్షల కొలది పేద రైతులు కూలీలుగా మారక తప్పదు. అందువల్ల దేశంలో వున్న నిరుద్యోగులలో చేరక తప్పదు. ఆ పరిస్థితి ఏర్పడితే దేశంలో అలజడి, ఆందోళన పెరుగక తప్పదు. ఈ పరిణామంవల్ల కలిగే విష ఫలితాలను గురించి అందరూ తీవ్రంగా ఆలోచించాలి. ఒక వైపున మంచి కలిగినా, మరొక వైపున అంతకంటె హెచ్చు చెడుగా కలుగుతున్నది. సంఘంలో హెచ్చు అసంతృప్తి, నిరుద్యోగం, దారిద్ర్యం ఏర్పడుతున్నది. కాబట్టి ఈ నిబంధనలు వుంచవలసి వున్నదో లేదో బాగుగా పరిశీలించాలి. అలా కాకుండా హైదరాబాద్ శాసనాన్ని ఉన్న దున్నట్లుగా ఆంధ్రకు వర్తింపజేయడం ఏమాత్రం మంచిది గాదు.

మూడవ సమస్య: ఈ చెక్బందిని అమలు పరచడాని కయ్యే ఖర్చునకు సంబంధించినది. అన్ని రాష్ట్రాలలోనూ చెక్బందిని నిర్వహించడానికి చాల హెచ్చు ఖర్చవుతున్నది. కొన్ని రాష్ట్రాలలో కొన్ని కోట్ల రూపాయలు గూడ ఖర్చవుతున్నది. ఒక ఎకరాకు 4 రూపాయల నుండి 15 రూపాయల వరకు ఈ ఖర్చు జరుగుతున్నది. అన్ని రాష్ట్రాలలోను ఈ ఖర్చు రైతులే భరిస్తున్నారు. రైతు లివ్వకపోతే శిస్తును వసూలు చేసిన విధంగా నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. హైదరాబాద్‌లో సర్వే గూడ చేయవలసి రావడంలో ఎకరాకు 20 రూపాయల వరకు కావచ్చునని ఎంచబడుతున్నది. ఇలా వున్నప్పుడు ఆంధ్రకు ఆ శాసనాన్ని అనువర్తింపచేస్తే చెక్బంది కయ్యే ఖర్చును ఇప్పటి రైతులు గూడ భరించవలసి వస్తుంది. ఇప్పటికే హెచ్చిన శిస్తుల భారంతో సతమతమౌతున్న రైతులు ఈ ఖర్చులను కూడ భరించవలసి వస్తే ఇక చెప్ప వలసినదే లేదు.

చెక్బంది స్వేచ్ఛాపూర్వకమైతే రైతులను ఖర్చు భరించమన్నా అంతగా నొచ్చుకొనక పోవచ్చు. ... [illegible] ... పరిస్థితి ఎలా వుంటుందో పరిశీలించవలసి వున్నది. ... [illegible]

... [illegible] ... భూము లెన్ని ... ఇటీవలి ... భూములను ... [illegible] ... ప్రస్తుతం ... సరిగా పరిశీలించకుండా, ... ఈ వ్యవసాయ ... ఏ శాసనం

చేసినా రైతులు తల్లక్రిందులు కాక మానరు. వ్యవసాయ రంగంలో కల్లోలం రాక తప్పదు. కాబట్టి ఈ శాసనమే గాదు—ఏ శాసనం చేసినా రైతుల అనుభవాన్ని కొంతైనా ఉపయోగించుకోవడం మంచిది. లేకుంటే ఫలితం లేకపోగా ప్రమాదం గూడ కలిగితే కలుగవచ్చు. అందువల్ల పై పై మెరుగులను బట్టి కాక, ఆచరణ యోగ్యమైనదా, లేదా అనే అంశాన్ని బట్టి శాసనాలు చేస్తే మంచిది. "హైదరాబాద్ ప్రివెన్షన్ ఆఫ్ ఫ్రాగ్మెంటేషన్ అండ్ కన్సాలిడేషన్ ఆఫ్ హోల్డింగ్"యాక్టును ఈ దృష్టితో అందరూ పరిశీలించాలని, ఆంధ్రకు దాని నను వర్తింపజేసేటప్పుడు అందులో వున్న లోపాలను సవరించాలని నా అభిప్రాయం.

అనంతపురంలో సాంస్కృతిక వారోత్సవాలు

ఇంజనీరింగ్ కాలేజీ ఆంధ్ర విజ్ఞానసమితి ఆధ్వర్యాన

అనంతపురం, నవంబర్ 18—ఇంజనీరింగ్ కళాశాల ఆంధ్ర విజ్ఞాన సమితి తరఫున సాంస్కృతిక వారోత్సవాలు, సాహిత్య చర్చలు, నాటికలు, నృత్య ప్రదర్శనాలతో 12 వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు జరిగినవి.

12 వ తేదీ సాయంకాలం శ్రీ యం. రామారావు నాయుడుగారు (రిజిస్ట్రారు, శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ) ప్రారంభోత్సవం చేశారు. పిదప సమితి పోషకులు శ్రీ పి. ఎస్. దామోదరంగారు అతిథులను సభకు పరిచయం చేశారు. తర్వాత శ్రీ నటరాజ రామకృష్ణగారు "భరతనాట్యము అభినయము"ను గూర్చి ఉపన్యసించారు. ఈయన భరతనాట్యం, కథాకళి, మణిపురి, కథక్ సంప్రదాయాలను గురించి వివరంగా చెప్పారు. తర్వాత హితశ్రీగారి "సహాయులు" అను నాటిక కళాశాల విద్యార్థులచే ప్రదర్శింపబడింది.

13 వ తేదీ సాయంకాలం శ్రీ కాకోజీగారు "నా గొడవ"ను గురించి చర్చించారు. తన కృతి 'నా గొడవ'నుండి కొన్ని ఘట్టాలు చదివి వినిపించారు. కుమారి సాయిలీల నృత్య ప్రదర్శనము తర్వాత విద్యార్థులు "సుచిత్ర ప్రణయం", "వారసత్వం" నాటికలను ప్రదర్శించారు.

14 వ తేదీ శ్రీ బెళ్ళూరి, శ్రీనివాసమూర్తిగారు 'తపోవనము'లోని కొన్ని ఘట్టాలు గానం చేశారు. పిదప శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులుగారు "రాయలనాటి హాస్యము"ను గూర్చి రాయలనాటి పుష్పలావికలను, పాండురంగ మాహాత్మ్యములోని నిగమ శర్మోపాఖ్యానమును గూర్చి సోదాహరణంగా ఉపన్యసించారు. ఆముక్తమాల్యదలోని "తల బక్షచ్ఛట గుక్కి" మరియు "అన్నాతి గూడ హరుడవు" అన్న పద్యాలలోని హాస్యాన్ని వివరించారు. తర్వాత 'శివతాండవము'ను మధురముగ గానము చేశారు. పిదప తను ప్రస్తుతము వ్రాయుచున్న గేయాలు కొన్నింటిని వినిపించారు. నాడు ఇంజనీరింగు కాలేజి విద్యార్థులు "స్వయంవరం" అను నాటికను ప్రదర్శించారు.

15 వ తేదీ ఉదయం శ్రీ దివాకర్ల వేంకటావధాని గారు "శ్రీనాథకవి పోదాహరణంగా ఉపన్యసించారు. శ్రీనాథుని "తొలకరిమించు దీవెగతి", "అక్షయ్యంబగు సాంపరాయని తెలుంగా—ధీశ" మున్నగు పద్యములను వివరించారు. తర్వాత శ్రీనాథుని ఔచిత్యం, ప్రౌఢత్వం రసపోషణను గూర్చి ముచ్చటించారు. మధ్యాహ్నం 2 గంటలకు సంగీతపు మరియు వక్తృత్వపు పోటీలు జరిగినవి.

సాయంకాలం శ్రీ ఉష శ్రీగారు "భారతములోని మానవత్వము"ను గూర్చి నిరాఘాటముగ ఉపన్యసించారు. తర్వాత శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవిగారు 'ఏకాంకికల'ను గూర్చి ప్రసంగించారు. తర్వాత శ్రీ టి. ఎస్. రాఘవన్ బి. గారు లలిత సంగీతముతో ప్రేక్షకులను ముగ్ధుల గావించిరి. కుమారి అచ్యుత నాట్యము, కళాకారులు (ఇసుకపల్లి దక్షిణామూర్తి) అను నాటిక ప్రదర్శింపబడింది.

ప్రతిదినం ఉపన్యాసకులను విద్యార్థి అధ్యక్షుడు కరణం, సుదర్శనం సభకు చక్కగా పరిచయం చేశారు. ప్రతిరోజు కార్యదర్శి నగరి రంగయ్య ఉపన్యాసకులకు తోడ్పడిన గురువర్యులకు, సహకరించిన విద్యార్థులకు వందన సమర్పణ చేశారు.

సాంస్కృతిక వారోత్సవాలు జయప్రదంగా ముగిసినవి.

కాకినాడలో మెడికల్ ఎగ్జిబిషన్

ముఖ్యమంత్రి అధ్యక్షతను సభ

(మన విలేకరి)

కాకినాడ, నవంబర్ 18—కాకినాడ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చెయ్యబడిన ఎగ్జిబిషన్‌కు నిన్న ఉదయం పార్లమెంటు సభ్యుడు కర్నల్ డి. ఎస్. రాజుగారు ప్రారంభోత్సవం చేశారు.

ఎగ్జిబిషన్‌ముఖద్వారం చాలా ఆకర్షణీయంగా తయారుచేశారు. వేలాది జనం ఉత్సాహంగా ఈ ఎగ్జిబిషన్‌ను చూస్తున్నారు.

ఈ సందర్భంగా సాయంకాలం బహిరంగసభ జరిగింది. సభకు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ దయానంద సరస్వతి ముఖ్యమంత్రికి, మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ మేజర్ కె. ఎస్. రావుకూ స్వాగతం చెప్పారు.

వార్షికోత్సవ సందర్భంగా జరిగిన ఆటల పోటీలలో నెగ్గినవారికి కలెక్టర్ సతీమణి శ్రీమతి సుగుణ ప్రతాపరెడ్డి గారు బహుమతులు ప్రసాదించారు. డాక్టర్ పి.వి. ఎస్. రాజుగారు వందన సమర్పణ చేశారు.

మధురై, నవంబర్ 21—ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్‌కు చెందిన విమానం నిన్న తిరువేంద్రంలో ఆగిపోయి, నేటి మధ్యాహ్నం ఇక్కడికి చేరింది.

నేటి పుదయం ఇక్కడికి మద్రాసు నుంచి రావలసిన ఒక మెయిల్‌బండి కూడా ఇంతవరకు రాలేదు.

భాషల అభ్యసనానికి ప్రోత్సాహం అవశ్యకత

హైదరాబాద్ సభలో విద్యా మంత్రి వివరణ

హైదరాబాద్, నవంబర్ 20—ఆంధ్ర ప్రదేశ్ విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు నేడిక్కడ మాట్లాడుతూ, ప్రతి వ్యక్తీ శాస్త్ర విజ్ఞానంలో ఆసక్తి చూపుతున్న ఈ యుగంలో భాషాధ్యయనానికి ప్రోత్సాహ మివ్వడం కూడా అత్యవసరమని పేర్కొన్నారు.

మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు ఇక్కడ ప్రాచ్య భాషా కళాశాలకు ప్రారంభోత్సవం చేస్తూ, దేశంలో భారతీయ భాషల అధ్యయనానికి ప్రోత్సాహమివ్వడం అత్యంతావశ్యక మన్నారు.

ఈ కళాశాలను స్థానిక వారి ప్రచారిణీ ఆనాథపిహారారు ఏర్పాటు చేశారు. ఈ కళాశాలలో సాయంకాలం 6 గంటలనుంచి 8 గంటలవరకు తరగతు లుంటాయి. సంస్కృతం, హిందీ, తెలుగు, ఉర్దూ భాషలు బోధింపబడుతవి. ఈ కళాశాలలో 70 మంది విద్యార్థులు, 17 మంది అధ్యాపకులు వారు.

ప్రాచ్యభాషాభ్యసనలో ... పట్టాభి రామారావుగారు ... తోనే కాక హిందీ సమేతంగా భారతీయ భాషలకు మాతృకమైన సంస్కృతంలో కూడా తగు ప్రావీణ్యాన్ని పొందడం అత్యవసర మన్నారు.

ఈ సంస్థ నిర్వాహకుల కృషిని ఆయన ప్రశంసించారు.

రాత్రి పాఠశాలలు, కళాశాలలు అత్యంత ప్రయోజనకరమైనవని, వాటిని ప్రోత్సహించడం అవసరమని, ఇట్టి రాత్రి కళాశాలలను విశ్వ విద్యాలయంవారు ప్రోత్సహించగలరని ఆశిస్తున్నానని ఆయన తెలిపారు.

ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు

హైదరాబాద్, నవంబర్ 20—కర్నూలులోని గవర్నమెంట్ ప్రెస్‌లో డిసెంబర్ 29 వ తేదీ నుంచి జనవరి 2 వ తేదీ వరకు ప్రింటింగ్‌లో ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు జరుగగలవని, ఈ పరీక్షలకు హాజరుకాగల అభ్యర్థుల హాల్ టిక్కెట్లు కర్నూలు గవర్నమెంట్ ప్రెస్, ప్రింటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్‌కు పంపబడగలవని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ ప్రకటిస్తున్నారు.

ఉద్యోగులు

హైదరాబాద్, నవంబర్ 20—ఏలూరు జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసర్‌కు పరసనల్ అసిస్టెంట్ శ్రీ వి. రాఘవకృష్ణారావు సెలవుపై ... ఆదిలాబాద్ జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసర్‌గా బదిలీ చేయబడ్డారు.

నరసరావుపేటలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు హెల్త్ ఆఫీసర్ శ్రీ జి. ... విజయపురిలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ పదవిని అదనపు చార్జీగా నిర్వహిస్తారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ టి. ఎస్. గణపతి రాజీనామా చేశారు.

నిర్మలలో అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ అరిఫుద్దీన్ ... లో ... మెడికల్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేయబడ్డారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ సయ్యద్ అహమ్మద్ మొహియుద్దీన్ నిర్మలలో అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్‌గా నియమింపబడ్డారు.

డాక్టర్ వై. రామారావు గుంటూరులోని గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో ఆయుర్వేద్ల వరకు అదనపు అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్‌గా (సర్జరీ) నియమితులైనారు.

డాక్టర్ టి. కోటేశ్వరరావు గుంటూరులోని గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో ఆయుర్వేద్ల వరకు అదనపు అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్‌గా (మెడిసిన్) నియమితులైనారు.

డాక్టర్ ఓ. రామారావు గుంటూరులోని గవర్నమెంట్ హెడ్‌క్వార్టర్స్ ఆస్పత్రిలో అదనపు అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ (అబ్‌స్టెట్రిక్స్ గైనకాలజీ) గా ఆయుర్వేద్లవరకు నియమితులైనారు.

హైదరాబాద్‌లోని ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ ఆఫీసులో మెడికల్ స్టాటిస్టిషియన్ డాక్టర్ ఆర్. డి. మోహానకు నవంబర్ 17 వ తేదీ నుంచి డిసెంబర్ 16 వ తేదీ వరకు సెలవు మంజూరు చేయబడింది.

హైదరాబాద్‌లో ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మల్లికార్జునరావు రీసెర్చి ఆఫీసర్‌గా నియమితులైనారు.

తిరువేంద్రం, నవంబర్ 20— ఆయుర్వేదంలో డిగ్రీలు, డిప్లొమాలు పొందినవారు శస్త్ర చికిత్సకు కూడా పూనుకొనడానికి అనుమతించే రాష్ట్ర ప్రభుత్వం శాసనం విషయంలో ప్రస్తుతం తొందరపడక ఆగవలసిందని కేంద్ర ప్రభుత్వం కేరళ ప్రభుత్వానికి సలహా యిచ్చినట్లు కేరళ ఆరోగ్య మంత్రి డాక్టర్ ఏ. ఆర్. మీనన్ నేడు అన్నారు.

నాణ్యతకు
నమ్మకమైన స్థలము
వజ్రములు, వెండి, బంగారు
నాజూకు వస్తువులు

బూపాలాల్ & కో

ఫోన్ 2696 | స్థాపితము: 1910. మద్రాసు-3. | GRAM: NECKLACE

నాణ్యమైన **జన్‌సేవక్**
బిల్డర్స్ - హార్డ్ వేర్ ఇంకను
తాళాలు

మార్కెటింగు చేయువారు:
నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (ఢిల్లీ)
ప్రైవేట్ లిమిటెడ్
61. సుందర్ నగర్, న్యూ ఢిల్లీ. (ఇండియా గవర్నమెంటు సంస్థ)

వ్యాపార లోగట్టాలకు డీలర్లు దిగువ అడ్రెసుకు వ్రాయండి:
నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (ఢిల్లీ)
ప్రైవేట్ లిమిటెడ్,
ప్రీమియర్ నగర్, ఆలీఘర్.

నైనోల్

కంటినొప్పులు, మరియు అనేక కంటి వ్యాధులకు లాభకరమైన ఔషధము, లక్షలాదిమందిలాభము పొందుచున్నారు =

నైనోల్ కాజల్

కండ్లను మంచిగా మరియు సుందరముగా చేయును

ఢిల్లీ కెమికల్స్ - 8 - దరియాగంజ్ - ఢిల్లీ

ఆల్ ఇండియా డిస్ట్రిబ్యూటర్స్:- నూతన్ ట్రేడర్స్-8-దరియాగంజ్ ఢిల్లీ

Probhat Pub.

మద్రాసు సిటీ మధ్యలో

హోటల్ ఎయిర్‌లైన్స్

మద్రాస్, మౌంట్‌రోడ్డు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా

* మద్రాసునగరం మధ్యలో స్థాపించబడి, అన్ని వ్యాపార సంస్థలు, ప్రభుత్వ కార్యాలయములు, థియేటర్లు, రైల్వే టర్మినల్సుకు మిక్కిలి దగ్గరగా వున్నది. వాటికి వెళ్ళుటకు రవాణా వసతులు కలవు.
* హాయిగా సుఖప్రదమైన వసతి ఏర్పాట్లు—అతి ఎయిర్ కండిషన్ రూములు—ప్రత్యేకమైన శాకాహార భోజన వసతులు కలవు.

టెలిఫోన్: 84170

సంగ్రహ ప్రకటనలు

ప్రింటింగ్ ప్రెస్ అమ్మకము

ఓకి క్రౌన్ ఫోలియో, డబుల్ క్రౌన్ 24 సైజులు జపాన్ కట్టింగ్ మెషిన్, దానికి సంబంధించిన 2 అదనపు కంపెనీ కత్తులు, పెర్ఫొరేటింగ్ మెషిన్, రూలింగ్ మెషిన్, కార్డు నెంబరింగ్ మెషిన్లు కలవు. అన్నీ మంచి స్థితిలో యున్నవి. 80 ఫాంట్లు, తెలుగు టైపు కేసులు, ప్రెస్ కొరకు కావలసిన అన్ని యితర సామగ్రి అమర్చబడియున్నవి. కొనదలచినవారు వెంటనే ఒకసారి వచ్చి చూడవలసినదిగా కోరుచున్నాము.

శ్రీ కన్యాకా ప్రింటర్సు, [illegible]

ఉంగరాల జుట్టు

రఫ జుట్టును పుంగరాలుగాను అందముగాను చేయును. తెలుపు, చుండ్రు, పేను కొరుకు పోగొట్టును. కర్లింగ్ హెయిర్ ఆయిల్ సీసా రు. 5/—లు. కర్లింగ్ ప్రొడక్ట్సు, [illegible]

ప్రకటన

ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజి, [illegible]

టి. ఇ. డీగ్రీకు ప్రభుత్వము చే ఎ. ఎమ్. ఐ. ఇ. సెక్షన్ ఎ. (సివిల్, మెకానికల్) పరీక్షకు విద్యార్థులను సిద్ధము చేయబడును. ఈ నెల 30 వ తేదీ వరకు అడ్మిషను గలదు. రు. 1—పంపి ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారములు పొందవచ్చును. (ప్రిన్సిపాలు)

మీ అభిమాన సినిమాతారల ఒరిజినల్ ఫొటోలు అందమైన పోజులలో, ఏ రకములైన 6 ఒకటికి రు. 3, డజను 1 కి రు. 5. పోస్టేజి అదనం. పిపి స్టార్సు ఫొటో డిస్ట్రిబ్యూటర్సు, తెనాలి.

జ్యోతిష్యం

మీ ప్రశ్నలు వ్రాసి కవరులో వేసి మీ పేరు వ్రాసి కవరు విప్పకనే సరియైన ఫలితములు తెలుపబడును. మీ కవరుతోపాటు చేర్చి వి. పి. చేయుటకు రు 2/— .

శ్రీ దేవి ప్రసన్న, బెంగుళూరు—2.

అమ్మకము

[illegible] లో ఉన్న [illegible] అమ్మబడును. [illegible] 15-12-58 లోగా అభ్యర్థనలు కోరబడుచున్నవి.

శిక్షణ ఇవ్వబడును

ఎస్. ఎల్. సి. లేక హెచ్. ఎస్. ఎ. పాస్ అయిన విద్యార్థులకు టెలిగ్రాఫిస్టులుగను, [illegible] ఆపరేటర్లుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను శిక్షణ యివ్వబడును. పూర్తి వివరములకు పై విలాసమునకు వ్రాయండి.

ఆంధ్రా టెలిగ్రాఫ్ అండ్ వైర్‌లెస్ ట్రెయినింగ్ కాలేజి, పాతగుంటూరు, గుంటూరు—1.

టెండరు నోటీసు

భీమవరము పంచాయతి

గుంటూరు జిల్లా, సత్తెనపల్లి తాలూకా, [illegible] పంచాయతీ [illegible] 4—12—58 తేదీ సా. 4 గంటల వరకు యీ దిగువ పనులకు టెండర్లు తీసికొనబడును. టెండర్లు అదే రోజున సా. 4—30 గంటలకు తెరవబడును. [illegible] వివరములు ఆఫీసు పనివేళలో తెలిసికొనవచ్చును.

భీమవరమునుండి సత్తెనపల్లి వెళ్ళు [illegible] కల్వర్టు. (Half-Grant Work)

ఎస్టిమేటు విలువ రు. 8,000/—

డిపాజిట్టు రు. 400/—

[illegible] ప్రెసిడెంటు.

కలిదిండి పంచాయితి

కృష్ణాజిల్లా, కైకలూరు తాలూకా, కలిదిండి పంచాయితీ ఎక్జిక్యూటివ్ యీ క్రింద వ్రాయబడిన పనులకు టెండర్లు ఆహ్వానిస్తున్నారు. టెండర్లు 6—12—58 తేదీ సా. 3 గంటలకు లోపల పంచాయతి ఎక్జిక్యూటివ్ ఆఫీసరు గారికి అందజేయవలెను. [illegible] మిగతా వివరములు ఆఫీసు పనివేళలో తెలిసికొనవచ్చును.

1. కోట కలిదిండి గ్రామములో [illegible] పాలెము [illegible] వరకు రోడ్డు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 7,650/—
   కట్టవలసిన ధరావతు రు. 385/—
2. పేట కలిదిండిలో [illegible] వరకు రోడ్డు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 4,150/—
   కట్టవలసిన ధరావతు రు. 210/—
3. [illegible] వరకు రోడ్డు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 3,600/—
   కట్టవలసిన ధరావతు రు. 180/—
4. [illegible]
   ఎస్టిమేటు మొత్తం రు. 850/—
   కట్టవలసిన ధరావతు రు. 45/—

(సం) కాకి సుబ్బయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

క్రీడాలోకం

వెస్ట్ ఇండీస్ మహారాష్ట్ర జట్టుల క్రికెట్ పోటీ "డ్రా"

నాగపూర్ ప్రతిభ

పోలాపూర్, నవంబర్ 21 వెస్ట్ ఇండీస్—మహారాష్ట్ర జట్లకు మూడు రోజుల యిక్కడ జరిగిన క్రికెట్ పోటీ "డ్రా"గా అంతమైనది. [illegible] వెస్ట్ ఇండీస్: మొదటి ఇన్నింగ్స్—అయిదు వికెట్లకు "డిక్లేర్" చేయగా 312.

మహారాష్ట్ర: మొదటి ఇన్నింగ్స్—183.

వెస్ట్ ఇండీస్: రెండవ ఇన్నింగ్స్ రెండు వికెట్లకు "డిక్లేర్" చేయగా 193.

మహారాష్ట్ర: రెండవ ఇన్నింగ్స్ ఆరు వికెట్లకు 199.

రంజీపోటీలో గుజరాత్‌పై బరోడా గెలుపు

అహమ్మదాబాద్, నవంబర్ 20—క్రికెట్ [illegible] రంజీ ట్రోఫీ పోటీలో [illegible] గుజరాత్‌ను 10 వికెట్ల తేడాతో ఓడించింది.

మద్రాసులో క్రామర్ బృందం పోటీలు

సోమవారంనాడు

మద్రాసు, నవంబర్ 21—నేడు ఢిల్లీలో "క్రామర్ బృందం" పాల్గొన్న ఎగ్జిబిషన్ టెన్నిస్ పోటీలో కెన్ రోజ్‌వాల్ (ఆస్ట్రేలియా) ఫ్రాంక్ సెడ్జ్‌మన్‌ను (ఆస్ట్రేలియా) 9—7, 6—1 గేములలో ఓడించారు. టోనీ ట్రాబర్ట్ (అమెరికా) పంచోగొంజాలెస్ (అమెరికా) విజయ మొందగా డబుల్స్ పోటీలో సెడ్జ్‌మన్, రోజ్‌వాల్‌లు ట్రాబర్ట్, గొంజాలెస్‌లను 6—2, 6—2 గేములలో 30 నిమిషాలలో ఓడించి వేశారు.

24 వ తేదీన సోమవారం మద్రాసులోని ఎగ్మూర్ స్టేడియమ్‌లో ఎగ్జిబిషన్ పోటీలు జరుపుతారు. దక్షిణ భారత టెన్నిస్ అసోసియేషన్ ఏర్పాటు చేసింది.

ప్రపంచం బిలియర్డ్స్ పోటీలు

జోన్స్ ఒకేసారి 324 పాయింట్లు సాధించిన వైనం

కలకత్తా, నవంబర్ 21—ప్రపంచ అమెచ్యూర్ బిలియర్డ్స్ పోటీలో భారతీయ ఆటగాళ్లలో ప్రథమస్థానంలో ఉన్న శ్రీ విల్సన్ జోన్స్, ఇక్కడ ఆటలో హ్యూగ్ హార్‌నను 2619—827 పాయింట్లతో ఓడించారు.

శ్రీ జోన్స్ ఒక "బ్రేక్"లో (అవకాశంలో) 324 పాయింట్లు సాధించారు. 15 నిమిషాల 51 సెకండ్లలో ఇన్ని పాయింట్లు సంపాదించారు.

ఆంధ్ర షటిల్‌కాక్ బాడ్మింటన్ టీమ్

జాతీయ పోటీలకు ఎన్నిక

హైదరాబాద్, నవంబర్ 21—డిసెంబర్ ఆరవ తేదీనుంచి 15 వ తేదీవరకు గౌహతిలో జరుగనున్న జాతీయ షటిల్‌కాక్ బాడ్మింటన్ పోటీలకు క్రింది జట్టును ఎన్నుకొన్నట్లు ఆంధ్రప్రదేశ్ బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎల్. ఎస్. గుప్త ప్రకటించారు.

రషీద్ ఫరూకీ (కెప్టెన్, మేనేజర్) ఎమ్. ఎస్. సింట్, సిరాజుద్దీన్ గిర్, కుమారి ఫరీదాబేగ్, మిస్టర్ మహమూద్, మిస్ శివారెడ్డి.

హాకీ ఫెడరేషన్ టీము విజయం

బొంబాయి, గుజరాత్‌లపై

బొంబాయి, నవంబర్ 20—మంగళవారం రాత్రి విద్యుద్దీప కాంతిలో ఇక్కడ జరిగిన హాకీ పోటీలో ఇండియా హాకీ ఫెడరేషన్ టీము బొంబాయి ఎలెవెన్‌ను ఒకటి గోలులో ఓడించింది.

రెండు జట్ల ఆటగాళ్ల పేర్లివి:

ఫెడరేషన్: లక్ష్మణ్, మూర్తి, పృథ్వీపాల్, నాటి, సివిల్, భగవాన్‌దాస్, బోగీందర్, అరోరా, ఉద్ధమ్, రామనాథ్, దావస్.

బొంబాయి: [illegible]

నేడు బరోడాలో ఫెడరేషన్ టీము గుజరాత్ ఎలెవెన్‌పై 4—1 గోలులతో విజయ మొందింది.

హోల్‌వాల్ట్‌లో కొత్త ప్రమాణం

జలంధర్, నవంబర్ 19—15 వ తేదీన ఇక్కడ జరిగిన పోటీలో [illegible] కానిస్టేబుల్ [illegible] 12 అడుగుల 5 3/5 అంగుళాల ఎత్తు ఎగిరి మొత్తం భారతదేశానికే కొత్త ప్రమాణం సాధించాడు.

పటియాలాలో [illegible] 1,500 మీటర్ల [illegible] 4.2 సెకండ్లలో [illegible] కొత్త అఖిలభారత ప్రమాణం నెలకొల్పారు.

'పంటల న్యాయమైన ధరలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి'

అధికోత్పత్తిని క్రియారూపంలో ప్రోత్సహించాలని శ్రీ ఎన్. జి. రంగా ప్రసంగం

విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ధాన్యం ఉత్పత్తిదారుల మహాసభ ప్రారంభోత్సవం

విజయవాడ, నవంబర్ 21—"ఆహార ధాన్యాల ఉత్పత్తి పెంపకు రైతుల క్షేమంకొరకు ప్రభుత్వం అధికోత్పత్తి, ఆహార ధాన్యాల ధరలను తగ్గించకుండా కోరుతున్నారు." పంటల తగ్గింపు సాధ్యపడాలంటే రైతులకు ప్రభుత్వం తన ప్రత్యేక రక్షణను చూపి కొనటం అత్యంతముఖ్యం. రైతులను అనవసరంగా రైతులను విరోధులుగా చూడరాదు" అని శ్రీ ఎన్. జి. రంగాగారు నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ ధాన్యం ఉత్పత్తిదారుల మహాసభను ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు. ఆ ఉపన్యాసంలో యింకా క్రింది విషయాలు చెప్పారు:

"ఆహార ధాన్యాలు తక్కువగా పండుతున్నాయని ప్రభుత్వం రైతులను నిందించడం సమంజసం కాదు. అధికోత్పత్తికి కావలసిన సౌకర్యాలను గురించి వివిధ కమిషన్‌లు, కమిటీలు చేసిన సిఫారసులను, సూచనలను ప్రభుత్వం అమలు జరపలేదు. విద్యుచ్ఛక్తి, గోడౌనులకు లాభసాటి ధర, ప్రోత్సాహకరంగా ఉండే ఏదైనా పనిని విధించడం అవసరం. పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు, పారిశ్రామికులకు ప్రోత్సాహం కలిగించడం అధికోత్పత్తికి అవసరమన్న విషయం ప్రభుత్వం గుర్తించింది. కాని, వ్యవసాయం విషయంలో ఆ విషయమై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది. ఇప్పటికి పరిశ్రమలు సమం మేలికి పైగా రైతులే.

"కొనుగోలుదారులకు రైతులను గురించి ఆలోచించే కాలం కలిగించాటానికి కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నవి. ఈ విషయమై నేనొక్క విషయం చెప్పదలచుకున్నాను. ఇతర వృత్తులవారు తమ ఉద్యోగాల, వృత్తుల అభివృద్ధి కోరుతూ, తమ సొంత వ్యాపారాలకు కోరే సదుపాయాలను కూడా రైతులు కోరుతున్నారు. కాని, రైతులకే మంచి కావాలంటే వారు పండించే ధాన్యాలకు ఎక్కువ ధరలు కోరటమేమిటి అని కోరడం లేదని భావించి చెబుతున్నారు. రైతులు కూడా ధరల స్థిరీకరణ కోరుతున్నారు. కొనుగోలుదారులు చెల్లించే ధరలకు తమకు ముట్టే ధరకు మధ్య వ్యత్యాసాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలని రైతులు ఆశిస్తున్నారని కొనుగోలుదారులకు నేను స్పష్టపరుస్తున్నాను. రైతులు మితిమీరిన లాభాలు కోరేవారు కారు. వారు వ్యాపారం చేసేవారు కూడా కారు. మార్కెట్ ధరల ఆటుపోటుల వల్ల దెబ్బతినకుండా వుండాలని మాత్రమే రైతులు వాంఛిస్తున్నారు.

"రైతులు మిత్రులేగాని శత్రువులు కారు. పంటలకు సేవ చెయ్యడంలో రైతులు ప్రభుత్వంతో సహకరించేవారేనని ప్రభుత్వం గుర్తించాలి.

"పంటల అమ్మకమప్పుడు తమ పంటలను స్వయంగా అమ్మలేక, పలుకుబడి ద్వారా అమ్ముతున్నారు. వాన నమ్మకం తమకు కలగాలని రైతుల అభిలషిస్తున్నారు, తమ పంటలకు కొనుగోలుదారుల దగ్గరనుంచి తీసుకొనే ధనాన్ని కో—ఆపరేటివ్ డిపాజిట్ల పద్ధతిని అనుసరించి వ్యాయంగా పంచి పెట్టాలని రైతులు కోరుతున్నారు.

"రైతులవద్ద ధాన్యం కొనుగోలుచేసే సంస్థ లాభదృష్టిలో వ్యవహరించరాదు. కేవలం రైతు లోకానికి మేలు చెయ్యడంకోసం పనిచేసే సంస్థగా అది పని చెయ్యాలి.

"సామూహికంగా [illegible] ధాన్యం ఆధారంగా ధరలకు హామీ ప్రభుత్వం ఇవ్వనిదే వ్యవసాయానికి ఆకర్షణ లేదు. ప్రభుత్వం ఈ సూత్రాన్ని అంగీకరించినదేగాని, యిందుకు కేటాయించిన 25 కోట్ల రూపాయలు విదేశాలనుంచి హెచ్చు ధరలకు ధాన్యం దిగుమతి చేసుకొని, వాటిని ఆ డిపోలద్వారా అమ్మడం వల్ల ఖర్చు చెయ్యడానికి వినియోగిస్తున్నది. ఇది రైతు క్షేమానికి విఘాతం కలిగించే విధానం. ఈ విధానంవల్ల మన దేశంలో ధాన్యం ధరలు సర్వత్రా తక్కువ స్థితిలోనే వుండవలసివస్తున్నది. ఇది రైతులకు నష్టం. ఇట్టి సంఘ విద్రోహకరమైన ప్రభుత్వ విధానానికి రైతులు విముఖులు. మన కొనుగోలుదారులు కూడా ఈ విధానాన్ని ప్రతిఘటించాలి. ఈ విధానం రైతులకు నిరుత్సాహాన్ని కలిగిస్తుంది. అధికోత్పత్తి సాధించడానికి ప్రోత్సాహం కలిగించడంలేదు.

"ప్రభుత్వ సబ్సిడీ విధానాన్ని మార్పు చెయ్యవలసివున్నది. సబ్సిడీ సొమ్ము 25 కోట్ల రూపాయలను మూడు రెట్లు పెంచవలసివున్నది. ఈ సొమ్ము మన దేశంలో రైతులవద్దనుంచి రైతులకు లాభసాటియైన ధరలకు ధాన్యం కొనుగోలు చెయ్యడానికి వినియోగించాలి. పేదవారలకు ఆ ధాన్యాన్ని చౌకగా అమ్మించాలి. ప్రభుత్వం ఈ పని చెయ్యకుండా వ్యయం ప్రయాసలతో సాగించే అధికోత్పత్తి ప్రచార కార్యక్రమాలన్నీ నిష్ఫలం కాకతప్పదని నేను హెచ్చరిక చేస్తున్నాను. ఇట్టి ప్రచారంవల్ల కొనుగోలుదారులకు గాని, ఉత్పత్తిదారులకుగాని, జాతికిగాని కలుగగల ప్రయోజనం లేదు.

"ఇటీవల ప్లానింగ్ కమిషన్ సిఫారసులపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల్ని రైతులకు స్వేచ్ఛ లేకుండా అన్ని విధాల నిర్బంధించడానికే ఉపయోగపడుతున్నవి. పరిశ్రమలవారి ప్రయోజనాలకు, పట్టణాలలోని ప్రజల సౌకర్యంకొరకు రైతులను విక్కు పెట్టడం జరుగుతున్నది. రైతులకు ధాన్యంపై బ్యాంకులు ఋణాలివ్వాలని చెప్పాం. కాని, ఏ ధాన్యంపై ఋణమివ్వబడినదో ఆ ధాన్యాన్ని తమ అనుమతిపొందిన ప్రొక్యూర్ ఏజంట్లకే, ప్రొక్యూర్‌మెంటు ధరలకే విక్రయించాలిగాని, తదితర విధంగా విక్రయించ రాదని బ్యాంకులు ఆంక్షపెట్టినవి.

"ప్రభుత్వంవారు, స్వాములు తయారుచేసేవారు రైతులవల్ల తమ వైఖరిని [illegible] వాలా అవసరం. ఈ విషయంలో [illegible] మన కాంగ్రెస్ నాయకులు [illegible] రైతులు నమ్ముకొనివున్న సంగతి గమనించవలసివుండి కోరుతున్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను ప్రత్యక్షంగాగాని, పరోక్షంగా

అధ్యక్షోపన్యాసం

సభకు అధ్యక్షత వహించిన శ్రీ సి. రాజగోపాలనాయుడు (ఎం. ఎల్. సి.) గారు తమ ఉపన్యాసంలో రైతులకు ఉత్పత్తికి సంబంధించిన సమస్యలను పరిశీలించమన్నారు. ప్రభుత్వం రైతులను రక్షించవలెనని, రైతులను విశ్వాసంలోకి తీసుకొని, వారితో సంప్రదించాలని సూచించారు. ఆంధ్రదేశమంతటా ఘనంగా కలిగించే విధానాల పట్ల రైతులు తీవ్రంగా ప్రతిఘటించగలరని హెచ్చరించారు.

అసలు ప్రభుత్వం నేరుగా రైతుల వద్దనుంచి ధాన్యం కొనుగోలు చెయ్యాలని కోరారు. ధాన్యానికి న్యాయమైన ధర లివ్వాలని కూడా అర్థించారు. ఫలితం పెరుగుదల, తరుగుదలలవల్ల కలిగే ఒడుదుడుకులను అట్టిపెట్టుకొనడానికి ప్రభుత్వం ఏమి ఏర్పాటు చెయ్యవలెనో సూచించారు. ఉత్పత్తిని పెంచగోరే దేశంలోనే ధాన్య సంస్కరణలు తలపెట్టవలసిన దేశమని చెప్పారు. మొత్తం దేశంలో ధాన్యాల సరఫరా విలువ నిర్ణయించాలని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లోని స్టేట్ ట్రేడింగ్ ఏజెన్సీలకు కేంద్రప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరుతూ మంజూరు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. మూడవ ప్రణాళికలోనైనా ఆంధ్రప్రదేశ్‌లో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపించబడగలదన్న ఆశాభావం ప్రకటించారు. ప్రభుత్వం [illegible] ఎంపిక అత్యంతం సహాయం చేయాలని ఎదిరించారు. తెలంగాణాలో పంటలు తక్కువగా పండుతున్నవని, అధికోత్పత్తికి అక్కడి రైతులకు సహాయం చెయ్యవలసిందని విజ్ఞప్తి చేశారు.

పంటలకు ఇన్స్యూరెన్సు (భీమా) పథకం ఏర్పాటు చెయ్యడం ఉపయోగకరమని, అన్ని పంటలకు ఈ పథకాన్ని వర్తింపచెయ్యడం సాధ్యంకాకపోతే, కనీసం ధాన్యానికైనా వర్తింపచెయ్యాలని వివరించారు. అట్టి పథకం ఒకటి ఇప్పుడే మద్రాసు రాష్ట్రంలో ఆర్థిక సలహాదారు శ్రీ సబరాజన్‌చే తయారు చెయ్యబడిందని చెప్పారు. ప్రభుత్వం ప్రస్తుతం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు ప్రోత్సాహం ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు. తుంగభద్ర ఎగువకాల్వ పథకం ప్రారంభించాలని చెబుతూ ఈ విషయంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెడుతుండడం శోచనీయమన్నారు. తుంగభద్ర హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము, నెల్లూరు థర్మల్ స్టేషన్, పేరు ప్రాజెక్టు మున్నగువాటి విషయమై ప్రభుత్వం మరుకువహించాలని ఉద్ఘాటించారు.

శ్రీకొత్తగా విత్తించిన ప్రాజెక్టుల నిర్మాణం వలన అనేకకోటు కరపోయిననని, యిందువల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని శ్రీ రాజగోపాల నాయుడుగారన్నారు. ఇట్టి పర్యవసానాల వల్ల రైతులకు ప్రభుత్వంపట్ల విశ్వాసం సన్నగిల్లుతున్న దన్నారు. ఈ విషయమై ప్రభుత్వం క్షుణ్ణంగా విచారణ జరిపించాలని కోరారు.

శ్రీ నార్నెపాటి [illegible] (ఎం. ఎల్. సి.) గారు పతాకోత్సవం చేశారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ చిందుమూడి దశరథరామయ్యగారు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. రైతులు విస్తృతభారంతో క్రుంగిపోయినారని ఆయన చెప్పారు. ప్రభుత్వం యొక్క ఎన్నైనా పన్నులు విధిస్తే రైతులు అందుకు సమ్మతించజాలరన్నారు. రైతులందరును సంఘటితపడవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులకు ప్రభుత్వంపోషకాలు కలుగజేయ్యాలని, పంటల ధరలను ప్రమాణబద్ధం చెయ్యాలని సూచించారు.

"శ్రీకాకుళం జిల్లాలో వరదల నిరోధానికి గట్టిచర్య తీసుకోవాలి"

టెక్కలి డివిజన్ రైతుసభ అభ్యర్థన

కాశీబుగ్గ, నవంబర్ 18—శ్రీకాకుళం జిల్లా టెక్కలి డివిజన్ రైతుసభ పాతపట్నం గ్రామంలో యిటీవల జరిగింది. పాతపట్నం శాసనసభ్యులు శ్రీ లుకలాపు లక్ష్మణదాసుగారు సభకు అధ్యక్షత వహించారు.

ఫారెస్ట మంత్రి కాంగ్రెసు యువజనసేవాస్య ఈ సభ ప్రత్యేకంగా ఏర్పాటు చెయ్యబడింది. పాతపట్నం, టెక్కలి, సోంపేట, ఇచ్ఛాపురం తాలూకాలనుండి రైతు ప్రతినిధులు సభలో పాల్గొన్నారు. సుమారు వేయిమంది రైతులు మహాసభకు హాజరైనారు.

హిరమండలం పి. సి. సి. సభ్యులు శ్రీ వి. జగన్నాథం, పాతపట్నం కాంగ్రెసు ప్రెసిడెంట్ శ్రీ అంకితం లక్ష్మీనారాయణ, పాతపట్నం పంచాయితీ ప్రెసిడెంటు శ్రీ బంగినారాయణమూర్తి, పోలవరం పంచాయతీ అధ్యక్షులు శ్రీ జగతి రఘురాం రావుగారి, [illegible] పంచాయతీ అధ్యక్షులు శ్రీ [illegible] లక్ష్మీపతి దొర, యువజన కాంగ్రెసు నాయకులు శ్రీ [illegible] మున్నగు నాయకులు సభలో ప్రసంగించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ [illegible] సాంబమూర్తిగారు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

"గత సంవత్సరం అనావృష్టి వల్ల మన డివిజన్‌లో పంటలు పూర్తిగా దెబ్బతిన్నవి. అందుకు మనం ఆందోళన చేశాము. మన కృషి ఫలించింది. మన ప్రాంతాలనుబాధిత దెబ్బతిన్న ప్రాంతాలుగా ప్రభుత్వం గుర్తించింది. అందుకు

గత అక్టోబరు వరదలకు దెబ్బతిన్న గండ్లను నష్టనివారణకు కొన్ని ఆయకట్టుకు నీరు [illegible] పండించి కరువు తీరిపోయింది. తెలుగుయ్య బోర్డు [illegible] సభ్యులు సభలో పాల్గొని ఆ [illegible] డివిజన్‌లో ఎంపిక చేసిన [illegible] పనులు పరిష్కరిస్తూ చేయుచున్నారు. కాని, అట్టి ఆయకట్టుదారు కంట్రాక్టర్లు ఇటు ఇచ్చి వాటిని కొనడానికి ముట్టి యిచ్చింది. వరుసగా మనం ఈ [illegible] సభలో మనము ప్రస్తావన చేసుకోవడముకూడా సిగ్గుచేటు. మీకు మనవిచేసే దేమంటే ప్రభుత్వ సంకల్పం ఎంత పవిత్రమయినదయినా దానిని అమలుపరిచే ఉద్యోగుల చిత్తశుద్ధి పైన దాని ఫలితాలు ఆధారపడి వుంటాయి.

"ఈ సంవత్సరం వకాలంలో వర్షాలు మనకు కలిసివచ్చాయి. మన రైతులు తాము అనుభవిస్తున్న దుర్భిక్షాన్ని తాత్కాలికంగా మరచిపోయి సేద్యంలోకి దిగారు. పరిదేలు కూడా సాధారణ అంచనాలు దాటి పెరుగుతూ వచ్చాయి. కాని, మొన్నటి అక్టోబర్‌లో విపరీత వర్షాలు ఫలితంగా పలుచోట్ల పంటలు దెబ్బతిన్నవి. వేలాది ఎకరాలలో చెరువులకు గండ్లు పడినవి. రహదారుల స్వరూపాలే మారిపోయినవి. కొన్ని రాకపోకలు కూడా బంద్ అయినవి. నదీనదములు పొంగి ప్రవహించి వేలాది యకరముల పంట భూములు పొట్టపెట్టుకొన్నాయి. పంపలాది యకరములు యిసుకమేటలు వేసినవి. కొన్ని ప్రాంతాలలో వారం దినముల వరకు నీటిలో వేలు ఉండకు లెల్లి పోయినవి. ఇటువంటి విపరీత నష్ట కష్టాల వివరములు ప్రభుత్వానికి వినేవించడానికి కొందరు తాలూకా అధికారులు యెందుకు సంకోచిస్తున్నారో నా కర్థం కావడంలేదు. ఈ యథార్థాన్ని నేను మన ముఖ్యమంత్రి దృష్టికి ప్రత్యేకంగా తీసుకు రాదలచాను. దీనికి తగిన మార్గం ఆలోచించవలసి వున్నది." అని పక్కలు చెప్పారు.

సభలో దిగువ తీర్మానాలు యేకగ్రీవంగా ఆమోదించబడినాయి:

టెక్కలి డివిజన్‌లో గత సంవత్సరం పంటలు దెబ్బతిన్న ప్రాంతాలుగా ప్రకటించబడిన ప్రాంతాలలో లాండ్ రెవిన్యూ వసూలు 1959 మార్చి నెలవరకు వాయిదా వేస్తూ తక్కావీ వ్యవసాయ, ఆతితర ఋణాల బకాయీల వసూళ్లు కూడా సమానకిస్తిలుగా విభజించి మరికొన్నాళ్లకి గు రైతు పుష్ప రైతాంగానికి రక్షణ యివ్వాలి.

అక్టోబరు వరదల నష్టకష్టాలకు గురైన రైతాంగానికి సత్వర సహాయ కార్యక్రమము అమలుపరచాలి.

ఆంధ్రోత్కళ సరిహద్దుల మధ్యగల జలాశయముల నీటి పంపకం విషయములను ఉభయ ప్రభుత్వాలు ఉన్నత స్థాయిలో పరిష్కరించి ఆయా ప్రాంతాలలో ఉండే రైతాంగానికి సహాయపడాలి.

ఉత్కళ రాష్ట్రములో భూములు కలిగి యుండి వాటిని సేద్యముచేస్తూ ఆంధ్ర రాష్ట్రములో నివసిస్తున్న రైతాంగము వరదు భూములలో ఉత్పత్తి చెయ్యబడుతున్న ఆహార ధాన్యాలు, యితర పంటలు తాము స్వేచ్ఛగా తమ గ్రామాలకు తెచ్చుకోడానికి సౌకర్యము కలిగించాలి.

గత అక్టోబరు వరదలకు దెబ్బతిన్న గండ్లను వేసిన వివిధ జలాశయములను వెంటనే మరమ్మత్తు జరిపించి పునరుద్ధరించాలి.

పంశధార, నాగావళి నదులకు అవసరమైన చోట్ల వరద నిరోధక కట్టడములు నిర్మించాలి.

పాతపట్నం తాలూకా మెళియాపుట్టి, తెంబూరు ఫిర్కాలలో దిగువ పేర్కొనబడిన బగడసాగరం, వీరచెరువు (జోరమారు), కొత్త చెరువు (పట్టుపురం), చక్రసాగరము (చీపురుపల్లి), తాటిలోవ (రంగాపురం), బెజ్జి చెరువు (బెజ్జి), పూరచెరువు (అత్తికొత్తూరు వాకేరు ఫిర్కా) చెరువుల క్రిందను అనేకవు ఆయకట్టు లాగలను. కావున వీటిని సత్వరముగా మరమ్మత్తు జరిపించి పునరుద్ధరించాలి.

ఇచ్ఛాపురం తాలూకా తులసిగాం, ధర్మపురం, ఈదుపురం, సన్యాసిపుట్టుగ గ్రామాలకు శాశ్వత వరద నిరోధక కార్యక్రమము అమలుపరచి తద్వారా ఆ ప్రాంతపు ప్రజలకు రక్షణ కలిగించాలి.

సోంపేట తాలూకా జంగ్రా జమీందారీ ప్రాంతములో సంకిలి తిక్కావ్యయుని నిర్మించి ఆ ప్రాంతములో సుమారు 5,000 ఎకరాల ఆయకట్టుకు సుస్థిరమయిన జలాశయము కలుగజేయ్యాలి.

టెక్కలి తాలూకాలో పద్మనాభ సాగరం పునరుద్ధరించి వరదు సాగరపు ప్రవాహములన వండెమ్మి నిల్వపైని 1. టంకాలపురాము, 2. [illegible] పూను, 3. మొసల్లిపురాను ఆనకట్టలు నిర్మించాలి.

పెద్దలోకల్లపల్లి, బ్రాహ్మి చెరువు ఆనకట్టు నీరు జండాపేట కొత్త చెరువు ద్వారా మరలించి నౌపడ గ్రామాలకు సుమారు 1,000 ఎకరములు ఆయకట్టుకు నీరు సరఫరా చేయించాలి.

పాతపట్నం తాలూకా వాకేరు కొమ్ముసాపిల్లి ఫిర్కాలలో గల వి. సత్తివేరిగిల్లి దాం స్కీము, వి. కామినికోటకోటాయు నిర్మ తిక్కా స్కీము, వి. తిమ్మిడితోం పెలమెట్టలో [illegible]

ఇండియా నుంచి విదేశాలకు తిరిగి ఎగుమతులు

కొత్త ఒడంబడికల ఫలితంగా

న్యూఢిల్లీ, నవంబరు 20— సోవియట్ యూనియన్, తూర్పు జర్మనీ, పోలెండులతో ఇండియా యిటీవల చేసుకున్న ఒడంబడికల ఫలితంగా ఎగుమతులు తిరిగి హెచ్చుస్థాయిలో కొనసాగగలవని తెలుస్తున్నది.

1958 లో గత ఏడుమిది మాసాలందుని ఎగుమతులు 39 కోట్ల రూపాయల విలువ మేరకు పడిపోయినవి.

ఈ మూడు ఒడంబడికలవల్ల ఇండియా తాని యంత్ర సామగ్రిని, పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాలను దిగుమతి చేసుకోగలదు.

ఇతర తూర్పు యూరోపియన్ రాజ్యాలతో కూడా ఇండియా వాణిజ్య ఒడంబడికలకు రాయబారాలు జరుపుతూవుంది.

రేడియో

(నవంబర్ 21, సోమవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ప్రసారము: 6-30 శుభోదయం; 6-35 ప్రసార వివరణ; 6-40 [illegible]; 7-0 (తె. వా); 7-15 [illegible] (హైదరాబాద్ నుండి రిలే); 7-45 [illegible] (హైదరాబాద్ నుండి రిలే); 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 [illegible] (హైదరాబాద్ నుండి రిలే); 1-30 (తె); 1-40 (హిం. వా); 2-0 [illegible]; 3-0 [illegible]; 3-30 [illegible]; 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే, ఆం); 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం — [illegible]; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం. [illegible]; 7-30 ఆంధ్రీకరణం అనువాదవాదాలు: [illegible] (హైదరాబాద్ నుండి రిలే); 7-40 (తె); 7-45 ఎస్. వి. సత్యనారాయణ (హైదరాబాద్ నుండి రిలే); 9-0 (ఆం. వా); 9-30 (తె); 9-45 (స్పో. తె); 10-0 [illegible]; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 7-30 [illegible] (తిరుచ్చి నుండి రిలే); మధ్యాహ్నం: 1-30 (తె); 1-40 (హిం. వా); 1-50 (తె); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (ఆం); 2-40 వాతావరణసూచన; సాయంత్రం: 5-30 (తె); 8-30 ఎస్. [illegible]; 9-15 [illegible]; 9-30 ఎస్. కోదండపాణి: [illegible]; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 వాద్యసంగీతం: [illegible]; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-0 (తె); 1-30 (ఆం. వా); 1-40 (తె); 1-50 (తె. వా); 2-0 ఆకాశవాణి రికార్డులు; సాయంత్రం: 5-30 (తె); 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-15 కె. ఎస్. [illegible]; 7-0 (తె. వా); 7-15 (తె); 7-40 'కళాపంగం' వినోదకార్యక్రమం (మలయాళం); 9-0 (ఆం. వా); 9-15 [illegible]; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ): 405.4 మీ॥ ఉ॥ 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని; 7-15 గోవిందరావ్ వాత్‌లే; 7-45 సంగీత శిక్షణ; 8-15 (హిం. వా); 8-30 హిందుస్థానీ సంగీత శిక్షణ; మధ్యాహ్నం: 1-30 గోవిందరావ్ వాత్‌లే; 2-0 పాఠశాల విద్యార్థులకు; 2-10 (ఉ. వా); 2-20 పాఠశాల విద్యార్థులకు (ఉ); 2-30 (తె); 4-15 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 వినోద కార్యక్రమం (హిం); 7-15 నాటకం (ఉ); 9-15 (ఉ. వా); 9-30 సంగీతగోష్ఠి (హిందుస్థానీ) గోవిందరావ్ వాత్‌లే; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ॥ ఉ॥ 7-0 (తె. వా); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-30 (తె); 1-0 మహిళా సమాజం—[illegible]; [illegible]; 1-50 (తె. వా); 2-10 (తె); 2-20 వి. ఎస్. లక్ష్మీనారాయణ్; 3-0 విజయవాడ నుండి రిలే; 3-30 వినోదసంగీతం; 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 4-15 వాతావరణ సూచన; సాయంత్రం: 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 విజయవాడ వలె; 7-30 ఆంధ్ర కవుల అనువాదపద్యాలు: భాగవతం—పోతన— ప్రసంగం; 7-40 [illegible]; 7-45 ఎస్. వి. [illegible]; [illegible] కృష్ణమూర్తి: [illegible]; 9-0 (ఆం. వా); 9-15 (స్పో. తె); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

[illegible] 20 [illegible] 1,000 [illegible]

శ్రీ వి. ఎస్. [illegible] సభ జరిగినది.

శ్రీ॥ శే॥ రేలంగి రామదాసుగారు

మా తండ్రిగారైన రేలంగి రామదాసుగారు సోమవారం సాయంత్రం (17-11-58 తేదీ) స్వర్గస్థులైనారు. పెద్ద కర్మ 27-11-58 తేదీ గురువారంనాడు జరుగునుగాన తెలియబర్చడమైనది.

రేలంగి వెంకట్రామయ్య,
20, నీలకంఠ మెహతా వీధి, టి. నగర్, మద్రాసు - 17.

హైదరాబాద్ పాలిటెక్నిక్ సహాయార్థం

టిక్కెట్టు 1 కి రు. 1/- వంతున రాఫిల్ టిక్కెట్లు కొనండి

(ఆంధ్ర ప్రదేశ్‌లో మాత్రమే విక్రయించబడును)

టిక్కెట్లు కొని

చక్కని బహుమతులు పొందండి.

శ్రీ ఏ. కాశేశ్వరరావు, చేర్మన్. | శ్రీ కే. వి. రంగారెడ్డి, వైస్ చేర్మన్.

రాఫిల్ కమిటీ

స్టేన్ హౌస్, సైఫాబాద్, హైదరాబాద్ 4, (దక్కన్.)



telecraft RADIO టెలిక్రాఫ్ట్ రేడియో

Equal to world's best/.....

MODEL 6 AC3 Rs. 340/-
AC, AC/DC OR DRY BATTERY OPERATED

Ask for Descriptive literature of other models

డిస్ట్రిబ్యూటర్సు: 1. రేడియో కార్పొరేషన్, రాజమండ్రి. 2. రామా ఏజన్సీస్, బెజవాడ.

యునైటెడ్ ఇండియా ఫైర్ & జనరల్ ఇన్సూరెన్సు కంపెని లిమిటెడ్

మా ఖాతాదార్ల సౌకర్యార్థం - హైద్రాబాద్, అబిడ్ రోడ్డు, రఘునాథమల్ బ్యాంకు మేడపై 12-11-58 తేదీని గౌ॥ మంత్రి పట్టాభి రామారావుగారిచే మా ఆఫీసు ప్రారంభించబడినదని తెలుపుటకు సంతసించుచున్నాము.

ఏజంట్లుగాను, ఫీల్డు ఆఫీసర్లుగాను పనిచేయుటకు అనుభవం గలవారు దరఖాస్తులు పంపవచ్చును.

ఆంధ్రదేశములో మా ఆఫీసులు: విజయవాడ, వరంగల్, కాకినాడ, విజయనగరం.

PUBLICITY ARTS

పూర్తి బ్యాంకింగ్ సర్వీసు ఇవ్వగలము

కరెంట్ అక్కౌంట్స్ | బిల్స్ డిస్కౌంటింగ్
సేవింగ్స్ బంక్ డిపాజిట్లు | ఫారెన్ ఎక్స్చేంజి
ఫిక్సెడ్ డిపాజిట్లు | సేఫ్ డిపాజిట్ వాల్టు
క్యాష్ సర్టిఫికేట్లు | అడ్వాన్సులు

వర్కింగ్ నిధులు రు. 163 కోట్లకు పైగా

ఎస్. పి. జైన్, చెయిర్మన్ | ఏ. యం. వాకర్, జనరల్ మేనేజర్

ది పంజాబ్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్.

స్థాపితం 1895

హెడ్ ఆఫీసు: ఢిల్లీ

ప్రపంచాన్ని ఎదుర్కొన్న సమస్యల పరిష్కారం

కామన్‌వెల్త్ పాత్రపై ఇండియా పార్లమెంటు సభ్యుల సమావేశంలో డీఫెన్ బేకర్ వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 21— కెనడా ప్రధాని శ్రీ జాన్ డీఫెన్‌బేకర్ నేటి సాయంకాలం పార్లమెంటు సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ, కామన్‌వెల్త్ పరంగా ఇండియా, కెనడాలకు గల అనుబంధం గురించి ప్రస్తావించి ప్రపంచమంతటా విషమ పరిస్థితి ఏర్పడివున్న ఈ యుగంలో వివిధ రాజ్యాలకు సభ్యత్వం కల కామన్‌వెల్త్‌కు గురుతర బాధ్యతలు, విశేషావకాశాలు కలవని పేర్కొన్నాడు.

"మేము కెనడాలోను, మీరు యిక్కడ అత్యంత ప్రధానమైనవిగా పరిగణిస్తున్న ఆశయాలు అనగా శాంతి, అభ్యుదయం, స్వాతంత్ర్యం పరిరక్షణ చెయ్యడానికి కామన్‌వెల్త్ అత్యావశ్యకమైనది" అని కూడా కెనడా ప్రధాని [illegible].

డీఫెన్ బేకర్ దంపతులకు ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ స్వాగతం చెప్పారు.

పార్లమెంటు సెంట్రల్ హాలులో జరిగిన ఈ సమావేశానికి ప్రధాని నెహ్రూ, కేంద్ర మంత్రులు, లోక్‌సభ స్పీకర్, విదేశ ప్రతినిధులు కూడా హాజరైనారు.

శ్రీ డీఫెన్ బేకర్ తన ప్రసంగంలో ఇంకా యిలా పేర్కొన్నారు:

"మనకు సంబంధించిన అంతర్జాతీయ సమస్యల పరిష్కారంలో ఇండియా ముఖ్య పాత్రను వహిస్తున్నదని [illegible] నేను గుర్తించాను.

"ఇండియా, కెనడాలకు వారసత్వంగా వచ్చినది సాహసం. ప్రధాని నెహ్రూలో యిది మూర్తీభవించి వున్నది. ఒక సమస్యను మనం సాహసంతో ఎదుర్కొనాలి. [illegible] ప్రజాభిప్రాయం [illegible] దానికి మనం బలం.

"పక్షపాతం ఏ రూపంలోనూ వుండరాదని నా అభిమతం. [illegible] నేను కెనడా కామన్సు సభలో ప్రవేశపెట్టదలచాను.

"అభిప్రాయభేదం వున్నా అమెరికాతో మాకు స్నేహానుబంధం వున్నది. విభేదాలను శాంతియుతంగాను, సద్భావంతోను, సంప్రదింపుల ద్వారాను పరిష్కరించుకొంటున్నాము.

"కెనడా యిప్పటికీ స్వతంత్రంగా నిలవగలుగుతున్నది. అమెరికా ఉత్తమమైన పొరుగు రాజ్యమని, ఏనాడూ అంత అధికంగాను అది శాంతిని కాంక్షిస్తున్నదని రుజువు చేస్తున్నది.

అట్లాంటిక్ వ్యవస్థలో సభ్యత్వం

ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థలో కెనడాకు సభ్యత్వం కలదు. అయితే "నాటో"కు దురాక్రమణ వాంఛలు లేవు. ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా కెనడా "నాటో"లో చేరింది.

ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ ఎట్టి దురాక్రమణను ప్రోత్సహించదు. ఒకవేళ అట్టిది జరిగితే ఆ సంస్థనుంచి కెనడా వైదొలగుతుంది.

"మేము అవలంబించిన వైఖరితో మీరు ఏకీభవించకపోవచ్చు. కాని ఆయుధ విసర్జన కార్యక్రమంలో అభివృద్ధి కలిగేవరకు చాలామంది ప్రజలలో భయం వుండనే వుంటుంది.

ఇండియా మార్గం

"ఇండియా ఏ రాజ్యం కూటంలోను, ఏ రక్షణ వ్యవస్థలోను చేరరాదని నిర్ణయించుకొన్నది. ఇండియా దృక్పథాన్ని కెనడా గౌరవిస్తుంది. ప్రపంచ పరిస్థితి దృష్ట్యా అది ఉత్తమ విధానమని ఇండియా యెంచింది. ప్రపంచ శాంతికి కృషి చెయ్యడానికి ఇది ఉత్తమ మార్గమని ఇండియా ఆశిస్తున్నది.

"గతంలోవలె భవిష్యత్తులో కూడా ఇండియా, కెనడాల మధ్య మైత్రి వర్ధిల్లగలదని ఆశిస్తున్నాము.

"జీవన వ్యయ ప్రమాణం పెంపొందడం కామన్‌వెల్త్ లక్ష్యాలలో ఒకటి కావాలని కెనడా గుర్తించింది."

మానవకోటి భవిష్యత్తు ఆసియా ఆర్థికాభివృద్ధిపైన, అభ్యుదయం పైన ఎక్కువగా ఆధారపడగలదని శ్రీ డీఫెన్ బేకర్ పేర్కొన్నాడు.

ఇంతకుముందు కెనడా ప్రధానికి డాక్టర్ రాధాకృష్ణన్ స్వాగతం చెబుతూ, కెనడా, ఇండియాలు శాంతి సుస్థాపన వ్యాప్తికి పాటుపడుతున్న విన్నారు. స్వతంత్ర ప్రజాస్వామిక పార్లమెంటరీ విధానాలకే రెండు దేశాల కట్టుబడివుండగలవని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

అణ్వస్త్ర పరీక్షల విరమణపై జెనీవాలో త్రైరాజ్య చర్చలు

ఎజెండాపై ప్రతిష్టంభన తొలగింపుకు ప్రతినిధుల ప్రయివేటు సమావేశం

జెనీవా, నవంబర్ 20—అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణ సాధనపై ఇప్పుడు చర్చలు జరుపుతున్న బ్రిటిష్, అమెరికన్, సోవియట్ ప్రతినిధులు అనంతరాలంగా ఎజెండాపై కొనసాగుతున్న ప్రతిష్టంభనను తొలగించే నిమిత్తం [illegible] ప్రయత్నించడానికి నేటి [illegible] ప్రయివేటుగా ఇష్టాగోష్టి సంభాషణలు జరిపారు.

ఇప్పుడింక వివాదగ్రస్తంగా పరిణమించిన ఎజెండా సంగతిని విస్మరించి, తమకు అప్పగించబడిన పని గురించి సరాసరి చర్చించాలనే క్రొత్త పాశ్చాత్య సూచనపై ఈ ప్రతినిధులు నేడు సమాలోచనలు జరుపుతూ [illegible] అభిప్రాయాల నాడు చూపుతున్నారు.

అవశ్యమైన ఈ ప్రతిపాదనకు రష్యా సమ్మతించి, సమావేశం ఎజెండా సమస్యను త్రోసి రాజనిపక్షంలో, అంతర్జాతీయ కంట్రోల్ విధానం క్రింద అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణకు తీసుకోవలసిన చర్యల వివరాలను గురించి మూడు రాజ్యాల ప్రతినిధులు కలిసి చర్చించి తగు నిర్ణయాలకు రావడం సాధ్యపడగలదని ఇప్పటి రాజకీయ పరిశీలకులు అంటున్నారు. పాశ్చాత్య ప్రతినిధులు ఈ సూచనను నిన్నటి అధికారపూర్వక సమావేశంలో సోవియట్ ప్రతినిధికి అందజేశారు.

అక్టోబర్ 31 వ తేదిని ఇక్కడ త్రైరాజ్య సమావేశం ప్రారంభమైనప్పటినుంచి ఎజెండా విషయమై కొనసాగుతున్న ప్రతిష్టంభనను తొలగించే ఉద్దేశంతో నిన్నటి సమావేశంలో బ్రిటిష్, అమెరికాల ప్రతినిధులు చేసిన ఒక రాజీ ప్రతిపాదనను సోవియట్ ప్రతినిధి శ్రీ ట్సారాప్కిన్ తిరస్కరించిన పిదప, పాశ్చాత్య ప్రతినిధులు ఎజెండాపై ఏర్పాటు త్రోసిరాజని ప్రతిపాదించారు.

ఈ సమావేశం అంతర్జాతీయ కంట్రోల్ క్రింద అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణపై జరగవలసిన ఒడంబడికను గురించేగాని, ఒడంబడికలను గురించిగాని చర్చించాలని పాశ్చాత్యరాజ్యాలు వున్న ఒక రాజీ ప్రతిపాదనను చేశాయి. దీనిని రష్యా తిరస్కరించింది.

ముందు అణ్వస్త్ర పరీక్షా విరమణ ఒడంబడిక రూపొందించబడాలని, ఆ తరువాతనే అంతర్జాతీయ కంట్రోల్ విధానాన్ని గురించి చర్చ జరగాలని రష్యా పట్టుపడుతున్నది. పాశ్చాత్య రాజ్యాలు యిందుకు సమ్మతించక రెండు పనులు ఏకకాలమందే జరగాలని వాదిస్తున్నాయి.

జపాన్ విదేశాంగ మంత్రి

ఇండియా పర్యటన వాయిదా

టోకియో, నవంబర్ 21—జపాన్ విదేశాంగ శాఖా మంత్రి ఫూజియామా నేడొక ప్రకటన చేస్తూ, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ఇండియాకు తన ప్రయాణాన్ని వాయిదా వేసినదని అన్నారు.

తన పర్యటన కార్యక్రమంలో మార్పును టోకియోలోని ఇండియా రాయబారికి తాను తెలియజేసినానని కూడా జపాన్ విదేశాంగ శాఖా మంత్రి అన్నాడు.

ఆదిలో నిర్ణయించబడిన కార్యక్రమం ప్రకారం 29 వ తేదిన ఫూజియామా ఇక్కడి నుంచి బయలుదేరవలసి వుంది.

ప్రస్తుతానికి తాను జపాన్ నుంచి బయలుదేరి వెళ్ళడానికి వీలులేకపోయినా, సాధ్యమైనంత త్వరితంగా అవకాశం దొరికినపుడు తాను తప్పక ఇండియా వెళ్ళగలనని కూడా ఆయన అన్నాడు.

చందనతోప్ పోలీసు కాల్పులు

అడ్వొకేట్ శ్రీ ఐజక్ వాదం ముగింపు

క్విలన్, నవంబర్ 20—గత జులై 26 వ తేదిన చందనతోప్‌లో జరిగిన పోలీసు కాల్పులు గురించి దర్యాప్తు జరుపుతున్న కేరళ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. శంకరన్ ముందు పోలీసుల తరఫున న్యాయవాది శ్రీ ఎం. యు. ఐజక్ తన వాదాన్ని తెలియజేశారు.

శాంతి భద్రతల పరిరక్షకులుగా జిల్లా కలెక్టర్, పోలీస్ సూపరింటెండెంట్ కూడా సంయుక్తంగా చర్చలు జరిపి, నిర్ణయాలు తీసుకున్న ఫలితంగా ఉత్పత్తి చేయబడిన పుకారులను తొలగించడానికి ఫ్యాక్టరీ మేనేజిమెంటుకు రక్షణ ఇవ్వడం, రక్షణ ఇవ్వడంలో ఆముకొని పరిణామాలు సంభవించడం వల్ల ఇతర చర్యలను తీసుకొనడం అవసరమైనదని ఆయన అన్నారు.

ప్రభుత్వానికి గాని, కమ్యూనిస్టు పార్టీకి గాని ఇందులో ఏమీ సంబంధం లేదని ఆయన తెలిపారు.

మూడు రోజులపాటు జరిపిన వాదాన్ని ముగింపుచేస్తూ, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ ఆ పార్టీకి చెందిన ట్రేడ్ యూనియన్ నాయకులు చందనతోప్‌లో జరిగిన అవాంఛనీయ ఘటనలకు పూర్తిగా బాధ్యత వహించవలసి వున్నదని ఆయన తెలిపారు.

శ్రీ ఐజక్ తన వాదంలో ఇంకా ఇలా అన్నారు:

"గత జనరల్ ఎన్నికలలో రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ ఓడిపోయి పెట్టుకొనిపోయింది. కాబట్టి ఆ పార్టీ నాయకులు నిరాశోపహతులై ప్రభుత్వాన్ని, అధికారంలో వున్న పార్టీని అపఖ్యాతిపాలు చేయడం లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. శాంతి భద్రతలకు ముప్పు కలిగించే ప్రణాళికతో భాగంగా ఆ రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతున్న విద్యార్థి ఆందోళనతో చందనతోప్ పరిస్థితిని ముడిపెట్టడం ద్వారా స్వప్రయోజనాలకు వినియోగించుకోడానికి వారు బుద్ధిపూర్వకంగా ప్రయత్నించారు.

"ఈ విచారణలో చెప్పబడిన సాక్ష్యాన్నిబట్టి ఫ్యాక్టరీ మేనేజిమెంటు ఆస్తి ప్రాణాలకు రక్షణ కల్పించడానికి పోలీసులు ప్రయత్నించారన్న విషయం స్పష్టమైంది. ప్రమాదకరమైన ధర్మాలను వర్తింపజేయడంలో ఏర్పడిన పరిస్థితుల కారణంగా ఆత్మరక్షణకు పోలీసులు కాల్పులు జరిపారు."

చందనతోప్ ఫ్యాక్టరీ యజమానులకు, కార్మికులకు మధ్య ఏర్పడిన వివాదానికి సంతృప్తికరమైన పరిష్కారాన్ని సాధించడంలో కార్మిక మంత్రి బాధ్యతల గురించి పేర్కొంటూ, ఈ వివాదాన్ని సామరస్య పూర్వకంగా పరిష్కరించడానికి జులై 24 వ తేదిన మంత్రి చర్యలను తీసుకొన్నారని, జులై 27 వ తేదిన సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా లేబర్ కమిషనర్‌ను మంత్రి కోరారని, కాని, ఆ సమావేశం జరిగే లోపుగానే రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ తీసుకున్న చర్యల ఫలితంగా పరిస్థితులు విషమరూపాన్ని పొందినవని, ఇది పారిశ్రామిక-వివాదమని, రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈ సమస్యతో సంబంధం లేదని ఆయన అన్నారు.

మైసూరు అసెంబ్లీ స్పీకర్

ప్రతిపక్ష సభ్యుల అవిశ్వాస తీర్మానం

బెంగుళూరు, నవంబర్ 20—మైసూరు అసెంబ్లీలో శ్రీ సి. ఎం. ఆర్ముగం (పి. ఎస్. పి.) నేడు మాట్లాడుతూ, ప్రతిపక్షానికి చెందిన 42 మంది సభ్యులు సంయుక్తంగా ప్రతిపాదించనున్న తీర్మానాన్ని స్పీకర్ ఆమోదించుకొని, దాని పరిస్థితి గురించి తెలియజేయాలని కోరారు.

స్పీకర్‌పై అవిశ్వాసాన్ని ప్రతిపాదించడానికి ఆ తీర్మానాన్ని ప్రతిపాదించనున్న ప్రతిపక్ష సభ్యులు తెలియజేశారు.

స్పీకర్ శ్రీ ఎస్. ఆర్. కాంతి ఆ తీర్మానం 14 రోజుల తర్వాత చర్చకు రాగలదన్నారు.

శ్రీ ఆర్ముగం: నవంబర్ ఆఖరికే యిప్పుడు జరుగుతున్న సమావేశం పూర్తికావచ్చునది కదండి!

శ్రీ కాంతి: ఇట్టి తీర్మానాలకు రాజ్యాంగం కాల నిర్ణయం చేసింది. కావున దాని ప్రకారం జాలము.

శ్రీ ఆర్ముగం: ఇది అసెంబ్లీ ప్రధాన సమస్యలలో ఒకటి కదండి!

స్పీకర్: కావచ్చు. ఇట్టి తీర్మానాలను రాజ్యాంగం కాలపరిమితిని నిర్ణయించినప్పుడు దానిని గురించి యిప్పుడు చర్చించ జాలము.

ఈ సమస్య గురించి అసెంబ్లీ, ప్రతిపక్ష నాయకులు చర్చించి సమావేశాన్ని పొడిగించవలసినది శ్రీ ఆర్ముగం సూచించారు.

ఈ సమస్యను తర్వాత పరిశీలించగలమని స్పీకర్ అన్నారు.

బాగా పనిచేస్తున్న ప్రయివేట్ విద్యుచ్ఛక్తి సంస్థలు

జాతీయం చెయ్యమని హామీ

న్యూఢిల్లీ, నవంబర్ 21—సంతృప్తికరంగా పనిచేస్తున్న ప్రయివేట్ విద్యుచ్ఛక్తి సంస్థలను జాతీయం చేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని [illegible] మంత్రి శ్రీ [illegible] లోక్‌సభలో హామీ యిచ్చారు.

భారత విద్యుచ్ఛక్తి (సవరణ) బిల్లును జాయింట్ సెలక్ట్ కమిటీ పరిశీలనకు పంపాలనే తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ మంత్రి [illegible] సభ్యులు చేసిన ఆరోపణలను సెలక్ట్ కమిటీ పూర్తిగా పరిశీలించగలదని కూడా ఆయన అన్నారు.

బిల్లును సెలక్ట్ కమిటీ పరిశీలనకు పంపడానికి సభవారు నిర్ణయించారు. లోక్‌సభ వచ్చే సమావేశం మొదటి రోజుకు సెలక్ట్ కమిటీ తన నివేదికను అందజేయాలని నిర్ణయించబడింది.

ప్రభుత్వం యాజమాన్యంకింద విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అధికమౌతున్నట్లు డిప్యూటీ మంత్రి తెలియజేశారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అంతానికి పబ్లిక్ రంగంలో 40 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి, ప్రయివేట్ రంగంలో 15 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చెయ్యడానికి అవకాశం వుండగలదు అన్నారు.

1958 నవంబర్ 23, ఆదివారం
విలంబినామ సంవత్సర కార్తీక శుద్ధ ద్వాదశి
[illegible]

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 22—

	రూ. అ. పై.
వెండి 100 తులాలు రెడీ	190-0-1
వెండి 100 తులాలు ఫార్వర్డ్	191-9-0
బంగారు రెడీ	114-0-0
,, ఫార్వర్డ్	113-9-6
నవరసు	73-4-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబర్ 22—

	రూ. న. పై.
వెండి 100 తులాలు రెడీ	186-50
,, ,, ,, ఫార్వర్డ్	187-00
స్టాండర్డ్ బంగారం రెడీ	115-90
నవరసు	74-50

ఆదోని మార్కెట్

ఆదోని, నవంబర్ 22—

వేరుశెనగ:—గింజలుపుట్టి 167-00
వేరుసెనగనూనె: నవంబర్ 15-52, డిసెంబర్ 14-52, జనవరి 15-52.
వేరుసెనగ పిండి: బస్తా రూ. 278-0-0.

విపణి వీథి

నవరసు రేటు

మద్రాసు, నవంబర్ 22—

	రూ. అ. పై.
నవరసు [illegible]	76-0-0
[illegible] బంగారం	116-8-0
[illegible] బంగారం	114-8-0
వెండి 100 తులాలు	195-8-0
వెండి గుండు 1-కి	1-15-6

వేరుసెనగ గింజలు

(531 పౌ.లు) కొత్త పంట	170-0
మొత్తం వెల రెడీ బేరం 1కి	
ఎక్సయిజు డ్యూటీ రూ. 25/-	
వేరుసెనగనూనె బజారు ధర:—	
3% ఎస్. ఎస్. ఎ. రెడీ ([illegible])	340.00
ఆముదం 500 తరువాత్తారు	320.00
కొబ్బరినూనె 37½ పౌండ్	
ఎం. ఎస్. బ్రాండ్	41.00
ఆరోవ్ బ్రాండ్	40.00

పంచదార
(సేల్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహ (2 కన్.)

[illegible]	రూ. 107.00
[illegible]	రూ. 107.00

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, నవంబర్ 21—

నేటి క్లోజింగ్	36.22
నేటి ఓపెనింగ్	36.19

ఆహారధాన్యాల అధికోత్పత్తి

కాంగ్రెసుపార్టీ ప్రచారపు ఏర్పాట్లు

న్యూఢిల్లీ, నవంబర్ 21—శ్రీ మునీశ్వర్ దత్ ఉపాధ్యాయ (ఎ. ఐ. సి. సి. లో కొత్తగా ఏర్పాటుచేసిన ఆహార విభాగం ప్రధానాధికారి) నేడిక్కడ మాట్లాడుతూ ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంపొందించడానికి సంబంధించిన వ్యవహారాలలో సహకారపు ఏర్పాట్లను దేశం మొత్తం మీద వచ్చే డిసెంబర్ చివరకు ఏర్పాటు చేయగలమనే ఆశాభావాన్ని ప్రకటించారు.

ఎ. ఐ. సి. సి. లో వివిధ కాంగ్రెసు పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సహకారం సాధించగలిగే ఈ ఏర్పాట్లను ఉద్దేశించారు.

రైతులతో నిత్యం సంబంధాలను పెట్టుకొని హెచ్చు పంటలు పండించడానికి రైతులను ప్రోత్సహించడంలో మండల కాంగ్రెసు కమిటీది ప్రధాన స్థానం కనుక, అది ఈ ఏర్పాట్లలో హెచ్చు బాధ్యతలను నిర్వహించవలసి వుంటుందని అన్నారు. విత్తనాలు, ఎరువుల వంటివి, ఇతర సౌకర్యాల వంటివి ప్రభుత్వం నుంచి సకాలంలో రైతులకు అందేటట్లు చేయడంలో కూడా ఇవి తమ శ్రద్ధ చూపవలసి వుంటుందని చెప్పారు.

ఆహారోత్పత్తి ప్రచారంలో ఎ.ఐ.సి.సి. తీసుకొనే సహకారాన్ని స్వీకరించి పూర్తిగా ఉపయోగపడడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని కూడా ఆయన చెప్పారు. ఇదివరలో ఇతర పార్టీల సహకారాన్ని కూడా అది స్వీకరించగలదని శ్రీ ఉపాధ్యాయ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇండియా విదేశ వాణిజ్యం

సెప్టెంబర్ నెలలో మిగులు

కలకత్తా, నవంబర్ 21—ఇండియా విదేశ వాణిజ్యంలో గత 3 సంవత్సరాలలోను ఏ నెలలో లేనంతగా మిగులు యిప్పుడు కానవస్తున్నది.

గత సెప్టెంబర్‌లో ప్రభుత్వం ఖాతాను, ప్రయివేటు ఖాతాను కూడా సముద్రం, విమానం, భూమిమీద జరిగిన విదేశ వాణిజ్యపు విత్తు అంకెలనుబట్టి ఎగుమతి సరుకులు బంగారంతో సహా దిగుమతుల కంటె హెచ్చుగా జరిగిన ఎగుమతులు 39 లక్షల రూపాయల వరకు కలవని తెలుస్తున్నది. కలకత్తాలోని వాణిజ్య వివరాల గణాంక సంస్థలోని అంకెలను బట్టి ఈ విషయం తెలియవస్తున్నది.

ప్రభుత్వం ఖాతాను జరిగే కొన్ని దిగుమతులలో స్టోర్సు వగైరాల అంకెలను యింకా సర్దుబాటు చేయవలసి వున్నందున అవి రానుండా ఈ మిగులు కానవస్తున్నది.

1955 సెప్టెంబర్‌లో మాత్రమే ఇలాంటి మిగులు ఇండియా ఖాతాను కానవచ్చింది. అప్పుడు దిగుమతులను మించి 448 లక్షల రూపాయల ఎగుమతులు జరిగాయి. ఆ తరువాత నెలలో 551 లక్షల రూపాయల లోటు కానవచ్చింది. 1958 ఆగష్టు నెలలో ఈ లోటు [illegible].

Printed and Published by A. Ramaswami Iyer, B.A. B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

కొత్త రిజిస్టర్డు ట్రేడ్‌మార్కు నోపెన్ త్వరలో ప్రవేశపెట్టబడును


GIFT
that lasts..
శాశ్వతంగా ఉండే బహుమతులు
గ్యారంటీ వజ్రములు
బంగారు నగలు
వాచీలు, గోడ గడియారాలు
వెండి వస్తువులు
(ప్రతి కొనుగోలుకు గ్యారంటీ యివ్వబడును.
Surajmals
PIONEERS OF INDIA'S DIAMOND TRADE AND FINE GOLD JEWELLERY
313, ఎస్ప్లనేడ్, మద్రాసు
Grams: MORALITY
Phone: 2250

తగ్గింపు ధరలు

10 సం. రములు గ్యారంటీ
10½" పూర్తి [illegible] రు. 48/-
10½ వాటర్‌ప్రూఫ్ రు. 55/-
8¾" ఆల్ ప్రూఫ్ రు. 65/-
శ్రీకాంత్ వాచ్ కో., తణుకు.

రెడ్డి అండ్ కో. స్థాపితము 1920 రిజిష్టర్డు
శ్రీకృష్ణాశ్రమము గోపాలపురం H.O. పశ్చిమగోదావరిజిల్లా
బొల్లి, మేహపొడ, చర్మ, సుఖ, వ్రాధులకు, గ్యారంటీ చికిత్స
కేటలాగు సలహా ఉచితం

దేవునికి కావాలి!
ఎవరూ? విద్యావంతులా? — భాగ్యవంతులా? — ఉద్యోగస్థులా? — సేవాపరులా?
[illegible] — ముఖ్యంగా విశ్వాసులు — భక్తిపరులు — [illegible]
ఎందుకిలా? [illegible]
మనల్నేనా? [illegible]

ఎట్లా?
జీవిత ప్రకాశ్ పాఠశాల, రామాయపట్నం, నెల్లూరు జిల్లా.
[illegible]

హెచ్చరిక నోటీసు

1911 ఇండియన్ పేటెంట్స్ & డిజైన్స్ ఆక్టు ప్రకారం చట్టాలలో రిజిస్టర్డు బిళ్లల నేతకు జప్తు

పేటెంట్ నెం: 63485

[illegible]

మేనేజర్,
వే. హరిదాసులు,
వరలక్ష్మి సిల్క్ హౌస్, 6, మిషన్ రోడ్డు, బెంగుళూరు—2.

శ్రీ ప్రొడక్షన్సు వారి
మంచిమనసుకు మంచిరోజులు
విజయవాడ · గుంటూరు · రాజమండ్రి
కాకినాడ · నెల్లూరు · మచిలీపట్నం
ఈచిత్రనిర్మాణంలో మాకెంతోసహకరించిన నటీనటులకు టెక్నీషియనులకు స్టూడియోలకు థియేటర్లకు తదితర సహాయభూతులేవన్నందికి మాహృదయపూర్వక కృతజ్ఞతాభివందనలు
నిర్మాత S.L.నహత T.A.నారాయణ
దర్శకత్వం C.S.రావ్
రచన సముద్రాల జూ.
సంగీతం ఘంటసాల
ఛాయాగ్రహణం కమల్ ఘోష్

రాజశ్రీ విడుదల

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 265
4 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: సోమవారం
24-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

808230

అమెరికా పత్తి దిగుమతి

బొంబాయి, నవంబర్ 22— కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడిక్కడ వస్త్ర పరిశ్రమ సలహా సంఘ సమావేశంలో మాట్లాడుతూ అమెరికానుంచి 95,000 బేళ్ల పత్తి దిగుమతికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించాడు. ఇందులో సగం మొత్తాన్ని ఎగుమతుల ప్రోత్సాహ పథకం కింద పంపిణీ చేస్తారట.

ఆంధ్రనుంచి కేరళకు నెలకు 10,000 టన్నుల బియ్యం సరఫరా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించగల ధరల ప్రకారం రవాణాకు మిల్లర్ల అంగీకారం

నేపాల్ నుంచి ఆహార ధాన్యాలు

ఇండియాకు ఎగుమతిపై ఆంక్షల తొలగింపు

గోరఖ్‌పూర్, నవంబర్ 22—నేపాల్ ప్రభుత్వం, ఈ ఏడాది తమ ప్రాంతంలో వరిపంట హెచ్చుగా పండినందువల్ల ఇండియాకు వాని ఎగుమతి మీదవున్న ఆంక్షలను ఉపసంహరించుకున్నట్టు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది. అయితే, నేపాలీ రైతులు, లేదా వ్యాపారులు ప్రతి మణుగుకు అర్ధ రూపాయి చొప్పున ఎగుమతి సుంకాన్ని చెల్లించవలసి వుంటుంది.

నేపాల్‌లోను, దాని సరిహద్దులలోని యు. పి. బీహార్‌లలోను ఆహార ధాన్యాల కొరత ఏర్పడినందున నేపాల్ ప్రభుత్వం గత ఏడాది ఆహార ధాన్యాల ఎగుమతులను నిషేధించింది.

ఇప్పుడీ నిషేధాన్ని తొలగించడంతో తమ ఆహార ధాన్యాలకు ఇండియా మార్కెట్లలో మంచి గిరాకీ వుంటుందని నేపాలీ రైతులు సంతోషిస్తున్నారు.

కొత్త వోటింగ్ పద్ధతి

నవంబర్ 28 వ తేదీన రాజకీయ పక్షాల పునఃపరిశీలన

హైదరాబాద్, నవంబర్ 22—గుర్తు పెట్టడం ద్వారా వోటు చేయడానికి ప్రవేశపెట్టబడిన కొత్త పద్ధతి గురించి పునఃపరిశీలన జరపడానికి ఢిల్లీలో నవంబర్ 28 వ తేదీన రాజకీయ పక్షాల ప్రతినిధుల సమావేశాన్ని ఎలెక్షన్ కమిషన్ ఏర్పాటు చేసినట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

వోటర్ల జాబితాలను సవరించడంలో, సక్రమంగా నిర్వహించడంలో అనుసరించదగు కొత్త పద్ధతుల విషయమై చేయబడిన సూచనల గురించి కూడా ఆ సమావేశం పరిశీలించగలదు.

గుర్తించబడిన అన్ని రాజకీయ పక్షాలు కూడా గుర్తు పెట్టడం ద్వారా వోటుచేసే పద్ధతికి సుముఖంగా వున్నారని చెప్పవచ్చు. ఈ కొత్త పద్ధతి ద్వారా అక్రమాలను వీలైనంతవరకు తొలగించడం సాధ్యమని ప్రతి పక్షాలు కూడా విశ్వసిస్తున్నవి.

బల్గేరియాలోని కమ్యూనిస్టు పార్టీ అధికారులు, ప్రభుత్వోద్యోగులు కూడా సంవత్సరానికి 30 రోజులనుంచి 40 రోజులదాకా కాయకష్టం చేయాలని నిర్ణయించబడినట్టు బల్గేరియన్ వార్తా పత్రికలు ప్రచురించినవి.

చౌక రేటుకు కూడా సరుకు కొనడానికి కేరళకు స్వేచ్ఛ

ఇది తాత్కాలికంగా సహాయపడుతుందని ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ వివరణ

(మా విలేకరి) హైదరాబాద్, నవంబర్ 22—

ఆంధ్రప్రదేశ్-కేరళ ప్రభుత్వాల మధ్య, కేరళ ప్రభుత్వం ఆంధ్రలో బియ్యాన్ని, మార్కెట్ రిపోర్టులను బట్టి నెలసరిని నిర్ణయం కాగల ధరలకు కొనుగోలు చేయడానికి అనువుగా నేడొక ఒడంబడిక జరిగింది.

ఈ ఒడంబడికలో భాగస్వాములుగావున్న ఆంధ్రా రైస్ మిల్లర్ల అసోసియేషన్ మార్కెట్ రిపోర్టు ననుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నెలసరి నిర్ణయించగల ధరలకు కేరళకు బియ్యం సప్లయి చేయడానికి అంగీకరించింది. అయితే ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటె తక్కువ ధరలకు బియ్యం ఇతరత్రా (మిల్లర్ల అసోసియేషన్‌నుంచి కాక) లభ్యమౌతున్నప్పుడు వానిని కొనడానికి కేరళ ప్రభుత్వానికి స్వేచ్ఛ వుంది కూడా.

ఈ ఒడంబడిక ప్రకారం మిల్లర్ల అసోసియేషన్‌వారు డిసెంబర్ నెలలో 5,000 టన్నులు, ఆ తరువాత 10,000 టన్నులు ఒక దఫాగాను సప్లయి చేయవలసి వుంటుంది.

ధరల నిర్ణయానికి సంబంధించినంతవరకు రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్ల అసోసియేషన్‌తో సంప్రదించి ప్రతి నెలకు ఎగుమ కట్టి, మార్కెట్ ధర అనే దానిని నిర్ణయిస్తుంది. ఇలా మార్కెట్ ధర నిర్ణయంలో కేరళ ప్రభుత్వానికి ఏలాంటి సంబంధం వుండదు.

ఒకవేళ కేరళకు చౌక ధరలకు రాష్ట్రంలో ఇతరులనుండి బియ్యం దొరికినప్పటికీ, అలా పొందగల సప్లయిలకు, ఒడంబడిక ప్రకారం నిర్ణీతమైన వ్యవధిలో మిల్లర్లు సప్లయి చేయవలసిన దానికి ఏలాంటి సంబంధం వుండదు కూడా.

మిల్లర్ల అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతితో ఒక ఏజెంటును నియమిస్తుంది.

కేరళ రాష్ట్రం అవసరాలు

ఈ ఒడంబడికను కుదుర్చుకొనడానికి ఇక్కడికి వచ్చిన కేరళ ఆహార మంత్రి శ్రీ కె. సి. జార్జి, తమకు ఏర్పడిన చిక్కులనుంచి బయట పడడానికి, బియ్యం కొనుగోలుకు అనువుగా ధరల నిర్ణయంలో తన పలుకుబడిని వినియోగించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహాయపడినందుకు హర్షాన్ని వ్యక్తం చేశారు.

కేరళ రాష్ట్రానికి సాలుకు ఏడు లక్షల టన్నుల బియ్యం కొరత వుందని, మొత్తంమీద నెలకు 25,000 టన్నుల చొప్పున బియ్యపు సప్లయిలు కావాలని అన్నారు. ప్రస్తుతానికి చౌక షాపుల ద్వారా పంపిణీకిగాను నెలకు 12,000 టన్నులు కావాలన్నారు.

ఇలా సప్లయిచేసే బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలవరకు సబ్సిడీని భరిస్తుందని, ఇందుకు తుది నిర్ణయం ఏనాడో జరిగింది కాని కేంద్ర ప్రభుత్వం తమకు ఏలాంటి సహాయాన్ని చేయలేదని చెప్పారు. అంతే కాదు. కేంద్రం తాను సేకరించిన బియ్యాన్ని కేరళకు ఇవ్వడానికి కూడా నిరాకరించిందని, గత రెండు నెలలోను ఏలాంటి సప్లయిలు చేయలేదని అన్నారు.

కేరళలో ఇప్పటి ప్రభుత్వం అధికారానికి వచ్చే నాటికి కేంద్రం నెలకు 25,000 టన్నుల చొప్పున సప్లయి చేసేదని, దానిని క్రమ క్రమంగా రెండు నెలల కిందటి 5,000 టన్నులకు తగ్గించారని కూడా శ్రీ జార్జి అన్నారు. కేరళ రాష్ట్రం దక్షిణ ఆహారమండలంలో అంతర్భాగం అయినా కేంద్రం ఇలా చేసివుండవలసినది కాదని శ్రీ జార్జి అంటూనే మద్రాసు, కేరళ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కలిసి, కేంద్రం అనుసరిస్తున్న సేకరణ విధానంవల్ల దక్షిణ ఆహార మండలం స్వయంపోషకమనే లక్ష్యం దెబ్బ తిని పోయినట్టుగా చెప్పినవన్న సంగతిని కూడా గుర్తించాలని వివరించారు.

కేంద్రం నిల్వలనుంచి సేకరణ ధరలకు బియ్యం కొనడానికి కేరళ చేసిన సూచనను, ఇలా కొనుగోలు చేయడంలో కాగల ఖర్చులతోపాటు అవసరమైతే కమిషన్ కూడా ఇవ్వగలమని చెప్పినా కేంద్రం సమ్మతించకపోవడంపట్ల శ్రీ జార్జి తన విచారాన్ని ప్రకటించారు.

మద్రాసు ప్రభుత్వం తమకు ఇవ్వజూపిన లక్షన్నర టన్నులను కేరళ ప్రభుత్వం ఆమోదించలేదని, మామూలు వ్యాపారంలో ఈ మాత్రపు సప్లయిలు ఆ రాష్ట్రంనుంచి తమకు జరుగుతున్నవని కూడా కేరళ ఆహార మంత్రి శ్రీ జార్జి వెల్లడించారు.

"తాత్కాలికంగా సహాయం"

శ్రీ నంబూద్రిపాద్ వ్యాఖ్య

మధురై, నవంబర్ 23—కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నేడిక్కడ పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ, ఆంధ్రలో బియ్యం కొనుగోలుకు కేరళ—ఆంధ్ర మధ్య కుదిరిన ఒడంబడికను గురించి మాట్లాడుతూ, ఇది తమ ఆహార సమస్యా పరిష్కారానికి తాత్కాలికంగా సహాయపడగలదని అన్నారు.

మద్రాసునుంచి తిరువనంతపురం వెళుతున్న శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ విమానాశ్రయంలో మాట్లాడుతూ, బియ్యం ధరల సమస్య ఇతర వస్తువుల ధరలతో ముడిపడి వుందని అన్నారు. అన్ని వస్తువుల ధరలు పెరిగిపోయినప్పుడు, అవి ఇంకా పెరిగే అవకాశాలు కలవని అంటూ, ఈ సమస్యా పరిష్కారం సమన్వయ పూర్వకంగా జరగాలని అన్నారు. ఇందుకు వెంటనే తాను సూచించగల మార్గమేమీ లేదని అంటూ, కేరళ, లేదా మరేతర రాష్ట్రం ఆహార సమస్య, దేశం మొత్తంమీద ఆహార సమస్యతోను, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో కరెన్సీ నోట్ల చెలామణి పెరుగుదలతోను ముడిపడి వుందని చెప్పారు.

సికిందరాబాద్ డివిజన్‌లో రైల్వే ఆసుపత్రుల అభివృద్ధి

హైదరాబాద్, నవంబర్ 22—సికిందరాబాద్ డివిజన్‌లోని రైల్వే ఆస్పత్రులు అభివృద్ధి పరుపబడుతున్నవి.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో లాలాగూడా రైల్వే ఆస్పత్రి [illegible] పెంపొందించబడుతుంది. పూర్ణ డిస్పెన్సరీ 25 మంచాలతో ఆస్పత్రిగా పరిగణింపబడుతుంది. నిజామాబాద్‌లో డిస్పెన్సరీ పూర్తి అయింది. అది త్వరలో ప్రారంభింపబడుతుంది.

పార్లమెంటు సభ్యుల అనర్హతల తొలగింపు

—బహుశా రాజ్యాంగ చట్టం సవరణ

(మా విలేకరి) న్యూఢిల్లీ, నవంబర్ 22—

ఇండియా రాజ్యాంగంలోని 102 వ సూత్రంలోని పార్లమెంటు సభ్యులు, ఆదాయం రాగల ఇతర తా పదవులు కలిగివున్నప్పుడు పార్లమెంటు సభ్యత్వానికి అనర్హులు కాగలరనే నిర్వచనంవల్ల ప్రస్తుతం తనను ఎదుర్కొంటున్న చిక్కుల పరిష్కారానికిగాను ఇండియా ప్రభుత్వంవారు ఇప్పుడా సూత్రాన్ని సవరించడానికి ప్రయత్నించగలరని తెలుస్తున్నది.

ఇలా పార్లమెంటు సభ్యులకు రాగల అనర్హతను తొలగించడానికి, లేదా మినహాయింపు చేయడానికిగాను కొన్ని సూత్రాలను చేయడానికి పార్లమెంటు సభ్యుల అనర్హతల తొలగింపు బిల్లును ప్రభుత్వం ఉద్దేశించింది. దీనిని పరిశీలించడానికి పార్లమెంటు నియమించిన జాయింటు సెలక్టు కమిటీవారు, బ్రిటన్‌లోని పద్ధతిని అనుసరించి, ఏ సంస్థల, కమిటీల, కార్పొరేషనుల, సంఘాల సభ్యత్వం అర్హతను దెబ్బతీయదో, ఏ పదవులను కలిగివుండడం అనర్హత కాదో వివరిస్తూ ఒక జాబితాను బిల్లుకు అనుబంధంగా చేర్చారు. ఈ జాబితాలో చేర్పులను, మార్పులను సూచించడానికి అనువుగా ఒక స్థాయీ సంఘాన్ని కూడా నియమించాలని సూచించారు.

ఈ మార్పులతో ఈ బిల్లు లోక సభలో తిరిగి నేడు చర్చకు రావడంతో ఆచరణలోను, రాజ్యాంగరీత్యాను ఈ ఏర్పాట్లవల్ల రాగల చిక్కులను గురించి ప్రముఖమైన వివరణ జరిగింది.

పార్లమెంటు సభ్యులకు పెన్షన్ ఏర్పాట్లకు నిరాకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 22—పార్లమెంటు మాజీ సభ్యులకు, ఇప్పుడున్న సభ్యులకు పెన్షన్ ఏర్పాట్లు చేయాలని ఒక అనధికార తీర్మానంలో వున్న సూచనను, ఈ విషయమై పార్టీలో నేడు చర్చలు జరిగినప్పుడు ప్రధాని నెహ్రూ నిరాకరించినట్టు తెలుస్తున్నది. నేటి ఆర్థిక పరిస్థితులలో ఈ ఏర్పాట్లు అవసరమైనవి కావని అన్నారు.

ఈ అనధికార తీర్మానాన్ని తెల్పిన శ్రీ రఘువీర్ సహాయ్, కెనడా, బ్రిటన్, న్యూజిలాండు, దక్షిణ ఆఫ్రికా, ఆస్ట్రేలియాలలో పార్లమెంటు సభ్యులకు గల పెన్షన్, ప్రావిడెంటుఫండు సౌకర్యాలను గురించి వివరించి, ఇండియాలో కూడా అలాంటి సౌకర్యాలు కావాలని కోరారు. మాజీ పార్లమెంటు సభ్యులు కొందరు మామూలు స్థాయిలో జీవితాన్ని గడపలేని స్థితిలో వున్నారని, వారు తమ జీవితంలో హెచ్చు కాలాన్ని దేశసేవకు వినియోగించిన వారుగా వున్నారని తెలియజేశారు.

దీనికి ప్రధాని నెహ్రూ సమాధానం చెబుతూ పాశ్చాత్య దేశాలలో వృద్ధులకు, నిరుద్యోగులకు జీవనభృతిని సమకూర్చగల సాంఘిక సౌకర్యాలలో అంతర్భాగంగా ఇలాంటి ఏర్పాట్లు వున్నమాట నిజమేనని, కాని ఇండియాలో అలాంటివి అందరికీ లేనప్పుడు, కొందరికి మాత్రమే ఈ సౌకర్యం కల్పించడం సముచితం కాదని అన్నారు.

ప్రధాని అభిప్రాయంతో పార్టీ ఏకీభవించింది. అయినప్పటికీ ఈ అనధికార తీర్మానం లోక సభలో చర్చకు రాగలదు.

పార్లమెంటు సభ్యులు ప్రతి పార్లమెంటు సమావేశం [illegible] ఒక నెల [illegible] ఏర్పాటు చేయడానికి అవకాశమివ్వాలని సూచించారు. [illegible] సభ్యులు తెల్పిన తీర్మానాన్ని కూడా ప్రధాని నిరాకరించారు. [illegible] కొనటమని ఒక సైన్యాన్ని [illegible] అనువగు ఖర్చులకు [illegible] ఏర్పాట్లు చేయవచ్చునని అన్నారు.

కాశీ హిందూ యూనివర్శిటీ వ్యవహారాల పరిష్కారం

శాఖలవారిగా తిరిగి పని ప్రారంభింప జేయాలని ప్రధాని నెహ్రూ సూచన

(మా విలేకరి) న్యూఢిల్లీ, నవంబర్ 22—

ప్రధాని శ్రీ నెహ్రూ నేటి సాయంకాలం జరిగిన పార్లమెంటు కాంగ్రెసు పార్టీ సమావేశంలో మాట్లాడుతూ, ప్రస్తుతం స్తంభించి మూతపడివున్న కాశీ హిందూ విశ్వవిద్యాలయాన్ని శాఖల వారిగా పనిచేయించడానికి అవకాశాలు కలవని సూచించినట్టు తెలుస్తున్నది.

కాశీ హిందూ విశ్వవిద్యాలయం వ్యవహారంపై మొన్నను లోకసభలో జరిగిన చర్చ విశ్వవిద్యాలయాన్ని తిరిగి ప్రారంభింపజేయడానికి కాక, అదీ ఇంకా ఆలస్యమయ్యేట్టు చేయడానికి మాత్రమే సహాయపడిందనే అభిప్రాయాన్ని కూడా ప్రధాని వ్యక్తం చేశారు.

ఈ వ్యవహారంలో ఏర్పడిన ప్రతిష్టంభన వెంటనే తొలగిపోవాలనే కోర్కెతో ప్రధాని కూడా పూర్తిగా ఏకీభవిస్తున్నారు. అయితే, ముందుగా పరిస్థితులు మామూలు స్థితికి రావాలని, విశ్వవిద్యాలయం సమర్థతతో పని చేయడానికి అనువగు వాతావరణం ఏర్పడాలని అన్నారు. క్రమశిక్షణ లేని పరిస్థితులు కొనసాగినప్పుడు ఉత్తమ విద్యావేత్త ఎవ్వరూ యూనివర్శిటీ నిర్వహణ బాధ్యతను స్వీకరించడానికి అంగీకరించరని కూడా వెల్లడించారు. యూనివర్శిటీ మూత పడినందున పెక్కుమంది విద్యార్థులకు, ముఖ్యంగా విదేశ విద్యార్థులకు కూడా చిక్కులు కలగడం నిజంగా శోచనీయమని అన్నారు.

ఆ తరువాత పార్టీ సభ్యులు ప్రధాని భావాలను సమర్థించారు. అయితే, మామూలు పరిస్థితులు నెలకొల్పడానికి గాను శ్రీ నెహ్రూ ఒకదఫా కాశీ వెళ్ళాలని సూచించారు. కాని, ఈ వ్యవహారంపై తన అభిప్రాయాలు స్పష్టంగా వెల్లడై వున్నాయని, ఇదివరకు యూనివర్శిటీలో ప్రస్తుతం విద్యార్థులు లేరని, ఇదివరకు ఇందులో తుది నిర్ణయానికి రావలసిన బాధ్యత యూనివర్శిటీ అధికారులదిగా వుందని కూడా ప్రధాని అన్నారు.

పోతే, కాశీ హిందూ విశ్వవిద్యాలయం మూత పడడానికి బాధ్యత కేవలం విద్యాశాఖదిగా కాదని, ప్రభుత్వం గత చరిత్రతో సంబంధం లేకుండా కేవలం ఇప్పటి పరిస్థితులను ఆధారంగా తీసుకొని వ్యవహరించగల పద్ధతితో కూడివున్న యూనివర్శిటీ అధికారులు కలిసి ఈ నిర్ణయాన్ని చేశారని కూడా ప్రధాని అన్నారు.

పార్టీ కార్యదర్శి రాజీనామా

పార్లమెంటు కాంగ్రెసుపార్టీ కార్యదర్శి డాక్టర్ రామ్ సుభాగ్‌సింగ్ తన పదవికి రాజీనామా చేసినట్టు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది. కాశీ హిందూ విశ్వవిద్యాలయం వ్యవహారంలో ప్రభుత్వ దృక్పథంతో తాను ఏకీభవించనందువల్ల ఈ రాజీనామా ఇచ్చినట్టు తెలుస్తున్నది.

ఈ యూనివర్శిటీ వ్యవహారంపై మొన్నను లోకసభలో జరిగిన చర్చలో డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ [illegible] విద్యామంత్రి [illegible] విమర్శించారు.

ఈ సమస్యపై లోకసభలో కొందరు సభ్యులు చేసిన ప్రసంగాలు, పార్టీ సభ్యులు తమ అభిప్రాయాలను సభలో వ్యక్తం చేయడానికి ముందు పార్టీలో వ్యక్తం చేయవలసినది, లేదా అన్నది

మిల్లులలో నిల్వ చేరిన వస్త్రాలు

పరిష్కారం కావలసిన ముఖ్యమైన సమస్య యని మంత్రి శ్రీ శాస్త్రి వివరణ

బొంబాయి, నవంబర్ 22—టెక్స్‌టైల్ పరిశ్రమను ప్రస్తుతం ఎదుర్కొన్న ప్రధాన సమస్య, గత ఒకటి రెండు సంవత్సరాలుగా నిల్వ చేరిన వస్త్రాలను వదిలించుకోవడమేనని ఇండియా ప్రభుత్వ వాణిజ్య, పారిశ్రామిక శాఖా మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడిక్కడ అన్నారు.

కొత్తగా ఏర్పాటుచేయబడిన నూలుమిల్లుల సలహా సంఘం తొలి సమావేశానికి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రారంభోత్సవం జరుపుతూ వస్త్రాల నిల్వలను ఎలా వదిలించుకోవడమో అని, ఇది చాలా తీవ్ర సమస్యగా వున్నదని అన్నారు.

ఇప్పటి కింకా, మిల్లులలో అమ్మినవిగాని, అమ్మకం లేకుండా వున్నవిగాని దాదాపు 6 లక్షల బేళ్లదాకా నిల్వవున్నవని, ఇందులో 3.58 లక్షల బేళ్లు అమ్ముడు పోయినవని, 2.4 లక్షల బేళ్లు అమ్మినా వాటిని కొన్నవారు తీసికొని వెళ్లకుండా వదిలివేసినారని అన్నారు.

టెక్స్‌టైల్ పరిశ్రమ ప్రతినిధులు గాక సలహా సంఘం అధ్యక్షుడు, వాణిజ్య శాఖామంత్రి అయిన శ్రీ నిత్యానంద కనుంగో, పారిశ్రామిక శాఖా మంత్రి మనూభాయ్ షా కూడా నేటి సమావేశానికి హాజరైనారు.

1956 సెప్టెంబరు నుంచే బట్టల మిల్లులలో నిల్వలు పెరిగినవని వ్యాపార పద్ధతులు మారినట్టు కూడా కనిపిస్తున్నదని శ్రీ శాస్త్రి అన్నారు.

టెక్స్‌టైల్ పరిశ్రమకు పెట్టుబడి పెట్టవలసిందిగా బ్యాంకింగ్ పరిశ్రమకు ఇండియా ప్రభుత్వం సూచిస్తున్నదని, అప్పుడు టెక్స్‌టైల్ మిల్లులు మామూలు సెలవులు అన్నీ ఇవ్వగలవని అన్నారు. బట్టల మిల్లులలో వస్త్రాల ఉత్పత్తి పెరిగింపని, వస్త్రాల వాడకం కూడా దేశంలో పెరిగింపని చెబుతూ, ప్రజల కొనుగోలుశక్తి తగ్గిందని అంటు చెప్పబడుతున్నప్పటికీ అంకెలను బట్టి అది నిజంకాదని శ్రీ శాస్త్రి అన్నారు.

వస్త్రాలను ఇతర దేశాలకు ఎగుమతి చేయవలసిన ఆవశ్యకతను వివరిస్తూ వస్త్రాల వ్యాపారంలో పశ్చిమజర్మనీ, జపాన్‌లతో ఇండియా పోటీపడవలసి వుంటుందని తనకు తెలుసునని, అయినా ఇందుకు ఎందుచేత భయపడాలని ఆయన అన్నారు. టెక్స్‌టైల్ కమిషనర్ అధికారాలను పెంచే విషయంలో తను ఆలోచించగలనని కూడా ఆయన అన్నారు.

ఇవాన్స్ రాజీనామాకు ప్రపంచ విజ్ఞాన సమితి ఆమోదం

కొత్త డైరెక్టర్-జనరల్ ఎన్నిక

పారిస్, నవంబర్ 22—నేడిక్కడ జరిగిన ప్రపంచ విజ్ఞాన సమితి సర్వసభ్య సమావేశం ఆ సమితి డైరెక్టర్—జనరల్ పదవికి డాక్టర్ లూథర్ ఇవాన్స్ (అమెరికన్) యిచ్చిన రాజీనామాను ఆమోదించి, ఆయన స్థానే ఆ పదవికి ఇటాలియన్ లాయరు డాక్టర్ విట్టొరినో వెరునీసిని ఎన్నుకున్నది.

డాక్టర్ ఇవాన్స్ 81 దేశాలు సభ్యత్వం గల ప్రపంచ విజ్ఞాన సమితికి గత ఐదేళ్లుగా డైరెక్టర్-జనరల్‌గా పనిచేస్తున్నారు.

డాక్టర్ వెరునీసి ఇదివరకు డిప్యూటీ డైరెక్టర్—జనరల్‌గా వుండేవారు.

డాక్టర్ ఇవాన్స్ ప్రపంచ విజ్ఞాన సమితిని పునర్వ్యవస్థీకరించిన ఫలితంగా దాని నిర్వహణ కార్యకలాపాలలో తలెత్తిన ఇబ్బందుల ప్రాముఖ్యం అధికమైనందున సభవారు ఆయన రాజీనామాను ఆమోదించాలని సోవియట్ కూటమి దేశాలు, అరబ్ రాజ్యాలు ముఖ్యంగా పట్టుబట్టాయి. కాగా, బ్రిటిష్ కామన్వెల్త్ దేశాలు, పశ్చిమ యూరోప్ దేశాలు, లాటిన్ అమెరికన్ దేశాలు ఆయన రాజీనామాను ఆమోదించడానికి వ్యతిరేకంగా వోటు చేశాయి.

ఒరిస్సా ముఖ్యమంత్రి డాక్టర్ మెహతాబ్

మద్రాసు ఆగమనం

మద్రాసు, నవంబర్ 23—ఒరిస్సా ముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ నేడు విమానంలో భువనేశ్వర్‌నుంచి ఇక్కడికి వచ్చారు.

[illegible] గవర్నర్ [illegible] ఆయనకు స్వాగతం చెప్పారు. [illegible] కూడా వున్నారు.

డాక్టర్ మెహతాబ్ రేపు తిరిగి భువనేశ్వర్ వెళ్ళగలరు.

నిజామాబాద్ ఇరిగేషన్ స్కీములు

కొత్తగా రెండింటికి యోచన

హైదరాబాద్, నవంబర్ 23—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిజామాబాద్ జిల్లాలో రెండు ఇరిగేషన్ పథకాలను ప్రారంభించడానికి యోచిస్తున్నది.

ఇందులో ఒకటి [illegible]. దీనికి 14 లక్షల 43 వేలు ఖర్చు కాగలదు. దీనికింద సాగు 3,450 ఎకరాలు. రెండవది కప్పలవాగుకు ఆనకట్ట. దీనికింద 7,240 ఎకరాలు సాగు కాగలవు.

కెనెడియన్ ప్రధాన మంత్రి శ్రీ డిఫెన్‌బేకర్ గత 19 వ తేదీన ఢిల్లీలో రాజ్‌ఘాట్‌కు వెళ్లి గాంధీజీ సమాధిపై భక్తిశ్రద్ధలతో పుష్పమాలను వుంచారు

అస్సాం సరిహద్దులో కాల్పుల విరమణకు ఢాకా అంగీకారం

—షిల్లాంగ్ లేఖకు జవాబు

షిల్లాంగ్ నవంబర్ 22—

తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం అస్సాం ప్రభుత్వం తీవ్ర నిరసనకు సమాధానంగా వ్రాసిన లేఖలో ఖాసీ కొండల జిల్లా సరిహద్దులోని భోలాపేటవద్ద కాల్పుల విరమణకు అంగీకరించిందని తెలుస్తున్నది.

ఈ ప్రాంతంలోనే పాకిస్తాన్ సైనికులు ఈ నెల 20 వ తేదీ సాయంకాలం అకారణంగా ఇండియా ప్రాంతంపై కాల్పులు సాగించారు.

పాకిస్తాన్ సాయుధ సైనికులు షిల్లాంగుకు నిరుతిగా 70 మైళ్లలోని ప్రాంతంలో కాల్పులు ప్రారంభించారు. ఈ నెల 10 వ తేదీన ఇక్కడికి 96 మైళ్ల దూరంలోని బాగ్లి అనేపోట అకారణంగా కాల్పులు సాగించారు. వెంటనే కాల్పులు విరమించబడ్డాయి. తర్వాత సునాంగంజ్ (పాకిస్తాన్); షిల్లాంగు అధికారులు నిన్నటి నుంచి సంయుక్త విచారణ ప్రారంభించారు.

ఒక వరిచేను ఊడ్పు సందర్భంగా వివాదం ఏర్పడి, కాల్పులు జరిగాయి. ఈ చేను వున్న ప్రాంతం ఎప్పుడూ వివాదగ్రస్తం కాదు. వారం క్రితం ఈ చేను యజమాని పూడ్పులకు వెళ్లగా, పాకిస్తానీలు, పాకిస్తానీ సాయుధ సైనికుల సహాయంతో పూడ్పులు మానివేయవలసిందిగా ఆయనను నిర్బంధించారు. అప్పటికి ఆయన వెనుకకు మళ్లి తర్వాత పూడ్పులు సాగించాడు. కాని, తర్వాత అక్కడున్న పాకిస్తాన్ సైనికులు కాల్పులు సాగించారు. ఖాసీ జయంతియా కలెక్టర్ సిల్హెట్ కలెక్టరుకు తీవ్ర నిరసన తెలిపాడు. అస్సాం ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి నిరసన తెలిపింది కూడా. నేడు తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం పంపిన సమాధానంలో ఇండియా సైనికులు కాల్పులు సాగించినట్టుగా ప్రత్యారోపణచేసింది. కాని, రేపు తెల్లవారుజామునుంచి కాల్పుల విరమణకు అంగీకరించింది. అస్సాం ప్రభుత్వం దీనికి అంగీకరించింది. తర్వాత సంయుక్తంగా దర్యాప్తు జరుగుతుంది.

ఢాకానుంచి నిన్న ఇక్కడికి వచ్చిన ఇండియాలో పాకిస్తాన్ హై కమీషనర్ మియా జియాఉద్దీన్ అస్సాం ప్రభుత్వం చీఫ్ సెక్రటరీతోను, గవర్నర్ సయ్యద్ ఫజల్ అలీతోను ఉభయ దేశాలకు సంబంధించిన వివిధ సమస్యలను గురించి చర్చించాడు.

తర్వాత ఆయన పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, తన తూర్పు పాకిస్తాన్ పర్యటన మామూలుగా జరిగేదేనని, ప్రత్యేకత ఏమీ లేదని అన్నాడు. పాకిస్తాన్ సరిహద్దులో సైన్యం సమీకరించబడిందనే ఆరోపణ నిరాధారమని ఆయన అన్నాడు.

శ్రీ జియాఉద్దీన్ రేపు గౌహతికి వెళ్లి అక్కడినుంచి విమానంలో దిబ్రూఘర్, డిగ్బోయిలకు వెళ్లి, కలకత్తా మీదుగా న్యూఢిల్లీ చేరుతాడు.

పాకిస్తాన్‌కు అస్సాం నిరసన

ఫాలాచేటాపై దాడి జరిగినందుకు

ఢాకా, నవంబర్ 22—భారత భూభాగంలో వున్న ఫలాచేట్‌పై పాకిస్తాన్ సాయుధ సైనికదళం దాడి చేసినందుకు పాకిస్తాన్ ప్రభుత్వానికి అస్సాం ప్రభుత్వం తీవ్రంగా నిరసన తెలిపిందని తెలుస్తున్నది.

ఖాసీ, జైంతియా హిల్స్ జిల్లాలో ఫాలాచేటా వుంది.

ఇలాంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసికొనవలసిందిగా కూడా ఈ సందేశంలో పాకిస్తాన్ ప్రభుత్వాన్ని అస్సాం ప్రభుత్వం కోరింది.

కృష్ణమాచారితో డిఫెన్ బేకర్ చర్చ

ఇండియా, కెనడాల అభివృద్ధి పథకాలపై

న్యూఢిల్లీ, నవంబర్ 22—కెనడా ప్రధాని జాన్ డిఫెన్ బేకర్ నేడు ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చెయిర్మన్ శ్రీ వి. టి. కృష్ణమాచారిగారిని, కమిషన్ ఇతర సభ్యులను కలుసుకొని, ఇండియా, కెనడాల పారిశ్రామిక పురోభివృద్ధిని గురించి చర్చించారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ప్రధాన లక్ష్యం ఉక్కు ఉత్పత్తిని వృద్ధి చేయడమేనని శ్రీ డిఫెన్ బేకర్‌కు శ్రీ కృష్ణమాచారిగారు చెప్పారు. తొలి ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి సాలీనా ఉక్కు ఉత్పత్తి 13 లక్షల టన్నులవరకు పెరిగిందని, ద్వితీయ ప్రణాళికలో ఉద్దేశించబడిన అన్ని ప్రాజెక్టులు అమలు జరిగితే, సాలీనా 45 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి పెరగగలదని అన్నారు. పబ్లిక్ రంగంలో ఉక్కు కర్మాగారాలను నెలకొల్పడం ద్వారాను, ప్రయివేట్ పరిశ్రమకు ఉక్కు ఉత్పత్తికి ఇతోధికంగా సౌకర్యాలను పెకూర్చడం ద్వారాను ఉక్కు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి, కృషి చేస్తున్నామని కూడా శ్రీ డిఫెన్‌బేకర్‌కు శ్రీ కృష్ణమాచారి చెప్పారు.

కెనడా ప్రధాని కొలంబో ప్రణాళికను గురించి ముచ్చటిస్తూ, ఈ ప్రణాళికకింద తమ వెచ్చించవలసిన మొత్తాన్ని కెనడా క్రమేణా హెచ్చిస్తున్నదని అన్నారు. కామన్‌వెల్త్ రాజ్యాలమధ్య పరస్పర సహకారం వృద్ధిపొందాలని కూడా ఆయన అన్నారు.

ప్లానింగ్ కమిషన్ ఎలా కృషిచేస్తున్నదీ శ్రీ కృష్ణమాచారి కెనడా ప్రధానికి వివరించారు. ఉద్యోగావకాశాలను వృద్ధి చేయడానికి కమిషన్ ఏవిధంగా కృషి చేస్తున్నదీ కూడా ఆయన వివరించారు.

అసెంబ్లీ సమావేశాలు

నేటి నుంచి ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 23— ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎనిమిదవ సమావేశాలు రేపు సాయంకాలం నాలుగు గంటలనుంచి ప్రారంభమౌతున్నాయి.

సమావేశాలు ప్రారంభం కాగానే గద్వాల్‌నుంచి కొత్తగా ఎన్నికైన శ్రీ ఆర్. నరసింహారెడ్డిగారి ప్రమాణ స్వీకరణ జరుగుతుంది.

ప్రశ్నోత్తరాల పిమ్మట అధికార కార్యక్రమం ప్రారంభమౌతుంది. ఇందులో ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా యూనివర్శిటీ చట్టాల సవరణ బిల్లులపై జాయింటు సెలక్టు కమిటీల రిపోర్టులు వున్నాయి. విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు వీనిని సభలో ప్రతిపాదిస్తారు.

బెర్లిన్, నవంబర్ 21—ఇటీవల పశ్చిమ జర్మనీకి చాలా మంది వెళ్లిపోతున్నందువల్ల తూర్పు జర్మనీలో డాక్టర్లు, టీచర్లు తక్కువై పోతున్నారని, ఇతర తూర్పు యూరోపియన్ రాజ్యాలనుంచి డాక్టర్లను, టీచర్లను రప్పించడానికి తూర్పు జర్మనీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని తెలుస్తున్నది.

శ్రీ కన్యకా పరమేశ్వరి యాత్రా స్పెషల్
సంపూర్ణ దక్షిణదేశ రామేశ్వర యాత్ర
వైకుంఠ ఏకాదశికి శ్రీరంగములో రంగనాథుని దర్శింతుము.
15-12-58 తిరుపతినుండి యాత్ర ప్రారంభము.
రెండు పూటల భోజనముతో రైల్వే టిక్కెట్టు 1 కి పూర్తి యాత్రకు రు. 155/- సీటు ఒకటికి రు. 25-0-0 అడ్వాన్సు పంపి సీట్లు రిజర్వు చేసుకొనవచ్చును.
పూర్తి వివరములకు: పంగులూరు మునస్వామి శెట్టి,
289, కొత్త పేట, తిరుపతి (చిత్తూరు జిల్లా).

For Iris INKS
CONTACT M/s. RESEARCH CHEMICAL LABORATORIES, MADRAS-4 BANGALORE-3

అనకాపల్లి ఎలక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్, అనకాపల్లి

నోటీసు

ఇందుమూలముగ తెలియపరచునది యేమనగా దిగువ కార్యక్రమం జరుపుటకై కంపెనీ ఇరవై ఎనిమిదవ వార్షిక సర్వసభ్య సమావేశము 23-12-58 మంగళవారము సా. 4 గం.లకు విశాఖపట్టణం జిల్లా, అనకాపల్లి, గాంధీనగర్‌లో కంపెనీ రిజిస్టర్డు ఆఫీసునందు జరుగును.

1. 31-3-58 తేదీనాటికి అంతమైన సంవత్సరానికి డైరెక్టర్ల నివేదిక, ఆడిటు చేయబడిన ఆయవ్యయ పట్టిక, రివిన్యూ, నికరం రివిన్యూ లెక్కలు అంగీకరించి ఆమోదించుట.
2. షేరుహోల్డర్లకు డివిడెండు డిక్లేరు చేయుట.
3. సిబ్బందికి బోనస్సు డిక్లేరు చేయుట.
4. రొటేషన్ ప్రకారం రిటైరింపబడు అర్హులైనందువల్ల తిరిగి ఎన్నుకొనబడడానికి నిలబడుతున్న శ్రీ కే. ఎల్. నరసింహారావు, శ్రీ గ్రంధి హెచ్. రామారావుగార్ల స్థానే డైరెక్టర్లను ఎన్నుకొనుట.
5. 1958—59 సంవత్సరానికి ఆడిటర్లను నియమించి వారి పారితోషికము నిర్ణయించుట. ప్రస్తుతపు ఆడిటర్ శ్రీ సి. ప్రసాదరావు, ఎఫ్. సి. ఏ. చార్టర్డు అకౌంటెంటు అర్హత కలిగి వున్నందున తిరిగి నియమింపబడ గోరుచున్నాడు.
6. ప్రత్యేక కార్యక్రమం.

ప్రత్యేక తీర్మానము

ఆర్టికిల్సు ఆఫ్ అసోసియేషనులో 84 ఆర్టికిలకు (ఇ) గా దిగువ విషయము చేర్చబడెను.

ఆర్టికిల్సు 84 క్రింద (ఇ) క్లాజుగా దిగువ ప్రత్యేక తీర్మానమును చేర్చుటకు, సర్వసభ్య సమావేశమునకు శిఫారసు చేసేందుకు తీర్మానించడమైనది

"డైరెక్టర్లుగా సాధారణంగా నిర్వహింపవలసిన పనులు కాక, ఏ డైరెక్టరు గాని, డైరెక్టర్లు గాని ఎట్టి విధులను గాని, సర్వీసులను గాని నిర్వహించుటకు కోరబడిన యెడల, అప్పుడప్పుడు డైరెక్టర్ల బోర్డు నిర్ణయించే పారితోషికమును పొందుటకు వారు అర్హులై వుందురు.

సాధారణ తీర్మానము

"అడ్మినిస్ట్రేటివ్ కమిటీ సభ్యులైన డైరెక్టర్లు శ్రీ కే. ఎల్. నరసింహారావు, శ్రీ గ్రంధి హెచ్. రామారావు గార్లు 10-3-57 నుంచి 31-3-58 వరకు చేసిన సేవకు గాను, వారికి ఇండియా ప్రభుత్వం ఆమోదమునకు లోబడి రు. 4,000/- (నాలుగు వేల రూపాయలు) చెల్లించునట్లు సర్వసభ్య సమావేశమునకు శిఫార్సు చేయడానికి తీర్మానించడమైనది"

ప్రత్యేక తీర్మానమునకు ఆకు 173 సెక్షన్ క్రింద వివరణ స్టేటుమెంటు — ఇప్పుడు డైరెక్టర్లు హాజరవుతున్న ప్రతి సమావేశమునకు వారికి సిటింగ్ ఫీజ్, టి ఏ. తప్ప, ఇతర ఎట్టి పారితోషికము డైరెక్టర్లకు చెల్లించుటకు ఆర్టికిల్సులో ఏ విధమైన నిబంధన లేదు. అదనంగా ఏదైనా పని నిర్వహించినప్పుడు, డైరెక్టర్లకుపైన తెలిపిన పారితోషికంకాక అదనంగా వారికి కొంత పారితోషికం చెల్లించడం సముచితమై ఉన్నది. అందువల్ల కంపెనీ ఆర్టికిల్సు ఆఫ్ అసోసియేషనులో ఈ నిబంధన చేర్చడం అవసరమైనది.

సాధారణ తీర్మానమునకు ఆకు 173 సెక్షన్ క్రింద వివరణ స్టేటుమెంటు:— కంపెనీ వారితో ఆంధ్ర ఇంజనీరింగ్ కంపెనీ (ప్రైవేట్) లిమిటెడ్ చేసుకొన్న మేనేజింగు ఏజన్సీ అగ్రిమెంటు గడువు 10—3—57 తేదీన తీరిపోయినప్పుడు, 1956 ఇండియన్ కంపెనీస్ ఆక్టు 298 సెక్షన్ క్రింద మేనేజిమెంటును డైరెక్టర్ల బోర్డువారు తీసుకొని శ్రీ కే. ఎల్. నరసింహారావు, శ్రీ గ్రంధి హెచ్. రామారావుగార్లు గల ఒక అడ్మినిస్ట్రేటివ్ కమిటీని నియమించారు. వారికి కంపెనీ వ్యవహారముల మేనేజిమెంటు వప్పగింపబడింది. అందువల్ల ఈ అదనపు విధులను నిర్వహించుటకు కోరబడిన డైరెక్టర్లకు పారితోషికం చెల్లించడం సముచితమై వున్నది.

1958 నవంబర్ 24, సోమవారం

విలంబనామ సంవత్సర

కార్తీక శుద్ధ త్రయోదశి

త్రయోదశి వ॥ 11-7 గంటలవరకు
అశ్విని వ॥ 9-27 గంటలవరకు
శేషం వర్జ్యం: ఉ॥ 6-45 గంటలవరకు
మళ్లీ రా॥ 8-13 నుంచి 10-1 గంటలవరకు

రాజమండ్రిలో ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మాణం

రాజమహేంద్రవరం, నవంబరు 19— చెయిర్మన్ శ్రీ బచ్చు సత్యానందంగారి అధ్యక్షతను నిన్న జరిగిన రాజమండ్రి పురపాలకసంఘ సమావేశంలో యిక్కడ పదివేల రూపాయల ఖర్చుతో ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మించడానికి ప్రతిపాదించబడిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

విద్యుత్ వనరుల సమగ్రాభివృద్ధి

దక్షిణ మండలంలో

న్యూఢిల్లీ, నవంబర్ 22— మద్రాసు, ఆంధ్రప్రదేశ్, కేరళ, మైసూరు రాష్ట్రాలలో విద్యుత్ వనరులను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి, ప్రాంతీయ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి సాంకేతిక పరిశీలన సాగుతోంది. ఈ విషయమై ఏర్పాటైన సంఘం త్వరలో ఒక నివేదికను సమర్పిస్తారు.

దక్షిణ మండల రాష్ట్రాలలోను, మైసూరులోను విద్యుత్ వ్యవహారాలను చూస్తున్న అధికారులకు సలహా యివ్వడానికిగాను నియమించిన సాంకేతిక సంఘం యీ పరిశీలన సాగించింది.

కేంద్ర ఇరిగేషన్, విద్యుత్తు, వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వ శాఖల ప్రతినిధులూ, ఆయా రాష్ట్రాల విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్లూ, అభివృద్ధి శాఖ కమిషనర్లూ, యీ సంఘంలో సభ్యులు. వీ రిదివరకే, యిప్పుడున్న విద్యుత్ సౌకర్యాలను గురించి, అభివృద్ధి పథకాలను గురించి ప్రాథమిక పరిశీలన జరిపారు.

దక్షిణ ప్రాంతీయ సమితి సంయుక్త కార్యదర్శి యీ సంఘంలో సభ్యుడుగాను, కార్యదర్శిగాను వున్నారు.

ఉత్తర, తూర్పు, పశ్చిమ, మధ్య మండలాలలో కూడా యిలాంటి సాంకేతిక సంఘాలను యేర్పాటు చేస్తున్నారు.

దక్షిణ మండల రాష్ట్రాలలో క్రింది విధంగా విద్యుత్తు ఉత్పత్తి అవుతోంది.

ప్రభుత్వోద్యోగాలు

షెడ్యూల్డు తరగతులకూ, షెడ్యూల్డు జాతులకూ ప్రత్యేకింపులు

న్యూఢిల్లీ, నవంబర్ 21— యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే పోటీ పరీక్షల ద్వారా ఉద్యోగాలను భర్తీ చేసేటప్పుడు షెడ్యూల్డు తరగతులఅభ్యర్థులకు నూటికి 12 1/3 వంతుల చొప్పున, షెడ్యూల్డు జాతి అభ్యర్థులకు నూటికి 5 వంతుల చొప్పున ఉద్యోగాలను ప్రత్యేకించారు. ఇతర విధాలుగా భర్తీచేసే ఉద్యోగాలలో నూటికి 16 2/3 వంతులు షెడ్యూల్డు కులాల అభ్యర్థులకూ, నూటికి 5 వంతులు షెడ్యూల్డు జాతి అభ్యర్థులకూ ప్రత్యేకించారు.

ఈ వేళ లోకసభలో శ్రీ దల్జిత్‌సింగ్ అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం చెబుతూ కేంద్ర ఇరిగేషన్, విద్యుత్ శాఖ ఉపమంత్రి, శ్రీ హైతుభిలాల్ హాథీ పై సమాచారం తెలియజేశారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"దేశీయాంగ మంత్రిత్వశాఖ అసిస్టెంట్ల ఉద్యోగాలకు అభ్యర్థులను నిర్ణయించడంలో పై ప్రత్యేకపు శిక్షణ నిస్తున్నారు. గుమాస్తా ఉద్యోగాలకు అభ్యర్థులను యెంచుకునేటప్పుడు కూడా వీలైనంతవరకూ యీ ప్రత్యేకింపులను పాటిస్తున్నారు. ఒకవేళ వారి సంఖ్య తక్కువగా ఉంటే, అందుకు కారణం షెడ్యూల్డు కులాల, జాతులలో తగిన అభ్యర్థులు లేకపోవడమే."

ఎరువుల కేటాయింపు

న్యూఢిల్లీ,నవంబర్ 21— ఎరువుల సరఫరాను ఎక్కువచేయడానికిగాను, 50 వేల టన్నుల మేరకనగా పిట్టను ఎగుమతిచేసి, దానిలో వచ్చే విదేశ మారక ద్రవ్యాన్ని, ఎరువుల దిగుమతులకు వినియోగిస్తారు. ఎరువుల దిగుమతికి భారత— అమెరికా సహాయ కార్యక్రమం క్రింద కూడా కొంత సొమ్ము లభిస్తుంది. ఈ ఏర్పాట్ల క్రింద అదనపు దిగుమతులు క్రిందివిధంగా వుంటాయి.

ఇటలీనుంచి—32 వేల టన్నుల అమ్మోనియా సల్ఫేటు, 22 వేల టన్నుల యూరియా.

నూనెపిట్టల ఎగుమతులకు బదులుగా 57 వేల టన్నుల అమ్మోనియా సల్ఫేటు.

ఇటలీనుంచి వచ్చే దిగుమతులకూ, నూనెపిట్టల ఎగుమతి ద్వారా వచ్చే దిగుమతులకూ ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.

విదేశాలనుంచి భారత దేశానికి యివి 1956 మార్చి ప్రారంభం నాటికి చేరుకుంటే, రాష్ట్రాలకు కేటాయింపులు, కోరినమొత్తంలో నూటికి 59 వంతుల వరకూ పెరగవచ్చు.

ఈవాళ లోకసభలో శ్రీ అజిత్‌సింగ్ సర్హాదీ అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం చెబుతూ కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి పై సమాచారం తెలియచేశారు.

1958,59సంవత్సరంలో వివిధ రాష్ట్రాలకు ఎంత మొత్తం ఎరువులను కేటాయించారో వివరించే ఒక పట్టికను కూడా మంత్రి సభకు సమర్పించారు.

రైల్వేమంత్రితో ముఖ్యమంత్రుల సమావేశం

వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులు నవంబర్ 7 వ రైల్వే మంత్రితో సమావేశం జరిపారని రైల్వే శాఖ శ్రీ షా నవాజ్ ఖాన్, లోకసభలో ఈ వేళ శ్రీ నాగిరెడ్డి ప్రశ్నకు లిఖితపూర్వకంగా జవాబిచ్చారు.

కొన్ని విషయాల గురించి ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకున్నారని, కాని నిర్ణయాలు చేయడానికి సమయం లేకపోయిందని, ఉపమంత్రి వివరించారు. ఈ సమావేశంలో ఈ క్రింది ఫలితాలు సాధించబడ్డాయని ఉప మంత్రి తెలియజేశారు.

1. రైల్వేలలో నేరాలను నివారించడం విషయంలో రాష్ట్ర పోలీసులు రైల్వేరక్షణ సిబ్బంది సంపూర్ణంగా సహకరించుకోవాలని నిర్ణయించారు.

2. దేశంలోని వెనుకబడిన ప్రాంతాలలోను రైలు మార్గాలువేసి ఆ ప్రాంతాలను అభివృద్ధిపరచడం అవసరమని గుర్తించారు. ఈ విషయాన్ని తృతీయ ప్రణాళిక రూపొందించేటప్పుడు దృష్టిలో పెట్టుకోవాలని నిర్ణయించడం అయింది. ప్రస్తుతం రైల్వేలు లేని ప్రాంతాలలో రోడ్లను వెయ్యడం అవసరమని రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాయివ్వడం అయింది.

3. ఓవర్ బ్రిడ్జీలు, లెవెల్ క్రాసింగుల కార్యక్రమాన్ని సమన్వయ పరచాలి. రైల్వేలు ఖర్చులో తమ వాటాను భరిస్తాయి. స్థానిక సంస్థలు కూడా తమ వాటాను భరించేటట్లు చూడాలి. రైలు ప్రయాణపు చార్జీలపై వసూలుచేసే పన్నులు కొంత భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు యిందు నిమిత్తం వినియోగించవచ్చును.

4. స్టేషన్లలో సౌకర్యాల ఏర్పాటు విషయంలో ఒక ప్రాధాన్య క్రమాన్ని అనుసరించవలసి ఉంటుంది.

5. కొన్ని ప్రాంతాలలో కొన్ని ప్రయాణీకుల రైళ్లు యించు మించు ఖాళీగా నడుస్తున్నాయి. రైలులో మొత్తం సీట్లలో నూటికి 40 మాత్రమే భర్తీ అవుతున్నాయి. యిలువంటి ప్రాంతాలలో రైలు పెట్టెలను తగ్గించవలెనో లేక రైళ్లను పూర్తిగా రద్దు చేయడమో చేయవలసి వుంటుంది.

అఖిల భారత ఇంజనీర్ల బృందం

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

(మన విలేకరి)

న్యూఢిల్లీ, నవంబర్ 22— ఇండియా ప్రభుత్వం వారు కేంద్రంలోను, రాష్ట్రాలలోను [illegible] అఖిల భారత బృందాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు.

అల్ ఇండియా ఇంజనీర్ల సర్వీసులను ప్రారంభించాలని ఆదిలో ఉద్దేశించారు. కాని రాష్ట్రాలలో దీనికి తగినంతగా ఉత్సాహం కనిపించనందున ఈ ప్రయత్నాన్ని విరమించారు.

కొత్తగా ఉద్దేశిస్తున్న ఇంజనీర్ల బృందానికి ప్రతి రాష్ట్రం తన ఇంజనీర్లను నామినేట్ చేస్తుంది. సీనియర్ ఇంజనీర్లను ఏ షరతులలో, ఏ ఏర్పాట్లతో సీనియర్ ఇంజనీర్లను ఇలా చేర్చా లనేది రాష్ట్రాలు తమలో తా మిప్పుడు సమాలోచనలు జరుపుకుంటున్నవి.

దేశం మొత్తం మీద అత్యంత నాగిల ఉత్తమ శ్రేణికి చెందిన ఇంజనీర్లను ఈ బృందంలోకి ఆకర్షించాలని హోం మంత్రి పండిట్ పంత్ చాలా పట్టుదలగా వున్నట్లు తెలుస్తున్నది.

ఇలా చేస్తున్న ఈ ప్రయత్నం ఫలించినప్పుడు ఆహార, ఆరోగ్య శాఖలలో కూడా ఇలాంటి బృందాలను ఏర్పాటుచేయడానికి ప్రయత్నించగలరట.

పి. టి. ఐ. ఉద్యోగులు

48 గంటల పాటు సమ్మెకు ఫెడరేషన్ నిర్ణయం

న్యూ ఢిల్లీ, నవంబర్ 22— వెంటనే తాత్కాలిక సహాయాన్ని కోరుతున్న ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు తమ కోర్కెలను నెరవేర్చుకొనడానికిగాను డిసెంబర్ 8 వ తేదీనుంచి 48 గంటల పాటు సమ్మెచేయనున్నారని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ యస్. జి. గోరే నేడు ప్రకటించాడు.

గత అక్టోబరు 14 వ తేదీన 24 గంటలపాటు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు సమ్మె చేయడానికి లోగడ నిర్ణయం జరిగింది. కాని తుది క్షణంలో ఉద్యోగులకు న్యాయం చేకూర్చగలనని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ బోర్డు చెయిర్మన్ హామీ యిచ్చినందున అప్పుడు సమ్మె వాయిదా వేయబడింది.

ఆ తర్వాత యాజమానులకు, ఫెడరేషన్ ప్రతినిధులకు ఢిల్లీలో జరిగిన చర్చలలో 1955 లో ఒడంబడిక జరిగిన తర్వాత జీవన వ్యయ ప్రమాణం నాటికి 20 వంతులు పెరిగిందని చెయిర్మన్ ఆమోదించి, కరువుభత్యాన్నిమాత్రమే 20 వంతుల వరకు పెంచగలమని సూచించారు. దానిని ఫెడరేషన్ తిరస్కరించి, జీతభత్యాలను మొత్తంగా నూటికి పది వంతులు పెంచాలని కోరింది. అందుమీదట మొత్తం 10,000 రూపాయలు మాత్రమే యివ్వడానికి చెయిర్మన్ మరొక ప్రతిపాదన చేశారు.

ఉద్యోగుల సంఖ్య 800 కావడంచేత యజమానులు యివ్వదలచిన మొత్తం సబబుగాలేదని, గత సంవత్సరం కంపెనీకి లాభం రావడమేగాక, ఇటీవల దాని ఆదాయం బాగా పెరిగింది కనుక యజమానుల వైఖరికి నిరసనగా డిసెంబరు 8 వ తేదీనుంచి 48 గంటలపాటు సమ్మె చేయాలని నిర్ణయించబడిందని ఫెడరేషన్ అధ్యక్షుడు ప్రకటించాడు.

యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా మూసివేయబడినందున ప్రస్తుతం దేశంలో వున్న వార్తాసంస్థ ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ఒక్కటే.

చెయిర్మన్ ప్రకటన

బెంగుళూరు, నవంబర్ 22— ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ల బోర్డు చెయిర్మన్ శ్రీ ఉపేంద్ర ఆచార్య నేడొక ప్రకటన చేస్తూ, తమ సంస్థ ఆర్థికంగా చిక్కులలో వున్నప్పటికీ ఉద్యోగులకు అదనంగా నెలకు 10 వేల రూపాయలు ఇప్పుడు ఇవ్వడానికి నిర్ణయించినామని, దీనితోపాటు జనవరిలో మామూలుగా ఉద్యోగులకు ఇచ్చే ఇంక్రిమెంట్లతో సహా వారి జీతాలు నూటికి 11 వంతుల వరకు పెరగగలవు. అయినా యిందుకు ఫెడరేషన్ సమ్మతించలేదని అన్నారు.

ప్రస్తుతం యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా మూసివేయబడినందున, ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ఆదాయం పెరిగినమాట నిజమే కాని తాత్కాలికమైన ఈ పెరుగుదలను బట్టి ఉద్యోగుల జీతాలను పెంచడం న్యాయం కాదని ఆయన అన్నారు.

పైగా వర్కింగ్ జర్నలిస్టుల వేతనాలను వేజ్ కమిటీ నిర్ణయించబోతున్నందున, ఆ కమిటీ నిర్ణయాలనుకోసం వేచివుండక తప్పదని, కాగా ఇప్పుడు ఉద్యోగులు సమ్మెకు సన్నాహం చేయడాన్ని ఖండించక తప్పదని కూడా ఆయన అన్నారు.

కొత్త రూపాయ నోట్లు

న్యూఢిల్లీ, నవంబర్ 21— ఒక రూపాయ కరెన్సీ నోట్లు కొత్తవానిని చెలామణిలో పెట్టగలమని ఇండియా ప్రభుత్వం నేడు ప్రకటించింది. వీనిమీద ఆర్థిక వ్యవహారాల శాఖలో ప్రస్తుతం కార్యదర్శిగా వున్న శ్రీ ఎ. కె. రాయ్ "సెక్రటరీ, ది మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్" అనే హోదాతో వుంటుంది. నెంబరు చివరకు "బి" అనే అక్షరం ఊదా రంగులో వుంటుంది. ఇప్పటి నోట్లమీద 'ఏ' అనే అక్షరం వుంది. ఈ మార్పులు మినహా మిగిలినవన్నీ ఇప్పుడు చెలామణిలో వున్న నోట్లలో వలెనే వుంటాయి.

కార్మిక సంఘాలపట్ల ప్రభుత్వం వైఖరి

పారిశ్రామిక యజమానుల వైఖరికి భిన్నంగా లేదని శ్రీ రామానుజం విమర్శ

అఖిల భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు జనరల్ కౌన్సిల్ సమావేశం వివరాలు

జంషెడ్‌పూర్, నవంబర్ 22— ఇంతవరకు ప్రయివేటు రంగంలోని కార్మికులను సమీకరించడానికే ప్రయత్నిస్తున్న భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు యికనుంచి పబ్లిక్ రంగంలోని కార్మికుల సమీకరణ విషయంలో ఎక్కువ శ్రద్ధాసక్తులు చూపనారంభించాలని భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జి. రామానుజం నేడు యిక్కడ ప్రకటించారు.

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ 25 వ సమావేశం అధ్యక్షోపన్యాసం యిస్తూ ఇంకా యీ విధంగా అన్నారు:

"స్వతంత్ర భారతదేశంలోని పబ్లిక్ రంగం ఆరోజు కారోజు విస్తృతంగా పెంపొందుతూ వుంది. భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ శ్రామిక ప్రజల శ్రేయోభివృద్ధికి నిజంగా కృషి చెయ్యదలచినట్లయితే, అది పబ్లిక్ రంగంలోని కార్మికుల సమీకరణ పట్ల ఎక్కువ శ్రద్ధాశక్తులు వహించాలి.

"ప్రభుత్వంగాని, ప్రయివేటు యజమానులుగాని కార్మికుల యూనియనుల పట్ల, భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ పట్ల ఒకే దృక్పథాన్ని అనుసరిస్తూ వుంటారన్నది నాకు అనుభవంలోని విషయం. ప్రభుత్వం కూడా ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని దుర్బలమైనట్టిదిగా భావించి, ఖాతరు చెయ్యకుండా వుండడానికే యత్నిస్తున్నది. ప్రభుత్వం ఈ వైఖరిని మార్చుకొనడం అవసరం.

"భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు, ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు మధ్య పొత్తు కుదిరే అవకాశాలు లేవు. రెండు సంస్థల పద్ధతులు వేరై వుండడమే దీనికి కారణం.

"పనివారికి కూడా యాజమాన్యంలో భాగస్వామ్యం వుండాలనే సూత్రం కార్మిక సమస్యల పట్ల గాంధేయ విధానానికి అనుగుణమైనందున దానిని భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మనఃపూర్వకంగా సమర్థిస్తున్నది.

"భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు, కాంగ్రెస్ ప్రత్యేక సంస్థలు. సిద్ధాంతాల పట్ల సామరస్యం, సమష్టి విధానాలు, పద్ధతులు—వీటితోనే వాటికి సంబంధం వున్నది.

"ఈ సంవత్సరం మార్చి 31 వ తేదీనాటికి ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సభ్యత్వం 14,55,033. యూనియనుల సంఖ్య 1139. కొన్ని సంవత్సరాలుగా ఈ సంఖ్య యిదే ప్రమాణంలో వున్నది.

జనరల్ కౌన్సిల్ సమావేశం

రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న అఖిల భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ కౌన్సిల్ సమావేశం నేటి మధ్యాహ్నం ప్రారంభమైంది.

ఈ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపవలసిన బీహార్ ముఖ్యమంత్రి డాక్టర్ శ్రీ కృష్ణసిన్హా సభకు రాజాలకపోయినందున ఆయన ప్రారంభోపన్యాసాన్ని పత్రికలకు అందజేసిన బీహార్ కార్మిక మంత్రి వినోదానంద ఝా ఆ ఉపన్యాసాన్ని చదివాడు.

ఈ ప్రసంగంలో ప్రయివేట్ పరిశ్రమల యజమానులు లాభాలపై ఆశను తగ్గించుకొని, జాతీయ సంపదకు ధర్మకర్తలవలె వ్యవహరించాలని శ్రీ సిన్హా ఉద్బోధించారు.

విప్లవ పోరాటానికి అవసరమైన నాయకత్వానికి భిన్నమైన నాయకత్వం నిర్మాణ కార్యక్రమ నిర్వహణమే అవసరమని, అలాంటి నాయకత్వం ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని బలపరిచి, కార్మికుల కష్టాలను తీర్చగలదన్నారు.

నిర్బంధంగా మధ్యవర్తి పరిష్కారంద్వారా పారిశ్రామిక వివాదాలను పరిష్కరించే పద్ధతిని అనుసరించడంచేత ట్రేడ్ యూనియన్ ఉద్యమం బలహీనపడౌతున్నదని భావించేవారు. వున్నారని, ట్రేడ్ యూనియన్ ఉద్యమం ఇప్పుడు బలపడినందున కార్మికులు పొత్తడి చేయడానికి అవకాశంలేకుండా చేయరాదన్నది నిజమయినా, పరస్పరం చర్చల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవడానికి వలసినంత అవకాశం కలదని కూడా డాక్టర్ సిన్హా అన్నారు.

పరిశ్రమలలో క్రమశిక్షణ అవసరమని చెబుతూ ఉద్యోగుల సంస్థలు నైతిక సూత్రావళిని రూపొందించి, తమ సభ్యులచేత వాటిని అవలంబింపజేయాలని కూడా అన్నారు.

డాక్టర్ సిన్హా ప్రసంగాన్ని చదువుబోయే ముందు బీహార్ కార్మిక మంత్రి వినోదానంద ఝా ప్రసంగిస్తూ కార్మికులందరినీ తమ సేవకులుగా యజమానులు చూడరాదని, కార్మికులను తమ భాగస్వాములుగా యజమానులు పరిగణించినప్పుడే కార్మికులు బాధ్యతలను గుర్తించి, పరిశ్రమల అభివృద్ధికి దోహదం కల్పించగలరని అప్పుడుగాని దేశం అభివృద్ధి గాంచజాలదని అన్నారు.

ఇండియా ప్రభుత్వం మాజీ కార్మిక శాఖ మంత్రి శ్రీ ఖండూభాయి దేశాయ్ ప్రసంగిస్తూ అఖిల భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రభుత్వం పక్షాన వున్నదంటున్నవారి అభిప్రాయాలతో తాను ఏకీభవించజాలనన్నారు. తప్పిదమైన విధానాన్ని ప్రభుత్వం అనుసరించినపుడు దానిని జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తప్పక ప్రతిఘటించగలదని కూడా ఆయన అన్నారు. కార్మికులు ప్రజా స్వామ్యాన్ని కోరుతున్నారో, లేక నియంతృత్వాన్ని కోరుతున్నారో, లేదా హింసాహింసలలో దేనిని కోరుతున్నారో నిర్ణయించుకోవలసి వున్నదని వివరిస్తూ ఒక కార్మిక సంస్థలో చేరేటప్పుడు ప్రతి కార్మికుడు ఒకటి పదిసార్లు ఆ సంస్థ శాంతియుత మార్గాల ననుసరించడం ద్వారా తన కెంత శ్రేయస్సును సాధించగలదో విచారించడం అవసరమని కూడా అన్నారు.

జంషెడ్‌పూర్‌లోను, కేరళలోను ఇతర ప్రాంతాలలోను గల కార్మికులు కష్టాలను, "హింసను" ప్రతిఘటించి నెగ్గించుకున్నందుకు కార్మికులకు జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ యస్. ఆర్. వసవాద అభినందించారు. పరిశ్రమలలో క్రమశిక్షణ సూత్రావళిని సర్వదా తమ సంస్థ అనుసరించగలదని కూడా ఆయన అన్నారు.

ఆహార సంఘాధ్యక్షుడు శ్రీ మైకేల్ జాన్ ప్రసంగిస్తూ జంషెడ్‌పూర్‌లోని కార్మికుల పరిస్థితిలో సంభవించిన మార్పులను గురించి కొన్ని సంఘటనలను గురించి ప్రస్తావించి ఈ సంఘటనలను కార్మికులు శాంతియుత మార్గాలద్వారా ఎదుర్కొనడంగాక, ఫ్యాక్టరీలలో ఉత్పత్తి తగ్గకుండా మీరు శ్రద్ధ వహించి కృషి చేశారన్నారు.

కౌన్సిల్ సమావేశానికి నంతరం గొల్మురి మైదానంలో జరిగిన బహిరంగ సభలో కార్మిక నాయకులు ప్రసంగించారు.

ఈ బహిరంగ సభకు అరమైలు దూరంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆధ్వర్యాన గల జంషెడ్‌పూర్ మజ్దూర్ యూనియన్ మరొక బహిరంగ సభను కూడా జరిపింది.

నాగపూర్‌లో కాంగ్రెసు సభలు

ఆహ్వాన సంఘం ఏర్పాటు

నాగపూర్, నవంబర్ 21— 64 వ కాంగ్రెసు మహాసభల ఆహ్వాన సంఘం తొలి సమావేశం చెయిర్మన్, తదితర కార్యకర్తల ఎన్నికకుగాను నవంబర్ 29 వ తేదీన ఇక్కడ సమావేశమవుతున్నది.

బొంబాయి రాష్ట్రంలోని ఆరు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల అధ్యక్షులు కాక, ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చావన్, తదితర మంత్రులు, నాగపూర్, విదర్భ, మహారాష్ట్ర, బొంబాయి గుజరాత్, సౌరాష్ట్ర ప్రాంతాలలోని ప్రముఖ కాంగ్రెసు నాయకులు ఈ సందర్భంలో సమావేశమవుతున్నారు. సార్వత్య సంఘంవారు ఈ సమావేశానికి రమ్మని మొత్తం 4,000మందికి ఆహ్వానాలు పంపించారు.

వచ్చే జనవరిలో జరుగనున్న కాంగ్రెసు మహాసభకుగాను ఎన్నిక చేసిన 250 ఎకరాల స్థలంలోను 20 ప్రతినిధుల శిబిరాలు, ప్రతి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి ఒకటి చొప్పున ఏ. ఐ. సి. సి. సభ్యులకు, డెలిగేట్లకు, ప్రతి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీనుంచి వచ్చే 300 మంది కాంగ్రెసు కార్యకర్తలకుగాను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి శిబిరంలోను వేర్వేరుగా అన్ని సౌకర్యాలు సమకూరుస్తారు.

ఈ శిబిరాలతోపాటు ప్రధానమైన రెండు పందిళ్లను, ఒకటి బహిరంగ సభకు, రెండవది ఏ. ఐ. సి. సి. కి విడిగాను, ఖాదీ, కుటీర పరిశ్రమల ప్రదర్శనానికి 500 దుకాణాలను, 416 బజారు షాపులను కూడా నిర్మించడానికి మొత్తం 600 మందికి పైగా కార్మికులు, కళాకారులు పనులు చేస్తున్నారు.

బహిరంగ సభ జరిగే పందిరి విస్తీర్ణం లక్ష చదరపు అడుగులుగా వుంది. దీనిలోని సభావేదికను దాదాపు 500 మంది దేశనాయకులు ఆసీనులు కావడానికి అనువుగా ఏర్పాటు చేస్తున్నారు.

చిట్ ఫండ్‌లు

కంట్రోల్ చేయడానికి మద్రాసు ప్రభుత్వం బిల్లు

మద్రాసు, నవంబర్ 21— మద్రాసు రాష్ట్రంలో చిట్‌ఫండ్‌ల నిర్వహణను కంట్రోల్ చేయడానికి ఫిబ్రవరిలో ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశంలో మద్రాసు ప్రభుత్వం ఒక బిల్లును ప్రతిపాదించనున్నది.

ఈ బిల్లు ముసాయిదాను నేడు సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ఆమోదించింది.

చిట్‌ఫండ్‌లను ప్రారంభించడానికి ప్రభుత్వం అనుమతిని ముందుగా సంస్థలను నిర్వహించేవారు పొందాలని. వాటిని రిజిస్టర్ చేయాలని కూడా ఈ బిల్లులో నిర్దేశించవచ్చు.

సివిల్ రైఫిల్ ట్రెయినింగ్ కేంద్రం

హైదరాబాద్, నవంబర్ 21— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక సివిల్ రైఫిల్ ట్రెయినింగ్ సెంటర్‌ను నవంబర్ 25 వ తేదీన ఇక్కడ ప్రారంభిస్తున్నది. దీనికి సిటీ పోలీసు కమీషనర్ చెయిర్మన్‌గాను, డిప్యూటీ కమీషనరు కార్యదర్శిగాను వుంటారు.

ముందుగా ఈ కేంద్రంలో పందమందిని చేర్చుకుంటారు. ఇంతవరకు 50 మంది చేరారు. నాలుగు నెలలు ఈ శిక్షణ యిస్తారు. అసలు ధరకు వీరికి మందుగుండు వస్తువులు యిస్తారు.

ఇలాంటి కేంద్రాలు జిల్లా కొకటి చొప్పున ఇదివరకే కొన్ని జిల్లాలలో నెలకొల్పారు. త్వరలో మరికొన్ని జిల్లాలలో నెలకొల్పనున్నారు. అక్కడ జిల్లా కలెక్టర్ చెయిర్మన్ గాను, పోలీసు సూపరింటెండెంటు కార్యదర్శి గాను వుంటారు.

వ్యవసాయపు ఆస్తులపై దానాల పన్ను

చెల్లనేరదని హైకోర్టులో రిట్‌పిటిషన్ దాఖలు

హైదరాబాద్, నవంబర్ 22— వ్యవసాయపు ఆస్తులపై దానాల పన్ను విధించడానికి సంబంధించినంతవరకు దానాల పన్ను చట్టం చెల్లనేరదని పేర్కొంటూ దాఖలు చేయబడిన రిట్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ పి. రంగనాథం చెట్టిగారు విచారణకు తీసుకున్నారు.

పిటిషనర్ శ్రీమతి జాస్తి శేషారత్నం (ఖమ్మం) గారు తన పిటిషన్‌లో ఇలా పేర్కొన్నారు:

"దానాలపై పన్నులు మదింపు చేయబడిన సంవత్సరంలో 99,000 రూపాయల మేరకు దానాలు చేసినట్లు నేను అధికార పత్రాన్ని దాఖలు చేశాను. దానాల పన్ను చట్టంలోని 5(1)(7) సెక్షన్‌కింద 28,000 రూపాయల విలువగల దానాల పైన, వ్యవసాయ భూములు దానం చేసిన సందర్భంలో 54,700 రూపాయల విలువగల దానాలపైన పన్నులను మినహాయించాలని కోరాను. వ్యవసాయపు ఆస్తుల విషయంలో దానాల పన్నులను మినహాయింపడానికిఅధికారులునిరాకరించారు.

"రాజ్యాంగంలోని 246 వ సూత్రం ప్రకారం ఏడవ షెడ్యూలులోని 1 వ, 3 వ జాబితాలలో పేర్కొనబడిన విషయాలపై శాసన నిర్మాణానికి పార్లమెంటుకు అధికారాలు కలవు. రాజ్యాంగంలోని 246(1)వ సూత్రం ప్రకారం రాజ్యాంగంలోని నిబంధనలకు లోబడి ఈ అధికారాలను వినియోగించవలసి వున్నది. ఏడవ షెడ్యూలులోని 2 వ, 3 వ జాబితాలలోని విషయాలపై శాసన నిర్మాణానికి రాష్ట్ర శాసనసభకు అధికారా లున్నవి. అంటే పార్లమెంటు అధికారాలు కాని, రాష్ట్ర శాసనసభ అధికారాలు కాని కొన్ని ప్రత్యేకమైన విషయాలపై శాసనాలు నిర్మించడానికి పరిమితమైవున్న వన్నమాట.

"రెండవ జాబితాలోని 14 వ అంశంలో పేర్కొనబడిన వ్యవసాయ విద్య, పరిశోధనల సమేతంగా వ్యవసాయానికి సంబంధించిన విషయాలు, రెండవ జాబితాలోని 18 వ అంశంలో పేర్కొనబడిన భూమి, భూమిపైగల హక్కులు, భూస్వామికి, కౌలుదారుకు మధ్య సంబంధాల సమేతంగా కౌళ్ళు, కౌలు వసూళ్ళు, వ్యవసాయ భూముల బదిలీలు, భూముల అభివృద్ధి, వ్యవసాయ ఋణాలు, కాలనైజేషన్‌కు సంబంధించిన విషయాలపై రాష్ట్ర శాసనసభకు అధికారాలు కలవు.

"ఈ అంశాల దృష్ట్యా వ్యవసాయపు ఆస్తులకు సంబంధించిన విషయాలపై శాసన నిర్మాణానికి రాష్ట్ర శాసనసభకు ప్రత్యేకమైన అధికారాలు కలవు. కావున వ్యవసాయ భూమిపై దానాల పన్నును విధించడానికి వీలుగా చట్టం చేసే అధికారాలు పార్లమెంటుకు లేవు. రాజ్యాంగంలోని 252 వ సూత్రానికి చెందిన 1 వ క్లాజు ప్రకారం దానాలపై పన్నును ఆమోదిస్తూ రాష్ట్ర శాసనసభ తీర్మానాన్ని ఆమోదించిన కారణంగా రాష్ట్రంలోగల వ్యవసాయ భూమికి దానాల పన్ను చట్టం వర్తింపజేయబడిం దన్నమాట.

"వ్యవసాయపు ఆస్తులకు సంబంధించినంత వరకు దానాల పన్నును విధించడం రాజ్యాంగంలోని 265 వ సూత్రానికి, 19 (1) (ఎ) సూత్రానికి కూడా విరుద్ధం. ఆస్తు లన్నిటిపై ఒకే మొత్తంగా పన్నులు మదింపు చేయబడినవి. పన్నులను విధించడానికి వీలులేని కొన్ని ఆస్తులు కూడా వాటిలో చేర్చబడినవి. కావున ఆ లెక్కల ప్రకారం పన్నులు వసూలు చేయడం చట్ట విరుద్ధం."

పిటిషనర్ తరపున అడ్వకేట్ శ్రీ కె. రంగనాథాచారిగారు హాజరైనారు.

కరీం నగర్‌లో ఇరిగేషన్ సౌకర్యం

నాలుగు ప్రాజెక్టుల నిర్మాణం

హైదరాబాద్, నవంబర్ 23— ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో కరీంనగర్ జిల్లాలో 7,000 ఎకరాలను సాగుచేయగల నాలుగు ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మింపదలుస్తున్నారు. వీనికి మొత్తం 26 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేస్తున్నారు.

ఈ నాలుగు ప్రాజెక్టులలోను ఒకటి బొమ్మన రిజర్వాయరు. మీటపల్లి తాలూకాలో బొమ్మన గ్రామానికి దగ్గరగా వున్న పెద్ద వాగుకు గల ఉపనదికి రిజర్వాయరు నిర్మిస్తారు. దీనికి 868 వేలు ఖర్చు అవుతుంది. బొమ్మన, దుల్లూరు, కేశంపేట గ్రామాలలోని 2,500 ఎకరాల భూమి సాగు అవుతుంది.

రెండవ ప్రాజెక్టును జగిత్యాల తాలూకాలో జగదేవపేటకు సమీపంలోని అడవికలకు నిర్మిస్తారు. ఖర్చు 755 వేలు. సాగు 2,200 ఎకరాలు.

కేశవపట్టణం వాగు ప్రాజెక్టు కు గా ను ప్రభుత్వం ఇదివరకే లక్ష రూపాయలు మంజూరు చేసింది.

హుజూరాబాద్ తాలూకాలో నిజపల గ్రామానికి దగ్గరగా నిర్మిస్తున్న కృష్ణాపురం ప్రాజెక్టుకు 990 వేలు ఖర్చు కాగలదు. ఈ ఏడాది ప్రారంభంలో దీనిని ప్రారంభిస్తారు. దీనికింద సాగు 2,200 ఎకరాలు.

హిందూపురం మునిసిపల్ కమిషనర్ బర్తరఫ్

హిందూపురం, నవంబర్ 18—హిందూపురం మునిసిపల్ కమీషనర్ శ్రీ షేక్ షరీఫ్‌ను బర్తరఫ్ చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసినట్లు తెలుస్తున్నది. స్థానిక స్వపరిపాలనశాఖ ఇన్‌స్పెక్టర్—జనరల్ సలహాపైన ఈ బర్తరఫ్ ఉత్తరువులు చేయబడినట్లు తెలుస్తున్నది. బర్తరఫ్ చేసిన కమీషనర్ స్థానిక ఆరోగ్య శాఖాధికారికిగాని, ఇంజనీరుకు గాని చార్జి ఇవ్వవలసిందని ఉత్తరువులో పేర్కొనబడింది.

ఉత్తరప్రదేశ్ శాసన సభ త్వరలోనే 6,00,000 రూపాయల ఖర్చుతో నిర్మించబడనున్న భవనంలోకి మార్చబడనున్నది.

స్వేచ్ఛగా ఇతర భాషా పదాల స్వీకరణ

కేరళ సాహిత్య పరిషద్‌లో కేరళ ముఖ్యమంత్రి సూచన

మద్రాసు, నవంబర్ 23— కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నిన్న సాయంకాలం కేరళ సాహిత్య పరిషత్‌లో 'ఇతర భాషలు' విభాగాన్ని ప్రారంభోత్సవం జరుపుతూ, దేశ జాతికి సాంకేతికాభివృద్ధికి అనుగుణంగా దానిని వ్యక్తపరచే పదజాలంతో భాషలు నిత్య నూతనంగా అభివృద్ధి చెందాలని సూచించాడు.

వివిధ భారతీయ భాషలలో నూతన పదాలు పదబంధంలో సృష్టించబడుతున్నందుకు ఆయన సంతోషం ప్రకటిస్తూ, ఇంతమాత్రం చాలదని అన్నాడు.

ఇప్పటి పరిస్థితివంటి పరిస్థితిలో కేరళసాహిత్య పరిషద్‌వంటి సంస్థలు ఇతర ప్రాంతాల రచయితలను సమావేశపరచి, ఉమ్మడి భాషా సమస్యలను గురించి చర్చించడం ప్రశంసనీయమని ఆయన అన్నాడు.

ఉమ్మడి సంస్కృతి, సంప్రదాయాలను రూపొందించుకోవలసిన అవసరాన్ని ఆయననొక్కి చెబుతూ, సాంకేతిక పారిభాషిక పదాలను సిద్ధపరచడంలో చాలవరకు అన్ని భాషలూ ఇతర భాషల పదాలను ఎలా గ్రహించి సక్రమంగా ఉపయోగించాలనే సమస్యను ఎదుర్కొంటున్నవని అన్నాడు. సంస్కృత సాహిత్య భాండాగారంనుంచి అలాటి పదాలు గ్రహించవచ్చుననడం నిజమేనని కాని, అది కూడా పరిమితమేనని నేటి సాంకేతిక వస్తువులను సూచించే పదాలు లేవని అన్నాడు.

మద్రాసు విశ్వ విద్యాలయం మళయాళశాఖ లీడరు డాక్టర్ ఎన్. కె. నాయర్ కేరళ ముఖ్య మంత్రికి, ఇతర ప్రతినిధులకు స్వాగతంచెప్పాడు.

ఈ మహాసభకు శ్రీ తాపీ ధర్మా రావు నాయుడుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ పి. వి. కృష్ణనాయర్ సంస్కృత సాహిత్యానికి కేరళం చేసిన సేవను గురించి వివరించాడు. గుజరాతీ రచయిత దాస్‌వంత్ హోర్షా, మరాటీ రచయిత ప్రొఫెసర్ ఆనంద్ కానేకర్, మళయాళ సాహిత్యాన్ని ఇతర భాషలలో అనువదించవలసిన అవసరాన్ని గురించి ప్రసంగించారు.

అంతకుముందు మళయాళ సాహిత్య మహాసభకు అధ్యక్షత వహించిన కేరళ విద్యాశాఖ మంత్రి ప్రొఫెసర్ జోసెఫ్ ముండస్సేరి ప్రసంగిస్తూ, చెన్నపురిలో మళయాళ పాఠశాలలు ఏర్పాటు చేయడానికి జరుగుతున్న కృషిని ప్రశంసించాడు. దేశం అన్ని ప్రాంతాల రచయితలూ ఉమ్మడి సమస్యలనుగురించి సంవత్సరానికొకమారు సమావేశమై చర్చించాలని ఆయన అన్నాడు.

ద్రావిడ సాహిత్యంలో నవీన వైఖరులను గురించి జరిగిన సమావేశానికి మద్రాసు విశ్వవిద్యాలయం తమిళ శాఖాధ్యక్షుడు శ్రీ ఆర్. పి. సేతుపిళ్లై అధ్యక్షత వహించారు.

మొన్న సాయంకాలం కేరళ సాహిత్య పరిషద్ ప్రారంభమైంది. మద్రాసు గవర్నర్ శ్రీ విష్ణురామ్ మేధీ ప్రారంభోత్సవం జరిపారు. ఇది 27 వ సమావేశం.

కేరళ తోటల కార్మికుల సమ్మె

25 వ తేదీన ప్రారంభంకాగలదట

తిరువేంద్రం, నవంబర్ 21— ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు చెందిన కేరళ తోటల కార్మికులు లోగడ అనుకున్నట్టుగానే నవంబరు 25 వ తేదీన నిరసన సమ్మె జరుపగలరని, అప్పటికి కేరళ ప్రభుత్వం ప్రతిపాదించిన కన్సీలియేషన్ బోర్డు స్థాపించబడని పక్షంలో ఈ సమ్మె తప్పక ప్రారంభం కాగలదని ఆ సంస్థ కార్యదర్శి నేడు ప్రకటించాడు.

కేరళ తోట కార్మికుల వివాద పరిష్కారపు ఏర్పాట్లు

మధురై, నవంబర్ 23—కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నేడిచ్చట పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ కేరళలో తోట కార్మిక వివాద పరిష్కారానికి గాను కన్సీలియేషను బోర్డును ఏర్పాటు చేయడానికి తన ప్రభుత్వం చురుకుగా యత్నిస్తున్నదని అన్నారు. ఈ బోర్డులో ఏర్పాటుకు తమ సభ్యుల పేర్లు సూచించమనే లేఖ యజమానులకు చేరలేదని చెప్పడం సరికాదని కూడా అన్నారు.

జర్నలిస్టుల వేజ్ కమిటీ

నవంబర్ 24, 25 తేదీలలో ఢిల్లీలో సమావేశం

మద్రాసు, నవంబర్ 23— వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల రేట్ల నిర్ణాయక చట్టం క్రింద భారత ప్రభుత్వం నెలకొల్పిన వేతన నిర్ణాయక సంఘం నవంబర్ 24, 25 తేదీలలో న్యూఢిల్లీలో సమావేశమవుతుంది. వేతనాల బోర్డు నిర్ణయాలు, వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల రేట్ల విషయంలో ఆసక్తిగల వారి నుంచి ఈ సంఘం సాక్ష్యాలను తీసుకుంటుంది. ఈ సంఘం సమావేశాలు కేంద్ర కార్యదర్శి కార్యాలయంలోని పుత్తరపు బ్లాక్‌లో గల కమిటీ గది 'ఏ' లో జరుగుతాయి.

నల్లగొండ జిల్లాలో సహకార వ్యవసాయ సంస్థలు

హైదరాబాద్, నవంబర్ 22— నల్లగొండ జిల్లా చింతపల్లి బ్లాకులోని గాద్యానోవరంలో ఒకటి, మిర్యాలగూడా బ్లాకులో నిడమానూరులో గూడెంలో మరొకటి సహకార వ్యవసాయం కొనసాగించడానికిగాను రిజిస్టర్ చేశారు. మరి మూడు వ్యవసాయ క్షేత్రాలను కొప్పోలులో, పెరిచేడులలో, భావానోద్యమం ప్రారంభమైన పోచంపల్లిలో ప్రారంభించ దలుస్తున్నారు కూడా.

హైదరాబాద్‌లో ఆహార సత్యాగ్రహం

ప్రజా-సోషలిస్టుపార్టీ నిర్ణయం

హైదరాబాద్, నవంబర్ 22— హైదరాబాద్‌లో ఆహార సత్యాగ్రహం ప్రారంభించడానికి నగర ప్రజా—సోషలిస్టుపార్టీ కార్యవర్గం నిశ్చయించింది. గత గురువారంనాడు శ్రీ కాశీరామ్‌గారి అధ్యక్షతను జరిగిన కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకొనబడింది.

ప్రజా—సోషలిస్టుపార్టీ జాతీయ సంఘం ఆమోదాన్ని పొందిన తర్వాతనే సిటీ కమిటీ ఆహార సత్యాగ్రహాన్ని ప్రారంభించగలదు.

ఆహార ధాన్యాల ధరలు హెచ్చుగా వున్నందువల్ల నిరసన ప్రకటించడానికి సభలద్వారా ఆందోళన జరపడానికి కూడా ఆ కమిటీ నిశ్చయించింది.

నగరంలో పార్టీ సభ్యులను చేర్పించడానికి శ్రీరామమూర్తి నాయుడుగారు అధ్యక్షుడుగా పలువురు సభ్యులతో ఉపసంఘం నియమించబడింది.

హైదరాబాద్ వార్తలు

హైదరాబాద్,నవంబర్ 22— పాటియాలాలో జరగనున్న రిపబ్లిక్ డే సైకిల్ పోలో పోటీలలో పాల్గొనడానికి శ్రీ కుందన్‌సింగ్ నాయకత్వాన ఒక జట్టును ఆంధ్రప్రదేశ్ సైకిల్ పోలో క్లబ్ పంపింది.

* * *

సికిందరాబాద్‌లో టైఫాయిడ్ అంటు వ్యాధిగా ప్రబలింది. లాలాగూడా రైల్వే ఆస్పత్రిలో ఒక వందమంది పైగా రోగులు చేర్చబడ్డారు. నగరంలోని అన్ని వైద్యశాలలకు రోగులు ఎక్కువగా వస్తున్నారు. కంటోన్మెంట్, సికిందరాబాద్ సిటీ మెడికల్ ఆఫీసర్లు టైఫాయిడ్ నివారణ చర్యలు జరుపుతున్నారు. పెక్కుచోట్ల పెద్ద ఎత్తున టీకాల కార్యక్రమం నిర్వహింప బడుతున్నది.

* * *

రాధాబాయి పరలిత్కర్ మెడికల్ కాలేజీ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వానికి, కాలేజీకి చెందిన అధికారులకు సమర్పించిన మెమొరాండంలో రాష్ట్రప్రభుత్వం ఆమోదం పొందిన పాఠ్య ప్రణాళికను కొనసాగించాలని, కాలేజీ మేనేజిమెంటును ఎస్. ఆర్. పి. ఎడ్యుకేషన్ సొసైటీకి అప్పగించాలని కోరారు.

* * *

హైదరాబాద్, నవంబర్ 21— సీతాఫల్ మండీలో అంబర్ చరఖా కేంద్రం ఒకటి ప్రారంభించబడింది. ఇందులో హరిజన, వెనుకబడిన కులాలకు చెందిన 50 మంది స్త్రీలు పని చేస్తున్నారు.

* * *

షెడ్యూల్డ్‌జాతుల కో—ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లాలాగూడాలోని తుకారామ్ గేట్‌వద్ద వెనుకబడిన తరగతులవారికి రెండు గదుల ఇళ్ళను నిర్మించడానికై 10 ఎకరాల భూమిని వశపరుచుకున్నది.

* * *

రాధాబాయ్ పరలిత్కర్ మెడికల్‌కాలేజీ అధికారులు కాలేజీని గడువు లేకుండా మూసివేస్తున్నట్లు నిన్న ప్రకటించారు. వెంటనే ఈ కాలేజీ నిర్వాహకులైన డాక్టర్ పరలిత్కర్ ఆసుపత్రి ముందు కాలేజీని తెరువవలసిందిగా కోరుతూ ప్రదర్శనాలు జరపాలని ఆ కాలేజీ విద్యార్థులు నిర్ణయించారు.

* * *

రవీంద్ర నగర్ వాసులు కోరినందున ఉస్మానియా యూనివర్సిటీ పరిసర ప్రాంతాలను మునిసిపాలిటీ యాజమాన్యం కిందకు తీసికొనవలసిందిగా సికిందరాబాద్ మునిసిపల్ అధికారులకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ వ్రాశారు.

* * *

ప్రాంటూల్స్ కార్పొరేషన్‌కు చెందిన ఉద్యోగి జె. పాండూ దాదాపు 3 వేల రూపాయల ఖరీదు చేయగల వస్తువులను దొంగిలించి హైదరాబాద్‌లో అమ్మినాడన్న నేరంపై ఆతనికి సికిందరాబాద్ సిటీ మేజిస్ట్రేట్ మూడు సెక్షన్‌లకింద 9 మాసాల కఠిన శిక్ష విధించారు.

* * *

నాయండిగి స్టోన్ పాలిషింగ్ కంపెనీని పది హేనురోజులలోగా యజమానులు తిరిగి తెరువకపోతే ప్రత్యక్ష చర్యను ప్రారంభించవలెనని తాండూరు క్వారీ ఉద్యోగుల యూనియన్ కార్యవర్గం తీర్మానించింది.

* * *

వికారాబాద్ ట్రెయినింగ్ స్కూలులో శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు పాములవల్ల చాలా బాధ పడుతున్నారు. గత మంగళవారంనాడు ఒక గదిలో త్రాచుపాము కనుపించినప్పటినుంచి రాత్రిళ్ళు శిక్షణ పొందుతున్నవారు నిద్రపోకుండా పాములు రాగలవేమోనని కళ్లలో వొత్తులు వేసుకొని మేలుకొని వుంటున్నారు.

* * *

నల్లగొండ జిల్లా ప్లానింగ్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశం గత బుధవారంనాడు నల్లగొండజిల్లా కలెక్టర్ అధ్యక్షతన వడ్కెల్ గ్రామంలో జరిగింది.

* * *

నిజాం ఎస్టేట్ మేనేజింగ్ కమిటీ ఎస్టేట్‌లో పని చేస్తున్న 9000 మంది ఉద్యోగులకు కొత్త జీతాల స్కేళ్ళను నిర్ణయించేందుకై ఒక వేతన నిర్ణాయక సంఘాన్ని నియమించింది.

పశువుల పారుడు వ్యాధి నివారణ కృషి

హైదరాబాద్, నవంబర్ 22— కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా, పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం, తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం, శ్రీకాకుళం జిల్లా పాలూరు, వరంగల్లు తాలూకా, ఏజెన్సీ డివిజన్‌లో గూడెం, విశాఖపట్టణం జిల్లా అనకాపల్లి ప్రాంతాలలో పశువుల పారుడు వ్యాధి నివారణ పథకం అమలుపరచబడుతున్నది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఉద్యోగులు పాల్గొన్నారు. గత అక్టోబర్ మాసంలో 2,20,231 పశువులకు టీకాలు వేయబడినవి. ఇంతవరకు మొత్తం 40,05,815 పశువులకు టీకాలు వేయబడినవి.

హైదరాబాద్, నవంబర్ 22— తుమ్మలపాలలోని విశాఖపట్టణం షుగర్సు అండ్ రిఫైనరీలో బోనసు విషయమై కార్మికులకు, యజమానులకు మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని హైదరాబాద్ ట్రిబ్యునల్ దర్యాప్తుకు పంపించారు.

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

[illegible] ఖ్యాతినందిన [illegible] ఏజంట్లు [illegible].
BALAN TEXTILES,
Jambai Post (Via) Bhavani, S.I.

వే లం నో టీ సు

వల్లపల్లి పంచాయతి

కృష్ణాజిల్లా వల్లపల్లి పంచాయితీ [illegible] సాధారణ వీధి దీపములు సుమారు 60 (అరువది) స్తంభములతోసహా 6—12—58 వ తేదీ సాయంత్రం 2 గంటలకు [illegible] ఆఫీసువద్ద యీ క్రింద సంతకము చేసినవారిచే బహిరంగముగా వేలం వేయబడును. పాట పాడ దలచినవారు రు. 25/— [illegible] పాటలో పాల్గొనవలయును. [illegible] ఆఫీసు పనివేళల యందు తెలుసుకొనవచ్చును.
(సం) టి. గోపాలరావు, [illegible] ఆఫీసర్.

నో టీ సు

[illegible] 485 (1) సెక్షన్ క్రింద నోటీసు
నరసారావుపేట, శ్రీ కన్యకా పరమేశ్వరీ ఫిలిమ్స్ లిమిటెడ్ విషయంలో
6—11—58 తేదీన నరసారావుపేటలో సక్రమంగా జరిగిన పై కంపెనీ అసాధారణ సర్వసభ్య సమావేశంలో ప్రత్యేక తీర్మానంగా దిగువ తీర్మానము అంగీకరింపబడింది.
"కంపెనీ వాలంటరీగా వైండింగ్ అప్ చేయబడుటకు, శ్రీ నాగసరపు నారాయణను లిక్విడేటరుగా నియమించడానికి లిక్విడేటరు నిమిత్తం ఆయన ప్రతిఫలముగా రు. 116 లు నిర్ణయించడానికి తీర్మానించబడింది."
(సం) నాగసరపు నారాయణ,
మేనేజింగ్ డైరెక్టర్, నరసారావుపేట.

ఈయన ఎవరు? చూడండి!

ఈయన అమోఘ శక్తిగల మహనీయుడు. [illegible] దైవదత్తమైన ఆకర్షణ దృష్టిగల కళ్లతో [illegible] మీ ఆరోగ్యం, ఐశ్వర్యం, వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, లాభనష్టాలు, లాటరీ, అదృష్ట ఫలితాలు, ప్రశ్నలు మొదలగు [illegible] గురించి రాసి జాతక ప్రకారము వ్రాసి పంపుటకు రు. 2/— వరంగా వ్రాయుటకు 5/— [illegible] వ్రాసి పంపండి.



NOOR AHMED SHERIFF,
Astrologer & Spiritualist,
Potturivari Thotta, GUNTUR.

కాళిదాస మహాకవి రచనల పరిశోధన

ఇంతవరకు సమగ్రంగా జరగలేదని డాక్టర్ సంపూర్ణానంద్ ప్రకటన

ఉజ్జయిని, నవంబర్ 21—ప్రఖ్యాత కోవిదుడంలో కాళిదాసు జయంత్యుత్సవాలలో అఖిల భారత స్థాయిలో [illegible] కాళిదాసు [illegible] పరిశోధన [illegible] ప్రయత్నం జరగలేదని ఆయన అన్నారు.

[illegible] ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ [illegible] పేర్కొన్నారు.

కాళిదాసు జయంత్యుత్సవాలు [illegible] దేశం [illegible] సంస్కృత [illegible] జీవిత కాలాన్ని గడిపాడు అనే [illegible] డాక్టర్ సంపూర్ణానంద్ వివరించారు.

కాళిదాసు తన రచనలలో భారతదేశంలోని ఆసేతు హిమాచల పర్యంతంగల వివిధ ప్రాంతాలలోని ప్రకృతి సౌందర్యాన్ని హృదయంగమంగా ఆవిష్కరించడం ద్వారా దేశ సమైక్యాన్ని చాటి చెప్పాడని, ఆయన కేవలం బాహ్య ప్రకృతి రామణీయకాన్ని వర్ణించడం మాత్రమే కాక జాతీయ సమైక్య భావాన్ని ప్రస్ఫుటంగా స్ఫురింపజేశాడని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి వివరించారు.

ఇంతకుముందు మధ్యప్రదేశ్ విద్యామంత్రి, కాళిదాసు జయంత్యుత్సవ నిర్వాహక సంఘం అధ్యక్షుడు అయిన డాక్టర్ శంకర దయాళ్ శర్మ మాట్లాడుతూ, ఉత్తర ప్రదేశ్‌లో సంస్కృత విశ్వ విద్యాలయాన్ని స్థాపింపజేయడం ద్వారా డాక్టర్ సంపూర్ణానంద్ సంస్కృత భాషా ప్రచారానికి చేసిన సేవ అనల్పమైనట్టిదని తెల్పి, ఈ ఉత్సవాలలో సాహిత్య చర్చలు జయప్రదంగా జరిగేటట్టు డాక్టర్ సంపూర్ణానంద్ తనఅమూల్యమైన సలహాలతో తోడ్పడగలరని ఆశిస్తున్నానని విశదం చేశారు.

పటాస్కర్ ప్రసంగం

ప్రస్తుతం మన జాతీయ జీవనంలో సంస్కృతి రంగంలో ఏర్పడివున్న శూన్య స్థితిని, ఆజరామరమైన కాళిదాస మహాకవి కృతుల అధ్యయనానికి, వాటిలో యిమిడివున్న ఉదాత్తమైన ఆదర్శాలను అందరికి తెలిసేలాగ చేయడానికి తగు చర్యలను తీసుకొనడం ద్వారా కొంతవరకు తొలగించవచ్చునని జయంత్యుత్సవ ప్రారంభ సభలో ప్రధానంగా ప్రసంగిస్తూ మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ హెచ్. వి. పటాస్కర్ సూచించారు.

దేశంలో జాతీయ సమైక్య భావాన్ని పునరుజ్జీవింపజేయడానికి కాళిదాసు రచనలు తోడ్పడగల వనడానికి కేవలం సందేహం లేదనీ, ఈ సందర్భంలో [illegible]

వర్షావ సందేశం

భారతదేశాన్ని విజయానికి [illegible] ఉత్తమ తత్వశాస్త్రానికి పుట్టినిల్లుగా పరిగణిస్తున్న పర్షియన్ ప్రజలు ఇప్పుడు కాళిదాసు మహాకవి జయంత్యుత్సవాలు అఖిల భారత స్థాయిలో జరుగుతున్నందుకు ఆనందానందం పొందుతున్నారని వెనక ఇండియాలో పర్షియా రాయబారిగా పని చేసిన పర్షియన్ విదేశాంగమంత్రి శ్రీ ఏ. ఏ. హెక్మత్ ఈ ఉత్సవాల నిర్వాహకులకు పంపిన సందేశంలో పేర్కొన్నారు.

భారత ఋషులు, ముఖ్యంగా సన్త రాజుల స్వర్ణ యుగానికి చిహ్నమైనదిగు కాళిదాస మహాకవి పర్షియన్‌లకు క్రొత్తవారు కారనీ, హాఫిజ్ పర్షియన్‌లకు అశేష గౌరవాభిమానాలు కలవనీ ఆయన అన్నాడు.

ఇండియాలో పర్షియా రాయబారిగా వుండగా కాళిదాసకృత "శాకుంతల" నాటకాన్ని పర్షియన్ భాషలోనికి అనువదించడం ప్రారంభించిన శ్రీ హెక్మత్ తాను పూర్తిచేసిన ఆ అనువాదం ప్రతి నొకదానిని ఉత్సవ నిర్వాహకులకు పంపించాడు కూడా.

ఢిల్లీకి ప్రెసిడెంట్ ప్రసాద్ పయనం

ఉజ్జయిని, నవంబర్ 22—కాళిదాసు మహాకవి జయంత్యుత్సవాలలో పాల్గొనడానికి క్రిందటి గురువారంనాడు ఇక్కడకు వచ్చిన ప్రెసిడెంట్ రాజేంద్ర ప్రసాద్ నేటి రాత్రి ఇక్కడ నుంచి స్పెషల్ ట్రెయిన్‌లో న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

ఇక్కడనుంచి బయలుదేరడానికి ముందు డాక్టర్ ప్రసాద్ కలకత్తా సంస్కృత కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు ప్రదర్శించిన సంస్కృత శాకుంతల నాటకానికి హాజరైనారు.

రైల్వే స్టేషన్‌లో ప్రెసిడెంట్ ప్రసాద్‌కు మధ్య ప్రదేశ్ గవర్నరు శ్రీ పటాస్కర్, ముఖ్యమంత్రి డాక్టర్ కె. ఎన్. కట్జూ, తక్కిన మంత్రులు, ఉత్సవాలకు వచ్చిన అనేకమంది విద్వాంసులు, రచయితలు, కళాకారులు ఘనంగా వీడ్కోలు యిచ్చారు.

కాళిదాసు జయంత్యుత్సవాలు ఇక్కడ నవంబర్ 26 వ తేదీవరకు జరుగుతాయి.

స్పెన్సర్ అండ్ కంపెనీ లిమిటెడ్.,

స్పెన్సర్ గ్రైప్ సిరప్

తయారుచెయువారు:

ప్రకటించు మన దేమనగా,

స్వతంత్ర ఏజన్సీస్,

బొడ్డపాటివారి వీధి, గాంధి నగర్,

విజయవాడ–2.

ఆంధ్ర స్టేటుకు సోల్ డిస్ట్రిబ్యూటర్లుగా నియమింపబడి వున్నారు.

జపాన్ యువరాజు సామాన్య కన్యను వివాహమాడగలడట

టోకియో, నవంబర్ 21—జపాన్ రాజవంశ [illegible] ఒక ఉద్యోగ [illegible] షోడా (వయస్సు 24 ఏళ్ళు) [illegible] యువరాజు అకిహిటో [illegible] అంగీకరించినట్లు [illegible].

[illegible] జరిగిన్పు ఈ వివాహం రెండు [illegible] సర్వతోముఖంగా [illegible].

2,168 సంవత్సరాలుగా అధికారంలోవున్న జపాన్ [illegible] వంశ చరిత్రలో [illegible] యువరాజు ఒక సామాన్య కుటుంబానికి చెందిన కన్యను వివాహం [illegible].

[illegible] సంప్రదాయ [illegible] ఒక క్యాథలిక్ కళాశాలలో విద్యాభ్యాసం చేసింది.

[illegible] షోడా టోకియోలోని ఒక [illegible] యుజవాని కుమార్తె. ఈమె తండ్రి ఒకప్పుడు విశ్వవిద్యాలయం అధ్యక్షుడైన శ్రీ కెంజిరో షోడాకు సోదరుడు. జపాన్ సింహాసనానికి వారసుడై మునుముందు 125 వ చక్రవర్తి కాగల యువరాజు అకిహిటో (వయస్సు 24 ఏళ్ళు) తో ఈమెకు లాన్ టెన్నిస్ ఆటలో తొలిసారిగా పరిచయమైంది.

బాన్‌కు తూర్పు జర్మనీ హామీ

పశ్చిమ బెర్లిన్ వాణిజ్య సరఫరా మార్గాలు యింతలో విచ్ఛేదించబోమని

బెర్లిన్, నవంబరు 22—

పశ్చిమ బెర్లిన్‌కు వాణిజ్య సరఫరాలు అందే మార్గాలు ప్రస్తుతానికి విచ్ఛేదించబడబోవు అని తూర్పు జర్మనీ పశ్చిమ జర్మనీకి హామీ యిచ్చినట్లు పశ్చిమ జర్మన్ వార్తాసంస్థ డి పి ఏ నేడు అన్నది.

ఇదే సమయంలో పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ డాక్టర్ అడెనోవర్ నేడు మ్యూనిక్‌లో జరిగిన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ, బెర్లిన్‌లో ఆక్రమణ సైన్యాల ఉనికికి పశ్చిమ జర్మనీ అత్యధిక ప్రాధాన్యమిచ్చినట్లు తాను సోవియట్ రాయబారి స్మిర్నోవ్‌కు తెలియజేశానని అన్నాడు.

ఇవాంజెలికల్ ప్రొటెస్టెంట్, కేథలిక్ మతాధికారుల సమావేశంలో ప్రసంగించిన సందర్భంలోనే డాక్టర్ అడెనోవర్ పై విధంగా అన్నాడు.

మేయర్ ప్రకటన

పశ్చిమ బెర్లిన్ మేయర్ శ్రీ విల్లీ బ్రాంట్ నేటిరాత్రి తలవని తలంపుగా రేడియోలో ప్రసంగిస్తూ, 'బెర్లిన్ స్వతంత్ర నగరంగానే వుండగలదన్నాడు.

"బెర్లిన్ విషయంలో జోక్యం పెట్టుకోవలదనే నినాదాలు మొత్తం జర్మనీ అంతటా విని పించాలన్నాడు.

"రష్యా ఎట్టి ఆశ్చర్యకరమైన చర్యలకు పూనుకోగలదో ఒక వంక చూస్తూనే మనం స్వయంగా కూడా ఆయత్తమై వుండాలి" అని ఆయన అన్నాడు.

"ఏవిధిత సంఘటనలు ఏవైనా జరగవచ్చునని బెర్లిన్ ప్రజలు భావించరాదు. నగరంలోని నాలుగు రాజ్యాల ప్రతిపత్తిని భంగపుచ్చడానికి జరిగే ఏ ప్రయత్నాలనైనా ప్రతిఘటించడానికి కూడా వీరు సిద్ధపడి వుండాలి" అని కూడా శ్రీ విల్లీ బ్రాంట్ అన్నాడు.

సోవియట్ చర్యలపై పాశ్చాత్య రాజ్యాల సందిగ్ధ స్థితి

మాస్కో, నవంబర్ 22—రెండు ప్రాంతాలుగా విభజింపబడిన బెర్లిన్‌లోని నాలుగు రాజ్యాల ప్రతిపత్తిని ముగించడానికి తాను తీసుకొనే చర్యల విషయంలో పాశ్చాత్య రాజ్యాలను సోవియట్ యూనియన్ సందిగ్ధస్థితిలో పెట్టింది.

నిన్నరాత్రి మాస్కోలోని ఒక విదేశ రాయబారి కార్యాలయంలో జరిగిన విందు సందర్భంగా బెర్లిన్ విషయంలో జరిగిన ప్రస్తావన పెక్కు వదంతులకు దారితీసింది. రష్యా మాస్కోలోని పాశ్చాత్య రాజ్యాల రాయబారులను పిలిపించవచ్చునని ఒక పాశ్చాత్య రాయబారి పత్రికా ప్రతినిధులతో అన్నాడు.

ఈ వార్త వినగానే పెక్కు పాశ్చాత్యరాజ్యాల రాయబారులు తమకు ఏ పిలుపు రాకపోవడంతో తమ దేశం వదిలివేయబడినట్లు భావించారు. రాయబార కార్యాలయాలమధ్య టెలిఫోన్‌లో సంప్రతింపులు జరిగినవి.

చివరకు బెర్లిన్ సమస్యపై చర్చకు ఏరాయబారికి పిలుపు రాకపోవడంతో ఈ వదంతులు నిరాధారమైనవని తేలింది.

ఇదే సమయంలో బెల్జియం, నెదర్లాండ్స్‌ల రాయబారులు సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికోను నేటి ఉదయం కలుసుకున్నారు. అయితే, వీరు ఆ తర్వాత ఒక ప్రకటన చేస్తూ తాము వాణిజ్య సంస్థలను గురించే సంభాషించామని, బెర్లిన్ ప్రసక్తి రాలేదని అన్నారు.

బెర్లిన్ విషయంలో తమకు దీర్ఘకాలికమైన ప్రశ్నార్థకాలు కలవని, బెర్లిన్ ప్రజల పట్ల తమకు విశ్వాసం కలదని అమెరికా విదేశాంగ శాఖ నేడు ప్రకటించింది.

అమెరికా, పశ్చిమ జర్మనీల ద్రవ్య సహాయంతో పశ్చిమ బెర్లిన్‌లో 1,55,00,000 డాలర్ల ఖర్చుపై ఒక వైద్య కేంద్రం స్థాపించే ఏర్పాటులను తాము కొనసాగిస్తూనే వున్నామని విదేశాంగ శాఖ అన్నది.

విదేశాంగ మంత్రి శ్రీ డల్లెస్ సోదరి శ్రీమతి ఎలినార్ డల్లెస్ పత్రికా ప్రతినిధులతో ఈ సంగతి చెప్పినప్పుడు ఆ ప్రకటనను [illegible] బెర్లిన్‌తో తమకు గల దీర్ఘకాలికమైన [illegible] బెర్లిన్ ప్రజలపట్ల తమకు గల విశ్వాసానికి ఈ కేంద్రమే తార్కాణమని ఆమె అన్నది.

అమెరికన్ విదేశాంగశాఖలో ఆమెకూడా ఉద్యోగిగా పనిచేస్తున్నది.

క్రుశ్చేవ్ సూచనకు ప్రాగ్ సమర్థన

ప్రాగ్, నవంబర్ 22—బెర్లిన్‌లో నాలుగు రాజ్యాల ప్రతిపత్తిని ముగించవలెనన్న సోవియట్ [illegible]

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై జెనీవాలో త్రైరాజ్య చర్చలు

ఎజండాతో నిమిత్తం లేకుండానే రష్యా, అమెరికాల ముసాయిదాల పరిశీలన

జెనీవా, నవంబర్ 21—

అణ్వస్త్ర పరీక్షల విరమణపై యిక్కడ జరుగుతున్న త్రైరాజ్య సమావేశం నేడు ప్రతిష్టంభనలో పడిన ఎజెండాను విడద్రొక్కి, అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒడంబడికపై రష్యా, అమెరికాలు చేసిన ప్రతిపాదనలను గురించి చర్చించింది.

రెండు గంటలు పదిహేను నిముషాలకు పైగా జరిగిన ఈ సమావేశానికి పిమ్మట "పరిస్థితి నేడు కొంచెం అనుకూలంగా వుంది" అని ఒక అధికారవర్గం వారు అన్నారు.

అణ్వస్త్ర పరీక్షల విరమణపై సోవియట్ ప్రతినిధివర్గం ప్రతిపాదించిన ఒడంబడిక ముసాయిదాను గురించి, కంట్రోల్ సంస్థ ఏర్పాటు సహా అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ఒడంబడికకు అమెరికా చేసిన ప్రతిపాదనలు పరిశీలించబడిన పిదప సమావేశానంతరం వెలువరించబడిన ప్రకటన పేర్కొన్నది.

జెనీవాలో అణ్వస్త్ర పరీక్షల విరమణ సమస్యపై మూడు వారాల క్రితం చర్చలు ప్రారంభమైనాయి. నేడు జరిగినది 11 వ సమావేశం. నేటి సమావేశానికి బ్రిటిష్ విదేశాంగ శాఖ స్టేట్‌మంత్రి శ్రీ డేవిడ్ ఆర్మ్‌స్ట్రీ గోర్ అధ్యక్షత వహించాడు.

ఇంతకుముందు జరిగిన సమావేశాలు ఎజెండాపైన విభేదాలతోనే తేలిపోయినవి. అయితే, సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ సెమెన్ జోరాప్కిన్‌తో పాశ్చాత్య ప్రతినిధులు నిన్నటిపూట జరిపిన పిమ్మట, ఎజెండాతో నిమిత్తం లేకుండానే సమావేశం కార్యక్రమం కొనసాగించడానికే ఏర్పాటు జరిగింది.

నేటి సమావేశం అణ్వస్త్ర పరీక్షల విరమణపై ఉభయ పక్షాల వైఖరుల వివరణకే కేంద్రీకరింపబడింది.

తాత్కాలికంగానైనా ఎజెండా వ్రాయ విస్మరించడం యుక్తమని భావింపబడినట్లు కనిపించింది.

ఆకస్మిక ముట్టడుల సమస్యపై చర్చ

జెనీవా, నవంబర్ 21—పాశ్చాత్య రాజ్యాల మధ్య ఆకస్మిక సైనిక ముట్టడులపై యిప్పటికీ ఎజెండాగాని, ఎజెండాపై సమాధానం యింతలో కుదిరే సూచనగాని లేకుండానే ఆ రాజ్యాల ప్రతినిధుల మధ్య 11 వ సమావేశం ప్రారంభమయింది.

తిరిగి వీరి సమావేశం నవంబర్ 24 న జరుగుతుంది.

మాస్కో-కయిరో విమానం సర్వీసు

మాస్కో, నవంబరు 20—మాస్కోనుంచి కయిరోకు విమానం సర్వీస్ ప్రారంభించే సందర్భంలో తమ పరిశీలనలు నిమిత్తం మొదటిసారి నేడు ఒక విమానం—టి. యు. 1-104 జెట్ విమానం యిక్కడనుంచి బయలుదేరివెళ్ళినట్లు మాస్కో రేడియో ప్రకటించింది.

సోవియట్ సివిల్‌ఏవియేషన్‌కంపెనీ, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ సంస్థ ఎమ్. ఐ. ఎస్. ఆర్. కంపెనీ కొత్త విమానం సర్వీసును త్వరలో ప్రారంభించనున్నదట.

వారానికి 4 రోజులు మాత్రమే పని

యుద్ధం రాకపోతే త్వరలోనే సంభవం

పారిస్, నవంబరు 21— పారిశ్రామికంగా పూర్తిగా అభివృద్ధినొందిన దేశాలలో ఇక త్వరలోనే వారానికి నాలుగు రోజులు మాత్రమే పని రోజులుగా పరిగణించబడవచ్చునని, వారానికి మూడు రోజులు మాత్రమే పని రోజులుగా పరిగణించే కాలం ఇంతలో రాకపోవచ్చునని శాంతియుత కార్యక్రమాలకు అణుశక్తి వినియోగ సంఘం అధ్యక్షుడు జహంగీర్ భాభా నేటి రాత్రి ఇక్కడ అన్నారు.

ప్రపంచ విజ్ఞానసమితి నూతన ప్రధాన కార్యాలయ భవనంలో జరుగుతున్న రౌండ్ టేబుల్ చర్చల సందర్భంగా నేడు జరిగిన తుది సమావేశంలో శ్రీ భాభా ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

ఈ శతాబ్దంలో యుద్ధం నివారింపబడగలిగితే కాలంలోనే వారానికి నాలుగు రోజులు మాత్రమే పనిరోజులుగా పరిగణింపబడగలిగినప్పుడు చరిత్ర ఇంతవరకు కనివిని ఎరుగని విధంగా కొత్త సంస్కృతులు వెల్లివిరియగలవని కూడా శ్రీ భాభా అన్నారు.

ఫిలాసఫీ ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడు గస్టన్ బెర్జెల్ మాట్లాడుతూ, ప్రతిదేశం దేశరక్షణశాఖ బడ్జెట్టులను తగ్గించుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆస్ట్రేలియాలో తిరిగి మెంజీస్ ప్రభుత్వం

కాన్‌బెర్రా, నవంబర్ 22—ఆస్ట్రేలియాలో నేడు జరిగిన ఎన్నికల సందర్భంగా శ్రీ ఆర్. జి. మెంజీస్ లిబరల్, కంట్రీ పార్టీల మిశ్రమ మంత్రివర్గం తిరిగి సునాయాసంగా అధికారానికి వచ్చింది.

లేబర్ పార్టీకి అనుకూలంగా కొన్ని వోట్లు వచ్చినప్పటికీ ప్రతినిధుల సభలో ప్రభుత్వ పక్షానికి తగు మెజారిటీ లభించింది.

సూడాన్‌కు ఇండియా పరిగణన

న్యూఢిల్లీ, నవంబరు 21— ఇండియా ప్రభుత్వం సూడాన్‌లోని పాత ప్రభుత్వంతో వ్యవహరించిన పద్ధతిలోనే కొత్త ప్రభుత్వంతో కూడా వ్యవహరించ దలచిందని నేడు యిక్కడ తెలియ వస్తున్నది.

ఒకవేళ సూడాన్ క్రొత్త ప్రభుత్వం ఇండియాచే అధికారపూర్వకంగా గుర్తింపబడాలనే కనక కోరితే, అది అవిధంగా కోరిన పక్షంలో ఇండియా ప్రభుత్వం ఆవిధంగా గుర్తించడానికి యిష్టపడుతున్నదని తెలుస్తున్నది.

సూడాన్ క్రొత్త ప్రభుత్వాన్ని యిప్పటికి ఏడు రాజ్యాలు గుర్తించాయి. అవి: ప్రిటన్, ఫ్రాన్సు, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, ఇరాక్, జోర్డాన్, సవూదీ అరేబియా, ఇథియోపియా.

శ్రీ యస్. యస్. జోషి నాయకత్వాన సంయుక్త మహారాష్ట్ర సమితికి చెందిన దాదాపు 100 మంది సభ్యులు [illegible] యిందలి [illegible] ప్రాంతానికి వెళ్ళి, అక్కడ రెండేళ్ళ క్రితం జరిగిన పోలీసు కాల్పులలో [illegible] వారికి జోహారు లర్పించారు.

గడియారాల నిర్మాణంలో భారతీయులకు శిక్షణ

స్విట్జర్లండ్ వాగ్దానం

(స్విట్జర్లండ్ ప్రభుత్వ) [illegible]

[illegible] నవంబర్ 21—[illegible] గడియారాల నిర్మాణంలో భారతీయులకు స్విట్జర్లండ్‌లో [illegible] ఇండియాలోను [illegible] సౌకర్యాలు [illegible] వాగ్దానం చేశారు.

స్విస్ గడియారాల [illegible] నాయకుడుగా వచ్చిన శ్రీ [illegible] ఈ వాగ్దానాన్ని కేంద్ర [illegible] మంత్రి శ్రీ [illegible] సందర్శించినప్పుడు చేశారు.

ప్రతి సంవత్సరం 20 మంది భారతీయులకు స్విట్జర్లండ్‌లో రెండున్నర సంవత్సరాలపాటు గడియారాల నిర్మాణానికి సంబంధించిన అన్ని శాఖలలోను శిక్షణ యివ్వ బడుతుంది.

స్విస్ గడియారాల పరిశ్రమలు [illegible] ఏర్పాటు చేయనున్న [illegible] పద్ధతి ప్రకారం, శిక్షణ పొందినవారు ఆ పరిశ్రమలో [illegible] వనిచేస్తారు.

ఈ వాగ్దానం ప్రకారం ఇండియాలోనే ఒక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేసి ఏటా 200 మందికి రెండున్నర సంవత్సరాలపాటు శిక్షణ యిచ్చేఏర్పాటుగూడా వుంది. ఈ శిక్షణ కేంద్రం స్థాపనకు అయ్యే వ్యయాన్ని స్విస్ గడియార పారిశ్రామికులే భరిస్తారు.

సాలుకు మూడుకోట్ల రూపాయల విలువ మేరకు ఇండియా గడియారాలు దిగుమతి చేసుకొనేది. దిగుమతిపై నిర్బంధాలు ప్రవేశపెట్టబడిన పిదప కేంద్ర ప్రభుత్వానికి స్వదేశంలో గడియారాల పరిశ్రమను అభివృద్ధి చెయ్యడం పట్ల ఆసక్తి కలిగింది. దేశంలోగూడా గడియారాల్ని చేసే కంపెనీలు ముఖ్యమైనవి మూడు వున్నాయి. ఇవి సాలుకు 50 లక్షల రూపాయల ఖరీదుచేసే గోడ గడియారాలు తయారు చేస్తున్నాయి. మామూలు గడియారాల తయారీకి కూడా ఈ మూడు సంస్థలు సిద్ధపడవచ్చునని భావించబడుతూ వుంది. ఇండియా, స్విట్జర్లండ్‌ల మధ్య ఈ విధంగా సహకారం పెంపొందడం కొన్ని సంవత్సరాలలోపుగానే దేశంలో గడియారాల నిర్మాణ పథకాల సాఫల్యానికి దోహదమీయగలదు.

క్రుశ్చేవ్ గ్రంథంలో లెనిన్ లక్ష్యాల ప్రస్తావన

లండన్, నవంబర్ 21—సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ గ్రంథకర్తగా, సిద్ధాంతవాదిగా కొత్త ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ క్రుశ్చేవ్ ప్రస్తుతం ఒక గ్రంథం రచిస్తున్నారని, అందులో లెనిన్ ఆశయాలకు తన విధానాలకు కల సంబంధాన్ని వ్యాఖ్యానం సహితంగా పేర్కొంటున్నారని మాస్కోనుంచి ఇక్కడికి చేరిన వార్తలు తెల్పుతున్నవి.

ట్రైగర్
తామర మందు
అమోఘమైనది, శక్తివంతమైనది
[illegible]
పి. ఎల్. ఆమోర్
ప్రైవేట్ లిమిటెడ్,
[illegible] & [illegible].

కావలెను

ఉత్తరాదిలో ఒక నూలు మిల్లులో రీలింగ్ మాస్టర్ ఉద్యోగానికి దరఖాస్తులు కోరబడుతున్నవి. పై హోదాలో కనీసం 5 సం.ల అనుభవమున్నవారు దరఖాస్తులు పెట్టుకొనవలెను. అర్హతలు, అనుభవము, అంగీకార యోగ్యమైన కనీస వేతనం మొదలైన పూర్తి వివరములతో దరఖాస్తులు దిగువ అడ్రెసుకు పంపుకొనవలెను.
బాక్సు నెం. 370,
కేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు–2.

సాథేవారి
మిల్క్ చాకొలెట్లు
సాథే బిస్కట్ & చాకొలెట్ కం. లిమి., పూనా 2.
HEROS NO 67 TE

మీ అబ్బాయి చదువు

మీ అబ్బాయి చదువును ఎ. ఎస్. మూర్తి, ఎం. ఏ. వ్రాసిన విద్యాదర్శిని అనే పుస్తకం చదివి నిర్ణయించండి. అందులో 32 రకాల యింజనీరింగు చదువులను గురించి, 84 రకాల వృత్తి చదువులను గురించి, 20 రకాల డాక్టరు చదువులను గురించి, వీటికి హైస్కూలు చదువు నుంచి తీసుకోవలసిన జాగ్రత్తలు, హైస్కూలు చదువు అవగానే కాలేజీ చదువు అవసరం లేకుండా డబ్బు సంపాదనకు పనికివచ్చే ఎన్నో యితర చదువులు, మన దేశంలోని రకరకాల కాలేజీలు, వాటి అడ్రసులు, వాటిలో చెప్పే చదువులు, వాటికి అయ్యే ఖర్చులు, విదేశ చదువుల వివరాలు, స్కూళ్ళు ఫైనలు తప్పినవారికి మంచి భవిష్యత్తునిచ్చే చదువులు, యిూ రకమైనవి, పిల్లల చదువులకు సంబంధించిన అన్ని విషయాలు విద్యాదర్శినిలో ఉన్నాయి. చదువుకొనే పిల్లలున్న ప్రతివారికి యీ 'విద్యాదర్శిని' అనే పుస్తకం చాలా అవసరం. 320 పేజీలు. వెల వి. పి. పోస్టు ఖర్చుతో రు. 5. మూర్తి అండ్ వినాయకం, 83, పీటర్సు రోడ్డు, మద్రాసు—14 అనే అడ్రసుకు మీకు కూడా ఒక పుస్తకం వెంటనే పంపించమని ఒక ఉత్తరం వ్రాయండి.



మీ కారుమీద దయతలచండి

ఇంకొకటి కొన్ని నెలలవరకు మీకు లభించకపోవచ్చు

జ్ఞాపకం ఉంచుకొనండి. మీ కారు ఒకసారి ప్రమాదంలో చిక్కుకున్నదంటే, అది మీకు తిరిగి పనికి వచ్చేందుకు కొన్ని వారాలు పట్టుతుంది. మీకు ఇబ్బంది కలుగుతుంది. మీ మామూలు పని తారుమారవుతుంది. దుర్లభంగా ఉన్న ఈ రోజుల్లో మీ కారుమీద దయతలచి అది పనిచేస్తుండేటట్లు చూడండి. భద్రంగా డ్రైవింగ్ చేయడంవల్లనూ, జాగ్రత్తగా కాపాడుతుండడంవల్లనూ, కొత్త కార్లు మరల ధారాళంగా లభించేవరకు, మీ కారుచేత పనిచేయిస్తుండవచ్చును.

ప్రకటించినది:
మద్రాస్ మోటార్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.,
(టి.వి.ఎస్. యూనిట్) మద్రాసు
TVS/MMI/383

ఆస్పిరిన్ (ఎసిటిల్-సలిసిలిక్ ఏసిడ్) లేకుండా అద్భుతమైన బాధోపశమనము

సారిడన్

నొప్పిని తరిమివేయును



12 నయా పైసలు
ప్రతి బిళ్ల ఒక పూర్తి మోతాదు

మీ కడుపుకు అస్వస్థత కలగదు.
ఇది పుచ్చుకొన్న తరువాత ఏ విధమైన అలసట, నిరుత్సాహములు కలగవు

మీకు తలనొప్పి, పంటినొప్పి లేక ఏ నొప్పి అయినా వచ్చిన వెంటనే సారిడన్ పుచ్చుకోండి. సారిడన్, మీ కడుపుకు అస్వస్థత కలుగజేయకుండా లేక మీకు ఏ విధమైన అలసట, నిరుత్సాహములు లేకుండా బాధావు తక్షణం బాధోపశమనము చేయును.

కాని సారిడన్ అంతటితో ఆగక యింకా ఎక్కువే చేస్తుంది. అది త్వరలోనే మిమ్మల్ని శాంతముగ మరియు సంతోషముగ ఉండేలా చేయును. బాధవలన కలిగే నరముల బిగించుకుపోవుట నుండి ఉపశమనము నిచ్చును. కొంచెము సేపట్లో మీరు మళ్లీ చురుకుగ మరియు ఉత్సాహముగ ఉన్నట్లు ఉంటారు!

మీవద్ద ఎల్లప్పుడూ కొన్ని బిళ్లలు సారిడన్ ఉంచుకొని అది వట్టి నొప్పికి మందుకంటె యింకా ఎక్కువే చేస్తుందని మీకు మీరే నిర్ధారణ చేసుకోండి.

సోల్ డిస్ట్రిబ్యూటర్సు: వాల్టాస్ లిమిటెడ్.



INDOSCO CRUDE OIL ENGINE



ఇన్‌డస్కో

క్రూడ్ హారిజంటల్ క్రూడాయిల్ ఇంజన్లు

6/7, 8/9, 10/11, 11/12 H. P.

Telegram: ROBUST Phone 2507

నేషనల్ అగ్రికల్చరల్ & డీసెల్ ఇండస్ట్రీస్,

1/11, [illegible] P. B 1039 [illegible]-1.

హేడంజా



మూల వ్యాధులకు.

ప్రతి చోట దొరుకును

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములకు

జి. వి. రెడ్డి అండ్ కో,

[illegible]

వాలి, మహావాత, చర్మ [illegible] వ్యాధులకు ప్రత్యేక చికిత్స !!

ఈగలు

[illegible]

BAYER బుగాన్‌తో మీ గృహమును కాపాడుకోండి.

పంటకొన్ని మెరుగైన తరగతులకు విద్యా సౌకర్యాలు

వివిధ విద్యాలయాలకు కేంద్ర ప్రభుత్వం సూచన

[illegible]

ఆస్ట్రేలియా యూనివర్సిటీవిద్యార్థులకు [illegible] ఒక కేంద్రం నిర్వహించబడుతుంది.

[illegible] ప్రాంతాలలో ఖనిజ పరిశ్రమలు చేసుకొనడానికి 2,80,000 రూపాయల [illegible] ప్రభుత్వం మంజూరు చేసింది.

సర్కారు జిల్లాలలో వర్షాలు: పంటలపై పున ఆస్తి నష్టం

విజయవాడ, నవంబర్ 22— [illegible] 8 [illegible] 24 [illegible]

[illegible] 16 [illegible]

మద్రాసులో వర్షాలు

మద్రాసు, నవంబర్ 23— [illegible] 6 [illegible] 2—30 [illegible]

మానవజాతి శాస్త్రం అధ్యయనానికి డిప్లొమా కోర్సు

ఏర్పాటు విషయమై ప్రభుత్వానికి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ సమాధానం

తిరుపతి, నవంబర్ 20—ఆర్థిక సహాయం లభించే పక్షంలో మానవ జాతి శాస్త్ర అధ్యయన [illegible] శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చెయ్యడానికి తమకు సమ్మతమేనని విశ్వ విద్యాలయం అధికారులు ప్రభుత్వం [illegible] సమాధానంలో తెలియజేశారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో మానవజాతి శాస్త్ర అధ్యయన డిప్లొమా కోర్సు ఏర్పాటు చెయ్యడానికి గల అవకాశం గురించి తెలియజెయ్యవలసిందిగా ప్రభుత్వం కోరింది.

యూనివర్సిటీ చట్టం నిబంధనలలో ఈ శాస్త్ర అధ్యయనం బి. ఏ (స్పెషల్) కోర్సులో బి గ్రూపుకింద అదనపు సబ్జెక్టుగా చదువుకొనడానికి అవకాశం కలదని, బి. ఏ. (జనరల్) కోర్సులో మూడు సబ్జెక్టులలో ఒకటిగా చదువవచ్చునని యూనివర్సిటీ అధికారులు ప్రభుత్వానికి వ్రాశారు. ఈ యూనివర్సిటీకి అనుబంధం చెయ్యబడినకాలేజీలలో దేనిలో ప్రభుత్వం [illegible] ఆ సబ్జెక్టు ఏర్పాటుచేసే విషయం ఆలోచించదగునని సూచించారు. ఆర్థిక సహాయం లభించే పక్షంలో యూనివర్సిటీ డిప్లొమా కోర్సు ఏర్పాటు చెయ్యడానికి సమ్మతించగలదని కూడా వివరించారు.

* * *

ఆర్థిక సహాయం లభించే పక్షంలో ఉద్యోగ [illegible] శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో ఏర్పాటు చెయ్యాలనే [illegible] యూనివర్సిటీ అధికారులు ప్రభుత్వానికి తెలియజేశారు. ఈలోగా [illegible] యూనివర్సిటీ పంపించింది.

ఈ స్కీము ఇతర యూనివర్సిటీలకు కూడా విస్తృతం చెయ్యబడినప్పుడు కార్మిక శాఖ మంత్రిత్వశాఖ సూచించిన విధంగా యిక్కడ ఒక బీరో ఏర్పాటు చెయ్యడానికి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వారు సంసిద్ధతను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు తెలియజేశారు.

వరద బాధితులకు సహాయం, నీటి వనరుల మరమ్మత్తు

శ్రీకాకుళం జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి హామీ

శ్రీకాకుళం, నవంబర్ 21— [illegible] ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు 19 వ తేదీనుంచి శ్రీకాకుళం జిల్లాలో పర్యటిస్తున్నారు. [illegible] నారాయణపురం [illegible] సంజీవరెడ్డిగారు వెళ్ళారు.

[illegible]

శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజీలో జరిగిన సభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు విద్యార్థుల నుద్దేశించి ఉపన్యసించారు. వరద బాధితుల సహాయార్థం విద్యార్థులు 540 రూపాయలు విరాళం వసూలు సేకరించినందుకు వారిని ముఖ్యమంత్రి అభినందించారు.

శ్రీ సంజీవరెడ్డిగారు [illegible] కోడూరు వెళ్ళారు. ఆ ప్రాంతంలో భూమి వరదకు బాగా పాడయిపోయింది. అక్కడ కొందరు [illegible] ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. [illegible] తెలియజేశారు. శ్రీ సంజీవరెడ్డిగారు కళింగపట్నానికి కూడా వెళ్ళి చూచారు. అక్కడ వంశధార నదీ వరదలకు భూమి విశేషంగా కోసుకుపోయింది. తరువాత ఆయన ట్రంక్ రోడ్డుమీది కొమర్తి బ్రిడ్జి చూచారు. ఆ రోడ్డుకు గండి పడ్డది.

శ్రీకాకుళంలో నిన్న శాసన సభ్యుడు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. సీతారామస్వామిగారి అధ్యక్షతను బహిరంగ సభ ఏర్పాటు చెయ్యబడింది. శ్రీ బి. రాజగోపాలరావుగారు (యం. పి.) ప్రసంగిస్తూ, వరద బాధితులకు ప్రభుత్వం వెంటనే సహాయం చేసినప్పటికీ కొంతమంది ప్రభుత్వోద్యోగులు, జిల్లా అధికారులు [illegible] వరద బాధితుల పునరావాసానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నదన్నారు. "మీ హిందమయ" ఎడిటర్ శ్రీ టి. వి. శివరావుగారు [illegible] ఈ వరద పీడకు గురిఅయినవారి బాధలను ఆయన సవివరంగా తెలియజేశారు.

గిరిపిడి గనుల ఏజెంట్లు శ్రీ బంగాళ్కార్ వరద బాధితుల సహాయార్థం జిల్లా కాంగ్రెస్ కమిటీకి 1,100 రూపాయలు విరాళం ప్రకటించారు.

అనంతరం ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రసంగిస్తూ, వరదల సమయంలో అధికారులు తమ పాత్రను బాధ్యతతో నిర్వహించారన్నారు. కాంగ్రెస్‌వారు, ప్రజలు కూడా [illegible] బాధితులకు సహాయం చేశారని ప్రశంసించారు. వరద బాధితులకు ఇళ్ళు కట్టుకొనడానికి సహాయం చెయ్యడం, శిస్తు రెమిషన్ యివ్వడంతోపాటు గండ్లు పడిన నీటి వనరులు బాగు చెయ్యబడగల వని వక్కాణించారు. ఈసారి వర్షాకాలం లోగా వాటి మరమ్మత్తు పనులు పూర్తి కాగలవని చెప్పారు. ఇందుకు లక్షలకొలది ధనం వెచ్చించడానికి ప్రభుత్వం వెనుకాడ దన్నారు.

శ్రీ టి. ఎస్. గుప్త జిల్లా కాంగ్రెస్ తరఫున, శ్రీ ఎల్. ఎల్. దాసు (యం. యల్. ఏ) శ్రీ పోలాకి సూర్యనారాయణగార్లు కిసాన్ కాంగ్రెస్, తాలూకా కాంగ్రెస్ సంఘాల తరఫున ముఖ్యమంత్రికి మెమొరాండములు సమర్పించారు.

హరిజనవాడల పారిశుధ్యం విషయంలో, ఆకొంట్లు పరిగా ప్రవాసిపుంతంలో, [illegible] వెనుకలు చూచి బాధ్యతాయుతంగా [illegible] ప్రశంసనీయంగా వ్యవహరించిన పంచాయతీలకు ముఖ్యమంత్రి ట్రాఫీలు బహూకరించారు.

ప్రభుత్వానికి శ్రీ ఎన్. జి. రంగాగారి విజ్ఞప్తి

విజయవాడ, నవంబర్ 19—శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలోని వరద పీడిత ప్రాంతాలలో పర్యటించి వచ్చిన శ్రీ ఎన్. జి. రంగాగారు "ఆంధ్రప్రభ" విలేకరితో మాట్లాడుతూ, వరదలవల్ల ఆ రెండుజిల్లాలలో విశేషంగా నష్టం జరిగిందని తెలియజేశారు.

విశాఖ జిల్లాలో నాలుగు కోట్ల రూపాయల నష్టం సంభవించినట్లు ఆ జిల్లా కలెక్టర్ తెలియజేసినట్లు ఆయన చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలో జరిగిన నష్టం యింకా ఎక్కువ అని ఆయన అన్నారు.

[illegible] ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వం ఈ విషయం [illegible] చూడాలని శ్రీ రంగాగారు కోరారు. ఈ రాష్ట్రంలో జరిగిన నష్టాన్ని గురించి తాను ప్రధాని నెహ్రూకు స్వయంగా తెలియజెయ్య దలచుకున్నానని కూడా ఆయన తెలియజేశారు.

వ్యవసాయదారుల సంఘం

భువనేశ్వర్, నవంబర్ 22—ఒరిస్సా ముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ నేటి ఉదయం ఇక్కడ అఖిల భారత వ్యవసాయదారుల కౌన్సిల్‌కు ప్రారంభోత్సవం చేశారు.

రెండు రోజులు జరిగనున్న ఈ సభకు అఖిల భారత కౌన్సిల్ అధ్యక్షుడు, కేంద్రంలో సహాయమంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశముఖ్ అధ్యక్షత వహించారు. ఆహారోత్పత్తి కృషిలో రైతుల పాత్ర, తాలూకా, గ్రామాల స్థాయిలో కౌన్సిల్ నిర్మాణ సమస్యలు ఈ సమావేశాలలో ప్రధాన చర్చనీయాంశాలుగా వున్నాయి.

ఆంధ్రప్రదేశ్ కోర్టు ఫీజుల చట్టం

డిసెంబరు 1 నుంచి అమలు

హైదరాబాద్, నవంబర్ 22— ఆంధ్రప్రదేశ్ కోర్టు ఫీజుల, దావాల విలువల చట్టం నిబంధనలు 1958 డిసెంబర్ 1 వ తేదీనుంచి అమలులోకి రాగలవని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దీని ఫలితంగా ఈ చట్టం ఆ తేదీనుంచి తెలంగాణాలో కూడా అమలులోకి వస్తుంది.

హైదరాబాద్, నవంబర్ 22—సహకార సంఘాల రిజిస్ట్రారుకు,అవసరాలలో వున్న రైతులకు అప్పులను ఇవ్వవని ఆదేశాలు వెళ్ళినట్లు తెలుస్తున్నది. హైదరాబాద్ కేంద్ర బ్యాంకివారు రైతులకు పరపతి సౌకర్యాలు చూపడాన్ని 1959 జనవరివరకు వాయిదా వేసినట్లు తెలుస్తున్నది.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

బి. ఇ. పరీక్ష ఫలితాలు

హైదరాబాద్, నవంబర్ 22— గత సెప్టెంబరులో ఉస్మానియా యూనివర్సిటీ జరిపిన బి. ఇ. సప్లిమెంటరీ పరీక్షలలో దిగువ నెంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:

B.E. I EXAM.

Following have passed: 3 to 5 7 8 to 10 14 15 22 to 24 31 33 34 35 38 39 44 45 47 52 54 55 57 58 60 to 62 70 71 74 76 79 84 86 88 90.

Following have completed the examination: 93 to 112 114 115 to 135.

Following have passed in all the subjects except in the subject mentioned:

Strength of Materials and theory of structures: 1 25 36 43 80.

Elements of Civil Engineering: 64.

Elements of Elec. Engineering: 26 42 81.

Pure Mathematics: 53 56

Applied Mathematics: 18

B E II EXAM

Civil

Following have passed: 136 and 138.

Following have completed the examination: 141 to 155.

Following have passed in all the subjects except in the subject mentioned:

Hydraulics Theory: 137.

Electrical

156 has passed the examination.

159 to 162 have completed the examination.

Mechanical

163 166 168 169 171 have passed the examination.

174 175 have completed the examination.

Following have passed in all the subjects except in the subject mentioned below:

Pure and Applied Mathematics: 164.

Machine Design and Drawing, Theory: 170.

B.E. III EXAM.

Civil

Following have passed in second division: 178 180 183 to 186 191 192 195 to 212.

Following have passed in all the subjects except in the subject mentioned:

Theory of Structures (Theory): 193.

Hydraulics Theory: 190

Design of Irrigation Works and Water Power. Theory: 177 194.

Communications (Theory): 181 182.

Electrical

First division: 216.

Second division: 217 218.

Following have passed in all the subjects except in the subject mentioned:

Electrical Power II Theory: 213.

Electrical Machinery II Theory: 214.

Mechanical

Second division: 219 221 to 233.

220 has passed in all the subjects except in Electrical Power.

న్యూఢిల్లీ, నవంబర్ 20—అంతర్జాతీయ లేబర్ సంస్థ ఆసియా ప్రాంతం సలహాసభ రేపు యిక్కడ ఆ సంస్థ ప్రెసిడెంట్ శ్రీ డేవిడ్ ఏ. మోర్స్ (అమెరికా) అధ్యక్షతన [illegible] సుమారు 2,500 మంది ప్రతినిధులు పాల్గొనగలరని తెలుస్తున్నది.

[illegible] 4 రోజులపాటు జరుగగల [illegible]

రేడియో

(నవంబర్ 25, మంగళవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం 6-30 [illegible]; 6-35 [illegible]; 6-40 [illegible]; 7-0 (తె. వా.); 7-15 [illegible]; 7-45 [illegible] 8-0 (అం. వా. [illegible]); [illegible] 1-0 ([illegible]); 1-30 (రి); 1-40 (హిం. కె. వా); 2-0 [illegible]; సాయంత్రం: 3-0 [illegible] విద్యార్థులకు — [illegible] — ప్రసంగం: డి. లక్ష్మీపతి; హిందీపాఠం; 3-30 [illegible]; 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుంచి రిలే); 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం — [illegible] కొత్తపల్లి వెంకటనరసింహరాజు; [illegible] బొమ్మలాటలో — ప్రసంగం: కె. సి. వెంకటరావు; ప్రకటనలు, ధరలు, వాతావరణం: 7-0 (తె.వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం —పురాణకాలక్షేపం; 7-30 రాగప్రస్తారం; 7-45 [illegible]; 8-0 [illegible] విజయేశ్వరరావు: వయొలిన్; 8-30 (రి); 9-0 (అం. వా); 9-30 సాహిత్యసంచిక: [illegible]; 10-0 [illegible] విజయేశ్వరరావు: వయొలిన్; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఏ): 319.1 మీటర్లలో ఉ॥ 7-30 వి. ఎస్. కృష్ణమూర్తిరావు: గాత్రం; మధ్యాహ్నం: 1-30 (రి); 1-40 (హిం.వా); 1-50 (రి); 2-40 వాతావరణ సూచన; సాయంత్రం: 5-30 కె. ఎస్. రామమూర్తి [illegible]: వయొలిన్; 7-30 (రి); 7-45 మధురై ఎస్. సోమసుందరం: గాత్రం, కండదేవి ఎస్. అళగిరిస్వామి: వయొలిన్, మైలాట్టూర్ ఎస్. రామచంద్రన్: మృదంగం. [illegible]: మోర్సింగ్ (తిరుచ్చి నుంచి రిలే); 9-15 హిందీపాఠం; 9-30 విజయవాడ ఏకే; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె.వా); 7-15 వాద్యసంగీతం: [illegible]; 8-0 (అం. వా); మధ్యాహ్నం: 1-0 (రి); 1-30 (అం.వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 ఆకాశవాణి రికార్డులు; సాయంత్రం: 5-30 (రి); 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు; 6-0 (అం. వా); 6-15 కోయంబత్తూర్ [illegible]; 7-0 (తె. వా); 7-15 (రి); 9-0 (అం. వా); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఏ): 405.4 మీ॥ ఉ॥ 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని; 7-45 సంగీత శిక్షణ; 8-15 (హిం. వా); 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ; మధ్యాహ్నం: 1-0 డి. శంకరబాయ్; 2-10 (ఉ. వా); 2-20 పాఠశాల విద్యార్థులకు (ఉ); 2-50 (రి); 4-15 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 7-30 నాటిక (హిం); 7-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (హిం); 9-15 (ఉ. వా); 9-30 [illegible]:

(మిగతా 2 వ కాలంలో)

ఈమె సౌందర్యవతి—ఈమెతో కాలక్షేపము ఆనందముగా ఉంటుంది...



దీని రహస్యము టాటావారి జై

మోహక పరిమళముగల మెత్తనైన టాయిలెట్ సబ్బు!

టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్



Nutrine న్యూట్రైన్ మిఠాయిలు

మంచి రుచికరమైన టోఫీలు, రసపూరితమైన [illegible] గ్లూకోస్ విశేషంగా కలిసినవి.

మీ మధురానందము కొఱకు:

ది న్యూట్రైన్ కన్‌ఫెక్షనరీ కంపెనీ లి.,

చిత్తూరు — ఆంధ్రప్రదేశ్.

'అనాసిన్'



తలనొప్పులు, జలుబులు, జ్వరం, వొళ్లు నొప్పుల నుండి

శీఘ్ర విముక్తిని గలిగించును

ఎందుచేతననగా దానిలో

నాలుగు మందులున్నవి

Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

K. 48

గోద్రెజ్

లంగరు ⚓ గుర్తు

కానుక

నవ్-తాళ్

క్రొత్త ఇత్తడి కప్పు తాళము

[illegible] 60 [illegible] గోద్రెజ్ నవ్-తాళ్ [illegible]

★ [illegible]

★ [illegible]

★ [illegible]

★ [illegible]

7 [illegible]

సైజు 2¼"

రు. 8. 50 [illegible]

గోద్రెజ్ [illegible]



షెల్ X-100 మోటార్ ఆయిల్ [illegible]



షెల్ X-100 [illegible]

ప్రతివాటా విజయం పొందుట యెట్లు

[illegible] షెల్ X-100 [illegible] షెల్ 2T [illegible] షెల్ రోటెల్లా ఆయిల్ [illegible]



షెల్ 2T [illegible]



షెల్ రోటెల్లా ఆయిల్ [illegible]

ప్రతి వాటా విజయం... మీరు నిజంగా నమ్మదగినది షెల్

Printed and Published by A Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 266
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: మంగళవారం
25-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 808231

పోర్చుగల్ లో పౌరహక్కులు!

లిస్బన్, నవంబర్ 23— బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు అన్యూరిన్ బెవన్‌ను పోర్చుగల్‌లో పర్యటించడానికి ఆహ్వానించిన ప్రతిపక్ష సభ్యులు నలుగురు అరెస్టు గావించబడినట్లు తెలుస్తున్నది. బెవన్ పోర్చుగల్‌లో పర్యటించదలచగా, ఆయన పర్యటనను పోర్చుగీసు ప్రభుత్వం నిషేధించింది కూడా.

ధాన్యం టోకు వ్యాపారానికి లైసెన్సులు: రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

ధరలను అదుపులో పెట్టగల మార్గాల పరిశీలనకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ ఉపసంఘం నియామకం

స్వల్ప మార్పులతో మద్రాసు ప్రభుత్వం పద్ధతుల అనుకరణ

ఏర్పాట్ల విషయంలో రెవిన్యూబోర్డుతో సలహా

హైదరాబాద్, నవంబర్ 24— ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గం నేడు సమావేశమై రాష్ట్రంలోని ఆహార ధాన్యాల టోకు వర్తకులకు లైసెన్సుల పద్ధతిని ప్రవేశ పెట్టడానికి నిర్ణయించింది. జాతీయాభివృద్ధి మండలివారు నిర్ణయించిన ప్రకారం ప్రభుత్వ వాణిజ్యపు కార్పొరేషన్‌ను నెలకొల్పడానికి ఇది నాంది కాగలదని భావిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్దేశిస్తున్న లైసెన్సుల పద్ధతి మద్రాసు ప్రభుత్వం జారీ చేసిన దానివలెనే, స్థానిక పరిస్థితులకు అనువైన మార్పులతో వుండగలదని తెలుస్తున్నది.

రాష్ట్రంలో ఆహార ధాన్యాల ధరలను అదుపులో పెట్టడానికి అనువుగా టోకు వ్యాపారులు ఏవిధంగా ప్రభుత్వం కంట్రోలులో పెట్టవలసి వుంటుందో, ఆహారధాన్యాల వ్యాపారానికి సంబంధించిన విషయాలలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవలసి వుంటుందో పరిశీలించడానికిగాను ముగ్గురు మంత్రులతో ఒక కమిటీని కూడా మంత్రివర్గం నియమించింది.

ఇందులో ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు, వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు, ప్లానింగ్ మంత్రి శ్రీ [illegible] రాజు గార్లు సభ్యులుగా వున్నారు.

లైసెన్సులు జారీచేసే ఏర్పాట్లను చేయుటకు దానికి ఎంత వ్యవధి పడుతుందో తెలుసుకొనడానికి రెవిన్యూబోర్డును కూడా సంప్రదించవలెనని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయనున్న ఉత్తరువుల ప్రకారం టోకు వ్యాపారులు నిర్ణీతమైన పద్ధతులలో ఖాతాలు చూపించవలెనని, తమవద్ద నిల్వలను గురించి సివిల్ సప్లయి కమిషనరుకు నిర్ణీతమైన వ్యవధులలో వివరాలు తెలియజేస్తూ వుండాలని చెప్పబడుతున్నది.

(మద్రాసు ప్రభుత్వం జారీచేసిన ప్రకారం టోకు వ్యాపారుల లైసెన్సుల ఉత్తరువుల ప్రకారం డీలరు (వ్యాపారి) అనే పదానికి ఆహారధాన్యాలు ఏదో ఒక ధాన్యంలో ఒకేసారి 100 మణుగులకు మించిన సరుకును కొనడం, అమ్మడం, నిల్వ చేయడం వ్యాపారం చేసేవాడన్న నిర్వచనం చెప్పారు. సొంతంగా ఉత్పత్తి చేయుచున్న ఆహార ధాన్యాలను నిల్వ చేసుకొనేవారిని, విక్రయించేవారికి ఈ నిర్వచనాన్నించి మినహాయింపు చేశారు. ఎక్కడెక్కడ వ్యాపారాలు వుంటే అక్కడక్కడ విడివిడిగా లైసెన్సులను వ్యాపారులు పొందాలి. ప్రతి లైసెన్సుకు ఫీజు అయిదు రూపాయలు. సివిల్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు ఇస్తారు. ఇలా లైసెన్సులు లేకుండా మరితరులు వ్యాపారం చేయడానికి వీలుపడదు.)

నూతన సమస్యల పరిష్కారానికి నూతన దృక్పథం

గురునానక్ జయంతిలో నెహ్రూ అభ్యర్థన

న్యూఢిల్లీ, నవంబర్ 23— ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ గురునానక్ జయంత్యుత్సవ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ప్రజలు నూతన పద్ధతిని ఆలోచించడానికి ప్రయత్నించాలని, సత్వరంగా పరిణామాలు చెందుతున్న ప్రపంచం కలిగిస్తున్న నూతన సమస్యలకు సమాధానాలు ఆలోచించాలని కోరారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"మహా పురుషుల ఉపదేశాలు అమూల్యమైనవే. అయితే, ప్రతి యుగంలోను ప్రత్యేక సమస్యలు పుడుతూ వుంటాయి. ప్రాచీన పరిష్కారాలు అన్ని కాలాలకూ ఉచితంగా వుండవు. మహాపురుషులు ఎప్పటి కప్పుడు మనకు ఉపదేశించే ఆదర్శాలను మనం మనసులో పెట్టుకుని, కాలప్రవాహంలో నూతన సమస్యలు పుట్టుకు వస్తాయనే సంగతిని కూడా మనం విస్మరించరాదు. ఈ నూతన సమస్యలను మనం పరిష్కరించాలి. లేకపోతే, ఉత్తమాదర్శాలను ఆవి ఎంత మహత్తరమైనవి అయినప్పటికీ, దేశం ముందంజ వేయదు.

"మహా పురుషుల జయంత్యుత్సవాలు క్రమంగా లాంఛనప్రాయాలు అయిపోతూ వుండడం విచారకరం. ఉపదేశాలకు, ఆచరణకూ మధ్యన అంతరం భారత దేశంలో వున్నంతగా బహుశా ప్రపంచంలో మరెక్కడా లేదనుకుంటాను. ఆ అంతరం తగ్గించడానికి మనమంతా ఆచరణలో ఏదో కొంత కృషి చేద్దాం.

"ఇక మతాలవల్ల ప్రజలలో ఏర్పడిన విభేదాల సంగతి. ఈ విభేదాలన్నీ చాలవరకు కృత్రిమమైనవని నా అభిప్రాయం. నేడు ప్రపంచం రెండు వర్గాలుగా విడిపోయింది. బీద దేశాలు, అభివృద్ధిలో వున్న దేశాలు. ఇతర వర్గాలు లేవనే నా అభిప్రాయం. మతానికి సంబంధించినంతవరకు నా అభిప్రాయం ఏమిటంటే, నాస్తికమైన సమస్యలను కప్పి పుచ్చడానికి మత ముసుగు.

"జాతీయత అనే నినాదం కూడా సంకుచితమవుతూ, త్వరితగతిని ప్రపంచం నేడు మారిపోతున్నది. జాతీయతా స్థానంలో అంతర్జాతీయ క్రమంగా నెలకొంటున్నది. కాని, ఈ మార్పు మానవుల మనస్సుల్లో కలిగిన పరిణామం ఎంత. దూరాలు తగ్గిపోతూ దేశాల సరిహద్దులకు గల ప్రాముఖ్యం తగ్గిపోతూ అంతర్జాతీయత బలపడుతూ ప్రజలపై పడుతున్నది.

"ఉన్నతసిద్ధాంతాలను ఉపన్యసించడంతో ప్రచారము చేసే దేశాలే మారణాయుధాలు పెంచుకొనడం విచారకరం. అందుచేత ఆ దేశాలు ఎంత సమర్థమైనవి కావు. నిత్యము ఏమిటంటే పరస్పర సంబంధ బాంధవ్యాలలో కొన్ని చిక్కులు ఏర్పడ్డాయి. ఈ ముళ్లను మనం తీసివేయాలి. లేకపోతే ప్రపంచంలో శాంతి సామరస్య సాధన కోసం మనం ఆశించేదంతా వ్యర్థమౌతుంది.

"భారతదేశ ప్రజల ఆలోచనా పద్ధతి చాలా బాధ కలిగిస్తుంది. కొందరు తాము తమ ముత్తాతలు కుర్చీలు కట్టుకుని, కాలిపురుషుడు వచ్చి సింహాసనం ఎక్కిస్తాడని, ఈ వైఖరి మారాలి. ఆచరణలో వారు అభ్యుదయం కాక, యువకుల్లో అభ్యుదయమే కనబడుతుంది.

"[illegible] అందరూ ఉపదేశించినదేమిటో భారతదేశం నిర్లక్ష్యం చేస్తున్నదని అనుకున్నాను. అయితే, ఆ ప్రచారాలు [illegible] చేయాలి. అందువల్ల [illegible] ఆలోచనలను [illegible].

"ఉత్తమమైన ఉపదేశాలు, ఉపదేశాలను అనుసరించరాదు. మహాత్ముల ఉపదేశాలను నిత్యజీవితంలో ఆచరణలో పెట్టకపోతే, ఉపదేశాలు క్రమంగా నిరర్థకమైపోతాయని అనుకుంటున్నాను."

ఇండియా, పాకిస్తాన్ సరిహద్దుల సమస్య

త్వరలో ఉభయ దేశ కార్యదర్శుల చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 23— ఇండియా ప్రభుత్వం కామన్‌వెల్తు శాఖ కార్యదర్శి శ్రీ ఎం. ఏ. దేశాయి ఉభయ దేశాల మధ్య సరిహద్దు సమస్యలను గురించి డిసెంబర్‌లో పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శితో చర్చిస్తారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ సమావేశం నెహ్రూ-నూన్ ఒడంబడిక క్రింద డిసెంబర్ నెలలో ఏర్పాటు చేయబడింది. కాని, తేదీ ఇంకా నిర్ణయించబడలేదు.

ఖుహ్రో అనుచరుల పరారీ

కరాచీ, నవంబర్ 22— పాకిస్తాన్ రక్షణ శాఖ మంత్రి శ్రీ ఎం. ఏ. ఖుహ్రోపై చేయబడిన బ్లాక్‌మార్కెట్ కేసు విచారణ నేడు కరాచీ స్పెషల్ జడ్జి కోర్టులో విచారణకు వచ్చినప్పుడు ఖుహ్రో ప్రైవేట్ సెక్రటరీ, ఖుహ్రో నారు డ్రైవర్ కనిపించడం లేదని ప్రకటించబడింది. కనుక విచారణ డిసెంబర్ 5 తేదీకి వాయిదా వేయబడింది.

రాష్ట్ర ప్రణాళికలో మైనర్ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి పథకాలకు హెచ్చు మొత్తాలు

—మంత్రివర్గం పరిశీలనలు

హైదరాబాద్, నవంబర్ 24— ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేటి సమావేశంలో, ద్వితీయ పంచవర్ష ప్రణాళికక్రింది నాల్గవ సంవత్సరంలో (1959-60) మొత్తం 44 కోట్ల రూపాయల ఖర్చుతో అమలు జరపవలసిన పథకాల చిత్తును పరిశీలించారు.

ఈ పథకాల చిత్తును గురించి డిసెంబర్ 12, 13 తేదీలలో ప్లానింగ్ కమిషన్‌తో రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధులు చర్చలు జరపనున్నారు కూడా.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్ కోటా 175 కోట్ల రూపాయలుగా వుంది.

అధికార ప్రతినిధి చెప్పిన ప్రకారం, 1959—60 సంవత్సరానికి ఉద్దేశిస్తున్న పథకాలలో పెద్దగా చెప్పుకోదగిన కొత్తపథకాలేమీ లేవు. ద్వితీయ ప్రణాళిక మొత్తం మీద వ్యయం [illegible] పథకాలకు [illegible] మొత్తాన్ని 27 కోట్ల 80 లక్షల నుంచి 32 కోట్ల 30 లక్షల రూపాయలకు పెంచాలని కోరుతున్నారు తెలుస్తున్నది. గ్రామ [illegible] కొత్త పథకాలకు [illegible] విద్యుచ్ఛక్తి పథకాల మొత్తాన్ని నాలుగున్నర కోట్ల రూపాయలు పెంచ దలుచుకున్నట్లు అధికారి వివరించారు. ఈ మార్పు [illegible] పథకాలన్నీ అమలు జరుగుతున్న వాటిలో అంతర్భాగాలుగానే వున్నాయని ఆయన తెలిపారు.

ఇంతవరకు ఈ [illegible] మైనర్ ఇరిగేషన్ [illegible] 1959—60 లో కేటాయించిన 146 లక్షల రూపాయలను 175 లక్షల రూపాయలకు పెంచారు.

ఫ్రెంచి జనరల్ ఎన్నికలలో డిగోల్ అఖండ విజయం

పారిస్, నవంబర్ 24— నిన్న ఫ్రాన్సులో పార్లమెంటుకు జరిగిన జనరల్ ఎన్నికలలో, పోటీ చేసిన అభ్యర్థుల సంఖ్య చాలా ఎక్కువగా వున్నప్పటికీ, వారిలో చాలామంది తాము జనరల్ డిగోల్‌ను బలపరుస్తున్నామని ప్రకటించు కొన్నవారే అయినందున అత్యధిక సంఖ్యాకమైన వోట్లు డిగోల్‌కు అనుకూలంగా వచ్చాయి.

నిన్న అర్ధ రాత్రి గడచిన పిమ్మట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ "వోటింగ్ మహా నాయకుడైన జనరల్ డిగోల్‌కు పూర్తిగా అనుకూలంగా వున్నది. వోట్లు అయినను గెల్చిగా జనరల్ అభ్యర్థులకు చాల ఎక్కువగాను, అయినను వ్యతిరేకించే వారికి చాలా తక్కువగాను వచ్చాయి" అని దేశీయ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ ఎమిలీ పెల్లెటియర్ తెలియజేశారు.

వోటింగు తుది ఫలితాలు ఇంకా తెలియనప్పటికీ, కమ్యూనిస్టులకు అనుకూలంగా క్రిందటి సెప్టెంబర్ 28 వ తేదీని కొత్త ఫ్రెంచి రాజ్యాంగంపై జరిగిన రెఫరెండంలో వచ్చిన వోట్లు కంటె కూడా ఈసారి ఎన్నికలో తక్కువ వోట్లు పడిన వసదం మాత్రం స్పష్టం.

1956 జనవరిలో జరిగిన జనరల్ ఎన్నికలో కమ్యూనిస్టులకు అనుకూలంగా వోటు చేసిన సుమారు ఇరవై లక్షల మంది వోటర్లు నిన్న ఎన్నికలో ఇతర పార్టీల అభ్యర్థులకు వోటు చేయడమో, వోటు చేయడానికి నిరాకరించడమో చేశారు.

తిరిగి ఆ 1956 ఎన్నికలలో కమ్యూనిస్టులకు సుమారు 54½ లక్షలు, క్రిందటి సెప్టెంబర్ రెఫరెండంలో సుమారు 40 లక్షల వోట్లు రాగా, నిన్నటి ఎన్నికలో వారికి 30 లక్షల వరకు మాత్రమే వోట్లు పడివుండవచ్చునని తేటతెల్లం కాగలదు.

ఫ్రాన్సులో పార్లమెంటులోని స్థానాలలో నిన్న 465 స్థానాలకు పోటీలు జరుగగా నిన్న అర్ధరాత్రి అయినాటికి 349 స్థానాలకు ఫలితాలు తెలిశాయి. కాని, వీటిలో 34 స్థానాలకు మాత్రమే అభ్యర్థులు ఎన్నికకు అవసరమైన మెజారిటీలో గెల్చుకున్నారు. ఆక్కడ మిగిలిన స్థానాల అభ్యర్థులకు కనీసపు మెజారిటీ — ఐదవ ఎక్కువగా నగం—వోట్లు రానందున, వాటికి తిరిగి వచ్చే ఆదివారం నాడు ఎన్నిక జరుగుతుంది.

మొత్తం ఫ్రాన్సులోని ఏపిధ ప్రాంతాలలో పోలు అయిన మొదటి 80 లక్షల వోట్లను పరిశీలించగా కమ్యూనిస్టులకు నూటికి 17½ వోట్లు మాత్రమే పడినట్లు తేలింది. వీరికి 1956 ఎన్నికలలో నూటికి 25 వంతులు పైగా వోట్లు వచ్చాయి.

ఇలాగే సోషలిస్టులకు నూటికి 17 వంతులు, కొత్త గోలిస్టు పార్టీకి నూటికి 15 వంతులు, కన్సర్వేటివ్‌లకు నూటికి సుమారు 12 వంతులు వోట్లు వచ్చాయి.

1956 ఎన్నికలలో నూటికి దాదాపు 11 1/2 వంతుల వోట్లను సంపాదించుకున్న పూజాదిస్టులకు నిన్నటి ఎన్నికలలో నూటికి ఒక వంతు కూడా వోట్లు రాలేదు.

మొదటి 100 స్థానాల ఫలితాలు తెలిసిన పిమ్మట, డిగోల్ మంత్రివర్గంలోని అయిదుగురు మంత్రులు కనీసంగా గెల్చుకున్నట్లు ప్రకటించబడిందని వార్తలు తెలుపుతున్నాయి. ఈ మంత్రుల పేర్లు ఇవి:—శ్రీ జాక్స్ సౌస్టెల్లి, శ్రీ ఆండ్రూ జార్దినాట్, శ్రీ ఆంటోయిన్ పినే, శ్రీ రాబర్ట్ బురాన్, శ్రీ మార్క్స్ లిజాన్, శ్రీ పియరీ ఫ్లిమ్లిన్.

ఇంతవరకు ఎన్నిక అయిన వారిలో ఫ్రెంచి మాజీ ప్రధాన మంత్రులు శ్రీ రాబర్ట్ షూమాన్, శ్రీ రెనె ప్లెవెన్ కూడా వున్నారు.

అయితే, జనరల్ డిగోల్ రాజ్యాంగ సంస్కరణను తీవ్రంగా ప్రతిఘటించిన మాజీ ప్రధాని శ్రీ పియరీ మెండెస్ — ఫ్రాన్సు ఓడిపోయారు.

తొలి ఎన్నికలో నిర్దిష్టమైన మెజారిటీ వోట్లు రాని వారిలో అయిదుగురు మాజీ ప్రధానులు — శ్రీ పాల్ రెనాడ్, శ్రీ ఎడ్గార్ ఫారె, శ్రీ ఎడ్వర్డ్ డలాడియర్, శ్రీ ఫెలిక్స్ గైలార్డ్, శ్రీ [illegible] — వున్నారు. వారి స్థానాలకు వచ్చే ఆదివారం మలి ఎన్నిక జరుగుతుంది.

ఇప్పుడు ఎన్నిక జరిగిన పద్ధతిలో కూడిన కొత్త నేషనల్ అసెంబ్లీ (పార్లమెంటు), క్రిందటి సెప్టెంబర్ 28 వ తేదీని జరిగిన రెఫరెండంలో డిగోల్ రాజ్యాంగ [illegible] [illegible] ఫ్రెంచి పార్లమెంటు [illegible].

అయితే [illegible] ఫ్రెంచి [illegible] కాలంలో కూడా నిన్న ఎన్నికలు జరిగాయి. [illegible]

సింధు నదీ జలాల పంపిణీ సమస్య

న్యూఢిల్లీ, నవంబరు 24— సింధు నదీజలాల పంపిణీ సమస్యపై పాకిస్తాన్ ప్రతిపాదించిన ప్రణాళికకు పైన ఇండియా వైఖరి వివరంగా తయారు చేయబడిందని నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం సమాధానం చెప్పారు.

డిసెంబరు 2 వ తేదీని వాషింగ్టన్‌లో జరుగనున్న చర్చలలో ఇండియా ప్రతినిధి ఇండియా వైఖరిని వెల్లడించగలరని కూడా ఆయన అన్నారు.

టునీసియాలో ప్రవేశించిన ఈజిప్షియన్‌ల నిర్బంధం

తనపై కుట్ర జరిపినట్లు బొర్గిబా ఆరోపణ

ట్యూనిస్ (టునీసియా), నవంబర్ 23— చాలామంది ఈజిప్షియన్ ఆఫీసర్లు టునీసియాలో అరెస్టు గావించబడినట్లు టునీసియా ప్రెసిడెంట్ హబీబ్ బొర్గిబా నేడు ప్రకటించాడు.

[illegible] ప్రెసిడెంట్ బొర్గిబా ఆరోపించాడు కూడా.

[illegible] 40 మంది [illegible] అరెస్టు [illegible].

ఘనా, గినియాల సమ్మేళనం

పశ్చిమ ఆఫ్రికా యూనియన్ ప్రాతిపదికగా

అక్రా, నవంబర్ 23— పశ్చిమ ఆఫ్రికా దేశాల యూనియన్‌కు ప్రాతిపదికగా వుండడానికి తాము సమ్మేళనం కావడానికి నిర్ణయించుకున్నట్లు ఘనా, గినియాలు నేడు ప్రకటించాయి.

ఈ సందర్భంలో ఇక్కడ సుమారు ఒక వారంపాటు సంప్రదింపులు జరిగిన పిదప, [illegible] కొత్తగా స్వాతంత్ర్యం పొందిన గినియాకు బలంగా [illegible] కూడా.

యూనియన్ నిర్మాణానికి తొలి [illegible] [illegible] అభిప్రాయం, ఆర్థిక, విదేశాంగ విధానాలు [illegible] ఘనా, గినియాలు అంగీకరించినట్లు నేటి అధికార ప్రకటన [illegible].

[illegible] రాజ్యాంగాన్ని రూపొందించుకోవలసి వుంది. ఈ నిర్ణయం [illegible] కామన్‌వెల్తు [illegible] సంబంధాలకు భంగం [illegible].

ఇక్కడి ఘనా ప్రధాని డాక్టర్ క్వామే నక్రుమా, గినియా ప్రధాని మంత్రి శ్రీ సెకా టూరే [illegible] ప్రకటన చేయబడింది.

ఘనాకు 1957 మార్చిలో స్వాతంత్ర్యం సిద్ధించింది. అంతకుముందు నుంచి కూడా డాక్టర్ క్వామే [illegible] పశ్చిమ ఆఫ్రికా దేశాల ఫెడరేషన్‌ను రూపొందించ కృషి చేస్తున్నారు. ఈ ఫెడరేషన్‌కు ప్రాతిపదికగా ఘనా, నైజీరియా, సియెర్రాలియోన్, గాంబియాలు సమ్మేళనం కావాలని ఆయన భావించారు. ఈ ఫెడరేషన్‌లో ఐవరీకోస్ట్, టోగోలాండ్, ఫ్రెంచి పశ్చిమ ఆఫ్రికా, ఫ్రెంచి ఈక్వటోరియల్ ఆఫ్రికా, స్పానిష్ పశ్చిమ ఆఫ్రికా, నైజీరియన్ తీరానికి చేరువగా [illegible] స్పానిష్ [illegible] కూడా చేరవచ్చునని ఆయన [illegible].

క్రిందటి సెప్టెంబర్ 28 వ తేదీని జనరల్ డిగోల్ ప్రకటించిన రాజ్యాంగ సంస్కరణలపై జరిగిన రెఫరెండంలో గినియా ఆ సంస్కరణలను తిరస్కరించడంతో క్రిందటి అక్టోబర్ 1 వ తేదీని సర్వసత్తాక ప్రతిపత్తి గల రిపబ్లిక్‌గా అవతరించింది.

మాస్కో, నవంబర్ 22— మంచుమండలంలో అగ్నిపర్వతం బద్దలై మంటలను విరజిమ్ము సంగతిని తాము కనుగొన్నామంటూ ఇటీవల ప్రకటించిన రష్యన్ శాస్త్రజ్ఞులు, భూగోళం అత్యుష్ణ ప్రవర్తనలు చేసే అత్యంత పొడుగైనా ఖండిక ముందు ఎవరు గమనించి వుండని క్రొత్త [illegible] ప్రకటించారు.

బందరు రేవు అభివృద్ధి

ఇసుక మేటల నివారణకు శాశ్వతమైన ఏర్పాటు

హైదరాబాద్ నవంబరు 24— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మచిలీపట్నం రేవులో ఇసుకమేటలు ఏర్పడకుండా శాశ్వత నివారణకుగాను ఒక పథకం రూపొందించిన ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయాలని జరిపించవచ్చునని తెలుస్తున్నది.

నిన్న ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగారిని, రెవిన్యూ మంత్రి శ్రీ ఎం. పల్లంరాజుగారిని కలుసుకున్న పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. వి. కృష్ణారావుగారు ఈ ప్రతిపాదన చేశారు.

మచిలీపట్నం రేవు నుంచి సముద్రానికి వున్న కాల్వ ముఖద్వారంలో కొత్తగా మేటలు ఇసుక మేటలు తీసివేసి, పడవలు ప్రయాణం చేయుటకు ఇరావు తగ్గించి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదిలో రెండు లక్షల రూపాయలు మంజూరు చేసింది. కాని నిధులు అవి తాత్కాలిక ప్రభుత్వం ఈ ఇసుకమేటలు తొలగించకుండానే ఇసుక మేటలు కొన్ని పోయాయి. దీనితో సరుకులతో పడవలు ఈ కాల్వలోకి రాలేక పోయింది.

అయితే ఇందుకు ఆదిలో మంజూరు చేసిన రెండు లక్షల రూపాయలు, ఇసుకమేటలు ఏర్పడకుండా శాశ్వతమైన ఏర్పాటు చేయాలని [illegible] కృష్ణారావు [illegible] ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. [illegible] ఆశిస్తున్నది.

మచిలీపట్నం రేవులోని పడవలు [illegible] స్థితిలో వున్నాయని, వాటికి మరమ్మతులు చేయించాలని కూడా శ్రీ కృష్ణారావుగారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సాదిక్ అలీ

రాజ్యసభ సభ్యత్వం స్వీకారం

న్యూఢిల్లీ, నవంబర్ 24— కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిక్అలీ నేడు రాజ్యసభ సభ్యుడుగా ప్రమాణం స్వీకరించారు.

రాజస్థాన్ నుంచి రాజ్యసభకు శ్రీ సాదిక్ అలీ ఎన్నిక అయినారు.

యూరో జనరల్ ఎన్నికలు వచ్చే ఆదివారం నాటికి [illegible].

కొత్త ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీలో మొత్తం 546. [illegible] నుంచి 465 స్థానాలు, [illegible] 81 స్థానాలు [illegible].

[illegible] 70 [illegible].

వేతనాల సంఘం తొలి నివేదిక సమర్పణ

నాలుగు కోట్లు వరకు అదనపు ఖర్చు కాగలదని, కొత్త పన్నులకు సిఫారసు

హైదరాబాద్, నవంబర్ 24— ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల వేతనాల సంఘం, నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల వేతనాలకు సంబంధించిన తొలి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. దీనిలోని సిఫారసులన్నీ ఏకగ్రీవంగా జరిగిన వని తెలుస్తున్నది.

స్థానిక సంస్థల ఉద్యోగుల వేతనాలు, నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల సర్వీసు నిబంధనలకు సంబంధించిన విషయాలలో రెండవ నివేదికను సంఘం త్వరలోనే ప్రభుత్వానికి అందజేయగలదు.

మొత్తంమీద ఈ రెండు నివేదికలలోని సిఫారసుల వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి అదనంగా నాలుగు కోట్ల రూపాయలకు మించిన ఖర్చులు జరగవచ్చునని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారి అధ్యక్షతను ఏర్పడిన ఈ వేతనాల సంఘం వారు, తమ సిఫారసులను అమలుజరపడం వల్ల కలిగే అదనపు ఖర్చులకు గాను కొత్తగా విధించవలసిన కొన్ని పన్నులను కూడా సూచించారు. ఇలాంటి సూచనలు కూడా చేయాలన్నది వీరి పరిశీలనాంశాలలో వుంది.

అనేక రకాల జాబితాలలో 200 పేజీలుగా వున్న తొలి నివేదికను నవంబర్ 21 వ తేదీని రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు. ఎన్. జి. వోల వేతనాలు, సర్వీసు నిబంధనలకు సంబంధించిన సిఫారసులపై రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించిన ఉత్తరువులు జారీ చేయగలదని తెలుస్తున్నది.

వెంకటరావు (ఎం. ఎల్. ఏ.) గారు అధ్యక్షత వహించారు. సంఘం కార్యదర్శి శ్రీ నరసింహారావుగారు సన్మాన పత్రం చదువుతూ ఎన్. జి. వోల విషయంలో విచారణ సంఘానికి మంత్రి చైర్మన్‌గా వుండడంవల్ల ఎన్. జి. వోలకు మంచి ఫలితాలు కలగగలవని ఆశాభావం తెలుపుతూ కృతజ్ఞతలు ప్రకటించారు.

మంత్రి సమాధాన మిస్తూ తన కమిటీ ఒక నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి అందజేసిందని, దానిపైన క్రింది తరగతుల వారికి సహాయం చెయ్యడానికి ప్రయత్నించామని, పూర్తి వివరాలు ఇప్పుడే ప్రకటించడం భావ్యం కాదని, ఉద్యోగులు ఆ నివేదిక అనుకూలంగా వున్న దన్న సంగతి మాత్రం చెప్పగలనని తెలియజేశారు.

సభకు ఆఫీసర్లు, సంఘ సభ్యులు వచ్చారు.

తరువాత మంత్రి స్థానిక వాణిజ్య మండలికి వచ్చారు. వారితోపాటు విశాఖపట్నం మునిసిపల్ చైర్మన్ శ్రీ జానోజీరావు (ఎం. ఎల్. ఏ.) గారు, శ్రీ పెమ్మరాజు వెంకటరావు (ఎం. ఎల్. ఏ.) గారు వచ్చారు.

సభకు సంయుక్త వాణిజ్యమండలి అధ్యక్షులు, వైశ్య ప్రముఖులు, తెల్లాకుల జాలయ్యగారు అధ్యక్షత వహించారు.

మంత్రి తమ ఉపన్యాసంలో వాణిజ్య మండలి వార్షికోత్సవానికి తమ్ము ఆహ్వానించినందుకు కృతజ్ఞత ప్రకటించారు. ప్రభుత్వానికి ధనం కావలెనని, దానిని రాబట్టుటకై ప్రజలను, వర్తకులను పీడించాలని లేదని, ఒక పద్ధతి ప్రకారం పన్నులు మాములు చేయబడునని, అధికారులు అక్రమంగా నడిచినయెడల దానికి వారే బాధ్యులగుదురని అన్నారు.

ఏ దేశంలోనైనా ఆర్థిక పరిస్థితి వర్తక వాణిజ్యాలపై ఎక్కువగా ఆధారపడునని, వర్తకం బాగా జరిగిననాడే ప్రభుత్వానికి డబ్బు బాగా వచ్చునని, వర్తకుల ఇబ్బందులు తెలుసుకొనుటకై జిల్లా సలహా సంఘములను ఏర్పాటు చేయుట బాగుండు నని తలంచుచున్నానని అన్నారు.

మన దేశంలో అనేక నిర్మాణాత్మకమైన కార్యములు పంచవర్ష ప్రణాళిక క్రింద జరుగుచున్న వని, పై దేశములు సొమ్ము అప్పుగా ఇచ్చుచున్నను, కావలసినంత సొమ్ము రాకుండున. మిగతా సొమ్ము మన ప్రజలే పెంపుచేయాలని, దాని గురించి స్మాల్ సేవింగ్స్ పథకంలో ప్రజలు సహకరించవలెనని, సొమ్ము ఖర్చు దంగా వుండడమే కాకుండా వృద్ధికావ ఏర్పడునని చెప్పారు.

సభాధ్యక్షులు శ్రీ తెల్లాకుల జాలయ్యగారు, "వర్తకులు ఆత్మ శుద్ధి కలవారుగా వుండాలి, అక్రమమైన పనులు చేయకుండా న్యాయంగా వ్యాపారం చేయుటవలన వర్తకం బాగా వర్ధిల్లుతుంది. ఆపరిస్థితి వుండదు. ఆత్మ శుద్ధితో [illegible] ప్రజలకు శ్రేయస్సు. ప్రభుత్వానికి వర్తకం ముఖ్యం. వర్తకం వల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. భూమి [illegible] మాదిరి. దాన్నుండి వచ్చే రాబడి [illegible]. ప్రభుత్వానికి రాబడి ఎక్కువ చేయవలెనన్నా వర్తకాన్ని అభివృద్ధి చేయాలి. ఇన్కంటాక్స్ ఎక్కువ అంటూనే యుండు (ప్రభుత్వం) పన్ను ఎక్కువగా చెల్లించవలసి వుంటుంది కావున ప్రభుత్వం వర్తకులను ప్రోత్సహించాలి. వారి ఇబ్బందులను తొలగించాలి. ఆఫీసర్ల బాధ లేకుండా చూడాలి. వర్తకులకే కార్ఖానాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు ఎక్కడైనా వారే పెరిగిపోయారు. నెలకొల్పాలి. దానివల్ల అనేకవేలమంది కార్మికులు బ్రతకాలి. కావున వర్తకులు ఆత్మ శుద్ధితో వ్యాపారం చేసిన ప్రజలు సుఖంగా వుండవచ్చు. ఆ జిల్లా సలహా సంఘముల గురించి ఇదివరకే చెప్పియున్నాను. అది త్వరలో ఏర్పాటుచేసిన చాలా బాగుంటుంది" అని చెప్పారు.

పిమ్మట విజయ కాలేజి సభకు ఎన్నికైన స్థానిక పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ అప్పలనాయుడు గారిని, నవంబర్ కార్యదర్శి శ్రీ అప్పల నారాయణ దాసుగారిని సన్మాన పత్రం సమర్పించారు.

విజయ కాలేజి సభకు నామినేటు కాబడిన, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావుగారికి, శ్రీ పూసపాటి విజయరామ గజపతిరాజు గారికి సన్మాన పత్రములను సమర్పించారు.

శ్రీ అప్పల నాయుడు, శ్రీ పెమ్మరాజు వెంకటరావు గార్లు సమాధానం ఇచ్చారు. [illegible]

[మిగతా 2 వ పేజీలో]

ఎన్. జి. వోల జీతాల పెంపు

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

విజయనగరం, నవంబర్ 22— ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారు 19 వ తేదీ సాయంకాలం ఇక్కడికి వచ్చిన సందర్భంలో ఆయన గౌరవార్థం వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ నారాయణం విశ్వనాథం గారు తమ ఇంట టీపార్టీ ఇచ్చారు. తరువాత ఫోటో తీయబడింది. అనంతరం మంత్రి స్థానిక న్యాయవాద సంఘ భవనానికి వచ్చారు. అక్కడ సంఘం అధ్యక్షులు శ్రీ వెలువలపాటి వెంకటరావుగారు సంఘం తరఫున ఒక మెమొరాండం మంత్రికి సమర్పించారు. విజయనగరం కేంద్రంగా విజయనగరం జిల్లా ఏర్పాటు చెయ్యవలసిందని వారు మెమొరాండంలో విజ్ఞప్తి చేశారు.

అందుకు మంత్రి సమాధాన మిస్తూ సదరు విషయం ఆమోదకరంగానేవున్నదని, కాని, ప్రస్తుత పరిస్థితులు బట్టి అది వెంటనే సాధ్యం కాదని చెప్పారు.

పిమ్మట మంత్రి స్థానిక నాన్-గెజెటెడ్ సంఘానికి వచ్చారు. సభకు శ్రీ పెమ్మరాజు

సూడాన్ ప్రభుత్వానికి రష్యా, అమెరికా గుర్తింపు

నాజర్‌ను అబ్బౌద్ కలుసుకొననున్నాడట

కయిరో, నవంబర్ 23— కొత్త సుడానీస్ ప్రభుత్వాన్ని సోవియట్ యూనియన్ గుర్తించినట్లు మిడిల్ ఈస్ట్ న్యూస్ ఏజెన్సీ నేడు ప్రకటించింది.

కొత్త సూడానీస్ ప్రభుత్వాన్ని అమెరికా కూడా గుర్తించింది.

అమెరికా విదేశాంగ శాఖ పై విషయాన్ని తెలియజేసినట్లు వాషింగ్టన్ నుంచి వార్త చేరింది.

సూడాన్ మాజీ ప్రధాని శ్రీ అబ్దుల్లా ఖలీల్‌కు కాని, ఆయన మంత్రివర్గంలో సభ్యులకు కాని సైనిక విప్లవం గురించి ముందుగా ఏమాత్రం తెలియదని, విప్లవం వారిని దిగ్భ్రాంతులను చేసిందని కయిరో [illegible] జనరల్ అబ్బౌద్ [illegible].

[illegible] యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌తో సూడాన్ సంబంధాలను [illegible] పరిస్థితులను [illegible] ప్రకటించింది.

[illegible] సూడానీస్ [illegible] మంత్రి మేజర్ జనరల్ అహ్మద్ అబ్దుల్లా [illegible].

నాజర్‌తో సూడాన్ ప్రధాని చర్చ

త్వరలో జరుగగలదట

కయిరో, నవంబర్ 23— యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నాజర్‌తో సంప్రదింపులు జరపడం నిమిత్తం తాను త్వరలో కయిరోకు వస్తున్నట్లు సూడాన్ క్రొత్త ప్రధాని జనరల్ అబ్బౌద్ తెలియజేసినట్లు కయిరో నుంచి వెలువడే వార్తాపత్రిక "అఖ్బార్ ఎల్‌యోమ్" ప్రకటించింది.

మద్రాసు-ఓడియన్ థియేటర్‌లో
5-12-58 శుక్రవారం నుంచి
రోజు 2 ఆటలు సా. 5 గం. రా 9-15 గం లకు
ఇంకను ఆదివారం ఉ. 10 గం లకు
చలనచిత్ర చరిత్రలో మహత్తరమైన చిత్రరాజము — దాదాపు పదికోట్ల రూపాయల ఖర్చుతో తయారు చేయబడింది
సెసిల్ బి. డి మిల్లి నిర్మాణం
THE TEN COMMANDMENTS
పారమౌంట్ చిత్రం
విస్టా విజన్ అండ్ టెక్నికలర్‌లో
రేట్లు: రు 3.15, 2.62, 1.81, 1.07 న. పై.
పై మూడు తరగతులకు 28-11-58 నుంచి ముందుగా టిక్కెట్లు కొనుక్కోవచ్చును.

సర్వసభ్య సమావేశపు నోటీసు

1948 మైసూరు కో-ఆపరేటివ్ సొసైటీస్ ఆక్టు LII క్రింద రూపొందింపబడిన రూల్సులోని 19 వ రూలు ననుసరించి

బళ్లారి సెంట్రల్ కో-ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్, బళ్లారి తాలూకు ప్రత్యేక సర్వసభ్య సమావేశము 5-12-58 తేదీ సా 2 గం లకు జరుగునని ప్రకటింపబడిన ఈ ఆఫీసు నోటిఫికేషన్‌కు సవరణగా యిందు మూలమున తెలియువరచున ఏమన, నదరు సమావేశము బళ్లారిలోని బళ్లారి సెంట్రల్ కో-ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ మీటింగు హాలులో 8-12-58 సా 2 గం లకు జరుగును.

(సం) జి. రుద్రప్ప,
డిప్యూటీ రిజిస్ట్రారు.
కో-ఆపరేటివ్ సొసైటీస్ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫీసు, బెంగుళూరు డివిజన్, క్యాంప్ బళ్లారి,
20-11-58.

టెండరు నోటీసు

విశాఖపట్టణం డివిజను పెరిపోను స్ట్రెక్చర్‌లో ఎక్స్‌ప్రెస్ కాంపెంట్లు సేకరించుటకు హీట్ యుద్ధర్‌ప్రైజింగు ఏజంట్లు కావలెను టెండరు ఫారములకు, ఇతర వివరములకు ఈ క్రింది యడ్రసుకు 15-12-58 తేది ముందుగా తెలియజేయవలయును.

డివిజనల్ యింజనీర్, టెలిగ్రాఫ్స్,
విశాఖపట్టణం-4.

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for Tender No PC|GM|716|8|D|1521|D of 58 for supply of Bearing Plates Rolled Steel for Bridges 90R CE's Drg No. 11469|2-38600 Nos

టెండరు ఫారములు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ (సి. సి. సెక్షన్) గార్డెన్ రీచ్, కలకత్తా—23 నుండి పొందవచ్చును. ఇందుకు గాను కాపీ 1 కి రు. 5/- (వాపసు చేయబడదు) బయటి వూళ్ల వారము కైనచో ఆయా వారు పంపిన మనియార్డరు ద్వారా పంపిగాని, కోల్‌కతా వరములో వుండి రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి నదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

ఈ టెండరుకు రు. 1,000/- ధరావతు సొమ్ము డిపాజిటు చేయవలెను. ముగింపు తేది 16-12-58 సా. 3 గం.లు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని వారు టెండర్లతో సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్లును, ధరావతు సొమ్ము చెల్లించినట్లు ఆధారము పంపవలెను

జనరల్ మేనేజరు

శ్రీ గేదెల చంద్రయ్యా నాయుడుగారి మృతి

ప్రముఖ కాంగ్రెస్ సేవకుడు

శ్రీకాకుళం, నవంబర్ 24—శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, కర్షక ప్రముఖుడు శ్రీ గేదెల చంద్రయ్యానాయుడుగారు హృద్రోగముచే ఆకస్మికముగా మొన్న పరమపదించారు.

ఈయన కొంతకాలంగా కేన్సర్‌తో బాధపడ్డారు. విశాఖపట్టణంలోని కింగ్ జార్జి హాస్పిటల్‌లో చికిత్స పొందారు ఈయన వయస్సు 69 సంవత్సరాలు.

శ్రీ చంద్రయ్య నాయుడుగారు కాంగ్రెస్‌లో 1929 వ సంవత్సరంలో చేరారు 1923 లో కాకినాడ కాంగ్రెసుకు పాదయాత్ర చేశారు 1930 లో సత్యాగ్రహం చేశారు. శాసనోల్లంఘనం చేసిన ఫలితంగా ఈయన రెండేళ్ల శిక్ష అనుభవించారు. 1931 లో కరినమైన లాఠీఛార్జికి గురి అయినారు 1941 లో వ్యక్తిగత సత్యాగ్రహం చేశారు. వంశధార ప్రాజెక్టు విషయంలో ఈయన గొప్ప కృషి చేశారు

శ్రీ చంద్రయ్యగారికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు.

వరంగల్లులో బ్లడ్ బ్యాంకి

హైదరాబాద్, నవంబర్ 24— వరంగల్లులో రక్తం బ్యాంకిని ఏర్పాటు చేయడానికి 10,000 రూపాయల సొమ్మును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది ఈ బ్యాంకికి రక్తం దానం చేసేవారికి ఉచితంగా వైద్యసహాయం చేయబడుతుంది అయిదు రూపాయలు బహుమతిగా ఇవ్వబడగలవు.

ఇండియాలో పర్యటనకు వచ్చిన ఇరాన్ వాణిజ్య ప్రతినిధివర్గానికి బొంబాయిలో ఆదివారంనాడు స్వాగత సన్మాన సభ ఏర్పాట్లు చేయబడిన సందర్భంలో ఇండియా వాణిజ్య శాఖ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రసంగిస్తూ త్వరలోనే ఇండియా, ఇరాన్‌ల మధ్య వర్తక, వాణిజ్యాలు అభివృద్ధి చెందగలవన్న ఆశాభావాన్ని వెల్లడించారు.

ఆంధ్రప్రభ
1958 నవంబర్ 25, మంగళవారం

సైప్రస్ సమస్య

స్వాతంత్ర్య ప్రదానం ద్వారా సైప్రస్ సమస్యకు పరిష్కారాన్ని సూచించవలసిందిగా మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీని కోరుతూ గ్రీక్ ప్రతినిధివర్గం సమితి రాజకీయ సంఘం చర్చకు ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.

పై తీర్మానం ప్రకారం సైప్రస్‌కు సంపూర్ణ స్వాతంత్ర్యం అంతిమలక్ష్యంమాత్రమే. ఈ లోపుగా కొద్దికాలంపాటు ప్రజాస్వామ్య సూత్రాలపై ఆధారపడిన స్వపరిపాలనను సైప్రస్‌లో అమలుజరపవలసిందిగా గ్రీక్ ప్రతినిధివర్గం అపేక్షించింది.

అంతేకాదు; పై తీర్మానాన్ని అమలుపరిచే సందర్భంలో అవసరమైన వారందరి సహకారాన్ని సమకూర్చుకొనడానికి ఐదుగురు సభ్యులు గల సౌహార్ద్ర సంఘాన్ని నియమించవలసిందిగా కూడా పై తీర్మానం పేర్కొన్నది.

సైప్రస్ వివాదానికి సంబంధించిన పూర్వాపరసందర్భాలను, ఆ సమస్య జటిల స్వభావాన్ని గమనించిన వారికి పై నుదహరించిన తీర్మానంలో గ్రీక్ ప్రతినిధివర్గం సూచించిన మార్గమే అత్యంత సమంజసమని, మరే విధానమైనా పరిష్కారానికి తోడ్పడజాలదనీ తోచకపోదు.

సైప్రస్ స్వాతంత్ర్యం నిమిత్తం కృషిచేస్తున్న ఆర్చిబిషప్ మెకారియోస్ అనుయాయులు దౌర్జన్య పద్ధతులను విడనాడని మాట వాస్తవమే. అందువల్ల బ్రిటిష్ వారిలో, విశేషించి సామ్రాజ్యతత్వ మింకా పూర్తిగా నశించని కన్సర్వేటివ్ వర్గాలలో మరింతగా ఆవేశ కావేషాలు పెరిగి, సైప్రస్ ప్రజలను ఏవిధంగానైనా లొంగ తియ్యాలనే పట్టుదల బలపడడం కూడా సహజమే.

అయితే, స్వయంనిర్ణయ సూత్రాధారమైన స్వాతంత్ర్య ప్రదానం వల్ల తప్ప వేరొక విధంగా సైప్రస్ సమస్య పరిష్కారం కాజాలదని, అంతవరకు సైప్రస్ ప్రజలలో నేమి, ఆ సమస్యతో సన్నిహిత సంబంధం గల గ్రీస్, టర్కీలలో నేమి శాంతియుత పరిస్థితి ఏర్పడజాలదనీ బ్రిటిష్ ప్రభుత్వానికి తెలియని విషయం కాదు.

సైప్రస్ స్వాతంత్ర్యోద్యమ కర్తలు అహింసావాదులు కారు. ఇండియాలో వలె సైప్రస్‌లో స్వాతంత్ర్య సంరంభం దౌర్జన్య విరహితంగా కొనసాగడం లేదు. కాని, బ్రిటిష్ ప్రభుత్వం కఠినమైన నిర్బంధ విధానాల ద్వారా సైప్రస్ ప్రజల స్వాతంత్ర్యాశయాలను నిరోధించడంవల్ల తన ప్రజలను దౌర్జన్య చర్యలకు పురికొల్పినవారు బ్రిటిష్ పాలకులేనని ఆర్చిబిషప్ మెకారియోస్ చేస్తున్న వాదం సత్యేతరం కాదు.

అంతేకాక, కఠినతమ నిర్బంధ చర్యల ద్వారా సైప్రస్ స్వాతంత్ర్యోద్యమాన్ని అణచి వెయ్యడానికి బ్రిటిష్ ప్రభుత్వం కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నించిన సంగతి సుప్రసిద్ధం. స్వాతంత్ర్య పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నవారు, దౌర్జన్య చర్యలకు బాధ్యులైన విప్లవకారులే కాక నిరపరాధులైన సైప్రస్ ప్రజ లెందరో బ్రిటిష్ సైనికుల తుపాకి గుళ్ళకు గురి చేయబడిన విషయం కూడా సువిదితమే. ఇన్ని సంవత్సరాల నుంచి నిర్బంధవిధానాన్ని అమలు జరిపినా సైప్రస్ ప్రజాశయాలను అణచివేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం చేతకాలేదు.

దీని గుణపాఠాన్ని బ్రిటిష్ వారికి ఇతరులు బోధించవలసిన అవసరం లేదు. ఒకప్పుడు తమ ఆధిపత్యంలో వుండి క్రమంగా స్వాతంత్ర్యాన్ని పొందిన ఇతర దేశాల చరిత్ర కూడా పై గుణపాఠాన్నే బలపరచక తప్పదు. అప్పుడే దానిని విస్మరించగల స్థితి బ్రిటన్‌కు పట్టలేదు.

అయితే, సైప్రస్ జనాభాలో అల్పసంఖ్యాకంగా టర్కిష్ జాతి ప్రజలు మిశ్రమం చెంది వుండడంవల్ల సైప్రస్ స్వపరిపాలనా సమస్య కొంత క్లిష్టమైన మాట యధార్థమే. అంతమాత్రం చేత, పరిష్కారం దుస్సాధ్యం కాదు. సైప్రస్ స్వాతంత్ర్యానికి అది అంతరాయం కారాదు.

సైప్రస్ స్వాతంత్ర్యాన్ని సూత్రప్రాయంగానైనా బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించినప్పుడు టర్కిష్ మైనారిటీ సమస్యా పరిష్కారం సుకరం కాక తప్పదు. అందుచేతనే, సైప్రస్ స్వాతంత్ర్యాన్ని అంతిమలక్ష్యంగా ఆమోదించి, ఈ లోపల ప్రజాస్వామ్య సూత్రానుగుణ్యమైన స్వపరిపాలనను అమలుజరపవలసిందనీ, ఆ ప్రాతిపదికపై సౌహార్ద్ర సంఘం గ్రీక్, టర్కిష్ ప్రజలతో సహా అన్ని వర్గాల వారితో సంప్రతింపులు జరపవలసిందని గ్రీక్ ప్రతినిధివర్గం ప్రవేశపెట్టిన తీర్మానం సూచించింది.

మలయా, సింగపూర్, ఘానాల స్వపరిపాలన సందర్భంలో లోగడ సమయజ్ఞతను, ఉదారభావాన్ని నయితం ప్రదర్శించిన బ్రిటిష్ ప్రభుత్వం సైప్రస్ విషయంలో కూడా తన పూర్వ వైఖరిని మార్చుకుని గ్రీక్ ప్రతినిధివర్గం ప్రతిపాదించిన తీర్మానాన్ని అంగీకరించాలని అభిలషిస్తున్నాము.

ఇండియా అధికారభాషగ హిందీ ఆవశ్యకత

'దక్షిణ భారత హిందీ ప్రచారసభ స్నాతకోత్సవంలో డాక్టర్ మెహతాబ్ వివరణ

మద్రాసు, నవంబర్ 24—

"భారతదేశంలో అధికార భాషగా హిందీని ప్రవేశపెట్టడం అసాధ్యం కాదు కాని అందుకు కొంత వ్యవధి అవసరం. అధికారభాషగా హిందీ విశిష్టతను గురించి వివరించడం నుంచి అంతిమంగా దానిని ఆచరణలోకి తీసికొని వచ్చేవరకు క్రమబద్ధమైన చర్యలను తీసుకోవాలి" అని ఒరిస్సా ముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ నిన్న సాయంకాలం ఇక్కడ దక్షిణ భారత హిందీ ప్రచారసభ 23 వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు శ్రీ ఎస్ సుందరం అయ్యర్ సభకు అధ్యక్షత వహించారు

డాక్టర్ మెహతాబ్ స్నాతకోపన్యాసం మినహా, భారతదేశ ప్రాచీన చరిత్రతో గాంధీజీ నిర్మించిన ఆధునిక చరిత్రను పోల్చి వివరించారు

భారతదేశం నేటివలె పూర్వ మెన్నడూ ఒకే పరిపాలన కింద లేదని, స్వాతంత్ర్య సాధనకు తిరుగుబాటు మార్గమని అందరు సాధారణంగా భావిస్తారని, కాని, భారతదేశ స్వాతంత్ర్య సముపార్జనకు అది మార్గం కాలేదని, ప్రజలలో జాతీయతా భావాన్ని పెంపొందించడం ద్వారానే స్వాతంత్ర్యాన్ని సాధించినామని, భారతదేశ పూర్వ చరిత్రలో ఎన్నడూ జాతీయత వర్ధిల్లడానికి అవకాశాలు కలుగలేదని ఆయన పేర్కొన్నారు.

డాక్టర్ మెహతాబ్ తమ ప్రసంగంలో ఇంకా యిలా అన్నారు.—

"ప్రజలలో కల దృఢమైన ప్రాంతీయ అభిమానాల మధ్య జాతీయతా భావాన్ని పెంపొందడానికి గాంధీజీ వివిధ కార్యక్రమాలను ఆచరణలోకి తీసుకొని వచ్చారు జాతీయతకు కల ముఖ్య లక్షణాలలో భాష ఒకటి. ఇందువల్లనే గాంధీజీ జాతీయ భాష గురించి ఆలోచించారు. తమతమ భాషలు కాక అన్ని ప్రాంతాలవారికి ఆమోదయోగ్యం కాగల భాష జాతీయ భాష కాగలదని ఆయన భావించారు స్వాతంత్ర్య పోరాటం జరిగినప్పుడు, ఆతర్వాత రాజ్యాంగ నిర్మాణం జరిగినప్పుడు కూడా హిందీని జాతీయ భాషగా అంగీకరించారు. కావున ఈ సమస్యపై వివాదానికి ఇప్పుడు తావు లేదు ఇప్పుడు మన ముందు ఒకే ప్రశ్న కలదు. అదే విజ్ఞతతో ఆమోదింపబడిన నిర్ణయాన్ని ఆచరణలోకి తీసుకొనిరావడం

"భారతదేశంలో ప్రతి భాగంలోను ఇప్పటికీ దృఢంగా వున్న ప్రాంతీయ అభిమానం గురించి, జాతీయతాభావం గురించి పరిశీలిద్దాము. ప్రాంతీయ అభిమానం కంటె జాతీయతాభావం ఎక్కువ ఆదరణీయ మనడంలో విభిన్నాభిప్రాయం లేదు

భారతదేశ స్వాతంత్ర్య దృష్ట్యానే కాక ప్రాంతీయ శ్రేయస్సు దృష్ట్యా కూడా అది అత్యవసరం. దేశం పురోభివృద్ధి చెందకుండా ఏ ప్రాంతంకూడా అభివృద్ధి చెందజాలదు పెక్కు భాషలు, వివిధ సంప్రదాయాలు కల దేశం ఇండియా ఒక్కటే కాదు. ప్రాంతీయ విభేదాలు వున్నప్పటికీ ప్రతి వ్యక్తి భావ సమ్మైక్యాన్ని, సాంస్కృతిక సమ్మేళనాన్ని పెంపొందించడంలో ఆసక్తి వహిస్తున్న విషయం నిజం ఈ విషయం దృష్ట్యా భారతదేశంలో హిందీ భాషకు శత్రువు ఎవ్వరూ లేరన్న విశ్వాసం నాకు కలిగింది.

"ఇతర కారణాలపై ప్రాంతీయ విభేదాలు కలగడంవల్ల హిందీ కూడా కొన్ని సమయాలలో అగౌరవాన్ని పొందిన విషయం నిజమే. వెంటనే హిందీని అధికార భాషగా ప్రవేశపెట్టిన పక్షంలో హిందీ మాతృభాషగా కలవారు ప్రారంభదశలో కొన్ని హెచ్చు ప్రయోజనాలను పొందగల రనడం కూడా నిజమే. కాని అట్టి ప్రారంభదశనే లేకుండా చేయడానికి కొన్ని మార్గాలను అవలంబించవచ్చు. అందరికీ సమాన ప్రయోజనాలు కలిగేటట్లు చూడవచ్చు

"పెక్కు ప్రదేశాలలో ప్రాంతీయ భాషను భారతదేశ అధికార భాషకు పోటీ పెట్టడం దురదృష్టం. ఇండియాలో ఇప్పుడు జాతీయత పరిణామ దశలో నున్నది కావున ప్రాంతీయ భాషకు అనవసర ప్రాధాన్య మివ్వడం జాతీయతా భావం పెంపొందడానికి దోహద మివ్వజాలదు ఒక ప్రాంతం విజ్ఞానాన్ని మరొక ప్రాంతం వారు తెలుసుకొనడానికి సాధనం అవసరం. అదే అన్ని ప్రాంతాల వారికి తెలిసిన భాష. అట్టి భాష లేనిపక్షంలో విజ్ఞానంలో ఒక ప్రాంతంతో మరొక ప్రాంతానికి సంబంధం వుండదు సంపూర్ణ భావ సమైక్యానికి అది ప్రతిబంధకం భావ సమైక్య సాధనం నేటి దేశ తక్షణ కర్తవ్యం

"భారతదేశంలో హిందీని అధికార భాషగా ప్రవేశపెట్టడంలో కష్ట మేమీ లేదు కాని అందుకు కొంత వ్యవధి అవసరం. అధికార భాషగా హిందీ ప్రాధాన్యాన్ని గురించి వివరించడం నుంచి అంతిమంగా దానిని ఆచరణలోనికి తీసుకొని రావడం వరకు క్రమబద్ధమైన చర్యలను తీసుకోవాలి భావ సమైక్య సాధన దృష్ట్యా దక్షిణ భారత హిందీ ప్రచార సభ చేసిన కృషి అత్యంత ప్రశంసార్హం వెనుక ఈ సంస్థ స్థాపించి నేటి వరకుదుడు ఈ సంస్థ కార్యకర్తలు చూపిన శ్రద్ధాసక్తులను శ్లాఘించాను నారి కష్టాలు కూడా గుర్తించాను. కాని వారు సాధించిన విజయం గణనీయం"

సభ అభివృద్ధి

ప్రారంభంలో సభ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం సత్యనారాయణ గారు డాక్టర్ మెహతాబ్‌కు స్వాగతం చెబుతూ, సంస్థ పురోగతి గురించి పేర్కొన్నారు

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు రాష్ట్రాలలో ప్రజల నుంచి సభ పొందుతున్న ఆదరణ అమిత ప్రోత్సాహకరంగా వున్న దన్నారు.

ప్రస్తుతం 1,500 కేంద్రాలు నడుపబడుతున్నవని, 6,000 మందికి పైగా కార్యకర్తలు పని చేస్తున్నారని, కొన్ని లక్షలమంది విద్యార్థులు హిందీ నేర్చుకుంటున్నారని ఆయన తెలిపారు

దక్షిణ భారతంలో కల హిందీ భాషాభిమానులకు ఇంగ్లీషుపై ప్రతికూల అభిప్రాయం లేదని ఆయన అన్నారు.

లోకసభ స్పీకర్, మద్రాసు అసెంబ్లీ స్పీకర్, యూనియన్ మంత్రి శ్రీ కె. సి. రెడ్డి ప్రభృతులు పంపిన సందేశాలను శ్రీ ఎస్ ఆర్ శాస్త్రిగారు చదివి వినిపించారు.

ప్రవీణ, విశారద పరీక్షలలో 1,644 మంది విద్యార్థులకు డిప్లమాలు బహూకరింపబడినవి వారిలో 500 మంది అభ్యర్థులు స్వయంగా డిప్లమాలను స్వీకరించారు స్నాతకోత్సవం అనంతరం విద్యార్థులు హిందీ నాటకాన్ని ప్రదర్శించారు

కొచ్చిన్ నుంచి ఇరాన్ వెళ్లే ప్రయాణీకులపై మశూచి వ్యాధి కారణంగా ఇరాన్ ఆరోగ్య అధికారులు క్వారంటైన్ నిబంధనలు విధించినట్లు వర్తమానం వచ్చినదని భారత ప్రభుత్వ ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ కార్యాలయం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

రాజస్థాన్‌లో భూ సంస్కరణలు

రాష్ట్ర ప్రభుత్వంచే బిల్లు ప్రకటన

జయపూర్, నవంబర్ 23— వ్యవసాయ భూములకు గరిష్ట ప్రమాణ నిర్ణయానికి గాను రాజస్థాన్ ప్రభుత్వం నేడు కౌలుదారు (ఆరవ సవరణ) బిల్లు (1958) ప్రకటించింది

ఈ బిల్లు ప్రకారం తాలూకావారీగా భూవసతులకు గరిష్ట ప్రమాణాన్నినిర్ణయిస్తారు జైసల్మీర్ వంటి ఎడారి తాలూకాలలో ఇరిగేషన్ సౌకర్యాలు లేని భూమికి 250 ఎకరాల నుంచి, గంగానగర్ జిల్లాలోని కొన్ని తాలూకాలలో 15.60 ఎకరాల వరకు ఏడుగురు గల కుటుంబానికి గరిష్ట ప్రమాణంగా వుంటున్నది

కుటుంబ సభ్యులు ఏడుగురికి మించినప్పుడు, అలాంటి దానికి వుండే గరిష్ట భూవసతి, ప్రతి అదనపు సభ్యునికి కొంత చొప్పున నిర్ణీతమైన రేటులో పెంచుతారు. అయితే కుటుంబ సభ్యుల సంఖ్య 14కు మించినప్పుడు, గరిష్ట కమతం రెట్టింపుకు మించదు 14 మందికి మించినప్పుడు గరిష్ట కమతం మూడు రెట్లుగా వుంది

ఒకరికి వున్న భూవసతిలో కొంత ఇరిగేషన్ వసతులులేకుండాను, కొంత ఇరిగేషన్‌వసతులతోను వున్నప్పుడు ఆ వ్యక్తికి సంబంధించిన గరిష్ట కమతాన్ని ఒక ఎకరా మాగాణి మూడు ఎకరాల మెట్టకు సమానమనేప్రాతిపదికపై నిర్ణయిస్తారు

భూమి ఉనికిని బట్టి, ఫలసాయాన్ని బట్టి, వెనకబడిన ప్రాంతమని ప్రభుత్వం ప్రకటించిన దానిలో భాగంగా వుండడాన్ని బట్టి ఇంకా నిర్ణయించగల ఇతర కారణాల వల్లను గరిష్ట కమతాన్ని మార్పు చేయుగల అధికారాన్ని కూడా ఈ బిల్లు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పొందుతున్నవి

ఆంధ్ర బ్యాంకి ఉద్యోగి హత్యకేసు:

జోగిందర్ గురించి మరికొంత కొత్త పత్తా

మేనెలలో పరదాలో వెళ్లుతూవుండగా అరెస్టు చేయబడిన యూసఫ్‌తో సంబంధం ఏమిటి?

ఉత్తరాది వారిద్దరూ తినిన అల్లం మురబ్బా

మద్రాసు, నవంబర్ 24— ఆంధ్ర బ్యాంకి త్యాగరాయనగర్ బ్రాంచి అక్కౌంటెంట్ శ్రీ పల్లెల సూర్యనారాయణ హత్యా సందర్భంలో పోలీసులకు ఇంతవరకు దొరకకుండా తప్పించుకొన్న ఉత్తరాది వారిద్దరిలోను ఒకడైన జోగిందర్‌కు, గత మే నెలలో అంబూర్‌లో ఉత్తరార్కాట్ పోలీసులచే పరదా స్త్రీ వలె వేషం ధరించి వెళ్లుతూ వుండగా అరెస్టు గావించబడిన మహమ్మద్ యూసఫ్‌కు గల సంబంధ మేమిటో తెలుసుకొనడానికి సిటీ పోలీసులు ప్రయత్నిస్తున్నారు

సూర్యనారాయణ శవం పడివున్నచోట పోలీసులకు ఒక "బిచువా" దొరికిన సంగతి పాఠకులకు విదితమే. తర్వాత జోగిందర్ చింతాద్రిపేటలోని తన స్నేహితుని ఇంటిలో చాక్‌లేట్ రంగు శాలువా ఒకటి విడిచిపెట్టి వెళ్లాడు ఈ బిచువా, ఈ శాలువా కూడా గత మే నెలలో అంబూర్‌లో మహమ్మద్ యూసఫ్ పరదాలో వెళ్లుతూ వుండగా, అతనిని పోలీసులు అరెస్టు చేసినప్పుడు, అతని వద్ద దొరికినట్టి వేనని భావించబడుతున్నది

సూర్యనారాయణ హత్య కేసును గురించి దర్యాప్తు జరుపుతున్న సిటీ పోలీసులకు మరొక కొత్త విషయం తెలిసిందట సూర్యనారాయణను కలుసుకొనే ముందు జోగిందర్, విజయకుమార్‌లు ఇద్దరూ ఆంధ్ర బ్యాంకికి వెళ్లుతూ ధౌజండ్ లైట్స్‌లోని ఒక మందుల దుకాణంలోకి వెళ్లి, చాలా అల్లం మురబ్బా కొని గబగబా నోటా ముక్కునా కొట్టుకుంటూవారు తిన్నారని తెలుస్తున్నది

సూర్యనారాయణ హత్య గావించబడిననాడు ప్రస్తుతం నిర్బంధంలో వున్న నారాయణస్వామి, కనుపించకుండా వున్న జోగిందర్, విజయకుమార్‌లు ఏ గంటకు ఏ పని చేసింది వివరంగా ఇప్పుడు పోలీసులకు తెలిసిందట జోగిందర్ ఆదివారం ఉదయం నుంచి అదృశ్యమైనాడు అంతవరకు ఏ గంటలో అతడు ఎక్కడ వున్నదీ కూడా పోలీసులకు తెలిసిందట.

ఈ నెలాఖరు లోగానే ఈ కేసులో చార్జిషీట్‌ను దాఖలు చేయుగలమని పోలీసులు అనుకుంటున్నారు

కెనడా ప్రధాని లంక ప్రయాణం

నెహ్రూతో జరిపిన చర్చలపై వ్యాఖ్య

న్యూఢిల్లీ, నవంబర్ 24—ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూతో తను జరిపిన చర్చలు ఇండియా, కెనడాల మధ్య సుహృద్భావ సంబంధాలు పెంపొందడానికి దోహద మివ్వగలవని కెనడా ప్రధాని శ్రీ డిఫెన్‌బేకర్ నేడు అన్నాడు

ఆరు రోజులపాటు ఇండియాలో పర్యటించి నేడుఇక్కడినుంచి బయలుదేరి కొలంబో వెళ్లుతూ కెనడా ప్రధాని విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో ముచ్చటించిన సందర్భంలో పై విధంగా అన్నాడు.

వచ్చే కొద్ది సంవత్సరాలలో ఇండియా అభ్యుదయ పథంలో పురోగమించగలదని తాము ఆశిస్తున్నానని కూడా శ్రీ డిఫెన్‌బేకర్ అన్నాడు.

డిఫెన్‌బేకర్ దంపతులకు విమానాశ్రయంలో ప్రధాని నెహ్రూ, కేంద్ర మంత్రులు, వేయుర్ అరుణ అసఫాలీ, వివిధ దేశాల రాయబారులు వీడ్కోలు ఇచ్చారు.

తాము ఇండియాలో వున్న ఆరు రోజుల లోను తమపైన చూపబడిన ప్రేమ వాత్సల్యాలకు తను, తన భార్య కూడా చాలా సంతసిస్తున్నామని శ్రీ డిఫెన్‌బేకర్ అన్నాడు

నిన్ననే కెనడా ప్రధాని "ఇండియా 1958" జాతీయ ప్రదర్శనాన్ని చూశాడు. ఆ ప్రదర్శనంలోని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి కార్యక్రమాలను వివరించే పెవిలియన్‌ను చూచి తను చాలా సంతోషించినానని ఆయన అన్నాడు.

కొన్ని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్మాణంలో ఇండియా సాధించిన విజయం అనన్య సామాన్యమైనదని, వాటిని సమగ్రంగా తెలుసుకొనేందుకు కెనడియన్ ఇంజనీర్లను తను పంపించ దలచినానని కూడా ఆయన అన్నాడు.

డిఫెన్ బేకర్‌తో నెహ్రూ చర్చలు

న్యూఢిల్లీ, నవంబర్ 23—కెనడా ప్రధానమంత్రి జాన్ డిఫెన్ బేకర్‌కు నేటి మధ్యాహ్నం ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ విందు చేసిన సందర్భంలో వారిద్దరు దాదాపు రెండు గంటలసేపు మాట్లాడారు.

తర్వాత కెనడా ప్రధాన మంత్రి ఢిల్లీ హంట్‌కు వెళ్లి అక్కడ జరుగుతున్న పోటీలను, "ఇండియా 1958" ప్రదర్శనాన్ని చూశారు.

శ్రీ డిఫెన్ బేకర్ సతీసమేతంగా రేపు ఉదయం ఇక్కడి నుంచి బయలుదేరి కొలంబో వెళ్లి, లంకలో ఆరు రోజులపాటు పర్యటిస్తారు.

కెనడా ప్రధానికి ఢిల్లీ విశ్వవిద్యాలయం సన్మానం

న్యూఢిల్లీ, నవంబర్ 22—కెనడా ప్రధాని శ్రీ జాన్ డిఫెన్‌బేకర్‌కు ఢిల్లీ విశ్వవిద్యాలయం నేడు డాక్టర్ ఆఫ్ లాఫ్ గౌరవబిరుదంతో సన్మానించింది

ఢిల్లీ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ డాక్టర్ రాధాకృష్ణన్‌గారి అధ్యక్షతను జరిగిన ప్రత్యేక స్నాతకోత్సవ సమావేశంలో కెనడా ప్రధాని బిరుదు స్వీకారానంతరం ప్రసంగిస్తూ "నేను విద్యార్థిగానే ఇండియాకు వచ్చాను. చాలా త్వరగానే పట్టభద్రుడనైనట్లు కనిపిస్తున్నది" అని ఆయన అన్నాడు.

మహా పండితుడుగానే గాక భారతదేశానికి, మొత్తం మానవ జాతికి తన సేవను అంకితం చేసిన దేశభక్తుడుగా పేరు పొందిన ప్రముఖుని నుంచి ఈ సన్మానం పొందడం మరింత ముఖ్యమైన సంఘటనగా తాను భావిస్తున్నానని శ్రీ డిఫెన్‌బేకర్ అన్నాడు.

ఇండియాలో తాను ఇంతవరకు చూసినది ఎంతో ఆసక్తిని, ఉత్తేజనాన్ని కలిగించిందని, భారతదేశం తన ఉత్కృష్ట సంప్రదాయాలకు అనుగుణంగా గాంధీ మహాత్ముడు బోధించిన సిద్ధాంతాలకు అనుగుణంగా మానవజాతికి ముమ్ముందు ఇంకా ఎక్కువ సేవ చెయ్యగలదనే తాను ఆశిస్తున్నానని శ్రీ డిఫెన్‌బేకర్ పేర్కొన్నాడు

భావికాలంలో నాయకులు విశ్వవిద్యాలయం నుంచే ఆవిర్భవించ వలసి వున్నారనీ, కాగా వాటి ప్రాధాన్యం అగణ్యమైనదని ఆయనవివరించేశాడు.

పాత కొత్త ప్రపంచాల మధ్య కెనడా ఒక వంతెన వంటి దన్నారు. గాంధీజీ అన్నట్లు శాంతి ఒక మహా వృక్షం వంటిదని, దానినిమనం అభివృద్ధి చేసిన కొలదీ సత్ఫలితాల నియ్యగలదని, ఇండియాలో మీరు, కెనడాలో మేము చేస్తున్నదే అది అని కూడా కెనడా ప్రధాని అన్నారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ వి. కె ఆర్ వి రావు ప్రసంగిస్తూ శ్రీ డిఫెన్ బేకర్ కెనడా జాతీయ అంతర్జాతీయ వ్యవహారాలలో సాటిలేని నాయకుడని ఉగ్గడించారు.

డాక్టర్ రాధాకృష్ణన్ గారు ప్రసంగిస్తూ "కెనడా ప్రధానిగా మీరు, భారత ప్రధానిగా పండిట్ నెహ్రూ, మన ఉభయ దేశాలు చేతులు కలుపుకుని వసుధైక కుటుంబ లక్ష్యాన్ని చేరుకోగలవనే తాను విశ్వసిస్తున్నానని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ దేశంలోని వివిధ ప్రాంతాలలోను చైనీస్ పద్ధతిపై వ్యవసాయం నిర్వహించడానికి 12 కేంద్రాలను నెలకొల్ప నున్నది.

'ధాన్యం టోకు వ్యాపార పథకం రైతులకు శ్రేయస్కరం కాదు'

ధాన్యం ఉత్పత్తిదారుల సభ తీర్మానం

విజయవాడ, నవంబర్ 23—ప్రభుత్వం ద్వారా రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరించే విధానానికి తీవ్ర నిరసన తెలియజేస్తూ యిక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ ధాన్యం ఉత్పత్తిదారుల రెండవ మహాసభ తీర్మానించింది.

ప్రభుత్వం తన ఏజెంట్లద్వారా ధాన్యం సేకరిస్తే అది గుత్త వ్యాపారానికి దారి తీస్తుందని తీర్మానంలో పేర్కొనబడింది నిర్బంధంగా ధాన్యం సేకరించడానికి రైతులు సమ్మతించజాలరని నిర్బంధ ధాన్యసేకరణ కంట్రోల్స్‌కు దారితీయగలదని హెచ్చరిక చెయ్యబడింది

ప్రభుత్వమే రైతుల దగ్గర నుంచి ధాన్యం సేకరించడానికి నిశ్చయించుకుంటే, రైతు పండించే ధాన్యంలో సగం రైతు కుటుంబానికి విడిచిపెట్టాలని, మిగిలిన సగంలో సగం రైతు సొంతంగా అమ్ముకోడానికి వదలివేసి, శేషించిన భాగమే సేకరించవలెనని స్పష్టీకరించింది.

ఇతర వృత్తులను, ఇతర విధాల ఆదాయాన్ని విడిచిపెట్టి భూవసతికి మాత్రమే గరిష్ట పరిమితి నిర్ణయించడం న్యాయం కాదని స్పష్టీకరిస్తూ మరొక తీర్మానం చేసింది. ప్రభుత్వం భూవసతికి గరిష్ట పరిమితి నిర్ణయించడానికి నిశ్చయించుకుంటే మాత్రం కుటుంబానికి నెలకు 500 రూపాయలు వచ్చేటట్లుగా కమతాలపై గరిష్ట పరిమితి నిర్ణయించవలసిందిగా సూచించింది

164 పౌనుల ముతక ధాన్యం బస్తాకు కళ్లంలో 25 రూపాయలు ధర నిర్ణయించవలసిందిగా కోరుతూ మరొక తీర్మానం చేసింది ప్రభుత్వం ఈవిధంగా ధర నిర్ణయిస్తే, ఎకరానికి 15 బస్తాల ధాన్యం పండిస్తే, ఎకరంలో పండించే పంటకు వ్యవసాయపు ఖర్చులు 275 రూపాయ లవుతవి. కనుక రైతుకు మిగిలేది వంద రూపాయలు మాత్రమే నని తీర్మానంలో వివరించబడింది.

ప్రభుత్వం ద్వారా రైతుల దగ్గర నుంచి ధాన్యం సేకరించే ప్రతిపాదనను తీవ్రంగా నిరసిస్తూ తీర్మానించింది. ప్రభుత్వం తన ఏజెంట్ల ద్వారా ధాన్యం సేకరించే పద్ధతి గుత్త వ్యాపారానికి దారితీయగలదని హెచ్చరిక చెయ్యబడింది. నిర్బంధ ధాన్య సేకరణ కంట్రోల్స్ విధానానికి దారితీయగలదని స్పష్టీకరించింది ప్రభుత్వమే రైతుల దగ్గరనుంచి ధాన్యం సేకరించడానికి నిర్ణయించుకునే పక్షంలో మొత్తం పంటలో సగం రైతు కుటుంబానికి విడిచిపెట్టాలని, మిగిలిన సగంలో సగం ప్రయివేటుగా అమ్ముకోడానికి వదలాలని శేషించినది మాత్రమే సేకరించదగునని వివరించబడింది

ఏ ప్రాంతంలో గిరాకీ వుంటే ఆ ప్రాంతానికి సన్న బియ్యం ధారాళంగా ఎగుమతి చేసుకోడానికి ప్రభుత్వం అవకాశాలు కలిగించాలని కోరుతూ వేరొక తీర్మానం చేసింది

రెండవ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌లో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపించవలసిందిగా ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ యింకొక తీర్మానం చేసింది ఇందుకుగాను 25 కోట్ల రూపాయలు కేటాయించాలని కోరింది.

ఇండియా ప్రభుత్వ ఆహార విధానాన్ని విమర్శిస్తూ మహాసభ మరొక తీర్మానం చేసింది రైతులకు సాధ్యమైనంత చిక్కులు కలిగించడం తప్ప నిర్దిష్టమైన వ్యావసాయిక విధానాన్ని ప్రభుత్వం అనుసరించలేదని పేర్కొనబడింది.

మైనర్ ఇరిగేషన్ స్కీములను ప్రాముఖ్యం గురించి ప్రధాని నెహ్రూ ప్రకటించిన అభిప్రాయాలకు అభినందిస్తూ వేరొక తీర్మానం చేసింది ఆంధ్రప్రదేశ్‌లో మైనర్ మైనర్ ఇరిగేషన్ స్కీములకుగాను ఏడుకోట్ల రూపాయలు కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేసింది ఈ స్కీములను అమలు పరచడానికి ప్రత్యేక సిబ్బందిని నియమించాలని అర్థించింది

నాగార్జునసాగర్ ఆనకట్ట సాధ్యమైనంత ఎత్తుగా నిర్మించి కంభం, ఉదయగిరి, మార్కాపురం, కనిగిరి తాలూకాల భూములకు దానికిందికి తీసుకురావలసిందిగా అభ్యర్థించింది ఇప్పటి నుంచి డెయిరీ సౌకర్యాలు కూడా కలుగజెయ్యవలసిందిగా కూడా విజ్ఞాపన చేసింది

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాజెక్టులను వాయిదా వెయ్యడం పట్ల అసమ్మతి ప్రకటించింది తుంగభద్ర హైలెవెల్ ఛానెల్, వంశధార, పాడిగాం, నందివాడ, నాగావళి, జంఝావతి, ముకుంద, మహేంద్రతనయ స్కీములను, వరాహ, శారద, బుడమేరు స్కీములను వెంటనే ప్రారంభించవలసిందిగా అర్థిస్తూ కూడా వేరొక తీర్మానం చేసింది.

భూములపై పన్నుల విధింపులో పంటల వ్యత్యాసాన్ని పరిశీలించరాదని, అన్ని పంటలకు ఒకే విధంగా పన్నులు విధించాలని విన్నవించింది

కొత్తగా నిర్మించిన ప్రాజెక్టుల కదం, స్వర్ణముఖి, నాగావళి వంతెన వంటివి వరదలకు కొట్టుకపోవడానికి నిర్మాణంలో గల లోపాలను పరిశీలించడానికి ఉన్నతాధికారులతో ఒక విచారణ సంఘాన్ని నియమించాలని కోరింది. ఇట్టి లోపాల వల్ల ప్రభుత్వం పట్ల ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతున్నదని తీర్మానంలో పేర్కొనబడింది.

ఇంకా క్రింది తీర్మానాలు ఆమోదించబడినవి :—

తెగుళ్లవల్ల పంటలు పాడయిపోతున్నప్పుడు వెంటనే సహాయం అందజెయ్యాలి. తక్కువ ఋణాలు అదనులో మంజూరు చెయ్యాలి. రసాయనిక ఎరువులు అక్కరలేని వారికి ఆ ఋణాలతో యితర రకాల ఎరువులు కొనుక్కోడానికి వీలు కలుగజెయ్యాలి

రైతులు అందరు సుసంఘటితపడి అదనంగా వేయబడే పన్నులను ఎదుర్కోవడానికి సంసిద్ధంగా వుండాలి. ఈనాం గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి.

విశాఖపట్టణం, శ్రీకాకుళం, కడప జిల్లాలలో వరదబాధితులకు ప్రధాని 1500 రూపాయలు విరాళ మిచ్చినందుకు అభినందనలు తెలుపుతూ మహాసభ తీర్మానం చేసింది.

వరదబాధితులకు శిస్తు రెమిషన్ యివ్వాలని, విత్తనాలు సరఫరా చెయ్యాలని, వరదబాధిత ప్రాంతాలలో మైనర్ ఇరిగేషన్ స్కీములు అమలుపరచాలని విజ్ఞప్తి చేస్తూ తీర్మానాలు చేసింది.

కార్యవర్గం ఎన్నిక

నూతన సంవత్సరానికి దిగువ పేర్కొన్న సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది

శ్రీ పి రాజగోపాల్‌నాయుడుగారు అధ్యక్షులు శ్రీ పెల్లేటి వెంకటకృష్ణారెడ్డి, శ్రీ రావెళ్ల శంకరయ్యగార్లు ఉపాధ్యక్షులు, శ్రీ గొర్రెపాటి బుచ్చి అప్పారావుగారు ప్రధాన కార్యదర్శి, శ్రీయుతులు దండమూడి దశరథ రామయ్య, బి వి శివయ్య, వి వెంకటరత్నం, డి రామారావు, బి. నాగయ్య, ఎన్. రాములు, బి సి శివారెడ్డి, కె రంగారెడ్డి, నారాయణ రెడ్డిగార్లు సభ్యులు

ఈ సభ ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లోని రంగాభవన్‌లో ఏర్పాటు చెయ్యబడగలదు.

విజయవాడ-బందరు బస్సు సర్వీసులు

ఇంకా 20 గవర్నమెంటు బస్సులు

హైదరాబాద్, నవంబర్ 24— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు, బస్సు సర్వీసుల జాతీయకరణపై సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన పిమ్మట నవంబరు 20 నుంచి గవర్నమెంటు బస్సులను ఉపసంహరించడంతో గుంటూరు — విజయవాడ రూటుమీద ప్రయివేటు ఆపరేటర్లు తమ బస్సుల నడిపించి నడుపుతున్నారు.

కాని విజయవాడ—మచిలీపట్నం రూటు మీద వున్న ప్రయాణీకుల రద్దీకి అనువుగా తగినన్ని బస్సులను ప్రయివేటు ఆపరేటర్లు నడుపలేక పోయారు. అందువల్ల ఈ రూటుమీద తాత్కాలికపు శైర్మన్నులతో రోడ్డు రవాణా కార్పొరేషన్‌వారు 20 బస్సులను నడుపుతున్నారు. ప్రయివేటు ఆపరేటర్లు కొత్తగా ఎన్ని బస్సులను ఈ రూటుమీద నడుపగలిగితే అన్ని గవర్నమెంటు బస్సులను ఉపసంహరిస్తూ వుంటారట. ప్రయాణీకుల సౌకర్యం దృష్ట్యా రోడ్డు రవాణా కార్పొరేషన్‌వారు ఇలా చేయక తప్పలేదు.

రష్యా నుంచి ఉక్కు దిగుమతి

1959 లో 2.16 లక్షల టన్నుల వరకు

న్యూఢిల్లీ, నవంబర్ 24— రష్యా నుంచి వచ్చే సంవత్సరం 2.16 లక్షల టన్నుల ఉక్కును ఖరీదు చేయడానికి ఇండియా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు లోకసభలో ఉక్కు, గనులు, ఇంధనం శాఖల మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు ఇప్పుడు రష్యా, ఇండియాల మధ్య గల ఒడంబడిక ఎంతగానే రష్యా నుంచి ఉక్కు దిగుమతిజరుగు, అదని ఈ ఒడంబడికలో ఎర్దార్ స్వరణ్‌సింగ్ వివరించారు ఈ ఉక్కు దిగుమతికి ప్రస్తుతం రాయబారాలు జరుగుతున్నవని, ఇంకా తుది నిర్ణయం జరుగలేదని ఆయన వివరించారు.

భాషలపట్ల ఆచార్య భావే ఆసక్తి

రాజ్‌కోట్, నవంబర్ 22—ఆచార్య వినోబా భావే తన 63 వ ఏట కూడా ఇంకా విద్యార్థే. వేదాలను గురించి జర్మన్ భాషలో వ్రాసిన గ్రంథాలను స్వయంగా చదివి తెలుసుకొనడానికి ఆయన జర్మన్ భాషను నేర్చుకున్నాడు వయస్సు మళ్లినప్పటికీ, సంస్కృత వ్యాకరణం బాగా తెలిసినవాడు గనుక ఆయన జర్మన్ భాషను సులభంగా నేర్చుకుంటున్నాడు. ఈ విషయాన్ని ఆయనసేడు రాజ్‌కోట్‌లోవిద్యార్థులకు తెలిపాడు.

ఆచార్య వినోబాభావే ఇక్కడి విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ, విద్యార్థులు కష్టపడి కృషిచేసి ప్రాంతీయ భాషలలోనేకాక, హిందీలోను, సంస్కృతంలోను, ముఖ్యంగా సంస్కృత వ్యాకరణంలోను ప్రావీణ్యం సంపాదించాలని ఎలుగెత్తి చెప్పాడు. సంస్కృత వ్యాకరణంబాగా బోధపడినవల్ల విదేశ విద్యార్థులు సులభంగా సంవత్సరంలోగా అనేకభాషలు నేర్చుకొనవడానికి అవకాశం వుంటుందని అన్నాడు

ఆచార్య భావే ఈ ప్రాంతంలో పాదయాత్ర కోసం ఇక్కడికి వచ్చాడు రాష్ట్రీయ శాలలో సూత్రయజ్ఞం జరిగింది.

మద్రాసు మేయర్ ఎన్నిక

శ్రీ కమల కణ్ణన్ కాంగ్రెసుపార్టీ అభ్యర్థి

మద్రాసు, నవంబరు 24—ఆదివారంనాడు కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ శ్రీ కె రాజారామ్ అధ్యక్షతను నేడు జరిగిన కాంగ్రెసు శాసనసభా పార్టీ సమావేశంలో వచ్చే మేయర్, డిప్యూటీ మేయర్‌ల ఎన్నికలో శ్రీ కె కమల కణ్ణన్‌ను మేయర్ పదవికి, శ్రీ సి వి తిరువేంగడంపిళ్లెను డిప్యూటీ మేయర్ పదవికి కాంగ్రెసుపార్టీ సభ్యులుగా ప్రతిపాదించడానికి నిర్ణయించబడింది.

సైప్రస్ సమస్య పరిష్కారం

సమితిలో గ్రీస్ తీర్మానం

మిత్రరాజ్యసమితి కార్యాలయం,న్యూయార్క్, నవంబర్ 22— సైప్రస్‌కు కొంతకాలంపాటు వాస్తవిక, ప్రజాస్వామిక స్వపరిపాలనాధికారం యిచ్చిన పిమ్మట స్వాతంత్ర్య ప్రదానానికి సిఫారసు చెయ్యవలసిందిగా మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీని కోరుతూ గ్రీక్ ప్రతినిధివర్గం నేటి రాత్రి ఒక తీర్మానం ప్రతిపాదించింది.

వచ్చే వారంలో సమితి రాజకీయ సంఘంలో చర్చకు రాగల ఈ తీర్మానం అయిదుగురు సభ్యులతో మధ్యవర్తి సంఘం ఏర్పాటు చేసి, ఈ తీర్మానాన్ని అమలు జరిపించవలెనని, ఆ తర్వాత జనరల్ అసెంబ్లీకి తెలియ జేయాలని గ్రీక్ ప్రతినిధివర్గం అన్నది.

ఈ అయిదుగురు సభ్యుల కమిటీకి ఎన్నుకొనవలసిన రాజ్యాలను తీర్మానం పేర్కొనలేదు

"సైప్రస్ రాజకీయ ప్రతిపత్తి, భవితవ్యం ముఖ్యంగా సైప్రస్ ప్రజలపైనే ఆధారపడివున్నదనీ, ఈ సమస్య శాంతియుత మార్గాల ద్వారా, మిత్రరాజ్య సమితి ప్రణాళిక సూత్రాలకు అనుగుణంగా పరిష్కారం కావాలనీ, ఏ దేశం సైప్రస్‌లో రాజకీయంగా గాని, ప్రాదేశికంగా గాని, ఏ యితర విధాలగాని తమకు హక్కులు కలవని వాదించక, పరిష్కారానికి తోడ్పడాలని కూడా తీర్మానం పేర్కొన్నది.

ఇయోకా ఉద్యమం విరమణ

నికోసియా, నవంబర్ 22— సైప్రస్ సమస్యను శాంతియుతమైన వాతావరణంలో పరిష్కరించే అవకాశాన్ని మిత్రరాజ్య సమితికి కలిగించడానికి వీలుగా ఉద్యమం తాత్కాలికంగా తమ చర్యలను నిరవింపజేసామని వివరిస్తూ ఇయోకా నాయకుడు గ్రీవాస్ నేడు కొత్త కరపత్రాలను జారీచేశాడు

మా ప్రతిఘటనల కృషి ఫలితంగా మిత్రరాజ్యసమితి ఈ పని చేయలేకపోయినట్లయితే ఇంకా తన ఉద్యమాన్ని తీవ్రం చెయ్యగలదని కూడా డిఫెనిస్ హెచ్చరించాడు.

(1 వ పేజీ తరువాయి)

కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ సాగి సూర్యనారాయణ రాజు ఎం ఎల్ ఏ. గారు, శ్రీ జి. వి. కె వల్లభరావు ఎం పి. గారు సభకు విచ్చేశారు ఛేంబరు ఆఫ్ కామర్సు అధ్యక్షులు శ్రీ నారాయణం విశ్వనాథం గారి ఛాయా చిత్రమును శ్రీ గాంధీ గ్రామ సేవాశ్రమ స్థాపకులు శ్రీ ఎ. మూర్తి వీరభద్రస్వామిగారు ఆవిష్కరించి శ్రీ విశ్వనాథం గారి గుణగణములను కార్య దీక్ష, పట్టుదల, సేవా తత్పరత గురించి మాట్లాడారు సభానంతరం శ్రీ బొడ్డు వారి ఇంటిలో తేనీటి విందు జరిగింది

పిమ్మట ఆంధ్ర నాటక కళామందిర్ వారిచే నాటిక ప్రదర్శింపబడింది పిమ్మట శ్రీ వాసవి జ్యోతి నృత్య కళాశాల వారిచే భరత నాట్యములు, పళ్లెముపై 6 సం. ల బాలిక నాట్యం, జావళీ నృత్యం ప్రదర్శింపబడింది. చేంబరు వారు ఈ రెండు సంస్థలకు రజితపాత్ర బహూకరించారు.

పెకింగ్ ప్రవేశపెట్టిన కమ్యూన్‌ల విధానంపై ప్రెసిడెంట్ టిటో విమర్శ

బెల్‌గ్రేడ్, నవంబర్ 23—

చైనీస్ రిపబ్లిక్ "రాజకీయ సహజీవనానికి" విరుద్ధంగా ప్రవర్తిస్తున్నదని యూగోస్లావియా ప్రెసిడెంట్ మార్షల్ టిటో నేడు తీవ్రంగా నిరసించాడు. పెకింగ్ ప్రభుత్వం క్రొత్తగా ప్రవేశపెట్టిన కమ్యూనుల పద్ధతికి మార్క్సిజంతో ఏమీ సంబంధం లేదని ఆయన ఉద్ఘాటించాడు.

చైనీస్ ప్రభుత్వం ఈ కమ్యూనుల విధానాన్ని అనుభవరహితంగా పరిశీలనా వ్యవస్థలో తీసుకు వచ్చిన ఈ ప్రయోగం... యూగోస్లావ్ నాయకుడు బాహాటంగా విమర్శించడం ఇదే ప్రథమం. కమ్యూనల్ (ఉమ్మడి) జీవితాన్ని గడపేటట్లు చేయుటానికి చైనీస్ ప్రభుత్వం ఇప్పుడు వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు, ఇతర రంగాలకు చెందిన కార్మికులను పెద్ద పెట్టున సమీకరిస్తున్నది.

స్లోవీనియాలో వది వేలమంది హాజరైన ఒక పెద్ద బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య, యూగోస్లావియాకు వ్యతిరేకంగా ప్రస్తుతం సోవియట్ రాజ్యకూటం ప్రారంభించిన ప్రచారం "ఇంకా చాలా కాలం వరకు సాగగల"దని తాను విశ్వసిస్తున్నానని మార్షల్ టిటో పేర్కొన్నాడు.

తమ ఉద్యమాన్ని కడకంట కొనసాగించవలసిందిగా ఆయన యూగోస్లావ్ ప్రజలకు విజ్ఞప్తి చేశాడు.

యూగోస్లావ్ "రివిజనిజం" (సిద్ధాంత ఆచరణలో మార్పులను కోరడం)కు వ్యతిరేకంగా సోవియట్ యూనియన్ క్రిందటి ఏప్రిల్‌లో ప్రారంభించిన ప్రచారంలో చైనా నిర్వహించిన ప్రముఖ పాత్ర బహుశా "ఇతరులనుఉద్దేశించినదై వుండవచ్చు" అని ప్రెసిడెంట్ టిటో అన్నాడు.

ల్యూబుల్యానా, జాగ్రెబ్‌ల మధ్య 80 మైళ్ల దూరం నిర్మించబడిన క్రొత్త పక్కా రోడ్డుకు ప్రారంభోత్సవం జరిపిన పిమ్మట ఉపన్యసిస్తూ మార్షల్ టిటో పై విధంగా పేర్కొన్నాడు. ఈ రోడ్డును కమ్యూనిస్టు యువజన సంఘానికి చెందిన 54,000 మంది యువ వలంటీర్లు నిర్మించారు.

యూగోస్లేవియాపై సోవియట్ యూనియన్ చేస్తున్న విమర్శలు యుద్ధకాలంలో జర్మనీ చేసిన ప్రచారాన్ని పోలి అనర్థాలతోను, అభూత కల్పనలతోను కూడి వున్నవని అంటూ, యూగోస్లావ్ నాయకులకు, ప్రజలకు మధ్య చీలికలు తీసుకు రావటానికి అది ఉద్దేశించబడిందని, యూగోస్లేవియా యొక్క కాలంలో చేసిన నేరం అనువాద్రం కానా విలువ లేదని నిరూపించటానికి ఎట్టి దీక్షతో ప్రయత్నం జరుగుతున్నదనీ, అయితే, నేడు సవానభీరులైన యూగోస్లావ్ ప్రజలు ఇట్టి తాకిడికి చెక్కుచెదరకుండా నిలబడ్డారని మార్షల్ టిటో స్పష్టం చేశాడు.

"పాశ్చాత్య రాజ్యాలతో మైత్రిని విడనాడబోము"

యూగోస్లావియా ఎవరెన్ని చెప్పినా పాశ్చాత్య దేశాలతో తనకు గల స్నేహపూర్వక సంబంధాలను విడనాడబోదనీ, అయినా, అది ఎప్పటివలె స్వతంత్ర రాజ్యంగానే వుండగలదనీ ఆయన వక్కాణించాడు.

యూగోస్లావియా అంటే యిష్టంలేనివారు పాశ్చాత్య రాజ్యాలలో ఇప్పటికీ కొందరు వున్నమాట నిజమే అయినప్పటికీ, యూగోస్లావియాతో సహకారం వల్ల పాశ్చాత్య రాజ్యాలు వాస్తవిక దృక్పథాన్ని ప్రదర్శిస్తున్నవనీ, ఒక్క కోటీశ్వరులు మాత్రమే కాక, రైతులు, కార్మికులు, ఇతర తరగతుల వారలు కూడా వున్న ఈ పాశ్చాత్య దేశాలతో యూగోస్లేవియా సహకరించడం వల్ల ఎట్టి కీడు కలుగబోదని ఆయన వివరించాడు.



యుగోస్లావియాలోని ఇండియా రాయబారి నవాబ్ అలీ యావర్ జంగ్ బహదూర్ జాగ్రెబ్ ఫెయిర్‌లోగల ఇండియన్ పెవీలియన్‌లో ప్రదర్శించబడిన భారతదేశంలో తయారు చేయబడిన ఒక రైఫుల్‌ను ఇటీవల బ్రియోనీలో ప్రెసిడెంట్ టిటోకు బహూకరించారు

అయూబ్‌ఖాన్‌పై బ్రిటన్‌లో ఇస్కందర్ దుష్ప్రచారం

తన తొలగింపు వార్త ముందుగా తెలిసివుంటే చర్య తీసుకొనేవాణ్ణని విమర్శ

పాకిస్తాన్‌లోని ఆస్తిపాస్తుల స్వాధీనానికి మీర్జా తాపత్రయం

కరాచీ, నవంబర్ 23—

పాకిస్తాన్ మాజీ ప్రెసిడెంట్ ఇస్కందర్ మీర్జా బ్రిటన్‌లో జనరల్ అయూబ్‌ఖాన్ నాయకత్వాన ఏర్పడిన ప్రస్తుత పాక్‌ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాడని కరాచీ దినపత్రిక "డాన్" నేడు లండన్‌లోని తన ప్రత్యేక విలేకరి పంపిన వార్తను ప్రకటించింది.

"జనరల్ అయూబ్‌ఖాన్ నన్ను తొలగించడానికి మొదటే పథకం పన్నాడనే సంగతి కనీసం నాలుగు గంటలకు ముందు తెలిసివుంటే, నేను చర్య తీసుకొనేవాణ్ణే" అని ఇస్కందర్ అన్నాడని ఈ ప్రత్యేక విలేకరి తెలిపాడని కూడా ఈ పత్రిక తెలిపింది.

ఈ వార్తను "డాన్" పత్రిక మొదటి పుటలో "బ్రిటన్‌లో మీర్జా చర్యలు—అయూబ్ ఔదార్యం దుర్వినియోగం" అనే శీర్షిక క్రింద ప్రముఖంగా ప్రచురించింది. వార్త వివరాలు :—

"పాకిస్తాన్ మాజీ ప్రెసిడెంట్ ఇస్కందర్ మీర్జా అక్కడివేకర చర్యలను గురించిన వార్తలు పాకిస్తాన్ అభిజ్ఞ వర్గాలకు చేరుతున్నాయి. ఆ వర్గాలవారు ఈ చర్యలను నిరసిస్తున్నారు. బ్రిటన్ ప్రభుత్వం హెచ్చరించనందువల్ల ఆయన బహిరంగ ప్రకటనలను జాగ్రత్తగా చేస్తున్నప్పటికీ, బ్రిటన్ రాజకీయ రంగంలో ప్రముఖులైన కొందరితోను, ఇతరులతోను జరుపుతున్న సంభాషణలలో పాకిస్తాన్‌కు అపఖ్యాతి కలిగించే మాటలు అంటున్నాడని, ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌ను దూషిస్తున్నాడని తెలుస్తున్నది.

"పాకిస్తాన్ తన వంటి పేరుకోసమే మీర్జా తన రెండవ మాతృ భూమిగా భావిస్తున్న బ్రిటన్‌కు రావడానికి, అక్కడ స్థిర నివాసం కల్పించుకొనడానికి అనుమతించినప్పటికీ, ఆయన కృతజ్ఞత ఎంతమాత్రమూ లేక తనపట్ల సరిగా ప్రవర్తింపడం లేదని ఫిర్యాదు చేస్తున్నాడు. తనను తొలగించడానికి సైన్యమూ, జాతి నిర్ణయించుకొన్న విషయం కనీసం నాలుగు గంటలకు ముందుగా తెలిసివుంటే, తను చర్య తీసుకొనే వాడి నని ఒక బ్రిటిష్ ప్రభువుకు చెప్పడానికి కూడా సాహసించాడు.

"ఇక్కడ మీర్జా కోసం ఒక్క కన్నీటి చుక్కయినా విడిచే దిక్కు పాకిస్తాన్ కాని, నిజానికి ఒక్క వివేకవంతుడైన బ్రిటిష్ పౌరుడుగాని లేడు. అయూబ్‌ఖాన్ మీర్జాపట్ల—ముఖ్యంగా మీర్జా సైనిక విప్లవానికి ముందు రాజకీయపు పెత్తులతో సంబంధం పెట్టుకుని, తర్వాత దేశంలో కల్లోలం వ్యాపింపజేయడం ఆలోచించినప్పుడు—ఎంతో ఔదార్యంతో ప్రవర్తించినట్లే ఇక్కడి వారు భావిస్తున్నారు. మీర్జా దుష్ప్రచారం కారణంగా అయూబ్‌ఖాన్ అనవసరంగా మీర్జాపట్ల ఔదార్యం చూపాడనే అభిప్రాయం ఇక్కడివారికి కలిగింది.

"పాకిస్తాన్‌లో తాను వదలిపెట్టి వచ్చిన ఆస్తిపాస్తులను తను తిరిగి సంపాదించుకొనే విషయమై మీర్జా ఇక్కడి న్యాయ వాదులతో సంప్రతింపులు జరుపుతున్నాడని తెలుస్తున్నది. ఇక్కడ వున్న ఆస్తిపాస్తులతోను, పాకిస్తాన్‌తో తనకు లభించిన వాటితోను వ్యాపారం సాగించ దలుచుకొన్నట్లు మీర్జా తన మిత్రులతో అన్నాడని తెలుస్తున్నది."

ప్రపంచాధిపత్యానికి రష్యా యత్నం

నిరోధించడానికి క్రొత్త సంస్థ అవసరమని శ్రీ స్పాక్ సూచన

పారిస్, నవంబర్ 21—సోవియట్ రష్యా ప్రపంచాధిపత్యసాధనకై ప్రయత్నిస్తున్నందున ఏర్పడిన సవాల్‌ను సమర్థంగా ఎదుర్కొనే నిమిత్తం సకల సమస్యలను రాజకీయ, ఆర్థిక దృక్పథాలనుంచి పరిశీలించడానికి ఒక క్రొత్త పాశ్చాత్య సంస్థను నెలకొల్పడం అవసరమని ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల రక్షణ వ్యవస్థ సెక్రటరీ-జనరల్ శ్రీ పాల్—హెన్రీ స్పాక్ సూచించాడు.

పదిహేను రాజ్యాలకు సభ్యత్వంగల అట్లాంటిక్ వ్యవస్థ పార్లమెంటేరియన్‌ల సమావేశంలో క్రిందటి బుధవారంనాడు ప్రసంగిస్తూ తాను సూచిస్తున్న నూతన సంఘం అట్లాంటిక్ వ్యవస్థ కాదనీ, అంతకంటె ఎక్కువ సమర్థమైన సంస్థ అనీ ఆయన వివరించాడు.

శ్రీ స్పాక్ ఇంకా యిలా అన్నాడు:

"ప్రస్తుత పాశ్చాత్య ఆర్థిక సహాయ సంస్థల అభిప్రాయాలు రాజకీయ వాంఛలతో ఎట్టి నిమిత్తం లేకుండా కేవలం ఆర్థిక సమస్యలకే పరిమితమై వుంటున్నవి.

"ప్రపంచంలో వెనకబడ్డ దేశాలకు సంబంధించి పాశ్చాత్య రాజ్యాలు అనుసరించే ఆర్థిక విధానానికి, రష్యన్ విధానానికి వలెనే వాణిజ్య సంబంధాలు ప్రాతిపదిక కావాలి.

"యూరప్‌లో సోవియట్ కమ్యూనిస్టుల దురాక్రమణ జరపకుండా నిరోధించడంలో అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ పూర్తిగా కృతకృత్యమైంది. అయితే, ఈ విషయాన్ని గ్రహించిన సోవియట్ యూనియన్ తన ఎత్తులను మార్చుకొని, ఆసియా, ఆఫ్రికాలలో చేరి అక్కడ అనేక చోట్ల విద్రోహకర చర్యలను ప్రేరేపించడం ద్వారా, ఒత్తిడి చేయడం ద్వారా కల్లోల పరిస్థితులను కల్పిస్తున్నది.

"ఈ సంవత్సరారంభంలో అమెరికా, బ్రిటన్‌లు లెబనాన్, జోర్డాన్‌లకు సేనలను పంపడం ద్వారా అత్యంత సముచితమైన చర్యలను తీసుకొన్నవి. బ్రిటన్, అమెరికాలు ఈ చర్యను అట్లాంటిక్ వ్యవస్థలోని తమ సోదర రాజ్యాలతో పూర్తిగా సంప్రతించిన పిమ్మట తీసుకొన్నవి."

నేటితో ఇక్కడ ముగిసిన ఈ అట్లాంటిక్ వ్యవస్థ పార్లమెంటేరియన్‌ల సమావేశం, టార్పిడో నౌకలు, మందుపాతరలు తుడిచివేసే నౌకలతో సహా జలాంతర్గాములు విధ్వంసక నౌకా దళాన్ని నిర్మించుకోడానికి పశ్చిమ జర్మనీకి అనుమతి నివ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది.

అల్జీరియన్ విప్లవకారులపై కాల్పులు

అల్జీర్స్, నవంబర్ 22—ఫ్రెంచి కాల్బలు, పారాషూట్ దళాలు విమానాల సహాయంతో ... 300 మంది అల్జీరియన్ విప్లవకారులతో ... తెలుస్తున్నది.

తూర్పు జర్మనులను రష్యను ఏజెంట్లుగా గుర్తింపు: అమెరికా రాజీ సూచన చేసిందా?

లండన్, నవంబర్ 23—

తూర్పు జర్మనీ పోలీసులను, సరిహద్దు రక్షకులను "నామమాత్రపు ఏజెంట్లుగా" బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు గుర్తించడంద్వారా బెర్లిన్ సమస్యను పరిష్కరించడానికి అమెరికన్ అధికారులు ఒక రాజీ ప్రతిపాదనను సూచించినట్లు వార్తలు వెలువడగానే అట్టి రాజీ పొసగదని పాశ్చాత్యరాజ్యాలను హెచ్చరించవలసిందిగా పశ్చిమ జర్మనీ విదేశాంగమంత్రి శ్రీ బ్రెంటానోను ఛాన్సెలర్ డాక్టర్ కోన్రాడ్ అడెనోవర్ కోరినట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

బెర్లిన్‌కు పోయే మార్గాలను తూర్పు జర్మనులు స్వాధీనం చేసుకొన్నప్పుడు అమెరికా వైఖరి ఎలా వుండగలదో వివరంగా తెలుసుకోడానికి అమెరికన్ అధికారులతో సమావేశాలు జరిగినట్లు పశ్చిమ జర్మనీ అధికారులు ప్రకటించారు.

తూర్పు జర్మనులను రష్యా ఏజంట్లుగా అంగీకరించవలెననే ప్రతిపాదన అమెరికనులనుంచి వచ్చినదని, ఇది బాన్‌లో సంచలనాన్ని కలుగజేసిందని ఒక పశ్చిమ జర్మనీ అధికారి అన్నాడు.

జర్మనీ సమస్యపై శిఖరాగ్ర సమావేశం జరిపించి, క్రింది షరతులపై ఒడంబడిక రూపొందించడానికి సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ ప్రయత్నిస్తున్నట్లు "ది పీపుల్" అనే పత్రిక ప్రకటించింది:

(1) జర్మనీ రెండు ప్రాంతాలుగా గాని లేక తూర్పు పశ్చిమ జర్మనీలు ఒక విధమైన కాన్ఫెడరేషన్‌గాగాని కావడానికి అంగీకరించడం.

(2) తూర్పు, పశ్చిమ జర్మనీల నుంచి విదేశ దళాలను ఉపసంహరించడం.

(3) తూర్పు, పశ్చిమ జర్మనీలకు అణ్వస్త్రాలు ఇవ్వకుండా వుండేందుకు ఒడంబడిక చేసుకొనడం.

విదేశ మంత్రి వివరణ

బాన్, నవంబర్ 22—పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి డాక్టర్ బ్రెంటానో నేటి రాత్రి విదేశ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ సైన్యం, పోలీసు వంటి తూర్పు జర్మన్ సంస్థలకు సోవియట్ యూనియన్, బెర్లిన్‌లోని తన అధికారాలను అప్పగించవచ్చునని, అటువంటి సంస్థల విషయంలో మిత్రరాజ్యాలు ఎట్టి "సౌకర్యాలు" చూపదలచినా తాము అంగీకరించేది లేదని విశదం చేశారు.

సోవియట్ విధానాలను నిర్వహించడానికి రష్యా తనకు ఇష్టమైతే జర్మనులను నియమించవచ్చు కాని నాలుగు రాజ్యాల మధ్య ఒడంబడిక లేనిదే తన హక్కులను, విధులను అప్పగించివేయ లేదని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆయన సూచించాడు కూడా.

ఇండియాకు పశ్చిమ జర్మనీ ఋణ సహాయం

నెలాఖరులోగా ఒడంబడికపై సంతకాలు

బాన్, నవంబర్ 22—ఇండియాకు పశ్చిమ జర్మనీ 16,80,00,000 మార్కుల ఋణ సహాయం చేయడానికి ఉద్దేశించబడిన ఒడంబడికపై పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ఇండియా రాయబారి కార్యాలయాధికారులు ఈ మాసాంతంలోపుగా సంతకాలు చెయ్యగలరని పశ్చిమ జర్మనీ వార్తా సంస్థ నేడు అన్నది.

ఇండియాకు యింతకుముందు చేరిన పశ్చిమ జర్మనీ వస్తు సామగ్రి ఖరీదుక్రింద ప్రపంచ బ్యాంకి ఇండియాకు చేస్తున్న 35 కోట్ల మార్కుల ఋణ సహాయంలో యిది ఒక భాగమని తెలుస్తున్నది.

ఈ 10,80,00,000 మార్కుల ఋణంలోను 4,80,00,000 మార్కుల మొత్తం 10 సంవత్సరాలలోను, మిగిలిన 1,20,00,000 మార్కుల మొత్తం 20 సంవత్సరాలలో నునాటికి సుమారు 5.5 వంతుల వడ్డీతో తీర్చాలని విదితమౌతున్నది.

రాకెట్‌లను ప్రయోగించే జలాంతర్గాములు

మాస్కో, నవంబర్ 21—రాకెట్‌లను ప్రయోగించగల జలాంతర్గాములు రష్యాకు కలవనీ, ఈ నౌకలు ధ్రువ ప్రాంతాన్ని కప్పివుండే మంచుక్రిందనుంచి ప్రయాణించగలవనీ ఒక సోవియట్ సేనాని నేడిక్కడ వెల్లడించాడు.

పాకిస్తాన్‌కు అమెరికా ఆహార ధాన్యాలు

దిగుమతికి కరాచీ సంప్రతింపులు

కరాచీ, నవంబర్ 22—పాకిస్తాన్ ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరంలో అంతర్జాతీయ పరపతి సంఘం ద్వారా అమెరికానుంచి గోధుమ, బియ్యం దిగుమతికి సంప్రతింపులు జరుపుతున్నదని తెలుస్తున్నది.

ప్రస్తుతం సంప్రతింపులు జరుగుతున్న ఆహార ధాన్యాలు నిరుడు దిగుమతి చేసుకున్న ధాన్యంలో మాటికి 75 వంతులు ఉండగలదని తెలుస్తున్నది.

అమెరికానుంచి దిగుమతి చేసుకునే ధాన్యం కరాచీలోను, పశ్చిమ పాకిస్తాన్‌లోను ధాన్యం రిజర్వులు ఏర్పాటు చేయడానికే వినియోగించబడుతాయని తెలుస్తున్నది. కొంత ఇప్పటి వినియోగానికి కూడా ఉపయోగించబడుతుంది. తూర్పు, పడమర పాకిస్తాన్‌లలోను ఈసారి పంటలు చాల సంతృప్తికరంగా వున్నాయని, ప్రకృతి మాత దయదలిస్తే నిరుడులాగే పెద్ద ఎత్తున ఆహార ధాన్యం విదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసిన అవసరం లేదని ఆహార శాఖాధికారులు అంటున్నారు.

ప్రభుత్వం రెండు రాష్ట్రాలూ ఆహారధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించడానికి తీవ్ర కృషి చేస్తున్నది. డిసెంబర్ ఆఖరుకు తూర్పు పాకిస్తాన్‌వద్ద రెండు లక్షల టన్నుల గోధుమ, బియ్యం నిలవలున్నాయని తెలుస్తున్నది. ఈ నిలవలలో గోధుమ నిలవలు మాటికి 25 వంతులు. ఈ నిలవలకు కారణం నిరుడు డిసెంబర్‌లో జరిగిన కృషి ఫలితంగా ఈ నిల్వలు ఏర్పడగలవని తెలుస్తున్నది. మూడు సంవత్సరాల ధాన్యం ఖర్చు అంచనాలనుబట్టి తూర్పు పాకిస్తాన్‌కు స్థానిక ఉత్పత్తి కాక అదనంగా దాదాపు ఐదు లక్షల టన్నుల ధాన్యం అవసరమౌతుంది. ఈసారి అమన్ పంటలు చాల సంతృప్తికరంగా వున్నాయని తెలుస్తున్నది. ధాన్య సేకరణ ధర మణుగు వడ్ల ధర 12 రూపాయలు, ... 19—10 నిర్ణయించబడింది.

ఎమెన్ ఇమామ్ వద్ద ...

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

ఉద్యోగం లేని వారు 100 జపానీస్ స్మాల్ స్కేల్ కాటేజి ఇండస్ట్రీస్ బుక్కు చదవండి. రు 8/— (జాబులు ఇంగ్లీషులో వ్రాయండి) K. MANUBHAI & CO., Anand (KD)

ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజి, మచిలీపట్నం

బి ఇ డిగ్రీకు సమానముగా ప్రభుత్వము వారిచే రికగ్నయిజు కాబడిన ఎ. ఎమ్. ఐ. ఇ. సెక్షన్ ఏ. (సివిల్, మెకానికల్) మరియు స్టూడెంటు షిప్ తరగతులలో ప్రవేశమునకు ఈ నెల 30 వ తేదీ వరకు అవకాశము గలదు. రూ. 1—పంపి ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారములను పొందవచ్చును. ప్రిన్సిపాలు

శిక్షణ ఇవ్వబడును

ఎస్ ఎస్ ఎల్. సి. లేక పెచ్. ఎస్. సి. పాస్ లేక ఫెయిల్ విద్యార్థి, విద్యార్థినులకు పోస్ట్స్ అండ్ రైల్వే టెలిగ్రఫిస్టులుగను, సిగ్నలర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను శిక్షణ యివ్వబడును. పూర్తి వివరములకు 8 న స్టా. పంపవలెను. ప్రిన్సిపాల్, ఆంధ్రా టెలిగ్రాఫ్ అండ్ వైర్‌లెస్ ట్రెయినింగ్ కాలేజి, పెత్తారివారి తోట, గుంటూరు—1.

కావలెను

గుంతకల్లు మునిసిపాలిటీ

... 4—12—58 లోగా ...

రు. 0.50 ...

1. టౌన్ ప్లానింగ్ అండ్ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ గ్రేడ్ I—ఒకరు.
2. టౌన్ ప్లానింగ్ ... ఇద్దరు.
3. టౌన్ ప్లానింగ్ ఓవర్‌సీరు ఒకరు.

టెండరు నోటీసు

నాగార్జున సాగర్ డాం

... 5—12—58 సా. 4 గం. ... సా. 4—15 గం.కు తెరువబడును.

టెండరు ఫారము, ... రు. 1.02 ... 24—11—58 నుండి 4—12—58 వరకు ...

... 41,000' ... 58,900' ... రు. 640/- ...

కంట్రాక్టు ఫారం కే—2







అనంతపురంలో దుర్భిక్ష ప్రాంతాలు

రోడ్డు పనులకు ప్రభుత్వంచే లక్ష రూపాయలు మంజూరు

హైదరాబాద్, నవంబర్ 23—అనంతపురం జిల్లాలోని దుర్భిక్ష ప్రాంతాలలో రోడ్ల పనులు, పనిశాలలు వేయడం ద్వారా పనులు చూపడానికి గాను లక్ష రూపాయలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది.

శ్రీ నందా నారాయణప్పగారు (ఎం. ఎల్. ఏ) ఈ ప్రాంతాల పరిస్థితులను రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారికి వివరించడానికి వెళ్ళినప్పుడు ఈ విషయం తెలియవచ్చినదట.

వర్షాలు సకాలానికి కురవనందున గుత్తి, ఉరవకొండ తాలూకాలలో అన్ని పంటలకు ముఖ్యంగా వాణిజ్య పంటలకు హెచ్చు నష్టం సంభవించినట్లుగా శ్రీనారాయణప్పగారు మంత్రికి వివరించారు. ఆహార ధాన్యాలకు, పశువుల మేతకు, మంచి నీళ్ళకు కూడా కొరతగా వుందని చెప్పారు.

దీనిపై రెవిన్యూ మంత్రి ఈ ప్రాంతాల రైతులకు తక్కావి అప్పులు, ఇతర అప్పులు మంజూరు చేయగలరని, రివిజన్‌ట్లు వాణిజ్య పంటలపై సర్—చార్జీల రద్దు శిస్తులను గురించి సానుభూతితో పరిశీలించగలరని వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది.

విద్యార్థులకు రైల్వే సౌకర్యాలు

25 ఏళ్లకు పైబడిన వారికి కూడా వర్తింపు

న్యూఢిల్లీ, నవంబర్ 23—25 ఏళ్ళకు పైబడిన విద్యార్థులకు కూడా రైల్వే టిక్కెట్లను సగం ధరలకు అమ్మాలని రైల్వేశాఖ నిర్ణయించింది.

ప్రస్తుతం విద్యార్థులకు రైల్వేలు ఇస్తున్న సౌకర్యాలు అన్నీ 25 ఏళ్ళ లోపువారికి మాత్రమే వర్తింపజేసేవారు. ఇప్పుడు 25 ఏళ్ళకు పైబడిన వారికి కూడా ఈ సౌకర్యాలను వర్తింపజేయాలని రైల్వే బోర్డు నిర్ణయించినందున మెడికల్, ఇంజనీరింగ్ విద్యార్థులకు కూడా ఈ సౌకర్యాలు లభించగలవు.

ప్రజల గిరాకీ తీర్చడానికి ఇప్పుడు ప్రవేశపెట్టుచున్నాము



లక్ష్మీ బ్రాండు
జామా ఆయిల్
4 ఔన్సుల సీసాలలో
లాభకరమైన ధర
తలనొప్పి, దగ్గు, జలుబు మున్నగువాటికి
1910 నుంచి ప్రఖ్యాతిగాంచిన సిద్ధౌషధము.
అన్ని చోట్ల దొరుకుతుంది
ఉత్పత్తిదారులు
అమర్‌చంద్ శోభాచంద్
45, వైదియప్పనాయకన్ వీధి,
పోస్టు బాక్సు 512, మద్రాసు-1

బెంగుళూరు, మద్రాసు, హైదరాబాద్‌లకు

మరొక అవకాశం
మీ వ్యాధులకు
కవిరాజ్ పండిట్
ఉగ్రాదత్ శర్మ
వైద్య వాచస్పతి
సంప్రదించండి

బెంగుళూరు (తిరుగు ప్రయాణంలో) ప్రతినెల 25 తేదీ (సా 3 గం నుంచి 7-30 వరకు) 26 తేదీ (ఉ 7-30 నుంచి మ 12-30 గం వరకు) మద్రాసు ఉడ్‌లాండ్స్ హోటల్, 5 నంబర్ టాంకు రోడ్డు, ఫోన్ 2161.

మద్రాసు (తిరుగు ప్రయాణంలో) ప్రతినెల 26 తేదీ సా 4 గం నుంచి 7—30 వరకు) మరియు 27 తేదీ (ఉ 7—30 నుంచి 11 గం వరకు) ఉడ్‌లాండ్స్ హోటల్ ఎడ్వర్డ్ ఇలియట్స్ రోడ్ మైలాపూర్ ఫోన్ 86431.

హైదరాబాద్ : తిరుగు ప్రయాణములో ప్రతినెల 27 తేదీ (సా. 4 నుంచి రా. 7—30 గం. వరకు) మరియు 28 తేదీ (ఉ. 7—30 గం. నుంచి మ. 12—30 గం. వరకు) తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్డు, ఫోన్ : 5591 మీరు వేళకు సరిగా హాజరయ్యేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

పై చెప్పిన ఊళ్లను గమనించి, ఇంకా దిగువ జబ్బులకు ఆరితేరిన వారి సలహా పొందండి.

నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, రక్తం విషమిస్తుట, అతిమూత్ర వ్యాధి, మూలవ్యాధి, పిప్పళ్లు, బోదకాలు, మూర్ఛ, ఉబ్బసం, బొల్లి వగైరా.

NAVRATNA KALPA PHARMACY, Jullundur City (India)

N-16B

హైదరాబాద్‌లో గత 14 వ తేదీన ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంలో బాలల దినోత్సవం జరిగినపుడు బాలబాలికలు ప్రదర్శించిన నాటకాన్ని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి, హోంశాఖా మంత్రి శ్రీ రంగారెడ్డి, విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు ప్రభృతులు చూశారు

తోట కార్మికుల సమ్మె పట్ల పాక్షిక దృక్పథం

కేరళ ప్రభుత్వం వైఖరికి అఖిల భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నిరసన

జంషెడ్‌పూర్, నవంబర్ 23—

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు జనరల్ కౌన్సిల్ నేటి సమావేశంలో కేరళ తోట కార్మికుల వివాద పరిష్కారం పట్ల కేరళ ప్రభుత్వం ధోరణిపట్ల, దృక్పథంపట్ల ఆందోళనను ప్రకటించింది.

రాష్ట్ర ప్రభుత్వం పాక్షిక దృక్పథంతో వ్యవహరిస్తున్నదని, హింసా ధోరణిలో సాగుతున్న సమ్మెను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నదని కూడా ఆరోపించింది.

కేరళలోని కార్మిక సమస్యలపై కౌన్సిల్‌వారు చేసిన తీర్మానంలో, ఇప్పటికే ఆలస్యమైనప్పటికీ కన్సీలియేషన్ బోర్డు ఏర్పాటువల్ల కాలాతీతం కాకుండా అన్ని సమస్యలు సంతృప్తికరంగా పరిష్కారం కాగలవనే నమ్మకం కుదురుతున్నదని అన్నారు. శాంతిభద్రతను కలిగించి పని చూపడంలో ప్రభుత్వానికి గల ప్రాథమిక బాధ్యతను కేరళ ప్రభుత్వం త్వరలోనే పూర్తిగా నిర్వహించగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

కేరళ తోటలలో హింసా చర్యలకు గురి అయిన శాంతిప్రియులు, పట్టానికి కట్టుబడి వుండగల కార్మికుల పట్ల కౌన్సిల్‌వారు సానుభూతిని ప్రకటిస్తూ, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుపట్ల వారికి గల భక్తి, గౌరవాలను, విశ్వాసాన్ని ప్రశంసించారు. రాజీలు, రాయబారాలు, మధ్యవర్తి తీర్పులు, శాంతియుతంగా రాజ్యాంగబద్ధమైన ట్రేడ్ యూనియన్ ఉద్యమం ద్వారా పారిశ్రామిక వివాదాల నన్నింటిని పరిష్కరించుకోవడంమీద పూర్తి నమ్మకాన్ని కలిగివుండాలని కార్మికు లందరికీ విజ్ఞప్తి చేశారు.

ఈ తీర్మానాన్ని కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. వాసవద ప్రతిపాదించగా శ్రీ సి. ఎం. స్టీఫెన్ (కేరళ) బలపరిచారు. వీ రిద్దరు తమ ప్రసంగాలలో కేరళ ప్రభుత్వం విధానాలను, ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అనుసరిస్తున్న ట్రేడ్ యూనియన్ వ్యతిరేక చర్యలను ఖండించారు. పారిశ్రామిక వివాదాల చట్టం రీత్యా వున్న విధులను కేరళ ప్రభుత్వం నిర్వహించలేదని అన్నారు.

పారిశ్రామిక సంబంధాలు, ఆహార ధాన్యాల టోకు వ్యాపారం ప్రభుత్వ పరంగా నిర్వహణ, సభ్యుల నుంచి ప్రత్యేకంగా చందాల వసూలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల వేతనాలలో వున్న వ్యత్యాసాలు, ప్రావిడెంట్ ఫండ్ రాబట్టడానికి లీగల్ సహాయం, జంషెడ్‌పూర్ కార్మికులకు బోనస్ల వగైరా తీర్మానాలు కూడా కౌన్సిల్‌వారు ఆమోదించారు.

ఆహారధాన్యాల టోకు వ్యాపారం ప్రభుత్వ పరంగా నిర్వహించడాన్ని వీరు సమర్థించారు. ఇలా చేయడంవల్ల రైతులకు న్యాయమైన ధర రాగలదని, ఉత్పత్తిదారులకు—వాడకందారులకు కూడా సరసమైన సహేతుకమైన ధరలకు తిండి గింజలు లభ్యం కాగలవని వివరించారు. అయితే, దేశం మొత్తంమీద చౌక డిపోలు హెచ్చుగా నెలకొల్పాలని సూచించారు.

పారిశ్రామిక సంబంధాలకు సంబంధించిన తీర్మానంలో జంషెడ్‌పూర్‌లోను ఇతరత్ర చోట్లను హింసాచర్యలు, పని నిలిపివేయడం, సమర్థనీయం కాని సమ్మెలు వగైరాలు చేయడాన్ని నిరసించారు. కార్మికులు న్యాయమైన తమ కోర్కెల సాధనకు శాంతియుతమైన పద్ధతులను అనుసరించాలని, అందుబాటులో వున్న ఏర్పాట్లను పూర్తిగా వినియోగించుకోవాలని చెప్పారు.

ఒకే రకం పని చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల వేతనాల మధ్య వ్యత్యాసాలు వుండడం పట్ల వీరు మరొక తీర్మానం ద్వారా తమ అసంతృప్తిని ప్రకటించారు. అంచెలవారీ పథకం ద్వారా ఈ వ్యత్యాసాలను తొలగించడానికి కృషి చేయాలని కోరారు.

కార్మికులు మరణించినప్పుడు వారికి చెందిన ప్రావిడెంట్ ఫండ్‌లను రాబట్టడం, వారికి చెందిన వారసుల కారణంగా ఏర్పడుతున్న చిక్కుల పరిష్కారానికి తగిన మార్గాలను కనుగొనాలని, అవసరమైన లీగల్ సహాయాన్ని కూడా ఇవ్వాలని అధికారవర్గాలను మరొక తీర్మానం ద్వారా వీరు కోరారు.

(8 వ కాలం తరువాయి)

నెట్; 9-15 నాటకోత్సవం (తిరుచ్చినుండి రిలే); 10-15 ప్రకటించబడును; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 వాద్యసంగీతం: నిలయ విద్వాంసులు; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 1-0 (ర); 1-30 (ఆం.వా); 1-40 (ర); 1-50 (తె. వా); 2-0 ఆకాశవాణి రికార్డులు; సాయంత్రం: 5-30 (ర); 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-30 (ర); 7-0 (తె. వా); 7-15 (ర); 7-30 [illegible]; కొత్త భావ-ప్రసంగము; 'ఆర్ద్ర'; 8-00 త్రిరత్నాలు నాటిక, రచన: డాక్టర్ ఎ. [illegible]; 8-30 ఢిల్లీనుండి రిలే; 8-50 (ర); 9-0 (ఆం.వా); 9-25 (ర); 9-30 లయ విన్యాసం: పాలఘాట్ కె. కుంజుమణి; 9-45 (ర); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ): 405.4 మీ॥ ఉ॥ 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని; 7-45 సంగీత శిక్షణ; 8-15 (హిం. వా); 8-30 హిందుస్థానీ సంగీతశిక్షణ; మధ్యాహ్నం: 12-30 (స్థా. ర); 2-0 (ర); 2-10 (ఉ.వా); 2-20 పాఠశాల విద్యార్థులకు (ఉ); 2-50 (ర); 4-15 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 [illegible]; 7-15 ఆవాజ్ [illegible]: తెలుగు [illegible] ప్రారంభిక సాహిత్య ప్రసంగము (హిం); భజన్; 7-45 (ర); 8-30 ఢిల్లీనుండి రిలే; 8-50 (స్థా. ర); 9-15 (ఉ. వా); 10-0 బొంబాయి నుండి రిలే; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ॥ ఉ॥ 7-0 (తె. వా); 7-15 కె. అనంతరామరావు: వయొలిన్; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-0 రంగవల్లి ఇష్టాగోష్ఠి: [illegible] జాబులు, జవాబులు, సంగీతం; 1-30 లయ విన్యాసం: [illegible]; 1-50 (తె. వా); 2-10 (ర); 2-20 వాద్యగోష్ఠి: [illegible] విద్వాంసులు; 3-0 విజయవాడ నుండి రిలే; 3-30 విరామసంగీతం; 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు-విజ్ఞాన శాస్త్రం, వ్యవసాయము: భూమి లేకుండా వ్యవసాయము-ప్రసంగం; హిందీ పాఠం; 4-15 వాతావరణసూచన; సాయంత్రం: 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 విజయవాడ వలె; 7-30 మద్రాసు నుండి రిలే; 7-40 [illegible]; 8-0 త్రిరత్నాలు, నాటిక: మద్రాసునుండి రిలే; 9-0 (ఆం. వా); 9-15 (స్థా. ర); 9-30 కె. అనంత రామారావు: వయొలిన్; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఇంగ్లీషు భాష ఆవశ్యకత

శ్రీ సి. డి. దేశముఖ్ వివరణ

రాజకోట, నవంబర్ 22—యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ చెయిర్మన్ శ్రీ సి. డి. దేశముఖ్ నేడిచ్చట మాట్లాడుతూ యూనివర్శిటీ తరగతులలో విద్యాబోధన ఇంగ్లీషు నుంచి ప్రాంతీయభాషలకు మార్పుచేసినప్పుడు "ఇంగ్లీషు భాషమీద మనకుగల అవగాహనను అవకాశాలను కోల్పోకుండా చూడవలసిన బాధ్యత మనమీద వుండగలదు" అనేది తన వ్యక్తిగతమైన అభిప్రాయంగా వుందని చెప్పారు.

ధర్మేంద్రసింగ్‌జీ కాలేజిలో రాజకోట కామర్స్, లా కాలేజీల ఆధ్వర్యాన జరిగిన విద్యార్థుల సభలో శ్రీ సి. డి. దేశముఖ్ ప్రసంగిస్తూ సాహిత్యం, విజ్ఞానం, సాంకేతిక సమస్యలపై వస్తున్న గ్రంథాలన్నీ హెచ్చుభాగం ఇంగ్లీషులోనే వుంటున్నవని అన్నారు. పరిశోధనల సంగతి చూస్తే, వ్యక్తిగతమైన పరిశోధనల స్థానే కొందరు జట్టుగా పరిశోధనలు జరపడమనేది ఈనాటి ఆచారంగా వున్నందున, దేశం మొత్తంమీద వివిధ రంగాలలో జరుగుతున్న కృషిని సమన్వయంగా చూడడం అవసరమని అన్నారు. ఈ సందర్భంలోనే అన్ని ప్రాంతాలవారిని సమన్వయపరచగల ఇంగ్లీషు భాషను అందరూ కోరుతున్నారని చెప్పారు.

జాతీయ మేలిరకం విత్తనాల ఉద్యమం

డాక్టర్ దేశముఖ్ ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబర్ 21—అనుభవంవల్ల కొన్ని వ్యవసాయ విధానాలు మంచివని తెలిసినప్పుడు రైతులు వాటికే అంటిపెట్టుకొని వుండవచ్చునని, వాటిని వదలిపెట్టి ఈనాడు కొన్ని విదేశాలలో ప్రయోగిస్తున్న నూతన విధానాలను వారు చేపట్టాలని, లేదని కేంద్ర సహకార మంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ ఎస్. దేశముఖ్ ఢిల్లీలో గురువారంనాడు జరిగిన జాతీయ ఆహార వ్యవసాయ సంస్థ అనుసంధాన సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ వివరణ చేశారు.

దేశంలో ఈనాడు జపాన్ వరిసాగు విధానం విస్తారంగా అవలంబించబడుతోందని, ఈ విధానాన్ని వదిలిపెట్టి చైనా వరిసాగు విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం వుద్దేశించడంలేదని మంత్రి అన్నారు.

"చైనీయులు తమ విధానాలవల్ల ఎంతో సత్ఫలితాలు కలుగుతున్నాయని అంటున్నారు. కాని వారే అవి ప్రయోగాలు మాత్రమేనని ఒప్పుకుంటున్నారు. లోతుగా దుక్కి దున్నడం దగ్గరగా నాట్లు వెయ్యడంవల్ల, నష్టం ఏమీ లేదుగాని ఈ ప్రయోగాల ఫలితాలు నికరంగా తేలేవరకు వాటిని విస్తృతంగా అవలంబించడం వాంఛనీయం కాదు. ఈ ప్రయోగాలు జయప్రదం అయినా, చైనా వరిసాగు విధానం అవలంబించడం అంత తేలికకాదు. అందుకు అనుకూలమైన పరిస్థితులు అనేకం వుండాలి. రైతులు జపాన్ వరిసాగు విధానంమీద తమకుగల విశ్వాసాన్ని సడలనివ్వకూడదని, దీనిని ఇంకా దీక్షతో దేశవ్యాప్తంగా అమలు జరపాలని, డాక్టర్ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ హెచ్చరిక చేశారు.

మేలిరకం విత్తనాల వుత్పత్తి, పంపకం వుద్యమాన్ని ఏర్పాటు చేసే నిమిత్తం వ్యవసాయశాఖ ఉప మంత్రి అధ్యక్షుడుగా ఇండియా ప్రభుత్వం ఒక కమిటీని వేసిందని ఆయన వెల్లడించారు. వ్యవసాయోత్పత్తులను శీఘ్రతరంగా పెంపొందించడానికి మేలిరకం విత్తనాలు వాడడం ఒక్కటే మార్గం. పై చెప్పిన సంఘం మేలిరకం విత్తనాల తయారీకి సంబంధించిన విధానాన్ని రూపొందిస్తున్నది. ఇక్కడి విత్తనాల వుత్పత్తి, పంపకం కార్యకలాపాలు ప్రోత్సహిస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో వాటిని విరివిగా వినియోగించేటట్లు వుద్యమం నడుపుతుంది. జాతీయ మేలిరకం విత్తనాల వుద్యమం 1960—61 లో అంతర్జాతీయ ఆహార వ్యవసాయ సంస్థ విత్తనాల వుద్యమంతోపాటుగా నిర్వహించబడుతుంది.

ఆహార వ్యవసాయ సంస్థ దాని సభ్యదేశాలు 1963 లో "క్షుద్బాధారహిత సంవత్సరం" అన్న పేరుతో ఒక వుద్యమాన్ని నిర్వహిస్తుంది.

నంద్యాలలో ఉచిత నేత్ర చికిత్సా కేంద్రం సమాప్తి

హైదరాబాద్, నవంబర్ 23—కర్నూలు జిల్లా నంద్యాలలో ఈ నెలలో నిర్వహించబడిన ఉచిత నేత్ర చికిత్సా కేంద్రంలో "పద్మశ్రీ" డాక్టర్ ఎం. సి. మోదీ మొత్తం 526 ఆపరేషన్లు చేశారు. ఆయన 7,800 మంది రోగులను ఉచితంగా పరీక్షించి, సలహాలు ఇచ్చారు. 6,200 మంది రోగులకు ఉచితంగా మందులు ఇవ్వబడినవి.

ఈ కేంద్రంలో చికిత్స పొందడానికి వచ్చిన రోగులకు ఉచిత భోజన వసతి సౌకర్యాలు కల్పించబడినవి.

శ్రీ శ్రీధర్‌స్వామి

నవంబర్ 30 వ తేదీ మద్రాసుకు రాక

మద్రాసు, నవంబర్ 22—సమర్థ రామదాసస్వామి శిష్యులు, సాధుపుంగవులు నగు శ్రీధర్ స్వామి కన్యాకుమారిలో చాతుర్మాస్య వ్రతం ముగించుకొని ఈ నెల 30 వ తేదీ ప్రాంతంలో మద్రాసుకు విచ్చేయ గలరు.

శ్రీధర్‌స్వామి సన్యాసాశ్రమం స్వీకరించిన తరవాత, గడచిన 20 సంవత్సరాల నుంచి మహారాష్ట్ర, కర్నాటక ప్రాంతాలలోని గ్రామసీమలలో ప్రజల సాంఘిక, ఆధ్యాత్మికోన్నతికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు.

అనేక గ్రామాలలో విద్యాలయాల స్థాపనను, శిథిలమైన దేవాలయాల పునరుద్ధరణను, గ్రామ పారిశుద్ధ్యాభివృద్ధికి సర్వతోముఖంగా సాయపడి, ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడానికి శ్రీ స్వామీజీ జరిపిన కృషి పేర్కొనదగింది. ప్రపంచ శాంతికి భారత పునరుద్ధరణ అవసరమని శ్రీ శ్రీధర్‌స్వామి విశ్వాసం.

శ్రీ శ్రీధర్‌స్వామి నవంబర్ 30 వ తేదీ నుంచి [illegible] వసంత మంటపంలో ఉపదేశిస్తారు.

జలంధర్ జిల్లాలో నాలుగు రోజులు పర్యటించిన అనంతరం పంజాబ్ గవర్నర్ శ్రీ యన్. వి. గాడ్గిల్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పంజాబ్ రాష్ట్రాన్ని పీడిస్తున్న వాటికి "పాప ధాన్య" తను కనిపెట్టానని, అయితే దానినిప్పుడు తను వెల్లడించనని అన్నారు.

ప్రతిపక్షాలపట్ల కొందరు కాంగ్రెస్‌వాదుల సమ్మతి

—యు. పి. ముఖ్యమంత్రి విచారం

ఇండోర్, నవంబర్ 23—

యు. పి. ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ నేడిచ్చట మాట్లాడుతూ ఈనాడు కొంతమంది కాంగ్రెసు వాదులకు కాంగ్రెసుమీద నమ్మకం లేకపోవడమే కాక, "స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి పాత్ర నిర్వహించని కొందరు ప్రతిపక్షనాయకుల ప్రచారపు ప్రవాహంలో కొట్టుకొని పోవడం" కాంగ్రెసు సంస్థకు ఈనాడు పట్టిన దురదృష్టంగా వుందని అన్నారు.

డాక్టర్ సంపూర్ణానంద్ నేడిచ్చట జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ స్వాతంత్ర్యోద్యమంలో ఎలాంటి పాత్ర నిర్వహించని వివిధ రాజకీయ పక్షాలకు చెందిన వారు కొందరు ఈనాడు హఠాత్తుగా "కాంగ్రెస్ వాదులకు మాస్టర్లుగా తయారైనారు. మరీ దురదృష్ట మేమంటే, కొందరు కాంగ్రెసు వాదులు వీరిని నమ్ముతున్నారు." అని కూడా అన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట ప్రజల ఆశలను పూర్తిగా కాంగ్రెసు తీర్చలేదని ప్రతిపక్షాలు చేస్తున్న రకరకాల ఆరోపణలను గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ, కేవలం గారడి విద్య ద్వారా ప్రజల నంతృప్తిపరచడమనేది సాధ్యపడదని అన్నారు. సత్వరాభివృద్ధికి అనువైన భౌతిక సంపదలు దేశానికి లోపంగా వున్నవని, వానిని ముందుగా సమకూర్చవలసి వుంటుందనేది అందరూ గుర్తించాలని చెప్పారు.

రష్యా, చైనాలలో వలె ఏక పక్ష నియంతృత్వ స్థాపనకు కాంగ్రెసు ప్రయత్నించలేదని, కాగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అది నెలకొల్పిందని, కనక పార్లమెంటరీ పద్ధతులను మనం అనుసరించవలసి వుంటుందని అన్నారు. అందువల్లనే అనుకున్నట్లుగా పనులు జరగడంలో ఆలస్యాలు జరుగుతున్నవని చెప్పారు. నియంతృత్వం కింద త్వరితంగా అభివృద్ధిని సాధించవచ్చునని, అయినప్పటికీ, గత పదకొండు సంవత్సరాలలో ఇండియా సాధించిన అభివృద్ధి, అదే పరిస్థితులలో వున్న ఇతర దేశాలు సాధించిన దానికంటె హెచ్చుగా కలదని అన్నారు.

ఇండియాకు చుట్టుపట్ల దేశాలలోని కొత్త రకం ప్రభుత్వాలు నెలకొనడాన్ని గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, కాని, మిలిటరీ పాలన నెలకొన్న వెంటనే ఆ దేశాలలోని రాజకీయ పక్షాల మీద జరిగిన ఆరోపణలు మాత్రం ఇండియాలోని అన్ని రాజకీయ పక్షాలకు కనువిప్పు కలిగించాలని కోరారు. ఇండియా యుద్ధాన్ని కోరుతున్నా కోరుకొనకపోయినా అన్ని రకాల పరిస్థితులను ఎదుర్కొనడానికి అది సర్వదా సిద్ధంగా వుండాలని హెచ్చరించారు. పోతే ఇతర రాజకీయ పక్షాలను గురించి కూడా కాంగ్రెసువాదులు జాగ్రత్తగా వుండాలని కోరారు.

గోవా విముక్తి సాధన మార్గం

గోవా కాంగ్రెసు సూచన

బొంబాయి, నవంబర్ 23— గోవా, ఇండియాల ప్రజలు కలిసి గోవా విముక్తికి ఒకేసారిగా నిర్మాణయుతమైన కృషిని ప్రారంభించాలని జాతీయ గోవా కాంగ్రెసు 11వ వార్షిక సమావేశంలో ఇక్కడ తీర్మానించబడింది. ఈ కృషిలో ఇండియా ప్రభుత్వం కూడా పాల్గొనవలెనని ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

గోవా జాతీయ సమస్యయే గాక, అంతర్జాతీయ సమస్య కూడానని పేర్కొని గోవా స్వాతంత్ర్య లక్ష్య సాధనకై కృషి చేయడానికి దీక్షతో గోవా ప్రజలు కృషి చేయాలని కూడా తీర్మానంలో ఉద్బోధించబడింది.

గోవా స్వాతంత్ర్యోద్యమ నాయకులలో ప్రముఖుడైన డాక్టర్ టి. బి. కున్హా మృతికి సంతాపం వెల్లడించబడింది.

గోవన్ కాంగ్రెసు బొంబాయిశాఖ సభ్యుడు శ్రీ పీటర్ అల్వర్స్ కూడా ఈ సభలో ప్రసంగించారు.

బొంబాయిలోని గోవా నేషనల్ యూనియన్ అధ్యక్షుడు జి. యం. డిసౌజా అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌కు తాను 30 పేజీల మెమోరాండం పంపి, గోవా సమస్యా పరిష్కారానికి ఆంగ్లో—అమెరికన్ రాజ్యాలు జోక్యం కలిగించుకోవాలని దానిలో తాను అర్థించినానని కూడా చెప్పారు.

భారత పత్రికా రచయితలు

అమెరికా వాణిజ్య ప్రతినిధివర్గ నాయకుని జోహార్లు

ఆగ్రా, నవంబర్ 23—ప్రస్తుతం ఇండియాలో పర్యటిస్తున్న అమెరికా వాణిజ్య ప్రతినిధి వర్గ నాయకుడు నాథానియెల్ నోల్స్ నేడిక్కడ మాట్లాడుతూ తను కలుసుకున్న భారత పత్రికా రచయితలు చాలా సమర్థులని తనకు అభిప్రాయం కలిగిందని అన్నారు.

ఢిల్లీ, జైపూర్, గ్వాలియర్‌లలో పత్రికా విలేకరుల గోష్ఠులలో ఆయన ముచ్చటించాడు. తను తొలగ అనేక దేశాలకు అమెరికన్ వాణిజ్య ప్రతినిధి వర్గాలను తీసుకొని వెళ్ళాను గాని, ఇండియాలో తను పర్యటిస్తున్న అంశాన్ని విడనాడకుండా, నూటికి దానిని గురించి మాత్రమే పర్యించే సంభవంగల పత్రికా విలేకరులను తాను ఇంతకుముందు ఎక్కడా చూడలేదని, ఇందుకు విజంగా వారిని అభినందిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

కాశ్మీర్‌లో రైల్వే మార్గం

నిర్మాణానికి స్కీము

న్యూఢిల్లీ, నవంబర్ 23—జమ్ము, కాశ్మీర్‌లో రైల్వే మార్గాన్ని నిర్మించడానికై ఒక స్కీమును ప్లానింగ్ కమిషన్ పరిశీలిస్తున్నది.

ఈ స్కీము ప్రకారం జమ్ము, కాశ్మీర్‌లలోని కాథువానుంచి ఉధంపూర్‌వరకు కూడా రైలు మార్గం నిర్మించబడగలదు.

రాష్ట్రంలో వైద్య సౌకర్యాలు

ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారి వివరణ

హైదరాబాద్, నవంబర్ 23—[illegible] ఆసుపత్రులలో బయటి రోగుల (అవుట్—పేషెంట్) విభాగం, అప్తమాలజీ విభాగానికి నాలుగు లక్షల రూపాయల ఖర్చుతో ఉద్దేశిస్తున్న భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు నిన్న సాయంకాలం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంలో శ్రీ సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ సౌకర్యాల అభివృద్ధికి కార్యక్రమాలు ప్రకటించారు. ప్రతి జిల్లా కేంద్ర ఆసుపత్రిలోను వివిధ వ్యాధులకు ప్రత్యేకమైన చికిత్సకు అనువుగా వేర్వేరు ఏర్పాట్లు జరగాలని అన్నారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు, ఆసుపత్రుల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. గుంటూరులో కాలేజీకి ఆసుపత్రికి గత మూడు సంవత్సరాలలోను 50 లక్షలు ఖర్చుచేసి అభివృద్ధి చేశారని, అలాగే విశాఖపట్టణం ఆసుపత్రిని మెరుగుపరచారని, అలాగే ఉస్మానియాలో కోటి రూపాయల ఖర్చుతో కొత్త భవనాల నిర్మాణం జరుగుతున్నదని అన్నారు.

మెడికల్ సర్వీసుల డైరెక్టర్ మేజర్ కె. ఎన్. రావుగారు, అంతర్జాతీయ సంస్థల సహాయంతో జరుగుతున్న దర్యాప్తులను గురించి వివరించారు.

సరోజినీదేవి ఆసుపత్రిలో మంచాల సంఖ్యను 450 వరకు పెంచదలచిన ప్రతిపాదన కలదని సూపరింటెండెంట్ డాక్టర్ రామచందర్ వెల్లడించారు. డాక్టర్ పి. శివారెడ్డిగారు అభినందనలు చెప్పారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తి

న్యూఢిల్లీ, నవంబర్ 23— మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ హిదయతుల్లాను సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నేడు ప్రెసిడెంట్ నియమించినారని ఇండియా ప్రభుత్వం హోం శాఖా నేడొక ప్రకటన చేసింది.

రేడియో

(నవంబర్ 26, బుధవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార తరంగిణి; 6-40 భక్తిరంజని: శివస్తుతి: ఎన్. ఎస్. [illegible] బృందం; 7-0 (తె. వా); 7-15 హైదరాబాద్ బి వలె; 7-45 సంగీత శిక్షణ 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 సంగీత గోష్ఠి, హరి నరసింహ మూర్తి: వయొలిన్, డి. రామారావు: వేణువు, 1-30 (స్థా. ర); 1-40 (హిం. తె. వా); 2-0 వాతావరణ సూచన, సాయంత్రం: 3-0 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు-ఇంగ్లీషుపాఠం: [illegible]; మన దేశపు ముఖ్య నదులు: గోదావరి-ప్రసంగం: కె. హనుమంతరావు; [illegible] ఉపాధ్యాయుని జీవిత విశేషాలు, పాఠశాల వార్తలు; 3-30 సిరాల వెంకటేశ్వర్లు (గా); 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్‌నుండి రిలే); 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం — విశేషాలేమిటి? జానపద గేయం; కాశ్మీర్ యుద్ధ విరమణ, సరిహద్దు పర్యాలోచన — ప్రసంగం: ఆకు కూరల ప్రాశస్త్యము, కొయ్యతోట, బచ్చలికూరలు—ప్రసంగం రచ్చబండపద్యం, ప్రకటనలు, ధరలు, వాతావరణం 7-0 (తె.వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం —పురాణకాలక్షేపం; 7-30 ప్రసంగం (మద్రాసు నుండి రిలే); 7-40 (ర); 8-0 త్రిరత్నాలు నాటిక: మద్రాసు నుండి రిలే; 8-30 ఢిల్లీ నుండి రిలే; 8-50 (ర); 9-0 (ఆం వా), 9-15 ఎ. ఐ. ఆర్. వాద్య బృందం; 9-30 (స్థా. ర.); 10-0 సిరాల వెంకటేశ్వర్లు (గా); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ మధ్యాహ్నం: 1-30 (ర); 1-40 (హిం వా); 1-50 (ర); 2-40 వాతావరణ సూచన, సాయంత్రం: 5-30 (ర); 7-30 ఆకాశవాణి వాద గోష్ఠి; 8-00 ఎస్. ఎస్. కృష్ణస్వామి అయ్యంగార్ గాత్రం, 8-30 ఎస్. ఎస్. లక్ష్మి (గా); 9-0 ఆర్. ఎస్. లోకయ్య క్లారి

(మిగతా 2 వ కాలంలో)



KIRLOSKAR ELECTRIC CO. LTD
BANGALORE 2.
Sole Agents PARRY & CO. LIMITED
MADRAS, BOMBAY, CALCUTTA, NEW DELHI.



ఎక్కువ ప్రకాశవంతమైనది శ్రేష్ఠమైనది, శక్తివంతమైనది
కిరణ్
కాయిల్డ్ కాయిల్
లాంపులు
ది ఓరియంటల్ మర్కంటైల్ కంపెనీ
కలకత్తా . ఢిల్లీ . కాన్పూర్ . బొంబాయి మద్రాసు

ప్రత్యేక ఫలహారాలకు,
భోజనాలకు ప్రశస్తమైన చోటు
మద్రాసు సిటీ మధ్యలో
హోటల్ ఎయిర్‌లైన్సు
మద్రాస్, మౌంట్‌రోడ్డు
ఇండియన్ ఎయిర్‌లైన్సు బుకింగ్ ఆఫీసు ఎదురుగా
* ఎయిర్ కండిషన్ గదులు * విశ్రాంతి సౌకర్యాలు * [illegible]
ఫోన్: 84170 & 841[illegible]



మైకా కార్మికుల వేతనాలు

నూటికి 2౦ వంతుల ఎక్కువ హెచ్చు చెయ్యాలని అభ్యర్థన

గూడూరు, నవంబర్ 17 - ఆంధ్రప్రదేశ్ భారతీయ మైకా మజ్దూర్ సంఘం యస్. తారా గారి అధ్యక్షతన గూడూరులోని సంఘ కార్యాలయంలో జరిగింది.

మైకా వర్కర్లందరికి వేతనాలు నూటికి 25 వంతులు హెచ్చించాలని కోరుతూ సమావేశంలో తీర్మానించారు.

1958—59 సంవత్సరానికి బోనస్ క్రింద మూడు మాసాల వేతనాలు యివ్వవలసిందిగాను కోరారు.

సాంవత్సరిక సెలవుల క్రింద 15 రోజుల వేతనాలతో కూడిన మొత్తం యివ్వాలని అర్థించారు.

పండుగ సెలవుల క్రింద 12 రోజులు — అనగా తెలుగు సంవత్సరాది—1, సంక్రాంతి పండుగలు —4, రిపబ్లిక్ దినం—1, స్వాతంత్ర్య దినం —1, దసరా—2, వినాయకచవితి—1, ముక్కోటి ఏకాదశి—1, వినాయక చవితి—1, కుల్లు 12 రోజులు ప్రతి సంవత్సరం యివ్వాలని గ్రాట్యుయిటీ క్రింద 12 రోజులు వర్క్ ఫీజు 12 రోజుల వరకు యివ్వాలని అభ్యర్థించారు.

మైకావు ఆలవెన్సు క్రింద నెలకు రూ. 6 చొప్పున రోజుకు 25 నయాపైసలు పంతున యివ్వాలని అర్థించారు.

రూ 45—లు లోపుగా వేతనాలు తీసికొనే వర్కర్లకు సాంవత్సరిక హెచ్చింపు రు. 1—8—చొప్పున రూ. 45 లు, అందుకు పైగా వేతనాలు తీసికొనేవారికి సాంవత్సరిక హెచ్చింపు రు 2—లు చొప్పున యివ్వాలని విజ్ఞప్తి చేశారు.

ప్రకటన సమయంలో (మెటీరియల్ జెనీఫిట్ (క్రిజ) రోజు 1 కి రు. 1-8-0 చొప్పున కార్మికుకు యివ్వాల్సిందిగాను మొదలైన విషయాలు చర్చించబడి ఏకగ్రీవంగా తీర్మానించారు.

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి కాకినాడ వర్తకుల మెమొరాండం

కాకినాడ, నవంబర్ 18—నిన్న కాకినాడ వర్తక సంఘం ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారికి స్వాగతం పత్రం సమర్పించింది. స్వాగతపత్రంలో ప్రస్తుతం వర్తకులు పడుతున్న యిబ్బందులు వివరించబడినవి. మంత్రి బ్రహ్మానందరెడ్డి, వర్తకుల యిబ్బందులు తొలగించటానికి ప్రభుత్వం తప్పక కృషి చేస్తుందని చెప్పారు. సభకు కౌన్సిల్ సభ్యుడు శ్రీ సైదా వెంకటనారాయణగారు అధ్యక్షత వహించారు.

వివిధ రంగుల 1959 క్యాలెండరు కొంతకాలము వరకు ప్రతి బర్నాల్ ట్యూబ్‌తోను

ఉచితము

కాలుట, గాయములు, చిన్న చిన్న పుండ్లకు, కోతలు, దెబ్బ వ్యాధులు- కాలుట వీటికి ఆదర్శ ప్రాయమైన యాంటిసెప్టిక్ పూతమందు బర్నాల్

నూర్జహాన్ సెంట్సు

వర్తకులు పరిమళమందులు అన్నిచోట్ల దొరకును

దేవరపల్లి సత్యనారాయణరావు, కాకినాడ

పెరీరావారి

GLOW LINIMENT

గ్లో లినిమెంట్

మెడ నొప్పులు మడమ బెణుకు నొప్పులను

చిటికలో మటు మాయము చేయును

ఒక్కసారి మీ అంతట మీరు వాడి చూడండి ఎంత శీఘ్రంగా దారుణమైన నొప్పులు పోతాయో మీకే తెలుస్తుంది అవసరానికి అనువుగా దగ్గర ఒక సీసా ఉంచండి

అతిగాంభీర్యము అమూల్యము

ఏల్ ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి

భారత దేశమంతటా స్టాకిస్టులు కావలెను

WFZ-8 TG

"నిరాడంబరమైన సేవా పరాయణుడు"

శాసన సభ్యుడు శ్రీ జి. రామిరెడ్డిగారికి జోహార్లు

కర్నూలు, నవంబర్ 19— కర్నూలు తాలూకా రైతు ప్రముఖులు శ్రీ ఎల్. రామచంద్రారెడ్డిగారు శ్రీ జి. రామిరెడ్డిగారి స్మృతికి సంతాపం ప్రకటిస్తూ క్రింది విధంగా వ్రాస్తున్నారు:

"జి. రామిరెడ్డిగారు నంద్యాల తాలూకాలోని శ్రీమవరం గ్రామంలో 1917 లో జన్మించారు. కర్నూలు కోల్స్ హైస్కూలులో స్కూల్ ఫైనల్ వరకు విద్య నభ్యసించారు. వారి కుటుంబమంతా దేశసేవకై త్యాగం చేసినవారు. ఆయన సోదరుడు శ్రీ రామసుబ్బారెడ్డిగారు తాలూకా బోర్డు అధ్యక్షులుగా నంద్యాల తాలూకాకు మూడుసార్లు ఎన్నికైనారు. 1937లో రామిరెడ్డిగారు రాజకీయరంగంలో ప్రవేశించారు.

"1937 నుంచి 1940 వరకు రైతు కాంగ్రెసు అధ్యక్షులుగా వుండినారు. 1940లో జిల్లాలో కరవు ఏర్పడినప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పన్నులు యివ్వకుండా చేశారు. ఈ ఉద్యమాన్ని నందికొట్కూరు తాలూకాలో చేరుకున్న గ్రామంనుండి బయలుదేరదీశారు. 1940 లో వ్యక్తిగత సత్యాగ్రహము, 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. 1946 నుంచి 1948 వరకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగాను, 1949 నుండి 1952 వరకు జిల్లాబోర్డు సభ్యులుగాను వుండినారు. 1955 లో ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ్యునిగా ఎన్నికైనారు.

"ఆయనకు ఎనిమిది మంది బిడ్డలు, అందులో నలుగురు మగపిల్లలు, నలుగురు ఆడపిల్లలు. గత 7 వ తేదీన కర్నూలు ఆసుపత్రిలో చేరి 16 వ తేదీన మరణించారు. ఈయన నిరాడంబర జీవితం కలవాడు. ఉదార స్వభావుడు. ఈయన మరణం జిల్లాకు తీరని నష్టం కలిగించింది. రైతుల బాంధవుడని చెప్పక తప్పదు. ఈయనకు ఆత్మశాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నాను."

* * * *

కర్నూలు జిల్లా మహిళా కాంగ్రెస అధ్యక్షురాలు శ్రీమతి వై. వి. శేషమ్మగారు శ్రీ రామిరెడ్డిగారు అకాల మరణానికి మహిళా కాంగ్రెసు తరఫున సానుభూతి ప్రకటించారు. (మ.వి.)

శాసన సభ్యుడు శ్రీ జి. రామిరెడ్డి గారి మృతికి సంతాపం

ఆళ్లగడ్డ, నవంబర్ 18—స్థానిక శాసన సభ్యులు శ్రీ సి.పి. తిమారెడ్డి, తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. పుల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్.వి. శేషాద్రిగార్లు శ్రీ జి. రామిరెడ్డిగారి మరణానికి ఆశ్చర్యం ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ క్రింది విధంగా వ్రాస్తున్నారు:

"రామిరెడ్డి మా తాలూకాకు అతి సన్నిహితులు. వారు మాకు అన్నివిధాల చేదోడు వాదోడుగా వుంటూ సలహాలు, సహకారం యిచ్చేవారు. అలాంటి వ్యక్తి అనుకోకుండా అదృశ్యం కావడం మా అందరి దురదృష్టం. ఆయన వయస్సు 41 సంవత్సరాలు. ఇంత చిన్న తనంలోనే ఎంతో గొప్ప సేవ చేయగలిగారు. వారి ఆత్మ శాంతికై అందరూ ప్రార్థించాలని కోరుతూ దేవుని ప్రార్థిస్తున్నాము". (మ. వి.)

శ్రీ గౌతు లచ్చన్నగారి సానుభూతి ప్రకటన

నెల్లూరు, నవంబర్ 19—శాసన సభ్యులు శ్రీ జి. రామిరెడ్డిగారి అకాల మృతికి శ్రీ గౌతు లచ్చన్న (యం. ఎల్. ఏ) గారు సంతాపం ప్రకటిస్తూ ఇలా తెలియజేస్తున్నారు:

"ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడు శ్రీ జి. రామిరెడ్డిగారి అకాల మరణ వార్త పత్రికలలో చూచి నిర్ఘాంతపోయాను. దాదాపు 20 సంవత్సరాలుగా ఆయన నాకు మిత్రుడు. ఆయన తన జీవితమంతా గ్రామీణ పేద ప్రజల అభివృద్ధికొరకే వినియోగించారు. భారతదేశ స్వాతంత్ర్యంకొరకు ఆయన గొప్ప త్యాగం చేశారు.

"క్విట్ ఇండియా సమయం వచ్చినప్పుడల్లా ఆయన రాయలసీమలో కిసాన్ ఉద్యమానికి నాయకత్వం వహించి ఉద్యమాన్ని ముందుకు నడిపేవారు. ఆయన భయ మన్నమాట ఎరుగరు. ఆయనది బుజువర్తనం. శ్రీ రామిరెడ్డిగారు పోవడం గ్రామీణ పేద ప్రజల సేవకు ప్రముఖుడు చనిపోవడం. ఆయన లేని వెలితి తీరడం కష్టం. ఆయన మృతి మిత్రులకు పెద్దకొరత. ఆయన కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తున్నాను."

రాజమండ్రిలో స్కౌటుల, గైడ్ల ప్రదర్శనం

రాజమహేంద్రవరం, నవంబర్ 19—భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాజమండ్రి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యాన 15 వ తేదీన స్థానిక వీరేశలింగం హైస్కూలు గ్రౌండ్సులో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ల ర్యాలీ ప్రదర్శనం జరిగింది.

రాష్ట్ర అసోసియేషన్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ అవసరాల రామారావు (యం. యల్. సి.) గారు సభకు అధ్యక్షతవహించారు. వివిధ ప్రదర్శనలను గురించి ఆచార్య దామెర్ల వెంకట్రావు, ఏ. రంగారావు (జిల్లా అసిస్టెంట్ స్కౌట్ కమిషనర్), శ్రీమతి అద్దేపల్లి వివేకానందదేవి గార్లు ప్రసంగించారు.

ఈ ప్రదర్శనంలో 300 మంది స్కౌట్లు, 100 మంది గైడ్లు పాల్గొన్నారు. అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ శ్రీ సి. యల్. నారాయణగారు ర్యాలీ ఆఫీసర్‌గా పని చేశారు.

జిల్లా కార్యదర్శి శ్రీ కె. కామేశ్వరరావుగారి వందనాలతో కార్యక్రమం ముగిసింది.

కాకినాడ మునిసిపల్ కౌన్సిల్ ఆధ్వర్యాన 14 వ తేదీన ప్రపంచ బాలల దినోత్సవం జరుపబడింది. చెయిర్మన్ శ్రీ దంటు భాస్కరరావు ఈ ఉత్సవ సభకు అధ్యక్షత వహించారు. విద్యార్థుల మధ్య ఆటల పోటీలు జరిగినవి. పోటీలలో నెగ్గిన వారికి బహుమతులు పంచబడినవి.



స్టేట్ పోలీసు, అగ్నిమాపక దళాల రెండవ పోటీల సందర్భంలో గెలుపొందినవారికి గత 15 వ తేదీన హైదరాబాద్‌లో జరిగినసభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి సతి శ్రీమతి నాగరత్నమ్మ గారు బహుమతులను పంచిపెట్టారు

అలసాని పెద్దన కవితా రచనలోని వైశిష్ట్యం

కర్నూలు ఆంధ్ర సంస్కృతి ఉత్సవాలలో శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులుగారి వివరణ

(మన విలేకరి)

కర్నూలు, నవంబరు 18—కర్నూలు ఉస్మానియా కళాశాల తెలుగు భాషా సమితి ఆధ్వర్యాన ఆంధ్ర సంస్కృతి మహోత్సవాలు గత 14 వ తేదీనుంచి 16 వ తేదీవరకు స్థానిక కళాశాలలో జరిగాయి. ఇతర ప్రాంతాలకు చెందిన కవులు, పండితులు పలువురు ఉత్సవాలలో పాల్గొన్నారు.

మొదటి రోజు సభకు స్థానిక జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీ పాదసినాకపాణిగారు ప్రారంభోత్సవం చేశారు. ఆయన తన ప్రసంగంలో తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వంకంటే కవులు ఎక్కువ శ్రద్ధవహించాలన్నారు.

ఈ సంస్కృతీ ఉత్సవాల ఉపాధ్యక్షులు శ్రీ మేడూరు దీక్షతులు వెంకటసుబ్బయ్యగారు ప్రసంగిస్తూ తెలుగు వెలుగుకు విద్యార్థులు పాటుపడాలన్నారు. సభకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గాలి నారాయణరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ జి. యస్. యస్. ఆచార్యగారు ఉపన్యసించారు.

రెండవరోజు సభకు శ్రీ యస్. వి. కృష్ణమూర్తిగారు అధ్యక్షత వహించారు. శ్రీపుట్టపర్తి నారాయణాచార్యులు (కడప) మహాకవి పెద్దన జయంతి ప్రారంభిస్తూ ఇలా చెప్పారు:—

"పెద్దనామాత్యులు రాయల అష్ట మంత్రులలో ఒకరు. ఆయన రాయచూరు యుద్ధంలో కత్తికట్టి పోరాడినవాడుకూడా. సంస్థానాధిపతులలో ఒకడు. ఆనాటి రాజకీయాలలో ఎక్కువ సంబంధం పెట్టుకున్నాడు. గొప్ప కవులలో అతడు ఒకడు. గొప్ప పండితుడు. ఆయన కవిత్వం ఆయనే చెప్పినట్లు 'చతుర రచన'.

"భట్టబాణుని ప్రభావం ఆయన మీద కూడా ఎక్కువగా కనపడుతుంది. వాల పరిత్యం కలవాడు. ఇతరులు బ్రహ్మాండంగా వర్ణించే సన్నివేశాలను ఆయన ఎంతో క్లుప్తపరుస్తారు. అరుణాస్పద పట్టణాన్ని రెండు పద్యాలలో మాత్రమే పెద్దన వర్ణించి ముగించినాడు. అట్లే వరూధిని ప్రవరుని చూచినప్పుడు అతని రూప సంపదను ఎక్కువగా వర్ణించలేదు. అటు రాజమర్యాదలు, ఇటు మధ్య తరగతి జనాన్ని, జీవితాన్ని పెద్దన స్పష్టంగా వర్ణించి చెప్పినాడు. గంధర్వులు, దేవతలు వీరి హంగామాకూడా వస్తుంది. నాల్గవ ఆశ్వాసంలో వేట వర్ణనవుంది. అందులో కొంత బోయలు మొదలైనవారి జీవిత పద్ధతి వర్ణింపబడింది. ఇంతకు ఆనాటి కవులు సామాన్య ప్రజా జీవితంపై ఎక్కువ దృష్టి పెట్టినట్లు కానరాదు. అలా తన దృష్టిని నిక్షేపించినవాడు వేమన ఒకడే కనబడుతాడు.

"పెద్దనకు సంగీతం కూడా బాగుగా వచ్చును. ఆనాటి కవులంతా సంగీత సాధన చేసినవారే. లలితమైన వీణా సాధన పెద్దన చేసివుంటాడు. ఆనాటి కవులకు యితర భాషలలో కూడా సంబంధాలు వుండేవి. వారి దృష్టి ఉత్తమ సాహిత్యాన్ని ప్రేమించడమే. పెద్దనకు కన్నడం లోను, తమిళంలోను ప్రవేశముండివుంటుంది. అతడు సృష్టించిన వరూధిని తెలుగు సాహిత్యానికి ఒక అలంకారం. అతడు సృష్టించిన వరూధిని తెలుగు సాహిత్యానికి ఒక అలంకారము.ఇతర ఏ సాహిత్యాలలోను ఆమెకు అంత ప్రాశస్త్యం లేదు.ముక్కు తిమ్మన్నగారు కొన్ని పద్యాలు వరూధినిపై వ్రాశారు. యింకా యితరులు ఎవ్వరూ ఆమెను కవితా వస్తువుగా స్వీకరించినట్లు కనబడదు.ఆమె ఒక అపూర్వ వ్యక్తి. ఆకవి కూడా అపూర్వవ్యక్తి.

"తెనుగులో ప్రబంధయుగాలు పునాది వేసినవారెవరనే విషయంలో అభిప్రాయభేదాలున్నాయి నన్నెచోడుడు ప్రబంధ కవులలో మొదటివాడు. అని కొందరు, పినవీరభద్రుడు మొదట ప్రబంధ కవి అని మరికొందరు అంటారు. శ్రీనాథుడు ప్రబంధకవి అనేవారుమూ లేకపోలేదు. కాని,నిజం చెప్పవలసివస్తే పెద్దనే ప్రబంధ కవిత్వానికి పునాది వేసినవాడని ఒప్పుకోవలసి వస్తుంది. రస దృష్టిలో అంత గొప్ప గ్రంథము మరిలేదు. పను విచిత్రకారుడు కూడా పెద్దనవలనే ప్రాయిశానికి పూనుకున్నాడు. కాని, అతని వ్యుత్పత్తి ముందుకు వచ్చినంతగా కవిత్వముురాలేదు. గిరిక దేవికూడా ఒక అపూర్వవ్యక్తి. కాని ఆమె గొప్ప పండితురాలు. వరూధినియే హృదయవాదిని దారు. చక్కని సంస్కారం పెద్దనలో అడుగు అడుగునా కనబడుతుంది. ఆనాటివారికి స్త్రీ ఒక భోగ్యవస్తువు. వారికి ఎప్పుడు స్త్రీలు జ్ఞాపకం వచ్చినా వెకటటించికి ప్రయోగం లయినవారిలాగే కనబడుతారు. అందుకే శిశువులను సుంకల వారు హృదయంగమముగా వర్ణించిన ఘట్టాలు ప్రబంధ కవిత్వంలో చాల తక్కువ. వారి పిడ్డలుకూడా ఏదో వింత వయ్యారంగా

తెలుగునాడు

రాజమహేంద్రవరం

రాజమండ్రిలోని ఉచిత ప్రసూతి వైద్యాలయ వ్యవస్థాపకులు స్వర్గీయ దంగేటి నారాయణస్వామిగారి జ్యేష్ఠ పుత్రుడు శ్రీ దంగేటి సత్యనారాయణమూర్తిగారు లండన్‌లో ఎలక్ట్రోనిక్స్ కోర్సులో ఉన్నత శిక్షణనుపొంది తిరిగివచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రసూతి వైద్యాలయ నిర్వాహకులు అల్పాహారవిందు చేశారు. శ్రీ నారాయణస్వామిగారి గుణగణాలను ప్రశంసిస్తూ, ఆయన కుమారుడైన శ్రీ సత్యనారాయణమూర్తిగారు విదేశంలో విద్య నభ్యసించివచ్చినందుకు అభినందిస్తూ ఆస్థానకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి, శ్రీయుతులు చేబోలు చిన్నయ్యబ్రహ్మం, పురాణపండ రామమూర్తి, మొండ్రేటి లక్ష్మీపతి, ముత్తంగి జగ్గారావు, వాక అప్పలస్వామి, వనం నాగేశ్వరరావు, చిట్టూరి ప్రభాకరచౌదరి, దామెర్ల వెంకట్రావు, కె. వి. రత్నం, మామిడి అప్పారావు, శ్రీమతి నాళం సుశీలమ్మ ప్రభృతులు మాట్లాడారు. శ్రీ నప్పా సూర్యనారాయణగారి వందనాలతో సభ ముగిసింది.

స్వర్ణ

వేటపాలెం బ్లాక్ నందున్న స్వర్ణ గ్రామంలో వేటపాలెం బ్లాక్ డెవలప్‌మెంటు కమిటీ ఆధ్వర్యాన ఒక విశాల సహకార సంఘం స్థాపించబడింది. సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ జి. వి. శ్రీనివాసులు నాయుడుగారు సహకార సంఘమునకు ప్రారంభోత్సవం గావించారు. బ్లాక్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావుగారు, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ యార్లగడ్డ నాగభూషణరావు చౌదరిగారు సహకార సంఘ ప్రాముఖ్యం గూర్చి ఉపన్యసించారు. వేటపాలెం బ్లాక్ వారు రిజిస్టరు చేయించిన సహకార సంఘములలో యిది మూడవది.

పెదకళ్లేపల్లి

ఈ గ్రామంలో యువజన కాంగ్రెస్ సంఘం ఆధ్వర్యాన నిర్మింపబడిన కాంగ్రెస్ ఆఫీసు తెరువబడిన సందర్భంలో శ్రీ సుసర్ల కృష్ణమూర్తిగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. శ్రీ మండలి వెంకటకృష్ణారావు (ఎం.పి.) శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య (ఎం. ఎల్. ఏ.) గారలు 'ప్రభుత్వ విధానం—ప్రణాళికలు' గూర్చి ఉపన్యసించారు. యువజన కాంగ్రెసు సంఘం అధ్యక్షునికే అభినందన సమర్పణ జరిగింది. తరువాత సంఘ సభ్యులు 'పాలేరు' నాటకం ప్రదర్శించారు.

నండూరు

నండూరు సకలార్థ సాధక గ్రామ సహకార పరపతి సంఘ సమావేశం ఆదివారం శ్రీ వడ్లమూడి లక్ష్మీనారాయణ గారి అధ్యక్షతన జరిగింది. నూతన పాలకవర్గం ఎన్నుకోబడినది. అధ్యక్షుడు: శ్రీ తాడేపల్లి లక్ష్మీ నరసింహమూర్తి; కార్యదర్శి: పిశుపాటి కామేశ్వరరావు; శ్రీయుతులు అన్నంరాజు శివరామకృష్ణ శర్మ, తాడేపల్లి వెంకటాచలపతి శాస్త్రి, సారి కోటయ్య గార్లు పంచాయతీదార్లుగా ఎన్నిక అయ్యారు.

తెలుగు కవులకు అర్థము అయినది. రాక్షసుని మీదకు భయపడి పరుగెత్తిపోతూవుండే మనోరమ వర్ణించే సందర్భంలో పెద్దన ఎంతో శృంగార, రసభూయిష్ఠంగా చెప్పుతాడు. ఈ అలవాటునకు వారిని నిందించి మనకు లాభం లేదు. ఆ సమాజం అభిరుచే అలాంటిది. దానికి చారిత్రకమైన కారణాలు అనేకమున్నాయి. శ్రీ కృష్ణదేవరాయులు ఆనాటి రాజులలో సహృదయుడు. ఆయన తన కవులకు ఒక ప్రత్యేకమైన స్వాతంత్ర్యాన్ని కల్పించారు. తమ అభిప్రాయాలు ధైర్యంగా చెప్పుకొనే స్వాతంత్ర్యము వుండేది. దానికి ప్రతీకమే పెద్దనామాత్యుడు. తెనాలి రామలింగ దంతటి వానినికూడా ఓర్చుకొనే ఔదార్యం నాటి రాజులకు ప్రజలకు వుండేది. ఆ భావ స్వాతంత్ర్యము మను చరిత్రలో కొంత కనపడుతుంది. గర్వపడదగిన తెలుగు కావ్యాలలో మను చరిత్ర ఒకటి".

తర్వాత విద్యార్థులు కావ్యపఠనము చేశారు.

మూడవనాటి కార్యక్రమం

మూడవరోజు కార్యక్రమానికి ఉదయం శ్రీ సి. లక్ష్మీకాంతమ్మగారు అధ్యక్షత వహించారు. శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రిగారు కవి సమ్మేళనము గురించి మాట్లాడారు. శ్రీ నండూరి రామకృష్ణమాచార్యగారు కూడా ప్రసంగించారు. సాయంత్రము శ్రీ యల్. బుల్లెయ్యగారు అధ్యక్షత వహించారు. సాహిత్య పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కుమారి యస్. ... బహుమతులు బహూకరించారు. ... శ్రీ కె. ... (...), శ్రీ పి. ... (...) గెలుపొందిరి. శ్రీ ... అంజనయ్య, శ్రీ ఏ. ... ప్రసంగించారు. (మ. వి.)

అల్లూరు

కోవూరు తాలూకా అల్లూరు గ్రామంలోని 'గాంధి సంఘం'లో గత వారం జిల్లా ఐక్య ప్రజా ఉద్యమ కార్యకర్త శ్రీ కత్తుల రమణయ్యగారు సభ జరిపి, ఏనాది, ఎరుకల తదితర జాతులవారికి ప్రభుత్వం గృహవసతులు కలిగించవలెనని కోరారు. తర్వాత ఆంధ్రరాష్ట్ర ఆదిమజాతి సేవక సంఘం తరఫున అచ్చటి ఏనాది కుటుంబాల వారికి 4 బస్తాల బియ్యం, మిరపకాయలు, చింతపండు, పాలపొడి పంచిపెట్టబడినవి.

బాల బాలికలకు శ్రీ బి. వి. నరసింహారావు సేవ

ఏలూరు సన్మానసభలో ప్రశంస

ఏలూరు, నవంబర్ 18—ఏలూరు బాలానంద చతుర్థ వార్షికోత్సవం 14 వ తేదీన ప్రపంచ బాలల దినోత్సవాన్ని, నెహ్రూ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని వై. ఎస్. హెచ్. ఏ. కళాక్షేత్ర భవనంలో జరుపబడింది.

సన్మాన సభా కార్యక్రమములో అనేక మంది బాల బాలికలు, వారి తల్లి దండ్రులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. స్థానిక స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ దేశిరాజు సత్య సుబ్రహ్మణ్యం (ఎం. ఎల్. సి.) గారు జాతీయ పతాక ఎగురవేశారు. అనంతరం శ్రీ సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది.

మొదట శ్రీ తూము వెంకటేశ్వరరావు సదస్యులకు స్వాగతం చెప్పారు.

నెహ్రూ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలానందం తరఫున సంగీత నాటక అకాడెమీ సభ్యులు శ్రీ బి. వి. నరసింహారావుగారికి సన్మానం చెయ్యబడింది. బాలలకు వారు చేస్తున్న సేవను కొనియాడుతూ అధ్యక్షులు ప్రసంగించారు. శ్రీ నరసింహారావుగారికి నృత్యగానాలతో స్వాగతం చెప్పి, సన్మాన పత్రం, పండిత శాలువ బహూకరించి, బాలలు పూలమాలలు మెడలో వేశారు.

ఉపన్యాసకులు శ్రీ నరసింహారావుగారికి పిల్లల యెడ గల అభిమానాన్ని కళలపై వారికున్న శ్రద్ధను ప్రశంసించారు. ఈ సందర్భంలో ఆయన బాలానంద ప్రచురణ శాఖవారికి యిచ్చిన "బాలల పండుగ" (బాలగేయములు) ఆవిష్కరణ కూడా జరుపబడింది.

సన్మానానికి శ్రీ బి. వి. నరసింహారావుగారు సమాధానమిస్తూ భారతజాతి మనుగడకు ఆధారభూతులైన శ్రీ నెహ్రూ జన్మ దినోత్సవం రోజున బాలలు తనను ఎంతోఆప్యాయంతో సన్మానించడం తమ కెంతో సంతోషకరమన్నారు. ఈ విధంగా సన్మానం ఎక్కడా పొందలేదని తాము యికముందు బాలసాహిత్యము ద్వారా బాలలకు ఇతోధిక సేవ చేస్తూ, తన జీవితము బాలలకు అంకితం చెయ్యడానికి సంకల్పించుకున్నామన్నారు.

అనంతరం స్థానిక కళాశాల లెక్చరర్ శ్రీ ముల్లంగి రామకృష్ణారెడ్డిగారు "ప్రారంభ విద్య" ఎడిటర్ శ్రీ సోరి రమణశర్మ, జిల్లా మహిళా సంఘాధ్యక్షులు శ్రీమతి మూలాల్పూరి యుక్కుమ్మ, శ్రీమతి రంజిని డేనియల్, చిరంజీవులు కె. మదన మోహన మాలవ్య, కె. రాంబాబుగార్లు ఉపన్యసించారు.

సభానంతరం ఏలూరు బాలానందం సభ్యులచే నృత్య, నాటక వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగినవి. బాలానందమునకు ఇతోధిక సహకారమిస్తున్న బాల రచయిత శ్రీ ఉపయుగిరిగారిని బాలలు పుష్ప మాలాంకృతుని చేసి గౌరవించారు.

బాల ప్రదర్శనల అనంతరం సంఘం అర్ధ నైజరు వార్షికోత్సవానికి తోడ్పడిన పుర ప్రముఖులకు కృతజ్ఞత తెల్పుతూ ఉత్సవంలో పాల్గొన్న పెద్దలకు అభివందనలు సమర్పించడంతో సభ ముగిసింది.

సంఘ సేవా సంస్థలకు విజ్ఞాపన

... నవంబరు 18—గాంధి ... ప్రచారశాఖ కార్యదర్శి ... ఇలా వ్రాస్తున్నారు:—

"... గాంధి ... 1959 ... డిసెంబర్ 31 వ తేదీలోగా మాకు అందజెయ్యవలసిందిగా కోరుతున్నాము."

గోహత్యా నిషేధం ఉద్యమం

హైదరాబాద్‌లో తిరిగి స్వామిజీ నిరాహార దీక్ష

హైదరాబాద్, నవంబర్ 23—స్వామి రామచంద్ర వీర్ తిరిగి గోహత్య నిషేధం సమస్యపై కాలనిర్ణయం లేకుండా నవంబర్ 18 వ తేదీన నిరాహారదీక్ష ప్రారంభించారు.

గోహత్య నిషేధం సమస్యపై స్వామిజీ నిరాహార దీక్ష వహించడం ఇది రెండవ పర్యాయం. క్రిందటిసారి ఆయన 41 రోజుల పాటు నిరాహార దీక్ష వహించి, ప్రదేశ్ కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డిగారి సలహాపై విరమించారు.

స్వామిజీ నేడొక ప్రకటనచేస్తూ గోహత్యను నిషేధించడానికి చర్య తీసుకొనడంలో కొన్ని వర్గాలు విద్వేషాలను కలిగించడం ద్వారా ప్రభుత్వానికి ప్రతిబంధకాలను కలిగిస్తున్న వన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని, రాష్ట్ర ప్రభుత్వాన్ని బలపరచడానికి తిరిగి నిరాహార దీక్షను ప్రారంభించినట్లు ఆయన తెలియజేశారు.

తను నిరాహారదీక్ష వహించిన కాలంలో ప్రదర్శనలు, ఆందోళనగాని జరపరాదని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాజోలు, నవంబర్, 19— చిరకాలంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యం క్రింద నడుస్తున్న సఖినేటిపల్లి ఫీల్డు లేబర్ కో—ఆపరేటివ్ సొసైటీ వార్షిక ఎన్నికలు 17 వ తేదీన జరుగగా కమ్యూనిస్టులు ఓడింపబడ్డారు.

శ్రీయుతులు గెడ్డం మహాలక్ష్మి(అధ్యక్షుడు), నల్లి బ్రహ్మానందం(కార్యదర్శి), మరియెడుగురు, పంచాయతీ సభ్యులుగా ఎన్నుకొనబడ్డారు. డబ్బును దుర్వినియోగపరచడమేగాక, లంక భూములు ఈ సొసైటీకి దక్కకుండ పాత పాలక వర్గం వ్యవహరించిన మీదట దానిని దింపివేయుటకు జరిగిన కృషి ఫలితంగా కాంగ్రెస్ పక్షుల ఎన్నిక సాధ్యమైనదటకూడా.

గుడివాడ మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

చెయిర్మన్ వైఖరికి నిరసనగా వాయిదా

గుడివాడ, నవంబర్ 19— గుడివాడ మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిన్న సాయంత్రం చెయిర్మన్ శ్రీ మున్నలూరి వెంకటనరసింహ బ్రహ్మానందంగారి అధ్యతను జరిగింది.

ఎజెండాలోని మొదటి అంశమైన కౌన్సిలర్ శ్రీ ఎస్. ఎస్. ఆర్. అంజనేయ శాస్త్రిగారిచే అడుగబడిన ప్రశ్నలకు అనగా స్థానిక హైస్కూలులో అదనపు సిబ్బందిని గూర్చి, పెన్షనర్ల రద్దుగావించు విధానంగూర్చి, ప్రభుత్వం వద్దనుండి వచ్చిన ఉత్తర్వులను అమలుజరిపే విధానం గూర్చి అడిగిన ప్రశ్నలకు చెయిర్మన్ స్వయంగా తయారుచేసిన సమాధానాలను చదివారు.

మధ్యలో డాక్టర్ శ్రీరాములుగారు యిప్పుడు మద్రాసు డిస్ట్రిక్టు మునిసిపాలిటీల చట్టాన్ని అనుసరించి కమిషనర్ విధులకు సంబంధించినవని, యివి సభలో చర్చించదగినవి కావని పాయింట్ ఆఫ్ ఆర్డర్ తెచ్చారు. దానిమీద చెయిర్మన్ శ్రీరాములుగారి అభ్యంతరానికి బలంగా చట్టంలోని ఏ సెక్షన్ ప్రకారం తెలియచేయనందుననూ, చెయిర్మన్ శ్రీరాములుగారి అభ్యంతరాలు అంగీకరించ దగవని త్రోసిపుచ్చారు. దానిపై ప్రశ్నలను అంగీకరించడంలోను వాటికి జవాబు లిచ్చుటలోను,ఆక్షేపణలను పరిష్కరించడంలోను చెయిర్మన్ అశాస్త్రీయ పద్ధతులవలంబిస్తున్నారని నిరసనగా సమావేశం వాయిదా వేయవలసిందని తీర్మానాన్ని ప్రతిపాదించగా శ్రీ బి. సుబ్బారావు బలపరిచారు.

సమావేశాన్ని వాయిదా వేయకూడదని శ్రీ మువ్వల అప్పలస్వామిగారు ప్రతిపాదించగా శ్రీ అంజనేయ శాస్త్రిగారు బలపరిచారు. సమావేశం వాయిదా వేయుటకు అనుకూలంగా 14 మంది వోటు చేయగా వ్యతిరేకంగా 8 మంది ఓటు వేశారు. ఇద్దరు సభ్యులు హాజరుకాలేదు 67 సబ్జక్టులు చర్చించవలసి ఉన్నప్పటికీ ఒక్క అంశం తోనే సభ సమాప్తమైంది. దాదాపు రెండు గంటలసేపు చర్చ జరిగింది.

ఉద్యోగులు

హైదరాబాద్, నవంబర్ 22—శ్రీ కె వి ఎల్. నరసింహారావు మూడు సంవత్సరాలవరకు సికింద్రాబాద్‌లో రైల్వేల స్పెషల్ మేజిస్ట్రేట్‌గా నియమితులైనారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ టి. గోపాలకృష్ణారావుకు నవంబర్ 5 వ తేదీనుంచి మరి 30 రోజులపాటు సెలవు పొడిగింపబడింది. ఈయన సెలవులో ... అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ ఎం ... సిద్దిక్వీ అదే పదవిలో వుంటారు శ్రీ ఎం. ... సిద్దిక్వీ అసిస్టెంట్ సెక్రటరీగా వున్నప్పుడు అత్యవసర పద్ధతిపై కెంటరి రిజిస్ట్రార్ శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ వరూశ్లీ అదే పదవిలో వుంటారు.

వెనుక వరంగల్లు జిల్లాలో నరసంపేట ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పనిచేసే డిప్యూటీ కలెక్టర్ శ్రీ దిల్‌సుఖరామ్‌కు నవంబర్ 1 వ తేదీనుంచి ఒక నెల రోజులపాటు సెలవు పొడిగించబడింది.

హైదరాబాద్, నవంబర్ 21—వరంగల్లు జిల్లాలో మూడు రోజులు జరిగిన విద్వద్గోష్ఠిలో అధికారోత్పత్తికిగాను అప్పుగా యిచ్చిన మూడు లక్షల రూపాయలను గండ్లు పడిన చెరవుల మరమ్మతుకు, పాత చెరువులపూడికతీతకు చెరువు గర్భాలను అధికారం లేకుండా సాగు చేయడాన్ని నివారించడానికి వినియోగించాలని నిర్ణయించారు.

బుధవారంనాడు సమాప్తమైన ఈ గోష్ఠికి కలెక్టర్ శ్రీ మోసిన్ ఫకీర్ అధ్యక్షత వహించాడు పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, అధికారులు,అనధికారులు కూడా ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

అసమాన శ్రేష్ఠమైన రకము ✳



ది మ్యాఫత్‌లాల్ స్పిన్నింగ్ అండ్ మేన్యుఫేక్చరింగ్ కంపెనీ లిమిటెడ్—నాడియాడ్

SISTA'S-MS-18 TEL

ఈ యువకుడు ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు చెందిన ఒక 'మల్టీ పర్పస్ ప్రాజెక్టు' లో పని చేస్తున్నాడు ఈ బ్రహ్మాండమైన ప్రాజెక్టులు భారత దేశంలో విశాల భూభాగాలకి విద్యుచ్ఛక్తి, నీటిపారుదల సదుపాయం కలుగజేసి ప్రజలకు సిరి సంపదలు, ఆధునిక జీవన విధానం చేకూర్చాయి.

అతని సిగరెట్

సిజర్స్

Issued by The Imperial Tobacco Company of India Limited

SC/278

సుఖాంత చలన చిత్రము

దగ్గు తక్షణం ఆగిపోయింది

దగ్గు వాలా ఎక్కువైంది. కుతకుంచేర నుకొన్నాను. నరి మైన వనిచేశాను. గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ పెట్టికోసం నా మందుల వ్యాపారి వద్దకు వెళ్లాను. ఈ రుచియైన పెప్స్ బిళ్లలను చప్పరించు చుండగా, నా దగ్గు మాయమై పోయింది. 24 గంటలలో అందలి శమనకర ఆవిరులు క్రిములన్నిటిని ధ్వంసం చేసినవి. అప్పటినుండి గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్‌ను ఎల్లప్పుడూ దగ్గిరుంచుకుంటున్నాను

పెప్స్

గొంతు మరియు గుండె బిళ్లలు దగ్గులు, రొమ్ము పడిశెములు, గొంతు నొప్పులు, జలుబులు. మందుల వ్యాపారులందరి వద్దను దొరకును.

పి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.,

పోస్ ఏజంట్లు: వారా అండ్ కో., 6 నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3.

క్రీడాలోకం

హైదరాబాద్, మైసూర్ క్రికెట్ పోటీ

జూనియర్‌ల ప్రతిభ

మైసూరు, నవంబర్ 24—మూడు రోజులుగా ఇక్కడ జరుగుతున్న మైసూర్—హైదరాబాద్ జూనియర్ క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ పోటీలో ... హైదరాబాద్ ... మైసూర్ ... 103 పరుగులు చేసింది.

... హైదరాబాద్ ... ఇన్నింగ్స్ 160 పరుగులు ...

హైదరాబాద్: మొదటి ఇన్నింగ్స్ 160 (... —36, ... —35, ... —35, ... —38 ... 41 ...)

మైసూర్: మొదటి ఇన్నింగ్స్—అంతా ... 103 పరుగులు (... —36, ... —29 ...)

గుంటూరులో బాస్కెట్ బాల్ పోటీలు

అమెచూర్ అథ్లెట్ అసోసియేషన్‌చే నిర్వహణ

గుంటూరు, నవంబర్ 23—ఇక్కడ అమెచూర్ అథ్లెటిక్ అసోసియేషన్ డిసెంబర్ 23 నుంచి 26 వ తేదీ వరకు ఇక్కడ పురుషులకు, స్త్రీలకు, హైస్కూలు బాలురకు బాస్కెట్ బాల్ పోటీలు జరుపుతుంది.

ఈ పోటీలలో పాల్గొన గోరువారు డిసెంబర్ ... తేదీ లోగా దరఖాస్తులు పంపుకోవాలి.

50 కిలోమీటర్ల నడకలో రికార్డు

లక్ష్మణ్‌సింగ్ ప్రతిభ

అంబాలా, నవంబర్ 23—21 వ తేదీన ఇక్కడ ఆర్మీ డివిజనల్ అథ్లెటిక్ పోటీలలో నాయక్ లక్ష్మణ్ సింగ్ 50 కిలోమీటర్ల దూరాన్ని నాలుగు గంటల 45 నిమిషాల ... సెకండ్లలో నడిచి దేశం మొత్తానికి కొత్త ప్రమాణం స్థాపించారు.

పాత ప్రమాణం ... రెండు నిమిషాల 24.6 సెకండులు ఎక్కువ.

యోగ విద్యలో పరిశోధనలు

ప్రత్యేకసంస్థ అవసరంపై నాగపూర్ సభలో వివరణ

నాగపూర్, నవంబర్ 18—అఖిలభారత వ్యాయామ విద్యా మహాసభ సందర్భంలో 15 వ తేదీన ఇక్కడ జరిగిన యోగా స్పెషల్ కాన్ఫరెన్సుకు డాక్టర్ కె. డబ్ల్యు. ... (ఆంధ్ర) అధ్యక్షత వహించారు. ...

అఖిలభారత యోగ పరిశోధనా సంఘమునకు 9 స్థానములలో ఆంధ్ర ప్రదేశ్‌కు మూడు స్థానాలు లభించినవి. అధ్యక్ష స్థానం డాక్టర్ ... పొందారు. ...

ఆత్మకూరులో ఆటల పోటీలు

ఆత్మకూరు, నవంబర్ 18— కర్నూలు జిల్లా హైస్కూల్స్ అథ్లెటిక్ అసోసియేషన్ నంద్యాల జోన్ ఆటల పోటీలు ఆత్మకూరు పట్టణంలో నవంబర్ 9 వ తేదీ నుండి 14 వరకు జరిగినవి.

14 వ తేదీ సాయంకాలం జరిగిన సమావేశంలో ఆటల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చెయ్యబడింది. ...



ఫిలిప్స్ దీపములు పరికరములతో కలిసి మీ పనిని తేలికపరచును



ఫిలిప్స్ నాణ్యమైన వస్తువులను సరియగు ధరలకు కొనుడు

PHILIPS ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్ P 3021

1958-59 లో మీ అదృష్టము

మీ పేరు, అడ్రసు, ఒక పుష్పం పేరు పోస్టుకార్డుమీద వ్రాసి పంపండి. రు. 1—4—0 లకు (పోస్టేజి అదనం) రాబోవు 12 నెలలకు మీ జీవిత ఫలితములు, వ్యాపారంలో లాభనష్టములు, వివాహము, ... వ్రాసి పంపెదను. ...

Pt. DEV DUTT SHASTRI,

RAJ JYOTISHI, (M-13), Jullundur City.



నవంబరు 3 వ తేదీన పారిస్‌లో మిత్రరాజ్యసమితి నూతన ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి సమితి అధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్, సమితి ప్రతినిధులు వెళ్లుతున్నప్పటి ఫోటో

నవంబరు 4 వ తేదీన పారిస్‌లో ప్రపంచ విజ్ఞాన సమితి సమావేశానికి ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ అధ్యక్షత వహించారు

బెళ్గాములో కన్నడిగులపై రాళ్లు, చెప్పులు ప్రయోగం: 12 మందికి గాయాలు

బెల్గాం, నవంబర్ 23— బెళ్గాము, కార్వార్ జిల్లాలకు చెందిన కన్నడిగులు లింగరాజ్ కాలేజిలో ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో పాల్గొనడానికి వెళ్తుతూ వుండగా వారిపై కోపోద్రేకులైన ఒక గుంపు రాళ్లు, చెప్పులు రువ్వినందున 12 మందికి పైగా గాయపడ్డారు. బహిరంగ సభకు వెళ్తుతున్న కన్నడిగులను కొందరిని పట్టుకొని ఈ గుంపు కొట్టింది కూడా.

... 30 మందికి పైగా ...

... పోలీసులు లాఠీచార్జి చేశారు. ... లాఠీచార్జిలో దాదాపు 12 మందికి గాయాలు తగిలినవని తెలుస్తున్నది. పోలీసుల జోక్యం కల్పించుకొన్న తర్వాత పరిస్థితి అదుపులోనికి తేబడింది.

బొంబాయి — మైసూరు సరిహద్దు వివాదాల విషయమై ...

రోదసీ కుహర పరిశోధనలు

అంతర్జాతీయ సహకార సాధనకు

18 రాజ్యాల కమిటీని సమితి స్థాపించాలని ప్రతిపాదన

... 18 రాజ్యాలతో ... 17 రాజ్యాలు ...

... 20— 5,000 ...

వాణిజ్య వీథి

నగరను రేటు

మద్రాసు, నవంబర్ 24—

	రూ. అ. పై.
...	75- 0-0
... బంగారం	115-10-0
... బంగారం	113-12-0
వెండి 100 తులాల	193- 8-0
వెండి ... 1-కి	1-15-0

వేరు సెనగ గింజలు

(531 ...) ... 170 00

... వెల రేటి జేం 1కి

ఎక్సయిజు డ్యూటీ రూ. 25/-

వేరుసెనగ నూనె బజారు ధర:—

3% ఎస్. ఎస్. ఎ. రేటి (...) 340.00

ఆముదం 500 ... 20.00

కొబ్బరినూనె 37½ ...

ఎం. ఎ. ... 41.00

... 40.00

వంచదార

(... (2 కట్.)

... రూ. 107.0

... రూ. 106.7

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 24—

	రూ. అ. పై.
వెండి 100 తులాలు రెడీ	190-3-0
వెండి 100 తులాలు ఫార్వర్డ్	191-4-0
బంగారు రెడీ	113-12-0
„ ఫార్వర్డ్	113- 6-0
...	73- 4-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబర్ 24—

	రూ. న. పై.
వెండి 100 తులాలు రెడీ	187 37
„ „ „ ఫార్వర్డ్	187 62
... బంగారం రెడీ	115 ...
...	74 50

ఆపోని మార్కెట్

ఆపోని, నవంబర్ 24

వేరుశెనగ:— ... 166 0

... 15 48

... 14 36, ... 14 54.

... 6-11 0

... 6-10 0

... 274-0-0.

1958 నవంబర్ 25, మంగళవారం

విలంబినామ సంవత్సర కార్తీక శుద్ధ చతుర్థి

... 12-23 ...

... 1-42 ... 3-20 ...

అమెరికన్‌ల స్వభావం

వాణిజ్య ప్రతినిధివర్గ నాయకుని సూచన

ఆగ్రా, నవంబర్ 23—"అమెరికన్‌లు ... అమెరికా వాణిజ్య ప్రతినిధి వర్గ నాయకుడు ... అన్నారు.

...

మేనర్స్ గ్రైప్ మిక్శ్చర్ యివ్వండి

మంచి శరాలలో శ్రేష్ఠమైన యీ చిహ్నం చూడండి ఇది మేనర్స్ ఉత్పత్తి



GEOFFREY MANNERS & CO. PRIVATE LTD

BOMBAY • DELHI • CALCUTTA • MADRAS

ఎల్లప్పుడూ సూపర్ పవర్ బ్యాటరీలనే కొనండి



... సూపర్ పవర్ బ్యాటరీలు ...

SUPER POWER BATTERIES INDIA, PRIVATE LTD.,

Krishna Niwas, Charni Road Corner,

New Queen's Road, BOMBAY-4.

మిక్కిలి ఆదాయకరం!

కుటుంబం మొత్తానికి ఒకే ఒక టాల్క్ పౌడర్

ప్రొటెక్స్

సర్వోపయోగమైన టాయిలెట్ పౌడర్

టి.వి.ఎస్. వారిచే రీట్రెడ్ చేయబడ్డ టైర్లు ఎంత మోటుగా వాడినా తట్టుకుంటాయని 1,65,000* టైర్లు రుజువు చేసినవి

మంచి రీట్రెడింగ్ అంటే, అరిగిపోయిన టైరు మీద ఒక ట్రెడ్‌ను తగిలించడం మాత్రమే కాదు, టైరును పరీక్ష చేయడానికి, ప్రాసెస్ చేయడానికి, టైరు లోపలి భాగాన్ని బలపరచడానికి, తరువాత వరుసగా ట్రెడ్ వేయడానికి, ఈ పనులకన్నిటికి బహుళమైన యంత్రాలు కావాలి. ఈవిధంగా రీట్రెడ్ చేయబడ్డ టైరుమాత్రమే, క్రొత్త టైరునుంచి మీరు ఆశించేటంత ఎక్కువ మైలేజీని ఇవ్వగలదు.

*టి వి ఎస్ వారు 1,65,000 టైర్లకుపైగా రీట్రెడ్ చేశారు. 1943లో కంటె ఈనాడు వీరు అయిదు రెట్లు అధికంగా రీట్రెడింగ్ చేస్తున్నారు. వీరి సర్వీసులో కాతాదారులకు ఎంత నమ్మకమున్నదో దీనినిబట్టి తెలుస్తుంది!



● రీట్రెడ్ సామగ్రికి గాలి తగిలితే అది పాతబడిపోతుంది. అందువల్ల టి వి ఎస్ లో ఇది ఎయిర్ కండిషన్ చెయ్యబడ్డ ప్రత్యేక గదిలో జాగ్రత్త చేయబడుతున్నది.



● కోతలను, ఇతర దెబ్బలను ఒక ప్రత్యేక యంత్రంమీద శాస్త్రీయంగా మరమ్మతు చెయ్యబడుతున్నది. ఈ పద్ధతివల్ల టైరుకు మొట్టమొదట వున్న బలం పొందగలిగి తిరిగి నేకూరుతుంది.

టి వి ఎస్ వారు మాత్రమే మీకు ఈ ప్రయోజనాలన్నీ కల్పించగలరు.

1. దీర్ఘకాలం మన్నేందుకు అదనంగా మందమైన రీట్రెడ్ రబ్బరు వేయబడుతుంది.

2. టైరు జారిపోకుండా అంచులలో ట్రెడ్ వేయబడుతుంది.

3. అతుకులు లేకుండా, అవిచ్ఛిన్నమైన ట్రెడ్ వేయబడుతుంది.

టి వి ఎస్ వారు సదరన్ రోడ్‌వేస్ సర్వీస్ ద్వారా 201 స్టేషన్లనుండి రవాణా వార్తలు తెచ్చి, మీ టైర్లను పట్టుకువెళ్లి, రీట్రెడ్ చేసి, తిరిగి మీకు బట్వాడా చేస్తారు.

TVS సుందరం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

పుదుక్కోట & మద్రాసు (టి వి ఎస్ యూనిట్)

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 267
6 పేజీలు: వెల పది నయాపైసలు
మద్రాసు: బుధవారం
26-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

808232

రెండున్నర లక్షల డాలర్ల పట్టు దుప్పటి

న్యూయార్కు, నవంబరు 23— 24 అడుగుల పొడవు, 15 అడుగుల వెడల్పుకల చేనేత పట్టు జరీదుప్పటి 2,50,000 డాలర్లకు అమ్మకానికి వున్నది. న్యూయార్కు కంపెనీ ఒకటి "న్యూయార్కు టైమ్సు"లో ఒక ప్రకటనలో ఆశ్చర్యము వెలిబుచ్చింది. ప్రపంచంలో మరెక్కడా ఇట్టి దుప్పటి లేదని చెప్పినది కూడా. 1921 లో ఇస్తాంబుల్‌లో దీనిని ఒక అమెరికన్ కొన్నాడట. అనుగుణ చేనేత పనివారు 10 సంవత్సరాలు శ్రమించి ఈ దుప్పటిని రమణీయంగా తయారు చేసినారట.

బెర్లిన్‌నుంచి నిర్గమనానికి బ్రిటన్, అమెరికాల వైముఖ్యం

జర్మనీ ప్రజలకు అంగీకారం కాగల విధంగా జర్మనీ సమస్య పరిష్కరించబడేవరకు

తాము వైదొలగబోమని అమెరికా ఉపాధ్యక్షుని ప్రకటన

బ్రిటన్ కూడా ఈ వైఖరినే వహించగలదని నిక్సన్ సూచన

లండన్, నవంబరు 25—

జర్మన్ ప్రజలకు అంగీకారం కాగల విధంగా జర్మనీ సమస్య పరిష్కరించబడేవరకు తాము బెర్లిన్‌లో వుండటానికే నిర్ణయించుకొన్నట్లు యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వం స్పష్టీకరించిందని, వాని వైస్-ప్రెసిడెంట్ శ్రీ రిచర్డ్ నిక్సన్ నేడు యిక్కడ పేర్కొన్నారు.

నాయకుల రోజులలో బ్రిటన్ సందర్శనకై వచ్చిన శ్రీ నిక్సన్ ఈరోజు [illegible] ఇలా అన్నారు:

"ఇవి నిర్దిష్టమైన ఆశయాలు, సునిశ్చిత విధానము. [illegible] ఉభయ ప్రభుత్వాలు ఒకే విధానాన్ని అనుసరించగలవని నేను నమ్ముతున్నాను."

జర్మనీకు వ్యతిరేకంగా సోవియట్ యూనియన్ [illegible] శ్రీ నిక్సన్ ఇలా అన్నారు:

"స్వతంత్ర ప్రపంచ రాజ్యాల పట్టుదలను [illegible] దృఢతరమైన సంకల్పబలాన్ని ప్రదర్శించవలసిన అవసరమని నేను తలపోస్తున్నాను.

"ఇక ఆంగ్లో—అమెరికన్ సంబంధాల మాట. బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్, మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, శ్రీ జాన్‌ఫాస్టర్ డల్లెస్ అమెరికా విదేశాంగమంత్రి ల విశ్వాసం ఫలితంగా బ్రిటన్, అమెరికాలు నేడు ఏది బహ్మశుల్లో లేవు. [illegible] పరస్పరాంగీకృతమైన ఐక్యత ఉద్దేశ్యాలను పెంపొందించుకొని వున్నవి."

అమెరికాకు, వాని యూరోపియన్ మిత్ర రాజ్యాలకు మధ్య గల సంబంధాలను వివరిస్తూ వాటి మధ్య ఏమైనా విభేదాలు వుంటే అవి వచ్చే నెలలో పారిస్‌లో జరగనున్న ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ కౌన్సిల్ సమావేశంలో విశ్వాసపూర్వకంగా చర్చించబడగలవని శ్రీ నిక్సన్ అన్నారు.

పెద్ద ప్రాజెక్టులకు విడిగా బోర్డు

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, నవంబరు 24—ఆంధ్ర ప్రదేశ్‌లో, 50 లక్షలు అంతకు మించిన ఖర్చు కాగల అన్ని ప్రాజెక్టులకు వేర్వేరు [illegible] బోర్డులను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ప్లానింగ్ మంత్రి శ్రీ కె. వి. [illegible] రావుగారు నేడు అసెంబ్లీలో శ్రీ యం. [illegible] రెడ్డి, శ్రీ జి. [illegible] సభ్యుల ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ప్లానింగ్ మంత్రి శ్రీ [illegible] శ్రీ యం. నాగిరెడ్డి గారి ప్రశ్నకు సమాధానం [illegible] నిర్మాణంలో వున్న [illegible] నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు ప్లానింగ్ కమిషన్ వారు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్టు వెల్లడించారు.

విదేశ కరెన్సీలో ఖర్చుల [illegible] పథకాలను ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో [illegible] విద్యుచ్ఛక్తి, ఎరువు [illegible] పథకాలు మాత్రమే [illegible] వివరించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు కూడా విదేశీ [illegible] ఏమీ లేదని అన్నారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టులో విద్యుచ్ఛక్తికి సంబంధించిన విభాగం రెండవ దశ నిర్మాణంలో చేపట్టగలదని కూడా ప్లానింగ్ మంత్రి చెప్పారు.

కేరళ విద్యా సంస్థల బిల్లు

అసెంబ్లీలో చర్చ ప్రారంభం

తిరువేంద్రం, నవంబరు 25—విద్యామంత్రి శ్రీ జోసెఫ్ ముండస్సేరి నేడు అసెంబ్లీలో ఇండియా ప్రెసిడెంట్ తిప్పిపంపిన కేరళ విద్యాసంస్థల బిల్లును సభవారు పునఃపరిశీలన చేయాలని ప్రతిపాదిస్తూ, ఈ బిల్లు విషయంలో ప్రెసిడెంట్ పంపిన సూచనలు రాలేదని అన్నారు. అయితే, సుప్రీం కోర్టు తీర్పు దృష్ట్యా బిల్లులో [illegible] వుందని చెప్పారు.

అంతకుముందు ఈ బిల్లును [illegible] ప్రతిపక్షం [illegible]

కేరళ బిల్లులపై అసెంబ్లీ చర్చ

యూనియన్ ప్రెసిడెంట్ తిప్పి పంపించినవి

తిరువేంద్రం, నవంబరు 24—కేరళ విద్యా సంస్థల బిల్లు, కేరళ హైకోర్టు బిల్లులు రెండూ నేడు కేరళ అసెంబ్లీ పరిశీలనకు వచ్చినవి.

ఈ రెండు బిల్లులను తిరిగి పరిశీలించవలసిందిగా ఇండియా ప్రెసిడెంట్ కేరళ అసెంబ్లీకి పంపిన సంగతి పాఠకులకు విదితమే.

హైకోర్టు బిల్లుపై చర్చ బుధవారం నాటికి వాయిదా వేయబడింది.

విద్యా సంస్థల బిల్లు విషయమై అసెంబ్లీలోని అనేక వర్గాలకు చెందిన సభ్యులు అనేక సంశయాలను వెల్లడించిన మీదట, వాటిపై ఈ రూలింగ్‌ను కేరళ అసెంబ్లీ స్పీకర్ వాయిదా వేశారు.

గవర్నర్ శ్రీ పవార్

హైదరాబాదు, నవంబరు 24—ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్, ప్రెసిడెంటులో [illegible] ఆయన గురువారంనాడు [illegible] హైదరాబాదు [illegible]

బెర్లిన్‌పై పాశ్చాత్య రాజ్యాల ఏకాభిప్రాయం

డల్లెస్ ప్రకటన

వాషింగ్టన్, నవంబరు 24—అమెరికన్ విదేశాంగ మంత్రి శ్రీ జాన్‌ఫాస్టర్ డల్లెస్ నేడు వాషింగ్టన్‌కు తిరిగి రాగానే బెర్లిన్ విషమస్థితికి సంబంధించి, పాశ్చాత్య అగ్రరాజ్యాలతో [illegible] విభేదాలు లేవన్నారు.

అంటారియో సరస్సులోని ఒక ద్వీపంలో కొద్ది రోజులు విశ్రాంతి తీసుకొని, తిరిగి వచ్చిన శ్రీ డల్లెస్ తూర్పు బెర్లిన్‌ను, తూర్పు జర్మనీకి అప్పగించివేస్తామంటూ సోవియట్ యూనియన్ [illegible] పాశ్చాత్య అగ్రరాజ్యాలు [illegible] తాను విశ్వసిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

"అయితే సోవియట్లు ఎప్పుడూ [illegible]" అని కూడా అమెరికన్ విదేశాంగ మంత్రి అన్నారు.

మాస్కోలోని పశ్చిమ జర్మనీ రాయబారి ప్రకటన

బాన్, నవంబరు 24—మాస్కోలోని పశ్చిమ జర్మనీ రాయబారి డాక్టర్ హన్స్ క్రోల్ నేటి రాత్రి మాస్కో నుంచి విమానంలో యిక్కడకు తిరిగి రాగానే బెర్లిన్ పరిస్థితి 'తీవ్రమైనదని' తాను నమ్ముతున్నానని అన్నారు.

రోమ్, వాషింగ్టన్, పారిస్, లండన్‌లలోని పశ్చిమ జర్మనీ రాయబారులు పశ్చిమ జర్మనీ ప్రభుత్వ విదేశాంగ మంత్రి డాక్టర్ [illegible] సమావేశంలో [illegible] డాక్టర్ క్రోల్ [illegible]

బెర్లిన్‌లో నాలుగు రాజ్యాల ప్రతిపత్తిని [illegible] సోవియట్ యూనియన్ [illegible] అగ్రరాజ్యాలకు [illegible] ఆయన అన్నారు. అయితే తాను సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రి గ్రోమికో [illegible] డాక్టర్ క్రోల్ అన్నారు.



కెనడా ప్రధాని డీఫెన్‌బేకర్ గత 21 వ తేదీన ఆగ్రావెళ్లి "తాజ్‌మహల్"ను చూసినప్పటి ఫొటో

రోదసి వినియోగంలో అంతర్జాతీయ సహకారం

విధానాల పరిశీలనకు ఇండియాతో సహా 18 రాజ్యాలతో ఒక సంఘం ఏర్పాటు

న్యూయార్కు, నవంబరు 24—

రోదసి వినియోగ సమస్యపై విభేదాలను పరిష్కారం చేయటానికి అమెరికా, సోవియట్ యూనియన్లు ప్రయత్నిస్తుండగా ఈ సమస్యపై వోటింగ్‌ను నివారించడానికి మూడు తటస్థరాజ్యాలు—ఇండియా, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, బర్మా కలసి చేసిన ప్రతిపాదనను రాజకీయ సంఘం నేడు త్రోసిపుచ్చింది.

రోదసి వినియోగ సమస్య పరిష్కారం [illegible] రాజకీయ సంఘం నేడు [illegible] ప్రపంచ కమిటీ నిర్మాణానికి [illegible] సోవియట్ యూనియన్ [illegible] అభ్యంతరాలు కూడా వుండినవి.

[illegible] అమెరికా ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ హెన్రీ కాబట్ లాడ్జ్ ప్రకటించిన మీదట 81 రాజ్యాలకు సభ్యత్వం గల రాజకీయ సంఘం మూడు తటస్థ రాజ్యాల తీర్మానాన్ని త్రోసిపుచ్చింది. తీర్మానానికి అనుకూలంగా 14 వోట్లు, ప్రతికూలంగా 25 వోట్లు వచ్చినవి. 42 మంది తటస్థంగా వున్నారు.

రాజకీయ సంఘంలో వోటింగ్ మెజారిటీ [illegible] పాశ్చాత్య రాజ్యాలు [illegible] సోవియట్ విదేశాంగ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జోరిన్ [illegible] కొత్తగా ఏర్పాటు చేయబడిన సంఘం [illegible]

శాశ్వత పద్ధతిపై మిత్రరాజ్య సమితి సంస్థ ఒకటి ఏర్పాటు చేయబడుతుందనే తలంపుతో తొమ్మిది రాజ్యాలతో ప్రిపరేటరీ కమిటీని నియమించాలనే తమ ప్రతిపాదనను పోటీకు పెట్టవలెనని సోవియట్ యూనియన్ పట్టుపడుతుందని సోవియట్ విదేశాంగ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జోరిన్ తదనంతరం ప్రకటించారు.

[illegible] అమెరికా [illegible]

పాశ్చాత్య రాజ్యాలు [illegible] తీర్మానాన్ని [illegible] శ్రీ జోరిన్ [illegible]

అంతకు ముందు ఇండియా రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ మాట్లాడుతూ రాజకీయ సంఘం పరిశీలనలో వున్న తీర్మానాలలో ఏది శాంతి ప్రయోజనాలకు రోదసిని వినియోగించడానికై ఉద్దేశించబడి [illegible] వినాశకరమైన, విధ్వంసకరమైన ఆయుధాలు తయారు చెయ్యడానికి కొత్త పరిశోధనలు ఉద్దేశించబడరాదని ఆయన చెప్పారు.

రాజకీయ సంఘం [illegible] తీర్మానాలు రోదసిలో [illegible]

పాశ్చాత్య రాజ్యాల తీర్మానం ఆమోదం

బ్రిటన్, [illegible] రాజ్యాలు [illegible] రోదసి వినియోగంలో [illegible] 18 మంది సభ్యులతో "[illegible]" ను ఏర్పాటు చెయ్యవలెనని [illegible]

ఈనాటి సంపాదకీయ ప్రసంగం: నెహ్రూ ఛలోక్తి

న్యూఢిల్లీ, నవంబరు 24—భారత [illegible] ప్రధాని నెహ్రూ [illegible]

"ఈ సంవత్సరంలో [illegible] ప్రతి రోజూ [illegible]" అని అన్నారు.

ప్రధాని నెహ్రూ [illegible] హిందీ [illegible] "[illegible] నేను హిందీ ప్రసంగంలో చెప్పుతున్నది. నేను రోజూ ఒక మాటను [illegible]?" అనగానే గొల్లుమని నవ్వారు.

"పోలీసులలో అవినీతి హెచ్చులేదు, తగ్గలేదు"

అసెంబ్లీలో హోం మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రకటన

హైదరాబాదు, నవంబరు 25— [illegible] అసెంబ్లీలో హోం మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి [illegible]

శ్రీ [illegible] ప్రజలలో [illegible]

[illegible] శ్రీ ఆర్. డి. రామకృష్ణరాజుగారు అడిగిన ప్రశ్నకు హోంమంత్రి సమాధానం [illegible]

శ్రీ ఎ. సూర్యనారాయణగారు, [illegible] అడిగిన ప్రశ్నకు "ప్రతయం" [illegible] అవినీతి అలా వుంటుందని అన్నారు. పోలీసుల పెరుగు 18,000 [illegible]

ఇంతలో ఒక సభ్యుడు, మంత్రి చెప్పిన [illegible]

శ్రీ ఎ. వెంకటేశ్వర్లుగారు, [illegible] పోలీసు అధికారులు [illegible]

శ్రీ రామకృష్ణరాజుగారు, పోలీసుల [illegible] హోంమంత్రి శ్రీ రంగారెడ్డిగారు [illegible]

ఇండియా ప్రభుత్వం [illegible]

పార్లమెంటు కాంగ్రెసు పార్టీ

డాక్టర్ రాంసుభాగ్ సింగ్ రాజీనామా సంభవమట

(మా విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబరు 24—ఆదివారంనాడు [illegible] రాజీనామా చేసిన పార్లమెంటు కాంగ్రెసు పార్టీ కార్యదర్శి డాక్టర్ రాంసుభాగ్ సింగ్, బహుశా తన రాజీనామాను ఉపసంహరించుకొనవచ్చునని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

కాశీ హిందూ విశ్వవిద్యాలయం [illegible] శ్రీ [illegible] డాక్టర్ రాంసుభాగ్‌సింగ్ రాజీనామా చేశారు.

అయితే ఈ రాజీనామాను [illegible] ప్రధాని నెహ్రూ, హోం మంత్రి పండిట్ పంత్ [illegible] అని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

కాశ్మీర్ సమస్య

ఇండియా, కెనడా ప్రధానులు చర్చించలేదట

న్యూఢిల్లీ, నవంబరు 24— కెనడా ప్రధాని [illegible] డీఫెన్‌బేకర్ న్యూఢిల్లీలో వుండగా అయనతో తాను జరిపిన చర్చలలో కాశ్మీర్ సమస్య ప్రసక్తి రానేలేదని ప్రధాని పండిట్ నెహ్రూ నేడు ఇక్కడ అన్నారు.

కాశ్మీర్ వివాదాన్ని [illegible] కెనడా ప్రధాని [illegible] ప్రధాని పండిట్ నెహ్రూ స్పష్టంగా అన్నారు.

కెనడా ప్రధాని [illegible] నెహ్రూ స్పష్టంగా అన్నారు.

హైదరాబాదు, నవంబరు 24—ఆంధ్ర ప్రాంతంలో ఉన్న ముప్ఫయ్ పరిశ్రమలోని వారి [illegible] తెలంగాణాలోని వారికి [illegible] ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం [illegible] జాయింట్ సెక్రెటరీ శ్రీ ఆర్. వి. రావుగారి అధ్యక్షతన [illegible] నియమించింది.

ఆంధ్ర బ్యాంకి ఉద్యోగి హత్యా కేసులో పరారీలో వున్నవారు

జోగిందర్

విజయకుమార్

"పాకిస్తాన్ ఇప్పట్లో ఇండియాపై యుద్ధానికి తలపడక పోవచ్చు"

—ప్రధాని నెహ్రూ అభిప్రాయం

న్యూఢిల్లీ, నవంబరు 24— [illegible] నెహ్రూ [illegible] విదేశాంగ వ్యవహారాల [illegible] పాకిస్తాన్‌లో [illegible] ఇండియాపై ఎలాంటి యుద్ధమూ ప్రారంభించే అవకాశం లేదన్నారు.

పాకిస్తాన్ నూతన ప్రభుత్వం అంతరంగ సమస్యలను పరిష్కరించ లేకపోతున్నందువల్ల ఇండియాతో యుద్ధమనే ఆలోచిత [illegible] భారత ప్రభుత్వం చాలా జాగ్రత్తగా వుండవలసిన అవసరం వుందని అన్నారు.

అమెరికా పాకిస్తాన్‌కు [illegible] తనకేమీ కొత్త సమాచారం తెలియలేదని అంటూ ఆయన ఇంకా ఇలా అన్నారు:

"అమెరికా, పాకిస్తాన్‌ల మధ్య కొత్త ఆయుధాల ఒడంబడిక ఏర్పడిందని కూడా నాకు తెలీదు. అమెరికా పాత ఒడంబడిక ప్రకారమే [illegible] సామగ్రి సరఫరా చేస్తున్నది.

"కాశ్మీర్‌పై గుర్తు తెలియని ఏవో జెట్ విమానం ఎగిరిందన్న వార్తకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వరాదు. చాల ఎత్తులో ఎగురుతున్న ఆ విమానం ఎలాంటి ఉద్దేశమూ లేకనే దారి తప్పి, కాశ్మీర్‌పైకి వచ్చివుంటుంది."

కూచ్ బీహార్‌లోని కొన్ని అంతలను పాకిస్తాన్‌కు బదిలీ చేయుడం విషయమై వేయబడిన [illegible] ప్రధాని నెహ్రూ [illegible]

బెర్లిన్ విషయమై ఆందోళన

బెర్లిన్‌లో జరిగిన [illegible] పాశ్చాత్య రాజ్యాలు [illegible] సోవియట్ యూనియన్ [illegible] ఆయన అన్నారు.

తాను న్యూఢిల్లీలో కెనడా ప్రధానితో [illegible] కాశ్మీర్ సమస్యను గురించి చర్చించలేదని అన్నారు.

[illegible]

[illegible]

అస్సాంలో కిరసనాయిలు కొరత

నిర్బంధాల సడలింపు

న్యూఢిల్లీ, నవంబరు 24— అస్సాంలో కిరసనాయిలు అమ్మకంపై గల అన్ని నిర్బంధాలనూ రద్దు చేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

ఈనాడు లోకసభలో ప్రధాని [illegible] శ్రీ కె. డి. మాలవీయ [illegible] సమాధానం తెలియజేశారు.

జాతీయ శిల్ప, దృశ్య విద్యాసంస్థ

జాతీయ శిల్ప, దృశ్య విద్యాసంస్థను న్యూఢిల్లీలో స్థాపించాలని భారత ప్రభుత్వం తలపెట్టింది. ఈ పథకం వివరాలు యింకా పరిశీలనలో వున్నాయి. 1959 జనవరిలో యీ సంస్థ పని ప్రారంభించగలదని ఆశిస్తున్నారు.

ఈనాడు లోకసభలో శ్రీ [illegible] శ్రీ ఎస్. సి. సామంతాలు అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యామంత్రి, డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి పై విధంగా సమాధానమిచ్చారు.

ఈ పథకాన్ని భారత ప్రభుత్వం ఆమోదించిన [illegible] మంత్రి యింకా [illegible]

"[illegible] 1959 [illegible]"

ఎర కోటలు మరమ్మతులు

ఢిల్లీ [illegible] 1957, 1958 [illegible]

[illegible]

అహార వినాన కేంద్ర సలహా సంస్థ

న్యూఢిల్లీ, నవంబరు 24—ఆహారధాన్యాల [illegible] సలహా సంఘాన్ని [illegible] ప్రభుత్వం తలపెట్టడం లేదని, [illegible] కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి యీనాడు [illegible] శ్రీ ఎ. ఎమ్. [illegible] అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పారు.

ఆఫ్రికా యూనియన్‌పై ఘనాలో చర్చలు

గినియా ప్రధాని సంతృప్తి

[illegible], గినియా, [illegible]

శ్రీ [illegible] ఆఫ్రికా [illegible]

[illegible]

శీతకాలంలో ఎన్నికలు జరగబోవు

మాక్మిలన్ ప్రకటన

లండన్, నవంబరు 23— [illegible]

[illegible]

మద్రాసు-ఓడియన్ థియేటర్‌లో
5-12-58 శుక్రవారం నుంచి
రోజు 2 ఆటలు సా. 5 గం. రా. 9-15 గం.లు
ఇంకను ఆదివారం ఉ. 10 గం.లకు
చలనచిత్ర చరిత్రలో మహత్తరమైన చిత్రరాజము — దాదాపు ఏడుకోట్ల రూపాయల ఖర్చుతో తయారు చేయబడింది.
సెసిల్ బి. డి మిల్లి నిర్మాణం
THE TEN COMMANDMENTS
పారమౌంట్ చిత్రం
విస్టావిజన్ అండ్ టెక్నికలర్
రేట్లు: రు. 3.15; 2.62; 1.81; 1.07 న. పై.
పై మూడు తరగతులకు 28-11-58 నుండి ముందుగా టిక్కెట్లు కొనుక్కోవచ్చును.

వాల్లే ఫారమ్స్ (ప్రైవేట్) లిమిటెడ్ వారిచే తయారు చేయబడిన
వైసిస్ బ్రాండ్ ఆరోరూట్‌కు
టెరిటోరియల్ డిస్ట్రిబ్యూటర్లు;
ఔషధములకు సేల్స్‌మెన్ కావలెను
వివరములకు:
జవేరి అండ్ కో,
77, జవహర్ నగర్, గిర్గాన్,
బొంబాయి - 44.

టెండరు నోటీసు

విశాఖపట్టణం డివిజను టెలిఫోను డైరెక్టరీలో ఎడ్వర్‌టైజుమెంట్లు సేకరించుటకు పోస్ట్ అడ్వర్‌టైజింగు ఏజంట్లు కావలెను. టెండరు ఫారముకు, తదితర వివరములకు ఈ క్రింది అడ్రసుకు 15—12—58 తేదీ మధ్యాహ్నముగా తెలియజేయవలయును.

డివిజనల్ ఇంజనీర్, టెలిగ్రాఫ్స్, విశాఖపట్టణం—4.

సంగ్రహ ప్రకటనలు

కోర్టు నోటీసు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆఫ్ జుడికేచర్ (ఒర్జినల్ సివిల్ జురిస్డిక్షన్)

O. P. No. 30 of 1958.
In the matter of the Indian Companies Act 1 of 1956
and
In the matter of Coromandal Coastal Mining Co. (Private) Ltd.

శ్రీ శివరామకృష్ణయ్య తండ్రి లక్ష్మయ్య: వయస్సు 50 సం.లు, కొమటిగుంట, తన్నేరు తాలూకా, బెజవాడ తాలూకా, కృష్ణా జిల్లా —పిటీషనర్సు

1 కోరమాండల్ కోస్టల్ మైనింగ్ కంపెనీ (ప్రైవేట్) లిమిటెడ్, హెడ్-ఆఫీసు: సత్యవారు పేట (శ్రీకాకుళం జిల్లా); 2. కర్రి లక్ష్మయ్య, 3. ఎస్. ఉమామహేశ్వరరావు, 4. ఎన్. మర్రి రావు —రెస్పాండెంట్లు

ఇందుమూలముగ తెలియచేయునది ఏమనగా 1958 సం. సెప్టెంబరునెల 24 వ తేదీన 1956 ఇండియన్ కంపెనీస్ యాక్టు 433, 439 సెక్షన్స్ క్రింద సదరు కంపెనీ రద్దు చేయుటకు శ్రీ శివరామకృష్ణయ్యచే దాఖలు చేయబడిన పై పిటీషన్ 12—12—58 తేదీన చేంబర్సులో కోర్టును జరిపే జడ్జి యెదుట విచారణకు వచ్చును. పిటీషన్‌లో కోరినట్లు ఉత్తర్వు యిచ్చుటకు సమర్థించు వారుగాని, అభ్యంతరము పెట్టువారు గాని, విచారణ జరుగునప్పుడు స్వయముగాగాని, వారి వకీలు ద్వారాగాని హాజరుకావలెను. పిటీషన్ కాపీ కావలసిన వారు నిర్ణీత ధన చార్జి చెల్లించి క్రింద సంతకము చేసిన వారివద్ద పొందవచ్చును.

(సం) ఎస్. రాజేశ్వరరావు, అడ్వకేట్,
42, టీరా సికింద్రాబాద్.

షరా — పై పిటీషన్ విచారణ జరుగునప్పుడు హాజరు కాదలచినవారు తాము ఆ విధంగా చేయ దలచినట్లు స్వయంగాగాని, పోస్టు ద్వారాగాని పై వారికి నోటీసు అందజేయవలెను. నోటీసులో వ్యక్తిపేరు, అడ్రసు, కంపెనీ అయిన కంపెనీ పేరు, అడ్రసు వ్రాసి 10—12—58 తేదీ మధ్యాహ్నం 3 గం.లోగా పై వారికి అందు లాగున పోస్టు ద్వారా పంపవలయును.

హైదరాబాద్ వార్తలు

హైదరాబాద్, నవంబర్ 24—మూడవ అంతర్ కళాశాల భూగోళ శాస్త్ర మహాసభ సందర్భంలో మహిళా కళాశాలలో ఏర్పాటు చేయబడిన భూగోళ శాస్త్ర ప్రదర్శనానికి ప్రిన్స్ ముఖరంజా బహదూర్ నిన్న ప్రారంభోత్సవం చేశారు.

* * * *

సికిందరాబాద్‌లో ఇళ్ల దగ్గర ఆడుకొంటున్నప్పుడు ఒక ఫకీరు ఎత్తుకొని పోయిన ఇద్దరు పిల్లలు దొరికారు. వారు అహమ్మదాబాద్‌లోని రక్షణ గృహంలో వున్నారు. వారు తల్లి దండ్రులకు అప్పగించబడగలరు.

హైదరాబాద్‌లో చీరల ప్రదర్శనం

హైదరాబాద్, నవంబర్ 24—అఖిల భారత చేనేత పరిశ్రమల బోర్డువారు ఏర్పాటుచేసిన చీరల ప్రదర్శనానికి నవంబర్ 27 వ తేదీన ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం చేస్తారు. ఢిల్లీ, బెంగుళూరు, తదితర ప్రదేశాలలో ఇదివరకే చీరల ప్రదర్శనం నిర్వహింపబడింది. విజయవాడలో కూడా ఇట్టి ప్రదర్శనం ఏర్పాటు చేయబడగలదని తెలుస్తున్నది. హైదరాబాద్‌లో నవంబర్ 28 వ తేదీ నుంచి డిశెంబర్ 4 వ తేదీ వరకు చీరల ప్రదర్శనం వుంటుంది.

1957 సంవత్సరంలో కేంద్ర మంత్రుల ప్రయాణాల కింద, ప్రయాణపు భత్యాలకింద 4,85,870 రూపాయలు ఖర్చు అయినవి.

ఆంధ్రపత్రిక
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1958 నవంబర్ 26 బుధవారం

పాక్ పోకడలు

భారత ప్రధాని నెహ్రూ నిన్న విదేశాంగ వ్యవహారాలకు సంబంధించిన పార్లమెంటరీ సలహా సంఘ సమావేశంలో ముచ్చటిస్తూ పాకిస్తాన్ ప్రస్తుతంలో ఇండియా పై యుద్ధం తలపెట్టే అవకాశంలేదనీ, ఆయుధ సహాయం విషయమై అమెరికా, పాకిస్తాన్‌ల మధ్య కొత్త ఒడంబడికకు సంప్రతింపులు జరుగుతున్న వైనం తనకు తెలియదనీ స్పష్టపరిచారు. అందుకు కారణాలు లేకపోలేదు.

పాకిస్తాన్‌లో సైనిక నియంతృత్వం ప్రారంభమైనది మొదలుకుని ఇండియా, పాకిస్తాన్ సంబంధాలను గురించి ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ చేస్తున్న ప్రకటన లేమి, ఇండియా తూర్పు పాకిస్తాన్ సరిహద్దులలో పెక్కుచోట్ల పాక్ సైనికుల అక్రమ చర్యల విజృంభణమేమి భారత దేశంలో కొంత ఆందోళనకు కారణమైన మాటను కాదనలేము.

దీనికితోడు, అమెరికా నుంచి పాకిస్తాన్‌కు లభిస్తున్న ఆయుధ సహాయం మునుపటికంటె ఇటీవల మరింత పెరిగిందనీ, ఆయుధ సరఫరాలపై రెండు దేశాలమధ్య కొత్త ఒడంబడికకు రాయబారాలు జరుగుతున్నాయనీ ఇండియాలోనూ, ఇతర దేశాలలోనూ కొన్ని వదంతులు పొక్కిన సంగతి కూడా నిజమే.

రాజకీయ నాయకుల మీద తీవ్రమైన ఆరోపణలు చేసి అధికారం సమస్తం హస్తగతం చేసుకున్న జనరల్ అయూబ్‌ఖాన్ పాకిస్తాన్ ప్రజల దృష్టిలో తన పరిపాలనను సమర్థించుకొనడమేమి, తన అధికృతను నిరూపించుకొనడమేమి సహజమే. ధరలను అదుపులో పెట్టి అక్రమ వ్యాపారాన్ని అరికట్టడానికి, ప్రభుత్వోద్యోగులలో లంచగొండితనాన్ని అంతమొందించడానికి పాకిస్తాన్ ప్రెసిడెంట్ అమలుజరిపిన శాసనాలవల్ల ప్రజలకు కొంత మేలు కలిగి వుండవచ్చు.

అయితే, అంతమాత్రంచేతనే ప్రెసిడెంట్ అయూబ్ తన ప్రజలను పూర్తిగా సంతృప్తి పరచజాలడు. స్వపరిపాలనా హక్కులను కోల్పోయినందువల్ల ప్రజలకు కలిగే అసంతృప్తి, నియంతృత్వాధికారంవల్ల దేశంలో తలయెత్తే అసహనం చిన్న చిన్న సంస్కరణలవల్ల చల్లారేవి కావు. తాత్కాలికంగా ప్రజలను అవి చిచ్చికొట్టజాలినా, రాజకీయవాదుల ఆశాభంగం క్రమంగానైనా ప్రజలను రెచ్చగొట్టకపోదు.

అందుచేత, తన దేశీయుల దృష్టిని ఏదేని ఒక ప్రధాన సమస్యపై మరల్చడానికి కానీ, లేదా, విదేశాంగ వ్యవహారాలలో ఏదో ఒక ఘన కార్యాన్ని తాను సాధించినట్టు తన ప్రజలకు నచ్చజెప్పడానికి ప్రెసిడెంట్ అయూబ్ ప్రయత్నించడం సహజం.

బాగ్దాద్ ఒడంబడికలో తాము ప్రధాన పాత్ర వహించడంవల్ల సోవియెట్ రష్యా సానుభూతికే కాక, పశ్చిమ ఆసియాలోని పెక్కు ముస్లిం రాజ్యాల సఖ్యతకు దూరంకావడమే తప్ప పాశ్చాత్య రాజ్యాలవల్ల పాకిస్తాన్‌కు ప్రత్యేకంగా వొరిగిందేమాత్రం లేదన్నభావం పాకిస్తాన్ ప్రజలలో చాలామందికి లేకపోలేదు.

ప్రజలలో కలిగిన అనుమానాలను తొలగించి తన పరిపాలనను సమర్థించుకునే తలంపుతో బహుశా ప్రెసిడెంట్ అయూబ్ అమెరికా, బ్రిటన్‌లనుంచి కొత్త హామీలను, అదనంగా ఆయుధ సరఫరాలను ఆశించడంలో ఆశ్చర్యం లేదు. పాకిస్తాన్‌లో జరిగిన నూతన పరిణామాలపై కొన్ని పాశ్చాత్య పత్రికలు చేసిన వ్యాఖ్యానాలు పై వూహలకు దోహదం కల్పించాయి.

కాని, పాకిస్తాన్‌కు, పాశ్చాత్య రాజ్యాలకు సైనిక సంబంధంగా నూతన ఒడంబడిక కుదిరినట్టు తన కెరుకలేదనీ, అమెరికా నుంచి పాకిస్తాన్‌కు కొత్తగా ఆయుధ సరఫరాలు జరగలేదనీ ప్రధాని నెహ్రూ వెలిబుచ్చిన అభిప్రాయాన్ని విశ్వసించక తప్పదు.

ఏమైనా, సైనిక నియంతృత్వంలో, ఏకవ్యక్తి పరిపాలనలో సహజంగా ఇమిడివున్న ప్రమాదాలనుబట్టి అనుక్షణం ఇండియా అప్రమత్తంగా వుండక తప్పదని ఇండియా ప్రధాని చేసిన హెచ్చరిక కూడా గమనించదగిందే.

ఆర్థిక మంత్రి పర్యటన సంగతులు

చర్చించాలని రాజ్యసభలో కమ్యూనిస్టుల ప్రతిపాదన

న్యూఢిల్లీ, నవంబరు 25— రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త, ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ తన విదేశ పర్యటనను గురించి చేసిన ప్రకటనపై సభలో చర్చకు అవకాశ మివ్వాలని కోరారు.

అంతకుముందు ఆర్థిక మంత్రి ప్రకటన పాఠాన్ని డిప్యూటీ ఆర్థిక మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు రాజ్యసభకు అందజేశారు.

ఈ ప్రకటనపై చర్చకు అవకాశ మివ్వాలనే ప్రతిపాదనను అధికార పూర్వకంగా పంపమని శ్రీ సభాధ్యక్షులు కోరారు.

సికిందరాబాద్ కార్పొరేషన్

స్థాయీ సంఘం సమావేశం

హైదరాబాద్, నవంబర్ 25—సికిందరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘం సమావేశం నిన్న శ్రీ సర్దార్ సింగ్ అధ్యక్షతన జరిగింది.

రవీంద్రనగర్ కాలనీని, సీతాఫల్‌మండికి తూర్పుగా గల ఇతర ప్రాంతాలను మునిసిపల్ ప్రాంతంలో చేర్చే విషయమై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ మేజర్ ఎస్. కె. గురుస్వామిగారు చేసిన సిఫారసులు ఆ సమావేశంలో పరిశీలింపబడినవి.

మారేడుపల్లిలో కార్పొరేషన్ నిర్మించిన రెండు గదుల ఇళ్లు అద్దె—కొనుగోలు పద్ధతిపై మునిసిపల్ సిబ్బందికి కేటాయింపబడినవి. ప్రతి బ్లాకు వెల ఏడు వేల రూపాయలు.

అనంతపురంలో పునాస పంటలకు నీరు

ఎగువ పెన్న ప్రాజెక్టునుంచి సరఫరా కాగలదని రెవిన్యూబోర్డు సభ్యుని వివరణ

అనంతపురం, నవంబర్ 23— పునాస పంటలకుగాను అనంతపురం చెరువుకు ఎగువ పెన్న ప్రాజెక్టు నుంచి నీరు సరఫరా కాదని అనంతపురంలోని రైతులు పడుతున్న భయాందోళనలకు నిరాధారమైనవని యిక్కడికి యిటీవల వచ్చిన రెవెన్యూ బోర్డు సభ్యుడు శ్రీ రాజుగారు పత్రికా ప్రతినిధులతో అన్నారు. 2,500 యకరాల పునాస పరిపంటకు కావలసిన నీరు సరఫరా చెయ్యడానికి అవసరమైన చర్యలన్నీ తీసుకొనబడినవని కూడా ఆయన చెప్పారు. ఆయన నీటి సరఫరాలో జరిగిన ఆలస్యానికి కారణాలు పేర్కొంటూ ఇలా తెలియజేశారు:

"7500 యకరాల భూమికి కావలసిన నీరు సరఫరా చెయ్యడానికని ఎగువ పెన్న రిజర్వాయర్‌లో గత మాసంలో నిల్వ చెయ్యబడింది. కాని కాల్వకు గండ్లు పడిన కారణంగా నీరు అందలేదు. ఇప్పుడు గండ్లు పూడ్చబడినవి గనుక యిక చెరువుకు కావలసిన నీరు సరఫరా కాగలదని ఆశిస్తున్నాను."

జెట్ విమానానికి ప్రమాదం

వైమానికుని మృతి

రాజ్‌కోట్, నవంబర్ 25—జామ్‌నగర్ నుంచి ఢిల్లీ వెళ్తుతున్న జెట్ విమానం ఒకటి గత ఆదివారంనాడు మధ్యాహ్నం నిప్పంటుకొని ఖారబెర్త గ్రామంవద్ద కూలిపోయింది. ఈ గ్రామం జామ్‌నగర్‌కు మూడు మైళ్ల దూరంలో వుంది. ఈ ప్రమాదంలో జెట్ విమాన వైమానికుడు మరణించాడు. అప్పుడు ఆ విమానంలో ఆయన ఒక్కడే వున్నాడు. ఇది భారత వైమానిక దళానికి చెందిన జెట్ ఫైటర్ విమానం



న్యాయమూర్తులను సస్పెండ్ చెయ్యడానికి ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ కొత్త అధికారాలను చేపట్టినాడనీ, అప్పుడే ఒక్కరిపై చర్య పుచ్చుకున్నాడనీ వార్త

అసెంబ్లీ సభ్యులకు కేటాయించిన ఇళ్లు

స్పీకర్ శ్రీ కాళేశ్వరరావుగారి సలహా

హైదరాబాద్, నవంబర్ 25—ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నేడు స్పీకర్ శ్రీ ఏ. కాళేశ్వర రావుగారు మాట్లాడుతూ అసెంబ్లీ సభ్యులకు ప్రభుత్వం కేటాయించిన ఇళ్లను ఇతరులకు అద్దె కివ్వరాదని సలహా ఇస్తూ తాను లేఖ వ్రాయడం "హెరాం" వ్యవహారంగా భావించా అన్నారు: ఇట్టి విషయాలలో పత్రికలు జోక్యం కలిగించుకోవడం తనకు సమ్మతం కాదన్నారు.

ప్రశ్నోత్తరాల అనంతరం శ్రీ ఎస్. వి. వెంగల్వరాయ నాయుడు (కాంగ్రెసు) గారు మాట్లాడుతూ, సభ్యులకు స్పీకర్ వ్రాసిన లేఖను ప్రచురించడం సభా హక్కులకు భంగకర మన్నారు.

ఆ లేఖను తను పత్రికలకు విడుదల చేయలేదని, అది పెక్కుమంది సభ్యులకు వ్రాయబడిన లేఖ అయినందున బయటకు వెల్లడి అయివుండవచ్చునని స్పీకర్ బదులు చెప్పారు.

అసెంబ్లీ సభ్యులకు ఇప్పుడున్న ఇళ్లను మాత్రమే కాక ప్రస్తుతం నిర్మాణంలో వున్నవాటిని కూడా సక్రమంగా ఉపయోగించేటట్లు చూడడానికి కఠినతర నిబంధనలను రూపొందించాలని సభా నాయకుని, వివిధ పక్షాల నాయకులను, సభా వ్యవహారాల కమిటీని ఆయన కోరారు.

శ్రీ జి. లచ్చన్న:—ఇప్పుడు జరిగిన చర్చను పత్రికలలో ప్రచురించవచ్చునండీ? (నవ్వు)

స్పీకర్:—అందుకు ఏమీ అభ్యంతరం వుండజాలదు.

శ్రీ జి. రామిరెడ్డిగారికి అసెంబ్లీ జోహార్లు

హైదరాబాద్, నవంబర్ 24— ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నేడు స్వతంత్ర సభ్యుడు శ్రీ జి. రామిరెడ్డిగారి మృతికి గాఢ సంతాపాన్ని ప్రకటించింది.

శ్రీ జి. రామిరెడ్డిగారు కర్నూలు జిల్లా నంద్యాల నుంచి అసెంబ్లీకి ఎన్నికైనారు.

అసెంబ్లీ ఎనిమిదవ సమావేశం నేటి సాయంకాలం ప్రారంభమైనప్పుడు శ్రీ జి. రామిరెడ్డిగారి పట్ల గౌరవ సూచకంగా ఒక అరగంట సేపు వాయిదా వేయబడింది.

ప్రారంభంలో స్పీకర్ శ్రీ ఏ. కాళేశ్వరరావుగారు మాట్లాడుతూ, నవంబర్ 16 వ తేదీన శ్రీ జి. రామిరెడ్డిగారు మృతి నొందిన వార్తను అసెంబ్లీకి తెలియజేయడానికి విచారిస్తున్నా నన్నారు.

శ్రీ రామిరెడ్డిగారికి భార్య, ఎనిమిదిమంది పిల్లలు కలరని, ఆయన జిల్లాబోర్డు సభ్యుడుగా, జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడుగా పని చేసినారని, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జెయిల్ శిక్షలను కూడా అనుభవించినారని, 1952నుంచి శాసన సభ్యులుగా వున్నారని ఆయన తెలిపారు.

సభా నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించారు.

చిన్న వయస్సులోనే శ్రీ రామిరెడ్డిగారు మరణించడం అమిత విచారకరమని శ్రీ సంజీవరెడ్డిగారన్నారు.

ప్రతిపక్షం నాయకుడు శ్రీ పి. సుందరయ్యగారు తన పార్టీ తరపున మాట్లాడుతూ తీర్మానంతో ఏకీభవిస్తున్నానన్నారు.

సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణ రాజుగారు మాట్లాడుతూ అసెంబ్లీలో సోషలిస్టు పార్టీకి శ్రీ రామిరెడ్డిగారు చేసిన సేవలను ప్రశంసించారు.

సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ బి. రత్నసభాపతిగారు మాట్లాడుతూ శ్రీ రామిరెడ్డిగారు నిష్కపట హృదయుడు, ప్రతిభావంతుడు అని పేర్కొన్నారు.

స్వతంత్ర పక్షం నాయకుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ, స్థానిక సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో పాటుపడడం ద్వారా ప్రజలకు అనన్య సేవ చేశారన్నారు.

మాజీ మంత్రి శ్రీ జి. లచ్చన్నగారు శ్రీరామిరెడ్డిగారికి నిర్మల హృదయుడుగా జోహారులర్పిస్తూ దుఃఖవశులైనారు.

తర్వాత సంతాప తీర్మానాన్ని అసెంబ్లీ ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్ ఖాదీబోర్డు

గురువారం ప్రారంభోత్సవం

హైదరాబాద్, నవంబర్ 24—ఆంధ్రప్రదేశ్‌కు కొత్తగా ఏర్పాటైన ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు తొలి సమావేశం నవంబర్ 27 వ తేదీ సాయంకాలం నాలుగు గంటలకు జూబ్లీ హాలులో జరుగుతుంది.

ఈ ప్రారంభోత్సవ సభకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు. శ్రీ వైకుంఠలాల్ మెహతా దీనికి ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ బోర్డుకు ముందుగా ఆంధ్రప్రాంతం మీద మాత్రమే అధికారం వుంటుంది. ప్రస్తుత తెలంగాణా మీద అధికారం వున్న హైదరాబాద్ ఖాదీ బోర్డు ఆస్తి—పాస్తులు బొంబాయి, మైసూరుల మధ్య విభజన జరిగి రద్దు చేయబడిన పిమ్మట, దీని అధికారం తెలంగాణాకు కూడా విస్తరింపజేస్తారు.

అంతర్జాతీయ వాణిజ్యాభివృద్ధి

వాణిజ్య సుంకాల ఒడంబడిక రాజ్యాలు తలపెట్టిన కొత్త చర్యలు

జెనీవా, నవంబర్ 22—వాణిజ్య సుంకాల ఒడంబడిక రాజ్యాల 13 వ సమావేశం నేడు ముగిసిన సందర్భంలో ఒక ప్రకటన చేస్తూ అంతర్జాతీయ వాణిజ్యాల వృద్ధికి ప్రత్యేకంగా తీసుకోగల చర్యలను వివరించాయి.

అయిదు వారాలపాటు జరిగిన ఈ సమావేశంలో చర్చించబడిన మూడు ప్రధానాంశాల పరిశీలనకు మూడు ఉపసంఘాలు ఏర్పాటు చెయ్యబడినవి. ఆ అంశాలు ఇవి:

మొదటిది: ప్రపంచం వాణిజ్యంలో నూరింట 85 వంతులు కంట్రోల్ చేసే, సంఘం సభ్యత్వము గల 37 రాజ్యాల మధ్య సుంకాల విషయంలో క్రొత్త రాయబారాలకు సంబంధించిన ప్రతిపాదనలు.

రెండవది: జాతీయ వ్యవసాయ విధానాలలో గల వాణిజ్యాభివృద్ధి ప్రతిబంధకాలను తొలగించడానికి అనుసరించవలసిన విధానం.

మూడవది: బడుగు దేశాల ఎగుమతుల రాబడి దృష్ట్యా వాణిజ్యాభివృద్ధి సాధనకు తీసుకోదగు చర్యలు.

ఈ మూడు ఉపసంఘాలు వచ్చే సంవత్సరం ఆరంభంలో తమ పనిని ప్రారంభిస్తాయి. తమ పరిశీలనకు సంబంధించిన నివేదికలను వచ్చే సంవత్సరం మే 11 వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు ఇక్కడ జరిగే సమావేశానికి నివేదిస్తాయి. వాణిజ్య సుంకాల ఒడంబడిక రాజ్యాల 15 వ సమావేశం 1959 అక్టోబర్ 26 నుంచి నవంబర్ 14 వ తేదీ వరకు జరుగుతుంది.

స్విట్జర్లెండ్ సభ్యత్వం

ఈ సమావేశంలోనే స్విట్జర్లెండుకు కూడా తాత్కాలికంగా సభ్యత్వ మివ్వాలనే నిర్ణయం జరిగింది.

దేబర్ నంబూద్రిపాద్ లేఖలు

న్యూఢిల్లీ, నవంబరు 24—కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. దేబర్‌కు, కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్‌కు ఈమధ్యను జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను రేపు ఇక్కడ విడుదల చేస్తున్నారు. కేరళ ప్రభుత్వం ఈమధ్యను ఒక కరపత్రం ద్వారా చేసిన ఆరోపణలకు కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమాధానం కూడా రేపు ప్రచురిస్తారు. కేరళ పరిస్థితులపై పార్లమెంటు చర్చలకు వీనిలోని సమాచారం సహాయపడగలదని భావిస్తున్నారు.

ముడిఫిల్ము సరఫరాలో క్లిష్ట పరిస్థితి

పార్లమెంటు సభ్యులకు శ్రీ నాగిరెడ్డిగారి విజ్ఞాపన

మద్రాసు, నవంబరు 24—ముడిఫిల్ము దిగుమతి విషయంలో ఇండియా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ఫలితంగా దేశంలోని ఫిలిం పరిశ్రమ ఎదుర్కొంటున్న అత్యంత క్లిష్ట స్థితిని, ప్రభుత్వం ముడిఫిల్ము సరఫరా విషయంలో నిర్బంధాలను ప్రవేశ పెట్టవలసివచ్చిన కారణాలను వివరిస్తూ మద్రాసులోని ప్రముఖ ఫిలిం నిర్మాతలలో ఒకరైన శ్రీ బి. నాగిరెడ్డిగారు దక్షిణ భారత ఫిలిం పరిశ్రమ తరపున ఇండియా పార్లమెంటు సభ్యులకు ఒక విజ్ఞాపన అందజేశారు.

తన విజ్ఞాపనలో శ్రీ నాగిరెడ్డిగారు ఈవిధంగా పేర్కొన్నారు:

"ఇండియా ప్రభుత్వం ఫిలింస్ డివిజన్ సహా మొత్తం దేశంలోని ఫిలిం పరిశ్రమకు ముడిఫిల్ముకు వినియోగించవలసిన విదేశ మారక ద్రవ్యం రెండు కోట్ల రూపాయలు. ఇందులో ఒకటిన్నర కోట్ల రూపాయలు మనఫీచర్ ఫిల్ములను విదేశాలలో ప్రదర్శించడంవల్ల విదేశ మారక ద్రవ్యం రూపేణా వసూలౌతున్నది. ఎటొచ్చీ 50 లక్షల రూపాయల లోటు మాత్రమే మిగులుతున్నది. ఇది నిజానికి ఒక లెఖ్కలోని మొత్తం కాదు.

"దేశంలో చలనచిత్రాలను నిర్మించే స్టుడియోలు 68 వున్నాయి. సాలుకు 300 చిత్రాలు తయారవుతున్నాయి. మొత్తం 150 కోట్ల రూపాయలకు పైగా ఫిలిం పరిశ్రమపై పెట్టుబడి పెట్టబడి వున్నది. దేశంలో 4000 థియేటర్లు, తయారైన 300 చిత్రాలను ప్రదర్శిస్తున్నవి.

"పరిశ్రమ పేరుచెప్పి జీవనోపాధి ఏర్పడినవారు కవులు, కథకుల నుంచి, ఇంజనీర్, టెక్నీషియన్, దర్శకుడు, యితర పనివారి వరకు సుమారు 2,50,000 మంది వున్నారు.

"సాలుకు ప్రభుత్వానికి వినోదపు పన్ను, ప్రదర్శన పన్ను, మునిసిపల్ పన్నులు మొదలైనవాటి క్రింద 20 కోట్ల రూపాయలు చెల్లించబడుతూ వుంది.

"ప్రజలకు విద్యా విజ్ఞానాలను సమకూర్చే ప్రధాన సాధనంగా యిది సర్వత్ర గుర్తించబడి వుంది.

"అర్ధ శతాబ్దంగా అవిరళ కృషిచేసి, అభివృద్ధికి గొనిరాబడిన ఈ పరిశ్రమను నిర్మూలించడం అవివేకమే కాగలదు. ఇతర భారీ యంత్రాల, ముడిపదార్థాల దిగుమతికోసం వందలాది కోట్ల రూపాయలు ఖర్చుపెడుతూ, కొత్త పరిశ్రమలను స్థాపించే ప్రయత్నంలో, నేళ్లపాతుకుపోయివున్న పరిశ్రమను నిర్మూలించడం, ధ్వంసం చెయ్యబూనడం న్యాయమైన, సమంజసమైన చర్య కాదంటే మీరు అంగీకరించగలరనే విశ్వసిస్తున్నాను.

"పరిశ్రమలో వున్న నిర్మాతలు సర్వ నాశాన్ని ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడ్డది. వేలాదిగా ప్రజలు నిరుద్యోగులు కాగల ప్రమాదం సన్నిహితమైనది.

"ఇంకా ఎక్కువ స్టుడియోలు, ఎక్కువ థియేటర్లు, ఎక్కువగా ఉద్యోగ కల్పన అవసరమైన ఈ సమయంలో, విదేశాలకు మన చిత్రాల ఎగుమతులు యిప్పుడిప్పుడే ప్రారంభమౌతున్న సమయంలో, ఇంకా ఎక్కువ అభివృద్ధి పొంది విదేశమారక ద్రవ్యం సంపాదించవలసిన అవకాశాలను పన్నుమ్మ చేసుకొనడంవల్లకలిగే అనర్థం యింతింత కాదు. మన సంస్కృతిని, కళాకౌశలాన్ని ప్రతిఫలింపజేసే ఈ పరిశ్రమకు ప్రభుత్వం అనుసరిస్తున్న అవ్యక్త విధానాల ద్వారా ఎట్టి ప్రమాదం సన్నిహితం కాకుండా ప్రభుత్వానికి నచ్చచెప్పవలసిందని, ఈ పరిశ్రమ రక్షణకు తగు చర్య తీసుకోవలసిందని కోరుతున్నాను."

శరణార్థుల ఉపాధికి పరిశ్రమల నిర్వహణ

కలకత్తా, నవంబర్ 24—తూర్పు పాకిస్తాన్ శరణార్థులకు ఉపాధి కల్పనకుగాను ప్రయివేటు రంగంలో కలిసి పరిశ్రమలు నెలకొల్పడానికి ఉద్దేశించిన సంక్షేమ పరిశ్రమల కార్పొరేషన్‌కు చెయిర్మన్‌గా వుండడానికి శ్రీ జి. డి. బిర్లా అంగీకరించినట్లు నేడొక పత్రికా ప్రకటన జరిగింది. ఈ పథకాల కింద ఇంతవరకు 3,000 మందికి పనులు చూపారు. పారిశ్రామికులు 613 లక్షల రూపాయలు అడ్వాన్సుగా యిచ్చారు

ఆంధ్రా బ్యాంకి ఉద్యోగి హత్య:

అంబూర్‌కు సిటీ పోలీసుల ప్రయాణం

జోగిందర్, యూసఫ్‌లు ఒక్కడేనని అనుమానం

మద్రాసు, నవంబర్ 25— ఆంధ్ర బ్యాంకి త్యాగరాయనగర్ బ్రాంచి అక్కౌంటెంట్ శ్రీ మళ్లెల సూర్యనారాయణ హత్య సందర్భంగా దర్యాప్తు జరుపుతున్న సిటీపోలీసులు నేడు ఒక దళాన్ని అంబూర్ పంపించారు.

గత మే నెలలో అంబూర్‌లో పరదా స్త్రీవేషం వేసుకొని వెళ్తుతూ వుండగా అనుమానంపై మహమ్మద్ యూసఫ్ అనేవ్యక్తిని ఉత్తర ఆర్కాట్ పోలీసులు అరెస్టు చేసినారని, అప్పుడు మహమ్మద్ యూసఫ్ వద్ద దొరికిన "బిచువా", చాకొలెట్ రంగు శాలువా సూర్యనారాయణ హత్య సందర్భంలో దొరికిన 'బిచువా' శాలువాలను పోలివున్నవని పాఠకులకు విదితమే. ఈ "బిచువా", శాలువా కూడా జోగిందర్‌వేనని తేలినందున, అంబూర్‌లో మే నెలలో అరెస్టు గావించబడిన మహమ్మద్ యూసఫ్, జోగిందర్ ఒకడేలాయి వుంటాడా అని అనుమానం కలిగింది. అందుపైన జోగిందర్ ఫోటో గ్రాపులనుతీసుకొని, సిటీ పోలీసు దళం ఒకటి నేడు అంబూర్ వెళ్లింది. అక్కడగల యూసఫ్ ఫోటోతో దీనిని పోల్చి వారిద్దరు ఒకడేనేమో తెలుసుకుంటారు.

అంబూర్‌లో అరెస్టు గావించబడిన యూసఫ్ పై మద్యనిషేధ చట్టం కింద పోలీసులు కేసు పెట్టగా, ఇది ముద్దాయి మొదటి నేరమని మేజిస్ట్రేటు అతనిని మందలించి వదలివేశారు. ఆ తర్వాత మహమ్మద్ యూసఫ్ జాడ తెలియలేదు. కాని అతని తల్లిదండ్రులు మైసూరు రాష్ట్రంలో వుంటువ్నారని, అసలు తూర్పు పంజాబ్‌కు చెందిన వారని అప్పుడు మహమ్మద్ యూసఫ్ చెప్పాడు.

అందుచేత జోగిందర్ కోసం గాలిస్తున్న మద్రాసు సిటీ పోలీసులు తూర్పు పంజాబ్ పోలీసులతో కూడా సంప్రతిస్తున్నారు.

విజయకుమార్ సంగతి కూడా ఇంకా తెలియలేదు.

సూర్యనారాయణ హత్య గావించబడిననాడు జార్జి టవున్‌లోని ఆంధ్ర బ్యాంకికి జోగిందర్, విజయకుమార్ లిద్దరూ తౌజండ్ లైట్స్‌లోని ఒక మందుల దుకాణంలోనికి వెళ్లి సారాయి కలిసి వుండి, మత్తును కలిగించే "జింజర్ టించర్"లు చాలాకొని, త్రాగినారని తెలుస్తున్నది.

(నిన్నటి పత్రికలో అల్లం ముర్బా కొని వారు తిన్నారన్నది తప్పు). కాగా బాగా నిషా ఎక్కిందు కొనియే వారిద్దరూ వెళ్లి నారాయణస్వామి కారు కోసం పారిస్ కార్నర్ వద్ద వేచివుండి, సూర్యనారాయణను ఎక్కించుకొని కారులో నారాయణస్వామి రాగానే, ఆ కారులో ఎక్కినారన్న మాట. ప్రస్తుతం కస్టడీలో వున్న నారాయణస్వామి "భగవద్గీత" కావాలని కోరగా, పోలీసులు కోడంబాకమ్‌లో వున్న అతని ఇంటికి వెళ్లి తెలుగు భగవద్గీతను తెచ్చి అతని కిచ్చారట. పోలీసులు అతనిని కదలించినపుడల్లా అతను భగవద్గీత చదువుకుంటూ కూర్చుంటుడున్నాడని కూడా తెలుస్తున్నది.

ఈ నెలాఖరులోగా ఈ హత్య సందర్భంలో చార్జీషీటును దాఖలుచేయగలమని పోలీసులు భావిస్తున్నారు.

సరభాయ్ రెండవ అర్జీ త్రోసివేత

న్యూఢిల్లీ, నవంబర్ 24—ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద డిటెయిన్ చెయ్యబడిన శ్రీమతి మృదుల సరభాయ్ పెట్టుకొన్న హెబియస్ కార్పస్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు నేడు త్రోసిపుచ్చింది. ఈమె పెట్టుకున్న అర్జీలో ఇది రెండవది. మొదటిది అక్టోబర్ 13 వ తేదీన త్రోసివేయబడింది.

సిమెంట్ పంపిణీపై కంట్రోల్ రద్దు

మద్రాసు, నవంబర్ 25—మద్రాసు రాష్ట్రంలో సిమెంటు పంపిణీపై కంట్రోల్‌ను మద్రాసు ప్రభుత్వం రద్దు చేసింది.

సిమెంట్ ఇటీవల ధారాళంగా దొరుకుతున్నందున పంపిణీపై కంట్రోల్‌ను రద్దు చేయవలసిందిగా మద్రాసు ప్రభుత్వానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం సలహా నిచ్చింది

ఆంధ్ర యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్

పదవీ కాలం పొడిగింపు బిల్లుపై చర్చ వాయిదా

హైదరాబాద్, నవంబర్ 24—ఆంధ్ర యూనివర్శిటీ వైస్—ఛాన్సలర్ పదవీ కాలాన్ని పొడిగింపజేయుటానికి ఉద్దేశించిన బిల్లుపై చర్చను స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావుగారు, బిల్లులోని క్లాజులలో వున్న లోపాలను గురించి ప్రతిపక్షం వారు అభ్యంతరాలు చెప్పినందున రేపటికి వాయిదా వేశారు.

ఇది ఈ అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి శుభ సూచనగా కొందరు భావిస్తున్నారు.

ఆంధ్ర యూనివర్శిటీ వైస్—ఛాన్సలర్ ఎన్నికకు ఇప్పుడున్న పద్ధతి కాక ఢిల్లీ పద్ధతిలో జరిపించడానికి విడిగా ఒక బిల్లు వుంది. దాని ప్రకారం కొత్త వైస్—ఛాన్సలర్ నియామకానికి తగినంత వ్యవధి వుండడానికిగాను ఇప్పటి వైస్—ఛాన్సలర్ పదవిని 1958 డిశెంబరు 7 నుంచి 1959 ఏప్రిల్ 8 వరకు పొడిగించడానికిగాను ఆంధ్ర యూనివర్శిటీ చట్టం సవరణ బిల్లును నేడు అసెంబ్లీలో ప్రతిపాదించారు.

దీని ప్రతిపాదన జరుగగానే కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. వెంకటేశ్వర్లు గారు లేచి, ఈ బిల్లులోని పదజాలం సరిగా లేదని, యూనివర్శిటీ చట్టాన్ని సవరించాలని ఇది ఉద్దేశిస్తున్నప్పటికీ ఏ క్లాజులో ఏ సెక్షను సవరిస్తున్నదీ స్పష్టంగా చెప్పడం లేదని అన్నారు. అసలు చట్టంలోని 12 (1) (బి) సెక్షన్‌లో యూనివర్శిటీ వైస్—ఛాన్సలర్ పదవీ కాలం మూడు సంవత్సరాలని స్పష్టంగా వుందని ఆ ఏర్పాటును మార్పు చేయా లనుకున్నప్పుడు ఈ సెక్షన్ వగైరా వివరాలను ఈ బిల్లులో చేర్చక పోవడం సభవారు ఆమోదించిన నిబంధనలకు విరుద్ధమని చెప్పారు.

ఈ అభ్యంతరాలు కాదనడానికి సభా నాయకుడు శ్రీ సంజీవ రెడ్డిగారు, విద్యా మంత్రి శ్రీ పట్టాభి రామారావు గారు కూడా ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయింది

ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్యగారు కూడా ఈ బిల్లును ఉపసంహరించాలని అన్నారు.

విద్యా మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు మాట్లాడుతూ గత సమావేశాలలో ఉస్మానియా యూనివర్శిటీ సెనేట్, సిండికేట్‌ల పదవీ కాలాన్ని పొడిగిస్తున్న ఇలాంటి బిల్లును సభవారు ఆమోదించారని అన్నారు.

దానికి వెంకటేశ్వర్లు గారు సమాధానం చెబుతూ ఉస్మానియా చట్టం సవరణకు, ఆంధ్ర యూనివర్శిటీ చట్టం సవరణకు వ్యత్యాసము కలదని చెప్పారు.

శ్రీ వెంకటేశ్వర్లు గారి వాదనను సోషలిస్టు డిప్యూటీ నాయకుడు శ్రీ పి. నరసింగ రావుగారు, నేషనలిస్టు పక్షం నాయకుడు ఆర్. బి. రామకృష్ణ రాజుగారు సమర్థించారు.

మాజీ — స్పీకరు శ్రీ ఆర్. ఎల్. ఎన్. దొరగారు ఈ బిల్లులో ఆ క్లాజు, సెక్షను కూడా ఉదాహరిస్తే సరిపోగలదని సూచించారు.

అంతట స్పీకరు శ్రీ కాళేశ్వర రావుగారు మాట్లాడుతూ ఇప్పుడు తెలియ వచ్చిన అభ్యంతరాల దృష్ట్యా బిల్లును సరైన రూపంలో ప్రతిపాదించడానికి అనువుగా దీనిపై చర్చను రేపటికి వాయిదా వేయడం మంచిది కాగలదని అన్నారు.

తెలంగాణాలో వైద్య సౌకర్యాలు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, నవంబర్ 24—వరంగల్లులో ఉద్దేశించిన మెడికల్ కాలేజీకిగాను 80 ఎకరాల స్థలాన్ని సేకరించడానికి ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసినట్టు ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు అసెంబ్లీలో శ్రీ ఎన్. కాసి రెడ్డిగారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కాలేజీ అవసరమైన విరాళాల సేకరణకు ప్రయివేటు కమిటీ ఏర్పడి కృషి చేస్తున్నదని కూడా వివరించారు.

కరీంనగర్ జిల్లా కేంద్ర ఆసుపత్రి సిబ్బంది గృహ వసతులకుగాను రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు మంజూరు చేసిందని, ఇందులో ఇంతవరకు ఎలాంటి ఖర్చు జరగలేదని కూడా ముఖ్య మంత్రి మరొక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీ పి. గున్నయ్యగారి ప్రశ్నకు ముఖ్య మంత్రి సమాధానం చెబుతూ తెలంగాణాలోని అయిదు జిల్లా కేంద్ర ఆసుపత్రుల లోని మంచాల సంఖ్యను 208 నుంచి 360 వరకు పెంచాలని ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసిందని కూడా అన్నారు. ఇందులో మహబూబ్‌నగర్‌లో 29 నుంచి 60 కి, నిజామాబాదులో 82 నుంచి 120 కి, ఆదిలాబాద్‌లో 12 నుంచి 40 కి, ఖమ్మంలో 37 నుంచి 60 కి, నల్లగొండలో 48 నుంచి 80 కి పెంచారట.

గుంటూరు ఆస్పత్రిలో మంచాల సంఖ్య 1,000 కి, కర్నూలు ఆసుపత్రిలో మంచాల సంఖ్య 600 కు పెంచగలరని కూడా అన్నారు.

మరొక ప్రశ్నకు ముఖ్య మంత్రి సమాధానం చెబుతూ రాష్ట్రంలోని మిగిలిన 19 లోకల్ ఫండ్ ఆసుపత్రులను కూడా ప్రభుత్వం స్వాధీనపరుచుకొన దలుస్తున్నదని అన్నారు.

అసెంబ్లీ అధ్యక్షుల జాబితా

హైదరాబాద్, నవంబర్ 24— ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావుగారు ఈ సమావేశాలకు సభాధ్యక్షులుగా కిందివారి పేర్ల జాబితాను నేడు ప్రకటించారు:—

శ్రీయుతులు పి. వి. నరసింహారావు, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, శ్రీ ఎస్. రంగనాథ మొదలియార్, శ్రీ పి. సత్యనారాయణ.

అర్జీల కమిటీకి డిప్యూటీ స్పీకర్ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, శ్రీ ఎన్. సి. శేషాద్రి, శ్రీ బి. రంగారెడ్డి, శ్రీ టి. జాలయ్య, శ్రీ పి. నరసింగరావు గార్లను స్పీకరు నామినేట్ చేశారు.

రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉదయం 9 నుంచి 1 గంట వరకు జరుగగలవని ప్రకటించారు

రాజ్యసభలో పాక్ పరిస్థితిపై త్వరలో చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 24—[illegible] రాజ్యసభలో పాకిస్తాన్‌లోని ప్రస్తుత పరిస్థితిపై త్వరలో చర్చ ఏర్పాటు చేయాలని చేసిన సూచనను పరిశీలిస్తానని చెయిర్మన్ డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు.

కేరళ యూనివర్శిటీ వ్యవహారాలను గురించి కూడా చర్చించవచ్చునని అన్నారు.

పాకిస్తాన్‌లో ఇటీవలి పరిణామాలను, వివిధ వార్తా సంస్థలను గురించి విదేశాంగ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ రాజ్యసభలో నివేదికను అందజేసింది. ఈ నివేదిక గత వారం లోక్‌సభలో ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటన వంటిది.

ఇండియావారికి పశ్చిమ జర్మనీ ఆర్థిక సహాయం

ఒడంబడికపై ఈ నెలాఖరున సంతకాలు జరుగగలవట

బాన్, నవంబర్ 22—ఇండియాకు పశ్చిమ జర్మనీ వాగ్దానం చేసిన 16 కోట్ల 80 లక్షల మార్కుల ఆర్థిక సహాయానికి సంబంధించిన ఒడంబడికపై ఈ నెలాఖరులోగా ఇక్కడ బాన్ ప్రభుత్వం, ఇండియా రాయబారి కార్యాలయం సంతకాలు పెట్టగలవని పశ్చిమ జర్మన్ వార్తా సంస్థ "డి. పి. ఏ" నేడిక్కడ వెల్లడించింది.

ఈ అప్పు ప్రపంచం బ్యాంకి ఇండియాకు ఏర్పాటు చేసిన 35 కోట్ల మార్కుల ఆర్థిక సహాయంలో ఒక భాగం. ఇది ఇండియా పశ్చిమ జర్మనీ నుంచి ఇదివరకే తెప్పించుకున్న సరుకు మాల్యాన్ని చెల్లించడానికి ఉద్దేశించబడినది.

ప్రస్తుతపు 1,680 లక్షల మార్కుల ఋణంలోను 480 లక్షల మార్కులను ఇండియా వది సంవత్సరాలలోను, తక్కిన 12 కోట్ల మార్కులను 20 ఏళ్ళలోను నూటికి దాదాపు 5½ వడ్డీతో తీర్చవలసి వున్నది.

అమెరికాలోని కాన్సాస్ సిటీలో ప్రధాన కార్యాలయం కలిగివున్న ట్రాన్స్ వరల్డ్ ఎయిర్ లైన్స్ కంపెనీకి చెందిన మెయింటెనెన్స్ శాఖ ఉద్యోగులు సమ్మెచేసిన ఫలితంగా శుక్రవారంనాడు అమెరికాలోను, విదేశాలలోను గల ఈ కంపెనీ శాఖలకు విమానం సర్వీసులు నిలిపివేయబడినవి.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

వెల్వెట్ అండ్ వాక్సుహాల్ కార్లకు అవసరమైన విడిభాగములతోను, వర్కుషాపు పరికరములతోను సికింద్రాబాద్, వెస్టు మారేడ్‌పల్లిలో వున్న మెసర్స్ హోల్‌ముస్లీ అండ్ కంపెనీ గుడ్‌విల్ అమ్మబడును. గుడ్‌విల్లుతో గాని, గుడ్‌విల్లు లేకుండా గాని విడి భాగములు వ్రాతపూర్వకముగా కొనుగోలుకు 15-12-58 లోగా ఆఫర్లు కోరబడుచున్నవి.

కావలెను

మా భవాని జంపకానాలకు, దుప్పట్లకు కమీషన్ మీద ఏజంటు కావలెను. వివరములకు:
Sree Madhayya Carpet Works, Dhalavaipet, P. O. (Via) Bhavani, (S India).

కోరు నోటీసు

తెలంగాణా 1 వ మునసబు కోర్టులో
ఓ. ఎస్. నం. 245 ఆఫ్ 58
వాది: రిపబ్లిక్ కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్.
ప్రతివాది: శ్రీ బి. ఎం. ఇసాక్, ముసిం, మర్చంట్, లారీ యజమాని, పోస్టాఫీసు వద్ద, హిందూపూర్.

రు. 2912—11—0 ఖరీదుతో రాబట్టుకొనే నిమిత్తం దాఖలైన దావా 29-11-58 తేదీ విచారణకు వాయిదా వేయబడింది. ప్రతివాది హాజరుకానిచో ఏకపక్షముగా [illegible] పరిష్కరింపబడును.

వాది తరఫు న్యాయవాది
(కోర్టు ఆనతి ప్రకారం 24-11-58)

ప్రకటన

మా తండ్రిగారు మునిరత్నం, వయస్సు 60 సం. ఇంటినుండి వెళ్ళిపోయి 3 మాసములు అయినది. వారి వివరములు తెలిసినవారు తెలియపరచవలెను. [illegible] పెద్దాపురం [illegible]

టెండరు నోటీసు

పెనుమూరు పంచాయితీ

నెల్లూరు జిల్లా [illegible] పంచాయతీ 1958—59 సంవత్సరానికి (31—3—59 వరకు) [illegible] రాలు సప్లయి చేయుటకుగాను టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ఈ దినము సంతకము చేసినవారిచే 30—11—58 తేదీ సా. 4 గం. వరకు తీసుకొనబడును. టెండరుదారు రు. 10/— డిపాజిట్టు చెల్లించి టెండర్లు దాఖలు చేసుకోవలెను. [illegible]

ఎల్. నరసింహులు, ప్రెసిడెంటు.

కరాచీలో గ్రీస్ ప్రభుత్వం ప్రతినిధి దారుణ హత్య

రాత్రిపూటఎవరో కత్తితో పొడిచి చంపారట

కరాచీ, నవంబర్ 24—కరాచీలోని గ్రీక్ ట్రేడ్ కన్సల్ జనరల్ ప్రైవేట్ సెక్రటరీ నేడు తెల్లవారుజాము తన ఇంటిలో పొడిచి చంపివేయబడ్డారు. ఈ హత్య ఉద్దేశ్యం తెలియరాలేదు.

పాకిస్తాన్‌లో గ్రీక్ కాన్సల్ జనరల్‌కు గౌరవ కార్యదర్శిగా వుండేవారు. గడచిన మే నెలనుంచి తాత్కాలికంగా కాన్సల్ జనరల్‌గా వున్నారు. ఈయన పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్ లైన్స్‌లో నావిగేటర్‌గా వున్న మరొక గ్రీకు దేశీయుని ప్రెసిడెంట్ హౌస్‌తో సహా ఈ భవనంలో నివసించేవారు. ఫారిస్ [illegible] 1948 డిసెంబర్ నుంచి కరాచీలో వుంటున్నారు.

నావిగేటర్ నేడు ఉదయం పోలీసులకు ఇచ్చిన వాఙ్మూలంలో సహాయం కోసం కేకలు వినబడగానే తను లైట్లు వెలిగించానని, పిరంగులు ఫ్యాజామా, పర్సు ధరించిన ఒక వ్యక్తి కనిపించాడని లైట్లు వేయగానే పరిగెత్తి వెళ్ళాడని చెప్పాడు.

తర్వాత తాను పాకిస్తాన్‌ను వెంటనే జినా ఆసుపత్రికి తీసుకువెళ్ళానని, పాకిస్తాన్ మరణించాడని తెలిపాడు.

హంతకుడు గోడ ఎక్కి ఏడెనిమిది అడుగుల ఎత్తు వెంటిలేటర్ ద్వారా లోపల ప్రవేశించాడని తెలుస్తున్నది.

పాకిస్తాన్ జని నుంచి ఆస్తిపాస్తుల అపహరణ లేవీ జరుగలేదని, టేబిల్ లాంపులు, ఇతర వస్తువులు ముక్కలు ముక్కలయివుండడం చూడగా, హంతకుడు పాకిస్తాన్ వెనుకగా వుంటారని తోస్తున్నదని పోలీసులు అన్నారు. ఇంతవరకూ ఎవరూ అరెస్టు చేయబడలేదు.

విజ్ఞాన సమితి ఉద్యోగాలు

పారిస్ సమావేశంలో పంపిణీపై నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 24— మిత్రరాజ్య సమితి విద్యా, విజ్ఞాన, సంస్కృతి సమితి కార్యదర్శి కార్యాలయంలో భౌగోళికంగా ఉద్యోగాలను పంపిణీ చేయాలన్న భారత తీర్మానాన్ని స్విట్జర్లండ్, బూజా దేశాలు ప్రతిపాదించిన రెండు చిన్న సవరణలతో పారిస్‌లో గురువారం జరిగిన యునైటెడ్‌నేషన్స్ విద్యా, విజ్ఞాన, సంస్కృతి సమితి పాలక సంస్థ సమావేశంలో పెద్ద మెజారిటీతో ఆమోదించారు. ఈ తీర్మానాన్ని భారత దేశంతోబాటు మరో అయిదు దేశాలు అంటే యుగోస్లేవియా, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, ఇండొనేసియా, సింహళం, ఆఫ్ఘనిస్తాన్ దేశాల ప్రతినిధివర్గాలు సంయుక్తంగా ప్రతిపాదించాయి.

ఈ తీర్మానం ముఖ్య విశేషాలివి :—(1) చిన్న దేశాలకు, ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా దేశాలకు మరింత ఎక్కువగా ఉద్యోగాలను సాధించడం, (2) భారతదేశానికీ, అలాంటి ఇతర దేశాలకు అనుకూలంగా లేని ప్రస్తుత భౌగోళిక పంపిణీ పద్ధతిని సవరించడం, (3) పశ్చిమ యూరోపు దేశాలకు గల మితిమీరిన ప్రాతినిధ్యాన్ని తగ్గించడం.

పశ్చిమ యూరోపుకు చాలా ఎక్కువగా ఉద్యోగాలు దక్కుతున్నాయనీ, ఆసియా, ఆఫ్రికా దేశాలలో చాలావాటికి ఉద్యోగాలసలు లేవో ప్రాతినిధ్యం తక్కువగా వుందనీ, కొన్నింటికి అసలు లేనేలేదని ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, యునైటెడ్ కింగ్‌డమ్‌లోని భారత డిప్యూటీ హైకమీషనరు శ్రీ ఆజీమ్ హుస్సేన్ అన్నారు. 15 ఆసియా, ఆఫ్రికా దేశాలకు అసలు ప్రాతినిధ్యమే లేదని ఉదాహరణగా పేర్కొన్నారు.

ఈ విరుద్ధ పరిస్థితిని సరిచేస్తారని ఆశిస్తూ శ్రీ హుస్సేన్ భౌగోళిక ప్రాతినిధ్యం నిష్పత్తి గతంలోకన్నా యింకా ఎక్కువగా వ్యాప్తి చెందడం ముఖ్యం. గత అయిదేళ్ళలోనూ అది 22 దేశాల నుంచి 28 దేశాలకు హెచ్చిందనీ, ఇది ఆనందించదగిన విషయమేననీ, వచ్చే అయిదేళ్ళలోనూ యీ సంస ఉద్యోగాలలో ప్రాతినిధ్యం గల దేశాల సంఖ్య యింకా [illegible] అన్నారు.

ధవళగిరి శిఖరారోహణం

1960 లో ప్రయత్నం జరుగగలదట

ఖాట్మండూ, నవంబర్ 22— పశ్చిమ నేపాల్‌లో వున్న ధవళగిరి శిఖరాన్ని 1960 వసంతకాలంలో అధిరోహించడానికి ఒక స్విట్జర్లండ్ పర్వతారోహణ బృందానికి అనుమతి యివ్వబడినట్లు నేపాల్ విదేశాంగ కార్యాలయం ప్రకటించింది.

ఈ సంవత్సరారంభంలో ఈ పర్వత శిఖరాన్ని అధిరోహించడానికి ఒక స్విస్ బృందం చేసిన ప్రయత్నం విఫలమైంది.

సముద్రమట్టానికి 26,795 అడుగుల ఎత్తున వున్న ఈ ధవళగిరి శిఖరాన్ని ఇంతవరకు ఏ మానవుడూ అధిరోహించలేదు.

[illegible] నవంబర్ 22 "[illegible]" [illegible] శ్రీ [illegible] గోపాలకృష్ణ [illegible] లాభార్జనలోని ఒక ఫ్యాక్టరీ వారిలో కార్మిక దినోత్సవ సందర్భంగా ప్రసంగిస్తూ, పశ్చిమ జర్మనీ ప్రభుత్వంలో హిట్లర్ వారసులే యున్నారనీ, యిప్పటి దురాక్రమణ పర విధానాన్ని వారు విరమించకపోయినట్లయితే పూర్తి పరాజయం పొందగలరని అన్నాడు.

"పెట్టుబడి, శిథిలంలోని సామ్రాజ్యంతో బలపడిన సోవియట్ యూనియన్ ప్రజల బలాన్ని గుర్తించినవారు ఈ విధానాలలో ఎట్టి సందేహం పొందజాలరు" అని కూడా శ్రీ గోముల్కా అన్నారు.

భారతీయ వార్తా సంస్థలకు విదేశాలలో ఆఫీసులు

అంచనాల సంఘం సిఫారసు

న్యూఢిల్లీ, నవంబర్ 24—భారతీయ వార్తా సంస్థలు విదేశాలలో తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవడం విషయమై ఇండియా ప్రభుత్వం తన నిర్ణయాన్ని త్వరలో వెల్లడించాలని లోక్‌సభ అంచనాల సంఘం సిఫారసు చేసింది.

అంచనాల సంఘం 31 వ నివేదికను సంఘం అధ్యక్షుడు శ్రీ బల్వంతరాయ్ మెహతా నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అంచనాల సంఘం ఆలిండియా రేడియో విషయమై తన 12 వ నివేదికలో చేసిన సిఫారసులపై ప్రభుత్వం తీసుకొన్న చర్యలను 31 వ నివేదిక వివరించింది.

విదేశీ వార్తలు భారతీయ దృక్పథానికి అనుగుణంగా వ్రాసిపంపబడాలనే కనుక ఇండియా ప్రభుత్వం ఆదుర్దా చెందుతున్నట్లయితే దానిని గురించి జాతీయ దృక్పథంలోనే యోచించి విదేశాలలో తమ కార్యాలయాలను ఏర్పాటుచేసి అవి విలేకరులను అక్కడ వుంచడానికి భారతీయ వార్తా సంస్థలను ప్రోత్సహించదగునని 12 వ నివేదిక సిఫారసు చేసింది.

ఆలిండియా రేడియో అట్టి సంస్థలకు డబ్బిచ్చి వార్తలను సేకరించుకోవచ్చునని, ఒక వేళ అ రేటు స్వల్పంగా హెచ్చు అయినా ఆలిండియా రేడియో తనకు తానై స్వయంగా విదేశాలలో ప్రత్యేకంగా విలేకరులను నిలుపుకొనడానికి అయ్యే వ్యయాన్ని యిది మించబోదని కూడా ఈ నివేదిక తెలుపుతూ వుంది.

భారతీయ వార్తా సంస్థలు విదేశాలలో తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకొనడం విషయమై ప్రభుత్వ సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ యోచిస్తున్నదని, ఈ విషయంలో పరిశోధన ప్రాయంగా ఏ ఏర్పాటైనా జరిగే లోపుగా పాశ్చాత్య రాజ్యాలలో వార్తలకు రవాణా కేంద్రంవలె వుంటున్న లండన్‌లో రోజు కొన్ని గంటలపాటు పనిచేసే విలేకరిని నియమించడానికి నిర్ణయించబడిందనీ ఇండియా ప్రభుత్వం అన్నది.

అంచనాల సంఘం అందజేసిన 92 సిఫారసులలోను 73 సిఫారసులను ప్రభుత్వం అంగీకరించింది. ఎనిమిది సిఫారసులలో కొన్ని భాగాలనో, మార్పుచేసిన పిమ్మటనో అంగీకరించడం జరిగింది.

ఆలిండియా రేడియో కార్యక్రమ సలహా సంఘాలకు సాధ్యమైనంత ఎక్కువగా ప్రాతినిధ్యం వుండాలని, ఈ ప్రతినిధులు వేర్వేరు ప్రాంతాలకు చెందినవారై వుండడమే కాక ఆలిండియా రేడియోకు సంబంధించిన వేర్వేరు కార్యకలాపాల పట్ల ప్రత్యేక పరిజ్ఞానం కలవారై వుండాలని, ప్రజలకు చౌక రేడియో సెట్లు అందించడం పట్ల ప్రభుత్వం యింకా ఎక్కువ శ్రద్ధ వహించాలని, వీలైతే ప్రభుత్వమే చౌక రేడియోల నిర్మాణానికి పూనుకోవాలని అంచనాల సంఘం సిఫారసు చేసింది.

దీనికి ప్రభుత్వం సమాధానమిస్తూ, వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖతో సంప్రదించిన పిమ్మటనే రేడియో సెట్లను ప్రభుత్వమే ఉత్పత్తి చేసే విషయం యోచించగలదని, స్వదేశీ రేడియో సెట్ల ధరల తగ్గింపువకు గల అవకాశాలు పరిశీలింపబడుతున్నవనీ, ప్రస్తుతానికి రేడియో సెట్ల నిర్మాణం ప్రయివేటు వ్యాపి రస్తులకే వదలివేయబడిందని అన్నారు.

జడ్జీలను సస్పెండు చేసే అధికారం

పాక్ ప్రెసిడెంట్‌కు ఇస్తూ కొత్త ఉత్తర్వు

కరాచీ, నవంబర్ 23—సుప్రీం కోర్టు తీర్పును పురస్కరించుకొని ఏ జడ్జినైనా ప్రెసిడెంట్ పాకిస్తాన్ కోర్టు జస్టిస్‌తో సంప్రదించిన పిమ్మట సస్పెండు చేయడానికి అధికారాలు కలిగించే ఉత్తరువును జనరల్ ఆయూబ్‌ఖాన్ నేడు జారీ చేశాడు.

సస్పెన్షన్‌లో వున్నప్పుడు జడ్జికి సగం జీతం ఇస్తారు. పరిష్కారమైతే బకాయి అంతా చెల్లిస్తారు.

పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు జడ్జి సస్పెన్షన్

లాహోర్, నవంబర్ 24—పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు జడ్జి ఖలీల్ హుస్సేన్‌ను పాకిస్తాన్ ప్రెసిడెంట్ నేడు సస్పెండ్ చేశాడు.

సస్పెండ్ చేయాలనే నిర్ణయాన్ని ప్రస్తుతం కరాచీలో వున్న పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. ఆర్. కయానీ నేడు ఉదయం పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు సీనియర్ జడ్జి షబ్బీర్ అహమ్మద్‌కు తెలియజేశాడు.

జస్టిస్ హుస్సేన్ సస్పెన్షన్ ఆ ఉత్తరువు రాగానే, వెంటనే విచారణను వాయిదావేసి, కోర్టును వదలిపోయాడు.

లా కమిషన్ నియామకం

దేశంలో ప్రజలకు న్యాయం త్వరగాను, ఉత్తమంగాను లభించడానికి తగు సూచనలు చేయడం కోసం ఏడుగురు సభ్యులతో లా కమిషన్‌ను నియమించింది. దీనికి సుప్రీం కోర్టు జడ్జి శ్రీ ఎస్. ఎ. రహమాన్ చెయిర్మన్.

సివిల్, క్రిమినల్ న్యాయ పద్ధతిని, సాక్ష్యపు నియమ నిబంధనలను సరళం చేయడానికి తగు సూచనలు చేస్తూ త్వరలో తాత్కాలిక నివేదికను ఈ లా కమిషన్ అందజేస్తుంది.

ఈ కమిషన్‌లో జడ్జీలు, పోలీసు ఆఫీసర్లు, ఒక రెవిన్యూబోర్డు మాజీ సభ్యుడు వుంటారు.

నిర్మలలో విద్యార్థులకు కొత్త వసతిగృహం

హైదరాబాద్, నవంబర్ 24— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖవారు నిర్మలలో వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ హాస్టల్‌లో 25 మంది విద్యార్థులు వున్నారు.

ఉస్మానియాకు ప్రో-ఛాన్సలర్ పదవి

బిల్లుపై జాయింట్ సెలెక్ట్ కమిటీ సూచన

హైదరాబాద్, నవంబర్ 24—

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నేడు విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు ఉస్మానియా యూనివర్శిటీ బిల్లుపై సంయుక్త పరిశీలకసంఘం నివేదికను సమర్పించారు.

ఆ బిల్లులో మరికొన్ని మార్పులతోపాటు ఉస్మానియా యూనివర్శిటీకి ప్రో—ఛాన్సలర్ పదవి అత్యవసరమని ఆ కమిటీవారు సూచించారు.

విశ్వవిద్యాలయం అధికారాలు, లక్ష్యాలలో దిగువ విషయాలను చేర్చడానికి కమిటీ అంగీకరించింది :—

(1) యూనివర్శిటీ ప్రాంతంలో ఎక్స్‌టెన్షన్ [illegible] కేంద్రాలను స్థాపించడం; (2) [illegible]

సెలెక్టు కమిటీ [illegible] బిల్లులో ఒక నిబంధన చేర్చబడింది. ఈ నిబంధన ప్రకారం వైస్—ఛాన్సలర్ పదవిలో వున్న వ్యక్తి తన పదవీ కాలం పూర్తి అయిన తర్వాత ఆరు మాసాలవరకు లేక కొత్త వ్యక్తి ఆ పదవిలో ప్రవేశించేవరకు అధికారంలో వుండడానికి వీలు కల్పించబడింది.

ఈ దిగువ తరగతులకు చెందిన ఆఫీసర్లలో మూడింట రెండు వంతులమంది ఎక్స్—అఫీషియో సభ్యులుగా వుండాలని కమిటీ సిఫార్సు చేసింది :—(ఏ)పూర్తికాలం పనిచేసే యూనివర్శిటీ ప్రొఫెసర్లు; (బి) సీనియారిటీని బట్టి నిర్ణయించబడి, యూనివర్శిటీచే నియమించబడిన ఇతర ప్రొఫెసర్లు.

యూనివర్శిటీ సెనేట్‌కు అసెంబ్లీ నుండి ఆరుగురు సభ్యులను, కౌన్సిల్ నుండి ఇద్దరు సభ్యులను ఎన్నుకోవాలని కమిటీ సూచించింది.

[illegible] కమిటీ సిఫారసు చేసింది.

ప్రతిపక్షం నాయకుడు శ్రీ పి. సుందరయ్య, శ్రీ పి. వెంకటేశ్వర్లు, శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు, శ్రీ బద్దం ఎల్లారెడ్డి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ పి. నరసింగరావు, శ్రీ బద్దం [illegible], శ్రీ [illegible] మొహియుద్దీన్, శ్రీ సింగరాజు రామకృష్ణయ్యగార్లు కమిటీ నివేదికలోని కొన్ని అంశాలపై భిన్నాభిప్రాయాలను ప్రకటించారు.

యూనివర్శిటీని ప్రజాస్వామ్య సంస్థగా పరిగణించవలెనని, వైస్—ఛాన్సలర్, సెనేట్, సిండికేట్ సభ్యులను ఎన్నుకొనే పద్ధతి అత్యవసరమని వారు సూచించారు.

వైస్—ఛాన్సలర్‌ను, ప్రో— ఛాన్సలర్‌ను, సెనేట్, సిండికేట్ సభ్యులలో మూడింట ఒక వంతు మంది సభ్యులను నామినేట్ చేసే అధికారాలను ఛాన్సలర్‌కు అప్పగించడం [illegible] వారు పేర్కొన్నారు.

ఈ బిల్లు సెలెక్టు కమిటీ పరిశీలనలో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వున్న అంశాలలో ఒక్కటి కూడా సవరించబడక పోవడం శోచనీయమని వారు తెలిపారు.

ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ సవరణ బిల్లులు

ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల సవరణ బిల్లులపై సంయుక్త పరిశీలక సంఘం నివేదికలను కూడా విద్యామంత్రి అసెంబ్లీకి సమర్పించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ సవరణ బిల్లులో సెలెక్టు కమిటీవారు ఒక మార్పు చేశారు. ఈ మార్పు ప్రకారం యూనివర్శిటీకి, అనుబంధ కళాశాలలకు చెందిన అధ్యాపకుల నుండి అకడమిక్ కౌన్సిల్‌కు కో—ఆప్ట్ చేసుకొనే సభ్యుల సంఖ్య 20 నుండి 15 వరకు తగ్గించబడింది.

ఉస్మానియా యూనివర్శిటీ బిల్లులోని ఏయే ఇతర విషయంలో తీసుకొనబడిన నిర్ణయాల ననుసరించి శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ సవరణ బిల్లులో తగు మార్పులు జరపాలని జాయింట్ సెలెక్టు కమిటీవారు సూచించారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సిండికేట్‌లో తిరుపతి దేవస్థానం ధర్మకర్తల బోర్డుకు చెయిర్మన్‌కు ప్రాతినిధ్యం ఇవ్వాలని కూడా కమిటీ సూచించింది.

జాయింట్ సెలెక్టు కమిటీ సూచించిన పద్ధతులలో ఈ బిల్లులు త్వరలో పరిశీలించబడగలవు.

కార్మికులకు నష్ట పరిహార చట్టం సవరణ

—బిల్లుపై రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 24 కార్మికులకు నష్టపరిహారం చెల్లింపు చట్టం సవరణ బిల్లు నేడు రాజ్యసభలో ప్రవేశపెట్టబడింది.

కార్మికులకు నష్టపరిహారం చెల్లింపు చట్టంలో మేజర్ అయిన కార్మికునికి, మైనర్ అయిన కార్మికునికి ఈ సౌకర్యం వర్తింపజేయడంలో కొంత వ్యత్యాసం వున్నదని, దానిని తొలగించడానికి ఈ సవరణ బిల్లు ఉద్దేశింపబడిందని బిల్లును ప్రతిపాదించిన ఇండియా ప్రభుత్వం కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ ఆబిద్‌అలీ అన్నారు.

ప్రస్తుతం చట్టం ప్రకారం మైనర్‌అయిన కార్మికుడు మరణించినపుడు గాని లేదా ప్రమాదాలు సంభవించినందున అంగ వైకల్యం పొందినప్పుడు గాని, అతనికి ముట్టే నష్టం పరిహారం చాలా తక్కువ మేజర్ అయిన కార్మికునికిఇలాంటి సందర్భాలలో అతని నెలసరి జీతం ప్రతిపదికగా నష్టపరిహారం నిర్ణయించబడుతుంది. కాని, మైనర్‌అయిన కార్మికునికినష్ట పరిహారంగా కొద్ది మొత్తం మాత్రమే ఇవ్వాలని ఈ చట్టంలోవుంది అంటే, అలాంటి మైనర్ కార్మికునికి జీతంతో నిమిత్తం లేకుండా చాలా కొద్ది మొత్తం మాత్రమే నష్టపరిహారంగా చెల్లించబడవలసి వుంటుందన్నమాట.

ప్రమాదవశాత్తు తాత్కాలికంగా అంగ వైకల్యం పొందిన కార్మికునికి చెల్లించవలసిన నష్టపరిహారం గడువు కూడా ఇప్పుడు తగ్గించబడాలని ప్రతిపాదించబడింది. చట్టంలో ఇలాంటి సందర్భాలలో ఏడు రోజులలోగా నష్టపరిహారం చెల్లించబడవలెనని నిర్ణయించబడి వుండగా, సవరణ బిల్లులో అయిదు రోజులలోనే ఈ పరిహారాన్ని చెల్లించవలెనని నిర్దేశించబడింది.ఇప్పుడు చట్టంలో 14 రకాల గాయాలు కలిగినప్పుడు మాత్రమే నష్టపరిహారం చెల్లించబడవలెనని పేర్కొనబడగా, ఈ గాయాల రకాల సంఖ్య 54 వరకు సవరణ బిల్లులో పెంచబడింది.

పార్లమెంటు ఉభయ సభలకు చెందిన సభ్యులతో ఒక జాయింట్ సెలెక్టు కమిటీని నియమించి, ఆ కమిటీ పరిశీలనకు ఈ బిల్లును పంపవలెనని డాక్టర్ ఆర్. బి. గౌర్ (కమ్యూనిస్టు—ఆంధ్ర) ప్రతిపాదించారు. బిల్లును సెలెక్టు కమిటీకి పంపించడం కార్మిక, ఉపమంత్రికి ఇష్టం లేనట్లు తను విన్నానని అందుచేత, జాయింట్ సెలెక్టు కమిటీలో చేరడానికి కాంగ్రెస్ సభ్యులు అంగీకరించక పోవచ్చునని శ్రీ గౌర్ చెబుతూ, అందుచేత ప్రతిపక్ష సభ్యులతో మాత్రమే జాయింట్ సెలెక్టు కమిటీని నియమించదగునని కూడా ఆయన సూచించారు.

సవరణ బిల్లులో ప్రస్తుత పరిస్థితులకు అనుగుణమైన మార్పులు సూచింపబడలేదని, 1955లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ఈ చట్టానికి సూచించిన మార్పులు కూడా సవరణ బిల్లులో చేర్చబడలేదని ప్రమాదానికి లోనైన కార్మికునికి మూడు రోజులలోగా నష్టపరిహారం చెల్లించబడాలని అంతర్జాతీయ ఒడంబడిక సూచించగా, ఈ సవరణ బిల్లులో అయిదు రోజుల వరకు గడువు ఇవ్వవలసిందని, ఇలాంటి వాటిని మార్చడానికి దానిని సెలెక్టు కమిటీ పరిశీలించడం అవసరమని కూడా డాక్టర్ గౌర్ అన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులకు సౌకర్యాలు

ఏలకాయల తోటలలోను, మరికొన్ని పరిశ్రమలలోను పని చేసే కార్మికులకు సర్వసాధారణంగా వచ్చే జబ్బు ఈ జాబితాలో చేర్చబడలేదని వర్కింగ్ జర్నలిస్టులు కూడా ఇందులో చేర్చబడలేదని డాక్టర్ గౌర్‌అన్నారు. బిల్లును సెలెక్టు కమిటీకి పంపించితే దానిని అభివృద్ధిపరచడానికి బాగా అవకాశం వుండగలదని కూడా ఆయన అన్నారు.

బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలని డాక్టర్ గౌర్ చేసిన ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ ఈ బిల్లు వల్ల సమకూరగల సౌకర్యాలను అన్నిరకాల కార్మికులకు వర్తింపజేయాలని, వర్కింగ్ జర్నలిస్టులకు కూడా ఈ సౌకర్యాలను వర్తింపజేయాలని శ్రీ శీలభద్రయాజీ (కాంగ్రెసు—బీహార్) అన్నారు.

అసలు చట్టంలో గల నిర్వచనాలను, వృత్తికి సహజమైన వ్యాధుల జాబితాను కూడా జాగ్రత్తగా సెలెక్టు కమిటీ పరిశీలించవలసి వున్నదని శ్రీ రోహిత్ దవే (పి. యస్. పి. బొంబాయి) అన్నారు.

శ్రీ [illegible] (కాంగ్రెసు—యు. పి.) మాట్లాడుతూ సవరణ బిల్లుకు హర్షం వెలిబుచ్చి, [illegible] సవరించబడిన తర్వాత 12 సంవత్సరాలకు ఈ సవరణ బిల్లు ప్రతిపాదించబడినా, ఇది వుండవలసినంత సమగ్రంగా లేదన్నారు. ఇటీవల పార్లమెంట్ సభ్యుల ఆర్డినెన్సు ఫ్యాక్టరీలు కొన్నింటిని చూసివచ్చినారని, ఆ ఫ్యాక్టరీలలో వికలాంగులైన కార్మికులను చాలామందిని వీరు చూసినారని, అంగవైకల్యం పొందినవారికి కృత్రిమ అంగాలు కూడా ఇప్పుడు లేదని అన్నారు. ఈ సవరణ బిల్లుకు సాంఘిక న్యాయమేని ప్రతిపదిక కనుక సభ్యులందరు చేయగల సూచనలతో కార్మిక మంత్రి మరొక కొత్త బిల్లును తయారుచేయడం మంచిదని కూడా ఆయన అన్నారు.

కార్మిక మంత్రి కనుక సభ్యులు చేసిన సూచనలతో కొత్త బిల్లును ప్రతిపాదించగలరని చెడితే ప్రతిపక్షం బిల్లును ప్రతిఘటించను విరమించగలదని శ్రీ కె. వి. కె. [illegible] (కమ్యూనిస్టు—ఆంధ్ర) అన్నారు. కార్మికులకు అదనపు సదుపాయాల జాబితాను విస్తృతం చేయాలని కూడా ఆయన అన్నారు.

శ్రీ ఆర్. కె. [illegible] (కాంగ్రెసు యు.పి.) మాట్లాడుతూ ప్రస్తుతం పరిశ్రమలలో గల పరిస్థితులకు తగినట్లు అంశాలు అనేకం బిల్లులో లేవన్నారు. ఇప్పటికీ ఈ సవరణ బిల్లులో ఉదహరించబడిన నష్టపరిహారాన్ని నిర్ణయించడానికి 1923 నాటి చట్టంలోని పెన్షన్ మాత్రమే ప్రాతిపదిక కానవసి, అప్పటినుంచి నేటివరకూ పెరిగిపోయిన జీవన వ్యయ ప్రమాణాన్ని పరిగణనలోకి తీసుకోవడానికి అవకాశం వుండదని కూడా ఆయన అన్నారు. ఇలాంటి క్లాజు అన్నీ లేకపోయినందుకు కార్మికులు అందరి పని చేస్తే

ఎలెక్ట్రిక్ రైలు బోగీల నిర్మాణం

కలకత్తాలోని జెస్సప్ కంపెనీకి కేంద్ర ప్రభుత్వం ఆర్డరు

("ఆంధ్రప్రభ" పార్లమెంటరీ విలేకరి)

న్యూఢిల్లీ, నవంబర్ 24—ఇండియా ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ 104 ఎలెక్ట్రిక్ రైలు పెట్టెల నిర్మాణానికై కలకత్తాలోని జెస్సప్ కంపెనీకి ఆర్డరిచ్చిందని రాజ్యసభలో రైల్వే శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడు ఒక సభ్యుని ప్రశ్నకు జవాబిచ్చారు.

స్వదేశంలోనే ఎలెక్ట్రిక్ రైలు పెట్టెల నిర్మాణాన్ని ప్రోత్సహించే అభిప్రాయంతోనే ఈ ఆర్డరివ్వబడిందని, జెస్సప్ కంపెనీ సాలుకు 50 లేక 60 పెట్టెలు తయారుచేసే ఇవ్వగలగడానికి వీలుగా అమర్చబడుతున్నదనీ ఆయన అన్నారు.

భోపాల్‌లోని విద్యుచ్ఛక్తి యంత్ర కర్మాగారంలో, 'ట్రాక్షన్' సామగ్రినిర్మాణం విషయం కూడా ప్రభుత్వం యోచిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

50 ఎలెక్ట్రిక్ రైలు పెట్టెల నిర్మాణానికి 2,48,00,000 రూపాయలు ఖర్చు కాగలదని, మిగిలిన 54 పెట్టెలకు 2,15,00,000 ఖర్చు కాగలదని తెలుస్తున్నది. 1957—58లో విదేశ మారక ద్రవ్యం కొరత మూలంగా ఈ పెట్టెలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోడం నిలిపివేయబడింది.

ఇది ఆలోచించారా

మన పిల్లల్ని ఆలోచించి మేలి చదివించాలి. సంపాదనకు వైద్యం, ఇంజనీరింగ్, వృత్తి విద్యలు చాల మంచివి. అందరూ చదవటానికి వీలైన 20 రకాల వైద్య విద్యలు, 32 రకాల ఇంజనీరింగ్ విద్యలు, 84 రకాల వృత్తి విద్యలున్నాయి. మెట్రిక్యు, ఇంటరు, బి.ఏ., యం. ఏ., ఇంట్లో చదువుకొని ప్రయివేటుగా పబ్లిక్ పరీక్షలకు వెళ్ళటకు వీలైన కొన్ని విశ్వవిద్యాలయాలు మన దేశంలో ఉన్నాయి. 6 నెలల్లో ఇంటివద్ద వైద్యంలో తర్ఫీదు నిచ్చి గ్రామ వైద్యులుగా తయారు చేయుటకు ప్రతి జిల్లా లోను పాఠశాలలున్నాయి. హోమియోపతి, సిద్ధ, యునానీ, ఆయుర్వేదాలలో మంచిగా ట్రెయినింగ్ చేసే కేంద్రాలున్నాయి. ఈ వివరాలన్నీ వి. ఎస్. మూర్తి, యం. ఏ. వ్రాసిన 'విద్యాదర్శిని' అనే 320 పేజీల పుస్తకంలో పూర్తిగా ఉన్నాయి. మీకు చాలా ఉపయోగించే పుస్తకం. వి. పి. ఖర్చులతో వెల రు. 5/— మూర్తి అండ్ వినాయకం, 83, పీటర్సు రోడ్డు, మద్రాసు—14 కు కత్తిరించి వ్రాస్తే, పోస్టు ద్వారా పంపబడును.

"కేరళ"
చందన సబ్బు
ఆరోగ్యానికి అందానికి
★
కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్
కోజికోడ్
(గవర్నమెంటు సంస్థ)

చంటి బిడ్డలకు ఇది
అవసరమైనది 3 విధముల
ఉపయోగకరమైన కవచము



వాయువు శైత్యమూ కడుపునొప్పి కాక యుండిన కులకాలంతో గుణమునిచ్చును

ఈదిన కడుపు చక్కరచును

పాలు త్రాగుట మాని నపుడు పళ్ళు పుట్టునపుడు ఆరోగ్యమును నిలపును

వుడ్వర్డ్స్ గ్రైప్ మిక్శ్చర్
150 సంవత్సరాల నుంచి ప్రఖ్యాతి చెందినది

మీ దుస్తులనుబట్టి మిమ్ము నిర్ణయించవచ్చును.

ఏండ్ల తరబడి అందంగా నిలిచిఉండే
అందమైన ఉడుపులను
ధరించండి!



ఆర్టలిన్

సూట్లకు గాని ప్యాంట్లకు గాని ఎస్.బి.ఎల్. 2040 అడగండి. అది అందంగా కనపడి, శుభ్రంగా ఉంటుంది. బుష్ షర్టులకు ఎస్. టి. ఎల్. 3 అడగండి.

లస్టలిన్

చాలాకాలం వర్ణించు శాశ్వతము, మన్నికగల శ్రేణి [illegible] మనుసు ఎల్ 4914 పాలానూ ఎల్ 976 తెల్లదానూ గాని అడగండి. దాకలి [illegible] వన్నెల మాదిరి రకాలలో కూడ దొరకును.

విన్ని గుడ్డలు బాగా కనపడటమే—హాయిగా వుంటయి—సరిగా ధరించటానికి తగినవి. మీరు కొనే బట్ట మీద పేరొందిన ఈ ట్రేడ్‌మార్కులు చూచుకొనండి

ది బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్
మేనేజింగ్ ఏజంట్లు:
బిన్ని & కో (మద్రాస్) లిమిటెడ్., మద్రాసు

ఎయిర్ కండిషన్డ్ గదులలో
బస చెయ్యండి

అంబీస్ కఫే

6, బ్రాడ్వే, మద్రాసు-1.
ప్యాషిటౌన్‌లో ఎ. సి. గదులు,
స్నానపు వసతితో కూడిన
గదులు ఉన్న హోటల్
ఇది ఒకటే.

భారతదేశపు
ఉత్తమమైన
కేబిల్సును పలిగి
నిశ్చింతగా ఉండండి



నిక్కో గృహ విద్యుత్ ఉపయోగములకై

అనేక రకముల రబ్బరు, వి. సి., మరియు పి. వి. సి. ఇన్సులేటెడ్ కేబిల్సును ఉత్పత్తి చేయుచున్నది. నిక్కో కేబిల్సు ప్రశస్తమైన సరుకులనుండి తయారుచేయబడినవి. వాటి సామర్థ్యము మన్నిక నిస్సందేహమైనవి. ఉత్పత్తి చేయునపుడు నిక్కో కేబిల్సు నాణ్యత నిలిచియుండునట్టు ప్రతి ఘట్టంలోను ఒక్కొ శ్రద్ధగా పరీక్ష చేయబడుచున్నవి.

ISI

నిక్కో ప్రొడక్టులు ఇట్టివాటికి వర్తించు ఐ. ఎస్. ఐ స్పెసిఫికేషన్లను నిక్కచ్చిగా అనుసరించి తయారుచేయబడుచున్నవి

NICCO
WIRES & CABLES

INDIA'S OWN
INDIA'S BEST

ది నేషనల్ ఇన్సులేటెడ్ కేబిల్ కం, ఆఫ్ ఇండియా లిమిటెడ్,
స్టీఫెన్ హౌస్, డల్‌హౌసి స్క్వేర్, కలకత్తా-1

కాఫీ బోర్డు
బెంగళూరు

1958 డిశంబర్—పూల్ అండ్ లోకల్ కాఫీ అమ్మకములు

పూల్ కాఫీ అమ్మకములు, లోకల్ కాఫీ అమ్మకములు దిగువ తెల్పిన తేదీలలో ఆయా చోట్ల జరుపబడును

పూల్ అమ్మకములు

కోయంబత్తూరు 11-12-58 గురువారం
మైసూరు — 26-12-58 శుక్రవారం

పై పూల్ అమ్మకముల ఫలితములు కోయంబత్తూరులో అవుట్లెట్ 13-12-58 సా 3 గం లలో గాను, మైసూరులోని పూల్ అమ్మకముల ఫలితములు 29-12-58 సా 3 గం లలో గాను ప్రకటింపబడుచు. 60 కిలో గ్రాప్సు 1 కి రు. 20/— డిపాజిట్టు చెల్లించే నిమిత్తం 48 గంటల కాలం కోయంబత్తూరు పూల్ అమ్మకాల విషయంలో 12-12-58 సా. 3 గం. నుంచిన్నీ, మైసూరు పూల్ అమ్మకాల విషయంలో 29-12-58 సా. 3 గం. నుంచిన్నీ ప్రారంభమగును. అమ్మకం షరతుల ప్రకారం సొమ్ము చెల్లించేనిమిత్తం గడువు తేదీ నిర్ణయించడానికి అమ్మకం తేదీ కోయంబత్తూరు పూల్ అమ్మకం విషయంలో 15-12-58 తేదీ యున్నూ, మైసూరు పూల్ అమ్మకం విషయంలో 31-12-58 తేదీయున్నూ అవుతుంది.

లోకల్ అమ్మకములు

1. మద్రాసు, 2. మైసూరు, 3. కొట్టాయం — 10-12-58 బుధవారం
4. బళ్ళారి, 5. గుంటూరు — 12-12-58 శుక్రవారం
6. మధుర, 7. బెంగుళూరు, 8. తిరుచిరాపల్లి — 17-12-58 బుధవారం
9. పాలంకోట, 10. తంజావూరు — 19-12-58 శుక్రవారం

లోకల్ కాఫీ అమ్మకముల ఫలితములు సాధ్యమె నహో ఆదే రోజున గాని, మరునాడు కాఫీ అమ్మకం కేంద్రంవద్ద ప్రకటించబడును.

జి. ఎస్. శ్రీనివాసన్,
చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసర్.

రెడ్డి అండ్ కో. స్థాపితము 1920 రిజిస్టర్డు
శ్రీకృష్ణాశ్రమము గోపాలపురం H.O. తూర్పుగోదావరిజిల్లా
బొల్లి, మేహపొడ, చర్మ, సుఖ, వ్యాధులకు, గ్యారంటీ చికిత్స
కేట్లాగుసలహా ఉచితం

డిగ్రీకి ముందు నిర్బంధ సంఘ సేవ

లోక సభలో విద్యా మంత్రి శ్రీమాలీ సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 24— యూనివర్శిటీ విద్యార్థులు డిగ్రీలు పుచ్చుకోనే ముందు నిర్బంధంగా జాతీయ సేవ చేయాలనే పథకం వివరాలను యూనియన్ విద్యా శాఖ సిద్ధం చేస్తున్నదని విద్యాశాఖామంత్రి డాక్టర్ శ్రీమాలి నేడు లోక సభలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

శరీర వ్యాయామంలో సంఘ సేవను కలపడంలోని ఉద్దేశం విద్యార్థులకు ఆయుధాలు లేక సైనిక శిక్షణ ఇవ్వడమే కాని ఆయన అన్నారు. ఈ విషయాన్ని కొంతకాలం క్రితం ప్రధాని రాష్ట్ర ముఖ్యమంత్రులకు తెలియజేశారని డాక్టర్ శ్రీమాలి అన్నారు.

ఈ విషయమై ప్రభుత్వం తుది నిర్ణయమేమీ చేయలేదని, యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ దీనిని ఇష్టాగోష్ఠిగా చర్చించిందని, ఆ చర్చలలో ప్రధాని కూడా పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఇలాటి నిర్బంధ శిక్షణ 19-22 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థులకు వుండాలని ప్రధాని సూచించారని, పథకం వివరాలు సిద్ధపడగానే అవసరమైన చర్యలు తీసుకోబడుతాయని అన్నారు.

అమెరికాలో వున్నట్టుగా, 'జ్ఞానార్జనతో పాటు ధనార్జన' పద్ధతి అమలు కావడానికి వీలుగా కాలేజీల గంటలను మార్చడానికి అవకాశం లేదా? — అని శ్రీ మహావీర్ త్యాగి ప్రశ్నించగా, అమెరికా పరిస్థితి భారతదేశం పరిస్థితి కంటె భిన్నమని, ఈ అభిప్రాయం ఉత్తమమైనదే ఆయినా, అమెరికాలో లాగా విద్యార్థులు సంపాదించగలరా? అన్నదే అనుమానాస్పదమని అన్నారు.

నిరుడు డిసెంబర్ ఆఖరు వరకు దేశంలో 4,500 కాయకష్ట సంఘ సేవా శిబిరాలు ఏర్పాటు చేయబడ్డాయనీ, వాటి కార్యక్రమాలలో ఐదు లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆయన ఇలా అన్నారు:—"ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్ర విద్యాభివృద్ధి కార్యక్రమాలకు మొదట కేటాయించిన 212 కోట్ల రూపాయలు 207 కోట్లకు తగ్గించబడ్డాయి. ఈ తగ్గింపువల్ల విద్యా పథకాలలో ఎలాంటి మార్పులు రాగలవో చెప్పలేను. ఆ మార్పు అంత తీవ్రంగా వుండదని అనుకుంటున్నాను.

"బొంబాయి, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సును అమలుపరచడంలో గల చిక్కులను రెండవ దేశ్‌ముఖ్ కమిటీ పరిశీలిస్తున్నది. తుది నివేదిక అందిన తర్వాత యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ తర్వాత చర్యలు తీసుకుంటుంది. బొంబాయి రాష్ట్రం మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సు పథకాన్నే నిరాకరించింది. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు తమకు గల కొన్ని చిక్కులను వివరించాయి. ఢిల్లీ, జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయాలలో ఇదివరకే మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సు వుంది. ఇప్పుడు మద్రాసు, బరోడా, కర్ణాటక, కేరళ, ఉస్మానియా, విశ్వభారతి, మైసూర్ సర్దార్ వల్లభాయ్ విద్యాపీఠ్, నాగ్‌పూర్, ఆంధ్ర, అలీఘర్, అణ్ణామలై, శ్రీ వెంకటేశ్వర, విక్రమ్, పూనా, మరాట్వాడా, రాజస్థాన్ విశ్వవిద్యాలయాలు మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సును అమలులో పెట్టాయి. ఈ అమలుకు ఖర్చయిన మొత్తం 27 కోట్లు. దీనిలో సగం కేంద్ర ప్రభుత్వం, తక్కిన సగం రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి.

"ఇప్పటి యూనివర్శిటీ, సెకండరీ పరీక్షల పద్ధతిని పరిశీలించడం విషయంలో చికాగో విశ్వవిద్యాలయం పరీక్షల బోర్డు చెయిర్మన్ డాక్టర్ బి. ఎస్. బ్లూమ్ 1957 జనవరి, ఏప్రిల్ నెలలలో ఉపాధ్యాయుల కోసం ఆరు ఐదు రోజుల వర్క్‌షాపులకు నడిపారు. కాలేజీ ఉపాధ్యాయుల శిక్షణ కోసం పది రోజుల వర్క్‌షాపులు నడిపారు. 1957 ఏప్రిల్‌లో సెకండరీ పరీక్షల బోర్డుల, విశ్వవిద్యాలయాల ప్రతినిధుల మహాసభ నిర్ణయాలు, గడచిన సెప్టెంబర్‌లో రాష్ట్ర సెకండరీ బోర్డుల ప్రతినిధులు, ప్రభుత్వ కార్యదర్శుల మహాసభ చేసిన నిర్ణయాలు అవసరమైన చర్యలకోసం రాష్ట్ర ప్రభుత్వాలకు అఖిల భారత సెకండరీ కౌన్సిల్‌కు పంపింది."

మందుతో క్వారీని పేల్చగా ఒక కూలీకి గాయాలు

రాజమహేంద్రవరం, నవంబర్ 21—రాజమండ్రి సారంగధరమెట్ట సమీపంలో వున్న ఒక రాళ్ళ క్వారీ మందుతో పేల్చబడగా సమీపంలో పనిచేసుకుంటున్న కేత అసిరమ్మ అనే యువతికి క్వారీ రాయి తగిలింది. తీవ్రమైన గాయంతో స్పృహలేకుండా పడిపోయింది. క్వారీ వర్కర్ల యూనియన్‌వారు వెంటనే ఆమెను ఆస్పత్రిలో చేర్పించారు. యూనియన్‌వారు ఈ విషయాన్ని పోలీసువారికి రిపోర్టు చేసినట్టు తెలుస్తోంది.

బెర్లిన్‌లో జరిగిన అంతర్జాతీయ ఫిల్మ్ ఉత్సవంలో అవార్డు పొందిన భారతీయ ఫిల్మ్ "దో ఆంఖే బారా హాథ్" డిసెంబర్‌లో పశ్చిమ జర్మనీలో విడుదల చేయబడనున్నది.



శ్రీ కంచర్ల శ్రీరామమూర్తి
బి. ఏ. (ఆనర్స్)

ఈయన తత్వశాస్త్రం (ఫిలాసఫీ) చదివారు. తత్వశాస్త్ర శాఖలో తమపేర ఫెలోషిప్పు నిర్మాణం నిమిత్తం ఆంధ్ర విశ్వవిద్యాలయానికి వీరు రు 25,000/— ఇటీవల విరాళమిచ్చారు.

సహకార సంఘాలద్వారా అందరి రైతుల సమీకరణ

గరిష్ఠ కమతాల నిర్ణయానికి అనువుగా మద్రాసు ప్రభుత్వం తొలి ఏర్పాట్లు

మద్రాసు, నవంబర్ 24—

రైతులు చక్కని వ్యవసాయం చేయడానికి అవసరమైన సౌకర్యాలన్నింటిని సమకూర్చడానికిగాను మద్రాసు ప్రభుత్వం రాష్ట్రంలోని రైతు కుటుంబాల నన్నింటిని సహకార సంఘాలలో చేర్చడానికి అనువైన సమగ్రమైన పథకాన్ని త్వరలోనే రూపొందించగలదని తెలుస్తున్నది.

నేడు సెక్రటేరియట్‌లోని మంత్రివర్గం గదిలో మంత్రులతోను, అధికారులతోను జరిగిన ఉన్నతస్థాయి సమాలోచనలలో ఈ పథకం స్వరూపస్వభావాలను స్థిరపరచారు.

ఈ సమావేశంలో పాల్గొన్న సహకారసంఘాల రిజిస్ట్రారును, నేడు జరిగిన చర్చల దృష్ట్యా ఒక పథకాన్ని రూపొందించాలని కూడా కోరారట.

ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు చెప్పినదానిని బట్టి, ఈ పథకాన్ని అమలుజరపడంతో రాష్ట్రంలో కమతాలకు గరిష్ఠ ప్రమాణ నిర్ణయంలో సహా భూసంస్కరణలకు సంబంధించిన మూడవ ఘట్టంలో ప్రధానమైన తొలి చర్య కాగలదని తెలుస్తున్నది.

భూవసతులకు గరిష్ఠ కమతాల నిర్ణయానికి ముందుగానే, మిగులు భూముల పంపిణీకి సమగ్రమైన ఏర్పాట్లు జరగాలని, వీనిని వెంటనే రైతులు సాగులోకి తీసుకొని రాగలవిధంగా అవసరమైన చర్యల నన్నిటినీ తీసుకోవాలని కూడా మద్రాసు ఆర్థిక మంత్రి ఆది నుంచి వాదిస్తున్న సంగతి చదువరులకు విదితమే.

మద్రాసు రాష్ట్ర జనాభాలో మూడింట రెండు వంతుల మంది గ్రామీణులుగా వున్నారు. ప్రతి గ్రామంలోను నూటికి 60 మంది వ్యవసాయపు కుటుంబాలవారుగాను, మిగిలినవారు కళాకారులుగాను, వ్యవసాయేతర వృత్తిదారులుగాను వున్నారు. ఇంతవరకు వ్యవసాయ కుటుంబాలలో నూటికి 30 మంది మాత్రమే సహకార సంఘాలలో చేరారు. ఇప్పుడు ఉద్దేశిస్తున్న పథకం క్రింద మిగిలినవారిని కూడా సహకార సంఘాలలో చేర్చదలుస్తున్నారు. వీరందరూ ఇప్పుడు మేలురకం వ్యవసాయ సంఘాలలో సభ్యులుగా చేరవలసివుంటుంది.

ఈ పథకం వల్ల సహకారోద్యమం బలపడడం మాత్రమేకాక, వ్యవసాయపు బ్యాంకులు, ప్రాథమిక సహకార సంఘాల మధ్య సమన్వయాన్ని సాధించడానికి వీలు కలుగుతుందని కూడా అన్నారు.

పంచవర్ష ప్రణాళికను ప్రారంభించినప్పుడు గ్రామాలలో పరపతి సౌకర్యాలు నూటికి ఆరు వంతుల వరకు సహకార సంఘాలు సమకూర్చేవి. ఇది క్రమక్రమంగా నూటికి 20 వంతులకు పెరిగింది. ఇలా ఇప్పుడు సాలుకు 20 కోట్ల రూపాయలను ఇవి సమకూరుస్తున్నవి.

ఇక ఇప్పుడు ఉద్దేశిస్తున్న పథకాన్ని అమలు జరిపినప్పుడు వచ్చే రెండు సంవత్సరాలలోను అంటే ద్వితీయ పంచవర్ష ప్రణాళిక చివరకు గ్రామీణుల పరపతి సౌకర్యాలన్నింటినీ సహకార సంఘాల ద్వారా సమకూర్చవచ్చునని భావిస్తున్నారు. అధికారవర్గాల ద్వారా తెలుస్తున్న దానిని బట్టి, నూటికి 80 వంతుల గ్రామాలలో సహకార సంఘాలు ఇప్పటికి ఏర్పడివున్నవట.

వరంగల్లులో వైద్య కళాశాల

వచ్చే జులై నుంచి ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 24—వరంగల్లు ప్రాంతీయ వైద్య కళాశాల కమిటీవారు పింగిళి భవనాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ భవనాలను పింగిళి సోదరులు ప్రభుత్వానికి విరాళంగా యిచ్చారు.

ఈ కాలేజీలో వచ్చే జులై నుంచి ప్రీ-ప్రొఫెషనల్ కోర్సును ప్రారంభించడానికి ఏర్పాట్లు చేయబడుతున్నవి.

ఈ కాలేజీకి కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయాన్ని పొందడానికి వీలుగా ప్రజల నుంచి 25 లక్షల రూపాయల సొమ్మును విరాళ రూపంలో వసూలు చేయవలసి వున్నది.

భూసంస్కరణల బిల్లు

శ్రీమతి జె. సీతామహాలక్ష్మి సూచనలు

హైదరాబాద్, నవంబర్ 24—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి జె. సీతామహాలక్ష్మి (ఎం. ఎల్. సి.) గారు రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్‌లకు ఒక విజ్ఞప్తి చేస్తూ భూవసతికి గరిష్ఠ పరిమితిని నిర్ణయించడానికి సంబంధించిన బిల్లుపైన, మూడు విశ్వవిద్యాలయాల చట్టాల సవరణ బిల్లులపైన పరిశీలితాభిప్రాయాన్ని తెలియజేయవలసిందిగా కోరారు.

విశ్వవిద్యాలయానికి వైస్—ఛాన్సలర్‌ను సెలెక్షన్ పద్ధతిపై కాక ఎన్నిక పద్ధతిపై నియమించడం ఉత్తమమన్న అభిప్రాయాన్ని ఆమె తెలియజేశారు.

భూవసతి గరిష్ఠ ప్రమాణ నిర్ణయం బిల్లు గురించి ప్రస్తావిస్తూ, ఆదాయానికి గరిష్ఠ పరిమితిని నిర్ణయించడంలో సమిష్టి హిందూ కుటుంబంలో సభ్యులుగా వున్న పురుషులతో పాటు స్త్రీలను కూడా లెక్కలోకి తీసుకోవాలని ఆమె అన్నారు.

ఈ బిల్లు కుటుంబంలో పెండ్లి కాని కుమార్తెల యోగక్షేమాలను పూర్తిగా అలక్ష్యం చేసిందని, కుమారులకు, కుమార్తెలకు సమానమైన హక్కులు కలవని, కావున బిల్లులో సమిష్టి కుటుంబానికి చెప్పబడిన నిర్వచనాన్ని పెండ్లి కాని కుమార్తెలను కూడా చేర్చడానికి వీలుగా సవరించాలని ఆమె అన్నారు.

టోకు వ్యాపారం నిర్వహణలో రైతుల శ్రేయస్సు

కృషిక్ సమాజ్ విజ్ఞప్తి

భువనేశ్వర్, నవంబర్ 23— ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిర్వహింపజేయడంలో పంటల ఉత్పత్తిదారుల శ్రేయస్సును కూడా గమనించాలని నేడిచ్చట జరిగిన అఖిల భారత కృషిక్ సమాజ్ చివరి రోజు సమావేశంలో తీర్మానించారు.

ఆహార ధాన్యాల ధరలను క్రమబద్ధం చేసి, స్థిరపరచడానికి లక్షిస్తున్న ఈ పథకానికి వీరు హర్షిస్తూనే, దీనివల్ల రాగల ఫలితాలను, పరిణామాలను గురించి కూడా జాగ్రత్తగా ముందుగా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. "యుద్ధకాలంలోను, కంట్రోల్స్ రోజులలోను అనుభవం సంతోషదాయకం కాదు. పెక్కు మంది బ్లాక్‌మార్కెట్ వ్యాపారం చేసి విపరీతంగా లాభాలు తీశారు. కనక రైతుల శ్రేయస్సుకు తగినంత శ్రద్ధ చూపాలి. కొత్త ఏర్పాట్లలో అటు ఉత్పత్తిదారులు లేదా ఇటు వాడకందారులు అవాంఛనీయమైన ప్రయోజనాలు పొందకుండా చూడాలి" అని కోరారు.

ప్రభుత్వపరంగా జరిగే టోకు వ్యాపారాన్ని నిర్వహించడానికి లైసెన్సుల మీద నియమించదలుస్తున్న ఏజెంట్లు, "అనవసరమైన గుత్తాధికారులు చెలాయించకుండా చూడాలి" అని కోరారు. ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని వెంటనే ప్రభుత్వపరంగా నిర్వహించదలచినప్పుడు సహకార సంఘాలకు, రైతు సంఘాలకు, అలాంటి ఇతర ఉత్పత్తిదారుల సంఘాలకు కూడా ఆహార ధాన్యాల సేకరణలోను, పంపిణీలోను కూడా అత్యధిక ప్రాధాన్యత మిచ్చి ముందుగా అవకాశ మివ్వాలని కూడా వీరు సిఫారసు చేశారు.

ఆహార ధాన్యాల ఆధికోత్పత్తికి తొలి ప్రాతిపదిక పంటలకు న్యాయమైన ధరల గ్యారంటీ వుండాలని శ్రీ అశోక్ మెహతా కమిటీ చేసిన సిఫారసును పట్టి, వీరు మరొక తీర్మానం ద్వారా సంతృప్తిని ప్రకటించారు. ఆ ప్రకారం నిర్ణయించే ధరలు వాస్తవికమైనవి గాను గిట్టుబాటు అయినవిగాను వుండాలని కోరారు.

సహకార సంఘాల విషయంలో జాతీయాభివృద్ధి మండలి వైఖరి పట్ల వీరు తమ అసంతృప్తిని మూడవ తీర్మానం ద్వారా ప్రకటించారు. సహకార సంఘాల ద్వారా ప్రాధాన్య మివ్వాలన్నారు. ఈ విషయంలో ప్రభుత్వంతో పూర్తిగా సహకరించాలని నిశ్చయించుకున్నారు.

కేంద్రంలో సహకార మంత్రి డాక్టర్ పంజాబ్‌రావు దేశముఖ్ ఈ సమావేశాలకు అధ్యక్షత వహిస్తూ పుష్కలంగా పంటలు పండించినందువల్ల కలిగే ప్రయోజనాలు రైతులు పూర్తిగా పొందేటట్లు శక్తివంచన లేకుండా కృషి చేయాలి అన్నారు. అయితే పుష్కలంగా పంటలు పండినప్పుడు, మధ్య దళారులుగా వున్న వ్యాపారులు వల్ల రైతుల చేతికి తక్కువ ధర వస్తున్నదని చెప్పారు.

రైతుల జీవన ప్రమాణాన్ని పెంచి, తద్వారా వారు భూములకు హెచ్చు పెట్టుబడి, హెచ్చు పంటలు పండించేటట్లు చేయడానికిగాను రైతుల ఆదాయాన్ని పెంచడమనేది ప్రధాన లక్ష్యం కావాలని అన్నారు. ఈ సందర్భంలో టోకువ్యాపారం ప్రభుత్వపరంగా నిర్వహించడానికి జరిగిననిర్ణయాన్ని సమర్థించారు. దేశం అభివృద్ధి అనేది వ్యవసాయం మీద వున్న జనవత్తిడిని తగ్గించడం మీద ఆధారపడివుందని, అందుకు కూడా కృషి జరగాలని అన్నారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ దేశంలోని నేటి వ్యవసాయక పరిస్థితిని బట్టి చూస్తే, దీని విషయంలో మనం ఇంతవరకు తగినట్టుగా వ్యవహరించలేదు." అనిపిస్తున్నదన్నారు.

వ్యవసాయ పంటలకు ధరల నిర్ణయ మనేది ఈనాటి ప్రధాన సమస్యగా వుందని, అధికోత్పత్తి దృష్ట్యా రైతులకు లాభదాయకమైన ధరలు ఇచ్చి తీరాలని అన్నారు.

పంచదార ఫ్యాక్టరీ ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధి

రాష్ట్ర ప్రభుత్వంచే 492 వేల రూపాయల మంజూరు

హైదరాబాద్, నవంబర్ 24—జిల్లాలలో కల పంచదార ఫ్యాక్టరీ ప్రాంతాలలో రోడ్లను అభివృద్ధిపరచడానికి 4.92 లక్షల రూపాయల సొమ్మును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది.

పంచదార ఫ్యాక్టరీ ప్రాంతాలలోని రోడ్ల పనులకు మొత్తం 16.92 లక్షల రూపాయల ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరించగలదు. తక్కిన ఖర్చును జిల్లా బోర్డులు మంజూరుచేయగలవు.

ఈ రోడ్ల పనులను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే పూర్తి చేయడానికి నిశ్చయించబడింది.

సంస్కృతి మూర్తీభవించిన వ్యక్తి

మద్రాసు సభలో నెహ్రూకు డాక్టర్ మెహతాబ్ జోహారు

మద్రాసు, నవంబర్ 24— మైలాపూర్ అకాడెమీ యూజమాన్యాన నిన్న సాయంకాలం పి. ఎస్. హైస్కూలులో జరిగిన ఉత్సవంలో ఒరిస్సా ముఖ్యమంత్రి డాక్టర్ మెహతాబ్ ప్రధాని నెహ్రూ చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

డాక్టర్ కె. నారాయణమూర్తి సభికులకు స్వాగతం చెప్పారు. మేయర్ తారా చెరియన్ సభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ నెహ్రూ చేసిన సేవను ప్రశంసించారు.

డాక్టర్ మెహతాబ్ ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"శ్రీ నెహ్రూ సంస్కృతి మూర్తీభవించిన వ్యక్తి. నిజంగా ఆయన రాజకీయవేత్త కాదు; సంస్కృతి విలసితుడు. ఆయన రాజకీయాలలో కూడా సంస్కృతి దృక్పథాన్ని, సంస్కృతి గౌరవాన్ని సంపూర్ణంగా ప్రతిష్ఠింప జేశాడు.

"జవాహర్‌లాల్ ప్రధానంగా గాంధీజీ యుగానికి చెందిన వ్యక్తి. స్వాతంత్ర్య పోరాటం కొనసాగిన చరిత్రాత్మకమైన రోజులలో గాంధీజీ అనుచరులుగా వున్న మహా కార్యధురంధరులలో ఒక్కొక్కరు గాంధీజీ గుణాలలో ఒక్కొక్కదాన్ని ప్రతిబింబించేవారు. గాంధీజీలో తనఅనుచరులైన కార్యధురంధరుల గుణాలన్నీ మూర్తీభవించినవి. జవహర్‌లాల్‌ను తన వారసుడుగా గాంధీజీ ప్రకటించడంలో ఔచిత్యం లేకపోలేదు. సత్యాన్ని ప్రవచించే నైతిక సాహస గుణాన్ని గాంధీజీ నుంచి జవాహర్‌లాల్ పుణికి పుచ్చుకున్నాడు. సత్యాన్ని నిర్భయంగా ప్రకటించే స్వభావమే శ్రీ నెహ్రూ యావత్ప్రపంచ మన్ననలను పొందడానికి, ప్రపంచంలో భారతదేశం అత్యున్నత స్థానాన్ని వహించడానికి కారణభూతమైంది."

అకాడెమీ యాజమాన్యాన నిర్వహింపబడిన వక్తృత్వపు పోటీలలో గెలుపొందిన వారికి డాక్టర్ మెహతాబ్ బహుమతులను పంచిపెట్టారు. కార్యదర్శి శ్రీ సి. ఎస్. వీరరాఘవన్ వందన సమర్పణ చేశారు.

బిపిన్‌చంద్రపాల్ ప్రతిభా విశేషాలు

హైదరాబాద్ సభలో ప్రముఖుల జోహార్లు

హైదరాబాద్, నవంబర్ 24—హైదరాబాద్ బెంగాలీ సమితి యాజమాన్యాన నిన్న సాయంకాలం ఇక్కడ బిపిన్ చంద్రపాల్ శతజయంత్యుత్సవం జరిగింది.

మధ్యప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ బి. పట్టాభి సీతారామయ్యగారు ప్రసంగిస్తూ, జాతీయ వాదిగా, పండితుడుగా, రచయితగా శ్రీ పాల్ ప్రతిభా విశేషాలను ప్రశంసించారు.

లెజిస్లేటివ్ కౌన్సిల్ చెయిర్మన్ శ్రీ మాడపాటి హనుమంతరావుగారు మాట్లాడుతూ, శ్రీ పాల్ తన జీవిత కాలంలో ప్రజా జీవనంలో ప్రముఖ స్థానం వహించా రన్నారు. అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఏ. కాశీశ్వర రావుగారు మాట్లాడుతూ, శ్రీ పాల్ గొప్ప సంఘ సంస్కర్త అన్నారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు శ్రీ బి. ఆలీ మీర్జా, శ్రీ హెచ్. కె. షేర్వానీ, శ్రీ బి. ఎస్. దత్తా ప్రసంగిస్తూ, శ్రీ పాల్ గుణగణాలను శ్లాఘించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ పి. ఎల్. ముఖర్జీ మాట్లాడుతూ, శ్రీ పాల్ బెంగాల్ పునరుజ్జీవన ఉద్యమ సంస్థాపకులన్నారు.

ఉపాధ్యాయుల కోరికలు

ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 24— ఆంధ్రప్రాథమికోపాధ్యాయ పరిషత్తు తరఫున శ్రీ ఎం. వి. కృష్ణారావు (ఎం. పి) గారి నాయకత్వాన ఒక రాయబారవర్గంవారు నేడిక్కడ విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారిని కలుసుకొని, ఉపాధ్యాయుల కోరికల గురించి తెలియజేస్తూ ఒక మెమొరాండం సమర్పించారు.

రాష్ట్రంలో ప్రభుత్వానికి, స్థానిక సంస్థలకు చెందిన పాఠశాలలోను, గ్రాంటు బడులలోను పనిచేస్తున్న అన్ని తరగతుల ఉపాధ్యాయులకు ఒకేవిధమైన జీతపు స్కేల్సును నిర్ణయించాలని కోరబడింది.

జిల్లాల వారీగా గ్రాంటు బడులను స్వాధీనం చేసుకొనడానికి ప్రభుత్వం అమలుపరుస్తున్న కార్యక్రమం గురించి పేర్కొంటూ, అట్టి విధానానికి బదులు ముందుగామొత్తం రాష్ట్రంలో మునిసిపాలిటీలలోని అన్ని ప్రాథమిక పాఠశాలలను, తర్వాత క్రమంగా మేజర్ పంచాయతీలలోని, మైనర్ పంచాయతీలలోని పాఠశాలలను స్వాధీనం చేసుకొనడం వాంఛనీయమని మెమొరాండంలో సూచింపబడింది.

ఉపాధ్యాయులలో నిరుద్యోగాన్ని నిర్మూలించడానికి పూర్వంవలె ఉపాధ్యాయుడు—విద్యార్థుల నిష్పత్తిని 1 : 20 గా నిర్ణయించాలని కోరబడింది.

ఈ రాయబారవర్గంవారు ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారిని కూడా కలుసుకొని మెమొరాండం సమర్పించారు. ఈ రాయబార వర్గంలో శ్రీ డి. సనత్కుమార శర్మ, శ్రీ వి. విశ్వేశ్వరరావు, శ్రీ వి. వెంకటసుబ్బయ్యగార్లు కలరు.

(6 వ కాలం తరువాయి)

సాయంత్రం: 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 విజయవాడ వలె; 7-30 పుస్తకసమీక్ష; 7-45 రాగం, తానం, పల్లవి; 9-0 (ఆం.వా); 9-15 (న్యూ. రి); 9-30 అఖిలభారత రూపక కార్యక్రమం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

రేడియో

(నవంబర్ 27, గురువారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార ఆరంభం; 6-40 భక్తిరంజని: తుంగాలు: ఓలేటి వెంకటేశ్వర్లు, బృందం; 7-0 (తె. వా); 7-15 మంగళ వాద్యం: నాదస్వరం; 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. హిం వా); మధ్యాహ్నం: 1-0 మహిళామండలి (మద్రాసు నుండి రిలే); 1-30 (రి); 1-40 హిం. తె. వా); 2-0 వాతావరణ సూచన. సాయంత్రం: 3-0 వాధ మికపాఠశాల విద్యార్థులకు: రాష్ట్ర ప్రభుత్వం, విధులు: విస్తరణ — ప్రసంగం: బి. వెంకటసుబ్బయ్య; సంస్కృత పాఠం; 3-30 నాదస్వరం; 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే); 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం—విశేషాలేమిటి? చందనచర్చితం—అమ్మ పది; వ్యవసాయగోష్ఠి; వార్తావాహిని; రావు దయ్యద్దెరీ; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం—రాష్ట్రాభివృద్ధి: గోష్ఠి; 7-30 పుస్తకసమీక్ష (హైదరాబాద్‌నుండిరిలే); 7-45 రాగం, తానం పల్లవి- మారెళ్ల కేశవరావు వయొలిన్, కొప్పడి హనుమంతరావు: మృదంగం; 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుండి రిలే, ఆం); 8-40 (రి); 9-0 ఆం. వా); 9-15 లలిత సంగీతం: పంచవన్నెల చిలకపాటలు; 9-30 అఖిల భారత రూపక కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 7-30 పి. ఎస్. సరోజిని: గాత్రం; మధ్యాహ్నం: 1-0 మహిళామండలి – జానపద గేయం; భావి భాగ్యోదయం: బాలక్రీడా వినోద కేంద్రాలు ప్రసంగం: టి. గుణవతి దేవి; ఆరోగ్యసూత్రాలు: ఋతువుకు తగిన ఆహారం: డాక్టర్ ప్రసంగం; 'అమ్మతోకలిసి వినుపాప'; సంగీతం; 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 కర్ణాటక సంగీతం—వి. వి. శఠకోపన్; 2-40 వాతావరణ సూచన; సాయంత్రం: 5-30 వి. కె. కన్నయ్య: నాదస్వరం; 7-45 రాగం, తానం, పల్లవి; 8-30 విజయవాడవలె; 8-40 ఆంధ్రదేశపు జానపదగేయాలు; 9-0 (న్యూ. రి); 10-30 వాతావరణ సూచ ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె.వా); 7-15 వాద్యసంగీతం: నిలయ విద్వాంసులు; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 1-0 (రి); 1-30 (ఆం.వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 ఆకాశవాణి రికార్డులు; సాయంత్రం: 5-30 (రి); 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-15 టి. పి. వైద్యనాథన్: గాత్రం; 7-0 (తె. వా); 7-15 (రి); 7-30 వీణ, వేణువు: నిలయ విద్వాంసులు; 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుండి రిలే, ఆం); 8-40 (రి); 9-0 ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-25 (రి); 9-30 అఖిలభారత రూపక కార్యక్రమం; 10-0 (న్యూ. రి); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ) 405.4 మీ॥ ఉ॥ 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని; 7-45 సంగీత శిక్షణ; 8-15 (హిం. వా); 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ; మధ్యాహ్నం: 12-30 శాస్త్రీయ సంగీత్; 1-30 (రి); 2-0 (రి); 2-10 (ఉ. వా); 2-20 పాఠశాలలకు (ఉ); 2-50 (రి); 4-15 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 7-15 హాస్యనాటిక (ఉ); 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 విరామ సంగీతం; 8-45 న్యూ. రి. ; 9-15 (ఉ. వా); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ॥ ఉ॥ 7-0 (తె. వా); 7-15 కర్ణాటక సంగీతం (విజయవాడ నుండి రిలే); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-0 వి. కుప్పస్వామి: వయొలిన్; 1-50 (తె. వా); 2-10 (రి); 2-20 (న్యూ. రి); విరామంసులు: 3-0 విజయవాడ నుండి రిలే; 3-30 విరామ సంగీతం; 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు విజ్ఞానవిద్యావిభాగం సంగీతవ్యాస పాఠశాల 4-15 వాతావరణ సూచ;

(మిగతా 6 వ కాలంలో)

బి.ఒ.ఎ.సి బ్రిటాన్నియాలో ఐరోపాకు ప్రయాణం చేయండి

ఇస్తాంబుల్ • ఏథెన్స్* • రోమ్
జూరిక్ • ఫ్రాంక్‌ఫర్ట్
మరియు లండన్‌కు, అచ్చటనుంచి
పేరిస్ • ఆమ్‌స్టర్డమ్ • బ్రుస్సెల్స్‌కు
లేదా మీయిష్టమైన మరే పట్టణానికైనా వెళ్లండి

వివరములు మరియు బుకింగులకోసం మీ స్థానిక బి.ఒ.ఎ.సి నియమిత ట్రావెల్ ఏజెంటుతోనైనా లేక బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసులందున్న బి.ఒ.ఎ.సి ఆఫీసుతోనైనా సంప్రదించండి.

జ్ఞాపకముంచుకోండి—బి.ఒ.ఎ.సి విమానంలో ప్రయాణం చేయుటకు ఎక్కువ ఖర్చు అక్కర్లేదు.

* ఒక క్యాంటాక్ గమ్యస్థానం

విమాన ప్రయాణంలో లోకప్రసిద్ధయన
B·O·A·C
బి.ఒ.ఎ.సి.మీయందరం మంచి శ్రద్ధవహించును.
బ్రిటిష్ ఓవర్‌సీస్ ఏర్‌వేస్ కార్పొరేషన్

దక్షిణ రైల్వే

మద్రాసు-రాయచూర్ సెక్షనుమీద ప్యాసెంజర్ బండ్ల రాకపోకల వేళలలో మార్పులు

1958 అక్టోబరులో రెడ్డిపల్లి, కృష్ణాపురం మధ్య గండ్లు పడినందున అక్కడి రెండు బ్రిడ్జిలమీద రైలు బండ్లను జాగ్రత్తగా నడపవలసి వచ్చింది. అందువల్ల అవసరమయ్యే ఆలస్యం దృష్ట్యా మద్రాసు—రాయచూర్ సెక్షన్‌మీద బండ్ల రాకపోకల వేళలు 26—11—58 నుంచి స్వల్పంగా మార్చబడును. ఎక్కువ ప్రధానమైన మార్పులు దిగువ చూపబడ్డవి.

1. నం. 9 బొంబాయి—మద్రాసు మెయిలు మద్రాసుకు ఉ. 6—35 గం. బదులు 7—20 గం.కు చేరును.
2. నం. 11 బొంబాయి—మద్రాసు ఎక్స్‌ప్రెస్ మద్రాసుకు రా. 7—45 గం.కు బదులు 8—20 గం.కు చేరును.
3. నం. 13 బొంబాయి—మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్ మద్రాసుకు సా. 4—55 గం.కు బదులు 5—40 గం. కు చేరును.
4. నం. 92 రాయచూరు—మద్రాసు ప్యాసెంజరు మద్రాసుకు సా. 6—35 గం.కు బదులు 6—20 గం.కు చేరును.
5. మద్రాసు సెంట్రల్‌నుంచి బయలుదేరే బండ్ల వేళలలో మార్పులేదు. స్టేషనుల మధ్య వేళలు స్వల్పంగా సర్దుబాట్లు చేయబడ్డవి. వివరములు ఆయా స్టేషన్‌మాస్టర్ల వద్ద నుంచి తెలుసుకోవచ్చును.

2. పై కారణములవల్ల, ఇతర బండ్ల వేళలు ఆదే తేదీనుంచి దిగువ తెలిపిన ప్రకారం మార్చబడును.

1. నం. టి ఎం. 24 తిరువళ్ళూరు—మద్రాసు లోకల్ ప్యాసెంజరు తిరువళ్ళూరునుంచి రా. 7 గం.కు బదులు సా. 6—45 గం.కు బయలుదేరి మద్రాసు సెంట్రలుకు రా. 8—28 గం.కు చేరును.
2. నం. 442 గూడూరు—మద్రాసు ప్యాసెంజరు సిడిగల్లునుంచి రేణిగుంట వరకు కొంచెము ముందుగా నడచును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్.



గంగా బ్రాండు

చేనేత గుడ్డలు

మా ప్రత్యేకతలు:
★ లుంగీలు
★ మల్సు నం: G. 51 & G 71
★ ధోవతులు నం: 6000
★ చెంబ్రే: 'పసుంతిమాల', 'రత్నమాల' & లాన్
★
ధోవతులు, షర్టింగులు, కోటింగులు అనేక రకాలు లభించును
వ్యాపార వివరములకు:

N. ANNAMALAI MUDALIAR.
HANDWOVEN CLOTH MERCHANT, ERODE.



ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for Tender No PC/GM/716/S/D/1521/D of 58 for supply of Bearing Plates Rolled Steel for Bridges 90R CE's Drg No. 11469/2-38600 Nos

టెండరు ఫారములు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ (ఎ. పి. సెక్షన్) గార్డెన్ రీచ్, కలకత్తా—23 నుండి పొందవచ్చును ఇందుకు గాను కాపీ 1 కి రు. 5/— (వాపసు చేయబడదు) ఇండియన్ పోస్టల్ ఆర్డరు లేక మనీయార్డరు ద్వారా పంపిగాని, లోకల్ ఫారములైనచో ఈస్టర్న్ రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి సదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

ఈ టెండరుకు రు. 1,000/— ధరావతు సొమ్ము డిపాజిటు చేయవలెను ముగింపు తేది 16—12—58 సా. 3 గం.లు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని వారలు టెండర్లతో సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెటును, ధరావతు సొమ్ము చెల్లించవలసిన పంపవలెను.

జనరల్ మేనేజరు

ప్రకటన

1959—60 సంవత్సరానికి ఆసుపత్రులకు కావలసిన ఆహార పదార్థాలు, ఇతర అవసర సామగ్రి సప్లయి చేయుటకు టెండర్లు.

దిగువ పేర్కొన్న ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లా హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రులకూ, రాష్ట్ర ఆసుపత్రులకూ 1—4—59 నుండి 31—3—60 వరకు గల ఒక సంవత్సర కాలమునకు కావలసిన ఆహార పదార్థాలు, ఇతర అవసర సామగ్రి సప్లయి చేయుటకై సీలువేయబడిన టెండర్లు 5—1—59 తేదీ సోమవారం మ. 2 గం.ల వరకు ఆసుపత్రులకు ఎదురుగా పేర్కొన్న అధికారులచే స్వీకరించబడును. టెండర్లు రెండు కాపీలు పంపవలెను.

ఎ. హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలోని ప్రభుత్వ ఆసుపత్రులు—గోల్కొండ ఆసుపత్రి, వికారాబాద్ టి. బి. శానిటోరియంతో సహా.

సంబంధించిన అధికారి : ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసుల డైరెక్టరు అసిస్టెంట్ (అకౌంట్స్) హైదరాబాద్—దక్కన్.

బి. ప్రభుత్వ జిల్లా హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రులు, ఇతర ఆసుపత్రులు.

సంబంధించిన అధికారి : జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రులు, ఇతర ఆసుపత్రుల సివిల్ సర్జను లేక సూపరింటెండెంట్లు.

సి. డివిజనల్ కేంద్రాలలోని ప్రభుత్వ ఆసుపత్రులు.

సంబంధించిన అధికారి : ఆయా ఆసుపత్రుల సివిల్ సర్జన్లు, లేక మెడికల్ ఆఫీసర్లు లేక సూపరింటెండెంట్లు.

టెండరు షరతులు, కావలసిన వస్తువుల షెడ్యూలు ఒక్కొక్క ప్రతి రెండు టెండరు ఫారములు ఆయా ఆసుపత్రులనుండి దరఖాస్తు చేసి పొందవచ్చును. ఆ దరఖాస్తుతో పాటు రు 2/— (రెండు రూపాయలు) చలానా జతపరచవలెను. ప్రతి గ్రూపుకు, ప్రతి ఆసుపత్రికి రు 2/— ల చలానా జతపరచవలెను. విక్రయించిన టెండరు సెట్లమీద అమ్మకంపన్ను, విక్రయించే ఆసుపత్రి, లేదా కార్యాలయంలో రొక్కరూపంలో వసూలు చేయబడును. ప్రతి గ్రూపుకు, ప్రతి ఆసుపత్రికి చెల్లించవలసిన రు 2/— ల ఫీజు మొత్తములు విడివిడి చలానులలో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలలో గానీ, లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ శాఖలలో గానీ, లేక ప్రభుత్వ ట్రెజరీలలో గాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపేర "XXVI—మెడికల్—పబ్లిక్ హెల్త్" అనే పద్దు క్రింద జమకట్టవలెను.

గమనిక : హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో గానీ జిల్లాలలో గానీ వున్న ఆసుపత్రులకు, సంబంధించిన టెండరుతోపాటు 1—10—58 తేదీన గానీ, ఆదనంతరం గానీ పొంది, తాసిల్దారు సంతకము చేసిన సాల్వెన్సీ సర్టిఫికెట్ గానీ, లేక గెజెటెడ్ అధికారిచే ధృవీకరించబడిన దాని నకలుగానీ జతపరచవలెను.

ఇంకా ఇతరవివరాలు ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రకటించిన ప్రకటన ద్వారాగానీ, లేక పైన పేర్కొన్న 'ఏ' విషయమై మెడికల్ సర్వీసుల డైరెక్టరు కార్యాలయమునుండి, ఇతర ఆసుపత్రుల విషయమై ఆయా ఆసుపత్రులనుండి తెలుసుకోవచ్చును.

(సం) కె. ఎస్. రావ్,
మెడికల్ సర్వీసుల డైరెక్టరు.

మేలైన కొత్త రకం వరి విత్తనాల తయారీకి కృషి

జరుగుతున్నదని మారేర్ పరిశోధన కేంద్రంలో రైతు దినోత్సవ సందర్భంలో వివరణ

మార్టేరు, నవంబర్ 2?—స్థానిక వ్యవసాయ పరిశోధన కేంద్రంలో వార్షిక రైతు దినోత్సవం మొన్న వైభవోపేతంగా జరుపబడింది.

జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ పి. వి. లక్ష్మణరావు, అడిషనల్ డి. ఎ. ఒ., శ్రీ జి. రామారావు, తణుకు షుగర్‌కేన్ ఫారం అధికారి శ్రీ వి. వీరభద్రరావు, తణుకు పంట్ల పరిశోధన శాఖ నిపుణుడు జనాబ్ యస్. కె. హుస్సేన్, గోపన్నపాలెం ఎక్స్‌టెన్షన్ ట్రెయినింగ్ ప్రిన్సిపాల్ శ్రీ పి.వి.చింతామణి, పూళ్ల ఫారం అధికారి శ్రీ జి. వెంకటనాధాచారిగార్లు, జిల్లాలోని వివిధ తాలూకాలనుంచి వ్యవసాయ డిమాన్‌స్ట్రేటర్లు మొదలగు అధికారులు నర్సాపురం తాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ మన్నె బలి తిరుపతిరాయుడు, శ్రీ నష్టిపూడి పంచాయతీ అధ్యక్షులు శ్రీ నెక్కంటి జనార్దనరావు, నర్సాపురం పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ హెనూరి గంగాధరం, శ్రీ ఇందుకూరి శ్రీ సత్యనారాయణరాజు, అందే ఆచార్య, అస్లరు ఆసుపత్రి డాక్టర్లు రామారావు, వరసింహరాజుగారలు, పరిసర గ్రామాలకు చెందిన ప్రముఖ రైతులు వుత్సవంలో పాల్గొన్నవారిలో కలరు.

ఫారం ఇన్‌చార్జి సూపరింటెండెంటు శ్రీ తాడి వెంకటస్వామి నాయుడుగారు సభికులకు స్వాగతం చెప్పారు.

స్థానిక శాసన సభ్యులు, జిల్లా ఫార్మర్స్ ఫోరం అధ్యక్షులు శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడుగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ పి. తిమ్మారెడ్డిగారు రాని కారణాన రైతు నాయకులు శ్రీ బోళ్ల వెంకటసుబ్బారావు (పాలకొల్లు) గారు సభకు ప్రారంభోత్సవం చేశారు. ఆయన తన ప్రారంభోపన్యాసంలో ప్రభుత్వం కోట్లకొలది ధనం ఖర్చుపెట్టి కొన్ని ప్రాజెక్టులు నిర్మిస్తున్నప్పటికి, ఆధునిక వ్యవసాయ పరికరాలతో సాగుచేయబడుతున్నప్పటికి దేశంలో క్షామం కానవస్తూందని అన్నారు. రైతుల కష్టనష్టాలను ప్రభుత్వానికి తెలియజెయ్యనందున రైతుల యిక్కట్లు నెరవేరడం లేదని, 50 ఎకరాల రైతు కూడా అనేక అప్పులకు లోనై కుటుంబ పోషణకు యిబ్బంది పడుతున్నాడని తెలియజేశారు.

శబరి ప్రాజెక్టు ఆవశ్యకత

శబరి ప్రాజెక్టు నిర్మిస్తే, చాలావరకు వరద నివారణ కావడమే కాక డెల్టా వాసులకు వరప్రసాదంగా వుంటుందన్ని, శబరికి స్పష్టం చెప్పి, మళ్లీ మన ప్రభుత్వం పోచంపాడువద్ద ప్రాజెక్టును కట్ట సమకట్టిందని సదరు పోచంపాడు ప్రాజెక్టు ఎంతవరకు డెల్టా వారికి వుపయోగపడుతుందో చూడవలసి వున్నదని ఉపయోగం లేని ప్రాజెక్టులమీద ప్రజా ద్రవ్యాన్ని ఖర్చు పెట్టడం దూబరా కాగలదని అన్నారు.

ప్రస్తుతం ఫారానికి ప్రధాన అధికారిగా వ్యవహరిస్తున్న శ్రీ వెంకటస్వామి నాయుడుగారు ఫారంలో జరుగుతున్న కృషిని వివరిస్తూ, 1953 రామయ్య కమిటీ ప్రకారం భారతదేశం మొత్తంలో తణుకు తాలూకా మిక్కిలి సారవంతమైన భూమియని సుమారు 25 లక్షల ఎకరాలు కలిగిన గోదావరి—కృష్ణా డెల్టాలలో ఫలవంతమైన, శక్తిమంతమైన కొత్త వరి వంగడాలను తయారుచేసేందుకు ఫారం అధికారులు అహర్నిశలు శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నారని, తమ పరిశోధనల ఫలితంగా, ప్రస్తుత మున్న 22 వరి వంగడాలు కాకుండా, రెండు మూడు సంవత్సరాలలో కొత్త వరి విత్తనాలు తయారుచేసి విడుదలచేయనున్నామని తెలియజేశారు.

మార్టేరు ఫారంలో తయారుచేసిన వరి వంగడాలు నూటికి 90 వంతులు, కృష్ణా గోదావరి జిల్లాలలో వుపయోగిస్తున్నారని, మైసూరు, మద్రాసు, ఒరిస్సా మొదలైన అన్య రాష్ట్రాలలో కూడా మార్టేరు వరి విత్తనాలను వుపయోగించడం తమకు గర్వ కారణమని ఈ సందర్భంలో పేర్కొన్నారు.

ఇండొనేసియా, జపాన్, బాంకాక్ మొదలగు దేశాలలో సహితం మార్టేరు వంగడాల సంగతి ప్రస్తావించబడ్డం మనమంతా గర్వించ తగిన విషయం.

రైతులకు సర్వదా సలహాలు యిస్తూ వారితో సన్నిహిత సంబంధం పెట్టుకోవడమే మా ఆశయమని శ్రీ వెంకటస్వామిగారు చెబుతూ, రైతు సోదరులంతా ఫారానికి వస్తూ ఇప్పట జరుగుతున్న పరిశోధనల్ని గురించి తెలిసికోవలసిందని కోరారు.

అక్కుళ్ళ ఈనే సమయంలో నేలమీద పడిపోవడంవల్ల కలుగు అపార నష్టాన్ని గురించి మాట్లాడుతూ సదరు నష్టాన్ని తొలగించడానికి పరిశోధనలు - కొనసాగుతున్నవని చెప్పారు. డిమాన్‌స్ట్రేషన్ మేస్త్రీలు, పీల్డుమన్‌లకు తర్ఫీదు యిచ్చే స్కీము కూడా యిచ్చట అమలు జరుపబడుతుందని సదిచేం కొబ్బరినారు మొక్కలను పెంచి ప్రజలకు సరఫరా చేస్తున్నామని ప్రకటించారు.

అధ్యక్షులు శ్రీ లక్ష్మయ్యనాయుడుగారు మాట్లాడుతూ రైతు దినోత్సవం ఆశయాలను తెలియజేశారు. ధాన్యం ధర తగ్గించమనే ఆందోళన ఎక్కువగా వున్నందున ధాన్యం ధరలు ఎక్కువ చెయ్యడంలేదని అన్నారు. నీటిని విరివిగా సరఫరా చేస్తూ మురుగును బయటికి పంపడానికి మురుగు కాల్వలను తోడు చెయ్యడం మొదలైన పనులు చెయ్యాలనిధవళేశ్వరంవద్ద ఆనకట్టకట్టిసుమారు 100 సంవత్సరాలు కావస్తున్నదని, అందుచే విజయవాడ దగ్గర కట్టిన ఆనకట్టు మాదిరిది ఒకటి నిర్మించవలసి వున్నదని, మన ఆనకట్ట షట్టర్లు 3 అడుగుల యెత్తటానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని తెలియజేశారు.

జిల్లా వ్యవసాయ శాఖాధికారులు ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న పలు సౌకర్యాలను తెలియజేశారు. స్థానిక కాంగ్రెసు నాయకులు వి. కొండారెడ్డి, రెడ్డప్ప రేవోజీ, పోట్నూరి సూర్యనారాయణ (గుడ్లవల్లేరు) ఎస్. డి. సుదర్శనం (గోపన్నపాలెం), మన్నె వెంకటచలం, వి. వీరరాజు గార్లు మొదలగువారు సభలో ప్రసంగించారు.

డెన్మార్కు మొదలగు దేశాలలో పర్యటించిన శ్రీ పి. వి. చింతామణి (గోపన్నపాలెం ఎక్స్టెన్షన్ ట్రయినింగు సెంటరు, ప్రిన్సిపాలు) గారు మాట్లాడుతూ డెన్మార్కులో రైతులు ఏ విధంగా ప్రభుత్వంమీద ఆధారపడకుండా స్వయం కృషితో వ్యవసాయం చేసుకుంటున్నవిధం మొదలైన విషయాలు తెలియజేశారు.

అనంతరం విచిత్ర వేషాలు నాటికలు ప్రదర్శింపబడ్డాయి. తర్వాత ఫారం వారు విందు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారశాఖామంత్రి జనాబ్ మెహిదీ నవాజ్‌జంగ్ తెనాలిలో గుంటూరుజిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి భవనంలో కొత్తగా నిర్మించబడిన "వెంకట్రామయ్య హాలు"కు ప్రారంభోత్సవం జరిపినప్పటి ఫొటో

అంతర్వేదిలోని దేవాలయాలు

కమిషనర్, డిప్యూటీ కమిషనర్లచే పరిశీలన

(మన విలేకరి)

రాజోలు, నవంబర్ 19— దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్యగారు డిప్యూటీ కమిషనర్ శ్రీ టి. నీలాద్రిరావు నాయుడు, అసిస్టెంటు కమిషనర్ శ్రీ కె. రామకృష్ణస్వాగార్లతో అంతర్వేది చేరి ఆలయాలను అక్కడి సందర్శించారు.

16 వ తేదీ ఉదయం నర్సాపురం రేవువద్ద వారికి దేవస్థానం చైర్మన్ శ్రీ ముప్పర్తి వెంకటరత్నంగారు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ జి. సత్యనారాయణగారు స్వాగత మిచ్చారు. ప్రభుత్వం గ్రాంటు 52,000 రూపాయలతో శ్రీ నరసింహస్వామి ఆలయానికి జరిగిన మరమ్మతు పనిచూచి శ్రీ లక్ష్మయ్యగారు సంతృప్తిని వెల్లడించారు.

గోపురాలపై శిల్పం పని పూర్తి కావాలని, ప్రాకారం లోపల యిప్పటి పని చాలునని ఆయన సలహా యిచ్చారు. దేవస్థానం కోరిన అదనపు గ్రాంటు అక్కరలేకుండ పూర్తి చేయించవలని సూచించారట కూడా. శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మాణం వెంటనే ప్రారంభించమని, శ్రీ ఆంజనేయ స్వామికి క్రొత్త కోవెల కట్టుటకు ఆయత్తపడమని కూడా వారు చెప్పారట.

దేవస్థానం అర్చకుల ఒప్పందం విషయంలో నెలకు ఒక్కొక్కరికి రు. 30 లు జీతం, రు. 90 లు పడితరం (నిత్య ధూపదీప నైవేద్యపు ఖర్చు) తీసుకొనేందుకు శివార్చకులు యింతకు ముందే అంగీకరించారు. పోతే, శిష్టు నిర్వాయక సంఘం శ్రీ నరసింహస్వామి అర్చకులచే అగ్రిమెంట్లు వ్రాయించుకొన్నప్పుడు ఏడాదికి రు. 15,000 లు యిచ్చేందుకు ప్రయత్నించగలమని చేసిన వాగ్దానం మేరకు యిప్పించమని కోరగా, ఆరు వేలకంటె ఎక్కువ యివ్వడం సాధ్యం కాదని యిప్పుడు దేవస్థానం మాటగా చెప్పినట్లు తెలుస్తున్నది.

శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారికి సన్మానం

రాజమహేంద్రవరం, నవంబర్ 19— రాష్ట్రపతి సనద్ సన్మానం పొందిన ఆంధ్ర స్థానకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి, ఢిల్లీ రేడియోలో గాన కచేరీ జరిపిన శ్రీ యం. యస్. బాలసుబ్రహ్మణ్యశర్మగార్ల గౌరవార్థం 16 వ తేదీన స్థానిక త్యాగరాజ, నారాయణదాస, బా పూజీత సేవా సమితి ఉపాధ్యక్షులు శ్రీ మొక్కపాటి రామకృష్ణమూర్తిగారు అల్పాహార విందు చేశారు.

సభకు ఆంధ్ర పురాణకర్త శ్రీ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారధ్యక్షత వహించారు. శ్రీ నిడదవోలు అచ్యుత రామయ్యగారి స్వాగత వచనాల తర్వాత కృష్ణమూర్తి శాస్త్రి, సుబ్రహ్మణ్యశర్మగార్ల ప్రతిభా విశేషాలను కొనియాడుతూ శ్రీయుతులు చల్లా గోపాల కృష్ణమూర్తిశాస్త్రి, యరసూరి మల్లికార్జునరావు, అవసరాల కామరాజు, చింతలూరి జానకి రామయ్య, బుగ్గా పాపయ్యశాస్త్రి, కె. శేషాచార్యులుగార్లు ప్రసంగించారు.

సభానంతరం గాన కచేరీ జరిగింది.

శ్రీకాకుళం, విశాఖజిల్లాలలో వరదవల్ల నష్టం

సోంపేట, నవంబర్ 18—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జి. పద్మనాభ రావుగారు ఇలా వ్రాస్తున్నారు:

"శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో వరదవల్ల కలిగిన నష్టం యింతవరకు ప్రకటించబడిన దానికంటె చాలా ఎక్కువ అన్న సంగతి నాకు నమ్మకంగా తెలుస్తున్నది. ఒక్క సోంపేట తాలూకాలోనే రెండువేల యకరాలు 15 రోజులపాటు వరద నీటిలో మునిగిపోయినవి. వరిపంట పూర్తిగా నాశనమైనది. అనేక ఇళ్ళు కూలిపోయినవి. జిల్లాలో ఇరిగేషన్ చెరువులకు గండ్లు పడినవి.

"వరద బాధితులకు సాధ్యమైన సర్వ సహాయం చెయ్యవలసిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాను. శిస్తు రెమిషన్ యివ్వవలసిందని, ఇళ్ళు పోయినవారికి ఇళ్ళు కట్టుకొనడానికి సహాయం చెయ్యవలసిందని కోరుతున్నాను."

రాజపాలయంలో గాంధీ కళా మందిరం

సహాయానికి ప్రముఖుల విజ్ఞాపన

హైదరాబాద్, నవంబర్ 7—ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, రెవిన్యూమంత్రి, శ్రీ కళా వెంకటరావు, విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు, శ్రీ యార్లగడ్డ రామనాధ బాబు, శ్రీ ఎస్. ఆర్. వి. కృష్ణంరాజు బహదూర్, శ్రీ రాజాసాహెబ్ ఆఫ్ ముక్త్యాల, శ్రీమతి అమ్మన్నరాజా, శ్రీ హెచ్. సీతారామరెడ్డిగార్లు మరికొందరు సంయుక్తంగా దిగువ ప్రకటన చేస్తున్నారు :

"గాంధీ కళామందిరం అనే ప్రజా సంస్థ మద్రాసు మాజీ ముఖ్యమంత్రి, ఒరిస్సా మాజీ గవర్నర్ అగు కీర్తిశేషులైన శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా, రాజపాలయంగారిచే స్థాపించబడెను. అందుకొరకై ఆయన సుమారు ఒక లక్ష రూపాయలు విలువచేసే రాజపాలయంలోని తన స్వంత నివాసయోగ్యమైన భవనాన్ని, దానిచుట్టూవున్న విశాల స్థలమును విరాళంగా నిచ్చియుండిరి. ప్రజలనుండి విరాళాల ద్వారా వసూలు చేయబడిన సుమారు ఒక లక్ష రూపాయలతో సభాభవనము, నాటకమందిరం, మేడ మొదలగు విశాల కట్టడములు, పై భవంతి అదనంగా ఆయన యిచ్చిన స్థలంలో నిర్మించబడెను.

"ఈ సంస్థ ప్రతిష్ఠాపన భారత దేశాధ్యక్షులు, గౌరవనీయులైన శ్రీ రాజేంద్రప్రసాద్‌గారిచే 1955 వ సంవత్సరమున చేయబడెను.

"ఈ ప్రజాసంస్థను స్థాపించుటలో కీర్తిశేషులైన శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజాగారి ఆశయం మేమనగా, జ్ఞానము, విజ్ఞానము, పరిజ్ఞానము ముఖ్యంగా గాంధీ మహాత్ముని ఆశయాలను విస్తరింప జేయుట.

"శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజాగారు ప్రజలకై తమ సర్వస్వమును సమర్పణ చేయుటయే గాక, తమ జీవితమంతయూ ప్రజాభ్యుదయానికే వినియోగించారని నొక్కి వక్కాణించగలము. ఆయన ఒరిస్సా గవర్నరుగా వుండినప్పుడు కూడబెట్టినదంతయూ కట్టడాలకే పూర్తిగా వినియోగించెను. ఈ సంస్థ అభివృద్ధియే ఆయన జీవిత ముఖ్యోద్దేశం. ఈ సంస్థ అభివృద్ధికొరకు పూర్తిగా పాటుపడుటకే ఆయన తన గవర్నరు పదవికి రాజీనామా యిచ్చారని వేరే చెప్ప నక్కర్లేదు.

"సంస్థ ప్రధాన భవనాలు పూర్తియైన వెంటనే ఉదారస్వభావులగు వారలనుండి నాలుగు అయిదు లక్షల రూపాయలు విరాళంగా సేకరించి, ఆ ధనము ఈ సంస్థ ఎల్లవేళలందు చిరస్థాయిగా నుండుటకు మూలధనంగా వినియోగింపబడవలెనని వారి ముఖ్యోద్దేశమై యుండెను.

"దురదృష్టవశాత్తు వారికోరిక తీరకమునుపే క్రూరవిధి మననుండి వారిని వేరుచేసింది. 1957 వ సంవత్సరం, మార్చి నెలలో వారి ఆకస్మిక మరణమువలన గాంధీ కళామందిరం అనాథ యగుటచే మానవకరుణ, సానుభూతితో కూడిన క్షీరముతో అభివృద్ధి పొందవలసిన పరిస్థితి ఏర్పడినది.

"దానిని చూచుటకై న్యాయరీత్యా నిర్మించబడిన సంఘం లేని కారణాలవలన వారి మరణానంతరం కొన్ని నెలల వరకూ పై సంస్థ నిలుచుటయే దుర్ఘటమైపోయినది. కాని, మద్రాసు ప్రభుత్వంవారి ఆదేశంపై శ్రీ రాజావారి మిత్రుల సహాయంతో రామనాథపురం జిల్లా కోర్టువారిచే ఒక స్కీము ఓ. యస్. 32/1957 లో ఏర్పాటు చేయబడెను. దాని ననుసరించి గాంధీ కళామందిరం పరిపాలనా నిర్వహణకై ఒక ధర్మకర్తృత్వ సంఘం ఏర్పాటు కావించబడింది. ఈ సంస్థ ప్రాముఖ్యం బట్టి మదరాసు ప్రభుత్వంవారు రామనాథపురం జిల్లా కలెక్టర్ గారిని మరియు మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖాధికారి తరపున జిల్లా విద్యాశాఖాధికారి వీరుదునగరు వారిని, సంస్థ పరిపాలక సంఘంలో అధికార ధర్మకర్తలుగా వుండుటకు అనుమతించిరి. రాజపాలయము మ్యునిసిపల్ అధ్యక్షులు కూడా పరిపాలనా సంఘంలో ఒక అధికార ధర్మకర్తగా యున్నారు. ప్రస్తుత ధర్మకర్తల సంఖ్య తొమ్మిది.

"గాంధీ కళామందిరం ఆశయాలు, స్థాపకుని ఉద్దేశ్యము నెరవేర్చుటకై ప్రజాశ్రేయస్సుకొరకు బహుముఖములుగా అభివృద్ధి చెందవలసియున్నది. ఈ స్థాపకుని ఉద్దేశ్యములలో కొన్నియైననూ ఆచరణలో పెట్టుటకు సంవత్సరమునకు కనీసం పదిహేను లేక ఇరవైవేల రూపాయలు ఖర్చు అగును.

"పై నుదహరించిన విధంగా ఉదార స్వభావులనుండి నాలుగు లేక ఐదు లక్షల రూపాయల విరాళమును రూపంలో సేకరించి, సంస్థను చిరస్థాయిగా నడుపుటకు మూలధనంగా చేయవలెనని కీర్తిశేషులైన శ్రీ కుమారస్వామిరాజాగారి జీవితాశయమై యున్నది.

"వారి ఆకస్మిక మరణ కాలమునాటికి అయిదు వేల రూపాయలు మాత్రమే సంస్థ మూలధనంగా మిగిలి యున్నది. సంస్థ పరిపాలక సంఘం తమ యావచ్ఛక్తిని వినియోగించి సంస్థ దినదిన కార్యక్రమం కొనసాగించుటకు పాటుపడుచు సంస్థ అభివృద్ధి చెందునని వుత్సాహపూరితులై యుండిరి. కాని సంస్థ ఆశయాలను ఆచరణలో పెట్టుటకు కావలసిన ధన సేకరణ ఒక సమస్యగా యున్నది. ఈ పరిస్థితులలో మహనీయులైన శ్రీ కుమారస్వామిరాజాగారి ఆశయం కొనసాగించుటకై సంస్థకు భూరి విరాళాల రూపంలో మీ సహాయం హృదయపూర్వకంగా నర్థిస్తున్నాము."

ప్లానింగ్ కమిటీలలో పంచాయతీలకు ప్రాతినిధ్యం

కల్పించడం ఉపయోగకరమని సూచన

కర్నూలు, నవంబర్ 21—కర్నూలు జిల్లా ప్లానింగ్ కమిటీలో జిల్లా పంచాయతీ అధ్యక్షుల సంఘ సభ్యులకు సభ్యత్వం కల్పించాలని జిల్లా అధ్యక్షులు శ్రీ డి. హనుమారెడ్డిగారు ప్రభుత్వాన్ని కోరుతూ ఒక ప్రకటన చేస్తున్నారు. ఆయన తన ప్రకటనలో యింకా ఇలా వివరించారు :

"గ్రామాల అభివృద్ధికి, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పథకాల విజయానికి పంచాయతీల సంపూర్ణ సహకారం అవసరం. కాని, జిల్లా ప్లానింగ్‌లో, రాష్ట్ర ప్లానింగ్‌లో పంచాయతీల సంఘంనుంచి ప్రతినిధులు లేకపోవడ చాలా లోటుగా వున్నది. ప్రభుత్వాధికారులతోను, శాసన సభ్యులతోను పరస్పర సంబంధాలు కలిగేందుకు వీలుగా ప్రతి అనధికార సంఘంలో పంచాయతీ సభ్యులు అవసరం.

"రాయలసీమ, సర్కారు, తెలంగాణా ప్రాంతాలలోని జిల్లాల అభివృద్ధి పనులే గాక, జిల్లాలోని విషయాలు రాష్ట్ర స్థాయిలో తెలుసుకొని ప్రభుత్వానికి తెల్పడం సముచితం. జిల్లా సంఘాలు ఏర్పడిన తర్వాత తీర్మానాలు మాత్రం ప్రతి సమావేశంలో చేస్తున్నాము కాని యింత వరకు పంచాయతీలకు ఏ విధంగా మేలు చేకూరినదీ అర్థం కావడంలేదు. కాబట్టి ప్రభుత్వ ఉద్యోగులు పంచాయతీ సంఘంతో సహకరిస్తూ వుండాలి.

"తాలూకా బ్లాక్‌లలో కూడా తాలూకా పంచాయతీ సంఘాలకు ప్రాతినిధ్యం యివ్వాలి. పంచాయతీ సమితులు ఏర్పడేటప్పుడు అధ్యక్షుల సమావేశం జరుపుతూ తగు సలహాలు యివ్వాలి.

"రాష్ట్ర స్థాయిలో కొంతమంది సభ్యులను ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల ప్రతినిధులుగా ప్రభుత్వానికి, పంచాయతీలకు సంబంధం కలిగేలాగ ఉపసంఘం నియమిస్తే, చాల అభివృద్ధి జరుగుతుంది. కాని, జిల్లా సంఘాలు తీర్మానించినప్పటికి ప్రభుత్వం విలంబన చేస్తే ప్రజలలో పంచాయతీ పరిపాలన దెబ్బ తింటుంది. నూతన పంచాయతీ అధ్యక్షులకు యిప్పటికీ పరిపాలనా పద్ధతి తెలియడం లేదు. ప్రతివారు ప్రభుత్వంలో గాని, శాసన సభలలో గాని పల్లెలనుండి వచ్చిన వారే. అయినప్పటికీ, అప్పటి పరిస్థితులు అప్పుడే తెలుసుకోవడం చాలా కష్టం. అంతమాత్రంచేత పంచాయతీ అధ్యక్షుల తరఫున ప్రాతినిధ్యం మరొక విధంగా ప్రభుత్వ ప్లానింగ్‌లో వున్నదనటంలో అర్థంలేదు."

జిల్లా ప్లానింగ్ కమిటీలో సంఘంలో నుండి కనీసం ఒకరినైనా ఎన్నుకోవడం మంచిదని శ్రీ డి. హనుమారెడ్డిగారు పేర్కొన్నారు.

స్వర్ణముఖి వరదలో యువతి కొట్టుకపోయిన వైనం

కాళహస్తి, నవంబర్ 24—నిశాఖపట్నం గ్రాము వాస్తవ్యులు, యాత్రికులు స్వర్ణముఖి నదిస్నాన ఘట్టంలో స్నానం చేస్తుండగా వారిలో ఒక యువతి శ్రీమతి యెర్నేని రామానుజమ్మ (తండ్రి పేరు ఆర్. అప్పలస్వామి ఆనంద విలాస్ బస్ సర్వీసు ప్రొప్రయిటర్) కాలుజారి ప్రవాహంలో కొట్టుకొని పోయింది. ఈమె వయస్సు 17 సంవత్సరాలు.

స్వర్ణముఖి నది నిండుగా ప్రవహిస్తున్నది. ఈ వారమంతా యిక్కడ వర్షం కురుస్తున్నది. ఆమెవద్ద రు. 2,500 లు విలువగల నగలు వున్నవి.వెదకడానికి ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయినది.

* * * *

కాళహస్తి పట్టణంలో గత రాత్రినుంచి వర్షపాత మెక్కువగా వున్నది. 21 వ తేదీ మధ్యాహ్నం వరకు 13½ యిక్కులు కురిసినట్లు డిప్యూటీ తహసీల్దార్ ఆఫీసులో నమోదు చేశారు. వర్షం నిలువలేదు. స్వర్ణముఖి నది నిండు ప్రవాహంలో వున్నది.

బస్సు ప్రయాణం తిరుపతి, మద్రాసు, సూళ్ళూరుపేట, నాయుడుపేటనుంచి బంద్ అయింది.

కర్నూలుజిల్లాలో జరుగదగు ప్రాజెక్టు పనులు

పరిశీలనకు మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారి రాక

కర్నూలు, నవంబర్ 21—కర్నూలు జిల్లాలో కరవు నివారణ పరిస్థితులను పరిశీలించి, చెరువుల మరమ్మత్తులు, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం, గత మాసంలో అధిక వర్షాలవల్ల గండ్లుపడిన చెరువుల మరమ్మతుల విషయమై సమగ్రంగా పరిశీలించి తగురక్షణలు కల్పించడానికి, శ్రీశైలం పుణ్యక్షేత్రం సందర్శించేందుకుఆంధ్రప్రదేశ్ నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు నేడు హైదరాబాద్ నుండి వచ్చారు.

మంత్రి ఆత్మకూరు, సిద్దాపురం, వెలుగోడు పురం, గిద్దలూరు, రావర్ల గ్రామాలకు వెడతారు. ఈయన వెంట జిల్లా కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి (ఎం. ఎల్. సి.), శ్రీ కె. విజయభాస్కరరెడ్డి (ఎం. ఎల్. ఏ.), శ్రీ యస్. కె. లింగం (ఎం. ఎల్. ఏ.), శ్రీ ఒ. తిమ్మయ్య (సూపరింటెండింగ్ ఇంజినీర్), యింకా తదితర జిల్లా అధికారులు వున్నారు.

మంత్రి రాగానే కర్నూలు పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీమహబూబ్‌ఆలీఖాన్ (ఎం.ఎల్.ఏ.), శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, శ్రీ యస్. కె. లింగం, శ్రీ డి. హనుమారెడ్డి (అధ్యక్షులు, జిల్లా పంచాయతీ అధ్యక్షుల సంఘం), శ్రీ ఆర్. వి. శేషాద్రి, యింకా తదితరులు ఘనమైన స్వాగత మిచ్చారు. (మ. వి.)

చెన్నూరులో రోడ్డు వంతెన ప్రారంభోత్సవం

చెన్నూరు, నవంబర్ 20—గూడూరు అభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంక్రింద చెన్నూరులో నిర్మించబడిన రోడ్డు వంతెనకు (కల్వర్టు) పంచాయతీ అధ్యక్షులు శ్రీ అల్లి కృష్ణయ్యగారు ప్రారంభోత్సవం చేశారు.

ఆ సందర్భంలో ఏర్పాటుచెయ్యబడిన బహిరంగ సభకు బి. డి. వో. శ్రీ డి. రంగయ్యగారు అధ్యక్షత వహించారు. పంచాయతీవారు ఆసక్తితో రోడ్డు వంతెన పూర్తిచేసినందుకు వారిని అభినందించారు.

శ్రీ అల్లి కృష్ణయ్యగారు (పంచాయతీ అధ్యక్షులు) గ్రామ పౌరుల సహకారంతో చెన్నూరు అభివృద్ధికి శ్రద్ధవహించి పనిచేయగలమన్నారు. శ్రీ యస్. ఇ. ఓ. ఆత్రేయగారు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చేయబడిన కృషిని సమీక్షించి, పంచాయతీ సమితుల స్థాపనలో,అభివృద్ధి కేంద్రముల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకమైందన్నారు.

చెన్నూరులో తలపెట్టబడిన రోడ్డు పనులకు, ఎలిమెంటరీ పాఠశాల మరమ్మతులకు ప్రజలు శ్రమ, సంపత్తిదానాలు చేయాలని అభ్యర్థించారు. సూపర్‌వైజర్ శ్రీ యం. వెంకటేశ్వరరావుగారు చెన్నూరులో కొనసాగుతుండే రోడ్డు, బావి నిర్మాణం గురించి చెప్పి, పంచాయతీవారి కృషికి ధన్యవాదా లర్పించారు.

విలేజి లెవల్ వర్కర్ శ్రీ నర్సయ్యగారు బ్లాకువారినుండి ప్రజలు ఏ సహాయం ఎలా పొందవలసినదీ చెప్పారు. అధ్యక్షులు శ్రీ డి. రంగయ్యగారు తమ తుదీ పలుకులలో ఏదైనా సాంస్కృతిక ప్రదర్శనం ద్వారా స్కూలు మరమ్మతులకు కావలసిన పైకం సేకరించవలసిందిగా సూచించారు. అట్టి సాంస్కృతిక ప్రదర్శనానికి తగు ఏర్పాట్లు చెయ్యగలమన్నారు.

పంచాయతీ అధ్యక్షులు శ్రీ అల్లి కృష్ణయ్యగారి వందన సమర్పణతో కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

"వత్ని సబ్బును వాడి ఎంత చల్లగా నుందురో చూడండి"

అని మధుబాల చెప్పుచున్నది.

ఈ ఉక్క పోత రోజులలో, మీరు అలసిపోయినప్పుడు, వత్ని సబ్బుతో స్నానము చేసినయెడల మీకు కలుగునంత నూతనోత్సాహము మరేయితర సబ్బుతోను గలుగదు. ఇది భారతదేశపు స్వంతసబ్బు

ప్రఖ్యాత సినీతార మధుబాల, పుష్పమువలె తాజాగా వుండే వత్ని సబ్బును వాడుచున్నది, దీనినే అందరూ వాడుటకు సిఫారసు చేయుచున్నది మీకు కూడ చౌకధరతో లోక ప్రసిద్ధయివున్న సబ్బులలో కుద్ధమగు వత్నికంటె మంచిసబ్బు మరొకటి దొరుకదు. నేనే ఒక సబ్బును కొని అద్భుతాన్ని గ్రహించండి.

చివరి రేకు వరకూ తాజాగా సువాసనతో, కూడి వుంటుంది.

వత్ని జెబీతూడ

100% స్వదేశీ

గోద్రెజ్ సబ్బులలో ఉత్తమమైన పేర్లు



సర్వీసులో శ్రేష్ఠమైనదిగా నిరూపింపబడింది

ఎక్సైడ్

క్లోరైడ్ & ఎక్సైడ్ బ్యాటరీస్ (ఈస్టరన్) ప్రైవేట్ లిమిటెడ్.

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు స్టేట్స్‌కు డిస్ట్రిబ్యూటర్లు

జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా

ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు-2.

బ్రాంచీలు : కోయంబత్తూరు, బెంగళూరు, సికింద్రాబాద్

EBSC-25

ట్రేడ్ మార్క్సు హెచ్చరిక నోటీసు



ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియపరచున దేమనగా, పైన చూపిన ట్రేడ్ మార్కులు అఖిల భారత ప్రాతిపదికమీద, 1940 ట్రేడ్‌మార్క్సు ఆక్టు క్రింద, 166610 మరియు 168267 రిజిస్టర్డు నంబర్లలో 1942 ట్రేడ్‌మార్క్సు రూల్సు, IV షెడ్యూలు 34 వ తరగతిలో చేర్చబడిన బీడీలకు సంబంధించి, నా క్లయంట్లు మెస్సర్స్ పి.వి.ఎస్. బీడీస్ ప్రైవేట్ లిమిటెడ్, పి. బి. నం. 7. కోడియాల్ బెయిల్ మంగళూరు-3. దక్షిణ కెనరా జిల్లా పేర క్రమంగా రిజిస్టరు కాబడినవి. సదరు రిజిస్టర్డు ట్రేడ్‌మార్కులు, పుగాకు డిజైను గురించి తప్ప, ఎట్టి పరిమితిగాని, షరతుగాని లేకుండా సర్వ స్వతంత్రమైన నా క్లయంట్ల స్వంత ఆస్తులై యున్నవి.

ఎవరైనా సదరు రిజిస్టర్డు ట్రేడ్ మార్కులుగాని వాటిని పోలిన అనుకరణములు గాని పై సరుకులకు సంబంధించి, ఇండియన్ యూనియన్‌లో ఎక్కడైనను, ఉపయోగించినయెడల, అది, సదరు పై ట్రేడ్ మార్కులలో మా క్లయంట్లకు చట్టరీత్యా చెందియున్న హక్కులను అతిక్రమించిన వారగుదురు. అట్టివారిమీద 1940 ట్రేడ్ మార్క్సు ఆక్టు క్రిందను, తదితర తగిన చట్టముల క్రిందను సివిల్ క్రిమినల్‌గా చర్య తీసుకొనబడును.

అందరు ఆ విధముగా నడుచుకొనవలెను.

వి. కె. మోహన్‌రాజ్
పేటెంట్ అండ్ ట్రేడ్‌మార్కు అటార్నీ
21/1, కెంపెగౌడ రోడు ఎక్స్టెన్షన్, బెంగుళూరు 9.

క్రీడాలోకం

మద్రాసులో "క్రామర్ బృందం" టెన్నిస్ పోటీలు

తేలికైన గెలుపుగా హోడ్, సెడ్జిమన్‌ల విజయం

"ఆంధ్రప్రభ" ప్రతినిధి

మద్రాసు, నవంబరు 25—టెన్నిస్ ఆటలో ప్రఖ్యాత క్రామర్ బృందం [illegible]

[illegible]

(శ్రీ హోడ్-శ్రీ ట్రాబర్ట్‌ను 6–4, 7–5 [illegible] సెడ్జిమన్ 6—4, 6—4 [illegible]

[illegible]

హైదరాబాదుపై మైసూర్ గెలుపు

మొదటి ఇన్నింగ్స్ లో జూనియర్ల పోటీ నిర్ణయం

మైసూర్, నవంబర్ 24—హైదరాబాద్ [illegible] మొదటి ఇన్నింగ్స్ [illegible] 54 పరుగుల ఆధిక్యత సాధించింది.

హైదరాబాద్ : మొదటి ఇన్నింగ్స్—160.

మైసూర్ : మొదటి ఇన్నింగ్స్—214 (అల్లా 76, గోవిందు 24 [illegible])

హైదరాబాద్ : రెండవ ఇన్నింగ్స్ : [illegible] 157 (అలీ 43, [illegible] 61 [illegible])

మైసూర్ : రెండవ ఇన్నింగ్స్—[illegible] 36 పరుగులు.

[illegible] జననం 1934 [illegible]

(ఫ్రాంక్ సెడ్జిమన్: (ఆస్ట్రేలియా). జననం 1927 అక్టోబరు 29. [illegible] 11 అంగుళాలు. 1952 లో [illegible]

టోనీ ట్రాబర్ట్ : (అమెరికా). జననం 1930 ఆగస్టు 16. [illegible] 1955 లో [illegible]

పాంచో గొంజాలెస్: [illegible] జననం 1921 [illegible] 1942 [illegible]

[illegible]

నెలెక్షన్ - మద్రాసు

ప్రతి రోజు 28-11-58 నుండి

రోజులు మారాయి (తెలుగు)

తారాగణం: నాగేశ్వరరావు, షావుకారు జానకి, సి. ఎస్. ఆర్., రేలంగి, వహీదా రహమాన్ మున్నగువారు.

శరవేగంతో ముందుకు పోతున్న జనచైనా సాధించిన విజయమేమిటి?

ఉక్కు ఉత్పత్తిలో ప్రపంచంలో మొదటిది !
గోధుమ ఉత్పత్తిలో ప్రపంచంలో రెండవది !!
[illegible] తయారీలో బ్రిటన్‌ను మించిపోతోంది !!!
19 నెలల్లో 6 లక్షల 71 వేల [illegible] !
[illegible] 2,450 [illegible] !

నవచైనా యువన్ని యెలా సాధించగలిగింది? తెలుసుకునేందుకు చందాదార్లుగా చేరండి!

చైనా పిక్టోరియల్

(హిందీ, ఇంగ్లీషు భాషలలో వెలువడుతున్న సచిత్ర పక్ష పత్రిక)

బహుమతులతో తగ్గింపు చందా రేట్లు :

* డిసెంబరు 31 లోపు చందాదార్లుగా చేరితే : సంవత్సరం చందా రు. 3/-; రెండు సంవత్సరాల చందా రు. 6/-
ఆ తరువాత అయితే „ „ రు. 10/- „ „ రు. 20/-
* ప్రతి సం. చందాదారునికి ఒక [illegible]
* ప్రతి రెండు సం. ల చందాదారునికి [illegible] పిక్టోరియల్ ఆల్బమ్ ఉచితం.
* [illegible]

విశాలాంధ్ర ప్రచురణాలయం, బకింగ్‌హాంపేట : : విజయవాడ.

లేక

పీపుల్సు బుక్ హౌస్, [illegible] హైదరాబాద్.



విశాఖపట్నంలో భారత నౌకాదళానికి చెందిన "సర్కార్స్" నౌకను గత సోమవారం [illegible] ఆడ్మిరల్ ఆర్. డి. కటారి సందర్శించినప్పుడు ఆయనను నౌకాదళ సభ్యులు స్వాగతించుచున్నారు

పార్లమెంటు సభ్యుల అనర్హతల తొలగింపు

ఇప్పటి బిల్లు ఆమోదానికి పార్లమెంటు కాంగ్రెసుపార్టీలో తుది నిర్ణయం

[illegible], నవంబర్ 24— పార్లమెంటు కాంగ్రెసు పార్టీ [illegible] సభ్యుల అనర్హతల తొలగింపు బిల్లును, [illegible]

[illegible]

సెలక్టు కమిటీ [illegible] సభ్యులు: [illegible] 1,200 [illegible]

[illegible] 2,000 [illegible]

లోకసభ వర్గాల విభిన్నాభిప్రాయాలు

[illegible]

'సమ్మెలాన్ని, త్యాగాన్ని అలవరచుకోండి'

నావికులకు వైస్-అడ్మిరల్ కటారి హితవు

విశాఖపట్నం, నవంబర్ 20— [illegible] ఐ. ఎన్. ఎస్. సర్కార్స్ లో 60 [illegible]

[illegible] 300 [illegible]

[illegible]

అడ్మిరల్ కటారిచే విశాఖపట్టణంలోని నౌకాదళ సంస్థ సందర్శన

విశాఖపట్నం, నవంబర్ 21— [illegible] ఇండియన్ నేవీ [illegible] అడ్మిరల్ ఆర్. డి. కటారి నేటి ఉదయం [illegible]

[illegible]

కేరళ కార్మికుల నిరసన సమ్మె వాయిదా

తిరువాన్కూరు, నవంబర్ 24 — కేరళ [illegible] కార్మికులు [illegible]

[illegible]

మార్కెట్ వీధి

నవరసు రేటు

మద్రాసు, నవంబరు 25—

	రు. అ. పై.
[illegible]	75-0-0
[illegible]	1[illegible]-2-0
[illegible]	118-4-0
[illegible] 100 [illegible]	[illegible]
[illegible]	[illegible]

వేరుసెనగ గింజలు

531 [illegible] 163-00

[illegible] 1¼

[illegible] 25/-

[illegible]

3% [illegible] (సర్వర్గో) 330.00

[illegible] 320.00

[illegible] 37½ [illegible]

[illegible]	41.00
[illegible]	40.00

పంచదార

(వేర్‌హౌస్ అండ్ [illegible]) (2 కన్నా)

[illegible]	రు. 107.0[illegible]
[illegible]	రు. 106.75

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 25—

	రు. అ. పై.
వెండి 100 తులాలు రెడీ	189-3-0
వెండి 100 తులాలు ఫార్వర్డు	190-7-0
[illegible] రెడీ	113-6-0
„ ఫార్వర్డు	113-4-0
[illegible]	78-4-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబర్ 25—

	రు. న. పై.
వెండి 100 తులాలు రెడీ	186 37
„ „ „ ఫార్వర్డు	186 94
[illegible] రెడీ	115 0[illegible]
[illegible]	74 25

న్యూయార్కు ప్రత్తి (మార్కు)

న్యూయార్కు, నవంబరు 24—

[illegible]	....	35.18
[illegible]	....	36.21

1958 నవంబర్ 26 బుధవారం

విలంబినామ సంవత్సర కార్తీక శుద్ధ పూర్ణిమ

[illegible] 3-46 [illegible]

[illegible] 3-1 [illegible]

ఆదోని మార్కెట్

ఆదోని, నవంబర్ 25—

వేరుశెనగ:—[illegible] 166 0[illegible]

[illegible]: నవంబర్ 15-38

డిసెంబర్ 14-66, జనవరి 14-61.

ప్రత్తి ([illegible])-	6-10-3
[illegible]	6-9-3

వేరుశెనగ పిండి: [illegible] రు. 274-0-0.

ఖరీదైన వస్త్రాలను ఉతుకుటకు టాటావారి 501 స్పెషల్ సబ్బు దొరుకుతుంది

మీ ఖరీదైన వస్త్రాలను [illegible] టాటావారి 501 స్పెషల్ సబ్బు [illegible]

టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

మద్రాస్ ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్

33 [illegible], మద్రాసు - 14.

[illegible] ఫిక్సెడ్ డిపాజిట్లు

[illegible]

1 [illegible] 4½% 2 [illegible] 4¾%

3 [illegible] 5% 4 [illegible] 5¼%

[illegible] 5,000 —

[illegible]

[illegible] 4-12-57. [illegible] సెక్రటరీ



రేయాన్

—అందమైన బట్టలు తయారుచేయుటకు దారము

శకుంతల మేస్త్రీరీ ఉద్యోగములో నెలకు నూటయాభై రూపాయలకు తక్కువ కాకుండా సంపాదించుకొంటూ తనను [illegible]న ముసలి తల్లిని పోషించుకొంటోంది. ఈ తక్కువ సంపాదనలో కూడ ఆమె అందమైన రేయాన్ దుస్తులను కట్టుకొంటోంది. N.R.C. రేయాన్ దారముతో తయారైన బట్ట, సిల్కుయొక్క అందమునకు తోడు మామూలు బట్టల పొదుపును కూడ యిస్తుంది.

భారతదేశములోకెల్ల అతి నాణ్యమైన రేయాన్ దారము N.R.C. తయారుచేయును. చేతి మగ్గములకు మిల్లు మగ్గములకు సరిపోవునట్లు, 150, 120, 100 డీనియర్లలో వచ్చును.



ది నేషనల్ రేయాన్ కార్పొరేషన్ లిమిటెడ్

మేనేజింగ్ ఏజంట్స్: చినాయ్ అండ్ కో., ప్రైవేట్ లి.
ఆఫీసు: యెవర్ట్ హవుస్, బ్రూస్ స్ట్రీట్, బొంబే 1.
ఫేక్టరీ: మోహనే, కల్యాన్, బొంబే స్టేట్.

నేషనల్ రేయాన్ కార్పొరేషన్ లిమిటెడ్, 138/1632, [illegible], [illegible]-2 (డి. డైర్స్)

NRC. 58.5 TL

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

Rgd No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సం॥ టి: 21 — సంచిక: 268
4 పేజీలు: వెల పది నయాపైసలు
మద్రాసు: గురువారం
27-11-1958

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
808233

మానవాళి నిర్మూలనానికి చాలినన్ని అణ్వస్త్రాలు

వాషింగ్టన్, నవంబర్ 25— ప్రస్తుతం ప్రపంచంలో నిల్వ వున్న అణ్వస్త్రాలు మొత్తం మానవ జాతినే నామరూపాలు లేకుండా తుడిచిపెట్టి వేయడానికి సరిపోగలవని అమెరికన్ శాస్త్రజ్ఞుల ఫెడరేషన్ కౌన్సిల్ నిన్న ఇక్కడ ప్రకటించింది. పెద్దపెట్టున అణ్వస్త్రాలతో జరగగల దాడినుంచి రక్షణకు ఇంతవరకు ఏ ఉపాయం కనుగొనబడలేదని, ఇకముందు బహుశా కనుగొనబడవచ్చునని ఆశించడానికి అవకాశం కానరాదు కూడానని ఈ కౌన్సిల్ వివరించింది.

వ్యాపారులమీద, మిల్లర్లమీద లెవీ పద్ధతిని ధాన్యం సేకరణ

మార్కెట్‌కు రాగల మిగులు ధాన్యాలలో నూటికి పది వంతులు రాబట్టాలని కేంద్రం సూచన

రాష్ట్రాలచే ఋణాల చెల్లింపు సమస్య

ప్లానింగ్ కమిషన్‌తో కేంద్ర ప్రభుత్వం చర్చిస్తుంది

—ఢిల్లీ, నవంబర్ 25— రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వానికి ఋణాలు తిరిగి చెల్లించే విషయమై ప్లానింగ్ కమిషన్‌తో సంప్రదింపులను ఇండియా ప్రభుత్వం తలపెట్టింది అని శ్రీ బి. ఆర్. భగత్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

శ్రీ భూపేష్ గుప్త ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, ఏ రాష్ట్ర ప్రభుత్వమూ ఋణ చెల్లింపునకు వాయిదా కోర్యలేదన్నారు.

బాకీ పరిష్కారంలో రాష్ట్రాలు ఎక్కువగా ఇబ్బందులు కలుగుతూవుంటే వాటిని తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు కూడా ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రి తెలియజేశారు.

కదం ప్రాజెక్టు గండ్లు

వచ్చే బుధవారం అసెంబ్లీలో ఇరిగేషన్ మంత్రి ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 26—నేడు అసెంబ్లీలో స్పీకరు శ్రీ కాశీశ్వర రావుగారు, గత సెప్టెంబరులో కదం ప్రాజెక్టులో గండ్లు పడడాన్ని గురించి ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగ రావుగారు వచ్చే బుధవారం నాడు ఒక ప్రకటన చేయగలరని వెల్లడించారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్యగారితో సహా కొందరు సభ్యులు మాట్లాడుతూ కొండ వెలని కింద గండ్లు పడినవని, బహుశా ప్రభుత్వం దగ్గర ఏ సమాచారం వెంటనే లభ్యం కాగలదని అన్నారు.

ఇంతలో ముఖ్య మంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు జోక్యం కలిగించుకొని, గండ్లు పడిన పిమ్మట 10,000 ఎకరాలలోని పంటలను కాపాడడానికి ప్రభుత్వం పెక్కు చర్యలు తీసుకున్నదని, పంటలను ఎంతవరకు కాపాడగలిగినదీ తెలుసుకొనడానికి కొంత వ్యవధి అవసరం కాగలదని చెప్పారు.

అంతట ఇరిగేషన్ మంత్రి అధికార ప్రకటన చేయడానికి వారం రోజుల వ్యవధికి స్పీకరు అంగీకరించారు.

ఇక ముందు కూడా ఆంధ్రలో కేంద్రంచే బియ్యం సేకరణ

సన్నరకాల బియ్యానికి ధరల నిర్ణయంలో రాష్ట్ర ప్రభుత్వాలకు తగినంతగా స్వేచ్ఛ

తరుగు ప్రాంతాలలో చౌక డిపోలతో పంపిణీ ఏర్పాట్లు

(మన విలేకరి) బెంగుళూరు, నవంబర్ 25—

బియ్యం, జొన్నలు, మొక్క జొన్నలు, రాగి, గోధుమ, బార్లీ పంటలలో రాష్ట్ర ప్రభుత్వాలపరంగా నిర్వహించదలుస్తున్న టోకు వ్యాపార పథకం కింద, మార్కెట్‌కు చేరగల నూటికి 25 వంతుల మిగులు ధాన్యాలలోను నూటికి పది వంతులను ఈ ఏడాది సేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించాలని ఇండియా ప్రభుత్వం వారు సూచించినట్టు తెలుస్తున్నది.

ఇలా రాష్ట్ర ప్రభుత్వాలు సేకరించగల ఆహారధాన్యాలు 15 లక్షల టన్నుల వరకు వుండవచ్చునని అంచనా వేస్తున్నారు.

వచ్చే ఏడాదిలో మార్కెట్‌కు రాగల మిగులు పంటలో నూటికి 15 నుంచి 20 వంతుల వరకు రాష్ట్ర ప్రభుత్వాలు సేకరించాలనే సూచన కూడా వున్నట్లు తెలుస్తున్నది.

టోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే పథకం కింద ముందుగా ఈ ఏడాదికి మార్కెట్‌కు రాగల మిగులు పంటలలో నూటికి పది వంతులను మాత్రమే సేకరించదలుస్తున్నారు గనుక, రాష్ట్ర ప్రభుత్వాలు ధాన్య సేకరణలో ఇతరులకు అవకాశ మివ్వకుండా తాము మాత్రమే గుత్తాధికారాలను చెలాయించడానికి ప్రయత్నించరాదని, కాగా మిల్లర్లమీదను వ్యాపారులమీదను "లెవీ పద్ధతి" ని ధాన్య సేకరణను కొనసాగింపజేయాలని కూడా కేంద్రం సూచించినట్లు తెలుస్తున్నది.

ఇలా చేయడంలోపాటు వర్తకుల, ఇతర ఆహార ధాన్యాలను సేకరించడానికి సహకార సంఘాలకు కూడా అధికార మివ్వాలని సిఫారసు చేశారట. ఇందుకుగాను వ్యాపారులకు లైసెన్సుల పద్ధతిని ప్రవేశపెట్టాలని, వీనిని కట్టుదిట్టంగా అమలుచేయడానికి తగిన ఏర్పాట్లను కూడా ప్రతి రాష్ట్ర ప్రభుత్వం చేయాలని సూచించారట. నిల్వలు, కొనుగోలు, అమ్మకాలు ధరలు వగైరా వివరాలు నిర్ణీతమైన వ్యవధిలో సేకరించాలని, వాని పరిశీలనకు, అలా వచ్చిన సమాచారాన్ని సమన్వయ పరచడానికి కూడా ఏర్పాట్లు జరగాలని కోరినారట.

కేంద్రం ఉద్దేశిస్తున్న పథకం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు సేకరించగల ధాన్యం నిల్వల మీద అవసరమైన సొమ్మును స్టేట్ బ్యాంకిలో ఇప్పించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించగలదని కూడా తెలుస్తున్నది.

మిగులు రాష్ట్రాలుగా వున్న ఆంధ్రప్రదేశ్, పంజాబు, ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లలో బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వమే సేకరించగలదని కూడా తెలియవస్తున్నది. అయితే ఇలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బియ్యం సేకరణ పద్ధతికిగాను సమన్వయపూర్వకమైన ఏర్పాట్లు కూడా జరగగలవని తలంచబడుతున్నది.

ఏ రాష్ట్రంలోనైనా మిగులు గోధుమలు వుంటే, వానిని కూడా కేంద్ర ప్రభుత్వం కొనగలదట.

కేరళ వంటి తరుగు రాష్ట్రాలలో ధాన్య సేకరణ అనేది మిగులు ప్రాంతాలు లేదా స్వయం పోషకమైన ప్రాంతాలలో మాత్రమే జరగాలని, ఇలాంటి సందర్భాలలో నూటికి పది వంతులు సేకరించి తీరాలనే షరతును మినహాయించవచ్చునని కూడా అన్నారు.

కేంద్రం సూచిస్తున్న ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వాలు సేకరించిన ఆహార ధాన్యాలను, ఈ రాష్ట్రాలలోని తరుగు ప్రాంతాలలో నిల్వలు తక్కువగా వున్న సమయాలలో సేకరణ ధరలను, రవాణా ఖర్చులు వగైరాలను కలుపుకొని నిర్ణయించే ధరలకు అమ్మకం ఏర్పాట్లు చేయవలసివుంటుంది. ఇలా రాష్ట్రాలు చేయగల పంపిణీ ఏర్పాట్లు లాభంలేని—నష్టంలేని ప్రాతిపదికపై జరగవలసి వుంటుంది.

ఈ పంపిణీ కూడా ప్రభుత్వం నెలకొల్పగల చౌకడిపోల ద్వారా చేస్తారు. ఈ చౌకడిపోలు నడుస్తున్న తీరును పరిశీలించడానికి కూడా తగిన అజమాయిషీ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలని కేంద్రం సూచించినదట. ఇలాంటి అజమాయిషీవల్ల వీనికి సంబంధించిన ఫిర్యాదులకు అవకాశం లేకుండా పోతుందని భావిస్తున్నారు.

పోతే బొంబాయి, కలకత్తా నగరాలలోను, ఇలాంటి అవసరాలలో వున్న ఇతర రాష్ట్రాలలోను విదేశాల నుంచి దిగుమతి చేసిన గోధుమలను కేంద్ర ప్రభుత్వమే సప్లయిచేస్తూ వుండగలదట. విదేశాలనుంచి దిగుమతి చేసిన ముతక ధాన్యాలు కూడా వుంటే వానిని కూడా రాష్ట్రాలకు కేంద్రం సప్లయి చేయగలదట.

ధరలు విపరీతంగా పెరిగిపోయే సందర్భాలలో నిత్య జీవితావసర వస్తువుల చట్టం లేదా ప్రత్యేకమైన శాసనంద్వారా వానిని అదుపులో పెట్టాలని కూడా రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సూచించినదట.

ధరల నిర్ణయ సమస్య

ధరల నిర్ణయంలో, బియ్యానికి సంబంధించినంతవరకు, ఈ ఏడాదికి నిర్ణయించిన ధరలనే వచ్చే ఏడాదికి కూడా బియ్యం సేకరణకు వదికగా వివిధ రాష్ట్రాలలో తీసుకోవాలని కేంద్రం సూచించినట్టు తెలుస్తున్నది. యు. పి. బీహారు, బొంబాయి రాష్ట్రాలకు ధరలను విడిగా ఈ ప్రతిపాదనలలో కేంద్రం సూచించినదట.

పోతే సన్నరకం బియ్యాలకు విడిగా ధరలను నిర్ణయించి సేకరించడానికి సంబంధించినంతవరకు, ముతక రకాలకు నిర్ణయించిన ధరలతో పాటు వుండగల ప్రాతిపదికపై సన్న రకాలకు ధరలను నిర్ణయించుకొనే విచక్షణాధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు యిచ్చారట.

జొన్నలు, రాగి, మొక్కజొన్నలు, గోధుమలు, బార్లీకి సంబంధించినంతవరకు ఒకేరకమైన సేకరణ ధరలను రాష్ట్రాలు నిర్ణయించవలెనని కేంద్రం కోరుతున్నదట. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వాలు ఇలా నిర్ణయించిన సేకరణ ధరలను కంట్రోలు ధరగా ప్రకటించి వాని రవాణామీద అవసరమైన ఆంక్షలను కూడా రాష్ట్ర ప్రభుత్వాలు విధించవలసి వుండవచ్చునట.

వైస్-ఛాన్సలర్ పదవికి నామినేషన్ పద్ధతి

అభివృద్ధి నిరోధకమని అసెంబ్లీలో కొందరు కాంగ్రెసు సభ్యులతోపాటు ప్రతిపక్షం విమర్శ

హైదరాబాద, నవంబర్ 26—

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నేడు ఉస్మానియా యూనివర్శిటీ బిల్లుపై రెండవ రోజున చర్చ జరిగినప్పుడు కొంతమంది కాంగ్రెసు సభ్యుల సమేతంగా ప్రతిపక్షం సభ్యులు నిశితంగా విమర్శించారు.

కాంగ్రెసు పార్టీకి చెందిన ఇద్దరు మాజీ మంత్రులు మాట్లాడుతూ విద్యామంత్రి శ్రీ [illegible] పట్టాభిరామారావుగారిపై తీవ్రమైన ఆరోపణలు జరిపారు.

ఈ బిల్లు నియంతృత్వ, నిరంకుశత్వ పోకడలను కల్గివున్నదని వారు అన్నారు.

సంయుక్త పరిశీలక సంఘం సూచించిన విధంగా ఉస్మానియా యూనివర్శిటీ బిల్లుపై అసెంబ్లీలో నేడు చర్చ సాగింపబడింది.

శ్రీ సి హెచ్. వెంకటేశ్వరరావు (కమ్యూనిస్టు) గారు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని ప్రజాస్వామ్య పద్ధతులలో పునర్నిర్మించాలని ప్రజలు కోరుతున్నారని, అయితే విశ్వవిద్యాలయం పరిపాలన వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యాన్ని అధికతరం చేయడానికి బిల్లు ఉద్దేశింపబడిందని, ఈ అక్రమం లోనే ప్రో-ఛాన్సలర్ పదవి ఏర్పాటు చేయబడుతున్నదని పేర్కొన్నారు.

రాజకీయంగా కొన్ని అభిప్రాయాలను కలిగివున్నందుకు సర్వీసునుంచి పెక్కుమంది ఉపాధ్యాయులు తొలగింపబడినారని, ఆదేవిధమైన కారణాలపై విద్యార్థులకు ప్రవేశాలు కూడా నిరాకరింపబడినవని, ఇట్టి ప్రజాస్వామ్య విరుద్ధమైన వైఖరి స్పష్టి చెప్పడం అత్యవసరమని, రాజకీయ అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా విద్యార్థులకు ప్రవేశాలు మంజూరు చేయబడగలవని స్పష్టంగా పేర్కొంటూ బిల్లులోనే ఒక నిబంధనను చేర్చాలని ఆయన కోరారు.

శ్రీ [illegible] గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ కాశీ విశ్వవిద్యాలయంలో ఇటీవల జరిగిన సంఘటనలను [illegible] అక్కడ అల్లరులు జరగడానికి వైస్—ఛాన్సలర్ నామినేషన్ పద్ధతి వుండడమే నిజమైన కారణమన్నారు. రాష్ట్రంలో అట్టి సంఘటనలను నివారించగోరిన పక్షంలో విశ్వ విద్యాలయాల స్వయం నిర్ణయాధికారాలను పరిరక్షించాలన్నారు.

కేంబ్రిడ్జి, మాంచెస్టర్, లండన్ మున్నగు విశ్వవిద్యాలయాలను ఉదహరిస్తూ వైస్-ఛాన్సలర్లు మాత్రమే కాక ఛాన్సలర్లు కూడా ఎన్నుకోబడుతున్నారని శ్రీ గోపాలకృష్ణయ్యగారు పేర్కొన్నారు.

సెనేట్, సిండికేట్‌లకు కూడా పెక్కుమంది సభ్యులను నామినేట్ చేయడానికి వీలుగా నిబంధనలను ఏర్పాటు చేసినందుకు కూడా ఆయన విమర్శించారు.

విశ్వవిద్యాలయాల పరిపాలక సంస్థలలో విద్యావేత్తలకు అధికతర ప్రాతినిధ్య మివ్వాలని కోరారు.

శ్రీ వేముల కూర్మయ్య (కాంగ్రెసు) గారు మాట్లాడుతూ ఈ బిల్లువల్ల వెనుకంజ వేస్తున్నట్లుగా భావిస్తున్నా నన్నారు. సెనేట్, సిండికేట్‌లకు నామినేట్ చేసే సభ్యుల సంఖ్యను హెచ్చించే నిబంధన అసమంజసమంటూ దానికి వెనుకనున్న నిజమైన లక్ష్య మేమిటో తెలియజేయాలన్నారు.

ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా వైస్—ఛాన్సలర్ పదవికి ఎన్నిక పద్ధతిని ఏర్పాటు చేయాలన్నారు.

హిందూ [illegible]లో జరుగుతున్న సంఘటనలను గుర్తు చేస్తూ, నిరంకుశ పద్ధతులను ప్రభుత్వం

[మిగతా 2 వ పేజీలో]



ఉజ్జయినిలో కాళిదాస జయంతి సందర్భంగా ఈనెల 21 వ తేదీన కాళిదాసు "మేఘ సందేశం" ఆధారంగా రచించిన చిత్రాల ప్రదర్శనాన్ని ప్రెసిడెంట్ ప్రసాద్ చూచారు

ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న ధ్వంస్య విప్లవం సవాలు

యువకులు ధైర్యంతో పరిష్కరించి ముందుకు సాగిపోవాలని ప్రధాని హెచ్చరిక

పండిట్ నెహ్రూకు రూర్కీ విశ్వవిద్యాలయం గౌరవ "డాక్టర్ ఆఫ్ ఇంజనీరింగ్" బిరుదు

రూర్కీ, నవంబర్ 25—భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడు రూర్కీ విశ్వవిద్యాలయం ప్రత్యేక స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ, దేశాన్ని ఎదుర్కొంటున్న పారిశ్రామిక, పరిపాలనా విజ్ఞానాలనే ధ్వంస్య విప్లవం సవాలును ధైర్యంతో ఎదుర్కొని, తమ నూతన బాధ్యతలను నిర్వర్తించి, అవకాశాలను వినియోగించుకొనడానికి తీవ్ర కృషిలో నిమగ్నులు కావాలని కోరారు.

ప్రధాని నెహ్రూకు గౌరవ 'డాక్టర్ ఆఫ్ ఇంజనీరింగ్' బిరుదం ఇవ్వబడింది. ఈ విశ్వవిద్యాలయం ఇచ్చిన మొదటి గౌరవ బిరుదం ఇదే. ప్రధాని ఇంకా ఇలా అన్నారు:

"మంత్రాలతోనో, ఏదో ఇంద్రజాలం తోనో, నక్షత్రాలు చూసో, జ్యోతిష్కుల దగ్గరికి వెళ్లితేనో ఇండియా చిక్కులు గాని, ప్రపంచపు చిక్కులుగాని తొలగవు. అది నిరాశావాదం వంటిది. ఇది స్వశక్తిపై ఆధారపడక ఏది వచ్చిపడినా ఎదిరించని జాతి పరాజయ లక్షణం. ఏ సమస్యలైనా, [illegible] నినాదాల వల్ల పరిష్కారం కావు. శారీరక మానసిక ధైర్య సాహసాలతో తల ఎత్తుకొని ఎదిరించడం వల్లే పరిష్కారమౌతాయి.

రూర్కీ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ శ్రీ ఎ. ఎన్. ఖోస్లా ప్రధానికి గౌరవ బిరుదం ఇచ్చే సందర్భంలో పఠించిన ప్రశంసాపత్రంలో ప్రధాని నెహ్రూ శాంతియాత్ర అని, భారతదేశంలో విజ్ఞానశాస్త్రానికీ, ఇంజనీరింగుకూ మహాప్రోత్సాహకుడని అన్నాడు.

విశ్వవిద్యాలయం ఛాన్సలర్, యు. పి. గవర్నర్ శ్రీ వి. వి. గిరి "డాక్టరేట్ ఆఫ్ ఇంజనీరింగ్" గౌరవబిరుదు పత్రాన్ని ప్రధానికి అందిస్తూ, ప్రధాని నెహ్రూ భారతజాతి నాయకుడని అన్నారు.

యువకులు ప్రధాని నెహ్రూ అనుసరించిన విశ్వాసానికి అనుగుణంగా తమ శాయశక్తులా కృషి చేయాలని శ్రీ గిరి అభ్యర్థించారు.

యువకులు దేశంలో ప్లానింగ్ సాధనాన్ని గ్రహించి, మన ప్రధాని నాయకత్వాన జాతీయ సమైక్య భావాన్ని, [illegible] వ్యాపింపజేసే పక్షంలో ఆర్థిక సుభిక్షం సాధించగలమని శ్రీ గిరి అన్నారు.

యువకులు [illegible]

ప్రధాని నెహ్రూ ఇలా ప్రసంగించారు:

"[illegible] బాంబులు వున్న నేటి ప్రపంచంలో ఏది జరుగుతుందో, ఏమి జరగదో అని చెప్పడం కష్టమనేది నిజం. అయితే హైడ్రోజన్ బాంబులు [illegible] హైడ్రోజన్ బాంబులు వున్నా, రేడియో ధార్మికశక్తి [illegible]

"మనం ఆ విషయమై చింతపడకపోయినా సమస్యలను తెంచుకొని పోలేము గదా! కనుక మనం ఆశావాదమో, నిరాశావాదమో అనే దేనిలేక సమస్యలను గ్రహించి ముక్కుకు సూటిగా ధైర్య సాహసాలతో సవ్య మార్గంలో ముందుకు పోవాలి.

"నేడు ప్రపంచంలో యుద్ధ శక్తులూ ఉన్నాయి. శాంతి శక్తులూ ఉన్నాయి. మంచీ వుంది, చెడూ వుంది. [illegible] ఎందుకు [illegible] వేచివుండి, ఏమి జరుగుతుందో చూద్దామని అవస్థపడడం ఎందుకు? అవకాశాలు కావాలి, భద్రతా కావాలి అంటే వారికి వున్న ధైర్యంతో ముందంజ వేసి ప్రమాదాలను ఎదుర్కొని జీవితంలో లాభించే బహుమానాలను పొందాలి. లేదా ఏదో ఉన్న కాస్త భద్రతతో ఉండాలి. ఇంతకూ ప్రపంచంలో భద్రత అనేది లేదు లెండి.'

హీరాకుడ్ వద్ద అల్యూమినియం ఫ్యాక్టరీ స్థాపన

న్యూఢిల్లీ, నవంబర్ 25—కలకత్తాకు చెందిన ఇండియన్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ హీరాకుడ్ వద్ద ఒక అల్యూమినియం ఫ్యాక్టరీని స్థాపించిందని కేంద్ర పారిశ్రామిక శాఖ మంత్రి శ్రీ మనుభాయ్ షా నేడు లోకసభలో శ్రీ పాణిగ్రాహి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి శక్తి సాలుకు పది వేల టన్నుల అల్యూమినియం కడ్డీలు. 1959 చివరికల్లా ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభం కాగలదని ఆశిస్తున్నారని కూడా శ్రీ షా చెప్పారు.

ఈ పథకాన్ని ప్రభుత్వం ఆమోదించింది.

పంజాబ్ గవర్నర్ శ్రీ గాడ్గిల్‌కు పంజాబీ [illegible] "హిందీ [illegible]" [illegible] కేంద్ర కమిటీ [illegible]

నోబెల్ బహుమానం బహూకరింపబడిన రష్యన్ రచయిత పాస్టర్‌నాక్ పట్ల రష్యన్ అధికారుల వైఖరిని నిరసిస్తూ పశ్చిమ బెంగాల్‌కు చెందిన 12 మంది రచయితలు సోవియట్ రాయబారికి ఒక ప్రకటన పంపారు.

తృతీయ ప్రణాళిక లక్ష్యాల నిర్వచనం

ఎ. ఐ. సి. సి. కమిటీ నియామకం

న్యూఢిల్లీ, నవంబర్ 25—కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డేబర్ తన అధ్యక్షతను 15 మంది సభ్యులతో, గత నెలలో హైదరాబాద్‌లో జరిగిన ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఆమోదించబడిన తీర్మానం ప్రకారం తృతీయ పంచవర్ష ప్రణాళికకు ఉద్దేశింపబడవలసిన ఆర్థిక, సాంఘిక లక్ష్యాలను సూచించడానికిగాను ఒక కమిటీని నియమించాడు.

ఈ కమిటీ వారు జనవరి 7 వ తేదీన నాగపూర్ కాంగ్రెసు మహాసభలు ప్రారంభానికి ముందుగానే తమ నివేదికను ఎ. ఐ. సి. సి. కి సమర్పించగలరు.

శ్రీ డేబర్ కాక ఈ కమిటీలోని మిగిలిన సభ్యుల పేర్లు ఇవి :—శ్రీ గుల్జారిలాల్ నందా, శ్రీ కందూభాయ్ దేశాయ్, శ్రీ బల్వంత్‌రాయ్ మెహతా, డాక్టర్ సంపూర్ణానంద్, శ్రీ దామోదర మీనన్, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ నిజలింగప్ప, శ్రీ ఎస్. ఎన్. మిశ్రా, డాక్టర్ రాంసుభాగ్ సింగ్, శ్రీ కె. పి. త్రిపాఠి, శ్రీ వి. ఐ. డేవిడ్, శ్రీ వి. బి. రాజు, శ్రీ సాదిక్ అలీ (కన్వీనరు) గార్లు.

తుంగభద్ర ఎగువకాల్వ పూర్తి స్కీము కోరుతూ ఆంధ్ర పార్లమెంటు సభ్యుల కృషి

(మన విలేకరి) న్యూఢిల్లీ, నవంబర్ 25—

పార్లమెంటులోని ఆంధ్ర సభ్యులు ఒక ప్రతినిధి వర్గంగా త్వరలోనే ప్లానింగ్ కమిషన్‌లో ఇరిగేషన్ ప్రాజెక్టుల సభ్యుడు శ్రీ సి. యం. త్రివేదీని, కేంద్రంలో ఇరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంను కలుసుకొని తుంగభద్ర ఎగువకాల్వ పూర్తి పథకాన్ని మంజూరుచేసి, సొమ్ము కేటాయించాలని కోరదలుస్తున్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చిన తుంగభద్ర ఎగువ కాల్వ పథకానికి మొత్తం 21 కోట్ల 90 లక్షలు ఖర్చు అవుతుంది. కాని ఈ పథకాన్ని రెండు దశలుగా అమలుజరపాలని ప్లానింగ్ కమిషన్‌వారు, కేంద్ర ప్రభుత్వం కోరుతూ తొలిదశకుగాను 12 కోట్ల రూపాయలు కేటాయించారు. ద్వితీయ ప్రణాళిక కాలంలో తొలిదశ పథకాన్ని మాత్రమే అమలు జరుపుతారు.

అయితే ఆంధ్ర పార్లమెంటు సభ్యులు ఈ పథకం ఇలా రెండు దశలలో అమలుజరపడాన్ని కాదనడం లేదు. కాని పూర్తి పథకానికి కావలసిన సొమ్మును ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోనే కేటాయించాలని, అలా చేసినప్పుడు తృతీయ పంచవర్ష ప్రణాళికలో దానిని అమలు జరపడానికి మైసూరు—ఆంధ్ర ప్రభుత్వాల మధ్య వివాదానికి ఎంతమాత్రం అవకాశం వుండదని కోరుతున్నారు.

కాంగ్రెసు పార్టీలో క్రమ శిక్షణ

కేంద్రం సంఘం చర్చలు

న్యూఢిల్లీ, నవంబర్ 24— కాంగ్రెసు కేంద్ర క్రమశిక్షణ సంఘం నేటి సాయంకాలం ఇక్కడ ఇష్టాగోష్ఠిగా సమావేశమై ఆంధ్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలోని కొందరు కాంగ్రెసువారిపై వచ్చిన ఫిర్యాదులను గురించి చర్చ జరిపారు.

ఈ సంఘం చెయిర్మన్ శ్రీ మురార్జీ దేశాయ్, మరొక ప్రముఖ సభ్యుడు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి హాజరు కానందున వీరు నేడు ఎలాంటి తీర్మానం చేయలేదు.

రాజస్థాన్‌లో ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ వారు ప్రభుత్వంపై ఇంకా ఆరోపణలతో ప్రచారాన్ని కొనసాగిస్తూ, శ్రీ జయనారాయణ వ్యాస్ [illegible] క్రమశిక్షణా చర్య తీసుకొనే దానికి చేస్తున్న యోచనను గురించి కూడా వీరు చర్చించారు.

ఇండియాకు విరుద్ధంగా సమితి ప్రచురించిన జమ్మూ-కాశ్మీర్ పటం

—లోకసభలో సభ్యుల విమర్శ

(మన పార్లమెంటరీ విలేకరి) న్యూఢిల్లీ, నవంబర్ 25—

జమ్మూ-కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగం కానట్లు దానికి వేరే ప్రత్యేకమైన రంగు వేయించి తాను ఇండియా దేశపటాన్ని ప్రచురించడాన్ని సమర్థించుకుంటూ మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యాలయం ప్రదర్శిస్తున్న వైఖరి పట్ల లోకసభ సభ్యులు నేడు తీవ్రమైన అసంతృప్తి ప్రకటించారు.

మిత్రరాజ్య సమితికి శ్రీ ఎ. ఎస్. బొఖారీ (పాకిస్తాన్) అసిస్టెంట్ సెక్రటరీ—జనరల్‌గా నియమించబడిన పిమ్మటనే సమితి సిబ్బంది ఇండియా దేశ పటాన్ని చిత్రం వచ్చినట్లు ప్రచురించడం ప్రారంభమైందా? మున్నగు ప్రశ్నల వర్షాన్ని సభ్యులు కురిపించారు.

విదేశాంగ వ్యవహారాల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి మీనన్ సమాధానం చెబుతూ శ్రీ బొఖారీ నియామకం జరిగిన పిమ్మటనే ఇండియా పటం ఇట్టి అక్రమమైన మార్పులతో ప్రచురించబడం దనే విషయం నిజమైనదే నని, సమితి సెక్రటరీ—జనరల్‌కు ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీ ఆండ్రూ డబ్ల్యు. కార్డియర్ ఈ విషయమై సమితిలోని ఇండియా శాశ్వత ప్రతినిధి శ్రీ అర్థర్ లాల్‌కు అక్టోబర్ 10 వ తేదీన రాశాగా ఇచ్చిన సంజాయిషీ ఇండియా ప్రభుత్వానికి ఎంతమాత్రం సంతృప్తికరంగా లేదని, ఈ సందర్భంలో ఇక ముందు తీసుకోవలసిన చర్యలను గురించి ప్రభుత్వం ప్రస్తుతం ఆలోచిస్తున్నదనీ విశదం చేశారు.

న్యూయార్క్‌లోని ఇండియన్ శాశ్వత ప్రతినిధి ఈ విషయమై ఇండియా ఆక్షేపణను సమితి ప్రధాన కార్యాలయానికి పదేపదే తెలుపుతూనే వున్నాడని ప్రొఫెసర్ హెచ్. ఎన్. ముఖర్జీ అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ డిప్యూటీ మంత్రి తెలియజేశారు.

ఈ విషయమై ఇటీవల జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల ప్రతులను సభవారికి సమర్పించి ఇంతకు మించి తా నేమీ తెల్పజాలనని ఆమె అన్నారు.

ఆక్షేపణ, సమాధానం

అంతట, శ్రీ బొఖారీ నియామకం జరిగిన పిమ్మటనే ఇండియా మ్యాప్‌లో ఈ విధంగా మార్పు చేయడం జరిగిందా? అని శ్రీ జోకిం ఆల్వా ప్రశ్నించారు.

ఆ విషయమై ఇంక తానేమీ చెప్ప దల్చుకోలేదని శ్రీమతి మీనన్ అన్నారు.

ఈ ఉత్తర ప్రత్యుత్తరాలలో, ఇండియా దేశ పటంలో కాశ్మీర్ ఇండియాలో భాగం కానట్టు చిత్రించినందుకు ఇండియా ప్రభుత్వపు పదేపదే తెల్పిన ఆక్షేపణలు, కాశ్మీర్ భవితవ్యం వివాదగ్రస్తమై భద్రతాసంఘం పరిశీలన క్రింద వున్నందున ఆ ప్రాంతం వేరే భాగంగా చిత్రించబడిం దంటూ శ్రీ కార్డియర్ ఇచ్చిన సంజాయిషీలు వున్నవి.

జమ్మూ — కాశ్మీర్ న్యాయశాస్త్ర రీత్యా ఇండియాలో అంతర్భాగమనే అంశం విస్పష్టమైనప్పటికీ [illegible] శ్రీ అర్థర్ లాల్ స్పష్టంచేశాడు. కాశ్మీర్ ప్రాంతంలో పాకిస్తాన్ సేనలు అక్రమంగా ప్రవేశించడం అంతర్జాతీయ న్యాయశాస్త్ర విరుద్ధమని సర్ ఓవెన్ డిక్సన్ అన్న మాటలను శ్రీ లాల్ తన ఆక్షేపణ లేఖలో ఉల్లేఖించి, కాశ్మీర్‌లో ఇండియా సేనల ప్రవేశంపై సర్ ఓవెన్ అట్టి వ్యాఖ్యానా లేమీ చేసి వుండలేదని వక్కాణించాడు.

శ్రీలాల్ తన లేఖలో ఇలా వివరించాడు.

"కాశ్మీర్ ఇండియాలో భాగం కాదని పాకిస్తాన్ పేచీ పెట్టినంత మాత్రంచేత సమితి ప్రచురించిన పటంలో మార్పు సమర్థనీయం కాబోదు. అలాగైతే, మిత్రరాజ్య సమితి తీర్మానాలను ఆమోదించిన ఆల్జీరియా, పశ్చిమ ఇరియన్, సైప్రస్ మున్నగు భూభాగాలన్నీ కూడా మ్యాపులో వేరే వేరే రంగులతో చిత్రించబడి వుండవలసింది. కాని, అలాగ జరగలేదు.

"పశ్చిమ ఆసియాలో కొన్ని కొన్ని రాజ్యాల ఏకీకరణ జరగడం మనం చూస్తున్నాము. న్యాయ శాస్త్ర దృష్ట్యా ఆయా దేశాల ప్రతిపత్తిని యథాతథంగా చూపుతూ, వాటి భావి ప్రతిపత్తిని భవిష్యత్తుకు విడిచిపెట్టి సమితి మ్యాపులను రూపొందింపజేయడం సముచితం కాగలదు.

"మిత్రరాజ్య సమితి ప్రచురణ శాఖ ప్రకటించిన మ్యాపులలో కాశ్మీర్ ప్రతిపత్తి తప్పుగా, అపోహ ద్యోతకంగా చిత్రించబడిన సంగతిని అనేకసార్లు నేను సమితి సెక్రటరీ—జనరల్ దృష్టికి తీసుకురావలసిన అగత్యం ఏర్పడుతూ వుండడం మిక్కిలి శోచనీయం. ఈసారి సమితి ఇండియా పటాన్ని ఎంతమాత్రం సమర్థనీయం కాబోని విధంగా తప్పుగా చిత్రించి ప్రచురించినందుకు ఇండియా ప్రభుత్వం తరఫున నేను తీవ్రంగా ఆక్షేపణ తెల్పుతున్నాను. ఇండియా పట చిత్రణంలో ఈ తప్పు చాలాసార్లు జరుగుతూ వున్నందున, ఇది పొరపాటున జరిగినట్టే ఎంచే మేము అంగీకరించలేకుండా వున్నాము.

"ఇట్టి మ్యాపులను రూపొందింపజేయడానికి కారకు లెవరైనప్పటికీ, ఇట్టి తప్పుడు మ్యాపులను సమితి భవనంలో ప్రదర్శించిన బాధ్యత యావత్తు సమితి ప్రచురణ శాఖపై వున్నది.

"పైగా, కాశ్మీర్ భావి ప్రతిపత్తిని గురించి మాత్రమే భద్రతా సంఘం ఆలోచింపవలసి వున్నది. కాశ్మీర్ ప్రస్తుతం ఇండియాలో అంతర్భాగమనే విషయాన్ని భద్రతా సంఘం ఎన్నడూ ప్రశ్నించనే లేదు. ఇకముందు సమితి కాశ్మీర్‌ను ఇండియా, పాకిస్తాన్‌లకు వుండే రంగులను పూసి రెండు భాగాలుగా చిత్రించదలచినని విన్నాము. కాగా, మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యాలయానికి చెందిన పెద్ద లాబీలో గోడకు గల బ్రహ్మాండమైన ప్రపంచ పటంలో కాశ్మీర్ తప్పుగా పాకిస్తాన్‌కు చెందిన భాగంగా చిత్రించబడి వుండడం మాకు అమిత విస్మయాన్ని కలిగించింది."

దీనికి శ్రీ కార్డియర్ సమాధానం పంపుతూ ఇలా పేర్కొన్నాడు:

"ఆ ప్రపంచ పటంలో ఈ తప్పు దొర్లి నందుకు చింతిస్తున్నాను. అంతర్జాతీయ ద్రవ్యనిధి ఏర్పాటు చేసిన ప్రదర్శనంలో వుంచడానికి ఆ మ్యాపు రూపొందించబడింది. చిత్రకారుడు చూపిన తొందరపాటు వల్లనేమి, అతడు అంత సమర్థుడు కాకపోవడం వల్లనేమి ఈ తప్పు దొర్లినట్లు తోస్తున్నది."

శ్రీ కార్డియర్ అక్టోబర్ 10వ తేదీన పంపిన సమాధానంతో ఈ ఉత్తరప్రత్యుత్తరాలు ప్రస్తుతానికి నిలిచిపోయాయి. ఈ కడపటి లేఖలో, కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగంగా కనిపించేటట్లు మ్యాపులో మార్పులు చేయించడానికి శ్రీ కార్డియర్ నిరాకరించాడు.

రక్తదాత

శ్రీ ఎస్. వి. నరసింహారావు అడ్వకేట్, వెంకటగిరి 30 వ సారి తన రక్తమును 24—11—58 తేదీన [illegible] నొసగిరి.

హైదరాబాద్‌కు ఒకేక అవకాశం.

మీ వ్యాధులకు కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ వైద్య వాచస్పతిని సంప్రదించండి.



హైదరాబాద్ : తిరుగు ప్రయాణములో ప్రతి నెల 27 తేదీ (సా. 4 నుంచి రా. 7—30 గం. వరకు) మరియు 28 తేదీ (ఉ. 7—30 గం. నుంచి మ. 12—30 గం. వరకు) తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్డు, ఫోన్ : 5591 వీరు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

పై షెడ్యూలు గమనించి, ఈ దిగువ జబ్బులకు ఆరితేరిన వారి సలహా పొందండి.

నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, రక్తం విషమెక్కుట, అతిమూత్ర వ్యాధి, మూలవ్యాధి, పిప్పళ్ళు, బోదకాలు, మూర్ఛ, ఉబ్బసం, బొల్లి వగైరా.

NAVRATNA KALPA PHARMACY, Jullundur City (India)

N-19B

సంగ్రహ ప్రకటనలు

కోర్టు నోటీసు

ప్రొద్దుటూరు డి. మునసబు కోర్టులో ఓ. పి. నెం. 33/1958

కోము చెన్నమ్మ భర్త పేరు సౌరెడ్డి సాకిన్ కొండసుంకేసుల, జమ్మలమడుగు తాలూకా —పిటీషనరు.

సోము బాలయల్లమ్మ భర్త పేరు సౌరెడ్డి సాకిన్ శింగవరపల్లె, బనగానపల్లె తాలూకా కర్నూలు జిల్లా —రెస్పాండెంటు.

పిటీషనరు తన భర్త సౌరెడ్డి తాలుకు ప్రొద్దుటూరు డి. మునసబు కోర్టు ఫైల్ ఎస్. సి. 129/57, డిక్రీ బాకీ రాబటు కొనుటకు వారసు సర్టిఫికెటు కోరి దాఖలు చేసిన పై నెంబరును గురించి యెవరికైనా ఆక్షేపణ వుండిన యెడల 1—12—1958 తేదీన పై కోర్టు వారికి మనవి చేసుకొనవలయును.

(సం) ఎ. పద్మనాభశాస్త్రి, పిటీషనరు పరమున అడ్వకేటు.

సుందరంఅయ్యంగారి కాంస్య విగ్రహావిష్కరణ

శ్రీ లక్ష్మణస్వామి మొదలియార్ ప్రశంస

మద్రాసు, నవంబర్ 22— టి. వి. ఎస్. సంస్థ వ్యవస్థాపకులైన కే. శే. టి. వి. సుందరం అయ్యంగార్‌గారి కాంస్య విగ్రహాన్ని సుందరం మోటార్సు ఆవరణలో ఆవిష్కరిస్తూ మద్రాసు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్‌గారు ఈ సంస్థ ప్రైవేటు వ్యాపార రంగంలో ఆదర్శప్రాయమైనదనీ, సుందరం అయ్యంగార్ ఈ సంస్థకు గడించిన పేరు ప్రతిష్ఠలను వ్యాపార కౌశలాన్ని వీరి పుత్రులు సమర్థంగా నిర్వహిస్తున్నారనీ శ్రీ లక్ష్మణస్వామి మొదలియార్ అన్నారు.

ఈ సందర్భాన సంతోష సూచకంగా సుందరం మోటార్సు నిర్వాహకులు ఈ సంస్థలో పది సంవత్సరాలుగా పని చేస్తున్న ఉద్యోగుల కందరికీ గడియారాలు బహూకరించారు. ఇట్టి వారికి 45 మందికి డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్‌గారు ఈ బహుమతులను అందజేశారు.

శ్రీ టి. ఎస్. కృష్ణగారు మాట్లాడుతూ ఏ పారిశ్రామిక సంస్థ గాని తన పనివారు సంతృప్తి పొంది సహకరించనిదే అభివృద్ధి చెందదనీ, కొనుగోలుదార్లకు ఎల్లప్పుడూ ఉత్తమమైన సేవను సంతృప్తిని కలిగించాలని తను తండ్రిగారి వద్ద నుంచి తాము గ్రహించిన ముఖ్యమైన రెండు ఆదేశాలను, వారి అడుగుజాడలనే తాముకూడ ఈ ఆశయాలకు కట్టుబడి వుండగలమని అన్నారు. టి. వి. యస్. చరిత్రలో ఇది చిరస్మరణీయమైన రోజని. తమ తండ్రి కంచు విగ్రహాన్ని బహూకరించిన మెమోరియల్ కమిటీ వారికి, ఆవిష్కరించిన డాక్టర్ మొదలియార్ గారికి తాను కృతజ్ఞులమని తెల్పారు.

సభారంభాన శ్రీ సి. టి. రాధాకృష్ణన్‌గారు సుందరం అయ్యంగార్ మెమోరియల్ కమిటీ తరఫున డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్‌ను కంచు విగ్రహాన్ని ఆవిష్కరించవలసినదిగా కోరుతూ టి. వి. ఎస్. సంస్థను శ్రీ సుందరం అయ్యంగార్ ఎట్టి పరిస్థితులలో స్థాపించినదీ, తమ ప్రతిభా విశేషంతో ఎలా పైకి తీసుకు వచ్చినదీ వివరించారు.

టి. వి. ఎస్. లో 36 సంవత్సరాల సర్వీసు కలిగిన శ్రీ బి. విజేంద్రరావు, ఇంకా మరికొందరు శ్రీ సుందరం అయ్యంగార్ గుణగణాలను తా మెరిగిన విషయాలను తెలియజేశారు.

వినోద కార్యక్రమంతో సభ ముగిసింది.

బెల్గాంలో ఆదివారంనాడు జరిగిన సంఘర్షణ సందర్భంలో స్థానిక మహారాష్ట్ర ఏకీకరణ సమితి అధ్యక్షుడు, సుంఠాన్‌కర్, డి. ఆర్. ఠాకూర్‌లు అరెస్టు గావింపబడినారు.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1958 నవంబర్ 27 గురువారం

మహోపదేశం

కడుపులో చల్ల కదలరాదు అనుకునే వారు ఘన కార్యాలను సాధించలేరు. తెంపుతో, గుండె నిబ్బరంతో ముందుకు సాగిపోదలచిన వారికి నేడు మహత్తరమైన అవకాశా లున్నాయి. కొన్ని ప్రమాదాలను ఎదుర్కొనడం తప్పనిసరే అయినా, గొప్ప ఫలితాలను పొందగోరిన వారు ధైర్య సాహసాలను ప్రదర్శించక తప్పదు.

రూర్కీ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సందర్భంగా పై మాటలలో ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ చేసిన ఉపదేశాన్ని నాటి సభలో పాల్గొన్న విద్యార్థులే కాక, భారత దేశంలోని యువతీ యువకులు యావన్మంది శ్రద్ధగా గమనించగలరని నమ్ముతున్నాము.

రాజకీయంగా ఇండియా విముక్తం కావడం గొప్ప విషయమే. అయితే, రాజకీయ విమోచన మొక్కటే దేశాభ్యుదయాన్ని, జాతి పురోగతిని సాధించలేదు. రాజకీయ స్వాతంత్ర్యాన్ని ఊతగా చేసుకుని, ఆర్థిక, సాంఘికాది వివిధ రంగాలలో అభ్యుదయాన్ని సాధించినప్పుడే అట్టి స్వాతంత్ర్యం సార్థకం కాగలదు.

పారిశ్రామిక విప్లవం తరవాతనే పాశ్చాత్య రాజ్యాలు బల సంపదలను సమకూర్చుకుని ప్రపంచ నాయకత్వానికి పోటీ పడుతున్నాయి. ఇండియా ప్రపంచ నాయకత్వాన్ని కోరడం లేదు. కాని, తరతరాలనుంచి పేరుకుపోయిన దారిద్ర్యాన్ని, అనారోగ్యాన్ని, విద్యావిహీనత మొదలైన పీడలను తొలగించుకుని నాగరక జాతులతో పాటు జీవన ప్రమాణాభివృద్ధిని, ఆధునిక జీవిత సౌకర్యాలను మాత్రం అది అపేక్షిస్తున్నది.

అయితే, ఇండియా స్వాతంత్ర్యాన్ని గడించిన గత పదిపన్నెండు సంవత్సరాల లోపల ప్రపంచం పారిశ్రామిక యుగంలో నుంచి పరమాణుయుగంలో అడుగుపెట్టింది. వైజ్ఞానిక వేత్తల అణుపరిశోధనల ఫలితంగా ప్రపంచ బాహ్యాభ్యంతర పరిస్థితులలో అపూర్వమైన మార్పులు సంభవిస్తున్నాయి.

శతాబ్దాల తరబడి చైతన్య రహితంగా వుండిపోయిన భారత దేశం పారిశ్రామిక విప్లవానికే కాక, ఒకేతూరి పరమాణు యుగ ప్రభావానికి లోను కావలసిన పరిస్థితి ఉదయించింది. ఈద్వంద్వ విప్లవ శక్తులను వశపరచుకుని వానివల్ల మహత్ఫలితాలను పొందగోరిన ప్రజలు ప్రధాని నెహ్రూ వక్కాణించినట్టు ధైర్య స్థైర్యాలను ప్రోదిచేసుకుని తీవ్రమైన కృషికి సంసిద్ధులు కావడం అవసరం.

అంతేకాదు; దీర్ఘకాలం నుంచి భారత జాతి పురాతన పద్ధతులకు, జీవిత విధానాలకు, మనోవైఖరులకు అలవాటు పడివున్నది. ఆధ్యాత్మిక చింతనలో భారత వర్షం ఒకప్పుడు అగ్రస్థానాన్ని వహించినమాట వాస్తవమే. కాని, ఆధునిక జీవితానికి ఆధ్యాత్మిక లక్ష్యాలకు సమన్వయాన్ని సాధించినప్పుడే కాని భారతజాతికి సర్వతోముఖ వికాసం సిద్ధించదు.

అందువల్ల, కాలప్రభావాన్ని గుర్తించి, పురాతన పద్ధతులను సమయోచితంగా సంస్కరించుకొనడం అభ్యుదయకాముకుల ముఖ్యలక్షణం. ఆధునిక ప్రయాణ సౌకర్యాల మూలంగా, శాస్త్ర విజ్ఞానం ఫలితంగా సువిశాల ప్రపంచం సంకుచితమై, ఇంచుమించు ఒకే దేశంగా మారిపోయింది. దేశానికి దేశానికి, జాతికి జాతికి మధ్య గల అడ్డుగోడలు క్రమక్రమంగా కూలిపోతున్నాయి. ఒకప్పుడు ఉత్తమాదర్శంగా పరిగణించబడిన 'జాతీయత' సయితం పాతపడి, దాని స్థానంలో నేడు "అంతర్జాతీయ తత్వమే" విశిష్ట ధర్మంగా నెల కొనబోతున్నది.

ఇట్టి పరిస్థితులలో పూనిక, పట్టుదల లెంత అవసరమో, జాతి మత స్థానిక విభేదాలకు అతీతమైన సార్వజనీన దృక్పథాన్ని అలవరచుకొనడ మేమి, మానవుని మానవుని వేరుచేసే కృత్రిమ కుడ్యాలను కూలదోయడ మేమి అంత ప్రధానం.

భావి పౌరులు కానున్న నేటి భారత యువకులు పై సవాలును ఎదుర్కొనడానికి సమర్థులు కాగలరనే మా విశ్వాసం.

వైస్-ఛాన్సలర్‌పదవికి నామినేషన్ పద్ధతి

(1 వ పేజీ తరువాయి)

అవలంబించరాదని శ్రీ కూర్మయ్యగారు హెచ్చరించారు.

ప్రస్తుత విధానాలను ప్రభుత్వం కొనసాగించిన పక్షంలో హింసాయుత విప్లవం రావడం తథ్యమన్నారు. పేద ప్రజల చేతులలోకి ప్రభుత్వం వెళ్ళే రోజు రాగలదని ఆయన హెచ్చరించారు.

శ్రీమతి వై. సీతాకుమారి (కాంగ్రెసు) గారు బిల్లును బలపరుస్తూ సెనేట్, సిండికేట్‌లలో అధ్యాపకులకు అధికతర ప్రాతినిధ్య మివ్వాలన్నారు.

హైదరాబాద్ మాజీ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి (కాంగ్రెసు) గారు మాట్లాడుతూ, బిల్లును తీవ్రంగా విమర్శించారు.

సెలెక్టు కమిటీ పరిశీలనలో బిల్లులో హర్షదాయకమైన మార్పులు జరగగలవని భావించినామని, కాని నిజానికి అది మరింత వికృత రూపాన్ని పొందినదని, ప్రభుత్వ పక్షంవారు కూడా లోగడ విరమించడానికి అంగీకరించిన ప్రో—ఛాన్సలర్ పదవిని పునరుద్ధరించడానికి సెలెక్టు కమిటీ నిశ్చయించిందని ఆయన అన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో ఛాన్సలర్‌గా వుండగల గవర్నర్ నామినేషన్‌ల విషయంలో స్వతంత్రంగా వ్యవహరించగలరని భావించజాలమన్నారు. ఛాన్సలర్‌కు మరికొన్ని అధికారాలు ఇవ్వడం తగదన్నారు. ప్రత్యేకంగా వైస్—ఛాన్సలర్ నియమనం విషయంలో ఛాన్సలర్‌కు వీటో అధికారమివ్వడం అవాంఛనీయమన్నారు. (ప్రస్తుతపు బిల్లులోని నిబంధన ప్రకారం వైస్—ఛాన్సలర్‌గా నియామకానికి మొట్టమొదట సూచించబడిన వ్యక్తులలో ఎవ్వరిని ఛాన్సలర్ అంగీకరించని పక్షంలో సెనేట్‌కు తిరిగి పేర్ల జాబితాను పంపడానికి అధికారం ఇవ్వబడగలదు.)

వైస్—ఛాన్సలర్ ఎన్నుకొనబడని పక్షంలో సెనేట్, సిండికేట్‌ల విశ్వాస, గౌరవాలను పొందజాలడని, వైస్—ఛాన్సలర్‌గా పైనుంచి ఒక వ్యక్తిని నియమించిన పక్షంలో సెనేట్ సహకార నిర్వహణకు దారితీయడం అనివార్యమని డాక్టర్ రెడ్డిగా రన్నారు.

విశ్వవిద్యాలయ పాలక సంస్థలలో స్థానిక సంస్థలకు అధికతర ప్రాతినిధ్య మిచ్చి, అధ్యాపక వర్గానికి గల ప్రాతినిధ్యాన్ని తగ్గించడం తగదని కూడా ఆయన అన్నారు.

స్థానిక సంస్థలకు విపులాధికారాలు ఇవ్వడానికి నిరాకరించిన ప్రభుత్వమే విశ్వవిద్యాలయ సంస్థలలో స్థానిక సంస్థలకు అధికతర ప్రాధాన్యాన్ని విమర్శించేవారు స్థానిక సంస్థల విలువను తగ్గిస్తున్నారని ఆరోపించడం ఆశ్చర్యకరమన్నారు.

విద్యాసంస్థలలో ప్రవేశాల విషయంలో తెలంగాణా ప్రాంతీయ సంఘానికి గల అధికారాలను ప్రభుత్వం తొలగిస్తున్నదని డాక్టర్ రెడ్డిగారు విమర్శించారు.

శ్రీ బద్దం ఎల్లారెడ్డి (కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ సంస్థలలో అధ్యాపక వర్గానికి అధికతర ప్రాతినిధ్య మివ్వాలన్నారు. విశ్వవిద్యాలయం వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యాన్ని హెచ్చించడానికి ఈ బిల్లు ఉద్దేశింపబడిందన్నారు.

ఈ బిల్లులో నియంతృత్వపు పోకడలు హెచ్చుగా కలవన్నారు. విద్యావేత్తలకు, విద్యార్థులకు కూడా తగినంత ప్రాతినిధ్య మివ్వడం అత్యవసర మన్నారు.

శ్రీ ఎస్. వెంకయ్య (కాంగ్రెసు) గారు మాట్లాడుతూ వైస్—ఛాన్సలర్ నియామకానికి అమలులో వున్న ఎన్నిక పద్ధతిని విడనాడి నామినేషన్ పద్ధతిపై ప్రయోగాలు జరపడానికి ప్రయత్నించడానికి కారణాలు తెలియడం లేదన్నారు.

ఈ విషయమై ప్రభుత్వం తన నిర్ణయాన్ని పున: పరిశీలించాలని కోరుతూ, నామినేషన్ పద్ధతిని ప్రవేశపెట్టిన పక్షంలో యూనివర్శిటీ విద్యను కేంద్రీకరించి, ఆధిపత్యం వహించడానికి ప్రభుత్వం సంకల్పించిందన్న అభిప్రాయం కలగడానికి దారితీయగల దన్నారు.

యూనివర్శిటీ దశలో బోధన భాష విషయమై ప్రభుత్వం వైఖరిని కూడా ఆయన విమర్శించారు. ప్రాంతీయ భాష అయిన తెలుగుకు ప్రథమ స్థానం కల్పించాలన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత అంత దీర్ఘకాలంపాటు బోధన భాషగా ఇంగ్లీషును కొనసాగించడం అర్థరహిత మన్నారు.

శ్రీ కె. సుబ్బారావు (కాంగ్రెసు) గారు మాట్లాడుతూ, వైస్—ఛాన్సలర్, ప్రో—ఛాన్సలర్‌ల నియామకానికి ప్రజాస్వామ్య విరుద్ధమైన పద్ధతులు ప్రవేశ పెట్టబడుతున్నవని ప్రతిపక్షం సభ్యులు చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు.

ఎన్నిక పద్ధతిలో కొన్ని ప్రమాదాలు కలవని, ఆ పద్ధతిని అనుసరిస్తున్నందువల్ల తగు యోగ్యతలు లేనివారు కూడా వైస్—ఛాన్సలర్లు కావడానికి వీలు వుంటున్నదని, కావున కొందరు వ్యక్తుల పేర్ల జాబితా నుంచి వైస్—ఛాన్సలరుగా ఒక వ్యక్తిని నామినేట్ చేసే పద్ధతి ప్రవేశపెట్టబడుతున్నదని, ఇందువల్ల ఉన్నత పదవిలో వుండగల వ్యక్తి తన ధర్మాలను చక్కగా గుర్తెరిగి విద్యాభివృద్ధికి కృషి చేయగలవారుగా వుండేటట్టు చూడడంలో ప్రభుత్వం శ్రద్ధ వహిస్తున్నదన్న విషయం తెలియగలదని తెలిపారు.

విద్యా మంత్రిగా వున్న వ్యక్తి మాత్రమే ప్రో—ఛాన్సలర్ కాగలరని కొందరు సభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయం నిరాధారమైనదంటూ, ఈ పదవి కొత్తదేమీ కాదని, ఈ ఒక్క యూనివర్శిటీకి మాత్రమే ఏర్పాటు చేయబడడం లేదని, ఇండియాలోని ఇతర యూనివర్శిటీలలో కూడా ఆ పదవి కలదని ఆయన అన్నారు.

వృత్తి కళాశాలలలో ప్రవేశాల విషయమై ప్రాంతీయ సంఘాన్ని సంప్రతించాలని డాక్టర్ చెన్నారెడ్డిగారు చేసిన సూచనను ప్రతిఘటిస్తూ, అట్టి ప్రసంగాలు ఆంధ్ర, తెలంగాణాల మధ్య దురభిప్రాయాలు పెరిగిపోవడానికి మాత్రమే తోడ్పడ గలవని, అట్టి ధోరణి ఏమాత్రం తగదని ఆయనతెలిపారు.

చర్చ ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 25—ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో నేడు సెలెక్టు కమిటీ సూచించిన విధంగా ఉస్మానియా యూనివర్శిటీ బిల్లుపై చర్చ ప్రారంభమైంది.

సోషలిస్టు పార్టీ డిప్యూటీ నాయకుడు శ్రీ సి. నరసింగరావు, కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వర రావుగార్లు ప్రసంగిస్తూ, యూనివర్శిటీ విద్యపట్ల ప్రభుత్వం వైఖరిని నిశితంగా విమర్శించారు. ఆ బిల్లులోని పెక్కు నిబంధనలు లోప భూయిష్ఠమైనవని వారు తెలిపారు.

శ్రీ నరసింగరావుగారు మాట్లాడుతూ ఇలా అన్నారు :—

"ఈ బిల్లు ఫలితంగా ఏర్పాటు చేయబడగల ప్రో—ఛాన్సలర్ పదవి నిష్ప్రయోజనమైనది. వైస్—ఛాన్సలర్‌ను నియమించడానికి క్లిష్టమైన నామినేషన్ పద్ధతిని ఏర్పాటు చేయడం అసమంజసం. యూనివర్శిటీ ఉన్నతాధికారిలో సెనేట్ విశ్వాసం ప్రతిబింబించడానికి వీలుగా వైస్—ఛాన్సలర్ పదవికి ప్రత్యక్షపు ఎన్నిక పద్ధతిని ఏర్పాటు చేయడం అత్యవసరం.

"సెనేట్‌లో విద్యావేత్తలకు అధికతర ప్రాతినిధ్య మివ్వాలి. ఈ బిల్లు ఫలితంగా అధికారులకు మాత్రమే అధిక ప్రాధాన్య మివ్వబడగలదు.

"విశ్వవిద్యాలయంలో బోధన భాషగా ప్రాంతీయ భాషను — అంటే తెలుగు భాషను పది సంవత్సరాల లోపలనే ప్రవేశపెట్టే విషయమై ప్రతిపక్షం సభ్యులు చేసిన సూచనలను పాలక పక్షం ప్రతినిధులు గౌరవించకపోవడం శోచనీయం. విశ్వవిద్యాలయంలో బోధన భాషగా ఇంగ్లీషును కాల నిర్ణయం లేకుండా కొనసాగించడం అవాంఛనీయం."

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం స్వయం నిర్ణయాధికారాలలో జోక్యం కలిగించుకోవడం ప్రభుత్వం అభిమతంగా ఈ బిల్లు లక్ష్యం నివరిస్తున్న దన్నారు. ఉస్మానియా యూనివర్శిటీకి ఛాన్సలర్‌గా వుండగల గవర్నర్ వైస్—ఛాన్సలర్‌ను నామినేట్ చేయడానికి అధికారాలు కల్పించడం ఏవిధంగా సమర్థనీయం కాగలదో తెలియడం లేదన్నారు.

వైస్—ఛాన్సలర్ నామినేట్ చేయబడిన పక్షంలో సెనేట్ విశ్వాసాన్ని పొందడానికి అవకాశం వుండజాలదని, ఎన్నిక పద్ధతిలో సెనేట్ తనకు విశ్వాసపాత్రుడైన వ్యక్తిని యూనివర్శిటీ ఉన్నతాధికారిగా ఎన్నుకోగలదని ఆయన అన్నారు.

ఈ బిల్లు ఫలితంగా సెనేట్‌లో జిల్లా బోర్డులకు, అధికారులకు అధికతర ప్రాతినిధ్యం వుండగలదని, అది అనర్థదాయకమని ఆయన తెలిపారు.

వైస్—ఛాన్సలర్ పదవికి ఎన్నుకొనే పద్ధతి ఏర్పాటు చేయడానికి తెలంగాణా ప్రజలు సుముఖంగా వున్నారని ఇద్దరు సభ్యులు పేర్కొన్నారు. అంతటిలో సభ రేపటికి వాయిదా వేయబడింది.

జోగీందర్, మహ్మద్ యూసుఫ్‌లు ఒక్కరే

సూర్యనారాయణ హత్యా కేసులో కొత్త వివరాలు

మద్రాసు, నవంబర్ 26— ఆంధ్ర బ్యాంకి అక్కౌంటెంట్ సూర్యనారాయణ హత్య కేసుతో సంబంధం వున్నట్టు చెప్పబడుతున్న యిద్దరు పంజాబీలలోను ఒకడైన జోగీందర్ గత నెలలో ఉత్తర ఆర్కాట్ జిల్లాలు అంబూర్‌లో 'గోషా' స్త్రీగా వేషం వేసుకొని వెడుతూ వుండగా అరెస్టు చేసిన మహమ్మద్ యూసుఫ్ ఒక్కరేనని యిప్పుడు నిర్ధారింపబడింది.

ఈ సందర్భంలో నేటి ఉదయం యిక్కడకు వచ్చిన అంబూర్ సబిన్‌స్పెక్టర్ పోలీసులు వెతుకుతున్న పంజాబీలలో ఒకడైన జోగీందర్ ఫోటోను చూసి, తాము వెనుక అరెస్టు చేసిన యూసుఫ్ యితడేనని గుర్తించారు.

యూసుఫ్, జోగీందర్‌లు ఒక్కరే అనితేలడం తమ దర్యాప్తులో ఎక్కువగా ఉపకరించగలదని ఒక ఉన్నత పోలీసు అధికారి అన్నారు.

జోగీందర్, విజయకుమార్‌ల కోసం పోలీసులు తీవ్రంగా అన్వేషణ సాగిస్తున్నారు.

పక్షం రోజులలో అధికార భాషా సంఘం నివేదిక

న్యూఢిల్లీ, నవంబర్ 25— పార్లమెంటు తాలూకు అధికార భాషా సంఘం రెండున్నర నెలల తర్వాత సమావేశమై ఖేర్ కమిషన్ సిఫార్సులపై సిద్ధపరచవలసిన ముసాయిదాను గురించి చర్చించింది. హోంశాఖా మంత్రి పండిట్ గోవిందవల్లభ్ పంత్ అధ్యక్షత వహించారు.

నివేదిక ఒక పక్షం రోజులలో ప్రెసిడెంట్‌కు అందజేయబడగలదని తెలుస్తున్నది.

సంఘం సభ్యులు ఈనెల 27 వ తేదీన మరల సమావేశమై చర్చలు జరుపుతారు.

అంబర్ చరఖా నూలు ఉత్పత్తి గత 9 మాసాలలో నూటికి 15 వంతులు తగ్గిపోయిందని న్యూఢిల్లీ వార్త.

బస్సు సర్వీసుల జాతీయకరణ విస్తరణ

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, నవంబర్ 26— [illegible] ఆంధ్ర, తెలంగాణాలలో [illegible] విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, నేడు ఆంధ్ర అసెంబ్లీ ప్రశ్నల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు సమాధానమిచ్చారు.

[illegible] ఈ నియమ నిబంధనలతో బస్సులలో ఓవర్‌లోడుకు పర్మిట్లను సస్పెండు చేయడానికి మారు జరిమానా విధించడానికి అవకాశం కలిగించడం విషయమై కూడా ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని అన్నారు.

ఈ నియమ నిబంధనల ప్రకారం బస్సు పార్టీలు అంతటా ఒకేవిధంగా వుండడం విషయమై కూడా ఆలోచన జరుగుతున్నదని ముఖ్యమంత్రి అన్నారు. బస్సులలో ఓవర్‌లోడుకు పర్మిట్లను సస్పెండు చేయడం ప్రయాణీకులకు ఇబ్బంది కలిగించడమే గనుక జరిమానా విధించడం వాంఛనీయమని ఆయన వివరించారు.

బస్సులు పరిమితంగా వున్న రూట్లలో సాయంకాలం పూట స్త్రీలు ఇబ్బంది పడతారు గనుక అదనపు ప్రయాణీకులను ఎక్కించుకోడానికి, తగు నియమ నిబంధనలు వుండడం అవసరం కాదా అని కొందరు సభ్యులు ప్రశ్నించగా, ప్రయాణీకులు నిలుచుకొని వెళ్ళడానికి ఇదివరకే నిబంధన వుందని, ఓవర్‌లోడుకు అవకాశ మిస్తే, నిబంధన దుర్వినియోగ పరచుకో బడవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: లాభాలు ఎంత అని తెలుసుకొన్న తర్వాత బస్సు చార్జీ రేట్లు నిర్ణయిస్తారా?

ముఖ్యమంత్రి: బస్సుల రాబడిని బట్టి రేట్ల హెచ్చింపు తగ్గింపులు జరుపడం సాధ్యం కాదు. మేము ఎక్కువ లాభాలు సంపాదించి, తద్వారా మరికొన్ని రూట్లు స్వాధీనం చేసుకుని మరికొన్ని జిల్లాలలో బస్సు సర్వీసును జాతీయం చేయ దలచాము.

వరదల బీభత్సం దుర్భిక్ష పరిస్థితులు

సోమవారం అసెంబ్లీలో అధికార ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 26—శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలోని వరదల బీభత్సాన్ని గురించి, మరి కొన్ని ప్రాంతాలలోని దుర్భిక్ష పరిస్థితులను గురించి పెక్కు తీర్మానాలు తనకు చేరినట్టు స్పీకర్ శ్రీ కాశీశ్వర రావుగారు నేడు అసెంబ్లీలో చెప్పారు.

దీనిపై రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ఈ విషయా లన్నింటిని గురించి డిసెంబరు 1 వ తేదీన తాను సమగ్రమైన ప్రకటన చేయగలనని అన్నారు.

వరదల వల్ల శ్రీకాకుళం జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వరిపంట దెబ్బ తిన్నట్టు సోమవారం నాడు ప్రభుత్వం జారీచేసిన పంటల స్థితిగతుల రిపోర్టులో వివరణ జరిగింది.

కర్నూలు, అనంతపురం జిల్లాలలో తెగుళ్ల వల్ల వేరుశనగ పంట దెబ్బ తిన్నట్టుగా కూడా దీనిలో వుంది.

ఆంధ్ర-మద్రాసు సరిహద్దులు

కేంద్రం నుంచి బిల్లు ఇంకా చేరలేదట

హైదరాబాద్, నవంబర్ 26— ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు నేడు అసెంబ్లీలో శ్రీ గోపాల రెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ పటాస్కర్ అవార్డుమీద ఇండియా ప్రభుత్వం నుండి కొత్త సమాచారమేదీ రాష్ట్ర ప్రభుత్వానికి చేరలేదని అన్నారు.

ఈ అవార్డును అమలు జరపడానికి ఉద్దేశించిన చిత్తు బిల్లును పార్లమెంటులో ప్రతిపాదించడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించగలరని కూడా చెప్పారు.

స్టాంపు డ్యూటీల బిల్లు

రాష్ట్రంమొత్తానికి వర్తించేటట్టుగా

హైదరాబాద్, నవంబర్ 26— ఇండియా స్టాంపుల చట్టాన్ని (1899) కొన్ని ప్రాంతాలకు వర్తింపచేయడానికి, దానిని రాష్ట్రం మొత్తం మీద అమలుజరపడానికి వీలుగా సవరించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడొక బిల్లును ప్రకటించింది.

ప్రస్తుతానికి ఇండియా స్టాంపుల చట్టం ఆంధ్ర ప్రాంతంలో అమలులో వుంది. తెలంగాణాలో స్టాంపు డ్యూటీ రేట్ల విషయంలో పరిమితంగా అమలులో వుంది. ఇతర విషయాలకు హైదరాబాద్ స్టాంపుల చట్టం విడిగా వుంది. కనక ఉభయ ప్రాంతాలలోను ఒకే చట్టం అమలులో వుండేటట్టు చేయడానికి, హైదరాబాద్ చట్టాన్ని రద్దు చేయడానికి, స్టాంపు డ్యూటీ రేట్లను సయితం శాసనంలో చేర్చడానికి ఇప్పుడీ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశించింది.

ఆత్మకూరు బై-ఎలక్షన్

గుర్తులుపెట్టే వోటింగ్ పద్ధతిని

హైదరాబాద్, నవంబర్ 26— ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీకి, నెల్లూరు జిల్లా, ఆత్మకూరు నియోజకవర్గం నుంచి జరగనున్న బై—ఎలక్షన్‌లో ఓట్లు పోలింగ్ స్టేషనులలోని బ్యాలెట్ పత్రంమీద గుర్తులు పెట్టే పద్ధతిని అనుసరిస్తారు. ఇందుకు తగిన ఆదేశాన్ని ఇండియా ఎలక్షన్ కమిషను జారీ చేసింది.

తేయాకు పరిశ్రమకు ప్రభుత్వ సహాయం

సత్ఫలితాలు కలిగినవని రాజ్యసభలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 25—

మామూలు తేయాకు పరిశ్రమకు కొన్ని సౌకర్యాలు కలిగించిన మీదట ఉత్పత్తి, ఎగుమతులు హెచ్చినట్లు, ధరలలో కూడా అనుకూలమైన మార్పులు వచ్చినట్లు తెలియవచ్చిందని కేంద్ర రెవిన్యూ పౌర వ్యయ శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాల రెడ్డిగారు నేడు లోకసభలో తెలియజేశారు.

తేయాకు కస్టమ్స్, ఎక్సైజ్ సవరణబిల్లును లోకసభ ఆమోదించిన రూపంలో శ్రీ గోపాలరెడ్డిగారు ప్రతిపాదిస్తూ, అక్టోబర్‌లో మార్కెటులో అనుకూలమైన మార్పులు కనిపించినవన్నారు. డూవర్స్, అస్సాంల నుంచి ఎగుమతికి అర్హమైన నరకాల తేయాకు ఎగుమతిదార్లు హెచ్చు ధరలు యివ్వడానికి సిద్ధపడుతున్నారని, పౌనుకు పది నయా పైసలు హెచ్చు యివ్వదలచారని వెల్లడించాడు.

రెండు గంటల చర్చ అనంతరం బిల్లు లోకసభకు తిప్పి పంపబడింది.

ప్రత్యేక సౌకర్యాలు కలిగించినందువల్ల మార్కెటులో ప్రస్తుతం కానవచ్చిన అనుకూలమైన పరిస్థితులు కొనసాగినవీ లేనిదీ, విదేశ మార్కెట్‌లలో మామూలు టీ వ్యాపారం పోటీలో ఇండియా పరిస్థితి మెరుగైనదీ లేనిదీ ప్రభుత్వం పరీక్షించదలచిందని శ్రీ గోపాలరెడ్డిగారు వెల్లడించారు.

మొత్తం పరిశ్రమ (శ్రేయస్సు) దృష్ట్యా పరిస్థితిని పునఃపరిశీలించవలసిస్తే మారుతున్న పరిస్థితి దృష్ట్యా తగు చర్యలు తీసుకోడానికి తాము సందేహించమని నిశదం చేశారు.

"తేయాకు పరిశ్రమకు ఆర్థిక సహాయం చెయ్యడం గురించి రిజర్వు బ్యాంకితో సంప్రతించి తగు పరిశీలనలు జరుపుతున్నది. పరిశ్రమకు సహాయ మొనగూరడానికి వీలుగా త్వరలోనే నిర్ణయం చెయ్యబడగలదని ఆశిస్తున్నాను." అని చెప్పారు.

తేయాకు ఎగుమతులలో ఇండియా తన అగ్రస్థానాన్ని నిలుపుకొనవలెనంటిని, ఎగుమతులు చూడగా ఆందోళనకు ఎట్టి ఆస్కారం లేదని కేంద్ర మంత్రి నొక్కి చెప్పారు.

భూపేష్‌గుప్త అభ్యర్థన

శ్రీ భూపేష్ గుప్త (కమ్యూనిస్టు— పశ్చిమ బెంగాల్) మాట్లాడుతూ, ప్రత్యేక సౌకర్యాలు కలిగించినందుకు తనకు అభ్యంతరం లేదు కాని తేయాకు పరిశ్రమలోని గుత్త వ్యాపారులను మెప్పించడంతో ప్రభుత్వం తృప్తిపడరాదన్నారు. జాతీయ దృక్పథంతో తేయాకు పరిశ్రమను పునరుద్ధరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కనీసపు వేతనాలకు సయితం నోచుకోని కార్మికుల ప్రయోజనాలను ప్రభుత్వం రక్షించాలని కోరారు.

దశాబ్దాల తరబడి లాభాలు దోచుకొంటున్న కేరళలోని కొన్ని బ్రిటిష్‌తేయాకు తోటల యజమానులు తమ కార్మికులకు కనీసపు ప్రాథమిక సౌకర్యాలనే నిరాకరిస్తున్నవని శ్రీ పి. నారాయణన్ నాయర్ (కమ్యూనిస్టు— కేరళ) పేర్కొన్నారు.

చిన్న తోటల యజమానులకు మరికొంత సహాయంచెయ్యాలని శ్రీ పి. సి. శర్మ (కాంగ్రెస్— అస్సాం) కోరారు.

మంత్రి హామీ

చర్చకు శ్రీ గోపాలరెడ్డిగారు జవాబిస్తూ, తేయాకు పరిశ్రమకు మరికొంత సహాయం అవసరమని రుజువైతే అందుకు ఏ విధంగాను వెనుకాడమని హామీ యిచ్చారు.

తేయాకు ఎగుమతులపై ఆదాయం పడిపోయిందన్న వ్యాఖ్యలను ఖండించి, నిరుటికంటె ఈ సంవత్సరం ఐదు కోట్ల రూపాయలు హెచ్చుగా టీ ఎగుమతి అయినదన్నారు.

సైప్రస్‌కు స్వాతంత్ర్య ప్రదాన ప్రతిపాదన

సమితి రాజకీయ సంఘంలో బ్రిటిష్ గ్రీక్ ప్రతినిధుల వాగ్వాదం

మిత్రరాజ్యసమితి కార్యాలయం, నవంబర్ 25—సైప్రస్‌కు స్వాతంత్ర్య ప్రదానాన్ని సిఫారసు చెయ్యవలసినదిగా మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీని నేడు గ్రీస్ కోరింది కాని బ్రిటన్ వెంటనే 'అటువంటి చర్య అంతర్యుద్ధానికి గాని అంతకంటె అనర్థకరమైన పరిస్థితికి గాని దారితీయగలదని హెచ్చరించింది.

సైప్రస్ సమస్యపై మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ రాజకీయ సంఘం నేడు చర్చ ప్రారంభించగానే బ్రిటన్ గ్రీస్‌ల ప్రతినిధులు తమ భిన్న వైఖరులను వివరించారు.

గ్రీక్ విదేశాంగ మంత్రి శ్రీ ఇవాంజెలోస్ ఆవెరాఫ్ టోసిజ్జా ప్రసంగిస్తూ, స్వాతంత్ర్య ప్రదాన ప్రతిపాదనను తిరస్కరించడం సైప్రస్ సమస్యా పరిష్కారానికి గల తుది అవకాశాన్ని భగ్నం చెయ్యడమే కాగలదన్నాడు.

సైప్రస్ సమస్యను స్పెషియల్‌కే వదిలి వేయడానికే యిది తగిన సమయమని కూడా శ్రీ ఆవెరాఫ్ అన్నాడు.

బ్రిటిష్ విదేశాంగ స్టేట్ మంత్రి కమాండర్ ఆలన్ నోబుల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ప్రదానం గొప్ప సంగతేనని, బ్రిటిష్ ప్రభుత్వం ప్రపంచ చరిత్రలో అనేక దేశాలకు స్వాతంత్ర్యాన్ని సమర్థించే విధానాన్నే అనుసరిస్తున్నప్పటికీ సైప్రస్ విషయంలో మాత్రం దానిని యిప్పుడు ఆమోదించడం అనర్థకరమని అన్నాడు.

అంతర్యుద్ధ ప్రమాదాన్ని గురించి హెచ్చరిస్తూ, అంతర్యుద్ధం సైప్రస్ విభజనకు దారితీసి, మెడిటరేనియన్ సముద్రంలో అంతర్జాతీయ సంఘర్షణకు దారితీయగలదని కూడా కమాండర్ ఆలన్ నోబుల్ హెచ్చరించాడు.

పన్నుల విధానం పునః పరిశీలన

అమెరికా సూచన చెయ్యలేదట

న్యూఢిల్లీ, నవంబర్ 25—ఇండియాలో అనుసరించబడుతున్న పన్నుల విధానాన్ని పునః పరిశీలించవలసిందని ఇండియా ప్రభుత్వానికి అమెరికా ప్రభుత్వం సలహా ఇచ్చివుండ లేదని నేడు రాజ్య సభలో ఆర్థిక శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు నిశదం చేశారు.

డాక్టర్ ఆర్. బి. గౌడ్ (కమ్యూనిస్టు) అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ గత అక్టోబర్‌లో ఢిల్లీలో అంతర్జాతీయ ద్రవ్య నిధి, ప్రపంచం బ్యాంకి సమావేశాలలో పాల్గొనడానికై వచ్చిన అమెరికా ప్రతినిధి వర్గం వారు కేంద్ర ఆర్థిక మంత్రికి వ్యక్తిగతాభిప్రాయాన్ని వెల్లడించివున్న మాట నిజమే నన్నారు. ఇండియాలో పన్నుల వ్యవస్థ గందరగోళంగా వున్నదని, ముందుతరం చెయ్యడానికి అవకాశం కలదని వారు సూచించా రన్నారు.

ప్రపంచ బ్యాంకి అధ్యక్షుడు శ్రీ యూజీన్ బ్లాక్ ఆర్థిక శాఖ మాజీ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారికి ఇటువంటి అభిప్రాయాలను వెల్లడించారా? అని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్త ప్రశ్నించారు.

"అయితే ఏమంటారు?" అని భగత్ ఎదురు ప్రశ్న వేశాడు.

విదేశ పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుగుణంగా పన్నుల విధానాన్ని మార్చడానికి ఒత్తిడి పెట్టేందుకు ప్రయత్నం జరిగిందని శ్రీ భూపేష్ గుప్త వక్కాణించారు. ఈ ఆరోపణను శ్రీ భగత్ ఖండించారు.

పనివారలకు నష్ట పరిహారం

సవరణ బిల్లుపై రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 25—పనివారలకు నష్ట పరిహారం నిర్ణయించే విషయంలో వయోజనులకు మైనర్లకు మధ్య వ్యత్యాసాన్ని తొలగించడానికి, నష్టపరిహారం చెల్లించవలసి వారిపై చర్య తీసుకొనడానికి, మరికొన్ని కార్యాలకు ఉద్దేశింపబడిన పనివారల నష్టపరిహారం సవరణ బిల్లుపై రాజ్యసభలో నేడు చర్చ కొనసాగించబడింది.

శ్రీ పి. టి. [illegible] (కాంగ్రెసు—బొంబాయి) మాట్లాడుతూ నష్టపరిహారం తగినంతగా లేదని చెయ్యబడిన విమర్శలు గురించి ప్రస్తావించి పరిహారం మొత్తం జీవన వ్యయప్రమాణం దృష్ట్యా కాక కార్మికుని వేతనం ఆధారంగా నిర్ణయించబడుతుందని అన్నాడు.

శ్రీ బి.ఎం. చినాయ్ (కాంగ్రెసు—బొంబాయి) మాట్లాడుతూ ఈ బిల్లు పరిశ్రమపై మోయలేని భారం వేస్తుందని అన్నాడు.

ప్రస్తుతపు చట్టంక్రింద కార్మికులు తమకు రావలసినది సాధించడంలో అవరోధాలను తొలగించాలని మౌలానా మహమ్మద్ ఫరూకి (కాంగ్రెసు—యు. పి) పేర్కొన్నాడు.

ఉత్తరప్రదేశ్‌కు చెందిన మరొక కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎం. పి. భార్గవ మాట్లాడుతూ నేటి ఉదయం కార్మిక శాఖ డిప్యూటీ మంత్రికి సభ్యులకు మధ్య జరిగిన చర్చలలో ప్రతిపక్షం వారు చేసిన కొన్ని సూచనలు ఆమోదించబడినవని, ఇది భవిష్యత్తులో కూడా అనుసరించదగిన ఉత్తమ మార్గమని వక్కాణించాడు.

డిప్యూటీ మంత్రి శ్రీ ఆబిద్‌ఆలీ చర్చలో జోక్యం కలుగజేసుకుంటూ వ్యాధివల్ల తాత్కాలికంగా పనిలోకి రాలేకపోయిన కార్మికులు నష్టపరిహారం కోరడానికి వీలులేని గడువును బిల్లులో వున్నట్లు ఐదు రోజులు కాక మూడు రోజులకు తగ్గించాలనే సూచనను తాను ఆమోదించగలనని చెప్పారు. తరువాత చర్చ గురువారంనాటికి వాయిదా వేయబడింది.

కాళిదాస్ జయంతిలో కల్లోలం

ఋతు సంహారంపై హిందీ రచన చదువగా

ఉజ్జయిని, నవంబర్ 24— కాళిదాసు జయంతి వార్షిక దినం కార్యక్రమంలో భాగంగా నిన్న రాత్రి ఇక్కడ జరిగిన అఖిల భారత కవి సమ్మేళనానికి అల్లరి కారణంగా విఘ్నం కలిగింది. కవి సమ్మేళనానికి దాదాపు పదివేల మంది హాజరయారు. వారిలో కొందరు ఈ అల్లరి చేశారు.

కాళిదాసు 'ఋతు సంహారం'పై మాళవా ప్రాంతపు ఒక కవి తను రచించిన కవిత చదివినప్పుడు, ఆ రచన అసభ్యమని కొందరు అల్లరి చేస్తూ, సాంస్కృతిక సమావేశంలో అలాంటి అసభ్య రచన చదివినందుకు ఆ కవి క్షమాపణ ఇవ్వాలని కోరారు.

అధ్యక్షత వహించిన మధ్యప్రదేశ్ విద్యాశాఖా మంత్రి డాక్టర్ ఎస్. డి. శర్మ అల్లరిని అణచడానికి వ్యర్థ ప్రయత్నం చేశాడు.

అల్లరి కొంతసేపటి వరకు అణగనందువల మండపంలోని శ్రోతలలో పెక్కుమంది వెళ్లిపోయారు.

బై-ఎలక్షన్లలో మంత్రుల ప్రచారం

అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి వివరణ

హైదరాబాద్, నవంబర్ 25—చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎన్నికల ప్రచారం విషయమై వ్రాసిన ఒక లేఖతో బై—ఎలక్షన్‌లలో మంత్రులు ప్రయివేట్ హోదాతో తమ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం జరపడం ద్వారా వారిని బలపరచడానికి ఎట్టి అభ్యంతరాలు లేవని స్పష్టీకరించారు.

ఈ విషయాన్ని నేడు అసెంబ్లీలో శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, జి. యల్లమందా రెడ్డి, శ్రీ వి. విశ్వేశ్వర రావుగార్లు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ముఖ్య మంత్రి శ్రీ ఎన్. సంజీవ రెడ్డిగారు వెల్లడించారు

ముఖ్య మంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు ఇంకా ఇలా అన్నారు :—

"మంత్రులు ఎన్నికల ప్రచారానికి వెళ్ళినప్పుడు తమ పర్యటన కార్యక్రమాలను వీలైనంత వరకు ప్రయివేట్ కార్యక్రమాలుగా పరిగణిస్తున్నారు. అట్టి సందర్భాలలో మంత్రులు ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించుకోవడం లేదు. ఆ పర్యటనల సందర్భంలో మంత్రులు తమను కలుసుకోరాదని అధికారులను కోరుతున్నారు. మామూలు పద్ధతి ప్రకారం మంత్రులకు భద్రత ఏర్పాట్లు జరిగి వుండవచ్చు."

శ్రీ ఆర్. బి. రామకృష్ణంరాజు :— రాష్ట్ర ప్రభుత్వానికి ఎలెక్షన్ కమిషనర్ ఈ విధంగా ఆదేశాలు ఇవ్వవచ్చునాండి?

ముఖ్య మంత్రి :—చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ ఇండియా ప్రభుత్వానికి లేఖ వ్రాశాడు. ఆ లేఖ ప్రతులు రాష్ట్ర ప్రభుత్వాలకు పంపారు. చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ చేసిన సూచన కేవలం సలహా మాత్రమే.

శ్రీ బి. శంకరయ్య :— కేరళ మంత్రులు తమ పార్టీ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం జరపడం విరమించుకున్న విషయం తెలుసునాండి?

ముఖ్య మంత్రి :—కేరళ మంత్రుల అభిప్రాయాలను వేదవాక్యంగా మేము తీసుకోవలసిన అవసరం లేదు.

గోహత్యా నిషేధం సమస్య

నిరశనవ్రతాలకు అసెంబ్లీ స్పీకర్ నిరసన

హైదరాబాద్, నవంబర్ 25—ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో నేడు స్పీకర్ శ్రీ కాశీశ్వర రావుగారు మాట్లాడుతూ గోహత్యా నిషేధం వంటి సమస్యలపై నిరశన వ్రతాలు జరపడాన్ని నిరసించారు.

అట్టి నిరశన వ్రతాల వల్ల ప్రయోజనాలు కలుగక పోగా ప్రజల సానుభూతి కోల్పోయేటట్టు చేయగలవని ఆయన పేర్కొన్నారు.

అసెంబ్లీలో నేడు ఒక సభ్యుడు ప్రతిపాదించదలచిన అడ్జర్నమెంట్ తీర్మానం గురించి ప్రస్తావిస్తూ, అట్టి ఎత్తుల ద్వారా ప్రభుత్వాన్ని గాని అసెంబ్లీని గాని లొంగదీసుకోవచ్చునని ఎవరైనా భావిస్తే అతనిది కేవలం అపోహగా భావించవలసి వుంటుందని శ్రీ కాశీశ్వర రావుగా రన్నారు.

గోహత్యను వెంటనే నిషేధించాలని కోరుతూ స్వామి రామచంద్రవీర్ రెండవ పర్యాయం నిరాహారదీక్ష ప్రారంభించిన సంగతి పాఠకులకు విదితమే.

మైసూరు భూసంస్కరణల బిల్లు

అసెంబ్లీ ప్రతిపాదనకు కాంగ్రెసు పార్టీ సమ్మతి

బెంగుళూరు, నవంబర్ 25— మైసూరు లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ గతరాత్రి సమావేశంలోవెంటనే భూసంస్కరణం బిల్లును రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపరచడానికి, సాధ్యమైనంత త్వరలో దానిని అసెంబ్లీలో ప్రతిపాదించడానికి ఆమోదించింది.

ఈ అసెంబ్లీ సమావేశాలలోనే ఈ బిల్లును ప్రతిపాదింపజేసి, చర్చించి, చివరకు సెలెక్టు కమిటీ పరిశీలనకు కూడా పంపించాలని పార్టీలో పెక్కుమంది సభ్యులు కోరుతున్నారు.

భూసంస్కరణలకు సంబంధించిన విభిన్న సమస్యలను ఒక్కొక్కటిగా చర్చిస్తూ వున్న కాంగ్రెసు పార్టీ, ఇలా సుదీర్ఘమైన సమాలోచన వల్ల మొత్తం సంస్కరణలు వాయిదా పడగలవనే అభిప్రాయాలను తొలగించడానికి గాను గతరాత్రి హఠాత్తుగా ఈ నిర్ణయాన్ని చేసింది.

ఈ బిల్లును త్వరగా రూపొందించాలని మంత్రివర్గం కూడా త్వరపడుతున్నది. కాని నాలుగైదు రోజులలోనే ఈ బిల్లు రూపొందగలదా, దానికి న్యాయశాఖ సమ్మతించగలదా అనేది అనుమానంగా వుంది. సూత్రప్రాయంగా పరిశీలించవలసిన సమస్యలు అనేకం, కలవనేది అందరూ ఆమోదిస్తున్నారు కూడా.

ఇప్పుడు సమావేశం ముగిస్తే వచ్చేవారంలో కూడా అసెంబ్లీ సమావేశాలు జరిగితే, ప్రభుత్వం భూసంస్కరణల బిల్లును ప్రతిపాదించగలదట. ప్రస్తుతం పెక్కు కమిటీల పరిశీలనలో పెక్కు బిల్లులు చర్చకు సిద్ధంగా వుంటే, వచ్చేవారంలో కూడా అసెంబ్లీ సమావేశాలకు అవకాశం వుండగలదట.

ప్రభుత్వం బిల్లును సిద్ధపరచి, అసెంబ్లీలో ప్రతిపాదించిన పిమ్మట, గరిష్ఠ కమతాల వంటి వివాదాస్పదమైన సమస్యలపై సెలెక్టు కమిటీ స్థాయిలో తగిన పరిశీలనలు జరపవచ్చునని కూడా కాంగ్రెసు పార్టీ అంగీకరించింది.

ప్లానింగ్ కమిషన్, జెట్టి కమిటీ తదితర సంఘాలు, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ, తదితరులు వ్యక్తంచేసిన భావాల దృష్ట్యా భూసంస్కరణల బిల్లును ప్రభుత్వం సిద్ధపరచాలని కాంగ్రెస్ పార్టీ చివరకు సిఫారసు చేసింది. కనక ఈప్రకారం బిల్లును ప్రభుత్వం ప్రతిపాదించగలదా లేదా అనే విషయం వచ్చే రెండు మూడు రోజులలోను తెలుస్తుంది.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

అనుభవం గల వ్యవసాయ [illegible] కావలెను. ఎస్. ఎస్. ఎల్. సి. [illegible] వుండాలి. తెలుగు, [illegible] ౦౦. ఫారంలో [illegible] శక్తి సామర్థ్యములు [illegible] వివరములకు బాక్సు నం 371 [illegible] పత్రిక, మద్రాసు—2.

శిక్షణ ఇవ్వబడును

ఎస్. ఎస్. ఎల్. సి. లేక హయ్. ఎస్. సి. పాస్ లేక ఫెయిల్ విద్యార్థి, విద్యార్థినులకు పేను లే అండ్ డ్రైవ్ టెల్ [illegible] వైర్‌లెస్ ఆపరేటర్లుగాను [illegible] గను శిక్షణ ఇవ్వబడును. [illegible] 8 న. పై. పంపవలెను. [illegible] సుంధ్రా టెలిగ్రాఫ్ అండ్ వైర్‌లెస్ [illegible] కాలేజ, పెద్దారెడ్డి తోట, [illegible]—1.

అమ్మకము

తాపటం చేయబడిన ఎలెర రేకులు (Welden Mesh Sheets) [illegible] ఎద్ద దొరకును. వివరములకు : [illegible] వేక్స్, గోడౌన్ వీధి, బెంగుళూరు—2.

టెండరు నోటీసు

బుచ్చిరెడ్డిపాలెం పంచాయితీ

ఈ క్రిందివాని యీ సంవత్సరమునకు [illegible] న గ బుచ్చిరెడ్డిపాలెం పంచాయితీలో రు. 3,525 [illegible] టెండర్లు [illegible] 10—12—58 తేదీ సా. 4 గంటలలోగా బుచ్చిరెడ్డిపాలెం పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే టెండర్లు తీసుకోబడును. టెండర్లు పెట్టుకొనువారు టెండర్ల పై [illegible] పెట్టుకొనవలెను. వివరములు పంచాయితీ ఆఫీసులో తెలిసికొనవచ్చును.

పి. వరనయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

కోర్టు నోటీసు

ఒంగోలు డి. మునసబు కోర్టులో
ఒ. పి. 58/58

1 అన్నావద్ముద్రం రామమూర్తి, 2. తూము సూర్యకుమారి, 3. వాగులపాటి లక్ష్మీనరసమ్మ —పిటిషనర్లు

అన్నావద్ముద్రం వెంకటరామ జోగారావు —రెస్పాండెంటు

శేటు అన్నావద్ముద్రం సీతారామయ్యకు ఒంగోలు ఆంధ్రా బ్యాంకుమండి [illegible] సొమ్ము మొత్తం రాబట్టుకొనుటకు పిటిషనర్లు తమకు సక్సెషను సర్టిఫికేటు యివ్వవలెనని దాఖలు చేసిన పై నంబరు పిటిషను పై ఆక్షేపణ ఉన్నవారు 4—12—58 తేదీన తెలుపుకొన వలయును.

ఎం. ఎస్. ఆర్. వి. కృష్ణారావు, పిటిషనర్ల అడ్వకేటు.

ఒంగోలు డి. మునసబ్ గారి కోర్టులో
ఒ. పి. నం. 63/58

కు వల కోటేశ్వరరావు వగైరా—పిటిషనర్లు

ది బొంబాయి మ్యూచువల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ లిమిటెడ్, బొంబాయి. —రెస్పాండెంటు.

ఈ కెంబరు రెస్పాండెంటు కంపెనీలో పాలసీ నెం. 236979 న బీమా [illegible] సుబ్బయ్య తాలూకు రు. 1,000/— [illegible] తీసుకొనుటకు వారసు సర్టిఫికేటు యివ్వవలెనని పిటిషనర్లు కోరియున్నందున యెవరికైన ఆక్షేపణలు యున్నయెడల 19—12—58 తేదీ ఉ 11 గంటలకు కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది.

వై. సంపేటి వెంకటేశ్వరరావు, పిటిషనర్ల అడ్వకేటు.

లంక భారతీయుల హక్కుల సమస్య

లోకసభలో ఇండియా వైఖరి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 26—

ఇండియా ప్రభుత్వం అభిప్రాయంలో లంకలోని భారతీయ తోట కార్మికులు "లంకలో కొన్ని దశాబ్దాలుగా నివాసం వున్నందున, లంక అభివృద్ధికి తగిన కృషిచేసి వున్నందున ఆ దేశంలో వారు ప్రతికే హక్కును సంపాదించుకున్నారనే" అభిప్రాయాన్ని నేడు లోకసభలో విదేశాంగ శాఖలో డిప్యూటీ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ పునరుద్ఘాటన చేశారు.

[illegible] ఉభయదేశాల మధ్య సన్నిహితమైన సుహృద్భావ సంబంధాలు కలిసి, ఈ సమస్య త్వరితంగా పరిష్కారం కాదనేది ఉభయులకు తెలుసు. [illegible] ఈ సమస్య పరిష్కారానికి ప్రయత్నాలు జరుగుతున్నవని కూడా ఆమె వివరించారు.

ఆమె ఇంకా ఇలా అన్నారు:

'భారత సంతతి గల వ్యాపార తోటల లోని [illegible] వారికి సింహళంలో మరో రెండు రకాల ప్రజలకు మధ్య ఒక్కొక్కసారి వారుతీరని, [illegible] కొంత అపార్థం యేర్పడడం కద్దు. ఈ భారత సంతతి వారు ఆ తక్కిన రెండు రకాల సంతి నేరు ప్రజ అన్న విషయం తెలుసు కోవాలి. ఆ మొదటిరకం వారిని సింహళ తమిళులు అంటూ వుంటారు. వారు మాట్లాడేది తమిళమే అయినా శతాబ్దాలుగా వారు సింహళ జాతీయులే. సింహళంలో వున్న యితర జాతి వారికి ఎలానే సిటిజన్షిప్ అక్కడి అంతర్భాగం. ఇక, ఏదో వ్యాపారరీత్యా గాని, వృత్తిరీత్యా గాని, సింహళము వెళ్ళినటువంటి భారత దేశీయులైన వారున్నారు. వీరిపట్ల మనకి బాధ్యత వుంది. మనదేశ పైసంగా మనం వీటి యోగక్షేమాల పట్ల శ్రద్ధ వహించాలి. సింహళం వెళ్ళినటువంటి [illegible] వారు కొన్ని వందలమంది భారతదేశానికి వచ్చేశారు. లేదా సింహళ ప్రభుత్వం వారిని ఇక్కడికి పంపేశారు. 1954 ఆరంభం మంచి 1957 ఏప్రిలులోగా సుమారు అర లక్షమంది (48,303 మంది) యిలా వచ్చేశారు. భారత దేశీయులేమా మరే దేశం వారేమి, సింహళంలో [illegible] వుండవచ్చునో, [illegible] యిది సింహళ ప్రభుత్వానికి వున్నది.

"ఈ భారత దేశీయులు సింహళ ప్రభుత్వం [illegible] అక్కడ వుంటారు.

"సింహళ [illegible] రకంవారు మన భారత సంతతివారైనా ఈ వ్యాపార తోటలలోని వారు సుమారు 9 లక్షలమంది ఉన్నారు. ఎంతోకాలంగా సింహళంలో ఈ వ్యాపార తోటల్లో కార్మికులుగా వున్నారు. వారిలో చాలా మంది అక్కడే పుట్టి పెరిగారు. ఇండియా—సింహళ సమస్య అసలిదే. ఈ తోటలలోని వారికి పౌరసత్వ హక్కులు [illegible] సింహళ దీవి సౌభాగ్యానికి ఈ తోటలలోని వారు ఎంతో చేశారు. మన అభిప్రాయం ప్రకారం వీరికి సింహళ పౌరసత్వం పొందడానికి హక్కు వుంది. ఇండియా— సింహళ ప్రభుత్వాల మధ్య సంప్రదింపులు జరిగినప్పటికి సింహళ ప్రధానితో ఒక ఒడంబడిక 1958 జనవరిలో రెండు దేశాల మధ్య ఒప్పందం కుదిరి సంతకాలు జరిగిన విషయం సభవారికి తెలుసు. ఆ సంవత్సరం అక్టోబర్ నెలలోనే ఈ ఒప్పందం ఇంకా కొంత విపులీకరించడం జరిగింది. అప్పటి నుంచి, "ఇండియన్" కొన్ని సంఘటనల తాత్పర్యం [illegible] ఉభయ ప్రభుత్వాల మధ్య [illegible] ప్రయత్నాలు [illegible] సింహళ ప్రభుత్వం [illegible] కోరుతున్నారు. [illegible] సింహళ పౌరసత్వానికి దరఖాస్తు పెట్టుకోవడమే ఇందుకు తరుణోపాయం.

ఈ వ్యక్తులు సింహళ పౌరులుగా రిజిస్టరు కావడం ఎలా సాగుతున్నదీ సింహళం ప్రభుత్వం అప్పుడప్పుడు ప్రకటించే లెక్కల్ని బట్టి తెలుస్తున్నది. ప్రకటించిన తాజా లెక్కల ప్రకారం 23,7,034 మొత్తం దరఖాస్తుల లోను, అంటే 8,29, 619 మంది వ్యక్తులకి, 24,559 దరఖాస్తులు మాత్రమే సింహళ పౌరసత్వానికి ఈ సంవత్సరం ఆగస్టు మాసం చివరివరకూ ఆమోదించబడ్డట్టు తెలుస్తున్నది. అంటే 99,923 మంది దరఖాస్తులు ఆమోదించబడ్డాయి. 1,99,063 దరఖాస్తులు అంటే 6,99,252 మందివి ఆమోదించ లేదన్నమాట. 7,397 దరఖాస్తులు ఉపసంహరించుకున్నట్టు, మరొక 920 దరఖాస్తులు తేల్చవలసి వున్నట్టున్నూ తెలుస్తుంది.

సింహళ మంత్రి ప్రకటన గురించిన పత్రికల వార్తలలో సింహళ ప్రభుత్వపు విధానం గోచరిస్తున్నట్టు అనిపించడం లేదు. నిజానికి ఆ మరునాటి రోజునే సింహళ ప్రధానమంత్రి తమ సహచరులైన మంత్రి చెప్పిన దానిని పత్రికల వారు సరిగా రిపోర్టు చేయలేదన్నారు. ఎంతమందికి పౌరసత్వము యివ్వాలన్న విషయమై సింహళ ప్రభుత్వం ఏ నిర్ణయానికి రాలేదన్నారు. 1957 డిసెంబరులో మన ప్రధాన మంత్రితో సింహళ ప్రధాన మంత్రి జరిపినచర్చల్లో ఆయన అంటే సింహళ ప్రధాని ఒక విషయం స్పష్టం చేసి వున్నారు. తమ వైఖరి కూడా మనకు ఎలానే ఈ సమస్య మానవికమైనదన్నీ, అలానే పరిష్కరించవలసినదన్ని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం ఆగస్టులో జరిగిన సింహళ పార్లమెంటు చర్చల్లో మానవికము కానటువంటి పద్ధతులు న్యాయము కావని, ఆచరణ యోగ్యము కావని స్పష్టం చేస్తూ సింహళ ప్రధాని ఈ సమస్య సజావుగా పరిష్కరించడం సాధ్యమౌతుందనీ ఆశించారు. సింహళం పట్ల భారత దేశానికి ఎంతో సద్భావ ముందన్న విషయం గుర్తించారు.

అసలు ఫలిత మేమి వుందంటే, సింహళ పౌరసత్వము పొందలేనివారు ఏ దేశానికీ చెందనివారుగా అయ్యారు. భారతీయ పౌరులుగా రిజిస్టరు అయితేతప్ప వీరు భారతీయులు కాలేరు. పారంతటు వారుగా భారతీయ పౌరసత్వానికి దరఖాస్తు పెట్టుకుంటే మన చట్టాల ప్రకారం రిజిస్ట్రేషనుకు అర్హులైతే మాత్రమే వారు మన పౌరులుగా అయ్యే వీలుంటుంది.

ఎకాబ్దాలుగా సింహళంలో నివసించడంరీత్యా ఆ ద్వీపం సౌభాగ్యానికి యెంతోసేవ చేసినవారు కావడం రీత్యా యీ ప్రజ వారు నిర్ణయించుకున్న ఆదేశంలో, వారు సాగించుకు అలవాటు పడిన జీవనం సాగించడానికి అధికారం సంపాదించారని మన అభిప్రాయం. ఇందులో మార్పు లేదు. అయితే వారిలో యెవరైనా తమంతట తాముగా భారత పౌరులు కాదలచుకుంటే సింహళంలో ఉన్న మన హైకమీషనర్‌కు దరఖాస్తు పెట్టుకోవచ్చు. మన పౌరసత్వ చట్టం ప్రకారం వారికి యోగ్యత వుంటే మన హైకమీషనర్ వారిని అలా రిజిస్టరు చేస్తారు. సింహళ అధికారులతో మనం జరిగిపిన చర్చ లన్నింటిలోనూ ఈవిషయం స్పష్టపరిచివున్నాము. సింహళంలో మన హైకమీషనర్ యిదిన్నీ, యితర విషయాలున్నూ సింహళాధికారులతో చర్చించేస్తూ వుండడం సహజం. ఢిల్లీలో సింహళ హైకమీషనర్ యిక్కడి మన అధికారులతో ఈ విషయమున్నూ, పరస్పర సంబంధమైన యితర విషయాలున్నూ కూడా చర్చించడం కద్దు. ఈ చర్చలు, సంప్రదింపులూ సాగుతూనే వున్నాయి. లోగడ కొత్త మార్పులంటూ ఏమీలేవు.

కాగా, మన వైఖరిలో కొంత సమాధానం వుంది. అంగీకారభావం వుంది. ఈ విషయంలో ప్రత్యక్షంగా సంబంధం వున్న సింహళ [illegible]

బీద విద్యార్థులకు స్కాలర్ షిప్పులు

విస్తరించడానికి కేంద్రం తీసుకున్న చర్యల వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 25—యూనియన్ ప్రభుత్వం [illegible] సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ తెలిపారు. [illegible] బీద విద్యార్థులకు సౌకర్యాలు [illegible] భారత ప్రభుత్వం [illegible] సమర్థించారు.

భారత ప్రభుత్వం సాంకేతిక విద్యార్థులకు ఇదివరకే పెక్కు స్కాలర్‌షిప్పులు మంజూరు చేసి ఆర్థిక సహాయం చేస్తున్నదని అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు :—

"ఉన్నత సాంకేతిక శిక్షణ సంస్థ లన్నిటిలోను మొదటి డిగ్రీ కోర్సు విద్యార్థులలో నూటికి 25 మందికి తలిదండ్రులు, రాబడి—పేటిసిబట్టి, నెలకు 75 రూపాయల స్కాలర్ షిప్పులు ఇవ్వబడుతాయి. ఈ పద్ధతి ఖరగ్‌పూర్, బొంబాయి నగరాలలో శిక్షణ సంస్థలలో ఇది వరకే అమలులో వుంది. మద్రాసు, కాన్పూర్ల లోని సంస్థలకు విస్తరింపబడుతుంది. ఈ ప్రాతిపదికపై ఖరగ్‌పూర్, బొంబాయి సంస్థలలో 490 మంది విద్యార్థులు స్కాలర్ షిప్పులు పొందుతున్నారు. ఢిల్లీలోని పాలిటెక్నిక్‌లోను, ధన్‌బాద్‌లోని ఇండియన్ స్కూలు ఆఫ్ మైన్స్ అండ్ అప్లైడ్ జియాలజీలోను మొదటి డిగ్రీ కోర్సులో 84 మందికి, డిప్లొమా కోర్సులో 24 మందికి స్కాలర్‌షిప్పులు ఇవ్వబడ్డాయి. ఇతర అఖిల భారత సాంకేతిక శిక్షణ సంస్థలలోను ఇలాటి సౌకర్యాలే కలిగింపబడ్డాయి.

"అదనంగా ఇంజనీరింగులోను, సాంకేతిక శిక్షణలోను పోస్ట్ గ్రాడ్యుయేట్‌లకు నూటికి 50 మందికి నెలకు 150 రూపాయల ప్రకారం స్కాలర్‌షిప్పులు ఇవ్వబడ్డాయి. ఈ పద్ధతిని ప్రస్తుతం పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులకు 300 స్కాలర్‌షిప్పులు ఇవ్వబడ్డాయి.

సాంకేతిక శిక్షణాలయాలలో తగినంత సిబ్బంది తగినంత పరికరాలు లేవన్న విషయాన్ని పార్లమెంట్ సభ్యులు ప్రభుత్వం దృష్టికి తేగా, సిబ్బంది హెచ్చింపుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొన్న వివిధ చర్యలను ప్రొఫెసర్ కబీర్ వివరించారు.

ప్రభుత్వానికి తారాసింగ్ హెచ్చరిక

గురుద్వారాల విషయమై జోక్యం కలిగించుకోరాదని

లూధియానా, నవంబర్ 25—శిఖ్ఖు గురుద్వారాల నిర్వహణ విషయంలో ప్రభుత్వం ఇంకా జోక్యం కలిగించుకొంటూ వుంటే, "చావో, బ్రతుకో" తేల్చుకొనే పోరాటం ప్రారంభించబడగలదని, అప్పుడు అది ప్రభుత్వంపై తుది పోరాటం కాగలదని అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ అన్నారు.

శిఖ్ఖు ప్రబంధక్ కమిటీ అధ్యక్షుని ఎన్నికలో పరాజయం పొందిన తర్వాత మాస్టర్ తారాసింగ్ బహిరంగ సభలో ప్రసంగించడం ఇదే మొదటిసారి. 45 సంవత్సరాల సేవ ఉపన్యసించిన ఈ సందర్భంలో శిఖ్ఖుల సమైక్యతావసరాన్ని ఆయన విశేషంగా నొక్కి వక్కాణించారు.

పెప్సు గురుద్వారా బోర్డుకు 25 మందిని లోగడ నామినేట్ చేసి, తిరిగి కొత్తగా 34 మందిని ప్రభుత్వం నామినేట్ చేసిందని చెప్పి, ఇది గురుద్వారా విషయంలో ప్రభుత్వం జోక్యం కలిగించుకోవడమే కాగలదని కూడా ఆయన అన్నారు. ఈ నామినేషన్‌లను ప్రభుత్వం ఉపసంహరించుకోనిపక్షంలో శిఖ్ఖులు ఆందోళన ప్రారంభించక తప్పదని కూడా ఆయన అన్నారు.

దొంగ సంతకాలతో ప్యాస్‌పోర్టులు

మద్రాసు నుంచి లండన్ వెళ్లిన ప్రయాణీకుల అరెస్టు

మద్రాసు, నవంబర్ 25 - తూర్పుపంజాబ్‌కు చెందిన జియాన్‌సింగ్, కిషన్‌సింగ్, భాగులాల్ గత 18 వ తేదీన ఫోర్జరీ చేసిన ప్యాస్‌పోర్టులతో లండన్‌కు బయలుదేరి వెళ్లగా, లండన్ విమానాశ్రయం అధికారులు 20 వ తేదీన వారు ముగ్గురినీ తిరిగి ఢిల్లీకి పంపగా, వారు 22 వ తేదీన ఢిల్లీ చేరారు. వారి ముగ్గురినీ ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముద్దాయిలు ముగ్గురినీ మద్రాసుకు తీసుకొని రావడానికి, కేసును మద్రాసుకు మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి.

రాజస్థాన్ సోషలిస్టుల సత్యాగ్రహ ఉద్యమం

హైదరాబాద్, నవంబర్ 24—డిసెంబర్ 1 వ తేదీ నుంచి శాసనోల్లంఘన ఉద్యమం ప్రారంభించడానికి ఇండియా సోషలిస్టు పార్టీ యొక్క రాజస్థాన్ శాఖకు అనుమతి యిచ్చింది. ఈ సత్యాగ్రహం ప్రారంభించే కాలానికి సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ మధులిమాయే రాజస్థాన్ వెడతారు.

పార్లమెంటు బుధవారం ఉదయం 9—35 నిముషాలకు [illegible] సంభవించింది.

[illegible]

ప్రణాళిక చివరదశలో ఉక్కు ఉత్పత్తి, విక్రయం

కొత్త ఫ్యాక్టరీల నిర్మాణంలో లోకసభ విమర్శలపై మంత్రి శ్రీ స్వర్ణసింగ్ హామీ

(మన ఏజెంట్) న్యూఢిల్లీ, నవంబర్ 26—

నేడు లోక సభలో హిందూస్థాన్ ఉక్కు కంపెనీ వార్షిక నివేదికపై ప్రత్యేకంగా జరిగిన చర్చలో ప్రభుత్వపరంగా నెలకొల్పుతున్న మూడు ఉక్కు ఫ్యాక్టరీల నిర్మాణాన్ని గురించి నిశితమైన విమర్శలు జరిగాయి.

ఉక్కు, గనులు శాఖా మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ ఈ చర్చలో జోక్యం కలిగించుకొని నిరాశ చెందవలసిన అవసరం ఏమాత్రం లేదని, బ్రహ్మాండమైన ఫ్యాక్టరీల నిర్మాణంలో అనివార్యాలు తప్పవని అని, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక చివరి సంవత్సరానికి దేశంలో తగినంతగా ఉక్కు ఉత్పత్తి, విక్రయం కూడా సంభవం కాగలదని హామీ యిచ్చారు.

ప్రజా-సోషలిస్టు సభ్యుడు శ్రీ నాథ్‌పాయ్ ఈ చర్చను ప్రారంభిస్తూ పార్లమెంటు సభ్యులతో ఏర్పడిన కమిటీ ఒకటి, నిపుణుల సహాయంతో ఈ ఉక్కు ఫ్యాక్టరీల నిర్మాణపు వ్యవహారాన్ని సమగ్రంగా దర్యాప్తు చేయించాలని కోరారు. ఈ ఫ్యాక్టరీలను నెలకొల్పిన ధోరణి చూడగా, "దూరదృష్టి లోపం, తారుమారు వ్యవహారాలు, శ్రద్ధ లేకపోవడం, ముందుగా క్రమమైన యోజనలు లేకపోవడం" స్పష్టంగా కానవస్తున్నదని అన్నారు.

ఫ్యాక్టరీల నిర్మాణానికి అదిలో అంచనా వేసిన ఖర్చులకు, చివరకు జరిగిన ఖర్చులకు మధ్య గల వ్యత్యాసాలను గురించి శ్రీ పాయ్ ఉదాహరిస్తూ సోవియెట్ రష్యాలో ఆరు నెలలోను, అమెరికాలో ఎనిమిది నుంచి పది నెలలోను ఫ్యాక్టరీలను నెలకొల్పుతూవుండగా ఇండియాలో అయిదు సంవత్సరాలు పట్టడానికి కారణ మేమిటని ప్రశ్నించారు. చైనాలో ఉక్కు ఉత్పత్తిని సాలుకు 50 నుంచి నూరు లక్షల టన్నులకు పెంచారని, ఒక్కొక్క రోజు ఆలస్యానికి దేశానికి 12 నుంచి 15 లక్షల రూపాయల వరకు నష్టం సంభవిస్తున్నదని చెప్పారు.

ప్రతి ఫ్యాక్టరీలోను విపరీతమైన జీతాలకు సలహాదారులను నియమించడాన్ని కూడా విమర్శించారు. ఇంతగా ఆలస్యం, ఖర్చులు జరిగినప్పటికి 300 నుంచి 400 మంది వరకు విదేశ నిపుణుల సహాయం లేకుండా ఈ ఫ్యాక్టరీలను భారతీయులే నిర్వహించగలరన్న నమ్మకం కూడా కనిపించడంలేదు.

ఫ్యాక్టరీల నిర్మాణంలో ఆలస్యం, అంచనాలలో తేడాలు, కంట్రాక్టుల ఇవ్వడంలో వగైరాలను గురించి చర్చలో పాల్గొన్న సభ్యులు నిశితంగా విమర్శలు చేశారు. ఈ మూడు ఫ్యాక్టరీలకు విడివిడిగా బోర్డులు, దేశం మొత్తానికి ఉక్కు ఉత్పత్తి, నష్టయి బోర్డు ఏర్పడాలని కూడా వీరు సూచించారు.

శ్రీ మొరార్కా మాట్లాడుతూ ఈ ఫ్యాక్టరీలలో కొన్ని కంట్రాక్టులు సలహాదారులుగా వున్న కంపెనీల వారికే ఇచ్చారని, సలహాదారుల వల్లనే అంచనాలు పెరిగాయి, నిర్మాణపు స్థలాల మార్పు వగైరాలు జరిగినవని, వీనివల్ల ఖర్చులు హెచ్చిపోయినవని ఇలాంటి నష్టాలన్నింటిని దర్యాప్తు చేయాలని కోరారు. శ్రీ ఎన్. జి. రంగా గారు ప్రస్తుతం దేశం విశ్వాసం సన్నగిల్లుతున్నదని, సోవియెట్ రష్యా ధైర్యంగా ఇండియాలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించినప్పుడు, ఇప్పటి అభ్యున్నతి కూడా సాధ్యమేదీ కాదని అన్నారు. భవిష్యత్తులో విదేశీయులమీద ఆధారపడి వుండడంకంటె, భారతీయులకు అన్ని రకాల తర్ఫీదు యివ్వడం మంచిదని చెప్పారు.

శ్రీ జి. డి. సోమాని, ఈ ఉక్కు ఫ్యాక్టరీలలో వాటాలు కొనే అవకాశం ప్రజలకు ఇవ్వాలని, ఫ్యాక్టరీలకు మరికొన్ని ఏర్పాట్లు పామూలు వ్యాపార పద్ధతులలోనే జరిపించాలని కోరారు. శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్, బ్రహ్మాండమైన ఫ్యాక్టరీల నిర్మాణం కంటె, చైనాను నమూనాగా తీసుకొని చిన్న ఫ్యాక్టరీల ఏర్పాటుకు ప్రయత్నించాలని కోరారు. ఈ ఫ్యాక్టరీల కంట్రాక్టుల వగైరాల విషయంలో ప్రభుత్వం ఒకేరకమైన విధానాలను అవలంబించలేదని అన్నారు.

ఇంతలో గనులు, ఉక్కు శాఖామంత్రి సర్దార్ స్వర్ణసింగ్ చర్చలో జోక్యం కలిగించుకొని, ఉక్కు ఫ్యాక్టరీల నిర్మాణం అవసరమైంగా జరుగుతున్నదనే అభిప్రాయాన్ని కలిగించడానికి కొందరు సభ్యులు ప్రయత్నించడం శోచనీయమని చెప్పారు. అయితే నిర్మాణంలో వున్న ఫ్యాక్టరీలను మూడి విమర్శించేవారు ఇందుకు వ్యతిరేకమైన భావాలను వ్యక్తం చేస్తున్నారని అన్నారు. బ్రహ్మాండమైన ఫ్యాక్టరీల నిర్మాణం ఇతర దేశాలలో ఇంత జోరుగా ఒకేసారి జరగలేదనేది సభ్యులు గుర్తుంచుకోవాలని అన్నారు.

రూర్కెలాలో 45,000 మంది, భిలాయ్‌లో 60,000 మంది, దుర్గాపూర్‌లో 25,000 మంది పని చేస్తున్నారని, భిలాయ్, రూర్కెలా ఫ్యాక్టరీలకు కావలసిన యంత్రాలలో మూడింట రెండు వంతులు ఫ్యాక్టరీ స్థలానికి చేరినవని, ఉక్కు ఉత్పత్తికి అవసరమైన ప్రాథమిక ఏర్పాట్లు రూర్కెలాలోను, భిలాయ్‌లోను దాదాపు పూర్తయినవని వివరించారు. వచ్చే సంవత్సరంలోనే ఈ ఫ్యాక్టరీలలో ఉత్పత్తి ప్రారంభించవచ్చునని, వచ్చే రెండు సంవత్సరాలలోను వీనికి అనువుగా పెక్కు ఇంజనీరింగ్ కంపెనీలు ఏర్పడగలవని అన్నారు. మొత్తంమీద ద్వితీయ ప్రణాళిక చివరకు ఈ ఫ్యాక్టరీలలో ఉత్పత్తి, ఉక్కు విక్రయం జరుగుతుందని అన్నారు.

ఈ ఫ్యాక్టరీలను నడపడానికి ఈమధ్యనే శిక్షణ పొందిన యువకులు కొందరు మాత్రమే కలరని, అనుభవజ్ఞులను పొందేవరకు కొంతకాలం విదేశ నిపుణుల సహాయం పొందక తప్పదన్నారు. అయితే వందలకొలదీ ఇంజనీర్లను ముందుగా ఇండియాలోను, ఆ తరువాత విదేశాలలోను తర్ఫీదుకు పంపుతున్నామని అన్నారు.

ఫ్యాక్టరీల నిర్మాణాల అంచనాలలో కూడా పెద్దగా వచ్చిన మార్పులు లేవని, ఏవైనా మార్పులు వుంటే, అవి ధరలలో వచ్చిన మార్పుల వల్లనే సంభవించినవని అన్నారు. కంట్రాక్టుల విషయంలో కూడా పూర్తి శ్రద్ధ, జాగ్రత్త జరుగుతున్నవని చెప్పారు.

జర్మనీ నుంచి 32 మంది నిపుణులను 21 లక్షల రూపాయలతో, అంటే ఒక్కొక్కరికి నెలకు 5,000 రూపాయల చొప్పున ఖర్చుతో దిగుమతి చేశారని, ఈ నిపుణులు ఇండియా నిపుణులతో [illegible] శ్రీ పాయ్ చేసిన విమర్శకు మంత్రి శ్రీ స్వర్ణసింగ్ సమాధానం చెబుతూ ఉక్కు ఫ్యాక్టరీలలో చాలా క్లిష్టమైన, నైపుణ్యం అవసరమైన పనులకు గాను ఈ నిపుణులను రప్పించడం జరిగిందని అన్నారు. రష్యా లేదా పశ్చిమ జర్మనీ నుంచి నిపుణులను రప్పించినప్పుడు, వారికి ఇండియాలోని వేతనాలు ఇవ్వడం వీలుపడదని, ఆయా దేశాలలోని వేతనాలు యివ్వవలసి వుంటుందని అన్నారు. సామాన్యులుగా ఏ విదేశీయుని రప్పించినా, సాలుకు 3000 రూపాయలు కనీసపు ఖర్చు కాగలదని కూడా ఆయన అన్నారు.

చివరకు శ్రీ నాథ్‌పాయ్ సమాధానం చెబుతూ మంత్రి సమాధానం నిరాశ కలిగించిందని, అన్ని విషయాలకూ ఆయన సమగ్రమైన సమాధానాలు చెప్పలేదని అన్నారు. సభ విషయాలను దర్యాప్తు చేయించాలన్నారు.

చివరకు దీనిపై ఎలాంటి వోటింగ్ జరగలేదు. సభ గురువారానికి వాయిదా పడింది.

తూర్పు పాకిస్థాన్ శరణార్థులకు పునరావాస సౌకర్యాల కల్పనకై పశ్చిమ బెంగాల్‌లో అభివృద్ధి చేయదలచిన బంజరు భూములను పరిశీలించడానికి ఇండియా వ్యవసాయ పరిశోధన కేంద్రానికి చెందిన నిపుణులు సోమవారం నుంచి పర్యటించనున్నారు.

గృహకృత్యములలో ఒళ్ళునొప్పిని తొలగించుకొని

ఆ "క్రుషన్-సౌఖ్యమును" అనుభవించండి

గృహకృత్యములందు మీరు అలసిపోవుచున్నా, [illegible] నొప్పికలుగు చున్నదా? ఇది మీ శరీర ప్రకృతిలో నొప్పి [illegible] ఆరోగ్యదాయకంగా [illegible] పెద్ద [illegible] పూర్తిగా తొలగించుకుండకపోతే [illegible] క్రుషన్ యొందలి ప్రకృతి [illegible], శరీర ప్రకృతియొక్క [illegible] రాఢిగాను [illegible] ఈ బాధల మూల కారణ [illegible] ఉత్సాహమైన, శాశ్వత గుణము కొరకు ప్రతి రోజూ క్రుషన్ సేవించుట ముఖ్యం. ఇదిపూర్తిగా సురక్షితమైన దివ్య అలవాటు కాగలదు.

క్రుషన్ కెమిస్టులందరివద్దను, అన్ని స్టోరులందును దొరుకును

B·I



S. S. "RAJULA" ఎస్. ఎస్. "రజూలా"

మద్రాసు – నాగపట్టణం – పెనాంగ్ – సింగపూరు

గ్యాసైన నౌక ప్రయాణముల వివరములు :

మద్రాసునుండి	నాగపట్టణంనుండి
15—12—1958	16—12—1958
9— 1—1959	10— 1—1959

బంకులతోను, పీతంగా బెర్తులతోను "భోజనముతో" గాని, "భోజనములేకుండ" గాని టిక్కెట్లు దొరకును. ప్రయాణపు డాక్యుమెంట్లు చూపించి సరాసరి కంపెనీ ఏజంట్లవద్ద టిక్కెట్లు కొనవచ్చును. అప్‌ కంట్రీ ప్రయాణీకుల సౌకర్యార్థం ఈ టిక్కెట్లు కంపెనీ ఏజంట్లచేకూడ రిజర్వు చేయబడును. అందుకుగాను ప్రయాణీకులు ముందుగా పూర్తి ప్యాసేజి రుసుము మనీఆర్డరు ద్వారాకాని, బ్యాంకు డ్రాఫ్టు ద్వారాకాని పంపవలెను, అట్టి సందర్భములలో ప్యాసేజి టిక్కెట్లు ప్రయాణం రోజుకు కనీసం మూడు రోజులు ముందుగా పూర్తి ప్రయాణం డాక్యుమెంట్లు చూపించి ఏజంట్ల ఆఫీసులో ప్రయాణీకులు తీసుకోవలెను.

పెనాంగు, పోర్టు స్వెట్టన్‌హామ్, సింగపూరులకు సరాసరిగాను, బాంగ్‌కాక్‌కు, ఆస్ట్రేలియన్ రేవులకు సింగపూరు వద్ద ట్రాన్‌షిప్‌మెంటుతోను సరుకులు అంగీకరించబడును.

ప్యాసేజి మరియు సరుకుల బుకింగ్సు గురించి మిగతా వివరములు దిగువ వారి నుండి తెలుసుకొనవచ్చును.

బిన్నీ అండ్ కో (మద్రాసు) లి॥ 7, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1. | మధుర కంపెనీ (ప) లి॥ ఫస్టు లైన్ బీచ్ రోడ్డు, నాగపట్టణం.

ఏజంట్లు : బ్రిటిష్ ఇండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ లిమిటెడ్.

మద్రాసు సిటీ మధ్యలో

హోటల్ ఎయిర్‌లైన్స్

మద్రాస్, మౌంట్‌రోడ్డు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసు ఎదురుగా

- మద్రాసునగరం మధ్యలో స్థాపింపబడి, అన్ని వ్యాపార సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయములకు, థియేటర్లకు, రైల్వే టర్మినస్సుకు మిక్కిలి దగ్గరగా వున్నది. నాటివద్దనే రవాణా వసతులు కలవు.
- హాయిగా సుఖప్రదమైన వసతి ఏర్పాట్లు—ఆనేక ఎయిర్ కండిషన్ రూములు—ప్రశస్తమైన భోజన సదుపాయములు కలవు.

టెలిఫోన్ : 84170



మీ టూత్‌బ్రష్ మీకు ఎలా ఉంటే బాగుంటుంది



- మీ పళ్ళవరస నంతటినీ అందుకునేట్టు
- పై [illegible] బాగా [illegible] బాగా చెయ్యబడింది
- తేలికగా శుభ్రపరచవచ్చు, తేలికగా పట్టుకోవచ్చు
- [illegible]

అందుకే మీరు వాడవలసిన టూత్ బ్రష్ ఆర్యన్—
30 సంవత్సరాలుగ మీరు టూత్ బ్రష్‌ల [illegible]
[illegible]

నిష్టప్రకారం తయారైన టూత్ బ్రష్

ఒక ఆర్యన్ బ్రష్ నేడే కొనండి!

బాగుగా శుభ్రపరుస్తుంది, చాలకాలం ఉపయోగిస్తుంది

[illegible]

పిం, జి. సహాని అండ్ కంపెనీ బొంబాయి ప్రైవేట్ లిమిటెడ్, పి. బి. నం 1956 మద్రాసు 1.

పనుచిగుళ్ళ బాధ మరియు దంతక్షయముల నివారణగురించి ఆశ్చర్యకరమైన వార్తలు

భారతదేశమందలి అన్ని ప్రాంతాలనుంచి అయాచితంగా వచ్చిన యోగ్యతా నిరూపక జాబులు

ఫోర్‌హన్స్ టూత్‌పేస్టుయొక్క అమోఘమైన విలువను బుజువు పరచుచున్నవి.

ఇటీవల జరిగిన ఫోర్‌హన్స్ మెరిసే చిరునవ్వు పోటీ కాలంలో భారతదేశమందలి అన్ని ప్రాంతాలనుంచి యోగ్యతానిరూపక జాబులు చాలా వచ్చినవి. అవి ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు పనుచిగుళ్ల బాధలను దంతక్షయమును ఎట్లు ఫలవంతంగా పోగొట్టినదో తెలిపియున్నవి.

ఈ స్వీయ గాధలను చదవండి!

"నేను 1889 లో జన్మించితిని, ఇప్పటికిన్ని నేను [illegible] ఫోర్‌హన్స్ టూత్ పేస్టును వాడుచున్నాను, ఇది పనుచిగుళ్లను ఆరోగ్యవంతముగాను గట్టిగాను మరియు [illegible]"

"నేను నిజంగా ఫోర్‌హన్స్‌కు కృతజ్ఞుడను [illegible]"

"నేను మొట్టమొదట ఫోర్‌హన్స్‌ను [illegible]"

ఫోర్‌హన్స్ టూత్ పేస్టు అమెరికాయందలి పింత ప్రసిద్ధమైన డాక్టర్ ఆర్. జె. ఫోర్‌హన్స్ చే తయారు చేయబడినది. [illegible]



ఫోర్‌హన్స్ మెరిసే తెల్లని పండ్లు మరియు ఆరోగ్యవంతమైన [illegible]

GEOFFREY MANNERS & CO.





జయా ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్,
Graphic 22

THE STANDARD ROLLING SHUTTERS & ENGINEERING WORKS
OPP. JAI HIND CINEMA, NEXT TO BYCULLA GOODS YARD, BOMBAY-12
Tel: 41424 Grams: ROLSHUTTER

మద్రాసు బ్రాంచి:
252/8, ఈవెనింగ్ బజార్,
మద్రాసు-3

600 కోట్లు

బేయర్ — టుగాన్‌తో మీ గృహమును కాపాడుకోండి

రేడియో

(నవంబర్ 28, శుక్రవారం)

విజయవాడ: 307.1 మీటర్లు

మద్రాసు (ఎ): 319.1 మీటర్లు

మద్రాసు (బి): 211.3 మీటర్లు

హైదరాబాద్ (ఎ): 405.4 మీటర్లు

హైదరాబాద్ (బి): 42.02 మీటర్లు

టెండరు నోటీసు

డివిజనల్ ఇంజనీర్, హైవేస్, విశాఖపట్నం—4.

శ్రీకాకుళం, విశాఖజిల్లాలలో పంటల విపత్తు

డిసెంబర్ 1 వ తేదీన అసెంబ్లీలో చర్చ

రాజ్యాంగ బద్ధంగా కమ్యూనిస్టుల పాలన

కేరళ ముఖ్యమంత్రినుంచి హామీని కోరుతూ కాంగ్రెసు అధ్యక్షుని లేఖ

(మన విలేఖరి) న్యూఢిల్లీ, నవంబర్ 26—

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యు. ఎన్. ఢేబర్, కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్‌నుంచి, ఆ రాష్ట్రంలో ఆయన పార్టీ అధికారానికి రావడానికి అవకాశం కల్పించిన ప్రజాస్వామ్య బద్ధమైన ఇండియా రాజ్యాంగం ఆశయాలను అక్షరాలా పాటించగల మని, గౌరవించగలమని ఆయన పార్టీనుంచి స్పష్టమైన హామీని కోరారు.

ఆంధ్ర యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్

పదవీ కాలం పొడిగించే బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

భూమి శిస్తుల సంస్కరణల కమిటీ

త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక సమర్పణ

జపాను, చైనా పద్ధతులలో వరిసాగు

న్యూఢిల్లీ, నవంబర్ 24—

నెల్లూరు విద్యార్థుల సమ్మె:

అడ్జర్నుమెంట్ తీర్మానం తోసివేత

బ్రిగేడియర్ జి. ఎస్. పాల్

కనీసపు వేతనాల చట్టం

ప్రెస్ కార్మికులకు వర్తింపచేయాలన్న వాదం త్రోసివేత

విశ్వవిద్యాలయాలలో మూడేళ్ల డిగ్రీ

రైల్వే ఆస్తుల రక్షణ

న్యూఢిల్లీ, నవంబర్ 24—

Printed and Published by A. Ramaswami Iyer B.A. B.L. at the 'Indian Express' Press, Express Estate, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao

వర్తక విభాగం

మద్రాసు రేట్లు

మద్రాసు, నవంబర్ 26—

	రూ. అ. పై.
	75 0-0
	115 10-0
	115 8-0
వెండి 100 తులాలు	193 0 0
	1 15 6

వేరుసెనగ గింజలు

531	163-00
	25/-
3% ఎస్. ఎస్. ఎ.	325.00
ఆముదం 500	120.00
కొబ్బరినూనె 37½	
ఎం. ఎ.	41.00
	40.00

సంపదార

(2 కన్ని)

	రూ. 107 00
	రూ. 107 00

బొంబాయి మార్కెట్

బొంబాయి నవంబర్ 26—

	రూ. అ. పై.
వెండి 100 తులాలు	189 11-0
వెండి 100 తులాలు	190-11-0
బంగారు	114-1-0
,,	113-14 0
	73- 4-0

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్కు, నవంబర్ 25—

నేటి క్లోజింగ్	....	36.20
నేటి ఓపెనింగ్	....	36.16

1958 నవంబర్ 27, గురువారం

విలంబినామ సంవత్సర కార్తీక బహుళ పాడ్యమి

సూ. ఉ. గం॥ 5-35
రోహిణి గం॥ 5-20
వర్జ్యం: ఉ॥ 8-34 నుండి 10-19 వరకు
రా॥ 11-23 గంటలనుండి 1-7 వరకు

వైస్-అడ్మిరల్ రామదాస్ కటారి

మద్రాసులో ఐ. ఎన్. ఎస్. అడయార్ తనిఖీకి రాక

మద్రాసు, నవంబర్ 24—

ఆగ్నేయ రైల్వే - టెండర్లు

Sealed tenders are invited for Tender No. PC/COS/863/IP/20/SHM/D of 58 for supply of Lever Box Self reversing with steel handle to IRS Drg. No. SA900-96 sets.

18-12-58

స్టోర్సు కంట్రోలర్.

ఆగ్నేయ రైల్వే - టెండర్లు

Sealed tenders are invited for Tender No. PC/COS/886/IP/18/SHM/D of 58 for supply of spikes steel round headed 5.1/4" x 3/4" B.G. to I.R.S. Drg. No. T018-31320 Nos. 263 Cwts.

18-12-58

స్టోర్సు కంట్రోలర్.

మద్రాసు-ఓడియన్ థియేటర్లో

ది టెన్ కమాండ్మెంట్స్

3.15, 2.52; 1.81; 1.07

28-11-58

ది ఈస్టర్న్ షిప్పింగ్ కార్పొరేషన్ లి.,

సైగాన్ - మద్రాసు సర్వీస్
టి.ఎస్.ఎస్. "స్టేట్ ఆఫ్ మద్రాస్"

29-11-58 ఉ. 6 గం.
30-11-58 ఉ. 6

41,
టెలిఫోన్ నం. 4972





నేడే విడుదల — మద్రాసు

28-11-58

రోజులు మారాయి

(తెలుగు)

నాగేశ్వరరావు, షావుకారు జానకి,

RITESHARP Pens

బొంబాయి 10

ఇప్పుడు నేను హాయిగా ఉన్నాను!



ఈనో కడుపులోని అస్వస్థతకు త్వరగా ఉపశమనము కలిగించును!



ఈనో 'ఫ్రూట్ సాల్ట్' నవోత్సాహమును కలిగించును!

(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

గజ్జి

(ECZEMA)

లిచ్చెన్సా



మీరే బుజువు చూచుకోండి

గుణవంతమైన క్లోరోఫిల్ గూడియున్న

గ్రీన్ కోలినోస్

టూత్ పేస్టు మీ పళ్లను బాగుగా శుభ్రపర్చును.

నోటి దుర్గంధము, దంతక్షయములు నాశనం కావడును.

Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD

U. 23-TEL

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 269
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: శుక్రవారం
28-11-1958

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 8 08234

కొత్తరకం పెట్రోలియం లాంతరు

న్యూఢిల్లీ, నవంబర్ 26—కిరోసిన్ నూనెకు బదులుగా పెట్రోలియం వాక్స్ మైనం తో వెలిగే ఒక లాంతరును హైదరాబాద్‌లోని రీజినల్ [illegible] లేబొరేటరీ తయారు చేస్తున్నది. బారౌని, గౌహతిలవద్ద నిర్మించబడుతున్న రెండు పెట్రోల్ శుద్ధి కర్మాగారాలలోను ఉత్పత్తి ప్రారంభం కాగానే పెట్రోలియం వాక్స్ ఎక్కువగా లభించగలదు గనుక, కిరోసిన్ నూనె ఉపయోగం తగ్గించి విదేశమారక ద్రవ్యం ఆదాచేసుకొనడానికి వీనివల్ల అవకాశం కలుగగలదని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది.

‘ఉస్మానియా యూనివర్సిటీ బిల్లు ప్రజాస్వామ్యానికి అనుగుణమే’

ప్రతిపక్ష సభ్యుల ఆరోపణలను ఖండిస్తూ అసెంబ్లీలో విద్యామంత్రి వివరణ

వైస్-ఛాన్సలర్ పదవులలో ప్రసిద్ధ విద్యావేత్తల నియామకానికి వీలుగా ఏర్పాట్లు

పునఃపరిశీలనార్థం జాయింట్ సెలెక్టు కమిటీకి బిల్లును పంపాలన్న సవరణల నిరాకరణ

(మా కార్యాలయం నుంచి) హైదరాబాద్, నవంబర్ 27—

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఉస్మానియా యూనివర్సిటీ బిల్లుపై మూడురోజులపాటు జరిగిన సాధారణ చర్చకు విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు నేడు సమాధానమిస్తూ ఆ బిల్లు ప్రజాస్వామ్య విరుద్ధమైనదని, అభ్యుదయ నిరోధకమని ప్రతిపక్షం సభ్యులు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.

విశ్వవిద్యాలయాలలో [illegible] శ్రీ పట్టాభి సీతారామారావుగారు [illegible] వేత్తలను [illegible] కొన్ని ప్రమాదాలు [illegible] [illegible]

ఈ బిల్లును పరిశీలనార్థం సెలెక్ట్ కమిటీకి పంపాలని కోరుతూ శ్రీ [illegible] గోపాలకృష్ణయ్య (స్వతంత్ర), శ్రీ [illegible] నరసింగరావు (సోషలిస్టు) గార్లు ప్రతిపాదించిన సవరణలను సభవారు నిరాకరించారు. ఈ రెండు సవరణలపై ఓటింగ్ [illegible] అనుకూలంగా 34 మంది సభ్యులు, ప్రతికూలంగా 78 మంది సభ్యులు ఓటు చేశారు.

[illegible]

రైతులకు ప్రధాని నెహ్రూ హితవు

స్థితిగతులను చక్కబరచుకోడానికి సహకార విధానమే మార్గమని వివరణ

శుక్రతాల్ (ఉత్తరప్రదేశ్), నవంబర్ 26—రైతులు తమ ఆర్థిక స్థితిగతులను చక్కబరచుకొని సౌభాగ్యాలతో కూడిన జీవితాన్ని నెరపాలంటే అందుకు వారు సహకార విధానాన్ని అనుసరించడం ఒక్కటే మార్గమని ప్రధాని నెహ్రూగారు నేడిక్కడ అభిప్రాయపడ్డారు.

కార్మికి 60 మైళ్ల దూరంలో వున్న ఈ గ్రామానికి శ్రీ నెహ్రూ మోటారు కారులో వస్తున్నప్పుడు దారిలో రోడ్డుకు రెండు ప్రక్కల గల గ్రామాల ప్రజలు గుంపులు గుంపులుగా వచ్చి ఆయనకు స్వాగతం చెప్పారు.

పండిట్ నెహ్రూ ఈ ప్రాంతంలోని గ్రామాల ప్రజలను కలుసుకొని ఇక్కడ [illegible] రాత్రి గడిపి [illegible]

[illegible] గ్రామంలో ప్రజలు వీధులలో వున్న [illegible] గౌరవాభిమానాలను ప్రదర్శించారు.

[illegible] ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ ఇంకా యిలా అన్నారు:

"తమ సమస్యలను ప్రభుత్వమే పరిష్కరించాలని [illegible] కార్యాన్ని రోజులు గడిపారు. [illegible] తమ సమస్యలను పరిష్కరించాలని వేచి వుండే ఈ [illegible]

"గ్రామీణ ప్రజలు ఆత్మవిశ్వాసంతో [illegible] ప్రతి రంగంలోను పరస్పర సహకార భావంతో కృషి చేయడం నేర్చుకోవాలి. వారు ముందు సహకార వ్యవసాయంతో ప్రారంభించడం మంచిది.

"చెరుకుతోటలు విస్తారంగా వున్న ఈ ప్రాంతంలో పంచదార ఫ్యాక్టరీలు సహకార సంఘాలచే నిర్వహించబడి, ఈ ఫ్యాక్టరీలవల్ల కలిగే లాభాన్ని రైతులు పొందాలని నేను కోరుతున్నాను. ఈ లాభాన్నంతను మధ్య దళారీలు పంచుకొని పోవడం నా కెంత మాత్రం యిష్టంలేదు. గ్రామీణ జీవనం నుంచి మధ్య దళారీలను పూర్తిగా పారద్రోలాలి. అయితే, ఈ విషయంలో గ్రామస్థులే స్వయంగా తగు చర్యలు తీసుకొని సహకార జీవన విధానాన్ని ప్రారంభించాలి.

"ప్రతి ఎకరాలోను పంట దిగుబడిని అభివృద్ధి చేయడానికి రైతులు పూనుకోవాలి.

పాలుసరి పద్ధతిలో అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణ

పాశ్చాత్య రాజ్యాల పథకానికి శ్రీ క్రుశ్చెవ్ తిరస్కృతి

లండన్, నవంబర్ 26— [illegible]

[illegible]

హిందీ భాషకు కొత్త నిర్వచనం

హైదరాబాద్, నవంబర్ 26— [illegible] "హిందీ అంటే [illegible] భారతీయ సంస్కృతి" [illegible]

[illegible]

గోదావరి నది వరద కట్టల అభివృద్ధి

దాదాపు 86 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు అయ్యే పథకాలకు బోర్డు ఆమోదం

శ్రీకాకుళం విశాఖ జిల్లాలలో 25 లక్షల వ్యయాని ఎస్టిమేట్లు సిద్ధం చేయడానికి ఏర్పాట్లు

హైదరాబాద్ నవంబర్ 26—

గోదావరి వరద కట్టలను అభివృద్ధిపరచడానికి దాదాపు 86 లక్షల రూపాయల సొమ్ము ఖర్చుకాగల పథకాలను ఆంధ్రప్రదేశ్ వరదల నివారణ సంఘంవారు మంజూరు చేశారు.

ఆ పథకాల వివరాలు ఇవి :—

1. అఖండ గోదావరి కుడిప్రక్క కట్టకు సంబంధించిన వరద కట్టలను 0/1 మైలు నుంచి 25/0 మైలు వరకు అభివృద్ధిపరచడం. ఈ పథకానికి 6.82 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

2. గౌతమి నది కుడివైపు కట్టను 0/0 మైలు నుంచి 48/0 మైలు వరకు అభివృద్ధి పరచడం. ఈ పథకానికి 21.33 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

3. గోదావరి నది ఎడమ కట్టను 0/0 మైలు నుంచి 39/6 మైలు వరకు అభివృద్ధిపరచడం.

4. వశిష్ఠ నది ఎడమ కట్టకు సంబంధించిన వరద కట్టను 1/4 మైలు నుంచి 56/6 మైలు వరకు అభివృద్ధిపరచడం. 5. వసిష్ఠ [illegible] నది కుడి కట్టకు సంబంధించిన వరద కట్టను 0/0 మైలు నుంచి 46/0 వ మైలు వరకు అభివృద్ధిపరచడం. ఈ పథకాలకు 13.05 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

6. పోలవరం లంక వద్ద కుడివైపు గట్టును 0/0 మైలు నుంచి 12/6 వ మైలు వరకు అభివృద్ధిపరచడం. 7. పోలవరం లంక ఉత్తరపు వైపు గట్టును 0/0 మైలు నుంచి 12/6 వ మైలు వరకు అభివృద్ధిపరచడం. ఈ పనులకు 4.26 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. 8. నైనవరం కట్టలకు సంబంధించిన వరద కట్టను అభివృద్ధిపరచడం. ఈ పథకానికి 4.60 లక్షల రూపాయల సొమ్ము ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

ఈ దిగువ పేర్కొనబడిన వరద కట్టలకు సంబంధించిన ఎస్టిమేట్లను సిద్ధంచేసి, పరిశీలనకు సమర్పించవలసిందిగా [illegible] ఇంజినీరును బోర్డు వారు కోరారు:

1. నాగావళి నది కుడివైపుల అవసరమైన [illegible] వరద కట్టలు పోయడం (రు. 9.7 లక్షలు), 2. ఆనకాపల్లి పిల్లి కాలువ ఎడమ వరద కట్ట పోయడం (రు. 1.70 లక్షలు), 3. కొండ నదికి ఇతర ప్రాంతాలలో వరద కట్టలు నిర్మించడం (రు. 37.000 లు), 4. ఆసకాపల్లి, యలమంచిలి పేటలలో శారద నదికి కొత్త వరద కట్టను పోయడం (రు. 9.54 లక్షలు), 5. ఏలేశ్వరం నది కుడివైపుల అవసరమైన చోట్ల వరద కట్టలను పోయడం (రు. 5.02 లక్షలు), 6. [illegible] నదికి [illegible] ప్రాంతాలలో వరద కట్టలను నిర్మించడం.

వరదల కంట్రోల్ బోర్డు సమావేశం గత సోమవారంనాడు ఇక్కడ ఇరిగేషన్ మంత్రి శ్రీ [illegible] నరసింగరావుగారి అధ్యక్షతను జరిగింది.

మరి 25 లక్షల రూపాయలకు పైగా ఖర్చు కాగల వరదల నివారణ పథకాలను [illegible] ఎస్టిమేట్లను తయారు చేయవలసిందిగా ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ ఇంజనీరును బోర్డు వారు కోరారు.

కేరళలో "మైనారిటీ స్కూళ్ళు"

అసెంబ్లీలో బిల్లుకు సవరణ ఆమోదం

తిరువనంతపురం, నవంబర్ 26—"మైనారిటీ స్కూళ్ళు" అనే కొత్త తరగతి స్కూళ్ళను [illegible]

భారత రాజ్యాంగం 30వ ఆర్టికల్ [illegible] మైనారిటీ వర్గాలు స్థాపించి నిర్వహించే [illegible] "మైనారిటీ స్కూళ్ళు" [illegible]

[illegible] ప్రభుత్వమే ప్రతిపాదించింది.

మద్రాసు, నవంబర్ 26—[illegible] 11 [illegible]

వైద్య శాస్త్ర బోధకులకు జీతాల హెచ్చింపు

అదనపు వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందట

న్యూఢిల్లీ, నవంబర్ 26—వైద్య శాస్త్ర బోధకుల జీతాలను పునర్విమర్శ [illegible] కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

వైద్య శాస్త్రంలో పరిశోధనలకు, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు అతి సమర్థులైన వారు రావడానికి [illegible] ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పై నిర్ణయం చేసింది.

[illegible]

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అంతంవరకు [illegible]

న్యూఢిల్లీ, నవంబర్ 26—ఈ నెల డిసెంబరు 5 వ తేదీ జరిగే సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా డబ్బు పోగు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్రమైన ఏర్పాట్లు చేశాయి. [illegible]

ఉత్తరప్రదేశ్ మంత్రి వర్గం:

పార్టీ సభ్యులతో ముఖ్యమంత్రి సంపూర్ణానంద్ సమావేశం

(ఆంధ్రప్రభ విలేకరి) లక్నో, నవంబర్ 26—

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంలో యిటీవల తొమ్మండుగురు మంత్రులు రాజీనామా యివ్వడానికి కారణభూతమైన పరిస్థితులను గురించి డాక్టర్ సంపూర్ణానంద్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభ్యులకు వివరించి తనపట్ల విశ్వాసం ప్రకటించవలసినదిగా కోరగలరని తెలుస్తున్నది.

పార్టీ సమావేశం నవంబర్ 30వ తేదీన జరుగగలదని, పార్టీ డాక్టర్ సంపూర్ణానంద్‌ను [illegible]

తన ప్రభుత్వం [illegible] పార్టీలో [illegible]

మంత్రి శ్రీ చరణ్ సింగ్ ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా [illegible]

రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీయే ధిక్కరిస్తున్నదట

కాంగ్రెస్ అధ్యక్షునికి జవాబులో కేరళ ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ ఆరోపణ

[illegible], నవంబర్ 26—

కాంగ్రెస్ పార్టీ మాత్రమే పరిపాలన కొనసాగించేందుకై విశ్వ ప్రయత్నాలు చేయడంద్వారా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలనే అతిక్రమించిందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ నేడు ఆరోపించాడు.

[illegible]

కేరళలో 1957 లో మా (కమ్యూనిస్టు) పార్టీ పూర్తి మెజారిటీ సాధించినందువల్లనే ఆ [illegible] అవకాశం లేకపోయింది. [illegible]

భారతరాజ్యాంగం ప్రాథమిక సూత్రాలను [illegible]

[illegible]

(మిగిలినది 2 వ పేజీలో)

పశ్చిమ కృష్ణా జిల్లా కాంగ్రెస్ వ్యవహారాలు

పరిశీలననిమిత్తం కాంగ్రెస్ అధ్యక్షుని పదువున విజయవాడకు శ్రీ దండావతే ఆగమనం

విజయవాడ, నవంబర్ 28—అఖిలభారత కాంగ్రెస్ ప్రాంతీయ ప్రతినిధి శ్రీ దండావతే [illegible] కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. దేబర్ [illegible]

[illegible]

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు కృష్ణాజిల్లా కాంగ్రెస్ [illegible]

[illegible]

(తరువాయి 6 వ పేజీలో)

పటాస్కర్ అవార్డ్ బిల్లు

ఆంధ్రప్రదేశ్ మద్రాస్ ప్రభుత్వాలు త్వరలో తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తాయట

[illegible], నవంబర్ 26—[illegible]

[illegible]

సౌజన్యతకు సాటి లేనిది…

కార్ల్‌టన్స్ గోల్డ్ సీల్

మధ్య ఆకుపచ్చ గుర్తుగల క్రొత్త ప్యాకెట్

పూర్తి ఘాటు

10 గల ప్యాకెట్టు 30 నయా పైసలు
50 సిగరెట్లు రూ॥ 1-50

నేషనల్ టొబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి ప్రొడక్ట్

GS-12 TE

సెలెక్టు—మద్రాసు
నేడు, ప్రతిరోజు
మ. 2. సా. 6, రా. 9-45 గం. కు.
సారథి ఫిలిమ్స్‌వారి
రోజులు మారాయి
(కొత్త ప్రతి) — (తెలుగు)
తారాగణం: నాగేశ్వరరావు, షావుకారు జానకి, సి. ఎస్. ఆర్, రేలంగి, [illegible] ముఖ్యపాత్రలు.

మా టెలిఫోన్ నం.
72247
గమనించండి
చంద్రా ఎలక్ట్రిక్ వర్క్సు,
20, పాత వాలాయుద్దీన్ వీధి,
[illegible], మద్రాసు-4
సైజు అలంకరణలలోను, వివాహ దీపాలంకరణలలోను నిపుణులు.

ఆగ్నేయ రైల్వే
అమ్మకం నోటీసు

ఇందుమూలముగా తెలియజేయునది యేమనగా 25—8—58 తేదీన విశాఖపట్నం డివిజనల్ జాడిషల్ ॥ క్లాసు మెజిస్ట్రేటుగారివద్ద కోర్టునుంచి [illegible] క్లెయిము చేయబడకుండా విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో పడియున్న దిగువ సామానులు బహిరంగవేలం వేయబడును. 1—12—58 సోమవారం ఉ. 10 గంటలకు విశాఖపట్నం రైల్వే స్టేషన్ [illegible] ఆవరణలో అమ్మబడును.

పాట పెట్టదలచినవారు వేలంపు సమయంలో హాజరు కావలసిందిగా కోరబడుతున్నారు. వేలం షరతులు, నిబంధనలు విశాఖపట్నం రైల్వే స్టేషన్ మాస్టరు నుంచి తెలుసుకోవచ్చును.

వేలంలో అమ్మబడు సామానులు: (1) ట్రాన్సు టాప్ హెడ్ 1, (2) ఐరన్‌వాయిస్ (చెక్కలు) 2, (3) 23¾ శేర్ల తూకంగల ఒక గోనె సంచి, ఏక సంచులు, (4) కొత్త [illegible] 10, (5) 28 ప్యాకెట్లు [illegible], (6) 5½ శేర్ల తూకంగల ఒక చిన్న సంచి [illegible], (7) ఎండు ఆకుల [illegible], (8) 3½ బస్తాల కందిపప్పు, (9) 4½ బస్తాల కందిపప్పు, (10) 2 మ. 28 శేర్ల తూకంగల 2¼ బస్తాల గోధుమలు, (11) [illegible] 1, (12) 2 మ. 22 శేర్ల తూకంగల 2 బస్తాల గోధుమలు, (13) [illegible] 1, (14) [illegible] ఎండు ఆకులు, (15) 13 [illegible] పెట్టెలు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్

సంగ్రహ ప్రకటనలు

ఎలెక్ట్రికల్ సామానులు

ఎలెక్ట్రికల్ సామానులలో ఏది కావలసినా మా వద్ద సరసమైన ధరలకు దొరుకును.
శ్రీ అంబాళ్ ఎలెక్ట్రికల్స్,
216, చైనాబజార్, మద్రాసు—1.

ఏజంట్లు కావలెను

సినిమా తారలు, [illegible] అమ్ముటకు [illegible] కావలెను. నమూనాలు ఉచితం. 8 న. పై. స్టాంపులతో దరఖాస్తులు పంపండి. సినిమా తారల ఒరిజినల్ ఫోటోలు కూడా లభించును. పెద్ద సైజు డజను రు. 4/—లు; చిన్న సైజు రు. 2/—.
[illegible] స్టూడియో, [illegible], విజయవాడ—2.

వేలం నోటీసు

కోడూరు [illegible] కో—ఆపరేటివ్ సొసైటీ (లిక్విడేషన్) యొక్క [illegible] ఆస్తి [illegible] 14—12—58 వ తేదీ ఉ. 12 గంటలకు [illegible] బహిరంగ వేలం వేయబడును. [illegible]
[illegible] కో—ఆపరేటివ్ సొసైటీ, [illegible]

టెండరు నోటీసు

[illegible] పంచాయితీ
[illegible] 6—12—58 తేదీ సా. 4 గంటలలోపల [illegible] 6—12—58 తేదీ సా. 5 గంటలకు [illegible] తెలుసుకోవచ్చును.
[illegible] పంచాయితీ ఆఫీసు భవనపు రిపేరు పనులు — ఎస్టిమేటు మొత్తం రు. 3,400
డిపాజిట్టు రు. 170
(సం) ఆర్. వెంకటేశ్వర్లు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, [illegible] పంచాయితీ.

ఆంధ్రప్రభ
1958 నవంబర్ 28 శుక్రవారం

కమ్యూనిస్టుల వైఖరి

ప్రపంచం మొత్తంమీద పార్లమెంటరీ సంప్రదాయానుసారమైన ప్రజాస్వామ్య పరిపాలనా విధానాన్ని జయప్రదంగా అమలు జరుపుతున్న రాజ్యాలన్నిటిలో 38 కోట్ల జనాభా గల ఇండియా అంతటి పెద్దది మరొకటి లేదు.

కోట్లకొలది జనసంఖ్య గల దేశం కావడమే కాక, ప్రపంచంలోని కొన్ని స్వతంత్ర రాజ్యాల కంటె పెద్దవైన 11 రాష్ట్రాలు, పలుభాషలు, పెక్కు మతాలు, భిన్న ఆచార వ్యవహారాలు గల ప్రజలతో ఇండియా, ఇందుమించు ఒక ఖండమేనని చెప్పవచ్చు. ఇంత జనాభాతో, ఇంతటి వైవిధ్యంతో ఇండియాలో ప్రజాస్వామ్య పరిపాలనా విధానం సక్రమంగా, సంప్రదాయబద్ధంగా కొనసాగడం పాశ్చాత్య దేశాలలోని ప్రజాస్వామ్యవాదులకే ఆశ్చర్యం కలగజేసింది.

ఇండియాతోపాటు స్వతంత్ర రాజ్యంగా రూపొందిన పాకిస్తాన్‌లో ఇంతవరకు ఒక్కమారైనా ఎన్నికలు జరగకపోగా, సార్వజనీన వోటింగు హక్కులతో ఇండియా ఇప్పటికప్పుడే రెండుసార్లు ఎన్నికలను నిర్వహించింది. అంతేకాదు; పాకిస్తాన్‌తో సహా ఇండియా చుట్టుప్రక్కలనున్న పెక్కు దేశాలలో ప్రజాస్వామ్య పరిపాలనకు స్వస్తి చెప్పబడి, సైనిక నియంతృత్వాలు తలలెత్తుతుండగా మొత్తం ఆసియాకు భారతదేశమే ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు పట్టుకొమ్మగా నిలవజాలినందుకు విజ్ఞప్రపంచం హర్షిస్తున్నది.

ఇండియాలో గల రాజకీయ పక్షాలన్నిటిలో ప్రథమ స్థానాన్ని ఆక్రమించి, కేంద్రంలోనూ, 13 రాష్ట్రాలలోను పరిపాలనను నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీకి, దాని నాయకులకు ప్రజాస్వామ్య సూత్రాలలో, పార్లమెంటరీ సంప్రదాయాలపట్ల గల అచంచల విశ్వాసమే ఇండియాలో ప్రజాస్వామ్యం పదేళ్ళలోపల ఇంత చక్కగా వేరూనడానికి ముఖ్య కారణం.

కేంద్రంలో నేమి, మొత్తం పదునాలుగు రాష్ట్రాలకుగాను 13 రాష్ట్రాలలో నేమి, కాంగ్రెస్ పక్షమే అధికారం వహించినా, కాంగ్రెస్ వ్యతిరేక పక్షమైన కమ్యూనిస్టు పార్టీ ఒక్క కేరళలో అధికారం చేపట్టడమే కాక, ఇంతకాలం అది మన గద్దెం కూడా ప్రజాస్వామ్య సిద్ధాంతాలపై కాంగ్రెస్ పార్టీకి గల గాఢాభిమానానికే ప్రబల నిదర్శనం.

కాగా, కాంగ్రెస్ ఏకపక్ష పరిపాలనను కొనసాగించే సంకల్పంతో భారత రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలను ఉల్లంఘిస్తున్నదని కాంగ్రెస్ అధ్యక్షుని లేఖకు సమాధానంగా కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ఆరోపించడం కంటె విపరీతం ఉండబోదు.

కమ్యూనిస్టులకు ప్రజాస్వామ్య సూత్రాలపై ఆదినుంచి చుక్కెదురే అయినా, అమృతసర్ మహాసభ తీర్మానానంతరం భారత కమ్యూనిస్టుపార్టీ వైఖరిలో వచ్చిన మార్పు నిజమేనని దేశం ఊహించింది. ప్రజాస్వామ్యంలో, భారత రాజ్యాంగంలో వారు ప్రకటించిన విశ్వాసం చిత్తశుద్ధిపూర్వకమైనదని కాంగ్రెస్, తదితర రాజకీయ పక్షాలవారు భ్రమ చెందారు.

కమ్యూనిస్టు ప్రభుత్వాధికారం క్రింద కేరళ రాష్ట్రంలో ఇటీవల జరిగిన శోచనీయమైన సంఘటనలను బట్టి కమ్యూనిస్టు పార్టీ వైఖరిలో వచ్చిన మార్పును గురించి ప్రజలు చేసిన ఊహా భ్రమ తప్ప నిజం కాదని, ప్రజాస్వామ్య సిద్ధాంతాలలో కమ్యూనిస్టుల విశ్వాసం చర్మ గతం కూడా కాదని రుజువు అయింది.

తమకు ప్రతికూలమైన రాజకీయ పక్షాలపట్ల కేరళ కమ్యూనిస్టుపార్టీ అవలంబించిన విధానాలు, ప్రజలలో కాంగ్రెస్ అనుయాయులపై పరోక్షంగా, ప్రత్యక్షంగా కూడా కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రయోగించిన ఛద్మోపాయాలు, ప్రభుత్వోద్యోగులలో, విశేషించి పోలీసుశాఖలో వారు ప్రవేశపెట్టిన పార్టీ పక్షపాతాలు, కాంగ్రెసు మొదలైన ప్రతిపక్షాలను అణచివేయడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగ పరచడం వంటి అక్రమ విధానాలవల్ల కేరళ రాష్ట్ర ప్రజలలో శాంతి, భద్రతలు సడలిపోయాయి.

అందుచేతనే, దీర్ఘకాలం ఓపిక పట్టిన మీదట కాంగ్రెస్ కార్యవర్గం చివరకు కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వ విధానాలపట్ల ఆందోళనను వెల్లడిస్తూ తీర్మానం చేయడం జరిగింది. అయినా కూడా, కేరళ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొనకపోవడం శోచనీయం.

కమ్యూనిస్టులకు ప్రజాస్వామ్యంపై గల ప్రేమ సవతి తల్లి ప్రేమకు సమానమేనని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ సమాధానం వల్ల తేలుతున్నది.

నార్వే ప్రధాని గెర్హార్డ్‌సన్
నవంబర్ 2 వ తేదీన ఢిల్లీకి రాక

న్యూఢిల్లీ, నవంబర్ 25—నార్వే ప్రధానమంత్రి జనాబ్ గెర్హార్డ్‌సన్ (శ్రీమతి గెర్హార్డ్‌సన్‌తో కలిసి) నవంబర్ 27 న న్యూఢిల్లీ వస్తారు. ప్రధాని మంత్రి వెంట నార్వే విదేశాంగ మంత్రి హల్వార్డ్ లాంగ్ (శ్రీమతి లాంగ్ కూడా) వస్తారు. వారు ఢిల్లీలో నవంబర్ 30 వరకు వుంటారు. డిసెంబర్ 1 న ఢిల్లీ నుంచి బయలుదేరి ఆయా ప్రాంతాలను సందర్శిస్తారు. వారు ముఖ్యంగా కేరళలో ఇండియా, నార్వేలు కలిసి నిర్వహిస్తున్న ప్రాజెక్టులను చూస్తారు. ఈ బృందం బొంబాయి నుంచి డిసెంబర్ 11న బయలుదేరుతుంది.

నృత్య, నాటక, సంగీత కళలలో శిక్షణ తరగతులు
ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చెయ్యడానికి ప్రయత్నం

రాజమహేంద్రవరం, నవంబర్ 25—ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ వి. ఆర్. కృష్ణగారు యిక్కడికి వచ్చిన సందర్భంలో 21 వ స్థానిక రాఘవ కళా సమితిలో ఏర్పాటైన నాటక సమాజాల—సంగీత—నృత్య—నాటక కళాకారుల సమావేశం జరిగింది.

కృష్ణగారు మాట్లాడుతూ జనవరి 1 నుంచి ఫిబ్రవరి 24 వరకూ హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ థియేటర్ ఉత్సవం జరుగుతుందని ఈ సందర్భంలోనే హైదరాబాద్‌లో ఫిబ్రవరి 5 నుంచి 24 వరకూ సంగీత—నృత్య—నాటక నాటకల పోటీలు ఏర్పాటు చేయబడుతున్నవని నాటక కళా పరిషత్తు ద్వారా ఈ పోటీలు జరిపించడానికి ఏర్పాట్లు జరుగుతున్నవని చెప్పారు.

ఈ పోటీలు ఆంధ్రప్రదేశ్ అంతటా మండలాలుగా విభజించి ఆ మండల సంఘాల ద్వారా పోటీలు నిర్వహించటానికి ఏర్పాట్లు చేస్తున్నామని మండలాలనుంచి మొత్తం 6 నాటకాలు, తొమ్మిది ఏకాంకికలు ఎన్నిక చేయబడతాయని అన్నారు.

సంగీతాది లలిత ప్రదర్శనలు కేంద్రమునకు సెలక్ట్ చేయబడతాయి.

ఈ నాట్యసంఘం అధ్వర్యాన ఏప్రిల్ 1 నుంచి జూన్ ఆఖరు వరకూ నృత్య, నాటక, సంగీతాది విషయాలలో శిక్షణ నివ్వడానికి ఒక కోర్సు నిర్వహించబడుతుందని దీనిలో సుమారు 40 మంది చేరగలరని [illegible] అన్నారు.

ఇరిగేషన్ మంత్రి

హైదరాబాద్, నవంబర్ 26—ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు ఈ నెల 30 వ తేదీన నల్గొండ వెళ్ళి అదే రోజున [illegible] తిరిగి హైదరాబాద్ వస్తారు.



భిన్నదృక్పథాలు

"పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని గురించి మీ అభిప్రాయాలకు, దానినిగురించి ఇంతవరకు అందరకుతెలిసి ప్రచారంలో వున్న సంప్రదాయాలకు చాలా భేదం వున్నది"—శ్రీ నంబూద్రిపాద్‌కు శ్రీ ఢెబర్ లేఖ

జాతి ప్రాంతాల చట్టం ప్రతిఘటన
దక్షిణాఫ్రికా భారతీయుల నిర్ణయం

డర్బన్, నవంబర్ 25—దక్షిణాఫ్రికాలోని వేర్వేరు జాతుల ప్రజలకు వ్యాపార స్థలాలను, నివాస స్థలాలను వేరు వేరుగా ఏర్పాటు చెయ్యడానికి ఉద్దేశించబడిన జాతి ప్రాంతాల చట్టం అమలు జరపడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం తీసుకొనే చర్యలను అక్కడి భారతీయులు ప్రతిఘటించే ఏర్పాట్లు చెయ్యడానికి నేటాల్ భారతీయ కాంగ్రెస్ నిర్ణయించింది.

డర్బన్‌లో అమలు జరపడానికి తలపెట్టబడిన జాతి ప్రాంతాల చట్టాన్ని ఉపసంహరించవలసిందిగా కోరుతూ పార్లమెంటుకు ఒక అర్జీని పంపడానికి కాంగ్రెస్ నిర్ణయించింది.

డర్బన్‌లో జాతి ప్రాంతాల చట్టం ప్రకారం జరిగితే సుమారు కొన్ని వేలమంది [illegible] అక్కడి భారతీయులు ఎక్కువమంది [illegible] వుంటారు.

స్వతంత్ర అల్జీరియా ప్రభుత్వంతో ట్యునీసియా విభేదాలు

కయిరో, నవంబర్ 24— కయిరోలోని స్వతంత్ర అల్జీరియన్ ప్రభుత్వానికి, ట్యునీసియా ప్రెసిడెంట్ బౌర్గిబాకు మధ్య అభిప్రాయభేదం తీవ్రతరం మౌతున్నట్లు నేడిక్కడ అభిజ్ఞవర్గాలు పేర్కొన్నవి.

స్వతంత్ర అల్జీరియన్ ప్రభుత్వాన్ని బౌర్గిబా ఆశించినట్లు ట్యునీసియాలో కాక కయిరోలో నెలకొల్పడమే విభేదానికి కారణమని చెబుతున్నారు.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు, బౌర్గిబాకు సంబంధాలు బెడిసికొట్టినవని అభిజ్ఞవర్గాలవారు [illegible], ట్యునీసియా సరిహద్దు ప్రాంతంలో అల్జీరియన్ నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ సైనికులు 11,000 మంది వుండటం పట్ల బౌర్గిబా ఆందోళన చెందుతున్నారని చెప్పారు.

డల్లెస్‌తో ఇండియా రాయబారి సమావేశం

వాషింగ్టన్, నవంబర్ 25—అమెరికాలోని ఇండియా రాయబారి శ్రీ ఎం. సి. చాగ్లా నేడు అమెరికన్ విదేశాంగ కార్యాలయానికి వెళ్లి విదేశాంగ మంత్రి శ్రీ జాన్‌ఫాస్టర్ డల్లెస్‌తో 20 నిముషాలపాటు సంభాషించారు.

ఈ సంభాషణ తనకు చాలా ఆనందం కలిగించిందని ఆయన అన్నారు.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు తాను ఏ వారంలో అధికార పత్రాలను సమర్పించగలనో తెలుసుకోవాలనుకున్నానని, అయితే ఈ సందర్భంలో తేదీని నిర్ణయించబడనందున వైట్ హౌస్ నుంచి [illegible] ఆయన అన్నారు.

ఇండియా [illegible] పై అంతర్జాతీయంగా సంభాషణలు జరిగే తేదీ కూడా ఇంకా నిర్ణయం కాలేదని ఆయన పత్రికా ప్రతినిధులతో అన్నారు.

వాషింగ్టన్‌లో తాను నిర్వహించబోయే రాయబార పదవికి వాతావరణం ఏవిధంగా వున్నదని ప్రశ్నించగా, "ఇంతకంటె అనుకూలమైన, స్నేహపూర్వకమైన వాతావరణం నేను ఊహించుకోలేను" అని శ్రీ చాగ్లా అన్నారు.

"యునైటెడ్ స్టేట్స్ నుంచి సాధ్యమైనంత [illegible] ఆశిస్తున్నా" అని ఆయన అన్నారు.

హైదరాబాద్, నవంబర్ 26—రాష్ట్ర [illegible] ఆంధ్ర మహిళా నాయకుల సమ్మేళనం డిసెంబర్ 7 వ తేదీన హైదరాబాద్‌లో జరుగుతుంది. [illegible] సీతారామయ్య గారు [illegible] ఆంధ్ర [illegible] అధ్యక్షత వహిస్తారు.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన ప్రాంతాలలో [illegible] తెలియజేశారు.

ఘనా, గినియాల సమ్మేళనంపట్ల బ్రిటన్ కినుక

(మన విలేకరి)

లండన్, నవంబర్ 24—ఘనా—గినియా సమ్మేళనం వైట్ హాల్ వర్గాలవారికి తీవ్రమైన కాక ఆగ్రహావేశం కూడా కలిగించింది. [illegible] కరత్తాలలో ఘనాకు వెళ్ళిరావడానికి బ్రిటిష్ రాణి పెట్టుకున్న ప్రయాణాన్ని రద్దు చేయించడానికి సముచితం ప్రయత్నం జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

ఘనా, గినియాల సమ్మేళనం కావడానికి నిర్ణయించుకున్నట్టు నిన్న అక్రా నుంచి వెలువడిన ప్రకటనను ఇప్పటి ప్రభుత్వ వర్గాలవారు ఒక పిడుగుగా పరిగణిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికా దేశాల యూనియన్ స్థాపనకు ఘనా ప్రధాని ఆదినుంచి ప్రయత్నిస్తున్నాడనే సంగతి అందరికీ తెలిసినదే. అయినప్పటికీ, ఆయన ఇంత శీఘ్రంగా కచ్చితమైన చర్య తీసుకుంటాడని ఎవరూ అనుకోనందువల్ల నిన్నటి వార్త విశేషంగా కలవరపాటుకు కారణమైంది.

ఘనా, గినియాల సమ్మేళన ప్రతిపాదనను గురించి శ్రీ క్వామే ఎన్క్రుమా కామన్వెల్త్ దేశాలకు అంతా ముందుగా తెలియజేయలేదు. అందుచేత ఘనా ప్రధాని కామన్వెల్త్ కుటుంబాన్ని [illegible] ఏమీ లేదని వైట్ హాల్ వారు అంటున్నారు.

ఈ ప్రతిపాదనను గురించి శ్రీ క్వామే మరి కొంచెం ముందుగా తక్కిన కామన్వెల్త్ దేశాలకు తెల్పి, దాని సాధక బాధకాలను గురించి పర్యాలోచించడానికి తగినంత వ్యవధి నిచ్చివుండవలసిందని వీరు అభిప్రాయపడుతున్నారు. నిన్న మొన్నటి వరకు ఫ్రెంచి భూభాగంగా వుంటున్న గినియాకు ఇప్పుడీ సమ్మేళనం ఫలితంగా కామన్వెల్త్‌లో సభ్య దేశాలకు వుండే అన్ని సౌకర్యాలను, స్టెర్లింగ్ ప్రాంతంలో సభ్యత్వాన్ని ఇవ్వవలసి రాగలదని వివరిస్తున్నారు.

అమెరికా వైఖరి

వాషింగ్టన్, నవంబర్ 24—ఆఫ్రికా దేశాలను సమైక్యపరచాలనే ఘనా, గినియాలకు గల ప్రబలమైన కాంక్ష ఆ రెండు దేశాల సమ్మేళనానికి జరిగిన నిర్ణయం ద్వారా కార్యరూపం పొందిందని అమెరికన్ ఉద్యోగులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఈ వార్తకు అధిక ప్రాముఖ్యం కలదనీ, ఈ పరిణామాన్ని అమెరికా అమిత శ్రద్ధాసక్తులతో గమనిస్తున్నదనీ ఆఫ్రికన్ వ్యవహారాలు చక్కగా తెలిసిన ఒక ప్రభుత్వాధికారి చెప్పారు.

అమెరికానుంచి ఆర్థిక సహాయం
ఒడంబడిక పునఃపరిశీలనకు సూడాన్ నిర్ణయం

కయిరో, నవంబర్ 24— సూడానీస్ విదేశాంగ మంత్రి శ్రీ అహమ్మద్ ఖేయిర్ తయారు చేస్తున్న ఒక నివేదిక దృష్ట్యా అమెరికాతో ఆర్థిక సహాయం విషయమై లోగడ చేసుకొని వున్న ఒడంబడికను సూడానీస్ ప్రభుత్వం పునఃపరిశీలించగలదని మిడిల్ ఈస్ట్ న్యూస్ ఏజన్సీ నేడు అన్నది.

కొత్త సూడానీస్ ప్రభుత్వంలోని దేశీయ వ్యవహారాల మంత్రి మేజర్ జనరల్ అహమ్మద్ అబ్దుల్ వహాబ్ నేడు ఖార్టూమ్‌లో ఒక ప్రకటన చేస్తూ, ఈ ఒడంబడిక సూడాన్ స్వాతంత్ర్యానికి, గౌరవానికి భిన్నంగా వున్నట్లు తోచిందనీ, అమెరికాతో ఈ విషయాన్ని గురించి సంప్రదింపు జరుపుతున్నామనీ అన్నట్లు మిడిల్ ఈస్ట్ న్యూస్ ఏజన్సీ వివరించింది.

సూడాన్ [illegible] పాశ్చాత్య రాజ్యాలను [illegible] అనుసరించవలెనని జనరల్ వహాబ్ ఒక పత్రికా ప్రతినిధితో సంభాషిస్తూ అన్నారు.

టెహరాన్, నవంబర్ 25—ఇరాన్ ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దు ప్రాంతంలో నిన్న భూకంపం కలిగి, [illegible] సుమారు 300 మంది [illegible] వారికి [illegible] ప్రభుత్వం [illegible] నివసించడానికి వీలుగా భూమి నిచ్చింది.

"సిద్దిపేట కాలేజీ మూసివెయ్యరాదు"
మంత్రి శ్రీ వెంకటరెడ్డి నాయుడుగారికి విజ్ఞాపన

సిద్దిపేట, నవంబర్ 23— న్యాయశాఖామాత్యులు శ్రీ గంధి వెంకట రెడ్డి నాయుడు గారు సిద్దిపేట కళాశాలను 19 వ తేదీని సందర్శించారు. ఆ సందర్భమున జరిగిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. కృష్ణమూర్తిగారు స్వాగతపత్రం చదివి మంత్రిగారికి సమర్పించారు. అందు కళాశాల స్థితిగతులు పేర్కొనబడినవి.

ప్రభుత్వం ఈ కళాశాలను స్వాధీనపరుచుకొనడం వాంఛనీయమే కాని ప్రజలు శ్రద్ధతోను, కృషితోను ఏర్పరచిన ఈ సంస్థను మూసివేయుట యుక్తంకాదని, [illegible] ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే [illegible] కూడా ఈ కళాశాల నిర్వహింపబడునట్లు చూడవలసిందిగా కోరారు.

మంత్రి శ్రీ వెంకటరెడ్డి నాయుడుగారు ప్రసంగిస్తూ, ప్రస్తుతం తెలంగాణాలో డిగ్రీ కళాశాలల అవసరం చాలా కలదని, ఈ కళాశాల ముమ్ముందు అభివృద్ధికి ఎన్ని సూచనలు కనబడుతున్నవని ప్రభుత్వమే ఈ సంస్థను నిర్వహించుట ద్వారాగాని ఇతోధికంగా గ్రాంటుల నిచ్చుట వలనగాని ఈ సంస్థకు తోడ్పడవలసిన అవసరం కలదని వ్యాఖ్యానించారు. ఈ విషయం మంత్రివర్గంలో చర్చకు వచ్చినపుడు తాను విద్యయమై సిఫారసు చేస్తానని, కళాశాల మూసివేయబడకుండునట్లు హామీ యిస్తున్నానని చెప్పారు.

సిద్దిపేట కళాశాల సంస్థాపకుల్లో ఒకరైన శ్రీ పి. గోపాలకృష్ణమూర్తి గారు మంత్రిపై అబుపుగా చెప్పిన శ్లోకములతోను, ధన్యవాదములతోను సభ ముగిసింది.

రేపల్లె పాత టవున్ హైస్కూలు
మునిసిపాలిటీకి అప్పగింత

రేపల్లె, నవంబర్ 20—గుంటూరుజిల్లా బోర్డువారి పరిపాలనలో వున్న ఓల్డు టౌను హైస్కూలును మునిసిపాలిటీకి అప్పగించిన శుభ సందర్భంలో గతవారంలో జరిగిన సభకు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ గొల్లపూడి విజయరామయ్య గారు అధ్యక్షత వహించారు.

హైస్కూలు దాతల సంఘం అధ్యక్షులు, కార్యదర్శి శ్రీ గొల్లపూడి హనుమంతరావు, శ్రీ చిట్టి సూర్యనారాయణమూర్తి, శ్రీ చిట్టి మృత్యుంజయ శాస్త్రిగార్లు స్కూలు అభివృద్ధికి మొదటినుంచి ఈ సంఘం వారు చేసిన కృషి తెలియజేశారు. ఇకముందు కూడా స్కూలు అభివృద్ధికి అందరు అన్ని విధాల తగిన సహకార మివ్వాలని కోరారు. అనంతరం అల్పాహారవిందు జరిగింది.

* * * *

ఈ మధ్య కురిసిన విపరీతమైన వర్షాలవల్ల రేపల్లె, పేటేరు, పల్లెకోన మధ్య గల హైవేస్ రోడ్డు బాగా పాడయిపోయింది. దానిని రేపల్లె—పెనుమూడి, రేపల్లె—తెనాలి బస్సు యూనియన్ వారు 120 లారీల ఇసుకను రెండువేల రూపాయలు ఖర్చుపెట్టి బాగుచేశారు.

(1 వ పేజీ తరువాయి)

"ప్రజాస్వామ్యంపట్ల కాంగ్రెస్, కమ్యూనిస్టు దృక్పథాలలో వ్యత్యాసం వున్నమాట నిజమే. రాజ్యాంగంలో ప్రధానమైన మార్పులకు కమ్యూనిస్టుపార్టీ కృషి చేస్తున్నదనడంలో సందేహం పెట్టుకో నవసరంలేదు.

అందుచేత మా దృష్టిలో ప్రజాస్వామ్యం అది, మీ దృష్టిలో ప్రజాస్వామ్యం అది అనే విషయాలకు వాదోపవాదాలకు మనం దిగవద్దు. మనమందరము కలిసి రూపొందించిన పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఎలా అమలుపరచాలి అన్న విషయంపై మాత్రమే మనం దృష్టిని కేంద్రీకరిందాము.

భారత రాజ్యాంగాన్ని మనసారా [illegible] ఎ. ఐ. సి. సి. [illegible] అనుసరించి [illegible] మీరు మాకు ఇచ్చిన సలహా మా కెంతగా వర్తిస్తుందో మీకూ అంతగా వర్తిస్తుందని నేను మీకు సవినయంగా చెప్పదలచాను."

అయూబ్‌ఖాన్ కాశ్మీర్ సమస్యను పరిష్కరించగలడట
పాక్ హైకమిషనర్ విశ్వాసం

కలకత్తా, నవంబర్ 26— కాశ్మీర్ సమస్య, కాలువ నీటి పంపకంపైన ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సాగుతున్న వివాదాలు "ఇరుగు పొరుగు భావంతో సామరస్యపూర్వకంగా" పరిష్కరించబడగలవని తాను గాఢంగా విశ్వసిస్తున్నానని ఇండియాలోని పాక్ హైకమిషనర్ మియాన్ జియాయుద్దీన్ నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

తూర్పు పాకిస్తాన్, అస్సాంలలో పర్యటనను పూర్తిచేసుకొని వచ్చిన మియాన్ జియాయుద్దీన్ ప్రస్తుతం పాకిస్తాన్‌లో అధికారంలో వున్న ప్రభుత్వం మాటలతో కాలక్షేపం చేయక చేతలకు అశేష ప్రాముఖ్య మిస్తుందనీ, ప్రెసిడెంట్ జనరల్ అయూబ్ ఖాన్ కాశ్మీర్ సమస్యను తప్పక పరిష్కరించగలడనీ, అయితే దాని పరిష్కారానికి ఎట్టి చర్య తీసుకోబడుతుందో తాను చెప్పజాలననీ, ఈ సమస్య రెండు ఇరుగు పొరుగు రాజ్యాల మధ్య వుండవలసిన సమరస భావంతో పరిష్కరించబడగలదని మాత్రం తాను గట్టిగా నమ్ముతున్నాననీ వివరించారు.

ఈ రెండు సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని జనరల్ అయూబ్ ఖాన్ కోరుతున్నాడనీ, ఈ భావాన్ని వెల్లడిస్తూ ఇటీవల ఆయన చేసిన ప్రకటనే ఇందుకు తార్కాణమనీ మియాన్ జియాయుద్దీన్ పేర్కొన్నారు.

సేనలను కేంద్రీకరించలేదట

తూర్పు పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాలలో పాకిస్తాన్ సైన్యాలను కేంద్రీకరించిందనే వార్త అసత్యమైనదని, ఢాకాలోని ఇండియన్ డిప్యూటీ హైకమిషనర్ డాక్టర్ పి. కె. బెనర్జీని, షిల్లాంగ్‌లో అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చలిహాను తాను కలుసుకొన్నాననీ, వారు ఈ విషయమై తన కెట్టి ఫిర్యాదు చేసి వుండలేదనీ పాక్ హైకమిషనర్ తెలియజేశారు.

సరిహద్దులో పాక్ సేనలు కేంద్రీకరించబడలేదని స్వయంగా తెలుసుకోడానికి తన యిష్టం వచ్చిన సరిహద్దు ప్రాంతానికి తన యిష్టం వచ్చినప్పుడు వచ్చి తనిఖీ చేసుకోవచ్చునని తాను డాక్టర్ బెనర్జీకి తెలియజేశానని ఆయన విశదం చేశాడు.

పాకిస్తాన్‌లో ప్రస్తుత పరిస్థితి ఇండియాకు అమిత ఆందోళన కలిగిస్తున్నదని ఇటీవల ప్రధాని నెహ్రూ లోక సభలో చేసిన ప్రకటనను దృష్టికి తీసుకువచ్చి ఒక విలేకరి ప్రశ్నించగా, "ఇతరులకంటె నేను ఎక్కువ ఆశావాదిని. ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య గల సుహృద్భావాన్ని విశదీకరిస్తూ ప్రధాని నెహ్రూ, జనరల్ అయూబ్ ఖాన్‌లు చేసిన ప్రకటనల ఫలితంగా ఉభయ దేశాల ప్రజల మనస్సులలోను గల ఆందోళన చాలా వరకు తగ్గిపోయింది" అని ఆయన అన్నాడు.

సరిహద్దు సంఘటనలను గోరంతలు కొండంతలుగా చేయవలసిన పని లేదనీ, వాటిని ఇండియా తూర్పు పాకిస్తాన్‌ల ఉద్యోగులు ఒకచోట చేరి పరిశీలించుకొని సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవచ్చుననీ మరి కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ మియాన్ జియావుద్దీన్ పేర్కొన్నాడు.

క్రొత్త ఆర్డినెన్సు ప్రకటన

ఢాకా, నవంబర్ 26—రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి భంగకరమైన సంఘటనలు జరగకుండా నివారించి, శాంతి భద్రతలను రక్షించడానికి, ప్రజలకునిత్య జీవితావసర వస్తువులు లభించేట్టు చేయడానికి ఉద్దేశించబడిన ఒక క్రొత్త ఆర్డినెన్సును తూర్పు పాకిస్తాన్ గవర్నరు నేడు జారీ చేశారు.

ఈ ఆర్డినెన్సు వెంటనే అమలులోకి వస్తుంది.

పాక్ ప్రెసిడెంట్‌తో నార్వే ప్రధాని చర్చ

కరాచీ, నవంబర్ 26—నార్వే ప్రధాని శ్రీ గెర్హార్డ్‌సెన్ నేడిక్కడ పాకిస్తాన్ ప్రెసిడెంట్ జనరల్ అయూబ్ ఖాన్‌ను, విదేశాంగ మంత్రి శ్రీ మంజూర్ కదిర్‌ను కలుసుకొన్నారు.

ఈ సమావేశంలో వీరు తమ ఉభయ దేశాలకు సమానంగా సంబంధించిన విషయాలను గురించి మాత్రమే చర్చించినట్లు అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

హైదరాబాద్ వార్తలు

హైదరాబాద్, నవంబర్ 26—ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘానికి చెందిన హైదరాబాద్ జిల్లా కార్యవర్గం గత సోమవారంనాడు తాండూరులో సమావేశమై నెలకు ఆరు రూపాయల చొప్పున ఇవ్వవలసిన కరవు భత్యంను మంజూరు చేసి సౌకర్యాన్ని విస్తరింప జేయాలని సికిందరాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలోని ఉపాధ్యాయులు కోరుతున్నారని, వారి కోరికపట్ల సానుభూతి ప్రకటించడానికి హైదరాబాద్ జిల్లాలోని ఉపాధ్యాయులు డిసెంబర్‌లో నిరసన దినం జరపాలని విజ్ఞప్తి చేసింది.

• • •

ఉస్మానియా యూనివర్శిటీలో గత సోమవారంనాడు అంతర్ కళాశాల విద్వద్గోష్ఠి సమావేశమైంది. ఆ గోష్ఠిలో "గాంధీ తత్వ సూత్రాలు" అన్న అంశంపై చర్చలు జరిగినవి. రెండు పరిశోధన వ్యాసాలు చదవబడినవి. శ్రీ వి. నారాయణ కరన్ రెడ్డిగారు గాంధీయ తత్వం సిద్ధాంతాలను వివరించారు. కన్వీనర్ శ్రీ ఎస్. ఉమాకాంత రావుగారు వందన సమర్పణ చేశారు.

• • •

డి. బి. ఆర్. మిల్సుకు చెందిన కార్మికులు తమ కోరికల గురించి స్పీకరుకు, మంత్రులకు తెలియజేయడం కోసం నిన్న ఉదయం అసెంబ్లీ భవనకు ఊరేగింపులో వెళ్లడానికి ప్రయత్నించినపుడు పోలీసులు జోక్యం కలిగించుకొని వారిని అసెంబ్లీ భవనాలకు ఒక ఫర్లాంగు దూరంలోనే నిలిపివేశారు. తర్వాత ఆ కార్మికుల తరఫున వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ కృష్ణగారి నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గంవారు ముఖ్య మంత్రి, స్పీకరును, కార్మిక మంత్రిని కలుసుకొని నానాటికీ క్షీణిస్తున్న మిల్స్ పరిస్థితులను చక్కబరచడంలో ప్రభుత్వం జోక్యం కలిగించుకోవాలని కోరారు.

• • •

హుజూరు నగర్ తాలూకా వ్యవసాయదారుల సంఘం ముగ్గురు సభ్యులతో నియమించిన కమిటీవారు నల్గొండ జిల్లా కలెక్టర్ వద్దకు రాయబారం వెళ్లి పైరులు దెబ్బతిన్న కారణంగా హుజూరు నగర్ తాలూకాను దుర్భిక్ష ప్రాంతంగా ప్రకటించాలని కోరారు.

• • •

గత శనివారంనాడు మొజంజాహి మార్కెట్‌లో ఆంధ్రప్రదేశ్ సీనియర్ డిప్యూటీ అక్కౌంటెంట్ — జనరల్ శ్రీ గోర్వాలా జేబులోనుంచి ఖరీదైన ఫౌంటెన్ పెన్ దొంగిలించబడింది. ఆయన వెంటనే పోలీసులకు రిపోర్టు చేశారు. సిటీ క్రయిం బ్రాంచి పోలీసులు వెనువెంటనే తగు చర్యలు తీసుకొని ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. ఫౌంటెన్ పెన్ కూడా స్వాధీనం చేసుకోబడింది.

• • •

సికిందరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వర్కింగ్ కమిటీవారు గత సోమవారంనాడు సమావేశమై బండిమెట్ట, మురుకీర్‌వాడి వీధులకు తారు వేయడానికి 10,000 రూపాయల సొమ్మును మంజూరు చేశారు. స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడానికి ప్రతి వార్డుకు 1,500 రూపాయల సొమ్ము కేటాయింపబడింది.

• • •

తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు, హైదరాబాద్ సెంట్రల్ కో—ఆపరేటివ్ బ్యాంకి అధ్యక్షుడు అయిన శ్రీ కె. అచ్యుత రెడ్డిగారు సహకారోద్యమంలో ఇతోధికంగా శ్రద్ధాసక్తులు వహించాలని సహకార వాదులకు విజ్ఞప్తి చేశారు. గత సోమవారంనాడు ఇక్కడ జరిగిన ప్రాథమిక సహకార సంఘాల ప్రతినిధుల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.

• • •

ఆంధ్రప్రదేశ్ కుష్ఠు వ్యాధి నివారణ కార్యకర్తల సమావేశం డిసెంబర్ 17, 18 తేదీలలో శ్రీకాకుళం జిల్లా, బొబ్బిలి సమీపాన గల చింతలపల్లిలో జరుగుతుంది.

• • •

నల్గొండ జిల్లా నకిరేకల్లు బ్లాకులో గల పెర్కకొండారం గ్రామ వాస్తవ్యుడు ఒకరు ప్రసూతి కేంద్రానికి 8,000 రూపాయల విలువ గల గృహాన్ని విరాళంగా ఇచ్చారు. దాత శ్రీ కర్నాటి చినరాములు గారి నుంచి జిల్లా కలెక్టర్ శ్రీ శ్రవణ కుమార్ గారు విరాళాన్ని స్వీకరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 5,000 రూపాయల సొమ్మును గ్రామస్థులు విరాళంగా ఇచ్చారు.

• • •

హైదరాబాదు, నవంబరు 24—వంటల సంరక్షణ పథకాలలోని ఉద్యోగులకు ప్రాంతీయమైన శిక్షణ కార్యక్రమాన్ని ఇండియా ప్రభుత్వంవారు 1959 జనవరి మొదటివారంలో హైదరాబాదులో నిర్వహిస్తున్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం సహకారం కూడా వుంది. 14 రోజులపాటు ఈ శిక్షణ పొందడానికి 30 ఆఫీసర్లను, అసిస్టెంట్లను రాష్ట్ర ప్రభుత్వం పంపిస్తున్నది కూడా.

• • •

హైదరాబాద్ మాజీ మంత్రి శ్రీ డి. జి. బిందూ గత రాత్రి హృద్రోగం వల్ల కొంచెం బాధపడ్డారు. ఒక పక్షం రోజుల వరకు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని ఆయన డాక్టర్లు సలహా యిచ్చారు.

• • •

వెనుకటి హైదరాబాద్ ప్రభుత్వోద్యోగులలో ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లోని జైళ్లలో వున్నవారిని విడుదల చేయాలని నిన్న ఇక్కడ సమావేశమైన జమయతుల్ — ఉలేమా ప్రధాని నెహ్రూకు విజ్ఞప్తి చేసింది.

• • •

హైవేస్ పనివారలకు అదనపు కరువుభత్యంగా ఆరు రూపాయలు మంజూరు చేయని పక్షంలో, వేతనాల కమిటీకి సమర్పించిన విజ్ఞప్తి పత్రంలోని అంశాలను వివరించడానికి యూనియన్ ప్రతినిధులకు అవకాశ మివ్వనిపక్షంలో డిసెంబర్ 6 వ తేదీ నుంచి నిరాహార దీక్ష వహించడానికి ఆంధ్రప్రదేశ్ హైవేస్ పనివారల యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ పి. లక్ష్మీరాముగారు, కార్యకర్తలలో మరొకరు నిశ్చయించుకున్నారు.

సింహళం, చైనాల మధ్య బియ్యంకు మారుగా రబ్బరు ఎగుమతి చేయడానికి ఐదుయేళ్ళకు జరిగిన ఒడంబడికలో రెండవ సంవత్సరంలో చైనాకు సింహళం ఎగుమతి చేయవలసిన బియ్యం ధరల నిర్ణయానికై ఉభయ ప్రభుత్వాల మధ్య చర్చలు జరుగుతున్నవి.

R.S.MONEY
228, GOVINDHAPPA NAICK ST.,
MADRAS-1.

తూర్పు జర్మని ప్రధాని గ్రోటెవోల్ తోను, ఇతర నాయకులతోను చర్చ

తూర్పు జర్మని ఉద్యోగులు

జకార్తాకు మరింత ఆయుధ సహాయం

మొత్తం పాకిస్తాన్ అంతటా సైనిక న్యాయస్థానాల పునఃస్థాపన: లాహోర్, కరాచి, ఢాకాలనుండి ప్రకటన

మొత్తం పాకిస్తాన్ అంతటిలోను సైనిక న్యాయస్థానాలు పునఃస్థాపించబడినట్లు నేడు లాహోర్, ఢాకా, కరాచీలనుండి అధికారికముగా ప్రకటన జరిగింది.

తూర్పు పాకిస్తాన్‌లో తిరిగి సైనిక న్యాయస్థానాలు

మాస్కో ... సందేశం

అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణ

బర్మాలలో ప్రతిస్పందన

జోర్డాన్ గ్రామాలపై ఇజ్రాయిల్ విమానాల దాడి

ఓరియంట్ ఇండస్ట్రియల్ మోటార్లు

పవర్ ఉత్పత్తికి నమ్మకమైన సాధనాలు



Tele: 22-5951 & 22-6069. Gram: ELTENTOCORP

ఆంధ్రప్రభ దినపత్రిక చందా వివరాలు

నెలకు	2	40	2	65
3 నెలలకు	7	00	7	90
6 నెలలకు	11	00	15	50
సాలుకు	28	00	31	00

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు.

ఎక్కువ పరిశుభ్రత, ఎక్కువ ఉజ్వలత!

మార్గో టాయిలెట్ సబ్బు

ఉత్పత్తిదారులు:
ది కలకత్తా కెమికల్ కం. లి.,
కలకత్తా 29.

5/149

దగ్గు!

శాశ్వత బాధా నివారణకు

బెంగాల్ ఇమ్యూనిటీ

బి. ఐ. కాఫ్ సిరప్

ఆంధ్రకు డిపో హోల్డర్లు:
సౌత్ ఇండియా కెమికల్ & బయొలాజికల్ ఏజన్సీ, మెయిన్ బజారు, విజయవాడ-2
మద్రాసుకు డిపో హోల్డర్లు: మహేంద్ర & కో, 161, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3

ఆడపిల్లలు ఏ లక్ష్యముతో ఉద్యోగము చేస్తారు?

ఈ కాలపు అనుమంది ఆడపిల్లలవలె ఈమె ఉద్యోగము చేస్తోంది. ఈమె తన ఉద్యోగమును గురించి మరియు తన స్వతంత్ర జీవనము గురించి గొప్పగా భావించుకొంటుంది. కాని యీమెలో కూడ స్త్రీ సహజమైన కోర్కెలు ఉన్నాయి. ఈమె నేడు ఆదాచేస్తున్నది మొగుడూ పిల్లలతో ఆనందముగా సంసారము గడపడానికే.

ఆనందమయమైన సంసారమునకు ఆధారమైన ఆరోగ్యమును కాపాడుకొనుట యీ రోజులలో ఎంతో తేలిక. ఎందుకంటె, ఆధునికమైన వైద్య సహాయము మరియు డ్యూమెక్స్ కంపెనీ మందులవంటి నమ్మకమైన మందులు అందరికీ సులభముగా లభిస్తున్నాయి. డ్యూమెక్స్ మందులు విదేశ నిపుణుల సంస్థ ప్రకారము నిర్ణయించిన కఠినమైన ప్రమాణములకు తగినట్లు, భారతదేశములో ఆధునికమైన ఫ్యాక్టరీలలో తయారుచేయబడుతున్నాయి. అవి ఏకరీతిగా శ్రేష్ఠమైనవిగా ఉండుటకు, తయారవుతున్న ప్రతి దశలోను మరియు తయారైన వెనుక వాటిని అమ్మేముందు, జాగ్రత్తగా పరీక్షింపబడతాయి. ఈ విషయములు డాక్టర్లకు తెలియును. అందువలన వారు డ్యూమెక్స్ మందులను వాడమనుటకు సందేహించరు.

డ్యూమెక్స్ మందులు అందరికీ అందుబాటులో ఉండే ధరలలో దొరకుతున్నాయి. వాటిని తయారుచేయుటలో ప్రత్యేకమైన జాగ్రతలు తీసుకొనుటకు మరియు పరిశోధనలకు ఖర్చు ఎంతో హెచ్చుగా అవుతుంది. అయినా, పొదుపుగా అమ్మే పద్ధతుల వలన యీ మందుల ధరలను డ్యూమెక్స్ కంపెనీవారు ఎంతో తక్కువగా ఉంచగలుగుతున్నారు. కనుక డ్యూమెక్స్ కంపెనీ మందుల ధరలు అదే రకమైన యితర మందుల ధరలకంటె చాల సార్లు తక్కువగా ఉండుట మీరు చూస్తారు.



డ్యూమెక్స్

...జనబాహుళ్యము కొనగలిగే మందులు

డ్యూమెక్స్ కంపెనీవారి తయారులలో కొన్ని:

- లివర్ ఎక్స్‌ట్రాక్ట్ తయారులు
- హై ప్రోటీన్ ఆహారములు
- చంటి పిల్లల ఆహారము

For Iris INKS
CONTACT
M/s. RESEARCH CHEMICAL LABORATORIES,
MADRAS-4 BANGALORE-3

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for Tender No. PC/COS.868/IP/20/SHM/D of 58 for supply of Lever Box Self reversing with steel handle to IRS Drg. No. SA900-96 sets.

టెండరు ఫారములు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, (పి. పి. సెక్షన్) గార్డెన్ రీచ్, కలకత్తా—23 నుండి పొందవచ్చును. ఇందుకు గాను కాపీకి రు. 2/— (వాపసు చేయబడదు) బయటివ్యాళ్ళ ఫరము లైనచో ఆయనకు సరాసరి మణియార్డరు ద్వారా పంపిగాని, లోకల్ ఫరము లైనచో కలకత్తా, గార్డెన్‌రీచ్, ఎస్. ఇ. రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి సదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

ఈ టెండరుకు రు. 320/-లు ధరావతు సొమ్ము. టెండరు ముగింపుతేదీ 18-12-58 సా. 12 గం. లు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరములు టెండర్లతో సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెటున్ను ధరావతు సొమ్ము డిపాజిట్టు రశీదున్ను జతపరిచి పంపవలయును.

స్టోర్స్ కంట్రోలరు.

ఈయన ఎవరు? చూడండి!

ఈయన అసమాన శక్తిగల మహనీయుడు. ఈయన దైవదత్తమైన ఆకర్షణ దృష్టిగల కళ్ళతో భవిష్యత్తులో జరగబోయే మీ ఆరోగ్యం, ఐశ్వర్యం, వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, లాభనష్టాలు, లాటరీ, అదృష్టం, ఫలితము, ప్రమాదములు మొదలగు వాటిని గురించి చూచి జాతక ప్రకారము వ్రాసి పంపుటకు రు. 2/-, వివరంగా వ్రాయుటకు 5/- పంపించవలెను. కార్డు వ్రాసే చో మొదట వ్రాసి పంపండి.



NOOR AHMED SHERIFF,
Astrologer & Spiritualist,
Pothurivari Thotta, GUNTUR.

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for Tender No PC/COS/886/IP/18/SHM/D of 58 for supply of spikes steel round headed 5 1/4" x 3/4" B.G. to I.R.S. Drg No. T018-31320 Nos. = 268 Cwts.

టెండరు ఫారములు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, (పి. పి. సెక్షన్) గార్డెన్ రీచ్, కలకత్తా—23 నుండి పొందవచ్చును. ఇందుకు గాను కాపీ 1 కి రు. 2/— (వాపసు చేయబడదు) బయటి వూళ్ల ఫరము లైనచో ఆయనకు సరాసరి మణియార్డరు ద్వారా పంపిగాని, లోకల్ ఫరములైనచో ఈ రైల్వే చీఫ్ కాషియర్‌కు చెల్లించి సదరు నగదు రశీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

ఈ టెండరుకు రు. 226/- ధరావతు సొమ్ము డిపాజిటు చేయవలెను. ముగింపు తేది 18—12—58 సా. 12 గం.లు.

ఈ రైల్వే అప్రూవ్డ్ కంట్రాక్టర్ల జాబితాలో లేని ఫరము లు టెండర్లతో సరైన ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెటున్ను, ధరావతు సొమ్ము రశీదున్ను జతపరిచి పంపవలెను.

స్టోర్స్ కంట్రోలర్.

పారిశ్రామిక కార్మికుల ఆరోగ్య, భద్రతలు

ఆగ్నేయ ఆసియా సభలో శ్రీ నందా ప్రసంగం

కలకత్తా, నవంబర్ 26—ఆసియా దేశాలలోని పరిశ్రమలు దృష్ట్యా ఆ దేశాలలో పెద్ద ఎత్తున సాగుతున్న పరిశ్రమల పురోభివృద్ధి కృషి పారిశ్రామిక సిబ్బంది ఆరోగ్య రక్షణ, భద్రతలకు సంబంధించిన సౌకర్యాల విషయాన్ని దేశాల్లో త్వరలో ఎదిగివుండే ప్రమాద మున్నదని కేంద్ర కార్మిక, ఉద్యోగ పథకాల శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా చెప్పారు. కలకత్తాలో ప్రారంభమైన ఆగ్నేయాసియా పారిశ్రామిక సిబ్బంది ఆరోగ్య సౌకర్యాలను గురించి సభలో ప్రసంగిస్తూ చెప్పారు. ప్రపంచ కార్మిక సంస్థ, ప్రపంచారోగ్య సంస్థల ఉమ్మడి ఆధ్వర్యాన ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. కార్మికుల సంక్షేమం, సమావేశాన్ని పారిశ్రామిక పురోభివృద్ధియొక్క పూర్తి ఫలితాలను పొందాలంటే ఉత్పన్నమైన ఈ సమస్యలను సత్వరం పరిష్కరించాలని ఆయన అన్నారు.

ప్రపంచారోగ్య సంస్థ, ప్రపంచ కార్మిక సంస్థల పూర్తి సహకారంతో ఆ ప్రాంతీయ దేశాలకు వీలైతే సహాయపడగలమని భావిస్తున్నారు. ఆ రెండింటి అధ్యర్యాన ఈ సమావేశం జరగడం ముదావహమని శ్రీ నందా చెప్పారు. మనకాల కృషి, దేనిలో గొప్ప సాధన ఉంటుందో ఆ పురోగమనం కాకా ఈ రెండు ప్రపంచ సంస్థలు సాధించిన విజయాలను సాధించ తేలిక. ఏది ఏ దేశాల సాధన సంపత్తి పరిమితంగా వున్న ప్రాంతంలో పనిచేస్తున్న కృషి, ఎదురైనటువంటి పెద్ద సమస్యలను ప్రాంతీయ ప్రాతి పదికపై పరిష్కరించాలని ఆయన అన్నారు.

శ్రీ నందా తన ప్రసంగంలో ఇంకా ఇలా చెప్పారు :—"ఈ ప్రాంతంలోని దేశాలు పది సంవత్సరాల క్రితం వరకూ ప్రధానంగా వ్యవసాయ దేశాలు. పరిశ్రమలు చాల తక్కువగా వుండేవి. వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదలతోపాటు పరిశ్రమలను శీఘ్రంగా అభివృద్ధి చేస్తే తప్ప ప్రజల జీవన వ్యయ ప్రమాణం పెంపొందదని మనం ఈనాడు అంగీకరించక తప్పదు. ఇందువల్ల గ్రామ ప్రజల జీవిత స్వరూపం సత్వరంగా మారిపోతున్నది. ఆర్థిక దృష్ట్యా ఈ మార్పు మంచిదే. అయితే కొన్ని కొత్త సమస్యలు ఏర్పడుతున్నాయి. గత రెండు శతాబ్దాలలోనూ పారిశ్రామిక పురోభివృద్ధిని క్రమంగా సాగించిన పశ్చిమ దేశాలలో పారిశ్రామిక సిబ్బందియొక్క, కార్మికుల యొక్క ఆరోగ్య రక్షణ, భద్రతలకు సంబంధించిన చర్యలు కూడా క్రమంగానే అభివృద్ధి చెందినందున నష్టం లేకపోయింది. ఆసియా దేశాలలో పరిశ్రమల అభివృద్ధికి జరుగుతున్న కృషి దృష్ట్యా కార్మికుల రక్షణ, భద్రతా సౌకర్యాల పరిధిని ఆ కృషి అధిగమించే ప్రమాదం వున్నది. ఈ సమస్యలను అతి జాగ్రత్తగా పరిశీలించాలి.

"వెనుకబడ్డ దేశాలు అభివృద్ధి కృషిని ఆలస్యంగా ప్రారంభించడంవల్ల మనం మనం వినియోగించుకో దలిస్తే కొన్ని ప్రయోజనాలు లేకపోలేదు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు సాధించిన సాంకేతిక పురోభివృద్ధిని మనం వినియోగించుకొని లాభం పొందవచ్చును. పశ్చిమ దేశాలలోని అన్ని పక్షాలు, ప్రభుత్వాలు, సంస్థల నిర్వాహకులు, కార్మిక సంస్థలు తమ తమ బాధ్యతలను గుర్తించిన ఫలితంగాను, పరిశోధనల ఫలితంగాను కార్మికుల ఆరోగ్య రంగంలో కూడ ఆ దేశాలు తమ పురోభివృద్ధిని సాధించాయి. ఆ దేశాల అనుభవాన్ని మనం వివిధంగా వినియోగించుకోదలిస్తే, మన పరిస్థితుల కనుగుణంగా వాటిని ఏ విధంగా నిర్వహించాలో మనం నిర్ణయించుకోవాలి. ఈ సమస్య అన్నింటికి ప్రాధాన్య క్రమాన్ని నిర్ణయించుకోవాలి. శిక్షణ పొందిన సిబ్బంది చాలినంత మంది వుంటేనే గాని ఈ సమస్యల పరిష్కారం కాదు. శిక్షణ, విద్య, ప్రచారాలద్వారా అటు యజమానుల లోనూ, ఇటు కార్మికులలోను భద్రతపట్ల ఆసక్తిని పెంపొందించాలి. ప్రమాదాలకు లోనయ్యే అవకాశం గల పరిశ్రమలలోని కార్మికులకు రక్షణ సౌకర్యాలు విధిగా కల్పించాలి. డబ్బు సాకు చెప్పడం క్షంతవ్యం కాదు. కార్మికులకు తగిన రక్షణ శక్తి వుంటేనే ఉత్పత్తి శక్తి పెంపొందగలదు. శిక్షణ పొందిన కార్మికుని విలువ ఆ సంస్థయొక్క పెట్టుబడి విలువకంటె తక్కువ కాదన్న విషయాన్ని గుర్తించాలి.

ఫ్యాక్టరీలు, గనులు, రేవులలోని కార్మికుల

శాస్త్ర పరిశోధనల ద్వారా అభ్యుదయ పథంలో మానవజాతి పురోగతి

—ప్రొఫెసర్ థాకర్ వివరణ

రూర్కీ, నవంబర్ 26—

"పరిశోధనలయుగం పునర్నిర్మాణకాలమనీ, మానవుడు తన మేధాశక్తితో కొంగ్రొత్త శాస్త్ర విషయాలను కనుగొని వాటిని ప్రయోజనకరంగా అమలు పరచడానికి కొత్త విధానాలను రూపొందిస్తున్నాడనీ భావితరాలవారు అనుకోగలరు. ఈనాటి సాంకేతిక విప్లవం పద్దెనిమిదవ, పంథొమ్మిదవ శతాబ్దాలనాటి పారిశ్రామిక విప్లవంకంటె ఎంతో పెద్దది. ఆనాటి విప్లవం ప్రపంచంలో ఒకచోట నుంచి మరొక చోటుకుగల దూరాలను తగ్గించడానికి తోడ్పడగా యీనాటి విప్లవం చంద్రలోకాన్ని మానవుడి అందుబాటులోకి తేవడానికి తోడ్పడుతున్నది. జీవిత విధానాలను, అణుశక్తిని, అంతరిక్ష యానాన్ని గురించి తెలుసుకోడానికి సహాయ పడుతున్నది. విజ్ఞానాభ్యుదయ రంగాలలో ముందడుగువేస్తూ విజ్ఞాన పుటపదులను అధిగమిస్తున్నాము." అని ప్రొఫెసర్ యం. యస్. థాకర్ రూర్కీ విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసంలో నేడు వివరించారు.

శ్రీ థాకర్ తన ప్రసంగంలో యింకా ఇలా అన్నారు :—

"ఈ ప్రాతిపదిక విజ్ఞానం ఎంత అధికంగా అభివృద్ధి చెందుతున్నదో అదే స్థాయిలో మన యింజనీరింగు శాస్త్రాలు యీ విజ్ఞానాన్ని వినియోగించుకొని నిర్దిష్టమైన అభివృద్ధిని సాధిస్తున్నాయి. శాస్త్ర పరిశోధనా ఫలితాలు పారిశ్రామిక పురోభివృద్ధికి విశేషంగా వినియోగిస్తుండడమువల్ల యింజనీరింగ్ శాస్త్రం యీ క్రింది విధంగా విభాగించబడింది: రసాయనిక ఇంజనీరింగు, విమాన ఇంజనీరింగు, నౌకానిక ఇంజనీరింగు, భవన నిర్మాణ శాస్త్రం, ఖనిజ వ్యవహారాలు, ఎలక్ట్రానిక్సు, అణుశక్తి మొదలైనవి.

వ్యవసాయం ప్రధానంగాగల భారతదేశం అతి త్వరగా అర్ధ పారిశ్రామిక దేశంగా మార్పు చెందుతున్నది. శాస్త్ర విజ్ఞానం, సాంకేతిక శాస్త్రం యీ మార్పులకు ప్రధాన సాధనాలు. ఈ తరంవారు ఆర్థిక విప్లవాన్ని, సాంకేతిక విప్లవాన్ని రెంటినీ ఎదుర్కొంటున్నారు. ఇతర దేశాలవారు కొన్ని దశాబ్దాలలో సాధించిన వాటిని మనం కొలది సంవత్సరాలలో సాధించవలసి వుంది.

సాంకేతిక—ఆర్థిక వ్యవస్థ మార్పుదల దృష్ట్యా ప్రస్తుతం దేశంలోని ఇంజనీరింగు విద్య చాలినంత వున్నదా అన్న ఆందోళన కలుగుతున్నది. శాస్త్ర పరిశోధనాఫలితాలనూ, దేశంలోని భౌతిక సంపదనూ, శక్తి సంపదనూ వినియోగించే ఇంజనీరింగు వ్యవస్థకు నైజ్ఞానిక రంగంలోని పరిశోధనలు, కనుగొన్న కొత్త విషయాలలో అతి సన్నిహితమైన ఉజ్జ్వలమైన సంబంధం వుండాలి. సాంకేతిక అభివృద్ధి, కొత్త విధానాలను కనుగొనడంవల్ల ఇంజనీరింగు విద్యకు కూడా పరిశోధనలు ... అందుకు సంబంధించిన ఏర్పాట్లు, అంతర్జాతీయంగా ఆమోదం పొందిన సిబ్బంది పద్ధతులనే రూపొందించబడ్డాయి. పారిశ్రామిక పారిశుధ్యం, ఆరోగ్యం, భద్రతలకు సంబంధించిన చర్యలు కూడ అమలులో వున్నాయి. కార్మికుల అనారోగ్యం, ప్రమాదాల రక్షణ పట్ల సమ్మతమైన ఒక కార్పొరేషన్ ద్వారా నిర్వహించబడుతున్నది. ఇది అగ్నేయాసియాకంతకూ మార్గదర్శిగా పని చేస్తున్నది. అయితే అర్హులైన సిబ్బంది తగినంత లేనందున అనుకున్నంతగా పిటిని అమలు జరపడం కూడా లేదు.

ఈ సమావేశం చేసే నిర్ణయాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ కార్మిక సంస్థ తీసుకొనే భవిష్యత్తు చర్యలకు మార్గాలను చూపించగలవు. అమలు జరిపే అంశాలకు ప్రాధాన్య క్రమం వుండాలి. కార్మిక సమస్యల పట్ల 30 సంవత్సరాలుగా ఆసక్తి వున్న నాకు, మీ నిర్ణయాలు సక్రమంగా అమలు జరిగితే నాకు నేను చాల సంతోషిస్తాను. ఈ ప్రాంతంలోని ఏ దేశమైనా భారతదేశ సహకారం కోరితే చేయడానికి సిద్ధంగా వున్నాము. ఈ సమావేశం జయప్రదం కావాలని కోరుతున్నాము."

విస్తృతం చేయాలి. లోగడ ఇంజనీరింగుకు సంబంధించిన కొన్ని విషయాలకే ప్రాధాన్యం వుండేది. ఇటీవలను ఇంజనీరింగులో పలు శక్తి సామర్థ్యాలు విస్తృత పరిధిని పొందాయి. అయితే ఇంజనీరింగులోని యీ కొత్త విభాగాల విషయంలోనే మనం వెనుకబడి వున్నాం. కొత్త ప్రాజెక్టులను ప్రారంభించే వారికి సలహా ఇవ్వడానికి వృత్తి బృందాలను, సంస్థలను మనం ఏర్పాటు చేయలేదు. ఈ ఏర్పాట్లు పశ్చిమ దేశాలలో కట్టుదిట్టంగా వున్నాయి.

ఇంజనీరింగు కళాశాలల నుంచి బయటకు వెళ్ళే పట్టభద్రులు అపారమైన విజ్ఞానం, మేధాశక్తి, అవసరమైన అజ్మాయిషీ, ఎగ్జిక్యూటివు ఉద్యోగాలను నిర్వహించాలి. అనుభవం, వ్యక్తిగత సామర్థ్యం వుండేవారు బాధ్యతాయుత పదవులలోకి వెడతారు. ఇంజనీరింగు అంటే మరలను, బోల్టులను బిగించడం, కర్మాగారాలలోని ఇతర మామూలు పనులు చేయడంలో శిక్షణ పొందివుండాలని ఒక అపోహ వుంది. ఆ పనులు చేసేవారు మెకానిక్కులుగాని ఇంజనీర్లు గాదు.

మన దేశంలో ఇంజనీర్ల కొరత ఎక్కువగా వుంది. 1956 లో మన దేశంలో సేకరించిన లెక్కలను బట్టి జనాభాలో ప్రతి లక్షమందికీ మాస్తే మొత్తం 20 మంది ఇంజనీర్లు వున్నారు. అదే సంవత్సరంలో ఇంజనీర్ల సంఖ్య బ్రిటనులో 130, అమెరికాలో 320, రష్యాలో 360.

మన దేశంలోని ఇంజనీరింగు సిబ్బంది సమస్యను స్థూలంగా రెండు దృక్పథాలతో చూడాలి. మొదటి స్వల్పకాలిక అవసరాలు. రెండవది దీర్ఘ కాలిక అవసరాలు. తక్షణావసరాల విషయంలో ప్రభుత్వం సత్వర చర్యలను తీసుకున్నది. ఇంజనీరింగు కళాశాలల సంఖ్య పెంపొందించబడింది. ఉన్న వాటిలో సీట్ల సంఖ్య పెంచారు. నాలుగు ఉన్నత సాంకేతిక విద్యా సంస్థలను నెలకొల్పాలని ఏనాడో తలపెట్టారు. అందులో రెండు సంస్థలు ఇప్పుడు పని చేస్తున్నాయి. మూడవది 1959 లో నెలకొల్పబడుతుంది. రంగంలోని ఇంజనీర్లకు, లెక్చరర్లకూ స్వల్పకాలిక శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. కొత్త కళాశాలలను నెలకొల్పడానికి శిక్షణ పొందిన అధ్యాపకులు కావాలి. వారు కొరతగానే వున్నారు. అర్హత పొందిన సుశిక్షితులైన అన్ని రకాల ఇంజనీర్లు మనకు లభ్యమయ్యేటట్లుగా మనం దీర్ఘ కాలిక ప్రణాళికను రూపొందించుకోవాలి. పారిశ్రామికంగా అభ్యుదయం చెందిన దేశాల అనుభవాలను మనం వినియోగించుకోవాలి.

ఇంజనీరింగు విద్యకు పునాది సెకండరీ, హైస్కూ సెకండరీ విద్యా దశలలో కాక ప్రాథమిక దశలోనే ఉద్యాన పాఠశాలల దశలోనే వేయాలి. ఇంజనీరింగు విద్య మన జాతియ ప్రతిభ కనుగుణంగాను, త్వర త్వరగా మారుతున్న ఆర్థిక సాంఘిక అవసరాలను తీర్చేది గాను వుండాలి. మనం ఇంకా అనేక మంది ఇంజనీర్లనూ, ఇంజనీరింగు శాస్త్రవేత్తలను తయారు చేయాలి.

ఇంజనీరింగు సాంకేతిక శాస్త్రం మనదేశంలో వర్ధిల్లాలంటే విద్యా సంస్థలను నెలకొల్పి ఒక విద్యా విధానాన్ని రూపొందించినంతమాత్రాన సరిపోదు. పరిశ్రమలు, పరిశోధనలు వాటికి చేయూత నివ్వాలి. మన పరిశ్రమలకు కావలసిన యంత్ర పరికరాలను దిగుమతి చేసుకుంటున్నాము. విదేశాల నుంచి ప్రవీణులను తెప్పించుకుంటున్నాము. ప్రస్తుత పరిస్థితులలో ఇవి అవసరం కావచ్చు. ఈ విషయంలో మనం స్వయం సమృద్ధిని, ఆత్మ విశ్వాసాన్ని సాధిస్తే తప్ప ప్రయోజనం లేదు.

భారత పరిశ్రమల ఉత్పత్తి శక్తి ఎక్కువగా వుంది. మన అభివృద్ధి కార్యక్రమాలు ఇంజనీర్లకు కొత్త అవకాశాలను కల్పించాయి. దేశంలో ఇంజనీరింగు అభివృద్ధి కృషికీ, పరిశోధనలకూ భారీ ఎత్తున నిర్వహించాలి. గత పది సంవత్సరాలలోనూ అనేక కొత్త ప్రయోగ కేంద్రాలు నెలకొల్పబడ్డాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాంకేతిక శాఖలు తమ పరిశోధనా సంస్థలను విస్తృతం చేశాయి. పెద్ద గ్రామ్య యేట్ శాఖలను, పరిశోధనా శాఖలను నెలకొల్పడానికి విశ్వవిద్యాలయాలకు సహాయం చేస్తున్నారు.

ఇంజనీరింగు విద్య, పరిశోధనల అభివృద్ధి సాధారణ అభివృద్ధితో అతి సన్నిహిత సంబంధం కలిగి వున్నదనీ, పరిశ్రమలయొక్క సహకారంతో గొప్పదని అనుకుంటున్నాను. విద్యాలయాలు, పరిశోధనాలయాలు పరిశ్రమల అభివృద్ధికి అవసరం కావచ్చు.

సాంకేతిక విద్య విషయంలో ముఖ్యంగా ఎలక్ట్రానిక్ ప్రాజెక్టుల విషయంలో మన దేశంలో సాధించవలసిన అభ్యుదయం సాధించబడింది. అభివృద్ధి చెందిన ఇతర దేశాలలో ఇంజనీరింగు వృత్తి సంస్థలే ఈ విషయంలో చొరవ తీసుకుంటాయి. ఆ సంస్థలు తిరిగి

తయారవడానికి విద్య విషయమైన పరీక్షలు జరుపుతాయి. పరిశోధనా సమీక్షలు జరుపుతాయి. మన దేశంలో అనేక వేల మంది స్త్రీ, పురుషులు సాంకేతిక వృత్తులను నిర్వహిస్తున్నారు. వారే ఈ పరిశోధనలయందు, ఇంజనీరింగు విద్య యందు ఎక్కువ చొరవను ప్రదర్శించాలి.

ఈ సంవత్సరం పట్టాలు తీసుకొనే పట్టభద్రులు అంతరిక్ష యుగ్మమైన భవిష్యత్తు వుంది. ఉత్తేజకరమైన అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్న ఈ కాలానికి పెంపొందిన మీ రంగాలు అద్భుతమైనవి. విద్యాలయంలో మీలో అనేకమంది ఉన్నత ప్రామాణ్యాన్ని ప్రదర్శించారు. మీరు వృత్తిలో కూడా విజయాలను పొందగలరని ఆశిస్తున్నాను. మీరు నిజాయితీతో, ఆత్మ విశ్వాసంతో కృషి చేసి, మీ వృత్తిలో విజయాన్ని సాధించగలరు. ఈ సార్థకమైన అవకాశాన్ని మీ మాతృదేశానికి సేవ చేసి "పారిశ్రామిక కార్యక్రమాల పురోభివృద్ధికి సహాయపడిన వారు కాగలరు."

బెంగాల్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు

ప్రముఖ నాయకుడు శ్రీ పంజా ఎన్నిక

కలకత్తా, నవంబర్ 25—శ్రీ జాదవేంద్రనాథ్ పంజా, ప్రముఖ కాంగ్రెసు నాయకుడు, పశ్చిమ బెంగాల్ మాజీ మంత్రి నేడు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి ఏకగ్రీవంగా అధ్యక్షులుగా నేడు జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రత్యేక సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీ పంజా వయస్సు 72. ఆయన బర్ద్వాన్ జిల్లాలోని ఒక గ్రామంలో వున్నారు. ఆయన ఎన్నిక వార్తను టెలిఫోన్ ద్వారా తెలియజేశారు.

ఈ ప్రత్యేక సమావేశంలో ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్‌తోపాటు, ఇతర మంత్రులు కూడా పాల్గొన్నారు.

డాక్టర్ బి. సి. రాయ్. అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన శ్రీ అతుల్యఘోష్ పేరు సూచించారు. మొత్తం 29 మంది సభ్యులు హాజరైన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీ పంజాను అధ్యక్షుడుగా ఎన్నికోవడంతో ప్రదేశ్ కాంగ్రెసులోని రెండు వర్గాల మధ్య వివాదానికి అవకాశం లేకుండా పోయింది.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడుగా వున్నవారు పార్లమెంటు సభ్యులుగా వుండరాదని ఎ. ఐ. సి. సి. నిర్ణయం జరిగినప్పటి నుండి ఈ సమస్యపై ప్రదేశ్ కాంగ్రెసులో విభిన్నాభిప్రాయాలున్నప్పటికీ, గత ఏడుపడి సంవత్సరాలుగా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా వున్న శ్రీ అతుల్యఘోష్, రెండు జనరల్ ఎన్నికలలో పార్టీని జయప్రదంగా నడిపించారు. ఎ. ఐ. సి. సి. నిర్ణయం ప్రకారం గత నెలలోనే ఆయన ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు.

దీనితో ప్రదేశ్ కాంగ్రెసులో మైనారిటీ వర్గంగా వున్న "సంస్కరణ"వాదులు, ప్రదేశ్ కాంగ్రెసు నాయకత్వంలో తీవ్రమైన మార్పును కోరుతూ ప్రధాని నెహ్రూ జోక్యాన్ని కోరారు. అయితే, గతరాత్రి ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ భవనంలో జరిగిన సమావేశంలో, శ్రీ పంజాను కొత్త అధ్యక్షుడుగా ఎన్నుకోవడానికి ఉభయ వర్గాలవారు ఆమోదించారు.

పోలీసులపై ఆరోపణలు

బూర్గుల రామకృష్ణారావుగారి విమర్శ

చిత్తూరు (కొవ్విన్), నవంబర్ 25—ప్రజలు పోలీసుల చర్యలను ఖండించి వారిలో లోపాలను గోరంతలు కొండంతలు చేసి చెప్పడం పట్ల కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు విచారం ప్రకటించారు.

"బ్రిటిష్ పరిపాలన కాలంలో పోలీసులు జాతీయ వ్యతిరేక చర్యలు కొన్ని చేసివుండవచ్చు. కాని నా రిప్పుడు మారిపోయారు. అందువల్ల ప్రజలు కూడా తమ దృక్పథాన్ని సవరించుకొని వారి తప్పులను అత్యుక్తి చేసి చెప్పడం మానివేయాలని కేరళ గవర్నర్ కోరారు.

నే డిక్కడ పోలీసుల కుటుంబాలకు ఉద్దేశింపబడిన అంబర్ చర్కా కేంద్రానికి శ్రీ రామకృష్ణా రావుగారు ప్రారంభోత్సవం జరుపుతూ పోలీసుల సంక్షేమం పట్ల కేరళ ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధాసక్తులను మెచ్చుకొన్నారు. రెండు కోట్ల రూపాయల అదనపు వ్యయాన్ని భరించడాని కిష్టగించి పోలీసుల జీత భత్యాలను కేరళ ప్రభుత్వం పెంచిం దన్నారు. అంబర్ చర్కాల ద్వారా పోలీసు కుటుంబాల ఆదాయం మరింత పెరుగగల దన్నారు.

శ్రీ రామకృష్ణా రావుగారు నేడే చిత్తూర్ కాలేజీ కొత్త హాస్టల్ భవనానికి ప్రారంభోత్సవం జరిపారు. ఆ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ, విద్యార్థు లందరూ హాస్టల్ జీవితాన్ని అలవరచుకోవా లన్నారు. ఐక్యత ప్రాముఖ్యాన్ని హాస్టల్ జీవితం తెలుపుతుం దన్నారు.

అంతకు ముందు చిత్తూరు మునిసిపాలిటీ శ్రీ రామకృష్ణారావు గారికి పౌర సన్మానం చేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో కంపెనీ చట్ట వ్యవహారాలు

మద్రాసు, నవంబర్ 26—ఆంధ్రప్రదేశ్‌లో 1958 అక్టోబర్‌లో 2 లక్షల రూపాయల అనుమతి పొందిన మూల ధనంతో ఒక ప్రైవేటు కంపెనీ రిజిస్టరు అయింది. అదే నెలలో 8 ప్రైవేటు కంపెనీలు రద్దయిపోయాయి. అదే కాలంలో ఖాతాలను గూర్చిన వాజ్యాలు దాఖలుచేయని కారణంచేత ఒక ప్రైవేటు కంపెనీ డిక్టేటరుపై 4 ఫిర్యాదులు వచ్చాయి. ఆయవ్యయ పట్టిక ప్రతులను, వార్షిక నివేదికను దాఖలుచేయని కారణంచేత ఆరు కంపెనీలు, వాటి డైరెక్టర్లకు జరిమానాలు విధించబడ్డాయి. కంపెనీల చట్టం క్రింద ఖాతాలను గూర్చిన వాజ్యాలు దాఖలు చేసినందుకు ఒక ప్రైవేటు కంపెనీ డిక్టేటరుకు జరిమానా వేశారు.

మరి 40 వేల ఎకరాల సాగుబడికి వీలుగా కె. సి. కెనాల్ అభివృద్ధి

—అసెంబ్లీలో ఇరిగేషన్ మంత్రి వివరణ

హైదరాబాద్, నవంబర్ 26—... (4) 34 ... 1959 ...

... ఇరిగేషన్, శాఖామంత్రి శ్రీ కె. వి. ... సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ చెప్పారు.

నాలుగు కోట్ల రూపాయల వ్యయం ... జరిగిన పనులు ... కాలువ అభివృద్ధి పనులు ... ఆయన అన్నారు.

ఈ సంవత్సరం ఈ కాలువ అభివృద్ధికి రెండు కోట్ల రూపాయల కార్యక్రమం నిర్ణయించబడినదనీ, భారత ప్రభుత్వం నుండి 40 లక్షల రూపాయల ప్రత్యేకపు గ్రాంటు కూడా మంజూరైనదనీ ఆయన అన్నారు. కాలువ అభివృద్ధి కార్యక్రమం ఇదివరకే ప్రారంభించబడినదనీ, త్వరితగతిని కొనసాగగలదని అన్నారు. అవసరమైన మరమ్మత్తుల కోసం కాలువను కొంత కాలం మూసివేయకపోతే, కేంద్ర ప్రభుత్వం గ్రాంటు చాలవరకు కాలదోషం పట్టిపోతుందని అన్నారు. కడప, కర్నూలు శాసన సభ్యులతోను, ఆ రెండు జిల్లాల కలెక్టర్లతోను సంప్రదించిన మీదట ఇరిగేషన్ అభివృద్ధి బోర్డు కాలువ మూసివేయ బడవలసిన కనీసపు కాలం క్రింది విధంగా నిర్ణయించబడిందని అన్నారు.

(1) కె. సి. కెనాల్ పెద్ద భాగము 1959 ఏప్రిల్ 15వ తేదీ మూసివేయబడి 1959 జూలై 1వ తేదీకి తెరువబడుతుంది.

(2) కె. సి. కెనాల్ 1959 ఫిబ్రవరి 1 వ తేదీ నుంచి 1959 జులై వరకు లోకనూల్—సంతజూటూర్ లాక్ మధ్యన మూసివేయబడుతుంది.

(3) పైన పేర్కొన్న సమయంలోనే తుడిచెర్ల, చాపాడ్ కాలువలు కూడా మూసివేయబడతాయి.

పోలీసు కాల్పులు నిషేధం

పోలీసు నిబంధనావళిని సవరించడం విషయమై కేరళ ఆలోచన

తిరువేంద్రం, నవంబర్ 25— పోలీసు కాల్పులను నివారించే ఉద్దేశంతో పోలీసు నిబంధనావళిని సవరించడం గురించి కేరళ ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఈ సమస్య అంతటినీ పరిశీలించే నిమిత్తం ఉన్నతాధికార సంఘం నియమింపబడనున్నదని తెలియబడింది. న్యాయ శాఖా మంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణ అయ్యర్ నేడు రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు.

ఇంతకుముందు శ్రీ కృష్ణ అయ్యర్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, కాల్పులు జరపవలసివస్తే చంపివేయడానికే అని ఉద్దేశించబడాలనే నిబంధన కాని, ఉత్తరువు కాని లేదన్నారు. అయితే ఆకాశంలోకి ప్రేల్చడం నిషేధించబడిం దన్నారు.

ఇంకొక ప్రశ్నకు ఆయన జవాబిస్తూ నిరుడు ఎర్నాకుళంలో విద్యార్థులకు, పడవవారలకు జరిగిన సంఘర్షణలపై అందజేయబడిన నివేదిక దృష్ట్యా కొందరు పోలీసు ఆఫీసర్లపై చర్యలు తీసుకోబడుతున్నవని చెప్పాడు.

నారాయణపురం ఎగువ కాల్వ మళ్లింపు

10 వేల ఎకరాల అదనపు సాగుకు ఉపయోగకరమని ముఖ్యమంత్రికి విజ్ఞాపన

... నవంబర్ 26— శ్రీకాకుళం ... ముఖ్యమంత్రి శ్రీ ... నారాయణపురం ఆనకట్టను సందర్శించారు. అక్కడి ఆయకట్టుదారుల ... ప్రతినిధి వర్గం ... ముఖ్యమంత్రి ...

... శ్రీ ... స్థానిక ... శ్రీ ...

... నారాయణపురం ... గ్రామ ... ఎకరాల ...

ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, కృషి తాము ఇంజనీర్లతో సంప్రదించెదనని, అవకాశం ఉన్నంతవరకు తప్పక సహాయం జరగగలదని అయితే ఆర్థిక సదుపాయం, ప్రభుత్వం వెనుకంజ వేయదని, ప్రజల కోరికలను నెరవేర్చడమే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. జయ జయ ధ్వానాల మధ్య సంజీవరెడ్డిగారు ప్రజలవద్దనుండి సెలవు గైకొన్నారు.

25 చోరీ కేసులలో సంబంధంగల దొంగ అరెస్టు

భీమవరం, నవంబర్ 20—భీమవరంలోని విద్యార్థుల గదిలో యుటీవల దొంగతనం జరిగిన సందర్భంలో పోలీసులు ఒకనిని అరెస్టు చేశారు. ఏలూరులో జరిగినయింటి కన్నం విషయంలోను, గుడివాడలో జరిగిన సైకిల్ దొంగతనం విషయంలోను యితని ద్వారా పోలీసులు ఆచూకి తీసుకొని పోయిన ఆస్తిని స్వాధీనం చేసుకొన్నారు. ఇతనికి 25 దొంగతనాల కేసులో సంబంధం వున్నట్లు తెలుస్తున్నది.

ప్రతీ రోజూ ఒక్క మాటే
సూపర్ వైట్ కోలినోస్‌తో
పళ్లను తోముకుంటే మీ పళ్లను ఇంతకు
ముందుకంటె అత్యారోగ్యవంతముగాను అతి తెల్లగాను వుంచును

మీకు, చాలామంది జనులవలె మీ పళ్లను ప్రతి భోజనానంతరమున్నూ తోముకొనుట అసంభవమగునా? అలాంటప్పుడు సూపర్ వైట్ 'కోలినోస్' మీకు అనుకూలమైన టూత్‌పేస్టు! ప్రతీ రోజూ ఒక్కమాటే తోముకుంటే మీ పళ్లను దంతక్షయము బారినుండి కాపాడును. సూపర్ వైట్ కోలినోస్ హానికరమైన క్రిములను ధ్వంసపర్చి, నోటి ఆమ్లములను నిర్మూలించును అది మీ నోటిని చల్లగాను పరిశుభ్రంగాను సువాసనగాను వుంచును పళ్లు ఇంతకుముందుకంటె అతి తెల్లగానుండును

Registered User:
GEOFFREY MANNERS & CO PRIVATE LTD
TEL

అమెరికా యందలి అతి కఠినమైన పందెము

ఈ టైర్ అత్యంత సురక్షితమైన మోటారు నడకకు తగినదని ధృవపర్చినది

34 సంవత్సరములు ప్రతియేటా, ప్రసిద్ధ ఇండియానాపోలిస్ "500" పందెము ఫైర్‌స్టోన్ టైర్లలోనే గెలుపొందబడింది. పందెమును—గెలిచే శక్తిసామర్థ్యములను గణించినట్టి అదే ప్రఖ్యాత నియమంలో నిర్మించబడినట్టి ఫైర్‌స్టోన్ టైర్లు "నడిచే కారు" టైర్లు ఉండినప్పుడు మీరు అసమాన భద్రతను గలిగింపును.



Firestone
ఫైర్‌స్టోన్
న్యూ నైలాన్ చాంపియన్
ట్యూబ్ రహితము లేక ట్యూబ్ సహితము
మోటారును నడుపువారికి మనశ్శాంతి
గలిగింపునట్లు నిర్మింపబడినట్టి టైరు

ప్రపంచ బాలల సహాయార్థం యూనిసెఫ్ (ఐక్యరాజ్యసమితి శిశు సహాయ నిధి) అభినందనపు కార్డులను (Greeting Cards) కొనండి. ఒకసెట్టు అవిభిన్న పోరకును. 10 కార్డులు రు. 5/-

నాలుగు మందులుగల
'అనాసిన్'
తలనొప్పులు, జలుబులు, జ్వరము, వొళ్లునొప్పులనుండికు
చాలా మంచిది

జ్ఞాపకముంచుకోండి! ఒక్క మందునే గలిగియుండే ఇంకేబాధా నివారిణియైననూ వైద్యుని ఔషధ యోగమువలె వైజ్ఞానికంగా గూడియున్న నాలుగు మందులను గలిగియున్నట్టి 'అనాసిన్' వలె మీకు వేగముగా ... సురక్షితముగు ... దూడియైన బాధా నివారణను గలిగింప జాలదు. కోట్లకొలదీ జనులు ఎరుగుదురు 'అనాసిన్' తలనొప్పులు జలుబులు, జ్వరము, పంటి నొప్పి వొళ్లు నొప్పులనుండి పూర్తియైన అతి శీఘ్ర బాధా నివారణకు చాలా మేలైనది. 'అనాసిన్' ను గృహ మందు ఎల్లప్పుడూ ఉంచుకోండి.

GEOFFREY MANNERS & CO. PRIVATE LTD. REGISTERED USER
K. 60 (R) TEL.





అజీర్తి బాధితులకు విముక్తి

భోజనానంతరము జీర్ణకోశములోపల కడుపు ఉబ్బర ము, గుండెమంట, వాయువు పుట్టుట కష్టతరమైన ఆకలి అణగారిపోవుట కడుపులోని ఆమ్లము ఎక్కువ కావటంవలన సామాన్యంగా వస్తాయి. ఇది అంతరించవలెనన్నచో ...

సేవించుట సులభము

'బిస్మాగ్' (Bismag) ఈ బాధ నుండి శీఘ్రముగా ఉపశమనము కలిగించును ... 'బిస్మాగ్' (Bismag) ...

'బిస్మాగ్' (Bismag) అజీర్తినుండి శీఘ్ర విముక్తి.

బీజెన్యర్లు ఉపయోగకులు.

జాఫ్ మెన్నర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.

తరచుగా మూత్ర విసర్జన

తరచుగా మూత్రం విసర్జించడం ప్రమాదకరమైన చిహ్నం. ఆది శరీర తత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, రోజు రోజుకూ రోగిని మృత్యు సమీపానికి తీసుకువస్తుంటుంది. ఆరంభంలో, శారీరకంగా కాని, మానసికంగా కాని శ్రమపడడానికి అయిష్టత, నడుం నొప్పి, దృష్టి మాంద్యం, తొడల వద్ద తిమ్మిరి, నరసాధారణంగా బలహీనత మొదలైన లక్షణాలు కనపడుతూ వుంటవి. ఈ లక్షణాలు గోచరించడంతోనే తగిన చికిత్స చేయకపోతే, ఉత్తరోత్తరా అమిత దాహం, ఆకలి, నోరు, గొంతు ఎండుకుపోవుట, దురద, కాళ్లలో సంకటం, బరువు తగ్గడం, శరీరమంతా పొట్లు, కీళ్లవాతం, కళ్లపొర, టి. బి., కురుపులు, రాచ పుండు ఇటువంటి తీవ్ర వ్యాధులకు గురికావలసి వస్తుంది. "వీనస్ చారం" బిళ్లలు వాడి, వేలాదిమంది శమనం పొంది మృత్యువాత పడకుండ తప్పించుకొన్నారు. "వీనస్ చారం" బిళ్లలు ప్రాచీన యునాని వైద్య సిద్ధాంతం ప్రకారం శాస్త్రీయంగా, అరుదైన మూలికలతోను, స్వాభావికమైన ఔషధములసారములతోను తయారుచేయబడ్డవి. ఈ బిళ్లలు మొదట పెట్టిన రెండవ లేదా మూడవ రోజునుండే అమిత దాహం తగ్గి తరచుగా మూత్రవిసర్జన చేయడం నిలిచిపోతుంది. కొద్ది రోజులలోనే మీకు పునర్ ఆరోగ్యం చేకూరుతుంది. "వీనస్ చారం" ఖర్చు తక్కువ. ... పూర్తి వివరాలు ... 50 బిళ్లల ఖరీదు రు. 6.75 ...

వీనస్ రీసర్చ్ లేబరేటరి. (A. H.)

పో. బా. నం. 587, మద్రాసు.

రేడియో

(నవంబర్ 29, శనివారం)

విజయవాడ: 307.1 మీటర్లలో ఉదయం: 6-30 ... 6-35 ప్రసార ఆరంభం; 6-40 ...; 7-0 (తె. వా.); 7-15 ...; 7-45 సంగీత ...; 8-0 ...; మధ్యాహ్నం: 1-0 వనితావాణి ... 1-30 (తె.); 1-40 ...; 2-0 బొమ్మరిల్లు కార్యక్రమం: ...; సాయంత్రం: ... 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ ...; 6-15 గ్రామస్థుల కార్యక్రమం- ...; 7-0 (తె. వా.); 7-15 గ్రామస్థుల కార్యక్రమం - ...; 7-30 ...; 7-40 వి. జి. ఎల్. ...; 7-50 '...': 8-0 ...; 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుండి రిలే -అం); 8-40 పి. బి. ...; 9-0 (అం. వా); 9-15 ... (హైదరాబాద్ నుండి రిలే); 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీ నుండి రిలే); 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 7-30 సి. జి. నిత్యానందం, పి. జి. సదానందం: గాత్రం; మధ్యాహ్నం: 1-0 (న్యూ. రి); 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-10 ముఖవీణ: నిలయ విద్వాంసుడు; 2-30 టి. ఓ. జయలక్ష్మి: గాత్రం; సాయంత్రం: 5-30 కె. ఎస్. వేదనాయకి: గాత్రం; 8-0 కంగనాయకి: వీణ, ఎస్. పార్థసారధి: వయోలిన్; 8-30 పి. లీల: గాత్రం, ఆర్. కె. వెంకటరామశాస్త్రి: వయోలిన్, పాల్ఘాట్ కె. కుంజుమణి: మృదంగం; 9-30 (రి); 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా); 7-15 వాద్యసంగీతం: నిలయ విద్వాంసులు; 8-0 (అం. వా); మధ్యాహ్నం: 1-0 పిల్లల కార్యక్రమం (అం); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 ముఖవీణ: నిలయ విద్వాంసుడు; సాయంత్రం: 5-30 (రి); 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు; 6-0 (అం. వా); 6-15 ప. జి. నిత్యానందం, సి. జి. సత్యానందం: గాత్రం; 7-15 రంగనాయకి: వీణ, ఎస్. పార్థసారధి: వయోలిన్; 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుండి రిలే, అం); 8-40 క్లారినెట్: నిలయ విద్వాంసుడు; 9-0 (అం. వా); 9-15 ప్రసంగం (అం); 9-25 (రి); 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీ నుండి రిలే); 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ): 405.4 మీ॥ ఉ॥ 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని; 7-45 సంగీత శిక్షణ; 8-15 (హిం. వా); మధ్యాహ్నం: 1-30 బాలకృష్ణారావ్ తులసీ; 2-0 సారంగి: నిలయ విద్వాంసుడు; 2-10 (ఉ. వా); 2-20 రామకృష్ణారావ్ తులసీ; 3-0 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 జనవాణి; 7-15 సంస్కృత కార్యక్రమం; 7-45 వార్తావిశేష (ఉ); 8-30 రేడియో న్యూస్ రీల్; 7-40 వివాహ సంగీతం; 8-45 (రి); 9-15 (ఉ. వా); 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే); 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ॥ ఉ॥ 7-0 (తె. వా); 7-15 విజయవాడ వలె; 8-0 (అం. వా); 8-30 బాలానందం కార్యక్రమం; మధ్యాహ్నం: 12-30 (న్యూ. రి); 1-0 వనితావాణి (విజయవాడ నుండి రిలే); 1-30 (తె. వా); 2-0 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే); 3-0 వాతావరణ సూచన; సాయంత్రం: 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 విజయవాడ వలె; 7-30 విజయవాడ నుండి రిలే; 7-40 (రి); 8-15 జ్యోతిషశాస్త్రము: నిత్యజీవితం - ...: వి. సుబ్రహ్మణ్యశాస్త్రి; 9-0 (అం. వా): 9-15 హరివిల్లరి; 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

దొమ్మిలో తుపాకి కాల్పులు

కొండ్లాపల్లి సంఘటనలో ఒకరికి గాయాలు

ప్రొద్దుటూరు, నవంబర్, 22—గంగిరెడ్డిపల్లి ... హద్దులోని కొండ్లాపల్లిలో "..." "..." కాపుల మధ్యను 18 వ తేదీ సాయంకాలం దొమ్మి జరిగినది. ... తుపాకులు కాల్చినట్లు తెలుస్తున్నది. ఆ సందర్భంలో రామిరెడ్డి అనే అతనికి ... తగిలినవి. అతనిని ... ఆసుపత్రికి తీసుకొనిపోయారు.

గంగిరెడ్డిపల్లి పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ ... [illegible]

నల్లగొండ సోషలిస్టుపార్టీ సభ్యుల రాజీనామా

హైదరాబాదు, నవంబర్ 26—నల్లగొండ ... సోషలిస్టుపార్టీతో సహా ... మొత్తం 22 మంది సభ్యులు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లుగా, ఆ పార్టీ ... ద్వారా తెలుస్తున్నది.

"కార్మిక వివాదాల పరిష్కారానికి జిల్లాకొక ట్రిబ్యునల్ నియమించాలి"

దాని తీర్పు తుది నిర్ణయంగా పరిగణించాలని కృష్ణా మోటార్ వర్కర్ల యూనియన్ అభ్యర్థన

అన్ని బస్సు రూట్లను ఒకేసారి జాతీయం చెయ్యదగునని కూడా వార్షికోత్సవంలో సూచన

విజయవాడ, నవంబర్ 23—కృష్ణా మోటారు వర్కర్ల యూనియన్ తృతీయ వార్షికోత్సవం నిన్న మధ్యాహ్నంనుంచి తెల్లవారు జామున 3 గంటల వరకు నిర్విరామంగా (12 గంటలపాటు) స్వామి పురమందిరంలో జరిగింది. రోజంతా ఒడిదాన కురుస్తున్నా కార్మికుల ఉత్సాహంవల్ల కార్యక్రమాలకు ఆటంకం కలగలేదు.

మధ్యాహ్నం ప్రతినిధుల సభకు డాక్టర్ అచ్యుతరామయ్యగారు అధ్యక్షత వహించారు. వివిధ తీర్మానాలు చర్చించబడి మహాసభకు అందించెయ్యడానికి సిద్ధం చెయ్యబడినవి.

సాయంత్రం మహాసభకు డాక్టర్ ముల్పూరు రంగయ్యగారు (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షత వహించారు.

హైదరాబాద్, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలనుంచి కార్మిక నాయకులు సుహృద్భావ సంఘంగా వచ్చారు. అధ్యక్షులకు, సుహృద్భావ సంఘ ప్రతినిధులకు, డెలిగేట్లకు యూనియన్ అధ్యక్షులు డాక్టర్ రాళ్లపల్లి అచ్యుతరామయ్యగారు స్వాగతం చెప్పారు. ఆయన క్రింది విధంగా ప్రసంగించారు:

స్వాగతోపన్యాసం

"బస్సు పరిశ్రమకు ప్రజలతో సన్నిహిత సంబంధం కలదు. కార్మికులు ప్రయాణీకుల ఆదరాభిమానాలు చూరగొనేలాగ నమ్రతతోనూ, మర్యాద ఇచ్చిపుచ్చుకునేలాగ ప్రవర్తించాలి. అత్యంత ప్రమాదభరితమైన ఈ వృత్తిలో పనిచేసే కార్మికుల యెడల ప్రజలు, యజమానులు తగిన సానుభూతి చూపాలి.

"ప్రయివేటు యజమానుల క్రింద పని చేస్తున్న మోటారు వర్కర్లందరూ ప్రభుత్వం వారి రోడ్ ట్రాన్స్‌పోర్టు జాతీయ విధానానికి అండదండలుగా వుండి హృదయపూర్వకమైన సహకార మిస్తూ జాతీయ విధాన కార్యక్రమాన్ని సంపూర్ణంగా జయప్రదం చేసేటందుకు సంసిద్ధంగా వున్నట్లు తమ ఆమోదాన్ని తెలియపర్చి వున్నారు. అయినప్పటికీ, వారికి జాతీయ విధానం అమలుపర్చడంలో కలుగుతున్న కష్టాలను, అసంతృప్తిని వెల్లడించక తప్పడంలేదు. రెండు మూడు దశాబ్దాలనుంచి ప్రయివేటు యజమానులవద్ద పనిచేస్తున్న కార్మికులలో ఎక్కువమందికి కలుగుతున్న నష్టాన్ని గురించి వివరించవలసివున్నది. ఆంధ్ర జిల్లాలనుంచి ప్రయివేటు యజమానుల క్రింద పనిచేస్తూవున్న కార్మికులను కొందరిని మాత్రమే కార్పొరేషన్‌వారు పనిలోనికి తీసికొని వున్నారు. కాని, ఆ కార్మికులకూ, తెలంగాణానుంచి తీసికొన్న కార్మికులకూ జీతభత్యాలలో చాల భేదం కనిపిస్తూ వున్నది. ఈ సందర్భంలో ఆంధ్ర జిల్లాలలోని కార్మికుల ప్రయోజనానికి చాలా భంగకరంగా వున్నది. ప్రభుత్వంవారు జాతీయం చేయదలచుకొన్న రూట్లను గురించి ముందుగా వర్కర్ల యూనియన్లకు పుత్తరాల ద్వారానూ, గెజెట్ ప్రచురణ ద్వారానూ కార్పొరేషన్‌వారు తెలియపరచడం సముచితమని అభిప్రాయపడుతున్నాము. అందువల్ల కార్మిక యూనియన్లు ఆయా రూట్లలో పని చేస్తూ వున్న నిజమైన కార్మికుల పేర్లను సకాలంలో తెలియపర్చుటకు వీలుంటుంది. రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌లో ప్రత్యక్షంగా గాని, పరోక్షంగాగాని ఏ విధమైన సంబంధమూ లేని ఒక ఉద్యోగిని ఆయా రూట్లమీద ప్రయివేటు యజమానుల క్రింద పనిచేసే వర్కర్ల పేర్లను, వారి జీతాలు వగైరా యితర వివరాలను సేకరించగలందులకు ప్రభుత్వంవారు నియమించాలి.

"ప్రభుత్వంవారు కార్పొరేషన్‌కు ప్రయివేటు యజమానులకు తమ క్రింద పనిచేస్తూవున్న మోటారు కార్మికుల పేర్లను, ఇతర విషయాలను పంపవలసిందిగా కోరుతున్నారు. ఈ పద్ధతి చాలా అవాంఛనీయ పద్ధతులకు దారి తీస్తూవున్నది. ఇందువల్ల ప్రయివేటు యజమానులు, అసలు నిజంగా ఆయా రూట్లపై పనిచేస్తూవున్న కార్మికుల పేర్లను విడిచిపెట్టి తమకు ఇష్టమైన వారి పేర్లను వ్రాసి పంపడానికి అవకాశం వున్నది. చాలా సందర్భాలలో అలా జరుగుతూ వున్నది కూడా. దాని ఫలితం నిజంగా ఆయా రూట్లపై పనిచేస్తూవున్న కార్మికులు కార్పొరేషన్‌లో చేరడానికి వీలులేక నిరుద్యోగులు కావడం. కాబట్టి పైన మేము సూచించిన ప్రత్యేకోద్యోగికి ఆయా రూట్లలో ప్రయివేటు బస్సులలో పనిచేస్తూవున్న కార్మికులకు సంబంధించిన వివరాలను సేకరించి కార్పొరేషన్‌కు సిఫారసుచేయుటకు అధికారమివ్వడం మంచిదని భావిస్తున్నాము.

"అదీకాక జాతీయకరణకుపూర్వం బెజవాడ-బందరు రోడ్డుమీద 42 బస్సులు నడుస్తూ వుండేవి. జాతీయకరణం తరువాత 25 బస్సులు మాత్రం నడుస్తూ వున్నవి. ఆ కారణంగా కార్పొరేషన్‌వారు కొంతమంది వర్కర్లను పని లోనికి తీసికొనివుండలేదు. వారు యిప్పుడు నిరుద్యోగులుగా వున్నారు. ఈ క్రొత్త నిరుద్యోగాన్ని కల్పించడం రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రధానాశయానికి విరుద్ధం గావడమే కాకుండా, మన రాజ్యాంగ చట్టంలో సూచించిన నిర్దేశక సూత్రాలకు కూడా వ్యతిరేకం అని మనవి చేస్తూవున్నాం. అంతేకాక కార్పొరేషన్‌లోనికి తీసుకొనబడిన మోటారు కార్మికులు మామూలుగా చెయవలసిన పని గంటలకంటే ఎక్కువ కాలం చేయవలసి వస్తుంది. కాబట్టి జాతీయకరణకు పూర్వం ఆయా రూట్లలో పనిచేస్తూవున్న కార్మికులందరిని ఏ విధమైన భేదం గమనించకుండా కార్పొరేషన్ పనిలోనికి తీసుకోవలెనని కోరుతున్నాం.

"ప్రయివేటు యజమానుల క్రింద పని చేస్తూవున్న గుమాస్తాలను గాని, చెక్కర్లను గాని ... పనిచేస్తూవున్న సిబ్బందిని గాని కార్పొరేషన్‌వారు యింతవరకు పనిలోనికి తీసుకొనిపోవడంవల్ల వారందరు యీనాడు నిరుద్యోగులుగా వున్నారు. వారందరిని వెంటనే కార్పొరేషన్‌లోనికి తీసుకొనవలసిందని కోరుతున్నాం."

అధ్యక్షులు తమ ప్రారంభోపన్యాసంలో డాక్టర్ అచ్యుతరామయ్య, శ్రీ కొడాలి అంజనేయులుగార్ల ఆధ్వర్యాన ఈ సంఘం మోటారు కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా కృషి చేస్తున్నందుకు ప్రశంసించారు. కార్మికులు విశాలమైన జాతీయ దృక్పథం పెంపొందించుకోవలసిన అవసరం గురించి, సంఘీభావం గురించి అనేక విషయాలు చెప్పారు.

యూనియన్ కార్యదర్శి శ్రీ కొడాలి వెంకటచలపతిరావుగారు నివేదిక చదివారు.

కార్యవర్గం ఎన్నిక

అనంతరం క్రొత్త కార్యవర్గం ఎన్నుకోబడింది. డాక్టర్ రాళ్లపల్లి అచ్యుతరామయ్యగారు అధ్యక్షులు. శ్రీ పెర్నూరి ప్రసాదరావుగారు ఉపాధ్యక్షులు. శ్రీ కొడాలి వెంకటచలపతిరావుగారు కార్యదర్శి. శ్రీ బొందిలి ధర్మసింగ్, శ్రీ గొట్టిపాటి వెంకటసుబ్బారావుగార్లు సహాయ కార్యదర్శులు. శ్రీ దూడల రఘవయ్యగారు కోశాధికారి. శ్రీ కొడాలి అంజనేయులుగారు ఆర్గనైజర్. శ్రీయుతులు ముమ్మినేని కుటుంబరావు, బొందిలి బాలాజీసింగ్, లసుమకొండ సత్యనారాయణ, మహమ్మద్ హుస్సేన్, గుంటుపల్లి నాగేశ్వరరావు, అబ్దుల్ అజీం, యాకూబ్ బేగ్, మురారి వెంకటేశ్వరరావుగార్లు సభ్యులు.

గుంటూరు సంఘం కార్యదర్శి షేక్ హుస్సేన్‌గారు తమ ఉపన్యాసంలో మోటారు కార్మికులకు ప్రత్యేకించి చట్టం లేకపోవుటను నిరసిస్తూ దీనిని రాష్ట్రంలోని మోటారు కార్మికులందరూ ఎక్కు పోరాటాన్ని సాగిస్తేనే కాని సాధించలేమని వక్కాణించారు.

భీమవరం యూనియన్ ప్రెసిడెంట్ మహమ్మద్ హబీబుల్లాగారు సంఘాలలో విస్వార్థ కార్యకర్తలు లేనిదే సంఘాలు పైకిరావని యజమానులు ఎప్పుడూ సంఘాలను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తూనే వుంటారని, అట్టివారిని సమైక్యంతో ఎదుర్కొనుచే సంఘ బలమని చెబుతూ తమ అనుభవాలు కొన్ని చెప్పారు.

నర్సాపురం యూనియన్ సంయుక్త కార్యదర్శి శ్రీ కెల్లా చిట్టియ్యగారు మాట్లాడుతూ కార్మిక వివాదాలకు సంబంధించిన ట్రిబ్యునల్ యిచ్చిన తీర్పులు కూడా సంవత్సరాల తరబడి అమలు జరపకుండా వుండే అవకాశాన్ని చట్టాలలో కల్పించడంవల్ల కార్మికులకు న్యాయం జరగదనీ, కనుక ట్రిబ్యునల్ తీర్పులు వెంటనే అమలు జరిగేటట్లుగా ప్రభుత్వం చూడవలసిందిగా కోరారు.

తరువాత రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ సిబ్బంది యూనియన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ యం. పి. జాన్‌గారు, శ్రీ సీతారాజు పూర్ణచంద్రరావుగారలు ప్రయివేటు యజమానుల వద్ద పనిచేస్తున్న మోటారు కార్మికులు కార్పొరేషన్ ఉద్యోగులు కాకముందే ప్రభుత్వంతో తమ హక్కులకు సంబంధించిన ఒక ఒడంబడికను కుదుర్చుకోవడం మంచిదని సలహా యిచ్చారు.

తరువాత ట్రేడ్ యూనియన్‌లలో రాజకీయ పక్షాల జోక్యం యెందుకు వుండకూడదో సోదాహరణగా వివరించారు. దీనినే సమర్థిస్తూ వుయ్యూరు సుగర్ ఫ్యాక్టరీ యూనియన్ ప్రతినిధి చొప్పరపు సుబ్బారావుగారు వారి స్వానుభవాలు కూడా తెలిపారు. కృష్ణాజిల్లానుంచి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఉద్యోగంలోనికి తీసుకొబడిన శ్రీ బందరు వెంకటరత్నంగారు మాట్లాడుతూ ప్రయివేటు యజమానుల వద్దకన్నా కార్పొరేషన్‌లో చేరిన కార్మికుల పరిస్థితులు దుర్భరంగా వున్నవని కొన్ని ఉదాహరణ లిచ్చారు.

తరువాత బెజవాడ సిటీ బస్సు వర్కర్ల యూనియన్ తరఫున శ్రీ ధనేకుల కృష్ణమూర్తిగారు, బందరు ప్రెస్ వర్కర్స్ యూనియన్ తరఫున శ్రీ పి. రంగారావుగారు మాట్లాడారు.

కృష్ణా మోటారు వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కొడాలి వెంకటచలపతిరావుగారు ప్రవేశపెట్టగా ప్రతినిధుల సభలో ఆమోదింపబడిన దిగువ తీర్మానాలు మహాసభలో ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి.

చివరకు అధ్యక్షులు మాట్లాడుతూ కార్పొరేషన్‌లోనికి మోటారు కార్మికులను తీసుకొనుటలో అవకతవకలను గురించి ముఖ్యమంత్రికి కార్పొరేషన్ చెయిర్మన్‌గారికి పంపిన విజ్ఞప్తి నకలును తనకు అందజేసిన సందర్భంలో సమాధానం చెబుతూ కార్మికులకు కార్పొరేషన్‌లో ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశం తప్ప మిగిలిన అంశాలన్నీ న్యాయమైనవిగానే వున్నాయనీ, అట్టి న్యాయమైన కోర్కెలను తీర్చడంలో కార్పొరేషన్‌వారికి యెట్టి అభ్యంతరం వుండబోదనీ, కనుక తప్పక తీరుస్తామని హామీ యిచ్చారు. ఉద్యోగంలోకి తీసుకోబడని కార్మికులను గురించి అసలు ఆ రూట్లలో పనిచేయుచు యితర కార్మికులకు కార్పొరేషన్‌లో ఉద్యోగం యివ్వడాన్ని గురించిన వివరాలు అందజేసిన యెడల వాటిని కూడా సమావేశంలో పరిశీలించి న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తామని హామీ యిచ్చారు.

తీర్మానాలు

ప్రభుత్వంవారిని, కార్పొరేషన్ వారిని ఈ క్రింది కోర్కెలను మన్నించి సఫలం చేయుంచవలెనని కోరుతూ మహాసభలో తీర్మానించారు.

ఇంకా క్రింది తీర్మానాలు ఆమోదించారు:

జాతీయకరణం చేయబడిన రూట్లలో అంతకుపూర్వం పనిచేస్తూవున్న మోటారు కార్మికుల నందరిని వారివారి తరగతులనుబట్టి ఆయా ప్రదేశాలలో తక్షణం కార్పొరేషన్‌వారు చేర్చుకొనాలి.

1957 అక్టో 1 వ తేదీకి పూర్వం రోడ్ ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటువారు ... ప్రకటించిన జీతాలనే జాతీయకరణం తరువాత కార్పొరేషన్‌లోనికి తీసుకోబడిన కార్మికులకు కూడా యివ్వవలెను. ఈ విషయం నిర్ణయించేముందు ప్రయివేటు యజమానుల యిస్తూవున్న జీతభత్యాలను ప్రభుత్వంచే అంగీకరింపబడిన త్రైపాక్షిక కమిటీవారి సిఫారసుల ప్రకారం కార్మికులకు తదితర సౌకర్యాలను కూడా కలిగించాలి.

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్‌వారు అవలంభించిన పద్ధతి ప్రకారం మోటారు కార్మికులు ప్రయివేటు యజమానుల క్రింద చేసిన సర్వీస్ కాలమును లెక్కలోనికి తీసుకుని, వారికి ప్రమోషన్ వగైరా సౌకర్యాలు కల్పించ చేయవలెను. మోటారు కార్మికులకు, ప్రావిడెంటు ఫండు సౌకర్యాలు, లైఫ్ ఇన్సూరెన్సు, అంగవైకల్య భీమా యింకా యితర సదుపాయాలు గ్రాట్యుటీ మొదలైనవి కలుగ జెయ్యాలి.

త్రైపాక్షిక కమిటీవారి సిఫార్సులు, గవర్నమెంటువారు ఆమోదించిన ప్రకారం ప్రయివేటు యజమానులు తమ కార్మికుల విషయంలో అమలులో పెట్టేటట్లు ప్రభుత్వంవారు గట్టిగా వారిని వొత్తిడి చెయ్యాలి.

ప్రభుత్వంవారు పున్దేశించిన జాతీయకరణను ఆచరణలో పెట్టే లోపుగా ప్రయివేటు బస్సు యజమానులు తమకడ పనిచేస్తూవున్న కార్మికులను తొలగించడానికి వీలులేకుండుటకు తగిన చర్యలను ప్రభుత్వంవారు వెంటనే తీసుకొనాలి.

రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌వారి కార్యక్రమం ప్రశాంతంగా సాగ, సమర్థంగాను నడిపేటందుకు బస్సు ట్రాన్స్‌పోర్టు వర్కర్ల పక్షాన ఒక ప్రతినిధిని రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌లో సభ్యుడుగా తీసుకోవాలి.

వేతనాల చెల్లింపు చట్టం బస్సు కార్మికులకు మాత్రమే వర్తిస్తుందని లారీ వర్కర్లకు వర్తించదని ఆంధ్రప్రదేశ్ లేబర్ కమీషనర్‌గారు వ్యాఖ్యానించడం చాలా విచారకరం. కనుక రాష్ట్ర ప్రభుత్వంవారు లారీ వర్కర్లకు కూడా పై చట్టం వర్తించులాగున స్పష్టంగా వ్యాఖ్యానించాలి.

లేబర్ ఆఫీసర్లు చేస్తున్న కన్సిలియేషన్ కార్యకలాపాలు చాలా కాలయాపన జరగడానికి మాత్రమే వినియోగింపబడుతూ వున్నవి. అందువల్ల యజమానులకు ప్రయోజనం, కార్మికులకు నష్టం కలుగుతున్నది. కనుక ప్రతి జిల్లాకు ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేసి కార్మికులకు, యజమానులకు వచ్చే వివాదాలను వెంటనే పరిష్కారం చేసేటందుకు వీలుగా ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్స్ ఆక్టులో అవసరమైన మార్పులు చేయాలి. ట్రిబ్యునల్ తీర్పే తుది తీర్పుగా వుండాలి.

ప్రభుత్వంవారు బస్సు ట్రాన్స్‌పోర్టును జాతీయం చేసే సందర్భంలో కొన్ని రూట్లనే కాక, అన్ని రూట్లను సాధ్యమైనంత త్వరలో ఒకేసారిగా జాతీయం చేయవలెనని యీ సభవారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అందువల్ల కొందరు బస్సు యజమానుల యెడల ప్రభుత్వం పక్షపాతం చూపిస్తుందనే ఆరోపణకు అవకాశం లేకుండాపోతుంది. అంతేకాక కార్మికుల జీతభత్యాల విషయంలో ఒకే విధానం అవలంబించడానికి కూడా వీలుంటుంది. కనుక ఆ ప్రకారం జాతీయంచేసి, స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌లోనికి అయా రూట్లలోని అందరు వర్కర్లను తీసుకుని, అందరి జీతభత్యాల విషయంలో ఒకే న్యాయమైన పద్ధతిని అవలంబించాలి.

వ్యాపార వీధి

నవరసు రేటు

... నవంబర్ 26—

	రు. అ. పై.
...	75-0-0
...	115-8-0
...	113-8-0
... 100 ...	192-8-0
...	1-15-6

వేరుసెనగ గింజలు

(531 ...	162-00
... 1-6	
... రు 27/-	
...	
3% ...	320.00
ఆముదం 500 ...	320.00
కొబ్బరినూనె 37½ ...	
ఎం. ఎల్. ...	41.00
ఆల్ ...	40.00

పంచదార

(...) (2 ...) ... రు. 107.25

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 27—

	రు. అ. పై.
పత్తి 100 ...	180-8-0
...100 ...	190-8-0
బంగారు ...	113-11-0
,, ...	113-8-0
వెండి	73-4-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబర్ 27—

	రు. ...
పత్తి 100 ...	187-00
,, ,, ,, ...	187-44
... బంగారు ...	115-25
వెండి	74-12

న్యూయార్క్ (పత్తి) (మార్చి)

న్యూయార్క్ నవంబర్ 26—

నేటి ...	....	36.12
నేటి ఓపెనింగ్	....	35.98

1958 నవంబర్ 28, శుక్రవారం

విలంబినామ సంవత్సర

కార్తీక బహుళ విదియ

... గం 6-00 ...

... గం 7-15 ...

... 4-41 ... 5-53 ...





ముద్రణ నిర్వాహకుడు: ఎస్. ఎం. ఆర్. నాయుడు,
21, ప్రైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3.

ఆహారధాన్యాల ధరల తగ్గింపు

ఆంధ్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 26—భారత కమ్యూనిస్టు పార్టీకి చెందిన హైదరాబాద్ సిటీ కమిటీ ఏర్పరచిన ఒక రాయబార వర్గం వారు నేడు ముఖ్య మంత్రి శ్రీ ఎన్. సంజీవ రెడ్డిగారిని కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు.

ఆహార ధాన్యాల ధరలను తగ్గింపజేసి, ప్రజల దుస్థితిని తొలగించాలని వారు కోరారు.

ఆహార ధాన్యాలకు ఇంత అధిక ధరలు ఇటీవల కొన్ని సంవత్సరాలలో ఎప్పుడూ లేవని వారు తెలియజేశారు.

ఈ రాయబార వర్గానికి లెజిస్లేటివ్ కౌన్సిల్ లో కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ మక్దూమ్ మొహియుద్దీన్ నాయకత్వం వహించారు.

ఆహార ధాన్యాలను సేకరించి, చౌక ధాన్యం డిపోల ద్వారా సప్లయి చేయడానికి వీలుగా ఆర్డినెన్సు ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

ముఖ్య మంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు ఆ రాయబార వర్గంవారు ఆహార ధాన్యాల ధరను తగ్గించడానికి చేసిన సూచనలను సావధానంగా విని వాటిని సానుభూతితో పరిశీలించగలనని వాగ్దానం చేసినట్టు తెలుస్తున్నది.

"ప్రభుత్వమే ఆహార ధాన్యాల వ్యాపారం నిర్వహించక తప్పదు"

—పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ వివరణ

ఉజ్జయినీ, నవంబర్ 26—

ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోయినందువల్ల ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే కొనసాగించక తప్పని పరిస్థితి ఇప్పుడు ఏర్పడిందని కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ నేడిక్కడ నొక్కి వక్కాణించారు.

ఉజ్జయినీ మండి కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రభుత్వపు నిర్ణయం ఫలితంగా ధాన్యపు వర్తకు లందరికీ వ్యాపారం పోతుందని తా ననుకొనడం లేదని డాక్టర్ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ అన్నారు.

"ఈ సమస్యను జాతీయ అభివృద్ధి సమితి పరిశీలించే పై నిర్ణయం చేసింది. అయితే పై చర్యవల్ల ఫలితాలు గురించి నేను ఇదమిత్థంగా చెప్పలేను" అని కూడా ఆయన అన్నారు.

ఆహారోత్పత్తిని అధికం చెయ్యవలసిన ఆవశ్యకతను గురించి ప్రస్తావించి కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి యిలా అన్నారు :—

"ప్రతి రైతును స్వయంగా కలుసుకొని, సహాయం చెయ్యడమనేది ప్రభుత్వానికి సాధ్యం కాని పని. రైతు సంఘాల ద్వారానే అధికోత్పత్తి జరగాలి. వ్యవసాయంలో కొత్త ఉత్తమ పద్ధతులను రైతులకు బోధించడం ద్వారా అధికోత్పత్తి సాధించవచ్చు.

ఇండియాలో చైనాలో అంతగా కాకపోయినా ఎకరాకు కనీసం మూడు టన్నుల ధాన్యం పండించినా మన కది ఎక్కాతక్కీ కాగలదు.

ఇండియాలో ఒక విచిత్రం వున్నది. ధాన్యోత్పత్తి పెరిగితే ధరలు తగ్గి రైతులకు తగు ఆదాయం వుండడంలేదు. అందుచేత అధికోత్పత్తికి వారిలో ఉత్సుకత వుండడంలేదు.

సమర్థంగా పనిచేసే రైతు సంఘాలు రైతులు తప్పుత్రోవ త్రొక్కినప్పుడు వారికి ఉత్తమ వ్యవసాయ పద్ధతులను చెప్పి ప్రభుత్వం నుంచి సహాయానికి ఒక సక్రమ పద్ధతి అనుసరించవచ్చు."

ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవం

హైదరాబాద్, నవంబర్ 26—ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ జనవరి 4వ తేదీన జరుగనున్న ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తారు.

మద్రాసు, నవంబర్ 26—నౌకాదళ ప్రధాని వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారీ, శ్రీమతి కటారీతో కలసి యీ ఉదయం గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీకి బయలుదేరారు.

ఉస్మానియా యూనివర్సిటీ బిల్లు

అసెంబ్లీలో రెండవ రోజు చర్చ వివరాలు

హైదరాబాద్, నవంబర్ 26—(ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఉస్మానియా యూనివర్సిటీ బిల్లుపై రెండవ రోజు చర్చను అందినంతవరకు "ఆంధ్ర ప్రభ" నిన్ననే ప్రకటించింది. తక్కిన వివరాలు ఇందులో పొందుపరచబడినవి.
(ఎడిటర్.)

శ్రీ పి. వి. రాజేశ్వరరావు (కాంగ్రెసు) గారు మాట్లాడుతూ యూనివర్సిటీ సంస్థలలో శాసన సభ్యులకు అధికతర ప్రాతినిధ్య మివ్వాలన్నారు. వైస్—ఛాన్సలర్ నియామకానికి నామినేషన్ పద్ధతిని బలపరుస్తూ, ప్రసిద్ధ విద్యావేత్తలను ఆ పదవిలో నియమించడానికి తోడ్పడ గలదన్నారు.

శ్రీ బి. శ్రీ రామమూర్తి (సోషలిస్టు) గారు మాట్లాడుతూ నామినేషన్ పద్ధతి ప్రజాస్వామ్య విరుద్ధం, అభ్యుదయ విరోధకం అయిన ప్రతిపాదన అన్నారు. ఛాన్సలర్‌గా నామినేట్ చేయబడిన వ్యక్తికి ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలు వుండగలవు కావున విశ్వ విద్యాలయ అభివృద్ధికి స్వతంత్రంతో కృషిచేయజాలడన్నారు.

ప్రజాభిప్రాయంతో నిమిత్తం లేకుండా ప్రజాస్వామ్య విరుద్ధమైన విధానాలను మితిమీరి కొనసాగించిన పక్షంలో పొరుగు దేశాలలో వలె ఇండియాలో కూడా నియంతృత్వం ఏర్పడవచ్చునన్నారు.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు (కాంగ్రెసు) గారు మాట్లాడుతూ, ప్రజావసరాలకు అనుగుణంగా కొత్త పాఠ్య ప్రణాళికను రూపొందించడానికి నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. వైస్—ఛాన్సలర్ నియామకానికి నామినేషన్ పద్ధతిని బలపరచారు. ఆ పద్ధతి ఢిల్లీ యూనివర్సిటీలో అమలులో వున్నదని, దానివల్ల మంచి ఫలితాలు సిద్ధించినవని, ప్రసిద్ధ విద్యావేత్తలను నియమించడానికి దోహదమివ్వగలదని ఎన్నికలలో సాధారణంగా వుండే రాజకీయ ప్రభావాన్ని నిర్మూలించవచ్చునని, కాశీ విశ్వవిద్యాలయ స్థితిగతులనుంచి గుణపాఠం నేర్చుకోవాలని తెలిపారు.

శ్రీ వి. దా. నారాయణప్ప (కాంగ్రెసు) గారు మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులతో కూడిన సంయుక్త పరిశీలక సంఘం వారు బిల్లులోని అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాత ప్రజాస్వామ్య విరుద్ధంగా వున్నదనడం అర్థరహితమన్నారు. సమర్థమైన సెనేట్, సిండికేట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా, వైస్—ఛాన్సలర్‌గా ప్రతిభావంతుడైన వ్యక్తిని నియమించడం ద్వారా విశ్వ విద్యాలయ అభివృద్ధికి ఉత్తమ పద్ధతులలో కృషిచేయడానికి అనువైన ఏర్పాట్లు చేయడానికి ఈ బిల్లు ఉద్దేశింపబడిందన్నారు.

శ్రీ అహమ్మద్ అలీఖాన్ (కాంగ్రెసు) గారు తన ప్రసంగాన్ని ప్రారంభించారు. అంతట సభ రేపటికి వాయిదా వేయబడింది.





Prnted and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 21 — సంచిక: 270
6 పేజీలు: వెల ఏడు నయాపైసలు
మద్రాసు: శనివారం
29-11-1958

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 808235

నిర్వచనానికి అందని నెహ్రూ

న్యూఢిల్లీ, నవంబర్ 27—పి. ఎస్. పి. నాయకుడు శ్రీ అశోకమెహతా నేడిక్కడ ఒక సమావేశంలో తన మధ్యధరా సముద్ర ప్రాంతదేశాల పర్యటనానుభవాలను గురించి తెలుపుతూ, తనకు ప్రధాని నెహ్రూతో ముప్పై సంవత్సరాల సన్నిహిత సంబంధం వున్నప్పటికీ, ఆయనను గురించి నిర్వచించమంటే మాత్రం నిర్వచించ లేనని అన్నారు. "నెహ్రూ వ్యక్తిత్వం, అనిర్వచనీయం, దురవగాహం. ఎందుకంటే ఆయన చర్యలను ఎవరూ ఊహించలేరు. బహుశా ఈ దురవగాహతే ఆయన గొప్పతనపు రహస్యం మనుకుంటాను" అని ఆయన అన్నారు.

బడ్జెట్ సమావేశం పిమ్మటనే కమతాల బిల్లుపై శాసనసభ చర్చ

ఎ. ఐ. సి. సి. చర్చలతో నిమిత్తం లేకుండానే సెలెక్టు కమిటీ నివేదిక తయారు కాగలదట

ఉస్మానియా యూనివర్సిటీ బిల్లు

క్లాజువారీ చర్చల విచిత్ర సంఘటన

హైదరాబాద్, నవంబర్ 28—నేడు ఉస్మానియా యూనివర్సిటీ బిల్లు ద్వితీయ పఠనం సందర్భంలో అసెంబ్లీలో వోటింగ్ జరుగుతున్న సందర్భంలో (సెంట్రీ బెంచీలకు) ఉస్మానియా ప్రతిపక్షం కలవరం కలిగించింది.

ఉస్మానియా యూనివర్సిటీ బిల్లుపై సెలెక్టు కమిటీ నివేదికతో సహా నేడు చర్చకు వచ్చిన సందర్భంలో వైస్—ఛాన్సలర్ నియామకానికి సంబంధించిన క్లాజుకు సోషలిస్టు సభ్యులు పి. నరసింగరావు, కె. రాజమల్లు గార్లు ప్రతిపాదించిన సవరణ కూడా చర్చకు వచ్చింది.

ఈ సవరణలోని మొదటి భాగాన్ని విద్యా మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు ఆమోదించలేదు.

మొదటి భాగంలో వైస్—ఛాన్సలర్ పదవికి ఎన్నిక జరగాలని వుంది. అయితే సవరణలోని రెండవ భాగంలో "వైస్—ఛాన్సలర్ అయిదేళ్ళ మాత్రమే పదవిలో వుండాలని, ఆయన తిరిగి ఎన్నికకు నిలబడవచ్చునని" వుంది.

సవరణ రెండవ భాగం వోటింగుకు పెట్టబడింది. వెంటనే వోటింగును రికార్డు చేయాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య గారు అడిగారు.

అంతటితో తాను ఇరకాటంలో పడ్డట్టు విద్యా మంత్రి గ్రహించి, తాము యదాలాపంగా వుండగా ఇది జరిగిపోయిందని, సవరణలోని ఆ భాగాన్ని వోటింగుకు పెట్టాలన్న స్పీకర్ నిర్ణయాన్ని మార్పు చేయించడానికి ఏమైనా చేయాలని అన్నారు.

అంతట స్పీకర్ ఒంటూ ... సభ్యులకు తెలియజేసి సభకు అవకాశం లేదని, పొరపాటుగా తాము తప్పు చేసినందున వోటింగుకు పెట్టాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నామని అన్నారు.

అంతట ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య గారు లేచి విద్యా మంత్రిగారి, అయన పార్టీగాని "నిద్రపోతూ" వుంటే దానికి తాము బాధ్యులము కామని, సవరణలోని కొంత భాగంపై వోటిమాటతో వోటింగ్ జరిగినందున దానిని రికార్డుచేసి తీరాలని అన్నారు.

ఇంతలో ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు అడ్డుతగిలి నోటి మాటలో వోటు అడిగిన మాట నిజమేనని, అయినా, అప్పటికి స్పీకర్ తన రూలింగ్ ఇచ్చి వుండలేదని, అందుచేత వోట్లను రికార్డు చేయవలసిన అగత్యం లేదని అన్నారు.

బిల్లు ద్వితీయ పఠనంలో వోట్లు తీసుకోవాలని ప్రతిపక్షం చాలాసార్లు కోరగా, వోటింగ్

(మిగతా 2 వ పేజీలో)

కమతాల ఏకీకరణ కార్యక్రమము తయారు చేయడానికి పరిశీలన

అసెంబ్లీలో రెవిన్యూ మంత్రి ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 28—

భూవసతి గరిష్ఠ ప్రమాణం నిర్ణయం బిల్లు బడ్జెట్ సమావేశం తర్వాతనే అసెంబ్లీలో చర్చకు రాగలదని నేడు అసెంబ్లీలో శ్రీ కాసిరెడ్డిగారి ప్రశ్నకు సమాధానంగా రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు చెప్పారు.

భూస్వామ్య సంస్కరణలను గురించి ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ ఎలాంటి చర్చలను జరుపబోతున్నప్పటికీ అసెంబ్లీలో ప్రతిపాదింపబడిన బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలించి నివేదికను సమర్పించగలదని కూడా ఈ సందర్భంలో రెవిన్యూ మంత్రి వివరించారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి, శ్రీ పి. నరసింగరావుగారలు అడిగిన ప్రశ్నకు రెవిన్యూ మంత్రి సమాధానమిస్తూ, కమతాల ఏకీకరణకు, భూములు కలిగి వుండగల కార్యక్రమాన్ని తయారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఇండియా ప్రభుత్వం సూచించిందని అన్నారు. ఈ కార్యక్రమం వివరాలను వెల్లడిస్తూ ఆంధ్ర ప్రాంతానికి సంబంధించినంతవరకు కమతాల ఏకీకరణ శాఖ డైరెక్టర్ చిత్తూరు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం జిల్లాలు పర్యటించి, నివేదికను సమర్పించినారని మంత్రి చెప్పారు.

ఈ నివేదికలో నిర్దిష్టమైన ప్రతిపాదనలు కలవని, కమతాల ఏకీకరణకు శాసనబద్ధమైన కార్యాచరణకు సంబంధించిన చర్యలు గైకొనబడవలసి వున్నదని, ఇందులో ఆయన సూచించినాడని కూడా మంత్రి అన్నారు. ఈ ప్రతిపాదనలను పరిశీలించి, వాటిపై నిర్ణయాలు చేసిన తర్వాత కమతాల ఏకీకరణకు ప్రమాణాలు కలిగివుండగల కార్యక్రమం తయారు చేయబడగలదని కూడా ఆయన అన్నారు.

తెలంగాణా ప్రాంతం విషయంలో కమతాల ఏకీకరణకు సంబంధించి మెదక్ జిల్లాలోని 50 గ్రామాలలో ప్రయోగాత్మకంగా చర్యలు గైకొనబడుతున్నవని ఈ కార్యక్రమం కూడా ఇంకా అమలు జరుగుతూనే వున్నదని కూడా ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని మరొక 56 గ్రామాలకు విస్తరింప జేయడానికి కూడా ప్రభుత్వం అనుమతి నిచ్చిందని, ఈ కార్యక్రమాలు అన్నీ తయారుచేసి, వాటిని అమలు జరిపిన తర్వాత వాటి ఫలితాలను బట్టి, కమతాల ఏకీకరణ కార్యక్రమం తయారు చేయబడగలదని రెవిన్యూ మంత్రి అన్నారు.

భూముల కేటాయింపు

శ్రీ వి. విశ్వేశ్వరరావుగారి ప్రశ్నకు రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు సమాధానమిస్తూ, భూములను కేటాయించడానికి నియమావళి ఇటీవలనే గెజెట్‌లో ప్రచురింపబడిందని, ఆ నియమావళిని ఈ సమావేశంలోనే అసెంబ్లీలో చర్చకు ప్రతిపాదించదలచినామని అన్నారు. పేదవారికి భూములు కేటాయించి, ఇంకా పట్టాలు జారీ చేయకుండా వున్న సందర్భంలో అన్ని వివాదాలు ఈ ఏడాది ఆఖరుకు పరిష్కరింపబడగలవని కూడా ఆయన అన్నారు.

గ్రామీణ విద్యుచ్ఛక్తి సరఫరా స్కీములు

శ్రీ ఎం. నాగిరెడ్డి, శ్రీ జి. యల్లమందారెడ్డిగారల ప్రశ్నకు ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు సమాధానం చెబుతూ గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తయారుచేసిన అన్ని స్కీములను అమలు జరపడానికి తగినంత ఆర్థిక సహాయం చేయాలని ఇండియా ప్రభుత్వాన్ని కోరివున్నప్పటికీ ఇంతవరకు ఆ సహాయాన్ని పొందడం సాధ్యపడలేదు అన్నారు.

అయితే, ఇందువల్ల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా స్కీములు ఆగిపోగలవా అని ఒక సభ్యుడు తిరిగి ప్రశ్నించగా, కేంద్ర ప్రభుత్వం ఆమోదానికి లోబడి లోగడ ఈ స్కీములకు కేటాయించిన 50 లక్షలను 180 లక్షలదాకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హెచ్చించిందని, ఇందులో ఈ ఏడు తెలంగాణాలో 10 లక్షలు, ఆంధ్రలో 75 లక్షలు ఖర్చుపెట్టబడగలవని అన్నారు.

మరికొన్ని ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ, ఇదివరకు వెనుకబడిన ప్రాంతాలకు ఇరిగేషన్ వసతులు లేని ప్రాంతాలకు ప్రాధాన్యమివ్వబడగలదని అన్నారు.

ఎలెక్ట్రిసిటీ స్కీములను అమలు జరపడానికి వాటి మీద స్కీము వచ్చే వరుమానం వంతు నూటికి 11 వంతుల నుంచి 10 వరకు తగ్గించబడిందని కూడా ఆయన అన్నారు.

శ్రీ విశ్వేశ్వరరావుగారి ప్రశ్నకు వ్యవసాయ శాఖామంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు సమాధానం చెబుతూ, చక్కెర ఫ్యాక్టరీలు వున్న ప్రాంతాలలో పంచదార, చెరుకు అభివృద్ధి సంఘాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఈ సంఘాలలో ఫ్యాక్టరీల యజమానులు ప్రతినిధులు, చెరుకు పంట ఉత్పత్తిదారులు, ప్రభుత్వ ప్రతినిధులు వుండగలరని కూడా ఆయన అన్నారు. నిజామాబాద్ జిల్లాలోని పంచదార, చెరకు ఉత్పత్తిదారులకు బోనసు చెల్లించే విషయమై తుది నిర్ణయం ఈ నెలాఖరులోగా గైకొనబడగలదని కూడా ఆయన అన్నారు.

శ్రీ బి. శ్రీరామమూర్తిగారి ప్రశ్నకు కమ్యూనికేషన్ల శాఖామంత్రి శ్రీ ఎం. నరసింగరావుగారు సమాధానం చెబుతూ, విజయవాడ, హైదరాబాద్ కేంద్రాలలో కొత్తగా స్థాపించబడిన అధిక శక్తి గల ట్రాన్స్‌మిటర్లు ఎలా పని చేస్తున్నదీ కొంతకాలం చూసిన తర్వాత కర్నూలు, విజయనగరాలలో రేడియో రిలే కేంద్రాలను స్థాపించే విషయమై తుది నిర్ణయం గైకొనబడగలదన్నారు.



హైదరాబాద్‌లోని సరోజినీదేవి ఆసుపత్రి ఔట్‌పేషంట్ డిపార్టుమెంట్ నేత్ర చికిత్స విభాగానికి ప్రత్యేకంగా నిర్మింపబడుతున్న భవనాలకు గత 22 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు శంకుస్థాపనోత్సవం జరిపారు

కేరళ ముఖ్యమంత్రి వ్యాఖ్య "సభా హక్కుల సంఘానికి" నివేదన

—లోకసభలో మసానీ ప్రతిపాదన ఆమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 27—

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ పార్లమెంటు ధిక్కారం చేసినట్లు ఆరోపిస్తూ క్రిందటి లోకసభ సమావేశంలో స్వతంత్ర సభ్యుడు శ్రీ ఎమ్. ఆర్. మసానీ చేసిన ప్రతిపాదనను సభ్యుల హక్కుల రక్షణ సంఘానికి లోకసభ నేడు నివేదించింది.

శ్రీ మసానీ ప్రతిపాదనపై మూడు గంటల సేపు చర్చ జరిగింది. సభలో కొంతసేపు ఉద్రిక్తత, ఆవేశ కావేషాలు తాండవించినవి.

గత సెప్టెంబర్‌లో కేంద్ర ప్రభుత్వపు హోంశాఖామంత్రికి కేరళ ముఖ్యమంత్రి పంపిన రెండు టెలిగ్రాములను (ప్రివిలేజెస్ కమిటీ (సభ్యుల హక్కుల రక్షణ సంఘం) పరిశీలించవలెనని కోర శ్రీ మసానీ ప్రతిపాదనకు అనుకూలంగా 138 వోట్లు, ప్రతికూలంగా 32 వోట్లు వచ్చినవి.

ప్రధాని పండిట్ నెహ్రూతో సహా 24 మంది సభ్యులు తటస్థంగా వున్నారు.

హోం మంత్రికి పంపిన రెండు టెలిగ్రాములలోను ఒకదానిలో కొందరు సభ్యులపై అపనింద (స్లాండర్) వేసినట్లు తీర్మాన ప్రతిపాదకుడు ఆరోపించాడు.

పండిట్ నెహ్రూ నేటి చర్చలో జోక్యం కలిగించుకొని ప్రతిపాదనను వోటుకు పెట్టవలసిందని ఒత్తిడి చెయ్యకుండా వుండడం మంచిదని, అయినా ఏమి చెయ్యవలెనన్న విషయం సభ్యులకే వదలివేయబడిందని అన్నారు.

ప్రివిలేజెస్ కమిటీ తన నివేదికను లోకసభ ఈసారి సమావేశం ప్రారంభించే రోజున సమర్పించవలసి వుంటుంది.

శ్రీ నంబూద్రిపాద్ పార్లమెంట్ ధిక్కారం చేసినారా? ఆయన రెండవ టెలిగ్రాములో ఆ లోపం సవరించబడిందా? అన్న విషయాలను గురించి సమగ్రంగా విచారించవలసిందని ప్రివిలేజెస్ కమిటీని శ్రీ మసానీ ప్రతిపాదన కోరుతున్నది. శ్రీ నంబూద్రిపాద్ ఇండియా హోం మంత్రికి పంపిన రెండవ టెలిగ్రాములో పార్లమెంటు సభ్యులపై ఎట్టి దురభిప్రాయం కలిగించే ఉద్దేశం లేదని శ్రీ నంబూద్రిపాద్ పేర్కొన్న విషయం పాఠకులకు విదితమే.

ఇంతకుముందు సభవారు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ టి. సి. ఎన్. మీనన్ ప్రతిపాదనకు వోటిమాటతో నిరాకరించారు. శ్రీ నంబూద్రిపాద్‌పై విమర్శల ప్రస్తావనే ఉపసంహరించుకోవాలని శ్రీ మీనన్ ప్రతిపాదించారు.

శ్రీ మసానీ ప్రతిపాదనపై వోటింగ్ విషయంలో కాంగ్రెస్‌పార్టీ తన సభ్యులకు ఎట్టి ఆదేశమివ్వలేదు. సభ్యులు స్వతంత్రంగా వోటు చేశారు. వోటింగ్ జరిగినప్పుడు మంత్రులలో చాలామంది, ప్రభుత్వ పక్షానికి చెందిన వారిలో చాలామంది సభలో లేరు. ఉన్నవారిలో విభేదాలు పొడచూపినవి.

శ్రీ మసానీ ప్రతిపాదనకు వ్యతిరేకంగా వోటు ... సింగ్ ... మసానీ ... శ్రీ అశోక మెహతా (పి. ఎస్. పి.)

శ్రీ ఎస్. ఏ. డాంగే (కమ్యూనిస్టు) మాట్లాడినప్పుడు సభలో కల్లోలం చెలరేగింది.

శ్రీ అశోక మెహతా, శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ (స్వతంత్ర), శ్రీమతి రేణుక రే (కాంగ్రెస్) శ్రీ మసానీ ప్రతిపాదనను బలపరచగా స్వతంత్రులు శ్రీ ఆర్. కె. ఖడిల్కర్, రాజా మహేంద్ర ప్రతాప్ మసానీని తీర్మానం ఉపసంహరించుకోవలసిందిగా కోరారు.

శ్రీ అశోక మెహతా ప్రసంగం కమ్యూనిస్టు సభ్యులను తరచు రెచ్చగొట్టింది. కమ్యూనిస్టు సభ్యులు ఆయన ప్రసంగానికి తరచు అడ్డువచ్చారు.

కేరళ ముఖ్య మంత్రి కావాలని దూషణ చేసినాడని శ్రీ అశోకమెహతా తన ప్రసంగంలో పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రికి కేరళ ముఖ్య మంత్రి పంపిన టెలిగ్రాము కూడా కావాలని పత్రికలకు వైటపెట్టినాడు.

శ్రీ నంబూద్రిపాద్ కావాలని ఇటువంటి చర్యలు తీసుకొనిపున్నాడని, అందుచేతనే ఈ విషయం గురించి పట్టించుకోలేకుండా వున్నానని అన్నారు.

కమ్యూనిస్టు గ్రూపు నాయకుడు శ్రీ ఎస్. ఏ. డాంగే మాట్లాడుతూ "కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి జాగా వస్తున్న కుట్ర, ప్రచ్ఛన్న పోరాటం ఫలితమే మసానీ ప్రతిపాదన అని అన్నారు.

"పార్లమెంటు సభ్యుల హక్కుల రక్షణ పేరిట ఆ హక్కులను ఎంతవరకు పొడిగించవచ్చు అనేది ముఖ్యాంశం. పార్లమెంటు సభ్యులు తమను దేవతలుగా కల్పించడానికి ప్రయత్నిస్తారు. ప్రజలు పార్లమెంటు సభ్యులపై విమర్శ కోరుతారు. హక్కులు ప్రజల అభిప్రాయానికి అడ్డు తగులుతవి" అని శ్రీ డాంగే వక్కాణించాడు.

శ్రీ నంబూద్రిపాద్ కోర్టు ధిక్కారం చేసినాడని, ఆయనను సభకు పిలిపించాలని డాక్టర్ కె. బి. మీనన్ (పి. ఎస్. పి. కేరళ) శ్రీ మసానీ ప్రతిపాదనకు ప్రతిపాదించిన సవరణను కూడా సభవారు త్రోసిపుచ్చారు.

నామినేటెడ్ సభ్యుడు శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ మసానీ ప్రతిపాదనను బలపరచి, లోకసభకు కేరళ ముఖ్య మంత్రిని పిలిపించాలనే సూచనను వ్యతిరేకించాడు.

పండిట్ నెహ్రూ అభ్యర్థన

ప్రధాని నెహ్రూ చర్చలో జోక్యం కలుగజేసుకొని సభ్యులు కటువు మాట్లాడ వలదని, మరి కొంత మర్యాద మన్ననలు చూపవలసిందని కోరారు.

ఆయన ఇంకా ఇలా పేర్కొన్నారు:—

"సభ్యులు పరస్పరం అంతగా బిగ్గరగా గట్టిగా ఎక్కువగా విమర్శించుకో నవసరం లేదు.

"అక్రమంగా ప్రవర్తించునట్లు ఆరోపణ చెయ్యబడిన వ్యక్తి ఒక ప్రభుత్వం అధినేత అన్న విషయాన్ని మరువరాదు. ఒక పౌరునికి మరొక పౌరునికి సంబంధించిన మీసలాగా ఈ సమస్యను పరిగణించరాదు.

సభవారి పరిశీలనలో వున్న ప్రాథమిక సమస్యపై (హక్కుల రక్షణ) వాదానికి ఆస్కారం లేదు. అయితే సభ హక్కులను రక్షించడమనే పేరుతో చికాకుపడడం, ఇందుకు సంబంధించని ఇతర విషయాలను సమస్యలను తీసుకొని రావడం తగదు.

శ్రీ డాంగే, శ్రీ అశోక్‌మెహతా చెప్పినవి, ఆ చెప్పిన రీతి నాకు నచ్చలేదు. ప్రచ్ఛన్న పోరాటం యుక్తులను సభకు అంటగట్టడం అనలే బాగులేదు. కేరళ ప్రభుత్వం పట్ల

(మిగతా 2 వ పేజీలో)

కేరళ విద్యాసంస్కరణల బిల్లు ఆమోదం

తిరువనంతపురం, నవంబర్ 28— కేరళ అసెంబ్లీ నేడు కేరళ విద్యా సంస్కరణ బిల్లును సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా ప్రెసిడెంట్ చేసిన సూచనలతో ఆమోదించింది.

"సూడాన్‌లో రాజకీయ పక్షాలు తల ఎత్తబోవు"

—జనరల్ అబ్బౌద్ ప్రకటన

("ఆంధ్రప్రభ" ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, నవంబర్ 27—

సూడాన్ కొత్త "సర్వాధికారి" జనరల్ అబ్బౌద్ నేడు అధికారపూర్వకంగా ప్రకటనచేస్తూ నాజర్ రాజ్యానికి సరసనే వున్న ఈ దేశంలో ప్రజాస్వామికం ముగిసినట్లేనని అన్నాడు.

"ప్రస్తుత పరిపాలన విధానం స్థిరమైనది. పార్టీ రాజకీయాలకు ఇక సూడాన్‌లో తావు లేదు. అవి తిరిగి రాబోవని నా విశ్వాసం" అని జనరల్ అబ్బౌద్ ఖార్టూమ్‌లో శ్రీ జాన్ డిక్సన్‌తో జరిపిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

ప్రధాని అని, రక్షణ మంత్రి అని చెప్పబడిన రెండు బంగారపు ఫౌంటెన్‌పెన్‌లను దగ్గర పెట్టుకొని కూర్చున్న జనరల్ అబ్బౌద్ ఇంకా ఇలా అన్నాడు.

"ఆర్మీలో 40 సంవత్సరాలు కొలువు చేసిన నేను వచ్చే సంవత్సరం ఉద్యోగం నుంచి విరమించి విశ్రాంతివేతనం తీసుకోవచ్చు. అయితే, నేను ఆ విధంగా చెయ్యబోవడం లేదు. సైనిక నిబంధనల దృష్ట్యా ఇంకా అయిదేళ్లపాటు నేను అధికారంలో వుండవచ్చు"

అయితే, జనరల్ అబ్బౌద్‌కు ప్రక్కనే కూర్చున్న దేశీయ వ్యవహారాల మంత్రి జనరల్ అహమ్మద్ వహాబ్ విప్లవం ప్రారంభంలోవున్నట్లు చెప్పవలసినదిగా జనరల్ అబ్బౌద్‌కు మాట అందిస్తూ వచ్చాడు.

ఈజిప్ట్‌లో మునుపటి ఫరూక్ రాజును పదచ్యుతుని చేసిన సమయంలో నజీబ్, నాజర్‌ల మంతనాల ధోరణిలోనే వీరు కనిపించారు. ప్రధాని తరఫున ప్రసంగిస్తూ సూడాన్‌కు రెండు విధాల ప్రమాదం కలదన్నాడు.

"పిన్న వయస్కులైన ఉద్యోగులు ఒక ప్రమాదం. మేము వారిని సంప్రతించవలసిన పని లేదు. వారు రాజకీయాలలో జోక్యం పెట్టుకోవలసిన అవసరం లేదు. రెండవది: మతాధికారులు. వీరితో మేము చర్చించవలసిన దేమీ లేదు."

"సమర్థులైన వారు దొరికినపుడు, పరిస్థితి నెమ్మది పొంది, పరిపాలన సాఫీగా కొనసాగగలదని తోచినపుడు అధికారాన్ని వారి కియగలం" అని జనరల్ అబ్బౌద్ అన్నాడు.

ఈ నెమ్మది పరిస్థితి ఏర్పడినట్లు ఎవరు నిర్ణయిస్తారో ఆయన సూచించలేదు.

ప్రభుత్వాన్ని విస్తరించడం జరిగితే అది విద్యాధికులైన వారిలో ఒక సలహా సంఘం రూపంలోనే ఏర్పాటు కాగలదని ఆయన అన్నాడు.

"మేము బ్రిటన్‌ను ఆయుధాలు కోరాము. అవి వస్తున్నవి కూడా" అని దేశీయ వ్యవహారాల మంత్రి జనరల్ వహాబ్ అన్నాడు. (లండన్ 'న్యూస్ క్రానికల్'తో ఏర్పాటు ద్వారా)

జర్మన్ యూనివర్శిటీచే విజయలక్ష్మి పండిట్‌కు పతకం బహూకరణ

గెటింజన్ (పశ్చిమ జర్మనీ), నవంబర్ 26—"తన దేశంలో ప్రజాసేవా రంగంలో మాత్రమే కాకుండా అంతర్జాతీయ రంగంలో కూడా అమోఘమైన సేవ చేసి ప్రపంచం ఆదరాభిమానాలను చూరగొన్నందుకు" లండన్‌లోని ఇండియన్ హైకమిషనర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు ఇక్కడి విశ్వవిద్యాలయంవారు డరోతియా—స్క్లోజర్ పతకాన్ని బహూకరించారు.

ఈ యూనివర్శిటీలో తత్వశాస్త్రంలో 1787 లో డాక్టరేట్ పట్టం పొందిన తొలి మహిళ స్మారక చిహ్నంగా ఈ డరోతియా—స్క్లోజర్ పతక బహూమానాన్ని యూనివర్శిటీవారు యిటీవలనే ఏర్పాటు చేశారు. ఈ పతకాన్ని మొదటి ప్రథమంగా శ్రీమతి విజయలక్ష్మికి యివ్వడానికి సెనేట్ నిర్ణయించింది.

అల్జీర్స్‌లో విప్లవ దళ నాయకుని అరెస్టు

ఫ్రెంచి బలాల చర్య

అల్జీర్స్, నవంబర్ 26—అల్జీర్స్ ప్రాంతంలోని విప్లవ సైనిక దళాల నాయకుడు అజీద్దీన్ అల్జీర్స్‌కు నైఋతి దిశను పోలీస్టో వద్ద ఫ్రెంచి బలాలకు పట్టుబడ్డాడని ఫ్రెంచి సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

ఈ ప్రాంతంలోనే ఫ్రెంచి పేరాషూట్ దళ నాయకుడు జనరల్ జాక్వెస్ మస్సూ విప్లవకారులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున చర్యలు జరిపిస్తున్నాడు.

శ్రీ అజీద్దీన్ పారిపోతుండగా ఎడమ చేతికి మూడు తుపాకి గుళ్ల దెబ్బలు తగిలినవని చూసినవారు అన్నారు.

ఉజ్జయిని సమీపంలో గల రత్నఖేర్ ఖేడా గ్రామంలో గత మంగళవారంనాడు పిడుగు పడి నలుగురు రైతులు మరణించారు. రెండు ఎడ్లు కూడా చచ్చిపోయినవి.

'బాగ్దాద్ సంధి ప్రాముఖ్యం ఇప్పుడు నశించింది'

—రాజ్యసభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 27—

బాగ్దాద్ సంధి క్రమంగా నాను రూపాలను గోల్పోతున్నదని తాను అభిప్రాయపడుతున్నాననీ, ఇప్పుడు ఆ సంధికి అంత ప్రాముఖ్యమేమీ లేదనీ ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ఇరాక్‌లో ఆకస్మిక సైనిక విప్లవం జరిగిన అనంతరం అమెరికా పాకిస్తాన్‌వంటి దేశాలలో తన సైనిక స్థావరాలను ప్రబలతరంగా చేసుకుంటున్నదా? అని ప్రశ్నించగా, పండిట్ నెహ్రూ ఇలా జవాబిచ్చారు:

"ఇరాక్‌లో ప్రభుత్వం మారిన పిమ్మట, బాగ్దాద్ సంధితో సంబంధం గల వారు పరిస్థితిని గురించి సాకల్యంగా పునరాలోచించుకోవడం ప్రారంభించారనే సంగతి నాకు తెలుసు. నాకు తెలిసినంతవరకు, బాగ్దాద్ సంధితో తన కెట్టి సంబంధం లేదని ఇరాక్ ఇంకా అధికారరీత్యా ప్రకటించలేదు. కాని, ఈ మార్పుల కారణంగా, బాగ్దాద్ సంధి రద్దు అయిపోయిందని విశ్వసిస్తారేమో అనే భయంతో కొన్ని దేశాలు ఆ సంధి ఇప్పటికీ అమలులో వున్నదని పదే పదే ఉద్ఘాటిస్తున్నవి. అయితే, దీనినంతను బట్టి ఒక దేశానికి ఇంతకు ముందుకంటె ఎక్కువగా సహాయం అందజేయబడుతున్నట్లు భావించడానికి వీలులేదు.

"బాగ్దాద్ సంధి ఇంకా అమలులో వుండడం వల్ల క్రొత్తగా రాగల సాధక బాధకాలేమీ లేవు. అయితే, ఆ సంధి ఫలితంగా వచ్చిన సాధక బాధకాలు మామూలుగా వున్నవి."

ఇంతకుముందు, ప్రస్తుతం పాకిస్తాన్ ప్రభుత్వంతో తాను జరుపుతున్న సంప్రతింపులు పాకిస్తాన్‌తో క్రొత్తగా మరొక సైనిక సంధిని చేసుకోడానికి ఉద్దేశింపబడినట్టి వెంత మాత్రం కావని అమెరికా ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి హామీ నిచ్చినట్టు విదేశాంగ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ వెల్లడించారు.

అమెరికా పాకిస్తాన్‌కు ఆయుధ సహాయాన్ని మరింత ఎక్కువగా చేయబోతున్నదంటూ అమెరికన్ పత్రికలలో పడుతున్న ప్రకటనలను దృష్టికి తెచ్చి శ్రీ భూపేశ్ గుప్త వేసిన ప్రశ్నకు జవాబు చెబుతూ ఆమె ఇలా అన్నారు:

"ప్రస్తుతం తాము పాకిస్తాన్ ప్రభుత్వంతో జరుపుతున్న చర్చలు మరొక క్రొత్త సైనిక సంధిని చేసుకోడానికి ఉద్దేశించబడినట్టి వెంత మాత్రం కావనీ, లోగడ బాగ్దాద్ సంధి రాజ్యాల సమావేశం సందర్భంగా లండన్‌లో జరిగిన ప్రకటనను పురస్కరించుకొని ఈ సంప్రతింపులు జరుగుతున్నవనీ అమెరికా ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి హామీ నిచ్చింది."

కాలువనీటి వివాదం

న్యూఢిల్లీ, నవంబర్ 27—కాలువనీటికై పాకిస్తాన్ చెల్లించవలసి వున్న సొమ్ము విషయమై ఇండియా, పాకిస్తాన్‌ల ప్రభుత్వాల మధ్య ఇంకా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవని ఇరిగేషన్, పవర్ శాఖ మంత్రి శ్రీ జె. ఎస్. హాతీ నేడు లోకసభలో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం అభివృద్ధి

ప్లానింగ్ కమిషన్ సంతృప్తి

హైదరాబాద్, నవంబర్ 27—ప్రణాళిక శాఖ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు నేడు అసెంబ్లీలో శ్రీ హావిలాల గోపాల కృష్ణయ్యగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, రెండవ ప్రణాళిక మొత్తం హెచ్చించడానికి నిర్ణయించినందువల్ల రాష్ట్ర ప్రణాళికలో చేయబడగల మార్పుల గురించి కొత్తగా ఏమీ తెలియలేదని, వచ్చే నెలలో ఆ సమాచారం కొంతవరకు తెలియగలదని పేర్కొన్నారు.

అఖిల భారత కాంగ్రెస్ ... అధ్యక్ష ... శ్రీ ... రాష్ట్ర ... అని ...

100 మణుగులు ధాన్యం నిల్వచేసేవారు అమ్మకానికి నిల్వ చేసినట్లే పరిగణన

హైదరాబాద్, నవంబర్ 27— ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యం వర్తకుల లైసెన్సింగ్ ఆర్డర్ (1958) ప్రకటించబడింది. ఈ ఉత్తరువు ప్రకారం లైసెన్సింగ్ అథారిటీచే లైసెన్సు పొందిన వారు మాత్రమే ధాన్యం వ్యాపారం చేయడానికి వీలు అవుతుంది. అంటే లైసెన్సు లేకుండా ధాన్యం వ్యాపారం చేయడానికి అవకాశం వుండదు. లైసెన్సు పొందిన ... 100 మణుగులు, అంతకు మించి ... ధాన్యం నిల్వ చేసేవారు ఇతర ... కొనలేకపోతే ఆ ధాన్యాన్ని అమ్మడానికై వారు నిల్వచేసి వుంచినట్లు పరిగణింపబడుతుంది. ఈ ఆర్డరు ప్రకారం జారీ చేయబడిన ప్రతి లైసెన్సు అది జారీ చేయబడిన సంవత్సరంలో మార్చి 31 వ తేదీ దాకా చెల్లుతుంది. ఆ తర్వాత మళ్లీ ఇంకొక ఏడాది వరకు మాత్రమే దానిని పునరుద్ధరించుకోవచ్చు. లైసెన్సుకు అయిదు రూపాయలు, లైసెన్సు పునరుద్ధరించుకోడానికి రెండు రూపాయలు రుసుము చెల్లించవలసి వుంటుంది. ... అనేక ప్రాంతాల ... వలసి వుంటుంది.



స్లాజా లో
30-11-58 ఆదివారం ఉ. 10 గం.కు
"సంకల్పం" (తెలుగు)
పాత్రధారులు: ఎస్. టి. రామారావు, రేలంగి, ఆర్. నాగేశ్వరరావు, కనుమకుమారి.

సెలెక్టు—మద్రాసు
నేడు, ప్రతిరోజు
మ. 2, సా. 6, రా. 9-45 గం. కు
సాంతి ఫిలిమ్స్‌వారి
రోజులు మారాయి
(క్రొత్త ప్రతి) — (తెలుగు)
పాత్రధారులు: నాగేశ్వరరావు, షౌకార్ జానకి, సి. ఎస్. ఆర్, రేలంగి, ... ముస్నా...

ఇండియా గవర్నమెంటు
ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ
ST. IP & D/6911/58 A
టెండర్లు ... 5-12-58 ఉ 11 గం.కు మద్రాసు మార్కెట్, ... కొల్కెల్ మిల్ గోడౌన్స్‌లో ... మద్రాసు, దక్షిణ మండలం, రీజినల్ డైరెక్టరు (ఆహార శాఖ) వారిచే అమ్మబడును.
గోనెలు—3475; ... 27374 సాములు, గోనె ... 18922 సాములు; ... చాపలు—2 ...; ... 448; డన్నేజీ ...— 2 ...
షరతులు, నిబంధనలు ఉచితంగా ... మీద మద్రాసు, రాయపురం, నం. 3, వెస్ట్ మాదా చర్చిరోడ్డు సంబలి ఇండియా గవర్నమెంటు డిప్యూటీ డైరెక్టరు (ఆహారశాఖ) ఆఫీసునుంచి పొందవచ్చును. డిఎ 540(25)

రాయలసీమ ట్యుటోరియల్ కాలేజి
కడప
శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ బి. ఏ., ఇంటర్, ప్రీ-యూనివర్సిటీ; ఎస్. ఎస్. ఎల్.సి.; ఆంధ్ర మెట్రిక్ క్లాసులు ప్రారంభమైనవి.
పరీక్షా ఫలితములలో రాయలసీమ ట్యుటోరియల్ కాలేజీదే ప్రథమ స్థానము.
కాలేజీ, స్కూలు విద్యార్థులకు ప్రత్యేక ఏర్పాట్లు.
వి. యస్. శాస్త్రి, యం. ఏ., ప్రిన్సిపాలు.

సంగ్రహ ప్రకటనలు

కావలెను
... వ్యవసాయపు ఫారం మేనేజర్లు కావలెను. ఎస్. ఎస్. ఎల్. సి. అర్హత కలిగి ఉండవలెను. తెలుగు, అరవం తెలిసివుండుట అవసరం. ఫారంలో నివసించడానికి వసతులు కలవు. శక్తి సామర్థ్యములనుబట్టి జీతం ఇవ్వబడును. వివరములకు బాక్సు నం 371 కేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు—2.

ప్రకటన
జూపిటర్ జనరల్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, బొంబాయి
శ్రీ గుడిమెట్ల లక్ష్మీ రంగారావు జీవితంపై జారీచేసిన 63781 నంబరు పాలిసీ పోయినదని తెలియజేయబడినందున ఈ తేదీ మొదలు నెల లోగా దిగువ సంతకం దారుకు ఎట్టి ఆక్షేపణలు చేరనిచో డూప్లికేట్ పాలిసీ జారీచేయబడును.
ఎం. జి. రావు, అడ్మినిస్ట్రేటరు,
స్టేట్ బ్యాంక్ బిల్డింగు, బ్యాంక్ స్ట్రీట్, ఫోర్ట్ బొంబాయి, 29-11-58.

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
హెడ్డాఫీసు యూనిట్: "న్యూ ఏషియాటిక్" న్యూఢిల్లీ
శ్రీ గుడిమెట్ల లక్ష్మీ రంగారావు జీవితముపై న్యూ ఏషియాటిక్ ఇన్స్యూరెన్సు కంపెనీ వారిచే జారీచేయబడిన ఏ. 120676 నంబరు పాలిసీ పోయినదని తెలియజేయబడినందున ఈ తేదీ మొదలు నెలలోగా వాకు ఎట్టి ఆక్షేపణలు చేరనిచో డూప్లికేటు పాలిసీ జారీచేయబడును.
గోవింద్ నారాయణ్, ఆఫీసర్ ఇన్ చార్జి,
న్యూఢిల్లీ, 29-11-58.

రైళ్లలో ఉస్మానియా విద్యార్థుల అల్లరి

అధికారుల ఆందోళన

హైదరాబాద్, నవంబర్ 27—ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు రైళ్లలో గొలుసులు లాగడం, అల్లరి మున్నగు అరాజక చర్యలు అరికట్టడం ఎలాగని రైల్వే అధికారులు ఆలోచిస్తున్నారు.

ఒక సబర్బన్ రైలు నిన్న జామియా ఉస్మానియా రైల్వేస్టేషనులో 45 నిమిషాలపాటు ఆగిపోయింది. గడచిన సోమవారం ఆర్ట్స్ కాలేజి హాల్ట్ వద్ద కొందరు విద్యార్థులు టిక్కెట్లు లేకుండా గార్డు బ్రేక్ వానులో ఎక్కారు. ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ ప్రొక్టరు విద్యార్థులకు బ్రేక్ వ్యానులో ఎక్కడం తగదని ఎంతో చెప్పాడు. కాని ఆ విద్యార్థులు వినలేదు. దీనివల్ల సబర్బన్ రైళ్లు సక్రమంగా రావడం, పోవడం చిక్కుగా వుంది.

టికెట్ లేని ప్రయాణీకులకు శిక్ష

నిన్న రైళ్ల స్పెషల్ మేజిస్ట్రేటు టికెట్ లేకుండా ప్రయాణం చేసినందుకు 14 మందికి ఒక నెల విధిఖైదు విధించాడు.

సెంట్రల్ రైల్వే (సికిందరాబాద్ డివిజన్) అధికారులు సబర్బన్ రైళ్లలో టికెట్ లేక ప్రయాణం చేసేవారిపై తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1958 నవంబర్ 29, శనివారం

ముదావహం

జాతి విచక్షణను ప్రభుత్వ విధానంగానే పాటించి, శ్వేతేతర ప్రజలను హీనంగా చూడడానికి సిగ్గు చెందని ప్రభుత్వాలలో దక్షిణాఫ్రికా యూనియన్ ప్రభుత్వానిదే అగ్రతాంబూలం.

అమెరికాలోని కొన్ని రాష్ట్రాలలో నీగ్రోజాతి ప్రజల పట్ల శ్వేత జాతీయులు కనబరిచే వైఖరులేమి, బ్రిటిష్ హోటళ్ళలో, క్లబ్బులు మొదలైన వానిలో తలయెత్తే జాతి విచక్షణ చర్యలేమి సమధికంగా గర్హనీయాలే. అయినా, దక్షిణాఫ్రికా విధానాలకు, అమెరికా, బ్రిటన్‌ల పరిస్థితులకు ఒక ప్రధానాంతరం లేకపోలేదు.

'కంచే చేను మేసిన' విధంగా దక్షిణాఫ్రికాలో ప్రభుత్వమే న్యాయస్థానాల తీర్పులను సయితం తృణీకరించి శాసనరూపంగా జాతి విచక్షణను దేశంలో అమలు జరుపుతున్నది. అమానుషమైన తన విధానాలను సమర్థించుకోడానికై దక్షిణాఫ్రికా యూనియన్ ప్రభుత్వం మిత్ర రాజ్య సమితి నిర్ణయాలను, నాగరక ప్రపంచాభిప్రాయాన్ని ధిక్కరించడానికి సహా వెనకాడడం లేదు.

అమెరికా, బ్రిటన్‌లలో ప్రజల సాంఘిక జీవనంలో అప్పుడప్పుడు కన్పించే జాతి విద్వేషాలు క్షంతవ్యాలు కాకున్నా, పై దేశాలలోని ప్రభుత్వాలు, న్యాయస్థానాలు జాతి విచక్షణ విధానాలను ఏమాత్రం సహించకపోవడం హర్షించతగ్గ విషయం.

అమెరికాలో కంటె, బ్రిటన్‌లో జాతి విద్వేష పిశాచం అంత విచ్చల విడిగా విహారం చెయ్యదు. అమెరికా వారికివలె బ్రిటిష్ ప్రజలకు నీగ్రోజాతి సమస్య లేకపోవడం, కామన్‌వెల్త్ రాజ్యాలకు గల సంబంధం, ఇతర బ్రిటిష్ సంప్రదాయాలు ఇందుకు తోడ్పడి ఉండవచ్చు.

అయినా, గత సెప్టెంబర్ మాసంలో లండన్ నగరంలోని రంగుజాతి ప్రజలపై బ్రిటిష్ యువకులు కొందరు సల్పిన దౌర్జన్య చర్యలు శ్వేతేతరులలో అలజడిని కల్గించడమే కాక, బ్రిటన్ కీర్తి ప్రతిష్ఠలకు కళంకాన్ని ఆపాదించాయి.

జాతి విద్వేష చర్యలను ఎంతమాత్రం సహించబోమనీ, న్యాయ సూత్రాలను నిష్పాక్షికంగా అమలు జరపగలమనీ అప్పుడే ప్రధాని మాక్మిలన్‌తో సహా, బాధ్యులైన బ్రిటిష్ మంత్రులు చేసిన ప్రకటనలేమి, జాతి విద్వేష చర్యలను ఖండిస్తూ బ్రిటిష్ పత్రికలు చేసిన వ్యాఖ్యలేమి పరిస్థితులు శ్రుతిమించకుండా చేసినమాట వాస్తవమే.

సెప్టెంబర్ అల్లరులలో శ్వేతేతరులపై దౌర్జన్యం చేసిన నేరానికి క్రింది కోర్టులో నాలుగేసి సంవత్సరాల ఖైదు విధించబడిన తొమ్మండుగురు బ్రిటిష్ యువకులపై శిక్షలను ఖాయపరుస్తూ మొన్న లండన్‌లోని అపీల్ కోర్టువారిచ్చిన తీర్పువల్ల లండన్ నగరంలోని రంగుజాతి ప్రజలకే కాకుండా, ప్రపంచంలోని శ్వేతేతరులందరికీ బ్రిటిష్ న్యాయస్థానాలపట్ల గౌరవం అధికం కాగలదు.

క్రింది కోర్టులో శిక్షలు విధిస్తూ జస్టిస్ సాల్మన్, నిందితులైన బ్రిటిష్ యువకుల నుద్దేశించి ఇలా అన్నారట: "మీ చర్యల మూలంగా మీరు ఈ జిల్లా కంతటికీ తలవంపులు ఘటిల్లచేశారు. మొత్తం బ్రిటిష్ జాతిని ఆందోళనలో వుంచి వేశారు. అయినే, ఇక్కడి ప్రజలలో మీవంటి వారు సముద్రంలో నీటి బొట్టువలె మాత్రమే వున్నారు.... ఎవరి దేహవర్ణం ఎట్టిదైనా, ప్రతి మానవుడూ మన వీధులలో నిర్భయంగా, శాంతియుతంగా, తలయెత్తుకొని తిరగడానికి అర్హతగలవాడే. అట్టి హక్కును బ్రిటిష్ న్యాయస్థానాలు సర్వదా కాపాడగలవు."

శిక్షలను ఖాయపరచిన అపీల్ కోర్టు న్యాయమూర్తులు పై వాక్యాలలోని ప్రతి అక్షరాన్ని తాము బలపరుస్తున్నామని ప్రకటించి బ్రిటిష్ న్యాయస్థానాల కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింప చేశారు.

ప్రభుత్వ పరిశ్రమల అభివృద్ధి

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, నవంబర్ 27—ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు నేడు శ్రీ బత్తం శ్రీరామమూర్తిగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రభుత్వానికి కొన్ని కోటాలు వుండి లాభదాయకంగా లేని పరిశ్రమలను మూసివేయడానికి, ప్రభుత్వానికి మెజారిటీ వాటాలు వున్న పరిశ్రమలను సమర్థంగా నిర్వహించే నిమిత్తం తగు చర్యలను తీసుకొనడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని తెలిపారు.

నిర్వహణలో అవకతవకలు వున్నందున కొన్ని పరిశ్రమలు లాభదాయకంగా లేవని ఆయన అన్నారు.

ఆల్విన్ మెటల్‌వర్క్సు లోను, హైదరాబాద్ ఆజ్‌బెస్టాస్ సిమెంట్ (ప్రొడక్ట్సు) కంపెనీలోను గల సాధారణ వాటాల విలువను ప్రభుత్వం తగ్గించిందని, కొన్ని వాటాలు అమ్మివేయబడినవని ఆయన వెల్లడించారు.

రాజమహేంద్రవరంలో శిశు ప్రదర్శనం పోటీలు

రెడ్‌క్రాస్ సప్తాహం సందర్భంలో బహుమతుల పంపకం

రాజమహేంద్రవరం, నవంబర్ 25— రెడ్‌క్రాస్ వారోత్సవ సందర్భంలో 23 వ తేదీన మునిసిపల్ మ్యూజియం హాలులో జిల్లా జడ్జి శ్రీ ఏ. డి. వి. రెడ్డిగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది.

శిశు ప్రదర్శనపు పోటీలలో గెలుపొందిన వారికి శ్రీమతి ఎస్. జె. గ్లాట్స్ (ప్లేడ్ గరల్సు స్కూలు ప్రిన్సిపాల్) బహుమతులు పంచిపెట్టారు.

శిశు ప్రదర్శనల మొదటి తరగతి పోటీలో జి. జేమ్సు బాబుకు మొదటి బహుమతి, వహిదాకు రెండవ బహుమతి, రత్నబాబు, అజయ కుమార్‌లకు మూడవ బహుమతి లభించాయి. రెండవ తరగతి పోటీలో వి. శారదకు మొదటి బహుమతి, వి. సుబ్రహ్మణ్యంశర్మకు రెండవ బహుమతి, ఇనాయద్దీన్‌కు మూడవబహుమతి యివ్వబడ్డాయి.

రెడ్‌క్రాస్ నిధిని విశేషంగా పోగుచేయడంలో రోలింగ్ షీల్డు స్థానిక ప్రభుత్వ ఆర్ట్సు కాలేజి వారికి వచ్చింది. భరతనాట్య ప్రదర్శనిచ్చిన కె. దేవకీచౌదరి (స్థానిక మునిసిపల్ కమిషనర్ గారి కుమార్తె) కి వెండికప్పు బహూకరించబడింది.

19 వ తేదీనుంచి 23 వరకూ జరిగిన రెడ్‌క్రాస్ వారోత్సవంలో నిధి సేకరణ, చిత్రప్రదర్శనలు, శిశు ప్రదర్శన పోటీలు, బాలబాలికల ఆటల పోటీలు, ఆస్పత్రులలో రోగులకు రొట్టె, పళ్లు పంపకం మొదలయిన కార్యక్రమాలు అమలు జరిగాయి.

ఉస్మానియా బిల్లుపై చర్చ

(1 వ పేజీ తరువాయి)

తీసుకొనడానికి దాదాపు 17 సార్లు, గంట ప్రయోగించబడింది. అయితే సవరణలు అన్నీ త్రోసివేయబడినవి. ప్రభుత్వం తరపున 60 మంది, సవరణలకు అనుకూలంగా 28 మంది, 36 మందివరకు వోటు చేశారు.

ఆరవ క్లాజును శ్రీ పి. నరసింగరావు గారు ప్రతిపాదించిన సవరణపై తీవ్రంగా చర్చలు జరిగింది.

అయితే, బిల్లుపై ప్రథమ పఠనంలో ఈ సవరణకు వ్యతిరేకంగా వోటింగ్ జరిగింది కనుక ఆ క్లాజును సెలెక్టు కమిటీకిగాని, లేదా తెలంగాణా ప్రాంతీయ సంఘానికి గాని పంపించవలసిన అవసరం లేదని విద్యా మంత్రి, స్పీకర్ కూడా అభిప్రాయపడ్డారు.

అయితే, ఇదే విషయం 26 వ క్లాజుకు సవరణగా ప్రతిపాదించబడనున్నదని, అది కూడా చర్చకు రాగలదని, అప్పుడు ప్రతిపక్ష సభ్యుల సూచనలను కొన్నింటినైనా తాను ఆమోదించగలనని మంత్రి అన్నారు.

26 వ క్లాజుకు సవరణను కాంగ్రెసు సభ్యుడు శ్రీ యం. లక్ష్మీ నరసయ్యగారు ప్రతిపాదించారు.

ఈ సవరణలో యూనివర్సిటీలో విద్యార్థుల ప్రవేశ నియమనానికి తెలంగాణా ప్రాంతీయ సంఘం సిఫారసులపై ప్రభుత్వం చేసే నిర్ణయాలకు విరుద్ధంగా వుండరాదని పేర్కొనబడింది.

బిల్లులోని 12 వ క్లాజుపై చర్చ జరుగుతూ వుండగా నేటి అసెంబ్లీ సమావేశం పూర్తి అయింది. తిరిగి రేపు సమావేశం జరుగగలదు.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ పార్లమెంటుపట్ల అపచారం చేశాడన్న ఆరోపణపై లోకసభలో జరిగిన చర్చలో కమ్యూనిస్ట్, సోషలిస్ట్ పార్టీ సభ్యులు "కోల్డ్ వార్"కు (ప్రచ్ఛన్న యుద్ధానికి) తలపడినందుకు ప్రధాని నెహ్రూ అసమ్మతిని వెలిబుచ్చారు

ఎర్రకాల్వకు రిజర్వాయర్ నిర్మాణం

అసెంబ్లీలో మంత్రి వివరణ

హైదరాబాద్, నవంబర్ 27—ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు నేడు అసెంబ్లీలో శ్రీ వి. విశ్వేశ్వరరావుగారు అడిగిన ప్రశ్నకు బదులు చెబుతూ, పశ్చిమ గోదావరి జిల్లాలో ఎర్రకాల్వపై రిజర్వాయర్ నిర్మించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వెల్లడించారు.

ఆ పథకం ఎప్పుడు ప్రారంభింపబడగలదో తెలియజేయవలసిందిగా కోరగా ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు జోక్యం కలిగించుకొని ఇండియా ప్రభుత్వం చేయగల అదనపు కేటాయింపులపై అది ఆధారపడివున్నదని బదులు చెప్పారు.

ద్వితీయ ప్రణాళిక కాలంలో వరదల నివారణ పథకాలను అమలుపరచే నిమిత్తం ఇండియా ప్రభుత్వం 3 కోట్ల రూపాయల సొమ్మును కేటాయించిందని, అందులో 40 లక్షలు ఈ సంవత్సరంలో మంజూరు చేయబడినవని, ఈ సంవత్సరం కేటాయింపును 80 లక్షల వరకు హెచ్చించాలని కోరామని ఇరిగేషన్ మంత్రి శ్రీ నరసింగరావుగారు తెలియజేశారు.

హరిజన ప్రాంతాలకు నీటి సరఫరా

అసెంబ్లీలో మంత్రి వివరణ

హైదరాబాద్, నవంబర్ 27—స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు నేడు అసెంబ్లీలో శ్రీ ఎం. నాగిరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, హరిజన వాడలు గ్రామాలకు దూరంగా వున్న పక్షంలో జాతీయ నీటి సరఫరా, పారిశుధ్య పథకం అమలుపరచబడుతున్న ప్రాంతాలలో హరిజన వాడలకు ప్రత్యేకంగా నీటి సరఫరా సౌకర్యాలు కల్పింపబడగలవని తెలియజేశారు.

భద్రాచలంలో సత్రాలు

దేవాదాయ, ధర్మాదాయ శాఖా మంత్రి శ్రీ ఏ. భగవంతరావుగారు నేడు అసెంబ్లీలో శ్రీ ఎం. నాగిరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, భద్రాచలంలో యాత్రికుల సౌకర్యార్థం ఒక్కొక్క దానిలో 24 గదులు వుండగల రెండుసత్రం బ్లాకులను 48,000 రూపాయల ఖర్చుతో నిర్మించే ప్రతిపాదన గురించి రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వెల్లడించారు. ఇప్పుడున్న సత్రాలలో కొత్తగా 9 గదులను నిర్మించే ప్రతిపాదనను వెనుకటి హైదరాబాద్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.

జిల్లా అటవీ సలహాసభలు

వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నేడు అసెంబ్లీలో శ్రీ ఏ. వెంకట్రామ రాజుగారు అడిగిన ప్రశ్నకు బదులు చెబుతూ, జిల్లా అటవీ సలహా సంఘాలను ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నట్లు ప్రభుత్వం భావించడం లేదన్నారు.

జిల్లాలలో అడవులకు సంబంధించిన సమస్యలను జిల్లా ప్లానింగ్ కమిటీలు పరిష్కరించగలవని ఆయన అన్నారు.

తేనె పరిశ్రమ కేంద్రాలు

వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నేడు అసెంబ్లీలో శ్రీ బుచ్చా మానయ్య, శ్రీ వి. విశ్వేశ్వరరావుగార్లు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఆంధ్ర ప్రాంతంలో కొత్తగా నాలుగు తేనె పరిశ్రమ కేంద్రాలు ప్రారంభింపబడగలవని వెల్లడించారు. తేనె పరిశ్రమలో ఆసక్తి గలవారికి శిక్షణ నిచ్చే ప్రతిపాదన కూడా కలదన్నారు.

విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు నేడు అసెంబ్లీలో శ్రీ ఎస్. వేమయ్యగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, అక్రమాలు జరిపే ఉపాధ్యాయులకు బర్తరఫ్‌ను శిక్షగా నిర్ణయించే ప్రతిపాదన గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

పబ్లిక్ కాల్ ఆఫీసులలో టెలిఫోనులలో ప్రజలు మాట్లాడడానికి ఇప్పుడు చేయబడివున్న సౌకర్యాలు సరిగా లేనందున వాటిని మార్చేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కమ్యూనికేషన్స్ శాఖా మంత్రి శ్రీ పాటిల్ లోక సభలో చెప్పారు.

నెహ్రూతో నార్వే ప్రధాని ఎజ్నార్ గెర్హార్డ్‌సన్ చర్చ

ఇండో-పాక్ సమస్యలు సంప్రతింపులద్వారా పరిష్కారం కాగలవని ఆశాభావం ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 28—నార్వేజియన్ ప్రధాని శ్రీ ఎజ్నార్ గెర్హార్డ్‌సన్, విదేశాంగ మంత్రి శ్రీ హాల్వర్డ్ లాంగే నేటి ఉదయం ప్రధాని నెహ్రూను కలుసుకొని అరగంటసేపు ఆయనతో ముచ్చటించారు. అంతర్జాతీయ సమస్యలు గురించి వారు చర్చించినారని తెలుస్తున్నది.

న్యూ ఢిల్లీలోని నార్వేజియన్ రాయబారి విదేశ వ్యవహారాల శాఖ సెక్రటరీ జనరల్ శ్రీ ఎన్. ఆర్. పి. పిళ్ళై, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. దత్తు, నార్వేలోని ఇండియా రాయబారి కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

ఇండియా, నార్వేల స్నేహవృద్ధి

న్యూ ఢిల్లీ, నవంబర్ 27—నార్వే ప్రధాని శ్రీ గెర్హార్డ్‌సన్ నేటి సాయంత్రం విమానంలో యిక్కడకు వచ్చిన మీదట ముచ్చటిస్తూ తన పర్యటన ఇండియా, నార్వేల మధ్య మైత్రిని దృఢతరం చెయ్యగలదని, అంతర్జాతీయ రంగంలో సహకార వృద్ధికి దోహదమివ్వగలదని ఆశిస్తున్నానని పేర్కొన్నాడు.

పాలం విమానాశ్రయంలో నార్వే ప్రధానికి ఘనంగా స్వాగత మివ్వబడింది.

పండిట్ నెహ్రూకు జోహార్లు

శ్రీ గెర్హార్డ్‌సన్ తన ప్రసంగంలో ఇంకా యిలా పేర్కొన్నాడు:

అంతర్జాతీయ రంగంలో నార్వే, ఇండియాలు నిర్మాణాత్మకమైన విధానాన్ని అనుసరిస్తున్నవి. తత్ఫలితంగా ప్రపంచానికి శాంతిపూర్వకమైన భవిష్యత్తు తప్పక వుండవచ్చు.

"ఆసియాలో ప్రజాస్వామ్యం ఘనతకు చూపుతున్న ముఖ్య దేశంగా ఇండియాను పరిగణిస్తున్నాము. ఈ కారణం వల్ల మా ప్రజలు ఇండియాను అమితంగా గౌరవిస్తున్నారు.

"నార్వేలో మేము పండిట్ నెహ్రూను గొప్ప శాంతిపరుడిగా పరిగణిస్తున్నాము. అంతర్జాతీయ రంగంలో ఉద్రిక్తతను తగ్గించడానికి ఆయన అహరహం కృషి చేస్తున్నారు.

క్రిందటి వేసవిలో పండిట్ నెహ్రూ ఆస్లో వచ్చారు. ఆయన కొంత ఘనంగా బహుశా మరెవరికీ స్వాగత మివ్వబడలేదనుకొంటాను.

"నార్వేకు ఇండియా చాలా దూరంగా వున్నప్పటికీ భారత దేశ మహాభ్యుదయానికి ప్రధాని నెహ్రూ నాయకత్వాన జరుగుతున్న మహత్తర కృషిని మేము శ్రద్ధగా పరిశీలించి మెచ్చుకొంటూ వున్నాము.

శ్రీ గెర్హార్డ్‌సన్ కరాచీనుంచి ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానంలో పాలం విమానాశ్రయానికి రాగానే ప్రధాని నెహ్రూ వెళ్లి ఆయనను అభినందించారు. గెర్హార్డ్‌సన్ దంపతులుకు, నార్వే విదేశాంగ మంత్రి శ్రీ లాంగేకు ప్రముఖులు పూలదండలు వేశారు. మేయర్ శ్రీమతి అరుణ ఆసఫ్‌అలీ, కేంద్ర మంత్రులకు వారు పరిచయం చెయ్యబడినారు.

భారత సాయుధ దళాల నార్వే ప్రధానికి వందన సమర్పించినవి.

అనంతరం విదేశాల ప్రతినిధులకు శ్రీ గెర్హార్డ్‌సన్ పరిచయం చెయ్యబడినాడు.

పిమ్మట నార్వేజియన్ ప్రధాని రాష్ట్రపతి భవన్‌కు వెళ్ళారు. అక్కడ ఆయన భారత ప్రభుత్వ అతిథిగా వుంటాడు.

సంప్రతింపుల ద్వారా కాశ్మీర్ సమస్య పరిష్కారం

కరాచీలో నార్వే ప్రధాని గోష్ఠి

కరాచీ, నవంబర్ 27—అంతర్జాతీయ సమస్యలను సామరస్య పూర్వకమైన సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవాలని తాను విశ్వసిస్తున్నానని నార్వే ప్రధాని శ్రీ గెర్హార్డ్‌సన్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ పేర్కొన్నాడు.

పాకిస్థాన్ కొత్త ప్రభుత్వంపట్ల ప్రజలలో విశ్వాసం కలదని, ప్రజల స్థితిగతులను అభివృద్ధి పరచడానికి పాక్ ప్రభుత్వం శాయశక్తులా పాటుపడగలదని తాను అభిప్రాయపడుతున్నట్లు నార్వే ప్రధాని వక్కాణించారు.

నార్వే విదేశాంగ మంత్రి శ్రీ హాల్వర్డ్ లాంగే కూడా విలేకరుల ప్రశ్నలకు సమాధానం చెప్పాడు. కాశ్మీర్, కాల్వనీటి వివాదాలను ఇండియా, పాకిస్థాన్‌లు శాంతి పూర్వకమైన సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోగలవనే తన ప్రగాఢ భావిస్తున్నట్లు శ్రీ లాంగే వెల్లడించాడు.

కాశ్మీర్‌లో సమితి దళాన్ని ఏర్పాటు చేయడంపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ సూచనను ఉభయ పక్షాలు ఆమోదించే పక్షంలో సమితి దళ నియామకం సమస్య పరిష్కారానికి దోహదమిచ్చే కార్యం కాగలదన్నాడు.

ఇండియా, పాకిస్థాన్, ప్రపంచం బ్యాంకిల మధ్య జరుగునున్న చర్చలు కాల్వనీటి వివాద పరిష్కారానికి దోహదమివ్వగలదనే ఆశాభావాన్ని ప్రకటించాడు.

"పాకిస్థాన్ ఆర్థిక సమస్యలు గురించి మేము కొన్ని చర్చలు జరిపివున్నాము. పాకిస్థాన్ అభ్యుదయానికి నార్వే ఏ విధంగా నైనా సహాయం చెయ్యగలదా అన్న విషయాన్ని మేమింకా పరిశీలించవలసి వున్నది" అని ఆయన అన్నాడు.

శ్రీ లాంగే ఇంకా యిలా అన్నాడు:

ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థకు, బాగ్దాద్ రక్షణ ఒడంబడికకు మధ్య ఎట్టి అధికార పూర్వకమైన సంబంధం వుండరాదని మా అభిప్రాయం. మిత్రరాజ్యసమితి ప్రణాళికకు అనుగుణంగా ప్రాంతీయ దృక్పథంతో వ్యవహరించాలని మేము విశ్వసించడమే ఇందుకు కారణం. అయితే ఉభయ సంస్థల సెక్రటరీ జనరల్స్ సంప్రతింపులు జరపవచ్చు.

మిత్రరాజ్య సమితి దళం ఏర్పాటు గురించి అడిగిన ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ శాశ్వత పద్ధతిపై సమితి దళాన్ని వుంచడం సాధ్యం కాదని తాము భావిస్తున్నామన్నాడు. ఈ సమస్యపై సమితి సెక్రటరీ జనరల్ చేసిన సూచనతో తాము ఏకీభవిస్తున్నామంటూ గాజా, లెబనాన్‌లలో వలె పరిస్థితులు మారుతూ వుండవచ్చునని, అందువల్ల అనేక రకాల ఒడంబడికలు అవసరం కావచ్చునని వ్రాక్కున్నాడు.

చైనాతీర దీవుల సమస్య గురించి ప్రస్తావించి ఏ సమస్యనైనా బల ప్రయోగం ద్వారా పరిష్కరించడాన్ని తను ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నదన్నాడు.

"ప్రచ్ఛన్న యుద్ధం ప్రపంచ సంగ్రామానికి దారితీయగలదా ?" అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ "నేను, మా ప్రజలు ఆశావాదులం, హేతువాదమే నింది సంక్షోభాన్ని నివారించగలదని మేము విశ్వసిస్తున్నాము" అని అన్నాడు.

నార్వే ప్రధాని సురివారంగా నేటి మధ్యాహ్నం న్యూ ఢిల్లీకి బయలుదేరి వెళ్లాడు.

లండన్, నవంబర్ 27—ఘనా, గినియాల విలీనకరణ ప్రయత్నం తనకు పూర్తిగా విస్మయం కలిగించిందని బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ నేడు కామన్సు సభలో పేర్కొన్నాడు.

పశ్చిమ ఆఫ్రికా దేశాల యూనియన్‌కు ప్రాతిపదికగా తాము ఏకం కాదలచామంటూ క్రిందటి ఆదివారం ఘనా, గినియాలు చేసిన ప్రకటనను గురించి అడిగిన ప్రశ్నలకు జవాబిచ్చిన సందర్భంలోనే శ్రీ మాక్మిలన్ పై విధంగా అన్నాడు.

"ఈ యూనియన్ కొత్త పరిణామమనీ, దాని రాజకీయ, ఆర్థిక సాధక బాధకాలు ప్రభావం ఘనా, గినియాలపైనే గాక, కామన్వెల్త్‌పైన యితర రాజ్యాలపైన కూడా వ్యాపింపవచ్చునని శ్రీ మాక్మిలన్ అన్నాడు.

లోకసభ చర్చ

(1 వ పేజీ తరువాయి)

కేంద్రం వైఖరి గురించి శ్రీ డాంగే చేసిన వ్యాఖ్యలు న్యాయమైనవి, సమంజసమైనవి కావు. మేము కేరళ ప్రభుత్వంపై కత్తి కట్టినామనే అభిప్రాయాన్ని ఆయన వ్యాఖ్యలు కలిగిస్తున్నవి.

పార్లమెంటు గౌరవాన్నికాని, సభ్యుని గౌరవాన్ని కావాలని, భంగపరచిపుంటే అప్పుడు ప్రతిచర్యకు దిగవచ్చు. కాని వేరొక సందర్భంలో ఒక వాదన తీవ్ర రూపం దాల్చి వున్నప్పుడు ఏదో అంటే దానిని గురించి సభవారు అంతగా పట్టించుకొనక పోవడం మంచిదని నా వ్యక్తిగతాభిప్రాయం."

ప్రతిపాదనను ఉపసంహరించవలసిందిగా శ్రీ మసానికి శ్రీ ఆర్. కె. ఖడిల్కర్ (స్వతంత్ర—బొంబాయి) విజ్ఞప్తి చేశాడు.

రాజా మహేంద్ర ప్రతాప్ కూడా పై అభ్యర్థననే చేస్తూ, ఇండియా సరిహద్దులలో ప్రమాదం ఏర్పడివున్న సమయంలో సభ్యుల మధ్య విభేదాలను తీవ్రతరం చేసే సమస్యలను సభలో ప్రస్తావించవల దన్నారు. ఇలాగే కీచులాడుకొంటే అన్ని రాజకీయ పక్షాలను రద్దు చేసే రోజు రాగలదని నొక్కి వక్కాణించాడు.

తదుపరి శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పేయ్ (జన సంఘం — యు. పి.) ప్రసంగిస్తూ ప్రతిపాదన ఏ పనికోసమైతే చెయ్యబడిందో అది నెరవేరినందున శ్రీ మసాని తన ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కోరాడు.

శ్రీ బ్రజ్‌రాజ్‌సింగ్ (సోషలిస్టు — యు. పి.) అదే ధోరణిలో మాట్లాడుతూ సభ్యుల హక్కులపై ఇంతకాలం వినియోగించడం, దేశాన్ని ఎదుర్కొంటున్న ఇతర విషయాలను మరచిపోవడం తగునా అని ఆలోచించడం అవసరమన్నారు.

ఈ చర్చ లోకసభకు కాని, ప్రభుత్వ వ్యవస్థకు కాని పేరు తేబోదని మధ్యప్రదేశ్ హిందూ మహాసభ ప్రముఖుడు పండిట్ బ్రజ్ నారాయణ్ బ్రజేష్ నొక్కి చెప్పాడు.

ఏ. కె. గోపాలన్ సూచన

ప్రధాని నెహ్రూ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చి వున్నందువల్ల సభ పరువు నిలపడం కోసం ఇక ఈ విషయాన్ని ఇంతటితో వదిలివేయడం మంచిదని కమ్యూనిస్టు పక్షం డిప్యూటీ నాయకుడు శ్రీ ఏ. కె. గోపాలన్ అన్నాడు.

కేరళ ముఖ్య మంత్రి వైఖరిని వివరిస్తూ పార్లమెంటు సభ్యులపై ఎట్టి నిందలు వేసే ఉద్దేశం ఆయనకు లేదని చెప్పాడు.

"కేరళ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం లేని లోకసభలో కొందరు సభ్యులు నా గురించి (నంబూద్రిపాద్) నా ప్రభుత్వం గురించి చెప్పిన విషయాలను సభ గమనిస్తే వారు కేరళ ప్రభుత్వంపై అపనింద (స్లాండర్) వేసినట్లు విదితమౌతుంది" అని శ్రీ నంబూద్రిపాద్ చెప్పివున్నాడు. "స్లాండర్" అన్న పదమును ఆ సందర్భంలో కేరళ ముఖ్య మంత్రి ఉపయోగించి వున్నా" రని శ్రీ గోపాలన్ వివరించారు.

శ్రీ రేణుకరే (కాంగ్రెస్—పశ్చిమ బెంగాల్) మాట్లాడుతూ ఈ సమస్యను రాజకీయ దృక్పథంతో చూడవలదని విజ్ఞప్తి చేసింది. ఈ సమస్యపై తగు నిర్ణయం చెయ్యవలసింది "ప్రివిలేజెస్ కమిటీ"యే నని పేర్కొన్నది కూడా.

చర్చకు శ్రీ మసాని సమాధానం చెప్పిన మీదట ఆయన ప్రతిపాదన 138—32 వోట్లతో ఆమోదించబడింది. 24 మంది తటస్థంగా వున్నారు.

ఇంతకు ముందు డాక్టర్ కె. బి. మీనన్ సవరణను, శ్రీ టి. సి. ఎన్. మీనన్ (సర్వోన్నాయు) ప్రతిపాదనను సభవారు వోటి మాటతో త్రోసిపుచ్చారు.

సింగపూర్‌లో తవుడు, పప్పుదినుసులకు గిరాకి

నెల్లూరు, నవంబర్ 26—సిలోన్, మలయా సింగపూర్ మార్కెట్ల పరిస్థితులను పరిశీలించి వచ్చిన ఆంధ్రరాష్ట్ర మార్కెటింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, ఫెడరేషన్ తరపున పై మూడు ప్రదేశాలలో ఏజెంట్లు నియమించబడినందున ఇక మీదట ఎగుమతి చేయబడే ఉల్లిగడ్డలు, మిరపకాయలకు మరింత లాభసాటి ధరలు లభించగలవని చెప్పారు.

సింగపూర్‌లో బియ్యం తవుడు, పప్పుదినుసులకు మంచి గిరాకీ ఉన్నదని, ముఖ్యంగా పప్పుల ఎగుమతి ఎంత వరకు వీలవుతుందో తెలుసుకుని, అవసరమైన లైసెన్సు సంపాదించుటకుగాను త్వరలో తాను ఢిల్లీకి వెళ్లగలనని శ్రీ సుబ్బారెడ్డిగా రన్నారు. చింతపండు, బియ్యం మొదలగు వాటికి కూడా అచ్చట గిరాకీ ఉన్నదని తెలియ జేశారు

ఆంధ్రా బ్యాంకి ఉద్యోగి హత్య:

నేడో, రేపో ఛార్జిషీట్ దాఖలు

పరారీ అయిన వారిని గురించి మరికొన్ని వివరాలు

మద్రాసు, నవంబర్ 28—ఆంధ్రా బ్యాంకి త్యాగరాయ నగర్ బ్రాంచి అక్కౌంటెంట్ శ్రీ పుల్లెల సూర్యనారాయణ హత్య సందర్భంలో దర్యాప్తు జరుపుతున్న సిటీ పోలీసులు ఒకటి రెండు రోజులలో ప్రిలిమినరీ చార్జి షీటు దాఖలు చేయనున్నారు.

ఈ హత్యతో సంబంధం గలిగివుండి, పరారీలో వున్న జోగేందర్, విజయకుమార్‌లను గురించి మరి కొంత సమాచారం పోలీసులకు తెలిసింది. వీరిద్దరు లోగడ ఎక్కడెక్కడ వున్నదీ, వారు ఎక్కడెక్కడ ఏమేమి చేసిందీ వివరంగా ఇప్పుడు పోలీసులకు తెలిసిందని, ఒకటి రెండు వారాలలోనే వీరిద్దరి జాడను వారు కనుగొనగలరని భావించబడుతున్నది. వీరిద్దరి ఆచూకి తెలిపిన వారికి బహుమతుల నివ్వగలరని క్రైం బ్రాంచి నిన్ననే ప్రకటించింది.

ఆచూకీ తెలిపిన వారికి బహుమతి

మద్రాసు, నవంబర్ 27— నవంబర్ 14 వ తేదీన జరిగిన ఆంధ్ర బ్యాంకి త్యాగరాయనగర్ బ్రాంచి అకౌంటెంట్ సూర్యనారాయణ హత్య సందర్భంగా మద్రాసులోని పోలీస్ డిప్యూటీ కమిషనర్ (క్రైమ్‌బ్రాంచి) ఈ విధంగా ప్రకటిస్తున్నారు:

"1958 నవంబర్ 14 వ తేదీని మద్రాసు—త్యాగరాయనగర్ ఆంధ్ర బ్యాంకికి ఆఫీషియేటింగ్ ఏజంటుగా పనిచేస్తున్న సూర్యనారాయణ మధ్యాహ్నం 12—30, 1—30 గంటలమధ్య సౌత్‌బీచ్ రోడ్‌లో హత్య చెయ్యబడ్డాడు అంతకుముందు మరొక బ్యాంకిలో 13000 రూపాయలకు ఒక చెక్కు మార్చాము. నిందితుడు నారాయణస్వామికి చెందిన ఎం. ఎస్. సి. 5130 నెంబర్ కారు లోకి మాయోపాయం ద్వారా ఎక్కించబడ్డాడు. నిందితుడు నారాయణస్వామి కారు డ్రైవ్ చెయ్యగా యోగి ఉరఫ్ జోగిందర్, విజయ కుమార్ అనే యిద్దరు అతణ్ణి పొడిచి చంపి వేసి, డబ్బు లాక్కొన్నారు.

మద్రాసుకు 32 మైళ్లలో—గ్రేట్ సదరన్ ట్రంక్ రోడ్‌లో—చెంగల్పట్టు దగ్గర అతని మృతదేహం కనుగొనబడింది.

సూర్యనారాయణ దగ్గర నుంచి లాక్కొన్న డబ్బు నూరు రూపాయల నోట్ల రూపంలో వుంది. హత్య గావించబడిన వారికి చెందిన ... 'ఎస్' అక్షరం కల ఒక రోల్డ్‌గోల్డ్ రిస్టువాచీ, కూడా కనుపించడంలేదు.

నారాయణస్వామి అరెస్టు చెయ్యబడినాడు యోగి ఉరఫ్ జోగింద్రకుమార్, విజయ కుమార్‌లు అదృశ్యమైనారు. మద్రాసు సిటీ సెంట్రల్ క్రైమ్ సెక్షన్ నెం 1006/58 సెక్షన్లు 120 బి—302 ఐ. పి. సి. క్రింద వారిని పట్టుకొనవలసి వుంది.

వారి అరెస్టుకు దారితీయగల ఆచూకీ యిచ్చే వారికి తగు పారితోషిక మీయ బడగలదు.

యోగి ఉరఫ్ జోగింద్రకుమార్ ఉరఫ్ జోగింద్రసింగ్, ఉరఫ్ యాకూబ్—తూర్పు పంజాబ్‌కు చెందినవాడు.

ఇతడు కోడంబాకం పోస్ట్ ఆఫీసులో సేవింగ్స్ బ్యాంకి అకౌంటు పెట్టుకొంటూ మహమ్మద్ యాకూబ్—షరఫ్‌దీన్ కుమారుడు—సినీఆర్టిస్టు 62 ఆర్కాట్‌రోడ్, కోడంబాకం అను చిరునామా యిచ్చాడు. ఉత్తర ఆర్కాట్ జిల్లా ఆంబూర్‌లో 1958 మే 29 వ తేదీన ముస్లిం ఘోషా స్త్రీ వేషంలోవుండగా ఇతడు అరెస్టు చెయ్యబడినాడు. తన పేరు మహమ్మద్ యూసఫ్ ఆలీ, నెం 2, మిల్‌క్వార్టర్స్, ఫస్ట్ స్ట్రీట్, ధారివాల్ పోలీస్ స్టేషన్, గుర్దాస్‌పూర్ జిల్లా, తూర్పు పంజాబ్ తన విలాసమని చెప్పాడు.

వయస్సు 32 సంవత్సరాలు. శరీరపు రంగు నలుపు. ఎత్తు 5 అ. 7 అంగుళాలు. బాగా కసరత్ చేసినట్లుంటాడు. ఇదివరకు గిరజాల జుట్టు వుండేది. కాని యిప్పుడు క్రాప్ చేయించుకున్నాడు. కనుబొమ్మలు దట్టంగా వుంటాయి కళ్ళు నిద్రపోతున్నట్లుంటాయి. మీసా లున్నాయి కళ్లదగ్గర ముడతలు కనిపిస్తాయి. వీపుమీద ఎడమవైపున ఒక పుట్టుమచ్చ, కుడి భుజంమీద ఒక పుట్టు మచ్చ వున్నాయి.

కోడంబాకంలో 8 వరదరాజపేటలోను, 62 ఆర్కాట్ రోడ్‌లోను వుండేవాడు.

డైరెక్టర్ శ్రీ పి.ఎల్. సంతోష్ (బొంబాయి) కి పరిచితుడు. బొంబాయిదాదర్‌లోని జూనియర్ సినీ ఆర్టిస్ట్సు అసోసియేషన్‌లో సభ్యుడని తెలుస్తూవుంది.

ఈయనే గాక దాదర్‌లోని ఫ్లవర్‌షెడ్ యజమాని శ్రీ గుల్జార్‌కు, బెంగుళూరులో శ్రీ దేశ్‌రాజ్‌కు—(హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యాక్టరీ, బెంగుళూరు) తెలుసు.

భాయీభాయ్, హంపంచి ఏక్‌దాల్‌కే, ఇన్‌సానియత్, చోరీచోరీ చిత్రాలలో నటించాడు.

పంజాబీ, గుజరాతీ, మరాఠీ, హిందీ మాట్లాడుతాడు. కొంచెం ఇంగ్లీష్, హిందీమాటలు మధ్య మధ్య వాడ్తే అరవం కూడా మాట్లాడుతాడు.

రెండవ వ్యక్తి విజయకుమార్ మోతీసింగ్ కుమారుడు. మోసర్లా దాంకింగ్‌గంజ్, మీర్జాపూర్‌జిల్లా ఉత్తరప్రదేశ్‌కు చెందినవాడు. వయస్సు 22 ఏళ్లు. 5 అడుగుల 4 అంగుళాల ఎత్తుంటాడు. ముఖంపైన మొటిమలున్నాయి.

సువర్ణసుందరి, అమర్‌దీప్, వాయామణిదాస్, ఆవన్ అమరన్, భాభి, శోభ, మా బేటీ, మల్లిక చిత్రాలలో వేషాలు వేశాడు.

ఏ. వి. ఎం. స్టూడియోకు భాభి, మా బేటీ చిత్రాలకు ఎక్స్‌ట్రాలను సరఫరా చేసేవాడు.

సీతాపూర్‌లోని నిర్మలకుమార్, రత్లంలోని దేవేంద్రసింగ్ అనే సైన్ మర్చెంటు ఈతని మిత్రులు.

నవంబర్ 14 వ తేదీని సాయంత్రం 5—30 కు మద్రాసులోని మింట్‌స్ట్రీట్‌లో ఒక లిబర్టీ క్రీమ్ షర్టు, క్రీమ్ టెరిన్ ట్రౌజరు తొడుగుకొని, జాటారబ్బరు జోళ్లు ధరించి వుండగా కనిపించాడు. ఆ తర్వాత జాడ తెలియలేదు.

కంటోన్మెంట్ బోర్డులకు, వారి ఉద్యోగులకు మధ్య సంభవించిన పారిశ్రామిక వివాదాన్ని పరిష్కరించేందుకై నేషనల్ ట్రిబ్యునల్‌కు ఇండియా ప్రభుత్వం పంపించింది.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

ఒక సుప్రసిద్ధ వ్యాపార సంస్థకు సేల్స్‌మెన్ కావలెను—పారితోషికము సుమారు రు. 140. పరైనవారికి మంచి పురోభివృద్ధి—వయస్సు—22—30 సం.ల మధ్య వుండవలెను. నగదు సెక్యూరిటీ రు. 1,000 కట్టవలెను. మెట్రిక్యులేషన్ గాని, దానికి సమానమైన పరీక్షగాని కలిగిన విద్యార్హత కలిగివుండవలెను. తెలుగు తెలిసివుండాలి ఒరియా కూడ తెలిసినవారికి ప్రాముఖ్యమివ్వబడును. స్వదస్తూరిలో దరఖాస్తులు పంపండి బాక్సు నం. 369, కేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు—2.

ప్రకటన

ప్రతిరోజా సాయంత్రపు తరగతులలో ప్రాక్టికల్స్‌తో రేడియో నేర్పబడును. అడ్మిషనులు ప్రారంభమైనవి.

Taurus Institute of Arts & Radio Technology, 126, Broadway, Madras-1.

కోర్టు నోటీసు

ప్రొద్దుటూరు డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

ఓ. పి. నెం. 35/58

దేవరశెట్టి వెంకటసుబ్బయ్య —పిటీషనరు. కేతేపల్లి అమ్మాయమ్మ వగైరా—రెస్పాండెంట్లు. పిటిషనరు యీ కోర్టు ఫైల్ ఎస్. సి. నెం. 311/58 దావా తన తల్లిపేర లేటు శిలారు హమ్మదు వ్రాయించిన ప్రోనోటు బాకీని గురించి అతని వారసులపైన దాఖలు చేసియున్నాడు పై దావా మొత్తం పిటిషనరు పేరుమీద వారసు సర్టిఫికెట్టుకు పై పిటిషన్ దాఖలు చేసియున్నాడు. అక్షేపణ వున్నవారు 1—12—58 తేదీ కోర్టుకు తెలుపుకోవలెను.

పి. శీతరావు, ప్లీడరు, ప్రొద్దుటూరు.

వేలం నోటీసు

చిత్తూరులోని నం. ఎం. 977 చిత్తూరు కో-ఆపరేటివ్ సుగర్స్ లిమిటెడ్‌కు చెంది బాగా పనిచేస్తున్న నం. ఎ డి పి 1106 జీప్. 7—12—58 మ. 2 గం. కు చిత్తూరు డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ ఆఫీసు వద్ద బహిరంగముగా వేలం వేయబడును పూర్తి వివరములు పై సొసైటీ జనరల్ మేనేజరు నుండి తెలుసుకోవచ్చును.

పి. వెంకటకృష్ణయ్య నాయుడు, ప్రెసిడెంటు చిత్తూరు కో-ఆపరేటివ్ సుగర్స్ లిమిటెడ్, చిత్తూరు.

టెండర్లు

పులివెందల పంచాయతి

పులివెందల పంచాయతీకి సంబంధించిన యీ దిగువ ఉదహరించిన పనులు చేయుటకుగాను సీలు వేసిన టెండర్లు 5—12—58 తేదీ శుక్రవారము సా 4 గంటల వరకు పంచాయతి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొనబడును. మిగతా వివరములకు ఆఫీసు పనిచేయు కాలమున తెలిసికొనవచ్చును.

1 ఆఫీసు బిల్డింగు నిర్మించుట.
ఎస్టిమేటు మొత్తం రు. 26,200/—
ధరావతు రు. 1,310/—

2 మేదరవీధిలో పైఖావడ్డి నిర్మించుట.
ఎస్టిమేటు మొత్తం రు. 1,600/—
ధరావతు రు. 80/—

3 హరిజనవాడలో పైఖావడ్డి నిర్మించుట.
ఎస్టిమేటు మొత్తం రు. 1,600/—
ధరావతు రు. 80/—

కె చెన్నారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

మచిలీపట్నం పంచాయతి

కృష్ణాజిల్లా, బందరు తాలూకా, మచిలీపట్నం పంచాయతీలో యీ దిగువ పనులకు సీలువేసిన టెండర్లు బందరు పంచాయతీ రిజిష్టర్డు కంట్రాక్టరుల వద్దనుండి 7—12—58 తేదీ సా 4 గంటల వరకు యీ దిగువ వారిచే తీసికొనబడి సదరు టెండర్లు అదే రోజు సా 4—30 గంటలకు తెరవబడును. టెండరు డిపాజిటు ఆయా ఐటములకు ఎదురుగా తెలిపిన ప్రకారం చెల్లించవలెను. టెండరు ఫారములు వగైరా యీ ఆఫీసునుండి పొందవచ్చును.

1. కుమ్మరి పాలెంలో రామాలయం వీధి రక్షిణ్ణు వేయుట.
ఎస్టిమేటు విలువ రు. 1,700/—
డిపాజిటు రు. 85/—

2. కుమ్మరి పాలెంలో పుప్పాలవారి వీధి రక్షిణ్ణు వేయుట.
ఎస్టిమేటు విలువ రు. 950/—
డిపాజిటు రు. 50

3. శివాలయం వంతెనవద్దనుండి మంచినీళ్ల బావి వరకు యిసుక వేయుట.
ఎస్టిమేటు విలువ రు. 380/—
డిపాజిటు రు. 20/—

4. ధర్మతోట రోడ్డుకు యిసుక వేయుట.
ఎస్టిమేటు విలువ రు. 180/—
డిపాజిటు రు. 10/—

(సం) యస్. వీరాంజనేయులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

చిట్ టెండరు నోటీసు

దిగువ పనికి సీల్డు టెండర్లు 4—12—58 లోగా అందునట్లు దిగువ సంతకందారుచే కోర బడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లు, ప్లానులు, ఎస్టిమేటు వివరములు దేవస్థానం ఆఫీసులో పని రోజులలో ఉ. 7 గం. నుంచి సా. 5 గం. వరకు చూచుకోవచ్చును.

పొన్నూరు, శ్రీ భావనారాయణస్వామి ఆలయం నైరుతి దిక్కు మూల వున్న ఖాళీ స్థలం మెరక చేయుటకు. ఎస్టిమేటు రు. 1,250/—
ధరావతు డిపాజిట్టు రు. 62/8
సెక్యూరిటీ డిపాజిట్టు రు. 62/8

కె. వి. పి. చౌదరి, మేనేజరు, శ్రీ భావనారాయణస్వామి ఆలయం, పొన్నూరు.

వివిధ ప్రాంతాలలో ఇరిగేషన్ వసతులకు అవకాశాలు

ప్రభుత్వానికి తెలియజెయ్యాలని ప్రజలకు మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారి సూచన

కర్నూలు, నవంబర్ 26—బనగానపల్లి సబ్-తాలూకాలోని జుర్రేరు ప్రాజెక్టు, మార్కాపురం తాలూకాలోని పుల్లల చెరువు ప్రాజెక్టు, జిల్లాలో వరదలవల్ల దెబ్బతిన్న చెరువుల మరమ్మత్తులు త్వరలో ప్రారంభించేందుకు ఉత్తరువు చెయ్యగలమని 23 వ తేదీన జరిగిన జిల్లా నీటి పారుదల సలహా సంఘ సమావేశంలో ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ జె.వి. నరసింగరావుగారు ప్రకటించారు. జిల్లాలోని మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, చిన్న నీటి పనులు, మరి కొన్ని నీటి పారుదల సౌకర్యాలను స్వయంగా తెలుసుకొని, నిర్ణయించేందుకు యీ నీటి పారుదల సలహా సంఘాలు జిల్లాకొకటి చొప్పున ఏర్పాటు చెయ్యబడినవి. ఈ సమావేశానికి స్థానిక స్వపరిపాలన మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు కూడా హాజరైనారు.

మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఇలా చెప్పారు:

"జిల్లాలలోని నీటి పారుదల విషయాలను నేను, చీఫ్ ఇంజనీర్, జిల్లా అధికారులు కలిసి సమగ్రంగా చర్చించి, పనులు త్వరలో ప్రారంభించేందుకు కృషిచేస్తున్నాము. చిత్తూరు జిల్లాలో ప్రారంభమై యీ జిల్లాతో 10 జిల్లాలలో పరిశీలనలు పూర్తిచేశాము. ఇంకా పది జిల్లాలు డిసెంబర్ ఆఖరులోగా పూర్తి చేయాలి. కాని, కేవలం శాసనసభ్యులు, లోకసభ సభ్యులు, శాసనమండలి సభ్యులేగాక, కార్మిక, ప్రజా,పంచాయతీ సంఘాలు కూడా బాధ్యత వహించి తమ ప్రాంతాల అభివృద్ధి పనులను తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజెయ్యాలి. కాని, తెలంగాణా ప్రాంతంలో భారత్ సేవక్ సమాజ్, కాంగ్రెసు కార్యకర్తలు శ్రమదాన రూపంగా కృషి చేస్తారు.

"నీటి పారుదల విషయాలు జిల్లాలలో తెలుసుకొనేందుకు శాసనసభలో ఉన్న సభ్యులు శ్రీ యం. టి. రాజగారిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అలాంటప్పుడు ముఖ్యంగా ప్రభుత్వోద్యోగులు ప్రజలతోఅన్యోన్యంగావుంటూ ప్రజావసరాలను తెలుసుకోవడం సముచితం."

తరువాత తుంగభద్ర దిగువకాలువను గురించి యిలా అన్నారు:

"తుంగభద్ర దిగువ కాలువ నీటిని దుర్వినియోగ పరుస్తున్నారని, దానివల్ల లాభం లేదని కొందరు ప్రతిపక్షంవారు కేంద్ర ప్రభుత్వానికి తెల్పడం, విమర్శించడం శోచనీయం. కాల్వల నిర్మాణం యింకా పూర్తి కానిదే అలాంటి అసత్య ప్రచారాలు ప్రారంభించారు. కర్నూలు—కడప కాలువ అభివృద్ధి విషయంలో కంట్రాక్టర్లు మోసగించారని, దీనివల్ల ద్రవ్యం నాశనమైందని కూడా విమర్శించారు. ఇప్పుడు చూస్తే అదనంగా కొన్నివేల ఎకరాలు సాగుబడిలోనికి వచ్చాయి. ప్రజలు యింకా పిల్ల కాలువలు నిర్మించమని కోరుతున్నారు.

"పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు చెర్వుగా వుంటూ, కాల్వలుమాత్రం రెవిన్యూ అధికారంలో వుండే మరమ్మత్తు విషయంలో విలంబన కావడమే గాక, ఆ రెండు డిపార్టుమెంటులకు పరస్పర సంబంధాలు లేకుండావుంటే పని త్వరలో పూర్తి అవుతుంది. ఈ విషయం ఆలోచించి చెరువులు, కాల్వలు ఒకే పరిపాలనలో వుండేలాగ చూస్తాము. కాని, ఇంజనీర్లు కేవలం తాము ప్రత్యేక నిపుణులమని, ప్రజలకు వ్యతిరేకంగా పెద్ద హోదాలో వుండకుండా నడుచుకోవాలి. ముఖ్యంగా ప్రభుత్వ బాధ్యత గ్రహించాలి."

తరువాత వెల్దుర్తి చెరువు నిర్మాణం, ఇంకా పాత చెరువుల మరమ్మత్తులు నిర్మించాలనే వుత్తరువులు మంత్రి చేశారు. తరువాత మార్చి 15 వ తేదీ వరకు రెండవ పంటకుగాను కె. సి. కెనాల్‌కు 34 వ మైలు వరకు నీరు వదిలేందుకు వుత్తరువులు యిచ్చారు. ప్రారంభంలో చీఫ్ ఇంజనీర్ శ్రీ వెంకట్రామన్ జిల్లాలో జరిగిన అభివృద్ధిపథకాలు, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిన పథకాలు, తృతీయ పంచవర్ష ప్రణాళిక పథకాల నివేదికను సమర్పించారు.

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ నీలం రంగారెడ్డిగారు (ఎం. ఎల్. ఎ.) యిలా అన్నారు:

"సిద్ధేశ్వరం ప్రాజెక్టు పరిశీలన జరిగిన తర్వాత ప్రజలకు ఆ నిర్మాణాన్ని గురించి విశదంగా తెలిపితే సంతోషిస్తారు. కాని, ప్రథమంలో నిర్మించే హంగామా చేసి, తర్వాత యిక్కడ వీలు లేదని చెప్పేందుకు దాదాపు కొన్ని సంవత్సరాలు తీసుకోవడం శోచనీయం."

శ్రీ పి. వెంకటసుబ్బయ్యగారు (ఎం.పి.) మాట్లాడుతూ కోయిలకుంట్ల, బనగానపల్లి తాలూకాలు చాలా వెనుకబడిన ప్రాంతాలని, నీటి పారుదల విషయంలో ప్రభుత్వం కనీసం పాత చెరువుల మరమ్మతులు, నూతన పథకాలు ప్రవేశపెట్టాలన్నారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డిగారు (ఎం. ఎల్. ఏ.) వరదరాజస్వామి ప్రాజెక్టు నిర్మాణం, ఇంకా మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభించాలన్నారు.

మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు తమ నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతమని, శ్రీశైలం ప్రాజెక్టును త్వరలో నిర్మించాలని శాసన సభ్యునిగా మంత్రిని కోరుతున్నా నన్నారు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి (ఎం.ఎల్.ఎ.)గారు ఓకూరు చెరువు, బి. తాండ్రపాడు చెరువు ఇంకా నీటిపారుదల విషయాలనుగురించి మాట్లాడారు.

శ్రీ కందుల ఓబులరెడ్డిగారు (మాజీ మంత్రి) మాట్లాడుతూ మంత్రి చేస్తున్న కృషిని అభినందిస్తూ కంభం చెరువు, మార్కాపురం తాలూకాలోని నీటిపారుదల విషయాలను గురించి చెప్పారు.

శ్రీ పి. పి. తిమ్మారెడ్డిగారు (ఎం.ఎల్.ఎ) ఆళ్లగడ్డ తాలూకాలోని అహోబిలండగ్గర మఠం వాండ్ల చెరువును మరలనిర్మిస్తూ, కె.సి. కెనాల్‌కు నూతన "స్లూయిస్"లు పెట్టాలని చెప్పారు.

శ్రీ టి. జి. తిమ్మయ్యశెట్టి (ఎం.ఎల్.ఎ) శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య (ఎం. ఎల్. ఎ.), శ్రీ యస్. వెంకటయ్య (ఎం. ఎల్. ఎ.), శ్రీ ఇ. అయ్యపురెడ్డి (ఎం. ఎల్. ఎ.), శ్రీ ఎస్. కె. లింగం (ఎం. ఎల్. ఎ.)గార్లు తమ నియోజకవర్గంలోచేయవలసినపనులను చెప్పారు. ఇంకాచాలా మంది రైతు ప్రతినిధులు మాట్లాడారు.(మ.వి.)

బేసిక్ విద్యావిధానంలో నిపుణులు ప్రొఫెసర్ ఇ వి అర్యనాయగం, శ్రీమతి ఆశాదేవి అర్యనాయగం రష్యాలోని లెనిన్‌గ్రాడ్‌లో ఝదనోవ్ పయనీర్ పేలెస్‌ను దర్శించి అచ్చట లెనిన్‌గ్రాడ్ పాఠశాలల బాల బాలికలతో కొంత సేపు గడిపినప్పటి ఫోటో

యూనివర్సిటీ సెనేట్‌లో జిల్లాబోర్డులకు ప్రాతినిధ్యం

అసెంబ్లీలో శ్రీ పట్టాభి రామారావు వివరణ

హైదరాబాద్, నవంబర్ 27—

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఉస్మానియా యూనివర్సిటీ బిల్లుపై జరిగిన సాధారణ చర్చకు విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు సమాధానమిస్తూ సెనేట్‌లో జిల్లా బోర్డులకు ప్రాతినిధ్య మివ్వవలసిన అవసరాన్ని స్పష్టీకరించారు.

మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు ఇంకా ఇలా అన్నారు:

"సెనేట్ స్వరూప నిర్మాణంలో ఆయుడిల ఏమీ లేదు. అందులో కొందరు నామినేటెడ్ సభ్యులు, విద్యాశాఖ డైరెక్టర్, విద్యాశాఖ కార్యదర్శి, ఆర్థిక శాఖ కార్యదర్శి వంటి ఎక్స్—అఫీషియో సభ్యులు. వైద్యశాఖ డైరెక్టర్ వంటి కొన్ని శాఖల అధికారులు సభ్యులుగా వుంటారు. నామినేషన్లు జరపడంలో సెనేట్‌కు జరిగే ఎన్నికలలో పోటీచేసే స్థానాలను పొందడానికి సంసిద్ధంకాని ప్రసిద్ధ విద్యావేత్తలకు అవకాశం కల్పించడం సముచితమని ప్రభుత్వం అభిప్రాయపడింది."

(అసెంబ్లీ చర్చకు విద్యామంత్రి సమాధానంలో ప్రధాన భాగాన్ని "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది. ఆయన ప్రసంగంలో తక్కిన భాగాలు, చర్చ వివరాలు ఇందులో పొందుపరచబడినవి —ఎడిటర్)

మంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు :—

"కొత్త విశ్వవిద్యాలయం విషయంలో అధ్యాపకులు రాజకీయ వేత్తలుగా మారిపోయినట్లు విచారణ సంఘంవారు నిర్ణయించారు. ఈ అనుభవం దృష్ట్యా సెనేట్‌లో కేవలం విద్యావేత్తలకు మాత్రమే ప్రాతినిధ్య మివ్వడం వాంఛనీయం కాదని ప్రభుత్వం అభిప్రాయపడింది. విద్యావేత్తలు రాజకీయవేత్తలుగా మారిపోయే ప్రమాదాన్ని వర్సిటీల నిరోధించాలి. కావున,సెనేట్‌లో జిల్లా బోర్డులకు కూడా ప్రాతినిధ్య మివ్వడానికి మేము నిశ్చయించాము.

"ప్రో—ఛాన్సలర్ పదవిని ఏర్పాటుచేసే ప్రతిపాదనను ప్రతికూల్యం వహించడానికి కారణాలు కనిపించడంలేదు. ఛాన్సలర్ హాజరుకాని సమయాలలో ప్రో—ఛాన్సలర్ ఆయన విధులను నిర్వహిస్తారు. కావున ప్రో—ఛాన్సలర్ పదవి ఆవశ్యకరం. కేరళ వగైరాలలో దక్షిణ రాష్ట్రాల అన్నిటిలోని విశ్వవిద్యాలయాలలోను ప్రో—ఛాన్సలర్ పదవులు కలవు."

చర్చ వివరాలు

ప్రారంభంలో శ్రీ పీర్ అహమ్మద్ ఆలీఖాన్ (కాంగ్రెసు) తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఉస్మానియా యూనివర్సిటీతో ముఖ్యమంత్రి ఛాన్సలర్‌గా వుండడం సంప్రదాయమని, అది శ్రేయోదాయక మైనదని, ఛాన్సలర్‌గా గవర్నర్ వుండడానికి సెలెక్ట్ కమిటీవారు నిర్ణయించినప్పటికీ, ప్రో—ఛాన్సలర్‌గా ముఖ్యమంత్రి వ్యవహరించడానికి వీలుగా ఏర్పాటు జరగగలదని ఆశిస్తున్నానని చెప్పారు.

ఈ బిల్లు ఫలితంగా యూనివర్సిటీ వ్యవహారాలలో రాజకీయాలకు తావు ఏర్పడగలదని ప్రతిపక్షం సభ్యులు వ్యక్తపరచిన భయసందేహాలు నిరాధారమైనవని పేర్కొంటూ, ఉస్మానియా యూనివర్సిటీ పాత్ర ప్రణాళికలో సర్వతోముఖ అభ్యుదయాన్ని కొనసాగించాలని అభిలషించారు.

శ్రీ పుచ్చలపల్లి సత్యనారాయణ (కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ, యూనివర్సిటీ పాలక సంస్థలలో ప్రభుత్వ ప్రతినిధులకు అధికతర ప్రాతినిధ్య మివ్వడాన్ని విమర్శించారు. ప్రో—ఛాన్సలర్ పదవి అనవసర మన్నారు. వైస్—ఛాన్సలర్ నియామకానికి సిండికేట్ సమర్పించిన జాబితాను వీటో చేయడానికి ఛాన్సలర్‌కు అధికారాలు ఇవ్వడం తగదన్నారు. అది రాధాకృష్ణన్ కమిటీ సిఫారసుకు విరుద్ధ మన్నారు.

శ్రీ ఎం. ఎస్. రాజలింగం (కాంగ్రెసు) గారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ స్థాపించబడిన దగ్గరనుంచి దాని చరిత్ర అంతా ఏదో ఒక విధంగా రాజకీయాలతో ముడిపడి వున్నదన్నారు. యూనివర్సిటీలో బోధనా భాషపైన, కేంద్రానికి యూనివర్సిటీని అప్పగించే ప్రతిపాదనపైన జరిగిన ఆందోళన గురించి ఆయన ప్రస్తావించారు.

విద్యా విధానాలు శాసనసభలు నిర్ణయించరాదని, ప్రసిద్ధ విద్యావేత్తలు విద్యా విధానాలను నిర్ణయించడం సముచితమని ఆయన అన్నారు. ఈ బిల్లును జాయింట్ సెలక్టు కమిటీకి పంపే ముందు తెలంగాణా ప్రాంతీయ సంఘం పరిశీలనకు పెట్టివున్నట్లయితే బాగుండేదన్నారు.

శ్రీ ఓ. రత్నసభాపతి (సోషలిస్టు) గారు మాట్లాడుతూ, ఏ విశ్వవిద్యాలయమైనా సక్రమంగా అభివృద్ధి చెందడానికి దాని స్వరూపం నిర్ణయాధికారానికి పరిరక్షించబడటం కీలకం అవసరమని ప్రతిపాదనలు చేసినవారు అందరూ గ్రహించాలన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పొందిన ఫలితాలనూ కూడా అంగీకరించవలెనని.

ఇ. వి. ఎలా ఇలా అన్నారు. ఈ బిల్లు ఆ రెండు అంశాలు యిదివరకు వున్నారు. కోవారీ యూనివర్సిటీలో జరిగిన సంఘటనలను ఒక ప్రత్యేకమైన వ్యక్తి వైస్—ఛాన్సలర్‌గా నియమించడం కారణమని ప్రభుత్వం సర్టిఫై చేసినట్లు విమర్శించారు.

యూనివర్సిటీ వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యం తప్పనిసరి కావచ్చునని అనుకొని ప్రో—ఛాన్సలర్ పదవి సృష్టించబడుతున్నదన్నారు. లెక్చరర్లను, ప్రొఫెసర్లను నియమించడంలో రాజకీయ ప్రవేశం తగదన్నారు.

శ్రీమతి మసూమా బేగం (కాంగ్రెసు) మాట్లాడుతూ విశ్వ విద్యాలయాలలో బోధనా భాషగా ఇంగ్లీషును మరికొంతకాలం వరకు కొనసాగించాలన్నారు.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు మాట్లాడుతూ నామినేషన్ల విషయంలో గవర్నర్ పరిశీలనకు మంత్రుల సలహాను పాటించగలరని ప్రతిపక్షం సభ్యులు చేసిన వాదనను ఖండించారు. వైస్—ఛాన్సలర్ పదవికి ఎన్నిక పద్ధతి బదులు సెలక్షన్ పద్ధతిని ఏర్పాటు చేసే ప్రతిపాదనను బలపరచారు. వైస్—ఛాన్సలర్‌గా ఎన్నుకోబడిన వ్యక్తిపై పత్రికల ప్రభావం వుండగల దన్నారు.

శ్రీ ఎస్. రంగనాథ మొదలియార్ (నెల్లూరు) గారు మాట్లాడుతూ వైస్—ఛాన్సలర్ పదవికి సెలక్షన్ పద్ధతి నిరాక్షేపణీయమైనదన్నారు. రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలలో ఒకే పద్ధతిని ఏర్పాటు చేయడం ప్రభుత్వం లక్ష్య మన్నారు. యూనివర్సిటీ పరిపాలనలో ప్రభుత్వం జోక్యం వహించడంలో ప్రమాదం లేదన్నారు. అత్యవసర పరిస్థితులలోనే ప్రభుత్వం జోక్యం కలిగించుకోగల దన్నారు. యూనివర్సిటీలో ప్రో—ఛాన్సలర్‌గా విద్యామంత్రి వ్యవహరించడానికి వీలుగా బిల్లులో స్పష్టమైన నిబంధనను చేర్చాలన్నారు.

శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ వైస్—ఛాన్సలర్ పదవికి అమలులో వున్న ఎన్నిక పద్ధతిని నిరాకరించి, నామినేషన్ పద్ధతిని ఏర్పాటు చేయడం ద్వారా ఉస్మానియా యూనివర్సిటీ స్వయం నిర్ణయాధికారాలకు స్థానం లేకుండా చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు.

ఉస్మానియా యూనివర్సిటీ బిల్లుపై జరిగిన చర్చను ప్రతిపక్షం తరఫున ముగింపు చేస్తూ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వెంకటేశ్వర్లుగారు వైస్—ఛాన్సలర్ పదవికి ఎన్నిక పద్ధతిని వాంఛిస్తున్న తెలంగాణా ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వం అలక్ష్యం చేస్తున్న దన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ వైస్—ఛాన్సలర్‌గా శ్రీ డి. ఎస్. రెడ్డిగారిని నియమించినప్పుడు ప్రతికూలంగా ఆందోళన జరిపిన విద్యార్థులను హోం శాఖామంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు యిచ్చిన హామీని ఈ బిల్లు నిరాకరిస్తున్న దన్నారు.

యూనివర్సిటీ వ్యవహారాలపై రాధాకృష్ణన్ కమిటీ సిఫారసులను ప్రభుత్వం అలక్ష్యం చేస్తున్నదన్నారు. ఇప్పుడే ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీల వైస్—ఛాన్సలర్లు నామినేషన్ పద్ధతికి ప్రతికూలాన్ని ప్రకటించారన్నారు.

ఈ బిల్లు అభ్యుదయ నిరోధక మైనదని, వైస్—ఛాన్సలర్ పదవికి ఎన్నిక పద్ధతిని రద్దు చేయడమే కాక సెనేట్‌లో నామినేటెడ్ సభ్యుల, ఎక్స్ అఫీషియో సభ్యుల సంఖ్య కూడా పెంచబడుతున్న దన్నారు.

కళాశాలలలో బోధనా భాషగా తెలుగు, ఉర్దూలను శీఘ్రంగానే ప్రవేశపెట్టాలన్నారు. యూనివర్సిటీలో బోధనా భాషగా ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టిన తర్వాత విద్యా ప్రమాణాలు క్షీణించగలవనడం నిరాధారమన్నారు.

కొల్లేరు, తదితర ప్రాంతాలలో రెండవ పంటకు సౌకర్యం

కలుగజెయ్యాలని పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ కార్యవర్గం వినతి

కొవ్వూరు, నవంబర్ 25—పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు సంఘ కార్యవర్గం సమావేశం సంఘాధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు (ఎం. ఎల్.ఏ.) గారి అధ్యక్షతను ఈ నెల 23 వ యిప్పుడు జరిగింది.

ఇటీవలి కురిసిన అధిక వర్షాల వల్ల పంట లకు ఏర్పడిన నష్టం పరిగణనకు తీసుకొని కొల్లేరు తదితర ప్రాంతాలలో రెండవ పంట పండించుటకు సౌకర్యం కలుగజెయ్యాలని, కొవ్వూరు, పోలవరం తాలూకాలలో మాదా అధిక వర్షాలవల్ల ముఖ్య వాణిజ్య పంటలు—వర్జీనియా పొగాకు, మిరప దెబ్బతిన్నవి కాన ప్రభుత్వం ఈ వాణిజ్య పంటలపైన విధించిన అదనపు సర్‌ఛార్జి రిమిట్ చెయ్యవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

మరొక తీర్మానంలో ఎరువుల సరఫరా రైతులకు విపిపిడి వ్యాపారస్తుల ద్వారాకాక సహకార సంఘాల ద్వారా సరఫరా చేయవలెనని, ఆ ఎరువులు ఎరువులుగానే సరఫరా చేయవలెను గాని మిశ్రమములు సరఫరా చేయవలెనని కోరారు.

ఏలూరు పట్టణంలో రు. 40,000ల అంచనా పైన నిర్మాణంలో వున్న జిల్లా కాంగ్రెసు భవనానికి ప్రతి కాంగ్రెసు సభ్యుడు విరాళములు విరివిగా నివ్వవలసిందని కోరుతూ తీర్మానించారు.

భీమవరం తాలూకాలో ఆకివీడునుండి దుంపగడప గ్రామం వరకు రెండున్నర మైళ్ల పొడవున దుంపగడప గ్రామస్థుల స్వయంకృషిచే నిర్మించు కొన్న రోడ్డు నిర్మాణమునకు ఆ గ్రామస్థులను అభినందిస్తూ మరొక తీర్మానం చేశారు.

కార్యదర్శి శ్రీ గంగరాజుగారు సమర్పించిన నివేదిక ఆమోదింపబడింది.

సమావేశానికి యితరులతోపాటు శ్రీయుతులు దాట్లవరు మూర్తిరాజు రంగయ్య(ఎం.ఎల్.ఏ) సీరమాచినేని వెంకట నారాయణ, ఎం. వెంకట నారాయణ, సిసోర్. వెంకటరామరాజు, కె. సత్యనారాయణగార్లు హాజరైనారు.

"గోవధ నిషేధం ఆవశ్యకర్తవ్యం"

రాజమహేంద్రవరం సభలో ప్రసంగాలు

రాజమహేంద్రవరం, నవంబర్ 21—"గోవధ నిషేధం బిల్లు రెండు సంవత్సరాల క్రితం సెలక్టు కమిటీకి పంపబడింది. అయితే ఇంత వరకూ యిది వాయిదా వేయబడుతూ వచ్చింది. ఈసారి అసెంబ్లీ సమావేశంలోనైనా ఈ చట్టం ఆమోదించడానికి నా శక్తికొద్దీ నేను యత్నిస్తాను" అని శాసన సభ్యులు డాక్టర్ ఏ. వి. నాగేశ్వరరావు (మాజీమంత్రి) గారు యిక్కడ గోపష్టమి సందర్భంలో ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో ప్రకటించారు.

ఉదయం అలంకరించబడిన గోవులతో పెద్ద పూరేగింపు జరిగింది. సాయంత్రం సభకు గౌతమీ జీవకారుణ్య సంఘ వ్యవస్థాపకులు శ్రీ కారుణ్యానందస్వామిగారు అధ్యక్షత వహిస్తూ, ఆర్షి తప ఓజ్జలనేనే గోరక్షించబడుతుందని,గోమాత సర్వ దేవతలనిలయంగా ఆరాధించబడుతున్న దని అన్నారు.

జనసంఘ అధ్యక్షులు శ్రీ ఆవసరాల రామారావుగారు గోవధ నిషేధాన్ని గురించి సుప్రీం కోర్టువారి తీర్పును వివరించి దేశంలోని 30 కోట్ల మంది ప్రజలు ఈ నిషేధాన్ని కోరు తున్నారన్నారు.

జైన్‌మత గురువు శ్రీ సాధుజీ మహరాజ ప్రసంగిస్తూ గోరక్షణకోసం సత్యాగ్రహానికైనా, ఆత్మబలిదానానికైనా సంసిద్ధపడాలన్నారు. పాకిస్థాన్‌లో గోవధ నిషేధించబడిందని తెలుపుతూ శ్రీ చిల్లరిగె నరసింహమూర్తిగారు మాట్లాడిన పిమ్మట శ్రీయుతులు దామేన ఆదినారాయణ, దామెర్ల వెంకట్రావు, రామకుమార్ భంగ్, మన్యం సూర్యనారాయణ ప్రభృతులు కూడా గోవధ నిషేధావశ్యకతను గురించి ప్రసంగించారు.

శ్రీ పురాణ పండ రామమూర్తిగారు ఉపన్యసిస్తూ పవిత్రంలో అహింసను ప్రచారంచేస్తూ యిక్కడ గోవధను నిషేధించకపోవడం సిగ్గుచేటు అని ఈ నిషేధం అమలులోకి వచ్చేవరకూ ప్రజలు బద్ధకంకణులై కృషి చేయాలని అన్నారు.

శ్రీ వేమూరి వెంకట్రామయ్యగారి వందనాంతో సభ ముగిసింది.

కర్నూలులో మంచినీటి వసతి అభివృద్ధి

ప్రభుత్వంచే 4½ లక్షలు మంజూరు

(మన విలేకరి)

కర్నూలు, నవంబర్ 26-కర్నూలుపట్టణంలో మంచినీటి వసతులు విస్తృతంగా కల్పించేందుకు అదనంగా రు. 4½ లక్షలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేటాయించిందని మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పాలాది రామయ్యగారు సిటీ పథకాన్ని గురించి చర్చించిన సందర్భంలో తెలియజేశారు.

మంత్రి హైదరాబాద్ నుంచి రాగా స్టేషన్‌లో ఘనమైన స్వాగత మిచ్చారు. అందులో ముఖ్యులు శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య (ఎం.పి.) శ్రీ పాలాది రామయ్య, శ్రీ ఉస్మాన్‌ఖాన్, గిద్దయ్య, శ్రీ ఆర్. వి. శేషాద్రి, శ్రీ యం. హుసేనప్ప, శ్రీ కె. బి. నరసప్ప, గార్లు తదితరులు ప్రభుత్వ అతిథిగృహం దగ్గర స్వాగతం యిచ్చారు.

బిల్లు కలెక్టర్లకు దుస్తుల అలవెన్సు

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ నిర్ణయం

నెల్లూరు, నవంబర్ 26—నిన్న సాయంత్రం జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తరువు ననుసరించి, ఏటా బిల్లు కలెక్టర్లు ఒక్కొక్కరికి రు. 25 లు డ్రెస్ అలవెన్సు కాని లేక జత దుస్తులు కాని యిచ్చుటకు నిర్ణయించబడినది.

ఫతేఖాన్‌పేట మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలుకుగాను అద్దెకు రు. 12,726 లు విలువగల భవనము ఒకటి, మద్రాసు బస్సుస్టాండు వద్ద రు. 7,000 విలువ గల యిల్లు ఒకటి కొనుగోలు చేయుటకు కౌన్సిలువారు తమ ఆమోదం ప్రకటించారు. కపాడిపాలెం, స్టోన్‌హౌస్‌పేట, హరిజనపాలెం, కుక్కలగుంట ప్రాంతాలలో మరుగుదొడ్లు నిర్మించుటకు రు. 7,800లు విలువగల ఎస్టిమేట్లు, స్థానిక మునిసిపల్ ట్రావెలర్స్ బంగళాకు డన్‌లప్ కంపెనీ వారి పరుపులు, దిండ్లు కొనుగోలు చేయుటకు రు. 1,400 లు మంజూరు చేయబడినవి.

మునిసిపల్ బాల నేరస్థుల వసతి గృహమునకు అవసరమైన ఖర్చు ప్రస్తుతం భరిస్తూ, మరొక రెండు సంవత్సరములపాటు దానిని నిర్వహించుటకు ఉత్తరువులు యివ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వమును కోరారు. జేమ్స్‌గార్డన్, కపాడిపాలెం లోని మునిసిపల్ ఎలిమెంటరీ స్కూళ్లలో ఒక్కొక్క కండక్టర్‌ను నియమించుటకు అంగీకరించారు. సమావేశమునకు చైర్మన్ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

పెదకళ్ళేపల్లిలో యువజన కాంగ్రెస్ భవన ప్రారంభోత్సవం

పెదకళ్ళేపల్లి, నవంబర్ 21— యువకులు మునసంఘటితంగా దేశ పురోభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని కృషి చేయాలని పెదకళ్ళేపల్లి యువజన కాంగ్రెస్‌వారు ఏర్పాటు చేసిన పెద్ద బహిరంగ సభలో కాంగ్రెస్ నాయకులు కోరారు.

నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో యువజన కాంగ్రెస్ వారు స్వంతంగా కట్టిన భవనానికి శ్రీ మునర్ల కృష్ణమూర్తిగారు ప్రారంభోత్సవం చేశారు.

మరునాడు రాత్రి శ్రీ మునర్ల కృష్ణమూర్తిగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య (ఎం. ఎల్. ఏ.) పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు గార్లు ప్రసంగిస్తూ దేశం పురోభివృద్ధికి యువజను లంతా సమైక్యంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

రేడియో

(నవంబర్ 30, ఆదివారం)

విజయవాడ: 307.1 మీటర్లలో ఉదయం 6-30 ఆకాశవాణి; 6-35 ప్రార్థన తరంగం; 6-40 భక్తిరంజని: ... ప్రియదర్శినీ వక్తృత్వం, ... బలరామ మూర్తి మంగళ; 7-0 (తె. వా); 7-15 (న్యూ. రి.); 7-40 సంగీతమ్; హైదరాబాద్ నుండి రిలే; 8-0 (ఆం. హిం. వా); 8-30 సుప్రభాతం సంస్కృత కార్యక్రమం (మద్రాసునుండి రిలే). మధ్యాహ్నం: 1-0 ఎ. ఐ. ఆర్. వాద్య బృందం (మద్రాసునుండి రిలే); 1-30 (ర); 1-40 (హిం. తె.వా); 2-0 బాలవినోదం హైదరాబాదు నుండి రిలే); 3-0 కె. గోపాల అయ్యంగార్ (తిరుచ్చి నుండి రిలే); 4-0 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం - జనకుసుమ; ప్రకటనలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం – జానీస్ చంద్రబోస్: ప్రసంగం; 7-30 ఉభయుక ఉపోషిరి – శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 7-40 (న్యూ. రి); 8-0 చిత్రపు సత్యాదేవి: గాత్రం; 8-30 ఢిల్లీ నుండి రిలే; 9-0 (ఆం. వా); 9-15 (న్యూ. రి); 9-30 ఢిల్లీ నుండి రిలే (ఆం); 10-0 చిత్రపుసత్యాదేవి: గాత్రం; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 7-30 సేలం డి. చెల్లం అయ్యంగార్: (గా). వి. సేతురామయ్య: వయొలిన్, ఎస్. వి. ఎస్. నారాయణన్: మృదంగం; మధ్యాహ్నం: 1-0 ఆటవిడుపు: పిల్లల కార్యక్రమం — నిర్వహణ: జి. రమణమ్మూర్తి రావు; 1-40 (హిం. వా); 1-50 (ర); 2-10 ఆకాశవాణి రికార్డులు; 2-30 భక్తిగీతావళి: ఆర్. పిఠాపురం; 3-0 కె. గోపాల అయ్యంగార్ (తిరుచ్చి నుండి రిలే); సాయంత్రం: 5-30 సి. ఎ. వి. లు మంగమ్మాళ్ తిరుచ్చి నుండి రిలే); 8-0 ఎస్. రాధాకృష్ణ: పయొలిన్; 9-15 ఆకాశవాణి రికార్డులు; 9-30 ఢిల్లీ నుండి రిలే (ఆం); 10-0 (ర); 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె.వా); 7-15 వాద్యసంగీతం: విలయ విద్వాంసులు; 8-0 (ఆం. వా); 8-30 సుప్రభాతమ్-సంస్కృత కార్యక్రమం. దూత ఘటోత్కచమ్-రచన, నిర్వహణ: టి. కె. వెంకటేశ్వరన్; మధ్యాహ్నం: 1-0 ఆకాశవాణి

(మిగిలిన 8 వ కాలంలో)

(7 వ కాలం తరువాయి)

వాద్యగోష్ఠి; 1-30 (ఆం. వా); 1-40 (ర); 1-50 (తె. వా); 2-0 వేణువు: విలయ విద్వాంసుడు; సాయంత్రం: 5-30 (ర); 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం. వా); 6-15 (ర); 7-0 (తె. వా); 7-15 (ర); 7-30 క్లారినెట్: విలయ విద్వాంసుడు; 7-45 వి. మశిల ముత్తుస్వామి దీక్షితర్ కృతులు; 8-30 ఢిల్లీ నుండి రిలే (ఆం); 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-25 (ర); 9-30 ప్రకటింపబడును; 9-45 శ్రీరంగం ఆర్. రంగనాథన్: గాత్రం; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ): 405.4 మీ॥ ఉ॥ 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరాలు; 6-40 భక్తిరంజని; 7-15 మహమ్మద్ కుతుబుద్దీన్: సితార్; 7-45 సంగీతశిక్షణ; 8-15 (హిం. వా); 8-45 పిల్లలకు కొంత పాటలు (ఉ); 9-0 పిల్లల కార్యక్రమం (ఉ); మధ్యాహ్నం: 12-30 (ర); 2-0 శాస్త్రీయ సంగీత్; 2-10 (ఉ. వా); 3-0 వాతావరణ సూచన; సాయంత్రం: 6-0 స్థానికప్రకటనలు; 6-15 వగుసాణీ; 8-30 ఢిల్లీ నుండి రిలే (ఆం); 9-15 (ఉ. వా); 9-30 ప్రసంగం (ఆం); 10-0 మహమ్మద్ కుతుబుద్దీన్: సితార్; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ॥ ఉ॥ 7-0 (తె. వా); 8-0 (ఆం. వా); 8-30 సంస్కృత కార్యక్రమం (మద్రాసు నుండి రిలే); 9-0 పెన్మెత్సనేని వీరయ్యచౌదరి: గాత్రం; మధ్యాహ్నం: 1-0 విజయవాడ నుండి రిలే; 1-30 (న్యూ. రి); 1-50 (తె.వా); 2-0 బాలవినోద కార్యక్రమం; 3-0 వాతావరణ సూచన; సాయంత్రం: 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 విజయవాడ వలె; 7-30 (ర); 8-0 పెన్మెత్సనేని వీరయ్యచౌదరి: (గా); 9-0 (ఆం. వా); 9-15 అలీ సంగీత్; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

35 సం॥ వయస్సు దాటిన స్త్రీ, పురుషులకు వుపయోగ పడును

సిస్టెక్స్. మైలటన్ వంటి సాధారణ మూత్ర పిండముల దుర్బలతచే 35 సం॥ వయస్సు దాటిన స్త్రీ, పురుషుల శక్తిని, ధాతుపుష్టిని కోల్పోవుదురు. ఇట్టి మూత్ర పిండముల వ్యాధి ఆపాదించినపుడు వెన్నునొప్పి, కీళ్లు, కండరములలోని నొప్పి, తరుచు నొప్పి, మంట, దురదతో మూత్రము వెడలుట, రాత్రిగాని పగలుగాని తరచు మూత్ర విసర్జన, కాళ్లు నొప్పివుండి తరచు నిద్రలేమి, శక్తిహీనతను కలిగించును. తరచు తలనొప్పి, ఆకలి తక్కువ కనుపించును. ఇట్టి మూత్ర పిండ వ్యాధులను ఎదుర్కొనుటకు మూత్ర పిండములను ఉత్తేజపరచుటకు 30 సం॥ నుండి అనేకులు డీనిని ఉపయోగించుచున్నారు. యీ రోజే మందుల షాపునుండి సిస్టెక్స్ (CYSTEX) తెప్పించుకోండి. అది ఎంత శక్తిగా గుణమిచ్చునో మీకే తెలియును.

టెండరు నోటీసు

విశాఖపట్టణం డివిజను టెలిఫోను డైరెక్టరీలో ఎడ్వర్‌టైజ్‌మెంట్లు సేకరించుటకు సోల్ యడ్వర్‌టైజింగు ఏజంట్లు కావలెను. టెండరు ఫారమునకు, తదితర వివరములకు ఈ క్రింది యడ్రసుకు 15—12—58 తేదీ ముందుగా తెలియజేయవలయును.

డివిజనల్ యింజనీర్, టెలిగ్రాఫ్స్, విశాఖపట్టణం—4.

చెడ్డ ఉబ్బసం రొమ్ముపడిశెం, కఫం మీరు నిద్రపోతూ ఉండగా కరిగిస్తుంది

ఉబ్బసము రొమ్ము పడిశెము, బ్రాంకైటిస్ వాధలకు మెండాకొ (Mendaco) సేవించడంవల్ల వెంటనే ఉపశమనం. దగ్గు, శ్వాసకోశ చిక్కబడుట, పిలుగుర్రు గాలి ఆందడం మున్నగువాటి నుండి విముక్తి పొందుతున్నారు ఈ క్రొత్త శాస్త్రీయ అమెరికన్ ఔషధం రక్తంద్వారా పనిచేస్తుంది. అక్కడి నుండి శ్వాసకోశం ద్వారా ముక్కులోనికిపోయి కఫాన్ని వదలదీసి, తర్వాత క్రమేపీ కరిగించివేస్తుంది. అప్పుడు హాయిగా ఊపిరి ఆడుతుంది. వసనిర్లభావివలె నిద్రపోతారు. మందుల దుకాణం నుంచి మెండాకొ (Mendaco) తెప్పించుకోండి. తృప్తి లేకపోతే డబ్బు వాపసు ఇవ్వబడుతుందని హామీ వుంది.

శీఘ్రంగాను, సురక్షితంగాను, భద్రంగాను సరుకుల రవాణాకు

శ్రీ గణపతి ట్రాన్స్‌పోర్ట్స్

సేవ ఆధారపడండి

హెడ్డాఫీసు: 28/30, ఆదియప్పనాయక్ వీధి, మద్రాసు-1.

Phone: 55915 Grams: "Gautrans"

బ్రాంచీలు: ట్రిచీ, మధురై, సేలం, ఈరోడ్డు, కోయంబత్తూరు, పాల్‌ఘాట్, ఎర్నాకులం, విజయవాడ, గుంటూరు, కొచ్చిన్, ఆల్వాయి, త్రిచూరు.

ఇంక్ అనకండి-క్వింక్ అని అడగండి

ఇంక్ ఒక్కటే, మీరు వ్రాయునపుడు మీ పెన్నును శుభ్రపరచు సోల్వ్-X ను గలిగియున్న సిరా. శుభ్రతకును, పూర్తిగా కరిగిపోతుందుకు కలుగు తరిక్కరంగాను. ... నిండుగా దొరకును.

2 ఔన్సులు 20 ఔన్సులు సీసాలలో దొరకును.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: పార్ అండ్ కంపెనీ లిమిటెడ్ పేరి హౌస్ మద్రాసు-1.

ఆంధ్రప్రభ 3-12-58

సచిత్ర వార పత్రిక

ఇందులో—

"అంతటను మనోహరమైన ఆకర్షణతోపాటు మీ ముందు ... అనుకోవడం ... పోలిక ... అందరికీ ... అంతకు మనోహరము. ఆంతానికి హిందీ కొంటున్నారు. అయినా ఏదో ఏమీ అర్థం కాలేదు . . ."

... ఎనులేమీ ... ఆంధ్రప్రభ.

—విప్లవ ప్రయాణం

మన తెలుగునాటి కవితలు :

విశ్వపీఠకోసం; మంచి చెడ్డ; అమర సంగీతం; మారని అర్థరూపాయ; పేద యిల్లాలు; అమ్మో దొంగ; అంతమైన పంతం; బావుకుంద నీళ్లు; ప్రేమానురాగాలు

వెండి కొండ — విచిత్ర ప్రపంచం

పరువు ప్రతిష్ఠ — సీరియల్

శ్రీ రమణాశ్రమ లేఖలు — వ్యాసం

ప్రమదావనం :

అత్తా కోడళ్లు — వ్యాసం; అనపకాయతో....

బాలప్రభ :

జంట మాటలు — గేయం; మా నాటకం-కథ; విజయప్రభ - సీరియల్; రాజభక్తిం — బొమ్మల కథ

చిత్రప్రభ :

చలన చిత్ర నిర్మాణంలో నిపుణుల బాధ్యత — వ్యాసం

తెలుపు-నలుపు

మామూలు శీర్షికలన్నీ

64 పేజీలు వెల: 25 నయాపైసలు

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

Sealed tenders are invited for tender No. PB 29/58 COS 19/21 TLR Elect for supply of 42 Nos. teak wood battery boxes to IRS Drg No. 1020/71 & covers.

[illegible] 23 [illegible] రు. 2/- [illegible] రైల్వే [illegible] పొందవచ్చును.

ఈ టెండరుకు రు. 400/- [illegible] సొమ్ము. టెండరు ముగింపు తేదీ 23-12-58 [illegible] 12 [illegible] రు. 400/- [illegible] 23, గార్డెన్ రీచ్ [illegible] చెల్లించి [illegible] పంపవలెను.

సోర్సు కంట్రోలర్.

ఆగ్నేయ రైల్వే — టెండర్లు

SEALED tenders are invited for Tender No. GMS. 1-A/4 (59-60) for fabrication of Garments for the staff of the S.-E. Railway during 1-4-1959 to 31-3-1960.

టెండరు ఫారములు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, (ADMS. SECTION) గార్డెన్ రీచ్, ఆగ్నేయ రైల్వే, కలకత్తా—23 నుంచి పొందవచ్చును. ఇందుకుగాను కాపీ 1 కి రు. 5/- (వాపసు చేయబడదు) బయటి పోస్టల్ ఆర్డరు లేదా ఆయనకు సరాసరి మనియార్డరు ద్వారా పంపిగాని, లోకల్ ఆర్డరుతైనచో ఈ రైల్వే చీఫ్ కాషియర్ ఆగ్నేయ రైల్వే, గార్డెన్ రీచ్, కలకత్తా—23 కు చెల్లించి, సదరు రసీదు చూపించిగాని టెండరు ఫారములు పొందవచ్చును.

ఈ టెండరుకు రు. 2,000/- ధరావతు సొమ్ము డిపాజిటు చేయవలెను. టెండరు ముగింపు తేది 26—12—58.

జనరల్ మేనేజరు

35 పండ్లకు పైబడిన స్త్రీపురుషులకు శక్తినిచ్చును

వయోవృద్ధులుగా, అలసటగా నిస్సత్తువగా మరియు నిరుత్సాహముగా వుండి మీ యవ్వనములో వలె శరీర కష్టముతోకూడిన పనులు చేయలేక పోవుచున్నారా? అటులైనచో ఆలస్యమేల, యీ రోజే మీ మందుల షాపునకు వెళ్లి వై-టాబ్స్ (Vi-Tabs)ను అడగండి. ఈ ఆధునిక ఔషధము మీ శరీర అవయవములను త్వరగా చలనము గలిగించి, మిమ్ములను యవ్వనులుగాను, శక్తివంతులుగాను మరియు శరీర కష్టముతోకూడిన పనులన్నియు ఉత్సాహముతో చేయునట్లుగా చేయును. దీనిని విసర్జించి, అకాల వృద్ధాప్యమునొందకండి. యీ రోజే మీ మందుల షాపునుంచి వై-టాబ్స్ (Vi-Tabs) తెప్పించి సేవించి త్వరగా యౌవ్వనులుకండి. సంపూర్ణ తృప్తికి హామీ యివ్వబడుచున్నాము.

కావలెను

దిగువచోట్ల ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సండే స్టాండర్డు, స్క్రీన్, దినమణి, దినమణి కదిర్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రికలను అమ్మడానికి ఏజంట్లు కావలెను.

రాళ్లబుడుగూరు (చిత్తూరుజిల్లా). కొత్తపేట (తూర్పు గోదావరిజిల్లా). వెంటపూడి (పశ్చిమ గోదావరి జిల్లా).

సర్క్యులేషన్ మేనేజరు, ఆంధ్రప్రభ. మద్రాసు.

బెర్లిన్ సమస్యపై రష్యా కొత్త సూచన

తూర్పు బెర్లిన్‌ను తూర్పు జర్మనీకి ఇవ్వాలని

మాస్కో, నవంబర్ 27—

బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సుల కంట్రోల్‌లో వున్న పశ్చిమ బెర్లిన్‌ను సైన్యరహితం చేసి దాని స్వీయ ప్రభుత్వం క్రిందనే స్వతంత్ర నగరంగా వుంచాలని, ఆ నగరం ప్రతిపత్తిని పరిరక్షించడంలో మిత్రరాజ్య సమితి పాల్గొనవచ్చునని రష్యా నేడు ప్రతిపాదించింది.

రష్యనుల ఆధీనంలోగల తూర్పు బెర్లిన్ సంపూర్ణ సర్వసత్తాక ప్రతిపత్తితో పూర్తిగా తూర్పు జర్మనులకు అప్పగించివేయబడగలదు.

పాశ్చాత్య రాజ్యాలకు, తూర్పు జర్మనీకి అంపిన సందేశంలో రష్యా ఈ ప్రతిపాదన చేసింది.

పాశ్చాత్య రాజ్యాలు ఏదీ నిర్ణయించుకొనకపోయినప్పటికీ తూర్పు బెర్లిన్‌ను ఇవ్వాలనే నిర్ణయం తూర్పు జర్మనీకి అప్పగించి వేయడానికి తాను నిశ్చయించుకున్నానని రష్యా స్పష్టీకరించింది. సోవియట్ ఆక్రమిత మండలంలోని మిలిటరీ కమాండర్ కార్యాలయం రద్దు చెయ్యబడగలదని, సోవియట్ సైన్యాలు ఉపసంహరించబడగలవని తూర్పు జర్మనీకి రష్యా అందజేసిన సందేశం పేర్కొన్నది.

పశ్చిమ బెర్లిన్‌లోని ప్రస్తుత జీవన విధానాలు [illegible] స్వతంత్ర నగరంగా ఏర్పాటు చెయ్యాలని, స్వతంత్ర నగరంగా అది తన జీవితాన్ని పై విదేశ సంబంధాలకి ఎట్టి ఆటంకం యీ రాయబోదని వాగ్దానం చెయ్యగలదని రష్యా అన్నది.

పశ్చిమ బెర్లిన్‌ను, పశ్చిమ జర్మనీకి సైన్యాల ఆరు మాసాల వరకు 'సైనిక రవాణా విధానం'లో ఎట్టి మార్పులు జరగరాదని కూడా రష్యా నిర్ణయం చేసింది.

ఈ ప్రతిపాదనలు కల ఒక మెమొరాండం మాస్కోలోని బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా రాయబారులకు, పశ్చిమ జర్మనీ ప్రభుత్వ ప్రతినిధికి అందజేయబడినవని సోవియట్ వార్తా సంస్థ "టాస్" అన్నది.

పశ్చిమ బెర్లిన్‌లోని ఆక్రమణాధికారానికి స్వస్తి చెప్పి, బెర్లిన్‌ను స్వతంత్ర నగరంగా ప్రకటించడానికి బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు సమ్మతించే పక్షంలో నాలుగు రాజ్యాల తరఫున జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ (తూర్పు జర్మనీ) తాను అధికారపూర్వకంగా సంప్రదించగలనని ఈ మెమోరాండంలో సోవియట్ ప్రభుత్వం పేర్కొన్నదని 'టాస్' వివరించింది.

బెర్లిన్ స్వతంత్ర నగర ప్రతిపత్తిని కాపాడడంలో సమితి పాల్గొనడానికి తనకు అభ్యంతరం లేదని కూడా రష్యా అన్నది.

మిత్రరాజ్యాల ఒడంబడిక చెల్లనేరదు

జర్మనీపై మిత్రరాజ్యాల ఒడంబడిక ఇక చెల్లనేరదని తాను భావిస్తున్నానని సోవియట్ ప్రభుత్వం ఈ మెమోరాండంలో అన్నది. జర్మనీ లొంగుబాటుకు పిమ్మట కొన్ని సంవత్సరాలు మాత్రం అమలు జరగడానికి ఆ ఒడంబడిక ఉద్దేశించబడినదని, ఆ ఒడంబడికను పాశ్చాత్యరాజ్యాలు ఉల్లంఘించినవని సోవియట్ మెమోరాండం ఆరోపించింది.

ద్వితీయ ప్రపంచ సంగ్రామానికి పిమ్మట బెర్లిన్ సమష్టి పాలనలో తూర్పు, పశ్చిమ జర్మనీ ప్రభుత్వాలకు వలెనే పాల్గొన్న నాలుగు రాజ్యాలు పశ్చిమ బెర్లిన్ స్వతంత్ర నగర ప్రతిపత్తిని గౌరవించడానికి ఒప్పందం పడవచ్చునని ఈ మెమోరాండం అన్నది.

తూర్పు జర్మనీతో చర్చలకు రష్యా ప్రతిపాదన

తూర్పు జర్మనీ ప్రభుత్వానికి కూడా రష్యా నేడు ఒక సందేశాన్ని అందజేస్తూ, బెర్లిన్‌లోని ఆక్రమణ పరిస్థితులను తుదముట్టించడానికి తీసుకోవలసిన చర్యలపైన, అందుకు సంబంధించిన సమస్యలపైన సవివరంగా చర్చ జరిపే నిమిత్తం, రష్యా, తూర్పు జర్మనీల ప్రతినిధి వర్గాలు సమావేశం కావాలని ప్రతిపాదించినట్టు 'టాస్' వార్తా సంస్థ తెలియజేస్తున్నది.

భూతల, నౌకా, విమాన మార్గాలకు సంబంధించిన సరిహద్దు సమస్యలపై తూర్పు జర్మనీకి పూర్తి కంట్రోల్ వుండాలని, జర్మనీలోని సోవియట్ యూనియన్ సాయుధ బలాల ప్రతినిధులకు, ఇతర ఉద్యోగులకు, బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సుల ఉద్యోగులకు బెర్లిన్ నిమిత్తం [illegible] సంబంధం [illegible] ఉండాలని 'టాస్' అన్నది.

బల ప్రయోగాన్ని తిరస్కరించి పశ్చిమ బెర్లిన్ సమస్య పరిష్కారం కాబోదని, పశ్చిమ బెర్లిన్‌లో ఆక్రమణ సౌకర్యాలను నిలుపుకోవడం విషయంలో ఉన్మాదులు మాత్రమే యుద్ధానికి వెళ్లగలరని సోవియట్ మెమోరాండం అన్నది.

సోవియట్ యూనియన్ గాని మరే సోషలిస్టు రాజ్యమైనా గాని సోషలిస్టు రాజ్యాలుగా నాటి పునుగడను కాదనజాలవని, తూర్పు జర్మనీ, పోలెండ్, చెకోస్లోవాకియాల సరిహద్దుల ఉల్లంఘన గాని, వార్సా సంధి రాజ్యాలలో దేనిపైనైనా దురాక్రమణ చర్యలుగాని జరిగితే, అది తమ అందరిపైన దురాక్రమణ జరిగినట్టుగానే భావించబడి తగు ప్రతీకారానికి దారితీయగలదని సోవియట్ మెమోరాండం హెచ్చరించింది.

"బెర్లిన్ ఆక్రమణ ప్రభుత్వం సమస్యపై రష్యా అనుసరించిన వైఖరిని బట్టి అది ఇంకా కొత్త భూభాగాన్ని కలుపుకోదలచినట్లు అభిలషిస్తున్నదని కొందరు భావించవచ్చు. రష్యాకు అటువంటి అభిలాష ఏదీ లేదు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులచే పశ్చిమ జర్మనీ ఆక్రమణ అదేపనిగా కొనసాగడంవల్ల ఏర్పడిన ప్రమాదకర పరిస్థితిని తుదముట్టించడమే రష్యా కోరిక. పాశ్చాత్య దేశాలకు ముఖ్యంగా తూర్పు జర్మనీ, సోవియట్ యూనియన్‌లకు వ్యతిరేకంగా గూఢచారి చర్యలు, విద్రోహక చర్యలు కొనసాగించే నిమిత్తం పాశ్చాత్య రాజ్యాలు పశ్చిమ బెర్లిన్‌ను వినియోగించుకోకుండా వారించడం అవసరం" అని మెమోరాండం అన్నది.

యూరప్‌లో శాంతిస్థాపన ఆవశ్యకత దృష్ట్యా నేను, జర్మనీని స్వతంత్ర రాజ్యంగా అవతరింపజేయాలన్న అభిలాషతో నేను బెర్లిన్‌లో మామూలు పరిస్థితి ఏర్పాటు చెయ్య గోరే సోవియట్ ప్రభుత్వాలు, బెర్లిన్‌లోని ఆక్రమణ ప్రభుత్వాన్ని రద్దుచేసే చర్యలను తీసుకోనడానికి సంకల్పించుకున్నదని, పోట్స్‌డాం ఒడంబడికను పురస్కరించుకునే ఈ సమస్యా పరిష్కారానికి సముచిత మార్గం కనుగొనవచ్చునని ఈ మెమోరాండం అన్నది.

పోట్స్‌డాం ఒడంబడిక యుద్ధానంతరం జర్మనీ పరిస్థితికి సంబంధించినదే అయినప్పటికీ బెర్లిన్ భావిని గురించి అది ఏమీ పేర్కొనలేదు. ఇతర ఒడంబడికలలోనే బెర్లిన్ విభజన సంగతి వున్నది.

పశ్చిమ బెర్లిన్ ప్రజలకు తమకు ఇష్టమైన వ్యవస్థను కోరుకోవచ్చునని, వారు వ్యక్తిగతంగా ద్రవ్యం, ఆస్తి సంపాదించుకునే మాత్రం ప్రాతిపదికగా గల వ్యవస్థనే ఎన్నుకొన దలచినట్లయితే రష్యా అవధానాన్ని మన్నించ గలదని సోవియట్ ప్రభుత్వం తన మెమోరాండంలో పేర్కొన్నది.

పశ్చిమ బెర్లిన్‌ను స్వతంత్ర నగరంగా ప్రకటించే ప్రయత్నం తూర్పు జర్మనీ త్యాగబుద్ధికి సూచనగా, శాంతి భద్రతల పరిరక్షణాభిలాషకు తార్కాణంగా భావించబడగలదని, పశ్చిమ బెర్లిన్ నిస్సైన్యం చెయ్యబడగలదని ఈ మెమోరాండం వివరించింది.

మిత్రరాజ్య సమితి సభ్యత్వం గల ఇతర రాజ్యాలకు కూడా ఇటువంటి సందేశాలు అందజేయబడినవని మాస్కో రేడియో అన్నది. అయితే ఆ రాజ్యాల పేర్లు వెల్లడించబడలేదు.

"బెర్లిన్‌పై రష్యా మెమోరాండం"

"అల్టిమేటమ్ కాదని శ్రీ క్రుశ్చేవ్ వివరణ

మాస్కో, నవంబర్ 27—బెర్లిన్ విషయంతో రష్యా చేసిన ప్రతిపాదనలను పాశ్చాత్య రాజ్యాలకు 'అంత్య సందేశం'గా భావించరాదని సోవియట్ ప్రధాని శ్రీ నికిటా క్రుశ్చేవ్ నేడు యిక్కడ పత్రికా ప్రతినిధులతో పేర్కొన్నాడు.

ప్రపంచాన్ని ఒక రావణకుండ్రు బాధనుంచి విముక్తం చేసే అభిలాషతోనే సోవియట్ యూనియన్ ఈ ప్రతిపాదన చేసిందని, క్రెమ్లిన్‌లో పాశ్చాత్య రాజ్యాలకు, సోవియట్ యూనియన్‌కు చెందిన పత్రికా ప్రతినిధులతో 20 నిమిషాలపాటు జరిపిన సంభాషణలో ఆయన వివరం చేశాడు.

ఈ ప్రతిపాదనలను అమెరికా తిరస్కరిస్తే, అది తమకు విచారం కలిగించగలదని, అయితే తమ ప్రతిపాదనలను అమలు జరుపడాన్ని అది వారింపబోదని శ్రీ క్రుశ్చేవ్ అన్నాడు.

"ఈ విషయంలో మాకు మరొక మార్గం లేదు" అని ఆయన అన్నాడు.

పశ్చిమ బెర్లిన్ స్వతంత్ర నగరంగా ప్రకటించబడే సందర్భంలో సోవియట్ ప్రభుత్వం ఎట్టి హామీలను సూచించదలచిందని ప్రశ్నించగా "ఏదో ఒక పత్రంపై సంతకాలు చెయ్యడానికి మేము యిష్టపడుతున్నాము. అవసరమని తోస్తే మిత్రరాజ్య సమితి ఈ విషయాన్ని ఏదో ఒక విధంగా రికార్డు చెయ్యవచ్చు" అని సోవియట్ ప్రధాని అన్నాడు.

సోవియట్ ప్రభుత్వం ప్రచురించిన మెమోరాండంలో పశ్చిమ బెర్లిన్‌ను స్వతంత్ర నగరంగా ప్రకటించాలనే సూచనను తాను సమర్థిస్తున్నానని దాని అంతరంగిక వ్యవహారాలలో ఎవరి జోక్యం వుండదని, ప్రజాభిమతాను గుణంగావే అది అభివృద్ధి చెందాలని పేర్కొనబడిందని కూడా ఆయన అన్నారు.

మిగిలిన రాజ్యాలు కూడా యిదే విధంగా చెయ్యదగునని ఆయన సూచించారు.

"పశ్చిమ బెర్లిన్ రావణకుండ్రుగా పరిణమించింది. దానిని తొలగించని పక్షంలో తీవ్రపరిణామాలు ఏర్పడగలవు. కనుకనే మేము శస్త్ర చికిత్సకు ప్రతిపాదన చేశాము. బెర్లిన్‌పై నాలుగు రాజ్యాల ప్రతిపత్తి తొలగించబడాలని, నాలుగు రాజ్యాల మధ్య హిట్లర్‌తో యుద్ధానికి ముందున్నప్పటి సామరస్యపూర్వక సంబంధాలే పెంపొందాలని అన్నాము" అని శ్రీ క్రుశ్చేవ్ పేర్కొన్నాడు.

శ్రీ క్రుశ్చేవ్ ఇంకా ఇలా అన్నాడు :—

"బెర్లిన్ ప్రస్తుత పరిస్థితిలో ఆరు మాసాల వరకు ఏ విధమైన మార్పును ప్రవేశపెట్టే అభిప్రాయం మాకు లేదు. ప్రస్తుత పరిస్థితి అసాధారణమైనదనే మేము భావిస్తున్నాము. అయితే ఈ ప్రతిపత్తిని క్రమ ఘట్టాలలోనే ఒక ఒడంబడిక పరంగా మార్చ దలిచాము. ఈ మార్పువల్ల కొత్తగా ఎట్టి ఉద్రిక్త పరిస్థితి ఏర్పడబోదు. స్నేహ సామరస్యపూర్వక సంబంధాలే నెలకొల్పబడగలవు."

"ఒకవేళ పశ్చిమ బెర్లిన్‌కు స్వతంత్ర నగర ప్రతిపత్తి నివ్వడానికి పాశ్చాత్య రాజ్యాలు నిరాకరిస్తే సోవియట్ ప్రభుత్వం ఏమి చెయ్యగలదని ప్రశ్నించగా తాము — ఆ గడువుకు పిమ్మట తమ ప్రతిపాదన చెయ్యగలమని, అవతలి పక్షం ఏ అంగీకృత చర్యలకు పూనుకోకుండా వుంటేనే తాము ప్రస్తుత ఆరు మాసాలపాటు ప్రస్తుత ప్రతిపత్తిని కొనసాగించగలమని శ్రీ క్రుశ్చేవ్ వివరం చేశాడు.

తూర్పు జర్మనీ ప్రభుత్వంలో రాయబారాలకు, పశ్చిమ బెర్లిన్ నుంచి తమ బలాల ఉపసంహరణకు, దానికి స్వతంత్ర ప్రతిపత్తి నివ్వాలనే ప్రతిపాదనకు అమెరికా నిరాకరించే పక్షంలో ఏమి జరగగలదని ప్రశ్నించగా తాము తమ ప్రతిపాదనలను ఆచరణలో పెట్టగలమని శ్రీ క్రుశ్చేవ్ అన్నాడు.

పోట్స్‌డాం ఒడంబడికల షరతులకు భిన్నంగా పాశ్చాత్య రాజ్యాలు పశ్చిమ జర్మనీకి ఆయుధ సన్నద్ధం చేసిన సంగతి కూడా ఆయన పేర్కొన్నాడు.

అడెనోవర్ ప్రకటన

బాన్, నవంబర్ 27—పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ డాక్టర్ అడెనోవర్ నేడు తన క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీ కార్యవర్గాన్ని ఉద్దేశించి ఒక ప్రకటన చేస్తూ, బెర్లిన్ ప్రతిపత్తి కాపాడడానికి సర్వవిధాల కృషి చెయ్యబడగలదన్నాడు.

ఫ్రెంచి ప్రధాని జనరల్ డీగాల్ కూడా నిన్న తాము జరిపిన సమావేశంలో బెర్లిన్ ప్రతిపత్తిని కాపాడడంలో తమకు గల దృఢసంకల్పాన్ని గురించి పునరుద్ఘాటించాడని కూడా ఆయన అన్నాడు.

సోవియట్ సందేశం క్షుణ్ణంగా పరిశీలించబడగలదని, అయితే బెర్లిన్‌ను అరక్షితంగా వదిలివేయాలనే ప్రతిపాదనను పాశ్చాత్య రాజ్యాలు తిరస్కరించడం తథ్యమని ముందే చెప్పవచ్చునని కూడా డాక్టర్ అడెనోవర్ అన్నాడు.

వ్యాపార సంస్థలలో సింహళీయేతరుల నియామకంపై ఆంక్ష

లంక ప్రభుత్వం నిర్ణయం

([illegible])

కొలంబో, నవంబర్ 27 [illegible] సింహళీయేతరులైన [illegible] లంక ప్రభుత్వం నిర్ణయించింది.

ఉద్యోగాలలో సింహళీయులను మాత్రమే నియమించాలనే నిర్ణయం ఫలితంగా ఉత్పన్నమయే పరిణామాలకు కొందరు మంత్రివర్గ సభ్యులతో [illegible] సంఘం [illegible] నిర్ణయించాయి. దానిని అక్షరాలా పాటించవలసిందిగా పరిశ్రమ వ్యవహారాల శాఖ కంట్రోలర్‌ను కోరింది.

లంకలోని వ్యాపార సంస్థలు, సింహళీయేతరులైన నిపుణులను కాని సహాయకులను కాని నియమించుకోడానికి ఎట్టి పరిస్థితులలోను అనుమతి నీయరాదని కూడా ఈ మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది.

లంక ప్రభుత్వం చేసిన ఈ నిర్ణయం వర్తించే నిపుణులు కాని భారతీయులు, తాత్కాలిక నివాసపు అనుమతి పత్రాలు కలిగినవారు లంకలో ప్రస్తుతం దాదాపు పదివేలు మంది వరకు వున్నట్టు అధికార రీత్యా తెలుస్తున్నది.

తృతీయ ప్రణాళికలో అణు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

కనీసం రెండున్నర లక్షల కిలోవాట్ల ఉత్పత్తి జరగాలని ప్రభుత్వం నిర్ణయం

(మన ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, నవంబర్ 27—

తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో 2,50,000 కిలోవాట్ల అణు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి తగు చర్యలు తీసుకోడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించుకున్నదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు. ఇందు నిమిత్తం రెండు అణు విద్యుదుత్పత్తి కేంద్రాలను స్థాపించడానికి ప్రభుత్వం సంకల్పించిందనీ, వాటిని ఎక్కడ నెలకొల్పాలనే విషయమై ఇంకా ఆలోచన జరుగుతున్నదనీ ఆయన వివరించారు.

తృతీయ ప్రణాళిక కాలంలో సుమారు ఐదు లక్షల కిలోవాట్ల అణు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలనీ, ఇందు నిమిత్తం రెండున్నర లక్షల కిలోవాట్ల అణు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల నాలుగు యూనిట్లతో రెండు స్టేషన్లను స్థాపించాలని భారత అణుశక్తి వ్యవహారాల సంఘం సిఫారసు చేసిందని ఒక సభ్యుని ప్రశ్నకు సమాధాన మిస్తూ శ్రీ నెహ్రూ వివరం చేశారు.

ఇతర దేశాలలోని అణు విద్యుచ్ఛక్తి కేంద్రాల నిర్మాణ నిపుణులతో ఇప్పుడు ప్రాథమిక సంభాషణలు జరుగుతున్నట్లు ఆయన వివరించారు.

అణుశక్తి సహాయంతో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికి, మామూలుగా హైడ్రో-ఎలెక్ట్రిక్, థర్మల్ స్టేషన్ల ద్వారా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికి ఖర్చులో ఎంత వ్యత్యాసం వుంటుందని కొందరు సభ్యులు ప్రశ్నించగా, నేలబొగ్గు గనులకు గాని, జలాశయాలకు గాని దూరంగా వుండే ప్రాంతాలలో అణు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అయ్యే వ్యయం మామూలు విధానాలలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అయ్యే వ్యయం కంటె కొంచెం తక్కువగా వుండవచ్చుననీ, కాని, బొగ్గు గనుల సమీపంలో అయితే థర్మల్ విద్యుచ్ఛక్తిని, జలాశయాలసమీపంలో హైడ్రో-ఎలెక్ట్రిసిటీ ఉత్పత్తి చౌకగా జరగవచ్చుననీ పండిట్ నెహ్రూ సమాధానం చెప్పారు.

దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో వుంచుకొని ఆలోచించవలసిందిగా సభ్యులకు విజ్ఞప్తి చేస్తూ, దేశీయావసరాల దృష్టితో చూస్తే ఇండియాకు గల నేలబొగ్గు, జలాశయ సంపదలు తరిగిపోనట్టివి కావనీ, కాని, అణు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అవకాశాలు విస్తారంగా కలవనీ ప్రధాని నెహ్రూ తెలియజేశారు.

అణు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కర్మాగారాలలో మొదటిదాని స్థాపనకు రెండవదాని స్థాపన కంటె ఖర్చు ఎక్కువ కావచ్చుననీ, రెండవదానిలో మొదటిదానిలో వలె కాక విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి పూర్తిగా థోరియం వినియోగించబడగలదనీ, అణు విద్యుచ్ఛక్తిని సముద్రపు నీటి నుంచి సయితం ఉత్పత్తి చేయడానికి అవకాశాలు కలవనీ ఆయన వివరించారు.

మూడేళ్లపాటు అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణ

జెనీవా చర్చలు విఫలం కాగల పక్షంలో అమెరికా తీసుకొనదగుచర్యపై డల్లెస్ సూచన

వాషింగ్టన్, నవంబర్ 26—

జెనీవాలో అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణపై చర్చలు విఫలమైపోయే పక్షంలో మృత్యుధూళిని రాల్చే అణ్వస్త్ర పరీక్షలను మూడేళ్లపాటు విరమించడానికి అమెరికా సిద్ధపడవచ్చునని అమెరికన్ విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నాడు.

అంతేగాక, జెనీవాలో ప్రస్తుతము రాజ్యాల మధ్య యిప్పుడు జరుగుతున్న చర్చలు విఫలమైపోగలవనే తాను భావించడం లేదనీ, చర్చల సరళి తనకు నిరుత్సాహం కలిగించడం లేదనీ ఆయన అన్నాడు.

నవంబర్ మూడవ తేదీకి పిమ్మట సోవియట్ యూనియన్ అణ్వస్త్ర పరీక్షలు కొనసాగించినట్లు అమెరికన్ వైజ్ఞానికులకు స్వల్పంగా అనుమానం వున్నందున ఆ తేదీ నుంచే అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణ జరిగినట్లుగా చెప్పడం తొందరపాటే కావచ్చునని శ్రీ డల్లెస్ అన్నాడు.

వాతావరణాన్ని కలుషితం చేసే అణ్వస్త్ర పరీక్షలను మూడేళ్లపాటు విరమించడానికి పూనుకోవడం ద్వారా సోవియట్ యూనియన్ నుంచి ప్రజాభిమానాన్ని అమెరికాయే ముందుగా చూరగొనాలన్న సెనేటర్ ఆల్బర్ట్ గోర్ ప్రతిపాదనపై వ్యాఖ్యానించవలసినదని కోరబడినప్పుడే శ్రీ డల్లెస్ జెనీవా చర్చలు విఫలమైపోయే పక్షంలో జరగగలదానిని గురించే సెనేటర్ గోర్ సూచన చేశాడని వివరించాడు.

అది విఫలం కాగలదనీ తాను అనుకోనని, ఒకవేళ విఫలమైతే సెనేటర్ గోర్ చేసిన సూచన దోరణిలో ఆలోచించడానికి అవకాశం లేకపోలేదనీ అమెరికన్ విదేశాంగ మంత్రి అన్నాడు.

వ్యవహార భాషా వ్యాకరణం

నవంబర్ 30 వ తేదీన ఆవిష్కరణోత్సవం

మద్రాసు, నవంబర్ 28—శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారు రచించిన 'వ్యావహారిక భాషా వ్యాకరణం', 'బాల న్యాయ దర్పణం' ఆవిష్కరణోత్సవం హిందీ ప్రచారకసభ (త్యాగరాయనగర్) హాలులో ఈ నెల 30 వ తేదీ సాయంకాలం 5—0 గంటలకు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్—ఛాన్సలర్ డాక్టర్ ఎస్. గోవిందరాజులు నాయుడుగారి అధ్యక్షతన జరుగుతుంది.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్—ఛాన్సలర్ శ్రీ ఎం. రామానుజరావు నాయుడుగారు వ్యావహారిక భాషా వ్యాకరణాన్ని, 'ఆంధ్రప్రభ' అసిస్టెంట్ ఎడిటర్ శ్రీ నీలంరాజు వేంకటశేషయ్యగారు బాల న్యాయ దర్పణాన్ని ఆవిష్కరిస్తారు.

శ్రీయుతులు రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, తాపీ ధర్మారావు, శ్రీ రంగం శ్రీనివాసరావు, బులుసు వెంకటరమణయ్య, పిలకా గణపతి శాస్త్రి, గురుజాడ వెంకటరామదాస్, తిరుమల రామచంద్రగార్లు ప్రసంగిస్తారు.

రోదసి వినియోగం సమస్య

చర్చలకు అమెరికా అవకాశం మిగల్చలేదని రష్యా ఆరోపణ

మిత్రరాజ్య సమితి కార్యాలయం, నవంబర్ 26—రోదసి పరిశోధనలలో అంతర్జాతీయ సహకార సాధనావకాశాలపరిశీలనకు నియమించతలపెట్టిన 18 రాజ్యాల ప్రాథమిక సంఘ సమావేశాలను సోవియట్ యూనియన్ బహిష్కరించగలదని సోవియట్ డిప్యూటీ విదేశాంగ మంత్రి శ్రీ వలేరియన్ జోరిన్ నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో పునరుద్ఘాటించాడు.

నిన్న మిత్రరాజ్య సమితి రాజకీయ సంఘం ఆమోదించిన తీర్మానంతో ఇట్టి ప్రాథమిక సంఘం నెలకొల్పబడాలని ప్రతిపాదించబడింది. ఈ తీర్మానాన్ని బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు మరి 17 పాశ్చాత్యరాజ్యాలతో కలిసి ప్రవేశపెట్టిన సంగతి చదువరులకు తెలిసినట్టిదే.

ఈ విషయంలో మొట్టమొదట "దెబ్బతీసేది అమెరికాయే" అని శ్రీ జోరిన్ అన్నాడు.

ఈ సమస్య సమితి జనరల్ అసెంబ్లీ ముందు వుంచబడడానికి పూర్వం ఇంకా సంప్రదింపులు జరగవచ్చునని అనుకుంటున్నారా ? అని ప్రశ్నించగా, ఆయన ఇలా పేర్కొన్నాడు:

"సంప్రదింపులకు మేము అవకాశం మిగలకుండా చేయలేదు. అయితే, సంప్రదింపులను మేమే ప్రారంభించబోమనేది మాత్రం ఖాయం. సంప్రదింపులకు అవకాశం మిగలకుండా చేసినవారే అవసరమని తోచితే వాటిని ప్రారంభించగలరు.

"సంప్రదింపులకు సోవియట్ యూనియన్ సుముఖతను ప్రదర్శించినప్పటికీ, ఈ తీర్మానాన్ని ఆమోదింపజేయడానికి అమెరికా ఒత్తిడిని ప్రయోగించింది."

శ్రీ జోరిన్ చేసిన ఈ ప్రకటనపై అధికార రీత్యా వ్యాఖ్యానిస్తూ, అమెరికన్ ప్రతినిధి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జి ఇలా అన్నాడు:

"సంప్రదింపులకు అవకాశం లేకుండా మేమేమీ చేసి వుండలేదు. సమితి నియమించిన సంఘాన్ని తన అదుపు ఆజ్ఞలలో పెట్టుకోవాలనే ఉద్దేశాన్ని విడనాడినట్టు రష్యా హామీ యివ్వగల పక్షంలో మా అంతగా సంతోషించగలవారు మరెవ్వరూ వుండబోరు."

పాకిస్తాన్‌లో వ్యవసాయ ఫలాభివృద్ధి

గవర్నర్లకు అయూబ్‌ఖాన్ ఉత్తరువు

కరాచీ, నవంబర్ 27—పాకిస్తాన్ ప్రెసిడెంట్ జనరల్ అయూబ్‌ఖాన్ నేడు ఉభయ పాకిస్తాన్ల గవర్నర్లకు చేసిన ఆదేశంలో దేశం వ్యవసాయోత్పత్తులను అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకోవాలని హెచ్చరించాడు.

తూర్పు పాకిస్తాన్‌లో సాగు చేయని బంజరుభూమి అన్నీ మూడు నెలలలోగా సాగు కావాలని ఇవినరకే సరఫరా చేయబడిన 1,000 పంపింగ్ సెట్లు ఈ సంవత్సరం ఆఖరులోగా పంపిణీ కావాలని ఆయన ఆదేశించాడు.

చిన్న తరం ఇరిగేషన్, డ్రెయినేజి పథకాలను పర్యవేక్షించి, సముద్రపు ఆటుపోట్లు తగులకుండా గట్లు వేయడానికి ఒక అధికార సంస్థ నెలకొల్పబడుతుందని అయూబ్ తెలిపాడు.

పశ్చిమ పాకిస్తాన్‌లో నీటి వసతులు వున్న భూమంతా మూడు నెలలలోపుగా పంపిణీ చేయబడుతుందని, అనేక ఇరిగేషన్ పథకాల, నదీతీర ప్రాంతాల పర్యవేక్షణకోసం ఆరుగురు కంట్రోలర్ ఆఫీసర్లు నియమించబడుతారనిఅన్నాడు.

లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ

హైదరాబాద్, నవంబర్ 28— ఆంధ్రప్రదేశ్ లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ సమావేశం ఆదివారంనాడు జరుగనున్నది. ఆ రోజున గోవధను నిషేధించాలని కోరుతూ ముఖ్యమంత్రికి సమర్పించబడిన మెమొరాండంపై చర్చ జరుగగలదు.

అసెంబ్లీ సభ్యులు 101 మంది సంతకాలు చేసి ఈ మెమొరాండంను గోహత్య నిషేధ బిల్లును పరిశీలిస్తున్న సెలెక్టు కమిటీ సభ్యురాలు శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మగారు ముఖ్యమంత్రికి సమర్పించారు.

అసెంబ్లీలో చర్చకు రాగల జిల్లా పరిషత్తుల బిలు, ఇతర బిల్లులు కూడా ఈ సమావేశంలో చర్చకు రాగలవు.

ఉడిగిపోతున్న ప్రజల ఉత్సాహం

ప్రమాదకరమని అశోక్ మెహతా హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 27— ఉత్సాహమే తరిగి పోయే ప్రమాదం కానవస్తున్నదని, ఇది చాలా ప్రమాదమని పార్లమెంటు సభ్యుడు శ్రీ అశోక్ మెహతా నేడు ఇక్కడ హెచ్చరించాడు. ప్రజల ఉత్సాహం ఇంతగా చల్లబడి పోవడం దేశానికి అత్యంత ప్రమాదకరమైన సూచనయని, తన కాళ్లపై తాను నిలబడడం ప్రారంభించిన ఏ దేశం కూడా ప్రారంభంలో ఇలాంటి ప్రమాదాన్ని ఎదుర్కొనజాలదని కూడా ఆయన అన్నారు.

పశ్చిమ ఆసియా దేశాలలో ఇటీవల తాను పర్యటించినప్పుడు తనకు కలిగిన అభిప్రాయాలను వివరిస్తూ, ఆ దేశాలలో పరస్పర విభిన్నమైన లక్ష్యాలు కలిగిన రాజకీయ పక్షాలు వున్నప్పటికీ తమ దేశాలను అభివృద్ధి పరుచుకోవాలన్న దృఢసంకల్పం ఆ దేశాల ప్రజలలో కలదని, దురదృష్ట వశాత్తు ఇండియాలో పార్టీ వివాదాలలో మనం మునిగిపోతూ దేశ శ్రేయస్సును విస్మరిస్తున్నామని ప్రజా—సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ అశోక్ మెహతా అన్నారు.

దేశాభివృద్ధి కార్యక్రమాలలో ఉత్సాహంతో ప్రజలు పాల్గొనేటట్టు చేసే శక్తివంతమైన సంస్థను ప్రస్తుతం నెలకొల్పడం అవసరమని కూడా ఆయన అన్నారు.

గుణదలలో పబ్లిక్‌కాల్ ఆఫీసు

హైదరాబాద్, నవంబర్ 27—కృష్ణాజిల్లా గుణదలలో నవంబర్ 20 వ తేదీన పబ్లిక్ కాల్ ఆఫీసు ప్రారంభింపబడింది. అది విజయవాడ ఎక్స్ఛేంజికి కలుపబడింది.

హీరాకుడ్ ప్రాజెక్టులో పని చేస్తున్న 3000 మంది కార్మికుల కోర్కెలు నెరవేరక పోతే డిశెంబర్ 5 వ తేదీనుంచి వారు సమ్మె సాగించగలరని ఆ కార్మికుల యూనియన్ కార్యదర్శి ప్రకటించారు.



రెడ్ క్రాస్ వారము

నవంబరు 1958

నిధి వసూలుకు సభ్యులను చేర్పుటకు ప్రచారము

దయచేసి మీరు సభ్యులుగా చేరి మీ స్నేహితులలో వీలైనంత మందిని సభ్యులుగా చేర్పండి.

మీ శక్తికొలది ధన సహాయము చేసి దీనుల సహాయార్థం తోడ్పడండి.

రెడ్ క్రాస్ స్వచ్ఛందమైన అంతర్జాతీయ సంస్థ. రాజకీయములతో గాని, ప్రభుత్వములతో గాని, జాతి, కుల మతాలతో గాని సంబంధం లేదు. రెడ్ క్రాస్ చిహ్నానికి మత ప్రాధాన్యము లేదు.

ప్రజల ఆరోగ్యం పెంపొందించడానికి, వ్యాధులను నివారించడానికి, బాధలను తగ్గించడానికి, ఎంత కాలం అవసరం వుంటుందో అంత కాలం రెడ్ క్రాస్ సంస్థ సేవ అవసరమై వుంటుంది. ఇంతే కాకుండా ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో వరదల బెడద మిక్కుటంగా వున్నది. మనుష్యులకు, పశువులకు ఎక్కువ ప్రాణ నష్టం కలగడమే గాక, ఎంతో ఆస్తి నాశనమవుతుంది. అట్టి సమయాలలో సాధారణంగా బాధాపీడిత ప్రజానీకానికి అత్యవసరంగా గుడ్డలు, మందులు ఆహార పదార్థాలు మొదలైనవి సప్లయి చేయవలసి వస్తుంది ఒక్కొక్కప్పుడు వారికి ధన రూపేణా కూడ కొంత సహాయం చేస్తుండవలెను.

సభ్యులుగా చేరి ఉదారంగా విరాళ లివ్వండి.

ఎ. జి. నాయుడు,
స్టేట్ సెక్రటరీ, ఆంధ్ర ప్రదేశ్.
స్టేట్ బ్రాంచి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, సికింద్రాబాద్.

స్థలదాతలు : గ్లాక్సో లేబరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి.

పంటి బిడ్డలకు ఇది అవసరమైనది 3 విధముల ఉపయోగకరమైన పదార్థము

వాయువు, పైత్యము, కడుపునొప్పి బాధ లుండిన కాలంలో గుణమునిచ్చును.

చెడిన కడుపు చక్క బరచును.

పాలు త్రాగుట మాని నప్పుడు, పండ్లు వచ్చు నప్పుడు, ఆరోగ్యమును నిలుపును.

బర్గాయన్సు గ్రైప్ మిక్స్చర్

150 సంవత్సరాలనుంచి ప్రఖ్యాతి చెందినది

ఏజంట్లు: ఓడిల్ సాయెర్ & కం. ఇండియా ప్రైవేట్ లి., మద్రాసు; అమర్‌చంద్ శోభాచంద్, మద్రాసు - 3.

మీరే బుజువు చూచుకోండి

గుణవంతమైన క్లోరోఫిల్ గూడియున్న

గ్రీన్ కోలినోస్

టూత్ పేస్టు మీ పళ్లను బాగుగా శుభ్రపర్చును.

గ్రీన్ 'కోలినోస్' టూత్ పేస్టును వాడినతరువాత, మీ పళ్లను మీ నాలుక కొనతో తడిమి చూచుకోండి అవి ఎంత నునుపుగాను ఉజ్వలంగాను వున్నవో మీకు తోచును. దీనిలో రహస్య మేమనగా, గ్రీన్ 'కోలినోస్' యందలి మృదువైన నురుగ, సృష్టియొక్క ఆకుపచ్చ చమత్కారమగు గుణవంతమైన క్లోరోఫిల్ సహా అతి సన్నని సందులలోకి చొచ్చుకుపోవును. గ్రీన్ 'కోలినోస్' నోటి దుర్గంధమును పూర్తిగా నిర్మూలించి, దంతక్షయమును గుణవంతంగా అరికట్టును. [illegible] కాతాయమైనరుచి మీ పసుచిగుళ్లను బలపర్చి వాటిని మరల ఆరోగ్యవంతముగా చేసేనిమిత్తం సృష్టించబడినది. మెరిసే తెల్లని, గట్టి పళ్లకోసం — గ్రీన్ 'కోలినోస్' టూత్ పేస్టు.

Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

రైతుల సంఘటిత శక్తితో త్వరలో కార్యసాధన

మనుబోలు స్కూలు భవన ప్రారంభోత్సవంలో

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారి సూచన

గూడూరు, నవంబర్ 20—[illegible] సమాజ వికాస కేంద్రం ఆధ్వర్యాన 10,800 రూపాయల వ్యయంతో మనుబోలులో నిర్మించబడిన పాఠశాల భవనానికి ఎ. సి. సుబ్బారెడ్డి (ఎం. ఎల్. ఏ.) గారు యిటీవల ప్రారంభోత్సవం చేశారు.

సభకు గూడూరు [illegible] శ్రీ పసుపులేటి సిద్దయ్యనాయుడుగారు అధ్యక్షత వహించారు.

మనుబోలు [illegible] శ్రీ బొమ్మిరెడ్డి వెంకురెడ్డిగారు [illegible] స్వాగతం పలికారు.

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ కె. [illegible]సింగ్‌గారు గ్రామస్థుల [illegible] మనుబోలులో జరుపబడిన [illegible] కార్యాలను వివరిస్తూ, [illegible] సరళిగా అధికోత్పత్తికి ఎంతో వుపయోగకరంగా వున్నారు.

పాఠశాల భవన నిర్మాణానికి ప్రభుత్వం మూలధనం 5,400 రూపాయలు, పంచాయతీ మూలధనం 3,000 రూపాయలు పోగా మిగిలా 2,400 రూపాయలు శ్రీ కొల్లపూడి వెంకటసుబ్బారెడ్డిగారు భరించారన్నారు.

అధ్యక్షులు శ్రీ పి. సిద్దయ్యనాయుడుగారు నెల్లూరు జిల్లాలో పశుసంపదకు కేంద్రమైన మనుబోలులోని పశు వైద్యశాలలో సిబ్బంది వుండడం అవసరమన్నారు. గ్రామాలలో అన్నిరంగాలలో జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాలలో అధికారుల కృషితోపాటు ప్రజల సహకారం ఆత్యవసరమన్నారు. రానున్న అయిదేళ్లలో ప్రతి గ్రామం సుభిక్షంగా వుండేందుకు వివిధ సమాజాభివృద్ధి కేంద్రాలలో జరుగుచున్న కార్యక్రమాలను సమీక్షిస్తూ, రెండవ ప్రణాళిక విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని గ్రామాలన్నీ అప్పుడే ఎక్కువగా అభివృద్ధి గాంచగలవన్నారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి (ఎం. ఎల్. ఏ.) గారు "సరస్వతీ దేవాలయమగు ఈ పాఠశాల భవనం మనుబోలు, పరిసర గ్రామాల విద్యార్థుల జ్ఞానాభివృద్ధికై ఎంతో వుపయోగకరం కాగలదు. పోగడ మన పెద్దవారు దేవాలయాలు కట్టించేవారు. ఈనాడు యిది ఒక సరస్వతీ దేవాలయమే! ఆస్పత్రులు, పాఠశాలలు సమాజ వికాస కేంద్రాల ద్వారా ప్రభుత్వం కట్టిస్తున్నది చదువుకొన్నవాళ్ళు ఎక్కువ మంది పల్లెలకు వచ్చి గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనాలి. జిల్లాబోర్డులను రద్దుపరచి పంచాయతీ సమితులను స్థాపించే ఏర్పాట్లు త్వరలో జరుగనున్నవి. ఎన్నిక కలతలు వుండినప్పటికీ గ్రామం విషయంలో రైతులు, కార్మికులు, పెద్దలు అందరూ ఒక్కటై గ్రామాభివృద్ధి పనులలో కలసికట్టుగా కృషి చేయాలి" అని వినతి చేశారు.

"ప్రతి పనికి ప్రభుత్వంపైన ఆధారపడ వక్కరలేదు. నూరేళ్లలో జరిగే పనులు రైతులు పట్టుపడితే 20 ఏళ్లలో చేసుకోగలరు. భూమి తక్కువగా వున్న జపాన్ తదితర పాశ్చాత్య దేశాలలో మనకంటె అయిదురెట్లు హెచ్చు పంటను పండిస్తున్నారు. ఈ గ్రామానికి విద్యుచ్ఛక్తి వచ్చింది. అధికాహారోత్పత్తికి ప్రతి ఒక్కరు దీక్షతో కృషిచేయండి. మనుబోలు ప్రాథమిక పాఠశాలను, మాధ్యమిక పాఠశాలగా మార్చడం మంచిదే. జిల్లాబోర్డు ఆర్థికంగా లోటులో వుంది. గనుక మీ అందరి కృషితో వచ్చే సంవత్సరం యీనాటికి ఈ పాఠశాలను మాధ్యమిక పాఠశాలగా చేయాలి" అని కూడా ఆయన చెప్పారు.

అధ్యక్షులు శ్రీ పి. సిద్దయ్యనాయుడుగారు మనుబోలు యువజన సంఘం తరఫున శ్రీ బొమ్మిరెడ్డి వెంకురెడ్డిగారు కృతజ్ఞతా పూర్వకంగా సమర్పించిన పెద్ద కప్పును శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారికి యిచ్చారు. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు దానిని స్వీకరిస్తూ వెంకటాచలం బ్లాక్ ఆటల పోటీలలో ప్రథమ బహుమతి గెలుపొందే వారికి రోలింగ్ కప్పుగా వుపయోగించమని కోరుతూ సదరు కప్పును బ్లాక్ డెవలప్‌మెంట్ వారికి యిచ్చారు.

చిదవ కుమారి చంద్రలేఖ (నెల్లూరు సి. ఏ. యం. హైస్కూలు విద్యార్థిని) భరత నాట్య ప్రదర్శనం జరిగింది. శ్రీయుతులు కొల్లపూడి వెంకటసుబ్బారెడ్డి, బొమ్మిరెడ్డి వెంకురెడ్డిగార్లు యిచ్చిన ఒక వెండి కప్పును లోకల్ డాక్టర్ రాళ్లపాటి లక్ష్మీపతినాయుడుగారి సర్పు అధ్యక్షులు కుమారి చంద్రలేఖకు బహూకరించారు. (స్వ. వి.)

శ్రీ బ్రహ్మయ్యగారి షష్టిపూర్తి సన్మానం

55 వేలు వసూలు

బందరు, నవంబర్ 22—"శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య షష్టిపూర్తి నిధికి" యిప్పటికి 55 వేలు విరాళాలు సేకరించబడినవనుకొన్న ప్రకారం 60 వేలు పూర్తి చేయుటానికి సన్మాన సంఘాధ్యక్షులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు (ఎం. పి.) గారు నిర్విరామంగా గ్రామ గ్రామం తిరిగి కృషి చేస్తున్నారు. "షష్టిపూర్తి హాలు" నిర్మాణం పూర్తి కావస్తున్నది. డిసెంబర్ 31 వ తేదీన శ్రీ బ్రహ్మయ్యగారికి షష్టిపూర్తి సన్మానం చేయుటానికి నిర్ణయించడమైనది. పోగడ ప్రకటించినవారుకాక మరికొందరు ప్రముఖులు కూడ నిధికి విరాళాలు యిచ్చారు

శ్రీ పాటిబండ్ల వీరయార్య వర్ధంత్యుత్సవం: కవి సన్మానం

సత్తెనపల్లి, నవంబర్ 22— ప్రతిసంవత్సరంవలెనే ఈ యేడు కూడా సత్తెనపల్లిలో వైభవంగా జరుపబడే శ్రీ పాటిబండ్ల వీరయార్య వర్ధంత్యుత్సవం ఈ సంవత్సరం డిసెంబర్ 2 వ తేదీని జరుపడానికి విస్తృతంగా ఏర్పాట్లు జరుగుతున్నవి.

దీనికి అనుబంధ సంస్థగానున్న శ్రీ వీర[illegible] సూర్య వాఙ్మయ సమితివారు ప్రతి సంవత్సరం వలెనే ఈ యేడు కూడా ఒక ప్రఖ్యాత కవిని సన్మానించడం మామూలు. ఈ సంవత్సరం కవిరాజు శ్రీ కొండవీటి వెంకట కవిగారిని సన్మానించడానికి తీర్మానించుకున్నారు.

సన్మాన సభకు అధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీ అనగాని భగవంతరావుగారు, సభా ప్రారంభకులుగా తెనాలి కాలేజి లెక్చరరు శ్రీ జి. వి. కృష్ణారావుగారు వరుసతో వచ్చుటకు అంగీకరించినట్లు కార్యదర్శి శ్రీ వెంకటావుగారు తెలుపుతున్నారు.

చేనేత బట్టలలో కొత్త రకాలు

తయారు చెయ్యడగునని

మంత్రి శ్రీ నవాబ్ జంగ్ సలహా

తెనాలి, నవంబర్ 22—[illegible] శాఖామాత్యులు జనాబ్ మెహిదీ నవాబ్‌జంగ్ 17 వ తేదీని తెనాలి [illegible] చేనేత సహకార [illegible] లను సందర్శించారు.

శ్రీ [illegible] (అధ్యక్షులు) గారు [illegible] మంత్రికి [illegible] స్వాగతం [illegible] నిర్మాణానికి [illegible] ఆయన కోరారు.

మంత్రి చేనేత పారిశ్రామికులు మిల్లు పోటీనుండి తమ పరిశ్రమను రక్షించుకొనుటకై కొత్త డిజైన్లు రూపొందించవలసినని సూచించారు.

మంత్రికి, అతిథులకు తేనీటి విందు చెయ్యబడింది.

పిమ్మట మంత్రి [illegible] కాంగ్రెసు ఆఫీసు భవనంలో శ్రీ మంతెన వెంకట్రాజు, ఆలపాటి వెంకట్రామయ్యగార్లు ప్రారంభోత్సవాలు [illegible]. శ్రీ ఆలపాటి ఆంజనేయులు (జిల్లా కాంగ్రెసు కార్యదర్శి) గారు వందన సమర్పణ గావించారు.

తదుపరి మంత్రికి జమియా మసీదులో శ్రీ మంతెన వెంకట్రాజుగారి అధ్యక్షతను జరిగిన సభలో జనాబ్ అబ్దుల్ రజాక్ (మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు)చే స్వాగత మివ్వబడింది. శ్రీ వెంకట్రాజుగారు హిందూ—ముస్లిం సఖ్యత, దాని చరిత్రపై వుపన్యసించారు.

మంత్రి తమ సమాధానంలో ముస్లింలు గత చరిత్రను విస్మరించి భారత రాజ్యాంగానికి లోబడి కాంగ్రెసును బలపరచవలెనని వుద్బోధించారు.

పిమ్మట మంత్రి అంజుమన్‌వతన్ ఆధ్వర్యాన గెంటి థియేటర్‌లో ఏర్పాటు చేయబడిన సన్మాన సభలో వుపన్యసించారు. జనాబ్ హమీద్ గారి అధ్యక్షతను జరిగిన సభలో జనాబ్ మహబూబ్‌గారు స్వాగత పత్రం సమర్పించారు.

జమియా మసీద్ కార్యవర్గం వారిచే యివ్వబడిన విందులో మంత్రి పాల్గొన్నారు.

"శ్రీ వెంకట్రామయ్య హాలు"కు మంత్రి శ్రీ నవాబ్ జంగ్‌గారిచే ప్రారంభోత్సవం

తెనాలి, నవంబర్ 22—గుంటూరు జిల్లా కో—ఆపరేటివ్ బ్యాంకి భవనంలో "శ్రీ వెంకట్రామయ్య హాలు"కు సహకారశాఖా మంత్రి శ్రీ మెహిదీ నవాబ్ జంగ్ 17 వ తేదీ సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

మంత్రికి బ్యాంకి భవనంవద్ద శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య (ఎం. ఎల్. ఏ.) శ్రీ మంతెన వెంకట్రాజు, శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు (యం. యల్. సి.) శ్రీ లక్కరాజు సుబ్బారావు (రాష్ట్ర సహకార బ్యాంక్ వుపాధ్యక్షులు) గార్లు, తదితర డైరెక్టర్లు స్వాగత మిచ్చారు.

మంత్రి సహకార పతాక ఎగురవేశారు. పిమ్మట నూతనంగా నిర్మించబడిన హాలుకు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య గారి అధ్యక్షతను జరిగిన సభలో మంత్రి బ్యాంక్ డైరెక్టర్లకు ఎరుకపరచిన పిమ్మట డైరెక్టర్ల తరఫున ఆయనకు వినతిపత్రం శ్రీ వెంకట్రామయ్యగారు సమర్పించారు.

బ్యాంక్ కార్యదర్శి శ్రీ బి. పాపారావుగారుసభ జయప్రదం గావలెనని కోరుతూ శ్రీ కళా వెంకటావు, శ్రీ సంజీవయ్య, శ్రీ మాధవరావు అన్నారుగార్లు పంపిననందేశాలను చదివారు.

పిమ్మట శ్రీ మంతెన వెంకట్రాజుగారు తన వుపన్యాసంలో ప్రస్తుతమున్న సహకార చట్టం నాని, ఆఫీసర్ల ధోరణిని గాని వుద్యమ వ్యాప్తికి తోడ్పడుట లేదనీ సహకార సంస్థల పేరిట ఎరువులలో బ్లాక్‌మార్కెట్, బీనామి అప్పులు లావాదేవీలు సాగిపోతున్నవనీ వీటిని అధికారులు అరికట్టలేకపోగా వాటి విషయం వారి దృష్టికి తెచ్చినవారిపై పార్టీ రాజకీయాల ఆరోపణతో నెట్టివేస్తున్నారని చెప్పారు.

మంత్రి తన సమాధానంలో సహకారోద్యమంలోని దోషాలు నీటి ప్రవాహంవలె ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించగలవన్నారు. అద్దంలోని ప్రతిబింబానికిగల దోషం అద్దముకు చెందనట్లు, సహకారోద్యమంలోగల లోపాలు దానిని నడుపుతున్న వ్యక్తులనే గాని వుద్యమానికి చెందవన్నారు. అధికారంలో వున్న రాజకీయ పార్టీల నాయకులు ఈ ఉద్యమ వ్యాప్తికై కృషిచేయవలెనని విజ్ఞప్తి చేశారు.

శ్రీ వెంకట్రాజుగారు తమ వుపన్యాసంలో తెలిపిన విషయాలు ఆంధ్ర సహకార సభా సంఘ సమావేశంలో చర్చించగలమని తగు చర్యలు తీసుకోగలమని వాగ్దానం చేశారు. గుంటూరు జిల్లాలో సహకారోద్యమ వ్యాప్తి పట్ల చేసిన కృషి ప్రశంసనీయమని యింకా ఎక్కువ వ్యాప్తికి సహకార నాయకులు పూనుకోవలెనని కోరారు. అతిథులకు బ్యాంకులో తేనీటి విందు జరిగింది.

....

అఖిల భారత సహకార సప్తాహం శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారి అధ్యక్షతను బ్యాంక్ భవనంలో జరుపబడింది.

శ్రీ లక్కరాజు సుబ్బారావుగారు సహకార పతాక ప్రతిష్ఠించారు.

శ్రీ మంతెన వెంకట్రాజుగారు ప్రారంభోపన్యాసం గావించారు. శ్రీ దేసువుకొండ సుబ్బారావు, శ్రీ కె. శంకరప్ప (డిప్యూటీ రిజిస్ట్రారు) గార్లు సహకార ప్రాముఖ్యంపై వుపన్యసించారు.

....

తెనాలి పట్టణ రిక్షా తొక్కువారుల సంఘంవారు శ్రీ కె. చిన పిచ్చయ్య (ఆంధ్రప్రదేశ్ సంఘ అధ్యక్షులు) గారి అధ్యక్షతను సమావేశమై సైకిలు రిక్షాలు క్రమేపి తీసివేయదలచిన ప్రభుత్వ విధానాన్ని ఖండించారు.



నవంబర్ 21 వ తేదీని విజయవాడలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ ఆహార ధాన్యం ఉత్పత్తిదారుల మహాసభ

వరద పీడిత రైతులకు శిస్తు రెమిషన్

హేమావతి ఫిర్కా సభ అభ్యర్థన

హేమావతి, నవంబర్ 20—అనంతపురం జిల్లా, మడకశిర తాలూకా, హేమావతి ఫిర్కా క్షామపీడిత రైతుల మహాసభ యిటీవల హేమావతి గ్రామమందు జరుపబడింది. సభకు స్థానిక సహకార సంఘాధ్యక్షులు శ్రీ హెచ్. తిరుమల గౌడ్‌గారు అధ్యక్షత వహించారు. దాదాపు 300 మంది రైతులు, కూలీలు హాజరైనారు. సభలో వక్తలు ఇలా చెప్పారు :

"ఈ యేడు ఆరంభంనుంచి హేమావతిలోను పరిసర గ్రామాలలోను వర్షం బాగా పడలేదు. మే, జూన్ నెలలలో రాబోగు వానలు సెప్టెంబర్ నెలలో తుంపరలు పడినవి. అందుపైన విధిలేకుండ కాలావధి తప్పి రాగి, కొర్ర, ఉలవ వగైరా తడి పంటలను అరి, ఖుష్కి భూములందు పెట్టబడినవి. ఇటీవల కూడా అప్పుడప్పుడు కాలానుగుణంగా వర్షం రాలేదు. జలధారాలకు సిక్కు రాలేదు. అందువల్ల పెట్టిన పంటలు యావత్తూ దినాలుగడిచి అవధికి సరిగా యెన్ను యెల్లనంతలోనే బొత్తిగా వానరాకుండ నిలిచిపోయెను. చిత్త, స్వాతి, విశాఖ కార్తెలు సహా బొత్తిగా రాలేదు. పంటలన్నియు యెండిపోయెను. 2 అణాలు పంట అయియుండవచ్చును. పచ్చిక బయళ్లలో కూడా జీవాదులకు గడ్డి మొలచునట్లులేదు.

"రైతుల ఆరు నెలల కష్టం మంటిపాలైనది. ప్రజలకు తిండి గింజలు, జీవాదులకు గడ్డి రెండు లేక జీవనోపాయానికి మార్గం కానరాకుండ అల్లాడుచున్నారు. రైతు కూలీలు వ్యవసాయపు పనులు కూడా దొరకనందున కూలి నాలిచేసి జీవించునిమిత్తం దూరప్రాంతాలకు వలస పోవుచున్నారు.

"ఇప్పటి క్షామ పరిస్థితులను గమనించి ప్రజలు భీతిచెంది యిదివర కప్పుడే ప్రభుత్వం వారికి మొరబెట్టుకొన్నందున సంబంధించిన రెవిన్యూ అధికారులందరు వచ్చి ఖుద్దున చూచి పరిస్థితులను చక్కబెట్టుటకు తగు ఏర్పాట్లు గావించుచున్నారు.

"గ్రామస్థులుయావత్తూ శిస్తు రెమిషన్‌కు అవకాశం లేకుండ లెక్కలు వ్రాయుట కష్టమని యెంచి పంట ఫలితాన్ని ఎక్కువగా దాఖలు చేయుచున్నారని వినుచున్నాము. కాన రెవిన్యూ తహసిల్దార్ మొదలుగాగల పై ఆఫీసర్లు మరలయీ ప్రాంతాన్ని వెంటనే తనిఖీచేసి యావత్తూ శిస్తు రిమిషన్‌కు తగు ఏర్పాట్లు గావించుట విధ్యుక్త ధర్మం.

"ప్రజాక్షేమమే ప్రభుత్వం వారి ప్రథమాశయంగా గల ఈ రోజులలో హేమావతి ఫిర్కా ప్రాంతమందు ప్రజలు యీవిధంగా క్షామదేవత కాహుతియై తహతహపడుచున్నప్పుడు తగు సహాయాన్ని వేడోడు వాడోడుగా ప్రభుత్వం వారు సాధ్యమైనంత త్వరలో చేయగలరని ఆశించి ఈ సభవారు యీ క్రిందివిధంగా తమ కోరికలను నెరవేర్చవలెనని తీర్మానాలు గావించి ప్రభుత్వం వారియెదుట మొరబెట్టుకొనుచున్నారు."

సభలో క్రింది తీర్మానాలు ఆమోదించబడినవి :

"అనావృష్టివల్ల తరి, ఖుష్కి భూములలోని పైర్లు యావత్తూ దెబ్బతిని ఎండిపోయినందున పూర్తిగా శిస్తు రిమిషన్ యిప్పించవలెనని కోరుతున్నాము."

"జీవనభృతికే తన్నుకలాడుచుండు రైతులు సర్కారువారు తక్కావిఋణములను చెల్లించుటకు శక్తిహీనులుగా యున్నారు. కాన 1368 ఫసలీకి రాగల యావత్తూ తక్కావి వంతులను పోస్టుపోన్ చేయవలెనని వేడుచున్నాము."

"రైతులకు, కూలీలకు జీవనోపాయానికి గాను సాధ్యమైనంత త్వరలో ఈ ప్రాంతమందు గల అన్ని రహదారుల రోడ్లు, చెరువులు మొదలుగా గల వాటిని మరమ్మత్తు చేయించులాగున ప్రార్థించుచున్నాము. పశువులకు రైతులకు కుటుంబాపోషణకు ఖర్చులకు గాను పెట్టలేకుండ తక్కావి మరియు సబ్సిడీలను యిప్పించవలెనని కోరుచున్నాము."

"హోలీ కాటోపు గడ్డి జీవాదులకు ఒకనెల వరకు సరిపోవచ్చును. పచ్చిక బయళ్లలో పచ్చిగడ్డి మొలచుటకు భూమియందు తేమలేదు. కాబట్టి ప్రభుత్వంవారే స్వయంగ డెల్టా ప్రదేశం నుంచి వరిగడ్డిని యిప్పించవలెనని వేడుకొనుచున్నాము."

"కూలినాలిచేసి జీవించువారికి ముఖ్యంగా హోలీ రోజులవద్ద ధాన్యం దొరుకుటలేదు. ఒకవేళ దొరికినను అంతటి ఎక్కువ రేట్లు యిచ్చుటకు శక్యంకాదు. కాన ప్రభుత్వంవారే స్వయంగా మిగులు ప్రదేశాలనుంచి ధాన్యాన్ని తెప్పించి యిప్పించుటకు తగు ఏర్పాట్లు గావించవలెనని ప్రార్థించుచున్నాము."

పై విధంగా హేమావతి ఫిర్కా క్షామపీడిత రైతు కూలీల అర్జులనాలను ప్రభుత్వంవారు ఆలకించి సాధ్యమైనంతవరకు తగు సహాయాన్ని చేసి బీదసాదలను సంరక్షించవలెనని ప్రార్థించుచూ వందనార్పణానంతరం సభా కార్యక్రమం సమాప్తి గావింపబడింది.

కొల్లేటి నీటిలో 2 వేల యకరాల పంట నష్టం

రైతుల ఆందోళన

తాడేపల్లిగూడెం, నవంబర్ 24—20 వ తేదీనుంచి 23 వ తేదీ ఉదయం వరకు కొల్లేటి ప్రాంతంలో సుమారు 15 దుక్కుల వర్షం కురిసింది. ఇది ఎరకు కురిసిన వర్షం వలన వచ్చిన కొల్లేరు ముంపునకు తోడు ఈ వర్షంవల్ల కొల్లేరు మరింతగా పొంగుతున్నది. కోతకు సిద్ధంగా వున్న పంట నీటిలో మునిగిపోయింది. మునిగిపోయిన సస్యం సుమారు రెండు వేల యకరాలవరకు వుంటుందంటున్నారు. ఆ పంట పడవలమీద కోయవలసి వస్తుందని, లేని యెడల దేపలు, పక్షులు తినివేయగలవని రైతులు ఆందోళన చెందుతున్నారు. కావున సదరు ప్రదేశాన్ని ప్రభుత్వంవారు చూచి, నష్టపడిన రైతాంగమునకు సహాయం చేయగలందులకు మండల కాంగ్రెస్ ప్రచార కార్యకర్త శ్రీ పంగా సోమేశ్వరరావుగారు కోరుతున్నారు.

ఈ పరిస్థితులలో యిచ్చట మనుగు బియ్యం రు. 21 చొప్పున అమ్ముతున్నారు. పేద ప్రజలకు ఈ ధర అందుబాటులో లేక నానా బాధలు పడుచున్నారు. కావున బియ్యం ధర పెరుగకుండా పేద ప్రజలకు అందుబాటులోవుండే ధర చూడవలసిందిగా ప్రభుత్వాన్ని ఆయన అర్థిస్తున్నారు.

దివి సీమలో 500 ఎకరాల ముంపు

సముద్రపు పోటు కారణంగా

అవనిగడ్డ, నవంబర్ 20— దివిసీమలో యిటీవల దీపావళి అమావాస్యకు వచ్చిన పెద్ద పోటువలన ముదుగు కాల్వల వెంటను, కొత్త సముద్రపు కట్ట గండ్ల వెంబడిని వుప్పునీరు వచ్చి 500 ఎకరాల మాగాణి పంటకు నష్టం కలిగించింది. చాలా భూమిని వుప్పునీరు పాడిచింది.

ఈ వార్త విని పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు, దివి సబ్ డివిజనల్ ఆఫీసరు శ్రీ రామకృష్ణారెడ్డి, దివి తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సిద్దినేని వెంకట సుబ్బారావు, దివి సీమ సోషల్ సర్వీస్ లీగ్ అధ్యక్షులు శ్రీ సింహాద్రి నాంచారయ్య గార్లు ఆ ప్రాంతానికి వెళ్లి పరిస్థితులను చూచి వచ్చారు.

ఈ సంవత్సరం సముద్రపు కట్ట వేయుటవల్ల కొద్ది నష్టము మాత్రం సంభవించినది. ఆ కట్ట లేనిచో కనీసం అయిదువేల యకరాల పంట నాశనమై వుండేది. ముదుగు కాల్వలకు షట్టర్లు ఏర్పాటు చేయుట అయిదారు నెలలలో అయిపోతుంది. ఇకనుంచి సముద్రపు పోటు భయము పోతుంది. ఇప్పుడు సముద్రపు నీరు పాడిచిన ప్రాంతములో వుప్పునీటి కారు పోవుటకు మంచి నీటిని సస్యము చేయించవలసిందిగా ఇంజనీర్లను పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకట కృష్ణారావుగారు కోరారు. అందులకు తగు ఏర్పాట్లు చేస్తామని ఇంజనీర్లు చెప్పారు.

భద్రాచలం దగ్గర గిరిజనులకు కాలనీ

నిర్మించడానికి ప్రయత్నం

భద్రాచలం, నవంబర్ 21—ఆంధ్రప్రదేశ్ ఆదిమజాతి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సి. శ్రీరాములుగారు, భద్రాచలం కాపురస్థులు శ్రీ వై. వి. శివశాస్త్రిగారికి వ్రాసిన లేఖలో 1958—59 సంవత్సరానికి భద్రాచలం మన్యప్రాంతంలో 20 పెంకు టెండ్లు ఒక కమ్యూనిటీ హాలు, ఒక రాత్రిబడి, సుమారు పదకొండు వేలరూపాయలతో గిరిజనులకుగాను మంజూరు చేయబడినట్లు తెలియజేశారు.

కాని వెంటనే అనువగు ప్రదేశం వగైరా తనిఖీచేసి, రిపోర్టు పంపవలసిందిగా వ్రాశారని, యీ నెలాఖరులోగా రిపోర్టు అందిస్తామని శ్రీ శాస్త్రిగారు తెలియజేస్తున్నారు.

డాక్టర్ ఎం. సి. మోడి

కారు ప్రమాదం

నంద్యాల, నవంబర్ 22—డాక్టర్ ఎం.సి. మోడి (సుప్రసిద్ధ నేత్రవైద్యులు) గారు తమ క్యాంపులో సహాయకులుగావున్న డాక్టర్ జి. ఎల్లారెడ్డిగారితోను, మరికొందరు స్నేహితులతోను కారులో 17 వ తేదీని బయలుదేరి మహానంది క్షేత్రాన్ని దర్శించడానికి వెడుతుండగా దారిలో కారుకు చిన్న ప్రమాదం సంభవించింది.

డాక్టర్ ఎల్లారెడ్డి (ఆత్మకూరు) గారికి తలపై కొలది తీవ్రమైన గాయాలు తగిలినవి. ఇతరులు కొద్ది దెబ్బలతో తప్పించుకున్నారు. డాక్టర్ ఎల్లారెడ్డిగారు కోలుకుంటున్నారు.

ఎరువుల తయారీలో రైతులకు శిక్షణ

పల్లపట్ల కేంద్రం ఆధ్వర్యాన కేంద్రం నిర్వహణ

రేపల్లె, నవంబర్ 20—పల్లపట్ల అభివృద్ధి కేంద్రం ఆధ్వర్యాన పల్లపట్ల గ్రామంలో వారం రోజులు పీకు ఎరువు తయారుచేసే విధానంలో శిక్షణ యివ్వడానికి శిబిరం ఏర్పాటు చెయ్యబడింది శిబిరానికి వివిధగ్రామాలనుంచి నూరుమంది రైతులు వచ్చారు.

శిబిర ప్రారంభోత్సవం బ్లాక్ సాంఘిక విద్యా ప్రచారకుడు శ్రీ యం. తిరుపతిరాయుడుగారిచే జరుపబడింది. శిక్షణ కాలంలో వరిపొట్టు, చెరకుఆకు, పచ్చి ఆకులతో ఎరువు తయారుచేసే పద్ధతులు ప్రత్యక్షంగా బోధింపబడినవి.

నగరికేసరి, జీలుగ, సీమ జీలుగ వెంపలి మొదలగు పచ్చి రొట్టను యే భూములలో ఎంత ప్రమాణంతో తొక్కించిన అధిక పంటలు పండునో, దీనివల్ల కృత్రిమ ఎరువుల కొరత ఎలా తీరునో వ్యవసాయ శాఖోద్యోగి శ్రీ సి. హెచ్. శేషయ్యగారు బోధించారు.

కంపోస్టు ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. సాంబశివరావుగారు వారం అంతా ప్రదర్శనములు ఏర్పాటు చేశారు.

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ బి. రామకృష్ణారెడ్డిగారు ఇక్కడ శిక్షణ పొందిన రైతులంతా ఈ విధానాన్ని తోటి రైతులకు చెప్పి తగిన ప్రచారం గావించి, అధికోత్పత్తికి ఎక్కువగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

తెనాలి బాల కళా పరిషత్తు పోటీలు

బహుమతుల ప్రదానం

తెనాలి, నవంబర్ 22—తెనాలి బాల కళా పరిషత్తు ప్రథమ వార్షికోత్సవం నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో తెనాలి మునిసిపల్ బాలుర హైస్కూలు ఆవరణలో జరుపబడింది.

పట్టణంలోని ప్రాథమిక పాఠశాలల బాలబాలికలు వూరేగింపుతో హైస్కూలు చేరి అపుడు పరిషత్ గేయంతో విన్యాసాలు చేశారు.

శ్రీ బి. బి. వి. సుబ్బరాయశాస్త్రి (తాలూకా హైస్కూలు ప్రధానోపాధ్యాయులు) గారు పరిషత్ పతాక ప్రతిష్ఠాపన గావించారు. శ్రీ సంజీవదేవుగారు తాలూకాలో పలు ప్రాంతాలనుంచి బాలకళా పరిషత్తు వారిచే నడుపబడిన బాలబాలికల చిత్ర రచన పోటీలో పాల్గొనుటకై వచ్చిన చిత్తరువుల ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు.

ప్రదర్శించబడిన చిత్తరువులలో జడ్జీలచే ప్రథమశ్రేణికి చెందినట్లు నిర్ణయించబడిన వాటికి బహుమతులు యివ్వబడినవి. సాయంకాలం విద్యార్థుల విచిత్ర వేష ప్రదర్శనలు జరిగినవి. జడ్జీలు ప్రథమశ్రేణిలో వచ్చిన బేబీ డాక్టర్ సాయిబాబా, నేతాజీబోసు వేషధారులకు బహుమతులు ప్రకటించారు.

పిమ్మట శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో శ్రీ రెడ్డి బత్తుల రామిరెడ్డి (పరిషత్తు కార్యదర్శి) గారు కార్యవర్తి నివేదికను సమర్పిస్తూ మునిసిపల్ స్పెషల్ ఆఫీసరుగానున్న శ్రీ పి. నాగభూషణం నాయుడుగారు పరిషత్తు కార్యక్రమం పట్ల చూపుచున్న శ్రద్ధకు ప్రత్యేక కృతజ్ఞత తెలిపారు.

శ్రీ లక్కరాజు ముక్తేశ్వరరావు (హైస్కూలు హెడ్‌మాస్టర్) శ్రీ కె. దామోదరయ్యగార్లు పరిషత్తు కార్యక్రమాన్ని గూర్చి ప్రసంగించిన పిమ్మట శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి పాటలు, మాటలతో పిల్లల కార్యక్రమంలో గల విశిష్టతపై వుపన్యసించారు. పిమ్మట వివిధ పాఠశాలల వారిచే వాద్య నాటిక, నృత్య గీత ప్రదర్శనలు జరుపబడినవి.

రెండవరోజు కార్యక్రమం తల్లులకుమాత్రమే ప్రత్యేకించబడింది. బాలబాలికలకు బహుమతులు పంచిపెట్టబడినవి.

బేతవోలులో ఆరోగ్య కేంద్ర స్థాపనకు గ్రామస్థుల విరాళం

బేతవోలు, నవంబర్ 22—జాతీయ విస్తరణ సమితి [illegible] సూర్యాపేట క్రింద బేతవోలులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాపనకు [illegible] సంఘం ఏర్పాటు చెయ్యబడింది. వెంటనే గ్రామ రైతులు పదివేల రూపాయలవిరాళం [illegible] రోజులలో వసూలుచేసి, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుకు యిచ్చారు.

కార్యనిర్వాహకులు, [illegible] నాలుగరాల నుంచి [illegible] విరాళాలిచ్చారు. రెండు [illegible] విరాళ మిచ్చారు. ఇక [illegible] ప్రారంభించబడగలదు.

ఇంతకు సూర్యాపేట తాలూకా కాంగ్రెసు నాయకులు, శ్రీ [illegible], డాక్టరు శర్మ, శ్రీ [illegible] గార్లు కృషి చేస్తున్నారు.

ప్రొద్దుటూరు చెయిర్మన్‌పై విశ్వాస రాహిత్య తీర్మానం

హెచ్చు మంది కౌన్సిలర్లచే ఆమోదం

(ఏజన్సీ)

ప్రొద్దుటూరు, నవంబర్ 21—ప్రొద్దుటూరు మునిసిపల్ కౌన్సిలు ప్రత్యేక సమావేశములో చెయిర్మన్ శ్రీ పాణ్యం ఎర్ర మునిరెడ్డి గారిపై ప్రతిపాదించబడిన విశ్వాస రాహిత్య తీర్మానాన్ని 24 మంది సభ్యులలో 14 మంది సభ్యులు అనుకూలంగా వోటుచేశారు.

చెయిర్మన్‌పై విశ్వాస రాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చెయ్యవలసిందిగా 15 మంది కౌన్సిల్ సభ్యులు అక్టోబరు 25 వ తేదీన జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకు అందజేసిన అభ్యర్థన పత్రంపై, నేటి మధ్యాహ్నం కౌన్సిల్ హాలునందు సమావేశం జరుపబడింది.

సమావేశానికి జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ యస్. నత్తార్‌గారు అధ్యక్షత వహించారు. అభ్యర్థన పత్రంపై చేవ్రాలు చేసిన వారిపైకి జనాబ్ షేక్ హుస్సేనుసాహెబ్‌గారు మినహా తక్కిన పదునాలుగురు సభ్యులు హాజరయ్యారు. చెయిర్మన్ శ్రీ పాణ్యం ఎర్ర మునిరెడ్డిగారు కూడా సమావేశానికి వచ్చారు. తక్కిన తొమ్మిదిమంది సభ్యులు సమావేశానికి హాజరు కాలేదు.

కౌన్సిల్ కార్యక్రమాన్ని చూడ్డానికి వందలాదిగా ప్రజలు వచ్చారు. స్థానిక డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ యం. భీమశంకరంగారు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు గావించారు.

కౌన్సిలర్లు కానటువంటివారు వోటింగులో పాల్గొనడములో గల సాధక బాధకములను—మునిసిపాలిటీ చట్టము 314 సెక్షను ననుసరించి—సభాధ్యక్షులు సభ్యులకు విశద పరచారు.

తీర్మానంపై చర్చ జరగలేదు. తీర్మానం వోటింగుకు పెట్టగా 14 మంది సభ్యులు మాత్రము అనుకూలంగా వోటు చేశారు. తదుపరి అధ్యక్షులు వోటింగు వివరములను ప్రభుత్వమునకు తెలియజేయగలమని, ప్రభుత్వం యిందుపై వుత్తర్వులను జారీచేయగలదని సభ్యులకు తెలియజేసింది.

సదరు కౌన్సిల్ నిర్ణీత సంఖ్య 24 ఇందులో అయిదింట మూడు భాగాలు తీర్మానమునకు అనుకూలంగా వోటు చేసినచో, తీర్మానం ఆమోదించబడినట్టు.

శ్రీ కోలవెన్ను పరబ్రహ్మతీర్థులు కాలధర్మం

తెనాలి, నవంబర్ 22—తెనాలి వాస్తవ్యులు, సుప్రసిద్ధ కవులు, తత్త్వవేత్తలు అగు శ్రీ కోలవెన్ను పరబ్రహ్మతీర్థులవారు 21 వ తేదీ రాత్రి ఒంటిగంటకు తెనాలిలో పరమపదించారు. వీరి వయస్సు 74 సంవత్సరాలు. వీరువేమన పద్యముల శైలిలో దాదాపు వేయి పద్యాలు గల "జగచ్చిల్పము" అనుతత్త్వ గ్రంథమును వ్రాసి ఆంధ్రదేశంలో పలు ప్రాంతాలందు సన్మానం పొందారు.

తీర్థులుగారు ముప్పది సంవత్సరాలనుండి పెదరావూరు యలవర్తి ఆంజనేయ శాస్త్రి సంస్కృత పాఠశాలా పాలకవర్గానికి కార్యదర్శిగా నుండి యిటీవలనే తెనాలిలో సంస్కృత పాఠశాలకు స్థిరమగు వసతి భవనము నేర్పాటుచేసి పాఠశాలను నడుపుచు సంస్కృత భాషాభివృద్ధికి పాటుపడుచున్నారు.

వీరిభార్య, ఏకై కపుత్రిక జన్మరవున్నారు. పాఠశాలాభవనమునందే వీరు తమ దేహయాత్ర చాలించారు. వీరి పవిత్రాత్మకు శాంతి కలుగుగాక. వీరి కుటుంబానికి పాటశాలా పాలకవర్గ పక్షాన కొండూరు వీరరాఘవాచార్యులుగారు తమ సానుభూతిని తెలుపుచున్నారు.

"స్త్రీలు అభివృద్ధి ప్రణాళికలలో పాల్గొనాలి"

ఖమ్మంజిల్లా కలెక్టర్ ప్రబోధం

ఖమ్మంమెట్టు, [illegible] బ్లాక్ ప్రాజెక్టు [illegible] 21 వ తేదీని [illegible] గారి అధ్యక్షతన జరిగింది.

ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ పి. వి. [illegible]గారు [illegible] సాంఘిక అభివృద్ధి [illegible] కృషి [illegible] ప్రబోధించారు. [illegible] అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనుటకు ముందుకు రావాలని[illegible] అందుకు ప్రత్యేక కృషి [illegible] శ్రమల ద్వారా ఆదాయమును [illegible] కాలం ఉండదు, అధికారులు, [illegible] సమిష్టి [illegible] టకు సహాయపడాలని శ్రీ జేమ్స్‌గారు విజ్ఞప్తి చేశారు.

స్థానిక యం. యల్. ఏ. శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావుగారు ప్రణాళికా విజయానికి సూచనలు చేస్తూ ప్రణాళికలవలన కలుగగల లాభాలు తెలియజేశారు.

శ్రీమతి కె. అన్నపూర్ణమ్మగారు సమితి ఉపాధ్యక్షురాలుగా ఎన్నుకొనబడినారు. పాలేరు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ టి. వి. రత్నాకరరావుగారు ఆదాయ వ్యయ అంచనాలను ప్రతిపాదించగా ఏకగ్రీవంగా అంగీకరించబడింది.

సమావేశం తేనీటి విందుతో ముగిసింది.

తెనాలి హైస్కూలులో ఓపెన్‌ఎయిర్ థియేటర్

శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారిచే ప్రారంభోత్సవం

తెనాలి, నవంబర్ 23—తెనాలి మున్సిపల్ బాలుర హైస్కూల్ ఆవరణలో నూతనంగా నిర్మింపబడిన "నాగ కళా మందిర్" అనే మున్సిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌కు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య (యం. యల్. ఏ.) గారు యిటీవల ప్రారంభోత్సవం చేశారు.

హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ లక్కరాజు ముక్తేశ్వరరావుగారు జాతీయ పతాకారోహణము గావించి సభకు అధ్యక్షత వహించారు.

తెనాలి మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ పి. నాగభూషణం నాయుడుగాలరు థియేటర్ నిర్మాణం గురించి నివేదిక చదివారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీ వెంకట్రామయ్యగారికి స్వాగత పత్రాలు సమర్పించారు.

శ్రీ వెంకట్రామయ్యగారు తమ సమాధానంలో శ్రీ నాగభూషణం నాయుడుగారి సేవను, ప్రశంసించారు. తెనాలి పట్టణ స్థాయికి తగు నాటకశాల నిర్మాణానికి ప్రభుత్వం ఋణ మివ్వడానికి అంగీకరించినదనిచెప్పి ప్రజలు గూడా సహకరించవలెనని కోరారు.

తెనాలి మున్సిపల్ బాలికల హైస్కూల్‌ను ప్రభుత్వం తీసికొని నడుపుటకు కృషి చేస్తున్నారు. శ్రీ చంద్రమౌళి సత్యనారాయణగారు ప్రసంగించిన తర్వాత శ్రీనాగభూషణం నాయుడుగారు వందన సమర్పణ గావించారు. ఉపాధ్యాయులు తేనేటి విందు చేశారు.

శ్రీ శొణ్ఠమూరి నాగయ్యగారు పేదలకు అన్నదానం చేశారు.

ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక్ సంఘ కార్యదర్శి శ్రీ పొటుకూరి నరసింహారావుగారు ఢిల్లీలో హరిజన సేవా సంఘ సమావేశంలో హాజరయి నప్పుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను దర్శించి వినయాశ్రమం రజతోత్సవానికి వారి నాహ్వానించి కార్యక్రమం నిర్ణయించగలరని తెలుస్తున్నది.

'విద్యార్థుల పాఠ్య ప్రణాళికలో మార్పు అవసరం'

రాజమండ్రి సదస్సు సూచన

రాజమహేంద్రవరం, నవంబర్ 22—రాజమండ్రి ప్రభుత్వ ట్రెయినింగ్ కళాశాలకు అనుబంధంగానున్న విస్తృత సేవా విభాగం వారి ఆధ్వర్యాన విజ్ఞాన, సాంఘిక శాస్త్ర విద్యలలో విద్యార్థుల అభివృద్ధిని తెలుసుకొనే విషయంపై 14 నుండి 17 వరకూ ఒక ప్రత్యేక సదస్సు జరిగింది.

తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలోని 44 [illegible] పాఠశాలలనుండి వచ్చిన 44 మంది ఉపాధ్యాయులు యిందులో పాల్గొన్నారు.

కళాశాల అధ్యక్షులు శ్రీ కె. వి. పున్నయ్యగారు ప్రారంభిస్తూ మరెన్నో విధాలుగా విద్యార్థులలో [illegible] వాటిని విద్యార్థులతో వ్యాపింపచేయుటకు ఆవేదన ప్రకటించారు.

శ్రీ అబ్దుల్ ఖయ్యూమ్‌గారు కూడా విద్యా విషయిక పరిశోధకరణాలను నిర్మించే పద్ధతులను గురించి మాట్లాడారు. ప్రస్తుత విద్యావిధానంలో క్రింది మార్పులు రావాలని సదస్సులో పాల్గొన్న ప్రతినిధులు నిర్ణయించారు.

"పాఠ్య ప్రణాళిక అంశాలలోను,విస్తృతంలోనూ మార్పులు రావాలి. తరగతి సంఖ్య 30కి మించరాదు. ప్రశ్న పత్రాలలో ప్రామాణికమైన పరిభాష వాడబడేటట్లు శ్రద్ధ తీసుకోవాలి. ప్రతి పాఠశాలలోనూ తగిన వసతి, పుస్తక గ్రంథాలయం, అనువైన లేబరేటరీ అవసరమైన బోధనోపకరణాలు వుండాలి ఉపాధ్యాయుల సాంఘిక స్థానం, ఆర్థిక పరిస్థితులు మెరుగు పరచాలి."

పెంటపాడులో పోస్టుబేసిక్ స్కూలు వార్షికోత్సవం

తాడేపల్లిగూడెం, నవంబర్ 21—పెంటపాడు ప్రభుత్వ పోస్టు బేసిక్ పాఠశాల ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో గోదావరి సర్కిల్ బేసిక్ విద్యాశాఖాధికారి శ్రీ డి. రామమూర్తిగారు పతాకోత్సవం చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలో పోస్టు బేసిక్ విద్యాదశలను వివరిస్తూ ఈ విషయంలో బీహార్ రాష్ట్రం ముందంజ వేస్తున్నదన్నారు.

పెంటపాడు ప్రభుత్వ బేసిక్ ట్రెయినింగ్ స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ పి హెచ్ లక్ష్మీకాంతంగారు వస్తు ప్రదర్శనశాలకు ప్రారంభోత్సవం చేశారు. ఇందు పాఠశాలలో బోధింపబడుతున్న మూడు ప్రధాన పరిశ్రమలకు మూడు ఉప పరిశ్రమలకు సంబంధించిన గ్రాఫులు, పటాలు, వస్తువులు ప్రదర్శింపబడినవి. "నవీన వాణి" పాఠశాల మాసపత్రిక కూడ ప్రారంభింపబడింది.

రాత్రి బహిరంగ సభ పోస్టు గ్రాడ్యుయేట్ బేసిక్ ట్రెయినింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ డి వెంకటస్వామిగారి అధ్యక్షతను జరిగింది. బేసిక్ విద్యలో పోస్టు బేసిక్ దశ ముఖ్యమైనదని పాఠశాల కృషి త్వరలోనే ఫలించి అభివృద్ధికి రాగలదని శ్రీయుతులు యస్. గోపాలస్వామి, ఇ. రంగాచార్యులు, జి. మల్లికార్జునరావు గార్లు, తదితరులు వుపన్యసించారు.

పాఠశాల విద్యార్థుల విచిత్ర వేషాలు నాటక ప్రదర్శనల అనంతరం బేసిక్ స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. వెంకటరత్నంగారు వందన సమర్పణ గావించారు.

* * * *

పిప్పర గ్రామంలో సుప్రసిద్ధ జాతీయవాదులు శ్రీ యిందుకూరి సుబ్బరాజుగారి షష్టిపూర్తి వుత్సవం జరిగింది. ఈ సందర్భాన జరిగిన సభకు శ్రీ మద్ది సుదర్శనంగారు అధ్యక్షత వహించారు. శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు (యం. యల్. సి.) గారు సభ్యులకు అల్పాహార విందు గావించారు. శ్రీ తుమ్మలపల్లి ఎత్యనారాయణమూర్తిగారు మొదలైనవారు శ్రీ సుబ్బరాజుగారి గుణగణాలను ప్రశంసిస్తూ వుపన్యసించారు.



పత్రికల పేజీలను బట్టి దర నిర్ణయం

వేజ్ కమిటీ నివేదికకై ప్రభుత్వం నిరీక్షణ

న్యూఢిల్లీ, నవంబర్ 27—పత్రికల పేజీలను బట్టి ధరను నిర్ణయించే షెడ్యూల్‌ను తయారు చేయడానికి దేనిని ప్రాతిపదికగా పరిగణించవచ్చునో నిర్ణయించడానికై వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల నిర్ణయానికై నియమించబడిన వేజ్ కమిటీ నివేదిక కోసం ఇండియా ప్రభుత్వం ఎదురు చూస్తున్నదని సమాచారం, బ్రాడ్‌కాస్టింగ్ శాఖల మంత్రి డాక్టర్ కేస్కర్ నేడు రాజ్య సభలో ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

వేజ్ కమిటీ నివేదిక ఈ సంవత్సరానికి (డిసెంబరు నెలాఖరుకు) రాగలదని భావించబడుతున్నట్టు కూడా డాక్టర్ కేస్కర్ ఈ సందర్భంలో వివరించారు.

వేజ్ కమిటీ నివేదిక ఫలితంగా వార్తా పత్రికలపై ఆర్థికంగా అదనపు భారం పడవచ్చునని, అందుచేత పత్రికలను పేజీలను బట్టి ధరను నిర్ణయించే షెడ్యూల్‌ను తయారు చేసేటప్పుడు ఆ సంగతిని కూడా పరిశీలించవలసి వుంటుందని సమాచార శాఖా మంత్రి అన్నారు.

శ్రీ దేవగిరికర్ ఒక ప్రశ్న అడుగుతూ, అసలు ఈ సమస్యను ఇంతటితో వదలి వేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందా అని అడిగి, అలా అయితే, ఆ సంగతి ముందుగా ప్రకటించడం మంచిది కాదా అన్నారు.

అందుకు మంత్రి సమాధానం చెబుతూ అలాంటి అభిప్రాయ మేదీ లేనే లేదన్నారు.

ఇంతకు ముందు శ్రీ అమలోక్‌చంద్ ప్రశ్నకు సమాచార శాఖా పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ జి. రాజగోపాలన్ సమాధానమిస్తూ ఈ విషయాన్ని ఇంకా ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

ఎంతకాలంనుంచి ఈ సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, తుది నిర్ణయానికి రావడానికి ఇంకెన్ని సంవత్సరాలు ప్రభుత్వం పరిశీలన జరపవలసివున్నదని తిరిగి శ్రీ అమలోక్‌చంద్ అడిగారు. అందుకు సమాచార శాఖా మంత్రి డాక్టర్ కేస్కర్ జవాబు చెబుతూ, పత్రికల పేజీల బట్టి ధరలను నిర్ణయించే షెడ్యూల్‌ను తయారు చేయడానికి ప్రభుత్వానికి అధికార మివ్వబడింది. అయితే ఇందుకు గడువు అనేది నిర్ణయించబడలేదని చెప్పి, తగిన అదను వచ్చిందను కొన్నప్పుడు ఆ సంగతి ప్రభుత్వం పరిశీలించగలదని కూడా అన్నారు.

శ్రీ జి. రామిరెడ్డిగారి మృతికి కర్నూలులో సంతాప సభ

కర్నూలు, నవంబర్ 26—కర్నూలు జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో శ్రీ పెండి రామయ్యగారి అధ్యక్షతను జరిగిన సమావేశంలో శాసన సభ్యులు శ్రీ జి. రామిరెడ్డిగారి మృతి పట్ల సానుభూతి ప్రకటిస్తూ పలువురు ప్రసంగించారు.

శ్రీ జి. రామిరెడ్డిగారు జిల్లాలో చేసిన కృషిని కొనియాడుతూ, వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ వారి ఆత్మశాంతికి ప్రార్థన చెయ్యాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

శ్రీ జి. రామిరెడ్డిగారి జీవితాన్ని గురించి పలువురు మాట్లాడారు.



పేగుల బాధలకు ఇది రూఢిగా గుణమిచ్చియున్నది. వైద్యులచే సిఫారసు చేయబడినది. భోజనానంతరం ఒక టీ చెంచాడు నీళ్లలో వేసిపుచ్చుకొనిన బాధలను ఉపశమింప జేయును.

పాదముల గజ్జి
3 రోజుల్లో నయమగును

మీకు వేళ్ళమధ్య తీవ్రంగా మీ పాదములకు గజ్జి, దురద, మంట అధికంగా వున్నదా? చర్మము పగిలి, బొబ్బలు లేచి, నెత్తురు కారుతుంటుందా? ఈ చర్మవ్యాధులకు నిజమైన కారణము శుభ్రత లేని అథ్లెట్ పాదాలు, రింగ్ వార్మ్, ధోబీగజ్జి మున్నగువాటిని ప్రబలించుతూ వ్యాపింపజేయు ఒక విధమైన క్రిమిజాతి. ఆ క్రిములను సంహరించినగాని యీ బాధలు తొలగవు. క్రొత్తగా కనిపెట్టబడిన నిక్సోడెర్మ్ (NIXODERM) అనే మందు 7 నిమిషములలో గజ్జిని ఆపును. 24 గంటలలో క్రిములను చంపును. 3 రోజులలో తిరిగి చర్మమును మామూలుగా బాగుపరచును. నిక్సోడెర్మ్ (NIXODERM) అమోఘంగా పనిచేయును. పాదములమీద గజ్జి లేకాక అది శరీరంమీది మొండిరకం ఎగ్జిమా, మొటిమలు, అక్నె, బొబ్బలు, కాయలు మున్నగువాటినికూడా కుదుర్చును. లేనిచో ఖాళీ అట్టపెట్టె పంపిన యెడల డబ్బు వాపసుచేయబడును. నేడు (NIXODERM) తెచ్చుకొని చర్మవ్యాధిని [illegible]

Nixoderm
నిక్సోడెర్మ్ [illegible]

భూవసతి గరిష్ఠ ప్రమాణ నిర్ణయం

1961 నాటికి పూర్తికావాలని రాష్ట్రాలకు ఎ. ఐ. సి. సి. ఉపసంఘం సూచన

వివాదగ్రస్తంగాని భూస్వామ్య సంస్కరణలు వచ్చేమార్చిలోగా అమలు జరపాలని సిఫారసు

న్యూఢిల్లీ, నవంబర్ 27—

ప్రస్తుతం వున్న కమతాలకు గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించడానికేమి, అలా నిర్ణయించబడిన గరిష్ఠ ప్రమాణానికి మించి అదనంగా తేలిన భూమిని స్వాధీనపరచుకొని భూమిలేనివారికి దానిని పంచిపెట్టడానికేమి 1961 తుది గడువుగా నిర్ణయించబడింది.

ఈ గడువులోగా రాష్ట్ర ప్రభుత్వాలు భూవసతి గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించి, అదనపు భూములను పంచిపెట్టాలని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ నియమించిన వ్యవసాయోత్పత్తుల పరిశీలన ఉపసంఘం సిఫారసు చేసింది. ఈ కమిటీ సిఫారసులు నేడు ప్రకటించబడినవి.

భూ కామందులకు, భూమి లేని నిరుపేదలకు కూడా సంబంధించిన ఈ సమస్యపై అనిశ్చిత వాతావరణాన్ని త్వర త్వరగా తొలగించడం అవసరమని వివరిస్తూ భూస్వామ్య సంస్కరణలలో అంతగా వివాదగ్రస్తం గాని అంశాలను 1959 మార్చి లోగా అమలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఈ కమిటీ కోరింది.

మధ్య దళారీలను తొలగించడం, కౌలుదారులకు భూస్వామ్యపు హక్కులు చేకూర్చడం, జిరాయితీ హక్కులను చేకూర్చడం, పంటలను కౌలుదారు, భూస్వామి పంచుకొనేటట్లు చేయడం, ఉత్తరోత్తరా కమతాలకు గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించడం — ఇవి వివాదగ్రస్తంగాని సమస్యలుగా కమిటీ ఉదహరించింది.

పట్టణ ప్రజల ఆదాయాలకు గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించాలని కూడా కమిటీ సూచించింది. అయితే దానికి గడువును మాత్రం కమిటీ నిర్ణయించలేదు. ప్రభుత్వం తలపెట్టిన సాంఘిక న్యాయం గ్రామీణ ప్రజలకు మాత్రమే పరిమితమై వున్నదన్న అభిప్రాయం కలుగకుండా చేయడానికి ఇది అవసరమని కూడా కమిటీ అభిప్రాయపడింది.

ఆహార ధాన్యాలకు కళ్లం దగ్గర ధరలను చాలా ముందుగానే నిర్ణయించాలని, విత్తులు చల్లకముందే ఆ ఏటి పంటలకు ధరలను నిర్ణయించడం మంచిదని, అవసరాన్ని బట్టి సరాసరి రైతుల వద్ద నుంచి ప్రభుత్వమే ధాన్యాలను ఖరీదు చేయడం మంచిదని కూడా కమిటీ సిఫారసు చేసింది.

ఈ నెలారంభంలో కమిటీ అనేకసార్లు సమావేశమై చర్చలు జరిపింది. ప్రతి ఎకరాకు రాలుబడిని పెంచడం, సహకారోద్యమాన్ని పటిష్ఠం చేయడం మున్నగు సమస్యలను గురించిన సలహాలు కూడా ఈ నివేదికలో కలవు. సహకార వ్యవసాయాన్ని వృద్ధి చేయడానికి కమిటీ చేసిన సూచనలలో కౌలుదార్ల సహకార సంఘాలను, సమిష్టి వ్యవసాయ సహకార సంఘాలను నెలకొల్పాలని సూచించింది.

కాంగ్రెసు ప్రస్తుతం అధికారంలో వున్న రాష్ట్రాల ముఖ్య మంత్రులకు, ప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్ష, కార్యదర్శులకు ఈ నివేదికను కమిటీ పంపి, దానిపై వారి అభిప్రాయాలను కోరింది.

నివేదికపై రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని, ప్రదేశ్ కాంగ్రెసు కార్యకర్తల వైఖరిని గురించి చర్చించడానికి డిసెంబరు 11, 12 తేదీలలో ఢిల్లీలో సమావేశం కానున్నది. ఆ తరువాత నాగపూర్‌లో జనవరిలో జరగనున్న ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీకి ఉపసంఘం నివేదికను తయారుచేసి సమర్పించగలదు.

ఈ ఉపసంఘానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేబర్ చైర్మన్. సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్, సి. సుబ్రహ్మణ్యం, యస్. నిజలింగప్ప, గుల్జారీలాల్ నందా ప్రభృతులు ఈ కమిటీలో సభ్యులు.

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ మన్నారాయణ్ కూడా ఈ కమిటీ సమావేశాలకు హాజరైనారు.

రాజ్యసభలో ప్రశ్న

న్యూఢిల్లీ, నవంబర్ 27—భూవసతి గరిష్ఠ ప్రమాణం నిర్ణయం విషయంలో ప్లానింగ్ కమిషన్ రూపొందించిన విధానాన్ని మార్చే ఉద్దేశం ఎంతమాత్రం లేదని ప్లానింగ్ శాఖ డిప్యూటీ మంత్రి నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

భూవసతికి గరిష్ఠ ప్రమాణం నిర్ణయించడానికి మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వ్యతిరేకి అని ఒక కమ్యూనిస్టు సభ్యుడు ఆరోపించగా, దానిని డిప్యూటీ ప్లానింగ్ మంత్రి ఖండించారు.

ఈ విషయమై మద్రాసు ఆర్థిక మంత్రితో కలిసి తను చర్చించినానని కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు చేసిన ఆరోపణకు ఎంతమాత్రం ఆధారము లేదని కూడా ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వంలోను, రాష్ట్ర ప్రభుత్వాలలోను వున్న ముఖ్యులైన వారు భూవసతికి గరిష్ఠ ప్రమాణం నిర్ణయించడానికి కేమి, అదనంగా మిగిలిన భూమిని పంచిపెట్టడానికేమి ప్రతికూలురన్న ఆరోపణను కూడా ఆయన ఖండించారు.

రైళ్లు వచ్చే వేళల మార్పు

మద్రాసు, నవంబర్ 27— మద్రాసు సెంట్రల్ స్టేషన్‌కు వచ్చే కొన్ని రైళ్ల వేళలు మార్చబడినవి.

ఇకనుంచి బొంబాయి మెయిల్ ఉదయం 7–20 గంటలకు, సోమ, గురువారాలలో బొంబాయి జనతా ఎక్స్‌ప్రెస్ సాయంత్రం 5–40 గంటలకు, రాయచూర్ ప్యాసింజర్ సాయంత్రం 6–20 గంటలకు, బొంబాయి ఎక్స్‌ప్రెస్ రాత్రి 8–20 గంటలకు సెంట్రల్ స్టేషన్ చేరగలవు.

రష్యాపై విమర్శలకు ప్రతిపక్ష నాయకుని ఆగ్రహం

హైదరాబాద్, నవంబర్ 27— ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నేడు ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య, ముఖ్య మంత్రి శ్రీ ఎన్. సంజీవ రెడ్డిగార్ల మధ్య తీవ్రమైన వాగ్వివాదం జరిగింది.

విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులపై జరిగిన [illegible] రష్యాలో పాఠశాలలపై [illegible] చేశారు.

శ్రీ సుందరయ్య గారు ఆగ్రహంతో తన సీటులోనుంచి ముందుకు వురికి "అది నిజం కాదు. విద్యా మంత్రి దానిని నిరూపించగలరా?" అని అన్నారు.

అంతట ముఖ్య మంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు జోక్యం కలిగించుకొని ఇలా అన్నారు :—

"ప్రతిపక్షం సభ్యులు తమ ప్రసంగాలలో విదేశాల గురించి ప్రస్తావించినప్పుడు మేము (ప్రభుత్వ పక్షం) రష్యా గురించి ఎందుకు మాట్లాడకూడదో కారణం కనిపించడం లేదు. చర్చ జరిగిన సందర్భంలో కమ్యూనిస్టు సభ్యులు బ్రిటిష్, తదితర విశ్వవిద్యాలయాల గురించి స్వేచ్ఛగా మాట్లాడారు. రష్యాలోని పాఠశాలల గురించి విద్యా మంత్రి చేసిన ప్రస్తావనకు ప్రతిపక్షం సభ్యులు ఆక్షేపించడం ఎందుకు?"

శ్రీ సుందరయ్యగారు ఉద్రేకంతో "అది కేవలం నిందారోపణ. కావున మేము ఆక్షేపించాము" అని అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి :

రష్యా గురించి కమ్యూనిస్టులు చెప్పినదే నిజమని శ్రీ సుందరయ్యగారు ఎందుకు భావించాలో తెలియడం లేదు.

అంతట ముఖ్య మంత్రి ప్రత్యుత్తరంపై సభలో ప్రారంభమైన కలకలంలో శ్రీ సుందరయ్యగారి సమాధానం వినిపించలేదు.

న్యూఢిల్లీ, నవంబర్ 25—కేరళలో శాంతి భద్రతల పరిస్థితి సంతృప్తికరంగా లేదనే వార్తలు అతిశయోక్తులలో కూడుకొన్నవని, అయితే భద్రత లేదనే భావం ఒకటి అక్కడ కన్పించిందని కేరళలో పర్యటించి వచ్చిన శ్రీ ఏ. డి. ఎస్. మణి ఇక్కడ ప్రపంచ వ్యవహారాల సమితి భారతీయశాఖ ఆధ్వర్యాన జరిగిన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

కేరళ ప్రభుత్వం పని చెయ్యడానికి అవకాశాలు యివ్వాలని, ప్రతిపక్షాలు ప్రజాస్వామిక సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రభుత్వ చర్యలను సహించాలని "హితవాద" సంపాదకుడు హితవు చెప్పారు.

కార్మికులకు నష్ట పరిహారం

చట్టం సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 27—కార్మికుల నష్ట పరిహారం చెల్లింపు చట్టం సవరణ బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది.

నిన్న సమావేశం పూర్తి అయ్యేటప్పుడు చర్చకు సమాధాన మిస్తున్న కార్మిక శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఆబిద్ ఆలీ ఆ సమాధానాన్ని కొనసాగిస్తూ చట్టాన్ని వచ్చే సమావేశంలో సవరించేటప్పుడు సభ్యులు చేసిన సూచన లన్నింటినీ ఆ సవరణ బిల్లులో చేర్చడానికి ప్రభుత్వం ప్రయత్నించగలదని హామీ నిచ్చారు. సవరణ బిల్లును జాయింట్ సెలెక్టు కమిటీకి పంపించాలని సూచిస్తూ డాక్టర్ ఆర్. బి. గౌర్ (కమ్యూనిస్టు — ఆంధ్ర) ప్రతిపాదించిన సవరణను సభవారి సమ్మతితో ఉపసంహరించుకున్నారు.

ఆ తరువాత సవరణ బిల్లును క్లాజువారీగా రాజ్యసభ ఆమోదించింది.

తర్వాత శ్రీ గౌర్ ప్రతిపాదించిన అనేక సవరణలను రాజ్యసభ త్రోసిపుచ్చి, సవరణ బిల్లును యథాతథంగా ఆమోదించింది.

కరీంగంజ్ సరిహద్దులో మరల పాకిస్తానీలచే కందకాల త్రవ్వకం

—బంకర్ల నిర్మాణం కూడా

కరీమ్‌గంజ్, నవంబర్ 27—కరీమ్‌గంజ్ సరిహద్దులోని పాకిస్తాన్ ప్రాంతాలలో పాకిస్తానీ సైనికులు కందకాలు త్రవ్వుతున్నారని, బంకర్లు (స్థావరాలు) కడుతున్నారని అధికార వర్గాలవారు తెలుపుతున్నారు.

లోగడ తవ్విన కందకాలు, బంకర్లు ఇవి వరద [illegible] జరుగుతున్నాయని కూడా ఆయన అన్నాడు.

గడచిన ఆగస్టు 6 వ తేదీ తమ ఆక్రమణలో వున్న టూకేర్‌గ్రామ్‌లోను పాకిస్తానీలు కాల్పులు సాగిస్తున్నారని తెలుస్తున్నది.

పాకిస్తానీల ప్రవర్తనపట్ల తీవ్ర నిరసన

సిల్హట్, నవంబర్ 27—కుషియారా నదిలో చట్ట సమ్మతంగా చేపలు పడుతున్న ఇండియా పౌరులను బలవంతంగా పాకిస్తానీ సైనికులు మోసుకొని పోయినందుకు కచార్ (ఇండియా) జిల్లా కలెక్టర్ సిల్హట్ (తూర్పు పాకిస్తాన్) జిల్లా కలెక్టరకు తీవ్ర నిరసన తెలిపాడు.

ఈ కిరాతక కృత్యం గడచిన వారాంతంలో జరిగింది. కచార్ జిల్లా కలెక్టర్ ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో దీనిని ప్రస్తావించి పాకిస్తాన్ సైనికులు ఇండియా పౌరులైన చేపలవారిలో ఒకరిని, తను పరిస్థితిని వివరించడానికి కూడా అవకాశ మివ్వక నిర్దయగా కొట్టారని, తక్కినవారి వలలు పడవలు స్వాధీనం చేసుకొని, బలవంతంగా వారిని వెంటపెట్టుకొని పోయారని ఆయన అన్నాడు.

మార్చిలో లా అమలు కాకముందు అప్పుడు, పాకిస్తాన్‌కు జరిగిన ఒడంబడిక ప్రకారం కుషియారా నది ఉభయ రిపబ్లిక్‌లకు చెందిన చేపలుపట్టే ప్రాంతంగా నిర్ణయించబడిందని అన్నాడు.

డాక్టర్ రాయ్‌తో జియాఉద్దీన్ చర్చ

కలకత్తా, నవంబర్ 27—ఇండియాలో పాకిస్తాన్ హై కమీషనర్ మియా జియాఉద్దీన్ నేడు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్‌తో రాష్ట్ర ప్రభుత్వం సెక్రటేరియట్‌లో తూర్పు పాకిస్తాన్, పశ్చిమ బెంగాల్‌ల మధ్య సరిహద్దు వ్యాపారాన్ని పునరుద్ధరించే అవకాశాన్ని గురించి చర్చలు జరిపాడు.

తర్వాత జియాఉద్దీన్ వెలుపలి [illegible] వున్న పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ, చర్చలు ఉభయ పక్షాలకు సహాయకరంగా వున్నవని అన్నాడు.

కలకత్తాలోని మైదానంలో 50 వేల రూపాయల ఖర్చుతో నేతాజీ సుభాస్ చంద్ర బోస్ కాంస్య విగ్రహాన్ని తయారు చేయించి ప్రతిష్ఠించే విషయమై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఇండో-పాక్ వివాదాల శాంతియుతపరిష్కారం

నార్వే ప్రధాని ఆశాభావం

కరాచి, నవంబర్ 27—ఇక్కడికి వచ్చిన నార్వేజియన్ ప్రధాని శ్రీ గెర్హార్డ్‌సన్ నేడు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ముచ్చటిస్తూ, అంతర్జాతీయ రంగంలోని అభిప్రాయ భేదాలు చర్చలతో పరిష్కారం చేసుకోవా లనేది తన విశ్వాసమని అన్నాడు.

నూతన పాకిస్తాన్ ప్రభుత్వంపై ప్రజలందరికీ విశ్వాసం కలదని తను విశ్వసిస్తున్నానని, ప్రజల స్థితిగతులను చక్కబరచడానికి శాయశక్తులా కృషి చేయగలదని కూడా నమ్ముతున్నానని అన్నాడు.

నార్వేజియన్ విదేశాంగ శాఖా మంత్రి శ్రీ హాల్వార్డ్‌లాంజ్ ప్రశ్నలకు సమాధానం చెబుతూ కాశ్మీర్ సమస్య, సింధు జలాల సమస్య శాంతియుతమైన సంప్రతింపుల ద్వారా పరిష్కరించబడుతాయని తమ ప్రధాని భావిస్తున్నాడని అన్నాడు.

అగ్ని ప్రమాదంలో 13 ఇళ్లు నష్టం; ఒకదూడ చావు

అక్కులుపేటలో

వేణమ్మపేట, నవంబర్ 25—ఇక్కడికి ఒక ఫర్లాంగు దూరంలోనున్న అక్కులుపేట గ్రామంలో మొన్న అగ్నిప్రమాదం జరిగింది. 13 పూరిళ్లు పూర్తిగా తగులబడిపోయినవి. సుమారు 50 రూపాయలకు పైగా ఖరీదుచేసే దూడ మంటలలో చిక్కుకొని మరణించింది. నష్టంమొత్తం వేల రూపాయలకు పైగా ఉంటుందని అంచనా వేయబడింది. శ్రీకాకుళంలోని అగ్నిమాపక దళం వారికి ఫోను చేయగా వారు వెంటనే వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు.

తమ స్వగ్రామంలో అగ్ని ప్రమాదం కలిగిందనే వార్త వినగానే శ్రీ బొడ్డేపల్లి రాజగోపాలరావుగారు (యం.పి.) ఆముదాలవలస పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ బి. నారాయణమూర్తిగారు హుటాహుటిని ఆముదాలవలస నుంచి వచ్చి, అగ్ని బాధితులకు సానుభూతి తెలియజేశారు.

హరిదాస్ ముంద్రాను బెయిలు మీద విడుదల చేయవలసిందిగా అలహాబాద్ హైకోర్టులోని అప్పీలు బెంచికి ముంద్రా తరపు న్యాయవాది ఒక పిటిషన్‌ను గురువారంనాడు పెట్టుకోగా, విచారణ శుక్రవారంనాటికి వాయిదావేయబడింది.

ఇండియాలో వ్యవసాయోత్పత్తి పెరుగుదల

డాక్టర్ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ వివరణ

ఉజ్జయిని, నవంబర్ 26— స్వాతంత్ర్యం సిద్ధించి నప్పటినుంచి ఇండియాలో వ్యవసాయోత్పత్తి నాటికి 30 శాతం పెరిగిందని కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి డాక్టర్ పంజాబ్ రావ్ దేశ్‌ముఖ్ నేడు వ్యాఖ్యానించారు.

ఉజ్జయిని జిల్లా కృషిక్ సమాజ్ ఏర్పాటు చేసిన కిసాన్ మహాసభను డాక్టర్ దేశ్‌ముఖ్ ప్రారంభోత్సవం చేయుస్తూ వ్యవసాయ రంగంలో స్వాతంత్ర్య సిద్ధి నప్పటినుంచి పదేళ్లలో సాధించిన అభ్యుదయం ప్రశంసనీయమైనది కాదని, అయితే, తర్వాతి పదేళ్లలో ఈ కొరత చాలావరకు భర్తీ చెయ్యబడిందని అన్నారు.

"ప్రపంచంలో కెల్లా ఇండియాలోనే కర్షకుల పరిస్థితి మహా నికృష్టమైనది. భారత కర్షకులకు ప్రభుత్వం నుంచిగాని, ఇతర సంస్థలనుంచి గాని సహాయం సాధించే సంస్థలు లేవు" అని ఆయన వక్కాణించారు.

ఇండియాలో వ్యవసాయోత్పత్తి తగ్గిపోతున్న ఆరోపణలను ఆయన ఖండించారు. సేద్య అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలుపరచలేక పోవడం ఈ తగ్గుదలకు కారణమన్న ఆరోపణ కూడా నిజం కాదని అన్నారు.

ఇతర దేశాలలో వలె నిరంకుశ విధానాలను అవలంబించే ఉద్దేశం ఇండియాకు లేదని ఆయన విశదం చేశారు.

కిర్లంపూడి చక్కెర మిల్లు కార్మికుల వివాదం

కన్సిలియేషన్ ఆఫీసర్‌కు పంపబడిందట

రాజమహేంద్రవరం, నవంబర్ 25—కిర్లంపూడి పంచదారమిల్లు వర్కర్ల యూనియన్‌కు యజమానులకు మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదం రాజమండ్రి కన్సిలియేషన్ ఆఫీసర్ వద్దకు పరిష్కారానికి వచ్చింది.

యూనియన్ అధ్యక్షుడు శ్రీ యం. భావనాచారి గారు తమ ప్రకటనలో ప్రస్తుత మేనేజిమెంటువారు బీహారీ, ఆంధ్ర పనివారల మధ్య తేడా చూపుతున్నారనీ, మిలులు బీహారీలచే నిర్వహించబడడం దీనికి కారణమని చెపుతూ బీహారీ పనివానికి నెలకు 50 రూపాయలు జీతం ఇస్తున్నారనీ అలాగే బీహారీ ఫిట్టరుకు 135 రూపాయలు యివ్వగా ఆంధ్రా ఫిట్టర్‌కు 45 జీతం రూపాయలు యివ్వబడుతున్నదనీ అన్నారు.

తెలుగు పనివాడు పది రూపాయలు హెచ్చించమన్నా మేనేజిమెంటు అంగీకరించడం లేదనీ, దాని ఫలితంగా ఆ పనివాడు పని మానివేస్తే వంద రూపాయల జీతానికి బీహారీ పనివారిని తెప్పిస్తున్నారనీ కూడా చెప్పారు. బీహారీ వారికి యింటి అద్దె అలవెన్సు, ప్రయాణపు అలవెన్సులు వంటివి యివ్వబడుతున్నవనీ ఇక్కడి వారికి అవేవీ లేవనీ, ప్రమోషన్లలో కూడా పక్షపాతం చూపబడుతున్నదనీ అన్నారు.

రెడ్‌క్రాస్ సంస్థ సేవా కార్యక్రమం

వారోత్సవ సభలో వివరణ

రాజమహేంద్రవరం, నవంబర్ 21—రెడ్‌క్రాస్ వారోత్సవ సందర్భంలో యీ నెల 19 వ తేదీన రాజమండ్రి దానవాయి పేటలో శ్రీ క్రొవ్విడి లింగరాజుగారి అధ్యక్షతను సభ జరిగింది.

అధ్యక్షులు మాట్లాడుతూ విశ్వవ్యాప్తమైన రెడ్‌క్రాస్ సంస్థ జాతి, మత, కుల విచక్షణలకు అతీతమైన దని పేర్కొన్నారు. ఆచార్య దామెర్ల వెంకటారావుగారు ఉపన్యసిస్తూ ప్రపంచ శాంతి సౌభాగ్యాలు రెడ్‌క్రాస్ ఆశయమనీ, ఈ నాడు పది కోట్లమంది వరకూ ఈ సంస్థలో వున్నారనీ చెప్పారు.

ఇంకా రెడ్‌క్రాస్ ఆశయా దర్శాలను గురించి శ్రీయుతులు కె. విజయ కృష్ణన్, కొత్తపల్లి కృష్ణమూర్తి, షేక్ అమీర్ గార్లు ప్రసంగించారు.

కుమారి అల్లు శేషరత్నం వైలన్ వాయిద్యం, తర్వాత చిత్ర ప్రదర్శన జరిగింది. శ్రీ వి. సుభాషణంగారు అభినందనలు తెలిపారు.

రాజులపేటలో స్కూలు భవనానికి గ్రామస్థుల సహాయం

ఆకివీడు, నవంబర్ 20— కోళ్ళపర్రు గ్రామ శివారు రాజులపేటలో ఆకివీడు బ్లాక్ వారి ఆధ్వర్యాన ఎలిమెంటరీ పాఠశాలను ఆకివీడు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ కె. సింహాచలం గారు ప్రారంభోత్సవం చేశారు. పాఠశాలలో 48 బాల, బాలికలు చేరారు.

శ్రీ గోకరాజు రంగరాజుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరుపబడినది. సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజరు శ్రీ సూరంపూడిసర్వేశ్వరరావుగారు విద్యావశ్యకతను గూర్చి బోధించారు. బ్లాక్ తరపున ప్రారంభించిన పాఠశాలలు అయిదు అని ఆయన చెప్పారు.

శ్రీ [illegible] కృష్ణమూర్తి రాజుగారు విద్య—దాని ప్రాముఖ్యం గూర్చి ప్రసంగించారు.

పాఠశాల భవననిర్మాణానికి శ్రీ [illegible] అచ్యుత రామరాజుగారు పదిహేను సెంట్లు భూమి దాన మిచ్చారు. శ్రీ దాట్ల సత్యనారాయణరాజుగారు అయిదువందల రూపాయలు విరాళ మిచ్చారు. గ్రామస్థులు ఎకరానికి పది రూపాయలు చొప్పున చందా వేసుకొని రెండువేల అయిదువందల రూపాయలు విరాళ మిచ్చారు. పాఠశాల భవన నిర్మాణానికి గ్రామస్థులు ఒక కమిటీని ఏర్పాటు చేశారు.

ఇండియా ప్రభుత్వం విద్యా శాఖ కార్యదర్శి కె. జి. సయుదీన్ విజిటింగ్ ప్రొఫెసర్‌గా కొలంబోలోని యూనివర్సిటీచే ఆహ్వానింపబడినారు.

విపణి వీధి

సవరను రేటు

[illegible], నవంబర్ 28—

	రు. అ. పై.
సవరం స్టర్లింగ్	7[illegible]-0-0
కిట్కా బంగారం	11[illegible]-0-0
మెరుగు బంగారం	113-0-0
వెండి 100 తులాలు	192-4-0
వెండి తులం 1-కి	1-15-0

వేరుసెనగ గింజలు

(531 [illegible]) కొత్త [illegible] 106-00

మొత్తం [illegible] 1-[illegible]

ఎక్స్పోర్టు డ్యూటీ రు. 20/-

వేరుసెనగనూనె బజారు ధర —

3% ఎఫ్. ఎస్. ఎ. రెడీ ([illegible]) 320.00

ఆముదం 500 [illegible] రు 320.00

కొబ్బరినూనె 37½ [illegible]

ఎం. ఎస్. బ్రేండ్	42.00
ఆలెప్పీ బ్రేండ్	41.00

పంచదార

(సెల్ఫ్‌కాక్స్ అండ్ ఎక్స్‌ప్రెస్ డ్యూటీలో [illegible]) (2 ఐట్స్)

ఉయ్యూరు రు. 107.25

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 28—

	రు. అ. పై.
వెండి 100 తులాలు రెడీ	189-4-0
వెండి100 తులాలు ఫార్వర్డ్	190-4-0
బంగారు రెడీ	113-1-0
,, ఫార్వర్డ్	113-1-0
సవరను	72-12-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబర్ 28—

	రు. న.పై.
వెండి 100 తులాలు రెడీ	186-56
,, ,, ,, ఫార్వర్డ్	187-06
మైనూరు బంగారం రెడీ	114-75
సవరను	74-0

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, నవంబర్ 27—వేడు ప్రత్తి మార్కెట్ మూసివేయబడింది.

1958 నవంబర్ 29, శనివారం

విలంబనామ సంవత్సర

కార్తీక బహుళ తదియ

తదియ రా॥ 7–55 గంటలవరకు

ఆరుద్ర రా॥ 8–46 గంటలవరకు

వర్జ్యం : — —

మాధవ ఆయుర్వేదిక్ స్టోర్స్

క్షీరబలా 101 సార్లు ఆవర్తితము

[illegible]

[illegible]

[illegible] రోగనివారణము [illegible]

11. [illegible]—17

సాటిలేనిది

[illegible] శోభకు ఈ సాటిలేని [illegible] తప్పనిసరి

జూయల్

కాస్టర్ ఆయిల్

సువాసన తలనూనె



జుయల్ ఆఫ్ ఇండియా పర్ఫ్యూమ్ కం., ప్రైవేట్ లిమిటెడ్ కలకత్తా—34.



పంటలను చీడపీడలచే పాడుచేయ నీయకండి

అవి మీ పంటలను తిని జీవించును.
అది వరిపై తెల్లకంకి వేయునదియా?
పొగాకుపై లద్దె పురుగా?
ఆముదపు పంటపై దాసరి పురుగా?
ప్రత్తిపై కాయ పురుగా?
చెఱుకుపై దూదేకుల పురుగా?
మామిడిపై తేనెయంచు పురుగా?
లేక అది ఏమైనా కూరగాయల పురుగా?

మరి ఏమిటి?

పైనుదహరించిన కీటకములలో మీ ఫలసాయాన్ని ఏది నాశనము చెస్తున్నా వాటినుంచి పంటలను అవశ్యం సంరక్షించుకొని పంట దిగుబడిని హెచ్చింపుకొనేందుకు, ఈ రోజే వెళ్ళి అసాధారణ ఫలితానిచ్చే

ఎన్‌డ్రెక్సు 20
డీల్‌డ్రెక్సు 18
షెల్ కాప్పర్

SHELL

మరియు షెల్ కంపెనీవారి ఇతర వ్యవసాయ ఔషధములను సమీపమునందున్న "బర్మా-షెల్" రసాయన ఏజెంట్ల ద్వారా తెప్పించుకోండి.

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indian Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.

Regd. No. M. 4475.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి : 20 — సంచిక : 48
8 పేజీలు: వెల 13 నయాపైసలు
మద్రాసు: ఆదివారం
30-11-1958

ఆదివారం
THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
808236

టిబెట్‌లో ప్రాచీన మతం

ఖట్మండూ, నవంబర్ 28—పశ్చిమ నేపాల్ సరిహద్దులోని ధవళగిరి శిఖరారోహణకు వచ్చిన ఒక జపాను పర్వతారోహకులు టిబెట్-నేపాల్ సరిహద్దులోని కొన్ని గ్రామాలను తాము గత సెప్టెంబరులో సందర్శించినప్పుడు బౌద్ధమతానికి పూర్వం టిబెట్‌లో వున్న "పెన్" మతం ఇంకా ఆ గ్రామాలలో పాదుకొనివుండడం చూశామన్నారు. ఆయువ శతాబ్దంలో కాశ్మీర్, నేపాల్, చైనాల నుంచి టిబెట్‌కు బౌద్ధమతం వ్యాపించింది.

పాక్ ప్రెసిడెంట్ జనరల్ అయూబ్‌ఖాన్ వైఖరిలో మార్పు

ఇటీవలి ప్రకటనలలో సమాధాన వైఖరి కానవస్తున్నదని లోకసభలో ప్రధాని నెహ్రూ వివరణ

తూర్పు సరిహద్దులో పెద్ద ఎత్తున సైనిక సంచలనం జరగడంలేదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 29—నేడు లోకసభ ప్రశ్నోత్తరసమయంలో ఇండియాపై "జెహాద్" జరపాలని పాకిస్థాన్‌లో జరుగుతున్న ప్రచారంపై ప్రశ్నల వర్షం కురిసింది.

ప్రధాని నెహ్రూ శ్రీ హేమ బారువా ప్రశ్నకు సమాధానం చెబుతూ, "పాకిస్థాన్‌లో ఏమి జరుగుతుందో, ఏమి జరిగిందో చెప్పడం కష్టం. కాని, జనరల్ అయూబ్‌ఖాన్ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చిన తర్వాత చేసిన తక్కిన ప్రకటనలు అంతకన్న ఉద్రిక్తతలను తగ్గించేవిగా ఉన్నాయి" అని అన్నారు.

[illegible]

ఉస్మానియా యూనివర్సిటీ బిల్లు

అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, నవంబర్ 29—ఉస్మానియా యూనివర్సిటీ బిల్లును సెలెక్ట్ కమిటీ చేసిన సవరణలతో నేడు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆమోదించింది.

ఈ బిల్లుపై [illegible] తర్వాత నేడు అది ఆమోదించబడింది.

[illegible]

తెలంగాణాలో రెవిన్యూ సెటిల్‌మెంట్

ఇంకా 970 గ్రామాలలో జరగవలసివుందడు

హైదరాబాద్, నవంబర్ 29—తెలంగాణాలో 968 గ్రామాలలో రెవిన్యూ సెటిల్‌మెంటు జరిగింది, ఇంకా 970 గ్రామాలలో జరగవలసి వుందని, [illegible] రెవిన్యూ మంత్రి [illegible] చెప్పారు.

[illegible]

హైదరాబాద్, నవంబర్ 29—[illegible] మంత్రి శ్రీ [illegible] 1955—1957 [illegible] 2,700 [illegible] జరిగాయని అన్నారు. [illegible]

నార్వే ప్రధాని గెర్‌హార్డ్‌సెన్ గత మంగళవారంనాడు ఢిల్లీ వచ్చినప్పుడు పాలెం విమానాశ్రయంలో ప్రధాని నెహ్రూ స్వాగతమిచ్చారు

బ్రిటిష్ నాయకులతో నిక్సన్ సమావేశం

లెబనాన్‌లో పరిస్థితిపై చర్చ

లండన్, నవంబర్ 27—అమెరికా వైస్ ప్రెసిడెంట్ శ్రీ నిక్సన్ నేడు బ్రిటిష్ ప్రభుత్వ, ప్రతిపక్ష నాయకులతో [illegible]

[illegible]

ఐసెన్‌హోవర్ ఆరోగ్యం చర్చ

[illegible]

న్యూఢిల్లీ, నవంబర్ 28—పార్లమెంటు [illegible]

[illegible]

బెర్లిన్‌పై రష్యా సూచనకు బాన్ తిరస్కృతి తథ్యం

జర్మన్ వ్యవహారాల మంత్రి వివరణ

బెర్లిన్, నవంబర్ 28—బెర్లిన్ భావిపై సోవియట్ ప్రభుత్వం పంపిన సందేశాన్ని పశ్చిమ జర్మనీ వేషరతుగా తిరస్కరించగలదని అఖిల జర్మన్ వ్యవహారాల మంత్రి శ్రీ ఎర్నెస్ట్ లెమ్మర్ నేడు అన్నారు.

ప్రస్తుత అశాంతి పరిస్థితి శిఖరాగ్ర సమావేశంలోనే ముగియగలదని కూడా ఆయన అన్నారు.

[illegible]

అమెరికా విమర్శ

వాషింగ్టన్, నవంబర్ 27—తూర్పు బెర్లిన్‌పై తన అధికారాన్ని అలానిలుపుకొంటూనే పాశ్చాత్య రాజ్యాలు పశ్చిమ బెర్లిన్‌లోని తమహక్కులను వదులుకోవాలని సూచించడమే సోవియట్ ప్రతిపాదన అంతర్యమైనట్లు కనిపిస్తుందని [illegible] తోనగల ఒడంబడికలను రష్యా రద్దు చెయ్యడానికి తాము అంగీకరించబోమని అమెరికన్ విదేశాంగ శాఖ నేటి రాత్రి ప్రకటించింది.

[illegible] దాంగో నిలబడి ఏమీ చేయలేకపోతున్నామని అన్నారు.

ఇండియా శాంతి కృషికి నార్వే ప్రధాని ప్రశంస

పార్లమెంటు సభ్యుల సమావేశంలో ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబర్ 28—"పలు రాజనీతిజ్ఞుడు పండిట్ నెహ్రూ నాయకత్వాన ఇండియా ప్రపంచ శాంతికి, ఉద్రిక్తత తగ్గింపునకు ఐక్యరాజ్యసమితి ద్వారాను, ఇతర విధాలను సంధించినట్లు కృషికి నార్వే హృదయపూర్వకంగా మెచ్చుకొంటున్న"దని నార్వే ప్రధాని శ్రీ గెర్‌హార్డ్‌సెన్ నేడిక్కడ ప్రకటించారు.

[illegible] 1943 [illegible]

[illegible]

ధాన్యం టోకు వ్యాపారం నిర్వహణా పద్ధతులు

పార్లమెంటు సర్వపక్ష సంఘం సిఫారసులు

న్యూఢిల్లీ, నవంబర్ 28—[illegible] పార్లమెంటు సభ్యులతో కూడిన సర్వపక్ష ఆహార సలహా సంఘం వారు ప్రధాని నెహ్రూ అధ్యక్షతను నేడిక్కడ సమావేశమై ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వీకరించే [illegible] సిఫారసు చేశారు.

[illegible]

రాజ్యసభలో ప్రశ్నలు

[illegible]

బొంబాయి సూచనలు

బొంబాయి, నవంబర్ 28—బొంబాయి ప్రభుత్వం ఆహార ధాన్యాలలో ప్రభుత్వ వ్యాపారాన్ని [illegible] సివిల్ సప్లయిల మంత్రి శ్రీ ఎస్. జి. కాజీ నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

(శ్రీ కాజీ రేపు ఇక్కడనుంచి బయలుదేరి [illegible])

(మిగతా 2 వ పేజీలో)



రక్తంకారు చిగుళ్ళు

దంతముల జబ్బుకు మొదటి సూచన. దీనితో కూడా కొంచెము చీము కారుట, నీరు పూరుట, దుర్వాసన కలిగి చివరకు దంతములు వూడిపోవును. చీము లోపలికి పోయిన తలనొప్పులు, కడుపు నొప్పులు, కీళ్ళనొప్పులు, బలహీనత వగైరాలు కలుగును. "సైగాల్" :మ్ సొల్యూషన్ దంత వ్యాధులకు, చిగుళ్ళ వ్యాధులకు అమోఘమైన ఔషధము. వెల రు. 2/—

అప్పా అండ్ కో., మద్రాసు-1

SWASTIK.

కామధేనులో

30-11-58 ఉ. 10 గం. ఆదివారము

ఈస్టు ఇండియా ఫిలింసు వారి

లవ - కుశ (కొత్త కాపీ)

వారుపల్లి, శ్రీరంజని. డైరెక్షన్ : సి. పుల్లయ్య.

సెలెక్టు—మద్రాసు

నేడు, ప్రతిరోజు

మ. 2, సా. 6, రా. 9-45 గం. కు

సారథి ఫిలిమ్స్‌వారి

రోజులు మారాయి

(కొత్త ప్రతి) — (తెలుగు)

తారాగణం: నాగేశ్వరరావు, షావుకారు జానకి, సి. ఎస్. ఆర్, రేలంగి, వహీదారహిమాన్ మున్నగువారు.



ఇన్ డస్కో

స్లో స్పీడ్ హారిజంటల్ క్రూడాయిల్ ఇంజన్లు

6/7, 8/9, 10/11, 11/12 H. P.

రెడీ స్టాకులనుండి దొరకును.

సోల్ ఏజంట్లు:

Telegram: ROBUST Phone: 2507

నేషనల్ అగ్రికల్చరల్ & డీసెల్ ఇండస్ట్రీస్,

1/11, ఎరబాలుసెట్టి వీధి, P. B 1939, మద్రాసు—1.

ప్రయాణీకులారా!

మద్రాసు సెంట్రలులో రైలు ఎక్కబోయే ముందుగాని, రైలు దిగిన తరువాతగాని, ఫలహారాలకు, టీకి, భోజనానికి లేదా ప్రయాణం నిమిత్తం ఆహారపు పొట్లాలకు

బుహారీ హోటలుకు రండి

BUHARI HOTEL

CENTRAL, MADRAS, Phone 55976

మూర్‌మార్కెట్ ఎదుట ఒకసారి వస్తే మీకే తెలుస్తుంది.

రెడ్డి అండ్ కో (స్థాపితము 1920, రిజిష్టర్డు)

శ్రీకృష్ణాశ్రమము, గోపాలపురం H.O., తూర్పుగోదావరిజిల్లా

బొల్లి, మేహపొడ, చర్మ, సుఖ వ్యాధులకు, గ్యారంటీ చికిత్స

కేట్లాగుసలహా ఉచితం.

కొట్టుకొని పోయిన గొర్రెలు, మేకలు

అసెంబ్లీకి తీర్మానం

హైదరాబాద్, నవంబర్ 28— ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో నేడు స్పీకర్ శ్రీ [illegible] గారు, నేడు అసెంబ్లీలో గొర్రెలు, మేకలు కొట్టుకొని పోవడానికి సంబంధించిన [illegible] ప్రతిపాదించారు.

50 మేకలు, 10 గొర్రెలు కొట్టుకు పోయినవని ఒక సభ్యుడు తీర్మానం ప్రతిపాదిస్తూ [illegible] ఇచ్చారని (నవ్వు) సభలో చెప్పారు.

శ్రీ జె. సూర్యనారాయణగారు (స్పీకర్) ఇది తీర్మానం రాదు, కాని ఈ విషయాన్ని అందుకు సంబంధించిన మంత్రి దృష్టికి తీసుకు రావడానికి....

స్పీకరు :—సరే మేకల సంగతి మీరు ప్రస్తావించవలసివస్తుందేమో (నవ్వు) మీరు [illegible] చేస్తున్నారు. ఇది అనుమోదించడానికి వీలు లేనంత హాస్యాస్పదంగా వుంది.

శ్రీ కొప్పరపు సుబ్బారావు స్మారక నాటక పోటీలకు దరఖాస్తు గడువు

గొల్లప్రోలు, నవంబర్ 26—1959 జనవరి 14 వ తేదీనుంచి జరుపబడనున్న శ్రీ కొప్పరపు సుబ్బారావు స్మారక తృతీయ వార్షిక నాటక కళోత్సవాలలో ఏర్పాటు చేయబడిన పోటీ ప్రదర్శనాలకు ప్రవేశపత్రం తీసుకునే గడువు 1958 డిసెంబర్ 5 వ తేదీనుంచి 12 వ తేదీకి పొడిగింపబడినది.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

1958 నవంబర్ 30, ఆదివారం

సమాన ఆశయాలు

స్వాతంత్ర్యం పొందిన తరవాత భారతదేశం ప్రాక్పశ్చిమ ఖండాలలోని రాజ్యాధిపతులు అనేకులకు స్వాగత మిచ్చింది. ఇండియాకు చుట్టుప్రక్కల గల రాజ్యాలనుంచే కాక, కెనడా, నార్వే, స్వీడన్ మొదలైన సుదూర దేశాలనుంచి కూడా ప్రముఖ రాజ్యాంగ వేత్తలను భారతదేశం ఆకర్షించడం ఎన్నదగిన విషయం.

కెనడా ప్రధాని శ్రీ డీఫెన్ బేకర్ భారత దేశానికి అరుదెంచి ఇండియా, కెనడాల సఖ్యతను చాటి ఎన్నో రోజులు కాలేదు. అదేవిధంగా, నిన్న న్యూఢిల్లీకి విచ్చేసిన నార్వేజియన్ ప్రధాని శ్రీ గెర్‌హార్డ్‌సన్ సయితం ఇండియా విధానాలపట్ల సానుభూతిని ప్రకటించి, ఇండియా, నార్వేల పరస్పర సంబంధాలను పెంపొందించవలసిన అవశ్యకతను నొక్కి చెప్పడం ప్రమోద కారణం.

విదేశాలనుంచి ఇట్టి రాజ్యాంగ వేత్తల రాకవలన, మన దేశ పరిస్థితులను వారు స్వయంగా తెలుసుకొనడంచేత, మన నాయకులతో వారు ముఖాముఖి చర్చలు జరపడం మూలంగా ఉభయుల మధ్య మైత్రి బలపడడమే కాకుండా, అంతర్జాతీయరంగంలో అనేక విషమ సమస్యల పరిష్కారానికి, తద్వారా ప్రపంచ శాంతి సాధనకు ఉపకారం జరగగలదు.

ఇండియా, నార్వేలు ఒక దాని కొకటి వేలాదిమైళ్ళ దూరంలో వుండవచ్చు. ఇండియా జనాభాలో నార్వే జనసంఖ్య పదోవంతే కావచ్చు. అయితే, అంతమాత్రంచేత ఇరు దేశాలవారు ఒకరినుంచి ఒకరు నేర్చుకొనవలసిన విషయాలు కానీ, రెండు దేశాలకు సమానాదర్శాలు గానీ లేకపోలేదు.

ఇండియావలె నార్వే కూడా ప్రజాస్వామ్య పరిపాలనా విధానాన్ని అవలంబిస్తున్నది. ఇండియాలోవలె నార్వేలో కూడా ఆర్థిక రంగంలో సోషలిజం ప్రాతిపదికగా నవసమాజ నిర్మాణం ప్రజాస్వామిక విధానాల ద్వారానే కొనసాగుతున్నది. పదేళ్ళ కిందట స్వాతంత్ర్యం పొందిన ఇండియాకంటె నార్వే ఈ సందర్భంలో విశేషంగా పురోగమించడంచేత, న్యూఢిల్లీ పౌరసన్మాన సభలో ప్రధాని నెహ్రూ నుడివినటు నార్వే నుంచి ఇండియా నేర్చుకోదగిన అంశాలు అనేకం ఉండగలవు.

అంతేకాదు; నార్వే మొత్తానికి ఒకే భాష వర్తించినా, అంత చిన్న దేశంలో కూడా ప్రాంతీయ భాషాభేదాలు లేకపోలేదు. 14 జాతీయ భాషలుగల ఇండియా సమస్యా వేరైనప్పటికీ, నార్వేజియన్ ప్రజల అనుభవం మనకు కొంతవరకు ఉపకరించవచ్చు.

ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో కూడా నార్వేవంటి చిన్న దేశం ఇండియాకు సహాయపడగలదనడానికి కేరళలో నిమత్స్య పరిశ్రమాభివృద్ధికై ఆరేళ్లనుంచి నార్వేజియన్ ప్రవీణుల సహకారం ఇండియాకు లభ్యం కావడమే నిదర్శనం.

పై నుదహరించిన ప్రయోజనాలే కాక రాజకీయ, ఆర్థిక రంగాలలో ఇండియా, నార్వేలు సమానాశయాలను, తుల్య విధానాలను కల్గివుండడంచేత నిరాయుధీకరణ, శాంతి, సహజీవనాది అంతర్జాతీయ లక్ష్యసాధనలో ఇరు దేశాలు ఒకదానితో నొకటి సహకరించి కృషిచేయడానికి వీలు కాగలదు.

మరొక విశేషం. కెనడా ప్రధాని శ్రీ డీఫెన్‌బేకర్ లోగడ పాకిస్తాన్ పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ ప్లెబిసైట్ ద్వారా కాశ్మీర్ సమస్య పరిష్కారం కాజాలదని స్పష్టపరిచిన విధంగానే, నార్వేజియన్ ప్రధాని కూడా ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య అన్యోన్య సంప్రతింపుల మూలంగా కాశ్మీర్ వివాదం పరిష్కారం కావాలనీ, రెండు రాజ్యాల అంగీకారంతోనే కాని మిత్రరాజ్యసమితి బలాలను కాశ్మీర్‌కు పంపడం జరగదనీ పాకిస్తానీలకు విశద పరిచినందుకు సంతోషిస్తున్నాము.

ప్రపంచ రాజ్యాంగ వేత్తల ధోరణిని గమనించి కాశ్మీర్ సమస్య సందర్భంలో పాకిస్తాన్ పాలకులు తమ వైఖరిని ఇంతటనైనా మార్చుకొనగలరేమో వేచి చూడవచ్చు.

నార్వే ప్రధానికి పౌరసన్మానం

మొగల్ కాలంనాటి శిల్పానికి శ్రీ గెర్హార్డ్‌సన్ ప్రశంస

న్యూఢిల్లీ, నవంబర్ 28—ఢిల్లీ కార్పొరేషన్ వారు నార్వే ప్రధాని శ్రీ గెర్హార్డ్‌సన్‌కు నేడు పౌర సన్మానం జరిపారు. రెడ్‌ఫోర్ట్‌లోని దివాన్ ఖాస్‌లో సన్మానోత్సవం జరిగింది. ప్రధాని నెహ్రూ, మేయర్ అరుణ అసఫాలీ నార్వే ప్రధానికి స్వాగతం చెప్పారు.

తనకు సన్మాన పత్రం సమర్పించిన మీదట శ్రీ గెర్హార్డ్‌సన్ సమాధానం చెబుతూ, మొగల్ కాలంనాటి చిత్ర కళను, శిల్పాన్ని మెచ్చుకున్నారు.

పండిట్ నెహ్రూ ప్రసంగిస్తూ, నార్వే 40 లక్షల జనాభా కల చిన్న దేశమని, ప్రజాస్వామిక సూత్రానుగుణమైన సోషలిజం ద్వారా నార్వే శీఘ్రగతిని అభ్యుదయం సాధించిందని అంటూ అంత చిన్న దేశంనుంచి ఇండియా నేర్చుకోవలసింది చాలా వున్నదన్నారు. నార్వేతో ఇండియా స్నేహ సహకారాలువర్ధిల్లగలవని పండిట్‌జీ నొక్కి చెప్పారు.

శ్రీ గెర్హార్డ్‌సన్ నేటి ఉదయం రాజఘాట్ సందర్శించి గాంధీజీ సమాధిపై పుష్ప గుచ్ఛం వుంచారు.

హరికథా పితామహుని రచనలు

ప్రచురణకు గ్రాంటులు

హైదరాబాద్, నవంబర్ 29—హరికథ పితామహ ఆదిభట్ల నారాయణదాసుగారి అముద్రిత గ్రంథాల ప్రచురణకుగాను రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి రూపాయలను, కేంద్ర ప్రభుత్వం వెయ్యి రూపాయలను ఇస్తున్నది.

ఈ విషయాన్ని విద్యా మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు నేడు అసెంబ్లీలో శ్రీ బి. శ్రీరామమూర్తిగారి ప్రశ్నకు సమాధానంగా వెల్లడిస్తూ ఈ అముద్రిత గ్రంథాల ప్రచురణకు 18,000 రూపాయలు కావచ్చునన్నారు. అదనపు గ్రాంటులు కావాలని కోరుతూ వచ్చిన ప్రశ్నలకు విద్యా మంత్రి సమాధానం చెబుతూ ఇందుకు సంబంధించిన కమిటీ ప్రజలనుంచి హెచ్చు విరాళాలను వసూలు చేయవలసి వుంటుందని చెప్పారు.

పాలేరుకు ఆనకట్ట నిర్మాణం

మోపాడు ప్రాజెక్టు అభివృద్ధికి అవసరమని సూచన

నెల్లూరు, నవంబర్ 27— మోపాడు ప్రాజెక్టు అభివృద్ధికి గాను పాలేరుకు ఆనకట్ట నిర్మించి, దాని నీరును మన్నేటి ద్వారా మోపాడు రిజర్వాయరుకు సరఫరా చేయవలెనని సూచిస్తూ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు క్రింది ప్రకటన చేసున్నారు:

"కనిగిరి తాలూకాలోని మోపాడు ప్రాజెక్టు క్రింద రెండు, మూడేండ్లకు ఒక దఫామాత్రమే పరిపంట పండుచున్నది. వర్షాధారమైన మన్నేటి ప్రవాహమును దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్టు నిర్మించి ఉన్నారు. కాని, రానురాను వర్షాభావము వలన రిజర్వాయరు నిండుటలేదు. ప్రతి ఏటా పరితం సంతృప్తికరంగా లేనందున రైతులు రాబడి వ్యవసాయం ఖర్చులకు, పన్నులకు సరిపోతున్నది. ఈ రిజర్వాయరుకు 14 మైళ్ళ దూరంలో ఉన్న పాలేరుకు ఆనకట్ట నిర్మించి ఆ ప్రవాహమును మన్నేటి ద్వారా సప్లయి చేసిన ఎడల ఈ రిజర్వాయరు క్రింద భూములన్నీ కంటులు సక్రమంగా ఫలించగలవు. నేను పాలేరులోని నీరు అంతా వృధాగా సముద్రములో పాలు అవుతున్నది. కాబట్టి ప్రభుత్వంవారు వెనుకబడిన ప్రాంతమైన ఈ తాలూకా రైతుల సంక్షేమమును గుర్తించి రిజర్వాయరులో సమృద్ధిగా నీరు నిలవ చేయుటకు సహాయపడవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను."

హైదరాబాద్, నవంబర్ 28—నల్లగొండ జిల్లాలోని సర్కేకల్లు బ్యాకులోని దద్దూరు గ్రామంలో గ్రామ సహాయకుల, అభ్యుదయ భావాలు కలిగిన రైతులు మూడు రోజుల శిబిరం సమావేశమైంది. చుట్టుపట్ల వున్న అయిదు గ్రామాలలోని 55 సహాయకులు దీనిలో పాల్గొన్నారు.

భీమా సంస్థ నిధుల సక్రమ వినియోగం

లాభదాయకమైన పెట్టుబడులు పెట్టడమే సంస్థ లక్ష్యమని మురార్జీదేశాయ్ వివరణ

కొత్త విధానం చక్కగా పనిచేస్తున్నట్లు ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 28—

పెట్టుబడులకు సంబంధించినంతవరకు జీవిత భీమాసంస్థ ప్రధాన లక్ష్యం లాభదాయకమైన పెట్టుబడులు పెట్టడమేనని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ నేడు లోకసభలో ప్రకటించారు.

జీవిత భీమా సంస్థ పెట్టుబడుల విధానంపై క్రిందటి సమావేశంలో తను చేసిన ప్రకటనపై చర్చను శ్రీ మురార్జీ దేశాయ్ ప్రారంభిస్తూ ప్రజల మొత్తం శ్రేయస్సుకు దోహద మివ్వడం భీమా సంస్థ ప్రధాన లక్ష్యాలలో ఒకటై వున్నదని తను చేసిన ప్రకటనపై కొన్ని వర్గాలలో సందేహాలు జనించినవన్నాడు.

భీమా పట్టా దారుల ప్రయోజనాలను తగు విధంగా పరిశీలించక ప్రభుత్వపు కొన్ని చిన్న పథకాలకు ప్రాధాన్యమివ్వడానికి ఈ విధానం దారి తీయవచ్చుననే భయ సందేహాలను కొందరు వ్యక్తపరచారన్నారు. జీవిత భీమా సంస్థ తమ నిధులను పెట్టుబడులుగా వినియోగించేటప్పుడు ఆ పని లాభదాయకంగా వుండాలని, వాటి కిమ్మత్తు నిలబడి వుండాలని ప్రధానంగా లక్షిస్తున్నట్లు ఆర్థిక మంత్రి విశదం చేశాడు.

క్రిందటి లోక సభ సమావేశంలో శ్రీ దేశాయ్ జీవితభీమాసంస్థల పెట్టుబడుల విధానంపై ప్రకటన చేసినప్పుడు పూర్వపు జీవిత భీమా కంపెనీలకు వర్తించే భీమా చట్టంలోని 27—ఏ సెక్షన్ కొద్ది స్వల్పమైన మార్పులతో జీవిత భీమా సంస్థకు వర్తిస్తుందని అన్నారు. జీవిత భీమా నిధులను ఏ నిష్పత్తిలో సెక్యూరిటీలకు, ఆమోదించబడిన పెట్టుబడులకు, ఇతర పెట్టుబడులకు వినియోగించవలెనో ఈ సెక్షన్ విశద పరుస్తున్నది.

కొత్త విధానాన్ని అమలు పరచడంలో ప్రభుత్వం ఎట్టి చిక్కును ఎదుర్కొనలేదని గత మూడు మాసాల అనుభవాన్ని సమీక్షిస్తూ శ్రీ దేశాయ్ పేర్కొన్నారు. పెట్టుబడుల సంస్థాన్ని భీమా కార్పొరేషన్ పునర్వర్గీకరించిందనీ, అది సక్రమంగా పని చేస్తున్నదనీ చెప్పారు.

భీమా సంస్థ పెట్టుబడుల విధానంలో భీమా పట్టాదారుల ప్రయోజనాలకే ప్రధాన్యమివ్వాలని చర్చ సమయంలో సభ్యులు కోరారు.

డాక్టర్ ఏ కృష్ణస్వామి (స్వతంత్ర) క్రిందటి లోక సభ సమావేశంలో ఆర్థిక మంత్రి చేసిన ప్రకటన పట్ల హర్షం వెలిబుచ్చుతూ భీమా సంస్థ నిర్మాణాత్మకమైన విధానాన్ని అనుసరించవలెనన్నాడు. భీమా సంస్థ డిబెంచర్లను, షేర్లను కొనడం మాత్రమే కాక సాహసంతో ప్రారంభించిన కొత్త సంస్థలను ఆదుకొని మార్కెటుకు కూడా సహాయ కారిగా వుండవలెనని కోరారు. కంపెనీల నిర్వహణలో విశేషాధికారాన్ని సంపాదించడంకంటె మార్కెటులో ఒడుదుడుకులు లేకుండా చెయ్యడం భీమా సంస్థ లక్ష్యం కాదగునన్నాడు.

డాక్టర్ కృష్ణస్వామి అభిప్రాయాలను శ్రీ ఆర్. ఆర్. మొరార్కా (కాంగ్రెస్) బలపరిచాడు. ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలలో పెట్టుబడులు పెట్టడానికి కొత్త విధానం అవకాశం కలిగించిందన్నాడు. లెక్నికల్‌గా ప్రయివేటు కంపెనీలయినా నిజంగా ప్రభుత్వపు కంపెనీలైన వాటిలో పెట్టుబడులు పెట్టడమే లక్ష్యమైతే అందుకు అభ్యంతరం అంతగా వుండదని, వ్యక్తుల, కుటుంబాల కంపెనీలలో పెట్టుబడులు పెట్టడమంటే అప్పుడు ప్రతిఘటన తీవ్రంగా వుండగలదని ఆయన చెప్పాడు.

సాంఘికాభ్యుదయానికి పాటుబడే కొత్త సంస్థలకు పెట్టుబడులు పెట్టేటప్పుడు నష్టం వస్తే తగు రక్షణలు ముందే ఏర్పాటు చేసుకోవలని వాక్రుచ్చారు.

జీవిత భీమా సంస్థ సమర్థంగా పని చెయ్యవలెనంటే దానిని ఐదారు స్వతంత్ర సంస్థలుగా విడగొట్టాలని డాక్టర్ కృష్ణస్వామి, శ్రీ రామేశ్వర్ టాంటియా (కాంగ్రెస్) సూచించారు.

జీవిత భీమా సంస్థ అనేక విధాలుగా పెట్టుబడులు పెట్టవలెనని చాలా మంది సభ్యులు విజ్ఞప్తి చేశారు.

మధ్య తరగతి కుటుంబాల వారు ఇళ్ళు కట్టుకోడానికి, భూములు కొనడానికి తాకట్టుపై బుణాలను జీవిత భీమా సంస్థ యివ్వవలెనని శ్రీ బిమల్ కుమార్ ఘోష్ (పి. ఎస్. పి.) సూచించారు.

పెద్ద పట్టణాలలో మాత్రమే కాక దేశమంతటా పెట్టుబడులు పెట్టడానికి సంస్థవారు కృషి చెయ్యవలెనని శ్రీ హెచ్. సి. దాసప్ప (కాంగ్రెస్) కోరారు. సంస్థ కొత్త విధానాన్ని ఆయన హర్షించి ఇంతకు ముందే ఇది అమలులోకి వచ్చి వుంటే బాగా వుండేదని అన్నారు.

పి. ఎస్. పి. నాయకుడు శ్రీ అశోక్ మెహతా మాట్లాడుతూ జీవిత భీమా నిధులతో సాంఘిక లక్ష్యాలను సాధించడానికి విశేషావకాశాలు కలవని అన్నారు.

స్టాక్ మార్కెట్‌లో స్పెక్యులేషన్‌కు విరుగుడుగా జీవిత భీమా సంస్థ నిధులను వినియోగించాలనే ప్రతిపాదన పట్ల ఆయన హర్షం ప్రకటించాడు. దేశం మొత్తం మీద పెద్ద షేర్ హోల్డర్ భీమా సంస్థ అని, ఇది తన నిధులను సక్రమంగా వినియోగించడంలో జాగరూకత వహించవలెనన్నాడు.

"ద్వితీయ పంచవర్ష ప్రణాళిక మూడవ సంవత్సరం ముగిసేసరికి జీవిత భీమా సంస్థకు 10,000 కోట్ల రూపాయల నిధులు వుండగలవని, సక్రమమైన, సరియైన పెట్టుబడుల కివి ఎంతైనా ఉపకరించగలవని అన్నాడు.

వ్యక్తులు నిర్వహించే సంస్థలలో కాక పబ్లిక్ రంగంలోని సంస్థలలో మాత్రమే భీమా సంస్థ పెట్టుబడి పెట్టవలెనని శ్రీ బ్రజ్‌రాజ్ సింగ్ (సోషలిస్టు — యు. పి.) కోరాడు.

ఈయన ప్రసంగం పూర్తికాక ముందే సభ అనధికార వ్యవహారాల పరిశీలనకు ఉపక్రమించింది.

భీమా సంస్థకు ఆదేశాలు

లోకసభలో ప్రశ్నలు

న్యూ ఢిల్లీ, నవంబర్ 26—జాతీయం చెయ్యబడిన సంస్థల సిబ్బందికి బోనస్ యివ్వరాదని క్రితం సంవత్సరం ప్రభుత్వం వుత్తరువు చేసిందని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక సభలో తెలియజేశారు.

శ్రీ ప్రభాత్ కార్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ పై విధంగా పేర్కొన్నారు.

జీవిత భీమా సంస్థ నిర్వహణ విధానం గురించి చాగ్లా కమిషన్ తీవ్రమైన విమర్శలు చేసిందని, వీటి దృష్ట్యా ప్రభుత్వం ఎట్టి చర్య అయినా తలపెట్టినదా ? అని శ్రీ హెచ్. సి. మాథుర్ ప్రశ్నించారు.

ఆర్థిక శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ భగత్ జవాబిస్తూ, కార్పొరేషన్ వ్యవహారాలన్నింటి గురించి సభలో చర్చించినారని, పండిట్ నెహ్రూయే సంస్థ నిర్వహణ విధానాన్ని మెరుగు పరచవలెనని చెప్పివున్నాడని, అట్టి పరిస్థితులలో శ్రీ మాథుర్ వ్యాఖ్య విస్మయం కలిగిస్తున్నదని అన్నారు.

"జీవిత భీమా సంస్థకు ప్రభుత్వం యింత వరకు రెండే రెండు ఆదేశాలను యిచ్చి వున్నది. ఇందులో ఒకటి ముంద్రా వ్యవహారంలో ఎల్. ఎస్. వైద్యనాథన్ పాత్ర గురించి వివరాలను వివన్‌బోస్ బోర్డుకు సమర్పించడానికి చెయ్యబడినట్టిది. రెండవది బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్, బెగ్ సదర్లాండ్ కంపెనీ వ్యవహారాలను చక్కబెట్టడానికి స్పెషల్ ఆఫీసర్‌ను నియమించవలసిందిగా అల్హాబాద్ హైకోర్టును కోరడానికి జారీ చెయ్యబడినట్టిది. ఈ రెండు ఆదేశాలను జీవిత భీమా సంస్థ అమలు పరచింది" అని కూడా శ్రీ భగత్ వెల్లడించారు.

ఇంకొక ప్రశ్నకు శ్రీ భగత్ సమాధానమిస్తూ, కార్పొరేషన్ మరింత సమర్థంగా పని చెయ్యడానికి ప్రభుత్వం సముచితమైన చర్యలను తీసుకొంటున్నదన్నారు.

(1 వ పేజీ తరువాయి)

న్యూఢిల్లీ వెళ్లి కేంద్ర ఆహార మంత్రితో ఆహార ధాన్యాల వ్యాపారం నిర్వహణ సమస్యలపై సమాలోచనలు జరిపారు.

రాష్ట్రంలో ప్రవేశపెట్టే వ్యాపార పథకం రెండు లక్ష్యాలను సాధించాలని అన్నారు. (1) రైతుకు న్యాయమైన ధర రావాలి. (2) సప్లయిలు తగ్గి లేదా హెచ్చు ధరలు కారణంగా వాడకందారులకు నష్టం రాకూడదు. పోతే, ప్రభుత్వం వ్యాపార నిర్వహణ అంటే ప్రయివేటు వ్యాపారానికి ఆహార ధాన్యాలలో పూర్తిగా అవకాశం వుండదని భావించరాదని అన్నారు. కాగా, నిర్ణీతమైన వ్యాపారులు ప్రభుత్వం ఏజెంట్లుగా ధాన్యాలను కొనవలసి వుంటుందని చెప్పారు.

వ్యాపారులు మీతో సహకరిస్తారా? అన్న ప్రశ్నకు, టోకు వ్యాపారులు పూర్తిగా సహకరించగలరనే నమ్మకం ప్రభుత్వానికి కలదని అన్నారు. ఒకవేళ వారు సహకరించనప్పటికీ పంచాయతీలు, సహకార సంఘాల్లు, చౌక డిపోల ద్వారా ఈ పథకాన్ని తాము జయప్రదం చేయగలమని వివరించారు.

విదేశ ద్రవ్యమారకం నిబంధనలు

ఉల్లంఘన విషయమై లోకసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, నవంబర్ 28—శాంతిప్రసాద్ జైన్‌ను పంజాబ్ నేషనల్ బ్యాంకి చెయిర్మన్ పదవి నిమాయించినా రిజర్వు బ్యాంకి హెచ్చరించిందని ఒక వార్తాపత్రిక ప్రకటించిన వార్తలను నేడు లోకసభలో రెవిన్యూ, సివిల్ ఖర్చుల శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఖండించారు.

శ్రీ ఫిరోజ్ గాంధి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు పై విధంగా వివరించారు.

అంతట శ్రీ ప్రభాత్ కార్ అందుకొని, శాంతిప్రసాద్ జైన్‌ను, పంజాబ్ నేషనల్ బ్యాంకి చెయిర్మన్ పదవి నుంచి తొలగించవలసిందిగా రిజర్వుబ్యాంకుకు ఇండియా ప్రభుత్వం సూచించగలదా అని ప్రశ్నించగా, అందుకు ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ సమాధాన మిస్తూ, శ్రీ ప్రభాత్‌కార్ సూచించినది సలహా మాత్రమే కాగలదని, ప్రశ్న కాజాలదని అన్నారు.

అంతకుముందు శ్రీ ఫిరోజ్ గాంధి అడిగిన ప్రశ్నకు రెవిన్యూ మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సమాధానం చెబుతూ, కింపటి నెలలో పాలం విమానాశ్రయంలో విమానాశ్రయం అధికారులు శ్రీ శాంతి ప్రసాద్ జైన్ తీసుకొని వస్తున్న నంచిని సోదాచేసినారని, విదేశ ద్రవ్య మారకం నిబంధనల శాఖ డైరెక్టర్‌కు చేరిన సమాచారం ప్రాతిపదికగా ఈ సోదా జరుపబడిందని మంత్రి అన్నారు. శ్రీ శాంతిప్రసాద్ జైన్ వద్ద స్వాధీన పరచుకొనబడిన వాటిలో ఒక డైరీ, కొన్ని పత్రాలు కలవని, వాటిలో విదేశ కరెన్సీకిచెందిన లెక్కలు కలవని, ఇవిగాక రిజర్వు బ్యాంకు ఆయనకు 1,400 షిల్లింగులను మాత్రమే మంజూరు చేసి వున్నప్పటికీ, ఆయనవద్ద 2,590 షిల్లింగుల విలువగల ట్రావెలర్స్ చెక్కులు కూడా దొరికినవని మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు అన్నారు.

ఈ సోదా జరుగుతున్న సమయంలో కాగితాలను లాగుకొని చించివేయడానికి శాంతిప్రసాద్‌జైన్ ప్రయత్నించి విఫలుడైనాడని, విదేశ ద్రవ్య మారక చట్టంలోని నిబంధనల ప్రకారం కేసు నడపబడుతున్నదని కూడా రెవిన్యూ మంత్రి వివరించారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు

హైదరాబాద్‌కు ఆగమనం

హైదరాబాద్, నవంబర్ 29—అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు నేటి ఉదయం ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చారు.

ఆయనకు సికిందరాబాదు రైల్వే స్టేషన్‌వద్ద ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డిగారు, ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శులు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి, శ్రీ పి. వెంకటరావుగార్లు, ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు, లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ కార్యదర్శి శ్రీ కె. విజయభాస్కరరెడ్డిగారు, పార్లమెంటు సభ్యులు శ్రీ పి. వి. సుబ్బయ్యగారు, పెక్కు మంది కాంగ్రెసు వాదులు స్వాగతం చెప్పారు.

శ్రీ సత్యనారాయణరాజుగారు కులాసాగాను, ఉత్సాహంగాను కనిపించారు. కాశ్మీర్‌లో తీసుకున్న విశ్రాంతి తన ఆరోగ్యాన్ని మెరుగు పరిచిందని ఆయన అన్నారు.

శ్రీ రాజుగారు ముఖ్య మంత్రికి అతిథిగా వున్నారు. ఆయన రెండు రోజులు ఇక్కడ వుండి, ఆ తరువాత ఆరోగ్యం పరీక్షకుగాను వెల్లూరు వెడతారు.

రాష్ట్ర రాజకీయ పరిస్థితులను గురించి శ్రీ రాజుగారు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శులతో సమాలోచనలు జరిపారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారు పర్యటననుంచి తిరిగి వచ్చిన పిమ్మట ఆయనతోను, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునితోను శ్రీ రాజుగారు సంయుక్తంగా సమాలోచనలు సాగిస్తారు.

శ్రీ సంజీవరెడ్డి వ్యతిరేకుల సభ

హైదరాబాద్‌లో నేడే

హైదరాబాద్, నవంబర్ 29— ఆంధ్ర ప్రదేశ్‌లో విభిన్నాభిప్రాయాలు కలిగివున్న కాంగ్రెసు వాదులు ఇక్కడ యిం. చెన్నారెడ్డిగారి నాయకత్వాన సంజీవరెడ్డి మంత్రి వర్గంలో తమ తమ తెల్పుకోవడానికి సిద్ధపడుతున్నారు.

డాక్టర్ చెన్నారెడ్డిగారి సంతకంతో, సంజీవరెడ్డిగారి నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్న వారి సమావేశం నవంబరు 30 వ తేదీ ఆదివారానికి ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశానికిగాను పెక్కు మంది కాంగ్రెసు శాసన సభ్యులకు, పార్లమెంటు సభ్యులకు ఆహ్వానాలు పంపారు.

"సోదర కాంగ్రెసు వాదుల పట్ల ముఖ్యమంత్రి వైఖరి" గురించి చర్చించి, దాసు ఆదుపుతో పెట్టడానికి తీసుకోవలసిన నిర్ణయం ఆవశ్యకత ఈ సమావేశపు సర్క్యులర్‌లో నొక్కి వక్కాణించబడింది.

అధికార వర్గంలో విభేదించిన కాంగ్రెసు వాదులు కాంగ్రెసు సభ్యులను చేర్పించడానికి తగినన్ని ఫారాలను పొందలేక పోయారని, వీరిని "తొలగించడానికి ముఖ్య మంత్రి అనుసరించే విధానం క్రమ పద్ధతిని కొనసాగుతూనే వుందని" డాక్టర్ చెన్నారెడ్డిగారు ఆరోపించారు. గత కొన్ని నెలలోను రాష్ట్రంలో రూపొందిన "తీవ్రమైన రాజకీయ పరిణామాల"ను గురించి కూడా ఈ సమావేశపు సర్క్యులర్‌లో ఉదాహరించారు.

"రాజీపడడానికి" హృదయపూర్వకంగా తమకు గల సంసిద్ధతను బలహీనతకు చిహ్నంగా పరిగణిస్తున్నట్లు డాక్టర్ రెడ్డి చెప్పారు. రేపటి సమావేశంలో, ఈ మధ్యను ఢిల్లీలో కాంగ్రెసు హైకమాండ్‌తో తాము జరిపిన సమాలోచనలను గురించి కూడా పర్యాలోకన జరగగలదని అన్నారు.

పరిశీలకుల అభిప్రాయం ప్రకారం రేపటి సమావేశంలో, ఈ వర్గం వారికి అసెంబ్లీలోను, బయటను వున్న బలాబలాల పరిశీలన జరగగలదని తెలుస్తున్నది.

ఈ సమావేశం జరిపిస్తున్న వారికి, రేపటి చర్చల దృష్ట్యా శ్రీ సంజీవరెడ్డి నాయకత్వం మీద అవిశ్వాస ప్రకటనకు తీర్మానం ప్రతిపాదించాలనే యోచనలో వున్నట్టు తెలుస్తున్నది. ఈ సమావేశం ముందు పెట్టడానికిగాను సంజీవరెడ్డి మంత్రివర్గం, ప్రదేశ్ కాంగ్రెసు నాయకత్వం చేసిన తప్పుల జాబితాను కూడా వీరు తయారు చేస్తున్నారట.

రాష్ట్రంలో ఆహార పరిస్థితి

వచ్చే శనివారం అసెంబ్లీలో అధికార ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 29—ఆహార మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు, రాష్ట్ర ఆహార పరిస్థితిని గురించి వచ్చే శనివారం అసెంబ్లీలో తానొక ప్రకటన చేయగలనని వాగ్దానం చేశారు.

శ్రీయుతులు ఎలమందారెడ్డి, శ్రీ విశ్వేశ్వరరావుగారు, అసెంబ్లీ నిబంధనలలో 74 వ రూలను ప్రకారం, రాష్ట్ర ఆహార పరిస్థితి, అందులో కేంద్రం ఆహార విధానానికి నిరసనగా రైసు మిల్లులు మూతపడిన పిమ్మట ధరలు పెరిగిపోవడాన్ని గురించి ఆహార మంత్రి తగు వివరణ చేయాలనే ప్రతిపాదనను తెచ్చారు.

ఆంధ్రా బ్యాంకి ఉద్యోగి హత్య: ముగ్గురు ముద్దాయిలపై ప్రిలిమినరీ ఛార్జి షీటు

మద్రాసు, నవంబర్ 29—ఆంధ్ర బ్యాంకి త్యాగరాయ నగర్ అక్కౌంటెంట్ శ్రీ మల్లెల సూర్యనారాయణ హత్య సందర్భంలో దర్యాప్తు జరుపుతున్న సిటీ పోలీసులు ముగ్గురు ముద్దాయిలపై నేడు ప్రిలిమినరీ ఛార్జిషీటు దాఖలు చేశారు.

సైదాపేటలోని ఆరవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టులో దాఖలు చేయబడిన ఈ ఛార్జిషీటులో నేటి వరకు కస్టడీలో వున్న నారాయణస్వామి మొదటి ముద్దాయిగాను, పరారీలో వున్న జోగిందర్, విజయకుమార్‌లు రెండు, మూడవ ముద్దాయిలుగాను పేర్కొనబడినారు.

మొదటి ముద్దాయి కె. నారాయణస్వామి నేడు కోర్టులో హాజరుపరచబడినాడు. ప్రాసిక్యూషన్ కోరగా మిగతా ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేయడానికి మేజిస్ట్రేట్ నాన్‌బెయిలబుల్ వారంట్‌ను జారీచేశారు.

కేసు విచారణ డిసెంబర్ 12 వ తేదీకి వాయిదా వేయబడింది.

ముగ్గురు ముద్దాయిలపైన కుట్ర, అపహరణ, దోపిడీ, హత్య, హత్యకు సంబంధించిన సాక్ష్యం దొరకకుండా చేయడం మున్నగు నేరాలు ఇండియన్ పీనల్ కోడ్‌లోని 120—బి, 364, 397, 302, 201 సెక్షన్ల కింద నేరాలు ఆరోపించబడింది.

కాశ్మీర్ కుట్రకేసు విచారణ

జమ్మూ, నవంబర్ 28—నేడు స్పెషల్ మేజిస్ట్రేటు శ్రీ ఎస్. కె. నాయక్ కోర్టులో విచారణకు వచ్చినప్పుడు మొదటి ముద్దాయి షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ తన పక్షం వాదించడానికి ఎవరిని నియమించాలనే విషయమై ఇంకా తుది నిర్ణయం చేసుకోలేదని, అయినా కోర్టువారు కేసు విచారణ కొనసాగించవచ్చునని అన్నారు.

తన పక్షం న్యాయవాదికి వసతి మున్నగు తగు సౌకర్యాలు కలిగించాలని మాత్రం అబ్దుల్లా కోరాడు. తన న్యాయవాది డాక్ బంగళాలో సబ చేయడం తనకు ఇష్టంలేదని అన్నాడు. డాక్ బంగళా గూఢచారులతో నిండిపోయిందని అన్నాడు.

రాజకీయ పార్టీలకు కంపెనీల విరాళాలు

బహిరంగపరచడానికి వీలుగా బిల్లు

న్యూఢిల్లీ, నవంబర్ 28—

ఇండియా ప్రభుత్వంవారు, రాజకీయ పార్టీలకు కంపెనీలు ఇవ్వగల విరాళాలను బహిరంగపరచడానికి అనువుగా కంపెనీల చట్టానికి సవరణ బిల్లును ప్రతిపాదించ దలిచారు.

పరిశ్రమలశాఖలో డిప్యూటీ మంత్రి శ్రీ సతీష్ చంద్ర నేడు లోకసభలో కంపెనీలు రాజకీయ పార్టీలకు ఇవ్వగల విరాళాలను 5,000 రూపాయలకు పరిమితం చేయాలని వచ్చిన అనధికార బిల్లుపై సభవారి చర్చకు సమాధానం చెబుతూ వెల్లడించారు.

గణతంత్ర పరిషత్తు (ఒరిస్సా) సభ్యుడు శ్రీ ఎస్. మహంతి తెచ్చిన ఈ బిల్లును సభవారు నిరాకరించారు. దీనికి అనుకూలంగా 25 వోట్లు వ్యతిరేకంగా 20 వోట్లు వచ్చాయి.

శ్రీ సతీష్‌చంద్ర మాట్లాడుతూ ఈ బిల్లును బలపరుస్తూ ప్రసంగించిన సభ్యులు కొందరు, కంపెనీలు ఇలా రాజకీయ పక్షాలకు విరాళాలు ఇవ్వడాన్ని గురించి బొంబాయి, కలకత్తా హైకోర్టులు చెప్పిన తీర్పులను, వానికి చెందిన సందర్భాల నుంచి వేరుచేసి ఉదాహరించారని అన్నారు. ఈ తీర్పులు, స్థూలంగా చూస్తే ఇలాంటి విరాళాలు ఇవ్వడంలో గల సూత్రాలను సమర్థించినవి కాని, వీనిని రహస్యంగా వుంచరాదని, బహిరంగ పరచాలని చెప్పినవన్నారు.

రిటైర్డు జడ్జి శ్రీ విశ్వనాథశాస్త్రిగారి అధ్యక్షతను నియమించబడిన కమిటీ కూడా ఈ విషయాన్ని పరిశీలించి, కంపెనీలు ఇచ్చే విరాళాలు హాని లాభ—నష్టాల ఖాతాలలో చూపాలనే సిఫారసును చేసివున్నారని, ఇందుకు తగినట్టుగా సముగ్రమైన బిల్లును ప్రభుత్వం ప్రతిపాదించగలదని హామీ యిచ్చారు.

లోకసభ కిందటి సమావేశాలలో కొంత వరకు చర్చించబడిన ఈ బిల్లుపై నేడు సాగిన చర్చలో శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ పురుషోత్తం పాటిల్, శ్రీ ఎస్. ఈశ్వరయ్య (స్వతంత్రులు) శ్రీ జగదీష్ అవస్తి (సోషలిస్టు) గార్లు బలపరిచారు, కాంగ్రెసు సభ్యులు శ్రీ చౌదరి రణబీర్ సింగ్, శ్రీ డి. సి. శర్మ, శ్రీ జగన్నాథరావుగార్లు వ్యతిరేకించారు. కంపెనీలు రాజకీయ పక్షాలకు విరాళాలు ఇవ్వడంలో తప్పులేదని, బ్రిటన్‌లో కూడా దీనిని కాదనే శాసనం లేదని ఈ కాంగ్రెసు సభ్యులు వాదించారు.

శ్రీ మహంతి కాంగ్రెసుపార్టీకి విరాళాలు ఇస్తున్నందునే టాటా కంపెనీ ఇండియా ఇనుము, ఉక్కు కంపెనీలకు నష్టాలు లేకుండా ప్రభుత్వం అప్పులు ఇస్తున్నదన్నారు. శ్రీ జగన్నాథరావు, శ్రీ శర్మ గార్లు ఈ ఆరోపణలు ఖండిస్తూ పన్నుల విధానం, జాతీయకరణలు, పబ్లిక్ రంగం అభివృద్ధిని బట్టే కాంగ్రెసుపార్టీ కేపిటలిస్టులకు అనుకూలంగా వ్యవహరించడం లేదని ధ్రువపడుతున్నదని అన్నారు.

యజమానులు, ఉద్యోగుల సంబంధాలు

మంత్రి శ్రీ భక్తవత్సలం సలహా

మద్రాసు, నవంబర్ 29—"హిందూస్థాన్ ఇనిస్టిట్యూషన్" తమిళ విద్యాసంస్థల ఉద్యోగుల యూనియన్ ద్వితీయ వార్షిక మహాసభకు అధ్యక్షత వహించి ఉపన్యసిస్తూ మద్రాసు మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలంగారు యజమానులకు, ఉద్యోగులకు మధ్య గల వివాదాలను పరస్పరం చర్చల ద్వారా పరిష్కరించుకోవలెనని, కొంత విలంబన జరిగినా ఈ మార్గం ద్వారా వివాదాలను పరిష్కరించుకోవడమే ఉత్తమమని అన్నారు.

కార్మిక శాఖామంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్ ప్రస్తుతం విదేశాలలో వున్నందున శ్రీ భక్తవత్సలంగారు కార్మిక శాఖను నిర్వహిస్తున్నారు.

తమ కోర్కెలను సాధించుకొనడానికి యూనియన్ ఆందోళన ప్రయత్నించవచ్చునని, యజమానులపై అనవసరంగా విపరీతమైన విమర్శలు చేయవలసిన అవసరం లేదని, ఉద్యోగులు ఇలా విమర్శలకు దిగినవారు వారి కోర్కెలను సాధించుకోవడం సులభం కాదని మంత్రి అన్నారు. యజమానులతో సామరస్యపూరితమైన విధంగా వారి విశ్వాసాన్ని పొందడంలో ఉద్యోగులు చాలా కోర్కెలు సాధించుకోవచ్చునని కూడా అన్నారు.

స్వదేశీమిల్ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. రామస్వామి స్వాగతం చెప్పారు. యూనియన్ కార్యదర్శి శ్రీ టి. శ్రీనివాసన్ వార్షిక నివేదిక చదివారు.

సభకు అధ్యక్షత వహించిన తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. రాజారామ్ నాయుడుగారు యజమానులకు, ఉద్యోగులకు మధ్య సామరస్యపూరితమైన సంబంధాలు వృద్ధి గాంచడం అత్యవసరమని, యజమానుల పేరు ప్రతిష్ఠలు భగ్నం కావడానికి దోహద మిచ్చేవిధి చర్యలకు ఉద్యోగులు దిగరాదని కూడా ఆయన అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఉద్యోగుల యూనియన్ చేసిన కృషిని శ్రీ రాజారాం నాయుడుగారు ప్రశంసించారు.

మద్రాసు ఫిలిం అభిమానుల సంఘం

వారికోత్సవంలో ఆంధ్ర కళాకారులకు, నిర్మాతలకు సన్మానం

మద్రాసు, నవంబర్ 29—మద్రాసు ఫిలిం అభిమానుల సంఘం ఏర్పడి పది సంవత్సరాలు ముగిసిన సందర్భాన నిన్న సాయంకాలం రాజాజీ హాలులో ఆంధ్ర సినీ కళాకారులు, నిర్మాతల సన్మాన సమావేశం జరిగింది.

సమావేశానికి అధ్యక్షత వహించిన మద్రాసు ప్రభుత్వం ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం గారు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి చెరి పాతిక వేల రూపాయల విరాళం ఇచ్చిన శ్రీమతి అంజలీదేవిని, శ్రీ రేలంగి వెంకట్రామయ్య గారిని, ఒంగోలులోని విద్యా సంస్థకు భారీ విరాళ మిచ్చిన శ్రీమతి భానుమతి రామకృష్ణను అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యులుగా నామినేట్ చెయ్యబడిన శ్రీ బి. ఎన్. రెడ్డిగారిని, తన చిత్రాలకు ప్రెసిడెంట్ బహుమానాలు అందుకొన్న శ్రీ ఏ. వి. మెయ్యప్పన్‌ను కూడా మంత్రి అభినందించారు.

గత పది సంవత్సరాలలోను చేసిన కృషికి మద్రాసు ఫిలిం అభిమానుల సంఘాన్ని ప్రశంసిస్తూ, సంఘం తన కృషిని ఇంకా కొనసాగిస్తూ వుండగలదనే ఆశిస్తున్నా మన్నారు.

రాజకీయ రంగంలో చలన చిత్ర నిర్మాతకు స్థానం లభించినందున, రాజకీయ నాయకులకు ఫిలిం రంగంలో కనీసం గౌరవ స్థానమైనా లభించవలదా అని ఆయన చలోక్తి విసిరారు.

సుఖ సంతోషమయమైన జీవితం గడపడానికి కళ దోహద మీయగలదని, 'బుజ్జ ప్రవర్తన'తో చేతులు కలుపుకొని కళ పురోభివృద్ధి నందగలదనే తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

కళాకారులను, నిర్మాతలను, దర్శకులను అభినందిస్తూ, చలన చిత్ర రంగంలో బాగా డబ్బు సంపాదిస్తున్న వీరు, విద్యా సంస్థలకు ద్రవ్యం వినియోగించి, సత్ప్రయోజనం సాధిస్తున్నారని న్యాయమూర్తి శ్రీ ఏ. ఎస్. పి. అయ్యర్ అన్నారు.

'ఆంధ్రప్రభ' సహాయ సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య గారు, సినీ నటుడు శ్రీ ఏ. నాగేశ్వరరావు గారు, శ్రీమతి సౌందరం కైలాసం కళాభివృద్ధి కృషిలో సినిమా ప్రాధాన్యాన్ని వివరిస్తూ ప్రసంగించారు.

తమకు జరిపిన గౌరవానికి శ్రీమతి అంజలీదేవి కృతజ్ఞత తెలుపుతూ, మద్రాసు విశ్వవిద్యాలయానికి కూడా విరాళ మీయడానికి తాను ఆలోచిస్తున్నానని సూచించారు. శ్రీ రేలంగి వెంకట్రామయ్య, శ్రీ బి. ఎన్. రెడ్డిగార్లు కూడా తగు రీతిని సమాధాన మిచ్చారు.

దీనికి ముందు ఫిలిం అభిమానుల సంఘం వైస్—ప్రెసిడెంట్ వచ్చిన వారికి స్వాగతమిచ్చారు. శ్రీ ఎల్. ఆశీర్వాదం గత పది సంవత్సరాలుగా సంఘం చేసిన కృషిని వివరించారు. శ్రీ ఎ. ఎస్. పురుషోత్తం వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

పార్లమెంట్ అధికారభాషా సంఘం

నివేదిక ముసాయిదా పూర్తి

న్యూఢిల్లీ, నవంబర్ 28—పార్లమెంటు అధికార భాషా సంఘం నేడు సాయంకాలం తన నివేదిక ముసాయిదాను పూర్తిచేసిందని ప్రభుత్వం ప్రకటించింది.

ఈ నివేదిక త్వరలో ప్రెసిడెంటుకు పంపబడుతుంది. ఆయన తదనుగుణంగా వుత్తరువులు చేస్తారు.

ఆంధ్ర ప్రభ వివిధవ్యాసానుబంధం

కాశ్మీర్ వివాదం:

అయూబ్‌ఖాన్ బెదరింపులు

రచన

శ్రీ గుమ్మిడివల వెంకటసుబ్బారావు

కాశ్మీరు విషయమై గాని, కాలువ నీటి తగాదా విషయమై గాని, ఇండియాకు, పాకిస్థాన్‌కీ ఇప్పట్లో యుద్ధం తప్పదా? అన్న ప్రశ్నను అనేక మంది అడుగుతున్నారు— అనేక మంది భారతీయుల మనస్సులను వేధించే ప్రశ్న అనుటలో సందేహం లేదు. ఇందు గురించి అసలు విషయాలు కొంచెం లోతుగా తెలుసుకోవడం అవసరం.

జనరల్ అయూబ్ ఖాన్ [illegible] క్రొత్తలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, యీ రెండు సంవత్సరాలలో కూడా సాధ్యమైనంతలో ఇండియాతో సంప్రతింపుల ద్వారా పరిష్కారానికి తాను ప్రయత్నిస్తానని, కాని శాంతి మార్గం విఫలమైతే, యుద్ధానికి కూడా తాను సిద్ధమేనని అన్నారు—శ్రీ అయూబ్ సేవాని. దీన్నిబట్టే ప్రజలలో యుద్ధ మనికి, పాకిస్థాన్‌కి "పోరాటం తప్పదనే భావమే ప్రబలిపోయింది.

ప్రాథమిక సూత్రమే

కాని ఈ విషయం మరి కొంత లోతుకు పోయి విచారించడం అవసరం.

మొట్టమొదట సంగతి. ప్రెసిడెంట్ అయూబ్ చెప్పినది కేవలం రాజకీయ సూత్రమే అని తోస్తుంది. అదొక క్రొత్త సంగతి కాదు; అంత్య సందేశమూ కాదు. ఏ సమస్య పరిష్కారానికైనా ముఖ్యంగా మన రాజకీయాలలో సామమూ, దండము, ఈ రెండూ ప్రధాన మార్గాలని మన మంతా యెరిగినదే. ఈ రెండింటిలోనూ సాధ్యమైనంత వరకు సామమార్గమే ఉత్తమమైనది— అవలంబించదగినది. కాని కారణాంతరాలచేత యే సందర్భంలోనైనా ఈ సామమార్గం విఫలయోజనమైతే, యిక దండోపాయమే యెల్లరకు శరణ్యం ఇదీ—అయూబ్‌ఖాన్ చెప్పింది. ఈ రాజకీయసూత్రానికి చివరకు గాంధీజీ అహింస తమ ఆరాధ్య దైవంగా భావించే మన భారత ప్రభుత్వం కూడా అంగీకరించినదే—అనుసరిస్తూ వున్నదే కూడాను. ప్రపంచంలో యే దేశముకూడా, యీనాటికీ తమ రాజకీయ వివాదాలను రాజీమార్గంలో పరిష్కరించుకోలేక పోతే, తుది మెట్టులో యుద్ధానికి కూడా సంసిద్ధమే సన్నద్ధి ప్రతి రాజకీయ విద్యార్థీ యెరిగి వున్న విషయమే. ఈ విషయమే పత్రికావిలేకరులు అడగ్గా అయూబ్ సేవాని చెప్పినట్టు తోస్తుంది.

ఆ మాటకువస్తే, ఈ కాశ్మీర్ సందర్భంలోనే మన భారతీయ నాయకులైన శ్రీ నెహ్రూ, పంత్, కృష్ణమీనన్ గార్లు మాత్రం లోగడ యీలాగే మాట్లాడలేదా? "సాధ్యమైనంతవరకు శాంతిమార్గం—అది విఫలమైతే దండోపాయం" —కాదంటారా? ఉత్తరోత్తరా, యెప్పుడైనా, పొరుగువాళ్లు మన అమ్మా—కాశ్మీరుపైగాని, అస్సాం—బెంగాల్‌పైగాని దండెత్తివస్తే, మన [illegible] సంరక్షించుకోవడానికైనా [illegible] సిద్ధంగా యుండవలసి యుంటుంది?

పరిష్కార మార్గాలు

ఏ సమస్యకైనా పరిష్కార మార్గానికి మనం [illegible] ఆలోచించాలి. [illegible] యీ కాశ్మీరు విషయమై ధర్మం మనవైపునే వుంది. న్యాయం మనవైపునే వుంది—కాని పాకిస్థానీయులు ఈ వాదనను అంగీకరించరా? లేదా! అందువల్లనే ఉభయుల [illegible] పెరిగిపోయింది. వాటిని పరిష్కరించడం ఎట్లా? అనే యిప్పటి సమస్య.

"[illegible]" అని, ముఖ్యంగా [illegible] రోజులు గనుక, ఈ [illegible] వాక్యం (ప్లెబిసైట్) వల్లనే ఈ సమస్య పరిష్కారం చేసుకుంటామని మొట్టమొదట మనమే అన్నాము—మిత్రరాజ్య సమితి 'తథాస్తు' అంది, పాకిస్థాన్ కూడా మాత్రం అంగీకరించింది. కాని తీరా అమలు జరపవలసి వచ్చేటప్పటికి అనేక అడ్డంకులు ఉత్పన్నమయ్యేవి,చివరికి "కథ కంచికి వెళ్లింది" "ఈ రోజున ఈ ప్లెబిసైట్ పద్ధతి ఆచరణయోగ్యం కాదు.—దానికి ఎప్పుడో కాలదోషం పట్టిందని" కేవలం ప్రధాని ఇటీవలం పార్లమెంటులోనే కాకుండా కరాచీలో కూడా ఘంటా పథంగా చెప్పివేసేశారు.

శ్రీనగరులో యేర్పడిన రాజ్యాంగ పరిషత్తు నిర్ణయాలను శిలా శాసనాలుగా భావిస్తున్నాము మనము. కాని ఈ నిర్ణయాలను పాకిస్థాన్ యిప్పటి వరకు ఒప్పుకోలేదు!

మధ్యవర్తి పరిష్కారమార్గం మూడోమార్గం. ఈ పద్ధతిని ఒకటి రెండుసార్లు పాకిస్థాన్ నాయకులే సూచించారు. ఇది అంతర్జాతీయ రాజకీయ సూత్రాలలో ఒక పద్ధతేకాకుండా మన రాజ్యాంగంలో కూడా ఒక నైతికసూత్రంగా శాసించబడింది. కాని యేకారణంచేతో, మన ప్రభుత్వం ఈ సమస్యా పరిష్కారానికై యీ మధ్యవర్తి పరిష్కారానికి అంగీకరించలేదు. దీనికి అనేక కారణాలు వుండవచ్చు.

మిత్రరాజ్య సమితిద్వారా పరిష్కారమార్గమా? ఇప్పటికి పదికొండేండ్లు కావస్తుంది. ఈసమితి వారికి మనం పిటిషన్ దాఖలు చేసుకుని—కాని "యెక్కడున్నావే గొంగళీ!" అంటే "వేసిన చోటే వున్నాను—బాబయ్యా!" అని తేలింది. ఉన్నచోటే వుంటే కొంత మెరుగేమో! మరింత అధ్వాన్నం అయింది కూడాను. చివరికి అక్కడ నుండి ఆ పిటిషన్ తప్పుకోవడానికైనా వీలు లేకుండా వుంది. వాటిని ప్రతివాదికి అప్పగించే స్థితికి వచ్చింది—ఆ సమితి వ్యవహారం అంతాను! ఏమైనప్పటికీ, అదో పాతాళలోకం వంటిది! "[illegible]" అన్నట్టు!

అయూబ్ రెండో ప్రకటన

అయూబ్ సేవాని పైన చెప్పిన పత్రికా గోష్ఠికి తరువాత ఇంకొక సంభాషణ జరిపించారు. ఇందలి విషయ ప్రాముఖ్యతచేత ఆ సంభాషణ విషయాలు కూడా ఇచట సందర్భంలో గుర్తుంచుకోవాలి. రావల్పిండిలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రెసిడెంట్ అయూబ్ యిట్లన్నారంటే—"ఇండియా పాకిస్థాన్‌రాజ్యాలు రెండూ తమ తమ తగాదాలను స్నేహభావంతోను, శాంతిమార్గాన పరిష్కరించుకోవాలి. ఉభయుల మధ్య స్నేహ సంబంధములను పెంపొందించుకొనవలెను. రెండు దేశముల స్థితిని బాగుపరుచుకొనుటకు ఇదొక్కటే మార్గం అని అయూబ్ అన్నారు.

ఈ భావమే ప్రస్తుత పరిస్థితులలో న్యాయ మార్గము — అవలంబించవలసిన మార్గమనడం నిస్సంశయం. జనరల్ అయూబ్ యిప్పుడు ప్రకటించిన శాంతి మార్గాలలో భారత ప్రధాని శ్రీ నెహ్రూ మహాశయుడు సంపూర్ణముగా సహకరించుననడం నిస్సంశయం.

అసలు అడ్డంకి

ఈ సందర్భంలో లోగడ రెండు మూడు సార్లు ఈ కాశ్మీరు సమస్యా పరిష్కారమునకు యేదో ఒక మధ్యే మార్గమును సూచించునటుల దోచింది. కాని యాతడొకానొక సందర్భమున చెప్పినటుల ఆటువైపు పాకిస్థాన్ రాజకీయాలలో స్థిరత్వము లేకపోవుటచే ఆ ప్రయత్నములన్నియు విఫలమైపోయినవి. యథార్థమునకు జిన్నా అనంతరం పాకిస్థాన్‌లో తమ ప్రజలను ఒప్పించుటకు ధైర్యము, సాహసము, పలుకుబడి, కల నాయకులకు కొరత యేర్పడింది. తుదకు వారి రాజ్యాంగమే కుంటుబడిపోయి, రాజకీయ పార్టీలు, నాయకులు వెనుకటి దశరథ మహారాజు కథలోవలె గృహచ్ఛిద్రములుకావలసివచ్చింది. ఇట్టి పరిస్థితులలో శ్రీ నెహ్రూ యెంత రాజీకి సిద్ధమైనను, అవతలవైపు "కంట్రాక్టు" సంతకము చేయుటకు తగినవారు లేకుండుటయే ఈ సమస్య ఇంతవరకు పరిష్కారం కాకుండుటకు ముఖ్యకారణము. ఇప్పుడు బలిష్టమైన ఆయూబ్ ప్రభుత్వ మొకటి ఏర్పడుటచే యింతకు పూర్వమువలెకాక యిప్పుడీసమస్యను రాజీ మార్గములో పరిష్కరించుకొనుటకు కొంత సావకాశ మేర్పడెనని తోస్తున్నది. ఇట్టి పరిష్కారమునకు గల అవకాశములను అన్వేషించి వినియోగించుకొనుట ఉభయ ప్రభుత్వములయొక్కయు దేశీయుల యొక్కయు ప్రస్తుత కర్తవ్యం.

కాని అయూబ్ ప్రభుత్వం సైనిక నియంతృత్వముకాదా? అని ఒక ధర్మ సందేహము. అందుకు మనమెవ్వరైు మన బాధ్యులమా? వారి గృహకృత్యములలో మనం జోక్యం కలిగించుకొనగలమా? ఆ మాటకు వస్తే మన మత్యంత మైత్రితో వ్యవహరించుచున్న జనరల్ నాజర్ పాలన సైనిక నియంతృత్వము కాదా?

జనరల్ అయూబ్‌కాని, మరొకరుగాని, పాకిస్థానీయుల ఈ సమయమున యుద్ధమునకు పురికొల్పుదమన్నను వారి వాతావరణ మంత అనుకూలముగ నుండదనియు మనమీ సందర్భమును మరవజనదు. పాకిస్థాన్ మాజీ ప్రెసిడెంట్ ఇస్కందర్ మీర్జా చెప్పినటుల వారి రాజకీయ ఆర్థిక జీవిత మంతయు నేడు చిందరవందరైపోయినది. వారి రాజకీయ పార్టీలన్నీ యురద్దైపోయినవి. ఈ సమయములో ఎట్టి సైనిక నియంతయైనను యుద్ధమును పురికొల్పునా? ప్రోత్సహించునా? సంశయమే!

పాకిస్థాన్ చిక్కులు

ఇంతేకాక పాకిస్థాన్ చిక్కులు పాకిస్థానుకు వున్నవి. తూర్పు, పశ్చిమ పాకిస్థాన్‌ల సంబంధాలు [illegible] తూర్పు పడమరలుగనే వున్నవి. ఇదివరకే వారి సంబంధములకు [illegible] తెలిసినదే! [illegible] పాకిస్థాన్ నాయకులు ఇండియాపై కత్తులు నూరుతూ వుంటే, ప్రస్తుత పరిస్థితిలో వున్న రష్యావారు ఏ ఎత్తు ఎత్తుతారో? ఈ మాత్రం పాకిస్థాన్ నాయకుల మాత్రం ఆలోచించుకోకుండా వుంటారా? ఆ మాటకు వస్తే, యెంతగాంధీజీ అహింసాధర్మమైనా, భారతశక్తి, భారత సైనిక బలాలు, ఈ రోజున కూడా, లోగడ క్లైవు, వారన్ హేస్టింగ్స్‌ల నాటివలె అంతనిస్తేజంగాను, నీరసంగాను ఉన్నాయని పాకిస్థాన్ నాయకులు భావిస్తారా?

విదేశ సహాయం

పోతే ,బాగ్దాద్, ఆగ్నేయ ఆసియా ఒడంబడికలలో సభ్యత్వం కలిగివున్న బ్రిటన్, అమెరికాలు ఇండియాపై యుద్ధానికి ఈ సమయంలో పాకిస్థాన్‌కి తోడ్పడతాయా? అనేది ముఖ్యమైన ప్రశ్న. యుద్ధ సహాయమంటే, ఓడలు, విమానాలు, యుద్ధ సామగ్రి, మాత్రమే కాకుండా, ధనం, ఆహార పదార్థాలుకూడా పంపా[illegible]. కాని యిప్పట్లో బ్రిటన్, అమెరికాలు, ఇండియాపై అట్టి సాహస కార్యానికి పూనుకొంటాయని [illegible] ఎట్టి సావకాశం కన్పించదు. ఇంతే కాకుండా ఈ రెండు దేశాలు సూయెజ్, లెబనాన్, ఫార్మోజాలలో తాము [illegible] ఊబినుండి యింకా బయటబడలేదు కూడాను. పైపెచ్చు అమెరికాలో ఐసెన్‌హోవర్ పార్టీ ఓడిపోవడం, బ్రిటన్‌లో వచ్చేసారి ఎన్నికలు రానైవుండడం ఈ సందర్భంలో ఆలోచించదగ్గ విషయాలే.

ఈ కారణాలవల్ల పాకిస్థాన్ వ్యవహారంలో "ఇదిగో పులి! అంటే అదిగో తోక!" అని [illegible] వాస్తవం కాదు. పాకిస్థాన్‌కీ, మనకీ యిప్పుడున్న ముఖ్య సమస్యలు మూడు. (1) సరిహద్దు సమస్య (2) కాలువనీటి విషయం, (3) కాశ్మీరు. వీటిలో మొదటి సమస్యలో నెహ్రూ—నూన్ ఒడంబడిక కొంత వరకు ఉపకరించింది. [illegible] అయూబ్ ప్రభుత్వంతో సంప్రతించుకోవచ్చును. రెండవ తగాదా యిప్పుడు ప్రపంచ బ్యాంకి యొక్క మధ్యవర్తిత్వంలో ఉంది. ఇక కాశ్మీర్ విషయమై త్వరలోనే తిరిగి, యేదోవిధంగా, సంభాషణలకూ,రాజీ మార్గానికీ సావకాశం ఏర్పడవచ్చు. అట్టి అవకాశమును భారతప్రభుత్వమున్నూ, ప్రజలు, సహృదయులై వినియోగించుకొనుటయే మన ప్రస్తుత కర్తవ్యం.

దీన్నిబట్టి రక్షణ విషయంలో [illegible] మనం ఉదాసీనత వహించవలెనని సలహా మాత్రం యెవ్వరూ భావించకూడదు. "[illegible] హితో వ్యత్యయః" అన్నట్టు, ప్రతిరాజ్యం నిత్యం తన రక్షణకు సంసిద్ధతతోనే వుండాలి. ఈ విషయమై ఇటీవల మన పార్లమెంటులో మన ప్రభుత్వం చేసిన ప్రకటన అన్ని విధాలా సంతృప్తికరంగా వున్నదనడంలో సందేహం లేదు—ఈ ప్రకారమే మన ప్రజలు, ప్రభుత్వం, [illegible] కొనుట ఒక్కటే యిప్పటి మార్గం.

మదనపల్లిలో సర్క్యూట్ హౌస్

హైదరాబాద్, నవంబర్ 27—చిత్తూరు జిల్లా మదనపల్లిలోని హార్స్‌లీ కొండలపైన సకల సౌకర్యాలతో ఒక సర్క్యూట్ హౌస్‌ను నిర్మించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 66 వేల రూపాయలు మంజూరు చేసింది.

హైదరాబాద్‌లోని అలియన్స్ హైస్కూలులో ప్రాచ్యభాషా కళాశాలకు విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావుగారు గత 20 వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు

ఆలేరు ప్రాజెక్టు
ప్రజా సహకారంతో నిర్మించగల అవకాశం

శ్రీ ప్రగడ కోటయ్య

[illegible] దేశానికి కావలసినంత ఆహార ధాన్యాల ఉత్పత్తి కావడం లేదని, ఉత్పత్తి పెంచుటకు దీక్షతో కృషి సాగించాలని, అందుకుగాను ముఖ్యంగా చిన్న చిన్న నీటి వసరుల ప్రణాళికలకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని అంటున్నారు. పెద్ద పెద్ద నీటి వసరుల నిర్మాణమునకు కోట్ల కొలది ద్రవ్యం ఖర్చు కావడమే కాక యింతలో అంటే 2,3 సంవత్సరాల కాలంలో అవి ఫలితానికి రాగలవని ఆశించడం కూడ భ్రమగానే కనిపిస్తుంది. కొద్ది ఖర్చులో, వెంటనే ఫలితాన్నియివ్వగల చిన్న చిన్న నీటి వసరుల నిర్మాణమునకు పూనుకోవడం అవసరం. అందుకు ప్రభుత్వ సహకారం లభించగలదని ఆశించడం పొరబాటు కాదు. ఈ చిన్న నీటి వసరుల నిర్మాణంతో ప్రభుత్వం సంతృప్తిపడక, ఆ ప్రాంతపు రైతులకు క్రొత్తగా "పల్లపుసాగు" చేసుకోవడానికి అవసరమైన సదుపాయాలను—అనగా, విత్తనాలు, ఎరువుల సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించడమునకు తోడుగా, వ్యవసాయ పనులను సాగించుటకు కావలసిన పరపతి సౌకర్యములను కూడ కల్పించాలి. ఈ వివిధ విషయాలపై ప్రభుత్వం పూనికతో సహాయ పడడానికి సంసిద్ధ పడిననాడు, చిన్న చిన్న నీటి వసరుల నిర్మాణానికి [illegible] రైతులనుండి కొంత సహకారాన్ని [illegible] అంత కష్టమైన పనికాదు. ఒక గ్రామం లేదా రెండు మూడు గ్రామాలకు ఉపయోగపడగలిగిన చిన్న చిన్న నీటి వనరుల నిర్మాణమునకు ప్రభుత్వం ప్రతి జిల్లాలోను పరిశీలనలు జరిపించడానికి పూనుకోవాలి. ఇందు కొరకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించవలసిన అవసరం లేదు. ఉన్న పంచాయితీ సిబ్బందిలో చిన్న చిన్న నీటి వనరుల పరిశీలన కార్యక్రమమును తొందరలో పూర్తి చేయించ వచ్చును. ఈ పరిశీలన కార్యక్రమమునకు అవసరమైన విషయ సేకరణకై అధికారులు పూనుకోనకుండగనే, ఆయా ప్రాంతాల రైతులు అవసరమైన వివరాలను అధికారులకు అందించగలరు.

బాపట్ల తాలూకా నాగండ్ల గ్రామ పంచాయితీ వారి కోరికపై గత వారంలో నాగండ్లకు పోయి, గ్రామం ప్రక్కనుండి ప్రవహిస్తున్న ఆలేరువాగు, దానిపై ఒక రైతు శ్రీ గోరంట్ల వెంకటసుబ్బయ్యగారు స్వంతంగా 10 వేల రూపాయలు ఖర్చుపెట్టి కట్టిన ఒక ఆనకట్ట, సప్లయి ఛానల్, ఆ నీటి సహాయంతో సాగు చేయబడుచున్న 30 ఎకరాల పంట భూమిని చూచి, ఎంతో సంబరపడ్డాను.

ఈ నాగండ్ల బాపట్ల తాలూకా పడమటి కొసను, చిలకలూరిపేట తూర్పు సరిహద్దుల [illegible] వున్నది. "ఆలేరు" అనబడు వాగు నాగండ్లకు చేరునరికి దాదాపు 150 గజాల వెడల్పు కలిగి వుంటుంది. [illegible] కొండ నుండి ఒక చిన్న వాగు, కోళ్లమూడి కొండల నుండి మరొకవాగు నాగండ్లకు ఒక మైలు దూరంలో కలిసి ఆలేరు వాగుగా రూపొందుతున్నాయి. అప్పటనే కోనంకినుండి వచ్చిన మరొకవాగు కూడ కలుస్తుంది. ఈ మూడు చిన్న వాగులు మొత్తం 6 మైళ్ల దూరము నుండి ప్రయాణం చేస్తూ, కొండలమీదనుండి పడే నీరును, మెట్ట ప్రాంతాలపై బడిన వర్షపు నీరును తీసుకొని, నాగండ్లవద్ద ఆలేరు రూపం చెంది, దుగ్గిపాడు, సంతరావూరు మీదుగా కొమ్మమూరు కెనాలును (సైఫన్ ద్వారా) దాటి అవతల రొంపేరులో కలుస్తుంది. ఈ ఆలేరులో సంవత్సరం పొడుగునా నీరు ప్రవహించదు. వర్షాకాలంలోనే ప్రవహిస్తుంది. ముఖ్యంగా పడమట బాగా వర్షాలు పడినప్పుడు మరీ ఉధృతంగా ప్రవహిస్తుంది. మరొక ముఖ్యమైన విషయ మేమంటే, నాగండ్లవద్ద [illegible]

[illegible] 30 ఎకరాలు [illegible] ఆ 30 ఎకరాల [illegible] 500 ఎకరాలకు పైగా "పల్లపు సాగులోనికి" రావడానికి వసతి వుందని అచటి రైతులు చెప్పుతున్నారు. ఈ పనులు చేయడానికి 1½ లక్షలు కావలసి వుంటుందని కూడా తమకు గల పూర్వపు అనుభవాన్నిబట్టి ఆ రైతులు చెప్పారు. అయితే ఈ 500 ఎకరాలలో కనీసం 200 ఎకరాలు బంజరు భూమి. అందువల్ల ఆ బంజరుభూమిని సాగుచేయుటకు అమ్మడం వలన ప్రాజెక్టు మొత్తం ఖర్చులో దాదాపు సగభాగం ప్రభుత్వానికి చేరగలదు. మిగిలిన 80 వేల రూపాయలను రైతులు అభివృద్ధి పన్ను రూపేణ చెల్లించుటకు సంసిద్ధంగా వున్నారు. అయితే రైతులు ముందుగా యీసొమ్ము చెల్లించలేక పోవచ్చును. కాని ప్రభుత్వం పని ప్రారంభించిన సంవత్సరంలోనే ప్రభుత్వ నిర్ణయం ప్రకారం అభివృద్ధి పన్నును చెల్లించుటకు రైతులు తమ సంసిద్ధతను ప్రకటించారు. కావున "ఆలేరు ప్రాజెక్టు" నిర్మాణమునకు ప్రభుత్వం పూనుకోవడం న్యాయం, అవసరం కూడాను. ఈ ప్రాజెక్టు పని ఒక సంవత్సరంలో పూర్తిఅయి 500 ఎకరాలకు పైగా భూమి పల్లపు సాగులోకి వచ్చే అవకాశముంది. మనం కావాలని కోరుతున్న ఆహార ధాన్యాల అధికోత్పత్తికి ఆట్టే కాలవ్యవధి లేకుండా ఉపకరించగలిగిన ప్రాజెక్టు యిది. ఖర్చు కూడా స్వల్పం. ప్రభుత్వం పరిశీలనకు పూనుకొని, ప్రాజెక్టు నిర్మాణమునకు వెంటనే నిర్ణయం చేస్తుందని ఆశిస్తున్నాను.

జూటుపల్లి ప్రాజెక్టు

హైదరాబాద్, నవంబర్ 28—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాద్ జిల్లా తాండూరు తాలూకాలో జూటుపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రత్యక్షపు, పరోక్షపు ఖర్చులకుగాను 14 లక్షల 77 వేల రూపాయలను మంజూరు చేసింది.

హైదరాబాద్, నవంబర్ 28—హైదరాబాద్ షాప్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు, హనాగ్రాన్ ఫోటో స్టూడియో వారికి మధ్య శ్రీ ఎ. కె. నాయర్ తొలగింపు విషయమై వచ్చిన పారిశ్రామిక వివాదం హైదరాబాద్ లేబర్ కోర్టుకు తీర్పుకు పంపబడింది.

ఏడాదికి రెండు పొగాకు పంటలు
రష్యాలో పండిస్తున్న వైనం

శ్రీ ఐ. వికెల్జై

సోవియట్ దేశంలోని అజారియా పర్వత ప్రాంతాలలో పొగాకు,ధాన్యం ద్రాక్ష పళ్లు, బంగాళాదుంపలు, పువ్వుకాయలు పండించబడుతున్నవి. కాని అక్కడి ముఖ్యమైనపంట పొగాకు. రైతుల ఆదాయాలలో నూటికి 55 నుండి 60 పాళ్లు యీపంట వల్లనే లభిస్తున్నాయి.

అనేక పొగాకు క్షేత్రాలు హెక్టార్ ఒక్కింటికీ (హెక్టరు సుమారు 2½ ఎకరాలకు సమానం) 2 నుండి 2.5 టన్నుల నాణ్యమైన పొగాకును పండిస్తున్నాయి. మువాళే ప్రాంతంలో గల బెటిటే గ్రామంలోని "ప్రవ్దా" సమష్టి క్షేత్రం అలాంటి వాటిలో ఒకటి.

ఈ సమష్టి క్షేత్రపు పొలాలు సముద్రమట్టానికి 1000 మీటర్లకు పైగా ఎత్తున వున్నవి. ఇక్కడ పంట పక్వానికి రావడానికి 180—190 రోజులకంటె ఎక్కువపట్టదు.

1956 లో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోయినప్పటికి (వేసవిలో అనావృష్టి ఆకురాలు కాలంలో వేగంగా మంచుగాలులు) ప్రవ్దా సమష్టి క్షేత్రం అభివృద్ధి పొందిన వ్యవసాయ సాంకేతిక పద్ధతులను అనుసరించడం వల్ల "ట్రెబిజుండు నం. 1867" అనే రకం పొగాకును హెక్టరుకు 2.3 టన్నులు పండించింది. 1957 లో యీ పంట హెక్టరుకు 2.5 టన్నులయింది.

తోటలకు అవసరమైన దానికంటె అధికంగా వేగంగా ఆరోగ్యవంతమైన నారును పుష్టించడం ఈ అధిక పంటలకు దోహదమిచ్చిన ప్రధాన అంశమని ఈ సమష్టి క్షేత్ర రైతుల అభిప్రాయం. ఆకురాలు కాలంలోనే నారు పెంచడానికి సన్నాహాలు ప్రారంభమౌతాయి. పేడ గెత్తం వేసి, భూమిని బాగా దున్నేరు. మను కుళ్లిన పేడ, ఇసుక కలిసిన గెత్తం తయారు చేయబడి మళ్లు ఏర్పాటు చేయబడ్డాయి.

జనవరి నెలాఖరికి విత్తులు జల్లడానికి మళ్లు సిద్ధం చేయబడ్డాయి. ఫిబ్రవరి 15 నుండి 20 వ తేదీవరకూ విత్తులు జల్లబడ్డాయి. ఈ మళ్లు, ప్రత్యేక ఉష్ణ వాతావరణం కల్పించబడి గాజు మూతల క్రింద వుంటాయి. ఆరుబయట వున్న మళ్లలో విత్తులు మార్చిలో జల్లబడ్డాయి. ఆరుబయటా, గాజు కప్పుల క్రింద నారు వేయబడిన ప్రదేశం పొగాకు తోటలలో హెక్టరుకు 100 చదరపు మీటర్ల చొప్పున వుంటుంది. దీనివల్ల తోటలు నాటడానికే కాకుండా వేళ్లు నాటిన మొక్కలను తీసి పారవేసి కొత్తమొక్కలను నాటడానికి కూడా కావలసినంత నారు పుష్టించబడుతుంది.

నారు నాటడానికి పది పదిహేను రోజుల ముందే పొగాకు పండే పొలాలను రెండుసార్లు దున్ని భూమి చదును చేశారు. కుళ్లిన పేడ హెక్టరుకు 20 టన్నుల చొప్పున, సూపర్ ఫాస్ఫేట్ 400 కిలో గ్రాముల చొప్పున వేయబడ్డాయి.

హెక్టర్ ఒక్కింటికి 73000—76000 మొక్కలు నాటేరు. పంట కోతకాలంవరకూ [illegible] సీజన్‌లో మూడు నాలుగు సార్లు భూమిని దున్నుతారు. దున్నడానికి ముందు హెక్టర్ ఒక్కింటికి 200 కిలో గ్రాముల చొప్పున నత్రజని ఎరువులు వేయబడతాయి. పొగాకు బాగా పెరగడానికై మొక్క ఒక్కింటికి 0.5 లీటర్ చొప్పున అమ్మోనిక్ ఎరువులను ఒకటి రెండు సార్లు మీదినుండి వేస్తారు.

మొక్కలోని ఉత్పత్తిదాయకమైన భాగాలకు వెళ్లనీయకుండా ఎక్కువగా పోషక పదార్థాలను తినివేసే ప్రక్కలంట పెరిగే కొమ్మలను సకాలంలో కత్తిరించి వేయడం పంట పెరుగుదలకూ, పొగాకు నాణ్యం ఎక్కువ కావడానికి అత్యంత ముఖ్యం. ఈ విధంగా కత్తిరించడం సాధారణంగా సీజనుకు రెండుసార్లు జరుగుతుంది.

పంట కోసే సమయానికి, పొగాకును శుభ్రపరచడానికి గిడ్డంగులు సిద్ధం చేయబడతాయి. పొగాకు తోటలలోని ప్రతి హెక్టరు ఒక్కింటికీ 2-3 గిడ్డంగులు,50—75 మూడు మీటర్ల వాహకాలు వుండేందుకు అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేయబడతాయి.

పొగాకు అడుగు పార పక్వానికి రాగానే సాధారణంగా పంట కోయడం ఆరంభ మవుతుంది. అంటే ఈ ప్రాంతంలో జూన్ నెలాఖరున జూలై ఆరంభంలోనూ అన్నమాట.

ఇటీవల ఈ క్షేత్రంలో ప్రవీణులైన పొగాకు పెంపకందారులు ఏడాదికి రెండు పొగాకు పంటలు పండించడం మొదలుపెట్టారు. మొట్టమొదట కొందరు రైతులు చిన్నచిన్న మళ్లలో ప్రయోగార్థం ఈ విధంగా పండించారు. వారి ప్రయోగం జయప్రదమైంది. ఈ ఏడాది ఈ సమష్టి క్షేత్రపు పొగాకు రైతులు మొత్తం పొగాకు పండే ప్రదేశ మంతటా రెండు పంటలు పండించారు. రెండవ సారి హెక్టరు ఒక్కింటికి 0.6 నుండి 0.7 టన్నుల మేలురకం పొగాకు పండింది.

రెండవ పంట పండించే పద్ధతి ఈ విధంగా వుంటుంది: వసంతకాలంలో వేగంగా నారు నాటడం, జాగ్రత్తగా శ్రద్ధ తీసుకున్నట్లయితే మొదటి పంట ఆకులను సెప్టెంబరు నెల మధ్యలోనే కోసివేయడం సాధ్యమవుతుంది. ప్రతి మొక్కకు బాగా పెరిగిన ఒకటి రెండు కొమ్మలను వదిలివేసి తక్కినవంతా తీసివేయబడుతుంది. ఈ కొమ్మల మీదుండే పువ్వులు, కొత్తగా పుట్టే చిన్న చిన్న కొమ్మలూ కూడా త్రుంచి వేయబడతాయి. సాధారణంగా మిగిలిన కొమ్మలకు 8 నుండి 12 వరకూ మేలురకం ఆకులు అదనంగా లేస్తాయి. మంచు గాలులు ప్రారంభం కాకముందే అక్టోబరులో రెండవ పంట కోసివేయబడుతుంది.

ఈ పద్ధతివల్ల సమష్టి క్షేత్రానికి హెక్టరుకు 7—8 వేల రూబుళ్లు అదనంగా ఆదాయం లభిస్తుంది. 1956 లో యీ క్షేత్రం ప్రభుత్వానికి పొగాకు అమ్మి 250, 500 రూబుళ్లు గడించింది. ఇందులో 50,000లకు పైగా రూబుళ్లు రెండవ పంట పొగాకు వల్ల వచ్చినది. 1957 లో పొగాకువల్ల ఈ క్షేత్రానికి లభించిన 3,00,000 రూబుళ్లకు పైగా ఆదాయంలో సుమారు 80,000 రూబుళ్లు రెండవ పంట పొగాకువల్ల లభించినది.

ఈనాడు అంజారియాలో పొగాకు పండే పొలాలలో రెండవ పంట వేసే పద్ధతి విస్తృత[illegible]

తన కుటుంబానికంతకూ
ఓవోమాల్ట్
శ్రేష్ఠమైన ఆహారమని
ప్రియమైన తల్లికి తెలుసును



ఓవోమాల్ట్ లేబరేటరీ
శేలం జంక్షన్ — శేలం - 5.



తారాబలం-చంద్రబలం

(1958 నవంబర్ 30 వ తేదీ ఆదివారం నుంచి డిసెంబర్ 6 వ తేదీ శనివారం వరకు)

గ్రహస్థితి: [illegible]

* * * *

[illegible]

మేషం: [అశ్వని, భరణి, కృత్తిక 1 వ పా.]

గత వారం వరకు ఉన్న ప్రశాంతతకు ఈ వారం కొంత భంగం కలిగే సూచనలు కనబడుతున్నవి. ఒక సిద్ధయూనికి ఏన్ని నమసిపోవటానికి సిద్ధంగా ఉన్న వాదాలు, వ్యవహారాలు మళ్లీ మొదటికి రాగల లక్షణాలు ఏర్పడుతున్నవి. డబ్బుఖర్చు పెరిగిపోతుంది. అయితే, ఎట్లాగో పైన పడిన ఖర్చును భరించి, తరువాత తడివిదూచుకోవటం జరుగుతుంది. ఆరోగ్య విషయంలో తగినంత జాగ్రత్తగా ఉండాలి. ఈ వారం దూరపు ప్రయాణాలకు అవకాశం వుంది. వృత్తి ఉద్యోగాలలో లోగడ కన్నా ప్రోత్సాహకరంగా ఉంటుంది. 1, 2 తేదిలలో బంధుమిత్ర సమాగమం; విందులు; వ్యర్థ ప్రసంగాలు.

వృషభం: [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఇతరుల సలహాలను విమర్శించకుండా అనుసరించడం వల్ల ఈ వారం ధనహాని, గౌరవ లోపం మొదలయిన ఉపద్రవాలు సంభవించడానికి సూచన ఉన్నవి. ఈ వారం డబ్బు చిక్కులు ఏర్పడుతుంది. ఇతరుల వద్దనుంచి రావలసిన పుష్కల డబ్బును లెక్కలోనికి తీసుకుని, పెద్ద మొత్తం డబ్బును ఖర్చు చేయవలసిన పనులను పైన పెట్టుకుని అనుకున్న రీతిగా డబ్బు చేతికి రాకపోవడం వల్ల అవకతవక సంతి చిక్కులలో పడతారు. వీలయినంతవరకు పొదుపుగా వుండటం మంచిది. ప్రయాణాలకోసం కూడా డబ్బు ఖర్చు అవుతుంది. వృత్తిలో సుఖం తక్కువ; 5,6 తేదీలలో సంఘ విరోధం; త్రిప్పట; ఇతరులకోసం శ్రమ.

మిథునం: [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పా.]

ఈ వారం మీ ఓర్పుకు పరీక్షా కాలం వంటిది. మిత్రులతో, బంధువులతో తగాదాలు [illegible] అనుమానం కొద్దిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాలలో లోటువున్నా ప్రోత్సాహం ఉంటుంది. [illegible] 3,4 తేదీలలో పిల్లలకు అనారోగ్యం; [illegible] ప్రసంగాలు.

కర్కాటకం: [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష.]

ఈ వారం లౌకిక వ్యవహార రంగంలో బాగా విజయవంతంగా వుంటుంది. మీ ఆలోచనలకు, మీ మిత్రుల సహాయ బలం బాగా ఉపయోగపడుతవి. ఈ వారం చివరి రోజులలో కుటుంబంలో శుభ, సంతోష కార్యాలు కొన్ని జరుగుతవి. మీ ధైర్యం, సాహసం ఎక్కువగా ఉపయోగపడుతవి. కుటుంబ నాయకుల ఆరోగ్యం సరిగా వుండదు. స్థిరాస్తి, వాహనాలు వీటివల్ల డబ్బుఖర్చు ఎక్కువ. దూరపు ప్రయాణాలలో పనులు పూర్తి కావు. 4, 5 తేదీలలో వ్యవహార పరిష్కారం; శుభకార్యాలు.

సింహం: [మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

ఈ వారం బాగా యోగదాయకంగా ఉంటుంది. స్థిరాస్తి, విలువగల వస్తు వాహనాలు సంపాదించుకొంటారు. వారం చివరి రోజులలో పుణ్యక్షేత్రాలు చూడడం జరుగుతుంది. పిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా వుండాలి. కుటుంబంలో పుణ్యకార్యాలు జరుగుతవి. కోర్టు వ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది. సంఘంలో గౌరవ, మర్యాదలు వృద్ధి అవుతవి. అప్పులు యివ్వటం, తేవటంలలో డబ్బు పోయే అవకాశాలున్నవి. వృత్తిలో హోదా, డబ్బు రాబడి పెరుగుతుంది. 5,6 తేదీలలో చోరభయం; కుటుంబంలో అశాంతి.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

ఈ వారం గ్రహబలం బాగా అనుకూలంగా వుంది. దేవుని దయవల్ల ప్రారంభించిన ప్రయత్నం ప్రతిదీ తృప్తికరంగా ఫలిస్తుంది. ప్రస్తుతం ఎంత ఆదాయం ఉంటున్నా ఒక్క రూపాయి అయినా మరువాటికి నిల్వచెయ్యలేరు. ఎప్పటికప్పుడు ఏవో ఖర్చులు వచ్చి పడుతూనేవుంటవి. చుట్టాలు స్నేహితులు రావడం, పోవటం ఎక్కువ. చిన్న చిన్న శుభ, సంతోష సంఘటనలు జరుగుతూ వుంటవి. కోర్టు కచేరీలలో అనుకూలత కనబడదు. డబ్బు మాత్రం ఎక్కువగా ఖర్చు అవుతుంది. ఉద్యోగ, వాపారాలలో పెరుగుదల కనబడుతుంది. 30,1,2 తేదీలలో చిత్ర విచిత్ర వస్తు, వస్త్రాలంకారప్రాప్తి; విజయవార్తలు.

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈ వారం గ్రహబలం బాగా వుంది. గౌరవ, మర్యాదలు పెరుగుతవి. ఈ వారం చివరి రోజులలో అతి ముఖ్యమైన దూరపు ప్రయాణాలు చెయ్యడం జరుగుతుంది. దుబారాగా కొంత డబ్బు పోతుంది. అవసర, అనవసరాలను తెలుసుకోకుండా ఏవేవో వస్తువులు అమ్ముకొంటారు. ఆరోగ్యం కొద్దిగా చిక్కుపెడుతుంది. మాట విలువ, పలుకుబడి పెరుగుతుంది. ఈ బలంతో పెద్ద హోదాలో వుండేవారి అనుకూలత సంపాదించ గలుగుతారు. అధికారం గల లౌకిక వ్యవహారాలను నడుపుతారు. 4,5 తేదీలలో శుభ, పుణ్యకార్యాలు; త్రిప్పట.

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

శ్రమలేకుండా పెద్ద వ్యవహారాలను సాధించి, లాభం పొందగలుగుతారు. మీకు ఆయాచితంగా అధికారులు, పెద్ద స్థితిలోని ఇతరులు అండగా నిలుస్తారు. ఈ వారం కొత్తగా కొన్ని పెద్ద ఖర్చులు వచ్చిపడుతవి. అయితే, వీటిని సరిదిద్దుకోడానికి అవసరమయిన డబ్బును గురించి యిబ్బంది పడవలసిన అవసరం లేకుండా ఎప్పటికప్పుడు చేతిలోకి డబ్బు వస్తుంది. స్వజనంతో చిన్న చిన్న వివాదాలు వస్తవి. దైవ చింతకు, క్షేత్ర ప్రయాణాలకు ఈ వారం అనుకూలంగా వుంటుంది. వృత్తి, ఉద్యోగాలలో ఒడిదుడుకులను గురించి చేసే ప్రయత్నాలు ఫలిస్తవి. 3, 4 తేదీలలో దైవ, పుణ్య ప్రసంగాలు, [illegible].

ధనుస్సు: [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఈ వారం ఒక విధంగా బాగుంటునా తగిన మనశ్శాంతి వుండదు. సంఘంలో హోదా, గౌరవం లోగడకన్నా ఎక్కువ అవుతవి. స్వంత విషయాలలో బాధ్యతలు, యితరుల బాధ్యతలు కొత్తగా పైన పడుతవి. మంచితనంకోసం శ్రమను, ఖర్చులను భరిస్తూ ఉన్న కొద్దీ యింకా పెరుగుతూనే వుంటవి. ఎంత రాబడి వస్తూ వున్నా ఎప్పటికప్పుడు హరించిపోతూ ఉంటుంది. వారం ప్రారంభంలో లౌకిక వ్యవహారాలలో విజయం లభిస్తుంది. ఈ సంబంధంతో ఒక ప్రయాణం కూడా చేస్తారు. ఉన్న స్థితినుంచి పై స్థితికి పోవటానికి ప్రయత్నిస్తే దారి అనుకూలంగా కనబడుతుంది. 2, 3 తేదీలలో శుభకార్యాల విషయంలో [illegible]; వ్యవహార జయం.

మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

ఈ వారం గత వారమంతా ప్రోత్సాహకరంగా వుండదు. ప్రారంభించిన ప్రయత్నాలు మరుమునా ముందుకు సాగవు. అనుకున్నరీతిగా అప్పులు సహాయం చేయరు. చేతిలోకి డబ్బు రాదు. స్థిరాస్తి క్రయ విక్రయ కార్యాలలో [illegible] వస్తూ వున్నా [illegible] పూర్తి కావు. ప్రతి చిన్న పనికోసం ఒకటికి పదిసార్లు తిరగడం, ఒకటికి పది పెంచలు డబ్బు ఖర్చుకావటం, జరుగుతుంది. డబ్బు రాబడిలో పెరుగుదల [illegible]

కుంభం: [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈ వారం ప్రయాణాల ప్రాముఖ్యం గల వారం. హఠాత్తుగా, విశేషంగా ప్రయాణాలు చేస్తారు. ఆదాయంకన్నా ఖర్చులు మీ దగ్గరకు వస్తారు. వ్యాపారాల్లో జీవనోపాయంలో బాగా అనుకూలత జరుగుతుంది. స్వంత విషయాలలో కన్నా ఇతరుల విషయాలలో ఎక్కువ బాధ్యత వహిస్తారు. ఆడవాళ్లను గురించి చిక్కులు, ధనవ్యయం, అశాంతి ఏర్పడుతుంది. వృత్తి, ఉద్యోగాల విషయాలలో ఇబ్బందులు ప్రాధాన్యంతో చిన్న వివాదాలు తలయెత్తుతవి. పిల్లల శుభ, సంతోషకార్యాల విషయంలో బాగా డబ్బు ఖర్చు చేస్తారు. 3,4 తేదీలలో అధికారుల వల్ల అనుకూలత, విందులు, సిద్ధి.

మీనం: [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి.]

ఈ వారం యెక్కువ యోగదాయకంగా కనబడుతుంది. డబ్బురాబడి లోగడకన్నా బాగా పెరుగుతుంది. అయితే, ఈ వారం శుభ, సంతోష కార్యాలకోసం, స్థిరాస్తి అభివృద్ధికోసం డబ్బు ఎక్కువగా ఖర్చు అవుతుంది. స్వంత బాధ్యతలను, లాభాలను లక్ష్యం చేసి ఆప్తులకు సహాయం చేస్తారు. ఈ వారం చివరి రోజులలో ప్రయాణాలు చేసి వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఇందువల్ల పెద్దమొత్తంగా డబ్బు, ఆస్తి సంపాదించ గలుగుతారు. ఈ వారంఅంతా పైకి చాలా ఆడంబరంగా, ఉత్సాహవంతంగా గడుస్తుంది. 1,2 తేదీలలో సంఘాధిపత్యం, పుణ్యకార్యాలు.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147/11 డి, బాలాజీ నగర్, మద్రాసు-14

రూపవాణి

విదేశాలలో ప్రదర్శనకు ప్రత్యేకంగా చిత్రాలు

—ఐ. ఎస్. జోహర్ సూచన

లార్డ్ బ్రాబోర్న్ నిర్మించిన "హారిబ్లాక్ అండ్ ది టైగర్" చిత్రంలో నటించిన పిమ్మట మరింత ప్రసిద్ధి పొందిన హాస్యనటుడు ఐ. ఎస్. జోహర్ 'ఆంధ్ర ప్రభ' బొంబాయి ప్రతినిధితో జరిపిన ఇంటర్వ్యూలో విదేశాలకు ఎగుమతి చేసే నిమిత్తం ఇండియా ప్రత్యేక చిత్రాలను నిర్మించాలని అన్నారు.

పాశ్చాత్య దేశాలకు, ఇండియాకు చలన చిత్రాలలో అభినయానికి సంబంధించిన వ్యత్యాసాన్ని గురించి వివరిస్తూ శ్రీ జోహర్ ఇలా అన్నారు:

"మన చలన చిత్రాలలో నటులు 'మితిమీరి' నటించాలి. అలా నటిస్తేనేగాని ప్రేక్షకులు సహించరని అనుకోరు. మనం అనేక సంవత్సరాలుగా నాటక ఫక్కీ అభినయానికి అలవాటుపడి వుండడం దీనికి ఒక కారణం. పాశ్చాత్య దేశాలలో 'మితి' మీర కుండ నటించాలి. వారు ఏదైనా భావాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించవలసి వచ్చినపుడు అభినయంలోకంటె వాచికంలో మాటలు కొంచెం ఎక్కువ అనడం ద్వారా కూడా ఆ ప్రయోజనాన్ని సాధిస్తారు.

"మన దేశంలో భాష చిక్కు ఒకటున్నది. అక్కడ ఇంగ్లీషు అందరికీ అర్థమయ్యే భాష. ఇక్కడ హిందీ ఒక్కటే కాక అనేక భాషలున్నాయి. ఈ భాషలు తెలిసిన వారు కొందరైతే తెలియని వారు అనేక మంది. పాశ్చాత్య దేశాలలో వాస్తవిక కథలనే చిత్రీకరిస్తారు. ఆ కథ వృత్తాలు ప్రేక్షకుల హృదయాలకు హత్తుకు పోయేటట్లు వుంటాయి. వారి అభినయం స్వతస్సిద్ధంగా వుంటుంది. ఉదాహరణకు 'హారీ బ్లాక్' చిత్రంలో నా నటన చూసిన విదేశీయులు జోహారు అర్పించి 'సెభాస్' అన్నారు. ఆ చిత్రాన్నే అక్కడ చూసిన నా భారతీయ మిత్రులు 'నేను అసలు ఆ చిత్రంలో నటించనే లేదు' అన్నారు. నా అభినయం వారికి పూర్తిగా ఆశాభంగం కలిగించింది.

"అక్కడ అభినయానికి మన దేశంలో అభినయానికి మధ్యస్థమైన మార్గాన్నే నా నటునకు ఎప్పుడో ఏర్పడి వచ్చింది. భారతీయుని వేష ధారణలో—నేను భారతీయుడు మాట్లాడినట్లునే మాట్లాడవలసి వచ్చింది. అంటే అటు విదేశీయులకు—ఇటు భారతీయులకు నచ్చేటట్లు నటించడానికి నేను ఎత్తయిన కొండమీద జాగ్రత్తగా నడిపోకుండా నడవవలసిన పరిస్థితిని ఎదుర్కొన్నాను. ఆపరిస్థితినుంచి క్షేమంగానే బయటపడగలిగినందుకు భగవంతునికి ధన్యవాదాలర్పిస్తాను."

"మనకూ వారికి టెక్నిక్‌లో గల తేడా ఏమిటి?" అనే ప్రశ్నకు శ్రీ జోహర్ ఇలా అన్నారు:

"టెక్నిక్‌లో అంత తేడాలేదు. అయితే సినిమా [illegible] చిత్రంలో పని చెయ్యడం చాలా సుఖంగా కనిపించింది. కెమెరా కదలిక ఎక్కువగా లేదు. క్లోజప్‌లు తక్కువ. ఎక్కువగా అక్కడ 'షెట్'లు కట్ చెయ్యటం కూడా వుండదు. ఒక షాట్‌లోనే ఒక దృశ్యమంతా షూట్ చెయ్యడం వల్ల కాలం కూడా కలిసి వస్తుంది. ఇక్కడ ఒక్కొ షాట్‌లోనే కొన్ని దృశ్యాలు తీస్తారు.

"మన నిర్మాతలు—విదేశాలలో నటీనటులు డైరెక్టర్ చేసిన దానికన్నా అభిరుచితో చేస్తూ వుంటారా?" అంటూ వుంటారు. అక్కడ నాకు ఈ లోపము అంతగా కనిపించలేదు. 'హారీబ్లాక్' చిత్రంలో ప్రధాన నటీనటులు తరుచు డైరెక్టర్‌కు సూచనలు చేస్తూ వుండేవారు. కొన్ని సమయాలలో దర్శకుడు ఆ సూచనలకు అంగీకరించేవాడు. నిజానికి స్టెవార్ట్ గ్రాంగర్ నన్ను డైరెక్టరును కూడా చాలా సార్లు డైరెక్టు చేశాడంటే నమ్మండి.

"మన దేశం తటస్థ రాజ్యం కనుక, శాంతి యుత సహజీవనాన్ని అభిలషించే దేశం కనక ఇండియా అంటే అక్కడ ఎక్కువ గౌరవం. మన తాత్విక, విజ్ఞానాలపట్ల వారికి అధిక గౌరవభావం కలదు.

"యూరప్ అమెరికాలలో మన పిల్మ్‌లను గురించిగాని, మన ఫిలిం పరిశ్రమను గురించిగాని అంతగా ఎవరికీ తెలియనే తెలియదు. వారికి ఒక్క సత్యజిత్ రాయ్ పేరు బాగా సుపరిచితమైనది. అమెరికాలో కార్లోస్ వారి ఫిలిం ప్రదర్శనోత్సవాలను ఎవరు గుర్తించరు. కాన్స్, వెనిస్ ఫిలిం ప్రదర్శనోత్సవాలనే అమెరికనులు గుర్తిస్తారు. మన చలన చిత్రాలంటే వారికి ద్వేషం లేదు. వారి అభిరుచులకు తగిన చిత్రాలను మనం పంపితే వాటిని వారు తప్పక చూసి ఆదరిస్తారు. మన దేశంలో ప్రజామోదం పొందిన చిత్రాలు అక్కడి ప్రజల హర్షామోదాలను చూరగొనగలవని చెప్పడానికి వీలులేదు.

"మన దేశంలో సాయుధ బలాలను గురించి వ్యంగ్యమైన విమర్శలున్న చిత్రాలు కొన్ని నిషేధించబడిన సంగతి నాకు తెలుసును. విదేశాలలో అట్టి చిత్రాలను బహిష్కరించరు. ప్రజలు, సాయుధ బలాల పక్షులు కూడా చూసి ఆనందిస్తారు.

"మన నటీనటులు విదేశ చిత్రాలలో నటించే అవకాశం వస్తే తప్పక నటించవలసిందే కాని యిక్కడ పెద్ద పేరు వున్న నటులు ఈ అభినయం ఆ చిత్రాలకు అంతగా ఉపకరించదు కనక అక్కడ ఓనమాలనుంచి ప్రారంభించవలసి వుంటారు.

"అక్కడ రెండు తరహాల చిత్రాలు తరుచు తయారౌతూ వుంటాయి. సునిశిత హాస్యంగల సుఖాంత చిత్రాలు మానవ మనస్తత్వాన్నీ, స్త్రీ పురుష సమస్యలకు సంబంధించిన చిత్రాలూను ఇవి వాస్తవిక చిత్రాలు.

"అక్కడ నటీనటులకు డబ్బు కంటె తమ పని మీద, పేరు ప్రతిష్ఠలు తెచ్చుకొనటం మీద ఆసక్తి ఎక్కువ. ఇక్కడ డబ్బు కొలబద్ద. ఇక్కడ ఒక నటుని ప్రసిద్ధికి అతడు ఎంత ప్రతిఫలం తీసుకొంటున్నాడనేదే కొలబద్ద. అక్కడ నటీనటులు ఎప్పుడో ఇంకా కొత్త విశేషాలను నేర్చుకోవాలనే తపనతో వుంటారు.

'అక్కడి ఫిలిం అభిమానులు 'ఆటోగ్రాఫ్' కోసం ఎప్పుడెప్పుడు ఎంతో మర్యాదగా ప్రవర్తిస్తారు. కలంతీసి— ఆటోగ్రాఫ్ బుక్‌లో ఎక్కడ సంతకం చేసి యివ్వాలో చూపిస్తారు. ఇక్కడ ఆ పుస్తకంలో ఖాళీగావున్న చోటు మనమే చూసుకోవాలి. మన పెన్‌తోనే సంతకం చెయ్యాలి. అప్పుడు ఆటోగ్రాఫ్ కోరే వ్యక్తి తన పుస్తకాన్ని కొన్ని సందర్భాలలో మన పెన్‌ను కూడా తీసుకు పోవడం కద్దు" అని శ్రీ జోహర్ అన్నారు.

హైదరాబాద్, నవంబర్ 28— ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి గారు డిసెంబరు 1 వ తేదీన కారులో భువనగిరి వెళ్లి సాయంకాలానికి తిరిగి వస్తారు.

అజ్ఞాత కవయిత్రి

శ్రీ వాత్సవ

[illegible] భావించేవారు. అటువంటి సందర్భంలో ఆమె సాహిత్య సృష్టి చేసినదంటే ఆదరించి గౌరవించ దానికి బదులు అపహాస్యం చేసేవారే ఎక్కువగా కనిపించేవారు. కవియిత్రుల గూర్చి చాటువులు చెప్పుకొనే కథలవల్ల స్త్రీకి నాటి సాహిత్య రంగంలో ఎటువంటి గౌరవ స్థానం వుండేదో మనం పూహించుకోవచ్చును. అందుచేతనే ఎక్కువమంది విదుషీమణులు స్వతంత్రించి కావ్యరచన చేయలేరు. ఒక వేళ చేసినప్పటికీ అది ప్రచారంలోకి రాకుండా అజ్ఞాతంగానే ఉండిపోయి కాల గర్భంలో దాగిపోయాయి. ఈ కాలంలో స్త్రీ పురుష వివక్షణ లేకుండా పత్రికల పుణ్యమా అంటూ అందరూ రచనలు చేస్తున్నారు. చదువరులు వాటిని ఆదరిస్తున్నారు. నిజానికి పురుషుల కంటె స్త్రీల రచనలంటేనే ఎక్కువ సమాదరం పొందుతున్నది. ఆ కారణం చేత కొందరు పురుషులు స్త్రీల పేరులతో తమ రచనలు అచ్చు వేయిస్తున్నారు. నిజానికి, సాహిత్యంలో స్త్రీ, పురుష విభేదాలు కాని స్త్రీ రచన అంటే అసూయా ద్వేషాలు కాని ఎవరికీ ఉండ నక్కరలేదు. అక్షరాస్యత బహుప్రచారంలోనికి వస్తున్న ఆధునిక కాలంలో, స్త్రీలలోనే, ఎక్కువ చదువరులు ఉన్నారు. ఆ చదువరులను ఆకర్షించడానికి స్త్రీ దృక్కోణం నుండి చూచి [illegible]

[illegible] జీవితాన్ని వడపోసి, [illegible] అనుభూతిక చింతతో ఈ కావ్య రచన చేసినట్లు కనిపిస్తుంది. ఆమె పేరు దార్ల సుందరమ్మ. రచించిన శతకము భావలింగ శతకము. పాప భయ విభంగ భావలింగ అనే మకుటముతో మాట యిరువదొక్క అట వెలదులా రచించింది. పైగా ఏవరైనా చేర్పులూ, కూర్పులూ చేయకుండా ఆ పద్యంలోనే కాపుదల చేసుకొన్నది.

మాట యిరువదొకటి యూట వెలదుల
నాటలాడు కొంటి ననుభవముగ
మాటి జూచినట్టి సుందరమ్మను నేను
పాప భయ విభంగ భావలింగ.

ఈమె శాలివాహన శకం 1755 విజయ చైత్ర పౌర్ణమినాడు ఈ కృతి పూర్తి చేసిందట. అనగా 1829 క్రీస్తుశకం అని మాట కూడా ఆమె చెప్పుకొన్నది.

పదియు నేడు నూర్లపైని నేబది య్యెడు
శాలి వాహ శకము జరుగుచున్న
విజయ వత్సరమ్ము నిజ చైత్ర శీర్షము,
పాప భయ విభంగ భావలింగ.

ఈ కావ్యానికి తగిన గౌరవం రాదేమో అనే భయంతో ఫలశ్రుతి చెప్పి, ఒక ఆకర్షణ చూపి, రచనను ముగించింది.

ఇదియు వినిన జదువ నింపుగా వ్రాసిన
మోక్షమబ్బు గురుని దీక గల్గు
సత్య మనుచు వింటి పజ్జనావళి వల్ల
పాప భయ విభంగ భావలింగ.

ఈ యాట వెలదుల నడక తీరు వేమన పద్యాలను తలపిస్తున్నది. ఒక పాదం మకుటానికి తీసుకుంటే మిగిలినవి మూడు పంక్తులు. ఆ మూడు పంక్తులలో ముక్తసరిగా ఒక సుద్దు చెప్పి, దానికి ముద్దు ముచ్చటలు కూర్చే ఉదాహరణ చూపించాలి. ముక్తపదగ్రస్తంగా ఒకసారి, అర్థాంతర న్యాసంగా, ఒకసారి తెలివిగా, గడుసుగా బిగువు చెడకుండా, తేటతెల్లంగా చెప్పవలసిన విషయం చెప్పుకొనిపోవాలి. ఇందులో నియమాలు నిర్బంధాలూ ఎక్కువ. అవకాశం తక్కువ. స్వల్ప వ్యవధిలో అనల్ప కావ్యసిద్ధి సాధించాలి. చమత్కరించాలి. ఆ నేర్పు ఒక్క వేమనకే చెల్లింది. తర్వాత నూరు, మూటయేబై యేండ్ల క్రితం జీవించిన యీ యాడపడుచు నిర్వహించింది. ఈమె తన ముప్పదియవ యేట ఈ శతకం పూర్తి చేసిందట. రెండు మూడు చోట్ల ఈమాట తన శతకంలో వ్యక్తపరచింది. దీనికి ముందు మరి యితర రచనలు కూడా ఏమైనా చేసిందేమో! వానిని గురించి ఎవ్వరికీ తెలియదు. ముప్పది యేండ్లకే పెద్ద వయస్సునట్లు శీమె తన్ను తానే నిందించుకొన్నది.

పుట్టువంది గడచిపోయె ముప్పది యేండ్లు
వినిన కనిన దారి వింటి గంటె
కొత్తలేమి వినక కూలిపోయెను బుద్ధి.

మరొకచోట తన వయస్సులో ఏడిన పట్టు వివరించింది.

తరచి తరచి మాడ జరిగె ముప్పది యేండ్లు
తల్లి దండ్రి నెరుగ దవము చేసి

తల్లి నెరుగగంటె దండ్రిని గననైతి అన్నది; అంత మాత్రంచేత ఈమెకుతల్లి ఉన్నది, తండ్రి లేదని భావించకూడదు. తల్లిదండ్రుల గూర్చి మరొకచోట ఆమె స్పష్టముగా వెల్లడించింది.

గంజి వంశజుండు ఘనుడు శ్రీరాములు
తండ్రి, నాగమాంబ తల్లి యయ్యె
కుదురుకుంటి "చెర్లగుడిపాడు" నందేను

అన్నది. ఈమె పుట్టినూరు గుంటూరు జిల్లాలోని "చెర్లగుడిపాడు" తండ్రి గంజి శ్రీరాములు. కుదురుకొంటి "చెర్ల"అని అనడంలో ఏదో యాతనలు పడినట్లు ధ్వనిస్తున్నది.

ఈమె మగనాలు. వివాహిత. మెట్టిన యూరు రామచంద్రపురము.

దార్ల వంశజుండు తగనేస్తుయాఖుండు
తాళి గట్టినట్టి ధవుడయ్యె
ధరణి రామచంద్రపురము మెట్టిన యూరు.

ఇది తూర్పు గోదావరి జిల్లాలో రామచంద్రపురమే అయివుంటుంది. ఈమె గురుని గూర్చి కూడ చెప్పుకొన్నది.

నా గురుండు పుడ్డె మద్రి వేంకటరాయ
ఘనుడు నిలువబడిన యువఘుపొనౌను
మూడు రూపులైన మూర్తి వికిన్నుండు.

ఈమె సాలె కులములో జన్మించింది. అందు చేత అగ్ర కులముల వారిచేత అంతగా గౌరవము పొందినట్లు తోచదు. చివర ఆమె ఒప్పుకొన్నది.

సాలె యువగ జాత శాలయే తెనుగున
తొలుత నడుట నెన్ని పలుకబడియె
సాలెదానె ననుచు జాటుగా బడితిని.

ఈమె శివభక్తురాలు. సగుణ లింగారాధన చేయవలెననే విశ్వాసము కలది. పంచాక్షరి మంత్రము పఠించి ముక్తి పొందగలననే విశ్వాసము కలది. అయినను ఆమె అద్వైత పర బ్రహ్మనే ఉపాసించినది.

నిగూఢ వేదాంత సారాన్ని జాడ తేలిక మాటలతో సరళంగా చెప్పగల్గిన నేర్పు ఈమెకున్నది. ఏత విషయాలే ఈ శతకంలో ఈమె ఎక్కువ పర్యాలించింది.

నేసినంగ గురుడు నేర్పిన మంత్రంబు
నే ననంగ బయలు సీకు నాకు
తండ్రి కొడుకు లిట్లు ద్వైత పద్వైతంబు

గురూపదేశం పొంది వేదాంత[illegible] తరించిన ధన్యురాలు.

మధ్యమైన నడెల్ల హాయిమై సాపును
చేటు లేని దొకటి మాటి మిగిలె
అదియె గురుని మంత్ర మౌది పంచాక్షరి.

అది ఆమె పొందిన మంత్రోపదేశం. త్రిమూర్తులను చెప్పుటలో ఈమె శివపారమ్యాన్ని స్థాపించింది. ఈమె బ్రహ్మ దైవము భావలింగ [illegible].

మాటయుండు జిక్కు మరి బ్రహ్మదేవుండు
అక్షరమున జిక్కు నవ్యుతుండు
నాదమందు జిక్కు నాగేంద్రధరుడు.

[illegible]

పిల్ల చెయిగు నేసి వండి [illegible]
తీసి నెయిని వారె దయిని [illegible]
పట్ల నోరిను తెనిక శాస్త్రమ్ముల [illegible]

ఈమె శివార్చన అనగా శివ పూజకు మని నమ్మిన ట్లున్నది. దానిని గురించి చాల పద్యాలు వ్రాసింది. శివలింగాభిషేకమే ఆమె నమ్మిన శివపూజ.

శిలమునందు రాయి జీవుడు కలను
మాయలుమున దుర్చు మునుగినదే
లల్లి మాటలక్షైన మిథ్యే శేఖమున [illegible]

అని అభిషేక విధానం నిర్వచించింది. [illegible]

త్రొక్కుటకును రాయి; మొక్కుటకును రాయి
నిలిపియుండ రాయి నీడ రాయి
రాయిగాదె నిఖిల రాజ్యమ్ములకు బట్టు

తను లింగ మతమును మరొక విధంగా కూడ ఆమె వివరించింది.

లింగ బువ్వ గొనుట లింగ మునుభుజుండు
నేను మేను గలిసి నిన్ను గొలిచె
దీన లింగ మతము దివ్యమై నిను జేరె

భగవద్గీతలోనూ, బ్రహ్మ సూత్రాలలోనూ వున్న పరమ రహస్యాలను ఈమె చాల సాక్ష్మంగా నిర్వచించింది. తేటతెనుగు మాటలలో ఎంత తియ్యగా పలికిందో?

పాలముతోన మున్ను గలిసి జలంబులు
గింజ యగుచు బువ్వ గంజి యయ్యె
గంజి బువ్వ వలన గలిగిరి నరులెల్ల

కుకవులను నిందించుటలో కూడ ఈమె శివభక్తి ప్రాశస్త్యము కనబరచినది.

కాసు లాశ కొరకు కపటాత్మకులమీద
పట్టి కూత కూయువాడు కవియె?
విన్ను బల్కరించు నిపుణుండె కవియౌను

ఆమె ఈ పద్యములు చెప్పడానికి కలిగిన కారణం ముందే విన్నవించుకొన్నది.

నిలువ నీడు కొనదు నిమిషమైన మనసు
దాని కొరకు జెప్ప బూనుటాయె
ఘనత కొరకు కాదు కవయిత్రి నైగాదు
పాప భయ విభంగ భావలింగ!!

వేద శాస్త్రాలు చదివినంత మాత్రంచేత విషయవేద్యులు కాలేరు అని పలువురు చెప్పిన మాటనే ఈమె కొంచెం తీవ్రంగా వక్కాణించింది.

వెర్రి కుక్క లట్లు వేదాల నెల్లను
గూయుచుండ్రు పొట్ట కూటికొరకు
తోలుబొమ్మ నెరుగ దొడ్డ విద్యేటికి—

ఇదే మరొకచోట చమత్కారంతో చెప్పింది.

పాము వణకుచుండు పక్షీంద్రు గతి చూచి
గజము వణకు సింహ గతిని జూచి
వేద మట్టు వణకు వేదాంత గతి జూచి.

వివిధ మతములు మాటలలో వచ్చినవి తప్ప, మాట లేనిచో మతము సున్న యన్నది.

మాట చేతగాదె మతము లన్నియు గల్గె
మాట ఉడిగియున్న మతము సున్న
మాట పండువాడు మా గురునాథుండు!!

అలాగే ఆమె యోగాభ్యాసాన్ని కూడ నిరసించింది.

చిలిపితనము చేత సిద్ధికోసము పోయి
కుంభకముల జేయు గుహాం దూరి
కొర్కె బుడుగ గాలి కుంభించి యుండదా

యని సరియయిన కర్మయోగాన్ని ప్రబోధించింది.

కుల భేదాలు, ఎర్ర బేదాలు, పేద సాదల తేడాలు ఆమెకు రుచింపవు. అన్నింటికంటె ఆమె విలువ కట్టినది మాట నిల్పుకోలుతనము.

గొప్ప కులము గాదు. గొప్ప ద్రవ్యము గాదు.
గొప్ప విద్య కాదు కోటియేల
మాట నిల్పునేని మాదిగైనను గొప్ప!!

ఆమె చిన్నతనములో చాల బాధలు పడి వుంటుంది. పెద్దదైన తర్వాత గురు బోధ పొంది జ్ఞాన వివేకన కలిగి యుంటుంది.

చిన్ననాడె నాకు చెప్పెడి దిక్కున్న
చిన్ని బాధ లిట్లు నన్ను జెందు
ఏమి లేని నీతో నే నేమి కనుగొంటి!!

ఈమెకు కొంచెం వైద్యము, కొంచెం రస విద్య తెలిసియుండవచ్చును.

నాక రోగమెల్ల గలచింద జేయుట్టు
రాతి యుప్పువేత రసము గట్టు
శివుని చింతచేత చింత లన్నియు గట్టు

అని చిటకాలు చెప్పింది. ముక్తి మార్గ సాధన ఆమె చక్కగా ఉపదేశించింది.

కనుల చెవుల నోట గాళ్ల చేతుల బుద్ధి
జూచి, విని, వచించి చుట్టు తిరిగి,
చేసి, తలచి నిన్ను చేరిన ముక్తియే
పాప భయ విభంగ, భావలింగ!!

ఆమె జీవితానుభవాలను చక్కగా చిత్రించింది.

విషయ కాంక్షచేత విహరించు వారికి
నిద్ర వచ్చు విధము నీకె తెలియు
నిద్ర దాగు చోట్ల నీవౌట నిజమింత!!

ఇలాగ ఈమె భక్తి పారమ్యాన్ని, జీవిత విశేషాన్ని నిరూపించే పద్యాలెన్నియైనా చూపవచ్చు. ఈమె అజ్ఞాతక కవయిత్రులలో ఒకతె. ఈమె రచించిన శతకము వ్రాత ప్రతిని కోనూరు గ్రామ వాస్తవ్యులైన బూతుపూరు సుబ్బారెడ్డి గారి వద్ద కొండపేటి వెంకట కవిగారు సేకరించి ఇపుడు గ్రంథ రూపంలో ప్రచురించారు. ఇది ప్రకటించి అయిదారు సంవత్సరాలు కావస్తున్నా, ఈ యజ్ఞాత కవయిత్రి రచించిన వేదాంత శతకానికి రావలసిన ప్రచారం రాలేదు. తేట తెనుగు మాటలతో దివ్య సత్యాలు చెప్పిన అనేక శతకములతో భావలింగ శతక మొకటి. ఈ శతకము రచించిన కవయిత్రి దార్ల సుందరమ్మ వేమన తర్వాత పేరెన్నిక చేయవలసిన రచయిత్రి.

చిత్రజగతి

రాజ్యం పిక్చర్స్‌వారి 'కృష్ణలీలలు' చిత్రం అతి త్వరలో విడుదల కాబోతూ వుంది.

* * * *

జయంతీవారి 'పెళ్లినాటి ప్రమాణాలు' చిత్రం విడుదలను నిరీక్షిస్తున్నది.

కావలెను

డివిజనల్ ఇండియన్ ఎక్స్‌ప్రెస్, [illegible] స్టాండర్డు, ప్రీప్రెస్, దినమణి, దినమణి కదిర్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రికలను అమ్ముటకు ఏజంట్లు కావలెను.

రాళ్లబుడుగూరు (చిత్తూరుజిల్లా), కొత్తపేట (తూర్పు గోదావరిజిల్లా), చింతలపూడి (పశ్చిమ గోదావరి జిల్లా).

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు.

GIFT that lasts..
శాశ్వతంగా ఉండే బహుమతులు
గారంటీ వజ్రములు
బంగారు నగలు
వాచీలు, గోడ గడియారాలు
వెండి వస్తువులు
ప్రతి కొనుగోలుకు గ్యారంటీ యివ్వబడును
Surajmals
PIONEERS OF INDIA'S DIAMOND TRADE AND FINE GOLD JEWELLERY
313, ఎస్ప్లనేడ్, మద్రాసు
Grams: MORALITY
Phone: 2250

తగింపు ధరలు

10 సం. రములు గ్యారంటీ.
10½" పూర్తి జాయిలు రు. 48/-
10½ వాటర్‌ప్రూఫ్ రు. 55/-
8¾" ఆల్ ప్రూఫ్ రు. 65/-
శ్రీకాంత్ వాచ్ కో., తణుకు.

బొల్లి
మేహ మచ్చలు
త్వరితగా చర్మవ్యాధులకు గ్యారంటీ చికిత్స
వివరములకు [illegible]
జయరామ్ & కో (రిజిష్టర్డు)
పసలపూడి, రామచంద్రపురం, తూ.గో. జిల్లా.



అత్తర్ నసీమ్
(రిజిష్టర్డు)
ప్రాచ్యదేశాల ప్రశస్తమైన పరిమళం
ఆబాల గోపాలానికీ ఆహ్లాదకరమైనది
హమి అండ్ కో,
[illegible] మసీద్, బొంబాయి - 2

నాణ్యమైన జన్‌సేవక్
బిల్డర్స్-హార్డ్‌వేర్ [illegible]
తాళాలు
[illegible]
నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (ఢిల్లీ)
ప్రైవేట్ లిమిటెడ్
61, సుందర్ నగర్, న్యూఢిల్లీ. (ఇండియా గవర్నమెంట్ [illegible])
వ్యాపార బేరములకు వివరాలు దిగువ అడ్రెసుకు వ్రాయండి:
నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (ఢిల్లీ)
ప్రైవేట్ లిమిటెడ్,
ప్రీమియర్ నగర్, అలీఘర్.

ఎప్పటికీ వాడే

దీనివల్ల కలిగే ప్రయోజనంతో పోల్చితే దీని ధర అతి స్వల్పం
NEW HUDSON HINDUSTHAN VEHICLES LTD. INDIA
న్యూ హడ్సన్
బర్మింగ్‌హామ్ స్మాల్ ఆరమ్స్ కం. లిడ్.
బర్మింగ్‌హామ్, ఇంగ్లండు
వారి సాంకేతిక సహకారంతో ఉత్పత్తి చేయబడింది.
మా చాంపియన్
సైకిల్స్ డీలర్లవద్ద లభ్యం కాగలవు
హిందూస్తాన్ వెహికల్స్ లిమిటెడ్

ఆంధ్రప్రభ 3-12-58
సచిత్ర వార పత్రిక
కథలలో - "[illegible]"
—తప్పని ప్రయాణం
మరో తొమ్మిది మంచి కథానికలు:
విశ్వవీణకోసం; మంచి బేరా; ఆదీ సంగతి; మారిన అర్థ రూపాయ; పేద యిల్లాలు; అమ్మో దొంగ; అంతిమైన పంతం; చావక్రింద నీళ్లు; ప్రేమానురాగాలు
వెండి కొండ—విచిత్ర ప్రపంచం
ఘరువు ప్రతిష్ఠ—సీరియల్
శ్రీ రమణాశ్రమ లేఖలు—వ్యాసం
ప్రహసనం:
అత్తా కోడళ్లు—వ్యాసం; అనపకాయలో....
బాలప్రభ:
జంట మాటలు—గేయం; మా నాటకం-కథ; విజయప్రభ—సీరియల్; రాజఖడ్గం—బొమ్మల కథ
చిత్రప్రభ:
చలన చిత్ర నిర్మాణంలో కథకుల బాధ్యత—వ్యాసం
తెలుపు-నలుపు
మామూలు శీర్షికలన్నీ
64 పేజీలు వెల: 25 నయాపైసలు

చిత్రకారుడు

సగియం [illegible] ఏకాగ్రతతో, పరమానందంలో [illegible] వెండి అలవాటు మానవుడు అనుభవించే [illegible] నిర్మాణం పూర్తయ్యాక, [illegible] పీలుస్తున్న కుండలను [illegible] కుమ్మరి అర్ధనిమీలిత నేత్రాలతో తన ఎల్లలకే తానే ఆశ్చర్యపోయి [illegible]. శిల్పి, వాస్తుకళాకారుడు—ఒకరేమిటి? ప్రతి కళాస్రష్ట అతను సృష్టించిన దానిని చూసుకొని పొందే అనుభూతి వర్ణనకు అతీతమైనది.

తాజ్‌మహల్ నిర్మాతలూ, ఎల్లోరా శిల్పులూ, అజంతా చిత్రకారులూ తమ తమ కళాఖండాలను చూసుకొని ఎంత ఆనందించి వుండాలి? ఎంత గర్వించి వుండాలి?

వాళ్లతో పోల్చదగినంతటి [illegible] కాక పోయినా రాజేశ్వరరావు వాళ్ల శ్రేణికి చెందిన వాడు.

ఆ రూపసి పరిపూర్ణంగా [illegible] కున్నట్లున్న ఒక లేడి చిలిపి కళ్లతో ఆమె సాయగాన్ని కొలుస్తూ, అంజనా వెస్తూ, (పక్కనే) విల్చుంది. ఆ లేడిని చేతితో నిమురుతూ చంద్రుని అందాన్నీ, వెన్నెల తెల్లదనాన్నీ వెక్కిరించగల సంపెంగి పూల శ్వేతహారం మెళ్లో వేలాడుతోండగా, ఆ హారభారంతో ముందుకు వంగిన కుచద్వయం, ఆ భారంతో నీళ్ల కడవను మోస్తూ ముందుకు వంగిన తామర తూడు లాంటి తనువు, వంపుల శరీరం లతలతో..... పూలతో, తుమ్మెదలతో, కొలను హంసలతో, నెమళ్లతో నిండి, అందంతో వెలిగిపోతోన్న వుద్యాన వనం.......ఇంతటి మనోహర చిత్రాన్ని ఎలా చిత్రించాలా అని ఆలోచిస్తోన్న రాజేశ్వరరావుకు ఆ కణ్వాశ్రమ శకుంతలను చూసేకొద్దీ చూడాలనిపిస్తోంది. స్వయంసృష్టిలో మహిమానుభూతులు అతని శరీరం నిండా వ్యాపించి మైమరపింపజేసినయ్.

"సాక్షాత్తు శకుంతలే అవతరించింది" ఆ మాటలతోపలికి వచ్చాడు స్నేహితుడు రామారావు. తన్మయత్వంతో, ఖుంతసేపూ వాకిట నిలబడి తన చిత్రాన్ని రామారావు చూస్తున్నాడని గమనించనే లేదు రాజేశ్వరరావు. బ్రష్షులను చప్పున టర్పెంటైన్‌లో వేసి కాన్వాసుమీద కర్టెను వేశాడు. రామారావు మొదలెట్టాడు. "నిజం చెప్పాలంటే రాజా, ఈ శకుంతలను గనుక యింత మోహన రూపంతో దుష్యంతుడే గనుక చూసివుంటే మళ్లా రాజ్యానికే వెళ్లేవాడే కాదు. తన సంపదనీ, సామ్రాజ్యాన్నీ, యితర భోగాల్నీ వదలివేసి ఈ కన్య కాళ్లమీద పడి, ఓ ప్రేయసీ !....." కవిత్వం దాటిపోతుందని గ్రహించాడు రాజా. "చాలు" అన్నాడు.

"ఇరేగానీ యింత మోహన రూపాన్ని ఎలా సంపాదించావు? నిజంగా యీ అమ్మాయి జీవించే వుందా? ఉంటే యీ ముకుమారిని చేపట్టని వాళ్ల జన్మలన్నీ వృథా!" అన్నాడు రామారావు. రామారావు బి. ఏ. పాసయ్యాడు, పోస్టు [illegible] అప్పు వుంది. అతనికి తెలివి తేటలు లేవు. యువకుడైనా పర్వజ్ఞుడు.

"ఇంకా జీవించేవుంది. పేరు సరళ. ఇంక వివరాలు అడుగవద్దు రామా" అనా[illegible] సేరి కునీగా

హోటల్లో కాఫీ త్రాగుతూ రాజా తన స్వవిషయం ప్రస్తావించాడు. రాజేశ్వరరావు కేలండర్లకు బొమ్మలు వ్రాసే ఆర్టిస్టు.

ఈ కేలండర్ల యజమానుల బాధ కూకోటే ఆర్టిస్టులకే చుట్టుకొంది రామా. కుంచి రంగులు ఆకర్షణీయమైనవి ప్రతి చిత్రంలోను తప్పకుండా ఓ స్త్రీ వుండాలిట. ఆ దులో ఆమె దేహం సగం నగ్నంగా వుండాలి. అటువంటి చిత్రాలకే ఎక్కువ డబ్బు ముట్టజెబుతున్నారు. రాధ—దమయంతి — అహల్య పార్వతి — తార లాంటి పురాణ స్త్రీలను అటు ఆయులు చేస్తున్నారు కళ పేరిట. ఓ లనే 'కళకోసం కళ కాదు—కళ ప్రజలకోసం' అనా పేరువారు [illegible] 'ఆ' ప్రజల ఆదరణ

[illegible] అని అంటూ [illegible] ఒక సినిమా [illegible] ఏమైనా యిది [illegible] వ్యాపారం. [illegible] ఆ అమ్మాయి [illegible] ముఖంలో ప్రస్ఫుటించే [illegible] వెండితెరపై [illegible] రూపొందించిన [illegible] అనుకుంటే మీరు. అలానే ఈ రోజుకూడా ఓ 'బ్యూటిఫుల్ మోడల్' కావాలి. [illegible] 'స్మైల్‌లా 'బాటిల్ [illegible]' [illegible] ......" అని అంటాడనుకొనే.

"అర్థమయిందిలే! అదేమిటో [illegible] అయితే [illegible] చూస్తాను" అన్నాడు రామారావు.

* * *

రాజేశ్వరరావు [illegible] ప్రాచీనం [illegible] [illegible] చిత్రకారులుగా వుంటూ [illegible] వ్వారు. [illegible] హైదరాబాద్ [illegible] యిక్కడికి వచ్చి ఆర్టిస్టుగా జీవితం స్థిరపరచుకొని ఏళ్ళుర్థమైనా కాలేదు. అప్పుడే ఇక్కడి స్థానిక చిత్రకారుల మన్ననను, వ్యాపారుల అభిమానాన్ని సులభంగా చూరగొన్నాడు.

సాయంకాలమైంది. సూర్యుడు వెళ్లిపోగానే శీతాంశుడు వుద్యోగంలో చేరాడు. అయినా పూరు చీకటిగానే వుంది. తన కన్న బిడ్డ చేసే తప్పుల్ని లోకానికి కనిపించకుండా కప్పిపెట్టే ఏన్ని

రచయిత
శ్రీ జి. శుభాకరరావు

జాగ్రత్తతో పత్రిక్కలో అదుముకొంటుంది తల్లి సహజంగా. అలాగే జారులకు, చోరులకు, దొంగ వ్యాపారులకు తల్లివంటిది తమస్సు. నిశాదేవత వారిపాలిట కన్నతల్లి. తప్పులుచేయటానికి చీకటినే ఎంచుకొంటారు, పగలుకు భయపడేవారు.

ఒకప్పుడు పరుదేవు నంతటివాడు గాడిద కాళ్లు పట్టుకొన్నాడు. నిర్మల హృదయులకు, నిజాయితీపరులకూ కూడా ఒక్కోసారి బ్రతుకు తెరువుకోసమైతేనేం—పరిస్థితుల ప్రాబల్యంవల్లనైతేనేం— ఆశయ సాధనకోసమైతేనేం—అడ్డమైన గడ్డి కరవ్వలసి వస్తుంది. గాడిదల్లాంటి మనుష్యుల కాళ్లు పట్టుకొనవలసి వస్తుంది. అయినా యిలాంటి వాటికి కార్యశూరులు జంకరు.

ఈ రాత్రి యీ విధంగా వో అపరిచిత కన్య కోసం నిరీక్షించవలసి వచ్చింది. ఎందుకు? ఒకవైపు చిత్ర కళామతల్లికి చేయవలసిన సేవను చేస్తున్నానన్న గర్వంవల్లా, మరోవైపు బ్రతుకు బాధలు చేసే వత్తిడివల్లా!

ఒక్కొక్క రకమయిన వృత్తికి కొన్ని ప్రాథమిక ధర్మాలు అనుసరించవలసినవి వుంటాయి. వాటిని విర్జిస్తే గాని—అది వృత్తి గాని, కళకాని— దానికి పరిపూర్ణత, సార్థకత రాదు.

అందుకే రాజేశ్వరరావు యీ పని చేస్తున్నాడు. ఆ గదిలోని నిశ్శబ్దాన్ని చీల్చివేస్తూ గోడ గడియారం ఏడు గంటలు కొట్టింది. బయట టాంగా మువ్వల చప్పుడు—దానితోపాటు 'దిగు' అనే కర్కశమైన కంఠస్వరం వినిపించాయి. అది వినగానే రామారావు సోఫామీదనుంచి దిగ్గున దిగి ద్వారంవైపుకు వెళ్లి, అందంకంటే ఆకర్షణే ప్రధానంగా వున్న వో మధ్యవయస్సు స్త్రీతో గుసగుసలాడి ఆమెతో అతనూ నిష్క్రమించాడు. ఆ మరుక్షణం విసవిసలాడే ఒంటిపన్నె గబ వో రూపసి, యువ్వనవతి బలవంతంగా ప్రవేశపెట్టబడింది. మల్లెగాలిపే సుగంధ పరిమళం ఆమె దేహకాంతి లాగే గదంతా వ్యాపించిపోయింది. రాజా దాయింగు బోర్డు నర్దుకొని కూర్చున్నాడు.

అంతలో ఆ యువతి పరపరా వచ్చి వచ్చున పెంగి రాజేశ్వరరావు కళ్లమీద పడగానే రెండు పెద్ద అశ్రు బిందువులు అతని పరిగాద్వయం మీదనుండి జారుతున్నట్లనిపించాయి.

అప్రయత్నంగా జరిగిన యీ చాతాలుంటు [illegible] రాజేశ్వరరావు దిగ్భ్రాంతితో [illegible] పోయాడు.

"[illegible] ఏంటండి! నీ [illegible] లాంటి స్త్రీని కాదు నేను. [illegible] [illegible] చేయమని [illegible]" అంటోంది యువతి [illegible] కంఠంతో [illegible] లేదనే.

బయట టాంగా [illegible] వినిపించింది. వెడి పరువున్న స్త్రీ, స్నేహితుడు రామారావు వెళ్లిపోయారు తమ తమ కర్తవ్యాలు ముగించుకొని.

"లే అమ్మాయ్ లే! నీ కొటున ప్రమాదమేమీలేదు. నిర్భయంగా లేచి అలా కుర్చీమీద కూర్చో" అంటూ తన రెండు చేతులతోనూ ఆమెను లేవదీసి కుర్చీపై కూర్చోబెట్టబోయి ముఖంచూసి స్తంభించిపోయాడు రాజా.

ఆ యువతి కూడా అచేతనురాలై నట్లు ఆమె ముఖం వివర్ణమైపోయింది. అంతలోనే మనసులోంచి సంతోషం వుప్పెనలా వచ్చింది. సమ్మోహితురాలై—

"మీరా" అంది.

గతించిన ఘడియల తాలూకు తీయనాయపు మధురస్వరం యీ పీయని పిలుపులో రాజు

చిన్నకథ

దేహాన్ని పులకితుణ్ణి చేసి జీవితాన్ని పునఃపుష్పంప జేసేలా తోచింది.

"సరళా" అని చేతులు చాపాడు రాజా. క్షణంలో అతని కౌగిట్లో యిమిడిపోయింది సరళ.

వెచ్చని కౌగిలింతలో వుండి వెనక్కు చూశాడు రాజేశ్వరరావు. అతని స్మృతిపథంలోని మైలురాయి ఏళ్ళుర్థం వెనక్కి జరిగింది.

2

'కాలేజీ లైఫ్' అన్నదానికి 'కులాసా జీవితం' అని నిర్వచనం తయారు చేసి, చదువులకుపక్రమించేవారే యీ ఇరవయ్యో శతాబ్దంలో అధిక సంఖ్యాకులయినప్పటికీ, ఆ అధిక సంఖ్యాకుల లిస్టులోకి రాజేశ్వరరావు రాడు. తన చదువేంతో అంత! తన గ్రంథాలేమిటో, తన చిత్రాలేంతో అంతే! అలా అని మరీ అంత అపర ప్రవరుడనీ అనకూడదు. ఆధునిక యువకుల కున్నంతా మితిమీరిన ప్రణయ పిపాస, పైలా—పచ్చీసుతనం వెదకినా కనపడవు. అందమైన అమ్మాయిల్ని చూసినప్పుడు మరోసారి చూడమని మనసు హెచ్చరించినా మెరుపు వచ్చింటుంది. ఒకవేళ అలా చూసే లక్షణాలు కొండొకచో వున్నా, రాజేశ్వరరావు చపలుడు కాదు. లౌకని వింటు కుండ.

అతడు ఓ. ఏ. సీనియర్‌లోకి వచ్చిన సంవత్సరమే అతని చెల్లెలు సుశీల యింటర్‌మీడియేట్‌లో జాయిన్ అయ్యింది. సుశీల పేరుకుతగ్గ శీలవతి.

"తల్లీ తండ్రిలాంటి పెద్ద దిక్కేదీ లేకపోయినా పిల్లలిద్దరూ పక్కపల్లా మసలుకొంటున్నారమ్మా" అనుకొంటుండేది స్త్రీ సమాజం. వారలా కాలేజీకి ముందు వెళ్లడం చూసి వెనకవైపు—

అనుకొనేది స్త్రీలైనా పురుషులైనా వారి మాటల్లో అసత్యంలేదు.

మూడేళ్ల క్రితం రాజేశ్వరరావు తండ్రి అంత్య ఘడియల్లో వుండి, ఇరవై యేళ్ల రాజేశ్వరరావుని, పదహారేళ్ల సుశీలని వాళ్ల బాబాయి సత్యనారాయణరావు చేతుల్లో వుంచి నిశ్చింతంగా [illegible]. తండ్రిని పోగొట్టుకొన్న శోకభారంతో రాజేశ్వరరావు తన భ్యాసంలో వుంచి [illegible] తెరుకోలేకపోయాడు.

రాజేశ్వరరావు బాబాయి సత్యనారాయణరావు బొంబాయిలోని బ్యాంకు [illegible] మేనేజరు. ఇటువంటి స్థితిపరుడైన వ్యక్తికి, పిల్లలు లేనిలోటే అర్థసమరులు కాబోతున్నారనయిలేనా— [illegible] బలపత్తర కారణం వెనక వుండడం [illegible] పిల్లల్ని పోషణ [illegible] బాబాయికి. తల్లిలేని అతనికి తనే తల్లిగా, రాజేశ్వరరావు తండ్రి ఆర్టిస్టుగా వుంటూ వుండి, అతనిని బి. కాం వరకూ చదివించి తన స్నేహితుడు ద్వారా బొంబాయి బ్యాంకులో మిలు మేనేజరు వుద్యోగం దొరికేలా చేశాడు. 'సత్యనారాయణరావు మంచి యోగ్యుడే!' అని పది మంది అంటున్నారంటే అది అతని అన్న చలువే! ఈ వుపకారానికి తన అన్న సంతానాన్ని పోషించి [illegible] అవకాశం దొరికినందుకు [illegible] [illegible] ఎప్పుడు [illegible] [illegible] సత్యనారాయణ [illegible] రాజేశ్వరరావుకి తెలియనిదికాదు. [illegible] [illegible] ఈ అభిప్రాయాన్ని [illegible] సత్యనారాయణరావు పరే నన్నాడు. [illegible] నిర్ణయంతో బొంబాయి వెళ్లిపోయాడు [illegible] అన్న అంత్యక్రియలు పూర్తి చేసుకొని.

* * *

[illegible] వెళ్లిపోయినా [illegible] లేదు. [illegible] సంతోషించాడు రాజేశ్వరరావు. (పశేషం)

ఏది కవిత్వ పరమార్థం?

పూర్వం భోజమహారాజు ధారానగరాన్ని పాలిస్తూ వుండేవాడు— అయనవిద్యా [illegible] కాదాయు—భోజుడు కేవల కవితా ప్రియుడు. మహారసజ్ఞుడు అయిన అస్థానంలోకి ఒక్క కవులకు తప్ప, ఇతర విద్యలలో ఎంత ప్రవీణులకు కూడా ప్రవేశం వుండేది కాదు. అందుకోసం రాజును ఆశ్రయింపదలచిన ప్రతివాడు ఏదో ఒక శ్లోకం అల్లుకొని వెళ్లడం తప్పని సరిగా వుండేది.

ఒకనాడు ఆ నగరంలోని శివాలయ మంటపంలో ముగ్గురు వేద పండితులు కూర్చొని వున్నారు. వారు ఎంతకాలంనుంచో రాజదర్శనం చేసుకోవాలని పడిగాపులు కాస్తున్నారు. రాజువల్ల ఎంతో కొంత సన్మానం పొంది సంసారాన్ని పోషించుకోవాలని వాళ్ల ఆశ. కాని కవిత్వం చెప్పగలవారినే కావాలా మనిషి లోపల అడుగు పెట్టనిస్తావాయెను! వేద పండితులకు శ్లోకాలు కట్టడం ఎలా సాధ్యపడుతుంది?

ఆ ముగ్గురిలో ఒకాయన అన్నాడు: "ఇప్పటినుంచి మా యింట్లో అందుతాలు నిండుకున్నాయి. అలాగే అంబరాలూ [illegible] పండుకున్నారు. ఇంక మన గతి ఏమిటి? రాజదర్శనం కావాలంటే ఒక్క శ్లోకమైనా కావాలి. నాలుగు వేదాలూ ఏకరువు పెట్టినా ఈ రాజువద్ద పిడికెడు బియ్యం పుట్టవు. రెండో ఆయన అన్నాడు. "మీ మాట వాస్తవమే. మా యింటి గోడు కూడా అలాగే వుంది. రాత్రి నాలుగు జాములూ తంబ్రద్దలు కొట్టుకున్నాను. ఒక్క శ్లోక పాదమైనా అల్లుదామని. కాని రెండు మాటలు కుదిరి చావలే! కనీసం ఒక్క అనుష్టుప్పు కుదిరినా బ్రతికి పోదుము. మనం యిద్దరమూ శుద్ధ వేద జడులం. మన సిద్ధాంతి ఏమైనా వుపాయం చెపుతాడేమో!" సిద్ధాంతి మారు పలకకుండా గంభీరంగా ఆలోచిస్తున్నాడు.

ఆ ముగ్గురూ మూడు వేదాలలోనూ నిష్ణాతులు. మన ఆటలు చెప్పడమంటే వల్లేరునిమాడబండి నడక వాళ్ళకు. కాని గర్వ దరిద్రులు. కేవల వేదకుక్కులు కావడంవల్ల శుద్ధ అమాయకులు. శ్లోకాలు కట్టడం అలావుంచి లోకం పోకడలు లేశమైనా తెలిసిన వారు కారు. ధారా నగరంలో కవి కాని ప్రతి పండితుడి స్థితీ అలాగే వుంది.

కొంతసేపటికి సిద్ధాంతి మౌనముద్ర విడిచి అన్నాడు:

"ఇంతకూ మనకు కావలసింది ఏమిటి? మన కుక్షి గోళాలు క్షుద్బాధతో దహించుకపోతున్నాయి. పెళ్ళాలూ, బిడ్డలూ అన్నం లేకుండా వున్నారు. కాబట్టి మన కడుపులో వున్నమాట రాజుతో స్పష్టంగా చెప్పుకుందాం. అనుష్టుపులో నాకు రెండు మాటలు స్ఫురించాయి. మిగతా శ్లోకం కుదుర్చడానికి ముగ్గురం తంటాలు పడదాం. నాకు తోచిన రెండు మాటలూ వినండి. "భోజనం దేహి" ఆ వాక్యం వినగానే ప్రక్కన కూర్చున్న వాడు మొహం చేయంత చేసుకొని" ఆ ఇంకేమీ—మనకు శ్లోకంలో పక పాదం కుదిరినట్టే! మనం మొర పెట్టుకుంటూ వున్నది. రాజుతో కదండీ—అందుకోసం "భోజనం దేహి రాజేంద్ర!" అందాం. మూడవ ఆయన అంతవరకూ పట్టుకొని వున్న హఠమును ఒక్కసారి పీల్చి చేయి విదిలిస్తూ అన్నాడు: "ఆగండి! ఆగండి! నాకు రెండో పాదం వచ్చేసింది. భోజనం అంటే పట్టి భోజనం కాదుగా మనం కోరేది. అందుకోసి [illegible] [illegible] "ఘృతసూప సమన్వితం" అందాం.

దానితో ముగ్గురూ కలిసి [illegible] రెండు పాదాలు కూర్చారు. పోతే మిగతా రెండు పాదాలూ ఎలా కుదరడం? ముగ్గురూ మళ్ళా ఆలోచనలో పడ్డారు. [illegible] కాని [illegible] మాటయినా పెగిలింది కాదు. అంతలో మహాకవి కాళిదాసు శివ దర్శనంకోసం ఆలయానికి వచ్చాడు. మన వేద పండితుల అవస్థను వారివల్ల తెలుసుకొని మూడు నాలుగు పాదాలను వెంటనే కూర్చి వినిపించాడు. "మాహిషంచ శరశ్చంద్ర చంద్రికా ధవళం దధి" అన్నది కాళిదాసు పూరణ.

అంతట ముగ్గురూ శ్లోకాన్ని [illegible] భోజుని ఆస్థానానికి వెళ్లారు. భోజుడు ఆ శ్లోకాన్ని విని. "మొదటి రెండు పాదాలు [illegible] [illegible] [illegible] అక్షర లక్ష యిస్తాను" అన్నాడు. ఆ విన్నా [illegible] [illegible] [illegible] [illegible].

ఈ వృత్తాంతం [illegible] [illegible] కాబట్టి [illegible] [illegible] శ్లోకంలో కవిత్వ సర్వస్వం పూర్వ భాగంలో వున్నదా, ఉత్తర భాగంలో వున్నదా అన్న విషయం. ఏమైనా [illegible] కవిత్వం చెప్పేవారు "భోజనం దేహి రాజేంద్ర" [illegible] [illegible].

[illegible] [illegible] కాళిదాసు. శ్లోకంలో పద్య (లేక వేద పండితుడు) [illegible]

దీనిని "భోజనం దేహి రాజేంద్ర!" అని యాచిస్తూ వున్నారు. ధన కనక వస్తు వాహనాల కోసం యాచించడం లేదు. అతడు భోగ లాలసుడు కాదు. పట్టి అమాయకుడు. దరిద్రుడు. వక్త యొక్క ప్రకృతి వైశిష్ట్యమూ, తత్కాల విన్యాసమూ ఆ శ్లోక వాక్యంలో అభివ్యక్తం కావాలి. వక్త స్వరూప స్వభావాలు మనకు గోచరించాలి. అందుకు భిన్నమైన వాక్యం ఔచిత్య రహితం కాక తప్పదు. "భోజనం దేహి రాజేంద్ర" అనడంలో ఆ వేద పండితుల అమాయకత, స్వల్ప సంతృప్తి, దీనత్వము మనకు గోచరిస్తున్నవి. ఆ వేద పండితుడు "కస్తూరి కా తిలకా దానము" కోసము యాచించిన శ్రీనాథుని వంటివాడు కాడు. పై వాక్యంలో ధ్వని అలంకారములు లేకపోయినా వక్త యొక్క నైజ స్థితి సూచిత మవుతున్నది. "భోజనం దేహి" అనగానే "రాజేంద్ర" అన్న రెండవ వైదిక పండితుడు అక్షరరమ్యతను కూడా పాటించాడు. పాదం భోజనంతో ప్రారంభమై రాజేంద్రతో ముగియడం శిల్ప దృష్ట్యా అందంగానే వున్నది.

ఇక పోతే "ఘృత సూప సమన్వితం అన్నది రెండవ పాదం. వేద పండితుడు ఘృత ప్రసక్తిని తేవడం అతని యాజ్ఞిక బుద్ధికి సముచితంగా వుంది. ఘృతం మేధస్సును వృద్ధిపరుస్తుంది. సూపం దేహ శక్తిని కలిగిస్తుంది. వక్త ఇంద్రియ లోలుడు కాకపోవడం చేతనే వివిధ రుచ్య పదార్థాలను యాచించలేదు. ఇంతకూ సారాంశం ఏమంటే ఈ రెండు పాదాలలో ధ్వని, వ్యక్తి, అలంకారం, ఏవీ లేకపోయినా, వక్తృ వైశిష్ట్యాన్ని ప్రదర్శించడంచేత పూర్వార్థంలో కవిత్వం వున్నదని నిస్సందేహంగా చెప్పవచ్చు.

"మాహిషంచ శరశ్చంద్ర చంద్రికా ధవళం దధి" అన్న ఉత్తరార్థం కాళిదాసు కూర్చింది. "శరత్కాలపు వెన్నెల లాగా తెల్లగా వుండే గేదె పెరుగు కావాలి" అని దీని భావం—ఇందులో ఉపమాలంకారం వున్నది. దీర్ఘ సమాసంలో కూర్చిన ఈ అలంకారం స్థూల దృష్టికి రమణీయంగానే వున్నది. కాని దీనివల్ల కలిగిన ప్రయోజన మేమి? క్షుధాతురుడైన వాని హృదయావేదనను ఈ వాక్యం వ్యక్తీకరిస్తున్నదా? కాళిదాసు వంటి నిత్య భోగి వక్త అయిన పక్షంలో ఈ వాక్యానికి సార్థక్యంవుండవచ్చు. కాని ఈ శ్లోకంలో వక్త అలాంటివాడు కాడు. అతని స్థితిలో దధి ధవళత్వానికి ఒక ఉపమానాన్ని అన్వేషిస్తూ కూర్చునే స్థిమితత్వం వుండదు. అలాంటి సందర్భంలో ఆవేదనను కేవల వాచ్యంగా చెప్పడమే సముచితం. ఇంకా జిహ్వాచాపల్యం కలవాడైతే "తీయని గట్టి పెరుగు పోయించు" అనవచ్చు. ఏకు రాత్ర తృప్తిని సూచించే "శరచ్చంద్ర చంద్రికా ధవళత్వాన్ని" స్మరించడు. కాబట్టి వాచ్యమైనా వక్తృ వైశిష్ట్య ప్రతిపాదకమైన పూర్వోక్తికిన్నీ "మాహిషంచ" ప్రకృతిని ప్రతిధ్వనిస్తున్న ఉత్తరోక్తికిన్నీ సామరస్యం కుదరడం లేదు.

కాళిదాసు కల్పనలో ఇంకొక విశేషాన్ని కూడా మనం గమనించాలి. అతడు వాంఛించినది తెల్లని పెరుగు. బాగా కాగి ఎరుపు వన్నెతో పేరుకున్న పెళ్లెటూళ్ళ పెరుగు కాళిదాసు రుచి మారి వుండదు. ధారా నగరంలోని తెల్లని పోత పెరుగు మాత్రమే అతని అనుభవంలో వుండివుంటుంది. ఈ అలంకారోక్తి ద్వారా కవి "నాగరీకమూ" పాండిత్య ప్రకర్షా, శబ్దాడంబరమూ ఇవే గోచరిస్తున్నవి.

అయితే అక్షర లక్షను భోజుడు ఉత్తర భాగానికే యిచ్చాడట. భోజుడు అక్షర లక్ష యివ్వకపోయినా కవిత్వ మన్నది పూర్వభాగంలోనే వున్నదని నామనవి. వాక్య కల్పన చేసేటప్పుడు వక్తృనా [illegible] సాటించాలి. వక్తృ స్వభావ స్వరూపాలకు సరిపడ్డవైన, అనుగుణమైన అలంకారాదికం వల్ల శిల్ప శోభ కలుగును. ప్రతి సాధ్య విషయంతో సహృదయునికి సాహిత్యము సంభావించ కల్పించడమే కవిత్వ పరమార్థం.

కాళిదాసు మహాకవి జయంత్యుత్సవాల పరిసమాప్తి

ఉజ్జయిని, నవంబర్ 27— మధ్య ప్రదేశ్ ప్రభుత్వం ఓం ప్రథమంగా అఖిల భారత స్థాయిలో ఇక్కడ ఏర్పాటు చేసిన కాళిదాస మహాకవి జయంతి సప్తాహోత్సవాలు నిన్న రాత్రి కాళిదాస కృత "మాళవికాగ్ని మిత్ర" నాటక ప్రదర్శనంతోను, నృత్యనాటకంగా రూపొందించబడిన "కుమార సంభవ" ప్రదర్శనంతోను పరిసమాప్తమైనాయి.

"మాళవికాగ్ని మిత్ర" నాటకాన్ని మద్రాసు నాట్య సంఘం వారు, "కుమార సంభవ" నృత్య నాటకాన్ని ఢిల్లీ భారతీయ కళాకేంద్రం వారు ప్రదర్శించారు.

ఈ సప్తాహోత్సవాలలో దేశం నలుమూలల నుంచి వచ్చిన [illegible] విద్వాంసులు విద్వద్గోష్ఠులలో పాల్గొన్నారు. ప్రసిద్ధములైన అఖిలభారత నాట్య బృందాలు నాటకాలను, నృత్య నాటకాలను ప్రదర్శించారు.

నిన్న కట్టకడపటి సభల ప్రసంగిస్తూ నృత్య, నాటక ప్రదర్శనాలతోను, విద్వద్గోష్ఠులతోను కూడిన ఈ ఉత్సవాలు భారతీయ సంస్కృతి చరిత్రలో అత్యంత ప్రముఖ స్థానాన్ని ఆక్రమించగలవని పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ అధ్యక్షుడు డాక్టర్ సునీతికుమార్ ఛటర్జీ పేర్కొన్నారు. మన జాతీయ సంస్కృతికి ప్రధానంగా శక్తిని, పుష్టిని చేకూర్చినట్టిది సంస్కృతమేనని ఆయన అన్నారు.

ఉజ్జయినిలో ఈ ఉత్సవాలు అఖిల భారత స్థాయిలో జరిగినందున, ఉజ్జయినిలోని కాళిదాస జయంత్యుత్సవ నిర్వాహక సంఘాన్ని, దేశంలో తక్కిన ప్రాంతాలకు కూడా, ముఖ్యంగా భారతీయ ప్రాచీన సంప్రదాయాలను ఇప్పటికీ చెక్కు చెదరకుండా పాటిస్తున్న దక్షిణ భారతానికి ప్రాతినిధ్యంతో విస్తృతం గావించాలని డాక్టర్ ఛటర్జీ సూచించారు.

నిన్న ఇక్కడ శంకుస్థాపన జరిగిన కాళిదాస స్మారక చిహ్నానికి సమీపంలో ఒక కాళిదాస ఉద్యానం ఏర్పాటు చేయబడాలనీ, దానిలో కాళిదాసు తన రచనలలో పేర్కొన్న అన్ని మొక్కలు, తరువులు పెంచబడాలనీ కూడా ఆయన సూచించారు.

(మిగతా 5 వ కాలంలో)

బహుగు దేశాలకు అమెరికా సహాయం

న్యూయార్క్, నవంబర్ 27— బహుగు దేశాలకు ఆర్థిక సహాయం చెయ్యడానికి ఎక్కువ ప్రాధాన్యమిచ్చి, సైనిక సహాయానికి తక్కువ ప్రాధాన్యమిచ్చే విధంగా అమెరికా ప్రభుత్వం ఆలోచిస్తున్నది [illegible] అధికారవర్గాలు [illegible].

(6 వ కాలం తరువాయి)

[illegible] మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ కే. ఎస్. కట్జూ, [illegible] [illegible] [illegible] [illegible] కాళిదాసు స్మారక [illegible] నిర్మాణ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].


కర్నూలు జిల్లా ముండ్లపాడు గ్రామంలో గత 22 వ తేదీన జరిగిన బహిరంగ సభలో పబ్లిక్‌వర్క్స్ శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు ప్రసంగించారు

క్యాలెండరు ఉచితం
రవి టాయిలెట్స్ వారు మీ అభిమాన సినిమాతార, [illegible] 18"×11" సైజు బొమ్మలు, [illegible] క్యాలెండర్లతో అమ్ము [illegible] క్యాలెండరుఉచితం.
రవి గ్లిసరిన్ సోప్: మీ శరీరలావణ్యము వృద్ధి [illegible]
రవి వెజిటబుల్ హెయిర్ ఆయిల్ మీ కేశము [illegible]
రవి స్నో: ముఖవర్చ[illegible] [illegible] చేయు
సోల్ ఏజంట్లు: ది న్యూ స్టార్ అండ్ కో, తండియార్పేట మద్రాసు 21
WASTIK



చాంపియన్ [illegible]
కారిపోతూ, అటంకపరుస్తూ మరకలు పడుతూవుండే పెన్, వ్రాయుట విసుగెత్తి శ్రమ యివిస్తుంది. [illegible] పియన్ పెన్ ఇది కచ్చితమైన అధునాతన సాంకేతిక నైపుణ్యం తో నిర్మి తమైనటిది వ్రాయుటకు శ్రమలేకుండా అహ్లాదకర గా వుంటుంది. అనేక విధములైన నమూనాలలోను ఆ గుంటలోను అ దరికీ అనుకూలమైన ధరకు దొరుకుతున్నవి.
గుజరాత్ ఇంటస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
[illegible]

దేవునికి కావాలి!
ఎవరూ? విద్యావంతులా? — భాగ్యవంతులా — ఉద్యోగస్తులా? — సామాన్యులా? అందరు కావాలి గాని — ముఖ్యముగా అతిసామాన్యులు — భక్తిహీనులు — పాపులు — దుర్మార్గులు కావాలి
ఎందుకూ? తనయొక్క కుమారులుగను కుమార్తెలుగను చేసికొనుటకు
మనల్నేనా? —ఔను.

ఎట్లా?
జీవిత ప్రకాశ్ పాఠశాల, రామాయపట్నం నెల్లూరు జిల్లా
అని వ్రాసికొని దేవుని కుమారుడగు యేసు జీవిత చరిత్రను ఉచితముగా చదువుకొని ఆయన యందు నమ్మిక ద్వారానే. ఇప్పుడే వ్రాయుము.

ప్రతీ రోజూ ఒక్కమాటే
సూపర్ వైట్ కోలినోస్‌తో
పళ్లను తోముకుంటే మీ పళ్లను ఇంతకు
ముందుకంటె ఆరోగ్యవంతముగాను అతి తెల్లగాను వుంచును
మీకు, చాలామంది జనులవలె మీ పళ్లను ప్రతీ భోజనానంతరమున్నూ తోముకొనుట అసంభవమగునా? అలాంటప్పుడు సూపర్ వైట్ 'కోలినోస్' మీకు అనుకూలమైన టూత్‌పేస్టు! ప్రతీ రోజూ ఒక్కమాటే తోముకుంటే మీ పళ్లను దంతక్షయము బారినుండి కాపాడును. సూపర్ వైట్ 'కోలినోస్' హానికరమైన క్రిములను ధ్వంసపర్చి, నోటి ఆమ్లములను నిర్మూలించును. అది మీ నోటిని చల్లగాను, పరిశుభ్రంగాను, సువాసనగాను వుంచును, పళ్లు ఇంతకుముందుకంటె అతి తెలగామండును.


Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.
TEL U. 21

క్రొత్త ఐటియాల్ - 3
ఆదర్శమగు పూతినాశిని


కార్బాలిక్ ఆసిడ్ కన్న మూడింతలు ప్రబలమైనది.
ఈ క్రొత్త ఐటియాల్-3 ప్రకోపించదు. విషకారి కాదు. తీయని సుఖప్రదమగు సువాసనతో కూడిన విషహారి. గమనించండి-వ్యక్తిగత పరిశుభ్రతకు దీనిని ఉపయోగిస్తే ఒక క్రొత్త పరిమళ ద్రవ్యాన్ని వాడినట్లే! వైద్యశాలల మరియు ఇండ్ల, ఉపయోగములకు ఆదర్శమైనది.
[illegible] వివరములు, సాంపిల్ [illegible]
తయారు:
ది మైసూర్ ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లాబొరేటరీ లిమిటెడ్, మల్లేశ్వరం, బెంగుళూరు-3
[illegible]: 35/37, తంబుచెట్టి వీధి, మద్రాసు-1
71/4, ఆర్కాట్ శ్రీనివాసాచార్ వీధి, బెంగుళూరు,
[illegible]: మెస్సర్స్ కర్నాటక్ & డక్కన్ ఏజన్సీస్, హుబ్లి
మెస్సర్స్ డక్కన్ డ్రగ్ ఏజన్సీ, హైదరాబాద్ (దక్కన్)
MITZ-178

స్థాపితం: 1906 హెడ్డాఫీసు: ఉడిపి, ద. కెనరా
THE CANARA BANKING CORPORATION LIMITED.
కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
మీ డబ్బుకు భద్రత మరియు హామీతో పాటు
మంచి వరుంబడి వచ్చుటకు
మమ్ములను సంప్రదించండి.
దేశ సింతటా అల్లుకొనియున్న 53 బ్రాంచీలతోను, ఏజన్సీ ఏర్పాట్లతోను అన్ని రకముల బ్యాంకింగ్ వ్యాపారములు చేయబడును.
ఇది ఒక షెడ్యూల్డు బ్యాంకు. బ్యాంకింగ్‌లో 52 సంవత్సరములకు పైబడిన అనుభవము కలిగిన సంస

గంగా బ్రాండు
చేనేత గుడ్డలు
మా ప్రత్యేకతలు:
★ లుంగీలు
★ మల్స్ నం: G. 51 & G 71
★ దోవతులు నం: 6000
★ చింట్స్: 'వసంతమాల', 'రత్నమాల' & లాన్
★
దోవతులు, షర్టింగులు, కోటింగులు అనేక రకాలు లభించును
వ్యాపార వివరములకు:
N. ANNAMALAI MUDALIAR,
HANDWOVEN CLOTH MERCHANT, ERODE.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

నెల్లూరు, పి. బి. నం. 70, స్టేట్స్ సేల్స్ కార్పొరేషన్ వారి ప్రశస్తమైన ఆహార పానీయం అబ్బూర్ మాల్ట్‌కు విశాలాంధ్రలో ప్రసిద్ధులు, డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

పశువులకు, కోళ్ళకు 'శిల్' బ్రాండ్ మినరల్ మిక్చర్‌కు ఆంధ్ర, తెలంగాణాలో స్టాకిస్టులు కావలెను వివరములకు:
Livestock Feed & Equipment Co., 6 Aramudu Gardens, Egmore Madras.

ఏజంట్లు కావలెను

సినిమా తారలు, దైవములు గల కేలండర్లు అమ్ముటకు కమీషన్ పైన, జీతముపైన ఏజంట్లు కావలెను. నమూనాలు ఉచితం. 8 న.పై. స్టాంపులతో దరఖాస్తులు పంపండి. సినిమా తారల ఒరిజినల్ ఫోటోలు కూడా లభించును. పెద్ద సైజు డజను రు. 4/—లు; చిన్న సైజు రు. 2/—.
దుర్గా కేలండర్ డిస్ట్రిబ్యూటర్సు, రామమందిరం వీధి, విజయవాడ—2.

ఉంగరాల జుట్టు

తల జుట్టును ఉంగరాలవలె వంకీలుగా చేయును. తెలుపు, చుండ్రు, పేను కొరుకు పోగొట్టును. కర్లింగ్ హెయిర్ ఆయిలు సీసా రు. 5/—లు. కర్లింగ్ స్టోర్సు, భీమవరం, ప. గో. జిల్లా.

మీ అభిమాన సినిమాతారల ఒరిజినల్ ఫోటోలు అందమైన పోజులలో, ఏ రకమునకైన 6 ఒకటికి రు 3, డజను 1 కి రు. 5. పోస్టేజి అదనం. పిని స్టార్సు ఫోటో డిస్ట్రిబ్యూటర్సు, తణుకు.

జ్యోతిష్యం

ఐదు ప్రశ్నలు వ్రాసి కవరులో మీ పేరు మీ చిరునామా పంపిన కవరు విప్పకనే సరియైన ఫలితములు వ్రాసి మీ కవరుతోసహా చేర్చి వి. పి. చేయుటకు రు. 2/—
శ్రీ దేవి ప్రసన్న, బెంగుళూరు—2.

"BUSINESS OFFER"

వ్యాపారాత్మక ట్రూనస్ ప్రొడక్ట్సుకు ప్రాతినిధ్యం లేని ఏరియాలలో ఏరియా డిస్ట్రిబ్యూటర్లు కావలెను స్టాకుమీద పెట్టుబడి పెట్టగలవారికి మంచి షరతులు. సోల్ డిస్ట్రిబ్యూటర్సు, అమర్ ఏజన్సీస్, విశ్వభువన్ స్మాల్ రోడ్డు, బొంబాయి—46 అడ్రెసుకు వ్రాయండి.

వ్యాపారము

5 రోజ్ టీ రుచికి, సువాసనకు శ్రేష్ఠమైనది. ఆంధ్రలో ఏజంట్లు కావలెను.
ముబారక్ టీ స్టోర్సు, 203, అంగప్ప నాయక్ వీధి, మద్రాసు—1

సవరణ

అనకాపల్లి ఎలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్, అనకాపల్లి.
24—11—58 తేదీన ఇండియన్ ఎక్స్‌ప్రెస్ లోను, ఆంధ్ర ప్రభలోను ప్రకటించబడిన సైకంపెనీ వార్షిక సర్వసభ్య సమావేశము వేళ సా 4 గం లకు బదులు సా. 4—30 గం.లకు అని తెలుసుకొనవలెను.
డైరెక్టర్ల బోర్డు అనుమతిని.
(సం) కే. నారాయణమూర్తి, చేర్మన్.

వ్యాసపీఠం

వ్యావహారిక వ్యాకరణం

మహాద్వైన వాటి పేరు. వ్యావహారికభాషకు వ్యాకరణం అవసరమని చెప్పినప్పుడు వారిలోని కొందరు పెద్దలు — శ్రీయుతులు విడదవోలు వేంకటరావు, జులురు వేంకటరమణయ్య, భూపతి లక్ష్మీనారాయణ, డాక్టర్ గిడుగు సీతాపతి గార్లు మున్నగువారు — శ్రీ పందిరి మల్లికార్జున రావుగారి ఇంట్లో సమావేశమై చర్చలు జరిపి, పథకాలు వేశారు. ఆ పథకాల ఫలితంగా డాక్టర్ సీతాపతిగారు సంజ్ఞా, సంధి పరిచ్ఛేదాలు వ్రాశారు. తర్వాత ప్రతి మండలంలోని వ్యవహార విశేషాలు క్రోడీకరించిన పిదప వ్యాకరించడం ఉచితమని తాత్కాలికంగా ఆపారు.

నిజమే! నిన్న మొన్నటి వరకు మూడు ముక్కలుగా వున్న మూడు కోట్లం జిల్లాల తెల్గువారి వ్యవహారానికంతా పర్యాప్తంగా వర్తించి సర్వజన కదా వ్యాకరణ మనేది అన్వర్థమౌతుంది. శ్రీ వేటూరి ప్రభాకర గురుపర్యు అన్నట్టు "మాండలిక ప్రయోగ వైవిధ్యాలను కూడ ఇక దిగవిడ్వజాలము. ఆయా ప్రయోగాలలో ఒక మాధుర్య మున్నది. ఆయా రూపములను అక్కడక్కడి ప్రజలు స్వస్థాన వేష భాషాభిమానులయి ఆదరిస్తారు. ఆ యాదరణమును ఇతరు లెవ్వరూ కాదు కూడదని గర్హింపరాదు. గర్హింపబోయినా సాగదు.

"విశాఖ జిల్లావారు వెళ్లిపోయి వచ్చాడు, ఎల్‌పోయొచ్చాడు — అంటారు. అది వారి నాలుకమీద తేలికగా తేలియాడే తేట పలుకు. నైజాం వారు వాడు వచ్చినడు, వాడు వచ్చిండు— అంటారు. మధ్యాంధ్రదేశం వారు వాడు వచ్చివేసినాడు, వాడు వచ్చేశాడు — అంటారు. మదరాసు వారు వాడు పోయివిడిచినాడు, వాడు పూడ్సినాడు — అంటారు. ఈ ప్రయోగా లన్నీ గ్రామ్యాలే. అచ్చమయిన తెలుగు పలానా జిల్లాదే, ఆ జిల్లా ప్రయోగాలే గ్రామ్యాలు, ఇతరములన్నీ పరిత్యాజ్యాలు — అని ఎవరూ ఎవరినీ గర్హింపజాలరు. గర్హింపకూడదు.

"ఇట్లా అన్ని జిల్లాల భాషలను ఆదరించే టట్టయితే, అవ్యవస్థగా భాష చెడిపోతుం దేమో నని భయపడుతున్నారు కొందరు. ఆయా పదాలు గ్రహించే ప్రజలూ చెడిపోయే వారయితే ఆయా పదాలూ చెడిపోతవి. ఆ భాషే చెడిపోతుంది. ఆయా ప్రజలు సంఘంలో అభ్యుదయం చెందే వారయితే వారి పద ప్రయోగాలూ భాషా సంఘంలో అభ్యుదయం చెందేవే అవుతవి.

"ఆంధ్రులు అనేక జిల్లాలలో వెల్లివిరిసి వేరు వేరు స్వరూప స్వభావాలతో పెంపొందుతూ వైవిధ్యంలో ఐకవిధ్యం వెలయించుకొంటూ వస్తున్నట్టే బహు మండలాల్లో బహుముఖాల పర్వాసి పెంపొందుతూ వున్న భాష కూడా తన వైవిధ్యంలో నుండి ఆంధ్రతా రూపమైన ఏకవిధ్యాన్ని వెలయించుకొంటూనే వుంటుంది."

కనుక కొద్దిపాటి రూపభేదాలు, అవాంతర భేదాలు, యాసలూ వున్నా తెలుగంతా ఒక్కటే. సంఘమే పరిణామ శీలం గనుక దానిని అంటిపెట్టుకున్న భాష మార్పు చెందడంలో ఆశ్చర్య మేమీ లేదు. సంస్కృతం — శబ్ద శాసనులు, అనుశాసనులు ఎన్ని కట్టుబాట్లు చేసినా మారకుండా నిలిచిందా? చిన్న చిన్న మార్పులతో ఒక ప్రాంతాన పాళీ అయింది; కొంత దిగజారి ప్రాకృతావతారాలు ధరించింది; అపభ్రష్టమై అపభ్రంశమైంది; వెయ్యేళ్లలో నూతన స్వతంత్ర భాషలుగా పాయలు పాయలై పోయి, అదేనా మూలం అన్నంత సందేహాలకు తావిచ్చింది. కాలక్రమాన ఆయా పాయలకే వ్యాకరణాలు, లక్షణాలు ఏర్పడ్డాయి. కన్నడ, తమిళాలు సంస్కృతం వంటి కఠిన భాషను తెంచుకొని నానా విధాల పరిగెత్తుతున్నాయి. ఇతర భాషలను గురించి చెప్పేదేమిటి? మరి మారిమారి పోయే మాండలికాలు ఏర్పడడం సహజం. "వానిని (ఆ వ్యాపారాలను) ప్రకటించడం మాత్రమే వారి (శబ్ద శాస్త్రవేత్తల) పనిగాని వానిని చేసిని తాత్కాలి చేయడం గాని, చంపడంగాని, పుట్టించడంగాని వారి పని గాదు."

ఇలాంటి చిత్తశుద్ధితో వ్యావహారికాంధ్రాన్ని పర్యాప్తంగా వ్యాకరించడానికి పూనుకొని కృతార్థులయి, "వ్యావహారిక భాషా వ్యాకరణం" అన్న ఉద్గ్రంథాన్ని ఆంధ్రావళికి తొలిసారిగా అందించినవారు శ్రీ పద్మమూడి గోపాలకృష్ణయ్య గారు. శ్రీ గోపాలకృష్ణయ్యగారు "ప్రాచీనాంధ్ర వాఙ్మయంలో వ్యావహారిక భాష— లేక ధ్వని లిపి పరిణామం" అనే ఉద్గ్రంథం రచించి, ఆంధ్ర పండితకోటి, ముఖ్యంగా వ్యావహారిక భాషాభిమానుల మన్ననలను పొందిన పండితులు. "కూలంకషమైన ప్రాచీనాంధ్ర భాషా లక్షణ జ్ఞానము సంపాదించి వ్యావహారికాంధ్రము నుద్ధరింప బూనినవారు."

వ్యావహారిక భాషలో రచనా సాగించడం బహుకాలంగా ఉండవచ్చు. వాడుక భాషలో గ్రంథాలు వందలు వంద లుండవచ్చు. పూర్వం వ్యాఖ్యానాలకు వాడుక భాష తప్ప వేరే భాష లేనే లేకనూ పోవచ్చు. ప్రాచీన వచన గ్రంథాలన్నీ చాలవరకు వాడుక భాషలోనే వుండనూ వచ్చు. బ్రౌను కాలంలో పండితు లందరూ వాడుక భాషలోనే వ్యాఖ్యానాలు [illegible]. శ్రీ రావిపాటి గురుమూర్తి శాస్త్రిగారు తమ వ్యాకరణంలో లక్షణానికి లక్ష్యాలు వాడుక భాషలోవి కూడా ఇచ్చిఉండడమూ నిజమే. కాని, వాడుక భాష ప్రచారం ఇటీవలి అర్ధ శతాబ్దిగా మహోద్యమమై చెలరేగడం వల్ల దానికి సమగ్రమైన వ్యాకరణం అవసరమైంది. ఆ అవసరాన్ని శ్రీ గోపాలకృష్ణయ్యగారు తీర్చడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించా రనడం, ఇంతవరకూ ఎవరూ చేయని పనిని చేశారనడం అతిశయోక్తి కాని, అభూతోక్తి కాని కాదు.

సూత్రీకరణ మనేది మహా కార్యం. ప్రాచీనులు

"అల్పాక్షర మసందిగ్ధం
సారవ ద్విశ్వతో ముఖం,
అస్తోభ మనవద్యం చ
సూత్రం (సూత్ర విదో విదుః)"

అని సూత్ర లక్షణం నిర్వచించారు. శ్రీ గోపాలకృష్ణయ్య గారు ఈ ప్రాచీన పద్ధతినే ఈ వ్యాకరణాన్ని సూత్రీకరించారు. పాణిని, వరరుచుల వంటి మహా మేధావులైన వరస్తు చిన్నయసూరి, బహుజనపల్లి సీతారామాచార్యులు వంటి వైయాకరణుల సూత్రీకరణ పద్ధతి ప్రభావం అర్వాచీన వ్యాకరణాలపై పడడం తప్పదు కనుక, బహుముఖాలను క్రోడీకరించడానికి అదే సులభ పద్ధతి గనుక శ్రీ గోపాలకృష్ణయ్యగారు ఈ వ్యాకరణం బాల వ్యాకరణ, ప్రౌఢ వ్యాకరణాల రెంటింటి విషయానుక్రమం అనుసరించి, ఆ పరిభాషలోనే సంజ్ఞా, సంధి, శబ్ద, కారక, సమాస, తద్ధిత, క్రియా, కృదంత, వాక్య, ప్రకీర్ణ పరిచ్ఛేదాలనే 10 విభాగాలతో రచించారు. ఈయన జన వ్యావహారికాలే కాకుండా, ఇదివరకు ఆంధ్ర వ్యాకరణాలు సాధించిన ప్రయోగాలను, ప్రస్తుతం వ్యావహార భాషా సాహిత్యంలోని రూపాలను, కంఠకాల, దేవానాంప్రియవంటి తత్సమ ప్రయోగాలను కూడా సాధించారు.

లోక వ్యవహారంలోని ఉచ్చారణకు ఒక్కే లిపి కూడా జరుగుతూవుంటుంది. ఋకారం [illegible] ఒక రకంగా పలుకుతారు. వ్రాతలో ఋ, రు, రి, ప్రాంతాలా కనిపిస్తున్నది. [illegible] కొత్త ధ్వనులను బట్టి క్రొత్త లిపి సంకేతాలు కావలసి వస్తాయి. [illegible] వాటికి లిపిలో మాత్రం లేవు. [illegible] కొంత దగ్గర [illegible] కాదు. కనుక ఇలాటి వికారాకార ధ్వనులకు, ఎ, ఒ ఉచ్చారణకు ప్రత్యేకంగా రెండు లిపులు కల్పించి ఈయన ఈ వ్యాకరణంలో వాడారు. ఈ చొరవ ప్రశంసనీయం. మనం ఋకారం రుగా పలికితే, ఉత్తరాది వారు రిగా పలుకుతారు. క్షకారోచ్చారణకే ప్రాధాన్యం వుండడమే నిజం గనుక ఋను క్షకారాలలో మన లాక్షణికులు యతి నిర్ణయించుకున్నారు. వాని, మనం ఋకారాన్ని — (కృష్ణుడు—అని ఉదార విశిష్టంగా పలుకుతాము గనుక ఆ అంటువును బట్టి ఉదా రేకారాలకు కూడా మధ్య కాలకవులు యతులు ప్రయోగించినారు. ఈ ఆధారంతో శ్రీ గోపాలకృష్ణయ్య గారు ఋ ఉచ్చారణనే చక్కగా సూత్రబద్ధం చేశారు.

"ఋకారానికి రుకారాదేశం విభాష (సూ—193) — ఋణం, — రుణం, కృష్ణుడు—క్రుష్ణుడు, పృథివి — ప్రుధివి. కృష్ణ క్రిష్ణ, క్రుష్ణులు (సూ — 194)" పుట 103. బ్రాహ్మడు, సుబ్రహ్మణ్యం, సుబ్రమణ్యం, నారాయుడు, వెంకటయ్య, అలైవ్, ఇర్లైవ్, మొదలయినవి చక్కగా సాధించారు. క్రియా పరిచ్ఛేదంలో పండినాది, పండినది, పండింది, పండినాయి, పండినయ్, పండినై, అన్నరు, అన్నారు, మొదలయిన సర్వాంధ్ర ప్రాంత రూపాలు చక్కగా క్రోడీకరించి సాధించారు. (214 పుట.)

సంస్కృత పదాలు మనం అందరికంటే ఎక్కువగా ప్రయోగించే మాట నిజమే. మన సాహిత్యంలో వాటి మార్పు గుర్తించడం వరకు బాగుంటుంది. అర్వాచీన సంస్కృత లాక్షణికులైన దుర్గటవృత్తి కారుడు వంటి వారు భిక్షుణి వంటివి సాధించారు. ఇది తెలుగు వ్యాకరణమే గనుక, దేవానాంప్రియ, నిమిష, వంటి సంస్కృత పదాలను సాధించడం అనవసర మనుకుంటాను. క్షమార్పణ శబ్దాన్ని (98 పుట) క్షమాపణ అకారానికి రేఫాగమం వైకల్పికం—అని సాధించ నక్కర లేదనుకుంటాను. క్షమా—అర్పణ అని ఇదివరకే సాధించారు. భారతదేశం—భరత దేశం (193 పుట) అలాంటిదే.

సంధి పరిచ్ఛేదంలో సంస్కృత శబ్దాల ఉచ్చారణకు — రామహ, హరిహి, హరేహె మొదలయిన వాటి ఉచ్చారణను — వివరించడం (పుట 71, 72) అది ప్రయోగంలో లేదు గనుక, అనవసర మేమో!

"ఏకారం ఈతుల్యం" (పుట 90) అనే సూత్రం కింద పైని, పైకి అని ఉదాహరించినప్పుడు శిష్ట ప్రయోగంలో ఉన్న 'పైన' (అందు పైన, అప్పైన) అనే పదం సాధించడం న్యాయ మనుకుంటాను.

"అర్థ విశేషంలో అకు పరమైన వెనుక చేకు లోపం. ముకవర్ణాల ఉత్వ అత్వాల కిత్వం వస్తుంది :—అనికి — కొంత కాలం గడిచిన తరువాత అని అర్థం. వెనుక ఉకారానికి పాక్షికంగా అత్వం వస్తే ఈ సూత్రంలో ఇత్వ విధానం వర్తించదు. వేవర్ణ లోపం మాత్రం వస్తుంది. అనక. — అనికి కకారానికి ద్విత్వం విభాష :—అనికి, అనిక్కి" (పుట—142) ఈ అనికి వెనుకలో భాగం కాదనుకుంటాను. అయిన తర్వాత అనే అర్థంలో అయిన — మరొక మాట కలిసి ఏర్పడిన పదం. అయినంక, అయినాక, అయినాంక, అనక అని రకరకాలుగా అయింది.

"కొన్ని చోట్ల పదాది మధ్యమాంతాల్లో ఇత్వానికి ఉత్వం బహుళం :—ఇనుర్లు—ఉనుర్లు, ఇనుక—ఉనుక . . ." (పుట—145) ఉనుక అనే ఉదాహరణ కన్నడంలో మాత్రమే మిగిలి, మనకు వ్యవహారభ్రష్టమైపోయిన మరి కొన్ని పదాలను జ్ఞాపకపరుస్తుంది. కన్నడంలో ఇనుకకు ఉనకు, ఉనుకు, ఉసిగె, ఉసలు, ఉనుపు, ఉనుబు ఉనువు — అనే రూపా లున్నాయి. ఉనుక మనకు ఎలా నిలిచిందో? ఇలాటిదే ఎలి పాషాణం. కన్నడ, తమిళులలో ఎలి, మనకు ఎలుక. ఎలి పాషాణంలో మాత్రమే మిగిలింది. విశాఖ, శ్రీకాకుళాలలో ఉల్లి పాషాణం అయింది. వక్కలు కత్తరించే కత్తెర అడకత్తెర, అడకొత్తు, అడ కత్తి. దీనిలోని అడ అడికెలో భాగం. అడికె కన్నడంలో పోక.

"ఐదుకి ఐనాదేశం బహుళం :—అవికృతమైన పదికి పరమైన ఐదుకి ఏను ఆదేశం నిత్యం అని అర్థం . . . పదిహేను, మూట పదిహేను." (పుట—187) పదహారు అనే వ్యవహారం రాయలసీమ, కళింగసీమలలో బహుళంగా ఉంది కదా! దానిని గ్రహించడం న్యాయం కాదా?

"కాల శబ్దం పరమైతే వేసవి వాన శబ్దాల వనం అత్వానికి దీర్ఘం బహుళం :—వేసాకాలం, వేసవికాలం . . ." (పుట — 196) వేసంకాలం అనే రూపం ప్రసిద్ధంగా వుంది కదా?

ఏంచి? మూచు, మూచిడి అనే అనునాసిక పూర్వపకారోచ్చారణ వ్యవహారంలో వుంది. ద్విపద భారతంలో 'చ' కు మకు ప్రాసకూడ పడింది. మూచె, మక్కెం అన్నప్పుడు, ఎకారం శుద్ధంగా కాక యకారంతో కూడిన వింత ఉచ్చారణ వుంది. ఇలాటి వాటికి కూడా కొత్త సంకేతాలు చూపితే బాగుండేది.

ఇంతకూ శాస్త్రకారు లిలా ఒకప్పైవు దేశ పరివ్యాప్తమైన ప్రయోగాలు సేకరిస్తూ, లక్షణాలు నిర్వచిస్తూ వుంటే, "ప్రజలు ఆయా శబ్ద రూపాలకు వైరస్య పారస్యాలవల్ల, సౌకర్యాసౌకర్యాలవల్ల కాలక్రమాన కుంపు పెంపులు కలిగిస్తూ వుంటారు" కనుక పాణినీయానికి వార్తికాలలాగ, బాల వ్యాకరణానికి త్రిలింగ లక్షణ శేషంలాగ మరొకరు ముందు ముందు దీనికి కూడ శేష గ్రంథం చేయవలసి వుంటుం దేమో!

వ్యవహార భాష విలక్షణతను ఒక్కరే గుర్తించడం, ఒంటి చేయి మీదుగా లక్షణ గ్రంథం బయలుదేరడం అసాధ్యమైన పని. శ్రీ గోపాలకృష్ణయ్య గారికి తొలిసారిగా, విస్తృతంగా వ్యావహారిక భాషను వ్యాకరించే విమల యశస్సు కలిగినందుకు అభినందిస్తున్నాను.

వ్యాకర్త ప్రారంభంలో వ్యవహార భాషా మూల స్తంభాలయిన ప్రముఖుల జీవిత చరిత్ర సంగ్రహం, ఫొటోలు పొందుపరిచారు. వివర సూత్ర సూచి ఇచ్చారు.

ఆంధ్ర సరస్వతిని అర్ధ శతాబ్దిగా తమ అనంభ్యాక ప్రచురణలతో ఆరాధిస్తున్న శ్రీ అద్దేపల్లి అండ్ కో, సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి వారు, ఈ అపూర్వ వ్యాకరణాన్ని ప్రచురించి వ్యావహారికోద్యమానికి చేయూత నివ్వడమే కాక 350 పుటల ఈ పుస్తకాన్ని మేలు కాయితంపై ముద్దుగా ముద్రించి, 4—50కు చౌకగా ఇస్తున్నందుకు అభినందనీయులు.

—రామచంద్ర

టిక్కెట్టు లేకుండా చేసే ప్రయాణాన్ని అరికట్టాలి...

టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేయడం గౌరవకరమైన విషయం కాదు.



ప్రయాణీకులకు సుఖప్రయాణం చేకూర్చడం కోసం టిక్కెట్లు లేకుండా చేస్తున్న ప్రయాణాలను పూర్తిగా అరికట్టాలి.

అట్లా చేయడానికి, దయచేసి మాకు సాయపడండి! టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేస్తున్న వ్యక్తి మీ కంటబడిన ప్రతిసారి, టిక్కెట్లను పరీక్షచేసే ఉద్యోగికి ఆతనిని చూపించండి! ఈ అసౌకర్య కారణాన్ని, దేశానికి వాటిల్లుతున్న నష్టాన్ని నివారించడం నిమిత్తం, అందరి హృదయపూర్వక సహకారం అవసరం.

—దక్షిణ రైల్వేచే ప్రకటింపబడినది

కాశ్మీర్ సమస్య, సింధు నదీ జలాల పంపిణీ

పాకిస్తాన్ అస్తిత్వానికే ప్రధానమైనవని

అయూబ్ ఖాన్ హెచ్చరిక

కరాచీ, నవంబర్ 28—

పాకిస్తాన్ ప్రెసిడెంట్ జనరల్ అయూబ్‌ఖాన్ నేడు కరాచీ పౌరులు తనకు సమర్పించిన సన్మాన పత్రానికి సమాధాన మిచ్చిన సందర్భంలో ప్రసంగిస్తూ, కాశ్మీర్ సమస్య, సింధుజలాల వివాదం పాకిస్తాన్ భద్రతకు, దాని అస్తిత్వానికి కూడా భంగకరం కనుక వాటిని ఉపేక్షించడం పాకిస్తాన్‌కు ఆత్మహత్యాసదృశమన్నారు.

"స్వాతంత్ర్య గౌరవాలతో మనం మనజన్మ హక్కు. ఈ హక్కును రక్షించడానికి ఎంత త్యాగం చేసినా తక్కువే. ఇదే మీకు నా హామీ" అని అంటూ ఆయన ఇంకా ఇలా అన్నారు:

"అక్టోబర్ 7 వ తేదీన జరిగిన ప్రశాంత విప్లవాన్ని పాకిస్తాన్ ప్రజలందరూ హర్షిస్తున్నారు; సమర్థిస్తున్నారు. ఈ ప్రశాంత విప్లవం జరగడానికి ముందు విష కలుషితమైన రాజకీయపు ఎత్తులు, స్వార్థం, అవినీతి, కల్లోలం దేశ రాజకీయ వ్యవస్థలో ఉధృతంగా వుండేవి. పాకిస్తాన్ కొందరు రాజకీయ నాయకులను పోషించడంకోసం మాత్రమే కాదు. ఈ పరిస్థితే కొనసాగివుంటే ఎనిమిది కోట్ల ప్రజల స్వాతంత్ర్యానికే ప్రమాదం ఏర్పడివుండేది.

"పరిపాలన, వాణిజ్యం, వ్యవసాయం, విద్య, పునరావాసం మున్నగు అంతరంగ సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యేవరకు నా మంత్రివర్గం విశ్రమించదు.

కాశ్మీర్‌లో మిత్రరాజ్యసమితి సైన్యం: నార్వే మంత్రి వ్యాఖ్య

ప్రస్తుతం కరాచీలో వున్న నార్వేజియన్ విదేశాంగ శాఖా మంత్రి పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, మిత్రరాజ్యసమితి సైన్య దళాలు కాశ్మీర్‌లో వుండడం ఇండియా, పాకిస్తాన్‌లకు సమ్మతమైతే అది వివాద పరిష్కారానికి సహాయకరం కాగలదన్నారు.

పాకిస్తాన్ విదేశాంగ మంత్రితో తను సంభాషించినప్పుడు కాశ్మీర్, సింధునదీ జలాల పంపిణీ వివాదాలతో సహా ఉభయ దేశాల మధ్య వున్న అన్ని వివాదాలను గురించి, పాకిస్తాన్ అభిప్రాయాలను తెలుసుకోవడంలో ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకున్నానని, ప్రస్తుతం ఈ రెండు సమస్యలపైన పాకిస్తాన్ అభిప్రాయాలు తను తెలుసుకున్నానని అన్నారు.

పాక్ సైనికుల దుండగాలు

చేపలు పడుతున్న భారత పౌరుల అరెస్టు

కలకత్తా, నవంబర్ 27—పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో పద్మా నదిలో గడచిన మంగళవారంనాడు చేపలు పడుతున్న అమూల్యాభాన్, అనే భారత పౌరుని, మరొకరిని పాకిస్తాన్ పోలీసులు అరెస్టు చేశారని నేడు కలకత్తాకు చేరిన అధికార వార్తలు తెలుపుతున్నాయి.

పాకిస్తాన్ పోలీసులు పడవలలో వచ్చి, ఇండియా ప్రాంతంలోని బాగా బంగాలా పోలీసు స్టేషన్ కింద వున్న రాజ్‌పూర్, చార్‌డు మురియాల వద్ద వీరిని అరెస్టు చేశారని తెలుస్తున్నది.

అరెస్టు చేయబడినవారు పడవలు, వలలు మొదలయిన వాటితో సహా తూర్పు పాకిస్తాన్‌లోని రాజాషాహికి పిలుచుకుని పోబడ్డారు.

వరంగల్లులో ఇంజనీరింగ్ కాలేజీ

కేంద్రానికి ఆరుగురు పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 28—పార్లమెంట్‌లోని ఆరుగురు ఆంధ్ర సభ్యులు, వరంగల్లులో ఇంజనీరింగ్ కాలేజీ ప్రారంభాన్ని త్వరితం చేయాలని ఇండియా ప్రభుత్వానికి నేడు విజ్ఞప్తి చేశారు.

శ్రీ వి. వి. విద్యాలంకార్, శ్రీ ఇ. ఎం. రావు, శ్రీ కృష్ణన్, శ్రీ ఎ. లక్ష్మీబాయ్, శ్రీ ఎస్. రావు, శ్రీ పి. రామస్వామి, శ్రీ డి. రాజయ్య గార్లు నేడొక సంయుక్త ప్రకటన చేస్తూ, కేంద్రం యీ కాలేజిని నెలకొల్పాలనేది తెలంగాణా ప్రజల చిరకాలవాంఛితంగా వుందని వివరించారు. ఈ కాలేజీ వచ్చే జులై నెల నుంచి పని చేసేటట్లుగా చూడాలని ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ సభ్యులు కేంద్రంలో శాస్త్రీయ పరిశోధనల శాఖామంత్రి శ్రీ హుమయూన్ కబీర్‌ను కలుసుకున్నారు. వీరి కోర్కెను సానుభూతితో పరిశీలించగలమని ఆయన వారికి హామీనం చేశారని కూడా ఈ ప్రకటనలో వీరు వివరించారు.

హైదరాబాద్, నవంబర్ 28—ఆంధ్ర పేపరు మిల్లు నేషనల్ వర్కర్సు యూనియన్‌ను ఇండియా ట్రేడ్ యూనియన్ల చట్టంకింద రిజిస్టరు చేశారు. దానికి అధ్యక్షులుగా శ్రీ కంబరిగి రామారావుగారు, కార్యదర్శిగా శ్రీ పోలాటి అప్పారావుగార్లు వున్నారు.

విదేశాలనుంచి తిరిగి వచ్చే భారతీయ శాస్త్రవేత్తలు

ప్రత్యేక బృందం తాత్కాలికంగా ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబర్ 28—"విదేశాలనుంచి తిరిగివచ్చేటటువంటి ఉన్నత అర్హతలు గల భారతీయ శాస్త్రవేత్తలను, సాంకేతిక శాస్త్రజ్ఞులను ఒక తాత్కాలిక బృందంలో నియమిస్తారు. వారికి సక్రమమైన ఉద్యోగాలు వచ్చేవరకూ వారు అందులో వుంటారు.

"భారతీయ అర్హతలు గలిగిన ప్రముఖులను కూడా యీ బృందంలోని మొత్తం ఉద్యోగాలలో నూటికి 25 వంతులకు మించకుండా యీ బృందంలో వుండడానికి అర్హులు. భారత వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనా సంస్థ జాతీయ ప్రయోగ కేంద్రాలలోని వైజ్ఞానిక ఉద్యోగులు, సిబ్బంది ఉద్యోగ నిబంధనలను పరిశీలించి కొన్ని నిర్ణయాలు చేసింది' అని కేంద్ర వైజ్ఞానిక పరిశోధనల సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ యీవాళ లోక సభలో శ్రీయుతులు డి. సి. శర్మ, రామకృష్ణన్‌ల ప్రశ్నకు చెప్పిన సమాధానంలో తెలియజేశారు.

తనిఖీ కేంద్రాల స్థాపనకు బ్రిటన్ సుముఖత

కామన్సులో శ్రీ మాక్మిలన్ వివరణ

లండన్, నవంబర్ 27— అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణపై జరగగల ఒడంబడిక సందర్భంగా తన సరిహద్దులలోపల 'అంతర్జాతీయ సిబ్బంది'తో తనిఖీ కేంద్రాలు నెలకొల్పబడడానికి బ్రిటన్ తప్పక సమ్మతించగలదని ప్రధాని మాక్మిలన్ నేడు కామన్సు సభలో కొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా వివరించారు.

ప్రస్తుతం జెనీవాలో అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణపై జరుగుతున్న త్రైరాజ్య చర్చలలో ప్రతిష్ఠంభన ఏర్పడడానికి సోవియట్ ప్రతినిధివర్గం ప్రదర్శిస్తున్న వైఖరే కారణమని ఆయన ఆరోపించాడు.

అణ్వస్త్ర పరీక్షల విరమణ

జెనీవా సభలో రష్యా క్రొత్త సూచన

జెనీవా, నవంబర్ 27—అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణ సాధనపై ఇక్కడ జరుగుతున్న త్రైరాజ్య చర్చలలో పాల్గొంటున్న బ్రిటన్, అమెరికా, రష్యాల ప్రతినిధులు నేడిక్కడ ప్రయివేటుగా ఇష్టాగోష్ఠిగా సమావేశమైనప్పుడు సోవియట్ ప్రతినిధి ఒక క్రొత్త ప్రతిపాదన చేసినట్టు విశ్వసనీయమైన రష్యన్ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

వీరు అది ఒక క్రొత్త సూచన అని చెప్పడం తప్ప అది ఎట్టిదో మాత్రం వెల్లడించలేదు.

నేటి ఇష్టాగోష్ఠి సమావేశం సోవియట్ ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ ట్సారప్కిన్ కోరికపై ఏర్పాటు చేయబడినది.

మలేరియా నివారణ

పథకం నిర్వహణకు సిబ్బంది

హైదరాబాద్, నవంబర్ 28—ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర కార్యాలయంలో మలేరియా నివారణ పథకం కింద అవసరమైన సిబ్బందిని బదలాయించడానికిగాను 1—1—59 నుంచి పదకొండు అదనపు పదవులను మంజూరు చేశారు. ఈ పథకం కింద ప్రాంతీయంగా నెలకొల్పగల కేంద్రాలకుగాను ఆయుదుగురు అసిస్టెంటు పబ్లిక్ హెల్తు డైరెక్టర్లతో సహా ఇంకి 30 ఇతర పదవుల కూడా మంజూరు చేశారు.

బల్గేరియా ప్రెసిడెంట్ మృతి

మాస్కో, నవంబర్ 27—బల్గేరియా అధ్యక్షుడు మేజర్ జనరల్ దమ్యానోవ్ నేడు ఆకస్మికంగా మృతి నొందాడని సోవియట్ అధికార వార్తాసంస్థ 'టాస్' సోఫియా నుంచి తెలుపుతున్నది.

హైదరాబాద్, నవంబర్ 28—

గుంటూరుజిల్లా, బాపట్ల తాలూకాలో వర్కర్సు మోటారు వర్కర్సు యూనియన్‌ను ట్రేడ్ యూనియన్ చట్టం కింద రిజిస్టరు చేశారు. దీనికి అధ్యక్షులుగా శ్రీ జి. రాఘవయ్యగారు, కార్యదర్శిగా శ్రీ టి. వెంకటేశ్వర్లు గారు వున్నారు.

MICO

మైకో

పొగాకు తెగుళ్ళకు, జాడ్యము కు

"మైకో" 20% [illegible]
"మైకో" 3% [illegible]
"మైకో" 20% [illegible]
"మైకో" 25% [illegible]

మైకాప్ [illegible]—50 [illegible] (FUNGUS)

మరియు

మైకో 999—బూడిద తెగులుకు

ఇతర వివరములకు వ్రాయండి:

దిమైసూరు ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ,

31-వి, వాల్టు బీచ్ రోడ్డు, మద్రాసు—1.

ఆంధ్రమున ముఖ్య ప్రదేశములందు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు గలరు.

RAILWAY SERVICE COMMISSION CALCUTTA

EMPLOYMENT NOTICE NO. 8

APPLICATIONS are invited for the undermentioned Temporary posts. Upper age limit relaxable (a) 5 years for Scheduled Castes/Tribes and those from Chandernagore educated through French Medium (b) upto 40 years (except where otherwise stated) for bonafide displaced persons from Pakistan and unliberated areas of Jammu & Kashmir and (c) for war service candidates upto the extent of war service and subsequent Military service. Applicants under (b) & (c) must apply through their Heads of Departments, if in service. Upper age limit also relaxable in the case of surplus staff of Civil Supplies Food Department of State Governments to the extent of service rendered in that Department upto a maximum of 40 years in respect of Categories 206, 209, 213. (2) Applications must be sent on the prescribed form obtainable on payment of Re. 1/- (0.25 naye Paise for displaced persons, SCs & STs) and can be had (NOT from the Commission's Office) from important Railway Stations. (3) Women candidates are equally eligible for Category 206, and are invited to apply. (4) Applications accompanied by attested copies of certificates in support of age, qualifications, experience, Refugee, Games, N.C.C., Scouting etc.. as also attested mark-sheets of all the examinations passed, should reach the Secretary Railway Service Commission, Calcutta-14 on or before 20th December 58. (5) The Commission will not correspond with any individual or organisation on matters connected with recruitment. A CANDIDATE WHO TRIES TO GET HIS NAME RECOMMENDED TO THE COMMISSION WILL BE DISQUALIFIED. (6) Applications not carefully filled up in all respects are liable to be disqualified. (7) The age limits shown for each category must be satisfied on 1-12-58:—

206: 2 POWERS SAMAS MACHINE OPERATORS for Calcutta. Posts reserved for Scheduled Castes/Tribes. TRAINING: 3 months Stipend: Rs. 60/- p. m. and those successful will be given Scale Rs. 60-130 plus special allowance of Rs. 15/- p. m. AGE: 18 to 25 years. QUALIFICATIONS Matriculation. Those proficient in operating Power Samas, Hallerith or I.B.M. Punched Card Accounting Machines preferred.

Category No.	Post	For Dist	No. of posts (all reserved for Sch Tribes)
209	Proby: Signallers	Hd. Quarters	2
213	Proby: Signallers	Waltair-Titlagarh	5

TRAINING: 5 months. Stipend: Rs. 60/- p. m. and those successful will be given Scale: Rs. 60-150, if vacancies exist. AGE: 18 to 21 years. QUALIFICATIONS: Matriculation. Those possessing proficiency certificate in Signalling preferred.

216: 2 ASST. PHOTOGRAPHERS Likely to be made permanent. SCALE: Rs. 60-130. AGE 18 to 25 years QUALIFICATIONS (a) Fair knowledge in English. (b) Should possess knowledge of processing re-touching, enlarging and finishing Knowledge of Photostat machine an additional qualification.

RAILWAY SERVICE COMMISSION CALCUTTA

EMPLOYMENT NOTICE NO 7

APPLICATIONS are invited to fill in vacancies indicated below which are likely to arise during 1959 60 The actual number of vacancies may either increase or decrease depending on the situation obtaining at the time of actual appointments Usual reservation exists for Scheduled Castes, Scheduled Tribes and Anglo Indians —

FOR SOUTH EASTERN RAILWAY

For Dist Divn.	Group A Posts: Proby: Guards	Group A Posts: Outdoor Clerks	Group A Posts: Proby Signallers	Group B Posts: Office Clerks	Group B Posts: Proby A/cs Clerks Gr II	Group B Posts: Proby: Comml Clerks
Headquarters	X	3	X	95	X	X
Khargpur	X	6	10	70	X	X
Adra Chakradharpur	X	17	25	36	X	X
Bilaspur	X	8	X	13	X	X
Nagpur—Nainpur	X	2	23	16	X	X
Waltair—Titlagarh	X	5	6	12	X	X
Cuttack—Khurda Road.	X	2	2	8	X	X
Construction (Anywhere on the Railway).	X	X	X	24	X	X

2. AGE LIMIT: Signallers—18 to 21 years; for all other posts—18 to 25 years. Age limit should be satisfied on 1-12-58. Upper age—limit relaxable—(i) by 5 years for Scheduled Castes/Tribes and those from Chandernagore educated through French medium; (ii) up to 40 years for bonafide displaced persons from Pakistan and unliberated areas of Jammu and Kashmir: (iii) up to the extent of war service and subsequent military service for War Service candidates; and (iv) in the case of surplus staff of Civil Supplies Food Department of State Government to the extent of service rendered in that department up to a maximum of 40 years. PAY SCALE:—Guards Rs. 80-170; Commercial Clerks Rs. 60-150; Signallers Rs. 60-150; for all other posts—Rs. 60-130. TRAINING:—GUARDS—7 weeks; ACCOUNTS CLERKS GR. II—4 months; COMMERCIAL CLERKS—3 months; SIGNALLERS—5 months; STIPEND DURING TRAINING:— Rs. 60 p.m. for all posts. Candidates in trainee categories will be appointed on successful completion of training only, and if vacancies exist. SECURITY DEPOSIT :—Rs. 300 for Proby: Commercial Clerks only. EYE-SIGHT:— (For Proby: Guards): Distant vision—6/9. 6/9, without glasses. Near vision—Sn. 0.6, 0.6 with or without glasses. NOTE:— Women candidates are eligible for posts of Office Clerks and Proby: Accounts Clerks Gr. II.

3. Candidates must apply on the prescribed form of application obtainable on payment of Re. 1/- (25 nP. for Displaced persons, Scheduled Castes and Scheduled Tribes) from important Railway Stations. The Forms are not sold in the Commission's Office. Prescribed Application Forms of other Railway Service Commissions viz. Allahabad, Bombay and Madras may also be used.

4. Two examinations will be held — one for all posts in Group 'A' and the other for all posts in Group 'B' on the same or different dates at various centres. The written paper will be of Matriculation standard and of 3 to 4 hours duration, and will cover the following subjects, each carrying 50 marks:—(a) English; (b) Arithmetic; (c) Geography; and (d) General Knowledge, including Physics & Chemistry.

5. INSTRUCTIONS TO CANDIDATES :—(a) Each candidate must send along with his/her application two copies of his/her pass-port sized, recent photographs, one securely pasted on the right-hand side bottom corner of the front-page of the Application Form and the other duly signed on the reverse, should be attached to the Application Form along with copies of testimonials. Applications without two copies of photographs will not be entertained.

6. A candidate should apply in the same Form for posts included either in Group 'A' or in Group 'B' or in both Groups 'A' and 'B'. He may also select not more than two categories — i.e. either both from Group 'A' such as Signallers, Outdoor Clerks or one from Group 'A' such as Guards or Signallers or Outdoor Clerks and one from Group 'B' such as Office Clerks, Accounts Clerks or Commercial Clerks — and indicate his order of preference for one or the other. He should also specify not more than two Districts/Divisions in which he seeks employment indicating his preference for the one or the other. He will not be eligible for employment in any other District/Division. Categories of posts and the District/Divisions for which the candidates apply must be written clearly, in the order of preference on the top of the Application Form in columns provided. Applications from candidates choosing more than one post from Group 'B' are liable to be rejected.

7. COPIES OF CERTIFICATES AND THE SECOND COPY OF THE PHOTO MAY BE KEPT BETWEEN PAGES 2 AND 3 OF THE APPLICATION FORM AND SECURELY STITCHED.

8. Applications with attested copies of certificates in support of age, qualifications, experience, refugee, games, N.C.C., Scouting etc. as also attested mark sheets of all the examinations passed must reach the SECRETARY, RAILWAY SERVICE COMMISSION, SEALDAH, CALCUTTA-14 on or before 3rd January, 1959. Applications received after that date will not be considered.

9. The Commission will not correspond with any individual or organization on matters connected with recruitment. Only those candidates attaching self-addressed and stamped (15 nP.) envelopes or post cards to their applications will be informed of the results of their Applications within a reasonable time. Applications not carefully filled up in all respects will be disqualified.

10. ANY FORM OF CANVASSING WILL DISQUALIFY A CANDIDATE





టెండరు నోటీసు

విశాఖపట్నం డివిజను టెలిఫోను క్ర్రెక్కీ కో ఎడ్వర్టైజ్‌మెంట్లు సేకరించుటకు పోల్ యుద్వర్టైజింగు ఏజంట్లు కావలెను. టెండరు ఫారమునకు, ఇతర వివరములకు ఈ క్రింది యడ్రసుకు 15—12—58 తేదీ ముందుగా తెలియజేయవలయును.

డివిజనల్ యింజనీర్, టెలిగ్రాఫ్స్,
విశాఖపట్నం—4.

ప్రమాదము

మీ ఇంటిలో తిరుగాడు ఈగలు దోమలు ప్రమాదకరమైన వ్యాధులను కలిగించును. టుగాన్ ఈగలను, దోమలను ఇతర క్రిమి కీటకములను చంపును. టుగాన్ నీ దగ్గరలో కొన్నుకొనుడు.

టుగాన్‌తో మీ గృహమును కాపాడుకోండి.

BAYER

ఏళ్లతరబడి బాధపడుతూ ఇతర వైద్యములతో నయముగాని ఉబ్బసము దగ్గులు

దడ లబ్బు, అయాసము

కడుపునొప్పులు (PEPTIC) పుండ్లలో నహా నరసు శూలలు 4 వారములలో ఉత్తమ సిద్ధౌషధ చికిత్సచే తప్పక నయమొనర్పబడును. జవాబునకు పోస్టు కవరు పంపండి

డా. పి. భీమారావు,

ఉబ్బసం కడుపునొప్పుల ఆస్పత్రి, 4-5-55 గన్ బజార్ రోడ్-కోఠీ-హైదరాబాద్.

బొల్లిమహాపాద
చర్మవ్యాధులకు
చికిత్స గ్యారంటీ
కటలాగు సలహా ఉచితం
జి.వి.రెడ్డి & కొ
గోపాలపురం తూ.గో.జిల్లా రిజిష్టర్డ్



ఆంధ్ర ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డు

శ్రీ ఎ. ఎల్. మెహతాచే ప్రారంభం

హైదరాబాదు, నవంబర్ 27—ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డును ... ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు ప్రసంగిస్తూ, హైదరాబాద్ ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డు చేసిన అభివృద్ధి కృషిని ప్రశంసిస్తూ, ఈ బోర్డు ఏ.ఐ.సి.సి. సమావేశంలో హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన అంబర్ చరఖా ప్రదర్శనాన్ని ప్రధాని నెహ్రూ చాల మెచ్చుకున్నారని, ఈ విషయాన్ని నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సమావేశంలో పేర్కొన్నారని అన్నారు.

ఈ కొత్తబోర్డు ఇక నాలుగైదు నెలలలో తెలంగాణా ప్రాంతంలో కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తుందని, పెద్ద పరిశ్రమలు యావజ్జాతి అభివృద్ధి దృష్ట్యా అవసరమైనప్పటికీ, గ్రామ సీమలలో నిరుద్యోగ నివారణ, లఘు పరిశ్రమల ప్రాధాన్యం విశేషంగా వుందని అన్నారు. అంబర్ చరఖావల్ల స్త్రీలకు లాభసాటి ఆదాయం వుండగల దన్నారు. అఖిల భారత ఖాదీ, గ్రామ పరిశ్రమల కమిషన్ ధనసహాయం చేయడానికి సిద్ధంగా వుందని, ఆ సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వినియోగించుకో వచ్చునని అన్నారు.

తర్వాత శ్రీ మెహతా ప్రసంగిస్తూ, అంబర్ చరఖా ఆంధ్రప్రదేశ్‌లో విశేషాభివృద్ధికి తోడ్పడగల దన్నారు. ఖద్దరు ఉత్పత్తికి ఇంకా బహు వాలం, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రముఖ స్థానం వుంటుందని అన్నారు.

గ్రామాలలో గానుగనూనె పరిశ్రమ, దంపుడు బియ్యం పరిశ్రమ అభివృద్ధి కావడం అవసరమని అన్నారు.

గడచిన అయిదు సంవత్సరాలలోను అఖిల భారత ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు రెండు కోట్ల, 38 లక్షల రూపాయలు ఖర్చుపెట్టిందని, దానిలో హైదరాబాదు బోర్డు 57 లక్షల రూపాయలు ఖర్చు పెట్టిందని అన్నారు.

కె. సి. కాల్వకింద ఇరిగేషన్

పర్మిట్లు పద్ధతి అమలు

హైదరాబాద్, నవంబర్ 28—ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంవారు, కడప—కర్నూలు కాల్వ క్రింద ఇరిగేషన్‌కు వాడుకొనడానికి పర్మిట్లు పద్ధతిని ప్రవేశపెట్టాలని రెవిన్యూ బోర్డు చేసిన ప్రతిపాదనను తాత్కాలిక ప్రాతిపదికగా ఆమోదించారు. ఈ పర్మిట్లను పబ్లిక్ వర్క్సు శాఖవారు జారీ చేస్తారు.

హైదరాబాద్‌లో చీరెల ప్రదర్శనం

హైదరాబాద్, నవంబర్ 28—ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు నిన్న సాయంకాలం ఇక్కడ మాట్లాడుతూ చేనేత వస్త్రాల వినియోగం హెచ్చుగా జరగడానికి వీలుగా ఏదో రూపంలో ఇండియా చీరెలను హెచ్చుగా ప్రచారం చేయాలని కోరారు.

కేంద్ర వాణిజ్య శాఖవారు ఏర్పాటు చేసిన చీరెల ఎగ్జిబిషన్‌ను శ్రీ సంజీవ రెడ్డిగారు ప్రారంభోత్సవం చేస్తూ భారత మహిళలు అందరూ ... ప్రదర్శనానికి ఇండియాలో ఎగ్జిబిషన్ అవసరం లేదనే భావాన్ని వ్యక్తం చేశారు. అయితే విదేశీ టూరిస్టులకు, పాలకులకు ప్రదర్శించడానికి ఇది సహాయపడగలదని, అయితే మధ్యరకం తరగతి కుటుంబాలకు అందుబాటులో వుండగల చీరెల ఉత్పత్తి చేయాలని అన్నారు.

ఈ ఎగ్జిబిషన్‌లో దేశంలోని అన్ని ప్రాంతాల చీరెలు వున్నాయి. ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డు ... ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనం డిసెంబర్ 4 వరకు వుంటుంది.

మంత్రి ప్రసంగంపై హక్కుల తీర్మానం

—అసెంబ్లీలో స్పీకర్‌చే త్రోసివేత

హైదరాబాద్, నవంబర్ 28—శాసన సభలో ఒక మంత్రి ప్రసంగం సందర్భంగా సభాపతి ... ప్రకాశం మంత్రివర్గం పతనం గురించి చేసిన ప్రస్తావనపై ఇచ్చిన హక్కుల తీర్మానాన్ని అసెంబ్లీలో నేడు స్పీకర్ శ్రీ ఏ. కాశేశ్వరరావుగారు త్రోసివేశారు.

ఆర్థిక మంత్రి శ్రీ బి. అచ్చన్నగారు ... తీర్మానాన్ని ప్రతిపాదించడానికి లేచారు.

ఈ తీర్మానంలోని విషయం అతి అస్పష్టమైనదనీ, ప్రత్యేకంగా నిర్ణయం ఏదీ ... కాదని స్పీకర్ నిర్ణయించారు.

ప్రారంభంలో ఈ తీర్మానాన్ని ప్రతిపాదించడానికి అనుమతి నిచ్చే విషయమై దాదాపు 40 నిముషాల సేపు చర్చ జరిగింది. వాదప్రతివాదాలు జరిగిన తర్వాత ఆ చర్చను నిలుపుచేయడానికి రూలింగ్ ఇవ్వవలసిందిగా స్పీకర్‌ను ముఖ్య మంత్రి శ్రీ ఎన్. సంజీవ రెడ్డిగారు కోరారు.

నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయానంతరం స్పీకర్ శ్రీ ఏ. కాశేశ్వరరావు గారు తనకు సభా హక్కుల తీర్మానం ఒకటి చేరిందని, దానిలోని విషయం అతి అస్పష్టమైనదని తెలిపారు.

శాసన సభ్యుడుగా ఒక వ్యక్తి తన విధులను నిర్వర్తించడంలో అవరోధం కల్పించబడినప్పుడు మాత్రమే హక్కుల సమస్య ఉదయించ గలదని ఆయన అన్నారు.

స్పీకర్ ఇంకా ఇలా అన్నారు :—

"బ్రిటిష్ పార్లమెంటు కార్యక్రమాలపై గల గ్రంథాలను పరిశీలించాను. పార్లమెంటు సభ్యుడు ఎవ్వరైనా "రాస్కెల్స్" "స్కౌండ్రల్స్" అన్న పదాలను సాధారణ రీతిని ఉపయోగించడం సభా హక్కులను ఉల్లంఘించడం కిందకు రాదని ఒక సందర్భంలో స్పీకర్ నిర్ణయించాడు. అధికారంలో వున్న టోరీలను "రాస్కెల్స్", "స్కౌండ్రెల్స్" అని ఒక సోషలిస్టు సభ్యుడు దూషించినట్లు ఆ వ్యవహారంలో వున్నది. ఈ సంఘటనతో పోల్చి చూచిన పక్షంలో "దుష్టులు దుర్మార్గులు, నీచులు" అను పదాలను మామూలు తిట్లుగా పరిగణించవచ్చు. అంతే కాకుండా మరొక విషయం కూడా కలదు. ప్రకాశం మంత్రివర్గం పతనం గురించి మాత్రమే ప్రస్తావించబడింది. కాని అది 1951 లో జరిగిన ప్రకాశం మంత్రివర్గం పతనం గురించో 1954 లో జరిగిన ప్రకాశం మంత్రివర్గం పతనం గురించో స్పష్టంగా ఉదహరింపబడలేదు."

శ్రీ అచ్చన్న గారు మాట్లాడుతూ ఇలా అన్నారు :—

"1947 లో ప్రకాశం మంత్రివర్గాన్ని పతనం చేయడం ఒక పార్టీ వ్యవహారం. అప్పుడు మద్రాసు అసెంబ్లీ సభ్యులుగా వున్న రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు, స్పీకర్ శ్రీ ఏ. కాశేశ్వరరావు గార్ల మున్నగు వారల ఘన కార్యంవల్ల అది సాధ్యమైంది. ఇప్పుడు తీర్మానంలో ప్రస్తావించబడిన ప్రసంగంలో 13 మాసాలపాటు అధికారంలో వున్న ప్రకాశం మంత్రివర్గం గురించి స్పష్టంగా ఉదహరించబడింది. కావున ఎప్పటి ప్రకాశం మంత్రివర్గమో అన్న సందేహానికి తావు లేదు."

శ్రీ పి. ఎస్. అప్పారావు (సోషలిస్టు) గారు సభ వెలుపల శాసన సభ్యుల మధ్య గల వివాదాలను సభలో ఈ విధంగా చర్చకు తీసుకొనిరావచ్చునా అని ప్రశ్నించారు.

స్పీకర్ శ్రీ కాశేశ్వర రావుగారు అట్టి వివాదాలలో నూటికి 99 వంతుల వరకు సాధారణంగా సభా హక్కుల తీర్మానాలలోకి రావని, శాసన సభ్యుడుగా వున్న వ్యక్తి ఎవరైనా తన చట్ట విహితమైన కార్యాలను నిర్వహించడంలో నిరోధింపబడినప్పుడు మాత్రమే సభా హక్కుల సమస్య ఉదయించగలదని పేర్కొంటూ, ఎవరైనా శాసన సభ్యుని ఎదిరించి "యు, రాస్కెల్, గోహత్య నిషేధానికి వ్యతిరేకంగా వోటు వేస్తావా" అని బెదిరిస్తే అది తప్పకుండా హక్కుల సమస్య కాగలదని వివరించారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్యగారు మాట్లాడుతూ, కేరళ ముఖ్య మంత్రిపై సభా హక్కుల తీర్మానం విషయంలో నిన్న పార్లమెంటులో జరిగిన విషయాన్ని స్పీకర్ దృష్టికి తీసుకొని వచ్చారు.

శ్రీ అచ్చన్న గారు తెలియజేసిన సంఘటన మరింత తీవ్రమైనదని ఆయన అన్నారు.

బ్రిటిష్ వారికి "రాస్కెల్స్, స్కౌండ్రల్స్" అను తిట్లు సాధారణం కావచ్చును, కాని భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు అవి విజంగా దుర్భరమైనవని, అసెంబ్లీ సభ్యుడు తన హక్కులను వినియోగించినందుకు ఇట్టి దూషణ తీవ్రమైనదని ఆయన అన్నారు.

లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ కార్యదర్శి శ్రీ కె. విజయభాస్కర రెడ్డిగారు అసెంబ్లీ నియమావళిలోని 176 (2) నిబంధనను తీసుకొని ఎప్పుడో ఒక సంఘటన గురించి ప్రస్తావించినప్పుడు అది ఇటీవలనే జరిగినదై వుండాలని స్పష్టంగా పేర్కొనబడిం దన్నారు.

శ్రీ అచ్చన్న గారు మాట్లాడుతూ, ఆ సంఘటన తర్వాత అసెంబ్లీ సమావేశం ప్రథమంగా జరుగుతున్నదని, కావున దానిని ఇటీవల జరిగిన సంఘటనగానే పరిగణించాలి అన్నారు.

శ్రీ టివి కొండయ్య చౌదరి (కాంగ్రెసు) గారు పార్లమెంటరీ ప్రాక్టీస్ నుండి ఉదాహరిస్తూ సభ్యుల హక్కులపై ఆరోపణలు జరిగినప్పుడు ... సభా హక్కుల సమస్యగా పరిశీలించవచ్చును స్పష్టంగా ... అన్నారు.

మంత్రిపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడానికి శాసన సభ్యుడు రాజ్యాంగరీత్యా హక్కు కలదనీ, ఆ హక్కును నిరోధించడం నిందించడమేగాని సభ్యుని హక్కులను భంగకరమని ఆయన అన్నారు.

స్పీకర్ :—ఆ ప్రసంగం జరిగిన సభలో మీరు (శ్రీ అచ్చన్న) వున్నారా ?

శ్రీ అచ్చన్న :—లేను. కాని, ఆ ప్రసంగం ... హక్కుల సమస్యను ... అవసరం లేదండి.

ముఖ్యమంత్రివద్దకు కృష్ణా బస్సు ఆపరేటర్ల రాయబారం

విజయవాడ, నవంబర్ 28—కృష్ణా జిల్లాలో బస్సు రవాణాను జాతీయం చెయ్యడానికి అనుకూలంగా ... కృష్ణాజిల్లా బస్సు ఆపరేటర్ల ప్రతినిధులు నిన్న రాత్రి ఇక్కడనుంచి హైదరాబాద్ వెళ్లారు. రాయబారం సభ్యులలో (శ్రీయుతులు ఏ. ఎస్. శాస్త్రి, కె. గోపాలకృష్ణ, మరి కొందరు వున్నారు.

వీరు రేపు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారిని కలుసుకొని ... తమ వాదనలను లిఖితపూర్వకంగా దాఖలు చేస్తారు.

బస్సు ఆపరేటర్ల అభ్యంతరాలు పరిశీలించి నిర్ణయం చెయ్యడానికి ముఖ్య మంత్రికి అధికారంలేదని ఆపరేటర్ల న్యాయవాదులు ముఖ్య మంత్రి ఎదుట వాదిస్తారని తెలుస్తున్నది. అనేక ప్రజా సంస్థలు కూడా ముఖ్య మంత్రికి మెమొరాండములు సమర్పిస్తున్నాయి. ఈ మెమొరాండాలవ్వారా రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ బస్సులవల్ల ప్రజలు పడ్డ యిబ్బందులు తెలియజెయ్యబడగలవు.

సుప్రీం కోర్టు తీర్పు ననుసరించి రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ బస్సులు ఉపసంహరించుకొనబడినవి.

20 వ తేదీని రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ బస్సులు ఉపసంహరించుకొన బడగా ప్రయివేటు ఆపరేటర్ల బస్సులు విజయవాడ-బందరు, విజయవాడ—గుంటూరు రూట్లలో, ప్రవేశపెట్టబడినవి. తత్ఫలితంగా ప్రయివేటు ఆపరేటర్ల బస్సులలో పని చెయ్యడానికి కొత్త సిబ్బంది నియమింపబడింది.

ఉస్మానియా కరెన్సీ మార్పు

7 నెలలుపాటు వినిమయసౌకర్యం పునరుద్ధరణ

వ్యాఖిల్లీ, నవంబర్ 28—హైదరాబాద్ కరెన్సీని భారత ప్రభుత్వపు కరెన్సీలోకి మార్చుకోడానికి ఇండియా ప్రభుత్వం లోగడ 1959 డిసెంబరు 31 వ తేదీ వరకు అవకాశం కల్పించిందనీ, ఇప్పుడా సౌకర్యాన్ని 1958 డిసెంబరు 1 నుంచి, 1959 జూన్ 30 వరకు పునరుద్ధరించడానికి నిర్ణయించడం అయినదనీ, ఆర్థిక మంత్రిత్వ శాఖ నేడొక పత్రికా ప్రకటన చేసింది. ఆ ప్రకటనలో ఇంకా ఇలా వుంది:—

1959 డిసెంబరు 31 తర్వాత, అనేక మంది, ముఖ్యంగా గ్రామ ప్రాంతాలకు చెందిన ప్రజలు వినిమయ సౌకర్యం ఫలానా తేదీలో అంతమౌతుందని తమకు ముందుగా తెలియదనీ, తమ వద్ద వున్న హైదరాబాద్ కరెన్సీ ఇండియా ప్రభుత్వపు కరెన్సీలోకి మార్చి ఇవ్వలసిందనీ, కోరుతూ రాష్ట్ర ప్రభుత్వాలకు రిజర్వు బ్యాంకుకు, హైదరాబాద్ స్టేట్ బ్యాంకుకు దరఖాస్తులు పంపుకున్నారు. వారి అర్జీలు సహేతుకమైనవే నని తోచినందువల్ల ఇండియా ప్రభుత్వం మరి కొంతకాలం పాటు ఈ వినిమయ సౌకర్యాలను పునరుద్ధరించడానికి నిశ్చయించింది. 1958 డిసెంబరు 1 నుంచి 1959 జూన్ 30 వరకు ఈ సౌకర్యం తిరిగి కల్పించడం అవుతుంది. హైదరాబాద్ కరెన్సీ ఎవరివద్దనైనా మిగిలివుంటే అట్టివారు నిర్ణీత ఫారములో సమీపంలో వున్న హైదరాబాద్ స్టేట్ బ్యాంకు శాఖకు 3 దరఖాస్తులను దాఖలు చేయవలసి వుంటుంది. ఆ బ్యాంకు తాలూకు ఏ శాఖవద్ద నుంచైనా దరఖాస్తు ఫారాలను తెప్పించుకోవచ్చును. రిజర్వు బ్యాంకి వారు దరఖాస్తులను వాటి అర్హతలను బట్టి మంజూరు చేయాలో అక్కర్లేదో నిర్ణయించి హైదరాబాద్ స్టేట్ బ్యాంకుకు తెలియజేస్తారు. రిజర్వు బ్యాంకు అనుమతితో హైదరాబాద్ స్టేట్ బ్యాంకు డబ్బు మార్చి ఇస్తుంది.

ఈ వినిమయ సౌకర్యాన్ని 1959 జూన్ 30 తర్వాత మళ్లీ పొడిగించడం అంటూ జరగదు గనుక హైదరాబాద్ కరెన్సీని సాధ్యమైనంత త్వరలో, పెట్టిన గడువులోగా భారతీయ కరెన్సీలోకి నిర్ణీత మారకపు రేటు ప్రకారం (రు. 119.12.8 హైదరాబాద్ కరెన్సీ 100 రూపాయలు భారత ప్రభుత్వ కరెన్సీకి సమానం) మార్చుకోవలసి వుంటుంది.

శ్రీ దండవాటే నివేదిక

డిసెంబర్ 10 వ తేదీకి అందజెయ్యబడగలదట

విజయవాడ, నవంబర్ 28—పశ్చిమ కృష్ణా కాంగ్రెసు వ్యవహార పరిశీలనకు నిన్న యిక్కడికి వచ్చిన శ్రీ ఎ. టి. దండవాటే నిన్న రాత్రి హైదరాబాద్ వెళ్లారు.

ఆయన ఇక్కడ విచారణ జరిపిన సందర్భంలో శ్రీయుతులు తాతినేని వెంకటసుబ్బయ్య, కన్నల ఉమా మహేశ్వరరావు, కలపాల సూర్యప్రకాశరావు, సీతారామ సుబ్బారావు, చెన్నుపాటి రామకోటయ్య, టి. లక్ష్మీ నరసయ్యగార్లు సాక్ష్యమిచ్చారు.

శ్రీ దండవాటే యిక్కడనుంచి మధ్యాహ్నం బందరు వెళ్లారు. సాయంకాలానికి యిక్కడికి తిరిగి వచ్చారు. ఆయన హైదరాబాద్ వెళ్లేముందు "ఆంధ్రప్రభ" విలేకరితో ఇలా అన్నారు:

"డిసెంబర్ 10 వ తేదీకి నేను నా నివేదికను కాంగ్రెస్ అధ్యక్షునికి అందజేస్తాను. నేను విజయవాడ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని కలుసుకోవాలనుకున్నాను. కాని, సాధ్యపడలేదు. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారిని కూడా కలుసుకొనలేదు. వారిని కలుసుకొనడానికి బహుశా మరొకసారి యిక్కడికి రావలసి వస్తుంది."

(6 వ కాలం తరువాయి)

సంకిలి వంతెనకు నష్టాలు

వచ్చే వారంలో అసెంబ్లీలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 27—రహదార్ల శాఖా మంత్రి శ్రీ ఎం. నరసింగ రావుగారు నేడు అసెంబ్లీలో మాట్లాడుతూ, శ్రీకాకుళం జిల్లాలో ఇటీవల వరదలు వచ్చినప్పుడు నాగావళి నదిపై గల సంకిలి వంతెనకు కలిగిన నష్టాల గురించి వచ్చే వారాంతంలో ప్రకటన చేయగలనన్నారు.

ఆ వంతెనకు కలిగిన నష్టాల గురించి చర్చించడానికి శ్రీ జి. లచ్చన్నగారు ప్రతిపాదించ గోరిన అడ్జర్నుమెంట్ తీర్మానాన్ని స్పీకర్ శ్రీ కాశేశ్వర రావుగారు మంత్రి దృష్టికి తీసుకొనిరాగా శ్రీ నరసింగ రావుగారు పై విషయాన్ని వెల్లడించారు.

ఈ నష్టాల వివరాలను తెలుసుకోడానికి డిసెంబర్ 6 వ తేదీ వరకు వ్యవధి అవసరమని ఆయన అన్నారు.

అక్టోబర్ 8 వ తేదీన ఆ వంతెన కొట్టుకొని పోయిందని, ఇప్పటికి కూడా అవసరమైన వివరాలను తెలియజేయగల స్థితిలో ప్రభుత్వం లేకపోవడం ఆశ్చర్యకరమని, ఆ వంతెన నిర్మాణానికి ఏడు లక్షల రూపాయల సొమ్ము ఖర్చు అయిందని, కావున తక్షణమే చర్య తీసుకొనడం అవసరమని శ్రీ లచ్చన్నగారు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవ రెడ్డిగారు మాట్లాడుతూ, ప్రభుత్వం గాని, మంత్రులు గాని ఈ విషయంలో నిద్రపోతున్నారని భావించరాదని, రెవిన్యూ మంత్రి, తను కూడా స్వయంగా వంతెనను పరిశీలించినామని, వంతెనకు అవసరమైన మరమ్మతులు జరపడానికి చర్యలు తీసుకొనబడుతున్నవని, అడ్జర్నమెంట్ తీర్మానాలు లేక 74 వ నిబంధన కింద నోటీసులు వచ్చే వరకు ప్రభుత్వం ఏమీ చెయ్యకుండా వుండబోదనడానికి అవి నిదర్శనాలని పేర్కొన్నారు.

ముఖ్య మంత్రి, రెవిన్యూ మంత్రి కూడా వంతెనను చూచి వచ్చారు కనుకనే, వివరాలన్నీ ఇప్పటికి తెలిసివుండగలవని తను భావించినట్లు శ్రీ లచ్చన్నగా రన్నారు.

ఈ సమస్యపై వచ్చే వారాంతంలో మంత్రి ప్రకటన చేయగలరని స్పీకర్ తెలిపారు.

పోచంపాడు ప్రాజెక్టు

వెంటనే ప్రారంభం కావాలని తెలంగాణా ప్రాంతీయ సంఘం అభ్యర్థన

హైదరాబాద్, నవంబర్ 27—పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం త్వరగా ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ తెలంగాణా ప్రాంతీయ సంఘం నేడు కోరింది.

ఇరిగేషన్ ప్రాజెక్టులు చాలా తక్కువగా వున్న తెలంగాణాకు ఈ ప్రాజెక్టు అత్యవసరమని ఈ కమిటీ తెలిపింది.

ఈ ప్రాజెక్టు వివరాలను పరిశీలించి, రెండు నెలలలోగా నివేదిక అందజేయవలసిందిగా ప్లానింగ్ ఉప సంఘానికి పుత్తరువు చేసింది.

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలు మినహాగా తక్కిన తెలంగాణా ప్రాంతంలో అసంతృప్తికరంగా వున్న వైద్య సౌకర్య పరిస్థితిని పరిశీలించాలని స్థానిక పరిపాలన, ప్రజారోగ్య ఉపసంఘాన్ని ప్రాంతీయ సంఘం కోరింది. ఈ విషయంలో తను చర్యలు తీసుకోవడానికి మార్గాలు రెండు నెలలలోగా నివేదిక పంపాలని కోరింది.

మంత్రి శ్రీ రంగారెడిగారు

హైదరాబాద్, నవంబర్ 28—హైదరాబాద్ మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు ఈ 30 వ తేదీని ... ప్రయాణమై ... తిరిగి వస్తారు.

రేడియో

(డిసంబర్ 1, సోమవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రభాత గీతాలు; 6-40 భక్తిరంజని: తెన్నేటి రామాయణ కీర్తనలు; 7-0 (తె. వా); 7-15 జంగారి బాయి: హిందూస్థానీ గాత్ర సంగీతం (హైదరాబాద్ నుంచి రిలే); 7-40 సంగీత శిక్షణ (హైదరాబాద్ నుండి రిలే); 8-0 (ఆం. హిం. వా); మధ్యాహ్నం: 1-0 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే); 1-30 (స్వా. రి); 1-40 (హిం.వా); తె. 2-0 వాతావరణ సూచన; సాయంత్రం: 3-0 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు — నవలలు, పిల్లల రచయితలు: భోగరాజు నారాయణమూర్తి—ప్రసంగం: తి.వి. ఆంజనేయశాస్త్రి; బృందగానం; 3-30 వయొలిన్: సింగరు వీరాస్వామి; 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే); 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం—విశేషమేమిటి? అభ్యుదయగేయం; పశుపోషణ, సమాచారాలు, పథకాలు — ప్రసంగం; తెలంగాణలో పెంపుడు జాతుల సంక్షేమం — ప్రసంగం; సామాన్యుని ఆలోచనలు: భీమన సమస్య; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె.వా); 7-15 గ్రామస్థులకార్యక్రమం —మందుజాగ్రత (పంటలరక్షణ) రూపకం; 7-30 కాశ్మీరులోని పట్టు, ఉన్ని పరిశ్రమలు—ప్రసంగం (హైదరాబాద్ నుండి రిలే); 7-40 (రి); 7-45 ఏదులవాడ సుబ్బయ్య: వయోలిన్, దండమూడి రామమోహనరావు: మృదంగం; 8-30 ప్రకటించబడును; 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-30 (రి); 9-45 . కథా కాలక్షేపం: వై. తాతారావు భాగవతర్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ॥ 7-30 (స్వా. రి); మధ్యాహ్నం: 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (ఆం); 2-40 వాతావరణ సూచన; సాయంత్రం: 5-30 (రి); 7-30 ఆకాశవాణి రికార్డులు; 7-45 (రి); 8-30 వైరముంగళం ఎస్. లక్ష్మీనారాయణన్: గాత్రం; 9-15 ఉపన్యాస్ కార్ జయశంకర్ ప్రసాద్—ప్రసంగం (హిం); (తిరుచ్చి నుండి రిలే); 9-30 బాదలూర్ ఎస్. కృష్ణమూర్తిశాస్త్రి: గోటువాయిద్యం. మద్రాసు ఎ. కణ్ణన్: మృదంగం; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె.వా); 7-15 వాద్యసంగీతం: వివిధ విద్వాంసులు; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 1-0 (రి); 1-30 (ఆం.వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 ఆకాశవాణివాద్యగోష్ఠి; సాయంత్రం: 5-30 (రి); 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు; 6-0 (ఆం.వా); 6-15 ఎ. వేదనాయకి: గాత్రం; 7-0 (తె. వా); 7-15 (రి); 8-0 తాళవాద్య కచేరి (తిరుచ్చి నుండి రిలే); 9-0 (ఆం.వా); 9-15 విశాల: నాటిక-రచన: రుక్మిణీనాథశాస్త్రి; 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ): 405.4 మీ॥ ఉ॥ 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని; 7-15 జంగారీబాయి: హిందూస్థానీ గాత్రసంగీతం; 7-45 సంగీత శిక్షణ; 8-15 (హిం. వా); 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ; మధ్యాహ్నం: 1-30 అంజాదాన్ ఆస్తే: హిందూస్థానీ గాత్రసంగీతం; 2-0 శాస్త్రీయ సంగీత్; 2-10 (ఉ. వా); 2-20 పాఠశాల విద్యార్థులకు (ఉ); 4-15 వాతావరణ సూచన; సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 హిందీలోకార్యక్రమం —వ్రజ్ మాధురీ: రూపకం; కవి పరిచయ్: కాశీ కృష్ణమాచార్య — ప్రసంగం: వి. రామమూర్తి 'రేణు'; హైదరాబాద్ హిందీ ప్రచార్‌కే కహానీ-ప్రసంగం; 7-15 యేక్ దీ : హాస్యనాటిక-రచన : 'ఆవారా'; 9-15 (ఉ. వా); 9-30 జంగారీబాయి : హిందూస్థానీ శాస్త్రీయ సంగీతం; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి): 42.02 మీ॥ ఉ॥ 7-0 (తె. వా); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-30 (స్వా. రి); 1-0 మహిళా సమాజం— మాటామంతీ; పురప్రముఖ మహిళలు: లోపాముద్ర — ప్రసంగం; ఈ పాట వినండి; అమ్మపిలుస్తున్నది; పంగలు; 1-50 (తె.వా); 2-10 (స్వా. రి); 2-20 వయొలిన్: పిలయ విద్వాంసులు; 3-0 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడ నుండి రిలే); 3-30 వీణా సంగీతం; 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (ఆం); 4-15 వాతావరణ సూచన; సాయంత్రం: 6-05

(మిగతా 5 వ కాలంలో)

(ప్రాంతీయ వార్తలు; 6-15 విజయవాడ వలె; 7-0 (తె. వా); 7-15 విజయవాడ వలె; 7-30 కాశ్మీర్‌లోని పట్టు, ఉన్ని పరిశ్రమలు—ప్రసంగం; 7-40 చిత్రగీతావళి — రికార్డులు; ... 7-45 ఏదులవాడ సుబ్బయ్య: వయోలిన్ (విజయవాడనుండి రిలే); 9-0 (ఆం.వా); 9-15 విజయవాడనుండి రిలే; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

చే తయారీ వస్తువులతో నిండిన గృహము

... చేతి తయారీ వస్తువులతో మీ గృహాన్ని అలంకరించండి. ...

హాండిక్రాఫ్ట్స్ ఎంపోరియం

9, మౌంట్‌రోడ్డు, మద్రాసు-2. ఫోను: 85498.

ఏజంట్లు:- గొల్లపూడి బ్రదర్స్,
సత్యనారాయణపురం, విజయవాడ.

బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

(స్థాపితము: 1906)

వసూలైన మూలధనం	రూ. 5,50,00,000
చెల్లించిన మూలధనం	రూ. 3,00 00,000
రిజర్వు ఫండు	రూ. 3,10,00,000

హెడ్డాఫీసు: మహాత్మాగాంధీ రోడ్డు, బొంబాయి.

దక్షిణ ఇండియాలో బ్రాంచీలు :

1. బెంగుళూరు .... అవెన్యూరోడ్డు
2. కోయంబత్తూరు .... పోస్టాఫీసు రోడ్డు
3. హైదరాబాద్ (దక్కన్) .... సుల్తాన్‌బజార్
4. కాలికట్ .... సిల్క్ వీధి
5. మద్రాసు .... ఆర్మీనియన్ వీధి
6. విశాఖపట్నం . . ధాంప్సన్ వీధి

ఇండియా ముఖ్య నగరాలలో ఇతర బ్రాంచీలు.

విదేశపు బ్రాంచీలు :

లండన్ 17, మూర్‌గేట్, లండన్ ఇ. సి. 2

ఏడెన్, దారెస్సలాం - జింజా - కంపాలా - కరాచి - మొంబాసా - నైరోబి - ఒసాకా - సింగపూర్ - టోకియో.

డైరెక్టర్లు :

సర్ కోవాస్జీ జహంగీర్, బారొనెట్, జి బి ఇ, కే సి ఐ ఇ (చేర్మన్); శ్రీ అంబాలాల్ సారాభాయ్, శ్రీరాంనివాస్ రాంనారాయణ్, శ్రీ భగవాన్‌దాస్ సి మెహతా, శ్రీ కృష్ణరాజ్ ఎం డి ఠాకర్సే, శ్రీ ఎ డి ష్రాఫ్, శ్రీ మదన్‌మోహన్ మంగల్‌దాస్, శ్రీ ఎస్. కే. పాటిల్, ఎర్ విఠల్ ఎన్ చందావర్కర్, శ్రీ జగ్‌మోహన్ ప్రసాద్ గోయెంకా

విదేశమారకం జనరల్ బ్యాంకింగ్ వ్యాపారం చేయబడును.

కోరినవారికి సంతోషపూర్వకంగా వివరాలు తెలుపబడును

జి. ఆర్. లాల్‌వాని జనరల్ మేనేజర్



హైదరాబాద్ బ్రాంచి: సుల్తాన్ బజార్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా (దక్కన్)

తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందుటకు

ప్రసిద్ధమైన ఒరిజినల్

రస్టన్ ఆయిల్ ఇంజన్లు & స్పేరు పార్టులు



11 & 14 H.P.
రస్టన్

హెచ్చు ఆట దిగుబడి ఇచ్చు

క్రౌన్‌ఫెస్ పుల్లీలుగల భీమభల్ హల్లర్లు వాడండి

వివరములకు:—

గ్రీవ్స్ కాటన్ & కంపెనీ, లిమిటెడ్ వారి

అప్పూపుడు డీలర్లు

మా స్టాకునుండి సప్లయి చేయబడును.

(తూర్పు, పశ్చిమగోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు)



No. 4, 8 & 2
భీమభల్

ది అగ్రికల్చరల్ అండ్ యిండస్ట్రియల్ ఇంజనీరింగు కో

ఫోను: 176 మిల్లు స్టోర్సు, మెయిన్ రోడ్డు, కాకినాడ టెలిగ్రాం: "MILLSTORES"

స్థానిక స్టాకిస్టులు:

శ్రీ కె. హీరపోలీదాసు, పొనుగంటివారి వీధి, దాచురంగారావుపేట, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా.	శ్రీ దుర్గా ఇంజనీరింగ్ కో., రైల్వే స్టేషన్ దగ్గర, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా.	శ్రీ డాలీ రంగారావు, కోవెల వీధి, ఇచ్చాపురం, శ్రీకాకుళం జిల్లా.	శ్రీ తమ్మా భీమశంకరం, బస్సుస్టాండు ఎదుట, శ్రీకాకుళం, శ్రీకాకుళం జిల్లా.

మీకేది కావాలి — ఏసి లేక ఏసి/డిసి? అనేక రకరకాల ఫిలిప్స్ రేడియోలు కలవు. ప్రతి దాని తరగతిలో అత్యుత్తమమైనవి. ఏసి గాని ఏసి/డిసి గాని లేదా బ్యాటరీ మోడల్ గాని కావలసిన ఫిలిప్స్ సెట్‌లలో ఏది అయినా నాణ్యంగానే వుంటుంది.

ఏసి

అయితే ప్రతి రేడియోకు దాని విశిష్టత వుంది, ఇది సహజం. యూనివర్సల్ (ఏసి/డిసి) మోడల్‌ను ఉదాహరణకు ఏసి కరెంటుతో గాని డిసి కరెంటుతో గాని వాడుకోవచ్చు.

లేదా

ఏసి డిసి?

ఫిలిప్స్ రేడియోల సంగతి ఇంకా సమగ్రంగా తెలుసుకోవలసి వుంటే, మీ దగ్గర వున్న ఫిలిప్స్ రేడియో వర్తకుని అడగండి. మీకు తగిన రేడియోను అతను ఎన్నగలడు.

పోలీసులపై మానభంగం ఆరోపణలు

అసెంబ్లీలో తర్జనభర్జన

హైదరాబాద్, నవంబర్ 27—ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఈరోజు [illegible] గ్రామంలో ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్ళు మానభంగం చేశారనే ఆరోపణపై హోం మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు [illegible] సభ్యులు వాకౌట్ చేశారు.

ఒక మహిళ గౌరవానికి సంబంధించిన ఈ సంఘటనను [illegible] మహిళా సభ్యులు శ్రీమతి టి. లక్ష్మీ కాంతమ్మ, శ్రీమతి మసూమా బేగం [illegible] ఆందోళనను ప్రకటించారు కూడా.

డిప్యూటీ ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ పోలీసు కానిస్టేబుళ్ళ మీద దర్యాప్తు జరిపారని, దానిని ప్రభుత్వం కూడా ఆమోదించింది కనుక, ఈ సంఘటనను గురించి ఇంకా దర్యాప్తు జరిపించాలని కోరారు.

అంతకుముందు ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు అటూ యిటూ కాని సమాధానం చెబుతూ స్పష్టమైన వాగ్దానంచేసే పరిస్థితులలో లేనని ముందుగా అంటూ ఆ తరువాత పోలీసేతర అధికారిని ఒకరిని పంపించి ఇంకా దర్యాప్తు జరిపించడాన్ని గురించి ప్రభుత్వం ఆలోచించగలదని అన్నారు.

అసెంబ్లీ నిబంధనలలోని 74 వ రూలు ప్రకారం ఈ సంఘటనను హోం మంత్రి దృష్టికి శ్రీ బి. రత్నసభాపతి గారు తెచ్చారు.

దీనిమీద హోం మంత్రి ఒక ప్రకటన చేస్తూ ఈ సంఘటనను గురించి పోలీసు ఇన్‌స్పెక్టర్—జనరల్ దర్యాప్తు జరిపించారని, మెడికల్ ఆఫీసర్ల రిపోర్టు కాని, తాను జరిపించిన దర్యాప్తు గాని పోలీసు కానిస్టేబుళ్ళు మీద చేసిన ఆరోపణలను ధృవపరచలేదనే నివేదికను పంపించారని చెప్పారు. అదీకాక ఈ యిద్దరు కానిస్టేబుళ్ళు ఈ సంఘటన జరిగినట్లుగా చెప్పబడుతున్న రోజున అసలు ఆ గ్రామంలో లేరని కూడా ఈ రిపోర్టును బట్టి తెలుస్తున్నదని అన్నారు. ఈ యిద్దరు కానిస్టేబుళ్ళు మద్యనిషేధం తిక్కరణ కేసులు పట్టుకోవడంలో సహకరిస్తున్నారని, అందువల్ల వారిని చిక్కులలో పెట్టడానికిగాను వారు మానభంగం చేశారనే ఆరోపణ జరిగిందని కూడా ఈ రిపోర్టు వల్ల తెలియవస్తుందని చెప్పారు.

హోం మంత్రి ఈ ప్రకటన చేసిన పిమ్మట శ్రీ రత్నసభాపతి గారు లేచి మాట్లాడడానికి ప్రయత్నించారు. కాని, వెంటనే స్పీకర్ జోక్యం కలిగించుకొని నిబంధనల ప్రకారం ఈ ప్రకటన మీద చర్చ జరగడానికి అవకాశం లేదని అన్నారు.

అయినప్పటికీ, తాను మాట్లాడడానికి అవకాశ మివ్వాలని సభ్యుడు పట్టుదలగా కోరారు.

[illegible]

ఈ విషయం గురించి పోలీసు శాఖ దర్యాప్తు చేసి రిపోర్టు యిచ్చినా ప్రభుత్వం దానిని ఆమోదించిందని అన్నారు. ఇంకా మాట్లాడడానికి అవకాశ మివ్వాలని అయిన కోరగా స్పీకర్ సమ్మతించ నిరాకరించారు.

అప్పుడు సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎన్. టి. రామస్వామి రాజుగారు మాట్లాడుతూ మంత్రి ప్రకటన చేయడానికి ముందు సభ్యునికి మూడు నిముషాలు మాట్లాడడానికి గల అవకాశాన్ని ఇప్పుడు ఉపయోగించుకుంటే [illegible] అన్నారు.

అయినప్పటికీ, స్పీకర్ అనుమతించలేదు. అంతట శ్రీ రత్నసభాపతిగారు వాకౌట్ చేశారు.

అప్పుడు సోషలిస్టు పార్టీ డిప్యూటీ నాయకుడు శ్రీ ఎం. విశ్వనారాయణరాజుగారు ఏదో చెప్పడానికి లేచి నిలబడగా, స్పీకర్ వల్లకాదని నివారించారు. అప్పుడు ఆయన కూడా సభనుంచి వెళ్ళిపోయారు. అలాగే ఆ పార్టీ నాయకుడు శ్రీ పి. నరసింహారావుగారు, మరొక సభ్యుడు కూడా సభనుంచి వెళ్ళిపోయారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్యగారు పోలీసులు మానభంగం చేశారని ఆరోపణ కాంగ్రెసు, సోషలిస్టు, కమ్యూనిస్టు పార్టీల సభ్యులు చేశారని, దీనిని గురించి మరికొంత దర్యాప్తు జరగాలని అన్నారు.

దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ నిజమున్నదేమిటో తాను నిర్ణయం చేయలేనని, దీనిని గురించి ప్రభుత్వం ఆలోచించవలసి వుందని అన్నారు.

శ్రీమతి టి. లక్ష్మీ కాంతమ్మగారు మాట్లాడుతూ ఒక మహిళ గౌరవానికి సంబంధించిన విషయంలో అన్యాయమైనదేమిటో తనకు అర్థమయ్యేటట్లు చెప్పాలని, పోలీసుల విధి తీర్పులు పరిగణించరాదని అన్నారు.

శ్రీమతి మసూమా బేగం ఇది చాలా తీవ్ర మైన సమస్య అని, ఈ సంఘటనను గురించి దర్యాప్తు చేసే ఉపసంఘంలో మహిళలకు కూడా ప్రాతినిధ్యం వుండాలని కోరారు.

అంతట ముఖ్యమంత్రి మాట్లాడుతూ పోలీసు దర్యాప్తు నివేదిక బట్టి మెడికల్ సర్టిఫికెట్ తీసుకున్నారని, రాజకీయ పార్టీల ప్రతినిధులను కూడా విచారించారని తెలుస్తున్నదన్నారు.

శ్రీ సుందరయ్యగారు మాట్లాడుతూ ఈ దర్యాప్తులో వున్న కాంగ్రెసు, కమ్యూనిస్టు, సోషలిస్టు సభ్యులు చేసిన ప్రకటనల సంగతి తెలియదని, మానభంగానికి గురి కాబడిన ఆమెను వెంటనే మెడికల్‌గా పరీక్షించారో కూడా తెలియదని అన్నారు.

దానిమీద ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ విషయంలో ఇంకా కొంత దర్యాప్తు జరగడానికి పోలీసేతర అధికారిని పంపడానికి తాను ప్రయత్నించగలనని చెప్పారు.

శ్రీ రామస్వామిరాజుగారు మాట్లాడుతూ, ఇప్పుడు సుందరయ్యగారు కోరుతున్న విధంగానే మరికొంత దర్యాప్తును శ్రీ రత్నసభాపతి గారు కోరారని, ఆ విషయం చెప్పడానికి స్పీకరు ఆయనకు అవకాశ మివ్వవలసి వుండెనని అన్నారు. ఇప్పుడైనా రత్నసభాపతిగారిని పిలిచి, ఆయన మాట్లాడడానికి స్పీకరు అవకాశ మివ్వాలని కోరారు.

దాని మీద, ఆ వ్యక్తిని మాట్లాడనివ్వడానికి [illegible]

కాశీ యూనివర్సిటీలో ఆరు విద్యా సంస్థలు

వచ్చే 8 వ తేదీ నుంచి పునఃప్రారంభం

బనారస్, నవంబర్ 28 — బెనారస్ విశ్వవిద్యాలయంలోని ఆరు సంస్థలు డిసెంబర్ 8 వ తేదీన పునఃప్రారంభం కాగలవని విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు నేడు ప్రకటించారు.

అవన్నీ ఇవి: ఇంజనీరింగ్ కాలేజి, టీచర్స్ ట్రెయినింగ్ కాలేజి, ఉమెన్స్ కాలేజి, కాలేజ్ ఆఫ్ మైనింగ్ అండ్ మెటలర్జీ, కాలేజి ఆఫ్ అగ్రికల్చర్, కాలేజ్ ఆఫ్ మ్యూజిక్ అండ్ ఫైనార్ట్స్.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల కింద వివిధ శాఖలలో పరిశోధనలు జరుపుతున్న రీసెర్చి స్కాలర్లందరూ డిసెంబర్ 8 వ తేదీ నుంచే పరిశోధన కార్యక్రమం కొనసాగిస్తారని ఈ ప్రకటనలో వివరించబడింది. రిజిస్ట్రారు ప్రకటనలో ఇంకా ఇలా ఉంది:

"పైన పేర్కొన్న సంస్థలలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రీసెర్చి స్కాలర్లు, డిసెంబర్ 8 వ తేదీనాటికి ఆ కాలేజీల ప్రిన్సిపాల్ వద్ద హాజరుకావాలి. ఈ కాలేజీల హాస్టళ్ళు, లాడ్జీలు డిసెంబర్ 7 వ తేదీకి తెరవబడుతాయి.

"ఫీజు ఈ సంస్థలు తెరచిన పది రోజులలో రుసుము చెల్లించాలి. తమ డిపాజిట్టును తీసివేసుకొన్నవారు తమ రుసుముతోపాటు డిపాజిట్టు కట్టాలి.

యూనివర్శిటీ అకాడెమిక్ కౌన్సిల్ స్థాయీ సంఘం ఇటీవల సమావేశమై, ఇటీవల జరిగిన ఆందోళనలో పాల్గొన్నందుకు తొమ్మిదిమంది విద్యార్థులను తొలగించిందని, ఎనిమిదిమందిని రెండు సంవత్సరాల వరకు నిషేధించిందని రిజిస్ట్రారు తన ప్రకటనలో తెలిపారు.

నలుగురు విద్యార్థులకు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు ఇవ్వబడ్డాయి. 17 మందికి చెరి 50 రూపాయల జరిమానా విధించబడింది. 20 మందికి వార్నింగ్ ఇవ్వబడింది.

35 మంది విద్యార్థులు కొంతకాలంపాటు నిషేధించబడ్డారని తోగడ తెలుపబడిన వార్త సరికాదని రిజిస్ట్రారు తెలిపారు.

ఇంక కొందరు విద్యార్థులపై క్రమశిక్షణ చర్య తీసుకొనడానికి కూడా ఆలోచనలు జరుగుతున్నాయి.

హైదరాబాద్, నవంబర్ 28—సెయింట్ జాన్ అంబ్యులెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నేడొక ప్రకటన చేస్తూ, గాయపడిన వారికి ప్రథమ చికిత్సకోసమని కొన్ని బోగస్ కేంద్రాలు అధికారం పొందని కొందరు నడుపుతున్నారని, ఈ సంస్థ పేరుతో వ్యాపారం చేస్తున్నారని, ఈ సంస్థ సర్టిఫికెట్ మీద ఖాతీ మోటార్లు నడపడానికి లైసెన్సులు పొంద దలుస్తున్న అమాయకుల వద్ద డబ్బు కూడా వసూలు చేస్తున్నారని హెచ్చరించారు.

ట్రాక్టర్ల నిర్మాణించేసే జపాన్ కంపెనీతో ఒడంబడిక

లోకసభలో డిప్యూటీ మంత్రి శ్రీ రఘురామయ్యగారి సమర్థన

న్యూఢిల్లీ, నవంబర్ 28— రక్షణ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కె. రఘురామయ్యగారు నేడు లోకసభలో దేశంలో ట్రాక్టర్ల తయారీకి ఒక జపాన్ కంపెనీతో భారత ప్రభుత్వం చేసుకున్న ఒడంబడికపై ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఒడంబడికను తీవ్రంగా సమర్థించారు.

భారత ప్రభుత్వం తప్పనిసరిగా జపాన్ కంపెనీతో ఒడంబడిక చేసుకోవలసి వచ్చిందని, ఒడంబడికకు ముందు ట్రాక్టర్ల తయారీలో సహకరించడానికి కొందర్ని పిలిపించిందని, ఒక అమెరికన్ కంపెనీ, బ్రిటిష్ కంపెనీ మాత్రమే దరఖాస్తులు పంపాయని, అమెరికన్ కంపెనీ వెనుకకు తగ్గిందని, బ్రిటిష్ కంపెనీ సైన్యానికి అవసరమైన భారీరకం ట్రాక్టర్లు చేయలేక పోయిందని, కనుక కాలహరణం చేయకుండా, ఒడంబడిక చేసుకోవలసి వచ్చిందన్నారు.

ఈ ఒడంబడిక వల్ల విదేశీ మారక ద్రవ్యం చాల వరకు మిగులగలదని, ఈ మారక ద్రవ్యం వచ్చే నాలుగు సంవత్సరాలలోను 710 లక్షల వరకు వుండగలదని అన్నారు.

గోహత్యా నిషేధ సమస్య

అసెంబ్లీనుంచి వాకౌట్

హైదరాబాద్, నవంబర్ 28—స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు నేడు అసెంబ్లీలో మాట్లాడుతూ స్పీకర్ రూలింగ్‌కు సభ్యులు విరుద్ధత తెలియజేయడం, వాకౌట్ చేయడం వంటి వానికి అవకాశ మివ్వాలా లేదా అనే విషయాన్ని గురించి తాను పరిశీలించగలనని అన్నారు.

గోహత్యను గురించిన ఒక అనధికార తీర్మానం ప్రవేశపెట్టిన స్వతంత్ర సభ్యుడు శ్రీ బసవ పునయ్యగారు స్పీకరును కోరగా, తాను ఈ తీర్మానాన్ని నిరాకరించినట్లు స్పీకరు చెప్పారు.

దీనిపై సభ్యుని సంజాయిషీ లేదా మరికొంత విషయం చెప్పడానికి స్పీకరు అవకాశ మివ్వలేదు. దానిమీద శ్రీ బసవ పునయ్యగారు సభనుంచి వాకౌట్ చేశారు.

అంతట కాంగ్రెసు సభ్యుడు రాజా సర్ సూర్యనారాయణరాజుగారు మాట్లాడుతూ సభ్యులు స్పీకరుమీద కోపించి వాకౌట్ చేయవచ్చునా అని ప్రశ్నించారు.

దీనికి స్పీకరు సమాధానం చెబుతూ స్పీకరు మీద నిరసన చూపకుండా సభ్యులు వాకౌట్ చేయవచ్చు నన్నారు. అయితే స్పీకరుమీద నిరసనగా వాకౌట్ చేయవచ్చునా గురించి ఆలోచించిన తన రూలింగ్‌ను తరువాత ఇవ్వగలనని చెప్పారు.

శ్రీ బి. రత్నసభాపతిగారు (సోషలిస్టు) స్పీకరు తప్పు చేసినట్లు భావించిన సభ్యుడు ఏమి చేయాలని ప్రశ్నించారు.

స్పీకరు :—మీరు ఏమీ చేయలేరు. ఉదాహరణకు సుప్రీంకోర్టువారు తప్పుగా తీర్పు చెప్పి అనుకోండి. పరిష్కారమార్గ మేమి వుంది?

శ్రీ రత్నసభాపతి :—అలా అయితే దేవుడే సహాయపడాలి.

శ్రీ డి. కొండయ్య చౌదరిగారు (కాంగ్రెసు) సభకు న్యాయం జరగలేదని భావించినప్పుడు సభనుంచి వెళ్ళిపోయే హక్కు సభ్యునికి లేదా?

స్పీకరు :—సభ్యులు ఏమీ ప్రకటన చెయ్యకుండా సభనుంచి వెళ్ళిపోవచ్చు. అంతేకాని స్పీకర్ రూలింగును నిరసనగా మాత్రం వెళ్ళిపోకూడదు

షెడ్యూల్డు కులాలకు ఉద్యోగాలు

న్యూఢిల్లీ, నవంబర్ 28—షెడ్యూల్డు తరగతుల కమీషనరు కార్యాలయ సిబ్బందిలో దాదాపు మూడోవంతు పైగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు చెందినవారు. మొత్తం 83 మంది ఉద్యోగులలోను 22 మంది షెడ్యూల్డు కులాలకు, ఒక్కరు షెడ్యూల్డు తెగలకు చెందినవారు.

కేంద్ర దేశీయాంగ ఉప మంత్రి, శ్రీమతి వయొలెట్ ఆల్వా యీవాళ లోక సభలో శ్రీ కుంబర్ అడిగిన ప్రశ్నకు యిచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో వెల్లడించారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, నవంబర్ 28—గవర్నర్ శ్రీ నవార్, తన సతీమణి శ్రీమతి లలితానవార్ తో కలిసి, పర్యటన పూర్తి చేసుకొని రాజభవన్‌కు తిరిగి వచ్చారు.

శ్రీ కె. పి. పూరి, ఆయన సతీమణి రాజభవన్‌లో వుంటున్నారు.

1958 నవంబర్ 30, ఆదివారం

విలంబినామ సంవత్సర

కార్తీక బహుళ షష్ఠి

[illegible] 8-32 [illegible]
[illegible] 9-52 [illegible]
[illegible] 9-19 మొదలు 10-59 గం. [illegible]
[illegible] 6-2 [illegible]

విపణి వీథి

సవరేను రేటు

హైదరాబాద్, నవంబర్ 29—

	రూ. అ. పై.
సవరం చిల్లర	74-8-0
ఫాట్సా బంగారం	114-10-0
మూసి బంగారం	112-12-0
వెండి 100 తులాలు	192-0-0
వెండి తులం 1-కి	1-15-0

వేరు సెనగ గింజలు

(601 మిలులు) కొత్త పంట	155-00

మొత్తం వెల రెడీ బేరం 1-కి
ఎక్సయిజు డ్యూటీ రూ. 25/-
వేరుసెనగనూనె బజారు ధర:—

3% ఎఫ్. ఎఫ్. ఎ. రెడీ (పీపాతో సహా)	318.00
ఆముదం 500 తులాల్కు	320.00

కొబ్బరినూనె 37½ పౌండ్

ఎం. ఎస్. బ్రాండ్	42.00
ఆరోప్స్ బ్రాండ్	41.00

పంచదార
(సేల్స్‌టాక్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీతోసహా) (2 కట్స్)

ఉయ్యూరు	రూ. 107.25

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 29—

	రూ. అ. పై.
వెండి 100 తులాలు రెడీ	189-2-0
వెండి 100 తులాలు ఫార్వర్డ్	190-3-0
బంగారు రెడీ	112-12-0
,, ఫార్వర్డ్	112-13-0
సవరను	72-12-0

కలకత్తా మార్కెట్

కలకత్తా, నవంబర్ 29—

	రూ. న. పై.
వెండి 100 తులాలు రెడీ	186-56
,, ,, ,, ఫార్వర్డ్	187-25
స్టాండర్డు బంగారం రెడీ	114-75
సవరను	74-00

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, నవంబర్ 28—

నేటి క్లోజింగ్	35.94
నేటి ఓపెనింగ్	35.59

ప్రకటన

మరొక పి. ఎన్. బి. ఆఫీసు

ఏలూరులో

22-11-58 నుంచి

పనిచేయ ప్రారంభించింది.

ఎస్. పి. జైన్
ఛేర్మన్

పంజాబ్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్

స్థాపితం: 1895
హెడ్డాఫీసు: న్యూఢిల్లీ
ఏ. ఎం. వాకర్ - జనరల్ మేనేజరు

కాశీ బ్రాండ్

ఎవర్ సిల్వర్ పాత్రలు

తయారు చేయువారు:
కాశీ బ్రాండ్
కుంభేశ్వరర్ సన్నిధి, కుంభకోణం
ప్రతిచోట దొరుకును

కృంగి కృశించిపోతున్నారా?

మీ శరీరాన్ని బలపరచుకోడానికి ఈ శీతాకాలం

హందర్ద్
మాల్లాహం సేవించండి

పేరొందిన ఈ యునాని టానిక్ బలహీనతను బాగా గుణపరుస్తుంది. అది మీ గుండె, మెదడు, లివర్, కడుపు సక్రమంగా పని చేసేట్టు గావించి శరీరానికి జవసత్వాలు కలుగజేసి వ్యాధులను నిరోధించగల శక్తి నిస్తుంది. హందర్ద్ మాల్లాహం గురించి, అటువంటి టానిక్కుల గురించి పూర్తి వివరాలుగల కరపత్రాలకు మీ సమీపంలో వున్న ఏజంటును గాని, హకీమ్‌ను గాని, లేదా మాకు నేరుగా గాని వ్రాయండి.

FORMULA
Each dose of 2 oz. contains:
1 Distillate of stimulant and to[nic]
2 Solution of Protein-free Meat protein content 1.48 grams
3 Essence of fermented fruits vegetables
INGREDIENTS
Distillate:—
1 Santalum Album (Sandal Saf...)
2 Valeriana officinalis (Balchhi...)
3 Salvia officinalis (Behmen S...)
4 Centaurea Behen (Behen Sa...)
5 Cinnamomum Zeylanicum (...)
6 Hedychium Spicatum (Kapa...)
7 Iris Florentiana, Lian (Irsa)
8 Cinnamomum Cassia (Taj)
9 Cyperus Rotundus (Nagar M...)
10 Clove (Laung)
11 Nepeta Ruderalis Ham. (Bali...)
12 Cinnamomum Tamala (Tej pat)
13 Parmelia Perlata (Chharila)
14 Myristica officinalis (Jaiphal)
15 Amomum Subulatum (Elaich...)
16 Zingiber officinalis (Sonth)
17 Alpinia Galanga (Khulanjan)
18 Mentha Arvensis (Pudina)
19 Cubeba officinalis (Kabab ch...)
20 Shrimps (Mahirobian)
21 Mace (Jaotri)
22 Kabab Khandan
23 Lacerta Agilis (Regmahi)
Essence:—
Rose Petals, Dill, Ginger, Oranges, Apples Beetroot, Spinach and Dried Grapes

Hamdard DAWAKHANA (TRUST)
DELHI KANPUR PATNA

హందర్ద్ దవాఖానా (ట్రస్టు)
ఢిల్లీ — కాన్పూర్ — పాట్నా

అహ్మద్ అండ్ కో.,

డిస్ట్రిబ్యూటర్లు: హందర్ద్ దవాఖానా (Wakf) ఢిల్లీ.
ట్రూప్ బజార్ కార్నర్, మొజంజాహి మార్కెట్, హైదరాబాద్, ఏ. పి.

స్థానిక బ్రాంచీలు:
(1) [illegible] ఖాన్ అలీఖాన్ ఎదుట పత్తేరగట్టి, హైదరాబాద్-2.
(2) స్టేషన్ రోడ్డు, ఆబిడ్ సర్కిల్ దగ్గర హైదరాబాద్-1

ఉపబ్రాంచీలు:
(1) ముక్త్యారం జాహి రోడ్డు, మండి బజార్, వరంగల్.
(2) జనాంపేట-మినార్ మసీదు వద్ద, విజయవాడ-1.
(3) అరండల్ పేట ఏలూరు రోడ్డు మునిసిపల్ యునాని డిస్పెన్సరీ ఎదుట, విజయవాడ-2.

అన్ని బ్రాంచీలలోను ఉచితంగా సలహా పొందవచ్చును.
స్త్రీలు ట్రూప్ బజారులో లేడీ హకీంను సంప్రదించవచ్చును.

ఆంధ్రప్రదేశ్‌లో స్టాకిస్టుల జాబితా

ఆదిలాబాద్: ఎస్. ఆర్. సత్యనారాయణ, జనరల్ మర్చంట్.
చిత్తూరు: ఖాన్ అండ్ సన్స్.
కడప: సయ్యద్ యూసఫ్, ఆంధ్ర మెడికల్ హాల్, చౌక్ బజార్.
గుడివాడ: డా. గో. డాక్టర్ ఖాదర్ మొహియుద్దీన్, ఖాదిరియా దవాఖానా.
గుంటూరు: మహమ్మద్ ఖాసిం, మెడికల్ స్టోర్సు.
హిందూపూరు: మదీనా స్టోర్.
కర్నూలు: ఎం. ఏ. రహమాన్, జనరల్ మర్చంట్.
కరీంనగర్: అబ్దుల్ ఖదీర్ జనరల్ స్టోర్స్.
ఖమ్మంమెట్టు: సి. హెచ్. పుల్లయ్య అండ్ సన్స్, జనరల్ మర్చంట్సు.
కర్నూలు: యూసఫ్ బుఖారీ [illegible] అండ్ కో.
మహబూబ్ నగర్: హింద్ జనరల్ స్టోరు.
మచిలీపట్నం: డాక్టర్ ఎం. ఏ. సమద్ [illegible] ఆర్. ఎం. పి. [illegible] వద్ద.
నంద్యాల: ఆ. ప. గఫూర్, [illegible]
నెల్లూరు: డాక్టర్ ఎస్. ఎం. హుసేన్, ఆర్. ఎం. పి. [illegible]
నిర్మల్: సి. పి. తుకారాం, మెడికల్ స్టోర్సు.
నిజామాబాద్: హకీం మహమ్మద్ మహబూబ్ అలీ, [illegible]
ప్రొద్దుటూరు: యూనానీ మెడికల్ స్టోర్సు.
రాజమండ్రి: సయ్యద్ వహీద్ మొహియుద్దీన్, దానవాయిపేట.
రామచంద్రపురం: మహమ్మద్ ఖాన్, ఎర్ర సత్రంపేట.
సిద్ధిపేట: [illegible]
సికింద్రాబాద్: [illegible] అండ్ [illegible] జనరల్ మర్చంట్సు.
విశాఖపట్నం: [illegible] జనరల్ మర్చంట్సు
శ్రీకాకుళం: [illegible] (గుంటూరు) ఎస్. ఏ. రహీం, [illegible]
[illegible]

ఇప్పుడు నిమ్మ రసముతో టీ తయారుచేసి చూడండి



Printed and Published by A. Ramaswami Iyer B.A., B.L. at the Indian Express Press, Express Estates, Mount Road, Madras. Editor: Narla Venkateswara Rao.